ఆదివారం
Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.
సంపుటి 11 సంచిక 1
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం 2-1-1949
ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

గడువు హారాల నిలిపివేత

కలింపిని రాక్షసి

ఇండోనేసియాలో మహాద్భుతంగా గెరిల్లా యుద్ధ ప్రజ్వలన

డచ్ ఆక్రమితప్రాంతాలలోకూడా తీవ్రప్రతిఘటన

రిపబ్లికన్ ప్రభుత్వ సైన్యాలు చిన్నచిన్న జట్లుగా చీలి, ప్రజలలో చేరి, స్వాతంత్ర్య యుద్ధం సాగిస్తున్నవట

బటేవియా, డిశెంబర్ 31—

ఇండొనేసియాలో గత 14 రోజులుగా తాము కొనసాగిస్తున్న 'పోలీసు చర్య' ఫలితంగా జావాలోని కీలకప్రాంతాల నన్నిటిని ఆక్రమించుకొన్నామని డచ్‌వారు ప్రకటిస్తున్నప్పటికీ, రిపబ్లికన్ సైనికదళాలు ఓడిపోయినవని గాని, చెదరగొట్టబడ్డాయనిగాని భావించడానికి ఏమాత్రం వీలులేదని రాయిటర్ విలేఖరి నోయెల్ బక్లే వ్రాస్తున్నాడు.

ఇండొనేసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి నేటివరకు డచ్ ప్రభుత్వం ఒక్క ప్రకటనలో నుకూడా పెద్దఎత్తున యుద్ధం జరిగినట్లుగాని, విశేష సంఖ్యలలో రిపబ్లికన్ సైనికులను ఖైదీలుగా పట్టుకొన్నట్లుగాని పేర్కొనలేదు. పైగా, తమ సేనలు వెళ్ళిన ప్రతిచోట ప్రతిఘటన బహుస్వల్పంగా వున్నదని, ఉభయపక్షాలకుకూడా నష్టం ఎక్కువగా లేదని డచ్ వారు ప్రకటిస్తున్నారు.

బటేవియాలో మిగిలివున్న రిపబ్లికన్ నాయకులు, ఇతర ఉద్యోగులకు దేశాంతర్భాగంలో జరుగుతున్న సంఘటనలనుగురించి ఎట్టి వార్తలు తెలియడంలేదు.

వీరు రిపబ్లికన్లు డచ్ సైనికులను కరకంఠ ప్రతిఘటించడానికి కృతనిశ్చయులై వున్నారని, ఎక్కడా పెద్దపెట్టున యుద్ధంచేయకుండా వుండడమే తాము అవలంబిస్తున్న గెరిల్లా యుద్ధవిధానంలో ప్రధాన సూత్రమని ఉద్ఘాటిస్తున్నారు.

ప్రస్తుతం నిర్బంధంలోవున్న రిపబ్లికన్ నాయకులు ప్రెసిడెంట్ సోకర్నో ప్రభృతులు నూతన ఫెడరల్ ప్రభుత్వంలో పాల్గొనడానికి సమ్మతిస్తారో, లేదో సందేహాస్పదమేనని రిపబ్లికన్ వర్గాలవారు అంటున్నారు.

డచ్‌వారు ఆక్రమ యుద్ధాన్ని ప్రారంభించినందున ఫెడరల్ ప్రభుత్వ స్థాపన విషయంలో ఇతోధికంగా ప్రతిబంధకాలను ఎదుర్కొవలసి వుంటుందనికూడా వీరు విశ్వసిస్తున్నారు.

జనరల్ సోదిర్మన్ నిర్బంధంలో లేడట

1949 లో కూడా చైనాకు గడ్డు పరిస్థితి

మడాం చాంగ్‌కై-షేక్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 1—

1948 వలెనే 1949 కూడా చైనాకు అత్యంత బాధాకరంగా వుండగలదని మడాం చాంగ్ కై-షేక్ నూతన సంవత్సర సందేశంలో నేడు అన్నది.

"దైవానుగ్రహంవల్ల చిక్కుల నన్నిటిని ఎదుర్కొనగలం ఈ కష్టాలను ఓర్చుకోగల శక్తి స్థయిర్యాలను, అధిగమించగల స్తోమతను ఒసగవలసినదిగా మేము భగవంతుని కోరుతున్నాము" అని కూడా ఆమె అన్నది

జావాలో యుద్ధ విరమణ

డచ్ సర్వసేనానితన సైనికులకు తగు ఉత్తరువులు జారీచేశాడట

హేగ్, జనవరి 1—

ఇండొనేసియాలోని డచ్ సర్వసేనాని, గత బుధవారంనాడు డచ్ ప్రభుత్వం భద్రతాసంఘానికి చేసిన వాగ్దానానికి అనుగుణంగా యుద్ధాన్ని విరమించవలసిందిగా జావా రంగాలలో పోరాటం సాగిస్తున్న తన సేనానుల కందరకు ఉత్తరువులు జారీ చేశాడని ఇక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

సుమత్రాలోని సేనానులకు కూడా ఈ విధంగానే యుద్ధవిరమణ ఉత్తరువులు పంపబడ్డాయో, లేదో తెలియడంలేదు. అక్కడ యుద్ధం మరి కొంతకాలంపాటు కొనసాగవచ్చునని భావిస్తున్నారు

భద్రతాసంఘంలో డచ్ ప్రతినిధి చేసిన వాగ్దానం ప్రకారం జావాలో డిశెంబర్ 31 వ తేదీ అర్ధరాత్రితో (ఇండియన్ స్టాండర్డ్ టైమ్ ప్రకారం రాత్రి 10 గంటలు) యుద్ధం నిలిపివేయబడవలసి వున్నది.

అయితే, ఇండొనేసియాలోని డచ్ సర్వసేనాని జావాలోని తన సేనానులకు యుద్ధాన్ని విరమించవలసిందిగా ఉత్తరువులను జారీచేసిన వార్తను డచ్ ప్రభుత్వం ధ్రువపరచాలని లండన్ వర్గాలవారు నేడింకా ప్రతీక్షిస్తున్నారు.

... కృషి ప్రారంభమైన శుభదినంగా భావి చరిత్రకారులు పరిగణించగలరు"

సోకర్నోతో సంప్రతింపుల విషయం ఇంకా తేలలేదట

డచ్ ప్రధాని నూతన సంవత్సర సందేశం

డచ్ సైనికదళాల తిరుగు ప్రయాణం

డచ్-రిపబ్లికన్ సంప్రతింపులు

బ్రిటిష్ ఆధ్వర్యంక్రింద జరగాలని "స్ట్రెయిట్స్ టైమ్స్" సూచన

(మిగతా 2 వ పేజీలో)

కాశ్మీర్: ప్లెబిసైట్ సన్నాహానికి ముందుగా యుద్ధ విరమణ

పాకిస్థాన్ సేనల పూర్తి ఉపసంహరణ సంభవం

మిత్రరాజ్యసమితి బహుశా చెయ్యగల కొత్త సూచన

("ఆంధ్రప్రభ" ప్రత్యేకవిలేఖరి)

న్యూ ఢిల్లీ, డిశెంబర్ 31—

జనవరి ఆరవతేదీన లేక్‌సక్సెస్‌లో తిరిగి భద్రతాసంఘం సమావేశం కాగానే, కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు మరొక ప్రతిపాదన జరగగలదని తెలుస్తున్నది.

ఇండియా, పాకిస్థాన్ సైనిక కార్యాలయాలు ఒక్కసారిగా యుద్ధ విరమణ ఉత్తరువును జారీచేయాలని, తమ తమ ఆధిపత్యం కింద నున్న సైనికదళాలకు యుద్ధాన్ని విరమించవలసిందిగా తక్షణమే ఉత్తరువు జారీ చేయాలని ప్రతిపాదనలో సూచించబడగలదని కూడా తెలుస్తున్నది.

యుద్ధ విరమణ ఉత్తరువుల ముసాయిదాను ఇటీవల ఢిల్లీ, కరాచీ నగరాలను సందర్శించిన మిత్రరాజ్యసమితి సలహాదారు తయారు చేయగలదని తెలుస్తున్నది.

ప్లెబిసైట్ సూత్రాలను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూ ఆమోదించడంచేత, ...

చేకూర్చవలసిందిగా సేనానులందరికీ కాశ్మీర్ రంగ సర్వసేనాని మేజర్ జనరల్ చౌధురి ఉత్తరువు పంపాడు. సైనికులకు వరసగా ఒకరి తరువాత ఒకరికి ఎదిరోజులు సెలవుయిచ్చి వారిని శ్రీనగర్‌కు పంపవలసిందిగాకూడా సేనానులను మేజర్ జనరల్ తిమ్మయ్య ఆదేశించాడు.

కాశ్మీర్‌లోని ఇండియన్ సైనికులకు సౌకర్యాలు

సర్ రామన్

బొంబాయి, డిశెంబర్ 31—

సర్ సి. వి. రామన్ త్వరలో వటూముల్ సంస్థ ధర్మకర్తల ఆహ్వానంపై అమెరికాలో పర్యటనచేసి, అక్కడ వివిధ విశ్వవిద్యాలయాలలో ఉపన్యసించనున్నారు.

తుపాకి కాల్పులకు పశ్చిమ బెంగాల్ మంత్రి దుర్మరణం: తానే కాల్చుకొన్నట్టు సేవకుని మరణ వాఙ్మూలం?

కలకత్తా, జనవరి 1—

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో ఎక్సైజ్‌శాఖామంత్రి శ్రీ మోహినీ మోహన్ బర్మన్, నిన్న కలకత్తాలోని తన ఫోటోహోలో "తుపాకిగుండు" దెబ్బలకు రక్తం స్రవించిపోతూ వుండగా, స్పృహతప్పి పడివుండగా చూచి, వెంటనే వైద్యకళాశాల ఆస్పత్రికి చేర్చారు. ఆయన నేటి ఉదయం ఆస్పత్రిలో మరణించాడు.

శ్రీ బర్మన్ నిన్న నిద్రపోయిన తరువాత రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో ఆయనకు తుపాకి గుళ్ళదెబ్బలు తగిలాయని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఆయనకు రెండు గాయాలు పొట్టమీద, ఒక గాయం తొడమీద తగిలినట్లు తెలుస్తున్నది.

ఆయన స్వంత నౌకరును పోలీసులు అరెస్టు ...

శ్రీ బర్మన్ గౌరవార్థం జనవరి మూడవ తేదీని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేయబడతాయి. అంతవరకు ప్రభుత్వ భవనాలపై పతాకాలన్నీ సగంవరకు దించివేయబడగలవు.

జీవిత విశేషాలు

సేనకుడే హంతకుడా?

మంత్రి బర్మన్ మృతి

"ఇండియాను సంపత్సమృద్ధం చెయ్యండి"

ఇంజనీర్ల సభలో డాక్టర్ కట్జూ ఉద్బోధ

కలకత్తా డిశెంబర్ 31—

ఇండియాలో ప్రతి ఒక్కరు, నిస్వార్థంగా దేశసేవ చెయ్యడానికి పూనుకోవలసి వున్నదని, పశ్చిమ బెంగాలు గవర్నర్ డాక్టర్ కైలాసనాథ్ కట్జూ, ఇండియా ఇంజనీర్ల సంఘం వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఇంజనీర్లందరికి విజ్ఞప్తి చేశాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఇండియా తమ బీదదేశం. ఇక్కడి ప్రజలందరూ ఆకటికి మాడుతున్నారు. అందువల్ల ఇండియాలో ప్రాజెక్టుల నిర్మాణంకోసం తమకు అప్పగించబడ్డ ప్రతిపైన నద్వినియోగం చెయ్యేటట్టు ఇంజనీర్లు సాంకేతిక నిపుణులు శ్రద్ధతో పాటుపడవలసివున్నది.

మన మందరకు ప్రేమాస్పదమైన మన మాతృదేశం సర్వసంపదలతో విలసిల్లేటట్లు చెయ్యడానికి కేవలం తమ సాంకేతిక, వైజ్ఞానిక ప్రతిభను వినియోగించడమే కాకుండా, ఆర్థికంగా హాయుగా జాగరూకతతో వ్యవహరించవలసి వున్నదని డాక్టర్ కట్జూ హెచ్చరించాడు.

నూతన సంవత్సర అభినందనలు

ఇకమీదట జనవరి ఒకటవ తేదీని పంప నవసరంలేదని ప్రభుత్వం సర్క్యులర్

ఇండోర్‌లో ప్రశాంతి

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక
1949 జనవరి 2, ఆదివారం

అక్రమం, అన్యాయం

"కృషే ఫలే" అని లోకోక్తి.

కాని, కష్టం ఒకరిది భాగా ఫలితం మరొకరిది కావడమే హెచ్చుగా కానవస్తుంటుంది. ఇందుకు మూలకారణం,—మన ఆర్థిక వ్యవస్థే.

ప్రస్తుతపు ఆర్థిక వ్యవస్థ మొదలంట మార్పు చెందనంతవరకు కష్టం చేసేవారొకరైతే, దాని ఫలితాలను భోగించేవారు మరొకరుకాక తప్పదు. కాని, ప్రస్తుతపు ఆర్థిక వ్యవస్థలోనైనా ఇప్పుడు జరుగుతున్నంత అన్యాయం జరగవలసిన పనిలేదు.

ఉదాహరణకు, కొత్త ధాన్యం కొనుగోలులో కొందరు మిల్లర్లు రైతులకు చేస్తున్న అన్యాయం ఆర్థిక వ్యవస్థలోని లోపంవల్ల జరుగుతున్నట్టిది కాదు; కేవలం దురాశ వల్ల—దుర్నీతి వల్ల—జరుగుతున్నట్టిదే.

ధాన్యానికి ప్రభుత్వం ఒక ధరను నిర్ణయించింది. ఆ ధరను రైతులకు ముట్టజెప్పడం న్యాయం, ధర్మం. కాని, ఆ పని బహుఅరుదుగా జరుగుతున్నదట. బస్తాకు రూపాయి, రెండు రూపాయల చొప్పున ధర కోసివెయ్యబడుతున్నదట. ఇంతే కాదు. బస్తాకు అయిదు మొదలు పది సేర్లు పౌనుల వరకు పెచ్చు తూచుకొనబడుతున్నదట.

బియ్యానికి ప్రభుత్వం నిర్ణయించిన కిమ్మత్తును మిల్లర్లు గోల్మాల గొట్టి పుచ్చుకొనక మానరు. వారిలో కొందరు ప్రభుత్వం నిర్ణయించిన మేరను మించిపోగలరని గతానుభవాన్ని బట్టి చెప్పవచ్చు కూడా. అందువల్ల ఈ ధాన్యానికి నిర్ణయించబడిన ధరను రైతుల కివ్వక పోవడం దురాశ కాకపోతే మరేమిటి? దుర్నీతి కాకపోతే మరేమిటి?

రైతులలో నూటికి 80 వంతుల మంది సన్నకారు వారే; గీసి గీసి సంసారం జరుపుకోవలసి వస్తుంది. మొదటి కిస్తీ కట్టలేదేమని మున్సబు, కరణాలు కబురు చేసేసరికి చేతిలో ఎర్రటిఏగాణీ వుండదు. అప్పో, సప్పో చేసి, ఆపద గడుపుకుందామంటే, పేదా బిక్కీకి అప్పు పుట్టడం మాటలా? అంచేత ఏదో కాదికి కళ్లంలో పంటను కళ్లంలోనే తెగనమ్ముకొనక తప్పదు. డబ్బుగల మహారాజులు మరికొంత డబ్బు చేసుకోడానికి ఇదే సందు. పదివేల రూపాయలు చేత పుచ్చుకుంటారు; యాభై వేల రూపాయలకు బేరాలు పుచ్చుకుంటారు; ధాన్యాన్ని గతిసెలకు తోలిస్తారు; ఏ బ్యాంకికో వాటికో లోన్ చేస్తారు; షేడాది గిర్రున తిరిగి రాకముందే అద్దెలు పోను, వడ్డీలు పోను, తరుగులు పోను, పెట్టుబడిగా పెట్టిన రూపాయి పదహారణాలు రూపాయి పావలా, రూపాయిన్నర అయిపోతుంది. రెక్కల కష్టం తమది కాకపోయినా, ఈ విధంగా శ్రీమంతులైనవారు గ్రామానికి ఒకరిద్దరైనా కనబడతారు.

వీలైనంత తక్కువ ధరకు కొనడం, వీలైనంత ఎక్కువ ధరకు అమ్మడం—ప్రస్తుత ఆర్థిక వ్యవస్థకు ఇదే ప్రాతిపదిక. అందువల్ల ధాన్యాన్ని తక్కువ ధరకు కొనడం, దాన్ని నిల్వ చెయ్యడం, ఎక్కువ ధరకు అమ్ముకొనడం— ఇది మామూలు పరిస్థితులలో తప్పుకాదు.

కాని, బియ్యాన్ని ఎక్కడ తక్కువ ధరకు అమ్మితే అక్కడ కొనుక్కోడానికి ఇప్పుడు వీలులేదు. అందుకు కంట్రోల్ అడ్డం వస్తుంది. అయినప్పుడు ధాన్యం కొనుబడికూడా కంట్రోల్ ధరకే జరిగేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?

కంట్రోల్ ధరకంటె తక్కువకు ధాన్యం బేరం చేస్తున్నవారిపై తగు తీవ్రచర్యలను జరపడం ప్రభుత్వ ధర్మం. ఇందుకు వారు సన్నద్ధంగా లేకపోతే, కనీసం సన్నకారు రైతులకు కిస్తీ చెల్లింపుకు పంటను తెగనమ్ముకోవలసిన కక్కుర్తి రాకుండా, తక్కువ వడ్డీపై, ప్రాణం విసిగేవరకు కచ్చేరీలచుట్టూ తిరగవలసిన పని లేకుండా, అప్పులను పెట్టాలి. లేదా, బొంబాయి రాష్ట్రంలోవలె తామే స్వయంగా పంటనంతటిని కొని వేయాలి.

లేకపోతే, కంట్రోల్స్‌పట్ల గౌరవం చచ్చిపోతుంది. ధాన్యంధరలో జరిగిన హెచ్చింపువల్ల రైతులు లాభం పొందడానికి మారుగా, మధ్య బేరగాళ్లు మీటవేసి పోతారు. అధికాహారోత్పత్తి అపహాస్యం పాలౌతుంది.

ఒరిస్సాలో పాఠశాలల నిర్వహణ

ఇకమీద ప్రభుత్వమే జరుపగలదట

కటక్, డిశెంబర్ 30— ఒరిస్సా రాష్ట్రంలోవున్న పాఠశాలలన్నింటినీ ప్రాథమిక పాఠశాలలతో సహా— ఇకమీద ప్రభుత్వమే నిర్వహిస్తుందనీ, ఉపాధ్యాయులు ప్రభుత్వంనుంచే జీతాలు పుచ్చుకోవలసివుంటుందనీ, జిల్లా బోర్డులు, యూనియన్ బోర్డులు మున్నగు స్థానిక సంస్థలకు పాఠశాలల నిర్వహణ బాధ్యతను వదలిపెట్టడమనే ప్రశ్నే ఉదయించదని ప్రకటన చేయబడింది. ప్రభుత్వోద్యోగులకు ఇస్తున్న కరువుభత్తెం లెక్కలుకట్టిన తర్వాతనే ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుల ప్రస్తుత వేతనాలను ప్రభుత్వం నిర్ణయించిందని ఆ ప్రకటనలో వివరించబడ్డది.

పశ్చిమ బెంగాల్‌లో పోలీసు కాల్పుల ఫలితంగా ముగ్గురి మరణం

కలకత్తా, డిశెంబర్ 31— ఇరవైనాలుగు పరగణాలలోని కాకదీప్ పోలీసు స్టేషన్ ప్రాంతంలో ఒక ఖైదీ వెంట కావలిగా వెళుతున్న పోలీసులు ప్రజలపై చిన్న తుపాకి కాల్పులు సాగించినప్పుడు ముగ్గురు మరణించారని, అనేకమంది గాయపడ్డారని తెలుస్తున్నది.

పోలీసులు పశ్చిమ బెంగాల్ ప్రజా శాంతి రక్షణ చట్టంక్రింద ఒక కమ్యూనిస్టును అరెస్టుచేసి తీసుకువెళుతుండగా, బల్లెములు, ఈటెలు, విల్లు, బాణాలు, లాఠీలు, ఇతర ఆయుధ విశేషాలను చేత ధరించిన ప్రజలు ఈ పోలీసులపైబడి ఖైదీని విడిపించుకొని పారిపోయారని తెలుస్తున్నది.

ఈ సమాచారం చేరగానే జిల్లా ఉద్యోగులందరూ ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళి, పరిస్థితిని అదుపులోకి తీసుకవచ్చారు. ఈ సందర్భంలో అనేకమంది పోలీసులు గాయపడ్డారని తెలుస్తున్నది.

ఇరవైనాలుగు పరగణాలలోని బ్లోంగన్‌లో రెండు కాంగ్రెస్ వర్గాలమధ్య సంఘర్షణ జరిగిందని, అనేకమంది గాయపడ్డారని తెలుస్తున్నది. ఇది జరిగిన వెంటనే ప్రభుత్వం ఈ ప్రాంతంలో 144 సెక్షన్‌ను అమలుపరచింది.

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రాథమిక సమావేశం

అలహాబాదు, జనవరి 1— ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 36 వ వార్షిక మహాసభ సందర్భంలో ప్రాథమిక సమావేశం నేడు ఇక్కడ జరిగింది. మహాసభలో పండిట్ నెహ్రూ జనవరి 3 వ తేదీని ప్రారంభోపన్యాసం చేస్తారు. ఈ మహాసభలో పాల్గొనడానికి పలువురు ప్రతినిధులు ఇదివరకే అలహాబాదు చేరుకున్నారు.

ఇక్కడ నేడు జరిగిన నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్స్ సమావేశానికి శ్రీమతి సరోజిని నాయుడు (యు. పి. గవర్నర్) అధ్యక్షత వహించారు.

తాజావార్తలు

నాన్‌కింగ్, జనవరి 1— చైనా నిర్మాత డాక్టర్ సన్ యట్ సేన్ సమాధిని నూతన సంవత్సరం సందర్భాన దర్శించి తిరిగివచ్చినపిదప తన మంత్రులను, సీనియర్ ప్రభుత్వోద్యోగులను తన భవనానికి పిలిపించి, అంతర్యుద్ధంలో గెలుపులనునే విశ్వాసాన్ని తిరిగి పెంపొందించుకోవలసిందని జనరలిజమో చాంగ్ కై-షేక్ నేడు ఒక విజ్ఞాపన చేశారు.

"ఇండియాను సర్వస్వతంత్ర రాజ్యంగా ప్రకటించాలి"

లండన్ సభలో శ్రీ శరత్‌బోస్ సూచన

లండన్, జనవరి 1— ప్రస్తుతం లండన్‌కు వచ్చిన శ్రీ శరత్‌చంద్రబోస్ నిన్న రాత్రి ఇండియా విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఇండియా సర్వస్వతంత్ర్య రిపబ్లికగా ప్రకటింపబడవలసి వున్నదని, పశ్చిమ యూరోపు రాజ్యాల కూటమితో కాని, సామ్రాజ్య రక్షణ కలాపాలతో కాని, ఇండియా కేమీ సంబంధం లేదని ప్రకటించాడు.

కార్మిక కర్షకులతో వర్గ రహితమైన నవసమాజాన్ని నిర్మించడానికి తగు పునాదులు వెయ్యడానికి ఇండియాకు భావనా పటిమ కార్యవ్యగ్రత గల యువకులు కావలసివున్నారని శ్రీ శరత్ చంద్రబోస్ అన్నాడు.

ప్రస్తుతంలో ఆరోగ్య రక్షణకోసం యూరోపు దేశాలలో పర్యటన చేస్తున్న శ్రీ శరత్‌చంద్రబోస్ ఇంకా ఇలా అన్నాడు:

...

ఐ. సి. యస్. ఉద్యోగుల పాలనలోలేని ప్రభుత్వ శాఖ ఒక్కటైనా లేదు.

ప్రస్తుతంలో ఇండియాను పరిపాలిస్తున్న వారు బ్రిటిష్ కామన్వెల్తులో వుండకుండా వ్యవసాయాన్నికాని, మరే ఇతర పరిశ్రమలనుకాని అభివృద్ధి చెయ్యడంచేత లేకపోతే, వారు ఆసంగతిని ఇండియా ప్రజలకు స్పష్టంగా చెప్పివేయడం ఎంతో మంచిది.

తన నాయకత్వాన పనిచేస్తున్న ఇండియన్ సోషలిస్టు పార్టీకి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వానవున్న ఇండియన్ సోషలిస్టు పార్టీకి కార్యక్రమంలో భేదం ఏమీ లేకపోయినా, దృక్పథంలో మాత్రం తేడావున్నదని ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ శ్రీ శరత్ చంద్రబోస్ వివరించారు. ఇండియాలో అతివాదులందరిని సమైక్యం చెయ్యడానికి జరుగుతున్న కృషిలో కమ్యూనిస్టులనుకూడా చేర్చుకున్నారా? అని ప్రశ్నించగా "ఇంకాలేదు" అని శ్రీ బోస్ జవాబిచ్చాడు.

రష్యా రాజకీయాలలో జోక్యం కలిగించుకోవడం తన అభిమతం కాకపోయినా ఇటీవలి సంవత్సరాలలో రష్యన్లు ఇతర యూరోపు రాజ్యాలన్నింటికన్న తమ దేశాన్ని మిన్నగా అభివృద్ధిచేశారన్న మాట నిజమెకాదా? అని శ్రీ శరత్ చంద్రబోస్ తన ఉపన్యాసంలో ప్రశ్నించాడు.

బ్రిటన్‌తో ఇండియా తెగతెంపులు

తక్షణమే చేసుకోవాలని అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ తీర్మానం

కలకత్తా, డిశెంబర్ 31— భారత రాజకీయాలలో ఫార్వర్డ్ బ్లాక్ వైఖరిని వివరిస్తూ ప్రస్తుతం ఇక్కడ జరుగుతూవున్న అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ సమావేశంలో నిన్న ఒక తీర్మానం ఆమోదించబడింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఇండియాలో ధనికుల శ్రేయస్సుకోసమే పాటుపడుతున్నందున వచ్చే సోషలిస్టు విప్లవంలో పీడిత ప్రజానీకానికి ఫార్వర్డ్ బ్లాక్ నాయకత్వం వహించవలసి వున్నదని ఆ తీర్మానంలో వివరించబడింది.

ఆ తీర్మానంలో ఇంకా ఇలా వున్నది:

"బ్రిటిష్ కామన్వెల్తుతో ఎలాంటి సంబంధం లేని సర్వస్వతంత్ర భారత దేశమే మా ప్రధానాశయం. ఆంగ్లో-అమెరికన్ కూటమి, సోవియట్ వర్గాలమధ్య జరుగుతున్న సంఘర్షణలో ఇండియా సంపూర్ణంగా తటస్థంగా వుండాలి."

"ఇండియన్ యూనియన్ సుముగరత, స్వాతంత్ర్యానికి ముప్పువచ్చే అన్ని సమస్యల పరిష్కారం సందర్భంలోను యూనియన్ ప్రభుత్వంతో ఫార్వర్డ్‌బ్లాక్ మనస్ఫూర్తిగా సహకరించగలదు. కాశ్మీర్‌లో అభివృద్ధి నిరోధక శక్తులైన ముండగింపులను ఎదిరించి పోరాడడంలో ఇండియా ప్రభుత్వం కృషికి ఫార్వర్డ్‌బ్లాక్ పూర్తిగా తోడ్పడగలదు."

ఇండియా ప్రజానీకంపట్ల తమకు సంపూర్ణ ...

"హైదరాబాద్ యావద్భారతానికీ ధాన్యాగారం"

వ్యవసాయ మహాసభలో నిపుణుల ఉద్ఘాటన

హైదరాబాద్, డిశెంబర్ 31— హైదరాబాద్ సంస్థానంలోని సాధనసంపత్తిని సద్వినియోగపరిచే సంస్థానం యావద్భారతానికి ధాన్యాగారం కాదగినంత అవకాశంకలదని ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న అఖిలభారత వ్యవసాయార్థిక మహాసభలో పలువురు నిపుణులు ఉద్ఘాటించారు.

సంస్థానం నదులతోను, కాలువలతోను, సెలయేళ్ళతోను జలప్రపూర్ణమై వున్నదని, రకరకాల భూములుకూడా కలదుకాబట్టి, వివిధ-ధాన్యాలు పండగలవని వారు అన్నారు.

ఇంతవరకు వున్న ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సును గురించి ఆలోచించక, వ్యవసాయాభివృద్ధికి పాటుపడనందువల్లనే ప్రజలు అన్నివిధాల వెనుకబడి వున్నారని, నిజానికి సంస్థానంలో వున్న భూమిలో చాలావంతు సాగుబడి క్రిందికే రాలేదని, దానికోసం లోగడ సామాన్య ప్రయత్నమున్నా జరగలేదని వారు తమ భావాలు ప్రకటించారు.

హైదరాబాద్ సంస్థానం నేడు ఇండియన్ యూనియన్‌తో అభిన్నభాగమైంది గనుక సంస్థాన వ్యవసాయాభివృద్ధి నిమిత్తం తగు పరిశీలనలు జరపడానికి ఇండియా ప్రభుత్వం నిపుణుల సంఘాన్ని నియమించాలని వారు సూచించారు.

సర్ నానావతీకి అధ్యక్షపదవి

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నేటి ఉదయం జరిగిన వ్యవసాయార్థిక మహాసభ సర్వసభ్య సమావేశంలో సర్ మనిలాల్ నానావతీ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

మరుసటి వార్షిక మహాసభ మద్రాసులో జరపడానికి కూడా తీర్మానించబడ్డది.

ఇండొనీసియాపట్ల నిజాం ప్రజల సానుభూతి

హైదరాబాద్, డిశెంబర్ 31— హైదరాబాద్ విద్యార్థి కాంగ్రెస్ అధ్వర్యం క్రింద ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన బహిరంగసభలో ఇండొనీసియా ప్రజానీకంపట్ల సానుభూతి ప్రకటిస్తూ, డచ్ సామ్రాజ్యవాదుల పశువర్తనలను ఖండిస్తూ తీర్మానించారు.

విశ్వవిద్యాలయోపాధ్యాయుడు నవాబ్ అలీయావర్ జంగ్ బహిరంగసభకు అధ్యక్షత వహించాడు. ఇండొనీసియా సమస్య మిత్రరాజ్యసమితికి అగ్నిపరీక్ష వంటిదని, డచ్చివారి దురాక్రమణ ఇండియా ప్రజల హృదయాలనే కాక, ప్రపంచాన్నే కలచివేసిందని, ఇటీవలనే స్వాతంత్ర్యాన్ని సంపాదించిన భారతదేశానికి ఇండొనీసియా ప్రజలపట్ల ప్రత్యేకాదరాభిమానాలుండడం సహజమేనని నవాబ్ అలీయావర్ జంగ్ ప్రసంగించాడు.

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రసంగిస్తూ, ప్రస్తుత పరిస్థితిలో ఒక దేశం మరొకదేశాన్ని కలకాలమూ అణచిపెట్టి వుంచజాలదని అన్నారు.

"ఇండొనీసియామంచి వైపొలగండి" అనే విద్యార్థుల నినాదాలతో సభ సమాప్తమైంది.

స్టేట్ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వ ప్రచారం

హైదరాబాద్, జనవరి 1— హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో నేటినుంచి కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వప్రచారాన్ని ప్రారంభించింది.

హైదరాబాద్ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే ప్రారంభోత్సవం జరిపారు.

నాలుగైదు లక్షల సభ్యత్వపు దరఖాస్తులు ముద్రించారనీ, వాటిని జిల్లాలకు పంపారని తెలుస్తున్నది.

సౌరాష్ట్రంలో జునాగఢ్ లీనీకరణ

సంస్థానాధీశులచే ఒడంబడికపై సంతకం

జామ్‌నగర్, డిశెంబర్ 31— జునాగఢ్, మనవదార్, మంగ్రోల్, బాంట్వా, బాబరియావాడ్, సర్దార్‌గఢ్ సంస్థానాలు సౌరాష్ట్ర యూనియన్‌లో లీనంకావాలని సౌరాష్ట్ర రాజ్యాంగపరిషత్సభ్యులుగా వున్న పై సంస్థానాల ప్రజాప్రతినిధులు చేసిన సిఫార్సులను నేడు శ్రీ వి. పి. మీనన్ సమక్షంలో సమావేశమైన సంస్థానాధీశులు అంగీకరించారు.

సంస్థానాధీశుల సమావేశానికి సౌరాష్ట్ర రాజప్రముఖుడు నవనగర్ జాం సాహెబ్ అధ్యక్షత వహించాడు. సౌరాష్ట్ర యూనియన్‌లో ఈ సంస్థానాలు చేరాలని సౌరాష్ట్ర రాజ్యాంగ సభ నిర్మించే రాజ్యాంగం యూనియన్ అంతటా సమానంగా వర్తింపజేయడానికి సంస్థానాధీశులు అంగీకరించారు.

రాజప్రముఖ్ శ్రీ వి. పి. మీనన్ ప్రసంగిం...

ఆదాయపుపన్ను లెక్కలు

తాత్కాలిక నిర్ణయాలకు అవకాశం

ఇన్‌ఫ్లేషన్ ప్రమాద నివారణకు మరొక ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, డిశెంబరు 31— ఆదాయం పట్టికలను పంపించిన ప్రతి ఒక్కరి దగ్గర, వారు తెలియజేసిన ఆదాయాన్ని బట్టి అధికారులు ముందుగా ఆదాయపు పన్ను వసూలు చేయడానికి వీలుగా ఇండియా గవర్నర్ జనరల్ నేడొక ఆర్డినెన్సును జారీచేశాడని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖవారు ప్రకటన చేశారు. అయితే సరియైన ఆదాయం తేల్చిన తరువాత రావలసిన మొత్తాలను తరువాత వసూలు చేయడానికి భంగంకలగని విధంగా ఇన్‌కంటాక్సు ఆఫీసర్లు లెక్కలు తయారు చేయవలసి వుంటుంది. ఇన్‌ఫ్లేషన్ ప్రమాద నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఇదికూడా ఒకటని ప్రకటన జరిగింది.

ప్రథమంగా తెలియజేసిన పద్ధులలోని వసూవారం ప్రకారం, దానిలోవున్న బాకీల మొత్తాను మినహాయించి తాత్కాలికంగా చెల్లించవలసిన ఆదాయపుపన్ను మొత్తాన్ని నిర్ణయించడం జరుగుతుందని కూడా ఆ ప్రకటనలోవుంది.

ఈ పద్ధతివలన, ఆదాయంపన్ను చట్టంలోని 18 (ఎ) సెక్షన్‌ప్రకారం అడ్వాన్సుగా చెల్లించే మొత్తాలపై వడ్డీ, తాత్కాలిక మొత్తం నిర్ణయించిన తేదీ తరువాత రద్దు అవుతుంది. 18 (ఎ) సెక్షన్‌ప్రకారం కొద్ది మొత్తాలు ఇచ్చినవారు కూడా తమ పూచీలేకుండా చూసుకోడానికి ఈ ఆర్డినెన్సు అవకాశం కలగజేస్తుంది.

ఆదాయపు పట్టిక తయారుకానిదే, అసలు చెల్లించవలసిన ఆదాయపుపన్ను నిర్ణయించడం కష్టం గనక, ఇకనుంచి చట్టంలో పేర్కొనబడిన తేదీలనాటికి ఆదాయవ్యయ పట్టికలు తప్పక అందజేయాలన్న షెడ్యూల్‌లను అధికారులు తప్పకుండా ఇక అమలు జరుపుతారని అనుకుంటున్నారు.

ఇదివరకు సంపాదించిన మొత్తాలనుబట్టి ఆదాయపట్టిక తయారుచేయడం జరుగుతుంది గనక, దానినిబట్టి ఆదాయపుపన్ను నిర్ణయిస్తారు గనక, దాన్ని చెల్లించడానికి వారంరోజుల వ్యవధి మాత్రమే ఇస్తారని ఇదివరకు తాత్కాలిక ఆదాయపు పట్టికలు పంపించినవారు చెల్లించవలసిన ఆదాయపు పన్నుల మొత్తాలు చెల్లించవలసి వున్నవారు, వెంటనే తగిన ఏర్పాట్లు చేసుకోగలరని తెలుస్తున్నది. (ఏ. పి. ఐ)

ఇండియా ఆహారపరిస్థితి

క్లిష్టదశ దాటిందని

డైరెక్టర్-జనరల్ ప్రకటన

మద్రాసు, జనవరి 1— "ఇండియాకు ఆహార క్లిష్టత తొలగింది. దేశంలోని అనేక ప్రాంతాలలో ఖరీఫ్ పంటలు మామూలు జరిగింది గనుక, ఆహారానికి కటకట పడవలసిన అవసరం వుండదు." అని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డైరెక్టర్-జనరల్ పదవినుంచి విరమించి నేటి సాయంకాలం మద్రాసు వచ్చిన శ్రీ వి. పి. కరుణాకర మీనన్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. శ్రీ మీనన్ ఇకమీద మద్రాసు ప్రాంతీయ ఆహార కమీషనర్ ఉద్యోగాన్ని నిర్వహిస్తారు. చెన్నరాష్ట్ర ఆహారపరిస్థితిని పరిశీలించడానికిగాను శ్రీ మీనన్ త్వరలోనే పర్యటన ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

చెన్నరాష్ట్రంలో ఇప్పుడు ఇస్తున్న పదిఔన్సుల రేషన్‌ను పన్నెండు ఔన్సులకు పెంచడానికి వీలుగా 1949 లో పదకొండులక్షల ఆహార ధాన్యాలు కేటాయించాలని మద్రాసు ప్రభుత్వం ఢిల్లీని కోరింది. ఈ విషయాన్ని ఇంకా కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వివిధ రాష్ట్రాలకు కేటాయించబడు ధాన్యాలకోటాలను గురించి రెండుమూడు వారాలలో ప్రకటన జరగవచ్చునని అధికారవర్గాలు భావిస్తున్నవి.

దీన్ని గురించి శ్రీ మీనన్ ఇలా అన్నారు:— "ఇండియాకు దిగుమతి జరుగు ఆహారధాన్యాల కోటా మొత్తం ఇంకా తేలలేదు గనక మద్రాసుకు ఎంత కేటాయిస్తారన్న విషయం ముందుగా చెప్పడం చాలా కష్టం కాగా వెనుకటివలెనే ఇప్పుడుకూడా రావచ్చు. సంస్థాన ప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం సహాయం చేస్తుంది."

ఇంక ఆహార ఉద్యాన కంట్రోల్‌ను గురించి ఇంతవరకు జరిగిన పరిణామాల పరిశీలనకు జూన్, జూలై నెలలో మంత్రుల సమావేశంలో ఎన్నారోజున జరగవచ్చునని కూడా చెప్పారు.

రైల్వే కార్మికులకు సౌకర్యాల తగ్గింపు

నిరసనగా చెన్నపురిలో రెండుగంటలసేపు సమ్మె

వార్తావాహిని

తూర్పు-పశ్చిమ బెంగాలు ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశం జనవరి ఏడవతేదీన ఢాకాలో జరుగుతుందని ఢాకావార్త. జనవరి 15 వ తేదీలోగానే రెండు రాష్ట్రాలలోను మైనారిటీ బోర్డుల నిర్మాణం, సలహా సంఘాలు, మొదలగువాని నిర్మాణాన్నిగురించి సంప్రతింపులు జరుగుతవి.

• • •

కలకత్తాలో పాకిస్థాన్ ప్రభుత్వ కార్యాలయం జనవరి 31 వ తేదీనుంచి పనిచేస్తుందని ఇండియాలోని పాకిస్థాన్ డిప్యూటీ హైకమీషనర్ కలకత్తానుంచి ప్రకటించాడు.

• • •

కాశ్మీర్‌లో ఈ మధ్యవచ్చిన వరదలలో నష్టపడిన వారి సహాయార్థం రు. 3 30,000 జమ్ము-కాశ్మీర్ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీనగర్ వార్త.

• • •

నాగపూర్‌లోని ఎంప్రెస్ మిల్లు కార్మికులు— యజమానుల మధ్య ఇప్పట్లో రాజీకుదరడానికి అవకాశంలేదని నాగపూర్ వార్త.

నూతన సంవత్సరం బిరుదులు

లండన్, జనవరి 1— ఇదివరకు ఇండియాలో పంజాబ్, యు. పి. ల గవర్నర్‌గా పనిచేసిన బారన్ హైలీ వార్డితాను ప్రివీ కౌన్సిలు సభ్యుడుగా నియమించారు.

అంతర్జాతీయ ఆహార సంఘానికి డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన సర్ జాన్ బోయిడ్ ఆర్‌కు బారన్ బిరుదు యివ్వబడింది.

నూతన సంవత్సరం బిరుదావళి సందర్భంగా కొందరు ఇండియన్ పోలీసు ఆఫీసర్లకు "కింగ్స్ పోలీస్ మెడల్స్" యివ్వబడ్డాయి.

భారత రాజ్యాంగ చట్టానికి సవరణ

న్యూఢిల్లీ, జనవరి 1— 1935 వ సంవత్సరపు భారత ప్రభుత్వ చట్టాన్ని సవరించే నిమిత్తం సర్దార్ వల్లభాయి పటేల్ ఇటీవల ప్రవేశపెట్టిన బిల్లును రాజ్యాంగ పరిషత్తు జనవరి ఆరువ తేదీన చర్చిస్తుంది.

1 వ పేజి తరువాయి

ఆగ్నేయ ఆసియా గోని బ్రిటిష్ కమిషనర్-జనరల్ మిస్టర్ మాల్కొమ్ మెక్డొనాల్డ్ అధ్యక్షతక్రింద జరగాలని "స్పెక్టేటర్" పత్రిక నేటిరాత్రి సూచించింది.

ఈ పత్రిక ఇంకా యిలా వ్రాసింది:

"ఉభయపక్షాల మధ్య మళ్లీ కొత్తగా సంప్రతింపులు ప్రారంభంకావాలి. లింగాడ్జటి ఒడంబడికను రూపొందించిన సందర్భంలో లార్డ్ కిల్లర్న్ అధ్యక్షత్వం వహించినట్లు, ప్రతి పక్షం సంప్రతింపులు ఒక నిష్పాక్షికదృష్టిగల ప్రముఖుని అధ్యక్షతక్రింద జరగాలి. (ఇండొనీసియాలో యుద్ధానికి పూర్తిగా స్వస్తిచెప్పింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియాను సంస్థాపించే ఉద్దేశ్యంతో 1947, మార్చి లో లింగాడ్జటి ఒడంబడిక రూపొందించబడింది) ప్రస్తుతం జరగవలసిన సంభాషణలకు ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమిషనర్—జనరల్ మిస్టర్ మాల్కొమ్ మెక్డొనాల్డ్ అధ్యక్షత వహిస్తే బాగుంటుంది.

"ఏమైనా, డచ్‌వారు నిర్బంధంలో వుంచిన ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని భద్రతాసంఘం కచ్చితంగా ఆదేశించవలసివున్నది."

"మాంచెస్టర్ గార్డియన్" మున్నగు అనేకపత్రికలు తమ ప్రధానసంపాదకీయాలలో ఇండొనీసియా సమస్యపై ఇటీవల భద్రతాసంఘంలో జరిగిన చర్చలతోపాటు ఆ సంస్థ పేరుప్రతిష్ఠలకు భంగకరమైన కళంకం మాపివేస్తున్నదని ఆక్షేపించాయి.

ప్రపంచ నాయకత్వం క్రమక్రమంగా ఇండియా పాకిస్థాన్, అంత మున్నగు ఆసియా రాజ్యాల చేతులలోకి పోతున్నదని కూడా "న్యూస్ క్రానికల్" హెచ్చరించింది.

డచ్ నౌకలపై ఆస్ట్రేలియా రేవుకార్మికుల బహిష్కారం

యుద్ధ విరమణ ప్రకటన దృష్ట్యా కొంత సడలించడానికి నిశ్చయం

సిడ్నీ, డిశెంబర్ 31— నేటి అర్ధరాత్రితో జావాలో యుద్ధాన్ని విరమించడానికి నెదర్లాండ్స్ ప్రభుత్వం నిశ్చయించిందని ...

ఇండొనేసియాలో ...

బొంబాయి బహిరంగ సభలో ఖండన

"అమెరికాలో సైనిక నియంతృత్వం"

రక్షణశాఖా మంత్రి ప్రతిపాదనలపై హెన్రీవాలెస్ విమర్శ

న్యూయార్కు, డిశెంబర్ 31—

అమెరికన్ రక్షణశాఖా మంత్రి జేమ్సు ఫారెస్టాల్ నిన్న ప్రకటించిన నివేదికలో అమెరికా రక్షణ సన్నాహాలను గురించి ఈ క్రింది విషయాలు బహిరంగం చెయ్యబడ్డాయి:

"ప్రపంచంలో ఏ ప్రాంతంలో వున్నప్పటికీ శత్రువులపై ధ్వనికంటె వేగంగా వెళ్ళగల బాంబులను ప్రయోగించడానికి వీలుగా, భూమి ఆకర్షణ శక్తికి దూరంగా ఆకాశంలో చిన్నచిన్న గోళాలను ఏర్పాటు చెయ్యడానికి ప్లానులు తయారు చెయ్యబడ్డాయి. ఈ గోళాలు అమెరికన్ సైన్యాలకు రక్షణ దుర్గాలుగా వుండగలవు.

ఫారెస్టాల్ తన నివేదికలో చేసిన ప్రతిపాదనపై హెన్రీవాలెస్ నేడు వ్యాఖ్యానంచేస్తూ యిలా అన్నాడు:

"అమెరికాలో సైనిక నియంతృత్వ స్థాపనకు ఈ ప్రతిపాదనలు ఉపకరించగలవు."

అమెరికన్ పౌరస్వత్వాల్ని ఇవి ప్రతిపాదనలు తగ్గించగలవనికూడా విమర్శించాడు.

మలయా ప్రజల స్వాతంత్ర్య పోరాటానికి ఇండియా తోడ్పాటు

సర్దార్ బుధసింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిశెంబర్ 30—

తమ స్వాతంత్ర్య పోరాటంలో ఇండియా తమకు విశేషంగా తోడ్పడగలదని మలయా ప్రజలు ఆశిస్తున్నట్టుగా తాను పండిట్ నెహ్రూకు తెలియజేశానని మలయా భారతీయ కాంగ్రెసు ...

అనుమానితులైన చైనావారిపై కాల్పులు

కార్డినల్ మిండ్ జెంటి అరెస్టులో రష్యాకు జోక్యం?

ఇటాలియన్ పత్రిక ఆరోపణ

రాష్ట్రపతికి పాటియాలా లోకసేవక సభవారి విజ్ఞప్తి

చాంగ్‌కై-షేక్‌ను ఓడించడానికి కమ్యూనిస్టుల దృఢసంకల్పం

యాంగ్సీ వైపుగా విజృంభణకు 650 మైళ్ళ రంగంలో పదిలక్షల మందితో కూడిన సైనికదళాల సంసిద్ధత

పదిరోజులలోపుగానే యాంగ్సీనది ఉత్తరతీరం చేరుకోడానికి ప్రయత్నం

నాన్‌కింగ్, డిశెంబర్ 31—

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వాన్ని పూర్తిగా ఓడించివేసే ఉద్దేశంతో సుమారు పదిలక్షల మంది కమ్యూనిస్టు సైనికులు యాంగ్సీనదికి ఉత్తరంగా 650 మైళ్ల రంగంలో వెనుముట్టడికి నేడు సమాయత్త మౌతున్నారు.

యాంగ్సీనది ఉత్తర తీరాన్ని పదిరోజుల లోపుగా చేరుకోగలమని వీరు విశ్వసిస్తున్నారు కూడా.

ఈ ముట్టడి ఒక తెన్నున పడడానికి ముందే ఒకవేళ చాంగ్‌కై-షేక్ రాజీనామా యిచ్చినప్పటికీ కమ్యూనిస్టులు యుద్ధం విరమించబోరని షాంగ్‌హైలోని అభిజ్ఞ మిలిటరీవర్గాలవారు అంటున్నారు.

విప్లవాన్ని కడకంట కొనసాగించవలసినదిగా చైనీస్ ప్రజలను ఉద్బోధిస్తూ కమ్యూనిస్టు రేడియో బ్రాడ్‌కాస్ట్‌చేసిన ఒక ప్రకటన నేడు శాన్‌ఫ్రాన్సిస్కోలో వినిపించింది.

ఈ ప్రకటన ఇంకా ఈ విధంగా తెలుపుతున్నది:

"మహోద్ధతితో కొనసాగుతున్న విప్లవాన్ని ...

... అని కమ్యూనిస్టులకు సూచిస్తున్నదని ఇక్కడి అధికారవర్గాలవారు అన్నారు.

దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వ విధానమే కొనసాగాలని, సాయుధబలాలు ఇప్పు డున్నపరిస్థితులోనే అట్టేపెట్టబడాలని ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్ పెట్టినషరతులు పరిష్కారాన్ని అసంభవం చెయ్యవచ్చునని వీరు అన్నారు.

మిశ్రమప్రభుత్వం ఏర్పడితే ప్రస్తుత ప్రభుత్వానికి విశేషంగా ప్రాతినిధ్యం వుండాలనికూడా చాంగ్‌కై-షేక్ సూచించినట్లు తోస్తుందనీ, ఈ వైఖరివి చాంగ్‌కై-షేక్ మాట్టుకొనే అవకాశాలు లేకపోలేదనీకూడా వీరు అన్నారు.

చాంగ్‌కై-షేక్ సందేశం

చాంగ్ రాజీనామాచేస్తేనే చైనాకు కొత్త సహాయం

"చాంగ్ రాజీనామాకు అమెరికా సుముఖంకాదు"

వాషింగ్టన్‌వర్గాల నిరాశాభావం

టౌంగూ ప్రాంతంలో 3,000 మంది కమ్యూనిస్టుల శరణాగతి

కమ్యూనిస్టు కార్యదర్శి పలాయనం

రంగూన్, డిశెంబర్ 31—

మధ్య బర్మాలో టౌంగూజిల్లాలో కమ్యూనిస్టులు రవాణాలకోసం ఉపయోగించే 107 ఏనుగులను బర్మా ప్రభుత్వసైనికులు పట్టుకున్నారు. ఇదే రంగంలో 3,000 మంది కమ్యూనిస్టులు శరణాగతి అయినట్లు కూడా పత్రికల వార్తలు తెల్పుతున్నాయి.

టౌంగూ ప్రాంతం కమ్యూనిస్టులకు దుర్గమ స్థానాలలో ఒకటి.

కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి థకిన్ థాన్ థున్ ఇక్కడికి ఉత్తరాన గల ప్యిన్‌మానకు పారిపోయాడనికూడా ఈ వార్తలు తెల్పుతున్నాయి.

శాస్త్రి పరిశోధనలకు ఐసొటోప్స్ వినియోగం

మద్రాస్ శాస్త్రి వేత్తకు శిక్షణ యివ్వడానికి అనుమతి

వాషింగ్టన్, డిశెంబర్ 31—

శాస్త్రీయ పరిశోధనలలో రేడియో యాక్టివ్ ఐసొటోప్సును ఉపయోగించే పద్ధతిగురించి ఒక నెలరోజులు ఓక్‌రిడ్జ్‌లో (టెన్నెస్సీ) శిక్షణ పొందడానికి పరమాణుశక్తి వినియోగం కంట్రోలు సంఘంవారు మద్రాసు రాష్ట్రీయ నివాసి డాక్టర్ పి. ఎస్. కృష్ణన్‌కు డాక్టర్ కే. ఆటర్‌మన్‌కు (బర్మింగ్ హాం యూనివర్సిటీ) అనుమతియిచ్చారు.

ఓక్‌రిడ్జులో కొలదిమంది శాస్త్రవేత్తలకు మాత్రమే ఈ శిక్షణ యివ్వబడగలదనీ, జనవరి 3 వ తేదీనుంచి ప్రారంభం కాగల శిక్షణను విదేశ శాస్త్రవేత్తలలో మొదట కృష్ణన్, ఆటర్‌మన్‌లు పొందగలరనీ కూడా పరమాణుశక్తి కంట్రోలు సంఘంవారు ప్రకటించారు.

న్యూఢిల్లీ, డిశెంబర్ 31—

స్వీడన్‌ను మారకం సౌలభ్యంగల ప్రాంతంగా ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించారు. అందువలన కరెన్సీ సౌలభ్యంగల ఇతర దేశాలనుంచి కొన్ని సరకులను తెప్పించుకుంటున్నట్లే, స్వీడన్ నుంచికూడా సరకులను దిగుమతి చేసుకోడానికి ప్రభుత్వం అనుమతి ఒసగుతుందని ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ మంత్రి కార్యాలయంవారు ప్రకటించారు.

పాలస్తీనా: భద్రతాసంఘం ఉత్తరువుకు యూదుల తిరస్కారం?

నెగెవ్‌రంగంలో తమ భద్రత స్థిరపడేవరకు యుద్ధచర్యలు కొనసాగగలవని సూచన

యుద్ధవిరమణకు మూడు అరబ్ రాజ్యాల సమ్మతి

టెలవీవ్, డిశెంబర్ 31—

దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ రంగంలో నెలకొనివున్న దుస్సహపరిస్థితిని పూర్తిగా తుదముట్టించి, తమ భద్రతను నిరుపద్రవం చేసుకోడానికి అవసరమైన చర్యలను యూదుబలాలు తీసుకోనున్నవని ఒక ఇజ్రాయల్ సైనిక ప్రతినిధి నేడు ఇక్కడ అన్నాడు.

తన భూభాగానికి ఉపద్రవకరమైన పరిస్థితి అదేపనిగా కొనసాగుతూ వుండడంవల్ల, ఎప్పుడు యుద్ధానికి యత్తమైవుండడం విధివిహితమౌతున్నదని ఈ ప్రతినిధి అన్నాడు.

ఈ అధికార ప్రకటననుబట్టి నెగెవ్‌రంగంలో ప్రస్తుతం తామున్న స్థానాలనుంచి యూదుబలాలు కదలబోవని, భద్రతా సంఘం యుద్ధ విరమణకు ఉత్తరువు చేసినప్పటికీ, తమ సేనలను ఉపసంహరించుకొనబోవని తేలుతున్నదని పరిశీలకులు అన్నారు.

యుద్ధ విరమణకు మూడు అరబ్ రాజ్యాల సమ్మతి

చికాగో, డిశెంబర్ 30—

పాలస్తీనాలో యుద్ధం విరమించడానికి మూడు ...

ఇరాక్ ప్రాతికూల్యం

ఇండియాలో ఆస్ట్రేలియన్ హైకమిషనర్

... నియమించబడిన మిస్టర్ హెచ్. రాయ్ గొల్లాన్ గత అక్టోబర్‌లో ఆస్ట్రేలియాకు వెళ్ళి ఆ దేశ ప్రభుత్వంతో సంప్రతింపును సాగించి ఇక్కడికి మరలివచ్చారు. ఆయన జనవరి 17 వ తేదీని న్యూఢిల్లీకి వెళ్లి, తన యోగ్యతాపత్రాలను ఇండియా ప్రభుత్వాధికారులకు అందజేస్తారు.

మార్క్సిజమ్‌పట్ల ఫార్వర్డ్‌బ్లాక్ వైఖరి

కార్యదర్శి వివరణ

పాట్నా, డిశెంబర్ 31—

ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్ట్ వర్గం) కార్యదర్శి మిస్టర్ కె. యన్. జోగేకర్ నేటి సాయంత్రం పత్రికా విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ ఫార్వర్డ్‌బ్లాక్ వైఖరిని యిలా వివరించారు:—

"ఫార్వర్డ్‌బ్లాక్ సోషలిస్టుపార్టీ అనడం విస్పం ...

అండమాన్ - నికోబారి దీవులను గురించి, ఇండియా ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ జనవరి మూడవ తేదీ రాత్రి 9.40 ఆలిండియా రేడియో ఢిల్లీకేంద్రం నుంచి ఉపన్యసిస్తారు.

శాంతికి ప్రపంచం తహతహ

1948 కంటె 1949 శుభప్రదం కాగలదనే ఆశతో అనేక రాజధానీ నగరాలలో ఉగాది ఉత్సవాలు

లండన్, డిశెంబర్ 31—

ఒకవైపున యుద్ధమేఘాలు ఆవరిస్తూవుండగా, సుఖంలేని శాంతి యేర్పడివుండగా, రాజకీయ పరిస్థితులు అగమ్యగోచరమై వుండగా, ...

గ్రీక్ ప్రధాని థెమిస్టోకిల్స్ సొఫౌలిస్ ఉగాది సందేశంలో ఈ క్రింది విధంగా తెల్పారు:

"1948 లో ... పోరాటం సాగించవలసివుంటుంది. కావి, 1949 లోనే మనకు తుది ...

అఖిల ఆసియా సోషలిస్టు మహాసభకు సన్నాహాలు

ఇండియన్ సోషలిస్టుపార్టీ కార్యవర్గ నిర్ణయం

లక్నో, జనవరి 1—

మూడు రోజులనుంచి ఇక్కడ జరుగుతున్న సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం నిన్నటితో సమాప్తమయింది. ఇండొనీసియాపై డచ్‌వారు జరిపిన అక్రమ దండయాత్రను ఖండిస్తూ, ఈ విషయంలో మిత్రరాజ్యసమితి విఫలమై ...

కామన్‌వెల్త్ రాజ్యాల పరస్పర సహకారం

ఇకోధీకం కాగలదని హెర్బర్ట్ ఇవాట్ ఆకాంక్ష

కలకత్తాలో గాంధిజీ స్మారకచిహ్నంగా 'గాంధిహాట్' నిర్మాణం

ఇండియన్ రెడ్‌క్రాస్ కార్యదర్శి మరణం

ప్రమాదవశాత్తు జమ్మురంగంలో

పరమాణుశక్తితో నౌకల ప్రయాణం

అమెరికాలో పరిశోధన

న్యూయార్క్, డిశెంబర్ 30—

పరమాణుశక్తితో నౌకలను నడుపడానికి ఏలగు యంత్రాన్ని నిర్మించి, అది ఎంతవరకు ఫలప్రదం కాగలదో పరిశీలించవలసిందని పరమాణుశక్తి కంట్రోలు సంఘంవారు ఒక కంపెనీకి ఆర్డరు యిచ్చారు.

ఇది ఫలించినట్లయితే నౌకా యుద్ధ నిర్వహణం పూర్తిగా మారిపోగలదు.

పరమాణుశక్తితో నౌకలను నడపడం ఫలప్రదమైనట్లయితే, పెద్ద నౌకలలో విశేషంగా బరువుపుండగల యంత్రాలు, బొగ్గు, మున్నగు వాటి అవసరంపుండదనీ, వాటికి బదులు అంత బరువుగల శతఘ్నులు మున్నగువాటిని నౌకలకు అమర్చవచ్చునని నిపుణులు అంటున్నారు.

బ్రిటన్‌లో ప్రళయ ఝంఝూమారుతం

లండన్, డిశెంబర్ 31—

బ్రిటన్‌లో గంటకు 70 మైళ్ళవేగంతో తుపాను గాలి వీచింది. అందువల్ల గాలితాకిడికి ఆగలేక, బ్రిటన్ రేవులలో వున్న నౌకలన్నీ అల్లలాడిపోయినవి. దేశంలో ఉత్తరభాగం అంతా ఇంచుమించుగా మంచుతో కప్పబడిపోయింది.

హేస్టింగ్స్, ససెక్స్ ప్రాంతాలలో అర్ధరాత్రివేళ సముద్రం పొంగింది. చుట్టూ గోడలులేని ఇళ్ళు గాలివేగానికి ఊగులాడిపోయాయి.

బర్మింగ్‌హాంలో తొమ్మిది గంటలసేపటిలో ఒకటిన్నర అంగుళాలవర్షం కురిసింది. ఒక శిశువిద్యాలయంలోకి వరదలురాగా అందులోకి చిక్కుకుపోయిన 30 మంది పిల్లలను పోలీసులు, అగ్నిమాపకదళంవారు సంరక్షించారు. దక్షిణవేల్సులోని అనేక జిల్లాలలో మంచు కరుగుతూవుండడంచేత వరదలు వచ్చాయి.

బ్రిటన్‌లో ఓడరేవులకు చేరవలసివున్న నౌకలు, బ్రిటన్‌నుంచి బయలుదేరవలసిన నౌకలు వాతావరణం సరిగా లేనందున ఎక్కడివక్కడ ఆగిపోవలసివచ్చింది. విమానాల ప్రయాణం పూర్తిగా నిలిచిపోయింది. స్కాట్లండ్ పీఠభూములలో ఒక సొరంగంమ బద్దలు కొట్టడంకోసం ఏర్పాటుచేసిన ఎలెక్ట్రిక్ తీగలపై పిడుగుపడి నిప్పంటుకున్నందున ఇద్దరు మరణించారు. అనేకమంది గాయపడ్డారు. గాయపడ్డవారిని తీసుకువస్తున్న అంబులెన్సుకారులు మంచుకురుస్తూ వుండడంవల్ల మధ్యలో ఆగిపోవలసివచ్చింది.

అస్సాంలో అతిప్రధానమైన షిల్లాంగ్-గౌహతి రోడ్డు ట్రాన్స్‌పోర్టు మోటార్ సర్వీసును అస్సాం ప్రభుత్వంవారు జనవరి 1 వ తేదీ లగాయతు జాతీయం చేస్తున్నట్లు గౌహతివార్త.

1948 లో ప్రపంచం

రాయిటర్ విలేఖరి సమీక్ష

యుద్ధానంతరం గడచిన సంవత్సరాలలో అంతర్జాతీయ పరిస్థితి 1948 లో ధరించినంతటి విస్పష్టరూపాన్ని మరే సంవత్సరంలోను పొందలేదని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

1947 డిశెంబర్‌లో లండన్‌లో జరిగిన అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం విఫలంకావడంతో రష్యాకు, పాశ్చాత్యరాజ్యాలకు (బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలకు) కూడా ఆమోదదాయకమైన ఒక సమగ్ర సమష్టివిధానాన్ని ప్రాతిపదికగా చేసుకొని ఏకప్రపంచ వ్యవస్థను నిర్మించడానికి చేసిన కృషిపూర్తిగా స్తంభించిపోవలసి వచ్చింది.

ఈ సంవత్సరంలోనే ప్రపంచం పరస్పర విరుద్ధలక్ష్యాలతో పనిచేసే రెండు భాగాలుగా చీలిపోయింది.

కమ్యూనిస్టు వ్యతిరేకరాజ్యాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు మున్నగునవి ఒక సమష్టి ఆర్థిక రక్షణ ప్రణాళికను రూపొందించి, తదనుగుణంగా పశ్చిమ యూరప్ పునర్నిర్మాణానికి పూనుకొన్నవి.

అయితే, సోవియెట్ రష్యా ఆధ్వర్యం క్రింద వున్న రాజ్యాల కూటానికే ఈ కమ్యూనిస్టు వ్యతిరేక రాజ్యాల కూటంకంటె ప్రబలతరమైన సమైక్యత సిద్ధించింది.

పాశ్చాత్యరాజ్యాలు సమాధాన మార్గానికి రావడం మానుకున్నవని గ్రహించడంవల్లనేమి, మార్షల్ ప్రణాళిక అమలులోనికి వచ్చినందుననేమి 1948 వ సంవత్సరారంభంలో మాస్కో తూర్పు యూరోపియన్ రాజ్యాలను కూడగట్టుకొని, వాటిని కమ్యూనిస్టు ఆధ్వర్యం క్రింద పనిచేసే సమైక్య రాజకీయ కూటంగా సంఘటితపరచడానికి శరవేగంతో కృషి ప్రారంభించింది.

సోవియెట్ రష్యాసాగించిన ఈ అవిరళకృషి ఫలితంగా తూర్పు యూరప్‌లో అనేక ప్రముఖ రాజకీయ పరిణామాలు వచ్చాయి: ఫిబ్రవరిలో చెకొస్లొవేకియాలో కమ్యూనిస్టులు ప్రభుత్వాధికారాన్ని హస్తగతంగా చేసుకొన్నారు. డిశెంబర్‌లో పోలెండ్‌లో కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు ఏకమైనాయి. ఇటీవలనే హంగరీ క్రైస్తవ మతగురువు కార్డినల్ మిన్‌డ్స్‌జెంటీ అరెస్టుగావించబడ్డాడు.

జూలై నెలలో వార్సాలో జరిగిన కోమిన్‌ఫారం సమావేశంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు విధానాన్ని రూపొందించి ప్రకటించారు. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధినత్యంక్రింద పనిచేయగల సంపూర్ణమైన కమ్యూనిస్టు ప్రభుత్వాలు శ్రీఘ్రపాశ్చాత్య రాజ్యాలమధ్య విభేదాలు రాగలవని గతిని స్థాపితంకావాలని కోమిన్‌ఫారం ఎట్టి దాపరికంలేకుండా ప్రకటించిన విధానం ఉద్ఘాటిస్తున్నది.

ఈ సమావేశంలోనే కోమిన్‌ఫారం యూగోస్లావియాలో టిటో హయాంను తీవ్రంగా విరసించింది.

అప్పటినుంచి కోమిన్‌ఫారంపట్ల టిటో ప్రదర్శిస్తున్న ధిక్కారంవల్ల కలగగల సాధకబాధకాలు ఏవిధంగా వుండగలవో ఇప్పుడిప్పుడే ఇంకా సమగ్రంగా తెలియడం కష్టం. అందుచేతనే మాస్కో ఆజ్ఞలను శిరసావహించడానికి నిరాకరించాడన్నంత మాత్రంచేత టిటో వైఖరికి విపరీతార్థాలను తీయకుండా పాశ్చాత్య రాజ్యాలు అప్రమత్తతతో ప్రతీక్షిస్తున్నవి.

యూగోస్లావియా తనను ధిక్కరించగా మిగిలిన తూర్పు యూరప్ రాజ్యాలన్నింటినీ రాజకీయంగా, ఆర్థికంగాచేసే ప్రయత్నాల్ని రష్యా త్వరితగతిని సాగించి, పశ్చిమ యూరప్‌తో వాటికి సంపర్కం లేకుండాచేసింది. ఆ విధంగా మిగిలిన తూర్పు యూరప్ రాజ్యాలు యూగోస్లావియావలె ప్రవర్తించకుండా రష్యా జాగ్రత్తపడింది.

పాశ్చాత్యరాజ్యాల కారణంగా తూర్పు జర్మనీలో కూడా రష్యనులు తగుజాగ్రత్తలు వహించినప్పటికి, అక్కడి కమ్యూనిస్టు ప్రముఖులు తామే స్వయంగా నాయకత్వం వహించాలని చొరవచేసి ప్రకటించారు.

పశ్చిమ యూరపియన్ రాజ్యాల యూనియన్‌ను మార్చిలో స్థాపించడం, రష్యాను సంతృప్తిపరచాలనే విధానాన్ని పాశ్చాత్యరాజ్యాలు విసర్జించడానికి మొదటి తార్కాణం. యూరపియన్ రాజ్యాల పరస్పర ఆర్థిక సహకార సంఘాన్ని ఏప్రిల్‌లో స్థాపించడంకూడా ఇందుకు నిదర్శనమే.

పోట్స్‌డం ఒడంబడిక విఫలమైనదనే తలంపుతో పశ్చిమ జర్మనీలో సంయుక్త ప్రభుత్వస్థాపనకు జూన్‌లో అమెరికా, బ్రస్సెల్స్ ఒడంబడికలోని అయిదు రాజ్యాలు కలిసి లండన్‌లో సంభాషణలు ప్రారంభించాయి.

వీటి తక్షణ ఫలితంగా బెర్లిన్ ప్రతిష్టంభన యేర్పడింది. రష్యన్‌లు బెర్లిన్‌ను బ్లాకేడ్ చెయ్యడం, పాశ్చాత్య రాజ్యాలు విమానాల ద్వారా సప్లయిలు కొనిపోవడం — ఇవన్నీకూడా ఉభయ వర్గాలు జర్మనీని తమతమ మాత్రాల ప్రాబల్యంలోనికి తెచ్చుకోడానికి సంకల్పించి పోటీపడుతున్నట్లు స్పష్టమైన నిదర్శనాలు.

పశ్చిమ జర్మనీ భావిప్రతిపత్తి విషయంలో రష్యా ఎప్పుడూ అనుకుంటున్నది. రూర్ పరిశ్రమల భవిష్యత్తు సందర్భంగా వివాదం ఏర్పడ్తుండిన పశ్చిమ జర్మనీ విషయమైకూడా పాశ్చాత్యరాజ్యాల మధ్య పేచీలు రాగలవని రష్యా తలపోస్తున్నది.

కాని, రూర్ పరిశ్రమల భవిష్యత్తు సందర్భంగా ప్రధాన విభేదాన్ని తొలగించుకోకుండానే పాశ్చాత్యరాజ్యాలు సూత్రప్రాయంగా సమాధానపడ్డాయి.

యూరప్ సంగతి ఇలా వుండగా, ఇతర దేశాలలో కమ్యూనిస్టులకు, తదితరులకు మధ్య విభేదాలు మరింతవిషమంగా వున్నాయి. ఒక్క చైనాలో మాత్రమే పరిస్థితి తేటతెల్లంగా తెలుస్తున్నవి. చైనాను కమ్యూనిస్టులు పూర్తిగా వశపరుచుకోగల అవకాశం వున్నప్పటికీ పాశ్చాత్యరాజ్యాలు దానిపట్ల తమ విధానాన్ని నిర్ణయించుకొనడంలో తటపటాయిస్తున్నాయి. చైనా సమస్య విషయంలో ఎట్టివైఖరిని అవలంబించదమో అవి నిర్ధారించుకోలేదు.

కమ్యూనిస్టులకు, వారి ప్రత్యర్థులకు బర్మా, మలయా, ఇండోనీసియా, ఇండో-చైనాలలో ఒకే పద్ధతిలో పోరాటం జరుగుతున్నది.

చైనా యుద్ధఫలితంగా ఆసియాలోని ఇతర దేశాలలో పరిస్థితులు విషమించక తప్పదు.

కుతకుతలాడుతున్న ఆసియాలో ఇండియా, పాకిస్థాన్‌ల ప్రాబల్యం సంపూర్ణంగా ఏర్పడడానికి ఇంకా వ్యవధి చాలదు. అవి స్వాతంత్ర్యాన్ని పొందిన మొదటి సంవత్సరంలో ఆసియాలో తమ ప్రాబల్యాన్ని విస్తరించుకోలేకపోయాయి. అయితే, ఇండొనీసియా విషయంలో ఇండియా చూపిన శ్రద్ధనుబట్టి, ఆసియాలో వాటికి ఎట్టి ప్రాధాన్యం ఏర్పడగలదో తెలుస్తున్నది.

మధ్యప్రాచ్యంలో పాలస్తీనా విషమ సమస్యే అన్నింటినీ మించింది. ఇజ్రాయల్ ప్రభుత్వం యేర్పడడం, అరబ్ లీగ్‌లో చీలికలు రావడం, పాలస్తీనా సమస్యను మిత్రరాజ్యసమితి పరిష్కరించలేకపోవడం — ఇవన్నీ చూడగా రాజకీయ బలాబలాలను తేల్చుకున్నప్పుడే పాలస్తీనా సమస్య పరిష్కారం కాగలదని అనిపిస్తుంది.

ఇంక, గ్రీస్‌లో కొనసాగుతున్న అంతర్యుద్ధంలో ఏ పక్షానికి విజయం లభించేదీ ఇంతవరకు ఇదమిత్థంగా తేలడంలేదు. ఏథాన్స్‌క్రిందట తనకుతానై సర్వస్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని గెరిల్లా నాయకుడు మార్కోస్ స్థాపించిన ప్రభుత్వానికి గ్రీస్‌కు ఉత్తరాన గల ఇరుగుపొరుగు రాజ్యాలు తగు సహాయ్యాకయ సహకారాలను అందజేస్తున్నంతకాలం తన ఆర్థిక, రాజకీయ సమస్యలు విషమంగా పరిణమించబోవని గట్టిగా తెలుసు.

ఈ సంవత్సరాంతంలో కమ్యూనిస్టు వ్యతిరేక రాజ్యాలను సంఘటితపరచడానికి పాశ్చాత్య రాజ్యాలు ప్రబలమైన కృషిని ప్రారంభిస్తున్నవి. అట్లాంటిక్ రాజ్యాల యూనియన్ స్థాపనకు సంబంధించి అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం, లక్జెంబర్గ్‌ల మధ్య ప్రారంభమైన సంప్రతింపులు పూర్తి కావచ్చాయి. ఈ రాజ్యాలు రూపొందించుకొన్న మిత్రత్వ సంధిపై

(మిగతా 8 వ పేజీలో)

తారాబలం-చంద్రబలం

[జనవరి 2 వ తేదీ ఆదివారంనుంచి జనవరి 8 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి:

మేషంలో రాహువు. సింహంలో శని. తులలో కేతువు. వృశ్చిక ధనుస్సులలో శుక్రుడు. ధనుస్సులో సూర్య గురువులు. మకరంలో కుజ బుధులు. మకర కుంభ మీన మేషాలలో చంద్రుడు.

ఈ వారంలో బంగారుధర కొంచెం తగ్గుదలలో యుంటుంది. 2, 3 లలో స్వల్పంగా పెరిగి తగ్గుతుంది.

వేరుశనగనూనె వస్త్రంధరలు 3 తరువాత కొంచెం పెరిగే అవకాశాలున్నవి. 7 తరువాత తగ్గవచ్చు.

వనుపు ధరలో మందీరాదుకాని, మొత్తంమీద కొంచెంగా తగ్గేసూచనలు కనుపిస్తవి.

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం]

మీ ఔన్నత్యం పెరుగుతుంది. ప్రయాణసన్నాహాలు ఫలిస్తవి. మీ ఆలోచనలలో ఒకటి రెండు ప్రస్తుతంలో జరుగకపోయినా విచారించవద్దు వ్యవహారాలలో మీదే పైచెయి అవుతుంది. ఆదాయంలో విశేషమయిన పెరుగుదల ఉండదు కాని గత వారంకన్నా కొంత మేలు. మీ విరోధి వర్గంలోనివారు ఒకరు ఈసమయంలో మిమ్ములను ఆమసరించగల అవకాశాలున్నవి. కాని మీరు వారిని నమ్మి మోసపోవద్దు; ఇతరులవద్ద నుంచి మాట సహాయం, ధనసహాయంకూడా లభిస్తుంది. ఇతరుల కలహాలలో మీరు చిక్కుకొనవలసిన అవకాశాలు రాకుండా చూచుకొనండి. కుటుంబంలోనివారితో అభిప్రాయభేదాలు వస్తవి. పుణ్య శుభకార్య ప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తవి. అధికారులతో మైత్రి, కొన్ని సందర్భాలలో అభిప్రాయభేదం. 2, 3 లలో గౌరవప్రాప్తి, వృత్తిలో అనుకూలత.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

పట్టుదల, కార్యనిర్వహణశక్తి ఈవారంలో మీకు ఎక్కువ. మీ మనులను దుర్మార్గులు అటంకాలు కల్పిస్తారు. కాని, మీరు ఓర్పుతో కార్యం సాధించుకోగలుగుతారు. ఆరోగ్యం బాగుంటుంది. వృత్తి ఉద్యోగాలలో అనుకూలమైన మార్పులు రాగలవు. ఇంతకు ముందువలె ఇతరులమీద ఆధారపడియుండవలసిన పరిస్థితులు తొలగిపోతవి. కుటుంబంలో ఖర్చులు అధికం. భోజనసుఖం దేహసౌఖ్యం లభిస్తవి. ఈ సమయంలో క్రొత్తమనుష్యులతో చేరటం, వ్యవహారాలలో మార్పులు చెయ్యటం మొదలయిన సందర్భాలలో తొందరపడవద్దు. విలువగల వస్తువులు కొంటారు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం నెమ్మదిగా శమ. వారాంతంలో స్నేహితులకు విస్పులు వచ్చినట్లు తెలుస్తుంది. 5, 6 లలో లాభకరమయిన పనులు, వ్యవహార కార్యాలలో అనుకూలత.

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారంలో [illegible] ఏపీ [illegible] [illegible] కార్యభారం [illegible] అకస్మాత్తుగా [illegible] జరగవు. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. గతవారం తొందరపడి చేసినపనులు ప్రస్తుతం కలహాలకు కారణం అవుతవి. ఆహారవిహారాలలో జాగ్రత్తగాయుండి మీ దేహాన్ని కాపాడుకొనండి. అభిషక్తుకల పెద్దమనుష్యులతోను, అధికారులతోను కలహాలు రాగలవు. రుద్రాభిషేకం చేసుకొనటం మంచిది. మనస్సుకు ధైర్యం, పనులలో ఉత్సాహం లభిస్తవి. 2, 3 లలో వాహనాదులు ఎక్కునపుడు, యంత్రాలకు సంబంధించిన పనులలోను జాగ్రత్తగాయుండండి. అప్పులు చెయ్యవద్దు.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష.]

ప్రస్తుతంలో కుటుంబ ధనవిషయాలు మీ అభిప్రాయానికి విరుద్ధంగా కనుపిస్తవి అయితే ఆదాయంఉండకపోదు కాని, ఉపయోగంలేని పనులకు ఖర్చు అయిపోతుంది. వృత్తి ఉద్యోగాలలో సాటివారివలన అవరం, పలుకుబడి లభిస్తవి. ప్రయాణం చెయ్యవలసిన అవసరాలు వస్తవి, ముందుముందు లాభించగల పెద్దప్రయత్నాలు ఆరంభించగలుగుతారు. రాజకీయ వ్యవహారాలలో శ్రమ వృధా అవుతుందేమో ననేభయం తొలగిపోతుంది. వస్త్రాలంకారప్రాప్తి, వారాంతంలో ఒక బంధువు మీతో కలహాలకు దిగవచ్చు. కాని మీరేమీ కష్టనష్టాలుండవు. దూరమందున్న బంధువులవద్దనుంచి క్షేమవార్త తెలుస్తుంది. 5, 6 లలో శ్రమలేకుండా కార్యసిద్ధి, పుణ్యకార్యాలు. అలంకార ప్రాప్తి.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

మీరు ఎంతజాగ్రత్తగాయున్నా ఈ సమయంలో మీతో ఉన్న మనుష్యులవల్ల మీ కీర్తికి భంగం వస్తుందేమోననే ఆందోళన మాత్రం తప్పదు, మిమ్ములను ఎవ్వరూ ఏమీ చెయ్యజాలరు కాని, చాటున ఇతరులతో కల్పనాకథలు చెప్పవచ్చు. కాని, శుభగ్రహబలం బాగుంది. కనుక మీకు ఏ విధమయిన లోపమురాదు. కోర్టు కచేరీలలో అనుకూలత ఉంటుంది. బంధుమిత్రుల నిమిత్తం శ్రమపడతారు. ఈ సమయంలో విరోధులు కొన్ని సందర్భాలలో ఉన్నతస్థితిలో కనుపిస్తారు. అంతమాత్రాన అధైర్యపడవద్దు. మీ ప్రయత్నాలు ఫలించి త్వరలో విజయంసాధించగల అవకాశాలు వస్తవి. ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో సౌఖ్యం లభిస్తుంది. బుద్ధిబలంతో ముందుకు పోతారు 7, 8, లలో కార్యసిద్ధి, ధనలాభం, సంఘ గౌరవం.

కన్య (ఉత్తర 2, 3, 4, పా. హస్త, చిత్త 1, 2, పా.)

గృహస్థితి [illegible]. వ్యవహార కార్యాలు, [illegible] ప్రయత్నాలు అతిమెల్లగా నెరవేర్చగలుగుతారు. [illegible] [illegible] ముఖ్య మిత్రులతో కలిగే అభిప్రాయాలను తొలగించుకొని ముందుకు పోగలుగుతారు. అజాగ్రత్తవలన ధనంకాని, వస్తువులుకాని ఇతరులచేతికి పోగల అవకాశాలున్నవి. గణితము, వ్రాత మొదలయిన పనులలో మీరు చురుకుగా ముందుకు పోగలుగుతారు. ఆదాయంమాత్రం మీరు అనుకున్నంతగా పెరుగక పోవచ్చు. భార్య ఆరోగ్యం బాగుండదు. అధికారులవలన అనుకూలత ఉంటుంది. ధనవ్యయంమాత్రం మీ అందనాకు మించిపోతుంది. 2,3 లలో పదిమందికి ఉపయోగకరమయిన పనులలో దిగుతారు. ధనలాభం, యత్నకార్యసిద్ధి.

తుల (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, పా.)

శక్తిసామర్థ్యాలతో లభించిన అవకాశాలను ఉపయోగించుకుని తృప్తికరమయిన లాభం పొందగలుగుతారు. వ్యవహార విషయాలలో ప్రస్తుతం నిర్ణయంలేకుండా ప్రయత్నించటంవల్ల కొంత ధనవ్యయం అవుతుంది. బంధుమిత్రుల నిమిత్తం క్రొత్త కార్యభారం పైనపెట్టుకోవలసివస్తుంది. ప్రయాణం చెయ్యవలసిన అవసరం కనుపించవచ్చు. కాని, ప్రస్తుతం జరిగే అవకాశాలులేవు. పిల్లల ఆరోగ్యం బాగుండదు. విలువగల వస్తువులు కొంటారు. దేహసౌఖ్యం నిమిత్తం ధనవ్యయం చేస్తారు. వస్త్రాలంకారప్రాప్తి, బంధువుల వద్దనుంచి ఎదురుచూస్తున్న క్షేమవార్తలు ఆలస్యంగా తెలుస్తవి. 6, 7 లలో అనారోగ్యం, కలహసూచనలు. వృత్తిలో శ్రమ.

వృశ్చికం (విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో మీ మాట ప్రకారం పనులు సుఖంగాను, సులభంగాను జరుగుతవి. కాని, ఇతరులవద్ద అప్పు తేవలసిన అవసరం ఏర్పడగల అవకాశాలున్నవి. ఇంతే కాకుండా కుటుంబ వ్యవహారాలు మీ మనశ్శాంతికి భంగం కలిగిస్తవి. కారణం లేని పట్టుదలలు ఎక్కువ. బాహ్య విషయాలలో మీ స్థితి బాగుంటుంది. స్తుతి చేస్తూ మీవద్ద చేరే మనుష్యులను నమ్మి మోసపోవద్దు. వృత్తి ఉద్యోగాలలో సాటివారి సహాయం లభిస్తుంది. ఇతరుల కలహాలలో మీరు మధ్యవర్తిత్వం చెయ్యవలసి వస్తుంది. పుణ్యకార్యాలు అనుకున్న ప్రకారం జరుగగలవు. దాతృత్వతో కూడిన క్రొత్త పనులు ఆరంభిస్తారు. 4,5 లలో రాజకీయాలలో అనుకూలత, గౌరవ ప్రాప్తి, బంధుదర్శనం.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

మీరు ఎవరిని గౌరవించి సహాయం చేశారో అవ్యక్తులే ఈసమయంలో మిమ్ములను చిక్కులు పెట్టటానికి యత్నిస్తారు. మీరు శ్రమపడి ఫలితం అనుభవించబోయున్న సమయంలో మీకు దక్కకుండా వారు ఆ ఫలితాన్ని వినియోగించుకుంటారు. అయితే ప్రస్తుతం మీరు వివాదం పెట్టుకోవద్దు. కాని, ముందు ముందు మీమేలుకే ఇలా జరిగిందనే విషయం తెలుసుకోగలుగుతారు. ధనవంతులయిన పెద్దమనుష్యుల సహాయం లభిస్తుంది. స్వశక్తి సామర్థ్యాలలో పదిమందిలోను గౌరవప్రదమయిన హోదాను అనుభవించగలుగుతారు. శ్రమ ఎక్కువ. ప్రస్తుతం ధనవిషయంలో విశేషమైన మార్పులురావు కాని మీ అనుభవానికి మాత్రం లోటురాదు. 6, 7 లలో మిత్రులతో అభిప్రాయభేదాలు. పొరపాటుచెయ్యటం.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ.]

మిమ్ములను చూచి ఇంతకు ముందు హాస్యంగా మాట్లాడినమనుష్యులే ఈ సమయంలో గౌరవంతో చూస్తారు. అన్నివిధములా ఉత్తమకాలం. కుటుంబసుఖం లభిస్తుంది. ఇతరులకు చెప్పినమాట ప్రకారం సమయంలో సహాయం చెయ్యగలుగుతారు. ఇంతకుముందు అనుకూలని క్రొత్త వ్యవహారాలు కొన్ని రావడంవల్ల ముందు ఆందోళన పడుతారు. కాని, భగవంతుని దయవల్ల అన్నిపనులు సక్రమంగా జరుగుతవి. ప్రయాణ సూచనలున్నవి. పిల్లల ఆరోగ్యంగురించి జాగ్రత్తగా యుండండి. వృత్తిలో మార్పులనిమిత్తం ప్రస్తుతం యత్నించవద్దు. కోర్టు కచ్చేరీలలో అనుకూలమైన కాలం. సంఘంలో గౌరవం. పేరు సంపాదిస్తారు. 7, 8 లలో భోజనసుఖం. ఉత్సాహకరమైన వార్తలు.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ప్రతివారినీ నమ్మి మీ కార్యభారం ఇతరులకు అప్పగించి మీరు అజాగ్రత్తగా యుండవద్దు. ప్రత్యక్షంలో మీకు ఎవ్వరు అపకారం చెయ్యజాలరు కాని, చాటునమాత్రం మీ పనులకు భంగం చెయ్యటానికి పూనుకుంటారు. కనుక జాగ్రత్తగాయుండటం మంచిది. పుణ్యకార్యాలు జరుగుతవి. వృత్తి ఉద్యోగాలలో ఇంతకుముందున్న శ్రమ, కలహాలు క్రమంగా తగ్గుతవి. నూతన ధనాదాయ మార్గాలు ఆరంభం కాగలవు. వ్యవహార కార్యాలలో మీ బుద్ధిచాకచక్యంతో విజయం సాధిస్తారు వారాంతంలో అకస్మాత్తుగా మీ ఉత్సాహానికి భంగం కలిగే వార్తలు తెలుస్తవి. వృత్తిలో మందం అగ్ని, యంత్రాలు మొదలయిన వాటికి సంబంధించిన పనులలో జాగ్రత్త. 3, 4 లలో త్రిప్పట, సంబంధంలేని పనులలో జోక్యం కలిగించుకుంటారు.

మీనం పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.]

పైకి ప్రోత్సాహకరమయినకాలమే. కాని మనస్సులో మాత్రం తెలియని ఆందోళన మిమ్ములను బాధిస్తూఉంటుంది. సంఘంలో గౌరవం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలోసాటివారిసహాయం అవసరం పొందగలుగుతారు. కాని మొత్తంమీద మనశ్శాంతి తక్కువ. వస్త్రాలు, ఆభరణాలు మొదలయిన విలువగలవస్తువులు కొంటారు. ప్రయాణం మీరు అనుకొన్నంత లాభప్రదంగాను, సుఖంగాను జరుగకపోవచ్చు. ఇతరులవద్ద అప్పులు చెయ్యటంకాని, అప్పులు ఇవ్వటంకాని మంచిదికాదు. ఉత్తరాలు పత్రాలు వ్రాయటంలో తొందరపడవద్దు. గతవారంలో శ్రమపడిన పనులు ఈ వారాంతంలో ఉపయోగిస్తవి పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది 6.7,8 లలో హోదా పెరుగుతుంది ధనప్రాప్తి, కుటుంబంలో ఆనందం, బంధు [illegible].

—సాహూరి సుబ్బరాయశాస్త్రి.
(నెం. 147, మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.)

భూస్వామ్య చట్టం

సుప్రీంకోర్టు అభిప్రాయ సేకరణకు బర్మా ప్రభుత్వ నిర్ణయం

రంగూన్, డిసెంబర్ 31—

బర్మా భూస్వామ్యం బిల్లు సరిహద్దు ప్రాంతాలలోనూ బర్మా అంతటా వర్తిస్తుందా, లేక సరిహద్దు ప్రాంతాలను మినహాయించి మిగిలిన బర్మాకుమాత్రమే వర్తిస్తుందా అనే సమస్యపై సుప్రీం కోర్టువారు నిర్ణయించేవరకు ఈ బిల్లును అమలుజరపడం ఆపివెయ్యగలరని తెలుస్తున్నది.

బర్మాలో సేద్యానికి పనికివచ్చే భూములన్నింటికీ తగుపరిహారంయిచ్చి వాటిని ప్రభుత్వం స్వాధీనపరచుకొనే నిమిత్తం ఈబిల్లు అక్టోబరు 11 వ తేదీన బర్మా యూనియన్ పార్లమెంటులో చెయ్యబడింది. ఈ బిల్లు న్యాయసమ్మతమైనదో కాదో ప్రస్తుతం సుప్రీం కోర్టుకు యోచించబడు తున్నది.

ఈ బిల్లులోని పదజాలం సందిగ్ధంగా ప్రయోగించబడడంచేత, ఇది ఒక్క బర్మా సరిహద్దుల లోపల మాత్రమే వర్తిస్తుందా, బర్మాకు చెందిన సరిహద్దు ప్రాంతాలకుకూడా వర్తిస్తుందా అని సందేహం జనించింది. బర్మా పత్రికలు ఈ బిల్లును విమర్శిస్తూ ముఖ్యంగా పేర్కొన్న విషయాలలో ఇది ఒకటి.

బర్మా యూనియన్ రాజ్యాంగ చట్టంలోని 151 వ సూత్రాన్ని అనుసరించి, బర్మీస్ ప్రెసిడెంట్ సావ్ ష్వే థాయిక్, ఈ సమస్యపై తీర్పు చెప్పవలసిందని సుప్రీం కోర్టువారిని కోరారు.

ఇది అలాఉండగా, సుప్రీం కోర్టువారు తీర్పు చెప్పేవరకు ఈ చట్టం అమలుజరపబడదని తెలుస్తున్నది.

బర్మా పార్లమెంటులో అధికసంఖ్యాకులచే ఆమోదించబడిన ఈ చట్టాన్ని బర్మాలోని పెద్ద భూస్వాములు, ముఖ్యంగా ఇండియనులు తీవ్రంగా విమర్శించారు.

చట్టం ఫలప్రదం కాగలదో లేదో పరిశీలించడానికి యత్నం

ఈ చట్టం ఫలప్రదం కాగలదో లేదో ప్రభుత్వోద్యోగులు తమ అభిప్రాయం చెప్పడానికి నిరాకరిస్తున్నారు. అయితే, ఈ చట్టం ఎంతవరకు ఫలప్రదం కాగలదో కొన్ని ప్రాంతాలలో మాత్రం మొదట అమలుజరిపి చూస్తారని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

అదీగాక కొన్ని ప్రాంతాల భూములను మాత్రం ప్రభుత్వం స్వాధీనపరచుకొంటుందనీ, ఈ ప్రయత్నం ఫలప్రదమైనదీ లేనిదీ బట్టి చట్టాన్ని ఇతర ప్రాంతాలలో అమలు జరపడం ఆధారపడి వుంటుందని అంటున్నారు.

బర్మాలో 15,00,000 ఎకరాల భూమిగల దక్షిణ ఇండియా చెట్టియార్ల వాణిజ్యసంఘంవారు, తమ భూములకు ఇవ్వబడగల స్వల్ప పరిహారం గురించి ఆక్షేపణ తెలుపుతున్నారు. తమ అంచనా ప్రకారం రావలసిన పరిహారంకంటె బర్మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం అతిస్వల్పంగా వుంటుందని కూడా వారు ఆక్షేపణ తెలుపుతున్నారు.

బర్మా పౌరసత్వ స్వీకరణకు భారతీయులకు గడువు

బర్మాలో స్థిరంగావున్న ఇండియనులు బర్మా పౌరసత్వాన్ని స్వీకరించడానికి గడువుదినం ఫిబ్రవరి 1 వ తేదీ అని ఒక అధికార ప్రకటన తెలుపుతున్నది.

ఆ తేదీ పిమ్మట తమ ఇండియన్ పౌరసత్వాన్ని నిలబెట్టుకోదలచిన ఇండియనులు విదేశీయులుగా రిజిస్టరు చేయించుకోవాలి. అటువంటివారు బర్మావాసులకు వుండగల హక్కులకు అర్హులుకారు.

ఇటీవల ప్రకటింపబడిన నిబంధనల ప్రకారం బర్మా పౌరసత్వానికి అర్హులై దానిని పొందగోరే ఇండియనులు, పౌరసత్వం సర్టిఫికేటును పొందడానికి దరఖాస్తు పెట్టుకోవాలి. ఈ సర్టిఫికేటుకోసం 50 రూపాయలు రుసుము కట్టాలి. అఫిడవిట్లు, కోర్టుస్టాంపుల ఖరీదు యీ రుసుములో చేర్చబడలేదు.

ఈ రుసుమును 5 రూపాయలకు తగ్గించవలసిందని బర్మా ప్రభుత్వాన్ని అఖిల బర్మా ఇండియన్ కాంగ్రెస్‌వారు కోరారు. [illegible] ఏ రుసుమునుకూడా తీసుకోరాదని ఈ కాంగ్రెస్‌వారు కోరారు.

రుసుము సందర్భంగా బర్మా ప్రభుత్వంతో బర్మీస్, ఇండియన్ కాంగ్రెస్ నాయకులు సంభాషణలు జరిపారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకటించబడవలసి వుంది.

బర్మాలోని పాకిస్థాన్ పౌరులనుకూడా ఈ సమస్యలే ఎదుర్కొంటున్నాయి. అఖిల బర్మా ముస్లిం లీగ్‌వారు వీటిపై బర్మా ప్రభుత్వంతో సంభాషణలు జరుపుతున్నారు.

ఫ్రెంచి ఇండియా అధికారుల దమననీతి

పండిట్ నెహ్రూ విజ్ఞప్తినికూడా పెడచెవిని బెట్టారట

కారైక్కాల్, డిసెంబర్ 30—

శ్రీ ఆర్. ఎల్. పురుషోత్తమ రెడ్డియార్ (ఫ్రెంచి-ఇండియా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు) "ఆంధ్రప్రభ" విలేఖరికి ఈ క్రిందివిధంగా తెలిపారు:

"మాహేలో ఎన్నికలకుపూర్వం జరిగిన సంఘటనలలో పాల్గొన్నవారిని గౌరవంతో ఆదరించాలని, వారిపట్ల పగసాధించే భావంతో మెలగకూడదని ఫ్రెంచి ఇండియా ప్రభుత్వాధికారులకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ విజ్ఞప్తి చేసివున్నప్పటికీ వారీ విజ్ఞప్తిని లక్ష్యపెట్టినట్లు కనిపించదు. ఫ్రెంచి-ఇండియా ప్రభుత్వాధికారులు దమననీతి విధానాన్ని ఇంకా అనుసరిస్తూనే వున్నారు. వారి వైఖరిని దేశ ప్రజలెల్లరు తీవ్రంగా ఖండించాలి."

మంత్రుల అర్హతలు: నవభారత రాజ్యాంగంలో 62వ సూత్రానికి పరిషత్తు సభ్యుల సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 31—

యూనియన్ మంత్రుల నియామకం విషయమై రాజ్యాంగ విధానంలో పొందుపరచబడిన 62 వ సూత్రాన్ని పరిషత్తు నేడు ఆమోదించింది.

(ఈ సూత్రంపై జరిగిన చర్చను "ఆంధ్రప్రభ" అందినంతవరకు నిన్ననే ప్రకటించింది. తక్కిన వివరాలను నేడిక్కడ ప్రకటిస్తున్నాము.—ఎడిటర్.)

ఉన్నత పదవులలో నియమింపబడే వారందరు ఇంగ్లీషుభాషలో చక్కగా చదువనూ వ్రాయనూ నేర్చివుండాలనీ, జాతీయభాషలో ధారాళంగా మాట్లాడగలిగి వుండాలనీ, నీతి ప్రయుక్తమైన జీవనం గడుపుతూ, వ్యవహార జ్ఞానం ఉన్నవారై వుండాలనీ నిర్దేశించేనిమిత్తం కొత్త క్లాజు నొకదానిని పొందుపరచాలని ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించారు.

మిస్టర్ ఆర్. కె. సిధ్వా అసలు క్లాజును సమర్థిస్తూ ఇలా అన్నారు:

"శాసన సభ్యులకు విశ్వాసంలేని వ్యక్తిని ఆహ్వానించి మంత్రివర్గ నిర్మాణానికి పూనుకోవలసిందని ప్రెసిడెంట్ అర్థిస్తాడని శంకించనవసరం లేదు. మెజారిటీకి విశ్వాసంలేని వ్యక్తులను, గవర్నరులు మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించి, శాసనసభలో వారు తగినంత బలాన్ని సమీకరించుకొనేవరకు శాసనసభలను సమావేశపరచకుండా మిన్నకున్న సందర్భాలు కొన్ని లేకపోలేదు. కాని ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అందువల్ల ఈ విషయమై శంకించబనిలేదు. అయితే, శాసనసభ్యులు కానివారు మంత్రులుగా నియమించబడవచ్చుననీ, ఆరునెలల పిమ్మట వారు శాసన సభకు ఎన్నుకోబడవలసి వుంటుందనీ పేర్కొంటున్న నిబంధనమాత్రం నాకు నచ్చలేదు. ఎంత కొమ్ములు తిరిగిన వారైనా బయటివారిని పిలిచి మంత్రి పదవిని కట్టబెట్టడమంటే, శాసనసభను అవమానించినట్లే యెంచుకోవచ్చు."

శ్రీ మహావీరత్యాగి ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి శాసనసభకంతకు ప్రాతినిధ్యం వహించవలసినపనిలేదనీ, మెజారిటీపార్టీ అభీష్టానుసారమే ఆయన ఆ పదవికి ఎన్నుకోబడుతాడనీ, ఆ పార్టీ ఎన్నికల ప్రణాళికను అమలు జరపడమే ఆయన కర్తవ్యమనీ, అందువల్ల సవరణలన్నింటినీ తాను ప్రతిఘటిస్తున్నాననీ ఉద్ఘాటించారు.

శ్రీ ఖర్డేకర్ (కొల్హాపూర్) ప్రొఫెసర్ షా సవరణను బలపరుస్తూ, మంత్రులకు సంబంధించినంతవరకైనా అవినీతి వుండరాదని వక్కాణించారు.

అంబేడ్కర్ జవాబు

డాక్టర్ అంబేడ్కర్ చర్చకు జవాబిస్తూ ఇలా అన్నారు.

"సభ్యులు ప్రతిపాదించిన సవరణలన్నీకూడా మూడు విషయాలకు సంబంధించినవని చెప్పవచ్చు. మంత్రుల పదవీకాలానికి, మంత్రుల అర్హతలకు, పదవీస్వీకరణ చేసేముందు మంత్రులు పాటించవలసిన షరతులకు సంబంధించిన సవరణలవి.

"మొదటి విషయంగురించి క్లుప్తంగా ప్రస్తావిస్తాను—శాసనసభ్యుల విశ్వాసం చూరగొన్నంతవరకు మంత్రిని పదచ్యుతుని చెయ్యకూడదని ఒక సభ్యుడు సవరణ ప్రతిపాదించాడు. అంటే, మంత్రి ఎన్నిపొరపాటులు పాల్పడినప్పటికీ, మెజారిటీ ఆతనికి అండగా నిలిచేటట్లయితే, ఇదేమని ప్రశ్నించడానికి వీలుండదన్నమాట. ఇది చాలా విషమపరిణామాలకు దారితీస్తుంది. ఇక, అవినీతి, లంచగొండితనం, దేశద్రోహం మున్నగు నేరాలకు మాత్రమే మంత్రిని పదచ్యుతుని చెయ్యవలసి వుంటుందని మరొక సవరణ ప్రతిపాదించబడింది. అంటే, శాసన సభ్యుల విశ్వాసాన్ని కోల్పోయినాకూడా, ఈ నేరాలకు పాల్పడనంతవరకు మంత్రిని ఎవరూ ఏమీ చెయ్యడానికి వీలుండదన్నమాట. ఇదికూడా విషమపరిణామాలకు దారితీస్తుంది.

"ఈ రెండు సవరణలకంటే, అసలు క్లాజులో సూచించబడిన విధానమే సర్వోత్కృష్టంగా వున్నది. ప్రెసిడెంటుకు ఇష్టమున్నంతకాలం మంత్రి పదవీ నిర్వహణచేస్తాడని అసలు క్లాజు తాత్పర్యం. అప్పుడు, పరిపాలన సవ్యంగా లేకపోతే ప్రెసిడెంట్ ఆయనను తొలగించడానికి వీలుపడుతుంది; శాసనసభ్యులకు విశ్వాసంలేకపోతే, ఆవిధంగా పదచ్యుతుని చెయ్యడానికి అవకాశ ముంటుంది.

మంత్రుల అర్హతలు

"తర్వాత మంత్రుల అర్హతలకు సంబంధించిన సవరణలు—శాసనసభ్యుడు కానివ్యక్తి మంత్రిగా నియమించబడకూడదని ఒక సవరణ ప్రతిపాదించబడింది. శాసన సభ్యుడు కాకపోయినా, మంత్రిగా నియమించబడవచ్చుననీ, ఆరు నెలల పిమ్మట ఆయన శాసనసభకు ఎన్నుకోబడవచ్చుననీ అసలు నిబంధన నిర్దేశిస్తున్నది. అన్ని విధాలా మంత్రిపదవిని నిర్వహించడానికి సామర్థ్యం కలిగివున్నవ్యక్తి ఏ కారణంచేతనైనా ఎన్నికలలో అపజయం పొందాడనుకోండి; అంతమాత్రంచేత, ఆయన సేవను అందుకొనే భాగ్యం దేశానికి లేకుండా పోవలసిందేనా? అట్టివారికి అవకాశం కల్పించడానికే ఈక్లాజు ఈ విధంగా పొందుపరచబడింది. అదే కాక, ఆరునెలలలోపుగా ఆయన శాసన సభకు ఎన్నుకోబడవలసివుంటుందని ఎలాగూ క్లాజులో నిర్దేశించబడిందికూడాను. మంత్రివర్గం సమిష్టి బాధ్యతతో వ్యవహరించాలనీ, శాసన సభ్యుల విశ్వాసం చూరగొన్నవారే మంత్రులుగా నియమించబడాలనీ పేర్కొనబడ్డ నియమాన్ని ఈక్లాజువల్ల ఉల్లంఘించనక్కరలేదు.

మెజారిటీ పార్టీ నుంచి మాత్రమే మంత్రులు నియమించబడాలని మరొక సవరణ ప్రతిపాదించబడింది. ఒక్కొక్కప్పుడు పార్లమెంటులో పెక్కు పార్టీలు వుండవచ్చు; ఏ పార్టీకి కూడా మెజారిటీ లేకపోవచ్చు. అట్టి పరిస్థితులలో ప్రొఫెసర్ షా సవరణప్రకారమైతే పెక్కు చిక్కులు కలుగుతవి.

"మంత్రుల అర్హతలనుగురించి మరొక సవరణ ప్రతిపాదించబడింది. ఏ ప్రధానమంత్రి అయినా రాజభాష నెరుగనివ్యక్తిని మంత్రిగా ఎలా నియమిస్తాడో నాకు ఆశ్చర్యంగావున్నది. ప్రభుత్వపు పోర్టుఫోలియోలను నిర్వహించే వారందరు తగిన అర్హతలు కలిగివుండాలనేమాట నిస్సందేహం. కాని, ఆ విషయాన్ని రాజ్యాంగంలో పొందుపరచవలసిన పనిలేదు.

మంత్రులు పదవీస్వీకరణ చేసేముందు ఆయా వ్యాపారసంస్థలలో తమకు గల హక్కు, భుక్తములను గురించి శాసనసభ్యులకు తెలియజెయ్యాలని మరొక సవరణ ప్రతిపాదించబడింది. ఇది చాలా సదాశయమనే చెప్పవచ్చు. మంత్రిపదవిని నిర్వహించిన కాలంలో ఎవరెవరు ఎంతెంత డబ్బు చేసుకొన్నారో అజమాయిషీ, అనుమానించడానికి ఆస్కారమున్నట్లయితే సంజాయిషీ చెప్పవలసిందని మంత్రిని కోరడానికికూడా శాసనసభ్యులకు అవకాశముండాలని నా అభిప్రాయం. అయితే, ఈ విషయాన్ని రాజ్యాంగవిధానంలో పేర్కొనడం అవసరంకాదు. ప్రజాభిప్రాయమే వీటన్నిటినీ నెరవేర్చుకొనిపోతుంది. శాసనసభ్యులే ఈ విషయమై అవసరమైతే తీర్మానం పెట్టవచ్చు. అందువల్ల ఈ సవరణ అనవసరం."

పరిషత్తు సూత్రాన్ని ఆమోదించింది.

ఎన్నికలకు సంబంధించిన సూత్రాలపై పరిషత్తు ముందు చర్చసాగించి, వాటిని ఆమోదించడం జరిగితే, ఎన్నికలకు అవసరమైన సన్నాహాలను ప్రారంభించడానికి వీలుకలుగుతుందని శ్రీ టి. టి. కృష్ణమాచారి పేర్కొన్నారు.

మిస్టర్ పోకర్ సాహెబ్ ఈ సూచనను ప్రతిఘటించారు.

పెక్కురాష్ట్రాలలో వోటర్ల జాబితాలను తయారు చెయ్యడం సమాప్తమవుతున్నదని వార్తలు చేరుతున్నవనీ, అందువల్ల ఎన్నికలకు సంబంధించిన సూత్రాలను పరిషత్తు త్వరితంగా ఆమోదించడం అవసరమనీ ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ అన్నారు.

ఈ సూత్రాలపై చర్చను సోమవారంనాడు ప్రారంభంకావాలని పండిట్ కుంజ్రూ సూచించారు.

ఈ సూచన ఆమోదించబడింది. పరిషత్తు సోమవారంనాటికి వాయిదా పడింది.

ఇండియాపట్ల షియాల భక్తి విశ్వాసాలు

ఆలిండియాషియా సమావేశంలో సయ్యద్ సుల్తాన్ అహ్మద్ విస్పష్ట ప్రకటన

అన్‌సాత్, డిసెంబర్ 31—

సర్ సయ్యద్ సుల్తాన్ అహ్మద్ 26 వ ఆలిండియా షియా మహాసభకు అధ్యక్షతవహిస్తూ షియా మహాసభ రాజకీయ సంస్థకాదని ఉద్ఘాటించారు. తమ సభ ప్రాంతీయాభిమానాన్నిగాని ఎన్నడూ కనపరచలేదనీ, అభివృద్ధి నిరోధకమైన కార్యక్రమాన్నిగాని అనుసరించలేదని ఆయన అన్నారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇండియాలో షియాలు ఎల్లప్పుడు దేశభక్తిగల వర్గాలకు అండగానే నిలిచివుండి వ్యవహరిస్తూ వచ్చారు. దేశమంతా స్వాతంత్ర్యోద్యమానికి సిద్ధపడుతున్నప్పుడు దానికి వ్యతిరేకాభిప్రాయాన్ని షియాలు వెల్లడించలేదు. షియాలు ఎన్నడూ తమ ప్రత్యేకతకై ప్రాకులాడలేదు.

"మత కారణాలను పురస్కరించుకుని ఇండియా రాజకీయరంగంలో చీలికలు ఏర్పరచాలన్నభావం షియాలకు ఎన్నడూలేదు."

"మేము ఇండియన్ యూనియన్ పౌరులమై, యూనియన్ ఎట్ల నిశ్చలభక్తి విశ్వాసాలు కలిగివున్నాము. ఇండియాయే మా మాతృభూమి. ఇండియా పతాకాన్ని మా మానప్రాణాలకన్న అధికంగా చూచుకుంటాము. మా సంఘక్షేమాన్ని అపేక్షించే యీ వ్యక్తిని వినియోగించి నెహ్రూప్రభుత్వాన్ని బలపరచడానికి మేము నిశ్చయించుకున్నాము.

ఒకవేళ మతవిషయంలోగాని-ఇతర ప్రాథమిక హక్కులవిషయంలోగాని కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వంతో మాకు విభిన్నాభిప్రాయాలు ఏర్పడితే, వాటిని రాయబారాల ద్వారా, చట్టబద్ధమైన పద్ధతుల ద్వారా పరిష్కరించుకోడానికి సాధ్యపడుతుంది."

సర్ సయ్యద్‌సుల్తాన్ ఇంకా ఇలా అన్నారు:


"ప్రత్యేక నియోజకవర్గాల పద్ధతి రద్దు చేయబడినందుకు హర్షిస్తున్నాను. ఈ పద్ధతి మూలంగా దేశానికి ఎంతో అనర్థం వాటిల్లినది. దీనిని రద్దు చేయడంతో జాతీయవాద సిద్ధాంతం నశించి, మతంతో సంబంధంలేని ప్రాతిపదికపై ప్రభుత్వ వ్యవస్థ ఏర్పడడానికి వీలుపడుతుంది. షియాలకు వారి సాంప్రదాయాలప్రకారం మొహరం పండుగ జరపడానికి హక్కువుండాలి.

హిందూ-ముస్లిం సామరస్యం

"హిందువులు ముస్లిములు గతాన్ని విస్మరించి ప్రస్తుతం సుహృద్భావంతో జీవించాలి. పూర్వం ఏర్పడిన హిందూ-ముస్లిం సామరస్యాన్ని భగ్నపరచడానికే ఇటీవల హిందూ-ముస్లిం కలహాలు జరిగినవి. హిందూ-ముస్లిముల హృదయాలు కలవడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చు. హిందూ-ముస్లిం సామరస్యం విషయమై నిరంతరం కృషిచేసిన గాంధిమహాత్ముని ఉద్యమాన్ని మనం కొనసాగించాలి. హిందూ-ముస్లిం సామరస్యానికి ప్రధాన సాధనమైన హిందుస్థానీని యానందించడానికి జరిగే యత్నాలను ఖండిస్తున్నాను.

"షియాలలో హెచ్చుమంది భూస్వాములు, జమీందారులు కలరు. పారిశ్రామికుల విషయంలో కనపరిచినంతటి శ్రద్ధను ఈ వర్గాల విషయంలో ప్రభుత్వంవారు కనపరచరు. జమీందారీలను రద్దుచేయడంతో షియాలు నిరాధారులై పోతారు కనుక వారిని ప్రభుత్వం మరొకవిధంగా [illegible] తయారుచేసి వారికి జీవనోపాధి కల్పించాలి."

"షియాలు ఒక నిర్ణీత సంఖ్యను నియమించి [illegible] కలను తయారుచేయుంచాలని విజ్ఞప్తిచేస్తున్నాను."



శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్‌కు చెన్నపురిలో ఆంధ్ర, దక్షిణభారత వాణిజ్యమండలులు సమ్మానం చేసిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రం

ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణం ఆవశ్యకత: పదకొండు తెలుగుజిల్లాలను విడగొట్టాలని హెచ్చరిక

సరిహద్దు వివాదాల పరిష్కారాన్ని అనుకూలమైన పరిస్థితులు ఏర్పడేవరకు వాయిదావేయవచ్చునని దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి సూచన

గుంటూరు, డిసెంబర్ 31—

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్య తదితర సమస్యలకంటె అప్రధానమైనది కాదని, ఇండియా మొత్తం శ్రేయస్సుదృష్ట్యా దాన్ని తక్షణం పరిష్కరించడం అత్యవసరమనివివరిస్తూ, కనీసం పదకొండు తెలుగుజిల్లాలతో ఆంధ్రరాష్ట్రాన్ని తక్షణం విభజించాలని హెచ్చరిస్తూ, దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు నేడొక ప్రకటన చేశారు.

ప్రధాన సమస్యలు అనేకం పరిష్కరింపబడవలసి వున్నవని, అందుచేత భాషా ప్రయుక్త విభజన సమస్యను మరికొంతకాలం వాయిదా వేయవచ్చునని బెంగుళూరులో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ హెచ్చరించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. పండిట్ నెహ్రూ ప్రకటనకు సమాధానంగా శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు ఈ ప్రకటన చేశారు.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు ఈ ప్రకటనలో ఇంకా ఇలా వివరించారు:—

"ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, తదితరులు కొందరు ఇటీవల ప్రకటనలుచేస్తూ భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్యల గురించి వెలువరించిన భయసందేహాలన్నింటికి ప్రధాన ప్రాతిపదిక ప్రస్తుత పరిస్థితులలో కొత్త రాష్ట్రాల నిర్మాణం జరిగితే కేంద్రప్రభుత్వం బలహీనమై రాష్ట్రీయ స్వాభిమానం వృద్ధిపొంది, క్రమేణా కొత్తగా సిద్ధించిన స్వాతంత్ర్యానికే ప్రమాదం సంభవించవచ్చునన్న సందేహమే.

"ఇప్పటికే సుస్థిరంగావున్న బెంగాల్, బీహార్, యు.పి., ఒరిస్సా రాష్ట్రాలవల్ల విభజనకర్తృత్వ ఉద్భవించలేదు సరిగదా అట్టి ఆసక్తికూడా అవశేషంగానైనా వ్యాపించలేదు. అట్టి పక్షంలో కొత్తరాష్ట్రాలు నిర్మించబడితే ఇట్టి శక్తులకు ప్రాబల్యం లభించగలదన్న సందేహం ఎంతమాత్రం సకారణమైనదిగా కనుపించదు. పైగా పైన వివరించిన రాష్ట్రాలన్నింటిలోను ఆ రాష్ట్రాల నాయకులందరు సమైక్యంగా వుండి, అవసరం వచ్చినపుడల్లా ఎంతటి కృషి చేయడానికైనా వారు సర్వదా సంసిద్ధంగా వుంటున్నారు.

"కాని మద్రాసువంటి పెద్దరాష్ట్రంలో విభేదాలు, వివాదాలు ఎక్కువగా వుండడంచేత, ఆ రాష్ట్రాలలో వున్నంత సమైక్యతతో ఏ విషయంలోనైనా కృషిజరిగే అవకాశం కనుపించడం లేదు. మద్రాసు రాష్ట్రంలో తెలుగువారికి తమిళులకు మధ్య వున్న ఈ విభేదాలను థార్ కమిటీ కూడా గ్రహించి, తక్షణం ఈ పరిస్థితులను చక్కదిద్దవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని అది హెచ్చరించిందికూడా.

"అట్టి పరిస్థితులలో ఆంధ్రరాష్ట్రాన్ని విభజించడంతోగాక మరొక విధంగా విభేదాలను వివాదాలను పరిష్కరించడం ఎలా సాధ్యం?

ఆంధ్రరాష్ట్ర విభజనకు కూడా అతి క్లిష్టమైన సరిహద్దు వివాదాలు ప్రతిబంధకం కాగలవనిచెప్ప వచ్చు. అయితే, తదితర సమస్యలన్నింటి పరిష్కారాన్ని అనుకూలమైన పరిస్థితులు ఏర్పడే వరకు వాయిదావేసి పదకొండు తెలుగుజిల్లాలను ప్రత్యేకరాష్ట్రంగా విభజించవచ్చునని లోగడ సూచించబడిందికదా? మరి దీనికికూడా అభ్యంతరమెందుకు."

శ్రీ దివాకర్ ప్రకటన

బెంగుళూరు, డిసెంబర్ 31—

"సత్వర భాషా ప్రయుక్తరాష్ట్రాల నిర్మాణానికి థార్ కమిటీ ఆమోదించనప్పటికీ, వాటి నిర్మాణ ఆవశ్యకతను ఎవరూ కాదనలేదు. రాష్ట్రాలను భాషాప్రయుక్తంగా పునర్నిర్మాణం చేయడం తక్షణావశ్యకత. ఏ దృష్టితో చూచినా భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సిద్ధాంతం అతి స్వాభావికం" అని ఇండియా ప్రభుత్వం ప్రచారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నిన్న ఉదయం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉద్ఘాటించారు.

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం భారతదేశానికి శ్రేయస్కరమని, సంయుక్త కర్ణాటకమే తమ ఆదర్శమని మైసూరువారు, తక్కిన కర్ణాటకులు ముక్తకంఠంతో ఇండియా ప్రభుత్వాన్ని కోరాలని శ్రీ దివాకర్ అన్నారు.

ఇండియాలోని వార్తా ప్రసార ప్రచారణలను గురించి ప్రస్తావించి ఇది మన దేశంలో చాలా వెనుకబడివున్నదని 15,000 మంది కొక రేడియో సెట్టు మాత్రమే కలదని, రేడియోలు చవకగా లభించే పక్షంలో వాటివ్యాప్తి హెచ్చుతుందని ఆయన అన్నారు.

చెన్నపురి భవితవ్యం

థార్ కమిటీ నివేదికపై శ్రీ ముత్తురంగమొదలియార్ విమర్శ

మద్రాసు, డిసెంబర్ 30—

థార్ కమిటీ నివేదికను ఖండిస్తూ మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ సి. యన్. ముత్తురంగ మొదలియార్ నేడొక ప్రకటన చేశారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం ప్రస్తుతానికి అసంభవమని కమిటీ చెప్పడం అసమంజసంగా వున్నదని విమర్శిస్తూ అట్టి నిర్ణయానికి వచ్చికూడా బొంబాయి, చెన్నపురి నగరాలను ప్రత్యేక రాష్ట్రాలుగా విభజించవలెననడం మరింత అసమంజసంగా వున్నదని, బొంబాయి సంగతి ఎలావున్నా చెన్నపురిని ప్రత్యేకరాష్ట్రం చేయడం మటుకు న్యాయంకాదని ఈ ప్రకటనలో శ్రీ ముత్తురంగం మొదలియార్ పేర్కొన్నారు.

చెన్నపురిలో నివసిస్తున్న ఇతర భాషలవారి సంఖ్య అంత లెక్కింపదగినది కాదని వివరిస్తూ, చెన్నపురిని ప్రత్యేక రాష్ట్రంగా విభజించడానికి తమిళులు ఎన్నటికీ సమ్మతించరనికూడా అన్నారు.

నేపాల్ కాంగ్రెస్

బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు ఆందోళన

కలకత్తా, డిసెంబర్ 30—

శ్రీ మహేంద్ర విక్రమషా నేడు ఇక్కడ జరిగిన నేపాల్ డెమోక్రాటిక్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, ప్రస్తుతం నేపాల్‌లోని ప్రభుత్వ వ్యవస్థకు స్వస్తి చెప్పి, రాజ్యాంగానికి లోబడిన రాజుకింద, ప్రజలకు బాధ్యత వహించే ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపన చేయడం ఈ సంస్థ ప్రధాన ఆశయమని వివరించారు.

మధ్యయుగాలనాటి సాంఘికవ్యవస్థ ఇంకా వుండటానికి నేపాల్ ప్రజలు అంగీకరించరని కూడా హెచ్చరిక చేశారు. నేపాల్ నైసర్గిక సంపదను ప్రస్తుత ప్రభుత్వం సరిగా వినియోగించకపోవడంవలన నేపాలీయులు చాలా బీదస్థితిలో వున్నారనికూడా చెప్పారు.

సమావేశం దిగ్విజయంకావాలని రాష్ట్రపతి డాక్టర్ ప్రసాద్, బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్, శ్రీ మోహన్‌లాల్ సక్సేనా, శ్రీ సంతానం మొదలగు ప్రముఖులు సందేశాలు పంపించారు.

జైలులో నేపాల్ కాంగ్రెసు నాయకుని నిరాహారదీక్ష

పాట్నా, డిసెంబర్ 31—

నేపాలీ నేషనల్ కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు (డిసెంబరు 13 వ తేదీన ఖాట్మండూలో అరెస్టు చేయబడ్డారు) శ్రీ డి. ఆర్. కొయిరాలా జైలులో నిరాహారదీక్ష ప్రారంభించారు. ఆయనకు మంచి ఆహారం ఇవ్వడంలేదని ఆయన నిరశనవ్రతం ప్రారంభించినట్లు నేపాల్ నేషనల్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బాలచంద్రశర్మ నేడు ప్రకటించారు.

బడిపంతుళ్ల వాంఛితాలు

ఆలించి, పాలించాలని ప్రభుత్వానికి
అఖిల భారత విద్యావిషయక మహాసభ హెచ్చరిక

మైసూరు, డిసెంబర్ 31—

మూడు రోజులనుంచి ఇక్కడ జరుగుతున్న అఖిలభారత విద్యా విషయక మహాసభ వివిధ శాఖలు అందజేసిన నివేదికలను ఆమోదించిన పిమ్మట నేటి సాయంత్రంతో సమాప్తమయింది.

మహాసభ అధ్యక్షుడు, మైసూరు దివాను సర్ ఏ. రామస్వామి మొదలియార్ కార్యక్రమాంతాన తుదిపలుకుచెబుతూ సంస్థానాలలోను, రాష్ట్రాలలోను కూడా ఉపాధ్యాయుల పరిస్థితి—ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలలోను- ఉన్నత పాఠశాలలలోను పనిచేసే వుపాధ్యాయుల పరిస్థితి బాగుండ లేదనీ, ఆర్థికంగా వారిని వుద్ధరించడం అత్యావశ్యకమనీ ఉద్ఘాటించాడు.

మహాసభకు హాజరైన ప్రతినిధులందరికీ సాయంత్రం మహారాజా విందు చేశారు.

మహాసభకు చెందిన 12 శాఖలు నిన్న మొన్న కూడా సమావేశమై పెక్కు తీర్మానాలు చేసినాయి. ఈ తీర్మానాలన్నీ మహాసభలో ఆమోదించబడినాయి.

మహిళా విద్యనుగురించి పరిశీలన జరిపిన శాఖవారు ఆదివారంతోపాటు శనివారాన్ని కూడా సెలవు రోజుగా పరిగణించాలని చేసిన తీర్మానాన్ని డాక్టర్ అమరనాథ్ ఝా ప్రతిఘటించాడు. ఈ విషయంపై నిర్ణయాన్ని వచ్చే సమావేశంవరకు వాయిదా వెయ్యాలని సర్ రామస్వామి మొదలియార్ రూలింగ్ యిచ్చాడు.

రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు వ్యాయామ శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని కూడా ఒక తీర్మానం చెయ్యబడింది. షెడ్యూల్డ్ కొండజాతుల వారి విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు ప్రణాళికలను తయారుచెయ్యాలనీ ఏ సంస్థలలో పనిచేసేనప్పటికీ — ఉపాధ్యాయులందరి పిల్లలకు వుచితంగా విద్యాసౌకర్యాలను కలుగజెయ్యాలనీ మరి రెండు తీర్మానాలు ఆమోదించబడినాయి.

విద్యావ్యాప్తి విషయంలో ఎయిడెడ్ సంస్థలు చాలా భారాన్ని వహిస్తున్నవనీ, ప్రభుత్వం వాటికి విశేషంగా ధనసహాయం చెయ్యవలసివుంటుందనీ, ఇండియా మత ప్రసక్తిలేని ప్రజాస్వామిక రాజ్యమైనప్పటికీ, మతబోధను పూర్తిగా మానివెయ్య నక్కరలేదనీ సర్ రామస్వామి మొదలియార్ వక్కాణించాడు. తమ కష్టనిష్ఠురాలను తీర్చుకొనే నిమిత్తం ఉపాధ్యాయులు సమ్మెలకు పూనుకోకూడదని కూడా ఆయన అన్నాడు.

వచ్చేసారి మహాసభ హైదరాబాద్‌లో జరగగలదని డాక్టర్ అమరనాథ్ ఝా ప్రకటించాడు.

అఖిల భారత విద్యాసంస్థల సమాఖ్య కార్యవర్గం నేటి వుదయం సమావేశమై, వచ్చే సంవత్సరానికి కూడా డాక్టర్ అమరనాథ్ ఝాను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది.

ఉపాధ్యాయ లోకంలో అశాంతి

ఉపాధ్యాయులలో నానాటికి అశాంతి ప్రబలిపోతున్నదనీ, వారి వాంఛితాలను తీర్చడానికి ఏదో ఒకటి చేసితీరాలనీ హెచ్చరిస్తూ, నిన్నటి సమావేశం ఒక తీర్మానంచేసింది. సర్. ఏ. రామస్వామి మొదలియార్ సభకు అధ్యక్షత వహించాడు.

ప్రారంభంలో అస్సాం గవర్నర్ సర్ అక్బర్‌హైదరీ కాలధర్మం చెందినందుకు సంతాపం తెలుపుతూ అధ్యక్షుడు ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

అనంతరం ఉపాధ్యాయుల స్థితిగతులను గురించి మహాసభ చేసిన తీర్మానం క్రిందివిధంగా వున్నది:

"రాష్ట్రాలలోను, సంస్థానాలలోనుకూడా అశాంతి హెచ్చిపోతున్నది. వీరి స్థితిగతులను చక్కబరచడానికి జరిగిన కృషి సమస్యా పరిష్కారానికి ఏమాత్రం దోహదమివ్వలేదు.

ఉపాధ్యాయులకు అర్హమైన ప్రతిపత్తిని, హోదాను కలిగించడానికి ఎంతో కృషి చెయ్యవలసి వున్నది. ప్రభుత్వాధ్వర్యం క్రిందగల పాఠశాలలలో పనిచేసే వుపాధ్యాయులకు, ప్రయివేటు యజమానుల పాఠశాలలలో పనిచేసే వుపాధ్యాయులకు జీతభత్యాలలో భేదముండకూడదు.

"మేనేజింగ్ కమిటీలలోను, సలహాసంఘాలలోను ఉపాధ్యాయులకుకూడా ప్రాతినిధ్యం లభించేటట్లు ప్రభుత్వం చర్యతీసికోవాలి. అఖిలభారత సభాధ్యక్షులకుకూడా ఆయా సంఘాలలో ప్రాతినిధ్యమివ్వాలి. ఉపాధ్యాయులకు వృద్ధాప్యంలో వినియోగపడేటట్లు, వారిచే నిర్బంధంగా భీమా చేయించడానికీ, కాయిలా పడినప్పుడు వైద్య సౌకర్యాలను కల్పించడానికీ రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల విద్యాశాఖామంత్రులు శాసననిర్మాణానికి పూనుకోవాలి."

విద్యావ్యాప్తి ప్రణాళికలను నత్వరమే అమలు జరపాలిగాని, వాటిని నిలిపి వుంచకూడదని కూడా మహాసభ తీర్మానించింది.

విద్యావిషయక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం

అఖిలభారత విద్యా విషయక మహాసభవారు యేర్పాటుచేసిన విద్యావిషయకప్రదర్శనానికి డాక్టర్ అమరనాథ్ ఝా మొన్నరాత్రి ప్రారంభోత్సవం జరిపాడు. శిశు విద్యనుగురించి ఆయన ప్రస్తావిస్తూ, ప్రతి పిల్లవాడిలోను ఏదో విధమైన ప్రతిభ వుంటుందనీ, అది బహిర్గతమయ్యేటట్లుచేసి, దాని వికాసానికి తోడ్పడడం ఉపాధ్యాయుని విధ్యుక్త ధర్మమని వక్కాణించాడు.

"సైన్సు" వల్ల (పదార్థ విజ్ఞానశాస్త్రం) ప్రపంచానికి కలిగిన లాభనష్టాలను గుణిస్తూ, ఈ విజ్ఞానాభివృద్ధి వల్ల పెక్కు మారణాయుధాలు సృష్టించబడినవనీ, కొంగ్రొత్త విషయాలను కనుగొనేవారిని ప్రోత్సహించడం అవసరమే అయినా, శాస్త్రజ్ఞులపై అంతర్జాతీయ సంస్థలు అజమాయిషీ చేయవలసివుంటుందనీ డాక్టర్ ఝా వక్కాణించాడు.

లా, ఇంజనీరింగ్ డిగ్రీకోర్సులు

అన్నియూనివర్సిటీలలో ఒకేవిధమైనప్రమాణాలను ప్రవేశపెట్టాలని వైస్‌చాన్సలర్స్ సభ సూచన

మద్రాస్, డిసెంబర్ 31—

ఇంజనీరింగ్, లా డిగ్రీలకు ఇండియాలోని అన్ని యూనివర్సిటీలలోను ఒకే విధమైన కోర్సు ప్రవేశపెట్టాలని నేడిక్కడ సమావేశమైన ఇంటర్ యూనివర్సిటీ క్విన్ క్వెనియల్ కాన్ఫరెన్స్‌లో తీర్మానించబడింది.

(ఇది ఇండియా, బర్మా, సింహళం విశ్వవిద్యాలయాల ప్రతినిధుల సమావేశమని, ఇట్టి సమావేశం ఐదేండ్లకొకసారి జరుగుతుందని "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.)

నేటి సమావేశానికి మహాసభ ప్రతినిధులేకాక, కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘం సభ్యులలో కొందరు కూడా ప్రత్యేక ఆహ్వానంపై హాజరైనారు.

పరిశోధనల ఆవశ్యకత

.. ప్రభుత్వం, కాలేజీ విద్యాభ్యాసానికి, మహద్గ్రంథాల పఠనకు, పరిశోధనలకువిశేషంగా అవకాశాలు కల్పించడం అత్యావశ్యకమని శ్రీ ఎమ్. ఎస్. దొరైస్వామి ప్రతిపాదించిన తీర్మానం సభలో ముందుగా మోపించబడింది. అన్ని సబ్జక్టులలోను పరిశోధనలకు అవకాశం కల్పించడానికి యూనివర్సిటీలకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రతియేటా గ్రాంటులు ఇతోధికంగా మంజూరు చేయాలని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

ఇంగ్లండులోని యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిటీ పద్ధతులపై యిక్కడి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీని పునర్నిర్మించాలనీ, ఈ కమిటీ అధ్వర్యం కింద ఒక శాఖ వుండాలని, ప్రభుత్వంనుంచి వేరే అనుమతి పొందకుండా గ్రాంటులు మంజూరుచేసే అధికారం ఈ కమిటీకి వుండాలని కూడా తీర్మానంలో సూచించబడింది.

విద్యాసంస్థలకు గ్రాంటుల రూపంలో కొంత ధన సహాయంచేసే పద్ధతి యూనివర్సిటీలకు వర్తించరాదని డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు (ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్) ప్రతిపాదించిన సవరణ ఆమోదించబడింది.

ప్రభుత్వోద్యోగాలకు ఇండియన్ యూనివర్సిటీల డిగ్రీలను, విదేశాలలో సంపాదించిన డిగ్రీలను సరిసమానంగా ఎంచాలని మరొక తీర్మానం చేయబడింది.

"లా" డిగ్రీ

అంతట డాక్టర్ పి. ఎన్. బెనర్జీ ప్రతిపాదించిన క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి.

(1) న్యాయస్థానాల కార్యకలాపాలు ఆంగ్లభాషలో జరుగుతున్నంతకాలం "లా" కోర్సులో, ఏ సబ్జక్టునైనా పట్టా పొందినవారికే ప్రవేశం యివ్వాలి.

(2) ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి మూడేండ్లు పట్టే "లా" కోర్సు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ప్రవేశ పెట్టబడింది. ఇది ఎంతవరకు ఫలప్రదం కాగలదో ఐదేండ్లవరకు పరిశీలించాలి.

(3) బి. ఏ. డిగ్రీ కోర్సులో న్యాయశాస్త్రానికి సంబంధించిన ఒక సబ్జక్టును యూనివర్సిటీలు తమ యిష్టంపై ప్రవేశపెట్టడానికి సౌకర్యం చూపాలి.

(4) అన్ని యూనివర్సిటీలలోను "లా" కోర్సులోని బి. ఎల్., ఎమ్. ఎల్., డి. ఎల్ డిగ్రీలను ఎల్. ఎల్. బి., ఎల్. ఎల్. ఎమ్., ఎల్. ఎల్. డి. డిగ్రీలుగా వ్యవహరించాలి.

ఇంజనీరింగ్ కోర్సు కాలపరిమితి

ఇంజనీరింగ్ కోర్సు కాలపరిమితి గురించి క్రింది తీర్మానం ప్రతిపాదించబడింది:

(1) "ఇండియాలోని అన్ని యూనివర్సిటీలలోను ఇంజనీరింగ్ కోర్సు కాలపరిమితి ఒకే విధంగా వుండాలని సభవారు భావిస్తున్నారు. (2) ఈ కోర్సు కాలపరిమితి (ప్రాక్టికల్ ట్రెయినింగ్ కలుపుకొని) నాలుగేండ్లకులోపు వుండరాదు. ప్రాక్టికల్ ట్రెయినింగ్ ఈ నాలుగేండ్లలోనే జరిపే అవకాశం లేని పక్షంలో చదువు పూర్తి అయిన పిమ్మట ఆ శిక్షణ యివ్వడానికి అవకాశం చూపాలి. (3) ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రాక్టికల్ ట్రెయినింగ్ పొందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పారిశ్రామిక సంస్థలు తగిన సదుపాయాలు చేయాలి.

ప్రాక్టికల్ ట్రెయినింగ్ విడిగా ఆరునెలలకు తక్కువకాకుండా యివ్వాలని డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారు చేసిన సవరణతోపాటు పై తీర్మానం ఆమోదించబడింది.

విద్యాబోధ జరపవలసిన భాష

కాలేజీలలో విద్యాబోధ జరపవలసిన భాష గురించి, ఆ భాషలలో పట్టాలు యివ్వడం గురించి ప్రభుత్వం ముందుగా యూనివర్సిటీల ప్రతినిధులతో సంప్రతించి, వారి నిర్ణయాలను ప్రతినిధుల స్థాయి సంఘసభ్యులతో సమాలోచించి ఆతర్వాతనే సముచితమైన నిర్ణయాలు చేయాలని శ్రీ గోవిందరాజులు నాయుడుగారు చేసిన తీర్మా

(మిగతా 6వ కాలంలో)

★ గ్రంథ సమీక్షలు ★

★★★ రైతుబిడ్డ, రైతుపెద్ద

మన రైతుపెద్ద: రచన గొరెపాటి వెంకటసుబ్బయ్య. దేశి కవితామండలి ఘంటసాల వారి ప్రచురణ. వెల రూపాయి పావలా. ప్రతులకు ప్రచురణ కర్తలపేర బెజవాడకు వ్రాయాలి.

హాలికకవి శ్రీ గొరెపాటి వెంకట సుబ్బయ్యగారు రైతాంగ నాయకుడు "ఆచార్యరంగా" జీవిత చరిత్రను రచించి, కవులుగా, రచయితగా తెలుగునాట ఇదివరకే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. ఈయన "మన రైతుపెద్ద" పేరుతో ఆంధ్రదేశ రాజకీయాలలో, స్వాతంత్ర్య పోరాటంలో, ప్రజాహిత జీవితంలో పెద్దరికం వహించి ప్రజాసేవ చేస్తున్న శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి జీవిత విశేషాలను ఒక గ్రంథంగా రచించారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా యావదాంధ్ర దేశంలోను పేరెన్నికగన్న ప్రముఖుడు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగా రన్నట్లు మన గ్రామీణసంస్కృతి విశిష్టత శ్రీ బ్రహ్మయ్యగారిలో కానవస్తుంది "ఆదరణ అప్యాయం, నిరాడంబరత్వం, శాంతం సహనం ఔదార్యం ఉదాత్తత వగైరా ఈ సంస్కృతికి ఆయువుపట్టులైన గుణాలన్నీ శ్రీ బ్రహ్మయ్యగారిలో కల వనడం అత్యుక్తికాదు."

ఈ గ్రంథాన్ని చదివిన ప్రతివారికి శ్రీ బ్రహ్మయ్యగారు పటుదల, ధైర్యం, సద్యస్ఫురణ, సూక్ష్మదృష్టి, శీఘ్రనిర్ణయం కార్యవ్యగ్రత, కార్యదక్షత, ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవం వున్న నిర్మాణ నిపుణుడుగా, కార్యదక్షుడుగా పరిచయమవుతారు.

పనుప్రసిద్ధుడైన వచన రచయితగా, జీవితచరిత్రల రచయితగా పేరు ప్రఖ్యాతులు గడించుకున్న శ్రీ గొరెపాటి వెంకటసుబ్బయ్యగారు ఈ గ్రంథాన్ని అపాత మధురమైనశైలిలో, సర్వజన సుగ్రాహ్యమైన వాడుకభాషలో వ్రాశారు. రైతు పెద్దగా, రాజకీయ నాయకుడుగా శ్రీ బ్రహ్మయ్యగారి జీవిత విశేషాలను చిత్రించడంలో ప్రతి శీర్షిక ఆద్యంతాలలోను మహాకవుల గ్రంథాలనుంచి ఆయా సన్నివేశములకు తగు పద్యములను ఉదహరించి తన పాండిత్యప్రకర్షను చాటుకున్నారు. శ్రీ ముట్నూరి కృష్ణారావుగారిని గురుపాదులుగా ఆరాధించిన శ్రీ వెంకటసుబ్బయ్యగారి రచనా చాతురిని గురించి శ్రీ నార్ల వెంకటేశ్వర రావుగారు వ్రాసిన ఒకటి రెండు వాక్యాలను ఇక్కడ ప్రస్తావించడం అనుచితం కాదు. "శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు గురుపాదులైనందుకు వారి రచనా ప్రాభవ ఛాయలు ఇందులో కానవస్తున్నాయి. ఎత్తుగడలో అదే జోరు. వాక్యాలలో అదే పదును. వివరణలో అదే ప్రాగల్భ్యం."

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారన్నట్లు ఇంత చక్కటి గ్రంథమును వ్రాసి, దేశమునకు ప్రసాదించినందుకు మనమందరము శ్రీ గొరెపాటి వెంకటసుబ్బయ్యగారికి కృతజ్ఞులమై వుండాలి.

ఈ రచన ప్రాశస్త్యాన్నిగురించి శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ వంటివారు మెచ్చుకున్నప్పుడు నేను అంతకన్నా వేరే చెప్పగలిగేది ఏముంటుంది?

రాష్ట్రపతి పట్టాభి

(ఆంగ్లభాషలో) రాష్ట్రపతి పట్టాభి రచన: "శతభిష", ప్రచురణ: జాతీయ జ్ఞానమందిరం 5 ఏ. మౌబ్రీస్‌రోడ్డు, రాయపేట మద్రాసు. వెల రూపాయి పావలా.

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు జయపూర్ కాంగ్రెసు మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ తరుణంలో వారి సునిశితమేధాశక్తిని, కార్యదక్షతను, బహుముఖ దేశసేవానురక్తిని అధికారపూర్వకంగా వివరిస్తూ సరళ మనోహరమైన భాషలో ఈ గ్రంథం రచింపబడింది.

డాక్టర్ పట్టాభిగారి రాజకీయ జీవిత విశేషాలను గురించి, కాంగ్రెసు రాజకీయాలలో పంతులుగారి ప్రధాన పాత్రను గురించి తెలుసుకోదలచినవారందరూ ఈ గ్రంథాన్ని చదవడం మంచిది. ఇలాంటి ఉత్తమగ్రంథాన్ని తెలుగు పాఠకులకు కూడా జాతీయజ్ఞానం మందిరంవారు త్వరలోనే అందచేయగలరని ఆశిస్తున్నాను.

పౌరశాస్త్రము: హిందూదేశ పరిపాలనము:

గ్రంథకర్త: శ్రీ కంభంపాటి నరసింహము: ప్రకాశకులు రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి. ప్రిన్సిపాల్ కళోదయ ట్యుటోరియల్ కళాశాల గుంటూరు. వెల మూడురూపాయలు ప్రతులకు ప్రచురణ కర్తలపేర బ్రాడీపేట, గుంటూరుకు వ్రాయాలి.

పౌరశాస్త్రం, మానవ నాగరికతా వికాస చరిత్రను వివరించే శాస్త్రం. ఆదిమమానవుడు జంతు దశ్శలను వదిలి, సంఘజీవియై, క్రమంగా మంలో కుటుంబ లక్షణాలను అలవర్చుకొని, ఆ కుటుంబాలను తెగలుగా, తెగలను గ్రామాలుగా, గ్రామాలను జిల్లాలుగా, జిల్లాలను రాష్ట్రాలుగా, రాష్ట్రాలను దేశంగా సమీకరించి పరిపాలన సాగిస్తూ, వ్యష్టి సమష్టి ప్రయోజనాలను సాధించుకుంటూ ఆధునిక పౌరుడుగా అభివృద్ధి చెందిన పరిణామగాథ అంతా పౌరశాస్త్రంలో వివరించబడింది.

తన పాట, తన గుడిసె, తన అవసరాలు తప్ప మిగతా ప్రపంచం ప్రమేయం లేకుండా కేవలం స్వాధికారంకోసమే పాటుపడ్డ ఆదిమ మానవుని నాటినుంచి, సమష్టిక ప్రభుత్వ స్థాపనకు కృషిచేస్తున్న నేటి అంతర్జాతీయవాదులవరకుగల రాజకీయ వికాస చరిత్రమే ఈ పౌరశాస్త్రం, మానవుడు తన జన్మసిద్ధమైన హక్కులు, బాధ్యతలు, విధులు గుర్తెరిగి మానవునిగా వ్యవహరించాలంటే పౌరశాస్త్ర పరిజ్ఞానం ఎంతో అవసరం, అందులో నవభారత నిర్మాణం జరుగుతున్న ఈ తరుణంలో, స్వతంత్ర భారతపౌరు లందరికి ఈ పౌరశాస్త్రం పరిజ్ఞానం వుండటం ఎంతో అవసరం. అయితే ఇందుకు సంబంధించిన గ్రంథాలన్నీ ఆంగ్లభాషలో వుండడంవల్ల అత్యధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులైన మన ప్రజలకు ఇది అంతు అందుబాటులో లేకపోయింది. నిజానికి ఆంధ్ర మెట్రిక్యులేషన్ విద్యార్థుల ఉపయోగార్థమే వ్రాసినా, తెలుగు తెలిసిన ప్రతివ్యక్తి చదివి అవగాహన చేసుకోదగ్గ ఉత్తమగ్రంథం ఇది.

భారతశాస్త్రాన్నిగురించి మాతృభాషలో ప్రప్రథమంగా వ్రాయబడ్డ ఈ గ్రంథంలో, సాంకేతిక విషయాలకు సంబంధించిన అనేక ఆంగ్లపదాలకు. గ్రంథకర్త స్వయంగా తెలుగుపదాలను సమకూర్చుకోవడంలో అక్కడక్కడ కొన్ని స్ఖాలిత్యాలు దొరలినా, జిజ్ఞాసువులు అంతగా పట్టించుకొననక్కరలేదు. రాజకీయశాస్త్రం, రసాయనశాస్త్రం, భౌతికవిజ్ఞానం వగైరా వైజ్ఞానిక గ్రంథాలను తెలుగుభాషలో వ్రాయవలసివచ్చినప్పుడు సరియైన వైజ్ఞానికపదావళి లేకపోవడం పెద్ద ప్రతిబంధకమే. అందుకు బాధ్యత రచయితది కాజాలదు. అయినా నిరుత్సాహపడకుండా, తొలి ప్రయత్నమైనా మెచ్చదగిన ప్రయత్నం చేసిన గ్రంథకర్త అభినందనీయుడు.

—భానుజీ.

శ్రీ మదాంధ్ర భాగవతము
(దశమస్కంధము - పూర్వభాగము)

బమ్మెర పోతనామాత్య విరచితము. డెమ్మీ, గ్లేజుకాగితం, 324 పుటలు—వెల: రు. 4-0-0

ప్రాప్తిస్థానం: శ్రీ దావులూరి కోటిసూర్య ప్రకాశరావు. శ్రీ వాణీనికేతనము, కొత్తపేట, తెనాలి.

చక్కని క్యాలికో బైండులో పుస్తకం చూడ ముచ్చటగా వున్నది:

ఈ గ్రంథంలో శ్రీ మదాంధ్ర భాగవతంలో దేవకీ వసుదేవుల వివాహం మొదలు రుక్మిణీ కల్యాణం వరకు గల దశమస్కంధ పూర్వభాగం ముద్రితమైనది. భాగవతమున కంతకు దశమస్కంధము తలమానికము వంటిది. శ్రీ మదాంధ్ర భాగవతములోని మొత్తం పంద్రెండు స్కంధములు రెండు భాగాలుగా ముద్రించబడి ఇంతవరకు ప్రచారంలో వున్నవి. రసవత్తరమైన శ్రీ కృష్ణుని బాల్యక్రీడాది వర్ణనములను పఠించగోరువారు చీటికి మాటికి బరువైన మహాభాగవత గ్రంథమునంతను చేతధరించి బాధపడవలసిన అగత్యం లేకుండా ప్రత్యేకంగా ఈ భాగాన్ని మాత్రమే తీసి ముద్రించిన ప్రకాశకులు అభినందనీయులు. అయితే దశమస్కంధంలోని ఒక్క పూర్వభాగాన్ని మాత్రమేకాక, ఉత్తర భాగాన్నికూడా దీనికి చేర్చి ముద్రింపించినచో శ్రీ కృష్ణ చరిత్రమును దాదాపు సమగ్రంగా ఒకే గ్రంథంలో చదువుకోడానికి అనువుగా వుండేది.

గ్రంథాదిని శ్రీ జమ్ములమడక మాధవరాయ శర్మగారి పండిత జనరంజకమైన "ప్రరోచన" కలదు. శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు ఈ గ్రంథానికి "తొలిపలుకు" వ్రాశారు. ప్రతిపుటలో క్రింది భాగంలో పద్యాలకు లఘుటీక వున్నది.

ఇంక, సహజ పాండిత్య బిరుదాంకితుడు, ఆంధ్ర పాఠకలోకానికి అనేక విధాల అత్యంత అభిమానపాత్రుడు అయిన పోతనామాత్యుని కవితా మాధుర్యాన్నిగురించి ఇప్పుడు వేరే అభినుతించవలసిన పనిలేదు. పోతన కవిత, ముఖ్యంగా ఈ దశమస్కంధపూర్వభాగంలో, "వాత్సల్య భక్తిలో కొంతగా, శృంగార భక్తిలో నింతగా, విరహోక్తి విధులలో వింతగా రమ్యమై విలసిల్లినది."

పలికినది భాగవతము; పలికించినవాడు రామభద్రుడు; మృదు మధురమగు పలికితో, భవహరమగునట్లు పలికినవాడు భక్త ప్రవరుడు పోతన: ఇంక చెప్పవలసినదే మున్నది?

ఇది ప్రతి ఆంధ్ర గృహంలోను వుండవలసిన గ్రంథమనడానికెట్టి సందేహంలేదు.

శ్రీ శంకర విజయము
(ఆంధ్ర పద్యకావ్యము)

గ్రంథకర్త: కవితాభూషణ శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

డెమ్మీసైజు, 533 పుటలు: గ్రంథాది పీఠికా కథా సంగ్రహాదికములు సుమారు 120 పుటలు. వెల: రు. 5-0-0.

ప్రకాశకులు: వేంకట్రామ అండ్ కో, బెజవాడ, మద్రాసు.

ఇది పద్యకావ్యరూపంలో వెలసిన శ్రీ శంకర భగవత్పాదుల పూజ్యచరితము. విద్యారణ్యుడని ప్రసిద్ధివడసిన మాధవాచార్యకృతమగు సంస్కృత "శంకర విజయము" నాధారముగా చేసికొని గ్రంథకర్త దీనిని తొమ్మిది ఆశ్వాసాల రమ్యకావ్యంగా రచించారు.

ఈ గ్రంథానికి నాయకుడు సహజంగా శంకరుడు. కృతిపతి శ్రీరామచంద్రమూర్తి. ప్రేరకులు ప్రకాశకులు శ్రీ ఈదర వేంకటరావుపంతులుగారు

దీనికి తర్కరత్న, న్యాయవేదాంత, విద్యాపారీణ శ్రీ బులుసు అప్పన్నశాస్త్రిగారు కావ్యంలోని విశిష్ట గుణగణాలను, కవితా ప్రాశస్త్యాన్ని ఉగ్గడిస్తూ విపులమైన పీఠిక వ్రాశారు.

గ్రంథానిని తొమ్మిది ఆశ్వాసాలలోని కథ సంగ్రహరూపంలో ఇవ్వబడింది:

జగద్గురువగు శంకరుడు గోదావరీ మండలము నుంచి కేరళ (మళయాళ) రాజ్యమునకు వలస వెళ్ళిన ఆంధ్ర బ్రాహ్మణ వంశీయుడు. కాలటి అగ్రహారం జన్మస్థానము ఈయన క్రీస్తుశకం ఆరవ శతాబ్దంవాడని అనేకమంది చరిత్ర పండితులు సిద్ధాంతీకరించారు.

"మున్నదిరెండేళ్ళ జీవితములో సకల వేదములు, సర్వ శాస్త్రములు, పురాణములు పఠించి ప్రయాణ సౌకర్యములులేని యానాడు పాదచారియై యా సేతుహిమాచలము పర్యటించి, సర్వ మతములను ఖండించి, యద్వైతమతము నెలకొల్పి, నాటి రాజేంద్రుల నందరను శిష్యులుగా జేకొని, స్వమత వ్యాప్తికిని, తదీయ సంరక్షణమునకును శృంగగిర్యాది క్షేత్రములందు మఠములను నెలకొల్పిన" అనన్య సామాన్య ప్రతిభావంతుడు అలోక మహిమాన్వితుడు శంకరుడు.

మాధవవిద్యారణ్యకృత "శంకర విజయము"నే ఆధారముగా చేసుకొని రచన సాగించినప్పటికీ గ్రంథకర్త మూలమునుండి మిక్కిలి మిక్కిలిగా కొంత స్వేచ్ఛాను వాదం చేసి. ఔచిత్యదృష్టితో అవసరమైనచోట్ల కొన్ని మార్పులు చేశారు.

శంకరవిజయం కావ్యమే అయినప్పటికీ దీనిలో శాస్త్రచర్చలు మెండుగా కానవస్తాయి. దీనిని నిజానికి పర్విశాస్త్ర సముచ్చయము నన వచ్చునని పీఠికలో పేర్కొన్నారు.

ఈ విద్వత్కవిరచనము శబ్దార్థసౌష్ఠవంతో కూడి, మనోజ్ఞమైన ధారాశుద్ధిగలిగి ప్రసాదగుణభరితమై అలరుచున్నది శాంతరసప్రధానమైన ఈ "శంకరవిజయము" ఉత్తమ కావ్యములలో ఒకటి.

మచ్చుపద్యములు:

క. కనుమావు దినుసుపయ్యెద
కొన కుతికంటున ఘటించుకొని యా గృహమే
దిని తలపోరగ దీనా
ననమాత్రము కానబడగ నలకువ ననియెన్.

ఉ. గ్రామము పాతివాడల ని
రంతరముల్ దిరిపంబునెత్తి నా
స్వామిని సుల్ దనూజులను
పొరుచునుండును, దెప్పుడానిలో
సాము మగండు సామునిజ
సంతతియున్ భుజియింపబెట్టి యా
యామెకుకుల్ భుజించి కొర
ప్రాణముతో మనుచుండు, నందనా!

"మౌనవ్యాఖ్యను బ్రహ్మతత్త్వమెరిగింపన్
వామదేవాది స
న్మానుల్ శంకలు వాసి శిష్యులయి సం
భావింతురేదేవు, నా
జ్ఞానానందమయుండె శిష్యజనర
క్షాదీక్ష మర్త్యాకృతిన్
బూనన్ శిష్యతగాంచి కొల్చెదరు దో
న్యుల్ పల్వురన్యావృతుల్.

గీ. బొగ్గె భువి ప్రగ్గిపజమై పొదలునట్లు,
చెరకు నలగి పాకగియును జక్కెరయగునట్లు,
మన్ను బలుకాక గావమౌమాక్కె గష్ట
జీవి నయివృత్తిచే సుఖజీవికాడె"

—అమాత్యుడు

జైహింద్ జాతీయ గీతములు

పబ్లిషర్స్ బాలసరస్వతీ బుక్‌డిపో: ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్ కర్నూలువారి ప్రచురణ. వెల ఆరుఅణాలు. ఇందులో పద్దెనిమిది జాతీయ గీతాలున్నవి. ప్రతులకోసం ప్రచురణ కర్తలపేర కర్నూలుకు వ్రాయాలి.

షోయిబుల్లాఖాన్ (బుర్రకథ): గ్రంథకర్త చెర్విరాల బాగయ్య, ప్రకాశకులు: కొండావీరయ్య, మహంకాళివీధి, సికింద్రాబాద్. వెల నాలుగు అణాలు. రజాకార్ల దౌర్జన్యాన్ని వివరిస్తూ, వారి దురంతాలకు బలియైన "ఇమ్రోజ్" పత్రికా సంపాదకుడు షోయిబుల్లాఖాన్ జీవితచరిత్ర బుర్రకథ రూపంలో ఇందులో వివరించబడింది. ప్రతులకు ప్రచురణ కర్తలపేర వ్రాయాలి.

గ్రంథ స్వీకృతి

హిందీ తెలుగు బాషాబోధిని

మల్లెల వెంకటేశ్వర్లు (హిందీ భూషణ్): కర్త రాజాశేషగిరిరావు (సాహిత్యరత్న) గారు రచించినది. కృష్ణాజిల్లా గుడివాడలోని ఆంధ్ర ప్రాంత హిందీ ప్రచార్ సభవారు ప్రచురించారు. వెల ఆరు అణాలు. ప్రతులకు ప్రకాశకుల పేర వ్రాయాలి. హిందీని కొత్తగా అభ్యసించదలచుకున్న విద్యార్థులకు తెలుగులిపిలో వ్రాయబడిన ఉచ్చారణతో, తెలుగు అర్థాలతోవున్న ఈ చిన్న పుస్తకం చాలా ఉపకరించగలదు.

తెలుగు చదువు మహమ్మదీయ సోదరుల మేలుకొరకై, చిత్తూరుజిల్లా పుంగనూరు కాపురస్థులు ఖాజీ సయ్యద్ ఇస్మాయిల్ సాహెబ్ గారిచే ప్రకటించబడిన (1) ఈమాన్‌నామా. (2) నమాజుకి తరీఖా. (3) మజామునీరంజాన్. (4) ఇమామ్‌హుసేన్ తర్జుమా. (5) ననాతీనామా. (6) ... (7) ... (8) ... నామా. (9) ... నామా. (10) ... నామా. (11) ... నామా అను మహమ్మదీయ మతశాస్త్ర గ్రంథాలు మా కార్యాలయానికి చేరినవి. ఈ పుస్తకాలన్నింటి వెల రెండు రూపాయల, ఆరు అణాల, ఆరు పైసలు. ప్రతులకు గ్రంథకర్తపేర పుంగనూరు, చిత్తూరు జిల్లా అనే చిరునామాకు వ్రాయాలి. ఉరుదూ తెలియని తెలుగు మహమ్మదీయులకు ఈ పుస్తకాలు నిస్సందేహంగా ఉపకరించగలవు.

ఎస్. జి. ఓ. ల సంఘం ప్రత్యేక సంచిక

చెన్నరాష్ట్ర నాన్-గెజెటెడ్ ఉద్యోగుల సంఘం 27 వ వార్షిక సమావేశం సందర్భంలో ప్రచురించబడిన ప్రత్యేక సంచిక "ఆంధ్రప్రభ" కార్యాలయానికి చేరింది.

ఎన్. జి. ఓ. ల శ్రేయోభివృద్ధికి కేంద్ర సంఘంవారు ఇన్నాళ్ళూ జరిపిన కృషిని వివరిస్తూ ఒక వ్యాసం, మద్రాసు ప్రధాని శ్రీ ఓ. రామస్వామిరెడ్డియార్ సభ జయప్రదంగా జరగాలని కోరుతూ పంపిన సందేశం కొన్ని చిత్రపటాలతో సంచిక ఆకర్షణీయంగా వున్నది.

అస్సాం గవర్నరు గిరి

శ్రీ ప్రకాశంగారి పేరు కూడా సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 31—

ఇండియా రాజ్యాంగ పరిషత్తులోని అస్సాం ప్రతినిధులందరూ కలిసి అస్సాం గవర్నర్ గిరి నియామకాన్నిగురించి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు పేర్ల పట్టికను అందజేశారని తెలుస్తున్నది.

అస్సాం గవర్నర్‌గా ఈ క్రింది ప్రముఖులలో ఎవరినైనా నియమించవలసిందని వీరు సూచించినట్లు తెలుస్తున్నది:— డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీ ఎస్. గోపాలస్వామి అయ్యంగార్; శ్రీ కె. ఎమ్. మున్షీ, శ్రీ టి. ప్రకాశం. (యు. పి. ఐ)

(2 వ కాలం తరువాయి)

నాన్ని సభవారు ఆమోదించారు.

తదనంతరం, కాలేజీలలో విద్యార్థులకు ప్రవేశం యిచ్చేసందర్భంలో యూనివర్సిటీలకు, తమకుతామే నిబంధనలు నిర్ణయించుకొనే హక్కు వుండాలని, మెట్రిక్యులేషన్ పరీక్షలకు ప్రత్యేక తరగతులు ప్రారంభించడానికి హైస్కూల్స్‌కు అనుమతి యివ్వాలని ఒక తీర్మానంచేయబడింది.

సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలపై చర్చ ముగిసిన పిమ్మట సభాధ్యక్షుడు సర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ ఉపన్యసిస్తూ కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘంవారు అన్ని యూనివర్సిటీలను సందర్శించనున్నారని, ఆ తరుణంలో వైస్ ఛాన్సలర్స్ విద్యారంగంలో తాము పడుతున్న సాధకబాధకాలను వివరించి ఉత్తమ విద్యాభ్యాసానికి తగు సూచనలు చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారి కృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది.

సన్నబట్టలు

నూటికి 25 వంతులు ఎక్సైజుసుంకం విధింపు

నేటినుంచి నూతన ఎక్సైజు

(ప్రణాళికలూ అమలు)

న్యూఢిల్లీ, డిశెంబర్ 31—

ఇండియాలోని మిల్లులలో ఉత్పత్తి చేయబడు సన్నటి వస్త్రాల మీద 1949 జనవరి నుంచి నూటికి 25 వంతులు "కిమ్మత్తును బట్టి" ఎక్సైజు సుంకం విధించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దాన్ని గురించి ప్రభుత్వం నేడు ఈ క్రింది ప్రకటన చేసింది.

"ఇన్‌ఫ్లేషన్ నివారణకుగాను విలాసవస్తువుల మీద ఎక్సైజు విధించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు 1948 నవంబరు లో ఫైనాన్సు శాఖ ప్రకటనలో తెలియజేయబడింది. ఆ నిర్ణయం ప్రకారం ఈ 1949 జనవరినుంచి ఇండియాలోని మిల్లులలో ఉత్పత్తి చేయబడు సన్నని బట్టలమీద నూటికి పాతికవంతుల చొప్పున కిమ్మత్తును బట్టి ఎక్సైజు సుంకం విధించాలని నిర్ణయించటమైనది. సెంట్రల్ ఎక్సైజు ..."

1949 జనవరి నెలకు పూర్వం ఉత్పత్తి అయిన సన్నవస్త్రాలపై ఈ సుంకం విధించటం జరగదు.

అదనపు ఆదాయం

సన్నసూలు వస్త్రాలపై సుంకం విధిస్తూ ... [illegible]

బొంబాయిలో ఓడరేవు కార్మికుల బైఠాయింపు సమ్మె

యూనియన్ అధ్యక్షుని హామీపై సమ్మె విరమణ

బొంబాయి, డిశెంబర్ 30— [illegible]

బొంబాయిలో ట్రాక్టర్లతో వ్యవసాయం

[illegible]

ప్రజా సహకారం: ప్రభుత్వ కృషి కేవలం పట్టుకొమ్మ

కుటీర పరిశ్రమలను ప్రోత్సహించవలసిందిగా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి ఉద్బోధ

(మన విలేఖరి)

రేపల్లె, డిశెంబర్ 30—

మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రివర్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు రేపల్లె తాలూకాలో నిజాంపట్నం, అడవుల దీవి వగైరా గ్రామాలలో పర్యటనచేసి నిన్న యిచ్చటికి వచ్చారు. ఆయనవెంట ఇంజనీర్, అసిస్టెంటు ఇంజనీర్, హైవేస్ ఇంజనీర్ కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్, డిప్యూటీ కలెక్టర్, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గారు ఉన్నారు.

స్థానిక కాంగ్రెస్ నాయకుడు శ్రీ గుత్తికొండ ... "ప్రజాభిమాని" పత్రికా ... [illegible]

ముస్లిం బాలికలు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. ఇంకా అనేకమంది మెమోరాండంలు సమర్పించారు. వాటికి మంత్రి సముచిత సమాధానం చెప్పారు. ... [illegible]

నిజాంపట్నంలో

[illegible]

డాక్టర్ కె. బి. కృష్ణగారికి పొన్నూరు పౌరుల జోహార్లు

పొన్నూరు, డిశెంబర్ 29— [illegible]

రేషన్ హెచ్చింపునకు విజయనగరం పౌరుల అభ్యర్థన

విజయనగరం, డిశెంబర్ 31— [illegible]

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

గుంటూరు, జనవరి 1— [illegible]

విద్యార్థులకు హెచ్చరిక

[illegible]

డాక్టర్ గురుమూర్తిగారికి స్మారకచిహ్నం

సహకార గ్రామసేవక శిక్షణకేంద్రాన్ని స్థాపించడానికి ప్రముఖుల నిర్ణయం

రాజమండ్రి, డిశెంబర్ 29—

సౌత్ ఇండియా కోఆపరేటివ్ ఇన్సూరెన్స్ సొసైటీ అధ్యక్షులు శ్రీ వాడ్రేవు వియ్యన్న పంతులుగారి అధ్యక్షతను ఈ జిల్లాలోని ప్రముఖ సహకారవేత్తలు 27 వ తేదీని యిచ్చట సమావేశమై డాక్టర్ గురుమూర్తిగారి మరణానికి తమ సానుభూతిని తెలియజేశారు. ... [illegible]

డాక్టర్ గురుమూర్తిగారి స్మారక చిహ్నంగా సహకార గ్రామసేవక శిక్షణ కేంద్రాన్ని స్థాపించి గ్రామసేవకులను తర్ఫీదు చెయ్యడానికి తీర్మానించబడింది. ఈ కార్యక్రమానికి శ్రీయుతులు వాడ్రేవు వియ్యన్న, నరసింహదేవర సత్యనారాయణ, సుంకర కృష్ణస్వామి, ... రావు గార్లతో ఒక కమిటీ నియమించబడింది.

డాక్టర్ గురుమూర్తిగారికి తాడేపల్లిగూడెం డాక్టర్ల జోహార్లు

తాడేపల్లిగూడెం జనవరి 1—

తాడేపల్లిగూడెం తాలూకా మెడికల్ అసోసియేషన్‌వారు ఇటీవల డాక్టర్ కె. వెంకట్రామయ్యగారి అధ్యక్షతను సమావేశమై డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి ఆకస్మిక మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానంచేశారు.

యాత్రికుల పన్ను

బస్సు ప్రయాణీకులకుకూడా వర్తింపచేయాలని

తిరుపతి కౌన్సిల్ నిర్ణయం

(మన విలేఖరి)

తిరుపతి, డిశెంబర్ 28—

తిరుపతి పురపాలక సంఘ సమావేశం చెయిర్మన్ శ్రీ సి. యస్. రామయ్యగారి అధ్యక్షతను 27 వ తేదీన జరిగింది. ... [illegible]

మరొక తెలుగు పత్రిక

తెనాలి, డిశెంబర్ 30— [illegible]

నవజీవన

[illegible]

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ తదియ ఆదివారం జనవరి 2-వ తేదీ

తదియ సాయంత్రం 6-28 గంటలవరకు

శ్రవణం నక్షత్రం సా॥ 3-54 గంటలవరకు

వర్జ్యం రాత్రి 8-22 నుంచి 10-9 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[సోమవారం, జనవరి 3]

విజయవాడ

357 1 మీటర్లలో: ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు, 7-20 వాద్యసమ్మేళనం, 7-30 గ్రామీణ పాట, ఎస్. కృష్ణమూర్తి; 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-10 రాగిణి (రికార్డులు), 8-30 ముగింపు. ... [illegible]

మద్రాసు

[illegible] ... 7-30 నారాయణరావు వ్యాస్ (రికార్డులు) 9-30 గ్రామఫోన్ రికార్డులు.

లంచగొండి ప్రభుత్వోద్యోగులకు శిక్ష

మద్రాస్ ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, డిశెంబర్ 31—

గడచిన ఆగస్టు 12 మంది ప్రభుత్వోద్యోగులపై లంచగొండితన నేరం ఋజువైనది. వీరిలో కొందరిని డిస్మిస్‌చేసి, మరి కొందరిపై ప్రభుత్వం తగుచర్య తీసుకొన్నది. 18 మందిపై మోపబడిన నేరం ఋజువుకాలేదు వారిపై ప్రభుత్వం ఏచర్య తీసుకోనలేదు.

ఆగస్టు మాసాంతానికి లంచగొండితన నేరం ఆరోపించబడిన 187 మంది ఉద్యోగులపై విచారణ పూర్తికాలేదు

మద్రాస్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ

జనవరి 13 వ తేదీన సమావేశం

మద్రాసు, జనవరి 1—

మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం జనవరి 17 వ తేదీన జరుగుతుంది ... ప్రభుత్వభవనంలో ... సమావేశం జరుగుతుంది. వచ్చే శాసనసభల సమావేశాలలో ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లులనుగురించి ఈ సమావేశాలలో చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

ఆహారపు కట్టెల అమ్మకం

చౌకడిపోల సౌకర్యం రద్దు

మద్రాసు, డిశెంబర్ 31—

ప్రత్యేకంగా కొన్ని దుకాణాలలో ... కట్టెలను కంట్రోల్ ధరలకు అమ్మే చౌకడిపోల పద్ధతిని జనవరి ఒకటవ తేదీనుంచి రద్దుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు ఒక ప్రకటన వెలువడింది.

మల్లెమడుగు ప్రాజెక్టు కమిటీ

తిరుపతి, డిశెంబర్ 21—

మల్లెమడుగు ప్రాజెక్టు కమిటీవారు శ్రీ ... అయ్యగారి అధ్యక్షతను ... సమావేశమై మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ ... మల్లెమడుగు ప్రాజెక్టు ప్రారంభింపవలసిందిగా కోరడానికి తీర్మానం చేశారు.

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

1949, 50 ఆర్థికసంవత్సరం (1-4-1949 తో ప్రారంభం కానున్నది) లో ఈ క్రింద తెలిపిన విషయాలు ఫీజు వసూలుచేయడానికి హక్కులు కమిషనర్ కార్యాలయం రిపన్ బిల్డింగ్సు, పార్కుటౌన్, మద్రాసులో మధ్యాహ్నం 3 గంటలకు ఆయా అంశాలకు ఎదుట సూచించిన తేదీలలో బహిరంగ వేలంలో అమ్మబడుతుంది. ఈ వేలం సందర్భంలో ఎవరైనా వేలంపాటపాడినచో, అది అత్యధిక మొత్తానికి పాడినపాటఅయినా, మరోరకమైనా, అది అంగీకరించబడుతుందిగాని, దానిని కమిషనర్ ఆమోదించే తీరవలసినదేమీ లేదన్న విషయాన్ని అందరూ స్పష్టంగా గుర్తించాలి. ... [illegible]

వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందుగా రెవిన్యూ ఆఫీసర్ కార్యాలయంలో లభించే డ్రాఫ్టు అగ్రిమెంటును పరిశీలించవలసి వుంటుంది.

ఈ వేలానికి సంబంధించిన ఏ విషయాన్ని గురించైనా వివరాలు కావలసివచ్చినచో వాటిని కార్పొరేషన్ రెవిన్యూ ఆఫీసరునుండి తెలుసుకోవచ్చు.

రిపన్ బిల్డింగ్స్,
మద్రాసు, 27-12-48.

పి. ... నరసింహం,
కమిషనర్.

(ఏ) ఫీజు వసూళ్ళకు హక్కు

	సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం రు.	బిడ్ డిపాజిట్ మొత్తం రు.	వేలం జరిగే తేదీ
1. షీప్ స్లాటర్ హౌస్, (పెరంబూర్)	17,500	1,000	17-1-1949
2. కాటిల్ స్లాటర్ హౌస్, (పెరంబూర్)	8,750	500	డిటో
3. షీప్ స్లాటర్ హౌస్, (సైదాపేట)	2,500	600	డిటో
4. షీప్ - మీట్ మార్కెట్, షీప్ స్లాటర్ హౌస్, (పెరంబూర్)	150	50	డిటో
5. షీప్ - మీట్ మార్కెట్, కాటిల్ స్లాటర్ హౌస్, (పెరంబూర్)	350	100	డిటో
6. పిగ్ స్లాటర్ హౌస్, (పెరంబూర్)	300	100	డిటో
7. స్లాటర్ హౌస్, పెరంబూర్‌కు చేరివున్న సైకిల్ స్టాండ్లు	300	100	డిటో
8. జంతుశాలకు వెళ్లే ప్రేక్షకులు. దానికి చెందిన సైకిల్ స్టాండ్ ఉపయోగం	5 500	1,000	18-1-1949
9. జంతుశాలలోని తినుబండారాల బళ్ళు నడపటం.	2,000	200	డిటో
10 జంతుశాలలో కేఫ్ నడపటం.	2,000	200	డిటో
11. మూర్ మార్కెట్ సమీపంలో టాక్సీ స్టాండ్.	4,500	600	డిటో
12. మూర్ మార్కెట్‌కు చేరివున్న సైకిల్ స్టాండ్లు.	400	100	డిటో
13. ఎలిఫెంట్ గేట్ కార్ట్ అండ్ లారీ స్టాండ్.	3 000	600	డిటో
14 థాట్సర్ మల్లప్ప మార్కెట్, వాల్ టాక్స్ రోడ్.	800	200	19-1-1949
15 త్యాగరాయ నగర్‌లోని పెంపుడు స్టాల్సు	930	200	డిటో
16 మునిసిపల్ వెజిటబుల్ మార్కెట్, సైదాపేట.	4 0 0	500	డిటో
17. ఆయనవరం డెయిలీ మార్కెట్.	700	200	డిటో
18 పెరవళ్లూరు వెజిటబుల్ సంత.	400	[illegible]	డిటో

(బి) తొలగించే హక్కు

1. పెరంబూర్ స్లాటర్ హౌస్‌నుండి రక్తాన్ని, పేగులు వగైరాలు పేడ వగైరా తీసుకువెళ్ళటం	1,000	200	20-1-1949
2. సైదాపేట స్లాటర్ హౌస్‌నుండి రక్తాన్ని పేగులు వగైరాలు పేడ వగైరా తీసుకువెళ్ళటం.	200	50	డిటో
3. ఒట్టేరి ట్రెంచింగ్ గ్రౌండ్‌నుండి నైట్ సాయిల్ మెన్యూర్	1,000	200	డిటో
4. కొడుంగైయూర్ ట్రెంచింగ్ గ్రౌండ్ నుంచి నైట్ సాయిల్, ఆకులు, ఎరువు	350	100	డిటో
5. పెరవళ్లూరు, సెంబియం నుంచి నైట్ సాయిల్ మెన్యూర్	300	100	డిటో
6. సైదాపేట ట్రెంచింగ్ గ్రౌండ్‌నుండి నైట్ సాయిల్ మెన్యూర్.	100	100	డిటో
7. పెరంబూర్ స్లాటర్ హౌస్‌లో చంపబడిన జంతువుల పేగులలోని మలపదార్థం, ఒట్టేరి ట్రెంచింగ్ గ్రౌండ్‌లో వుంచబడినది.	200	50	20-1-19..
8. సైదాపేట స్లాటర్ హౌస్‌లో చంపబడిన జంతువుల పేగులలోని మలపదార్థం.	60	25	డిటో
9. ఈ క్రింది కాన్సర్వెన్సీ డిపోల నుంచి గోమయం.			
(1) రాయపురం "ఏ" డిపో	200		
(2) బేసిన్ బ్రిడ్జి "బి" ,,	400		
(3) మూర్ "సి" ,,	750		
(4) పుదుపేట "డి" ,,	800	ఒక్కొక్క అంశానికి	21-1-49
(5) కృష్ణాంపేట "ఇ" ,,	200	50	
(6) నార్త్‌క్స్ బ్రిడ్జి "ఎఫ్" ,,	150		
(7) పెరంబూర్ "జి" ,,	250		
(8) కోడంబాకం "హెచ్" ,,	100		
(9) సైదాపేట "ఐ" ,,	100		

రూపవాణి

ఫిల్ముల డిస్ట్రిబ్యూషన్ ★★★

ప్రభుత్వం ఆధ్వర్యం కింద జరగవలసిన ఆవశ్యకత

దేశంలో చలనచిత్ర పరిశ్రమ పరిస్థితిని పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వం ఒక కమిటీని నియమించడానికి యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇది ముదావహం. పరిశ్రమను పునర్నిర్మించడమేగాక, ప్రజల నైతికోన్నతికి, విజ్ఞాన వికాసానికి దోహదమిచ్చి, వినోదం కలిగించే ఈ పరిశ్రమ విషయంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవడం ఎంతైనా అవసరం.

చలనచిత్ర పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న చిక్కులేవో ప్రభుత్వం ముందుగా గమనించాలి. ముడిఫిల్ము విషయం నిర్మాతలకు ఎంతో ఇబ్బందినీ, ఇరకాటాన్నీ కలిగిస్తున్నది. ఈ ముడి ఫిల్ము వ్యాపారం విదేశీయుల చేతిలో వుంది. ముడి ఫిల్మును, రసాయనిక ద్రవ్యాలను దేశంలోనే ఉత్పత్తి చెయ్యడానికి యత్నిస్తూ, పరిశ్రమకు అవసరమైనంత ముడిఫిల్ము సక్రమంగా దిగుమతి అయ్యే మార్గాలను ప్రభుత్వం నిర్ణయించాలి.

పరిశ్రమ పునర్నిర్మాణ మార్గాలను అన్వేషించడంలో ప్రభుత్వం ఈ క్రింది విషయాలను గమనించడం అవసరం; దక్షిణ ఇండియాలో ప్రస్తుతం అమలులో వున్న పద్ధతులనుబట్టి, చిత్రం రాబడిలో సినీమా థియేటర్ యజమాని నూరింట 50 వంతులు, డిస్ట్రిబ్యూటర్ 7½ వంతులు—అంటే నిర్మాతకు వచ్చేవాటాలో నూరింట 15 వంతులు తీసుకొంటున్నారు. మిగిలిన 42½ వంతులు నిర్మాతకు చెందుతూవుంది.

చలనచిత్రం తయారుచెయ్యడానికి అవసరమైన పెట్టుబడి పెట్టడం, నటీనటులను సమకూర్చు [illegible]

కొన్నిలక్షల ఖర్చుపెట్టి చిత్రం పూర్తిచేసిన తరువాత కత్తిరింపులకు బలియిచ్చి, వికృతం చెయ్యడానికి బదులు—ముందే నిర్మాణదశలో వుండగానే దానిని సెన్సారులు ఆమోదించే ఏర్పాటు చెయ్యడంవల్ల నిర్మాతలు అనవసర వ్యయప్రయాసలకు లోనుకావలసిన చిక్కువుండదు.

విదేశచిత్రాలు

సెన్సారింగ్ విషయంలో ఇండియా కంతటికీ సామాన్యంగా వర్తించదగు ఒక కోడ్ నిర్ణయించడానికి యోచనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇది ఫలించినా, ఫలించకపోయినా ప్రస్తుతం రాష్ట్రాలు ఈ సందర్భంలో అనుసరిస్తున్న విధానం విదేశీయ చిత్రాలకు కూడా వర్తించాలి. పదేశాలలో సంఘజీవనం అలావుంటుంది కనక [illegible]

ఆటపాటలద్వారా విద్యాబోధన

అఖిలభారత శిశుసంఘం వార్షికసభలో డాక్టర్ పట్టాభి ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30—

దేశంలో పిల్లలందరికి తగు శ్రద్ధాభక్తులతో ఉత్తమ శిక్షణ గరపవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి వక్కాణిస్తూ డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు అఖిలభారత శిశుసంఘవార్షిక సమావేశానికి [illegible]

సర్దార్ పటేల్

ఈ నెల కడపటివారంలో హైదరాబాద్ ఆగమనం

చెన్నపురికి, మైసూరికికూడా రానున్నాడట

(మన విలేఖరి)

హైదరాబాద్, జనవరి 1— [illegible]

పాకిస్థాన్ చేజిక్కిన నిజాం ఋణపత్రాలు

ప్రత్యామ్నాయ పత్రాలను జారీచేయడానికి ఇండియా ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31— [illegible]

చెన్నపురిలో ఇంజినీరింగు వస్తుప్రదర్శన

గవర్నర్ చే ప్రారంభోత్సవం

మద్రాసు, డిసెంబర్ 31— [illegible]

"వందేమాతరం" గీతం

కలకత్తా, డిసెంబర్ 31— [illegible]

చెన్నపురిలో నీటి సరఫరా

మద్రాసు, డిసెంబర్ 31— [illegible]

పాకిస్థాన్ నిరాకరణ

[illegible]

'డిఫెన్స్' ఖాతా స్తంభన

[illegible]

నాలుగు షరతులపై తమసంస్థ రద్దుకు నిజాం స్టేట్ కాంగ్రెస్ పోటీ నాయకుల సమ్మతి

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, డిసెంబర్ 31—

తాము సూచించే నాలుగు షరతులను స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థ అంగీకరించే పక్షంలో తమ సంస్థను రద్దు చేయడానికి అంగీకరిస్తామని పోటీ స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నేడు ప్రకటించారు.

శ్రీ రావుగారు సూచించిన నాలుగు షరతులు ఇవి:— (1) న్యాయమైన అభిప్రాయ భేదాలను స్వేచ్ఛగా ప్రకటించడానికి వీలుగా స్టేట్ కాంగ్రెస్ ను ప్రజాస్వామిక సంస్థగా పునర్నిర్మాణం చేయాలి. (2) స్టేట్ కాంగ్రెస్ ను ఒకే నాయకుని క్రింద ఏకైక నిరంకుశపక్షంగా నెలకొల్పే అన్ని ప్రణాళికలను మానుకోవాలి. (3) కమ్యూనిస్టులపట్ల తన వైఖరిని స్టేట్ కాంగ్రెస్ ఇదమిత్థముగ నిర్ణయించాలి. ప్రస్తుతం స్టేట్ కాంగ్రెస్ లో ఎక్కువ పలుకుబడి సంపాదించుకున్న కమ్యూనిస్టు అనుకూలవర్గాలను తొలగించాలి (4) సత్యాగ్రహ సమయంలోను, తర్వాతను తమ నిరంకుశచర్యలతో ప్రజలకు కష్టనష్టాలు కలిగించిన కొన్నివర్గాలను స్టేట్ కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి.

పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ సలహాను అనుసరించికూడా సంస్థానం పునర్నిర్మాణ మహాకార్యంలో కాంగ్రెస్ లోని అన్నివర్గాలవారి సహకారం మాత్రమేకాక, ఇతరుల సహకారం అవసరమని శ్రీరావుగారన్నారు.

తమసంస్థను రద్దుచేయడానికి పోటీ నాయకులు తమ భావాన్ని ప్రకటించడం ఇదే తొలిసారి. [illegible]

పెట్రోలును సాధ్యమైనంత త్వరలో అందరికి సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నామని ప్రభుత్వ ప్రతినిధి నాతో అన్నారు.

పారిస్ కు వెళ్ళిన నిజాం ప్రభుత్వ ప్రతినిధి

తిరిగి ఉద్యోగం

హైదరాబాద్, డిసెంబర్ 31—

లోగడ తాత్కాలికంగా ఉద్యోగంనుంచి తొలగించబడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర శాఖాధికారి డాక్టర్ యూసుఫ్ హుస్సేన్ ను మిలిటరీ ప్రభుత్వం మరలఉద్యోగంలో నియమించింది.

మిత్రరాజ్యసమితి భద్రతాసంఘంలో హైదరాబాదు పక్షంగా వాదించడానికి నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ నాయకత్వాన పారిస్ వెళ్ళిన నిజాం ప్రభుత్వ రాయబారవర్గ సభ్యులలో డాక్టర్ హుస్సేన్ కూడా ఒకడు.

ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వానుమతి లేకుండా ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని దేనికోసమైనా చందాలు వసూలు చేయరాదని మిలిటరీ ప్రభుత్వం [illegible]

బొంబాయి మంత్రులతో గవర్నర్ చౌధరి చర్చ

బొంబాయి, డిసెంబర్ 31— [illegible]

(4 వ పేజీ తరువాయి)

[illegible]

ద్వితీయ ప్రపంచ మహాయుద్ధంలో ఘనవిజయం సాధించిన ఈ అగ్రరాజ్యాలమధ్య ఇంకా పరస్పర సహకారభావం పూర్తిగా నశించలేదనడానికి ఒక లింకుమాత్రం మిగిలివున్నది. అది వచ్చే ఫిబ్రవరిలో ఆస్ట్రియా శాంతిసంధి సమస్యనుగురించి కలిసి చర్చించడానికి ఈ అగ్రరాజ్యాలు నిశ్చయించడమే.

మరాఠ్వాడాలో ఎన్నికల ఏర్పాట్లు

ఔరంగాబాద్, డిసెంబర్ 31— [illegible]

హైదరాబాద్ లో పెట్రోలుకరవు

దాదాపు 10 వేలకార్లు ఆగిపోయాయట

(మన విలేఖరి)

సికిందరాబాద్, డిసెంబర్ 31— [illegible]

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 2
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
3-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 806659

ధార్ కమిటీ నివేదిక: రాష్ట్రపతి నిశితవిమర్శ

న్యూ ఢిల్లీ, జనవరి 1—

అఖిలభారత జాతీయ శిక్షకసంఘంవారు తనకు స్వాగతమిచ్చిన సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు ప్రసంగిస్తూ, ధార్ కమిటీ సిఫారసులు తనకు అమితాశ్చర్యం కలిగించినవనీ, బ్రిటిష్ పాలనలోవున్నట్లే దేశాన్ని ఇప్పుడు కూడా వుంచడం జాతీయ ప్రభుత్వానికి కళంకమనీ, భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం జరిగితీరాలనీ నొక్కి వక్కాణించారు. (యు. పి. ఐ.)

దక్షిణ కొరియాలో రిపబ్లిక్ ప్రభుత్వానికి అమెరికా ఆమోదం

వాషింగ్టన్, జనవరి 1—

దక్షిణ కొరియాలోని రిపబ్లిక్ ప్రభుత్వాన్ని పూర్తిగా ఆమోదించి, అక్కడి అమెరికన్ ప్రతినిధి కార్యాలయానికి రాయబార కార్యాలయ ప్రతిపత్తి నిస్తున్నామని యునైటెడ్ స్టేట్స్ సేరు ప్రకటించింది.

నూతనవత్సరాగమనంతో ఇండో-పాకిస్థాన్ చరిత్రలో నవఘట్టం

జనవరి 1 అర్ధరాత్రినుంచి ఉభయ ప్రభుత్వాల ఆదేశానుసారం కాశ్మీర్‌లో యుద్ధవిరమణ

భద్రతాసంఘం ప్రసక్తిలేకుండానే ఢిల్లీ సూచనకు కరాచీ ఆమోదం

కమిషన్ కొత్త ప్రతిపాదనకు సమ్మతి ఫలితం

("ఆంధ్రప్రభ" ప్రత్యేకవిలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 2—

కాశ్మీర్‌లో గత 14 మాసాలుగా జరుగుతున్న యుద్ధం నిన్న, అనగా 1949 జనవరి ఒకటవ తేదీ శనివారం రాత్రి 11-59 నిముషాలకు, ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల సమ్మతిపై విరమించబడింది.

సంవత్సరాదినాడు, అనగా 1949 వ సంవత్సరం జనవరి ఒకటవ తేదీన, కాశ్మీర్‌లో ప్రారంభమౌతున్న యుద్ధవిరమణ కాశ్మీర్ సంస్థానానికి శాంతి ప్రదాయిని, ఇండియా, పాకిస్థాన్ ప్రజల మధ్య స్నేహసౌహార్ధముల అభివృద్ధికి నాంది కాగలదని ఆశిస్తున్నానని నిన్న సాయంత్రం అలహాబాదులో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ఇండియాప్రధాని పండిట్ నెహ్రూ ఉద్ఘాటించగా, సభలో వున్న ప్రేక్షకులు లక్షమందికి పైగా మిన్నుముట్టేటట్లు హర్షనినాదాలు చేశారు.

యుద్ధవిరమణ ప్రకటనపై కరాచీలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వ్యాఖ్యానిస్తూ కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి తొలి ...

... కుంతా పాకిస్థాన్ సర్వసేనాధిపతి యుద్ధవిరమణకు సమ్మతించగల పక్షంలో శనివారం రాత్రి 11-59 నిమిషాలనుంచి కాశ్మీర్‌లో యుద్ధాన్ని విరమించవలసిందిగా ఇండియా సర్వసేనాని సర్ రాయ్ బుచర్‌కు ఇండియా ప్రభుత్వం ఆదేశించింది. ఆ ప్రకారమే యుద్ధవిరమణకు ...

సైబిసైబ్ సన్నాహాలు

ఇండియా ప్రభుత్వ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 1—

[మిగతా 2 వ పేజీలో]



ఇటీవల హైదరాబాద్‌లో వున్నప్పుడు తన భవనానికి వచ్చిన ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూగారికి స్వాగతమిస్తున్న నిజాం నవాబ్

నవభారత ఆర్థిక చరిత్రలో ప్రధాన ఘట్టం: జాతీయసంస్థగా రిజర్వు బ్యాంకి అవతరణ

బొంబాయి, జనవరి 1—

పదునాలుగు సంవత్సరాలనాడు కొంతమంది వాటాదార్లతో ప్రారంభించిన ఇండియా రిజర్వు బ్యాంకి నేటినుంచి ప్రజాసంస్థగా పనిచేస్తుంది. నూరేసి రూపాయల షేరును రు. 118-10-0 చొప్పున బాండ్ల రూపంలో 1970-1975 లోగా చెల్లేటట్లు వారికి మునరా చెల్లించడానికి ఏర్పాట్లు జరిగినవని తెలుస్తున్నది.

ఇండియా రిజర్వుబ్యాంకిని జాతీయం చేయవలసినట్టు ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయాన్ని ఫిబ్రవరి నాల్గవ తేదీన అప్పటి ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టి ఇండియా పార్లమెంటులో ప్రకటించాడు. ఇండియా పాకిస్థాన్‌ల తరఫున రిజర్వు బ్యాంకి వ్యవహరించడం 1948 సెప్టెంబరు 30 వ తేదీతో అంతం అవుతుందని, ఆతరువాత ఇండియా రిజర్వు బ్యాంకిని జాతీయం చేయడానికి ఏర్పాట్లు ...

... చొప్పున 1970-75 లోగా చెల్లేటట్టు నూటికి మూడు రూపాయల వడ్డీతో చెల్లిస్తారని తెలుస్తున్నది. ఈ బాండ్లు వందల సంఖ్యలలోనే (అనగా వంద, రెండువందలు, మూడువందలు వగైరా) వుంటవి. మిగతా చిల్లర మొత్తాలను, నగదురూపంలో 1948 జులై ఒకటినుంచి 1948 డిశంబరు 31 నాటికి అంతమగు అర్ధసంవత్సరానికి నూటికి నాలుగు వంతుల చొప్పున చెల్లింపబడు డివిడెండుతోపాటు చెల్లిస్తారు.

... ఈ 16 మందిలో డైరెక్టర్లలో 8 మందిని వాటాదార్లు ఎన్నుకొనేవారు. నలుగురిని ఇండియా ప్రభుత్వం నామినేట్ చేసేది. బ్యాంకి గవర్నర్‌తో ...

మూరేసి రూపాయల వాటాదార్లకు, రు 118-10-0

[మిగతా 2 వ పేజీలో]

ధర్మ విజయం

ఇండియా ప్రధానికి కాశ్మీర్ ప్రధాని కృతజ్ఞతాభివందనలు

అలహాబాద్, జనవరి 2—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణను ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు సమ్మతించినందుకు కృతజ్ఞత తెలుపుతూ ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఇలా సేదా తంతి పంపించారు:—

"జమ్ము, కాశ్మీర్ ప్రజల తరఫున, నా తరఫున, నా సహచరుల తరఫున యుద్ధవిరమణకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ మీరు పంపిన అభినందన సందేశానికి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలివిగో. నూతన సంవత్సర సందర్భాన మీరు పంపిన ఆశీస్సుకు ప్రణాములకమును.

"కాశ్మీర్ సంస్థానం భవిష్యత్తును కాశ్మీర్ సంస్థాన ప్రజాభిప్రాయమే నిర్ణయించుకోవాలని ఆదినుంచి మేము చేస్తున్న వాదనను, ఇండియా ఆదిమంచి సమ్మతిస్తున్న వాదనను, ఇప్పుడు అందరూ ఆమోదించినందుకు మేము చాలా సంతసిస్తున్నాము. గత సంవత్సరంలో మా పట్ల చూపిన ...

... సంస్థాన ప్రజలపట్ల మీరు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధాసక్తులకు, కాశ్మీర్ సమస్యను అత్యంత విజ్ఞతాపూర్వకంగా పరిష్కరించి ...

(మిగతా ఇదేకాలం చివర)

ఇండియాలో ఆసియా మహాసభ - పండిట్ నెహ్రూ ప్రకటన

ఇండొనీసియాను డచ్ ఇంపీరియలిజం బలిగొంటే ప్రతి ప్రాచ్యదేశానికి ప్రమాదం తప్పదని హెచ్చరిక

పశ్చిమ యూరప్ వైఖరి ఖండన

భద్రతా సంఘం అవలంబిస్తున్న అంటీఅంటని వైఖరి అధిక్షేపణ

అలహాబాద్, జనవరి 1—

ఇండొనీసియన్ సమస్య గురించి యోచింపడానికై అతిత్వరలోనే జరగగల ఆసియా రాజ్యాల సమావేశానికి ప్రతినిధులను పంపవలసిందని ఆసియా రాజ్యాల ప్రభుత్వాలను ఇండియా ప్రభుత్వం ఆహ్వానించింది.

నేటి సాయంకాలం ఇక్కడ బహిరంగసభలో ప్రధాని పండిట్ నెహ్రూ ఈ విషయాన్ని ప్రకటిస్తూ, ఆసియారాజ్యాల మంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటారని ...

ప్రధాని నెహ్రూ డచ్ దుర్మార్గమును తీవ్రంగా ఖండిస్తూ, ఆసియా రాజ్యాలు హాలెండ్‌కు ...

పాశ్చాత్య రాజ్యాల వైఖరి

(మిగతా 4 వ పేజీలో)

(మిగతా 2 వ పేజీలో)

సుమత్రాపై డచ్ దండయాత్ర

మూడు రిపబ్లికన్ రేవులు తమవశమైనట్లు ప్రకటన

బటేవియా, జనవరి 1—

డచ్ సైన్యాలు నౌకలలో సుమత్రాదీవి దక్షిణ తీరంలోదిగి మూడు ఇండొనీసియన్ రిపబ్లికన్ రేవులను వశపరుచుకున్నాయని నేడొక డచ్ సైనిక కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

డచ్ సైనికులు వశపరుచుకున్న మూడురేవులు ...

బ్రిటన్‌లోని డచ్‌రాయబారి డాక్టర్ వాన్ వెర్డెన్ "ప్రత్యేక కార్యభారం" వహించి, నేడు లండన్‌నుంచి బటేవియాకు బయలుదేరారు.

జపాన్‌లోని విదేశీయుల ఆస్తులు

ఎవరివి వారికి తిరిగి ఇవ్వడానికి నిర్ణయం

టోకియో, డిశెంబర్ 31—

అక్షరాజ్యాల మినహా ఇతర దేశీయులకు చెందిన, ఆక్రమణ రాజ్యాల సేనలు ఇప్పుడు వాడుకొంటున్న ఆస్తులను వారి వారి యజమానులకు తిరిగి యిచ్చివేయబడగలవని ఇక్కడి మిత్రరాజ్య ఆక్రమణ ప్రభుత్వ ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈ నిర్ణయానికి అనుగుణంగా బ్రిటన్‌కు చెందిన, ఇప్పుడు రైజింగ్ సన్ పెట్రోల్ కంపెనీ వాడుకొంటున్న ఆస్తి తిరిగి బ్రిటిష్ యజమానులకు అప్పగించబడగలదట.

(ఇదేకాలం పైనుంచి)

"వర్తమానంలో కంటె భవిష్యత్తులో కాశ్మీర్ ఇండియాలు, మరింతగా సన్నిహితత్వంతో, సహైక్యంగా వుంటగలవని విశ్వసిస్తూ మీరు మరింతగా మాకు సహాయం చేయగలరని ఆశిస్తున్నాము." (యు. పి. ఐ.)

సావిత్రి

సచిత్ర మాసపత్రిక

వెలువడింది! జనవరి సంచిక!!

అంజలీదేవి, వరలక్ష్మి, లక్ష్మీరాజ్యం మున్నగు సినీమాతారల బొమ్మలతో, ఘాటైన సినీమా విమర్శలతో, చక్కటి కథలతో వెలువడింది. విడి ప్రతిక 4 అణాలు. ఏజెంట్లు లేనిచోట ఏజంట్లు కావాలి.

వివరాలకు:— సావిత్రి, సిటీ ప్రెస్, గుంటూరు

అమ్మకానికి

8 హార్స్ పవర్స్, రస్టన్ ఇంజన్, 360 R. P. M. 5 కిలోవాట్లు 210 వోల్టులలో డైరెక్టుగా అమర్చబడినది డి సి జనరేటర్ స్విచ్ బోర్డుతో సహా అతి చక్కని పరిస్థితిలో వున్నది

చిరునామా:— ఎం. జమాలీ మహమ్మద్, పాలక్కరై, తిరుచినాపల్లి.

అమ్మకానికి సిద్ధం

షాపులు ఎస్టాబ్లిష్‌మెంట్సు, యజమానులు, షాప్ యాక్టు విధింపనల ననుసరించి, అట్టే పెట్టవలసిన ముఖ్యమైన రిజిస్టరులు తమిళం, ఇంగ్లీషు, తెలుగు భాగాలలో అమ్మకానికి సిద్ధంగా వున్నవి. ఒక పూర్తిసెట్టు వెల రు. 4/- వర్తకులకు డిస్కౌంట్ ఇవ్వబడును.

వివరాలకు:— ఆర్. గోపాలన్, వాన్‌దాస్ నిలయం, వెల్లూరు, C/O కె. శ్రీనివాసన్, సెంట్రల్ న్యూస్ ఏజన్సీ, లాంగ్ బజార్ వెల్లూరు.

ప్రకటన

హైదరాబాదు సంస్థానంలో ఈ క్రింది ప్రదేశాలలో ఏజెంట్లు కావలెను:

గుల్బర్గా, ఆదిలాబాద్, మెదక్, బీదర్, బీడ్, ఉస్మానాబాద్, చిన్నూరు (ఆదిలాబాద్ జిల్లా), సిరిపూర్ (ఆదిలాబాద్ జిల్లా), పాలంచెరువు (మెదక్ జిల్లా), కోహీర్ (బీదర్ జిల్లా).

మేనేజర్, "ఆంధ్రప్రభ"

సభలు: సమావేశాలు

గుడియాతం చేనేత పారిశ్రామికుల సమావేశం జనవరి 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక శ్రీ లక్ష్మీటాకీస్ హాలులో శ్రీ టి అన్నామలై పిళ్లే (ఎం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ పి. నటేశన్ (ఎం. ఎల్. ఏ.) సభను ప్రారంభిస్తారు.

"ఆంధ్రశ్రీ" పత్రికకు ఈ నెల 10 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ దివ్యజ్ఞాన సమాజమందిర భవనంలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేస్తారు.

చెన్నరాష్ట్రి పంచాయితీబోర్డు సానిటరీ ఇన్‌స్పెక్టర్ల మహాసభ మద్రాస్ ప్రభుత్వం ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఆర్. ఎమ్. మాథ్యూ, రాయపురంలోని (చెన్నపురి) స్టాన్లీ మెడికల్ కాలేజీలో జనవరి తొమ్మిదవ తేదీని జరుగుతుంది.

గుంటూరు టెన్నిస్ టోర్నమెంట్స్

గుంటూరు, జనవరి 1—

గుంటూరులో జరగనున్న టెన్నిస్ టోర్నమెంట్స్‌లో శ్రీయుతులు దిలీప్‌బోస్, నరేష్‌కుమార్, కవివాపతి, శేషాద్రి, ఎం. వి జి అప్పారావు, జానికి రామయ్య, భుజంగరావుగార్లు మున్నగు ప్రముఖులు పాల్గొనగలరని తెలుస్తున్నది. శ్రీ సుమంతమిస్రా కూడా టోర్నమెంట్సులో పాల్గొనవచ్చునని తెలుస్తున్నది.

హొస్పూరు, జనవరి 1—

హొస్పూరు పంచాయతీబోర్డువారు డిసెంబర్ 21 వ తేదీని శ్రీ కొప్పాక వెంకయ్యగారి అధ్యక్షతన సమావేశమై గాంధీ జాతియ స్మారక నిధికి నూటపదహార్లు విరాళ మివ్వడానికి తీర్మానించారు. బోర్డునౌకర్లు 10 రోజులజీతం విరాళ మివ్వడానికి తీర్మానించారు.

1 వ పేజీ తరువాయి

సహోకలిసి పదుముగ్గురు డైరెక్టర్లకు ఓటింగ్ హక్కువుంది. కాని ప్రభుత్వం నామినేట్ చేసిన ఒక అధికారికి, ఇద్దరు డిప్యూటీ గవర్నర్లకు మాత్రం ఓటింగ్ హక్కు లేదు.

ఇకనుంచి రిజర్వు బ్యాంకి సెంట్రల్ బోర్డులో 14 మంది డైరెక్టర్లు వుంటారని వారందరిని ప్రభుత్వం నామినేట్ చేస్తుందని తెలుస్తున్నది. వీరిలో గవర్నరుతో సహా 11 మంది డైరెక్టర్లకు ఓటింగ్ హక్కు వుంటుందని, మిగతా ముగురికి ఓటింగ్ హక్కు వుండదని తెలుస్తున్నది. ఇంక బ్యాంకి తాలూకు లోకల్ బోర్డులు ఇదివరకువలెనే తమ కార్యక్రమాన్ని నిర్వహిస్తవి, వీటి సభ్యులనుకూడా ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.

ఇండియా రిజర్వుబ్యాంకి 1935 ఏప్రిల్ ఒకటవతేదీన అయిదుకోట్ల రూపాయల మూలధనంతో ప్రారంభింపబడింది. వాటాదార్లకు నూటికి మూడున్నర చొప్పున చెల్లించిన లాభాలుగాక, 1947 జులై ఒకటినుంచి 1948 జులై 30 వ తేదీతో అంతమగు ఏడాదిలో కేంద్ర ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకివలన పదికోట్ల రూపాయల లాభం వచ్చింది.

రిజర్వు బ్యాంకి జారీచేసిన కరెన్సీనోట్లకు ఒత్తాసుగా బంగారం, లేక స్టెర్లింగు ఇంతవరకు నిల్వచేయడానికి వీలుండేది. కాని రిజర్వు బ్యాంకి ఆక్టు 33 వ సెక్షన్‌కు ఈమధ్యను ప్రతిపాదించిన సవరణ ప్రకారం, అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సభ్యత్వం కలిగిన ఏదేశపు కరెన్సీ అయినప్పటికి, ఒత్తాసుగా వుంచుకోడానికి అవకాశంవుంది. కనక బ్యాంకిపెట్టుబడికి సంబంధించినంతవరకు అవకాశాలు విస్తృతం చేయబడినవన్నమాట.

(ఎ. పి. ఐ)

శాసనసభలలో ప్రత్యేక స్థానాల కేటాయింపు

మైనారిటీలు కోరగూడదని రాష్ట్రపతి విజ్ఞాపన

న్యూఢిల్లీ, జనవరి 1—

ఇండియాలోని ఆయా మైనారిటీవర్గాలవారు శాసనసభలలో తమకుకొన్ని స్థానాలను ప్రత్యేకించాలని కోరటం నైతికపతనమనీ, ఇందువల్ల వారివివేకంకూడా క్షీణిస్తున్నట్లు తెల్లమవుతున్నదనీ అఖిలభారత జాతీయ శిక్కు పత్రం వారు వేడిక్కడ స్వాగతమిచ్చిన సందర్భంలో రాష్ట్రపతి డక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఉద్ఘాటించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు;

ఇండియాను మనం ఏకదేశంగా నిర్మించదలచుకొన్నప్పుడు జాతి ప్రతిపాదిత భావాలన్నింటికీ స్వస్తిచెప్పాలి. దేశాన్ని సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, అభివృద్ధి చెందాలంటే, దేశంలోని వివిధ భాషా ప్రాంతాలు పురోభివృద్ధి చెందాలంటే వివిధ సమస్యలను మనం నూతన దృక్పథంతో పరిశీలించవలసివున్నది."

ప్రస్తుత మున్నరాష్ట్రాలను భాషా ప్రయుక్తంగా పునర్నిర్మించేవిషయమై ప్రస్తావిస్తూ, ఈ విషయమై వివాదాలు పెరగడం అభిలషణీయంకాదని డాక్టర్ పట్టాభిగారు వక్కాణించారు.

ప్రపంచ-పరిస్థితిని సమీక్షిస్తూ, భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినందువల్ల, ఇక ప్రపంచ శాంతిస్థాపన తథ్యమైనట్లే యెంచుకోవచ్చునని, అహింసా ప్రాతిపదికపైనే ప్రపంచశాంతి సౌధ నిర్మాణం సాధ్య మగుననీ, ఈ సందర్భంలో ప్రపంచానికి భారతదేశ మివ్వగల సందేశ మొకటి కలదనీ రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

శిఖులు తమ విభేదాలన్నింటినీ పరిహరించుకొని, ఇండియాను సమైక్య చెయ్యడానికి కృషి చెయ్యాలని ఆయన హితవు చెప్పారు.

అఖిలభారత జాతీయ శిఖువర్గం అధ్యక్షుడు సర్దార్ ఖాంత్‌సింగ్ మాట్లాడుతూ, తన పార్టీ కాంగ్రెస్ సంస్థను ప్రభుత్వాన్ని బేషరతుగా బలపరచగలదని, ఇంటా, బయటాకూడా పెక్కు క్లిష్ట సమస్యలను యెదుర్కొంటున్న భారత ప్రభుత్వాన్ని బలవత్తరం చెయ్యడానికి శక్తివంచన లేకుండా తాము పాటుపడగలమనీ ఉద్ఘాటించారు.

ఇండియాకు తూర్పు ఆఫ్రికా పత్తి

200,000 బేళ్ల దిగుమతికి ఏర్పాట్లు

బొంబాయి, జనవరి 1—

తూర్పు ఆఫ్రికాకు వెళ్ళిన వాణిజ్య రాయబార వర్గ నాయకుడు శ్రీ కస్తూరిభాయ్ లాల్‌భాయ్ నేడు బొంబాయి తిరిగివచ్చారు. వీరు తూర్పు ఆఫ్రికాలో పదిహేనుకోట్ల రూపాయలతో 200,000 బేళ్ళ తూర్పు ఆఫ్రికా పత్తిని కొన్నారు. అలాగే సూడాన్‌తోకూడా సంప్రదింపులు జరిపి వచ్చారు. తన రాయబారవర్గం నివేదికను అందజేయడానికి ఈయన అయిదవ తేదీన న్యూఢిల్లీకి వెళుతున్నారు.

ఈ రాయబారవర్గంలో ఇండియా ప్రభుత్వం టెక్స్‌టైలు కమీషనర్ శ్రీ టి. పి. భారత్, ఆర్థిక కార్యదర్శి శ్రీ ఎ. కె. రాయ్, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. కె. చెట్టూర్ కూడా వున్నారు.

ఈ రాయబారవర్గం వారు ఉగాండ అలెగ్జాండ్రియా ప్రాంతాలలో కూడా పర్యటన చేసివచ్చారు.

ఇండియాలో మెడికల్ విద్యావిధానం

ప్రత్యేక కమిటీ ఆవశ్యకత వివరణ

మద్రాసు, జనవరి 1—

పోస్టు-గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ సమావేశం చేపాకులోని సెనెట్‌హౌస్‌లో డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్‌గారి అధ్యక్షత క్రింద నేడు జరిగింది. ఇండియాలోని వివిధ యూనివర్శిటీల వైస్-ఛాన్సలర్సు, ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియాప్రభుత్వం ఆరోగ్యశాఖవారి ఆహ్వానం మీద జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజా, బొంబాయి ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ గిల్డర్, మద్రాసు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ షెట్టి, బరోడా ప్రధాని డాక్టర్ జీవరాజ్ మెహతా, మద్రాసు సర్జన్ జనరల్ కర్నల్ భాటియా మొదలగు ప్రముఖులు ఈసమావేశంలో పాల్గొన్నారు డాక్టర్ సి ఆర్. రెడ్డి, డాక్టర్ గిల్డర్, డాక్టర్ జీవరాజ్ మెహతా మొదలగు ప్రముఖులు ఉపన్యసించారు.

పోస్టు-గ్రాడ్యుయేటు మెడికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన సలహాలు చెప్పడానికి ఇండియా అంతటికి ప్రత్యేకంగా ఒక కమిటీని ఇంటర్ యూనివర్శిటీ బోర్డువారు నియమించాలని, దీని ఖర్చును ఢిల్లీ ప్రభుత్వం భరించాలని, అనేక యూనివర్శిటీలలోని పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులను పరిశీలించి, ఈ కమిటీ తగిన సలహాలు ఇవ్వాలని సూచిస్తూ ఈ సమావేశంలో తీర్మానం చేశారు.

పోస్టు-గ్రాడ్యుయేటు కోర్సులకు కేంద్రం ఇచ్చేనిధులు కేటాయింపు, వాటి వినియోగం మొదలగువాని పరిశీలనకుకూడా ప్రత్యేకంగా ఒక కమిటీవుండాలని సూచించారు. అలాగే ప్రతి యూనివర్శిటీకి ఈ కమిటీలు వుండాలని, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే మొత్తంగా యూనివర్శిటీలకు నిధులను ఇస్తూవుండాలనికూడా సూచిస్తూ తీర్మానం చేశారు.

యూన్సీకి 18 మైళ్ళదూరాన బందిపోట్లు కాబినాటుంచి దాసాయ్‌కి వెళుతున్న గూడ్సు రైలునుకు ఆపి, కొన్నివేగన్లలోని సరకును దోచుకుని, సమీపంలోవున్న మహారణ్యంలో పారిపోయినట్లు న్యూఢిల్లీ వార్త.

'ఇండోనేసియాను మోసగించారు'

బ్రిటన్, అమెరికాలపై "టైమ్స్" నిశిత విమర్శ

న్యూయార్క్, డిశెంబర్ 31—

నేడు న్యూయార్క్ "టైమ్స్" పత్రిక సంపాదకీయంలో ఈ క్రింది విధంగా వ్రాసింది:

"భద్రతాసంఘంలో ఇండొనీసియానులమెరికా బలపరచడం 18 నెలలు విలంబన అయింది. గత జులై నెలలో రిపబ్లికనులపై మొదటిసారి డచ్ పోలీసుచర్య ప్రారంభమైనప్పుడే అమెరికా ఇటువంటి వైఖరి నవలంబించి వుంటే, ఇప్పుడు ఇండొనీసియాలో యుద్ధంజరగక శాంతి నెలకొని వుండేది.

"భద్రతాసంఘం తీర్మానాన్ని డచ్‌వారు ఖాతరు చెయ్యలేదనేది మాత్రం మినహాయిస్తే, లింగడ్జటి ఒడంబడికను డచ్‌వారు ఉల్లంఘించిన 1947 జులైలో వలెనే ఇండొనీసియన్ సమస్య ఈనాడు నాజా వుంది.

"అమెరికా, భద్రతాసంఘంలోని కొన్ని ఇతర ప్రజాస్వామిక రాజ్యాలు ఇండొనీసియన్ సమస్యా పరిష్కారానికి దోహదమివ్వకపోవడంచేత, డచ్‌వారు ఇకోదిక సైనికశక్తిని సంపాదించుకొని, ఆ పిమ్మట బేరాలు సాగించారు.

"డచ్‌వారు తమ సైన్యాల్ని కట్టుదిట్టం చేసుకొని, రిపబ్లిక్‌కు వెలుపలగల ప్రాంతాన్ని 16 రాజ్యాలుగా విభజించడానికి పూనుకున్నారు. తూర్పు ఇండొనీసియా, బోర్నియో అని రెండు భాగాలుగా విభజించగలమని లింగడ్జటి ఒడంబడికలో డచ్‌వారు అంగీకరించి, అందుకు భిన్నంగా ఈ విధంగా చేశారు.

"రెన్‌విల్లీ ఒడంబడికలో తాము అంగీకరించినట్లు డచ్‌వారు తమ ప్రాంతాలలో ప్లెబిసైట్‌లను కూడా జరపలేదు"

"జపానువారు శరణాగతి అయిన పిమ్మట ఇండొనీసియా ఆక్రమణలో డచ్‌వారికి సహాయంగా బ్రిటిష్ ప్రభుత్వం తన సైన్యాలను పంపి వుండకపోతే, డచ్‌వారు ఇండొనీసియాలో తిరిగి అడుగు పెట్టగలిగి వుండేవారుకారు.

"ఇండొనీసియన్ రిపబ్లికన్ అధికారులు 1946 నవంబరులో ప్రపంచం తమ కోరికలపట్ల సానుభూతి కలిగివుండగలదని నమ్మివుండక, పోరాటాన్ని సాగించేవుంటే వారు స్వాతంత్ర్యాన్ని పొందివుండేవారు.

"మిగిలిన విషయాలు ఎలా వున్నప్పటికీ, ప్రపంచం సానుభూతిపై ఆధారపడివుండిన ఇండొనీసియన్ జాతీయోద్యమాన్ని పతనం ఎదిర్కొంటున్నది. ఈ సత్యాన్ని ప్రాచ్యదేశాలన్నీ గ్రహించాయి. ఈ విషయం ఆసియాలోని స్వతంత్ర రాజ్యాల నాయకుల ప్రకటనలలో వ్యక్తమవుతున్నది."

ప్రభుత్వోద్యోగుల విషయంలో నీగ్రోలకు అన్యాయం

యునైటెడ్ స్టేట్స్ దక్షిణ రాష్ట్రాలలో

వాషింగ్టన్, జనవరి 1—

ప్రభుత్వోద్యోగాలను నీగ్రోలకు ఇవ్వడం విషయంలో ముఖ్యంగా అమెరికా దక్షిణ పరగణాలలో వివక్షత చూపబడుతున్నదని సెనెట్ పోస్టు ఆఫీస్, సివిల్ సర్వీస్ కమిటీ నేడు వెలువరించిన ఒక నివేదికలో ఆరోపించింది.

అన్యాయం పొందిన నీగ్రోలు తమకు న్యాయం చేసేవరకు ఊరుకోక, ఎప్పుడు ఎక్కడ నీగ్రోలకు అన్యాయం జరిగిందో కనిపెడుతూ వుండగల ఒక దర్యాప్తు సంఘాన్ని శాశ్వతంగా నియమించవలసిందని కూడా ఈ నివేదిక సిఫార్సు చేస్తున్నది.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ

కరియప్ప హర్షం

మద్రాసు జనవరి 2—

నేటి మధ్యాహ్నం విమానంలో మద్రాసు చేరుకొన్న లెఫ్టినెంట్—జనరల్ కరియప్ప "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ, కాశ్మీర్‌లో యుద్ధ విరమణ జరిగినందుకు తాను చాలా హర్షిస్తున్నానని ఉద్ఘాటించారు.

లెఫ్టినెంట్-జనరల్ కరియప్పతో పాటు ఆయన భార్య, పుత్రిక, మేనకోడలు కూడా వచ్చారు

మద్రాస్ ఏరియా కమాండర్ మేజర్-జనరల్ రుద్రా విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పారు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ జరిగిన వార్తను ముచ్చటపరచగా, ఆయన నవ్వి "ఆ విషయం నాకు మైసూరులోనే తెలుసు." అన్నారు.

"త్వరలోనే మీరు సర్వసేనాని పదవిని స్వీకరించనుండగా యుద్ధ విరమణ జరగడం శుభసూచకమని" ఒక పత్రికా ప్రతినిధి పేర్కొనగా ఆయన ఇలా అన్నారు.

"నేను చాలా హర్షిస్తున్నాను. దైవం చల్లగా చూచాడు."

తాను కేవలం సొంతపనిమీదనే మద్రాసు వచ్చాననీ, ఇండియా సర్వసేనాని పదవిని స్వీకరించిన పిమ్మట తాను తిరిగి మద్రాసు రావచ్చుననీ, లెఫ్టినెంట్—జనరల్ కరియప్ప తెలియజేశారు.

ఆయన రేపు వుదయం ఢిల్లీ వెళ్తారట.

బీహారుకు కేంద్ర ఆర్థిక సహాయం

పాట్నా, జనవరి 1—

బీహారులో అధికాహారోత్పత్తి ప్రణాళికలను అమలుపరచడానికిగాను 1948-49 కి రెండుకోట్ల 40 లక్షల రూపాయలు, 1949-50 కి నాలుగు కోట్లరూపాయలు కేంద్రప్రభుత్వం సహాయంగా ఇచ్చిందని తెలుస్తున్నది.

---

1 వ పేజీ తరువాయి

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ

కోసం ఒకవైపు వీక్షిం రెండు వైపుల యుద్ధాన్ని కొనసాగిస్తూ వుండటంలో అర్థం ఏమిటి? అంతే కాకుండా, నేడు సంవత్సరాది కావటంచేత, నేడు శుభదినం కనుక నేడు ఏదైనా ప్రారంభం కావడం భవిష్యత్తుకు శుభప్రదమన్న భావంతోనే నేడే యుద్ధవిరమణకు నిర్ణయం జరిగింది.

ఆజాద్ కాశ్మీర్ సేనల చర్యలకు పాకిస్థాన్ సైన్యం బాధ్యత స్వీకరించి, దానికి ఉత్తరవాదిగా వుండడానికి అంగీకరించిందని, ఆజాద్ కాశ్మీర్ సేనలను నడిపిస్తున్నది పాకిస్థాన్ సైన్యమేనని ఆమోదించబడిందని సూచించబడింది యుద్ధవిరమణను ఆజాద్ సైనికదళాలుకూడా ఆమోదించినవని, వారి చర్యలకు పాకిస్థాన్ సైనికాధికారులు ఉత్తరవాదులు కాగలరని కూడా సూచించబడింది.

ముందు ఘట్టం

యుద్ధ విరమణ ప్రకటనానంతరం ఈ కింది విధంగా కార్యక్రమం జరుగుతుంది:—

యుద్ధ విరమణ అమలుజరగడానికి వీలుగా ప్రస్తుతం వున్న స్థావరాల నుంచి ఇండియా పాకిస్థాన్‌దళాలు మారవలసిన విషయాన్ని గురించి ఇండియా, పాకిస్థాన్ సైనిక దళాధిపతుల మధ్య సమాలోచనలు;

అవసరమైన పక్షంలో యుద్ధ విరమణ ఒడంబడిక అమలును పరిశీలించేందుకై కాశ్మీర్ కమిషన్‌చే పరిశీలకుల నియామకం;

యుద్ధాన్ని టాలించినంతనే యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు జరగడం. ఈ ఒడంబడిక ప్రాతిపదికలను 1948 ఆగస్టు 15 వ తేదీనాటి తీర్మానంలో కాశ్మీర్ కమిటీ వివరించింది.

ఈ ఒడంబడికలో ఇంకా ఈ కిందవివరించబడిన నాలుగు అంశాలు కూడా వుండవచ్చు.

(1) జమ్మూ కాశ్మీర్ సంస్థానంనుంచి తన సేనలను పాకిస్థాన్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి;

(2) యుద్ధం సాగించడానికి కాశ్మీర్‌లో ప్రవేశించిన పర్వత జాతులవారిని, పాకిస్థాన్ వాసులనుకూడా కాశ్మీర్‌నుంచి వైదొలగవలసిందిగా పాకిస్థాన్ ప్రోత్సహించాలి.

(3) కమిషన్‌తో జరగగల ఒప్పందం ప్రకారంగ గడువుల ప్రకారం తన సైనికదళాలలో అధికభాగాన్ని ఇండియా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి;

(4) ప్లెబిసైట్ నిర్వహణ విధానం వివరాలను గురించి ఒడంబడిక జరిగేవరకు (ప్లెబిసైట్ నిర్వహణవిధానం సూత్రాలపై ఒడంబడికకుదిరినట్లు తెలుస్తున్నది. సంస్థానంలో శాంతిభద్రతల పరిరక్షణలో సంస్థాన ప్రభుత్వానికి సహాయం చేయడానికి అవసరమైనంతవరకు సైనికులను ఇండియా అట్టే పెట్టుకోవచ్చు.

ఇండియా ప్రభుత్వం అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 1—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ చెయ్యవలసిందని ఇండియన్ సైనికులకు వుత్తరువు లివ్వబడినట్లు అధికారరీత్యా నేడిక్కడ ఒక ప్రకటన చెయ్యబడింది. 1949 వ సంవత్సరం జనవరి 1 వ తేదీన నడిరాత్రికి ఇక సరిగ్గా ఒక నిమిషమున్నదనగా ఈ వుత్తరువు అమలులోకిరావాలని ఆదేశించబడింది. ఇండియా ప్రభుత్వంచేసిన ప్రకటన కింది విధంగావున్నది.

"కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం సభ్యుడు డాక్టర్ ఆల్ఫ్రెడ్ లొజానో, ఆయన ప్రత్యామ్నాయ సభ్యుడు మిస్టర్ సాంబర్‌తోను మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ప్రతినిధి డాక్టర్ ఎరిక్ కోల్బన్‌తోను కలిసి ఇటీవల న్యూఢిల్లీ, కరాచీలకు వచ్చారు.

"1948 వ సంవత్సరం ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘంచేసిన తీర్మానంలోని మూడవభాగంలో పేర్కొనబడిన విషయాలకు సంబంధించిన మరికొన్ని ప్రతిపాదనలను గురించి ఆయన ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపారు. మామూలు పరిస్థితులు యేర్పడిన పిమ్మట కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిపే సందర్భంలో పాటించవలగు కొన్ని సూత్రాలకు సంబంధించిన ప్రతిపాదనలివి. ఉభయ ప్రభుత్వాలు కనుక ఈ ప్రతిపాదనలను ఆమోదించినట్లయితే, 1948 ఆగస్టు 13 వ తేదీన ప్లెబిసైట్ సంఘంచేసిన తీర్మానంలోని 1,2 భాగాలను విలంబనలేకుండా అమలుపరచడానికి సాధ్యపడగలదని ఈ సభ్యులు అభిప్రాయ పడ్డారు ఈ సందర్భంలో డాక్టర్ లొజానో కృషి ఫలించింది. జనవరి 3 వ తేదీన సమావేశమయ్యే ప్లెబిసైట్ సంఘానికి ఈ విషయమై తెలియజేసే నిమిత్తం ఆయన డిశెంబర్ 26 వ తేదీన న్యూయార్కుకు తిరిగి వెళ్లారు.

"కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం తన కొత్త ప్రతిపాదనలనుగురించి త్వరలోనే ఒక ప్రకటన చెయ్యవలసివున్నది. ఏమైనా, ఈ ప్రతిపాదనలను ఉభయప్రభుత్వాలు ఎలాగు అంగీకరించినవికనుక, ప్లెబిసైట్ సంఘం అధికారరీత్యా ప్రకటన చేసేవరకు యుద్ధం సాగించవలసిన అవసరంలేదు అందువల్ల, పాకిస్థాన్ ప్రభుత్వంకూడా తక్షణమే యుద్ధవిరమణకు వుత్తరువులు జారీచేసే టట్టయితే ఇండియా ప్రభుత్వంకూడా యుద్ధవిరమణకు ఆదేశించగలదని పాకిస్థాన్ సర్వ సేనానికి తెలియజెయ్యడానికి ఇండియా సర్వసేనానికి అధికారమివ్వబడింది. పాకిస్థాన్ ప్రభుత్వం అనుమతితో పాకిస్థాన్ సర్వసేనాని ఇట్టిహామీ నిచ్చినపిమ్మట 1949 వ సంవత్సరం జనవరి 1 వ తేదీన నడిరాత్రికి ఇక సరిగ్గా ఒక నిముష మున్నదనగా యుద్ధ విరమణ చెయ్యవలసిందని ఇండియా ప్రభుత్వం తన పటాలాలకు వుత్తరువులిచ్చింది.

"ఉగాదినాడు అమలుపరచబడుతున్న ఈ నిర్ణయంవల్ల కాశ్మీర్ ప్రజలకు శాశ్వతమైన శాంతి లభించగలదనీ, ఇండియా, పాకిస్థాన్ ప్రజల మధ్య మరింత సౌహార్దం పొసగగలదని ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నది.

పాకిస్థాన్ ప్రకటన

పాకిస్థాన్ ప్రభుత్వంకూడా నేటి రాత్రి కరాచీ నుంచి ఒక ప్రకటనచేస్తూ, 1949 జనవరి 1 వ తేదీన నడిరాత్రికి ఇక సరిగ్గా ఒక నిముషమున్నదనగా యుద్ధవిరమణ చెయ్యవలసిందని తమ సాయుధదళాలకు ఉత్తరువు లివ్వబడినట్టు పేర్కొన్నది.

ఇండియా ప్రభుత్వం జారీచేసిన ప్రకటనలో వలెనే, ఈ ప్రకటనలోకూడా ఇలా పేర్కొనబడింది.

"ఈ నిర్ణయంవల్ల కాశ్మీర్ ప్రజలకు శాశ్వతమైన శాంతి చేకూరగలదనీ, ఇండియా, పాకిస్థాన్ ప్రజలమధ్య మరింత సుహృద్భావం పొసగగలదనీ పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తున్నది"

ప్లెబిసైట్ నిర్వహణ యేడాది పైమాట

ఢిల్లీ పరిశీలకుల అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 1—

యుద్ధ సంక్షోభితమైన కాశ్మీర్ సంస్థాన భవిష్యత్తు విషయంలో ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య యేర్పడిన వివాదాన్ని పరిష్కరించడానికి యుద్ధ విరమణ వుత్తరువు చాలావరకు దోహదమివ్వగలదన్న మాట వాస్తవమే. అయినా ప్రస్తుత పరిస్థితిని అంచనా వెయ్యడంలో జాగ్రత్త వహించాలని ఇక్కడి పరిశీలకులు సూచిస్తున్నారు. ఈ సమస్య తుది పరిష్కారానికి ఇంకా ఎంతో కార్యభారాన్ని వహించవలసివున్నదని వీరు చెబుతున్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని ప్రకటించుకోడానికి అనువైన పరిస్థితులను తిరిగి నెలకొల్పడం ఈ క్లిష్ట కార్యాలలో ఒకటి.

ప్లెబిసైట్ నిర్వహణకు ఇండియా, పాకిస్థాన్‌లు ఆమోదించిన ప్రతిపాదనలలోని సూత్రాలు భద్రతా సంఘం మొదట చేసిన తీర్మానాన్ని అనుసరించి వున్నవట. అయితే, ఇండియా ప్రభుత్వం కోరిన కొన్ని మార్పులుమాత్రం చెయ్యబడినవట.

తుది నిర్ణయం జరిగేవరకు, పాకిస్థాన్ సైనిక దళాలు ఖాళీచేసిన ప్రాంతాన్ని, కాశ్మీర్ ప్రభుత్వం నియమించగల ఉద్యోగి అధ్వర్యంకింద స్థానికాధికారులే పరిపాలించగలరని తెలుస్తున్నది. ఈ వుద్యోగి బహుశా మిత్రరాజ్యసమితి ప్రతినిధి అయివుండవచ్చునట. ప్లెబిసైట్ నిర్వహణ కార్యకలాపంలో ఈయనకు అన్నివిధాల సహాయం చెయ్యబడుతుంది. ఈ వుద్యోగిని మిత్రరాజ్యసమితి ప్రతినిధి మాత్రమే అయినా, ఈయనను నియమించగల సంస్థాన ప్రభుత్వం ద్వారానే ఈయనకు అధికారం సంక్రమిస్తుంది.

ఇక, ఆజాద్ కాశ్మీర్ దళాల పరిస్థితి ఎట్లువున్నదో స్పష్టంగా తెలియడంలేదు. కాని, తాము సంస్థాన వాసులమేనని వారు చెప్పుకొంటున్నందువల్ల, పాకిస్థాన్ సైనికులవలె తరలిపోకుండా వారు కాశ్మీర్ సంస్థానంలోనే నిలిచిపోవచ్చు. దర్యాప్తుమీద వారు కాశ్మీర్ పౌరులు కారని తెలిస్తే అప్పుడు తగుచర్య తీసికోబడుతుంది.

"ఇదిగాక, ఇంకా ఇతర కార్యము లెన్నింటినో చక్కబెట్టవలసివున్నది. స్వస్థాన భ్రష్టులైన వారికి వసతి సౌకర్యాలను, బ్రతుకు తెరువును కల్పించవలసి వున్నది. వోటర్ల జాబితాలను తయారుచేయవలసివున్నది. కాశ్మీర్‌వాసులు కాని వారందరినీ సంస్థానంనుంచి పంపించి వెయ్యాలి. వోటింగ్‌లో వారు పాల్గొనకుండా వుండేటట్టు చూడాలి. క్లిష్టమైన ఈ కార్యము లన్నిటినీ నెరవేర్చడానికి సంవత్సరంపైవరకు పట్టవచ్చు.

ప్లెబిసైట్ నిర్వహణకు కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం లేక్‌సక్సెస్‌నుంచి వచ్చేవారం ప్రకటించగల ప్రతిపాదనలను సక్రమంగా, న్యాయంగా అమలుపరచడంపైనే ఫలసిద్ధిచాలావరకు ఆధారపడి వుంటుందని పరిశీలకులు నొక్కి వక్కాణిస్తున్నారు

ఉగాది నిర్ణయం శాంతి సాధకం

అలహాబాద్ బహిరంగసభలో పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

అలహాబాద్, జనవరి 1—

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ చెయ్యవలసిందని వుత్తరువు లివ్వబడినట్లు నేటిరాత్రి యిక్కడ జరిగిన బహిరంగసభలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రకటిస్తూ, సంవత్సరాదినాడు అమలుపరచబడుతున్న ఈ నిర్ణయంవల్ల కాశ్మీర్ ప్రజలకు శాశ్వతమైన శాంతి చేకూరగలదనీ, ఇండియా, పాకిస్థాన్‌లమధ్య మరింతగా సుహృద్భావం పొసగగలదనీ తాను ఆశిస్తున్నట్లు ఉద్ఘాటించాడు.

లక్షకు పైగా ఈ బహిరంగ సభకు హాజరైన ప్రజలు, పండిట్ నెహ్రూ ఈ ప్రకటన చెయ్యగానే హర్షధ్వానాలు చేశారు.

"ఇతర వివాదాల పరిష్కారమే ఇక మిగిలిన కార్యం"

సర్ జఫ్రుల్లా ఆశాభావం

కరాచీ, జనవరి 1—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు ఉభయ ప్రభుత్వాలు అంగీకరించిన విషయంపై పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ వ్యాఖ్యానిస్తూ, కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రథమ చర్య తీసికోబడినందువల్ల, త్వరలోనే ఈ సమస్య న్యాయంగా సముచితంగా పరిష్కరించబడగలదని మాత్రమే కాక, ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య ఇప్పటికి అపరిష్కృతంగా నిలిచివున్న ఇతర వివాదాంశాలు కూడా శాంతియుతంగా తీర్మానించబడగలవని తాను ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం సభ్యులు 1948 జులై నెలలో కరాచీకి వచ్చినప్పటినుంచీకూడా, యుద్ధ విరమణకు తాను అంగీకరించగలనని పాకిస్థాన్ ప్రభుత్వం తెలియజేస్తూ వచ్చింది. తక్షణమే యుద్ధవిరమణ చెయ్యడం తనకు సమ్మతమేనని గడచిన నవంబర్ నెలలో కూడా పాకిస్థాన్ ప్రభుత్వం భద్రతాసంఘానికి తెలియ జేసింది.

"యుద్ధ విరమణకు యేర్పాటు జరిగినందుకు మేము చాలా హర్షిస్తున్నాము. తమ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరాలా, పాకిస్థాన్‌లో చేరాలా అనే విషయాన్ని కాశ్మీర్ ప్రజలు స్వేచ్ఛగా, నిష్పాక్షికమైన ప్లెబిసైట్ ద్వారా నిర్ణయించుకోడానికి అనువైన పరిస్థితులను నెలకొల్పడం ఎట్టకేలకు సాధ్యమైనందుకు కూడా మేము హర్షిస్తున్నాము.

కాశ్మీర్ సమస్య సంవత్సరంనుంచి ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ముఖ్యమైన వివాదాంశంగా పరిణమించింది. ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరించడానికి ఉభయ ప్రభుత్వాల సమ్మతితో ప్రథమచర్య తీసికోబడింది కనుక, త్వరలోనే ఈ సమస్య న్యాయంగా సముచితంగా పరిష్కరించ బడడమేకాక, ఉభయ దేశాలమధ్య ఇప్పటికీ అపరిష్కృతంగా నిలిచివున్న ఇతర వివాదాలుకూడా న్యాయంగా పరిష్కరించబడగలవని ఆశిస్తున్నాము."

లండన్ వర్గాల సంతృప్తి

లండన్, జనవరి 1—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు వుత్తరువు లిచ్చినట్టు వార్తవిని, ఇక్కడి రాజకీయవర్గాలవారు చాలా తృప్తి పడ్డారు. ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు సంప్రతింపులు జరిపి, ఈ ఒడంబడికకు వచ్చినందుకు ముఖ్యంగా వీరు హర్షించారు.

ఈ యుద్ధవిరమణ చర్యవల్ల క్రమంగా కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదనీ, ఇండియా పాకిస్థాన్‌లమధ్య ఇతోధిక సన్నిహిత సంబంధ బాంధవ్యాలు నెలకొనగలవనీ ఆశించబడుతున్నది.

ఇటీవల న్యూఢిల్లీలో ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం జరిగినపిమ్మట, కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి ఈ చర్యతీసుకోబడిందనే విషయాన్ని లండన్ వర్గాలవారు శ్రద్ధగా గమనిస్తున్నారు.

కాశ్మీర్ సమస్య తుది పరిష్కారానికి ఇంకా చాలా దూరంకాదన్నవనీ, ఇకముందుకూడా రెండు దేశాలమధ్య సుహృద్భావం పొసగడం అవసరమనీ వీరి అభిప్రాయం.

కాని, ఇండియా, పాకిస్థాన్‌ల నాయకులు ఇట్టి చర్యను గైకొనడంవల్ల రక్తపాతాన్ని నివారించడమేకాక, ప్రపంచానికి ఆదర్శప్రాయమైన రాజనీతిజ్ఞతను ప్రదర్శించారని అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

మాజీ ఇండియామంత్రి, అమాత్యత్రయ నాయకుడు అయిన లార్డ్ పెథిక్ లారెన్స్ నేటి రాత్రి రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ ఇలా అన్నాడు:

"క్లిష్టమైన కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి వివేకవంతమైన ఈ చర్యను తీసికొన్నందుకు—ఈ సందర్భంలో కృషిచేసిన వారందరికీ ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఉగాదినాడు యావత్ప్రపంచానికి ఇది ఈ వార్త ఆహ్లాదకరమై, ఇండియా పాకిస్థాన్ పాలకుల వివేకాన్ని చాటుతున్నది.

"ఈ చర్య ఇతర జటిల సమస్యలన్నిటి పరిష్కారానికి దారితీయగలదని ఆశిస్తున్నాము.

పాకిస్థాన్‌కు రాజాజీ నూతన సంవత్సర సందేశం

న్యూఢిల్లీ, జనవరి 1—

ఇండియా గవర్నర్-జనరల్ సి. రాజగోపాలాచారి; పాకిస్థాన్ గవర్నర్-జనరల్‌కు నూతన సంవత్సర సందర్భంలో క్రిందిసందేశం పంపారు:-

'మీకు, మీ ప్రజలకు నా పక్షాన, నా ప్రజల పక్షాన హృదయ పూర్వక శుభాకాంక్షలు నూతన సంవత్సరం మన ప్రజలను ఆనందంలో ఓలలాడించి ఉభయదేశాల గౌరవాభివృద్ధులకోసం ఉభయప్రజలను సహకార బంధంతో బంధించుగాక అని కోరుతున్నాను. వెనుక జరిగిన దుస్సంఘటనలను విస్మరిద్దాం. ఈ శుభాకాంక్షలు సార్థకమై సిద్ధిపొందుగాక! అని కోరుతున్నాను."

విముక్తప్రాంతాలకు ముస్లిముల పునరాగమనం

పూంఛ్, డిశెంబర్ 31—

పూంఛ్‌కు 15 నుంచి 20 మైళ్ళ దూరంలోని మండి: సురన్ లోయలు ఇటీవలనే ఇండియన్ సేనలచే శత్రునిర్ముక్తం గావించబడిన పిమ్మట ఈ ప్రాంతాలకు విశేషంగా ముస్లిములు తిరిగివస్తున్నారని ఇప్పటికే దాదాపు 75 వేల మందిదాకా తిరిగివచ్చినట్లు అంచనా వేయబడిందని ఒక సైనికపరిశీలకుడు వ్రాస్తున్నారు.

మైసూర్ పోలీసు ఉద్యోగి దుష్ప్రవర్తన

బెంగళూర్ కాంగ్రెస్ సభ్యుల నిరసన

బెంగళూర్, జనవరి 1—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, ఇటీవల ఇక్కడికివచ్చినప్పుడు గుర్రపుపందేల మైదానంలో జరిగిన బహిరంగసభ ఏర్పాట్లను చూడడానికివెళ్ళిన మునిసిపల్ కౌన్సిలర్స్ పట్ల పత్రికాప్రతినిధులపట్ల, ప్రేక్షకులపట్ల పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎన్. వి. బాబురెడ్డి జరిపిన అసభ్య ప్రవర్తనను ఖండిస్తూ బెంగళూరు సిటీ మునిసిపాలిటీ టీ కాంగ్రెస్‌కమిటీలు నేడు తీర్మానించాయి ఆ ఉద్యోగిపై తగుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించబడింది.

కన్నడులకు రేడియో స్టేషన్

శ్రీ దివాకర్ వాగ్దానం

హుబ్లీ, డిశెంబర్ 31—

ఆర్థిక పరిస్థితులనుబట్టి సాధ్యమైనంత త్వరలో కన్నడులకు ప్రత్యేకంగా రేడియో కేంద్రం ఏర్పాటు కాగలదని ఇండియా ప్రభుత్వం బ్రాడ్‌కాస్టింగ్‌శాఖ డిప్యూటీమంత్రి శ్రీ దివాకర్ నేడిక్కడ ఉపన్యసిస్తూ చెప్పారు. అలాగే ప్రత్యేక విమానాశ్రయం, కార్వార్, వర్తకనుకోస్తా రేవులను కలుపుతూ హుబ్లీమీదగా రైల్వే సౌకర్యాలను గురించికూడా ఆలోచనలు జరుగుతున్నవని చెప్పారు.

ఉపాధ్యాయ పండితులకు యల్. టి. స్కేలు

ప్రభుత్వానికి గుంటూరుజిల్లా పండిత పరిషత్తువారి విజ్ఞప్తి

(మన విలేఖరి)

గుంటూరు, డిశెంబర్ 29—

గుంటూరుజిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు సర్వసభ్య సమావేశం 27 తేదీని తెనాలి సంస్కృత కళాశాలలో శ్రీ పరుమాడి వెంకయ్యగారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి సభ్యులు సుమారు 60 మంది వచ్చారు.

మండల పరిషత్కార్యదర్శి శ్రీ కల్లూరి రాజయ్యగారు వార్షిక నివేదికను సమర్పించారు. నివేదిక ఆమోదించబడింది.

అనంతరం శ్రీ రాజయ్యగారు మాట్లాడుతూ ప్రభుత్వంవారు పండితులకు చేస్తున్న కృషి సంతృప్తికరంగాలేదనీ, ఒకవైపు ఆంగ్లభాషను పరిమితం చెయ్యబూనిన ప్రభుత్వంవారు వేరొకవైపు పండితులకు ఆంగ్లభాషా ప్రవేశం అవసరమని చెప్పడం స్వవచోవ్యాఘాతంగా వున్నదనిచెప్పారు.

అధ్యక్షులు శ్రీ వెంకయ్యగారు పరిషత్తు ప్రాముఖ్యాన్ని గురించి చెప్పారు.

ఈ పరిషత్తుచేసిన ఆందోళన ఫలితంగా ప్రభుత్వం పండితుల వేతనాలను ఎక్కువచేసిందన్నారు. హిందీ పండితుల విషయమై ప్రభుత్వం తగినంతగా శ్రద్ధ వహించడంలేదని విమర్శించారు. నూతన విద్యావిధానంలో హిందీ భాషను సంస్కృతంతో ఏకాంతరపాఠ్యంగా చేసినందున సంస్కృతభాషా ప్రచారానికి పెద్ద నష్టంకలిగిందనీ దానా ట్రోడ్డు స్కూళ్లలో సంస్కృత స్థానాలు తగ్గినవనీ తెలియజేశారు.

అనంతరం దిగువతీర్మానాలు ఆమోదించబడినవి:

ఉపాధ్యాయ పండితులందరికీ యల్. టి. స్కేలు యివ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సంస్కృతాన్ని రెండవభాషగా చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

అన్ని జి. ఓలు అన్ని పాఠశాలలకు పంపించవలసిన ఇబ్బందులు కలుగుతున్నందున అట్టి ఆలస్యం జరుగకుండా చూడవలసిందని ప్రభుత్వాన్ని అర్థించారు.

రాష్ట్రీయోపాధ్యాయపండిత పరిషత్తులో భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ కూడగట్టుకొని పరిషత్తు అభివృద్ధికి సహాయపడవలసిందిగా సభ్యులను హెచ్చరించారు.

నూతన స్కేళ్ళను వెంటనే అమలు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

పరిషత్తు ఆదర్శాలను దృష్టిలో పెట్టుకుని నిరినిరా సభ్యులను చేర్పించడానికి సహకరించవలసిందిగా సభ్యులను కోరారు.

అనంతరం 1949 సంవత్సరానికి దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు; శ్రీయార్లగడ్డ వెంకటసుబ్బారావుగారు; కార్యదర్శి: శ్రీ కల్లూరి రాజయ్యగారు. సభ్యులు: శ్రీయుతులు పి. యస్. లలితా ప్రసాద్, యం. భగవంతరావు, టి. వెంకటరత్నం, కె. ఆదినారాయణ, జి. వెంకటప్పయ్యగార్లు. నూతన పరిషత్తులో సభ్యులుగా చేరదలచినవారు కార్యదర్శికి (గుంటూరు) తమ సభ్యత్వ రుసుము పంపవలసిందిగా శ్రీ రాజయ్యగారు చేసిన విజ్ఞప్తితో సభ ముగిసింది.

ఉపాధ్యాయుల పిల్లలు

ఉచిత విద్యాబోధనావకాశాలు కావాలని తీర్మానం

అఖిలభారత విద్యామహాసభ సమాప్తి

మైసూరు, డిశెంబరు 31—

అఖిల భారత విద్యా సమావేశంలో అనేక తీర్మానాలు ఆమోదింపబడినతరువాత నేటిరాత్రి సమాప్తమైంది.

ఉపాధ్యాయుల పిల్లలకు అన్ని తరగతులలోను ఉచిత విద్యా సౌకర్యాలు చేయాలని కోరుతూ, ఈ సమావేశంలో ఒక తీర్మానం చేయబడింది. "ఫిజికల్ ఎడ్యుకేషన్"కు సంబంధించినంతవరకు రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు తగినశ్రద్ధ వహించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు. మైనారిటీ వర్గాలవారి విద్యాభివృద్ధికి తగిన ప్రణాళికలు తయారుచేయాలని కోరుతూ మరొక తీర్మానించారు.

ఈ సమావేశం వచ్చే ఏడాది హైదరాబాదులో జరుగుతుందని అధ్యక్షుడు అమరనాథ్‌ఝా నేడు ప్రకటించారు.

సింధు శరణార్థులు

బొంబాయి, జనవరి 1—

సింధు శరణార్థుల ప్రతినిధులు డాక్టర్ చోయిత్‌రాం గిద్వానీ అధ్యక్షతకింద మొన్నను సమావేశమై తమతాలూకు పాకిస్థాన్‌లోని "ధర్మాదాయ ఆస్తులను" గురించి ఇండియా ప్రభుత్వం దగ్గరకు రాయబారం వెళ్ళాలని నిర్ణయించారు. జనవరి 10 వ తేదీన కరాచీలో జరుగు ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో ఈ కింది విషయాలను గురించి నిర్ణయాలు చేయాలని వీరు కోరుతున్నారు.

(1) సుక్కూరులోని శ్రీ సద్ధబేలా మొదలగు పుణ్యక్షేత్రంవంటి ధార్మిక, పురాణ ప్రసిద్ధిచెందిన ప్రాంతాలలో యాత్రికులకు పర్యరక్షణ కలగజేయాలి. (2) మిగిలిన మతసంస్థలు, విద్యాసంస్థలు తగిన జరీమను ఆస్తులకం జరగాలి. (3) లేనిచో వాటికి తగిన అద్దెలు ప్రభుత్వం చెల్లించాలి

వీటికి సంబంధించిన వివరాలతో జనవరి 10 లోగా ఒక నివేదిక తయారు చేయడానికి వీరు నిర్ణయించారు.

దక్షిణ భారత సంస్కృత పండితులసంఘం వార్షిక సమావేశం చెన్నపురిలో గవర్నర్ అధ్యక్షతను జనవరి ఏడవ తేదీని జరుగుతుంది.

కమ్యూనిస్టులతో సంధికి మార్షల్ చాంగ్‌కై-షేక్ దూత

జనరలిజ్మో ఆహ్వానంపై నాన్‌కింగ్‌కు ప్రిన్స్ తెవాంగ్ రాక

చైనా ప్రభుత్వసేనానితో మాజీ ప్రధాని సమాలోచన

నాన్‌కింగ్, జనవరి 1—

చైనీస్ కమ్యూనిస్టులతో సంధికి రాయబారాలను నడపడంకోసం జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ఇన్నర్‌మంగోలియా జాతీయనాయకుడు ప్రిన్స్ తె వాంగ్‌ను నియోగించవచ్చునని పరిశీలకులు అంటున్నారు. జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ కబురంపిన మీదట ఈయన నేడు పీపింగ్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

రష్యా ధోరణిపై క్రిప్స్ విమర్శ

సాయుధబలాల తగ్గింపు త్వరలో సాధ్యపడదట

లండన్, డిశెంబర్ 31—

బ్రిటిష్ కోశాంగ శాఖామంత్రి, సోవియట్ యూనియన్‌లో మాజీ బ్రిటిష్ రాయబారి అయిన సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఒక లండన్ పాఠశాలలో విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిస్తూ యిలా అన్నారు:

మలయా కల్లోలం: ఇపోదగ్గర చైనీస్ విప్లవకారులతో సంఘర్షణ

ఎనమండుగురు బ్రిటిష్ సైనికుల మరణం: తొమ్మండుగురికి గాయాలు

సింగపూర్, జనవరి 1—

పశురోగ నివారణకు కొత్త మందు

బ్రిటిష్ వైజ్ఞానికుల కృషి

లండన్, డిశెంబర్ 29—

పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ల సమావేశం

మద్రాసు, జనవరి 1—

శ్రీమతి తారా పండిట్ వివాహం

అహమదాబాదు, జనవరి 2—

ఉత్తర చైనా: ప్రభుత్వ సేనల ఉపసంహరణ యత్నం?

నాన్‌కింగ్, షాంగ్‌హై నగరాలను తుదివరకు రక్షించడానికి స్వయంగా మార్షల్ చాంగ్‌కై-షేక్ కృషి

నాన్‌కింగ్, జనవరి 1—

టిన్‌సిన్‌దగ్గర కమ్యూనిస్టు ముట్టడులు

కమ్యూనిస్టులు రాజీకి సమ్మతించకపోతే....?

ఫ్రెంచి పార్లమెంట్‌లో బడ్జెట్‌పై చర్చ

పారిస్, జనవరి 1—

1 వ పేజీ తరువాయి

ఆసియా సభకు సన్నాహం

ప్రపంచం చీలిపోయినదని అంటున్నారు. ఈ రెండు వర్గాలవారి ఆశయమేమిటి? ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను నాశనం చెయ్యడానికి జరుగుతున్న ప్రయత్నం గురించి ఇవి ఏమి చేస్తున్నాయి?

"కొన్ని పాశ్చాత్య రాజ్యాలు డచ్ దురాక్ర...

... నెహ్రూ ప్రకటించడం, అట్లాంటిక్ రాజ్యాల యూనియన్‌ను స్థాపించడానికి చురుకుగా సంభాషణలు జరుపుతున్న పాశ్చాత్య రాజ్యాలను నిజానికి సందిగ్ధావస్థలో పడవేసింది.

డచ్ సేనలలో బహుళ సంఖ్యాకంగా జర్మన్ యుద్ధఖైదీలు గలరట

డచ్ దురాక్రమణను ఇండియా సహించదు

డచ్ సైనికుల ఆత్మరక్షణ సమరం

రిపబ్లికన్ల ప్రతిఘటనను మానకపోతే తప్పదని డచ్ మంత్రి ప్రకటన

విచారణ జరపాలని సూచన

లండన్ వర్గాలలో సంభ్రమాశ్చర్యాలు

పండిట్ నెహ్రూ ప్రకటన ఫలితం

లండన్, జనవరి 1—

ఇండొనీసియాలో ఫెడరల్ ప్రభుత్వ స్థాపన

డచ్‌వారి స్థిర సంకల్పం

హేగ్, జనవరి 1—

ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్‌కు ఆపరేషన్

న్యూయార్క్, డిశెంబర్ 31—

పాలస్తీనా: అరబ్, యూదు ప్రభుత్వాలకు బ్రిటన్‌నుంచి ఆయుధాలు?

భద్రతాసంఘం విధించిన నిషేధాజ్ఞను రద్దు చేయించడానికి బ్రిటన్‌లో కొన్ని వర్గాల యత్నం

లండన్, జనవరి 2—

అరబ్ ప్రభుత్వాలకు తనకు మధ్య ఇప్పటికి అమలులో వున్న ఒడంబడికలను పురస్కరించుకొని పాలస్తీనాలో పోరాడుకొంటున్న ఉభయపక్షాలకు ఆయుధ సరఫరా విషయమై విధించిన నిషేధాన్ని తొలగించే బాధ్యత నైతికంగానైనా బ్రిటన్‌కు కలదా లేదా అనే విషయాన్ని ఇక్కడి రాజకీయ వర్గాలు యోచిస్తున్నవని రాయిటర్ రాజకీయ విలేఖరి తెలుపుతున్నారు.

నీగ్రో శ్రేయోభిలాషి

అమెరికన్ కాంగ్రెస్ ఉపసంఘం అధ్యక్షపదవి వదులుకొంటున్న జాన్ మెక్‌కార్మక్

వాషింగ్టన్, డిశెంబర్ 31—

జర్మనీ యుద్ధ ఖైదీలు

యెమెన్ యువరాజు రాయబారం

ఇండియన్ ఆర్యన్ కాంగ్రెస్

ఇండియన్ ఆర్యన్ కాంగ్రెస్ సమావేశం శ్రీ ఘనశ్యాంసింగ్ గుప్త అధ్యక్షతకింద ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో దాదాపు 2000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. గాంధీజీ నిర్యాణానికి సంతాపం తెలియజేస్తూ మరొక తీర్మానం చేశారు.

1949లో జర్మన్ ప్రభుత్వ స్థాపన

1949 లో జర్మన్ ప్రభుత్వం ఏర్పడవచ్చునని తమ దేశంభావిని నిర్ణయించుకోవడంలో జర్మనులకు విశేషావకాశాలు ఈయబడవచ్చునని బ్రిటిష్ మిలిటరీ గవర్నర్-జనరల్ సర్ బ్రియాన్ రాబర్ట్‌సన్ నేడు అన్నారు.

క్షయరోగనివారణ

4 లక్షల రూపాయలతో మదనపల్లిలో అదనపు ఏర్పాట్లు

చెన్నపురిలో బి. సి. జి. వాక్సేన్ కేంద్రం

మద్రాస్, జనవరి 1—

మదనపల్లిలోని క్షయరోగ నివారణ కేంద్రం అభివృద్ధికి నాలుగులక్షల రూపాయలు వెచ్చించాలని మద్రాసు ప్రభుత్వం తయారుచేసిన ప్రణాళికను ఇండియా ప్రభుత్వం ఆమోదించిందని తెలుస్తున్నది.

ఈ ప్రణాళిక ప్రకారం, ప్రజలను పరీక్ష చేయడం, క్లినిక్కు ఏర్పాటు, రోగుల పరిశీలన, నివారణ మార్గాలు తీవ్రమైన కేసులకు ప్రత్యేక శ్రద్ధవహించడానికి ఒక కాలనీని ఏర్పాటు చేయడానికి అవకాశాలు వుంటవి.

ఈ ప్రణాళికను కేంద్రంకూడా బలపరచింది గనక, ఇండియా ప్రభుత్వం సబ్సిడీలకు అనుగుణంగా తన ప్రణాళికలో కావలసిన మార్పులు చేసి మద్రాసు ప్రభుత్వం అమలుపరచడమే ఇంక జరగవలసిన పనిఅని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

క్షయరోగ నివారణకుగాను ఇండియాలో ఆరు బి. సి. జి. వాక్సే యూనిట్లు ఏర్పాటుకు అంతర్జాతీయ ఆరోగ్య సమితివారు పంపించిన డాక్టర్ స్వెండ్సన్ ఈ మధ్యనే ఇండియాకు వచ్చారు. ఆయన త్వరలోనే చెన్నపురి వస్తారని తెలుస్తున్నది.

చెన్నపురిలో బి. సి. జి. యూనియట్ ప్రారంభానికిగల అవకాశాలను పరిశీలించడానికి ముందు కొంతమంది నిపుణులను నియమించడంలో ప్రాథమిక ఏర్పాట్లుచేయడానికి ఈయన వస్తున్నాడని తెలుస్తున్నది.

అంతర్జాతీయ ఆహారసమితినుంచి ఆరుగురు నిపుణుల సంఘాలను ఇండియాలోని వివిధ ప్రాంతాలకు పంపించడానికి ఢిల్లీ నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే. అందులో మద్రాసు కూడా ఒక కేంద్రంగా నిర్ణయించడం జరిగింది. వీరే ఈ నెలలో ఇక్కడకు వస్తారు.

కుష్ఠురోగ నివారణ కేంద్రం

ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కె. సి. కె. ఇ. రాజా "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ ఇండియాలో కుష్ఠురోగ నివారణ పరిశోధక కేంద్రం ఎక్కడ స్థాపించాలి. అన్న విషయాన్ని గురించి కొద్ది వారాలలోనే అంతిమనిర్ణయం జరుగుతుందని చెప్పాడు.

ఈ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేయాలి అన్న విషయాన్ని గురించి పరిశీలించడానికి నియమింపబడిన ఉపసంఘంవారు వివిధ రాష్ట్రాలలో పర్యటన చేస్తున్నారని, ఇంకా సి. పి. బొంబాయి రాష్ట్రాలలో పర్యటన చేయవలసివుందనికూడా చెప్పాడు. కొద్ది వారాలలోనే ఈ కమిటీ తన కార్యక్రమాన్ని పూర్తిచేస్తుంది.

గ్రామీణ వైద్యసౌకర్యాలు

రాష్ట్రాల ఆర్థిక స్తోమతనుబట్టి గ్రామీణ వైద్య సౌకర్యాలకు ప్రణాళికలు తయారుచేయాలని ఇండియా ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించింది.

మోటార్ల మీద (మొబైల్) వైద్యశాలల ఏర్పాట్లకు ఆలోచనలు జరుగుతున్నదని తెలుస్తున్నది. ఈ కమిటీ నివేదికకూడా మరి రెండు నెలలలో పూర్తి అవుతుందని తెలుస్తున్నది.

ఈ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రాజా "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ ఇలా అన్నారు.

"భోరె కమిటీ సూచనల ప్రకారం జిల్లా వైద్య సౌకర్యాల ఏర్పాట్లను గురించి ఈ కమిటీ పర్యాలోచించ వలసి వుంది. రాష్ట్ర ప్రభుత్వాల దృష్ట్యా వీటిని వెంటనే అమలుపరచడానికి చేయవలసిన మార్పులను సూచించాలి.

రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించినంతవరకు రెండు చిక్కులువున్నవి. ఒకటి: తగినంత డబ్బు లేకపోవడం. రెండు: తగినంతమంది నిపుణులు లభ్యంకాకపోవడం. ఈ రెండు సమస్యలను పరిష్కరించడానికి అవలంబించవలసిన విధానాలను మేము ఆలోచిస్తున్నాం."

ఇండియాలో ప్రజారోగ్య సమస్య

దేశ ప్రజల సహకారానికై శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ విజ్ఞప్తి

కలకత్తా, డిశెంబర్ 31—

శ్రీమతి రాజకుమార్ అమృతకౌర్ (ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రి) ఇక్కడ చిత్తరంజనసేవాసదన్ బాలూరు కేంద్రసంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ, ఇలా అన్నారు: పూర్వం విదేశ పరిపాలకులు మనదేశ ప్రజల ఆరోగ్యం, విద్య విషయమై నిర్లక్ష్యంచేశారు. కాని, మనప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా గుర్తించి వారి ఆరోగ్యసంక్షేమాల నిమిత్తం దాని బాధ్యతలను సంపూర్ణంగా నెరవేరుస్తుంది.

దేశ ప్రజలందరూ ముందుకువచ్చి నిర్మాణాత్మకమైన పద్ధతులలో తోడ్పడినప్పుడుతప్ప ప్రభుత్వం దాని విధులను నెరవేర్చలేదు.

"మన జాతీయ ప్రభుత్వం ఏర్పడినది లగాయతు తగినన్ని నిధులు లేనందున చాలా చిక్కుగా వున్నది. మొదట శరణార్థుల సమస్యను, కాశ్మీర్ సమస్యను ఎదుర్కొనవలసి వున్నది. ఈ సమయంలో ప్రజారోగ్యానికై కృషిచేస్తున్న సేవాసదనంవంటి సంస్థలకు ధన సహాయం చేయడం మూలంగా ప్రజలు ప్రభుత్వానికే తోడ్పడినట్లౌతుంది.

"మన ప్రజలకు ఆరోగ్యజీవనపద్ధతులు తెలిసేవారి బాధలు ఎంతోవరకు తగ్గివుండేవి. ఆరోగ్య విషయాలలో విదేశీయులనుచూచి మనం నేర్చుకోవలసినవి ఎన్నో వున్నాయి."

శాంతి సామరస్యాలకై తూర్పు పంజాబ్ ప్రజల ఆవేదన

న్యూఢిల్లీ, జనవరి 1—

"తూర్పుపంజాబ్ రాష్ట్రమంతటా — ముఖ్యంగా పాటియాలా సంస్థానంలో— ప్రజలలో మతవర్గసామరస్య సాధనాపేక్ష నేడు విశేషంగా కానవస్తున్నది. ఎవరికి వారు స్వయంగా చూస్తేగాని నమ్మ వీలులేనంత అద్భుతమైన పరిణామమిది." అని కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యదర్శి మౌలానా మహమ్మద్ సయ్యద్ సర్హిందీలోని ఉరుసునుగురించి యునైటెడ్ప్రెస్ అఫ్ ఇండియా విలేఖరికి తన అభిప్రాయం వ్యక్తపరుస్తూ ఉద్ఘాటించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"గత సంవత్సరం దేశంలో జరిగిన కల్లోలాలకు తూర్పు పంజాబ్ ప్రజలు చాలా పశ్చాత్తాపపడుతున్నారు. అంతేకాదు, ఇక్కడనుంచి తరలిపోయిన ముస్లిములు తిరిగి వ్యవస్థలాంకువచ్చి, తమతో సోదరులవలె నివసించాలని కూడా వారు కాంక్షిస్తున్నారు.

"అన్నింటికంటె, పాటియాలా సంస్థానాధికారులు ముసీదులను జాగ్రత్తగా పరిరక్షించినందుకు చాలామందికి తృప్తినిస్తున్నది. మహారాజా నిర్వర్తింపజేసిన ఈ కృషివల్ల తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలమధ్య సుహృద్భావం పెంపొందగలదని నా ఆశ. పాకిస్థాన్లోని శిఖ్ఖు గురుద్వారాల విషయమై పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఇట్టి చర్యనే తీసికోవాలని నా విజ్ఞాపన.

బొంబాయిలో శరణార్థులకు వైద్యసౌకర్యాలు

ధనసహాయం కోసం పండిట్ నెహ్రూకు మెహర్చంద్ ఖన్నా వినతి

బొంబాయి, డిశెంబర్ 31—

ప్రస్తుతం బొంబాయిలోని ఆర్తరక్షణ కేంద్రాలలో నివసిస్తున్న శరణార్థులకు తగు వైద్యసౌకర్యాలు కలిగించడంకోసం, ప్రధాని నెహ్రూ ఆర్తరక్షణనిధినుంచి కొంత మొత్తాన్ని ప్రత్యేకించి బొంబాయి ఆర్తరక్షణ శాఖ డైరెక్టర్ మేజర్ జనరల్ ఛావ్లేకు వెంటనే పంపించవలసిందని ఇండియా ప్రభుత్వం ఆర్తరక్షణ శాఖ సలహాదారు శ్రీ మెహర్చంద్ ఖన్నా, ప్రధాని పండిట్ నెహ్రూకు తంతివార్త ద్వారా ఒక విజ్ఞప్తిని పంపినట్టు తెలుస్తున్నది.

ఈ డబ్బుతో పాటు, లివర్ మందులు, విటమిన్ మాత్రలు, ఫలరసం జతచేసి అక్బర్ శిబిరంలో వ్యాధిగ్రస్తులైన శరణార్థులకు సరఫరా చెయ్యగలరని తెలుస్తున్నది.

"మీ దృక్పథం మార్చుకోవాలి"

ఇండియన్ ముస్లిములకు సి. పి. ప్రధాని హితవు

నాగపూర్, జనవరి 1—

"నాలుగున్నరకోట్ల మంది ముస్లిములను ఇండియానుంచి పాకిస్థాన్కు తరిమివెయ్యడం సులభమని భావించడం పిచ్చభ్రమ" అని సి. పి. ప్రధాని పండిట్ రవిశంకరశుక్లా నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

ఇండియాలోని ముస్లిములు గతించిన సంఘటనలన్నిటినీ విస్మరించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తమ దృక్పథాన్ని మార్చుకోవాలనికూడా ఆయన అన్నారు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం చర్యలను గురించి ప్రస్తావిస్తూ, నూటికి 90 మంది హిందువులు వున్న మన దేశంలో హిందూ సంస్కృతికి ప్రమాదం కలుగబోతున్నదని వాదించడంలో అర్థంలేదని ఆయన వక్కాణించారు.

"పూర్వ సంస్కృతి పునరుద్ధరణకు పూనుకొనండి"

అఖిలభారత ఆర్య మహాసభలో డాక్టర్ కట్జూ విజ్ఞప్తి

కలకత్తా, డిశెంబర్ 31—

ఇప్పుడు భారతదేశం సర్వ స్వతంత్రమైంది. బానిసత్వంలోవుండేరోజులలో ప్రజలు పర ప్రభువుల వేషభాషలను ఆహార విహారాలను అనుకరించేవారు. ఇప్పుడు ఆరోజులు గతించిపోయాయి. ప్రజలు తమ సనాతన సాంప్రదాయాలను పునరుద్ధరించడానికి ప్రయత్నించవలసి వున్నది." అంటూ పశ్చిమబెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాసనాథ్ కట్జూ అనవ అఖిలభారత ఆర్యమహాసభకు ప్రారంభోత్సవం జరిపారు. ఆర్య సమాజాన్ని స్థాపించిన శ్రీ దయానంద సరస్వతి ప్రతిభా విశేషాలను ప్రశంసిస్తూ, భారతీయ సంస్కృతి అంతా స్వామిదయానంద్, రామకృష్ణ, స్వామి వివేకానందుల ఉపదేశంలో ప్రతిబింబిస్తున్నదని డాక్టర్ కట్జూ అన్నారు.

ఈ సభకు సి. పి. బేరార్ అసెంబ్లీ స్పీకరు శ్రీ జి. యస్. గుప్తా అధ్యక్షత వహించారు. ఈయన తన అధ్యక్షోపన్యాసం హిందీ-హిందూస్థానీ వివాదాన్ని ప్రస్తావించి హిందీకి అనుకూలంగా ప్రచారం చెయ్యడం భాషా దురభిమానమన్న వాదాన్ని ఈయన ఖండించారు. దేవనాగరిలిపితోడి హిందీభాషనే నిర్ణయించాలని ఈయన సూచించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ యం. సి. ధిమన్ ప్రతినిధులకు స్వాగతమిస్తూ, ఆర్యరాజ్యస్థాపనకు అందరూ పాటుపడాలని విజ్ఞప్తిచేశారు.

తణుకుతాలూకా యువజన విజ్ఞానసమితి సంక్రాంతి కార్యక్రమం తూర్పు విప్పర్రులో జనవరి 12, 13, 14 తేదీలలో జరుగుతుంది. చెడుగుడు, బస్తాలమోత, ఈత, మున్నగు ఆటలు, వైజ్ఞానిక సదస్సులూ ఏర్పాటు చెయ్యబడుతవి.

నిజాం: స్టేట్ కాంగ్రెస్ విభేదాల పరిష్కారం అసంభవమా?

పోటీ కాంగ్రెసు కార్యదర్శికి స్వామీజీ జవాబు

సికిందరాబాదు, జనవరి 1—

హైదరాబాదు స్టేట్కాంగ్రెస్లోని ఇరుపక్షాల మధ్య ఒడంబడిక కుదిరే అవకాశాలు చాలా తక్కువగావున్నవి. ఇండియన్ నేషన్కాంగ్రెస్ నాయకులు మాత్రమే ఇక వీరిమధ్య రాజీకుదరగలరని అనుకుంటున్నారు.

ఒడంబడిక కుదరడానికి నాలుగు షరతులు చెబుతూ పోటీ స్టేట్కాంగ్రెస్ కార్యదర్శి చేసిన ప్రకటనకు హైదరాబాదు స్టేట్కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ నేడొక ప్రకటన చేస్తూ పరిస్థితులు చక్కబడాలంటే పోటీగా ఏర్పడిన కమిటీ ముందుగా రద్దుకావాలని, అంతకు మినహా ముందుగా తన వర్కింగ్ కమిటీ పునర్నిర్మాణం జరగాలనడం అసంబద్ధమని అన్నాడు. ఎవరికి వారు యమునాతీరే ధోరణిలో స్టేట్ కాంగ్రెస్ వుండటానికి వీలులేదని, అంటే దాని అర్థం ఒకే నాయకులు—ఒకేపార్టీ కాదని అన్నాడు. తన వర్కింగ్ కమిటీలో ఒకే అభిప్రాయం కలిగినవారు, ఒకేపార్టీ అభ్యర్థులు సభ్యులుగా లేరని, వివిధాభిప్రాయాలు కలిగివున్నా క్రమశిక్షణతో, సమష్టి బాధ్యతగా కార్యక్రమ నిర్వహణకు పూనుకొనసంసిద్ధులైనవారు మాత్రమే వున్నారని వివరించారు.

1947 లో స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని తాను పునర్నిర్మాణం చేసినప్పుడు, వర్కింగ్ కమిటీ సభ్యత్వాన్ని అంగీకరించాలని శ్రీ జనార్దనరావు, శ్రీ రామకృష్ణారావు (నేటి పోటీ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు)గార్లను ఆహ్వానించానని, "గ్రూపు" కారణాలవల్ల వారు తన ఆహ్వానాన్ని తిరస్కరించారనికూడా ఈ సందర్భంలో స్వామీజీ వివరించారు.

"పండిట్ నెహ్రూ ప్రయివేటు కార్యదర్శి శ్రీ ద్వారకనాథ్ కచ్రూ పండిట్జీతో సంప్రతించి నిసమీపవల తయారుచేసిన ప్రాతిపదికను నేను అంగీకరిస్తాను. శ్రీ రామకృష్ణారావు దానిమీద సంతకం పెట్టవలచినా, ఇంకా ఏమైనా సలహాలు కావలసినా, ఢిల్లీ వెళ్లి వీటిని పొందవచ్చు. అసలు సంగతులు చెప్పకుండా ప్రజలను తికమక పరచడానికి పత్రికా ప్రకటనలు చేయడం సముచితంగా లేదు. దానివలన ఐక్యతా ప్రయత్నాలు విచ్ఛిన్నంకావడం మినహా మరి ప్రయోజనం వుండదు. కనక శ్రీ రామకృష్ణారావు ప్రభృతులకు నేనుచేసే విజ్ఞప్తి ఏమంటే, అనవసరంగా పత్రికలలో ప్రకటనలు చేయకుండా, ఈ విషయాలనుగురించి పండిట్ నెహ్రూ సర్దార్ పటేల్ ప్రభృతుల సలహా తీసుకోవాలని కోరుతున్నాను" అని కూడా అన్నాడు.

పండిట్ నెహ్రూ హైదరాబాదు ఆగమన స్మారకచిహ్నంగా ధర్మకార్యాలకు వినియోగించడానికిగాను రు 10,000 సికిందరాబాదు మునిసిపాలిటీవారు కేటాయించారు.

నేటి ఉదయం ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన ఇండియా వ్యవసాయ ఆర్థిక సమస్యల సంఘం సభ్యుల సమావేశంలో శ్రీ మనిలాల్ నానావతి ఆ కమిటీ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీ సమావేశం వచ్చే ఏడాది మద్రాసులో జరపడానికి నిర్ణయించారు.

నిజాం కిసాన్ పంచాయత్

హైదరాబాద్ స్టేట్కాంగ్రెస్ సోషలిస్టు పార్టీవారు సోషలిస్టు సిద్ధాంతాల ప్రకారం రైతులలో ప్రచారానికిగాను హైదరాబాదు కిసాన్ పంచాయతీ నిర్మాణానికి తీర్మానించారు.

నిజాం రైల్వేకార్మికుల సమ్మె సంరంభం

హైదరాబాదు, జనవరి 1—

ఇండియా రైల్వే ఫెడరేషన్ నిర్ణయం ప్రకారం నిజాం రైల్వేకార్మికసంఘంవారు సమ్మెబాలెట్ తీసుకోడానికి నిర్ణయించారు. నిజాంరైల్వే ఉద్యోగుల సంఘంలో ఎనిమిది శాఖలు కాజీపేట, దోర్నకల్లు, నిజామాబాదు, వాడి, పూర్నా, జాల్నా, మన్మాడ్, హైదరాబాదులో వున్నవి. జనవరి రెండవ వారంనాటికి సమ్మెబాలెట్ కార్యక్రమం పూర్తి అవుతుంది. ఆ తరువాత నిజాం రైల్వేకంపెనీకి ప్రతికార్మికుడు 21 రోజుల సమ్మె నోటీసు జారీచేస్తాడు.

సౌరాష్ట్రం వ్యవహారాలు

సంతృప్తికరంగా పరిష్కారమైనట్టు శ్రీ మీనన్ ప్రకటన

జామ్నగర్, జనవరి 1—

కేంద్రప్రభుత్వం సంస్థానాలశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు ఇక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కథియవార్ సంస్థానాధిపతుల స్వంత ఆస్తుల భవితవ్యాన్ని గురించి సంతృప్తికరంగా పరిష్కారం అయినందుకు తన సంతోషాన్ని తెలియజేశారు.

ఈ సమస్యనుగురించి సౌరాష్ట్ర ప్రభుత్వం తగిన వివరాలన్నీ సేకరించిందని, ఈ విషయంలో సౌరాష్ట్ర ప్రభుత్వం ఎంతో సుహృద్భావపూర్వకంగా వ్యవహరించిందనికూడా అన్నాడు. ఒక్కొక్క సంస్థానాధిపతికి సంబంధించిన ప్రతి సమస్యనుగురించి రాజప్రముఖ్, ప్రధాని, ఉపప్రధాని, తాను, సైన్యాధిపతి పరిశీలించామని అంటూ వీరి విషయంలో ప్రతి సమస్య తృప్తికరంగా పరిష్కారం అయిందని చెప్పాడు.

సౌరాష్ట్రంలో జునాగడ్ సమ్మేళనాన్నిగురించి మాట్లాడుతూ, సౌరాష్ట్ర రాజ్యాంగపరిషత్తులోని జునాగడ్ సభ్యులందరూ, సమావేశమై జునాగడ్ సంస్థానాన్ని సౌరాష్ట్రంలో చేర్చాలని తీర్మానించారని, దాని ప్రకారం ఒడంబడిక జరిగిందని, ఇంక వాటిని ఇండియా ప్రభుత్వం ఆమోదించవలసి వున్నదని అన్నాడు.

శ్రీ వి. పి. మీనన్ నేడు ఇక్కడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి కచ్ వెళ్లారు. అక్కడనుంచి జనవరి నాల్గవ తేదీన బయలుదేరి మోర్వీ(ధ్రాంగధ్ర)లమీదుగా మరునాటికి జామ్నగర్ వస్తారు. జామ్ సాహెబ్ మిస్టర్ యు. ఎన్. ఢేబర్లతో కలిసి న్యూఢిల్లీ వెడతారు.

సౌరాష్ట్రంలో నూతన మంత్రివర్గ నిర్మాణం, జునాగఢ్ సమ్మేళనకు సంబంధించిన వివరాలను గురించి మిస్టర్ ఢేబర్, సర్దార్ పటేల్తో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

సౌరాష్ట్ర మంత్రివర్గం

మహిళకు ప్రాతినిధ్యం

రాజకోట, జనవరి 1—

జునాగఢ్నుకూడా సౌరాష్ట్రంలో చేర్చడంతో నూతనంగా నిర్మాణం కావలసిన మంత్రివర్గంలో జునాగఢ్ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి పుష్పావతి మెహతా శరణార్థుల సమున్నతశాఖ మంత్రిగా నియమింపబడవచ్చునని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరిద్వారా తెలుస్తున్నది.

జునాగఢ్ ప్రభుత్వం హోంశాఖామంత్రి శ్రీ శ్యామలదాస్ గాంధీని మరొక సంస్థానంలో ఉన్నత పదవికి నియమింపబడవచ్చునని, సౌరాష్ట్ర మంత్రివర్గానికి శ్రీ ఢేబర్భాయ్ నాయకుడు కాగల అవకాశాలు వున్నవని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నేపాల్ పౌరుల ప్రజాస్వామిక ప్రభుత్వ వాంఛ

కలకత్తా, డిసెంబర్ 31—

నేపాల్ ప్రజాస్వామిక కాంగ్రెస్ సభ్యుల ప్రథమ సమావేశం సర్ సుహేంద్రవిక్రం షా అధ్యక్షతను నేడు ఇక్కడ జరిగింది. అప్పుడు అధ్యక్షుడు ప్రసంగిస్తూ, నేపాల్ ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపన విషయమై ప్రజలు వారి వాంఛలను ప్రకటించాలని హెచ్చరించారు.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యపంతులుగారు, శ్రీ కె. సంతానం, శ్రీ మోహన్లాల్ సక్సేనా, శ్రీ బి. జి. ఖేర్ ప్రభృతులు ఈ సమావేశం జయప్రదంగా సాగాలని ఆశిస్తూ సందేశాలు పంపినారు.

నేపాల్ స్వాతంత్ర్యంనిమిత్తం ఆత్మార్పణచేసి వీరస్వర్గం అలంకరించిన వీరులను సంస్మరిస్తూ సభవారు ఒక తీర్మానంచేశారు.

భాషారాష్ట్రాల ఆవశ్యకత

శ్రీ వెంకటరమణి సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 1—

భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని భారతప్రభుత్వాన్ని కోరుతూ సుప్రసిద్ధ రచయిత శ్రీ కె. ఎస్. వెంకటరమణి నేడొక ప్రకటన చేశారు.

భాషా సంస్కృతుల ప్రాతిపదికంగా రాష్ట్రాలు నిర్మించినప్పుడే, పౌరులులేని కుటుంబంలోని వ్యక్తుల శక్తి సామర్థ్యాలవలె, ప్రజాసామాన్య శక్తి వ్యక్తం కాగలదని శ్రీ వెంకటరమణి అన్నాడు.

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణంలో జరిగే విలంబన, భారత దేశాన్ని—ముఖ్యంగా వింధ్యకు దక్షిణ ప్రదేశాన్ని కల్లోలితం చేయగలదని ఆయన అన్నాడు.

తపాలాశాఖ ఉద్యోగులు

శ్రీ కుర్షీద్లాల్ విజ్ఞప్తి

లక్నో, జనవరి 1—

ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కుర్షీద్లాల్ నేడు ఇక్కడ జరిగిన అఖిలభారత తంతి ఆర్. ఎమ్. ఎస్ యూనియన్ సమావేశంలో ఉపన్యసిస్తూ తాను ఢిల్లీచేరగానే నిపుణుల కమిటీనివేదిక ప్రచురణకు పూనుకుంటానని అన్నాడు. పరిహారంగా ప్రభుత్వం ఇవ్వవలసిన అలవెన్సును గురించి త్వరలోనే నిర్ణయాలు జరుగుతవని చెప్పాడు.

కరువుభత్యాల హెచ్చింపును గురించి ప్రసంగిస్తూ రాష్ట్ర-కేంద్రా ప్రభుత్వాలలోని ఉద్యోగులు, తంతి-తపాలా శాఖవారు రైల్వేలవారికి కరువుభత్యాలను హెచ్చించడం వలన ప్రభుత్వానికి అదనంగా సాలుకునూరుకోట్లరూపాయలు వ్యయం అవుతుందని అంటూ అధికోత్పత్తి లేనంతవరకు, ప్రజలకు కొనుగోలుశక్తిని హెచ్చుచేయడం ప్రమాదకమని అన్నాడు.

బెంగాలు తంతి-తపాలా శాఖల ఉద్యోగులు

కలకత్తా, డిశెంబర్ 31—

ఇండియా ప్రభుత్వం తంతి-తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కృష్ణప్రసాద్ నేడు ఇక్కడ ఉపన్యసిస్తూ, తంతి-తపాలా శాఖలోని లోవర్గ్రేడ్ ఉద్యోగులు, తాము జాతీయప్రభుత్వం కింద పనిచేస్తున్నామని గుర్తించవలసి వుంటుందని హెచ్చరిక చేశారు.

అఖిల భారత తంతి-తపాలాశాఖ ఉద్యోగుల సంఘం బెంగాల్శాఖవారు ఏర్పాటుచేసిన సన్మాన సభలో శ్రీ కృష్ణప్రసాద్ ఉపన్యసించారు.

తరువాత శ్రీ దార్వే (కార్యదర్శి) ఉపన్యసిస్తూ జనవరి ఆఖరులోగా తంతి-తపాలా శాఖవారు సమ్మెబాలెట్ తీసుకోడానికి నిర్ణయించారని తెలియజేశారు. కేంద్రవేతన నిర్ణాయక సంఘం సూచనలు అమలుపరచడానికి అరవైకోట్ల రూపాయలు కావలసివుంటవని పండిట్ నెహ్రూ తమ దాయకార వర్గంవారికి తెలియజేశారని అంటూ ఏది ఎలా వున్నా ప్రభుత్వం తన ఉద్యోగుల విషయంలో ముందుగా తగినంత శ్రద్ధతీసుకోవడం అత్యవసరమని చెప్పారు.

ఈ యేడాది (1948) సకాలంలో వర్షాలు లేకపోవడంవల్ల రెడ్హిల్స్ చెరువులో నీటిమట్టం మామూలుకన్నా ఎనిమిది అడుగులు తక్కువగా వున్నదని, అందేత చెన్నపురిపౌరులు పంపునీటిని పొదుపుగా వాడుకొనక తప్పదని కార్పొరేషన్ కమిషనర్ శ్రీ వి. నరసింహంగారు ఇటీవాదం నాడు ఒక విజ్ఞప్తిచేశారు.

రైల్వే పనివారల సమ్మె దేశానికి విపత్కరం

పండిట్ నెహ్రూ హెచ్చరిక

అలహాబాద్, జనవరి 1—

నేటిరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్లాల్ నెహ్రూ ఉపన్యసిస్తూ, దేశాన్ని నేడు ఎదుర్కొంటున్న కొన్ని ప్రాథమిక సమస్యలను గురించి ప్రస్తావించారు.

వస్తువుల ధరలు పెరిగిపోయిన విషయమై ముచ్చటిస్తూ, వస్తూత్పత్తి, వస్తువుల సరఫరా తగ్గిపోవడమే ఈ పెరుగుదలకు కారణమనీ, త్వరలోనే పరిస్థితులు మారిపోయి, ధరలు బాగా తగ్గిపోగలవని తాను ఆశిస్తున్నాననీ ఆయన వక్కాణించారు.

తమ వాంఛితాలను తీర్చకపోతే సమ్మెచేయగలమని రైల్వేపనివారలు చేస్తున్న హెచ్చరికను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నాడు.

రైల్వే పనివారలు తెలిపిన వాంఛితాలను, రైల్వే శాఖామంత్రి పూర్తిగా పరిశీలిస్తున్నాడు ఇండియా ప్రభుత్వంకూడా ఈ విషయాన్ని శ్రద్ధగా పర్యాలోచిస్తున్నది. దేశాన్ని నేడు ఎన్నో సమస్యలు యెదుర్కొంటున్నప్పుడు రైల్వే పనివారల ఫెడరేషన్ సమ్మెనుగురించి తలపొయ్యడం మాత్రం భావ్యంకాదు.

"నిజంగా సమ్మె జరిగేటట్టయితే, దేశానికి అది విపర్యాయంగా పరిణమించక తప్పదు. తిండి గింజలు మున్నగు జీవితావసరాల సరఫరా నిలిచిపోతుంది. ఏమైనా, ఏదో విధమైన పరిష్కారం కుదరగలదనే ఆశిస్తున్నాను.

"ఇండియాలో కుల, మత తత్వాలకు తావులేదు. కుల, మత తత్వాలను, విభేదాలు కల్పించే ప్రవృత్తులను, దేశాన్ని ఛిన్నాభిన్నం చేసే శక్తులను మనం పరిహరించాలి. ఇండియా తన సమైక్యాన్ని పరిరక్షించుకోవలసివున్నది.

దేశ పురోభివృద్ధికి ప్రభుత్వం పెక్కు ప్రణాళికలను సిద్ధపరచివున్నది. కాని, ఆర్థిక రంగం కల్లోలంగా వున్నంతకాలం ఇవి అమలుపరచబడజాలవు. ఆర్థిక పరిస్థితులు ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నవి. వచ్చే రెండు, మూడు నెలలలోను మరింత అభివృద్ధి సాధించబడగలదని ఆశిస్తున్నాను."

ఆహార పదార్థాల కొరతవల్ల ప్రజలు ఎన్నో కష్టనష్టాలకు గురవుతున్నారని పండిట్ నెహ్రూ చెబుతూ, ప్రభుత్వాన్ని పెక్కు సమస్యలు యెదుర్కొంటున్నవనీ, అందువల్ల ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి వ్యవధాన మివ్వాలనీ వక్కాణించారు.

సభకు వచ్చిన ప్రజలు ఎగ్జిబిషన్ గ్రౌండ్సుకు పక్కనే గల రైల్వే లైన్సుపై కూర్చొని పండిట్ నెహ్రూ వుపన్యాసాన్ని విన్నారు. ఇందుమూలంగా, అలహాబాద్-సహరన్పూర్ ప్యాసెంజర్ ప్రయాణానికి అవరోధం కలిగింది, గార్డ్ వచ్చి ఎంతో సేపు ప్రతిమాలుకొన్నప్పటికీ, పండిట్ నెహ్రూ ఉపన్యాసం సమాప్తమయ్యేవరకు ఎవరూ కూర్చున్న చోటునుంచి కదలలేదు.

రైల్వే కార్మికసమస్య

కేంద్రమంత్రివర్గం పరిష్కరించాలని జయప్రకాశ్ ప్రకటన

లక్నో, జనవరి 1—

"రైల్వే కార్మికులు కోరుతున్నట్టు కరువు భత్యాలను చెల్లించడం రైల్వే శాఖామంత్రి ఇష్టం మీద ఆధారపడిలేదు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించవలసివుంటుంది. కనక నే అభిప్రాయభేదాలకు అవకాశంవుండవచ్చు" అని రైల్వే ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, రైల్వే కార్మిక వివాదాన్నిగురించి రైల్వేశాఖామంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ పత్రికా విలేఖరులతో చెప్పిన విషయాలపై తన అభిప్రాయాన్ని పై విధంగా తెలియజేశారు.

దేశంలో పారిశ్రామిక శాంతి స్థాపనను గురించి ఇలా అన్నారు:—

"సర్దార్-పటేల్ పండిట్ నెహ్రూలు బహిరంగంగా ఉపన్యాసాలు చేయడంవలన దేశంలో పారిశ్రామికశాంతి ఏర్పడదు. కార్మికులకు సక్రమమైన వేతనాలు, సబబైన లాభాలకు సంబంధించిన సమస్యలపై కచ్చితమైన నిర్ణయాలు జరగాలి. పారిశ్రామిక కార్మికుల అలజడికి తగిన పరిష్కారం లేనిదాడు పారిశ్రామిక శాంతి స్థాపన సాధ్యం కాదు."

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్

ఖాదీ స్వదేశీ పరిశ్రమల ప్రదర్శనం సందర్శన

మద్రాసు, జనవరి 1—

ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖామంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్, తేనాంపేట కాంగ్రెస్ మైదానంలో అఖిలభారత ఖాదీ స్వదేశీ ప్రదర్శనాన్ని నిన్న సాయంత్రం సందర్శించారు.

తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కె. కామరాజనాడార్, ప్రదర్శనసంఘం కార్యదర్శి శ్రీ ఆర్. వెంకట్రామన్, శ్రీ గోపాలస్వామి అయ్యంగారికి ప్రదర్శనద్వారంవద్ద స్వాగతం ఇచ్చారు.

సేవాదళ్ సర్వసేనాని నాయకత్వాన కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులు శ్రీ గోపాలస్వామిఅయ్యంగారికి సైనిక వందనం చేశారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఈ ప్రదర్శనాన్ని ఒక గంటసేపు తిలకించారు.

విద్యానగర్లోను మద్రాసు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలలోని ప్రదర్శింపబడిన వాటిపట్ల శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఎంతో ఆసక్తిని కనపరిచారు.

ఈ ప్రదర్శనం చాలా బాగావుందని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ప్రేక్షకుల పుస్తకంలో వ్రాశారు.

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ చవితి సోమవారం జనవరి 3-వ తేదీ

చవితి రాత్రి 8-25 గంటలవరకు
ధనిష్ఠ నక్షత్రం సాయంత్రం 6-39 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 2-43 నుంచి 4-30 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[మంగళవారం, జనవరి 4]

విజయవాడ

367.1 మీటర్లలో: ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి: పి. వెంకటేశ్వరరావు, 7-30 క్లారానెట్: కోట సైదయ్య, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-30 ముగింపు.

సాయంత్రం: 5-30 క్లారనెట్: కోట సైదయ్య, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి; పి. వెంకటేశ్వరరావు, 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే), 7-15 ఇంగ్లీషులో వార్తలు, 7-30 చిత్రసీమ, (రికార్డులు), 7-45 "మా రోజులలో" తెలుగులో ప్రసంగం: మద్దాలి నరసింహారావు, 8 గంటలకు "దొంగ ఎవరు" తెలుగునాటిక, 8-30 గాత్రపాట: డి. శ్యామల, 9 గంటలకు ఇంగ్లీష్లో వార్తలు; 9-15 యూనివర్సిటీ విద్యార్థుల కార్యక్రమం, 9-30 ఛాయానవి (రికార్డులు), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 చూడామణి (రికార్డులు), 7-30 గాత్రపాట: ఎన్. నాగసుబ్రహ్మణ్యన్, 8-15 సినిమా రికార్డులు, 8-30 గాత్రపాట: ఎమ్. ఎస్. కమలాదేవి, మధ్యాహ్నం 1 గంటకు మహిళా మండలి కార్యక్రమం, 1-40 సినిమా రికార్డులు, 2-5 పాటంగి (విలయవిద్వాంసులు), 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, 2-45 గ్రామఫోన్ రికార్డులు, సాయంత్రం 4 గంటలకు ఎలిమెంటరీ విద్యార్థుల కార్యక్రమం, 5-30 మద్రాసు కార్పొరేషన్ కర్నాటిక్ బ్యాండు, 6-10 స్థానిక వార్తలు, 6-15 వాణిజ్య వార్తలు, 6-20 గాత్రపాట: వి. ఎన్. రాజన్, 7-15 రికార్డులు, 7-45 గాత్రపాట కె. సావిత్రి అమ్మాళ్ (తిరువనావల్లిమంచి రిలే), 10 గంటలకు వాగవ్వరం (రికార్డులు).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-15 తెలుగులో వార్తలు, 7-30 "ఆవిభారత సౌభాగ్య సాధన": డాక్టర్ కె. ఎల్. రావ్ ప్రసంగం, 9-30 గ్రామఫోన్ రికార్డులు.

ఇక నెలలో బరోడా రాజ్యాంగ సభ ఎన్నికలు

మద్రాసు, జనవరి 1—

బరోడా రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు వయోజన నియోజనాధికార విధానంపై వచ్చే నెలలో జరుగగలవని బరోడా ప్రధాని డాక్టర్ జీవరాజ్ మెహతా నేడు అసోసియేటెడ్ ప్రెస్ అఫ్ ఇండియా విలేఖరితో అన్నాడు.

డాక్టర్ మెహతా విశ్వవిద్యాలయ ప్రతినిధుల సమావేశ సందర్భంలో ఇక్కడికి వచ్చారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 3
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
4-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

806660

ఇండియా, పాకిస్థాన్‌లు

మరొక రంగంలో సమష్టి కృషికి విజ్ఞాపన

న్యూ ఢిల్లీ, జనవరి 2—

ఇండియా, పాకిస్థాన్‌లలోని అపహృత స్త్రీల పునరుద్ధరణ కార్యక్రమం ఇతోధికవేగంతో సాగించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఇండియా తరపున మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, పాకిస్థాన్ తరపున మంత్రి క్వాజా షహబుద్దీన్ నేడు సమష్టిగా ఒక ప్రకటన చేశారు.

ఇండియా ఆహ్వానానికి పెక్కు ఆసియారాజ్యాల సమ్మతి

ఇండొనీసియాకు సత్వర సహాయం జరగాలని ఆతురత

రిపబ్లికన్‌ల సహాయార్థం బర్మాలో ప్రత్యేక సైనికదళం సమీకరణ

బటేవియా, జనవరి 2—

ఇండొనీసియాలో డచ్‌వారు అక్రమయుద్ధం ప్రారంభించినప్పటినుంచి అచ్చటి పరిస్థితి సహజంగా అంతర్జాతీయ శాంతిభద్రతలకు తప్పక ఉపద్రవకరంగా పరిణమించగలదనే ఆందోళనతో త్వరలోనే ఆసియా మహాసభను జరపడానికి ఏర్పాట్లు జరగడం అత్యంత సమయోచితంగాను, ఆశాజనకంగాను వున్నదని నేడిచ్చటి రిపబ్లికన్ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

ఈలోగా, జాపనీస్ అక్రమణకు పూర్వం బర్మాకు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ బామా ఇండొనీసియన్‌ల పక్షాన చేరి డచ్‌వారితో పోరాడే నిమిత్తం ఒక బర్మీస్ సేన సమాయత్తం చేయబడిందని నేడు ప్రకటించాడు.

ఈ బర్మీస్ సేనలో బర్మాను జాపనీస్ ఆక్రమించుకొన్నప్పుడు వారితో పోరాడిన మాజీ బర్మా రక్షణ సైన్యసభ్యులు. తాను వీరుకూడా వున్నారని డాక్టర్ బామా విశదం చేశాడు. దాదాపు 100 మంది బర్మీస్ పవితలు కూడా ఇండొనీసియన్‌ల పక్షాన డచ్ వారితో పోరాడడానికి సంసిద్ధంగా వున్నారని కూడా ఆయన తెలియ జేశాడు.

"మరొక దేశపు అంతరంగిక వ్యవహారాలను గురించి" చర్చించే నిమిత్తం పండిట్ నెహ్రూ ఆసియా మహాసభను జరపడానికి పూనుకోవడం డచ్ అధికారులకు "విస్మయం" కలిగించిందని డచ్ అధికారవర్గాలకు చెందిన ఒక ప్రతినిధి అన్నాడు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఆసియా మహాసభను ఆహ్వానించినందుకు ఈ క్రింది విధంగా వివిధ దేశాలు తమ సంతసాన్ని ప్రకటించాయి:

ఆసియా మహాసభ ఏర్పాటుకు బర్మా ప్రభుత్వం హర్షిస్తూ, ప్రధాని థాకిన్‌నూ బర్మా జిల్లాలలో ప్రస్తుతం సాగిస్తున్న పర్యటనాన్ని ముగించుకొని రాజధానికి తిరిగిరాగానే మహాసభకు తన ప్రతినిధిగా ఒక మంత్రిని పంపడానికి నిశ్చయించినట్లు ప్రకటించింది.

(మిగతా 3 వ పేజీలో)

రోజుకు 25 లక్షల ఆదా

ఇన్‌ఫ్లేషన్ నివారణ ఇక సాధ్యమని ఆశ

(మన విలేఖరి) సికిందరాబాద్, జనవరి 2—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ వార్తపై వ్యాఖ్యానం చేస్తూ ఇకనుంచి ఇండియా ప్రభుత్వానికి రోజుకు 25 లక్షల రూపాయలు ఆదా కాగలవని ఇక్కడ సమావేశమైన ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు అంటున్నారు. కాశ్మీర్ యుద్ధానికి రోజుకు 25 లక్షల రూపాయలను ఖర్చుపెడుతూ వుండడంచేత ఇంతవరకు ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడానికి తగు చర్యలను ఇండియా ప్రభుత్వం తీసుకొనలేక పోయిందని, ఇక ఆ ఖర్చు తప్పింది కనుక ఇన్‌ఫ్లేషన్‌ను ఢిల్లీ నివారించగలదని బొంబాయి ఆర్థిక శాస్త్రవేత్త అన్నాడు.

ఉభయపక్ష శతఘ్ని గర్జనలు సమసిపోగా, కాశ్మీర్ రంగంలో 14 మాసాల తర్వాత ప్రశాంతి

న్యూఢిల్లీ, జనవరి 2—

జమ్మూ, కాశ్మీర్‌లలోని అన్ని రంగాలలోను శాంతి నెలకొన్నది. నిన్నటివరకు అమిత కల్లోల సంభరితంగావున్న యుద్ధరంగాలలో నేడు శాంతి రాజ్యం చేస్తున్నది.

అనుకున్న ప్రకారం గత రాత్రి 12 గంటలనుంచి ఇరువర్గాలవారు యుద్ధవిరమణను అమలుజరుపుతున్నారు. యుద్ధవిరమణ అమలులోనికి వచ్చిన పిమ్మట 13 గంటలవరకు ఒక్క ప్రాంతంలోనైనా యుద్ధవిరమణ ఉత్తరువు ఉల్లంఘించబడినట్లు కాశ్మీర్‌లోని ఇండియా సైనిక కార్యాలయానికి ఫిర్యాదు రాలేదు.

కాశ్మీర్‌లోని అన్ని రంగాలలోను యుద్ధ విరమణ ఉత్తరువును ఇండియన్ సేనలు అమలు జరుపుతున్నవని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం దీనరక్షణశాఖ వేరొక ప్రకటన చేసింది.

"మిత్రరాజ్యసమితికి, విజ్ఞతకు ఇది విజయం" అని పేర్కొన్నది.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణనుగురించి సంపాదకీయం వ్రాస్తూ "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ఇలా వ్రాసింది:—

వారికి మరొకటి వుండబోదు. కాశ్మీర్ రణరంగాలలో పోరాడుతున్న వేలాది ఇండియన్ సైనికులు స్వగృహాలకు తిరిగి రాగలరు కనుక ఇండియా వాసులకు కూడా ఇది కడు సంతోషదాయకమైన వార్తయే.

"ట్రిబ్యూన్" పత్రికకూడా అతి ప్రముఖంగా ఈ వార్తను ప్రకటించింది.

పాశ్చాత్యరాజ్యాలకు ప్రాచ్యఖండం మార్గదర్శకత్వం

న్యూయార్క్, జనవరి 2—

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు తిత్తిణం యుద్ధవిరమణకు ఆమోదించినవన్న వార్తను అత్యంత ప్రముఖంగా, పరమానందదాయకమైన వార్తగా న్యూయార్క్‌టైమ్స్ పత్రిక ప్రచురిస్తూ

కాశ్మీర్ ప్రజానీకానికి తొలి విజయం

షేక్ అబ్దుల్లా ప్రకటన

జమ్మూ, జనవరి 2—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ సందర్భంలో ప్రజల నుద్దేశించి గతరాత్రి కాశ్మీర్ రేడియోలో ఉపన్యసిస్తూ సంస్థాన భవితవ్యాన్ని సంస్థాన ప్రజలే నిర్ణయించుకోడానికి యుద్ధవిరమణ ప్రధాన ప్రాతిపదికయని వివరిస్తూ కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఇంకా ఇలా అన్నాడు.—

"సంస్థాన భవితవ్యాన్ని సంస్థాన ప్రజలే నిర్ణయించుకోవాలని ఆదినుంచీ కాశ్మీర్ జాతీయ

(మిగతా 2 వ పేజీలో)

మరికొన్ని విషయాలలో ఢిల్లీకి శాసన నిర్మాణాధికారం: భారత రాజ్యాంగచట్టం సవరణ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 2—

కేంద్రప్రభుత్వానికి కొన్ని కొన్ని విషయాలలో కార్యనిర్వహణాధికారాలను సంక్రమింపజేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వచట్టాన్ని సవరించడానికి ప్రవేశపెట్టనున్న బిల్లును గురించి రాష్ట్ర ప్రధానులతో చర్చలు జరిగినాయి. వాణిజ్య వివాదాలు, ఫిలిం సెన్సార్‌షిప్, తప్పేళ్ళ సేకరణ—ఈ మూడు విషయాలలో మాత్రమే కేంద్రప్రభుత్వం ఈ అధికారాలను వినియోగించనగునని చర్చల పర్యవసానంగా తుదకు నిర్ణయించబడిందట.

"ఈ బిల్లులోని రెండవక్లాజులో ఇలా పేర్కొనబడింది:

"రాష్ట్రాలకు వర్తించేటట్టు ఏ విషయంలోనైనా శాసనం చెయ్యడానికి కేంద్రశాసనసభకు ఏదైనా అధికారమున్నదంటే, ఆ విషయంలో వ్యవహరించడానికి కేంద్రప్రభుత్వానికిగాని, కేంద్ర ప్రభుత్వోద్యోగులకుగాని అధికారాన్ని సంక్రమింపజేస్తూ, లేదా ఆ విషయంలో వారు నిర్వర్తించవలసిన విధులను నిర్దేశిస్తూ శాసన నిర్మాణంచెయ్యడానికి కూడా కేంద్ర శాసనసభకు అధికారమున్నదన్నమాట."

ఇక, రాష్ట్ర ప్రభుత్వాలతో ముందు సంప్రతించకుండా, ఈ సవరణ బిల్లులోని 7 వ క్లాజులో పేర్కొనబడిన ఫెడరల్ లెజిస్లేటివ్ లిస్టులో అదనపు విషయాలను చేర్చకూడదనీ, కేంద్ర ప్రభుత్వం శాసన నిర్మాణానికి పూనుకోకూడదనీ అంగీకరించబడింది.

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా కొన్ని కొన్ని పరిశ్రమలను అభివృద్ధిపరచడం అవసరమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించవలసివుంటుంది. అట్టి పరిశ్రమలను అభివృద్ధిపరచడం, సక్రమపరచడం, కంట్రోల్ చెయ్యడం మున్నగు విషయాలలో కూడా, రాష్ట్ర ప్రభుత్వాలతో ముందు సంప్రతించక పూర్వం కేంద్ర శాసనసభ శాసన నిర్మాణానికి పూనుకోరాదు.

ఈ బిల్లుపై రాజ్యాంగపరిషత్తులో మంగళవారం చర్చ జరుగుతుంది.

"దేశద్రోహుల నిర్మూలనకు పిమ్మట మా షరతులపైనే రాజీ"

చైనీస్ కమ్యూనిస్టుల ప్రకటన

త్వరలోనే ప్రజాస్వామిక మిశ్రమ రిపబ్లికన్ ప్రభుత్వ సంస్థాపన జరగగలదని సూచన

నాన్‌కింగ్, జనవరి 2—

"కమ్యూనిస్టులు సూచించే షరతులకు లోబడే చైనాలో శాంతిస్థాపన జరగగల"దని కమ్యూనిస్టు రేడియో నేడు ప్రకటించింది.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన త్వరలోనే చైనాలో ఒక ప్రజాస్వామిక మిశ్రమ రిపబ్లిక్ ప్రభుత్వం ఏర్పడగలదని కమ్యూనిస్టులు ఈ ప్రకటనలో స్పష్టీకరించారు.

దేశద్రోహులను, అమెరికన్ సామ్రాజ్యవాదులకు దాసోహమనే కీలుబొమ్మ నాయకులను పూర్తిగా మట్టుపెట్టిన పిమ్మటనే ఏ రాజీ సంభాషణలైనా ప్రారంభం కాగలవని కమ్యూనిస్టులు హెచ్చరించారు కూడా.

"చైనాలో అంతర్యుద్ధం నిలిచిపోయి, శాంతిస్థాపన జరగాలంటే, అది కమ్యూనిస్టులు విధించే షరతులపైనే" అని కమ్యూనిస్టు రేడియో నేడు ప్రకటించింది.

ఈ ఏడాదిలో చైనీస్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజాస్వామిక మిశ్రమ ప్రభుత్వం, చైనీస్ ప్రజల రిపబ్లిక్ ఏర్పడగలదని కమ్యూనిస్టు రేడియో అన్నది.

శాంతిస్థాపనకు అవకాశం లేకపోలేదనే చెప్పవచ్చు." (యు. పి. ఏ.)

చాంగ్ విజ్ఞప్తి ఫలించబోదని బ్రిటిష్‌వర్గాల సూచన

రామపాదసాగర్ ప్రాజెక్టును ప్రస్తుతం వాయిదావేయాలని ఇండియా ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జనవరి 3—

ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణం వాయిదావేయాలని ఇండియా ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వానికి తెలియజేసింది.

ప్రభుత్వాలకు బాధ్యత వహించే "ఒకే ఏజన్సీ" ద్వారా పూర్తిచేయడం సముచితమని మద్రాసు ప్రభుత్వం ఢిల్లీకి సూచించింది. ఇలా చేయడం వలన ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందని కూడా మద్రాసు ప్రభుత్వం వివరించింది.

కాని కేంద్రప్రభుత్వం మాత్రం — కొన్ని

తుంగభద్ర ప్రాజెక్టు

అతి సున్నితసమస్యల దృష్ట్యా — ప్రస్తుత పద్ధతిలోనే "సమిష్టి బాధ్యతతో" కొంతకాలం వరకు తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం కొనసాగాలని అభిప్రాయపడిందట.

ఫ్రెంచి యూనియన్‌లో వియత్‌నాం ప్రతిపత్తి

స్పష్టీకరణకోసం ఫ్రాన్సుకు జనరల్ జువాన్ ప్రయాణం

సైగాన్, జనవరి 2—

ఫ్రెంచి యూనియన్‌లో వియత్‌నాం ప్రతిపత్తిని గురించిన విస్పష్ట ప్రకటన తాను ఫ్రాన్సుకు వెళ్ళినపుడే జరగగలదని తాత్కాలిక కేంద్ర వియత్‌నాం ప్రభుత్వ నాయకుడు జనరల్ నూగ్యెన్‌ఫాన్ జువాన్ నేడు అన్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వ వలసశాఖామంత్రి మా. జీ అన్నాం చక్రవర్తి బావోడైతోను సంప్రతింపుల కోసం జనరల్ జువాన్ ఈనెల అయిదవతేదీని పారిస్‌కు వెడుతున్నాడు. ఇతడు తిరిగి జనవరి 21 వ తేదీనాటికి తిరిగి వస్తాడనుకొంటున్నారు.

"ఇది సైనికంగా పరిష్కారంకాగల సమస్య కాదు. అవసరమైతే ఈ శాంతిస్థాపనను కొన్ని ఘట్టాలలో కొనసాగించవచ్చు.

"ఈ సమస్య తేలితేనేగాని వియత్‌నాంలో శాంతి ఏర్పడనేరదు.

విదేశాలలో వియత్‌నాం ప్రతిపత్తికూడా తేలాలి. మా సంభాషణలపైనా బావోడై తిరిగి రావడం ఆధారపడివుంటుంది."

తాను స్వయంగా పారిస్ వెడుతున్నాననీ, ఫ్రెంచి ప్రభుత్వం తన్ను ఆహ్వానించలేదని అతడు అన్నాడు.

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

ఆరుగురు కొత్త సభ్యుల నియామకం తథ్యమా?

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 2—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి వర్కింగ్ కమిటీలో ఈ క్రింది ఆరుగురు కొత్త సభ్యులు వుండవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది: ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి శ్రీ జగజీవన్‌రామ్, ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధి శ్రీ ఖండూభాయ్ దేశాయ్, బాబూ పురుషోత్తందాస్ టాండన్, సంస్థానాల ప్రతినిధులుగా శ్రీ గోకుల్‌భాయ్ భట్ (జయపూర్ కాంగ్రెస్ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు), శ్రీ రాంషాహి (గ్వాలియర్), శ్రీ శంకరరావుదేవ్‌తోపాటు కార్యదర్శిగా శ్రీ కళా వెంకటరావుగారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్

మరింత అస్వస్థత

(మన విలేఖరి)

వార్ధాగంజ్, జనవరి 2—

ఉబ్బసానికి తోడు తీవ్రమైన జ్వరం రావడంతో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యం క్షీణించడం తిరిగి ప్రారంభించింది. అందువలననే జనవరి రాజ్యాంగపరిషత్తు సమావేశాలకు ఆయన హాజరు కావడానికి అవకాశంలేదు. ఆయనకు రాత్రి బాగుగా నిద్రపట్టడంలేదు. రాత్రిపూట డాక్టర్ మహోదయ రాజేంద్రబాబు దగ్గరనే వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

అవమానం భరించలేక ప్రాణాలువదలిన ఏనుగు

మద్రాసు, జనవరి 3—

పండిట్ నెహ్రూ ఇటీవల బెంగుళూరుకు వెళ్ళినప్పుడు, అక్కడ ఆయన అడవి ఏనుగులను పట్టుకునే విధానాన్ని పరిశీలించారు. పండిట్ నెహ్రూ సమక్షంలో ఒక ఏనుగు పట్టుబడి తరవాత కొన్ని గంటలలో మరణించింది. పట్టుబడినానునే అవమానాన్ని భరించలేక, ఆ ఏనుగు మరణించినట్లు అక్కడివారు తెలిపినారు. ఆ ఏనుగు మూలంగా రు. 20 000 ఆదాయం చేకూరుతుందని మైసూరు ప్రభుత్వాధికారులు అంచనా వేశారు.

ఈ ఏనుగులను పట్టుకునే విధానాన్ని మద్రాస్ మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారుకూడా దర్శించారు.

మద్రాసు, జనవరి 3—

ఇండియా సర్వసైన్యాధ్యక్షుడుగా నియమించబడిన లెఫ్టినెంట్ జనరల్ కె. ఎమ్. కరియప్ప నేటి ఉదయం ప్రత్యేక విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లాడు.

గుంటూరు, జనవరి 2—

జనవరి 26 వ తేదీన రైతుబారీ ప్రజారాజ్య దీక్షదిన ప్రత్యేక సంచికగా తొలిసారి వెలువడనున్న జాతీయ వార పత్రిక "కర్షక" కార్యాలయ ప్రారంభోత్సవము నేడు గుంటూరులో జరిగింది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1949 జనవరి 4, మంగళవారం

కాశ్మీర్ యుద్ధ విరమణ

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ జరగడం ముదావహమే. పద్నాలుగు నెలల నుంచి ఈ యుద్ధం సాగుతున్నది. దీనికోసం ఇంచుమించు నూరుకోట్ల రూపాయలను ఇండియా ఖర్చు పోవలసి వచ్చింది. పాకిస్థాన్‌కు కనీసం మరొక యాభై కోట్ల రూపాయలైనా ఖర్చు అయివుండవచ్చు. ఇంత ధన వ్యయం జరగడమే కాకుండా, అనేక ఇతర కష్టనష్టాలు తప్పలేదు. ఈ యుద్ధం ఎందరి ప్రాణాలను బలిగొనలేదు! మరెందరిని వికలాంగులను చేయలేదు! దీనివల్ల ఎన్ని జనపదాలు శ్మశానవాటికలై పోలేదు! ఎందరు దిక్కులేని పక్షులై పోలేదు!!

ఉభయదేశాలకు ఇన్నివిధాల—ఇంత విశేషంగా—నష్టదాయకమైన కాశ్మీర్ యుద్ధం నమసిపోవడం సంతోషించదగు విషయ మనడం నిస్సందేహం.

కాని, కాశ్మీర్ యుద్ధ విరమణ జరిగినంతమాత్రంచేత కాశ్మీర్ సమస్య పరిష్కారమైపోయిందని భ్రమ పడరాదు.

ప్లెబిసైట్ ఏ ప్రాతిపదికలపై జరగనున్నది? దాన్ని కాశ్మీర్, జమ్మూల మొత్తంపై జరుపుతారా? లేక, ఏ ప్రాంతానికి ఆ ప్రాంతాన్ని వేరుచేసి, ప్రతిదీ తన భవితవ్యాన్ని తానే నిర్ణయించుకొనవలె ననడం సంభవిస్తుందా? వాస్తవిక ప్రజాభిప్రాయ వ్యక్తీకరణకు తగు పరిస్థితులు ఏర్పడగలవా? లేక, తిరిగి మతోద్రేకాల ప్రజ్వలనకు దోహద మివ్వగల విష ప్రచారాన్ని పాకిస్థాన్ కొనసాగించగలదా?

కాశ్మీర్ సమస్య పరిష్కారం కావడం ఇన్ని ప్రశ్నలకు న్యాయమైన ప్రత్యుత్తరం లభించగలిగినప్పుడే.

ఏమైనా, సామరస్య పూర్వక పరిష్కారం జరగడానికి ప్రస్తుతం ఒక సదవకాశం ఏర్పడినదనడం నిర్వివాదం. దీన్ని ఇండియా, పాకిస్థాన్‌లు—ఇండియాకంటె ముఖ్యంగా పాకిస్థాన్—సద్వినియోగం చేసుకొనగల పక్షంలో వాటి చరిత్రలో ఒక నూతనాధ్యాయం ప్రారంభం కాగలదు.

యూనియన్ పార్లమెంట్ నిర్మాణ సూత్రం: భారత రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 3—

ఇండియన్ పార్లమెంట్ నిర్మాణం విషయమై రాజ్యాంగం ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రాన్ని నేడు రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

సభ్యులు ప్రతిపాదించిన సవరణలన్నీ త్రోసి పుచ్చబడినాయి.

ప్రారంభంలో కార్యక్రమ నిర్వహణకు పూనుకొక పూర్వం, ఉపాధ్యక్షుని సూచన ప్రకారం సభ్యులందరు నిముషంసేపు లేచి నిశ్శబ్దంగా నిలబడి కాశ్మీర్‌లో ఎట్టకేలకు యుద్ధవిరమణ జరిగినందుకు భగవంతునికి నమస్సు లర్పించారు.

అనంతరం, ఇండియన్ పార్లమెంట్ నిర్మాణానికి, పార్లమెంట్ ఎన్నిక విధానానికి సంబంధించిన సూత్రావళిపై పరిషత్తు చర్చ ప్రారంభించింది. సాధ్యమైనంత త్వరలో ఎన్నికలను జరపడానికి వీలుకలిగించే వుద్దేశంతో పరిషత్తు ఈ సూత్రావళిపై చర్చ ప్రారంభించింది.

పార్లమెంట్ నిర్మాణానికి సంబంధించిన సూత్రం ముందు పరిశీలించబడింది. ఈ సూత్రం ఇలా పేర్కొంటున్నది:

"కౌన్సిల్ ఆఫ్ స్టేట్, హౌస్ ఆఫ్ ది పీపుల్" అనే పేర్లతో వ్యవహరించబడగల రెండు శాసన సభలతోను, ప్రెసిడెంట్‌తోను ఇండియన్ యూనియన్ పార్లమెంట్ యేర్పడుతుంది."

రెండవ శాసన సభ (స్టేట్ కౌన్సిల్) యేర్పడగలదనే భాగాన్ని సూత్రంనుంచి ఎత్తివెయ్యాలని శ్రీ లోకనాథ్ మిశ్రా ఒక సవరణ ప్రతిపాదించారు. రెండవ శాసనసభ అవసరంలేదు కనుకనే తానీ సవరణ ప్రతిపాదించాననీ, ఆ పద్ధతికి కాలదోషం పట్టిందనీ ఆయన అన్నారు.

కేంద్రశాసన సభను "పార్లమెంట్" అనే పేరుతోకాక, "ఇండియన్ నేషనల్ కాంగ్రెస్" అనే పేరుతో వ్యవహరించాలని కోరుతూ మీ. అజీజుల్ రహుల్ ఒక సవరణ ప్రతిపాదించింది. స్వాతంత్ర్య సమరాన్ని నడిపించిన కాంగ్రెస్ సంస్థను ప్రజలు కలకాలం స్మరించుకొనేట్టు చెయ్యడానికి ఈ సవరణను ఆమోదించడం అవసరమని ఆమె వక్కాణించింది.

రెండు శాసనసభలతో పార్లమెంట్ యేర్పడుతుందని నిర్దేశిస్తే చాలుననీ పార్లమెంట్ నిర్మాణములో ప్రెసిడెంట్ ప్రసక్తి అనవసరమనీ, చెబుతూ, దానికి సంబంధించిన భాగాన్ని ఎత్తివెయ్యాలని ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించాడు. ఇంగ్లండ్ రాజువలె ఇండియా ప్రెసిడెంట్‌కూడా కేవలం అలంకార ప్రాయుడుగా మాత్రమే వుండగలడని ఆయన చెప్పారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ మూడు సవరణలనుకూడా ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు.

"అదరాబాదరాగా శాసననిర్మాణం జరుగకుండా వటిపుంచేనిమిత్తం రెండవ శాసనసభ కొంతకాలంవరకు అవసరమేనని చెప్పవలసివుంటుంది

"ఇక, పార్లమెంట్‌కు "ఇండియన్ నేషనల్ కాంగ్రెస్" అని నామకరణం చెయ్యడం సముచితమేగాని, అలా జరిగినప్పుడు దేశంలో ఏకపక్ష పరిపాలనను నెలకొల్పడానికి కాంగ్రెస్ యత్నిస్తున్నదనే అపప్రథ వ్యాపిస్తుంది"

సవరణలన్నీ నిరాకరించబడినాయి. అసలు సూత్రం ఆమోదించబడింది.

అనంతరం ఉభయ శాసనసభల నిర్మాణానికీ, శాసన సభ్యుల సంఖ్యా వివరాలకు, నియోజక వర్గాలకు సంబంధించిన సూత్రంపై పరిషత్తు పరిశీలన ప్రారంభించింది. ఈ సూత్రంలో తొమ్మిది క్లాజులు వున్నవి. ఇవి కాక ఇంకా ఎన్నో సబ్ క్లాజులుకూడా వున్నవి.

ఈ సూత్రానికి దాదాపు 113 సవరణలు ప్రతిపాదించబడినాయి.

సాహిత్యం, కళలు, వదార్థ విజ్ఞానం, వ్యవసాయం, ఇంజనీరింగ్, ప్రజాపాలన మున్నగు విషయాలలో విశేషమైన అనుభవం కలవారిని స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా నియమించడానికి ప్రెసిడెంట్‌కు అధికారమున్నదని నిర్దేశిస్తున్న క్లాజును ఎత్తివెయ్యాలని ప్రొఫెసర్ షా ఒక సవరణ ప్రతిపాదించారు.

స్టేట్ కౌన్సిల్‌కు సంస్థానాల ప్రతినిధుల ఎన్నిక పార్లమెంట్ నిర్దేశించగల విధానంప్రకారం జరగాలని పేర్కొంటున్న క్లాజునుకూడా ఎత్తివెయ్యాలని ప్రొఫెసర్ షా మరొక సవరణ ప్రతిపాదించారు.

సభ్యులను నామినేటుచేసే, పద్ధతిని ప్రవేశపెట్టినందువల్ల, ప్రజలు ఎన్నుకొనే సభ్యులతోను, ప్రెసిడెంట్ నియమించే సభ్యులతోను శాసనసభ కలగాపులగంవలెవుంటుందనీ, ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగాలుగా యేర్పడిన సంస్థానాలన్నింటినీ సమానంగా చూడాలనీ ప్రొఫెసర్ షా ఉద్ఘాటించారు.

స్టేట్ కౌన్సిల్‌లో నామినేట్ చెయ్యబడగల సభ్యుల సంఖ్యను 15 నుంచి 12 కు తగ్గించాలని డాక్టర్ అంబేడ్కర్ ఒక సవరణను ప్రతిపాదించాడు.

స్టేట్ కౌన్సిల్ సభ్యుల సంఖ్యను 250 నుంచి 150 కి తగ్గించాలని శ్రీ లోకనాథ్ మిశ్రా ఒక సవరణ ప్రతిపాదించాడు.

సభ్యులను నామినేటుచేసే విషయమై పొందుపరచబడిన క్లాజును యెత్తివెయ్యాలని శ్రీ లక్ష్మీనారాయణ్ సాహు మరొక సవరణ ప్రతిపాదించాడు.

స్టేట్ కౌన్సిల్‌లో ఇంతమంది సభ్యులను నామినేటు చెయ్యవచ్చునని నిర్దేశించడంకంటె మొత్తం సభ్యుల సంఖ్యలో ఆరవవంతుకు మించి నామినేట్ చెయ్యకూడదని పేర్కొనడం సముచితమని సూచిస్తూ మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ మరొక సవరణను ప్రతిపాదించాడు.

మొదటిక్లాజు స్వరూపాన్ని మార్చే నిమిత్తం డాక్టర్ అంబేడ్కర్ ఒక సవరణను ప్రతిపాదించాడు.

ప్రజాప్రతినిధుల శాసన సభలోవలెనే, స్టేట్ కౌన్సిల్‌లో కూడా సంస్థానాల ప్రతినిధులకు "వెయిటేజి" యివ్వకూడదని ఒక కొత్త నిబంధనను పొందుపరచే నిమిత్తం పండిట్ హృదయనాథ్ కుంజ్రూ ఒక సవరణ ప్రతిపాదించాడు.

న్యూఢిల్లీలో 28 మంది ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్ల అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 2—

16 మంది ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్లు న్యూఢిల్లీలో ప్రదర్శనలు జరిపే ఉద్దేశంతో జలంధర్ నుంచి ఇక్కడికి వచ్చారు. కాని, ప్రదర్శనలు జరపడానికిపూర్వమే వారిని రైలుస్టేషన్ వద్ద పోలీసులు అరెస్టుచేశారు. నగరంలో ఇతర ప్రాంతాలలో ప్రదర్శనలు జరిపిన నేరానికి మరి 12 మంది వాలంటీర్లు అరెస్టుచేయబడినారు.

సంగ్లీలో అరెస్టులు

సంగ్లీ నగరంలో సత్యాగ్రహం చేసిన నేరానికి ఏడుగురు ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్లు ఆదివారం సాయంకాలం అరెస్టు చేయబడినారు.

ఇండియాతో మైత్రికి లంక అభిలాష

పరిశ్రమల శాఖామంత్రి శ్రీ పొన్నంబలం ప్రకటన

పౌరస్వత్వం బిల్లుకూడా తృప్తికరంగా అమలు కాగలదని సూచన

మదరాస్, జనవరి 2—

"ఇండియాతో అత్యంత సుహృద్భావ పూర్వక సంబంధబాంధవ్యాలను పెంపొందించుకోవడానికి లంక ఆశిస్తున్నది." ఇదివరలో ఉభయ దేశాలమధ్య ఏర్పడివున్న మైత్రి భావికాలంలో మరింతగా బలపడగలదు. అవిలంక పరిశ్రమల పరిశోధన శాఖామంత్రి శ్రీ పొన్నంబలం నేటి ఉదయం కొలంబోనుంచి ఇక్కడకు వచ్చిన సందర్భంలో "ఆంధ్రప్రభ" విలేఖరితో అన్నారు.

శ్రీ పొన్నంబలం విమానంలో నేటిమధ్యాహ్నం బెంగుళూరు వెళ్ళారు.

లంకలో భారతీయుల పౌరస్వత్వాలకు చెందిన బిల్లు ఇండియాలో పెక్కుమందికి అసంతృప్తి కలిగించినప్పటికీ, ఉభయ ప్రభుత్వాలు సామరస్యంతోవర్తించడంవల్ల—ఏ విభేదాలులేకుండానే బిల్లు అమలు జరగగలదని కూడా శ్రీ పొన్నంబలం అన్నారు.

లంక చిన్నదేశమని, అందులోను పేదదేశమని, పొరుగువవున్న ఇండియా సముదారంగా ఉండడం అవసరమనీ, తనకు సాధ్యపడినంతవరకు ఇండియా గౌరవ ప్రతిష్ఠలకు భంగంకలగని విధంగానే లంక వర్తించగలదనీ కూడా ఆయన అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధులు

కరాచీ, జనవరి 2—

బ్రిటిష్ కామన్సుసభ తరఫున సింహళానికి రాజదండాన్ని, స్పీకరుకు ఆసనాన్ని కానుకగా తీసుకు పోతున్న బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం వారు ప్రధానమంత్రి విమానంలో ఇక్కడకు చేరారు.

విమానాశ్రయంలో వారికి పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులు స్వాగతం యిచ్చారు.

శ్రీ కన్నంవార్‌పై విశ్వాసరాహిత్య తీర్మానం

ఎనిమిదిగంటల చర్చ తర్వాత ఉపసంహరణ

నాగపూర్, జనవరి 3—

నాగపూర్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. ఎం. కన్నంవార్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ దాదాపు 24 మంది నాగపూర్ కాంగ్రెస్ సంఘసభ్యులు ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చించడానికి నిన్న సాయంత్రం ఇక్కడ ప్రత్యేక సమావేశం జరిగింది. దాదాపు ఎనిమిది గంటలసేపు చర్చలు జరిపినపిదప విశ్వాసరాహిత్య తీర్మానం ఉపసంహరించుకోబడ్డది.

మొత్తం సభ్యులు 50 మందిలో 46 మంది సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య సూచనపై అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ కార్యదర్శి శ్రీ చక్రవర్తి ఈ చర్చల సందర్భంలో పరిశీలకుడుగా హాజరయ్యాడు. చర్చల వివరాలను రాష్ట్రపతికి నివేదిస్తాడు.

కుల, మత తత్వ పత్రికలపై చర్య

ప్రభుత్వం యోచన

మద్రాసు, జనవరి 3—

వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగకరంగా కుల, మత తత్వాలను రెచ్చగొడుతూ కొన్ని పత్రికలు వ్యాసాలు ప్రచురిస్తున్నవని ప్రభుత్వానికి రాయబారుల ద్వారా తెల్పబడినట్లు తెలుస్తున్నది.

ఇట్టి పత్రికలపై తగ్ చర్య తీసికొనే నిమిత్తం ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నట్లు తెలుస్తున్నది

ఫిలిం నిడివిపై నిర్బంధాలు

మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, జనవరి 3—

ఫిలిం నిడివిపై నిర్బంధాలుగురించి అధికార రీత్యా నేడు క్రింది ఉత్తరువు జారీచేయబడింది.

"ఒకే ప్రదర్శనలో 15,000 అడుగులకు మించి నిడివిగల ఫిలింసు (సెన్సార్ బోర్డు అనుమతి యిచ్చిన ఫిలిం అయినాసరే) ప్రదర్శించరాదని, విశ్రాంతి కాలంతో కలుపుకొని ప్రదర్శన కాలం మూడుగంటలకు మించి వుండరాదని ప్రభుత్వం లోగడ ఉత్తరువు చేసింది. జనవరి ఒకటవ తేదీ తర్వాత సెన్సార్ చేయబడే ఫిల్ములకు ఈ ఉత్తరువు వర్తించబడుతుందనికూడా ప్రభుత్వము లోగడ పేర్కొన్నది.

పై వుత్తరువును సవరిస్తూ 1949 మార్చి ఒకటవతేదీ తర్వాత సెన్సార్ చేయబడే ఫిల్ములకు ఆ నిర్బంధాలు వర్తించగలవని ప్రభుత్వం యిప్పుడు ఆదేశిస్తున్నది. మార్చి ఒకటవ తేదీ లోపు సెన్సార్ చేయబడే ఫిల్ములకు ఆ నిర్బంధాలు వర్తించవని ప్రభుత్వం యిందుమూలంగా విశదం చేస్తున్నది."

తూర్పు పంజాబ్‌లో రేషనింగ్

అంబాలా, జనవరి 1—

తూర్పు పంజాబ్ రాష్ట్రంలో అంబాలా మున్నగు నగరాలలో రేషనింగ్ అమలులోకి వచ్చింది. ప్రతి వయోజనునికీ ఎనిమిది ఔన్సుల గోధుమపిండి, నాలుగు ఔన్సుల సెనగపిండి ఇవ్వబడుతవి.

1 వ పేజీ తరువాయి

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ

మహాసభ ఆర్థిస్తున్నది. కాని, దురదృష్టవశాత్తు కాశ్మీర్‌వాసుల ధర్మమైన ఈ కోర్కె ఆదిలో అలక్ష్యం చేయబడింది. సైనిక సంపత్తితో కాశ్మీర్‌ను వశవరచుకోవాలని ప్రయత్నాలు జరిగినవి. కాని, తుదకు ఈ సూత్రాన్ని వారే ఆమోదించినారంటే, స్వాతంత్ర్య సముపార్జనకై కాశ్మీర్ ప్రజానీకం సాగిస్తున్న సమరంలో తొలివిజయం లభించిందన్నమాట.

ఈ తొలివిజయం కాశ్మీర్ సంస్థానానికి మహోత్కృష్టమైనదిగా చేకూర్చడానికి నాంది కాగలదని కానాశిస్తున్నట్లు వివరిస్తూ షేక్ అబ్దుల్లా ఇంకా ఇలా అన్నాడు:—

"కొంతకాలంవరకు సమస్త ప్రపంచం వేయి కళ్ళతో కాశ్మీర్ సంస్థానాన్ని చూస్తూవుంటుంది. ప్రతిపౌరుడు తనపాటి వారికి మార్గదర్శి కావాలి సుమా!"

14 మాసాలనుంచి 10 రోజులనుంచి కాశ్మీర్‌లో అనేక ప్రతిబంధకాల నెదుర్కొంటు సంస్థాన ప్రజానీకానికి అండగా నిలచిన ఇండియన్ సైనికులకు ధన్యవాదాలు సమర్పిస్తూ బ్రాడ్‌కాస్ట్ ప్రసంగాన్ని షేక్ అబ్దుల్లా ముగించాడు.

"శాంతి ప్రదాయినిగా తన కర్తవ్యాన్ని మిత్రరాజ్యసమితి నెరవేర్చజాలక పోయింది.

"గత 16 మాసాలనుంచి శాంతిఅనగా ఏమిటో ప్రపంచానికి ఇండియా ప్రభుత్వం విశదీకరించజాలక పోయింది. అంతరంగిక వ్యవహారాలలో చుక్కానిలేని నౌకవలె వరుసగా అపజయాల నెదుర్కొంటున్నది. ఈ ఉత్తమ విధానాన్ని తక్షణం నివారించకపోతే మనసు సర్వనాశనమునే ఎదుర్కొనవలసిరావచ్చు.

"మతముగాని, జాతిగాని ప్రాతిపదికగా ఉద్భవించిన రాజ్యాలు సకల ప్రపంచానికి అనర్థదాయకం కాగలవని ప్రపంచ ప్రజానీకానికి, ప్రత్యేకంగా ఆసియా ప్రజానీకానికి విశదంగా చెప్పాలి. అంతేకాదు, బ్రిటిష్ ప్రభుత్వంవల్లనే పాలనలో కొంతకాలం ముస్లింలీగ్, హిందూ మహాసభల ప్రచారంతోను, ఇప్పుడు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ప్రచారంలోను భారతజాతికి జాతిద్వయ దుగ్మత సంభవించిందని. అందుచేత ఈ జాతిద్వయ సూత్రాన్ని మొదలంటా పెరికివేసినగాని రుగ్మత తగ్గదని స్పష్టం చేయాలి. ఏసుదైక ప్రభుత్వంపట్ల విశ్వాసంతో శాంతి నాశిస్తున్నవాణ్ణి కావడంచేత ముస్లిములపట్ల నాకు అమిత వాత్సల్యం వున్నది. పాకిస్థాన్‌పట్ల లవలేశంగానైనా సానుభూతిలేదు సరిగదా దానికి నేను శత్రువును; అత దేశాతివాడైనా విజ్ఞుడైన వాడు మరొక విధంగా ఎలా ఆశించగలడో నాకు అర్థం కాదు.

ఇండియా నాయకత్వం

"అశేషమైన సుహృద్భావాన్ని అప్పుడే ఇండియా కోలుపోయింది. గాంధికి క్రీడారంగమైన భారతావని మానవజాతికంతటికి నాయకత్వం వహించగలదన్న ఆశతో సకల ప్రపంచం వీక్షిస్తున్నది. ఆశతో 30 సంవత్సరాలక్రితం ఇదేవిధంగా ప్రపంచ ప్రజానీకం రష్యావైపు వీక్షించిందికాని, వారి ఆశలు నిరాశలైనవి. అంతటితో వినాశోపహతులై ఇండియా వైపు ప్రజానీకం తిరిగింది. కాని, ఇండియామాత్రం యథాతథంగానేవున్నది. ఫ్యూడల్ వ్యవస్థ వాటివలెనే నేటికి కూడ ప్రమాదం తప్పలేదు. తదితరంగాకూడా లవలేశంగానైనా ఇండియా మారలేదు. మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధివర్గాలు ప్రపంచశాంతి, అహింస, గాంధితత్వం మున్నగు విషయాలనుగురించి ఒకవైపున గంభీరోపన్యాసాలు చేస్తూ తమలో తాము రహస్యంగా కల్లోలాన్నిగురించి, దుర్భర దారిద్ర్యాన్ని గురించి సంప్రతించుకుంటున్నారు. క్రమేపి ఇండియాపై ప్రపంచానికి శ్రద్ధ తగ్గుతున్నది. అందుచేత ప్రపంచ విశ్వాసాన్ని చూరగొనడానికి గాంధితత్వంలోని సోషలిజమ్‌కు ప్రధానసూత్రాలను సమ్మిళితంచేసి కేవలలిజమ్ పమూలంగా నాశనంచేసి నవ్యసంఘాన్ని, నవశక్తిని నిర్మించకపోతే ప్రపంచం ఇక ఎంతమాత్రం ఇండియాపై ఆశపెట్టుకోలేదు."

ఇండో-పాకిస్థాన్‌లకు శాశ్వత సంబంధం

మిస్టర్ ఇస్మాయిల్ ఆశయం

న్యూఢిల్లీ, జనవరి 2—

ఇండియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు, రాజ్యాంగ పరిషత్తుసభ్యుడు అయిన మహమ్మద్ ఇస్మాయిల్ కాశ్మీర్ యుద్ధ విరమణనుగురించి ఒక ప్రకటన చేస్తూ, ఇండియా, పాకిస్థాన్‌లమధ్య శాశ్వతసంబంధానికి ఇది నాందికాగలదని తానాశిస్తున్నానని అన్నాడు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ హర్షం

పూనా, జనవరి 2—

ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ కాశ్మీర్ యుద్ధ విరమణపై వ్యాఖ్యానం చేస్తూ, ఇండియా, పాకిస్థాన్ ప్రజల మధ్య సౌభాతృత్వాభివృద్ధికి ఇది నాంది కాగలదని తానాశిస్తున్నానని అన్నారు.

మద్రాసునుంచి బొంబాయి వెడుతూ ఇక్కడికి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వచ్చాడు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణను గురించి ఇండియా ప్రభుత్వ ప్రకటన చూచేసరికి తనకు పట్టరాని సంతోషం వచ్చిందని, 1947 ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానాన్ని ఇరువర్గాలవారుపూర్తిగా అమలుజరపగలరనితాను ఆశిస్తున్నానని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ అన్నాడు.

కాశ్మీర్ సమస్యపై సమాధానంకుదిరింది కనుక ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య వివాదగ్రస్తంగా వున్న తద్ధితర సమస్యలు కూడా త్వరలోనే పరిష్కారం కాగలదని తా నాశిస్తున్నట్టు వివరించి, అత్యంత శుభసమయంలో ప్రారంభమైన ఈ స్నేహభావాన్ని వృద్ధిచేసుకోవలసిందిగా ఇండియా పాకిస్థాన్ ప్రజలను మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ హెచ్చరించారు.

"అమ్మయ్యా"

సరిహద్దురాష్ట్రంలో రాజకీయవర్గాల వైఖరి

పెషావర్, జనవరి 2—

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ వార్త వినగానే సరిహద్దు రాష్ట్రి రాజకీయ వర్గాలవారు ఎంతో భారం తొలగిపోయినట్టు "అమ్మయ్యా" అని భావిస్తున్నారు.

అతి పెద్ద శాపూర్వకంగా జరిగిన ఈ నిర్ణయం కాశ్మీర్‌లో అనవసర రక్తపాతాన్ని అరికట్టడమే గాక ఇండియా, పాకిస్థాన్‌ల విభేదానికి ప్రాతిపదికను తొలగించగలదని కూడా అంటున్నారు.

యుద్ధ విరమణపట్ల సంతసాన్ని వెలిబుచ్చుతూ ప్లెబిసైట్‌లో పాకిస్థాన్‌కే విజయం సంభవించగలదని ఆశిస్తూ సరిహద్దురాష్ట్రి ప్రధాని ఖాన్ అబ్దుల్ ఖయూమ్‌ఖాన్ ఒక ప్రకటన చేశాడు.

కాశ్మీర్ ప్లెబిసైట్‌లో పాకిస్థాన్‌కే గెలుపు?

శరత్‌బోసు అనుమానం

లండన్, జనవరి 2—

కాశ్మీర్ ప్లెబిసైట్‌లో పాకిస్థాన్‌కే విజయం సంభవించవచ్చునని నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో శ్రీ శరత్‌చంద్రబోస్ జోస్యం చెప్పాడు.

ఈ సందర్భంలోనే శ్రీ శరత్‌చంద్రబోస్ ఇంకా ఇలా అన్నాడు:—

"హైదరాబాద్, కాశ్మీర్ సంస్థానాలు రెండూ ఇండియాకు దక్కబోవని నా సందేహం. ప్రస్తుత పరిస్థితులనుబట్టి, ప్లెబిసైట్ జరగడమే సంభవిస్తే కాశ్మీర్‌లో అత్యధికసంఖ్యాకులు పాకిస్థాన్‌లో చేరడానికే ఓటుచేయగలరని నేను అనుకుంటున్నాను.

యుద్ధ విరమణలో విభజన ప్రమాదం

డాక్టర్ లోహియా హెచ్చరిక

లక్నో, జనవరి 2—

"శాంతి కాములందరు యుద్ధవిరమణ సంధికి సంతోషిస్తారు. కాని, యుద్ధ విరమణకు గాను ప్రధాన సూత్రాన్ని బలియిచ్చి, అందుమూలంగా మరొకసారి పెద్ద యెత్తున యుద్ధాన్ని ఆహ్వానించడమే అయిన పక్షంలో అట్టి యుద్ధవిరమణను శాంతి కాములుకూడా ఆమోదించజాలరు. ప్రస్తుతం కాశ్మీర్‌లో అమలు జరపబడుతున్న యుద్ధ విరమణసంధిలో కాశ్మీర్ విభజన ప్రమాదం కానవస్తున్నది. అది కాకపోయినా, కొన్ని ప్రాంతాలలో ప్రజాస్వామికసూత్రాలకు విరుద్ధంగా కొన్ని శక్తులు ఓటర్లను వత్తిడిపెట్టే సూచనలు స్పష్టంగా కానవస్తున్నవి." అని కాశ్మీర్ యుద్ధ విరమణ విషయమై సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహరలోహియా ఉద్ఘాటించాడు.

ఈ సందర్భంలోనే డాక్టర్ లోహియా ఇంకా అన్నాడు:

"ప్రస్తుతం జరిగిన యుద్ధ విరమణ సంధిలో రెండు ప్రమాద సూచనలుకానవస్తున్నవి. కేవలం బందిపోటులజట్టు అయిన ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని అధికార పూర్వకంగా గుర్తించడమే మొదటి అనర్థం. జాతిద్వయ సిద్ధాంతం కొంతవరకు ఆమోదించబడడం రెండవ అనర్థం. అందుచేత, ఈ సంధిని శాంతిగామి హర్షించవలెను."

మిత్రరాజ్యసమితి చర్యల విమర్శ

ప్రపంచ సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం మిత్రరాజ్యసమితి అవలంబిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ డాక్టర్ లోహియా ఇలా అన్నాడు:—

రాజాజీ సందేశానికి పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ధన్యవాదాలు

న్యూఢిల్లీ, జనవరి 3—

పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఖ్వాజా నజీముద్దీన్ శ్రీ సి. రాజగోపాలాచారి పంపిన నూతన సంవత్సరాభినందనలకు క్రింది విధంగా జవాబు పంపారు:—

"మీరు పంపిన నూతన సంవత్సర శుభాకాంక్షలకు నా పక్షాన, పాకిస్థాన్ ప్రజల పక్షాన ధన్యవాదాలు. ప్రస్తుత అంతర్జాతీయ క్లిష్టపరిస్థితిలో మన రెండు దేశాలమధ్య సహకారం మన ప్రజల శాంత్యభ్యుదయాలకు మాత్రమేకాక, తక్కిన ఆసియా, మధ్య ప్రాచ్యదేశాల అభ్యుదయానికి అత్యవసరం: ఈ రెండుదేశాల సహకార సద్భావాలకోసం నేను ఎల్లప్పుడూ కృషిచేస్తూనే వుంటాను. ఉభయదేశాల భవిష్యత్తు సంతోషభ్యుదయాలతో వుంటుందని భగవంతుని కోరుతున్నాను.

సవరణ

1-1-1949 ఆంధ్రప్రభ 6 వ పేజీ 2 వ కాలములో నిడదవోలు పురప్రముఖులు "శ్రీ చల్లా సీతారామయ్య"గారి కాలధర్మం అని వ్రాయుటకు బదులు "చల్లా సత్యనారాయణ"గారు అని పొరపాటున మా విలేఖరి వ్రాశారు. ఈ పొరపాటుకు మిక్కిలి చింతిస్తున్నాము. పాఠకులు శ్రీ చల్లా సీతారామయ్యగారి కాలధర్మం" అని చదువుకోవలనికోరుచున్నాము—ఎడిటర్.

హైదరాబాద్, జనవరి 1—

హైదరాబాద్ పోలీసుచర్యల కాల్పులల జీవిత్యాలను గురించిన వివరాలను దర్యాప్తు చేయడానికి ఒక విచారణసంఘం నెలకొల్పబడిందని. సంఘ సభ్యులపేర్లు త్వరలో ప్రకటించబడగలవని మిలిటరీ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘం

జులై-ఆగస్టు నెలలలో తమ నివేదికను అందజెయ్యగలదట

మద్రాస్, జనవరి 3—

కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘంవారు జులై-ఆగస్టు నెలలలో తమ నివేదికను ప్రభుత్వానికి అందజేయగలరని తెలుస్తున్నది.

ఈ సంఘంవారు నేడు హైదరాబాద్ కు పయనమౌతున్నారు. అక్కడ ఐదురోజులవుండి నాగపూర్ వెడతారు. ఆతర్వాత కలకత్తా సందర్శించి అక్కడ పదిరోజులపాటు వుంటారు. శాంతినికేతనంలో విద్యాబోధనగురించి రెండు మూడురోజులు పరిశీలన జరుపుతారు.

కలకత్తానుంచి యు. పి. వెడతారు. అలహాబాద్, లక్నో, అలీఘర్ సందర్శిస్తారు.

పర్యటన పూర్తిఅయిన పిమ్మట ఈ రెండు నెలలలోను సేకరించిన వివరాలను పదిరోజులపాటు దీర్ఘంగా పరిశీలిస్తారు. మార్చినెలలో ఆంధ్ర, అన్నామలై విశ్వవిద్యాలయాలను, ఏప్రిల్‌లో మైసూర్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించవచ్చునని తెలుస్తున్నది. జులై - ఆగస్టు నెలలమధ్య ఆ సంఘంవారు ప్రభుత్వానికి తమ నివేదికను అందజెయ్యగలరని తెలుస్తున్నది.

ప్రొఫెసర్ ఎస్. కె. సిద్ధాంత (కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘం) నిన్న రాత్రి "ఆంధ్రప్రభ" విలేఖరితో ప్రసంగిస్తూ, చెన్నపురిలోవున్న 15 రోజులలోను పెక్కు విద్యాసంస్థలను సందర్శించినామనీ, ప్రముఖ విద్యావేత్తలతో చర్చలు సాగించే అవకాశం కూడా లభించదనీ అన్నారు. ఉన్నత విద్యకు సంబంధించిన పరిశీలనలలో మద్రాసు విశ్వవిద్యాలయం ముందంజ వేసిందని ప్రశంసించారు.

ఈ సంఘం వారు నిన్న మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్, సర్ సి. పి. రామస్వామి అయ్యర్, మద్రాసు విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యులు మున్నగు ప్రముఖులతో చర్చలు జరిపారు.

"హెల్త్ అసిస్టెంట్స్"

"వాక్సినేటర్స్" హోదా. పెంచే విషయమై ప్రభుత్వం యోచన

మద్రాస్, జనవరి 3—

ఇకమీదట వాక్సినేటర్స్‌ను "హెల్త్ అసిస్టెంట్స్"గా వ్యవహరించి, ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను వారికి అప్పగించే విషయమై ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నదని మద్రాసు ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎ. బి. షెట్టి నిన్న మధ్యాహ్నం స్టాన్లీ మెడికల్ కాలేజీలో (రాయపురం, చెన్నపురి) చెన్నరాజధాని వాక్సినేటర్ల తృతీయ మహాసభను ప్రారంభించిన సందర్భంలో వెల్లడించారు.

చెన్నరాజధాని వాక్సినేటర్స్ లీగ్ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. అన్ని ప్రాంతాలనుంచి 100 మంది ప్రతినిధులు హాజరైనారు. మద్రాసు ప్రభుత్వం ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఆర్. ఎమ్. మాథ్యూ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. అమరయ్యగారు (వాక్సినేటర్స్ లీగ్ అధ్యక్షుడు) మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ ఎ. వి. సుబ్బారావుగారు వార్షిక నివేదికను చదివి వినిపించారు.

హెల్త్ ఇన్‌స్పెక్టర్స్‌గా సరాసరి తీసుకొనే విధానం రద్దుచేసి వాక్సినేటర్స్‌నే ఆ ఉద్యోగాలలో నియమించాలనే సూచన గురించి మంత్రి ప్రస్తావిస్తూ ప్రభుత్వం ఈ విధమైన నిర్ణయం చేయలేదని విశదం చేశారు. బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రార్స్, శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ మున్నగు ఉద్యోగులను హెల్త్ ఇన్‌స్పెక్టర్స్‌గా తీసుకోవలసి వుంటుందని వివరించారు.

జీతాల హెచ్చింపు ప్రసక్తితెచ్చి వాక్సినేటర్ల న్యాయమైన వాంఛితాలకు తన సానుభూతి ఎల్లప్పుడూ వున్నదని, జీతాలను మరికొంత హెచ్చుచేసే విషయమై ఆలోచించగలనని హామీ యిచ్చారు.

వాక్సినేటర్స్ ఉద్యోగాలను రాష్ట్రప్రభుత్వం కిందకు తేవడం ప్రస్తుతం సాధ్యంకాదని, యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికతోపాటు ఈ మార్పు కూడా చేయబడుతుందని సూచించారు.

అనంతరం డాక్టర్ మాథ్యూ అధ్యక్షోపన్యాసం చేస్తూ వాక్సినేటర్స్, హెల్త్ అసిస్టెంట్స్‌గా వ్యవహరించబడినట్టయితే గురుతరబాధ్యతలు వహించవలసి వుంటుందని పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన ప్రతి విషయంలోను శ్రద్ధచూపవలసి వుంటుందని వక్కాణించారు.

తమ జీతాలను పునర్నిర్ణయించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ పి. సీతారామయ్య (తూర్పు గోదావరి), శ్రీ ఎమ్. వి. కృష్ణస్వామి (చెంగల్పట్టు) గారలు ఉపన్యసించారు.

వాక్సినేటర్స్ లీగ్‌కు రికగ్నిషన్ మంజూరు చేయవలసిందని, ఒకటవ, రెండవ తరగతి వాక్సినేటర్స్‌కు జీతాలను పునర్నిర్ణయించవలసిందని, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు సరాసరి అభ్యర్థులను తీసుకొనే విధానం రద్దుచేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో తీర్మానాలు చేయబడినవి.

శ్రీ పి. అమరయ్యగారి కృతజ్ఞతాభివందనలతో సభ సమాప్తమైంది.

ఆదివాసుల అభ్యున్నతికి ఒరిస్సా ప్రభుత్వం కృషి

కటక్, జనవరి 2—

మిస్టర్ అసఫాలి (ఒరిస్సా గవర్నర్) నేడు కియోంజార్‌లో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ఆదివాసుల అభ్యున్నతి ప్రభుత్వంవారి ప్రధాన కర్తవ్యమని నొక్కి ఆదివాసుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తుందనీ, వారు పూర్తిగా ప్రతి విషయానికి ప్రభుత్వంపై ఆధారపడకూడదని ఆయన హెచ్చరించారు. అప్పుడు గాంధీ జాతీయ స్మారక నిధికి సభవారు రు. 3,001 బహూకరించారు.

చైనా: శాంతిస్థాపనకు సమష్టి కృషి జరగవలసిన ఆవశ్యకత వివరణ

కొత్త ప్రధానమంత్రి డాక్టర్ సన్‌ఫో ప్రకటన

రాజీ విషయంలో తీసుకోదగు చర్యలపై ఉన్నత ప్రభుత్వోద్యోగులతో మార్షల్ చాంగ్‌కై-షేక్ చర్చ


నాన్‌కింగ్, జనవరి 2—

చైనా ప్రధానమంత్రి డాక్టర్ సన్‌ఫో నిన్నరాత్రి ప్రజల నుద్దేశించి రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్టుచేస్తూ, ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్ నూతన సంవత్సర సందేశంలో చేసినప్రకటన (కమ్యూనిస్టులు నిష్కపటంగా వ్యవహరించే పక్షంలో రాజీనామా నివ్వడానికి సిద్ధంగావున్నానని) అత్యంత సముచితమైనదని ప్రశంసించాడు.

దేశంలో శాంతిస్థాపనకై సమష్టిగా కృషిచెయ్యవలసిందనీ, శాంతి కోసం ప్రజలు ఎంత తహతహపడుతున్నదీ కమ్యూనిస్టులు గ్రహించగలగడానికి దేశమంతట ప్రజల ప్రయత్నం జరగాలనీ కూడా డాక్టర్ సన్‌ఫో అన్నాడు.

రాజీ విషయమై రాయబారాలు జరపవలచు ... వందేహిస్తున్నారు. ఈ ప్రయత్నాలను ప్రభుత్వ ...

ఉన్నత ప్రభుత్వోద్యోగులతో చాంగ్ సంప్రతింపులు



పెక్కు ప్రాంతాలలో ఇండొనీసియన్ గెరిల్లా వీరుల విజృంభణ

బటేవియా, జనవరి 2—

ఇండొనీసియా అంతర్భాగాలలో రిపబ్లికన్ గెరిల్లా వీరులు మహోద్ధృతంగా విజృంభిస్తున్నారని ఇక్కడి రిపబ్లికన్ వర్గాలవారు తెలుపుతున్నారు.

నేడిక్కడ వెలువడిన ఒక డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటనునుబట్టి ఇండొనీసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి యింతవరకు 66 మంది డచ్ సైనికులు మరణించారని, 172 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

మధ్య సుమత్రాలోని ఈశాన్య భాగంలో నదీ తీరానగల ప్రధానమైన రేవుపట్టణం ...

యుద్ధవిరమణ విషయమై డచ్ వారి ప్రకటన

డచ్‌వారి డచ్చీలు

రిపబ్లికన్ ప్రతినిధుల ఖండన

టిన్‌సిన్ రక్షణకు ప్రభుత్వ సన్నాహాలు

అభేద్యదుర్గంగా మార్చివేస్తున్నట్లు సేనాని ప్రకటన

ప్రజల అవస్థ చూసి అయినా యుద్ధం విరమించండి

కమ్యూనిస్టు నాయకులకు షాంగ్‌హై మునిసిపాలిటీ విజ్ఞాపన

షాంగ్‌హై, జనవరి 3—

తక్షణమే యుద్ధం విరమించవలసినదిగా తమ సేనలకు ఉత్తరువు చేస్తూ, చాంగ్‌కై-షేక్ ప్రభుత్వంతో రాజీ చర్చలపట్ల అభిప్రాయాన్ని తెలియజేయవలసిందని షాంగ్‌హై మునిసిపల్ కౌన్సిల్ నేడు కమ్యూనిస్టు నాయకులకు విజ్ఞాపన చేసింది.

దేశంలో ప్రజలు ఈ యుద్ధంమూలంగా అనుభ...

(మిగతా 6వ కాలంలో)

రిపబ్లికన్ ఆర్మీ ఉద్యోగులలొంగుబాటు

డచ్‌వారి ప్రకటన

విస్తృతంగా గెరిల్లా చర్యలకు రిపబ్లికనుల కొత్త ఏర్పాట్లు

పాలస్తీనా: జెరూసలెం యూదు పేటపై ఈజిప్ట్ విమానాల దాడి

ప్రతీకారంగా కెయిరోపైన, ఇతర ఆరబ్ నగరాలపైన బాంబులువేస్తామని యూదీయుల హెచ్చరిక

నెగెవ్‌రంగంలో ఇప్పటికీ తీవ్రమైన పోరాటం

లండన్, జనవరి 3—

జెరూసలెంలో నిన్న అర్ధరాత్రిలోపుగా రెండుసార్లు విమానదాడి హెచ్చరికలు జరిగినవి.

మొదటి దాడిలో నైరృతి దిశనుంచి వచ్చిన విమానాలు నగరంలోని యూదు పేటపై వేసిన బాంబుల ఫలితంగా అయిదుగురు గాయపడ్డారు.

ఈ దాడి జరిపినది ఈజిప్షియన్ విమానాలని అనుకొంటున్నారు.

ఈజిప్ట్ పట్ల బ్రిటన్ అభిమానం

ఇజ్రాయల్ ఆరోపణ

టెలవీవ్, జనవరి 2—

తమ దురాక్రమణ ఫలితాలనుంచి ఈజిప్టును రక్షించడానికే తాపత్రయపడుతున్నదనీ, బాహాటంగా తద్రక్షణకు పూనుకొనకపోవడంతో ఈజిప్షియనులు బ్రిటన్‌పైనే ఆధారపడుతూ తమ రక్షణకుగాని, దురాక్రమణకుగాని అవసరమైన శక్తిస్తోమతలు లేకుండా అవస్థపడుతున్నారనీ ఇతడు అన్నాడు.

రాయబారాలకు ఈజిప్టు షరతు

10,000 మంది ఈజిప్ట్ సైనికులకు కత్తెరబోను

ఈజిప్ట్ భూభాగంలో యూదు సైనికదళం

బ్రిటన్ పరిశీలన

రైల్వేపనివారి సమ్మె బెదరింపు

బొంబాయిలో రైల్వే అధికారులతో శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ చర్చ

మధ్య బర్మాలో సంఘర్షణలు

30 మంది విప్లవకారుల మరణం

రంగూన్, జనవరి 2—

మధ్యబర్మాలోని టౌంగూజిల్లాలో ప్రభుత్వ సైనికదళాలు విప్లవకారులతో సంఘర్షణకు తలపడి 30 మందిని పరిమార్చినవని నేటిరాత్రి వెలువడిన బర్మీస్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

విప్లవకారులు ఐరావతీ డెల్టాలోని పంటానా పట్టణంలోను పెక్కు ఇళ్ళకు అగ్ని ముట్టించారు.

జార్జిరాజు స్వస్థత

లండన్, జనవరి 1—

నెలరోజులనుంచి అస్వస్థతకారణంగా బకింగ్ హాం భవనంలోనే వుండిపోయిన జార్జిరాజు తన ...

... అక్కడ వుండగలడని అంటున్నారు.

గౌహతి, జనవరి 1—

అస్సాం రైల్వేకు కొత్త వర్క్‌షాపు నిర్మాణానికి ఎనిమిదికోట్లనుంచి పదికోట్లవరకు వ్యయం కాగలదని అంచనా వెయ్యబడింది. దీని నిర్మాణం 1949లో ప్రారంభం కాగలదని ప్రకటించబడింది.

1 వ పేజీ తరువాయి

ఆసియా రాజ్యాల మహాసభ

బర్మా మాజీ ప్రధాని డాక్టర్ బామా ఢిల్లీలో జరగనున్న ఆసియా మహాసభను తాను హృదయపూర్వకంగా బలపరుస్తున్నానని ప్రకటిస్తూ ఇలా అన్నారు:

"మన కిప్పుడు కావలసినది వట్టి మాటలు కాదు; చేతలు. ఆసియా రాజ్యాల కార్యాచరణ దీక్షా సామర్థ్యాలను కేంద్రీకరించడానికి ఇండియా ముందడుగు వేస్తున్నందుకు నేను మిక్కిలి హర్షిస్తున్నాను."

నాన్‌కింగ్: ఆహ్వానం అందగానే ఢిల్లీలో జరిగే ఆసియా మహాసభకు చైనా బహుశా ఒక ప్రతినిధిని పంపవచ్చునని ఇక్కడి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

చైనా ప్రభుత్వం ప్రస్తుతం అంతర్యుద్ధం ...

మార్షల్ ప్రణాళికద్వారా యూరప్ పునర్నిర్మాణానికి రెండవ సంవత్సరానికి ఆర్థిక సహాయం అందజేయబడే దేశాలలో ఇండొనీసియా పేరు కూడా వున్నది. ఈ రెండవ సంవత్సరంలో యూరప్ పునర్నిర్మాణానికిగాను మార్షల్ ప్రణాళిక ద్వారా 484 కోట్ల 70 లక్షల డాలర్లు సహాయంగా పంపవలసి వున్నది. ఈ మొత్తాన్ని ఏయే దేశానికి ఎవెంత కేటాయించాలో నిర్ణయిస్తూ, దీనికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదిక ఆమోదం నిమిత్తం మిస్టర్ పాల్ హాఫ్మన్‌కు సమర్పించబడుతుంది.

ఇండొనీసియా పునర్నిర్మాణం సందర్భంలో అక్కడి ప్రజల జీవన వ్యయ ప్రమాణాన్ని హెచ్చించే నిమిత్తం భారీ పరిశ్రమలు, వ్యవసాయం, గనులు మున్నగువాటిని ముఖ్యంగా అభి...

ఈజిప్ట్ సుముఖత్వం

రంగూన్‌లో ఇండొనీసియా దినోత్సవం

కరాచీరేవులో అగ్నిప్రమాదం

పాకిస్తాన్ వకాలం

పాకిస్తాన్ పార్లమెంట్

ఇండొనీసియాకు మార్షల్ ప్రణాళికద్వారా సహాయం

(2 వ కాలం తరువాయి)

హైదరాబాద్: ఇక ఆరువారాలలో తాత్కాలిక ప్రభుత్వం

సర్ రామస్వామి ముదలియార్ అధినేత కావచ్చు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 2—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానానికి వచ్చివెళ్ళిన తర్వాత ప్రస్తుతపు మిలిటరీ ప్రభుత్వం స్థానే, తాత్కాలిక ప్రభుత్వం నెలకొనగలదని, ఇది ఆరువారాలలో సంభవమని ప్రస్తుతపు మైసూరు దివాన్ సర్ రామస్వామి ముదలియార్ తాత్కాలిక ప్రభుత్వానికి అధినేతగా వుంటాడని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రధాని సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాక్లే అడిషనల్ సివిల్‌పరిపాలకుడు శ్రీ డి. ఆర్. ప్రధాన్‌గారలు తాత్కాలిక ప్రభుత్వ సభ్యులుగా వుంటారు. వీరుగాక ముస్లిములనుంచి ఇద్దరు, హరిజనులనుంచి ఒకరు, తక్కిన వివిధవర్గాల నుంచి ఐదుగురు, మొత్తం ఏడుగురు సభ్యులు నియమించబడుతారు.

మిలిటరీ ప్రభుత్వం ఎంత సమర్థతతో పరి...

ఇటీవల కమ్యూనిస్టులకూ, పోలీసులకూ జరిగిన సంఘర్షణలలో నలుగురు కమ్యూనిస్టులు మరణించారని, ఆయుధసామగ్రి చాలా పట్టుబడిందని తెలుస్తున్నది.

నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టుల దురంతాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నవనీ వారి దుష్టచర్యలను గురించి ప్రతిరోజు మాకు వార్తలు వస్తున్నవని వాటి స్టేట్ కాంగ్రెస్...

శ్రీ మున్షీ అధినేతకావాలి"

స్టేట్ కాంగ్రెస్ వివాదం

ఢిల్లీలో పంచాయితీ

పోటీ నాయకుల సమ్మతి

పోటీ స్టేట్ కాంగ్రెస్‌చే సభ్యుల నమోదు

హైదరాబాద్ విద్యార్థి కాంగ్రెస్

మైసూర్ కాంగ్రెస్ అధ్యక్షుని హైదరాబాద్ ప్రయాణం

లాయిక్ ఆలీపై మిలిటరీ ప్రభుత్వం చర్య

మాజీ మంత్రులపై నిర్బంధాజ్ఞలు

మేజర్ జనరల్ చౌదరి

కొత్తరకం ఎద్దుబండి

కమ్యూనిస్టులపై చర్య

10 రోజులలో రమారమి 300 మంది అరెస్టు

మయూర్‌భంజ్ పరిపాలన

జనవరి 1 వ తేదీనుంచి ఒరిస్సా ప్రభుత్వ స్వాధీనం

కటక్, జనవరి 2—

మయూర్‌భంజ్ సంస్థాన పరిపాలనను నిన్న ఒరిస్సా ప్రభుత్వం స్వాధీనపరచుకున్నట్లు నేటి ఉదయం అధికారరీత్యా ప్రకటించబడ్డది. ప్రకటన వివరాలివి:—

"మయూర్‌భంజ్ మహారాజా తన పరిపాలనాధికారాలను ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి సంక్రమింపజేస్తూ, 1948 అక్టోబర్ 17 వ తేదీనాడు ఒడంబడికలో సంతకం చేసినతర్వాత 1948 నవంబర్ 7 వ తేదీనుంచి మయూర్‌భంజ్ చీఫ్ కమీషనర్‌గావున్న శ్రీ డి. వి. రేగే (ఐ. సి. ఎస్.)నుంచి నిన్న బారిపాదాలో సంస్థాన పరిపాలనాధికారాలను శ్రీ బి. ముఖర్జీ (ఐ. సి. ఎస్.) ఒరిస్సా ప్రభుత్వంపక్షాన స్వీకరించారు.

మయూర్‌భంజ్ సంస్థాన పరిపాలనను ఒరిస్సా ప్రభుత్వంతో కలిపివేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్ డిశంబర్ 16 వ తేదీన బారిపాదాలో ప్రకటించాడు. మయూర్‌భంజ్ సంస్థానం భౌగోళికంగాను సాంస్కృతికంగాను ఆర్థిక దృష్టితోను ఒరిస్సాకే చెందాలని అభ్యర్థిక...

జాగీర్దార్ల అధికారాలు

రాజస్థాన్ యూనియన్‌కు మార్పడానికి ఆర్డినెన్సు

టెహ్రిగడ్వాల్ రాజ్యాంగ నిర్మాణసభ

"రాయబార యత్నాలు మానివేయాలి"

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు ఢిల్లీ రైల్వేపనివారి హెచ్చరిక

కుల, మత, వర్ణాల వారీగా ప్రభుత్వోద్యోగుల నియామక పద్ధతికి స్వస్తివాచకం

—ఇండియా ప్రభుత్వం యోచన

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 2—

ప్రభుత్వశాఖలలో ఉద్యోగా లిచ్చేటప్పుడు అభ్యర్థుల మత, వర్ణ, కుల శాఖలను గణనకు తీసికొనే పద్ధతిని రద్దు చెయ్యాలని కోరుతూ గడచిన ఇండియా పార్లమెంట్ సమావేశంలో చెయ్యబడిన ప్రతిపాదనను పరిశీలించే నిమిత్తం అధికారులతోను, అనధికారులతోను ఒక సంఘాన్ని నియమించాలని ఇండియా ప్రభుత్వం తలపోస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం బ్రాడ్‌కాస్టింగ్ శాఖ ఉపమంత్రిగా పనిచేస్తున్న శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అప్పుడు ఆ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ విషయమై సమగ్రమైన పరిశీలన జరగకుండా, వృత్తిరుపుడు జారీచేసినట్లయితే, గందరగోళం జరగవచ్చుననీ, అట్టి పషయ పరిణామాలు కలుగకుండా ఈ సంస్కరణాన్ని ప్రవేశపెట్టానికి తగుచర్య తీసుకోబడగలదనీ సర్దార్ వల్లభాయ్ పటేల్ హామీయిచ్చిన పిమ్మట శ్రీ దివాకర్ ఈ తీర్మానాన్ని వుపసంహరించుకొన్నారు.

ఈ సందర్భంలో నియమించబడగల సంఘానికి శ్రీ దివాకర్ అధ్యక్షుడుగా వుంటారట. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, శ్రీ బక్షి టేక్‌చంద్, శ్రీ హనుమంతయ్య (రాజ్యాంగ పరిషత్తులోని మైసూరు సభ్యుడు) ఈ సంఘంలో సభ్యులుగా నియమించబడగలరని తెలుస్తున్నది. ఇక ఉద్యోగులలో—ఇండియా ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి, బొంబాయి, మద్రాసు ప్రభుత్వాల చీఫ్‌సెక్రటరీలు ఈ సంఘంలో నియమించబడవచ్చునట.

ఈ విషయమై త్వరలోనే అధికార ప్రకటన చెయ్యబడవచ్చు.

పౌర స్వాతంత్ర్యాల పరిరక్షణ

ప్రజాప్రభుత్వ పాలనలో నిషేధాజ్ఞలు తగవని బొంబాయిసభలో వాడియా ప్రభృతుల హెచ్చరిక

మతసంస్థలపై నిషేధాన్ని కొందరు సమర్థించినందున గలభా జరిగినమీదట సమావేశ విరమణ

బొంబాయి, జనవరి 2—

నిన్న నిక్కడ ప్రారంభమైన రాష్ట్రీయ పౌర స్వాతంత్ర్య పరిరక్షక సమావేశాన్ని, ఎజెండాలోని కార్యక్రమం సమాప్తంకాకపూర్వమే రద్దు చెయ్యడం జరిగింది. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సంస్థలపై నిషేధం వుండకూడదనే తీర్మానానికి ప్రతిపాదించబడిన సవరణపై చర్చ జరిగినప్పుడు కొందరు సభ్యులు గలభా చెయ్యడంవల్లనే ఈ సమావేశాన్ని ఇలా రద్దు చెయ్యవలసి వచ్చింది.

శ్రీ ఎస్. ఎమ్. జోషి ప్రసంగం

ప్రజా ప్రభుత్వాలకు తగదు

గ్రామ పంచాయతీల పునరుద్ధరణ

త్వరలో న్యాయశాస్త్రజ్ఞుల సమావేశం

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి ఆలోచన

న్యూ ఢిల్లీ, జనవరి 1—

గ్రామ పంచాయతీల ప్రాతిపదికగా ఇండియా న్యాయ విధాన స్వరూప నిర్ణయానికిగాను రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు త్వరలోనేరాష్ట్రాల న్యాయశాఖ మంత్రుల, ప్రధాన న్యాయమూర్తుల సమావేశం జరపదలచినట్టు తెలుస్తున్నది. నేటి సాయంకాలం కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో జాతీయ శిక్షుసమితివారు ఏర్పాటుచేసిన సన్మానసమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ పట్టాభిగారు ఈ విషయాన్ని గురించి తెలియజేశారు.

రాజమండ్రిలో తప్పించుకొనిపోయిన కమ్యూనిస్టులు

ఇద్దరు పట్టుబడినాకూడా పారిపోయారట

అస్సాం గవర్నర్ గిరికి శ్రీ మున్షీ నిరాకరణ

బొంబాయికి శ్రీ గురుస్వామి ప్రయాణం

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్

అమృతసర్‌లో ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టు

వివిధ రాజకీయ పక్షాలకు చెందిన డెలిగేట్లు 200 మందికి పైగా ఈ సమావేశానికి హాజరైనారు.

నిన్న ఉదయం నగరంలో వివిధభాగాలలో స్త్రీలు, బాలికలు ఊరేగింపు ఏర్పాటుచేశారు. కాని, వారి విషయంలో పోలీసులు జోక్యం కలిగించుకోలేదు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, జనవరి 3—

అమ్మకం సరుకు	రు. అ. పై.
నవరం చిల్లరధర	74. 0.0
పొల్లా బంగారం	113 12.0
మూపా బంగారం	111. 8.0
వెండి తంచకులాలు	177. 8.0
వెండి తులం	1.13.0

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ పంచమి మంగళవారం జనవరి 4-వ తేదీ

పంచమి రాత్రి 10-49 గంటలవరకు

శతభిషం నక్షత్రం రాత్రి 8-20 గంటలవరకు

వర్జ్యం: తె॥ 4-48 నుంచి 6-56 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, జనవరి 5]

విజయవాడ

367.1 మీటర్లలో; ఉదయం 7 గంటలకు ...

మద్రాసు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 4
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
5-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80661

భాషా రాష్ట్రాలు: సత్వర సాధనకు సమష్టి కార్యక్రమం

నాగపూర్, జనవరి 4—

భాషాప్రయుక్త రాష్ట్ర విభజనపట్ల ఆసక్తిగల రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాల, వివిధ ప్రజాసంస్థల సమావేశం ఫిబ్రవరి రెండవవారంలో నాగపూర్‌లోగాని, అకోలాలోగాని జరగగలదు. ధార్ కమిటీ నివేదిక వల్ల ఏర్పడిన పరిస్థితిని చర్చించి, కాంగ్రెసు మహాసభచే నియమించబడిన అగ్రనాయకత్రయ సంఘానికి సమర్పించడానికి ఒక నివేదిక ఈ సభలో తయారుచేయబడుతుంది. (యు. పి. ఐ.)

నూతన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ

మొత్తం 20 మంది సభ్యులు

న్యూ ఢిల్లీ, జనవరి 4—

కాంగ్రెస్ నూతన వర్కింగ్ కమిటీ పేర్లు త్వరలోనే ప్రకటింపబడతవని, ఈ కమిటీ ప్రథమ సమావేశం జనవరి తొమ్మిదవ తేదీన న్యూఢిల్లీలో జరుగుతుందని తెలుస్తున్నది.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి వర్కింగ్ కమిటీకి అధ్యక్షునితోకూడా కలిసి మొత్తం 20 మంది సభ్యులు వుంటారని తెలుస్తున్నది.

కాంగ్రెసు చరిత్రలో వర్కింగ్ కమిటీ సభ్యులు ఇంతమంది వుండడం ఇదే ప్రథమమని తెలుస్తున్నది.

వర్కింగ్ కమిటీలో మూడవవంతుకు హెచ్చుకుండా, మంత్రి పదవులను నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు సభ్యులుగా వుంటారని తెలుస్తున్నది.

ఇండొనీసియాతో రాయబారాలకు డచ్ ప్రధాని ప్రయాణం

ఇండొనీసియాపట్ల ఇండియా శ్రద్ధ

కారణాలపై "టైమ్సు" వివరణ

లండన్, జనవరి 4—

ఇండొనీసియా సమస్యగురించి ఢిల్లీలో ఆసియా రాజ్యాలసభను జరిపేనిమిత్తం సుమారు 15 ప్రభుత్వాలకు పండిట్ నెహ్రూ ఆహ్వానాలు పంపడంపై నేడు "టైమ్సు" పత్రిక ఈ క్రింది విధంగా ప్రకటించింది.

"ఇండొనీసియాలో డచ్‌వారు సైనికచర్యలు జరపడంపట్ల, వాటిని భద్రతా సంఘంవారు పలప్రదంగా విరోధించలేక పోవడంపట్ల ఇండియా, పాకిస్థాన్‌లు ఆగ్రహపడడానికి కొన్ని ప్రత్యేక కారణాలు కలవు.

"అనాదినుంచి ఇండొనీసియన్ ప్రజలతో భారతీయులకు సన్నిహిత వైజ్ఞానిక, మత సంబంధమైన సన్నిహిత సంబంధబాంధవ్యాలు కలవు. ఇండియా, పాకిస్థాన్‌లు తమ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నవి గనుక, ఇండొనీసియాలో జాతీయోద్యమంపట్ల శ్రద్ధ చూపినవి. తమ పొరుగు దేశాలుకూడా స్వాతంత్ర్యం పొందాలని అవి హృత్పూర్వకంగా ఎక్కువ అభిమానం చూపినవి."

యుద్ధానంతరం ఇండొనీసియన్ నాయకులకు, ఇండియా, పాకిస్థాన్ నాయకులకు వ్యక్తిగతంగా కూడా సన్నిహిత మైత్రి కలిగిందని, ఇండొనీసియాపట్ల అవి శ్రద్ధ వహించడానికి ఇవన్నీ కారణాలని ఉదహరించింది.

నాగావు 730 మైళ్ళదూరంలో, బహుశా సింధు, బెలూచిస్థాన్ సరిహద్దుల ప్రాంతంలో ఆదివారం సాయంకాలం కొంతసేపు భూమి కంపించినట్లు పూనాలోని సీస్మోగ్రాఫ్ యంత్రం సూచించింది.

డాక్టర్ డ్రీస్ విమానం ఇండియా మీదుగా వెళ్ళడానికి ఢిల్లీ ప్రభుత్వం అనుమతి

న్యూ ఢిల్లీ, జనవరి 3—

ఇండొనీసియన్ రిపబ్లికన్‌లతో సమాధానం కుదుర్చుకోడానికి ప్రయత్నించే నిమిత్తం నెదర్‌లెండ్స్ ప్రధాని డాక్టర్ డబ్ల్యు. డ్రీస్ ఇండొనీసియాకు వెళుతున్నాడు. ఇతడిని కొనిపోతున్న విమానం ఇండియా మీదుగా వెళ్ళడానికి ఇండియా ప్రభుత్వం అనుమతించిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

బ్రిటిష్, పాకిస్థాన్ ప్రభుత్వాలకు ఎరుకపరిచింది.

జావాలో ఈమధ్య డచ్ దురాక్రమణపట్ల ఆగ్రహంతో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు డచ్ విమానాలు తమ దేశాలమీదుగా వెళ్ళరాదని డిశెంబర్ 23 వ తేదీన నిషేధించిన విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఇది యిలావుండగా, విమానప్రయాణానికి వాతావరణం అనుకూలంగా లేని కారణాన ఇండొనీసియాకు డాక్టర్ డ్రీస్ ప్రయాణం వాయిదా వెయ్యబడ్డదని హేగ్ నుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

మెడిటరేనియన్ సముద్రంపై వాతావరణం అనుకూలంగాలేనందున డ్రీస్ ప్రయాణం వాయిదా వెయ్యబడినట్లు విదేశాంగమంత్రి స్టిక్కర్ ప్రకటించాడు.

ఇండియామీదుగా తమ విమానాన్ని వెళ్ళనివ్వవలసిందని నెదర్లెండ్స్ ప్రభుత్వం కోరిన కోరికను ఇండియా ప్రభుత్వం భద్రతాసంఘం అధ్యక్షుడికి తెలియజేసింది. ఇండొనీసియా సమస్య భద్రతాసంఘం ముందు వుండడంచేత ఈవిధంగా తెల్పబడింది.

ఇండొనీసియాతో సమాధానం కుదుర్చుకోవాలని డచ్ ప్రధాని అభిప్రాయం గనుక, విమానాన్ని ఇండియామీదుగా వెళ్ళనివ్వవలసిందని భద్రతాసంఘం అధ్యక్షుడు ఇండియా ప్రభుత్వానికి తెలియజేశాడని అంటున్నారు.

డచ్ విమానాన్ని ఇండియామీదుగా వెళ్ళనివ్వడానికి అంగీకరించామని ఇండియాప్రభుత్వం

ఆసియా రాజ్యాల మహాసభ: పండిట్ నెహ్రూ ఆహ్వానానికి మరికొన్ని ప్రభుత్వాల సమ్మతి

లండన్, జనవరి 3—

జావా, సుమత్రాలలో డచ్ సైన్యాలు దురాక్రమణ జరిపినందుకు డచ్‌వారిపై చర్య తీసుకొనే నిమిత్తం ఇండియా జరపదలచిన సమావేశంలో పాల్గొనడానికి మరికొన్ని ప్రాచ్యరాజ్యాలు సమ్మతించినట్లు తెలుస్తున్నది.

డచ్ సైన్యాలపై పెద్దపెట్టున ముట్టడులు జరపడానికి రిపబ్లికన్ గెరిల్లా దళాలు సంసిద్ధంగా వున్నట్టు కూడా కానవస్తున్నది.

ఢిల్లీలో ఆసియా రాజ్యాల మహాసభ జరపాలనే పండిట్ నెహ్రూ ఆహ్వానాన్ని ఈజిప్టు, సిరియా, చైనాలు అంగీకరించినవట.

ఇస్తాంబూల్‌నుంచి ఢిల్లీకి వెడుతున్న ఇండొనీసియన్ రిపబ్లికన్ ఆర్థిక శాఖామంత్రి అలెగ్జాండర్ మరామిన్ ఇలా అన్నాడు:

"రిపబ్లికన్ సైనికులకు ఆయుధాలు లేనప్పటికీ, గెరిల్లా సైనికులయుద్ధం అయిదు సంవత్సరాల వరకు తీవ్రంగా సాగగలదు. ఇండొనీసియన్ సమస్య ముస్లిం రాజ్యాల కన్నింటికీ సంబంధించినట్టిది. ఇతరదేశాలనుంచి ఇండొనీసియాకు వాలంటీర్లు వస్తే మా ప్రభుత్వం సంతోషంగా వారిని ఆహ్వానించగలదు."

బటేవియాలోని రిపబ్లికన్ వర్గాలవారు నేడు యిలా అన్నారు:

"గెరిల్లా యుద్ధాన్ని సాగించడానికి ఇదివరలో తయారుచేసుకోబడిన ప్లానులు ఇప్పుడు అమలు జరపబడుతున్నాయి. రిపబ్లికన్ సైనికులు 50 మంది చొప్పున గెరిల్లా దళాలుగా విభజించబడ్డారు. ఈ దళాలు చాటుమాటున నగరాలలో, పట్టణాలలో ప్రవేశించి, డచ్‌వారు ఆక్రమించిన శాంతిభద్రతలను నెలకొల్పలేకుండా చేయగలవు.

నెహ్రూ ఆహ్వానానికి అనేక దేశాల సమ్మతి

ఇండొనీసియా సమస్యగురించి ఆసియా రాజ్యాల సమావేశాన్ని జరపడం సందర్భంగా ఇండియా పంపిన ఆహ్వానాన్ని యోచించి, ఒక ప్రతినిధిని నిర్ణయించే నిమిత్తం నేటిరాత్రి బర్మీస్ మంత్రివర్గం ప్రత్యేక సమావేశాన్ని జరుపుతున్నది.

ఆసియారాజ్యాల సమావేశంలో జరిగగల నిర్ణయాలను బర్మా ప్రభుత్వం పూర్తిగా బలపరచగలదని సమాచార శాఖామంత్రి యు టిన్‌పి ప్రకటించాడు.

ఇంకా ఇలా అన్నాడు.

"ప్రాచ్యదేశాలలో దురాక్రమణపూరితమైన ఇంపీరియలిజాన్ని ఆసియారాజ్యాల సంయుక్త చర్యల ద్వారా మాత్రమే ప్రతిఘటించాలి."

బొమాకు అనుమతి యివ్వజాలరట

[illegible]

సింహళ ప్రధాని వైఖరి

[illegible]

[మిగతా 3 వ పేజీలో]

ఆసియా రాజ్యాల సభపై డచ్ రాయబారి విమర్శ

సింగపూరు, జనవరి 4—

ఇండొనీసియాలోని డచ్ రాయల్ కమిషనర్ డాక్టర్ లూయిస్ బీల్‌తో ప్రత్యేక సంభాషణలు జరపడానికై వెడుతున్న జాంకీర్ మైకేల్స్ నేడు విమానంలో ఇక్కడకు చేరుకున్నాడు.

జాంకీర్ మైకేల్స్ లండన్‌లో డచ్ రాయబారి. ఆసియా రాజ్యాల సమావేశాన్ని ఢిల్లీలో జరపనుండడం సందర్భంగా ఇలా అన్నాడు.

"ఇండియా ప్రధాని సూచించిన రీతిగా, ఇండొనీసియా సందర్భంగా ఆసియా రాజ్యాలు ఢిల్లీలో సభ జరపడాన్ని ఎవరూ అభ్యంతర పెట్టజాలరు. కాని, ఈ సమావేశంద్వారా ఆసియా రాజ్యాలు భద్రతాసంఘం వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నారేమోనని కొందరు భావించవచ్చు."

ఇండొనీసియాకు డచ్ విమానాలు ప్రయాణం చెయ్యడం త్వరలో తిరిగి ప్రారంభం కాగలదని కూడా అన్నాడు.

కుతూహలం వున్నది. కాని, ఇండియాకు ఇంకా సమాధానాన్ని పంపలేము."

"సింహళంలోని ఇండొనీసియన్ మిత్రుల సంఘం" యాజమాన్యాన జనవరి 13 వ తేదీన జరగగల "క్విట్ ఇండొనీసియా" సభకు సేనానాయకే అధ్యక్షత వహించవలసివుంది.

ఇండొనీసియాకు డచ్ సైనికుల కొనిపోయే విమానాలనుగాని, నౌకలనుగాని, సింహళం విమాన, నౌకాశ్రయాలకు రానివ్వమని సింహళ ప్రభుత్వం ప్రకటించినప్పటికి రెండు డచ్ నౌకలు కొలంబో రేవుకు వచ్చాయి. ఈ రెండు నౌకలలో కూడా ఆస్ట్రేలియాకు వలసవెళ్ళే ప్రయాణీకులు వుండడంచేత అవి తిరిగి ప్రయాణం చెయ్యడానికి అనుమతింపబడ్డాయి.

పర్షియాకు ఆహ్వానం ఇంకా అందలేదు

పర్షియన్ విదేశాంగమంత్రి అలీ అస్గర్ హెక్మత్ నేడు టెహరాన్‌లో ఇలా అన్నాడు:

"ఆసియారాజ్యాల మహాసభ సందర్భంగా మాకు ఇంకా ఆహ్వానం అందలేదు. కాని, ఇండొనీసియా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందాలని మేము గాఢంగా వాంఛిస్తున్నాము. ఇండొనీసియాలో [illegible]

టర్కీ ప్రభుత్వం సమ్మతి

[illegible]

ఇండొనీసియా సమస్యపై ఆసియా రాజ్యాల సభ

ఇండియా ఆహ్వానానికి లంక ఇంకా సమాధానమివ్వలేదట

[illegible]

[మిగతా 2 వ పేజీలో]

తిరిగి రాజకీయ రంగంలో హిందూ మహాసభ ప్రవేశ సమర్థనకు కుంటి కారణాలు

న్యూ ఢిల్లీ, జనవరి 4—

కాంగ్రెసు ప్రభుత్వపు ప్రస్తుతం విధానాలవల్లనే హిందూమహాసభ రాజకీయ పక్షంగా వ్యవహరించవలసిన ఆగత్యం ఏర్పడిందని నేడు పత్రికా విలేఖరులగోష్టిలో మాట్లాడుతూ మహాసభాధ్యక్షుడు శ్రీ యల్.బి. భోపత్కార్ అన్నాడు.

రాజకీయ రంగంలో మహాసభ పునఃప్రవేశానికి ఇటీవల ఆల్ ఇండియా కౌన్సిల్ చేసిననిర్ణయాన్ని వివరిస్తూ ఇండియాను మతంతో సంబంధంలేని రాజ్యంగా తయారు చేయడానికి ఇతర పక్షాలు ఎంత ఆసక్తి కలిగివున్నవో అంతటి ఆసక్తి తన పార్టీకి కూడా కలదని చెబుతూ భోపత్కార్ ఇంకా ఇలా అన్నాడు:—

"రాజకీయ రంగంలో ఒక పార్టీ నిర్మాణ విధానంకంటె దానిలక్ష్యమే సర్వదా ముఖ్యమైనది. అందుచేత, హిందూమహాసభ కార్యక్రమం, విధానమూ ప్రజాస్వామ్య సూత్రాలకు జాతీయతత్వానికి అనుగుణంగా వున్నప్పుడు అది రాజకీయపక్షంగా ఎందువల్ల వ్యవహరించరాదో నాకు అర్థం కావడం లేదు."

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంతో హిందూ మహాసభకు గల సంబంధాన్ని గురించి ప్రశ్నించగా, ఈ రెండు సంస్థలమధ్య ఎలాంటి సంబంధమూ లేనేలేదని అన్నాడు.

హిందూ మహాసభ మతతత్వసంస్థ అనే ఆరోపణకు సమాధానమిస్తూ, [illegible] హిందువులకు మాత్రమే ఆ పార్టీలో ప్రవేశార్హత కలదని, ఆ దృష్టితో చూచినపుడు అది మతతత్వసంస్థ అనడం వాస్తవమేనని ఆమోదిస్తూ అయితే హిందూ మహాసభ మతతత్వాన్ని ప్రచారం చేస్తున్నదనడంగాని మతతత్వమే దాని లక్ష్యం [illegible]

"హిందూజాతికి ధర్మంగా, న్యాయంగా సంక్రమించవలసినదానికంటె ఎక్కువభాగాన్ని మహాసభ అర్థించిన సంగతిగాని లేదా జాతీయతత్వానికి, ప్రజాస్వామికానికి, పరిశుద్ధాత్మను వీడి హిందూ మహాసభ సంచరించిన దృష్టాంతంగాని, ఒక్కటైనా చూపించవలసిందని దాన్ని విమర్శిస్తున్న వారిని కోరుతున్నాను. అందుచేత ముస్లిం లీగ్‌తో హిందూ మహాసభను పోల్చడంగాని, ఆ రెంటిని సరిసమానమైన పక్షాలుగా భావించడం అక్రమం, అన్యాయం.

మహాసభపై నిషేధం

అన్ని మతవర్గాలవారికి సభ్యత్వ మివ్వడానికి ఆమోదించని కారణాన మహాసభను నిషేధించగలమని బెదరిస్తున్నారని వివరిస్తూ భోపత్కార్ ఇంకా ఇలా అన్నాడు:—

"క్రొత్తగా సముపార్జించుకొన్న స్వాతంత్ర్యాన్ని ఎంతటి త్యాగాలైనా చేసి రక్షించుకోవడం అత్యవసరమని పదే పదే మహాసభ స్పష్టం చేసింది. స్వాతంత్ర్యరక్షణకై చిత్తశుద్ధితో తలపెట్టబడిన కార్యక్రమానికి మహాసభ పూర్తిగా సహాయం చేయగలదనికూడా పెక్కుసార్లు స్పష్టం చేశాము.

"ఇంత విస్పష్టంగా మా వైఖరిని వివరించినప్పటికీ, మహాసభను నిషేధించడానికై ప్రభుత్వం తలపెట్టినచో చేసి చూడవచ్చును. అయితే, ఒక్కటి [illegible]

[మిగతా 3 వ పేజీలో]

విశ్వమానవ కల్యాణం

శాస్త్రవేత్త పరమలక్ష్యం కావలెనని పండిట్ జవాహర్‌లాల్ ఉద్బోధ

అలహాబాద్‌లో ఇండియా సైన్సుకాంగ్రెస్ ప్రారంభం

అలహాబాద్, జనవరి 3—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు ఆల్ ఇండియా సైన్సు కాంగ్రెస్ 36 వ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ శాస్త్రవేత్తలు తాము ఇతరులకంటె ఎక్కడ వెనుకబడిపోతామో నన్న భయంతో పోటీ పడి ఎక్కువ రంగాలలో పరిశోధనలు సాగించడానికి ప్రయత్నించడంకంటె, తాము జరిపే పరిశోధనలు సమగ్రమైనవి, నిర్దుష్టమైనవి కాగలవిధంగా శ్రద్ధ వహించడం అవసరమని ప్రబోధించాడు.

ప్రపంచ సర్వతోముఖాభ్యుదయానికి శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగపరచడం ఎలాగ అనే సమస్యను గురించి శ్రద్ధగా సమాలోచించాలని పండిట్ నెహ్రూ ప్రపంచంలోని శాస్త్రవేత్తలందరకుకూడా విజ్ఞప్తి చేశాడు.

ఈ సమావేశానికి 600 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు. వీరిలో కొంతమంది ప్రముఖ విదేశీయ శాస్త్రవేత్తలుకూడా వున్నారు. సమావేశం అలహాబాద్ విశ్వవిద్యాలయం సెనేట్ హాలులో జరిగింది.

పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"ప్రపంచం నేడు అధోగతిలో పడివున్నది. అభ్యుదయం పొందే అవకాశాలు సన్నగిల్లిపోతున్నవి. భావదారిద్ర్యంవల్లనైతేనేమి, పరస్పర సమన్వయ రాహిత్యంవల్లనైతేనేమి, మరే కారణంవల్లనైతేనేమి మొత్తంమీద ప్రపంచం తప్పుదారిని పోతున్నదనడం మాత్రం నిర్వివాదం.

"శాస్త్రవిజ్ఞానం విశేషంగా ప్రబలుతున్నమాట నిజమే. లోక కల్యాణంకొరకు కృషిచేసే ధర్మపరులకు, విజ్ఞానవేత్తలకు, లోపంలేదు, అయినా, ప్రపంచం ఋజుమార్గంలో పురోగమించడంలేదు. అశేషమైన భావనాపాటవం, సత్యదయాతత్పరత, మానవాభ్యుదయ కాంక్షగల శాస్త్రవేత్తలు ఈ విషమసమస్యను గురించి శ్రద్ధగా సమాలోచించవలసివున్నది."

యు పి ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ ఆహ్వానసంఘంతరపున ప్రతినిధులకు స్వాగతం చెప్పాడు.

యు పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు పండిట్ నెహ్రూకు, ఈ సమావేశానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన సర్ కె. ఎస్. కృష్ణన్‌కు స్వాగతం చెప్పింది.

పండిట్ నెహ్రూ 40 నిమిషాలకు పైగా ఉపన్యసించాడు. శాస్త్రవేత్తలు సాగిస్తున్న పరిశోధనలపట్ల నేమి వారు సాధిస్తున్న విజయాలపట్ల నేమి ప్రభుత్వం అమిత శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నదని ఆయన ఇండియా ప్రభుత్వం తరపున హామీయిచ్చాడు.

నేడు షష్టిపూర్త్యుత్సవం జరుపుకొంటున్న డాక్టర్ సి. వి. రామన్‌కు దీర్ఘాయురారోగ్యాలను కోరుతూ పండిట్ నెహ్రూ శాస్త్రవిజ్ఞానరంగంలో డాక్టర్ రామన్ చేసిన విశేషకృషిని గురించి ఉగ్గడిస్తూ ఆయన చిరకాలం జీవించి శాస్త్రరహస్యభేదనకై పరిశోధనలను సాగిస్తూ ఇంకా అపూర్వ విషయాలను కనిపెట్టి తద్వారా ఇండియాను ఇతోధికంగా సేవించాలని కోరుతున్నానని తెలియజేశాడు.

ప్రతినిధులకు స్వాగతమిస్తూ పండిట్ పంత్ ఇలా అన్నాడు:

"ఆధునిక విజ్ఞానశాస్త్రాలద్వారా అనేక అపూర్వ విషయాలు కనిపెట్టబడ్డాయి, నేడు మానవ జీవితంలో ప్రతి రంగంలోను కూడా ఈ శాస్త్ర విజ్ఞాన పరిశోధనాఫలితాల ప్రభావం ఏదో రూపంలో కానవస్తూనే వుంటుంది. కాని, ఈ విషయంలో భారతీయులు ఇంకా కొంచెంవెనుకబడి వున్నారని [illegible]

"నేడు ప్రపంచదృష్టి యావత్తు పరమాణుశక్తి ఉత్పత్తి అభివృద్ధులపై కేంద్రీకృతమైవున్నది. కనుక, పరమాణుశక్తి పరిశోధనల విషయంలో ఇండియా ఇతర దేశాలకు తీసిపోరాదు.

"మరొక ముఖ్యవిషయం! ఇండియా ప్రభుత్వం అనతికాలంలోనే ఒక విజ్ఞాన శాస్త్రపరిశోధనా కేంద్రాన్ని సంస్థాపించ బోతున్నది. ఈ కేంద్రానికి నాయకత్వం వహించవలసిందని ప్రభుత్వం సర్ సి. వి రామన్‌ను కోరుతున్నది. శాస్త్రవేత్తలలో అగ్రగణ్యులైన సర్ రామన్ ఆధ్వర్యం క్రింద ఈ కేంద్రం విపరీతంగా అభివృద్ధిపొంది ప్రపంచదృష్టిలో మనదేశానికి విశేష ప్రాముఖ్యాన్ని గడించగలదనడాని కెట్టి సందేహంలేదు."

అంతట అధ్యక్షుడు సమావేశానికి వచ్చిన ప్రఖ్యాత విదేశీయ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ చాన్సన్, ప్రొఫెసర్ బర్లింగం, ప్రొఫెసర్ జియోలా ప్రభృతులను, ప్రొఫెసర్ గోవింద్ బెహారీలాల్‌ను సభ్యులకు ఎరుకపరిచాడు.

పండిట్ నెహ్రూ ఉపన్యాసం

సమావేశ ప్రారంభోత్సవం సందర్భంలో ఉపన్యసిస్తూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇలా అన్నాడు:

"ప్రస్తుత ప్రపంచపరిస్థితి నామనస్సుకు మిక్కిలి ఆందోళన కలిగిస్తున్నది. ప్రపంచం నానాటికి అధోగతికి పోతున్నది. అయితే, నేటి ప్రపంచాన్ని పీడిస్తున్నవ్యాధిని నిదానించి దాని నివారణకై తగు చర్య తీసుకోవలసినబాధ్యత శాస్త్ర వేత్తలపై వున్నది.

"శాస్త్ర విజ్ఞానం విపరీతంగా అభివృద్ధి చెందుతున్నదేగాని, దానితో సమానంగా మానవుని అంతఃకరణ క్రమవికాసాన్ని పొందడంలేదని నాఅభిప్రాయం. మనం మనచుట్టూ కృత్రిమ కుడ్యాలను నిర్మించుకొని జీవిస్తున్నాము మన సంకుచితదృష్టికి ఇంకా స్వస్తి జరగలేదు. ఇదే నేడు ప్రపంచంలో కానవచ్చే ఒడుదుడుకుల కన్నింటికీ ప్రబలహేతువు. కనుక, శాస్త్రవిజ్ఞానాభివృద్ధితోపాటు మానవుని మనస్సుకూడా క్రమవికాసాన్ని పొందేటట్టు చూడవలసిన విధి శాస్త్రవేత్తలదై వున్నది ప్రస్తుతం మనజాతీయ జీవనంలో ఆర్థిక రాజకీయ సాంస్కృతికరంగాలను పరస్పరం చక్కగా సమన్వయించవలసివున్నది.

ఒక దేశపు ఆశయ లక్ష్యాలకు, మరొక దేశపు ఆశయ లక్ష్యాలకు మధ్య కానవచ్చే పరస్పర వైరుధ్యమే నేటి ప్రపంచపు అధోగతికి కారణం గనుక వీటిని సమన్వయించడానికి కృషి చేసి శాస్త్రవేత్తలు ప్రపంచాభ్యుదయానికి పాటుపడవలసివున్నది.

పరిశోధనలు, వాటి సద్వినియోగం

నేను శాస్త్ర విజ్ఞానానికి వున్నంత ప్రాముఖ్యం మరేవిషయానికి కానరాను. ప్రజలు ప్రతివిషయాన్ని శాస్త్రదృష్టితో పరిశీలిస్తున్నారు.

"శాస్త్రవిజ్ఞానం విపరీతంగా అభివృద్ధి చెందింది అనేక నూతన అద్భుతశక్తులు, ఎపయోగాలు కనిపెట్టబడ్డాయి అందుచేతనే శాస్త్రపరిశోధనాభివృద్ధిపై నేడు మనదృష్టిని కేంద్రీకరించి, వాటిని సద్వినియోగంచేసుకోవలసిన ఆగత్యమెంతైనా

[మిగతా 2 వ పేజీలో]

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి

జనవరి మూడవవారంలో చెన్నరాష్ట్రంలో పర్యటన

మద్రాసు, జనవరి 4—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు రాజ్యాంగపరిషత్తు సమావేశాలు పూర్తికాగానే జనవరి మూడవవారంలో చెన్నరాష్ట్రంలో పర్యటన చేయడానికి నిర్ణయించుకున్నారు ఇప్పటికి చేరిన వార్తలనుబట్టి జనవరి 11 వ తేదీకి చెన్నపురి వస్తారని తెలుస్తున్నది.

మోమిన్లకు సౌకర్యాలు

వెనుకబడ్డజాతులతో సమానంగావుండాలని అభ్యర్థన

అలహాబాద్, జనవరి 2—

బీహార్ మంత్రి జనాబ్ అబ్దుల్ కయూం అన్సారీ అధ్యక్షతన రెండురోజులు జరిగిన అఖిల భారత మోమిన్ మహాసభ కార్యవర్గం [illegible] ముఖ్యమైన నిర్ణయాలు చేసింది.

బొంబాయి, కలకత్తా, కాన్పూర్‌లలో మోమిన్ వాణిజ్య మండలులను, కేంద్ర మోమిన్ వాణిజ్య మండలిని నెలకొల్పాలని తీర్మానించబడ్డది.

మోమిన్ సంఘాన్ని వెనుకబడ్డవర్గాలక్రింద పరిగణించి ఆ వర్గాలకు కలిగిస్తున్న సౌకర్యాలు కలిగించాలని ఇండియా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

హైదరాబాద్‌లో కల్లోలం కారణంగా వృత్తిం మానుకొన్న మోమిన్‌లకు (సాలీలు) జీవనోపాధి చూపించాలని మిలిటరీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మోమిన్ మహాసభ [illegible] కాంగ్రెస్‌తో సహకరించి పని చేయాలని మోమిన్‌లు చేనేతకాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించబడ్డది.

1948

ఇండియా పురోభివృద్ధికి ప్రథమ సోపానమని వివరణ

లండన్, జనవరి 4—

గత సంవత్సరంలో ఇండియా, పాకిస్థాన్‌లు రెండూ కాళ్ళూ, చెయ్యీ కూడదీసికొని స్థిరపడినవని, 1948 వ సంవత్సరాన్ని సమీక్షచేస్తూ ప్రత్యేకంగా వ్రాయబడిన ఒకవ్యాసంలో "టైమ్సు" పత్రిక పేర్కొన్నది.

హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులనిర్మాణానికి అనేక ప్రణాళికలను అమలుజరుపుతూ, తనప్రజల జీవన వ్యయప్రమాణాన్ని వృద్ధిచేయడానికి అధునాతన శాస్త్ర విజ్ఞానాన్ని ఇండియా వినియోగించుకుంటున్నదని.

అనుభవించవలసిన కష్టాలన్నింటిని అత్యంత ధైర్యసాహసాలతో ఎదుర్కొని, సోషలిస్టు పార్టీ అర్థిస్తున్న విప్లవాత్మక విధానానికి, కేపిటలిజమ్‌కు మధ్యేమార్గాన్ని అనుసరించడానికి ఇండియా ప్రభుత్వం కృషి చేస్తున్నదనికూడా ఈ వ్యాసంలో వివరించబడింది.

ఇదేవిధంగా పాకిస్థాన్‌కూడా అత్యుత్సాహంతో కృషి చేయగలదని ఈ వ్యాసంలో వివరించబడింది.

విమాన ప్రమాదంలో 13 మంది మరణం

సియాటిల్ (వాషింగ్టన్), జనవరి 3—

యేల్ విశ్వవిద్యాలయం విద్యార్థులను కొనిపోతున్న ఒక డకోటా విమానం నిన్న రాత్రి పైకి ఎగురుతూ నేలకూలిపోగా, దానిలోగల 13 మంది మరణించివుంటారని అనుకుంటున్నారు.

ప్రధాని నెహ్రూ

అలహాబాదు, జనవరి 4—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేటి మధ్యాహ్నం ఇక్కడనుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్ళాడు.

అమ్మకానికి సిద్ధం

షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్సు, యజమానులు, షాప్ యాక్టు నిబంధనల ననుసరించి, ఉంచి పెట్టవలసిన ముఖ్యమైన రిజిస్టరులు తమిళం, ఇంగ్లీషు, తెలుగు భాగాలలో అమ్మకానికి సిద్ధంగా వున్నవి. ఒక పూర్తిసెట్టు వెల రు. 4/- వర్తకులకు డిస్కౌంట్ ఇవ్వబడును. వివరాలకు:— ఆర్. గోపాలన్, నాన్‌దార్ నిలయం, వెల్లూరు. C/O కె. శ్రీనివాసన్, సెంట్రల్ న్యూస్ ఏజన్సీ, లాంగ్‌బజార్ వెల్లూరు.

అమ్మకానికి

8 హార్స్ పవర్స్, రస్టన్ ఇంజన్, 380 R. P. M. 5 కిలోవాట్లు 240 వోల్టులతో డైరెక్టుగా అమర్చబడినది. డి. సి. జనరేటర్ స్విచ్ బోర్డుతో సహా అతి చక్కని పరిస్థితిలో వున్నది. చిరునామా:— ఎం. జమాల్ మహమ్మద్, పాలకరై, తిరుచినాపల్లి.

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము!
రెడ్డి అండ్ కో (రిజిష్టర్డ్)
గోపాలపురం, తూ. గో. జిల్లా వయా తణుకు

"జన్మనిగ్రహం" ముఖ్యాద్య వివరములకు జన్మనిగ్రహానికి, అమెరికాలో కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి కలవు. అంతా వాడుచున్నారు. స్త్రీలతోడుగు 1-కి 2-8-0 పురుషులకు 6 గల పెట్టె రు. 3-0-0 ఖర్చుపేరు. ఏజంటు: డాక్టర్ ఎ. ఎస్. మూర్తి, చికాకోలు

తెల్లవెంట్రుకలను నిర్మూలింపుము

రంగువేయుటచేకాదు. మా ఆయుర్వేద సువాసన తలమానె తెల్లవెంట్రుకలను నిర్మూలనంచేసి శాశ్వతంగా నల్లబడుటయేగాక ముందెప్పుడూ తెల్లవెంట్రుకలను పెరుగనివ్వదు. నమ్మకం లేనిచో సొమ్ము తిరిగి ఇచ్చుటకు గ్యారంటీ. ధర రు. 2-8 పూర్తిగా తెల్లబడిన రు. 3-8-0. తలంతా తెల్లబడిన రు. 5 లు.

ఇది కళ్లకు, మెదడుకు బలమైన టానిక్.
HIND LABORATORIES (An),
P. O. Katni, C. P.

ప్రకటన

ఈ క్రింది ప్రదేశాలలో మా దినపత్రికల విక్రయానికి శ్రీ టి. ఎం. గోవిందస్వామినాయుడు గారు ఏజెంటుగా నియమింపబడినారు.

అంబట్టూరు రైల్వేస్టేషన్, అంబట్టూర్ గ్రామం, ఆవడి రైల్వేస్టేషన్, ఆవడి గ్రామం, ఆవడి పరిహద్దులలోపున గల కాంప్ ఏరియా ప్రాంతం.

మేనేజర్,
"ఆంధ్రపత్రిక"

ఒరిస్సాలో వరదల నివారణ

వైతరణి-బ్రహ్మణినదులకు ఆనకట్టలు

కటక్, జనవరి 4—

ఒరిస్సాలోని వైతరణి, బ్రహ్మణి నదులకు ఆనకట్టలు కట్టడానికి తయారుచేసిన ప్రణాళికలు త్వరలోనే అమలు జరపబడుతవని, అవసరమైతే వీటి నిర్మాణానికి అగువ్యయాన్ని రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని, ప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్ నేడు ఇక్కడ జరిగిన ఒరిస్సా వరదలనివారణ కమిటీ సమావేశంలో చెప్పారు.

వరదల నివారణకుగాను ఒరిస్సా ప్రభుత్వం లక్షలకొలది రూపాయలను వ్యయం చేస్తున్నదని, ఆయా నదుల ఆనకట్టల నిర్మాణం ఎంతత్వరగా సమాప్తం అయితే అంతమంచిదనికూడా వివరించారు. అంతేగాకుండా వరదల నివారణ మార్గాలను సూచించడానికిగాను కేంద్రప్రభుత్వం ఇరిగేషన్, కమిషన్‌వారినికూడా తాను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

అనంతపురం జిల్లాలో వ్యవసాయ పరిశోధన కేంద్రం

రాయలసీమ అభివృద్ధి సంఘం సిఫారసు

మద్రాసు, జనవరి 4—

రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలు త్వరితంగా అమలుపరచబడడంలేదని, వాటిని శరవేగంతో అమలుపరచడానికి, తగు చర్యలు తీసుకోవాలని మద్రాసు ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి రాయలసీమ అభివృద్ధి సంఘంవారు నిర్ణయించారు.

రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ వి. ఎన్. కుద్వా అధ్యక్షతను నిన్న ఈ బోర్డువారు సమావేశమైనారు.

వ్యవసాయశాఖ చేసిన సూచన ననుసరించి అనంతపురం జిల్లాలోని ధర్మవరంలో వ్యవసాయ పరిశోధక కేంద్రాన్ని నెలకొల్పవలసిందిగా కూడా ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠాధ్యక్షుడు

న్యూఢిల్లీ, జనవరి 4—

కవిరాజ్ హరిరంజన్ మజుందార్ అఖిలభారత ఆయుర్వేద కాంగ్రెస్ అధ్యక్షుడుగను, కవిరాజ్ దుర్గాదత్తశాస్త్రి (కాశీ) అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠాధ్యక్షుడుగను ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జనవరి 5, బుధవారం

తూర్పు, పడమరలు

"తూర్పు తూర్పే, పడమర పడమరే. అవి కలుస్తాయా? అది కలలో మాట" అని కిప్లింగ్ వ్రాశాడు.

ఈ మాట నిజమే. మేక, పులి కలవగలవా? తూర్పు, పడమరలు కలవలేవనడం వాస్తవమే.

ఈనాటినుంచీ, నిన్నటినుంచీకాదు; ఇంచుమించు మూడువందల సంవత్సరాలనుంచి తూర్పు, పడమరల సంబంధం మేక-పులి సంబంధమే. దీన్ని చంపనిదే దాని ఆకలి తీరదు.

పోనీ, ఒక్క వ్రేటుతో చంపివేస్తే అది కొంత నయమే. కాని, ఆపాటికైనా తూర్పు నోచుకోలేదు. కాస్త కాస్త చొప్పున చంపడం, ముక్క ముక్క చొప్పున మ్రింగడం,—దీన్నే పడమర పనిగా పెట్టుకున్నది.

తూర్పును పడమర ఒక్కసారిగా తుడిచిపెట్టకపోవడం ఏ కోశానో రవ్వంత జాలి వుండికాదు; అంతటినీ ఒక్కసారిగా నెమరుకు తెచ్చుకోలేకే.

తూర్పున ఎండవేడిమి ఏ కాస్తో తక్కువై వుంటే; జనాభా ఏ కొంచెమో పలచనై వుంటే, ఆసియా కూడా ఏనాడో అమెరికా, ఆస్ట్రేలియాల వలె యూరప్‌కు ఒక కాలనీ అయిపోయేదే; ఆసియావాసులు ఎన్నడో రెడ్ ఇండియనుల వలె, బుష్‌మెన్ వలె అపుహాపమై పోయేవారే!

ఏమైనాగాని తూర్పును ప్రాణాలతో నిలవ నివ్వడమే ఒక గొప్పగా పడమర భావిస్తుంది. తూర్పు గొణిగినా, సణిగినా, "మంచికి ఇవి రోజులు కావు" అని అది సంకటపడుతుంది. ఇక, తూర్పు తిరుగుబాటు చేస్తే, "పోనీలే అని దయతలిస్తే, ఇంత కండకావరమా!" అని కన్నెర్ర చేస్తుంది.

అయితే, పడమటి పులి ముసలిదై పోయింది. దాని కోరలు పూర్తిగా ఊడిపోయినవని అనలేముగాని, అవి బాగా కదిలిపోయాయి. పైగా, తూర్పు మేక ఇప్పుడు పిరికిది కాదు. "గుంపుగా చేరితే, ఈ ముసలిపులిని ఎదిరించడం ఒక లెక్కా" అనే ధీమా దానికి ఏర్పడింది. తన శక్తి ఉడిగిందని, తనకు మంచిరోజులు పోయాయని, ఎంత గింజుకున్నా పోయినకాలం మరి రాదని, పడమటి పులి ఇప్పటికైనా తెలివి తెచ్చుకొనకపోతే, దానికి కీడు మూడిందన్న మాటే; మాడు పగిలిందన్నమాటే.

అయితే, తెలివి తెచ్చుకోవడం తేలిక కాదుగదా? అది తేలికే అయితే, డచ్‌వారు ఇండొనీసియాపై పంజా విప్పేవారా? "ఇది తప్పే" అని పైకి అంటున్నా, చాటుగా డచ్‌వారికి బ్రిటన్, అమెరికాలు మద్దతు చేస్తుండేవా?

పడమటి రాజ్యాల మధ్య చిన్న చిన్న తగవులాటలు ఏ మున్నప్పటికీ, తూర్పుతో వ్యవహారం వచ్చేసరికి వాటిది ఒక్కటేమాట. అందువల్ల పడమటి దెబ్బను తట్టుకోడానికి తూర్పు ఏకం కాకతప్పదు.

ఇది జరిగిననాడు తూర్పు, పడమరల మధ్య యుద్ధంవచ్చినా రావచ్చు. అయితే, ఇట్టియుద్ధం ప్రపంచ సమైక్యతకు శాశ్వత ప్రతిబంధకం కాగలదనుకోవడం శుద్ధ పొరపాటు. తూర్పు, పడమరల మధ్య ఇప్పటి సంబంధం ఇప్పటిదిగా మిగిలి నంతవరకు తూర్పు తూర్పే; పడమర పడమరే. అవి ఒక్కటి కావడమేమి, ప్రపంచం ఒక కుటుంబం కావడమేమి. వాటి మధ్య పులి—మేక సంబంధం పోయి, రెండు పులుల సంబంధమో, రెండు మేకల సంబంధమో నెలకొన్నప్పుడే.

ఏమైనా, తూర్పుకు ఇది పరీక్షా సమయం. "ఇండొనీసియా ఏమైతే నాకేమి?" అని ఏ తూర్పు రాజ్యం అనుకున్నా, మొత్తం తూర్పుకే ముప్పు తప్పదు. కలిసి నిలవలేకపోతే, ఈ మధ్యనే పులివాతనుంచి తప్పించుకున్నవి కూడా తిరిగి దాని నోటికి చిక్కక తప్పదు.

ఈ ప్రమాదాన్ని ప్రతి తూర్పు రాజ్యం గుర్తించింది. అందువల్లనే ఆసియా మహాసభకు ఢిల్లీనుంచి వెళ్ళిన ఆహ్వానాలన్నీ ఆమోదించబడుతున్నాయి.

అయితే, కేవలం ఈ మహాసభను జరిపి లాభం లేదు; మహాత్యాగాలకు కూడా సన్నద్ధపడాలి. అప్పుడే ఇండొనీసియా రక్షణ; అప్పుడే మొత్తం ఆసియానుంచి పాశ్చాత్య సామ్రాజ్య తత్వానికి స్వస్తి. అప్పుడే ఏక ప్రపంచం అవతరణ; అప్పుడే మానవ కల్యాణం.

ప్రజాప్రతినిధుల శాసనసభ నిర్మాణం

రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 4—

నవభారతంలో ప్రజాప్రతినిధుల శాసనసభలో 500 మందికి మించకుండా సభ్యులు వుండాలని, వారిని వోటర్లు ప్రత్యక్షంగా ఎన్నుకోవాలని యూనియన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులు నేడు నిర్ణయించారు. ప్రజాప్రతినిధుల శాసనసభ నిర్మాణానికి సంబంధించిన సూత్రాన్ని కొద్ది సవరణలతో సభవారు నేడు ఆమోదించారు.

కర్నూలు జిల్లాలో క్షామపీడిత ప్రాంతాలు

కలెక్టరు పర్యటన

కోవెలకుంట్ల, డిశెంబర్ 31—

కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ యస్. జోసఫ్ రెడ్డిగారు కోవెలకుంట్ల తాలూకా లింగందిన్నె ఫిర్కా గ్రామాల క్షామపరిస్థితులను పరిశీలించడానికి యీనెల 29, 30 తేదీలలో పర్యటన చేశారు.

జిల్లా క్షామ నివారణసంఘ సభ్యులు శ్రీ కె. అంకిరెడ్డి, కర్నూలు జిల్లాకాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటరెడ్డి, మద్రాసు శాసనసభ సభ్యుడు శ్రీ వై. నారాయణ రెడ్డి, కోవెలకుంట్ల తాలూకా కాంగ్రెసుసంఘ అధ్యక్షులు శ్రీ యం. హామ్మ లేబర్ ఆర్గనైజరు వీరివెంట వెళ్లారు.

అల్లూరు, లింగందిన్నె, తుమ్మలదిన్నె, మాయలూరు, రూపనగుడి, ఆకుమల్ల, అల్వకొండ, రెడ్డిపల్లి, ముక్కమల్ల, పేరుసోముల, బోదెమ్మనూరు, కాకరవాడ, నొసము, మొదలైన క్షామపీడిత గ్రామాలను, అక్కడి పైర్లస్థితిని పరిశీలించారు. ప్రతిగ్రామములోని రైతులు, కూలీలు తమకు శిస్తుల రెమిషను ఇవ్వాలని, కూలీలకు తగిన పనులకై రోడ్లపనులను, కుంటల రిపేరు పనులు ఏర్పాటుచేయాలని చెప్పారు.

బ్రిటిష్ యూరోపియన్ పౌరులు పాకిస్తాన్ చేరుకోడానికి సక్రమమైన ప్యాస్‌పోర్టులు కలిగివున్నచో, వారికి పాకిస్తాన్‌లో ప్రవేశించడానికి పెర్మిట్లు అనవసరమని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించినట్లు కరాచీ వార్త.

ఢాకా, నారాయణ గంజ్‌లోని వర్తక ప్రముఖులంతా సమావేశమై తూర్పు పాకిస్తాన్ వాణిజ్య మండలిని ఏర్పాటు చేసుకున్నట్లు ఢాకా వార్త. దీనిలో 11 మంది సభ్యులు వుంటారు. అధ్యక్షుడు వహీద్ ఉస్మాన్; కార్యదర్శి యాసిన్‌ఖాన్.

తాజా వార్తలు

అలహాబాద్, జనవరి 4—

అలహాబాద్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టువారు నిర్మించిన శరణార్థుల వసతి గృహాలకు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు.

1 వ పేజీ తరువాయి

ఆసియా రాజ్యాల సభ

విషయమై లంకప్రభుత్వం అధికమైన ఆసక్తి వెలిబుచ్చినప్పటికీ, ఆహ్వానాన్ని ఇంతవరకు అంగీకరించినట్లు తెలియజేయలేదు.

"ఇండియా ఆహ్వానాన్ని అంగీకరించడానికి ముందు సభనుగురించిన వివరాలు తెలుసుకోగోరుతున్నా"నని ప్రధాని సేనానాయకే నేడు అన్నాడు.

డచ్‌ధోరణి మారబోదట

ఇండొనీసియన్ సమస్యపై ఆసియారాజ్యాల మహాసభను జరపాలనే ఇండియన్ ప్రతిపాదనను డచ్ ప్రభుత్వం యోచిస్తున్నదనీ, డచ్‌ప్రభుత్వం ఈ విషయమై తన అభిప్రాయాన్ని అప్పుడే తెల్పజాలదని ఒక డచ్ ప్రభుత్వప్రతినిధి అన్నాడు.

డచ్ ప్రభుత్వం ధోరణి ఇదివరకు ప్రకటించబడినట్లే వుండగలదని కూడా ఇతడన్నాడు.

సింగపూర్ పత్రిక హర్షం

సింగపూర్, జనవరి 3—

సింగపూరులోని ఇంగ్లీషు వార్తాపత్రిక "ఇండియన్ డెయిలీమెయిల్" నేడు ఈ క్రిందివిధంగా ప్రకటించింది:

"పాశ్చాత్యరాజ్యాల దురాక్రమణనుంచి ఆసియా రాజ్యాలను మిత్రరాజ్యసమితి కాపాడజాలకపోయింది. అందుచేత, ఆత్మరక్షణకు ఆసియా రాజ్యాలన్నీకలిసి ఒక కూటమిగా ఏర్పడాలి."

"దక్షిణ ఏశాలో ఇండియనులకు, పాలస్తీనాలో అరబ్బులకు, ఇండో-చైనాలో వియెట్ నామ్ ప్రజలకు, ఇండొనీసియాలో ఇండొనీసియనులకు మిత్రరాజ్యసమితి న్యాయం జరపలేక పోయింది. అందుచేత, ప్రధాని నెహ్రూ ఆసియా రాజ్యాల మహాసభను జరపబోవడం సముచితంగా వుంది."

సిరియా సమ్మతి

ఆసియా రాజ్యాల మహాసభకు హాజరు కావలసినదని నెహ్రూ ఆహ్వానాన్ని సిరియన్ ప్రభుత్వం అంగీకరించగలదని సిరియన్ ప్రభుత్వాధికారులన్నారు.

ఇండొనీసియన్ ప్రతినిధుల సంతసం

న్యూఢిల్లీ, జనవరి 3—

ఇండొనీసియన్ సమస్యగురించి యోచించే నిమిత్తం ఢిల్లీలో ఆసియా రాజ్యాల మహాసభను జరపనుండడం ఢిల్లీలోని ఇండొనీసియన్ ప్రతినిధి సోదర్సనోకు సంతసం కలిగించింది. అతడొక ప్రకటనచేస్తూ ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు:

"ఇండొనీసియాలో ఒక విదేశపు ఇంపీరియలిస్టు రాజ్యం దురాక్రమణను జరపడాన్ని అరికట్టడానికై చర్యలు తీసుకోవాలనీ, అందుకై ఢిల్లీలో అఖిల ఆసియా రాజ్యాల మహాసభను జరపాలనీ పండిట్ నెహ్రూ చేసిన ప్రకటన వివిధఆసియా రాజ్యాల, ప్రజల, ప్రభుత్వాల అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నది."

"ఇండొనీసియన్ సమస్యపట్ల ప్రధాని నెహ్రూ వహిస్తున్న సాహసోపేతమైన దృఢవైఖరి ఇండొనీసియన్ దేశభక్తులకందరికీ అమిత ధైర్యోత్సాహాలను కలిగించగలదు. ఆసియా ప్రజల అభ్యున్నతికి, ప్రజాస్వామిక ప్రభుత్వాల పరిరక్షణకు ఆసియా రాజ్యాలు ఐకమత్యం కలిగివుండాలనే ఉన్నతాదర్శాలు ఇండొనీసియన్‌లను ఉత్సాహపూరితులను చేయగలవు."

పాకిస్తాన్ పత్రికల అసమ్మతి

కరాచీ, జనవరి 3—

ఇండొనీసియాలో డచ్ దురాక్రమణ పట్ల తమ అసమ్మతిని తెల్పడానికి జనవరి 6 వ తేదీన వార్తాపత్రికలను ప్రచురించరాదని పాకిస్తాన్ వార్తాపత్రికల సంపాదకుల సంఘంవారు నిర్ణయించుకున్నారు.

మిత్రరాజ్యసమితి పరిశీలకులు నిరాటంకంగా పర్యటన

బటేవియా, జనవరి 3—

జావాలో మిత్రరాజ్యసమితి పరిశీలకులు వెంటనే నిరాటంకంగా పర్యటనచెయ్యడానికి డచ్ అధికారులు అనుమతియిచ్చారని నేడు ప్రకటించబడింది.

ఈ విషయం మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారికి, విదేశప్రభుత్వాల ప్రతినిధులకు తెల్పబడ్డది.

డిశెంబర్ 31 వ తేదీనుంచి జావాలో పోరాటం విరమింపబడినట్లు డచ్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ స్పూర్ చేసిన ప్రకటనకూడా వారికి పంపబడింది.

ఇప్పటికీ బ్రాడ్‌కాస్టులు చేస్తున్న రిపబ్లికన్ రేడియోలద్వారా గెరిల్లా సైనికుల పోరాటం గురించి అంతకంతకు ఎక్కువగా వివరాలు బటేవియాలోని రిపబ్లికన్ వర్గాలవారికి తెలుస్తున్నాయి.

గెరిల్లా సైనికులు డచ్ ఆక్రమితప్రాంతాలలో రోడ్లను, వంతెనలను, రైల్వే మార్గాలను విధ్వంసం చేస్తున్నారనీ, కొన్ని ప్రాంతాలపై ముట్టడులు జరుపుతున్నారనీ స్థానిక చైనీస్ పత్రికలు ప్రకటించాయి.

బూసెన్‌జోర్గ్ సమీపాన సాయుధులైన అనేకమంది గ్రామీణులు రబ్బర్ తోటలపై ముట్టడులు జరిపారని డచ్ వార్తాసంస్థ 'అనీటా' తెల్పుతున్నది.

సురకార్తా చుట్టుపట్ల రబ్బర్ తోటలకు ఎక్కువగా నష్టం కలిగించబడ్డదనికూడా ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

బ్రిటిష్ మంత్రివర్గం

ప్రధానమైన మార్పులు జరగవని అభిజ్ఞవర్గాల ఊహ

లండన్, జనవరి 3—

తాను మంత్రివర్గంలో మార్పులు చెయ్యడానికై ప్రధాని అట్లీ ఈ వారంలో కార్డిరాజు అనుమతి పొందగలడని భావించబడుతున్నది. అయితే, మంత్రివర్గంలో ప్రధానమైన మార్పులేవీ జరగవని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

1 వ పేజీ తరువాయి

శాస్త్రవేత్తలకు నెహ్రూ ఉద్బోధ

వున్నది. శాస్త్రసహాయం లేనిదే మనం మన సమస్యలను పరిష్కరించుకొనజాలము.

"మన శాస్త్రవిజ్ఞానం విశేషంగా అభివృద్ధి పొందాలి. ఇందునిమిత్తం ప్రభుత్వం తగు అవకాశాలను కల్పిస్తూ, తాను చేయగల యావత్తు సహాయాన్ని అందజేయగలదని హామీ యిస్తున్నాను.

"కాని, ఈ సందర్భంలో అత్యంత ముఖ్యమైనవి ప్రభుత్వం చేయగల ధనసహాయం, నిర్మింపగల పరిశోధనా కేంద్రాలు, కల్పించగల అవకాశాలూ కావు. ఇందుకు సహృదయులైన శాస్త్రవేత్తలు లభించాలి. అయితే, శాస్త్ర విజ్ఞాన రంగంలో ప్రస్తుతం కృషి చేస్తున్న మన యువకులందరు సహృదయులే అని నా దృఢ విశ్వాసం. కనుక, వీరికి తగు అవకాశాలను కల్పించినట్లయితే శాస్త్రవిజ్ఞానాభివృద్ధికి దీక్షగా తప్పక కృషి చేయగలరు."

"ఈ సందర్భంలో మరొక ముఖ్యవిషయం చెప్పదల్చుకొన్నాను: మన శాస్త్రవేత్తలు తాము ఇతరులకంటె వెనుకబడివున్నామనే భావంతో పోటీపడి తాము ఎంత విశేషంగా కృషి చేస్తున్నా మనే ధోరణిలోకంటె, తాము సాగించే పరిశోధనలను సమగ్రములు, నిర్దుష్టములు అయినవై వుండేటట్లు చేయడానికి శ్రద్ధవహించడం మిక్కిలి వాంఛనీయం.

"ఇండియాలోకూడా శాస్త్రవిజ్ఞాన పరిశోధనల విషయంలో విశేషాభివృద్ధి జరిగిందని కొద్ది సంవత్సరాలుగా వింటున్నాము. కాని, ఈ అభివృద్ధి చాలదని నా అభిప్రాయం. మనం వివిధశాస్త్ర పరిశోధనలతో కంటె వాదోపవాదాలతోను, క్షుద్ర విషయాలతోను కాలక్షేపంచేస్తున్నాము. కనుక, మనదేశంలో శాస్త్రవిజ్ఞానాభివృద్ధికేమి, పరిశోధనాభివృద్ధికేమి ముందు గట్టిపునాదులు వేయవలసి వున్నది. అప్పుడుగాని శాస్త్రవిజ్ఞాన మేమి, అది సాధించగల ఫలితాలేమి చెప్పుకోతగినంత గొప్పవిగా వుండజాలవు.

ప్రపంచ శ్రేయస్సు: శాస్త్రవేత్తలు

"ప్రస్తుతం ప్రపంచాన్ని అనేక విధములైన విషమ సమస్యలు పట్టుకుని పీడిస్తున్నవి. వీటితో ప్రజలకు కర్తవ్యం తోచపడక తూపిరి సలపడం లేదు. ఈ సమస్యల పరిష్కారానికై అవిరళ కృషి కొనసాగుతూనే వున్నది. మనమిప్పుడొక చిత్రమైన పరిస్థితిలో చిక్కుకొన్నాము. ఇండియాకు ప్రస్తుతం అన్ని సమస్యలకంటె ఆర్థిక సమస్య విషమతరంగా పరిణమించింది. దురదృష్టవశాత్తు ఇన్‌ఫ్లేషన్ వంటి ఆర్థిక విషమ సమస్యలు ఏర్పడి ఇండియాలో శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి అది పెద్ద ప్రతిబంధకమై నిలుస్తున్నది. ఇట్టి పరిస్థితిలో శాస్త్రవేత్తల కర్తవ్యం ఏమిటి? వీరు తమ శాస్త్రవిజ్ఞాన సహాయంతో వాస్తవిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఇట్టి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలి. లేదా కేవలం శాస్త్రసిద్ధాంతాలలో నైనా పరిశోధనలను సాగిస్తూవుండాలి. ఇంతకు, అంతఃకరణ శుద్ధిగా, సహృదయతతో పరిశోధనలు సాగించే శాస్త్రవేత్తలు మనకిప్పుడు ముఖ్యంగా కావాలి.

"శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి తగు అవకాశాలను అవశ్యం కల్పించవలసిందే. అయితే, ప్రపంచాన్ని నేటి అధోగతినుంచి తప్పించడం ఎలా సాధ్యమౌతుందా, అనినేను తీవ్రంగా ఆలోచిస్తున్నాను. ఇంత విపరీతంగా శాస్త్రవిజ్ఞానం ప్రబలినప్పటికీ ప్రపంచ అభ్యుదయ మార్గాలలో పురోగమించజాలకున్నది. కనుక, ఎక్కడో, ఏదో పెద్ద లోపం వున్నదన్నమాట. ఈ మహోపద్రవకర పరిస్థితినుంచి ప్రపంచాన్ని సముద్ధరించడానికి భావనాపటిమ, సత్యదయాతత్పరత గల అభిజ్ఞులు, అనుకవజ్ఞులు, ముఖ్యంగా శాస్త్రవేత్తలే తగినవారనడానికి కేమీ సందేహంలేదు. కనుక శాస్త్రవేత్తలు విశ్వమానవ కల్యాణం తమపరమ లక్ష్యంగా పెట్టుకొని దీక్షగా కృషిచేయ వలసి వున్నది.

నిర్మాణాత్మక దృష్టి

"ఇండియాలో అనేకచోట్ల పెద్ద పెద్ద పరిశోధనాలయాలను స్థాపిస్తున్నాము. ఇంత జరుగుతున్నా ప్రపంచానికంతటికీ సంబంధించిన అత్యంత ముఖ్యమైన సమస్యను పరిష్కరించలేక పోతున్నాము. కనుక, మనం చేస్తున్నదంతా వాస్తవానికి దూరం, కృత్రిమం అవుతుంది. ఇది మిక్కిలి శోచనీయమైన పరిస్థితి.

"ప్రత్యేకంగా ఏదో ఒక విజ్ఞానశాస్త్ర శాఖలో కుదురుగా చదివి, అపార పాండిత్యం సంపాదించినవారు వాస్తవికములైన ప్రపంచ సమస్యలను, జీవిత సమస్యలను పరిష్కరించడానికి పనికిరారు. ఏదో ఒకే మార్గాన్ని అనుసరించి పోతున్నవారు ఇతర మార్గాలతో సమన్వయం లేక సంఘసేవకు దూరమైపోక తప్పదు.

"నేడు ప్రపంచంలో నిర్మాణాత్మక శక్తులకు, విధ్వంసక శక్తులకు మధ్య పెద్ద సంఘర్షణ జరుగుతున్నది. ఈ సందర్భంలో నిర్మాణాత్మక శక్తులను బలపరచడమే మన విద్యుక్తధర్మమని వేరే చెప్పనవసరంలేదు. అలాగే, విధ్వంసక శక్తులను మనం యావచ్ఛక్తిని వినియోగించి నిర్మూలించడానికి కృషిచేయాలి. సంఘంలో వస్తున్న విపరీత పరిణామాలను సామాన్య పౌరుడు అవగాహన చేసుకోగలగడం కష్టం. కనుక, శాస్త్రవేత్తలు ప్రకృతి రహస్యాలను భేదించి వాటి సత్ఫలితాలను సంఘక్షేమంకొరకు వినియోగించాలి.

"ప్రపంచంలోగడ సంభవించిన రెండు మహా యుద్ధాలకు కారణాలేమిటో మనకు తెలుసు. ఆ కారణాలే నేడు ప్రపంచాన్ని మరొక మహోపద్రవకరపరిస్థితిలోనికి దింపడానికి దారితీస్తున్నవి. అయితే, ఈ మహోపద్రవం ఏరూపం ధరించగలదో నేను నిర్దిష్టంగా చెప్పజాలను.

"అందుచేత, శాస్త్రవేత్తలు మానవజీవిత రహస్యాలను సమగ్రంగా అవగాహన చేసుకొని, వానిని బాధిస్తున్న సమస్యలను శాస్త్రవిజ్ఞాన సహాయంతో పరిష్కరించడానికి పాటుపడవలసి వున్నది."

ఈ సమావేశం జయప్రదంగా కొనసాగాలని కోరుతూ, గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి, కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సర్ తేజ్‌బహదూర్ సప్రూ, రాయల్ సొసైటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ రాబర్ట్ రాబిన్‌సన్, ప్రొఫెసర్ క్యూరీ, ప్రొఫెసర్ ఎమ్. ఎన్. షా ప్రభృతులు సందేశాలను పంపించారు.

శాస్త్రపరిశోధనల చరిత్ర

ఇండియాలో ప్రచారక సంఘ స్థాపనకు కృషి

అలహాబాద్, జనవరి 3—

ఇండియాలో శాస్త్ర పరిశోధనల చరిత్ర ఎరన ప్రచారానికు కృషిచేయగల ఒక జాతీయ సంఘాన్ని నెలకొల్పవలసిన ఆగత్యం ఎంతైనా కలదని ప్రపంచ విజ్ఞానసమితి సభ్యుడు మిస్టర్ అలెగ్జాండర్ ఫూల్‌స్కీ నేడిక్కడ జరిగిన సైన్సు కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశంలో స్పష్టం చేశాడు.

మిస్టర్ ఫూల్‌స్కీ ఈ సమావేశంలో పాల్గొనడానికి పారిస్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

ఈ ప్రతిపాదనపై కొంచెంసేపు చర్చ జరిగిన పిమ్మట అల్ ఇండియా సైన్సు కాంగ్రెస్ ఈ సూచనను కార్యరూపం పొందించడానికి తగు ప్రణాళిక నొకదానిని రూపొందించే నిమిత్తం ప్రొఫెసర్ ఎ. సి. బెనర్జీ నాయకత్వం క్రింద ఒక ఉపసంఘాన్ని నియమించింది.

హరిజనాశ్రమానికి పండిట్ నెహ్రూ రాక

అలహాబాద్, జనవరి 3—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేటి సాయంకాలం అలహాబాద్ హరిజనాశ్రమాన్ని సందర్శించాడు. ఆశ్రమం అధ్యక్షుడు జస్టిస్ శంకర శరణ్ ఆయనకు స్వాగతమిచ్చాడు.

ఆశ్రమవాసులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ పండిట్ నెహ్రూ భావిభారత సాంఘిక జీవన వ్యవస్థలో వర్ణవిభేదాలకు తావుండబోదని, ప్రతి వ్యక్తి యథేచ్ఛగా క్రమవికాసం పొందడానికి సమానావకాశాలు లభించగలవని వివరించాడు.

రైల్వే పనివారికి కరువు బత్తెములు

బొంబాయి సమావేశంలో మంగళవారంనాటి చర్చ

బొంబాయి, జనవరి 4—

శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ (ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖామంత్రి) నేడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో పగలు 11 గంటలకు ప్రారంభించిన సంప్రతింపులు మధ్యాహ్నం 1 గంటవరకు సాగినవి. తరవాత వారు పలహారాలకు లేచారు.

రైల్వేపనివారికి, యజమానులకు మధ్య వివాదానికి ముఖ్యహేతువైన కరువుబత్తెముల సమస్యనుగురించే నేడు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ సమస్యను సత్వరం పరిష్కరించినచో, రైల్వేపనివారికి సమ్మెకట్టడం విషయమై ఇటీవల చేసుకున్న నిర్ణయాన్ని మార్చడానికి ప్రోత్సాహం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారట. జీవిత వ్యయ ప్రమాణం (కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్)కు అనుగుణంగా కరువు బత్తెములను నిర్ణయించాలనే కార్మికులు అభిలషిస్తున్నారు. రైల్వే పనివారికి అందరికీ ఒక్కరీతిగా రు. 35 తక్కువకాకుండా కరువు బత్తెం ఇవ్వాలని, రైల్వే వారి ధాన్యం డిపోల సౌకర్యం అవసరంలేదని తెలియపరచిన వారికి రు. 30 చొప్పున కరువు బత్తెము ఇవ్వాలని రైల్వే పనివారి సంఘాలసమాఖ్య వాంఛలను తెలియజేసి వున్నది.

మధ్యాహ్నం పలహారాల అనంతరం శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తిరిగి సమావేశమైనప్పుడు వారు కరువుబత్తెముల సమస్యనుగురించి విపులంగా చర్చించనున్నారు.

ఈ సంప్రతింపులు జి. ఐ. పి. రైల్వేఆఫీసులో జరుగుతున్నవి. వీటిలో శ్రీ కె. సంతానంగారు (రైల్వేశాఖ డిప్యూటీమంత్రి), శ్రీ ఎస్. గురుమూర్తి (రైల్వేపనివారి సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి) కూడా పాల్గొన్నారు.

రైల్వే పనివారికి యజమానులకుమధ్య బయలుదేరిన వివాద పరిష్కారం సందర్భంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తిపై ఈ సంప్రతింపులు ప్రారంభమైనవి.

"సంస్కృతం మృతభాష కాదు: సజీవభాష"

ఒరిస్సా ప్రధాని మెహతాబ్ ఉద్ఘాటన

కటక్, జనవరి 4—

ఒరిస్సా ప్రధాని శ్రీ మెహతాబ్ అఖిలోత్కళ సంస్కృత విద్యార్థి మహాసభను నిన్న సాయంకాలం ప్రారంభిస్తూ, సంస్కృత-భాషాధ్యయనం ఆవశ్యకతను గురించి నొక్కిచెప్పాడు.

సంస్కృతభాష భారతదేశంలోని వివిధభాషలకు మూలమని, ప్రపంచంలో నేడు మహోద్యమం పొందిన నవీన కళాభాషలకు సంస్కృతమే తల్లి అని అన్నాడు. సంస్కృతభాష ద్వారానే మతమూ తత్వాలూ, విజ్ఞానశాస్త్రమూ భారతదేశంలో వ్యాపించాయని, సంస్కృతభాష మృతభాషకాదు సరికదా, సజీవమైనది అని తానభిప్రాయపడుతున్నానని అన్నాడు. సంస్కృత భాషా ప్రాధాన్యం కొంచెం కూడా తగ్గదని ఆయన అన్నాడు.

సంస్కృత విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కలిగిస్తుందని అన్నాడు.

కాందిశీకులకు పునరావాస కల్పన

బొంబాయి ప్రభుత్వంతో శ్రీ ఖన్నా చర్చలు

48 కోట్ల వ్యయంతో త్వరలో నూతన ప్రణాళిక

బొంబాయి, జనవరి 3—

బొంబాయి రాష్ట్రంలోని వివిధ ఆశ్రయ కేంద్రాలలోవున్న శరణార్థులకు శాశ్వతంగా బ్రతుకుతెరువు చూపడం నిమిత్తం 45 కోట్ల రూపాయల వ్యయంతో ఒక ప్రణాళికను సిద్ధపరచడం విషయమై ఇండియా ప్రభుత్వం ఆశ్రయశాఖ సలహాదార్ శ్రీ మెహర్‌చంద్ ఖన్నా, బొంబాయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. డి. భట్‌తో చర్చించారని తెలుస్తున్నది.

కల్యాణ్‌లోవున్న ఆశ్రయ కేంద్రాన్ని 1,00,000 మంది కాందిశీకులు నివసించగల నగరంగాను, ములుండ్, చెంబూర్‌లలోవున్న వాటిని ఈ నగరానికి శివార్లుగాను, పూనా సమీపంలోవున్న దాహోడీ ఆశ్రయ కేంద్రాన్ని మరొకపట్టణంగాను చేయడం ఈ ప్రణాళికలోని ఒక అంశమట.

దేవలాలి దక్షిణ భాగంలోవున్న సైనిక శిబిరాన్ని 50,000 శరణార్థులకు స్థిరనివాసం కల్పించడంనిమిత్తం తమకు వదలిపెట్టాలని బొంబాయి ప్రభుత్వం ఇండియా ప్రభుత్వాన్ని కోరిందట.

కల్యాణ్ శిబిరాన్ని 1950 ఏప్రిల్‌లోగా 18 కోట్ల రూపాయల వ్యయంతో కాందిశీక నగరంగా మార్చడానికి ఇండియా ప్రభుత్వం వాంఛిస్తున్నదట. సిమెంటు, ఉక్కు-పనిముట్లు మున్నగువని దొరకడం కష్టంగా వున్నందున పైన సూచించిన గడువులోగా ఈ పని సాధ్యంకాదని బొంబాయి ప్రభుత్వం తెలిపిందట.

ఈ ప్రణాళికకు అయ్యే 45 కోట్ల రూపాయలను ఇండియా ప్రభుత్వం, బొంబాయి ప్రభుత్వానికి అప్పుగా ఇస్తుందట.

ఈ ప్రణాళికకాక, ఆశ్రయ కేంద్రాల మరమ్మతుకోసం అయ్యే 45 లక్షల రూపాయల విషయం కూడా చర్చించబడ్డది.

నిరాశ్రయులకు బ్రతుకుతెరువు శిక్షణ

లక్నోలో పారిశ్రామిక శిబిరం

లక్నో, జనవరి 4

నిరాశ్రితుల బ్రతుకుతెరువుకోసం యు. పి. ప్రభుత్వం ఒక పారిశ్రామికసంస్థను నెలకొల్పడానికి నిశ్చయించిందని అధికారికంగా ప్రకటించబడ్డది. ఈ శిబిరంలో 16 మంది 16 సంవత్సరాల నిరాశ్రిత ముస్లిమేతర కాందిశీక స్త్రీలకు ఆశ్రయం ఇవ్వబడుతుంది. ఒక ప్రత్యేకసంఘం నిరాశ్రయులను ఈ శిబిరాలలో ప్రవేశపెడుతుంది.

ఈ శిబిరంలో శిక్షణపొందుతున్న సమయంలో నెలకు 15 రూపాయల భృతి ఇవ్వబడుతుంది. వైద్యసౌకర్యం మున్నగునవి ఉచితం.

కుట్టుపని, అల్లికపని, తేనెయంత్రాలపని, నవ్వు పరిశ్రమ, కాలికో ముద్రణం, రంగులు వేయడం, బొకలపని, వడకడం, నేయడం మున్నగునవి నేర్పుతారు.

చెన్నపురికి నీటి కరువు ఏర్పడవచ్చు

కమిషనర్ హెచ్చరిక

మద్రాసు, జనవరి 4—

రెడ్‌హిల్స్ లేక్ నీరును వచ్చే వర్షాకాలంవరకు చెన్నపురి పౌరులకే వినియోగించడానికిగల అవశ్యకతను నీటిని అతి పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకతను వివరిస్తూ మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు నీటి కొరతకు ఒక నివేదికను అందజేశారు.

ఈ యేడాది వర్షాభావం మూలంగా రిజర్వాయర్‌లలో నీరు చాలాతక్కువగా వున్నదనీ, అందుచేత నీటిసరఫరా చాలావరకు తగ్గించబడుతుందనీ ఇప్పుడు రోజుకు 2,20,00,000 గాలన్‌లు వాడుతుంటే నెలలో 1,60,00,000 గాలన్‌లకు ఆ తర్వాత 1,40,00,000 గాలన్‌లకు తగ్గించబడుతుందనీ కమిషనర్ సూచించారు.

ఇరిగేషన్ పనులకు రెడ్‌హిల్స్, చోళవరం, పూండి రిజర్వాయర్‌లనుంచి నీరు సరఫరా చేయవద్దని డిశెంబర్ 3 వ తేదీని ప్రభుత్వాన్ని అభ్యర్థించినామనీ ఇప్పటివరకు సమాధానం రాలేదనీ, డిశెంబర్ 27 వ తేదీనుంచి పబ్లిక్ వర్క్సుశాఖవారు రెడ్‌హిల్స్, చోళవరం రిజర్వాయర్‌లనుంచి మొదటి పంటకు నీరు వదులుతున్నట్లు తనకు సమాచారం చేరిందనీ, అందుచేత డిశెంబర్ 30 వ తేదీని ప్రభుత్వాన్ని "రిమైండ్" చేసినామనికూడా కమిషనర్ తన నివేదికలో పేర్కొన్నారు.

జనరల్ స్లిమ్‌కు ఫీల్డ్‌మార్షల్ హోదా

లండన్, జనవరి 3—

బ్రిటిష్ సైనికశాఖ ప్రధానోద్యోగి జనరల్ స్లిమ్‌కు బ్రిటిష్ ప్రభుత్వం ఫీల్డ్‌మార్షల్ హోదా ఇచ్చింది.

మద్రాసు, జనవరి 4—

మద్రాసు టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహణకు సంబంధించిన కౌన్సిల్ అధ్యక్షుడుగా సర్ సి. పి. రామస్వామి అయ్యర్ నియమించబడినారు. కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రి కోఆప్ట్ చేసుకోబడినారు.

మద్రాసు, జనవరి 4—

మద్రాసు ప్రభుత్వం స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావుగారు మీరాల నుంచి నేటి ఉదయం చెన్నపురి తిరిగి వచ్చారు.

ఒరిస్సా రాష్ట్రంలోని అల్యూమినం పరిశ్రమకు సర్వ సహాయం చేయడానికి ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించిందని కటక్ వార్త.

బర్మీస్ ప్రభుత్వం షరతులకు వైట్‌బాండ్ తిరస్కృతి

రహస్యోద్యమంగా వుండిపోవడానికే నిర్ణయం

రంగూన్, జనవరి 3 —
కమ్యూనిస్టు విప్లవకారులతో గత వేసవి కాలంలో చేతులు కలిపిన పీపుల్సు వలంటీర్ ఉద్యమం "వైట్ బాండ్" సభ్యులతో సమాధాన పడడానికై బర్మీస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు నెరవేరలేదు.

అఖిల బర్మా బౌద్ధసంఘం అధ్యక్షుడు సర్ యూ తిన్ నాయకత్వంలో అనధికారంగా వచ్చిన శాంతి రాయబారం సంఘంవారు సూచించిన షరతును, వైట్ బాండ్‌దళం తిరస్కరించి, రహస్యోద్యమంగా చర్యలు కొనసాగించడానికే ప్రభుత్వం నిశ్చయించిందని బర్మీస్ ప్రభుత్వం నేడు అధికారపూర్వకంగా ప్రకటించింది.

వలంటీరు దళంగాగాక, జీతం పుచ్చుకొనే సైనికులుగా పరిగణించాలనీ, ఆయుధాలను అప్పజెప్పకోవివ్వాలనీ వైట్‌బాండ్‌దళం పెట్టినషరతును బౌద్ధసంఘం ఆమోదించలేదు.

ఈ దళం నాయకుడు బో పో కున్ నేడు కనుపించడం లేదు.

పీపుల్సు వలంటీర్ ఉద్యమం కీర్తిశేషుడైన అంగ్‌సాన్ ఏర్పాటుచేసిన సైనికసంస్థ. ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలికి చెందింది.

గత ఫిబ్రవరిలో ఇది ఫాసిస్టు వ్యతిరేక ప్రజా మండలిలోనే ప్రత్యేకోద్యమంగా వుండిపోడానికి నిశ్చయించింది.

వేసవిలో చీలిక ఏర్పడింది. వైట్‌బాండ్ వలంటీర్లు, థాకిన్ నూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవం నడుపుతున్న వైట్‌ఫ్లాగ్ కమ్యూనిస్టులతో చేరగా ఎల్లోబాండ్ వలంటీర్ ఫాసిస్టు వ్యతిరేక ప్రజా మండలిలోనే వుండిపోవడానికి, ప్రభుత్వంపట్ల విశ్వాసం కలిగివుండడానికి నిశ్చయించుకొన్నారు.

బర్మాలోని విదేశ పౌరులకు రిజిస్ట్రేషన్

రంగూన్, జనవరి 2 —
బర్మాలోని విదేశీయులందరు 1948 వ సంవత్సరపు విదేశీయ నిబంధనలక్రింద, జనవరి 4 వ తేదీనుంచి 90 రోజుల లోపుగా తమ పేర్లను ప్రభుత్వంతో నమోదు చేయించుకోవాలని ఒక ఉత్తరువు చేసింది. ప్రతి విదేశీయునకు ఒక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది.

బర్మా స్వాతంత్ర్య వార్షిక దినోత్సవం

అట్లీ, బెవిన్‌ల శుభాకాంక్షలు

లండన్, జనవరి 2 —
బర్మాప్రథమ స్వాతంత్ర్యవార్షికోత్సవం సందర్భాన బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ బర్మా ప్రధానికి, బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ బర్మీస్ విదేశాంగమంత్రికి నేడు అభినందన సందేశాలను పంపినారు.

ప్రధాని థాకిన్ నూకు పంపిన సందేశంలో మిస్టర్ అట్లీ ఈ విధంగా అన్నాడు:

"బర్మా ప్రథమ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భాన మీకు, మీ సహచరులకుకూడా నా అభినందనలను అందిజేస్తున్నాను. భావికాలంలో బర్మాదేశం శాంతి సౌభాగ్యవిలసితమై వర్ధిల్లవలెనని కోరుతున్నాను."

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ బర్మీస్ విదేశాంగమంత్రి యుక్యామీన్‌కు పంపిన సందేశంలో ఈ విధంగా అన్నాడు:

బర్మా తొలి స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భాన మీకు, బర్మీస్ ప్రజలకు నా శుభాకాంక్షలను అందిజేస్తున్నాను. కొత్త సంవత్సరంలో బర్మా అభ్యుదయ పురోగమనాల నందగలదనే నేను ఆశిస్తున్నాను."

జపాన్ చెల్లించదగు యుద్ధనష్టపరిహారం

1948 లో కూడా నిర్ణయం కాలేదట

వాషింగ్టన్, జనవరి 2 —
దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికి నియమించబడిన పదకొండు రాజ్యాల సంఘం 1948 లో కూడా జపాన్ చెల్లించవలసిన యుద్ధ పరిహారాల సమస్యను పరిష్కరించలేకపోయింది.

తమ తొలిలక్ష్యమైన జపాన్ ఆయుధ విసర్జన సమస్యను చాలామట్టుకు సాధించామని ఈ సంఘ సభ్యులు అన్నారు.

ఆయుధాల ఉత్పత్తిని—పోలీసులకు కావలసినవి మినహా నిషేధించామని, ఉత్పత్తి హెచ్చుదల విషయంలో జపాన్ శక్తిసామర్థ్యాలను పరిశీలించామని, అయితే ఉత్పత్తి ప్రమాణాలను మాత్రం నిర్ణయించాలనీ వీరు అన్నారు.

వాణిజ్యం విషయంలో కొన్ని ప్రమాణాలను నిర్ణయించామని కూడా వీరు అన్నారు.

పోర్చుగల్ అధ్యక్ష పదవికి ఎన్నికలు

22 ఏళ్లకు పిమ్మట తొలిసారిగా కార్మోనాకు పోటీ

లిస్బన్, జనవరి 3 —
పోర్చుగల్ అధ్యక్షపదవికి గత 22 ఏళ్ళలోను ఇప్పుడు తొలిసారిగా పోటీ ఏర్పడింది. అభ్యర్థులు నేడే ప్రచారం ప్రారంభించారు. ఎన్నికలు ఫిబ్రవరి 13 వ తేదీని జరుగుతవి.

1926 నుంచీ అధ్యక్షుడుగావున్న 79 ఏళ్ళ ఆంటోనియో ఆస్కార్ డిఫ్రాంగోసో కార్మోనాతో 81 ఏళ్ళ జనరల్ లూయిస్ న్యూన్ డిమాటోస్ పోటీ చేస్తున్నారు.

పాలస్తీనా: ఈజిప్ట్ భూభాగంనుంచి యూదుసైన్యం తిరోగతి

అమెరికాకు బ్రిటన్ చేసిన సూచన ఫలితం

వాషింగ్టన్, జనవరి 3 —
తన యావత్తు పలుకుబడిని వినియోగించి, ఈజిప్టు, ఇజ్రాయల్ సైన్యాల దండయాత్రను వారించవలసిందని కోరుతూ బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాకు చేసిన సూచన నేడు కొంతవరకు ఫలించినట్లు కనిపించింది.

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ శుక్రవారంనాడు యునైటెడ్ స్టేట్స్ ఉప విదేశాంగ మంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్‌ను కలుసుకొని, ఈ విషయాన్ని తెలియజేశాడని, దాని వెంబడినే ఈజిప్టు భూభాగంలో ఎల్ ఆరిష్ సమీపాన చొరబడిన యూదు సైనిక దళం ఉపసంహరించబడిందని ఇక్కడి అధికారవర్గాలవారు వెల్లడించారు.

మొత్తంమీద మధ్యప్రాచ్యంలో ఏర్పడివున్న పరిస్థితి తమకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నదని బ్రిటిష్ ఉద్యోగులు అమెరికన్ ప్రభుత్వాధికారులకు నేడుకూడా తెలియజేశారు.

యుద్ధవిరమణ సంధికాలంలో అరబ్ రాజ్యాలు తటస్థంగా వుండిపోగా యూదులు మధ్య యూరపునుంచి, చెకోస్లోవేకియానుంచి విశేషంగా ఆయుధాలు సమకూర్చుకొన్నారని వీరు ఆరోపిస్తున్నారు.

ఇజ్రాయల్-ఈజిప్ట్ పరిస్థితిపై బ్రిటన్ చర్చ

లండన్, జనవరి 3 —
ఇజ్రాయల్, ఈజిప్షియన్ పరిస్థితినిగురించి బ్రిటిష్ మంత్రివర్గం వచ్చె సమావేశంలో చర్చించవచ్చు.

పాలస్తీనా విషయమై అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్‌తో తాను జరిపిన ఇంటర్వ్యూగురించి, బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్సు పంపిన నివేదికను బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ఇప్పుడు పరిశీలిస్తున్నది.

పాలస్తీనా ఈజిప్టు సరిహద్దు పరిస్థితి అగమ్యంగావున్నప్పటికీ, బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్, సర్ ఆలివర్ ఫ్రాంక్సుద్వారా ఏసందేశాన్ని పంపలేదని ఒక విదేశాంగ కార్యాలయప్రతినిధి అన్నాడు.

ఇజ్రాయల్ సేనలు ఈజిప్టు భూభాగంపై దండయాత్ర జరిపితే, ఆంగ్లో ఈజిప్షియన్ ఒడంబడిక ప్రకారం బ్రిటన్ చర్య తీసుకోవలసివుంటుందని అమెరికాను హెచ్చరించామని ఇంతకుముందు వచ్చినవార్త తెలుపుతూవుంది.

బ్రిటిష్ రాయబారి మిస్టర్ లోవెట్‌తో సంభాషించాడేగాని, ఏ సందేశం అందజేయలేదనికూడా బ్రిటిష్ విదేశాంగ కార్యాలయప్రతినిధి అన్నాడు.

ఈజిప్టు భూభాగంలో ప్రవేశించడానికి ఇజ్రాయల్ సేనలు ఏ కొత్త ప్రయత్నం చెయ్యలేదని ఇక్కడి రాజకీయపరిశీలకులు అన్నారు.

సూయజ్ మండలంలో బ్రిటిష్ సేనలు

సరిహద్దువాటి దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్‌లో ప్రవేశించడానికి బ్రిటిష్ కమాండ్ దళాలు, సూయజ్ కాలువ మండలంలో, సిద్ధంగా వున్నవనీ, రాయల్ విమానాలు యూదు సైనిక స్థావరాలపై పర్యాలోకన చర్యలు జరుపుతున్నవనీ యూదు పత్రిక "హారెట్జ్" నేడు ప్రకటించింది.

ఈజిప్టు సరిహద్దుకొవసినాయ్ ద్వీపకల్పాన్ని, ఇతర కీలక స్థానాలను బ్రిటిష్ సైనిక దళాలు ఆక్రమించుకోవడం అమెరికా నిర్ణయంపై ఆధారపడివుందని ఇతర యూదు పత్రికలు వ్రాసినవి.

"పాలస్తీనానుంచి కదలబోను"

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా ప్రకటన

అమ్మన్, జనవరి 4 —
పాలస్తీనాలోని సమరియా జిల్లాలో మూడు రోజులపాటు పర్యటనచేసిన సందర్భాన ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా నాబ్లుస్‌లో ఒక ప్రకటన చేస్తూ "పాలస్తీనాలో ఉండిపోవడానికే నేను నిశ్చయించుకొన్నాను" అన్నాడు.

"మా సైన్యాలు—ఇరాకీ, ట్రాన్స్‌జోర్డాన్ సైన్యాలు తమస్థావరాలను ఇంకా ఆక్రమించుకొనే వుంటాయి" అని అబ్దుల్లారాజు నాబ్లుస్‌లోని అరబ్ నాయకులతో నిష్కర్షగా అన్నాడు.

"సిరియన్ ఈజిప్షియన్ సైన్యాలు తమ తమ స్థానాలనుంచి వైదొలగడానికే కనక నిర్ణయిస్తే, వాటిని ఆక్రమించుకొనడానికి కూడా మా సేనలు సిద్ధంగా వున్నవి. అవి తమ దేశాలకు మరలిపోక తమ తమ స్థానాలలో వుండిపోగోరితే— మేము కూడా యథాప్రకారం ఇక్కడే వుండిపోతాము" అనికూడా అబ్దుల్లా రాజు అన్నాడు.

నెగెవ్ రంగంలో ఈజిప్షియనుల ఎదురుముట్టడి

టాంకు, విమానదళాల తోడ్పాటుతో

టెలవీవ్, జనవరి 3 —
దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ రంగంలో ఈజిప్షియన్ సైన్యాలు టాంకుదళాల సహాయంతో ఎదురుముట్టడి ప్రారంభించాయని. ఉభయపక్షాల సైన్యాలమధ్య భీషణసమరం జరుగుతున్నదని ఇక్కడి విదేశవర్గాలవారు నేడు అన్నారు.

ఉభయపక్షాలు విమానాలను ఉపయోగిస్తున్నవట.

ఇరాకీ సైన్యరంగంలో సక బందీపోటు ముఠాపై ఇజ్రాయల్ బలాలు జరిపిన ముట్టడిని గురించి మిత్రరాజ్యసమితి పరిశీలకులు దర్యాప్తు చేస్తున్నారని ఒక యూదు ప్రతినిధి నేడు అన్నాడు.

ఆ బందిపోటులను ఇరాకీ సైన్యాలు మద్దతు నివ్వలేదని కూడా ఇతడు అన్నాడు.

లక్షలకు లక్షలుగా ప్రభుత్వ ద్రవ్య దుర్వినియోగం

ఆడిట్ కార్యాలయం ఆరోపణల దర్యాప్తుకు ఫ్రెంచి ప్రభుత్వ నిర్ణయం

పారిస్, జనవరి 2 —
ప్రభుత్వ ధనం లక్షలకు లక్షలపౌనులు దుర్వినియోగం చెయ్యబడుతున్నదనీ, నిష్ప్రయోజకమైన కార్యాలకు ఖర్చు పెట్టబడుతున్నదనీ జరిగిన ఆరోపణలను గురించి దర్యాప్తుచెయ్యడానికి ఫ్రెంచి మంత్రివర్గం నేడిరాత్రి నిర్ణయించింది.

1946-47 వ సంవత్సరపు ప్రభుత్వ వ్యయం పై ఫ్రెంచి నేషనల్ ఆడిట్ కార్యాలయం పంపిన నివేదికలోనే ఈ ఆరోపణలు జరిగినవి.

ఈ ఆరోపణలను గురించి పూర్తిగా దర్యాప్తు చేసి తగు చర్య తీసుకోవలసినదని, ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ ప్రభుత్వానికి ఆదేశించడం ఫలితంగానే ఫ్రెంచి మంత్రివర్గం ఈ నిర్ణయం చేసింది.

మంత్రుల భవనాలలో కుర్చీలు, బల్లలు మొదలైనవాటిని సమకూర్చడానికే ప్రభుత్వ శాఖలు విపరీతంగా ధనవ్యయం చేసినవనీ, మంత్రుల క్రింది ఉద్యోగుల వసతి సౌకర్యాల కోసం కూడా ఎంతో డబ్బు వెచ్చించినవనీ, సైనిక శాఖ కోసం గుర్తులు మున్నగు ముఖ్యమైనవి కావాలని మంత్రులు పెద్ద పెద్ద మొత్తాలను తీసుకున్నారనీ, మంత్రులు దేనికోసమెతే సొమ్ము తీసుకున్నారని అన్నారో అవి సైనికావసరాలుగా కనిపించలేదనికూడా ఫ్రెంచి ఆడిట్ కార్యాలయం ఆరోపించింది.

రష్యాలోని జర్మన్ యుద్ధఖైదీలు

పాశ్చాత్యరాజ్యాల సందేశానికి రష్యనుల పెడసరి సమాధానం

మాస్కో, జనవరి 4 —
1947 ఏప్రిల్ మాసంలో అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగమంత్రులు చేసుకొన్న నిర్ణయానికి అనుగుణంగా తాము 1948 సంవత్సరాంతానికి జర్మన్ యుద్ధఖైదీలనందరను తిరిగి పంపివేశామనీ, ఆదేవిధంగా రష్యాకూడా పంపిందో లేదో తెలియజేయవలసిందనీ ఇక్కడి బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి రాయబారి కార్యాలయాలు నిన్నరాత్రి సోవియట్ ప్రభుత్వానికి ఒక సందేశాన్ని అందజేశాయి.

ఇది జరిగిన కొన్ని గంటలకే, రష్యన్ ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ, ఈ సందర్భంలో నాలుగు రాజ్యాలమధ్య ఏ ఒడంబడిక జరిగివుండలేదని, సోవియట్ ప్రభుత్వం ఈ సందేశాన్ని త్రోసివేస్తూ 1948 లో రష్యా తనప్లానుల ప్రకారం చాలమంది జర్మన్ యుద్ధఖైదీలను రష్యానుంచి పంపివేసిందని, మిగిలినవారిని ఈ సంవత్సరం పంపుతుందనీ అన్నది.

రష్యాలో అమెరికన్ రాయబారి

పదవినుంచి విరమిస్తాడట

వాషింగ్టన్, జనవరి 3 —
రష్యాలో అమెరికన్ రాయబారి వాల్టర్ బెడెల్ స్మిత్ తమ పదవినుంచి విరమించవలదినట్లు నేడు ప్రెసిడెంటు ట్రూమన్‌తో చెప్పాడు. అయితే, ఏటి నిర్ణయం జరగలేదని తెలుస్తున్నది.

ఆగ్రాలో జరిగిన అఖిలిండియా హోమోపతిక్ దశమ సమావేశంలో డాక్టర్ ఎస్. జె. ముఖర్జీ అధ్యక్షుడుగాను డాక్టర్ సీగల్, డాక్టర్ డి. ఎన్. ముఖర్జీలు కార్యదర్శులుగాను ఎన్నుకోబడ్డారు.

అంతర్యుద్ధ విరమణకు చైనా ప్రజాసీకం విజ్ఞప్తులు

కమ్యూనిస్టులు కలిసివస్తే తమ అభ్యంతరం లేదని నాన్‌కింగ్ ప్రభుత్వ ప్రధాని డాక్టర్ సన్‌ఫో ప్రకటన

నాన్‌కింగ్, జనవరి 3 —
అంతర్యుద్ధం త్వరలో సమాప్తి నొందాలంటూ చైనీస్ ప్రజలు చేస్తున్న ఆందోళన నేడు మిన్నుముట్టింది.

చైనాలో శాంతిస్థాపన ఇప్పుడు కమ్యూనిస్టులపైనే ఆధారపడివుందని చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో నేడు అన్నాడు.

చైనాలో అంతర్యుద్ధం జరుగుతున్నంతకాలం ధరల ఒడుదుడుకులు తప్పవనీ, రాజకీయ రంగంలోను, ఆర్థికరంగంలోనుకూడా చైనీస్ ప్రభుత్వం చేసినతప్పిదాలే కమ్యూనిస్టులకు ప్రోత్సాహ కారణమైనవనీ డాక్టర్ సన్‌ఫో అన్నాడు.

రాజీనామాపట్ల తన సంసిద్ధతను తెలుపుతూ జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ నూతన సంవత్సర సందేశంలో చేసిన విజ్ఞాపనకు కమ్యూనిస్టుల సమాధానం వినే కోర్కెతో నాన్‌కింగ్‌లోని ప్రభుత్వోద్యోగులు కమ్యూనిస్టు రేడియో వార్తలకై ఆత్రంతో నిరీక్షిస్తు వున్నారు.

కమ్యూనిస్టు నాయకులకు షాంగ్‌హై మునిసిపల్ కౌన్సిల్ పంపిన వినతిలో తొలిసారిగా "బందిపోట్లు" అని గత మూడేళ్ళనుంచీ వాడుతూ వచ్చిన మాటకు బదులు తొలిసారిగా "మిస్టర్" అని పేర్కొన్నది.

షాంగ్‌హై, టిన్‌సిన్, పీపింగ్‌లలోను, ఇతర ప్రధాన చైనీస్ నగరాలలోను గల ప్రజా ఉద్యమాలన్నీ కూడా యుద్ధం మాని, శాంతి రాయబారాలను ప్రారంభించవలసినదిగా కమ్యూనిస్టు ప్రభుత్వ నాయకులకు విజ్ఞాపన చేసినవి.

నాన్‌కింగ్ అధ్యాపకుల విజ్ఞాపన

నాన్‌కింగ్‌లోని చైనీస్ కళాశాలాధ్యాపకుల సంఘం నేడు కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావోటిసెంగ్‌కు విజ్ఞాపనచేస్తూ, యుద్ధము ప్రభుత్వ స్థాపనకు అవసరమైన రాజకీయ సమాలోచనలను ప్రారంభించగోరింది.

ఉభయపక్షాలను యుద్ధం విరమించి, మిత్రరాజ్యాల మధ్యవర్తిత్వాన్ని కోరమనీ, సైన్యాలను జాతీయం చెయ్యమనికూడా ఈ సంఘం ప్రతిపాదించింది.

రాజీకి కొందరు కమ్యూనిస్టుల సుముఖత్వం

కమ్యూనిస్టు రేడియో నూతనసంవత్సరం తొలిరోజున బ్రాడ్‌కాస్ట్ చేసిన ప్రకటనలో కమ్యూనిస్టు పార్టీలో ఒకపక్షం సంప్రతింపులద్వారా రాజీ పొందే పకొనడంపట్ల సుముఖత్వాన్ని వెలిబుచ్చిందని అన్నది.

హోపే-చహార్-షాన్సి సరిహద్దులోని కమ్యూనిస్టు ప్రభుత్వం అత్యవసర సైనిక సమీకరణకు ఉత్తరువు చేసిందని, కొత్త సైనికదళాలు పీపింగ్ పైపుగా నడుపబడుతున్నవని షాంగ్‌హైలో వినిపించిన ఒక కమ్యూనిస్టురేడియో వార్త తెలుపుతున్నది.

షాంగ్‌హైలో పైప్ రష్యన్ శరణార్థులు

చైనా యుద్ధం పరిస్థితుల షాంగ్‌హైలో బలపడుతున్న 8000 మంది శరణార్థులకు పునరావాసం కల్పించడానికి వీలుంటుందేమో తెలుసుకొనడానికి షాంగ్‌హై అంతర్జాతీయ శరణార్థిరక్షణాలయం ప్రత్యేక ప్రతినిధులు ఫిలిప్పైన్సుకు బయలుదేరి వెళ్లారు.

చైనా అంతర్యుద్ధం: టిన్‌సిన్ శివార్లలో సంఘర్షణలు

తంకూరేవుకు నలుదిక్కుల నుంచి ప్రమాదస్థితి

టిన్‌సిన్, జనవరి 2 —
ఉత్తర-చైనాలోని పరిశ్రమల కేంద్రం టిన్‌సిన్ శివార్లలో నిన్న రాత్రంతా ప్రభుత్వ కమ్యూనిస్టు సైన్యాల మధ్య సంఘర్షణలు జరిగినవి.

ముఖ్యంగా నగరం ఉత్తర శివార్లలో కమ్యూనిస్టుల సంచలనం అధికంగా వుంది.

టిన్‌సిన్‌కు దగ్గరనే వున్న తంకూరేవు ఇప్పటికీ ప్రభుత్వసేనల అధీనంలోనే వున్నప్పటికీ, కమ్యూనిస్టు బలాలు నలుదిక్కులనుంచి ప్రమాదాన్ని సంఘటిస్తున్నవని, టిన్‌సిన్ నగరంలోని చైనీస్ ప్రభుత్వ సైన్యప్రతినిధి అన్నాడు.

తంకూను ప్రభుత్వసైన్యాలు ఖాళీ చెయ్యదలచుకొన్నవనే వార్త నిజం కాదనికూడా ఇతడు అన్నాడు.

సేనానులతో పుటిసోయి చర్చలు

ఉత్తర చైనాలోని చైనీస్ ప్రభుత్వ సేనాని జనరల్ పుటిసోయి, ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేకు నూతన సంవత్సర సందేశ ప్రకటనకు పిమ్మట తన సేనానులతో ఇంకా రహస్య సమాలోచనలు జరుపుతున్నాడు.

ఏ విషయాన్ని గురించి ఈ చర్చలు జరుగు తున్నదీ తెలియడం లేదు.

టిసింగ్‌టావోలోని అమెరికన్ సైనికులు

ఉపసంహరణ వార్త నిజం కాదట

న్యూయార్క్, జనవరి 4 —
చైనీస్ ప్రభుత్వం కమ్యూనిస్టులతో రాజీ సమాలోచనలు జరపడానికి నిర్ణయించింది కనుక తూర్పు షాంటుంగ్‌రాష్ట్రంలోని టిసింగ్‌టావోవద్ద వున్న 3,000 మంది అమెరికన్ నౌకాదళ సైనికులు ఉపసంహరించబడుతున్నట్లు వ్యాపించిన వార్తలు నిజం కావని షాంగ్‌హైలోని అమెరికన్ అధికారవర్గాలను పేర్కొంటూ న్యూయార్క్ రేడియో నేడు ప్రకటించింది.

టిసింగ్‌టావోలోని షాంటుంగ్ విశ్వవిద్యాలయ భవనంలోని నౌకాదళ సైనికకార్యాలయ భవనం నుంచి కొన్ని దుకాణాల యజమానులు ఖాళీచేసి వెళ్ళిపోయారు. ఈ వదంతుల వ్యాప్తికి కారణమై వుండవచ్చునని ఈ ఉద్యోగులు అన్నారు.

టిసింగ్‌టావోలోని పరిణామాలను గురించి తమకు ఏ వార్త చేరలేదని వాషింగ్టన్‌లోని అమెరికన్ నౌకాశాఖ ఉద్యోగులు అన్నారు.

ఈ వర్తమానం తమకు ఆశ్చర్యం కలిగించిందనీ, నాన్‌కింగ్ ప్రభుత్వం కమ్యూనిస్టులతో రాజీ చర్చలు జరుపుతున్నదనే వార్తను బలపరచే దేదీ తమ కేదీ చేరలేదనీ అమెరికన్ విదేశాంగశాఖ ఉద్యోగులు అన్నారు.

"అయితే మాకు, లేదా మీకు"

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య కాశ్మీర్, జమ్మూల విభజన ప్రసక్తిలేదని సర్దార్ ఇబ్రహీం ప్రకటన

ప్లెబిసైట్ నిర్వహణ విషయమై వివిధాభిప్రాయాలు

లాహోర్, జనవరి 3 —
కాశ్మీర్ సంస్థానం విభజన ప్రసక్తి లేనేలేదని, సంస్థానం చెక్కుచెదరకుండా ఇటు పాకిస్థాన్‌కో, లేక అటు ఇండియాకో మొత్తంగా సంక్రమించగలదని నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ "ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వాధ్యక్షుడు సర్దార్ ఇబ్రహీంఖాన్ వెల్లడించాడు.

వచ్చేవారంలో కాశ్మీర్ కమిషన్ పాకిస్థానుకు తిరిగివచ్చి ప్లెబిసైట్ నిర్వహణాధికారిని నియమించవచ్చుననికూడా ఈసందర్భంలో ఇబ్రహీంఖాన్ అన్నాడు.

ప్లెబిసైట్ నిర్వహణశాఖ ఏర్పాటు చేయబడగానే, ఇండియన్ సైనిక దళాలలో చాలా భాగం, పాకిస్థాన్ సైనికదళాలు పూర్తిగాను ఉపసంహరించబడగలవని వివరించి ప్లెబిసైట్ విధానాన్ని గురించి ఇలా అన్నాడు.

"ప్లెబిసైట్ విధానం వివరాలు ఇంకా అంతిమంగా నిర్ణయించబడలేదు. కాని, కొత్త ఓటర్ల జాబితాలు తయారుచేయబడగలవు. శరణార్థులందరు స్వగృహాలకువచ్చి, వారికి పునరావాస సౌకర్యాలు కల్పించబడినపిమ్మట, సంస్థానవాసులు కానివారందరు సంస్థానంనుంచి వెళ్ళిపోయిన పిమ్మటమాత్రమే ప్లెబిసైట్ జరుగుతుంది.

"1941 నాటి జనాభా లెక్కలు ప్రాతిపదికగా ఒక వ్యక్తి సంస్థానవాసియైనది కానిది నిర్ణయించబడుతుంది. ప్రతి వ్యక్తికి ఓటింగ్ అధికారాన్ని నిర్ణయించడానికి ప్రాతిపదిక ఆ జనాభా లెక్కలే. కాశ్మీర్‌లో సంఘర్షణలు ప్రారంభం కావడానికి పూర్వమున్న పరిస్థితులు కల్పించవలసి వున్నది.

ప్లెబిసైట్ జరిగేలోగా తమతమ ప్రాంతాలలో శాంతి రక్షణాధికారం ఇండియా, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాలదేనని వివరిస్తూ, ప్లెబిసైట్‌లో వత్తిడికి, లంచగొండితనానికి, తదితర అవినీతికర కార్యాలకు అవకాశంలేకుండా చూడవలసిన బాధ్యత కాశ్మీర్ కమిషన్‌కు, ప్లెబిసైట్ నిర్వహణాధికారికి యివ్వబడిందని అన్నాడు.

నేదే సర్దార్ ఇబ్రహీంఖాన్ ఒకప్రకటనచేస్తూ ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాధ్యక్షుడుగా యుద్ధవిరమణకు తానుకూడా చాలా సంతసిస్తున్నాననీ, రాజకీయ లక్ష్యాల సాధనకు హింసాయుత సాధనాలపై ఆదినుంచీ ఆజాద్‌గా కాశ్మీర్‌కు లవలేశంగానైనా విశ్వాసంలేకపోవడమే దీనికి కారణమని అన్నాడు.

పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులు చర్చించినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ కమిషన్ మిలిటరీ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ మురే డిల్వాజ్, ఎరిక్ కాల్బన్, పాకిస్థాన్ ప్రభుత్వం దేశరక్షణశాఖ కార్యదర్శి లెఫ్టినెంట్ కర్నల్ ఇస్కందర్ మీర్జా, పాకిస్థాన్ సైనిక కార్యాలయానికి చెందిన యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ ఆర్. సి. మాతే మున్నగువారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వ లియాజన్ అధికారి మిస్టర్ యం. అయూబ్, జనరల్ డిల్వాజ్ కార్యదర్శి మిస్టర్ రిపర్ట్ బైరన్స్‌కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఢిల్లీనుంచి ఎరిక్ కాల్బన్ ఆదివారంసాయంత్రం లెఫ్టినెంట్ జనరల్ మురేస్ డిల్వాజ్ ఆదివారం ఉదయాన ఇక్కడికి వచ్చారు. వీరియువురు రేపు ఢిల్లీ వెళ్ళవచ్చు.

ఇండియా సేనలను ప్రతిఘటించిన శత్రుసేనల సంఖ్య

న్యూఢిల్లీ, జనవరి 3 —
జమ్మూ, కాశ్మీర్‌లలో వెయ్యిమైళ్ళ యుద్ధరంగంలో ఇండియన్ సేనలను ప్రతిఘటించిన పాకిస్థాన్ సైనికులు, కొండజాతులవారు, ఆజాద్ కాశ్మీర్ సైనికులు మొత్తం లక్షమంది దాకా వున్నారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈలక్షమంది లోను పాకిస్థాన్‌కు చెందిన త్రివిధ సైనికదళాలు వున్నవని, సాయుధులైన పర్వత జాతులవారు 15 వేలమంది, ఆజాద్ కాశ్మీర్ సైనికులు 50 వేలమంది వున్నారని తెలుస్తున్నది.

విదేశ పత్రికల జోహార్లు

కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలకు జోహార్లు సమర్పిస్తూ విదేశ పత్రికలు అనేక సంపాదకీయాలు వ్రాసినవి.

"డెయిలీ టెలిగ్రాఫ్", "న్యూస్ క్రానికల్" 'మాంచెస్టర్ గార్డియన్", "న్యూయార్క్ హెరాల్డ్", మున్నగు పత్రికలన్నీ ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు యుద్ధ విరమణకు సమ్మతించి కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం ప్రపంచ శాంతికి, ముఖ్యంగా ఆగ్నేయ ఆసియాశాంతికి శుభసూచకమని పేర్కొంటూ ఇందుమూలంగా ఆసియా ఖండానికి నాయకత్వం వహించగల అధికారం ఇండియాకే కలదని రుజువైనదని పేర్కొంటినవి.

కాశ్మీర్ లోయ

ఇండియా, పాకిస్థాన్‌లకు ముఖ్యమైన పోటీకేంద్రం

ప్లెబిసైట్‌కు వివిధమార్గాలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 3 —
కాశ్మీర్‌లో యుద్ధవిరమణగురించి ఇండో-పాకిస్థాన్‌లమధ్య జరిగిన సంధిని ప్లెబిసైట్ సూచనను వివరిస్తూ భద్రతాసంఘానికి కాశ్మీర్ కమిషన్ తీర్మానాన్ని రేపో మాపో అందజేయవచ్చు.

ఇకనుంచి ప్లెబిసైట్ పూర్తిఅయ్యేవరకు ప్రస్తుతం ఆజాద్-కాశ్మీర్ ఆక్షేపణకింద వున్న ప్రాంతం దాని అజమాయిషీ కిందనే వుండవచ్చు. మిగతా ప్రాంతం షేక్ అబ్దుల్లా మంత్రివర్గం అజమాయిషీకింద వుంటుంది. ప్లెబిసైట్ అనగా కేవలం తలకాయలు లెక్కపెట్టుకోవడమే అయితే అప్పుడు జిల్లాలవారీగా ప్లెబిసైట్ జరగవలసివుంటుంది. లేక ఓటింగ్ తీసుకోవడమే అయితే ఓటర్ల జాబితాలను తయారుచేయడమే చాలాకాలం పడుతుంది కనుక ప్లెబిసైట్ పూర్తికావడానికి చాలాకాలం పట్టవచ్చు. అందుచేత మరొక విధానాన్ని దేన్నిఅయినా ఆలోచించవలసి వుంటుంది. ఏమైనప్పటికీ పాకిస్థాన్ సేనలు ఉపసంహరించబడిన తరువాతగాని ప్లెబిసైట్ విధానాన్ని గురించి సమాలోచనలు ప్రారంభంకావు.

మీర్పూర్, పూంఛ్ జిల్లాలు ఆజాద్-కాశ్మీర్ ప్రభుత్వం అధికారంకింద, మిగతా ప్రాంతమంతా షేక్ అబ్దుల్లా మంత్రివర్గం పాలనకింద వుండగలవు కనుక కొన్ని ప్రాంతాల జనసంఖ్యను బట్టి ఆ ప్రాంతాల అభిప్రాయం తేలడమే మంచి. వివాదగ్రస్తంగావున్న ప్రాంతాలలోనే ప్లెబిసైట్ జరపడం సముచితమని, అనగా పాకిస్థాన్ అమితాశతో కోరుతున్న కాశ్మీర్ లోయలో మాత్రం ప్లెబిసైట్ జరపడం సముచితమని కొందరు అంటున్నారు.

కాశ్మీర్ ప్రజానీకం రాజ్యాంగ పరిషత్తు సభ్యులను ఎన్నుకొనగా, ఆ పరిషత్తు సంస్థాన భవిష్యత్తును నిర్ణయించడం సంభవించగలదని లండన్‌లో బ్రిటిష్ పత్రికా విలేఖరుల సమావేశంలో పండిట్ నెహ్రూ చేసిన సూచన అత్యంత సముచితంగా కానవస్తున్నది.

అయితే, రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు పూర్తికావడానికైనా కొంతవ్యవధి అవసరం.

కాగా, ఎటుచూసినా ప్లెబిసైట్ పూర్తికావడానికి చాలాకాలం పట్టడం ఖాయం. అందుచేత అంతిమ పరిష్కారం జరిగేలోపు వేయికళ్ళతో కనిపెట్టి కాని ఇండియా మెలగాలి.

కాశ్మీర్‌లో ఉభయపక్షాల సేనలు

మరికొంత వెనుకకు మరలించే విషయమై సంప్రతింపులు

కరాచి, జనవరి 3 —
జమ్మూ, కాశ్మీర్‌లలో యుద్ధవిరమణానంతరం, కాశ్మీర్ యుద్ధరంగాలలో ఉభయపక్షాల సైనికదళాలను మరికొంత వెనుకకు మరలించే విషయమైనేడు కాశ్మీర్‌కమిషన్ ప్రముఖులతో

జార్జిరాజు స్వస్థత

పాదంలోకి రక్తప్రసారం క్రమంగా జరుగుతున్నది

లండన్, జనవరి 3 —
జార్జిరాజు తన అస్వస్థతనుంచి ఏ చిక్కు లేకుండా స్వస్థత పొందుతున్నాడనీ, కుడికాలు పాదంలోకి రక్తప్రసారం క్రమక్రమంగా జరుగుతున్నదనీ బకింగ్‌హామ్ భవనం వైద్యుల ప్రకటన తెల్పుతున్నది. జార్జిరాజు మొత్తంమీద సంతృప్తికరంగా ఆరోగ్యం పొందాడనికూడా దానిలో పేర్కొనబడ్డది.

బాలభటులకు పండిట్ నెహ్రూ హితవు

క్రమశిక్షణ అలవరచుకోమని

మద్రాసు, జనవరి 4 —
"మీరు పెద్దవారైనకొద్దీ దేశాభ్యుదయానికి నిర్వర్తించవలసిన కార్యకలాపాలు ఎన్నో వుంటాయి. ఇప్పుడే మీరు క్రమశిక్షణను అలవరచు కొన్నట్లయితే మీ రా ఘనకార్యాలను సులభంగా సాధించగలుగుతారు" అని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చెన్నపురి బాలభటులకు ఒక సందేశం పంపారు. తూర్పుమద్రాసు బాలభట సంఘంవారు గిండీలో 1948 డిసెంబర్ 30 వ తేదీనుంచి 1949 జనవరి 2 రెండవ తేదీవరకు నిర్వహించిన "స్కౌట్ క్యాంప్" సందర్భంలో పండిట్ నెహ్రూ ఈ సందేశాన్ని పంపారు.

ఆ సందేశంలో ఆయన ఇంకా యిలా అన్నారు:

"నేను ఎన్నడూ బాలభటునిగా చేరలేదు. చిన్నతనంలోనే పొందవలసిన బాలభట శిక్షణ నాకు లభించలేదు. ఈ శిక్షణ పొందడంలో మీరు నిజంగా అదృష్టవంతులు. పెద్దవారైనకొద్దీ దేశాభ్యుదయానికి మీరు నిర్వర్తించవలసిన కార్యకలాపాలు ఎన్నో వుంటాయి. ఇప్పుడే మీరు క్రమశిక్షణను అలవరచుకొంటే మీ రా ఘన కార్యాలను సులభంగా నిర్వర్తించగలుగుతారు. భవిష్యత్తులో మహత్తర కార్యాలను నిర్వర్తించడానికి ఇప్పుడే సుశిక్షణ పొందుతున్నందుకు మిమ్ములను అభినందిస్తున్నాను.

మనదేశంలో బాలబాలికలకు సమానావకాశాలు లభించాలనే మా ఆశయం—జైహింద్."

గుజరాత్‌లోని క్షామపీడితుల సహాయార్థం సర్ దొరాబ్జీ టాటా ట్రస్టువారు రు 35 000/ సర్ రతన్ టాటాట్రస్టువారు రు 15 000/ విరాళాలుగా ఇచ్చినట్లు బొంబాయి వార్త.

1 వ పేజీ తరువాయి

హిందూమహాసభ

"ఈ తీర్మానాన్ని విమర్శించడానికి హిందూ మహాసభను ఖండిస్తున్న వారందరు హర్షించవలసిందికదా! వారు చేస్తున్న విమర్శలను చూస్తే, వారి అభిప్రాయం ప్రకారమే ఇది ప్రజాస్వామికమైన విధానం కాదా కాని, విచిత్రమేమంటే తన ప్రాబల్యాన్ని సమీకరించుకొని, తన శక్తిసామర్థ్యములను ఎక్కువ చేసుకొనడానికి హిందూమహాసభ వేస్తున్నఎత్తు అని విమర్శకులు అంటున్నారు."

రాష్ట్రీయ స్వయం సేవక సంఘంపట్ల మహాసభ వైఖరిని వివరిస్తూ భోపట్కార్ ఇలా అన్నాడు.

"మహాసభకు ఆర్. యస్. యస్.కు ఎంతమాత్రం సంబంధం లేదు పూర్తిగా స్వతంత్రమైన ప్రత్యేకసంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం. బ్రిటిష్ ప్రభుత్వం అతి దారుణంగా పరిపాలన సాగించిన రోజులలో కూడా ఆర్. యస్. యస్ ను రహస్యసంఘమని, ప్రయివేట్ సైన్యమని, లేదా విధ్వంసక కార్యాలకు ఒడిగట్టుతున్న విప్లవకారుల సంస్థయని ఆర్. యస్. యస్. ను ఒక్కరుకూడా ఆరోపించలేదు. మరి అట్టి సంస్థను ఇప్పుడు నిషేధించడమంటే, దాని సభ్యుల వాక్స్వాతంత్ర్యాలను హరించడంకాదా?"

హిందువులను సంఘటిత పరచడంలో ఆర్. యస్. యస్. చేసిన కృషి అనన్యసామాన్యమైనది కనుక ఇప్పుడు దాన్ని అన్యాయంగా ప్రభుత్వం హింసిస్తున్నది కనుక దానిపట్ల హిందూమహాసభ సానుభూతి ప్రదర్శించిందని భోపట్కార్ అన్నాడు.

భారతీయు లందరికి వుండగల ప్రాథమిక హక్కులు పూర్తిగా మైనారిటీ వర్గాలకు కూడా వుంటవని. సంఖ్యలో తక్కువైనంత మాత్రం చేతనే మైనారిటీకి నష్టం వాటిల్లి నప్పటికి మైనారిటీకి అధిక సౌకర్యాలు చేకూర్చడానికి, మైనారిటీలపట్ల ప్రత్యేక సానుభూతి ప్రదర్శించడానికి తాను సమ్మతించనని కూడా మరొక ప్రశ్నకు భోపట్కార్ సమాధాన మిచ్చాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ నూతన ఆర్థిక విధానాల వివరణ

వాషింగ్టన్, జనవరి 2—

అమెరికా కాంగ్రెస్ 81 వ సమావేశం రేపు ప్రారంభమౌతుంది. డెమోక్రాటిక్‌పార్టీకి మెజారిటీగల ఈ కాంగ్రెస్ సమావేశంలో నిర్ణయమయే విధానాల ప్రభావం ప్రపంచంలో అన్ని ప్రాంతాల ప్రజల జీవితాలపైన కూడా ఏదో ఒక రూపంలో తప్పక కానరాగలదు. సమావేశం ఆరు మాసాల పాటు కొనసాగుతుంది.

ఇటీవలి నవంబర్ ఎన్నికలలో అమెరికా ప్రతినిధుల సభలోను, సెనేట్‌లోనుకూడా డెమోక్రాటిక్ పార్టీకే మెజారిటీ లభించింది. అను కొన్న ప్రకారం కార్యక్రమం సవ్యంగాకొనసాగే పక్షంలో ఈ కాంగ్రెస్‌లో రూజ్‌వెల్ట్ ఆర్థిక విధానం ("న్యూడీల్") కంటెకూడా విశాల దృక్పథంకూడిన దేశీయ విధాన శాసనాలు రూపొందించబడగలవని ఆశిస్తున్నారు.

ఈ నూతన విధానాల ఫలితంగా అమెరికా అవలంబిస్తూ వచ్చిన, ఇక్కడ ప్రపంచంతో ఎట్టి సంబంధం పెట్టుకొనకుండా ఏకాకిగా జీవించాలనే "ఎవరికి వారే యమునాతీరే" విధానానికి మరింతగా వ్యక్తి జరగగలదు. దీనితోడు ఉత్తర అట్లాంటిక్ తీరరాజ్యాల మిత్రత్వ సంధిపై సంతకాలు జరగడం కూడా పూర్తి అయిందంటే అమెరికా పశ్చిమ యూరోపియన్ రాజ్యాల రక్షణసమస్యల విషయంలో వాటికి చేరువ. వాదోడుగావుంటూ ఒక సన్నిహిత అనుబంధాన్ని ఏర్పరచుకుంటుంది.

అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రెసిడెంట్ ట్రూమన్ వచ్చే బుధవారంనాడు ఇచ్చే సందేశంలో తన ప్రభుత్వం అవలంబించదల్చుకున్న సర్వతోముఖాభివృద్ధి విధానాన్ని వివరిస్తారు.

నేడు, రేపు కొత్త కాంగ్రెస్ సమావేశానికి విపులమైన ఏర్పాటులుచేయడంతో సరిపోతుంది.

ఈసారి అమెరికా ప్రతినిధులసభలో డెమోక్రాటిక్‌పార్టీ సభ్యులు 262 మంది, రిపబ్లికన్‌లు 171 మంది వున్నారు. దీనికి పూర్వం పనిచేసిన ప్రతినిధుల సభలో రిపబ్లికన్‌లు 248 మంది, డెమోక్రాటిక్‌పార్టీ సభ్యులు 185 మంది వుండేవారు.

అలాగే ఈసారి సెనేట్‌లోకూడా డెమోక్రాటిక్‌పార్టీకే పెద్దమెజారిటీ కలదు. దీనిలో డెమోక్రాటిక్‌పార్టీ సభ్యులు 54 మంది, రిపబ్లికన్‌లు 42 మంది వున్నారు.

రేపు ప్రారంభమయే కాంగ్రెస్ సమావేశంలో ఈక్రింది విదేశాంగ విధానసమస్యలపై ముఖ్యంగా చర్చ జరుగుతుంది:

(1) ఉత్తర అట్లాంటిక్ తీరరాజ్యాల మిత్రత్వసంధి: దీనిపై చర్చ జరగడానికి ఇంకా కొద్ది వారాలు పట్టవచ్చును. చర్చ జరిగిన పిమ్మట ఈ సంధిని ధ్రువపరచడానికి సెనేట్‌లో మూడింట రెండు వంతులమంది సభ్యుల ఆమోదం లభించవలసి వున్నది.

(2) విదేశాలకు సైనిక సహాయం. ఈ సంధిపై సంతకాలు జరిగిన పిమ్మట దీనిలో సభ్యరాజ్యాలకు సైనిక సహాయం అందజేయవలసి వుంటుంది. అవసరమైన దేశాల కన్నిటికి సైనిక సహాయం అందజేయడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే నిమిత్తం ఒక సమగ్రమైన బిల్లు ప్రతిపాదింప బడుతుంది.

ఈ బిల్లులోనే గ్రీసు, టర్కీలకు, చైనా, కొరియాలకు మున్నగు ప్రాంతాలకు అందజేయవలసిన సైనిక సహాయాన్నిగురించివివరంగా పేర్కొనబడుతుంది.

(3) మార్షల్ ప్రణాళికను ఇతోధికంగా విని యోగించడం.

వాణిజ్యవిధానం

(4) మార్చి 31 తో రద్దుకానున్న వాణిజ్యపు ఒడంబడికలచట్టం అమలులో వుండేకాలపరిమితిని పొడిగింపజేయడం.

దేశీయ విధానాలకు సంబంధించిన ముఖ్య సమస్యలు ఇవి:

(1) బడ్జెట్‌ను రూపొందించడం. దానిలో దేశాభివృద్ధి ప్రణాళికలు, విదేశాలకు ఆర్థిక సహాయం, విపరీతంగా పెరిగిపోతున్న శాంతి కాలపు సైనికశాఖ వ్యయం, మున్నగు గడ్డు సమస్యలు ఇమిడివున్నవి.

(2) ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన.

(3) సాంఘిక అభ్యుదయకర ప్రణాళికలు. గృహవసతి విద్యారోగ్యాది అభివృద్ధి కార్యక్రమాలు వీటిక్రిందికి వస్తాయి.

(4) పౌరస్వేచ్ఛ సంరక్షణ—నీగ్రోలు, మున్నగు మైనారిటీ వర్గాలపట్ల వివక్షతా విధాన నిర్మూలన కృషి.

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదింపగల కార్యక్రమాల జయాపజయాలు డెమోక్రాటిక్ పార్టీ సమైక్యతపై ఆధారపడి వుండగలవనడానికి ఎట్టి సందేహంలేదు.

అయితే, రిపబ్లికన్ పార్టీ నాయకులమధ్యకూడా వివిధవిధానాల విషయంలో అభిప్రాయభేదాలు లేకపోలేదు.

శ్రీ అవినాశలింగం చెట్టియార్

కలకత్తా, జనవరి 3—

మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్ అలహాబాద్ వెళుతున్న సందర్భంలో కలకత్తా సందర్శించారు. జనవరి ఏడవ, ఎనిమిదవ తేదీలలో అలహాబాద్‌లో జరిగే కేంద్ర విద్యావిషయక సలహా సంఘ సమావేశానికి హాజరౌతారు. అక్కడనుంచి ఢిల్లీకి పయనమౌతారు.

జనవరి 10 వ తేదీని ఢిల్లీనుంచి చెన్నపురికి బయలుదేరుతారు.

కురుకుందలో అగ్నిప్రమాదం

కురుకుంద, జనవరి 1—

ఆత్మకూరు ఫిర్కా కురుకుంద గ్రామములో డిశెంబరు 29 వ తేదీ ఉదయం సుమారు 10 గంటలకు నీదకూలీల 15 ఇండ్లు పరశురామప్రీతియైనవి. ధాన్యము, డబ్బు తదితరములగు వస్తువులు సుమారు 10 వేలరూపాయల నష్టం సంభవించింది.

ఇండియన్ యూనియన్ ఎన్నికల తేదీ నిర్ణయం

సాధక బాధకాల వివరణ

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 3—

1950 జనవరినాటికైనా నూతన రాజ్యాంగం ప్రకారం ఇండియన్ యూనియన్ ఎన్నికలు జరగాలని రాజ్యాంగ పరిషత్తు తీర్మానం ద్వారా నిర్ణయించాలని ఇటీవల కొన్ని ప్రముఖ వర్గాలవారు ప్రయత్నిస్తున్నారు.

అయితే ఎన్నికలతేదీని కచ్చితంగా రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించడం వలన దానిని ఆచరణలో పెట్టడానికి వున్న ఈ అడ్డంకులను గురించి కూడా ఆలోచించడం జరుగుతున్నది. (1) 1949 ఆగస్టుకు పూర్వమే నూతన రాజ్యాంగ నిర్మాణం పూర్తి కాగల అవకాశాలు లేవు. (2) నియోజక నియోజకాధికారంతో ఓటర్ల పట్టికలు తయారు చేయడానికి (కనీసం 15 లేక 16 కోట్ల ఓటర్లు అయినా వుంటారని అంచనా) దాదాపు ఆరు లేక ఎనిమిది నెలలు పట్టవచ్చు. (3) మైనారిటీలకు కొన్ని స్థానాలు ప్రత్యేకించవలసి వున్నది గనక, తూర్పు వంజాబు, పశ్చిమ బెంగాలు జనాభా లెక్కలు తిరిగి పూర్తిగా తయారుచేయవలసివుంది. కారణం ఏమంటే విభజన తరువాత ఈ రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల విస్తృతిలో చాలా మార్పులు జరిగినవి. (4) అధికారులు తయారుచేసిన ఓటర్ల లిస్టులను ముద్రించడానికి కొన్ని నెలలు పడుతుంది. (5) పైగా ఇంతమంది ఓటర్లు ఓటు చేయడానికి వీలుగా పోలింగు బూతుల నిర్ణయం, పోలింగు ఆఫీసరుల నియామకం కూడా సులభంకాదు. అతి త్వరగా తెమిలే పనికాదు.

ఇన్ని అవరోధాలు వున్నవి గనక నూతన రాజ్యాంగంప్రకారం ఫలానాతేదీన ఎన్నికలు జరగాలని రాజ్యాంగపరిషత్తు నిర్ణయించకూడదని, సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరపడానికి ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం సముచితమని అనుకుంటున్నారు.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యలు

నేషనలిస్టు ప్రభుత్వ వైఖరిపై శ్రీ మణిలాల్‌గాంధి నిశితవిమర్శ

న్యూఢిల్లీ, జనవరి 2—

"దక్షిణాఫ్రికాలో నేషనలిస్టు ప్రభుత్వం ఏర్పడిన దగ్గరనుండి పరిస్థితి మిక్కిలి విషమించింది. "మాలవల్లి" చట్టం అతిదారుణంగా అమలు జరపబడుతున్నది. ప్రభుత్వంవారు అవలంబిస్తున్న ప్రస్తుత వైఖరి మార్పుచెందే సూచనలేవీ కనిపించడంలేదు. పైగా, భారతీయ సమస్యను పరిష్కరించాలంటే, దానికి భారతీయులను వారి స్వదేశానికి పంపివేయడం ఒక్కటే మార్గమని దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిష్కర్షగా ప్రకటించివున్నది" అని శ్రీ మణిలాల్‌గాంధి ("ఇండియన్ ఒపీనియన్" ఎడిటర్, దక్షిణాఫ్రికా) నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలిపినారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"దక్షిణాఫ్రికా భారతీయులలో నూటికి 80 వంతుల మందికి దక్షిణాఫ్రికాయే మాతృభూమి కనుక ఈ పరిస్థితిలో వారిని ఇండియాకు పంపివేయడం ఏ విధంగా ఆచరణ సాధ్యం కాగలదో చెప్పలేను. కాని, దక్షిణాఫ్రికా ప్రభుత్వం వారు అన్ని శాసనాలను ప్రయోగించి, నేరం చేసిన దక్షిణాఫ్రికా భారతీయులనందరినీ ఇండియాకు పంపివేయడానికి యత్నిస్తున్నారు యూరోపియన్లు భారతీయులకన్న ఘోర నేరాలు చేసినా, వారు సమస్త హక్కులు అనుభవిస్తూ స్వేచ్ఛగా జీవిస్తున్నారు. అంతేకాక దక్షిణాఫ్రికా భారతీయులు అక్కడ ఆత్మగౌరవంతో జీవించడానికి వీలులేని పరిస్థితులను ప్రభుత్వంవారు కల్పిస్తున్నారు."

"మాలవల్లి" చట్టంపట్ల అసమ్మతి సూచకంగా నేటాల్, ట్రాన్స్‌వాల్ భారతీయకాంగ్రెస్ ప్రారంభించిన సత్యాగ్రహోద్యమం తాత్కాలికంగా విరమింపజేయబడినదని శ్రీ మణిలాల్ గాంధి సూచించారు.

శ్రీ మణిలాల్ గాంధి జయపూర్ కాంగ్రెస్ సమావేశానికి హాజరుకాదలచినారు. కాని, ఓడ ప్రయాణం ఆలస్యమైనందున సకాలానికి ఆయన ఇండియా చేరుకోలేకపోయారు. ఆయన గాంధి మహాత్ముని సంవత్సరీకాల సందర్భంలో వార్ధాసానికి ఇక్కడికి వచ్చివున్నారు.

పాకిస్తానీలకు పర్మిట్లు నిరాకరణ

మద్రాసు, జనవరి 3—

ఇండియాలో శాశ్వత నివాసం ఏర్పరచుకోడానికి అనుమతివ్వవలసిందిగా మిస్టర్ కె. ఏ. యూసఫ్, మిస్టర్ ఎస్. ఎమ్. తాహిర్ చేసుకొన్న అభ్యర్థనలను ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

వీ రుభయులు టెంపరరీ పర్మిట్లపై పాకిస్తాన్ నుంచి ఇండియా వచ్చారు. ఈ పర్మిట్లను పర్మినెంట్ పర్మిట్లుగా మార్చవలసిందని వారు అర్థించారు. పర్మిట్ రో సూచింపబడిన గడువులోపల పాకిస్తాన్ చేరుకుని అక్కడి ఇండియా హైకమీషనర్ ద్వారా పర్మనెంట్ పర్మిట్లకోసం దరఖాస్తు పెట్టుకోవలసిందని ప్రభుత్వంవారు సలహా యిచ్చారు.

తృణధాన్యాల అమ్మకం

మద్రాసు, జనవరి 3—

తృణధాన్యాలలో బ్లాక్ మార్కెటింగ్ వ్యాపారం అరికట్టడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది. ఇదివరలో లైసెన్సులేకుండా వర్తకులు 20 మణుగులవరకు అమ్మవచ్చు. ఇక మీదట 10 మణుగులకు మించి లైసెన్సులేకుండా తృణధాన్యాలను అమ్మరాదని ప్రభుత్వం నేడు ఉత్తరువు జారీచేసింది.

వింధ్యప్రదేశ్‌లో హిందీ కోర్టుభాషగా వుండాలని వింధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందని రీవా వార్త.

యూనియన్ పార్లమెంట్‌కు ఎన్నికల పద్ధతిని గురించి రాజ్యాంగ పరిషత్తు చర్చ

న్యూ ఢిల్లీ, జనవరి 4—

ప్రజాప్రతినిధుల శాసనసభ నిర్మాణం గురించిన సూత్రంపై నేడు రాజ్యాంగపరిషత్తు సభ్యులు చర్చ సాగించారు.

నేడు సభాప్రారంభంలో ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ ఇలా ఒక ప్రకటన చేశాడు: "నిన్నటి దినం ఆర్. ఎస్. ఎస్. సభ్యులు కొందరు గలభాచేయడం నిమిత్తం రాజ్యాంగ పరిషత్తులో ప్రవేశించడానికి యత్నించారు. అదృష్టవశాత్తు వారిని నివారించగలిగినాము. అందువలన సభ్యులు, వారికి బాగా పరిచయంగల మిత్రులకు మాత్రమే "విజిటర్ల ప్యాసులు" ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను"

తరవాత పభవారు శాసనసభలకు సంబంధించిన సూత్రంలో 6 వ క్లాజ్‌ను గురించి చర్చ ప్రారంభించారు. ఈ క్లాజు ప్రకారం యూనియన్‌లోని వివిధ ప్రాంతాలలోని ప్రజల తరఫున 500 మందికి మించని ప్రతినిధులతో ప్రజాప్రతినిధి శాసనసభ ఏర్పడాలి. వీరిని ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోవాలి. పైగా మైనారిటీలకు స్థానాల కేటాయింపువుండాలి.

మిస్టర్ సయ్యద్ కరీముద్దీన్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ ఇలా అన్నాడు: "మైనారిటీలకు స్థానాల ప్రత్యేకింపు ఏర్పాటును తీసివేయాలి. బహు సభ్య నియోజకవర్గాలు గలిగినట్టి, జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్యం వుండే పద్ధతిని, ప్రతినిధులను కుమ్యులేటివ్ వోటు ద్వారా ఎన్నుకోవాలి. ప్రస్తుతపు ఎన్నికల విధానంలో అనేక లోపాలున్నాయి. జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్య మున్నచో, ఇదివరకు ప్రాతినిధ్యం లేనట్టి అనేక వేలమంది ప్రజలకు ప్రభుత్వంపై తమ పలుకుబడిని ప్రయోగించడానికి అవకాశం కలుగుతుంది. కులతత్వాలను నిర్మూలించాలని అందరూ అంటున్నారు. హిందూ రాజ్య స్థాపనకు యత్నాలు జరుగుతున్నవని కొందరు సందేహిస్తున్నారు. ఈ పరిస్థితికి చాలా జాగ్రత్తగా మెలగి, మతంతో సంబంధంలేని ప్రాతిపదికపై ప్రభుత్వ వ్యవస్థాపనకు మనం కృషి చేయాలి. కుల తత్వాలను అంతమొందిస్తూ, మైనారిటీలకు శాసనసభలలో ప్రాతినిధ్యం లభించే మార్గాలను మనం అన్వేషించాలి. జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్యం ఇచ్చే పక్షంలోనే మైనారిటీలకు స్థానాల ప్రత్యేకింపు ఏర్పాటు రద్దు అవాలని సూచిస్తున్నాను."

ప్రొఫెసర్ కె. టి. షా మూడు మార్పులతో ఈ క్లాజుకు ఒక సవరణను ప్రవేశపెడుతూ ఇలా అన్నాడు:

(1) శాసన సభలో వుండవలసిన గరిష్ఠ సంఖ్య రాజ్యాంగ విధానంలో నిర్ణయం కాకుండా చేయాలి. (2) ప్రజలలో ప్రతి 50,000 మందికి ఒక ప్రతినిధి శాసనసభలో వుండాలి. వయోజనులకు వోటింగు హక్కులుండే ప్రాతిపదికపై అట్టి ప్రతినిధిని ఎన్నుకోవాలి. (3) సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటుతో జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్యం ఇచ్చేపద్ధతి వుండాలి."

మిస్టర్ నజీముద్దీన్ ఒక సవరణను ప్రవేశపెడుతూ, ప్రతినియోజకవర్గంనుంచి ఎన్నుకోవలసిన సభ్యుల సంఖ్యను నిర్ణయించడంలో పూర్వపు జనాభా లెక్కలను ఆధారంగా చేసుకోకూడదనీ, ఇటీవలి జనాభా లెక్కలనే ఆధారంగా చేసుకోవాలని సూచించారు.

మిస్టర్ మహబూబ్ ఆలీబేగ్ ఒక సవరణను తెలుపుతూ, స్టేట్ కౌన్సిల్ విషయంలో వలెనే ప్రజా ప్రతినిధుల శాసన సభ విషయంలో కూడా సింగిల్ ట్రాన్స్ ఫరబుల్ వోటుపద్ధతినే జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు.

ఈ క్లాజు విషయమై సభ్యులు సాధారణచర్చ ప్రారంభించే ముందు పండిట్ లక్ష్మీకాంతమైత్రి, ప్రొఫెసర్ కె. టి. షా మరికొన్ని సవరణలను ప్రతిపాదించారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా ఇలా అన్నారు:— "స్థానాల ప్రత్యేకింపు, ప్రత్యేక నియోజకవర్గాలు గురించిన క్లాజులను పరిష్కరించేవరకు వాటిపై చర్చను వాయిదావేయాలి. వోటర్లు చదవడం, వ్రాయడం నేర్చుకోనివారైతే, ఈసారి జరిగే ఎన్నికల ఫలితాలుగురించి నేను ఆశాభావం వహించలేదు. వోటర్లు చదువురానివారైతే వయోజనులకు వోటింగు హక్కులు వుండే పద్ధతిని జరిపే ఎన్నికలు బూటకం అనిపించుకుంటుంది. మరుసటి ఎన్నికల సందర్భంలో అభ్యర్థుల సంఖ్య అత్యధికంగా వున్నది. ఆ ఎన్నికలు న్యాయయుక్తంగా జరుగుతాయా అనే విషయం నాకు అనుమానంగానే వున్నది."

శ్రీ దేశబంధు గుప్త ప్రసంగిస్తూ గత జనాభా లెక్కల ప్రాతిపదికపై ఎన్నికలు జరపడం చాలా అన్యాయమన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో దేశ విభజన మూలంగా జనసంఖ్య పదిలక్షలు పెరిగిందని ఆయన అన్నారు పాకిస్తాన్‌నుంచి తరలివచ్చిన శరణార్థులకు శాసనసభలలో తగినంత ప్రాతినిధ్యం లభించేలాగ చూడాలి."

సర్దార్ భూపేంద్రసింగ్‌మాన్ ప్రసంగిస్తూ, మైనారిటీలకు తగు ప్రాతినిధ్యం లభించడానికై బహు నియోజకవర్గాల పద్ధతిని బలపరిచారు.

స్టేట్ కౌన్సిల్‌కు ఎన్నికల పద్ధతి

రాజ్యాంగ పరిషత్తులో సోమవారంనాటి చర్చలు

న్యూ ఢిల్లీ, జనవరి 4—

ఇండియన్ పార్లమెంటు నిర్మాణంసందర్భంలో రాజ్యాంగ ముసాయిదాలో పొందుపరచబడిన సూత్రాన్ని నిన్న రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది (ఈ సందర్భంలో జరిగిన చర్చలో కొంత భాగాన్ని ఆంధ్రపత్రిక నిన్న ప్రకటించింది మిగతా భాగాన్ని నేడు ప్రకటిస్తున్నాము)

శ్రీ శిబ్బన్‌లాల్ సక్సేనా ఒక సవరణను ప్రతిపాదిస్తూ, స్టేట్‌కౌన్సిల్ విషయంలో పది లక్షలమంది ప్రజలకు ఒక ప్రతినిధి చొప్పున మొదటి 70 లక్షల మందికి ప్రతినిధులను ఎంచుకోవాలని, ఆ పైన ప్రతి 20 లక్షల మందికి ఒక ప్రతినిధి చొప్పున ఎన్నుకోవాలని సూచించాడు. ఇండియన్ ఫెడరేషన్‌లో చేరిన రాష్ట్రాలు, సంస్థానాలు, కేంద్రప్రభుత్వ పరిపాలనక్రింద వున్న ప్రాంతాలు, వీటి కన్నిటికీ ఈ పద్ధతి వర్తించాలన్నారు. ఫెడరేషన్‌లోచేరిన చిన్నచిన్న భాగాలకు అసలుప్రాతినిధ్యంలేకుండా పోవచ్చు గనుక, అట్టి పరిస్థితిని నివారించడానికి వాటికి స్టేట్ కౌన్సిల్‌లో కనీసం ఒక ప్రతినిధి వుండేలాగ చేయాలని ఆయన సూచించాడు.

శ్రీ లోకనాథమిశ్రా ఒక సవరణను ప్రతిపాదిస్తూ ఫెడరేషన్‌లోని భాగాలకన్నింటికి స్టేట్ కౌన్సిల్‌లో సమాన ప్రాతినిధ్యం వుండాలని, ఈ ప్రతినిధుల సంఖ్య మూడుకు మించరాదని అన్నారు. ఫెడరేషన్‌లోని భాగాల సంక్షేమాన్ని కనిపెట్టడానికి స్టేట్ కౌన్సిల్ ప్రత్యేకంగా ఏర్పడుతున్నది గనుక, ప్రతిభాగానికి దానిలో ప్రాతినిధ్యం విధిగా వుండితీరాలనీ, లేకపోతే వాటికి అన్యాయం చేసినట్లౌతుందని ఆయన అన్నాడు.

సలహా సంఘం

ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణను ప్రతిపాదిస్తూ వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య, అటవీ శాఖ, ఇంజనీరింగ్, సంఘసేవా సంస్థల ప్రతినిధులతోను, ఆర్థికవేత్తలతోను ఒక సలహా సంఘాన్ని నియమించాలని, ఈ సంఘం పార్లమెంటుకు, మంత్రివర్గానికి సలహాలిస్తూ శాసనాలు చేయవలసిన విషయాలను పరిశీలిస్తుండాలని సూచించాడు.

స్టేట్ కౌన్సిల్‌లో సభ్యుల నామినేషన్

స్టేట్ కౌన్సిల్‌కు సభ్యులను అధ్యక్షుడు నామినేట్‌చేయడంసందర్భంలో సూత్రంలోని ఒక క్లాజును తీసివేసి "సారస్వతం, కళలు, విజ్ఞానశాస్త్రం, సంఘసేవారంగాలలో ఆరితేరినట్టి, ప్రత్యేకానుభవం కలిగినట్టి వ్యక్తులను మాత్రమే అధ్యక్షుడు నామినేట్ చేయాలనే క్లాజును వుంచాలని డాక్టర్ అంబేడ్కర్ ఒక సవరణను తెలియజేశారు.

దేశచరిత్ర, సంస్కృతి, వాణిజ్యపరిశ్రమలు న్యాయశాస్త్రం మున్నగువాటిలో ఆరితేరినవారిని కూడా అధ్యక్షుడు నామినేటు చేయాలని సూచిస్తూ శ్రీ లోకనాథ్‌మిశ్ర, మిస్టర్ నజీముద్దీన్‌అహ్మద్ సవరణలను తెలియజేశారు.

ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణను ప్రవేశపెడుతూ స్టేట్ కౌన్సిల్ సభ్యులనందరినీ ఎన్నుకోవలసిందేనన్నాడు. వయోజనులకు వోటింగుహక్కులుండే ప్రాతిపదికపై ఫెడరేషన్‌లో చేరేప్రతిభాగం అయిదుగురు సభ్యులను ఎన్నుకోవాలని ఆయన అన్నాడు.

మిస్టర్ మహబూబ్ ఆలీబేగ్ ఒక సవరణను ప్రవేశపెడుతూ ఫెడరేషన్‌లో చేరేభాగంలో రెండుశాసనసభలువున్నచో, స్టేట్ కౌన్సిల్‌కు ప్రతినిధులను ఎన్నుకోడానికి ఆ ఉభయ శాసనసభలకు హక్కువుండాలన్నాడు.

మిస్టర్ నజీముద్దీన్ అహ్మద్ ఒక సవరణను ప్రవేశపెడుతూ ఒక సంస్థానంలో శాసనసభలు లేనిపక్షంలో, ఆది స్టేట్ కౌన్సిల్‌కు ప్రతినిధులను ఎన్నుకునేపద్ధతిని పార్లమెంటు నిర్ణయించాలని సూచించారు.

ఇక ఆ సూత్రంలో ప్రజాప్రతినిధుల శాసనసభను గురించిన భాగంపై చర్చించేముందు స్టేట్ కౌన్సిల్‌ను గురించిన భాగంమీదనే ముందుగా సాధారణ చర్చ జరగాలని ఉపాధ్యక్షుడు ప్రకటించాడు.

శ్రీ రోహిణీకుమార్ చౌదరి: "స్టేట్ కౌన్సిల్‌కు ఎన్నికల సందర్భంలో రాష్ట్రాలలోను, సంస్థానాలలోనుగల కౌన్సిల్ సభలకుకూడా వోటింగ్ అధికారా లివ్వాలి."

శ్రీ ఆర్. కె. సిధ్వా: "నామినేషన్ పద్ధతిని అవలంబిస్తే ఇష్టులపట్ల అభిమానం చూపడం జరుగుతుంది. ఇక నామినేషన్ పద్ధతి తప్పనంటే దానికి ప్రత్యామ్నాయంగా, ప్రొఫెసర్ కె. టి షా సూచించినరీతిగా నిపుణులతో సలహాసంఘాన్ని నియమించడమే సముచితం."

ఎన్నికలు జరిపేపద్ధతి

శ్రీ మహావీర్ త్యాగి:— స్టేట్ కౌన్సిల్‌కు జరిగే ఎన్నికలు సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతిని జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా వుండే రీతిగా జరగాలి ఇలా చేస్తేనేగాని, స్టేట్‌కౌన్సిల్ మైనారిటీలకు ప్రాబల్యం లభించదు

మిస్టర్ ఇస్మాయిల్:— నామినేషన్ సందర్భంలో పేర్కొన్న అంశాలలో వాణిజ్య వ్యాపారాలనుకూడా చేర్చాలి.

పండిట్ కుంజ్రూ శ్రీ మహావీర త్యాగి ప్రతిపాదించిన సవరణను బలపరచారు.

డాక్టర్ అంబేద్కర్ జవాబు

చర్చలకు డాక్టర్ అంబేద్కర్ జవాబిస్తూ సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటుపద్ధతిని జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం ఇవ్వడం గురించిన సవరణను ఆమోదిస్తున్నట్లు తెలిపినారు. సంస్థానాల ప్రతినిధులకు నూటికి 40 వంతులు చొప్పున ప్రాతినిధ్యం ఇవ్వాలన్న ఏర్పాటుకు పండిట్ కుంజ్రూ ప్రవేశపెట్టిన సవరణకు డాక్టర్ అంబేద్కర్ జవాబిస్తూ, సంస్థానాలకు "వెయిటేజి" కోసం ఈ పద్ధతి తలపెట్టబడలేదన్నాడు. సంస్థానాల సంఖ్య అత్యధికంగా వున్నందున, వాటికన్నిటికీ ప్రాతినిధ్యం ఇవ్వడం అసాధ్యం గనుకను ఇలాటి ఏర్పాటు చేయవలసి వచ్చిందన్నాడు.

డాక్టర్ అంబేద్కర్ ఇంకా ఇలా అన్నాడు:

"సంస్థానాలను యూనియన్‌లోకి తీసుకురావడం నిమిత్తం ఇట్టి ఏర్పాటుచేయవలసివచ్చింది. కాని, ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. కొన్ని సంస్థానాలు ఒక సమ్మేళనగా ఏర్పడినవి. కొన్ని రాష్ట్రాలలో విలీనమైనవి; కొన్నిమాత్రం స్వతంత్రంగా వున్నవి. ఈ పరిస్థితిలో సంస్థానాలకు ఒసగిన ప్రాతినిధ్యాన్ని హెచ్చించవలసిన అవసరంలేదు. రాష్ట్రాలలో విలీనమైన సంస్థానాలకు ఇప్పుడు ప్రత్యేక ప్రాతినిధ్యం అనవసరం. అందువలన షెడ్యూల్ 3. బి. లోని రీతిగా సంస్థానాలకు స్టేట్ కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం ఇవ్వడం విషయమై ఒక సవరణను ప్రవేశపెట్టవలసి వచ్చింది."

స్థానాల కేటాయింపు

"దీనిప్రకారం స్టేట్ కౌన్సిల్‌లో రాష్ట్రాలకు 141 స్థానాలు, చీఫ్ కమిషనర్ పరిపాలన క్రింద వున్న ప్రాంతాలకు రెండుస్థానాలు, భారతసంస్థానాలకు 70 స్థానాలు వస్తాయి. స్టేట్ కౌన్సిల్‌లో మొత్తం సభ్యులసంఖ్య 213, మరి 12 మందిని నామినేట్ చేయుటతో ఈ సంఖ్య 225 కు పెరుగుతుంది

నిపుణులసలహాసంఘ నియామకం విషయమై ప్రొఫెసర్ షా ఒక సవరణ తెలియజేశారు. ఈ విషయమై రాజ్యాంగ విధానంలో ఏర్పాటు చేయవలసిన అవసరం లేకపోయినా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ ఒక్క బిల్లును గురించిఅయినా చర్చ జరిగేటప్పుడు, స్టేట్ కౌన్సిల్‌కు గాని, ప్రజాప్రతినిధుల శాసన సభకు గాని ముగ్గురు సభ్యులను నామినేట్ చేయడానికి అధ్యక్షునికి అధికారం కలిగేరీతిగా ఒక సవరణను ప్రవేశపెడుతున్నాను. ఆయా విషయాలలో నిపుణులను అధ్యక్షుడు నియమించాలన్నది అందరికీ తెలిసిన విషయమే. ఆ బిల్లు పరిష్కారం అయే వరకు అలా నామినేట్ చేయబడినవారు సభ్యులుగానే వుంటారు. వారు సభలో ప్రసంగించవచ్చు కాని, వారికి వోటింగు హక్కు వుండదు ఈ పరిస్థితిలో ప్రొఫెసర్ షా సవరణను వ్యవసాయ పారిశ్రామిక వర్గాలకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి సంబంధించిన సవరణలను ఆమోదించలేను"

అంతట సభవారు డాక్టర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన అయిదు సవరణలను శ్రీ మహావీర్ త్యాగి ప్రవేశపెట్టిన రెండు సవరణలను ఆమోదించారు తుదకు సభవారు స్టేట్ కౌన్సిల్‌కు సంబంధించిన క్లాజులను ఆమోదించారు.

ఖాదీ అమ్మకానికి లైసెన్సులు

మద్రాస్ ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, జనవరి 3—

మద్రాసు ఖాదీ కంట్రోల్ ఉత్తరువు (1947) క్రింద చెల్లే లైసెన్సులు పొందివున్న ఖాదీ వర్తకులు, ఉత్పత్తిదారులు తమ వ్యాపారాన్ని 1949 ఫిబ్రవరి 28 వ తేదీవరకు కొనసాగించుకోవచ్చునని ప్రభుత్వం ప్రకటించింది. వీరి లైసెన్సుల కాలపరిమితిని ప్రభుత్వం రెండునెలలు పెంచిందన్నమాట, ఈ సందర్భంలో ప్రభుత్వం క్రింది ప్రకటనచేసింది.

మద్రాసు ఖాదీ కంట్రోల్ ఉత్తరువు (1947) క్రింది ఖాదీ ఉత్పత్తి దారులకు, వర్తకులకు రాష్ట్ర టెక్స్‌టైల్ కమిషనర్ 1947 లో లైసెన్సులు మంజూరు చేశారు. న్యాయంగా 1947, డిసెంబర్ 31 వ తేదీవరకు అవి చెల్లుబడిలో వుండవలసింది.

అయితే, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాదీ ఉత్పత్తి కేంద్రాలలోని, తిరుపూరు కేంద్రాలలోని వర్తకుల లైసెన్సులు, గడువు కాలం లోపుగానే రద్దుచేయబడినవి. మిగిలిన ప్రాంతాలలోని లైసెన్సుదారులు కొత్తలైసెన్సులకు దరఖాస్తు పెట్టుకోవలసిందని కోరేవరకు వ్యాపారం సాగించవచ్చు నని, 1947, డిసెంబర్ 22 వ తేదీని టెక్స్‌టైల్ కమిషనర్ ప్రకటించారు ఆ పిమ్మట, 1948 డిసెంబర్ 31 వ తేదీ వరకు వారు వర్తకం చేయడానికి ప్రభుత్వం అనుమతి యిచ్చింది."

నవంబర్ 30 వ తేదీని ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ ప్రయివేట్ వర్తకులు ఉత్పత్తిదారులు తయారైన ఖాదీ అమ్మడానికి అవకాశమిస్తూ కొన్ని షరతులపై క్రమపద్ధతిపై లైసెన్సులు మంజూరు చేయడానికిగాను 1947, ఖాదీ కంట్రోల్ ఉత్తరువును సవరించదలచినామని విశదంచేసింది. ఇందుకు మరికొంతకాలం పట్టవచ్చు కాబట్టి, 1948 డిశెంబర్ మాసాంతంవరకు చెలామణిలోవున్న లైసెన్సుల కాలపరిమితి 1949, ఫిబ్రవరి 28 వ తేదీవరకు పొడిగించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

బొంబాయిలో భూకంపం

బొంబాయికి దాదాపు 1985 మైళ్ళ దూరాన ఆదివారంనాడు పగలు 10-20 గంటలకు భూమి కంపించినట్లు కొలాబా నక్షత్రశాలలోని సీస్మోగ్రాఫ్ యంత్రం సూచించింది. ఆదేరీతిగా ఆదివారం సాయంకాలం 6-23 గంటలకు బొంబాయికిదాదాపు 1940 మైళ్ళ దూరంలో మరల భూమి కంపించినట్లు ఆ యంత్రం సూచించింది.

రాష్ట్ర శాసనసభల నిర్మాణం

నూతన రాజ్యాంగం ప్రకారం 70,000 మందికి ఒక ప్రతినిధి

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 3—

నూతన రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర శాసన సభాసభ్యుల సంఖ్య ఇక్కడ జరిగిన సంప్రదింపుల ఫలితంగా మరికొంతవరకు పెరగడానికి అవకాశం ఉంటుందని తెలుస్తున్నది. ప్రథమంలో అనుకున్న ప్రకారం జనాభాకు ఒక ప్రతినిధిచొప్పున గాకుండా 70,000 మందికి ఒక ప్రతినిధిచొప్పున రాష్ట్ర శాసనసభలో కనీసం 60 మంది సభ్యులు వుండాలని, ఏ పరిస్థితులలోను 450 కి పైన వుండరాదని, నిబంధనతో ఏర్పాట్లు జరుగుతవట. విభజన జరిగిన పంజాబు(తూర్పు) బెంగాలు (పశ్చిమ) రాష్ట్రాల శాసనసభలలో ఈ ఏర్పాటువలన ఎక్కువమంది సభ్యులు వుండడానికి వీలుంటుంది.

వార్తావాహిని

పీహారులోని 18 మిల్లులలోని పారిశ్రామిక వివాదాల సమస్యా పరిష్కారానికి నియమించిన కమిటీ "అవార్డు" జనవరి మూడవ తేదీన ప్రకటన జరిగింది యు. పి. లో వలెనే బీహారులోని మిల్లు కార్మికులకుకూడా వేతనాలు ఇవ్వాలనీ, బోనస్‌లో సగం వెంటనే చెల్లించాలని ఈకమిటీ వారు సూచించారు.

• • •

నాగపూర్ కార్మికుల పరిస్థితులను గురించి సి. పి. ప్రభుత్వం కార్మికశాఖవారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఎంప్రెస్ టెక్స్‌టైల్సు మిల్లులు అయిదు గత మూడు వారాలనుంచి మూసివేయబడివున్నవి. వీరి తగాదా ఇంతలో పరిష్కారం కాగల సూచనలు కనిపించడంలేదు. టెక్స్‌టైలు కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ రూయికర్ జనవరి 15 న కలకత్తానుంచి నాగపూర్ వస్తాడు.

• • •

మహాగుజరాత్ సహకార సమావేశం శ్రీ శ్రీకాంత (ఎం. ఎల్. ఏ) అధ్యక్షతను సమావేశమై, గ్రామీణులకు చౌకవడీకి రిజర్వుబ్యాంకి ద్వారాగాని కో-ఆపరేటివ్ బ్యాంకి ద్వారాగానిఋణాలు ఇప్పించాలని తీర్మానించింది.

• • •

ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక శాఖవారిచే నియమింపబడిన సెంట్రల్ పారిశ్రామిక సలహా సంఘ సమావేశం మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతన జనవరి 24, 25 తేదీలలో ఢిల్లీలో జరుగుతుంది.

• • •

ఇండియా ఆర్థికశాఖామంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ అధ్యక్షతక్రింద జనవరి 8, 9 తేదీలలో ఆర్థిక సలహాసంఘ సమావేశం జరుగుతుందని ఢిల్లీనుంచి ప్రకటింపబడింది.

• • •

కథియవార్ కోస్తాలోని పోర్చుగీసు స్థావరం డయ్యూ గవర్నర్ రెండవతేదీ సాయంకాలం జునాగడ్ వచ్చాడు. మూడవ తేదీన బయలుదేరి రాజకోట్ వెళ్ళాడు.

• • •

ఢిల్లీలో వ్యతిరేక ప్రదర్శనాలు జరిపిన ఆర్. ఎస్. ఎస్. ప్రదర్శకులకు జుల్మానాలు విధించడం ద్వారా డిశెంబర్ 11 నుంచి 31 వ తేదీనాటికి రు. 47,000 వసూలు అయిందని న్యూ ఢిల్లీ వార్త.

• • •

సి. పి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 23 వ తేదీన ప్రారంభమౌతుంది. మాల్గుజారీ, జమీందారులరద్దుకు ఈ సమావేశాలలో రెవిన్యూ మంత్రి బిల్లు ప్రతిపాదిస్తాడని తెలుస్తున్నది.

ఇండియన్ నేషనల్ రైల్వే కార్మికుల ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం జనవరి అయిదు, ఆరు తేదీలలో న్యూఢిల్లీలో జరగదని అసంఘ కార్యదర్శి బొంబాయినుంచి ప్రకటించాడు.

భాషా రాష్ట్రాలు నెలకొంటేనే దేశంలో శాంతి

శ్రీ జి. వి. సుబ్బారావుగారి ప్రకటన

నాగపూర్, జనవరి 3—

అఖిలభారత భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. సుబ్బారావుగారు నేడు ఇక్కడినుంచి ఒక ప్రకటనచేస్తూ, ధార్ కమిటీని దేశమంతా ఏకగ్రీవంగా ఖండించడం ముదావహమని, ధార్ కమిటి నియామకానికి బాధ్యులైన కాంగ్రెస్ నాయకులు కూడా తమ పరాజయాన్ని అంగీకరించి తిరిగి ప్రజలలో తలఎత్తుకుని తిరగడం కోసం ముగ్గురితో ఒక సంఘాన్ని నియమించిందని అన్నాడు. కాంగ్రెస్ నియమించిన ప్రత్యేక సంఘం ధార్ కమిటీ చేసిన నిర్హేతుకంగాని సూచనలను సరకుచేయునని ఆశిస్తున్నానని అన్నారు.

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణోద్యమాన్ని గురించి అలక్ష్యంతో అవహేళన చేస్తున్నవారిని గురించి ఆయన ఇలా హెచ్చరించారు:—

"మనదేశం సుఖికంగా వుండాలంటే వాస్తవమైన ప్రజారాజ్యం మనదేశంలో నెలకొనాలంటే, మన నూతన జాతీయ జీవనం నానాత్వంలో ఏకత్వమనే సూత్రంపై కల్లోల రహితంగా కొనసాగాలంటే, నూతన రాజ్యాంగం దేశప్రజల సహకార సామర్థ్యాలతో స్థిరపడాలంటే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చేసిన వాగ్దానాలను పూరించాలని నేను వినయంగా అభ్యర్థిస్తున్నాను కాంగ్రెస్ నాయకులు తమ వాగ్దానాలను పూరించనినాడు దక్షిణభారతంలో జస్టిస్ పార్టీని, దక్కన్‌లో కమ్యూనిస్టు పార్టీని, బెంగాల్‌లో సోషలిస్టు రిపబ్లికన్ పార్టీని ఎదుర్కొనవలసివుంటుంది. ఈ పార్టీ లన్నీ "వివిధభాషా ప్రయుక్త రిపబ్లిక్‌ల ప్రాతిపదికపై సంయుక్త భారతనిర్మాణం" అనే ఉద్యమాన్ని ఇదివరకే ప్రారంభించాయి."

ధార్ కమిటీ నివేదిక

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో ప్రస్తావన తథ్యమట

గుంటూరు, జనవరి 2—

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసు యిచ్చినానని మిస్టర్ ఎమ్. ఏ. సలాం (ఎమ్. ఎల్. ఏ.) తెలుపుతున్నారు.

"భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం విషయంలో ధార్‌కమిటీ చేసిన సిఫారసులు అభివృద్ధి నిరోధకమైనవని, విద్వేషపూరితమైనవని సభవారు భావిస్తున్నారు. ధార్ కమిటీ నివేదికను పూర్తిగా త్రోసిపుచ్చవలసిందిగా రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుని సభవారు అభ్యర్థిస్తున్నారు.

బందరు, జనవరి 4—

ఆంధ్రా బ్యాంకువారు గాంధీ జాతీయ స్మారకనిధికి రు. 5,000 విరాళ మివ్వడానికి నిర్ణయించుకున్నారు. ఈ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. శ్రీరాములుగారు ఈ నిధికి రు. 116 విరాళం ఒసగినారు.

1945 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ ఆక్టులో 47 వ సెక్షన్ క్రింద

నోటీసు

ఈ క్రింది షెడ్యూల్‌లో వర్ణించిన సరిహద్దులలోవున్న గ్రౌండ్ ప్రాంతానికి ఒక అభివృద్ధి పథకం చెన్నపురి నగరాభివృద్ధి సంఘం ట్రస్టీల బోర్డువారు ఏర్పరిచినట్లు ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయనైనది.

2. నం. 160, మౌంట్‌రోడ్, మద్రాసులోని ట్రస్టు కార్యాలయానికి కార్యాలయం పనిచేయు రోజులలో, ఏ రోజునైనా, కార్యాలయం పనిచేయు వేళలలో (పగలు 11 లగాయతు సాయంకాలం 5 గంటలవరకు) వెళ్లి, ఈ ప్రణాళికనుగురించిన సమస్త వివరాలను, ఈ క్రింది డాక్యుమెంట్లతో సహా ఉచితంగా పరిశీలించవచ్చును.

(ఎ) ఈ ప్రణాళిక తాలూకు డ్రాఫ్ట్ క్లాజులు.

(బి) ఈ ప్రణాళికకు సంబంధించిన ప్రాంతం మ్యాప్ (ప్లాన్ నం. 1)

(సి) ఈ సందర్భంలో సంపాదించదలచిన భూమినిగురించి ఒక స్టేట్ మెంట్.

(డి) బెటర్‌మెంటు ఫీజు రాబట్టుకోదలచిన ప్రాంతాన్నిగురించి ఒక స్టేట్ మెంట్.

3. పై 2 వ పేరాగ్రాఫ్‌లో (ఎ) మొదలు (డి) వరకుగల అంశాలలో సూచితమైన డాక్యుమెంట్ల కాపీలను రొక్కం యావంగా రు. 2/- (రెండు రూపాయలు మాత్రమే) బోర్డ్ చెయిర్మన్‌కు చెల్లించి పొందవచ్చును. ఈ ప్రణాళికలో ఒకభాగం అయిన ప్లాన్ నం. 2 తాలూకు కాపీనికూడా కాపీ ఒకటికి రు 2/- చొప్పున చెయిర్మన్‌కు చెల్లించి పొందవచ్చును.

షెడ్యూల్

ఈ ప్రాంతం సరిహద్దులు

ఉత్తరాన, టి. నగర్ డ్రెయిన్, ఆర్. ఎస్. నం. 5793 ఆఫ్ మైలాపూర్ (టి. నగర్)

తూర్పున, వెంకటనారాయణ రోడ్, ఆర్. ఎస్. నం. 6748 ఆఫ్ మైలాపూర్ (టి. నగర్)

దక్షిణాన, మౌంట్‌రోడ్ (సర్వే నంబర్లు. 10 నుంచి 14 ఆఫ్ గవర్నమెంట్ ఫారం).

పశ్చిమాన, సైదాపేట డ్రెయిన్.

చెన్నపురి నగరాభివృద్ధి ట్రస్టీలబోర్డు తరఫున నా సంతకంతో, 31 డిశెంబర్, 1948 న జారీచేయబడినది.

కె. కె. నంబియార్,

N.D. 30—12. ఛెయిర్మన్. 31-12-48.

సభలు

ఆంధ్రమహాసభ స్థాయి సంఘం

ఆంధ్ర మహాసభ

భాషారాష్ట్రాల నిర్మాణం

వందిట్ నెహ్రూ ధోరణిపై భాషా రాష్ట్రసమితి విమర్శ

దివితాలూకా గ్రామోద్యోగుల సమావేశం

రోజు కూలీ మూడు మరకాల ధాన్యం

పామర్రు ఫిర్కా కాంగ్రెస్ వర్కర్ల సూచన

కర్నూలు జిల్లాలో మద్రాసు మంత్రుల పర్యటన

(మన విలేకరి)

అంతర్వేది దేవాలయంలో హరిజన ప్రవేశం

చీపురుపల్లితాలూకాలో అగ్నిప్రమాదం

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజంపేట

పాలపల్లి

పేరాల

గాంధిగ్రాం

రాజోలు

యలమంచిలి

విజయవాడ

విజయనగరం

వడ్డుకాడపల్లి

దుమ్ముగూడెం

వడ్లమూడి

శ్రీకాకుళం

తిరుపతి

రాజమండ్రి

సప్తమ కృష్ణాజిల్లా మహిళా మహాసభ

గుడివాడ గౌరీశంకర హాలులో సమావేశం

(మన విలేకరి)

రాజకీయ బాధితులైన విద్యార్థులు

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, జనవరి 4—

అమ్మకం పన్ను	రు. అ. పై.
నవరం చిల్లరధర	74.10.0
పొళ్లా బంగారం	113 12.1
మూపా బంగారం	112. 0.0
వెండి వందతులాలు	178. 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర	145. 8.0	145.12.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)		319. 0.0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గల డబ్బి 1 కి	34.8.9	34.12.9

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	90.0.0	91. 0.0

ఆముదం

(500 పౌన్లు) బారువ	360. 0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, జనవరి 3—

నేటి ఓపెనింగు	32.28
నేటి ముగింపు	32.20

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ షష్ఠి బుధవారం జనవరి 5-వ తేదీ

షష్ఠి రాత్రి 1.36 గంటలవరకు పూర్వాభాద్ర నక్షత్రం రాత్రి 12.33 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, జనవరి 6]

విజయవాడ

మద్రాసు

గాంధీ ఆశ్రమం హిందుస్తానీ మహావిద్యాలయం

విశాఖజిల్లాలో గాంధీ జాతీయనిధి సేకరణ

1945 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ ఆక్టులో 47 వ సెక్షన్ క్రింద

నోటీసు

ఈ క్రింది షెడ్యూల్‌లో వర్ణించిన పరిహద్దుల లోపున గల ప్రాంతానికి ఒక అభివృద్ధి ప్రణాళికను చెన్నపురి నగరాభివృద్ధి సంఘం ట్రస్టు బోర్డువారు ఏర్పరచినట్లు ఇందు మూలంగా ఎల్లరకు తెలియజేయడమైనది.

2. నం. 160, మౌంట్‌రోడ్, మద్రాసులోని బోర్డు కార్యాలయానికి కార్యాలయం పనిచేయు రోజులలో, ఏ రోజునైనా, కార్యాలయం పనిచేయు వేళలలో ...

షెడ్యూలు

చెన్నపురి నగరాభివృద్ధి ట్రస్టు బోర్డు తరఫున ... 31 డిసెంబర్ 1948 న జారీచేయబడినది.

కె. కె. నంబియార్,
చెయిర్మన్. 31.12.48.

తెలంగాణాను సస్యశ్యామలం చేయడానికి 16 ప్రాజెక్టులు: నిజాం ప్రభుత్వం సన్నాహాలు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 3—

హైదరాబాద్ ప్రభుత్వం త్వరలో నిర్మించనున్న 16 ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్ల 30,400 ఎకరాల భూమి సస్యశ్యామలం కాగలదు. ఈ ప్రాజెక్టులలో వరంగల్లు జిల్లాలో ఏడు, మెదక్‌జిల్లాలో నాలుగు, మహబూబ్ నగర్ జిల్లాలో రెండు, కరీంనగర్‌జిల్లాలో రెండు, నల్లగొండజిల్లాలో ఒకటి నిర్మించబడగలవని నేడు ప్రభుత్వప్రతినిధి వివరించారు.

ఇదివరకే మరి ఐదు ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతున్నది. వీటివల్ల 16,140 ఎకరాల మాగాణి ఇక కొన్ని నెలల్లో సాగుక్రిందికి రాగలదు

మరి 33 000 ఎకరాల భూమిని సాగుక్రిందికి తేవడానికి మరి ఎనిమిది ప్రణాళికలనుకూడా నిజాం ప్రభుత్వం తలపెట్టనున్నది సంస్థానంలో వున్న మొత్తం 5.30 000,00 ఎకరాల భూమిలో 3,60,000,00 భూమి సాగుకు తగింది. కాని, ప్రస్తుతం 2,80 000,00 మాత్రమే సాగుచేయబడుతున్నది.

చెరువులు, బావులు, కాలువలు వీటిక్రింద సాగయ్యే భూమి 16 లక్షల ఎకరాలు మాత్రమే ఇది మొత్తం భూమిలో ఆరవవంతు

నిజాం ప్రభుత్వంలో వ్యయకర్తనం

కొత్త బడ్జెటు వివరాలు

(మన ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్ జనవరి 3—

మీర్ లాయిక్ ఆలీ ప్రభుత్వం లోగడ సిద్ధపరచిన కొత్త బడ్జెటును ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా పరిశీలించినమీదట దానిలో చాలా మార్పులు చేసినట్టు తెలుస్తున్నది. లాయిక్ ఆలీ ప్రభుత్వం కొత్తబడ్జెట్‌లో చూపిన లోటు చాలావరకు పూరించబడ్డదని తెలుస్తున్నది.

సంస్థాన ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం కోసం విదేశశాఖ కార్యాలయం, ప్రచురణశాఖ కార్యాలయం, నిజాం స్టేట్ రైల్వేబోర్డు ప్లానింగ్ శాఖలు రద్దు చేయబడ్డవి.

కొన్నిసంవత్సరాలుగా అమితంగా పెరిగిపోయిన నిజాం సైనికులసంఖ్య 8 600 కు తగ్గించబడ్డది. "ఆజాద్ హైదరాబాద్" వారి ప్రచారం కోసం ఖాసా నెలకొల్పబడ్డ గ్రామ ప్రచార శాఖ రద్దుచేయబడడంవల్ల కొన్నిలక్షల రూపాయల ఆదాయం కలిగింది. ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వశాఖల కార్యనిర్వహణకు హాని కలుగకుండా వ్యయకర్తనం చేయడానికి పూనుకుంది.

నిజాం నవాబు స్వంతవ్యయంకోసం పాలుకు తీసుకొనే 50 లక్షల రూపాయల మొత్తంలో మార్పులు రావచ్చునంటారు.

ఈ బడ్జెటు ఇక నెలలోగా ప్రకటించబడుతుంది.

హైదరాబాద్‌లో వృత్తిపన్ను

త్వరలో స్థానికసంస్థల ప్రాంతాలలో అమలు

(మన ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 3—

మునిసిపాలిటీలక్రింద, స్థానిక సంస్థలక్రింద వున్న ప్రదేశాలలో వృత్తి పన్ను విధించడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించింది. దీని విషయమై ప్రజల అభిప్రాయం తెలుసుకొనడంకోసం నేడు పన్ను షరతులు, నియమాలు ప్రకటించబడ్డవి.

మునిసిపల్ ప్రాంతాలలో 60 రోజులు అంతకు పైగా వున్న ఉద్యోగులనుంచికాని వారుపనిచేస్తున్న సంస్థలనుంచికాని ఈ పన్ను వసూలు చేయబడుతుంది.

ప్రభుత్వోద్యోగులు ఏడాదికి రెండుపాళ్లు చెల్లించాలి వర్ఫెఖాస్‌పైగా, సంస్థానం, జాగీర్లలోని పెన్షన్‌దార్లు ఈ పన్ను చెల్లించవలసిన పనిలేదు.

హైదరాబాద్ రాజ్యాంగ సభ ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 3—

హైదరాబాద్ రాజ్యాంగ నిర్మాణసభకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమం నెమ్మదిగా కొనసాగుతున్నది 16 జిల్లాలలోను, హైదరాబాద్, సికిందరాబాద్‌లలోను ఇండ్లకు నెంబర్లు వేయడం పూర్తయింది.

వోటర జాబితా సిద్ధపరచడం త్వరలో ప్రారంభం కాగలదు ఇది ఒక నెలలో ముగియగలదట ఈ పనికి జిల్లాలలో రెవిన్యూ అధికారులు, పట్టణాలలో మునిసిపల్ ఉద్యోగులు పూనుకున్నారు.

ఎన్నికల కమిషనర్ శ్రీ ఎం శేషాద్రి వోరంగాబాదులో నాలుగు రోజులపాటు పర్యటన జరిపి, నేడే ఇక్కడికి వచ్చాడు త్వరలో వరంగల్ జిల్లాకు వెళ్ళుతాడు

గాంధీజీ చిత్తరువు

వారంటుపై చిత్రకారుని ఇంటినుంచి స్వాధీనం

హైదరాబాద్, జనవరి 3—

హైదరాబాద్ పోలీసులు నేడు స్థానిక చిత్రకారుని ఇంటినుంచి గాంధీజీ చిత్రాన్ని సిటీ మేజిస్ట్రేటు జారీచేసిన వారంటుపై బలవంతంగా స్వాధీనపరచుకున్నారు.

గాంధీజీ నిర్యాణం తర్వాత, ఇక్కడ కొందరు యువకులు ఇండియా ప్రధానికి బహూమానం చేయడంకోసం గాంధీజీ చిత్రాన్ని చిత్రించవలసందని చిత్రకారునికి చెప్పి, కొంత మొత్తం ముందుగానే చెల్లించారట. ఇండియా హైదరాబాదులకు వైమనస్యం వుండడం చూచి చిత్రకారుడు గాంధీజీ చిత్రాన్ని ఇవ్వడానికి నిరాకరించాడట.

సంస్థానంలో శాంతి నెలకొన్న తర్వాత ఆ యువకులు చిత్రకారునిపై దావావేసి చిత్రాన్ని స్వాధీనపరచుకున్నారు.

నిజాం నవాబ్ స్వంత వ్యయం

సమస్య విషయమై ఆలోచనలు

హైదరాబాద్, జనవరి 3—

సర్ఫెఖాస్ (నిజాం నవాబు స్వంత ఆస్తి) సమస్యను పరిష్కరించడం ద్వారా హైదరాబాద్ సంస్థాన ఆర్థిక పరిస్థితిని చక్కబరచడమూ, నిజాం నవాబు హోదాకు, గౌరవానికి తగినట్టు స్వంతవ్యయాన్ని నిర్ణయించడమూ, ఇవి రెండూ మిలిటరీ ప్రభుత్వం అతితీవ్రంగా ఆలోచిస్తున్న విషయాలని తెలుస్తున్నది.

నిజాం నవాబు సంస్థాన బడ్జెట్టు నుంచిపాలుకు 50 లక్షల రూపాయలు స్వంత వ్యయం క్రింద పుచ్చుకుంటున్నారు. ఇదికాక ఈయనకు అత్రాఫ్ బల్దాజిల్లాలోని సర్ఫెఖాస్ (స్వంత ఆస్తి) భూముల నుంచి సాలుకు 2 1/2 కోట్ల రూపాయల రాబడి కలదు లాయిక్ అలీ ప్రభుత్వం చేసిన దుర్వ్యయం వల్ల కలిగిన లోటును పూడ్చి, సంస్థానాభ్యుదయంకోసం కృషిచేయాలంటే, నిజాం నవాబుకొంత అదనపు మొత్తాన్ని మంజూరుచేసి, ఆయన సర్ఫెఖాస్ భూములను కూడా ప్రభుత్వ పరిపాలనక్రిందికి తీసుకోవాలని ఇండియన్ యూనియన్ అభిప్రాయపడుతున్నది. నిజామునకు స్వంత వ్యయం నిమిత్తం సాలుకు ఒక కోటిరూపాయలు ఇచ్చివేయాలని సూచించబడింది. సర్ఫెఖాస్ ఆస్తి విషయంలో ప్రభుత్వం నిజాముతో కొన్ని ఒడంబడికలు జరుపుకోగలదని తెలుస్తున్నది. ఈ ఒడంబడిక షరతులను గురించి చర్చలుజరుగుతున్నవి.

ప్రధాని పండిట్ నెహ్రూ ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు నిజాముతో ఈ సంగతిని చర్చించాడని, నిజాం దీనికి అంగీకరించాడని వినికిడి

సింగరేణి బొగ్గుగని కార్మికుల వాంఛలు

మిలిటరీ ప్రభుత్వ నిర్ణయాలు

హైదరాబాద్, జనవరి 2—

సింగరేణి బొగ్గుగనుల కార్మికులకు నాలుగు నెలల జీతానికి సరిపడే మొత్తం పాలుకు బోనసుగా ఇవ్వడానికి, ప్రావిడెంట్ ఫండ్ కోసం ప్రభుత్వం చెల్లించే మొత్తాన్ని హెచ్చించడానికి మిలిటరీప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

కార్మికుల వాంఛలను వివరిస్తూ సింగరేణి బొగ్గుగనుల పాలకవర్గానికి, ప్రభుత్వ కార్మిక శాఖకు కార్మిక సంఘంవారు నివేదికలు పంపారు.

జీతం సవరింపు, తొలగించబడ్డ కార్మికులకు మరల ఉద్యోగాలు, చౌకధాన్యపు దుకాణాల సౌకర్యం, కంట్రాక్టు విధానాన్ని రద్దుచేయడం మున్నగువాటిని విచారణసంఘం పరిశీలించి నిర్ణయిస్తుంది. సెలవు సౌకర్యం, బర్తరఫ్, డిస్చార్జి మున్నగునవి బొగ్గుగనుల కంపెనీ నియమాలలో పొందుపరచబడుతవి

లంచగొండితనం విషయమై తగు చర్య తీసుకుంటామని ప్రభుత్వం తెలుపుతున్నది. 1948 లో నవంబర్ 24 వ తేదీనుంచి 28 వ తేదీవరకు జరిగిన సమ్మెకాలానికి కూడా జీతం ఇవ్వాలని కార్మికులు కోరగా ప్రభుత్వం నిరాకరించింది.

స్టేట్ బ్యాంకి డిప్యూటీ డైరెక్టర్

హైదరాబాద్, జనవరి 3—

లోగడ స్వంత ఇంటిలోనే నిర్బంధంలో వుండబడి, తర్వాత జైలుకు మార్చబడ్డ హైదరాబాద్ స్టేట్ బ్యాంకి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఖాన్‌బహదూర్ సి. బి. తారాపోరేవాలాను మిలిటరీ ప్రభుత్వం నేడు విడుదలచేసి, మరల ఉద్యోగంలో నియమించింది.

తారాపోరేవాలా నేడు పనిలో ప్రవేశించాడు.

కత్తిపోట్లతో కాంగ్రెస్ కార్యకర్త మరణం

హైదరాబాద్, జనవరి 3—

ఉస్మానాబాద్ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ బాబూరావ్ జోషీ జనవరి 1 వ తేదీన తాలూకా సమితి సమావేశంనుంచి తిరిగి వస్తుండగా కత్తిపోట్లకు గురి అయ్యాడు ఆయన నేడు ఆస్పత్రిలో మరణించాడని స్టేట్ కాంగ్రెస్ కార్యాలయానికి వార్త వచ్చింది.

హైదరాబాద్ ప్రధాన న్యాయమూర్తి

పెన్షన్ పుచ్చుకున్న అలహాబాద్ జడ్జి నియామకం

(మన ప్రత్యేక విలేఖరి")

సికిందరాబాద్, జనవరి 3—

పెన్షన్ పుచ్చుకున్న అలహాబాద్ హైకోర్టు జడ్జి రాయ్‌బహదూర్ గంగానాథ్ ఝా హైదరాబాద్ ప్రధాన న్యాయమూర్తిగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంలో హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్ సి జైన్, హోం శాఖ కార్యదర్శి శ్రీ శివకుమార్‌లాల్, పదవి నుంచి విరమిస్తున్న ప్రధాన న్యాయమూర్తి మిస్టర్ ఖలీల్ ఉజ్జమా హాజరైనారు.

హైదరాబాద్ చరిత్రలో శ్రీ గంగానాథ్ ఝా రెండవ నైర్ ముల్కీ (అన్య ప్రాంతీయ) ప్రధాన న్యాయమూర్తి. మొదటి నైర్ ముల్కీ ప్రధాన న్యాయమూర్తి లక్నో వాస్తవ్యుడు నవాబ్ మీర్జా యార్ జంగ్

శ్రీ గంగానాథ్ ఝా 40 ఏండ్ల క్రితం న్యాయవాదివృత్తిలో ప్రవేశించాడు. కాశ్మీర్ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశాడు.

హైదరాబాద్ అడ్వకేట్ జనరల్ శ్రీ బండే నూతన ప్రధాన న్యాయమూర్తికి స్వాగతమిస్తూ హైదరాబాద్ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైందన్నాడు

మద్రాసు ప్రధానితో శ్రీ ఎ. వి. పాత్రో చర్చ

మద్రాసు, జనవరి 4—

నిన్న సాయంకాలం ఇక్కడికి విమానంలో వచ్చిన హైదరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ వి. పాత్రో మద్రాసు ప్రధాని శ్రీ రామస్వామి రెడ్డియారును నిన్నరాత్రి చూచి, పరిపాలనా విషయాలను గురించి చర్చించాడు శ్రీ పాత్రో ఇక రెండురోజులలో హైదరాబాదుకు వెళతాడు.

నిజాం గ్రామసీమలలో జమైత్‌సభ్యుల పర్యటన

మౌలానా ఆజాద్ ప్రణాళిక వ్యాపింపజేసే నిమిత్తం

హైదరాబాద్, జనవరి 2—

అహరార్ పార్టీ మాజీ అధ్యక్షుడు మౌలానా హబీబుర్ రహమాన్ అధ్యక్షతను జమైత్ ఉల్ ఉలేమాహింద్ రాయబారవర్గం ఈ నెల రెండవ వారంలో సంస్థానంలో పర్యటన జరుపుతుందని ఢిల్లీలోని జమైత్ ప్రధాన కార్యాలయంనుంచి ఇక్కడి జమైత్ కార్యదర్శికి వర్తమానం చేరింది.

ఈ రాయబారవర్గ సభ్యులు హైదరాబాద్ గ్రామసీమలలో పర్యటన జరిపి ప్రజలలో, ముఖ్యంగా ముస్లిం ప్రజలలో ఉత్సాహోద్రేకాలను కలిగించి, మౌలానా అబుల్‌కలాం ఆజాద్ కార్యక్రమాన్ని వ్యాపింపజేస్తుంది. సంస్థానమంతటా జమైత్‌శాఖలను నెలకొల్పే నిమిత్తం పరిశీలన కూడా జరుపుతుంది.

జమైత్ కార్యదర్శి మౌలానా మొహమ్మద్ మియా, ఢిల్లీ కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షుడు మౌల్వీ నూరుద్దీన్, ఢిల్లీ పత్రిక "మిల్లత్" సంపాదకుడు జాఫెర్‌కూడా రాయబారవర్గ సభ్యులుగా వుంటారు.

మయూర్‌భంజ్ ఆదివాసుల అభివృద్ధి

ఒరిస్సా ప్రభుత్వ ప్రణాళికలు

బారిపాదా, జనవరి 3—

మయూర్‌భంజ్ సంస్థానంలోని ఆదివాసులకు వృత్తివిద్య నేర్పడానికి ఒరిస్సా ప్రభుత్వం ఒక ప్రణాళికను సిద్ధపరచింది. ఈ ప్రణాళిక ప్రకారం వడ్రంగం, కమ్మరం, మోటారు నడపడం మున్నగు పనులు నేర్పబడతవి. విద్యార్థులకు ఉచితంగా వసతి, భోజన సౌకర్యాలు కలిగిస్తారు ఈ ప్రణాళికకు దాదాపు 15 లక్షల రూపాయలు వ్యయమౌతవట.

ఒరిస్సా రాష్ట్రంలోని ఆదివాసులకు వెంటనే సహాయం కలిగించే మరికొన్ని ప్రణాళికలను గురించి రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్రభుత్వ సలహాదారు శ్రీ డి. వి. రేగే ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

విద్యా విషయంలో హరిజన, ఆదివాసి విద్యార్థులకు ఒరిస్సా ప్రభుత్వంచేసిన సౌకర్యాలన్నీ మయూర్‌భంజ్ విద్యార్థులకు కూడా వర్తిస్తాయని రేగే అన్నాడు

మైసూరులో ఆహారధాన్యాల కొరత

తగు సహాయంకోసం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి

(మన విలేఖరి)

బెంగుళూరు, జనవరి 3—

మైసూరు సంస్థానంలో అకాలవర్షాలు మున్నగువాటివల్ల పంటనష్టాలు అధికం కావడంవల్ల బియ్యం, గోధుమలు తగినంతగా నిలవ లేనందువల్ల చాలా ఆందోళనగా వున్నది. ధాన్యసేకరణ ఇప్పుడే ప్రారంభమైంది కనుక, సంస్థానం ఈ నెలంతా దిగుమతులపైన ఆధారపడివుండవలసివస్తుంది.

ఈ సందర్భంలో తగు సహాయం చేయవలసిందిగా ఇండియా ప్రభుత్వం ఆహారశాఖను మైసూరు ప్రభుత్వం అర్థించింది

బొంబాయి, జనవరి 4—

ఇండియా ప్రభుత్వం సమాచార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆర్. ఆర్ దివాకర్ నేటిఉదయం హుబ్లీనుంచి ఇక్కడకు వచ్చారు. బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాటిల్, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎమ్. సి. పాటిల్ శ్రీ దివాకర్‌కు స్వాగతం చెప్పారు.

రైల్వే సమ్మె నివారణకు యత్నం: శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో గోపాలస్వామి అయ్యంగార్ చర్చ

బొంబాయి, జనవరి 3—

రైల్వే కార్మిక వివాదాన్ని పరిష్కరించి, రైల్వే సమ్మె జరగకుండా చేయడానికి గల అవకాశాలను పరిశీలించే ఉద్దేశ్యంతో ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖామంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, రైల్వే కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి మధ్యాహ్నం జి. ఐ. పి. రైల్వే కార్యాలయంలో సమావేశమై, దాదాపు రెండుగంటల సేపు మాట్లాడుకున్నారు.

"శ్రీ జయప్రకాశ్‌తో నేను జరుపుతున్న సంభాషణలు సత్ఫలితాన్ని చేకూర్చగలవని ఆశిస్తున్నాను" అని శ్రీ గోపాలస్వామి అయ్యంగారి పత్రికా విలేఖరులతో చెప్పారు. సంభాషణలు "చాలా ఆశాజనకంగా" వున్నవని కూడా చెప్పాడు.

రైల్వే శాఖామంత్రి, రైల్వేకార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు కలిసి "రహస్యంగా" సంభాషణలు జరుపుతూ వుండగానే, రైల్వేల ఛీఫ్ కమీషనర్ శ్రీ కె. సి. బాక్లే, ఆర్థిక వ్యవహారాల కమిషనర్ శ్రీ వి. ఎస్. పూరి, జి ఐ పి. రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్ వశిష్ఠ కలిసి రైల్వే వ్యవహారాలకు సంబంధించిన వివిధ సమస్యలను గురించి సంప్రతింపులు జరుపుకున్నారు

రైల్వేకార్మిక ఫెడరేషన్ కమిటీ సభ్యులు శ్రీ ఆర్. ఎ. ఖేడ్గికర్, ఉపాధ్యక్షుడు శ్రీ పీటర్ అల్వార్స్, కార్యదర్శి శ్రీ గురుస్వామిగార్లను శ్రీ జయప్రకాశ్ కలుసుకొని తన సంభాషణల సారాంశాన్ని తెలియజేశాడు.

రైల్వేకార్మికుల కోర్కెలను తీర్చడానికి జరగవలసిన ఒడంబడిక ప్రాతిపదికలను గురించి చర్చించడానికి రైల్వే కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు, కమిటీసభ్యులు నేటిఉదయం పదకొండు గంటలకు రైల్వేశాఖామంత్రిని కలుసుకుంటారు.

రైల్వే కార్మిక ఫెడరేషన్ నాగపూర్ సమావేశంలో చేసిన తీర్మానంలోని ఒక క్లాజులో, రైల్వే సమస్యా పరిష్కారానికి గౌరవప్రదమైన ఒడంబడికకు తాము సిద్ధమేనని పేర్కొనబడి వున్నదని, రాబోయే ఆగామి రైల్వే ఫెడరేషన్‌తో ప్రభుత్వం రాయబారాలు జరుపుతున్నదని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ పత్రికా విలేఖరులకు చెప్పాడు.

"సమాధాన మార్గానికి గల అవకాశాలను గురించి మాత్రమే నేడు మేము మాట్లాడుకున్నాం. రేపటి సమావేశంలో ప్రధాన సమస్యలను గురించి మరికొన్ని ముఖ్య విషయాలు తెలియగలవు" అని కూడా అన్నాడు. పత్రికావిలేఖరుడు అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ అయ్యంగార్ సమాధానం చెబుతూ "ధాన్యండిపోల సౌకర్యాలను రద్దుచేయడంవలన కార్మికులకు చెప్పుకోతగినంత నష్టం ఏమీ వుండదని, ఆమోదింపబడిన స్కేల్ ప్రకారం దానికి బదులు కరువుబత్తాలు ఇవ్వడం జరుగుతుందని" కూడా చెప్పాడు.

ఇక్కడేవున్న రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. సంతానంకూడా మాట్లాడుతూ ధాన్యం ఇతర నిత్యజీవితావసర వస్తువులను చౌకగా రైల్వే కార్మికులకు సరఫరా చేయడంవలన దాదాపు 30 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఖర్చు అవుతున్నదని అన్నాడు. శ్రీ జయప్రకాశ్ మాట్లాడుతూ సంభాషణలు రేపుకూడా జరగగలవని చెప్పాడు.

రేపటి సమావేశంలో రైల్వేశాఖామంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, డిప్యూటీ మంత్రి శ్రీ సంతానం, రైల్వేల చీఫ్ కమీషనర్ శ్రీ బాక్లే, ఇతర రైల్వే ఉద్యోగులు రైల్వే కార్మిక ఫెడరేషన్ తరపున శ్రీ జయప్రకాశ్, శ్రీ గురుస్వామి, శ్రీ ఖేడ్గికర్ (ఎమ్. ఎల్. ఏ.) మిస్టర్ పీటర్ అల్వార్స్ పాల్గొంటారు. రైల్వే కార్మికులు ప్రభుత్వానికి సూచించిన 22 కోర్కెలను గురించి రేపటి సమావేశంలో చర్చ జరుగుతుందని యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు. ధాన్యం డిపో సౌకర్యాలు, కరువు బత్తాలు, 1931 పూర్వం స్కేల్సుతో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాల పునర్నిర్ణయాలను గురించి మాత్రమే ముఖ్యంగా చర్చ జరుగుతుంది. రేపు కూడా చర్చ జరగడానికి నిర్ణయం జరగడమే రైల్వే సమ్మె జరగదనడానికి, అన్ని సమస్యలు క్రమంగా పరిష్కారం కాగలవనడానికి సూచన అని కొందరు భావిస్తున్నారు. ఈ సందర్భంలోనే రైల్వే కార్మిక ఫెడరేషన్ కార్యాలయ ప్రతినిధి ఒకరు ఇలా చెప్పారు.—

"మా కోర్కెలనుగురించి కృషిచేస్తున్న సందర్భంలో తంతి-తపాలా సంఘంవారితోకూడా కలిసి సమిష్టిగా పనిచేయడానికి నిర్ణయం తీసుకున్నాం. కనక స్వతంత్రించి మేము ఏ నిర్ణయం చేయలేము కనక తంతి-తపాలా కార్మికసంఘంవారితోకూడా ఆలోచించాలి. వారి కష్టాలుకూడా వెంటనే పరిష్కారంకావాలి తమ ఉద్యోగులైన రైల్వేవారిపట్ల సౌజన్యం చూపిన ప్రభుత్వం, తంతి-తపాలా శాఖవారిపట్లకూడా సుహృద్భావాన్ని చూపించాలి"

శ్రీ కామరాజనాడార్

వర్కింగ్‌కమిటీ సభ్యత్వం అత్యంత సంభవం

న్యూఢిల్లీ, జనవరి 3—

నూతన కాంగ్రెసు వర్కింగ్‌కమిటీలో తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ సభ్యుడుగా నియమింపబడతాడని తెలుస్తున్నది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ

మద్రాసు, జనవరి 3—

మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ జనవరి 18 వ తేదీని సమావేశమౌతున్నది జనవరి 17 వ తేదీని పార్టీ కార్యవర్గ సమావేశం జరుగుతుంది

మద్రాసు లెజిస్లేటివ్‌అసెంబ్లి కౌన్సిల్ ఎజెండా గురించి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ప్రధానంగా చర్చించగలదని తెలుస్తున్నది.

గత 48 గంటలనుంచి (3 వ తేదీ నుంచి) రాజకోటలో విపరీతమైన చలిగాలి వీస్తున్నదని రాజకోటనుంచి వార్త వచ్చింది.

నెలవంకపై నెహ్రూ మమత

(మన విలేఖరి)

అలహాబాద్, జనవరి 2—

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆనందభవనంలో పూర్తి విశ్రాంతి తీసుకుంటూ, తీరికగా, ఉల్లాసంగా కనిపించాడు. ఈసందర్భంలో కొందరు జెకోస్లోవాక్, అమెరికన్ మహిళలు ఆయనను కలుసుకొని ఇష్టగోష్ఠి జరిపారు పండిట్ నెహ్రూ హార్వర్ సతి అనే అమెరికన్ మహిళవైపు తిరిగి "గొప్పతనాన్ని మీ రెలా నిర్ణయిస్తారు?" అని ప్రశ్నించగా, "గొప్పవాళ్లు ప్రజలకు నాయకత్వం వహిస్తారు తమ నాయకత్వాన్ని ప్రజలు ఇష్టపడేటట్టు ప్రవర్తిస్తారు," అని ఆమె జవాబు చెప్పింది

"మనకు నాయకత్వం వహిస్తున్నాడనే భావం ప్రజలకు కలిగించకనే వారికి నాయకత్వం వహించడం ఉత్తమంకాదా?" అని వెంటనే నవ్వుతూ నెహ్రూ ప్రశ్నించాడు.

"మీ గొప్పతనాన్ని ప్రపంచమే గుర్తించింది." అని ఆమె జవాబు చెప్పింది.

"అయితే, మహాప్రపంచమే" అంటూ, ఆ ప్రసంగాన్ని మార్చడానికి విదియ చంద్రుని నెహ్రూ ఆమెకు చూపించాడు.

ఆమె: "బాలచంద్రునికంటె, పూర్ణ చంద్రుడే ఉత్తముడు కాదూ?"

నెహ్రూ: "నేనలా అనుకోను. పూర్ణచంద్రుని కంటె, బాలచంద్రుడే ఉత్తముడు. పూర్ణచంద్రుడు మర్నాటినుంచి నానాటికీ క్షీణించ నారంభించి గతానికి చిహ్నంగా కనిపిస్తాడు. బాలచంద్రుడు ఉజ్వల భవిష్యత్తుకు చిహ్నం. నేటి రాత్రి కంటే, రేపు, రేపటికంటె మర్నాడు ఎక్కువ కాంతిని ప్రసాదిస్తాడు"

నెహ్రూకు బాలచంద్రుడంటే చాలా ఇష్టం 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో ఆయన ఇలా వ్రాశాడు.

"మేము ఇక్కడికి (అహమద్ నగర్‌కోటకు) గాచేరనే నీలాకాశంలోని బాలచంద్రుడు మాకు స్వాగతమిచ్చాడు. నా కెల్లప్పుడూ జైలులో నేస్తంగా వున్న చంద్రుడు-పతనాభ్యుదయాలను, ఎడతెగని జనన మరణాలను స్ఫురింపజేసే చంద్రుడు-ప్రపంచ రామణీయకాన్ని స్ఫురింపజేసే చంద్రుడు-ఎప్పటి కప్పుడు మార్పుచెందుతున్నట్టు కనిపిస్తున్నా మారనిచంద్రుడు-నాకు మరింత మిత్రుడై ముచ్చటకొల్పాడు. నేను చంద్రుణ్ణి ఎన్నో అవస్థలలో, ఎన్నోపరిస్థితులలో మునిమాపు వేళలనుంచి వేకువవరకు పరికించాను."

"నెహ్రూనుచూస్తే అలహాబాదులో చూడాలి" అని ఒక మహిళ అన్నది. "అలహాబాదే నా స్వంత వూరు అయినా, నేను ఇక్కడికి రావడం చాలా అరుదు." అని నెహ్రూ వెంటనే జవాబు చెబుతూ, "అలహాబాద్ ఏమీ మార్పులేకుండా వుండడమే దాని గొప్పతనం. ఇక్కడ వుండడమే దాని గొప్పతనం. ప్రజలు ఏ వస్తువునైనా తరలించుకొనిపోగలరు. గాని, ఈ రెండు నదులను మూటగట్టుకొని పోలేరుకదా?" అని అన్నాడు.

హార్వర్ సతి — "మీరు రేడియోలోగాని, ఇతరత్రాగాని ప్రసంగించినప్పుడు వినగోరుతున్నాను."

నెహ్రూ — "నాకు నోటిజబ్బు—కాళ్ళ జబ్బు కలదని నా సహచరులు లోకరన్నారు. నేనెప్పుడూ తిరుగుతూ ప్రసంగిస్తూ వుంటాను. ఆ రెండు జబ్బులు మరింత ముదిరిపోవాలనా మీ ఉద్దేశం?" అని ఆయన, తనచుట్టూ మూగిన స్త్రీ పురుషులను పలకరించాడు.

ఆర్.ఎస్.ఎస్. అరెస్టులు

సి. పి. లో 5,000 మంది

నాగపూర్, జనవరి 3—

రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ సత్యాగ్రహ సందర్భంగా సి. పి., బేరార్ రాష్ట్రాలలో 5,000 పైగా అరెస్టు చేయబడ్డారని నేడు అధికారవర్గాలనుంచి తెలుస్తున్నది.

వీరిలో సగంమందికి మూడు మొదలుకొని ఆరునెలలవరకు శిక్షలు విధించబడ్డవి.

ప్రజారక్షణ చట్టం క్రింద డిటెయిన్ చేయబడ్డ ప్రధాన కార్యకర్తల సంఖ్య 150.

ఒక వారం రోజులుగా ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహం తగ్గిపోయిందని, కొన్ని జిల్లాలలో సంచలనమేలేదని అధికారులు అంటున్నారు

దక్కన్ సంస్థానాలలో 550 మంది

సాంగ్లి, జనవరి 3—

బొంబాయి రాష్ట్రంలో ఇటీవల లీనమైన దక్కన్ సంస్థానాలలో మొత్తం 550 మంది అరెస్టు చేయబడ్డారని తెలుస్తున్నది. వీరిలో 397 మంది సాంగ్లిలో, 138 మంది మీరజ్‌లో, 18 మంది జంఖండీలో అరెస్టు చేయబడ్డారు.

పార్లమెంట్ భవనం ఎదుట

న్యూఢిల్లీ, జనవరి 3—

ఇండియా పార్లమెంటు భవనం ఎదుట నేడు సత్యాగ్రహం చేసిన ఆరుమంది ఆర్. ఎస్. ఎస్ సభ్యులు అరెస్టు చేయబడ్డారు. పోలీసులు రాగానే వీధి క్రింద చతికిలపడ్డారు. పోలీసులు వీరిని మోసుకొనిపోయి వ్యానులో పడవేశారు.

చెరుకువాడవారి సన్మాన నిధి

మరికొన్ని కానుకలు


మద్రాసు, జనవరి 4—


కిందటి ప్రకటన జరిగిన పిమ్మట ఈ క్రింది మొత్తాలు క్రొత్తగా శ్రీ చెరుకువాడ వేంకట నరసింహంగారి సన్మాన నిధికి చేరినవని కోశాధిపతి శ్రీ పర్వతనేని బ్రహ్మయ్యగారు వ్రాస్తున్నారు

శ్రీ వేముల కూర్మయ్యగారు (మద్రాసు)	రు. 116
శ్రీ రామిరెడ్డి వెంకటరెడ్డిగారు పయాలుచేసి వసూలుచేసినది	70
శ్రీ బొబ్బా వీరభద్రుడుగారు, (కవుతరం)	25
శ్రీ తాళ్లూరి శేషగిరిరావుగారు, (కవుతరం)	25
శ్రీ గుళ్ళపల్లి చక్రపాణిగారు, (కవుతరం)	25
శ్రీ వల్లభనేని వెంకటరావుగారు	25
శ్రీ కాట్రగడ్డ రామకృష్ణయ్యగారు, (తడికెలపూడి)	25
శ్రీ ఉమ్మటకోట సుబ్బారాయుడుగారు, (పెనుగొండ)	20
శ్రీ తాపూరి కోదండరామయ్యగారు, (రావివారిపాలెం)	20
శ్రీ కోడూరి మధుసూధనరావుగారు	15
శ్రీ బోయన అప్పలస్వామిశెట్టిగారు, (సర్పవరం)	5
శ్రీ సెక్రటరీ, పద్మశాలీయ సంఘం (నిడదవోలు)	5
శ్రీ బాపూజీ గ్రంథాలయం, (కర్లపాలెం)	5
శ్రీ జరువరం గ్రామకాంగ్రెస్ సంఘము	5
	381
లోగడ ప్రకటించిన మొత్తం.	3,255
	రు. 3,646

[నిధికి కానుకలను పంపించగోరేవారు శ్రీ పర్వతనేని బ్రహ్మయ్యగారిపేర, "ఆంధ్రా ఇన్‌స్యూరెన్స్ బిల్డింగ్సు, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాస్, 1" చిరునామాకు పంపవచ్చు—ఎడిటర్, ఆంధ్రప్రభ.]

ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల మహాసభ ఆహ్వానసంఘ సభ్యుల సమావేశం 7-1-49 మధ్యాహ్నం సత్తెనపల్లి గుంటూరు రోడ్డు టాకీసులో జరుగుతుందని కన్వీనర్ శ్రీ వసుపులేటి కృష్ణమూర్తిగారు వ్రాస్తున్నారు.







Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 5
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు, గురువారం
6-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండో-పాకిస్థాన్ సరిహద్దులు

9 వ తేదీన ఉభయ ప్రతినిధుల సమావేశం

కరాచీ, జనవరి 4—

ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం జనవరి తొమ్మిదవ తేదీన కరాచీలో జరుగుతుంది. తూర్పు పంజాబు, పశ్చిమ బంగాలు సరిహద్దు సంఘర్షణలు, శరణార్థుల ఆస్తుల వరలాయింపు, ఆర్థిక సమస్యలనుగురించి ఈ సమావేశంలో నిర్ణయాలు జరుగుతవి. సరిహద్దు సంఘర్షణలపై పరిశీలనలకు గాను ప్రత్యేకంగా ఒక ట్రిబ్యునల్ నియామకం జరుగుతుందని తెలుస్తున్నది.

జపానునుంచి నష్టపరిహారాలు

ఈ సంవత్సరంలో సమస్యపై పరిష్కారం కుదరగలదట

వాషింగ్టన్, జనవరి 4—

జపానీస్ నష్టపరిహారాల సమస్య ఈ సంవత్సరంలో పరిష్కారం కాగలదని జపాను కంట్రోలు సంఘం అధ్యక్షుడు మేజర్ జనరల్ ఫ్రాంక్ అన్నాడు.

కంట్రోలు సంఘంలో ప్రస్తుతం అంగీకారం కుదరకపోయినప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాగలదన్నాడు.

బెంగుళూరు, జనవరి 4—

బహిరంగసభలలో జాతీయగీతాన్ని పాడవలసిన విధులనుగురించి మైసూరు ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది. "జనగణమన" గీతంతో సభలు ప్రారంభించి వందేమాతరం గీతంతో కాని, మైసూరు జాతీయగీతంతోకాని, రెండింటితో కాని ముగించాలని పై ప్రకటనలో సూచించబడ్డది.

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ: రాష్ట్రపతి ప్రకటన

ఇద్దరు ఆంధ్ర ప్రముఖులు ఆచార్య రంగా, కళా వెంకట్రావుగార్లకు స్థానం

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

జనవరి 9 వ తేదీని ఢిల్లీలో సర్దార్ పటేల్ భవనంలో

న్యూ ఢిల్లీ, జనవరి 5—

నూతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశం సర్దార్ వల్లభాయ్ పటేల్ భవనంలో (1 ఔరంగజేబ్ రోడ్డు, న్యూ ఢిల్లీ) ఈ నెల 9 వ తేదీ ఉదయం 8-30 గంటలకు జరుగుతుంది. ఇంత అవ్యవధిగా ఈ సమావేశం జరుపుతున్నందుకు రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి తన విచారాన్ని తెలియజేశారు.

తమిళనాడు ప్రతినిధిగా శ్రీ కామరాజనాడార్ ఎన్నిక

సంస్థానాల తరఫున శ్రీ నిజలింగప్ప, గోకుల్ భాయ్ భట్, రామ్‌సహాయ్‌గార్ల నియామకం

న్యూ ఢిల్లీ, జనవరి 5—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఈ క్రిందివారిని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమించారు:-

1. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ
2. సర్దార్ వల్లభాయ్ పటేల్
3. మౌలానా అబుల్‌కలాం ఆజాద్
4. మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్
5. శ్రీ జగ్‌జీవన్‌రామ్
6. పండిట్ గోవిందవల్లభపంత్
7. సర్దార్ ప్రతాప్‌సింగ్
8. డాక్టర్ రాజేంద్రప్రసాద్
9. డాక్టర్ ప్రఫుల్లచంద్ర ఘోష్
10. శ్రీ శంకరరావుదేవ్
11. శ్రీమతి సుచేతా కృపలానీ
12. శ్రీ కళా వెంకటరావు (మద్రాసు మంత్రి)
13. శ్రీ ఎస్. కె. పాటిల్ (బొంబాయి కాంగ్రెస్ అధ్యక్షుడు)
14. ఆచార్య ఎన్. జి. రంగా (ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు)
15. శ్రీ కామరాజనాడార్ (తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు)
16. శ్రీ దేవేశ్వరశర్మ (అస్సాంరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు)
17. శ్రీ నిజలింగప్ప (మైసూర్ కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షుడు)
18. శ్రీ గోకుల్ భాయ్‌భట్ (రాజపుత్రస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు)
19 శ్రీ రామ్ సహాయ్ (గ్వాలియర్-మాల్వా)

సర్దార్ వల్లభాయ్‌పటేల్ కోశాధికారిగా వుంటాడు. శ్రీ కళా వెంకటరావుగారు, శ్రీ శంకరరావుదేవ్ ప్రధాన కార్యదర్శులుగా వుంటారు.

"నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను"

శ్రీ కళా వెంకటరావుగారి ప్రకటన

ఏడవ తేదీన న్యూఢిల్లీ ప్రయాణం

మద్రాసు, జనవరి 5—

"మద్రాసు మంత్రివర్గంనుంచి నేను రాజీనామా చేస్తాను. పరోక్షరంగంలో నేను దేశానికి సేవ చేస్తాను" అని అఖిలఇండియా కాంగ్రెసు కార్యదర్శిగా నియమితులైన మద్రాసు రెవిన్యూ మంత్రి కళా వెంకటరావుగారిని ఆంధ్రప్రభ విలేఖరి అభినందించిన సందర్భంలో చెప్పారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమింపబడిన తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్‌తో కలిసి శ్రీ వెంకట్రావుగారు జనవరి ఏడవ తేదీన ఢిల్లీ బయలుదేరి వెడతారు.

పోర్ట్ ట్రస్ట్ బోర్డు నిర్మాణం

అఖిలభారత పోర్టుట్రస్టు అధ్యక్షుల సభ నిర్ణయం

బొంబాయి, జనవరి 5—

ఇండియా ప్రభుత్వం రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం అధ్యక్షతను జరుగుతున్న పోర్టుట్రస్టు అధ్యక్షుల ప్రథమ మహాసభ నేటితో సమాప్తమైంది. ఈ మహాసభ ఇకముందు ప్రతి సంవత్సరమూ జరుగగలదు. వచ్చేసంవత్సరం ఈ సభ కలకత్తాలో జరుగుతుంది.

నేటి సమావేశమైన సభ ఇండియాలోని ముఖ్యమైన రేవులలో సివిలు ఇంజనీర్లకు మెరీన్ (నౌక) ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడాన్ని గురించి, కొత్త నావికా శాసనం ప్రకారం పోర్టుట్రస్టు బోర్డులను నెలకొల్పడం గురించి చర్చించింది.

మొదటి సమావేశం ఈ నెల 3 వ తేదీన జరిగింది. రైలు, రవాణా శాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగారు దీనికి ప్రారంభోత్సవం జరిపారు. కార్యనిర్వాహక సంఘాలు, నౌకా కార్మికుల యోగక్షేమాలు ఉద్యోగాల నియామకం మొదలైనవి చర్చించబడ్డవి.

రవాణాశాఖ కార్యదర్శి శ్రీ వై. ఎన్. సుక్తంకర్, ప్రధానలేబర్ కమిషనర్ శ్రీ బలేశ్వర్ ప్రసాద్, రైల్వేబోర్డు డైరెక్టర్ మిస్టర్ కె. పి. మథ్రాని, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. నారాయణస్వామి గారలు ఈ సభలో పాల్గొన్నారు.

రాజకీయ బాధితులకు భూములు

వెంటనే కేటాయించవలసిందని ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, జనవరి 5—

పంచదార ధరలు

ప్రెస్ సెన్సార్‌షిప్

ఇండియా, పాకిస్థాన్‌లపై దక్షిణాఫ్రికా దెబ్బ

మన రెండు రాజ్యాల విమాన ప్రయాణీకులు తమ దేశం రారాదట

తమ సరిహద్దులపైగా ప్రయాణంకూడా నిషిద్ధమట

జోహాన్స్‌బర్గ్, జనవరి 4—

దక్షిణాఫ్రికామీదుగా ఇండియన్, పాకిస్థాన్ పౌరులు విమాన ప్రయాణాలు చెయ్యరాదని యూనియన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది. యూనియన్ ప్రభుత్వంనుంచి వ్రాతమూలకమైన అనుమతిలేనిదే ఈ రెండుదేశాల విమానాలు దక్షిణాఫ్రికామీదుగా వెళ్ళరాదని ఈ ప్రకటనలో కలదు.

యూనియన్ ప్రభుత్వం యాజమాన్యాన గల దక్షిణాఫ్రికన్ ఎయిర్‌వేస్ కంపెనీవారిచే జారీచేయబడిన సర్క్యులర్‌లో పై విషయం బహిరంగపరచబడింది. ఇండియన్, పాకిస్థాన్ ప్రయాణీకులు దక్షిణాఫ్రికాకు రావడానికిగాని, దక్షిణాఫ్రికామీదుగా వెళ్ళడానికిగాని అంగీకరించమని దీనిలో పేర్కొనబడింది.

దక్షిణాఫ్రికన్ ఎయిర్‌వేస్ కంపెనీవారి సర్క్యులర్‌లో ఇంకా ఈ క్రిందివిధంగా ఉదహరించబడింది:

"దక్షిణాఫ్రికాతో ఇండియా, పాకిస్థాన్‌లకు ప్రస్తుతం గల సంబంధబాంధవ్యాలను పురస్కరించుకొని, యూనియన్ ప్రభుత్వం అనుమతి లేనిదే ఆసియాదేశీయులు దక్షిణాఫ్రికాకు విమానాలలో రావడానికిగాని, దక్షిణాఫ్రికామీదుగా వెళ్ళడానికిగాని అంగీకరించవలదని మాకు యూనియన్ ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

"ఇదివరకే దక్షిణాఫ్రికాలో స్థిరనివాసాలు ఏర్పరచుకున్నవారికి, దక్షిణాఫ్రికన్ పాస్‌పోర్టులు గలవారికి ఈ ఉత్తరువు వర్తించదు."

మార్షల్ ప్రణాళిక ఫలితం

1953 నాటికి పంటలలో, పరిశ్రమలలో విశేషంగా అభివృద్ధి కానరాగలదట

ఆసియారాజ్యాలు లోగడవలె ఎక్కువగా దిగుమతులు కోరక పోవచ్చునని హెచ్చరిక

పారిస్, జనవరి 4—

1952-53 సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తిని నూటికి 30 వంతుల వరకు పెంచడానికి, 400 కోట్ల డాలర్లు ఖరీదు చేయగల ఆహారాన్ని అధికంగా ఉత్పత్తి చేయడానికి మార్షల్ ప్రణాళిక ప్రకారం సహాయం పొందుతున్న దేశాలన్నీ తగు ప్రణాళికలు తయారు చేసినవని ఆర్థిక సహకార సాధక సంఘం నేడు ప్రకటించిన తొలి నివేదికలో పేర్కొన్నది.

ఆర్థిక వ్యయప్రయాసలతో కృషిసాగించడం, అనేక త్యాగాలు చేయడం అత్యవసరమనికూడా ఈ నివేదికలో హెచ్చరిక చేయబడింది.

పశ్చిమ యూరప్ పునరుద్ధరణ కార్యక్రమం ... నికి పూర్వంవున్న ఎగుమతుల ప్రమాణాలకంటె కూడా తగ్గివున్నవి.

ఈ దేశాల పునరుద్ధరణ కార్యక్రమం విజయవంతంకావడం విపరీతంగా పెరిగిపోతున్న వాటి జనాభాల అవసరాలపైన, పారిశ్రామికాభివృద్ధి ...

ఆహార ధాన్యాల కొరత

ఇండియా దిగుమతులు

ఇండొనేసియా: తూర్పు జావాలో గెరిల్లా ప్రభుత్వం

ఎదురు ముట్టడులను జరపగా, ఆరు ప్రదేశాలు జాతీయ స్వాతంత్ర్య సమర సైనికుల కైవసమైనవట

బటేవియా, జనవరి 4—

నలుగురు ఇండొనేసియన్ రిపబ్లికన్ మంత్రులు తూర్పు జావా కొండలలో గెరిల్లా ప్రభుత్వాన్ని స్థాపించారని బటేవియాలోని చైనీస్ వార్తాపత్రిక "సిన్ పో" ప్రకటించింది.

రిపబ్లికన్ గెరిల్లా సైనికులు తూర్పు జావాలో ఆరు ప్రదేశాల్ని తిరిగి వశపరుచుకున్నారని కూడా ప్రకటించబడింది.

తూర్పు జావాలోని రిపబ్లికన్ గెరిల్లా ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఈ క్రింది విధంగా తెల్పబడింది:

"రిపబ్లికన్ గెరిల్లా సైనికులు లోమజ్జంగ్, ప్రోబోలింగో, మోజ్జకెర్టో, మోజ్జోసరీ, సిదోనార్జో, గ్రిసీ ప్రాంతాలను తిరిగి వశపరుచుకున్నారు. జావా, సుమత్రాలలో తీవ్రంగా పోరాటం జరుగుతున్నట్లు ఇంకా వార్తలు చేరుతున్నవి."

ఇండొనీసియన్ సమస్యా పరిష్కారానికి ప్రయత్నించే నిమిత్తం ... హాలెండ్‌నుంచి బయలుదేర బోయే ముందు డాక్టర్ డ్రీస్ ప్రకటనచేస్తూ, ఇండొనీసియాలో ... ముఖ్యమైన ... వున్నాయని అన్నారు.

రిపబ్లిక్‌కు జాపనీస్ యుద్ధనేరస్థుల సహాయం

వారు నేరారోపణ చేసిన ఆరుగురు జాపనీస్ ప్రధాన యుద్ధనేరస్థులు సుమత్రా తూర్పు తీరంలో రిపబ్లికన్ అధికారులకు సహాయపడుతున్నట్లు శావ వస్తున్నదని డచ్‌వారు ప్రకటించారు.

సుమత్రాలో పురోగమనం జరుపుతున్న డచ్ సైనికులకు వీరు పట్టుబడకుండా తప్పించుకొని పారిపోయారనీ, ఈ జాపనీస్ యుద్ధనేరస్థుల పేర్లు బ్రిటిష్ అధికారులకు తెలుసుననీ కూడా దీనిలో పేర్కొనబడింది.

డచ్ కోర్టులో అమెరికన్ వైమానికులకు శిక్ష

రిపబ్లికన్‌లకు ఆయుధాలను అందచేశారని ఆరోపణ

ఇండొనేసియన్ రిపబ్లిక్ దళాలకు దొంగగా ఆయుధాలను అందచేశారనే నేరాన్ని ఆరోపించి నేడు రియోద్వీప సముదాయంలోని టాన్‌జోంగ్పినాంగ్‌లోని డచ్‌కోర్టువారు ముగ్గురు అమెరికన్ వైమానికులకు జెయిలు శిక్షలు విధించారు.

ఈ ముగ్గురు నాలుగు నెలలనుంచి జెయిలులో వున్నందున ఈ నాలుగు నెలలను శిక్షాకాలంనుంచి తగ్గించినట్లు కూడా కోర్టువారు తీర్పు చెప్పారు.

వీరు సెప్టెంబరు 14 వ తేదీన 40 పెట్టెల ఆయుధాలను ఇండొనేసియన్ లాంచిలో ఎక్కిస్తూవుండగా సింగపూరు పోలీసులు, డచ్ పోలీసులు పట్టుకున్నారు.

జోగ్జకార్తా పౌరులు ఆయుధాల్ని అప్పగించారట

పరిశీలకులకు ఇంకా సౌకర్యాలు కలిగించలేదు

బటేవియాకు డచ్ ప్రధాని రహస్య ప్రయాణం

గ్రామాలలో రేషనింగ్

జనవరి మాసాంతానికి పూర్తిగా అమలు

మద్రాసు, జనవరి 5—

తెలుగుజిల్లాలలోని గ్రామాలలో రేషనింగ్ అమలుపరచడం జనవరి మాసాంతానికి పూర్తి కాగలదని తెలుస్తున్నది.

ఉత్తర ఆర్కాట్, రామనాడ్, కోయంబత్తూర్, విశాఖజిల్లాలలోని పట్టణాలలో రేషనింగ్ అమలుపరచడం ఫిబ్రవరి మధ్యంలో పూర్తి కాగలదనికూడా తెలుస్తున్నది.

మిగతా జిల్లాలలో రేషనింగ్ ప్రవేశపెట్టే విషయమై తలపోయడంలేదనీ, అత్యవసరమైతేనే తప్ప ఈ విషయం పరిశీలించబడదని శ్రీ వి.ఎన్. హెజ్మాడి (సివిల్ సప్లయిస్ కమిషనర్) నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్రంలో రేషనింగ్ అమలుపరచడానికి వర్షాభావం ... తృప్తిగా ... ఆహార పరిస్థితి విషయమై ఆందోళన పడవలసిన అవసరమేలేదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆహారధాన్యాల దిగుమతి

మద్రాసు, జనవరి 5—

5000 టన్నుల బియ్యం, 7000 టన్నుల గోధుమలు, 15,000 టన్నుల జొన్నపిండితో ఏడు ఓడలు ఈనెలలో మద్రాస్ హార్బర్ చేరగలవని తెలుస్తున్నది. విదేశాల నుంచి దిగుమతి అయ్యే ఆహారధాన్యాలలో జనవరికి ఈ కోటాను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.

1948 వ సంవత్సరానికి ఇండియా ప్రభుత్వం ప్రత్యేకించిన కోటాలో ... 80,000 టన్నుల ...

విల్లుగడ్డ అమ్మకం

మరికొన్ని లైసెన్సులు మంజూరు చేయబడుతవట

మద్రాసు, జనవరి 5—

పాలస్తీనా: యూదులపై తగు చర్య తీసుకొనడానికి త్వరలో భద్రతాసంఘసభ

లండన్, జనవరి 4—

మిత్రరాజ్యసమితి యుద్ధవిరమణ ఉత్తరువును ... ఉల్లంఘిస్తే తక్షణమే తగు ... కోసం మరికొన్ని రోజులలో ... సమావేశం ... బ్రిటిష్ ... రాజకీయ వర్గాలవారు భావి...

అరబ్బు రాజ్యాలకు బ్రిటన్ ఆయుధాలను సరఫరా చెయ్యడంపై వున్న నిషేధాలను తొలగించడాన్ని గురించి కూడా బ్రిటిష్ మంత్రివర్గం వచ్చే ... సమావేశంలో ...

ఇటలీ తాపత్రయం

పశ్చిమ యూరప్ రాజ్యాల కూటమిలో చేరడానికి కృషి

లండన్, జనవరి 1—

ఇండియా పట్ల భోపాల్ నవాబ్‌కు భక్తిశ్రద్ధలు కలవట
సంస్థాన ప్రధాని ప్రకటన

భోపాల్, జనవరి 4—భోపాల్ ప్రజాప్రభుత్వ ప్రధాని పండిట్ చతుర్నారాయణ మాలవీయ ప్రధాని పదవి స్వీకరించిన తర్వాత తొలిసారిగా పత్రికా రచయితలతో ముచ్చటిస్తూ, కాంగ్రెస్ వారే ప్రధానిగాను, ప్రధానమైన శాఖలలో కాంగ్రెస్‌వారే మంత్రులుగాను భోపాల్ సంస్థానంలో ప్రజాప్రభుత్వం నెలకొనడం సంస్థాన భావిని గురించి నిర్ణయించడానికి ప్రజల హక్కులను గుర్తించడానికి చిహ్నమని అన్నారు.

భోపాల్ నవాబ్ పరిస్థితిని ప్రస్తావించి, ఆయనను గురించి దుష్ప్రచారం చేయడానికి కొందరు స్వార్థ మనస్తాపాలను దురుపయోగ పరుచుకుంటున్నారని, సంస్థానం ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించినప్పటినుంచీ దానికి సంబంధించిన విధులన్నిటినీ నవాబు హృదయపూర్వకంగా నిర్వర్తిస్తున్నారని ఆయన అన్నారు.

భోపాల్ సంస్థానాన్ని పరిసర రాష్ట్రంలో లీనం చేయడాన్నిగురించి ప్రస్తావించి, భోపాల్ సంస్థానాన్ని ఇతరరాష్ట్రంలో లీనం చేయడమైనా, తక్కిన సంస్థానాలలో సమ్మిళితం చేయడమైనా ప్రజాభిప్రాయం ప్రకారం జరిగినప్పుడే లాభదాయకమని సంస్థాన కాంగ్రెస్ అభిప్రాయపడుతున్నదని, తమ భావిని నిర్ణయించదగినవారు ప్రజలేననే సిద్ధాంతంమీదే సంస్థాన కాంగ్రెస్ ఇదివరదాకా వ్యవహరిస్తున్నదని, ఈ విషయంలో వేరేవారినిర్బంధం వుండబోదని శ్రీ మాలవీయా అన్నారు.

సంస్థాన ఓటీ కరణోద్యమాన్ని భోపాల్ కాంగ్రెస్ మంత్రివర్గం అణచివేస్తున్నదనీ లీనీకరణకు అనుకూలంగా వున్నవారిని అరెస్టు చేస్తున్నదనీ కొందరు చేస్తున్న ఆరోపణలు నిరాధారాలు, ఈ సందర్భంలో ఒక్కడు కూడా అరెస్టు చేయబడలేదని, సంస్థానంలోని కొన్ని జిల్లాలలో పన్నుల నిరాకరణోద్యమాన్ని ప్రారంభించి, అరాజకాన్ని మతవిద్వేషాన్ని వ్యాపింపజేస్తున్న ఆర్. ఎస్. ఎస్. వారిని మాత్రమే సంస్థాన పోలీసులు అరెస్టు చేశారని, ఇలాంటివారిపైనే చర్యలు తీసుకున్నామని అన్నారు.

సంస్థానం స్వయంపోషకంగా మనగలదా?" అని ప్రశ్నించగా, వ్యవసాయ, ఖనిజ్యాన సాధన సంపత్తి సంస్థానంలో అపారంగా వున్నది గనుక దాన్ని ఉపయోగించుకుంటే ప్రస్తుతం సంస్థానం ఆదాయం 150 లక్షలు అధికం కాగలదని జవాబిచ్చారు.

బంజరు భూమిని సాగుచేసే ప్రణాళికలు
జయరామ్‌దాస్‌చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 5—ఇండియా ప్రభుత్వం ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ నేడు సి. పి.లో బంజరు భూములను సాగుబడికి తెచ్చే రెండు ప్రణాళికలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈరోజు ప్రారంభించిన 10,000 ఎకరాల సాగుబడి ప్రణాళికల అభివృద్ధిని పరిశీలిస్తారు.

కోటంబాలూకా యువజన కాంగ్రెస్ సమావేశం 8-1-49 మధ్యాహ్నం రాజోలు వీరభానుపుర మందిరంలో జరుగుతుంది.

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జనవరి 6, గురువారం

శుభ సూచన

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ఏ సమ్మె జరిగినప్పటికీ దేశానికి ముప్పే, ఇక, రైల్వే సమ్మె జరిగితే, దాని ఫలితాలు ఎంత విషమమైనవి కాగలవో చెప్పనలవికాదు.

ధరలలో తగ్గుదల లేదు. అవి ఇంతలో తగ్గుముఖం పట్టగల ఆశ కూడా లేదు. కొద్దిపాటి ఆదాయం వచ్చే కుటుంబాలవారు దిన మొక గండంగా సంసారాలను ఈదవలసి వస్తున్నది. రైల్వే పనివారిలో పెక్కుమంది కొద్దిపాటి జీతాలవారే. అందువల్ల "మాకు కడుపు నిండడం లేదు" అని వారు మొత్తుకొనడంలో తప్పులేదు.

"కాని, రైల్వేపనివారికి న్యాయం జరగడానికేమి, వారి కష్టాలు తీరడానికేమి సమ్మెతప్ప మరి దారిలేదా?"—ఈ ప్రశ్న ఇటీవల పెక్కుమందికి సహజంగా తోచివుంటుంది.

సమ్మె ప్రతి కార్మికునికి ఒక ప్రాథమిక స్వత్వం. దాన్ని నిరాకరించేది ప్రజాస్వామిక మనే పేరుకైనా తగదు.

అయితే, గత్యంతరం లేకపోయినప్పుడు తప్ప, న్యాయసాధనకేమి, కష్టనివారణకేమి సమ్మెను సాధనంగా చేసుకొనరాదు.

అయినదానికి, కానిదానికి—అయినప్పుడు, కానప్పుడు—సమ్మె చేయడం సంభవిస్తే, ఆర్థిక వ్యవస్థ శిథిలంకాక తప్పదు; దేశం సంక్షుభితమైపోక తప్పదు.

పైగా, ప్రజాప్రతినిధులే దేశ పరిపాలకులైనప్పుడు, ఇతర వర్గ ప్రజల యోగక్షేమాలతోపాటు కార్మిక సంక్షేమాన్ని సయితం సాధించడం ఆ పరిపాలకుల పరమ కర్తవ్యమైనప్పుడు, సమ్మెకుముందు సమాధాన సాధనకు గల సమస్తావకాశాల పరిశీలన జరగకపోవడం ఎంతమాత్రం క్షంతవ్యం కాదు.

రైల్వేపనివారికి రైల్వేబోర్డుతో వచ్చిన వివాదం సందర్భంలో సమ్మె నివారణకుగల సమస్తావకాశాల పరిశీలన జరగడం, ఈ ప్రయత్నం ఇప్పటికే కొన్ని సత్ఫలితాల నివ్వడం దేశ ప్రజలందరు సంతోషించదగిన విషయమని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఇండియా రైల్వేల మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న బొంబాయినుంచి చేసిన సంయుక్త ప్రకటనను బట్టి ప్రధాన వివాదాంశాల విషయంలో సమాధానం పొసగడానికి అవకాశం కలదని ఉభయపక్షాలు గుర్తిస్తున్నట్లుగా తెలుస్తున్నది.

రైల్వే సడపనవారికి [illegible] వారికి ప్రభుత్వ తెరువు లేదు. రైల్వే పనివారి తోడ్పాటు లేనప్పుడు రైల్వే బోర్డుకు మనుగడ లేదు. ఉభయపక్షాల యోగక్షేమాలలో పైరుధ్యం లేనప్పుడు సమాధానానికి కావలసింది కొంత సహనమే, కొంత ఔదార్యమే, కొంత సామరస్యాకాంక్షే.

ఉభయపక్షాలవారు ఈ విషయాలలో కొరతచూపడం లేదనడానికి బొంబాయి చర్చలు కొనసాగిన తీరణే తార్కాణం.

బొంబాయి చర్చలు కొనసాగిన వాతావరణంలోనే ఇకముందు జరగగల రాయబారాలు సయితం నడిచిన పక్షంలో వివాదపరిష్కారం తథ్యం కాగలదు.

వివాదం రానే రారాదు గాని, అది వచ్చినపిదప, సామరస్య పూర్వక సమాధానం జరగడం ఉభయపక్షాలవారు తమ కోర్కెలను కొంత తగ్గించుకొన్నప్పుడే; తమ పట్టుదలలను కొంత సడలించుకొన్నప్పుడే.

ఈ విషయాన్ని రైల్వేబోర్డువారేమి, ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ వారేమి విస్మరించబోరనే మేము ఆశిస్తున్నాము. శుభ సూచనతో బొంబాయిలో ప్రారంభమైన రాయబారాలు శుభోదర్కంగా ఢిల్లీలో సమాప్తి చెందగలవనే విశ్వసిస్తున్నాము కూడా.

సింగపూర్ దీవిలో తెంగా విమానాశ్రయం
అభివృద్ధి చెయ్యడానికి బ్రిటన్ కృషి

లండన్, జనవరి 4—బ్రిటిష్ విమానశాఖ మంత్రివర్గం, నూట ఇరవై లక్షల పౌనులు ఖర్చు పెట్టి సింగపూర్ దీవికి తూర్పుగావున్న చాంగీ విమానాశ్రయాన్ని అభివృద్ధి చెయ్యడానికి తయారుచేయబడ్డ ప్రణాళికలను అమలు జరపడం విరమించుకున్నట్లుగా నేడు ప్రకటించబడింది.

కాని, సింగపూర్ దీవికి పడమటనున్న తెంగా విమానాశ్రయాన్ని పెద్ద ఎత్తున సైనిక, పౌర, విమానాశ్రయంగా అభివృద్ధి చెయ్యడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించినట్టుగా తెలుస్తున్నది.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ప్రచురణ శాఖలు

నాగపూర్, జనవరి 4—రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల సమాచారశాఖ ప్రచురణశాఖల కార్యక్రమాలను సమిష్టిగా నిర్వహించడానికిగాను రాష్ట్ర-సంస్థాన-కేంద్ర ప్రభుత్వాల సంస్థానాల ప్రచురణశాఖామంత్రుల, సమాచారశాఖా డైరెక్టర్ల సమావేశం జరపవలసిన ఆవశ్యకతను గురించి ఇండియా ప్రభుత్వం వివిధ రాష్ట్రాల అభిప్రాయాలను సేకరిస్తున్నదని తెలుస్తున్నది. ఈ సమావేశం ఈ నెల ఆఖరు వారంలో బొంబాయిలోగాని, ఢిల్లీలోగాని జరగవచ్చునని తెలుస్తున్నది.

బొంబాయి మెడికల్ విద్యార్థులు

బొంబాయి, జనవరి 4—జీతాలను పెంచిన సందర్భంలో పూనా బొంబాయిలలోని మెడికల్ విద్యార్థులు కొన్ని రోజులనుంచి నిరాహారదీక్ష సాగిస్తున్నారు. వీరి సమస్యలను పరిశీలించడానికి ప్రభుత్వం అనధికార సంఘాన్ని నియమిస్తే, విద్యార్థులు తమ సమ్మెను విరమిస్తారని సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా నేడొక ప్రకటన చేశారు.

రాజకుమారి అమృతకౌర్

న్యూఢిల్లీ, జనవరి 4—కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖవారు ఢిల్లీలో సహకార ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు. వీనిలో ఆరింటికి ఆరోగ్యశాఖ మంత్రి రాజకుమారి శ్రీమతి అమృత్‌కౌర్ జనవరి ఆయిదవ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ పది కేంద్రాలలోనూ ఆరు అలోపతిక్, రెండు హోమోపతిక్, రెండు ఆయుర్వేద కేంద్రాలుగా వుంటవి.

డయ్యూ గవర్నర్

జునాగడ్ జనవరి 4—పోర్చుగీస్ వలసరాజ్యమైన డయ్యూ ప్రాంతపు గవర్నర్ నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చి నేడు రాజ్‌కోట్‌కు బయలుదేరాడు.

డయ్యూను ఇండియా ప్రతికూల చర్యలకు స్థావరంగా వినియోగించదలచుకున్నారనే వార్తలు నిరాధారమైనవని గవర్నర్ అన్నాడు.

మద్రాసు వార్తలు

మద్రాసు, జనవరి 5—జీత భత్యాలు, పని వేళలు మున్నగు విషయాలలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసన తెల్పుటకై జనవరి 20 వ తేదీన ఉదయం 9-30 నుంచి 10-30 వరకు హర్తాళ్ జరపాలని చెన్నపురిలోని స్టేట్ బస్సు కార్మికులు గడచిన రాత్రి నిర్ణయించారు.

• • •

మంగళవారం రాత్రి పెరంబూర్ రైల్వే స్టేషనులో ఇద్దరు స్త్రీలవద్ద పోలీసులు కొన్ని నారాయి సీసాలను పట్టుకొని వారిని వెంటనే అరెస్టు చేశారు.

• • •

నగరాభివృద్ధి సంఘం ఆధ్వర్యాన క్రొన్నస్మిత్ నగర్‌లో నిర్మింపబడుచున్న వసతి గృహాలు మొదటి జనవరి మూడవవారంలో పూర్తి కాగలవని తెలుస్తున్నది. ఈ వసతి గృహనిర్మాణానికి 8000 రూపాయలకుమించి ఖర్చు కాలేదట.

• • •

బొంబాయి ప్రభుత్వం కార్పొరేషన్ తల పెట్టిన గృహనిర్మాణ ప్రణాళికలను పరిశీలించే నిమిత్తం మద్రాసు నగరాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కె. నంబియార్ జనవరి తొమ్మిదవ తేదీని బొంబాయికి పయనమౌతారు.

మూడు గజాలపైగా పొడవుగల వ్యక్తి

రంగూన్, జనవరి 4—ఒడ్డూ, పొడుగులలో అసాధారణంగా వున్న తాలుకా అనే పేరుగల వ్యక్తిని పెగూ జిల్లావాసు లందరు అతి విచిత్రంగా ఎగబడి చూస్తున్నారు. ఇతని పొడుగు 9 అడుగుల 8 అంగుళాలు, 27 సంవత్సరాల వయస్సు. కాని వయస్సునుబట్టి సామాన్యంగా వుండవలసిన తూకంకంటె మూడురెట్లు తూకం వున్నారు. ఇతడు పడాంగ్‌జాతికి చెందినవాడని, కరెన్ పర్వతప్రాంత నివాసి అని తెలుస్తున్నది. కరెన్ తప్ప మరొక భాష రాదు. (యు. పి. ఐ)

భారతదేశం గారాబు బిడ్డ

(మన విలేఖరి)

అలహాబాద్, జనవరి 3—"బాలురుగా పండిట్ నెహ్రూను గారాం చేసి చెడగొట్టారు. పెద్దవాడైన పిదప ప్రేమచూపి చెడగొడుతున్నారు. ఆయన ఎక్కడికి వెళ్ళినా వందలాది స్త్రీలు, పురుషులు, బాల బాలికలు మాత్రమే కాకుండా, వృద్ధ స్త్రీలు కూడా చేతులెత్తి ఆయనకు నమస్కరిస్తారు. 'అని నేటి రాయంత్రం ఇండియన్ కాంగ్రెసు సమావేశానికి అధ్యక్షత వహించిన యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీదేవి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు స్వాగతమిచ్చింది.

ఈ సందర్భంలోనే శ్రీమతి సరోజినీదేవి ఇంకా ఇలా అన్నది:—

"ఆయన జన్మతహా కవి; ఆసక్తినిబట్టి వైజ్ఞానిక శాస్త్రవేత్త కాని, రాజకీయ వేత్తగా పరిణతి చెందాడు. ఆయనలో ఏదీ కృతకమైన ఉత్తేజం, ఉత్సాహం, ధైర్యసాహసాలు అపురూపమైనవి. ప్రపంచానికంతటికి సందేశమివ్వగలిగిన మహనీయమూర్తి. ఆ సందేశాన్ని నలుమూలలా వ్యాపింపజేస్తున్నాడు. తినడానికి తిండి, తలదాచుకోడానికి నెలవు మాత్రమేగాక మానవునికి అవసరమైనవన్నీ సోదర ప్రజానీకానికి ఒనగూర్చేవరకు ఆయన విరమించడు—విశ్రమించబోడు."

సభను ప్రారంభించవలసిందిగా పండిట్ నెహ్రూను ఆహ్వానిస్తూ శ్రీమతి సరోజినీనాయుడు ఇంకా ఇలా అన్నది:—

"జగద్విఖ్యాతి పొందిన ప్రధానీ! కాసేపు ఆ ప్రధాన మంత్రిత్వాన్ని వదలివేసి శాస్త్రవేత్తగా మారి, ఉత్తేజకరంగా ఉపన్యసించండి. కాసేపు మాత్రమే సుమా!"

అంతట ప్రేక్షకులు దిక్కులు పిక్కటిల్లేటట్లు హర్షధ్వనులు చేస్తూవుండగా, పండిట్ నెహ్రూ సభను ప్రారంభించాడు. (ఇందుకు సంబంధించిన భాగాన్ని "ఆంధ్రపత్రిక" ప్రచురించింది)

"మట్టితోనే మంచి ఇండ్లు కట్టవచ్చు"
గృహసమస్యా పరిష్కారానికి పండిత నెహ్రూ సూచన

అలహాబాద్, జనవరి 4—అలహాబాద్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టువారు అతాలా ప్రాంతంలో నిర్మించిన శరణార్థుల వసతిగృహాలకు ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు. (ఈ వార్తను "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది. దాని వివరాలివి).

ప్రారంభోత్సవం జరపడానికి పండిట్ నెహ్రూ మోటారుకారులో వెళ్ళుతుండగా ప్రజలు జయజయధ్వానాలు చేశారు. ప్రారంభోత్సవం జరుపుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—"శరణార్థులకు వసతి కల్పించడం చాలా క్లిష్ట సమస్య. ఈ సమస్యను పరిష్కరించడానికి యిండియా ప్రభుత్వం యథాశక్తి ప్రయత్నిస్తున్నది. ఇండ్లు కట్టే కార్ఖానాను ఒకదానిని ఢిల్లీలో నాలకొల్పాలని ఇండియా ప్రభుత్వం తలపెట్టింది. ఈ కార్ఖానా 24 గంటలలో 2,200 రూపాయల వ్యయంతో ఒక ఇంటిని నిర్మించగలదు కాని ఒక కార్ఖానా ఇండియా అంతటా ఇండ్లను నిర్మించజాలదు కదా! ప్రతినగరమూ, నిర్వాశ్రయులకు సాధ్యమైనంతవరకు వసతి కల్పించాలి.

"ఉక్కు, ఇనుము మున్నగునవి దొరకనందున ఇండ్లు కట్టడం సాధ్యంకావడంలేదని వాదించడం నిరర్థకం. ఇవి తక్కువగా వున్నమాట వాస్తవమే. ఇండియా ప్రభుత్వం దిగుమతుల ద్వారాను, ఉత్పత్తి ద్వారాను వీటికొరతను తీర్చడానికి ప్రయత్నిస్తున్నది. అంతవరకు ఇండ్లు లేకుండా వుంటామా? పూర్వం మట్టితోనే మంచి ఇండ్లను కట్టేవారు. మట్టికి మనదేశంలో కరువులేదు కదా!"

భారతదేశంలో గృహసమస్య తొలగేవరకూ, సినిమాలు, పెద్ద భవనాలు కట్టడం ఆపివేయాలని నెహ్రూ సూచించారు.

అస్సాం గవర్నర్ గిరి
జనవరి 6 వ తేదీన నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 4—జనవరి ఆరవతేదీన జరుగు కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అస్సాం గవర్నర్ నియామకాన్ని గురించి అంతిమ నిర్ణయం జరగవచ్చునని ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నారు. రాజ్యాంగ పరిషత్తులోని అస్సాం సభ్యులు గవర్నర్ నియామకానికి పేర్లను ప్రధానమంత్రికి సూచించారని, వీరిలో శ్రీ ప్రకాశం పంతులుగారి పేరుకూడా వున్నదని పాఠకులకు విదితమే. ఆ నాలుగు పేర్లలోనే ఎవరినో ఒకరిని నిర్ణయించాలని కేంద్ర మంత్రివర్గాన్ని అస్సాం ప్రతినిధులు కోరారు.

కేంద్ర ప్రజాప్రతినిధుల సభ
సభ్యుల సంఖ్య అయిదు వందలకు మించిపోరాదని భారత రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5—ప్రజాప్రతినిధుల శాసనసభ ఎన్నికలు గురించిన సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తుసభ్యులు నిన్న ఆమోదించారు. (అప్పుడు జరిగిన చర్చలోకొంత భాగాన్ని "ఆంధ్రపత్రిక" నిన్న ప్రకటించింది. మిగతా భాగాన్ని నేడు ప్రకటిస్తున్నాము):

ప్రభుదయాళ్ హిమత్ సింగ్ ప్రసంగిస్తూ క్యుములేటివ్ పద్ధతిని జరిగే ఎన్నికల విధానాన్ని ప్రతిఘటించారు.

సర్దార్ హుకుమ్‌సింగ్ జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్యం ఇచ్చేపద్ధతిని బలపరుస్తూ ఇలా అన్నారు:

ఇప్పటివరకు మైనారిటీలు ప్రత్యేకనియోజక వర్గాల సౌకర్యం, "వెయిటేజి" సౌకర్యం అనుభవించారు. ఇప్పుడు అవి రెండూ పోతున్నవి. ఇక మైనారిటీల హక్కుల రక్షణకు రెండే మార్గాలు, (1) స్థానాల ప్రత్యేకింపు (2) సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటుద్వారా జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్యం ఇచ్చేపద్ధతి. స్థానాల ప్రత్యేకింపు మూలంగా మైనారిటీలకే ఎక్కువ అన్యాయం జరుగుతున్నది. 'మైనారిటీలకు నూటికి 30 స్థానాలను కేటాయించడమంటే, పరోక్షంగా మెజారిటీవర్గానికి నూటికి 70 స్థానాలను కేటాయించినట్లే ఔతుంది.

శ్రీ మునిస్వామి పిళ్లైగారు (హరిజన సభ్యుడు) షెడ్యూల్డ్ తరగతుల తరపున ఈ సూత్రాన్ని బలపరుస్తూ, ఎన్నికల సందర్భంలో ఇట్టి సంస్కరణ అత్యవసరమన్నారు.

పూనా ఒడంబడిక ప్రకారం షెడ్యూల్డ్ తరగతి అభ్యర్థులు మొదట పానెల్ ఎన్నికలకు, తర్వాత సాధారణ ఎన్నికలకు నిలవవలసి వస్తున్నదనీ, అందుమూలంగా అభ్యర్థులు చాలా చిక్కుపడవలసి వస్తున్నదనీ ఆయన సూచించారు. మైనారిటీలహక్కుల రక్షణ నిమిత్తం స్థానాలను రిజర్వుచేయడానికి సభవారు నిర్ణయించుకున్నారు గనుక, షెడ్యూల్డ్ తరగతులకు గల సంరక్షణలను భంగపరచకూడదని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ హెచ్. జె. ఖండేకర్‌గారు శ్రీ మునిస్వామి పిళ్లై ప్రకటించినభావాలను ఆమోదిస్తూ కమ్యూనల్ అవార్డ్, పూనా ఒడంబడికల పుట్టుపూర్వోత్తరాలను విశదపరిచారు. క్యుములేటివ్ పద్ధతిని వోటింగ్ జరిగితే వోటర్లు తమతమ మతాలకు చెందిన అభ్యర్థులకే వోట్లు ఇవ్వడం జరుగుతుందిగనుక, అది పరోక్షంగా ప్రత్యేక నియోజకవర్గాలకే దారితీస్తుందని ఆయన తెలిపినారు. ఇండియాలో సాధారణ ఎన్నికలు జరిగేముందు కొత్తగా జనాభాలెక్కలు తయారుచేయించాలని, ఇలా సరికొత్త సంఖ్యా వివరాలు తెలుసుకోనిదే స్థానాలను రిజర్వు చేయబోవడం అసందర్భంగా వుంటుందనీ ఆయన అన్నారు.

శ్రీ విశ్వనాథదాస్:—"ప్రస్తుతం వయోజనులకు వోటింగు హక్కులనే ప్రధాన సమస్యను గురించి మనం చర్చిస్తున్నాము. వోటర్లు 20 కోట్ల మంది వుంటారు. వారికై 2,00,000 పోలింగ్ స్టేషన్లను, అనేకలక్షల పోలింగ్ ఆఫీసర్లను నియమించవలసి వుంటుంది. ఈ బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రభుత్వంవారు ఎట్టి ఏర్పాటును చేస్తున్నట్లు కనిపించదు. ప్రజలు ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి పెద్ద ఎత్తున తరలివెళ్ళినారు. కనుక, పాత జనాభా లెక్కల ప్రాతిపదికపై ఎన్నికలు జరపడం సముచితం కాదు దీనికై తక్షణం జనాభా లెక్కలు తీయించాలి. ప్రజలందరూ విద్య నేర్చుకున్నప్పుడు తప్ప వారు వోటింగు హక్కులను సక్రమంగా వినియోగించుకోలేరు. కనుక ప్రజానీకాన్ని విద్యావంతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను"

ముస్లిములకు స్థానాల కేటాయింపు అనవసరం

మౌలానాహస్రత్ మొహానీ ఇలా అన్నారు: "సంయుక్త నియోజకవర్గాలు, నియోజకులకు వోటింగు హక్కులు వుండేటప్పుడు వాటితో మైనారిటీలకు స్థానాల ప్రత్యేకింపుపద్ధతి పొసగదు. ముస్లిములకు సంబంధించినంతవరకు మైనారిటీలకు స్థానాల కేటాయింపు అనేది స్వతంత్ర ఇండియాలో ముస్లిములను అవమానించినట్లే ఔతుంది. స్వతంత్ర ఇండియాలో ముస్లిములు మైనారిటీగా లేరు. వారు మెజారిటీగానే వున్నారు. గనుక, ఇట్టిస్థానాల కేటాయింపు సౌకర్యాన్ని వారు నిరాకరిస్తారు. (హర్షధ్వనులు) జాతీయ ముస్లిములు మాత్రమే స్థానాల ప్రత్యేకింపు కావాలని కోరుతున్నారు. అలా ప్రత్యేకించిన స్థానాలన్నీ తమకే దొరుకుతాయని వారు ఆశపడు తున్నట్లున్నారు. కాని, మొత్తంమీద ముస్లిములు ఈ పద్ధతికి ఇష్టపడడంలేదని చెప్ప రిస్తున్నాను."

జ్ఞాని గురుముఖసింగ్ ముసాఫిర్ ప్రసంగిస్తూ, శిఖులకు స్థానాల ప్రత్యేకింపు అనవసరమనీ, అది వారికి హానికరమని సూచించారు. రాజ్యాంగ విధానంలో ఇట్టి ఏర్పాటు అసలు వుండకూడదనీ, హరిజనులకు ఇట్టి ఏర్పాటు అవసరమైతే, దానికై ఒక సాంప్రదాయాన్ని అనుసరించవచ్చునని ఆయన తెలిపినారు.

శ్రీ శిబ్బన్‌లాల్ సక్సేనా ఈ సూత్రాన్ని బలపరిచారు, మతంతో సంబంధంలేని రాజ్యాంగ విధానంలో ఏ వర్గానికీ స్థానాల ప్రత్యేకింపు వుండకూడదని ఆయన వాదించారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రసంగిస్తూ, మైనారిటీలకు స్థానాల ప్రత్యేకింపు అనవసరమని మిస్టర్ కరీముద్దీన్ చేసిన ప్రకటనను హర్షించారు కాని, మిస్టర్ కరీముద్దీన్ ప్రవేశ పెట్టినసవరణను శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఖండించారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇంకా ఇలా అన్నారు:—మిస్టర్ బేగ్ ఒక సవరణను ప్రవేశపెడుతూ సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటు పద్ధతిని జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్యం ఇవ్వడమనేది సంక్లిష్టకరమైన విధానం కావన్నారు. వోటర్లు లక్షల సంఖ్యమీద వుంటారనీ, వారిలో హెచ్చుమంది చదువురానివారు గనుక, సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటు పద్ధతిని ఏ విధంగా వోటు చేయాలో వారికి తెలియదని ఆయన వాదించారు. కాని క్యుములేటివ్ వోటింగ్ పద్ధతిలో కూడా క్లిష్టత వున్నది.

"ప్రజా ప్రతినిధుల శాసనసభలో సభ్యుల సంఖ్యకు పరిమితి వుండకూడదని ప్రొఫెసర్ షా సూచించారు. ప్రస్తుతం 500 మంది సభ్యులు వుండాలని నిర్ణయించిన సంఖ్యయే చాలా అధికం ఇతర ప్రాంతాలు యూనియన్‌లో కలిసినప్పుడు ఈ పరిమితిని పాటించక సభ్యుల సంఖ్యను పెంచడానికి ఏర్పాటు వుండనే వున్నది.

"చదువులేనివారు వోటుచేయకూడదని, రెండు సంవత్సరాలలో ప్రజలకందరికీ చదవడం, వ్రాయడం నేర్పాలని పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ అన్నారు. ఇది ఆచరణసాధ్యమైన ప్రతిపాదన కాదు. ఒక్కొక్క పరిస్థితిలో పెద్దచదువు చదివిన వారికన్న విద్యావిహీనులే ఎక్కువ ఇంగితజ్ఞానంతో ప్రవర్తించడాన్ని మనం చూస్తున్నాము ఇలాగ చదువురాని వారిపై వోటింగ్ విషయంలో అనర్హతలు కల్పించడంకన్న ప్రతివ్యక్తీ తప్పక వోటుచేయాలని నిర్బంధాన్ని ప్రవేశపెట్టడమే సముచితం. ఎన్నికలకు సంబంధించిన ఈ ఏర్పాటును ప్రస్తుతం సభవారు ఆమోదిస్తున్నారు గనుక, వోటర్ల జాబితాలు సిద్ధపరచడానికి రాష్ట్రీయ ప్రభుత్వాలు, సంస్థానాల ప్రభుత్వాలు పూనుకుంటాయి."

డాక్టర్ అంబేడ్కర్ జవాబు

డాక్టర్ అంబేడ్కర్ చర్చలకు జవాబిస్తూ ఇలా అన్నారు: "క్యుములేటివ్ వోటింగు పద్ధతిని ప్రజలకు జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం ఇవ్వాలనే పద్ధతిని నేను ఆమోదించలేను. జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం ఇవ్వదమనే సందర్భంలో ప్రతివోటరూ కనీసం అంకెలైనా నేర్చుకుని, బాలెట్ కాగితంపై గుర్తుపెట్టడం తెలిసినవారై వుంటారనే మనం ఊహించుకోవాలి. కాని, ఈ దేశంలో ప్రజల స్థితినిబట్టిచూస్తే అలా ఊహించుకోడానికి ఎంతమాత్రం అవకాశంలేదు. జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం ఇచ్చే వోటింగు విధానాన్ని చదువురాని ప్రజానీకంపై విధించడం మిక్కిలి అసమంజసం.

"ప్రస్తుతం తలపెట్టబడిన పరిపాలనా విధానం సందర్భంలో ప్రజలకు జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం ఇచ్చే పద్ధతి పొసగదు. రాజ్యాంగం ముసాయిదాలో పార్లమెంటరీ పరిపాలనా విధానం సూచితమైనది. దీనినిబట్టి ప్రభుత్వం పూర్తిగా అయిదు సంవత్సరాలకాలం పదవిని నిర్వహించ నవసరంలేదు. సభలో మెజారిటీ పక్షానికి విశ్వాస పాత్రమై వున్నంతకాలమే అది పదవులు నిర్వహిస్తుంది.

"జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రజలకు ప్రాతినిధ్యం ఇవ్వాలనుకుంటే, శాసనసభ చిన్న చిన్న వర్గాలుగా చీలిపోతుంది. ఈ సందర్భంలో ఏక వ్యక్తి నియోజకవర్గంనుండి ఒకమనిషికి ఒక వోటు అనే పద్ధతిని అవలంబించడం సమంజసమా, లేక జనసంఖ్య నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం ఇవ్వడం సమంజసమా అనే విషయాన్ని గురించి సమాలోచనకు 1910 లో బ్రిటిష్ పార్లమెంటువారు రాయల్ కమిషన్‌ను నియమించారు. కాని, జనసంఖ్య నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం ఇవ్వబోయామంటే, దానిమూలంగా నదవిలో స్థిరమైన ప్రభుత్వం ఏదీవుండడానికి వీలుపడదు. గనుక, ఈ విషయంలో రాయల్ కమిషన్ సిఫారసులను పార్లమెంటు ఆమోదించలేదు.

"ముమ్ముందు ప్రభుత్వంవారు ప్రజలకు సౌకర్యాలు చేసినాసరే, చేయకపోయినా సరేగాని వారు స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరిచి, శాంతిభద్రతలను జాగ్రత్తగా కాపాడుతుండడం మాత్రం విధిగా చేయాలని నా దృఢ విశ్వాసం. అందువలన ప్రభుత్వం సుస్థిరతకు భంగమాటు కలిగించే సవరణను ఆమోదించడానికి సందేహిస్తున్నాను.

ఈ దేశ ప్రజలు అనేక సంవత్సరాలకిందట మెజారిటీ, మైనారిటీ వర్గాలుగా చీలిపోయారు. ఈ చీలిక సహజమో, అసహజమో, లేక దేశాభ్యున్నతిని నిరోధించడానికి బుద్ధిపూర్వకంగా తీయబడిందో నేను చెప్పజాలను.

మెజారిటీ-మైనారిటీ ఒడంబడిక

"దేశంలో మెజారిటీ, మైనారిటీవర్గాలు అనేవి రెండువున్న మాట మాత్రం వాస్తవం. భావి రాజ్యాంగవిధాన నిర్ణయం సందర్భంలో అనుసరించవలసిన సూత్రాలనుగురించి చర్చించుకోడం నిమిత్తం రాజ్యాంగపరిషత్తు ఆదిలో సమావేశమైనప్పుడు, ప్రాతినిధ్యవిధానం సందర్భంలో వివిధమైనారిటీ సంఘాలకు, మెజారిటీ సంఘానికి మధ్య ఒక ఒడంబడిక కుదిరింది. ఈ ఒడంబడిక ఒకవిధంగా ఇచ్చిపుచ్చుకునే ఏర్పాటువంటిదే. రాజ్యాంగ పరిషత్తు సమావేశం కావడానికి పూర్వం ప్రత్యేక నియోజకవర్గాల సౌకర్యం అనుభవించిన మైనారిటీలు ఆ సౌకర్యాన్ని వదలుకోడానికి ఇష్టపడ్డారు. ఏ సంఘానికి స్థానాల ప్రత్యేకింపు ఇప్పటికి ఇచ్చి వరకు ఇష్టపడిన మెజారిటీ సంఘంవారు ప్రస్తుతం అప్పటికి అంగీకరించారు. ఈ ఒడంబడికి ఫలితంగా వివిధమైనారిటీలకు ప్రాతినిధ్యం విషయమై స్థానాలను నిర్ణయించడానికి వీలుపడింది సంయుక్త నియోజక వర్గాలపద్ధతినే వారికి ఈ స్థానాలను లభింపజేయాలని అందులో నిర్దేశించబడినది.

రాజ్యాంగ విధానం ముసాయిదాలోని క్లాజులనుగాని, పూర్వం మెజారిటీ సంఘాలకు, మెజారిటీ సంఘానికి మధ్య జరిగిన ఒడంబడికనుగాని సవరించడానికి సభ్యులకు హక్కులేదు. కాని, వారు దీనికై "ఎక్కువదాయి" తొక్కరాదు.

"ఈ విషయాన్ని మైనారిటీల నిర్ణయానికి వదలివేయడమే ఉచితం. ఏ సంఘమైనా స్థానాల ప్రత్యేకింపు అనవసరమని భావించినచో ఆ సంఘంవారు దానికి సంబంధించిన సెక్షన్‌లో వారి సంఘం పేరును కొట్టివేయించుకోవచ్చు. మరొక మైనారిటీ సంఘానికి ఇలా స్థానాల ప్రత్యేకింపు వుండడమే అభిమతమైతే, దానిని అట్టి సౌకర్యాన్ని వినియోగించుకోనివ్వాలి."

తుదకు డాక్టర్ అంబేడ్కర్ ప్రస్తుతం చర్చ జరిగిన సూత్రం సందర్భంలో శ్రీ కృష్ణస్వామి భారతి, ప్రొఫెసర్ కె. టి. షా, శ్రీ కె. ఎ. కామత్‌గార్ల సవరణలను మాత్రం ఆమోదించారు.

అంతట ఈ సూత్రాన్ని పై సవరణలతో సహా సభవారు ఆమోదించారు. ఆ పైన రాజ్యాంగ పరిషత్తు సమావేశం బుధవారంనాటికి వాయిదా పడింది.

వార్తావాహిని

జనవరి తొమ్మిదవతేదీ సాయంకాలం ఆరున్నర గంటలకు బొంబాయి జర్నలిస్టుల యూనియన్‌వారు గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారి గౌరవార్థం టాజ్‌మహల్ హోటలులో విందు ఏర్పాటు చేశారు.

• • •

అలహాబాదులో జరుగుతున్న ఇండియా సైన్సు కాంగ్రెస్‌లో పాల్గొనడానికి అమెరికానుంచివచ్చిన ప్రొఫెసర్ సి. బోర్లింగేమ్ నాల్గవ తేదీన విమానంమీద కలకత్తా వెళ్లారు. అక్కడనుంచి బయలుదేరి శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళతారు.

• • •

జయపూర్‌లో ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి తగిన సూచనలు చేయడానికి అధికారులు, అనధికారులతో కలిసిన సలహాసంఘాన్ని జయపూర్ ప్రభుత్వం నిర్ణయించింది.

• • •

టెక్స్‌టైలు పరిశ్రమలో స్పిన్నింగ్ రింగులు, మరకదుళ్లు, మగ్గాలు మొదలగు వివిధ ఉపపరిశ్రమలకు రక్షణ కలిగించవలసిన ఆవశ్యకతను గురించి పరిశీలన జరపవలసిందని ఇండియా ప్రభుత్వం టారిఫ్ బోర్డువారిని కోరింది.

"భారతమాత బిడ్డలం మాత్రమేకాక, నవభారత జననీజనకులంకూడా"
ప్రజానీకం బాధ్యతపై పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 4—"ఇండియానుగురించి మనమందరం మన యిష్టం వచ్చినట్లు మాట్లాడుతాము. ఇండియా అదిచేయాలి, ఇది చేయాలి అని మనమంతరం కోరుతాము. అందుకు ప్రతిఫలితంగా ఇండియాకు మనమేమి యిస్తున్నాము? మన మెలావుంటే అలాగే, అంటే మనమునట్టే ఇండియా వుంటుంది. మన లక్ష్యాలు, మన సాధనాలు, మన చర్యలే ఇండియాకు ఒక స్వరూపాన్ని యివ్వగలవు. మన అదృష్టం కొద్దీ, ఆవల్లని కడుపున పడ్డాము. ఆజనని (భారతమాత) పసిపాపలమే మనం నేడు మనము ఆమెకు పసిపాపలమే కావచ్చు. కాని, రేపటి ఇండియాకు, భావి భారతానికి మనమే తల్లిదండ్రులం. మనం ఎంత ఉదాత్తంగా, ఉత్కృష్టంగా వ్యవహరిస్తే ఇండియా అంత ఉత్కృష్టంగా వుంటుంది. అలా కాక, మనమింత సంకుచితంగావుండి, మన మెంత నీచవైఖరి దాల్చితే ఇండియా అంతగా పతనమౌతుంది." అని "స్వాతంత్ర్యంలో ఒక సంవత్సరం" అనే పేరుతో డాక్టర్ యస్. వి. రాజకుమార్ వ్రాసిన పుస్తకానికి పంపిన సందేశంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు.

ఈ సందేశంలోనే పండిట్ నెహ్రూ ఇంకా ఇలా వ్రాశారు:

"మన లక్ష్యాలకు, మన చర్యలకు ఒక హద్దును పెట్టగల శక్తులను మనం వదలించుకోవాలి. భయసందేహాలను, మత తత్వాలను, రాష్ట్రీయ సంకుచిత తత్వాన్ని విసర్జించాలి. ప్రజా సముదాయం యోగక్షేమాలకే ప్రధాన స్థానంవుంది, తదితర సమస్యలన్నీ ఆ తరువాతనే లెక్కించబడగలవు. స్వతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థను మనం నిర్మించాలి, ప్రజా సముదాయం నేడు అనుభవిస్తున్న అనేక కష్టాలనుంచి వారికి విముక్తిచేకూర్చకపోతే స్వాతంత్ర్యం అర్థవిహీనమైనదే కాగలదు.

"ప్రపంచ యుద్ధానంతరం దాని విషపరిణామంవల్ల ప్రపంచమంతా అనేక సాధక బాధకాలను అనుభవించవలసి వుంటుంది. ఇన్‌ఫ్లేషన్, ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య మొదలైన అనేక విషమ సమస్యలను ప్రతిదేశం ఎదుర్కోవలసి వుంటుంది. ఇండియాలో మనం ఈ సమస్యలను మాత్రమే కాక, దేశవిభజన ఫలితంగా అనేక కష్టనష్టాలకులోనై, స్వగ్రామాలను సయితం వీడిరావలసివచ్చిన అనేక లక్షల మంది సోదరప్రజానీకానికి తగు వసతి మనం కల్పించవలసివచ్చింది. మనం ఏ దాదినుంచీ సాగిస్తున్నపోరాటమిదే ఆర్థికపరిస్థితివిచ్ఛిన్నం కాకుండా తగు కృషిచేయడం, శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించడం. ఈ యుద్ధంలో విద్వేషానికిగాని, హింసకుగాని ఎంతమాత్రం తావులేదు. దేశానికి, ప్రజానీకానికి సేవచేయడమే మన ఆశయం.

"ఈ యుద్ధంలో ప్రతిపౌరుడూ ఒక సైనికుడే. సంకుచితమైన స్వప్రయోజనానికి, స్వార్థపరతకు లవలేశంగానైనా అవకాశంలేదు. అనుమానానికి ఇది సమయంకాదు;

"ఇండియా స్వాతంత్ర్యం ప్రజలందరి ప్రజల ఉత్తేజకరి; ఈ సంగ్రామంలో స్వాతంత్ర్యం నిరోధించగల శక్తులను తొలగించి ధర్మాత్మకమైన ఈ సంగ్రామంలో వారు పాల్గొని మహనీయమైన దేశాన్ని తగిన మహత్తరజాతిగా భారతజాతి అభివృద్ధి సాధించేటట్లు చేయాలని వినతి చేస్తున్నాను."

ఈ పుస్తకాన్ని ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ విదేశాంగశాఖ నేడే ప్రచురించింది. దానికి ఆచార్య జుగల్‌కిశోర్ పీఠిక వ్రాశారు.

శ్రీ మణిలాల్ గాంధీ

న్యూఢిల్లీ, జనవరి 4—మహాత్మా గాంధీ ద్వితీయ పుత్రుడు శ్రీ మణిలాల్‌గాంధి నేడు కేంద్ర వాణిజ్యశాఖమంత్రి శ్రీ కె. సి. నియోగిగారిని, ఒకటవ తేదీన సర్దార్ వల్లభాయి పటేల్‌నుకూడా కలుసుకున్నారు.

ఉత్తర, దక్షిణ పాలస్తీనా రంగాలలో యూదులచే తీవ్రమైన దాడులు

ఈజిప్షియన్సల ప్రకటన

లండన్, జనవరి 5—

దక్షిణ, ఉత్తర పాలస్తీనా రంగాలలో సర్వత్రా యూదులు తీవ్రంగా దాడులను జరుపుతున్నారని ఈజిప్షియన్, ఇరాక్ వర్గాలు రెండు కూడా ప్రకటించాయి.

నిన్నరాత్రి ఇదే సమయంలో వాషింగ్టన్‌లో ఒక అమెరికా విదేశాంగకార్యాలయ ప్రతినిధి ఇజ్రాయెలీ ప్రభుత్వం ఈజిప్షియన్ భూభాగం నుంచి తన సేనల నన్నిటిని ఉపసంహరించు కొన్నట్టు అమెరికా ప్రభుత్వానికి తెలియపరిచిందని విశదం చేశాడు.

అమెరికా విదేశాంగ కార్యాలయ ప్రతినిధి మిస్టర్ మైకేల్ మెక్‌డెర్మాట్ గత వారాంతంలో టెల్ అవీవ్‌లో అమెరికా ప్రతినిధి బ్రిటన్ ఈజిప్టుల మధ్య ఒక పరస్పర రక్షణసంధి అమలులో వున్నదన్న విషయం గుర్తుకుతెచ్చిన విమ్మట యూదులు తమ సేనల నన్నిటిని ఈజిప్షియన్ భూభాగంనుంచి ఉపసంహరించుకొన్నట్టు ప్రకటించారని వివరించాడు.

పాలస్తీనాలో ఈజిప్షియన్లు ఇటీవల చేసినటు నౌకల సహాయంతోను, విమానాల సహాయంతోను, దాడులను జరుపుతున్నట్టయితే అది తప్పక "యుద్ధం మరింత ప్రజ్వరించడానికే దారితీయ గలద"ని ఈజిప్షియన్ ప్రభుత్వాన్ని హెచ్చరించ వలసిందిగా అమెరికా ప్రభుత్వం కెయిరోలోని తన రాయబారికి ఉత్తరువులను పంపిందనికూడా అతడు తెలియజేశాడు.

బ్రిటన్‌పై ఇజ్రాయెల్ ఆరోపణ

నిన్నరాత్రి టెల్ అవీవ్‌లో ఒక ఇజ్రాయెల్ ప్రభుత్వాధికారి "బ్రిటన్ ఇజ్రాయెల్‌పై ఇతోధికంగా దండయాత్ర జరపడానికి సమాయుత్తమౌతున్నద"ని ఆరోపిస్తూ ఇలా అన్నాడు:

"బ్రిటిష్ సైనికదళాలు పాలస్తీనా-ఈజిప్టు సరిహద్దుకు అభిముఖంగా ట్రాన్స్ జోర్డాన్‌లో నిఅకాబా రేవుకు బయలుదేరడానికి ఆయత్తమౌతున్నవి. దానికిసంబంధించిన "ఇతర వివరాలను" ఇజ్రాయెల్ మిత్రరాజ్యసమితికి నివేదించగలదు."

ఇజ్రాయెల్‌కు అమెరికా హెచ్చరిక

టెల్ అవీవ్, జనవరి 4—

"ఇజ్రాయెల్ తన దురాక్రమణ విధానాన్ని విరమించకుండా ఇంకా కొనసాగించే పక్షంలో అమెరికా ఇజ్రాయెల్‌ను సమర్థించజాలదు"ని అమెరికా విదేశాంగ కార్యాలయం ఇజ్రాయెల్ ప్రభుత్వానికి చాలా స్పష్టంగావించిందని అమెరికా ప్రభుత్వ సన్నిహితవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఆదివాసుల ప్రాతినిధ్య సలహాసంఘం రద్దు

దక్షిణాఫ్రికా నిర్ణయం

ప్రిటోరియా, జనవరి 4—

క్రొత్తగ దక్షిణాఫ్రికా ప్రభుత్వంచే నియమించబడిన ఆదివాసుల ప్రాతినిధ్య సలహా సంఘాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టుగా ఆదివాసుల వ్యవహారాలశాఖ కార్యదర్శి నేడు ప్రకటించాడు.

వెనకటి మంత్రివర్గం వలెనే ప్రస్తుతం అధికారంలోవున్న మంత్రివర్గంకూడా యూరోపియన్ లకు నాన్-యూరోపియన్ లకు మధ్యవ్యత్యాసాన్ని సూచిస్తున్న శాసనాలన్నింటిని రద్దు చేయాలని ఈ సలహాసంఘం కోరుతున్న కోర్కెలను తీర్చలేక పోయిందని అన్నాడు.

అయితే, ఇంతమాత్రంచేతనే ఆదివాసులకు మంత్రివర్గానికి మధ్యగల సహకారం విచ్ఛిత్తి కాబోదని వివరిస్తూ, సలహాసంఘంవల్ల ప్రయోజనంలేదని తేలడంచేత అది రద్దు గావించబడిందని ఆదివాసులకు, ప్రభుత్వానికి మధ్య సంబంధాన్ని వృద్ధిపరచగలందుకు మరొక విధానం ఆలోచించబడగలదని కూడా ఇతడన్నాడు.

సోవియెట్ జర్మనీలోకి దొంగ సరకులు

క్రుప్స్ పరిశ్రమలనుంచి 30 టన్నుల ఉక్కు రవాణా

డస్సెల్‌డార్ఫ్, జనవరి 3—

టాంకులకు, రాకెట్ బాంబులు మున్నగువాటికి ఉపయోగించగల 30 టన్నుల ఉత్తమరకం ఉక్కు జర్మనీలోని బ్రిటిష్ మండలంలోగల క్రుప్స్ కర్మాగారాలనుంచి రష్యన్ మండలానికి దొంగతనంగా పంపబడిందని నేడు పోలీసువారు అన్నారు.

సోవియెట్ మండలంనుంచి రహస్యంగా బటలను తెప్పించి, వాటికి బదులుగా సుమారు 15 లక్షల పౌనుల విలువగల ఈ ఉక్కును ఎందుకు పంపించవలసివచ్చిందో పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ కేసులో సుమారు నూరు మందికి సంబంధం కలదట.

(6 వ కాలం తరువాయి)

రవూఫ్ ప్రసంగిస్తూ, ఉభయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో పాత కాలపు స్నేహసంబంధాలు తెగిపోవనే అభిప్రాయాన్ని ప్రకటించారు.

మహాసభ జయప్రదం కాగలదని కోరుతూ ఇండియా గవర్నర్-జనరల్, ప్రధాని, రాష్ట్రపతి పట్టాభిగార్లు సందేశాలు పంపించారు.

న్యూఢిల్లీలో కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 4—

బర్మా యూనియన్ స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, న్యూఢిల్లీలోని బర్మా రాయబారి కార్యాలయంలో పతాక వందనోత్సవం జరుగుతుంది. పతాకవందనోత్సవం అయిన తరువాత స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వారి గౌరవార్థం ఒక నిముసంసేపు అందరూ మౌనంగా వుంటారు.

చైనాలో మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు మార్షల్ చాంగ్ ప్రతికక్షుల ప్రయత్నం

షాంగ్‌హై, జనవరి 3—

రాజకీయరంగంలో జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌కు వ్యతిరేకులైన ఇద్దరు చైనీస్ నాయకులు బహుశా మిశ్రమ ప్రభుత్వ సంస్థాపనను గురించి కమ్యూనిస్టులతో చర్చించడంకోసమే, ఉత్తర చైనాకు బయలుదేరివెళుతున్నట్లు హాంగ్‌కాంగ్‌నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

వీరిలో ఒకరు మార్షల్ లీ చె-షెన్ అని, మరొకరు చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రభుత్వం ప్రకటించిన చైనీస్ డెమొక్రాటిక్ లీగ్ నాయకుడు చాంగ్ లాన్ అని తెలుస్తున్నది.

చాంగ్ కై-షేక్‌ఎడ్ల ప్రాతికూల్యం ఫలితంగానే చాంగ్‌లాన్ షాంగ్‌హైలో తలదాచుకొంటున్నాడు.

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ చేసిన రాజీ ప్రతిపాదనలనుగురించి మాస్కోలోని సోవియెట్ ప్రభుత్వాధికారులు యోచించి, ఆదేశించేవరకు కమ్యూనిస్టు నాయకుడు మావో-సెటుంగ్ సమాధానమీయజాలకపోవచ్చునని ఇక్కడి అమెరికన్ పరిశీలకులు తలపోస్తున్నారు.

చైనీస్ కొత్తప్రధాని డాక్టర్ సన్‌ఫో ఇంతకు ముందు చేసిన రాజీప్రతిపాదనలను తిరస్కరించినట్లు కమ్యూనిస్టు రేడియో ప్రకటించింది. ఏ రాజీ సంభాషణలనైనా ప్రారంభించడానికి ముందు అమెరికన్ సైన్యాలు చైనానుంచి తొలగడం ముఖ్యమని కమ్యూనిస్టు రేడియో అన్నది.

అమెరికన్ దురాక్రమణ పరులు వైదొలగాలి

రాజీ ప్రతిపాదనలకు చైనీస్ అభివృద్ధి విరోధకవర్గాలవారు, అమెరికన్ దురాక్రమణపరులు మాత్రమే కారకులని కమ్యూనిస్టు రేడియో విందారోపణచేసింది.

బ్రిటిష్-ఫ్రెంచి ప్రభుత్వాలు అమెరికన్ ఇంపీరియలిస్టు విధానాన్ని బలపరుస్తున్నవన్నది

ప్రస్తుత యుద్ధంలో జాతి విముక్తిసేనలకు విజయప్రాప్తి నిస్సందేహమని. ప్రపంచప్రజలు తుదకు ఇంపీరియలిస్టు పత్రికలుకూడా ఈ విషయాన్ని రూఢిచేసినవనీ కూడా యీ కమ్యూనిస్టు రేడియో ప్రకటించింది.

దేశంలో ఇప్పుడు సంభవిస్తున్న రాజకీయ సంఘటనల పరిణామందృష్ట్యా, యాంగ్సీనదిని దాటి దక్షిణదిశగా విజృంభించడానికి కమ్యూనిస్టు సేనలు సత్వరసన్నాహాలు చేస్తున్నవని చెప్పి, కమ్యూనిస్టు రేడియో, ఇంకా ఈ విధంగా అన్నది:

"శత్రువు తనకు తానై దాసోహమనటం చైనీస్ అభివృద్ధి నిరోధకులకుగాని, అమెరికన్ సామ్రాజ్యవాదవర్గాలవారికిగాని సులభంగా చైనానుంచి వైదొలగడంకూడా అసంభవమే. కేవలం సైనిక ప్రతిఘటన మూలంగా చైనీస్ జాతివిముక్తి సైన్యాలు సాధిస్తున్న విజయాలను అరికట్టడం సాధ్యపడదని వీరికి తెలియకపోదు.

"కనకనే రాజీకి సిద్ధపడవలసిందని కోమింగ్‌టాంగ్‌పార్టీని ప్రేరేపించి, ఒక తంతు నడుపుతున్నారు. ప్రభుత్వపక్షంతోను, అమెరికనులతోను, కమ్యూనిస్టులతోను సంబంధంకలవారిని మాకడకు పంపి, ఏదో ఒక విధంగా విప్లవాన్ని భగ్నం చెయ్యడానికే యోచిస్తున్నారు ఇటువంటి విధానాన్ని అమెరికన్ ప్రభుత్వం అప్పుడే యోచించి, చైనాలో అమలుజరప యత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది."

తెలివితక్కువ ప్రకటన

చాంగ్ ప్రతిపాదనపై కమ్యూనిస్టుల వ్యాఖ్య

షాంగ్‌హై, జనవరి 4—

నూతన సంవత్సరారంభాన చాంగ్ కై-షేక్ రాజీ ప్రతిపాదనను గురించి తొలిసారిగా కమ్యూనిస్టు రేడియో నేటిరాత్రి వ్యాఖ్యానిస్తూ "ఇది కుస్తి తెలి తక్కువ ప్రకటన" అంది

కమ్యూనిస్టుసేనలకంటె ప్రభుత్వ బలాలు పదిసంగ్ ఇరవైరెట్లు హెచ్చు అని చాంగ్ కై-షేక్ చేసిన ప్రకటనపై కమ్యూనిస్టు న్యూ చైనా న్యూస్ ఏజన్సీ వ్యాఖ్యానాన్ని బ్రాడ్‌కాస్ట్ చేస్తూ ఇలా అంది.

"ఆయుధాలు ధరించిన కమ్యూనిస్టు సైనికుల సంఖ్య 30,00,000 అయితే ప్రభుత్వ పక్షానికి ఆరుకోట్ల మంది సైనికు లుండాలి ఇది సంభవమేనా?"

ప్రభుత్వ విమానాలనుంచి రాజీ కరపత్రాలు

నాన్‌కింగ్, జనవరి 4—

చైనీస్ ప్రభుత్వ విమానాలు నేడు మధ్యచైనా రంగంలోని కమ్యూనిస్టు సేనలపై రాజీ కరపత్రాలను విసిరినవి. నాన్‌కింగ్‌పై ముట్టడి జరపడానికి 10 లక్షలమంది కమ్యూనిస్టు సైనికులు ఈ రంగంలోనే సమాయత్తమై వున్నారు. ఇప్పటికి అంతర్యుద్ధ సమాప్తికి కమ్యూనిస్టులతో ముఖాముఖీ రాయబారాలను ప్రారంభించే మార్గాలను యోచించడానికి నాన్‌కింగ్‌లోని ప్రభుత్వోద్యోగులు ఎంతో ఆత్రపడుతున్నారు.

"ఈ కరపత్రాలలో ప్రభుత్వం ఇంకా యుద్ధాన్ని కొనసాగించగలదనీ, అయితే ప్రజల యోగక్షేమాల నాశించే శాంతిస్థాపనకు, రాజీకి సిద్ధపడుతున్నదనీ పేర్కొనబడ్డది"

నూతన సంవత్సరారంభంలో జనరలిజ్మో చాంగ్ కై-షేక్ చేసిన రాజీ ప్రతిపాదనలకు కమ్యూనిస్టులు అధికారపూర్వకంగా ఏ సమాధానాన్ని ఇవ్వలేదు.

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ నిన్నరాత్రి అలసిపోయినట్లు ఉపాధ్యక్షుడు లీ సుంగ్‌జెన్‌ను కలుసుకొన్నాడు. ఇతడే చాంగ్ కై-షేక్ స్థానే అధ్యక్షుడు కాగలడనుకొంటున్నారు. తన రాజీ నామాను గురించే చాంగ్ కై-షేక్ ఇతనితో ప్రసంగించి వుండాలనుకొంటున్నారు.

యాంగ్సీ సమీపానికి కమ్యూనిస్ట్ పురోగమనం

షాంఘై, జనవరి 5—

నిన్న రాత్రి కమ్యూనిస్టు దళాలు విజయాలు పొందిన ఫలితంగా యాంగ్సీనదికి సమీపంగా వచ్చాయని నేడు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తున్నది

బలీయమైన ప్రభుత్వ దళాలు యాంగ్సీనదిపై యుద్ధానికి కియాంగ్సీన్ చుట్టుపట్ల సిద్ధంచెయ్యబడ్డాయి.

టీన్‌సిన్‌వద్ద కమ్యూనిస్టు సేనల సమీకరణ

టీన్‌సిన్, జనవరి 5—

నేడు కమ్యూనిస్టు సైన్యాలు టీన్‌సిన్ చుట్టుపట్ల సమీకరింపబడుతున్నాయి.

టీన్‌సిన్ నగరానికి సమీపాన గల పట్టణాలు, గ్రామాలు కలిసి మొత్తం 40 ప్రాంతాలను కమ్యూనిస్టులు ఆక్రమించారు.

ఆసియా-దూరప్రాచ్యరాజ్యాల ఆర్థిక సంఘ కార్యాలయం

న్యూఢిల్లీ, జనవరి 5—

ఆసియా దూరప్రాచ్యదేశాల ఆర్థిక సంఘం సెక్రెటేరియట్ బ్యాంకాక్‌లో వుంటుందని, ఆ కమిటీ కార్యదర్శి డాక్టర్ సి. ఎస్. లోకనాథన్ నేడు ప్రకటించాడు. అయితే తాత్కాలికంగా కమిటీ కార్యాలయం కొద్దికాలంపాటు షాంగ్‌హైలో వుంటుందనికూడా ప్రకటించాడు.

పన్నెండు సంవత్సరాల క్రితం చాంగ్ కై-షేక్‌ను ఎత్తుకుపోయినందుకు, అప్పటినుంచీ నిర్బంధంలో వుంచబడిన మార్షల్ చాంగ్ హిసుయాంగ్‌కు మధ్యవర్తిత్వం వహించవలసినదిగా చైనీస్ ప్రభుత్వం విజ్ఞాపన చెయ్యవచ్చుననే వార్తలు షాంగ్‌హైలో వ్యాపించినవి

మార్షల్ చాంగ్ మంచూరియా యుద్ధనాయకుడు 1936 లో ఇతడు చాంగ్ కై-షేక్‌ను మూడువారాలపాటు బలవంతంగా నిర్బంధంలో వుంచాడు. కమ్యూనిస్టులకు ఇతనంటే ఎంతో గౌరవం.

"ఇప్పుడు ఇతడు ఫార్మోజాలో ఎక్కడనో నిర్బంధంలో వున్నాడు.

ఆసియా రాజ్యాల సభకు సోవియెట్ రష్యా ఆశీస్సు

ఇంపీరియలిజం వినాశనమే సభ్యుల లక్ష్యం కాదగునని హితబోధ

బెర్లిన్, జనవరి 4—

ఆసియానుంచి "కలోనియల్ ఇంపీరియలిజం" విలుప్తికి తీవ్రచర్యలు తీసుకోవలసిందని ఆసియా రాజ్యాలను హెచ్చరిస్తూ నేడు సోవియెట్ అధికార వార్తాపత్రిక "టెగ్లిష్ రుండ్‌షావ్" వ్రాసింది.

రష్యన్ అధికారపూర్వక వార్తా పత్రిక ఇంకా ఈ క్రింది విధంగా వ్రాసింది:

"ఇండొనీసియన్ సమస్యపై భద్రతాసంఘం వారు శోచనీయమైన నిర్ణయంచేసిన ఫలితంగా, ఆంగ్లో-అమెరికన్ కూటమివల్ల దగావడ్డ ఇండొనీసియన్ ప్రజలకు సహాయం చెయ్యడానికై సంయుక్త చర్య తీసుకోనే నిమిత్తం పండిట్ నెహ్రూ ఆసియా రాజ్యాల సమావేశాన్ని జరుపుతున్నాడు.

"అయితే, అర్ధస్వాతంత్ర్యం మాత్రమే గల ఈజిప్టు, టర్కీ, ఇరాన్, సింహళం, ఫిలిప్పీన్స్, కోమింటాంగ్ ప్రభుత్వాలను సమావేశానికి ఆహ్వానించడంవల్ల ప్రయోజనం వుండగలదా అని మాకు సందేహం కలుగుతున్నది

"ఈ దేశాలు తమపై ప్రాబల్యంగల దేశాలు అనుసరించే వైఖరికి భిన్నమైన వైఖరిని అనుసరించగలవని నెహ్రూ ఆశించజాలడు. కాని, ఆసియా రాజ్యాలపై విదేశాల ప్రాబల్యం గతించిపోయినట్లు విస్పష్టం చెయ్యగల శక్తి ఆసియాకు కలదు. ఆసియా రాజ్యాలు ఎంతమాత్రం వెరికక్షండచూపక, నిశ్చలంగా తమ నిర్ణయాలను చేసుకోవాలి."

దించగలదని నేడు విదేశాంగశాఖవారు సూచించారు.

ఆసియా రాజ్యాల సమావేశానికి హాజరు కావలసిందనే ఆహ్వానం తనకింకా అందలేదని విదేశాంగమంత్రి షెరిన్ నేరి అన్నాడు.

ఇండియా ఆహ్వానానికి అజ్జంపాషా ఆమోదం

అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి అజ్జంపాషా నేడు ఈజిప్టులోని ఇండియన్ రాయబారి డాక్టర్ సయ్యద్ హుస్సేన్‌ను కలుసుకొని, ఆసియా రాజ్యాల సమావేశానికి రావలసిందన్న ఆహ్వానాన్ని అరబ్ రాజ్యాలు త్వరితంగా ఆమోదించగలవని అన్నాడు.

ఇండొనీసియన్ సమస్యా పరిష్కారానికై ఆసియా రాజ్యాల సమావేశంవారు చేసే ప్రయత్నాలతో అరబ్ రాజ్యాలు సహకరించగలవన్నాడు.

ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ఇంకా నిర్ణయించుకోలేదు

కాన్‌బెర్రా, జనవరి 4—

ఇండొనీసియన్ సమస్యపై ఢిల్లీలో జరగగల ఆసియారాజ్యాల సమావేశానికి రావలసినదనే ఆహ్వానాన్ని అంగీకరించడమో, నిరాకరించడమో ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ఇంకా యోచిస్తున్నది.

ఆస్ట్రేలియన్ రక్షణశాఖామంత్రి జాన్ డెడ్మన్ ఇలా అన్నాడు.

"మిత్రరాజ్య సమితి కార్యక్రమానికి ఈ సమావేశం ఆటంకం రాగలదేమోనని ఆస్ట్రేలియన్ ప్రభుత్వం యోచిస్తున్నది. అయితే, ఇటువంటి ప్రాంతీయ సమావేశాలను జరుపుకోడానికి ప్రపంచ ప్రణాళికలోని 8 వ సూత్రం ఆమోదిస్తున్నది."

ప్రజలు ప్రపంచ యుద్ధకాలంలో ఆస్ట్రేలియన్ ప్రధానమంత్రి చిఫ్లే ఈ సమావేశం జరపడంపట్ల అనుమతి తెల్పాడు. ఆస్ట్రేలియన్ ప్రతిపక్ష నాయకుడు మెంజీస్ కూడా ఏనిష్టంగా అనుమతి తెల్పాడు.

ఫిలిప్పీన్స్ ఆమోదం

మనీలా, జనవరి 3—

ఆగ్నేయ ఆసియా రాజ్యాల సమస్యల పరిష్కారానికై ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ సంస్థను నెలకొల్పడాన్ని ఫిలిప్పీన్స్ ప్రభుత్వం ఆమో

ఇండియా నిర్ణయంపై అమెరికాలో ఆత్రుత

వాషింగ్టన్, జనవరి 4—

అఖిల ఆసియారాజ్యాల సమావేశాన్ని జరపడానికై ఇండియా చేస్తున్న ప్రయత్నాలపట్ల అమెరికన్ విదేశాంగశాఖోద్యోగులు ఎక్కువగా ఆత్రుత చూపుతున్నారు. అయితే, అమెరికన్ ప్రభుత్వం ఆమోదించగలదో లేదో చెప్పడానికి ఇష్టపడడంలేదు.

ఆసియా రాజ్యాల సమావేశంలో మిత్రరాజ్య సమితిని దుర్బలం చెయ్యగల తీర్మానాలేవీ చెయ్యమని పండిట్ నెహ్రూ చెప్పిన విషయాన్ని వీరు ఈ సందర్భంగా ఉదహరించారు

మిత్రరాజ్యసమితికి లోబడిన ప్రాంతీయ రాజ్యాల ఒడంబడికలను ఆమోదించగలమని అమెరికా ఇదివరకే తన ఆమోదాన్ని ప్రకటించినదని కూడా వీరు అన్నారు. వీరు ఇంకా ఈ క్రింది విధంగా అంటున్నారు:

"కామన్‌వెల్త్ కమిషన్‌లో, నైరుతి పసిఫిక్ రాజ్యాల సంఘంలో అమెరికాకు సభ్యత్వంకలదు ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధిపై అమెరికా సంతకం చెయ్యబోతున్నది అందుచేత, ఆ విధంగానే ఆసియా రాజ్యాలమధ్య ఒడంబడిక జరిగినట్లయితే, అమెరికా అభ్యంతరం చెప్పజాలదని వీటినిబట్టి తెలుస్తున్నది."

కొన్ని వర్గాలవారు యిలా అన్నారు:

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు అన్యాయం జరిగినదని పండిట్ నెహ్రూ గట్టిగా తలపోస్తున్నాడు అది అలావుండగా, ఇండియా నాయకత్వాన ఆసియా రాజ్యాల సమైక్యాన్ని సాధించడానికి పండిట్ నెహ్రూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలడు."

బహుశా ఈనెల 15 న సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 5—

ఇండొనీసియా సమస్యపై ఆసియారాజ్యాల సమావేశం ఈనెల 15 తేదీన జరగవచ్చునని ఇండియా విదేశాంగ కార్యాలయంలో చేసిన వాకబువల్ల తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెల్పుతున్నాడు.

పాకిస్థాన్ సమ్మతి

కరాచి, జనవరి 4—

పండిట్ నెహ్రూ నమావేశ పరచదలచిన ఆసియా రాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి పాకిస్థాన్ నిశ్చయించుకున్నదని తెలుస్తున్నది నేడు ఇండియా హైకమిషనర్‌కు ఈ విషయంగా సమాధానం అందచెయ్యబడింది.

భద్రతాసంఘానికి పాకిస్థాన్ కోరిక

లేక్‌సక్సెస్, జనవరి 4—

డచ్ సైన్యాలు ఇండొనీసియాలో తమ పూర్వస్థానాలకు తిరోగమించేటట్లు ఉత్తరువు చెయ్య

మలయా తీరంపై బ్రిటిష్ యుద్ధనౌక భీషణాగ్నివర్షం

సింగపూర్, జనవరి 4—

మలయాలోని కమ్యూనిస్టు గెరిల్లాలపై బ్రిటిష్ భూ, నౌకా, వైమానిక దళాలు నేడు జరిపిన సమష్టిచర్యల సందర్భంలో ఒక బ్రిటిష్ డిస్ట్రాయర్ (యుద్ధనౌక) పశ్చిమ కోస్తాలోని విప్లవకారుల శిబిరాలపై అగ్నివర్షం కురిపించింది.

కోస్తాకు 400 గజాలదూరంవరకువచ్చి నాలుగు అంగుళాల తుపాకులతో గుళ్ళను అయిదుపోట్ల దాడుచేసింది. ఇక్కడనే గెరిల్లాలు దాగివున్నారని ప్రభుత్వ సైన్యాధికారుల అనుమానం. ఈ స్థానాలను డిస్ట్రాయరు నౌకకు చూపడానికి పైన విమానాలు ఎగురుతూ తోడ్పడినవి.

ఈ సమయంలోనే ఒక గూర్ఖా సైనిక నివాహం నావలపై వచ్చి విప్లవకారులు వారిపోతుండగా కొన్ని స్థానాల ఆక్రమించుకొంది.

క్రిందటియేడు 400 మంది విప్లవకారుల మృతి

1948 జూన్ 16 వ తేదీని మలయాలో అత్యవసర పరిస్థితి ప్రకటించింది. సైనిక చర్యలు ప్రారంభించిన పిమ్మట 400 మంది చైనీస్ విప్లవకారులు నిహతులైనారని, 268 మంది ఖైదీలుగా పట్టుబడ్డారనీ నేటిరాత్రి అధికారపూర్వకంగా ప్రకటింపబడింది.

ఈ ఆరుమాసాలలోను ప్రభుత్వపు పోలీసులు, సైనికులు, పౌరులు 482 మంది మరణించారని, 404 మంది గాయపడ్డారని ప్రకటింపబడింది.

డిసెంబరు నెలలో 130 మంది పౌరులకులకు ఈ పాలంలో 24 గంట మూకోపబడుతూ, మిగిలినవారిలో మూడింట రెండువంతులమంది చైనీయులని తెలుస్తున్నది.

స్వతంత్ర బర్మా: ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అభినందన

స్వరాజ్యసంసిద్ధి ప్రథమ వార్షికోత్సవం

బొంబాయి, జనవరి 4—

బర్మా స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో "బర్మా మిత్రుల సంఘానికి" ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ క్రింది సందేశం పంపించాడు.

"ఇండియా, బర్మాల మధ్య సుహృద్భావాన్ని పెంపొందించడంకోసం బర్మా మిత్రుల సంఘాన్ని స్థాపించారన్నవార్త నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. పరస్పర ప్రయోజనాలకోసమైనా ఇండియా, బర్మాలు పరస్పరం సహకరించుకోవలసివున్నది. మనకు అప్పుడప్పుడు అభిప్రాయ భేదాలు వస్తున్నా ఈ సంగతిని విస్మరించరాదు."

ఈ సందేశాన్ని సభాధ్యక్షుడు మిస్టర్ యస్. ఎ. బ్రెల్వీ సభలో చదివి వినిపించి. డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి నాయకత్వాన త్వరలో బర్మాకు వెళ్ళనున్న సుహృద్భావసంఘంవారి కృషి జయప్రదం కాగలదనే ఆశాభావాన్ని ప్రకటించాడు.

ఈ సభకు బొంబాయి మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, బర్మా చీఫ్ జస్టిస్ సర్ మియాబు సం హెచ్. వి. మోడీ ఇతరదేశాల రాయబారులు హాజరయ్యారు. బర్మా మిత్రుల సంఘంవారు ఈ సందర్భంలో బొంబాయి గవర్నర్ సర్ మహారాజసింగ్ గౌరవార్థం ఒక విందుచేశారు.

సర్ మహారాజసింగ్ ఇలా ప్రసంగించాడు. 'బర్మా అభివృద్ధి చెందాలని మనం ఎల్లప్పుడూ ఆశిస్తూ వుంటాము. బర్మా అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదన్నసంగతి కూడా మనకు తెలుసు. బర్మాకు స్వాతంత్ర్యాన్ని సాధించిన మహావీరులలో కొందరుహంతకుల తుపాకిగుళ్ళకు ఎరఅయ్యారు. కాని ఇండియావలె బర్మా కూడా ఈ కష్టాలన్నింటిని ఎదుర్కొని గట్టెక్కవలసి వున్నది'

బొంబాయిమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రసంగిస్తూ ఇండియా, బర్మా దేశాలమధ్య పరస్పర సద్భావం నెలకొనవలసిన ఆవశ్యకాన్ని గురించి నొక్కి వక్కాణించాడు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ బ్రెల్వీ తన ప్రసంగంలో కేవలం భౌగోళిక పరిస్థితులవల్లనే కాక ఏక సంస్కృతి, ఏకలక్ష్యం, ఏకాదర్శాలవల్లకూడా ఈ రెండుదేశాలు అత్యంత సన్నిహితంగా వున్నవని పేర్కొన్నాడు.

బర్మా అధ్యక్షుని స్వాతంత్ర్యదినోత్సవ సందేశం

రంగూన్, జనవరి 4—

బర్మా అధ్యక్షుడు సావో స్వైతైక్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో బర్మా ప్రజలకు ఒక సందేశాన్ని పంపుతూ సంఘర్షణను విరమించవలసిందని, విరోధభావానికి స్వస్తిచెప్పి బర్మా ప్రజల శ్రేయస్సుకోసం నిర్మాణాత్మకంగా పాటుపడవలసిందని ప్రజలందరికి, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో విజ్ఞప్తి చేశాడు.

ప్రజలందరు తెగలు, భాష ఏదైనా తాము బర్మా ప్రజలమేనని భావించుకోవలసిందని కూడా ఆయన విజ్ఞప్తిచేశాడు.

ప్రస్తుతంలో బర్మా ప్రభుత్వం కమ్యూనిస్టులు, స్వపరిపాలనకోసం కరెన్‌లు జరుపుతున్న విప్లవాన్ని ఎదుర్కొనవలసివచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

బర్మాప్రధాని వినతి

బర్మాప్రధాని థాకిన్ నూ ఒక సందేశాన్ని పంపుతూ జాతీయ సమైక్యతను బలపరచడానికి మనస్ఫూర్తిగా పాటుపడవలసిందని ప్రజలందరికి విజ్ఞప్తిచేశాడు.

ఇండియా రాయబారి హామీ

ఈ సందర్భంలో బర్మా ప్రజలకు ఒక సందేశాన్ని పంపుతూ బర్మా పునరుద్ధరణ కార్యకలాపాలలో బర్మాభారతీయులు ప్రభుత్వంతో తప్పక సహకరించగలరని ఇండియా రాయబారి డాక్టర్ యం. ఎ. రవూఫ్ హామీ ఇచ్చాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"బర్మా స్వతంత్ర, అభ్యుదయ పథంలో పురోగమిస్తున్నది. ఈ సందర్భంలో భారతీయులందరు తమ శుభాకాంక్షలను తెలియజేస్తున్నారు."

పాకిస్థాన్ రాయబారి సందేశం

పాకిస్థాన్ రాయబారి మిస్టర్ మహమ్మదాలీ

పంపిందని నేడు పాకిస్థాన్ భద్రతాసంఘానికి తెలియచేసింది.

డచ్, ఇండొనీసియన్ నాయకులమధ్య మధ్యవర్తిత్వ సంఘంద్వారా తిరిగి సంభాషణలు జరిపించవలసిందనికూడా పాకిస్థాన్ ప్రతినిధి సర్ జఫ్రుల్లాఖాన్ కోరాడు.

ఈ సందర్భంలో ఒక సందేశాన్ని పంపుతూ, బర్మాకు స్వాతంత్ర్యం సిద్ధించడంవల్ల, ఇంకా పారతంత్ర్యంలో మునిగి, తమ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ఇతర ఆసియా దేశాలన్నింటికీ ఒక నవ్యోత్సాహం కలిగిందని అన్నాడు.

బర్మా స్వాతంత్ర్యదినోత్సవాలు రేపు జరుగనున్నవి.

ట్రూమన్ సందేశం

బర్మా స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో బర్మా ప్రజలను అభినందిస్తూ అమెరికా ప్రెసిడెంట్ ట్రూమన్ ఒక అభినందన సందేశాన్ని పంపించాడు.

సింహళ ప్రధాని సందేశం

సింహళ ప్రధాని మిస్టర్ డి. ఎస్. సేనానాయకే బర్మా స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ప్రధాని థాకిన్‌నూకు ఒక అభినందన సందేశాన్ని పంపించాడు

ఆసియా శ్రేయస్సుకు ఇండియా బర్మాల కృషి

బర్మాప్రధాని థాకిన్ నూ వివరణ

రంగూన్, జనవరి 5—

"భారతీయ కాంగ్రెసు నాయకత్వం బర్మా రాజకీయ, సాంఘిక జీవితానికి ఒక పెట్టనికోట" అంటూ బర్మా ప్రధాని థాకిన్‌నూ అఖిల బర్మా భారతీయ కాంగ్రెసు ద్వితీయవార్షిక సమావేశాన్ని ప్రారంభించాడు. మిస్టర్ యం. ఎ. రషీద్ అధ్యక్షత వహించాడు.

ఆసియా ప్రజల ఉన్నతికోసం ఇండియా బర్మాలు జరుపుతున్న కృషిలో బర్మా భారతీయులు అత్యంత ప్రయోజనకరమైన ప్రముఖపాత్రను నిర్వహించగలరనికూడా బర్మాప్రధాని అన్నాడు.

రంగూన్‌లో ఇండియా రాయబారి డాక్టర్

(మిగతా 1వ కాలంలో)

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ

ఇండియా వైజ్ఞానికుల సంఘం కార్యవర్గాధ్యక్షుడుగా ఎన్నిక

అలహాబాదు, జనవరి 5—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇండియా వైజ్ఞానికుల సంఘం కార్యవర్గానికి అధ్యక్షుడుగా 1949 వ సంవత్సరానికి నిన్న విజయనగరం హాలులో జరిగిన రెండవ వార్షిక సమావేశంలో ఎన్నుకోబడ్డారు.

ఈ సమావేశానికి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ టి. ఎస్. టేర్ అధ్యక్షతవహించాడు. డాక్టర్ బి. సి. గుహ (ఉపాధ్యక్షుడు) డాక్టర్ పి. కె. కిచ్లూ, శ్రీ సి. ఆర్. మైత్ర (ప్రధాన కార్యదర్శులు.) డాక్టర్ యస్. భట్టాచార్జి. (సంయుక్త కార్యదర్శి) డాక్టర్ డి. వి. కర్మార్కర్ కోశాధికారిగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. ఈ సంఘం కార్యకలాపాలను గురించి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. సి. గుహ వార్షిక నివేదికను సమర్పించాడు.

ఇండియాలో వైజ్ఞానికులకు సముచిత ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించి, విదేశాలలో శిక్షణ పొంది తిరిగివచ్చినవారిని మంచి ప్రభుత్వోద్యోగాలలో నియమించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఈ సభలో ఒక తీర్మానం ఆమోదించబడింది:

విదేశవైజ్ఞానికులకు ఇండియా నేషనల్ సైన్సు ఇన్‌స్టిట్యూట్ సన్మానం

గౌరవసభ్యులుగా నలుగురి ఎన్నిక

అలహాబాదు, జనవరి 5—

ఇండియా నేషనల్ సైన్సు ఇన్‌స్టిట్యూట్ వార్షిక సమావేశం నిన్న, అలహాబాదు విశ్వవిద్యాలయం విజయనగరం హాలులో జరిగింది. ఆ సమావేశంలో క్రింది విదేశవైజ్ఞానికులు ఈ సంస్థలో గౌరవ సభ్యులుగా ఎన్నుకోబడ్డట్టు తెలుస్తున్నది. డాక్టర్ లూయీ డి బ్రాగ్లీ (పారిస్) ప్రొఫెసర్ హాన్స్ వాన్ యూలర్ (స్టాక్‌హోం) డాక్టర్ హార్లో షేప్లీ (హార్వర్డ్) ప్రొఫెసర్ కార్లటెర్వర్ కి(ఆర్జర్మనీ).

బొంబాయి కాంగ్రెస్ అంబులెన్సు దళం

బొంబాయి, జనవరి 5—

బొంబాయి రాష్ట్రీకాంగ్రెస్‌సంఘం నెలకొల్పిన కాంగ్రెస్ అంబులెన్సు దళం తేటతెల్లం బడికి పూనుకుందని అన్ని వరికరాలుకల రెండు అంబులెన్సు కారులతో పని ప్రారంభమైంది. రాష్ట్రీ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. పాటిల్ నేడు ప్రకటించాడు.

ఈ దళాన్ని వచ్చే నెలలో బాబు రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు.

బొంబాయి, జనవరి 5—

బొంబాయిలో వున్న అమెరికా కాన్సల్ జనరల్ మిస్టర్ క్లార్క్, హాయస్, టింబర్‌లేక్ ఈ నెల 12 వ తేదీన అమెరికా పాశ్చాత్య పుస్తక ప్రదర్శనాన్ని ప్రారంభిస్తారు. ఈ ప్రదర్శనం 12 వ తేదీనుంచి 19 వ తేదీవరకు జరుగుతుంది.

1939 నుంచి 46 వరకు అమెరికా విద్యావిధానంపై ప్రచురితమైన పుస్తకాలు, పత్రికలు, సంచికలు మొత్తం 900 ఈ ప్రదర్శనలో వుంటాయి.

"ఇండియాకు 23 లక్షల మంది కొత్త ఉపాధ్యాయులు కావాలి": సైన్సు కాంగ్రెస్ సమావేశంలో ప్రిన్సిపాల్ మీనన్ హెచ్చరిక

అలహాబాదు, జనవరి 4—

విద్యారంగం పరిస్థితులు ఆందోళనకరమై దేశంలో చాలినంతమంది ఉపాధ్యాయులు లేరని, నిర్బంధంపైనైనాసరే ఉపాధ్యాయ వృత్తిలో అనేకులను ప్రవేశపెట్టక తప్పదని, అయితే భావిభారత పౌరులకు విద్యాబుద్ధులు గరపవలసిన బాధ్యతను నిర్వహించే ఉపాధ్యాయులు సమర్థులు కావాలి గనక, సరియైన వారినే ఎన్నుకోవాలని, బరోడా ట్రెయినింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ టి. కె. యన్. మీనన్, నేడు ఇక్కడ ప్రారంభమైన 36 వ ఇండియన్ సైన్సు కాంగ్రెస్ సమావేశంలో జరిగిన మనస్తత్వశాస్త్రం—విద్యాబోధన ఉపసంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ హెచ్చరించారు.

ఇండియాలో విద్యా పునర్నిర్మాణ ప్రణాళికలను అమలు జరపడానికి ఉపాధ్యాయుల అవసరాన్ని గురించి ప్రస్తావించి ఇండియా అంతటా నిర్బంధ ప్రాథమికవిద్యను గరపడానికి, సెకండరీవిద్యను నేర్పడానికి ఇండియన్ యూనియన్‌లో 23 లక్షల మందికి ఉపాధ్యాయులు కావలసివున్నదని వివరిస్తూ శ్రీ మీనన్ ఇంకా ఇలా అన్నారు:

"ప్రస్తుతం మనదేశంలో 50 వేలమంది ఉపాధ్యాయులు మాత్రమేవున్నారు. ఇందులో మూడవ వంతులు మందికి పైగా ఉపాధ్యాయులుగా శిక్షణ పొందనివారే. ఇదివరలో సర్ జాన్ సార్జెంటు ఒక ప్రణాళికను తయారుచేశారు. ఇది పూర్తిగా అమలు జరగడానికి 40 సంవత్సరాలు పట్టుతుంది. కన్సర్వేటివ్ దృక్పథంతో తయారుచేశారు కనుక నలభై ఏళ్లు పట్టడంలో ఆశ్చర్యంలేదు. కాని ఇప్పుడు ఇండియా క్రొత్తగా స్వతంత్రమైంది. ఇండియా ఆత్మగౌరవం దృష్ట్యా, మనం క్రొత్తగా సాధించుకున్న స్వాతంత్ర్యందృష్ట్యా ఇంతకంటె చాలా స్వల్పకాలంలోనే ఈ సమస్యను సమగ్రంగా పరిష్కరించవలసివున్నది. అందువల్ల మనకు కావలసినంతమంది ఉపాధ్యాయులను సమీకరించడం కోసం కొత్తగా మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయినవారిని నూతన పట్టభద్రులను మనం నిర్బంధంగా ఉపాధ్యాయులుగా నియమించడం తప్పని సరి అవుతున్నది."

ప్రాచీనకాలంలో గ్రీసు, రోమ్ వరిపాలననాటి నుంచి నేడు, బౌద్ధయుగాలనాటినుంచి ఆధునిక కాలంవరకు ఉపాధ్యాయవృత్తి చరిత్రను వివరిస్తూ ఉపాధ్యాయవృత్తిని బోధనాదక్షులైన కొలదిమంది మాత్రమే నిర్వహిస్తూ వచ్చారని శ్రీ మీనన్ అన్నారు.

ప్లాటో, అరిస్టాటిల్ లగాయతు డ్యూయీ, మాంటిస్సోరీలవరకు గల ప్రతి విద్యావేత్త ఉపాధ్యాయునకు కొన్ని విశిష్ట లక్షణాలుండాలని నొక్కి వక్కాణించారని శ్రీ మీనన్ అన్నారు. వ్యక్తి స్వభావాన్ని అనుసరించి, మనస్తత్వాన్ని అనుసరించి, సాంఘిక పరిస్థితుల ననుసరించి, వైజ్ఞానిక పద్ధతులలో విద్యాబోధ చెయ్యాలని ప్రారంభించబడిన ఉద్యమా లన్నింటిలో కూడా ఉపాధ్యాయుని జాగ్రత్తగా నియమించుకోవలసిన అవసరాన్ని గురించి చాటి చెప్పుతున్నవని కూడా అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"గాంధీజీ సైతం, శీలము, సాంఘిక పరిస్థితుల కనుగుణంగా సర్దుబాటు చేసుకోగల నేర్పు, ఉపాధ్యాయులకు ముఖ్యంగా వుండవలెనని సూచించారు. వీటన్నింటిని బట్టిచూస్తే ఉపాధ్యాయులు చాలా జాగ్రత్తగా ఎన్నుకోవలసివున్నదని స్పష్టమవుతున్నది. "తన వాదాన్ని బలపరచుకోవడం కోసం, ఉత్తములైన ఉపాధ్యాయులను నిర్ణయించడానికి ఇరవయ్యో శతాబ్దంలో జరిగిన కృషిని, తన ఆధ్వర్యాన బరోడా ట్రెయినింగ్ కళాశాలలో జరుగుతున్న కృషిని శ్రీ మీనన్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో కొన్ని ముఖ్య లక్షణాలను గురించి అంత పట్టుబట్టకుండా మానివేసినా అంత ప్రమాదం లేదు, కాని ఇంతవరకు లభ్యమైన అనుభవజ్ఞానాన్ని పురస్కరించుకొని చూస్తే విద్యాబోధన చెయ్యడగు ప్రోత్సాహ ఉద్రేకపరుడు కాకుండా వుండడం, సాంఘిక పరిస్థితులకు అనుగుణ్యంగా సర్దుబాటు చేసుకోగలిగి వుండడం ఉపాధ్యాయునకు ప్రధానలక్షణాలని స్పష్టపడుతున్నది.

మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి, పట్టభద్రులకు విద్యార్థులకు బోధించగల శక్తిసామర్థ్యాలు సహజంగానే వుంటాయని మనం అంగీకరించవచ్చు కాని వారందరు ఉద్రేకంలేకుండా వుంటారని, సాంఘిక పరిస్థితులకు అనుగుణ్యంగా వ్యవహరించగలరని భావించడం పొరపాటు కేంద్ర మనస్తత్వ పరిశోధక సంస్థ, తదితర సంస్థల తోడ్పాటుతో దేశంలోని ట్రెయినింగ్ కళాశాలలవారు జరిపే పరీక్షలలో ఉత్తీర్ణులైన వారందరిని ఉపాధ్యాయులుగా నియమించవచ్చును.

ఇన్నిలక్షలమంది ఉపాధ్యాయులకు తగుశిక్షణ ఇవ్వాలంటే అదనంగా ట్రెయినింగ్ కళాశాలలను నెలకొల్పవలసి వున్నది. ఈ కళాశాలను నిర్వహించడానికి ఎంతో డబ్బుకావాలని అతిశయోక్తిగా చెబుతూ వుంటారు. కాని ముఖ్యంగా వీరందరికి, ఒక రెండుమూడు మాసాలపాటు విద్యాబోధనకు, సంబంధించిన ముఖ్యాంశాలలో శిక్షణ ఇవ్వడం చాలా అవసరం.

ఇప్పుడు మనదేశంలో నెలకొనివున్న విద్యాలయాలను, శిక్షణపొందిన అనుభవశాలురను పూర్తిగా వినియోగించుకోవడంలేదని అనిపిస్తున్నది. ప్రస్తుత కళాశాల లన్నింటిలో కొంత అదనపు సిబ్బందిని నియమిస్తే ఇప్పుడు చేస్తున్న వాటికి తోడుగా, అదనంగా మరో మూడు జట్టుల ఉపాధ్యాయులకైనా తాత్కాలికావసరాలకు శిక్షణ గరపగలరనడానికి ఏమీ సందేహం అక్కరలేదు. అన్నింటికంటె ముఖ్యమైనసంగతి మరొకటి వున్నది. ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలలోని హైస్కూళ్ళలో, అత్యవసర పరిస్థితులలో ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇవ్వడానికి శిక్షణకేంద్రాలను స్థాపించవచ్చును. ఈ హైస్కూళ్ళలో పని చేస్తున్న శిక్షణపొందినఉపాధ్యాయులతోడ్పాటుతో, ట్రెయినింగ్ కళాశాలలో అధ్యాపకుల తోడ్పాటుతో అతి స్వల్పకాలంలోనే. కొద్ది ఖర్చుతో వీరందరికి ఉపాధ్యాయవృత్తిలో శిక్షణ ఇవ్వవచ్చును. ప్రస్తుతంలో మనదేశానికి కావలసింది నూతన కళాశాలలను నెలకొల్పడం ఎలాగ అన్న సమస్య కాక, ఉన్న కళాశాలలను పూర్తిగా వినియోగించుకోవడం ఎలాగా అన్నదే"

ఉపాధ్యాయ వృత్తి అంటే అన్ని దేశాలలోను అందరూ చెయ్యగలిగినపనే అనే ఉదాసీనభావంతో వ్యవహరించవలదని విజ్ఞప్తిచేస్తూ శ్రీ మీనన్ యిలా అన్నారు:

"ఇండియాలో ఉపాధ్యాయ వృత్తి ఎల్లప్పుడూ మహోదాత్త వృత్తిగా పరిగణింపబడింది మనం ఈ సత్యాన్ని విస్మరిస్తే అధోగతికి దారితీస్తున్న మన్న మాటను మరచిపోకూడదు"

"రామన్ ఎఫెక్ట్"

డాక్టర్ కృష్ణన్ ప్రసంగం

అలహాబాద్. జనవరి 4—

ఇండియన్ సైన్సు కాంగ్రెసు భౌతిక విజ్ఞానశాస్త్ర శాఖ సమావేశానికి నేడు అధ్యక్షతవహిస్తూ, డాక్టర్ కె. ఎస్. కృష్ణన్ కాంతిప్రసార స్వభావం విషయంలో సర్. సి. వి రామన్ కనిపెట్టిన సిద్ధాంతం "రామన్ ఎఫెక్ట్"ను గురించి ముచ్చటిస్తూ, ఆ అపూర్వ సిద్ధాంతం ద్రవ్య నిర్మాణ తత్వాన్ని గ్రహించడానికి విశేషంగా తోడ్పడుతున్నదని వివరించారు. ఈ సిద్ధాంతం ముఖ్యంగా స్ఫటికాకృతిగల పదార్థాల నిర్మాణ క్రమాన్ని పరిశీలించడానికి, వాటికి సంబంధించిన భౌతిక-రసాయనిక సమస్యలను అవగాహన చేసుకోడానికి ఎక్కువగా ఉపకరించిందనికూడా ఆయన తెలియజేశారు.

సర్ సి. వి. రామన్ ఉపన్యాసం

ఈ సమావేశంలో సర్ సి. వి. రామన్ "స్ఫటికముల కాంతివిపరివర్తించే స్వభావాన్ని" గురించి ఉపన్యసించారు. స్ఫటికాలలోని పరమాణువులు అత్యంత సన్నిహితానుబంధంకలిగి మసలుతూవుంటాయని, పరస్పర సహకారం అలవరచుకోవడానికి ఇది చక్కని ఉదాహరణమని కూడా ఆయన తెలియజేశారు.

రసాయనిక ద్రవ్యాలలో స్వయం సమృద్ధి

నేటిసాయంకాలం అలహాబాద్ విశ్వవిద్యాలయం సెనేట్ హాలులో జరిగిన శాస్త్రవేత్తల సమావేశంలో డాక్టర్ జె. సి. ఘోష "పరిశ్రమలపై విజ్ఞాన శాస్త్రాల ప్రభావం" అనే విషయంపై ఉపన్యసిస్తూ ఇండియా ప్రభుత్వం లిక్విడ్ హైడ్రో—కార్బన్‌ను తయారుచేసే ఒక ఫ్యాక్టరీని నిర్మించడానికి సంకల్పించిదని వివరించారు.

ఇండియా సింథెటిక్ ఎమ్మోనియా, పెన్సిలిన్ లతో సహా సమస్త రసాయనిక ద్రవ్యాల విషయంలోను స్వయం సమృద్ధంగా వుండడానికి అనుగుణంగా ఇండియా ప్రభుత్వం ఒక సమగ్రమైన పారిశ్రామికాభివృద్ధి విధానాన్ని అవలంబిస్తున్నదనికూడా ఆయన తెలియజేశారు.

ఇండియన్ కెమికల్ సొసైటీ రజత జయంత్యుత్సవం

అలహాబాదు, జనవరి 3—

ఇండియన్ కెమికల్ సొసైటీ రజతజయంత్యుత్సవం నేడు విజయనగరంహాలులో జరపబడింది. ఈ జయంత్యుత్సవ సభకు 450 మంది ప్రముఖ రసాయన శాస్త్రవేత్తలు, అనేకమంది సభ్యులు, అతిథులు హాజరయ్యారు.

సభ్యులందరికి స్వాగతమిస్తూ ప్రొఫెసర్ అలెగ్జాండర్, డాక్టర్ కె యస్. కృష్ణన్, సర్ యస్. యస్. భట్నగర్ ప్రసంగించారు

ఈ సందర్భంలో యూరోపు ఖండంలోని అనేక సంఘాలవారు పంపించిన శుభసందేశాలు సభలో చదువబడినవి.

ఈ సంఘాధ్యక్షుడు ప్రొఫెసర్ పి. రే ప్రసంగిస్తూ వైజ్ఞానిక విశేషాలను ఏ భాషలో బోధించాలి అన్న సంగతిని గురించి చర్చించారు. విద్యార్థుల మాతృభాషలో బోధించడం వల్లనే విజ్ఞాన శాస్త్రాలు తేలికగా అవబోధ కాగలవని విదేశ భాషలో అభ్యసించడంవల్ల ఎంతోకాలం వ్యర్థమవుతున్నదని అన్నారు.

అయితే వివిధ దేశాలలో వుండే వివిధ వైజ్ఞానికులు తమ ప్రతిభా విశేషాలతో ఆధునిక విజ్ఞానాన్ని పెంపొందించారు కనుక, అంతర్జాతీయంగా జరుగుతూవుండే వైజ్ఞానిక పరిశోధనా విశేషాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలంటే అంతర్జాతీయ వైజ్ఞానిక పరిభాషను యథాతథంగా వాడుకోవడమే మంచిదనికూడా ప్రొఫెసర్ రే సూచించారు. వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలను ఆంగ్లభాషలోనే ప్రచురించడం మంచిదని, అఖిలభారత వైజ్ఞానిక సమావేశాలలో చర్చలను ఇంగ్లీషులోనే కొనసాగించడం మంచిదని ప్రొఫెసర్ రే సూచించారు.

జనవరి 8 వ తేదీన విజయవాడ ఆంధ్రరత్న భవనంలో కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెసు వర్కింగ్ సమావేశం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ బొమ్మదేవర లక్ష్మణరావుగారు ప్రకటించారు.

"నవభారత నిర్మాణానికి పాటుపడండి"

యువకులకు పండిట్ నెహ్రూ ఉద్బోధ

అలహాబాదు, జనవరి 4—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు అలహాబాదు విశ్వవిద్యాలయంలో మ్యూయిర్ కాలేజీ మైదానంలో కె. కె. బ్యానర్జీ ఫిజిక్సు సంస్థ భవనాలకు శంకుస్థాపన చేశారు.

ఈ శంకుస్థాపనోత్సవానికి సర్ సిక్నీ చాప్మన్, సర్ సి. వి. రామన్, సర్ కె. యస్. కృష్ణన్ ప్రభృతి ప్రముఖ వైజ్ఞానికు లనేకమంది హాజరయ్యారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, అనేక సంస్థలకు ఇలాగ శంకుస్థాపన చేస్తూవుండడం తనకు పరిపాటి అయిపోయిందని, అయితే వీటి పునాది గట్టిగా వుందో లేదో తనకు తెలియదని భలోక్తిగా అన్నారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా ప్రసంగించారు:

"ఇప్పుడు ఇండియాకు స్వతంత్రం వచ్చింది స్వతంత్ర భారతదేశంలో మనం అనేక ఘన కార్యాలను సాధించవలసివున్నది. మన మందరం మనస్ఫూర్తిగా దేశ సేవకు పూనుకోవలసి వున్నది. ఉన్నతాదర్శాలకు ఎప్పుడూ కొరతలేదు కాని, వాటిని ఆచరించడమే కష్టమైపోతున్నది సాధారణంగా ఆదర్శవాదులు ఆచరణవాదులు కారు అందుచేత మనం దేశ పునర్నిర్మాణానికి సంబంధించినంతవరకు, మనం మరింత వాస్తవిక దృష్టితో వ్యవహరించవలసి వున్నది. ఇలాంటి సంస్థలు సత్వరంగా అభివృద్ధి కావాలంటే ప్రధానంగా కావలసింది ప్రతిభకాని, ధనంకాదు."

భవిష్యత్తులో అలహాబాదు విశ్వ విద్యాలయం విద్యా రంగంలో ఇతోధిక ఉత్తమకృషిని సాగించగలదనే ఆశాభావాన్ని ప్రకటిస్తూ, నవభారత దేశాన్ని నిష్పక్షంగా, సుదృఢంగా నిర్మించడానికి పాటుపడవలసిందని యువకులకు విజ్ఞప్తిచేశారు.

పండిట్ నెహ్రూ ప్రసంగించడానికి పూర్వం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ డాక్టర్ భట్టాచారి ఈ భవనానికి శంకుస్థాపన చెయ్యవలసిందని అర్థిస్తూ, విశ్వవిద్యాలయానికి దయచేసినందుకు పండిట్ నెహ్రూకు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

బొంబాయిలో వైమానికుని అరెస్టు

అంతర్జాతీయ న్యాయశాస్త్రాలను ధిక్కరించినవాడట

బొంబాయి. జనవరి 4—

కరాచీలో రిజిస్టర్ చేయబడిన ఆస్ట్రేలియన్ కంపెనీకి చెందిన ఒక ప్రయాణిక విమానం వైమానికుడు మిస్టర్ రిచ్‌మండ్ స్కాట్‌ను నేటి ఉదయం శాంతాక్రుజ్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ శాసనాలకు విరుద్ధంగా దొంగతనంగా జరిగిన రవాణాలకు ఇతడికి బాధ్యతగలదనే ఆరోపణపైనే అరెస్టు చేయటం జరిగింది.

డిసెంబర్ 31 వ తేదీన కరాచీనుంచి బయలుదేరి 8 మంది ప్రయాణీకులతో తూర్పుదిశకు వెడుతూవుండగా ఇంజను చెడిపోవడంచేత ఆ సాయంత్రం 7 గంటలకు శాంతాక్రుజ్ విమానాశ్రయంలో ఈ విమానం దిగింది.

ఆ విమానాన్ని అధికారులు పరిశీలించగా తగిన అనుమతి పత్రాలు లేకుండా వున్న వస్తువులు కొన్ని దొరకగా, వాటిని అధికారులు జప్తు చేశారు. తదనంతరం ప్రయాణీకులకు, వైమానికునికి కూడా దిగడానికి అనుమతి యివ్వబడింది.

నేడు ఆ విమానాన్ని వదలడానికి న్యూఢిల్లీలోని సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ అనుమతించారు. కాని. కలకత్తాలో వున్న కంపెనీలో పనిచేస్తూ కొన్ని నేరాలు చేశాడన్న ఆరోపణలు వుండడం చేత వైమానికునిమాత్రం పోలీసులు రిమాండ్‌లో వుంచారు.

అండమాన్ దీవుల పేరు మార్పు

ఫార్వర్డుబ్లాక్ కార్యదర్శి ప్రకటన

పాట్నా, జనవరి 3—

ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ కార్యదర్శి శ్రీ కె. ఎమ్ జోగ్లేకర్ నేడొక ప్రకటన చేస్తూ అండమాన్-నికోబార్ దీవులకు "స్వరాజ్", "షహీద్" అనే పేర్లు పెడుతూ చేస్తూ నేతాజీబోసు ఆజాద్ హింద్ ప్రభుత్వం ఇదివరలో జారీచేసిన ఉత్తరువులను పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ గుర్తించాలని, శ్రీ బోసుబాబు పట్ల డాక్టర్ రాయ్ తనభక్తిని ప్రకటించడానికిగాను ఆదీవులకు ఆ పేర్లను పెట్టడం సముచితమని అన్నారు. అండమాన్-నికోబార్ దీవుల పేరుమార్పునుగురించి కొన్ని రోజులుగా తర్జన భర్జన జరుగుతున్న సంగతి పాఠకులకు విదితమే

అండమాను దీవులలో వసతులు

కలకత్తా, జనవరి 4—

అండమాను దీవులలో శరణార్థులకు స్థావరాలు ఏర్పరచడాన్ని గురించి ఇదివరలో ప్రభుత్వం ప్రకటనచేసి, తరువాత డిప్యూటీ కమీషనర్ కార్యాలయానికి అనేక అర్జీలు వచ్చినవని ఢిల్లీ నుంచి నేడొక ప్రకటన వెలువడింది ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా అంతిమ నిర్ణయం చేయలేదు గనుక ఆ అర్జీలను రిజిస్టరు చేయడం జరగలేదనికూడా వివరణ జరిగింది.

హైదరాబాద్, జనవరి 4—

రాజామహబూబ్ కరణ్‌బహదూర్ గాంధీ స్మారక నిధికి రు 10,000 విరాళమిచ్చాడు వికరుల్‌ఉలేమా పైగాల్ రు. 12,000 విరాళమిచ్చాడు. మొత్తంనిధి రెండులక్షలకుపైగా పోగయిందట.

దేశంలో శాస్త్రవేత్తల కొరత

స్కూళ్లలో "విద్యార్థుల శాస్త్రపరిశోధనాసంఘాలను" స్థాపించదగునని సర్ ఎస్. ఎస్. భట్నగర్ సూచన

అలహాబాదు, జనవరి 4—

నేడిక్కడ సైన్సు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ డాక్టర్ శాంతి స్వరూప్ భట్నగర్ ప్రజ్ఞావంతులైన విజ్ఞానశాస్త్రవేత్తల సంఖ్య నానాటికి పెరగడానికి వీలుగా మన స్కూళ్లలో, అమెరికాలో వున్నట్లు, విద్యార్థుల శాస్త్ర పరిశోధనా సంఘాలను స్థాపించాలని సూచించాడు.

డాక్టర్ భట్నగర్ ఈ ఇన్‌స్టిట్యూట్ సాగిస్తున్న కృషిని, దేశంలో జరుగుతున్న శాస్త్రపరిశోధనలను గురించి వివరించి, శాస్త్ర పరిశోధనాశాఖాస్థాపనను గురించి, రక్షణ శాఖకు శాస్త్రవిషయాలలో సలహానిచ్చేనిమిత్తంప్రత్యేకాధికారినియామకాన్ని గురించి ముచ్చటించి, పరిశోధనలు చర్విత చర్వణం కాకుండా వివిధ శాస్త్రపరిశోధనా సంస్థలు చక్కని సమన్వయంతో పనిచేయాలని తెలియజేశాడు.

ఇటీవల నియమించబడిన యూనివర్శిటీ కమిషన్‌ను గురించి మాట్లాడుతూ డాక్టర్ భట్నగర్ ఇలా అన్నారు:

"మనదేశానికిప్పుడు శాస్త్రవేత్తల అవసరం ఎంతైనా వున్నది. ఈ విషయంలో విశ్వవిద్యాలయాలు తగుశ్రద్ధ తీసుకోవలసివున్నది. దేశాభివృద్ధికిపారిశ్రామిక పరిశోధనలు ముఖ్యం, అయితే, దీనికితోడు ప్రత్యేకంగావిజ్ఞానశాస్త్రాలలో పరిశోధనలు కూడా జరగవలసివున్నది. శాస్త్ర పరిశోధనల ఫలితంగా కనుక్కోబడిన అపూర్వ సిద్ధాంతాలలో తగినవాటిని పరిశ్రమల అభివృద్ధికై వినియోగించవలసి వుంటుంది. కనుక యువకులు గొప్పగొప్ప శాస్త్రవేత్తలను ఆదర్శంగా పెట్టుకుని వివిధ శాస్త్రాలలో పాండిత్యం సంపాదించి భావి ప్రపంచ సౌభాగ్యానికై కృషిచేయాలి.

"మరొక ముఖ్యవిషయం: మనదేశంలో శాస్త్ర పరిశోధనా రంగాలలోను, సాంకేతిక శాస్త్ర సంస్థలలోను పనిచేస్తున్నవారిపేర్లను ప్రభుత్వం ఒక రిజిస్టరులో నమోదు చేయిస్తున్నది. ఇది అత్యంత ఉపయోగకరమైన పని, ఇదికాక, అమెరికాలో వున్నట్లు ఇండియాలోకూడా స్కూళ్లలో చదువుకొనే విద్యార్థులలో ప్రత్యేకశాస్త్ర విజ్ఞానాభిరుచిగలవారిని ఏరి అట్టియువకులకు శాస్త్రపరిశోధనలలో ప్రత్యేకంగా శిక్షణనిచ్చి శాస్త్రవేత్తలుగా చేసే నిమిత్తం "విద్యార్థుల శాస్త్రపరిశోధనా సంఘాలను" స్థాపించడం మిక్కిలి అవసరం. అమెరికాలో మొత్తం 14,000 జూనియర్. సీనియర్ హైస్కూళ్ళలో ఇట్టి విద్యార్థి శాస్త్రపరిశోధనా సంఘాలు పనిచేస్తున్నవి. వీటిలో సభ్యులుగావున్న విద్యార్థులలో ప్రజ్ఞావంతులు కాగల లక్షణాలున్న వారిని ఏరి, వారికి శాస్త్రవిషయాలలో ప్రత్యేక శిక్షణ నిస్తున్నారు. ఇండియాలో కూడా ఇటి విధానం అవలంబించబడినట్లయితే ఏటేటా కొంతమంది ప్రజ్ఞావంతులైన కొత్త శాస్త్రవేత్తలు తయారు కాగలరు. మనదేశంలో ప్రస్తుతం శాస్త్రవేత్తల సంఖ్య అభివృద్ధికావలసిన ఆగత్యంకూడా ఎంతైనా వున్నది.

"గతసంవత్సరం జూన్‌నెలలో మనప్రభుత్వం విజ్ఞానశాస్త్ర పరిశోధనాభివృద్ధికై ఒక ప్రత్యేక శాఖను స్థాపించింది. ఇది ప్రధాని పండిట్ నెహ్రూ ఆధ్వర్యం క్రింద పనిచేస్తున్నది. ఈ శాఖ ప్రారంభించబడి కొద్దికాలమే అయినప్పటికీ ఇది దేశంలోని వివిధ శాస్త్రపరిశోధనా సంస్థలకేమి, విజ్ఞాన ప్రచారక సంఘాలకేమి మొత్తం 14 లక్షల రూపాయలను విరాళాలుగా యిచ్చింది ఇదికాక యీఆరిక సంవత్సరం పూర్తిఅయేలోగా ఈ శాఖ ఇట్టి సంస్థలకు మరొక 8 లక్షలు విరాళంగా యివ్వడానికి సంకల్పించిందికూడా.

"ఇండియా ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అవలంబించబడుతున్న విద్యావిధాన పరిస్థితిని, శాస్త్రవిషయాలలో పరిశోధనలను అభివృద్ధి పొందించడానికి గల అవకాశాలను పరిశీలించి, మనదేశపరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా తగు శిఫార్సులను చేస్తూ ఒక నివేదికను సమర్పించే నిమిత్తం యూనివర్శిటీ కమిషన్‌ను నియమించింది.

"మన దేశంలో పరిశ్రమలు, శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి పొందాలంటే మనకు విజ్ఞాన శాస్త్రవేత్తలు, సాంకేతిక శాస్త్రనిపుణులు విశేషంగా కావాలి ఇట్టి నిపుణుల సంఖ్యను అభివృద్ధిచేయవలసిన భారం విశ్వవిద్యాలయాలపై వున్నది.

కొత్త పరిశోధనాలయాలు

ఇండియా ప్రభుత్వం ఆరు కొత్త పరిశోధనాగారాలను నెలకొల్పడానికి ప్రణాళికలను సిద్ధం చేసింది ఇవి రోడ్ల నిర్మాణాభివృద్ధి విషయంలోను, గృహనిర్మాణ విషయంలోను, ఎలెక్ట్రో-కెమికల్స్ శాస్త్రంలోను, ఆహారవిషయంలో సాంకేతిక శాస్త్రాలలోను పరిశోధనలను సాగిస్తాయి.

"రాష్ట్రీయ ప్రభుత్వాలు ఈ పరిశోధనాలయాల స్థాపనవిషయంలో అమితశ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తూ, వీటి నిర్మాణానికి స్థలాలను, భవనాలను ఉచితంగా యివ్వడానికి వాగ్దానం చేస్తున్నవికూడా.

"ఆహారవిషయిక పరిశోధనాలయానికి మైసూరు ప్రభుత్వం 50 లక్షల రూపాయల విలువచేసే స్థలాన్ని దానంచేసింది.

"ఔషధపరిశోధనాగార నిర్మాణానికి యు. పి. ప్రభుత్వం కొన్ని లక్షలు విలువచేసే భవనాలను, స్థలాన్ని వాగ్దానంచేసింది.

"కరైకుడిలో ఎలెక్ట్రో-కెమికల్స్ పరిశోధనాగారాన్ని నిర్మించి, దానికి అవసరమైన యంత్ర సామగ్రిని కొనే నిమిత్తం సర్ అలగప్ప చెట్టియార్ 15 లక్షల రూపాయలు విరాళంగా యిచ్చారు. ఇట్టి జాతీయ పరిశోధనాలయాల నిర్మాణానికి ఇతర పారిశ్రామికవేత్తలుకూడా భూరివిరాళాల నీయగలరని ఆశిస్తున్నాను"

సభలు : సమావేశాలు

ప్రత్తిపాడు దావవల్లి తాలూకా వ్యవసాయ కూలీ యూనియన్ మహాసభ 11-1-49 విద్యుత్‌దీపాలో మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి అధ్యక్షతను జరుగుతుంది.

ఇండియా రాయబారవర్గం రంగూన్ ప్రయాణం

ఫిబ్రవరి ఒకటవ తేదీని

మద్రాసు, జనవరి 4—

బర్మా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపనున్న ఇండియా రాయబారవర్గంవారు జనవరి 31 తేదీని ఢిల్లిలో సమావేశమై సమాలోచనలు జరపగలరని ప్రస్తుతం నిర్ణయించబడిన కార్యక్రమం బట్టి తెలుస్తున్నది.

ఫిబ్రవరి 1 వ తేదీని వీరు ఇండియానుంచి బయలుదేరి ఆ మరునాడు రంగూన్ చేరుకుంటారట. రాయబారవర్గం సభ్యులలో ఒకరైన శ్రీ ఎమ్. భక్తవత్సలం (మద్రాసు ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి) జనవరి 30 వ తేదీని చెన్నపురినుంచి ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

బర్మాభూమి సంస్కరణబిల్లు మూలంగా భారతీయులు ఎదుర్కోవలసిన సమస్యలు గురించి రాయబారవర్గంవారు బర్మా ప్రభుత్వం ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

డాక్టర్లకు రిఫ్రెషర్ కోర్సులు

విశాఖపట్టణం, మద్రాసు మెడికల్ కాలేజీలలో

మద్రాసు, జనవరి 4—

లోకల్‌ఫండ్, మునిసిపల్, గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్లకు, ప్రయివేట్ డాక్టర్లకు (గ్రామాలలో పనిచేసేవారుకూడా) విశాఖపట్టణం, మద్రాసు మెడికల్ కాలేజీలలో రిఫ్రెషర్ కోర్సులు ఏర్పాటు చేయాలని సర్జన్ జనరల్ చేసిన సూచనను ప్రభుత్వం ఆమోదించింది.

ప్రతి యేటాని ఏప్రిల్‌నుంచి జూలైవరకు రెండు కోర్సులు ఏర్పాటు చేయబడుతవి ఒక్కొక్క కోర్సులో శిక్షణ పొందడానికి రెండు వారాలు పట్టుతుంది. చికిత్సకు సంబంధించిన పద్ధతులు బోధించబడుతవట.

చెన్నరాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి సంస్థలు

జాతీయం చేయడానికి బిల్లు

మద్రాసు, జనవరి 4—

విద్యుచ్ఛక్తి సంస్థలను జాతీయం చెయ్యడానికి మద్రాసు ప్రభుత్వం సిద్ధపరచిన బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదంకోసం పంపబడినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టడానికి పూర్వం కేంద్రప్రభుత్వం ఆమోదం పొందడం అవసరమైవున్నదట.

కేంద్ర ప్రభుత్వం అనుమతించే పక్షంలో వచ్చే లెజిస్లేటివ్ అసెంబ్లి సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టబడగలదని తెలుస్తున్నది.

అద్దె కంట్రోల్ చట్టం

మద్రాసు, జనవరి 4—

1946 అక్టోబర్ ఒకటవతేదీ (మద్రాసు అద్దె కంట్రోల్ చట్టం అమలుపెట్టబడిన తేదీ) తర్వాత నిర్మించబడిన భవనాలను యజమానులే ఉపయోగించుకోవచ్చునని, లేదా రెంట్ కంట్రోలర్ అనుమతి లేకుండా అద్దెకివ్వవచ్చునని, అయితే అద్దెకున్నవారు ఖాళీ చేసినప్పుడు ఆ విషయమై రెంట్ కంట్రోలర్‌కు తప్పనిసరిగా తెలియపరచాలని ప్రభుత్వం అద్దె కంట్రోల్ చట్టంలోని కొన్ని అంశాలను వివరిస్తూ నేడు ఒక ప్రకటన చేసింది ఈ చట్టం కొత్త భవనాలకు వర్తించదని కొందరు పడుతున్న అపోహలు సత్యదూరమని వివరం చేయడానికి ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

రెవిన్యూ మంత్రివద్దకు వెంకటగిరి రైతులరాయబారం

మద్రాస్, జనవరి 4—

నెల్లూరుజిల్లా జమీన్‌రైతుల సంఘ ప్రధాన కార్యదర్శి రావిపాటి మహానందిగారి ఆధ్వర్యాన జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, కిసాను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకు సుబ్బరామరెడ్డి, దర్శితాలూకా జమీన్‌రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కనుమర్ల పూడి కోటయ్యగారు నేడు రెవిన్యూ మంత్రి శ్రీ వెంకట్రామరావుగారిని కలుసుకొని వెంకటగిరి జమీలో రైతులకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ ఒక మెమోరాండం అందజేశారు.

దానిపై రెవిన్యూ మంత్రి మాట్లాడుతూ అన్ని విషయాల్లో తక్షణం అవసరమైనచర్య తీసుకుంటానని, ఏ గ్రామంలో అన్యాక్రాంతాలు జరిగినా, తక్షణం విచారణ చేయించి ప్రజలు నష్టపడకుండా చేస్తానని హామీ యిచ్చారని ఆంధ్రరాష్ట్ర దానోత్పత్తిదారుల సంఘం కార్యదర్శి వ్రాస్తున్నారు.

లేఖలు

మార్కాపురం తాలూకాలో పంటల నష్టం

అర్యా,

మార్కాపురం తాలూకాలో ఈ సంవత్సరం సకాల వర్షాలులేక పంటలు పూర్తిగా చెడిపోయినవి. మార్కాపురం చెరువుక్రింద 1/3 వంతు పంటమాత్రమే పండింది. ఎర్రగొండపాలెం చెరువుక్రింద, 1/5 వంతులుకూడా పండక, రైతులు విపరీతనష్టాలకు లోనయినారు. మిగతా మెట్టపైరు అన్నీ పూర్తిగా చెడిపోవడమూ, కొన్నిప్రాంతాల్లో బొందులు పెరికివేయడమూ జరిగినది. అయినప్పటికీ, గ్రామకరణాలు తమ పాతధోరణితో అంచనాలు యెక్కువగా చూపిస్తున్నారు. రైతులు వ్యవసాయఖర్చులే గిట్టక అవస్థపడుతూవుంటే "ధాన్యసేకరణ" గోరుచుట్టపై రోకటిపోటులా పరిణమించింది. మార్కాపురం, మామూలు దినాల్లోనే తరుగు ప్రాంతం.

కాబట్టి, ఈ తాలూకాలో ధాన్యసేకరణ నిలుపుచేసి, అవసరమైన ఆహారపదార్థాలను, వ్యవసాయకారకములను వ్యవసాయకులకు విరివిగా సప్లయి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కంభం } ఇట్లు,
.1.49 } అన్నమరాజు సోమసుందరం,
కర్నూలుజిల్లా రైతు కాంగ్రెస్ సభ్యుడు

చిలగడదుంప ఉత్పత్తిదారులు

అర్యా,

ప్రొద్దుటూరు తాలూకాలో రైతులు చిలగడదుంప పైరు చాల సంవత్సరములనుంచి వేస్తున్నారు. వీటిని బండ్లలో వెనుకొనిపోయి కర్నూలు జిల్లాలో అమ్ముకొని ధాన్యము తెచ్చుకొందురు. ముఖ్యముగా జొన్నలకొరకే ఈ పైరును వేసుకొందురు. ఈ ప్రాంతములో పైకము యిచ్చి గడ్డలను కొను అలవాటులేదు. రైతులకు ఆ పైకముతో జొన్నలు తెచ్చుకొనుటకు ఉపయోగపడుగన్నది. చాలసంవత్సరములుగా ఇట్లు జరుగుచున్నది. ఇప్పటికి 105 మైళ్ళలో వున్న ర్నూలు వరకు పోయి వీటిని అమ్మి ధాన్యము తెచ్చుకొనుచుందురు. కంట్రోలు వున్న సమయంలో ఆ ప్రాంతములకు వెళ్లి గడ్డలు అమ్ముకొని ధాన్యము తెచ్చుకొనుచుండగా అదికారులకు చిక్కి కొన్ని కేసులకు రైతులు గురియైనారు. జీవనోపాధికొరకు రైతులు కష్టమనిపించక 100 మైళ్లుపోయి అమ్ముకొందురు.

కావున ప్రభుత్వమువారు ఈ జిల్లాలో చిలగడ ఉత్పత్తిదారుల దరఖాస్తులు తీసికొని కర్నూలు జిల్లాకు వెళ్ళి వాటిని అమ్ముకొని ధాన్యము తెచ్చుకొనుటకు పర్మిట్లు యివ్వవలయునని కోరుచున్నాను.

ఆనందాశ్రమం, } ఇట్లు,
(కయా) మైదుకూరు }
3—1—49 } వి. వీరబ్రహ్మము.

ఫ్యాక్టరీల చట్టం

అర్యా,

మద్రాసు ప్రభుత్వంవారు 1-1-1949 నుంచి అమలుజరుపుతామని ప్రకటించిన జాన్ వడరు ఫ్యాక్టరీస్ ఆక్టులో రోల్డుగోల్డు జ్యూయలరీ వర్క్సు, గోల్డు అండ్ సిల్వరు జ్యూయలరీ వర్క్సు చేర్చకపోవుట విచారకరమైన విషయం. కావున ప్రభుత్వం వెంటనే పై చట్టములో యీ రెండు వర్క్సును చేర్చి మా కోటి సోదరులకు సౌకర్యము చేకూర్చ ప్రార్థన.

బందరు, } ఇట్లు,
3-1-94. } పి. రామలింగయ్య, కార్యదర్శి,
మర్చంట్సు, ఎంప్లాయిస్ యూనియన్,
మచిలీపట్నం.

మిల్లర్లు: రైతులు

అర్యా,

మిల్లర్లు ధాన్యము తూకంలోనూ, ధరలవిషయంలోనూ రైతులకు అన్యాయంచేస్తున్నారు. కనక ప్రభుత్వం వెంటనే ప్రతితాలూకాకూ ఒక స్పెషల్ ఆఫీసరును వేసి స్థానికంగా వుండే తాలూకా రైతు కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి మిల్లులో నెట్లువున్న బస్తాలను, బళ్ళమీద దిగే బస్తాలను ప్రతిరోజు "చెక్" చేయించిన యీ పై అన్యాయాలనుండి రైతులు కొంతవరకు విముక్తి చెందుతారు కనక వెంటనే స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించగలదని ఆశిస్తున్నాను.

విస్సాకోడేరు } దండు వెంకట్రాజు,
3-1-49 } గ్రామ రైతుకాంగ్రెస్ కార్యదర్శి

కంభంతాలూకాలో క్షయవ్యాధి ప్రమాదం

శ్రీ బాలిరెడ్డిగారి హెచ్చరిక

కంభం, జనవరి 2—

కంభం పూర్వవిద్యార్థిసంఘం ఆరవ వార్షికోత్సవం, నిన్నను శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగింది.

శ్రీ ఎం. ఎ. నరసయ్యగారు (యం. ఎ యల్. టి) గారు పతాకప్రతిష్ఠ చేశారు.

శ్రీ బాలిరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో మాట్లాడుతూ, కంభంలో సెకండరీగ్రేడ్ కాలేజీ, ప్రయాణ సౌకర్యాలకు డైవర్షన్‌రోడ్, ప్రయాతి వైద్యాలయము అత్యవసరంగా ఏర్పాటుకావాలని అన్నారు. కంభం తాలూకాలోను, పట్టణంలోను క్షయవ్యాధి విపరీతంగా వ్యాపించుచున్నదని, క్షయకు ప్రథమచికిత్స నిచ్చు వసతులు స్థానిక వైద్యాలయాలలో కల్పించాలని హెచ్చరించారు.

శ్రీ అన్నమరాజు సోమసుందరంగారు ఉపన్యసిస్తూ, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమును వాయిదా వేయుటను విమర్శిస్తూ, పండిట్ నెహ్రూ సర్దార్ పటేల్‌గార్లు ప్రజాభిప్రాయాన్ని మన్నించి తమ అభిప్రాయాన్ని మార్చుకొని ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు వెంటనే అంగీకరించాలని అన్నారు.

సంఘ ప్రధాన కార్యదర్శి జనాబ్ ఆతీక్‌బేగ్ గారు, గత సంవత్సరపు కార్యకలాపాలను గురించి వివరించారు.

పోటీ పందెములలో గెలుపొందినవారికి, పగటివేషాలలో నిపుణులకు బహుమతులను శ్రీ నరసయ్యగారు పంచిపెట్టారు. శ్రీ శ్రీరాములుగారి అభివందన సమర్పణముతో సభ సమాప్తమైంది.

తిరుపతి కవితాసమితి

విద్వాన్ కనకాంబగారికి సన్మానం

(మన విలేఖరి)

తిరుపతి, జనవరి 3—

తిరుపతి కవితాసమితివారు శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలం ప్రిన్సిపాల్ శ్రీ పరవస్తు వెంకట రామానుజస్వామిగారి అధ్యక్షతను సమావేశమై విద్వాన్ కవితా విశారద కవితిలక కాంచనపల్లి కనకాంబగారికి "అష్టకళా ప్రతిష్ఠా" అను బిరుదు ఇచ్చారు.

శతావధాని శ్రీ కాశీ కృష్ణాచార్యులవారికి సమితివారు ఖద్దరు శాలువనిచ్చి సత్కరించిరి.

శ్రీ కృష్ణాచార్యులవారు సంస్కృత భాషా ప్రాశస్త్యమును గూర్చి ఉపన్యసిస్తూ, సంస్కృతమేసర్వభాషలకు మాతృభాషఅనిన్నీ, తెనుగులో చాలవరకు సంస్కృత పదములుండుటచే సంస్కృతభాషలో జ్ఞానంలేని తెలుగుపండితుని పాండిత్యం సంపూర్ణపాండిత్యం కాదని అన్నారు.

కాబూల్ విశ్వవిద్యాలయములో సంస్కృత భాషకిచ్చిన ప్రాతినిధ్యం మనదేశంలో ఇవ్వకపోవడం విచారకరమని తెలియజేశారు.

శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారు మాట్లాడుతూ తనకిచ్చిన గౌరవమునకు కృతజ్ఞత తెల్పుతూ "తిరుపతి కవితాసమితివారు కవితా సమితిగానే కాక కవుల సమితిగా" మండుట సంతోషకరమైన విషయమని అన్నారు.

సమితి కార్యదర్శి చేట్లోరు సుబ్రహ్మణ్యశర్మగారు వందనములతో సభ ముగిసింది.

బాపట్లతాలూకా గ్రామోద్యోగుల సమావేశం

(మన విలేఖరి)

బాపట్ల, జనవరి 3—

బాపట్ల తాలూకా గ్రామోద్యోగుల సంఘ సభ్యులు బాపట్ల టౌనుహాలులో శ్రీ మెండు నాగయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు.

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, రాష్ట్రపతి యైనందుకు తమ సంతోషాన్ని తెలియజేస్తూ తీర్మానం చేశారు.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగీయ సంఘంవారి యాజమాన్యాన "గ్రామోద్యోగి" పత్రికకు ప్రతి గ్రామోద్యోగి చందాదారు కావాలని హెచ్చరించారు.

వచ్చే ఏడాదికి ఈక్రిందివారిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు:— శ్రీ శిఖరం వెంకట చలపతిరావుగారు (అధ్యక్షుడు) బాపట్ల, శ్రీ మండూరు వెంకటసుబ్బయ్యగారు (ఉపాధ్యక్షుడు) రేటూరు, శ్రీ బ్రహ్మాండం నాగేశ్వరరావుగారు (కార్యదర్శి) చిర్లెలసూడి, శ్రీ మెండు నాగయ్యగారు (సహాయకార్యదర్శి) ఖాజీపాలెం, పిర్యాకు ఇద్దరు చొప్పున కార్యనిర్వాహకవర్గ సభ్యులు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

తాడిపత్రి

తాడిపత్రి తాలూకా స్వతంత్ర రైతుసంఘము పక్షమున శ్రీ చల్లా సుబ్బరాయుడు, కే లక్ష్మిరెడ్డి, ఎ. వెంకటరెడ్డి. సి. నాగేశ్వరరెడ్డిగార్లతో కూడిన రాయబారవర్గంవారు అనంతపురం జిల్లాకలెక్టరును కలుసుకొన్నారు. ధాన్యసేకరణలో ప్రభుత్వోద్యోగుల మూలమున రైతులకు అనవసర కష్టములు యిబ్బందులు కలుగకుండా పేదరైతు బాధపడకుండా, పెద్దరైతు శక్తికిమించి యివ్వవలసిన స్థితి కలుగకుండా చేయుదుమని జిల్లా కలెక్టరు వీరికి వాగ్దానంచేశారు వర్షములు లేక పైర్లుపోయిన చాల గ్రామములలో భూములకు శిస్తు రెమిషన్ యిచ్చుటకు అంగీకరించిరి ఎస్టిమేట్లు తయారైనాయి సనునిరీక్షించుచుంటు పనులన్నిటిని (రోడ్లు, నీటిపారుదల సప్లయిలు) త్వరలో చేయుదురని, క్రొత్తవాని కవసరమైన విషయములలో సర్వేచేయించి ఎస్టిమేట్లు తయారుచేయించెదమని వివరించారు. పశువులకు అడవినుండి మేత తెప్పించి తాలూకా ముఖ్యనగరములలో విక్రయింపజేసెదమని యిచ్చెదరు తాడిపత్రికి ధర్మల్ స్టేషనునుండి చెప్పారు. విద్యుచ్ఛక్తి మాత్రము తాలూకా కంతటికీ సప్లయిచేయు సూచనలు కలవని తెలియజేశారు.

తెనాలి

తెనాలి బటలవర్తక గుమాస్తాలసంఘ తృతీయ వార్షికోత్సవము శ్రీ పూటుకూరు ఉపేంద్రగుప్త గారి అధ్యక్షతను శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో జరిగింది శ్రీ అలపాటి సాంబశివరావు (వాణిజ్యపత్రికా సంపాదకులు) ప్రారంభోత్సవం చేశారు. శ్రీ దేసు వెంకటసుబ్బారావుగారు (కార్యదర్శి) నివేదిక సమర్పించారు. సభలో పలువురు ప్రముఖులు సంఘావశ్యకతనుగురించి ఉపన్యసించారు. నూతన కార్యవర్గమునకు శ్రీ గుగ్గిలం శేషాచలంగారినే అధ్యక్షులుగా తిరిగి ఎన్నుకొన్నారు. తెనాలి ఆంధ్రరాష్ట్రరాజకీయ బాధితుల మహాసభ జనవరి మూడవవారంలో తెనాలిలో జరుపుటకు శ్రీ మద్దుల గిరిరావుగారి అధ్యక్షతను రత్నాటాకీసులో ఆహ్వానసంఘం 27 గురు సభ్యులతో ఏర్పడింది. కన్వీనరుగా శ్రీ పసుపులేటి కృష్ణమూర్తిగారిని నియమించారు.

• • •

తెనాలి బటల వర్తక గుమాస్తాల సంఘం తృతీయ వార్షికోత్సవ సందర్భమున మహాజనసభ మీటింగు శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంతోటలో ఆదివారం వుదయం జరిగింది అధ్యక్షులుగా శ్రీ గుగ్గిలం శేషాచలంగారు; ప్రధాన కార్యదర్శిగా శ్రీ బొలిశెట్టి శ్రీరామమూర్తిగారు; ఉపాధ్యక్షులుగా శ్రీ మురికిపూడి గోపాలకృష్ణమూర్తిగారు; సహాయ కార్యదర్శిగా శ్రీ దేవతి వెంకటస్వామిగారు ఎన్నుకోబడ్డారు.

నారంరాజుపల్లె

గ్రామవయోజనవిద్యా రాత్రి పాఠశాలను రాజంపేట తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘకార్యదర్శి శ్రీ డి. లక్ష్మీపతిగారి అధిపత్యాన శ్రీ ఎ. నరసింహారెడ్డిగారు ప్రారంభోత్సవంచేశారు. సభకు దాదాపు 600 మందికిపైగా హాజరైనారు. శ్రీ యావరాళ్ళ నరసయ్యగారు ఉపాధ్యాయుడుగా నియమింపబడ్డారు. శ్రీ కే. పద్మనాభయ్యగారు, శ్రీ ఎస్. మారయ్యగారు, శ్రీ సి. నాగిరెడ్డిగారు ఉపన్యసించారు. శ్రీ యావరాళ్ళ నరసయ్యగారు. ఎస్. మారయ్యగారు వయోజనవిద్యా ప్రచారగీతములను పాడారు. వయోజనవిద్యను గురించిన "బుర్రకథ" శ్రీ పి వెంకటరెడ్డి, ఎమ్. సుబ్బరామురెడ్డి, కె. రామయ్యగారు చెప్పారు.

నూజివీడు

రెండవ తేదీ సాయంకాలం నాలుగుగంటలకు కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నాదెళ్ల సత్యన్నారాయణగారి అధ్యక్షతను నూజివీడు పట్టణ యువజన కాంగ్రెసు కమిటీ స్థాపించబడింది. అధ్యక్షులుగా శ్రీ మలిసెట్టి ఆంజయ్యగారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వంకదారు కృష్ణమూర్తిగారు ఎన్నుకోబడ్డారు.

గుంటూరు

స్థానిక హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావుగారిని సన్మానించుటకు రెండవతేదీ సాయంత్రం యల్. వి. ఆర్. అండ్ సన్స్ క్లబ్‌లో సభ జరిగింది. శ్రీ అన్నంరాజు శితాపతిరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ దివాకరుని లక్ష్మీనారాయణ, శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ జాషువాకవి, శ్రీ గుడిపాటి వుల్లారావుగార్లు శ్రీ సుబ్బారావుగారి గుణగణాలనుగురించి ప్రశంసిస్తూ మాట్లాడారు. అల్పాహారవిందు అనంతరం శ్రీ గోళ్ళమూడి నారాయణరావుగారి అభివందనాలతో సభ ముగిసింది.

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు తాలూకా పెద్దశెట్టిపల్లె, కాకిరేనిపల్లె, బొమ్మూరు గ్రామరైతులు, శ్రీ కె. బాలనారాయణరెడ్డి (ఎం. ఎల్. ఎ) గారి అధ్యక్షతను సమావేశం జరిపిరి. ప్రొద్దుటూరు తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రాఘవ మునిరెడ్డిగారు, "తెలుగు సీమ" సంపాదకులు శ్రీ వి. రామారెడ్డిగారు మాట్లాడుతూ తాలూకాలో బొత్తిగా వర్షము లేనందువలన అనేక గ్రామములందు నీటి కరువు ఏర్పడటంవల్ల రైతులకు కల్గిన యిబ్బందులను గురించి వివరించారు. శ్రీ కె. బాలనారాయణరెడ్డిగారు ప్రసంగిస్తూ ప్రస్తుతం ప్రభుత్వమువారు ప్రతి గ్రామమునందును బావుల త్రవ్వించి రైతుల యిబ్బందులను తీర్చాలని రైతులు సహనంతో ప్రభుత్వముతో సహకరించాలని ఉపదేశించారు.

కర్నూలు

తంతి తపాలా ఉంజనీరింగు శాఖ పనివారల "డిమాండు డే" సమావేశమునకు శ్రీ ఎ. రాజమణి గారు అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగుశాఖా పనివారు పాల్గొన్నారు. ఈక్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎ రాజమణి (ఉపాధ్యక్షులు) శ్రీ ఓ శ్రీనివాసులు (కార్యదర్శి) శ్రీ జి రామచంద్రరావు సహాయకార్యదర్శి) శ్రీ వై. దేవదానం (కోశాధికారి) శ్రీ యస్. పీర్‌సాహెబ్. టి. డి. నరేంద్ర బెనర్జీ, శ్రీ టి. వెంకటయ్య, శ్రీ సి. హెచ్ వెంకయ్య, శ్రీ అబ్దుల్ రహమాన్ (వర్కింగ్ కమిటీ సభ్యులు).

తిరుపతి

తిరుపతి ప్రజాసేవాసంఘ సమావేశం శ్రీ మెల్లంటి మునుస్వామి నాయుడుగారి అధ్యక్షత క్రింద జరిగింది. అందులో రైల్వేవారు బ్రాడ్‌గేజ్ బండ్లకున్నూ, మీటర్‌గేజ్ బండ్లకున్నూ కనెక్షన్ ఉండులాగున రైళ్ళ కాలమును మార్చాలని రైల్వే అధికారులను కోరుతూ ఒక తీర్మానం చేశారు. మద్రాసునుండి వచ్చే రైళ్ళకు రేణిగుంటలోను, తిరుపతికివచ్చు రైళ్ళకు "కనెక్షన్" లేక ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారని వివరించారు. తిరుపతి పురపాలక సంఘంవారు అప్పైసన్నును అధికంచేసినందుకు తమ అసమ్మతిని తెలియజేస్తూ తీర్మానంచేశారు.

• • •

తిరుపతి పురపాలక సంఘ ప్రత్యేక సమావేశం చెయిర్మెన్ శ్రీ సి. యస్ రామయ్యగారి అధ్యక్షతక్రింద జరిగింది. తిరుపతినుండి కుప్ప, చెత్త మొదలగువాటిని తొలగించు పనులు పురపాలక సంఘం స్వయంగానే చేయించాలని ప్రభుత్వం చేసిన సూచన ఆమోదింపబడింది.

బారువ

బారువ లేబరుకాంగ్రెసు ఆఫీసు శ్రీ సంగారు కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జాతీయ కూలీకాంగ్రెస్ సమావేశమై శ్రీ డాక్టర్ పాలకోట గురుమూర్తిగారి మరణమునకు సంతాపమును తెలియజేస్తూ గాంధీ స్మారకనిధి వసూళ్ళ విషయమై యింతవరకు ఆశ్రద్ధపట్ల తమ విచారమును తెలియజేస్తూ ధార్ కమిటీవారి ప్రకటనపట్ల తమ నిరసన తెలియజేస్తూ ఆంధ్రరాష్ట్రవిభజన వెంటనే జరగాలని హెచ్చరిస్తూ తీర్మానం చేశారు. వ్యవసాయకూలీ నిర్ణయబోర్డుల నిర్మాణంపట్ల తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాల కాంగ్రెసు సేవకులసభ శ్రీ బల్లెడ అప్పలస్వామిగారి అధ్యక్షతను ఇచ్ఛాపురంలో జరిగింది. సర్దారు లచ్చన్న యం. యల్. ఎ. గారు "జయపురం కాంగ్రెసు తీర్మానముల"పై ఉపన్యసించారు. ఉత్తర విశాఖ గాంధీ జాతీయనిధి కార్యదర్శి శ్రీ బెండి కూర్మన్న గారు నిధి వసూళ్ళను త్వరిత పరచవలసిందని విజ్ఞప్తి చేశారు.

పెంటపాడు

పెంటపాడు శ్రీ రామ దేవాలయమువద్ద శ్రీ చెల్లే రావన్నగారి అధ్యక్షతక్రింద వ్యవసాయ కూలీ సభ జరిగింది. ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల అర్గనైజింగు కార్యదర్శి శ్రీ నక్కా చినవెంకయ్యగారు, ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ యూనియన్ ఆశయాలను గురించి గంటన్నరసేపు విపులముగా ఉపన్యసించారు. శ్రీ నక్కా పెదవెంకయ్యగారు కాంగ్రెసు ఆశయాలను గురించి ఉపన్యసించారు ఈక్రిందివారిని కార్య నిర్వాహకవర్గ సభ్యులుగ ఎన్నుకొన్నారు. శ్రీ చెల్లే రామన్నగారు (అధ్యక్షుడు) శ్రీ ఏలూరి రంపాలుగారు (ఉపాధ్యక్షుడు) ప్రధాన కార్యదర్శి: శ్రీ గోల వెంకన్నగారు; సహాయ కార్యదర్శి: శ్రీ ఏలూరి వీరాస్వామిగారు; కోశాధిపతి: శ్రీ చెల్లే రావన్నగారు; 11 మంది వర్కింగ్ కమిటీ సభ్యులు.

ఆంధ్రరాష్ట్ర రజక మహాసభ

శ్రీ రావి సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశం

కట్రేపోలు, జనవరి 3—

గుంటూరుజిల్లా కట్రేపోలులో ఆంధ్రరాష్ట్ర రజక మహాసభ శ్రీ రావి సత్యనారాయణ (తెనాలి మునిసిపల్ చైర్మన్) గారి అధ్యక్షతను జరిగింది. సభలో 400 మంది జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

రజక (తెల్ల) పతాకోత్సవం శ్రీమతి సీతమ్మగారు చేశారు. శ్రీ కోలవెన్ను వెంకటేశ్వరరావుగారు ప్రార్థనచేశారు. శ్రీ పొనుగుపాటి వెంకటస్వామిగారిఅహ్వానసంఘాధ్యక్షోపన్యాసానంతరం శ్రీ పెదసన గంటి శ్రీరాములుగారు ప్రారంభోపన్యాసము చేశారు. శ్రీ సీల గురయ్యగారు (కాకినాడ), శ్రీ మునిపల్లె వీరయ్యగారు (తెనాలి), శ్రీ పెనుమాక శ్రీరాములుగారు (తెనాలి), శ్రీ కె.ఆర్. కృష్ణగారు (బాపట్ల), శ్రీ మెట్టపల్లి వెంకటప్పయ్యగారు (గుంటూరు), శ్రీ వుప్పురెట్ల నాగేశ్వరరావుగారు (పెదన), శ్రీ కొల్లి సత్యనారాయణగారు మరికొందరు ప్రముఖులు ఉపన్యసించారు.

చెన్నరాష్ట్రములో 10 లక్షల జనాభా గల రజకులను స్థానికసంస్థలలో తగు ప్రాతినిధ్యం ఇవ్వాలనని, వృత్తికి కావలసిన సోడా, నీలిమందు సబ్బులు, బ్లీచింగ్, బొగ్గులు, వగైరాలను రజక సంఘాలద్వారా పంపిణీ చేయాలని, నౌకరీ యీనాములకు శాశ్వతపట్టాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర సంఘాన్ని ట్రేడ్ యూనియన్ కార్యస్థానమును ప్రస్తుతము తెనాలిలో స్థాపించుటకు పై సంఘమును కుల సంఘము గాకుండా కేవలం వృత్తిసంఘంగా మాత్రమే నడిపించుటకు; రాష్ట్ర సంఘ యాజమాన్యమున జరిగిన చెడుగుడు, సైకిల్, యిస్త్రీ, బుర్రకథల పందెములలో గెలుపొందినవారికి బహుమతులిచ్చుటకు, అధ్యక్ష కార్యదర్శులకు అధికారం ఇస్తూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర రజక సంఘానికి అధ్యక్షులుగా శ్రీ డాక్టర్ కొండవీటి వెంకటేశ్వర రావుగారు ప్రధాన కార్యదర్శిగాను శ్రీ పెనుమాక శ్రీరాములుగారు, ఉపాధ్యక్షులుగా శ్రీ సీల గురయ్యగారు, శ్రీ పెదసనగంటిశ్రీరాములుగారు, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ వుప్పురెట్ల నాగేశ్వరరావుగారు, కోలవెన్ను వెంకటేశ్వర రావుగారు, కోశాధికారిగా శ్రీ కొండపాటూరి అంకయ్యగారు ఎన్నుకొనబడ్డారు. చాట్లగడ్డ వీరయ్య, ఘంటశాలాడి వెంకటరామయ్య, సాంబయ్యగార్ల అభివందనములతో సభ జయప్రదముగా ముగిసింది.

కపిలేశ్వరం, జనవరి 4—

కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా కపురవరం గ్రామంలో శ్రీ జానకి జగన్నాథ భక్తసమాజంలో శ్రీ పంగనామముల చంద్రంగారావుగారు 15-1-49 వరకు రామాయణ హరికథా కాలక్షేపం జరుపుతారు.

నిజాం ప్రతిపత్తి

భావి రాజ్యాంగసభే నిర్ణయించగలదట

నవాబును గద్దెనుంచి దింపడానికి ఢిల్లీ పై ముఖ్యం

("మన ప్రత్యేక విలేఖరి")

సికిందరాబాద్, జనవరి 4—

హైదరాబాద్‌లో ప్రజాప్రభుత్వం నెలకొల్పబడేవరకు నిజాం నవాబు హోదాలో మార్పేమీ వుండదని నేడు తెలుస్తున్నది. మిలిటరీ ప్రభుత్వాన్ని సాగించడం సంస్థానంలో శాంతిభద్రతలను నెలకొల్పడం కోసమేనని సంస్థాన రాజకీయాలతో పెనులాటలాడడం కాదని ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

ఆసఫ్‌జాహీవంశ ప్రతినిధి అయిన నిజాము, ఆయన పెత్తనము కొనసాగాలా, పెన్షన్ ఇచ్చి ఆయనను పంపించివేయాలా, ఆయన నామమాత్రంగా సంస్థాన అధినేతగా వుండాలా, అనే విషయాలను ఈ సంవత్సరం అంతంలో నెలకొనగల రాజ్యాంగ నిర్మాణ సభ నిర్ణయించగలదని అభిజ్ఞ వర్గాలనుంచి తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం ముఖ్యంగా నిజాంనవాబు పట్ల ఆత్యుదారంగా వర్తించదలచిందని, మైసూరు మహారాజును చూస్తున్న రీతిగానే చూడగలదని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నిజాం నవాబును గద్దెనుంచి దింపాలని ఒకప్పుడు ఏకగ్రీవంగా చేసిన నినాదాలు ప్రస్తుతం క్రమంగా తగ్గిపోతున్నవి. ఈ నినాదాన్ని ఇంకా అంటిపెట్టుకున్నవారు శ్రీ బి. ఎస్. మహాదేవ్ సింగ్ అధ్యక్షతను వున్న సోషలిస్టులుమాత్రమే ఉద్రేకపడి, తొందరపడి, ఈవిధంగాచేసి, సంస్థాన సమస్యను మరింత జటిలంచేయడానికి ఢిల్లీ అగ్రనాయకులు అభిప్రాయపడుతున్నారట. ఈ పరిస్థితిలో నిజామును తొలగించడం విషయమై ఒత్తిడిచేయవద్దని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను మందలించారని తెలుస్తున్నది. ఈ విషయాన్ని రాజ్యాంగ నిర్మాణసభ నిర్ణయానికి వదలిపెట్టాలని ఉభయకాంగ్రెస్ వర్గాలవారుకూడా అంగీకరించారట.

సంస్థాన పరిపాలనాధికారాలన్నీ రాజ్యాంగరీత్యా నేటికికూడా నిజాం నవాబునే, భావి రాజ్యాంగ నిర్మాణసభకూడా కాంగ్రెస్ అగ్రనాయకుల సలహాను మన్నించే పక్షంలో నిజాము నామమాత్రపు అధినేతగా వుండడానికి అంగీకరించవచ్చునని తెలుస్తున్నది. రాజ్యాంగ నిర్మాణసభ సంస్థానాన్ని రద్దుచేసి పరిసర ప్రాంతాలలో లీనం కావాలని నిర్ణయించే పక్షంలో నిజాం నవాబుకు రాజ్యాంగంలో స్థానమే వుండదు. హైదరాబాద్ రాజ్యాంగ నిర్మాణసభ నిర్ణయాలకు ముందు ఈ విషయాలను స్వయంగా పరిష్కరించడానికి ఇండియా ప్రభుత్వం తలపెట్టినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం నిజాము స్వంతవ్యయంకోసం సంస్థానం ఖజానానుంచి సాలుకు 50 లక్షల రూపాయలు పుచ్చుకుంటున్నాడు. స్వంత ఆస్తినుంచి దాదాపు మూడుకోట్ల రూపాయలు రాబడికూడా వుంది.

సర్ఫెఖాస్ విషయంలో ప్రస్తుతం వుండే ఏర్పాట్లను మార్చేతలంపు మిలిటరీ ప్రభుత్వానికి లేదని తక్కిన సంస్థానాలకు సమానంగా హైదరాబాద్ విధానాన్నికూడా నిర్ణయించవలసింది ఇండియా ప్రభుత్వమేనని మిలిటరీ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

బేరార్ యువరాజు, ఆయన కుమారుడు, రాజకుమారుడు మొఅజ్జం జా మున్నగువారి వ్యయం కోసం సంస్థానపు బొక్కసంనుంచి యిస్తున్న డబ్బు తగ్గించడంలో కూడా ఏలాటి నిర్ణయమూ జరగదని తెలుస్తున్నది.

ఔరంగాబాద్ జైలునుంచి రజాకార్ల విడుదల

హైదరాబాద్, జనవరి 4—

ఔరంగాబాదుజిల్లా సివిల్ పరిపాలకుడు శ్రీ ఎల్ జి రణవాడే జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ అప్టేకర్, తక్కిన సి. ఐ. డి. ఉద్యోగుల సంప్రతింపుల ఫలితంగా 150 మంది రజాకార్లు ఔరంగాబాద్ జైలునుంచి విడుదల చేయబడ్డారు మరికొందరి విషయంలోను పరిశీలన జరుగుతున్నదని, నిర్బంధించబడ్డవారిలో చాలామంది విడుదల కాగలరని తెలుస్తున్నది.

వరంగల్ జిల్లాకు అదనంగా పోలీసు సిబ్బంది

హైదరాబాద్, జనవరి 4—

కమ్యూనిస్టుల ఉపద్రవం ఎక్కువగావున్న వరంగల్‌జిల్లాలో పోలీసు సిబ్బంది హెచ్చించబడ్డది. త్వరలో ఈ జిల్లాలో అదనంగా 200 మంది పోలీసులు భర్తీ చేయబడుతారు.

కమ్యూనిస్టుల అరెస్టు

హైదరాబాద్, జనవరి 4—

శ్రీమతి కరుణా చౌధురి మరి నలుగురు కమ్యూనిస్టులతో పాటు అరెస్టుచేయబడి ఔరంగాబాద్ జెయిలుకు పంపబడ్డది. ఈమె ప్రస్తుతం అజ్ఞాతవాసం చేస్తున్న కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సి. డి చౌధురి భార్య.

సేవాదళాన్ని స్థాపించడానికి ఆలోచనలు

హైదరాబాద్, జనవరి 4—

హైదరాబాద్ జిల్లాకాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. మేల్కోటే నిన్న మిలిటరీ గవర్నర్ చౌధురిని కలుసుకొని, అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ శాఖను హైదరాబాద్‌లో స్థాపించడం గురించి చర్చించాడు. ఈ శాఖను నెలకొల్పడాన్ని గురించి నిర్ణయం జరుగగానే డాక్టర్ ఎన్. ఎస్ హార్డికర్ (కాంగ్రెస్ సేవాదళ్ సంస్థాపకుడు) ఈ శాఖకు ప్రారంభోత్సవం జరుపుతాడు.

సంస్థాన మహిళా మహాసభ

హైదరాబాద్ సంస్థాన మహిళా మహాసభ 19 వ సమావేశం శ్రీమతి అరుణా చౌధురీ అధ్యక్షతను, జనవరి 7 వ తేదీన లేడీ హైదర్‌క్లబ్‌లో జరుగుతుంది.

నిజాంలో తాత్కాలిక ప్రభుత్వం

స్టేట్ కాంగ్రెస్‌లో చీలికలు తొలగినప్పుడే సంభవమట

హైదరాబాద్, జనవరి 4—

హైదరాబాద్ సంస్థానంలో ఎలాంటి ప్రభుత్వాన్ని నిర్మించాలా అనేవిషయాన్ని గురించి ఇండియా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇప్పటి మిలిటరీ ప్రభుత్వం స్థానే తాత్కాలిక ప్రభుత్వం నెలకొంటుందా, లేక ప్రజాప్రభుత్వమా అనే సంగతి స్టేట్ కాంగ్రెస్‌లో కలిగిన చీలికలు త్వరగా తొలగిపోయి అ సంస్థ ప్రజా ప్రభుత్వ స్థాపన సమర్థమయ్యే దాన్నిబట్టి ఆధారపడి వుంటుందట. ఈ చీలికలు తొలగిపోని పక్షంలో ఇండియా ప్రభుత్వమే తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పుతుందని తెలుస్తున్నది. (తాత్కాలిక ప్రభుత్వ స్థాపనను గురించిన వార్తను 'ఆంధ్రప్రభ' మొన్ననే ప్రకటించింది.

తాత్కాలిక ప్రభుత్వంలో ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. భాక్లే, అడిషనల్ సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఆర్. ప్రధాన్, పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి నవాబ్ జయిన్ యార్ జంగ్ మరికొందరు అనధికారులు మంత్రులుగా వుండగలరట. శాంతి భద్రతలశాఖ ఆర్థికశాఖ మున్నగు ముఖ్య శాఖలు శ్రీ భాక్లే, ప్రధాన్‌ల వశంలో వుంటవి. హైదరాబాద్‌లో ప్రజాప్రభుత్వం నెలకొల్పడం విషయంలో సంస్థాన రాజకీయపక్షాలకంటేకూడా ఇండియా ప్రభుత్వం ఆతురతతో వుందని అతివిశ్వసనీయ వర్గాలనుంచి నేడు తెలుస్తున్నది. ప్రజాప్రభుత్వ స్థాపనకు కమ్యూనిస్టుల ఉపద్రవం కంటే కాంగ్రెస్‌లో కలిగిన చీలకల ఫలితంగా పోటీ సంస్థ నెలకొనడమే అడ్డంకిగా వున్నట్టి యూనియన్ ప్రభుత్వం భావిస్తున్నదట.

తాత్కాలిక ప్రభుత్వానికి సర్ రామస్వామి ముదలియార్ అధినేత కావచ్చుననేవార్తలు ఇంతవరకూ ధ్రువపడలేదు.

కాటన్‌కు కుడిభుజమైన బ్రిటిష్ ఇంజినీర్

తప్పించుకొనిపోగ సైనికాధికారులచే దర్యాప్తు

హైదరాబాద్, జనవరి 4—

హైదరాబాదుకు దొంగతనంగా విమానంలో ఆయుధాలు రవాణాచేసిన మిస్టర్ సిడ్నీకాటన్ సిబ్బందికి చెందిన బ్రిటిష్ ఇంజనీర్ మిస్టర్ రువాన్‌ను పట్టుకొనడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నవి.

రువాన్‌ను హైదరాబాద్ సైనికోద్యోగులు నిర్బంధించారట. పోలీసు చర్యలు ముగిసినప్పటి నుంచి రువాన్ వివరాలు తెలియడంలేదు. ఈ సందర్భంలో ఇండియా సైనికాధికారులు హైదరాబాద్ సేనకు చెందిన కొందరిని దర్యాప్తు చేస్తున్నారు.

హిందూస్థానీ ప్రచారసభ

హైదరాబాద్ శాఖచే కొత్త పత్రిక

హైదరాబాద్, జనవరి 4—

హిందూస్థానీ ప్రచారసభ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ నాజిర్‌యార్ జంగ్ (మాజీ హైకోర్టు జడ్జి) నేడొక ప్రకటనచేస్తూ, ప్రభుత్వ శాఖలలోను, విద్యాసంస్థలలోను హిందూస్థానీని ప్రవేశపెట్టాలని, ప్రభుత్వోద్యోగులందరూ, పరిభాష, దేవనాగరీ లిపులను నేర్చుకొనడానికి సౌకర్యం కలిగించాలని అభ్యర్థించాడు.

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో విద్యాబోధ హిందూస్థానీలో జరుపడానికి నిర్ణయించినందుకు హిందూస్థానీప్రచార్ సభతరఫున అభినందించాడు.

ఒక హిందూస్థానీ పత్రికను (రెండు లిపులలోను) ప్రకటించడానికి ప్రచారసభ నిర్ణయించింది. హిందూస్థానీ వ్యవహారపదాలు, నానుడులు సేకరించడానికి ఒక సంఘాన్ని నియమించింది.

ఉద్యోగంనుంచి విరమించిన మున్సిఫ్ శ్రీ రంగారావుగారు ఈసంవత్సరం సభాధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

హైదరాబాదుకు కాలేజీ విద్యావిధాన పరిశీలకసంఘం రాక

హైదరాబాద్, జనవరి 4—

కాలేజీ విద్యావిధాన సంస్కరణల పరిశీలక సంఘం డాక్టర్ రాధాకృష్ణ నాయకత్వాన ఇక్కడికి వచ్చి, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగావున్న వివిధ కళాశాలలను, ప్రయోగశాలలను పరిశీలించింది.

సంఘ సభ్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయ సారథ్యాక్షుడు నవాబ్ అలీ యావర్‌జంగ్‌తోను, తక్కిన విద్యాశాఖాధికారులతోను విద్యాశిక్షణ, పాఠ్యక్రమం భవనాల తక్కిన వివరాలు మున్నగువాటిని గురించి చర్చించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని విద్యాబోధ ఏ భాషలో జరుగవలసిందనే సమస్యను కూడా చర్చించారు. నవాబ్ అలీ యావర్‌జంగ్ విద్యాబోధన భాష విషయం ఇటీవల చేసిన నిర్ణయాన్ని గురించి సంఘ సభ్యులకు ప్రస్తావించి, మాతృభాషలో విద్యాబోధకు పూనుకున్న విశ్వవిద్యాలయాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయమే ముందంజ వేసిందని అన్నాడు.

సంఘ సభ్యులు ఇక మూడురోజులపాటు ఇక్కడవుండి నాగపూరుకు వెడతారు. అక్కడ సాగర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులు వీరిలో చర్చలు జరుపుతారు.

విశ్వవిద్యాలయ విద్యావిధాన పరిశీలక సంఘం ఈ సంవత్సరం ఆగస్టులోగా తమ నివేదికను ఇండియా ప్రభుత్వానికి అందజేయగలదని నేడు సంఘ కార్యదర్శి అహ్మద్ సిద్దాంత ఒక ఇంటర్వ్యూలో అన్నాడు.

బొంబాయి వైద్య విద్యార్థుల సమ్మె

మరికొందరిచే నిరశనదీక్షకూడా

బొంబాయి, జనవరి 4—

ఇక్కడి గ్రాంట్ మెడికల్ కాలేజీ విద్యార్థులు చెల్లిస్తున్న రుసుమును నూటికి 75 వంతులు హెచ్చించినందుకు నిరసనగా విన్న ప్రారంభమైన విద్యార్థుల సమ్మె నేడుకూడా కొనసాగింది.

నిరశనవ్రతం ప్రారంభించిన తొమ్మిదిమంది విద్యార్థులతో మరి ఇద్దరు విద్యార్థినులు, విద్యార్థులు చేరారు. వీరితో నిరశనవ్రతదీక్షితులు 13 మందయారు. మెడికల్ కాలేజీ విద్యార్థులపట్ల సానుభూతిగా తక్కిన విద్యాసంస్థలలో కూడా సమ్మె జరిగే సూచనలున్నవి.

కాలేజీకి చెల్లించవలసిన రుసుము, జరిమానా 35 రూపాయలు ఈనెల 8 వ తేదీ లోపుగా చెల్లించని పక్షంలో విద్యార్థుల పేళ్ళు హాజరు పట్టీనుంచి తొలగించబడుతాయని గ్రాంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాలు విద్యార్థుల తలిదండ్రులకు లాఖీదువంపారు.

మెడికల్ కాలేజీ విద్యార్థిసంఘ ప్రతినిధి ఒక పత్రికా ప్రతినిధితో సంభాషిస్తూ, రేపు సాయంకాలం వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ఊరేగింపు జరపాలని, ఒకరోజు నిరశనవ్రతం జరపాలని సంఘం కోరినట్టు తెలిపారు.

అహమదాబాద్‌లో వున్న బి. జె. మెడికల్ కాలేజీ విద్యార్థులు 100 మంది ఒకరోజు నిరశనవ్రతం జరిపినట్టు వార్తలు వస్తున్నవి.

పూనాలోవున్న గవర్నమెంట్ మెడికల్‌కాలేజీ విద్యార్థులు 195 మందికి 122 మంది హెచ్చించిన రుసుమునే చెల్లించారని బొంబాయి ప్రభుత్వం ప్రకటించింది

పూనాలో సమ్మె

పూనాలో కళాశాల విద్యార్థులు చాలా మంది కళాశాలకు వెళ్ళలేదు. తర్వాత జరిగిన బహిరంగ సభలో వైద్య విద్యార్థుల నిర్ణయాన్ని సమర్థిస్తూ, రుసుములను హెచ్చించడం విషయమై నిర్ణయించడానికి నిష్పక్షపాత సంఘాన్ని నియమించాలని ఏకగ్రీవంగా తీర్మానించబడ్డది.

అహమదాబాదులో

ఇక్కడి బి. జె. మెడికల్ కళాశాల విద్యార్థులు ఐదుమంది నిరశనవ్రతం ప్రారంభించి నేటికి ఏడుదినాలు గడిచాయి. వీరు చాలా నీరసించిపోయారని తెలుస్తున్నది.

విద్యా ప్రణాళికలు

అలహాబాదులో

కేంద్ర సలహాసంఘ సమావేశం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 4—

కేంద్ర విద్యాసలహాసంఘ సమావేశం జనవరి 7 వ తేదీనుంచి మూడురోజులపాటు అలహాబాదులో జరుగుతుంది. విద్యాభివృద్ధికిగాను తయారుచేయబడిన అనేక ప్రణాళికలకు సంబంధించిన ఆర్థిక సమస్యలను ఈ సమావేశంలో అనేక ఇతర సమస్యలతోపాటు చర్చిస్తారు. యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

అనేక విద్యాప్రణాళికలను అమలుపరచడానికి, వాటికి కావలసిన ధనాన్ని చేకూర్చడానికి మార్గాలు ఉపాయాలను పరిశీలించిన సందర్భంలో ఈ కమిటీ చేయవలసిన సూచనలనుగురించి అంతిమ నిర్ణయాలు జరుగుతవి. అనేక కమిటీల రిపోర్టులనుకూడా వారు పరిశీలించవలసివుంది. యూనివర్సిటీ విద్య, సెకండరీ విద్య, వృత్తి విద్య, శారీరక (ఫిజికల్) విద్య, మానసిక శాస్త్రబోధన, వయోజన విద్యాప్రచారం ఏ భాషలో జరగాలన్న విషయాలను గురించి, విదేశాలలో విద్యాభ్యాసం చేయు విద్యార్థులకు సాంస్కృతిక స్కాలర్‌షిప్పులు మొదలగు సమస్యలనుగురించి ఇదివరలో కొన్ని రిపోర్టులు తయారుచెయ్యబడినవి.

ఈ కమిటీవారు ఇదివరలో చేసిన సూచనల ప్రకారం రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి చేసిన కృషిని గురించి పంపించిన రిపోర్టులను కూడా వీరు పరిశీలిస్తారు.

వివిధ తరగతులలో దేశంమొత్తంమీద విద్యాభివృద్ధి ఏ విధంగా జరుగుతున్నదని, తెలుసుకొనడానికి వీలుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగిన వివరాలను "రికార్డు"చేయడానికి వీలుగా ఒక శాసనం చేయడానికి ఆలోచన జరుగుతున్నది.

ప్రయివేటుగా విద్యార్థులకు "కోచింగు"ఇస్తున్న సంస్థలవలన సంభవిస్తున్న ప్రమాదాలను అరికట్టవలసిన ఆవశ్యకతను గురించి కూడా వీరు ఈ సమావేశంలో ఆలోచిస్తారు.

కేంద్ర శిశు సంరక్షణ సంస్థను సాపించి వివిధ భాషలలో బాలసాహిత్యాన్ని తయారుచేయడానికి ఏర్పాట్లు చేయించాలనికూడా అనుకుంటున్నారు. యూనివర్సిటీ పండితుల వేతనాల సమస్యనుగురించికూడా చర్చిస్తారు.

ఈ సలహాసంఘంలో కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, విశ్వవిద్యాలయ ప్రతినిధులు, ఇండియాపార్లమెంటుచే నామినేట్ చేయబడినవారు మొత్తం 70 మంది సభ్యులు వున్నారు.

సౌరాష్ట్ర రాజ్యాంగనిర్మాణ సభ

రాజ్‌కోట్, జనవరి 4—

సౌరాష్ట్ర రాజ్యాంగ నిర్మాణసభ ఇప్పటి ఏర్పాట్లప్రకారం జనవరి కడపటి వారంలో సమావేశం కొనసాగగలదని, ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రారంభోత్సవం జరుపుతాడని తెలుస్తున్నది.

రాజ్యాంగ నిర్మాణసభ శాసనసభగా కూడా వ్యవహరించవచ్చునో లేదోమాత్రం తెలియదు.

మద్రాసు జనవరి 4—

మద్రాసు గవర్నర్ శ్రీ కృష్ణకుమార సింహజీ (భావనగర్ మహారాజా)నేటి ఉదయం ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్‌ను "కూవమ్‌హౌస్" (ప్రధాని బస)లో కలుసుకొని 20 నిమిషాలసేపు సంభాషించారు. ప్రధాని ఆరోగ్యం గురించి ఆయన తెలుసుకున్నారు.

రైల్వే సమ్మె ప్రమాదం తప్పిపోవచ్చు: సమాధానానికి అవకాశం కలదని బొంబాయి చర్చలలో నిరూపణ

తిరిగి ఢిల్లీ రాయబారాలకు నిర్ణయం

ఈలోగా రైల్వేమెన్ ఫెడరేషన్ కార్యవర్గ సభ

బొంబాయి, జనవరి 4—

రైల్వే పనివారలకు, రైల్వే బోర్డుకు వివాదగ్రస్తంగా పరిణమించిన ముఖ్య సమస్యలపై ఒడంబడిక జరగడానికి అవకాశంకలదని గుర్తింపబడింది. నేడు ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖామంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాలుగున్నర గంటలసేపు జరిపినసమాలోచనల ఫలితంగా ఒడంబడికకు అవకాశంకలదని తేలింది.

నేటి సమాలోచనల ఫలితంగా తేలిన "నిర్ణయాలే" ఇకముందు రైల్వే బోర్డు అధికారులకు, ఫెడరేషన్‌కు మధ్య జరగనున్న రాయబారాలకు ప్రాతిపదికగా పరిణమించబడుతుంది.

నేటి సంప్రతింపులలో ముఖ్యంగా ఈ క్రింది సమస్యలు నాలుగింటిపైన సమాధానం కుదిరింది:—

(1) కరువుభత్యం, (2) ధాన్యం డిపోలు, (3) వేతన నిర్ణాయక సంఘ నివేదికకు సంబంధించిన విషయాలు, (4) కేంద్ర వేతన నిర్ణాయక సంఘ నివేదికలోని వైపరీత్యాల సవరణకు తగు యంత్రాన్ని నిర్మించడం.

రైల్వేశాఖా మంత్రికి, రైల్వేపనివారల ఫెడరేషన్ అధ్యక్షునికి మధ్యన ఒడంబడికనుగురించి చర్చించేందుకై త్వరలోనే ఢిల్లీలో ఫెడరేషన్ కార్యవర్గసమావేశాన్ని అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటు చేస్తున్నాడు.

సమష్టి ప్రకటన

నాలుగున్నర గంటలసేపు రైల్వేశాఖ మంత్రి రైల్వే పనివారల ఫెడరేషన్ అధ్యక్షుడు సమాలోచనలు జరిపిన పిమ్మట వారు చర్చించిన విషయాలను గురించి సమష్టిగా ఒక ప్రకటనచేస్తూ పైన వివరించబడిన నాలుగు అంశాలపైన వారు చర్చలు జరిపినట్టు వివరించారు.

ఈ సమష్టి ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొనబడింది:—

"ఈ విషయాలన్నీ పరస్పర సుహృద్భావ పూరిత వాతావరణంలో, స్నేహభావంతో చర్చించబడినవి. ఈ సమస్యలపై ఒడంబడిక జరగడానికి అవకాశం కలదని భావించబడింది. తిరిగి మరొకసారి ఈ చర్చలు కొనసాగించబడగలవు. ఏ తేదీన తిరిగి చర్చలు ప్రారంభమయ్యేదీ తరువాత ప్రకటించబడుతుంది.

జయప్రకాశ్ ప్రకటన

ఈ సమావేశానంతరం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇలా ఒక ప్రకటన చేశాడు:—

"రైల్వేపనివారల వాంఛితాలను ప్రజానీకానికి, ప్రభుత్వానికి తెలియజేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా నాగపూర్‌లో చేయబడిన తీర్మానం ప్రకారం గౌరవపూర్వకమైన ఒడంబడిక చేసుకోడానికి రైల్వే ఫెడరేషన్ సర్వదా సంసిద్ధంగావున్నదని నేను రైల్వే శాఖామంత్రికి లేఖ వ్రాశాను. ఆ లేఖ ఫలితంగా చర్చలకు రైల్వే శాఖామంత్రి నన్ను ఆహ్వానించాడు నిన్న. నేడు కూడా మేమిరువురం ఈ విషయాలనుగురించి చర్చించాము. నేటి చర్చల ఫలితంగా సమష్టి ప్రకటన వివరించబడింది."

ఈ సమాలోచనల ఫలితాన్ని గురించి చర్చ జరిపే నిమిత్తమై త్వరలోనే ఢిల్లీలో ఫెడరేషన్ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాననీ అంతవరకు నాగపూర్ తీర్మానం అమలులో వుంటుందనీకూడా ఈ ప్రకటనలో జయప్రకాశ్ పేర్కొన్నాడు.

తదనంతరం పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ నేడు తాను చేసిన ప్రకటనలో చివరన ఢిల్లీలో ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం జరిగేవరకు నాగపూర్ తీర్మానం అమలులో వుంటుందని తాను పేర్కొన్న విషయాన్ని విశదీకరిస్తూ శ్రీ జయప్రకాశ్ ఇలాఅన్నాడు:

"ఫెడరేషన్‌కు అనుసంధించి వున్న సెవేరే యూనియన్లలో సమ్మె విషయమై బ్యాలెట్ తీసుకోవాలన్న దే ఆ తీర్మానం. సమ్మె విషయమై బ్యాలెట్ తీసుకోవాలని మాత్రమే దానిలో వున్నది గాని, సమ్మె చేయాలని ఆ తీర్మానంలో లేదు. నేటి సమాలోచనలలో జరిగిన సమాధానానికి, సమ్మె ప్రారంభించడం కాక, సమ్మెవిషయమై కార్మికుల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఎలాంటి సంబంధంలేదు. అంతేగాని, నాగపూర్ తీర్మానాన్ని ఉపసంహరించేందుకు నాకు ఎలాంటి అధికారం లేదు"

కొన్ని విషయాలపై హామీ నివ్వడానికి రైల్వే శాఖామంత్రి ఆమోదించలేదని వివరిస్తూ, జయప్రకాశ్ నారాయణన్ ఇంకా ఇలా అన్నాడు:

"కరవుభత్యం సమస్యపై ఇండియా మంత్రివర్గం సంతృప్తికరంగా నిర్ణయం చేయనిదే మా నిర్ణయాన్ని మార్చుకోవడం అతికష్టం."

కరువుభత్యం సమస్యను రైల్వే పనివారలకు సంబంధించినంతవరకు సంతృప్తికరంగా పరిష్కరించుకోవడానికి అవకాశంలేదని ఆయన అన్నాడు.

రైల్వే శాఖామంత్రి ప్రకటన

నేడు జరిగిన సంప్రతింపులను గురించి ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖామంత్రి కార్యాలయం మరొక ప్రకటనచేసింది. పైన పేర్కొన్న నాలుగు అంశాలపైన సుహృద్భావ పూర్వక వాతావరణంలో చర్చలు జరిగినవని, తిరిగి చర్చ కొనసాగించబడగలవని మాత్రమే ఈ ప్రకటనలో పేర్కొనబడింది

నేటి సమాలోచనలలో శ్రీ గోపాలస్వామి అయ్యంగారికి మంత్రి శ్రీ కె. సంతానం కూడా సహాయం చేశాడు.

సాయంత్రం ఇండియా వాణిజ్యమండలి చేసిన విందుకు హాజరై రాత్రి అమృతసర్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఢిల్లీవెళ్లాడు.

ఢిల్లీనుంచి జనవరి 9 వ తేదీన బయలుదేరి జనవరి 10,11 తేదీలలో జరగనున్న ఇండో—పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనడానికి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ కరాచీవెడతాడు. శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్యను గురించి ఈ సమావేశంలో చర్చలు జరగగలవు.

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం జనవరి 7 వ తేదీవరకు బొంబాయిలో వుంటాడు. రేపు ప్రారంభం కానున్న పోర్టుట్రస్టు సమావేశానికి శ్రీ సంతానం అధ్యక్షత వహిస్తాడు.

రేపు విమానంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఢిల్లీకి, ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ గురుస్వామి మొదలియార్ మద్రాసుకు వెడుతున్నారు.

రవాణా సౌకర్యాలవృద్ధికి ఇండియాప్రభుత్వంకృషి

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరణ

బొంబాయి, జనవరి 4—

రవాణా ఇబ్బందులను తొలగించే నిమిత్తమై రహదారి సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి ఇండియా ప్రభుత్వం కృషిచేస్తున్నదని నేటిరాత్రి తన గౌరవార్థమై ఇండియా వాణిజ్యమండలి వారు ఏర్పాటుచేసిన విందులో ముచ్చటిస్తూ ట్రాన్స్‌పోర్ట్ శాఖామంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ వివరించాడు.

ప్రస్తుతం యూరోపియన్ రాజ్యాలలో వున్నట్టి ట్రాన్స్‌పోర్ట్ అడ్‌హాక్ కమిటీని ఇండియాలోకూడా స్థాపించడం సముచితమని వాణిజ్యమండలి తనకు స్వాగతమిస్తూ చేసిన సూచనను గురించి ముచ్చటిస్తూ ఆ సూచననుగురించి ఆలోచించవచ్చునని, అయితే ఇండియా పరిస్థితులకు అనుగుణమైన మార్పులతో మాత్రమే ఆ ప్రణాళికలు అమలు జరుపవలసి వుందని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ అన్నాడు. అడ్‌హాక్ కమిటీ నిర్మాణానికి పూర్వం ప్రభుత్వమే స్వయంగా నడుపుతున్న రహదారుల విషయమై అమలులోవున్న నియమావళిని సమగ్రంగా పరిశీలించవలసి వుంటుందని, ప్రస్తుతం ఇండియాలో అమలులోవున్న నియమావళిని అకస్మాత్తుగా మార్చడం అసంభవమని అందుచేత ఈ సమస్యను ఇండియా పార్లమెంటుకు వదలివేయవలసినని కూడా వివరించాడు. ప్రస్తుతం బొంబాయిలో సమావేశమౌతున్న పోర్ట్‌ట్రస్ట్ సంఘంకూడా రేవులద్వారా జరిగే రవాణాను సమన్వయ పరచడమే తన లక్ష్యంగా వివరించిందని. రైల్వేలను, రేవుమార్గాలనుకూడా సమన్వయపరచడానికి ఇండియా ప్రభుత్వంకూడా సమాలోచనలు జరుపుతున్నదని అన్నాడు.

బొంబాయి రేవులో రద్దీనిగురించి ముచ్చటిస్తూ 1944 లో జరిగిన ప్రేలుడు ప్రమాదంవల్ల, ఇటీవలసంభవించిన తుపానువల్ల రద్దీ ఎక్కువైందని, ఈ రేవును బాగుచేయడానికి ముందుగా సహాయం చేయడానికి ఇండియాప్రభుత్వం నిర్ణయించిందని అన్నాడు.

తదనంతరం రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం మాట్లాడుతూ రైల్వేలను ఇతోధిక సామర్థ్యంతో నడపడానికి వర్తకులు కొన్నిసూచనలు చేయాలని కోరాడు.

పెట్రోలు రేషనింగ్‌ను రద్దుచేయవలసిందిగా వచ్చిన సలహాలను గురించి ముచ్చటిస్తూ తగినంత పెట్రోల్ సరఫరా అయ్యేవరకు అది అసాధ్యమని అన్నాడు.

పోర్టుట్రస్ట్ అధికారుల సమావేశం

బొంబాయి, జనవరి 3—

పోర్ట్ ట్రస్ట్ నియమావళి, అధికారుల అధికారాలు, ఉద్యోగులకు శిక్షణ, కార్మికసమస్యలు మున్నగు అనేక విషయాలను గురించి నేడిక్కడ ప్రారంభమైన ఇండియాలోని వివిధ పోర్ట్‌ట్రస్ట్ అధ్యక్షుల, పరిపాలకుల సమావేశంలో చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశానికి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు అధ్యక్షత వహించాడు.

ఇండియా రైల్వే సలహాసభవలెనే ఇండియాలోని వివిధ రేవులకు ప్రాతినిధ్యం వహించగల అఖిలభారతసంస్థను నిర్మించాలన్న విషయమై కూడా ఈ సమావేశంలో చర్చించబడుతుంది

అలహాబాదులో రేషనింగ్

అలహాబాద్, జనవరి 5—

ఈనెల 16 వ తేదీ నుంచి అలహాబాద్ నగరంలో రేషనింగ్ అమలు జరగగలదని తెలుస్తున్నది.

కార్పొరేషన్ సిబ్బందికి ఇంటిబాడుగ అలవెన్సు

80–150 రూపాయల మధ్య జీతంవారికి మంజూరు చేయడానికి నిర్ణయం

మద్రాసు, జనవరి 5—

నెలకు 80 రూపాయలనుంచి 150 రూపాయలవరకు జీతంతెచ్చుకొనే కార్పొరేషన్ ఉద్యోగులకు తమ జీతంలో పదవవంతు ఇంటిబాడుగ అలవెన్సుకింద మంజూరు చేయాలని ఆర్థిక స్థాయి సంఘం చేసిన సిఫారసును మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ నిన్న సాయంకాలం జరిపిన సమావేశంలో ఆమోదించింది. పది రూపాయలకు మించకుండా ఈ అలవెన్సు మంజూరు చేయబడుతుంది. 1948 జులై ఒకటవ తేదీనుంచి లెఖకట్టి సంక్రాంతి సెలవులలోగా అలవెన్సు మొత్తాలన్నీ ఒకేసారి యివ్వాలని ప్రతిపాదించబడిన సవరణను కూడా సిటీ కౌన్సిల్ ఆమోదించింది.

ఈ అలవెన్సు మంజూరు చేయడంవల్ల కార్పొరేషన్ వ్యయం ఏడాదికి లక్ష రూపాయలు పెరగగలదని కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు అంచనా వేశారు.

ఈ వ్యయాన్ని భర్తీ చేయడానికి ఆస్తిపన్ను హెచ్చుచేయాలని కమిషనరు చేసిన సూచనను బడ్జెటు ప్రవేశపెట్టే సందర్భంలో పరిశీలించవచ్చునని స్థాయి సంఘం చేసిన నిర్ణయాన్ని కూడా సిటీ కౌన్సిల్ ఆమోదించింది.

రెడ్‌హిల్స్, చోళవరం, పూండీరిజర్వాయర్‌ల నీరును చెన్నపురివారలు మాత్రమే వినియోగించుకోడానికి చేయదగు కట్టుదిట్టాలను గురించి కమిషనర్ అందజేసిన నివేదికను (నివేదిక వివరాలను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది) సిటీ కౌన్సిల్ ఆమోదించింది.

బడ్జెటులో లోటు

1949–50 మద్రాసు కార్పొరేషన్ బడ్జెటులో 15 లక్షల రూపాయల లోటు ఏర్పడవచ్చునని కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు ఈ సమావేశంలో ప్రకటించారు.

శ్రీ రామస్వామి నాయకర్‌కు పౌరసన్మానం

తీర్మానం త్రోసివేత

మద్రాసు, జనవరి 5—

ద్రవిడకజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్‌కు పౌరసన్మానం చెయ్యాలని విన్నటి సిటీ కౌన్సిల్ సమావేశంలో మిస్టర్ అబ్దుల్‌ఖాదర్, శ్రీ ఎం. ఎస్. రత్నవేలు ప్రతిపాదించిన తీర్మానం త్రోసివుచ్చబడింది. నూటికి 75 మంది సభ్యులు సమ్మతిస్తేనే తీర్మానం పరిశీలనకు తీసుకోబడుతుంది. సభకు హాజరైన 81 మంది సభ్యులలో 31 మంది తీర్మానాన్ని పరిశీలించడానికి అంగీకరించకపోవడంవల్ల అది త్రోసిపుచ్చబడింది.

ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టులు

చెన్నపురిలో 591 మంది నిర్బంధం

మద్రాసు, జనవరి 4—

ఎగ్మూర్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు హెచ్. సుందరం, ఎమ్ పెరుమాళ్ అనే ఇద్దరు ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు మూడునెలల కఠినశిక్ష విధించాడు. డిశెంబర్ 27 వ తేదీని లజ్‌చర్చి బస్సుస్టాండ్‌వద్ద వీరు ఆర్. ఎస్. ఎస్. నినాదాలుచేసి ప్రార్థన జరిపారట.

తిరువళ్ళిక్కేణి బీచివద్ద ప్రదర్శన జరిపారనే నేరంకింద నేటిసాయంకాలం 15 మంది అరెస్టు చేయబడినారు. చట్టవిరుద్ధంగా వీరు ఒకచోట సమావేశమై ఆక్షేపణకరమైన కరపత్రాలను పంచిపెట్టి ఆర్. ఎస్. ఎస్. నినాదాలు చేసినట్లు తెలుస్తున్నది.

చెన్నపురిలో ప్రదర్శనలు జరిగే సందర్భంలో ఇప్పటివరకు మొత్తం 591 మంది ఆర్. ఎస్. ఎస్ సభ్యులు అరెస్టు చేయబడినారని, వీరిలో 4.5 మంది నగరం అవల విడుదల చేయబడినారని తెలుస్తున్నది మిగిలిన 166 మందిలోను 17 మంది ప్రభుత్వోద్యోగులట. తక్కినవారు విద్యార్థులు, మిల్లు కార్మికులు అని తెలుస్తున్నది.

ప్రెసిడెన్సీ కాలేజీ సమీపంలో ప్రదర్శన

మద్రాసు, జనవరి 5—

మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ సమీపంలో నిన్న సాయంకాలం ప్రదర్శన జరిపిన 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరు రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి చెందినవారని తెలుస్తున్నది. వీరిని నగరం శివార్లకు తీసుకొనిపోయి తగువిధంగా హెచ్చరించిన పిమ్మట విడుదల చేశారు

వీరిలో పెక్కుమంది మిల్లు కార్మికులని తెలుస్తున్నది.

ఒంగోలులో

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సత్యాగ్రహులు ఒకటి, రెండు తేదీలు వరుసగా ఊరేగింపులు జరిపిరి. మొదటిరోజు తొమ్మిదిమందిని, రెండవరోజు 7 గురిని పోస్టాఫీసువద్ద శ్రీ కె సుబ్బరాజుగారు (సర్కిల్ యిన్‌స్పెక్టరు) అరెస్టు చేశారు.

"పాకీవాళ్లు సమ్మె చేయరాదు"

యు. పి. గవర్నర్ ఉత్తర్వు

అలహాబాద్ జనవరి 5—

వీరులు పూడ్చడానికి, పాకీపనికి స్థానికాధికారులు నియమించిన వారంతా ముఖ్యమైన సిబ్బందిక్రింద పరిగణించబడుతారని, అయినప్పుడు వీరు సమ్మె చేయరాదని నేడు యు పి గవర్నర్ ఒక ఉత్తరువు జారీచేశారు.

వివిధ వార్తలు

సరుకు రేటు

మద్రాసు, జనవరి 5—

	అమ్మకం పన్ను	రు అ. పై.
సవరం చిల్లరధర		74 10 0
పాల్లా బంగారం		114 0-1
మూసా బంగారం		112 0-6
వెండి వందతులాలు		178 8.0
వెండి తులం		1-13-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	115-0-0	145-8-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	318-0-0	31-0-0

కొబ్బరినూనె

(30 పౌన్లు) గల డబ్బి 1 కి	34-8-0	34-12-0

పంచదార

(2అందరు) "కాన్‌పూర్"	90-0-0	94-0-0

ఆముదం

(500 పౌన్లు) బారువ	360-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 4—

నేటి ఓపెనింగు	32.17
నేటి ముగింపు	32.18

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ సప్తమి గురువారం జనవరి 6-వ తేదీ

సప్తమి తెల్లవారి 4-16 గంటలవరకు

ఉత్తరాభాద్ర నక్షత్రం తె॥ 3-32 గంటలవరకు

వర్జ్యం: పగలు 11-16 నుంచి 1-4 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, జనవరి 7]

విజయవాడ

367.1 మీటర్లలో: ఉదయం 7-0 సుప్రభాతం. (రికార్డులు)7-10 తెలుగులో వార్తలు.7-20 గీతావళి (కె. సావిత్రి గాత్రపాట), 7-30 సుసర్ల లక్ష్మీనరసింహశాస్త్రి (ఫిడేలు, 8-0 ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాట, 8-30 సమాప్తి. సాయంకాలం 5-30 పేరంటము స్త్రీలకు కార్యక్రమం 6-0 ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు 6-20 గీతావళి (కె. సావిత్రి గాత్రం). 6-30 గ్రామస్థులకు కార్యక్రమం (మద్రాసునుంచి రిలే.) రాత్రి 7-15 తెలుగులో వార్తలు, 7-30 చిత్రవీథి (రికార్డులు). 7-45 తెలుగు సాహిత్య దీపావళి: కృష్ణదేవరాయల ఆముక్తమాల్యద: తిమ్మల సీతారామమూర్తిచౌదరి (తెలుగులో ప్రసంగం). 8-0 సుసర్ల లక్ష్మీనరసింహశాస్త్రి (ఫిడేలు) 8-30 గాత్రపాట, 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 హరికథా కాలక్షేపం: ఎ. ఎ. రమణయ్య భాగవతార్, 10-0 సమాప్తి.

మద్రాసు

211-3 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం. 7-10 మహారాజపురం విశ్వనాథఅయ్యర్ (రికార్డులు). 7-30 టి. ఎస్. కోకిలం (గాత్రం). 8-15 టాకీగీతాలు (రికార్డులు). 8-30 పిఠాపురం సత్యనారాయణ (కారొనెట్) మధ్యాహ్నం 1-40 ఫిలిం పాటలు (రికార్డులు). 2-5 ఫిడేలు విలయ విద్వాంసుడు. 2-15 హైస్కూల్ విద్యార్థులకు కార్యక్రమం. (ఇంగ్లీషు). 2-45 రికార్డులు. సాయంకాలం 4-0 ఎలిమెంటరీ పాఠశాలలకు కార్యక్రమం (తెలుగు). 5-30 పి ఎల్. సుబ్బలక్ష్మి (గాత్రం). 6-20 ఆర్. ఎస్. శ్రీనివాసన్ (గాత్రం). 7-15 ఫిలిం పాటలు, 7-45 దేవదాసి (రికార్డులు). 8-30 ఆర్. ఎస్. దొరస్వామి (వీణ) 10-0 ఆధునిక గీతాలు, కె. మల్లిఖార్జునరావు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థులకు కార్యక్రమం(తెలుగు). 7-30 నేటి విశేషము, ఎస్. జి. ఆచార్య (తెలుగులో ప్రసంగం)

మద్రాసు హైకోర్టు

అడిషనల్ జడ్జిగా శ్రీ బాలకృష్ణఅయ్యర్ నియామకం

న్యూఢిల్లీ, జనవరి 4—

మద్రాసు హైకోర్టు అడిషనల్ జడ్జిగా శ్రీ సి. వి బాలకృష్ణఅయ్యర్ (జిల్లా సెషన్సుజడ్జి)గారు నియమింపబడినట్టు నేడు అధికార ప్రకటన వెలువడింది. (ఎ. పి. ఐ.)

సర్ ముత్తయ్య చెట్టియార్ హైస్కూలు ఆంధ్ర సారస్వత సంఘం

మద్రాసు, జనవరి 5—

సర్ ముత్తయ్య చెట్టియార్ హైస్కూలు (పురశవాక్కం) ఆంధ్ర సారస్వత సంఘ సమావేశం జనవరి ఆరవ తేదీని సాయంకాలం 5—15 గంటలకు స్కూలు భవనంలో జరుగుతుంది. "విద్యార్థి" ధర్మం అనే విషయంపై శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఉపన్యసిస్తారు.

ఆచార్య డి. డి. కాసంబీ

న్యూఢిల్లీ, జనవరి 5—

బొంబాయిలోవున్న టాటా పరిశోధనాలయంలో ఆచార్యుడుగా వున్న శ్రీ డి డి కాసంబీ ఎలెక్ట్రానిక్ లెక్కలుకట్టే యంత్రాల కొత్త నిర్మాణాల విషయమై పరిశోధనలు జరుపడానికి ప్రపంచ విజ్ఞానసమితి ఫెలోషిప్పును మంజూరుచేసిందని వాషింగ్టన్ నుంచి వార్త వచ్చింది. ఈ యంత్రాలు ఆసియాలో వెలకొల్పే పరిశోధనాలయానికి అవసరము.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press. Old Madras Club Compound. "CLUB HOUSE," Mount Road. Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 6
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
7-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

బొంబాయినుంచి కన్యాకుమారికి

మద్రాస్, జనవరి 6—

త్వరలోనే బొంబాయినుంచి కన్యాకుమారి అగ్రంవరకు రోడ్డు నిర్మింపబడగలదని, ఈ రోడ్డు నిర్మాణానికి ఇండియా ప్రభుత్వ ట్రాన్స్ పోర్ట్ శాఖ ఉత్తరువులు జారీచేయగలదని తెలుస్తున్నది. నిన్న బొంబాయి మంత్రులతో ఈ విషయమై ఇండియా మంత్రి శ్రీ కె. సంతానం చర్చించినట్టుకూడా తెలుస్తున్నది.

చెన్నపురిలో రాష్ట్రపతి ప్రభృతులకు పౌర సన్మానం

మద్రాసు, జనవరి 6—

కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ పట్టాభి సీతారామయ్య, వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ కామరాజ నాడార్, ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు గార్ల గౌరవార్థం జనవరి 13 వ తేదీన, రాజాజీ హాలులో పురప్రముఖులు విందుచేస్తారు.

పారిశ్రామిక విధాన విజయానికి ఢిల్లీకి ఇతోధిక విస్తృతాధికారాలు

1935 నాటి రాజ్యాంగ చట్ట సవరణకు పరిషత్తు సభ్యుల సమ్మతి

రాష్ట్రాలలో విలీనమైన సంస్థానాల పరిపాలన నిబంధనల సవరణ కూడా

కేంద్రం నూతనాధికారాలను సంక్రమింప చేసుకొంటున్నా, రాష్ట్రీయ ప్రభుత్వాలను సలహా చేయగలమని హామీ

న్యూ ఢిల్లీ, జనవరి 6—

కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు రెండింటి అజమాయిషీ కింద వున్న శాఖల విషయంలో శాసనాలు తయారుచేయడానికి, వాటి నిర్వహణ బాధ్యతను స్వీకరించడానికి కేంద్రప్రభుత్వానికే అధికారమిస్తూ 1935 నాటి ఇండియా ప్రభుత్వ చట్టానికి నేడు డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిపాదించిన సవరణను భారత రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది. ఈ సవరణ మూలంగా పారిశ్రామిక విధానాన్ని మరింత జయప్రదంగా అమలు జరపడానికి తగు అధికారం కేంద్రప్రభుత్వానికి చేకూరగలదు.

ఇండియా ప్రభుత్వ చట్టాన్ని ఇండియా శాసనసభ సవరించడం ఇదే తొలిసారి.

సవరణను ప్రతిపాదించిన సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్, పారిశ్రామిక శాఖ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీకూడా అనవసరంగా రాష్ట్రీయ ప్రభుత్వాధికారాలను కేంద్ర ప్రభుత్వం పరిగ్రహించబోదని హామీ ఇచ్చారు.

కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల రెండింటికి అజమాయిషీ వున్న శాఖల విషయమై కేంద్ర ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకోదలచితే ప్రథమంలో అది రాష్ట్రీయ ప్రభుత్వాలను ముందుగా సలహా అడిగి తెలుసుకుంటుందని, ఈ విధంగా ఇకముందు కూడా రాష్ట్రీయ ప్రభుత్వాలను కేంద్రం సంప్రతించగలదని, ఏ విషయమై చర్య తీసుకోవలసి వచ్చినపుడు ఆ విషయమై కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు వెలువరించిన అభిప్రాయాలు అసెంబ్లీకి వివరించబడగలవని కూడా వీరిరువురు హామీ ఇచ్చారు.

ఈ సవరణబిల్లును ప్రతిపాదిస్తూ డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ బిల్లు లక్ష్యాలను వివరించారు.

గత సంవత్సరంలో సంస్థానాలలో జరిగిన మార్పులను గుర్తించి, వాటికి స్థిరమైన స్వరూపాన్ని కలిగించడమే ఈ బిల్లు లక్ష్యమని ఈ సందర్భంలో సర్దార్ పటేల్ అన్నారు.

పారిశ్రామిక వివాదాల పరిష్కారచట్టాన్ని అమలు జరపడంలో కానవచ్చిన కొన్ని వైపరీత్యాలను తొలగించడానికి ఈ బిల్లు తయారుచేయబడిందని అన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం వివాదాలను పరిష్కరించడానికి పారిశ్రామిక వివాదాల విచారణ సంఘాలను రాష్ట్రీయ ప్రభుత్వాలు నిర్మించినవని. వివరించి. అయితే ఈ విచారణసంఘాలు అన్ని రాష్ట్రాలలోను ఒకే విధంగా వ్యవహరించడంలేదని, కనుక విస్తృతమైన మూత్రాల విషయంలోనైనా అన్ని రాష్ట్రాలలోని విచారణ సంఘాలకన్నా పైన ఒక మార్గాన్ని వుండడం అవసరంగా భావించబడిందని అన్నారు. ఇందు నిమిత్తమైనా కేంద్రవిచారణ సంఘాన్ని గాని, లేక రాష్ట్రీయ విచారణ సంఘం తీర్పులపై అపీలు చేసుకోడానికి ఒక న్యాయ విచారణ సంస్థను గాని ఏర్పాటు చేయాలని, అప్పుడు ఆ కేంద్రసంస్థ మొత్తం ఇండియా కంతటికీ సంబంధించి వుండగల నియమావళిని తయారుచేయవచ్చునని ప్రభుత్వానికి సూచనలు చేయబడినవని. దేశమంతటా పారిశ్రామిక వివాదాల పరిష్కారం విషయంలో ఏకైకమైన విధానాన్ని రూపొందించడమే ఈ సవరణబిల్లు ప్రధాన లక్ష్యమని సర్దార్ పటేల్ అన్నారు.

ఫిలిమ్ సెన్సార్ షిప్

సవరణబిల్లులో పేర్కొనబడిన ఫిలిం సెన్సార్ సెంట్రల్ బోర్డు నిర్మాణం విషయమై వివరిస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా అన్నారు:

"ఫిలిం సెన్సార్ విషయమై కేంద్రసంఘం సంస్థాపన సమస్యను గురించి రాష్ట్రీయ ప్రభుత్వాలతో సంప్రదించాము. ఇట్టి సంఘం ఒకటి అత్యవసరమని రాష్ట్రీయప్రభుత్వాలు అన్నీ ఆమోదించినవి. ఇట్టి అధికారం కేంద్ర ప్రభుత్వానికే వుండడంచేత, దేశమంతటా ఒకేవిధమైన శాసనాలు అమలులోనికి వుండగలవు కనుక ఇట్టి కేంద్ర సంఘాన్ని స్థాపించడానికి ఫిలిమ్ పారిశ్రామికులుకూడా సంతసిస్తున్నారు.

పారిశ్రామిక విధానం

కేంద్రప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని ఇప్పటికంటె సమర్థనీయంగా అమలు జరపడానికి కేంద్ర ప్రభుత్వానికి ఈ బిల్లుమూలంగా అధికారం సంక్రమిస్తుంది. ఈ అధికారాలను కేంద్రప్రభుత్వమే హస్తగతంచేసుకోడం రాష్ట్రీయ ప్రభుత్వాలకు అంతగా ఇష్టంలేక పోవడం సహజం అయితే, రాష్ట్రీయప్రభుత్వాలతో సంప్రతించి, అన్ని రాష్ట్రాలు సమ్మతించిన పిమ్మటనే పరిమితమైన అధికారాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించే విధంగా ఈ సవరణ బిల్లు తయారుచేయబడింది.

మద్రాస్ కౌన్సిల్ సభ్యుల కాలపరిమితి పొడిగింపు

"మద్రాస్, బొంబాయి, బీహార్‌లలో మార్చితో సమాప్తం కావలసివున్న కౌన్సిల్ సభ్యుల కాలపరిమితిని పొడిగించడానికికూడా ఈ బిల్లు అధికారమిస్తున్నది. నూతనరాజ్యాంగం త్వరలోనే అమలులోనికి రానుండడంచేత, ఇప్పుడు కౌన్సిల్‌లో ఇందుమూలంగా ఖాళీకాగల స్థానాలకు తిరిగి ఎన్నికలు జరపడం అనవసరమని భావించబడ్డమే దీనికి కారణం."

సంస్థానాలలో సంభవించిన మార్పులు

సంస్థానాలలో గత సంవత్సరం సంభవించిన మార్పులనుగురించి ప్రస్తావిస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా అన్నారు:—

"సంస్థానాధీశుల ఆమోదంతో జరిగిన ఒడంబడికలవల్ల ఒరిస్సా రాష్ట్రంలో 25 సంస్థానాలు, సి. పి. లో 15 సంస్థానాలు; చెన్నరాష్ట్రంలో మూడు సంస్థానాలు; బొంబాయి రాష్ట్రంలో సంపూర్ణాధికారాలుగల సంస్థానాలు 35, పరిమితాధికారాలుగల సంస్థానాలు 14; తూర్పు పంజాబు రాష్ట్రంలో మూడు సంస్థానాలు తమ అధికారాలన్నింటిని కేంద్రప్రభుత్వానికి అప్పగించగా, ఆ అధికారాలను రాష్ట్రీయ ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ సంస్థానాలు కాక మరి కొన్నింటి అధికారాలను కేంద్రప్రభుత్వమే స్వీకరించి, చీఫ్‌కమిషనర్ రాష్ట్రాలవలెను, లేక లెఫ్టినెంట్ గవర్నర్ రాష్ట్రాలవలెను పరిపాలిస్తున్నది.

తూర్పు పంజాబులోని వింధ్యపర్వత ప్రాంతీయ సంస్థానాలన్నింటిని సమ్మిళితంచేసి చీఫ్ కమిషనర్ రాష్ట్రాన్ని నిర్మించాము. ఇదే విధంగా కచ్, బిలాస్‌పూర్, మయూర్‌భంజ్‌లను కలిపి ఆదిలో ఒక చీఫ్ కమిషనర్ రాష్ట్రాన్ని నిర్మించాముగాని తదనంతరం దానిలోనుంచి మయూర్‌భంజ్ సంస్థానాన్ని తీసివేసి ఒరిస్సారాష్ట్రంలో కలిపాము.

"కచ్ సంస్థానం పరిహద్దులు పాకిస్థాన్‌ను ఆని గాలాదూరం వుండడంచేత, దీన అజమాయిషీకిందనే వుంచుకోవడం శ్రేయస్కరమని కేంద్రప్రభుత్వం భావించింది. అదీగాక కచ్ సంస్థానం అంత పురోభివృద్ధి గాంచని సంస్థానం. రైల్వే మార్గాలుగాని, అధునాతనమైన రోడ్డు మార్గాలుగాని లేవు.

దచ్‌లో మొదటి తరగతి రేవుగా ప్రస్తుతం వున్న రేవును అభివృద్ధి చేయడానికి ఒక మీటర్ గేజ్ రైలుమార్గాన్ని, ఒక బ్రాడ్‌గేజ్ రైలు మార్గాన్ని నిర్మించడానికి ఇండియా ప్రభుత్వం ధనం వెచ్చించదలచింది.

"పరిపాలనా విషయంలో సంస్థానాలను ఇండియాతో సమ్మిళితం చేయడమే ఈ ఒడంబడికల లక్ష్యం. ఆలక్ష్యం కొంతవరకు ఫలప్రదమైంది. అయితే, అంతమాత్రంచేతనే కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాల శాసనాలన్నీ చటుక్కున సంస్థానాలకు అనువర్తించవు. ప్రకటనల ద్వారా ఈ శాసనాలను కూడా వాటికి వర్తింప చేయాలి. అంతేకాదు. ఈ సంస్థానాల కోశాంగశాఖ ఏమి, ఆర్థికశాఖ ఏమి ఇండియా ప్రభుత్వ శాఖలో సమ్మిళితం కాలేదు. వీటిని ప్రత్యేకంగానే నిర్వహించడం జరుగుతున్నది. ఇండియా ప్రభుత్వ చట్టం ప్రకారం ఒక ప్రకటన చేయుటద్వారా, రాష్ట్రాల సరిహద్దులను పెంచితే

వివరణ 4 వ పేజీలో

చైనాలో మిత్రరాజ్యసమితి జోక్యం సంభవమా?

లేక్‌సక్సెస్, జనవరి 6—

చైనాలో ప్రభుత్వ కమ్యూనిస్టు పార్టీలమధ్య రాజీ ఒడంబడిక సాధించే నిమిత్తం మిత్రరాజ్యసమితి ఒక మధ్యవర్తి సంఘాన్ని నియమించదగు అవకాశాలను తాను పరిశీలించి, వచ్చేవారంలో ఒక ప్రకటన చేస్తానని ముఘ్యూర్ ట్రిగ్వేలీ (సమితి సెక్రెటరీ జనరల్) నేడు అన్నాడు.

ట్రాన్స్ జోర్డాన్‌లో బ్రిటిష్ సేనలు

యూదీయుల ఆరోపణ

టెలవీవ్, జనవరి 6—

ట్రాన్స్ జోర్డాన్‌లోని అకాబారేవుకు బ్రిటిష్ సేనలు వెళుతున్నవనీ బ్రిటిష్ విమానాలు ట్రాన్స్ జోర్డాన్‌లోని ఎల్ యాబ్రుక్ విమానాశయం చేరుకున్నాయనీ ఇస్రాయిల్ ప్రతినిధి నేడు ఆరోపించాడు.

మాస్కో, జనవరి 6—

రూర్ పరిశ్రమలను అంతర్జాతీయంచెయ్యడంలో కంట్రోలు విధించడం సందర్భంగా రష్యాకు కూడా స్థానం వుండాలనే కోరికను నిన్న "న్యూ టైమ్స్" వారపత్రిక పునరుద్ఘాటించింది.

"ఆసియా ఖండం విషయమై నెహ్రూసిద్ధాంతమునస్ఫూర్తిగా సమర్థించదగినట్టిది"

—అమెరికన్ సెనేటర్ హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 6—

ఆసియాకు "నెహ్రూ సిద్ధాంతం" వర్తింపజెయ్యడాన్ని బలపరుస్తున్నానని నిన్న సెనేటర్ జార్జి మలోన్ (నెవడా) ప్రకటించాడు. ఈ సిద్ధాంతాన్ని త్రోసిపుచ్చేయెడల, యూరోపియన్ రాజ్యాల ఆర్థిక దురాక్రమణనుంచి కాపాడడానికై ఆగ్నేయ ఆసియాకుకూడా అమెరికా తన "మన్రో సిద్ధాంతాన్ని" విస్తరింపజెయ్యాలని ఆయన అన్నాడు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి ఇంటర్వ్యూచెయ్యగా సెనేటర్ జార్జి "ఇది నేను వవరేక చెబుతున్నవిషయంకాదు" అనికూడా అన్నాడు.

గత ఆదివారంనాటితో ప్రపంచంలో 30,000 మైళ్ళ పర్యటన ముగించి, అనేకమంది ఆసియన్ నాయకులతో సెనేటర్ జార్జి సంభాషణలు జరిపి వచ్చినపిమ్మట పైవిధంగా తన అభిప్రాయాన్ని తెల్పాడు.

అమెరికన్ ప్రభుత్వానికి విదేశాంగ విధానమేదీ లేదనీ, పైగా ఇదివరకే గతించిన బ్రిటిష్, ఫ్రెంచి, డచ్ కలోనియలిజాన్ని బలపరుస్తున్నదనీ మందలించాడు.

ఇంకా ఇలా అన్నాడు:

"ప్రధాని నెహ్రూతో, ఇండొనీషియన్ అధ్యక్షుడు సోకర్నోతో, పాకిస్థాన్, సయాం మున్నగు ఆగ్నేయ ఆసియా రాజ్యాల నాయకులతో సంభాషణలు జరిపివచ్చాము. ఆసియారాజ్యాలను ఆర్థికంగా నొక్కివెయ్యాలనిచూస్తున్న యూరోపియన్ రాజ్యాలనుంచి తమకు రక్షణ వుండాలనే వీరందరి అభిమతంగా నాకు కానవచ్చింది."

అటో ఇటో తేలిపోయేవరకు చైనాలో అంతర్యుద్ధం తప్పనట్లే

విప్లవాన్ని కడకంట కొనసాగించడానికే నిర్ణయించుకొన్నట్టు కమ్యూనిస్టుల ప్రకటన

మార్షల్ చాంగ్ కై-షేక్ రాజీకిచేసిన సూచనల తిరస్కృతి

నాన్‌కింగ్, జనవరి 6—

తమ బలాలు విప్లవాన్ని కడకంట కొనసాగించడానికే నిర్ణయించుకొన్నవని ఉత్తర షెన్సీ కమ్యూనిస్టు రేడియో ఒక ప్రక్క, చాంగ్ కై-షేక్ రాజీ సూచనకు తాత్పర్యం యుద్ధ విరమణ కానేరదని డాక్టర్ సన్ ఫో ఒక వంక ప్రకటనలు చెయ్యడంతో అంతర్యుద్ధం అటో ఇటో తేలిపోయేవరకు కొనసాగక తప్పని పరిస్థితినే చైనా నేడు ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తున్నది.

నూతన సంవత్సరారంభాన జనరలిజిమో చాంగ్ కై-షేక్ రాజీప్రతిపాదనలు చైనీస్ అభివృద్ధి విరోధకులను, అమెరికన్ దురాక్రమణ పరవర్గాలను అలా అట్టేపెట్టడానికే నిర్దేశించబడినవని కమ్యూనిస్టు రేడియో నేడు బ్రాడ్‌కాస్ట్ చేసిన ప్రకటనలో అన్నది.

ఈ ప్రకటన ఇంకా ఈవిధంగా తెలుపుతున్నది

"చైనీస్ యుద్ధ నేరస్థులలో మొదటివాడు (చాంగ్ కై-షేక్ కమ్యూనిస్టులు పెట్టినపేరు) రాజీ ప్రతిపాదనలు చెయ్యడం ఆశ్చర్యకరంగా వుండడమేగాక వాటి నిజస్వరూపాన్నే బయటపెడుతున్నవి.

"కోమింగ్‌టాంగ్ పార్టీ ప్రభుత్వాధికారం పూర్తిగా శిథిలం కాకపోయినా, బాలమట్టుకు చెరిపోయినది, అమెరికన్ ఇంపీరియలిస్టు దురాక్రమణపరవర్గాలు తమ ఉనికి విషయంలో కొత్త ఎత్తులను యోచించుకొనగలగడానికి అవసరమైన వ్యవధికోసమే అధికంగా తాపత్రయపడుతున్నవని వీటివల్ల తెలుస్తున్నది.

"కమ్యూనిస్టులకు గల 30 లక్షల సైన్యాన్ని ఇప్పుడు 10 లేక 15 లక్షలమంది సైనికులు మాత్రమే ఎదుర్కొంటున్నారు.

"చైనీస్ ప్రజా యుద్ధం త్వరలోనే అంతిమ విజయాన్ని సాధించబోతున్నది. ఈ అంతిమ విజయంలో కోమింగ్‌టాంగ్ అభివృద్ధి విరోధికుల వినాశం, అమెరికన్ ఇంపీరియలిస్టు దురాక్రమణ వర్గాలవారికి చైనానుంచి నిష్క్రమణ తప్పనట్లే."

నాన్‌కింగ్‌పై ముట్టడికి సిద్ధపడుతున్న కమ్యూనిస్టు సేనలపై ప్రభుత్వ విమానాలు రాజీ కరపత్రాలను వెదజల్లిన తర్వాత కొన్ని గంటలకే కమ్యూనిస్టు రేడియోపై ప్రకటన చేసింది.

"రాజీకి ప్రతిపాదించడంకంటె చాంగ్-కై-షేక్ చేసిన మరొక తెలివితక్కువపని వుండబోదని అన్నది

కేంద్రప్రభుత్వ కార్యవర్గ సమావేశంలో ప్రధాని డాక్టర్ సన్‌ఫో నేడు ఒక ప్రకటనచేస్తూ ప్రెసిడెంట్ చాంగ్-కై-షేక్ రాజీకి ప్రతిపాదించినప్పటికీ ప్రభుత్వపక్షం యుద్ధం విరమించనున్నట్టు ఎవరు భావించరాదని అన్నాడు.

కమ్యూనిస్టులలో జాతీయవాదులు సహకరించడం అసంభవమని కోమింగ్‌టాంగ్ కుడిపక్షం వారు అన్నారు.

(6 వ కాలం తరువాయి)

"తాయ్వు జానా అంతటా గెరిల్లా సైనికుల పోరాటం వ్యాపించినదని అక్కడనుంచివచ్చిన వార్తలు తెల్పుతున్నాయి. కిపిని ప్రాంతం ఇప్పుడు రిపబ్లికన్ దళాల వశంలోనే వుంది. అక్కడి రేడియోస్టేషన్ బ్రాడ్‌కాస్టులను చేస్తూనే వుంది. మదియుం చుట్టుపట్ల పోరాటం సాగుతున్నది."

పీపింగ్‌పై ముట్టడి

ఏ క్షణంలోనైనా ప్రారంభం కావచ్చు

కమ్యూనిస్టు రేడియో ప్రకటన

నాన్‌కింగ్, జనవరి 6—

పీపింగ్‌పై ఇక ఏక్షణంలోనైనా తమ బలాలు ముట్టడి జరపగలవని కమ్యూనిస్టు రేడియో నేడు ప్రకటించింది.

"వెంటనే తన సైన్యంతో లొంగిపోయే పక్షంలో, ఆ సైన్యానికిగాని, తన ప్రాణానికి, ఆస్తికిగాని ఎట్టిప్రమాదం సంభవించకుండా పూచీ పడతామని జనరల్ ఫుటిసోయీ (ఉత్తర చైనాలోని ప్రభుత్వ సేనాని) నుద్దేశించి అన్నది.

మరి రెండు పట్టణాలు కమ్యూనిస్టులవశం

షాంగ్‌హై, జనవరి 6—

నాన్‌కింగ్‌కు తూర్పున 70 మైళ్ళ దూరంలోని తైహింగ్, హువాంగ్ చియావూలను నిన్నరాత్రి వశపరుచుకొనడంతో కమ్యూనిస్టుబలాలు యాంగ్సీనదికి వుత్తరంగా కొన్నిమైళ్ళ దూరంలో చేరుకొన్నవని ప్రభుత్వ వర్గాలవారు నేడు తెలుపుతున్నారు.

తైహింగ్‌కు ఆగ్నేయంగా 10 మైళ్ళ దూరంలోని టిసింగ్‌కియాంగ్‌కు చైనీస్ శరణార్థులు ఆదేపనిగా వచ్చి పడుతున్నారు. ఈ టిసింకియాంగ్ కియాంగ్యిన్‌కు అభిముఖంగా వుంది.

యాంగ్సీనది యుద్ధం కోసం, నది దక్షిణ తీరంలోనే ప్రభుత్వపక్షం సేనలను కేంద్రీకరించి. రక్షణలను బలపరుచుకొంది.

యాంగ్సీ రంగపు ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయంకూడా కియాంగ్యిన్‌లోనే వుంది.

రెండు రంగాలలో యుద్ధ ప్రజ్వలన

షాంగ్‌హై, జనవరి 6—

మధ్య ఉత్తరచైనా రంగాలలో 15 రోజులపాటు ప్రతిష్టంభన, రాజీ రాయబారాలు జరిగినపిదప నేడు యుద్ధం పునః ప్రజ్వలించింది.

టిన్‌సిన్ ఆగ్నేయ శివార్లలోని హ్యాటూమ్ వరకు కమ్యూనిస్టు సేనలు చొరబడినవని టిన్‌సిన్‌లోని ప్రభుత్వ సేనాని అన్నారు.

ఫార్మోజాకు చైనా ప్రభుత్వం మార్పు

శాంతిస్థాపనకు ఆశలు భగ్నమైనట్లే

షాంగ్‌హై, జనవరి 6—

చాంగ్ కై-షేక్ ప్రభృతులు ఫార్మోజా దీవిలోని తైవాన్‌లో కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలియరావడంతో, శాంతిస్థాపనకు గల ఆశలన్నీ ఇక భగ్నమైపోయినవనే ప్రజలు భయపడుతున్నారు.

అమెరికా సహాయం నిరంతరాయంగా అందగలదనే ఆశతో జనరలిజిమో చాంగ్ కై-షేక్, ఫార్మోజాదీవిని జనరల్ మెకార్థర్‌కు వశపరచగలనని రహస్యంగా కబురంపినట్లు టోకియో నుంచివచ్చిన ఒక వర్తమానం తెలుపుతున్నది.

ఏమైనప్పటికి చైనీస్ ప్రజలుమాత్రం యుద్ధం అంటే విసిగి, వేసారి, కమ్యూనిస్టు నాయకులతో ముఖాముఖీ సంప్రతింపులకు సుముఖంగా వున్నారనడం నిస్సందేహమని ఇక్కడ పెక్కుమంది ప్రముఖులు సూచించారు (యు. పి. ఐ)

ఇండియాలో లంక హై కమిషనర్

సర్ మహాదేవ నియమించబడవచ్చు

కొలంబో, జనవరి 6—

వచ్చేనెలలో తన హై కమిషనర్ పదవినుంచి విరమించుకొంటున్న మిస్టర్ డబ్లు. యు. హెచ్ డి సిల్వాస్థానే లంకప్రభుత్వంలో ఇదివరకు హోంశాఖమంత్రిగా పనిచేసిన సర్ అరుణాచల మహాదేవ నియమించబడవచ్చునని అనుకొంటున్నారు.

ఆసియా రాజ్యాల మహాసభకు ఢిల్లీ పంపించిన ఆహ్వానానికి ఆస్ట్రేలియా, చైనాల సమ్మతి

న్యూ ఢిల్లీ, జనవరి 6—

ఇండొనీసియాలో డచ్ దురాక్రమణ ఫలితంగా ఉద్భవించిన సమస్యలను పరిశీలించడానికిగాను ఢిల్లీలో జరగనున్న ఆసియా రాజ్యాల మహాసభలో పాల్గొనవలసిందిగా పండిట్ నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని నేడు ఆస్ట్రేలియా, లంక, బర్మా, చైనాలు ఆమోదించినవి.

పండిట్ నెహ్రూ ఆహ్వానాన్ని ఈజిప్ట్, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ లోగడ ఆమోదించిన విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఆసియా రాజ్యాల మహాసభకు కావలసిన ఏర్పాటులు చేయడానికై ఇండియా ప్రభుత్వం విదేశాంగ ఉపకార్యదర్శి శ్రీ హరీశ్ దయాల్ నియమించబడినట్లు తెలుస్తున్నది.

ఇండియా ఆహ్వానాన్ని ఆమోదించడానికి అరబ్ రాజ్యాలు అన్నీ తొందరపడగలవని నిన్ననే కెయిరోలో అరబ్ లీగ్ కార్యదర్శి అజ్జాం పాషా ప్రకటించాడు.

ఆస్ట్రేలియా సమ్మతి

కాన్‌బెర్రా, జనవరి 6—

ఆస్ట్రేలియా దేశరక్షణ శాఖామంత్రి మిస్టర్ జాన్ జె డెడ్మన్ నేడొక ప్రకటనచేస్తూ ఇండొనీసియా విషయమై న్యూఢిల్లీలో ఏర్పాటుచేయబడనున్న ఆసియా రాజ్యాల సభకు ఆహ్వానాన్ని ఆమోదించడానికి ఆస్ట్రేలియా నిర్ణయించినట్టు వెల్లడించాడు.

ఆస్ట్రేలియా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ జాన్ బర్టన్, విదేశాంగశాఖ రాజకీయ సలహాదారు మిస్టర్ కోలిన్ మోడీ ఆస్ట్రేలియా ప్రతినిధులుగా ఈ సభకు హాజరు కాగలరని కూడా ఈ సందర్భంలో ఆయన వెల్లడించాడు.

ఇండొనీసియా సమస్య సత్వరమే పరిష్కారం కావడానికి మిత్రరాజ్యసమితి, ప్రత్యేకంగా భద్రతాసంఘం చేయవలసినకృషిని గురించి ఆలోచించడమే ముఖ్యంగా వీరి కర్తవ్యంకాగలదని. మహాసభ జరిగేలోగా భద్రతాసంఘం ఏదైనా చర్యతీసుకోవడం సంభవించి, అందుమూలంగా ఈసభ అనవసరమని తేలితే తననైఖరిని ఆస్ట్రేలియా మార్చుకోవచ్చునని కూడా మిస్టర్ డెడ్మన్ అన్నాడు.

ఆసియా రాజ్యాల సభకు ప్రతినిధులను పంపడానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానంచేస్తూ, న్యూఢిల్లీ సభకు మంత్రిని పంపకుండా ఒకశాఖా కార్యదర్శిని పంపడంలో ఆ సభలో జరిగిన నిర్ణయాలను ఆస్ట్రేలియా ప్రభుత్వం సమ్మతించినట్టుగా భావించకుండా

(మిగతా 2 వ పేజీలో)

ఇండొనీసియాలో తీవ్ర యుద్ధ ప్రజ్వలన: సుమత్రా, జావాలలోని డచ్ స్థావరాలపై ముట్టడులు

జోగ్జకార్తావద్ద గెరిల్లా చర్యల ఇనుమడింపు

కాన్‌బెర్రా జనవరి 6—

జావా, సుమత్రా రంగాలలో డచ్ సైనికులపై ఇండొనీసియన్ రిపబ్లికన్ దళాలు ఇతోధికంగా ముట్టడులు ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

జోగ్జకార్తాకు తూర్పు దిశలోవున్న డచ్ స్థావరాలపై రిపబ్లికన్ దళాలు ముట్టడించగా, రిపబ్లికన్ గెరిల్లా దళాలు పంచదార చెరకుతోటలను విధ్వంసం చేస్తున్నవని రిపబ్లికన్ రేడియో వెల్లడించింది.

సుమత్రా ఉత్తరకోస్తాపై దాడిచేయడానికి డచ్‌వారు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావించబడినట్లు కూడా రిపబ్లికన్ రేడియో వెల్లడించింది.

అయితే, సుమత్రాలో మిలిటరీ చర్యలు నేటితో పూర్తి అయినట్లు బటేవియాలోని డచ్ వర్గాలవారు ప్రకటిస్తున్నారు. (యు. పి. ఐ)

డచ్ రాక్షసత్వం

న్యూ ఢిల్లీ, జనవరి 6—

ఇండొనీసియన్ సమాచారశాఖా కార్యాలయంవారు ఈ క్రింది ప్రకటన చేశారు.

"బూకెటింగీవద్ద పోరాటం జరిగినప్పుడు డచ్ సైనికులు కోమింగ్ అనే గ్రామాన్ని చుట్టుముట్టి, అయిదుగురు స్త్రీలను, పిల్లలను చిత్రవధచేసి, గ్రామాన్ని భస్మీపటలం చేశారు. ఇక్కడి పోరాటంలో డచ్‌వారు 271 సార్లు ఫిరంగి కాల్పులు చేశారు.

"డచ్ సైనికులతో గల అయిదు మిలిటరీ లారీలు విధ్వంసంచెయ్యబడ్డాయి. వీరిలో 15 మంది సైనికులు మరణించారు.

"సుమత్రాలో తాత్కాలిక రిపబ్లికన్ సైన్యాధ్యక్షుడు కర్నల్ హిదయత్, పశ్చిమ సుమత్రాను సైనిక ప్రాంతంగా ప్రకటించాడు. డాక్టర్ రశీద్‌ను మిలిటరీ గవర్నర్‌గాను, కర్నల్ హలీమ్‌ను డిప్యూటీ గవర్నర్‌గాను నియమించారు

(మిగతా 3 వ కాలంలో)

శబ్దార్థ దీపిక

కౌలు నోటీసు

అమ్మకానికి

కుష్టు ★ బొల్లి

మూర్ఛ అపస్మారకం (ఫిట్)

SHREE MAHATMA TIYAGI BABA
Anusuya Ashram
Chitrakot (Banda), U.P.

బందరుకు రాష్ట్రపతి ఆగమనం

21 వ తేదీని, ఆంధ్రాబ్యాంకి రజతోత్సవ సంరంభంలో

నెహ్రూ ప్రభుత్వంపై శ్రీ సంత్ అరుణ విమర్శ

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 7, శుక్రవారం

అనవసర విలంబన

న్యాయ విచారణ, కార్యనిర్వాహక విభులను విభజించడాన్ని మన రాష్ట్రీయ ప్రభుత్వం ప్రస్తుతానికి వాయిదా వేయనున్నట్టు తెలుస్తున్నది.

ఈ నిర్ణయమే జరిగితే, ఇది అత్యంత విమర్శనీయమైనదే కాగలదు.

కార్యనిర్వాహక విభులతో న్యాయ విచారణను మిళితం చేయడం ధర్మ దేవత గొంతు కొయ్యడమే.

ప్రభుత్వాదేశాలను శిరసావహించ డమే కార్యనిర్వాహక వర్గానికి చెందినవారి పరమధర్మం. వాటిని వారు ఎంత స్వల్పంగా అతిక్రమించి నప్పటికీ తమ ఉద్యోగధర్మాన్ని ఉల్లంఘించినట్టే కాగలదు.

ప్రభుత్వాజ్ఞలను అక్షరాలా పాటించ వలసిన ఈ ఉద్యోగస్థులపైనే న్యాయ విచారణ బాధ్యత పెట్టే...

...నిన్నటి పట్టుదల నేడు కానరాదు; నిన్నటి వేగిరపాటు నేడు కానరాదు. ఇంతే కాదు. నిన్న విధిగా సాధించ వలసిన ప్రణాళికలు నేడు అవసరంగా తోచడం సంభవిస్తున్నది కూడా.

న్యాయ విచారణ, కార్యనిర్వాహక విభులను విభజించవలసిన ఆవశ్యకత విషయంలో జరుగుతున్నట్లు, "ఇది కొనసాగవలసినదే" అని చెప్పబడి నప్పటికీ, "నెమ్మదిపై చూడవచ్చు నులే! ఈలోగా కొంప మునిగి పోదు!!" అనే ధోరణియే కాన వస్తుంది.

న్యాయవిచారణ, కార్యనిర్వాహక విభుల విభజన ఒక గడువులోగా జరగాలనే నియమాన్ని నూతన రాజ్యాంగ పథకంనుంచి తొలగించ...

"అమెరికన్ కాపిటలిజం పతనం చెందదు"

3వ పేజి తరువాయి

ట్రూమన్ విధానం

జపాన్‌లో తిరిగి సైన్య నిర్మాణమా?

అమెరికా చర్యపై రష్యా తీవ్ర విమర్శ

ట్రూమన్ సూచనలపై చట్టాలు చెయ్యడానికి వెంటనే ప్రతిపాదనలు

రాష్ట్రపతి కాంగ్రెసు ఎన్నిక

కొరియా రిపబ్లిక్

అమోదించడంపై బ్రిటన్ యోచన

రాజ్యాంగ పరిషత్తు:

రాష్ట్ర శాసన సభలు

మద్రాసు, బొంబాయి, బీహారు, యు. పి., తూర్పు పంజాబు, పశ్చిమబెంగాలులలో మాత్రమే ఉభయ శాసన సభల నిర్మాణం

న్యూఢిల్లీ, జనవరి 6—

ఇండియన్ యూనియన్‌లో రాష్ట్ర శాసనసభల నిర్మాణానికి సంబంధించిన 148, 149 క్లాజులపై చర్చ, నేడు జరిగిన రాజ్యాంగపరిషత్తు సమా వేశంలో ప్రారంభిమైంది.

కేంద్ర శాసనసభల నిర్మాణానికి సంబంధించిన క్లాజులను ఇండియా రాజ్యాంగపరిషత్తు గత వారం లోనే ఆమోదించింది.

...అస్సాం, ఒరిస్సా రాష్ట్రాలవారు రెండవ శాసనసభ అవసరంలేదని నిర్ణయించారని అన్నారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధుల నిర్ణయాలను రాజ్యాంగంలో తగు స్వరూపాన్ని కలిగించడానికే ఈ సవరణను తాను ప్రతిపాదించానని తెలియజేశారు.

మంత్రి పదవికి శ్రీ కళా వెంకట్రావుగారి రాజీనామా

"తలవని తలంపు నియామకాలేవీ లేవు"

కాంగ్రెసు కొత్త వర్కింగ్‌కమిటీపై న్యూఢిల్లీ వర్గాల వ్యాఖ్య

కాంగ్రెసు కార్యదర్శిగా శ్రీ కళా వెంకటరావుగారి నియామకానికి హర్షం

1వ పేజి తరువాయి

ఆసియా మహాసభ

చైనా సమ్మతి

కెనడా వైఖరి

న్యూజిలెండ్ వైఖరి

సయాం వైఖరి

తిరుపతిలో రేషనింగ్

జనవరి 9 వ తేదీనుంచి

యునైటెడ్ స్టేట్స్‌కు సరికొత్త ఆర్థిక విధానం

ఎన్నికల వాగ్దానాలను అక్షరాల పరిపాలించడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ కృతనిశ్చయం

ఆర్థికంగా, సాంఘికంగా ప్రజాసామాన్యానికి న్యాయం చేకూర్చడంలో రూజ్‌వెల్ట్ విధానం కంటె ముందడుగు

వాషింగ్టన్, జనవరి 5—

కీర్తిశేషుడైన ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ కొనసాగించిన ఆర్థిక విధానాన్ని ("న్యూడీల్"ను) సయితం ఆచరణలో నేమి, ఆశయాలలోనేమి మించిన అమెరికన్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు కాంగ్రెస్ సమావేశంలో వివరించాడు.

అమెరికన్ ఆర్థిక వ్యవస్థను కంట్రోలు చెయ్యడానికి, సాంఘిక సంస్కరణలు చెయ్యడానికి, ఇతోధిక పౌరస్వత్వాలను యివ్వడానికి, కార్మిక సంస్థలకు యథేచ్ఛగా అవకాశాలు యివ్వడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ తీవ్రమైన చర్యలు తీసుకోవాలని తన కార్యక్రమంలో పేర్కొన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన "రెండవ న్యూడీల్'' అమెరికన్ రాజకీయ చరిత్రలో కని విని యెరుగనంతటి తీవ్ర వాదోపవాదాలను రేపగలదని భావిస్తున్నారు.

వెనుకబడివున్న తరగతులవారి రక్షణకు అభివృద్ధికి తన ఫెడరల్ అధికారాలను సంపూర్ణంగా వినియోగించగలనని ప్రెసిడెంట్ ట్రూమన్ తన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశాడు.

ప్రజల సౌభాగ్యానికై అమెరికన్ సంపదలను అభివృద్ధిచేసి, వాటిని కాపాడడానికి చర్యలు తీసుకోబడగలవని ట్రూమన్ వక్కాణించాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ అమెరికా విదేశాంగ విధానంగురించి క్లుప్తంగా మాత్రమే చెప్పాడు.

అమెరికన్ ప్రెసిడెంట్ ఎన్నికల సందర్భంగా ట్రూమన్ చేసిన వాగ్దానాలనే నేడు ప్రతిఅంశాన్ని వివరించి తెలియజేశాడు.

రాజ్యాంగప్రకారం అమెరికన్ కాంగ్రెస్ ఉభయ సభల సమావేశానికి ప్రెసిడెంట్ యివ్వ వలసిన సందేశంలో ట్రూమన్ తన కార్యక్రమాన్ని వివరించాడు.

సరిగా మూడునెలల క్రిందట ట్రూమన్, ఎన్నికలలో విజయం పొందినవిమ్మట అమెరికన్ కాంగ్రెస్‌లో తన కార్యక్రమంపై ప్రకటన చెయ్యడానికి ఇదే ప్రథమం.

ధరలపై తిరిగి కంట్రోల్‌ను విధించడానికి తనకు అధికారంయివ్వాలనీ పన్నులను హెచ్చించడంద్వారా ప్రభుత్వానికి ఇంకా 400 కోట్లడాలర్ల ఆదాయాన్ని రాబట్టాలనీ కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకమైన టాఫ్ట్-హార్ట్లీ బిల్లును రద్దు చెయ్యాలనీ ట్రూమన్ కోరాడు.

అమెరికన్ ఆర్థిక వ్యవస్థ పతనంకాగలదని జోస్యం చెప్పినవారికి నిరాశ కలిగిందని అంటూ, అయితే అమెరికా ఇప్పటికి కొన్ని చిక్కులను ఎదుర్కోవలసి వున్నదని అన్నాడు.

అమెరికా విదేశాంగ విధానం సందర్భంగా ట్రూమన్, ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధి ప్రసక్తినిగాని, పశ్చిమ యూరప్‌కు సైనిక సహాయం ప్రణాళిక ప్రసక్తినిగాని, మార్షల్ సహాయం నిధిని పెంచడం ప్రసక్తినిగాని తేలేదు.

అయితే, ఈ క్రింది విధంగామాత్రం అన్నాడు; "విదేశాంగ విధానం సందర్భంగా అనేక చర్యలకు ఆమోదించవలసిందని కాంగ్రెస్‌వారిని నేను కోరవలసిన సమయం రాగలదు." దీనినిబట్టి పైన తెల్పిన అంశాలపై ట్రూమన్ దానిలో ఇదమిత్థమైన సిఫారసులను చేసి, కాంగ్రెస్‌వారిని వాటి నామోదించాలని కోరగలడు.

గత నవంబరునెలలో ఎన్నికలలో తనకే విజయం చేకూరగలదని ప్రకటనలుచేసిన ధీమానే కనబరుస్తూ, అమెరికన్ సంపదలు కొందరు వ్యక్తుల చేతులలో మాత్రమే వుండడానికి ప్రజలు గత ఎన్నికలద్వారా తమ అసమ్మతిని చూపారని ఉద్ఘాటించాడు.

అష్టసూత్ర ప్రణాళిక

ప్రెసిడెంటు ట్రూమన్ చేసిన "రెండవ న్యూడీల్" లోని అష్టసూత్రాలు ఇవి:

ఒకటి—అమెరికాలోని ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టేనిమిత్తం ధరలను కంట్రోల్ చెయ్యడానికి ఎప్పుడువసితే అప్పుడు ప్రయోగించడానికి ట్రూమన్‌కు అధికారాలు వుండడం. కొరతగల సరుకులను కేటాయించడానికి, కొరత యేర్పడిన సరుకుల ఉత్పత్తికై పరిశ్రమలకు అవసరమైతే అప్పులు యివ్వగల అధికారం ట్రూమన్‌కు వుండడం.

రెండు—అమెరికన్ జాతీయ ఋణాన్ని తగ్గించగలిగే నిమిత్తం 400 కోట్ల ఆదాయం రాగలరీతిగా పన్నులను హెచ్చించడం.

మూడు—అమెరికన్ కార్మికుల ప్రయోజనాలకు భంగకరమైన టాఫ్ట్-హార్ట్లీ చట్టాన్నిరద్దు చేసి, కార్మికులకు ప్రయోజనాల్ని కలిగించగల వాగ్నర్ చట్టాన్ని దాని స్థానే అమలు పరచడం.

నాలుగు—ముసలితనంలో పెన్షన్లు పుచ్చుకొనేవారికి సౌకర్యాలనిచ్చే ప్రస్తుత సాంఘిక భద్రతా చట్టాన్ని విస్తృతంచేసి, నిరుద్యోగులకు, వ్యాధిగ్రస్తులకు, వికలాంగులకు ప్రభుత్వంరక్షణ యివ్వడం.

అయిదు—ప్రతి అమెరికన్ పౌరునకు వైద్య సౌకర్యాలు కలిగించడానికై నేషనల్ హెల్త్ ఇన్సూరెన్సు స్కీమును అమలు పరచడం.

ఆరు—విద్యాలయాలకు ఇతోధికంగా ప్రభుత్వం సహాయపడడం.

ఏడు—తక్కువ అద్దెలకు ఇళ్లు లభ్యం కావడానికి, మలిన ప్రాంతాలను శుభ్రపరచడానికి, వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడానికి ప్రత్యేక చట్టాన్ని చెయ్యడం.

ఎనిమిది—నీగ్రోల పట్లగాని, ఇతర మైనారిటీ వర్గాల పట్లగాని జాతిభేదం పాటించబడకుండా సంపూర్ణమైన పౌరస్వత్వాల చట్టాన్ని చెయ్యడం.

విదేశాంగ విధానం

ప్రెసిడెంటు ట్రూమన్ విదేశాంగ విధానం సందర్భంగా చేసిన రెండు సూచనలు ఇవి:

ఒకటి—టారిఫ్‌లను తగ్గించడానికి ఇతర ప్రభుత్వాలతో ఒడంబడికలు చేసుకొనే నిమిత్తం ప్రభుత్వం సంప్రదింపులు జరపడానికి గల అధికారాన్ని ఇంకా మూడు సంవత్సరాలపాటు అమలు జరపడం.

రెండు—నిర్వాశయుతైన యూరపియన్ ప్రజ

[నిగతా 2 వ పేజీలో]

మిత్రరాజ్యసమితి వసంతఋతు సమావేశం

అత్యధిక కార్యక్రమం వుండగలదట

లేక్‌సక్సెస్, జనవరి 5—

మిత్రరాజ్య సమితి వసంతఋతు సమావేశం కార్యక్రమం ఎక్కువగా వుండగలదని సమితి సెక్రెటరీ జనరల్ ముష్యూర్ ట్రిగ్వేలీ నేడు జోస్యం చెప్పాడు.

ధర్మకర్తృత్వాధికార సంఘం జనవరి 24 వ తేదీని, జనరల్ అసెంబ్లీ సమావేశం రెండవ భాగం ఏప్రిల్ అయిదవ తేదీని ప్రారంభంకాగలదన్నాడు.

జనరల్ అసెంబ్లీ ఫ్లషింగ్ మీడోస్‌లోను, కమిటీలులేక సక్సెస్‌లోను సమావేశం కాగలవని అసెంబ్లీ సమావేశం ప్రారంభానికి ఎనిమిదిరోజులు ముందుగా అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్ న్యూయార్క్ రాగలడని ఆయన అన్నాడు.

డచ్‌వారితో రాజీమాటలకు ఇండొనేసియన్ రిపబ్లిక్ పెట్టిన అయిదు షరతులు

లండన్, జనవరి 5—

మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘం పరిశీలన క్రింద డచ్‌వారితో తిరిగి సంభాషణలు జరపడానికి సుమత్రాలో ఒక అనిర్దేశిత ప్రదేశంలోగల ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం అయిదు షరతులపై అంగీకరించగలదని కాన్‌బెర్రాలోని రిపబ్లికన్ ప్రతినిధి నేడన్నాడు.

జావా, సుమత్రాలలో యుద్ధం విరమించవలసిందని రిపబ్లికన్ ప్రభుత్వం తన సైనికులకు ఉత్తరువు పంపగలదని కూడా రిపబ్లికన్ ప్రతినిధి డాక్టర్ ఉస్మాన్ అన్నాడు.

డచ్‌వారితో సంభాషణలకు రిపబ్లికన్ ప్రభుత్వం ఈ క్రింది అయిదుషరతులపై అంగీకరించగలదని అన్నాడు:

ఒకటి—నిర్బంధించబడిన రిపబ్లికన్ నాయకులను వెంటనే విడుదల చెయ్యడం.

రెండు—డిశెంబర్ 18 వ తేదీకి పూర్వంగల స్థానాలకు డచ్ సైన్యాలు నిర్గమించడం.

మూడు—జావా, సుమత్రా, మదుర దీవులపై రిపబ్లికన్ ప్రభుత్వానికి సర్వాధికారం కలదని గుర్తించడం.

నాలుగు—డచ్‌వారి జోక్యంలేకుండా ప్రజల వోటింగుద్వారా అఖిల ఇండొనేసియన్ ప్రభుత్వాన్ని సాపించడం.

అయిదు—ఇండొనేసియన్ ప్రభుత్వం స్థాపన పిమ్మట సాధ్యమైనంతత్వరలో డచ్ సైన్యాలను ఇండొనేసియానుంచి తీసుకుపోవడం.

ఇండొనేసియాలో డచ్‌వారి ఆర్థిక ప్రయోజనాలను ఇండొనేసియన్ నాయకులు కాపాడగలరని కూడా ఇతడన్నాడు.

బ్రిటన్‌లోని డచ్ రాయబారి జోంఖీర్ మైకేల్స్ లండన్‌నుంచి నేడు బటేవియా చేరుకున్నాడు.

ఈ షరతులు గొంతెమ్మకోరికలు కావనీ, అసాధ్యమైనవికావనీ హేగ్‌లో అనుకొంటున్నారు.

డాక్టర్ డ్రీస్ బటేవియాను చేరుకొనే లోపుగానే రిపబ్లికన్ నాయకులను విడుదలచెయ్యడం జరగవచ్చునని తలపోస్తున్నారు.

ఇక, డిసెంబర్ 18 వ తేదీనాటి స్థానాలకు డచ్ సైన్యాలను ఉపసంహరించాలనే షరతుకు అంగీకరించబోరట.

భద్రతాసంఘంలో శుక్రవారం చర్చ

లేక్‌సక్సెస్, జనవరి 6—

"భద్రతాసంఘ సభ్యులందరూ హాజరయే పక్షంలో" శుక్రవారంనాడు ఇండొనేసియా సమస్యపై చర్చ జరగగలదని ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ నేడు ప్రకటించాడు.

శుక్రవారంనాడు వీరు సమావేశంకావడం సాధ్యపడకపోతే సోమవారంనాడు సమావేశం జరగగలదనికూడా ఇతడన్నాడు.

భద్రతాసంఘం ఎజెండాలో వున్న అంశం ఇదొక్కటే.

బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కాడోగన్ "క్వీన్‌మేరీ" నౌకలో ప్రయాణం చేస్తున్నందున అతడు సమావేశానికి హాజరుకావడం అనుమానం. "క్వీన్‌మేరీ" నౌక నేడే సౌథాంప్టన్ నుంచి బయలుదేరింది. అయితే, బ్రిటన్ తరఫున మరొక ప్రతినిధి సమావేశానికి హాజరుకావడానికి అవకాశంలేకపోలేదు.

భద్రతాసంఘంలో ఇండియన్ ప్రతినిధి సర్ బి. రామారావు

ఇండొనేసియన్ సమస్యపై చర్చలు జరపడానికి శుక్రవారంనాడు సమావేశంకావాలని ప్రస్తుతం నిర్ణయంజరిగిన భద్రతాసంఘ సమావేశంలో ఇండియన్ ప్రతినిధిగా, అమెరికాలోని ఇండియన్ రాయబారి సర్ బి. రామారావు నియమించబడ్డాడు.

డచ్ ప్రధాని విమానం కొలంబోను తగలబోదట

హేగ్, జనవరి 6—

బటేవియా వెళుతున్న డచ్ ప్రధాని డాక్టర్ విలియమ్ డ్రీస్ విమానం కొలంబో విమానాశ్రయాన్ని తగలబోదని నేడిక్కడ అధికార వర్గాలవారన్నారు. అయితే, ఇతడి విమానం కలకత్తాలో దిగగలదనీ, ఇండియా ప్రభుత్వం ఇందుకు సమ్మతించినదనీ అంటున్నారు. ఏమైనా, విలియమ్ డ్రీస్ మార్గం బహిరంగపరచబడలేదు.

డచ్ విమానాలపై ఇరాక్ ప్రభుత్వం నిషేధం

ఇండొనేసియాలో డచ్‌వారు దురాక్రమణ జరపడంవల్ల ఇరాక్ ప్రభుత్వం అసమ్మతి తెల్పుతూ, డచ్ విమానాలు తన విమానాశ్రయాలలో దిగరాదని రాయిటర్ విలేఖరి తెల్పుతున్నాడు.

రిపబ్లికన్ షరతులను డచ్ ప్రధాని పరిశీలిస్తాడట

డచ్ ప్రధాని విలియమ్ డ్రీస్ బటేవియాకు వచ్చినప్పుడు రిపబ్లికన్ ప్రభుత్వం తెల్పినఅయిదు షరతులను త్వరలోనే పరిశీలించగలడని భావించబడుతున్నది.

ఇండొనేసియాలోని అమెరికన్ ప్రతినిధి

సంప్రతింపులకై అమెరికాకు రావలసిందని ఉత్తరువు

వాషింగ్టన్, జనవరి 5—

ఇండొనేసియాలోని మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంలోని అమెరికన్ ప్రతినిధి మెర్లి కాక్రన్‌కు సంప్రతింపులకై వాషింగ్టన్ రావలసిందని ఉత్తరువు పంపబడినట్లు నేటిరాత్రి అమెరికన్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

విదేశాంగ కార్యాలయం ప్రకటనలో ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది.

"నెదర్లెండ్స్ ప్రభుత్వం ఈ మధ్య ఇండొనేసియాలో తీసుకున్న చర్య సందర్భంగా అమెరికన్ ప్రతినిధిని సంప్రతింపులకు పిలవడం జరిగింది. నెదర్లెండ్స్ ప్రభుత్వం చర్య మూలంగా మూడు సంవత్సరాలనుంచి వివాదగ్రస్తమై వున్న సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ సంఘంవారు చేస్తున్న కృషికి అకస్మాత్తుగా ఆటంకం కలిగింది."

బెవిన్‌తో ఆఫ్ఘన్ రాయబారి సంప్రతింపులు

అమెరికన్ రాయబారికూడ సమాలోచనలు

లండన్, జనవరి 4—

లండన్‌లోని ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ ఫియజ్ మహమ్మద్‌ఖాన్ నేటి మధ్యాహ్నం మిస్టర్ బెవిన్‌ను కలుసుకున్నారు.

స్వదేశానికి బయలుదేరి వెళ్ళడానికి ముందు, బ్రిటన్ ఆఫ్ఘనిస్థాన్‌లకు సంబంధించిన సమస్యలపై సంప్రతింపులు జరపాలని ఆఫ్ఘన్ రాయబారి కోరినమీదనే ఈ సమావేశం జరిగింది.

లండన్‌లోని అమెరికా రాయబారి మిస్టర్ రూయిస్‌డగ్లస్ సెలవుమీద అమెరికా వెళ్ళడానికి పూర్వం మిస్టర్ బెవిన్‌ను కలుసుకొని ఆఫ్ఘనిస్థాన్ గురించి ప్రత్యేకంగా సంప్రతింపులు జరపాడని తెలుస్తున్నది.

వాషింగ్టన్, జనవరి 6—

కొరియా ఆర్థిక పోషణానికై అమెరికా తలపెట్టిన కార్యక్రమ నిర్వహణభారాన్ని అమెరికా ఆర్థిక సహకారసంఘం యునైటెడ్ స్టేట్స్ సైనిక శాఖనుంచి తానే స్వీకరించినట్లు అధికార పూర్వకంగా ఇక్కడ ప్రకటించబడింది.

పాలస్తీనా: నెగెవ్ వద్ద యుద్ధవిరమణకు ఇజ్రాయల్ సమ్మతి

లేక్‌సక్సెస్‌లో మిత్రరాజ్యసమితి ఉపసంఘంచే నెగెవ్ పరిస్థితిని గురించి సమాలోచన

లండన్, జనవరి 6—

నెగెవ్ రంగంలో యుద్ధం విరమించవలసినదిగా భద్రతాసంఘం చేసిన ఉత్తరువును ఇజ్రాయల్ ప్రభుత్వం నేటిఉదయం సూత్రప్రాయంగా ఆమోదించినట్లు తెలియవస్తున్నది.

నెగెవ్ పరిస్థితిని గురించి చర్చించడానికి మిత్రరాజ్యసమితి నియమించిన ఉపసంఘం లేక్‌సక్సెస్‌లో రేపు సమావేశం కాబోతున్నది.

టెల్‌అవీవ్‌కు దక్షిణంగా ఒక యూదుపట్టణంపై బాంబులు పడుతూ, జెరూసలేం నగరంలో రెండు గంటలసేపు విమానదాడి హెచ్చరిక జరిగిన సమయంలోనే ఇజ్రాయల్ మంత్రివర్గం ఈ నిర్ణయం చేసిందని విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

ఇజ్రాయల్ మంత్రివర్గం తమ నిర్ణయాన్ని గురించి భద్రతా సంఘానికి పంపదగు సమాధానం ముసాయిదాను తయారుచెయ్యవలసిందని తమ విదేశాంగ మంత్రి మోషె షర్టాక్‌కు అధికారమిచ్చింది.

నెగెవ్‌రంగంలోని పరిస్థితిని గురించి చర్చించడానికి మిత్రరాజ్యసమితి నియమించిన ఉపసంఘం లేక్‌సక్సెస్‌లో రేపు సమావేశం కాబోతున్నది.

ఈ ఉపసంఘంలో అమెరికా, ఫ్రాన్సు బ్రిటన్ చైనా, రష్యా, క్యూబా, నార్వేలు కలవు పరిస్థితి ఆందోళనను కలిగిస్తూనే వుండగలదు" అని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

మిత్రరాజ్యసమితి పరిశీలకులనుగాని, పత్రికా విలేఖరులనుగాని నెగెవ్‌పోయేందుకు పోనీయకపోవడంవల్లనే ఈ పరిస్థితి మరింత అగమ్యమయిందనికూడా ఇతడు అన్నాడు.

వాషింగ్టన్‌లో చర్చలు

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్ అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లవెట్‌తో నేడు పాలస్తీనా విషయమై చర్చించాడు.

సంభాషణానంతరం పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, అక్కడి శాంతిస్థాపనకు, యుద్ధవిరమణకు గల అవకాశాలనుగురించే చర్చించామని ఆయన అన్నాడు.

"ఇజ్రాయల్‌తో యుద్ధం చెయ్యబోము"

బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన

"ఇజ్రాయల్‌తో యుద్ధంచేసేకోరిక బ్రిటన్‌కు లేదు" అని హైఫాలోని బ్రిటిష్ కాన్సల్ జనరల్ మిస్టర్ సైరిల్ మారియెట్ నేడు అన్నాడు.

"బ్రిటిష్ విమానాలు నెగెవ్ యుద్ధరంగాలపై జరుపుతున్న పర్యాలోకన చర్యలనుబట్టి ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక పరిధిబడిగా పేర్కొనడాన్నిబట్టి, బ్రిటన్, ఇజ్రాయల్‌పై యుద్ధానికి దిగదలచుకొన్నట్లు ఊహించ వొడున్నదని యూదు విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ప్రకటనపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే ఇతడు ఇలా అన్నాడు.

ఈజిప్ట్ సరిహద్దు పరిస్థితి క్లిష్టం

లండన్, జనవరి 5—

"ఈజిప్టు పాలస్తీనా సరిహద్దు పరిస్థితి క్లిష్టంగా వుంది యూదీయులు భద్రతాసంఘంవారి యుద్ధవిరమణ ఉత్తరువును ఉల్లంఘించినంతకాలం ఈ

పాలస్తీనాలో శాంతిస్థాపన

1949 లో తప్పదని ట్రిగ్వేలీ జోస్యం

లేక్‌సక్సెస్, జనవరి 6—

1949 లో పాలస్తీనాలో శాంతిస్థాపన తప్పక జరగగలదని మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ముష్యూర్ ట్రిగ్వేలీ జోస్యం చెప్పాడు.

పాలస్తీనా వివాద పరిష్కారానికి ఇదివరలో కంటె ఇప్పుడు అవకాశాలు మరీ ఎక్కువగా వున్నవన్నాడు.

పాలస్తీనా వివాద పరిష్కారానికి నియమించబడిన రాజీసంఘం - టర్కీ, అమెరికా, ఫ్రాన్సు, జెనీవాలో సమావేశం కానగునని తాను సూచించానన్నాడు.

ఈజిప్షియన్ భూభాగంలో చొరబడి, యూదుబలాలు రెండు విమానాశ్రయాలను ఆక్రమించుకొనడానికి సంబంధించిన కొంత భోగట్టా నెగెవ్ పరిస్థితిపై చర్చజరిపే ఉపసంఘానికి తెలియగలదన్నాడు.

పెక్కు ఈజిప్ట్ విమానాలు యూదియుల వశం

ఈజిప్టు భూభాగంలో ప్రవేశించిన ఒక యూదు బలం ఉపసంహరించుకొన్నదని, ఎల్ అరీష్ ప్రాంతంలోని రెండు విమానాశ్రయాలను ఆక్రమించుకొన్నపుడు పెక్కు ఈజిప్షియన్ విమానాలను తన ఆధీనం చేసుకొన్నదని ఒక ఇజ్రాయల్ ప్రతినిధి టెలవీవ్ నుంచి ప్రకటించాడు.

ఈజిప్టు భూభాగంలో అడుగుపెట్టిన యూదు సైన్యాలన్నీ ఉపసంహరించబడినదీ లేనిదీ చెప్ప నిరాకరించాడు.

నెగెవ్‌లో యుద్ధపరిస్థితి

ఈజిప్టు ప్రభుత్వ ప్రకటన

కెయిరో, జనవరి 5—

నెగెవ్‌రంగంలోని యుద్ధ పరిస్థితినిగురించి ఈజిప్ట్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ఒక ప్రకటనచేస్తూ, ఈజిప్ట్ సరిహద్దులోని రిఫావద్దగల ఈజిప్షియన్ సైనికదళాలు యూదు ముట్టడులను చెదరగొట్టినవని అన్నది.

జర్మన్ యుద్ధఖైదీలు

ఇప్పటికీ కనీసం రెండులక్షల మందిని అట్టే పెట్టుకొన్నదని రష్యాపై బ్రిటన్ ఆరోపణ

లండన్, జనవరి 6—

రష్యా ఇప్పటికీ కనీసం 2,00 000 మంది జర్మన్ యుద్ధఖైదీలను అట్టే పెట్టుకున్నట్లు తాము విశ్వసిస్తున్నామని బ్రిటిష్ ప్రభుత్వం సోవియెట్ ప్రభుత్వానికి తెలియజేసింది.

జర్మన్ యుద్ధఖైదీల విషయంలో అమెరికా తెలిపిన అంకెలనే పేర్కొంటూ, 1948 మార్చి మొదటి తేదీకి పిమ్మట సోవియెట్ ప్రభుత్వం తూర్పు జర్మనీకి తిరిగి పంపివేస్తూ వచ్చిన యుద్ధఖైదీల సంఖ్య తగ్గివుండలేదని భావించేపక్షంలో, క్రిందటి నెలాఖరుకు 2,11 000 మంది జర్మన్ యుద్ధఖైదీలు స్వదేశాన్ని చేరుకొనివుండాలన్నది.

రెడ్‌ఆర్మీ పట్టుకొన్న జర్మన్ యుద్ధఖైదీల సంఖ్య 9 80,000 అని రష్యా చెప్పిన మాట ప్రకారమే ఈ అంచనా వేయబడిందనీ, యుద్ధకాలంలో తమ వశపడిన జర్మన్ ఖైదీల సంఖ్యను గురించి రష్యనులు చేస్తూవచ్చిన ప్రకటనలకూ, దీనికి ఎంతమాత్రం సమన్వయం కుదరడంలేదనీ కూడా బ్రిటిష్ ప్రభుత్వం అన్నది.

రష్యా ప్రకటనపై బ్రిటన్ ఖండన

1948 డిశెంబర్ 31 వ తేదీనాటికి జర్మన్ యుద్ధఖైదీలను తిరిగి పంపించివేసే విషయంలో నాలుగు అగ్రరాజ్యాలమధ్య ఏ ఒడంబడికలేదన్న టాస్‌న్యూస్ ఏజన్సీ ప్రకటన నిజంకాదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

1948 డిశెంబరు 31 వ తేదీనాటికి జర్మన్ యుద్ధఖైదీలనందరను జర్మనీకి తిరిగి పంపించివెయ్యాలని రష్యాయే 1947 ఏప్రిల్ 23 వ తేదీని ఒక ప్రతిపాదన చేసిందనీ, ఈ ప్రతిపాదనను మాస్కోలో సమావేశమైన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు ఆమోదించారనీ ఈ ప్రతినిధి అన్నాడు.

బెర్లిన్‌లోని నాలుగు అగ్రరాజ్యాల కంట్రోల్ సంఘం విదేశాంగమంత్రుల నిర్ణయాన్ని అమలు జరపలేదన్న టాస్ ప్రకటనపై ఈ ప్రతినిధి ఇలా వ్యాఖ్యానించాడు:

"జర్మన్ యుద్ధఖైదీలను స్వదేశానికి తిరిగి పంపివేసే విషయంలో ఒక పథకాన్ని సిద్ధం చెయ్యవలసిందని విదేశాంగమంత్రులు కంట్రోల్ సంఘానికి ఆదేశించారు. అయితే అది ఆవిధంగా చెయ్యలేదనికూడా వీరు అంగీకరించారు. అయితే 1947 డిసెంబర్ ఎనిమిదవతేదీని జరిగిన కౌన్సిల్ కమిటీ సమావేశంలో సోవియెట్ ప్రతినిధి జనరల్ మైకేల్ డ్రాట్విన్ ఒక ప్రకటనచేస్తూ విదేశాంగ మంత్రులు తమ నాలుగవ సమావేశంలో చేసిన ఆదేశాన్ని అక్షరాల పాలించడమే రష్యా అభిమతమన్నాడు.

"సోవియెట్ ప్రభుత్వం ఆధీనంలోవున్న జర్మన్ యుద్ధఖైదీలందరు అన్ననాటికి స్వదేశానికి పంపించి వేయబడగలరని కూడా ముష్యూర్ డ్రాట్విన్ అన్నాడు.

న్యాయ విచారణ, కార్య నిర్వాహక విధుల విభజన

చెన్నరాష్ట్రంలో వాయిదా పడవచ్చు

మద్రాసు, జనవరి 5—

మద్రాసు రాష్ట్రంలో న్యాయ, కార్యవర్గశాఖల విభజన, ప్రస్తుతానికి మరి కొంతకాలంవరకు వాయిదాపడడం సంభవమేనని ఇక్కడి అధికార వరాలవల్ల తెలుస్తున్నది. ఈ విషయాన్ని గురించి మద్రాసు మంత్రివర్గం, ఏదో వకనిర్ణయం చేయడంకోసం త్వరలోనే చర్చించగలదని తెలుస్తున్నది. అయితే ప్రస్తుతానికి న్యాయ, కార్య వర్గశాఖలను విడదియ్యరాదని ప్రభుత్వం ముందుగానే నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

ఈ సమస్యను గురించి పరిశీలించడంకోసం సెక్రెటేరియట్‌లో స్థాపించబడిన ప్రత్యేకశాఖ జనవరి 1 వ తేదీతో రద్దయిపోయింది. ఈ రెండు శాఖల విభజన జరిగిన తరువాత పరిష్కరించవల్సినదే భావంతో అపివుంచిన వాటన్నింటిని వెంటనే పరిష్కరించవలసిందని ప్రభుత్వ శాఖల అధిపతులందరికి ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేయడం సంభవమేనని తెలుస్తున్నది.

బంజరుభూముల సాగు

విస్తృత కార్యక్రమానికి సి. పి. లో నాంది

న్యూఢిల్లీ, జనవరి 5—

ఆహారం విషయంలో ఇండియా స్వయంసమృద్ధంగా వుండడానికి శాస్త్రీయ పద్ధతులపై యంత్రసహాయంతో వ్యవసాయం సాగించడం అత్యవసరమని ఇండియా ప్రభుత్వం ఆహార శాఖామంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రాం నేడు పథరియాలోని (సి. పి.) 10,000 ఎకరాల బంజరు భూమిని ట్రాక్టర్ల సహాయంతో సాగుబడి చేయడానికై సిద్ధపరచబడిన ప్రణాళికకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో వక్కాణించారు.

ఈ ప్రణాళికలను అమలు పరుస్తున్న అధికారులు,వ్యవసాయదారులు స్వార్థరహితంగా కృషి చేయవలసిందని విజ్ఞప్తి చేశారు:

శ్రీ దౌలత్‌రాం ఇంకా ఇలా అన్నారు:

"దేశవిభజన మూలంగా రాజకీయంగా స్వాతంత్ర్యం సిద్ధించిందికాని, ఆర్థికంగా మనకు చాలా అనర్థాలు కలిగినవని మనమింకా గ్రహించలేదు. ఈ విభజన దుష్ఫలితంగా నిత్యజీవితావసర వస్తువు లెన్నో మనకు కొరవడినవి. ఆహార ధాన్యాలు, పత్తి, జనుము మున్నగునవి మనకు చాలినంతగా లేవు. వీటి విషయంలోను మనదేశం స్వయం సమృద్ధంగా వుండడంకాక అధికోత్పత్తే మన లక్ష్యంకావాలి.

దేశ విభజన మూలంగా మొత్తం భారతదేశం జనాభాలో 100 కి 78 మంది ఇండియా నివాసులైనారు. భారత దేశంలో వరిపండే ప్రాంతంలో నూటికి 70 పాళ్లు, గోధుమ పండే ప్రాంతంలో నూటికి 54 పాళ్లు ఇండియన్ డొమినియన్ కిందకు వచ్చింది. జనాభాకు సరిపోను పంట భూమి మనకు లభ్యం కాలేదు.

'మరొక విషయంలో కూడా మనకు అత్యంత క్లిష్ట పరిస్థితి ఏర్పడింది. మొత్తం భారతదేశంలో నూటికి 78 మంది ఇండియా పౌరులుగా పరిగణించబడవలసివస్తే వీటి సరఫరా సదుపాయంవుండి సాగుకిందవున్న ప్రాంతంలో నూటికి 65 పాళ్లు, గోధుమ పండించబడుతున్న ప్రాంతంలో నూటికి 54 పాళ్ళు ఇండియాకిందకు వచ్చినవి. విశాలమైన బంజరుభూము లెన్నో మనపాలు పడినవి. సాగుకిందవున్న కొద్ది ప్రాంతాలకు ఋతుపవనాలు పెట్టిందే భిక్ష. కాయకష్టంచేసి పొలం దున్నినా వరుణదేవుడు కటాక్షిస్తేనే శ్రమకు తగినఫలం దక్కుతుంది.

దేశ విభజనానంతరం సాగుకింద వున్న భూమి విస్తీర్ణం తగ్గడం, జనాభా హెచ్చడం మనకు సంభవించింది. పాకిస్థాన్ పరిస్థితి దీనికి ప్రతికూలమై అతి లాభదాయకమైనది. సారవంతమైన భూమిలో ఎక్కువ భాగం జనాభాలో తక్కువ భాగం దాని పాలుకిందకు వచ్చినది.

ఈ విధంగా ఇండియా ఆహారధాన్యాల విషయంలో చాలా నష్టపడింది. ఈ విషయంలో ఒకటి, రెండు సంవత్సరాలలో పెద్దమార్పు తేవడం దుస్సాధ్యం.

స్వాతంత్ర్యం సిద్ధించిన మరుక్షణంనుంచి తక్కువ భూమిలో ఎక్కువ జనాభాకు సరిపోను ఆహారధాన్యాలు పండించడానికి కృషి సాగించడమే మన ప్రధాన కర్తవ్యమైనది. ఇది యెంతటి క్లిష్టతరమైనదైనా, ఇందుకు ఎన్నికష్టనష్టాలకును ఎదుర్కొనవలసివున్నా మనం దానిని సాధించితీరవలసిందే. ఈ మహత్తర కార్యసాధనలో ప్రజలు తమ ప్రభుత్వానికి చేయూత నివ్వాలి."

ట్రాక్టర్ల సహాయంతో బంజరుభూములను సాగు చేయడానికై తలపెట్టబడిన ప్రణాళికగురించి ప్రస్తావిస్తూ యిలా అన్నారు:

"ఈ ప్రణాళిక ప్రకారం మధ్య భారత్‌లో 14 లక్షల ఎకరాలు, యు. పి. లో 10 లక్షల ఎకరాలు, సి పి. లో తొమ్మిది లక్షల ఎకరాలు, ఒరిస్సా, తూర్పు పంజాబ్, భోపాల్, వింధ్యప్రదేశ్, బొంబాయిలలో 25 లక్షల ఎకరాలు, తూర్పు పంజాబ్ సంస్థానాలలో నాలుగు లక్షల ఎకరాలు సాగు చేయబడుతవి. ఇందుకు విశేషంగా పెట్టుబడే కాక, సాంకేతిక పరిజ్ఞానం కలవారుకూడా అవసరమై వున్నారు.

ఈ ప్రణాళికలకు అవసరమైన ధనం అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి తెచ్చుకోవాలని తలపెట్టబడింది. ప్రణాళికలను అమలుపరచే విషయం గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో సమాలోచనలు జరుపుతున్నాము. కొద్దివారాలలో ఒక నిర్ణయం జరగగలదనే ఆశించవచ్చు.

ఆహారంకోసం యావత్ భారతప్రజానీకం అటమటిస్తూవుంటే, ఆహారధాన్యాలకోసం మన ప్రతి విధులు విదేశాలకు భిక్షచేస్తూవుంటే, లక్షలకు లక్షలు వెచ్చించి తలబరువు ధరకు దేశదేశాలనుంచి తిండి గింజలు తెచ్చుకుంటూవుంటే, 82 లక్షల ఎకరాలభూమి విస్తృతియేనప్పటికీ పనికిరాకుండా వుండడం మన మిక దహింతలేము. ఇంతమాత్రంచేత, ప్రస్తుతం సాగులో వున్నభూములు మరింత సారవంతమైనవిగా చేయడానికి ప్రయత్నించకపోవచ్చని తలపోయరాదు. మంచిరకం విత్తులు, మేలురకం ఎరువులతో ఇతోధికోత్పత్తి సాగిస్తేనే మన సమస్యలు త్వరగా పరిష్కరించబడుతవి.

1 వ పేజీ తరువాయి

స్వతంత్ర భారతంలో సంస్థానాల స్థానాన్ని గురించి సర్దార్ పటేల్ వివరణ

సంస్థానాల, రాష్ట్రాల పరిపాలనను సమ్మిళితం చేయవచ్చునని భావించబడింది. అయితే, ఇందుకు సంబంధించిన సెక్షన్‌లో సంస్థానాల ప్రసక్తి లేదు.

ఏ రాష్ట్రాలలో సంస్థానాలు విలీనం కాగలవో ఆ సంస్థానాల ప్రతినిధులు ఆ రాష్ట్రాల అసెంబ్లీకి ఎన్నిక కావడానికి తగు విధానం కూడా సూచించబడవలసి వున్నది.

ఇంతవరకు సంస్థానాలు లీనం కావడం జరిగినప్పటికీ రాష్ట్రీయ శాసన సభలలో వీటికి ప్రాతినిధ్యం చేకూర్చడానికి తగు మార్గం లేదు.

ఈ సవరణవల్ల ఇండియా శాసనసభకుగాని, రాష్ట్రీయ శాసనసభకు, సంస్థాన ప్రాంతాలకు కూడా అనువర్తించే శాసనాలను చేయడానికి తగు అధికారం రాజ్యాంగ చట్టరీత్యా సంక్రమిస్తుంది.

సవరణ బిల్లుపై చర్చ

సర్దార్ పటేల్ ప్రతిపాదించిన సవరణ బిల్లుపై శ్రీ యుధిష్ఠర మిశ్రా చర్చను ప్రారంభించారు.

ఒరిస్సా సంస్థానాధీశులకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒడంబడిక ఫలితంగా ఒరిస్సా రాష్ట్రంలో ఒరిస్సా సంస్థానాలు విలీనం చేయబడినవని, ఆ సంస్థానాల ప్రజలనుగాని, లేదా ప్రజాప్రతినిధులనుగాని సంప్రతించడమేమీ, వారి ప్రతినిధుల అభిప్రాయాన్ని సేకరించడమేమీ జరగనేలేదని శ్రీ యుధిష్ఠర మిశ్రా అన్నారు.

సంస్థాన ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా విలీనాధికారం నిరాకరించబడిందని, అందుమూలంగా సంస్థాన ప్రజానీకంలో తీవ్రమైన అసంతృప్తి ప్రబలిందని వివరిస్తూ, బేషరతుగా సంస్థానాలు రాష్ట్రంలో కలిపివేయబడ్డం ప్రజలకెవ్వరికీ సమ్మతికరం కాదని, సంస్థాన ప్రజలను బలవంతంగా లొంగదీసుకున్నట్టుగా భావించడం జరుగుతున్నదని కూడా అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని పాటించగలనని, ప్రజల శ్రేయస్సును విస్మరించబోనని హామీ ఇచ్చిన రాష్ట్రీయ ప్రభుత్వం ఆ హామీ నిలబెట్టుకోలేదని వివరిస్తూ, సంస్థాన ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వర్తించాలని రాష్ట్రీయ ప్రభుత్వాలను గవర్నర్-జనరల్ ఆదేశించడం అవసరమని కూడా శ్రీ మిశ్రా అన్నారు.

శ్రీ రామచంద్ర ఉపాధ్యాయ ప్రతిపాదనను బలపరుస్తూ ప్రస్తుత పరిస్థితులలో ఈ బిల్లు సంస్థానాలకు అత్యంత శ్రేయోదాయకమైనదని అన్నారు.

శ్రీ వి. హెచ్. ఖర్డేకర్ మాట్లాడుతూ ఈ బిల్లు చాలా కాలం క్రితమే ప్రతిపాదించబడి వుండవలసిందని, కొన్ని సంస్థానాలు 11 నెలల క్రితమే లీనమై పోయినప్పటికీ ఇట్టి శాసనం లేనందున అవి పూర్తిగా అంతర్లీనం కావడానికి అవకాశం లేకపోయిందని అన్నారు.

బిల్లులోని లోపాలను వివరిస్తూ సంస్థానాల విలీన వ్యవహారం గురించి సంస్థాన ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోక పోవడం సముచితంగా లేదని అన్నారు.

శ్రీ రోహిణీ కుమార్ చౌధరి మాట్లాడుతూ రాష్ట్రీయ ప్రభుత్వానికి చెందిన వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడానికి కేంద్ర ప్రభుత్వానికి ఎంతవరకు అవకాశమివ్వవచ్చునన్న విషయాన్ని గురించి మాత్రమే ఇప్పుడు ఆలోచించవలసి వున్నదని, వర్తక వాణిజ్య విషయాలలో రాష్ట్రీయ ప్రభుత్వాలకు సంపూర్ణ స్వాతంత్ర్యం వుండాలని కూడా హెచ్చరించారు.

మిస్టర్ నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ బిల్లు ముఖ్యసూత్రాన్ని తాను ఆమోదిస్తున్నానని వివరించి, సంస్థానాలను రాష్ట్రాలలో కలిపివేయడానికి ఇండియా ప్రభుత్వానికి అధికారం లేదని అన్నారు.

మౌలానా హజరత్ మోహానీ బిల్లు ముఖ్యసూత్రాన్ని తాను ఆమోదించడం సాధ్యం లేదని వివరించి, సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా ఇండియా అవతరించాలన్నది భారత రాజ్యాంగ పరిషత్తు లక్ష్యం కాగా 1985 నాటి భారత ప్రభుత్వ చట్టాన్ని సవరించ బూనడం తెలివితక్కువ తనమని, ఇందుమూలంగా డొమినియన్ ప్రతిపత్తిని ఆమోదించడమే కాగలదని, అందుచేత ఈ సవరణ బిల్లుపై చర్చతో పొద్దుపుచ్చడం అనవసరమని అన్నారు.

సర్దార్ పటేల్ జవాబు

చర్చకు సర్దార్ పటేల్ జవాబు చెప్పారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ, సంస్థానాలకు ఇది ఎలా అన్వయిస్తుంది అనే అంశాన్ని గురించే అందరూ ఎక్కువగా ప్రస్తావించారు కాని ఈ బిల్లు ప్రధానాశయాలను బలపరిచారని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ సందర్భంలో కొందరు సభ్యులు చేసిన విమర్శ నాకు అసందర్భంగా వున్నట్టు కనపడింది. ఈ సమ్మేళనం ఎలా జరిగిందని కొందరు సభ్యులు ప్రశ్నించారు. కొన్ని సంస్థానాలలో పరిపాలనా సౌలభ్యంకోసం చేసిన మార్పులను గురించి మరి కొందరు విమర్శించారు. ఒరిస్సానుంచి వచ్చిన సభ్యుడు ప్రసంగిస్తూ, సంస్థానాధీశుల పరిపాలనలో తమకు కొన్ని సౌకర్యాలు లభించేవని, ఒరిస్సా ప్రభుత్వంలో చేరిన తరువాత అవి లభించడం లేదని ఫిర్యాదు చేశాడు. ఇందుకు కారణం కొందరు దయార్ద్ర హృదయులైన పరిపాలకులు ప్రజల సౌకర్యంకోసం డబ్బు ఖర్చు పెడుతూ వుండడమే. ఇప్పుడు ఒరిస్సా ప్రభుత్వం అనేక కారణాలకోసం అలా ఖర్చు పెట్టలేక పోయివుండవచ్చు. కేవలం చిన్న ప్రాంతాలను పరిపాలనా సౌలభ్యంకోసం కలిపివేయాలనే కాకుండా, మొత్తం ఆ ప్రాంత ప్రజలందరి శ్రేయస్సుకోసమే ఈ సమ్మేళన కార్యక్రమం అమలు జరుపబడింది.

ఈ ప్రాంతం అంతటిలోను ముందుముందు సౌష్ఠవమైన పరిపాలన ఏర్పరచడానికేకాక, ఇదివరలో వెనుకబడ్డ ప్రాంతాలన్నింటికి కూడా రాష్ట్రాలతో తుల్యంగా అభివృద్ధి చెయ్యడానికే ఈ కార్యక్రమం అమలు పరచబడింది. ముందుముందు పెద్దపెద్ద లాభాలు కావాలంటే, ఇప్పుడు చిన్నచిన్న త్యాగాలు చెయ్యడానికి సంసిద్ధులుగా వుండాలి. చిన్న సంస్థానాలను కలిపి వెయ్యాలని నిర్ణయించినందువల్ల చెయ్యవలసివచ్చే త్యాగం చాలా స్వల్పం కనుక వాటిని గురించి ఫిర్యాదు చెయ్యకూడదు. అలా కాకపోతే ఈ సమ్మేళన సాధ్యమై వుండేదికాదు."

ఇంతలో శ్రీ విశ్వనాధదాస్ జోక్యం కలిగించుకొని, ఒరిస్సా సంస్థానాలలో విద్యాభివృద్ధికోసం ప్రత్యేకించిన 15 లక్షల కన్న ఎక్కువ మొత్తాన్ని ఒరిస్సా ప్రభుత్వం ఖర్చు పెట్టిందా? అని ప్రశ్నించారు.

ఆ ప్రాంతాలను అభివృద్ధి చెయ్యడంకోసం ఒరిస్సా ప్రభుత్వం పెద్ద మొత్తాలను ప్రత్యేకించిందంటే అందుకు ఆశ్చర్యపడవలసింది ఏమీ లేదని ఒరిస్సా ప్రభుత్వం ఆ పని చేయగలదని అందరూ ముందుగా అనుకున్న దేనని సర్దార్ పటేల్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"చిన్న చిన్న ప్రాంతాలలో నివసిస్తున్న వారికి సౌకర్యాలను కలిగించడానికి ఒరిస్సా ప్రభుత్వం పూనుకున్ననాడు వారంతటి ఆకారణ భయాలు వాటంతట అవే సమసిపోగలవు, అప్పుడు ఫిర్యాదులే వుండవు. అప్పుడు ఒరిస్సాలో చేరిన సంస్థాన ప్రజలకు సర్వసౌకర్యాలను కలిగించడానికి ఒరిస్సా ప్రభుత్వం ఎంతో ఆదుర్దా పడుతున్న సంగతిని మీరు గమనించవలసి వున్నది."

భోపాల్ సంస్థానం

భోపాల్ సంస్థానాన్ని గురించి కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలను ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"ఇప్పుడు సంప్రతింపులు జరుగుతున్న సమస్యలను గురించి, ఏమైనా చెప్పితే వ్యవహారాలు చెడిపోవచ్చును. కనుక నేను ఏమీ చెప్ప దలచుకోలేదు. ఏ సంస్థాన ప్రజలైనా తాము మనస్ఫూర్తిగా ఇతర ప్రాంతాలతో చేరిపోవాలని వాంఛించేటట్టయితే, ప్రజల అభీష్టాన్ని త్రోసిపుచ్చలేని ప్రబల కదం చిన్న సంస్థానాలకు కష్టసాధ్యం కనుక, ప్రజలభీష్టాన్ని సంస్థానాధీశులెవ్వరూ కాదనరని నేను ఇదివరకే హామీ ఇచ్చాను. తమ ఇరుగుపొరుగు ప్రాంతాలలో కలిసిపోవాలని ప్రజలంతా పట్టుబట్టేటట్లయితే, ప్రజల అభీష్టాన్ని త్రోసిరాజని ఏ సంస్థానాధీశుడూ మనజాలడు. యోగం కనుక భోపాల్ నవాబ్ కూడా ఇందుకు అడ్డు చెప్పడనే నా నమ్మకం. నిజమైన ప్రజాస్వామ్యం అంటే ఇదే, ఇండియాలో ప్రజాస్వామిక పరిపాలన ఏర్పడనున్న ఈ తరుణంలో, పాలకులకూ, పాలితులకూ మధ్య తీవ్రమైన సంఘర్షణ కలిగితే చిన్న చిన్న యూనిట్లు స్వతంత్రంగా బ్రతుకలేవు.

"ఒక్కొక్కసారి తప్ప అంతా సంస్థానాధీశులదికాక, ప్రజలదే అధికారం వుంటుంది. అందుకు చిన్నచిన్న యూనిట్లలో సైతం, మంత్రివర్గాలు ఏర్పడ్డప్పుడు ఆ మంత్రులు స్వార్థపరులను చుట్టూచేర్చుకునేవారు ఫలితంగా సంస్థానాధిపతుల అభీష్టాన్ని సాధించలేకపోయేవారు. అసలు సంస్థానాల సమ్మేళనాన్ని గురించి ఇలాంటి చర్చను సాగించడం అంత అభిలషణీయం కాదు. ఇక్కడ సంస్థానాధీశులను గురించి ప్రశ్నించడంకన్న ప్రజలలోకి వెళ్ళి పనిచేయడం మంచిది.

ప్రజలు, పాలకులు, ఉభయుల సమ్మతితో ఇండియాను సమైక్యంగా సంఘటించడంకోసం మేము శక్తివంచన లేకుండా పాటుపడుతున్నామని మీరు విశ్వసించవచ్చును. కేవలం తాము పదవులలో వుండడంకంటె ప్రజా శ్రేయస్సే ప్రధానంగా సంస్థానాల నాయకులు వ్యవహరించినట్లు ఇబ్బందులు ఏమీ వుండవు."

కొల్హాపూర్ పరిపాలన

"శ్రీ ఖర్డేకర్ తన ప్రసంగంలో అనేకమైన వివాదాస్పదములయిన అంశాలను గురించి ప్రస్తావించారు. ప్రస్తుతంలో పరిపాలనలో సంబంధించిన ఇబ్బందులను గురించి ప్రసంగించడం ఎంతవరకు ఉచితమో ఆయన ఆలోచించలేదు. ఆయన కోయ్నా విభేదికను గురించి ప్రస్తావించి, గాంధీజీ హత్యకు ఒక బ్రాహ్మణయువకుడు కారణమన్న కార్పణ్యంతో బ్రాహ్మణులందరిని బాధించడం జరుగుతున్నదనీ ఈయన తన ప్రసంగంలో ఆ యువకుని వంశానికి చెందినవారందరిని అనేక విధాల హింసించారు. ఇతర బ్రాహ్మణుల కొంపలను కాల్చివేశారు. ఆస్తులను కొల్లగొట్టారు. ఆ రోజులలో అక్కడ ప్రజాప్రభుత్వమే పరిపాలిస్తున్నది కాని పరిపాలకుడు కాదు. ఆ ప్రజాప్రభుత్వపాలన స్వర్గతుల్యంగా వున్నదో, నరకంవలె వున్నదో, అప్పుడు బాధపడ్డ ప్రజలను అడిగితే ఖర్డేకర్‌కు చక్కగా తెలియవస్తుంది ప్రజాస్వామ్యం పేరుతో ఇలాంటి దర్యలను సమర్థించడానికి వీలు లేదు." కొల్హాపూర్ ఇండియన్ యూనియన్‌లో లీనం కావడాన్ని గురించి పెండింగ్‌ జరుపడానికి కాలపరిమితిని నిర్ణయించవలసివున్నదన్న సూచనను గురించి ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:" ప్రజలు వద్దంటూవుంటే, ఏ సంస్థానాన్ని, ఏ ప్రాంతాన్ని బలవంతంగా లీనం చెయ్యబోవడంలేదు. ప్రజలలో ఒక వర్గంవారు దౌర్బల్యానికి పూనుకొని ఇతరులను భయభ్రాంతులు చేసేసమయంలో పెనిపైట్ జరపడం అంత తేలికపనికాదు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా, ఏ ఒక్క సంస్థానమూకూడా ఇండియన్ యూనియన్‌లో చేర్చబడలేదు. సంస్థానాల లీనీకరణ కార్యక్రమాన్నిగురించి ఇంతవరకు ఒక్క ఫిర్యాదు అయినా రాలేదు. ముందుముందు రావుకూడా. ఇంతవరకు ఏమిచేసినా, అది అంతా ప్రజలు, పాలకులు ఉభయుల సమ్మతితోనే జరగడమే ఇందుకు ప్రధాన కారణం. (హర్షధ్వానాలు.)

సంస్థానాధీశులు మాట తప్పితే....?

తమ సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో చేర్చివేయడానికి అంగీకరిస్తూ కొందరు సంస్థానాధీశులు మొదట్లో ఒడంబడికలపై సంతకాలుచేసినా కొందరు స్వార్థపరుల ప్రేరణతో ఈ ఒడంబడికలను గురించి ఫిర్యాదు చెయ్యడం ప్రారంభించారు. మీరు వెళ్ళిపోదలచుకుంటే ఈ ఒడంబడికలను చింపి పారవెయ్యడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదుకాని, ఆతారువాత రక్షణకోసం మళ్ళీ నాదగ్గరకు రాకూడదని స్పష్టంగా చెప్పాను. ఆ సంస్థానాన్ని తనలో లీనమొనర్చుకున్నప్పుడు దానిని రక్షించవలసినబాధ్యత ప్రభుత్వానిదేకదా!



శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ద్వితీయపుత్రిక శ్రీమతి తారా పండిట్‌కు, శ్రీ గౌతమ్ సైగల్‌కు జనవరి 2 వ తేదీని అలహాబాదులో వివాహం జరిగిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రాలు. మొదటి చిత్రం వధూవరులు: రెండవ చిత్రం శ్రీమతి తారా పండిట్‌ను తల్లి ఆశీర్వదిస్తున్న దృశ్యం

(హర్షధ్వానాలు) వారు ఈ ప్రాంతాలలో జరిపిన పరిపాలన దుష్పరిపాలన అపరిపాలన అంటే ప్రజల క్షేమార్థం ఇష్టం లేకపోయింది. అనేక సంస్థానాలు ఇతర సంస్థానాలతో సమ్మేళనమొంది యూనియన్లుగా ఏర్పడడమో, లేక ఇతర రాష్ట్రాలలో లీనమైపోవడమో జరిగింది కనుక, సంస్థానాల సమ్మేళనం సమస్య ఇప్పుడు అంత ప్రధానమైనదికాదు. సమస్త దేశశ్రేయస్సును లక్షించి, ఇంకా త్యాగంచెయ్యవలసివున్నదంటే, సంస్థానాధీశ్వరులందరూ అందుకు సిద్ధమేనని నా విశ్వాసం.

కొల్హాపూర్ సంస్థాన ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులు ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికి ఇష్టపడుతున్నారనే నా విశ్వాసం. నేను మహారాజానుకూడా ఒప్పించకలిగానంటే. ఇందుకు వ్యతిరేకంగా నిలిచినవారిపట్ల ఏ మాత్రం దాక్షిణ్యం చూప నవసరంలేదు. ప్రపంచం త్వరితగతిని పురోగమిస్తున్నప్పుడు ప్రజలు దానిని అడ్డుపెట్టకూడదు. ఇంతవరకు ఇన్ని ఇబ్బందులకు కారణభూతమై, పరిపాలనకు ఎన్నో ఆటంకాలు కలిగిస్తున్న వీటిని పూర్తిగా తుడిచిపెట్టివేసే కృషిని త్వరలోనే ముగించదలచుకున్నాను. ఇదివరకు ఏం జరిగిందన్న పాతవిషయాలను గురించి త్రవ్వుకోకుండా, శాస్త్రసహేతుకంగా వ్యవహరించవలసిందని ఈ ప్రాంతాలనుంచి వచ్చిన సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకీ ఈ సమ్మేళన పూర్తి అయినతరువాత జరుగవలసిన దేమిటి అవేదే మనకు కావాలి. ఇంతకీ బొంబాయి రాష్ట్రంలో చేరడంవల్ల పరిపాలనాసౌష్ఠవం ఏమీ చెడిపోదని కొల్హాపూర్ అంగీకరించవలసివున్నది.

"సంస్థానాల సమైక్యతకు భంగం రాలేదు

నజీరుద్దీన్ అహమ్మద్ ప్రసంగానికి జవాబు చెబుతూ, సంస్థానాల నైసర్గిక సమైక్యత భగ్నం చేయబడిందన్న ఆరోపణ నిరాధారమని సర్దార్ పటేల్ అన్నారు: ప్రజలూ, పాలకులూ ఇష్టపడి తమ అధికారాలను వదలుకున్నారు. అందులో న్యాయవిరుద్ధ మేమీలేదనికూడా సర్దార్ పటేల్ అన్నారు.

మిస్టర్ హజరత్ మొహానీ ప్రసంగాన్ని ప్రస్తావించి, శాసనసభ తన్ను బలపరచడంలేదని, తన సర్వస్వతంత్రాధికారాలను సరిగా చలాయించడంలేదని ఆయన భావించేటట్టయితే సభలో కూర్చోవడం ఆయన మనస్సాక్షికి విరుద్ధం కాగలదని ఆయన ఆశయాలలో ఏకీభవించని కార్యక్రమాలలో పాల్గొనకుండా వుండడమే మంచిదని సర్దార్ పటేల్ అన్నారు.

సర్దార్ పటేల్ ప్రసంగం అనంతరం సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

సవరణల ప్రతిపాదన

తదనంతరం శ్రీ టి టి కృష్ణమాచారి ప్రతిపాదించిన సవరణపై చర్చ ప్రారంభమైంది. మరొక క్లాజును చేర్చడం ద్వారా 1889 చట్టానికి కూడా ఈ సవరణ బిల్లు అనువర్తించగలదని వివరించవలసిందిగా ఈ సవరణలో పేర్కొనబడింది.

శ్రీ కృష్ణమాచారి మాట్లాడుతూ 1935 నాటి ఇండియా ప్రభుత్వ చట్టానికి మూలం 1889 నాటి చట్టము, దీనికి కూడా ఇది అనువర్తించగలదని పేర్కొనడం అవసరమని అన్నారు.

బిల్లులోని రెండవ క్లాజుకు ప్రత్యామ్నాయంగా మరొక క్లాజును ప్రతిపాదిస్తు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వేరొక సవరణ ప్రతిపాదించారు.

కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు రెండింటికి అజమాయిషీవున్న శాఖల విషయమై శాసనాలు చేయడానికి ఇండియన్ అసెంబ్లీకిగల అధికారం ఈ సవరణలో వివరించబడింది. ఏఏ శాఖల విషయంలో ఈ అధికారం కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించగలదో, ఈ క్లాజుకు ఉపాంగంగావున్న అనుబంధ క్లాజులో వివరించబడింది.

ఈ కింది శాఖల విషయమై కేంద్ర ప్రభుత్వానికి అధికారం సంక్రమిస్తుంది:—

పారిశ్రామిక, కార్మిక వివాదాలు, వర్తక, వాణిజ్యాలు: ప్రజాశ్రేయస్సుదృష్ట్యా అత్యవసర వస్తువులుగా ఇండియా ప్రభుత్వంచే ప్రకటించబడిన వస్తువుల ఉత్పత్తి, సరఫరా, పంపిణీలు: ప్రదర్శనార్హత సినిమా ఫిలిమ్‌లను అనుమతించడం; లెజిస్లేటివ్ జాబితాకింద కు రాగల కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు రెండింటి అజమాయిషీ కింద వుండే విషయాలు.

తన సవరణ ఆశయాన్ని వివరిస్తూని నిర్వహణాధికారాన్ని సమకూర్చుకొనే నిమిత్తమే కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాలు రెండింటి అజమాయిషీ కింద వుండే శాఖల విషయంలో ఇండియా పార్లమెంట్ శాసనాన్ని తయారు చేయవలసి వుంటుందని ఈ వారంలోనే రాజ్యాంగ పరిస్థితులకు చెందిన నూతన రాజ్యాంగంలోని 60 వ సూత్రం ప్రకారం ఇట్టి శాఖల నిర్వహణాధికారం కేంద్ర ప్రభుత్వానికి సంక్రమిస్తున్నదని వివరిస్తూ ఇలా అన్నారు:—

"అయితే, నూతన రాజ్యాంగం అమలులోనికి వచ్చేలోగా కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు రెండింటి అజమాయిషీకింద వుండే శాఖల నిర్వహణాధికారాన్ని కేంద్ర ప్రభుత్వం స్వీకరించడం సముచితమా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. రాజ్యాంగ చట్టం ప్రకారం ఈ శాఖల విషయంలో నిర్వహణాధికారం కేంద్ర ప్రభుత్వానికి వున్నది. అత్యవసర పదార్థాల చట్టమే ఇందుకు తార్కాణం. అయితే, ఇప్పుడు పరిశ్రమల విషయంలో ఈ అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోదలచింది. కనుక ఇది అతిముఖ్యమైన విషయమే. పరిశ్రమలు మొత్తం ఇండియా కంతటికీ సంబంధించిన సమస్య. పరిశ్రమల అభివృద్ధికి నిర్దిష్టమైన విధానం, ఉత్పత్తిపై కంట్రోలు వుండితీరాలి. అందుచేతనే, నూతన రాజ్యాంగం అమలులోనికి వచ్చేవరకు ఇండియా పార్లమెంట్‌కు ఇతోధికాధికారాలు అవసరమైనవి. పారిశ్రామిక పురోభివృద్ధికి సంబంధించిన సమస్యలు మాత్రమేగాక పారిశ్రామిక వివాదాల విషయంలో కూడా కేంద్రప్రభుత్వానికే అధికారాలు వుండడం వాంఛనీయమని నిర్ణయించబడింది.

డాక్టర్ ముఖర్జీ ఇంకా ఇలా అన్నారు:—

"పారిశ్రామిక వివాదాలు రాష్ట్రీయ ప్రభుత్వాలు చూచుకోవలసినవే. కాని, రాష్ట్రీయ శాసనాల కింద పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి పారిశ్రామిక న్యాయస్థానాలను స్థాపించేటప్పుడు, శాసనాలన్నీ ఒక్కవిధంగా వుండడం, అత్యవసరం. ఈ విషయమై రాష్ట్రీయ ప్రధానులతో చర్చించడమైనది. ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం వారు వెంటనే విశేషాధికారాలు తీసుకోకూడదనీ, తక్షణపరిష్కారం అవసరమైన విషయాలలో ప్రభుత్వం అందుకు అనువైన సవరణలను ప్రవేశ పెడుతుండవచ్చుననీ రాష్ట్రీయ ప్రధానులు అభిప్రాయపడ్డారు.

"ఈ బిల్లులో ఉపహరించబడిన విషయాలలో కార్యవర్గరీత్యా చర్య తీసుకోడం నిమిత్తం శాసనాలు చేయడానికి యూనియన్, పార్లమెంటుకు విశేషంగా అధికారాలున్నాయి. అవసరమైతే యూనియన్ పార్లమెంటు ఒక శాసనంచేసి, బాధ్యతను స్వీకరించవచ్చును. ఈ విషయాలలో రాష్ట్రీయ ప్రభుత్వాలను ఉపయోగించుకోరాదనే భావం ఎంతమాత్రంలేదు. యావద్భారత దేశానికి వర్తించే విషయాలలో కేంద్ర ప్రభుత్వంవారు కార్యవర్గరీత్యా చర్య తీసుకోవడం అవసరమని తోచినచో, అలా చర్య తీసుకోవడానికి వారికి తగినన్ని అధికారాలుండాలి. ఇప్పటివరకు పరిశ్రమల అభివృద్ధి విషయమై కేంద్ర ప్రభుత్వంవారు చర్య తీసుకోవలసివచ్చినప్పుడు, వారు రాష్ట్రీయ ప్రభుత్వాలతో సమాలోచించవలసి వచ్చేది, ఇకముందు కూడా ఇలా సమాలోచనలు జరుపుతూనే వుంటాయి. ఇట్టి విషయాలలో రాష్ట్రీయ ప్రభుత్వాలతో సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఈ సభవారికి తెలియజేస్తుంటాను. ఈ విషయమై సర్దార్ పటేల్ సభవారికి హామీ ఇస్తారు."

కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య సంబంధం

తదనంతరం పండిట్ కుంజ్రూ డాక్టర్ ముఖర్జీ సవరణను గురించి ప్రసంగిస్తూ రాజ్యాంగ విధానము ముసాయిదాలో 60 వ క్లాజునుగురించి ఇంతకుముందు జరిగిన చర్చను ఉదాహరిస్తూ ఇలా అన్నారు: అప్పుడుకూడా ఇదే రీతిగా కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్యగల సంబంధంగురించిన విషయం చర్చకు వచ్చింది ప్రస్తుతపు సవరణ బిల్లులోని సూత్రాల వంటివే ఆరోజున నేను ప్రతిపాదించినా, వాటిని డాక్టర్ అంబేడ్కర్ ఆమోదించలేదు. "కేంద్ర ప్రభుత్వం ఒక శాసనాన్ని చేస్తే, దానిని త్రికరణశుద్ధిగా రాష్ట్రాలు అమలు జరపాలి కాని కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వాలకు కేంద్రశాసనాలపట్ల సానుభూతి లేకపోవచ్చు. అట్టిపరిస్థితిలో కేంద్రంచేసిన శాసనాలు సక్రమంగా అమలు జరిగేలాగ చూడవలసిందని తమ ఉద్యోగులను ఆజ్ఞాపించడానికి కేంద్రానికి అధికారం వుండాలని ఇంతకుపూర్వం డాక్టర్ అంబేడ్కర్ సూచించి వున్నారు. అయినా, కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల రెండింటి అజమాయిషీకిందకు వచ్చే విషయాల సందర్భంలో కేంద్ర ప్రభుత్వానికి దాని ఉద్యోగులద్వారా వ్యవహరించడం అవసరసాధ్యం కాదనే నా అభిప్రాయం.

కేంద్ర ప్రభుత్వం సువ్యవస్థంగా వుండవలసిందే. కాని, దాని అధికారాలు మాత్రం మితివుండాలి. అంతేగాని, తీవ్ర పరిస్థితికి దారితీసే చర్యలను తీసుకోడం సముచితం కాదు. ఇప్పుడు డాక్టర్ ముఖర్జీ సవరణను సభవారు ఆమోదించనున్నారు కనుక, రాజ్యాంగవిధానం ముసాయిదాలో 60 వ క్లాజు సందర్భంలో నిర్ణయం విషయమై పునరాలోచన జరుగుతుందని ఆశిస్తున్నాను."

శ్రీ బి. దాస్ ప్రసంగిస్తూ ఇండియా ప్రభుత్వ చట్టంలో 126-ఏ సెక్షన్‌కింద తలపెట్టబడిన అధికారాలను ఈ బిల్లులో వుంచవలసిందని ప్రభుత్వానికి రాజ్యాంగ, న్యాయ సంబంధాల సలహా చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా వున్నదన్నారు.

పండిట్ గోవిందవల్లభ పంత్ కూడా డాక్టర్ ముఖర్జీ సవరణవంటి సవరణనే ప్రతిపాదించి వున్నారు. ఇట్టి సవరణను ప్రతిపాదించడానికి ఆయన కారణాలను వివరపరుస్తూ ఇలా అన్నారు

"ఇండియా ప్రభుత్వ చట్టంలో 6 వ క్లాజు ప్రకారం కేంద్ర ప్రభుత్వం అజమాయిషీ కింద వచ్చే విషయాలలో మాత్రమే స్వంత కార్యవర్గోద్యోగులను నియమించుకోడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం వున్నది. రెండవ పట్టిక రాష్ట్రీయ ప్రభుత్వాల అజమాయిషీకిందికి వచ్చే అంశాలకు సంబంధించినది, కనుక, ఈ పట్టికలోని అంశాల విషయంలో శాసనాలుచేసి, వాటిపరిపాలన నిమిత్తం ఉద్యోగులను నియమించడానికి రాష్ట్రాలకే అధికారం కలదు. ఇవి రెండూ కాక, మూడవ పట్టిక మరొకటి కలదు. దీనిలో కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల రెండింటి అజమాయిషీ కిందికివచ్చే అంశాలున్నాయి ఈ సవరణ ఈ మూడవ పట్టికను గురించినదే ఈ మూడవపట్టికలోని అంశాలు విశేషంగా రాష్ట్రీయ ప్రభుత్వాలకు సంబంధించినవే ఇండియా ప్రభుత్వ చట్టం ప్రకారం, కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల రెండింటి అజమాయిషీ కిందికి వచ్చే అంశాల సందర్భంలో కేంద్రానికి కార్యవర్గాధికారాలు లేవు. అది అట్టి విషయాలలో రాష్ట్రాలను ఆదేశిస్తుంటుంది.

"ప్రస్తుతం మనం చర్చిస్తున్న సవరణ బిల్లులోని అసలు క్లాజు ప్రకారం కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వాల రెండింటి అజమాయిషీ కిందికివచ్చే అంశాల సందర్భంలో స్వంతంగా ఉద్యోగులను నియమించుకోడానికి కేంద్రానికి విశేషంగా అధికారాలు ఒసగబడినవని, కాని ఇండియాలో అన్నిరాష్ట్రాలలోను ఇట్టి అంశాల విషయంలో కేంద్రప్రభుత్వమే పరిపాలనాధికారాలు కలిగివుంటే వ్యవహారించడం అసాధ్యం."

"ఉభయ ప్రభుత్వాల అజమాయిషీ క్రిందవున్న విషయాలలో ఉభయ ప్రభుత్వాలు వేర్వేరుగా అధికారం చెలాయించడంవల్ల కలవరం హెచ్చు వుంది. ఇలాటి భయాందోళనలు, కలవరమూ తొలగించడం కోసమే ఉభయ ప్రభుత్వాల అజమాయిషీ క్రిందనున్న విషయాలలో చట్టాలుచేసే అధికారం రాష్ట్రాలకే వుండాలనే షరతు 1935 ఇండియా చట్టంలో పొందుపరచ బడ్డది. అది చాలా వివేకవంతమైన ఏర్పాటని నా అభిప్రాయం. ప్రజలకు ఇతోధిక శ్రేయస్సు, పరిపాలనా నిర్వహణలో ఇతోధిక సమర్థత వీటి దృష్ట్యా ఎప్పటికప్పుడు కొన్ని మార్పులు చేసుకొనవచ్చు. ఉభయ ప్రభుత్వాల అజమాయిషీ క్రిందవున్న విషయాలు రాష్ట్రీయ ప్రభుత్వమే నిర్వహించాలని ఇండియా ప్రభుత్వం లోగడ అంగీకరించింది అయినా ఇండియా ప్రభుత్వం ఈ విషయాలలో తగు ఏర్పాట్లు చేయరాదని నేననడం లేదు. ఏ ఏర్పాటు చేసినా రాష్ట్రీయ ప్రభుత్వాల సమ్మతితో చేయాలని లోగడ అంగీకరించబడ్డదికూడా రాష్ట్రీయ ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వంతో ఏ లాటి సంఘర్షణాలేదు గనుక, అవి కేంద్ర ప్రభుత్వం యాచనను అంగీకరిస్తాయి కూడా.

"ప్రస్తుతం చర్చించబడుతున్న సవరణలో ఉభయ ప్రభుత్వాలకు సంబంధించిన విషయాలలో పరిపాలనాధికారాలు రాష్ట్రాలకే వుంటాయి. అవసరమయితే కేంద్ర ప్రభుత్వానికేకాక నిర్వహణ రాష్ట్రీయ ప్రభుత్వాలు అంగీకరిస్తాయి వుండనే వున్నది. ఈ అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం వినియోగించుకుంటుందో లేదో చెప్పలేను.

"ఈ పరిస్థితిలో ఒకసంగతి పునరాలోచించవలసి వుంటుంది ప్రతి సమస్యనూ రెండువైపులా పరిశీలించవలసి వుంటుంది. ఇలాంటప్పుడు రాష్ట్రీయ ప్రభుత్వం ఒకవైపునుమాత్రం, కేంద్రప్రభుత్వం మరొకవైపునుమాత్రం పరికించేటట్లయితే పొరపాట్లు జరుగవచ్చు. అందువల్ల ప్రతిసమస్యను సమగ్రంగా పరిశీలించవలసి వుంటుంది.

"నేను శ్రీ ముఖర్జీ సవరణను సమర్థిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలపై కొత్త అధికారాలు చెలాయించే ఆశలేదని ఆశిస్తున్నాను. ఉభయ ప్రభుత్వాల అజమాయిషీక్రింద వున్న విషయాలకు సంబంధించిన వ్యవహారాలను అమలు జరపడంలోకూడా రాష్ట్రాల పూర్తి సహకారం తీసుకోగలరని కూడా ఆశిస్తున్నాను."

పండిట్ పంత్ సవరణ

తరువాత సభవారు డాక్టర్ ముఖర్జీ, శ్రీ టి. టి. కృష్ణమాచారి గార్లు ప్రతిపాదించిన సవరణలతో సహా రెండవ క్లాజును ఆమోదించారు. తరువాత పండిట్ పంత్ ఈ క్రింది సవరణను ప్రవేశ పెట్టారు:

"కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల రెండింటి అజమాయిషీకిందికి వచ్చే అంశాల పరిపాలన సందర్భంలో, అట్టి పరిపాలనకై ప్రత్యేకోద్యోగివర్గం నియామకం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం వారు గవర్నర్ జనరల్‌తో సమాలోచించవిదే పార్లమెంటులో ఏ బిల్లును ప్రవేశపెట్టకూడదు. గవర్నర్ జనరల్‌కూడా ఈ విషయాలలో రాష్ట్రీయ ప్రభుత్వాల లేక యూనియన్‌లో చేరిన సంస్థానాల అభిప్రాయాలు తెలుసుకోబడినవని నమ్మకం కలిగినమీదటగాని, అట్టి బిల్లుల ప్రవేశానికి సమ్మతించకూడదు."

దీనికి సర్దార్ పటేల్ జవాబిస్తూ కేంద్ర ప్రభుత్వం అట్టి శాసనాలు చేయబోయేముందు రాష్ట్రాలతో సలహా చేస్తుందనీ, అవి ఈ విషయంలో వాటి అభిప్రాయాలను తెలియజేయడానికి తగినంత అవకాశం ఒసగుతుందని హామీఇవ్వగా, పండిట్ గోవిందవల్లభ పంత్ తన సవరణను ఉపసంహరించుకున్నారు.

సంస్థానాల పరిపాలన

ఆరవ క్లాజుపై చర్చ జరిగినప్పుడు మిస్టర్ నజీరుద్దీన్ అహ్మద్ ఈ క్రింది సవరణలను తెలియజేశారు:

(1) విలీనం కానున్న సంస్థానాలను గవర్నర్ల రాష్ట్రాలుగా, లేక చీఫ్ కమిషనర్ రాష్ట్రాలుగా పరిపాలించడానికి గల ఏర్పాట్లను తొలగించాలి: (2) వాటిని ఆ రీతిగా పరిపాలించదలచినచో, అందుకు ఆ సంస్థాన పరిపాలకుని సమ్మతిని పొందాలి."

మిస్టర్ నజీరుద్దీన్ ఇలా అన్నారు: సంస్థానాలు యూనియన్‌లో లీనీకరణ విషయంలో ఒడంబడికలు చేసుకున్నవి. వాటి పరిపాలనను రాష్ట్రాలే సాగిస్తున్నవి. అయినా వాటి ప్రత్యేకత పోలేదు. ఒడంబడిక షరతుల ప్రకారం ఈ సంస్థానాలను గవర్నర్ల పాలనకిందవుండే రాష్ట్రాలుగా గాని, చీఫ్‌కమిషనర్ల పాలనకిందవుండే రాష్ట్రాలుగా గాని మార్చడానికి కేంద్రానికి అధికారంలేదు. లీనీకరణ సందర్భంలో చేసుకున్న ఒడంబడిక ప్రకారం యూనియన్ ప్రభుత్వంగాని, వారి ఏజెంట్లుగాని, రాష్ట్రీయ ప్రభుత్వంగాని, చీఫ్ కమిషనర్‌గాని వారికి ఇష్టంవచ్చినరీతిగా పరిపాలనను సాగించవచ్చు. కాని, వారు ఆ సంస్థానం విశిష్టతకు, ఐక్యతకు భంగపాటు కలిగే రీతిగా ఈ అధికారాలను ప్రయోగించడానికి వీలులేదు.

యూనియన్ ప్రవేశనియమావళిని అనుసరించి సంస్థానాలు వాటి సార్వభౌమాధికారాలను కొంతవరకు కేంద్రానికి వశపరుస్తున్నవి. ఇక వాటికి మిగిలిన అధికారాలను భగ్నమొనర్చడానికి వీలులేదు. పంచదార ఫ్యాక్టరీ యజమాని ఒకడు తన సంస్థను నడపవలసిందని ఒక మేనేజింగ్ ఏజెంటును కోరుతాడనుకొండి. అప్పుడు ఆ ఏజెంటు తను క్వయినా వ్యాపారం ప్రారంభించినప్పుడు ఈ పంచదార ఫ్యాక్టరీని క్వయినా ఫ్యాక్టరీగా మార్చివేయడం సమంజసమా? సంస్థానాలను రాష్ట్రాలలో ఒక భాగంగా చేసేముందు ఆయా సంస్థాన పరిపాలకుల అనుమతిని పొందాలి."

శ్రీ గోపాలకృష్ణ విజయవర్గీయ, శ్రీ ఆర్. ఎల్. మాలవీయాగార్లు ఈ సవరణను ప్రతిఘటించారు. ఈ విషయంలో సంస్థాన ప్రజాభిప్రాయాన్నే పాటించాలని, వారి సంస్థానాలనేవి ఇండియాలో లేకుండాపోవాలనే ఆశిస్తున్నారని వీపై సభ్యులు తెలిపినారు.

అంతట మిస్టర్ నజీరుద్దీన్ ప్రతిపాదించిన సవరణ వీగిపోగానే. అసలు క్లాజును యథాతథంగా రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

పరిశ్రమలపై కంట్రోల్

ఏడవ క్లాజుకు పండిట్ పంత్, శ్రీ టి టి కృష్ణమాచారిగార్లు తెలిపిన అనేక సవరణలను రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది. పరిశ్రమల అభివృద్ధి విషయంలో మాత్రం కేంద్ర ప్రభుత్వానికి కంట్రోలు వుండాలన్న విషయాన్ని వారు గుర్తించుకున్నట్లు తెలియజేశారు.

తరవాత రాజ్యాంగ పరిషత్తు సభవారు చర్చ అవసరంలేకుండానే మూడవ సారికూడా ఈ బిల్లును ఆమోదించి, సభను శుక్రవారంనాటికి వాయిదావేశారు.

ఇండియాలోని కాబూలీలు

కొన్ని నిబంధనలను సవరిస్తూ ఢిల్లీ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 5—

ఇండియాలోని ఆఫ్ఘన్ వాస్తవ్యుల (కాబూలీల) గురించి ఇండియా ప్రభుత్వం కొన్ని ఉత్తరువులు జారీచేసింది. ఈ విషయంలో ఇదివరకు జారీచేసిన ఉత్తరువులను రద్దుచేస్తూ ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య ప్రస్తుతంవున్న సుహృద్భావపూర్వక సంబంధాల దృష్ట్యా ఇండియా ప్రభుత్వం నేడు ఈ ఉత్తరువులను జారీచేసింది.

ఆఫ్ఘన్ వాస్తవ్యులందరూ ఇండియాను వదలి వెళ్ళిపోవాలని ఇదివరలో జారీచేసిన ఉత్తరువులన్నీ ఉపసంహరించబడుతవి. అయితే ఇంకముందు ఏ ఒక్క ఆఫ్ఘన్ దేశస్థుడుకూడా తన ఆఫీస్తానికి విరుద్ధంగా ఇండియానుంచి వెళ్ళిపోవలసిన అవసరంలేదు కాని అతనికి సంబంధించిన కేసులు పరిశీలించిన తరువాత జరిగిన నిర్ణయాలనుబట్టి ఈ షరతు అమలు జరుగుతుంది. ఢిల్లీ జారీచేసిన నోటీసుల ప్రకారం ఆఫ్ఘనిస్తానానికి తిరిగి వెళ్ళిన వారంతా తిరిగివచ్చి ఆరునెలలకు మించకుండా వుండడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. వీరికి కావలసిన పర్మిటును క్రింది షరతులకు లోబడి కాబూల్‌లోని ఇండియా రాయబారి కార్యాలయంవారు ఇస్తారు.

(1) ఇండియాలో తనకువున్నవ్యాపారాన్ని అసంపూర్తిగా వదిలి ఆఫ్ఘనిస్తానుకు వెళ్ళిపోయినా; (2) ఇండియాకు వచ్చిన తరువాత ఏవ్యాపారాన్ని నూతనంగా ప్రారంభించకూడదు; (3) ఆర్థిక స్తోమత కలిగివుండాలి; (4) క్రిమినల్ కేసులకుగాను ఇండియానుంచి పంపించివేయబడిన వారుగా వుండరాదు

ఇండియాలో ప్రస్తుతం వున్నవారంతా ఫిబ్రవరి 28 లోగా ప్యాస్‌పోర్టులను తీసుకోవాలి ఇంకపోతే ఆఫ్ఘన్ వాస్తవ్యులమీద తమకు వచ్చిన ఫిర్యాదులను మార్చి 31 తరువాత ఇండియా ప్రభుత్వం పరిశీలన జరిపి సముచిత నిర్ణయాలు చేస్తుంది.

స్వాతంత్ర్య సమరంనాటి త్యాగోత్సాహాలు

ఇప్పుడుండాలా అవసరమని శ్రీ దివాకర్ హెచ్చరిక

బొంబాయి, జనవరి 5—

ఇండియా ప్రభుత్వ ప్రచురణశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నేడు కాంగ్రెస్ భవనంలో జరిపిన ఉపన్యాస ఒకటో ప్రసంగిస్తూ, దేశాన్ని భయంకర సమస్యలు ఎదుర్కొంటున్న ఈ సమయాన దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రతివారూ స్వాతంత్ర్య సమరసందర్భంలో చూపిన త్యాగోత్సాహాలు, స్నేహసౌహార్దాలూ ప్రదర్శించాలని కోరారు. ప్రపంచదేశాలకు ప్రపంచంలో మరల ఉన్నత స్థానం కలిగించిన గాంధీజీ చెప్పిన బోధలలో బోధించినవారికి సైనికంగా ప్రవర్తించడం అత్యావశ్యకమని హెచ్చరించారు. శ్రీ దివాకర్ ఇంకా యిలా అన్నారు:—

"మనం గాంధీజీ సిద్ధాంతాలను మననం చేయకపోవడంలో మనం ఏ విప్లవమూ, శాంతి మూలి మానసమూ, ఆర్థిక స్థితి మున్నగు సమస్యలన్నిటికీ ఏ మాత్రమూ అంకోశన కలిగించవు."

భాషారాష్ట్ర సమస్యను పరిశీలించా ప్రస్తావించి శ్రీ దివాకర్ ఇలా అన్నారు:—

"ప్రతి భారతీయ భాషను నేను సహోదర భాషగానే భావిస్తుంటాను. మనం శక్తివంతమైన ఏకైక జాతిగా కావాలంటే మన విభేదాలను మరచి, విభిన్న సంస్కృతులను ఒకే సంస్కృతిగా పరిణమింపజేసుకోవాలి."

ఇండియా ప్రభుత్వం ప్రచురణశాఖను నవ్యంగా నిర్మించడానికి ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నంలో కాంగ్రెస్ వారి, తక్కిన ప్రజల సంపూర్ణ సహకారం అవసరమని ఆయన అన్నారు.

బొంబాయిరాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ శ్రీ దివాకర్‌కు స్వాగతమిస్తూ దివాకర్‌లో బ్రాహ్మణుని యోగ్యతలేకాక, హరిజనుని కష్టనిష్ఠురాల పరిజ్ఞానమూ కలదని అన్నారు. ఆయన తన అసాధారణయోగ్యతలవల్ల ప్రచురణశాఖను అభివృద్ధి పొందించగలడని శ్రీ పాటిల్ ఆశించారు.

రాష్ట్రాల అభివృద్ధి

యావద్భారత సంక్షేమం దృష్ట్యా జరగాలని దివాకర్ హితవు

బొంబాయి, జనవరి 5—

భారతదేశ సౌభాగ్యానికి సహాయపడగలిగినంతవరకూ రాష్ట్రాభివృద్ధికి రాష్ట్రభాషాభివృద్ధికి జరుగుతున్న ఉద్యమమంతా న్యాయమైనదే కాగలదని ఇండియా ప్రచురణశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ మహారాష్ట్ర వాణిజ్య మండలివారు నేటి సాయంకాలం సమర్పించిన వన్మానపత్రానికి జవాబు చెబుతూ అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు:—

"అయినప్పటికీ రాష్ట్రానికి సంబంధించిన ఉద్యమాలన్నీ ఈ ఉత్తమాదర్శంతోనే జరగాలి. అన్నీ భారతదేశభాషలూ సోదరభాషలే. ఒక రాష్ట్రంలో మరొకభాష విదేశభాషగా పరిగణించబడకూడదు."

మరాఠీకార్యక్రమానికి ఎక్కువ అవకాశం ఇవ్వడానికిప్పుడుగా పూనాలో బ్రాడ్‌కాస్టింగ్ కేంద్రాన్ని స్థాపించాలని మహారాష్ట్ర వాణిజ్యమండలివారు చేసిన అభ్యర్థనను గురించి ప్రస్తావించి ఈ విషయాన్ని గురించి ఇదివరకే తాను తలపోశాననీ, దీనికి తగు ప్రయత్నాలు జరుపుతానని అన్నారు. అయినా ప్రస్తుత ఆర్థిక దుస్థితి మూలంగా ప్రచురణశాఖలో వ్యయకర్తాంశం జరుగవలసి ఉన్నది గనుక సత్వర ఫలితాలు ఆశించలేమని, తాము పక్రమమార్గంలో వెళ్లుతున్నామని మాత్రమే ప్రజలకు హామీ యివ్వగలమని అన్నారు.

బొంబాయి రేడియో కేంద్రంలో మరాఠీ కార్యక్రమానికి ఇతోధిక ప్రాముఖ్యం వుండాలనే విషయాన్ని ప్రస్తావించి ప్రస్తుతం వున్న ఇంగ్లీషు ...

శ్రీ దివాకర్‌కు బొంబాయి పరిషత్ విందు

బొంబాయి, జనవరి 5—

ఇండియా ప్రభుత్వ ప్రచురణశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ...

అంతర్జాతీయ కార్మిక సంస్థలో యూనియన్లకు సభ్యత్వం

...

ఆంధ్రరాష్ట్రవార్తలు

కాకినాడ

కాకినాడ, జగన్నాథపురం, అన్నమ్మ చెరువు వద్ద అఖిలభారతీయ మహాజనసభ జరిగింది. శ్రీ చింతామణి ... గీతంతో శ్రీ ... అధ్యక్షులుగా సభ ప్రారంభోపన్యాసం చేశారు. అఖిలభారతీయులు ... సభలో మిక్కిలి వెనుకబడియున్నారు గనుక, ప్రభుత్వం ... అఖిలభారతీయ పిల్లలకు ... ఉచితంగా విద్య ... తీర్మానించారు.

పొందూరు

ఇక్కడి శ్రీ ... ప్రథమ వార్షికోత్సవం 3 వ తేదీన శ్రీ టి. నరసింహాచార్యుల అధ్యక్షతను వైభవంగా జరుపబడింది. వివిధ సేవలు, అంగహీనులు సుమారు 200 మందికి అన్నదానం చెయ్యబడింది. 70 మందికి వస్త్రదానం చెయ్యబడింది. సాయంకాలం మార్కెట్టులో బహిరంగసభ జరుపబడింది. ఈ సంవత్సరం పేదలకు ధాన్యదానాల కింద 900 రూపాయలు ...

నాయుడుపేట

నాయుడుపేట ... మాన్యన బజారు చౌకు వద్ద శ్రీ గింజి వెంకటరత్నంగారి అధ్యక్షతన సభ జరిగింది రామచంద్రారెడ్డి సభను ప్రారంభించారు. శ్రీ యిర్కా రామయ్యగారు సోషలిస్టుల ఆశయాలను గురించి ఉపన్యసించారు. శ్రీమతి యిర్కా రాజాదేవిగారు, శ్రీ సూరిశెట్టి కృష్ణయ్యగార్లు కూడా సభలో పాల్గొన్నారు.

తెనాలి

ఆంధ్రరాష్ట్ర ... తెనాలి ... 3 వ తేదీ సాయంత్రం ... శ్రీ ... అధ్యక్షతను ... పరీక్షా ... విషయమై ... వేశారు. ... తీర్మానించారు.

టెక్కలి

స్థానిక ... సమావేశం శ్రీ ... అధ్యక్షతను జరిగింది. ... ఎన్నుకోబడ్డారు.

అనకాపల్లి

అనకాపల్లి ... కాంగ్రెస్ ... శ్రీ గింజి ... అధ్యక్షతను ... శ్రీ సూరిశెట్టి అగ్గయ్యగారు ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు. కంట్రోల్స్‌వల్ల అవినీతి హెచ్చుపెరిగిపోవడం తప్ప ప్రజానీకానికి ఏటి ప్రయోజనం కలుగదని అధ్యక్షులు చెప్పారు. కంట్రోల్స్‌ను రద్దుచేసి, స్వేచ్ఛా జీవితానికి అవకాశ మివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

పొన్నూరులో అగ్నిప్రమాదం

ఒకరికి ప్రమాదస్థితి, 6 గేదెలు, 100 కోళ్ళు మరణం, 40 వేల రూపాయల నష్టం

(మన విలేఖరి)

పొన్నూరు, జనవరి 5—

గతరాత్రి సుమారు 10 గంటలకు పొన్నూరు 1 వ వార్డులో ప్రమాదవశాత్తు 22 యిండ్లు నిప్పంటుకుని పూర్తిగా నాశనమైనవి. ఈ సందర్భంలో 6 గేదెలు, 100 కోళ్లు చచ్చిపోయినవి. ఒక యెద్దు మాత్రం సగము కాలిన శరీరంతో పారిపోయింది. నూరు సంవత్సరాల వయస్సుగల తోట వీరమ్మ అనే ముసలి దేహం కొంత కాలిపోయి మిక్కిలి ప్రమాదస్థితిలో ఉన్నది.

స్థానిక పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్ మిస్టర్ జార్జి మంటలను ఆర్పుటలలో సహాయపడ్డారు. స్థానిక సబ్ మేజిస్ట్రేటు కాలిపోయిన యిండ్లను పరిశీలించారు.

అగ్నిమాపక యంత్రం గుంటూరునుంచి తోడ్పడింది. నేటి వుదయం వరకు మంటలు పూర్తిగా ఆర్పబడలేదు.

రొక్కం, ధాన్యం, వ్యవసాయ పరికరాలు ఇతర సామగ్రి మొత్తం 40 వేల రూపాయల విలువైనవి నష్టమైనవి అంచనా వెయ్యబడింది. ...

సర్వసిద్ధి తాలూకా రజక సేవా సంఘం

యలమంచిలి, జనవరి 3—

...

మద్రాసు యూనివర్సిటీ

సప్లిమెంటల్ ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షా ఫలితాలు

మద్రాసు, జనవరి 5—

గత అక్టోబర్‌లో జరిగిన సప్లిమెంటల్ ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టర్ నంబర్లు ఇవి: ఈ అభ్యర్థులు 1949-50 లోను, ఆపై సంవత్సరాలలోను మద్రాసు, ఆన్నామలై యూనివర్శిటీలలో చేరడానికి అర్హతకలిగి వుంటారు:

కర్నూలు

3524 31 46 51 80 86 90 91 99 to 3601
3608 10 12 15 30 38 45 54 55 62 63 76 80 82 84 90 95 96 98

బళ్లారి

3708 25
3733 43 49 52 53 68 70 71 81 83 84 89 90 94.
3807 11 13 19 21 31 34 41 44 45 49 54 58 65 71 75 80 84 86 87 88 92 96.
3900 05 06 30 32 35 46 50 52 54 55 56 61 62 66 69 71 to 74 76 78 80 82 87 91 94 95
4001 04 08 to 10 12 13 15 17 19 20 23 26 27 30 31 33 36 37 40 45 47 49 51 55 57 60 to 62 64

కడప

4068 90.
4107 09 12 20 27 35 47 63 65 67 82 94.
4202 07 15-A 39 41 43 44 50 52 to 54 61 63 to 66 73.

అనంతపురం

4290 94-A
4316 23 37 47 51 55 72 73 93 95
4406 27 32 39 40 43 52 55 58 64 73 to 76 78 79 83 85 88 89 93 98
4507 11 15 28 30 31-A 32 33 43 45-A 51 52 55.

చిత్తూరు

4560 68 71 73 74 78 82 86 95 96 98
4606 03 04 05 08 09 14 19 28 42 50 54 55 57 73 80 85 96.
4708 10 11 14 18 30 31 38 54 58 59 63 67 72 75 77 to 80 83 to 88 90 91 95
4801 03 11 14 16 18 20 22 23 24 29 to 31 33 to 35 40 42 to 45 49 50 54 to 57 63 73 75 80 84 85 87 88 91 93 94 95 96
4905 06 16 17 23 28

చెంగల్పట్టు

5512 14 25 26 38 46 50 53 55 59 74 77 80 94 98
5614 17 23 26 27 29 33 37 44 46 49 50 57 72 88 90

మద్రాసు

5703 08 16 22 26 30 35 37 38 51 52 53 59 65 66 79 83 87 91 99.
5801 02 04 06 18 28 30 33 35 44 51 65 70 71 79 82 84 85 94 to 96
5901 02 05 10 21 33 43 48 54 57 62 65 72 73 75 76 96
6003 09 13 17 33 35 36 40 44 46 50 53 59 63 65 75 76 84 85 88 90 94
6100 16 18 23 31 32 39 40 43 46 52 59 68 70 71 72 77 79 81 86 88 89 90
6211 14 19 22 23 25 27 29 36 39 43 54 57 71-74 76 78 to 80 82 88 96
6303 11 13 23 28 29 32 33 35 37 43 56 65 66 69 70 73 74 76 77 81 87 99
6401 04 08 12 15 16 19 21 27 32 37-A 38 39 56 58 59 63 65 66 67 71 74 75 79 80 84 85 87 90
6508 18 to 21 23 25 28 to 30 37 43 to 45 60 to 62 64 70 74 78 80 81 89 90 94 97
6600 04 05 07 11 15 20 23 24 30 34 37 41 43 55 57 60 63 65 to 67 69 76 89 91 95 96
6701 04 09 11 12 14 17 24 25 30 31 32 34 42 45 46 47 49 50 58 62 63 69 73 78 79 83 88 93 to 95
6800 01 03 06 08 12 15 16 18 21 22 33 38 39 40 41 44 47 52 to 55 61 66 72 75 77 79 82 84 87 to 89 96
6901 07 11 17 to 20 22 to 27 30 31 34 to 40 43 to 47 56 to 58 61 62 66 69 73 to 75 77 79 83 84 87 89 91 93 98
7002 03 05 to 12 17 to 19 21 to 25 29 39 52 56 63 65 69 80 84 86 89 91
7110 12 15 19 21 23 36 38 53 57 63 to 65 68 76 77 81 90 97
7202 15 to 30 35 37 43 57 58 61 62 65 67 75 76 78 85 86 88 89
7308 12 15 18 19 26 27 29 30 32 36 to 39 41 43 45 46 51 52 57 66

ఈ రోజు ప్రకటించినవి

BELLARY 15160
ANANTAPUR 15244
CHITTOOR 15280
CHINGLEPUT 15357
MADRAS: 15397 15400 17 46.



చెన్నపురి తేనాంపేటలో స్వదేశీ వస్తు ప్రదర్శనను దర్శిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప (నల్లటి దుస్తులు ధరించినవారు). ఆయనకు ఎడమవైపున వున్నవారు ఆయన సోదరుడు శ్రీ కె. యం. నంజప్ప

లండన్ బ్యాంకిలో సంస్థానం ఖాతా

పరిశీలన నిమిత్తం దఫ్తరీ లండన్ ప్రయాణం

(మన ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 5—

లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ బ్యాంకిలో హైదరాబాద్ సంస్థానం ఖాతా విషయమై దర్యాప్తు జరపడంకోసం గాంధీజీ హత్యాభియోగంలో ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ సి. కె. దఫ్తరీని ఇండియాప్రభుత్వం నియమించినట్లు తెలుస్తున్నది.

బొంబాయి హైకోర్టు అడ్వొకేట్-జనరల్ శ్రీ దఫ్తరీ వచ్చేనెల మొదటివారంలో కొన్ని రోజులపాటు సెలవుతీసుకుని లండన్‌కు వెళ్ళనున్నారు. దఫ్తరీ లండన్ వెళ్ళినప్పుడు వెస్ట్ మినిస్టర్ బ్యాంకిలోవున్న హైదరాబాద్ ఖాతాను గురించిన లావాదేవీలను పరిశీలించాలని ఇండియా ప్రభుత్వం కోరిందట. హైదరాబాద్ డబ్బును లండన్‌లోవున్న మాజీ నిజాం ఏజంట్ జనరల్ పాకిస్తాన్ ఏజంట్ జనరల్ పేరిట మార్చిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఈ బ్యాంకిలోగల హైదరాబాద్ సంస్థాన డబ్బు పరిరక్షణకై ... మొయిన్ నవాజ్ జంగ్, ఇండియా ప్రభుత్వానికి, హైదరాబాద్ ప్రభుత్వానికి తెలియపరచారు. ... హైకమిషనర్ వేరునుండి మార్చలేదు.

నిజాం స్వయంగా ఈ పుత్తరువును పంపివుండడని బ్యాంకి అధికారులు అనుమానించివుంటే, ఆ అనుమానాన్ని దఫ్తరీ స్వయంగా వెళ్ళినప్పుడు పోగొడుతారు. నిజాం నవాబు స్వతంత్రుడనీ, ఆయనపై ఏలాటి ఒత్తిడిలేదని తెలుపడానికి తగిన సాక్ష్యంతోనే దఫ్తరీ లండన్‌కు వెళుతున్నాడట.

ఇండియా ప్రభుత్వానికి మొయిన్ నవాజ్ మొర

హైదరాబాద్‌లో తిరిగి రావడానికి అనుమతి యివ్వవలసిందని

(మన ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 5—

మిత్రరాజ్యసమితికి వెళ్ళిన హైదరాబాద్ ప్రతినిధివర్గనాయకుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ ఇండియా ప్రభుత్వానికి, నిజాం నవాబుకు ... హైదరాబాద్ సంస్థానానికి రావడానికి తనకు అనుమతి నివ్వవలసిందిగా అర్థించాడు.

హైదరాబాద్‌కు పెట్రోల్ కేటాయింపు

హైదరాబాద్, జనవరి 5—

ఇండియా ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానానికి 1949 మార్చి వరకు 10,00 000 గాలనుల పెట్రోల్‌ను కేటాయించింది. గత ఎనిమిదిరోజులలో 18 పెట్రోల్‌టాంక్ వాగనులు ఇక్కడికి వచ్చాయి. దీనివల్ల పరిస్థితి కొంత శాంతించవచ్చునని తోస్తున్నది.

సంస్థానంలో దాదాపు 16,000 ... పున్నవి. ... 3,00,000 ...

...

తెలంగాణాలో కమ్యూనిస్టుల చర్యలు

నివేదించడానికి త్వరలో భారత ప్రధానివద్దకు రాయబారం

విజయవాడ, జనవరి 5—

మద్రాసు రాష్ట్రానికి చెందిన కృష్ణా, గుంటూరు జిల్లాల సరిహద్దులలోవున్న హైదరాబాద్ జిల్లాలలో కమ్యూనిస్టుల చర్యలు—ముఖ్యంగా సంస్థానంలో పోలీసు చర్యల తర్వాత—మరింత ఎక్కువయాయని, కమ్యూనిస్టులు కాంగ్రెస్ వారిపై హత్యలు, గృహదహనాలు, లూటీలు మున్నగు దుష్కృత్యాలు జరుపుతున్నారనీ, ఈ దుశ్చర్యలు స్థానిక కమ్యూనిస్టుల ప్రోత్సాహంవల్ల కృష్ణా, గుంటూరు జిల్లాలలోకూడా వ్యాపిస్తున్నవని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘం గత ఆదివారంనాడు శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది.

కమ్యూనిస్టులకు ఏమాత్రం ఇష్టంలేని కాంగ్రెస్ వారి ప్రాణ విత్త మానాలు సురక్షితంగా లేవనీ, ఈ కారణంగా పలువురు గ్రామాలనుంచి పట్టణాలకు వలస వస్తున్నారనీ, కమ్యూనిస్టుల దట్టవిరుద్ధ చర్యలను అణచివేయ ...

కమ్యూనిస్టుల దుష్కృత్యాల విషయమై మద్రాసు శాసనసభలో అడ్జర్నమెంట్ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిని కోరాలని కూడా జిల్లా కాంగ్రెస్ సంఘం తీర్మానించింది.

నిజాం, మద్రాసు అధికారులచే సమష్టిచర్య

మద్రాసు, జనవరి 6—

ఇక్కడికి వచ్చిన హైదరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. వి. పాతో మద్రాసు ప్రధానితో తెలంగాణారోగా, దానికి అనుకునివున్న మద్రాసు జిల్లాలలోను శాంతిభద్రతలకు సంబంధించిన విషయాలనుగురించి చర్చించాడని తెలుస్తున్నది.

ఈ ప్రాంతాలలో కొన్ని సంవత్సరాలుగా కమ్యూనిస్టులు చాలా ఉధృతంగా వున్నారు.

ఈ సంభాషణల ఫలితంగా హైదరాబాద్ అధికారులు, మద్రాసు అధికారులు సమష్టిగా ఈ ప్రాంతాలలోని కమ్యూనిస్టు ఉపద్రవాన్ని అణచివేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నారని తెలుస్తున్నది.

నిజాం గ్రామంలో కమ్యూనిస్టుల అరెస్టు

అంతక్‌పేట పట్వారీని హత్యచేశారనే అనుమానంతో

హైదరాబాద్, జనవరి 5—

గత డిశెంబర్ 28 వ తేదీన కొందరు కమ్యూనిస్టులు అంతక్‌పేట పట్వారీని హత్యచేసినట్లు ఇక్కడికి వార్తలు వచ్చాయి.

ఈ వార్త చేరగానే అక్కడున్న పేటలో ముకాం ...

ఐసిస్యా సంస్కృత సంఘం స్నాతకోత్సవం

...

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ కాలానికి కావలసిన ఏర్పాట్లు

జనవరి 8 తేదీనో, ఆ ప్రాంతంలోనో ఇండో-పాకిస్థాన్ మిలిటరీ సమావేశం జరపడానికి నిర్ణయం

న్యూ ఢిల్లీ, జనవరి 5—

కాశ్మీర్ కమిషన్ ఆగస్టు 13 వ తేదీనాడు చేసిన తీర్మానంలోని సూచనను అనుసరించి, కాశ్మీర్‌లో యుద్ధవిరమణ కొనసాగగల సమయంలో చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చించడానికి జనవరి ఎనిమిదవ తేదీనగాని, ఆ తరువాతగాని ఇండియా-పాకిస్థాన్ మిలిటరీ ప్రతినిధుల సమావేశం జమ్ములో జరుగుతుందని తెలుస్తున్నది.

ఇండియా పాకిస్థాన్ సర్వసైన్యాధిపతులు ఉన్నత మిలిటరీ అధికారులు ఇండియా సర్వసైన్యాధిపతిగా నియమితుడైన లెఫ్టినెంట్ జనరల్ ... ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఈ సమావేశం జరగడానికి ముందు మిత్ర రాజ్యసమితి భద్రతాసంఘ సమావేశమై కాశ్మీర్ ప్లెబిసైట్‌ను గురించి దాని కమిషన్ చేసిన సూచనలను ప్రకటిస్తుందని తెలుస్తున్నది. ఈ సూచనలను అంగీకరించినందువల్లనే కాశ్మీర్‌లో యుద్ధ విరమణకు ఇండియా పాకిస్థాన్‌లు నిర్ణయించుకొన్న విషయం పాఠకులకు విదితమే. ప్రస్తుతం ఢిల్లీలో వున్న కాశ్మీర్ కమిషన్ మిలిటరీ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ మౌరిస్ డెలవాయి నేడు ఇండియా సర్వసైన్యాధిపతి జనరల్ సర్ రాయ్ బుచర్, జనరల్ కరియప్ప, "ఛీఫ్ ఆఫ్ స్టాఫ్" మేజర్ జనరల్ కల్వంత్‌సింగ్‌లను కలుసుకున్నారు. సాయంకాలం ఇండియా రక్షణశాఖ మంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్‌ను కూడా కలుసుకున్నారు. జనరల్ డెలవాయి జనవరి ఏడవ తేదీన జమ్ముకు వెళతాడని అసోసియేటెడ్ విలేఖరి వ్రాస్తున్నారు.

కాశ్మీర్ కమిషన్ కార్యదర్శి రిచర్డ్ సైమన్స్ నేడు న్యూఢిల్లీ వచ్చాడు.

రాజ్యాంగ పరిషత్తు సభ్యులతో పండిట్ నెహ్రూ సమాలోచనలు

ప్రధాని పండిట్ నెహ్రూ నిన్న సాయంకాలం అలహాబాదునుంచి న్యూ ఢిల్లీ చేరగానే రాజ్యాంగ పరిషత్తు సభ్యులపార్టీ సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్‌లో యుద్ధవిరమణ నిర్ణయానికి ఏర్పడిన పరిస్థితులనుగురించి వివరించినట్లు తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నారు.

కాశ్మీర్ ప్లెబిసైట్ సాధకబాధకాలను గురించి కూడా పండిట్ నెహ్రూ వివరించాడని తెలుస్తున్నది.

జమ్ము-కాశ్మీర్ వాస్తవ్యులు కాని వారు కాశ్మీర్‌లో ప్రవేశించకుండా చేయడానికిగాను ప్రస్తుతం అమలులో వున్న పర్మిట్ల పద్ధతిని ఇండియా మరికొంతకాలం కొనసాగిస్తుందని లాబీ వర్గాల సంభాషణలనుబట్టి తెలుస్తున్నది.

ఇంక కాశ్మీర్‌లోని ఇండియా సైనికుల రప్పించడం, అక్కడ వారిసంఖ్యను తగ్గించడం మొదలగు సమస్యలను గురించి షేక్ అబ్దుల్లాతో సంప్రతించినమీదట ఇండియా ప్రభుత్వం నిర్ణయిస్తుందని కూడా తెలుస్తున్నది. కాశ్మీర్‌లో శాంతిరక్షణల బాధ్యతపూర్తిగా ఇండియా ప్రభుత్వానిదేనని, ఇతరుల ప్రసక్తిని ఎన్నటికీ సహించరని కూడా అనుకుంటున్నారు.

ఏడాదిలోగానే ప్లెబిసైట్

కాశ్మీర్ కమిషన్ సూచన?

కనీసం రెండు సంవత్సరాలు పట్టవచ్చునని ఢిల్లీవర్గాల ఊహలు

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 5—

జమ్ము-కాశ్మీర్‌లలో ప్లెబిసైట్ (అసలు తీసుకోవడం జరిగితే) తీసుకోవడానికి కనీసం ఒకటి రెండు సంవత్సరాలు పడుతుందని అభిజ్ఞవర్గాలవారు అంచనా వేస్తున్నారు. కాని ఒక్క ఏడాదిలోనే ప్లెబిసైట్ పూర్తికావాలని కాశ్మీర్ కమీషన్ సూచించిందని తెలుస్తున్నది. కాని వారు అనుకున్నట్లు జరగడానికి అవకాశాలులేవు.

దీనికి ఈ క్రింది కారణాలు పేర్కొనడం జరుగుతున్నది.

(1) జమ్ము-కాశ్మీర్‌లనుంచి పాకిస్థాన్ సైన్యాలను దుండగీండ్రను ఉపసంహరించడానికి, చాలా కాలం పట్టవచ్చు. (2) కాశ్మీర్ వాస్తవ్యులు ఎవరెవరో అన్న విషయం నిర్ధారణ చేయడానికి కొన్ని నెలలు పట్టవచ్చు. అనేకమంది కాశ్మీరీయులు ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోవడం, అనేకమంది ఇతర ప్రాంతాలవారు సంస్థానంలో ప్రవేశించడం జరిగింది. దుండగీండ్రతో చేరిన కాశ్మీరీయులు, సంస్థానంలో వుండదలచినప్పుడు, వారి పూర్వాపరాలు తెలుసుకోవలసిన అవసరం వుంది. శాంతిపరిస్థితులు ఏర్పడినతరువాతనే ఓటర్లపట్టికలు తయారు చేయడానికి పూనుకుంటారు. దానికికూడా చాలా కాలం పడుతుంది. ఈ విధంగా ప్లెబిసైట్‌కు సంబంధించిన అనేక కార్యక్రమాలను ముందుగా పూర్తి చేయవలసి వుంది.

కనుక ప్లెబిసైట్ నిర్ణయాలను ఆచరణలో పెట్టడంలోఉండే సాధక బాధకాలను బట్టి కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఇరుపక్షాలవారు మరొక నిర్ణయానికి రావలసిన అవసరం వున్నదని కొందరు భావిస్తున్నారు.

ఇండియా—పాకిస్థాన్ వివాద పరిష్కారాన్ని గురించి జరుగుతున్న సంభాషణలలో కాశ్మీర్‌లో నిగ్గిత్ వర్చిమ ప్రాంతాలు మొదలగు ప్రాంతాల విభజన తప్పని సూచనలు వినవస్తున్నవి. కాని, దీనికి సంబంధించిన ఇతమిద్ధమైన సూచనలనుగురించి ఇంత



ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు మైసూరు యూనివర్సిటీ తరపున "డాక్టర్ ఆఫ్ సైన్స్" గౌరవబిరుదు నిచ్చి, యూనివర్సిటీ ఛాన్సలర్ మైసూర్ మహారాజా అభినందిస్తున్న దృశ్యం

వరకు ఒక ప్రణాళికను తయారుచేయడంకాని, దీన్ని గురించి సంప్రతించడంకాని జరగలేదు. అంతేకాదు. కాశ్మీర్ ప్రజాభిప్రాయాన్ని ప్లెబిసైట్ లేక మరే విధంగా తెలుసుకోవలసిందీ, ఇంకా నిర్ణయంకాలేదనికూడా విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

"మనకే విజయం తథ్యం"

కాశ్మీర్ ప్లెబిసైట్ ఫలితాన్ని గురించి ప్రధాని షేక్ అబ్దుల్లా నిశ్చలవిశ్వాసం

జమ్ము, జనవరి 5—

"మనం న్యాయంకోసం సత్యమార్గంలో పోరాడి ఇప్పటికి జయంపొందినట్లుగానే ప్లెబిసైట్‌లోకూడా దిగ్విజయాన్ని చేకూర్చుకోగలము. ఇంక మీ వాక్కుమీదనే కాశ్మీర్ భవితవ్యం, దాని పురోభివృద్ధి ఆధారపడివున్నవి." అని కాశ్మీర్ ప్రధాని షేక్‌అబ్దుల్లా జమ్ముకు 16 మైళ్లదూరంలోవున్న పాష్నా అనే గ్రామంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యశిస్తూ చెప్పాడు.

"ఇంతవరకు మీరు సైన్యసహాయాన్ని పొందారు. కాని ఓటింగ్‌లో సైన్యాలసహాయం మీకు వుండదు. ప్లెబిసైట్‌లో మీరు తప్పు మార్గాన్ని అనుసరిస్తే మీ భవితవ్యాన్నే గాకుండా, మీ పిల్లల భవితవ్యాన్నికూడా భంగపరచినవారు అవుతారు." అనికూడా కాశ్మీర్ కేసరి హెచ్చరిక చేశాడు.

ఇండియాకు అనుకూలంగా జమ్ము-కాశ్మీర్ జాతీయ పక్షవారు ప్లెబిసైట్‌లో జయం పొందగలరనే తన విశ్వాసాన్ని తెలియజేస్తూ షేక్ అబ్దుల్లా ఇలా అన్నాడు.

"కాశ్మీర్‌లోని 40 లక్షలమందికి శ్రేయోదాయకమైన మార్గాలలో, సంస్థానంలోని హిందువులు, శిక్కులు, ముస్లింలు సౌఖ్యంగా జీవించడానికి వీలు కలిగించు పరిస్థితులను ఏర్పరచగల విధానాలను ప్లెబిసైట్ సందర్భంలో మనం నిర్ణయించుకోవాలి. మాతృభూమి భవితవ్యాన్నే గాకుండా, పురోభివృద్ధిని కూడా మీరు నిర్ణయించాలి."

జమ్ముకు 16 మైళ్ళ దూరంలోవున్న పాష్నా గ్రామాన్ని గత ఏడాది దుండగీండ్రు సర్వనాశనం చేశారు. అక్కడ ఇప్పుడు నూతనంగా గృహాల నిర్మాణం జరిగింది. అనేక వేలమంది శరణార్థులకు అక్కడ ఆసరా కలిగించబడింది.

దుండగీండ్ర బారినుంచి విముక్తి చెందిన జమ్ము రాష్ట్రంలో షేక్ అబ్దుల్లా నేటినుంచి పర్యటన ప్రారంభించారు. పాష్నాకు ప్రథమంగా షేక్ అబ్దుల్లా రావడంతో ప్రజలు అఖండ సన్మానం చేశారు.

పాకిస్థాన్‌నుంచి వస్తున్న ముస్లిం సోదరులను సరిహద్దులలోని హిందువులు ఆదరించి, వారి సముద్ధరణకు కావలసిన ఏర్పాట్లు చేయాలనికూడా విజ్ఞప్తి చేశారు.

షేక్ అబ్దుల్లా నాయకత్వంమీద తమ దృఢ విశ్వాసాన్ని తెలియజేస్తూ పాష్నా వాస్తవ్యులు ఒక సన్మానపత్రాన్ని సమర్పించారు.

కాశ్మీర్ పండితుల పక్షవారు యుద్ధ విరమణ పట్ల తమ ఆమోదాన్ని తెలియజేస్తూ పండిట్ నెహ్రూకు తమ అభినందనలు తెలియజేశారు.

"అప్రమత్తులుగా వుండండి"

కాశ్మీర్‌లో ఇండియా సైన్యాలకు హెచ్చరిక

"అప్రమత్తులుగా వుండండి. ఏ విషయాన్ని గురించి ఎవరితో నూ మాట్లాడవద్దు" అని కాశ్మీర్‌లోని ఇండియా సైన్యాలకు, "యుద్ధ విరమణ" ప్రకటన జరిగిన వెంటనే ఉత్తరువులు జారీ చేశారని యునైటెడ్‌ప్రెస్ ప్రత్యేక విలేఖరి శ్రీనగర్‌నుంచి వ్రాస్తున్నారు.

కాశ్మీర్ భవితవ్యాన్నిగురించి జరుగు సంప్రతింపులు, సమాలోచనలలో ఏవిధంగాను పాల్గొనరాదని, ఏ అభిప్రాయాన్ని తెలియచేయకూడదని, కాగా మధ్యవర్తులవలె పరిశీలిస్తూ వుండాలని కూడా సూచనలు పంపించారు. కనుక ఇండియా సైన్యాలు తమ మామూలు కర్తవ్యాన్ని నెరవేరుస్తూ వుండాలేగాని రాజకీయాల ప్రసక్తి ఎంతమాత్రం తగదని ఇండియా సైనిక కార్యాలయంవారిని హెచ్చరించడం జరిగింది.

కాశ్మీర్ పత్రికలహర్షం

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ నిర్ణయం, కాశ్మీరీయులకు విజయమని సంస్థానంలోని ప్రజలంతా భావిస్తూ, యుద్ధవిరమణకు తమ ఆమోదాన్ని తెలియచేశారు. "ప్లెబిసైట్ ద్వారా కాశ్మీర్ భవితవ్య నిర్ణయం జరగాలని మనం ప్రథమంనుంచీ చెబుతున్నాం. నేడు జరిగిన నిర్ణయం కాశ్మీర్ జాతీయమహాసభ విజయంగా పరిస్తూ "కిద్మత్" దినపత్రిక (శ్రీ నగర్) సంపాదకీయం వ్రాసింది. "14 నెలలపోరాటం మన ఆశయాల పటిష్ఠతను, మన ప్రజల సమైక్యతను, బుజువుచేసింది" అంటూ "మార్తాండ్" పత్రిక వ్రాసింది. "నేడు జరిగిన నిర్ణయం జనవరి 13 వ తేదీనే జరిగివుంటే ఎంతోమంది అమాయక ప్రజలు రక్షింపబడేవారు కదా" అని "నవయుగ" పత్రిక వ్రాసింది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్‌కు నిబంధనలు: మిత్రరాజ్యసమితి కమిషన్ తీర్మానం

లేక్‌సక్సెస్, జనవరి 5—

కాశ్మీర్ ప్లెబిసైట్ షరతులను పేర్కొంటూ నేటి సాయంకాలం ఇక్కడ ప్రయివేటుగా సమావేశమైన మిత్రరాజ్యసమితి శాఖాకు కాశ్మీర్ కమిషన్ ఒక తీర్మానాన్ని చేసిందని తెలుస్తున్నది. ఈ తీర్మానానికి సంబంధించిన వివరాలు శుక్రవారంనాడు ప్రకటింపబడతవనికూడా తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యపై జరిగిన ఒడంబడికను గురించి భద్రతాసంఘానికి అందజేయవలసిన తమ రిపోర్టునుకూడా వీరు పూర్తిచేస్తున్నారు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు తీర్మానించుకొన్న ఇండియా పాకిస్థాన్‌లను ప్రశంసిస్తూ వీరు చేసిన తీర్మానంపై నేటి సాయంకాలం జరిగిన సమావేశంలో ఎక్కువసేపు చర్చ జరిగిందని వార్తలు వచ్చినవి.

ఈ సమావేశానంతరం, కమీషన్‌వారు ఈ క్రింది ప్రకటన చేశారు.

"జమ్ము-కాశ్మీర్‌లలోని ప్రస్తుత పరిస్థితులను గురించి కమిషన్‌వారు పర్యాలోకనచేశారు. ఇంకా కొద్దికాలం ఇక్కడనే తమ ఆలోచనలను కొనసాగిస్తారు.

నేటి సమావేశానికి డాక్టర్ జోసఫ్ కోర్‌బెల్ (చెకోస్లొవేకియా) అధ్యక్షతవహించాడు. డాక్టర్ కార్లోస్ (ఆర్జెంటినా) మిస్టర్ ఎమ్. హెచ్. గ్రాఫీ (బెల్జియం) డాక్టర్ ఆల్ఫ్రెడ్ లజానో (కొలంబియా) మిస్టర్ జె. హడిల్ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియా-పాకిస్థాన్‌లకు జోహార్లు

అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ లోవెట్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 5—

అమెరికా విదేశాంగమంత్రిగా ప్రస్తుతం వ్యవహరిస్తున్న మిస్టర్ రాబర్టు లోవెట్ ఇండియా పాకిస్థాన్ ప్రధాన మంత్రులకు నేడొక సందేశం పంపిస్తూ కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడానికి వారు తీసుకున్న చర్యలపట్ల తన హర్షాన్ని తెలియజేశారు.

జమ్ము-కాశ్మీర్‌లలో ప్లెబిసైట్ తీసుకోవాలని నిర్ణయించుకోవడం వివాద పరిష్కారానికి "సబబైన పద్ధతి" అని అంటూ, కాశ్మీర్ కమిషన్ విజ్ఞప్తి ప్రకారం వెంటనే యుద్ధవిరమణకు పూనుకోవడాన్ని హర్షిస్తూ మిస్టర్ లోవెట్ ఈ లేఖ వ్రాశారు.

ఇండియా పాకిస్థాన్‌లకు పంపించిన, ఒకే విధమైన మాటలతో కూడిన ఆ లేఖలో మిస్టర్ రాబర్టు లోవెట్ ఇలా అన్నాడు:—

"1948 ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానంలో సూచించిన తీర్మానంప్రకారం కాశ్మీర్‌లో యుద్ధ విరమణకు, శాంతి ఒడంబడిక ఏర్పాటుకును, 1948 డిసెంబరు 11 వ తేదీన ఆ కమిషన్‌వారుచేసిన ప్లెబిసైట్ సూచనకు మీ ప్రభుత్వాలు ఆమోదించినవని తెలుసుకొని చాలా సంతోషించాను."

"కాశ్మీర్ వివాదం సక్రమంగాను, సమగ్రంగాను పరిష్కారం కావడానికి చక్కని మార్గం ఏర్పడిందని నమ్మబడుతున్నది. కమీషన్‌వారు అధికారరీత్యా కోరకముందే యుద్ధ విరమణకు ఇండియా పాకిస్థాన్‌లు సిద్ధమైనందుకు అందరితో పాటు నేను కూడా నా సంతోషాన్ని తెలియజేస్తున్నాను."

"ఇండియా - పాకిస్థాన్ వివాదాలు సామరస్యపూర్వకంగా పరిష్కారం కాగల అవకాశాలు వుండడమే కాకుండా, మీదేశాల ఆర్థిక, సాంఘిక పునర్నిర్మాణానికి పూనుకోవడానికి వీలుకలగడమే కాకుండా, అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడాన్నిగురించి మీ దేశాలపై నిర్ణయంవలన ప్రపంచానికి మార్గదర్శకం కాగలిగినదని నేను అభిప్రాయపడుతున్నాను." (ఎ. పి. ఐ.)

న్యూయార్కులో ఇండియా ప్రభుత్వ భవనం

న్యూ ఢిల్లీ, జనవరి 5—

మిత్రరాజ్య సమితిలో ఇండియా ప్రతినిధివర్గం వుండడానికి, న్యూయార్కులో ఇండియా కాన్సల్ జనరల్ కార్యాలయం పెట్టడానికి, ప్రస్తుతంలో వాషింగ్టన్‌నుంచి పనిచేస్తున్న ఇండియా ప్రభుత్వం ప్రచారశాఖ కార్యాలయాన్ని నెలకొల్పడంకోసం, న్యూ యార్కులో ఇండియా ప్రభుత్వం 40 గదులు వున్న ఒక భవనాన్ని కొన్నది.

సభలు, సమావేశాలు, ఉపన్యాసాలు, సినిమా ప్రదర్శనాలు, వైజ్ఞానిక సభలు జరపడం కోసం ఈ భవనంలో ఒక పెద్దగది ప్రత్యేకించబడింది మరొక పెద్దగదిలో, ప్రజల ఉపయోగంకోసం ఒక గ్రంథాలయాన్ని పెడతారట.

నిజాం కార్మికుల సమ్మె నోటీసు

21 రోజులలోగా తమ వాంఛలు చెల్లించాలని హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 5—

హైదరాబాద్ సంస్థాన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హరిశ్చంద్ర హెడా అధ్యక్షతను నేటి సాయంకాలం జరిగిన 5000 మంది కార్మికుల సభలో సమ్మె ప్రారంభించడానికి 21 రోజులు గడువిస్తూ వివిధ సంస్థల యజమానులకు నోటీసు ఇవ్వడానికి నిశ్చయించబడ్డది.

స్త్రీ కార్మికులకు నెలకు 35 రూపాయలు, పురుషులకు 45 రూపాయలు కనీసపు జీతమూ, 30 రూపాయలు కరువు బత్తెమూ ఇవ్వాలని తీర్మానించారు.

వాణిజ్య కార్మిక మంత్రుల కార్యాలయాల ఎద్ద ప్రదర్శనాలు జరపడానికికూడా నిశ్చయించారు.

త్వరలో శ్రీ కె. యం. మున్షీ, రఫీ అహమ్మద్ కిద్వాయ్‌ల రాక

హైదరాబాద్, జనవరి 5—

హైదరాబాద్‌లో మాజీ ఇండియా ఏజంట్ జనరల్ శ్రీ కె. ఎం. మున్షీ ఇండియా ప్రభుత్వం రహదారి శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయి ఈనెల 22 వ తేదీన హైదరాబాద్ మీదుగా విజయవాడకు వెళ్లతారని తెలుస్తున్నది.

శ్రీ మున్షీ ఏజంట్ జనరల్‌గా వున్నప్పుడు చేసిన సేవ దృష్ట్యా ఆయనకు సన్మానం జరుపడానికి ఇక్కడ ఏర్పాట్లు జరుగుతున్నవి. స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ స్వామీ రామానందతీర్థ ఇటీవల బొంబాయికి వెళ్ళినప్పుడు శ్రీ మున్షీని ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

మిస్ మురల్ లీస్టర్

కాన్పూర్, జనవరి 4—

మహాత్మాగాంధి శిష్యురాలు మిస్ మురల్ లీస్టర్ లక్నోనుంచి ఇక్కడికివచ్చి విమానంలో బొంబాయికి బయలుదేరింది.

అమెరికా సైనిక రహదారి విమానం ఒకటి సిరానెవడా కొండగుట్టల దగ్గర గతరాత్రి నేల కూలడంవల్ల కనీసం ఏడుమంది మరణించారని హాలిఫాక్స్ వార్త.

మార్కెట్ స్థితి

వస్తువు రేటు

మద్రాసు, జనవరి 6—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	74 10.0
పొల్లా బంగారం	114 0.0
మూనా బంగారం	112 4.0
వెండి వందతులాలు	123 0.0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(531 వీసెలు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	145. 0.0	146. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		318. 0.0

కొబ్బరినూనె

(39 వీసెలు) గలడబ్బి 1 కి	34.4.0	34. 8.0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	90.0.0	94. 0.0

ఆముదం

(500 వీసెలు) జారుడు	355. 0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, జనవరి 5—

నేటి ఓపెనింగు	32.18
నేటి క్లోజింగు	32.22

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ అష్టమి శుక్రవారం జనవరి 7-వ తేదీ

అష్టమి తెల్లవారి 6-13 గంటలవరకు

రేవతి నక్షత్రం తెల్లవారి 6-26 గంటలవరకు

వర్జ్యం: సా॥ 5-0 నుంచి 6-48 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, జనవరి 8]

విజయవాడ

357.1 మీటర్లలో: ఉదయం 7-0 సుప్రభాతం, (రికార్డులు) 7-10 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి కె. పార్వతీబాయి, 7-30 గాత్రపాట: పి. రమణకుమారి, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాట: పి. రమణకుమారి, 8-30 గంటలకు ముగింపు.

సాయంత్రం 5-30 బొమ్మరిల్లు, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి: కె. పార్వతీబాయి; 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7-15 తెలుగులో వార్తలు, 7-30 ఉభయకుశలోపరి: శ్రోతల లేఖలకు సమాధానం, 7-45 గాత్రపాట: ఎం. ఎం. దండపాణి దేశికర్ (మద్రాసు నుంచి రిలే), 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 9-15 ఆంధ్ర దేశంలో జానపద గీతాలు, 9-30 ఛాయావాణి (రికార్డులు); 9-40 మద్రాసు రేడియో ఆర్కెస్ట్రా, టి. టి. సరస్వతి పాటలతో (మద్రాసునుంచి రిలే), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు స్వాగతం; 7-10 గ్రామఫోన్ (రికార్డులు); 7-30 (గాత్రపాట): ఆర్. లలిత లక్ష్మీరతన్, 8-15 సినిమా రికార్డులు; 8-30 బాలానందం, మధ్యాహ్నం 1-0 గంటకు మహిళామండలి కార్యక్రమం, 1-40 సినిమా రికార్డులు; 2-5 వేణుగానం, (నియమ విద్వాంసుల); సాయంత్రం 5-30 వీణ: ఎస్. రామనాథన్; 6-20 (గాత్రపాట): మోసూరు, ఎం. కృష్ణమూర్తి, 7-0 గంటలకు (గాత్రపాట): మేనక, సుశీల; 7-15 (రికార్డులు); 7-45 (గాత్రపాట): ఎం. ఎం. దండపాణి దేశికర్, 9-40 రేడియో ఆర్కెస్ట్రా, టి. టి. సరస్వతి, పాటలతో.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 గ్రామఫోన్ రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 (తెలుగులో) వార్తలు, 7-30 భారతీయ సాహిత్యము (1) ఆధునిక హిందు సాహిత్యము తెలుగులో (ప్రసంగం); 9-30 గ్రామఫోన్ రికార్డులు; 10-0 గంటలకు కర్నాటక సంగీతం (రికార్డులు).

వయోజన విద్యాకేంద్రాలు

ఆకేపాడులో

ఆకేపాడు, జనవరి 3—

గ్రామ వయోజన విద్యాకేంద్రము శ్రీ ఎస్. నారయ్యగారిచే స్థాపింపబడింది. శ్రీ ఎ. నరసింహారెడ్డిగారి ఆధిపత్యాన తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ డి. లక్ష్మీపతిగారు ప్రారంభోత్సవంజరిపారు. వయోజనవిద్యాప్రచార ఆవశ్యకమును గురించి శ్రీ డి. లక్ష్మీపతిగారు ఆకేపాడు బోర్డు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎస్. నారయ్యగారు విద్యసించిరి. వయోజన విద్యాప్రచార గీతములను శ్రీ ఎస్. నారయ్యగారు పాడారు. తదనంతరము శ్రీ వి. వెంకటరెడ్డిగారు, శ్రీ యం. సుబ్బరామిరెడ్డిగారు శ్రీ కె రామయ్యగార్లచే వయోజనవిద్యను గురించి "బుర్రకథ" చెప్పబడింది. కూచివారిపల్లె దళమువారిచే గాంధిగారి బుర్రకథ చెప్పబడింది.

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జిల్లా కాంగ్రెసు ఆఫీసులో 10 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

గుడివాడ పట్టణ సోషలిస్టుపార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుల సమావేశం జనవరి 9 వ తేదీ రాత్రి 8 గంటలకు జరుగుతుందని శ్రీ గుత్తా రామారావు (కన్వీనర్) గారు వ్రాస్తున్నారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE" Mount Road, Madras.

Andhra Prabha. Madras THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M 3938

సంపుటి 12 సంచిక 7
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
8-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

86664

దాస్యచిహ్నాలు: సర్దార్ పటేల్ నిషేధాజ్ఞలు

న్యూఢిల్లీ, జనవరి 7—

అధికారపత్రాలలో భారతీయ ఉద్యోగులు తమ విధులను ఉపయోగింపరాదన్ని నిషేధిస్తూ ఇండియా ప్రభుత్వశాఖలన్నింటికి హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్ ఉత్తరువు పంపినట్లు తెలుస్తున్నది. విధులను వదులుకోవాలని ఉద్యోగులను ఈ ఉత్తరువు హెచ్చరించడంలేదుగాని అధికారపత్రాలలో వాటిని పేర్కొనడాన్ని మాత్రమే నిషేధిస్తున్నది.

(యు. పి. ఐ.)

కిసాన్ కేంద్ర సంస్థ

నిర్మాణానికి సోషలిస్టుపార్టీ నిర్ణయం

పాట్నా, జనవరి 5—

రైతుల హక్కుల రక్షణకోసం కేంద్ర సంస్థను నెలకొల్పడానికి సోషలిస్టుపార్టీ ఆలోచిస్తున్నది.

ఈ విషయం ఫిబ్రవరిలో జరిగే సోషలిస్టుపార్టీ మహాసభ సందర్భంలో చర్చించబడుతుంది. ఈ సభకు యావద్భారతమునుంచి 300 మంది రైతు ప్రతినిధులు ఆహ్వానించబడుతారు.

న్యాయపద్ధతులపై ప్లెబిసైట్ నిర్వహణకు కాశ్మీర్ కమిషన్ పథకం

జనవాక్య నిర్ధారణకు అంతర్జాతీయ ఖ్యాతిగల నిష్పాక్షిక ప్రముఖుని నియామకం

సంస్థానంలో శాంతి ఏర్పడగానే భారతసేనల ఉపసంహరణ

స్వస్థానాలను విడిచినవారిని రప్పించడానికి, అక్రమంగా వచ్చినవారిని పంపించడానికి ఏర్పాట్లు

ప్రణాళికకు ఇండియా, పాకిస్థాన్‌ల సమ్మతి

న్యూఢిల్లీ, జనవరి 6—

కాశ్మీర్‌లో నిష్పాక్షికంగా, న్యాయయుతంగా, స్వేచ్ఛాపూర్వకంగా ప్లెబిసైట్ జరగడానికి కాశ్మీర్ కమిషన్ తయారుచేయగా, ఇండియా, పాకిస్థాన్‌లచే ఆమోదింపబడిన ప్రణాళికలో ప్రధానాంశం అంతర్జాతీయ ఖ్యాతిగలిగి, అందరి విశ్వాసాన్ని చూరగొనగల వ్యక్తిని ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా నియమించడం.

1948 ఆగస్టు 13వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసినతీర్మానంలో మొదటి రెండుభాగాలు అమలుజరపబడినప్పుడు [illegible] యుద్ధవిరమణ జరిగి, సంస్థానంలో శాంతి నెలకొన్నదని కమిషన్‌కు [illegible], సంస్థానం [illegible] స్వేచ్ఛగా ప్లెబిసైట్ [illegible] కాశ్మీర్ [illegible] ప్రభుత్వంతో [illegible] కమిషన్ అంతిమంగా నిర్ణయిస్తుంది.

[illegible] కాశ్మీర్‌నుంచి వలసపోయిన [illegible] తిరిగి సంస్థానానికి రప్పించడానికి [illegible] ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు [illegible] రెండు సంఘాలను నియమించడానికి కమిషన్ తీర్మానంలో నిర్ణయించబడింది.

ప్లెబిసైట్‌ను గురించిన తదితర వివరాలను [illegible] 1948 ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానం [illegible] భాగం ప్రకారం ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండింటితోను కమిషన్ సంప్రతించు తూ వుంది.

కమిషన్ ప్రతిపాదన వివరాలు నేడు లేక్ సక్సెస్‌లో ప్రకటించబడినవి. నేడే ఢిల్లీ, కరాచీ లలో కూడా ఈ వివరాలు ప్రకటించబడినవి 1948 ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానానికి అనుబంధమే ఈ ప్రతిపాదనలు.

ప్రకటన పాఠం

కాశ్మీర్ కమిషన్ ప్రకటన పాఠం కింద వివరించబడింది. జనవరి 5 వ తేదీన లేక్‌సక్సెస్‌లో సమావేశమైన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానం కూడా ఈ ప్రకటనలో ఉదాహరించబడింది ప్రకటన పాఠమిది.—

"జమ్ము, కాశ్మీర్ సంస్థానం భావి ప్రతిపత్తిని నిర్ణయించే నిమిత్తమై సంస్థానంలో ప్లెబిసైట్ తీసుకోడంలో కమిషన్ సూచించిన ప్రతిపాదనలు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు ఆమోదించినట్లు కమిషన్‌కు తెలియజేయబడింది.

యుద్ధ విరమణను, యుద్ధ విరమణ ఒడంబడికకు అవకాశాన్ని సూచిస్తూ 1948 ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానానికి ఈ ప్రతిపాదనలు అనుబంధములే. కమిషన్ తాజా సూచనలను ఇండో-పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూ ఆమోదించడంచేత, 1949 జనవరి ఒకటవ తేదీ రాత్రి 11-59 గంటలనుంచి యుద్ధవిరమణ అమలులోనికి వచ్చినట్టు ఉభయ ప్రభుత్వాలు ప్రకటించినవి.

"కాశ్మీర్ సమస్య విషయమై స్నేహపూర్వకంగా, శాంతియుతంగా ఒక ఒడంబడికకు రావడానికి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు చేసిన కృషి ప్రశంసనీయమైనది అనుకున్న ప్రకారం [illegible] తప్పకుండా ఉభయ ప్రభుత్వాలు యుద్ధవిరమణను ప్రకటించడం ప్రత్యేకంగా హర్షించ తగినట్టిది.

జనవరి 5-వ తేదీన లేక్‌సక్సెస్ సమావేశమై కాశ్మీర్ కమిషన్ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం పాఠమిది —

"1948 ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానానికి అనుబంధంగా కింద సూచింపబడిన ప్రతిపాదనలను ఆమోదిస్తున్నట్టు 1948 డిశెంబరు 23 వ తేదీన ఇండియా ప్రభుత్వమూ, 1948 డిశెంబరు 25 వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వమూ కాశ్మీర్ కమిషన్‌కు తెలియజేసినవి. ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానానికి అనుబంధంగా భావింపబడిన ప్రతిపాదనలివి —

(1) జమ్ము, కాశ్మీర్ సంస్థానం ఇండియా, పాకిస్థాన్‌లలో దేనిలో చేరాలన్న విషయాన్ని ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా, నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా జరుగగల ప్లెబిసైట్ ద్వారా నిర్ణయించడం.

(2) 1948 ఆగస్టు 13 వ తేదీనాటి కమిషన్ తీర్మానంలోని మొదటి రెండు భాగాలు అమలు జరపబడినట్లు, తీర్మానంలో యుద్ధ విరమణకు సంబంధించిన అంశాలన్నీ అమలుజరపబడినట్లు కమిషన్‌కు విశ్వాసం చేకూరినప్పుడు, ప్లెబిసైట్‌కు సన్నాహాలన్నీ పూర్తికావించబడినప్పుడు ప్లెబిసైట్ తీసుకోబడుతుంది.

(3) [illegible] నామినేట్ చేయగలరు. అంతర్జాతీయంగా విఖ్యాతుడై, అందరి విశ్వాసాన్ని పొందగలిగినవారినే ప్లెబిసైట్ నిర్వహణాధికారి పదవికి సూచించడం జరుగుతుంది. మిత్రరాజ్య సమితి కార్యదర్శి సూచించినవారిని జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వం ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా నియమిస్తుంది.

(బి) నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా ప్లెబిసైట్ జరగడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి తగు అధికారం ఈ ప్లెబిసైట్ నిర్వహణాధికారికి జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వం ఇస్తుంది.

(సి) తన కవసరమని తోచిన పరిశీలకులను గాని, సహాయోద్యోగులనుగాని, తదితర ఉద్యోగులనుగాని నియమించుకోడానికి ప్లెబిసైట్ నిర్వహణాధికారికి అధికారం వుంటుంది.

(4) (ఎ) 1948 ఆగస్టు 13 వ తేదీనాటి కమిషన్ తీర్మానంలోని మొదటి రెండు భాగాలు అమలు జరిగి, సంస్థానంలో శాంతి నెలకొన్నదని కమిషన్‌కు సంతృప్తి కలిగిన పిమ్మట కమిషన్, ప్లెబిసైట్ నిర్వహణాధికారి కలిసి ఇండియా ప్రభుత్వంతో సంప్రతించి స్వేచ్ఛగా ప్లెబిసైట్ జరగడానికి, శాంతి, భద్రతలను రక్షించడానికి అవసరమైన ఇండియా, కాశ్మీర్ సైనికదళాల సంఖ్యను నిర్ణయిస్తుంది.

(బి) ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలోని రెండవభాగంలో ఎ (2) సూత్రంలో పేర్కొనబడిన ప్రాంతంలోని సాయుధదళాల భవిష్యత్తు సంగతి స్థానిక అధికారులతో కమిషన్, ప్లెబిసైట్ నిర్వహణాధికారి కలిసి నిర్ణయిస్తారు.

(5) సంస్థానంలోని సివిల్, మిలిటరీ అధికారులు, ప్రధానరాజకీయ మూలాలు ప్లెబిసైట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో ప్లెబిసైట్ నిర్వహణాధికారితో సహకరించాలని [illegible] జేస్తున్నారు.

(6) (ఎ) కల్లోలం మూలంగా సంస్థానాన్ని వీడిపోయిన సంస్థానవాసులందరిని స్వస్థలాలకు చేరవలసిందిగా ఆహ్వానిస్తాము. సంస్థానపౌరులుగా తమహక్కులు వినియోగించుకోడానికి వారికి పూర్తిగా అధికారం వుంటుంది. సంస్థానాన్ని వీడిపోయిన సంస్థానవాసులందరూ తిరిగి స్వస్థలాలకు చేరికగా చేరడానికిగాను ఇండియాప్రభుత్వం సూచించినవారితో ఒకసంఘం, పాకిస్థాన్ ప్రభుత్వం సూచించిన వారితో మరొక సంఘం నియమించబడుతుంది. ప్లెబిసైట్ నిర్వహణాధికారి అజమాయిషీక్రింద ఈ సంఘాలు రెండూ కృషిచేస్తూ వుండగలవు. ఈ యత్నాన్ని అమలుజరపడంలో ప్లెబిసైట్ నిర్వహణాధికారితో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు, కాశ్మీర్ సంస్థానం వారి అధికారులు పూర్తిగా సహకరించగలరని ఆశిస్తున్నాము.

అన్యప్రాంతీయుల నిర్గమనం

(బి) కాశ్మీర్ సంస్థానవాసులు కానివారందరూ, అంటే 1947 ఆగస్టు 15 వ తేదీనాటి, ఆ తరువాతగాని చట్టసమ్మతమైన కారణంలేకుండా సంస్థానంలో ప్రవేశించినవారందరూ సంస్థానంనుంచి వెళ్ళిపోవాలి.

(7) [illegible] ప్లెబిసైట్ [illegible] జమ్ము, కాశ్మీర్ సంస్థానాధికారులు [illegible] కమిషన్ [illegible] —

(మిగతా 4 వ పేజీలో)

హాలెండ్‌తో ఇండియా తెగతెంపులు?

లండన్, జనవరి 6—

డచ్ ప్రభుత్వంతో రాజకీయ సంబంధ బాంధవ్యాలను తెంచుకొనడం సాధ్యపడగలదేమోనని ఇండియా ప్రభుత్వం యోచిస్తున్నదని హైకమిషనర్ వి. కే. కృష్ణమీనన్ నేడు విదేశాంగమంత్రి బెవిన్‌తో చెప్పినట్లు ఇక్కడ ప్రబలంగా వదంతి బయలుదేరింది.

వాషింగ్టన్‌లోని ఇండియన్ రాయబారికూడా ఇదే విధంగా అమెరికన్ ప్రభుత్వానికి తెలియచేసినట్లు కొన్ని సమాచారాలు తెల్పుతున్నాయి.

ఏమైనా, డచ్ ప్రభుత్వంతో ఇండియా తన రాజకీయ సంబంధ బాంధవ్యాల్ని తెంచుకోడానికి బ్రిటన్, అమెరికాలు సమ్మతించవనీ, పైగా, ఇండొనీసియన్ సమస్యపై లేక్‌సక్సెస్‌లో భద్రతాసంఘం ఎట్టి చర్యలు తీసుకోగలదో అంతవరకు వేచివుండవలసిందని ఇండియాకు సలహా యివ్వగలవనీ విశ్వసించబడుతున్నది

న్యూఢిల్లీలో ఇండొనీసియన్ సమస్యపై జరగగల సమావేశంలో, ఆసియా రాజ్యాలన్నీ సంయుక్తంగా ఇండొనీసియాతో తమ సంబంధ బాంధవ్యాలను తెంచుకోవాలని ఇండియా సూచించగలదని ఇక్కడి ఇండియన్ వర్గాలవారు ఆశిస్తున్నారు.

ఇండొనీసియాకు స్వపరిపాలనాధికారం

ఇవ్వవలసిందని అమెరికన్ విదేశాంగమంత్రి హితవు

వాషింగ్టన్, జనవరి 6—

అమెరికా తాత్కాలిక విదేశాంగమంత్రి రాబర్ట్ లోవెట్ నేడు ఇలా అన్నాడు.

స్వపరిపాలనాధికారాన్ని కోరుతున్న ఇండొనీసియన్ ప్రజల కోరికలను నెరవేర్చగలమంటున్న డచ్‌వారు తమ అభిప్రాయాన్ని ప్రస్తుతావకాశంలో ఆచరణలోకి తేవలసిందని ఆశిస్తున్నాను"

"ప్రజాస్వామిక అన్ని పార్టీలకు పద్ధతులద్వారా ప్రాతినిధ్యం వుండగల ఇండొనీసియన్ ప్రభుత్వాన్ని డచ్‌వారు ఏర్పాటు చెయ్యగలరనికూడా ఆశిస్తున్నాను"

యూనియన్ పార్లమెంటు బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 1 వ తేదీని ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 6—

యూనియన్ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 1 వ తేదీని ప్రారంభం కానున్నవి ఈ సమావేశాలలో సభవారు మానిఖ బిల్లులు, బ్యాంకింగ్ కంపెనీల బిల్లులను గురించి ముఖ్యంగా సమాలోచించనున్నారని తెలుస్తున్నది.

పార్లమెంటులో స్పీకర్ కుర్చీమీద బ్రిటిష పరిపాలన నాటి చిహ్నాలుగా చక్రవర్తి కిరీటం, రాజదండం మొదలైన చిత్రాలు ఇదివరకు వుండేవి. ఈసారి పార్లమెంటు సమావేశమునాటికి ఆ చిహ్నాలు తొలగించబడుతాయి. వాటి స్థానంలో అశోకచక్రంవున్న జాతీయ ప్రభుత్వ చిహ్నం చిత్రించబడుతుంది. స్పీకర్ ఉత్తరువుల ప్రకారం ఈ మార్పు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రపంచం కళ్లలో కారం కొట్టడానికి డచ్‌వారి యెత్తు

ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించి, "స్వేచ్ఛాయుత ఎన్నిక"లకు అవకాశమివ్వగలమని వాగ్దానం

లండన్, జనవరి 6—

నెదర్‌లెండ్స్ ప్రభుత్వంపై ప్రపంచం చేసిన విమర్శ నిరాధారమైన దనిపించడానికి ఆతురపడుతున్న జూలియానా రాణి కొలదివారాలలో ఇండొనీసియన్ ఫెడరల్ ప్రభుత్వం స్థాపించబడగలదని ఆశిస్తున్నాననీ, అటుపిమ్మట సాధ్యమైనంత త్వరలో "స్వేచ్ఛాపూర్వకమైన ఎన్నికలు" జరగగలవనీ నేడొక ప్రకటన చేసింది.

అయితే, రిపబ్లికన్ నాయకులు ఈ

[మిగతా 3 వ పేజీలో]

ఇండొనీసియా సమస్యపై ఇండియా ప్రధాన మంత్రితో డచ్ రాయబారి చర్చ

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 6 —

ఇండియాలోని డచ్ రాయబారి అర్నాల్డ్ థియొడూర్ లాంపింగ్ పండిట్ నెహ్రూను కలుసుకున్నాడు

వీరిరువురి సమావేశానికి కొంత ప్రాధాన్యం ఆపాదించబడుతున్నది

ఇండొనీసియన్ పరిస్థితులనుగురించి, ఆసియా రాజ్యాల సమావేశాన్ని నెహ్రూ జరపనుండడం గురించి డచ్ రాయబారి నెహ్రూతో సంభాషించి వుంటాడని భావించబడుతున్నది

నెహ్రూ, లాంపింగ్‌ల సంభాషణల ప్రకృతి గురించి అధికారవర్గాలవారు ఏసంగతి చెప్పడం లేదు.

కాని, డచ్ రాయబారి తనంతట తానే నెహ్రూను కలుసుకున్నట్టు తెలుస్తున్నది. అయితే, డచ్ ప్రభుత్వం తరపున అతడు నెహ్రూకు ఎట్టి పత్రాన్ని అందజెయ్యలేదని కూడా తెలుస్తున్నది

ఒకరు వ్యాఖ్యానించినట్టుగా, ఇండియా ప్రధానిని కలుసుకోడానికి ఏ రాయబారికైనా గల అధికారాన్ని మాత్రమే డచ్ రాయబారి వినియోగించుకొనడంమినహా ఈ సమావేశంవల్ల జరిగిన ఫలితమేదీ కానరాదు.

డచ్ ప్రభుత్వంతోపాటు అగ్రరాజ్యాలకు కూడా—ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలకు—ఢిల్లీ సమావేశం జరగడం ఇష్టంలేదు

భద్రతాసంఘం తీసుకొనే చర్యకు భిన్నంగా ఇండియాగాని,ఏ యితర ఆసియారాజ్యంగాని ఇండొనీసియా సమస్య సంపర్కంగా చర్య తీసుకొనడం వీటికి సమ్మతంకాదు.

అందుచేతనే, అగ్రరాజ్యాలు ఇండియా జరపదలచిన సమావేశంపట్ల యిష్టాన్ని వెలిబుచ్చలేదు

అయితే, అంతమాత్రంచేత ఇండియాగాని ఆసియాలోని యితరరాజ్యాలుగాని కలోనియల్, ఇంపీరియలిజానికి స్వస్తిచెప్పడానికై ప్రాంతీయంగా విధినిషేధాలు ప్రయోగించకమానవు

ఇది యిలా వుండగా, ఢిల్లీ సమావేశంలో పాల్గొనగల రాజ్యాలన్నీ ఇండొనీసియా సమస్య గురించి భద్రతాసంఘం ఎటి చర్య తీసుకోగలదో, దాని ఉత్తరువులను డచ్‌వారు అతిక్రమించి నందుకు ఎట్టిచర్యతీసుకోగలదో ఎదురుచూడగలవు

సమావేశానికి సమ్మతించిన రాజ్యాలు

న్యూఢిల్లీ, జనవరి 6—

ఇండొనీసియన్ సమస్యగురించి చర్చించడానికై ఢిల్లీలో జరుపదలచిన సమావేశానికి హాజరు కావలసిందని ఇండియా ప్రభుత్వం పంపిన ఆహ్వానాలకు ఇంతవరకు ఆరు రాజ్యాలనుంచి సమాధానాలు వచ్చాయి

సమావేశానికి సమ్మతిస్తూ సమాధానాలను పంపిన రాజ్యాలు ఇవి ఈజిప్టు, ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్, సింహళం, బర్మా, ఆస్ట్రేలియా

ఆహ్వానాలు మొత్తం 20 రాజ్యాలకు పంపినట్లు తెలుస్తున్నది

సమావేశానికి హాజరు కాగలమని సమాధానాలు పంపిన పై ఆరురాజ్యాలు కాక, కొన్ని ఇతర రాజ్యాలనుంచి కూడా ప్రత్యుత్తరాలు వచ్చాయి ఢిల్లీ సమావేశంలో పాల్గొనడానికి తాత్కాలికంగా అంగీకరిస్తున్నామని అవి తెలియపరిచాయి.

ఇక కొలది రోజులలో మిగిలిన దేశాలనుంచి కూడా సమాధానాలు రాగలవు

సయాం నిరాకరణ

ఢిల్లీ సమావేశానికి హాజరుకాజాలమని ఇంతవరకు ఇండియా ఆహ్వానాన్ని అంగీకరించనిది సయాం మాత్రమే

ఇది యిలా వుండగా సమావేశాన్ని జరుపడానికి అవసరమైన యేర్పాట్లను ఇండియా ప్రభుత్వం సాగిస్తున్నది.

ఢిల్లీ సమావేశం బహుశా జనవరి 20 వ తేదీన ప్రారంభంకావచ్చు.

ఢిల్లీ సమావేశం ఏర్పాటుకు నియోగించబడిన హరీశ్వర్ దయాల్ ఢిల్లీ చేరాడు ఇతడు సిక్కిమ్ ఇండియా ప్రభుత్వం పొలిటికల్ ఆఫీసర్.

సమావేశానికి ఆహ్వానించబడ్డవారిలో కొందరు గవర్నమెంట్ హౌస్‌లోను, కొందరు తమ తమ రాయబార కార్యాలయాలలోను బసలు చేయగలరు.

సమావేశం ఏర్పాట్ల సందర్భంగా ఢిల్లీలోని నిజాం భవనాన్ని కూడా వాడుకోవడం జరగవచ్చు.

ఈ క్రింది దేశాలనుంచి సమాధానాలు రాగలవని భావించబడుతున్నది:

టర్కీ, అబిసీనియా, సౌదీ అరేబియా, సిరియా, లెబనాన్, ట్రాన్స్‌జోర్డాన్, ఇరాక్, యెమెన్, నేపాల్ మున్నగునవి.

ఇండియా లీగ్ హెచ్చరిక

ఇండొనీసియానుంచి డచ్‌వారు తమ సైన్యాలను ఉపసంహరించుకోడానికై అన్నివిధాలా హామీ చెయ్యవలసిందని బ్రిటన్‌ను కోరుతూ ఇండియా లీగ్ యాజమాన్యాన డచ్‌వారిపట్ల అసమ్మతి తెల్పడానికి జరిగిన బహిరంగసభలో తీర్మానం చెయ్యబడింది

ఈ సభకు ఇండొనీసియన్ ప్రతినిధి డాక్టర్ సోబన్‌ద్రియో ఇండియా హైకమిషనర్ వి. కే. కృష్ణమీనన్ కూడా హాజరయ్యారు.

బ్రిటన్‌పై నైతిక బాధ్యత

బ్రిటిష పార్లమెంటులో కార్మికపక్ష సభ్యుడు రెజినాల్డ్ సోరెన్సన్ సభకు అధ్యక్షత వహించాడు. ఇండొనీసియాలో ప్రస్తుతం జరుగుతున్న దురాక్రమణకు నైతిక బాధ్యత బ్రిటన్‌దే నని సోరెన్సన్ అన్నాడు

డచ్‌వారి దురాక్రమణను జోన్స్ నెల్సన్ మున్, హెరాల్డ్ డేవిస్‌లు విమర్శిస్తూ ఉపన్యసించారు.

స్థానాల ప్రత్యేకింపు: దేశానికే అనర్థకరం

అమృతసర్‌లో శిఖులకు రాష్ట్రపతి పట్టాభి హెచ్చరిక

అమృతసర్, జనవరి 8—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు విమానంలో అమృతసర్ చేరుకున్నారు. ఆయన ఇక్కడ గాంధీ స్మారక లలితకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

రామ్‌బాగ్ గార్డెన్‌లో జరిగిన బహిరంగ సభలో డాక్టర్ పట్టాభి ప్రసంగిస్తూ కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడమే ఇన్‌ఫ్లేషన్ నివారణకు ఉత్తమ సాధనమన్నారు.

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం ఇప్పుడు ఎంత మాత్రం తగదని డాక్టర్ పట్టాభి తెలిపినారు.

అంతకు పూర్వం ఆయన కాంగ్రెస్ ప్రచారకుల సమావేశంలో ఉపన్యసిస్తూ వారు ఐకమత్యంగా, క్రమశిక్షణతో మెలగవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు. తరవాత ఆయన న్యూఢిల్లీకి మరలి వెళ్లారు.

ఇక్కడ సేవాదళ వాలంటీర్లు, రైఫిల్ క్లబ్ సభ్యుల సమావేశంలో డాక్టర్ పట్టాభి ఉపన్యసిస్తూ వారు స్వార్థరహితులై, గాంధిమహాత్ముని అడుగుజాడలను అనుసరించాలని ఉద్బోధించారు. నేడు ప్రచారకులుగా వున్న వారే ముందు దేశనాయకులు, మంత్రులు, కాబోతారని డాక్టర్ పట్టాభి సూచించారు.

గాంధీ స్మారక లలితకళా ప్రదర్శనకు డాక్టర్ పట్టాభి రామ్‌బాగ్‌లో ప్రారంభోత్సవంచేసిన సందర్భంలో, ఆయనకు స్వాగతపత్రం సమర్పించబడినది. అప్పుడు స్వాగతపత్రంలోని అంశాలకు డాక్టర్ పట్టాభి జవాబిస్తూ, శిఖులు "వెయిటేజీ"ని గురించి విశదపరిచారు. స్థానాల ప్రత్యేకింపు అనేది శిఖులకేకాక, దేశం మొత్తానికికూడా అపకారకరమైనదని ఆయన నొక్కి చెప్పారు.

6 వ పేజీ తరువాయి

ఆంధ్ర నాయకుల ప్రతిఘటన

కాదరవచ్చునని, రాజ్యాంగ నిర్మాణం సహకారపూర్వకమైన కృషి ద్వారా, పరస్పరామోదంతో జరుగవలసిన కార్యకలాపమని. విజ్ఞప్తిచేసి అనంతరం 63 వ యాక్టాన్ని పరిశీలించవలసిం [illegible] సభ్యులను కోరారు.

పిమ్మట, అటార్నీ-జనరల్ నియామకానికి సంబంధించిన తీర్మానంపై పరిషత్తు చర్చ ప్రారంభించింది. ప్రెసిడెంట్ పేర్కొనగల న్యాయశాస్త్ర విషయాలలో సలహాలనిస్తూ, ఆయన నిర్దేశించగల ఇతర విధులను అటార్నీ-జనరల్ నిర్వర్తించ

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 8 శనివారం

ప్లెబిసైట్ పథకం

సమాధానేచ్ఛ శూన్యమైనప్పుడు వివాద పరిష్కారానికి ఎంతటి ఉత్తమ సూచనలు జరిగినా అవి నిష్ప్రయోజనమైనవే కాగలవు. ఇక, సమాధానేచ్ఛ కొరవడనప్పుడు పరిష్కార సూచనలు అంతగా ఉత్తమమైనవి కాకపోయినా, వివాద పరిష్కారం సంభవమే.

కాశ్మీర్ వివాదసందర్భంలో ఇదివరలో చూపని సమాధానేచ్ఛను ఇప్పుడు పాకిస్థాన్ చూపుతున్నది. ఆ సమస్య సామరస్యపూర్వకంగా విడిపోవచ్చునని ఆశ పొడసూపడానికి కారణ మిదే.

ఆబద్ధాలాడి మరి లాభంలేదని పాకిస్థాన్ తెలుసుకుని వుండవచ్చు. ఆగడంచేసి మరి లాభం లేదని అది తెలుసుకుని వుండవచ్చు. ప్రస్తుత యుద్ధ వ్యయం దానికి దుర్భరమై వుండవచ్చు. ఎంతకాలం కొనసాగించినా యుద్ధంవల్ల ఫలసిద్ధి నందలేనని గుర్తించివుండవచ్చు. పట్టుదల వీడకపోతే, యుద్ధరంగంలో పరాజయం తప్పకపోగా, ఆంతరంగిక విప్లవాన్ని ఎదుర్కొనవలసిన ప్రమాదం సంఘటించవచ్చునని భయపడివుండవచ్చు.

కారణాలు ఏవైనా, పాకిస్థాన్ తన విపరీత వైఖరిని మార్చుకొనక తప్పలేదు. అందువల్లనే కాశ్మీర్‌లో యుద్ధవిరమణ సాధ్యమైంది; అందువల్లనే ప్లెబిసైట్ పథక నిర్ణయం సంభవమైంది.

కాశ్మీర్ కమిషన్ సూచించగా, ఉభయ పక్షాలు సమ్మతి తెలిపిన ప్లెబిసైట్‌లో ముఖ్యాంశా లివి:—

(1) ప్లెబిసైట్ నిర్వహణ బాధ్యత వహించడానికి అందరి విశ్వాసానికి పాత్రుడు కాగల అంతర్జాతీయ ప్రముఖుని నియోగించడం.

(2) కల్లోల కారణంగా సంస్థానాన్ని విడిచిపుచ్చిన వారు స్వస్థానాలకు తిరిగి రావడానికి ఏర్పాటులను చెయ్యడం; అక్రమంగా సంస్థానంలో ప్రవేశించిన వారిని పంపించివెయ్యడానికి కూడా ఏర్పాటులను జరపడం.

(3) సంస్థానంలో ప్రశాంతి నెలకొన్నంతనే ఇండియా ప్రభుత్వంతో సమాలోచన జరిపి, భారత సేనలను, సంస్థాన సేనలను శాంతి, భద్రతలకు భంగం కలగని మేరకు తగ్గించడం విషయమై ప్లెబిసైట్ నిర్వహణాధికారి కాశ్మీర్‌కమిషన్ సభ్యులు కలిసి నిర్ణయించడం.

(4) బెదిరింపులు, బూకరింపులు, లంచపంచాలు మొదలైనవాటికి తావు లేకుండా, ప్లెబిసైట్ జరగగల పరిస్థితులను కల్పించడం; క్రమబద్ధమైన ప్రచారానికి మత, కుల, వర్గ విభేదాలతో నిమిత్తం లేకుండా అన్ని పక్షాల వారికి సమానావకాశాల నివ్వడం.

ప్లెబిసైట్ పథకానికి ప్రాతిపదికలుగా పరిగణించదగు ఈ ముఖ్యాంశాలు నిరాక్షేపణీయమైనవే కాని, కార్యాచరణలో ఇవి ఏవిధంగా పరిగణించగలవో చూడవలసివున్నది.

ఉదాహరణకు, ప్రజాభిప్రాయాన్ని సుముఖం చేసుకోడానికి అన్ని పక్షాలకు సమానావకాశాలను కల్పించడం సమంజసమే. కాని, గతానుభవాన్ని బట్టి పాకిస్థాన్ ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేయడం తప్పదని చెప్పవచ్చు కదా?

"మతానికి ప్రమాదం" అనే నినాదంతో ఎంతగానైనా ప్రజాసామాన్యాన్ని ఉద్రేకపరచవచ్చు; ఎంతగానైనా విద్వేషాగ్ని జ్వాలలను రగల్చవచ్చు; ఎంతగానైనా విషకలుషిత వాతావరణాన్ని సృష్టించవచ్చు.

ఈ నికృష్టప్రచారంలో పాకిస్థాన్‌కు పెట్టింది పేరు. నిజానికి దానిచేత గల పెద్ద ఆయుధ మిదే. దాన్ని అది కాశ్మీర్ ప్లెబిసైట్ సందర్భంలో ప్రయోగించి తీరుతుంది. అంతట ప్లెబిసైట్ నిర్వహణ ఒక శుష్క లాంఛనమే కాగలదుకూడా.

ఈ ప్రమాదం కలదని ప్రచారం సాగించుకొనడానికి పాకిస్థాన్‌కు అవకాశ మివ్వరాదనము గాని, ఆ ప్రచారం మత విద్వేష ప్రజ్వలన కృషిగా పరిణమించకుండా తగు జాగ్రత్తలను వహించవలసిన అవసరం కలదని మాత్రం నిష్కర్షగా చెప్పక తప్పదు.

స్కాండినేవియన్ దేశాల రక్షణ

ప్రధాన విదేశ మంత్రుల రహస్య సమావేశం

కోపెన్‌హాగన్, జనవరి 8—

నార్వే, డెన్మార్కు, స్వీడన్‌ల ప్రధాన మంత్రులు, విదేశాంగ మంత్రులు నేడు "స్కాండినేవియాలోని అవిర్దేశిత ప్రాంతంలో" రహస్య సమావేశం జరుపుతున్నారని విశ్వసించబడుతున్నది.

అట్లాంటిక్ రాజ్యాల మిత్రత్వసంధిలో పంతాలు చెయ్యవలసిందని ఈమూడు రాజ్యాలుకూడా ఆహ్వానించబడగలవని వాషింగ్టన్ నుంచి వచ్చిన వర్తమానాల సందర్భంగా ఈ రహస్య సమావేశం జరుగుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఇటువైన ఒక బహిరంగ ప్రకటన చెయ్యబడగలదంటూ డేనిష్ విదేశాంగ కార్యాలయం వారు ప్రకటించారు.

సమావేశం ఎక్కడ జరుగుతున్నదో రహస్యంగా వుంచబడినప్పటికీ డేనిష్ ప్రధానమంత్రి, విదేశాంగమంత్రి నిన్న స్వీడన్‌లోని హెల్సింగ్‌బోర్గ్‌కు వెళ్ళారని తెలుస్తున్నది.

అప్పటినుంచి వారిజాడ తెలియలేదు.

నార్వీజియన్ ప్రధానమంత్రి నేడు స్వదేశంలో లేని ఆస్లోనుంచి వెలువడ్డ ఒక సమాచారం తెలుపుతున్నది.

నార్వీజియన్ సరిహద్దులో జరిగినట్లు ప్రకటన

స్టాక్‌హోం, జనవరి 8—

మూడు స్కాండినేవియన్‌రాజ్యాల ప్రధాన మంత్రులు, విదేశాంగ, రక్షణశాఖల మంత్రులు కారల్‌స్టాట్‌లో రెండు రోజులపాటు రహస్యంగా చర్చలు జరిపారు. స్కాండినేవియన్ దేశాల రక్షణ సందర్భంగా పరస్పర సహకారానికై ఎట్టి విధానాలను అనుసరించాలో యోచించారని. నేటిరాత్రి ఇక్కడ ప్రకటించబడింది. కారల్‌స్టాట్ నార్వే సరిహద్దులో కలదు.

దీనిలో ఇంకా ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది:

"స్కాండినేవియన్ సంయుక్త రక్షణ సంఘం వారు తమ నివేదికను పూర్తిచేసిపిమ్మట, ఈ మంత్రులకొత్తసమావేశం కోపెన్‌హాగన్‌లో జరపడానికి నిశ్చయించబడింది.

చైనా విషయంలో మిత్రరాజ్యసమితి జోక్యం

సందేహాస్పదమని ట్రిగ్వేలీ వివరణ

లేక్ సక్సెస్, జనవరి 8—

చైనా అంతర్యుద్ధంలో జోక్యం పెట్టుకొనడకు అధికారం తనకు కలదో, లేదో స్పష్టంగాక, సందేహాస్పదంగానే వున్నదని మిత్రరాజ్య సమితి సెక్రటరి జనరల్ మిష్టర్ ట్రిగ్వేలీ నేడు అన్నాడు.

'ఏమైనప్పటికీ ఈ పరిస్థితిలో నేను ఏ చర్య తీసుకొన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితిలో ప్రయోజనం వుండబోదనే నేను భావిస్తున్నా'నని కూడా ఆయన అన్నాడు.

పశ్చిమ యూరప్‌కు అమెరికా సహాయం

మార్షల్ ప్రణాళిక ముగిసిన పిమ్మట కూడా

వాషింగ్టన్, జనవరి 8—

మార్షల్ ప్రణాళికలను పురస్కరించుకొని, అది ఇప్పుడున్నస్థితిలో 1952 నాటి యూరోపియన్ దేశాలకు సహాయం కొనసాగించబడదని అమెరికా ఆర్థిక సహకారసంఘం ప్రకటించింది.

మార్షల్ ప్రణాళికరంగా సహాయం పొందుతున్న దేశాలకు 1953 నుంచి మరొక రూపంలో సహాయం ముట్టగలదని మార్షల్ ప్రణాళిక ప్రకారం ఇదివరలో నిర్ణయించిన సహాయం మాత్రమే అందజేయబడగలదని ప్రణాళిక వ్యవహర్త హాఫ్‌మన్ క్రింది ఉద్యోగి మిస్టర్ రిచర్డ్ బిస్సెల్ అన్నాడు.

1952 నాటికి పశ్చిమ యూరోపియన్‌రాజ్యాల జాతీయోత్పత్తి [illegible] 100 కోట్లు [illegible]

ఇండొనీసియా యుద్ధంలో గెరిల్లా దళాలు ఎదురుముట్టడి

మెడాన్ ఉత్తరదిశలో డచ్ సైనిక శ్రేణుల విచ్ఛేదం

న్యూఢిల్లీ, జనవరి 7—

సుమత్రాలో ఇండొనీసియన్ గెరిల్లా సైనికులు తీవ్రంగా ఎదురుదాడులు జరుపుతున్నారనీ, మెడన్ చుట్టుపట్ల భయంకరంగా సాయుధ సంఘర్షణలు జరుగుతున్నవనీ ఇండొనీసియన్ సమాచార కార్యాలయానికి వచ్చిన తాజావార్తలు తెల్పుతున్నవి.

మెడన్, పెమటంగ్ సియాంటర్‌లమధ్యగల రోడ్డు తమ కంట్రోలులో కలదని రిపబ్లికన్ గెరిల్లా సైనికులు అంటున్నారు.

ఇంకా ఈక్రింది సమాచారాలు తెలుస్తున్నవి.

ఒక రిపబ్లికన్ దళం టోబాసరస్సు తీరంలో గల పర్సుళ్‌ను వశపరుచుకున్నది.

మరొక రిపబ్లికన్ దళం కావనుల్‌నుంచి ముట్టడి జరిపి, పెమటంగ్ సియాంటర్‌ను చుట్టుముట్టింది.

ఆచ్చేనుంచి ముట్టడులు జరిపిన రిపబ్లికన్ దళాలు మెడన్ ఉత్తరానగల డచ్ రక్షణశ్రేణిని విచ్ఛిన్నం చేశాయి. డచ్ సైన్యంలో ఒక భాగం విధిలేక టాంజంగ్ ప్రాంతానికి తిరోగమించి, మరొకభాగం బింజ్లీ, బెలావన్‌లకు తిరోగమించింది.

రిపబ్లికన్ సైనికులు తీవ్రంగాపోరాటం జరిపి టాంజుంగ్ పురంలో ప్రవేశించారని తెలుస్తున్నది.

ఇక్కడిపోరాటంలో 16 గురు డచ్ సైనికులు ఖైదీలుగా పట్టుబడ్డారు.

జాంబీప్రాంతం ఇప్పటికీ రిపబ్లికన్‌ల వశంలో వుంది జాంబీ, మౌరతిబోలమధ్య దిగిన డచ్ పేరాషూట్ సైనికులను రిపబ్లికన్‌లు చెదరగొట్టారు.

సుమత్రా కోస్తాలో చైనీస్‌నావపై డచ్ విమానాల కాల్పులు

సింగపూర్, జనవరి 7—

సుమత్రాకోస్తాలో రెండు డచ్ విమానాలు ఒక చైనీస్ నౌకపై డిశంబర్ 30 వ తేదీని కాల్పులు జరిపిన సందర్భాన ముగ్గురు చైనీయులు మరణించారనీ, ముగ్గురు గాయపడ్డారనీ, ఆ నావ యజమానులు ఇక్కడ అన్నారు.

తమ నావ సుమత్రా తూర్పుకోస్తాలోని టాంజోంగ్ బలాంగ్‌ఆదగ్గర వుండగా డచ్ విమానాలు ముట్టడి జరిపినవని వీరు అన్నారు.

ఢిల్లీ సమావేశంపై బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యానాలు

లండన్, జనవరి 7—

ఇండొనీసియన్ సమస్యపై ఢిల్లీలో జరగగల ఆసియారాజ్యాల సమావేశం ఆసియారాజ్యాల వ్యవహారాలలో ప్రాధాన్యం వహించగలదని వామపక్షం పత్రిక "న్యూ స్టేట్స్‌మన్" సూచించింది.

ఈ సమావేశంవారు డచ్ వారిపై సంయుక్త చర్య తీసుకొనే యెడల తత్ఫలితంగా ఆసియారాజ్యాల మధ్య విభేదాలు సమసిపోగలవనీ, తద్విధంగా మిత్రరాజ్య సమితికి మరింతబలం చేకూరగలదనీ వ్రాసింది.

సోషలిస్టు "ట్రిబ్యూన్" పత్రిక ఈ క్రింది విధంగా వ్రాసింది:

"ఇండొనీసియాలో పోరాటాన్ని పరిసమాప్తికి తెచ్చిన పద్ధతి నైతికంగా అసహ్యంకలిగించునదే కాక, దానిలో రాజకీయమైన ప్రమాదాలు కూడా కలవు.

"ప్రధాని నెహ్రూ, ఆతడి ఇండియన్ అనుచరులు బ్రిటిష్ కార్మిక ప్రభుత్వానికి విశ్వసనీయమైన మిత్రులు. అటువంటప్పుడు, డచ్‌వారితో మైత్రి మనకు ఇండియన్ సుహృద్భావంకంటె ముఖ్యమైనదా?

"ఆసియానంతను రష్యన్ ప్రాబల్యానికి లేవాలనుకొనే శక్తులను ఇతోధికంగా బలపరచాలని మిస్టర్ బెవిన్ తలపోస్తున్నాడని ఎవరూ అనరు. కాని, ఇండొనీసియాలో డచ్‌వారి చర్యవల్ల కలిగే ఫలితం అదే కావచ్చు."

ప్రధాని నెహ్రూ ఆసియారాజ్యాల సమావేశాన్ని జరపడం వివాదకరమైన విషయమని కన్సర్వేటివ్ పత్రిక "స్పెక్టేటర్" వ్రాసింది.

ఇండియా ఆంతరంగిక వ్యవహారాలలో పండిట్ నెహ్రూ చూపుతున్న రాజనీతిజ్ఞతతో పోలిస్తే, ఈ సమావేశాన్ని ఇంత ఆత్యవసరంగా జరపడంలో అది లేశమైనా కానరాదని విమర్శించింది.

ఇండియా లీగ్ తీర్మానం

న్యూయార్కు, జనవరి 7—

నెదర్లెండ్స్‌కు మిత్రరాజ్యసమితి ద్వారా సహాయం జరగడాన్ని వెంటనే విరమించాలని, దానిని భద్రతా సంఘంవారు దురాక్రమణపూరితరాజ్యంగా ప్రకటించేటట్లు చెయ్యవలసిందని అమెరికాను కోరుతూ అమెరికాలోని ఇండియా లీగ్‌వారు ప్రత్యేకంగా తీర్మానం చేశారు.

ప్రధాని రెడ్డియార్‌తో శ్రీ వెంకటరావుగారి సంప్రతింపులు

మద్రాసు, జనవరి 8—

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన శ్రీ కళా వెంకటరావుగారు నేడు ప్రధాని శ్రీ రామస్వామి రెడ్డియార్‌ను కలుసుకొని రెవిన్యూ మంత్రిపదవికి తన రాజీనామాను గురించి, తన స్థానంలో నియమించబడగల వారిని గురించి చర్చించగలరని తెలుస్తున్నది.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యులుగా నియమింపబడ్డ శ్రీ కామరాజనాడార్, కళా వెంకటరావుగార్ల గౌరవార్థం పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలం, [illegible]

అట్లాంటిక్ ఒడంబడిక

సంతకాలు ఈ నెలాఖరులోగా జరగవచ్చునట

పారిస్, జనవరి 8—

బ్రస్సెల్స్ ఒడంబడికలో సంతకంచేసిన ఐదుగురు పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు, కెనడా అమెరికాలు తమ రక్షణ విషయమై చేసుకో నుద్దేశిస్తున్న అట్లాంటిక్ రక్షణ ఒడంబడికపై జనవరి నెలాఖరున సంతకాలు జరగగలవని ఇక్కడి విశ్వసనీయ రాజకీయ వర్గాలవారు నేడు అన్నారు.

ఈ ఒడంబడిక ముసాయిదా ప్రకారం అట్లాంటిక్ రక్షణ మండలంలో ఐస్‌లాండ్, డెన్మార్కు, నార్వేలుకూడా చేర్చబడినవనీ అయితే ఒడంబడిక షరతులకు కట్టుబడి వుండడం, మానడం కూడా వాటియిష్టా యిష్టాలమీదనే ఆధారపడివుందని తెలుస్తున్నది.

వాషింగ్టన్‌లో కొన్నిమాసాలుగా తర్జన భర్జనలు జరుగుతున్న ఈ ఒడంబడికను దానిపై సంతకాలు చేసే రాజ్యాల పార్లమెంటులు ధృవపరచవలసివుంది.

ఆ రాజ్యాలు బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండ్, లగ్జెంబర్గ్, కెనడా, అమెరికాలు.

అమెరికా, కెనడాల ధృవకరణవల్లనే పశ్చిమ యూరప్‌కు మరింత ధైర్యం చిక్కవచ్చునని పెక్కుమంది భావిస్తున్నారు.

ఉత్తర ఐర్లెండ్ ప్రతిపత్తి

బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటన

లండన్, జనవరి 7—

ఉత్తర ఐర్లెండ్ ప్రభుత్వ నాయకులతో నేడు సమావేశం జరిపిన బ్రిటిష్ ప్రధాని మిస్టర్ క్లిమెంట్ అట్లీ ఉత్తర ఐర్లెండ్ ప్రభుత్వం ఇష్టపూర్వకంగా అనుమతించేనిదే దాని రాజకీయ ప్రతిపత్తి విషయంలో ఎలాటి మార్పు జరగబోదని అన్నాడు.

ఐర్లెండ్, విదేశాలతో సంబంధ బాంధవ్యాలకు చెందిన చట్టాన్ని రద్దు చెయ్యడం మూలంగా ఉత్పన్నమైన సమస్యలను గురించి నేటి సమావేశంలో చర్చించబడినదని అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

బ్రిటన్‌లోని ఒక భాగంగా ఉత్తర ఐర్లెండ్ వ్యవహరించడానికి శాసనంగా చెయ్యవలసిన చర్యలను గురించే ఈ సమావేశంలో చర్చించబడింది.

జార్జిరాజు బిరుదులో మార్పు

లండన్, జనవరి 7—

"ఐర్లెండు రాజు" అనడానికి బదులు ఉత్తర ఐర్లెండ్‌కు రాజు అని జార్జిరాజు తన హోదాను మార్చుకోవచ్చునని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటూ రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

వచ్చే మంగళవారంనాడు బ్రిటిష్ పార్లమెంటు సమావేశమైనపుడు ఈ శాసనం ప్రసక్తి రావచ్చునట.

"అల్‌స్టర్" అని మార్చాలని ప్రధాని బ్రూక్ సూచిస్తాడట

లండన్, జనవరి 8—

బ్రిటన్‌తో తన తుది రాజకీయ సంబంధ బాంధవ్యాలను త్రెంచుకుంటూ దక్షిణ ఐర్లెండు చట్టం చేసిన ఫలితంగా, రాజ్యాంగరీత్యా ఏర్పడిన చిక్కులను ఉత్తర ఐర్లెండ్, బ్రిటన్‌లు నేడు తొలగించుకోగలవని భావించబడుతున్నది.

ఉత్తర ఐర్లెండ్ పేరును అల్‌స్టర్ అని మార్చు చెయ్యవలసిందిగా ఉత్తర ఐర్లెండ్ ప్రధాని సర్ బేసిల్ బ్రూక్ ప్రతిపాదించగలడనీ, తద్విధంగా దాని ప్రతిపత్తి విషయంలోగల అపోహలను తొలగించాలని చెప్పగలడనీ తెలుస్తున్నది.

జార్జిరాజు బిరుదులో మార్పుచెయ్యడం ఆవసరమున్నట్లు ఈ విషయమై చట్టం చెయ్యవలసి వుంటుంది.

బర్మాలో విదేశ పౌరులు

రిజిష్ట్రేషన్ తప్పదని ప్రభుత్వ ప్రకటన

రంగూన్, జనవరి 8—

బర్మీస్ ప్రభుత్వం తన కొలువులో నియమించిన ఉద్యోగులు, విదేశ రాయబార కార్యాలయోద్యోగులు మినహా, మిగిలిన విదేశీయులందరు ప్రభుత్వం నియమించిన రిజిష్ట్రేషన్ ఉద్యోగుల దగ్గర తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని బర్మీస్ ప్రభుత్వం నేడు అధికారపూర్వకంగా ప్రకటించింది.

డాక్టర్ కైలాసనాథ్ కట్జూ

కలకత్తా, జనవరి 8—

పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాసనాథ్ కట్జూ మిడ్నపూర్ జిల్లాలో రెండురోజులపాటు సంచారంచేసి గత సాయంకాలం కలకత్తాకు తిరిగివచ్చారు. ఈ పర్యటనలో రెండు సంవత్సరాల క్రిందట గాంధీ మహాత్ముడు అడుగుపెట్టిన [illegible]

రైల్వేపనివారి కోర్కెలపట్ల ప్రభుత్వం వైఖరి

చాలా మారిందని జయప్రకాశ్ ప్రకటన

అంబాలా, జనవరి 8—

రైల్వే పనివారల ఫెడరేషన్ కోరికలపట్ల ఇండియా ప్రభుత్వం వైఖరిలో చాలా మార్పు గోచరించిందని, ఆ కోర్కెలు న్యాయమైనవి కావడమే ఇందుకు కారణం కావచ్చునని వివరిస్తూ ఏమైనప్పటికీ నాగపూర్ తీర్మానం ప్రకారం బ్యాలెట్ మూలంగానే ఈ సమస్య పరిష్కరించ గలదనీ, అంతవరకు ఫెడరేషన్ సభ్యులు తమ లక్ష్యసాధన కృషిని మరువరాదని నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్బోధించారు.

ఫెడరేషన్ కోరికలపట్ల ఇండియా ప్రభుత్వ వైఖరి మారడానికి పదిలక్షలమంది ఫెడరేషన్ సభ్యుల సమైక్యత ప్రధానకారణమని వివరిస్తూ, అత్యవసర విధిసేకరణనంగతి మాట్లాడుతూ సమ్మె ప్రారంభంకావడమే కావడమే సంభవిస్తే ఈ విధి వినియోగించబడగలదని రేపివకంలో మూలధనంగా దాచిపెట్టబడగలదని జయప్రకాశ్ అన్నాడు.

సమైక్యతతో వ్యవహరించవలసిందని పోస్ట్, టెలిగ్రాఫ్ పనివారలను ఉద్బోధిస్తూ రైల్వే పనివారలు సమ్మెను ప్రారంభించడమే జరిగితే పోస్టల్ పనివారలుకూడా సమ్మెలో పాల్గొనవలసి వస్తుందని జయప్రకాశ్ అన్నారు.

ఢిల్లీలో నిన్ననే తాను కమ్యూనికేషన్స్‌శాఖా మంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్‌తో సంప్రతించినాననీ, తిరిగి జనవరి 8 వ తేదీన ఆయనతో సంభాషించగలననీ అప్పుడు ప్రభుత్వం సమంజసమైన వైఖరిని అవలంబించడం లేదని ధ్రువపడితే పై చర్యనుగురించి నిర్ణయించవలసి వస్తుందని అన్నాడు.

ప్రభుత్వం తనకుతానై చేసుకొన్న దాని పరిరంగా ఏర్పరిన ఆర్థిక విధానపరిస్థితి దృష్ట్యా సమ్మె ప్రారంభించవలదని తాను రైల్వేపనివారిని హెచ్చరిస్తున్నాననికూడా అన్నాడు.

అతిముఖ్యమైన సమస్యను హైదరాబాద్, కాశ్మీర్ సమస్యలు రెండూ పరిష్కరించబడినట్టి [illegible] ఇంకా కదుపుకాల్చుకొని పనిచేయడం అవసరమని, ఇక కార్మికులు చేయగల ప్రతినిర్ణయాన్ని తాను సహస్ఫూర్తితో సమర్థించగలననికూడా జయప్రకాశ్ అన్నాడు.

జయపూర్ వెళ్లిన సి. పి. ప్రతినిధి

- జాడలు తెలియడంలేదట

నాగపూర్, జనవరి 8—

జయపూర్ కాంగ్రెస్ మహాసభలో పాల్గొని మరల వచ్చిన నాగపూర్ కాంగ్రెస్ సంఘ సభ్యుడు శ్రీ బిరదాంజీ దేశ్‌ముఖ్ కొన్ని రోజులుగా కనిపించడంలేదు. ఈయన జాడ తెలుసుకొనడంకోసం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయాయి.

ఈయన డిశంబర్ 31 వ తేదీ సాయంకాలం నాగపూర్ స్టేషనులో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నుంచి దిగుతుండగా చూచారట.

వరదప్రమాద నివారణ సంఘం

స్థాపనకు కృషి

మద్రాసు, జనవరి 7—

వరద ప్రమాద నివారణ సంఘాన్ని నెలకొల్పడానికి కృషిచేయడంకూడా తమ తలపెట్టిన కార్యక్రమాలలో కలదని డాక్టర్ పి. యస్. లోకనాథన్ (మిత్రరాజ్యసమితికిచెందిన ఆర్థికవ్యవహారాల పరిశీలక సంఘం కార్యకర్త) నిన్న పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ, తన పర్యటనోద్దేశాలలో ఒకటిని పేర్కొన్నారు. నిన్న సాయంకాలమే ఆయన విమానంలో ఢిల్లీనుంచి చెన్నపురి వచ్చారు వారం రోజులపాటు చెన్నపురిలో వుంది. ఢిల్లీకి తిరిగి వెడతారు అక్కడ కేంద్రప్రభుత్వం ఉన్నతాధికారులతో సమాలోచనలు జరుపుతారు.

వరదప్రమాద నివారణసంఘంలో ముగ్గురు సభ్యులుంటారు. ఇండియా, చైనా, ఆసియాలోని మరొక దేశానికి ప్రాతినిధ్యం వుంటుంది.

సహకారసంస్థల ఆదాయంపై పన్ను

ఇండియా ప్రభుత్వం యోచన

మద్రాసు, జనవరి 7—

సహకారసంస్థల ఆదాయంపై పన్ను విధించే విషయమై ఇండియా ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

సహకారోద్యమాన్ని ప్రోత్సహించడానికిగాను ఇన్నాళ్ళూ ఆదాయపు పన్ను విధించబడలేదు కంట్రోలు వస్తువుల వ్యాపారంలో సహకారసంస్థలు మంచి లాభాలు గడిస్తూ వుండడంవల్ల వాటి ఆదాయంపై పన్నువిధించాలని కేంద్రప్రభుత్వం తలపోస్తున్నదట.

ఈజిప్టుకు రహస్యంగా విమానాల రవాణా

అమెరికా చర్య

నెవార్కు (న్యూజెర్సీ) జనవరి 8—

"అమెరికన్ ప్రభుత్వం తన అనుమతిలేకుండా రహస్యంగా రవాణా చెయ్యబడుతున్న అయిదు మిలిటరీ విమానాలను స్వాధీనపరచుకొంది. [illegible] ఈజిప్టుకు [illegible]"

కొత్త వర్కింగ్‌కమిటీలో అనేకమందికి ప్రాతినిధ్యం

ఆచార్య రంగా అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 8—

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చాలా మందికి ప్రాతినిధ్యం లభించిందనీ, వర్కింగ్ కమిటీ నిర్మాణం తృప్తికరంగా జరిగి బాలాకాలమైందనీ ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్‌సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఆచార్య రంగాగారు నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో వక్కాణించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"రైతులకు, కార్మికులకు, వెనుకబడ్డ జాతులవారికి ప్రాతినిధ్యం వహించగలవారు వర్కింగ్ కమిటీలో నియమించబడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు ప్రాతినిధ్యం వహించగల ఆయాగురు అనుభవజ్ఞులను నియమించడంకూడా ఎంతో సముచితంగా ఉన్నది. అందువల్ల, ఇకముందు రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు, రాష్ట్రీయ మంత్రివర్గాలకు మధ్యవుండతగు సంబంధ బాంధవ్యాలకు సక్రమ పరచడం వర్కింగ్‌కమిటీకి సులువు కాగలదని ఆశిస్తున్నాను. కాంగ్రెస్ సంస్థను అవతరం చెయ్యడానికి కాంగ్రెస్‌వాదుల శ్రమశక్తులను పెంపొందించడానికి, కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు పరచడానికి వీరు కృషి చేస్తూ, వర్కింగ్ కమిటీకి తోడ్పడ గలరనికూడా ఆశిస్తున్నాను.

"లోగడ రాష్ట్రపతి పీఠాన్ని అధిష్ఠించిన తను గురు నాయక శ్రేష్ఠులు ఇక ముందుకూడా వర్కింగ్ కమిటీలో సభ్యత్వం వహిస్తూ, ఇతర సభ్యులకు తోడ్పడగలరని కలదుకొని చూస్తున్నాను. వర్కింగ్‌కమిటీలో శ్రీ ప్రకాశం నియమించడం సమంజసంగా వున్నది. పండిత జవాహర్‌లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోసులు పన్నెండేళ్ళనాడే ఈ కోర్కెను వెలిబుచ్చారు. ఇందువల్ల, యువకులకు కూడా విశేషంగా ఆదరణ లభించింది. ముందు ముందు తమ బాధ్యతలను స్వీకరించడానికి సన్నద్ధులు కావచ్చు."

సంస్థాన ప్రజలకు కూడా సక్రమ్యకలిగించని విషయం వర్కింగ్ కమిటీ సభ్యులుగా సంస్థాన ప్రతినిధుల నియామకంవల్ల వ్యక్తమవుతున్నదని లాభీవర్గాలవారు వక్కాణించారు.

అస్సాం, తూర్పు పంజాబ్‌వంటి సరిహద్దు ప్రాంతాల సమస్యల యెడ ర్శోకా నికి శ్రీ దేవేశ్వరశర్మ (అస్సాం) విశేషంగా తోడ్పడగలరని ఆశించబడుతున్నది.

శరణార్థుల సముద్ధరణ కార్యక్రమంలో విశేషంగా అనుభవం గడించిన శ్రీమతి సుచేతకృపలానీ వల్ల, శరణార్థుల సమస్య విషయంలో వర్కింగ్ కమిటీ సముచిత నిర్ణయాలు చెయ్యడానికి వీలు కలుగుతుందని కూడా లాబీ వర్గాల అభిప్రాయం.

వర్కింగ్ కమిటీ సమావేశం

చర్చనీయాంశాల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 8—

సర్దార్ వల్లభాయి పటేల్ ఇంట్లో ఈ నెల 9 వ తేదీన జరిగే వర్కింగ్‌కమిటీ సమావేశంలో పాలానరకు అవసరార తీర్మానాలు పరిశీలించబడగలవని తెలుస్తున్నది. ఈ తీర్మానాలు లోగడ జయపూర్ కాంగ్రెస్ మహాసభలో పోటీను యివ్వబడినవి. వ్యవధిలేనందున విషయ నిర్ణాయక సభ వీటిని చర్చించలేదు. ఈ తీర్మానంలో దాదాపు 150 వరకు వున్నవట.

వచ్చేసారి సమావేశమయ్యే అఖిలభారత కాంగ్రెస్ కమిటీపరిశీలనకు ప్రతిపాదించే నిమిత్తం ఈ తీర్మానాలలో కొన్నింటిని వర్కింగ్ కమిటీ ఎన్నుకొంటుంది.

అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ వచ్చేసారి ఎక్కడ సమావేశం కావాలనే విషయాన్ని కూడా వర్కింగ్ కమిటీ నిర్ధరిస్తుంది.

దేశంలోని రాజకీయ పరిస్థితిని గురించి చర్చించడం మాత్రమేకాక, కింది విషయాలను కూడా వర్కింగ్ కమిటీ పరిశీలించవచ్చు.

(1) కాశ్మీర్‌లో యుద్ధవిరమణ.

(2) ఇండొనీసియాపై డచ్‌వారి దండయాత్ర.

(3) దక్షిణాఫ్రికా భారతీయుల ప్రస్తుత పరిస్థితి.

(4) రాజ్యాంగంలో ప్రవేశానికి హిందూ మహాసభ నిర్ణయం.

ఇన్‌ఫ్లేషన్ సమస్యనుగురించీ, ధరల పెరుగుదలనుగురించీ కూడా వర్కింగ్ కమిటీ పరిశీలన జరపవచ్చు.

కేరళ కాంగ్రెస్ సంఘంలో కొచ్చిన్ ప్రజామండలి లీనం

తిరుచ్చూర్, జనవరి 8—

కొచ్చిన్ సంస్థాన ప్రజామండలి కొచ్చిన్ జిల్లా కాంగ్రెస్ కమిటీగా మారిందని నేడు ప్రకటించబడ్డది. నిన్నరాత్రి జరిగిన కొచ్చిన్ జిల్లా కాంగ్రెస్‌కమిటీ సమావేశంలో శ్రీ నీలకంఠ అయ్యర్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

సంస్థానాలలో ప్రత్యేకంగా వ్యవహారించడం కోసం సంస్థాన ప్రజామండలులు భారత కాంగ్రెస్‌లో లీనంకావాలని ఇటీవలచేసిన నిర్ణయానికి అనుగుణంగా ఈ చర్య తీసుకోబడ్డది.

(6 వ పేజీ తరువాయి)

తూర్పు పాకిస్థాన్‌లోని మన మిత్రులదయవల్ల ఇటీవల ఇరవై లక్షలమంది ప్రజలైనా తూర్పు బెంగాల్‌నుంచి, పశ్చిమ బెంగాలుకు వలస వచ్చినట్లు అంచనావేయబడిందని వివరిస్తూ కొత్త ఎన్నికలు జరిగే ముందు దేశమంతటాను తిరిగి జనాభాలెక్కలు తీసుకోవాలని పండిట్ మైత్రా విజ్ఞప్తిచేశారు. దేశమంతటా జనాభాలెక్కలు తీసుకోవడానికి వీలులేకపోతే, ఈ రెండురాష్ట్రాలలో అయినా జనాభాలెక్కలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో వివిధప్రాంతాలలో నివసించే ప్రజలందరికి ప్రాతినిధ్యం సమశిష్పత్తిలో వుండాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు. అంతకు [illegible]

చాంగ్ ఓడిపోతే, మనకే ముప్పుతప్పదు: యునైటెడ్‌స్టేట్సుకు బుల్లిట్ హెచ్చరిక

ఆయుధ సామగ్రిని, ఆర్థికసహాయాన్ని; మెకార్థర్ సేనానిని పంపడంవల్లనే చైనా రక్షణ సంభవమట

వాషింగ్టన్, జనవరి 8—

"ఆసియాను కమ్యూనిజం బారినుంచి కాపాడడానికేమి, అమెరికా స్వాతంత్ర్య పరిరక్షణకేమి ఇప్పుడు అవసరమైనది ఒక్కటే—అది చైనాకు సర్వ విధాల సత్వరం సాయపడడం. ఒక్క ద్రవ్యం, ఆయుధాలు మాత్రమే ఇచ్చి ప్రయోజనంలేదు. వాటి వినియోగాన్ని పర్యవేక్షించే ఒక అమెరికన్ సేనానిని నయితం అమెరికా పంపాలి. మెకార్థర్ సేనానినే పంపిస్తే—మరీ మంచిది" అని క్రిందటి ఏడాది చైనాలో పర్యటన చేసివచ్చిన మాజీ రాయబారి మిస్టర్ విలియమ్, సి. బుల్లిట్ నేడు అన్నాడు.

ఇదివరకు మాస్కో, పారిస్‌లలో అమెరికన్ రాయబారిగావుండి గత సంవత్సరం అమెరికా విదేశ ఆర్థిక సహాయసంఘం పనుపున చైనాకు వెళ్ళివచ్చిన మిస్టర్ విలియం సి. బుల్లిట్ నేడు అమెరికా విదేశ సహాయసంఘానికి చెందిన కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ—"చైనా సహాయానికి మనం వెంటనే పూనుకోవాలి ... అనర్థకరంగా పరిణమించగలదు" అని హెచ్చరించాడు.

మిస్టర్ బుల్లిట్ ఇంకా ఈవిధంగా అన్నాడు: ... దక్షిణచైనాను వశపరచు ... చైనా, ... బర్మా, ... ఇండోనీసియా, ఇండియాలను తమ ... ఎంతకాలం పట్టుతుందో ...

"చైనీస్ ప్రభుత్వపక్షానికి కావలసినంత ... సమగ్ర యుద్ధనిర్వహణాను ... సైనికోద్యోగుల మేజర్ ... వారంతా విశ్వసపాత్రులే, ... ముఖ్యంగా సేనానులే అవినీతిపరులు, ... అసమర్థులే.

... ఒక్క ఆర్థికసహాయం ... ఒక సేనానివుండి యుద్ధ ... వర్యవే ...

... ఈ విషయాన్ని ... ... వేయడం ... సమగ్ర ... ... విరోధించగలదే, కాని ... పురోగమనాన్ని పూర్తిగా అరికట్ట ...

"ఇది మానవచరిత్రలో అతిముఖ్యమైన ఘటం. ... అతిప్రధానమైన నిర్ణయాలు చెయ్యవలసిన ... ఈ నిర్ణయాలలో పొరపాటు వుండ ... ఆ పొరపాట్లవల్ల ఒక్క చైనా స్వాతంత్ర్యానికే కాదు, యునైటెడ్ స్టేట్స్ స్వాతంత్ర్యానికి కూడా ప్రమాదం సంభవించగలదు"

మెకార్థరే ఇందుకు సమర్థుడు

కమిటీ సమావేశానంతరం మిస్టర్ బుల్లిట్ పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ, 600 మంది ఉద్యోగులతో ఒక అమెరికన్ సేనానిని చైనాకు పంపడం అవసరమన్నారు.

"ఇందుకు తగిన సమర్థుడు మెకార్థర్ సేనాని. ఇతర సేనానులకంటె ఇతడు మరింత త్వరగా ఈ కార్యభారాన్ని నిర్వహించగలడు" అని కూడా మిస్టర్ బుల్లిట్ అన్నారు.

దక్షిణాఫ్రికాపై ఇండియా, పాకిస్తాన్‌ల ప్రతిక్రియ సంభవం

శ్రీ మణిలాల్‌గాంధి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 8—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం వ్రాతపూర్వకమైన అనుమతిలేనిదే ఇండియా, పాకిస్తాన్ పౌరులు దక్షిణాఫ్రికా యూనియన్‌లో విమానాల ద్వారా అయినా ప్రయాణం చేయరాదని ఇటీవల దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రకటించిన నిషేధాజ్ఞకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండింటికీ కోపం రావడం సహజమని, అవి తగుచర్య తీసుకొనడం కూడా సహజమేనని నేడు శ్రీ మణిలాల్ గాంధి పత్రికా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా అన్నాడు.

గాంధిజీ రెండవ కుమారుడైన మణిలాల్ గాంధి ఇటీవలనే ఇక్కడికి వచ్చిన సంగతి "ఆంధ్ర

(మిగతా 7 వ కాలంలో)

ఆసియా మహాసభ

20 వ తేదీని సమావేశం కావచ్చు

న్యూఢిల్లీ, జనవరి 8—

ఇండొనీసియాలో డచ్‌వారు జరిపిన దురాక్రమణను గురించి చర్చించడానికై ప్రధాని పండిట్ నెహ్రూ జరుపుతున్న ఆసియా రాజ్యాల మహాసభ బహుశా జనవరి 20 వ తేదీన జరగగలదు. సమావేశం రెండురోజులో, మూడురోజులో జరగగలదనికూడా తెలుస్తున్నది.

ఈ సమావేశానికి మొత్తం 60 మంది ప్రతినిధులు రాగలరని భావించబడుతున్నట్లు ఇండియా ప్రభుత్వం విదేశ వ్యవహారాలశాఖవా రంటున్నారు.

1 వ పేజి తరువాయి

డచ్‌వారి కొత్త పన్నాగం

ప్రతిపాదనలను సుముఖంగా పుండక పోవచ్చు. న్యూఢిల్లీలో జరగగల ఆసియా రాజ్యాల మహాసభ నిర్ణయాలకై వారు ఆతురతతో ఎదురు చూస్తున్నారు.

హిల్వెర్సమ్ రేడియోనుంచి ఆపై విధంగా బ్రాడ్‌కాస్ట్ చెయ్యడానికి కొలది గంటల పూర్వం డచ్ ప్రధాని డాక్టర్ విలియమ్ డ్రీస్, "ఇండొనీసియన్ సమస్యాపరిష్కారానికై అప్పటికప్పుడు నిర్ణయాలు" జరిపే ప్రత్యేక కార్యభారంతో విమానంలో బటేవియా చేరుకున్నాడు.

ప్రధాని డ్రీస్ ఇండొనీసియాకు వచ్చిన ప్రధాన లక్ష్యమేదో జూలియానా రాణి బ్రాడ్‌కాస్టునుబట్టి సూచనగా తెలుస్తున్నదని బటేవియాలోని డచ్ అధికారులకు సన్నిహితులైన వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

ఒకరో ఇద్దరో రిపబ్లికన్ నాయకుల సహకారంతో త్వరలోనే ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించినట్లయితే, అది డచ్ పోలీసు చర్యను నిరసిస్తూ ప్రపంచం చేసిన విమర్శకు తీవ్రమైన ప్రతివిమర్శ కాగలదనీ, ముఖ్యంగా పండిట్ నెహ్రూ జరుపుతున్న ఆసియా రాజ్యాల సమావేశానికి సమాధానం చెప్పినట్లు కాగలదనీ ఈ వర్గాలవారు తలపోస్తున్నారు.

డచ్‌వారు నిర్బంధించిన రిపబ్లికన్ నాయకులను కలుసుకోగలరా అని ప్రశ్నించగా ప్రధాని డ్రీస్ సమాధానం చెప్పడానికి నిరాకరించాడు.

ప్రస్తుత పరిస్థితులలో రిపబ్లికన్ నాయకులు డచ్‌వారితో సహకరించడానికి నిరాకరించగలరని బటేవియాలోని రిపబ్లికన్ వర్గాలవా రంటున్నారు.

రిపబ్లికన్ నాయకులు జెయిలులోవున్నవారు, బయటవున్నవారుకూడా ఆసియా రాజ్యాల సమావేశం నిర్ణయాలకై వేచివుండగలరనీ, ఈలోగా రిపబ్లికన్ గెరిల్లాల యుద్ధం సాగుతూవుండగలదనీ భావిస్తున్నారు.

జూలియానారాణి బ్రాడ్‌కాస్ట్

జూలియానారాణి ఇంకా ఈ క్రింది విధంగా బ్రాడ్‌కాస్ట్ చేసింది:

"యుద్ధకాలంలో మాతల్లి విల్‌హెల్మినారాణి ఇండొనీసియాకు ఇచ్చిన వాగ్దానాలను సంపూర్ణంగా నెరవేర్చడానికై నేను పరిపాలనకు వచ్చినప్పటినుంచి ప్రయత్నిస్తున్నాను.

"దురదృష్టవశాత్తు ఇండొనీసియాలోని కొన్ని శక్తులు శాంతిపూర్వకమైన సహకారానికి బదులు దౌర్జన్యానికి పూనుకొనడం ద్వారా అల్లకల్లోలం కలిగించారు. ఇందుచేతనే, చివరకు సైనిక చర్యలు తప్పనిసరి అయాయి.

"కొలదివారాలలో ఇండొనీసియన్ ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించాలని నేను హృదయపూర్వకంగా వాంఛిస్తున్నాను. ఈ ప్రభుత్వం పరిపాలనా బాధ్యతలను వహించి, ప్రజాస్వామ్యంలో గల విధులను నిర్వర్తించగలదు.

"పరిస్థితులు సాధ్యమైనంత త్వరలో అనుకూలపడిన వెంటనే ఫెడరల్‌ప్రభుత్వం డచ్ హైకమిషనర్‌తో సంప్రతించి, ఇండొనీసియాలో స్వేచ్ఛాపూర్వకంగా ఎన్నికలు జరపగలదు.

"ఈవిధంగా సర్వస్వతంత్రమైన ఇండొనీసియన్ యునైటెడ్‌స్టేట్సు త్వరలోనే రూపొందగలదు."

డచ్‌ప్రధాని వివరణ

నిన్న బటేవియాకు వచ్చిన డచ్ ప్రధాని డాక్టర్ డ్రీస్ యిలా అన్నాడు:

"హేగ్, బటేవియాల మధ్య సంపూర్ణ సుహృద్భావం నెలకొనడం అవసరం గనుక నేను బటేవియాకు వచ్చాను. నేను మొదట డచ్ హైకమిషనర్ డాక్టర్ లూయిస్ బీల్‌తో, ఫెడరల్ ప్రభుత్వసభ్యులతో, ఫెడరల్‌రాజ్యాల నాయకులతో సంభాషణలు జరుపుతాను.

"ఈ సంభాషణలనుబట్టి నేను ఇక్కడ ఎన్నాళ్లువుండాలో, ఏమి చెయ్యాలో నిర్ణయించుకుంటాను."

అమెరికన్ ప్రతినిధి ప్రయాణం

సంప్రతింపులకు వాషింగ్‌టన్‌కు రావలసినదని ఉత్తరువు చెయ్యబడిన మధ్యవర్తిత్వసంఘంలోని అమెరికన్ ప్రతినిధి కొక్రన్ రేపు అమెరికన్ విమానంలో బటేవియానుంచి మనిలాకు వెళ్ళి, అక్కడినుంచి ప్రయాణిక విమానంలోవాషింగ్టన్ వెళ్ళగలడు.

మధ్యవర్తిత్వ సంఘంవారు వారం వారం జరిపే పత్రికా ప్రతినిధుల సమావేశం నేటిరాత్రి రద్దుచెయ్యబడింది. ఇందుకే కారణం తెల్పబడలేదు.

ఆస్ట్రేలియాపై మాజీ ప్రధాని నిశితవిమర్శ

'రిపబ్లిక్‌పట్ల సానుభూతి కపటనాటకం'

"మిత్రరాజ్యసమితి ప్రపంచ శాంతిని కాపాడజాలని చచ్చు సంస్థ"

సిడ్నీ, జనవరి 8—

మాజీ ఆస్ట్రేలియన్ ప్రధాని విలియమ్ హ్యూస్ నేడు ఆస్ట్రేలియన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఈక్రిందివిధంగా ప్రకటించాడు:

'ఇండొనీసియన్ రిపబ్లికన్‌లకు ఆస్ట్రేలియా సహాయపడతాననడం కేవలం ద్రోహం. రిపబ్లికన్‌లను మోసంచేయడం.

"శ్వేతజాతివారిప్రాబల్యం ఏర్పడాలనేది ఆస్ట్రేలియాదేశం. దూరప్రాచ్యదేశాలు జనసమ్మర్దంగా వుండగా, వర్ణజాతి పౌరుణ్ణి ఒక్కణ్ణికూడా ఈ దేశానికి రానివ్వరు.

"ఇండొనీసియన్ ప్రజలపట్ల కొన్ని ఆస్ట్రేలియన్ యూనియన్‌లు చూపుతున్న సానుభూతి కపటనాటకం తప్పమరేమీ కాదు.

"ఆస్ట్రేలియన్‌లు ఇండొనీసియన్‌లకు మిత్రులం ఎలె నటన చేస్తున్నారు. ఒక ఇండొనీసియన్ పౌరుడెవరైనా ఆస్ట్రేలియన్ శేవలలో ఉద్యోగానికి దరఖాస్తుపెట్టి, దానిని పొందడం చంద్రమండలానికి ఎగిరి వెళ్ళడం వంటిది.

"మిత్రరాజ్యసమితి కేవలం నిరర్థకం. అది ప్రపంచశాంతిని కాపాడలేని చచ్చుసంస్థ."

మిత్రరాజ్యసమితి జోక్యం అవసరమని హెచ్చరిక

పారిస్, జనవరి 8—

ఇండొనీసియన్ ప్రజలు తమ జాతీయ స్వాతంత్ర్య సాధనకై జరుపుతున్న పోరాటంపట్ల ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఉద్యమాలు ప్రకటించిన సానుభూతిని ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య కార్యాలయంవారు పునరుద్ఘాటిస్తూ ప్రకటన చేశారు.

ఈ ప్రకటన ప్రతులు మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి, భద్రతాసంఘం అధ్యక్షుడికి పంపబడ్డాయి.

ఇండొనీసియన్ వివాదాన్ని మిత్రరాజ్యసమితి వెంటనే శాంతియుతంగా పరిష్కరించాలని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

బటేవియాకు డచ్ ప్రధాని రాక

బటేవియా, జనవరి 8—

డచ్ ప్రధానమంత్రి డాక్టర్ విలియమ్ డ్రీస్ "ఇండొనీసియా సమస్య సందర్భంగా ప్రత్యేక కార్యభారంపై" నేడు విమానంలో బటేవియా చేరుకున్నాడు.

అంబాలా, జనవరి 8—

సిక్కుల దశమగురువు శ్రీ గురుగోవిందసింహుని జన్మదినోత్సవం రాష్ట్రమంతటా అత్యుత్సాహంతో చేయబడ్డది.

నిన్న అమృతసర్‌లో లక్షమంది ప్రజలతో గురుగ్రంథసాహిబ్ ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో పాల్గొన్నవారిపై పౌరులు పుష్పాలు వేశారు.

(3 వ కాలం తరువాయి)

పత్రిక" పాఠకులకు విదితమే.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞ కారణంగా, దక్షిణాఫ్రికాగుండా ప్రయాణం చేసే విమానాలలోకూడా మరొక దేశానికి ఇండియా పౌరులు వెళ్ళడానికి వీలుండదని వివరిస్తూ, అయితే ఇలా వెళ్ళేవారు చాలా కొలదిమంది మాత్రమే వుండగలరు కనుక అందువల్ల సంభవించే నష్టం వుండబోదు కాని, అది అమర్యాదకరమైన చర్య కనుక ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ అందుకు తగిన ప్రతిక్రియ జరపడం తథ్యమనికూడా శ్రీ మణిలాల్ గాంధి అన్నాడు. (యు. పి. ఐ.)

చైనా: జనవరి మాసాంతంలోగా నాన్‌కింగ్, షాంగ్‌హైలపై కమ్యూనిస్టుల ముట్టడి

టిన్‌సిన్ దక్షిణ శివార్లపై భీషణాగ్ని వర్షం

నాన్‌కింగ్, జనవరి 8—

చైనీస్ కమ్యూనిస్టు సేనలు జనవరి మాసాంతంలోపుగా ఏదో ఒక సమయాన యాంగ్సీ నది మీదుగా ముట్టడికి విజృంభించి ఒక్క ఊపున నాన్‌కింగ్, షాంగ్‌హై నగరాలపై విరుచుక పడడానికి యత్నించడం, తత్ఫలితంగా జనరలిజిమో చాంగ్‌కై-షేక్ తన ప్రభుత్వాన్ని దక్షిణ చైనాకు తరలించడం తథ్యమని యుద్ధ పరిస్థితి క్షుణ్ణంగా తెలిసిన పరిశీలకులు అంటున్నారు.

కమ్యూనిస్టు సేనలు టిన్‌సిన్ నగరం దక్షిణ శివార్లలోని ప్రభుత్వ రక్షణలపై భీషణమైన అగ్ని వర్షం కురిపించినవి మూడువారల క్రితం నగరంపై ముట్టడికి ఆయత్నమైన తరువాత కమ్యూనిస్టు బలాలు ఇంత తీవ్రమైన ముట్టడి జరపలేదు.

టిన్‌సిన్ దక్షిణ శివార్లలోని హ్వాటూయ్ దగ్గరనే ఈ ముట్టడి జరిగింది. హ్వాటూయ్ కమ్యూ...

...

జనరలిజిమో చాంగ్‌కై-షేక్ శాంతి ప్రతిపాదనను తిరస్కరించినట్లు కమ్యూనిస్టు రేడియో నిన్నరాత్రి ప్రకటించింది. దీనినిబట్టి మధ్య చైనా రంగంలో కమ్యూనిస్టుసేనలు తప్పనిసరిగా కొత్త ముట్టడిని ప్రారంభించవలసి వుంటుందని ఇక్కడి అభిజ్ఞపరిశీలకులు తలపోస్తున్నారు.

జనవరి మాసాంతంలోపుగా ఈ కొత్త ముట్టడి ప్రారంభం కాకపోవచ్చునని, ఎప్పుడు ప్రారంభమైనప్పటికీ, కమ్యూనిస్టు సైన్యాలు ఒకే ఒక్క ఊపున యాంగ్సీనదిమీదుగా నాన్‌కింగ్, షాంగ్‌హైలపై విరుచుకపడడానికే యత్నించి, తన ప్రభుత్వాన్ని ఇంకా దక్షిణంగా తరలించకతీరని పరిస్థితిని జనరలిజిమో చాంగ్‌కై-షేక్‌కు కల్పించగలరని వీరు సూచిస్తున్నారు.

జనరలిజిమో చాంగ్‌కై-షేక్ రాజీ ప్రయత్నాలు విఫలం కాగలవని ఆదినుంచీ అనుకొంటూనేవున్నందున నాన్‌కింగ్ ప్రభుత్వం పూర్తిగా విచ్ఛిత్తి అయ్యేవరకు రాజీపనక్తి రానేరదన్న కమ్యూనిస్టు ప్రకటన ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదని వీరు అన్నారు.

కమ్యూనిస్టు రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసిన ప్రకటన చాంగ్‌కై-షేక్ శాంతిప్రతిపాదనలకు సమాధానంగా గుర్తించడానికి వీలులేదని కమ్యూనిస్టు రేడియో ఒక వార్తనే ప్రకటించిందని ఇతడు అన్నాడు:

తమ రాజీప్రతిపాదనకు ప్రత్యక్షంగా గాని అన్యాపదేశంగాగాని ఎటి సమాధానం కమ్యూనిస్టులనుంచి తమకు అందలేదని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

మధ్యచైనా యుద్ధరంగంలో మూడు వారాలపాటు కొనసాగిన ప్రతిష్టంభన తొలగి నేడు యుద్ధం పునఃప్రజ్వరిల్లిందని ప్రభుత్వ వర్గాలవారు అన్నారు.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 30 మైళ్ళ దూరంలోని పుషీన్ దగ్గర, యాంగ్సీనది ఉత్తర తీరంలోను కమ్యూనిస్టుల సైనికసంచలనం అధికంగా వుందని తెలుస్తున్నది.

షాంగ్‌హై మార్కెట్‌లో ఒడుదుడుకు పరిస్థితి

షాంగ్‌హై జనవరి 5—

కొత్త సంవత్సరంలో వ్యాపారం ప్రారంభమైన తొలిరోజున—అనగా నేడు షేర్ల ధరలు, విదేశ కరెన్సీ విలువ వస్తు సామగ్రుల ధరలు విపరీతంగా పెరిగిపోయింది.

డిశెంబర్ 23 వ తేదీని 2,000 గోల్డు యువాన్‌లకు లభించిన ఔన్సు బంగారంధర నేడు 6,500 గోల్డు యువాన్‌కు హెచ్చింది.

చైనీస్ ప్రభుత్వం రాజీవిషయమై చేసిన సూచనలు వాస్తవమైనవి కావనడానికి ఇదే నిదర్శనమని స్థానిక షేర్ మార్కెట్ వ్యాపారస్థులను పేర్కొని వాణిజ్యపరిశీలకులు నేడు అన్నారు.

ఫ్రాన్స్, రష్యాల రాయబారాలు

న్యూఢిల్లీ, జనవరి 5—

1948 డిశెంబర్ 24 వ తేదీన ఇండియాలో రష్యా రాయబారి పదవిని హిజ్ ఎక్సెలెన్సీ ... స్వీకరించి ...

జర్మనీనుంచి యంత్రాల తొలగింపు

అమెరికా సూచనలకు బ్రిటన్, ఫ్రాన్సుల ఆక్షేపణ

వాషింగ్టన్, జనవరి 8—

...

ఈ సందర్భంలో తానుసిద్ధంచేసిన ఒకప్లానును మిస్టర్ హాఫ్‌మన్ ఇక్కడి బ్రిటిష్, ఫ్రెంచి రాయబార కార్యాలయాలకు చూపించాడు: దీనిని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ శాఖకూడా పరిశీలిస్తున్నది.

తాము ఏ కారణాలను పురస్కరించుకొని ఈ ఆక్షేపణలను అందజేసినదీ వెల్లడించడానికి బ్రిటిష్ ఉద్యోగులు నిరాకరించారు.

ఈప్లానువల్ల జర్మనీ పరిశ్రమలు ఇప్పుడు అమలులోవున్న ఉత్పత్తి ప్రమాణాలనుమించి అభివృద్ధి పొందగలవని, ఫ్రాన్సును ఆక్రమించుకొని వున్నప్పుడు జర్మనీ ఎటి యంత్రాలను తొలగించి తీసుకుపోయిందో, లేక ధ్వంసంచేసిందో, అట్టి యంత్రాలను జర్మనీ అట్టే పెట్టుకొనడానికి అవకాశమిస్తుందని, తమ వ్యాప్రయోజనం కోసంగాక యూరప్ ఆర్థిక పోషణంకోసం ఆ యంత్రాలను తాము యుద్ధనష్ట పరిహారంగా పొందడం అవసరమని ఫ్రెంచి ఉద్యోగులు అన్నారు.

బెర్లిన్ కరెన్సీ సమస్య పరిష్కారానికి సూచనలు

గడువును పొడిగిస్తూ నిర్ణయం

లేక్ సక్సెస్, జనవరి 5—

బెర్లిన్ కరెన్సీ సమస్యను పరిష్కరించడానికి నియమించబడిన ఆరు తటస్థరాజ్యాల ప్రతినిధులు భద్రతా సంఘానికి తమ ప్రతిపాదనలను పంపడానికి ఇంకా వ్యవధి యివ్వబడిందని ఇక్కడ ప్రకటించబడింది.

మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీ యిలా ప్రకటించాడు:

'బెర్లిన్ కరెన్సీ సమస్యా పరిష్కారానికి ప్రతిపాదనలు పంపవలసినగడువు దినం డిశెంబర్ 30 వ తేదీ కాక, గడువును పొడిగించవలసిందని కరెన్సీ సమస్యా సంఘంవారు కోరగా ఈ నెలలు భద్రతా సంఘం అధ్యక్షుడు జనరల్ మెక్‌నాటన్ (కెనడా) అంగీకరించాడు"

పశ్చిమ యూరప్‌కు ఆయుధాలు

ట్రూమన్‌కు అమెరికన్ సైన్యశాఖ కార్యదర్శి సూచనలు

వాషింగ్‌టన్, జనవరి 8—

పశ్చిమ యూరప్ ప్రజాస్వామిక రాజ్యాలను సాయుధబల సంపన్నం చేసే సందర్భంలో అమెరికన్ సైన్యశాఖ కార్యదర్శి మిస్టర్ కెన్నెత్ రాయల్, ప్రెసిడెంట్ ట్రూమన్‌కు నిన్న కొన్ని సూచనలు చేశాడు

మిస్టర్ రాయల్ ఇటీవలనే యూరప్‌లోని పెక్కుదేశాలను సందర్శించి వచ్చాడు.

గయలో స్యూమోనిక్ ప్లేగ్ వ్యాధి ప్రబలమై ఎనిమిది మంది మరణించినందున గయ జిల్లా మేజిస్ట్రేటు నేడు ముందు జాగ్రత్తకోసం రక్షణ చర్యలు తీసుకున్నాడు పోలీసులు, మునిసిపల్ సిబ్బంది తోడ్పాటుతో వ్యాధి సోకినప్రాంతాలలో ఇండ్లను ఖాళీచేయించి వేశారని గయవార్త.

పాలస్తీనా: నెగెవ్ వద్ద యుద్ధ సమాప్తికి ఇజ్రాయల్, ఈజిప్టుల సమ్మతి

భద్రతాసంఘం తీర్మానాలు అమలుజరపడంపై చర్చలు ప్రారంభిస్తామని మధ్యవర్తి బంకీకి సూచన

ఉత్తర పాలస్తీనాలో రెండుచోట్ల తీవ్ర సంఘర్షణ

లండన్, జనవరి 7—

దక్షిణ పాలస్తీనాలో నేటి సాయంకాలం 5-30 గంటలనుంచి యుద్ధం విరమించి, వెన్వెంటనే శాంతి ఒడంబడికను చేసుకొనే విషయమై రాయబారాలను ప్రారంభించడానికి ఇజ్రాయల్, ఈజిప్షియన్ ప్రభుత్వాలు అంగీకరించినవని లేక్‌సక్సెస్‌లో ఒక మిత్రరాజ్యసమితి ఉద్యోగి ప్రకటించాడు.

నవంబర్ నెల 4, 16 వ తేదీలలో భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానాల నమలుజరపడం విషయమై మిత్రరాజ్య సమితి ఆధ్వర్యంలో ఉభయ పక్షాలు ఇక చర్చలు ప్రారంభించగలవని కూడా ఈ ఉద్యోగి అన్నాడు.

యూదు సైన్యాలు ఇంకా ఈజిప్టు భూభాగంలోనే వున్నవని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ...

... "బహూపరాకు"గా వుండవలసిందని హెచ్చరించబడినవట.

...

బ్రిటన్ సూచనకు ఈజిప్ట్ తిరస్కృతి

...

ఇజ్రాయల్‌కు చెకొస్లొవాకియా సహాయం

బ్రిటన్ ఆరోపణ

లండన్, జనవరి 8—

పాలస్తీనాలో యుద్ధంచేస్తున్న రాజ్యాలకు ఆయుధాలు సరఫరా కారాదని మిత్రరాజ్య సమితి నిషేధించిన సమయంలో చెకొస్లొవాకియా ఇజ్రాయల్ ప్రభుత్వానికి విమానాలు, విమానాల ఇంజన్లు, రకరకాల ఆయుధాలు యూగోస్లావియా మీదుగా సరఫరాచేస్తూ వచ్చిందని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ వర్గాలవారు నేడు అన్నారు

అమెరికన్ విమానాలు చెకొస్లొవాకియానుంచి వారానికి 80 టన్నుల ఆయుధాలను చేరవేయగా, చెక్ ప్రభుత్వం అటమాటిక్‌లోని ఒక కర్మాగారం 40 మెసర్‌ష్మిట్ విమానాలను ఎంపిందని వీరు అన్నారు

గత సంవత్సరం రకరకాలవి 40 విమానాలైనాలేని ఇజ్రాయల్ ప్రభుత్వం ఇప్పటికి 114 విమానాలకుపైనే సంపాదించిందనీ, వైమానికులకు శిక్షణ నివ్వడానికి చెక్ వైమానికులు కూడా పాలస్తీనాకు పంపించబడ్డారనీ వీరు ఆరోపించారు

ఈజిప్టు భూభాగంలో ఇప్పటికీ యూదీయ సైనికులు వుండడంనుంచి, నవంబర్ నాలుగవ తేదీనాటి స్థానాలకు తమ బలాలను ఉపసంహరించడానికి సమ్మతించక పోవడంనుంచి యూదీయుల యుద్ధవిరమణాంగీకారాన్ని బ్రిటన్ గుర్తించకపోవచ్చునని లండన్‌లోని రాజకీయ వర్గాలవారు అన్నారు.

ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటిష్ సేనల సహాయం

అకాబారేపు రక్షణ సందర్భంలో

లండన్ జనవరి 8—

ట్రాన్స్‌జోర్డాన్‌లోని అకాబాసింధుశాఖ ముఖద్వారానగల అకాబారేవును కాపాడడానికి బ్రిటిష్ సేనలు బయలుదేరివెళుతున్నవనీ లండన్‌లో వదంతులు విశేషంగా వ్యాపించినవి

ట్రాన్స్‌జోర్డాన్‌లోని రాయల్ విమాన దళాలు కూడా బలపరచబడినవట.

ఇజ్రాయల్ సైనికదళాలు గత వారంలో ఈజిప్టు భూభాగంలో జొరబడినతర్వాత, సూయజ్ కాలువ మండలంలోని బ్రిటిష్ సేనలు కూడా ...

కక్కరలేదని ఈజిప్టు ప్రభుత్వం చెప్పినట్లు "అల్‌అహ్రాం" పత్రిక వ్రాస్తున్నది.

ఉత్తర పాలస్తీనాలో సంఘర్షణలు

ఉత్తర పాలస్తీనాలో అరబ్‌లు త్రికోణాకారంలో తమరక్షణలు ఏర్పాటుచేసుకొన్న ప్రాంతాలలో రెండుచోట్ల తీవ్ర సంఘర్షణలు జరిగినవని నేడుటెలవీవ్‌లో అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

పారిస్‌కు జనరల్ జువాన్ ప్రయాణం

ఫ్రెంచి వలసశాఖా మంత్రితో చర్చల సందర్భంలో

పారిస్, జనవరి 5—

"కేంద్ర వియత్‌నాం తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని జనరల్ న్గ్యెన్‌జువాన్ నేడు సైగాన్ నుంచి, విమానంమీద పారిస్‌కు బయలుదేరి వెళ్ళాడని, ఫ్రెంచి ప్రభుత్వ వలస శాఖామంత్రి మున్స్యూర్ పాల్ కోస్ట్‌ఫ్లోరెట్‌తో సంభాషణల కొసమే ఇతడు వెళుతున్నాడనీ తెలుస్తున్నది

మాజీ అన్నాం చక్రవర్తి బావోడైనికూడా ఇతడు కలుసుకొంటాడు.

హానోయ్‌దగ్గర సంఘర్షణలు

ఫ్రెంచి మిలిటరీవర్గాల ప్రకటన

సైగాన్, జనవరి 5—

డిశెంబర్ 26 వ తేదీనుంచి జనవరి మూడవ తేదీలోపుగా ఫ్రెంచి భూతల నౌకా విమానదళాలు హానోయ్‌కి దక్షిణంగా 37 మైళ్ళ దూరంలోని ఫులీదగ్గర వియత్‌మిన్ బలాలను (జాతీయ స్వాతంత్ర్యోద్యమం) చుట్టుముట్టేసినవని ఫ్రెంచి మిలిటరీ వర్గాలవారు అన్నారు

ఈ సంఘర్షణలలో వియత్‌మిన్ సైనికులు 290 మంది నిహతులైనారనీ, 50 మంది ఖైదీలుగా పట్టుబడ్డారనీ వీరు అన్నారు.

ఎన్నాళ్ళీ రక్తపాతం?

పారిస్, జనవరి 5—

"ఇండో-చైనాలో వెండేపుగా సాగుతున్న అంతర్యుద్ధాన్ని ఇకనైనా నిలిపివేయడం అవసరం. ఈ రక్తపాతం ఇక నిలిచిపోకతీర"దని వామపక్ష పత్రిక "ఫ్రాంక్ టెరీర్" వ్రాసింది.

దక్షిణాఫ్రికా ఆదివాసులపట్ల ప్రభుత్వ విధానం

విస్పష్టం చెయ్యనందుకు ఆదివాసుల సమస్యల సంఘం నిరసన

ప్రిటోరియా, జనవరి 5—

దక్షిణాఫ్రికా ఆదివాసుల సందర్భంగా యూనియన్ ప్రభుత్వం తన విధానాన్ని విస్పష్టం చెయ్యాలని నేడు జరిగిన దక్షిణాఫ్రికా ఆదివాసుల ప్రాతినిధ్య సంఘంవారు నేడు ప్రకటించారు

నిన్న, ఆదివాసుల వ్యవహారాలశాఖామంత్రి డాక్టర్ జియన్స్ చేసిన ప్రకటనకు సమాధానంగా ఈ సంఘంవారు పైవిధంగా ప్రకటించారు

ఈ సంఘంలో ఒక సభ్యుడైన ప్రొఫెసర్ మాథ్యూ ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించాడు.


దక్షిణాఫ్రికా ఆదివాసులపట్ల ప్రభుత్వం విస్పష్ట విధానాన్ని (జాతివిభేద విధానం) ఆదివాసుల వ్యవహారాల శాఖామంత్రి ఈ సంఘంవారికి తెలుపకపోవడం ఆయన తన విధిని చిత్తశుద్ధితో నిర్వర్తించక పోవడమని ఈ సంఘంవారు భావిస్తున్నారు"

యూనియన్ ప్రభుత్వం తన విధానాన్ని వ్యక్తంచేసేవరకు ఈ సంఘంవారు తమ విధిని నిర్వర్తించజాలరనికూడా తీర్మానంలో పేర్కొనబడింది.

బ్రిటన్, సయాం సంభాషణలు

కౌలాలంపూర్, జనవరి 5—

మలయాలో బ్రిటిష్ సైన్యాధ్యక్షుడు మేజర్ జనరల్ బౌచర్ సయాములో జరగగల సంభాషణలలో బ్రిటిష్ ప్రతినిధివర్గానికి నాయకత్వం ...



శ్రీ వి. పి. మీనన్ సౌరాష్ట్ర పర్యటన

వివిధ సంస్థానసమస్యలను పరిష్కరించిందట

న్యూఢిల్లీ, జనవరి 6—

ఇండియాప్రభుత్వం సంస్థానశాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ సౌరాష్ట్ర, కచ్‌లలో 10 రోజులపాటు పర్యటన జరిపి నేడు ఇక్కడికి వచ్చాడు.

సౌరాష్ట్ర యూనియన్‌లో చేరిన సంస్థానాధీశులు సంస్థానపు ఖజానానుంచి స్వంత వ్యయం కోసం తీసుకోవలసిన మొత్తం వారి ఆస్తులకు సంబంధించిన విషయాలు మున్నగు వాటినిగురించి నిర్ణయించడం కోసమే శ్రీ మీనన్ ఈ పర్యటన జరిపారు. సంస్థానాధీశులు స్వంతవ్యయం కోసం తీసుకోవలసిన మొత్తం గురించి సమగ్ర పరిశీలన తర్వాత ఒక ప్రత్యేక పద్ధతిపై పరిష్కారం జరిగిందని తెలుస్తున్నది. ఈ పరిష్కారం ఫలితంగా సౌరాష్ట్ర ప్రభుత్వానికి మూడుకోట్ల రూపాయల ఆస్తి, రొక్కమూ సంక్రమిస్తుందని అంచనా వేయబడ్డది.

జాగీర్దార సమస్య ఇంకా తేలలేదు. ఈ విషయంలో సౌరాష్ట్ర ప్రధాని ధేబర్ ఒక ప్రణాళికను సిద్ధపరిచాడు. దీనిని అన్ని వర్గాలవారు అంగీకరించవచ్చునని భావిస్తున్నారు.

మరొక సమస్య "భాగ్‌వతుల"ను (కౌలుదార్లను) గురించినది. ఇకమీద వీరు భూస్వాములకు (భూస్వాములందరూ దాదాపు సంస్థానాధీశులే) చెల్లించే కౌలు రొక్కరూపంగా వుండాలని నిర్ణయించబడ్డది.

శ్రీ మీనన్ తన పర్యటన సందర్భంలో మోర్వి సంస్థానానికి వెళ్లాడు. ఈ సంస్థానాధీశుడు సంస్థానంలో ఆస్పత్రి నిర్మించడంకోసం 10 లక్షల రూపాయలు విరాళమిచ్చాడు.

జునాగఢ్‌లో సౌరాష్ట్ర సమ్మేళన సమస్య త్వరలో పరిష్కారం కాగలదు.

ఈ నెలాఖరులో నెలకొననున్న సౌరాష్ట్ర రాజ్యాంగ నిర్మాణ సభకు ప్రారంభోత్సవం జరపడానికి సర్దార్ పటేల్ సౌరాష్ట్రానికి వెళ్లేసరికి అక్కడి మంత్రివర్గంలో మార్పులు జరగగలవు.

శ్రీ మీనన్ కచ్‌కు వెళ్ళినప్పుడు, సింధు కాందిశీకులు తలదాచుకున్న కాండ్లా రేవుకుకూడా వెళ్ళాడు. ఈ రేవును పెద్దరేవుగా చేయడానికి ఆ కాందిశీకులు పూనుకున్నారు. ఈ రేవును అభివృద్ధిపరచడానికి ఇండియా ప్రభుత్వం కోటి రూపాయలు అప్పుగా ఇవ్వవలసిందని లోగడ ఈ కాందిశీకులు కోరారు. ఆర్థికశాఖకు సంబంధించిన శ్రీ మెహర్‌చంద్ ఖన్నాకూడా కాండ్లాను పరిశీలించాడు. శ్రీ మీనన్ కాండ్లాను పరిశీలించడం దృష్ట్యా ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ తక్కిన శాఖలకుకూడా తన నిర్ణయాలను తెలిపి కాండ్లారేవు అభివృద్ధికి పాటుపడగలదని ఆశించబడుతున్నది.

మధ్యభారత్ మంత్రివర్గ పునర్నిర్మాణం

ఇండోర్, జనవరి 5—

మధ్యభారత్ యూనియన్ మంత్రివర్గంలో క్రింది మార్పులు జరిగినట్లు నేడు గ్వాలియర్‌లో ప్రకటించబడ్డది.

పండిట్ లీలాధర్‌జోషీ ప్రధాని, ప్రచురణ శాఖనుకూడా నిర్వహిస్తారు. శ్రీ విశ్వనాథ్ ఖోడే ఉపప్రధాని, పోలీసు, ఆర్థికశాఖలు; శ్రీ రాధేలాల్‌వ్యాస్ ఆహార, జాగీర్ శాఖలు; వాణిజ్య, పారిశ్రామిక పరిపాలన శాఖల మంత్రి శ్రీ మిశ్రీలాల్‌గంగ్వాల్; కార్మిక, అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పరులేకర్; విద్యా, రవాణా శాఖ మంత్రి శ్రీ బాబూరాం పేరుల్కర్, శ్రీ యశ్వంత్ కుష్వా కస్టమ్స్‌శాఖ; న్యాయమంత్రి జగ్‌మోహన్ శ్రీవాస్తవ; సైయద్ హమీదరీ సాధిక స్వపరిపాలన, వైద్యశాఖలు; ఆర్థికమంత్రి రామకృష్ణ దీక్షిత్.

మరొక మంత్రిపదవి మధ్యభారత్ యూనియన్‌లోచేరిన చిన్న సంస్థానాల ప్రతినిధికి ఇవ్వబడుతుందట. ఉపమంత్రులుకూడా నియమించబడగలరని తెలుస్తున్నది.

సిరోహి సంస్థాన పరిపాలన

బొంబాయి ప్రభుత్వం స్వాధీనం

న్యూఢిల్లీ, జనవరి 6—

సిరోహి సంస్థాన పరిపాలనా బాధ్యతను స్వీకరించవలసిందిగా ఇండియా ప్రభుత్వం బొంబాయి ప్రభుత్వాన్ని కోరినట్లు నేడు ఇండియా ప్రభుత్వం గెజెట్‌లో ప్రకటించింది.

సిరోహి సంస్థానం ఉదయపూర్ సంస్థానానికి నైరృతిగావున్న చిన్న సంస్థానం. దీని వైశాల్యం 2,000 చదరపు మైళ్లు జనసంఖ్య 2,34,000 ఇది పర్వత ప్రాంతం.

బొంబాయి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పక్షాన ఈ సంస్థానాన్ని పరిపాలిస్తుంది.

సౌరాష్ట్ర రాజ్యాంగపరిషత్తు

సర్దార్ పటేల్‌చే ప్రారంభోత్సవం

సూరత్, జనవరి 6—

ఇండియాఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జనవరి 23 వ తేదీని బార్డోలీకి వస్తున్నారు. ఆయన ఇక్కడ ఒకరోజువుండి మరునాడు రాజకోటకు వెళ్ళి, అక్కడ సౌరాష్ట్ర రాజ్యాంగ పరిషత్తుకు ప్రారంభోత్సవం చేస్తారు.

మద్రాసు, జనవరి 6—

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుకు అభ్యర్థులను ఎన్నుకొంటున్న స్పెషల్ రిక్రూట్‌మెంట్ బోర్డువారికి శ్రీ కళా వెంకట్రావుగారి అధ్యక్షతను ఏర్పడిన కమిటీ 88 మంది ఆఫీసర్లను (డిప్యూటీ కలెక్టర్ హోదాకలవారు) సిఫారసు చేసింది. బహుశా వీరిలో 18 మంది ఎన్నుకోబడుతారు.

చలిత్రీవ్రత: రెండు రోజులలో ఢిల్లీలో ఆరుగురి మృతి

న్యూఢిల్లీ, జనవరి 6—

గత రెండురోజులుగా ఢిల్లీలో విపరీతంగా చలివేస్తూ వుండడంచేత ఆరుగురు మరణించారు. వారిలో ఒక పసిపాపకూడావున్నది. మొన్నటినుంచి ఉష్ణోగ్రత పది డిగ్రీలవరకు తగ్గి, ప్రస్తుతం 37 డిగ్రీలవద్ద నిలబడివున్నది.

1950 నాటికి ఇండియాలో కొత్త ఎన్నికలు: రాజ్యాంగ పరిషత్తులో అధ్యక్షుని ప్రతిపాదన

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 6—

నవభారత రాజ్యాంగం క్రింద తొలి ఎన్నికలు 1950 సంవత్సరం ప్రారంభంలో జరగగలవనే ఆశాభావాన్ని ప్రకటిస్తూ అధ్యక్షపీఠంనుంచి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడంకోసం రాజ్యాంగ పరిషత్తు సారథ్య సంఘంలో జరిగిన చర్చల ఫలితంగా తగు ఏర్పాట్లు చేయబడినట్లు తెలుస్తున్నది. ఈ ఎన్నికలు ఏ తేదీని జరిగేది ఇప్పుడే నిర్దిష్టంగా ప్రకటిస్తే అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందనే ఉద్దేశంలో 1950 జనవరిలో జరగగలవని ప్రకటించవలసిందిగా లోగడ చేయబడ్డ సూచన నిరాకరించబడింది. ఎన్నికలు ఎప్పుడు జరగగలవో సూచిస్తే, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్ల పట్టీలు వగైరాలను తయారు చేయడానికి తమ కర్తవ్యాన్ని సకాలంలో నెరవేర్చగలవని, నియోజకవర్గాల సరిహద్దులను ఒక కమిటీద్వారా నిర్ణయించడానికి అవకాశం కలుగవచ్చుననే అభిప్రాయంతోనే అసలు ఈ తీర్మానం ప్రతిపాదించబడుతున్నది.

తూర్పు పంజాబులోను, పశ్చిమ బెంగాలులోను తాత్కాలికంగా జనాభాలెక్కలు తీసుకోవడానికి తగు ఏర్పాట్లు చేయవలసిన అవసరాన్ని కూడా వీరు గుర్తించారు.

యు. పి. ఐ. విలేఖరి ఇలా వ్రాస్తున్నారు:

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సారథ్యసంఘం అత్యవసర సమావేశం నిన్న జరిగింది. ఆ సమావేశంలో వచ్చే ఎన్నికలు 1950 సంవత్సరంలో సాధ్యమైనంత త్వరగా జరగాలని సిఫారసుచేస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉభయులూ హాజరైన ఈ సమావేశంలో రాజ్యాంగపరిషత్తు ప్రస్తుత సమావేశంలో క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించాలనికూడా నిర్ణయించబడింది.

"1950 సంవత్సరంలో సాధ్యమైనంత త్వరలో శాసనసభలకు ఎన్నికలు జరపడానికి వీలుగా ఓటర్ల పట్టీలను తయారు చేసి, తగు ఏర్పాట్లు చేయవలసిందిగా ఇందుకు సంబంధించిన అధికారులకు తగు ఉత్తరువులు జారీచెయ్యడానికి నిశ్చయించబడింది.

ఇండియా రాజ్యాంగ పరిషత్తు శుక్రవారం సమావేశంలో అధ్యక్ష స్థానంనుంచి ఈ తీర్మానం ప్రతిపాదింపబడగలదని తెలుస్తున్నది.

ఇండియా రాజ్యాంగ పరిషత్తు ఇదివరలో ఆమోదించిన నియమావళిని అనుసరించే ఓటర్ల పట్టీలు తయారుచేయబడగలవని తెలుస్తున్నది. ఆసందర్భంలో క్రింది నియమావళికూడా అనుసరింపబడవచ్చునని తెలుస్తున్నది:

(1) "ఏ వ్యక్తియైనా ఇండియా పౌరుడు కాకపోయినా, లేక మనస్థిమితం లేనివాడని కోర్టు ప్రకటించినా, ఏ నియోజకవర్గంలోను అవ్యక్తిని ఓటరుగా చేర్చరాదు.

(2) 1949 జనవరి ఒకటవతేదీ ఆధారంగా ప్రతిఓటరు వయస్సును నిర్ణయించాలి.

(3) 1948 మార్చి 31 వ తేదీతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరంలో (180 రోజుల) ఆరు మాసాలపాటు నివసించకపోతే, ఏ వ్యక్తినీ ఒక నియోజకవర్గంలో ఓటరుగా నమోదుచేయకూడదు.

కల్లోలాల మూలంగా ఏ వ్యక్తి అయినా ఇండియన్ యూనియన్‌లో చేరిన సంస్థానానికి కాని, ఇతర రాష్ట్రాలకు గాని వలసవెళ్ళినప్పుడు, ఆప్రాంతంలో తాను శాశ్వతంగా నివసించదలచుకున్నట్లు ప్రభుత్వానికి సూచిస్తే ఆ నియోజకవర్గంలో ఆ వ్యక్తిని ఓటరుగా నమోదుచెయ్యవచ్చును.

ప్రస్తుత ప్రభుత్వం చిరకాలం అధికారం చలాయించాలని చూస్తూవున్నందువల్లనే ఎన్నికలను జరపకుండా పూరుకున్నదని ప్రతిపక్షీయులు చేస్తున్న విమర్శలను ఎదుర్కొనడానికి, ఎన్నికలను ఇక విలంబన ఏమీలేకుండా సాధ్యమైనంత త్వరలో జరపడానికి నెహ్రూ ప్రభుత్వం ఆదుర్దాపడుతున్నది.

అవినీతి నిర్మూలన

ప్రభుత్వోద్యోగులకు శిక్షలు

మద్రాసు, జనవరి 6—

గడచిన సెప్టెంబర్‌లో 13 మంది ప్రభుత్వోద్యోగులకును లంచగొండితన నేరానికి ప్రభుత్వం తగు విధంగా శిక్షించింది. వీరిలో కొందరిని బర్తరఫ్‌చేసి మరికొందరికి జీతాలు తగ్గించింది.

సెప్టెంబర్ మాసాంతానికి, లంచగొండితన నేరం ఆరోపించబడిన 185 మంది ఉద్యోగులపై విచారణ పూర్తికాలేదు. అదేమాసంలో అవినీతికి పాల్పడినట్లు ఋజువుకాని 10 మంది ఉద్యోగులపై ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోలేదు.

కొచ్చిన్‌కు సయాం బియ్యం

మద్రాస్, జనవరి 6—

2,361 టన్నుల సయాం బియ్యంతో ఒక ఓడ జనవరి నాలుగవ తేదీని కొచ్చిన్ రేవు చేరింది. ఈ కోటా తిరువాన్కూర్, కొచ్చిన్ సంస్థానాలలో వినియోగించబడుతుంది.

బొంబాయికి గవర్నర్-జనరల్ రాజాజీ ఆగమనం

బొంబాయి, జనవరి 7—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేటి మధ్యాహ్నం 12-30 గంటలకు బొంబాయి చేరుకున్నారు. ఆయనకు విమానాశ్రయంవద్ద బొంబాయి గవర్నర్ సర్ మహారాజసింగ్ స్వాగతమొసగి బొంబాయి ప్రధానికి, ఇతరమంత్రులకు రాజాజీని పరిచయం చేశారు. అప్పుడు రాజాజీకిస్వాగతమొసగడానికై పలువురు పురప్రముఖులు హాజరైనారు. విమానాశ్రయంవద్ద ఇండియన్ యూనియన్ సైనికులు రాజాజీకి స్వాగతమొసగినారు.

తొలివార్తలు

న్యూఢిల్లీ, జనవరి 7—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేటి ఉదయం విమానంలో బొంబాయికి వెళ్ళారు. ఆయన గవర్నర్-జనరల్ పదవిని స్వీకరించిన మీదట అధికార రీత్యా బొంబాయి వెళ్ళడానికి ఇదే ప్రథమ పర్యాయం. ఆయన మిలిటరీ కార్యదర్శిని, అంతరంగికకార్యదర్శిని కూడా తమతో బొంబాయికి తీసుకువెళ్లారు.

బొంబాయి కార్పొరేషన్‌వారు నేడు ఫిరోజ్‌షా మెహతా గార్డెన్స్‌లో రాజాజీకి పౌరసన్మానం చేస్తారు.

రాజాజీ జనవరి 8 వ తేదీని విమానంలో పూనాకు వెడతారు. అక్కడ ఆయనకు పూనా మునిసిపాలిటీవారు పౌరసన్మానం చేస్తారు జనవరి 9 వ తేదీని రాజాజీ "ఢిల్లీ" నౌకను దర్శిస్తారు. తరవాత ఆయనకు బొంబాయి జమియత్-ఉల్-ఉలేమా సంస్థ స్వాగతపత్రం సమర్పిస్తుంది.

బొంబాయిలో వుండగా రాజాజీకి బొంబాయి మేయర్ విందుచేస్తారు. బొంబాయిలోని పంద మహిళాసంఘాలు రాజాజీకి సన్మానం చేస్తాయి.

ఆదివారంనాడు రాజాజీకి బొంబాయి గవర్నర్ విందుచేస్తారు. బొంబాయి జర్నలిస్టుల సంఘం వారుకూడా గవర్నర్ జనరల్‌కు సన్మానపత్రం సమర్పిస్తారు

సోమవారం ఉదయం రాజాజీ భారత వాణిజ్య మండలి మందిరంలో గాంధీజీ శిలావిగ్రహము (బస్ట్) ను ఆవిష్కరిస్తారు.

రాజాజీకి మనస్వాగత మొసగడానికి బొంబాయిలో యమురుగా యత్నాలు జరుగుతున్నట్లు బొంబాయి వార్త.

ఫిబ్రవరి కడపటివారంలో అలహాబాదుకు ఆగమనం

అలహాబాద్, జనవరి 7—

ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఫిబ్రవరి కడపటివారంలో అలహాబాదుకు వచ్చి, కమలా నెహ్రూ అనుస్మృతితో నూతనంగా నిర్మించబడిన నూతన భవనాలకి స్వరాజ్‌భవన్‌లోని శిశుపోషణ గృహానికి ప్రారంభోత్సవం చేస్తారని నమ్మకంగా తెలుస్తున్నది. గాంధీజీ అస్థికలను ఫిబ్రవరి 27 వ తేదీనో లేక 28 వ తేదీనో అలహాబాదు మునిసిపల్‌బోర్డు మ్యూజియంలో రాజాజీ వుంచుతారట.

శ్రీ ఏ. కె. గోపాలన్

జామీనుపై విడుదలచేయడానికి హైకోర్టు నిరాకరణ

మద్రాసు, జనవరి 6—

మలబార్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌ను జామీనుపై విడుదల చేయవలసిందని అభ్యర్థిస్తూ మద్రాసు హైకోర్టులో పెట్టుకోబడిన పిటిషన్‌ను కొట్టివేస్తూ మిస్టర్ జస్టిస్ సోమసుందరం నేడు తీర్పుయిచ్చారు. ఉత్తర మలబార్ సెషన్స్‌కోర్టులో శ్రీ గోపాలన్‌పై ఒక కేసు విచారణలో వున్నది. కేసు విచారణలో వుండగా జామీనుపై విడుదల చేయవలసిందని ఆయన తరఫున పిటిషన్ పెట్టుకోగా మిస్టర్ జస్టిస్ సోమసుందరం పై విధమైన తీర్పు యిచ్చారు.

సర్వోదయ సమాజ ప్రథమ వార్షికోత్సవం

నాగపూర్, జనవరి 6—

సర్వోదయ సమాజ ప్రథమ వార్షికోత్సవాన్ని జనవరి 30 వ తేదీన రాజాఘాట్‌లో జరపాలని నిర్ణయించబడింది. గాంధీజీ అస్థికలను నిక్షిప్తం చేసిన ప్రాంతాలలోకూడా ఫిబ్రవరి 12 వ తేదీన ఇట్టి తిరునాళ్లే జరుగుతవట.

దేశంలోని గ్రామగ్రామాన, ప్రతి పట్టణంలో జనవరి 30 వ తేదీన "సర్వోదయ దినోత్సవాన్ని" జరపాలనీ, సర్వోదయ సమాజ సేవకులసమావేశాన్ని మార్చినెల రెండవవారంలో జరపాలనీ కూడా నిర్ణయించబడింది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్

(ఎ) ప్లెబిసైట్ సందర్భంలో ఓటుచేసేవారిపై ఒత్తిడిచేయడంగాని, మొహమాట పెట్టడంగాని, భయపెట్టడంగాని, లంచమిచ్చి వశపరుచుకోవడంగాని, మరొకవిధంగా లోబరుచుకోవడంగాని జరగకుండా చూడాలి;

(బి) న్యాయంగా, సక్రమంగా వుండగల రాజకీయ ప్రచారాలను సంస్థానంలోని ఏ ప్రాంతంలోనైనా నిషేధించరాదు. మతవర్గ, వర్ణ వివక్షత లేకుండా సంస్థాన ప్రజలందరికీ స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని ప్రకటించుకోడానికి ఇండియా, పాకిస్థాన్‌లలో దేనిలో సంస్థానం ప్రవేశించాలన్న విషయమై తమ అభిప్రాయం ప్రకారం స్వేచ్ఛగా ఓటింగ్ చేయడానికి అవకాశం వుండాలి. వాక్, సభ, పత్రికా స్వాతంత్ర్యాలు మాత్రమే గాక న్యాయశాస్త్రానికి విరుద్ధంకాకుండా వుండగలంతవరకు సంస్థానంలోనికి ఇతర ప్రాంతాలవారు రావడానికి, సంస్థానంలోనివారు ఇతర ప్రాంతాలకు వెళ్ళడానికి కూడా స్వేచ్ఛ వుండాలి.

(సి) రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలి;

(డి) సంస్థానంలోని అన్ని ప్రాంతాలలోను వున్న మైనారిటీ వర్గాలవారందరికి తగు రక్షణ చేకూర్చాలి.

(ఇ) ఏ విధంగానైనా సరే ప్రజలలో ఎవరినైనా హింసించడం జరుగరాదు.

(8) తనకు ఏ ఏ సమస్యలవిషయమై కమీషన్ సహాయం అవసరమని తోచితే ఆ సమస్యలలో కమీషన్‌కు ప్లెబిసైట్ నిర్వహణాధికారి ప్రతిపాదించవచ్చు. తనకివ్వబడిన బాధ్యతలలో దేనినైనా నిర్వహించవలసిందిగా ప్లెబిసైట్ నిర్వహణాధికారికి కాశ్మీర్ కమీషన్ అధికార మివ్వవచ్చు.

(9) ప్లెబిసైట్ పూర్తికాగానే దాని ఫలితాన్ని కాశ్మీర్ కమిషన్‌కు, కొత్త కాశ్మీర్ ప్రభుత్వానికి ప్లెబిసైట్ నిర్వహణాధికారి నివేదించగలడు. అప్పుడు, ప్లెబిసైట్ నిష్పాక్షికంగా, న్యాయంగా, స్వేచ్ఛగా జరిగిందో లేదో భద్రతా సంఘానికి కాశ్మీర్ కమిషన్ నివేదిస్తుంది.

(10) యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు జరగగానే 1948 ఆగస్టు 13 వ తేదీనాటి కమిషన్ తీర్మానంలోని మూడవభాగంలో వివరించబడిన ప్రకారం సమాలోచనలు జరిపినపిమ్మట ఈ ప్రతిపాదనల వివరాలు ప్రకటించబడగలవు. ఈ సమాలోచనలలో ప్లెబిసైట్ నిర్వహణాధికారికూడా పాల్గొంటారు.

1948 ఆగస్టు 13 వ తేదీనాటి కమిషన్ తీర్మానంలో వివరించబడినప్రకారం యుద్ధవిరమణ షరతులపై ఒడంబడిక కుదరడంచేత 1949 జనవరి ఒకటవతేదీ రాత్రి 11-59 గంటలనుంచి యుద్ధవిరమణను ప్రకటిస్తూ ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూ ఉత్తరువులు జారీ చేసినందుకు ఆ ప్రభుత్వాలను కమిషన్ అభినందిస్తున్నది.

1948 ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంవల్ల అనుబంధంగా ఇప్పుడు సూచించబడిన ప్రతిపాదనలవల్ల తనకు సంక్రమించిన బాధ్యతలను నిర్వర్తించడానికై ఇండియా ఉపఖండానికి తక్షణం మరలి వెళ్ళడానికికూడా కమిషన్ తీర్మానిస్తున్నది.

ఇండియా, పాకిస్థాన్‌ల సమ్మతి

లేక్‌సక్సెస్, జనవరి 6—

కాశ్మీర్ కమిషన్ నేడు తిరిగి ఇక్కడ సమావేశమై, సమావేశానంతరం ఇలా ఒక ప్రకటన చేసింది:—

"కమిషన్‌లోని కొలంబియా ప్రతినిధి డాక్టర్ లోజానో న్యూఢిల్లీ, కరాచీలలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలతో తాను జరిపిన సంప్రతింపులను, ఇండియా, పాకిస్థాన్‌లలో దేనిలో జమ్ము, కాశ్మీర్ సంస్థానం చేరవలసి వున్నదన్న విషయమై సంస్థానంలో ప్లెబిసైట్ తీసుకోడానికి కమిషన్ చేసిన ప్రతిపాదనను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు సమ్మతించిన విషయాన్ని నివేదించాడు.

ప్లెబిసైట్ నిర్వహణాధికారి

లేక్‌సక్సెస్, జనవరి 6—

కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణాధికారి పదవికి జనరల్ ఐసెన్‌హోవర్ పేరు ఎన్నడూ సూచించబడలేదని మిత్రరాజ్యసమితి అధికారవర్గాలవారు అంటున్నారు.

ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా జనరల్ ఐసెన్‌హోవర్ నియామకానికి పాకిస్థాన్ ప్రభుత్వం సమ్మతించిందని కరాచీనుంచి వచ్చిన వార్తపై వ్యాఖ్యానంచేస్తూ ఆ వార్తను పై విధంగా మిత్రరాజ్యసమితి అధికారులు ఖండించారు.

జనరల్ ఐసెన్‌హోవర్ ప్రస్తుతం కొలంబియా యూనివర్శిటీ అధ్యక్షపదవిని నిర్వహిస్తున్నాడు. ఆయన నేడు న్యూయార్క్‌లో లేడు. కాని, ఆయన సన్నిహితులు ఆ పదవిని ఆయన ఆమోదించడం అసంభవమే కావచ్చునని అన్నారు.

ప్లెబిసైట్ నిర్వహణలో పాకిస్థాన్ ప్రతినిధి

కరాచీ, జనవరి 6—

పోర్టుఫోలియో లేకుండా కొత్తగా నియమించబడిన పాకిస్థాన్ మంత్రి నవాబ్ ముష్తాక్ అహమ్మద్ గుర్మానీకి కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణలో పాకిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యత అప్పగించబడింది.

ఆయన త్వరలోనే రావల్పిండికి వెళుతున్నాడు. అక్కడనే తాత్కాలికంగా తన కార్యాలయాన్ని ఆయన ఏర్పాటు చేసుకుంటాడు.

శ్రీ కళా వెంకట్రావుగారు ఢిల్లీ పయనం

మద్రాసు, జనవరి 7—

భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ కె. కామరాజనాడార్ నేటి వుదయం విమానంలో చెన్నపురినుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

అస్సాం రాష్ట్రం గవర్నర్ గిరీ

డాక్టర్ సుబ్బరాయన్ నియామకం సంభవమా?

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 6—

అస్సాం గవర్నర్‌గా మద్రాసు మాజీమంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ నియమించబడవచ్చునని రాజ్యాంగ పరిషత్తు లాబీవర్గాలలో కాకాగా వదంతులు పుట్టినవి. ఆ పదవిని శ్రీ కె. యం. మున్షీ, సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌లు నిరాకరించినట్టు తెలుస్తున్నది. ప్రభుత్వంలో కొంత పలుకుబడి గలవారు ఇప్పటికింకా ఆ పదవికి సర్ ఎ. రామస్వామి మొదలియార్‌ను నియమించాలని ప్రయత్నిస్తునే వున్నారట. అయితే, సివిల్ ఉద్యోగినిగాని కాంగ్రెసు వాదికానివారినిగాని తాము ఆమోదించబోమని రాజ్యాంగ పరిషత్తులోని అస్సాం ప్రతినిధులు స్పష్టంచేశారు. అందుచేత రామస్వామి మొదలియార్ నియామకం అసంభవమేకావచ్చు. పోతే మిగిలినవారు డాక్టర్ పి. సుబ్బరాయన్, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగార్లు వీరిద్దరిలోకూడా అస్సాం గవర్నరుగా నియమించబడగల అవకాశం డాక్టర్ సుబ్బరాయన్‌కే ఎక్కువకాగలదని లాబీవర్గాలవారు అంటున్నారు.

శరణార్థుల ఆస్తులు

ఇండో-పాకిస్థాన్ సమావేశంలో ఈసారి ప్రధాన చర్చనీయాంశం

కలకత్తా, జనవరి 6—

ఇండియా-పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం కరాచీలో జనవరి 9, 10 తేదీలలో జరగనున్నది. శరణార్థులను గురించి జరిగిన ఢిల్లీ ఒడంబడికను అమలు జరపడం విషయమై ఈ సమావేశంలో ప్రతినిధులు ముఖ్యంగా చర్చించనున్నారు. ఈ సందర్భంలో శరణార్థుల ఆస్తుల పరిపాలన సంఘాలను శాసనరీత్యా నియమించడం గురించికూడా ప్రతినిధులు చర్చించనున్నారు.

ఈ సమావేశంలో శ్రీ సంతోష్‌కుమార్ బాసు, మిస్టర్ అబ్దుల్లా-అల్-మహమద్ (ఇండియా-పాకిస్థాన్‌ల డిప్యూటీ హైకమిషనర్లు), అస్సాం, త్రిపుర, కూచ్‌బిహార్ సంస్థానాల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఈ సమావేశంలో పాల్గొనడానికై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులు జనవరి 8 వ తేదీని విమానంలో కరాచీకి వెళుతున్నారు.

పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడు జఫ్రుల్లా కావచ్చు

కరాచీ, జనవరి 6—

జనవరి పదవ తేదీని కరాచీలో జరుగనున్న ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధివర్గానికి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నాయకత్వం వహించగలడని తెలుస్తున్నది.

పాకిస్థాన్ అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి ఖ్వాజా షహాబుద్దీన్ కూడా పాకిస్థాన్ తరఫున ఈ సమావేశంలో పాల్గొనగలడని తెలుస్తున్నది. ఈ సమావేశం నాలుగు రోజులపాటు జరగగలదని తెలుస్తున్నది.

తూర్పు, పశ్చిమ బెంగాలుల మధ్య గల సరిహద్దు వివాదాలు, ఆర్థిక, రాజకీయ సమస్యలు ఈ సమావేశంలో చర్చించబడగలవని తెలుస్తున్నది.

బొంబాయిలో 1557 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టు

బొంబాయి, జనవరి 6—

కొంతకాలంగా అజ్ఞాతవాసం సాగిస్తూ విధ్వంసక చర్యలు జరుపుతున్నట్లు అనుమానం కలిగిన ఆర్. ఎస్. ఎస్. సభ్యులను ఇద్దరిని బొంబాయి పోలీసులు నేడు అరెస్టుచేశారు. ఇప్పటికి బొంబాయిలో ఈ సందర్భంలో మొత్తం 1,557మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులు అరెస్టుచేయబడినారు.

ఝాన్సీలో అరెస్టులు

ఝాన్సీ, జనవరి 6—

ఝాన్సీలో రెండువారాలపాటు పరిస్థితి ప్రశాంతంగా వున్నమీదట తిరిగి ఆర్. ఎస్. ఎస్ సభ్యులు నిన్న సత్యాగ్రహంచేసి, కారాగార బద్ధులైనారు. అంతకుపూర్వం ఝాన్సీలో ఆర్. ఎస్. ఎస్. కరపత్రాలు పంచిపెట్టబడినవి.

నాగపూర్‌లో అరెస్టులు

నాగపూర్, జనవరి 5—

నాగపూర్‌లో 20 మంది ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు నేటి సాయంకాలం మూడు జట్లుగా బయలుదేరి నిషేధాజ్ఞలను ధిక్కరించి ఊరేగింపులు ఏర్పాటుచేసిన నేరానికి అరెస్టు చేయబడినారు.

ఆర్. ఎస్. ఎస్. కు శ్రీ బాలకృష్ణశర్మ హితవు

న్యూఢిల్లీ, జనవరి 5—

ఆర్. ఎస్. ఎస్. వారు సత్యాగ్రహాన్ని మానివేసి తమకార్యక్రమాన్ని బహిరంగంగా కొనసాగించాలని కోరుతూ రాజ్యాంగ పరిషత్సభ్యుడు పండిట్ బాలకృష్ణశర్మ నేడొక ప్రకటన చేశాడు

సింధీ శరణార్థులకు కఠినశిక్ష

టిక్కెట్లులేకుండా రైలుప్రయాణం చేసినందుకు

జబ్బల్పూర్, జనవరి 6—

దాదాపు పందమంది సింధీ శరణార్థులు టిక్కెట్లు లేకుండా ప్రయాణంచేస్తూ, అధికారులు హెచ్చరించినా, రైలునుంచి దిగనందున వారిని కట్నీలో పోలీసులు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు ముందు హాజరుపెట్టారు. ఈ శరణార్థులకు మేజిస్ట్రేటు జరిమానాలు విధించారు. జరిమానాలు చెల్లించడానికి శరణార్థులు నిరాకరించినందున, వారికి చెరి ఒక నెలరోజులు కఠినశిక్ష విధించబడినది.

మద్రాసు, జనవరి 6—

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడినందుకు శ్రీ కె. కామరాజనాడార్‌ను (తమిళనాడు కాంగ్రెస్‌సంఘం అధ్యక్షుడు) అభినందిస్తూ ప్రముఖులు పెక్కుమంది తంతులు పంపినారు. ఇండియా కార్మికశాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్, ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగార్లుకూడా అభినందనలు అందజేశారు.

"హిందువులతో ద్వేషం తగదు"

శిఖ్ఖులకు సర్దార్ కర్తార్‌సింగ్ హెచ్చరిక

సిమ్లా, జనవరి 6—

శ్రీ జ్ఞాని కర్తార్‌సింగ్ (తూర్పు పంజాబ్ అభివృద్ధి శాఖామంత్రి) గురుగోవిందసింగ్ జన్మదినోత్సవాల సందర్భంలో ఇక్కడ నేడు జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, హిందువులకు, శిఖ్ఖులకు మధ్య ఇదివరకే మనస్పర్ధలు ఏర్పడి వున్నవి గనుక, వాటిని మరింత రెచ్చగొట్టేలాటి పనులేవీ చేయకూడదని శిఖ్ఖులను హెచ్చరించాడు.

శిఖ్ఖులు ఈ దేశంలోనే జీవించి, ఇక్కడే తనువు చాలించాలి గనుక వారు హిందువులతో తగవులు పెట్టుకోడం సముచితంకాదని ఆయన శిఖ్ఖులను హెచ్చరించాడు.

డాక్టర్ గోపీచంద్ భార్గవ ప్రసంగిస్తూ, గురుగోవింద సింగ్ కనపరిచిన ఉన్నతాదర్శాల ప్రకారం శిఖ్ఖులు నడుచుకోవాలని విజ్ఞప్తిచేశాడు.

త్వరలో మరికొన్ని రేడియో కేంద్రాలు

శ్రీ దివాకర్ వివరణ

బొంబాయి, జనవరి 6—

ఇండియా ప్రచురణ శాఖ మంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నిన్న మహారాష్ట్ర వాణిజ్య మండలి జరిపిన సన్మాన సందర్భంలో ప్రసంగిస్తూ ఇక కొన్ని నెలలలో మరికొన్ని ప్రాంతాలలో ప్రసారకేంద్రాలు నెలకొల్పబడగలవని అన్నాడు.

ధార్వార్‌లో ఒక పైలట్ స్టేషన్ త్వరలో నెలకొల్పబడుతుందని, కాలికట్, అహమదాబాదులలో రేడియోకేంద్రాలు నెలకొల్పబడుతాయని అన్నారు.

ప్రచారప్రసారశాఖలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి. గనుక వాటిని కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకోగలదని, ఇదివరకే బరోడా కేంద్రాలన్నీ స్వాధీనపరచుకొన్నదని, త్వరలో మైసూరునుకూడా స్వాధీనపరచుకొనగలదని అన్నాడు.

మైసూరు కేంద్రం చాలా చిన్నది గనుక దాని మరింత సాధనసంపత్తితో బెంగళూరులో స్థాపించనున్నదనీ ఇది కర్ణాటక దేశానికంతా ఉపయోగపడగలదనీ అన్నాడు.

బొంబాయిలో కొత్త రేడియో కేంద్రం

శ్రీ దివాకర్‌చే పరిశీలన

బొంబాయి, జనవరి 6—

బొంబాయి సివార్లలో మలాడ్-మార్వేరోడ్డు ప్రక్క, ఇతోధిక విద్యుచ్ఛక్తితో నడవగల రేడియో ప్రసార కేంద్రాన్ని నెలకొల్పడంకోసం ఎన్నుకున్న స్థలాన్ని నేడు పరిశీలించాడు.

ఆలిండియా రేడియో ప్రాజెక్టు అధికారి శ్రీ చమన్‌లాల్ శ్రీ దివాకర్‌కు రెండు మీడియం వేవ్ ప్రసారక యంత్రాల సాంకేతికవిషయాలను గురించి వివరించారు. ఈ రెండు యంత్రాలు ఒకేమారు గుజరాతీ, మరాఠీ, కార్యక్రమాలనుకొనసాగించగలవు.

ఆంధ్రనాటక కళాపరిషత్సభలు

విజయవాడ రేడియో నుంచి ప్రసారం

మద్రాసు, జనవరి 7—

విజయవాడ రేడియోలో 8 వ తేదీ రాత్రి 9-30 నుంచి 10 గంటలకు 357.1 మీటర్లలో ఏలూరులో జరుగనున్న ఆంధ్రనాటక కళాపరిషత్తు 15 వ వార్షికోత్సవ తొలినాటి కార్యక్రమం ప్రసారం చెయ్యబడుతుంది.

నాగపూర్‌లో విశ్వవిద్యాలయ కమిషన్ కార్యక్రమం

నాగపూర్, జనవరి 6—

డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతను ఏర్పడిన విశ్వవిద్యాలయ కమిషన్ సి. పి. లో మూడు రోజులపాటు పర్యటన చెయ్యడంకోసం హైదరాబాదునుంచి ఇక్కడికి జనవరి 8 వ తేదీని రాగలదని తెలుస్తున్నది.

ఈ కమిషన్‌వారు రాష్ట్రంలో ప్రముఖ విద్యావేత్తల సాక్ష్యాన్నేకాకుండా, నాగపూర్, సాగర్ విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సాక్ష్యాన్నికూడా వినగలరని తెలుస్తున్నది. విద్యాశాఖా మంత్రి శ్రీ దేశ్‌ముఖ్, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ ఏ. కె. ఝా, ఇద్దరూ కూడా తమ స్వంత హోదాలో సాక్ష్యం ఇవ్వగలరని తెలుస్తున్నది.

డాక్టర్ రాధాకృష్ణన్ జనవరి 7 వ తేదీని నాగపూర్ విశ్వవిద్యాలయం ట్రెయినింగ్ కళాశాల విద్యార్థుల సభలో ఉపన్యసించగలరని తెలుస్తున్నది.

చెన్నపురిలో కుష్ఠువ్యాధి నివారణ

"ఆడ్‌హాక్" కమిటీ సూచనలకు ప్రభుత్వం ఆమోదం

మద్రాస్, జనవరి 6—

చెన్నపురిలో కుష్ఠువ్యాధి నివారణకు కార్పొరేషన్, ప్రభుత్వం సమష్టి కృషి జరపడానికి ఒక పథకాన్ని సూచించే నిమిత్తం నియమించబడిన ఆడ్ హాక్ కమిటీ సిఫారసును ప్రభుత్వం ఆమోదించింది.

చెన్నపురిలో ముందుగా కుష్ఠువ్యాధి చికిత్సాలయాలు రెండింటిని కార్పొరేషన్ నెలకొల్పాలని, డాక్టర్లను, ఇతర సిబ్బందినికూడా నియమించాలని కమిటీ సూచించింది. మాధవంకాలంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు ఒక శానిటోరియం నెలకొల్పాలని కూడా సిఫారసుచేసింది.

శానిటోరియం స్థాపన కయ్యే ఖర్చులో (మొత్తం ఐదు లక్షలకుపైన) సగం గ్రాంటుగాను, తక్కిన ఋణరూపంలోను మంజూరు చేయవలసిందని కార్పొరేషన్ కమిషనర్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ప్రస్తుతానికి ఈ ప్రయత్నాన్ని విరమించవలసిందని, 1950-51 ఆర్థిక సంవత్సరంలో అవసరమైతే ఋణానికి దరఖాస్తు పెట్టుకోవలసిందని ప్రభుత్వం సమాధానం యిచ్చింది.

ఎగుమతి, దిగుమతులు

ప్రభుత్వానికి పోర్ట్‌ట్రస్ట్ అధికారులు తెలియపరచవలసిన వివరాలు

మద్రాస్, జనవరి 6—

ఇండియాలోని రేవులలో ఎన్నిటన్నుల సరుకు దిగుమతి చేయబడుతున్నదీ, ఆ రేవులనుండి ఎన్ని టన్నుల సరుకు ఎగుమతి చేయబడుతున్నదీ పోర్టుట్రస్ట్ అధికారులు ప్రభుత్వానికి (రవాణాశాఖకు) నిర్ణీతకాలంలో తెలియపరుస్తూవుంటారని మద్రాసు పోర్టుట్రస్ట్ చైర్మన్ మిస్టర్ జి. అలెగ్జాండర్ నేడు "ఆంధ్రపత్రిక" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నాడు. ఇప్పటివరకు సరకు సంఖ్య పరిమాణం గురించి మాత్రమే తెల్పబడుతున్నది.

ఇటీవల బొంబాయిలో జరిగిన పోర్టుట్రస్ట్ అధ్యక్షుల సమావేశం చేసిన నిర్ణయాలుగురించి ప్రస్తావించిన సందర్భంలో ఆయన పైవిషయాలను వెల్లడించాడు.

"ఇండొనీసియా దినోత్సవం"

మద్రాసు, జనవరి 6—

దక్షిణాది హొలాండుదాడికి గురైన ఇండొనీసియా ప్రజలపట్ల సానుభూతి తెల్పుతూ జనవరి తొమ్మిదవ తేదీని "ఇండొనీసియా దినోత్సవం" జరపవలసిందిగా సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఇటీవల చేసినవిర్ణయాన్ని అనుసరించి ఆ తేదీని తమిళనాడు అంతటా సభలు, ఊరేగింపులు జరపవలసిందని తమిళనాడు సోషలిస్టుపార్టీ కార్యదర్శి నేడొక విజ్ఞప్తి చేశాడు.

జనవరి 16వ తేదీని ఇండొనీసియా దినోత్సవం జరపవలసిందిగా చెన్నరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధ సంస్థలు ఆదేశించబడినవి.

దేశంలో

విలిమ్ నిడిని

[illegible]

మిల్లర్ల అన్యాయం

కిస్తులను ధాన్యం రూపంతో చెల్లించవలసిందిగా సూచన

[illegible]

తెలుగు ప్రాశస్త్యం

ఆకివీడులో శ్రీ తమిడిపాటి కామేశ్వరరావుగారి ప్రసంగం

[illegible]

కమ్యూనిస్టులపై చర్యకు నల్లగొండ, వరంగల్ జిల్లాలకు కొత్త సైనిక దళాల పయనం

హైదరాబాద్, జనవరి 8 —

నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టుల ఉపద్రవాలను అణచివేయడానికి తీవ్రచర్యలు తీసుకోబడ్డవి. మైసూరు పదాతిసైన్యానికి చెందిన మరికొన్ని దళాలు గత వారం ఈజిల్లాలలోని ఖమ్మంమెట్టు మున్నగు ప్రధాన పట్టణాలకు వచ్చాయి.

ఈ జిల్లాలలో బందోబస్తుకు తోడు, భూమి సంస్కరణలుకూడా తలపెట్టబడుచున్నవి. గనుక ఈ రెండు చర్యలతోను కమ్యూనిస్టులు పూర్తిగా హతమారిపోగలరని ఆశించబడుతున్నది.

ప్రస్తుతం మద్రాసు అధికారులతో సంప్రతింపులు జరుపుతున్న హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎన్ వి ప్యాటో హైదరాబాద్ ఎంస్థావ ప్రాంతంనుంచి మద్రాసురాష్ట్ర ప్రాంతంలోకి ఒక్క కమ్యూనిస్టుకూడా పారకుండా కట్టుదిట్టాలు చేయగలరని తెలుస్తున్నది.

గుత్తెరిగి ఇరుగుపొరుగువారితో స్నేహభావంతో మెలగేవిధానాన్ని అలవరచుకోవాలని మేము కోరుతున్నాము.

ప్రయాణీకుల బస్సుపై కమ్యూనిస్టుల దాడి

డ్రైవరు మరణం, ఏడుగురికి గాయాలు

హైదరాబాద్, జనవరి 8 —

ఈ నెల 4 వ తేదీన వరంగల్ జిల్లా కొత్తగూడెంలో బస్సుపై ప్రయాణం చేస్తున్న బస్సుపై పొంచుకొన్న కమ్యూనిస్టులు దాడిచేసి డ్రైవరును చంపి, ఏడుగురు ప్రయాణీకులకు గాయపరిచారని స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి వర్తమానం చేరింది.

కాలేజీ విద్యావిధాన పరిశీలక సంఘం

హైదరాబాదులో వివిధ విద్యాసంస్థల పరిశీలన

[illegible]

రేపల్లెకాలంలో ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నం

[illegible]

హైదరాబాదులో జమైత్ సద్భావ సంఘం

భారత ప్రభుత్వాన్ని విశ్వసించవలసిందని ముస్లిములకు అభ్యర్థన

[illegible]

భద్రాచల రామాలయం

లాయిక్ అలీ బర్తరఫ్ చేసిన ధర్మకర్తకు మరల పదవి

(మన విలేఖరి)

భద్రాచలం, జనవరి 4 —

భద్రాచలంలోని రామాలయానికి 25 సంవత్సరాలుగా మేనేజరుగా పనిచేసూ లాయిక్ అలీ ప్రభుత్వంచే సస్పెండ్ చేయబడ్డ శ్రీ చిలుకూరి కాయన్నగారిని ప్రస్తుత మిలిటరీ ప్రభుత్వం తిరిగి నియమించింది. సస్పెండ్ చెయ్యబడ్డ కాలానికి పూర్తిజీతం ఇచ్చే ఏర్పాటు జరుగుతున్నట్టు నమ్మకంగా తెలుస్తున్నది.

మొయిన్ నవాజ్ జంగ్ కరాచీ రాక

కరాచీ, జనవరి 8 —

[illegible]

తూర్పు పంజాబ్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం వాయిదా

[illegible]

కస్తూరిబా, గాంధీజీ నిధుల ప్రతినిధుల మహాసభ

శ్రీ మన్మంకర్ ఆధ్యక్షతను అర్కీ కె రె లో

[illegible]

మిహిజాంలో కొత్త రైల్వే కర్మాగారం

గోపాలస్వామి అయ్యంగార్ చే ప్రారంభోత్సవం

[illegible]

ఇండియాలో రష్యా రాయబారి

[illegible]

రాజాహుట్ వద్ద 'గాంధీజీ' వస్తుప్రదర్శన ఏర్పాటు

చిత్రకారులు, ఫోటోగ్రాఫర్ల సహకారానికి విజ్ఞప్తి

[illegible]

"మహాత్ముని స్మారక నిధికి విరాళాలివ్వండి"

ఎస్. కె. పాటిల్ విజ్ఞాపన

[illegible]

నదీజలాల వినియోగం

ప్రాజెక్టుల కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం ఆధ్వర్యం క్రింద సమష్టిగా నిర్వహించదగునని ఇండియాకు టెన్నెసీ వాలీ పరిపాలక వర్గాధ్యక్షుని సూచన

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, జనవరి 8 —

టెన్నెసీవాలీ ప్రాజెక్టు పరిపాలక వర్గాధ్యక్షుడు డాక్టర్ ఎ. ఇ. మోర్గన్ నిన్న సాయంకాలం నిజాం కాలేజీలో జరిగిన సభలో ప్రసంగిస్తూ భారతదేశంలోగల వివిధముల నదుల ప్రాజెక్టులను, సమష్టిగా నిర్వహించడంకోసం ఇండియా ప్రభుత్వం తగు చట్టాలు చేయదగునని సూచించాడు.

[illegible]

సర్ రాధాకృష్ణన్ ప్రశంస

[illegible]

విఫణి వీధి

నవరసు రేటు

మద్రాసు, జనవరి 7 —

అమ్మకం వస్తు	రు అ. పై.
నవరం దిల్లదర	74 8.0
హిస్లా బంగారం	113 10.1
మూసా బంగారం	112 0.0
వెండి వంకతులాలు	178. 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	144.12.0	145. 8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)		319. 0.0

కొబ్బరినూనె

(30 పౌన్లు) గం తన్ని 1 4	34.4.9	34. 8.9

పంచదార

(బందరు) "కాన్‌పూర్"	90.0.0	94. 8.0

ఆముదం

(500 పౌన్లు) దారువ	355. 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 6 —

నేటి ఓపెనింగు	32.27
నేటి క్లోజింగు	32.30

1949 సర్వధారినామ సంవత్సర
పుష్యమాస శుద్ధ నవమి
శనివారం జనవరి 8-వ తేదీ
నవమి పూర్తిగా
అశ్విని నక్షత్రం పూర్తిగా
వర్జ్యం: తెల 4-7 నుండి 5-51 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[ఆదివారం, జనవరి 9]

విజయవాడ

[illegible]

మద్రాసు

[illegible]

కార్మిక శాఖామంత్రుల సమావేశం

ఢిల్లీలో జనవరి 17, 18 తేదీలలో

[illegible]

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

[illegible]

నెరిసిన వెంట్రుకల ఔషధము

[illegible]

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావరోధానికి ఆంధ్ర నాయకుల ప్రతిఘటన

భారత రాజ్యాంగ పరిషత్తులో రాష్ట్రీయ శాసనసభల నిర్మాణసూత్రం చర్చకువచ్చిన సందర్భంలో

శ్రీ భాగ్ ఒడంబడిక విచ్ఛిత్తికాగలదని వాదించగా శిబ్బన్‌లాల్ సక్సేనా సవరణపై నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 7—

రాష్ట్రాలలోని లెజిస్లేటివ్ అసెంబ్లీల స్వరూపాన్ని, ప్రాతినిధ్య నిష్పత్తిని గురించిన సూత్రానికి ప్రొఫెసర్ శిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించిన సవరణను నేడు రాజ్యాంగ పరిషత్తులో ఆంధ్రప్రతినిధులందరు తీవ్రంగా ప్రతిఘటించడంచేత ఈ సూత్రంపై చర్చ నేటికి వాయిదా వేయబడింది.

ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికి, భావి ఆంధ్రరాష్ట్రంలో రాయలసీమ చేరడానికి ప్రాతిపదికగా సర్కార్ జిల్లాలకు రాయలసీమకు అసెంబ్లీలో వుండదగు ప్రాతినిధ్యనిష్పత్తినిగురించి లోగడ ఆంధ్రనాయకులమధ్య జరిగిన ఒడంబడిక అమలుజరగడానికి ఈ సవరణ ప్రతిబంధకం కాగలదని ఆంధ్ర నాయకులు వాదించారు.

1913 లోనే ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణోద్యమం ప్రారంభమైనప్పటికీ, ఇంతవరకు ప్రత్యేక రాష్ట్రంకోసం వేచి వుండవలసిందిగా ఆంధ్రులకు హిత వచనాలు చెప్పడం మాత్రమే జరుగు...

ప్రతినిధుల ప్రసక్తితెచ్చి శ్రీ లాలా ఇంకా ఇలా అన్నారు:—

"ఆంధ్రదేశంలోని ముఖ్యమైన రెండు ప్రాంతాలు సర్కార్, రాయలసీమలు. మద్రాసు అసెంబ్లీలో ఈ రెండు ప్రాంతాల ప్రతినిధులు సమానంగా వుండాలని ఆ రెండు ప్రాంతాలమధ్య ఒక ఒడంబడిక (శ్రీ భాగ్ ఒడంబడిక) ఆమలులో వున్నది. లక్షమంది ప్రజలకొక ప్రతినిధివుండాలన్న నియమాన్ని సవరించి, ప్రమాణాన్ని 75 వేలకు తగ్గించితే వెనుకబడివున్న ప్రాంతాలకు ఇతోధికంగా ప్రాతినిధ్య మివ్వదలచితే రాయలసీమకు 116 స్థానాలు, సర్కార్ జిల్లాలకు 118 స్థానాలు తమిళనాడుకు 215 స్థానాలు మలబారుకు 36 స్థానాలు, దక్షిణ కెనరాకు 14 స్థానాలు లభించగలవు. ఆ విధంగా ఆంధ్రరాష్ట్రానికిమొత్తంమీద 234 స్థానాలు, తమిళనాడుకు 216 స్థానాలు లభించగలవు. తమిళనాడు జనాభా 230 లక్షలు, ఆంధ్రుల జనాభా 200 లక్షలు ఆయినప్పటికీ, ఏవిధంగా తమిళనాడుకంటె ఆంధ్రులకే...

...యించుకున్నామని, ఆ నిష్పత్తిప్రకారమే ఆంధ్రదేశానికి ఇవ్వబడిన కోటానుంచి సర్కార్, రాయలసీమల మధ్య పంచుకొనడం జరుగుతున్నదని శ్రీ నాగప్ప అన్నారు.

ఆచార్యరంగా ప్రతిఘటన

ఆచార్య రంగా పైసవరణను విమర్శిస్తూ రాష్ట్ర శాసనసభలలో జనాభా నిష్పత్తినిబట్టి ప్రాతినిధ్యం ఇవ్వడంలో, ప్రతినిధుల కోటా అన్ని నియోజక వర్గాలలోను ఒకే విధంగా వుండాలనే సిద్ధాంతాన్ని తాను అంగీకరిస్తున్నప్పటికీ, మతవర్గ దృష్టితోకాని, జాతికులాల ప్రతికూల విధానాలతో కాని, కాక సాంఘికార్థిక ప్రాతిపదికదృష్ట్యా కొన్ని ప్రాంతాలకు ప్రత్యేకావసరాలు వున్నవి గనుక, వాటిని తీర్చడానికి ప్రత్యేకావకాశాలు కలిగించాలని అన్నారు. ఈ సందర్భంలో రాయలసీమ సమస్యను ఉదహరించి, ఈ విషయమై ఆంధ్రులు లోగడ చేసుకున్న ఒడంబడిక అమలుకావడమే వారి వాంఛితమని, రాయలసీమ జిల్లాలకు అత్యధిక ప్రాతినిధ్యం వుండాలని ఆంధ్రులందరుఅంగీకరించారని ఆయన అన్నారు. ఇది కలవరపెట్టే ప్రశ్నే అయినప్పటికీ రాయలసీమ, సర్కార్ జిల్లాల నియోజకవర్గాలలో కొంతభేదం పాటించడానికి ఆంధ్రులకు అవకాశం ఇవ్వవలసిందిగా రాజ్యాంగ పరిషత్తును అభ్యర్థించారు. ఈ దేశాను ఇండియా పార్లమెంటు నియోజక వర్గాల విషయంలోను, రాష్ట్రాలకు సంబంధించినంతవరకు అస్సాంలోని...

జనాభా లెక్కలు కొత్తగా తియాలి

అస్సాం ప్రధాని అభ్యర్థన

తమిళులకు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు హామీ

(మిగతా 2 వ పేజీలో)

అసెంబ్లీ సభ్యుల సంఖ్య 450 వరకు పెంచడానికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూ ఢిల్లీ, జనవరి 6—

ఇండియన్ యూనియన్‌లో చేరిన రాష్ట్రాల శాసనసభల నిర్మాణానికి సంబంధించిన 148 వ సూత్రాన్ని, ఉభయ శాసనసభలు వుండవలసిన రాష్ట్రాలను (మద్రాసుతో సహా) పేర్కొంటూ డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణతో సహా, ఇండియా రాజ్యాంగపరిషత్తు నేడు ఆమోదించింది.

కౌన్సిలు సభలను ఏర్పాటుచేసినందుకు వచ్చిన విమర్శలకు జవాబుచెబుతూ 304 సూత్రాన్ని గురించి చర్చ జరుగుతున్నప్పుడు సభవారు కావాలంటే కౌన్సిల్ నిర్మాణానికి సంబంధించిన నియమాలను సడలించవచ్చునని, అప్పుడు తాను ఎలాంటి అభ్యంతరం పెట్టనని డాక్టర్ అంబేద్కర్ హామీ ఇచ్చారు.

మద్రాసు, బొంబాయి, యు పి, తూర్పు పంజాబు, పశ్చిమ బెంగాలు, బీహారు రాష్ట్రాలకు కౌన్సిలు, అసెంబ్లీ, రెండు శాసనసభలు వుండాలని రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది. అస్సాం...

కొన్ని సందర్భాలలో ఒకతాలూకా మొత్తంమీద 76 వేల మంది ప్రజలైనా వుండరని, ఓట్లు వెయ్యడంలో దూరాన్ని ముఖ్యంగా గమనించవలసివున్నదని వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి వైకం ఇది ఎంతో ఉపకరించగలదని శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు సూచించారు.

శ్రీ గోపీనాథ్ బార్డొలాయ్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ షిల్లాంగ్ కంటోన్మెంటు, షిల్లాంగ్ మునిసిపాలిటీలు రెండింటినీకూడా అస్సాంలోని స్వయంపరిపాలితములైన జిల్లాలలో చేర్చవలసిం...

గలదని, పశ్చిమ పంజాబు నుంచి తరలివచ్చిన శిక్కులు తూర్పుపంజాబులో స్థిరనివాసం ఏర్పరచుకోవడమే కాకుండా, ఢిల్లీ, యు పి. ల వరకు వ్యాపించి వున్నారని, అందుచేత ఎన్నికలకు ముందు కొత్తగా జనాభాలెక్కలు తీసుకోవలసివున్నదని అన్నారు.

డాక్టర్ మన్మోహన్‌దాస్ ప్రసంగిస్తూ 1941 లో తీయబడిన జనాభాలెక్కలలో బెంగాలు రాష్ట్రం రెండుగా విభజన కానప్పుడు సవర్ణ హిందువులలో నిమ్నజాతులలో చెప్పకుండా, 44 మంది ప్రజలను హిందువులుగా నమోదుచేశారని, ఇందువల్ల వీరందరూ తమవారేనని సవర్ణ హిందువులు, వీరిలో అత్యధిక సంఖ్యాకులు తమ వారేనని నిమ్నజాతులు చెప్పడం జరుగుతున్నదని వివరించారు.

ఎన్నికలకు ముందు తిరిగి జనాభాలెక్కలు తీసుకోకపోతే ఈ నలభైనాలుగు లక్షలమంది ఓటరవర్గాలవారికి ఎంతో అన్యాయం కలుగుతుందని ఆయన వివరించారు.

శ్రీ రోహిణీకుమారచౌదరి ప్రసంగిస్తూ, తాను అస్సామును ప్రత్యేకవిషయంగా భావించవలసిందని ఎందుకు సవరణను ప్రతిపాదించారో వివరించారు. అస్సాంలో కొండజాతి ప్రజలు, ఇతరులువున్నారని, కొండజాతుల ప్రజలు నివసిస్తువున్న కారణంచేత కొన్ని ప్రాంతాలకు స్వయంపరిపాలన హక్కు ఇవ్వబడిందని, అయినా ఈ ప్రాంతాలలో ఇతర వర్గాలకు చెందిన ప్రజలు అనేకమంది నివసిస్తున్నారని, ఏదో ఒక ప్రత్యేక సౌకర్యం చెయ్యకపోతే ఈ ప్రజలంతరికీ రాష్ట్ర శాసన సభలో ప్రాతినిధ్యం లభించకపోవచ్చునని హెచ్చరించారు.

శ్రీ రాజా బహదూర్ ప్రసంగిస్తూ దేశంలో వివిధ భాగాలలో నివసిస్తున్న ప్రజలకు ప్రాతి...

తూర్పు పంజాబు పశ్చిమ బెంగాలు


పాకిస్థాన్ శరణార్థులు

సవరణలు

...దని విశేషించి, ఈ రాష్ట్రాలలో వుండే ప్రజలు చాలా మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని, జపాన్ దాడి సమయంలో 1942 లో ప్రారంభమైన ప్రజల వలస, పశ్చిమ బెంగాల్‌లో ఇంకా జరుగుతున్నదని పండిట్ మైత్రా వివరించారు.

(మిగతా 2 వ పేజీలో)





Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras — THE LARGEST CIRCULATED TELUGU DAILY — Regd No M 4475.

సంపుటి 11 సంచిక 2

8 పేజీలు వెల :: రెండణాలు

మద్రాసు ఆదివారం 9-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

రాజుకు స్వస్తి: కొత్తరూపాయినోట్లపై అశోక స్తంభం

న్యూఢిల్లీ, జనవరి 7—

కొత్తరూపాయి నోట్లపై జార్జిరాజు చిత్రం వుండదని, దానిస్థానంలో అశోక స్తంభం వుండగలదని అతి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది నాణెములను కూడా ఈ విధంగా మార్చడానికి ఆలోచనలు జరుగుతున్నవట రెండురూపాయలనోట్లు, అక్కడినుంచి పైనోట్లు ప్రస్తుతానికి యథాపూర్వంవలెనే వుండగలవట గాని, వాటినికూడా త్వరలోనే మార్చడానికి ఆలోచనలు జరుగుతున్నవని తెలుస్తున్నది

రేషనింగ్ అమలు

మద్రాస్, జనవరి 8—

మిగులు జిల్లాలలోను తరుగు జిల్లాలలోను రేషనింగ్ అమలుపరచాలని మద్రాసు ప్రభుత్వం లోగడ చేసిన నిర్ణయం యథాతథంగా అనుసరించబడుతుంది అయితే ముందు తరుగు జిల్లాలలోను ఆ తర్వాత మిగులు జిల్లాలలోను రేషనింగ్ అమలు జరపాలని ప్రభుత్వం తలపోస్తున్నదని శ్రీ ఎమ్ ఎ కుట్టాలింగంపిళ్ళె (మద్రాసు ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి) నేడు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు

ఏప్రిల్ నెలకు రేషనింగ్ అమలు కార్యక్రమమంతా పూర్తికాగలదని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు

1950 లో ఇండియా అంతటా లెజిస్లేటివ్ అసెంబ్లీల ఎన్నికలు

భారత రాజ్యాంగ పరిషత్తులో ప్రధాని పండిట్ నెహ్రూ తీర్మానానికి ఆమోదం

ఓటర్ల జాబితాలను తయారు చేయవలసిందిగా రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వాలకు ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 8—

ఓటర్ల జాబితాలను సిద్ధపరచవలసిందనీ, 1950 వ సంవత్సరంలో సాధ్యమైనంత త్వరగా శాసనసభలకు ఎన్నికలను జరిపే నిమిత్తం తగు చర్యలు తీసుకోవలసిందనీ, రాష్ట్రాలకు, సంస్థానాలకు తక్షణమే వుత్తరువుల నివ్వాలని సూచిస్తూ, నేడు రాజ్యాంగ పరిషత్తులో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడింది

చర్చలు శిగ్గి కాలం కలిసివస్తుందనే వుద్దేశంతో, ప్రారంభంలో ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్ సి ముఖర్జీయే ఈ తీర్మానాన్ని ప్రతిపాదించతలచాడు కాని, సభాపతి ఈ విధంగా తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నందుకు పెక్కుమంది సభ్యులు అభ్యంతరం తెలిపారు అంతట ఉపాధ్యక్షుడు తన ప్రయత్నాన్ని విరమించుకొని ...

... సాధ్యమైనంత త్వరలో ఆమలువరచే విషయమై మనకు అంతపట్టుదలలేదని కొందరు శంకిస్తున్నారు ఇది చాలా పొరబాటని మనుకొంటి మనదేశం ఇటీవల ఎన్ని విషమ సమస్యలను యెదుర్కొన్నదో వీరు గ్రహించినట్లు కన్పడదు అయినప్పటికీ వారికి సంశయ నివృత్తిచెయ్యడం కూడా మన కర్తవ్యమే త్వరలో ఎన్నికలను జరిపే ...

[illegible]

రాయలసీమ అభివృద్ధి

మద్రాసు గవర్నర్ విధులలో ఒకటిగా చేర్చడానికి ఆలోచన

న్యూఢిల్లీ జనవరి 8—

ప్రాంతీయ లెజిస్లేటివ్ అసెంబ్లీల ద్వారా ప్రాతినిధ్య నిష్పత్తిని గురించి సూత్రానికి ... సక్సేనా ప్రతిపాదించిన ... రాజ్యాంగ పరిషత్తు సభ్యులలో ఏర్పడిన భేదాలు, సమాధాన మార్గానికి ... తెలుస్తున్నది.

[illegible]

శ్రీ సక్సేనా సవరణకు ఆమోదం

న్యూఢిల్లీ జనవరి 8—

[illegible]

రాజ్యాంగ పరిషత్తు వాయిదా

[illegible]

కాశ్మీర్ కమిషన్

40 మంది మిలిటరీ పరిశీలకులతో ఇండియాకు రాక

న్యూఢిల్లీ జనవరి 8—

ఆగష్టు 13 నాటి తన తీర్మానాన్ని ఆచరణలో పెట్టడానికిగాను త్వరలోనే ఇండియాకు రానున్న కాశ్మీర్ కమిషన్‌కు సహాయకారులుగా 40 మంది మిలిటరీ పరిశీలకులు వస్తారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వీరిలో 20 మంది లెఫ్టినెంట్ కల్నల్స్ 20 మంది కాప్టెన్స్, లెఫ్టినెంట్స్ వుంటారని, వీరంతా కాశ్మీర్ కమిషన్ మిలిటరీ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ మేరిస్ దెల్‌వోయి ఆధ్వర్యంకింద పని చేస్తారు.

వీరిలో 15 అమెరికన్ ఆఫీసరు, ఒక బెల్జియన్ ఒక దక్షిణ అమెరికన్, మిగిలినవారు స్విస్, స్వీడిష్ దేశస్థులు వుంటారనికూడ తెలుస్తున్నది

బొంబాయి, జనవరి 7—

కర్ణాటక విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి సిద్ధపరచిన బిల్లును బొంబాయి ప్రభుత్వం నేడు ప్రకటించింది

దక్షిణాఫ్రికాలో నీటి ఎద్దడి

గ్లాసుడు నీరు ఖరీదు ఒక షిల్లింగు!

కేప్‌టౌన్, జనవరి 8—

దక్షిణాఫ్రికాలో నీటిఎద్దడి మూలంగా ప్రజలు చాలా చిక్కు పడుతున్నారు కాలిన్‌బర్గ్ పట్టణంలో ఒక గ్లాసుడు మంచినీరు ఒక షిల్లింగ్ చొప్పున అమ్మబడుతున్నది కేప్ రాష్ట్రం ఉత్తర భాగాలలో పశువులు కోట్ల మొదలైనవి వడదెబ్బ మూలంగా మరణిస్తున్నవి పంటలకు కూడా నష్టం సంభవించేలాగ వున్నది.

భద్రతాసంఘం ఉత్తరువు

ఇండొనీసియాలో డచ్ అధికారులు బుట్టదాఖలా చేసినారని త్రిరాజ్య సంఘంవారి నివేదిక

లేక్‌సక్సెస్ జనవరి 7—

భద్రతాసంఘంవారు ఇండొనీసియా సందర్భంగా చేసిన యుద్ధ విరమణోత్తరువు డచ్‌వారు పాటించలేదనీ, రిపబ్లికన్ నాయకులను డచ్‌వారు నిర్బంధం నుంచి విడుదల చెయ్యలేదనీ నేడు మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వసంఘంవారు భద్రతాసంఘానికి నివేదికను అందజేశారు

డచ్ ప్రతినిధి రోయెన్ భద్రతాసంఘంలో మాట్లాడుతూవున్న సమయంలో, ఇండొనీసియాలోని మధ్యవర్తిత్వ సంఘం నివేదిక భద్రతాసంఘంవారికి సమర్పించబడింది దానిలో ఇంకా ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది

"ఇండొనీసియాలో యుద్ధాన్ని విరమించవలసిందని భద్రతాసంఘంవారు ఉత్తరువుచేసిన వారంరోజుల తరువాత డచ్‌వారు యుద్ధవిరమణోత్తరువు చేశారు అందుచేత భద్రతాసంఘం ఉత్తరువును డచ్‌వారు ఎంతవరకు పాటించారనేది ...

... కానరాదు మిత్రరాజ్యసమితి పరిశీలకులు యుద్ధరంగాలలో పరిశీలనకై పర్యటనచెయ్యడానికి డచ్‌వారు సౌకర్యాలు కలిగించలేదు

"వాస్తవంగా సంభాషణలను సాగించడం ద్వారాకాక బలప్రయోగంద్వారా జరిగే పరిష్కారంతో మాకు సంబంధంకలదని అనిపించుకోవడం మాకు ఇష్టంలేదు అందుచేత ఈ విషయాలను ఉదహరిస్తున్నాము

మధ్యవర్తిత్వ సంఘంవారు ఇంకా పనిచేస్తూ వుండడంవల్ల ఏదైనా ప్రయోజనం కలదేమో, ఇండొనీసియన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి ఈ సంఘం సహాయకారి కాగలదేమో ప్రస్తుతం యోచించవలసివుంది"

జోగ్జకార్తా నగరంపై ఇండొనీసియా రిపబ్లికన్ గెరిల్లాలముట్టడి

దక్షిణ బోర్నియోలో డచ్‌వారిపై ప్రజాబాహుళ్యం తిరుగుబాటు

మూడు పట్టణాలు రిపబ్లికన్ దళాల వశం

బటేవియా, జనవరి 8—

జోగ్జకార్తా, సురకార్తా నగరాలపై, అనేక యితర చిన్నపట్టణాలపై ఇండొనీసియన్ రిపబ్లికన్ గెరిల్లా సైనికులు ముట్టడులు జరిపారని రిపబ్లికన్ రేడియో బ్రాడ్‌కాస్టులు తెల్పుతున్నాయి సురబాయా సమీపంగాగల మూడు పట్టణాలను రిపబ్లికన్ సైనికులు తిరిగి వశపరచుకున్నట్లు ఒక లండన్ వార్త తెలుపుతున్నది

సురకార్తానగరం సమీపంగా రోడ్డుమీద రైలుమార్గంమీదగల వంతెలను రిపబ్లికన్ గెరిల్లా సైనికులు విధ్వంసంచేశారని విన్న వినవచ్చిన రిపబ్లికన్ రేడియో బ్రాడ్‌కాస్టులు తెల్పుతున్నాయి

ఇతర ప్రాంతాలలోకూడా గెరిల్లా దళాలు విధ్వంసక చర్యల్ని సాగిస్తున్నాయనికూడా ఈ రేడియోవార్తలు తెల్పుతున్నాయి

[illegible]

"నిజానికి యుద్ధం ఇప్పుడేజరుగుతున్నది"

[illegible]

బోర్నియోలో విప్లవం

[illegible]

(మిగతా 8వ పేజీలో)

ఆసియా రాజ్యాల సమావేశం

నెహ్రూ ప్రయత్నాలకు న్యూజీలెండ్ ప్రధాని పీటర్ ఫ్రేజర్ హర్షం

ఆహ్వానం రాకపోయినా ఢిల్లీకి ప్రతినిధులను పంపుతాడట

[illegible]

ఇండొనీసియన్ సమస్యపై భద్రతాసంఘం చర్చలు

త్వరలో ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించగలమని డచ్ ప్రతినిధివాదన

రిపబ్లిక్‌పై దురాక్రమణపట్ల ఇండియా, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్ ప్రతినిధుల తీవ్ర ప్రతిఘటన

లేక్‌సక్సెస్ జనవరి 7—

ఇండొనీసియాలో డచ్‌వారి "పోలీసు చర్యలను" నేటి రాత్రి ప్రారంభమైన భద్రతాసంఘంలో ఇండియా, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్ ప్రతినిధులు తీవ్రంగా నిరసించారు

ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధి పాలర్ మాట్లాడుతూ, ఇండొనీసియాకు డచ్‌వారు చేసిన వాగ్దానం నెరవేరకాయి మాత్రమేగాని ...

[illegible]

[మిగతా 8 వ పేజీలో]

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 9, ఆదివారం

ప్రథమావశ్యకత

ఈనాటిదా, నిన్నటిదా, ఆంధ్రమహాసభ? దాన్ని స్థాపించి ముప్పై, నలభై సంవత్సరాలు కావస్తున్నది. అయినా, నేటికీ ఆంధ్రరాష్ట్రం సిద్ధించనే లేదు.

ఈనాటిదా, నిన్నటిదా, ఆంధ్రనాటక కళాపరిషత్తు? దాన్ని ప్రారంభించి పదిహేను, ఇరవై సంవత్సరాలు కావస్తున్నది. అయినా, నేటికీ ఆంధ్రనాటక కళామందిరం అవతరించనే లేదు.

సంవత్సరానికొకసారి సమావేశం కావడం, ఉపన్యాసాలివ్వడం, తీర్మానాలను చెయ్యడం, తిరిగి వార్షిక సమావేశం జరపవలసిన సమయం వచ్చేవరకు నిద్రపోవడం—ఇది మనకు పరిపాటిగా పరిణమించలేదా? అయినప్పుడు ఆంధ్రరాష్ట్రం సిద్ధించక పోవడం ఆశ్చర్యమా? ఆంధ్రనాటక కళామందిరం అవతరించక పోవడం అబ్బురమా?

మనకు భావనాపటిమ లేకపోలేదు. కాని, అది ఆకాశహర్మ్య నిర్మాణానికే ఉపకరిస్తున్నది. మనకు ఉత్సాహసంపత్తి లేకపోలేదు, అయితే అది వార్షిక సమావేశాల సంరంభానికే వెచ్చింపబడుతున్నది.

ఆకాశ హర్మ్యాలను నిర్మించడంలో తప్పులేదు. పెద్ద పెద్ద ఊహలు చేయలేనివాడైతే, మానవుడు నేటికీ వానరుల స్థితిలోనే వుండేవాడు. పెద్ద పెద్ద కోర్కెలకు పోలేనివాడైతే, మానవుడు నేటికీ ఆటవికుల స్థితిలోనే మిగిలేవాడు. "నేను పక్షివలె ఎగరగలిగితేనా!" అనే వెర్రి ఊహలేకపోతే, విమానమే కాదు. "నామాట సర్వ ప్రపంచం వినగలిగితేనా!" అనే పిచ్చి కోర్కె లేకపోతే, రేడియోయే లేదు.

ఇక, వార్షిక సమావేశాలలో ఉత్సాహ సంరంభాలను ప్రదర్శించడం సయితం దోషంకాదు. ఏకలక్ష్య ప్రేరితులైనవారు పెక్కుమంది ఒక చోట చేరడానికే, ఒకరి భావాలను మరొకరు తెలుసుకొనడానికే, ఒకరి కృషిని మరొకరికి నివేదించుకొనడానికే, వ్యష్టి సాఫల్య వైఫల్యాల పరిశీలనద్వారా సమష్టి పురోగమన మార్గాన్ని నిర్ణయించుకొనడానికే వార్షిక సమావేశాలు ఉద్దేశించబడ్డాయి. ఉత్సాహ, సంరంభ పూరితాలు కానప్పుడు ఈ ఉద్దేశం నెరవేరదు.

మనం పెద్ద ఊహలు చేయడమేమి, పెద్ద కోర్కెలకు పోవడమేమి తప్పుకాదుగాని, వాటిని పగటి కలలుగా మిగలనివ్వడమే శోచనీయం. మనం ఉత్సాహాన్ని చూపడంలో, సంరంభాన్ని ప్రదర్శించడంలో దోషంలేదుగాని, వార్షిక సమావేశాలలోనే వాటిని పూర్తిగా వెచ్చించి వేయడమే సంతాపకరం.

సరిగా పోయిన జనవరిలో ఆంధ్రనాటక కళాపరిషత్తు 14 వ సమావేశం విజయవాడలో జరిగింది, ఆ సమావేశం కొనసాగిన మూడు, నాలుగు రోజులలో ఎన్ని ఉపన్యాసాలు! ఎన్ని తీర్మానాలు! ఎన్ని సన్మానాలు! ఎంత సంరంభం ఎంత కోలాహలం! అవి కేవలం పర్వదినాలు! అది కేవలమొక మహోత్సవం!!

తిరిగి ఈ జనవరిలో హేలాపురిలో ఆంధ్రనాటక కళాపరిషత్తు 15 వ సమావేశం జరుగుతున్నది. ఈ మూడు, నాలుగు రోజులు తిరిగి పర్వదినాలే కాగలవు. ఇది మహా మహోత్సవం కాగలదు.

ఈ రెండుసమావేశాలకు పోలిక ఇంతటితోనే ఆగిపోతే సంతోషమే. కాని, విజయవాడ సమావేశం తర్వాత జరిగిన కృషిని మించి ఈ సమావేశానంతరం కూడా జరగక పోతే, ఆంధ్రనాటక కళామందిరం ఎప్పటివలె గగనకుసుమమే కాగలదు.

నాటక కళామందిరానికి ఏమింతగా ప్రాధాన్య మివ్వడానికి ప్రబల కారణం కలదని వేరుగా చెప్ప వలసిన పనిలేదు. మనకు ఉత్తమ నాటకశాల లేనంతవరకు మన నాటక రంగం ఉచ్చస్థితికి పోవడం కలలో వార్త.

ప్రపంచంలోని ఏ గొప్ప నాటక కర్తను చూడబోయినా, ఆయన ఏదో ఒక నాటకశాలను తన కళా వికాసానికి ప్రయోగశాలగా వినియోగించుకొన్నవాడే. ఈ విషయాన్ని నిరూపించడానికి సోఫోక్లెస్, యురిపిడిస్, భాసుడు, కాళిదాసు, షేక్స్‌పియర్, మోలియర్, కార్నిల్లీ, రెసైన్ మొదలైన ప్రాచీనులను మనం పేర్కొనవలసిన అవసరంలేదు. బెర్జెన్ థియేటర్ లేకపోతే ఇబ్సెన్‌లేడు; మాస్కో ఆర్ట్ థియేటర్ లేకపోతే చెకోవ్‌లేడు; అబీథియేటర్ లేకపోతే యేట్స్, సింజ్, లేడీగ్రెగరీ, షాన్ కాసీ, లెన్నాక్స్ రాబిన్సన్, విన్సెంట్ కరోల్, జార్జి షీల్సులులేరు; గేట్ థియేటర్ లేకపోతే డెన్నిస్ జాన్‌స్టన్ లేడు; న్యూథియేటర్ లేకపోతే బెర్నార్డ్‌షా లేడు; ప్రొవిన్స్‌టన్ ప్లేయర్స్ లేకపోతే యూజీన్ ఓనీల్ లేడు. ఇంతటితోనైనా ఈ వాక్యాన్ని ముగించడం ఏదో ఒక నాటక మందిరం ప్రయోగశాలగా లభించినందువల్లనే నాటక కర్తలుగా ప్రపంచ మన్ననను పొందగలిగిన వారిపేర్లు మరిలేకకాదు; ఈ పేర్ల పట్టికతో ఈ సంపాదకీయాన్ని మరింత దీర్ఘం చేయగోరడం లేదు గనుకనే.

ఆంధ్ర నాటకశాల లేకపోవడం ఆంధ్రనాటక కర్తలకే కాకుండా ఆంధ్ర నటీ నటులకు కూడా ఒక పెద్ద లోపమే. క్రమ బద్ధమైన నాటక సంఘాలు మనకు లేకపోవడమేమి, కంట్రాక్టు నాటకాల విపరీత పద్ధతి ప్రచారం లోకి రావడమేమి, మన కొక నాటకశాల లేనందువల్లనే.

నిస్సందేహంగా ఆంధ్రనాటక కళాభివృద్ధికి ఆంధ్రనాటకశాల ప్రథమావశ్యకత. అయినా, ఆంధ్రనాటక కళాపరిషత్తు నాటక కళాశాలను నేటికీ ఆంధ్రదేశానికి సమకూర్చ లేకపోయింది.

హేలాపురి సమావేశంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మోతే నారాయణరావుగారు, సభాధ్యక్షులు శ్రీ స్థానం నరసింహారావుగారు చేసిన ప్రసంగాలను చూడగా, ఆంధ్రనాటక కళావికాసానికి ప్రస్తుతం ప్రభుత్వాదరణంపైనే ఆశలన్నింటినీ కేంద్రీకరించడం జరుగుతున్నదనే శంక పొడముతున్నది. ఇప్పటిది ప్రజాప్రభుత్వం. ప్రజా జీవితానికి, ప్రజా సంస్కృతికి, ప్రజాభ్యున్నతికి సంబంధించిన నాటకకళకు దోహదమివ్వడం ప్రజాప్రభుత్వం పరమధర్మమే. కాని, దానినుంచి దోహదాన్ని కోరడానికి మారుగా, ప్రాణమే పోయవలసిందిగా కోరడం సమంజసం కానేరదు. అట్టి కోర్కెను కోరినా, ఏ ప్రభుత్వం దాన్ని తీర్చలేదు

ప్రభుత్వం చేయగలిగింది—చేయవలసింది—కూడినంత ధన సహాయాన్ని చేయడమే. అంతకు మించి దాని జోక్యాన్ని కోరడం "రెడ్‌టేప్"తో నాటక కళాదేవి కంఠనిమకు ఉరిత్రాటిని సిద్ధపరచడమే

ప్రభుత్వాన్ని కోరదగిన—ప్రభుత్వం చేయవలసిన—ఆర్థిక సహాయం సద్వినియోగం కావడం ఆంధ్రనాటక కళాపరిషత్తు వారేమి, ఇతర ఆంధ్రనాటక సంఘములేమి కొంత అభిప్రాయపడి, కొంత కార్యదీక్షను ప్రదర్శింపగలిగినప్పుడే ఆంధ్రనాటక కళామందిర నిర్మాణానికి ప్రభుత్వం మనకు విజయవాడలో అడిగినంత స్థలమిచ్చింది కాని, దానికి పునాదులు ఎప్పటికైనా జరిగిందా?

వివరిక మేము చెప్పగోరుతున్నది ఒక్కటే మాట. ఆంధ్రనాటక కళామందిర నిర్మాణానికి మనం ఉపక్రమించనంతవరకు ఆంధ్రనాటక కళోద్ధరణను గురించి ప్రసంగింపడానికి మనకు హక్కులేదు.

హైదరాబాద్ రద్దు సమస్య

ప్లెబిసైట్ ద్వారా నిర్ణయించాలని సోషలిస్టుల వాదం

ఔరంగాబాద్, జనవరి 6—

హైదరాబాద్ సంస్థాన సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీబి. హెచ్. మహాదేవసింగ్ నేడిక్కడ ఒక పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, ఇండియా ప్రధానికి సోషలిస్టుపార్టీ అందజేయనున్న మెమోరాండంలో 60 వేలమంది సంతకాలు చేశారని తెలిపారు.

నిజాం నవాబును గద్దెనుంచి దింపివేసి సంస్థానాన్ని పరిసర రాష్ట్రాలలో లీనంచేసి, వ్యవసాయ భూమి సంస్కరణలను అమలులో పెట్టాలని మెమోరాండంలో కోరబడింది.

సోషలిస్టు పార్టీ కమ్యూనిస్టు సిద్ధాంతాలను పూర్తిగా ప్రతిఘటిస్తున్నది. జిల్లాలలో కమ్యూనిస్టుల ఉపద్రవం అణచివేయడానికి చాలా ప్రయత్నిస్తున్నదని శ్రీ మహాదేవ్ సింగ్ అన్నారు.

సంస్థాన దైనందిన పరిపాలనను నిర్వహించడానికి సంస్థాన రాజకీయ పక్షాలు తగు సామర్థ్యం సంపాదించేవరకు ఇప్పటి పరిపాలనా విధానమే కొనసాగాలని శ్రీ మహాదేవ్‌సింగ్ అన్నారు.

సంస్థాన భావిని నిర్ణయించవలసింది రాజ్యాంగ పరిషత్తేనని అనడం ఇప్పటిపరిస్థితిలో తగదని, నిజామును తొలగించాలా, వద్దా, సంస్థానాన్ని రద్దుచేసి పరిసరరాష్ట్రాల్లో లీనం చేయాలా, వద్దా అనే వివాదవిషయాలపై ప్లెబిసైట్ తీసుకోవడం ప్రజాస్వామ్యవిధానం కాగలదని ఆయన అన్నారు.

హైదరాబాద్ భావి ప్రభుత్వ సమస్య

ఇండియా ప్రభుత్వంతో చర్చించడానికి చౌధురీ ప్రయాణం

హైదరాబాద్, జనవరి 7—

హైదరాబాద్ భావికి సంబంధించిన సమస్యలను ఇండియాప్రధానితోను, సంస్థానశాఖతోను చర్చించడానికి మిలిటరీ గవర్నర్ మేజర్‌జనరల్ చౌదురీ 14 వ తేదీన విమానంలో ఢిల్లీ వెళ్ళి 17 వ తేదీ నాటికి మరలివస్తారు.

మిలిటరీ ప్రభుత్వం పైకొలగిన తర్వాత ఎలాంటి ప్రభుత్వం నెలకొనాలో ఈ సంభాషణల నుంచి స్పష్టపడగలదని ఊహించబడుతున్నది.

నిజాం స్టేట్ కాంగ్రెస్ సభ్యుల నమోదు

ఉభయవర్గాల ప్రచారం

హైదరాబాద్, జనవరి 6—

స్టేట్ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులను నమోదు చేయడానికి ఉభయపక్షాలవారు—శ్రీ బూర్గుల రామకృష్ణరావు స్వామీజీ పక్షాలవారు—ప్రారంభించిన కార్యక్రమం ముమ్మరంగా సాగిపోతున్నది.

స్వామి రామానందతీర్థ ఆత్రాఫ్ బల్దాజిల్లాలోని ఒకగ్రామంలో ప్రసంగిస్తూ, తాను, తనసహచరులు కమ్యూనిస్టులనే ఆరోపణను ఖండించారు, ఈలాంటి ప్రచారం అనుచితమని, తాము కమ్యూనిస్టులతో ప్రతిఘటించామని, ఇకమీద కూడా ప్రతిఘటిస్తామని ఆయన అన్నారు.

ప్రజానీకం అత్యధిక సంఖ్యలో స్టేట్ కాంగ్రెస్ సభ్యులుగా చేరి, దానిని బలపరచాలని కోరారు.

పోటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు గుల్బర్గాలో ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ స్టేట్ కాంగ్రెస్‌లో కలిగిన చీలికల పరిష్కారానికి ఎంత ప్రయత్నించినా సాధ్యంకాలేదని, సంస్థాన భావిని నిర్ణయించగలిగే భావి రాజ్యాంగ సభేనని ఆయన అన్నారు

"నెహ్రూ మైదాన్"

ఫతే మైదాన్ పేరుమార్పుకు ప్రయత్నం

(మన విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 7—

ఇటీవల పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రసంగించిన ఫతే మైదాన్ పేరును "నెహ్రూ మైదాన్" అని మార్చాలనే సూచన సంస్థానంలో బలపడుతున్నది.

ఈ మైదానంలో విశేష దినాలలో నిజాం ప్రభుత్వ సేనలు ప్రదర్శనాలు జరుపుతవి. నిజాం నవాబు ఇక్కడ సైనికవందనం పుచ్చుకుంటాడు. ఈ మైదానాన్ని తొలిసారిగా బహిరంగసభ జరుపుటం నెహ్రూ ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడే

నిజాం స్టేట్ బ్యాంకి

పాకిస్తాన్‌లోని శాఖ మూసివేతకు నిర్ణయం

సికిందరాబాద్, జనవరి 7—

హైదరాబాద్ స్టేట్ బ్యాంకి అధికారులు పాకిస్తాన్‌లోవున్న తమ బ్యాంకి శాఖను రద్దుచేయడానికి నిశ్చయించారని సివిల్ ప్రధాన సివిల్ పరిపాలనాధికారి మిలిటరీ ప్రభుత్వం ఆర్థికశాఖ మంత్రి శ్రీ డి. ఆర్. ప్రధాన్ నేడు తెలిపారు.

మద్రాసు మంత్రివర్గం

"ప్రస్తుతం పునర్నిర్మాణం జరగవలసిన అవసరంలేదు"

రెవిన్యూ మంత్రి రాజీనామాపై శ్రీ కామరాజనాడార్ అభిప్రాయం

హైదరాబాదు, జనవరి 7—

మద్రాసు ప్రభుత్వం రెవిన్యూశాఖామంత్రి శ్రీ కళా వెంకటరావుగారు కాంగ్రెసు కార్యదర్శిగా నియమింపబడినంతమాత్రంచేత మద్రాసు మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయవలసిన అవసరం లేదని, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు, కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యుడు, శ్రీ కామరాజనాడార్ నేడు ఇక్కడ చెప్పారు. శ్రీ వెంకటరావుగారితో కలిసి శ్రీ నాడారు విమానంమీద న్యూఢిల్లీ వెడుతూ ఇక్కడ విమానం ఆగిన సందర్భంలో పైవిషయాన్ని చెప్పారు.

జనవరి తొమ్మిదవ తేదీన జరుగు వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి ఏడవతేదీ ఉదయం మద్రాసునుంచి వీరు బయలుదేరినప్పుడు మంత్రి శ్రీ భక్తవత్సలం, మంత్రి శ్రీ మాధవమీనన్ మేయరు శ్రీ ఎస్. రామస్వామినాయుడు, శ్రీమతి కుట్టిమలుఅమ్మ మొదలగు ప్రముఖులు వీడ్కోలు చెప్పారు. అనేక సంఘాల చెన్నపురి మేయరు వీరిని పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ కామరాజనాడార్ మార్చినెలలో మలయా, సింహళాలలో పర్యటనచేసి అక్కడ కార్మికుల స్థితిగతులను పరిశీలించి, వారికి కావలసిన సహాయం చేయించడానికి ప్రయత్నిస్తారు.

శ్రీ వెంకటరావుగారు

న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 8—

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు మొన్నను మద్రాసు నుంచి విమానం మీద ఇక్కడకు వచ్చారు. డాక్టర్ పి. సుబ్బరాయన్ తదితర కాంగ్రెస్ ప్రముఖులు అనేకమంది శ్రీ వెంకటరావుగారికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

శ్రీ వెంకటరావుగారు విమానాశ్రయంనుంచి సరాసరి కాంగ్రెస్ పార్టీ సమావేశందగ్గరకు వెళ్ళి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారిని, తదితర కాంగ్రెస్ నాయకులను కలుసుకున్నారు.

జనవరి తొమ్మిదవ తేదీన శ్రీ వెంకటరావుగారు కాంగ్రెస్ కార్యదర్శి పదవిని స్వీకరించవచ్చునని తెలుస్తున్నది.

డాక్టర్ పి. సి. ఘోష్

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభకు హాజరు కాలేదట

కలకత్తా: జనవరి 7—

డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్ (కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు) జనవరి 10 వ తేదీకి కోమిల్లాకు వెడుతున్నాడు. ఆయన మూడువారాలు తూర్పు బెంగాల్‌లో వుంటాడు. డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్ ఈ సారి తనకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరుకావడానికి వీలుపడదని రాష్ట్రపతికి ఇదివరకే లేఖ వ్రాసివున్నాడట.

రైల్వేల అభివృద్ధి

ఋణానికై అంతర్జాతీయ బ్యాంకుకు ఇండియా దరఖాస్తు?

న్యూఢిల్లీ, జనవరి 7—

రైల్వేల అభివృద్ధి సందర్భంలో ఇండియా ప్రభుత్వంవారు అంతర్జాతీయ బ్యాంకుకు ఋణానికై దరఖాస్తు చేసుకోనున్నారని తెలుస్తున్నది అభివృద్ధి పునర్నిర్మాణం సందర్భంలో అంతర్జాతీయ బ్యాంకు ప్రతినిధులు 6 గురు జనవరి కడపటివారంలో ఢిల్లీ చేరుకోనున్నారు

వ్యవహారపంథని అనుసరించి, ఒక దేశం ఋణానికై ఈ బ్యాంకుకు దరఖాస్తుచేసుకునే సందర్భంలో, ముందుగా ఈ బ్యాంకు ప్రతినిధులు ఆ దేశానికి ఈ ఋణం అవశ్యకతవిషయమై పరిశీలించాలట. ఈ సాంప్రదాయాన్ని అనుసరించి అంతర్జాతీయ బ్యాంకు ప్రతినిధులు ఇండియాలో పర్యటనచేసి, ఈ దేశానికి ఋణం కావలసిన అవశ్యకతనుగురించి పరిశీలిస్తారు. ఇలాగ ఋణం చేసిన సొమ్ముతో ఇండియా ప్రభుత్వంవారు రైలు ఇంజన్లను కొని, రైల్వేశాఖను అభివృద్ధిచేస్తారట

ప్రస్తుతం రైల్వేల అభివృద్ధినిమిత్తం కోరనున్న ఋణంతో సంబంధంలేకుండా వ్యవసాయాభివృద్ధినిమిత్తం ఇండియా ప్రభుత్వంవారు ప్రత్యేకంగా 15 కోట్ల డాలర్ల ఋణంకోరివున్నారు ఈ ఋణం మంజూరు చేయబడినపక్షంలో, దానిని వ్యవసాయం, బీడుపడిన భూములను వ్యవసాయయోగ్యంచేయడం, బోరింగ్ నూతులు తవ్వడం మున్నగు పనులకు ఉపయోగిస్తారు. ఇలా ఋణం చేసిన సొమ్మును రాష్ట్రాలపై పంచుతారు. ఈ విషయమై చర్చించడానికి వివిధరాష్ట్రాల ప్రతినిధులు జనవరి మూడవవారంలో సమావేశంకానున్నారు

మొత్తంమీద వ్యవసాయాభివృద్ధికి అయ్యే ఖర్చులో కొంతభాగానికై ఋణంచేస్తున్నా, కొంత భాగాన్ని రాష్ట్రీయ ప్రభుత్వాలుకూడా భరించుకోవలసివుంటుందట

రాజఘాట్ అభివృద్ధి

ఇండియా ప్రభుత్వంచే రు. 5 లక్షలు మంజూరు

న్యూఢిల్లీ, జనవరి 7—

గాంధీజీ పార్థివ శరీరానికి అంత్యక్రియలు జరిగిన రాజఘాట్ అభివృద్ధినిమిత్తం ఇండియా ప్రభుత్వంవారు రు 5 లక్షలు మంజూరు చేశారు యమునానది వరదల మూలంగా రాజఘాట్‌కు ప్రమాదం వాటిల్లకుండచేయడానికై ఆ ప్రదేశాన్ని మెరకచేయడానికి ఈ సొమ్ము వినియోగించ బడుతుంది.

ప్రపంచ శాంతి

భద్రతాసంఘం కర్తవ్యంపై సర్ జఫ్రుల్లా వివరణ

కరాచీ, జనవరి 7—

పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేటిరాత్రి పాకిస్థాన్, అంతర్జాతీయ వ్యవహారాల సంస్థ ప్రథమ వార్షికోత్సవం విందులో ప్రసంగిస్తూ, అంతర్జాతీయ సంబంధాలలో కల్లోలం ఏర్పడకుండా వుండాలంటే జాత్యహంకారమూ ఆర్థికంగా ఇతరులను దోచుకుతినాలనే భావమూ పోవాలని అన్నాడు.

"ప్రపంచంలో ఏ రెండు దేశాల మధ్యనైనా వలస రాజ్యాల సంబంధం వుండడం అతి ఘోరం ఏ దేశమైనా స్వాతంత్ర్య పోరాటం సాగిస్తున్నప్పుడు ఆకృషికి అగ్రరాజ్యాలు అడ్డుపెట్టడం ఘోరమైన నేరం" అనికూడా సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ అన్నాడు.

ఆర్థికంగా ఇతరులను దోచుకోవడానికి జరుగుతున్న సన్నాహాలు, అందువల్ల ఏర్పడుతున్న సమస్యలనుగురించి ప్రస్తావించి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఇలా అన్నాడు

"దోచుకోవడం వున్నంత కాలం, దానిపరసనే పోటీ కూడా వుండనే వుంటుంది. ఇక పోటీవున్నంతకాలం యుద్ధాలు కూడా వుంటూనే వుంటాయి."

మిత్రరాజ్య సమితికి ఆధారభూతంగావున్న అట్లాంటిక్ ప్రణాళికనుగురించి ప్రస్తావించి గత మూడున్నర సంవత్సరాలలోను ప్రపంచంలో ఏదోమూల, ఈ ప్రణాళికకు వ్యతిరేకంగావుండే సంఘటనలు జరుగుతూవుండడం శోచనీయమని సర్. జఫ్రుల్లాఖాన్ అన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"మిత్రరాజ్యసమితి తన ఆదర్శాలను అమలు జరపలేకపోయిందని మనం అందరం దానిని విమర్శిస్తూ వుంటాము. కాని, మిత్రరాజ్యసమితి వసుదైక ప్రభుత్వం కాదనే సంగతిని మనం గుర్తించుకోవాలి నిజమైన అధికారాలు లేకపోవడంచేతనే మిత్రరాజ్యసమితి తన విధులను సరిగా నిర్వర్తించలేకపోతున్నది.

ప్రపంచంలో ఒకచోట ఎక్కడైనా దురాక్రమణ జరిగితే ఆ దురాక్రమణకు పూనుకున్న దేశమూ, దురాక్రమణకు బలియైపోయిన దేశమూ కూడా మిత్రరాజ్యసమితిలో సభ్యులే అన్నసంగతిని మనం మరచిపోకూడదు. మిత్రరాజ్య సమితి అంటే ఆ సభ్యుల నెత్తిమీదనుంచి రుద్దబడ్డ అధికారం వున్నసంస్థ కాదు. మిత్రరాజ్య సమితి తప్పులు చేసిందంటే అందులో సభ్యులైనవారు తప్పులు చేశారన్నమాట.

మరొక ఇబ్బంది ఏమంటే రెండవ ప్రపంచ మహాయుద్ధం అయినతరువాత ఇంకా శాంతిస్థాపన జరుగకుండానే మిత్రరాజ్యసమితి ఏర్పరచబడింది, డాక్టర్ ఇవాట్ చెప్పినట్లు ప్రపంచశాంతిని నెలకొల్పవలసిన బాధ్యతను మిత్రరాజ్యసమితికి అప్పగించారు. కాని, అది ఇంకా స్థాపించబడలేదు."

ప్రపంచ శాంతిరక్షణకు భద్రతాసంఘం నిర్వహించదగు పాత్రనుగురించి ప్రస్తావించి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఇలా అన్నాడు: "దురదృష్టవశాత్తు, భద్రతాసంఘంలో ఓట్లుఅనబడుఆశయాలనిర్వహణంకోసంకాక ఇతర స్వార్థప్రయోజనంకోసం ఉపయోగించబడుతూవుండడం దురదృష్టకరము

వలసరాజ్యాలున్న ఒకదేశం చేస్తున్న దుష్కార్యాలను మరొక రాజ్యం బలపరచడానికి కారణం, నేడు ఈ దేశానికి పట్టేగతే రేపు తనకూ పట్టవచ్చునని భయపడడమే ఈ సందర్భంలో భద్రతాసంఘంలో శాశ్వతసభ్యత్వంవున్న అయిదు అగ్రరాజ్యాల బాధ్యత చాలా ఎక్కువ, ఇవి తమ కర్తవ్యనిర్వహణంలో వెనకపడినట్టయితే ఎలాంటి అనర్థకర ఫలితాలు కలుగుతాయో చెప్పడం చాలా కష్టం."

సర్ జఫ్రుల్లాఖాన్ ప్రసంగానికిపూర్వం బర్మా రాయబారి, విదేశ రాయబారులతరఫున పాకిస్థాన్ ప్రపంచ వ్యవహారాల సంస్థ అధికారులకు తమ కృతజ్ఞతను తెలియపరిచారు. జనవరి ఒకటవ తేదీన కాశ్మీర్‌లో యుద్ధవిరమణ అమలుజరిగినందుకు విదేశ రాయబారులందరికీ ఎంతో ఆనందం కలిగిందని అన్నారు.

ప్రపంచంలో ఇతరదేశాల నాయకులందరూ స్వల్ప విషయాలకోసం వివాదపడుతూ వున్న సమయంలో ఇండియా పాకిస్థాన్ నాయకులు విజ్ఞతతో ప్రవర్తించినహజాతభావాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయమని అన్నారు. ఈ ఉభయ దేశాలవారు తమ విభేదాలను సమన్వయం చేసుకొన్నారు, ఎలాంటి పరిస్థితులలోనైనా పరస్పర సద్భావంతో ఎవరొకరిని పరిష్కరించవచ్చునని ఆసియాఖండం సకల ప్రపంచానికి మార్గదర్శకం కాగలదు.

ఈ విందుకు పాకిస్థాన్ గవర్నర్- జనరల్, పాకిస్థాన్ మంత్రులు, సింధు ప్రధాని, సింధు మంత్రులు, కరాచీలోని విదేశాల రాయబారులు, ఇతర ఉద్యోగులు వచ్చారు.

చెన్నపురిలో ఆర్.ఎస్.ఎస్. అరెస్టులు

మద్రాసు, జనవరి 8—

చట్టవిరుద్ధంగా సమావేశమై ఆర్. ఎస్. ఎస్. నినాదాలుచేసిన నేరానికి ఐదుగురిని నిన్న సాయంకాలం మంగళాతంలో పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే అప్పర్‌డివిజన్ గుమాస్తా కలడట

నాగపూర్‌లో అరెస్టులు

నాగపూర్, జనవరి 7—

నిషేధాజ్ఞలను ధిక్కరించి ఊరేగింపు ఏర్పాటు చేసిన నేరానికి 12 మంది ఆర్. ఎస్. ఎస్ ప్రచారకులు నాగపూర్‌లో అరెస్టు చేయబడినారు నగరాన్ని గాలించి సత్యాగ్రహోద్యమం సాగించేవారిని అరెస్టు చేయడానికై ఇద్దరు పోలీసు ఉద్యోగులను ప్రత్యేకంగా నియమించివున్నారు.

న్యూఢిల్లీ, జనవరి 7—

దాదాపు 30 మంది స్త్రీలు ఢిల్లీలో సెక్రటేరియట్ ఎదుట ఆర్. ఎస్. ఎస్‌కు అనుకూలంగా ప్రదర్శన జరపగా, పోలీసులు వారిని అరెస్టుచేసి నగరంలో మరొకభాగంలోకి తీసుకుపోయి వదలిపెట్టారు. అక్కడ వారిని విడుదలచేశారు నాలుగురోజులుగా ప్రతిరోజూ సెక్రెటేరియట్ ఎదుట ఈ రీతిగా ప్రదర్శనలు జరుగుతున్నవి.

విపణి వీథి

సవరసు రేటు

మద్రాసు, జనవరి 8—

అమ్మకం వస్తువు	రు అ. పై.
సవరం చిల్లరధర	74 8.0
పాల్గా బంగారం	118 8.0
మూపా బంగారం	112- 0.0
వెండి వందతులాలు	178 8.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది

బజారు ధర	145.12-0	146- 0.0

వేరుశెనగనూనె బజారు ధర

(గ్యారంటీ)	317.0.0	318- 0.0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గల డబ్బి 1 కి	34-4-0	34- 8.0

పంచదార

(2 ఆందరు) "కాన్పూర్"	85.0.0	90- 0.0

ఆముదం

(500 పౌన్లు) బారువ	350.0.0	355.0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 7—

నేటి ఓపెనింగు	32.39
నేటి ముగింపు	32.28

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ దశమి

ఆదివారం జనవరి 9-వ తేదీ

నవమి ఉదయం 8 గంటలవరకు

అశ్విని నక్షత్రం ఉదయం 8.31 గంటలవరకు.

వర్జ్యం: రాత్రి 6.51 నుండి 8.34 గంటలవరకు.

రేడియో ప్రోగ్రాములు

[సోమవారం, జనవరి 10]

విజయవాడ

357 1 మీటర్లలో. ఉదయం 7.0 సుప్రభాతం, (రికార్డులు) 7.10 తెలుగులో వార్తలు, 7.20 రాత్రి సంగీతం, 7.30 గాత్రపాట: నారం వెంకటేశ్వర్లు 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8.15 గానసుధ (రికార్డులు), 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 ద్వారం నరసింగరావు, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 6.10 స్థానిక వార్తలు: 6.20 గీతావళి (రికార్డులు). 6.30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7.15 తెలుగులో వార్తలు. 7.30 గాత్రపాట: సాలం వనజాక్షమ్మ. 7.45 సినిహోదరీకనను అంతర్జాతీయ పరిస్థితుల సమీక్ష: దర్లపల్లి అప్పారావు. 8 గంటలకు ఫిడేలు: ద్వారం నరసింగరావు. 8.30 భారతీయ సంగీతం వివిధ రేడియో స్టేషన్‌లలో రికార్డు చెయ్యబడిన ప్రోగ్రాములు (మద్రాసునుంచి రిలే), 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9.15 పూర్వాంధ్ర సంస్కృతి: ఇంగ్లీషులో ప్రసంగం. 9.30 బహుమానం (రికార్డులు) 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు స్వాగతం; 7.10 గ్రామఫోన్ రికార్డులు; 7.30 గాత్ర పాట. ఎన్. జనకం, 8.15 సినిమా రికార్డులు, 8.30 గాత్రపాట టి వి సౌందర్ రాజన్, 1.40 సినిమా రికార్డులు; 2.5 క్లారినెట్: నిలయ విద్వాంసులు, 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. 2.45 గ్రామఫోన్ రికార్డులు; సాయంత్రం 5.30 గాత్రపాట: కె. ఆర్. లక్ష్మి: 6.20 వీణ: ఆర్. శ్యామలాదేవి, 7.15 సినిమా రికార్డులు; 7.45 జంత్రం సమ్మేళనం: 8.0 గంటలకు గాత్రపాట: సర్దార్ శంకర్; 8.30 భారతీయ సంగీతం: వివిధ రేడియో స్టేషన్‌లలో రికార్డులు చెయ్యబడ్డ కార్యక్రమాలు 9.15 "పథుపంచ" తెలుగునాటక రచన: బలిజేపల్లి లక్ష్మీనాథశాస్త్రి 9.40 వేణుగానం: పి. జి కోదండపాణి, 10.0 గంటలకు సినిమా రికార్డులు;

41 31 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు, 7.20 రికార్డులు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60 18 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం 7.15 తెలుగులో వార్తలు, 7.30 ఆస్తేరిహాయి, ప్రకాశావి, (రికార్డులు), 9.30 రికార్డులు

కాన్పూర్‌లో గ్వాలియర్ సంఘచాలక్ అరెస్టు

కాన్పూర్, జనవరి 8—

గ్వాలియర్ ఆర్. ఎస్ ఎస్ సంఘ చాలక్ జనవరి ఐదవ తేదీన కాన్పూర్ సెంట్రల్ స్టేషన్‌లో అరెస్టు చేయబడినారు ఆ సమయంలో ఆయనవద్ద కొన్ని వ్యంగ్య చిత్రాలు ఆర్. ఎస్. ఎస్ గ్రంథాలు కలవట.

మార్షల్ చాంగ్ రాజధానిపై కమ్యూనిస్టుల ముట్టడి ప్రారంభం

షాంగ్‌హై ప్రాంతంపైన కూడా మహోధృతమైన దండయాత్ర

తిరిగి రాజీ బేరాలకోసం నాన్‌కింగ్ ప్రభుత్వం ఆలోచనలు

నాన్‌కింగ్, జనవరి 7—

బలిష్ఠమైన చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు అందరు అనుకొంటున్న విధంగానే యాంగ్ట్సీ నదీ తీరస్థలాలైన నాన్‌కింగ్, షాంగ్‌హై నగరాలపై తమ ముట్టడిని ప్రారంభించినవని విశ్వసనీయ మిలిటరీ వర్గాలవారు నేడు అన్నారు.

ఈలోపున చైనీస్ ప్రభుత్వం కమ్యూనిస్టులతో సమాధానపడడానికి కొత్త ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో చాంగ్ కై-షేక్‌పై కమ్యూనిస్టులకు పరోక్ష ప్రతిపాదన, మధ్యవర్తిత్వం వహించవలసినదిగా అగ్రరాజ్యాలను గాని, మిత్రరాజ్య సమితికి గాని ఒక విజ్ఞాపన, కమ్యూనిస్టు రాజధానీనగరం ఎనాన్‌కు శాంతి రాయబారం ప్రయాణం జరగగలవని అంటున్నారు.

హ్వాయ్ నదీతీరంలోని ప్రభుత్వ రక్షణ శ్రేణులపై దెబ్బతీయడానికి ఏడు కమ్యూనిస్టు సైనికదళాలు దక్షిణానికిగా విజృంభించిన సమయంలోనే మరొక సైనికదళం నది దక్షిణతీరంలో ఒక వంతెనముఖాన్ని ఏర్పాటు చేసుకొంటున్నట్లు తెలుస్తున్నది.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 118 మైళ్ళ దూరంలో ప్రారంభమైన ఈ కొత్త ముట్టడి సందర్భంలో ఇంతవరకు స్వల్పంగానే పోరాటం జరుగుతూవుంది. అక్కడికి ఉత్తరంగా మరి కొంత దూరంలో చక్రబంధంలో చిక్కుకొని వున్న ప్రభుత్వ సేనలను పూర్తిగా మట్టుపెట్టే వరకు కమ్యూనిస్టులు మహోద్ధతితో విజృంభించక పోవచ్చునని సైనిక పరిశీలకులు అంటున్నారు.

పుకో తక్షణం ఆదిలో వియుక్తమునై, ఆ తర్వాత నాన్‌కింగ్ వైపుగా తిరిగి ఉపసంహరించుకొనే ప్రయత్నంలో చుట్టుముట్టబడిన ఈ ప్రభుత్వ సైన్యంపైని కమ్యూనిస్టులు [illegible] శతఘ్ని ముట్టడిని జరుపుతున్నారని ఈ పేపరు .. మైళ్ళ ఉత్తరంలో మాత్రమే [illegible] ప్రతిఘటన సాగిస్తున్నదని తెలుస్తున్నది.

విమానాలద్వారా అందుతూ వచ్చిన సరఫరా లతో ఈ సైన్యం ఒక వేలరోజులనుంచి ప్రాణాలు నిలుపుకొంటున్నది. దీనిని విశ్లేషణ చేసే తీరుతోటే కమ్యూనిస్టులు ఒక విధానంకంగా [illegible] యాంగ్ట్సీనది వరకు విజృంభించి, షాంగ్‌హై-నాన్‌కింగ్ ప్రాంతంపై విరుచుకు పడవచ్చు.

తన రాజీ ప్రతిపాదనను కమ్యూనిస్టులు తిరస్కరించినట్టయితే జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ యాంగ్ట్సీ నదిని కమ్యూనిస్టు బలాలు ఎక్కడ [illegible]

[illegible]

టిన్‌సిన్ చుట్టూ భీషణ సమరం

ఉత్తరంనుంచి ప్రభుత్వసేనల తిరోగతి

నాన్‌కింగ్, జనవరి 7—

[illegible]

ప్రభుత్వ సేనానులకు [illegible] హెచ్చరిక

[illegible]

షాంగ్‌హైనుంచి విదేశీయుల నిర్గమనం

షాంగ్‌హై, జనవరి 7—

[illegible]

బటేవియాలో డచ్ ప్రధాని సంభాషణలు

రిపబ్లికన్ నాయకుల సహకారం కోరలేదు

కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు

బటేవియా, జనవరి 7—

నెదర్లెండ్స్ ప్రధాని డాక్టర్ విలియమ్ డ్రీస్ బటేవియాకు వచ్చిన 24 గంటలలో నేడు ఇండొనేసియన్ తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వసభ్యులతో సంభాషణలు ప్రారంభించారు.

"ప్రత్యేక కార్యభారంపై" హేగ్‌నుంచి ఇతడు బటేవియాకు వచ్చినట్లు ఇంతకుముందు డచ్ ప్రభుత్వం ప్రకటించింది.

ఇండొనేసియన్ తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ స్థాపనకై సహకరించవలసిందని డచ్ అధికారులు ఇంతవరకు రిపబ్లికన్ నాయకులను కోరలేదని డచ్ వర్గాలన్నారు.

రిపబ్లికన్ నాయకులను విడుదల చెయ్యగల అవకాశం వున్నదో లేదో చెప్పడానికి ఈ వర్గాలవారు నిరాకరించారు. ఈ ప్రశ్న అడిగినప్పుడు, పారిస్‌లో భద్రతాసంఘం చర్చలలో డచ్ ప్రతినిధులు వీరి విడుదలకు పెట్టిన షరతులను పేర్కొన్నారు.

[illegible]

వ్యవసాయ [illegible] సమావేశం

[illegible]

(6 వ కాలం తరువాయి)

[illegible]

"జనరలిజ్మో వైదొలగాలి"

హ్యూనాన్‌రాష్ట్ర గవర్నర్ హెచ్చరిక

నాన్‌కింగ్, జనవరి 7—

తన ప్రెసిడెంటుగిరీకి వెంటనే రాజీనామా నివ్వవలసిందని సూచించే ఒక లేఖను అందజేయడంకోసం చైనీస్ ప్రభుత్వ రక్షణ శాఖా ఉపమంత్రి డాక్టర్ హ్వాన్ గో చీ నేడు జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌ను ప్రత్యేకంగా కలుసుకొన్నాడు.

కమ్యూనిస్టులతో రాజీ ప్రతిపాదనలకు వీలుగా చాంగ్‌ను అధికారంనుంచి తప్పించజూచే మధ్య చైనా మిలిటరీ నాయకులతో ఏకమై హ్యూనాన్ గవర్నర్, జనరల్ హు వాన్ చీన్ ఈ లేఖ వ్రాశాడట.

పాలస్తీనా: ఇజ్రాయల్, ఈజిప్టుల మధ్య వచ్చే వారంలో శాంతిచర్చలు ప్రారంభం

సమావేశం రోడ్స్ దీవిలో జరపాలని బంకీ సూచన

యూదు, ఇరాకీ సేనల మధ్య తిరిగి పోరాటం

లండన్, జనవరి 8—

దక్షిణపాలస్తీనాలోని నెగెవ్‌రంగంలో యుద్ధ విరమణకు సమ్మతించిన ఇజ్రాయల్, ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధులమధ్య వచ్చేవారం-బహుశా జనవరి 11, 12 తేదీలలో రోడ్స్‌దీవిలో శాంతి చర్చలు ముఖాముఖిగా ప్రారంభంకావచ్చునని తెలుస్తున్నది.

ఉభయపక్షాలకు యుద్ధం విరమించవలసినదిగా భద్రతాసంఘం చేసిన ఉత్తరువు నిన్న మధ్యాహ్నం అమలు జరగడంతో నెగెవ్ రంగంలో శతఘ్ని, మోర్టార్, తుపాకి కాల్పులు నిలిచిపోయి ప్రశాంతి ఏర్పడ్డది.

నిన్న అర్ధరాత్రికి ముందుగానే ఈజిప్షియన్ బలాలన్నీ పోరాటం విరమించినవని కెయిరోలోని ఈజిప్షియన్ ప్రభుత్వ యుద్ధశాఖా మంత్రివర్గం ప్రకటించింది. అయితే, టెలవీవ్‌నుంచి వచ్చిన కడపటి వార్తలు మాత్రం ఈజిప్టు సరిహద్దుకు చేరువనే వున్న రాఫా దగ్గర ఇంకా పోరాటం [illegible]

[illegible]

నెగెవ్‌లో ఇంకా పోరాటం

[illegible]

యుద్ధ విరమణకు పిమ్మట యూదు విమానాలదాడి

102 గురు పౌరుల మృతి

[illegible]

మలయాలో పరిస్థితి

'ఇప్పుడు చాలానయం' అని ఎకానమిస్ట్ వ్యాఖ్య

లండన్, జనవరి 7—

మలయాలో ఇటీవల దౌర్జన్యాలు ప్రారంభమైన నాటికంటె ఇప్పుడు పరిస్థితి చాలా నయం అని "ఎకనమిస్టు" వారపత్రిక నేడు వ్రాసింది.

"అప్పట్లో కమ్యూనిస్టులు అనేక విజయాలు సాధించి, దేశం ఆర్థికవ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకొన్నారు. ట్రేడ్ యూనియను లన్నిటినీ తమ వశం చేసుకొన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి తొలగిపోయింది. తక్షణ ప్రమాదం గడిచిపోయింది. అయితే సమస్య అంతా తీరిపోయిందనుకోవడం మట్టుకు సాహసమే కాగలదు. చైనాలో కమ్యూనిస్టుల విజయం—కమ్యూనిస్టు ప్రభుత్వస్థాపన—మలయాలోని చైనీస్‌కు ప్రోత్సాహకారణం కాగలదు. మలయాలోని తన పౌరుల యోగక్షేమాలను గురించి ఇండియా కూడా జాగ్రత్త పడగలదు. మలయాలోని స్వాతంత్ర్యోద్యమాలు మంచివైనా, చెడ్డవైనా ఇండొనేసియాలోని మలయా జాతీయోద్యమాలతో సాన్నిహిత్యం నెరపుకొనడం యుక్తం" అని ఈ పత్రిక అన్నది.

"బ్రిటన్ ఆర్థిక పునర్నిర్మాణంలో నేమి యూరప్ ఆర్థిక పోషణానికేమి ఇండొనేసియా కంటె మలయా ముఖ్యమైనది. అమెరికా మూలధనంనుంచి విముక్తి పొందడంలో, మలయా విశిష్ట బాధ్యత వహించగలదు" అని కూడా ఈ పత్రిక వ్రాసింది.

మలయా భారతీయుల నిర్బంధం

మద్రాసు ప్రజాశాంతిరక్షణ చట్టంకింద

మద్రాసు, జనవరి 7—

చెన్నపురిలో ఇటీవల అరెస్టు చేయబడిన 11 మంది మలయా భారతీయులను మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టంకింద డిటెన్షన్‌లో వుంచవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

వీరిలోపలుగురు ఉపాధ్యాయులు, ఒకరు జర్నలిస్టు, తక్కినవారు రేవుకార్మికులని తెలుస్తున్నది.

మలయాలో వున్నప్పుడు కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగావున్న ట్రేడ్‌యూనియన్‌లలో వీరు సభ్యులట.

వీరందరు వెల్లూర్ సెంట్రల్ జెయిలుకు తీసుకుపోబడుతారు.

మంచూరియాకు విదేశ నౌకల ప్రయాణం

హాంగ్‌కాంగ్, జనవరి 8—

[illegible]

సర్దార్ పటేల్

[illegible]

1 వ పేజీ తరువాయి

ఇండొనేసియా సమస్య

"ఈ అభిప్రాయాన్నే తీసుకోబడుతున్న [illegible] లో ఒకటి, ప్రజాస్వామిక ప్రాతిపదికపై అసెంబ్లీకి ప్రతినిధులను ఎన్నుకొనడం

'ఇండొనేసియన్ యునైటెడ్ స్టేట్సు స్థాపించబడిన పిమ్మట ఇండొనేసియాపై సర్వాధికారాన్ని డచ్ ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి అప్పగించగలదు. అప్పుడిది తన సొంతఅధికారంతో మిత్రరాజ్యసమితిలో సభ్యత్వాన్ని పొందగలదని మేము ప్రతిపాదించగలము.

"ఈ కొత్తప్రభుత్వం స్వతంత్రం పొందగలగడం మాత్రమే కాదు; తీవ్రవాదుల ప్రాబల్యానికి కూడా గురి కానంతటి శక్తివంతంపై వుండగలదు కూడా. ఎందుకంటే, కొన్ని స్వతంత్ర రాజ్యాలలో సయితం తీవ్రవాదులకు ఎక్కువ ప్రాబల్యం లభించడం కలదుగనుక, ఇండొనేసియన్ ప్రభుత్వాన్ని ఇంత శక్తివంతంగా స్థాపించాలి."

రిపబ్లికన్‌లు తమతో సహకరించలేదట

ఇండొనేసియాలో పోరాటం ప్రసక్తి తెచ్చి ఈ క్రింది విధంగా అన్నాడు:

"ఇండొనేసియాలో తిరిగి శాంతిని స్థాపించడానికి రిపబ్లికన్‌లు సహకరించలేము, డచ్ [illegible]

[illegible]

ఇండొనేసియనులతో కొత్తసంబంధ బాంధవ్యాలను పెట్టుకుంటున్నాము

"త్వరలోనే [illegible] ఇండొనేసియా [illegible] ప్రాంతీయాల [illegible] విధానంగా [illegible] మాత్రానాన్య భద్రతకు [illegible] చెప్పగలను."

ఇండొనేసియన్ ప్రతినిధి ఎల్. ఎన్. పాలర్ మాటాడుతూ యిలా అన్నాడు.

"డచ్‌వారు తమ సైనిక లక్ష్యాలను సాధించే వరకు భద్రతాసంఘంవారు చేసిన యుద్ధవిరమణ ఉత్తరువును అలక్ష్యంచేశారు.

"ఇప్పుడు వారు అధికారికంగా యుద్ధవిరమణ ఉత్తరువును ప్రకటించి, ఆపేరుమీదలో తమ సైనికులు కాల్పులను సాగిస్తూవుండమని ఆజ్ఞలు యిస్తున్నారు.

యుద్ధవిరమణకై డచ్‌వారు తమ సైన్యాలను నడిపించి యిచ్చిన ఉత్తరువు భద్రతాసంఘాన్ని అపహాస్యం చెయ్యడం, మాత్రమే గాక, దానిని పాటించాలని కాదు

[illegible]

బడవని, తాత్కాలిక ప్రభుత్వ మంటున్నదానిని స్థాపించడానికి సమయం వచ్చిననీ ప్రపంచానికి అభిప్రాయం కలిగించడానికి మాత్రమే ఇండొనేసియాకు డచ్ ప్రధాని డాక్టర్ డ్రీస్ ఆగమనంలోని అంతర్యం'.

బోర్నియోలో డచ్‌వారిపై విప్లవం ప్రారంభం

సిమ్మట, రిపబ్లికన్ ప్రభుత్వంనుంచి తనకు వచ్చిన ఒక టెలిగ్రామ్‌ను పాలర్ భద్రతాసంఘం వారికి చదివి వినిపించాడు. దానిలో ఈ క్రింది విధంగా పేర్కొనబడింది:

"రిపబ్లికన్ పాయుధబలాలు జావా, సుమత్రాలలో చెక్కుచెదరకుండా వున్నాయి దక్షిణ బోర్నియోలో డచ్‌వారిపై విప్లవం ప్రారంభమైంది"

తరువాత ఇంకా యిలా అన్నాడు.

"డచ్ సైనిక చర్యలవల్ల ప్రపంచమంతా నిరసన తెల్పడంచేత, మిత్రరాజ్యసమితికి, ఇండొ

(మిగతా 2 వ కాలంలో)

ఫ్రేజర్ హర్షం

(1 వ పేజీ తరువాయి)

[illegible]

"ఆసియాను అలక్ష్యంచేస్తే సహించదలచుకోలేదు"

[illegible]

డచ్‌వారి ఆక్షేపణ

హేగ్, జనవరి 8—


[illegible]

ఆస్ట్రేలియన్ ప్రతినిధుల ప్రయాణం

[illegible]







"నిరుపేదలకు నిస్స్వార్థసేవ"

కస్తూరిబా స్మారకనిధి కార్యకర్తల కర్తవ్యమని సర్దార్ సందేశం

అర్సికెరి (మైసూరు), జనవరి 7—

కస్తూరిబా గాంధీ జాతీయ స్మారకనిధి ధర్మకర్తల సంఘానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షుడు ఈనెల 8 వ తేదీ లగాయతు 10 వ తేదీ వరకు ఇక్కడ జరుగనున్న కార్యవర్గం, కార్యకర్తల సమావేశానికి క్రింది సందేశాన్ని పంపించారు.

"అనారోగ్య కారణాలచేత అర్సికెరిలో జరుగుతున్న కార్యవర్గం, కార్యకర్తల సమావేశాలకు, హాజరు కాలేకపోతున్నందుకు ఎంతో చింతగా వున్నది. గ్రామాలలోనే నిజమైన భారతదేశం కానవస్తుంది. భారతీయ సంస్కృతికి గ్రామసీమలే ఆటపట్టు. అలాగే నిర్మాణ కార్యక్రమాన్ని, సాంఘిక సేవా కార్యకలాపాలను కూడా గ్రామసీమలలో కష్టాల ప్రాంతాలలో అనారోగ్య పరిస్థితులలో, దరిద్రంతో బాధపడుతూ జీవించే ప్రజల మధ్య ముఖ్యంగా కొనసాగించవలసివున్నది. అలాంటి పరిస్థితులలో పనిచేయాలంటే సహజంగానే ఎవరికీ అంత ఆకర్షణీయంగా వుండకపోయే మాట నిజమే. అందుచేత తోటి మానవులకు సేవచేయడమే ప్రధానాదర్శంగా ఇంతవరకు ఎవ్వరూ కన్నెత్తిచూడని మారుమూల గుడెసెలలో పల్లెటూళ్ళలో నివసించే ప్రజానీకానికి నిస్స్వార్థంగా ...

మధ్యభారత యూనియన్‌లో భోపాల్ సంస్థానం విలీన సమస్య: కాంగ్రెస్ ఆధ్వర్యాన సత్యాగ్రహం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

గ్వాలియర్, జనవరి 8—

భోపాల్ సంస్థానం మధ్యభారత్ యూనియన్‌లో మిళితమైపోవాలని నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంక్రింద భోపాల్ సంస్థానమంతటా సత్యాగ్రహం ప్రారంభమైంది. బరేలీ తాలూకాలో జరిగిన బహిరంగ సభలో సంస్థాన పోలీసులు లాఠీచార్జీ జరిపి కాల్పులు సాగించగా నలుగురు మరణించారని, పలువురికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

ఈ సత్యాగ్రహం నానాటికీ బలపడుతున్న కారణంగా, పండిట్ చతుర్నారాయణ మాలవీయా నాయకత్వాన ఐదురోజులక్రితం నెలకొన్న మంత్రివర్గం త్వరలో రాజీనామా యివ్వడానికి నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

భోపాల్ స్టేట్ కాంగ్రెస్‌లో ఇటీవల చీలికలు కలిగాయి. ఒక వర్గంవారు సంస్థానం లీనంకావాలని కోరుతున్నారు. మరొకవర్గంవారు మంత్రివర్గంలో చేరారు.

భోపాల్ సంస్థానం మధ్యభారత్ యూనియన్‌లో మిళితమైపోవాలని కాంగ్రెసు నాయకుడు ఠాకూర్ లాల్‌సింగ్ నాయకత్వాన నేడు బరేలీ తాలూకాలో (భోపాల్ సంస్థానం) నేటి ఉదయం సత్యాగ్రహం ప్రారంభమైంది. ఉదయం జరిగిన ప్రభాతభేరీ ఆపివేయబడింది. ఠాకూర్‌లాల్‌సింగ్ అరెస్టు చేయబడ్డారు.

సంస్థానంలో వివిధ స్థలాలలో సభలు జరిగాయి. దాదాపు 25 మంది అరెస్టు చేయబడ్డారు.

బరేలీ తాలూకాలో జరిగిన ఒక బహిరంగ సభపై భోపాల్ సంస్థాన పోలీసులు లాఠీచార్జి జరిపారని, వారిని చెదరగొట్టడానికి తర్వాత తుపాకికాల్పులు కూడా సాగించారని ఇక్కడికి చేరిన తంతివల్ల తెలుస్తున్నది.

కాల్పులవల్ల నలుగురు మరణించారని, పలువురు తీవ్రగాయాలపాలయ్యారని తంతిలో తెలుపబడ్డది. ఈ వార్త ఇంకా ధ్రువపడలేదు.

భోపాల్ నగరంలో హర్తాళ్

ఇండోర్, జనవరి 7—

భోపాల్ సంస్థానం మాల్వా యూనియన్‌లో చేరాలని నిన్న ప్రారంభమైన సత్యాగ్రహం నేడు కూడా కొనసాగింది. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో లాఠీచార్జి అరెస్టులు జరిగిన కారణంగా భోపాల్ నగరంలో నేడు పూర్తిగా హర్తాళ్ జరుపబడ్డదని భోపాల్‌నుంచి వచ్చిన తంతివల్ల తెలుస్తున్నది.

పోలీసులు, ఒకొక్క సందర్భంలో లాఠీలు ప్రయోగించి ప్రజలను చెదరగొట్టారనీ, భోపాల్ కాంగ్రెస్ అధ్యక్షునితోపాటు ఎనిమిది అరెస్టు చేయబడ్డారు. "నయీ రాహ్" వార్తాపత్రిక కార్యాలయాన్ని పోలీసులు మూసివేసి సీలుచేశారు.

భోపాల్‌లోని వివిధ ప్రాంతాలనుంచి కూడా పోలీసులు జరిపిన దౌర్జన్యాలను గురించినవార్తలు వస్తున్నవి.

భోపాల్ జైనసమాజం క్రిందివిధంగా తంతి పంపుతున్నది:—

"నేడు కూడా పోలీసులు పలువురిపై లాఠీచార్జి జరిపారు. అరెస్టులుకూడా జరిగాయి. పూర్తిగా హర్తాళం జరుపబడ్డది. ప్రభుత్వంవారు దుకాణాలను మూసివేశారు. నగరమంతా అల్లకల్లోలంగా వుంది ఇండియా ప్రభుత్వం జోక్యంకలిగించుకొని ప్రస్తుత మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి."

బరోడా సంస్థానంలో క్షామం

బరోడా, జనవరి 8—

బరోడా సంస్థానంలో క్షామపీడితుల సహాయార్థం సంస్థాన ప్రభుత్వం మరికొన్ని చర్యలు తీసుకొనడానికి ఆలోచిస్తున్నది.

సంస్థానంలో నాలుగవవంతు క్షామంతో దెబ్బతిన్నదని, ఈ ప్రదేశంలో రైతులనుంచి శిస్తు వసూలుచేయవద్దని రెవిన్యూ అధికారులకు ఉత్తర్వు చేరిందని తెలుస్తున్నది.

"సోషలిస్టుపార్టీలో చేరండి"

శ్రీ జయప్రకాశ్ విజ్ఞాపన

అంబాలా, జనవరి 7—

ధనాఢ్యులకు, పేదవారికీ మధ్య గల తారతమ్యాన్ని పరిహరించి, ఇండియాలో సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పే నిమిత్తం ప్రజలు సోషలిస్టు పార్టీలో చేరాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ఉద్ఘాటించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"స్వాతంత్ర్యం సిద్ధించింది. కాని పేద, సాదల కష్టాలు మాత్రం తీరలేదు. ఇండియా ప్రభుత్వం కార్మికశాఖామంత్రి చెప్పినట్టు, రైతులు, కూలీలు జాతీయ స్వాతంత్ర్య సమరంలో గౌరవనీయమైన పాత్రను వహించారు. వారి విషయం నేను తలపోసేవాడు లేదు. కాని అదినుంచీ బ్రిటిష్ ప్రభుత్వంతో షరీకైన పెట్టుబడిదారులకు మాత్రం ఊపిరిసప్పి కలుగుతున్నది.

"ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకు ప్రభుత్వం తీసికొంటున్న చర్యలు చూశాండి. యంత్రసామగ్రి దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామనీ, పరిశ్రమలపై తక్కువ పన్నులు విధిస్తామనీ పారిశ్రామికులకు ప్రభుత్వం హామీ యిచ్చింది. కార్మికుల విషయం మాత్రం నోరెత్తదు.

"పునర్నిర్మాణ కార్యకలాపం నిమిత్తం సొమ్ము అవసరమై ప్రభుత్వం వ్యయంగా ఋణం కోరితే, డబ్బుకల ఆసాములు రిక్తహస్తాలు చూపుతున్నారు. ఈ ప్రభుత్వానికి స్థిరతలేదని ...

—సాహూరి సుబ్బరాయశాస్త్రి.

నెం. 147, మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.)

గ్రహస్థితి:

తారాబలం-చంద్రబలం

[జనవరి 9 వ తేదీ ఆదివారంనుండి జనవరి 15 వ తేదీ శనివారంవరకు]

మేషం

వృషభం

మిథునం

కర్కాటకం

సింహం

కన్య

తుల

వృశ్చికం

ధనుస్సు

మకరం

కుంభం

మీనం

"బాపు నేటికీ సజీవుడే"

—రాజాజీ

బొంబాయి, జనవరి 7—

"గాంధిమహాత్ముడు మృతిచెందలేదు. ఆయన నేటికీ సజీవుడే. మన చేతలన్నింటినీ కనిపెడుతూ, మనలో ఉత్తేజం పూరిస్తూ, సర్వదా మనకు ఆశీర్వాదం ప్రసాదిస్తూ మన మధ్యనే ఆయన సంచరిస్తున్నాడు." అని గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు మహిళా సంస్థలు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ వక్కాణించారు.

బొంబాయిలోని 87 మహిళాసంస్థలు తనకు స్వాగతపత్రాలను సమర్పించడం చూస్తే, ముందు జరుగవలసివున్న నిర్మాణ కార్యక్రమంలో పురుషులతో స్త్రీలు సహకరించగలరనే ఆశ పొడముతున్నదని చెబుతూ రాజాజీ యింకా యిలా అన్నారు:

"అప్రతిష్ఠ కలిగేటట్టు మనం ప్రవర్తిస్తే, మహాత్ముడు చూచి దుఃఖిస్తాడు. ఎలాగూ ఆయన గతించిపోయాడు కనుక, ఇక స్వేచ్ఛానుసారం మనం ప్రవర్తించవచ్చునని భావించకండి.

"గాంధీజీ సజీవుడై వున్నప్పుడు ఆయన కనుగప్పడం సులభమే. కాని, నేడు ఆయన విశ్వవ్యాప్త శరీరి అన్ని మర్మాలు ఆయనకు బహిరంగమై పోతవి. అందువల్ల మనం మరింత జాగరూకతతో ప్రవర్తిద్దాం. ఆయన సజీవుడై వున్ననాటికంటె ఈనాడే ఆయనకు ఎక్కువ విశ్వాసపాత్రుల మవుదాం."

కాశ్మీర్‌లో ఇండియా విజయం

అబ్దుల్లా మంత్రివర్గం గుర్తింపు: "ఆజాద్ కాశ్మీర్" పట్ల అలక్ష్యం

ఢిల్లీ ప్రభుత్వంపట్ల కాశ్మీర్ కమిషన్ వైఖరి మార్పు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 8—

కాశ్మీర్ సంస్థానంలో ప్లెబిసైట్ ఫలితం తుదకు ఎలా వుండబోతున్నప్పటికీ, గత సంవత్సరం ఏప్రిల్ 21 వ తేదీన భద్రతాసంఘం చేసిన తీర్మానం కంటె గత రాత్రి కాశ్మీర్ కమిషన్ ప్రకటించిన తీర్మానం కొంతవరకు మెరుగని, భద్రతాసంఘం తీర్మానం ఇండియా వాదనను ఖాతరు చేయకుండా పాకిస్థాన్ వాదనను పాటించగా, కమిషన్ తాజా తీర్మానంలో ఇండియా వాదన పూర్తిగా హర్షించబడిందని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

కాశ్మీర్ సంస్థానంపై సర్వ స్వతంత్రాధికారం షేక్ అబ్దుల్లా ప్రభుత్వానికే కలదని కమిషన్ గుర్తించి, దాని అధికారాన్ని చెక్కుచెదరనివ్వకుండా వుంచడం ఘన విజయమేనని కూడా న్యూఢిల్లీలోని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ప్లెబిసైట్ తీసుకోవడం పూర్తిఅయ్యేవరకు కాశ్మీర్‌లో మిశ్రమప్రభుత్వాన్ని స్థాపించాలని లేక్‌సక్సెస్‌లో ఆదివరో సూచించబడిన ప్రతిపాదన పూర్తిగా త్రోసివుచ్చబడింది. "ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం" అన్న పేరుతో సంస్థాపించబడిన దుండగీంద్రప్రభుత్వం గుర్తించబడలేదు.

ప్లెబిసైట్ నిష్పాక్షికంగా, న్యాయంగా జరగడానికిగాను ఆజాద్ కాశ్మీర్ సైనికదళాలను వదవులనుంచి తొలగించాలని నిర్ణయించబడినట్లుకూడా తెలుస్తున్నది.

"ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం" అనేది ఒక ప్రభుత్వంగా మాత్రం వ్యవహరించబోదనడం ఖాయం. అంతేకాదు మీర్పూర్, పూంచ్, గిల్గిట్ ప్రాంతాలలో పరిపాలనను ప్లెబిసైట్ నిర్వాహణాధికారికి లోబడి స్థానిక అధికారులే నిర్వహించనున్నప్పటికీ ఆ ప్రాంతాల పాలనాధికారం కూడా షేక్ అబ్దుల్లా మంత్రివర్గానికే వున్నట్లు గుర్తించబడింది.

త్వరలో నియమించబడనున్న ప్లెబిసైట్ నిర్వాహణాధికారికి నిష్పాక్షికంగా ప్లెబిసైట్‌ను జరపడానికి అవసరమైన అధికారాలన్నీ వుండగలవు. ప్లెబిసైట్ నిర్వాహణాధికారికి సంస్థాన ప్రభుత్వం నుంచియే అధికారం సంక్రమించగలదు. అతనికి వుండగల అధికారాలేమిటో నిర్వచించబడినవి.

అయితే, ప్లెబిసైట్ నిర్వాహణాధికారికే మేజస్ట్రేట్ అధికారాలు కూడా వుండగలవో లేవో, సంస్థానంలో శాంతిభద్రతల, రక్షణకు అవసరమైన పక్షంలో ఏదో ఒక డొమినియన్ సివిల్ దళాలను కమిషన్ వినియోగించుకొనగలదో లేదో కూడా కమిషన్ కొత్త ప్రతిపాదనలలో స్పష్టంగా పేర్కొనబడలేదు. సంస్థానంలో శాంతిభద్రతల రక్షణకు సైనికదళాల అవసరమే సంభవిస్తే, అందుకు ఇండియన్ సైనికదళాలు మాత్రమే వినియోగించబడగలవని పరోక్షంగా ప్రతిపాదనలు వివరిస్తున్నవి.

సంస్థాన శాంతి భద్రతలను రక్షింపడానికి, స్వేచ్ఛగా ప్లెబిసైట్ జరగడానికి అవసరమైన ఇండియన్ సైనికదళాలు కాశ్మీర్‌లో వుండగలవని, పాకిస్థాన్ సేనలు, పర్వతజాతి దుండగీండ్రు మాత్రమే గాక, సరిహద్దుల నతిక్రమించవచ్చిన పాకిస్థాన్ పౌరులుకూడా సంస్థానంనుంచి ఉపసంహరించుకోవాలని ఈ ప్రతిపాదనలో వివరించబడింది.

కాశ్మీర్‌నుంచి ఇండియా సేనలు ఉపసంహరించబడాలని గత ఏప్రిల్ మాసంలో భద్రతాసంఘం చేసిన తీర్మానానికి అప్పుడు అత్యధిక ప్రాధాన్య మివ్వబడింది. ఈ విషయమై ఇప్పుడు అలాంటి సందేహానికి ఆస్కారం లేకుండా స్పష్టపరచబడింది. పాకిస్థాన్ సైనికదళాలు, పర్వత ప్రాంతవాసులు, పోరాటంలో పాల్గొనడానికి కాశ్మీర్ సంస్థానంలో ప్రవేశించిన పాకిస్థాన్ పౌరులు పూర్తిగా సంస్థానంనుంచి ఉపసంహరించబడిన పిమ్మటనే కాశ్మీర్‌లో ప్లెబిసైట్ పూర్తి అయ్యేవరకు వుండవగు ఇండియన్ సైనిక నిర్ణయించబడుతుంది.

కొత్త ప్రతిపాదన వివరాలు

కాశ్మీర్ కమిషన్ తాజాగా చేసిన తీర్మానం ప్లెబిసైట్ జరగదగు ప్రధాన సూత్రాలను మాత్రమే పేర్కొంటున్నదని, ఆ ప్రతిపాదనల వివరాలను గురించి కమిషన్ సభ్యులు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతించగలరని వివరించబడింది.

ఈ క్రింది విషయాలపై సంప్రతింపులు జరగగలవు:—

(1) కాశ్మీర్ సంస్థాన మంతటికీ ప్లెబిసైట్ జరగవలెనా లేక కొన్ని ప్రాంతాలుగా విభజించి, ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలోనే ప్లెబిసైట్ జరపబడవలెనో నిర్ణయించడం.

(2) ప్లెబిసైట్ నిర్వాహణకు పూర్వం సంస్థానం నుంచి లోగడ వలస వెళ్ళినవారిని సంస్థానానికి రప్పించి వారికి పునరావాససౌకర్యాలు కల్పించడం;

(3) ముస్లిమేతరుల ప్రాణాల రక్షణకు తగు హామీ కానరాకపోవడంచేత, మీర్పూర్, పూంచ్ ప్రాంతాలనుంచి లోగడ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ప్రజలను తిరిగి స్వస్థలాలకు చేర్చడానికి తగు రక్షణలు కల్పించడం;

(4) పాకిస్థాన్ సైనిక దళాలు, పాకిస్థాన్ పౌరులు, పర్వత ప్రాంతవాసులు మున్నగువారు ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంనుంచి ఉపసంహరించబడడమేగాక ఆజాద్ కాశ్మీర్ సైనికదళాలను కూడా నిరాయుధులజేసి, సైనిక దళాలను తగ్గించి, ఆజాద్ కాశ్మీర్ దళాలకు చెందినవారిని ఇక గృహాలకు పంపించడం;

(5) సంస్థానంనుంచి లోగడ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన సంస్థానవాసులను తిరిగి స్వస్థలాలకు రప్పించడానికిగాను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండింటిచేత నియమించబడనున్న ఉపసంఘాలు కాశ్మీర్ సంస్థానానికి వెళ్ళకుండా ఆయా డొమినియన్‌లలో వుండి కృషిచేయడానికిగల మార్గాలనిర్ణయం;

(6) రాజకీయ పక్షాల ప్రచారానికి స్వాతంత్ర్యం వుండాలన్న సూత్రం కాంతి, భద్రతల విచ్ఛిత్తికి దోహద మివ్వకుండా న్యాయశాస్త్రం, ప్రభుత్వాజ్ఞలమేరకు ప్రచారం సాగించుకోడానికి అవకాశం చేకూర్చడం.

ప్లెబిసైట్‌లో విజయంపొందడానికి, మతతత్వాన్ని రెచ్చగొట్టడానికి ఇండియా ఎంతమాత్రం అవకాశ మివ్వరాదని కమిషన్‌కు ఇండియా ప్రభుత్వం నచ్చ చెప్పింది. ఈ విషయంలో ఇండియా వైఖరిని కమిషన్ ఆమోదించిందని, మతంతో ఎలాంటి సంబంధంలేకుండానే ప్లెబిసైట్ జరగాలని అది నిర్ణయించిందని తెలుస్తున్నది.

ప్లెబిసైట్ నిర్వాహణకు ప్రతిబంధకాలు

ప్లెబిసైట్ నిర్వాహణకు అనేక ప్రతిబంధకాలు కలవని, వాటినిగురించి ఆలోచించినపుడు ప్లెబిసైట్ నిర్వాహణ సాధ్యమా అని అనుమానం తోచవచ్చునని ఒక వ్యాఖ్యాత అన్నమాట నిజమే.

కాశ్మీర్‌నుంచి పాకిస్థాన్ సైనికదళాలు, పర్వత ప్రాంతవాసుల ఉపసంహరణకు నిబంధన జరిగిపోవచ్చునుగాని, సంస్థానంలో వుండడానికి ఎంతమాత్రం హక్కులేని పాకిస్థాన్ పౌరులను సంస్థానంనుంచి తొలగించడానికి చాలాకాలం పట్టవచ్చు. న్యాయంగా ప్లెబిసైట్ జరగడానికి కాందిశీకులను స్వస్థలాలకు రప్పించడం అవసరం. అయితే కాందిశీకులందరిని స్వస్థలాలకు చేర్పించడం ముఖ్యమైన ప్రతిబంధకం.

సంఘర్షణలకు అవకాశమివ్వకుండా ప్రస్తుతం యుద్ధరంగంలో వున్న స్థావరాలనుంచి ఉభయ ప్రభుత్వాల సేనలను వెనకకు తరలించడంద్వారా యుద్ధవిరమణను అమలుజరపడానికిగాను యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు పెట్టడానికి ఉభయ ప్రభుత్వ సేనానుల సమావేశం త్వరలోనే జరుగుతుంది.

అయితే, కాశ్మీర్ సంస్థానంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి చాలాకాలం పట్టవచ్చు. కనుక కాశ్మీర్ భవితవ్యం యుద్ధ ప్లెబిసైట్ ద్వారా కాక రాయబారాలద్వారా మాత్రమే నిర్ణయించబడగలదని ఇక్కడి ప్రాబల్యంగల కొన్నివర్గాలవారు పక్కానిస్తున్నారు.

అమెరికా విదేశాంగ మంత్రుల రాజీనామా

శాశ్వతమంత్రి మార్షల్, తాత్కాలిక మంత్రి లోవెట్‌ల పదవీ విరమణ

మిస్టర్ డీన్ అచిసన్ నియామకం

విదేశాంగ విధానం మారబోదని ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 7—

యూరోపు పునరుద్ధరణకు మార్షల్ ప్రణాళికను నిర్మించిన సైనాని, రాజకీయవేత్త అయిన జనరల్ జార్జి మార్షల్ ఆరోగ్య కారణాల చేత అమెరికా విదేశాంగమంత్రిపదవికి రాజీనామా ఇచ్చాడని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ప్రకటించాడు.

"యుద్ధకాలంనాటి ప్రముఖవ్యక్తి" అని ప్రెసిడెంట్ ట్రూమన్ పేర్కొన్న అరవై ఎనిమిదేళ్ళ వయోవృద్ధుడైన జనరల్ జార్జి మార్షల్‌స్థానే ఏభై అయిదు సంవత్సరాల వయస్సుగల అమెరికా మాజీ ఉప విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ జనరల్ 20 వ తేదీనుంచి అమెరికా విదేశాంగ మంత్రిగా నియమింపబడ్డాడు.

ప్రస్తుతంలో అమెరికా తాత్కాలిక విదేశాంగ మంత్రిగా వ్యవహరిస్తున్న రాబర్ట్ లోవెట్ (వయస్సు 55 సంవత్సరాలు) కూడా తన పదవికి రాజీనామా పెట్టాడని, ఈయన స్థానే బడ్జెట్ డైరెక్టర్ మిస్టర్ జేమ్స్ ఇ. వెబ్ నియమించబడ్డట్టు కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు.

మిస్టర్ అచిసన్‌ను నియమించడంవల్ల అమెరికా విదేశాంగ విధానంలో మార్పులు వస్తాయని భావించరాదని, జనరల్ మార్షల్‌తో తనకు అభిప్రాయ భేదాలున్నాయని భావించడం సరికాదని ప్రెసిడెంట్ ట్రూమన్ వివరించాడు.

మిస్టర్ మార్షల్ ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఈ సందర్భంలో క్రిందిలేఖ వ్రాశాడు:

"అమెరికా విదేశాంగ కార్యదర్శి పదవికి రాజీనామా పెట్టవలసి వచ్చినందుకు ఎంతో విచారిస్తున్నాను. ఈ మూడు సంవత్సరాలను నా పట్ల ఎంతో దయతో వ్యవహరించడమే కాకుండా నన్ను పూర్తిగా బలపరచినందుకు నా కృతజ్ఞతావందనాలను స్వీకరించండి. మీదయను నేను ఎన్నడూ మరచిపోలేను మీపట్ల గౌరవాలతో ఈ రాజీనామాను మీకు అందజేస్తున్నాను.

మీ విశ్వాసపాత్రుడు (సం) జి. సి. మార్షల్.

ట్రూమన్ జవాబు

జార్జి మార్షల్ రాజీనామా లేఖకు ప్రెసిడెంట్ ట్రూమన్ క్రింది జవాబు వ్రాశాడు:

"జనవరి 3 వ తేదీని మీరు వ్రాసిన లేఖనుబట్టి ఆరోగ్య కారణాలచేతనే మీరు రాజకీయాలనుంచి విరమించుకోవలసి వచ్చిందని నాకు స్పష్టమైంది. కాని దేశక్షేమస్సు దృష్ట్యా ఈ నిర్ణయాన్ని మార్చుకోవడం మంచిదని నాకు తోస్తున్నది."

"అమెరికా యునైటెడ్ స్టేట్స్ సైన్యం ఛీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా మీరు ఉద్దరు సర్వసేనానులకు సలహాదారుగా, మార్గదర్శకులుగా వుండేవారు ఈ విధి నిర్వాహణలో మీరు చూపిన దాకదక్ష్యం అనేక ముఖ్య సమస్యలు ఏర్పడడానికి కారణభూతమై చరిత్రలో ఇదివరకు ఎన్నడూ కని విని ఎరుగనంత గొప్పయుద్ధంలో ప్రజాస్వామిక రాజ్యాల సేనలు ఘనవిజయాలను సాధించడానికి మూతనో తేజమాయకంగా పరిణమించింది."

జనరల్ జార్జి మార్షల్ వయస్సు 68 సంవత్సరాలు, ఈయన మొట్టమొదట సైనికుడుగా తన జీవితాన్ని ప్రారంభించి ఆ తరువాత రాజకీయవేత్తగా పైకివచ్చాడు. ప్రెసిడెంట్ ట్రూమన్ ఇతనిని అమెరికా విదేశాంగమంత్రిగా నియమించగానే తన పేరుతో అమెరికా ఆర్థిక సహాయ ప్రణాళికను తయారుచేసి అంతర్జాతీయ విఖ్యాతిని గడించుకున్నాడు. యుద్ధానంతరం కల్లోలంనుంచి బయటపడడానికి ప్రయత్నిస్తున్న కొత్త యూరోప్ ఖండం పునరుద్ధరణకు జరుగుతున్న ఆర్థిక సహాయానికి మార్షల్ పేరు పర్యాయపదమైపోయింది. పరిపాలకుడుగా ఈయన ఎంతటి అనుపమఖ్యాతిని ఆర్జించాడో సైనికుడుగాకూడా దిగంతవిశ్రాంతమైన ఖ్యాతిని ఆర్జించాడు.

1939 లో 34 మంది సీనియర్ జనరల్స్‌ను వదలిపెట్టి ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ ఈయనను ఛీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించాడు.

రాబర్ట్ లోవెట్ రాజీనామా

జనరల్ జార్జి మార్షల్‌కు స్టేట్ శాఖలోను, యుద్ధ శాఖలోను అత్యంత సన్నిహితుడుగావుండే అమెరికా ఉపవిదేశాంగమంత్రి రాబర్ట్ లోవెట్ కూడా తన పదవికి రాజీనామా ఇచ్చాడని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు.

ఈ సందర్భంలో జనవరి మూడవ తేదీని ప్రెసిడెంట్ ట్రూమన్‌కు రాబర్ట్ లోవెట్ క్రింది లేఖ వ్రాశాడు:

"స్వంత కారణాలచేత (అవి ఏమిటో మీకే బాగా తెలుసు) అమెరికా ఉపవిదేశాంగమంత్రి పదవికి నేను రాజీనామా ఇస్తున్నాను. మీరు నాయందు వుంచిన విశ్వాసానికి, చూపిన గౌరవానికి, దయకు నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతను తెలియజేస్తున్నాను."

తిరిగి వ్యాపారరంగంలో ప్రవేశించవలసుకోవడమే మిస్టర్ లోవెట్ సూచించిన స్వంతకారణమని తెలుస్తున్నది.

ప్రెసిడెంటు ట్రూమన్, రాబర్ట్ లోవెట్‌కు జవాబు వ్రాస్తూ రెండవ ప్రపంచయుద్ధకాలంలో విమానశాఖ సహాయకార్యదర్శిగా, ఉపవిదేశాంగమంత్రిగా అమెరికాకు చేసిన సేవలను ప్రశంసించాడు.

రాబర్ట్ అబర్‌క్రాంబీ లోవెట్ టెక్సాస్ రాష్ట్రంలో హంట్స్‌విల్ వాస్తవ్యుడైన ఒక ప్లాంటరు. ఈయనవయస్సు 53 సంవత్సరాలు. ఏల్ విశ్వవిద్యాలయం పట్టభద్రుడు. మొదట న్యూయార్క్ బ్యాంకిలో ఒక గుమాస్తాగా తన వ్యాపార జీవితాన్ని ప్రారంభించాడు. అనంతరం బ్రౌన్ బ్రదర్స్ హారిమన్ అండ్ కంపెనీలో భాగస్వామిగా చేరాడు.

ఆ తరువాత 1940 లో యుద్ధశాఖ కార్యదర్శికి ప్రత్యేక సహాయ కార్యదర్శిగా నియమించబడ్డప్పుడు ఈ కంపెనీనుంచి రాజీనామా ఇచ్చాడు. 1941-45 సంవత్సరాలలో విమానశాఖ సహాయ కార్యదర్శిగా పనిచేశాడు. 1947 జులై నుంచి అమెరికా ఉపవిదేశాంగ మంత్రిగా పనిచేశాడు. మొదటి ప్రపంచ మహాయుద్ధంలో ఈయన బాంబరు పైలెట్‌గా పనిచేశాడు. ద్వితీయ సంగ్రామంలో బాంబులను ఉపయోగించి తీరాలని ఈయన గట్టిగా వాదించేవాడు.

ప్రస్తుతం అమెరికా విదేశాంగ మంత్రిగా నియమించబడ్డ మిస్టర్ డీన్ అచిసన్ వయస్సు 55 సంవత్సరాలు. 1945 ఆగస్టునుంచి 1947 జులై వరకు ఉపవిదేశాంగమంత్రిగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించినవాడు. ఆ రోజులలో అమెరికా విదేశాంగ విధానాన్ని నిర్ణయించడంలో ఈయన చాలా ప్రముఖపాత్ర వహించాడు.

1941 లో ఈయన అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేశాడు. 1933 లో ఈయన మొట్టమొదటిసారిగా ట్రెజరీ ఉపమంత్రిగా నియమించబడ్డాడు. యూరోపు పునరుద్ధరణ ప్రణాళికను ప్రోత్సహించడంలో మార్షల్‌కు ఎంతటి పేరు ప్రఖ్యాతులు వున్నవో ఈయనా అంతటి పేరు ప్రఖ్యాతులను సంపాదించాడు.

యూరోపు పునరుద్ధరణకు అమెరికా ఆర్థిక సహాయం చెయ్యాలని జార్జి మార్షల్ హార్వర్డ్‌లో ఉపన్యసించడానికి పూర్వమే, ఈయన మిసిసిపీలోని గ్రీన్‌విలీలో ప్రసంగిస్తూ యూరోపు ఉద్ధరణకు ఒక ప్రణాళిక ననుసరించి ఆర్థిక సహాయం చెయ్యడం ఎంతో అవసరమని సూచించాడు.

మిస్టర్ అచిసన్ నియామకంలో అమెరికా విదేశాంగ విధానంలో ఏమైనా మార్పుల రాగలవా అని ప్రశ్నించగా అదేమీలేదని ట్రూమన్ జవాబిచ్చాడు.

మిస్టర్ వెబ్ సజ్జనుడు, మంచి సమర్థుడైన పరిపాలకుడుకూడా. స్టేట్ డిపార్టుమెంటులో ఈయనవంటి అనుభవజ్ఞుడు వుండడం ఎంతో అవసరం. అయితే, అంతర్జాతీయ వ్యవహారాలలో మిస్టర్ వెబ్‌కు అంత అనుభవంలేదని తెలుస్తున్నది.

రాబర్ట్ లోవెట్ స్థానే నియమించబడిన మిస్టర్ వెబ్ వయస్సు 42 సంవత్సరాలు ఈయన 1946 నుంచి బడ్జెట్ బ్యూరో డైరెక్టర్‌గా వుండేవాడు. ట్రెజరీ ఉపమంత్రికి ఈయన ఎగ్జిక్యూటివ్ అసిస్టెంటుగా వుండేవాడు. ఉత్తర కెరోలినా వాస్తవ్యుడు. ఈయనకు ఇద్దరు పిల్లలున్నారు.

జార్జి మార్షల్, రాబర్ట్ లోవెట్‌లు ఉభయులూ రాజీనామా పెట్టినతరువాత స్టేట్ డిపార్టుమెంటు ఉద్యోగాలలో మరికొన్ని మార్పులు జరగడం సంభవమేనని ఇక్కడి అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

నూతనంగా నియమింపబడే కార్యదర్శులు తమకు నచ్చిన ఉద్యోగులను నియమించుకుంటూ వుండడం పరిపాటి కనుక, ఈ ఉద్యోగుల మార్పులవల్ల అమెరికా విదేశాంగ విధానంలో మార్పులు రాకపోవచ్చునని విజ్ఞులు భావిస్తున్నారు.

రష్యాపట్ల అమెరికా వైఖరి

ట్రూమన్ వివరణ

అసత్యవార్తల ఖండన

వాషింగ్టన్, జనవరి 7—

రష్యాకు సంబంధించి నంతవరకు అమెరికా విధానాన్ని కొంతవరకు సడలించడానికి మంత్రివర్గంలో కొందరితో తాను పోరాడవలసి వచ్చిందన్నవార్త నిరాధారమని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు.

అమెరికా విదేశాంగ విధానంలో మార్పు ఏమీ రాబోదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు పత్రికా విలేఖరుల సభలో ప్రకటించాడు.

"లైఫ్" పత్రికలో జే ఫ్రాంక్లిన్ వ్రాసిన వ్యాసాన్ని ప్రస్తావించి ఆ వ్యాసంలో పేర్కొన్న బద్ధ అంశాలు నిరాధారమని, ఫ్రాంక్లిన్‌తో తాను ఎప్పుడూ సంభాషించలేదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

"ప్రపంచాన్ని పూర్తిగా కబళించడానికి రష్యా ప్రయత్నం"

పాల్ హాఫ్‌మన్ ఆరోపణ

న్యూయార్క్, జనవరి 6—

మార్షల్ ప్రణాళిక వ్యవహర్త పాల్ హాఫ్‌మన్ నేడిలా అన్నాడు:

"రష్యన్ మతాతో పోల్చినట్లయితే హిట్లర్ పసిపిల్లవాడు మాత్రమే."

"ప్రపంచాన్నంతను కబళించాలని రష్యా ప్రయత్నిస్తున్నది. కాని, యూరప్‌లో కమ్యూనిజం వ్యాప్తిని మార్షల్ ప్రణాళికవిరోధించింది."

న్యూయార్క్ వాణిజ్యమండలి భవనంలో హాఫ్‌మన్ విలేఖరులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ పైవిధంగా అన్నాడు.

ఇరాక్‌లో కొత్తమంత్రివర్గం

జనరల్ నూరి ప్రధాన మంత్రిగా

బాగ్దాద్, జనవరి 6—

ఇరాక్ ప్రధాని ముజాహిం అమీన్ పాచాచీ ప్రభుత్వం నేడు రాజీనామా నిచ్చింది. మాజీ ప్రధాని జనరల్ నూరి ఎస్. సయ్యద్ కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశాడు.

కొత్త మంత్రివర్గంలో తానే తాత్కాలికంగా దేశీయశాఖామంత్రిత్వం కూడా నిర్వహిస్తాడు.

విదేశాంగ మంత్రిగా అబ్దుల్లా హఫీద్ నియమించబడ్డాడు.

నిరక్షరాస్యతా నిర్మూలనం

షోడశవర్ష ప్రణాళికకు ఇండియా ప్రభుత్వామోదం

6 నుంచి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం

అలహాబాదు, జనవరి 7—

ఇండియన్ యూనియన్ అంతటా ఉచిత నిర్బంధ వృత్తి విద్యాబోధనకు శ్రీ బి. జి. ఖేర్ అధ్యక్షతను నియమించబడిన నిపుణుల సంఘం తయారు చేసిన ప్రణాళికను ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. దీనిని అమలు పరచడానికి కావలసిన ఆర్థిక సౌకర్యాలను వచ్చే ఏడాది బడ్జెట్‌లో సమకూర్చు దానికి ప్రయత్నాలు జరుగుతవని ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ నేడు ఇక్కడ సమావేశమైన కేంద్ర విద్యా సలహాసంఘం అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

[illegible]

వయోజనవిద్య

[illegible]

గ్రామీణ సమష్టి జీవిత కేంద్రాలు

[illegible]

వృత్తి విద్యాభివృద్ధి

[illegible]

విద్యాభివృద్ధికి తక్కువ వ్యయం

[illegible]

కాశ్మీర్‌నుంచి ఆజాద్‌కాశ్మీర్ సేనల ఉపసంహారం

న్యూఢిల్లీ, జనవరి 7—

పాకిస్తాన్ సైనికులు [illegible] ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి చెందిన [illegible] ప్రాంతాలనుంచి జనవరి 11 వ తేదీ ప్రారంభంలో ఉపసంహారణ ప్రారంభించగలరని సైనిక కార్యాలయానికి చెందిన అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వదళాల ఉపసంహారణ పూర్తి అయినప్పుడు కాశ్మీర్‌లో [illegible] ఇండియన్ సేనల ఉపసంహారణ ప్రారంభమౌతుంది. జనవరి మాసాంతానికి ఉపసంహారణ కార్యక్రమం పూర్తి కావచ్చు.

[illegible] కాశ్మీర్ కమిషన్ అధ్యక్షుని సమక్షంలో జనవరి 10 వ తేదీన జరగనున్న ఇండో-పాకిస్తాన్ సేనానుల సమావేశంలో చర్చ జరుగుతుంది.

[illegible]



న్యూఢిల్లీలో భారతచారిత్రకాధారసంఘ రజతోత్సవసభలో ఉపన్యసిస్తున్న పండిట్ నెహ్రూ

ఉగాదినాడు శాంతిస్థాపనకు నాందివాచకం: గవర్నర్-జనరల్ హర్షప్రకటన

"సంవత్సరం పొడుగునా మంగళాచరణం జరపాలి"

మహాత్ముని వర్ధంతి శ్రద్ధాసక్తులతో జరపాలని వినతి

బొంబాయి, జనవరి 7—

"నూతన సంవత్సరారంభంలో మనం అసామాన్యమైన రాజనీతి చాతుర్యాన్ని, మానవప్రీతిని ప్రదర్శించాము. ప్రపంచమంతా ఇందుకు మనలను ఉగ్గడించింది. ఈ విధంగా మనం లోకానికి అపర్యప్రాయుల పైనామనిమాదా కొంచెము ప్రశంసించాము. ఈ సంవత్సరమంతాకూడా ఇలాగే పేరు ప్రతిష్ఠలను ఆర్జించుకోగలమని ఆశిద్దాం" అని ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు బొంబాయి కార్పొరేషన్ పౌరసమ్మానం చేసిన సందర్భంలో ఉద్ఘాటించారు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ జరిగిన విషయమై ప్రస్తావిస్తూ రాజాజీ హర్షం వెలిబుచ్చారు. [illegible]

[illegible]

బొంబాయిలో ఆగమనం

[illegible]

మద్రాసు, జనవరి 7—

జనవరి 11 వ తేదీని (మంగళవారం) వైకుంఠ ఏకాదశి కావడంచేత ప్రభుత్వం ఆరోజు సెలవు ప్రకటించింది. లోగడ ప్రకటించినట్లుగా జనవరి 10 వ తేదీన సెలవు ఉండదు.

ఆంధ్ర నాటక కళావికాసానికి ప్రథమావశ్యకతలు

కేంద్ర నాటక కళామందిరం, నాటక గ్రంథాలయం, నాటక సంఘం

ఏలూరులో సమావేశమైన ఆంధ్ర నాటక కళాపరిషత్తు సమావేశంలో అధ్యక్షుని వివరణ

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

ఏలూరు, జనవరి 8—

"మనమొక పరిషత్కేంద్ర కార్యాలయాన్నీ, నాటక గ్రంథాలయాన్నీ నెలకొల్పుకొని నిర్వహించాలి మనము సంకల్పించుకొనిన రాఘవ కళామందిరాన్ని విజయవాడలో సాధ్యమైనంత త్వరలోనే నిర్మించుకోవాలి. దేశంలోని సమర్థులైన నటుల నాహ్వానించి పరిషత్తు యాజమాన్యాన నిర్వహింపబడు ఒక నాటక సంఘాన్ని ఏర్పరచాలి. అంతేగాక, దేశంలో అనేక నాటక సంఘస్థాపనలకు మన పరిషత్తు దోహదమిచ్చి, సక్రమమార్గాల వాటి నభివృద్ధి పొందేటట్లు చెయ్యాలి. సమర్థులయిన ప్రసిద్ధ నాటకరచయితల నాహ్వానించి, ప్రదర్శన యోగ్యములైన ఆదర్శ నాటకాలను వ్రాయించి, వాటిని పరిషత్సంఘము చేతనూ, దేశంలోని పరిషదనుబంధ సంఘాలచేతనూ ప్రదర్శింపజేసి, మన ఆంధ్ర నాటక కళా వైశిష్ట్యాన్ని దిశదిశలా వ్యాపింప జెయ్యాలి." అని నేడిచ్చట ప్రారంభమైన ఆంధ్రనాటక కళాపరిషత్తు 15 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్న శ్రీ స్థానం నరసింహారావుగారు హెచ్చరించారు.

శ్రీ నరసింహారావుగారి అధ్యక్షోపన్యాసంలోని ముఖ్యభాగాలను ఈక్రింద ప్రచురిస్తున్నాము —

[illegible]

సినిమా హాలలకు నెల మొత్తముమీద వచ్చే ఆదాయంలో, నగటు ఎద్దరిన ఆ రోజునకు వచ్చే ఆదాయానికి సమంగానైనా, వాటి అద్దెలను స్వీకరిస్తూ, మనకు తగినంత ప్రదర్శనావకాశాన్ని గలిగించమని మన ప్రభుత్వంద్వారా ఆ సినిమా హాలుల యజమానుల అభిమానాన్ని పొందాలి.

ఇటివే ఇంకెన్నో ఆదరణయోగ్యములైన అభిప్రాయాలతో మనమెల్లరమూ సమకూర్చుకునే ఒక పద్ధతి ప్రణాళికానుసారంగా మన పరిషత్తు పరిపూర్ణయశోవిశాలమై సమగ్రమై సుసేవ్యమై సకలకళాభిమాన కళాభిజ్ఞ సజ్జన విలాసస్థానమై వికాసమొందాలి.

[illegible] మన ఆంధ్ర నాటకకళకు అన్నిరాష్ట్రాలలోగూడ అగ్రస్థానమే లభింపజెయ్యాలని ఆశిస్తున్నాను ఈ నాల్గునాళ్ళ కార్యక్రమమును సక్రమముగా నెరవేర్పించగల దీక్షశక్తిని రక్తిని, యుక్తిని, మనకు అవశ్యంగా ప్రసాదించవలసినదిగా యాచిస్తూ, కళాదేవికి నమోవాకము లర్పిస్తున్నాను.

నాటక కళాభివృద్ధికి సూచనలు

ప్రభుత్వ కర్తవ్యాన్ని వివరిస్తూ ప్రణాళిక తయారు చేయనగునని ఆహ్వాన సంఘాధ్యక్షుని ఉద్బోధ

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

ఏలూరు, జనవరి 8—

"నేడిక్కడ సమావేశమైన నాటక కళోపాసకులు, నాటక కళాభిమానులు నాటక కళాభివృద్ధికై ప్రభుత్వ కర్తవ్యాన్ని నిర్వచిస్తూ, ఏయే విధాల అది సాధ్యమో సూచిస్తూ, ఒక ప్రణాళిక తయారుచేయగలరని నమ్ముతున్నాను. అట్టి ప్రణాళిక ప్రజాభిప్రాయ గుళిక అని మనవిచేస్తూ ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేయజాలదని ఘంటాపథంగా చెప్పగలను," అని ఆంధ్రనాటక కళా పరిషత్తు ప్రతినిధులకు స్వాగతాన్ని చెబుతూ, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ మోతే నారాయణరావుగారు పేర్కొన్నారు.

[illegible]

ఏది నాటక వస్తువు?

వర్తమాన జీవితానికి సంబంధించిన రచనల ఆవశ్యకత

నాటకకళా పరిషత్తు ప్రారంభోపన్యాసం

(మన విలేఖరి)

ఏలూరు, జనవరి 8—

వర్తమాన జీవితాన్ని చిత్రించే నాటికలే ప్రస్తుతం కావాలని, అట్టి నాటక రచననే పరిషత్తు ప్రోత్సహించాలని నేడిచ్చట 15 వ ఆంధ్ర నాటక కళా పరిషత్తును ప్రారంభిస్తూ చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు హెచ్చరించారు.

శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు తన ఉపన్యాసంలో ఇంకా ఈ విధంగా తెలియజేశారు

ఇటీవల అనేకసభలకు, ప్రదర్శనాలకు, సమావేశాలకు అధ్యక్షత వహించమనో, ఉపన్యాసం చెయ్యమనో నాకు ఆహ్వానాలు వస్తూవుండడం [illegible]

పరిస్థితులు, భావాలు, ఆశయాలు ఉత్తమ సాహిత్యానికి జీవాధారములు. జీవితానికి దూరమైన కృత్రిమ సాహిత్యం. అధమ తరగతికి చెందినది. పాండిత్య ప్రకర్ష, చైతన్యం ఉన్నప్పటికీ అందులో ప్రతిభ వుండదు. ప్రతిభ వననవోన్మేషశాలినిమైన [illegible]

నాటక వస్తువు

[illegible]

(మిగతా 8 వ పేజీలో)

చెన్నపురిలో మహాయుద్ధాలకు సరిపోను బియ్యంనిల్వ

[illegible]

గోధుమల దిగుమతి

[illegible]

"దివాకర్ కమిటీ"

[illegible]

రూపవాణి



చంద్రరేఖ చిత్రంలో
శ్రీమతి టి. ఆర్. రాజకుమారి

ఫిలిం పరిశ్రమ ప్రాధాన్యత

ప్రభుత్వానికి శ్రీ చునిలాల్ హెచ్చరిక

"ప్రజాహృదయ పరివర్తనకు వార్తాపత్రికలకంటె, రేడియోకంటె ఎక్కువగా కృషిచెయ్యగలిగేవి చలనచిత్రాలే. ఈ పరిశ్రమపట్ల ఇండియా ప్రభుత్వం చిన్నచూపు చూతరాదు. జాతీయాభ్యున్నతికి విశేషంగా దోహదమియ్యగల ఈ పరిశ్రమకు అవసరమైన సహాయం చెయ్యడం, పరిశ్రమను నిలబెట్టడం ప్రభుత్వానికి విధివిహితం" అని ఫిల్మిస్తాన్ లిమిటెడ్ అధ్యక్షుడు రాయ్‌బహదూర్ చునిలాల్ ఒక పత్రికా విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూ వివరాలే ఈ వ్యాసం—ఎడిటర్.

ప్రశ్న: ఇండియాలో చలనచిత్ర పరిశ్రమ 1946-47 లలో తిన్నదెబ్బనుంచి తేరుకున్న దంటారా?

స: కొంతవరకు తేరుకున్నదనే చెప్పవచ్చు. "పాకిస్తాన్‌లో మన చిత్రాలన్ని ప్రదర్శించవలసి ఉండటం లేదు. కాశ్మీర్ వివాదం పరిష్కారమైపోయిన సందున ఇక పాకిస్తాన్ కూడా మన చిత్రాలకు మంచి మార్కెట్ కాగలదు.

... వున్నవంటే అంగీకరించను. ఏమైనప్పటికీ మన చిత్రాలు అంతస్తు కూడా— ఇదివరలో కంటె ఇప్పుడు ఎంతో మేలని చెప్పవచ్చు. నిర్మాణంలో సౌకర్యాలు మనకు ఎక్కువగా లభించే పరిస్థితిలో మన చిత్రాలు కూడా విదేశాల ఆశీసనకు అవకాశం లేనంత విఖ్యాతి నందగలవు.

ప్ర: ఇండియాలో తయారయ్యే చిత్రాలు సాంఘి...

చిత్రసమీక్ష:

హిందీ చంద్రలేఖ

జెమినీవారి - "చంద్రలేఖ హిందీ వర్షన్, మొన్న బుధవారంనాడు మద్రాసు వెల్లింగ్టన్ టాకీస్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించబడింది.

తమిళ చిత్రంవలెగాక యీ చిత్రం నిడివి 14,000 అడుగులకు తగ్గించడం—కొంతవరకూ ముఖ్యంగా తమిళ ప్రేక్షక జనాన్ని అలరించే హాస్య దృశ్యాలను పరిమితం చెయ్యడం, హిందీ చిత్రానికి అవసరమైన వాతావరణం కోసం—వేషధారణాన్ని మార్చడం—ఈ "వర్షన్" విశేషాలు.

పండిట్ ఇంద్ర, ఆగాజాని కాశ్మీరీల సంభాషణలు, పండిట్ ఇంద్ర, భరత్ వ్యాస్‌ల పాటలు బాగున్నాయి. తమిళ చిత్రంలో శ్రీమతి మధురం వేసిన సర్కస్ మేనేజర్ పాత్రను - హిందీ చిత్రంలో శ్రీమతి యశోధర కట్జూ నిర్వహించింది.

చిత్రం నిడివి తగ్గడంవల్ల-"టెంపో" హెచ్చి, ఏంత మాత్రం విసుగుకోవకుండా చేసింది. ఇక పాటింగుల విషయం చెప్పవే అక్కరలేదు.

కృష్ణభక్తి

ఫిలిం సెన్సార్ బోర్డు కొత్త సభ్యుడు

చిన్న పిల్లలకు విద్యాబోధన

ఫిబ్రవరి మాసాంతంలో చెన్నపురిలో సభ

చిత్రజగతి

మదరాసు ఫిలిం డైరీ 1949

సౌత్ ఇండియన్ ఫిలిం ఛేంబర్ కార్యదర్శి శ్రీ ఎ. రామారావు (బి. ఎ.) గారు సంకలనం చేసిన ఈ డైరీలో చలనచిత్ర పరిశ్రమకు, ముఖ్యంగా మదరాసు రాష్ట్రానికి సంబంధించిన అనేక విషయాలు, పంపిణీదారులు, వారి ప్రాంతాలు, ప్రభుత్వం నియమించిన సెన్సార్ బోర్డు, తెలుగు, తమిళ, కన్నడ భాషా చిత్రాలు ఇంతవరకు తయారయినవి ... నటీనటులు — వీటికి సంబంధించిన వివరాలు సమగ్రంగావున్నవి.

... ఇది పరిశ్రమలోనివారికే గాక, పరిశ్రమపట్ల ఆసక్తిగలవారికి కూడా ఎంతో ఉపకరిస్తుంది.

క్రౌన్ సైజు 200 పుటలు (ఇంగ్లీషుభాష). వెల మూడు రూపాయలు. చిరునామా: 19 ఉస్మాన్ రోడ్, మదరాసు 2.



బెంగుళూరులో ఇటీవల జరిగిన విమానశాస్త్రజ్ఞుల మహాసభలో ప్రారంభోత్సవంచేస్తున్న పండిట్ నెహ్రూ

7 వ పేజీ తరువాయి

ఉత్తమ నాటకరచన

"నాటకాలు రచించడం కేవలం చదువుకోవడానికి కాదు. నాటకం దృశ్యకావ్యం. అందుచేత ఉత్తమ నాటకాలను ఉత్తమ రీతిగా ప్రదర్శించడానికి ప్రయత్నం చెయ్యడం పరిషత్తు రెండవ ఆశయం. ఈ యాశయం సఫలం కావడానికి ఆదర్శనాట్యమందిర నిర్మాణం, నాటకకళాశాల స్థాపన అవశ్యకర్తవ్యములు. నాటకకళాభ్యుదయమే ఉద్దేశముగాగల పత్రిక ప్రకటించడం. నాటక కళావిషయిక ...

టిక్కెట్లమనుము గ్రామాలలో నాలుగుఅణాలు. పట్టణాలలో ఎనిమిది అణాలకన్న ఎక్కువ ఉండకూడదు. ఒకసారి ప్రదర్శనం చాలకపోతే ఎన్ని సార్లు అయినా వరసగా ప్రదర్శించవచ్చును. నాటకం ప్రదర్శించినంతకాలం నటీనటులకు వేతనాలు ఇయ్యవలెను.

"పరిషత్తు సమావేశం ప్రతి సంవత్సరం ఒక్కొక్క మహాపట్టణంలో జరుగును. అప్పుడు ఆసంవత్సరం జిల్లాల్లో ప్రదర్శించిన నాటకాలన్ని ...

సినిమా ప్రదర్శనాలు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 8
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
10-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

కాశ్మీర్ కమిషన్ నివేదిక

లేక్‌సక్సెస్, జనవరి 8—

కాశ్మీర్ కమిషన్ భద్రతాసంఘానికి పంపించవలసిన రెండవ నివేదికను నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ నివేదికను బుధవారం నాడుగాని, గురువారంనాడుగాని భద్రతాసంఘం పరిశీలిస్తుందని నేటి రాత్రి ఇక్కడ ప్రకటింపబడింది.

పసిఫిక్ రక్షణ ఒడంబడిక

అట్టావా, జనవరి 9—

పసిఫిక్ ప్రాంతంలోని ప్రజాస్వామిక రాజ్యాలన్నీ ఏకం కావలసిన అవసరం ఏర్పడితే, అట్లాంటిక్ ఒడంబడిక పద్ధతులపైనే పసిఫిక్ రక్షణ ఒడంబడికకూడా ఒకటి తప్పక జరగగలదని న్యూజిలెండ్ ప్రధాని మిస్టర్ పీటర్ ఫ్రెజర్ నేడు అన్నారు.

అట్టి ఒడంబడిక జరిగేపక్షంలో ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, బ్రిటన్, అమెరికా, కెనడా, మెక్సికో, కొన్ని మధ్య, దక్షిణ అమెరికా రాజ్యాలుకూడా పాల్గొనగలవని మిస్టర్ ఫ్రెజర్ అన్నారు.

చైనా కమ్యూనిస్టులతో కోమింగ్‌టాంగ్ రాజీ ప్రయత్నాలు

దౌత్యం జరపవలసిందిగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లకు వినతి

ఉత్తర చైనాలోని ప్రభుత్వ సేనానులతో సంప్రతింపులకు విమానంలో రాయబారుల ప్రయాణం

నాన్‌కింగ్, జనవరి 8—

త్రమ అంతర్యుద్ధంలో జోక్యం కలిగించుకొని, మధ్యవర్తిత్వం నెరపవలసినదిగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు చైనీస్ ప్రభుత్వం విజ్ఞాపన చేసిందని నాన్‌కింగ్‌నుంచి వచ్చిన ఒక ట్రాన్స్ రేడియో న్యూస్ ఏజన్సీ వార్త తెలుపుతున్నది. అయితే ఈ వార్త ఇంకా ధ్రువపడలేదు.

ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్, ప్రధాని డాక్టర్ సన్‌ఫో, ఇతర మంత్రులు నిన్న రాత్రి ప్రొద్దుపోయేవరకు సమావేశం జరిపిన పిమ్మట, శాంతి రాయబారాలను గురించి మధ్య చైనాలోని ప్రభుత్వ నాయకులతో చర్చలకోసం ఇక్కడనుంచి కొందరు ఉన్నత ప్రభుత్వోద్యోగులు ప్రత్యేకంగా విమానంలో బయలుదేరి వెళ్ళారు.

ఈ శాంతిరాయబారవర్గంలో మాజీప్రధాని సన్‌ఫో మంత్రివర్గంలో ఒక సభ్యుడు అయిన చాంగ్‌చున్, జనరల్ వాంగ్‌లిన్‌చున్, బుచెన్-లిన్, ఇంకా ఇతర ఉద్యోగులు సలహాదారులూ వున్నారు.

వీరు ముందు హాంకౌకువెళ్లి, మధ్యచైనారంగంలోని ప్రభుత్వసేనాని జనరల్ పాయ్‌చుంగ్ హిసీని కలుసుకొని, ఆతర్వాత హోనాన్‌కు వెళ్ళి జనరల్ చెన్‌చీన్‌తో కూడా సంభాషిస్తారు.

కోమింగ్‌టాంగ్ పక్షం నుంచి కొందరు సభ్యులు చీలిపోయి మిశ్రమ ప్రభుత్వ స్థాపన విషయమై కమ్యూనిస్టులతో రాజీ చర్చలు జరపడానికి తలపోస్తున్నందున, జనరల్ పాయ్‌చుంగ్ హిసీ తన సేనలను స్వరాష్ట్రమైన క్వాంగ్సీకి పంపివేయడానికి ఉద్దేశిస్తున్నాడని మరొక ధ్రువపడనివార్త తెలుపుతున్నది.

యాంగ్సీ నదీతీర రంగంలో కమ్యూనిస్ట్ సేనల విజృంభణ

నాన్‌కింగ్‌కు 80 మైళ్ళదూరంలో ప్రభుత్వ ఓటమి

నాన్‌కింగ్, జనవరి 9—

నాన్‌కింగ్ తూర్పుగా 80 మైళ్ళదూరాన యాంగ్సీ నది ఉత్తరతీరంలోని హువాంగ్ హియావూను కమ్యూనిస్టు సైన్యాలు వశపరుచుకొని, యాంగ్సీ తీరస్థములైన ప్రభుత్వ రక్షణస్థానాలకు కొత్త ప్రమాదాన్ని తెచ్చిపెట్టినవని కియాంగ్సు రాజధానీ నగరం చింకియాంగ్‌నుంచి నిన్నరాత్రి వచ్చిన వర్తమానాలు తెలుపుతున్నవి.

స్వల్పప్రతిఘటనకు పిమ్మట ప్రభుత్వసేనలు వదలివేసిన హువాంగ్ హియావోకు వెలుపల 10,000 మంది కమ్యూనిస్టు సైనికులు-అనేక స్థానాలలో తీవ్రమైన ముట్టడులు జరుపుతున్నారని ఈ వార్తలు సూచిస్తున్నవి.

ఉత్తర, మధ్య చైనా రంగాలలో తమ ముట్టడులను మరింత తీవ్రం చెయ్యడంకోసం కమ్యూనిస్టులు మంచూరియానుంచి 30,000 మంది సైనికులను రప్పిస్తున్నారని తెలుస్తున్నది.

టిన్‌సిన్ పరిస్థితిలో మరింత క్లిష్టత

టిన్‌సిన్‌నగరంపై కమ్యూనిస్టులు నిన్న నల్లా విధిపిరామూడు లేకుండా ఫిరంగులు, మరతుపాకులు చారుచేసి, ముట్టడిని కొనసాగించడంతో— అక్కడి పరిస్థితి మరింత క్లిష్ట స్వరూపం ధరించింది.

ఈ ముట్టడుల తీవ్రతకు తట్టుకొనలేక నగరంలో కొందరుపౌరులు కట్టుబట్టతో ఖాళీచేసి దక్కా పోతున్నారు.

ప్రభుత్వ సైనికులు నగరంలోని కొత్త సానలను ఉపసంహరించుకొనడంతో, పెక్కుమంది ప్రజలు భీతచిత్తులై సురక్షిత ప్రాంతాలకు పారిపోవడమేగాక నగరంలో రాకపోకలు, వ్యాపారం పూర్తిగా స్తంభించి పోయినవనీ తెలియవస్తున్నది.

నాన్‌కింగ్‌కు తూర్పున 70 మైళ్ళదూరంలోని తైహింగ్ దగ్గర ప్రభుత్వ బలాలు ఇప్పటికీ ప్రతిఘటన సాగిస్తూనే వున్నవి.

ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్‌తో చర్చలకోసం సికియాంగ్ గవర్నర్ - జనరల్ లియూవెన్, ఫ్యూకీన్ గవర్నర్ - జనరల్ లీలాంగ్ యంగ్ నేడు నాన్‌కింగ్‌కు వచ్చారు.

చాంగ్ కై-షేక్ రాజీప్రతిపాదనలకు కమ్యూనిస్టులు రహస్యంగా సమాధాన మిచ్చినట్లు వెలువడినవార్తలు నిజంకావని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

పుకో రంగంలో సేనానికి గాయాలు

పుకో దగ్గర చిక్కుపడ్డ ప్రభుత్వ సైన్యం గత మూడు రోజులలోను కమ్యూనిస్టుల ముట్టడి మూలంగా ఎనిమిది డివిజన్‌లనుంచి అయిదు డివిజన్లకు తగ్గిపోయిందనీ, ప్రభుత్వసేనాని జనరల్ తుయు-లీంగ్ గాయపడ్డాడనీ తెలుస్తున్నది. ఈ రంగంలో ప్రభుత్వ కమ్యూనిస్టు సైనికులు సంకుల సమరం సాగిస్తున్నారు.

సెంట్రల్ బ్యాంకు గవర్నర్ బర్తరఫ్

నాన్‌కింగ్, జనవరి 8—

ప్రభుత్వోద్యోగులు—గోల్డ్‌యువాన్ కరెన్సీని బంగారంగా మార్చుకొనడానికి అనుమతించే విషయంలో అక్రమంగా ప్రవర్తించిన నేరానికి సెంట్రల్ బ్యాంకు గవర్నర్ ఓ. కె. యూయిని ఉద్యోగంనుంచి బర్తరఫ్ చెయ్యడానికి సన్‌ఫో మంత్రివర్గం నిర్ణయించింది.

షాంగ్‌హైలోని ప్రభుత్వోద్యోగుల విషయంలోనే బ్యాంకు గవర్నర్ అనుకూలంగా ప్రవర్తించాడని నాన్‌కింగ్‌లోని ప్రభుత్వోద్యోగులు ఆక్షేపించారు.

కమ్యూనిస్టుల కొత్త ముట్టడుల మూలంగా యునైటెడ్ స్టేట్స్ డాలర్ విలువ గత 48 గంటలలోను 213 నుంచి 230 గోల్డ్ యువాన్‌కు హెచ్చింది.

బంగారం ధర ఔన్సు 12,000 గోల్డ్ యువాన్‌కు హెచ్చింది.

కామన్వెల్తు రాజ్యాలలో ఈడెన్ పర్యటన

ఇండియా మలయాలు కూడా దర్శిస్తాడట

లండన్, జనవరి 8—

జనవరి 20 వ తేదీని కామన్‌వెల్తు రాజ్యాల సందర్శనకై తాను బయలుదేరినపుడు మలయా కూడా వెళ్ళి కొన్నిరోజులు వుంటానని, ఆతర్వాత ఇండియా, పాకిస్థాన్‌లమీదుగా మార్చి నెలాఖరులోపుగా తిరిగి వస్తానని మాజీ బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఆంథొనీ ఈడెన్ నేడు రాయిటర్ విలేఖరితో అన్నాడు.

ఇండో-పోలిష్ రాజకీయ సంబంధాలు

లండన్, జనవరి 7—

లండన్‌లోని పోలిష్ రాయబారి నేడు ఇండియా కార్యాలయానికి వచ్చారు. ఇండియా, పోలెండుల మధ్య త్వరలో రాజకీయ సంబంధ బాంధవ్యాలను ఏర్పాటుచేసు కొన్నడాన్ని గురించే ఇతడు ఇండియా హైకమిషనర్‌తో సంభాషించి వుంటాడనుకొంటున్నారు.

ఎ. ఐ. సి. సి. సమావేశం

ఏప్రిల్ 23, 24 తేదీలలో గుంతకల్లులో జరపడానికి నిర్ణయం

రాష్ట్రపతి పట్టాభి అధ్యక్షతన తొలిసారిగా సమావేశమైన కొత్త వర్కింగ్ కమిటీచర్చలు

న్యూ ఢిల్లీ, జనవరి 9—

ఏప్రిల్ 23, 24 తేదీలలో గుంతకల్లులో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని జరపాలని నేడు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించింది.

ఉదయం 8-30 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ బసలో సమావేశమైన వర్కింగ్ కమిటీ దాదాపు మూడు గంటలసేపు చర్చించిన పిమ్మట, సాయింత్రం 5 గంటలదాకా వాయిదా వేయబడింది.

కొత్తవర్కింగ్ కమిటీసభ్యులు ఇరవైమందికి ఈ కింది పదహారుమంది సభ్యులుమాత్రమే నేటి సమావేశానికి హాజరైనారు.

(1) పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, (2) సర్దార్ వల్లభాయ్‌పటేల్, (3) రఫీ అహమ్మద్ కిద్వాయ్, (4) పండిట్ గోవింద వల్లభపంత్, (5) సర్దార్ ప్రతాపసింగ్, (6) శంకరరావ్ దేవ్, (7) శ్రీమతి సుచేతా కృపలానీ, (8) కళా వెంకటరావు, (9) యస్. కె. పాటిల్, (10) ఆచార్య యన్. జి. రంగా, (11) కె. కామరాజనాడార్, (12) దేవేశ్వర్‌శర్మ, (13) యస్. యమ్. నిజలింగప్ప, (14) గోకుల్‌భాయ్ భట్, (15) రామ్ సాహె, (16) బల్వంతరాయ్ మెహతా.

ప్రత్యేక ఆహ్వానంపై శ్రీ బలవంతరాయ్ మెహతా ఈ సమావేశానికి హాజరైనాడు.

ఇండొనీసియా పట్ల ఢిల్లీ వైఖరి ప్రశంస

ఇండొనీసియా రిపబ్లిక్ డచ్‌వారు దురాక్రమణకు ఒడిగట్టడంద్వారా ఏర్పడిన పరిస్థితిని, అందుపై ఆసియా రాజ్యాల మహాసభను జరపడానికి ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయంపైన ముఖ్యంగా నేటి ఉదయం చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ఢిల్లీలో జరగనున్న ఆసియా రాజ్యాల మహాసభ ఉద్దేశాలను ప్రధాని పండిట్ నెహ్రూ విశదీకరించినట్లు తెలుస్తున్నది. స్వయం ప్రాబల్య సాధనకై రెండు ముఠాలుగా ఏర్పడిన అగ్రరాజ్యవర్గాలకు ప్రతిగా ఆసియా రాజ్యాలతో మూడవ కూటమిని స్థాపించడానికి ఇదినాంది కాగలదని కొందరు తలపోస్తున్న భయసందేహాలు కేవలం అర్థరహితమునైనవని పండిట్ నెహ్రూ విపులీకరించినట్లు కూడా తెలుస్తున్నది.

ఇంపీరియలిస్టు దురాక్రమణను గురించి సాటి పొరుగు రాజ్యంపట్ల సానుభూతి తెలపడానికే ఆసియా రాజ్యాలు సమావేశం కానున్నవని, అంతకుతప్ప పరోక్షకరంగా ఈ చర్చను భావించరాదని వివరిస్తూ, ఈ సభకు ఆహ్వానించబడిన అన్ని దేశాలు సభలక్ష్యాలను ఆమోదిస్తూ ఆహ్వానాలను అంగీకరించినవనీ, టర్కీ, సయాం, చైనాలు మాత్రం అంగీకరించలేదని కూడా తెలుస్తున్నది.

ఉపసంఘం

సంస్థానాల యూనియన్‌లో నిర్మించబడిన కొత్త రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాల ఎన్నికల ద్వారా ఏర్పడిన వివిధ సమస్యలను చర్చించడానికి శ్రీ యస్. కె. పాటిల్, యన్. జి. రంగా, కళా వెంకటరావుగార్లతో ఒక ఉపసంఘం నియమించబడింది.

భారత జనసభ ప్రథమ వర్ధంతిని జరపడానికి తయారుచేయబడిన కార్యక్రమాన్ని కూడా వర్కింగ్ కమిటీ చర్చించింది. (యు. పి. ఐ)

జమీందారుల రద్దు సమస్య

నేటి ఉదయం మూడుగంటలసేపు జరిగిన సమావేశంలో, కాంగ్రెసు నూతన నియమావళికి సంబంధించిన కొన్ని క్లాజులను గురించి చర్చించారని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

జమీందారుల రద్దునుగురించికూడా చర్చించి, రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలతో సంప్రతించిన మీదట ఈ కార్యక్రమాన్ని అమలు జరపాలని కూడా తీర్మానించింది.

ఆంధ్రరాష్ట్ర దినోత్సవం

జనవరి 16 వ తేదీన సభలు జరపాలని ఆచార్య రంగా వినతి

న్యూఢిల్లీ, జనవరి 9—

థార్ నివేదికను ఇండియా పత్రికా విశ్వాసానికి 1947 నవంబరులో మా ప్రధాని పత్రనిధాని చేసిన వాగ్దానాన్ని వెంటనే అమలు జరపాలని కోరుతూ, ఆంధ్రులందరు జనవరి 16 వ తేదీన "ఆంధ్రరాష్ట్ర దినోత్సవ" జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాను." అంటూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆచార్య రంగా నేనొక ప్రకటన చేశారు.

జిల్లా, తాలూకా, నగర కాంగ్రెస్ కమిటీలు ఈ ఉత్సవాన్ని చేయాలనికూడా ఆచార్య రంగా ఆ ప్రకటనలో తెలియజేశారు.

జావా, సుమత్రాలలో యుద్ధవిరమణ పర్యవేక్షణ

తిరిగి మిత్రరాజ్యసమితి పరిశీలకుల ప్రయాణం

బటేవియా, జనవరి 8—

జావా సుమత్రాలలో యుద్ధవిరమణపర్యవేక్షణకు 18 మిలిటరీ పరిశీలకుల జట్లు రేపు తిరిగి వెళుతున్నవని త్రైరాజ్య మధ్యవర్తి సంఘం నేడు ప్రకటించింది.

జావా ఉత్తర కోస్తాలోని సెమరాంగ్ దగ్గర నాలుగుజట్లు, సురబాయాలో రెండు, బుటెన్ జోర్గ్ దగ్గర ఒకటి, ఉత్తర సుమత్రాలోని మెడాన్ దగ్గర ఒకటి, దక్షిణ సుమత్రాలోని పాలెంబాంగ్ దగ్గర ఒకటి, తూర్పు సుమత్రాలోని పడాంగ్ దగ్గర ఒకటి వుంచబడగలవనీ, ఈ జట్లు ఆయా ప్రాంతాలలో స్వేచ్ఛగా పర్యవేక్షణ చర్యలను జరపగలవనికూడా మధ్యవర్తి సంఘం ప్రకటించింది.

ఇండొనీసియాలో డచ్ వారిచే రిపబ్లిక్ కరెన్సీ రద్దు

హేగ్, జనవరి 9—

ఇండొనీసియాలు ప్రభుత్వ వ్యవహారాలపరంగా రిపబ్లిక్ కరెన్సీ రద్దు చెయ్యబడిందనీ, రిపబ్లిక్ కరెన్సీ విషయమై నెదర్లెండ్స్ ప్రభుత్వం ఇంకా తుదినిర్ణయాన్ని చెయ్యలేదనీ ఒక డచ్ ప్రభుత్వ ప్రతినిధి నేడు అన్నాడు.

ఎక్ఛేంజి రేటు ఏది ఇంకా నిర్ణయించబడలేదనీ యిప్పటికీ రిపబ్లిక్ కరెన్సీ ప్రయివేటు వ్యాపారాలకు చెలామణి కాగలదనికూడా ఇతడు అన్నాడు.

పాకిస్థాన్ ప్రభుత్వం సప్లయికాఖా డైరెక్టర్ జనరల్ మిస్టర్ అబ్బాస్ ఖలీల్ అధ్యక్షతను పాకిస్థాన్ పార్లమెంటు ఎన్నుకొనుటకు తీర్మానించింది.

దూరప్రాచ్యంలో బ్రిటన్ ప్రయోజనాలకు ప్రమాదం

ఇండొనీసియాపట్ల వహిస్తున్న వైఖరివల్ల రాగలదని అయిదు కామన్‌వెల్త్ రాజ్యాల హెచ్చరిక

లండన్, జనవరి 8—

ఇండొనీసియన్ సమస్య సందర్భంగా బ్రిటన్ అనుసరిస్తున్న వైఖరి గురించి దానిని ఇండియా, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, న్యూజీలెండ్, సింహాళాలు హెచ్చరించాయి. ఇండొనీసియన్ సమస్యపట్ల విదేశాంగమంత్రి బెవిన్ వహిస్తున్న ధోరణి ఫలితంగా, దూరప్రాచ్యంలో దాని ప్రతిపత్తికి, ప్రయోజనాలకు భంగం వాటిల్లగలదని కామన్‌వెల్త్ కమిషనర్లు నోట్లు అందచేశారు.

నిన్న జరిగిన కామన్‌వెల్తు రాజ్యాల కమిషనర్ల సమావేశంలో ఇండొనీసియా సమస్యపై చర్చలు జరిగిన ఫలితంగా, ఇండియా, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, సింహాళం హైకమిషనర్లు కామన్‌వెల్తు వ్యవహారాల శాఖ మంత్రి నోయెల్‌బేకర్‌ను కలుసుకొని పైవిధంగా నోట్లు అందజేశారని తెలుస్తున్నది.

బెవిన్ కపటనాటకం

కామన్‌వెల్తు రాజ్యాల కమిషనర్లు నోయెల్ బేకర్‌తో ఈ క్రిందివిధంగా ఫిర్యాదు చేశారు.

"బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్, డచ్ సైనిక చర్యపట్ల బ్రిటిష్‌వారి అభిప్రాయంగురించి ప్రపంచానికి అపోహ కలిగిస్తున్నాడు.

"నెదర్లెండ్స్ రాజకీయ వేత్తలను గట్టిగా హెచ్చరించానని మాతో ఆతడు ప్రయివేటుగా చెప్పి, నిజానికి తటస్థవైఖరి నవలంబించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ ధోరణి కామన్‌వెల్త్ రాజ్యాలకు, ముఖ్యంగా ఇండియాకు, అనుమానం కలిగిస్తున్నది."

అందుచేత, ఇండొనీసియన్ జాతీయోద్యమం పట్ల బ్రిటన్ సానుభూతినేమి, సహకారాన్నేమి బెవిన్ బహిరంగంగా ప్రకటించవలసిన తరుణం వచ్చినదనికూడా వీరు వక్కాణించినట్లు తెలుస్తున్నది.

బ్రిటన్ వెంటనే ఈవిధంగా చేస్తేతప్ప, ఇండియా, ఆగ్నేయ ఆసియా రాజ్యాల ప్రజల సుహృద్భావాన్ని అది కోల్పోగలదని ఒక కామన్‌వెల్తురాజ్యం ప్రతినిధి నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నాడు.

విర్బంధించబడినట్లు అనిపించలేదు. మీ ఆదరణను మరువజాలను."

రిపబ్లికన్ నాయకులను గురించి డచ్‌వారిప్లాను ఏమిటో ఇక్కడి అధికారవర్గాలవారు ఇంతవరకు సూచించలేదు.

కలోనియలిజంపై డాక్టర్ సోకర్నో ద్వేషం

డచ్‌వారిపై కాదని వివరణ

బటేవియా, జనవరి 8—

డిసెంబర్ 19 వ తేదీన డచ్ "పోలీసుచర్య" ఫలితంగా నిర్బంధించబడిన ఇండొనీసియన్ ప్రెసిడెంట్ సోకర్నో ఒక లేఖలో ఈ క్రింది విధంగా వ్రాసినట్లు నేడు ప్రకటించబడింది:

"నేను డచ్‌వారిని ద్వేషించడంలేదు. నేను కలోనియలిజాన్ని, ఇంపీరియలిజాన్ని మాత్రమే ద్వేషిస్తాను."

డాక్టర్ సోకర్నో, మాజీ ఇండొనీసియన్ ప్రధాని డాక్టర్ షారియర్, రిపబ్లికన్ విదేశాంగ మంత్రి హాజీ సలీంలు ఉత్తర సుమత్రాలోని ప్రపగిలో నిర్బంధించబడి వుండగా కాపలావున్న డచ్ సేనాని మేజర్ గిబ్ కెర్కోవెన్‌కు, తమకు చేసిన సౌకర్యాలపట్ల అభినందన తెల్పుతూ డిసెంబర్ 31 వ తేదీన లేఖలు వ్రాశారు.

ప్రెసిడెంటు సోకర్నో తన లేఖలో ఇంకా ఈ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"నేను డచ్ ప్రజలను ఎందుకు ద్వేషించాలి? ఇప్పుడు స్వాతంత్ర్య సాధనకై పోరాడుతున్న ఇండొనీసియన్ ప్రజలవలెనే డచ్ ప్రజలలో నూటికి 95 మంది కలోనియలిజానికి గురి అవుతున్నారు.

"ప్రపంచంలో అన్నిరాజ్యాలు స్వాతంత్ర్యం పొంది సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకోగల సుదినం ఎప్పుడు రాగలదా అని కలలు కంటున్నాను. నెదర్లెండ్స్, ఇండొనీసియాలు సర్వ స్వాతంత్ర్యంతో వున్ననాడు ఉభయరాజ్యాలకు సుస్థిరమైత్రి కుదరగలదు. కలోనియలిజం పూర్తిగా నశించాలి.

"డచ్ పౌరుని నేను సోదరభావంతో ఆదరిస్తాను. మిమ్మల్ని భగవంతు డాశీర్వదించుగాక."

హాజీ సలీం ఈ క్రిందివిధంగా వ్రాశాడు:

"ప్రపగిలో ప్రశాంతంగావున్నాము. మాకు వసతి సౌకర్యాలుగురించి, ఆహారం, వస్త్ర సదుపాయాలను గురించి, వైద్యసౌకర్యంగురించి మీరు వహించిన శ్రద్ధ నాకు మిక్కిలి ఆరోగ్యం కలిగించింది. ముఖ్యంగా ఈ మధ్య చాలా బడలిక చెందివుండడంచేత, ప్రపగిలో నాకు విశ్రాంతి చేకూరింది"

డాక్టర్ షారియర్ ఈ క్రిందివిధంగా వ్రాశాడు:

"మీరు చూపిన ఆదరణ మూలంగా, ప్రపగిలో

యుద్ధవిరమణ పేరుతో డచ్‌వారి నాటకం

రిపబ్లికనుల ఆరోపణ

బటేవియా, జనవరి 8—

"డచ్‌వారు యుద్ధవిరమణ ఉత్తరువు చేశామని అంటున్నప్పటికీ వారి దురాక్రమణ నిలిచేపోయిన సూచన పీసమంతైనా కానరావడం లేదు.

యుద్ధ రంగాలలో పరిస్థితి, వరిణామాలు యుద్ధ విరమణ ఉత్తరువుకుముందు ఎలా వున్నవో, ఆ తర్వాతకూడా అలానే వున్నవని తూర్పు జావాలోని ఇండొనీసియన్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు రేడియోలో ప్రకటించింది.

"ఈ ప్రకటన ఇంకా యిలా తెలుపుతున్నది.

"రిపబ్లికన్ బలాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా వున్నవి. రిపబ్లికన్‌ల ప్రతిఘటన ముగిసినట్లు డచ్‌వారు చేస్తున్న ప్రకటనలు నిజంకావు.

"ఇంతవరకు డచ్ మోటారు సైనికదళాలు, పెరాచూట్‌దళాలు మాత్రమే రిపబ్లికన్ నగరాలను ఆక్రమించుకున్నది. డచ్‌వారు తమ పరిస్థితిని ఎప్పటికి బలపరుచుకోలేరు. డచ్‌వారు వశపరుచుకున్న పట్టణాలలోని రిపబ్లికన్ నాయకులకు ఇంక అరెస్టు ప్రమాదం వుంది.

ఆసియా రాజ్యాల సమావేశం

మిత్రరాజ్యసమితిని పెడమార్గంపట్టించడానికికాదు: భద్రతా సంఘంవారికి ఇండియన్ ప్రతినిధి హామీ

లేక్‌సక్సెస్, జనవరి 7—

ప్రధాని పండిట్ నెహ్రూ ఇండొనీసియా సమస్యపై ఢిల్లీలో జరపదలచిన 15 ఆసియా రాజ్యాల సమావేశం మిత్రరాజ్య సమితిని పెడమార్గంపట్టించడానికి ఉద్దేశించబడలేదని నిన్న భద్రతాసంఘానికి ఇండియన్ సర్ బి. రామారావు హామీ యిచ్చాడు.

ఢిల్లీ సమావేశానికి ఆహ్వానించబడిన ఆసియా రాజ్యాలమధ్య సహకారం మిత్రరాజ్యసమితి కార్యక్రమానికి ఆటంకం కలగనిరీతిగా జరగగలదని పండిట్ నెహ్రూ వక్కాణించిన విషయాన్ని సర్ రామారావు పునశ్చరణచేసి యిలా అన్నాడు:

"మిత్రరాజ్యసమితిని పెడమార్గంలో పెట్టడానికో, లేదా దానిని నిర్వీర్యం చెయ్యడానికో ఢిల్లీ సమావేశం జరుగుతున్నట్లు కొన్నివర్గాలవారు ఆందోళన పడుతూవుండడంచేత పండిట్ నెహ్రూ చేసినప్రకటనగురించి నొక్కి వక్కాణించదలచాను.

"మిత్రరాజ్యసమితి కార్యక్రమానికి అవరోధం కలిగించాలని ఇండియా తలంపుకాదు. మిత్రరాజ్యసమితిని ఇండియా సదా బలపరుస్తూనే వుంది. ఇండొనీసియా సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించడానికి భద్రతాసంఘంవారు ఫలప్రదమైన ఎట్టి చర్యను తీసుకున్నప్పటికీ ఇండియా సహకరించగలదు."

యుద్ధ విరమణకు, ఇండొనీసియన్ నాయకుల విడుదలకు భద్రతా సంఘంవారు చేసినతీర్మానాన్ని డచ్‌వారు అమలుజరపనే లేదనడంలో సందేహం లేదని చెప్పి, ఇంకా యిలా అన్నాడు:

"డచ్ సైన్యాలు తమ పూర్వపు స్థానాలకు ఉపసంహరించనిదే యుద్ధవిరమణ జరగదు"

నెదర్లెండ్స్ ప్రభుత్వం రిపబ్లికన్ సైన్యాలపై ముట్టడులు జరిపాయేగాని, రిపబ్లికన్ సైన్యాలు ప్రతిఘటించలేదనీ, అవి చిన్న గెరిల్లా దళాలుగా విడిపోయాయనీ సర్ రామారావు ప్రస్తుత ఇండొనీసియన్ పరిస్థితి గురించి చెప్పాడు. ఇంకా ఈ క్రిందివిధంగా అన్నాడు:

"తమ అభిప్రాయం ప్రకారం యుద్ధవిరమణ ఉత్తరువును డచ్‌వారు పాటించినట్లు డచ్ ప్రతినిధి ప్రకటనబట్టి తెలుస్తున్నది. కాని, గెరిల్లాదళాలను ఏరివెయ్యడానికి డచ్‌వారికి అధికారం కలదని కూడా అతడంటున్నాడు. దీని అర్థమేమిటి?"

భద్రతాసంఘం ఉత్తరువుకు డచ్‌వారి అలక్ష్యం

"భద్రతాసంఘం ఉత్తరువును డచ్‌వారు పాటించారని ఎవరికైనా సంతృప్తి కలగగలదా? డచ్‌వారు ఏరిపారవేస్తున్నామంటున్న రిపబ్లికన్ గెరిల్లాదళాలు రిపబ్లికన్ సైనికదళాలలోనివే. అటువంటప్పుడు డచ్ సైన్యాలు యుద్ధం విరమించనే లేదన్నమాట.

"డచ్ ప్రతినిధి ప్రకటననుబట్టి ఇండొనీసియన్ నాయకులు విడుదల చెయ్యబడనే లేదని విస్పష్టమవుతున్నది.

"ఈ కారణాలనుబట్టి డచ్ ప్రభుత్వం చిత్తశుద్ధిపట్ల ఎవరికైనా విశ్వాసం వుండగలదా?

"ఇండొనీసియన్ నాయకులు ఒక చిన్న దీవిలో నిర్బంధించబడ్డారు."

"ఇవన్నీ యిలా వుండగా, ప్రజాస్వామిక ప్రాతిపదికపై ఇండొనీసియాలో ప్రభుత్వాన్ని స్థాపించగలమని నెదర్లెండ్స్ ప్రభుత్వం అంటున్నది. పరిస్థితులు ఈ విధంగావుండగా ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపన సాధ్యపడగలదా?

"డచ్ దురాక్రమణవల్ల ఆసియా రాజ్యాల అసమ్మతినిగురించి నేను అట్టే చెప్పనవసరం లేదు. ప్రస్తుత పరిస్థితి ఎంత విషమంగావున్నదో ఊహించుకోడానికి ఢిల్లీలో జరగగల ఆసియా రాజ్యాల సమావేశం ఒక సూచన. ప్రతి ఆసియా రాజ్యం ప్రస్తుత పరిస్థితివల్ల అమితాందోళన చెందుతున్నది.

"దురాక్రమణకు పూనుకున్న డచ్ ప్రభుత్వానికి పశ్చిమ యూరపియన్ రాజ్యాల యూనియన్‌లో సభ్యత్వం కలదు. ఈ రాజ్యాలమధ్య ఒడంబడికకు గల అంతర్యమేది అని ఇప్పుడు ప్రశ్నించవలసి వస్తున్నది. భద్రతకోసమంటూ ఏర్పడిన ఈ యూనియన్‌లోని ఒకరాజ్యం యూనియన్‌ను అండగా తీసుకొని దీనిలోని ఒకరాజ్యం మరొకచోట భద్రతకు భంగం కలిగిస్తూ, తద్వారా ప్రపంచశాంతికి ప్రమాదం కలిగిస్తున్నది.

పశ్చిమ యూరపియన్ రాజ్యాల యూనియన్‌లో చేరదలచి, ఇంకా చేరకుండావున్న రాజ్యాలు పైవిషయాన్ని గురించి యోచించుకోవలసివుంది.

మార్షల్ ప్రణాళిక సహాయాన్ని వెంటనే నిల్పివెయ్యాలి

"డచ్ దురాక్రమణ సందర్భంగా ఏర్పడిన రెండవ విషయం, ఆర్థిక పునరుద్ధరణకై పశ్చిమ యూరపియన్ రాజ్యాలకు మార్షల్ ప్రణాళికకింద జరుగుతున్న సహాయానికి సంబంధించి నట్టిది. అయితే, రాజకీయంగా వ్యాప్తికి జరపడానికి మార్షల్ ప్రణాళికద్వారా జరుగుతున్న సహాయం వినియోగించబడుతున్నదనికాను. ఆర్థికంగా సాధన సంపదలు లేనిదే ఆధునిక యుద్ధనిర్వహణ అసాధ్యం గనుక, అట్టి ఆర్థిక స్తోమతకై మార్షల్ ప్రణాళిక సహాయపడుతున్నది."

"మార్షల్ ప్రణాళికద్వారా సహాయం పొందుతున్న పశ్చిమ యూరపియన్ రాజ్యాలనుంచి ఎక్కువగా బాధపడుతున్న ఇండొనీసియావంటి దేశాలు మార్షల్ ప్రణాళికద్వారా సహాయాన్ని వాటికి యివ్వడం సముచితమా అని అమెరికాను ప్రశ్నించడంలో న్యాయంకలదు. అమెరికా చేస్తున్న సహాయంతో ఆగ్నేయ ఆసియాలో ఇంపీరియలిజం పునస్థాపనకు వినియోగిస్తున్న దేశానికి అట్టి సహాయం చెయ్యడంలో న్యాయం కలదా అని ఇండొనీసియావంటి రాజ్యాలు ప్రశ్నించగలవు.

"ప్రపంచ శాంతి స్థాపనకు దోహద మిస్తానికై అమెరికా ఉదారబుద్ధితో ఆర్థిక సహాయాన్ని చేస్తానన్నది. అందుచేత, దానిని ఒక దేశం దుర్వినియోగం చేస్తున్నప్పుడు అమెరికా అట్టి సహాయాన్ని సాగించడం గురించి తిరిగి యోచించుకోవాలి.

"ఈ సమస్యాపరిష్కారానికై ప్రస్తుతంలో నేను ఎట్టి ప్రతిపాదనలు చెయ్యబోవడంలేదు."

అమెరికా, అట్టి సహాయాన్ని నిల్పివెయ్యగలదని తనకు ప్రయివేటు సంభాషణలలో నమ్మకం కలగలేదని చెప్పి యిలా అన్నాడు:

"నెదర్లెండ్స్ ప్రభుత్వం చేస్తున్న పనులపట్ల భద్రతా సంఘం వెంటనే ఫలప్రదమైన చర్య తీసుకోగలదని ఆశిస్తున్నాను."

శ్రీ చింతగుంట రాఘవరావుగారు

మద్రాసు హైకోర్టు జడ్జీగా నియామకం

[illegible]

పాట్నా హైకోర్టుకు అడిషనల్ జడ్జీ

[illegible]

ఏడాదిలోగా ఎన్నికలు

పరిషత్తు ఆమోదించిన తీర్మానంపై చర్చ వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 8—

1950వ సంవత్సరంలో సాధ్యమైనంత త్వరగా శాసనసభలకు ఎన్నికలను జరిపే నిమిత్తం తగుచర్యలు తీసుకోవలసిందని రాష్ట్రాలకు, సంస్థానాలకు తక్షణమే వుత్తరువుల నివ్వాలని సూచిస్తూ నిన్నటి రాజ్యాంగపరిషత్తులో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రతిపాదించిన ఈ కింది తీర్మానం డాక్టర్ అంబేద్కర్ సవరణతో ఆమోదించబడింది. ఈ వార్తను అందినంతవరకు ఆంధ్రప్రభ సంగ్రహంగా నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

"నూతన రాజ్యాంగ ప్రకారం 1950 నాటికి సాధ్యమైనంత త్వరలో శాసనసభలలో ఎన్నికలు జరపడానికి వీలుగా తగిన చర్యలన్నీ తీసుకోవాలని, ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని అధికారులకు వెంటనే ఉత్తరువులు జారీ చేయాలని నిర్ణయిస్తున్నాము"

"ఈ అసెంబ్లీలో ఆమోదించబడిన నూతన రాజ్యాంగంలోని ప్రాతిపదికల ప్రకారం, ఈ కింద వివరించిన సూత్రాల ప్రకారం రాష్ట్రాల ఓటర్ల జాబితాలు తయారుచేయాలని నిర్ణయిస్తున్నాము"

(1) మతిస్థిమితం లేనివాడని కోర్టువారు నిర్ణయించిన వ్యక్తిని ఏ నియోజకవర్గంలోనూ ఓటరుగా చేర్చకూడదు.

(2) ఓటరు వయస్సు ఎంత అనేది 1947 జనవరి ఒకటవ తేదీకి లెక్కపెట్టాలి.

(3) 1948 మార్చి 31వ తేదీతో అంతమగు ఏడాదిలో 180 రోజులకు మించి ఏ నియోజకవర్గంలో నూ నివసించనివ్యక్తి ఓటరుగా చేండానికి అనర్హుడు. దీనికిగాను ఒకవ్యక్తి ఒక నియోజకవర్గంలో నివసించివుండాలి. లేదా అక్కడ తన గృహం అయినా వుండాలి.

(4) పై మూడు షరతులకు లోపంరాకుండా ఒక వ్యక్తి పరరాష్ట్రానికి వలసవెళ్ళినా, లేక...

[illegible]

'ఆర్. ఎస్. ఎస్.తో రాజీ కుదరదు'

ఆర్. ఎస్. ఎస్. సంస్థను అణచివేయవలసిందే

శ్రీ శంకరరావుదేవ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 8—

"ప్రభుత్వానికి, ఆర్. ఎస్. ఎస్. సంఘానికి మధ్య రాజీ కుదరడం అసంభవం. ఎందుకంటే ప్రజాస్వామ్య విధానానికి, నియంతృత్వానికి మధ్య రాజీ కుదర్చబోయామంటే ప్రజాస్వామిక విధానమే పటాపంచలమై పోతుంది." అని శ్రీ శంకరరావుదేవ్ (భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) నేడు న్యూఢిల్లీలో విద్యార్థి కాంగ్రెస్ ప్రచారకుల సమావేశంలో ప్రకటించాడు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఆర్. ఎస్. ఎస్. ఉద్యమాన్ని అణిచివేయడంలో ప్రభుత్వమే ఖరిని బలపరుస్తున్నాను. దేశంలో శాంతిభద్రతల రక్షణ ప్రభుత్వానికి ముఖ్యవిధి గనుక అది ఆర్. ఎస్. ఎస్ సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నవారిని అరెస్టు చేయవలసిందే. ఆర్. ఎస్. ఎస్. సంస్థ సిద్ధాంతాలు ప్రజాస్వామిక విధానం మూలసూత్రాలకే విరుద్ధమైనవి. పైగా అవి మతంతో సంబంధంలేని...

[illegible]

నాగపూర్‌లో మహిళల ఊరేగింపు

[illegible]

చెన్నపురిలో అయిదుగురి అరెస్టు: విడుదల

[illegible]

సారా-పెట్రోల్

ఉత్పత్తికి ఆంధ్రదేశంలో మహాయం కేంద్రాల నిర్ణయం

[illegible]

చిత్రవిచరణ సవరణ

[illegible]

రాష్ట్రాలలోని నియోజకవర్గాలలో జనాభానుబట్టి మాత్రమే ప్రాతినిధ్యం:

రాజ్యాంగపరిషత్తు చర్చల వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 9—

రాష్ట్రశాసన సభలో 500 మంది వరకు సభ్యులు వుండవచ్చునని, ప్రతి 75,000 మంది ఒక్కొక్కనికి మించకుండా ప్రతినిధులను ఎన్నుకోవాలని ఇండియన్ యూనియన్ రాష్ట్రాల శాసనసభల నిర్మాణానికి సంబంధించిన సూత్రాన్ని ఇండియా రాజ్యాంగపరిషత్తు నిన్నను ఆమోదించింది.

రాష్ట్రాలలోని నియోజకవర్గాలకు "వెయిటేజి" ఇవ్వకూడదని శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా మొన్నను ప్రతిపాదించిన సవరణను డాక్టర్ అంబేద్కర్ అంగీకరించాడు.

[ఈ వార్తను అందినంతవరకు "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది] —ఎ. టి.

ఈ సవరణను ఆమోదించేటట్లయితే రాయలసీమవంటి వెనుకబడిన ప్రాంతాలకు తగిన ప్రాతినిధ్యం లభించకుండా పోతుందని ఆంధ్రసభ్యులు...

[illegible]

మొదటి అయిదు రోజులలోనూ ఉదయం, మధ్యాహ్నం కూడా సమావేశాలు జరిగినవి. ఆ తరువాత ఉదయంపూటమాత్రమే సమావేశాలు జరిగినవి. ఈ సమావేశాలలోనూ 120 గంటల 43 నిముషాలుమాత్రమే చర్చలు జరిగినవి.

రాజ్యాంగ పరిషత్తులోని 302 మంది సభ్యులూ సమావేశాలన్నింటిలోనూ మొత్తంమీద 199 మంది మాత్రమే పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమ పర్యాలోకన

ఇప్పటికి 66 సూత్రాలు మాత్రమే ఆమోదం

[illegible]

1400 కోట్లరూపాయల ఆస్తిపాస్తులు

మహమ్మదీయేతర శరణార్థులు పశ్చిమ పంజాబ్‌లో విడిచివచ్చారట

న్యూఢిల్లీ, జనవరి 8—

తూర్పు పంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవా నిన్న ఇక్కడ పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ, మహమ్మదీయేతర శరణార్థులు పశ్చిమ పంజాబ్‌లో విడిచివచ్చిన ఆస్తిపాస్తులవిలువ...

[illegible]

తూర్పు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రప్రభుత్వాల కార్యదర్శుల సమావేశం

[illegible]

పోలీసు ఉద్యోగుల విడుదల

[illegible]

శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్య

శ్రీ సక్సేనా ప్రకటన

[illegible]

అఖిలభారత మహిళా మహాసభ

ఈనెల 25న గ్వాలియర్‌లో సమావేశం

[illegible]

కలకత్తా హైకోర్టులో గాంధిజీ చిత్రపటావిష్కరణ

[illegible]

"భారతి" రజతోత్సవం

ఆంధ్ర సంస్కృతి పునరుద్ధరనకు చేస్తున్నకృషి ప్రశంస

మద్రాసు, జనవరి 9—

నిన్నసాయంత్రం "దేశోద్ధారక" కాశీనాథుని నాగేశ్వరరావుగారి భవనం "శ్రీబాగ్"లో ఆయన పాణికెంద్లకితం స్థాపించబడిన "భారతి" మాసపత్రిక రజతోత్సవం శ్రీ వేటూరి శివరామశాస్త్రి గారి అధ్యక్షతన జరిగింది. మద్రాసుమంత్రులు శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ వేముల కూర్మయ్యగార్లు, మద్రాసు హైకోర్టు జడ్జీలు, సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు, కవులు, రచయితలు అనేకమంది ఈ సభకు వచ్చారు.

సభికులందరికి స్వాగతమిస్తూ "భారతి" పత్రికను ప్రారంభించడంలో శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి ఆశయాలను వివరించి, పత్రికా స్థాపకుని దివ్యస్మృతి చిహ్నంగా "భారతి"లో సంవత్సరంలోగా ప్రచురించబడిన ఉత్కృష్టమైన రచనకు సంవత్సరానికొకసారి వెయ్యినూట పదహార్లు కాన్క యివ్వగలనని, ఈ బహుమతికి అర్హులను నిర్ణయించే విషయంలో ప్రఖ్యాత భాషా వేత్తలను సంప్రతింపగలనని, ఈ సంవత్సరం నుంచే బహుమతులను సమర్పించగలనని సంపాదకుడు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు వెల్లడించారు.

తదనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ, ఆంధ్రభారతికి "భారతి" చేసిన సేవను ప్రశంసించి, అటి పత్రికను స్థాపించినవారికి స్మృతిచిహ్నంగా "సువర్ణ విగ్రహాన్ని" స్థాపించాలని అన్నారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు మాట్లాడుతూ, కవిత్వం సంగతి కవులకే వదలివేసి, విజ్ఞానాభివృద్ధికి దోహదమివ్వగల రచనలనే "భారతి" ప్రచురించడం అవసరమని, పరిణతవం చెందిన నేటి పరిస్థితుల ద్వారా విజ్ఞాన ప్రచారానికే అధికప్రాధాన్య మివ్వవలసివుంటుందని అన్నారు.

శ్రీ ఖాసా సుబ్బారావుగారు మాట్లాడుతూ, పత్రి...

[illegible]

అభ్రకం గని కార్మికుల ఆటపోటీలు

బహుమతుల పంపకం

[illegible]

డిబెన్చర్ల విడుదల

ప్రభుత్వం ఉత్తరువు

[illegible]

యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ విధానానికి ముప్పు

సెనేట్ ఉపసంఘాల నిర్మాణంలో పార్టీ విభేదాల మూలంగా

వాషింగన్, జనవరి 8—

రష్యాతో కక్ష సాధించి, కఠినత్వంతో వ్యవహరించడానికి అమెరికా ఉపయోగించుకొంటున్న ముఖ్యాయుధాలలో విదేశాంగ విధానం ఒకటి.

డెమొక్రాటిక్, రిపబ్లిక్ పార్టీలు రెండూ కూడా ఒకే ఒక త్రాటిపై నడిచే ఈ విదేశాంగ విధానం సెనేట్ ఉపసంఘాల నిర్మాణంలో ఏర్పడ్డ వివాదం కారణంగా నేడు మహా ప్రమాదంలో పడ్డది.

సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం అంతా డెమొక్రాటిక్ పార్టీ సర్వాధిపత్యం అని రిపబ్లిక్ పార్టీ సెనేటర్ టాఫ్ ఆరోపించారు.

ఈ కమిటీలో మెజారిటీకోసం డెమొక్రాట్లు యత్నించడంవల్ల రిపబ్లికనుల వోటను ప్రతిఘటన పీలుగా అట్టే పెట్టడంలో సెనేటర్ వాండెన్ బర్గ్ ప్రాబల్యం తగ్గిపోతున్నదని ఇతర రిపబ్లికన్లు అన్నారు.

ట్రూమన్‌పై వాలెస్ విమర్శ

అమెరికాలో కంట్రోల్సు తీవ్రతరం చేయవలసివుందని ట్రూమన్ హెచ్చరిక

అమెరికా ప్రోద్బలమే యుద్ధ విరమణకు కారణం

ఈజిప్టు ప్రభుత్వం వివరణ

పాలస్తీనా: ట్రాన్స్‌జోర్డాన్, ఈజిప్టుల రక్షణకు బ్రిటన్ పూనిక

యూదు విమానాలను శత్రు విమానాలుగా భావించవలసినదిగా రాయల్ విమానదళాలకు ఉత్తరువు

అయిదు రాయల్ విమానాలను కూల్చివేసిన సందర్భంలో ఇజ్రాయల్‌కు బ్రిటన్ ఆక్షేపణ

లండన్, జనవరి 8—

ట్రాన్స్‌జోర్డాన్ కోరిక ననుసరించి అకాబారేవుకు ఒక సైనికదళాన్ని పంపడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించినట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈజిప్టు భూభాగంపై యూదు విమానాలు ఏవైనా కనిపిస్తే వాటిని శత్రువిమానాలుగానే పరిగణించవలసిందని బ్రిటిష్ విమానశాఖ మంత్రివర్గం రాయల్ విమాన దళాలకు ఉత్తరువు చేసింది.

ఈజిప్టు-పాలస్తీనా సరిహద్దులో అయిదు రాయల్ విమానాలు కూల్చివేయబడిన సందర్భంలో భద్రతా సంఘంలోని బ్రిటిష్ ఉపప్రతినిధి సర్ టెరెన్స్ షోన్ ఇజ్రాయల్ ప్రతినిధికి ఒక తీవ్రమైన ఆక్షేపణ నందజేశారు.

ఈజిప్షియన్ సైనిక నష్టాలు

బ్రిటన్ ఆరోపణలకు చెకోస్లోవేకియా సమాధానం

"కాపిటలిస్టులు స్వలాభపరులు"

దేశాభ్యుదయానికి తోడ్పడ్డంలేదని కార్మికశాఖామంత్రి విమర్శ

కార్మికుల ప్రయోజనాల్ని కాపాడగలమని వాగ్దానం

బొంబాయి, జనవరి 8—

నేటి సాయంత్రం కంగర్ మైదానంలో సుమారు 20,000 మంది కార్మికులు సమావేశమైన బహిరంగసభలో ఇండియా కార్మిక శాఖామంత్రి జగ్జీవన్‌రామ్ కార్మికుల నుద్దేశిస్తూ, ఇండియా స్వాతంత్ర్యం పొందిన పిమ్మట వచ్చినకష్టకాలంలో కార్మికులు మాతృదేశం ఎడ తమ విధి నిర్వర్తించలేదని రచించడానికి భావిచరిత్రకారునికి అవకాశం కలిగించవలదన్నారు.

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హిందూస్థాన్ మజ్దూర్ సంఘం, బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘం మున్నగు...

కరెన్ నాయకులతో బర్మా ప్రధాని సమాలోచనలు

అమెరికాలో యాటంశక్తి పరిశోధనలు

5 పిడుకోట్ల డాలర్ల ఖర్చుపై పరిశోధనాగార విస్తరణ

జపాన్‌లో గుడ్డలమిల్లుల దుస్థితి

బ్రిటిష్ ట్రేడ్‌మార్కు డిజైన్ల అపహరణ

మెకార్థర్ సేనానికి బ్రిటన్ ఆక్షేపణ

ఇండో-సయాం వాణిజ్య సంధి

త్వరలోనే సంతకాల సంపూర్తి

రాజపుత్రస్థాన్ సంస్థానాల యూనియన్ స్థాపన యత్నం

ఉదయపూర్‌కు శ్రీ వి. పి. మీనన్ రాక

కాశ్మీర్: "ప్లెబిసైట్‌లో విజయం ముమ్మాటికీ మనదే"

ప్రధాని షేక్ అబ్దుల్లా అచంచల విశ్వాసం

కాశీ, జనవరి 8—

"కాశ్మీర్ ప్లెబిసైట్‌లో విజయాన్ని గురించి లవలేశంగానైనా అనుమానం తగదు. ఇండియాను గురించి ఏమీ తెలియకపోయినప్పటికీ 14 నెలల్రితమే తన భవితవ్యాన్ని నిర్ణయించుకొని, ఆ ప్రకారమే ఇండియాలో ప్రవేశించింది. నాటినుంచి నేటివరకు ఇండియాలోని స్త్రీ పురుషులు ప్రతిఒక్కరూ ఇంతగా తనకు చేసిన త్యాగాన్ని కాశ్మీర్ విస్మరించగలదని గాని, కాశ్మీర్ ముస్లిములు తమ నిర్ణయాన్ని అమలుజరుపుకొనలేరనిగాని అనుమానించడం అనవసరం" అంటూ నేడిచ్చట జరిగిన సభలో ఉపన్యసిస్తూ కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటించారు.

బెనారస్ పురపాలక సంఘం కాశ్మీర్ ప్రధానికి పౌర సన్మానం చేసిన సందర్భంలో ఈ సభ జరిగింది.

కాశ్మీర్‌సంస్థానంనుంచి వలసపెళ్ళి ఇండియా పాకిస్థాన్‌లలో తలదాచుకొంటున్న దాదాపు అయిదు లక్షలమంది సంస్థానవాసులు తిరిగి స్వస్థలాలకు చేరి, సుఖజీవనానికి ఉపక్రమించేవరకు ప్లెబిసైట్ జరగడం అసంభవమని, ...

...విషయాన్ని గురించి అనుమానించవలసిన అవసరం ఏ మాత్రం లేదు." అని అంటూ షేక్ అబ్దుల్లా నాయకత్వాన్ని సర్దార్ బలదేవ్‌సింగ్ ఎంతగానో ప్రశంసించారు.

కాశ్మీర్ ప్లెబిసైట్ పరిణామాలు

సేఠ్ కిశోరీలాల్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 8—

"కాశ్మీర్ ప్లెబిసైట్ ఫలితం సుస్పష్టమే. అధిక సంఖ్యాబలంతో ప్లెబిసైట్‌లో ఇండియా జయం పొందుతుంది. జునాగఢ్‌లో పాకిస్థాన్‌కు కలిగిన అవమానమే, కాశ్మీర్‌లోకూడా తప్పదు" అని సేఠ్ కిశోరీలాల్, కాశ్మీర్ అటవి కాంట్రాక్టరుల సంఘం అధ్యక్షుడు యునైటెడ్ ప్రెస్ విలేఖరి ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో చెప్పారు. మహాత్మాగాంధీ శ్రీనగర్ వచ్చినపుడు శ్రీ కిశోరీలాల్ ఆతిథ్యం ఇచ్చారు.

"కాశ్మీర్ మొత్తం జనాభా 40 లక్షలు వాటిలో 31 లక్షల మంది ముస్లిములు తొమ్మిదిలక్షల ...

"అంతిమ విజయం మనదే"

శరణార్థుల కేంద్రంలో షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

"అంతిమ నిర్ణయంలో అనుమానానికి తావులేదు"

సర్దార్ బలదేవ్‌సింగ్ ప్రకటన

మార్షల్ రాజీనామాపై బెవిన్ వ్యాఖ్య

ఆస్ట్రేలియాకు 70 వేలమంది బ్రిటనుల వలస

నైగీరియాలో ప్రభుత్వవ్యతిరేక ప్రదర్శన

ప్రదర్శకులపై పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

రు. 30,000 గెలుచుకోండి

గెలుచుకోడం సులభం — పోటీ నం. K

ఆల్ కరెక్ట్ అన్సర్లకు మొదటి బహుమతి రు 20,000. మొదటి 3 అంకెలు సరియైనచో 2 వ బహుమతి రు. 8,000. హెచ్చు కూపన్లు పంపువారికి రు. 2,000.

ముగింపు తేదీ **22-1-49** ఫలితం ప్రకటన **1-2-49**

ప్రవేశరుసుము — ఒక కూపన్‌కు రు 0-8-0. మూడు కూపన్లకు రు 1-0-0.

క్రిందలో అయిదు చదురపు గళ్లు కలవు. వాటిలో 5 మొదలు 9 వరకుగల సంఖ్యలను మార్చివేసి వాటిని అన్నిటినీ కూడితే మొత్తం 35 వచ్చేలాగ చూడండి. ఒక్కొక్క అంకెను ఒక్కసారి మాత్రమే వేయాలి. కరెక్ట్ సొల్యూషన్ పుదుక్కోట యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారివద్ద డిపాజిట్ చేయబడివున్నది. పోటీ నిబంధనల ననుసరించి మామూలు కాగితంమీద వ్రాసి ఫీజుతోసహా ఎన్ని కూపన్లనైనా పంపవచ్చును. ప్రవేశ రుసుమును మనియార్డర్‌ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా పంపాలి. మనియార్డర్ పంపితే మనియార్డర్ రసీదును కూడా కూపన్లతోసహా పంపాలి. ఈ మనియార్డర్ రసీదు లేకుండా పంపే కూపన్లు స్వీకరించబడవు. నిబంధనల ప్రకారం బహుమతుల నివ్వడంలో మేనేజర్ నిర్ణయమే ఖాయం. పోటీ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు. వసూలైన మొత్తాన్నిబట్టి బహుమతి మొత్తం పంచబడుతుంది. కరెక్ట్ ఆన్సరు, బహుమతుల పట్టిక కోరువారు కూపన్లతోకూడా 0-1-6 తపాలా బిళ్ళ పంపాలి. ఇతర నిబంధనలు మామూలే. కూపన్‌లో మీ విలాసాన్ని ఇంగ్లీషులోనే వ్రాయాలి.

35				

SAIBABA CONCERNS (A.M.)
SANTHANAPURAM, PUDUKKOTTAI, S. I.

హైదరాబాద్ రాజ్యాంగసభ ఎన్నికలు

మార్చినెలాఖరుకు ఓటర్లజాబితాల తయారి

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 8—

హైదరాబాద్ సంస్థానం భవితవ్యాన్ని అంతిమంగా నిర్ణయించగల రాజ్యాంగపరిషత్తు ఎన్నికలకై ఓటర్ల జాబితాను తయారుచేయడానికి ఏయమావళి పూర్తిఅయింది.

ఓటర్ల ఫారాలను అచ్చువేసి సంస్థానంలోను మారుమూలలనున్న గ్రామపల్లెలకు పంపించడం జరిగింది.

1948 జనవరి ఒకటవ తేదీనాటికి 21 సంవత్సరాల వయస్సు కలిగి, జన్మతహాగాని, సంస్థానంలో వుండడంవల్ల సంక్రమించిన హక్కుగాని వున్నవారికే ఓటింగ్ అధికారం వుండడం 1948 జనవరి ఒకటవ తేదికి పూర్వం వరుసగా అయిదు సంవత్సరాలు సంస్థానంలో నివసించి అక్కడే శాశ్వతంగా వుండిపోదలచిన వారికే సంస్థాన పౌరసత్వం హక్కులభించగలదని ఇందులో పేర్కొనబడింది.

నియోజకవర్గానికి చెందిన ప్రాంతంలోని ఏదో ఒక గృహంలో 1947 వ సంవత్సరంలో 180 రోజులకు తక్కువలేకుండా నివసించిన వారికే ఓటింగ్ అధికారం లభిస్తుంది.

కల్లోలిత సమయంలో సంస్థానంనుంచి సురక్షిత ప్రాంతాలకు వలసవెళ్ళిన సంస్థాన పౌరులకు ఓటింగ్ అధికారమిచ్చి, ఆ సమయంలో అన్య ప్రాంతాలనుంచి సంస్థానానికి వలస వచ్చినవారికి ఓటింగ్ అధికారం సంక్రమించకుండా చేయడమే ఈ క్లాజు లక్ష్యమని తెలుస్తున్నది. ఓట్ల ఫారంలో కులం ప్రసక్తిలేదుగాని, ఓటర్ మతాన్ని తెలుప డానికి ఒక కాలం ప్రత్యేకించబడింది.

నల్లగొండ, ఒరంగల్ జిల్లాలలోను, బీదర్ జిల్లాలోని కొంతభాగంలోను తదితర ప్రాంతాలన్నింటిలోను నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఓటర్ల జాబితాలు తయారుచేయబడుతున్నవని ఎలెక్షన్ కమిషనర్ శ్రీ యం. శేషాద్రి అన్నారు. ఓట్ల ఫారాలన్నీ నింపబడినవిమ్మట ఫిబ్రవరి మాసాంతానికి తనకు చేరగలవని, మరొక నెలనాటికి అనగా మార్చి మాసాంతానికి ఓటర్ల జాబితాల ముద్రణ పూర్తి కాగలదనికూడా ఆయన అన్నారు. ఓటర్ల జాబితాలను తయారుచేయడానికి దాదాపు 30 లక్షల రూపాయలు ఖర్చు కాగలవు.

ఇంగ్లీషు, కన్నడం, మరాఠీ, తెలుగు, వుర్దూ భాషలలో మొత్తం నాలుగులక్షల ఓటర్లఫారాలు ముద్రించబడినవి. ఇవన్నీ ప్రతి గ్రామానికి అందేటట్టుగా పంచబడినవి.

ఏ గ్రామానికి ఆ గ్రామానికి ప్రత్యేకంగాను, నగరాలలో ఏవార్డుకు ఆవార్డుకు ప్రత్యేకంగాను ఓటర్ల జాబితాలు తయారు చేయబడగలవు.

1941 నాటి లెఖ్ఖప్రకారం సంస్థానంలో 163 లక్షల జనాభా గలదని, అందులో నూటికి 53 మంది వయోజనులని తేలింది. ప్రస్తుతం అంచనాల ప్రకారం సంస్థానంలో 180 లక్షల మందివరకు జనాభా పెరిగి వుండగలదని తేలింది. లక్ష మందికొక ప్రతినిధిచొప్పున రాజ్యాంగ పరిషత్తుకు 180 మంది సభ్యులు ఎన్నుకొనబడగలరు.

శ్రీ రావి నారాయణరెడ్డి నిర్బంధం

నిజాం సంస్థానం కమ్యూనిస్టు నాయకుడు

హైదరాబాద్, జనవరి 8—

హైదరాబాద్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి, ఆయన భార్యకూడా నిన్న నల్లగొండజిల్లాలో అరెస్టు గావించబడినట్లు ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. అయితే, ఈ వార్త ఇంకా ధృవపడలేదు. శ్రీ నారాయణరెడ్డి చాలాకాలంనుంచి అజ్ఞాతవాసంలో వున్నాడన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే

(యు. పి. ఐ.)

ఏకనాథ్ ఆలయంలో హరిజన ప్రవేశం

హైదరాబాద్, జనవరి 8—

చరిత్రాత్మకమైన ఏకనాథ్ దేవాలయంలో హరిజనులకు ప్రవేశార్హత గత వారంలో ఒసగబడినది (ఏకనాథ్ సుప్రసిద్ధ మహారాష్ట్ర భక్తుడు, కవి) హైదరాబాదులో ఎంతో కాలంగా సవర్ణ హిందువులు ప్రత్యేకంగా ఉపయోగించుకుంటున్న నూతులను హరిజనులుకూడా ఇక ఉపయోగించుకోడానికి అధికార మొసగబడినది.

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పునరుద్ధరణ సమస్యపై రహస్యంగా కౌన్సిల్ చర్చ

హైదరాబాద్, జనవరి 8—

లాయిక్ అలీ మంత్రివర్గం హయాములో సయ్యద్ కాశింరజ్వీ నాయకత్వాన హైదరాబాద్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో మెజారిటీ పక్షంగా నిర్మించబడిన ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీని పునరుద్ధరించే విషయమై అతిరహస్యంగా సమాలోచనలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కౌన్సిల్ చాలా రోజులనుంచి రహస్యంగా సమావేశమౌతూ వున్నదని, పార్టీని పునరుద్ధరించడమా లేక దాన విచ్ఛేదమా అనే విషయమై దీర్ఘంగా చర్చలు సాగిస్తున్నదని నిన్న ఇక్కడ జరిగిన ముస్లిం నాయకుల సమావేశంలో అందరికి సంభ్రమాశ్చర్యాలు కలిగేవిధంగా ఈ విషయం వెల్లడించబడింది

ఇత్తెహాద్ ముస్లిమీన్ భవితవ్య సమస్యను గురించి కౌన్సిల్‌లో విభేదాలు అతి తీవ్రంగా కానవస్తున్నవని, ఆ సంస్థను ఇప్పటికీ ప్రభుత్వం అధికారపూర్వకంగా బహిష్కరించలేదు. కనుక రాజకీయ కార్యక్రమాన్ని పునరుద్ధరించవచ్చునని చాలామంది వాదిస్తున్నారని తెలుస్తున్నది అయితే, మిస్టర్ అబ్దుల్ హుస్సేన్ సయ్యద్, మరికొందరు జాతీయ ముస్లిం నాయకులు ఇందుకు సమ్మతించడంలేదని, ఇత్తెహాద్‌ను పునరుద్ధరించడమే జరిగితే, అది ముస్లిములకు ఎనలేని కష్టాలను తెచ్చిపెట్టగలదని కాశిం రజ్వీ మూలంగా ఆ సంస్థకు ఇటీవల వచ్చిన కళంకమే దీనికి కారణమని హెచ్చరిస్తున్నారట

త్వరలోనే ఈ సమస్యపై కౌన్సిల్ నిర్ణయం చేయగలదని కూడా తెలుస్తున్నది.

(యు. పి. ఐ.)

హైదరాబాద్ సర్వపక్ష ముస్లిం సమావేశం

కాంగ్రెస్‌తో సహకరించాలని సైయదలీ హితవు

హైదరాబాద్, జనవరి 8—

హైదరాబాద్ అఖిలపక్ష ముస్లిం ప్రతినిధుల సభ నిన్న మాజీ ఇత్తెహాద్ అధ్యక్షుడు జనాబ్ అబుల్ హసన్ సైయదలీ అధ్యక్షతను జరిగింది ఈ సమావేశంలో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ప్రతినిధులు ఐదుగురు పాల్గొన్నారు.

సంస్థాన ముస్లిములను గురించిన సమస్యలపై దాదాపు ఐదుగంటలసేపు చర్చలు జరిగాయి

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థనే పునరుద్ధరించాలని, కాని, అది తన సిద్ధాంతాలను, కార్యాచరణను మార్చి, సాంస్కృతిక, ఆర్థిక, విద్యా విషయక అభివృద్ధికోసమే పాటుపడాలని హద్దులు ఏర్పరచుకోవాలని కొందరు సూచించారు. జనాబ్ మహమ్మద్ అలీ, మిస్టర్ యూనస్ సలీం, అధ్యక్షుడు పై భావాన్ని ఖండించి స్టేట్ కాంగ్రెస్‌లో చేరడమే ముస్లిములకు శ్రేయస్కరమని అన్నాడు.

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థను పునరుద్ధరించడం సంస్థాన ముస్లిములకు హానికరమని ఢిల్లీ ముస్లిం నాయకులు, దేశంలో ఇంకా వున్న ముస్లింలీగ్ నాయకులు కూడా అభిప్రాయపడుతున్నారని, హైదరాబాద్ ముస్లిం లందరూ ఇత్తెహాద్ అనుయాయులనే అపోహ దేశమంతా వ్యాపించివుందని, గ్రామసీమలలో ఇత్తెహాద్ అంటేనే కంటగించుకుంటున్నారని మిస్టర్ యూనస్‌సలీం వివరించాడు

ముస్లిములు హైదరాబాద్ ఇస్లాం రాజ్యమనే భావాన్ని, మతదృష్టి ప్రాతిపదికగా గల రాజకీయాలను మానివేసి, దేశంలోని అభ్యుదయశక్తులను బలపరచాలని అబుల్‌హసన్ సైయదలీ అభ్యర్థించాడు.

గవర్నర్ చౌదురీతో జమైత్ సభ్యుల చర్చ

హైదరాబాద్, జనవరి 8—

హైదరాబాద్ ముస్లిముల పరిస్థితిని స్వయంగా తెలుసుకొనడానికి ఇక్కడికివచ్చిన జమైత్-ఉల్-ఉలేమా రాయబార వర్గ సభ్యులు మౌలానా నూరుద్దీన్, మౌల్వి మహమ్మద్ మియా, జనాబ్ బషీర్ అహమద్ నిన్న ఉస్మానాబాద్ జిల్లా పర్యటనకు బయలుదేరారు

పోయబుల్లా కేసు వాయిదా

హైదరాబాద్, జనవరి 7—

'ఇమ్‌రోజ్' సంపాదకుడు జనాబ్ షోయబ్ బుల్లాఖాన్ హత్యలో సయ్యద్ కాశింరజ్వీకి చాలా పొత్తువున్నట్లు చార్జిషీట్‌లో పేర్కొనబడ్డదని తెలుస్తున్నది. దీనిని ఈ నెల 26 వ తేదీన హైదరాబాద్ సిటీ మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేస్తారు

ఈ హత్య కారణంగా పట్టుబడ్డ ఒక ముద్దాయి రజ్వీకి దీనితో సంబంధముందని తెలుపడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

హత్యాభియోగాల పరిశీలనకోసం వచ్చిన శ్రీ ఎ. డి. నగర్వాలా రజ్వీకి ప్రతికూలమైన సాక్ష్యాన్ని చాలావరకు సేకరించినట్లు తెలుస్తున్నది

జనాబ్ షోయబుల్లాఖాన్ హత్యసందర్భంలో మిస్టర్ మొహమ్మద్ మునీం, మొహసిన్ రాజాలకై ఆరోపించినకేసు జనవరి 26 వ తేదీకి వాయిదా వేయబడ్డది

పోటీ కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణ చర్య రద్దు

హైదరాబాద్, జనవరి 8—

హైదరాబాదు ప్రజా పోరాటంలో పాల్గొనడం కారణంగా ఇటీవల కొంతమంది స్టేట్ కాంగ్రెసు వాదులపై కార్యవర్గం తీసుకొన్న క్రమశిక్షణ చర్య రద్దు కావించబడింది.

అనగా పోటీ కాంగ్రెసు సంస్థాపకులైన శ్రీ బూర్గుల రామకృష్ణారావు తదితర నాయకులపై కాంగ్రెసులో కార్యనిర్వాహక పదవుల ఎన్నికలలో పోటీ చేయరాదన్న ఆంక్ష ఎత్తివేయబడిందన్నమాట.

స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ ఈ సంగతి వెల్లడిస్తూ, నేడు చేసిన ప్రకటనలో ఇంకా ఇలా వివరించాడు:

"పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సలహా ప్రకారం శ్రీ ద్వారకనాథన్ తయారు చేసిన ప్రణాళికలను నేను పూర్తిగా ఆమోదించాను సంస్థాన ప్రజాహితం యోగక్షేమాలు, స్టేట్ కాంగ్రెసు శ్రేయస్సు ప్రధానంగా భావించియే శ్రీ ద్వారకనాథ్ కచ్రూ సూచించిన ప్రణాళికలో నేను చేయవలసిన కార్యక్రమంగా వివరించబడిన దాన్ని అమలు జరుపడానికి నిర్ణయించుకున్నాను

"స్టేట్ కాంగ్రెసులో ఎవరైనా చేరడానికి సర్వదా అవకాశంవున్నది ప్రతిఒక్కరూ స్టేట్ కాంగ్రెసు సభ్యత్వాన్ని స్వీకరించి, ఇతోధికశ్రద్ధాసక్తులతో కృషిచేస్తూ ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించి, ప్రజాశ్రేయస్సును సాధించగల మహత్తర సంస్థగా స్టేట్ కాంగ్రెస్‌ను చేయాలని వినతిచేస్తున్నాను."

(యు. పి. ఐ.)

హైదరాబాద్ మహిళల వాంఛ

తమకు ప్రభుత్వంలో సమాన ప్రాతినిధ్యం వుండాలని తీర్మానం

హైదరాబాద్, జనవరి 7—

హైదరాబాద్ సంస్థాన మహిళా మహాసభ 19 వ వార్షిక సమావేశం గవర్నర్ సతీమణి శ్రీమతి అరుణా చౌధురీ అధ్యక్షతను నేటిసాయంకాలం లేడీ హైదరీ క్లబ్బులో సమావేశమైంది. మిలిటరీ ప్రభుత్వ కార్యనిర్వాహకవర్గంలోను, శాసనసభలోను, స్థానిక సంస్థలలోను స్త్రీలకు సమాన ప్రాతినిధ్యం వుండేరీతిగా భావిరాజ్యాంగంలో తగు అవకాశాలు కల్పించాలని కోరుతూ తీర్మానించబడింది

నిస్సహాయులైన కాందిశీక స్త్రీల సహాయార్థం ఒక గృహ పరిశ్రమల కేంద్రాన్ని నెలకొల్పాలని వారికి ఉద్యోగా లివ్వాలని తీర్మానించబడ్డది.

మహాసభ ప్రారంభంలో జనాబ్ జిన్నా, గాంధీజీల నిర్యాణానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు

మహాసభ జయప్రదంగా కొనసాగాలని కోరుతూ, యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడు, డాక్టర్ ఎస్. రాధాకృష్ణ మున్నగువారు సందేశాలు పంపారు

మహాసభ కార్యదర్శిని శ్రీమతి రంగమ్మ ఓబులరెడ్డి వార్షిక నివేదికను చదివిన మీదట, గతవర్షం మహాసభ జరిపిన సేవను ఉగ్గడించింది.

శ్రీమతి అరుణాచౌధురీ ప్రసంగం

శ్రీమతి అరుణా చౌధురీ అధ్యక్ష పీఠంనుంచి ప్రసంగిస్తూ హైదరాబాద్ సంస్థాన మహిళల సంఘోద్ధరణకు, మహిళా జాగృతికి చేసిన సేవను ప్రస్తావించి, ప్రతి మహిళ ఈసందర్భంలో ధైర్య సాహసాలను ప్రదర్శించిందనీ, హైదరాబాద్ భావి రాజ్యాంగంతో సంస్థాన వనితలు శాసన సభలోను, కార్యనిర్వాహకవర్గంలోను, స్థానిక సంస్థలలోను న్యాయమైన స్థానాన్ని పొందగలరని అన్నది.

రైళ్లను నడుపు ఉద్యోగులు

ఢిల్లీ ప్రభుత్వానికి సమ్మె నోటీసు

న్యూఢిల్లీ, జనవరి 8—

50 000 మంది ఇండియన్ రైల్వేపనివారు (రైళ్లను నడుపువారు) జనవరి 20 వ తేదీనాటి తమ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించనిచో సమ్మె చేస్తామని బెదిరిస్తూ తీర్మానాలు చేశారు

రైల్వే రన్నింగ్ స్టాఫ్ సంఘ కార్యవర్గం వారు గత వారంరోజులనుంచి ఇక్కడ సమావేశమై పై నిర్ణయంచేశారు.

డిశెంబరు 14 వ తేదీన ప్రకటనలో మార్పు జరగాలని కోరుతూ, అలా జరగని సందర్భంలో వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శిబ్బన్‌లాల్ సక్సేనాకు జనవరి 31 నాటికి సమ్మె బాలెట్ తీసుకోవడానికి ఉత్తరువులు జారీచేయడానికి కమిటీవారు అధికారం ఇచ్చారు. ఈ కమిటీ సమావేశం తిరిగి ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన జరుగుతుంది.

ఈ కమిటీ సభ్యులు రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ సంతానంగారిని కలుసుకొని తమ 16 కోర్కెలను అందజేశారు

జనవరి 9 వ తేదీని సమ్మె బాలెట్

తంతి, తపాలాశాఖ ఉద్యోగుల నిర్ణయం

కలకత్తా జనవరి 8—

తంతి, తపాలాశాఖోద్యోగుల యూనియన్ సుప్రీం కౌన్సిల్ సభ్యులు జనవరి 9 వ తేదీని సమ్మె బాలెట్ తీసుకోడం విషయమై నిర్ణయించుకున్నారు.

తంతి తపాలాశాఖోద్యోగుల యూనియన్ ప్రతినిధులు, లోయర్‌గ్రేడ్ ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులు, తంతి, తపాలాశాఖోద్యోగుల యూనియనుల సమాఖ్య ప్రతినిధులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వం కింద డిశెంబర్ 10 వ తేదీని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూవద్దకు రాయబారంవెళ్ళి, సర్వాంగీకార పద్ధతులపై నిర్ణయించుకోబడిన అయిదు కనీసపు వాంఛలను పండిట్ నెహ్రూకు తెలియజేశారు ఈ వాంఛలను ఇండియా ప్రధాని ఆమోదించకపోయినందువల్లనే పై సంఘాలు సమ్మెబాలెట్ తీసుకోడం విషయమై నిర్ణయించుకున్నవి.

తంతి, తపాలాశాఖోద్యోగుల కనీసపు వాంఛలు ఇవి: వేతన పరిశీలక సంఘంవారి సిఫారసుల ప్రకారం కరువు భత్యములో సంస్కరణ, తాత్కాలికంగా పనిచేస్తున్నవారి ఉద్యోగాలను ఖాయం చేయడం, పై పరీక్షల పరిశీలన సంఘ నియామకం, సమ్మెకట్టిన కాలపు (1946) వేతనం.

సమ్మె బాలెట్ సందర్భంలో వోట్ల లెక్కింపు అన్నిరాష్ట్రాలలోను జనవరి 15 వ తేదీకి పూర్తి కావచ్చు జనవరి 22 వ తేదీని సుప్రీం కౌన్సిల్ వారు అంతిమ నిర్ణయం చేసుకుని బాలెట్ ఫలితాన్ని ప్రకటిస్తారు.

రాజకీయ బాధితులకు కుటీర పరిశ్రమలద్వారా జీవన భృతి

యు. పి. ప్రభుత్వ ప్రణాళిక

లక్నో, జనవరి 7—

యు. పి. ప్రభుత్వంవారు తమ రాష్ట్రంలోని రాజకీయ బాధితుల జీవన భృతి నిమిత్తం ఒక ప్రణాళికను తలపెట్టినారు దానిప్రకారం రాజకీయ బాధితులకు చిన్నఎత్తున సాగే కుటీర పరిశ్రమల ద్వారా జీవనోపాధి లభిస్తుంది.

ఈ సందర్భంలో ప్రభుత్వంవారు కొద్ది వారాలలోపున మూడు పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను నెలకొల్పనున్నారు. నిరాధారంగావున్న రాజకీయ బాధితులను ఈ కేంద్రాలలోచేర్చి, వారిని కుటీర పరిశ్రమలలో తరిఫీదు చేస్తారు. తదనంతరం వారు ఆ కేంద్రాలలోనే వుండవచ్చు. లేక స్వతంత్రంగా కుటీర పరిశ్రమలు సాగించుకోవచ్చునట.

బొంబాయిలో ఆర్తరక్షణకై నెహ్రూ నిధినుంచి విరాళం

బొంబాయి, జనవరి 7—

అక్బర్ ఆర్తరక్షణ కేంద్రంలో శరణార్థులకు సౌకర్యాలుచాలనందున నెహ్రూజాతీయసహాయనిధి నుంచి రు 21 000 ను ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ విరాళంగా ఇచ్చినట్లు తెలుస్తున్నది ఈ సొమ్ముతో శరణార్థులకు కావలసిన అన్నవస్త్రాలు ఔషధాలు మొదలైనవి కొంటారు.

శ్రీ మవ్లంకర్‌కు సాంగ్లీలో పౌరసన్మానం

సాంగ్లీ, జనవరి 8—

ఇండియా పార్లమెంట్ స్పీకర్ శ్రీ జి. వి. మవ్లంకర్‌కు సాంగ్లీలో నేటి వుదయం సన్మాన పత్రిక సమర్పించబడ్డది శ్రీ మవ్లంకర్ సన్మాన పత్రానికి జవాబుచెబుతూ, స్వతంత్ర భారతంలో ప్రతిపౌరుడు పౌరధర్మాన్ని అభివృద్ధి పరచుకొని తన బాధ్యతలను గుర్తించాలని, అప్పుడే మనం సంపాదించిన స్వాతంత్ర్యం సిరపడి దేశం సుభవంతంగాను, సమృద్ధంగాను కాగలదని అన్నాడు.

ఒరిస్సా గవర్నర్‌పదవి

కటక్, జనవరి 8—

మయూర్‌భంజ్ సంస్థానం ఇటీవలఇండియన్ యూనియన్‌లో లీనమైనదిగనుక, మయూర్‌భంజ్ మహారాజాను ఒరిస్సా గవర్నర్‌గా నియమించవలసిందని ఒరిస్సాప్రధాని సూచించినట్లు తెలుస్తున్నది బహుశా ఒరిస్సా అభివృద్ధిశాఖమంత్రి శ్రీ నిత్యానంద కనంగోను గవర్నర్‌గా నియమించవచ్చుననికూడా వినికిడి.

భోపాల్ కాంగ్రెసు ఉద్యమం

లాఠీచార్జీ ఫలితంగా 150 మందికి గాయాలు

(మన విలేఖరి)

ఇండోర్ జనవరి 7—

భోపాల్ సంస్థానంలో పరిస్థితి నానాటికీ క్షీణిస్తున్నది, సంస్థాన ప్రజల రక్షణకు అధికారులు వెంటనే చర్య తీసుకోకపోతే పరిస్థితి చెయ్యిదాటిపోతుందని మన విలేఖరి తెలుపుతున్నాడు.

"నిన్న సాయంకాలం, నేడూకూడా భోపాల్‌లో నిరాయుధులైన ప్రజలు ఒకచోట చేరినప్పుడు వారిని చెదరగొట్టడానికి పోలీసులు అనేక పర్యాయాలు లాఠీచార్జి చేసినట్లు భోపాల్‌లోని కాంగ్రెస్ వర్గాలద్వారా నమ్మకంగా తెలుస్తున్నది. ఈ లాఠీఛార్జీల సందర్భంలో 150 మందికిపైగా గాయపడినట్లు, వారిలో కొందరి స్థితి మిక్కిలి ప్రమాదకరంగా వున్నట్లు ఈ వర్గాలద్వారానే తెలుస్తున్నది. ఇలా లాఠీఛార్జీల మూలంగా గాయపడినవారిని చికిత్సకై ప్రభుత్వ వైద్యశాలల వద్దకు తీసుకువెడితే, వారిని అధికారులు చేర్చుకోవడం లేదని కూడా తెలుస్తున్నది.

ఈ లాఠీఛార్జీల సందర్భంలో భోపాల్ ప్రభుత్వంవారు చేసిన ప్రకటన సంస్థాన ప్రజలకు ఒక సవాల్ రూపంగా వున్నదని, దీని మూలంగా తీవ్ర పరిణామాలు సంభవించగలవని ఇక్కడి కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నవి.

రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘంవారి ఆదేశానుసారం భోపాల్ సంస్థాన కాంగ్రెస్ ప్రచారకులు తమ సంస్థానం మధ్య భారత్ యూనియన్‌లో విలీనం కావాలని ఆందోళన చేస్తున్నారు

సంస్థాన కాంగ్రెస్ ప్రచారకులు సంస్థానంలో మతకల్లోలాన్ని లేవదీయడానికే ఇలా ఆందోళన చేస్తున్నట్లు ప్రభుత్వంవారు ఆరోపిస్తున్నారు. సంస్థానంలోని విజస్థితిని మరుగుపరచడానికి ఒక మిషగా నవాబు ఇట్టి ప్రకటన చేస్తున్నాడని సంస్థాన ప్రజలు ఆక్షేపిస్తున్నారు.

భోపాల్‌లో అరెస్టుచేయబడిన కాంగ్రెస్ నాయకులు మధ్యభారత రాష్ట్రీయ భోపాల్ జిల్లా కాంగ్రెస్ సంఘంలోను, అనేక తహసిల్ కాంగ్రెస్ సంఘాలలోను బాధ్యతగల కార్యనిర్వాహకులు అట్టివారిని "ఎవరో కాంగ్రెస్ వాదులనిపించుకునేవారు కొందరు" అని భోపాల్‌నవాబు వర్ణించడంలోకూడా అతని కుటిలబుద్ధి స్పష్టంగా కనిపిస్తున్నదని కాంగ్రెస్‌వాదులు భావిస్తున్నారు.

శ్రీమన్‌నారసింగ్ మెహతా (రాష్ట్రీయకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నియమించినప్రతినిధి) భోపాల్‌లోని పరిస్థితిని పరిశీలించడానికై రేపు భోపాల్‌కు వెళుతున్నాడు

పోలీసు కాల్పులు జరగలేదట

భోపాల్, జనవరి 7—

బరెలీ తహసిల్‌లో నిన్న పోలీసుకాల్పులు జరగలేదని ఇక్కడికి అధికారరీత్యా చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. అక్కడి సంఘటనల సందర్భంలో నలుగురు మరణించినట్లు పలువురు గాయపడినట్లు ఇండోర్ నుంచి చేరిన వార్తనుబట్టి తెలుస్తున్నది.

బహిరంగసభలపై గల నిషేధాజ్ఞను ధిక్కరించిన నేరానికి భోపాల్ సంస్థాన హిందూ మహాసభ అధ్యక్షుడు మాజీ మంత్రి అయిన శ్రీ భీరన్‌ప్రసాద్‌ను మరి ముగ్గురిని భోపాల్ పోలీసులు అరెస్టుచేశారు.

భోపాల్‌లో శనివారం ప్రశాంత పరిస్థితి

భోపాల్, జనవరి 8—

భోపాల్ నగరంలో నేటి ఉదయం అగాయతు పర్విరి ప్రశాంతంగానేవున్నది. నగరంలో యే ప్రాంతంలోను అల్లరులుగాని, ఊరేగింపులుగాని జరగలేదని తెలుస్తున్నది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభలో చర్చ

న్యూ ఢిల్లీ, జనవరి 8—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రేపు ఇక్కడ సమావేశమైనప్పుడు వారు భోపాల్ సంస్థానంలో ప్రదర్శకులపై పోలీసుల కాల్పుల ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించుకుంటారని నమ్మకంగా తెలుస్తున్నది.

భోపాల్‌లో ప్రస్తుతం ప్రదర్శకులు తమ సంస్థానం మధ్య భారత యూనియన్‌లో విలీనమవాలని కోరుతూ ఆందోళన చేస్తున్నట్లు ఢిల్లీకి చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. సంస్థాన ప్రజల ఉద్యమాన్ని సంస్థానాధికారులు తీవ్రంగా అణచివేస్తున్నప్పటికీ సంస్థాన ప్రజలు ఆందోళనను మానడంలేదనికూడా తెలుస్తున్నది.

శ్రీ గోపాలకృష్ణ విజయవర్గీయ (మధ్యభారత్ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు) ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్‌ను, రాష్ట్రపతి డాక్టర్ భోగిరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావుదేవును కలుసుకుని, వారికి సంస్థానంలోని ప్రస్తుత పరిస్థితినిగురించి వివరాలు తెలియజేశారు.

భోపాల్ సంస్థానంలో శాంతి భద్రతలు చేకూరేవరకు సంస్థానపరిపాలనను ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖవారే నిర్వహించాలని భోపాల్ సంస్థానాధికారులు సూచించినట్లు వినికిడి. కాని, ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖవారికి భోపాల్ సంస్థానం మధ్యభారత్ యూనియన్‌లో విలీనంకావడమే సమ్మతం గనుక వారు సంస్థానాధికారుల సూచనను పాటించలేదని తెలుస్తున్నది

ఈలోపున మధ్యభారత్ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు భోపాల్ సంస్థానంలోని ప్రస్తుత పరిస్థితి పరిశీలనకై ఒక ఉపసంఘాన్ని నియమించాడు. ఈ ఉపసంఘ సభ్యులు భోపాల్ నగరానికి వెళ్ళి అక్కడి పరిస్థితిని పరిశీలించి సాధ్యమైనంత త్వరలో తమ నివేదికను అధ్యక్షునికి అందజేస్తారు

భోపాల్ ప్రజలను రక్షించాలని విజ్ఞప్తి

నాగపూర్, జనవరి 8—

భోపాల్ సంస్థాన ప్రజలను సంస్థానాధికారులు అతిఘోరంగా అణచివేస్తున్నారు గనుక, సంస్థాన ప్రజల రక్షణకు వెంటనే చర్యతీసుకోవలసిందని పలువురు నాగపూర్ కాంగ్రెస్ సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నారు

ఈ రీతిగా తంతివార్తలు 12 కు పైగా చేరగా, ఈ విషయాన్ని రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘంవారు అలిండియా కాంగ్రెస్ కమిటీకి తెలియజేశారు.

బెరిలీ (భోపాల్) లో కర్ఫ్యూ అమలు జరపబడుతున్నదని ఒకతాజావార్తనుబట్టి తెలుస్తున్నది. గూండాలు సంస్థానాధికారుల ప్రోత్సాహంపై సంస్థానప్రజలను హింసిస్తున్నారనీ, బెరిలీ వీధులలో శవాలు కనిపిస్తున్నవనీ ఈ తాజావార్తనుబట్టి తెలుస్తున్నది.

భోపాల్ సమస్య రాయబారాలద్వారా పరిష్కారం కాగలదు

ఉద్యమం అనవసరమని భోపాల్‌జిల్లా కాంగ్రెస్ హెచ్చరిక

భోపాల్, జనవరి 8—

భోపాల్ జిల్లా కాంగ్రెస్ సంఘంవారు ఈ క్రింది ప్రకటన చేశారు:

'భోపాల్ సంస్థానం లీనీకరణ సమస్య విషయమై ఉద్యమాన్ని సాగించడం అనవసరం. ఈ సమస్యను రాయబారాలద్వారా పరిష్కరించవచ్చు. ఈ సమస్య విషయమై భోపాల్ నవాబుతో రాయబారాలు సాగించడానికి కాంగ్రెస్ నిర్ణయించుకున్నది."

"ప్రస్తుతం భోపాల్‌లో సాగుతున్న ఉద్యమం ద్వేషపూరితమైనది. ఇది భోపాల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతమాత్రం సమ్మతంకాదు. భోపాల్ హిందూమహాసభ సభ్యులు, ఆర్. ఎస్. ఎస్. సభ్యులు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు ఆర్. ఎస్. ఎస్. ఉద్యమాన్ని అణచివేయడం నిమిత్తమే బహిరంగసభలమీద, ఊరేగింపులమీద నిషేధం ప్రవేశపెట్టబడింది ఈ నిషేధాజ్ఞలను మనం ఉల్లంఘించకూడదు. సంస్థాన లీనీకరణ సందర్భంలో చట్టబద్ధంగాజరిపే యత్నాలపై ఎట్టి నిషేధమూ లేదు ఇట్టి ఉద్యమ ప్రారంభానికి జిల్లా కాంగ్రెస్ సంఘంగాని, అలిండియా కాంగ్రెస్ సంఘంగాని అనుమతి ఒసగివుండలేదు.

భోపాల్‌లో ఒకని అరెస్టు

భోపాల్‌నగరంలో ఇద్దరు కలహించుకున్న సందర్భంలో ఒకడు గాయపడ్డాడు. అతనిని ఆసుపత్రిలో చేర్చారు. ఈ సందర్భంలో కలహకారకుని పోలీసులు అరెస్టుచేశారు.

రెండు రోజులుగా హర్తాళంమూలంగా మూసివేసిన దుకాణాలను కొన్నింటిని నేడు తెరిచారు. హర్తాళం ఇంకా సాగుతున్నది.

శ్రీ బాలకృష్ణగుప్తా అరెస్టు

శ్రీ బాలకృష్ణగుప్తాను భోపాల్ శాంతిరక్షణ చట్టం కింద పోలీసులు నేడు అరెస్టు చేశారు. ఆయన ఇటీవలివరకు భోపాల్ సంస్థాన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడుగా వుండేవాడు.

కాయిదే ఆజాం జిన్నా సంస్మరణార్థం దాదాపు రు. 90 లక్షలు సేకరించి ఒక "స్టేడియం"ను కరాచీలో నిర్మించడానికి పాకిస్తాన్ ఒలింపిక్ సంఘంవారు నిర్ణయించుకున్నట్లు కరాచీ వార్త.

విపణి వీధి

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 8—

నేటి ఓపెనింగు	32.28
నేటి క్లోజింగు	32.20

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ దశమి

సోమవారం జనవరి 10-వ తేదీ

దశమి పగలు 9-34 గంటలవరకు

భరణి నక్షత్రం పగలు 10-19 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 10-44 నుంచి 12-23 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[మంగళవారం, జనవరి 11]

విజయవాడ

357 1 మీటర్లలో. ఉదయం 7-0 సుప్రభాతం. (రికార్డులు) 7-10 తెలుగులో వార్తలు. 7-20 గీతావళి. 7-30 గాత్రపాట. లాహను బాపూరావు (నాగపూర్). 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 గాత్రపాట: చిలకలపూడి వెంకటేశ్వరశర్మ. 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 గాత్రపాట: లాహను బాపూరావు (నాగపూర్) 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు: 6-10 స్థానికవార్తలు: 6-20 గీతావళి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే): 7-15 తెలుగులో వార్తలు. 7-30 చిత్రవాణి (రికార్డులు). 7-45 "మా రోజులలో": దేశభాషా పత్రికలు తెలుగులో ప్రసంగం, 8 గంటలకు 'బాలి' తెలుగు నాటిక, 8-30 గాత్రపాట: చిలకలపూడి వెంకటేశ్వరశర్మ. 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 యూనివర్సిటీ విద్యార్థుల కార్యక్రమం ఇంగ్లీషులో ప్రసంగం. 9-30 ఛాయావాణి (రికార్డులు), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211-3 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు స్వాగతం: 7-10 గ్రామఫోన్ రికార్డులు; 7-30 గాత్రపాట: టి. ఆర్. మూర్తి. 8-15 సినిమా రికార్డులు: 8-30 గాత్రపాట: పి. ఎస్. పద్మావతి. 12-30 వీణ: ఎ. ముత్తయ్య. 1 గంటకు మహిళా మండలి కార్యక్రమం, 1-40 సినిమా రికార్డులు; 2-5 సారంగి: విలయ విద్యాంసులు; 2-15 పాట: టి. ఎస్. రామచంద్రన్. 2-45 రికార్డులు. 4 గంటలకు గాత్రపాట: ఎస్ వైద్య. సాయంత్రం 5-30 ఫిడేలు: ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం. 6-20 గాత్రపాట: ఎస్ కృష్ణమూర్తి. 7-15 గ్రామఫోన్ రికార్డులు: 7-45 గాత్రపాట: టి. ఎం. రాజగోపాలపిళ్లె (తిరుచునాపల్లినుంచి రిలే). 8-40 గాత్రపాట: ఎస్. విశ్వనాథన్. 10 గంటలకు నాగస్వరం (రికార్డులు).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు. 7-20 గ్రామఫోన్ రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీ సాయంత్రం 6-30 గ్రా కార్యక్రమం ఇంగ్లీషులో వార్తలు. గ్రంథ విమర్శ, ఎన్. ఆర్. చెందూర్. కె. ఎల్. సైగల్ (రికార్డులు).

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road. Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 9
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
11-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

భాషా రాష్ట్రాలు: అగ్రనాయకత్రయ సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10—

రాష్ట్రపతి పట్టాభి, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ సభ్యులుగా భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సమస్యను పరిశీలించే నిమిత్తమై జయపూర్ కాంగ్రెస్ మహాసభచే నియమింపబడిన ఉపసంఘం తొలిసారిగా రేపు సాయంత్రం నాలుగున్నర గంటలకు సర్దార్ పటేల్ భవనంలో సమావేశమౌతుంది. (యు. పి. ఐ. అండ్ ఎ. పి. ఐ.)

క్రొత్త పార్లమెంటరీ బోర్డు తొలి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10—

నిన్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీచే నియమించబడిన క్రొత్త కేంద్ర పార్లమెంటరీ బోర్డు రేపు ఉదయం 8-30 గంటలకు తొలిసారిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటిలో సమావేశమౌతుంది.

నేటి ఉదయం వర్కింగ్ కమిటీ సమావేశమైనపుడు ప్రముఖపత్రికా సంపాదకుడు సయ్యద్ అబ్దుల్లా మృతికి సానుతాపం, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది. (ఎ. పి. ఐ.)

ఆర్థిక స్వాతంత్ర్య సముపార్జనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సూచనలు

ప్రభుత్వానికి ప్రజా సహకార సాధనకు ప్రచారం సాగించవలసిన ఆవశ్యకత వివరణ

టెలిగ్రామ్ కంటె వేగంగా విమానాల ప్రయాణం

వాషింగ్టన్, జనవరి 7—

రెండు అమెరికన్ జెట్ విమానాలు నేడు చికాగోనుంచి న్యూయార్క్‌కు ఒకగంట ఇరవై ఒక్క నిమిషాల ఎనిమిది సెకండ్లలో ప్రయాణం చేశాయి. 30 నుంచి 40 వేల అడుగుల ఎత్తులో—గంటకు 640 మైళ్ల వేగంతో—ఈ రెండు విమానాలు 711 మైళ్లదూరం శబ్దంతో సమానమైన వేగంతో వెళ్ళాయి. చికాగోలో ఇవి బయలుదేరినట్లు విమానాశ్రయంలోని వైర్‌లెస్ ఆపరేటర్ ఇచ్చిన తంతివార్త న్యూయార్క్‌కు చేరడానికిముందే—ఇవి లాగార్డియా విమానాశ్రయంలో వున్నవట.

బాపూజీ దివ్య సంస్మరణ

జనవరి 30 వ తేదీన సర్వోదయ దినోత్సవం జరపవలసిందిగా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ వినతి

ప్రాథమిక సభ్యులను చేర్పించడానికి సూచనలు

న్యూఢిల్లీ, జనవరి 10—

నిన్న సాయంత్రం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై జనవరి 30 వ తేదీని 'సర్వోదయ దినోత్సవం'గా పరిగణించి గాంధి వర్ధంతిని శ్రద్ధాభక్తులతో జరుపుకోవాలనే తీర్మానాన్ని, కేంద్ర పార్లమెంటరీబోర్డు పునర్నిర్మాణానికి, ప్రాథమిక సభ్యులను చేర్చుకోడానికి సంబంధించిన తీర్మానాలను ఆమోదించింది.

రాష్ట్రపతి భోగరాజు పట్టాభి సీతారామయ్య (అధ్యక్షుడు), సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్, నిజలింగప్ప, డాక్టర్ రాజేంద్రప్రసాద్ (సభ్యులు), కళా వెంకటరావు (కార్యదర్శి) గారలతో క్రొత్త కేంద్ర పార్లమెంటరీబోర్డు నిర్మించబడింది.

జనవరి 26 వ తేదీని (స్వాతంత్ర్య దినోత్సవం నాడు) పునర్దీక్షా స్వీకార దినోత్సవాన్ని జరపాలని కూడా తీర్మానించింది.

నిన్నటి ఉదయం సమావేశంలో వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాలను నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రకటించింది.

సర్వోదయ దినోత్సవం

జనవరి 30 వ తేదీన గాంధిమహాత్ముని దివ్య సంస్మృతికి ఉచితమైన రీతిగా సర్వోదయ దినోత్సవాన్ని జరపవలసిందిగా ప్రజానీకానికి వినతిచేస్తూ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానం పాఠమిది:—

"గాంధిమహాత్ముడు నిర్యాణం చెంది అప్పుడే సంవత్సరం పూర్తికావస్తున్నది. జనవరి 30 వ తేదీన గాంధీజీ ప్రథమ వర్ధంతి దినోత్సవాన్ని సర్వోదయ దినోత్సవంగా పరిగణించి దేశమంతటా అతి పరమపవిత్రంగా ఆయన బోధనలను, ఆయన లక్ష్యాలను ప్రచారం చేస్తూ జరుపుకోవలసి ప్రజానీకానికి వినతి చేస్తున్నాము. అన్ని వర్గాలు, మతాలకు చెందిన స్త్రీ పురుషుల మధ్య సమైక్యతను, సుహృద్భావాన్ని పెంపొందించడానికి సత్య, అహింసల ద్వారా కృషిచేయాలని ఆయన అనవరతం చేస్తవచ్చిన బోధనల పరమార్థాన్ని ప్రజలందరికీ విశదీకరించడమే ఆనాడు ప్రత్యేక కార్యక్రమం కావలెను. అతి పవిత్రమైన ఆయన దివ్యసంస్మరణకు సముచితమైన విధంగా ఆరోజు కార్యక్రమాన్ని నిర్వహించాలి. త్యాగనిరతికి, ప్రజాసేవకు జీవితాలను పునరంకితం చేయడానికి చిహ్నమైన సూత్రయజ్ఞోత్సవంకూడా ఆనాటి కార్యక్రమంలో ఒక భాగం కావాలి. బహిరంగ సభలనుకూడా ఏర్పాటుచేసుకోవచ్చు. ఈ బహిరంగ సభలో కింది సందేశాన్ని చదివించాలి.—

"తరతరాలుగా జరిగిన భారత స్వాతంత్ర్య సమరంలో భారతావని అనేక కష్టసుఖాలను, జయాపజయాలను, ఎదుర్కొన్నది. అయితే, పురుషోత్తముడైన భారతజాతి జనకుని నాయకత్వాన చిరునవ్వులతో కష్టాన్ని, దుఃఖాన్ని అనుభవించడం, అపజయం పొందినప్పుడల్లా మరింత పరిశుద్ధాత్మతో, ద్విగుణీకృతోత్సాహంతో విజయలక్ష్మి కర్రగిపోజాను కైంకర్యాన్ని ధరించడం భారతజాతికి అలవడింది.

"ఇటీవల అనేక కష్టాలపాలైన భారతజాతి అగ్నిపరీక్షకు గురిఅయింది. కాని, గాంధీజీ దివ్యసందేశమే వారికి ఉత్సాహాన్ని చేకూర్చి, ఈ పరీక్షలో విజయం చేకూర్చింది. ఈ కాలంలోనే కొంతవరకు చిరకాలవాంఛితానికి ఫలసిద్ధి. అనగా తరతరాలుగా ఏ స్వాతంత్ర్య సముపార్జనకు ప్రజానీకం అశేషత్యాగాలకు ఒడిగట్టిందో ఆ స్వాతంత్ర్యం ఈ కాలంలోనే సిద్ధించింది.

అయితే, ఆ స్వాతంత్ర్యసిద్ధికి మనం చెల్లించిన ప్రతిఫలం అమూల్యమైనది. మాతృదేశం విభజించబడ్డమేగాక, దేశవిభజనతో దేశంలో పెచ్చుపెరిగిన మతోన్మాదం విశృంఖలమై ఇంతకాలంనుంచి ఏ పవిత్ర లక్ష్యాలను బోధించి, వాటి సాధనకు గాంధీజీ కృషి చేశాడో, ఆ లక్ష్యాలే అదృశ్యమై పోయినవేమో నన్న భయం జనించేటంత అంధకారం ఆవరించింది. అయితే, అంతటి నిబిడాంధకారంకూడా జ్యోతిర్మయమైన గాంధీజీ దివ్యసందేశంతో పటాపంచలై ప్రియవియోగ విషాద సాగరంలో మునిగిపున్న పేలాది దుఃఖభాజనులకు ధైర్యం కలిగించి, ఆత్మశక్తినిచ్చి, తిరిగి ఉత్సాహసంభరితులను చేయగలిగింది.

"అట్టి స్థితిలో అన్నింటికంటె మృత్యుసమమైన కష్టాన్ని భారతప్రజానీకం ఎదుర్కోవలసి వచ్చింది. ప్రాచీన భారత సంస్కృతి ప్రాచీన ప్రతిష్ఠలకు మూలమై, జయమే తప్ప అపజయాన్ని ఎరుగని ఆత్మశక్తికి ప్రాతిపదికమైన ప్రేమ, ధర్మాలు మూర్తీభవించిన భారతజనకుని హత్యయే అది. ఆ విధంగా ఇంతకాలంగా స్వాతంత్ర్య సాధనకు సమరాన్ని నిర్వహించిన భారతజాతికి స్వాతంత్ర్యం కీర్తిప్రతిష్ఠలను, సంతోషోత్సాహాలనుగాక శోకాన్ని, దుఃఖాన్ని చేకూర్చింది."

గాంధీజీ దివ్యసంస్మృతికి, ఆయన దివ్య ప్రబోధాల సార్థక్యానికి తగినట్లుగా అనేక విషమపరిస్థితులను ఎదుర్కొనిన భారతజాతి, అన్నింటికంటె అతి దుర్భరంగా పరిణమించిన ఆత్మవినాశన ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వచ్చినపుడు తాత్కాలికంగా తన గురుదేవుని దివ్యసందేశాన్ని విస్మరించింది.

"దాస్యభారాన్ని బాపి, భారతజాతికి స్వాతంత్ర్యంతోపాటు ఆత్మశక్తినిచ్చి సజీవ విలసితంగా చేసిన భారతజనకుడు అస్తమించి ఒక సంవత్సరంగడిచింది. ప్రథమ వర్ధంతినాడు ఆయన దివ్యసందేశానికి, దేదీప్యమానమైన ప్రబోధానికి కైమోడ్పులతో జోహారు లర్పిస్తూ, భారతప్రజానీకానికి, మానవజాతికి ఆ దివ్య సందేశానుసారం సేవ చేయగలమని దీక్ష గైకొంటున్నాము. గాంధీజీ నాయకత్వం కింద అహింసాయుత సమరం ద్వారా రాజకీయ స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొన్నాము. కనుక, మత, వర్గ, వర్ణవివక్షత లేనంత భారతప్రజానీకానికి సమంగా అభ్యుదయం, సమానావకాశం చేకూరడానికి గను సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యాలను ఇక సాధించవలసివున్నది. ఈ లక్ష్యసాధనకు

(మిగతా 2 వ పేజీలో)

బ్లాక్ మార్కెట్ నిర్మూలనకు యువజన సంఘాల నిర్మాణం

సహకార సంఘాలద్వారా ధాన్య సేకరణాది బాధ్యతల నిర్వహణ

న్యూఢిల్లీ, జనవరి 10—

నేటి ఉదయం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై ఇండియా ప్రభుత్వం ఆర్థిక కార్యక్రమంతో సహకరించవలసిందని, బ్లాక్ మార్కెట్ నిర్మూలనకు, లంచగొండితనం, అక్రమనిల్వలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి యువజన సంఘాలను నిర్మించాలని ప్రజానీకాన్ని హెచ్చరిస్తూ ఒక తీర్మానం చేసింది.

ఈ సమావేశంలోనే కార్మికులపట్ల కాంగ్రెసు వైఖరిని వివరిస్తూ వేరొక తీర్మానం, సయ్యద్ అబ్దుల్లా బ్రెల్వీ మృతికి సానుభూతి తెలుపుతూ ఇంకొక తీర్మానంకూడా ఆమోదించబడింది.

మొత్తంమీద నేటి ఉదయం గంటన్నరసేపు సమావేశం జరిగింది. ఇంతటిలో ఈసారికి వర్కింగ్ కమిటీ సమావేశం పూర్తిఅయింది.

ఆర్థిక కార్యక్రమాన్ని గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానం పాఠమిది:

ఉత్పత్తి వంపిణీలకు ఇప్పటికంటె పరస్పర సహకారంతో ఇతోధికంగా కృషి చేయాలని కాంగ్రెసువాదులను, దేశాన్ని హెచ్చరిస్తూ, జయపూర్‌లో ఆర్థిక కార్యక్రమాన్ని వివరిస్తూ ఒక తీర్మానం మహాసభలో ఆమోదించబడింది.

"దేశ పునరుజ్జీవనం ప్రభుత్వ విధానంపైన, ఆ విధానాన్ని సక్రమంగా అమలు జరపడంపైన ఆధారపడి వుండగలదనేది సత్యమే.

అయితే, ప్రభుత్వం చిత్తశుద్ధితో, ఆసక్తితో, లక్ష్యశుద్ధితో తయారుచేసిన ఎలాంటి కార్యక్రమమైనా ప్రజా సహకారం లేనిదే, క్రమశిక్షణతో, చిత్తశుద్ధితో ప్రజలు ప్రభుత్వ విధానాన్ని అమలు జరపనిదే అది విజయం పొందజాలదు.

"అంతేకాక, సామాన్యప్రజలే ఉత్సాహంతో తమకైతాముగా ముందుకువచ్చి ప్రతి కార్యంలోను పాల్గొనే ప్రవృత్తిని వృద్ధిచేసి, దేశంలో స్వీయప్రతిభతో సరికొత్తమార్గాలను అనుసరించగల శక్తులకు అవకాశమిచ్చితే ప్రభుత్వ కృషి పూర్తిగా విజయంపొందుతుంది.

"విధ్వంసక మార్గాల కాక, నిర్మాణయుత మార్గాలద్వారా మాత్రమే గాంధిమహాత్మునిచే నిర్వహించబడిన విప్లవోద్యమంలో పాల్గొనిన కాంగ్రెసువాదులైన స్త్రీ పురుషులకు, ఆత్మనిగ్రహం, ఆత్మసంతృప్తి ప్రాతిపదికలుగా నిర్మాణ కార్యక్రమం కొత్తదికాదు. అఖిలభారత చరఖా సంఘం, అఖిలభారత కుటీరపరిశ్రమల సంఘంకూడా నిర్మాణ కార్యక్రమానికి దోహదమివ్వడానికి నిర్మించబడినవే. దేశం అత్యంత విషమ సమస్యల నెదుర్కొనవలసివచ్చిన ఈ సమయంలో ఈ సంస్థలతో కాంగ్రెసు సహకరించి, తద్వారా ఆశయసిద్ధి పొందడం అవసరం.

"అందుచేత కాంగ్రెస్ సంఘాలు, కాంగ్రెస్ వాదులైన స్త్రీ పురుషులు కూడా ముఖ్యంగా ద్విముఖమైన ఈ క్రింది కార్యక్రమాన్ని నిర్వహించాలి:

(1) "ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకై ప్రభుత్వం అమలు జరుపుతున్న చర్యలతో ప్రజలు పూర్తిగా సహకరించి, తద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యలు విజయంపొందేటట్లు కృషిచేయడం. (2) ఆర్థిక కార్యక్రమాన్ని గురించి జయపూర్ కాంగ్రెస్ మహాసభచేసిన తీర్మానాన్ని అమలు జరపడానికి తమంతటతామేగా ప్రజలు ముందుకువచ్చేటట్లు వారిలో ఉత్సాహం కల్పించి, వారిని సమీకరించడం.

అందుచేత కింద వివరించిన విధంగా ఉపన్యాసాలివ్వడం ద్వారాను, పుస్తకాలు ప్రచురించడం ద్వారాను దేశంలో ప్రచారం చేయవలసిందిగా ప్రజానీకానికి ప్రత్యేకంగా కాంగ్రెసు వాదులందరికీ వినతి చేస్తున్నాము.

వివిధ ప్రాంతాలలోను ప్రచారం చేస్తున్న కాంగ్రెసు వాదుల సౌకర్యార్థమై ప్రచారంచేస్తున్న వారందరిచేత డైరీలు వ్రాయించి, జరుగుతున్న కృషిని గురించి సక్రమంగా రాష్ట్రీయ సంఘాలు వర్కింగ్ కమిటీకి నివేదికలు పంపుతూవుండాలి.

ప్రచారం సాగించే విషయమై వర్కింగ్ కమిటీ ఈ కింది సూచనలు చేస్తున్నది:

(1) రేషన్‌కార్డుల ద్వారా లభించే వస్తువులతో మాత్రమే జీవిస్తూ, విలాసవస్తువులన్నింటిని విసర్జించడం;

(2) రేషన్‌కార్డుల ద్వారా లభించే వస్తువులు చాలక పోయినప్పటికీ బ్లాక్ మార్కెట్‌లో వాటిని ఖరీదుచేయకుండా వుండడం;

(3) కంట్రోలు చేయబడిన వస్తువులకు స్పెషల్ పోర్టులుగాని, పర్మిట్లుగాని పంపిణీ చేయకుండా వుండడం;

(4) బ్లాక్‌మార్కెట్ వ్యాపారులపైన, బ్లాక్ మార్కెట్‌లో వస్తువులు ఖరీదుచేసే వారిపైన జుగుప్స కలిగించడం;

(5) లంచగొండితనం, అక్రమ నిల్వలకు వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకుగాను యువతీ యువకులతో స్థానికసంఘాలను స్థాపించడం.

ఆర్థికోత్పత్తికి ఈ కింది కార్యక్రమాన్ని అమలు జరిపించాలి:

(1) ఇళ్ళ చుట్టువట్లవుండే ఖాళీ స్థలాలతోసహా, అనువైన ప్రతి అంగుళం మేరలోను కూరగాయలుగాని లేదా ఆహారపదార్థాలుగాని పండించడం,

(2) కనీసం రోజుకు అరగంటమైనా ప్రతివారు నూలువడికేటట్లు ప్రోత్సహించడం.

(3) విత్తులు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, ముడివస్తువులు మొదలయినవాటిని సమంగా, న్యాయంగా పంపిణీచేయడానికి, స్థానికంగావుండే చేతివృత్తులవారికి సముచితమైన సలహా లివ్వడానికి ప్రవీణుల సహకారాన్ని చేకూర్చడానికిగాను సర్వార్థ సాధక సంఘాలను నిర్మించడం;

(4) చిన్న చిన్న ఇరిగేషన్ పనులను అనగా గ్రామాని కంతటికీ ఉపకరించే చెరువుగా, వంతెనలు, భవనాలు మొదలైనవాటిని గ్రామీణులే పరస్పర సహకారంతో నిర్మించుకోవడానికి ప్రోత్సహించడం;

స్థానికంగా లభ్యమయ్యే సాధనసంపత్తిని, మానవబలగాన్ని సమీకరించి, అక్కడి సాధన సంపత్తులను పూర్తిగా వినియోగించుకోడానికి అవకాశం లభించగల కుటీర పరిశ్రమలను స్థాపించడం.

ప్రజలలో దుబారా తగ్గించి, ఆదాపట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఈ కింది కార్యక్రమాన్ని అనుసరించవచ్చు:—

(1) పోస్టు ఆఫీసుల ద్వారాను, తదితర సంస్థల ద్వారాను స్మాల్ సేవింగ్స్ ప్రణాళికను ప్రచారం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కృషితో సహకరించడం.

(2) దుబారా తగ్గించి, ఆదాపట్ల ఆసక్తి వృద్ధి పరచగల విధంగా ప్రచారం సాగించడం.

ఆహారపదార్థాల సేకరణ విషయంలో ప్రభుత్వ కృషి సంపూర్ణంగా విజయం పొందేటట్టు చేయడానికి సాధ్యమైన మార్గాలన్నింటి ద్వారా కృషి చేయాలి. రైతులకు ఎలాంటి చిక్కులులేకుండా చేయడానికి భూస్వాములు, వర్తకులు అక్రమ నిల్వలు చేయడానికి అవకాశంలేకుండా చేయడానికిగాను సహకారసంస్థలను స్థాపించడం సముచితం

గ్రామాలలోను, నగరాలలోను బ్లాక్ మార్కెట్‌ను నిర్మూలించే నిమిత్తమై వినియోగదారుల సహకారసంఘాలను నెలకొల్పి, వాటి నిర్వహణ విషయంలో కాంగ్రెసు వాదులు అత్యధిక శ్రద్ధ తీసుకొని ప్రజలను ఆ సంస్థలు వినియోగించుకుంటా చూడాలి."

"కార్మికుల కష్టసుఖాలపట్ల సానుభూతి ప్రకటిస్తూ, కార్మికుల—ముఖ్యంగా వ్యవసాయ కూలీల స్థితిగతులను చక్కదిద్దే నిమిత్తం ప్రభుత్వం సత్వర చర్యలకు పూనుకోవాలని జయపూర్ కాంగ్రెస్ మహాసభ ఒక తీర్మానం చేసింది.

"రాజకీయంగా దేశం స్వతంత్రమయింది కనుక, కాంగ్రెస్ సంఘాలు, కాంగ్రెస్ వాదులు ఇక కార్మికరంగంలో ఎక్కువ శ్రద్ధాసక్తులతో పనిచెయ్యవలసివుంటుంది. పారిశ్రామిక, వ్యవసాయిక రంగాలలో కార్మికులతో అనుబంధమేర్పరచుకొని ప్రశాంత పరిస్థితులను నెలకొల్పడానికి వారు కృషిచెయ్యాలి. స్వప్రయోజన పరులగు రాజకీయ వర్గాలవారి ప్రచారాన్ని నిరోధించాలి. కాంగ్రెస్ సంస్థలో సిసలైన సభ్యులు కాగోరి కార్మికరంగంలో పని చేయదలస్తే వారిని వారు హిందూస్థాన్ మజ్దూర్ సేవక సంఘంలో చేర్చవలసివుంటుంది.

కార్మికుల విషయమై వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానం కిందివిధంగా వున్నది:

'కార్మికులపట్ల కాంగ్రెస్ సంస్థ అవలంబించవలసిన వైఖరిని గురించి శ్రీ గుల్జారీలాల్ నందా సమర్పించిన నివేదికను పరిశీలించిన పిమ్మట

(మిగతా 2 వ పేజీలో)

మార్షల్ చాంగ్‌కై-షేక్ మూటా ముల్లె కట్టినాడా?

నాన్‌కింగ్, జనవరి 10—

వాషింగ్టన్, లండన్, పారిస్, మాస్కోలలో అగ్రరాజ్యాల మధ్యవర్తిత్వం కోసం చైనీస్ ప్రభుత్వవర్గాలు చేసిన ప్రయత్నాలు విఫలంకావడంతో జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ నాన్‌కింగ్ నగరం నుంచి నిర్గమించడానికి మూట ముల్లె సర్దుకుంటున్నట్లు ఇక్కడ వార్తలు వ్యాపించాయి. అయితే ఇవి ఇంకా ధ్రువపడలేదు.

ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులతో రాయబారాలకు డచ్‌వారి సన్నాహాలు?

బటేవియా, జనవరి 9—

ఇండొనీసియా రిపబ్లిక్ నాయకులతో అనధికారరీత్యా చర్చలు ప్రారంభించడానికి డచ్ అధికారులు తాత్కాలికంగా కొన్ని ప్రతిపాదనలు చేశారని రిపబ్లికన్ వర్గాలవారిద్వారా తెలుస్తున్నది. ఇట్టి ప్రతిపాదనలు జోగ్జకార్తాలోని రిపబ్లికన్ నాయకులకు కూడా అందజేయబడివుండవచ్చునని వారు విశ్వసిస్తున్నారు.

రిపబ్లికన్‌ల దృక్పథంలో కొలది మార్పు కానవస్తున్నా, ఈ ప్రతిపాదనలవల్ల బటేవియాలో పరిస్థితి ఏమీ చక్కబడినట్లు కనపడడంలేదు.

ప్రస్తుత పరిస్థితిని అంత తేలికగా చక్కపరచడం సాధ్యంకాదనే సత్యాన్ని వీరు గుర్తించినట్లు కనపడుతున్నది. సైన్యాలను పెద్ద ఎత్తున సంహరించవలెనని రిపబ్లికన్ నాయకులు పట్టుపట్టడం లేదని తెలుస్తున్నది. కాని తమ సిద్ధాంతాలకు విశేషంగా భిన్నంకాకుండా తాముకూడా సహకరించడానికి వీలుగా తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం రాజ్యాంగంలో కొన్ని మార్పులు చేయవలసిందని వారు కోరుతున్నట్లు కనపడుతున్నది. రిపబ్లికన్‌లు సూచించిన మార్పులు అమలు జరిగేటటయితే నెదర్లెండ్స్ ప్రభుత్వ ప్రతినిధికి తాత్కాలికంగా సంక్రమించగల అధికారాలు తగ్గి, తాత్కాలిక ప్రభుత్వం అధికారాలు హెచ్చుకాగలవని, సర్వ స్వతంత్రాధికారాలు ఈ ప్రభుత్వానికి సంక్రమింప చెయ్యడానికి ఒక తేదీ నిర్ణయింపబడగలదని తెలుస్తున్నది.

కాని రిపబ్లికన్ ప్రభుత్వంలో నలుగురు ముఖ్య మంత్రులు బంకా దీవిలో బందీలుగా వున్నారు, ఆరుగురు జోగ్జకార్తా ప్రాంతంలో నిర్బంధంలో వున్నారు. ఒకరు విదేశాలలో వున్నారు. మరి ఆరుగురు గెరిల్లాలతో కలిసి అజ్ఞాతవాసం చేస్తున్నారు. అందువల్ల ఈ ప్రతిపాదనలపట్ల రిపబ్లికన్ నాయకుల నిజవైఖరి ఏమిటో తెలుసుకోవడం కష్టం.

రిపబ్లికన్ ప్రభుత్వంలో మాజీ మంత్రి డాక్టర్ సోమెనామో, మిత్రరాజ్య సమితి మధ్యవర్తిత్వ సంఘంలో ఇండొనీసియా ప్రతినిధివర్గం సలహాదారు డాక్టర్ దర్మాసేతయాన్, ఈ ప్రతినిధివర్గం కార్యదర్శి డాక్టర్ భాజానో మాత్రమే ప్రస్తుతం బటేవియాలో వున్నారు. కాని బంకా దీవులలో, జోగ్జకార్తాప్రాంతంలో నిర్బంధితులైన రిపబ్లికన్ నాయకులతో వీరికి ఏమీ సంబంధం లేకుండా వున్నది.

రిపబ్లికన్‌ల వైఖరిలో కొంత మార్పు కానవస్తున్నా తనకు సామ్రాజ్యవాదంపట్లనే కాని, డచ్ వారిపట్ల ఎట్టి విద్వేషమూ లేదని ఇండొనీసియా రిపబ్లికన్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో డచ్ సేనానికి వ్రాసిన లేఖ మితిమీరిన స్నేహభావాన్ని ప్రదర్శిస్తున్నదని వీరు వ్యాఖ్యానిస్తున్నారు.

జావా, సుమత్రాలలో పెద్ద ఎత్తున రిపబ్లికన్‌లు గెరిల్లా చర్యలు కొనసాగిస్తున్నారని రిపబ్లికన్ వర్గాలు ప్రకటించిన వార్తలు కొంతవరకు నిజమేనని డచ్‌వారు ధృవపరుస్తున్నారు. రిపబ్లికన్ గెరిల్లాలు డచ్‌వారి సైనిక కేంద్రాలపైన, రహదారులపైన, ఆస్తులపైన దాడులు జరుపుతున్నారని తెలుస్తున్నది.

జావా, సుమత్రాలలో యుద్ధవిరమణ పర్యవేక్షణకు 18 మిలిటరీ పరిశీలకుల జట్టులు తిరిగి బయలుదేరగల[illegible] త్రైరాజ్య మధ్యవర్తి సంఘం ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే. ఆయా ప్రాంతాలలో ఇష్టం వచ్చినట్టు సంచరించడానికి వీరికి స్వాతంత్ర్యం వున్నదిగాని, కొన్ని కొన్ని ప్రాంతాలలో మాత్రం కేవలం స్వంత బాధ్యతమీద తిరగవలసి వస్తుందని డచ్ వారు వీరికి సలహా ఇవ్వగలరని తెలుస్తున్నది.

తమ్ము తూర్పు సుమత్రాలో చేర్చుకోవలసిందని దక్షిణ ఆషాన్ (సుమత్రా) ప్రజల కోరికలను, తూర్పు సుమత్రా ప్రతినిధుల కౌన్సిలు మంజూరు చెయ్యగలదని డచ్ వార్తాసంస్థ "అనెటా" ప్రచురించిన ఒక వార్తవల్ల తెలుస్తున్నది.

5 వారితో బటేవియాలో సంభాషణలు సాగిస్తుండగా పిలిపించబడ్డ తూర్పు సుమత్రా అధ్యక్షుడు డాక్టర్ మన్సూర్ ఆషాన్‌లోని 245 మంది ప్రముఖ ప్రజానాయకులను కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

ఈశాన్య సుమత్రాలోని పెకన్‌బారోకు ఒక మైలు దూరంలో, జనవరి 1 వ తేదీ ప్రాంతంలో డచ్ వైమానికులు మరమ్మతులు కాల్చగా సింగపూర్ మోటారుబోటు కియాంగ్‌పెంగ్ మునిగిపోయిందని ఇందువల్ల తొమ్మిది మందిమలయా, చైనానావికులు మరణించారని తెలుస్తున్నది. ఈ ప్రమాదంలో ఓడయజమానితో సహా 14 మంది గండంగడిచి ఒడ్డుకు చేరుకున్నారు.

ఆసియారాజ్యాల మహాసభ

డచ్ పత్రికల వైఖరి

హేగ్, జనవరి 9—

డచ్ కమ్యూనిస్టు పత్రిక "డివార్ హేడ్" నిన్న సంపాదకీయం వ్రాస్తూ, కమ్యూనిస్టుల నాయకత్వాన జరుగుతున్న జాతీయోద్యమాన్ని ప్రాచ్యదేశాలలో తలఎత్తకుండా చెయ్యడంకోసమే పండిట్ నెహ్రూ ఇండొనీసియా సమస్యపై ఆసియా దేశాల మహాసభను సమావేశపరుస్తున్నారని వ్యాఖ్యానించింది.

ప్రొటెస్టెంట్ కేథలిక్ పక్షంవారి పత్రిక "హెట్‌పరూల్" పండిట్ నెహ్రూ ప్రణాళికలను నిర్లక్ష్యం చెయ్యడానికి వీలులేదని తన పాఠకులందరిని హెచ్చరించింది. ఇండొనీసియా రిపబ్లిక్‌లోనే కాకుండా ఫెడరల్ రాష్ట్రాలలో సైతం ఆయన కృషికి కొంత సానుభూతి లభించవచ్చునని కూడా ఆ పత్రిక సూచించింది.

అయితే సద్యఃఫలితాలనీయగలిగిన చర్యలను చేపట్టి ఈ మహాసభ తీసుకోలేకపోయినా ఇండొనీసియా, ఇతర మధ్యప్రాచ్య దేశాలను ముందు ముందు అభివృద్ధి చెయ్యడంలో ఈ మహాసభ ప్రభావం కనపడకపోదనికూడా ఆ పత్రిక హెచ్చరించింది.

లిబరల్ పత్రిక "నియే కౌరంట్" ఇలా వ్రాసింది:

"ఆసియా రాజ్యాల మహాసభకు హాజరు కావలసిందని ఆహ్వానింపబడిన దేశాలవారెవ్వరూ ఈ మహాసభను గురించి అంత ఉత్సాహంగా వుండనందువల్ల, ఫలితాలను గురించి డచ్‌వారు అంతగా భయపడనక్కరలేదు.

దూరప్రాచ్య దేశాలలో మిగిలివున్న తమ పలుకుబడిని పోగొట్టుకోడానికి, బ్రిటన్, అమెరికాలు అంగీకరించజాలవు. అందువల్ల భద్రతా సంఘంలో ప్రస్తావించబడిన బ్రిటన్, అమెరికాల వైఖరి ప్రస్తావన ఈ సభలో రాక తప్పదని డచ్ వారు విశ్వసించవచ్చును.

బ్రిటన్, అమెరికాలు రెండూ నెహ్రూ వైఖరికి వ్యతిరేకంగా వున్నందున అంతర్జాతీయంగా మరి కొంత ఒత్తిడి వుండవచ్చునని డచ్ వారు భావించవచ్చునని కూడా ఆ పత్రిక వ్రాసింది.

పాలస్తీనా పరిస్థితిపై ట్రూమన్ చర్చ

పరిస్థితిని క్లిష్టం చెయ్యవలదని యూదీయులకు హితవు

వాషింగ్టన్, జనవరి 10—

ప్రెసిడెంట్ ట్రూమన్, టెలవీవ్‌లోని యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధితో పాలస్తీనా పరిస్థితిని గురించి టెలిఫోన్‌లో సంభాషించినట్లు తెలుస్తున్నది.

ఈజిప్టు—ఇజ్రాయల్ సరిహద్దులో అశాంతికి, కల్లోలానికి దారితీయదగు క్రొత్తచర్యలను పేటినీ జరపవలదని యూదీయులకు నచ్చచెప్పడానికి, తన యావత్తు పలుకుబడిని వినియోగించి, అట్టి చర్యలను వారించడానికి అమెరికా యోచిస్తున్నదనీ, ఈ సందర్భంలో అవసరమైన చర్యలను త్వరలోనే గైకొననున్నదనీ తెలుస్తున్నది.

టెలవీవ్‌లోని అమెరికన్ ప్రతినిధి ప్రొఫెసర్ జేమ్స్ మెక్డొనాల్డ్, ప్రెసిడెంట్ ట్రూమన్‌తో 15 నిమిషాలపాటు టెలిఫోన్‌లో సంభాషించిన పిమ్మట, యూదు విదేశాంగమంత్రి మోషె షెర్టాక్‌ను కలుసుకొన్నాడు.

ఇజ్రాయల్‌కు రష్యా సహాయం

మోషె షెర్టాక్‌తో సోవియట్ ప్రతినిధి సంభాషణ

టెలవీవ్, జనవరి 9—

ఇజ్రాయల్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న విషమ పరిస్థితుల దృష్ట్యా అవసరమైన సహాయం చేయడానికి రష్యా సిద్ధంగావుందని సోవియట్ ప్రతినిధి యూదు విదేశాంగ మంత్రి మోషె షెర్టాక్‌కు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

పరిస్థితి అంతవిషమించినట్లుగా తాము భావించడంలేదని, అయితే ఎప్పటికప్పుడు సంఘటనల పరిణామాన్నిగురించి తెలియజేస్తూనే వుంటామనీ, మోషెషెర్టాక్ సోవియట్ ప్రతినిధితో అన్నాడట.

ఫ్రెంచి, యుగోస్లావ్ ప్రతినిధులుకూడా ఇజ్రాయల్ విదేశాంగ మంత్రిని కలుసుకొన్నారు.

పాలస్తీనాలో కొత్త సంఘటనలు

సలహాదారులతో బెవిన్ చర్చ

లండన్, జనవరి 10—

పాలస్తీనాలోని క్రొత్త సంఘటనల పరిణామాన్ని గురించి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ మధ్యప్రాచ్య సమస్యలపై విదేశాంగ శాఖలోని సలహాదారులతో సంభాషించారు. త్వరలోనే పాలస్తీనా పరిస్థితిని గురించి మంత్రివర్గంతో సమావేశం జరుపుతారు.

వారాంతాన కామన్‌వెల్త్ రాజ్యాల హైకమీషనర్లతో మిస్టర్ బెవిన్ చర్చించిన విషయాలలో ఇది ఒకటి. బ్రిటిష్ పత్రికలన్నీ నేడు పాలస్తీనా విషయమై మొదటి పుటలో ప్రధానంగా ప్రకటించినవి ప్రమాదకరముకైన సాహసాలకు ఒడిగట్టరాదని "మాంచెస్టర్ గార్డియన్" మిస్టర్ బెవిన్‌ను సంపాదకీయంలో హెచ్చరించగా "డెయిలీ టెలిగ్రాఫ్" రాయల్ విమానాలకూల్చు ఉన్మాదచర్యగా పేర్కొన్నది.

(తొలివార్తలు 3 వ పేజీలో)

న్యూఢిల్లీలో డాక్టర్ సోమిత్రో

న్యూఢిల్లీ, జనవరి 9—

న్యూయార్క్‌లో ఇండొనీసియా రిపబ్లిక్ ప్రతినిధి డాక్టర్ సోమిత్రో, డాక్టర్ హాటా మంత్రివర్గంలో ఆర్థికశాఖ ప్రతినిధి డాక్టర్ మరామిన్ ఇద్దరూ నేటి మధ్యాహ్నం న్యూయార్క్‌నుంచి విమానంలో న్యూఢిల్లీకి వచ్చారు. న్యూఢిల్లీలోని ఇండొనీసియా రాయబారి కార్యాలయంలో రేపు ఉదయం 11 గంటలకు జరగగల పత్రికా ప్రతినిధుల సమావేశంలో వీరిద్దరూ ప్రసంగింపగలరని తెలుస్తున్నది.

ఆసియా మహాసభకు బర్మా ప్రతినిధివర్గం

రంగూన్, జనవరి 8—

న్యూఢిల్లీలో జరగనున్న ఆసియా మహాసభలో బర్మా ప్రతినిధివర్గానికి బర్మా విదేశాంగ మంత్రి నాయకత్వం వహించగలరని తెలుస్తున్నది. ఈ ప్రతినిధివర్గంలో ఇండియాలో బర్మా రాయబారి, ప్రస్తుతం బర్మా వ్యాపారశాఖ మంత్రి యూఎన్‌కూడా ఒక సభ్యుడుగా వుండగలరని తెలుస్తున్నది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 11, మంగళవారం

ఇద్దరు సంపాదకులు

ఒకేనాడు మన దేశం ఇద్దరు పత్రికా సంపాదకులను కోల్పోయింది. పండినపండువలె శ్రీ జి. ఎ. నటేశన్ రాలిపోగా, కాలం నిండకముందే మిస్టర్ యస్. ఎ. బ్రెల్వీ కన్నుమూశారు.

వీరిద్దరు దేశభక్తులే; వీరుభయులు జాతీయవాదులే. అయితే, వీరి దేశభక్తిలో, వీరి జాతీయతలో తరతమ భేదాలున్నాయి. ఒకరికి స్వాతంత్ర్యం వాంఛనీయం కాగా, మరొకరికి పారతంత్ర్యం దుస్సహం. స్వాతంత్ర్యం వాంఛనీయం కావడానికి, పారతంత్ర్యం దుస్సహం కావడానికి భేదం లేనట్టు స్థూలదృష్టికి కానరావచ్చు. కాని, ఒకటి వేచివుండగల కోర్కె: రెండవది భరించ నలవిగాని బాధ. అందువల్లనే మొదటిదానిలో లేని తీవ్రత, దానిలో లేని ఉద్విగ్నత, రెండవదానిలో ప్రస్ఫుటమౌతుంది. ఉభయులు దేశభక్తులైనా, ఉభయులు జాతీయవాదులైనా, వారి మనస్తత్వాలలో గల భేదమే ఒకరు (శ్రీ నటేశన్) మితవాది కాగా, రెండవవారు (మిస్టర్ బ్రెల్వీ) కాంగ్రెస్‌వాది కావడానికి కారణమైంది.

మితవాదానికి సహజమైన మందగమనంతో శ్రీ నటేశన్ జీవితవాహిని ప్రవహించింది. అది ఎన్నడు ఉరకలెత్తలేదు; సుడులు తిరగలేదు; గట్లను ఒరుసుకోలేదు; కట్టలను త్రెంచుకోలేదు. ఎటు పల్లం కనబడితే అటు వైపుకే అది ప్రవహించింది; ప్రవహించిన మేరను సారవంతం చేయడానికి యత్నించింది.

ఇక, మిస్టర్ బ్రెల్వీ కాంగ్రెస్‌వాది అయినందుకు, ప్రతి కాంగ్రెస్‌వాది బ్రతుకులోని ఒడుదుడుకులే ఆయన జీవితంలోకూడా కానవచ్చాయి. అది ఒక్కొక్కప్పుడు ఆకాశంలో కుప్పొంగింది, ఒక్కొక్కప్పుడు నిస్పృహతో క్రుంగింది, ఒక్కొక్కప్పుడు త్రుళ్ళింతలాడుతూ ముందుకు సాగింది, ఒక్కొక్కప్పుడు ప్రవాహం స్తంభించిపోయినట్టే నిలిచిపోయింది. అది గంభీరవాహిని అయినా, ప్రశాంతి నెరుగదు. అహరహం పురోగమనమే దాని విశిష్టత. సమీపించిన కొలదీ దాని సంగమస్థానం దూరమైపోతూవుంటుంది.

తక్కిన మితవాదులకు శ్రీ నటేశన్ కొంతవరకు భిన్నుడైనట్టే, తక్కిన కాంగ్రెస్ వాదులకు మిస్టర్ బ్రెల్వీ సయితం భిన్నుడే.

రాజకీయ విశ్వాసాలలో విభేదాలు పెక్కుమంది మితవాదులను కాంగ్రెస్ వారికి విరోధులను చేసినవి. కాని, శ్రీ నటేశన్ వ్యక్తిగత సంబంధ బాంధవ్యాలకు రాజకీయ విశ్వాసాలలో విభేదాలను ఎన్నడు ప్రతిబంధకం కానివ్వలేదు. అన్నిపక్షాల వారికి ఆయన ఆత్మీయుడే. రైట్ ఆనరబుల్ శ్రీనివాసశాస్త్రికి ఆయన శిష్యుడైతే, గాంధిమహాత్మునికి మిత్రుడు.

ఇదే విధంగా మిస్టర్ బ్రెల్వీకూడా కాంగ్రెస్ వారికివలె, కాంగ్రెసేతరులకు సయితం విశ్వాసపాత్రుడే; గౌరవభాజనుడే. గాంధీజీ ప్రేమను చూరగొనగలిగినట్టే మిస్టర్ జిన్నా స్నేహాన్ని సయితం ఆయన నిలుపుకోగలిగాడు.

కాంగ్రెస్‌కు, లిబరల్ ఫెడరేషన్‌కు సన్నిహితత్వం కూర్చడానికి శ్రీ నటేశన్ ప్రయత్నించి వుండకపోవచ్చు. కాని, కాంగ్రెస్‌కు, ముస్లింలీగ్‌కు ఒడంబడిక సాధించడానికి మిస్టర్ బ్రెల్వీ శక్తివంచనలేని కృషి జరిపాడు. అది ఫలించకపోవడం పరిస్థితుల ప్రాతికూల్యంవల్లనేగాని, ఆయన ప్రయత్నలోపంవల్ల కాదు.

నిజానికి విభేదాలేమి, వివాదాలేమి మిస్టర్ బ్రెల్వీ నవనీత హృదయాన్ని వ్యధపెట్టేవి. జీవిత లక్ష్యాల విషయంలో, సూత్రాల విషయంలో ఆయన రాజీకి ఒప్పుకునేవాడు కాదు. కాని, అన్యవిషయాలలో విభేదాలు ఆయనకు అసహ్యం; వివాదాలు ఆయనకు దుస్సహం. అందువల్ల విభేదాలను తొలగించడానికే, వివాదాలను పరిష్కరించడానికే ఆయన పూనిక చూపేవాడు. సంకుచిత విభేదాలు వెన్నెలను కురియించే ఆయన చిరునవ్వులకు సిగ్గిలిపోయేవి; అకారణ వివాదాలు అమృతోపమానమైన ఆయన ఆలింగనానికి కరిగిపోయేవి.

శాంతస్వభావులని, వినయభూషణులని, సౌజన్యయుతులని ఉభయులు పేరందినవారే. ఉభయులు నిష్కళంకంగా జీవించి, ధన్యులనిపించుకున్నవారే.

ఇతర రంగాలలోవలె జర్నలిజం ద్వారా వీరు దేశానికి చేసిన సేవ సామాన్యమైనదికాదు.

"మోడరన్ రివ్యూ" పటుత్వం "ఇండియన్ రివ్యూ"కు లేకపోవచ్చు. "హిందూస్థాన్ రివ్యూ" పాండితి దానికి లేకపోవచ్చు. "త్రివేణి" కళాదృష్టి దానికి కొరవడవచ్చు. అయినా, శ్రీ నటేశన్ స్థాపించి, వృద్ధాప్య కారణంగా విరమించవలసి వచ్చేవరకు, స్వయంగా నిర్వహించిన "ఇండియన్ రివ్యూ" తక్కిన పత్రికలలోని నిగ్గును ఒకచోటికి చేర్చడం ద్వారా తనకు ఒక ప్రత్యేకస్థానాన్ని గడించుకున్నది.

మోతీలాల్ ఘోష్ ప్రౌఢిమ, సురేంద్రనాథ్ బెనర్జీ పదగుంభన, సి. వై. చింతామణి పాండిత్య ప్రకర్ష, బి. జి. హార్నిమన్ వైవిధ్యం, పోథన్ జోసెఫ్ చతురత, ఖాసా సుబ్బారావు భావోద్విగ్నత, కోటంరాజు రామారావు గడసరితనం, యం. చలపతిరావు నిశితత్వం మిస్టర్ బ్రెల్వీలో కానరాకపోవచ్చు. కాని, ఆయన రచనలుకూడా ఆయనవలెనే సౌజన్య విలసితం, సుహృద్భావపూర్వకం. విమర్శించినప్పుడు సయితం అవి మనస్సును గాయపరిచేవి కావు; ప్రతిఘటించినప్పుడు సయితం అవి ప్రతీకారేచ్ఛను ప్రజ్వలింపజేసేవి కావు.

ఒకేనాడు ఈ ఇద్దరు ప్రముఖ సంపాదకులను దేశం కోల్పోవడం అత్యంత శోచనీయం.

తాజా వార్తలు

టోకియో, జనవరి 10—
జపాన్ చక్రవర్తి హిరాహిటో, మిత్రరాజ్యాల సర్వసేనాని జనరల్ మెకార్థర్‌ను కలుసుకొని రెండు గంటలసేపు సంభాషించాడు.

• • •

నాన్‌కింగ్, జనవరి 10—
చైనీస్ కమ్యూనిస్టు సేనలు నేడు మాపెంగ్, హ్వాయూకాన్‌లను ఆక్రమించుకొన్నాయి.

1 వ పేజి తరువాయి

ఆర్థిక స్వాతంత్ర్యం

వర్కింగ్ కమిటీ కింది తీర్మానం చేస్తున్నది:

(1) ఏ ట్రేడ్ యూనియన్ నిర్వహణలోను కాంగ్రెస్ సంస్థ జోక్యం చేసుకోదు ఏ ట్రేడ్ యూనియన్‌పైన అది అజమాయిషీ చెయ్యదు. కాని, దేశమంతటా కార్మిక రంగంలో పనిచేస్తున్న హిందూస్థాన్ మజ్దూర్ సేవక సంఘం కార్యకర్తలద్వారా ట్రేడ్ యూనియన్ వ్యవస్థ నిర్వహణ విధానాన్ని మాపాండించాలని అది ఆశిస్తున్నది. (2) కార్మిక రంగంలో కృషి సల్పడానికి వుపకరించగల ప్రత్యేక సంస్థగా హిందూస్థాన్ మజ్దూర్ సంఘాన్ని కాంగ్రెస్ గుర్తించింది. (3) కార్మికోద్ధరణ కార్యక్రమాలలో హిందూస్థాన్ మజ్దూర్ సంఘం కృషికి, రాష్ట్రీ కాంగ్రెస్ సంఘాల కృషికి విరోధముండకూడదు; కాంగ్రెస్ సంఘాలు హిందూస్థాన్ మజ్దూర్ సంఘాన్ని తప్ప ఇతర కార్మిక సంఘాలను నెలకొల్పరాదని, ప్రోత్సహించరాదని, బలపరచరాదని తీర్మానించారు. కార్మిక రంగంలో రోగాల కృషిసల్పనవారు కాంగ్రెస్ సంస్థలో సభ్యులు కాగోరితే, వారిని హిందూస్థాన్ మజ్దూర్ సంఘంలో చేర్చాలి.

1 వ పేజి తరువాయి

దివ్య సంస్కృతి

నవ్య దృక్పథంతో, నవశక్తితో, నవ్యసాధనంతో కృషిచేయడం, నిర్మాణయుత దృక్పథంతో మాతృదేశానికి సేవచేయగలమని తిరిగి దీక్షను స్వీకరించడం అవసరం.

"భారత ప్రజానీకం స్వాతంత్ర్యాన్ని సాధించినమాట వాస్తవమే. అయితే, ఆ స్వాతంత్ర్య ఫలసిద్ధిని అనుభవించడానికి తమకు గల బాధ్యతలను, విధ్యుక్తధర్మాలను సక్రమంగా నెరవేర్చాలి. తమ బాధ్యతలు, తమ విధ్యుక్తధర్మాన్ని విస్మరించి, కేవలం అధికారానికై ప్రాకులాడేవారు దేశానికి సేవ కాక కీడే చేయగలరనడం తథ్యం.

"భారత ప్రజానీకం మధ్య మత, వర్ణ, విభేదాలు అదృశ్యమైపోయి, సమైక్యత, సుహృద్భావం పెంపొంది, శాంతియుతంగా వర్గ విభేదాలులేని ప్రజాస్వామిక సంఘావతరణయే పరమలక్ష్యంగా ప్రజాసేవ జరగాలని గాంధీజీ పదేపదే ప్రబోధించారు. ఆయన దివ్యసందేశాలలో మహోత్కృష్టమైనది నైతికధర్మసూత్రాలను విడనాడరాదన్నదే.

"నేడు భారత జాతిని అంతరంగికంగాను, అంతర్జాతీయంగాను ఎదుర్కొంటున్న అన్ని క్లిష్ట సమస్యలను ఎదుర్కొని పరిష్కరించడానికి గాంధీజీ దివ్యసందేశానుసారమే వర్తించి స్వతంత్ర భారతావని నైతికశక్తి సంపన్నమై, గాంధీజీ పరమలక్ష్యాలను సాధించడానికి కృషి చేయగల స్థితి చేకూర్చగలమని త్రికరణశుద్ధిగా ప్రతిన గైకొంటున్నాము."

సర్వోదయ దినోత్సవంనాడు బహిరంగ సభలలో పై సందేశాన్ని మాత్రమే పఠించవలెనని, అదితప్ప ఆ సందర్భంగా ఉపన్యాసాలు జరగరాదనికూడా వర్కింగ్ కమిటీ తీర్మానించింది.

ప్రాథమిక సభ్యత్వం

కాంగ్రెసు ప్రాథమికసభ్యులను చేర్చుకొనడాన్ని వర్కింగ్‌కమిటీ చేసిన తీర్మానం పాఠమిది:—

"త్వరలో జరగనున్న కాంగ్రెసు ఎన్నికలకుగాను కింద కొన్ని ప్రతిపాదనలు పొందుపరచబడినవి. కాంగ్రెసు నూతన నియమావళి అమలులోనికి రాగానే ఈ ప్రతిపాదనలు రద్దు కాగలవు.

(1) దాదాపు 2,500 మంది వయోజనులైన ఓటర్లు, అనగా దాదాపు 5 వేల జనాభాగల ప్రాంతాలను గ్రామ, సంఘకేంద్రాలుగా విభజించడానికి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘానికి అధికారం వుంటుంది.

(2) ఒక్కొక్క ప్రాథమిక సంఘప్రాంతంలో అయిదుగురు సభ్యులకు మించకుండా అడ్‌హాక్ సంఘాలను రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలు నియమించాలి. ఇలా నియమించబడిన అడ్‌హాక్ కమిటీలు ప్రాథమిక సభ్యులను చేర్చుకోడానికి, ప్రాథమిక సభ్యుల జాబితాలను తయారుచేయడానికి అధికారం కలిగివుండగలవు.

ఈవిధంగా తయారుచేయబడిన ఓటర్లజాబితాల వ్రాతప్రతులను పరిశీలించడానికి వీలుగా కనీసం 15 రోజులైనా అట్టే వుంచాలి.

(3) కాంగ్రెసు నియమావళిలోని ప్రథమ సూత్రం, వయస్సు, నివాసార్హతలకు సంబంధించిన ప్రమాణంగానూ ఆ రాష్ట్రీయ భాషలలో ఓటర్ల ఫారాలపై ముద్రించబడవలెను. ఇట్టి పత్రంపైన ఎంతమందియైనా సంతకాలు చేయడానికి లేదా వేలిముద్ర వేయడానికి అవకాశం వున్నది.

(4) ఓటర్లను చేర్చడానికిగాను ఈ ఫారాలను రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమే సాధారణంగా సరఫరా చేయాలి. అయితే, వ్యక్తులుగాని, సంఘాలుగాని ఇట్టి పత్రాలపై సంతకాలు చేయించి; ఓటర్ల జాబితాలను తయారుచేసి అడ్‌హాక్ సంఘానికి సమర్పించవచ్చు.

(5) ఓటర్ల ఫారాలను తీసుకొని, ఓటర్ల జాబితాలను తయారుచేసే అడ్‌హాక్ సంఘాల ప్రాంతీయ కార్యాలయం, ఏ ప్రాంతానికి చెందినది ఆ ప్రాంతంలో అందరికి అందుబాటులో మధ్యన వుండాలి.

(6) ప్రాథమిక సభ్యులను చేర్చుకొనే విషయమై సంభవించిన వివాదాలను పరిష్కరించడానికి ఒక విచారణ సంఘాన్నిగాని, లేదా సముచితమైన మరొక సంస్థనుగాని రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘం నియమించాలి.

(7) సాధ్యమైనంత త్వరలోనే ప్రాథమిక సభ్యులను చేర్చుకోవడం ప్రారంభమై, పూర్తి కావాలిగాని ఎలాంటి పరిస్థితులలోను 1949 మే ఒకటవతేదీవరకు కార్యక్రమం ప్రారంభం కాకుండాను. ఆగస్టు 31 వ తేదీనాటికి పూర్తికాకుండాను వుండరాదు.

(8) ఈ సందర్భంలో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం తయారుచేసే నియమావళి, అవి తయారు చేయబడిన వెంటనే ఆల్-ఇండియా కాంగ్రెసు కమిటీ కార్యదర్శికి అందజేయబడాలి.

వియత్నాం భావి

ఫ్రాన్సుకు జనరల్ జువాన్ రాక

పారిస్, జనవరి 9—
వియత్నాం కేంద్ర తాత్కాలిక ప్రభుత్వప్రధాని జనరల్ జువాన్ అన్నాంమాజీ చక్రవర్తి బావోడైతో సంభాషించడానికి నేడు సైగాన్‌కు వచ్చాడు.

సైగాన్ బయలుదేరబోయే ముందు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ తాను అధికార పూర్వకంగా ఆహ్వానింపబడకపోయినప్పటికి ఫ్రెంచి ప్రభుత్వం తనతో సంభాషించడానికి ఆనందపడగలదని ప్రకటించాడు. ఫ్రెంచి వలస శాఖామంత్రి మస్యూర్ పాల్‌కాస్టే ఫ్లోరెట్ తాను జరుపనున్న సంభాషణల ఫలితంగా ఫ్రెంచి యూనియన్‌లో ఇండో-చైనా భావి హోదా ఏమో నిర్ణయించబడగలదనే ఆశాభావాన్ని ఈయన ప్రకటించాడు.

వియత్నాంలో పరిస్థితులనుబట్టి బావోడై తిరిగి రావడం ఆధారపడి వుంటుందని ఈయన అన్నాడు.

ఢిల్లీ గ్రామీణ ప్రాంతాలలో వస్త్రాల కంట్రోల్ రేషనింగ్ ఫిబ్రవరి 1 వ తేదీనుంచి అమలులోకి వస్తాయని న్యూఢిల్లీ వార్త.

"ప్లెబిసైట్ సమయంలో కాశ్మీర్ పరిపాలన వ్యయాన్ని మిత్రరాజ్యసమితి భరించాలి"

—షేక్ అబ్దుల్లా కోర్కె

జమ్మూ, జనవరి 9—
కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిపేకాలంలో ఆ సంస్థానం పరిపాలనా వ్యయాన్ని కాశ్మీర్ కమిషన్ భరించవలెనని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా కోరనున్నట్టు జమ్మూలో ప్రభుత్వవర్గాలద్వారా అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కాశ్మీర్ యుద్ధం సాగుతున్న కాలంలో కాశ్మీర్ సంస్థాన పరిపాలనకు కావలసిన సొమ్మును ఇండియా ప్రభుత్వంవారు ఋణరూపంగా ఒసగివున్నారు. కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరడమా, లేక పాకిస్థాన్‌లో చేరడమా అనే సమస్యను గురించి నిర్ణయించడానికి కాశ్మీర్ కమిషన్ అధ్వర్యం కింద ప్లెబిసైట్ తీయబడే కాలంలో, కాశ్మీర్ సంస్థాన పరిపాలనకు కావలసిన సొమ్మును ఆ సంస్థానమే అన్వేషించుకోవలసి వుంటుందట.

ఇదివరకు కాశ్మీర్ సంస్థానంనుంచి ప్రజలు ఎంతోమంది ఇండియన్ యూనియన్‌లో వివిధ ప్రాంతాలు చేరుకున్నారు. వారిని తిరిగి కాశ్మీర్ సంస్థానంలోకి రప్పించి, వారికి పునరుజ్జీవన సౌకర్యాలు చేయడానికి విశేషంగా ధనాన్ని వ్యయపరచవలసివుంటుంది. ఇంతటి అధిక వ్యయాన్ని కాశ్మీర్ ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితిలో భరించుకోలేదు గనుక, ఈ సంస్థాన పరిపాలనా వ్యయాన్ని కాశ్మీర్ కమిషన్‌నే భరించవలసిందని కోరడంతప్ప మరొక మార్గంలేదని జమ్మూ ప్రభుత్వ వర్గాలద్వారా తెలుస్తున్నది.

"ఇంతటిలో ప్లెబిసైట్ తీయడానికి సాధ్యపడదు"

కాశ్మీర్ ప్రధాని ప్రకటన

కాశీ, జనవరి 9—
కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఇక్కడ జరిగిన విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ కాశ్మీర్‌లో ప్లెబిసైట్ తీయడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుందన్నాడు. ప్లెబిసైట్ తీయడానికి పూర్వం ఎంతో బ్రహ్మాండమైన విధులను నిర్వహించవలసి వుంటుందని ఆయన తెలిపినాడు.

ఈ విద్యార్థి సమావేశంలో కొందరు కాశ్మీర్ ప్లెబిసైట్ సమస్యను గురించి ప్రశ్నించగా, షేక్ అబ్దుల్లా ఈ క్రింది సంగతులు తెలిపినాడు:

"ఇదివరకు అయిదు లక్షలమంది కాశ్మీరీలు తప్పనిసరిగా కాశ్మీర్‌ను వదలిపెట్టి ఇండియాలోను, పాకిస్థాన్‌లోను వివిధ ప్రాంతాలకు శరణార్థులుగా తరలి వెళ్ళవలసివచ్చింది. కాబట్టి ప్లెబిసైట్ తీయడానికి పూర్వం వీరందరిని తిరిగి కాశ్మీర్ సంస్థానానికి చేర్చి, వారికి పునరుజ్జీవన సౌకర్యాలు చేయాలి. అప్పటికిగాని వారు బైటివారి ఒత్తిడికి పాల్పడకుండా స్వేచ్ఛగా వోటు చేయలేరు.

"ఇండియాలో కాశ్మీర్ లీనమైననాడే తమకు సంక్షేమం ఒనగూరగలదని కాశ్మీరీలు దృఢంగా విశ్వసిస్తున్నారు. ఇండియా ప్రజలందరూ, ముఖ్యంగా ఇండియన్ యూనియన్ సైనికులు కాశ్మీర్ విముక్తికై ఎంతో త్యాగంచేసి, వారి రక్తాన్ని ధారపోసియుండగా, కాశ్మీరీలు ఇండియాను ఎలా విడనాడగలరు?

"కాశ్మీర్ ప్రస్తుతం ధనంకోసం, సహాయం కోసం ఎవ్వరినీ యాచించడంలేదు. ధానిపట్ల ఇండియా ప్రజలు సానుభూతి వహించాలనే కాశ్మీర్ కోరుతున్నది. ఇండియాలో నివసించే ప్రతిముస్లిం ప్రాణవిత్త మానాలను సురక్షితంగా వుంచుతున్నట్లు పూచీపడవలసిందనే ఇండియాను కాశ్మీర్ అర్థిస్తున్నది. దీనిలో కొత్తవిషయం ఏమీ లేదు. ప్రేమ, శాంతిస్థాపనకై ఆత్మార్పణం చేసుకున్న కృష్ణ భగవానుడు, గాంధీజీ బోధనలలోని సారాంశం ఇదే."

రాయల్ ఇండియన్ విమానబలం

విస్తరణవిషయమై సర్దార్ బలదేవ్‌సింగ్ సూచన

జమ్మూ, జనవరి 9—
సర్దార్ బలదేవ్‌సింగ్ (ఇండియా ప్రభుత్వం రక్షణ శాఖ మంత్రి) ఇక్కడ రాయల్ ఇండియన్ విమానశాఖోద్యోగుల, వైమానికుల సమావేశంలో ఉపన్యసిస్తూ, ఇండియా ప్రస్తుత వైశాల్యానికి అనుగుణంగా విమానబలం పెంచబడునని సూచించాడు.

సర్దార్ బలదేవ్‌సింగ్ ఇంకా ఇలా అన్నాడు:

"రాయల్ విమానబలంలోని విమానదళాల సంఖ్యను 20 వరకు పెంచదలచినాము. అంత మాత్రంతో సరిపోదు. తర్ఫీదు చేయబడినవారు తగినంతమంది మనకు లభించినప్పుడు విమానబలం ఇంకా పెంచబడుతుంది.

"ఇండియాలో మనం స్వయంగా విమానాలను ఉత్పత్తి చేసుకుంటున్నప్పుడు తప్ప, విమానబలం బాగా వృద్ధిచెందజాలదు. ప్రస్తుతం మనం ఇతర దేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వున్నాము. మనకు కావలసిన సామగ్రి విదేశాలనుంచి రావలసివస్తున్నది. విదేశాలలోవలె బ్రహ్మాండమైన ఫ్యాక్టరీలను నడపగల శిక్షితులు పలువురు వున్నారు. కాని, ఇక్కడ తగినన్ని ఫ్యాక్టరీలే లేవు."

తరవాత సర్దార్ బలదేవ్‌సింగ్ కాశ్మీర్‌లో యుద్ధం సందర్భంలో ఇదివరకు రాయల్ ఇండియన్ వైమానికులు నిర్వహించిన సాహసకార్యాలను ఆభినందించాడు.

సర్దార్ బలదేవ్‌సింగ్

శ్రీనగర్, జనవరి 9—
సర్దార్ బలదేవ్‌సింగ్ (ఇండియా రక్షణశాఖ మంత్రి) నిన్న ఉరీని, బారాముల్లాను దర్శించాడు. ఉరీలో ఆయన సైనికులను ఉద్దేశించి ఉపన్యసించాడు. అక్కడ భూగర్భంలో వున్న ఒక ఆసుపత్రినికూడా ఆయన దర్శించాడు.

కాశ్మీర్ కమిషన్ సైనిక పరిశీలకుడు

ఇండియా ఆక్రాంత ప్రదేశాలలో పర్యటన

శ్రీనగర్, జనవరి 9—
కాశ్మీర్ కమిషన్ నియమించిన సైనిక పరిశీలకుడు జనరల్ డెల్‌వోయి కాశ్మీర్ యుద్ధరంగంలో ఇండియా సైనికుల వశంలో వున్న ప్రాంతాన్ని పరిశీలించాడు. దుండగీండ్రు ఆక్రమించుకున్న ప్రాంతాలలో పర్యటన జరిపిన పిదప కాశ్మీర్ కమిషనుకు తన నివేదికను అందజేస్తాడు. ఈ నివేదిక ఇక వారంలోగా చేరవచ్చునని తెలుస్తున్నది.

జనరల్ డెల్‌వోయి నిన్న కాశ్మీర్ మహారాజాతోను, ఇండియా రక్షణశాఖమంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్‌తోను సంభాషించాడు.

కలకత్తాకు వందలాది బౌద్ధ యాత్రికులు

బుద్ధశిష్యుల అస్థి స్వీకరణోత్సవంలో పాల్గొనడం నిమిత్తం

కలకత్తా, జనవరి 10—
ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, ఈ నెల 18 వ తేదీన ఇక్కడ జరుగనున్న బౌద్ధ భిక్షువుల అస్థికల స్వీకరణ దినోత్సవంలో పాల్గొనడానికి నేపాల్ నుండి 100 మందికి పైగా యాత్రికులు ఇక్కడికి వచ్చారు. ఈ వారంలో మరికొందరు రానున్నారని తెలుస్తున్నది.

టిబెట్ దలైలామా ప్రభుత్వ మంత్రి శ్రీ యుథోక్ పత్నీ సమేతంగా వచ్చారు. ఇండియాలో వున్న లంక హైకమిషనర్ బుధవారంనాడు ఇక్కడికి వస్తారు.

ఈ అస్థికలు బుద్ధభగవానుని ప్రధాన శిష్యులు సారిపుత్ర, మహామొగ్గల్లాయనులవి. వీటిని అనూరాధపురంలో వున్న బోధివృక్షశాఖలతోపాటు లంకనుంచి నౌకలో ఇక్కడికి తీసుకువచ్చారు. ఈ అస్థికలు ఒక శతాబ్దివెనుక సాంచీస్థూపం నుంచి తొలగించబడి లండన్‌లోవున్న విక్టోరియా ఆల్బర్ట్ మ్యూజియంలో భద్రపరచబడ్డవి. ఇండియా ప్రభుత్వం అభ్యర్థనపై వాటిని బ్రిటిష్ ప్రభుత్వం ఇండియాకు పంపించేస్తున్నది.

వీటిని ఇండియా ప్రధాని 14 వ తేదీన ఇండియా మహాబోధ సంఘాధ్యక్షుడైన శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీకి అందజేస్తారు.

టిబెట్‌కు యంత్రసామగ్రి

దిగుమతి చేసుకోడానికి సౌకర్యాలకోసం ఇండియాకు వినతి

న్యూఢిల్లీ, జనవరి 7—
తాము తమ కవసరమైన యంత్ర సామగ్రిని విదేశాలనుండి దిగుమతి చేసుకోడానికి వీలుగా విదేశ మారకానికిగాను తమకుకొన్ని డాలర్లు ఇవ్వాలని ఇండియా ప్రభుత్వాన్ని టిబెట్ ప్రభుత్వం ఇటీవల కోరింది.

ప్రస్తుతం ఢిల్లీలో వున్న టిబెట్ వాణిజ్యవర్గ నాయకుడు మిస్టర్ స్యాన్‌ఘకాబ్సా యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ టిబెట్‌కు వచ్చే దిగుమతులు, టిబెట్‌నుంచి వెళ్ళే ఎగుమతులు ఇండియా ద్వారానే నడువవలసివుండడంచేత తాను చేసిన ఎగుమతులకుగాను తనకు రావలసిన డాలర్లుకూడా టిబెట్‌కు అందడం లేదని (ప్రస్తుతం ఇండియా, టిబెట్‌ల మధ్య వున్న సుహృద్భావ సంబంధాలవల్ల తమకు విదేశ మారక సౌలభ్యం చేకూర్చాలని అర్థిస్తానని అన్నాడు.

టిబెట్ అభివృద్ధికి యంత్రసామగ్రి ఆవశ్యకతను వివరిస్తూ ఇటీవల అన్ని దేశాలలోను పొలును ఎగుమతి చేయడానికి, ఆదేశాలనుండి తమకు కావలసిన వస్తువులను దిగుమతి చేయించుకోడానికి గల అవకాశాల పరిశీలన నిమిత్తమై వాణిజ్యవర్గం పర్యటన చేస్తున్నదని అన్నాడు.

ఈ వాణిజ్యవర్గం జనవరి 11 వ తేదీన కలకత్తా వెళ్ళి జనవరి 14 వ తేదీన ఇండియా బోధ సంఘానికి బుద్ధభగవానుని అస్థికల సమర్పణోత్సవానికి హాజరవుతారు.

శ్రీ వి. సి. వి. రాఘవన్

సిడ్నీనుంచి ఆర్జంటైనాకు ప్రయాణం

సిడ్నీ, జనవరి 8—
ఆస్ట్రేలియాలో ఇండియా వాణిజ్య కమీషనర్‌గా వున్న శ్రీ వి. సి. వి. రాఘవన్, అర్జంటైనాలో ఇండియా రాయబారి కార్యాలయంలో వాణిజ్యశాఖ కార్యదర్శి పదవిని స్వీకరించడానికి నేడు పాన్ అమెరికన్ ఎయిర్‌వేస్ విమానంలో సతీసమేతంగా బయలుదేరాడు.

"స్వయం సహాయంపై ఆధారపడండి"

అమృతసర్ పౌరులకు శ్రీ చందూలాల్ త్రివేది సలహా

అమృతసర్, జనవరి 9—
"స్వసహాయాన్ని మించినది మరొకటి లేదనే ఆర్యోక్తిని ఇటీవలి అమృతసర్‌లో మత కల్లోలం సందర్భంలో బాధపడిన పౌరులు విస్మరించరాదని శ్రీ చందూలాల్ త్రివేది (తూర్పు పంజాబ్ గవర్నర్) సలహా చెప్పారు.

తూర్పు పంజాబ్ గవర్నర్‌కు నిన్న సాయంకాలం టౌన్‌హాలులో మునిసిపల్ సంఘం, జిల్లా బోర్డు, జిల్లా సైనికుల నావికుల, వైమానికుల సంఘాలు సన్మానపత్రం సమర్పించినవి. ఈ సందర్భంలో గవర్నర్ సమాధానమిస్తూ ఇలా అన్నాడు:

"ప్రజలకు సంభవించిన కష్టనష్టాలను గురించి విన్నాను. వారెంతో ధైర్య సాహసాలతో ఆ కష్టాలను ఎదుర్కొన్నట్లు కూడా విన్నాను. శరణార్థులుగా వచ్చిన సోదర సోదరీమణులకు మీరెంతో సహాయం చేసినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. స్వయం సహాయాన్ని మించినది మరొకటి లేదన్న ఆర్యోక్తిని మీరు విస్మరించకూడదు. మీకు మీరు తోడ్పడే రీతిగా ప్రభుత్వంకూడా తోడ్పడ లేదు.

"మీ జిల్లా సరిహద్దు ప్రాంతంలో వున్నది. దీనిలో 1947 కల్లోలం సందర్భంలో ఎంతటి నష్టం సంభవించిందో గుర్తించి వున్నాము. అందువలన ఇక్కడి ప్రత్యేక పరిస్థితులను బట్టి ఈ నిమిత్తం, లేక వివాదాల నిమిత్తం జిల్లాబోర్డు, మునిసిపల్ కమిటీలు చేసిన విజ్ఞప్తిని గురించి జాగ్రత్తగా ఆలోచిస్తాము. అభ్యుదయ పథాన్ని అనుసరించే స్థానిక సంస్థలు, ప్రజలపై కొత్త పన్నులు వేసి, ఆదాయాన్ని సృష్టి చేసుకోడానికి యత్నించాలి."

గ్రామ పారిశుద్ధ్యం

సానిటరీ ఇన్‌స్పెక్టర్ల కర్తవ్యం వివరణ

మద్రాసు, జనవరి 10—
చెన్నరాష్ట్రంలోని అన్నిగ్రామాల పంచాయితీల పాలనకిందకు తేవడానికై ఉద్దేశించబడిన బిల్లు ఆమోదించబడి అమలులోకి వచ్చినవాడు పంచాయితీబోర్డు ఉద్యోగుల జీతాలు హెచ్చుకాగలవని, ఉద్యోగ నిబంధనలు కూడా సవరించబడగలవని మద్రాసు ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎ.బి. శెట్టి నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన రాష్ట్ర పంచాయితీబోర్డు సానిటరీ ఇన్‌స్పెక్టర్ల ద్వితీయ మహాసభను ప్రారంభించిన సందర్భంలో ఉద్ఘాటించారు. ప్రభుత్వోద్యోగులు కిస్తున్న కరవు భత్యాన్ని మంజూరు చేయవలసిన పంచాయితీబోర్డుల కింద పనిచేసే సానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఒక నెలజీతం బోనస్‌గా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినట్లు వెల్లడించారు.

పారిశుద్ధ్యం పాటించాలనేవారం గ్రామసీమలలో కలిగించడానికి సానిటరీ ఇన్‌స్పెక్టర్లు కృషి చేయాలని, వీరును మురికివాని అనారోగ్యంకలుగజేసే అంటువ్యాధులను రూపుమాపడానికి కూడా కృషి చేయాలని సూచించారు.

మునిసిపాలిటీల సానిటరీ ఇన్‌స్పెక్టర్లవలెనే తాముకూడా పరిగణింపబడాలనే ప్రతిపాదన వ్యక్తమైంది. గ్రామ పంచాయితీల విధ్యుక్తాలకై ప్రత్యేకంగా చట్టంచేయాలని తలపెట్టబడిందని, ఈ చట్టం ఆమోదించబడి అమలులోకి వచ్చినట్లయితే గ్రామ పంచాయితీలకు కొత్తసౌకర్యాలు చేకూరగలవని, తగినంత ఆదాయం లభించడానికి కూడా అవకాశం వుండగలదని అప్పుడు పంచాయితీబోర్డు ఉద్యోగులు హెచ్చుజీతాలు అందవచ్చునని వ్యాఖ్యానించారు.

స్టాన్లీ మెడికల్ కాలేజీలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలోని పెక్కు పంచాయితీల ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు. డాక్టర్ ఆర్. ఎస్. మాథ్యూ (మద్రాసు ప్రభుత్వం ఆరోగ్యశాఖ డైరెక్టర్) అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో డాక్టర్ మాథ్యూ ఉపన్యసిస్తూ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు గ్రామంలోని ప్రతి యింటికివెళ్ళి పారిశుద్ధ్యం గురించి సలహాచేసి తగిన సలహాలివ్వాలని ఒక సమ్మేళనంలో తెలియజేసినట్లు వెల్లడించారు.

పంచాయితీబోర్డు సానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలను ప్రభుత్వపరం చేయాలని, ఇండియన్ పీనల్‌కోడ్‌లో సూచించిన ప్రభుత్వోద్యోగులుగా సానిటరీ ఇన్‌స్పెక్టర్లను పరిగణించాలని, వారి వాంఛలను పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలని సభలో కొన్ని తీర్మానాలు చేసుకొనినవి.

ఆలి అక్బర్ అరెస్టు

నవఖాలీ దురంతాలలో పాల్గొన్న దుండగీడు

నవఖాలీ, జనవరి 8—
1946 అక్టోబర్‌లో నవఖాలీ జిల్లాలో జరిగిన హిందూ ముస్లిం సంఘర్షణలో అతి ముఖ్యపాత్ర వహించిన ఆలీ అక్బర్ అనే దుండగీడు నేడు స్వగ్రామం వద్దికలో అరెస్టు చేయబడ్డాడు. ఆలి అక్బర్ "అక్బర్ ఫౌజ్" అనే పేరిట ఒక సేనను కూడా సిద్ధపరిచాడట.

పోలీసులు ఆయన ఇంటిని సోదాచేయగా రెండు తుపాకులు కొన్ని తూటాలు దొరికాయి.

శ్రీ ఆర్. ఆర్. దివాకర్

న్యూఢిల్లీ, జనవరి 9
పంచ్‌గనిలో జనవరి 15 వ తేదీన జరగనున్న మరాఠీ జర్నలిస్టుల మహాసభకు ప్రారంభోత్సవం చేయడానికి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ (ఇండియా ప్రభుత్వం ప్రచురణ శాఖామంత్రి) సమ్మతించినట్లు యునైటెడ్ ప్రెస్‌వారికి తెలుస్తున్నది.

చాంగ్‌కై-షేక్ తుది నిర్ణయం

హాంకౌ చర్చలపైనే ఆధారపడివున్నదా?

షాంగ్‌హై, జనవరి 9—

చైనీస్ ప్రభుత్వోద్యోగులందరు నేడు హాంకౌ పైనే తమదృష్టిని సారిస్తున్నారు.

మధ్య చైనారంగంలోని ప్రభుత్వ సేనాని జనరల్ పాయ్ చుంగ్-హసీ తోడ్పాటును విలువు కొనడం కోసమే జనరలిజిమో చాంగ్ కై-షేక్ ప్రతినిధులు ఇక్కడకు వెళ్లారు.

శాంతికోసం ప్రజలు పడుతున్న తహతహను గమనించి జనరల్ పాయ్ ప్రభుత్వపక్షంనుంచి వైదొలగి, తనకుతోచినట్లు స్వతంత్రంగా వ్యవహరించ జూస్తున్నాడని తెలిసే, వీరు అతనిని కూడగట్టుకొనడానికి వెళ్లారు.

దీనికి జనరల్ పాయ్ తన సేనలతో స్వరాష్ట్రమైన క్వాంగ్సీకి వెళ్ళిపోయి, నూతన పరిణామాలను వీక్షించడానికే యోచిస్తున్నాడు.

మాజీ ప్రధాని, నన్‌కో మంత్రివర్గంలో పోర్ట్‌ఫోలియో లేని మంత్రిఅయిన జనరల్ చియాంగ్ చుంగ్ విన్న నాన్‌కింగ్‌నుంచి ప్రత్యేక విమానంలో హాంకౌకు రాగానే, జనరల్ పాయ్‌సుంగ్ హీస్సీని కలుసుకొని చాలసేపు సంభాషించారు.

తుదిమాంతంలో జనరల్ చియాంగ్ ఉత్తరచైనా లోని ప్రభుత్వసేనాని జనరల్ పుటిసో యీనికలను కోడానికి పీపింగ్‌కు వెళ్ళవచ్చునని అనుకొంటున్నారు.

కమ్యూనిస్టులతో ప్రత్యేకంగా వివాద పరిష్కారం చేసుకొనడానికే ఇతడు ఇటీవల యోచనచేస్తున్నాడని అన్నారు.

హాంకౌ, పీపింగ్ సమావేశాలపైనే జనరలిజిమో చాంగ్‌కై-షేక్ కొత్త ప్రయత్నాలు కమ్యూనిస్టులతో రాజీకి సిద్ధపడి రాజీనామా ఇవ్వడమో, లేక ప్రభుత్వాన్ని ఫార్మోజాకు మార్చడమో ఆధారపడి వుందని పరిశీలకులు అంటున్నారు.

"పరిష్కారంలో సాయపడండి"

విదేశ రాయబారులకు చైనీస్ ప్రభుత్వం విజ్ఞాపన

నాన్‌కింగ్, జనవరి 9—

కమ్యూనిస్టులతో రాజీచేసుకొని, వివాదాన్ని పరిష్కరించుకోవడంలో సహాయపడవలసిందని చైనీస్ ప్రభుత్వం అగ్రరాజ్య చతుష్టయానికి విజ్ఞాపన చేసింది.

చైనా విదేశాంగమంత్రి డాక్టర్ ఉ-టెవెన్ విన్న బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ రాయబారులను కలుసుకొని, జనరలిజిమో చాంగ్‌కై-షేక్ నూతన సంవత్సర సందేశంలో చేసిన శాంతి ప్రతిపాదనలనుగురించి యోచించవలసిందని కోరారు.

ప్రజా ప్రతినిధుల సమావేశం

చైనాలో శాంతిస్థాపనకు అవసరమైన ప్రయత్నాలను గురించి చర్చించడంకోసం షాంగ్‌హై మునిసిపాలిటీ ఫిబ్రవరి 10 వ తేదీనాడు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తూ, దేశంలోని ఆర్థిక, వాణిజ్యసంఘాలకు తమ ప్రతినిధులను పంపవలసినదిగా ఆహ్వానాలు పంపించారు.

శాంతిస్థాపన సమస్య యుక్తంవల్లగాని సాధ్యపడదని వీరు తమ ఆహ్వానాలలో సూచించారు. ఇట్టి ప్రయత్నాలను గురించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి ఒకసారి సమావేశం కావడం అవసరమన్నారుకూడా.

ఫార్మోజా దీవిపై అమెరికాకు చాంగ్ ప్రతిపాదన

నాన్‌కింగ్, జనవరి 8—

చైనా కోస్తాలో అమెరికన్ నౌకాదళాలను అట్టే పెట్టుకొనే ఉద్దేశంతో జనరలిజిమో చాంగ్ కై-షేక్ అమెరికాకు ఇచ్చివేయడానికి సిద్ధంగా వున్నట్లు మెకార్థర్ సేనానికి ఒక రహస్య ప్రతిపాదన చేశాడని ఇక్కడ వ్యాపించిన ఒకవార్త తెలుపుతున్నది.

ఫార్మోజాదీవి చక్కని జలాంతర్గామి ఆశ్రయం కాగలదని అమెరికన్ నౌకాదళాధికారులు తలపోశారని. అయితే అమెరికన్ విమానదళం మటుకు తన అభిప్రాయాన్ని తెలుపలేదనీకూడా ఈ వర్తమానం సూచిస్తున్నది.

షాంగ్‌హైలో కొరియా కాన్సలేట్

నాన్‌కింగ్, జనవరి 8—

షాంగ్‌హైలో దక్షిణ కొరియన్ రిపబ్లిక్ ఒక కాన్సలేట్‌ను ఏర్పాటు చేసుకొనడానికి చైనీస్ ప్రభుత్వం అంగీకరించింది.

బ్రిటన్‌పై సైప్రస్ కోర్టులో యూదీయుల అభియోగం

పాలస్తీనాకు పోకుండా నిర్బంధించిన సందర్భంలో

జెరూసలెం, జనవరి 8—

11,000 మంది యూదీయులను, యుద్ధం చెయ్యగల దేహదార్ఢ్యం కలిగివున్నారనే కారణాన పాలస్తీనాకు పోకుండా సైప్రస్‌లోనే అట్టే పెట్టడంలో బ్రిటన్‌కుగల హక్కును సవాల్‌చేస్తూ యూదీయులు సైప్రస్ సుప్రీంకోర్టుకు 5,163 మంది యూదీయులు పెట్టిన హెబియస్ కార్పస్ దరఖాస్తుపై తీర్పును ఆతరువాత చెబుతానని సైప్రెస్‌కోర్టు నిర్ణయించి, గడువులేకుండా వాయిదా వేసింది.

(4 వ కాలం తరువాయి)

భూభాగంలో రెండుసార్లు చొరబడడంతోనే ఈ ఆగ్రహం వహించవలసి వచ్చిందని, నెగెవ్‌లో యూదు బలాలఉద్ధతిచూచే ట్రాన్స్‌జోర్డాన్ బ్రిటన్ సహాయం కోరిందనీ అమ్మాన్‌లోని అరబ్ వర్గాలవారు అన్నారు.

చైనా: టిన్‌సిన్ నగరంలో కమ్యూనిస్ట్ సైనికదళాల విజయ ప్రవేశం

నగరం తూర్పు భాగంలోని ఆయుధాగారాల ఆక్రమణ

రాజీ విషయమై సమాలోచనలకు షాంగ్‌హై పురపాలక సంఘం ప్రయత్నం

టిన్‌సిన్, జనవరి 9—

చైనీస్ కమ్యూనిస్టుసేనలు ఉత్తర చైనాలోని పరిశ్రమల కేంద్రం టిన్‌సిన్ నగర మధ్యభాగానికి రెండుమైళ్ళదూరంలోకి చేరుకొని, నగరం తూర్పు భాగంలోని ఆయుధ కర్మాగారాలున్న ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నవని తెలియవస్తున్నది.

ఈ ప్రాంతాన్ని నష్టపడ్డట్లు టిన్‌సిన్‌లోని ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయం అంగీకరిస్తూ, ఉపసంహారణకు పూర్వం తమ బలాలు కమ్యూనిస్టులకు అధికనష్టం కలిగించి, రక్షణస్థానాలను ధ్వంసం చేసినవని అన్నది.

రాజీ విషయమై సంభాషించడంకోసం, ఒక తెల్ల జెండాతో కమ్యూనిస్టు ఆక్రమిత ప్రాంతంలో ప్రవేశించిన నలుగురు టిన్‌సిన్ మునిసిపల్ కౌన్సిలర్లు ఏమైనదీ తెలియలేదు. యుద్ధవిరమణ సంధిని గురించి, సావధానంగా చర్చించగలగడంకోసం ముందు, ఎనిమిది లేక పదిరోజులపాటు యుద్ధం నిలిపివేయవలసినదిగా కమ్యూనిస్టులను కోరడానికే వీరు వెళ్ళారు.

టిన్‌సిన్‌లోని ఎత్తయినభవనంనుంచి చూస్తే, ఆయుధాగారాలున్న తూర్పు భాగంలోకంటె ఇంకా దగ్గరగానే పోరాటం జరుగుతున్నట్లు కనిపిస్తుంది.

అవసరపు ప్రభుత్వసేనలు యుద్ధరంగాలకు చేరువగావున్న ప్రజల ఇళ్ళను ఆక్రమించుకొనడంతో అక్కడి నుంచి వేలకువేలుగా, స్త్రీలు, పురుషులు, పిల్లలు నగర మధ్యభాగంలోనికి తండోపతండాలుగా వచ్చిపడుతున్నారు.

కమ్యూనిస్టు శతఘ్నిదళాల ముట్టడి తీవ్రత తగ్గి ఎండ బాగా కాయడంతో పెక్కుమంది ప్రజలు తమ ఇళ్ళనుంచి విన్నటికంటె ఎక్కువగా బయటకు వచ్చారు. వీధులు చాలమట్టుకు నిర్మానుష్యంగా వున్నాయి. అనేకులునీటికోసం, ఆహారంకోసం తడుముకోవలసివచ్చింది. అన్ని ఇళ్లు ఇనుప తలుపులతో బంధించివేయబడినవి. ఒక నిర్ణీత సంకేతాన్ని తెలిపిన పిమ్మటనేగాని, తలుపులను తెరువరాదనే నియమం ఒకటి అమలుజరిగింది.

నగర మధ్యభాగంలోకి వచ్చిన శరణార్థులు తమ ఇళ్ళ ముందు పడిన ఫిరంగిగుళ్ల ప్రేలుడు లేదనీ, ప్రజావాసాలపై దాడు చేసిన వాటిలో మందుగుండు లేదనీ, సైనిక స్థానాలపై ప్రయోగించబడినవే ప్రేలుతున్నవనీ అన్నారు.

టిన్‌సిన్‌కు దక్షిణంగా ఘుత్‌దగర చక్రబంధంలో చిక్కుకున్న ప్రభుత్వ సైనికదళం ఏవిధంగానైనా బయటపడాలని ప్రబల ప్రయత్నంచేస్తున్నది.

గత 24 గంటలలోను కమ్యూనిస్టులు ఈ దళంపై 5,000 ఫిరంగిగుళ్ళకు పైగా దాడు చేశారనీ, ప్రభుత్వ సైనికులు ప్రతిఘటన సాగిస్తున్న ప్రాంతం అవరణ క్షణక్షణానికి కుదించుకపోవడమేగాక, ఆ సైనికులు అత్యధికంగా నష్టపడుతున్నారనీ తెలుస్తున్నది.

బర్మాలో భారతీయ భూస్వాములకు పరిహారం

ఫిబ్రవరి 2 వ తేదీని సంప్రతింపులు ప్రారంభం

రంగూన్, జనవరి 9—

గత అక్టోబర్ మాసంలో బర్మా ప్రభుత్వం ఆమోదించిన, భూములను జాతీయంచేసే చట్టాన్ని అనుసరించి భారతీయ భూస్వాములకు ఇచ్చే పరిహారాన్నిగురించి ఇండియా బర్మా ప్రతినిధుల మధ్య ఫిబ్రవరి 2 వ తేదీని జరిగే సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి నాయకత్వాన బర్మావెళ్లే ఇండియా ప్రతినిధివర్గం బర్మా వ్యవసాయశాఖ మంత్రి థాకిన్ టిన్ నాయకత్వాన బర్మా ప్రతినిధివర్గాన్ని కలుసుకొని సంప్రతింపులు జరుపుతారు.

గత నవంబర్ మాసంలో న్యూఢిల్లీలో ప్రాథమిక సంభాషణలు కొనసాగించిన విద్యాశాఖ మంత్రి ఉ విన్ బర్మా ప్రతినిధివర్గానికి సలహాదారుగా వుంటారు.

ఇండియా ప్రతినిధివర్గం రాకకు తన సంతోషాన్ని ప్రకటిస్తూ దాపరికాలు లేకుండా, సంప్రతింపులు కొనసాగిననాడు ఉభయులకూ అంగీకారయోగ్యంగా వుండేటట్లు ఒక ఒడంబడిక కుదరడం సాధ్యమేననే ఆశాభావాన్ని బర్మా ప్రభుత్వోద్యోగి నేడు వెల్లడించారు.

ఇండియా ప్రతినిధివర్గం బర్మాలోవున్న పదిహేను రోజులూ బర్మా అధ్యక్షుని సాహాయ్య శాఖ అతిథులుగా వుంటారని తెలుస్తున్నది.

ఈ లోగా బర్మాకు రానున్న కాంగ్రెసు అధ్యక్షునికి ఇతర భారతీయ నాయకులకు స్వాగతమివ్వడానికి బర్మాలోని భారతీయులందరు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంలో ఒక బహిరంగసభ, సుందర దృశ్యాలను చూడడానికి వెళ్ళడం, బర్మాలో ప్రముఖ భారతీయ వర్తకులతో సంభాషణలు జరపడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నవి.

బర్మాలో చెట్టియార్లకు 350 వేల ఎకరాల భూమి వున్నది. వారు వాణిజ్యముంతలిద్వారా తమ వాదాన్ని ఇండియా ప్రతినిధివర్గం వారికి వినిపించగలరని తెలుస్తున్నది.

ఇన్‌సీన్ దగ్గర సంఘర్షణ

రంగూన్, జనవరి 8—

బర్మీస్ ప్రభుత్వ సేనలకు, కమ్యూనిస్టు విప్లవకారులకు రంగూన్‌కు చేరువగా ఇన్‌సీన్ దగ్గర అయిదుగంటలపాటు పోరాటం జరిగిన సందర్భంలో 40 మంది విప్లవకారులు మరణించారని, ఇద్దరు ప్రభుత్వ సైనికులు మృతినొందారని అధికారికంగా ప్రకటించబడింది.

ట్రాన్స్‌జోర్డాన్‌లో బ్రిటిష్ సేనలు

మూడు వారాలకు మునుపే చేరిక

కైరో, జనవరి 8—

బ్రిటిష్ పదాతి దళాలు, టాంకులు, విమానాలు, ట్రాన్స్‌జోర్డాన్‌లోని అకాబా రేవుకు మూడు వారాలక్రితమే చేరినవని నేడు ఇక్కడ వెల్లడించబడింది.

ఒక బ్రిటిష్ క్రూయిజర్ సైన్యంతో రెండు డిస్ట్రాయర్ నౌకలపైన పదాతిదళాలు వచ్చినవని అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరితో అరబ్ వర్గాలవారు అన్నారు.

అకాబా రేవును ట్రాన్స్‌జోర్డాన్‌తో సంబంధం లేకుండా చేయడానికి యూదు సేనలు యత్నించకుండా వారించడంకోసమే బ్రిటిష్‌బలాలు అక్కడ దిగినవని, ఇజ్రాయల్ సైన్యాలు ఈజిప్టు

మిగతా 1 వ కాలంలో)

పాలస్తీనా: ఇజ్రాయల్, బ్రిటన్‌ల పరస్పర నిందారోపణలు

భద్రతాసంఘానికి ఫిర్యాదు చెయ్యడం విషయమై యూదు ప్రధాని, విదేశాంగ మంత్రుల యోచన

టెలవీవ్, జనవరి 9—

యూదు విమానాలు అయిదు రాయల్ విమానాలను కూల్చివేసిన సందర్భాన హైఫాలోని బ్రిటిష్ కాన్సల్ జనరల్ మిస్టర్ సైరిల్ మారియోట్, యూదు విదేశాంగ కార్యాలయ ప్రతినిధికి అందజేసిన ఆక్షేపణపై చిరునామా సక్రమంగా లేదని, ఇజ్రాయల్ అధికారులు త్రిప్పి పంపివేయడమే గాక, బ్రిటిష్ ప్రభుత్వం ట్రాన్స్‌జోర్డాన్ రేవు అకాబాకు సైన్యాలను పంపించినందుకు మిత్రరాజ్య సమితి ప్రతినిధికి తీవ్రమైన ఆక్షేపణ నందజేశారు.

హైఫాలోని బ్రిటిష్ కాన్సల్ జనరల్ అందజేసిన ఆక్షేపణపై, పాలస్తీనాలోని యూదు అధికారులకు అని పేర్కొనడం తమకు సమ్మతం కాదని, ఇజ్రాయల్‌ప్రభుత్వంపేరతోనే ఆ ఆక్షేపణను తాము గుర్తించబోమనీ యూదు అధికారులు అన్నారు.

తక్షణమే తమ పౌరులను అకాబాకు పంపి, బ్రిటిష్ సైన్యాలు ఇజ్రాయల్ భూభాగాన్ని దాటకుండా చూడమని కోరారు. బ్రిటిష్‌వారు అకాబాకు సేనలను పంపడాన్ని తాము శత్రుచర్యగా పరిగణిస్తామన్నారు.

బ్రిటన్ చర్యపై ఇజ్రాయల్‌ప్రభుత్వం భద్రతా సంఘానికి ఫిర్యాదుచెయ్య నుద్దేశిస్తున్నదని. పాలస్తీనాలో శాంతి స్థాపనకు యూదు అరబ్ వివాద పరిష్కారానికి మిత్రరాజ్యసమితి చేసే ప్రయత్నాలను భగ్నంచెయ్యాలనే దురుద్దేశంతోనే బ్రిటన్ ప్రవర్తిస్తున్నట్లు భావించవలసివున్నదని పాలస్తీనా పోస్ట్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

అయిదు రాయల్ విమానాల కూల్పును గురించి ఇజ్రాయల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ విదేశాంగమంత్రి మోషె షెర్టాక్‌లు పరిశీలిస్తున్నారనీ, తమ అభిప్రాయాన్ని త్వరలోనే యునైటెడ్ స్టేట్స్ విదేశాంగశాఖకు తెలియజేయవచ్చుననీ ఇతడు అన్నాడు.

రాయల్‌విమానాలు స్పష్టంగా ఇజ్రాయల్ భూభాగంలో ప్రవేశించినట్లు కూలిపోయిన విమానాలలో ఖైదీగా పట్టుకొనబడిన వైమానికుడే చెప్పగలడని, మిత్రరాజ్యసమితి పరిశీలక కార్యభారం నిర్వహించవలసినదిగా బ్రిటన్‌ను ఆదేశించనందున ఏ ఉద్దేశంతో చైనా పర్యాలోకన చర్యలు జరపవలసిన అగత్యంలేదనీ భద్రతా సంఘానికి ఇజ్రాయల్ తెలియజేయవచ్చుననికూడా ఈ విలేఖరి అన్నాడు.

డాక్టర్ బంకికి బ్రిటన్ లేఖ

అయిదు రాయల్ విమానాలను యూదీయులు కూల్చివేసిన సంఘటనను తాము అతితీవ్రసంఘటనగా భావిస్తున్నామనీ, టెలవీవ్‌లోని యూదు అధికారులకు ఆక్షేపణ నందజేసి, పరిహారం కోరడానికి, తగుచర్యలు గైకొనడానికి అధికారాన్ని అట్టే పెట్టుకొంటున్నామనీ బ్రిటిష్ ప్రభుత్వం పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకికి ఒక లేఖ తెలియజేసింది.

బ్రిటిష్ అధికారులు తనకు వ్రాసినలేఖ "అంతరంగిక"మైనట్లు పేర్కొనబడి వున్నందున తాను వ్యాఖ్యానించడానికి అవకాశంలేదని రోడ్స్ దీవికి వెడుతూ డాక్టర్ బంకి అన్నాడు.

పరిశీలకులకు ఆదేశం

రాయల్ విమానాల కూల్పువిషయమై ఈజిప్టు, పాలస్తీనా సరిహద్దులో పూర్తి దర్యాప్తు చెయ్యవలసినదిగా తాను మిత్రరాజ్యసమితి పరిశీలకులకు ఉత్తరువు చేశానని డాక్టర్ బంకి నేడు అన్నాడు.

ఈజిప్టు యూదు ప్రతినిధుల మధ్య సంభాషణలు ప్రారంభింపజేయడం కోసమే తాను రోడ్స్ దీవికి వెడుతున్నాననీ, ఉభయపక్షాలను ఒక చోట చేర్చడమే క్లిష్టసమస్య అనీ, ఏమైనా ఈ సమావేశం పూర్తి పరిష్కారానికి తోడ్పడగలదనే తాను భావిస్తున్నాననీ కూడా డాక్టర్ బంకి అన్నాడు.

యూదీయులు, బ్రిటిష్‌వారు ఈ విధంగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకొనడం—ఒకరిపై ఒకరు కక్ష సాధించుకొనడానికి సాగిస్తున్న బెదరింపుల యుద్ధంలో కనిపిస్తున్నదని పరిశీలకులు అన్నారు.

రాయల్ విమానాల కూల్పును గురించిన వార్త వ్యాపించడంతో పాలస్తీనా అంతట ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

టెలవీవ్‌లోని పెక్కు రాజకీయపక్షాలు బ్రిటన్ పట్ల విరుద్ధవైఖరిని పూనాయి.

హైఫానుంచి బ్రిటిష్ నిర్గమనం

హైఫా, జనవరి 9—

ఇజ్రాయల్ రాజ్యంనుంచి బ్రిటిషపౌరులు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారనీ, కన్సాలిడేటెడ్ ఆయిల్ రిఫైనరీస్ కంపెనీ ఉద్యోగులు పదిమంది అప్పుడే సైప్రెస్‌కు వెళ్ళిపోయారనీ వార్తలు వ్యాపించడంతో పాలస్తీనాలో కలవరం ఉదయించింది ఇజ్రాయల్‌భూభాగంనుంచి వెళ్లిపోవడానికి సిద్ధంగా వున్నారని హైఫాలోని బ్రిటిష్ కాన్సల్ జనరల్ బ్రిటిష్ పౌరులందరికీ ఉత్తరువు చేశాడంటున్నారు. హైఫాలో మొత్తం 60 మంది బ్రిటిష్ వారు కలరట.

వైమానికుల విడుదలకు ఇజ్రాయిల్ యోచన

తమ విమానాలు కూల్చివేసిన సందర్భంలో ఖైదీలుగాపట్టుబడిన రాయల్ వైమానికులు ఫెమోరి మెక్లాక్లోజ్ అనువారినిద్దరిని కొన్నిషరతులపై విడుదల చేయడానికి ఇజ్రాయల్ అధికారులు యోచిస్తున్నారని తెలుస్తున్నది.

ఈజిప్టు సరిహద్దులో యుద్ధసంచలనం

ఇజ్రాయల్ సైన్యంపై మిత్రరాజ్యసమితికి కొత్త ఫిర్యాదు

లండన్, జనవరి 10—

ఈజిప్టు పాలస్తీనా సరిహద్దులు-రాఫాదగ్గర, ఎల్. అరిష్‌దగ్గర ఇజ్రాయల్ సైన్యాలు స్థావరాలను ఏర్పాటు చేసుకొన్నవనీ, యుద్ధకార్యకలాపాలలోనే అవి మగ్నమై వున్నవనీ, ఈజిప్టు కొత్తగా ఫిర్యాదుచేసినట్లు హైఫాలోని మిత్రరాజ్య సమితి ప్రతినిధి ప్రకటించాడు.

తమ పరిశీలకులు అక్కడకు పంపబడ్డారనికూడా అతడు అన్నాడు.

ఉత్తర పాలస్తీనాలో ఇరాక్ సేనల విజయం

ఉత్తర పాలస్తీనాలోని క్వాలోల్యాకు చేరువను హికోవిచ్ కొండలదగ్గర ఇరాక్ సేనలు యూదు బలాలను ఓడించి విజయం సాధించినవని ఇరాక్ రక్షణ శాఖామంత్రివర్గం నేడు ప్రకటించింది.

ఇజ్రాయల్, బ్రిటన్‌ల మధ్య విషమస్థితి

బెరెన్సిషోన్‌తో ట్రిగ్వేలీ సమావేశం

న్యూయార్క్, జనవరి 10—

రాయల్ విమానాల కూల్పు కారణంగా ఇజ్రాయల్, బ్రిటన్‌లమధ్య ఏర్పడ్డ వైషమ్య పూరిత పరిస్థితులనుగురించి చర్చించడంకోసం తాను భద్రతాసంఘంలోని బ్రిటిష ఉపప్రతినిధి మిస్టర్ బెరెన్సిషోన్‌ను కలుసుకొంటున్నానని మిత్రరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ నేడు అన్నాడు.

బ్రిటిష్ విమానాల కూల్పు

త్రైరాజ్య యుద్ధవిరమణ సాధకసంఘం చర్చ

జెరూసలెం, జనవరి 10

పాలస్తీనా ఈజిప్టు సరిహద్దులో రాయల విమానాల కూల్పు ఫలితంగా ఏర్పడ్డ పరిస్థితిని గురించి భద్రతాసంఘం నియమించిన త్రైరాజ్య యుద్ధ విరమణ సాధకసంఘం నేడు చర్చించింది.

ఫ్రెంచి కాన్సల్ జనరల్ అస్వస్థతగా వున్నందున మిగిలిన ఇరుపురు ప్రతినిధులు ఆయన ఇంటకువెళ్ళి చర్చించారట.

టర్కీనుంచి యూదు శరణార్థి ప్రయాణాల నిలిపివేత

ఇస్తాంబుల్, జనవరి 8—

తమ దేశంనుంచి యూదులు ఇజ్రాయల్‌కు వెళ్ళరాదని టర్కిష్ ప్రభుత్వం నిషేధించినట్లు విన్న రాత్రి ఇక్కడ ప్రకటించబడింది.

అరబ్ ప్రతినిధులు నవంబర్ మొదటి తేదీన ఆక్షేపణ తెలిపినమీదటనే టర్కీ ప్రభుత్వం ఈ చర్య తీసుకొని, టర్కిష్ యూదులకు ప్రయాణానుమతి పత్రాలను ఇవ్వ నిరాకరించింది.

పరస్పర శంకావైషమ్యాల "యుద్ధవిరమణ" జరగాలని రాజగోపాలాచారిగారి ఉద్బోధ

బొంబాయి, జనవరి 9—

"ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు యుద్ధ విరమణకు ఉత్తరువు లిచ్చిన వంటే, కాశ్మీర్ రంగంలో శతఘ్నుల ఘోష నిలిచిపోవాలని మాత్రమే కాదు; ఉభయదేశాల ప్రజలలోను గల వైరభావం, విద్వేషాలు నశించిపోవాలని కూడా వాటి తాత్పర్యం" అని ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు బొంబాయి రాష్ట్రం ముస్లిముల తరపున సమర్పించబడిన స్వాగత పత్రానికి సమాధాన మిస్తూ ఉద్ఘాటించారు.

బొంబాయి రాష్ట్రం జమయత్-ఉల్-ఉలేమా హింద్ వారి ఆధ్వర్యాన కెయిజర్‌బాగ్ హాల్‌లో నేటి వుదయం ఈ స్వాగతపత్రం సమర్పించబడింది.

రాజాజీ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు:

"రజత పేటికలను, ఉపాయనాలను స్వీకరించాలని నేను దేశ సంచారం చెయ్యడంలేదు. ప్రజాభిప్రాయం గ్రహించడమే నా అభికాంక్ష. ఆధునిక వైద్యులు రోగినే అడిగి తెలిసికొని రోగనిదానం నిర్ణయిస్తారు. పూర్వకాలపు యునానీ వైద్యులు, ఆయుర్వేద వైద్యులు అయితే, రోగిముఖంచూచి వ్యాధి నిర్ణయించేవారు. నాది మాత్రం పూర్వ వైద్యులపద్ధతి.

"మన భావాలన్నీ మనముఖంలోనే ప్రతిఫలిస్తాయి. ముఖాన్నిచూస్తే మనస్సులో ఏమివున్నదో చెప్పివెయ్యవచ్చు. అందువల్ల సచ్చింతనం చేసినంతకాలం మనముఖాలు సుందరంగా వుంటవి. అందంగా వుండాలంటే, స్నోలు, పౌడర్లువాడి ప్రయోజనంలేదు. మీ హృదయాలు ప్రేమభరితము లైనప్పుడే మీలో సౌందర్యం కానవస్తుంది. అలాగే ఇండియా సౌందర్యసీమ కావాలంటే మనందరం పరస్పరం ప్రేమించుకోవాలి.

"నాచుట్టూ ఇంతమంది సత్పురుషులు చేరినప్పుడు నేనెంత సంతోషిస్తున్నానో ఏమి చెప్పగలను? ఇండియాలో నేనెక్కడకు వెళ్ళినా ప్రశాంతి కానరావడం హర్షదాయకమైన విషయం.

"మాకు న్యాయంకలుగజెయ్యమనీ, మాపట్ల సహనం ప్రదర్శించమనీ కోరవద్దని ముస్లిం సోదరులకు విజ్ఞప్తి. ఇండియా మీ దేశమే. మీ స్వంత ఆస్తిగా దీనిని మీకు చూచుకొండి. "హిందూస్థాన్ హమారా" అని కవీంద్రుడు కీర్తించాడంటే, ఈ దేశం ఒక్క ముస్లిములకు మాత్రమే చెందుతుందని ఆయన తాత్పర్యమా? కాదు. అది మనందరికీ మాతృదేశమే. పిల్లలు తలిదండ్రుల ప్రేమను కోరుతారా? లేక తమపట్ల సహనం చూపవలసిందని కోరుతురా?

"ఇతరచోట్ల అధికారరీత్యనేమి, లాంఛనంగానేమి ఎవరైనా నాకు సన్మానపత్రాలు సమర్పిస్తే ఆదొక భారంగా తోస్తుంది నాకు. కాని, ముస్లింలవంటి మైనారిటీ వర్గాలతో కాలక్షేపం చెయ్యడం నాకు ఆనందం. ప్రియులు ప్రియునితో సమావేశమై అతనిని కౌగిట చేర్చుకొనేటప్పుడు పొందే ఆనందం నేను అనుభవిస్తాను. పిల్లలుగల యింట్లో పిల్లలనే మనం దగ్గరకుతీసి ముద్దాడుతాము. కుటుంబ వ్యవహారాలలో పిల్లల పలుకే శాసనం. ఇండియాలో చూస్తే మైనారిటీ వర్గానికి చెందిన మీరు పిల్లలనే చెప్పవలసి వుంటుంది. అలాగే పాకిస్థాన్‌లో హిందువులు పిన్నలుగా పరిగణించబడగలరని ఆశిస్తున్నాను. దేశంలో ఇక శాంతి స్థాపన జరిగినట్లేనని మీకు నేను హామీనిస్తున్నాను.

మహాత్ముని చలవ

"గాంధిమహాత్మునికి నేను విశ్వాసపాత్రుడనైన అనుచరుడనని స్వాగతపత్రంలో మీరు పేర్కొన్నారు. నేనొక్కడ్నేకాదు, ప్రస్తుతం ప్రభుత్వ రథాన్ని నడిపిస్తున్న చోదకులందరు కూడా మహాత్ముని అనుచరులే. గాంధీజీపట్ల తమకుగల భక్తివిశ్వాసాలే, మన ప్రభుత్వానికి ఇట్టి పేరు ప్రతిష్ఠలను ఆర్జించి పెట్టినవని వారినమ్మిక. ఆ ఆదర్శాలను మాత్రం వారెన్నటికీ విడనాడజాలరు.

"మీ రందరు విశ్వాసం పూరించుకొనండి మనకు సముజ్జ్వల భవిష్యత్తు వున్నది."

జమయత్ స్వాగతం

బొంబాయి రాష్ట్రీయ జమయత్—ఉల్—ఉలేమా అధ్యక్షుడు మౌలానా అబ్దుర్ అజీజ్ బేహారి స్వాగతపత్రం చదివారు. నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతున్నందుకు గవర్నర్-జనరల్‌ను, ఇండియా ప్రభుత్వాన్ని అభినందిస్తూ కుల, మత తత్వాలు ఇకముందు దేశంలో నిశ్శేషంచెయ్యబడగలవనీ, మాతృభూమి గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజెయ్యడానికే తామెల్లప్పుడూ కృషిచెయ్యగలమనీ ఈ పత్రంలో పేర్కొన్నారు.

రమ్యాలంకారాలచె శోభాయమానంగా వున్న మందిరంలో రెండువేలమందికిపైగా గల ముస్లిం ప్రముఖుల సమక్షంలో సమర్పించబడిన స్వాగతపత్రానికి సమాధాన మిచ్చే నిమిత్తం గవర్నర్-జనరల్ లేచి నిలబడగానే ఆయనపై గులాబీ పూలు వర్షించాయి.

దారిపొడుగునా ముస్లిం స్త్రీలు, పురుషులు, పిల్లలు నిలబడి రాజాజీకి జేకొట్టారు.

హోం గార్డులకు ఉద్బోధ

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు బొంబాయి హోం గార్డుల సైనిక విన్యాసాన్ని పరిశీలించారు.

బొంబాయి గవర్నర్ సర్ మహారాజ్ సింగ్‌తో కలిసి, ఆయన సైనిక విన్యాసపరిశీలన నిమిత్తం వచ్చేటప్పుడు, ఉత్సాహపూరితులైన ప్రజలు దారికి ఇరుప్రక్కల నిలబడి, మొటమొదటి ఇండియన్ గవర్నర్-జనరల్‌ను చూచారు.

శ్రీ మొరార్జీదేశాయ్ గవర్నర్ - జనరల్‌కు స్వాగతంపలికి బొంబాయి పోలీసు కమిషనర్‌ను, బొంబాయి హోంగార్డుల కమాండెంట్ కాప్టెన్ మనేక్‌జీని ఆయనకు పరిచయంచేశారు. కాప్టెన్ మనేక్‌జీ గవర్నర్-జనరల్‌ను వందనసమర్పణ పీఠంవద్దకు కొనివెళ్ళారు. హోంగార్డులు అప్పుడు ఆయనకు సైనికవందనంచేశారు.

అనంతరం రాజాజీ వారిని ఉద్బోధిస్తూ ఇలా అన్నారు:

ఇప్పుడు నేనేమీ దీర్ఘోపన్యాసం చెయ్యను ముందున్న గడ్డు రోజులను మీరు సులభంగా దాటి గట్టెక్కగలరని నా శుభాకాంక్షలను మాత్రమే నే విప్పుడు తెలియజేస్తున్నాను.

మనది చాలా పెద్దదేశం. ప్రపంచంలో అది అగ్రస్థానం పొందేటట్లు మనం పాటుపడాలి. లేని పక్షంలో మనం కోరే మనత మనకు దక్కదు."

ఈ కార్యక్రమం అంతా సక్రమంగానే జరిగింది. కాని, గవర్నర్ - జనరల్ సైనిక విన్యాసాన్ని పరిశీలించేటప్పుడు పత్రికా ప్రతినిధులను ఫోటోలు తీసికోనివ్వనందున కొంత రసాభాస అయింది. పర్యవసానంగా, ఫోటోగ్రాఫర్లు అసలు ఏ ఫోటోలు కూడా తీసికోలేదు.

ప్రభుత్వానికి అందరిపట్ల ఆదరమే

పారిశ్రామికులకు రాజాజీ హామీ

మహారాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మండలి వారు పూనాలో విన్న ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారికి సన్మానపత్రం సమర్పించారు. రాజాజీ బదులు చెబుతూ, వస్తూత్పాదనకు, పరపతి సంపదకాంకు కృషి చెయ్యవలసిందనీ, నూతన సాధనోపాయాలను కనుగొనవలసిందనీ పారిశ్రామికులకు విజ్ఞప్తి చేశారు ఆయన తన ప్రసంగ క్రమంలో ఇలా అన్నాడు:

"ఈ సందర్భంలో మీరు కొంత కృషి సల్పారని మీరు సమర్పించిన స్వాగత పత్రంవల్ల గ్రహించాను. ఈ కృషిలో మీకు విజయం సిద్ధించగలదని ఆశిస్తున్నాను.

ఈ ప్రాంతంలో "కిర్లోస్కర్" వంశం పారిశ్రామికాభివృద్ధికి చాలా కృషి చేసింది. కిర్లోస్కర్లవలె, ఉత్పాదన కార్యక్రమంలో నిమగ్నం కావడమే నేడు దేశభక్తి యనిపించుకొంటుందని నేను పదేపదే చెప్పకమానను. పరిస్థితులు అనుకూలించినంతవరకు మీ కోర్కెలను ప్రభుత్వం నెరవేరుస్తుంది. మనం నేడు ఎన్నో కష్టనష్టాలను యెదుర్కోవలసి వస్తున్నది. కాని, దైవ కృపవల్ల మనం నెట్టుకువస్తున్నాము.

"ఏ రంగంలోనైనా వెనుకబడిన ప్రాంతాలన్నింటికీ ప్రభుత్వ సహాయం అవసరమే. వివిధ ప్రాంతాలకు సహాయం చెయ్యడంలో ప్రభుత్వం రేషనింగ్ పద్ధతిని అనుసరించదు.

"మన కార్మికుల మన సత్యాన్ని గ్రహించడం కూడా అవసరం. కార్మికుల మన సత్యాన్ని పరిశీలించి ప్రభుత్వం తదనుగుణంగా మెలగుతుంది. అందుకు ప్రభుత్వాన్ని మీరు నిరుత్సాహపరచకూడదు. కార్మికులు నేడు దరిద్రజీవనం గడుపుతున్నారు అందువల్ల ప్రభుత్వం కార్మికులపట్ల ఎక్కువ ఔదార్యం చూపిస్తే మీరు అన్యధా తలచకూడదు. ఒక్కొక్కరిపట్ల దయ చూపాలి. ఒక్కొక్కరిపట్ల కాఠిన్యం ప్రదర్శించాలి. అయితే, ఒకటి మాత్రం నేను చెప్పగలను. అధికోత్పత్తి ఆవశ్యకతను మన ప్రభుత్వ మంత్రులుతప్ప మరెవ్వరూ గుర్తించడంలేదు.

"పరిస్థితులను అవగాహన చేసికొనేటప్పుడు మనం పరేంగిత జ్ఞానంతో వ్యవహరిద్దాం. మనం చాలా పురోభివృద్ధిని సాధిస్తున్నాము. గత సంవత్సరంకంటె ఈయేడు మెరుగ్గావున్నది. ఈయేటికంటె వచ్చేసంవత్సరం ఇంకా బాగుండేటట్లు మనం కృషి చెయ్యాలి.

సర్ జఫ్రుల్లాతో శ్రీ అయ్యంగార్ సమావేశం

కరాచీలో ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధివర్గాల సభ

కరాచీ, జనవరి 9—

కరాచీలో సమావేశంకానున్న ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలోపాల్గొనడానికివచ్చిన ఇండియా ప్రతినిధివర్గనాయకుడు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ నేటి సాయంకాలం పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్‌ను కలుసుకున్నారు.

అంతకుముందు శ్రీ అయ్యంగార్, ఇతర ఇండియా ప్రతినిధులు కరాచీలోని ఇండియా హైకమీషనర్‌ను కలుసుకున్నారు.

రెండు విమానాలమీద ఇండియా ప్రతినిధివర్గం వారు నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. పాకిస్థాన్‌లో ఇండియా హైకమీషనర్ శ్రీ ప్రకాశ్ వీరికి స్వాగతం చెప్పారు. పాకిస్థాన్ గవర్నర్ జనరల్ తరపున ఆయన కార్యదర్శి, అంగరక్షకుడు కర్నల్ నావెల్, కెప్టెన్ హుస్సేన్, మిస్టర్ లాల్‌షా బొఖారీ, మిస్టర్ ఎమ్. ఎమ్. బర్కీ, మిస్టర్ జరవర్ అలీ (పాకిస్థాన్ విదేశాంగ శాఖ తరపున) ఇండియా ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ఇండియా ప్రతినిధివర్గంలో కేంద్ర శరణార్థుల శాఖా మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా, ఆహార శాఖా మంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్, తూర్పు పంజాబు మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ సభ్యులుగా వచ్చారు.

ఇండియా ప్రభుత్వం సమాచారశాఖ ప్రధానాధికారి శ్రీ ఎ. ఎస్. అయ్యంగార్‌కూడా వీరితో వచ్చారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, శ్రీ దౌలత్‌రాం, సర్దార్ స్వర్ణసింగ్, పాకిస్థాన్ గవర్నర్ జనరల్ అతిథులుగా వుంటారు శ్రీ మోహన్‌లాల్ సక్సేనా, శ్రీప్రకాశ్ అతిథిగా వుంటాడు.

చర్చనీయాంశాలు

రేపు ఇక్కడ జరగనున్న ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం రెండు భాగాలుగా జరుగుతుంది. ఒకటి శరణార్థుల, వలసదారులకు చెందిన వారికి సంబంధించిన సమస్యలను పరిశీలిస్తుంది. ఈ సందర్భంలోనే శరణార్థుల ఆస్తులను గురించి చర్చలు జరుగుతవి. రెండవది నెలంటిగా ఇండియా-పాకిస్థాన్‌లు జరపవలసివున్న వివిధ సమస్యల పర్యాలోకనకు సంబంధించినది.

పాకిస్థాన్ ఈ కింది విషయాలను గురించి చర్చించడానికి ప్రతిపాదిస్తుంది: ఇండియా పర్వేక్షు సంబంధించిన ఆస్తుల విభజన; పాకిస్థాన్ మ్యూజియంలకు సంబంధించిన వివిధ వస్తుల పరమాయింపు, మసీదు, గోరీదిబ్బలపరిస్థితి. పాకిస్థాన్‌నుంచి దిగుమతి చేస్తున్న టీ-పుగాకు మొదలగు వాటిపై ఇండియా విధించే ఎక్సైజు సుంకాలుమొదలు. పాకిస్థాన్‌కు ఎగుమతి చేసే కొన్ని సరుకులపై ఇండియా విధిస్తున్న ఎగుమతి సుంకాల సమస్య.

ఈ కింది సమస్యలను చర్చించాలని ఇండియా ప్రతిపాదిస్తుంది. ఇండియా - పాకిస్థాన్‌ల మధ్య పరిష్కారం కావలసిన ఆయువు ఆర్థిక సమస్యలు కరాచీనుంచి ఇండియాకు పెట్రోలు రవాణా. (ఏ. పి. ఐ.)

"మనందరం సుఖంగా, సంతోషంగా వుందాం. ఇదే నా ఆశయం."

శ్రీ ఎస్. ఏ. కిర్లోస్కర్ గవర్నర్-జనరల్‌కు స్వాగతపత్రం సమర్పించారు. మహారాష్ట్రలో వెనుకబడివున్న ప్రాంతాల అభివృద్ధి విషయమై ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని ఈ పత్రంలో కోరబడింది.

శ్రీ రాజగోపాలాచారిగారు నేడు "ఢిల్లీ" యుద్ధ నౌకను కూడా సందర్శించారు.

జమియత్ ఉలేమా ప్రతినిధివర్గం

మద్రాసు, జనవరి 9—

ఇండియా అంతటా జమియత్ ఉలేమాహింద్ శాఖలను నెలకొల్పేసందర్భంలో పర్యటనచేస్తున్న రాయబారవర్గంవారు జనవరి 15 వ తేదీనుంచి చెన్నరాష్ట్రంలో పర్యటన ప్రారంభించగలరని, వారిని కలుసుకొనదలచినవారు తనకు తెలియపరచినట్లయితే తగువిధంగా పర్యటన కార్యక్రమం నిర్ణయించబడుతుందని రాష్ట్ర జమియత్ ఉలేమా ప్రధాన కార్యదర్శి మౌలానా అబ్దుల్ రజాక్ దియోబాండి (చెన్నపురి) నేడు ప్రకటించారు

SISTA'S DAY—1.

మద్రాసు వార్తలు

సోమవారంనుంచి మూడవ నెంబర్ రూట్‌లో (పారిస్-మైలాపూర్) నడి రాత్రివరకు స్టేట్ బస్సులు నడపడానికి ఏర్పాట్లు జరిగినవి.

వైకుంఠఏకాదశి సందర్భంలో తిరువళ్ళిక్కేణిలో పార్థసారథి ఆలయం సందర్శించ దలచుకొన్నవారి సౌకర్యార్థం జనవరి 11 వ తేదీని (మంగళవారం) తెల్లవారుజామున నాలుగు గంటలనుంచి 1,2,12,13 రూట్‌లలో బస్సులు నడుపబడుతవని రవాణాశాఖాధికారి ప్రకటించారు.

తేనాంపేటలోని ఖాదీ, పారిశ్రామిక వస్తు ప్రదర్శనను ఆదివారంనాడు మద్రాసు గవర్నర్, ప్రధాని సందర్శించారు.

రెడ్‌హిల్స్‌నుంచి కీల్‌పాక్‌కు నీటిసరఫరా చేయవలసిన సందర్భంలో జరగవలసిన విస్తారానికి ప్రభుత్వం 4,38,828 రూపాయలను గ్రాంటు రూపంలో కార్పొరేషన్‌కు మంజూరు చేసింది.

మెరీనా స్విమ్మింగ్ పూల్ కాన్‌టీన్ అభివృద్ధి పరచడానికిగాను ప్రభుత్వం కార్పొరేషన్‌కు 80,000 రూపాయలను ఋణంగా యిచ్చింది.

డాక్టర్ పట్టాభిగారికి చెన్నపురిలో సన్మానం

వాణిజ్యమండలుల నిర్ణయం

మద్రాస్, జనవరి 10—

త్వరలో చెన్నపురి సందర్శించనున్న రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని సన్మానించాలని నేటిపుదయం ఆంధ్రవాణిజ్యమండలి కార్యాలయంలో సమావేశమైన వివిధ వాణిజ్యమండలుల (చెన్నపురిలోని) అధ్యక్షులు తీర్మానించారు.

అస్సాం గవర్నర్ గిరి

డాక్టర్ సుబ్బరాయన్‌కే దక్కగల సూచనలు

కాలేజీలలో డిటెన్షన్‌లు

మంత్రి శ్రీ కూర్మయ్యగారు

సుప్రసిద్ధ సంపాదకులిద్దరి కాలధర్మం: మద్రాస్‌లో శ్రీ జి. ఎ. నటేశన్, బొంబాయిలో మిస్టర్ బ్రెల్వీ

మద్రాసు, జనవరి 10—

"ఇండియన్ రివ్యూ" పత్రికా సంపాదకులు శ్రీ జి. ఎ. నటేశన్ నేటి మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు చెన్నపురిలో మరణించారు ఈయన వయస్సు 76. చాలాకాలంనుంచి అస్వస్థతగా వున్నారు.

శ్రీ నటేశన్ 1873 లో తంజావూరు జిల్లాలో జన్మించారు, ప్రెసిడెన్సీ కాలేజీలో చదివి 1897 లో పట్టభద్రులయినారు. ప్రథమంలో కాంగ్రెస్‌వాదిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. కాని సహాయ నిరాకరణోద్యమంలో (అమృతసర్ కాంగ్రెస్) కాంగ్రెస్‌నుంచి విడిపోయి 1919 లో లిబరల్ పార్టీలో చేరారు.

25 సంవత్సరాలు చెన్నపురి కార్పొరేషన్ సభ్యులుగా వున్నారు. 20 సంవత్సరాలనుంచి మద్రాసు విశ్వవిద్యాలయం సెండికేట్, సెనేట్ సభ్యులుగా పనిచేశారు. 1924—1931 వరకు మద్రాసు యూనివర్శిటీ తరఫున యూనివర్శిటీ సమావేశాలలో ప్రాతినిధ్యం వహించారు.

ఇండియనుల వలసల స్థాయీసంఘం సభ్యులుగా పనిచేశారు. 1928 లో ఎంపైర్ పార్లమెంటరీ డెలిగేషన్ సభ్యుడుగా కెనడా వెళ్ళారు. 1930 లో మిస్టర్ గ్రేతో కలిసి దక్షిణాఫ్రికా నుంచి వచ్చివేయు భారతీయుల సమస్యా పరిష్కారానికి చక్కని ప్రణాళికను తయారుచేశారు. ఇండియన్ టారిఫ్‌బోర్డు సభ్యులుగా అనేక సమావేశాలలో పాల్గొన్నారు. కేంద్ర శాసనసభ (సెనేట్) సభ్యులుగాకూడా పనిచేశారు.

1900 నుంచి "ఇండియన్ రెవ్యూ" పత్రికను నడుపుతూ మహాత్మాగాంధి, అనీబిసెంట్, శ్రీ శ్రీనివాసశాస్త్రి, తిలక్ మొదలగు ప్రముఖుల ఉపన్యాసాలను గ్రంథాలుగా ప్రచురించారు.

అఖిలభారత పత్రికా సంపాదకుల సమావేశం ...

... అరెస్టు చేయబడి రెండు సంవత్సరాలు శిక్షను అనుభవించారు.

అఖిలభారత పత్రికా సంపాదకుల సభాధ్యక్షులుగా 1943 లోనూ 1944—45 లోనూ ఎన్నుకోబడ్డారు.

సంతాప సందేశాలు

కస్తూరిబా ట్రస్టు మెమోరియల్ కమిటీ సమావేశంలో పాల్గొంటూ, అక్కడనుంచి అఖిలభారత పత్రికా సంపాదకుల సభాధ్యక్షులు శ్రీ దేవదాస్ గాంధీ మిస్టర్ బ్రెల్వీ అకాలమరణానికి సంతాపం తెలియజేస్తూ ఇలా అన్నారు:

"నాసన్నిహితమిత్రుడు కీర్తికాయుడయినాడు. ఇండియన్ జర్నలిజం ఒక ప్రముఖుని కోల్పోయింది. భారతదేశంనుంచి ఒకఢీకొలి అస్తమించాడు ఈ మధ్యను ఆయనవంటి పత్రికా సంపాదకుని మనం చూడలేదు. చాలాకాలంవరకు చూడగల భాగ్యంకూడా లేదు."

"ఆయన చాలాకాలంనుంచి అస్వస్థతగా వున్నారు. మొన్ననే ఢిల్లీలో జరిగిన ఒక కమిటీ సమావేశంలో నేను కలుసుకున్నప్పుడు, ఇంతలోనే మృత్యుదేవత ఆయనను కబళిస్తుందని ఊహించనైనా లేకపోయాను."

"పత్రికా ప్రపంచంలో స్వార్థత్యాగంతో ఎంతో తీవ్రంగా ఆయన కృషి చేశారు. అందువల్లనే ఆయన అకాల మృత్యువాతను పడ్డారు. ఆయన మరణం, నా సోదరుని కోల్పోయినంతటి దుఃఖాన్ని కలిగిస్తున్నది."

"హిందూ" పత్రికా సంపాదకులు శ్రీ కస్తూరి శ్రీనివాసన్ ఒక ప్రకటనచేస్తూ ఇలా అన్నారు:

"ప్రస్తుత పరిస్థితులలో ఇండియన్ జర్నలిజానికి ఎంతో అవసరమైన వ్యక్తిని మనం కోల్పోయాము. సయ్యద్ బ్రెల్వీ ప్రాంతీయ, వర్గీయ అభిమానాలకు అతీతుడు. ...

అంత్యక్రియలు

చిత్రాల్ రాజు మరణం

సయ్యద్ అబ్దుల్లా బ్రెల్వీ కాలధర్మం

"బొంబాయి క్రానికల్" పత్రికా సంపాదకుడు

"కామన్‌వెల్త్‌తో ఇండియాకు కొంత సంబంధం వుండాలి"

శ్రీ ఎన్. వి. గాడ్గిల్ ప్రకటన

బొంబాయి, జనవరి 8—

"ఇండియా సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రిపబ్లిక్ కానున్నది. అది ఇక ఏదేశానికి లోబడి వుండబోదు. కాని, బ్రిటన్‌తో ఇండియాకు 150 సంవత్సరాలుగా సంబంధబాంధవ్యాలు వున్నందున, ఇండియా ఒక విధంగా ఇకముందు కూడా బ్రిటిష్ కామన్‌వెల్త్‌తో ఏదో విధంగా సంబంధం కలిగివుండడమే సముచితం కాగలదు. ఇటి సంబంధం మూలంగా మన విదేశాంగ విధానం సందర్భంలో ఎట్టి నిర్బంధాలు వుండబోవు. ప్రపంచంలో శాంతి, సౌజన్యాల సంస్థాపనకై మనం కామన్‌వెల్త్‌తో ఇట్టి సంబంధ బాంధవ్యం కలిగి వుండడం అత్యవసరం" అని శ్రీ ఎన్. వి. గాడ్గిల్ (ఇండియా ప్రభుత్వం గనులశాఖామంత్రి) ఇక్కడ సిద్ధార్థ కళాశాలలో ప్రసంగిస్తూ స్పష్టపరిచారు.

విద్యార్థులు చిన్నతనంలోనే దేశసంఘటనలను గురించి రాజకీయాలను గురించి శ్రద్ధవహించాలని, వారు రాజకీయరంగంలోకి అవతరించడానికి పూర్వం రాజకీయాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఆయన హెచ్చరించారు.

తరవాత ఆయన ఈ కళాశాలను స్థాపించిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్‌ను అభినందిస్తూ నేడు ఇండియాలో డాక్టర్ అంబేద్కర్‌ను సరిపోలువారు చాలా కొద్దిమంది మాత్రమే వుంటారన్నారు.

"ఇండియా రిపబ్లిక్‌గా కామన్వెల్త్‌లో ఉండవచ్చు"

మిస్టర్ హడ్సన్ సూచన

ఎగుమతులపై నిర్బంధాలు తొలగింపు

శ్రీరామ్ కమిటీవారి సిఫారసులు

అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి ఇండియాకు డాలర్ల సేకరణ

నవభారతంలో పత్రికా స్వాతంత్ర్యం: నూతనరాజ్యాంగం పదిలం చేస్తుందని రాజాజీవిశ్వాసం

బొంబాయి, జనవరి 9—

ఇంగ్లండులో పత్రికలకు విస్తృతమైన హక్కులు వున్నవో ఇండియాలోని పత్రికలకుకూడా అట్టి స్వాతంత్ర్యమే లభించగలదని, స్వతంత్ర భారతరాజ్యాంగ నిర్మాణం చేయలేనేమిని ఇండియాప్రభుత్వ మంత్రులు చేయలేనేమి భారతీయ పత్రికల భవిష్యత్తు పదిలంగా వుండగలదని గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు బొంబాయి పత్రికా రచయితల సంఘంవారు తన గౌరవార్థం చేసిన సమ్మానం సందర్భంలో ఉద్ఘాటించారు.

తాజ్‌మహల్ హోటల్‌లో ఈ సమ్మానం జరిగింది బొంబాయిలోని ప్రముఖ పత్రికా సంపాదకుడు శ్రీ కె. గోపాలస్వామి సమ్మానపత్రాన్ని గవర్నర్-జనరల్‌కు సమర్పించారు.

జర్నలిజం కేవలం వృత్తిమాత్రమే కాదనీ, అది పుకళ్యాణమైన కళయనీ, భారత స్వాతంత్ర్య సమరానికి విశేషంగా దోహదమిచ్చిన జర్నలిస్టులు నూతన స్వాతంత్ర్యాన్ని సుదృఢం చెయ్యడానికి నేడు మరింతగా కృషిచెయ్యాలనీ రాజాజీ ఈ సందర్భంలో వక్కాణించారు.

దేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పత్రికలు ప్రభుత్వంతో సహాయపడుకోవాలనీ ఇట్టి సహకారం పత్రికలనుంచి పుష్కలంగా లభించగలదనే తన విశ్వాసమనీ కూడా ఆయన అన్నారు.

జర్నలిస్టుల వినతి

పత్రికా రచయితలు సమర్పించిన స్వాగత పత్రంలో ఇలా పేర్కొనబడింది.

భారత స్వాతంత్ర్య సమరంలో పత్రికలు విశిష్టమైన పాత్రను నిర్వహించాయి. ఒకవిధంగా భారత స్వాతంత్ర్య సమరమంటే, పత్రికలు కొనసాగించిన స్వాతంత్ర్య సమరమని చెప్పవచ్చు. ఈ సమరంలో పత్రికలు చేసిందల్లా తమ కర్తవ్య నిర్వహణం మాత్రమే.

... ప్రశంసగా పరిగణించబడే కొన్ని పత్రికలు మనకు ఇప్పటికీ ఆదర్శప్రాయమైనవని నా అభిప్రాయం. స్వదేశీవస్తువులు మంచివే. కాని, వాటిని మనం సౌందర్యవిలసితం చేసుకోవాలి."

"జనగణమన" గీతగానంతో సమావేశం సమాప్తమయింది.

రాజాజీకి గవర్నర్ దంపతుల విందు

బొంబాయి, జనవరి 9—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారికి బొంబాయి గవర్నర్ దంపతులు నేడు ప్రభుత్వ భవనంలో విందుచేశారు. గవర్నరు, గవర్నర్-జనరల్ కూడా అతిథులతో ఇష్టాగోష్ఠి సల్పుతూ, కులాసాగా గడిపారు.

బొంబాయి ప్రభుత్వ మంత్రులు, సాయుధ దళాల ప్రతినిధులు, ఇతర పురప్రముఖులు ఈ విందుకు హాజరైనారు.

ధరల స్థిరీకరణ

"ప్రస్తుతపు హెచ్చుధరలు తగ్గనిదే ఢిల్లీ ఆలోచించబోము"

గవర్నర్-జనరల్ వివరణ

రాజాజీ ప్రసంగం

ఇండియా గవర్నర్-జనరల్ ఢిల్లీ ప్రయాణం

నేతాజీ జన్మదినోత్సవం

వేలం నోటీసు

కర్నూలుజిల్లా నంద్యాల గ్రామములో చనిపోయిన సింగంశెట్టి సుందరమ్మ ధర్మంచేసిన తనభూములను 1359, 1360, 1361 ఎకరాలకు సాగుచేయుటకు నంద్యాల అసిస్టెంటు యింజనీరు గారి ఆఫీసులో 21-1-49 న సాయంత్రం 4 గంటలకు కర్నూలు జిల్లా బోర్డువారిచే వేలము వేయబడును. వేలం షరతులు వగైరాలు జిల్లా బోర్డు ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును

(Sd.) R. RAMACHANDRA REDDI
Personal Assistant
Kurnool Dt. Bd. office, Dated .4 12 48

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

ఈ క్రింది టెండర్లను 1949 జనవరి 11 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకుగాను అంతకుముందుగా గాని చేరునట్లు కోరబడినవి వున్నది. కాని, 1949 జనవరి 11 వ తేదీ మంగళవారం పబ్లిక్ హాలిడేగా ప్రకటించబడినందున, ఈ టెండర్లను పంపడానికి గడువు 1949 జనవరి 17 వ తేదీ సోమవారం మధ్యాహ్నం ...

శాఖలు

చేనేత పారిశ్రామికులకు నూలు సరఫరా

ఆర్యా!

లైసెన్సులు యిచ్చిన నూలు వర్తకులను గ్రామాలను జతపరచిన ప్రస్తుత విధానంవల్ల చేనేత వారికి కొన్ని యిబ్బందులు కలుగుతున్నవి

గుంటూరు తాలూకాలోని ఒక్కొక్క గ్రామ చేనేత పారిశ్రామికులను ఆ గ్రామంలో వున్న నూలుడీలర్లకు జతపరచకుండా అక్కడికి 32 మైళ్ళ దూరంలోవున్న సత్తెనపల్లి డీలర్లకు జతపరచినట్లుగా డిశెంబరు 29 వ తేదీ జిల్లా చేనేత కాంగ్రెస్ వారు తెలియజేశారు. మరికొన్ని చోట్ల కూడా ఈ విధంగానే ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది. ఇందువల్ల ప్రతి చేనేత పారిశ్రామికునికి కోటాకు 10 మైళ్ళు అదనంగా పడ్డమే గాక రెండుమూడు రోజులు పని మానుకోవలసి వస్తున్నది. ఈ అనవసర వ్యయప్రయాసలనుంచి చేనేత పారిశ్రామికులను తప్పించవలెనంటే ప్రభుత్వం క్రింది సూచనలను అనుసరించవచ్చు.

చేనేత పారిశ్రామికులకు నూలు కొనుటకు రెండు మూడుమైళ్ళ దూరంకంటె ఎక్కువ పోకుండా డీలర్లను జతపరచవచ్చు.

లేదా డీలర్లు తమకు జతపరచబడ్డ గ్రామాలకు నూలు తెచ్చి అమ్మే ఏర్పాటు చెయ్యాలి.

అసలు ఏ యే గ్రామాలను ఏ యే డీలర్లకు జతపరచినది. చేనేత వారందరికి తెలిసేటట్లుగా ఒక ప్రకటన చెయ్యడంకూడా అవసరం.

జిల్లాకు ఏ నెలలో ఏ నెంబరు నూలు ఎంత వచ్చినదీ. డీలర్లకు ఏ విధంగా విభాగంచేసేదీ ప్రతినెలా ప్రకటించడం ఉపయోగకరం.

"డాక్టర్ కె. బి. కృష్ణ చిత్తశుద్ధిగల ధీశాలి"

ఆచార్య రంగా ప్రకటన

(మన విలేఖరి)

నిడుబ్రోలు, జనవరి 5 —

డాక్టర్ కె బి కృష్ణ (ఎం. ఎ., పి. హెచ్. డి.) గారి మరణానికి విచారం తెలుపుతూ ఆచార్య రంగాగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"డాక్టర్ కె. బి. కృష్ణ అకాలమరణంవల్ల భారతమాత ఒక మహా ప్రతిభావంతుని కోల్పోయింది. రైతురంగంలో వృత్తి, ఇంగ్లండులోను, అమెరికాలోను అర్థశాస్త్రంలో, రాజకీయశాస్త్రంలో విద్యాభ్యాసంచేసి వాటిల్లో ప్రావీణ్యం సంపాదించి గొప్ప పరిశోధకుడుగా పేరుపొందారు.

"ముస్లిముల మత ద్వేషాన్ని గురించి ఆయన రచించిన గ్రంథం ఆయన ప్రతిభకు నిదర్శనం. ఆ పుస్తకం చదివినవారికి జాతీమోద్యమాలను విచ్ఛిన్నం చెయ్యడానికి పూనుకున్న కుల, మత తత్వాలకు సామ్రాజ్యవాదం ఏవిధంగా సహాయపడ్డది సుబోధకం కాగలదు. అమెరికాలో ఉండగా ఆయనకు మార్క్సుసిద్ధాంతంలో విశ్వాసం కుదిరింది. తరువాత ఆయన భౌతిక దృష్టితో మన పురాణాలకు వ్యాఖ్యానం చేశారు.

"ఆయన విదేశాలలో నున్న కాలంలో ధనాభావంచేత చాలా యిబ్బంది పడవలసి వచ్చింది. ఆయన ఇండియాకు తిరిగివచ్చిన తర్వాత కొంతకాలం కిసాన్ ఉద్యమంలో మేమిద్దరం కలిసి పనిచేశాము. కమ్యూనిస్టుపార్టీ పక్షాన పనిచెయ్యడానికే ఆయన నిశ్చయించుకున్న తర్వాత మేము పరస్పరం సహకరించడానికి వీలులేకపోయింది.

"1941 వ సంవత్సరంలో మేము నెల్లూరు జైలులో నున్నప్పుడు జర్మనీ రష్యాపై యుద్ధం ...

ఆంధ్రరాష్ట్రవార్తలు

విజయనగరం

రాజమండ్రి

బారువ

ధర్మవరం

గన్నవరం

రాజోలు

సత్తెనపల్లి

తుని

నెల్లూరు

రాష్ట్రపతికి అఖండ స్వాగతమియ్యడానికి బందరులో సన్నాహాలు

శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి సన్మాననిధి

రజక సంఘీయుల సాధక బాధకాలు: చీరాలలో సమావేశమైన రాష్ట్రీయ మహాసభలో చర్చ

స్వశక్తిపై ఆధారపడవలసిందని, ప్రభుత్వం గారడీ చేయగలదనే దుర్భ్రమ పడవలదని స్థానికశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి హితబోధ

చీరాల, జనవరి 4 —

16 వ ఆంధ్రరాష్ట్ర రజక మహాసభ మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను నిన్న శ్రీ పొటుకూరి ...

మంత్రి శ్రీ చంద్రమౌళిగారిని రహదారీ బంగళా వద్దనుంచి సభాస్థలికి తీసికొనివచ్చారు. సభాస్థలి సుమారు 5,000 ప్రేక్షకులతో నిండిపోయినది. అనేకమంది స్త్రీలుకూడా హాజరైనారు. ...

మంత్రి తన అంత్యోపన్యాసంలో అందరు సంఘీభావంతో దేశసౌభాగ్యానికి పనిచెయ్యవలసిందిగా హెచ్చరించారు. తనకు చేసిన గౌరవానికి కృతజ్ఞతను తెలియజేశారు.

గుంటూరుజిల్లా రజకజన సేవాసంఘ సమావేశం 3 వ తేదీన శ్రీ కోలమూడి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాలోని వివిధ తాలూకాలనుంచి సుమారు 500మంది ప్రతినిధులు వచ్చారు. ప్రతి తాలూకానుంచి ఒక్కొక్క సభ్యుని జిల్లాసంఘ కార్యవర్గానికి ఎన్నుకున్నారు. సంఘాధ్యక్షుని ఎన్నికను వాయిదావేస్తూ దానిని జరుపడానికి శ్రీ బాపట్ల వెంకయ్యగారికి అధికారమిస్తూ తీర్మానంచేశారు. రాత్రి చిటికెల రామమూర్తి భాగవతార్ (రజకులు) హరికథాకాలక్షేపం చేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షుని ఎన్నిక

విషయ నిర్ణయసభ

మహాసభ

స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీ నారాయణస్వామి నాయుడుగారి నియామకం

ప్రజాభిప్రాయానికి విరుద్ధమని శ్రీ కొండా వెంకటప్పయ్యపంతులుగారి ప్రకటన

డాక్టర్ గురుమూర్తిగారి పునరాగమనానికి పోలవరం ప్రజల సంతోషం

గాంధీజీ జాతీయ స్మారకనిధికి యలమంచిలి పంచాయితీబోర్డు విరాళం

తిరుపతి మునిసిపల్ బడ్జెటు పరిశీలనకు కమిటీ నియామకం

ఏజెన్సీ అభివృద్ధిప్రణాళిక

త్వరలో అనుసరించవలసిందిగా ప్రభుత్వానికి ఆంధ్ర గ్రామిక ధర్మరాజ్య సభవారి విజ్ఞప్తి

శ్రీ దరణిప్రగడ శేషగిరిరావుగారి కాలధర్మం

విపణి వీథి

సవరసు రేటు

మద్రాసు, జనవరి 10 —

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	74. 8.0
వాస్లా బంగారం	113 3.0
మూపా బంగారం	112 8.0
వెండి వందతులాలు	179. 0.0
వెండి తులం	1-13.0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర	145. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	118. 0.0

కొబ్బరినూనె

(30 పౌన్లు) గల డబ్బి 1 కి	84. 8.9

పంచదార

(2 ఆందరు) "కాన్‌పూర్"	04. 0.0

ఆముదం

(500 పౌన్లు) బారువ	315. 0.0

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ ఏకాదశి మంగళవారం జనవరి 11-వ తేదీ

ఏకాదశి పగలు 9-50 గంటలవరకు

కృత్తిక నక్షత్రం పగలు 11-5 గంటలవరకు

వర్జ్యం: తెల్లవారి 3-6 నుంచి 4.42 గం॥వరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, జనవరి 12]

విజయవాడ

మద్రాసు

గాంధి జాతీయ స్మారకనిధికి కొవ్వూరు పంచాయతీబోర్డు విరాళం

... పంచాయతీబోర్డు సమావేశంలో గాంధి జాతీయ స్మారకనిధికి రు. 1,116 విరాళ మివ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానం చెయ్యబడింది.

కొవ్వూరు. పశ్చిమ కృష్ణాజిల్లా రైతుకాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఈనెల 12 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు గుడివాడ రహదారీ బంగళాలో జరుగుతుంది.

నిజాం స్టేట్ కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక: భాషాప్రయుక్తంగా సంస్థానం విభజన ముఖ్యాంశం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9—

హైదరాబాద్ సంస్థానాన్ని ఇప్పటివలె మిగిల్చితే, సంస్థానంలో సుస్థిర ప్రభుత్వం ఏ విధంగాను సంభవంకాదు గనుక, సంస్థానాన్ని భాషా ప్రయుక్త ప్రాతిపదికపై విభజించి, పరిసర రాష్ట్రాలలో మిళితం చేయాలని స్టేట్ కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో పొందుపరచబడనున్నట్టు తెలుస్తున్నది.

సంస్థాన రాజ్యాంగ నిర్మాణ సభ ఎన్నికల కోసం మిలిటరీ ప్రభుత్వం ఏర్పాట్లు జరుపుతున్నందున, స్టేట్ కాంగ్రెస్ తన ప్రధాన రాజకీయార్థిక సిద్ధాంతాలను వివరిస్తూ ఎన్నికల ప్రణాళికను సిద్ధపరుస్తున్నది.

సంస్థానం ఇప్పటిలాగే మూడు భాషాప్రాంతాలతోను వున్న పక్షంలో సుస్థిర ప్రభుత్వ నిర్మాణం ఏ విధంగాను సాధ్యంకాదు గనుక సంస్థానాన్ని మూడు ముక్కలుచేసి ఆయా భాగాలను పరిసర రాష్ట్రాలలో చేర్చివేయాలనే భావం నానాటికీ స్టేట్ కాంగ్రెస్ వాదులలో బలపడుతున్నది. కాగా, సంస్థానాన్ని విభజించి లీనంచేయాలనే నిర్ణయాన్ని బలపరచాలని స్టేట్ కాంగ్రెస్ నిశ్చయించింది.

ఇటీవల ప్రకటితమైన థార్ కమిటీ నివేదిక దృష్ట్యా సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించి రాష్ట్రాలలో మేళవించడం వెంటనే జరుగదు గనుక హైదరాబాద్ సంస్థానమే ఈ విషయంలో భారతదేశానికి మార్గదర్శకం కాగలదని ఒక స్టేట్ కాంగ్రెస్ ప్రముఖుడన్నాడు. సమ్మేళన సూత్రంపై సోషలిస్టులు, నిమ్నజాతి సమాఖ్యవారు, తక్కిన రాజకీయ పక్షాలవారు ఎన్నికలలో స్టేట్ కాంగ్రెసును హృదయపూర్వకంగా బలపరచనున్నారు వారు ఈ విషయంలో తమ సమ్మతినికూడా తెలియజేసినట్టు తెలుస్తున్నది.

సమ్మేళనానికి మధ్యకాలంలో క్రింద మార్పులు జరగాలని స్టేట్ కాంగ్రెస్ కోరనున్నది:

హైదరాబాద్ సంస్థానం ఇండియా ప్రభుత్వం నియమించిన గవర్నర్ క్రింద ఒక రాష్ట్రంగా నెలకొల్పబడాలి. ఈ రాష్ట్రాన్ని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటకలనే మూడు భాషా ప్రయుక్త భాగాలుగా విభజించి మూడింటికి కమిషనర్లను నియమించాలి.

విద్యావిషయంలో ఈ మూడు ప్రాంతాలను ఆంధ్ర, పూనా, మైసూరు విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా చేయాలి. హిందీని నిర్బంధంగా నేర్పించాలి. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయంగాచేసి ప్రపంచ విద్యార్థులకందరికీ దానిలో ప్రవేశముండేటట్టు చేయాలి.

జాగీర్లు, పైగాలు, సర్ఫెఖాస్‌లను ప్రభుత్వం తన అధీనం చేసుకోవాలనే ప్రతిపాదనలను కూడా స్టేట్ కాంగ్రెస్ బలపరుస్తున్నది. ఈ ప్రతిపాదనలను ఇండియా ప్రభుత్వం అంగీకరించవచ్చునని స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధి అన్నాడు.

నిజాం ఎన్నికల ఉద్యోగులకు పోలీసు సహాయం

హైదరాబాద్ రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలకు మిలిటరీ ప్రభుత్వం జరుపుతున్న ఏర్పాట్లకు నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టులు అడ్డంకులు కలిగిస్తున్నారని ఒక ఉన్నత ప్రభుత్వోద్యోగి తెలిపాడు.

కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యల కారణంగా ఎన్నికల కార్యక్రమంకోసం నియమించబడ్డ అధికారులు ఈ జిల్లాలలో మారుమూలలకు చేరలేక పోతున్నారని, ఎన్నికల ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించడానికి పోలీసుల, మిలిటరీ సహాయాన్ని కలిగించాలని మిలిటరీ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నాడు.

పోటీ కాంగ్రెస్‌వాదులపై క్రమ శిక్షణ చర్య రద్దు

శ్రీ జనార్ధన్‌రావ్ దేశాయి అసంతృప్తి

హైదరాబాద్, జనవరి 1—

పోటీ కాంగ్రెస్ నాయకులపై స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం లోగడ విధించిన నిషేధాన్ని రద్దుచేసి నప్పటికీ ఉభయ పక్షాలకూ కలిగిన విభేదాలు సమసిపోయే సూచనలు కనిపించడంలేదు.

కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రకారం నడవాలని వాస్తవంగా స్వామీజీ అభిలషించేపక్షంలో ఆయన స్టేట్ కాంగ్రెస్ వారిలోవున్న మార్క్స్ వాదుల ముఠాసంఘాలనుంచి విడిపడాలి కాని, వారిలో తిరిగి తిరగడానికి వీలుగా ఈలాటి నామమాత్రపు ప్రయత్నాలవల్ల ప్రయోజనం వుండదని పోటీకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జనార్దన్ రావ్ దేశాయి నేడు స్టేట్‌కాంగ్రెస్ నిశ్చయంపట్ల అసంతృప్తి ప్రకటించాడు.

నిజాం ఆది హిందూసంఘం తీర్మానాలు

హైదరాబాద్, జనవరి 9—

హైదరాబాద్ స్వతంత్ర ఆది హిందూసంఘం శుక్రవారంనాడు ఇక్కడ సమావేశమై సంస్థానంలోని 36 లక్షల హరిజనులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ తనేనని, వచ్చే ఎన్నికలలో హరిజనులకు ప్రత్యేక నియోజకవర్గాలు వుండరాదని, ఇవి నానాటికి అభివృద్ధి పొందుతున్న జాతీయతకు భంగకరమని తీర్మానించింది. సంస్థానాన్ని భాషా ప్రయుక్తంగా విభజించి పరిసర రాష్ట్రాలలో మిళితంచేయడం సముచితంకాదని, సంస్థానంలో వున్న జమీందారీ, జాగీర్దార్ విధానాన్ని రద్దు చేయాలని తీర్మానించబడ్డది.

భూస్వామ్య సంస్కరణలు

స్వామీజీతో చౌధురీ బాఘేల చర్చలు

హైదరాబాద్, జనవరి 9—

హైదరాబాద్ సంస్థానంలో భూస్వామ్యసంస్కరణకు సంబంధించిన వివరాలను మిలిటరీ ప్రభుత్వం సేకరిస్తున్నదని తెలుస్తున్నది. గవర్నర్ చౌధురీ, ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాఖే స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థతో సోమవారంనాడు చర్చలు జరిపి ఆయన సూచనలను గ్రహిస్తారు.

మిస్టర్ జెట్లీ

శ్రీ ఎ. వి. పాత్రోస్థానే ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియామకం

హైదరాబాద్, జనవరి 9—

ఇండియా ప్రభుత్వం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ మిస్టర్ బి. బి. ఎస్. జెట్లీ శ్రీ ఎ. వి. పాత్రోస్థానే హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమించబడ్డాడు. శ్రీ పాత్రో అస్వస్థత కారణంగా సెలవు తీసుకుంటున్నాడు.

మిస్టర్ జెట్లీ నేడు న్యూఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చాడు. త్వరలో తన పదవిని స్వీకరిస్తాడు.

శాంతిస్థాపనకు చౌధురీ అభ్యర్థన

సంస్థాన మంతటా పోస్టర్ల ద్వారా ప్రచారం

హైదరాబాద్, జనవరి 9—

"మేము మీ మిత్రులం మీకు తోడ్పడడానికే వచ్చాం. సంస్థానంలో శాంతిభద్రతల సంస్థాపనకు, మత సామరస్యానికి మాకు మీరు తోడ్పడి సంస్థానాభివృద్ధికి పునాదివేయండి." అని మిలిటరీ గవర్నర్ సందేశంతోవున్న పెద్దపోస్టర్లు సంస్థానమంతటా అతికించబడ్డవి.

ఈ పోస్టర్లలో మిలిటరీ గవర్నర్ ఫోటో దానిప్రక్కనే పైన పేర్కొన్న సందేశము కలవు.

అరబ్బుల తిరుగు ప్రయాణానికి సౌకర్యాలు

హైదరాబాద్, జనవరి 9—

ఇక్కడవున్న అరబ్బులు నేడు ఫతేమైదానంలో సమావేశమై, తాము అరేబియాకు మరలి వెళ్ళడానికి మిలిటరీ ప్రభుత్వం తగు సౌకర్యాలు కలిగించిందని ప్రకటించారు. అరేబియాకు మరలి వెళ్ళాలనే కుతూహలం కలవారు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చును. వారికి మిలిటరీ ప్రభుత్వము ఉచితంగా ప్రయాణపు ప్యాసులు ఇవ్వాడా చేస్తుంది.

బేగంపేట విమానాశ్రయం

పౌర విమానాశ్రయంగా మార్చడానికి ప్రణాళిక

హైదరాబాద్, జనవరి 9—

బేగంపేట విమానాశ్రయాన్ని పౌర ప్రయాణానికి అనువైన మంచి విమానాశ్రయంగా మార్చివేయడానికి ఒక ప్రణాళికను మంజూరు చేసింది. ఈ విమానాశ్రయం ఇక రెండు సంవత్సరాలలో పౌర విమానాశ్రయం కాగలదు. తర్వాత హకీంపేట విమానాశ్రయం మిలిటరీకిమాత్రమే ఉపయోగించ బడుతుంది.

"మిలాప్‌పై" నిషేధం తొలగింపు

హైదరాబాద్, జనవరి 9—

లాహోర్‌నుంచి ప్రచురితమౌతున్న "మిలాప్" పత్రికపై లోగడ విధించిన నిషేధాన్ని మిలిటరీ ప్రభుత్వం తొలగించింది.

గాంధీస్మారకనిధికి విరాళాలు

గాంధీస్మారకనిధికి నవాబ్ హిమయత్ జంగ్ బహదూర్ 12,000 రూపాయలు విరాళమిచ్చారు.

బరోడా, జనవరి 9—

బరోడా మహారాజా 40 వ జన్మదినోత్సవం నేడు లక్ష్మీవిలాస్ రాజప్రాసాదంలో జరిగిన ప్రత్యేక దర్బార్‌లో జరిగింది. సాయంకాలం మహారాజా ఊరేగింపు జరిగింది.

దక్షిణభారత సేనాని లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్ర సింగ్‌జీ. ఈ ఉత్సవంలో మహారాజా ప్రత్యేకాహ్వానంపై పాల్గొన్నాడు.

భారతభారత సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప సతీసమేతంగా విమానంలో ఇక్కడికివచ్చి జన్మదినోత్సవంలో పాల్గొన్నాడు.

(5 వ కాలం తరువాయి)

కమిషన్ నివేదిక తయారగువరకు ఈ విషయాన్నిగురించి అంతిమనిర్ణయం జరగరాదని తీర్మానిస్తూ, యూనివర్సిటీ విద్యాపటిమకు లోపం రాకుండా, ఆంగ్లభాష స్థానాన్ని ప్రాంతీయ భాష ఆక్రమించే మార్పు క్రమక్రమంగా జరగాలని హెచ్చరిక చేశారు.

మాతృభాష-ప్రాంతీయభాషకాని సందర్భంలో వృత్తి విద్యాలయాలలో ప్రాంతీయభాష మూడవ ఏడాదికి ముందుగాగాకుండాను, అయిదవ ఏడాదికి తరువాతగాకుండాను బోధించాలని కూడా వీరు తీర్మానించారు.

హిందూస్తానీ భాష ప్రాంతీయ భాషకాని సందర్భంలో, ఆ ప్రాంతంలో సెకండరీ పాఠశాలలో హిందూస్తానీ విద్యాబోధన రోమన్ లిపిలోగాని, లేక ప్రాంతీయభాష లిపిలోగాని జరగాలని, ఆ తరువాత, దేవనాగరి లిపిలో బోధన జరగాలని మద్రాసు ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రణాళికను శ్రద్ధతో పరిశీలించాలని కూడా ఉపసంఘంవారు తీర్మానించారు.

విశాలరాజస్థాన్ నిర్మాణ ప్రతిపాదన

జోధ్‌పూర్ మహారాజాతో ప్రధాని వ్యాస్ చర్చ

బొంబాయి, జనవరి 9—

రాజపుత్ర సంస్థానాల యూనియన్ నిర్మాణ సమస్య సందర్భంలో సమాలోచన నిమిత్తం న్యూఢిల్లీ వెళ్ళిన శ్రీ జయనారాయణ్‌వ్యాస్ (జోధ్‌పూర్ ప్రధాని) నేడు బొంబాయి చేరుకుని ఇక్కడకు వచ్చివున్న జోధ్‌పూర్ మహారాజాతో సంప్రతించాడు.

ఈ యూనియన్ స్థాపన విషయంలో సంస్థానాధీశులందరియొ ఏకాభిప్రాయము కలిగి వున్నప్పటికీ, ఈ యూనియన్‌కు రాజధానీనగరం నిర్ణయం, రాజప్రముఖుని నియామకం విషయమై ఇంకా అంతిమ నిర్ణయాలు కాలేదు. ఈ సమస్యలను గురించే జోధ్‌పూర్ ప్రధాని నేడు జోధ్‌పూర్ మహారాజాతో చర్చించాడు. శ్రీ వ్యాస్ రేపు తిరిగి ఢిల్లీకివెళ్ళి తాను జోధ్‌పూర్ మహారాజాతో సంప్రతించిన విషయాలను సర్దార్ పటేల్‌కు తెలియజేయనున్నాడు.

శ్రీ జయనారాయణ్‌వ్యాస్‌తోపాటు ఆర్థికశాఖ మంత్రి శ్రీ ద్వారకాదాస్ పురోహిత్, విద్యా మంత్రి మథురాదాస్ మాథుర్‌గారలు వచ్చారు.

సర్దార్ పటేల్ మీనన్ల పయనం

న్యూఢిల్లీ, జనవరి 9—

ఇండియా సంస్థానశాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ ఈనెల 12 వ తేదీన ఉదయపూర్ వెళ్ళి విశాలరాజపుతానా నిర్మాణాన్నిగురించి రాజ్‌పుతానా నాయకులతో చర్చలు కొనసాగిస్తాడు. రాజపుతానా కాంగ్రెస్ సంఘ కార్యవర్గం కూడా 12 వ తేదీనే జరుగుతున్నది.

జనవరి 14 వ తేదీన సర్దార్ పటేల్ కూడా ఉదయపూర్ వెళ్లుతాడని, అప్పటికి అంతిమ నిర్ణయం జరుగగలదని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, జనవరి 10—

ఇండియా సంస్థాన శాఖ రాజకీయసలహాదారు శ్రీ వి. పి. మీనన్ విశాల రాజస్థాన్ చర్చల నిమిత్తం రేపు ఉదయపూర్ బయలుదేరుతాడు.

శ్రీ మీనన్ మరల 13 వ తేదీని ఇక్కడికి వస్తాడు.

సౌరాష్ట్రంలో జునాగఢ్ లీనీకరణ సమస్య

సర్దార్ పటేల్‌తో చర్చకు శ్రీ శ్యామల్‌దాస్‌గాంధీ ప్రయాణం

రాజ్‌కోట్, జనవరి 9—

సౌరాష్ట్ర యూనియన్‌లో జునాగఢ్‌ను లీనంచేసే విషయమై ఇండియా ఉపప్రధానితో చర్చించడానికి జునాగఢ్ హోంశాఖామంత్రి శ్రీ శ్యామల్‌దాస్ గాంధీ నేడు విమానంలో బొంబాయిమీదుగా ఢిల్లీకి బయలుదేరాడు. జునాగఢ్ పరిపాలనాధికారాలను సౌరాష్ట్రానికి అప్పగించవలసిన తేదీనికూడా నిర్ణయిస్తారని తెలుస్తున్నది. సౌరాష్ట్ర నూతన వర్గ నిర్మాణాన్ని గురించికూడా తెలుస్తున్నది.

నూతన సౌరాష్ట్ర మంత్రివర్గం

సౌరాష్ట్ర నూతన మంత్రివర్గం నిర్మాణ విషయమై సర్దార్ పటేల్‌తో చర్చలుజరిపి ఢిల్లీనుంచి మరలివచ్చిన సౌరాష్ట్ర ప్రధాని శ్రీ యు. ఎన్. ఢేబర్ నేటిరాత్రి మంత్రులతో ఇష్టాగోష్ఠి జరిపాడు.

నూతన మంత్రివర్గంలో శ్రీ ఢేబరే ప్రధానిగా వుంటాడని, ఇప్పటి మంత్రులలో పలువురు కూడా వుంటారని తెలుస్తున్నది.

వైద్య విద్యా సంస్కరణ

మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికల వివరణ

మద్రాసు, జనవరి 9—

వైద్య కళాశాలలలో ఎక్కువమంది విద్యార్థులకు ప్రవేశం యివ్వడానికి, వైద్యవిద్యను సంస్కరించడానికి మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలను వివరిస్తూ శ్రీ ఎ. బి. షెట్టి (మద్రాస్ ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రి) నిన్న రాత్రి అలిండియా రేడియో మద్రాసు కేంద్రంనుంచి ప్రసంగించారు.

పదేండ్లలోగా ఐదు వైద్య కళాశాలలను కొత్తగా నెలకొల్పాలని భోర్ కమిటీ చేసిన సిఫారసు ప్రసక్తితెచ్చి, ఆర్థికదృష్ట్యా ఈ కార్యక్రమంకన్నా ప్రస్తుతంవున్న కళాశాలలలో ఎక్కువమంది విద్యార్థులకు ప్రవేశం కల్పించడం తేలికైనపనని అన్నారు. అందుచేతనే స్టాన్లీ మెడికల్ కాలేజీని, విశాఖపట్టణంలోని వైద్య కళాశాలను, వాటికి సంబంధించిన ఆసుపత్రులను విశేషంగా అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు తలపెట్టబడినవని పేర్కొన్నారు. వీటిని ఆచరణలో పెట్టడానికి రెండుకోట్లరూపాయలకు పైగా వ్యయం కాగలదని తెలియపరిచారు. భోర్ కమిటీ పెట్టిన గడువులోపుల ఈ ప్రణాళికలు పూర్తిగా అమలు పరచబడగలవనే ఆశయంతో 1946 నుంచే ఎక్కువమంది విద్యార్థులు చేర్చుకోబడుతున్నారని వెల్లడించారు.

ఆసుపత్రుల నిర్మాణానికి సంబంధించిన ఆధునాతన పద్ధతులను తెలుసుకొనడానికి విదేశాలకు కొందరిని పంపడం అవసరమని పేర్కొన్నారు.

వైద్య విద్యను సంస్కరించడం గురించి ప్రస్తావిస్తూ ప్రీ రిజిస్ట్రేషన్ కోర్సు ఎత్తివేయడానికి నిర్ణయించబడిందనీ, ఈ విధంగా ఆరునెలల కాలం కలిసివాగలదనీ పేర్కొన్నారు. పాఠ్య ప్రణాళికలను పునర్నిర్ణయించే విషయమై ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆలోచన జరుపుతున్నదని విదితం చేశారు.

మద్రాసు, జనవరి 9—

ఇండియా ప్రభుత్వం రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం చెన్నపురి వచ్చినప్పుడు తమ వాంఛితాలను తెల్పడానికి ఆయనవద్దకు రాయబారం వెళ్లాలని ఎమ్. ఎస్. ఎమ్. ఎస్. ఐ. రైల్వేల సిగ్నల్‌మన్ నిన్న జరిగిన సమావేశంలో తీర్మానించారు.

భోపాల్ సంస్థాన భవితవ్యం

సర్దార్ పటేల్ పిలుపుపై ఢిల్లీకి ప్రధాని ప్రయాణం

ఇండోర్, జనవరి 9—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ ప్రత్యేకాహ్వానంపై భోపాల్ సంస్థాన ప్రధాని శ్రీ చతుర్నారాయణ మాలవీయ ప్రత్యేక విమానంలో నేడు ఢిల్లీకి బయలుదేరాడు. సర్దార్ పటేల్‌తో సంస్థాన రాజకీయ పరిస్థితినిగురించి చర్చిస్తాడని తెలుస్తున్నది.

నేడు భోపాల్‌లో అరెస్టుచేయబడ్డ అలిండియా కాంగ్రెస్ సంఘ సభ్యులు శ్రీ కనియాలాల్ ఖాదవాలా, శ్రీ ఉషద్‌చంద్ శాంతియాలు అరుగంటల నిర్బంధం తర్వాత విడుదల చేయబడ్డారు.

భోపాల్ నగరంలో హర్తాళం నేడు గూడా జరిగింది. ఇది నాల్గవ రోజు. నేడుగూడా పోలీసులు లాఠీచార్జి జరిపారు. కొందరు స్త్రీలు క్షతగాత్రులైనారని తెలుస్తున్నది.

300 లకుపైగా అరెస్టులు

బేరర్ కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ శ్యాంసుందర్, జనవరి 6 వ తేదీ పరిస్థితిని గురించి క్రింది విధంగా తంతి పంపాడు:—

"జనవరి 6 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు 10 మంది నాలంటీర్లు సంస్థానలీనీకరణవిషయమై జరిగే సభకు రావలసిందని కోరుతూ ఇక్కడ దండోరా వేశారు. పరిసర గ్రామాలనుంచికూడా దాదాపు 5,000 మంది సభలో పాల్గొన్నారు. గ్రామీణులు పట్టణంలో ప్రవేశిస్తుండగా పోలీసులు వారి లాఠీలను తమకు అప్పగించవలసిందనీ, లాఠీలతో పట్టణంలో ప్రవేశించరాదనే ఉత్తర్వు వుందని వారితో అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే పోలీసులు, మిలిటరీవారు, ముస్లిం నేషనల్‌గార్డ్సు ప్రజలపై లాఠీచార్జి జరిపారు. తరువాత కాల్పులు కూడా సాగించారు. దీనివల్ల ఎనిమిదిమంది మరణించారు. జరిగిన సంఘర్షణలో అసంఖ్యాకంగా గాయపడ్డారు. సమావేశాన్ని చెదరగొట్టిన తర్వాత పోలీసులు ఇండ్లలో ప్రవేశించి, ఇంటిలోని వారిపై లాఠీలు ప్రయోగించారు. సభాధ్యక్షుడు చౌధురీ యదావర్ సింగ్‌కు తీవ్రమైన గాయాలు తగిలాయి. మరణించినవారిని అధికారులు అంత్యక్రియలకోసం కూడా బంధువులకు అప్పగించలేదు."

గత మూడురోజులుగా అరెస్టయినవారి సంఖ్య 300 కుపైగా వుంటుందట.

ఫెడరల్ భాషాబోధన సమస్య

అలహాబాదులో సమావేశమైన కేంద్ర విద్యా సలహాసంఘం వారు చేసిన సూచనల వివరాలు

అలహాబాదు, జనవరి 9—

జూనియర్ తరగతులలో మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని సెకండరీ తరగతులవరకు ఫెడరల్ భాషను నిర్బంధంగా నేర్పాలని, ఆ తరువాత విద్యార్థి అభీష్టాన్నిబట్టి ఫెడరల్ భాషాబోధన జరగాలని కేంద్ర విద్యా సలహాసంఘంవారు అలహాబాదులో సమావేశమై తీర్మానం చేశారు.

ఒకే మాతృభాషకు చెందిన 40 మంది విద్యార్థులు (కనీసం) ఒక పాఠశాలలో వున్నప్పుడు వారికి మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని కూడా వీరు మరొక తీర్మానం చేశారు.

జూనియర్ తరగతుల విద్యాభ్యాసం పూర్తి కాగానే ఫెడరల్ భాషాబోధన ప్రారంభంకావాలని సెకండరీ విద్యాభ్యాస ప్రారంభదశవరకు నిర్బంధంగా ఇది బోధించాలని, ఆ తరువాత విద్యార్థి అభీష్టాన్నిబట్టి నేర్పాలనికూడా పేర్కొన్నారు.

సెకండరీ విద్యాసమస్య

యూనివర్సిటీలలో ఇంగ్లీషులో విద్యాబోధనకు స్వస్తి జరిగిననాడు, సెకండరీ తరగతులలో ఫెడరల్‌భాష విధిగా నేర్చుకోవలసి వుంటుందని, సెకండరీ విద్యాసమస్యా పరిశీలనకు నియమించిన ఉపసంఘం సూచననుకూడా వీరు ఆమోదించారు.

గత మూడురోజులుగా ఇండియా ప్రభుత్వం విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ అధ్యక్షత కింద ఇక్కడ సమావేశమైన కేంద్ర విద్యా సలహాసంఘం 15 వ సమావేశం నేటితో సమాప్తమైంది. నేటి ఉదయం మౌలానా అజాద్ విమానంమీద న్యూఢిల్లీ బయలుదేరి వెళ్ళాడు.

గత సంవత్సరం న్యూఢిల్లీలో ఈ సంఘ సమావేశం జరిగినప్పుడు సెకండరీ విద్యా పరిశీలనకు నియమించిన ఉపసంఘంవారు తమ నివేదికను అలహాబాదు సమావేశంలో చర్చకు ప్రతిపాదించారు.

దీనిపై డాక్టర్ వి. ఎస్. ఝా (సి. పి.) మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యాసమస్యలనుగురించి నేడు పూర్తి పరిశీలనలు జరుగుతున్నట్టుగానే, సెకండరీ విద్యా సమస్యలను గురించికూడా పూర్తి పరిశీలన జరగాలని సూచించారు.

డాక్టర్. సేన్ (బెంగాల్) మాట్లాడుతూ సెకండరీ విద్యాపరిశీలక కమిషన్ నియామకం జరగాలని, సెకండరీవిద్యకు సంబంధించిన అత్యవసర సమస్యలపై మాత్రమే కమిటీ నివేదికలోని సూచనలు పరిశీలించాలని వివరించారు.

శ్రీ అవినాశలింగం చెట్టియార్ (మద్రాసు) శ్రీ సంపూర్ణానంద (యు. పి.) గార్లు మాట్లాడుతూ డాక్టర్-ఝా సూచనకు వ్యతిరేకించారు. సెకండరీ విద్యకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలపై వెంటనే నిర్ణయాలు జరగవలసివున్నవి. గనక, ఉపసంఘం నివేదికలోని సూచనలను వెంటనే చర్చించి అంతిమనిర్ణయాలు చేయాలని అన్నారు.

ఆ పిమ్మట మౌలానా అబుల్‌కలాం అజాద్ మాట్లాడుతూ ఉపసంఘ నివేదికలోని సూచనలను గురించి అంతిమ నిర్ణయాలు చేయడం సముచితమని అన్నాడు. సెకండరీ విద్యా కమిషన్ నియామకాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం తప్పక ఆలోచిస్తుందని పూచీఇచ్చాడు. ఈపూచీ ఇచ్చిన మీదట ఉపసంఘ నివేదికపై పూర్తిచర్చ జరిగి కొద్ది మార్పులతో పై సూచనలను ఆమోదిస్తూ ఈకింది నిర్ణయాలుకూడా చేశారు.

సెకండరీ పాఠశాలలు, వివిధభాషా కేంద్రాలుగా వున్నా అవసరాన్నిబట్టి ఏకభాషా కేంద్రాలుగా వుండాలి.

సెకండరీ విద్యాభ్యాసం పూర్తికాగానే ఒక పబ్లిక్ ఎగ్జామినేషన్ జరగాలి. కాలేజీ తరగతులలో చేరడానికి కావలసిన అర్హతలను యూనివర్సిటీలు నిర్ణయించవచ్చు.

ఉపాధ్యాయుల వేతనాలు, ప్రస్తుత పరిస్థితులను బట్టి మార్పు జరిగినా సి. ఎ. బి. వారి సూచనల ప్రకారం నిర్ణయం జరగాలి.

ట్రెయినింగ్‌కాలం ఒక ఏడాదికి తక్కువ వుండరాదు. ప్రతి అయిదు సంవత్సరాల తరువాత నూతన "కోర్సు"ను ప్రారంభించాలి.

ప్రతి పాఠశాలలోను యువజనోద్యమాలను, బాలభటోద్యమాన్ని ప్రోత్సహించాలి.

సెకండరీ విద్యకు సంబంధించిన సమస్యలపై సలహాలు చెప్పడానికి రాష్ట్ర సలహా సంఘాలను నియమించాలి.

ఉపసంఘం సూచనలను, సెకండరీ విద్యా కమిషన్‌కూడా పూర్తిగా పరిశీలించినమీదనే అంతిమ నిర్ణయాలు చేయాలి.

అనువు ఉపాధ్యాయులు, ఎం. ఎస్. సి. డిగ్రీలు కలవారు లేదా మరొక టెక్నికల్ డిగ్రీ వున్నవారు హైయర్ తరగతుల ఉపాధ్యాయులుగా వుండటానికి అర్హులేననికూడా మరొక ముఖ్య నిర్ణయం జరిగింది.

యూనివర్శిటీ విద్య

యూనివర్శిటీ విద్యాబోధనను గురించి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశంవారు చేసిన సూచనలనుకూడా వారు పరిశీలించారు. యూనివర్శిటీ విద్యాబోధన ప్రస్తుతం జరుగుతున్నట్టుగానే మరి అయిదు సంవత్సరాలు జరగాలని, ఆ తరువాత యూనివర్శిటీలలో ఇంగ్లీషు స్థానాన్ని ప్రాంతీయభాష ఆక్రమించాలని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశంలో నిర్ణయం జరిగింది. ఇండియా ప్రభుత్వం నియమించిన యూనివర్శిటీ

(మిగతా 2 వ కాలంలో)

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 10
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
12-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

80668

బ్రిటిష్ సైనికులు: పాలస్తీనా రంగానికి హుటాహుటి ప్రయాణం?

మాల్టా, జనవరి 10—

అత్యంత సాహసంతో ముట్టడులు జరపగల ఒక బ్రిటిష్ నౌకాదళానికి చెందిన సైనికులు 300 మందికిపైగా ఆకావిడిగా రెండు నౌకలలో బయలుదేరి వెళ్ళారు. ఎక్కడికి వెళ్ళారో తెలియదు. మధ్యప్రాచ్య సంఘటనలనుబట్టి పంపబడ్డారేమో బహిరంగం కాలేదు. యూదులు ఆకస్మికంగా ముట్టడులు జరపగలరేమోనని జాగ్రత్తకై అకాటాలకంలో రెండు బ్రిటిష్ నౌకలు సిద్ధంగా వుంచబడ్డాయని తెలుస్తున్నది.

టాటాకంపెనీ ప్రధాన కార్యాలయంలో పట్టపగటి దోపిడి

మూడున్నర లక్షల రూపాయల అపహరణ

బొంబాయి, జనవరి 10—

టాటాకంపెనీవారి ప్రధాన కార్యాలయమైన "బొంబాయి హౌస్"లో పట్టపగలు, చోరీజరిగింది. 3,49,000 రూపాయలు నష్టమైనాయి.

టాటామిల్స్‌లో పనిచేసే కొంతమంది కార్మికులు, ఇద్దరు గుమాస్తాలుకలిసి, కొన్ని ఇనప్పెట్టెలను లారీలోకి ఎక్కిస్తున్నారు. వరేలిమిల్లులలో పనిచేసే కార్మికులకు జీతాలు బట్వాడాచేసే నిమిత్తం వీరీసొమ్మును తీసికొని పెట్టున్నారు. మూడు పెట్టెలను లారీలోకి ఎక్కించిన తర్వాత, నలుగురు వ్యక్తులు కారులో వచ్చారు. వీరు పాశ్చాత్య వేషధారులైవున్నారు. చేతులలో రివాల్వర్లు వున్నవి. వీరు కారునుంచి దిగి, ఆ యినప్పెట్టెలను లారీనుంచి తీసి, తమ కారులో పెటమని కార్మికులను నిర్బంధించారు. బొంబాయి హౌస్‌లో వున్న మరొక పెట్టెను కూడా వీరు కారులో పెట్టించుకొని పరాయించారట.

నంబరు లిఖించబడిన బోర్డు ఈ కారుకు లేదని పోలీసులకు తెలియవచ్చింది. ఈ విషయమై బొంబాయి నగరంలోని అన్నిపోలీసు స్టేషన్‌లకు తెలియజెయ్యబడింది.

ఇంతవరకు కారును గురించి కానీ, చోరులను గురించి కానీ ఆచోకీ చిక్కలేదు.

మధ్యప్రాచ్యంలో మరింత దట్టంగా యుద్ధ మేఘాలు

న్యూయార్క్: 7 యాటంబాంబులతో విధ్వంసం కాగలదట

న్యూయార్క్, జనవరి 10—

మరొక ప్రపంచయుద్ధం సంభవిస్తే ఏడు యాటంబాంబులతో న్యూయార్క్‌నగరం విధ్వంసం కాగలదని లెఫ్టినెంట్ జనరల్ గ్రోవ్స్ ఒక వ్యాసంలో పేర్కొన్నాడు. యాటంబాంబులను తయారుచేసిన "మన్‌హాటన్ ప్రాజెక్టు"కు ఈయన యుద్ధకాలంలో అధ్యక్షుడు. వీటికి తోడు ఒకటి రెండు యాటంబాంబులను నదిలో పడవేసినట్లయితే కొన్ని సంవత్సరాల వరకు నదీజలం రేడియో యాక్టివ్‌గా వుండి చాలా అపకారం చెయ్యగలదనీ, ప్రాణనష్టం ఇంతింత అని చెప్పనలవికాదనీ, న్యూయార్క్ నగరాన్ని తిరిగి పెద్ద నౌకాశ్రయంగా నిర్మించాలంటే అయిదారు సంవత్సరాలు పట్టవచ్చుననీ ఈయన పేర్కొన్నాడు.

ఇజ్రాయల్‌తో బ్రిటన్‌కు సంఘర్షణ తప్పకపోవచ్చు

భూతల, నౌకా, వైమానిక శాఖల మంత్రులతో, సాయుధబలాధిపతులతో బెవిన్ సమాలోచనలు

లండన్, జనవరి 10—

బ్రిటన్ ఇజ్రాయల్‌తో యుద్ధం రాగల అవకాశం లేకపోలేదని నేడు లండన్‌లో విశేషంగా తలపోస్తున్నారు.

భూతల, నౌకా, వైమానికదళాధ్యక్షులతో నేడు బ్రిటిష్ మంత్రివర్గంలోని రక్షణ వ్యవహారాల సంఘంవారు పాలస్తీనాపరిస్థితి అంతకంతకు విషమించడాన్ని గురించి చర్చలు జరిపారు. విదేశాంగమంత్రి బెవిన్, నౌకా, వైమానిక, సైనిక శాఖల మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అయిదు రాయల్‌విమానాలను ఇజ్రాయల్ ప్రభుత్వం పడగొట్టడంపట్ల బ్రిటన్ పంపిన రెండు ఆక్షేపణపత్రాలను ఇజ్రాయల్ ప్రభుత్వం నిన్న త్రోచిపుచ్చినందున, ఇకముందు తీసుకోవలసిన చర్యలను గురించి బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలోని ఉన్నతాధికారులు చర్చించారు.

అయిదు రాయల్ విమానాలను ఇజ్రాయల్ సైనికులు కూలగొట్టారని తెలుస్తున్నట్టుగానే ఫైటర్ విమానాలు, రవాణా విమానాలు గల అయిదు రాయల్ విమానదళాలు గత వారంలో "యుద్ధ చర్యల" సంబంధమైన పర్యాలోకన జరిపినట్టుగాకూడా తెలుసున్నది.

అంతేకాదు. సూయెజ్ కాలువ ప్రాంతంనుంచి బ్రిటిష్ డకోటా విమానాలు మందుగుండు సామగ్రి మున్నగువాటిని ఇతర దేశాలకు చేరాయనికూడా తెలుస్తున్నది.

ఈ సంఘటనలపైకి ఏ విధంగా కని పిస్తున్నప్పటికీ, ఉభయ దేశాలకు యుద్ధం రావడం తప్పదంటూ భావించరాదని బాధ్యతాయుతులైన వారంటున్నారు.

వీరు ఈ క్రిందివిధంగా అంటున్నారు:

"బ్రిటన్ తన సాయుధ బలాల శక్తిని ప్రదర్శించి, అరబ్‌రాజ్యాలలో తన ప్రతిపత్తిని పునరుద్ధరించుకోవాలని మాత్రమే చూస్తున్నది. అరబ్ రాజ్యాలు సంపూర్ణంగా సైనిక పరాజయం పొందకుండా, వాటిలో సాంఘికవిప్లవంరాకుండా తోడ్పడి, తద్విధంగా వాటిలో తన ప్రతిష్ఠను కాపాడుకోవాలని మాత్రమే బ్రిటన్ యత్నిస్తున్నదని వీరంటున్నారు."

ప్రస్తుత పరిస్థితిని ఇంకా నవిమర్శంగా పరిగణిస్తున్నవారు ఈ క్రిందివిధంగా అంటున్నారు:

"పాలస్తీనా యుద్ధంతో బ్రిటన్‌కు మోక్యం లేనప్పుడు, బ్రిటిష్ విమానాలు యుద్ధరంగాలలో పర్యాలోకన జరపడం దేనికి?"

ఈజిప్టుకు బ్రిటన్ జెట్ విమానాల్ని పంపగలదా?

లండన్, జనవరి 10—

ఆధునిక జెట్ ఫైటర్ విమానాలలో కొన్నింటిని బ్రిటన్ ఈజిప్టుకు పంపగలదనే వార్తలపై విమాన మంత్రివర్గ కార్యాలయ ప్రతినిధి వ్యాఖ్యానించడానికి నిరాకరించాడు.

ఈజిప్షియన్-ఇజ్రాయల్ సరిహద్దులో వ్యాలో కనలు జరుపుతున్న బ్రిటిష్ విమానాలను ఇంకా శక్తివంతం చెయ్యడానికై ఒక జెట్ ఫైటర్ దళమైనా పంపబడగలదని కొన్ని పత్రికల విమాన విషయాల విలేఖరులు ఊహిస్తున్నారు.

ఈజిప్టుకు అతి సమీపంగాగల జెట్ ఫైటర్ విమానాశ్రయం మాలాలోకలదని విమాన మంత్రివర్గ కార్యాలయంప్రతినిధి అన్నాడు.

"డెయిలీఎక్స్‌ప్రెస్" పత్రిక ఈ క్రిందివిధంగా వ్రాసింది:

"ఈజిప్టుకు పంపబడగల బ్రిటిష్ విమానాలలో జెట్ ఫైటర్ విమానాలదళాలు. ఈజిప్ట్ సరిహద్దులోని ఇజ్రాయల్ సైన్యాల నన్నింటినీ నిరోధించడానికి చాలగలవు. ఇవి గంటకు 600 మైళ్ళ దూరం ఎగరగలవు"

బ్రిటన్, ఇజ్రాయల్‌లకు అమెరికా సలహా

వాషింగ్టన్, జనవరి 10—

గతవారం ఈజిప్టులో అయిదు రాయల్ విమానాలు పడగొట్టబడడం "విచారకరమైన సంఘటన" అని బ్రిటన్, ఇజ్రాయల్‌లు భావించాలనీ, బుధవారంనాడు రోడ్స్ దీవిలో జరగగల యుద్ధ విరమణ సంభాషణలు ఈ సంఘటనను ఆటంకంగా లేవలనని నేడు అమెరికన్ ప్రభుత్వం బ్రిటన్, ఇజ్రాయల్‌లకు సలహా యిచ్చింది.

బ్రిటన్‌పై ఇజ్రాయల్ ప్రతినిధి ఆరోపణ

లేక్‌సక్సెస్, జనవరి 10—

మిత్రరాజ్యసమితిలో ఇజ్రాయల్ ప్రధాన ప్రతినిధి ఆబ్రీ ఎబన్ నేడు బ్రిటన్‌పై ఆరోపణ చేస్తూ యిలా అన్నాడు:

"ట్రాన్స్ జోర్డాన్‌కు సైనికులను, యుద్ధ సామగ్రిని పంపడంద్వారా బ్రిటన్ ఇజ్రాయల్‌ను కవ్వింపచేస్తున్నది"

(మిగతా 2 వ పేజీలో)

అస్సాం గవర్నర్ గిరి

శ్రీ ప్రకాశంపంతులుగారి ప్రకటన

మద్రాసు, జనవరి 10—

"అటువంటిపదవులను స్వీకరించే ప్రవృత్తి కాదు నాది." అని శ్రీ శ్రీ ప్రకాశం పంతులుగారు నిన్న సాయంకాలం ఢిల్లీనుంచి రాగానే పత్రికా విలేఖరులను కలుసుకొని అస్సాం గవర్నర్ గిరికి ఆయన నియమింప బడవచ్చుననే వార్తలను గురించి ప్రశ్నించగా చెప్పారు.

దీనికి సంబంధించి పత్రికలలోపడిన వార్తలు నిజంకాదని కూడా అన్నారు.

ఈజిప్టులో మిశ్రమ మంత్రివర్గం?

వాఫ్డిస్టు పార్టీవారు సహకరించడానికి షరతు

కెయిరో, జనవరి 10—

ఈజిప్టు పార్లమెంటులో 1944 నుంచి ప్రతిపక్షంగా వుంటున్న వాఫ్డిస్టు పార్టీవారు "తటస్థ ప్రధాని" క్రింద మిశ్రమ మంత్రివర్గంలో పాల్గొనడానికి నేటిరాత్రి అంగీకరించారు.

ప్రస్తుత పార్లమెంటును రద్దుచేసి, తిరిగి ఎన్నికలుజరపాలని తమపార్టీవారు పట్టుబట్టారని ప్రధాన కార్యదర్శి అన్నారు.

పార్లమెంటును రద్దుచేసి, తిరిగి ఎన్నికలు జరపాలని గత అయిదు సంవత్సరాలనుంచి వాఫ్డిస్టు పార్టీవారు కోరుతున్న కోరికలు.

లండన్‌లో సిడ్నీకాటన్

లండన్, జనవరి 9—

కరాచీనుంచి హైదరాబాద్‌కు దొంగతనంగా ఆయుధాలు చేరవేసిన కారణంగా విమానయాన లైసెన్సు రద్దుచేయబడిన సిడ్నీకాటన్ (ఆస్ట్రేలియన్ వర్తక ప్రముఖుడు) కెయిరోనుంచి నేడు విమానంలో లండన్ చేరుకున్నాడు. ఆయనపై పెట్టబడిన కేసు లండన్‌లో మంగళవారంనాడు విచారించబడుతుంది.

యునైటెడ్ స్టేట్సు బడ్జెట్టు

దేశరక్షణకు, విదేశాల సహాయానికి మొత్తం 2100 కోట్ల డాలర్ల ప్రత్యేకింపు

ముందు మరింత మొత్తం కావాలని హెచ్చరిక

చాంగ్‌కు కొత్తగా సహాయం చేయరాదని నిర్ణయం

వాషింగ్టన్, జనవరి 10—

ట్రూమన్ 1949-50 వ ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్టు ప్రవేశపెడుతూ, విదేశాలకు సహాయం చెయ్యడానికీ, దేశరక్షణకు 21,00 కోట్ల డాలర్లను మంజూరు చెయ్యవలసిందని కాంగ్రెస్‌ను కోరాడు. శాంతి సమయంలో మున్నెన్నడు ఇంత పెద్ద బడ్జెటు ప్రవేశపెట్టబడలేదు.

1950 వ సంవత్సరం జూన్ 30 వ తేదీతో అంతమయ్యే సంవత్సరానికి 4185 కోట్ల డాలర్లు ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడింది. దీనిలో సగానికి పైగా విదేశాల సహాయానికీ, దేశరక్షణకు తలపెట్టబడిందే. ఆదాయం 4098 కోట్ల డాలర్లు వుండగలదని అంచనా.

సైనిక మిత్రత్వ సంధిని చేసుకొనగల ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలకు, మరి కొన్ని ఇతర రాజ్యాలకు సైనిక సహాయం చేసే నిమిత్తం చాలినంత సొమ్మును మంజూరు చెయ్యవలసిందిగా తాను అనంతరం కాంగ్రెస్‌ను కోరగలనని ప్రెసిడెంట్ ట్రూమన్ ఉద్ఘాటించాడు.

అమెరికాకు భద్రత చేకూర్చేనిమిత్తం కొన్ని దేశాల రక్షణకు సైనిక సహాయం చెయ్యడం అవశ్యకమని భావించబడుతున్నది. ఇందునిమిత్తమయ్యే వ్యయంగురించి బడ్జెట్టులో పేర్కొనలేదు. ఇలా బడ్జెట్టులో పేర్కొనబడని ముఖ్య విషయ మిదొక్కటే.

ప్రెసిడెంట్ తన ప్రసంగంలో ఇలా అన్నాడు:— "సైనిక మిత్రత్వ సంధిని చేసుకొనగల ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలకు మాత్రమే సైనిక సహాయం చెయ్యడం చాలదు. మన దేశ భద్రతనిమిత్తం కొన్నికొన్ని ఇతరదేశాలకు సహాయంచెయ్యడంకూడా అవసరం. అట్టిదేశాలకు కూడా సైనిక సహాయం చెయ్యబడుతుంది."

రాజకీయ కారణాలవల్ల ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలతో సైనిక మిత్రత్వ సంధిని చేసుకొనజాలని కొన్ని రాజ్యాలకు సైనిక సహాయం చెయ్యడానికి ఇందువల్ల అమెరికాకు వీలుకలుగుతుంది.

యూరప్ ఆర్థిక పునరుద్ధరణ నిమిత్తం ఈ యేడాది మొత్తం 460 కోట్లడాలర్లు వ్యయం కావచ్చునని ఆశిస్తున్నామనీ, వచ్చే సంవత్సరం 450 కోట్ల డాలర్లు ఖర్చు పెడవలసి వస్తుందని అంచనా వేస్తున్నామనీ ప్రెసిడెంట్ తెలియజేశాడు. మార్షల్ ప్రణాళిక ప్రకారం సహాయం పొందుతున్న యూరప్ దేశాలు తమ ఆర్థిక కార్యక్రమాలను వివరిస్తూ గతవారం ప్రకటించిన నివేదికలో వచ్చే సంవత్సరానికి 434 కోట్ల 70 లక్షల డాలర్లు కావలసివుంటుందని అంచనా వెయ్యబడింది.

ఈ ఆర్థికసంవత్సరముకంటె వచ్చే సంవత్సరానికి 167 కోట్ల 60 లక్షల డాలర్లు ఎక్కువ ఖర్చు తగులుబాటు అయ్యేటట్టు కనబడుతున్నది.

మొత్తం 87, కోట్ల 30 లక్షల డాలర్ల లోటు కలుగవచ్చునని బడ్జెటు అంచనా.

400 కోట్ల డాలర్ల ఆదాయాన్ని పెంచడానికి కొత్త పన్నులు విధించాలని తాను సిఫారసు చేస్తున్నానని ప్రెసిడెంట్ వక్కాణించాడు.

దీనిలో సగం మొత్తం 1949-50 వ ఆర్థిక సంవత్సరంలో రాబట్టబడాలని అంచనా వెయ్యబడింది. ఇప్పుడు అంచనా వెయ్యబడిన లోటును తగ్గించడానికి ప్రయత్నం జరగకపోయినట్టయితే, సైనిక, ఆర్థిక సహాయ కార్యక్రమాల నిమిత్తం ఈ సొమ్ము వినియోగించబడుతుంది.

రక్షణ శాఖాధికారులకు ఆశాభంగం

దేశరక్షణ నిమిత్తం ప్రత్యేకించబడిన మొత్తమే అన్నింటికంటె పెద్ద మొత్తం ఇందుకు దాదాపు 1430 కోట్ల డాలర్లు ఖర్చుకాగలదని అంచనా వెయ్యబడింది. ఈ సంవత్సరం దేశరక్షణ నిమిత్తం 1180 కోట్ల డాలర్లు మాత్రమే వ్యయం చెయ్యబడింది. కాని, ఇంతకంటె ఎక్కువ మొత్తాలను అపేక్షిస్తున్న రక్షణ శాఖాధికారులకు ఇది ఆశాభంగం కలిగించవచ్చునని విలేఖరులు సూచిస్తున్నారు.

దేశరక్షణకు కేటాయించిన మొత్తంలో 1310 కోట్ల డాలర్లు సైనిక, వైమానిక నౌకాదళాలకు, 53 కోట్ల డాలర్లు యుద్ధపుటావశ్యకతకి అవసరమైన సామగ్రిని నిల్వచెయ్యడానికి, 60 కోట్ల డాలర్లు సైనిక శిక్షణ కార్యక్రమాలకు వుద్దేశించబడినవట.

చైనాకు దేశరక్షణ నిమిత్తం 1590 కోట్ల డాలర్లవరకు వ్యయపరచడానికి ప్రెసిడెంట్

(మిగతా 2 వ పేజీలో)

"పండిట్ నెహ్రూ, ఆసియా నాయకుడు"

చైనా, ఇండొనీసియాల విషయమై అమెరికా ఆయనతో సమాలోచన చేయదగునని హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 11—

ఇండొనీసియా సమస్యపై త్వరలో ఇండియాలో సమకూడనున్న ఆసియారాజ్యాల మహాసభను గురించి ప్రస్తావించి అమెరికాలో సుప్రసిద్ధ పత్రికా రచయిత మిస్టర్ వాల్టర్ లిప్‌మాన్ ఇలా వ్రాశాడు:

"ఇండొనీసియా, చైనాలలో మనం అనుసరించవలసిన యావత్తు విధానాన్ని గురించి వెంటనే పండిట్ నెహ్రూతో చర్చలు ప్రారంభించడం వివేకవంతమైనపని కాగలదు."

ఆసియాలో మహాపురుషుడైన పండిట్ నెహ్రూతో సంప్రతించడంవల్ల, మనకు నమ్మకస్థులైన మిత్రులుగా పరిగణించబడిన ఆస్ట్రేలియన్‌లతోను, ఆధునిక బ్రిటిష్ విధానాన్ని నిర్ణయిస్తున్న అట్లీ ప్రభృతి వివేక సంపన్నులతోను సుహృద్భావంతో, సామరస్యంతో వ్యవహరించడానికి వీలవుతుంది."

"చైనా, హాలండ్, ఫ్రాన్సులు తమనుంచి ఆశించినంతగా వ్యవహరించలేక పోతున్నప్పుడు అమెరికా మిత్రత్వం నెరపదగినవారు ఇక ఎక్కడ వున్నారు?" అనికూడా మిస్టర్ లిప్‌మాన్ ప్రశ్నించాడు.

ఇంతవరకు ఇతర దేశాలను దాసిత్వంలో అణచి సామ్రాజ్యంకోసం ఎన్నడూ పోరాడని దేశంగా, అమెరికా ఒక్కటి మాత్రమే వివేకయుతమైన విధానాలను అనుసరించడంద్వారా జపాన్‌తో యుద్ధం సాగించడంవల్ల పాశ్చాత్య రాజ్యాలు కోల్పోయిన ప్రతిష్ఠను పునరుద్ధరించగల దేశం కాగలదు.

భారతీయ స్వాతంత్ర్య పోరాటాన్ని సోవియట్ రష్యాకన్న మిన్నగా బలపరచి, దానిపట్ల ఎక్కువ సానుభూతిచూపిన బలవత్తర రాజ్యం అమెరికా అని, మీ దేశాన్ని కొల్లగొట్టే ఆశ మాకులేదని ఇండియా ప్రజలకు నచ్చచెప్పి, వారిని మనతో చెలిమికి ప్రోత్సహించగలశక్తి సామర్థ్యాలే మనకు ఆసియాలో పెట్టనికోటవలె ఉపకరించగలవు.

ఆసియాఖండంలో జరుగుతున్న స్వాతంత్ర్యోద్యమాలకు వ్యతిరేకంగా మనం ఎందుకు మోక్యం కలిగించుకోగూడదో, ఇలాగ వ్యవహరించవలసిందని మనలను ఎందుకు ఒత్తిడి చేయరాదో పశ్చిమ యూరప్‌లోని మన మిత్రులు మనలను సవ్యంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

మిత్రరాజ్యసమితి ప్రతినిధులు డాక్టర్ సోకర్నో ప్రభృతులను కలుసుకోడానికి ఏర్పాటు

బటేవియా, జనవరి 10—

సుమత్రాకు దూరంగా బంకాదీవిలో డచ్‌వారి నిర్బంధంలో వున్న రిపబ్లికన్ నాయకులను తాము కలుసుకోవడానికి తగు సౌకర్యాలు కలుగజేయవలసిందని మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారు డచ్ ప్రభుత్వాధికారులను కోరినట్టు తెలుస్తున్నది.

త్రైరాజ్య మధ్యవర్తిత్వ సంఘంవారు బంకా దీవికి వెళ్ళడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవని, స్వేచ్ఛగా విమానాలు ఎప్పుడూ వెళుతూనే వున్నవని, అయితే నిర్బంధంలోవున్న రిపబ్లికన్ నాయకులను కలుసుకోవడానికి విలేఖరులకు అవకాశం ఇవ్వబడదని, డచ్ అధికారులు పత్రికా విలేఖరులకు తెలియపరిచారు.

త్వరలోనే నిర్బంధంలో వున్న రిపబ్లికన్ నాయకులు పత్రికా విలేఖరుల సమావేశం జరపడానికి ఏర్పాట్లు జరుగగలవని కూడా డచ్ అధికారులు తెలియచేశారు.

ఇండొనీసియాలో డచ్‌వారు ఏర్పరచనున్న తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వంలో రిపబ్లికన్‌లకు ఇవ్వవలసిన స్థానాలను గురించి నేటిరాత్రి జరుగనున్న ఫెడరల్ రాష్ట్రాలఅధిపతులు వారిప్రతినిధుల సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు జరగగలవని తెలుస్తున్నది.

తూర్పుజావాలో మలాంగ్‌కు తూర్పుగా నలభై మైళ్ళ దూరంలో వున్న తెపో రబ్బరుతోటల స్కాటిష్ మేనేజర్ మిస్టర్ మెక్ఫర్సన్ ఈ తోటపై గొరిల్లాలు దాడిచేసినప్పుడు, వారిచేతిలో మరణించాడని ప్రకటించబడింది.

డచ్‌వారు ప్రారంభించిన ఈ పోరాట పరిణామంగా ప్రప్రథమంగా మరణించిన బ్రిటిష్ పౌరుడు మెక్ఫర్సన్ మాత్రమేనని తెలుస్తున్నది ఇందులో పని చేస్తున్న ముగ్గురు డచ్ ఉద్యోగులు ప్రాణాలతో తప్పించుకు పారిపోయినట్టు తెలుస్తున్నది.

తూర్పు మధ్యజావాలో గొరిల్లాల పోరాటం తీవ్రతరమైనందున డచ్‌వారు, ఈ ప్రాంతాలలో వున్న తమ సేనలకు విమానాలద్వారా సరఫరాలను పంపిస్తున్నట్టు తెలుస్తున్నది.

బటేవియాకు 120 మైళ్ళ ఆగ్నేయంగావున్న తాసిక్‌మలయాలోను, బటేవియాకు 50 మైళ్ళ ఉత్తరంగావున్న సోకబోమీలోను గొరిల్లాల చర్యలు తీవ్రతరమైనట్టు తెలుస్తున్నది.

ఇండొనీసియాకు సంబంధించి నంతవరకు తమ విధానాన్ని వివరిస్తూ బ్రిటిష్‌ప్రభుత్వం త్వర

ఈజిప్టునుంచి జావావరకు డచ్‌వారికి మార్గావరోధం

ఆసియా మహాసభ సాధించగల ఫలితాలను గురించి డాక్టర్ సోమిత్రో ఆశాభావం

పరస్పర సంరక్షణకోసం ప్రాచ్యరాజ్యాలు కూడా యూనియన్‌లుగా ఏర్పడవచ్చునని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 11—

త్వరలో జరుగనున్న ఆసియా రాజ్యాల మహాసభ ఫలితంగా ఈజిప్టు లగాయతు, జావావరకుగల విశాల ప్రాచ్య భూభాగంలోవున్న నౌకాశ్రయాలలో, విమానాశ్రయాలలో, ఇండొనీసియాపై దురాక్రమణ సాగిస్తున్న డచ్‌వారికి నిలువ నీడలేక పోవచ్చునని, రహదారి సౌకర్యాలు వుండకపోవచ్చునని, డచ్‌వారిపై ఆర్థిక ఆంక్షలు తీవ్రతరంగా అమలుజరపబడవచ్చుననే ఆశాభావాన్ని ప్రకటిస్తూ, అమెరికాలో ఇండొనీసియా రాయబారి డాక్టర్ సోమిత్రో నేటి ఉదయం ఇండొనీసియా రాయబారి కార్యాలయంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగించాడు.

త్వరలో జరుగనున్న ఆసియా మహాసభ, ఏ పద్ధతులను అనుసరించినట్టయితే ఇండొనీసియాకు తగు మేలు చేకూరగలదనే అంశాన్ని వివరిస్తూ తాను, తన సహచరులు ఒక నివేదికను తయారు చేస్తున్నామని, దానిని మహాసభకు అందచేయగలమని కూడా డాక్టర్ సోమిత్రో ప్రకటించాడు.

ఆసియా మహాసభ సాధించగల సత్ఫలితాలను వివరిస్తూ, రాజకీయ ప్రయోజనాలను సాధించడం కోసం, ఇండొనీసియాను బంతివలె ఇటూ, అటూ విసిరివేస్తున్న భద్రతాసంఘం, మిత్రరాజ్యసమితి కోల్పోయిన అధికారం, ప్రతిష్ఠ, ఈ మహాసభ వల్ల పునరుద్ధరించబడవచ్చుననే ఆశాభావాన్ని డాక్టర్ సోమిత్రో వివరించాడు.

లోనే ఒక ప్రకటన చేయగలదని ఇందువల్ల ఆసియా ఖండంలో పాశ్చాత్యరాజ్యాలపట్ల ప్రబలిన అనుమానాలు కొంతవరకు తొలగిపోగలవని వాషింగ్టన్‌లోని అభిజ్ఞ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

మిత్రరాజ్యసమితిని త్రోసి రాజనడానికి జరుగుతున్న ప్రయత్నమే ఆసియా మహాసభ అని కొందరుచేసిన విమర్శ అనుచితమని అన్యాయమని వ్యాఖ్యానిస్తూ ఆసియా మహాసభ మిత్రరాజ్య సమితిని పూర్తిగా బలపరచగలదని డాక్టర్ సోమిత్రో నొక్కి వక్కాణించాడు. ఈ వ్యవహారంలో ఇండొనీసియా సమస్య ఒక్కటేకాదని, మిత్రరాజ్య సమితి సభ్యులైనవారు మిత్రరాజ్య సమితి ప్రణాళికలో పేర్కొనబడిన ప్రాథమిక స్వత్వాలను సైతం ధిక్కరించిన అంశాలు చేరి వున్నవని కూడా డాక్టర్ సోమిత్రో వివరించాడు. ఇండొనీసియాను రక్షించడానికి తగు చర్యలు తీసుకోవడంలో ఈ మహాసభ మిత్రరాజ్య సమితి ప్రధాన సూత్రాలను తప్పక బలపరచగలదనికూడా డాక్టర్ సోమిత్రో వివరించాడు.

మిత్రరాజ్య సమితిని బలపరచగలవని చెప్పకుంటూ, కొన్ని రాజ్యాల కూటములను ఏర్పరచుకునే హక్కు ఒక్క పాశ్చాత్య రాజ్యాలకు

(మిగతా 2 వ పేజీలో)

ఇండియాకు అంతర్జాతీయ బ్యాంకి ఋణం

ముందుగా టెక్నికల్ కమిటీ ప్రయాణం

వాషింగ్టన్, జనవరి 10— ఇండియాకు టెక్నికల్ కమిటీని పంపించాలని అంతర్జాతీయ బ్యాంకివారు నిర్ణయించారు గనక, బహుశా ఇండియాకు ఆ బ్యాంకివారు ఋణం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నవి.

అంతర్జాతీయ బ్యాంకి అసిస్టెంట్ (ఋణాలు ఇచ్చే శాఖ) డైరెక్టర్ మిస్టర్ ఎ. ఎస్. జి. హోర్ నాయకత్వాన, టెక్నికల్ కమిటీ వచ్చేబుధవారంనాడు ఇండియాకు బయలుదేరతారు. జనవరి 23 నాటికి న్యూఢిల్లీ చేరగలరు.

అంతర్జాతీయ బ్యాంకి చైర్మన్ మిస్టర్ జాన్ మాక్లో ఈ విషయాన్నిగురించి నేడు ప్రకటిస్తూ ఇండియాకు ఎంత ఋణం ఇస్తారు అన్న విషయాన్నిగురించి చెప్పడానికి నిరాకరించారు: అప్పు కావాలని ముందుగా సంప్రతింపులు జరిగి తరువాత, వారి అవసరాలేమిటో పరిశీలన జరిగిన, దీర్ఘకాల ప్రణాళికలకు బ్యాంకి సహాయం ఎంతవరకు ఏవిధంగా కావాలో నిర్ణయం జరుగుతుందనికూడా ఆయన అన్నారు.

కనక అప్పుతీసుకోవడానికి గల అవకాశాలను గురించి ఇండియా ప్రభుత్వం అంతర్జాతీయ బ్యాంకివారికి విజ్ఞప్తి చేసినట్టుగా భావించడం జరుగుతుంది.

టెక్నికల్ కమిటీవారు ముందుగా ఇండియా ఆర్థికపరిస్థితులను గురించి పరిచయం కలగజేసుకొని, ఆతరువాత వ్యవసాయాభివృద్ధి (రైల్వే) అభివృద్ధిలక్ష్యం గల ప్రణాళికలను పరిశీలిస్తారని కూడా చెప్పారు. దేశంలోని వ్యవసాయాభివృద్ధి, రైల్వేల అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే బ్యాంకివారు అప్పుపెట్టడానికి అవకాశం వుంటుంది.

రైల్వే టెక్నీషియన్లు, వ్యవసాయశాఖ నిపుణులతో కలిసి ఈ కమిటీవారు ఆరువారాలపాటు ఇండియాలో వుంటారని తెలుస్తున్నది.

ఇండియా రిజర్వ్‌బ్యాంకి కొత్త గవర్నర్

జూన్‌లో పదవీస్వీకరణ

("ఆంధ్రప్రభ" విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 10— ప్రస్తుతం వాషింగ్టన్‌లో ఇండియా రాయబారిగా పనిచేస్తున్న సర్ బెనెగల్ రామారావు సర్ చింతామణి దేశ్‌ముఖ్‌స్థానే ఇండియా రిజర్వ్ బ్యాంకి గవర్నర్‌గా నియమించబడనున్నారని తెలుస్తున్నది. వచ్చే జూన్ నెలలో ఈయన నూతన పదవీస్వీకరణ చేస్తారు. ఈ విషయమై ఒకటి రెండు రోజుల్లో అధికార ప్రకటన వెయ్యబడవచ్చు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 12, బుధవారం

ఆర్థిక దుస్థితి

ప్రభుత్వ ఆర్థిక, పారిశ్రామిక విధానాలకు అసంతృప్తి చెందవలసినవారేమి, ఆందోళన పడవలసినవారేమి సామాన్య ప్రజలే.

స్వరాజ్యసంసిద్ధితో శాంతి, సుభిక్షలకు తాము నోచుకోగలమని వారు కొండంత ఆశ పెట్టుకున్నారు.

ఇంతగా ఆశ పెట్టుకున్నందుకు కొంతవరకైనా అది ఫలించ లేదు సరిగదా, వారి బ్రతుకు మరింత హీనమైపోయింది; భారమైపోయింది.

యుద్ధం ముగిసి మూడేళ్లు దాటింది; స్వరాజ్యం సిద్ధించి సంవత్సరం దాటింది. అయినా, ఇదివరలోకంటె ఈనాడే కూటికి ఎక్కువ కటకట, ఈనాడే గుడ్డకు ఎక్కువ గిజగిజ, ఈనాడే కొంపకు ఎక్కువ తహతహ.

ప్రాణాలను నిలుపుకోడానికే ఇంతగా గాసిలిపోతున్న ఈ సామాన్య ప్రజలలోకంటె ఎన్నో రెట్లు ఎక్కువగా మన వణిక్ప్రముఖులలో నేమి, మన పారిశ్రామిక వేత్తలలో నేమి అసంతృప్తి రేకెత్తడం వింత కాదా? ఆందోళన ప్రబలడం విడ్డూరం కాదా?

యుద్ధం ప్రపంచానికి ఎంత హానికరమైతే నేమి? దేశానికి ఎంత సంకటసమమమైతే నేమి? అది మన వణిక్ప్రముఖులకు, మన పారిశ్రామికవేత్తలకు జన్మ తరించిపోగల సదవకాశంగా తోచింది. సంపాదనకు వీరికి రెండు చేతులు చాలలేదు; ప్రోగుచేసుకోడానికి ఎన్ని గల్లాపెట్టెలైనా చాలలేదు. అయినా వీరికి తృప్తి లేకపోయింది.

నిజానికి ఇది ఆశ్చర్యకర విషయం కాదు? ధన పిపాస తృప్తి నెరగనట్టిది. ముందుగా అది రగుల్కొనరాదే గాని, ఒకసారి రగుల్కొన్న పిదప ఎంతగా చల్లార్చితే అంతగా అది ప్రజ్వలిస్తుంది.

దేశం దోపిడిలో పెద్ద వాటా పంచుకొంటున్న బ్రిటిష్ వారు వైదొలగి పోవడంతో ఇక బంగారు మేడలను కట్టవచ్చునని వీరు ఆశించినట్టున్నారు. లేకపోతే, వీరి కింత అసంతృప్తి దేనికి? ఆందోళన దేనికి?

మన దేశంలో గల దారిద్ర్యం దృష్ట్యా, దైన్యం దృష్ట్యా స్వరాజ్య ప్రభుత్వం సోషలిస్ట్ ఆర్థికవిధానాన్ని అనుసరించడం సముచితమయ్యేది. అయినా, అది జరగ లేదు. కనీసం కరాచీ కాంగ్రెస్ చేసిన ప్రాథమిక స్వత్వాల పూర్తిగా మన్నించడమైనా సంభవించలేదు.

కేపిటలిస్ట్, సోషలిస్ట్ ఆర్థిక వ్యవస్థలకు మధ్యమమార్గాన్ని అనుసరించాలనే నిర్ణయం మాత్రమే జరిగింది. ఈ నిర్ణయంలోకూడా మొగ్గు కేపిటలిస్ట్ వ్యవస్థ వైపుకే.

ఇందుకు కేపిటలిస్ట్‌లు సంతోషించడంలేదు సరిగదా, ప్రభుత్వ ఆర్థిక, పారిశ్రామిక విధానాలను భగ్నం చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు.

ప్రస్తుతానికి దాదాపు అన్ని కీలక పరిశ్రమలను మీరే నిర్వహించుకొనవచ్చుననీ, పది సంవత్సరాల తర్వాత నాటి దేశ పరిస్థితులనుబట్టి పారిశ్రామిక విధానాన్ని పునః పరిశీలించగలమని చెప్పడం చాలదట. సర్వకాల సర్వావస్థలలో సమస్త పరిశ్రమలను మీరే యథేచ్ఛగా నిర్వహించుకొనవచ్చునని చెప్పివెయ్యాలట.

నూటికి ఇంతకు మించకుండా మీరు లాభాలు పుచ్చుకోవచ్చుననడం చాలదట. "వీలైనంతగా లాభాలను తియ్యండి. మీ కెవ్వరు అడ్డువస్తారో మేము చూస్తాముగా!" అని చెప్పాలట.

తమ కోర్కెలు ఎంత విపరీతమైనవైనా, వాటిని నెగ్గించుకొని తీరడానికే ప్రస్తుతం మన వణిక్ప్రముఖులు, మన పారిశ్రామిక వేత్తలు పట్టుదల చూపుతున్నారు.

ఈస్థితిలో ప్రభుత్వ ఆర్థిక, పారిశ్రామిక విధానాలు జయప్రదం కావడం వాటికి ప్రజాసహకారం లభ్యమైనప్పుడే. ఈ ప్రజా సహకారానికే నిన్నను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

అయితే, ప్రభుత్వానికి అవసరమైన ప్రజాసహకారం లభ్యంకావడం వణిక్ప్రముఖుల, పారిశ్రామిక వేత్తల ఒత్తిడికి కొంచెం కొంచెంగా లొంగిపోవడం మరి జరగదన్న హామీ లభించినప్పుడే.

ఇప్పటి ధరలు విపరీతమైనవి కనక, వీటిని స్థిరీకరించడం జరగదని, స్థిరీకరణకు ముందుగా వీటిని తగ్గించివేయడం ప్రభుత్వ లక్ష్యమని నిన్నను ప్రభుత్వం తరఫున గవర్నర్-జనరల్ చేసిన ప్రకటనను ఇట్టి హామీగా పరిగణించవచ్చునేమో:

ఇండియాలో విదేశీయుల పెట్టుబడి

ఫిబ్రవరిలో పండిట్ నెహ్రూ ప్రకటన?

లండన్, జనవరి 10— ఇండియాలో విదేశీయుల పెట్టుబడుల గురించి ఢిల్లీ ప్రభుత్వం తన విధానాన్ని వివరిస్తూ త్వరలో ప్రకటిస్తుందని ఇక్కడి వాణిజ్యవర్గాలు అభిప్రాయపడుతున్నట్టు యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు:

ఫిబ్రవరి ఒకటవతేదీన ఇండియా పార్లమెంటు సమావేశం జరిగినప్పుడు ప్రధాని పండిట్ నెహ్రూ ఈ విషయమై ఒక ప్రకటన చేస్తాడని విశ్వసిస్తున్నారు.

విదేశీయ పెట్టుబడులకు తగిన పూచీ, వారి సంపాదన, పెట్టుబడి, అవసరమైతే స్వదేశానికి ట్రాన్స్‌ఫర్ చేసుకోవడానికి తగిన మారక సౌలభ్యం, కలగజేస్తామని ఆ ప్రకటనలో వివరణ జరగ గలదట.

"ఆసియా మహాసభ ఆదర్శం"

భద్రతాసంఘాన్ని బలపరచడమేనని ఇండియా ప్రభుత్వోద్యోగి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 11— జనవరి 20 వ తేదీని న్యూఢిల్లిలో జరుగనున్న ఆసియారాజ్యాల మహాసభ, ముఖ్యంగా ఇండొనీసియా పరిస్థితిని చర్చించడానికే సమావేశమవుతున్నది. ఈ సభ జరుగుతున్నది. డచ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భద్రతాసంఘం తగు చర్య తీసుకునేటట్టు ప్రోత్సాహించడమే కాని, దానికి బదులుగా మరొక చర్య తీసుకోవడానికి కాదని ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు పత్రికావిలేఖరులగోష్ఠిలో వివరించాడు.

ఈ సభలో జరిగే చర్చలవల్ల సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఆసియా రాజ్యాలవారు ఎంత తీవ్రంగా అసహ్యించుకుంటున్నారో భద్రతాసంఘానికి స్పష్టంగా తెలియగలదనికూడా ఈ ఉద్యోగి వివరించాడు.

ఇండియా ప్రభుత్వం ఆహ్వానాన్ని గురించి ఈ మహాసభకు హాజరు కాగలమని సౌదీ అరేబియా, ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్, ఈజిప్ట్, లంక, బర్మా దేశాలు ఇంతవరకు తమ సమ్మతిని తెలియపరచినవి.

సయాం, టర్కీ, చైనా దేశాలు, ఈ మహాసభ ఆశయాలతో తాము ఏకీభవిస్తున్నామని తెలియపరచినా సభకు హాజరు కాకపోవచ్చునని తెలుస్తున్నది. లంక ప్రతినిధుల సభా నాయకుడు మిస్టర్ బండార్ నాయకే లంకతరఫున ప్రతినిధిగా ఈ సభకు హాజరుకావచ్చునని తెలుస్తున్నది. ఈ సమావేశానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇద్దరు ప్రతినిధులను పంపగలదని తెలుస్తున్నది.

ఇండియా, ఐర్లెండ్‌లు

రాయబారుల నియామకానికి నిర్ణయం

న్యూఢిల్లీ జనవరి 10— ఇండియా, ఐర్లెండ్‌లమధ్య ప్రస్తుతంవున్న స్నేహపూర్వక సంబంధబాంధవ్యాలను మరింత దృఢతరం చేసుకోడానికై రాయబారులను నియమించుకోడానికి నిర్ణయించినట్లుగా నేడు ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

వార్ధా, జనవరి 11— డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యం కుదురుకుంటున్నది. బహుశా జనవరి 29 వ తేదీన న్యూఢిల్లీ వెడతారని, జనవరి 30 వ తేదీన జరుగు గాంధీజీ వర్ధంతి ఉత్సవంలో పాల్గొంటారని తెలుస్తున్నది.

1 వ పేజి తరువాయి

పాలస్తీనా

"ఇట్టిచర్యలు, ఇజ్రాయల్ - ఈజిప్షియన్ యుద్ధవిరమణ సభాషణలకు ప్రమాదం కలిగించగలవే తప్ప, అంతకంటె ప్రయోజనంలేదు."

ఇతడు లండన్ నుంచి ఇక్కడకువచ్చి, ఇంకా యిలా అన్నాడు:

"ఈజిప్తులో జరగగల సంభాషణలు ముఖ్యమైనవని మేము భావిస్తున్నాము.

"బ్రిటిష్ విధానం యుద్ధానికి దారితీయవచ్చు"

"టైమ్స్" పత్రిక వ్యాఖ్యానం

లండన్, జనవరి 11— మధ్య ప్రాచ్యంలో బ్రిటన్ అనుసరిస్తున్న విధానం మూలంగా ఇజ్రాయల్‌తో యుద్ధం రావడానికి అవకాశం కలదని నేడు "టైమ్స్" పత్రిక ఆతృత వెలిబుచ్చింది. ఇంకా ఈ క్రిందివిధంగా పేర్కొన్నది.

ప్రస్తుతం ఆతృత చెందడానికి, బ్రిటిష్ విమానాలు పడగొట్టబడినందున ఏర్పడ్డ పరిస్థితులు కారణం కాదు.

మధ్య ప్రాచ్యంలో బ్రిటన్ తనకు యుద్ధతంత్రరీత్యా కీలకమైన ప్రాంతాలను కాపాడుకోడానికి, తన ప్రత్యేక ప్రాముఖ్యాన్ని నిలబెట్టుకోడానికి సాహసంతో అనుసరిస్తున్న విధానం మూలంగా ఇజ్రాయల్ సైన్యాలతో సంఘర్షణకు దిగవలసిరావచ్చు. తమకు సహాయపడవలసిందని ఇజ్రాయల్ ప్రభుత్వం ఎంతోకాలం నుంచి అర్థించి, చివరకు ప్రాణం విసిగివున్నది. అందుచేత, ఉభయసైన్యాలకు సంఘర్షణ అసాధ్యంకాదు."

డొమినియన్ రాజ్యాల కమిషనర్లతో బెవిన్ సంభాషణలు

లండన్, జనవరి 10— పాలస్తీనా సమస్యపట్ల బెవిన్ అనుసరిస్తున్న విధానాన్ని అన్నివర్గాలవారు విమర్శిస్తున్నారు.

డొమినియన్‌రాజ్యాల హై కమిషనర్లతో బెవిన్ గత శనివారం మధ్యాహ్నం సమావేశం జరిపాడు. పాలస్తీనాపట్ల తన విధానాన్నివారికి వివరించి, తమతమ ప్రభుత్వాలకు పంపవలసిందని కోరాడు.

కాని, హైకమిషనర్లలో ఎవరుకూడా బెవిన్‌కు తమ అభిప్రాయాన్ని తెల్పలేదని తెలుస్తున్నది.

"మాంచెస్టర్ గార్డియన్" విమర్శ

నేడు "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక ఈ క్రిందివిధంగా విమర్శించింది:

"మధ్య ప్రాచ్యంపట్ల బెవిన్ ప్రమాదభూయిష్టమైన విధానాన్నిఅనుసరిస్తున్నాడు. ఇజ్రాయల్‌పై ముట్టడి జరపాలనే అభిప్రాయాన్ని బ్రిటిష్‌ప్రజలు అంగీకరించరని, ఇజ్రాయల్‌ను బెదిరించడానికి ఉద్దేశించబడిన చర్యలను సహించబోరని బెవిన్ తెలుసుకోవాలి."

ఈజిప్టునుంచి ఇజ్రాయల్ సైన్యాల నిర్గమనంపై అధికార ప్రకటన

టెల్‌అవీవ్, జనవరి 10— ఈజిప్షియన్ భూభాగం నుంచి ఇజ్రాయల్ సైన్యాలన్నీ ఉపసంహరించబడ్డాయని నిన్న రాత్రి ఇజ్రాయల్ ప్రభుత్వం ప్రకటించింది.

"జపాను నౌకలను నిషేధించాలి"

ప్రపంచ వాణిజ్యంలో పాల్గొన నివ్వరాదని అమెరికన్‌ల సూచన

వాషింగ్టన్, జనవరి 10— ప్రపంచ వాణిజ్యంలో జపనీస్ నౌకలకు స్థానంలేకుండా చెయ్యాలని నేడు నేషనల్ షిప్పింగ్ ఫెడరేషన్‌వారు ప్రతిపాదించారు.

జపాను ఆంతరంగిక వాణిజ్యానికి, విదేశవాణిజ్యానికి అవసరమైనదానికంటె ఎక్కువగా దాని నౌకావాణిజ్యం అభివృద్ధి కానివ్వరాదని వీరు ప్రకటించారు.

శాంతి ఒడంబడికకు అవకాశాలు

1949 లో కానరావని ఒక జాపనీస్ పత్రిక వ్యాఖ్య

టోకియో, జనవరి 10— జపాను శాంతి ఒడంబడిక 1949 లో జరగగల అవకాశం కానరావనీ, లేదా, రష్యా, అమెరికాల సంబంధాలు అభివృద్ధి అయ్యేవరకు ఇది జరగబోదనీ టోకియో వార్తా పత్రిక "యోమియూరి షింబున్" పత్రిక ప్రకటించింది

ఒడంబడిక జరగడానికి అనేక చిక్కులను ఎదుర్కోవలసి వున్నదనికూడా ఇది పేర్కొన్నది.

విమాన ప్రమాదంలో అయిదుగురి మరణం

రెండు అమెరికన్ విమానాలు గత శనివారం నాడు ఢీకొన్నఫలితంగా ఒక విమానం నిషినోమియా గ్రామంవద్ద ఒక ఫ్యాక్టరీపై కూలిపోయింది ఇద్దరు అమెరికన్ వైమానికులు, ముగ్గురు జాపనీస్ కార్మికులు మరణించారు.

ఫ్యాక్టరీలోని 26 మంది జాపనీస్ కార్మికులు గాయపడ్డారు.

ఈ రెండు విమానాలు వైమానిక శిక్షణ సందర్భంగా ఎగురుతూవుండగా ప్రమాదం జరిగింది రెండవవిమానం ప్రమాద పడినప్పటికీ సురక్షితంగా క్రిందకు దిగింది.

లండన్, జనవరి 10— మలయాలో బ్రిటిష్ మాజీ సర్వసేనాని సర్ లూయీ ఓల్‌ఫీల్ 76 సంవత్సరాల వయస్సుతో నేడు మరణించాడని ప్రకటించబడింది.

గత వారమే ఈయనభార్య మరణించింది.

1 వ పేజి తరువాయి

యునైటెడ్ స్టేట్సు బడ్జెట్ వివరాలు

కాంగ్రెస్ అనుమతిని కోరారుగాని, వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే అదంతా ఖర్చుపెట్ట బడదు.

భవిష్యత్తులో కార్యక్రమాలు విస్తృతపరచబడగలవనీ, నౌకలను, విమానాలను విశేషంగా నిర్మించవలసి వస్తుందనీ, అందువల్ల ఆ పైసంవత్సరానికి ఇంకా ఎక్కువ ఖర్చు తగులుటాటు కాగలదనీ ప్రెసిడెంట్ అన్నాడు.

అమెరికన్ సాయుధదళాలు శాంతి సమయంలో మున్నెన్నడు లేనంత శక్తివంతంగా వుండగలవని కూడా ఆయన అన్నాడు.

వైమానికదళ సంపత్తి ఇప్పుడున్న విధంగానే వుంటుంది. కనీసం 48 కాంబట్ (గ్రూపులు) 12 స్క్వాడ్రన్‌లు; 28 జాతీయ రక్షణ విమానదళాలు వుంటవి. 1950 నాటికి అన్నిరకాల విమానాలు 9,200 వుండాలని తలపెట్టబడింది.

ఇంతవరకు రిపబ్లికన్‌లకు మెజారిటీగల కాంగ్రెస్ 70 గ్రూపులుగల విమానదళం వుండాలని పట్టుబడుతూ వచ్చింది. కాని, మిస్టర్ ట్రూమన్ దీనికి నిరాకరించాడు.

సైనిక దళాలలో మొత్తం 6,77,000 మంది వుంటారనీ, 3,25,000 మందితో ఒక జాతీయ రక్షణదళం వుంటుందనీ, వీరు కాక 2,30 000 మంది రిజర్వులో వుండగలరని ప్రెసిడెంట్ అన్నాడు.

నౌకాదళంలో 731 నౌకలు వుంటవని మొత్తం 5,27,000 మంది నావికులు వుంటారనీ, నౌకా నిర్మాణానికి 40 కోట్ల 60 లక్షల డాలర్లు బడ్జెట్‌లో కేటాయించబడినవనీ ఆయన అన్నాడు.

నైనికసహాయ కార్యక్రమంలో ఖర్చుపెట్టవలసిఉంగల మొత్తాలుకాక, 1949—50 వ సంవత్సరానికి అంతర్జాతీయ కార్యకలాపాల నిమిత్తం 670 కోట్ల డాలర్లు వ్యయపరచబడుతుంది. ఇందు నిమిత్తం 1948-49 సంవత్సరంలో 720 కోట్ల డాలర్లు వ్యయపరచబడినాయి.

ఈ మొత్తంలో నూటికి 70 వంతులు యూరప్ ఆర్థిక పునరుద్ధరణ నిమిత్తం వినియోగించబడవచ్చు.

ఆయా దేశాలు ఆర్థికంగా పుంజుకొంటున్న కొలదీ ఆర్థిక సహాయం తగ్గించబడుతూ వుంటుందని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

మార్షల్ ప్రణాళిక కాక గ్రీసు, టర్కీ, చైనా, కొరియా దేశాలకు ఇక ముందుకూడా సహాయం చెయ్యబడుతూనే వుంటుంది.

చైనాకు కొత్తగా సహాయం లేదు

చైనా సహాయం నిమిత్తం 4 కోట్ల 90 లక్షల డాలర్లు మాత్రమే ప్రత్యేకించబడినాయి. గ్రీసు, టర్కీల సహాయం నిమిత్తం అదనపు 13 కోట్ల 60 లక్షల డాలర్లు వ్యయపరచవలసి వుంటుందని కూడా అంచనా వెయ్యబడింది.

విదేశాల - ముఖ్యంగా జపాన్, జర్మనీల సహాయం నిమిత్తం 100 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టబడగలదని తాత్కాలికంగా అంచనా వెయ్యబడింది క్రిందటి సంవత్సరపు మొత్తంకంటె ఇది తక్కువ అన్నమాట.

అంతర్జాతీయ వాణిజ్య వ్యాపారాలను వృద్ధిపరచే నిమిత్తం ఎగుమతి, దిగుమతి వ్యవహారాల బ్యాంకికి ఋణమివ్వడానికి 14 కోట్ల 60 లక్షల డాలర్ల వ్యయంకాగలదని అంచనా వెయ్యబడింది.

పరమాణుశక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి పుపకరించగల సాధన విధానాలను అభివృద్ధిపరచే కార్యక్రమానికి ప్రాధాన్య మివ్వబడిందని ఆయన వక్కాణించాడు.

ఇక, ఆంతరంగిక విషయాలు:— మాజీ సైనికుల సౌకర్యార్థం పదిలక్షల డాలర్లు; ఆరోగ్య శాఖకు, సంఘశ్రేయస్సుకు 23 కోట్ల 80 లక్షల డాలర్లు; స్వాభావిక సాధన సంపదభివృద్ధికి 18 కోట్ల 10 లక్షల డాలరు: రహదారులకు, రవాణాకు 158 కోట్ల 60 లక్షల డాలర్లు ప్రత్యేకించబడినాయి.

బడ్జెట్టులో మరికొన్ని ముఖ్యవిషయాలు:

(1) ఆటసంగావున్న దేశాలకు యుద్ధంవల్ల కలిగిన నష్టాలకు పరిహారమివ్వడానికి 1,70,00,000 డాలర్లు:

(2) ఫిలిప్పైన్స్ దీవులకు సహాయార్థం 21 కోట్ల 40 లక్షల డాలర్లు:

(3) ప్రపంచ శరణార్థుల సంస్థకు 7 కోట్ల డాలర్లు:

(4) పాలస్తీనా శరణార్థుల సహాయం నిమిత్తం మిత్రరాజ్యసమితి ప్రారంభించిన కార్యక్రమ నిర్వహణకు 1,60,00,000 డాలర్లు:

(5) ప్రపంచ ఆహారసంస్థకు తాత్కాలికంగా ఋణాలు.

ఇండియా పార్లమెంట్ బడ్జెట్టు సమావేశం

ఎజెండా వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 10— ఇండియా పార్లమెంట్ బడ్జెట్టు సమావేశంలో అనధికార బిల్లులను, తీర్మానాలపైన చర్చ జరిపే నిమిత్తం నాలుగు రోజులు ప్రత్యేకించబడినాయి. ఫిబ్రవరి 11 వ తేదీన, ఏప్రిల్ 4 వ తేదీన అనధికారబిల్లులు, ఫిబ్రవరి 3,16 తేదీలలో అనధికార తీర్మానాలు చర్చించబడుతవి.

ఫిబ్రవరి 15 వ తేదీన రైల్వే బడ్జెట్టు ప్రవేశపెట్టబడుతుంది ఫిబ్రవరి 18 వ తేదీన దానిపై చర్చ సాగుతుంది. గ్రాంటులను కోరే డిమాండులపై ఫిబ్రవరి 21 వ తేదీన వోటింగు జరుగుతుంది. ఫిబ్రవరి 28 వ తేదీ రోగా బడ్జెట్టు ప్రవేశపెట్టబడుతుంది. మార్చి 3, 4 తేదీలలో దానిపై చర్చ సాగుతుంది.

ఖాదీ ఉపయోగం

మద్రాస్, జనవరి 10— ఖాదీగుడ్డను వస్త్రకీగాగాని, ప్యాకింగ్ పనులకుగాని ఉపయోగించరాదని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువుచేసినట్లు తెలుస్తున్నది.

కొన్ని శాఖలలో అధికారులు ఎట్టి వివక్షణ లేకుండా ఖాదీగుడ్డను ఉపయోగిస్తూవుండడంవల్ల ఆ అలవాటుకు స్వస్తి చెప్పేనిమిత్తం ప్రభుత్వం పైవిధంగా ఆదేశించినదట.

1 వ పేజి తరువాయి

ఇండొనీసియా

ముఖ్యమే ఎందుకు వుండాలని ప్రశ్నిస్తూ, తమందరికి సర్వసామాన్యమైన హక్కులను సంరక్షించుకుంటూ, మిత్రరాజ్య సమితి బలపరచడానికి ఇరాన్ ప్రాంతీయమైన యూనియన్‌గా ఏర్పడే అవకాశం ఆసియా రాజ్యాలకు ఎందుకు వుండకూడదనికూడా డాక్టర్ సోమిత్రో ప్రశ్నించాడు.

ఈ మహాసభ ఫలితంగా ఒక శాశ్వత సంస్థను ఏర్పరచడానికి ఏమైనా ఏర్పాట్లు ఆలోచించారా? అని ప్రశ్నించగా ఇప్పటివరకు అలాంటి ఏర్పాటేమీ ఆలోచనలోలేదని, అయితే అలాంటి సంస్థ ఏర్పడుతుందో లేదో, తాను అప్పుడే చెప్పలేనని డాక్టర్ సోమిత్రో అన్నాడు.

అయితే ఈ మహాసభలో పాల్గొనగల దేశాలకుగల హక్కులను పరస్పరం సంరక్షించుకోడానికి ఒక శాశ్వత సంఘాన్ని నెలకొల్పాలనే సూచనకు మహాసభ ఆమోదం లభించినా దాని అగ్రగణ్యతలోనని డాక్టర్ సోమిత్రో వివరించాడు. కేవలం ఇండొనీసియా పరిస్థితిని చర్చించడానికే సమావేశపరచబడుతున్నందున ఇండొనీసియా రిపబ్లిక్‌ను పునరుద్ధరించడానికి తీసుకోదగు చర్యలనుగురించే ఈ మహాసభలో విశేషంగా చర్చింపబడవచ్చు. కాని అదేసమయంలో, ఆసియా రాజ్యాల హక్కులను పరస్పరం సంరక్షించుకోడానికి అనుసరించదగు చర్యలను గురించికూడా చర్చ జరుగవచ్చునని డాక్టర్ సోమిత్రో అన్నాడు.

డచ్ ప్రధాని కృషి వైఫల్యం

డాక్టర్ సోదర్సనో ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11— ఆసియా రాజ్యాల మహాసభను జరపడానికి జరుగుతున్న సన్నాహాలు, ఈ మహాసభ ప్రారంభమయ్యేలోగా తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి డచ్ ప్రధాని చేస్తున్నకృషి ఈ రెండింటి దృష్ట్యా ఇండొనీసియా పరిస్థితిని వివరిస్తూ ఇండియాలో ఇండొనీసియన్ ప్రతినిధి డాక్టర్ సోదర్సనో క్రింది ప్రకటన చేశాడు.

1. (ఎ) డచ్ ప్రధాని ఇండొనీసియాకు వచ్చి పదిహేను రోజులయినా, ఆయన ఇంతవరకు సాధించింది ఏమీలేదు.

(బి) ఇండొనీసియా వైఖరిలో కొంచెం మార్పు కానవస్తున్నదని పత్రికలలో ప్రచురించబడ్డ వార్తను ఇండొనీసియా నాయకుల దగ్గరనుంచే వచ్చినదని చెప్పడానికి వీలులేదు.

(సి) నిన్నటి ప్రకటనలో డాక్టర్ సుకర్ణో నివరించినట్లు, డాక్టర్ సోకర్నో, డాక్టర్ హట్టా, షరీర్లు మాత్రమే బాధ్యతగల నాయకులని. అవసరమైతే ప్రభుత్వంతో చర్చించిన తరువాత వారు పేసే ప్రకటనలకే రిపబ్లికన్‌లు కట్టుబడివుండగలరని పునరుద్ఘాటించడమైనది.

ఆయుధశక్తి ఆసియారాజ్యాల మహాసభ ప్రయత్నాలను ముక్కలోనే త్రుంచివెయ్యడానికి డచ్ వారు పన్నినపన్నాగం ఆదిలోనే విఫలమైపోయింది.

2 (ఎ) భద్రతాసంఘం నిర్ణయించిన తరువాత మూడురోజులకు జావాలో యుద్ధవిరమణ ఉత్తరువును జారీచేశారని. ఆ తరువాత మరొక మూడురోజులకు సుమత్రాలో విరమణ ఉత్తరువునే జారీ చేయగలమని డచ్‌వారు ప్రకటించారు. అసలు సంగతి ఏమంటే సుమత్రాలో నైరుతిగావున్న అనధర్మ ప్రభుత్వం రాజధానిపై డచ్ విమానాలు ఈ యుద్ధవిరమణ ఉత్తరువు జారీచేసిన రెండు రోజులకు తరువాత బాంబులు వేశాయి.

(బి) ఇప్పుడు కేవలం రిపబ్లికన్ ప్రాంతాలలోనే కాక, జావా సుమత్రాలలోని డచ్ ఆక్రమిత ప్రాంతాలలోకూడా గెరిల్లా యుద్ధం జరుగుతున్నది. మరాంగ్, సురబాయా, పెమలాంగ్, వరాంగ్, మేదన్‌వంటి పెద్ద పట్టణాలన్నింటిలో యుద్ధం జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

డచ్‌వారు ఆక్రమించుకొన్న ప్రాంతంలో సోమవారం రైలుపట్టాలను, వంతెనలను ధ్వంసం చేసివేసినందున రైళ్ళ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయినాయి.

డచ్‌వారితో సహకరించడానికి అంగీకరించినందుక ప్రభుత్వోద్యోగులు ఎంతెంతటి కఠిన శిక్షలను పడికావలసివస్తున్నదో దానినిబట్టే రిపబ్లికన్‌ల ప్రతిఘటన ఎంత తీవ్రతరంగా వున్నదో స్పష్టంగా తెలియగలదు.

ఇండొనీసియానుండి డచ్ సేనలను తొలగించి శాంతి నెలకొల్పడమే ప్రపంచశాంతికి, అభ్యుదయానికి క్రమవికాసానికి అత్యవసరమని ప్రపంచం త్వరలోనే గ్రహించకపోదు.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సహాయంచేసే విషయమై అసలు అందకుండా పోకన పొందకుండా అమెరికా ప్రభుత్వం వ్యవహరిస్తున్నప్పటికీ అమెరికాలోని సామాన్య ప్రజానీకంమాత్రం ఇండొనీసియాకు సహాయం చేయాలని ఏకగ్రీవంగా హెచ్చరిస్తున్నారని వివరిస్తూ డాక్టర్ సోమిత్రో ఇంకా ఇలా అన్నాడు:—

"నిర్మాణ రాజ్యం యూనియన్‌లో హాలెండ్‌కు హానికర సమస్య వుండకుండేట ఈ విషయమై అమెరికా విదేశాంగశాఖ అతి జాగ్రత్తగా వ్యవహరించవలసి వస్తున్నదని అనుకుంటున్నాను.

మార్షల్ ప్రణాళికద్వారా హాలెండ్‌కు అమెరికా సహాయం చేసే పుండకపోయినట్లయితే ఇండొనీసియాలో ఇంతటి పెద్ద సైన్యాన్ని హాలెండ్ పోషించడం అసంభవం. అమెరికా ప్రభుత్వాధికారులు కొందరు చేసిన ప్రకటనలు ఇండొనీసియనులలో అనుమానం రేకెత్తించే విధంగా వున్నప్పటికీ, ఇండొనీసియా సమస్యను న్యాయంగా పరిష్కరించడానికి గల సముచితంగా వ్యవహరించవలసిందని డచ్‌వారికి అమెరికా హెచ్చరించగలదని నేను ఆశిస్తున్నాను."

ప్రస్తుతం డచ్ ప్రధాని ఇండొనీసియాకు వెళ్ళడంలో గల అంతర్యం మున్ముందు స్థాపించగలమని వారు ప్రచారం చేస్తున్న తాత్కాలిక ప్రభుత్వం నకనుపైనదే కావచ్చునన్న దుర్భ్రమ కలిగించడమే ప్రధానాశయమని, కొంతమంది కీలుబొమ్మలు వారు అనుమన్నట్టు ఆడడానికి సిద్ధం కానున్నప్పటికీ ఇండొనీసియనులు సహకారాన్ని డచ్‌వారు పొందడం కల్లోని వార్త కాగలదని, డచ్‌వారికి లభ్యంకాగల కీలుబొమ్మలు ఇండొనీసియనులను ప్రాతినిధ్యం వహించజాలరని కూడా డాక్టర్ సోదర్సనో అన్నాడు.

తదనంతరం ఇండొనీసియన్ గెరిల్లాదళాలు సాగిస్తున్న పోరాటాన్ని గురించికూడా డాక్టర్ సోమిత్రో వివరించాడు.

రాష్ట్రపతి చెన్నపురి ప్రయాణం

కార్యదర్శి శ్రీ వెంకటరావుగారితో సహా

న్యూఢిల్లీ, జనవరి 11— రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు రేపు ఇక్కడనుంచి విమానంమీద బయలుదేరి చెన్నపురి వెళుతున్నారు. జనవరి 25 నాటికి తిరిగి న్యూఢిల్లీ వస్తారని అనుకుంటున్నారు.

మహిళకు మద్రాసు మంత్రి పదవి

చెన్నపురి ఆంధ్ర మహిళల తీర్మానం

మద్రాసు, జనవరి 10— అఖిల భారత మహిళా మహాసభ చెన్నపురి శాఖకు చెందిన ఆంధ్ర మహిళలు గడచిన గురువారంనాడు హిందీ ప్రచారసభలో (త్యాగరాయనగర్) సమావేశమై ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభకు ఐదుగురు ప్రతినిధులను ఎన్నుకొన్నారు. జనవరి 18, 19 తేదీలలో ఏలూరులో ఆంధ్ర రాష్ట్ర మహిళాసభ జరుగనున్నది.

కాశ్మీర్‌లో యుద్ధ విరమణకు ఉత్తరువు చేసినందుకు పండిట్ నెహ్రూను అభినందిస్తూ, థార్ కమిటీ నివేదికపట్ల అసమ్మతి ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు.

మద్రాసు మంత్రివర్గంలో శ్రీ కళా వెంకట్రావు గారి స్థానే మహిళను నియమించవలసిందిగా ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్‌ను అర్థిస్తూ మరొక తీర్మానం చేశారు.

చెన్నపురిలో కమ్యూనిస్టు అరెస్టు

మద్రాసు, జనవరి 10— శ్రీ ఎమ్. జగన్మోహనరావుగారిని పోలీసులు నిన్న సాయంకాలం చెన్నపురిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డువద్ద అరెస్టుచేశారు.

శ్రీ జగన్మోహనరావుగారు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కమ్యూనిస్టని, ఆయనపై అరెస్టు వారెంటు వున్నదని తెలుస్తున్నది. ప్రస్తుతం ఆయన డిటెన్షన్‌లో వుంచబడినారు.

హౌస్ సర్జనులు

మరికొందరి నియామకానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

మద్రాసు, జనవరి 11— చెన్నరాష్ట్రంలోని ఆసుపత్రులలో పని చేయడానికిగాను ఈ యేడాది కొత్తగా 98 మంది హౌస్ ఫిజీషియన్స్, హౌస్ సర్జన్స్ నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నియామకాలు క్రిందివిధంగా జరుగుతవి,

చెన్నపురిలోని ఆసుపత్రులకు— 59 మంది.

కింగ్ జార్జి హాస్పిటల్: విశాఖపట్టణం— 15.

గవర్నమెంట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, కాకినాడ— 1

గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, గుంటూరు— 2

మధుర, తిరుచూరపల్లి, తంజావూరు, కోయంబుత్తూర్‌లలోని గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు—11

శ్రీ దేవదాస్ గాంధి

చెన్నపురి ఆగమనం

మద్రాసు, జనవరి 11— అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు శ్రీ దేవదాస్ గాంధి ఆర్కాటులో జరిగిన కస్తూరిబా స్మారకనిధి సంఘసమావేశంలో పాల్గొని నేటిఉదయం బెంగుళూరునుంచి విమానంలో చెన్నపురి వచ్చారు.

పటేల్‌తో సంప్రతించి భోపాల్ ప్రధాని రాక

సంస్థాన మంత్రులతో సమాలోచనలు

ఇండోర్, జనవరి 11— భోపాల్ ప్రధాని శ్రీ చతుర్ నారాయణ్ మాలవీయ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో సంప్రతింపులు జరిపి నిన్నటిరోజున భోపాల్ తిరిగివచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ మాలవీయ భోపాల్ పరిస్థితిని గురించి సర్దార్ పటేల్‌తో సంభాషించినట్లుకూడా తెలుస్తున్నది. భోపాల్ చేరుకొన్న మరుక్షణంలోనే ఆయన మంత్రులను సమావేశపరచి సర్దార్ పటేల్‌తో తాను జరిపిన సంభాషణల వివరాలను తెలియపరచాడు. సంస్థానం విలీనకరణ గురించి కూడా మంత్రివర్గంవారు చర్చించినట్లు తెలుస్తున్నది.

భోపాల్ సంస్థానం మధ్య భారత్ యూనియన్‌లో చేరాలని నినాదాలుచేస్తూ నిన్నకూడా భోపాల్‌లో ఊరేగింపులు జరిగినవి. సభలుకూడా జరుపబడినవి.

మహిళలపై "వాటర్ ఛార్జీ"

భోపాల్, జనవరి 10— భోపాల్ నగరంలో నేడు కొన్నిచోట్ల హర్తాళు జరుపబడింది. స్త్రీలు నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ ఊరేగింపు జరిపారు. పోలీసులు వారిపై లాఠీచార్జీ జరిపినతర్వాత వారిని చెదరగొట్టడానికి గొట్టాలద్వారా వారిపై నీళ్లు పోయబడ్డవి. నేటి పుదయం మరొకచోట జరిగిన ఊరేగింపుపైకూడా ఈ విధంగానే నీళ్లు చల్లబడ్డవి. ఐదుగురు స్త్రీలు ప్రధాని చతుర్నారాయణ మాలవీయ ఇంటిఎదుట సత్యాగ్రహం జరిపారు. సభలపైన, ఊరేగింపులపైన నిషేధాజ్ఞలను రద్దుచేయడంకోసం ఈ సత్యాగ్రహం జరుపబడినట్లు తెలుస్తున్నది.

సుజో రంగంలో చైనీస్ ప్రభుత్వ సైన్యాల ఓటమి

హాంకో రంగంలో కమ్యూనిస్టు సేనల ముట్టడి

నాన్‌కింగ్‌పై దండయాత్రకు మరికొన్ని కమ్యూనిస్టుదళాల సమాయత్తత

నాన్‌కింగ్, జనవరి 11 —

సుజో రంగంలో ఇంకా మిగిలిన చైనీస్ ప్రభుత్వ సైనికులు వాతావరణ ప్రాతికూల్యంవల్ల చిక్కుపడుతున్నారనీ, కమ్యూనిస్టులు ఎడతెరిపి లేకుండా శతఘ్నికాల్పులు చేస్తున్నారనీ, ప్రభుత్వసైన్యాల మందుగుండు సామగ్రి పూర్తిగా అయిపోయినదనీ నేడు ప్రభుత్వ వర్గాలవారు అనధికారరీత్యా అంగీకరించారు.

సుజో రంగంలోని ప్రభుత్వ సైన్యాలు రెండు భాగాలుగా చీలిపోయాయని వీరు అంటూవుండగా, నగరానికి దక్షిణాన చక్రబంధం చెయ్యబడ్డ చాంగ్ కై-షేక్ సైనికులు 2,00,000 మంది నిన్న ఉదయం 10 గంటలతో పూర్తిగా తుడిచివెయ్యబడ్డట్లు చైనీస్ కమ్యూనిస్టు రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది.

నాన్‌కింగ్‌కు ఉత్తరాన 200 మైళ్ళ దూరంలో గల సుజోరంగం యుద్ధంగురించి కమ్యూనిస్టు రేడియో ఈ క్రిందివిధంగా బ్రాడ్‌కాస్టు చేసింది:

"నాన్‌కింగ్ రక్షణ శ్రేణులను కాపాడాలనే ప్రయత్నంలో సుజో రంగంలోని చైనీస్ ప్రభుత్వ సైన్యాలు తప్పించుకు పోవడానికి ప్రయ...

...ప్రభుత్వ సైన్యాలకు ప్రాణప్రదమైన నాన్‌కింగ్-షాంఘై ప్రాంతంపై ముట్టడి జరపడానికి లభ్యం కాగలవు. ఈ రంగంలో ముట్టడి జరపనున్న సుమారు 10 కమ్యూనిస్టు దళాలను ఇవి కలుసుకోగలవు.

జనవరి చివరివారంలో యాంగ్సీనదీ శ్రేణులపై...

...నాన్‌కింగ్ రక్షణ శ్రేణులలోని సైన్యాలను కలుసుకోడానికై ఇక్కడి ప్రభుత్వ సైన్యాలు గత నెలలో దక్షిణంగా విర్గమించడానికి ప్రయత్నించగా వాటిని కమ్యూనిస్టుసైన్యాలు చక్రబంధంచెయ్యడం జరిగింది.

సుజో రంగంలో ప్రభుత్వ దళాల ఓటమి ఫలితంగా, సుమారు 16 కమ్యూనిస్టు దళాలు...

చైనా యుద్ధంలో మధ్యవర్తిత్వానికి అమెరికా షరతులు?

నాన్‌కింగ్ విజ్ఞాపన బ్రిటనుకు చేరలేదట

లండన్, జనవరి 10 —

యాంగ్సీనదిలో అమెరికన్ వాణిజ్య నౌకలు స్వేచ్ఛగా తిరగడానికి అంగీకరించాలనీ, షాంఘై దీనిని అమెరికన్-చైనీస్ నౌకా స్థావరంగా చెయ్యడానికి సమ్మతించాలనీ అమెరికన్ ప్రభుత్వం తన మధ్యవర్తిత్వానికి షరతులు పెట్టినట్లు విషయజ్ఞులైన విదేశవర్గాలవారు అంటున్నారు.

చైనా అంతర్యుద్ధ సమాప్తిని కోరుతూ చైనీస్ విదేశాంగ కార్యాలయంవారు పంపిన ప్రకటనను నాన్‌కింగ్‌లోని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి రాయబారులు తమ తమ ప్రభుత్వాలకు పంపించారు.

సాధారణంగా విశ్వసనీయమైన నాన్‌కింగ్ అనధికార వర్గాలద్వారా వచ్చిన వార్తలు ఈ క్రింది విధంగా తెల్పుతున్నాయి:

...పెలుహోచెయ్యడం. రెండవది, బ్రిటన్, ఫ్రాన్సులకు సంభాషణల వివరాలను మాత్రం తెల్పుతూ, అమెరికా, రష్యాలతో సంప్రతించడం.

చైనీస్ ప్రభుత్వం కోరిక తమకు అందలేదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నారు.

అమెరికా కొత్త విదేశాంగమంత్రి డీన్ అచిసన్

సోవియెట్‌రష్యా పక్షపాతి యని ఆరోపణ

వాషింగ్టన్, జనవరి 10 —

కొత్తగా అమెరికా విదేశాంగ మంత్రిగా నియమించబడిన డీన్ అచిసన్ అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకోడానికి ప్రయత్నించవలసిందిగా విదేశాంగ వ్యవహారాల పరిశీలనకోసంఘాన్ని హెచ్చరిస్తూ సెనెటర్ ఆర్థర్ వాన్ డెన్ బర్గ్ నేడొక ప్రకటన చేశారు.

పోలెండులోని కమ్యూనిస్టు ప్రభుత్వానికి అచిసన్ లాభమ్ముగల సంబంధాలను గురించి విచారణ జరపడానికి రిపబ్లికన్‌లు ప్రయత్నాలు...

హాంకోరంగంలో ఆకస్మాత్తుగా ముట్టడి

కమ్యూనిస్టుల నిరోధానికై ఆనకట్టల విధ్వంసం

మాస్కోలో హర్షం

జర్మన్ శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమానం

బరోడా శాసనసభ

ఇండొనేసియా సమస్యపట్ల బ్రిటిష్ ప్రభుత్వ వైఖరికి పండిట్ నెహ్రూ ఆశాభంగం

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి) మద్రాసు, జనవరి 10 —

ఇండొనేసియాలో డచ్ దురాక్రమణపట్ల బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, కామన్వెల్తు రాజ్యాలు ప్రపంచశాంతికి, పాటుపడగలవని గత అక్టోబర్ మాసంలో తాను లండన్‌లో వున్నప్పుడు తనకు కలిగిన అభిప్రాయానికి పూర్తిగా విరుద్ధంగా నున్నందుకు పండిట్ నెహ్రూ తీవ్రమైన ఆశాభంగం పొందినట్టు అతివిశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

గత అక్టోబర్ మాసంలో లండన్‌లో జరిగిన...

...వ్యక్తిగతాభి ప్రాయాలను పురస్కరించుకొని...

"లోపెల్ ఆశలు నిరాధారాలు"

డాక్టర్ సోమిత్రో వివరణ

"రిపబ్లికన్ల వైఖరిలో మార్పు లేదు"

ఇండొనేసియా రిపబ్లికన్ ఆర్థికమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 10 —

మదాం సన్ యెట్‌సేన్ నాన్‌కింగ్ ప్రభుత్వంతో సంబంధం పెట్టుకోనడానికి నిరాకృతి

షాంఘై, జనవరి 10 —

చైనీస్ రిపబ్లిక్ సంస్థాపకుడైన కీర్తిశేషుడు డాక్టర్ సన్ యెట్ సేన్ సతీమణి మదాం సన్ యెట్‌సేన్‌ను చైనా అధ్యక్షురాలుగా చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని కోమింగ్‌టాంగ్‌పత్రిక "చైనా డెయిలీ ట్రిబ్యూన్" ప్రకటించిన కొలది గంటలలోనే ఆమె ఈ వార్తను ఖండించింది. బాధ్యతతో కూడిన ఎట్టి పదవినైనా తాను స్వీకరించగలననే వార్తకు ఆధారంలేదని ఆమె చెప్పింది. తానే స్థాపించి, తానే అధ్యక్షురాలుగా నున్న "చైనా క్షేమనిధి" కార్యకలాపాలకు మాత్రమే తన యావచ్ఛక్తినీ ధారపోయగలననికూడా ఆమె ప్రకటించింది.

కాశ్మీర్ రంగంలో యుద్ధవిరమణ సంధి: ఢిల్లీలో జనవరి 15 వ తేదీన ఇండియా, పాకిస్థాన్ సేనానుల సభ

న్యూఢిల్లీ, జనవరి 10 —

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ సంధిని పూర్తి చేసుకోడానికి, సంస్థానంనుంచి త్వరలో దండగింపు ఉపసంహరించడానికి అనువైన కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఢిల్లీలో జనవరి 15 వ తేదీన ఇండియా, పాకిస్థాన్ సైనికాధికారుల సమావేశం జరగగలదని తెలుస్తున్నది.

ఇండియా ప్రతినిధివర్గంలో ప్రస్తుత సర్వసేనాని జనరల్ బుచర్, త్వరలో సేనాని పదవిని స్వీకరించనున్న జనరల్ కరియప్ప యుద్ధతంత్ర కార్యాలయా ధ్యక్షుడు మేజర్ జనరల్...

జబ్బల్‌పూర్‌లో 70 మంది శరణార్థుల అరెస్టు

జబ్బల్‌పూర్, జనవరి 9 —

కాశ్మీర్ కమిషన్

జనవరి 31 వ తేదీన ఇండియాకు ప్రయాణం

పాకిస్థాన్‌కు "టైమ్సు" హితబోధ

"కాశ్మీర్ నుంచి సైనికదళాలను ఉపసంహరించాలి"

చెంబూర్ శిబిరంలో తుపాకి కాల్పులు

బొంబాయి, జనవరి 10 —

"పార్టీ రాజకీయాలలో జోక్యం కూడదు"

శరణార్థులకు శ్రీ హొయిన్‌రాం గిద్వానీ ఉపదేశం

సర్దార్ పటేల్

న్యూఢిల్లీ, జనవరి 10 —

1945 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ ఆక్ట్‌లో 47 వ సెక్షన్ కింద నోటీసు

ఈ క్రింది షెడ్యూల్‌లో వర్ణించిన సరిహద్దులోపున గల ప్రాంతానికి ఒక అభివృద్ధి ప్రణాళికను చెన్నపురి నగరాభివృద్ధి సంఘం ట్రస్టీవారు ఏర్పరచినట్లు ఇందు మూలంగా ప్రకటన తెలియజేయడమైనది.

2. నం. 160, మౌంట్‌రోడ్, మద్రాసులో ట్రస్టు కార్యాలయానికి కార్యాలయం పనిచేసే రోజులలో, ఏ రోజునైనా, కార్యాలయం పనిచేసే వేళలలో (పగలు 11 లగాయతు సాయంకాలం 5 గంటలవరకు) వెళ్ళి...

కె. కె. నంబియార్
చెయిర్మన్, 31-12-4[illegible]
NO. 30-12

1945 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ ఆక్టులో 47 వ సెక్షన్ కింద

నోటీసు

ఈ క్రింది షెడ్యూల్‌లో వర్ణించిన సరిహద్దుల లోపున గల ప్రాంతానికి ఒక అభివృద్ధి ప్రణాళికను చెన్నపురి నగరాభివృద్ధి సంఘం ట్రస్టీంబోర్డు వారు ఏర్పరిచినట్లు ఇందుమూలంగా ఎల్లరకు తెలియజేయడమైనది:

2. నం. 160, మౌంట్‌రోడ్, మద్రాసులోని బోర్డు కార్యాలయానికి కార్యాలయం పనిచేయు రోజులలో, ఏ రోజునైనా, కార్యాలయం పనిచేయు వేళలలో (పగలు 11 లగాయతు సాయంకాలం 5 గంటలవరకు) వెళ్లి, ఈ ప్రణాళికనుగురించిన సమస్త వివరాలను, ఈ క్రింది డాక్యుమెంట్లతో సహా ఉచితంగా పరిశీలించవచ్చును.

(ఎ) ఈ ప్రణాళిక రాయాల డ్రాఫ్ట్ కాపీ.

(బి) ఈ ప్రణాళికకు సంబంధించిన ప్రాంతం మ్యాప్ (ప్లాన్ no. 1)

(సి) ఈ సందర్భంలో సంపాదించదలచిన భూమినిగురించి ఒక స్టేట్‌మెంట్.

(డి) ...

షెడ్యూలు

...

చెన్నపురి నగరాభివృద్ధి ట్రస్ట్‌బోర్డు ... 31 డిసెంబర్, 1948 ...

కె. కె. నంబియార్,

N.O. 30—13. చెయిర్మన్. 31-12-48.

బాపూజీకి శ్రద్ధాంజలి

28, 29, 30 తేదీలలో ఉత్సవ కార్యక్రమం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జనవరి 7—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈవిధంగా తెలియజేస్తున్నారు:

"బాపూజీ భౌతికశరీరం రాలిపోయినది. పుష్య బహుళ పంచమి శుక్రవారంనాడు. ఆతిథి ఈనెల 19 వ తేదీని వస్తుంది. కాని, ఆనాడు ఉత్సవాలు లేవు. ఏ కొద్దిమందో ఆచార ప్రియులు స్మరించి పూజించవచ్చును. అందరికి అనుకూలంగా వర్థంత్యుత్సవాలు జనవరి 30 వ తేదిని జరపడానికి నిర్ణయించారు. పెద్దలు, మనంకూడా 30 వ తేదీనే జరుపుదాము.

కాన, 28, 29, 30 తేదీలు ఉత్సవాలు జరుపుదాము. మాసికం, విమోచకం, తద్దినం మూడు రోజులు పూర్వాచార ప్రియులు చేస్తుంటారు. విజయవాడలో జరిగే ఈ వుత్సవాలకు చాలమంది పెద్దలు ఆహ్వానింపబడ్డారు.

"ప్రతిరోజు ప్రొద్దున 5 గంటలకు ప్రార్థన జరుగుతుంది. 7 గంటలకు కృష్ణాస్నానంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. అఖండజ్యోతి, అఖండసూత్రయజ్ఞం, వేదాలు, కురాన్, బైబిలు, త్రిపీటకాలు పారాయణ, సంగీత కచేరీలు జరుగుతవి. సాయంత్రం 5 గంటలకు ప్రార్థన 5.30 గంటలకు బహిరంగసభ జరుగుతుంది. రాత్రి ...

...

పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమావేశం

మద్రాసు, జనవరి 11—

...

గాంధీ స్మారకనిధికి బెంగుళూరు మిల్లు యజమానుల విరాళం

...

ప్రజాసీకంలో విద్యాప్రచారం

తమ తమ బడ్జెట్టులలో కేంద్రం నూటికి పది వంతులు, రాష్ట్రాలు 20 వంతులు ప్రత్యేకించవలెనని అఖిలభారత విద్యావిషయక సలహాసంఘం సూచన

అలహాబాద్, జనవరి 10—

ఇండియన్ యూనియన్‌లో విద్యాభివృద్ధికి అగు వ్యయంలో నూటికి 70 వంతులు రాష్ట్రప్రభుత్వాలు, స్థానికసంస్థలు మిగిలిన 30 వంతులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని కేంద్ర విద్యాసలహా సంఘంవారు నిశ్చయించారు.

అదీగాక, కేంద్రప్రభుత్వ ఆదాయంలో నూటికి పదివంతులు, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో నూటికి ఇరవైవంతులు, విద్యాభివృద్ధికి ప్రత్యేకించాలని ఆర్థిక సమస్యల పరిశీలక సంఘం చేసిన సూచనను కూడా ఆమోదించారు.

ఫెడరల్ భాషాశోధన సమస్యనుగురించి ఈ కమిటీవారు ఇండియాప్రభుత్వానికి చేసిన సూచనలను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

ఇంక వయోజన విద్య, టెక్నికల్ విద్య, వ్యాయామవిద్య బాల సాహిత్యం, మొదలగు సమస్యలనుగురించి కూడా కేంద్ర సలహాసంఘంవారు తీర్మానాలు చేశారు.

...

సేవాగ్రామం, శాంతినికేతన్‌లోని వృత్తి విద్యా విధాన ప్రణాళికలను వెంటనే పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. వృత్తి విద్యాలయాలు స్వయంపోషకంగా వుంటున్నవని, కనక వృత్తి విద్యాలయాల ద్వారా రాబట్టగలిగిన ఆదాయాన్ని చేకూర్చడం అత్యవసరమని నిర్ణయించారు.

...

అంగవైకల్యం గల బాలబాలికల విద్యాభివృద్ధికిగాను ప్రతిరాష్ట్రంలోనూ కనీసం ఒక పాఠశాల తప్పక వుండాలని సూచించారు.

కేంద్ర విద్యాసలహాసంఘ సమావేశం ఈధఫా ఎక్కడ జరగాలో నిర్ణయించడానికి కమిటీ అధ్యక్షునికి అధికారం ఇచ్చారు. ఈ సమావేశం తమ రాష్ట్రంలో జరపవలసిందని కోరుతూ తిరువాన్కూరు, ఒరిస్సా ప్రభుత్వాలు కమిటీవారికి ఆహ్వానాలు పంపించినవి. (యు. పి. ఐ.)

రోమన్ లిపిలో హిందూస్థానీ భాషాబోధ: చెన్నరాష్ట్ర ప్రభుత్వంవారు పరిగణిస్తున్న ప్రతిపాదన

మద్రాసు, జనవరి 10—

హిందూస్థానీ మాతృభాషకాని పిల్లలకు సులభంగా అవగాహనమయ్యే నిమిత్తం ప్రాంతీయలిపిలోనో, రోమన్ లిపిలోనో హిందూస్థానీని బోధించేవిషయమై మద్రాసు ప్రభుత్వం పర్యాలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

పటాలంలో నివారికి హిందుస్థానీని రోమన్ లిపిలో నేర్పడంవల్ల అది వారికి బాగా అబ్బిందిగనుక, మన పాఠశాలలలో కూడా ఆ విధానాన్ని అనుసరించి పరీక్షించిచూడడం సముచితమని అనుకుంటున్నారు. నిజానికి, హిందూస్థానీ సులభగ్రాహ్యం కాని లిపిలో కప్పబడుతున్నది. ఆ లిపికంటే ...

...

ఈ విధానాన్ని పరీక్షించే విషయం ఇండియా విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు తెలుపబడిందనీ, ఆయన ఈ విధానం ఆచరణీయమని, ఉపయోగకరమని అంగీకరించారని తెలుస్తున్నది.

ఇటీవల అలహాబాద్‌లో సమావేశమైన కేంద్ర విద్యా సలహాసంఘం ఈ ప్రణాళికను పరిశీలించి అంగీకరించింది గనుక, రాష్ట్ర విద్యా సలహాసంఘంవారి అంగీకారం తర్వాత దీనిని ఆచరణలో పెట్టవలసినపని ఇక మద్రాసు ప్రభుత్వం వారిదే నని తెలుస్తున్నది.

"హిందీ భాషను పరిపుష్టం చేయండి"

యు. పి. ప్రధాని హితవు

లక్నో, జనవరి 10—

యు. పి. ప్రధాని పండిట్ గోవింద వల్లభ్ పంత్ విన్న కాశీలో హిందీ భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ హిందీని శక్తిమంతమైన సజీవభాషగా చేయాలని ఉద్బోధించారు.

యు. పి. ప్రభుత్వం హిందీని రాజభాషగాను, ...

...

తిని అభివృద్ధిపరచి, దేశాన్ని శక్తి సంపన్నమూ, సమృద్ధమూ చేయాలనీ అన్నాడు.

పండిట్ గోవిందవల్లభపంత్ రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రస్తావించి ప్రజలు నిజమైన ప్రజాసేవకులనే గ్రామపంచాయతీ సభ్యులుగా ఎన్నుకోవాలని, జమీందారీలు రద్దు కాగానే ...

...

దేశంలో మతసంస్థలు కలుషిత వాతావరణాన్ని ఏర్పరచి గాంధీజీ హత్యకుకూడా కారణమైనవని, భారతజాతి జనకుడు ఉపదేశించిన మతసామరస్య సిద్ధాంతాన్ని అనుసరించినప్పుడే భారతీయులు అభ్యుదయం పొందగలరని అన్నాడు. నూతన స్వాతంత్ర్య పరిరక్షణకు కాంగ్రెస్ పాటుపడుతుండగా, ఆర్. ఎస్. ఎస్. వారు ప్రత్యక్షచర్యకు పూనుకున్నారనీ, విజ్ఞానాన్ని గురించి వారు ఎప్పుడమేకాని పాటుపడలేదని ఆయన ఆక్షేపించాడు.

దేవనాగరి లిపి

అన్ని భారతీయ భాషలకు ఏకైక లిపి కావాలని మవ్లంకర్ సూచన

అర్సికెరె, జనవరి 9—

కస్తూరిబా జాతీయ స్మారకనిధి ఉపాధ్యక్షుడు శ్రీ జి. వి. మవ్లంకర్ నేడు అర్సికెరె పురపాలక సంఘంవారు సమర్పించిన సన్మానపత్రానికి జవాబు చెబుతూ, భారతదేశంలోని భాషలన్నీ దేవనాగరి లిపినే వ్యవహరించాలని ఉద్బోధించారు. అలా చేయడంవల్ల భారతదేశ ప్రజలు రాష్ట్రీయ భాషలను సులభంగా చదవడానికి, తర్వాత క్రమంగా అర్థంచేసుకోడానికి వీలు కాగలదని ...

...

జాతీయ భావ ప్రచారకుడు శ్రీ నటేశన్

బొంబాయి, బీహార్ మద్రాసు గవర్నర్ల సంతాపం

మద్రాసు, జనవరి 10—

"ఇండియన్ రివ్యూ" పత్రికా సంపాదకుడు శ్రీ జి. ఎ. నటేశన్ మరణానికి సంతాపం తెలియజేస్తూ మద్రాసు గవర్నర్, బొంబాయి గవర్నర్, బీహారు గవర్నర్, నేడు ప్రకటనలు చేశారు.

మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా శ్రీ నటేశన్ కుమారునికి ఈ కింది లేఖను వ్రాశారు:

"మీ తండ్రిగారి మరణవార్తను నేటిఉదయం పత్రికలలో చూచి చాలా విచారపడ్డాను. ఆయన మరణం చెన్నరాష్ట్రానికే గాక ఇండియా అంతటికీ తీరనినష్టం."

బొంబాయి గవర్నర్ సర్ రాజా మహారాజ్ సింగ్ ఇలా ప్రకటించారు.

"నా చిరకాలమిత్రుడు శ్రీ నటేశన్ మరణవార్త నాకు చాలా విచారాన్ని కలగజేసింది. ఇంక ఆయన నాకు కనుపించరా?"

బీహార్ గవర్నరు శ్రీ ఎమ్. ఎస్. ఆనే ఇలా ప్రకటించారు.

"ప్రముఖ రచయిత, పార్లమెంటరీ వ్యవహారాలలో ప్రఖ్యాతిపొందిన వృద్ధనాయకుడు శ్రీ నటేశన్ మరణం నిజంగా సంతాపకరం. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక.

మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ ఇలా ప్రకటించారు.

...

సంపాదకులు. ఈస్టరన్ న్యూస్‌పేపర్స్ సొసైటీ స్థాపకుడు మిస్టర్ ఆర్థర్ మూర్, చెన్నపురి మాజీ—షెరీఫ్ మిస్టర్ షఫీ అహ్మద్, ప్రభృతులుగూడా శ్రీ నటేశన్ మరణానికి సంతాపం తెలియజేస్తూ ప్రకటనలు చేశారు. చెన్నపురి వాణిజ్యమండలి అధ్యక్షుల సమావేశంలోకూడా సంతాప తీర్మానం చేయబడింది.

కీర్తిశేషుడు మిస్టర్ బ్రెల్వీ

ఆత్మశాంతికి జుమ్మా మసీదులో ప్రార్థనలు

బొంబాయి, జనవరి 10—

"బొంబాయి క్రానికల్" పత్రికా సంపాదకులు సయ్యద్ అబ్దుల్లా బ్రెల్వీ ఆత్మశాంతికి జనవరి 12 వ తేదీన జుమ్మామసీదులో ప్రార్థనలు (జియారత్) జరుగుతవని, అన్నిమతాలవారు దానిలో పాల్గొనవచ్చునని నేడు ప్రకటింపబడింది.

మిస్టర్ బ్రెల్వీ అకాల మరణంవలన ఇండియన్ జర్నలిజానికి కలిగిన తీరని నష్టాన్ని గురించి పేర్కొంటూ అనేకమంది ప్రముఖులు సంతాప ప్రకటనలు చేశారు. మిస్టర్ బ్రెల్వీ గౌరవార్థం బొంబాయి కార్పొరేషన్ సమావేశం వాయిదా వేయబడింది. ఇండియన్ ఈస్టరన్ న్యూస్ పేపర్స్ సొసైటీవారు నేడు సమావేశమై మిస్టర్ బ్రెల్వీ అకాలమరణానికి చింతిస్తూ ఒక తీర్మానంచేశారు.

...

లేఖలు

బోనస్ కూపనుల అక్రమపు చలామణి

అయ్యా!

గత 2 సంవత్సరాలనుంచి ధాన్యానికి బోనస్సు క్రింద బస్తా ఒకటికి రెండు రూపాయలకు, ఒక రూపాయి నగదుగాను, ఒక రూపాయికి ఎరువులకూపనుల రూపంలోను ప్రభుత్వం యిచ్చింది. చాలామంది షావుకారులు పేదరైతులదగ్గర ఎరువుకూపనులు, రూపాయి ఖరీదుగలవానిని అర్ధరూపాయికి కొని, ఎరువులు సంపాదించి, ఆ ఎరువు మరల రైతులకు హెచ్చు ఖరీదుకు అమ్ముతూ వ్యాపారం చేశారు.

ఇప్పుడు ప్రభుత్వం ఎరువులు లేనందున కూపనులకు సొమ్ము రొక్కపూర్వకంగా చెల్లిస్తుందనీ కూపనులు ఎవరిపేర ప్రభుత్వం యిచ్చిందో వారికి మాత్రమే సొమ్ము యిస్తుందనీ తెలుస్తున్నది. ఇందువల్ల కొందరు వ్యాపారస్తులు కలవరపడి ప్రస్తుతం కూపనులు ఎవరిదగ్గరవుంటే వారికే డబ్బు యివ్వవలసిందని ప్రభుత్వాన్ని పట్టుకొని ప్రాకులాడుతున్నారు. ప్రభుత్వం అందుకు అంగీకరిస్తే ఈ అక్రమవ్యాపరస్తుల వ్యాపారాన్ని బలపరచినట్లు అవుతుంది. కాన, కూపనులను ప్రభుత్వం మొదట ఎవరికియిచ్చిందో వారికి మాత్రమే డబ్బు యిచ్చి, అనవసంగా కూపనులు కొని అక్రమ లాభాలు పొందాలని ఆశించినవారికి అదనపు కూపనులకు డబ్బు యివ్వక వారికి తగు పాఠము నేర్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వీరవాసరం
4-1-1949

ఇట్లు,
మద్దాల బాలాజీరావు.
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీసభ్యుడు,
సహాయ కార్యదర్శి, పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘం

కోవెలకుంట్లతాలూకాలో పంటల దుస్థితి

క్షామనివారణ కార్యక్రమం ప్రారంభించవలసిందిగా రైతుల అభ్యర్థన

కోవెలకుంట్ల, జనవరి 8—

కోవెలకుంట్ల తాలూకా రైతుమహాసభ అల్లూరు గ్రామంలో 6 వ తేదీన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు రైతు కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారి అధ్యక్షతను జరిగినది. సభకు కోవెలకుంట్ల తాలూకా, బనగానపల్లి తాలూకా ప్రజలు సుమారు రెండువేలమంది హాజరైనారు.

ఆహ్వానసంఘంవారు శ్రీయుతులు కందుల ఓబులరెడ్డి శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్య, (ఎం. ఎల్. ఏ.) శ్రీ వెంకటరెడ్డి (ఎం ఎల్. ఏ) గార్లకు స్వాగతమిచ్చి వారిని బండు వాయిద్యాలతో సభా మండపం వద్దకు తీసుకువచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ యేరాశి వారారెడ్డిగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్యగారు పతాకోత్సవం జరిపారు.

శ్రీ వి. వెంకటరెడ్డిగారు సభను ప్రారంభించారు. శ్రీ కందుల ఓబులరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో రైతుల సమస్యలను గురించి, కంట్రోల్సువల్ల ప్రజలకు, రైతులకు కలుగుతున్న కష్టాలను గురించి చెప్పారు. తరువాత ధాన్యాల ధరలు పెరుగుదలకుగల కారణాలను వివరిస్తూ యిందుకు రైతుకాంగ్రెస్ చేసిన ఆందోళనను వివరించారు. ధాన్యాలను ప్రభుత్వం రైతుల వద్ద హెచ్చుధరలకు కొని చౌకడిపోల ద్వారా పేదలకు చౌకధరలకు అందజేయవచ్చునని ఆయన సూచించారు. రైతుసంఘాల అవశ్యకతను గురించి ఆయన నొక్కిచెప్పారు.

తరువాత శ్రీ యస్. కె. లింగం. (జిల్లా హరిజనసేవాసంఘంకార్యదర్శి)గారు హరిజనోద్ధరణను గూర్చి ప్రసంగించారు. శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు, శ్రీ వెంకట సుబ్బారెడ్డిగారుకూడా మాట్లాడారు.

అనంతరం దిగువ తీర్మానాలు ఆమోదింపబడినవి:

కోవెలకుంట్ల తాలూకాలోని 18 గ్రామాలు, బనగానపల్లె, పత్తితాలూకాలోని 11 గ్రామాలు కరువుప్రాంతంగా కలెక్టర్ ప్రకటనచేస్తూ, ఈ గ్రామాలలో తాత్కాలికంగా జనవరి శిస్తువసూళ్లు నిలుపుదల చెయ్యవలసిందిగా ఉత్తరువు చేసినందుకు కృతజ్ఞతను తెలియజేశారు.

ఈ తాలూకాలలో నరిసెపల్లి, యగ్గోని, ముదిగేడు, విఠలాపురం, నందవరం, జిల్లెళ్ళ వగైరా గ్రామాలను కూడా క్షామప్రాంతంగా ప్రకటించి శిస్తు వసూళ్ళను నిలిపివెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సంవత్సరం కోవెలకుంట్ల, బనగానపల్లి తాలూకాలలోని పెక్కు గ్రామాలలో సకాలానికి వర్షాలు లేక పంటలు పాడయిపోయినందున ఈ గ్రామాలకు పూర్తి రెమిషన్ యిప్పించి దిగువ తెలియజేసిన క్షామనివారణ కార్యక్రమాన్ని అమలు జరుపవలసిందని ప్రభుత్వాన్ని అర్థించారు.

క్షామం ఏర్పడ్డ ప్రతి గ్రామంలోను చౌకడిపోలను ఏర్పాటు చెయ్యాలనీ పాలేరువనికి బొంకు దగ్గర ముదిగేడు దగ్గర, అల్లూరు దగ్గర వంతెనలు నిర్మించాలనీ, ముక్కమల్ల, తిమ్మనాయునిపేట రోడ్లను వెంటనే మరమ్మతు చేయించాలనీ, తుమ్మలదిన్నె, ముదిగేడు, రెడ్డిపల్లి, బెలుము, మీర్జాపల్లి, సంగపట్టణం మున్నగు గ్రామాల కుంటల మరమ్మత్తుకును సుంకేశులలో ఒక పెద్ద బావిని త్రవ్వించాలనీ, ఆల్వకొండ, అకుపల్లె గ్రామాలమధ్యవున్న వంక మరమ్మత్తులను చేయించాలనీ, ఈ గ్రామాల రైతులకు ఆహారధాన్యాలను, పశువులమేతను కొనడానికి ఋణములివ్వాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

బనగానపల్లి సంస్థానం ఇండియన్ యూనియన్‌లో లీనమైన సమయంలో స్టేట్ ఖజానా నుంచి మద్రాస్ ప్రభుత్వం తీసుకున్న 12 లక్షల రూపాయలను ప్రజాభివృద్ధికరమైన కార్యక్రమాలకు వినియోగించవలసిందనీ, ప్రభుత్వం ప్రజలనిర్బంధించి విరాళాలను కోరకుండా సంజామల గ్రామంలో హైస్కూలు భవనాలను వెంటనే కట్టించి బోధన సౌకర్యాలు, భవన సౌకర్యాలు వెంటనే కలుగజెయ్యవలసిందనీ ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రదేశంలో గాంధీజీ స్మారకనిధి

కార్యక్రమం జయప్రదం చెయ్యవలసిందిగా కాంగ్రెస్ సేవకులకు, ప్రజలకు అభ్యర్థన

విజయవాడ, జనవరి 8—

గాంధి జాతీయ స్మారకనిధికి మరుకుగా వసూళ్లు జరిపించడం విషయమై ఆలోచించి, కార్యక్రమం నిర్ణయించడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్, రాష్ట్ర గాంధిజాతీయ స్మారకనిధి సంఘం కార్యవర్గాలు, జిల్లా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్రకాంగ్రెస్ సోషల్ సంస్థల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం 4 వ తేదీని విజయవాడలో జరిగింది. రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలు 22 మంది ఈ సభకు హాజరైనారు. సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రదేశంలో గాంధినిధి వసూలుకు గడువు పొడిగించవలసిందిగా కేంద్రసంఘాన్ని కోరుతూ తీర్మానించారు.

కాని, ఏకారణంచేతనైనా గడువు పొడగింపబడనిచో గాంధినిధి వసూళ్ళవిషయంలో ఆంధ్రదేశం వెనుకబడరాదని, రాష్ట్రంలోని అన్ని కాంగ్రెస్ సంఘాలు, అందరు కాంగ్రెస్‌వాదులు జనవరి మాసమంతా గాంధినిధి వసూళ్ళే ప్రధాన కార్యంగా భావించి చురుకుగా పని చెయ్యాలనీ, వెన్వెంటనే అన్ని తాలూకాల, జిల్లా కాంగ్రెస్ సంఘాలు తమ ప్రాంతంలోని గ్రామ గ్రామం, యిల్లిల్లు తిరిగి నిధి వసూలు చేయుటకుగాను "గాంది నిధి యాత్రాదళాలను" స్థాపించి, కాలినడకన అన్ని గ్రామాలలో పర్యటన చెయ్యాలని కాంగ్రెస్ సంఘాల కార్యవర్గ సభ్యులు, ముఖ్యంగా అధ్యక్ష కార్యదర్శులు గాంధీనిధి యాత్రలు సాగించడానికి వెంటనే ముందుకు రావాలనీ కోరుతూ తీర్మానం చేశారు ఈ విధగా చెయ్యనిచో ప్రజానిందకు గురికావలసివచ్చునని హెచ్చరిక చేశారు.

వెంటనే అన్నిజిల్లా, తాలూకాసంఘాలు "గాంది నిధి యాత్రాదళాల" విషయమై ఎట్టి చర్యలు తీసుకొన్నదీ వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయానికి తెలియజేయవలసిందిగా కోరారు.

గాంది జాతీయ స్మారకనిధికి యింతవరకు ఆంధ్రదేశంలో తృప్తికరమైన వసూళ్లు జరగనందుకు విచారం తెల్పుతూ, జూన్ నెలాఖరు వరకు గడువు పొడిగించవలసిందిగా కేంద్ర సంఘాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

రాష్ట్ర గాంధి జాతీయ స్మారకనిధి కమిటీ అధ్యక్షులు ఆచార్య రంగాగారు జనవరి 15 వ తేదీనుంచి ఆంధ్రదేశంలో పర్యటనచేసే సందర్భంలో ఆయా జిల్లా కాంగ్రెస్ సంఘాలు, జిల్లా స్మారకనిధి సంఘాలు, కాంగ్రెస్ సేవకులు, ప్రజలు హెచ్చు మొత్తాలను వసూలుచేసి ఆయనద్వారా గాంధి జాతీయ స్మారకనిధికి సమర్పించవలసిందిగా కోరారు.

ఇంతవరకు గాంధిజాతీయ స్మారకనిధికి విరాళాలివ్వని కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ శాసనసభ్యులు, కాంగ్రెస్ మునిసిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తరపున యితర బాధ్యతాయుత స్థానములందున్నవారు, గాంధిజాతీయ స్మారకనిధి సంఘాల సభ్యులు, రాష్ట్ర, జిల్లా, తాలూకా, పట్టణ గ్రామకాంగ్రెస్ సంఘాల సభ్యులు జనవరి 31 తేదీ లోపున తమ పదిరోజుల ఆదాయాన్ని (మొత్తం ఆదాయంలో రూపాయికి అర్ధణా) రాష్ట్ర, జిల్లా గాంధిజాతీయ స్మారకనిధి కమిటీల ద్వారా గాని, రాష్ట్రజిల్లాకాంగ్రెస్ సంఘాల ద్వారాగాని, లేక అధికారం గల బ్యాంకుల ద్వారాగాని, పోస్టల్ సర్టిఫికెట్ల ద్వారా గాని వెంటనే సమర్పించి, ఆ సమాచారాన్ని రాష్ట్రకాంగ్రెస్ సంఘానికి తెలియపరచి, గాంధిజీ ఆశయ సిద్ధాంతాల వ్యాప్తి విషయమై తమ విద్యుక్తధర్మమును నిర్వహించవలసిందిగా హెచ్చరించారు. అట్లు సకాలంలో విరాళాలివ్వని కాంగ్రెస్ కార్యకర్తల జాబితాలను ఆ యా సంఘాలు ఫిబ్రవరి 10 తేదీలోగా రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి పంపవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాబోర్డులు, మ్యునిసిపాలిటీలు, పంచాయతీబోర్డులు, దేవాలయాలు, యితర ధర్మసంస్థలు, అన్ని విధములైన సహకార సంస్థలు గాంధినిధికి విరాళమివ్వవలసిందిగా, విజ్ఞప్తిచేశారు.

సుప్రసిద్ధ ఆంధ్ర నాయకులు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు, రాష్ట్రపతి డాక్టర పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, బులుసు సాంబమూర్తి, గొల్లపూడి సీతారామశాస్త్రిగారలు, ఆంధ్ర కాంగ్రెస్ మంత్రులు తదితర ఆంధ్ర నాయకులు ఈ నెలాఖరులోగా గాంధినిధి వసూళ్ళకై ఆంధ్రదేశ పర్యటన చెయ్యవలసిందిగా విన్నవించారు.

అన్ని కాంగ్రెస్ సంఘాలు, అందరు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నెలంతా తమతమ నియోజకవర్గాలలోని అన్ని గ్రామాలలోను, యిల్లిల్లు తిరిగి గాంధినిధి వసూలు చేయాలని కోరారు.

రాష్ట్రంలోని అన్నిజిల్లా, తాలూకా కాంగ్రెస్ సంఘాలు, తమ తమ జిల్లాలలో, తాలూకాలలో గాంధి యాత్రాదళాలను వెంటనే ఏర్పాటుగావించి, అన్ని గ్రామాలలో పర్యటన జరిపి నిధివసూలు చెయ్యవలసిందిగా హెచ్చరించారు.

అధికారం పొందిన బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు, జిల్లా కమిటీలు 1948 డిశెంబర్ 31 వ తేదీవరకు తమ వద్దకు వచ్చిన గాంధి నిధి మొత్తం వివరాల జాబితాను జిల్లాలవారిగా (ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు) జనవరి 15 లోగా ఆంధ్రరాష్ట్ర గాంధి జాతీయ స్మారకనిధి కమిటీ కార్యాలయానికి పంపవలసిందిగా కోరారు.

గాంధి జాతీయ స్మారకనిధి వసూలు సందర్భంగా జిల్లాలతో పర్యటన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడానికిగాను జిల్లా కాంగ్రెస్ సంఘాలకు, జిల్లా గాంధి జాతీయ స్మారకనిధి సంఘాలకు అవసరమైన ప్యాట్రోలు వెంటనే యిప్పించవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని అర్థించారు.

జిల్లా కాంగ్రెస్‌సంఘాలు వెంటనే ఈ సర్క్యులర్ కాపీలను తాలూకా సంఘాలకు పంపి, గాంధి యాత్రాదళాల ఏర్పాటువిషయమై వెంటనే అవసరచర్యలు గైకొనవలెనని మరొకతూరి హెచ్చరించారు. జిల్లాలలో ఈ విషయమై ఎటి చర్యలు గైకొన్నదీ వివరంగా జనవరి 15 వ తేదీలోగా రాష్ట్రకాంగ్రెసు కార్యాలయానికి రిపోర్టు పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

కొవ్వూరు

ఇటీవల శ్రీ బి సుబ్బారాయుడుగారి అధ్యక్షతను కొవ్వూరు విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం జరిగింది. దిగువసభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ వానపల్లి సోమరాజుగారు అధ్యక్షులు. శ్రీ కంభన వీరబ్రహ్మాచార్యులుగారు ఉపాధ్యక్షులు శ్రీ చేబోలు చిన్నయబ్రహ్మంగారు కార్యదర్శి. శ్రీ పొన్నాడ వెంకటనరసింహాచార్యులుగారు సహాయ కార్యదర్శి. శ్రీయుతులు కొన్నాభక్తుల సత్యనారాయణ, త్యాలికంగరాజు, కిల్లాడ జోగిరాజు, బొల్లోజు వీరభద్రయ్య, లింజవరపు నారాయణ అప్పారావుగార్లు సభ్యులు. వృత్తులుపోయి, శిల్పం సన్నగిల్లి బికకు కష్టమైన ఈ రోజులలో ప్రభుత్వం వృత్తి, శిల్ప కళాశాలలను స్థాపించి, విశ్వబ్రాహ్మణులకు తగు కీలిని విద్యగరిపి, వృత్తులను ప్రోత్సహించవలసినదిగా కోరుచూ తీర్మానం చేశారు.

నరసన్నపేట

4 వ తేదీని నరసన్నపేటలో తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జమ్ము నాయుడుగారి అధ్యక్షతను కాంగ్రెస్ సేవకుల సభ జరిగింది ఉత్తర విశాఖజిల్లా గాంధీ జాతీయ స్మారకనిధి సంఘ కార్యదర్శి శ్రీ బెండి కూర్మన్నగారు "నిధి సేకరణ త్వరగా గరిష్టపరచవలసినదిగా కాంగ్రెస్ సేవకులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ కన్నేపల్లి మార్కండేయశర్మగారు ప్రసంగిస్తూ "నియమిత కాలంలోనే నిధికి వసూళ్ళు చెయ్యవలసిందిగా ఉద్బోధించారు. అస్సాంగవర్నర్ సర్ అక్బర్ హైదరీ అకాల మరణానికి సంతాప తీర్మానం చెయ్యబడింది. దార్ కమిటీ నివేదికను నిరసిస్తూ మరొక తీర్మానం చెయ్యబడింది. గాంధీ జాతీయ స్మారక నిధి సేకరణ సత్వరం జరుపవలసినదిగా కాంగ్రెస్ సేవకులను కోరుతు వేరొక తీర్మానం చెయ్యబడింది.

ఉగ్రాణ

ఇటీవల ఉగ్రాణపల్లెలో చిత్తూరు తాలూకా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బెట్టిగుంట్లపల్లె విశ్వనాధంనాయుడుగారి అధ్యక్షతను పెనుమూరు ఫిర్కా రైతు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండువందలమంది రైతు కాంగ్రెస్ సేవకులు, అభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ వి. బాలకృష్ణనాయుడు (తాలూకా రైతు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు), శ్రీ కాకప్పరెడ్డిగారు (జిల్లా కాంగ్రెస్ సంఘ సభ్యులు), శ్రీ పి మునిరెడ్డిగారు, శ్రీ ఎస్. వెంకటమునిపిళ్లెగారు (తాలూకా కాంగ్రెస్ సభ్యులు) రైతు కాంగ్రెస్ ఆవశ్యకతను గురించి, కంట్రోల్సు, ధాన్యసేకరణ, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి సరఫరా, గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాలను గురించి మాట్లాడారు. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో సంఘం అనుసరింపదగు కొన్ని సూచనలను చేశారు. రైతు తన నిల్వధాన్యాన్ని ప్రభుత్వోద్యోగులకు తెలియజేసుకొనే డిక్లరేషన్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. కంట్రోల్సు-రేషనింగ్ విధానాలను రద్దుచేయాలనీ, సాధ్యమైనంత త్వరలో వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నిడుబ్రోలు

రక్షణసైన్యాధికారి జనరల్ ఆచిన్‌లెక్ అర్సున్ సతీమణి పరివారంతో 7 వ తేదీని ఈ ఊరు వచ్చి స్థానిక మిషన్ ఆసుపత్రిని సందర్శించారు. ఆహ్వానానంతరం అర్సున్‌గారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలోని ముఖ్యాంశమైన మానవసేవ నిమిత్తం తమ పర్యవేక్షణ క్రింద ప్రపంచంలో పలుచోట్ల నడుపబడుతున్న ఆసుపత్రులలో ఏవిధంగా జరుగుతున్న కృషిని వివరించారు. స్థానిక ఆసుపత్రి డాక్టర్ సాన్లిపియర్సన్ ప్రార్థనానంతరం యిచ్చటనుంచివారు గుంటూరు వెళ్ళారు.

ధాన్యం బోనస్ కూపన్‌లకు రొక్కం చెల్లింపు

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం సూచన

ఏలూరు, జనవరి 8—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణగారి అధ్యక్షతను ఏలూరు పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగింది.

తాలూకా, పట్టణ, గ్రామకాంగ్రెస్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ సంఘ కార్యవర్గ సభ్యులు జనవరి మాసాంతంవరకు ఏమరుపాటు లేకుండా పనిచేసి, గాంధీ జాతీయ స్మారకనిధికి విరాళాలను సమకూర్చవలసిందిగాను, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారి 17 వ తేదీ పర్యటనకు పూర్వమే సభ్యులందరు వారివారి నియోజకవర్గాలలో దాతలను కలుసుకొని రు. 10,000 ల వరకు వసూలు చెయ్యవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

ఆంధ్రరాష్ట్ర జాతీయ కార్మిక మహాసభ ఏలూరులో జరపడానికి సదరు సంఘాధ్యక్షులు శ్రీ అచ్చన్నగారు వ్రాసిన వుత్తర ప్రత్యుత్తరాలు చదువబడినవి. సదరు సభను జరపడాన్ని గురించి, ఆయన పర్యటన కార్యక్రమాన్ని గురించి శ్రీ అచ్చన్న గారితో సంప్రతించి మిగతా కార్యక్రమాన్ని నిర్ణయించడానికి క్రింది సభ్యులతో ఉపసంఘాన్ని నియమిస్తూ, ఆంధ్రరాష్ట్ర జాతీయ కార్మిక మహాసభ జరుపడానికి జిల్లాలోని అన్ని జాతీయ సంఘాలు సహాయం చెయ్యవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

ఈ ఉపసంఘానికి శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు అధ్యక్షులు; దీనిలో శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు, శ్రీ కొవ్వలి సత్యనారాయణగారు, శ్రీ తెంటు అప్పలస్వామిగారు, శ్రీ అముదాల అప్పలస్వామిగారు సభ్యులు.

ప్రజాసామాన్యంలో కూపన్లు కరెన్సీనోట్లవలె చెల్లుననే కారణంచేత రైతులు పరస్పరం వారి చేతులలో వుండేకూపన్లు ధారాళంగా మార్చుకున్నందువల్ల, మొదట కూపన్లు వున్నవారి చేతులలో నేకాక యితరుల చేతులలో కూపన్లు వున్నందువలన ప్రభుత్వంవారు తగుపరిశీలనచేసి కూపనులు రొక్కంగా మారేటట్లు చెయ్యవలెనని ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మానం చేశారు.

జిల్లా సంఘానికి సభ్యులను కోటపు చేసికోడం విషయంలో నియమావళిలోని సందేహాస్పదంగా నున్న అంశాలనుగురించి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారితో సంప్రతించి కార్యవర్గ సమావేశంలో పెట్టుటకు నిలిపివెయ్యడమైనది.

ప్రభుత్వోద్యోగుల, ప్రజాసేవకుల జీతభత్యల పద్ధతిను గురించి వచ్చే దరఖాస్తుల విషయమై తగువిచారణచేస్రభుత్వానికి, ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘంవారికి తెలుపుటకుగాను దిగువ సభ్యులతో ఉపసంఘం నియమించబడింది. శ్రీ ముదిగంటి జగ్గన్నశాస్త్రిగారు-కన్వీనర్ శ్రీ యిందుకూరి సత్యనారాయణరాజుగారు శ్రీ మాగంటి సీతారామదాసుగారు శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజుగారు, శ్రీ దత్తిరాజు రామమూర్తిగారు.

చెన్నరాష్ట్రంలో వయోజన విద్యావ్యాప్తి

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి సూచనలు

మంగాపురం, జనవరి 8—

ఆంధ్రదేశ వయోజనవిద్యా గౌరవ డైరెక్టర్ శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు ఈవిధంగా తెలియజేస్తున్నారు:

"మద్రాసుప్రభుత్వం వయోజనవిద్యా ప్రణాళిక 1948 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రారంభింపబడింది. అప్పటి జి. ఓ. లో కోస్తా అంతటికి 100 కేంద్రాలు మాత్రమే నెలకొల్పడానికి నిర్ణయింపబడింది. సుమారు 180 మంది బోధకులకు శిక్షణ యివ్వాలని మొదట సంకల్పింపబడింది. కాని, తర్వాత కొంతమార్పు జరిగింది. జట్టుకు 30 మంది చొప్పున 6 జట్టుల బోధకులను తయారు చెయ్యాలని మొదట అనుకున్నా, 18 జట్టులను తయారుచెయ్యడానికి నిశ్చయింపబడింది. ఇక యే రెండు, మూడు జట్టులు కొనవగా అన్ని జట్టులకు శిక్షణ పూర్తిఅయింది. మార్చినాటికి శిక్షణ పొందినవారు సుమారు 500 మంది విద్యాబోధకులు ఉంటారు. 100 కేంద్రాలనే స్థాపిస్తే 500 మందికి పని వుండదన్న విషయం స్పష్టం.

"ఈ విషయం తెలుసుకొని విద్యాశాఖవారు ఆ నూరు కేంద్రాలను 400 కేంద్రాలుగా పెంచవలసిందని కోరినట్లు తెలుస్తున్నది. కాని, యింకా ఈ విషయమై తుది నిర్ణయం జరగలేదు.

"ఇంతవరకు 15 మందికి పైబడి శిక్షణ పొందిన సర్టిఫికెట్లు తీసుకున్నవారున్నా, తెలుగు ప్రాంతంలోనే యిప్పటికి పట్టుమని పది కేంద్రాలైనా స్థాపితంకాలేదు. ఇందులో ఒకటి కనడం నేర్పే కేంద్రం. జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో లెక్కకుమీరిన కేంద్రా లేర్పడుతాయని అనుకో నక్కరలేదు. ప్రభుత్వం సంవత్సరానికి 100 కేంద్రాలకు ద్రవ్య మేర్పాటుచేసుకుని వున్నందున, 9 మాసాలు కేంద్రాలు లేకుండా గడచిపోయినందున, మూడు మాసాలలో 400 కేంద్రాలేర్పడినా గ్రాంటు యివ్వడానికి అభ్యంతరముంటుంటుంది. అయితే కొందరు మిత్రులు, ప్రభుత్వ కార్యకలాపాల దృష్టితో చూసేవారు. కొన్ని సందేహాలను తెలియజేస్తున్నారు.

"ఈ మూడు నెలలలో కేంద్రాలు స్థాపించడం వాటిని తనిఖీచేయడం రికగ్నిషన్ సలహాచేయడం గ్రాంటులివ్వడం. యిన్నిపనులు సాగజాలవని అంటున్నారు. ఇప్పటికే చాలా ఆలస్యమైపోయింది. ఉత్సాహాలెప్పుడు ఒకటీతీరిగా వుండవు. కాబట్టి ఈ విధమైన ఆక్షేపణలకు విలువయుండరాదు. విలువయుంచ నవసరంలేదు.

"ప్రభుత్వం మంజూరుచేసిన అల్లాటుమెంట్ మురిగిపోకుండా సజీవంగా వుంచుకోడానికి దానికి అధికారముంది. ఏర్పడబోయే వయోజన విద్యాకేంద్రాలను యెప్పుడు తనిఖీదారులు పోయిచూచినా చూడవచ్చును. రికగ్నిషన్ సలహా చేయవచ్చును. జరిగిపోయినకాలానికి అట్లాటి కేంద్రాలకు చెందవలసిన గ్రాంటును జకాయిగామించి తర్వాత పంచిపెట్టవచ్చును.

"తనిఖీపని సులభంచెయ్యడానికి, సత్వరం పనులు జరగడానికి నాకు ఒక సూచన తోస్తున్నది. ఇప్పుడు మేము ఎక్కడెక్కడ కేంద్రాలను పెట్టి బోధకులను సిద్ధంచేశామో అక్కడ ఆ కేంద్రాలకు దగ్గర ప్రాంతాలలోనే శిక్షణ పొందినవారనేకులు వుండడం తటస్థించింది. వారిని ప్రోత్సహించి వెంటనే వారిచేత కేంద్రాలు పెట్టించడం, అవి బాగా నడిచేటట్టు చూచి రికగ్నిషన్ యిచ్చి గ్రాంటులు వాటికి మంజూరు చేయడం జరుగవలసినదని. అట్లని యితరులు ఏర్పరచే కేంద్రాలకు సహాయంచేయవద్దని నా అభిప్రాయంకాదు. ఇదివరకు ఏర్పడ్డ కేంద్రాలకు వెంటనే గ్రాంటు సదుపాయాలు చెయ్యాలి. కాని, యికముందు ఏర్పడబోయే కేంద్రాలు సాధ్యమైనంతవరకు దగ్గర, దగ్గర ప్రాంతాలలో ముఠాలుగా ఏర్పడేట్టుచూస్తే కార్యసాధన సులభం అవుతుంది. నేను చెప్పిన ఈ సలహా అమలులోనికివస్తే ఈ మూడు నెలలలో ఎన్ని కేంద్రాలు పెట్టదలచి నిర్ణయిస్తే అన్ని కేంద్రాలకు గ్రాంటుయివ్వడం సాధ్యమని నా విశ్వాసం.

"ప్రభుత్వం మొదట ప్రకటించిన జి. వో. లో శిక్షణ పొందినవారు కేంద్రాలు పెట్టవచ్చునని వారికి నెలకు రు. 5-3 గ్రాంటు యిస్తామని ప్రకటించారు అవని యిప్పటికేమీ జరిగినట్లు లేదు ఆ ప్రసక్తి పెట్టుకోకుండా న్యాయం కాదు. ప్రభుత్వం శిక్షణ యిచ్చినవారికి ముందుగా సదుపాయాలుచేసి యితరులకు తర్వాత ఆలోచించడం మంచిది.

"దూరదృష్టిగా వుండకపోవడంచేత విషయాన్ని గ్రహించి గ్రహించకయుండే క్రింది అధికారులు మామూలు దోరణిలో వయోజన విద్యా కేంద్రాల స్థాపనకు అభ్యంతరపెట్టక తగిన దోహదమియ్యవలసిందని వారిని ప్రార్థిస్తున్నాను. దోహదమివ్వడానికి శాఖలు పై అధికారులు సంపుతారని విశ్వసిస్తున్నాను అపవా ప్రభుత్వం ఆలస్యంచేసినాబోధకులకు 2, 3 మాసాలగ్రాంటుల విషయంలో ఎక్కువకష్టాలు కలగడానికి అవకాశాలు లేవు కనుక శిక్షణపొందిన బోధకులు తమ తమ ప్రాంతాలలో వెంటనే కేంద్రాలను ప్రారంభించి ప్రజాసేవను పూనుకోవలసిందని హెచ్చరిస్తున్నాను ఆనంతరకాలో ప్రభుత్వమైనా అన్ని యేర్పాటు, తూ. రా. తప్పకుండా చెయ్యగలదని మనముపూర్ణం న్యాయంకాము. తానుకొంత తెసువతో ప్రజాహిత దృష్టితో కార్యం సాగించి, తర్వాత ప్రభుత్వ సహాయం ఆశించడం న్యాయం. ప్రజాహితనాయకులు, కాంగ్రెస్ కో-ఆపరేటివ్ వగైరా సంస్థలు యెక్కడికక్కడ శిక్షితులైన బోధకులకు సహాయపడి ప్రోత్సహించి ప్రథమవర్షలో వుండే ఈ ఉద్యమానికి సంపూర్ణంగా తోడ్పడవలసిందిగా కోరుతున్నాను."

విరాళాలకు ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, జనవరి 8—

గాంధి జాతీయ స్మారకనిధికి విరివిగా విరాళాలివ్వవలసిందిగాను, విరాళాలను యింటింటికి తిరిగి వసూలుచెయ్యవలసిందిగాను రైతులను, వ్యవసాయకూలీలను హెచ్చరిస్తూ ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఒక ప్రకటన చేస్తున్నారు. నిధి వసూలు నిమిత్తం ఈ నెల 11 వ తేదీని ప్రారంభం కాగల ఆచార్యరంగాగారి ఆంధ్రరాష్ట్ర పర్యటనను జయప్రదం చెయ్యవలసిందనీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సంఘాలు నిధి సేకరణ కార్యక్రమం ప్రారంభించవలసిందనీకూడా శ్రీ వెంకటసుబ్బయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

పి వ్ణ్ వీథి

సవరసు రేటు

మద్రాసు, జనవరి 11—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	74- 8-0
పొట్లా బంగారం	118 14-0
మూసా బంగారం	112- 8-0
వెండి వందతులాలు	179- 8-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(681 పౌనులు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర		145- 4-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	317- 0-0	318- 0-0

కొబ్బరినూనె

(30 పౌన్లు) గలడబ్బ 1 కి	34- 8-0

పంచదార

(2 అందరు) "కాన్పూర్"	94- 0-0

ఆముదం

(500 పౌన్లు) బారువ	340- 0-0	345- 0-0

న్యూయార్క ప్రత్తి [మార్చి]

న్యూయార్క, జనవరి 10—

నేటి ఓపెనింగు	32,25
నేటి క్లోజింగు	32,25

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ ద్వాదశి బుధవారం జనవరి 12-వ తేదీ

ద్వాదశి పగలు 9-40 గంటలవరకు
రోహిణి నక్షత్రం పగలు 11-8 గంటలవరకు
వర్జ్యం: సా॥ 4-35 నుంచి 6-9 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, జనవరి 13]

విజయవాడ

367.1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం, (రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి. ఎం. దుర్గాప్రసాద్, 7-30 వీణ; టి. ఎస్. సి. వెంకట నారాయణాచార్యులు. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 గాత్రపాట: సూకల సత్యనారాయణ, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 గాత్రపాట: సూకల సత్యనారాయణ, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 6-10 స్థానిక వార్తలు; 6-20 గీతావళి; ఎం. దుర్గాప్రసాద్, 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7-15 తెలుగులో వార్తలు; 7-30 గీతాగుచ్ఛము, (రికార్డులు). 7-45 "టీ కప్పులో తుపాను"- "క్లబ్బులో:" తెలుగు ప్రసంగం, కపిల చినవెంకట్రావు, 8 గంటలకు భోగి మంటలు: తెలుగునాటిక; 8-15 విజయవాడ, రేడియో ఆర్కెస్ట్రా; 8-30 కల్పలత: (శ్రోతలు కోరిన రికార్డులు); 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 9-15 కవి, కావ్యము; 9-30 వీణ; టి ఎస్. సి. వెంకట నారాయణాచార్యులు, 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు స్వాగతం; 7-10 (రికార్డులు), 7-30 గాత్రపాట: ఎస్. వి. సౌందరరాజన్. 8-15 సినిమా రికార్డులు; 8-30 పిడేలు: ఎన్. రాజరత్నం, 12-30 గాత్రపాట: కె. లక్ష్మి, 1-0 గంటకు మహిళామండలి కార్యక్రమం; 1-40 సినిమా రికార్డులు; 2-5 చిల్డ్రన్: (నిలయ విద్వాంసులు); 2-15 వీణ: ఎం. సుందరం అయ్యర్, 2-45 రికార్డులు. 4-0 గంటలకు గాత్రపాట: ఎస్. ఎస్. మరియప్ప. 5-30 వేణుగానం: వి. దేశికాచారి, 6-20 గాత్రపాట: కె. జానకి, 7-40 అబ్దుల్ కరీమ్‌ఖాన్, (రికార్డులు); 7-15 కొత్త రికార్డులు; 8-15 గోటువాద్యంలో రాగం; తానం; పల్లవి 9-40 గాత్రపాట: ఎం. డి పార్థసారథి

41.33 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 టి. రాజగోపాలశర్మ. (రికార్డులు)

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 తెలుగులో వార్తలు; 7-30 మీలాదినబి తెలుగులో ప్రసంగం: ఎస్. ఫకురుద్దీన్; 10-0 గంటలకు సినిమా రికార్డులు.

ఇండియా విదేశాంగ శాఖ సత్వర పురోభివృద్ధి: శ్రీ కె. పి. యస్. మీనన్ సమీక్ష

న్యూ ఢిల్లీ, జనవరి 9—

"ప్రతిదేశంలోను విదేశాంగ వ్యవహారాలను నిర్వహించడానికి, విదేశాంగశాఖ కార్యాలయం వారు అనుసరించడానికి చిరంతనమైన సాంప్రదాయాలు, నియమావళి వుంటూవుండడం పరిపాటి. కాని మనదేశంలో ఇలాంటి చిరంతన సాంప్రదాయాలేమీ లేవు. మనం మన అంతర్వాణి బుద్ధి కుశలతలపై ఆధారపడడం తప్ప అనుసరించదగినది మరేమీలేదు." అని ఇండియా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కె. పి. యస్. మీనన్ ఇండియాప్రభుత్వం విదేశాంగశాఖ పనిచేసేతీరును గురించి వివరిస్తూ ఆలిండియా రేడియోలో న్యూఢిల్లీ కేంద్రంవారికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో వివరించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు.

సాధారణంగా గజిబిజిగా వుంటూండే "సెక్రటేరియట్ ఏర్పరచిన సాంప్రదాయాలను అనుసరించడంకంటె అంతర్వాణి సలహాలను పాటించడమే ఉత్తమం. కాని కేవలం అంతర్వాణి పై ఆధారపడే విదేశ వ్యవహారాల కార్యాలయాలను నెలకొల్పలేము. అలాగే అదృష్టవశాత్తు మన ప్రస్తుత విదేశాంగ మంత్రివలె ఎల్లప్పుడు సరియైన నిర్ణయాలనే చేయగల ఉత్తమ విదేశాంగమంత్రి మనకు లభ్యం కావడం కూడా కష్టం.

ఇదివరలో విదేశ, రాజకీయ వ్యవహారాలశాఖ అంటూ ఒకటివుండేది. నిజానికి ఇది విదేశ వ్యవహారాలశాఖకాదు. రాజకీయ వ్యవహారాలశాఖ కాదు. అసలు దానిని ఒక ప్రభుత్వశాఖ అని చెప్పడం కూడా తప్పే. అసలు సంగతి చెప్పాలంటే ఇది రెండుశాఖలుగా పనిచేస్తూవుండేది. ఇందులో ఒకశాఖ సంస్థానాధీశులకు సంబంధించినది. రెండవది సరిహద్దుల వ్యవహారాలను చూస్తూవుండేది. విదేశాంగ విధానంతో దీనికి అసలు సంబంధమేమీవుండేదికాదు. ఇందులో ఎక్కువ మంది ఉద్యోగులు సైనికోద్యోగులు ఇందులో భారతీయులు చాలా తక్కువమంది వుండేవారు. అందుచేత ఈ రాజకీయ, విదేశ వ్యవహారాలశాఖను రద్దుచేసినప్పుడు విదేశాంగనీతి అంటే ఏమిటో అసలు తెలియకుండా, కేవలం సరిహద్దు సమస్యలతో స్వల్పమాత్ర పరిచయమున్న కొందరు భారతీయ ఉద్యోగులు మిగిలిపోయారు. ఇక ఇప్పటి సంగతి. మన ఉద్యోగులందరూ భారతీయులే. విదేశాంగ వ్యవహారాల శాఖలోకాని, విదేశాంగశాఖకొలువులోకాని, విదేశాంగ విధానాన్ని నిర్ణయించే సందర్భంలోకాని విదేశీయుల జోక్యం ఏమీలేదు. బ్రిటిష్ విదేశాంగశాఖకు మనం ఇప్పుడు లోబడి వున్నవారంకాదు. మనది సర్వ స్వతంత్ర రాజ్యం. ఈ హోదాలో, ఇతర సర్వ స్వతంత్ర రాజ్యాలతో సర్వ సమానంగా వ్యవహరిస్తూ వుంటాము."

విదేశాంగశాఖ గురుతర బాధ్యతలను నిర్వహించడానికి ప్రస్తుతంలోవున్న సెక్రటేరియట్ సామర్థ్యాన్నిగురించి ప్రస్తావించి, శ్రీ కె. పి. యస్. మీనన్ ఇలా అన్నాడు: మొదటి సంగతి మనకు వున్న సిబ్బంది చాలా తక్కువ. రెండవది మన మంత్రివర్గం ఇంకా శైశవావస్థలో వున్నది. బ్రిటిష్‌వారు ఇండియాలో ఉత్తమతరగతి పరిపాలనా యంత్రాన్ని నెలకొల్పారు కాని, మనకు ఉత్తమతరగతి విదేశాంగ వ్యవహారాల శాఖను నెలకొల్పలేదు. ఇండియా ప్రభుత్వంతో ఇతరశాఖల కార్యదర్శులవలె కాకుండా, మన విదేశాంగశాఖ కార్యదర్శి ఒక కొత్త డిపార్టుమెంటునే మొదటనుంచీ సృష్టించవలసివచ్చింది. అసలు మన విదేశాంగశాఖవంటి శాఖ ఒకటి పూర్వపు బ్రిటిష్ హయాంలో ఎన్నడూ లేనేలేదు. ఇండియా స్వతంత్ర దేశమైనందుననే ఈ శాఖ ఏర్పడింది."

విదేశాంగమంత్రికి, విదేశాంగశాఖ కార్యదర్శికి గల విధులను, సంబంధ బాంధవ్యాలను ప్రస్తావించి శ్రీ మీనన్ ఇలా అన్నాడు: "ఇందులో ఒకరు లేకపోతే మరొకరికి గడవదు. విదేశాంగ విధానాన్ని నిర్వచించి, దానిని అమలు జరపవలసిన పూచీ అంతా విదేశాంగశాఖదే. విదేశాంగ విధానం అంటే ప్రభుత్వం అవలంబించ దలచుకున్న విధానాలు, అనుసరించదలచుకున్న ఆదర్శాలు ఈ రెండింటి సమ్మేళనమే. మన విదేశాంగవిధానం లక్ష్యాలేమిటో మన ప్రధాని అనేకసార్లు వివరించాడు. వీటన్నింటిని ఆచరణలో పెట్టవలసిన బాధ్యత అంతా సెక్రటేరియట్‌దే. ఇందుకు సంబంధించిన వివరాలన్నింటిని సేకరించి, మన లక్ష్యాలకు అవి ఎంతవరకు అనుగుణంగా వున్నవో విచారించి, మన లక్ష్యాలకు, మన దేశశ్రేయస్సుకు, మన నైసర్గిక సంపదలకు మాటిమాటికి అన్వయించి చూచుకుంటూ వుండాలి. ఈ విధంగా పనిచేస్తూ పోగాపోగాక్రమంగా మన విదేశాంగ విధానం ఒక దారిన పడుతుంది."

ప్రస్తుతంలో ఇండియా తరఫున 13 రాయబారి కార్యాలయాలు, రెండు ప్రతినిధుల కార్యాలయాలు, అయిదు హైకమిషనర్ కార్యాలయాలు, 19 కాన్సలేట్లు ప్రపంచంలో వివిధ దేశాలలో పనిచేస్తున్నవి.

ఇతర దేశాలతో రాజకీయంగా సంబంధ బాంధవ్యాలు పెట్టుకోవడంలో ఇండియా విదేశాంగ శాఖ త్వరత్వరగా విస్తరింపబడుతున్నదన్న విమర్శను ప్రస్తావించి శ్రీ మీనన్ ఇలా అన్నాడు:

"ఇంతకు మినహా ఇండియా ఈ సందర్భంలో చేయగలిగింది మరేమీలేదు. స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే ఇతరదేశాలతో రాజకీయంగా ఇతర త్రా సంబంధబాంధవ్యాలను పెట్టుకోవడం తప్పనిసరి. మనం బానిసత్వంలో పడివున్నంతకాలం ప్రపంచం మనలను లెక్కచేయనేలేదు. కాని ఇప్పుడిక ఆ ఆటలు సాగవు. నైసర్గికంగా ఇండియా, ఆసియా ఖండానికి నడిబొడ్డులో వున్నది. చారిత్రికంగా పాశ్చాత్య, ప్రాచ్య దేశాలమధ్య సుదృఢమూ, సుందరమూ అయిన ఒక మహా సేతువువలె ఇండియా నిలిచి వున్నది. ఇప్పుడూ, ఇక ముందు కూడా, భౌతికంగా, నైతికంగా ఇండియా బల సంపదలను పరిగణించి తీరక తప్పడంలేదు ఇంతకీ ఇతరులతో సంబంధంలేకుండా ఏకాకిగా బ్రతకడం, ఇండియా శ్రేయస్సుదృష్ట్యా అయినా మంచిదికాదు.

విదేశాలలో ఇండియా రాయబారులకోసం దుబారాగా బోలెడంత డబ్బు ఖర్చుపెడుతున్నారనడం అసలు సంగతి తెలియకపోవడంవల్ల చేసే విమర్శ మాత్రమే.

ఏ పెద్ద దేశంలోఅయినా రాయబారి కార్యాలయం సమగ్రంగా, సంపూర్ణంగా వుండాలంటే ఒక రాయబారిమాత్రమే కాకుండా, ఒకరిద్దరు మంత్రులు, ఆర్థిక, రాజకీయ, వాణిజ్య విషయాలలో సలహాదారులు, సెక్రెటరీలు, మిలిటరీ అటాచీ, నౌకాశాఖ అటాచీ, వైమానికశాఖ అటాచీ, సాంస్కృతిక, వైజ్ఞానిక, కార్మిక, వ్యవసాయ శాఖోద్యోగులు వీరందరూ వుండటానికి పెద్ద ఏర్పాటు జరుగుతుంది. చాలాకాలంవరకు నేను స్వయంగా చైనాలో ఇండియా రాయబారిగా వున్నాను. ఆ రోజులలో ఒకరిద్దరు జూనియర్ కార్యదర్శులతో మాత్రమే పని గడుపుకోవలసి వచ్చింది. ఈ సందర్భంలో నేను ఒక్క మాట స్పష్టం చేయదలచుకున్నాను. విదేశాలలో మన రాయబారుల కార్యాలయాలలో సిబ్బంది చాలా తక్కువగా వున్నదికాని ఎక్కువగాలేదు. అలాగే మన రాయబారులకు కూడా జీతాలు ఏమంత ఎక్కువగాలేవు. మన రాయబారుల జీతాలు మూడువేల అయిదు వందలు లగాయతు 12 వేల వరకు వున్నాయని పత్రికలలో ఒక లేఖ ప్రచురింపబడింది. నిజానికి, రైల్వేలలో మాదిరిగానే మన రాయబారులలోగూడా మూడు తరగతులవారున్నారు.

ఇందులో మొదటి తరగతి రాయబారులకు 3500 రూపాయలు, రెండవ తరగతివారికి మూడు వేలు, ఆ తరువాత వారికి 2750 రూపాయలు జీతం ఇస్తారు. దీనికి తోడుగా ప్రాతినిధ్యపు అలవెన్సు అని కొంత మొత్తం ఇస్తారు ఇందులో వారుచేసే విందులు వగైరాలు చేరేవున్నాయి. అయితే ఈ విందు ఖర్చులు ఒకచోటికి, మరొకచోటికి మారుతూవుంటాయి.

యుద్ధానంతరం ప్రతిదేశం ఇన్‌ఫ్లేషన్‌తో బాధపడుతున్నందున జీవన వ్యయం చాలా ఎక్కువై పోతున్నది. ఇతర దేశాల రాయబారులతో పోల్చి చూచినప్పుడు మన రాయబారులకు ఇచ్చేమొత్తం చాలా తక్కువగా కనపడుతుంది. మాట వరుసకు ఒక్క సంగతి. పారిస్‌లో బ్రిటిష్ రాయబారికి నెలకు 17,800 రూపాయలు అలవెన్సు ఇస్తారు మన రాయబారికి 3,500 ఇస్తారు. కెయిరోలో బ్రిటిష్ రాయబారికి 8,000 రూపాయలు ఇస్తారు. మన రాయబారికి రు. 3500 లు ఇస్తున్నాము. టెహరాన్‌లో బ్రిటిష్ రాయబారికి 7800 రూపాయలు విందులు, వినోదాలు అలవెన్సులు ఇస్తూవుండగా మన రాయబారికి రెండు వేలరూపాయలు మాత్రమే ఇస్తున్నాము.

ఈ వివరాలన్నింటినిబట్టి చూచినప్పుడు మన విదేశాంగశాఖక్రింద, మన విదేశ రాయబారుల క్రింద బోలెడంత ఖర్చుఅవుతూ వున్నదనుకోవడం ఎంత నిరాధారమో బుజువుకాగలదని ఆశిస్తున్నాను.

పాకిస్థాన్‌కు దొంగవస్త్రాల రవాణా

కలకత్తామీదుగా విమానాలలో జరుగుతున్నదట

కాన్పూర్, జనవరి 10—

ఇండియానుంచి పాకిస్థాన్‌కు వస్త్రాలను దొంగతనంగా చేరవేస్తున్న ఒక దొంగల జట్టు సంగతి నేడు బయటపడింది.

కాన్పూర్ విమానాశ్రయంలో 20 వేలరూపాయల విలువగల నాలుగు వస్త్రాలబేళ్ళను, అలహాబాద్ విమానాశ్రయంలో 5 బేళ్ళను పోలీసులు పట్టుకోగా ఈ సంగతి బయటపడింది.

ఈ విమానం కాన్పూర్‌నుంచి అలహాబాద్ మీదుగా కలకత్తా వెడుతున్నది.

కలకత్తా మీదుగా "డిస్పోజల్" అనే ముద్రతో వస్త్రాల బేళ్ళను పాకిస్థాన్‌కు ఇటీవల కలకత్తాలో స్థిరనివాసం ఏర్పరచుకొన్న కొందరు వర్తకులు రవాణా చేస్తున్నారని తెలిసింది.

1948 నవంబర్‌నుంచి ఇంతవరకు కాన్పూర్ నుంచి వస్త్రాలు ఈ విధంగా పాకిస్థాన్‌కు పంపబడినవట.

ఈ సంగతి తెలియగా కాన్పూర్ విమానాశ్రయానికిపోలీసులుపరుగెత్తేసరికి అప్పటికే అయిదు బేళ్లతో విమానం బయలుదేరి అలహాబాద్ వెళ్ళింది. అంతలో ఆ అయిదుబేళ్ళను దించమని అలహాబాద్‌కు వైర్‌లెస్‌ద్వారా తెలియజేసి, నేడు కాన్పూర్‌నుంచి బయలుదేరిన విమానంలో చోటు లేనందున వదలివేయబడగా ఆ విమానాశ్రయంలో వున్న నాలుగు బేళ్ళను పోలీసులు పట్టుకున్నారు.

ఈ సందర్భంలో ఈ బేళ్ళ సరఫరాకు అయ్యే సొమ్మును చెల్లిస్తున్న నాలుగు పెద్ద వస్త్ర వ్యాపారులను పోలీసులు అరెస్టుచేశారు. వీరు నలుగురు బికనీరు సంస్థానవాసులే.

యు. పి. ఉపాధ్యాయులకు రాజ్యాంగ పరిషత్తు సభ్యుల విజ్ఞాపన

న్యూ ఢిల్లీ, జనవరి 10—

భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యులు శ్రీ వెంకటేశ నారాయణ్ తివారి, శ్రీ విశ్వంభర దయాళ్ త్రిపాఠి, శ్రీ మహావీరత్యాగి నేడొక ప్రకటన చేస్తూ, యు. పి. లోని జిల్లాబోర్డు ఉపాధ్యాయులు సమ్మె విరమించాలని సలహా ఇచ్చారు. ఉపాధ్యాయుల కష్టనిష్ఠూరాలను తీర్చవలసిందని ఏమ అధికారులకు కూడా విజ్ఞప్తి చేశారు.

నిజాంస్టేట్‌కాంగ్రెస్ భవితవ్యం

అగ్రనాయకులతో చర్చకు డాక్టర్ మేల్కోటే ప్రయాణం

హైదరాబాద్, జనవరి 10—

హైదరాబాద్ సంస్థానానికి పండిట్ నెహ్రూ వచ్చివెళ్ళిన తర్వాత జరిగిన పరిస్థితులను గురించి పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారలకు తెలిపి వారి సలహాలు పొందడము నిమిత్తం స్వామీజీ ప్రతినిధిగా డాక్టర్ మేల్కోటే నేడు ఢిల్లీకి బయలుదేరాడు. పోటీ కాంగ్రెస్ నాయకులఎడ్ల స్వామీజీ వైఖరిని, వారి అసహకార విధానాన్నికూడా ఆయన అగ్రనాయకులకు తెలుపుతాడట. డాక్టర్ మేల్కోటే జనవరి 13 వ తేదీన హైదరాబాదుకు మరలి వస్తాడు.

చౌధురీతో స్వామీజీ సమావేశం

భూస్వామ్య సంస్కరణలపై చర్చ

హైదరాబాద్, జనవరి 10—

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి, ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాక్లే గారలతో నేటి ఉదయం సంస్థాన భూస్వామ్య సంస్కరణలను గురించి చర్చలు జరిపాడు.

రాయచూరు బంగారు గనులు

మరల పని చురుకుగా సాగుతున్నదట

హైదరాబాద్, జనవరి 10—

రాయచూరుజిల్లా హట్టి సమీపంలో బంగారు గనుల పని బాగా కొనసాగుతున్నదని అధికార వర్గాలనుంచి తెలుస్తున్నది.

అడిషనల్ సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఆర్. ప్రధాన్ నాలుగురోజులపాటు రాయచూర్ జిల్లాలో పర్యటన జరిపి బంగారుగని కంపెనీ కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహిస్తాడు.

బంగారు పరిశ్రమ హైదరాబాద్ సంస్థానానికి కొత్తేమీ కాదు. బంగారును గనినుంచి తీయడం అత్యధిక వ్యయసాధ్యమైనందున తాత్కాలికంగా ఆపివేయబడ్డది. విదేశాలనుంచి ప్రస్తుతం కొత్త యంత్ర సామగ్రి వచ్చింది గనుక, తక్కువ ఖర్చుతోనే బంగారును గనులనుంచి తీయడానికి అవకాశం కలదు.

సూర్యాపేట తాసిల్దార్ పరారీ

70 వేల సర్కారీ డబ్బుతో మాయమయ్యాడట

సూర్యాపేట, జనవరి 8—

సూర్యాపేట తహసీల్‌దారు నల్లగొండ జిల్లా ఖజానానుంచి రు. 70,000 తీసుకొని ఇద్దరు సాయుధ భటులతోసహా పరారైనట్టు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రచారశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. వి. శర్మ తెలుపుతున్నారు.

పోలీసులు దర్యాప్తు చేయగా క్రింది వివరాలు తెలియవచ్చినవట:—

సూర్యాపేట తహశీల్దారు డబ్బుతోపాటు నల్లగొండ చేరేవేళకు చీకటిపడినందున డబ్బును ఖజానాలో దాఖలా చేయలేక, ఆరాత్రి స్థానిక నిజాం మేజిస్ట్రేటు ఇంటవుంచాడట. ఆరాత్రి హైదరాబాద్‌నుంచి టాక్సీ మీద వచ్చిన తహసీల్దార్ సోదరుడు, ఆయనతో గుసగుసలు జరిపాడట. వెంటవున్న ఇద్దరు పోలీసులను ఏదో మిషపై మోటారుస్టాండువద్దకు పంపి, వారు వచ్చేలోపుగా తహసీల్దారు సోదరులు 70,000 రూపాయలతోసహా టాక్సీలో పరారయారని తెలుస్తున్నది. ఈ పురానా దొంగలను పట్టుకొనడానికి పోలీసులు తీవ్రప్రయత్నాలు జరుపుతున్నారు.

సూర్యాపేటలో గాంధి వర్ధంతికి విరాళాలు

సూర్యాపేట, జనవరి 10—

సూర్యాపేటతాలూకా పరిరక్షక సంఘంవారు గాంధీజీ వార్షికోత్సవ సందర్భంలో గాంధీ టౌన్ హాలు, బాపూజీ శిలావిగ్రహ ప్రతిష్ఠ విశ్రాంతి పార్కులకోసం రు 10,000 లు చందా ప్రోగుచేశారు. ఈ ఉత్సవ సందర్భంలో అధ్యక్షత వహించడానికి తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు జమలాపురం కేశవరావు జిల్లా కలెక్టర్ శ్రీ జోగప్పగారు ఆహ్వానించబడ్డారు.

సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికి రు. 60 లక్షలు

సికిందరాబాద్, జనవరి 10—

సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధి నిమిత్తం మిలిటరీ ప్రభుత్వం 60 లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు తెలుస్తున్నది.

నూతన యంత్ర సామగ్రివల్ల, నూతన విధానాలవల్ల బొగ్గు ఉత్పత్తి ఇనుమడించగలదని ఆశించబడుతున్నది.

నిజాం సంస్థానంలో రేషనింగు

హైదరాబాద్, జనవరి 10—

25 లక్షల జనానికి ఆహార-ధాన్యాలను పంచే ప్రణాళిక త్వరలో సంస్థానంలో అమలులోనికి రాగలదు.

ఈ ప్రణాళిక ప్రకారం 20,000, అంతకుపైగా జనాభా గల ప్రతి పట్టణంలోను రేషన్ అమలు జరుపబడుతుంది. 1948—49 లో 2,00,000 టన్నుల ఆహారధాన్యాల కొరత రాగలదని, దీనికి కారణం సాగుబడి తక్కువకావడం, రెండవది అకాలవర్షాలవల్ల ఖరీఫ్ పంటలు చెడిపోవడమూ నని తెలుస్తున్నది. సాగుబడి తగ్గిపోవడానికి కారణం ఇటీవల సంస్థానంలో కలిగిన కల్లోలమే నని అనుకుంటున్నారు.

ఆహారధాన్యాల వెలితిని తీర్చడంకోసం ఇండియా ప్రభుత్వం సంస్థానానికి మొదట కేటాయించిన 17,4,000 టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేయవలసిందని హైదరాబాద్ ప్రభుత్వం కోరింది ఈ నెలలోగా 15,700 టన్నుల ధాన్యం సంస్థానానికి దిగుమతి కాగలదట.

రేషన్‌ప్రణాళిక కొనసాగడం నిమిత్తం ధాన్యాల దొంగనిలవలను, దొంగ రవాణాను అరికట్టడానికికూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంది

18 వ తేదీన డాక్టర్ అంబేద్కర్ రాక

హైదరాబాద్, జనవరి 10—

ఇండియా ప్రభుత్వం న్యాయశాఖామంత్రి డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ జనవరి 18 వ తేదీన ఇక్కడికి వచ్చి నాలుగురోజులపాటు సంస్థానంలో పర్యటన జరుపుతాడని హైదరాబాద్ సంస్థాన నిమ్నజాతిసమాఖ్య కార్యాలయానికి వార్త వచ్చింది.

డాక్టర్ అంబేడ్కర్ ఒకరోజు హైదరాబాదులోను, తక్కిన మూడురోజులు ఔరంగాబాదులోను గడుపుతాడు. సంస్థానంలో వున్న 40 లక్షల నిమ్నజాతులకు భావి రాజ్యాంగంలో వుండదగు ప్రతిపత్తిని గురించి సంస్థాననిమ్నజాతినాయకులు డాక్టర్ అంబేడ్కర్ సలహా తీసుకుంటారు.

నిమ్నజాతులకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని ఇటీవల హైదరాబాద్ నిమ్నజాతి సమాఖ్య కార్యవర్గం కోరింది. దీని కాంగ్రెస్ వాదులైన నిమ్నజాతి నాయకులు శ్రీ మోహన్. వి. రాక్ మున్నగువారు శ్రీ జగ్జీవన్‌రాం సలహాను తీసుకొనడం కోసం ఆయనను ఆహ్వానించనున్నారు.

త్వరలో 5,000 మంది కార్మికుల సమ్మె

హైదరాబాద్, జనవరి 9—

ఇక్కడి పరిశ్రమలలోని 5,000 మంది కార్మికులు తమ జీతాలు, బత్తెం హెచ్చించాలని మూడుమాసాల క్రితం ఇచ్చిన గడువు ముగియగానే సమ్మె చేస్తారని తెలుస్తున్నది.

గ్రామ సేవికలకు శిక్షణ

ప్రత్యేక కేంద్ర స్థాపనకు కస్తూరిబా స్మారకనిధి కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

అర్సికెరె, జనవరి 10—

గ్రామాలలో ప్రజాసేవకులుగాను మహిళలకు శిక్షణ యిచ్చే కార్యక్రమాన్ని మరింత శ్రద్ధతో అమలు జరపాలని, ఇంతవరకు అమలు జరపబడిన కార్యక్రమాన్ని అంతటినీ సంఘటిత పరచవలసి వుంటుందని నిర్ణయించింది. 1949 సంవత్సరం బడ్జెట్‌ను, అనేక ప్రణాళికలను ఆమోదించిన పిమ్మట జనవరి 8 వ తేదీనుంచి ఇక్కడ జరుగుతున్న కస్తూరిబా జాతీయ స్మారకనిధి ధర్మకర్తల సంఘ కార్యవర్గ సమావేశం నేటితో పూర్తి అయింది.

విద్యా విధానాన్ని గురించి చర్చించిన పిమ్మట నాల బాలికలకు విద్యాబోధనకే నిధి ధర్మకర్తల సంఘం ఎక్కువ శ్రద్ధ వహించవలసి వుంటుందని నిర్ణయించింది.

225 గ్రామ సేవాసంఘాలను 70 ప్రసూతి వైద్య కేంద్రాలను, 16 గ్రామ సేవక విద్యాలయాలను, 8 మంత్రసాని శిక్షణ కేంద్రాలను మొత్తంమీద 14 లక్షల రూపాయల ఖర్చుతో స్థాపించడానికి ఈ సమావేశంలో కార్యవర్గం తీర్మానించింది.

కస్తూరిబానిధి మైసూరు ఏజెంట్ శ్రీమతి యశోధరమ్మ దాసప్ప అర్సికెరె సమీపంలో కస్తూరిబా గ్రామ్‌ను నిర్మించడానికి తయారుచేసిన ప్రణాళిక ఆమోదించబడింది. ఇందునిమిత్తమై నూరు ఎకరాలస్థలాన్ని ఉచితంగా మైసూరు ప్రభుత్వం యిచ్చింది. కస్తూరిబా గ్రామ్‌లో గ్రామ సేవక విద్యాలయాన్ని, మంత్రసానుల శిక్షణకు ఏర్పాట్లతో ప్రసూతి వైద్యాలయాన్ని, పశుపోషణ కేంద్రాన్ని, కుటీరపరిశ్రమల కేంద్రాన్ని, స్థాపించడానికి, కస్తూరిబా గ్రామ్ స్వయంపోషకత్వస్థితికి చేరడానికి తగినంతగా సేద్యంచేయడానికి కూడా ఈ ప్రణాళికలో కార్యక్రమం తయారుచేయబడింది దీనికిగాను భవనాల నిర్మాణానికి 2 లక్షల రూపాయలు ఖర్చుకాగలవని అంచనా వేయబడింది ఇందులో 50 వేల రూపాయలమాత్రమే కస్తూరిబా నిధినుంచి ఖర్చుచేయబడుతుంది. మిగతా ధనం విరాళాలద్వారా ప్రోగుచేయబడుతుంది.

13 లక్షల రూపాయల ఖర్చు

గతరాత్రి ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ కస్తూరిబా జాతీయ స్మారకనిధి ధర్మకర్తృత్వ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. వి. మవలంకర్ నిధి లక్ష్యాలను వివరించాడు.

స్వాతంత్ర్యాన్ని అహింసాయుతంతో రక్షించుకొనగల సంఘాన్ని సృష్టించడానికి సాంఘిక విప్లవాన్ని సాధించడమే ఈనిధి లక్ష్యమని. ఆ లక్ష్యంతోనే దాని కార్యక్రమం నిర్ణయించబడిందని అన్నాడు.

భారత మహిళా జనోద్ధరణ నిధి పరమ లక్ష్యమని వివరించి, గాంధీజీ సూచనల ప్రకారం రెండు వేలకు తక్కువగావున్న గ్రామాలలో మాత్రమే ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని విశదీకరిస్తూ ఇంకా ఇలా అన్నాడు:

"ఈ రకమైన ప్రజాసేవ మనకు కొత్తది. సహజంగా నగరంలోవుండే ఆకర్షణ, రాజకీయ రంగంలోవుండే ఆసక్తి ఇందులో వుండదు అందుచేత గ్రామీణ స్త్రీలలోనే కొందరిని అన్ని రంగాలలోను ప్రజాసేవ చేయగలిగిన విధంగా తయారుచేయాలని నిర్ణయించబడింది."

కాగా, గ్రామాలలో సాధారణ పరిజ్ఞానాన్ని, పారిశుధ్యాన్ని బోధించి, చరిత్ర, సంస్కృతులను గురించి, ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను గురించి గ్రామీణులలో ఆసక్తిని వృద్ధి చేయగల సేవికలను తయారు చేయవలసి వున్నది.

ఈ కారణంగా, సేవికలకు శిక్షణ యివ్వడానికి నిధి ధర్మకర్తృత్వ సంఘం నిర్ణయించింది. అన్ని విషయాలలోను శిక్షణకు రెండు సంవత్సరాలు, ఒక్కొక్క విషయంలో ప్రత్యేక శిక్షణకు-అనగా మంత్రసాని, ప్రసూతి వైద్యం, కుటీర పరిశ్రమలు మొదలగు విషయాలలో ప్రత్యేక శిక్షణకు అవకాశాలు వుండేవిధంగా సేవికల శిక్షణ కేంద్రాన్ని నిర్వహించాలని నిర్ణయం జరిగింది.

"గత నాలుగు సంవత్సరాలుగా జరిగిన కృషి వల్ల భవితవ్యం ఆశాకరంగా కానవస్తున్నది ధ్యాయులలో, మంత్రసానులు మున్నగువారు కృషి చేస్తున్నారు.

"ఇంతవరకు నిధినుంచి 13 లక్షల రూపాయలు ఖర్చు చేయబడినవి.

ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఖర్చు పెరుగుతూ వుండవచ్చునని అంచనా వేయబడింది.

"నిధిపైన వచ్చే ఆదాయంవరకు మాత్రమే ఖర్చుచేస్తూ, దానితో సరిపెట్టుకుంటూ వుండక, అవసరమైన సంవత్సరాలలో నిధినుంచి కొంత ఖర్చుపెట్టుకోవచ్చు.

ఇప్పటికే వసూలుఅయిన నిధినుంచి ఖర్చు పెట్టవలసిన అవసరం రాదు. సాధ్యమైనంతవరకు ప్రతి కేంద్రాన్ని స్వయంపోషకత్వంగా వుండేటట్లు చూడ్డం, స్థానికంగా విరాళాలు వసూలు చేయడంకూడా జరుగుతున్నది. ఇలా స్థానికంగా విరాళాలను వసూలుకు పెడుతూ వుండడంచేత ఆ కేంద్రం చేస్తున్న కృషి ఎంతవరకు హర్షించబడుతున్నదో తెలుసుకోవచ్చునుగదా.

తదనంతరం పత్రికా విలేఖరుల గోష్ఠిలో శ్రీ ఠక్కర్‌బాపా ఉపన్యసిస్తూ మైసూరులో కోలార్ జిల్లాలోని గంగాసంద్రం, వీర్‌భూమ్ జిల్లాలోని హాసలి కేంద్రాలలోని మహిళా సేవకులను ప్రశంసించాడు.

గ్రామోద్ధరణ లక్ష్యం

అర్సికెరె, జనవరి 9—

గతరాత్రి కస్తూరిబా స్మారకనిధి అర్సికెరె కేంద్ర ఆహ్వానసంఘం సమర్పించిన సన్మాన పత్రానికి సమాధాన మిస్తూ గ్రామోద్ధరణకే నిధి ప్రత్యేకంగా ఎందుకు శ్రద్ధ వహించవలెనో శ్రీ మవలంకర్ వివరించాడు.

మొత్తం జనాభాలో నూటికి 20 వంతులమంది కూడా నగరాలలో లేరని, మనం లభిస్తున్న స్వరాజ్యాన్ని అనుభవించ దలచుకొంటే భారతీయుడైన ప్రతి వానికి కట్టుకోడానికి గుడ్డ, తినడానికి తిండి, తలదాచుకోడానికి నెలవు చూపించడం అవసరం కనుక గ్రామోద్ధరణకే ప్రధానంగా కృషి చేయాలని మవలంకర్ అన్నాడు.

ఈ దృష్టితోనే కస్తూరిబానిధి తరఫున జరిగే కార్యక్రమం రెండువేలకు తక్కువగా జనాభా కలిగివున్న గ్రామాలలో మాత్రమే జరగాలని గాంధీజీ నిర్దేశించినాడని, అట్టి పల్లెలలో స్త్రీలకు శిశువులకు సేవచేయడమే ఆయన ఆశయమని అన్నాడు.

తదనంతరం మిస్ మురేల్ లెస్టర్ మాట్లాడుతూ తనకు గాంధీజీకిఆదిలో ఎలాపరిచయం కలిగిందో వివరించింది. త్వరలోనే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అమెరికాలలో పర్యటన చేయడానికితాను వెళుతున్నానని గాంధీజీ దివ్య సందేశాల యిన సత్యాహింసలను ప్రచారంచేస్తూ, ఈ లక్ష్యాన్ని క్రైస్తవమతంద్వారా సాధించవచ్చునని వారికి బోధించడమే ఈ పర్యటనలో తన కార్యక్రమమని అన్నది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 11
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
13-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

దక్షిణ చైనా తిరుగుబాటు

లండన్, జనవరి 10—

యాంగ్సీనదికి దక్షిణంగా నున్నవారందరు నాన్‌కింగ్‌లో జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వాన్ని ధిక్కరించి, కమ్యూనిస్టులతో రాజీపడవచ్చునని ఇక్కడి విదేశ రాయబారవర్గాలకు చేరిన వర్తమానాలు తెలుపుతున్నాయి. (యు. పి. ఐ.)

నిజాంలో నవఘట్టం

జనాభానుబట్టి ఉద్యోగాల పంపిణీ

హైదరాబాద్, జనవరి 12—

సంస్థాన ప్రభుత్వోద్యోగాలలో ఇకమీదట జనాభా ప్రాతిపదికపై నియామకాలు జరగాలని హైదరాబాద్ ప్రభుత్వం వివిధ ప్రభుత్వశాఖ ప్రధానాధికారులకు ఉత్తర్వు పంపింది.

సంస్థానంలో కొన్ని వందల ఏండ్లుగా అల్ప సంఖ్యాకులైన ఒక మతవర్గంవారే ప్రభుత్వోద్యోగాలలో అసంఖ్యాకంగా వుండటం అందరికి విదితమే.

"పాలస్తీనాలోని ప్రస్తుత పరిస్థితి ప్రపంచశాంతికి ప్రమాదకరం"

బ్రిటన్‌పై భద్రతా సంఘానికి ఇజ్రాయల్ ఫిర్యాదు

ఈజిప్ట్ సరిహద్దు ప్రాంతానికి బ్రిటిష్ సైన్యాలు చేరుకొంటున్నవని ఆరోపణ

ఇజ్రాయల్ యుద్ధరంగాలపైకి రాయల్ విమానాల రాక శత్రుచర్యగాక మరేమి కాగలదని ప్రశ్న

లేక్‌సక్సెస్, జనవరి 11—

మిత్రరాజ్యప్రణాళిక 34వ సూత్రాన్ని పురస్కరించుకొని, బ్రిటన్, ఇజ్రాయల్‌ల మధ్య ఏర్పడిన విషమ పరిస్థితిని పరిశీలించవలసిందిగా ఇజ్రాయల్ ప్రభుత్వం నేడు భద్రతాసంఘాన్ని కోరింది. ఉభయరాజ్యాల మధ్య ప్రస్తుత పరిస్థితి పొడిగింపు ప్రపంచ శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రమాదకరం కాగలదని అది హెచ్చరించింది కూడా.

ట్రాన్స్‌జోర్డాన్‌లోని అకాబా రేవుకు బ్రిటన్ తన సేనలను పంపి, శాంతిభద్రతలకు వ్యతిరేకంగా వర్తించిందని, ఇజ్రాయల్ భూభాగంపై పర్యాలోకనకు విమానాలను పంపి తమ్ము రెచ్చగొట్టిందని, ఈజిప్టు, ఇజ్రాయల్ సరిహద్దుకు కూడా సైన్యాలను పంపినట్లు వార్తలు వస్తున్నవని ఇజ్రాయల్ ప్రభుత్వం బ్రిటన్‌పై ఆరోపించింది.

ట్రిపోలిటానియాలో ఇటీవల జరిపిన సైనిక విన్యాసాలు ఇజ్రాయల్ కోస్తాపై బ్రిటిష్ సేనలను దింపడానికే ఉద్దేశించబడినవని కూడా అన్నది.

ఇజ్రాయల్ పరిస్థితిలో తనకు తానై జోక్యం కలగించుకొన్న బ్రిటన్‌పై తాము చెయ్యనున్న ఫిర్యాదును వినడానికి భద్రతాసంఘ సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చెయ్యవలసినదిగా ఇజ్రాయల్ ప్రభుత్వం మిత్రరాజ్యసమితిలోని తన ప్రతినిధికి ఆదేశించినట్లు ఇంతకుముందు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ఈజిప్టు సరిహద్దులో తాము గతవారంలో కూల్చివేసిన అయిదు రాయల్ విమానాల నష్టంగా ఆ వంతులోనే చర్య జరిపినవనడానికి ఆక్షేపించలేదని ఒక ఇజ్రాయల్ సైనిక ప్రతినిధి అన్నారు.

టెల్‌ఎవీవ్‌లో ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ సందర్భంలో ఆ విమానాలను శత్రుభావంలో వ్యవహరించవలసినదిగా ఆదేశించి పంపినవారే బాధ్యత వహించవలసి వుంటుందన్నారు.

ఆ ప్రతినిధి అసలు జరిగిన సంఘటనలను ఈవిధంగా పేర్కొన్నారు:

మొదటిది: యూదు రాయల్ విమానాల మధ్య సంఘర్షణలు నిశ్చయంగా ఇజ్రాయల్ భూభాగంలో సంభవించినవి. ఈవిషయాన్ని పరిశీలకులే ధృవపరుస్తున్నారు.

రెండవది: రాయల్ విమానాలు ముఖ్యంగా ఇజ్రాయల్ సైనిక స్థానాల పర్యాలోకననిమిత్తమే వచ్చినట్లు అంగీకరించబడింది. మూడవది: ఇటువంటి పర్యాలోకన దాడులు-యుద్ధరంగాలపై జరిగితే-అది శత్రుచర్య కాదనడానికి అవకాశం లేదు.

బ్రిటిష్ మంత్రివర్గం సమాలోచన

బ్రిటిష్ మంత్రివర్గం పాలస్తీనాపై రేపు చర్చ జరుపుతున్నది. మంత్రివర్గానికి చెందిన రక్షణ వ్యవహారాల సంఘంవారి అభిప్రాయాలను ప్రధాని అట్లీ రేపటి సమావేశంలో మంత్రులకు తెలియజేస్తా రనుకొంటున్నారు.

భద్రతా సంఘంలోని బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ ప్రభుత్వంనుంచి కొత్త ఆదేశాలకోసం నిరీక్షిస్తున్నాడు.

(మిగతా 3 వ పేజీలో)

"బ్రిటిష సింహాన్ని దాని గుహలోనే మట్టుబెడతాము"

పారిస్, జనవరి 11—

"లా హెమీ జ్యూ" అనే ఉద్యమం నేడు రాయిటర్ కార్యాలయానికి ఒక ప్రకటన పంపిస్తూ బ్రిటిష్‌వారితో—వారిదేశంలోనే యూదీయులు యుద్ధం కొనసాగిస్తారన్నది.

"ఇజ్రాయల్‌పై బ్రిటన్ కత్తికట్టేపక్షంలో యుద్ధం ఇజ్రాయల్ రాజ్యంలో మాత్రమే జరగదు. బ్రిటిష్‌వారు ఎక్కడ కనపిస్తే—అక్కడ యుద్ధాగ్నిజ్వాలలు ముఖ్యంగా బ్రిటన్‌లోనే రేగుతాయి. ఈ సంగతిని బ్రిటిష్ విదేశాంగమంత్రి గమనించడం యుక్తం. బ్రిటిష్ సైనికునికి ప్రపంచంలో ఏ మూలా క్షేమం, శాంతి లభించబోదు" అని కూడా ఈ ఉద్యమం తన ప్రకటనలో హెచ్చరించింది.

బ్రిటిష మంత్రివర్గ సభ్యులలో కలతలు: ఇజ్రాయెల్‌పై సైనిక సన్నాహ వార్త తెలపనందుకు కొందరికి కినుక

లండన్, జనవరి 11—

పాలస్తీనాలో నెగెవ్ యుద్ధరంగం పరిస్థితినిబట్టి బ్రిటిష్ మంత్రివర్గంలో చీలికలు యేర్పడ్డాయి. బ్రిటిష్ సైనికసన్నాహాలను గురించి తోటి మంత్రులతో విదేశాంగమంత్రి బెవిన్ చెప్పనందుకు మోరిసన్, సర్ క్రిప్స్‌లు ఆయనను విమర్శించారనీ, ప్రధాని అట్లీ, అలెగ్జాండర్‌లు బెవిన్‌ను సమర్థించారనీ అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో భేదాభిప్రాయాలు సమసిపోలేదని కూడా భావించబడుతున్నది.

గతంలో బెవిన్ విదేశాంగ విధానాన్ని సదా ప్రతిఘటిస్తూ వస్తున్న కార్మికపక్షం పార్లమెంటు సభ్యుడు రిచర్డ్ క్రాస్మన్ జనవరి 18 వ తేదీన తిరిగి పార్లమెంటు సమావేశమైనప్పుడు విదేశాంగ విధానాన్ని మరొకసారి తీవ్రంగా విమర్శించగలడు.

రిచర్డ్ క్రాస్మన్ ఇప్పుడే ఇజ్రాయల్‌నుంచి తిరిగి వచ్చాడు. ఇజ్రాయిల్‌లో వుండగా సుమారు పదిహేను రోజులు ప్రెసిడెంట్ వైజ్మన్ అతిథిగా వున్నాడు. పార్లమెంటులో బ్రిటిష్ "విదేశాంగ కార్యాలయంవారి తంత్రాలు" గురించి ఆశ్చర్యకరమైన విషయాల్ని బహిరంగపరచగలడు.

నెగెవ్ సరిహద్దులో రాయల్ విమానాలు ఎగరడం, బ్రిటిష్ మెడిటరేనియన్ యుద్ధ నౌకాదళానికి సిద్ధంగా వుండమని ఉత్తరువులు యివ్వడం, ఇవి రెండూకూడా రేపు రోడ్స్‌లో జరగగల ఇజ్రాయల్-ఈజిప్షియన్ సంభాషణలకు ఆటంకం కలిగించడానికే ఉద్దేశించబడినట్లుగా లండన్‌లోని యూదు వర్గాలవారు, అమెరికన్ వర్గాలవారుకూడా తలపోస్తున్నారు.

సూయెజ్ కాలువ ప్రాంతంనుంచి బ్రిటిష్‌వారు పూర్తిగా వెళ్లిపోవాలని తలపోస్తున్న తమకు బ్రిటన్ అసహ్యంగా ఈ వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడం యిష్టంలేదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ఈజిప్షియన్ వర్గాలవా రన్నారు.

పాలస్తీనాపట్ల బెవిన్ విధానాన్ని అమెరికన్ పత్రికలు కొరగానిరీతిగా విమర్శించడం పట్ల బ్రిటిష్ అధికార వర్గాలవారు చికాకు పడుతున్నారు. పాలస్తీనాపట్ల బ్రిటన్ అనుసరించ దలచిన విధానం గురించి తమతో సలహా చెయ్యలేదనీ, అందుచేత దానిని తాను బలపరచవలసినది లేదనీ అమెరికన్ విదేశాంగ కార్యాలయం వారు బహిరంగపరచడం బ్రిటిష్ అధికార వర్గాలవారికి కొంచెం కష్టం కలిగించినట్లు కానవస్తున్నది.

కొత్తగా నియమించబడ్డ అమెరికన్ విదేశాంగ మంత్రి డీన్ అచెసన్, జార్జి మార్షల్‌కంటె ఇజ్రాయల్ పట్ల అభిమానం చూపగలవాడని మొత్తంమీద భావించబడుతున్నది.

పాలస్తీనాపట్ల బ్రిటన్, అమెరికాలకు మత భేదాలు యేర్పడినట్లు బహిరంగంకావడం బోరీలు, లిబరల్స్ కూడా బెవిన్‌ను తీవ్రంగా విమర్శించడానికి ఆస్కారం యిస్తున్నది.

బెవిన్ రాజీనామా వదంతులు

లండన్, జనవరి 11—

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ తన విదేశాంగ మంత్రిపదవికి రాజీనామాచేశాడనీ, అయితే ప్రధాని మిస్టర్ అట్లీ దానినంగీకరించడానికి నిరాకరించాడనీ టెల్‌ఎవీవ్‌నుంచి ఒక వార్త వ్యాపించింది.

ఈ వార్త ఎంతమాత్రం నిజంకాదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నిష్కర్షగా ప్రకటించాడు.

విమానాలు తమ ముట్టడులలో ఒకటి రెండు రాయల్ విమానాలను సరిహద్దు దాటేటట్లుగా చర్యలు జరిపివుండవచ్చునని బ్రిటిష్ వైమానిక శాఖా మంత్రివర్గం నేడు ప్రకటించింది.

ఈజిప్టు భూభాగంలోని యూదు సేనల పరిస్థితిని పర్యాలోకించడానికే అవి వెళ్ళినవని నిజానికి సరిహద్దుకు 10 మైళ్ళ దూరాన ఈజిప్టు భూభాగంలోనే వున్నవనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

శాంతి స్థాపనకు తీవ్రయత్నం అవసరం

లండన్, జనవరి 11—

పాలస్తీనాలో శాంతిస్థాపనకు ప్రబల ప్రయత్నాలు జరగాలని, యుద్ధ విరమణ ఒడంబడికకు భిన్నంగా యూదీయులు ఎట్టి ముట్టడులు జరపరాదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నారు.

ఇటువైన యూదుబలాలు తమ విమానాలపై ముట్టడులు జరిపితే తమకు తోచిన చర్యలను తీసుకొనే అధికారాన్ని అట్టే పెట్టుకుంటున్నామని కూడా ఇతడు అన్నారు.

"మా వైమానికులు నిర్దోషులు"

బ్రిటిష్ విమానశాఖ అధికార ప్రకటన

లండన్, జనవరి 11—

గత శుక్రవారంనాడు పాలస్తీనాలో కూల్చివేయబడిన రాయల్ విమానాలకు సరిహద్దుదాట వలసినదిగా ఉత్తరువు లీయబడినట్లు యూదీయులు చేస్తున్న ఆరోపణ నిజంకాదని వారిదగ్గర కెమేరాలుగాని, మ్యాపులుగాని ఏమీలేవని యూదు

దక్షిణాఫ్రికాకు ఈజిప్ట్ బెదరింపు

పాలస్తీనాకు పోయే విమానాలను అటకాయిస్తామని

కేప్‌టౌన్, జనవరి 12—

దక్షిణాఫ్రికానుంచి ఏవైనా విమానాలు పాలస్తీనాకు పయనమై వెళుతూ, ఈజిప్టు భూభాగంలో దిగితే వాటిని ఎకపరుచుకొని, వాటిలోని వైమానికులను ఖైదు చేస్తామని ఈజిప్టు ప్రభుత్వం హెచ్చరించిందని యూనియన్ ప్రభుత్వ పౌర విమానశాఖాప్రతినిధి నిన్నరాత్రి అన్నాడు.

"మేము పాలస్తీనాకు వెడతాము. కాని ఏ యుద్ధ సామగ్రినీ గొనిపోము" అని విమానాల కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నాడు.

అమెరికాతో సోవియెట్ రష్యా సహకారం?

ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకుని ప్రకటనలో సూచన

కమ్యూనిస్టులు ధోరణి మార్చాలని మాస్కో ఉత్తరువు చేసిందట

పారిస్, జనవరి 11—

తూర్పు, పశ్చిమ యూరపియన్ రాజ్యాలమధ్య సహన, సుహృద్భావాలు నెలకొనడానికై అనుకూలమార్గాన్ని ఏర్పాటు చేయవలసిందని పశ్చిమ యూరపియన్ రాజ్యాల కమ్యూనిస్టు పార్టీలకు ప్రధాని స్టాలిన్ ఉత్తరువు చేసినట్లు ఇక్కడి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కమ్యూనిస్టు నాయకుడు, ఫ్రెంచి పార్లమెంటు సభ్యులలో అందరికంటె పెద్దవాడు అయిన మార్సెల్ కాచిన్ నేడు ప్రారంభమైన ఫ్రెంచి పార్లమెంటు సమావేశంలో ప్రకటించిన విషయం బట్టి పై సంగతి కొంతవరకు ధృవపడుతున్నది.

మార్సెల్ కాచిన్ ఇలా అన్నాడు:

"ప్రపంచంలో ప్రస్తుతం గల రెండు ప్రధాన వర్గాల రాజకీయ విధానాలమధ్య విభేదాలు వుండినా ఇదమిత్థంగా అంగీకారం కుదరజాలని విషయం గాని, పరిష్కరించుకోలేని పేచీగాని వున్నదని స్టాలిన్ ఇప్పటికీ తలపోయడం లేదు. ట్రూమన్-స్టాలిన్ సమావేశం జరగాలని ప్రపంచ ప్రజలు కోరుతూనే వున్నారుగదా!

"తృతీయ ప్రపంచయుద్ధ ప్రమాదం కలదని స్టాలిన్ తలపోయడం లేదు. ఈ విషయాన్ని ఆయన పదేపదే ఉద్ఘాటించారుకూడా. ప్రపంచంలో గల రెండు ప్రధాన వర్గాల రాజకీయ విధానాల మధ్య నేమి, లక్ష్యాలమధ్య నేమి భేదాభిప్రాయాలు వుండవచ్చు. అయినప్పటికీ, ఈ రెండు వర్గాల మధ్య ఏ సమస్య విషయంలో పేచీలేదనీ, తీవ్ర వైషమ్యాలు లేవనీ స్టాలిన్ తలపోస్తూనే వున్నాడు.

"శక్తివంతమైన రెండు రాజ్యాలు కూడా (అమెరికా, రష్యాలు) అత్యంత వైరుధ్య భావంతో వున్నవనీ, ఇవిరెండు శాంతియుతంగా సహకరించుకోడానికి ఉభయరాజ్యాల రాజ్యాంగ విధానాలు ఆటంక పడుతున్నవనీ ఎవరూ ఋజువుతంగా చెప్ప సాహసించలేరు.

"ట్రూమన్-స్టాలిన్ సమావేశం సాధ్యపడగలదని ఈనాడు తలపోస్తూనే వున్నారు.

"యుద్ధనిర్వహణకు సమాధానం కుదిరి వున్నప్పుడు, శాంతిస్థాపనకై పరస్పర సహకారం పొసగడం నిస్సందేహంగా అంతకంటె సులభం."

మాస్కోనుంచి సలహా వచ్చివుంటుందని ఊహ

ఫ్రెంచి కమ్యూనిస్టునాయకుడు పై ప్రకటనను "మాస్కోనుంచి సలహా" వచ్చి వుండనిదే చేసి వుండడనీ, సోవియెట్ అధికారులు తమ అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తపరుస్తున్నారనీ ఫ్రెంచి ప్రభుత్వ వర్గాలలో భావించబడుతున్నది.

మరో సూచన

కమ్యూనిస్టులు పాశ్చాత్య రాజ్యాలతో సహకరించాలనే ధోరణి అవలంబించగలరనడానికి మరొక స్వల్ప సూచనకూడా కానవస్తున్నది.

కమ్యూనిస్టు పక్షపాతంగల ఒక వారపత్రికపై జరుపుతున్న విచారణలో సాక్ష్యం యివ్వడానికి పారిస్ వచ్చిన క్రావ్ చెంకో నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ వుండగా కమ్యూనిస్టు విలేఖరులు అట్టే ఎగతాళి చెయ్యలేదు.

తన నియోజక వర్గంలో జరిపిన సభలో ఫాసిస్టుల అల్లరి

లండన్, జనవరి 11—

ప్రధాని అట్లీ ఈసారి ఎన్నికలలో పోటీచెయ్యనున్న తూర్పు లండన్ శివారు వాల్‌థామ్‌స్టో నేటిరాత్రి ప్రథమ పర్యాయం ఒక సభలో ఉపన్యసిస్తూవుండగా, ప్రజలు "మాకు మోస్లీ కావాలి" అని కేకలువేసి, ఉపన్యాసానికి మధ్యమధ్య ఆటంకాలు కలిగించారు.

యుద్ధానికిపూర్వం బ్రిటన్‌లోని ఫాసిస్టుపార్టీకి మోస్లీ నాయకుడు.

సమావేశం సమాప్తం కానున్న సమయంలో సభ అధ్యక్షుడు "ఫాసిస్టుల మూలంగా మనం యుద్ధం చెయ్యవలసి వచ్చింది. ఇక్కడ కొందరు ఫాసిస్టులుకలరు" అనగా, సభికులు రణగొణధ్వని చేశారు. సంఘర్షణకూడా జరిగింది.

ప్రజలుచేసిన అల్లరిలో అట్లీని బలపరుస్తూ మాట్లాడిన కొందరు ప్రముఖ వక్తల ఉపన్యాసాలు సరిగా వినబడలేదు.

డచ్‌వారి పచ్చి అబద్ధాలు

తాము నిర్బంధించిన సోకర్నో, హట్టా, షారియర్ ప్రభృతులు బాంకాదీవిలో కలరని భద్రతాసంఘంలో చేసిన ప్రకటన సర్వాబద్ధమట

బటేవియా, జనవరి 11—

ఇండొనీసియాలో సైనిక చర్యల సందర్భంలో తాము నిర్బంధించిన ఇండొనీసియా నాయకులను, ఇదివరలో ప్రకటించినట్టుగా బాంకాదీవికి పంపనే లేదని మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారి ఒత్తిడివల్ల డచ్‌వారు అంగీకరించారు.

రిపబ్లికన్ నాయకులందరిని బాంకాదీవికి పంపించివేశామని భద్రతా సంఘంలో నెదర్లాండ్స్ ప్రతినిధి డాక్టర్ వాన్‌రోయన్ ప్రకటించినదానికి విరుద్ధంగా ప్రెసిడెంట్ సోకర్నోతోసహా ఇండొనీసియన్ నాయకు లందరు ఇప్పటికీ సుమత్రాలోనే నిర్బంధించబడివున్నారని ఒక డచ్ ప్రభుత్వప్రతినిధి నేడు వివరించాడు.

అసలు సంగతి సరిగా తెలియక పోవడంవల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని, రిపబ్లికన్ నాయకులతో సంభాషించడానికి అవకాశం కలిగించవలసిందని త్రైరాజ్య మధ్యవర్తి సంఘంవారు కోరినప్పుడు నిజం సంగతి బయటపడిందనికూడా ఆ డచ్ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

డాక్టర్ సోకర్నో, డాక్టర్ షరీర్, డాక్టర్ అగస్ సలీమ్ ప్రభృతులు ప్రస్తుతానికి ఉత్తర సుమత్రాలో టోబా సరస్సు ఒడ్డునవున్న ప్రపత్‌లో వున్నట్లు డచ్ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నట్లు, రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

తూర్పు సుమత్రా ప్రభుత్వాధినేత డాక్టర్ మన్సూర్ స్వంతభవనంలో వారిని ఉంచారని తెలుస్తున్నది.

ఈ రిపబ్లికన్ నాయకులందరిని బాంకా దీవికి పంపిందా లనుకున్నాము కాని, వారు ప్రస్తుతం వున్నచోటనే వుండడానికి ఇష్టపడ్డారని డచ్ ప్రతినిధి వివరించాడు.

బాంకాదీవిలో వున్న ముగ్గురు రిపబ్లికన్ నాయకులతో సంప్రతింపులు జరపడానికి సౌకర్యాలు కలిగించవలసిందని మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారు నేటిఉదయం డచ్ అధికారులను కోరారు. ప్రయాణ సౌకర్యాలను సమకూర్చడానికి రిపబ్లికన్ నాయకులతో సంప్రతించడానికి తగు ఏర్పాట్లు చేయడానికి కొంచెం కాలం పట్టవచ్చును కనుక, కొలది దినాలు ఓపికపట్టి వుండవలసిందని డచ్ ప్రభుత్వం మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంవారిని కోరినట్లు తెలుస్తున్నది.

ప్రపత్‌లోనే తాము ఉండడానికి అనుమతించవలసిందని రిపబ్లికన్ నాయకులు కోరడంవల్లనే, వారిని అప్పుడే బాంకాకు పంపించి వేశారనుకోవడానికి వీలయింది.

ఈ ముగ్గురు రిపబ్లికన్ నాయకులు డిసెంబర్ 31 వ తేదీవరకు మేడన్‌కు సమీపంలో వున్న బ్రస్తగీలో వున్నారని డచ్ ప్రభుత్వ ప్రతినిధి వివరించాడు.

డాక్టర్ హట్టాతోబాటుగా మరి ఇద్దరు రిపబ్లికన్ నాయకులు బాంకాలో వున్నారనికూడా ఈ డచ్ ప్రతినిధి వివరించాడు.

నలుగురు రిపబ్లికన్ మంత్రులు ఇప్పుడు రిపబ్లిక్ రాజధాని జోగ్జకార్తాలోనే వున్నారు. వారికి సంపూర్ణమైన స్వేచ్ఛ ఇవ్వబడింది. కావలంటే ఆ నగరాన్నివదలి ఇచ్ఛవచ్చినచోటికి వెళ్ళడానికి వారికి తగు స్వాతంత్ర్యం వున్నదని డచ్ అధికారవర్గాలనుంచి తెలుస్తున్నది. ప్రస్తుతానికి జోగ్జకార్తాలో రిపబ్లికన్ వాణిజ్యశాఖామంత్రి డాక్టర్ జ్యుండా, ప్రజారోగ్య శాఖామంత్రి డాక్టర్ లైమినా, పబ్లిక్‌వర్క్స్ మంత్రి డాక్టర్ లాప్, కార్మిక శాఖామంత్రి డాక్టర్ కుసనన్ ప్రస్తుతానికి జోగ్జకార్తాలో వున్నారట.

రిపబ్లికన్ నాయకులు ఎన్నడూ బాంకాకు వెళ్ళనందున వారిని అక్కడనుంచి మరొకచోటికి పంపివేయడం అసంభవమని హేగ్‌లోని అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

భద్రతాసంఘంలో నెదర్లెండ్ ప్రతినిధి జనవరి 11 వ తేదీన ప్రసంగిస్తూ డాక్టర్ హట్టా, డాక్టర్ సోకర్నో, డాక్టర్ షరీర్, డాక్టర్ సలీమ్ ప్రభృతులు స్వేచ్ఛగానే వున్నారనీ, అయితే వారు బాంకా దీవి దాటివెళ్ళకూడదని వారికి ఉత్తరువులు జారీచేయబడినవని వివరించాడు.

ఇండొనీసియా సమస్యా పరిష్కారానికి హేగ్ పత్రిక అష్టసూత్ర ప్రణాళిక

హేగ్, జనవరి 11—

ఇండొనీసియా సమస్యా పరిష్కారానికి సోషలిస్టు పత్రిక "హెట్ పెరూల్" సూచించిన అష్టసూత్ర ప్రణాళికపట్ల హేగ్‌వర్గాలవారు ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు.

డచ్ పార్లమెంటులో అతివాదిగా పరిగణింప

(మిగతా 2 వ పేజీలో)

ధార్ కమిటీ నివేదికపట్ల ప్రజల అసమ్మతి

సర్ టి. విజయరాఘవాచారియర్ ఆశ్చర్యం

హైదరాబాద్, జనవరి 10—

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం విషయంలో ధార్ కమిటీ అందజేసిన నివేదికపై వ్యాఖ్యానం చేస్తూ సర్ టి. విజయరాఘవాచారియార్ యిలా అన్నారు: (ఈయన ప్రస్తుతం హైదరాబాద్‌లో వుంటున్నారు.)

ఇండియాను పునర్విభజించడానికి ఉద్దేశించబడిన ప్రతిపాదనను అమలుపరచడానికి అది దేశపమైక్యతకు దోహదమివ్వగలదా లేదా అనే విషయాన్ని ప్రధానంగా పరిశీలించాలని ధార్ కమిటీ చేసిన విస్తయంపట్ల పెక్కుమంది అసమ్మతి ప్రకటించడం నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ధార్ కమిటీ ఆ విధమైన సిఫారసు చేయడానికి ప్రబలమైన కారణాలు ఎన్నోవున్నాయి. దేశభక్తు లెవ్వరూ వాటిని కాదనలేరు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయంలో మాత్రం రెండుతరాలనుంచి వాగ్దానాలు యిస్తూవున్నమాట వాస్తవమే. మద్రాసు మంత్రివర్గ నిర్మాణంగురించి తమిళనాడులో ఇటీవల జరుగుతున్న సంఘటనల దృష్ట్యా ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి ప్రాధాన్యం హెచ్చింది. అయితే లోగడ వాగ్దానాలు చేసినప్పటి దేశస్థితి ఇప్పుడు మారిపోయిందనే విషయాన్ని గమనించాలి. విదేశ ప్రభుత్వాన్ని ప్రతిఘటించడానికి ప్రజాశక్తిని సంఘటిత పరచడమే అప్పటి ఉద్దేశ్యం. ఇప్పుడు పరిస్థితులన్నీ మారిపోయినవి. గత చరిత్రకన్న నేటి పరిస్థితులకే ప్రాధాన్యమిచ్చి ధార్ కమిటీ తమ నివేదికను సమర్పించింది."

అత్రాఫ్‌బల్దా జిల్లా కాంగ్రెస్ ప్రచారకుని హత్య

హైదరాబాద్, జనవరి 12—

అత్రాఫ్‌బల్దా జిల్లా కాంగ్రెస్ ప్రచారకుడు శ్రీ లక్ష్మణరెడ్డిగారిని గతవారంలో కమ్యూనిస్టులు తుపాకితో పేల్చి చంపినట్లు యిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ హైదరాబాద్ సందర్శించిన సందర్భంలో అత్రాఫ్‌బల్దా జిల్లానుంచి పోలీసులు నిజాం రాజధానికి పంపబడినారని, ఆ తరుణంలో జిల్లాలో కమ్యూనిస్టులు విజృంభించినారని కాంగ్రెస్ వర్గాలద్వారా తెలుస్తున్నది.

నాందేడ్ శిఖ్ఖు గురువు నిరశన వ్రతం

హైదరాబాద్, జనవరి 12—

నాందేడ్ గురుద్వారా (శిఖ్ఖు దేవాలయం)కు చెందిన సంత్ దివాన్‌సింగ్‌జీ ఆమరణ నిరశనవ్రతం ప్రారంభించారు. గురుద్వారా నిర్వహణలో అభిప్రాయభేదాలు ఏర్పడడమే దీనికి కారణమని తెలుస్తున్నది. ఒక నిర్వాహకుని బర్తరఫ్ చేయవలసిందిగా ఆయన కోరుతున్నాడట.

తాజా వార్తలు

న్యూఢిల్లీ, జనవరి 12—

జనవరి 16 నుంచి 30 వ తేదీవరకు గాంధీజీ సంస్మరణోత్సవాలు జరిపి గాంధీ జాతీయనిధికి విరాళాలు విరివిగా సేకరించాలని డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడొక విజ్ఞప్తి చేశారు.

• • •

హైదరాబాద్, జనవరి 12—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌వారి విభేదాలు మరింత విపరీతంగా పరిణమించాయి. మెదక్ జిల్లాలో నిన్న జరిగిన సభలో ఉభయ వర్గాలవారికి సంఘర్షణ జరిగి పలువురు గాయపడ్డారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 13, గురువారం

హిందీ, హిందూస్థానీ

హిందీ, హిందూస్థానీలలో ఏది జాతీయభాష కాదగుననేది ఉత్తరాదిని ఒక తీవ్ర వివాదాంశమై పోయింది.

హిందీలో సంస్కృతపదాలు అధికమైతే, హిందూస్థానీలో పర్షియన్ పదాలు అధికం. ఇంతకుమించి ఈ రెండింటికీ భేదం లేదు.

అయినా, "హిందీయే జాతీయభాష కావా"లని, "కాదు, గూడదు; హిందూస్థానీయే జాతీయభాష కావా"లని వివాదం చెలరేగడం దేనికో తెలియదు.

"ప్రేమ గ్రుడ్డిది" అని పెద్దల పలుకు. భాషాభిమానంకూడా గ్రుడ్డిదే. అందువల్ల భాషకు సంబంధించిన ప్రశ్న వచ్చినప్పుడు విస్పష్ట విషయాలను సయితం కానలేక పోవడమేమి, అకారణోద్రేకాలను ప్రదర్శించడమేమి, అనవసర కలహాలను పెంచుకొనడమేమి సహజమే.

జాతీయభాష — జాతీయభాష మాత్రమే కాదు; ప్రతిభాష—దేశకాల పరిస్థితులను బట్టి నూత్న, వినూత్న రూపాలను ధరిస్తుంటుంది. "ఇదే భాషా స్వరూపం" అని సర్వకాల సర్వావస్థలకు ఎవ్వరు శాసించలేదు. అందువల్లనే ఒక కాలంనాటి వ్యాకరణాన్ని మరొకకాలం నాటికి సవరించుకోవలసి వస్తుంది; ఒక కాలంనాటి నిఘంటువును మరొక కాలం నాటికి సంస్కరించుకోవలసి వస్తుంది.

పాణిని వ్యాకరణానికి వరరుచి వార్తికాలను వ్రాయవలసిన అగత్యం కలగలేదా? బ్రౌన్ నిఘంటువు పునర్ముద్రణ చాలదనే కాదా, సూర్యరాయాంధ్ర నిఘంటువు మొదలైనవాటిని సిద్ధపరచుకొనడం?

మన దేశ భాషలలో కొత్త వ్యాకరణాలేమి, కొత్త నిఘంటువులేమి కొన్ని యూరోపియన్ భాషలలో—ముఖ్యంగా ఇంగ్లీషులో—వెలువడుతున్నంత తరచుగా వెలువడకపోవడం మనం గర్వించదగు విషయం కాదు; సిగ్గిలవలసిన సంగతి. నిరుడు ప్రకటించబడిన ఇంగ్లీషు డిక్షనరీని ఈ యేడు పునర్ముద్రించవచ్చేసరికి కనీసం కొన్నివందల కొత్త పదాలను దానికి కలపవలసివస్తుంది; మరి కొన్ని వందల పదాలకు భిన్నార్థాలనో, విస్తృతార్థాలనో పేర్కొనవలసి వస్తుంది. అందువల్లనే ఇంగ్లీషు జీవద్భాష; అందువల్లనే ప్రపంచ భాష కాగల మహద్భాగ్యం దానికి పట్టనున్నట్టు తోస్తున్నది.

ఇంగ్లీషు ప్రపంచభాష కావడమే తటస్థిస్తే— అది అత్యంత సంభవం— ఇంగ్లీషు భాషాభిమానుల ప్రచారంవల్ల ఆ పని జరగదు; బ్రిటిష్ పార్లమెంట్ శాసనంవల్ల ఆ పనిజరగదు; నిత్య నూతనాభివృద్ధి ద్వారా అది అందుకు అర్హతను సంపాదించుకొన్నందునే ఆపని జరుగుతుంది.

ఈ సత్యాన్ని హిందీ భాషావాదులవలె, హిందూస్థానీ సమర్థకులుకూడా కానలేకపోతున్నారు. భారత రాజ్యాంగ పరిషత్తు చేయగల శాసనంద్వారా భారత జాతీయ నిర్ణయం కాబోదు. ఒకవేళ అట్టి తీర్మానంద్వారా ఒక నిర్ణయాన్ని నేడు చేసినప్పటికీ, అది ఎంతోకాలం నిలవబోదు. భాష—సజీవభాష — మన్నించేది ఒక్క శాసనమే. అది,—నిత్య నూతన పరిణామం.

అయితే, హిందీ, హిందూస్థానీ వివాదాన్ని నిష్పాక్షికంగా పరిశీలించినప్పుడు భాషా తత్త్వజ్ఞానాన్ని హిందూస్థానీ సమర్థకులే ప్రదర్శిస్తున్నారని చెప్పక తప్పదు.

కొత్త పదాలను తనలో చేర్చుకో గలిగిన హిందీయే హిందూస్థానీగా రూపొందింది. అందువల్లనే హిందూస్థానీ ప్రజాభాష; జీవద్భాష. ప్రజాభాషకుండే మాధుర్యం దాని కున్నది; జీవద్భాషకుండే జిగి దాని కున్నది.

అయినా, హిందూస్థానీని త్రోసిపుచ్చి, హిందీయే జాతీయభాష కావలెననడం భాషకు మడికట్టగోరడమే; ఛాందసత్వానికి పట్టాభిషేకం చేయగోరడమే.

జాతీయభాష విషయమై భారత రాజ్యాంగ పరిషత్తు ఒక నిర్ణయం చేయడమే సంభవిస్తే, హిందూస్థానీని అది వరించక తప్పదు.

యు. పి. లో 40 వేలమంది ఉపాధ్యాయుల సమ్మె

జీతాలు చాలని కారణాన

లక్నో, జనవరి 11—

యు. పి. లో జిల్లాబోర్డు ఉపాధ్యాయులు దాదాపు 40 వేల మంది తమకు వేతనాలు చాలని కారణాన సమ్మెకట్టినారు. అందువలన దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు విద్యాభంగం కలిగిందని శ్రీ జగదేవ్‌సింగ్ (యు. పి. అధ్యాపక మండలి ప్రధాన కార్యదర్శి) నేడు లక్నోలో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు. నేటికి 11 రోజులుగా ఈ సమ్మె సాగుతున్నది.

ఆరు జిల్లాలలో తప్ప తక్కిన 43 జిల్లాలలోను జిల్లాబోర్డు స్కూళ్ళు మూసివేయబడినవి. మునిసిపల్ బోర్డుస్కూళ్ల ఉపాధ్యాయులు పదిమంది, కొందరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులు కూడా ఈ సమ్మెలో చేరినట్లు శ్రీ జగదేవ్‌సింగ్ తెలిపినారు. దాదాపు 33,000 మంది ఉపాధ్యాయులు విద్యాశాఖామంత్రికి రాజీనామా పత్రాలను అందజేశారట.

బిలింగ్యున్ దీవిపై విప్లవకారుల ముట్టడి

బర్మీస్ ప్రభుత్వ ప్రకటన

రంగూన్, జనవరి 11—

మౌల్మీన్‌కు సమీపాన బిలింగ్యున్‌దీవి ప్రధాన నగరం చౌంగ్జోన్‌పై 400 మంది విప్లవకారులు ముట్టడి జరిపారని బర్మీస్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ ప్రాంతంనుంచి పౌరులు ఖాళీచేస్తున్నారు.

ఎన్నికలకు వాయిదా

రంగూన్, జనవరి 10—

బర్మాలో ఎన్నికలు మార్చి 28 వ తేదీని గాక 30 వ తేదీని ప్రారంభమౌతవి. మార్చి 28 బర్మా ప్రతిఘటనోద్యమదినం కావడం వల్లనే ఈ మార్పు అవసరమైందట.

సర్దార్ పటేల్ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 11—

రాజస్థాన్, సౌరాష్ట్ర పర్యటన జరపడానికి వచ్చే శుక్రవారంనాడు ఢిల్లీనుంచి బయలుదేరుతున్న సర్దార్ వల్లభాయి పటేల్ ఉదయపూర్‌లో రాజస్థాన్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తాడని తెలుస్తున్నది.

విశాల రాజస్థాన్ నిర్మాణానికి సంబంధించిన కొన్ని వివరాలను ఈ సమావేశంలో సర్దార్ పటేల్ తెలుపుతాడట.

సర్దార్ పటేల్ గౌరవార్థం ఉదయపూర్ మహారాణా సర్దార్ పటేలుకు తోటలో విందుచేస్తాడు. సర్దార్ పటేల్ ఆనాటిరాత్రే చరిత్రప్రసిద్ధమైన చిత్తౌడ్‌కువెళ్ళి అరాత్రి అక్కడగడిపి మరుసటి ఉదయం ఉదయపూర్‌కువచ్చి విమానంలో బరోడాకు వెళతాడు. పటేల్ నాలుగురోజులపాటు బార్డోలీ ఆశ్రమంలోవుండి, తర్వాత బరోడాలో రెండురోజులు గడుపుతాడు. అక్కడ కొన్ని బహిరంగసభలలో ప్రసంగిస్తాడు. అక్కడనుంచి విమానంలో జామ్‌నగర్‌కువెళ్ళి సౌరాష్ట్ర శాసనసభకు ప్రారంభోత్సవం జరుపుతాడు. సౌరాష్ట్రకు వెళ్ళినప్పుడు జూనాగడ్ సంస్థానంలోవున్న చరిత్రాత్మకమైన సోమనాథ్ దేవాలయాన్ని పునరుద్ధరించడాన్నిగురించి ప్రకటన చేస్తాడు.

బౌద్ధశిష్యుల అస్థిదాన స్వీకరణోత్సవం

కలకత్తా, జనవరి 12—

బౌద్ధ శిష్యుల అస్థిదాన స్వీకరణోత్సవం కలకత్తాలో జనవరి 14 వ తేదీని జరుగుతుంది. ఈ ఉత్సవ సందర్భంలో బీహార్ గవర్నర్ శ్రీ ఎం. ఎస్. అనే, శ్రీ జగ్జీవన్‌రామ్ (ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి.) పాల్గొనసున్నారు.

ఈ సందర్భంలో జనవరి 15, 16 తేదీలలో బౌద్ధమహాసభ ఏర్పాటు చేయబడినది. అస్థిదాన స్వీకరణోత్సవ సభకు డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ (పశ్చిమబెంగాల్ గవర్నర్) అధ్యక్షతవహిస్తారు. బౌద్ధసమావేశాలకు పెస్‌డిలుపేనా ఉ యూ దా (బర్మా) అధ్యక్షత వహిస్తారు.

ఇండొనీసియాలో డచ్‌వారి కర్తవ్యం: భద్రతాసంఘ సభలో అమెరికా ప్రతినిధి హెచ్చరిక

ముందుగా ఎన్నికలు, ఆ తరువాత అధికార ప్రదానం, సాధ్యమైనంత త్వరలో సేనల ఉపసంహారణ

లేక్‌సక్సెస్, జనవరి 11—

ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ ఏర్పరచడానికి ముందుగా ఇండొనీసియా అంతటా ఎన్నికలు జరపడానికి ఒక తేదీని నిర్ణయించవలసిందని, భద్రతా సంఘంలో ప్రసంగిస్తూ అమెరికా ప్రతినిధి డాక్టర్ జెస్సూప్ హాలెండ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించాడు.

అమెరికా ప్రతినిధి డాక్టర్ జెస్సూప్ ప్రసంగిస్తూ హాలండుసుంచి సర్వస్వతంత్రాధికారాలను ఇండొనీసియన్ యునైటెడ్ స్టేట్స్‌కు ప్రదానం చెయ్యడానికి ఒక తేదీని నిర్ణయించవలసిందని, సాధ్యమైనంత త్వరలో డచ్ సేనల ఉపసంహారణకుకూడా ఒక తేదీని నిర్ణయించవలసిందని అభ్యర్థించాడు.

భద్రతా సంఘంలో ఇండొనీసియా వివాదాన్ని గురించి, నేడు తిరిగి చర్చ జరిగినప్పుడు ఆయా దేశాల ప్రతినిధులు, ఒకరిపై మరొకరు నేరారోపణలు చేసుకున్నారు. సాధ్యమైనంత త్వరలో డచ్ సేనలను ఉపసంహరించవలసిందని, ఇండొనీసియన్ యునైటెడ్ స్టేట్స్‌కు సర్వాధికారాలను సంక్రమింప చెయ్యడానికి ఒక తేదీని నిర్ణయించవలసిందని, ఇండొనీసియాలో ఎన్నికలు జరగడానికి కూడా తేదీని నిర్ణయించవలసిందని సూచిస్తూ అమెరికా ప్రతినిధి డాక్టర్ ఫిలిప్ జెస్సూప్ ఇలా అన్నాడు: ఇండొనీసియాలో రిపబ్లిక్ ప్రభుత్వాన్ని బలపరచడంలో కాని, శాంతిస్థాపన ప్రయత్నాలలో కాని రష్యాకు ఆసక్తి ఏమీలేదు. కాని కొరియాలో, గ్రీసులో, బెర్లిన్‌లో ఇదివరకు వేసిన ఎత్తులనే ఇప్పుడు ఇండొనీసియాలోను ప్రయోగిస్తున్నది.

నిజానికి ఇండొనీసియా స్వతంత్రంగావుండడం రష్యాకుఇష్టంలేదు. రష్యాకుకావలసినదల్లా మాస్కో చెప్పు, చేతలలో వుండే కమ్యూనిస్టు మైనారిటీం పరిపాలనలో వుండే ఇండొనీసియా మాత్రమే.

ప్రపంచంలో ఏమూలలోనైనా సరే, కమ్యూనిజం కిటికీలలోనుంచి ఇంట్లో ప్రవేశించిందంటే స్వాతంత్ర్యం ఇక అక్కడ నిలవకుండా వీధిరోవవెంట బయటకు వెళ్ళిపోవలసిందే.

ఇండొనీసియా సమస్య పరిష్కారం కావడానికి రిపబ్లికన్ నాయకులందరిని వదలిపెట్టడం ఎంతో తోడ్పడగలదు కనుక, వారందరిని తక్షణమే వదలిపెట్టివెయ్యవలసిందని డాక్టర్ జెస్సూప్ విజ్ఞప్తిచేశాడు.

ఇండొనీసియాలో నెదర్లాండ్స్ ప్రభుత్వం సైనికంగా కొంత విజయం సాధించినా అందువల్ల పరిష్కారానికి ఏమీ లోటురాబోదని డాక్టర్ జెస్సూప్ అన్నాడు.

నెదర్లాండ్స్ ప్రభుత్వం మిత్రరాజ్య సమితి ప్రణాళికలను బాహాటంగా ధిక్కరించింది. కాని, యుద్ధవిరమణ అమలుజరిపి, రిపబ్లిక్ నాయకులను విడుదల చేయవలసిందని భద్రతా సంఘం జారీచేసిన ఉత్తరువులనుకూడా పాటించడానికి నిరాకరించిందని. డచ్ ప్రతినిధి ఏమి సంజాయిషీ చెప్పినా భద్రతా సంఘం ఉత్తరువులను డచ్‌వారు పాటించలేదన్న ఆరోపణ రద్దుకాజాలదని కూడా డాక్టర్ జెస్సూప్ భద్రతా సంఘంలో వాదించారు.

నెదర్లాండ్స్ ప్రభుత్వం తీసుకున్న సైనికచర్యను అమెరికా ప్రభుత్వం ఏవిధంగానూ ఆమోదించలేదు. ఈ సమస్య ఇప్పటికీ అంతర్జాతీయ సమస్యగానే పరిష్కరింపబడవలసి వున్నదని అన్నారు.

చైనా ప్రతినిధి డాక్టర్ సియాంగ్ ప్రసంగిస్తూ ఇండొనీసియా సమస్యను పరిష్కరించడానికి సూచింపబడే ప్రతి సూచనలోను, ఇండొనీసియా అంతటా ఎన్నికలు స్వేచ్ఛగా జరగగలవనే హామీ నిబిడమై వుండాలని సూచించారు.

ఇప్పటికే ప్రపంచం అనేక విధాల విభాగమైపోయింది. దానికితోడు ప్రాక్పశ్చిమ భాగాలమధ్య సంఘర్షణకూడా మనం తీసుకురాకూడదు. ఇంతకీ ఈ సమస్య ప్రాక్పశ్చిమ భేదాలకు సంబంధించినది కానేకాదు."

ఇండియా ప్రభుత్వం ఇండొనీసియా సమస్యను చర్చించడానికి తాను సమావేశపరుస్తున్న ఆసియా మహాసభ మిత్రరాజ్యసమితి ప్రణాళికను అనుసరించి జరుగుతున్నదే అని ప్రకటించినందుకు ఈయన తన హర్షాన్ని ప్రకటించాడు.

రష్యా ప్రతినిధి ముఘ్యార్ జాకబ్ మాలిక్ ప్రసంగిస్తూ బ్రిటన్, అమెరికాలు, ఇండొనీసియాలో డచ్ దురాక్రమణను దాచిపెట్టి రహస్యంగా ప్రోత్సహిస్తున్నవని ఆరోపించాడు. భద్రతా సంఘంలో బ్రిటన్ అమెరికాలు, తమ మెజారిటీతో దురాక్రమణను అరికట్టడానికి రష్యా చేసిన ప్రతిపాదనలు అమలు జరుగకుండా చేసినవని కూడా విమర్శించాడు.

ఇండొనీసియాలో రష్యాపాత్రనుగురించి అమెరికా ప్రతినిధి డాక్టర్ జెస్సూప్ చేసిన విమర్శను గురించి ప్రస్తావించి ముఘ్యార్ మాలిక్ ఇలా అన్నాడు: మాస్కోనుంచి ఏదో జరుగుతున్నదని, ఇండొనీసియాకు కమ్యూనిస్టు ప్రమాదం ముంచుకువస్తున్నదని ఎంతచెప్పినా, నెదర్లాండ్స్ ప్రభుత్వం ఈ దురాక్రమణ సాగించడంలో అమెరికా తన బాధ్యతనుంచి తప్పించుకోలేదు.

ఇండొనీసియాకు కమ్యూనిస్టు ప్రమాదం ముంచుకు వస్తున్నదని చెబుతున్న కట్టుకథలనీ, ఇండొనీసియా ప్రజలను ఎల్లప్పుడూ బానిసత్వంలోనే వుంచడానికిగాను అమెరికా పెట్టుబడిదారులు ఇండొనీసియా స్వతంత్రదేశం కాకుండా వుండాలని ప్రయత్నిస్తున్నారని ముఘ్యార్ మాలిక్ విమర్శించాడు.

ఇండొనీసియా సమస్యను గురించి భద్రతా సంఘం తిరిగి శుక్రవారంనాడు చర్చలనుసాగించగలదని తెలుస్తున్నది. కాని కాశ్మీర సమస్యను గురించి చర్చించడంకోసం గురువారంనాడు సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ఆసియా సభలో పాల్గొనడానికి బర్మాకు అనుమతి

భద్రతాసంఘం అంగీకారం

లేక్‌సక్సెస్, జనవరి 11—

ఇండొనీసియా సమస్యను గురించి చర్చించడంకోసం న్యూఢిల్లీలో జరుగనున్న ఆసియారాజ్యాల మహాసభ చర్చలలో పాల్గొనడానికి అనుమతించవలసిందని బర్మా, మిత్రరాజ్యసమితి భద్రతా సంఘం అధ్యక్షునికి ఒకదరఖాస్తునుఅందచేసింది.

భద్రతాసంఘం ప్రతినిధులు నేటి ఉదయం ఇండొనీసియాపై చర్చను ప్రారంభిస్తూ, న్యూఢిల్లీ సభ చర్చలలో బర్మా పాల్గొనడానికి అంగీకరించారు.

ఆసియా మహాసభకు పరిశీలకులను పంపవలసిందని అమెరికాకు ఫిషర్ సూచన

న్యూయార్క్, జనవరి 11—

జనవరి 20 వ తేదీని న్యూఢిల్లీలో జరుగనున్న ఆసియా మహాసభకు అమెరికా ఒక పరిశీలకుణ్ణి పంపించడం మంచిదని లూయీ ఫిషర్ నేడు ఒక ప్రకటన చేశాడు.

ఇండొనీసియారిపబ్లిక్‌పట్ల అనేక ఇతరఆసియా రాజ్యాలతోపాటు అమెరికా ప్రభుత్వం కూడా సానుభూతిని ప్రదర్శిస్తున్నది. కనుక, ఇట్లు ఒక పరిశీలకుణ్ణి పంపడంవల్ల తగుచర్య తీసుకోవడానికి అవకాశం కలుగగలదనికూడా మిస్టర్ లూయీ ఫిషర్ వివరించాడు.

ప్రఖ్యాత రచయిత లూయీ ఫిషర్ మొన్ననే ఇండియానుంచి తిరిగివచ్చారు. కొలంబియా విశ్వవిద్యాలయ వైజ్ఞానిక సంస్థలో ప్రసంగిస్తూ, పండిట్ నెహ్రూ సమావేశపరచనున్న ఆసియా సభను సకల ప్రపంచం ఎంతో ఆసక్తితో పరిశీలిస్తున్నదని ఈయన అన్నాడు:

వాషింగ్‌టన్‌లో ఇటీవల అనేకమంది ప్రభుత్వోద్యోగులతో సంభాషించి ఇక్కడికి వచ్చిన లూయీఫిషర్ ఇంకా ఇలా అన్నాడు:

"అమెరికా ప్రభుత్వానికి ఇండొనీసియా ప్రజలపట్ల సుహృద్భావం కలదనీ, రిపబ్లిక్‌కు సంతృప్తికరంగావుండే పరిష్కారమే అమెరికా ప్రభుత్వానికి ఇష్టమని విశ్వసించడానికి తగు నిదర్శనాలు లేకపోలేదు. రిపబ్లికన్ నాయకులందరు కమ్యూనిస్టు వ్యతిరేకులనీ వారికి తోడ్పడవచ్చునని వాషింగ్‌టన్‌లో అధికారులందరు భావిస్తున్న సంగతి నాకు బాగాతెలుసు. డచ్‌వారే కనుక ఇండొనీసియాలో తిష్టవేసుకు కూర్చొని రిపబ్లిక్‌ను అణచివేసేటట్లయితే కమ్యూనిజం బలపడుతుందనే మా భయం. అయితే పండిట్ నెహ్రూ సమావేశపరుస్తున్న సమావేశఫలితంగా ఆసియా సమైక్యత సాధించబడగలదని ఆశించవచ్చు. నిజంగా రిపబ్లిక్‌ను రక్షించాలనే కనుక మనకు వుంటే, ఇలాంటి భావాలే కలిగివున్న ఇండియావంటి ఇతర దేశాలతో కలిసి నిర్దిష్టమైన చర్యలకు పూనుకోవలసిందిగా ఆయా దేశాలను ప్రోత్సహించడమే తక్షణం జరుగవలసిన పని ఆసియా మహాసభ సాధించగల విజయంవల్ల ఇండొనీసియా పరిస్థితిపై తక్షణమే మార్పు కానరాకపోవచ్చు. కాని, అమెరికా, ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ దేశాలు వాస్తవ పరిస్థితుల దృష్ట్యా సంయుక్తంగా తగుచర్యకు పూనుకున్నారు గమనించదగిన ఫలితాలు కలుగవచ్చును. అందుకనే న్యూఢిల్లీలో జరుగనున్న సభకు అమెరికా ఒక పరిశీలకుణ్ణి పంపించడం ఎంతో అవసరం.

బటేవియా, జనవరి 11—

తూర్పు జావాలో డచ్‌వారి ఆక్రమణలోవున్న ప్రాంతాలలోనికి చొచ్చుకుపోయిన రిపబ్లికన్ సైనికులు మొదట ఆలోచించిన ప్రకారం విప్లవాన్ని కొనసాగించాలని తూర్పు జావాలోని రిపబ్లికన్ రేడియో ఉత్తరువులు జారీ చేసింది.

అర్జెంటీనాలో రాజ్యాంగ సంస్కరణలు

పౌరసత్వ నిర్బంధాలపై విదేశీయులకు ఆశ్చర్యం

బ్యూనోస్ ఐర్స్, జనవరి 11—

అర్జెంటీనాలో రెండు సంవత్సరాలు నివసించిన పిమ్మట అర్జెంటీనా పౌరసత్వాన్నయినా స్వీకరించాలి, లేదా దేశం నుంచి వెళ్ళిపోవాలని రాజ్యాంగ చట్టాన్ని సవరించవలెనని ప్రతిపాదన చెయ్యబడింది.

అర్జెంటీనాలో అధికంగాగల విదేశీయులు ఈ ప్రతిపాదనకు ఆశ్చర్యచకితులయారు.

శనివారంనాడు ఇక్కడ ప్రారంభంకాగల రాజ్యాంగ పరిషత్తులో చర్చించే నిమిత్తం ప్రెసిడెంటు పెరోన్ ప్రతిపాదించిన అనేక సంస్కరణలలో ఇదివొకటి.

పెరోనిస్టా పార్టీ నాయకుడు పెరోన్, రాజ్యాంగ పరిషత్తులోని తన పార్టీ సభ్యులు 109 మందితో జరిపిన సమావేశంలో వీటిని వివరించాడు.

పెరోనిస్టాపార్టీ సభ్యులకు మెజారిటీగల అసెంబ్లీలో ఈ సంస్కరణలు ఆమోదించబడగలవని భావించబడుతున్నది.

బొంబాయి, జనవరి 11—

బొంబాయి పోర్టు ప్రాంతంలో మొన్న పట్టపగలు కాజా మిల్లులనుంచి మూడున్నర లక్షలు బలవంతంగా సంగ్రహించిన సందర్భంలో పోలీసులు నేడు ఆరుగురిని అరెస్టు చేశారు.

ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు నిర్మాణ కార్యక్రమ ప్రారంభం: శ్రీ శంకరరావ్‌దేవ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 12—

ఇండియాకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించే నిమిత్తం సత్వరమే నిర్మాణ కార్యకలాపం ప్రారంభించడానికి కాంగ్రెస్ సంఘాలకు, కాంగ్రెస్ వాదులకు కొన్ని సూచనలిస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ శంకరరావ్‌దేవ్ వివిధరాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు ఒక సర్క్యులర్ జారీచేశాడు.

ఈ సర్క్యులర్‌లో ఇలా వున్నది:

"జనవరి 26 వ తేదీని మనం సంస్మరణ దినోత్సవం జరుపబోతున్నాము. పూర్వం ఈ రోజున దేశమంతా స్వాతంత్ర్యదీక్షను గైకొనేది. అందువల్ల, రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక స్వాతంత్ర్యంగా, సాంఘిక స్వాతంత్ర్యంగా మార్చే నిమిత్తం నిర్మాణకార్యక్రమం ప్రారంభించడానికి ఇంతకంటె సుదినం వుండబోదు. ఈ రోజున దేశమంతటా బహిరంగసభలు జరపాలి, సాంఘిక విప్లవ సాధనకు ప్రారంభించబడిన ఈ నిర్మాణ కార్యక్రమప్రశస్తిని అందరికీ వివరించాలి. ఇందునిమిత్తం ఈ తీర్మానాన్ని స్థానిక భాషలలో తర్జుమా చేయించి, విరివిగా పంచిపెట్టాలి. ఈ కార్యక్రమానికి విపులప్రచారం జరపడానికి కాంగ్రెస్ కార్యకర్తల, కాంగ్రెస్ మంత్రుల, పార్లమెంటరీ సెక్రటరీల సహకారాన్ని పొందవలసి వున్నది.

"కాంగ్రెస్‌లో ప్రాథమిక సభ్యులను చేర్పించుకొనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయిస్తూ వర్కింగ్ కమిటీ మరొక తీర్మానం చేసింది. ఇందునిమిత్తం నియమ నిబంధనావళిని రూపొందించడానికి రాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యవర్గం సమావేశం కావలసి వున్నది. ఈ సందర్భంలో వర్కింగ్ కమిటీ తీర్మానం ప్రాతిపదికగా, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రకాంగ్రెస్ సంఘ కార్యక్రమాన్ని నిర్ణయించాలి.

ఈ కార్యవర్గ సమావేశానికి అఖిల భారత గ్రామీణపరిశ్రమల సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షుని, హిందూస్థాన్ మజ్దూర్ సేవక సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షుని, ప్రముఖులైన నిర్మాణ కార్యకర్తలను సహకారోద్యమంలో పనిచేసేవారిని ఆహ్వానించాలి.

"ఈ కార్యక్రమాన్ని అమలుపరచడానికి అవినీతిని, లంచగొండితనాన్ని, బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్ని నిర్మూలించడానికి యువజనదళాలను యేర్పాటుచెయ్యాలి. జయపూర్ కాంగ్రెస్ మహాసభ తీర్మానం పేర్కొన్నట్టు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం యువజనులైన స్త్రీ, పురుషులకు మహద్భాగ్యం ఈ సందర్భంలో కాంగ్రెస్ భావాలు కల విద్యార్థులను, కాంగ్రెస్ సేవాదళాలలో అనుభవమున్నవారినికూడా వుపయోగించుకోవాలి.

"కాంగ్రెస్‌వాదులైన స్త్రీ, పురుషులందరు డైరీలు వ్రాయాలనీ, రాష్ట్రకాంగ్రెస్ సంఘాలు ఆలిండియా కాంగ్రెస్ కమిటీకి నక్రమంగా నివేదికలు పంపించాలనీ తీర్మానంలో పేర్కొనబడిన విషయంగురించి నేను నొక్కి వక్కాణిస్తున్నాను.

"కాంగ్రెస్ సంస్థ నూతన నియమ నిబంధనావళి ఫలప్రదం కావాలంటే, ఇలా డైరీలను వ్రాయడం అత్యవసరం.

"ప్రస్తుతం దేశాన్ని యెదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి కంట్రోల్స్ సవ్యంగా అమలుపరచడం, ఉత్పత్తిని అధికతరం చెయ్యడం అత్యావశ్యకం. కంట్రోల్స్ సక్రమంగా అమలు జరగాలంటే, ప్రజలలో ధర్మప్రవృత్తి అధికం కావాలి. పౌరులు క్రమశిక్షణ యుతులు కావాలి.

"ప్రస్తుత పరిస్థితులలో అధికోత్పత్తికి పూనుకోవాలంటే, సత్వరఫలితాల నివ్వగల చిన్నచిన్న ప్రణాళికలను మనం తలపెట్టాలి. అందువల్ల చిన్న పరిశ్రమలను, కుటీరపరిశ్రమలను సహకార పద్ధతులపై అమలుపరచడానికి కాంగ్రెస్‌వాదులు కృషిచెయ్యాలి.

"ఆఖరికి ఒక్కమాట. కాంగ్రెస్‌వాదులు ఆదర్శప్రాయంగా పనిచేస్తే, అధికోత్పత్తి ప్రవాహానికి, అదే నదివేలు."

పెన్నానదికి ఆనకట్ట

మద్రాస్, జనవరి 11—

పెన్నా-కుముద్వతి ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి మద్రాసు, మైసూర్ ప్రభుత్వాలు అంగీకరించడంవల్ల పెన్నా-కుముద్వతి సంగమస్థానం వద్ద ఒక ఆనకట్ట నిర్మించడానికి మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేయగలదని తెలుస్తున్నది. ఈ ఆనకట్ట నిర్మాణానికి 19,60,000 రూపాయలు వ్యయంకాగలవట.

ఆనకట్ట నిర్మాణం పూర్తికాగానే అనంతపురం జిల్లాలోని పెన్నా ఎంటచెరువులకు చాలినంత నీరు సరఫరా కాగలదని, ఈవిధంగా పొలాలకు నీటి సదుపాయం ఏర్పడడమేకాక కొత్తగా 3,100 ఎకరాలభూమికి నీరు పారగలదని తెలుస్తున్నది.

ఆనకట్ట నిర్మాణం సందర్భంలో సిద్ధపరచబడిన ప్రణాళికను మద్రాసు ప్రభుత్వం ఆర్థిక స్థాయిసంఘంవారు నేటి సాయంకాలం జరిగిన సమావేశంలో ఆమోదించారు.

ఇండియా దిగుమతుల సలహా సంఘం

న్యూఢిల్లీ, జనవరి 11—

కేంద్ర ప్రభుత్వం దిగుమతుల సలహా సంఘ నియామకం ఈ నెలాఖరులోగా జరుగుతుందని ఫిబ్రవరి మొదటివారంలో ఈ సంఘం ప్రథమ సమావేశం జరుగుతుందని తెలుస్తున్నది.

ఇండియా వస్తూత్పత్తికి అనువుగా కేంద్రం దిగుమతుల విధానాన్ని అవలంబించాలని చాలా కాలంనుంచి జరుగుతున్న ఆందోళన ఫలితంగా ఈసంఘ నియామకం జరుగుతున్నది. ఇండియాను దిగుమతులు, దిగుమతుల కంట్రోలుకు సంబంధించిన సమస్యలను మాత్రం ఈ సంఘం పరిశీలిస్తుంది.

"ఇది అభివృద్ధి నిరోధక విధానం"

భోపాల్ ప్రభుత్వ వైఖరిపై ఆచార్యరంగా విమర్శ

నాగపూర్, జనవరి 11—

"తక్కిన సంస్థాన ప్రజలందరూ ఇండియన్ యూనియన్ ప్రజలతో చేతులు కలిపి నూతన రాజ్యాంగ నిర్మాణం ప్రాతిపదికగా భారత దేశాన్ని పునర్నిర్మాణానికి ఉత్కంఠితులై వుండగా భోపాల్ సంస్థాన విలీనకరణోద్యమ ప్రతికూలులు అభివృద్ధి నిరోధక చర్యలను అవలంబిస్తున్నారు. ఈ విషయంలో వీరు ఎంతవరకు కృతకృత్యులు కాగలరో నేను గ్రహించలేకున్నాను" అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఆచార్యరంగా నేడు ఒక ప్రకటన చేశారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

"భారత జాతీయైక్యానికి ఎంతోహాని కలిగించిన స్వార్థపరులైన జమీందారులతో కాంగ్రెస్‌వాదులు కూడా కొందరుచేరి ఈ వుద్యమాన్ని వడగొట్టడానికి ప్రయత్నిస్తుండడం శోచనీయం. కాని, ఇక కొన్ని నెలలలో భోపాల్ ప్రజలు విజయంపొంది మధ్య భారత్ యూనియన్‌లో చేరి మనజాతీయైకమత్యాన్ని బలపరచడంలో 'తమ' పాత్రను నిర్వహించగలరని ఆశిస్తున్నాను.

"సంస్థానాధికారులు తీవ్ర దమన విధానాన్ని అవలంబిస్తున్నారని నాకు వార్తలు వచ్చాయి. వివరాలు నాకింకా తెలీవు. మధ్య భారత్‌లో విలీనమైపోవడానికి భోపాల్ ప్రజలు జరుపుతున్న పోరాటంలో ఈ దమననీతి వారికి గుణపాఠం కాగలదని ఆశిస్తున్నాను."

ఢిల్లీలో పోలీసు-మిలిటరీ సంఘర్షణ

ఒకని మరణం: అయిదుగురికి గాయాలు

న్యూఢిల్లీ, జనవరి 11

గతరాత్రి న్యూఢిల్లీలోని కాస్టిన్ రోడ్డులో పోలీసులకు - సోల్జర్లకుమధ్య తుపాకికాల్పులు జరిగినవి. ఒకడు ఆసుపత్రిలో మరణించాడు, మరొక పోలీసు కాన్‌స్టేబుల్ ప్రమాదావస్థలో వున్నాడు. మరి నలుగురికి తీవ్రమైనగాయాలు తగిలినవి.

సాయుధసోల్జరు ఒకడు నిషిద్ధ ప్రాంతంలో సంచరిస్తుండగా "మఫ్టీ"లోవున్న పోలీసుఅతనిని వెంబడించి మరొక పోలీసుతో కలిసి స్టేషన్‌కు తీసుకొనివెళ్ళారని, ఆ తరువాత అతనిని విడుదల చేశారని తెలుస్తున్నది.

కొద్దిసేపటికి అక్కడికి సాయుధులైన మరి కొందరు సోల్జర్లు వచ్చారట. ఈ విషయం తెలిసి ఒక పోలీసుదళం అక్కడికి వచ్చిందట. వీరిని చూడగానే సోల్జర్లు తుపాకులు కాల్చారని, వెంటనే పోలీసులుకూడా తుపాకులు పేల్చారని తెలుస్తున్నది. సోల్జర్లు కొద్దిమంది కావడంవలన పారిపోయారట.

మిలిటరీ అధికారుల సహాయంతో పోలీసులు నలుగురు సోల్జర్లను అరెస్టుచేశారు.

(1 వ పేజీ తరువాయి)

బడే మిస్టర్ ఫ్రాన్స్ గోడ్‌హార్ట్ ఒక సంక్షేపంలో ఈ ఎనిమిది అంశాలను సూచించాడు:

(1) రిపబ్లికన్ నాయకులందరిని బేషరతుగా వెంటనే వదలిపెట్టడం.

(2) రిపబ్లికన్ ప్రభుత్వాన్ని తిరిగి స్థాపించి తను ఇవ్వవచ్చిన విధానాన్ని, తమలో తాము చర్చించుకొని అవలంబించడానికి వారికి తగ స్వాతంత్ర్యం ఇవ్వాలి.

(3) తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ స్థాపన జరగడానికి ఒక ఒడంబడిక కుదుర్చుకోవడానికి వీలుగా మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వసంఘం వారి ఆధ్వర్యాన రిపబ్లిక్‌తో తిరిగి చర్చలు ప్రారంభించాలి.

(4) అనేకమంది రిపబ్లిక్ నాయకులకు నైరా తాత్కాలిక ప్రభుత్వంలో స్థానం ఇవ్వవలసి వున్నది.

(5) తాత్కాలిక ప్రభుత్వం ఎంతకాలం అవలో వుంటుందో, ఏ తేదీనుంచి సర్వస్వతంత్రమైన ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ ఏర్పరబడగలదో స్పష్టంగా ప్రకటించాలి.

(6) దేశంలో అన్ని భాగాలనుంచి యువకులను చేర్చుకుంటూ సత్వరమే ఇండొనీసియా సైన్యాన్ని ఏర్పరచాలి.

(7) డచ్‌వారి ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా రహస్యంగా జనరల్ ఎన్నికలు జరగడానికి సత్వరమే తగు ఏర్పాట్లు చెయాలి.

(8) ముందు ముందు ఎప్పటికోసం డచ్ ఇండొనీసియన్ యూనియన్‌లో చేరడమా, మానడమా అన్న సమస్యను స్వేచ్ఛగా నిర్ణయించుకొనే అధికారం యునైటెడ్ స్టేట్స్‌కే వుండగలదన్న సంగతిని ముందుగా గుర్తించవలసి వున్నది.

1వ పేజీ తరువాయి

పాలస్తీనా

ఈజిప్టు భూభాగంలోని తన సేనలను ఉపసంహరించుకున్నట్లు ఇజ్రాయల్ ప్రభుత్వం టెల్అవీవ్‌నుంచి నిన్న రాత్రి చేసిన ప్రకటనను గాని, పాలస్తీనా ఈజిప్టు సరిహద్దులో రాయల్ విమానాల పర్యాలోకన చర్యలు ఇంకా కొనసాగుతున్నది. లేనిదిగాని తాను ధ్రువపరచలేనని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి అన్నాడు.

ఈ పర్యాలోకన చర్యలను గురించి బ్రిటిష్ ప్రభుత్వం ముందుగా ఇజ్రాయల్ అధికారులకు తెలియజేసిందా అని ప్రశ్నించగా అలా తెలియజేయడం అవసరం కాదనే తమ ప్రభుత్వం భావించిందన్నాడు.

యూదు, ఈజిప్షియన్ చర్చల వాయిదా

లండన్, జనవరి 12—

రోడ్స్‌దీవిలో నేడు ప్రారంభం కావలసివున్న యూదు, ఈజిప్షియన్ శాంతి సంభాషణలు రేపటికి వాయిదాపడివచ్చునని పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫుబంకీ ప్రధాన కార్యాలయంలో తెలియవస్తున్నది.

ఇజ్రాయల్ బ్రిటన్‌లమధ్య ఏర్పడ్డ వరుస పరిస్థితులను పరిశీలించవలసినదిగా భద్రతాసంఘానికి యూదీయులు నిన్నరాత్రి ఫిర్యాదుచేసిన తర్వాతనే ఈ వర్తమానం వెలువడింది.

బ్రిటన్, ఇజ్రాయిల్‌లమధ్య ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితిని తక్కువపరచడానికై చేస్తున్న యత్నాలకు ఈ ఫిర్యాదు తీవ్రమైన ప్రతిబంధకమని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగశాఖాధికారులు, మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ కూడా అన్నారు.

రోడ్స్‌దీవిలో జరగనున్న సంభాషణలలో పాల్గొనడానికి ఇద్దరు ఈజిప్షియన్ ప్రతినిధులు, ఇద్దరు ఈజిప్షియన్ విదేశాంగశాఖకు చెందిన ఉన్నతోద్యోగులు నేటి ఉదయం కైరోనుంచి బయలుదేరి వెళుతున్నారు.

డాక్టర్ బంకీ యూదు ప్రతినిధులను గొనిరావడంకోసం టెల్అవీవ్‌కు ఒక విమానాన్ని పంపిస్తున్నాడు.

ట్రాన్స్‌జోర్డాన్ వైఖరి

ఈజిప్షియన్-ఇజ్రాయల్ ప్రతినిధుల మధ్య జరుగనున్న సంభాషణల విషయమై ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వ ప్రతినిధి పత్రికా ప్రతినిధులతో ఒక ప్రకటన చేస్తూ వీటి ఫలిత పర్యవసానాలను గమనించదమే తమ అభిప్రాయమన్నాడు.

సంభాషణలు జరుగుతున్న నగరంలో ఏ దీ జరగలేదన్నారు.

నెగెవ్‌ప్రాంతంలో ట్రాన్స్‌జోర్డాన్ పాల్గొన లేదే, అని ప్రశ్నించగా, ఈజిప్షియన్ ప్రభుత్వం తమకు ఈ సందర్భంలో ఎట్టి మెమోరాండాన్ని అందజేయలేదన్నారు.

బ్రిటిష్ విధానంపై పత్రికల విమర్శలు

పాలస్తీనా విషయంలో బ్రిటన్ అనుసరిస్తున్న విధానంపై అమెరికా, రష్యా, హాలెండ్, ఫ్రాన్సుల పత్రికలు కొన్ని నేడు తీవ్రంగా విమర్శించి పాలస్తీనాలో శాంతి రావడానికి త్వరితంగా పరిష్కారం పొందించడానికి బ్రిటన్ పూనుకోవడం అవసరమని "న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్" అన్నది.

ఇజ్రాయల్ - బ్రిటన్‌ల మధ్య విషమ పరిస్థితి వారించడానికి అమెరికన్ విదేశాంగశాఖ చేస్తున్న యత్నాలమాట్లాట్టి ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటిష్‌సేవల పోకడను పెద్ద వివాద సమస్యగా చెయ్యడానికి ఇజ్రాయల్ ఉత్సాహించరాదనీ బ్రిటన్-ఇజ్రాయల్ కలహాన్ని ఇజ్రాయల్‌కు నష్టదాయకంగా వినియోగించుకోవచ్చునని అరబ్ రాజ్యాలు ఆశపడరాదనీ ఈ పత్రిక అన్నది.

ఇటీవలి సంఘటనలు కొంత ఆందోళనకు కారణమైనప్పటికీ, కొత్తగా ఉత్పత్తిన యూదు రాజ్యాన్ని అరబ్ రాజ్యాలు అణచివేయకుండా యునైటెడ్ స్టేట్స్-బ్రిటన్‌ను అవరోధించగలదనే కొమ్మన్నదని హాలెండ్‌లోని "హెట్ పర్లీ వాక్" సోషలిస్టు పత్రిక వ్రాసింది.

"పాలస్తీనాలో శాంతి పరిష్కారం బ్రిటన్ రాజనీతి తంత్రానికి గొడ్డలిపెట్టుకనక యూదీయులకు, అరబ్‌లకు మధ్య వివాదం పరిష్కారం కాకుండా బ్రిటన్ ఎప్పుడూ అడ్డుపడుతూనే వుంటుంది" అని ఫ్రాన్సులోని వామపక్షపు పత్రిక "ఫ్రాంక్ టెరీర్" వ్రాసింది.

దక్షిణ పాలస్తీనానంతటినీ ఆక్రమించుకోవడానికై బ్రిటన్ ఎదురుచూస్తున్నదని మాస్కోలోని సోవియెట్ ట్రేడ్ యూనియన్ పత్రిక "ట్రుడ్" వ్రాసింది.

"రాయల్ విమానాల కూల్చివేత దురదృష్ట సంఘటనగా మాత్రమే భావించబడగలదనీ—అది యూదు-ఈజిప్టు సంభాషణలకు అంతరాయంగా పరిణమించబోదనే మేము విశ్వసిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖకు చెందిన పత్రికా శాఖ ఉద్యోగి మిస్టర్ మైకేల్ మెక్ డెర్మాట్ అన్నాడు.

మిస్టర్ లాయ్ హెండర్సన్

కాశీ, జనవరి 11—

మిస్టర్ లాయ్ హెండర్సన్ (ఇండియాలో అమెరికన్ రాయబారి) భార్యతోను, రాయబార కార్యాలయోద్యోగులతోను నేటి ఉదయం కాశీ చేరుకున్నారు. ఆయన ఇక్కడవుండే మూడు రోజులు విజయనగరం మహారాజకుమార్‌కు అతిథిగా వుంటారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్

కాన్పూర్, జనవరి 11—

శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖామంత్రి) జనవరి 28వ తేదీని కాన్పూర్‌కు వస్తున్నారు. ఆయన ఇక్కడ జరగనున్న రవాణా సలహాసంఘ సమావేశంలో ప్రసంగించనున్నారు.

"ప్రజలమొర ఆలకించైనా తక్షణం యుద్ధం విరమించండి"

కమ్యూనిస్టులకు చైనా కంట్రోల్ యువాన్ వినతి

కోమింగ్‌టాంగ్‌లోని చాంగ్ వ్యతిరేకులతో కమ్యూనిస్టు నాయకుడు మావో సంభాషణ

నాన్‌కింగ్, జనవరి 11—

అంతర్యుద్ధాన్ని తక్షణం విరమించి, శాంతిస్థాపనపట్ల జనరలిజ్మో చాంగ్ కై-షేక్ వైఖరినే అనుసరించవలసిందని, యుద్ధం మూలంగా ఏర్పడ్డ కడగండ్లను తొలగించవలసినదిగా ప్రజలు చేస్తున్న విజ్ఞప్తులను మన్నించమని కోరుతూ చైనీస్ కంట్రోల్ యువాన్ కమ్యూనిస్టులకు నేడు ఏకగ్రీవంగా వినతి పంపింది.

వమోధికులైన రాజనీతివేత్తలు సభ్యులుగాగల కంట్రోల్ యువాన్ 5,000 మాటలుగల ఒక దీర్ఘవిజ్ఞాపనను కమ్యూనిస్టులకు అందజేసింది.

కేవలం ప్రభుత్వ కార్యకలాపాలపై పర్యవేక్షణకే నియుక్తమైన కంట్రోల్ యువాన్ సర్వసాధారణంగా మంత్రివర్గం బాధ్యత కు లోబడిన యుద్ధవిరమణ సందేశాన్ని అందజేయడానికి పూనుకోవడంలోని ఆంతర్యమేమో ఇంతవరకు ఎవరికీ తోచలేదు.

ఇదే సమయంలో కమ్యూనిస్టు నాయకుడు మావో టిసుంగ్, హాంగ్‌కాంగ్‌లోని కోమింగ్‌టాంగ్ పార్టీలోని చాంగ్‌కై-షేక్ వ్యతిరేకుల నాయకుడు మార్షల్ లి చి-షెంగ్‌తో సహా పశ్చిమ హోపేలోని ఒక నగరానికి వచ్చాడనీ, వీరు రాజకీయ పరిస్థితులను గురించి సంభాషిస్తారనీ పీపింగ్ నుంచి వచ్చినవార్తను నాన్‌కింగ్‌లోని ఒక చైనీస్ పత్రిక ప్రకటించింది.

చైనీస్ కంట్రోల్ యువాన్‌కు చెందిన కొందరు సభ్యులు శాంతిస్థాపనకై ఈ విధంగా కొన్ని కొత్త ప్రతిపాదనలు చేశారు.

మొదటిది: సాధ్యమైనంత త్వరలో యుద్ధం విరమించి, శాంతిప్రతిపాదనపై చర్చలు జరిపించవలసినదిగా జనరలిజ్మో చాంగ్‌కై-షేక్, డాక్టర్ సన్ ఫో, మావో టి-సుంగ్ లను కోరాలి.

రెండవది: కొత్త మంత్రివర్గం సభ్యులు చాంగ్ చిచుంగ్, చాంగ్ చున్‌లతోను, ఇదివరకు మాస్కోలో చైనా రాయబారిగావున్న షావోలి-టిసి, శాంతివాది క్వాన్ లి-టిసిన్‌లతో వీరు వెంటనే సంప్రతించాలి.

మూడవది: చైనీస్ ప్రజలతరఫున నాన్‌కింగ్‌లోని అగ్రరాజ్య చతుష్టయ విదేశ రాయబారులను కలుసుకొని, మధ్యవర్తిత్వం వహించవలసిందిగా ప్రజలు చేస్తున్న విజ్ఞాపనలను తమతమ ప్రభుత్వాలకు అందజేయమని కోరాలి.

నాలుగవది: శాంతిస్థాపనకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి.

నాన్‌కింగ్‌లో నిన్న శరణార్థి విద్యార్థులు పెక్కుచోట్ల అల్లరులు చేశారు. కమ్యూనిస్టులతో ఏ విధంగానైనా సమాధానపడవలసిందని ఉన్నత ప్రభుత్వోద్యోగులు జనరలిజ్మో చాంగ్‌కై-షేక్‌ను ఒత్తిడిపెట్టారు.

హాంకౌకు వెళ్ళిన ప్రభుత్వ శాంతిదూత జనరల్ చాంగ్‌తో తాను ప్రభుత్వంపట్లనే అభిమానం కలిగివున్నానని జనరల్ పాయ్ హిసీ చెప్పాడు. హూపే రాష్ట్రపు కౌన్సిలర్లు మాత్రం జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ తన పదవికి రాజీనామా ఇవ్వడమే చైనాకు శ్రేయస్కరమని నిష్కర్షగా చెప్పారు.

టిన్‌సిన్ నగర పతనం

ఉత్తర చైనారంగంలో మార్షల్ చాంగ్‌కై-షేక్ సేనానివహాలకు అతి ఘోరపరాజయం

టిన్‌సిన్, జనవరి 12—

ఉత్తర చైనాలోని పరిశ్రమల కేంద్రం టిన్‌సిన్‌లోని చాంగ్‌కై-షేక్ సేనలు కమ్యూనిస్టు బలాలకు లొంగిపోయినవని తనకు టెలిఫోన్ ద్వారా విశ్వసనీయంగా తెలిసినట్లు "న్యూయార్కు టైమ్సు" నాన్‌కింగ్ విలేఖరి తెలుపుతున్నాడు.

టిన్‌సిన్‌లోని చైనీస్ ప్రభుత్వ శతఘ్నిదళాలు నిన్న మధ్యాహ్నమే కాల్పులు విరమించగా, మరి ఆరుగంటలకు నిమ్మట కమ్యూనిస్టు శతఘ్నిదళాలు కాల్పులు నిలిపివేసినవని తెలియవస్తున్నది.

నిన్న మధ్యాహ్నం టిన్‌సిన్‌ నుంచి మునిసిపల్ కౌన్సిల్ సమాధానంతో కమ్యూనిస్టు శ్రేణులలోనికి వెళ్ళిన నలుగురు సభ్యులు తిరిగివచ్చి, "ముట్టడిని శాంతియుతంగా నిలిపివేయడానికి కమ్యూనిస్టు సేనాని జనరల్ లిన్ పియావో అంగీకరించా"డని అన్నారు.

ఈ నలుగురు కౌన్సిలరు తొలిసారిగా మొన్న మధ్యాహ్నం తెల్లజెండాను చేబూని, కమ్యూనిస్టు సేనానులతో సంభాషించడానికి వెళ్ళి, వారితో ఇంటర్వ్యూజరిపి తిరిగి వచ్చారు.

మునిసిపల్ కౌన్సిల్ అధికారుల సమాధానంతో వీరు తిరిగి మొన్న మధ్యాహ్నమే కమ్యూనిస్టు సైనిక కార్యాలయానికి వెళ్ళి నిన్న ఉదయం తిరిగి వచ్చారు.

మొన్నరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ప్రభుత్వ కమ్యూనిస్టు శతఘ్నిదళాలమధ్య అతి భయంకరమైన యుద్ధం జరిగింది. ఉభయపక్షాల ఫిరంగి కాల్పుల మూలంగా నగరం దద్దరిల్లిపోయింది.

నగరంలోని ప్రభుత్వ సేనలు ముఖ్యంగా ఎదుర్కొంటున్న ఒకే చిక్కు—అవి కమ్యూనిస్టులకు లొంగిపోక మార్గాంతరం లేకపోవడం.

ప్రభుత్వ కమ్యూనిస్టు బలాలమధ్య శతఘ్ని సమరం ప్రారంభం కావడంతో సిటీ సరఫరాకు ప్రతిబంధకం ఏర్పడింది. నగరం వీధులన్నీ నిర్జనమై పోయినది.

మొన్న సాయంకాలానికి నగర పశ్చిమభాగాన్ని అభేద్య దుర్గంగా చెయ్యడానికి ప్రభుత్వ సైనికులు కార్మికుల సహాయంతో ప్రజల ప్రయత్నాలు చేశారు.

శతఘ్ని యుద్ధం జరిగిన సమయంలో నగరం నాలుగు దిక్కులలోను ఎరుపు, ఆకుపచ్చ, తెలుపు రంగులలో అగ్నిజ్వాలా తోరణాలు నగరాన్ని వెలుగులో నింపివేయగా, దూరంనుంచి కమ్యూనిస్టు శతఘ్నులు ఢాండాంమని ప్రేలుతూవుంటే, ఆకాశమే ప్రేలిపోతున్నట్లుగా తోచిందట.

పుకో దగ్గర ప్రభుత్వ సైన్యం

నాన్‌కింగ్‌కు వాయవ్యంగా పుకో దగ్గర కమ్యూనిస్టు చక్రబంధంలో చిక్కుకొన్న మూడు ప్రభుత్వ సైనికదళాలలోని 2,00,000 మంది సైనికులు—నశించిపోయినట్లే తాము లెక్కవేసుకొన్నామని నాన్‌కింగ్‌లోని చైనీస్ ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

హాంగ్‌కాంగ్‌కు వలసపై నిర్బంధాలు

హాంగ్‌కాంగ్, జనవరి 11—

హాంగ్‌కాంగ్ విదేశీయులు వలస రావడంపై కొన్ని నిర్బంధాలను విధిస్తూ హాంగ్‌కాంగ్ ప్రభుత్వం త్వరలోనే లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఒక బిల్లును ప్రవేశపెట్టనుంది.

జన్మతఃగాని, పౌరసత్వం మూలంగాగాని బ్రిటిష్ పౌరులు కానివారిని విదేశీయులుగా పరిగణిస్తారు. చైనీస్ పౌరులకు అక్కడ నివసించడానికి ప్రత్యేకంగా సర్టిఫికెట్లు యిస్తారు.

యుద్ధకాలంలో ఈ కాలనీలో ఇతరులు ప్రవేశించడానికి అమలుజరపబడిన నిర్బంధాలన్నీ ఇప్పుడు తిరిగి ప్రవేశపెడతారు. కమ్యూనిస్టు విజృంభణ మూలంగా చైనీస్ శరణార్థులతో నగరం నిండిపోకుండా, సమ్మర్దాన్ని పరిమితం చెయ్యడానికే ఈ చర్య ఉద్దేశించబడింది.

అగ్రరాజ్యాల మధ్యవర్తిత్వం

రష్యా పూనుకోని పక్షంలో లాభకరం కాబోదట

లండన్, జనవరి 12—

తమ అంతర్యుద్ధంలో మధ్యవర్తిత్వం వహించవలసినదిగా కోరుతూ చైనా పంపిన విజ్ఞాపన బ్రిటిష్ ప్రభుత్వానికి అందిందని ఒక విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

రష్యా పూనుకొని నచ్చచెప్పని పక్షంలో, విజయసాధనతో ప్రాబల్యంపొందివున్న కమ్యూనిస్టులు ఎవరి మధ్యవర్తిత్వానికీ అంగీకరించరని బ్రిటిష్ రాజకీయవర్గాలవారు భావిస్తున్నారని ఇతడు అన్నాడు.

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వాన్ని ప్రాణోపాయ మార్పు ముంకించడంతో పరిస్థితి మరింత క్లిష్టమైందని, నాన్‌కింగ్ ప్రజల ఎవరి క్షేమంకోసం పేరుపుండకుండా రిమకు తామై కమ్యూనిస్టులతో రాజీకి యత్నించవచ్చుననికూడా ఇతడు అన్నాడు.

ఫిబ్రవరిలో న్యూరెంబర్గ్ విచారణల ముగింపు

న్యూరెంబర్గ్, జనవరి 9—

వచ్చేమాసంలో యుద్ధనేరస్థుల విచారణ న్యూరెంబర్గ్‌లో పూర్తి అవుతుంది.

"ఎస్‌హెస్‌మ సైనిక" అభియోగంలో మిగిలివున్న 21 మంది ముద్దాయిలపై చేయబడిన ఆరోపణలను గురించి వచ్చేమాసం ఆరంభంలో అమెరికన్ జడ్జి తీర్పు చెబుతారు. అంతటితో న్యూరెంబర్గ్ విచారణలుపూర్తి కాగలవు.

వాషింగ్టన్, జనవరి 11—

ఇండొనీసియాకు నియ్యంకోసం ఇదివరలో ప్రత్యేకించిన 50 వేల డాలర్ల మొత్తాన్ని ఇప్పుడు తగ్గించివేసినట్టు మార్షల్ ప్రణాళిక అధికారులు నేడు ప్రకటించారు.

తిరుచునాపల్లి, జనవరి 11—

సౌత్ ఇండియన్ రైల్వే తాలూకు గోల్డెన్ రాక్ కార్మికులు నేటినుంచి సమ్మె చేస్తున్నారు. తిరుచునాపల్లిలోని లోకో-షెడ్ కార్మికులుగూడా సమ్మె చేస్తున్నారు. ధాన్యపు సౌకర్యాల రద్దుకు నిరసనగా ఈ సమ్మె చేస్తున్నారట.

సర్ జఫ్రుల్లా

కరాచీ, జనవరి 11—

ఇండొనీసియా పరిస్థితిని గురించి చర్చించడం కోసం జనవరి 20 వ తేదీని న్యూఢిల్లీలో జరుగనున్న ఆసియా మహాసభకు పాకిస్తాన్ తరఫున విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ హాజరుకాగలడని తెలుస్తున్నది.

ఆసియారాజ్యాల మహాసభ శ్వేతజాతుల వ్యతిరేక కూటమి కాబోదని జనరల్ హర్లే వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 11—

ఇదివరలో ప్రెసిడెంట్ రూజ్వెల్టుకు చైనాలో ప్రత్యేక రాయబారిగా పనిచేసిన మేజర్ జనరల్ ప్యాట్రిక్ హర్లే నేడు ఒక ప్రకటనచేస్తూ ఇండొనీసియాలో డచ్ దురాక్రమణను ఖండించి, ఆసియా మహాసభను సమావేశపరచడంలో పండిట్ నెహ్రూ విజ్ఞతను ప్రశంసించాడు.

ఇదివరలో మనం ఉద్ఘోషించిన ధర్మ సూత్రాలకు మనం కట్టుబడివుండ దలచుకున్నట్టయితే నెహ్రూ పిలిచిన మహాసభ ఫలితంగా, శ్వేతజాతులకు వ్యతిరేకమైన కూటమి ఒకటి ఏర్పడగలదని పాశ్చాత్య రాజ్యాలవారు భయపడ వలసిన పని ఏ మాత్రం లేదనికూడా ఈయన ప్రకటించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు: అరువుకవులు చట్టంక్రింద అమెరికావారు సరఫరా చేసిన ఆయుధాలను ఇండొనీసియనులను తిరిగి దాస్యబంధంలో ముంచడానికే డచ్‌వారు ఉపయోగిస్తున్నారు. ఇది ఆయా దేశాల రాజకీయ స్వాతంత్ర్యాన్ని గుర్తించే అట్లాంటిక్ ప్రణాళికకు పూర్తిగా విరుద్ధం.

ఇండొనీసియనులను బానిసత్వంలో నొక్కి వట్టి వుంచడానికి ఉపయోగిస్తున్న ఆయుధ సామగ్రిపై, ఇతర పరికరాలపై అమెరికన్ గుర్తులను పూర్తిగా తీసివేయవలసిందని, మాజీ విదేశాంగమంత్రి జేమ్సు బర్నెస్ డచ్‌వారికి సలహా ఇచ్చినమాట నిజమే. ఇంతకీ రష్యా అమెరికా బ్రిటన్ దేశాల నాయకులు మొదట్లో సంతకాలు చేసి, తరువాత 1943 డిసెంబర్‌లో టెహరాన్‌లో తిరిగి సంతకాలుచేసి బలపరచిన ఒడంబడిక ననుసరించి, అందులో చేసినవాగ్దానాలను అనుసరించి తాను ఇవ్వదల్చిన ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడానికి ఆయాప్రజలకు అధికారం వున్నది.

టెహరాన్ సమావేశంలో చేయబడిన ప్రకటన ముసాయిదాను, ఆంథోనీ ఈడెన్‌తో కలిసి తానే తయారుచేసినట్టు కూడా, మేజర్ జనరల్ హర్లే ఆ ప్రకటనలో వివరించాడు.

ఈ సందర్భంలో 1945 నవంబర్ 27 వ తేదీని చైనాలో రాయబారి పదవికి రాజీనామా ఇస్తూ తాను చేసిన ప్రకటనను ప్రస్తావించి ఆసియాలో అమెరికా విదేశాంగ విధానం పూర్తిగా విఫలమై పోయిందని తాను అనాడే ప్రకటించానని వివరించాడు.

ఆయన కలోనియలిజాన్ని విమర్శిస్తూ ఇలా అన్నాడు: "అమెరికా విదేశాంగ విధానం బలహీనంగా వుండడంవల్లనే మనం రెండు ప్రపంచ యుద్ధాలలో చిక్కుకోవలసి వచ్చింది. అయితే ఈ రెండు యుద్ధాలకు దారితీసిన పరిస్థితులను అదుపుచెయ్యడంలో మనకేమీ అధికారం లేకపోయింది. మూడవ ప్రపంచ మహాయుద్ధం వచ్చే చిహ్నాలు కనపడుతున్నవి. విదేశాంగ విధానానికి సంబంధించినంతవరకు కమ్యూనిస్టు సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా "కలోనియలిజం" కూటమిలో మనం చేరిపోతున్నామని విస్తున్నది."

తాను రెండు విధాల సామ్రాజ్య విధానాలకు వ్యతిరేకి నని వివరిస్తూ "మిత్రరాజ్యసమితి ప్రణాళికను పూర్తిగా బలపరచడానికి బదులుగా మనం సామ్రాజ్యవాదుల కూటమిని బలపరుస్తున్నామని" మేజర్ జనరల్ హర్లే విమర్శించాడు.

డచ్ దురాక్రమణపై న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

ఇండొనీసియాలో డచ్ వారు తీసుకున్న చర్యలవల్ల కమ్యూనిస్టులు బలపడారని భావించడానికి తగు నిదర్శనం వున్నదని "న్యూయార్కు టైమ్సు పత్రిక నేడు ఒక సంపాదకీయాన్ని వ్రాసింది.

ఆ సందర్భంలో ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"ఆసియా, ఆసియావాసులకే" అన్న నినాదం వినడానికి చాలా మంచిదే. మన మట్టుకు ప్రజాస్వామ్యంకావాలని మనం కోరితే ఇతరులకు కూడా అది అవసరమే అని మనం విశ్వసించాలి.

ఆసియాలో వలసరాజ్యాలు త్వరత్వరగా అంతరించిపోతున్నాయి. అయితే వెన్వెంటనే పునర్నిర్మాణం జరగడానికి పాశ్చాత్యరాజ్యాల పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటు ఎంతో అవసరం.

డచ్‌వారివలె ఏ పాశ్చాత్యరాజ్యమైనా దౌర్జన్యంగా అడ్డుదారి త్రొక్కాలని ప్రయత్నించడం మంచే, పాశ్చాత్య ప్రజాస్వామ్యాలకు గల అన్ని అవకాశాలను చెడగొట్టివెయ్యడమే కాని అన్యధా కాజాలదు.

చిరంతనంగా ప్రజాస్వామిక సాంప్రదాయాలను పాటించే డచ్‌వారు ఈ సత్యాన్ని త్వరలోనే గుర్తించగలరని ఆశిస్తున్నాము. ఆ ప్రాంతాలలో ప్రజాస్వామిక రాజ్యాలు బలహీనపడి పోతూవుండడాన్ని మనం చూస్తూ వూరుకోలేము.

ఆసియా ప్రజలకే సవాలు

కటక్ సోషలిస్టు నాయకుని ప్రకటన

కటక్, జనవరి 11—

"ఇండొనీసియాలో డచ్ వారి దురాక్రమణ ఆసియా ఖండంలో స్వాతంత్ర్య ప్రియులైన ప్రజలందరికి పెద్ద సవాలు అందుచేత ఇండియా ప్రధాని నెహ్రూ సమావేశపరుస్తున్న ఆసియా మహాసభలో ఆసియా ఖండంనుంచి వైదొలగవలసిందని పాశ్చాత్య సామ్రాజ్య ప్రభుత్వాలకు హెచ్చరిక చేయడం సముచితంగానే వుండగలదు. అని ఒరిస్సా సోషలిస్టు నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది ఇక్కడి సోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు.

ఇండొనీసియా రిపబ్లిక్ నుంచి డచ్‌వారు వైదొలగకపోతే ఇండియాతోబాటు ఇతర ఆసియా రాజ్యాలు అన్ని హాలండ్‌తో రాజకీయసంబంధాలను తెగ్రతెంపులు చేసుకోవాలనికూడా ఆయన సూచించాడు.

ఇండొనీసియాపై డచ్ దురాక్రమణ

అమెరికాలో ఇండియా లీగ్ ఖండన

న్యూయార్కు, జనవరి 10—

ఇండొనీసియాలో డచ్ దురాక్రమణను ఖండించడానికి అమెరికాలో ఇండియా లీగు ఆధ్వర్యాన నేడు బహిరంగసభ జరిగింది. ఇండొనీసియాపై దురాక్రమణకు పూనుకున్న నెదర్లాండ్సు ప్రభుత్వానికి మార్షల్‌ప్రణాళిక ననుసరించి చేస్తున్న సహాయాన్నంతటినీ వెంటనే ఆపివేయవలసిందని, డచ్ దురాక్రమణ మూలంగా అనేక ఇక్కట్లపాలైన ఇండొనీసియా ప్రజలకు తిరిగి బ్రతుకుతెరువు చూపడంకోసం ఇండొనీసియా రిపబ్లిక్‌కు 5 కోట్ల డాలర్ల అప్పు ఇవ్వవలసిందని అమెరికా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఈ సభలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

నెదర్లాండ్సు ప్రభుత్వం ఇతరులపై దురాక్రమణ సాగించిన రాజ్యంగా ప్రకటించవలెనని మిత్రరాజ్యసమితిని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం కూడా ఈ సభలో ఆమోదించబడింది.

ఈ సభలో, మిత్రరాజ్య సమితిలో ఇండొనీసియా ప్రతినిధి డాక్టర్ బి. యన్. పాలార్, అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ డైరెక్టర్ మిస్టర్ అర్ బాల్డ్విన్, రబిన్స్టెన్ వైస్ ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టర్ పాలర్ ప్రసంగిస్తూ ఆగ్నేయాసియా ప్రజలలో పాశ్చాత్యదేశాలపట్ల గల సుహృద్భావం క్రమంగా నశించిపోతున్నదని హెచ్చరించాడు.

పాశ్చాత్య రాజ్యాలు తమ హక్కులను రక్షించుకొనడానికి ప్రజాస్వామికుల రక్షణకోసం కూటములుగా ఏర్పడుతూ ఆగ్నేయాసియాలో ప్రజాస్వామిక రాజ్యాలు నేలమట్టం చేయబడుతుండగా చూస్తూ వూరుకున్న పాశ్చాత్య వైఖరితో ఇండొనీసియా సమస్యపట్ల పండిట్ నెహ్రూ నాయకత్వాన ఇండియాప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధను పోల్చి పాశ్చాత్యరాజ్యాల వైఖరిని విమర్శించాడు. రబిన్స్టెన్ వైస్ ప్రసంగిస్తూ హాలండ్ ఇండొనీసియాలో జరిపిన దురాగతాలను సహిస్తూ పూరుకోవడంకంటె మిత్రరాజ్య సమితి రద్దయిపోవడం మంచిదని వాదించాడు.

ఇండొనీసియా రిపబ్లిక్ సలహాదారు రాబర్ట్ డెల్సన్ ప్రసంగిస్తూ, అమెరికా - ఇండొనీసియా వాణిజ్య సంధిప్రస్తావన చూచి డచ్‌వారు ఎంతగా భయపడ్డారో వివరించాడు.

ఇండొనీసియా స్వాతంత్ర్య పోరాటానికి భారతీయుల తోడ్పాటు

రిపబ్లికన్‌ల సరసను నిలిచి డచ్‌వారితో పోరాడుతున్నారట

న్యూఢిల్లీ, జనవరి 11—

ఇండొనీసియాలోని ఇండియా పౌరులు ఇండొనీసియా ప్రజలతో రిపబ్లికన్ సేనలతోకలిసి డచ్‌వారిని ఎదిరించి పోరాడుతున్నారని ఇండొనీసియా రిపబ్లికన్ అపద్ధర్మ ప్రభుత్వం భద్రతా సంఘంలో తమ ప్రతినిధికి పంపిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

భద్రతాసంఘంలో తమ ప్రతినిధి మిస్టర్ పాలార్‌కు ఒక తంతివార్తను పంపుతూ, రిపబ్లికన్ నాయకులను విడుదలచేసి తమకు అప్పగించిననాడే వారిని విడుదలచేసినట్టు భావించడానికి వీలవుతుందని ఆపద్ధర్మ ప్రభుత్వం స్పష్టంచేసింది.

సుమత్రాలో పోరాటం ఇంకా జరుగుతూనే వున్నదని, డచ్‌వారి స్వాధీనంలో వున్న పాలంబాంగ్‌వరకు ఇది వ్యాపించిందని ఇదే వార్తవల్ల తెలుస్తున్నది.

ఇండొనీసియాలో తమ స్వాధీనంలోవున్న ప్రాంతాలలో కోర్టులు, టెలిగ్రాఫులు వేయించడానికి డచ్‌వారు వదేంత్త సైన్యంద్వారాందరిచేత ఐల వంతంగా చాకిరి చేయించుకుంటున్నారని తెలుస్తున్నది.

జర్మనీలో తిరిగి నాజీ ఉద్యమవ్యాప్తి

అమెరికన్ మిలిటరీ గవర్నర్ హెచ్చరిక

బెర్లిన్, జనవరి 11—

నాజీ దృక్పథంగల జర్మన్ జాతీయోద్యమాలు తిరిగి తలయెత్తుతున్నవని జర్మనీలోని అమెరికన్ మిలిటరీ గవర్నర్ జనరల్ లూసియస్ డి. క్లే నిన్న హెచ్చరించాడు.

"జర్మన్ పునరుద్ధరణ లీగ్" అనే మారుపేరుతో ఒక నాజీ సంఘం తిరిగి తలయెత్తుతున్నదనీ, ఇది ఇదివరలో ఒట్టోస్ట్రాసర్ నాయకత్వాన "బ్లాక్‌ఫ్రంట్" అనే పేరుతో నాజీ సంఘంగా పని చేసినటిదనీ జనరల్ క్లే తన నెలవారీ నివేదికలో పేర్కొన్నాడు."

ఆటోస్ట్రాసర్ ఇదివరలో నాజీనాయకుడు. 1930 లో ఇతడు అతితీవ్రమైన సోషలిస్టు ప్రణాళికను అమలు జరపడానికి ప్రచారం చెయ్యగా పార్టీనుంచి వెలిగొట్టబడ్డాడు. పిమ్మట 1933 లో ఇతడు పారిపోవడం హిట్లర్ "దేశద్రోహులను" ఏరివేసిన 1934 జూన్‌లో ఇతని సోదరుడు గ్రెగర్ హత్య చెయ్యబడడం జరిగింది.

"ప్రస్తుతం కెనడాలో వుంటున్న ఒట్టోస్ట్రాసర్ మార్చినెలలో జర్మనీకి రావాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది" అని జనరల్ క్లే తన నివేదికలో పేర్కొన్నాడు.

రెండవ నాజీ ఉద్యమం నేషనల్ డెమోక్రాటిక్ పార్టీ పేరుతో పైకిలేస్తున్నదట. ఈ పార్టీవారు నవంబరు 20 వ తేదీన స్టట్‌గార్ట్‌లో సమావేశం జరిపారు.

సోవియెట్ పత్రికపై నిషేధం

సోవియెట్ లైసెన్సుగల ఎటి వార్తాపత్రికగాని ఫిలిం పుస్తకాలుగాని, మరే పుస్తకాలుగాని బ్రిటిష్ మండలంలోకి రాకూడదని బ్రిటిష్ మిలిటరీ గవర్నర్ జనరల్ బ్రియాన్ రాబర్ట్‌సన్ నిన్న ఉత్తరువు చేశారు.

11 మంది రచయితల అరెస్టు

కమ్యూనిస్టుల ప్రాబల్యంగల సోషలిస్టు యూనిటీపార్టీ అధ్యక్షుడు ఒట్టోగ్రోటివాల్‌ను హేళనచేస్తూ పద్యాలు వ్రాశారనేనేరంపై సోవియెట్ పోలీసు అధికారులు నిన్న పదకొండుగురు రచయితలను అరెస్టుచేశారు. వీరు బెర్లిన్‌లోని ఒక "ప్రజాయాజమాన్యంగల ఫ్యాక్టరీ"లో పని చేస్తున్నవారు.

ఆసియా మహాసభకు ఫ్రెంచి ఇండియా ప్రజల హర్షం

విల్లుపురం, జనవరి 11—

ఇండొనీసియాలో డచ్ దురాక్రమణను ఖండించడానికి ఆసియా మహాసభను జరపాలన్న ఇండియా ప్రధాని నెహ్రూ సూచనపట్ల ఫ్రెంచి ఇండియా రాజకీయ వర్గాలవారు తమ హర్షాన్ని ప్రకటించారు.

ఈ సభలో కేవలం ఇండొనీసియా సమస్యను గురించి మాత్రమే కాక, ఆసియా ఖండంలో విదేశీయుల పాలనలో వున్న అన్నిప్రాంతాలకుకూడా స్వేచ్ఛను సాధించగల మార్గాలు అన్వేషించబడగలవని ఆశాభావాన్ని వారు ప్రకటించారు.

ఆస్ట్రేలియా మాజీ ప్రధాని నిరుత్సాహం

సిడ్నీ, జనవరి 10—

ఇండొనీసియా సమస్యను గురించి న్యూఢిల్లీలో జరుగనున్న ఆసియా రాజ్యాల మహాసభకు హాజరుకాగల ఆస్ట్రేలియా ప్రతినిధుల పాత్ర ఏమిటో తనకు అర్థంకావడంలేదని. ఆస్ట్రేలియా మాజీ ప్రధాని మిస్టర్ విలియం మోరిస్ హ్యూస్ ఒక ప్రకటనచేశారు.

ఈ మహాసభవల్ల ఉన్న విభేదాలు సమసిపోవడానికి మారుగా పరస్పర విద్వేషం ప్రబలం కావచ్చునని కూడా ఈయన అన్నాడు.

"మిత్రరాజ్యసమితి మనుగడకే ప్రమాదం"

సర్ బి. రామారావుగారి హెచ్చరిక

న్యూయార్కు, జనవరి 11—

ఇండొనీసియాలో నానాటికి విషమిస్తున్న పరిస్థితి వరిక్తే మిత్రరాజ్యసమితి మనుగడకే ముప్పు వచ్చేటట్టు కనబడుతున్నదని అమెరికాలో ఇండియా రాయబారి సర్ బి. రామారావు అమెరికాలో ఇండియా లీగ్ అధ్యక్షునికి లీగ్ ఆధ్వర్యాన జరిగిన సభకు ఒక సందేశం పంపించాడు.

ఆయన ఆ సందేశంలో ఇలా వ్రాశారు: "హాలెండు పాశ్చాత్యరాజ్యాల యూనియన్‌లో ఒక సభ్యురాలు. విశేషించి మార్షల్ ప్రణాళిక క్రింద ఆ దేశానికి ఆర్థికసహాయం అందుతున్నది. ఈ రూపంగా అందుతున్న ఆర్థిక, సైనిక సౌకర్యాల అండ చూచుకొని, ఈ యూనియన్‌లో సభ్యురాలైన ఒకదేశం ప్రపంచంలో మరొకమూల ప్రపంచశాంతికి ప్రమాదకరంగా వుండేటిలో కల్లోలం రేకెత్తిస్తున్నదన్నమాట నిర్వివాదం. అందువల్ల ఈ సందర్భంలో భద్రతా సంఘాన్ని పూర్తిగా బలపరచడం ఎంతో అవసరమని ఇండియా ప్రభుత్వం భావించింది. అందుకొనమే భద్రతాసంఘం తీసుకోనున్న చర్యలను బలపరచడానికే జనవరి ఇరవై అయిదో తేదీని న్యూఢిల్లీలో ఆసియా రాజ్యాల మహాసభ జరపడానికి ఏర్పాట్లు చేసింది.

సాధ్యమైనంతత్వరలోనే ఈ సమస్య పరిష్కరింపబడగలదని నేను ఆశిస్తున్నాను. ఈ విధంగా మిత్రరాజ్యసమితిని త్రోసిరాజన్న ఉదంతం మరొకటి ఇంతవరకు కానరాలేదు. ఈ సందర్భంలో భద్రతాసంఘం తగుచర్యలు తీసుకోలేకపోతే ఏర్పడగల పరిణామాలు ప్రపంచ శాంతిరక్షణ దృష్ట్యా అతిప్రమాదకరాలు. ఇందువల్ల మిత్రరాజ్య సమితి మనుగడకే ముప్పు వాటిల్లగలదు."

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

1949-50 సంవత్సరంలో ఈ క్రింది సరకుల సరఫరా నిమిత్తం వంపే సీల్డ్ టెండర్లను 24—1—1949 వ మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమీషనర్, రిప్పన్ బిల్డింగ్‌లో తమ కార్యాలయంలో స్వీకరిస్తారు.

1. ఈ క్రింది సంస్థలకు పాలు సరఫరా: ఇన్ఫెక్షియస్ డిసీజెస్ హాస్పిటల్, తండయార్పేట వికలాంగులు, వ్యాధిపీడితులు అగు బిచ్చగాండ్రకు కృష్ణాంపేటలో వున్న స్పెషల్ హోమ్, పూర్ అండ్ వర్క్ హౌస్, రాయపురం, జంతుశాల, తిరువటీశ్వరర్ ట్యూబర్కులోసిస్ హాస్పిటల్ (ఒట్టేరి), బ్రాడ్వేవద్ద క్రీచ్, మూర్ మార్కెట్ వెనుకవున్న అశోక-విహార్.

2. జూవాలాజికల్ గార్డెన్స్‌లోని జంతువులకు, పక్షులకు మేత వస్తువులు.

3. తండయార్‌పేట, ఇన్ఫెక్షియస్ డిసీజెస్ హాస్పిటల్‌కు కావలసిన ఆహారపదార్థాలు.

4. పూర్ అండ్ వర్క్ హౌస్, రాయపురంలోని ఆస్పత్రిలకు ఆహార పదార్థాలు.

5. కృష్ణాంపేటలో వ్యాధిగ్రస్తులు వికలాంగులు అగు బిచ్చగాండ్రకుగల స్పెషల్ హోమ్‌కు ఆహార పదార్థాలు.

6. మూర్ మార్కెట్ వెనుకవున్న అశోక విహార్‌కు ఆహారపదార్థాల సరఫరా.

7. తిరువటీశ్వరర్ ట్యూబర్కులోసిస్ హాస్పిటల్, ఒట్టేరికికావలసిన ఆహారపదార్థాల సరఫరా.

8. ఆసుపత్రులు, డిస్పెన్సరీలు వగైరాలకు కావలసిన ఆహారేతర వస్తువులు.

9. బేసిన్‌బ్రిడ్జ్ రోడ్, చింతాద్రిపేట, గోపాలపురంలోని మధ్యాహ్న భోజన కేంద్రాలకు కూరగాయల సరఫరా.

10. బేసిన్‌బ్రిడ్జ్ రోడ్, చింతాద్రిపేట, గోపాలపురంలోని మధ్యాహ్న భోజన కేంద్రాలకు ప్రావిజన్సు సరఫరా.

11. ఆయుర్వేద, సిద్ధ, యూనానీ వైద్యశాలలకు దేశీయౌషధాల సరఫరా.

12. కాన్సర్వేన్సీ కాటిల్ డిపోలకు, మధ్యాహ్న భోజన కేంద్రాలకు, ఆరోగ్యశాఖవారి అధికారం కిందవున్న ఇతర సంస్థలకు వంటచెరుకు (వసుగుకు) సరఫరా.

13. లెథర్ ఛేంబర్‌కు ఎముకలులేనట్టి దాదాపు 3,000 పౌనులు గోమాంసం.

14. దాదాపుగా ఈ క్రింది పరిమాణాలు:—

(ఎ) 61,00,000 పౌనులు ఎండిన మంచి వరిగడ్డి.

(బి) 13,00,000 పౌనులు శుభ్రమైన మంచి ఉలవలు.

(సి) 6,50,000 పౌనులు మంచి వేరుశెనగపిండి.

(డి) 6,50,000 పౌనులు (i) పచ్చిపియ్యపు తవుడు లేక (ii) గోధుమపొట్టు.

(ఇ) 16,50,000 పౌనులు పచ్చిక బయళ్ళలో నుంచి కోసిన మంచి పచ్చగడ్డి, నగరంలో కాన్సర్వేన్సీ కాటిల్ డిపోలలో ఎడ్లను మేపడం నిమిత్తం.

15. దాదాపు 24,000 పౌనులు ఉప్పు, కాన్సర్వేన్సీ కాటిల్ డిపోల నిమిత్తం.

16. తొమ్మిది కాటిల్ డిపోలలోని ఎడ్లకు నాడాలు వేయడం.

ఈ అన్ని అంశాల సందర్భంలో షరతులు, వివరాలు గల టెండర్ ఫారములను, ఫారము ఒకటికి రు. 2/-చొప్పున, మధ్యాహ్న భోజన కేంద్రాల విషయంలో ఫారము ఒకటికి రు. 3/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌కు చెల్లించి పొందవచ్చును. టెండర్ ఫారములో సూచించిన సొమ్మును కార్పొరేషన్ ట్రెజరీలో డిపాజిట్టు చేసినట్టు ఒక రశీదునుకూడా ప్రతి టెండర్ ఫారముతోను చేర్చి పంపాలి. 14 (బి), 14 (సి), 14 (డి) (i) మరియు (ii) అంశాల విషయంలో శాంపిల్సును తెల్లటి సీసాలలోవుంచి సీల్ వేసి పంపాలి.

నం. 13, 15, 16, అంశాల విషయంలో ప్రత్యేకంగా టెండర్ ఫారములు లేవు. టెండర్లు పెట్టుకోదలచినవారు వారు వ్రాసే లెటర్ ఫారమ్సులోనే వారి రేట్లను సూచించి, వాటిని కవర్లలోవుంచి సీల్‌వేసి, అందజేయాలి.

గోమాంసం, ఉప్పు విషయంలో టెండర్ ఒకటికి రు. 50/-చొప్పున కార్పొరేషన్ ట్రెజరీలో సక్రమంగా జమకట్టినట్లు ఒక ఛలాన్‌ను ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి.

ఎడ్లకు నాడాలువేయడం సందర్భంలో డిపోల గ్రూపులలో ఎ. బి. సి. మరియు జి. డి. హెచ్. ఐ. మరియు ఇ. ఎఫ్ గ్రూపులలో ప్రతి గ్రూప్‌కు వేర్వేరుగా రేటును తెలియజేయాలి. ప్రతి ఎద్దుకు నాడంవేయడానికి రేటునుకూడా తెలియజేయాలి. ఇలా డిపోల ప్రతి గ్రూప్ విషయంలోను రు 50/-ని డిపాజిట్ చేసినట్టు కార్పొరేషన్ ట్రెజరీ చెలాన్‌నుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి.

మధ్యాహ్న భోజన కేంద్రాలకు కూరగాయల సరఫరా సందర్భంలో షెడ్యూల్‌లోని ప్రతి అంశానికి ఎదుట రేటును సూచించాలి. ప్రతి సెంటర్‌కుకూడా రేటును సూచించాలి. లేనిచో, అట్టి టెండర్ తోసివేయబడుతుంది.

టెండర్లు ఆమోదించబడిన వ్యక్తులు కాంట్రాక్టు మొత్తం విలువలో 1/10 వ వంతును క్యాష్ సెక్యూరిటీగా చెల్లించాలి. తరవాత ఈ కాంట్రాక్టును సక్రమంగా నెరవేరుస్తున్నట్లు వారు ఒక అగ్రిమెంటును వ్రాసి యివ్వవలసివుంటుంది.

ఇతర వివరాలను మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌నుంచి తెలుసుకోవచ్చును.

రిపన్ బిల్డింగ్స్, మద్రాసు, 9 జనవరి 1949. — పి. నరసింహం, కమిషనర్.

వార్తావాహిని

యు. పి. ట్రాన్స్‌పోర్టు కమీషనర్‌గా పని చేస్తున్న శ్రీ టి. ఓ. శిల్లా జనవరి 11 నుంచి ఇండియాప్రభుత్వం వైమానికశాఖ డైరెక్టరు జనరల్ పదవిని స్వీకరిస్తారు. ఇదివరకు శ్రీ ఎస్. సి. ఘోష్ ఈ పదవిని నిర్వహించేవారు.

• • •

లండన్‌లోని బ్రిటిష్ కామన్వెల్తు కౌన్సిల్ డైరెక్టర్ సర్ జాన్ సార్జెంట్ జనవరి 14 వ తేదీన కరాచీ వస్తారు. పదిరోజులపాటు ఇండియా, పాకిస్థాన్, సింహళాలలో పర్యటన చేస్తారు.

• • •

ఢాకా యూనివర్శిటీలో అంతర్జాతీయ సమస్యల పరిశోధనశాఖ అధికారి డాక్టర్ మహ్మద్ హోసెన్ తూర్పు పాకిస్థాన్ ప్రధానికి డిప్యూటీగా నియమింపబడవచ్చునని ఢాకా వార్త.

• • •

పాకిస్థాన్ న్యాయశాఖామంత్రి శ్రీ జోగేంద్రనాథ్ మండల్ మూడువారాలపాటు తూర్పు పాకిస్థాన్‌లో పర్యటన చేయడానికిగాను జనవరి తొమ్మిదవ తేదీన ఢాకా వచ్చారు.

• • •

ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ జనవరి 20 వ తేదీన నాగపూర్‌లో జరుగుతున్న ఇండియా లైబ్రరీ కాన్ఫరెన్సు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

• • •

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తయారుచేసిన బిల్లు శాసనంగా ఆమోదించడం జరిగితే కలకత్తా కార్పొరేషన్ మరొక ఏడాదిపాటు "సస్పెండ్"లో వుంటుందని కలకత్తా వార్త.

తూర్పు పాకిస్థాన్, పశ్చిమ బెంగాల్ సమస్యలు

ఢాకా సమావేశం ఒడంబడిక వివరాలు

ఢాకా, జనవరి 11—

తూర్పు పాకిస్థాన్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు గత మూడురోజుల నుంచి ఇక్కడ సమావేశమయినారు. ఇండియా-పాకిస్థాన్ ఒడంబడికప్రకారం ఈ సమావేశాలు జరిగినవి. నేటి అర్ధరాత్రితో ఈ సమావేశాలు సమాప్తమైనవి.

సమావేశానంతరం సఘుప్తి ప్రకటనచేస్తూ, ఈ కిందివిషయాలను గురించి సమాధానాలు కుదిరినవని ప్రకటింపబడింది.

1949 ఫిబ్రవరి 14 నాటి తూర్పు పాకిస్థాన్, పశ్చిమ బెంగాల్‌లో మైనారిటీబోర్డు నిర్మాణం జరగడం.

రెండురాష్ట్రాలలోని శరణార్థుల ఆస్తుల రక్షణ ప్రత్యేక కమిటీల నియామకానికి ప్రత్యేకంగా శాసనాలు చేయడం.

తూర్పు పాకిస్థాన్-పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్థాన్-అస్సాంల పరిహద్దుల నిర్ణయానికి అవసరమైన ఏర్పాట్లు.

రాజషాహి - ముర్షిదాబాద్ పరిహద్దులు, పశ్చిమ రిజర్వు అడవుల వ్యవహారాలలో తాత్కాలిక ఒడంబడిక.

ఇకముందు సరిహద్దు సంఘర్షణలు రాకుండా వుండానికి, ఒకవేళ సంభవించినా సామరస్యపూర్వకంగా వీటి పరిష్కారానికి సముచిత ఏర్పాట్లు.

తూర్పు పాకిస్థాన్, పశ్చిమ బెంగాల్, కూచ్ బిహార్, అస్సాం, త్రిపుర ప్రాంతాల హద్దులలో కమ్యూ విబంధనల సడలింపు. సత్వరం రవాణా తగిన ఏర్పాట్లు.

రెండు రాష్ట్రాలలోని పత్రికలు మత విద్వేషాన్ని పురికొల్పకుండా మతసామరస్య సాధనకు కృషిచేసేట్టు చేయడానికి, ఆందోళన కర మైన వార్తల ప్రచురణకు స్వస్తి చెప్పడానికి తగిన చర్యలు.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి కార్యక్రమం

మద్రాసు, జనవరి 11—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు చెన్నపురిలో మూడు రోజులు వుంటారు. 15 వ తేదీన సేలం బయలుదేరి వెళతారు. జనవరి 16వ తేదీన అక్కడ శ్రీ సి. విజయరాఘవాచారియార్ గారి చిత్రపట ఆవిష్కరణ చేస్తారు. 17 వ తేదీకి చెన్నపురి తిరిగివచ్చి, ఆంధ్రదేశంలో మూడు రోజులపాటు పర్యటన చేస్తారు. తరువాత తిరిగి న్యూఢిల్లీ వెళతారు.

శ్రీ వెంకటరావుగారి కార్యక్రమం

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు గారు జనవరి 14 వ తేదీన (సంక్రాంతి పండుగ నాడు) ఇండో-సిలోన్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి రామేశ్వరం వెళతారు. 17 వ తేదీ ఉదయం చెన్నపురి తిరిగి వస్తారు.

19 వ తేదీన కలకత్తా మెయిల్‌లో బయలుదేరి సామర్లకోటవెళ్ళి కిర్లంపూడి రైతుల సభలో పాల్గొని, గన్నవరం అక్విడెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొని జనవరి 23 వ తేదీకి చెన్నపురి వస్తారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యా రాయబారి

మాస్కో, జనవరి 10—

ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యా రాయబారిగా నియమింపబడిన మిఖ్యాయిల్ అర్టిమిఫెడ్రోవ్ నిన్న ఆఫ్ఘన్ రాజు మహమ్మద్ జాహిర్ షాకు తన నియామకానికి సంబంధించిన పత్రాలను, తన పదవికి సంబంధించిన చిహ్నాలను సమర్పించినట్లు కేబుల్ నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అఖిల భారత సంగీత సభ (ఢిల్లీ) కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. శేషాద్రి "సంగీత గురుకులం స్థాపన" కార్యక్రమ సందర్భంలో జనవరి 15వ తేదీన మద్రాసు వస్తున్నారు.

నిజాం స్టేట్ కాంగ్రెస్‌లో చీలికలు ఆంధ్ర, మహారాష్ట్ర వివాదానికి దారితీస్తున్నవా?

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 11—

స్టేట్ కాంగ్రెస్‌లోని ఉభయ వర్గాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న "వాగ్యుద్ధం" రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు జరిగేవరకూ ఆగిపోవని, ఎలాటి తాత్కాలిక ప్రభుత్వంకూడా నెలకొనే అవకాశాలు లేవని రాజకీయ పరిశీలకులంటున్నారు. ప్రజాప్రాతినిధ్యం కల తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణానికి ముఖ్యమైన షరతు, స్టేట్‌కాంగ్రెస్ వర్గాలలో సంపూర్ణైకమత్యం నెలకొనడమేనని ఇటీవల పండిట్ నెహ్రూ సంస్థాన కాంగ్రెస్ వారికి స్పష్టపరచడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. అయినా, వచ్చే ఎన్నికలే ఉభయ వర్గాల బలాబలాలను రుజువుచేయగలవని ఉభయ వర్గ నాయకులూ బాహాటంగానే అంటున్నారు.

స్టేట్‌కాంగ్రెస్‌లో కలిగిన ఈ చీలికలు క్రమంగా తెలంగాణా, మహారాష్ట్ర విభేదాలుగా పరిణమిస్తున్నవని కొన్ని వర్గాలవారు ఆందోళన పడుతున్నారు. స్వామి రామానందతీర్థ నాయకత్వంలో వున్న వర్గంలో మహారాష్ట్రుల పలుకుబడి ఎక్కువగావుండగా, పోటీ కాంగ్రెస్‌లో ఆంధ్రుల పలుకుబడి ఎక్కువ. మరాట్వాడాలోని ఐదుజిల్లాలలోను తమకు బలంవుందని స్వామీజీ వర్గం అంటుండగా, తెలంగాణాలోని ఎనిమిదిజిల్లాలలో తమదే పైచేయి అని పోటీ కాంగ్రెస్ అంటున్నది.

లోగడ తీసుకున్న క్రమశిక్షణచర్య రద్దు చేసినట్టు స్వామీజీ అకస్మాత్తుగా ప్రకటించడం వల్ల ఉభయవర్గాల సమాధానానికి అవకాశం వుంటుందేమోనని అందరూ భావించారు. కాని ఇంత జరిగిన తర్వాత ఇలాటి చర్య నిరుపయోగమని, ఏదో తలెత్తుకొని తిరగడంకోసమే తీసుకోబడ్డదని పోటీ కాంగ్రెస్ వారంటున్నారు. క్రమశిక్షణ చర్యకు మారుగా పోటీ కాంగ్రెస్‌వారు తమ సంస్థను రద్దుచేయాలని స్వామీజీ కోరడంమాత్రం చిక్కైన షరతని వారంటున్నారు. ఇంతకూ, విభేదాలమాట మాత్రం ఏమాత్రమూ తొలగలేదు.

మరి మూడు సూచనలు

ఉభయ వర్గాలకూ సమాధానం కుదర్చడానికి మరి మూడు సూచనలు చేయబడ్డవి.

(1) కాంగ్రెస్ అగ్రనాయకులు ఈ ఉభయ వర్గాలకూ పరస్పరం విశ్వాసం కలిగించి వివాదాన్ని పరిష్కరించాలి (2) ఉభయ వర్గాల నాయకులు రౌండ్ టేబిల్ సమావేశం జరిపి తమ వివాదాలను తొలగించుకోవాలి. (3) రెండువర్గాలు రానున్న ఎన్నికలలో పోటీ చేయాలి. అత్యధిక సంఖ్యతో ఎన్నికలలో నెగ్గే వర్గాన్నే అధికార కాంగ్రెస్‌సంస్థగా పరిగణించాలి.

వెలుపలి వారి నిర్బంధంతో జరిగే సమైక్యం లాభకరమూ ఉభయవర్గాలవారి మనస్సులుమార్చేది కాదు గనుక మొదటిసూచనవల్ల ప్రయోజనంలేదు ఉభయవర్గాలవారు ఒకచోట కూచుని సంభాషించడానికి సంకోచిస్తున్నారు. కనుక రెండవ సూచన కూడా ఫలకారికాదు. ఇక ప్రస్తుత పరిస్థితిలో మూడవసూచనే సమర్థింపదగినదిగా కనిపిస్తున్నది ఉభయ కాంగ్రెస్ సంస్థలను రద్దుచేయవలసిందని కాంగ్రెస్ అగ్రనాయకులు ఆదేశించవచ్చునని కూడా కొన్ని వర్గాలలో వినికిడి.

పోటీ కాంగ్రెస్ వైఖరిపట్ల నిరసన

హైదరాబాద్, జనవరి 11—

ఉభయ వర్గాల సమాధానంకోసం స్వామీజీ తీసుకున్న చర్యపైన పోటీకాంగ్రెస్ నాయకుడు శ్రీ జనార్దన్‌రావు దేశాయి విరాకరించడంవల్ల స్వామీజీవర్గంవారు మరింత మొండికెత్తుతున్నారు. "ఇంతకంటె తగ్గం" "ఇంతకంటె సౌకర్యాలు కలిగించం." అని స్వామీజీ వారు ఇప్పుడు అవలంబించిన వైఖరి. స్వామీజీ మంచితనాన్ని పోటీ కాంగ్రెస్‌వారు దుర్వినియోగపరచుకుంటున్నారని వీరి అభిప్రాయం. స్వామీజీ ఎంతో ధీరోదాత్తతతో క్రమశిక్షణ చర్యను రద్దుచేయగా, పోటీ కాంగ్రెస్‌వారు దీనిని పరిగణించకపోవడం సమాధానానికి ఒడంబడక పోవడం వల్లనేనని వీరు అభిప్రాయపడుతున్నారు. పోటీ కాంగ్రెస్ సంస్థ ప్రతినిధులందరూ స్వార్థపరులు గనుక, కాంగ్రెస్‌లో చీలికలు కొనసాగేటట్లు చేసి, సంస్థాన సాంఘికార్థికాభివృద్ధికోసం స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం సిద్ధపరచిన ప్రణాళికను భగ్నం చేయడానికే వారు పూనుకున్నారని స్వామీజీ అనుచరులంటున్నారు

సమాధానం కుదరనంత విభేదాలు లేవు

మైసూర్ రాజ్యాంగ సభాధ్యక్షుని ఆశాభావం

(మన విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 11—

మైసూరు రాజ్యాంగసభ అధ్యక్షుడు శ్రీ సిద్ధలింగయ్యగారితో సంభాషిస్తూ, స్టేట్‌కాంగ్రెసు ఉభయ వర్గాలవారూ క్రమంగా సన్నిహితులౌతున్నారని అన్నారు.

ఉభయవర్గాలకు సమాధానం కుదరనంతటి విభేదాలు లేవని, ఉభయపక్షాలవారూ మైత్రికై యత్నిస్తున్నారని, చీలికలు తొలగిపోవాలని అత్యాతురులై వున్నారని, ఢిల్లీలోని మన అగ్రనాయకుల అంతిమ నిర్ణయాలను ఎదురు చూస్తున్నారని ఆయనఅన్నాడు.

శ్రీ సిద్ధలింగయ్య రెండు రోజులు హైదరాబాదులోవుండి ఇరువర్గాల సభ్యులతో సంప్రదించారు. ... తాయితే ... స్వామీజీ దేశాయిగారలు అతి త్వరలో సమావేశపడగలరని ఆయన అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు.

"రెండు సంస్థలకూ ప్రధాన సమస్యలలో భేదంమేమీలేదు. సంస్థానానికి సేవచేయడమే రెండు సంస్థలవారి ఆశయం. నిజానికి స్వామీజీ, దేశాయి తమ వివాదాన్ని గురించి ముఖాముఖిగా ఎప్పుడూ చర్చించుకోలేదు. ఇప్పటి పరిస్థితిలో అలాటి చర్చలు ఏవీ లేకుండానే ఉభయులూ కలిసిపోయే అవకాశంవుంది. వారు పరస్పరం సుహృద్భావంతో వుండకతప్పదు.

"చీలికలు చిన్న విషయాలపై వచ్చాయి గనుక, వాటికి నేనంతగా ప్రాధాన్యమివ్వను."

గాంధీ స్మారకనిధికి నిజాంనవాబు వుదారంగా విరాళ మిస్తాడని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

పేదసాదలకు నిలువనీడ

2,000 గృహాలు నిర్మించడానికి హైదరాబాద్ ప్రణాళిక

హైదరాబాద్, జనవరి 10—

హైదరాబాద్ నగరంలోని యాకూత్పురా, దబీర్పురా ప్రాంతాలలో పాటక జనానికి చౌకగా అద్దెలకు ఇచ్చే నిమిత్తం రెండువేల ఇండ్లను ప్రభుత్వం నిర్మించనున్నది పేదసాదల నిరుద్యోగం తలపెట్టిన గృహనిర్మాణ ప్రణాళికలలో ఇది ఒకభాగం,

ఈ ప్రణాళికకు ఒక కోటిరూపాయలకు పైగా వ్యయం కాగలదు. 1000 డిక్లాస్ ఇండ్లు 1000 సిక్లాస్ ఇండ్లు నిర్మించబడగలవు. డిక్లాస్ ఇండ్లకు నెలకు నాలుగు రూపాయలు, సి. క్లాస్ ఇండ్లకు నెలకు 12 రూపాయలు అద్దె. డి. క్లాస్ ఇల్లు కట్టడానికి రు. 1,200 లు, సి. క్లాస్ ఇంటికి రు. 2,600 లు కావచ్చునని అంచనా వేయబడింది.

ఎకరాకు 15 ఇండ్లను నిర్మించడానికి సిటీ ఇంప్రూవ్‌మెంటు బోర్డువారు నిర్ణయించారు. ఈ గృహనిర్మాణంకోసం యాకూత్పురా, దబీర్పురాలలో 130 ఎకరాల భూమిని తీసుకోవాలని ఈ బోర్డువారు తలపెట్టారు.

ప్రభుత్వశాఖలలో ఇంగ్లీషు వాడకం

హైదరాబాద్, జనవరి 11—

హైదరాబాద్ ప్రభుత్వపు కొన్నిశాఖలలో ఇంగ్లీషును అధికంగా ఉపయోగించే విషయమై ఆలోచనలు జరుగుతున్నవి.

ఇండియా నియమించిన పరిపాలనాధికారులకు ఉరుదూ రానందున ప్రభుత్వపు ఫైల్సును పరిశీలించడం కష్టమైనందున వాటిని పూర్తిగా ఇంగ్లీషులోకి అనువదించవలసివస్తున్నది. ఇలాటి చిక్కులు తొలగించడం నిమిత్తం కొన్నిశాఖలలో ఇంగ్లీషువాడుకను హెచ్చుచేయాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

నిజాం ప్రభుత్వంలో వ్యయకర్తనం

హైదరాబాద్, జనవరి 11—

హైదరాబాద్ ప్రభుత్వశాఖల పునర్నిర్మాణానికి సంబంధించిన నివేదికను మిస్టర్ రుస్తుం జోషి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందజేశాడు. ఈ నివేదికను మిలిటరీ మంత్రివర్గం పరిశీలించిన మీదట అమలులోకి తేబడుతుంది. దీనివల్ల ప్రభుత్వవ్యయం చాలా తగ్గిపోవడం మాత్రమే కాక, ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో సమర్థత పెంపొందగలదని భావింపబడుతున్నది.

గాంధీ స్మారకనిధి సేకరణ సంఘాలు

హైదరాబాద్, జనవరి 11—

గాంధీ స్మారకనిధి విరాళాల సేకరణకు ప్రతి ప్రభుత్వ శాఖలోను ఒక సంఘం నెలకొల్పబడ్డది. ఈ సంఘసభ్యులు ఆ శాఖకు చెందిన ప్రతి ప్రభుత్వోద్యోగి వద్దకూ వెళ్ళి విరాళాలు సేకరిస్తారు.

హైదరాబాద్ విద్యార్థి కాంగ్రెస్‌వారు నేడు గాంధీ నిధికి విరాళాలు ఇవ్వాలని అట్టలు పట్టుకొని సైకిళ్ళపై ఊరేగింపు జరిపారు.

తూర్పు పంజాబ్ రైల్వే కార్మికులు

సమ్మెపట్ల వైముఖ్యం ప్రకటిస్తూ తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 9—

తూర్పు పంజాబ్ రైల్వే యూనియన్ కార్యవర్గం శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతను నేడిక్కడ సమావేశమై సమ్మెజరిపే విషయమై బ్యాలట్ తీసుకొనరాదని నిర్ణయించింది. రైల్వే కార్మికులు సమ్మెచేయాలని తలపోయడం పట్ల ఆందోళన తెల్పుతూ, ఏవిధమైన సమ్మె తలపెట్టరాదని అభ్యర్థిస్తూ తీర్మానించింది.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 11—

నూతన కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం నేటి ఉదయం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటిదగ్గర రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి అధ్యక్షతన జరిగింది. డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాత్రం ఈ సమావేశానికి హాజరుకాలేదు. కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య శంకరరావుదేవ్ ప్రత్యేక ఆహ్వానంమీద ఈ సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు రెండు గంటలసేపు చర్చ జరిగిన తరువాత సమావేశం సమాప్తమైంది.

శ్రీ శరత్ చంద్రబోస్ తన కుటుంబంతోసహా వచ్చే బుధవారంనాడు యూరపు నుంచి బొంబాయి వస్తారని బొంబాయి వార్త.

ఇండియాకు 140 రైలు ఇంజన్లు

అమెరికానుంచి ఈ ఏడాదిలోగా సప్లయి చెయ్యడానికి ఏర్పాటు

ఫిలడెల్ఫియా, జనవరి 11—

ఇండియా సప్లయిల సంఘంవారు బాల్డ్విన్ లోకొమోటివ్ వర్క్సువారికి, 140 రైలు ఇంజనులను సప్లయి చెయ్యవలసిందని ఆర్డరు యిచ్చినట్లు "వాల్‌స్ట్రీట్ జర్నల్" ప్రకటించింది.

ఇవి ఇండియాకు సప్లయి చెయ్యబడడం 1949 జూన్ నెలనుంచి ప్రారంభమై, సంవత్సరాంతంలోగా పూర్తిగా పంపబడగలవు.

ఇదివరలో ఆర్డరు యివ్వబడిన 100 రైలు ఇంజనులుకాక, వీటికి అదనంగా ఆర్డరు యివ్వబడింది,

కొత్తగా ఆర్డరుయిచ్చిన 140 ఇంజన్‌లకు 140 లక్షలడాలర్లు వ్యయంకాగలదు. ఒక్కొక్క ఇంజను ఖరీదు సుమారు లక్ష డాలర్లు.

ఇంతకుముందు ఆర్డరు యివ్వబడిన 100 ఇంజనుల ఖరీదు సుమారు 120 లక్షల డాలర్లు.

ఇండియా అభివృద్ధిపట్ల అమెరికా శ్రద్ధాసక్తులు

లాయ్ హెండర్సన్ ప్రకటన

లక్నో, జనవరి 11—

"ఇండియాపట్ల అమెరికన్ ప్రజలకు ఆసక్తి అధికమౌతున్నది. తమ దేశాన్ని అభివృద్ధి పరచుకోడానికి భారతీయులు సాగిస్తున్న కృషిని వారు శ్రద్ధగా గమనిస్తున్నారు" అని ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ నేటిరాత్రి ఇక్కడ ఉద్ఘాటించాడు. తన గౌరవార్థం జరుపబడిన స్వాగతసభలో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నాడు.

ఇతర దేశాలకు అమెరికా సహాయం చెయ్యాలంటే కొన్ని చిక్కులున్నాయి. అమెరికన్ ప్రభుత్వం, అమెరికన్ ప్రజలు కూడా తమకు చేతనైనవంతా చెయ్యానికే ఆతృతపడుతున్నారు. తమ పరిమితులలో ప్రపంచ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికే వారు కృషి చేస్తున్నారు. ఏ ప్రాంతానికి ఏ విధంగా సహాయపడాలన్న విషయానికి చాలా ప్రాధాన్యమివ్వవలసివున్నది."

పునర్నిర్మాణ కార్యకలాపాల నిమిత్తం ఋణాలిచ్చే అంతర్జాతీయ బ్యాంకి ప్రతినిధులు త్వరలోనే ఇండియాకు రానున్నారని కూడా ఆయన చెప్పాడు.

"కబుర్లు మాని కృషి చేయాలి"

విద్యార్థులకు సర్ సి. వి. రామన్ సలహా

మద్రాస్, జనవరి 12—

"ఇప్పుడు మనకు కావలసింది పనులు కాని కబుర్లుకాదు. ఎవరి కర్తవ్యాన్ని వారు గుర్తించి జాతీయ పునర్నిర్మాణానికి ఉపయోగపడు ఏకొద్దిపాటి పనినైనా, శక్తికొలది పూనికతో చేయడం మంచిది. ఇండియాకు కావలసిన సైంటిస్టులు కబుర్లవలనగాకుండా కృషి-నిరంతర కృషి- వలన తయారుకాగలరు." అని సర్ సి. వి. రామన్ 61 వ జన్మదినోత్సవ సందర్భంలో నిన్న సాయంకాలం ప్రెసిడెన్సీ కాలేజీ విద్యార్థిసంఘం వారు అందజేసిన సన్మానపత్రానికి సమాధానం చెబుతూ అన్నారు.

"ఇంక చేయవలసినవి ఏవీలేకపోవడంవలన మనదేశంలో అనేకమంది యువకులు విద్యాభ్యాసాన్ని కొనసాగించడం చాలా దురదృష్టం. సాధ్యమైతే పరీక్షలు లేకుండా నే మీలో కొంతమంది డిగ్రీలు తీసుకోవాలనికూడా ఆశిస్తున్నారు. మీయందు నాకు చాలా సానుభూతి వుంది. కాని, మీకొక్కసలహా చెబుతున్నాను. లెక్చర్లుచెప్పడం, డిగ్రీలు తీసుకోవడం అనేది నిజంగా విద్య అనిపించుకోదు." (నవ్వు).

"ప్రపంచ వైజ్ఞానికులతో మానసిక సన్నిహిత త్వాన్ని ఏర్పరచుకొని మన చుట్టూవున్న విశాల విశ్వాన్ని పరిశీలిస్తూ, మనలోని స్వతస్సిద్ధమైన సత్యాన్ని, సుందరాన్ని గ్రహించగలగడమే అత్యుత్తమమైన విద్య."

"ఉపాధ్యాయుడుగా నేను పొందిన అనుభవాన్ని బట్టి, విద్యార్థులతో నాకు వున్న సన్నిహిత సంబంధాన్నిబట్టి ఈ విషయం చెబుతున్నాను. భారత యువకులమీద నాకు చాలా విశ్వాసంవుంది. అందులోనూ విద్యార్థినులు శాస్త్రీయ పరిశోధనలలో అందరికన్న మిన్నకాగలరని నాకు నమ్మకం వుంది. విద్యార్థులుగా మీకు వున్న అవకాశాలను మీరు గుర్తించగలిగితే, జీవితంలో అత్యంత సుందరమైన, శ్రేష్ఠమైన వస్తువులతోనూ, వ్యక్తులతోనూ సంబంధం ఏర్పడగల అవకాశాలనుకూడ గలుగుతారు. నిర్మల మనస్కులై ఏవిధమైన ప్రచారానికి లొంగకుండా మీ కర్తవ్య నిర్వహణకు పూనుకున్ననాడు నవభారతంలో మీకు కావలసిన ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, మీ పురోభివృద్ధికి కావలసినమేరకు లభించగలవు." (హర్షధ్వానములు)

ఈ సమావేశానికి మద్రాసు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సర్ లక్ష్మణస్వామి మొదలియార్, అన్నామలై యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. జి. మనవాళ రామానుజం మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్‌హక్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కాలేజీలో విద్యాభ్యాసం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సర్. సి. వి. రామన్‌కు ఆయన సహాధ్యాయులు సన్మానపత్రం సమర్పించడం, దానికి తాను అధ్యక్షత వహించడం చాలా గర్వకారణం అని చెప్పారు.

విద్యార్థిసంఘం అధ్యక్షురాలు మిస్ పద్మినీరైట్రం సన్మానపత్రాన్ని చదివారు. మిస్ సావిత్రిగారి జాతీయగీతంతో సమావేశం సమాప్తమైంది."

పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఖ్వాజా నజీముద్దీన్‌కు డాక్టర్ ఆఫ్ లా బిరుదు ప్రదానం చేయాలని ఢాకా యూనివర్శిటీవారు నిర్ణయించారు.

ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహ విరమణ సంభవమటు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

నాగపూర్, జనవరి, 11—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ప్రభుత్వం నిషేధించినందుకు, గోల్వాల్కర్‌ను అరెస్టు చేసినందుకు అసమ్మతి తెలిపేనిమిత్తం ఈ సంఘ సభ్యులు కిందటినెల ప్రారంభించిన సత్యాగ్రహం త్వరలోనే విరమింపబడనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాజ్ఞలను జారీచేసినందుకు ప్రభుత్వానికి అసమ్మతి తెలుపడమనే ఆశయం నెరవేరింది కనుక, ఇక సత్యాగ్రహోద్యమాన్ని విరమించవలసిందని గోల్వాల్కర్‌ను కోరేనిమిత్తం కొంతమంది ప్రముఖ హిందూమహాసభ వారలు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు నిన్న ఇక్కడకు విమానంలో రాయబారం వచ్చారు.

గోల్వాల్కర్‌తో ఇంటర్వ్యూ చెయ్యడానికి అనుమతించవలసిందని వీరు సి. పి. ప్రభుత్వాన్ని కోరారు గాని, గోల్వాల్కర్ కేంద్ర ప్రభుత్వాదేశానుసారం నిర్బంధించబడిన ఖైదీ కనుక, ఢిల్లీ అనుమతికోరకు సి. పి. ప్రభుత్వం నిరీక్షిస్తున్నది.

నాయకులు తమ కార్యక్రమాలను గుట్టుగా నిర్వహించుకొనడం పెక్కు శంకలకు తావిస్తున్నదని కూడా ఆయన అన్నాడు.

రాజీకి ఒడబడితే తమ ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని ప్రభుత్వమూ, తమ గౌరవానికి భంగకరమని రాష్ట్రీయ స్వయంసేవక సంఘసభ్యులు భావించకుండా, దేశ శ్రేయస్సు దృష్ట్యా ఉభయులు ఒడంబడికకు రావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

కలకత్తాలో అరెస్టులు

కలకత్తా, జనవరి 12—

కలకత్తా అడిషనల్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ నిన్న ఆరుగురు ఆర్. ఎస్. ఎస్. సభ్యులకు ఒక్కొక్కరికి నెల చొప్పున శిక్ష విధించాడు. నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ, కలకత్తా ఉత్తరప్రాంతంలో ప్రదర్శనలు జరిపినందుకు వీరు అరెస్టు చెయ్యబడ్డారు.

కలకత్తా విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

ఇండొనీసియా దినోత్సవం సందర్భంలో కలకత్తాలో విద్యార్థులు 144 సెక్షన్‌ను ధిక్కరించి ఊరేగింపు జరిపినందుకు పోలీసులు వారిని చెదరగొట్టడం కోసం బాష్పవాయువును ప్రయోగించారు.

బొంబాయిలో 15 మంది అరెస్టు

బొంబాయి, జనవరి 11—

సత్యాగ్రహంచేసినందుకు నిన్న, నేడు ఇక్కడ 15 మంది రాష్ట్రీయ స్వయంసేవకసంఘం సభ్యులను పోలీసులు అరెస్టుచేశారు. వీరితోపాటు ఇంతవరకు 1,633 మంది అరెస్టుచెయ్యబడ్డారన్న మాట.

షిమోగా: 18 మంది రాష్ట్రీయ స్వయంసేవక సంఘసభ్యులకు మూడేసి నెలలచొప్పున షిమోగా ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శిక్షవిధించాడు.

న్యూఢిల్లీలో 32 మంది ఆర్.ఎస్.ఎస్. సభ్యుల అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 12—

శ్రీ నారాయణ్‌రావు పురాణిక్ నాయకత్వం కింద 32 మంది ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహులు నేడు అజ్మీరిగేట్‌వద్ద సత్యాగ్రహంచేశారు. వారక్కడ చాలా సేపు ప్రదర్శనలు జరిపినారు. అంతట వారిని పోలీసులు అరెస్టుచేశారు. అప్పుడు ప్రేక్షకులలో నలుగురు వ్యక్తులు సత్యాగ్రహులను రెచ్చగొట్టిన కారణంపై అరెస్టు చేయబడినారు.

లెక్చరర్ అరెస్టు

మైసూర్, జనవరి 8—

ప్రభుత్వకళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ శ్రీ గోపాలకన్నన్‌కు సిటీ మేజిస్ట్రేట్ మూడు నెలలు శిక్ష విధించాడు. శుక్రవారం సాయంత్రం ఈయన రాష్ట్రీయ స్వయంసేవక సంఘసభ్యుల ఊరేగింపును బయలుదేరతీశాడు.

మద్రాసులో

మద్రాసు, జనవరి 9—

నేటి సాయంత్రం ఆర్. ఎస్. ఎస్. ప్రదర్శనలు జరిగిన సందర్భంలో సిటీ పోలీసులు 11 మందిని అరెస్టుచేసి నగరం పొలిమేరలకు తీసుకొనివెళ్ళి వారిని అక్కడ విడిచిపెట్టివచ్చారు.

నియంతృత్వస్థాపనే ఆర్. ఎస్. ఎస్. లక్ష్యం

శ్రీ రాజ్‌భోజ్ ఖండన

పూనా, జనవరి 11—

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం బోధలను పరిశీలిస్తే, దేశంలో ఏకజాతి నియంతృత్వ పాలనను స్థాపించడమే దాని లక్ష్యమైనట్లు కానవస్తుందని అఖిలిండియా షెడ్యూల్ తరగతుల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ. పి. ఎన్. రాజ్‌భోజ్ నేడొక ఇంటర్వ్యూలో ఉద్ఘాటించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"రాష్ట్రీయ స్వయం సేవక సంఘం రహస్య సంస్థ. ఎన్నిసార్లు కోరినప్పటికీ ఈ సంస్థ నాయకులు దాని నియమ నిబంధనావళిని, దాని కార్య విధానములను ప్రకటిం తెలియపరచలేదు. సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో మైనారిటీలకు సౌకర్యాలు కలుగజెయ్యకూడదని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం దృఢంగా విశ్వసిస్తుంది. ఈ విధానం కనుక అమలు జరిగితే, షెడ్యూల్ తరగతులవారు, ముస్లిములు మున్నగు మైనారిటీ వర్గాలవారు కలకాలం వెనుకబడివుండడం, మెజారిటీ వర్గానికి చెందిన హిందువుల వారిపై ప్రాబల్యం చెలాయించడం జరుగుతుంది.

"సమతా సైనిక దళం"పై నిషేధాన్ని రద్దు చెయ్యాలని నా విజ్ఞప్తి. ఈ దళం ఎన్నడు దౌర్జన్య కృత్యాలలో పాల్గొనలేదు. ఇది అన్ని రంగాలలోను షెడ్యూల్ తరగతుల వారికి సహాయపడేనిమిత్తం నెలకొల్పబడిన వలంటీర్ సంస్థమాత్రమే. ఈ దళం నియమ నిబంధనలు అందరికీ తెలిసినవే."

ఆర్.ఎస్.ఎస్. త్వరలోనే హతమారకతప్పదు

ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11—

వాణిజ్య సంస్థల సంయుక్తమండలి ఇష్టాగోష్ఠి సమావేశంలో ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ శ్రీ రామేశ్వర దయాల్ నేడు ప్రసంగిస్తూ, ఆర్. ఎస్. ఎస్. పీడను నివారించడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందని వ్యాపారస్థులను ఉద్బోధించాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ప్రారంభించిన సత్యాగ్రహోద్యమం పీల్చ కారిపోతున్నది. త్వరలోనే అది హతమారకతప్పదు. ఇంతవరకు ఢిల్లీలో 1600 మంది సత్యాగ్రహం చేశారు వీరిలో చాలామంది వ్యాపారస్థులు. డిటెయిన్ చెయ్యబడినవారు 343 మంది. సత్యాగ్రహం చేసినవారిలో 330 మంది శరణార్థులు."

మండలి అధ్యక్షుడు ప్రసంగిస్తూ, ఆర్. ఎస్. ఎస్. ను అణచివెయ్యడంలో తాము ప్రభుత్వంతో పూర్తిగా సహకరించగలమని వక్కాణించాడు.

"ఆర్. ఎస్. ఎస్. ఖైదీలపట్ల కాఠిన్యం తగదు"

శ్రీ వెంకటరామశాస్త్రి ప్రకటన

మద్రాసు, జనవరి 10—

అరెస్టు చెయ్యబడిన ఆర్. ఎస్. ఎస్. ఖైదీలపట్ల కాఠిన్యంవహించబడుతున్నట్లు తెలియవస్తున్నదనీ. అరెస్టుచేసే ముందు, చేసిన తర్వాత కూడా పోలీసులు వారిని నిందిస్తున్నారనీ, కొడుతున్నారనీ, ప్రభుత్వం ఈ విషయమై తగుచర్యలు తీసుకోవాలనీ శ్రీ టి. ఆర్. వెంకటరామశాస్త్రిగారు వ్రాస్తున్నారు.

"ఆర్. ఎస్. ఎస్. పై నిషేధాన్ని తొలగించాలి"

శ్రీ ఎన్. ఎమ్. జోషీ ప్రకటన

బొంబాయి, జనవరి 10—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీ చెయ్యడం కొచపీయమని చెబుతూ, పౌరుల ప్రాథమిక స్వత్వాల దృష్ట్యా ఒక సంస్థను నిషేధించడం తగదనీ, నిజంగా దౌర్జన్య కృత్యాలకు, హింసాకాండకు పాల్పడ్డవారున్నట్లయితే నిష్పాక్షికంగా బహిరంగంగా విచారణ చేయగల సమర్థతీరిలిని దండించాలనీ సుప్రసిద్ధ కార్మిక నాయకుడు శ్రీ ఎన్. ఎమ్. జోషీ నేడొక ప్రకటన చేశారు.

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ కార్యకలాపాలు మతమే ప్రాతిపదిక కావడం తనకు ఆమోదకరంకాదనీ, అంతేకాక ఆర్. ఎస్. ఎస్.

భారత జాతీయ భాష

దేవనాగరిలిపితో హిందీయే కావాలని సేఠ్ గోవిందదాస్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 9—

అఖిలభారత హిందీసాహిత్య సమ్మేళనాధ్యక్షుడు సేఠ్ గోవిందదాస్ ఇక్కడ జరిగిన హిందీ సాహిత్యసభలో ప్రసంగిస్తూ దేవనాగరిలిపిలో వ్రాసేహిందీనే జాతీయభాషగా అంగీకరించాలని కోరాడు,

ఈ సమస్యను భారతరాజ్యాంగపరిషత్తు చర్చిస్తున్నదని, హిందీని జాతీయభాషా సింహాసనంలో ప్రతిష్ఠించడానికి శాయశక్తులా ప్రయత్నాలు జరుగుతున్నవని ఆయన అన్నాడు. ఆయన ఇంకా యిలా అన్నాడు:—

"జయపూర్ కాంగ్రెస్ మహాసభలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ప్రసంగిస్తూ సంస్కృత పార్శీపదిక భూయిష్ఠంకాని సామాన్య హిందూస్థానీ భాషే జాతీయభాషగా వుండదగునని వాదించారు. కాని, హిందీని జాతీయభాషగాను, దేవనాగరి లిపిని జాతీయలిపిగాను అంగీకరించాలని ప్రభుత్వానికి పంపిన మెమోరాండంలో సంతకాలు చేసిన రాజ్యాంగ పరిషత్సభ్యులలో ఈయన కూడా వున్నాడంటే మీకు ఆశ్చర్యపడతారు.

"జాతీయభాషను నిర్బంధంగా ఒకరిపై రుద్దరాదని, అది ప్రభుత్వపు చట్టాలతో అయ్యేది కాదని, జాతీయభాష స్వయంగా పరిణతిచెందాలని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పండిట్ నెహ్రూ ప్రసంగించారు. జాతీయ భాష ప్రజలే నిర్ణయించుకోవాలనే ఆయన మాటలతో నేను ఏకీభవిస్తాను. చట్టాలతో జాతీయ భాష సాధ్యం కాదనే పండిట్ నెహ్రూ మాటలనుబట్టి మా పై మన రాజ్యాంగంలో జాతీయభాషను గురించిన ప్రస్తావన ఉండక పోవచ్చును. కొన్ని దేశాల రాజ్యాంగంలో జాతీయభాషా ప్రస్తావన వుండక పోవడం కద్దు కాని, ప్రభుత్వ భాషను గురించి నిర్దేశించకపోవడం వుండదు. హిందీ భక్తులు, హిందీని బలవంతంగా జాతీయ భాషగా చేద్దామని ప్రయత్నిస్తున్నారని పండిట్ నెహ్రూ ఆక్షేపించారు. నిజానికి హిందూస్థానీ పేరుతో ఉరుదూభాషనే జాతీయభాషగా రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నట్టు నా విశ్వాసం."

వేళ్ళవాళ

చిన్న రైతులు: మిల్లర్లు

అయ్యా!

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినధరలకు ధాన్యం కొనుటకు గ్రామాలలో జరగడంలేదు. బస్తాకు నాలుగు రూపాయి తగ్గించి కొంటున్నారు. కాటాలోకూడా రెండు లేక మూడు బోనులు పెచ్చువేసి తూచుకొంటున్నారు. మిల్లర్లు యిచ్చే "బి" ఫారంలో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరలనే వేస్తున్నారు. గ్రామాలలో ధాన్యం వ్యాపారమంతా కమిషన్‌దారులద్వారానే జరుగుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు యివ్వనిదే అమ్మమని ఎవరైనా అంటే, ధాన్యం కొనడం లేదు. రైతాంగం అవసరంకొద్దీ ఏదో ధరకు అమ్ముకొంటున్నారు. ఈ విధంగా కష్టించిన రైతాంగానికి ప్రభుత్వం పెంచిన ధరలు పూర్తిగా లభించడంలేదు. సప్లయి ఆఫీసర్ల వద్దను వెళ్ళిచెప్పుకొంటే, పైనుంచి తమకేమీ జరుగుదర్య తీసుకొనదగు తాఖీదులులేవని, రైతులు, మిల్లర్లు వారిలోవారు చూచుకోవలసిందేనని అంటున్నారు. కనుక ప్రభుత్వం గ్రామకేంద్రాలలో తాను నిర్ణయించిన ధరలను రైతులకుయిప్పించే ఏర్పాట్లు వెంటనే చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,

వై కల్లూరు,
8-1-1949.

చన్నంశెట్టి సత్యనారాయణ,
తాలూకాకిసాను కాంగ్రెస్ మెంబరు

కమ్యూనిస్టు పార్టీ

నిషేధం విధించవలసిందిగా ప్రభుత్వానికి పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అభ్యర్థన

విజయవాడ, జనవరి 8—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ అత్యవసరసమావేశం 6 వ తేదీ మధ్యాహ్నం కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగింది.

పశ్చిమ కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలకు గురిఅయి దుర్మరణంపొందిన కాంగ్రెస్ జనులకు జోహారులర్పిస్తూ వారిఆత్మలకు శాంతి కలుగునట్లు భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ తీర్మానం చేశారు.

ఈ తీర్మానంతో, కమ్యూనిస్టులచే హింసించబడి, బాధలంగులైన కాంగ్రెస్ వాదులపట్ల, అన్ని విధాల కోల్పోయిన వారిపట్ల సానుభూతిని తెలియజేశారు.

కమ్యూనిస్టు పార్టీపై నిషేధాన్ని ప్రయోగించవలసిందనీ, అరెస్టు చెయ్యబడ్డ కమ్యూనిస్టులను జామీనుపై విడుదల చెయ్యకూడదనీ మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

కమ్యూనిస్టుల దౌర్జన్యాలను వివరిస్తూ, వారిపై తీసుకోదగు చర్యలను సూచిస్తూ మెమోరాండంను తయారుచేసి, మద్రాసు ప్రధానివర్యులు, ఇండియా ఉపప్రధాని వర్యులు, ఇండియా ప్రభుత్వ హోంశాఖ మంత్రి వర్యులు మొదలగువారికి పంపడానికి శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, అన్నే అంజయ్య, కానేరెడ్డి దుర్గా పదాశేశ్వర్లతో ఒక సంఘం నియమింపబడింది.

ఈ విషయాన్నిగురించి వచ్చే మద్రాసు అసెంబ్లీ సమావేశంలో అత్యవసర తీర్మానం ఉపపాదించవలసిందిగా శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం. ఎల్. ఎ.) గారిని కోరడానికి తీర్మానం చెయ్యబడింది.

రజక యువజన, మహిళా సంఘాలు

జనవరమని రాష్ట్రసంఘాధ్యక్షుని హెచ్చరిక

రేపల్లె, జనవరి 8—

ఆంధ్రరాష్ట్ర రజక సంఘాధ్యక్షుడు శ్రీ కొండ్రెడ్డి వెంకటేశ్వరరావుగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

ఆంధ్రరాష్ట్రంలో రజకసంఘీయులు రజక యువజన సంఘమనీ, రజక మహిళా సంఘమనీ ప్రత్యేక సంఘాలను స్థాపిస్తున్నట్లు తెలుస్తున్నది. రజకవృత్తి చేసేవారు రజకసంఘంలోను, రైతులుగా నున్నవారు రైతుసంఘంలోను, కూలీలుగా నున్నవారు కూలీ సంఘాలలోను, యువకులు యువజనసంఘంలోను, స్త్రీలుమహిళా సంఘంలోను, తదితరవిద్యార్థులు, ఉమకులతోచిన రాజకీయ సంస్థలలోను, చేరి పనిచెయ్య వచ్చును గాని కులంకషలకు దారితీసే ప్రత్యేక సంఘాలను పెట్టరాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాయలసీమలో నిర్మాణ కార్యక్రమం

మైదుకూరు, జనవరి 8—

ఆనందాశ్రమం పరిపాలనకర్త శ్రీ వి. వీరబ్రహ్మముగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"మహాత్ముడు నిర్వచించిన నిర్మాణ కార్యక్రమాన్ని ఎక్కువ దీక్షతో సాగించడానికి ఒక ప్రణాళికను తయారుచెయ్యడం నిమిత్తం సమావేశాన్ని ఇదట ఫిబ్రవరినెలలో ఏర్పాటుచెయ్యదలచుకున్నాము. రాయలసీమజిల్లాలలోని నిర్మాణ కార్యకర్తలందరికి ఆహ్వానాలు పంపడానికి చిరునామావివరాలు మాకు తెలియవు

రాయలసీమ జిల్లాలోని నిర్మాణ కార్యకర్తలందరు తమ చిరునామాలను వెంటనే ఈ దిగువ అడ్రసుకు తెలుపకోరుతున్నాను:

ఆనందాశ్రమం, (వయా) మైదుకూరు, కడప జిల్లా.

డాక్టర్ గురుమూర్తిగారి మరణానికి రాజోలు యువజనకాంగ్రెసు సంతాపం

రాజోలు, జనవరి 8—

డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి ఆకస్మిక మరణానికి రాజోలు తాలూకా యువజన కాంగ్రెస్ వారు సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆయన కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు.

సత్తెనపల్లి తాలూకాలో కొన్నిగ్రామాలలో 144 వ సెక్షన్

(మనవిలేఖరి)

సత్తెనపల్లి, జనవరి 7—

కమ్యూనిస్టులు, ఆర్. యస్. యస్. సభ్యులు తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బహిరంగ సభలు, ప్రదర్శనాలు, రాయబారాలు జరపడానికి ప్రయత్నాలు చెస్తున్నట్లు తెలిసి స్థానిక సబ్ మేజిస్ట్రేటు ఈనెల 4 వ తేదీనుంచి రెండునెలల వరకు ఈ దిగువ గ్రామాలలో ఏవిధమైన సమావేశాలు జరపకూడదని 144 వ సెక్షన్‌కింద ఉత్తరువు జారీచేశారు. ఈ ఉత్తరువు నోటీసులు, దండోరాలమూలంగా ప్రజలకు తెలియజెయ్యబడింది. 144 వ సెక్షన్ అమలుజరిపిన గ్రామాలు, సత్తెనపల్లి, ఎర్లపల్లి, మేడికొండూరు, నందిగామ, రెంటపాళ్ళ, మాదల, పణిదం.

అచ్చమ్మపేట ప్రాంతం రైతులు దోసకాయలు, ఉల్లిగడ్డలు మున్నగువాటిని బండ్లకు వేసికొని పల్లపు ప్రాంతాలకు వెళ్ళి, వాటిని ధాన్యానికి అమ్ముకొని ఆధాన్యాన్ని తిరిగి బండ్లకు తెచ్చుకుంటున్న 16 బండ్లను, వాటిపై ఉన్న 80 బస్తాల వడ్లను ఇచ్చటి అధికారులుపట్టుకొని, తాలూకాఫీసు ఆవరణలో మూడు రోజులు ఉంచి, తరువాత ధాన్యం స్వాధీనం చేసుకొని బండ్లను పంపివేసినట్లు తెలుస్తున్నది.

పల్లిపట్టు తాలూకాలో శిస్తులు

తగ్గించవలసిందిగా జమీన్ రైతుల అభ్యర్థన

పల్లిపట్టు, జనవరి 8—

పల్లిపట్టుతాలూకా జమీన్ రైతుల సమావేశం 7 వ తేదీ సాయంత్రం, 3 గంటలకు, శ్రీయుతులు మాదిరాజు సుబ్రహ్మణ్యంరాజుగారి అధ్యక్షతను జరిగింది. శిస్తు తగ్గింపు బిల్లు ననుసరించి, ప్రభుత్వం చేసిన శిస్తు నిర్ణయాన్ని విమర్శిస్తూ శ్రీ నెదియం చెంగారెడ్డిగారు ప్రసంగించారు. సమావేశానికి తాలూకాలోని అన్నిగ్రామాలనుంచి ప్రతినిధులు హాజరైనారు. పల్లిపట్టు, తిరుత్తణి తాలూకాలలో ప్రభుత్వం చేసిన శిస్తు నిర్ణయంపట్ల విరుద్ధాభిప్రాయాన్ని తెలియజేస్తూ తీర్మానం చేశారు.

ప్రాంతీయ రైత్వారీ గ్రామాలలోని శిస్తుల మేరకు ఈ తాలూకా గ్రామాలలోని శిస్తులను తగ్గించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఇరిగేషన్ సౌకర్యాలులేక వానలమీద ఆధారపడి వున్న గ్రామాలలోని భూములకు, చెరువుల మరమ్మత్తులేని గ్రామాలలోని భూములకు కనీసంకాలువ, ఏటికాలువలమీద ఆధారపడిన గ్రామాలలోని భూములకు పుంజశిస్తువలె, నంజకుకూడా నిర్ధారణ చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

శిస్తు తగ్గింపుబిల్లు మేరకు, యకరానికి 15 రూపాయలకుమించి శిస్తు నిర్ధారణ కూడదని కోరారు.

ఈ ప్రాంతం రైతులు, రైతు కూలీలు, తిండికి చాలా కష్టపడుతున్నారుగాన, 1358, 57 ఫసలీల పన్నును పూర్తిగా రద్దుచెయ్యాలనీ, లేక ముప్పాతికభాగం, రైత్వారీరేట్లను అనుసరించి రెమిషన్ యివ్వవలసిందనీ విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాంతంలో లేవీవిధింపు పద్ధతిని అమలు పరచవలదనీ, నిర్బంధించి ధాన్యసేకరణ చెయ్యవలదనీ, ధాన్యం రవాణాలపై నిషేధాన్ని తొలగించవలదని కోరుతూ తీర్మానం చేశారు.

ఉపాధ్యాయుల బిడ్డలకు ఉచిత విద్యాసౌకర్యాలు

ప్రభుత్వానికి తూర్పు గోదావరిజిల్లా సంఘం విజ్ఞప్తి

కాకినాడ, జనవరి 9—

తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవం 8 వ తేదీని శ్రీ పిఠాపురంరాజావారి ఉన్నత పాఠశాలలో దివాన్ కోకా శివనాధశాస్త్రి గారి అధ్యక్షతను జరిగింది

శ్రీయుతులు పి. నరసింహారావు, జి. కృష్ణమూర్తి, సి. రామారావు శ్రీనివాసరావుగార్లు నూతన విద్యావిధానాన్నిగురించి వ్యాసాలను చదివారు తరువాత ఉపాధ్యాయుల బిడ్డలకు ఉచిత విద్యాసౌకర్యం కలుగచెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

నూతన సంవత్సరం కార్యవర్గానికి శ్రీ చిల్లరిగె శ్రీనివాసరావుగారు అధ్యక్షులుగా, మిస్టర్ ఎ. డేనియల్ ఉపాధ్యక్షులుగా, శ్రీ అద్దంకి శేషగిరిరావుగారు కార్యదర్శిగా, శ్రీ కె. పి. వెంకటరమణగారు సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

నల్లజెర్లశివారులో అగ్నిప్రమాదం

తాడేపల్లిగూడెం, జనవరి 8—

నిన్నమధ్యాహ్నం నల్లజెర్లశివారు, జగన్నాథపురం హరిజనవాడ అగ్నిహోత్రున కెరయయినది. ఇండ్లలోని ధాన్యంగాని, వస్తువులుగాని జాగ్రత్తపరచటానికి అవకాశం కలుగనందున సుమారు 10,000 రూపాయల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేయబడినది ఇండ్లుపోయిన ఆర్తులకు భోజనాది సదుపాయములు శ్రీ మేకిని చిన బ్రహ్మయ్య (ఫారెస్టు రేంజి ప్రెసిడెంటు) గారు, చెట్టిపల్లి గాంధిగారు చేశారు.

రాజోలులో సహకార గృహ నిర్మాణ సంఘం

రాజోలు, జనవరి 7—

నూతనంగా రాజోలులో సహకార గృహనిర్మాణ సంఘం స్థాపించబడింది. శ్రీ బొర్ర సుబ్బారాయుడుగారు అధ్యక్షులుగా, శ్రీ సున్నవసంతరావుగారు కార్యదర్శిగా, శ్రీ కస్తూరి వర్సరాజు అనే తల్లా ప్రగడ సూర్యప్రకాశరావుగారు సహాయ కార్యదర్శిగా, మరి నలుగురు డైరెక్టర్లుగా ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజోలు

రాజోలు తాలూకా యువజన కాంగ్రెస్ సర్వసభ్య, గ్రామ యువజన కాంగ్రెస అధ్యక్ష — కార్యదర్శుల సంయుక్త సమావేశం రాజోలులో శ్రీ పిఠాపురమందిరంలో శ్రీ ముచ్చర్ల వెంకటరామదాసు అధ్యక్షతను జరిగింది. యువజన కాంగ్రెస్ యాజమాన్యాన, అంతర్వేదితీర్థంలో నెలకొల్పబోయే శిబిరం ఏర్పాట్లు జరగవలసిన కార్యక్రమాన్ని గురించి చర్చ జరిగింది. మంత్రి కూర్మయ్యగారి ఆధ్వర్యాన హరిజన దేవాలయ ప్రవేశమహోత్సవానికి, విరివిగా హరిజనులు హాజరుకావడానికి ఏర్పాట్లు చెయ్యబడ్డాయి. అంతర్వేది బంజరుభూములను వ్యక్తిగతంగాగాక, రైతు-కూలీల సమైక్యంతో నెలకొల్పబడ్డ వ్యవసాయ సహకార సంఘాల ఆధీనం చెయ్యవలసిందిగాను, ఏజెన్సీ ప్రాంతంలో, వెనువెంటనే మద్యనిషేధచట్టం అమలు జరపవలసిందనీ మద్యనిషేధచట్టం ద్వారా, నిరుద్యోగులైన, వేలాది "గీత" పనివాండ్రకు కుటీర పరిశ్రమలు స్థాపించి, పని కల్పించవలసినదిగాను ప్రభుత్వాన్ని కోరుతూ, తీర్మానాలు చేశారు.

• • •

రాజోలు భూమి తనఖాబ్యాంకి డైరక్టర్ల సమావేశం బ్యాంకి కార్యాలయంలో జరిగింది. శ్రీ అయ్యగారి సుబ్బారావుగారు అధ్యక్షులుగా, శ్రీ అల్లూరు వెంకటపతిరాజుగారు ఉపాధ్యక్షులుగా శ్రీ కస్తూరి సర్వరాజుగారు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

కాళహస్తి

8 వ తేదీ సాయంత్రం కాళహస్తి తాలూకా ఉపాధ్యాయ సంఘసమావేశం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాఘవన్ అధ్యక్షతను బాలికా పాఠశాలలో జరిగింది. అధ్యక్షుడు మాట్లాడుతూ, మనం సిలబస్ ప్రకారమే పాఠాలుచెప్పి సంతృప్తి పడగలకాలం పోయినదనీ, సిలబస్‌తోపాటు విద్యార్థులకు యితరవిషయాలు అనేకం బోధించి ప్రపంచజ్ఞానం కలిగించాలనీ చెప్పారు. మహాత్ముని సందేశాన్ని మనం అనుదిన జీవితంలో పాటిస్తూ, విద్యార్థులకుకూడా బాపూజీ జీవితవిధానం పట్ల అభిరుచిని కలిగించాలనీ హెచ్చరించారు. ప్రతి పాఠశాలలో గాంధీజీ చిత్రపటం ఉంచడం మంచిదన్నారు. తదుపరి పతాకోత్సవం జరుపబడింది. జనాబ్ షేక్‌మిర్జాన్ సాహెబ్ వందన సమర్పణతో సభ ముగిసింది.

తణుకు

తణుకు పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ యూనియన్ వర్కర్ల సమావేశం తణుకు పోస్టుమాస్టర్ శ్రీ కె. హనుమంతరావుగారి అధ్యక్షతను జరిగింది. మద్రాస్ పోస్టల్ యూనియన్ కార్యదర్శి కె. భుజంగరావుగారు రాబోయే సమ్మె బ్యాలెట్టును గూర్చి మాట్లాడారు. శ్రీయుతులు కోన సోమన్న, పి. యస్. యస్. శాస్త్రిగార్లుకూడా మాట్లాడారు. స్థానిక కార్యదర్శి అయ్యగారి మోహనరావుగారి అభినందనాలతో సభ ముగిసింది.

ధాన్యాల విక్రయం: రైతుల కర్తవ్యం

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని సూచనలు

విజయవాడ, జనవరి 10—

ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"ధాన్యం ధరల విషయంలో రైతులకు, ధాన్యాన్ని ఖరీదు చేసేవారికి జరుగుతున్న వివాదాలను గురించిన వార్తలు మా కార్యాలయానికి తరుచుగా వస్తున్నవి. రైతులకు ధరలోను, తూకంలోను జరిగే అన్యాయం చాలా ఘోరంగా వున్నది. రైతులు అవలంబించవలసిన విధానాన్ని డిసెంబర్ 29 వ తేదీ "ఆంధ్రప్రభ"లో ప్రకటింపబడింది. ఇప్పుడు ప్రభుత్వం సత్వరమే తగు చర్య తీసుకొనకపోతే రైతాంగం చాల నష్టపడగలదు, అందుకు దిగువ విషయాలను రైతాంగం గమనించ గోరుతున్నాను:

ప్రభుత్వం యిచ్చిన కంట్రోలు రేటు కళ్ళంలో అనగా మామూలు స్థలమేనని భావించరాదు. ఇంటివద్దకూడా అని తెలుసుకోవాలి. రైతులు నూర్చిన చోటనే ధాన్యం వుంచి అమ్మజూపుచో మొత్తంగా ధాన్యాన్ని ఖరీదుచేసేవారు లేరు. మామూలువద్దతిని పురి, లేక గాదెలు, లేక కొట్లలో జాగ్రత్తపరచి కావలసినంతే అమ్ముకోవాలి. అవసరమైనంతగాక మొత్తం ధాన్యం అమ్మజూచుచో తక్కువరేట్లకు అడుగవచ్చును. నష్టానికి అమ్మవద్దు.

"సరిగా ధాన్యం తయారుచేసి సరిఅయినధరకు రాబట్టుకోడానికి పోరాడాలి.

"గ్రామస్థులందరు ఒకచోట సమావేశమై ఖర్చులకై అమ్మదలచిన ధాన్యాన్ని, రకాలవారి జాబితాలతో కంట్రోలురేటుకు యిప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్లకు రిజిస్టరు, పోసు ద్వారా గాని, స్వయంగా కలుసుకొని అర్జీలు అందజెయ్యాలి.

రైతులు, వర్తకులు అధికార్లు తమ ధర్మాన్ని, ప్రభుత్వ బాధ్యతను గుర్తించి పరస్పర సుహృద్భావంతో వ్యవహరించాలి.

"ఈ విషయంలో రైతులు సంఘీభవించి ఒకే విధానం అవలంబించాలి. ఎవరికి వారు స్వార్థచింతతో వ్యవహరించరాదు.

"ఖర్చులకు డబ్బు అవసరమైనవారే ధాన్యాన్ని విక్రయించాలి. ఇతర ఖర్చులకై ధాన్యాన్ని యిప్పుడే అమ్మవద్దు.

"తొందరపడి అమ్మడంవల్ల రైతులకు నష్టం రాగలదు.

"కిస్తీలు నెలాఖరువరకు కట్టుకోవచ్చు. ధాన్యం కొనుగోలుదార్ల విధానంవల్ల నష్టపడకుండా రైతులు జాగ్రత్తపడాలి.

"రైతులు ధాన్యాలమీద అన్యాయంగా వసూలు చేసే సుంకాలను యివ్వకుండా ప్రతిఘటించాలి.

"కరువు ప్రాంతాలలోని రైతులకాని ప్రజలకు ధాన్యాలను సరఫరా చెయ్యడంలో రైతాంగం సహకరించాలి. ప్రభుత్వం ఉభయులకు వెంటనే సామరస్య విధానాన్ని కుదర్చాలి.

సాధ్యమైనంతవరకు రైతులు తమకు కావలసిన వస్తువులను ధాన్యంయిచ్చే తెచ్చుకోడం మంచిది."

రాయలసీమలో గ్రంథాలయోద్యమం

మైదుకూరు, జనవరి 8—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ రాయలసీమ శాఖాకార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మముగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు.

"రాయలసీమజిల్లాలలో గ్రంథాలయోద్యమాన్ని విరివిగా వ్యాపింపజెయ్యడానికి ప్రచారం అత్యవసరంగా ఉన్నది. ఈ పనికి రాయలసీమలోని గ్రంథాలయ కార్యకర్తలందరు పూనుకోవాలి రాయలసీమ గ్రంథాలయ కార్యకర్తల సమావేశాన్ని ఇచ్చట ఫిబ్రవరినెలలో ఏర్పాటు చేస్తున్నాము. గ్రంథాలయ కార్యకర్తలందరు ఈ సభా కార్యక్రమంలో పాల్గొనవలసిందనీ, తమ చిరునామాలను వెంటనే దిగువ అడ్రసుకు తెలుపవలసిందనీ కోరుతున్నాను" ఆనందాశ్రమం (వయా) మైదుకూరు కడపజిల్లా.

గుంటూరు జిల్లా సోషలిస్టు పార్టీ మహాసభ, రాష్ట్ర వ్యవసాయకూలీల మహాసభ ఈ నెల 18, 19, 20 తేదీలలో బాపట్ల తాలూకా, పెదనంది పాడులో జరుగుతుంది. డాక్టర్ కె. బి. మీనన్, శ్రీ రామనాథ మిశ్ర, శ్రీ కె. శివస్వామి సభలో పాల్గొంటారు.

బారువలో రాజకీయపాఠశాల

ఫిబ్రవరి 1 వ తేదినుంచి 15 వ తేదీవరకు

బారువ, జనవరి 8—

బారువలో ఫిబ్రవరి 1 వ తేదీనుంచి 15 వ తేదీవరకు శ్రీ కొత్తపల్లి పున్నయ్య (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు)గారి ఆచార్యత్వాన రాజకీయపాఠశాల నడుపబడుతుందనీ, సేవాదళ శిక్షణకూడా రాష్ట్రకాంగ్రెస్ సేవాదళ ఆఫీసర్ శ్రీ భానుమూర్తి రెడ్డిగారిచే యివ్వబడుతుందనీ ఉపన్యాసకులుగా రాష్ట్ర, జిల్లా నాయకులు పలువురు ఆహ్వానింపబడ్డారనీ రాజకీయ తరగతులకు ఇతర గ్రామాలనుంచి హాజరు కాగోరిన అభ్యర్థులు ఒక్కొక్కరు రు. 20 లు రుసుము చెల్లించవలసిందనీ బారువ జాతీయ కూలీ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. సూర్యనారాయణగారు తెలియజేస్తున్నారు.

మార్కాపురం తాలూకాలో పంటల నష్టం

శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారి ప్రకటన

కర్నూలు, జనవరి 8—

ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు మార్కాపురంలోని పంటల పరిస్థితిని గురించి ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"మార్కాపురం తాలూకాలో పంటల పరిస్థితి ఈ సంవత్సరం చాలా అధ్వాన్నంగా వున్నది. రెండు మూడు చెరువులుతప్ప, తాలూకాలోని అనేక చెరువులలోనికి సకాలంలో నీరు రానందున నార్లు ముదిరిపోయి, చాలా ఆలస్యంగా అక్టోబర్ మాసంలో నాట్లు వేశారు. హీనపంట పండినది. దానికితోడు తెగుళ్ళుకూడా పడినవి.

"బావులక్రింద వేసిన సజ్జపైరు తాలూకా అంతటా, సగటున యకరం ఒకటికి 3 బస్తాలు మాత్రమే పండినట్లు రిపోర్టులు వచ్చినవి. అందులో కమతగానికి సగభాగంపోతే, వ్యవసాయ కూలీలు, ఇతర ఖర్చులుపోగా యకరం ఒకటికి ముప్పాతిక బస్తా మాత్రమే రైతుకు మిగులుతుందని అంచనాలనుబట్టి తేలుతున్నది.

"ఈ మిగులు ధాన్యంతో కుటుంబపోషణ జరుపుకోవాలి. రాగిపైరుకు యేళ్ళ ఖర్చులన్నీ పెట్టుకొంటేనేగాని, ఆ పైరు యిల్లు చేరదు.

రాగి, వరిగెపైర్లు సక్రమంగా పండితే తదుపరి ధాన్యసేకరణ మామూలు పద్ధతిలో జరపవచ్చు కాని, ప్రస్తుతం రైతులదగ్గరున్న సజ్జను సేకరిస్తే రైతులు యిబ్బందిపడుతారు.

"జలపంఖి"

సింధియా కంపెనీ నాల్గవ నౌక

విశాఖపట్టణం, జనవరి 10—

సింధియా కంపెనీవారు విశాఖపట్టణం నౌకాశ్రయంలో "జలపంఖి" అనే నౌక నిర్మాణం ప్రారంభించారు. దాని బరువు 8,000 టన్నులు. దాని చటనిర్మాణానికి మిస్టర్ బి. ఎన్ వంకవాలా (సింధియా కంపెనీ ప్రతినిధి) నేడు ప్రారంభోత్సవం చేశారు. సింధియా కంపెనీవారు నిర్మించిన నౌకలలో ఇది నాల్గవది.

గాంధీ జాతీయ స్మారకనిధికి నూజివీడు పంచాయితీబోర్డు విరాళం

నూజివీడు, జనవరి 8—

పెనుగొండ నారాయణరావుగారి అధ్యక్షతను 5 వ తేదీని పంచాయితీబోర్డు భవనంలో జరిగిన నూజివీడు పంచాయితీబోర్డు అవసర సమావేశంలో గాంధి జాతీయ స్మారకనిధికి రు. 500/- విరాళమివ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.

మరొక పత్రిక

తిరుపతి, జనవరి 8—

తిరుపతి "రాయలసీమ పత్రిక" సంపాదకులు శ్రీ కె నరసయ్యగారు మొన్న చిత్తూరు జిల్లా మేజిస్ట్రేటువద్ద "వరలక్ష్మి" అనే త్రైపక్ష పత్రికకు ముద్రాపకులుగా, ప్రచురణ కర్తగా డిక్లరేషన్ పొందారు. ఈ పత్రికకు శ్రీమతి సి. వల్లిగారు సంపాదకురాలుగా పనిచేస్తారు.

కొర్తికనుమ కాలువ స్కీము

ఇంజనీర్లచే కనుమభాగాల పరిశీలన

మార్కాపురం, జనవరి 8—

కృష్ణా సంగమేశ్వర జలాశయ, రైతుసంఘం కార్యదర్శి శ్రీ వారణాసి వెంకటకృష్ణమూర్తిగారు ఈవిధంగా తెలియజేస్తున్నారు:

"కొర్తికనుమ కాలువ స్కీమును అమలు పరచడం సందర్భంలో కనుమ ప్రాంతాన్ని పరిశీలించడం నిమిత్తం సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ తిరుమలయ్యంగారు, కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంటు ఇంజనీర్ శ్రీయుతులు బత్తిన పెరుమాళ్ళ నాయుడుగారితో కలిసి 4 వ తేదీని చిన్నమంతనాలకు వెళ్ళారు.

"కర్నూలు, గుంటూరు, నెల్లూరు, కడప జిల్లాల సంగమేశ్వరం, కృష్ణా ప్రాజెక్టు రైతుసంఘ అధ్యక్షకార్యదర్శులు శ్రీయుతులు నాగినేని వెంకయ్య, వారణాసి వెంకటకృష్ణమూర్తిగార్లు, సభ్యులు శ్రీయుతులు పెద్ది వెంకటసుబ్బయ్య (దోరణాల), మాకినేని నరసయ్య, కైపు పీరారెడ్డి, చీమలమర్రి శ్రీరాములు (పొదిలి), పి. సి. రంగారావు, యల్. సుబ్బారెడ్డి, (మార్కాపురం) గుర్రం చెంచయ్యనాయుడు (కందుకూరు) గొట్టిగట్ల సుబ్బయ్య, నల్లగుంట తిరుమలరెడ్డిగార్లు ఇంజనీర్లతో కూడా వెళ్ళారు.

"వారు కొర్తికనుమ పశ్చిమభాగాలను పరిశీలిస్తూ సిద్ధాపురం చెరువు, ఆత్మకూరు మీదుగా మిట్ట కందాలవద్దకుచేరి కృష్ణ నీటిని కుందులోకి చేర్చడానికి త్రవ్వవలసిన కాలువ ప్రదేశాన్ని పరిశీలించి రాత్రికి నంద్యాలవెళ్లారు.

"6 వ తేదీని శ్రీ బత్తిన పెరుమాళ్ల నాయుడుగారు, శ్రీయుతులు నాగినేని వెంకయ్య, వారణాసి వెంకటకృష్ణమూర్తి, కైపు పీరారెడ్డి గార్లతో సంగమేశ్వరంవెళ్ళి కృష్ణానదికి ఆనకట్ట నిర్మింపబడనున్న ప్రదేశాన్ని యింతవరకు చెయ్యబడ్డ ఏర్పాటులను పరిశీలించి, కర్నూలుకుచేరి తుంగభద్రకు సమీపంలో గల పట్టణ పాత భాగాలను, కొత్తభాగాలను పరిశీలించారు."

వడ్డెకులస్థులకు విద్యాసౌకర్యం

కదిరితాలూకా సభలో తీర్మానం

అనంతపురం, జనవరి 8—

అనంతపురంజిల్లా, కదిరి తాలూకా వడ్డెలేబర్ మహాజనసభ, కటారుపల్లెలో, అనంతపురంపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. నారాయణప్పగారి అధ్యక్షతను 3 వ తేదీని జరిగింది అనంతపురం, మునిసిపల్ చెయిర్మెన్ శ్రీ పప్పూరు రామాచార్యులుగారు సభను ప్రారంభించారు, శ్రీయుతులు డాక్టర్ వై. కృష్ణయ్య (కోలారు), జి. వి. లక్ష్మయ్య గుప్త, దొడ్డమనేని గంగప్ప, పల్లెపు నాగయ్య, డి. సుబ్బరాజు, శ్రీ మంత ముతుక గురప్ప, బి. గంగరాజుగారు వడ్డె కార్మికుల సమస్యలను గురించి మాట్లాడారు.

శ్రీ పప్పూరు రామాచార్యులుగారు ఆత్మవిశ్వాసంతో సంఘీభావంతో, దీక్షతో కృషిచేసి వృద్ధిలోకి రావలసిందిగా సంఘంవారిని ఉద్బోధించారు.

శ్రీ ఎ. నారాయణప్పగారు తన అధ్యక్షోపన్యాసంలో వడ్డె కులస్థులు వెనుకబడి ఉండడానికి గల కారణాలను తెలియజేశారు. దుర్వ్యసనాలను, అనాగరిక లక్షణాలను విసర్జించవలసిందనీ, బిడ్డలకు చదువు చెప్పించవలసిందనీ హెచ్చరించారు

జిల్లాకు ఒక హాస్టల్‌ను స్థాపించి వడ్డెకులానికి చెందిన పిల్లలకు ఉచితవిద్యను చెప్పించవలసిందనీ, భూములు లేనివారికి భూవసతి కలిగించవలసిందనీ, శాసన సభలోనూ, స్థానిక సంస్థలలోనూ కొన్ని స్థానాలు, కులంవారికి రిజర్వు చెయ్యవలసిందనీ పుట్టకతో ఏర్పడిన కులవృత్తి అయిన కంట్రాక్టు పనులను టెండర్లు కోరకనే ఎస్టిమేటు రేట్లకు ఈ కులంవారికి మంజూరు చెయ్యవలసిందనీ ఆంధ్ర రాష్ట్రమును త్వరలో ఏర్పాటు చెయ్యవలసిందనీ ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానాలు చేశారు.

ఆంధ్ర ఆస్తిక మహాసభ వాయిదా

కాకినాడ, జనవరి 10—

ఈ నెల 14 వ తేదీనుంచి 16 వ తేదీవరకు జరపడానికి మొదట నిర్ణయింపబడ్డ కాకినాడ బ్రహ్మసమాజ వజ్రోత్సవం, 20 వ ఆంధ్ర ఆస్తిక మహాసభ ఆంధ్రదేశంలోని యితర సమాజాల కోరికపై వాయిదా వెయ్యబడినవి. ఎప్పుడు జరిగేది తరువాత తెలియజేయబడుతుంది.

మద్రాసు, జనవరి 10—

మద్రాసుప్రభుత్వం విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్ న్యూఢిల్లీనుంచి విమానంలో నేటిసాయంకాలం చెన్నపురివచ్చారు.

సభలు : సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ యూనియన్ కార్యవర్గ సమావేశం 16 వ తేదీ మధ్యాహ్నం 2-30 లకు తణుకు (పశ్చిమ గోదావరిజిల్లా) రహదారి బంగళాలో జరుగుతుంది.

• • •

తూర్పు కృష్ణాజిల్లా గాంధీ జాతీయ స్మారకనిధి సంఘ కార్యవర్గ సమావేశం 16 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బందరులో జరుగుతుంది.

• • •

బందరు తాలూకా అర్తమూరు దేవరవాడి గ్రామంలో ఈ నెల 19 వ తేదీ నుంచి 25 వ తేదీవరకు శివసప్తాహ మహోత్సవాలు జరుపబడుతవి.

• • •

శ్రీ రాజా రంగయ్యప్పారావు యోన్నత పాఠశాలా పూర్వ విద్యార్థి సంఘ 29 వ వార్షికోత్సవం, జనవరి 16 వ తేదీన జరుగుతుంది. పూర్వ విద్యార్థులందరు ఉత్సవానికి హాజరు కావలసిందిగా కార్యదర్శి ఓగిరాల వెంకటాచలపతి రావుగారు కోరుతున్నారు.

శ్రీ చిట్టి ప్రభృతులపై క్రమశిక్షణ చర్య రద్దు

రాష్ట్రపతి పట్టాభి ఉత్తరువు

న్యూఢిల్లీ, జనవరి 10—

శ్రీయుతులు మరుపిళ్ళ చిట్టి, చంద్రయ్యనాయుడు బాపినీడుగారలు రెండేండ్లవరకు కాంగ్రెస్ అధికార పదవులలో వుండరాదని లోగడ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం తీసుకున్న క్రమశిక్షణ చర్యను రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు రద్దు చేశారు.

ఈ సందర్భంలో అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ క్రిందివిధంగా ప్రకటించింది:—

"శ్రీయుతులు బాపినీడు, చంద్రయ్యనాయుడుగారలు తమపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం తీసుకున్న క్రమశిక్షణ చర్యపై అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాదుకు అప్పీలు చేశారు. ఆయన వారిద్దరిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యను రద్దుచేశారు. అటుతర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం వారిద్దరినీ వారి పదవులలో వుండనిచ్చింది.

"శ్రీ మరుపిళ్ళ చిట్టిగారిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యను రాష్ట్రపతి పట్టాభి పరిశీలించి, దానిని రద్దుచేశారు. ఈ సంగతి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి తెలుపబడ్డది."

యూనివర్సిటీ కమిషన్

న్యూఢిల్లీ, జనవరి 10—

డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతక్రింద నియమింపబడిన యూనివర్సిటీ కమిషన్‌వారు ఈ నెలాఖరులోగా హిందూ విశ్వ విద్యాలయానికి వస్తారని తెలుస్తున్నది.

యూనివర్సిటీ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ షాను యునైటెడ్‌ప్రెస్ విలేఖరి ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో విద్యా ప్రచార వ్యయాన్ని గురించి ఆయన ఇలా అన్నాడు:—

"నిజాం ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌లో నూటికి తొమ్మిది వంతులు విద్యా ప్రచారానికి కేటాయిస్తున్నది. మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో దీనికి రెట్టింపుకు, పైగా వ్యయం జరుగుతున్నది.

విద్యాబోధనా సమస్యనుగురించి మాట్లాడుతూ, దక్షిణాది వారంతా ఇంగ్లీషు వుండాలంటున్నారని, ఉత్తరాదివారు మాత్రం హిందీ కావాలంటున్నారని అంటూ అంతిమనిర్ణయ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే నని చెప్పారు.

వేరుశెనగ పంట

న్యూఢిల్లీ, జనవరి 10—

ఇండియన్ యూనియన్ అంతటా (హైదరాబాద్ సంస్థానంతో సహా) 1947-48 సంవత్సరంలో 79,79,000 ఎకరాల భూమిలో వేరుశనగ పంటవేస్తే, 1948-49 వ సంవత్సరంలో 70,13,000 ఎకరాల నేలలో మాత్రమే వేరుశనగ వెయ్యడమయిందనీ, అంటే నూటికి 12 1/10% వంతులు తగ్గిందనీ ఇండియాప్రభుత్వం వ్యవసాయశాఖద్వారా తెలియవస్తున్నది.

1948 సెప్టెంబర్ మాసాంతంవరకుగానీ, అక్టోబర్ ప్రారంభంవరకుగానీ ఈ అంచనాలు వర్తిస్తవి. అప్పటివరకు మొత్తంమీద పంట బాగానే వున్నట్లు తెలిసింది.

చెన్నపురిలోని తంత్రితపాలాశాఖ ఉద్యోగులు

సమ్మె జరిపేవిషయమై బ్యాలట్ తీసుకొంటున్నారట

మద్రాస్, జనవరి 11—

చెన్నపురిలోని తంతి, తపాలా శాఖ పనివారలు, తమ యూనియన్ సుప్రీంకౌన్సిల్ ఆదేశం ననుసరించి, సమ్మె జరిపేవిషయమై బ్యాలట్ తీసుకొనడం నిన్నటినుంచి ప్రారంభించినారని, జనవరి 15 వ తేదీకి ఈ కార్యక్రమం పూర్తికాగలదని తెలుస్తున్నది.

తూర్పు పంజాబ్‌లో

అంబాలా, జనవరి 10—

సమ్మె జరిపేవిషయమై తూర్పు పంజాబ్ తంతి తపాలా శాఖ పనివారలు మొన్నటినుంచి బ్యాలట్ తీసుకొంటున్నారు. జనవరి 15 వ తేదీకి ఈ కార్యక్రమం పూర్తి అవుతుంది.

శ్రీ రామచంద్ర ప్రకటన

సిమ్లా, జనవరి 10—

తూర్పు పంజాబ్ రైల్వే కార్మికులలో అధిక సంఖ్యాకులు సమ్మెకు ప్రతికూలురని శ్రీ రామచంద్ర (ఇండియన్ నేషనల్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి) నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

సమ్మెచేయడం "తెలివిమాలినపని" అని కూడా వారు భావిస్తున్నారని వెల్లడించారు. అయితే రైల్వేబోర్డు "పేకమిషన్" సిఫారసులను తక్షణం అమలుపరచాలని వక్కాణించారు.

శ్రీ వి. పి. మీనన్

పుదుక్కోట, జనవరి 11—

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ వచ్చేనెల పుదుక్కోట సంస్థానానికి వస్తారని తెలుస్తున్నది.

వినోద వీధి

నవరసు రేటు

మద్రాసు, జనవరి 11—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరసు బిళ్లధర	74. 8.0
పౌను బంగారం	114. 2.0
మూసా బంగారం	112. 0.0
వెండి కడ్డీలు	160. 0.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(381 పౌనులు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర	146. 0.0	147. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	319. 0.0	320. 0.0

కొబ్బరినూనె

(38 పౌన్లు) గల డబ్బి 1 కి	84. 8.0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	84. 0.0

ఆముదం

(500 పౌన్లు) బారువ	340. 0.0	345. 0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, జనవరి 11—

నేటి ఓపెనింగు	32.24
నేటి క్లోజింగు	32.47

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ త్రయోదశి గురువారం జనవరి 13-వ తేదీ

త్రయోదశి ఉదయం 8-30 గంటలవరకు
మృగశిర నక్షత్రం పగలు 10-33 గంటలవరకు
వర్జ్యం: సా॥ 6-33 నుంచి 8-4 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, జనవరి 14]

విజయవాడ

367.1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు (రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి: డి. సుబ్బారావు, 7-30 ఫిడేలు: కోట రామకృష్ణయ్య, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 గాత్రపాట, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 పేరంటము, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 6-10 స్థానిక వార్తలు; 6-20 గీతావళి: డి. సుబ్బారావు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7-15 తెలుగులో వార్తలు; 7-30 చిత్రవాణి (రికార్డులు). 7-45 తెలుగు సాహిత్య దీపావళి: తిమ్మకవి పారిజాతాపహరణం తెలుగులో ప్రసంగం, కోవెల్ల శివకామేశ్వరరావు, 8 గంటలకు ఫిడేలు: కోట రామకృష్ణయ్య: 8-30 గాత్రపాట; 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 9-15 హరికథా కాలక్షేపం; 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211-3 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు స్వాగతం; 7-10 కె. వెంకటరామయ్యర్ (రికార్డులు). 7-30 గాత్రపాట: కాంతామణి, మాధవరావు; 8-15 సినిమా రికార్డులు; 8-30 వేణుగానం: టి. కృష్ణమూర్తి అయ్యర్. మధ్యాహ్నం 12-30 రసికరంజనీసభ విద్యార్థుల కార్యక్రమం; 1-40 సినిమా రికార్డులు; 2-5 వేణుగానం: (నిలయ విద్వాంసులు); 2-15 ఫిడేలు: టి. ఎన్. తాతాచారి; సాయంత్రం 4-0 గంటలకు గాత్రపాట: తళక్కుడి అయ్యస్వామి, 5-30 గాత్రపాట: ఎస్. సురభి, 6-20 గాత్రపాట: ఆరణి దామోదరాచార్యులు, 7-15 సినిమా రికార్డులు; 7-45 గానసుందరి, (రికార్డులు); 9-40 శ్రోతల కోరిక రికార్డులు, 10-0 గంటలకు గీత గోవింద గానము.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.48 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 తెలుగులో వార్తలు; 7-30 ప్రపంచ సమీక్ష: ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్య, 9-30 స్వాగతాన్ రికార్డులు.

శ్రీ చింతా వెంకట్రామయ్యగారి అస్తమయం

మద్రాసు, జనవరి 10—

కూచిపూడి నాట్యకళాపితామహుడు శ్రీ చింతా వెంకట్రామయ్యగారు ఈ నెల 6 వ తేదీని కూచిపూడి అగ్రహారంలోని స్వగృహంలో స్వర్గస్థులైనారు. ఆయన వయస్సు సుమారు 90 సంవత్సరాలు. ఆయన తనజీవితాన్ని నాట్యకళకే ధారపోసి అనేకమందికి విద్యనేర్పిన నాట్యాచార్యుడు.

భోపాల్ లీనీకరణ సమస్య

ఎన్నికలద్వారా పరిష్కరించాలి

సంస్థాన ప్రధాని వివరణ

భోపాల్, జనవరి 11—

"భోపాల్ సంస్థాన లీనీకరణోద్యమం అనుచితం. అది జరగాలని సలహాయివ్వడంకూడా ఉచితం కానేరదు. కాగా, సంస్థానవాసులు, వెలపలివారుకూడా ఈ సమస్యలోని క్లిష్టతను పూర్తిగా గ్రహించడం మంచిది." అని సర్దార్ పటేల్‌తో సంభాషించి తిరిగివచ్చిన సంస్థాన ప్రధాని శ్రీ చతుర్నారాయణ్ మాలవీయ నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు. ఇంకా యిలా అన్నారు:—

"ఆర్. ఎస్. ఎస్. సానుభూతిపరులు, ప్రచ్ఛన్న రాజకీయ కార్యకర్తలూ లీనీకరణోద్యమంచాటున తమ ఆటలు సాగిస్తున్నారనడానికి ప్రభుత్వంవద్ద కావలసినంత సాక్ష్యంవుంది. లీనకరణోద్యమం న్యాయమైన, ప్రజాస్వామిక విధానాలపై కొనసాగేవరకు దానిని అణచివేయడానికి సంస్థాన ప్రభుత్వం ఎప్పుడూ పూనుకోదు. ఇండియాలోని ఇతర ప్రాంతాలలోలాగా, భోపాల్ సంస్థానంలో కూడా ఆర్. ఎస్. ఎస్. ఉద్యమాన్ని అణచివేయడంకోసమే, దాని ఊరేగింపులను, సభలను నిషేధించడం జరిగింది. ఆర్. ఎస్. ఎస్. వారు, అసంతృప్తులయిన స్టేట్ కాంగ్రెస్‌వారు కొందరు కొందరు స్వార్థపరుల ప్రోత్సాహంతో సంస్థాన ప్రజల పరిపాలనకు సవాలుగా ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. అయినా ఈ ఉద్యమము సంస్థానంలో నెలకొన్న ప్రజా ప్రభుత్వాన్ని కదిపివేయజాలదు.

సంస్థాన లీనీకరణ సమస్యను నిర్ణయించవలసినవారు ప్రజలే గనుక ఈ విషయంలో సంస్థాన ప్రభుత్వం తటస్థవైఖరిని అవలంబించి వున్నది. వ్యక్తిగతాభిప్రాయాలు ఎలావున్నా ప్రజాభిప్రాయానికి కట్టుబడుతానని భోపాల్ నవాబ్ కూడా స్పష్టపరిచాడు. కాగా, ఈ సమస్య భోపాల్ నవాబుకూ, సంస్థాన ప్రజామండలికి ఏర్పడిన ఒడంబడిక ...

ప్లెబిసైట్ అవసరంలేదని

సి. పి. స్పీకర్ సూచన

భోపాల్‌లో "దుర్దినం"

సి. పి. లోనో, మధ్యభారత్‌లోనో చేరక తప్పదని శ్రీ గుప్త వివరణ

15 వ ఆంధ్ర నాటక కళాపరిషత్తు



ఏలూరులో జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్తు మహాసభ అధ్యక్షుల ఊరేగింపు. మహాసభ అధ్యక్షులు శ్రీ స్థానం నరసింహారావు, ప్రారంభోపన్యాసకులు శ్రీ రాజమన్నార్, నాటక ప్రదర్శనోత్సవ ప్రారంభకులు శ్రీ హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ ప్రభృతులు రెండు చిత్రాలలోను కలరు.

సేవింగ్సు ప్రణాళిక

"కేపిటలిస్టుల పెత్తనానికి విరుగుడు"

ఆచార్య రంగా ప్రకటన

నాగపూర్, జనవరి 11—

ఆర్థిక విషయాలలో పొదుపరితనాన్ని గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీచేసిన తీర్మానాన్ని వ్యాఖ్యానిస్తూ యునైటెడ్ ప్రెస్ విలేఖరితో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆచార్య రంగా ఇలా అన్నారు:—

"ఇండియా పారిశ్రామికాభివృద్ధిని ఇండియన్ పెట్టుబడిదారులు చూపుతున్న అయిష్టతకు తగిన సమాధానమే "స్మాల్ సేవింగ్స్ స్కీము" (కొద్ది మొత్తాలను నిల్వచేసుకోవడం) మన ప్రభుత్వాన్ని తమ పిడికిలిలో వుంచుకోవాలని ఇండియన్ కేపిటలిస్టులు చూస్తున్నారు. కనకనే ఎన్నిక సౌకర్యాలు కలగజేసినవారికి తృప్తికలగకుండావుంది. కనక సేవింగ్స్ స్కీము ప్రకారం ప్రభుత్వంవారు సాలీనా మూడుకోట్ల రూపాయలను వసూలు చేయగలిగేట్టు మనమంతా సహాయంచేస్తే, కేపిటలిస్టుల కంట్రోలునుగురించి మనం భయపడవలసిన అవసరంవుండదు."

"గాంధీ ఘాట్"

జనవరి 15 వ తేదీన పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం

కలకత్తా, జనవరి 12—

జనవరి 15 వ తేదీన ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇక్కడ "గాంధీ ఘాట్"కు ప్రారంభోత్సవం చేస్తారు. ...

పండిట్ పంత్

శ్రీ అశుతోష్‌లహిరి

బ్లాక్‌మార్కెటింగ్ నిర్మూలన

ప్రత్యేకపు పోలీసుదళ నిర్మాణానికి మద్రాసు మంత్రివర్గం ఆర్థికవిషయక ఉపసంఘం ఆమోదం

మద్రాస్, జనవరి 12—

బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్ని నిర్మూలించడానికి ప్రత్యేకంగా పోలీసుదళాన్ని నిర్మించాలనే ప్రతిపాదనను మద్రాను మంత్రివర్గానికి చెందిన ఆర్థిక స్థాయిసంఘం నిన్నసాయంకాలం జరిపిన సమావేశంలో ఆమోదించినట్లు తెలుస్తున్నది. ఈ ప్రతిపాదనను మంత్రివర్గం యింకా ఆమోదించవలసివున్నది.

ఈ ప్రణాళికప్రకారం రాష్ట్రం ఎనిమిది ప్రాంతాలుగా (మూడేసిజిల్లాలు ఒక్కొక్కప్రాంతంగా) పరిగణించబడుతుంది. డి. ఎస్. పి. ది పై. ఎస్. పి. హోదాకల పోలీసు ఆఫీసర్ల అధికారంకింద ఆ ప్రాంతాలు వుంటవి. పోలీసు ఇన్‌స్పెక్టర్లు, ఇతర ఉద్యోగులుకూడా నియమించబడుతారు. మొట్టమొదట ఆరునెలలకే వీరు ఉద్యోగంలోకి తీసుకోబడుతారు.

ఇదివరలో పెక్కుకంట్రోల్స్ అమలులో వున్నప్పుడు అక్రమవ్యాపారం నిర్మూలించడానికి ప్రత్యేక సిబ్బంది పనిచేస్తుండేది. కంట్రోల్స్ రద్దుచేయగానే ప్రత్యేక సిబ్బంది తొలగించబడిన సంగతి పాఠకులకు విదితమే.

ఫిర్కా డెవలప్‌మెంట్

ఆఫీసర్ల విధుల వివరణ

మద్రాసు, జనవరి 11—

సర్దార్ వల్లభాయిపటేల్

త్వరలో దక్షిణభారతం సందర్శన

ఇండియా మంత్రుల చెన్నపురి సందర్శనం

1947 లో నేరాలు

ఆ క్రిందటి సంవత్సరంలోకంటె పెచ్చుపెరిగినవట

మద్రాసు, జనవరి 11—

చెన్నరాష్ట్రంలో 1946 లో కన్నా మరుసటి సంవత్సరంలో నేరాలు విశేషంగా జరిగినవని 1947 లో పోలీసుశాఖ నిర్వహణను సమీక్షిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

1947 లో జరిగిన వివిధములైన నేరాలసంఖ్య క్రింద తెల్పబడింది. బ్రాకెట్లలోని సంఖ్య 1946 కు సంబంధించినది.

పెద్దనేరాలు—50,109 (44,904)

చట్టవిరుద్ధంగా జరిగిన నేరాలు— 2,07,579 (1,53,090)

హత్యలు—1,161 (1,165)

కాగ్నయిజబుల్ కేసులు—6,900 (63,781)

ఆస్తి నష్టంచేసిన నేరాలు— 2,53,501 (2,27,124)

న్యూసెన్సు కేసులు—2,53,501 (2,27,124)

నిరుద్యోగం, కల్లోలాలు, వ్యావసాయిక వివాదాలు పెచ్చుపెరిగిపోవడం వల్ల నేరాలు కూడా పెరిగిపోయినవని ప్రభుత్వం ఈ సందర్భంలో పేర్కొన్నది.

పారిశ్రామిక మంత్రుల సమావేశం

ఒరిస్సా బియ్యం

పాకిస్తాన్ ప్రభుత్వంలో ప్రొఫెసర్‌కు ఉపమంత్రి పదవి

ఇండో-పాకిస్థాన్ వివాదాంశాల పరిష్కారం

ఢిల్లీ ఒడంబడికకు కరాచీ ఆమోదం

కరాచీ, జనవరి 11—

ఇండియాకు పాకిస్తాన్ ముప్పత్తి

సర్వే సాధనసామగ్రి పంపిణీ సమస్య

కరాచీలో ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల ఉపసంఘం సమావేశం

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com- pound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 12
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
14-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806670

ఫుజో సేనాని ఖైదీ

[illegible], జనవరి 12—

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 200 మైళ్ళ దూరంలోని ఫుజో రంగంలోని చైనీస్ ప్రభుత్వ సేనాని జనరల్ లీయుంగ్ తమకు ఖైదీగా చిక్కినట్లు నేడు ఇక్కడ వినిపించిన కమ్యూనిస్టు రేడియో ప్రకటన తెలుపుతున్నది.

సెలవు

జనవరి 14 వ తేదీ శుక్రవారం సంక్రాంతి. 'ఆంధ్రప్రభ' కార్యాలయానికి సెలవు. అంచేత జనవరి 15 వ తేదీన పత్రిక వెలువడదు. పునర్దర్శనం జనవరి 16 వ తేదీ ఆదివారం.

మేనేజర్.

"స్వరాజ్యం సార్థకం కావడం భాషాప్రయుక్తరాష్ట్రాలు ఏర్పడితేనే"

పరిపాలనా సౌలభ్యం దృష్ట్యానైనా చెన్నరాష్ట్రాన్ని విభజించక తప్పదని రాష్ట్రపతి ఉద్ఘాటన

ఆంధ్రరాష్ట్రోద్యమం ఫలోన్ముఖం కానున్నదని ఆశాభావ ప్రకటన

'ఈర్ష్యాజాడ్యంనుంచి కోల్కొంటే ఆంధ్రజాతికి మహోజ్జ్వల భావి"

మద్రాసు, జనవరి 13—

భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సిద్ధాంతాన్నిగురించి కాంగ్రెస్ ఇదివరకు చెప్పిన దానికి ఇప్పుడు మార్పు ఏమీలేదని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య నిన్న సాయంకాలం విక్టోరియా పబ్లిక్‌హాలులో చెన్నపురి ఆంధ్రమహాసభ చేసిన సన్మానసభలో మాట్లాడుతూ చెప్పారు.

భాషాప్రయుక్తంగా కాకపోతే, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యానైనా రాష్ట్రాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించక తప్పదని, కూడా డాక్టర్ పట్టాభిగారు ఉద్ఘాటించారు.

ఒక భాషాప్రాంతంలో రెండు రాష్ట్రాలుండవచ్చునని, రెండు లేక అంతకుమించిన భాషాప్రాంతాలలో ఒకే రాష్ట్రం వుండటం అసంభవమని అన్నారు. ఈ సిద్ధాంతంమీదనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రోద్యమం ఆధారపడివున్నదని తెలియజేశారు.

1913 లో బాపట్లలో దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారితో ప్రారంభించబడిన ఆంధ్రరాష్ట్రోద్యమం, నేడు కృష్ణా, గోదావరుల వలె, విశాలమై, మహాప్రవాహంగా వెల్లువలై ప్రవహిస్తూ సాగరసంగమానికి సిద్ధంగావున్నదని [illegible] దగ్గరవున్న వేగం, [illegible] ధ్వని లేక రాజమహేంద్రవరం దగ్గరవలె గంభీరత, ప్రశాంతిని ఆంధ్రోద్యమం నేడు కలిగివున్నదని వివరించారు.

భాషారాష్ట్ర నిర్మాణసమస్యలను పరిశీలించడానికి వర్కింగ్‌కమిటీ నియమించిన ఉపసంఘంలో సభ్యుడుగా, తాను ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి శక్తికొలది కృషిచేస్తానని ఆంధ్రులకు హామీ ఇచ్చారు.

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి చెన్నపురి ఆంధ్ర మహాసభ సభ్యులు నిన్న సాయంకాలం సన్మానం చేశారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు గారితో కలిసి డాక్టర్ పట్టాభిగారు చెన్నపురి ఆంధ్రమహాసభకు వచ్చినప్పుడు చెన్నపురి ఆంధ్రమహాసభ అధ్యక్షులు, మద్రాసుహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ తదితర ఆంధ్ర ప్రముఖులు స్వాగతం చెప్పారు. విక్టోరియా పబ్లిక్ హాలు ప్రాంగణంలో తేనీటివిందు జరిగింది. ఈ విందులో అనేకమంది ఆంధ్ర, తమిళనాయకులు, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు. విందు పూర్తికాగానే విక్టోరియా పబ్లిక్ హాలులో మహాసభ జరిగింది. డాక్టర్ పట్టాభిగారు అక్కడకు రాగానే, అక్కడ సమావేశమైన ప్రజలంతా హర్షధ్వానాలు చేశారు.

శ్రీ టి. జి. కమలాదేవిగారి వందేమాతర గీతంతో సభా కార్యక్రమం ప్రారంభమైంది. సన్మానపత్రాన్ని అధ్యక్షులు శ్రీరాజమన్నార్‌గారు చదివి, దానిని రజతపేటికలో వుంచి, డాక్టర్ పట్టాభిగారికి సమర్పించారు.

డాక్టర్ పట్టాభిగారి నేటి రాష్ట్రపతిత్వంమువలన ఆంధ్రజాతికి కలిగిన గౌరవప్రతిష్ఠల్ని గురించి, డాక్టర్ పట్టాభిగారి విశిష్ట పరిశీలనాశక్తి, గుణసంపత్తి, మేధాశక్తి, వక్తృత్వ నైపుణి, వాదపటుత్వము, స్వార్థరాహిత్యము, ప్రజాసేవాభిలాష కార్య నిర్వహణ కౌశలాన్ని గురించి ఆ సన్మానపత్రంలో ప్రశంస జరిగింది.

అనంతరం శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు డాక్టర్ పట్టాభిగారినిగురించి "శ్రీ పట్టాభి" అన్న శీర్షికలో రచించిన పద్యాలను చదివారు. తరువాత డాక్టర్‌గారు సన్మాన పత్రానికి సమాధానంచెబుతూ తెలుగులో గంటసేపు ఉపన్యసించారు.

"రాష్ట్రపతి పదవిని అలంకరించిన తరువాత సన్మానాలుచేస్తూ త్యాగమూర్తిగా నన్ను వర్ణించడం జరుగుతున్నది. కాని త్యాగధనులైన ఆంధ్రమహాపురుషులు అనేకమంది వున్నారు. వారితో పోల్చినప్పుడు నేను ఏమాత్రం త్యాగమూర్తినికాను. [illegible] ఆంధ్రజాతియొక్క [illegible] పునాదులువేసి, [illegible] జాతియువాదిగా వ్యవహరించిన [illegible] పంతులుగారు వున్నారు. ఆంధ్రవిద్యా[illegible] విద్యాదానానికి పునాదివేసిన ఆంధ్రవిశ్వవిద్యాలయ [illegible] పంతులుగారు వున్నారు. ఆంధ్ర వార పత్రికను ప్రారంభించి, ఆంధ్రజాతికి చైతన్యాన్ని కలిగించిన దేశోద్ధారక శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు వున్నారు. మన ఆంధ్రకేసరి, శ్రీ సాంబమూర్తి ప్రభృతులు వున్నారు. వీరితో పోల్చి చూచినప్పుడు నేనుచేసిన త్యాగం త్యాగంకాదు.'

"ఒకరిని ఆదిగవలసిన స్థితిలో లేకుండా, ఒకరికి కీడ్పాగలిగిన శక్తిలేకుండా, కడుపులోని నీళ్ళు కదలకుండా జీవితం గడిపాను. గత 35 సంవత్సరాలుగా అలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యుడుగా వున్నాను: ఈ సభ్యత్వం ఎప్పటికి ఊడుతుందా అని అనుకుంటున్న స్థితిలో రాష్ట్రపతిత్వం వచ్చి, దాన్ని శాశ్వతం చేసివేసింది."

"ఆంధ్రోద్యమాన్ని 1913 లో బాపట్లలో దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు ప్రారంభించారు, అంతకు పూర్వమే 1908 లో దేశోద్ధారక శ్రీ నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర వారపత్రికను ప్రారంభించి, ఆంధ్ర రాష్ట్రోద్యమ ప్రవాహానికి పూనుకున్నారు. 1921 నాటికి భాషాప్రయుక్తంగా కాంగ్రెస్ రాష్ట్రాల నిర్మాణం జరగడంతో మన ఉద్యమానికి, మన ఉద్యమ లక్ష్యానికి ఒక విశిష్టవ్యూహం ఏర్పడింది."

"అయితే మనకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే వాంఛ విస్మృతాతుల పునరుద్ధరణోద్యమం వంటిది కాదు. దేశసమష్టి క్షేమాన్ని, ప్రజల పురోభివృద్ధిని ప్రధానాశయంగా పెట్టుకొని భాషా రాష్ట్రోద్యమం ప్రారంభమైంది. ఏవి మూలసూత్రాలను సిద్ధాంతాలను గాంధిజీ అంగీకరించారు. కాంగ్రెసు ఆమోదించింది."



బుధవారం చెన్నపురి చేరిన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి

"ఈ సమస్యాపరిష్కారం ప్రత్యేక కమిటీలు, కమిషన్ల పరిశీలన అంతా ముగిసి ఇప్పుడు ముగ్గురు సభ్యులతో కూడిన ఉపసంఘం చేతులలోకి వచ్చింది ఈ ముగ్గురిలో నేను కూడా వున్నానని మీకు తెలుసు. నేను ఏమిచేస్తానో, ఏమిచేయ సిద్ధంగావుంటానో మీకు తెలుసు. అయితే ఈ ముగ్గురులోనూ, ఇద్దరు ఏకమైతే, సమస్య పరిష్కారం అవుతుందన్నమాట (నవ్వు) తనకు నాకు తోడు మరొకరిని మన వైపుకు త్రిప్పుకోగలిగినా" అన్నమాట. (హర్షధ్వానములు)

"చతుష్షష్టి కళలు, జంప్పన్నరాజ్యాలు అని మన పెద్దలు చెప్పారు. ఇది నేడు మనకు కనిపిస్తున్నది. సమ్స్థానాల యూనియన్‌లకు పెట్టుకొంటున్న పేర్లు చూస్తే ఇది మనకు బోధపడుతుంది."

"విస్తీర్ణాన్నిబట్టి చూసినా, జనాభానుబట్టి చూసినా, ఇండియాలోని భాషాప్రాంతీయులలో మనది ద్వితీయ స్థానం. కనక మనకు ప్రత్యేక పరిపాలనా కేంద్రం అత్యవసరం."

"అయితే మనవారిలో కొందరు వేరే రాష్ట్రం కావాలంటారు. ఈ కోర్కెలో తప్పులేదు. కావడం

(మిగతా 4 వ పేజీలో)

"విందులు వలదు సుమీ!"

—రాష్ట్రపతి హెచ్చరిక

మద్రాసు, జనవరి 12—

"కడుపునిండా తిండిలేక ఆకలిబాధతో ప్రజలు నకనకలాడుతుండగా, అష్టకష్టాలకు లోనై శరణార్థులు అలమటిస్తుండగా మనం విందులు కుడవడం తగదు." అని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు, తన గౌరవార్థం యేర్పాటుచేసిన స్వాగతసభలకు రావలసిందని మిత్రులు ఆహ్వానించిన సందర్భంలో ఉద్బోధించారు.

"ఇట్టి సమావేశాలలో అతిథులకు ఫలాహారాలతో విందుచేసే ఆచారానికి స్వస్తి చెప్పాలి. ఈ విషయంలో చెన్నరాష్ట్రం ఇతర ప్రాంతాలకు మార్గదర్శకం కావాలి" అనికూడా ఆయన అన్నారు.

రిపబ్లిక్ పునరుద్ధరణ: డచ్ సేనల ఉపసంహరణ

ఇండొనీసియా సమస్యా పరిష్కారానికి భద్రతాసంఘంలో అమెరికా, చైనా, నార్వేలు సంయుక్తంగా ప్రతిపాదించనున్న తీర్మానం

లేక్‌సక్సెస్, జనవరి 12—

ఇండొనీసియన్ సమస్యా పరిష్కారానికై భద్రతాసంఘంలో అమెరికా, చైనా, నార్వేలు శుక్రవారంనాడు నాలుగు నిశ్చిత ప్రతిపాదనలు చెయ్యగలవని భావించబడుతున్నది.

ఈ మూడురాజ్యాలు క్రింది ప్రతిపాదనలను చెయ్యవచ్చునని అంటున్నారు:

ఒకటి—డచ్‌వారు పోలీసు చర్యలను ప్రారంభించక పూర్వం గల రిపబ్లికన్ ప్రభుత్వం తిరిగి అధికారానికి రావడం;

రెండు—డచ్ సైన్యాలు నిర్గమించడం;

మూడు—ఇండొనీసియా అంతటా రాజ్యాంగ పరిషత్తు సభ్యుల ఎన్నికలు జరపడానికి ఒక తేదీని నిర్ణయించడం;

నాలుగు—ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ కు సార్వభౌమ ప్రభుత్వానికి సంపూర్ణాధికారాన్ని అప్పగించడానికై గడువుగురించి ఒడంబడిక చేసుకొనడం. ఇదేసమయంలోగా డచ్ సైన్యాలు పూర్తిగా నిర్గమించడం.



చెన్నపురి విమానాశ్రయంలో శ్రీ కళా వెంకటరావుగారు

ఎ. ఐ. సి. సి. కార్యాలయ నిర్వహణ

శ్రీ కళా వెంకటరావుగారికి బాధ్యత అప్పగింత

మద్రాసు, జనవరి 13—

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు గారు నిన్న సాయంత్రం ఢిల్లీనుంచి చెన్నపురికి చేరుకొన్న వెంటనే "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ, పార్లమెంటరీ కార్యకలాపాలు, కాంగ్రెస్ కోశాంగవిషయాలు, కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన వ్యవహారాలు తనకు అప్పగింపబడినవనీ, ఢిల్లీలోని అలిండియా కాంగ్రెస కమిటీ కార్యాలయానికి కూడా తానే నిర్వాహకుడుగా వుండగలననీ వక్కాణించారు.

ఢిల్లీలోని అలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కొంతవరకు విస్తరిల్లింపనీ. ఇప్పుడు దాదాపు 60 మందికి పని కల్పించగల వివిధ శాఖలు దానిలో కలవనీ ఆయన అన్నారు.

రెండవ కార్యదర్శి శ్రీ శంకరరావు దేవ్‌కు ఆర్థిక, ఆర్థిక జనోద్ధరణ కార్యక్రమాలు అప్పగించబడినవట. కాంగ్రెస్ విదేశాంగవిధానాన్ని కూడా ఆయనే పరిశీలిస్తూ వుంటారు.

శ్రీ కళా వెంకటరావుగారు ఒక ప్రశ్నకు బదులు చెబుతూ, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ సంస్థ [illegible] దానిని [illegible] గలదనీ. అట్టి కార్యక్రమమేదీ లేకుండా ఏ పార్టీ కూడా జనసామాన్యపు ఆదరాభిమానాలను చూరగొనజాలదనీ ఆయన అన్నారు.

మద్రాసు జమీందారీవిలయన గవర్నర్-జనరల్ ఆమోదం [illegible] లభించగలదని తన అభిప్రాయమనీ. కింద[illegible] ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ చేసిన వాగ్దానాన్ని చెల్లించుకొనడం తప్ప ఇది మరొకటి కాదనీ కూడా ఆయన అన్నారు.

జనవరి 21 వ తేదీ, ఆ ప్రాంతాల కాసు [illegible] మంత్రి [illegible] ప్రకటన చెయ్యగలరనీ ఆయన వక్కాణించారు.

జనవరి 23 వ తేదీన ఢిల్లీకి తిరిగి వెళ్ళి కాంగ్రెస్ సెక్రటేరియట్ నిర్వహణబాధ్యతను స్వీకరించగలనని తాను ఆశిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఇకమీదట ఢిల్లీలో ఆయన ప్రధాన కార్యాలయం.

శ్రీ కళా వెంకటరావుగారిని కలిసికొనే నిమిత్తం చాలమంది మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయన ఇంటివద్దకు వచ్చారు. ఆయనకు [illegible] అభినందన సందేశాలుకూడా అందినాయి.

శ్రీమతి సరోజినీ నాయుడు

అలహాబాద్, జనవరి 11—

శ్రీమతి సరోజినీనాయుడు(యు. పి. గవర్నర్) నేడు అలహాబాదు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సంస్థను దర్శించి, దానిలో మహిళాశాఖ నిర్వహిస్తున్న విధులను ప్రశంసించారు "రెండు సంవత్సరాలు గడిచినమీదట తనకు నిరుద్యోగ స్థితి ఏర్పడుతుందని", అప్పుడు తానుకూడా ఉద్యోగంకోసం ఈ సంస్థలో తన పేరును రిజిస్టర్ చేసుకోవలసి వస్తుందని ఆమె ఛలోక్తి విసిరినారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 14 శుక్రవారం

గ్రామీణ నాయకత్వం

భాషాప్రయుక్త రాష్ట్రాల సమస్య సందర్భంలో అనేక అప్రస్తుత విషయాలను తడవడం జరుగుతున్నది.

"జాతీయత ఘనీభవించక ముందే ప్రాంతీయాభిమానాలను రెచ్చగొట్టడం తగునా?" అని ధర్మముద్ర వేస్తే వారు కొందరు.

"ఇప్పటికే అధికంగానున్న పరిపాలన వ్యయాన్ని మరింత పెంచడం భావ్యమా?" అని ముక్కుపై వ్రేలు వేసుకొనేవారు మరికొందరు.

"ఇది పదవులకోసం ప్రాకులాట మాత్రమే!" అని పెదవి విరిచేవారు వేరొక కొందరు.

"సరిహద్దుల వివాదాలు చెలరేగితే, కొంప మునిగిపోదా!" అని రొమ్ము బాదుకునేవారు మరొక కొందరు.

వీరందరు ఒక ముఖ్య విషయాన్ని మరచిపోతారు.

"మనం సాధించుకున్న స్వరాజ్యం సార్థకం కావడమేమి, మనం లక్షిస్తున్న ప్రజాస్వామ్యం అవతరించడమేమి, దేశ పరిపాలనలో ప్రజలు—ముఖ్యంగా గ్రామీణ ప్రజలు—అడుగడుగున—క్షణ క్షణం—పాల్గొన్నప్పుడే."—ఇదే ఆ ముఖ్యవిషయం.

వీరు నిన్న, మొన్నటివరకు "గ్రామీణ భారతదేశమే వాస్తవిక భారతదేశం" అని ఏకరువు పెట్టినవారే.

వీరు "గ్రామోద్ధరణే దేశోద్ధరణ" అని నిన్నటివరకు చిలకపలుకులు పలికినవారే.

వీరు "స్వరాజ్యసౌధానికి గ్రామపంచాయతీ పునాది కావా"లని శ్రీరంగనీతులు పోయినవారే.

నేటికైనా వీరు ఈ విషయాలను కాదనరు. కాదంటే తమకు పుట్టగతులుండబోవని వీరికి చక్కగా తెలుసు.

అందువల్ల పాత వినాదాలను మానకుండానే భాషాప్రయుక్త రాష్ట్ర విభజనను ప్రతిఘటించడానికి కుంటిసాకులను, గ్రుడ్డిసాకులను వెదుకుతున్నారు.

వీరి మాటలకు మోసపోక ప్రజలు—ముఖ్యంగా గ్రామీణ ప్రజలు—వీరికి వేయవలసిన కొన్ని ముఖ్య ప్రశ్నలివి:—

"మాకు తెలియని భాషలో—అది నేటివలె ఇంగ్లీషు కావచ్చు; రేపు జరగనున్నట్టు హిందీయో, హిందూస్థానీయో కావచ్చు—మీరు శాసనాలను చేసినా, ప్రభుత్వాన్ని నడిపినా, అది మాకు అడవిగోల మాత్రమే కాదా?"

"ఏదో ఒక పరభాషలో ప్రవేశమున్నవారే రాజనీతిజ్ఞులను, వ్యవహారదక్షులను గుర్తించి గౌరవించవలెననడం సబబు కాగలదా?"

"కేవలం ఏదో ఒక పరభాషరావన్నంతమాత్రంచేత మమ్ము మేము పాలించుకొనగల అవకాశం మాకు లేకుండా చేయడం మీకు తగునా?"

"మార్షల్ స్టాలిన్‌కు రష్యన్ తప్ప మరొక భాష తెలియదు; మార్షల్ చాంగ్‌కు తెలిసింది చైనీస్ మాత్రమే. దేశ పరిపాలనాబాధ్యతా నిర్వహణకు పర భాషాజ్ఞానం రష్యాలోను, చైనాలోను అవసరమని భావించబడితే, ఈ ఉభయులు నేడు తాము ఆక్రమిస్తున్న పదవులను ఆక్రమించగలిగేవారా?"

"మాలో నూటికి 90 మందికి చదువురాదు; నూటికి ఒక్కరికైనా పరభాష తెలియదు. ఇందువల్ల మేము శాసన నిర్మాణంతో, ప్రభుత్వ నిర్వహణతో జోక్యం పెట్టుకోరాదనడం స్వరాజ్యమే కాగలదా?"

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని ప్రతిఘటిస్తున్నవారిని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నిన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్ర మహాసభవారు తమకు చేసిన సన్మానసందర్భంలో ఇట్టి ప్రశ్నలనే ఇంతకంటె నిశితంగా—ఇంతకు మించిన ప్రాగల్భ్యంతో—అడగడం ముదావహం.

డాక్టరుగారు తెగవేసి చెప్పినట్లు "ప్రస్తుతం మనకు రాజ్యం వచ్చింది గాని, స్వరాజ్యం రాలేదు. చేజిక్కిన రాజ్యం స్వరాజ్యం కావడం భాషాప్రయుక్తంగా దేశ విభజన జరిగినప్పుడే."

మన గ్రామసీమలలో ఎందరో చాణక్యులున్నారు, యుగంధరులున్నారు, తిమ్మరుసులున్నారు. అక్షరజ్ఞానం లేకపోయినా, వీరు యుక్తాయుక్తాల నెరిగినవారు. పరభాషా ప్రవేశం లేకపోయినా, వీరు ప్రజ్ఞాధురంధరులు, అవకాశమిస్తే, వీరు దుర్నిరీక్ష్యంగా రాజ్యచక్రాన్ని త్రిప్పగలరు; అవసరం వస్తే, ధర్మదేవత ముఖాన్ని చూచి, తప్పు చేసిన కన్నకొడుకునైనా దండించగలరు.

ఈ రాజ్య తంత్రజ్ఞుల—ఈ ధర్మదేవతల—సేవాభాగ్యాన్ని దేశం పొందగలగడం ప్రతి ప్రాంతం ఆ ప్రాంతీయ భాషలో పరిపాలింపబడినప్పుడే.

ఈ సత్యాన్ని కానలేనివారు అంధులైనా కావాలి; ధూర్తులైనా కావాలి.

ఈ పరిణామాన్ని నిరోధించేవారు మూర్ఖులైనా కావాలి; ముష్కరులైనా కావాలి.

పశ్చిమ పంజాబ్‌లో పాకిస్తాన్ ప్రధాని పర్యటన

కరాచీ, జనవరి 12—

పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్ జనవరి 20 వ తేదీని బయలుదేరి, పశ్చిమ పంజాబ్‌లో పదిరోజులు పర్యటన చేయనున్నారు మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్ జనవరి 22 వ తేదీని పంజాబ్ యూనివర్సిటీ పట్టప్రదానోత్సవ సభలో స్నాతకోపన్యాసం చేస్తారు.

ఆంధ్రులకు రాష్ట్రపతి ఉద్బోధ

తమ ప్రాచీన భాషా, కళా, విజ్ఞాన వైభవాన్ని సర్వతోముఖంగా అభివృద్ధిపరచాలని హెచ్చరిక

మద్రాసు, జనవరి 13—

"ఒక వంక భారతదేశంలో వయోజన విధానంపై ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తూ, పరిపాలనలో వయోజనులకు భాగం తీసుకోమని చెబుతూ, మరొక వంక ప్రత్యేక రాష్ట్రవాంఛ మాత్రం అనుచితమని పేర్కొనడం ప్రజాస్వామ్యం కాజాలదు", అని అఖిలభారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు నేటి వుదయం చెన్నపురిలో ఆంధ్ర విజ్ఞానసమితివారు తనకు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యా పంతులుగారికి సన్మానపత్రం సమర్పించిన సందర్భంలో ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యా పంతులుగారు ప్రసంగిస్తూ ఇంగ్లీషుభాష ప్రాబల్యంవల్ల దేశభాషలకు కలిగిన అరిష్టాన్ని వివరించి ఇంగ్లీషుభాషా వ్యామోహాన్ని విడనాడి మన భాషను, విజ్ఞానాన్ని, సంస్కృతిని, వృద్ధిపరచుకోడానికి అహర్నిశమ కృషి చేయాలని ఉద్బోధించారు.

మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజా సభకు అధ్యక్షత వహించారు సర్ వేపా రామేశం, శ్రీ బులుసు సాంబమూర్తి శ్రీమాగంటి బాపినీడు, మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు మున్నగు ఆంధ్ర ప్రముఖులు సభకు విచ్చేశారు. ఉదయం 9.45 గంటలకు శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రిగారి "వందేమాతరం" ప్రార్థన గీతంతో సభా కార్యక్రమం ప్రారంభమైంది.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి మేథాసంపత్తిని, ప్రజ్ఞావిశేషాలను ప్రశంసిస్తూ "ఆంధ్ర చాణక్యుడ"ని జోహార్లు అర్పిస్తూ తానీ సందర్భంలో రచించిన కొన్ని పద్యాలను శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారు సభికులకు చదివి వినిపించారు.

అంతట ఆంధ్రవిజ్ఞానసమితి రాష్ట్రపతికి సమర్పించిన సన్మానపత్రాన్ని శ్రీ గిడుగు సీతాపతిగారు, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారికి సమర్పించిన సన్మానపత్రాన్ని శ్రీ కొత్తపల్లి శ్రీరామమూర్తిగారు (సమితి కార్యదర్శి) చదివినారు.

"ఒక ఆంధ్ర తేజస్వి రాష్ట్రపతిగా, ఒక ఆంధ్ర వీరుడు కార్యదర్శిగా భారతదేశ నైతిక కార్యకలాపాల నిర్వహణకు నియమింపబడడంవల్ల అఖిల భారతదేశానికి అఖండ విజయం, ఆంధ్రదేశానికి అత్యంతగౌరవం లభించిందన్న ఆశయాన్ని సమితివారు సన్మానపత్రాలద్వారా ప్రకటించారు. ఉభయుల కృషివల్ల ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సత్వరమే జరగగలదని విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు

అనంతరం సభాధ్యక్షురాలు శ్రీమతి అమ్మన్నరాజా ప్రసంగిస్తూ, ప్రత్యేక రాష్ట్రనిర్మాణానికి ముందు ఆంధ్రులలో ఐక్యతను సాధించడం అత్యావశ్యకమని హెచ్చరించారు, పట్టాభిగారు "జగమెరిగిన బ్రాహ్మణులని" వారినిగురించి విశేషంగా చెప్ప నవసరంలేదని పేర్కొన్నారు. నిన్నటి సభలో "ముఖస్తుతి చేసేసరికి ఆగ్రహపడినార"ని వ్రాకుద్చారు. ప్రపంచ ప్రజలమన్ననలు పొందే రెండు అత్యుత్తమపదవులను అలంకరిస్తున్న తెలుగు బిడ్డలను సన్మానించే అవకాశం తమకు లభించినందుకు హర్షం ప్రకటించారు.

రాష్ట్రపతి ప్రసంగం

డాక్టర్ పట్టాభి సీతారామయ్యా పంతులుగారు తమ ప్రసంగంలో ఆంధ్ర భాషను పునరుద్ధరించవలసిన ఆవశ్యకతను, కళావైభవానికి కళంకం రాకుండా చేయవలసిన కృషిని వివరించారు.

శ్రీమతి అమ్మన్నరాజా చేసిన విమర్శ ప్రసక్తితెచ్చి "ముఖస్తుతి చేస్తే కోపంరాలేదు. కష్టంకలిగింది." అని పేర్కొన్నారు. ఇన్నాళ్ళూ దేశమంతటా ఆంగ్లభాషకే అత్యధిక ప్రాధాన్యం ఉండడంవల్ల దేశభాషలకు కలిగిన అనర్థం గురించి ప్రస్తావిస్తూ తెలుగుపదాల అర్థం మరచిపోవడం సంభవించిందని, ఇంగ్లీషుపదాలు మధ్య వేసిందే తెలుగువాక్యం అనలేని దుస్థితిలో వున్నామని, ఏదయినా మాట్లాడవలసివస్తే ముందు ఆంగ్లంలో భావం అల్లి వాటిని తెలుగులో తర్జుమా చేసుకొని చివరకు రెండుభాషలసమ్మేళనంతో కాలం వెళ్ళబుచ్చుతున్నామని విమర్శించారు. "గ్రామ్య గ్రాంథిక వాదాల వివాదం" ప్రసక్తితెచ్చి సులభ గ్రాహ్యంకాని సమాసపదభూయిష్ఠమైన పద్య గద్యరచనలు ప్రయోజనకారం కావని, గ్రామ్యభాషవాదాలు ఎంతోహితకరమైనా కలవని సామాన్య ప్రజలతో, చిన్నపిల్లలలో జరిగిన సంభాషణలవల్లనే బోధకమైనదని పేర్కొన్నారు. తెలుగుపదజాలం, ఇంతా అంతా కాదని, శ్రద్ధగా పరిశోధిస్తే ఇంగ్లీషు పొక్కవానే అవసరంలేని పదాలెన్నో లభించుతాయని ఉద్బోధించారు గ్రామ్యభాషలో మనం వ్రాసుకోవలెనంటూ వుండదని పేర్కొన్నారు.

[illegible]

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకత

శ్రీ కళావెంకట్రావుగారి వివరణ

శ్రీ కళావెంకట్రావుగారు తమకు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానంచెబుతూ స్వాతంత్ర్య సమయంలో ముందంజవేసిన ఆంధ్రులు యిప్పటికి ఒక జాతివారుగా పరిగణించబడక పోవడం అత్యంత శోచనీయమని పేర్కొన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో, ఆగస్టు మహోద్యమంలో ఆంధ్రులు అందరికన్నా ముందంజవేసినారని పేర్కొంటూ, దండీ సత్యాగ్రహం విరచించిన సుప్రసిద్ధ చరిత్రకారులు ఆంధ్రోద్యమం గురించి పలుకైనా పలకలేదని అన్నారు. ఆంధ్రదేశంలో ఉప్పు సత్యాగ్రహం ముగిసిన తర్వాతనే ఇతర ప్రాంతాల అది ప్రారంభమైనదని అన్నారు. ఆంధ్రులు ప్రత్యేక జాతివారని దేశంలో పెక్కుమందికి తెలియదని, ఇప్పటికీ మనం "మద్రాసీ"లుగానే వ్యవహరించబడుతున్నామని వాకుచ్చారు.

ఆంధ్ర చరిత్రపై డాక్యుమెంటరి చిత్రం

ఢిల్లీలో అక్కడి ఆంధ్రమహాసభవారు జరిపిన ఒక సమావేశానికి తా నధ్యక్షత వహించినానని, ఆ సందర్భంలో డాక్టర్ పతిగారు "ఆంధ్ర చరిత్రను గురించి, ఆంధ్రవైభవాన్ని నిరూపించే ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించాలనే సంకల్పం వున్నదని ప్రకటించారని తెలియజేశారు. అది ఉత్తమోత్తమమైన సంకల్పమని, ఆంధ్ర చరిత్రకు సంబంధించిన మహాస్థలాలను వారికి అందజేయుటం మన విధియని సూచించారు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను వివరిస్తూ యిలా అన్నారు:

"మనం ఉద్యోగాలకోసం రాష్ట్రం కావాలంటున్నామని లెఖ్ఖలేనంతమంది ఆరోపిస్తున్నారు ఇది నిరాధారమైనదని నిరూపించాలి. మరుగుపడి వున్న ఆంధ్రజాతి స్వయం వికాసానికి, ఆంధ్ర భాషా సంస్కృతి విజ్ఞానాభివృద్ధులకు ప్రత్యేక రాష్ట్రం అత్యావశ్యకమై వున్నది.

ఒకవంక భారతదేశంలో వయోజన విధానంపై ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తూ, పరిపాలనలో వయోజనులను భాగం తీసుకోమని చెబుతూ, మరొకవంక ప్రత్యేక రాష్ట్రవాంఛ మాత్రం అనుచితమని పేర్కొనడం ప్రజాస్వామ్యం కాజాలదు."

పరిపాలన తెలుగులో సాగిననాడే ప్రభుత్వానికి ప్రజలు తగు విధంగా తోడ్పడగలుగుతారని పేర్కొన్నారు.

దేశానికైతే స్వరాజ్యం సిద్ధించిందికాని, గ్రామములు మాత్రం స్వాతంత్ర్యం సత్ఫలితాలు పొందలేదని, వారినికూడా సంతోషపరచిననాడే మనం సాధించిన స్వాతంత్ర్యం సార్థకం కాగలదని హెచ్చరించారు ప్రజాసేవే పరమలక్ష్యంగా తీసుకొనడం వల్లనే కాంగ్రెస్ కార్యదర్శిపదవిని అంగీకరించినానని వెల్లడించారు.

శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రిగారు రాష్ట్రపతిగా డాక్టర్ పట్టాభిగారు ఎన్నుకోబడినప్పుడు గ్రాములు పొందిన ఆనందోత్సాహాలను చిత్రిస్తూ గేయం చదివారు.

శ్రీ కొత్తపల్లి శ్రీ రామమూర్తిగారి వందనసమర్పణతో సభ ముగిసింది

రాష్ట్రపతి పట్టాభి సేలం ప్రయాణం

మద్రాస్, జనవరి 13—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యా పంతులుగారు శ్రీ కె. కామరాజనాడార్ (తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు) తోసహా జనవరి 15 వ తేదీ రాత్రి సేలం వెళతారు తిరిగి జనవరి 17 వ తేదీకి వారు ఉభయులు చెన్నపురికి మరలి వస్తారు

శ్రీ కళా వెంకటరావు

మద్రాసు, జనవరి 13—

శ్రీ వెంకటరావుగారి కార్యక్రమం ఇలా వుంటుంది

జనవరి 13 వ తేదీ రాత్రి చెన్నపురి నుంచి [illegible]

ఇజ్రాయల్‌పై బ్రిటన్ బ్లాకేడ్

మాల్టా, సైప్రస్‌లలో నౌకల కేంద్రీకరణకు యోచన

టెహరాన్, జనవరి 13—

ఇజ్రాయల్ రాజ్యంపై బ్లాకేడ్ విధించే ఉద్దేశంతో బ్రిటిష్ ప్రభుత్వం మెడిటరేనియన్ సముద్రంలోని తన నౌకాదళాలను వెంటనే మాల్టా, సైప్రస్‌ల దగ్గరకు వెళ్ళవలసినదిగా వుత్తరువు చేసిందని లెబనీస్ పత్రికలు పెద్ద పెద్ద శీర్షికలతో నేడు ప్రకటించినవి.

సూయజ్ కాలువ మండలంలోని బ్రిటిష్ సైనికులు యుద్ధానికి సర్వసన్నాయత్తం చెయ్యబడివున్నారని, ఈ మండలంలోని విమానాశ్రయాలలో విపరీతమైన సంచలనం కానవస్తున్నదనీ కెయిరోనుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నాయి.

ట్రాన్స్‌జోర్డాన్‌లోని మోటారులను, బస్సులను ఇతర శకటాలను బ్రిటిష్‌వారు రిక్విజిషన్ చేస్తున్నారనీ ట్రాన్స్‌జోర్డాన్ అరబ్ లీజియన్ బ్రిటిష్ సైన్యాలకింద ఆజ్ఞ పెట్టబడినదనీ అమ్మన్ నుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నాయి.

అమ్మన్‌నగరం బ్రిటిష్ సైనికులతోను, సైనికోద్యోగులతోను క్రిక్కిరిసి పోయివున్నదట.

(యు. పి. ఐ.)

"ముందు నుయ్యి వెనుక గొయ్యి"

పాలస్తీనావిషయంలో బెవిన్ పరిస్థితి

బ్రిటిష్ పత్రికల తీవ్ర విమర్శలు

లండన్, జనవరి 13—

"బెవిన్‌కు క్లిష్టస్థితి" అనే శీర్షికతో "డెయిలీ మిర్రర్" మొదటిపుటలో ఒకవార్తను ప్రకటిస్తూ వచ్చేవారం కామన్సుసభలో పాలస్తీనాపై చర్చ జరిగినప్పుడు ప్రభుత్వపక్షం ప్రతిపక్షంకూడా దుయ్యబట్టకుంటాయని అన్నది.

రోడ్సుదీవిలో శాంతి చర్చలు ప్రారంభం కావడానికి ముందు యూదీయులు దురాక్రమణపరులని ఆరోపిస్తూ విమర్శించడం బ్రిటిష్ విదేశాంగ శాఖపట్ల చాలా అనుచితమైన కార్యమని విమర్శిస్తున్న పార్లమెంట్ లేబర్‌పార్టీ సభ్యులు, పార్టీ సమావేశం జరపాలని సూచిస్తున్నారు.

"మధ్యప్రాచ్యంలోనేమి ఇతర ప్రాంతాలలోనేమి బ్రిటన్, అమెరికాల మధ్య అత్యంత సన్నిహిత సహకారం పెంపొందవలసిన సమయమిది" అని "మాంచెస్టర్ గార్డియన్"అన్నది.

మాజీ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ ప్రసంగాన్ని ఈ పత్రిక సమర్థించింది.

"అట్లీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని మిస్టర్ ఈడెన్ ఇంత తీవ్రంగా ఎప్పుడూ విమర్శించలేదని కన్సర్వేటివ్ పత్రిక "డెయిలీ గ్రాఫిక్" అన్నది.

"తూర్పు యూరప్ నుంచి ఆయుధ సామగ్రి విశేషంగా తెప్పించుకొని, యూదుసేనలు ఈజిప్టు మార్గంలోకి చొరబడడం పాలస్తీనా పరిస్థితి ఇజ్రాయల్ అరబ్ సమస్యగాగాక, పెక్కు అగ్రరాజ్యాల రాజకీయ తంత్రానికి ముఖ్యంగా బ్రిటన్, అమెరికాల రాజకీయ తంత్రానికి క్రీడారంగమై పోయింది. అని "న్యూస్ క్రానికల్" వ్రాసింది.

అమెరికా, బ్రిటన్‌కు చేసిన హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 12—

మధ్యప్రాచ్యం ప్రస్తుతపరిస్థితిని చెదరగొట్టగల ఎట్టిచర్యను జరపవలదని బ్రిటన్‌కు అమెరికా విజ్ఞాపన చేసినట్లు తాత్కాలిక విదేశాంగ మంత్రి రాబర్ట్ లొవెట్ నేడు ప్రకటించారు.

పాలస్తీనా సరిహద్దుకు సమీపంగా ఎర్ర సముద్రంలో గల ట్రాన్స్‌జోర్డాన్ రేవు అకాబాకు తమ సైన్యాలు పంపబడుతున్నవని గతవారంలో బ్రిటన్ తెలియజెయ్యగా అమెరికా పై విజ్ఞాపన చేసింది.

ఈజిప్టు, ఇజ్రాయల్‌లకుకూడా అమెరికా ఈ విధంగా విజ్ఞాపన చేసినదని లొవెట్ ప్రకటించారు

ఈ మూడు దేశాలకుకూడా అమెరికా విజ్ఞాపన పాలస్తీనా సరిహద్దులో బ్రిటిష్ విమానాలు పడగొట్టబడడానికి ముందే పంపబడిందని కూడా లొవెట్ విస్పష్టం చేశారు.

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడు లేక్‌సక్సెస్‌లో యిలా అన్నారు:

"పాలస్తీనా సమస్యపై బ్రిటన్, ఇజ్రాయల్‌ల మధ్య విభేదాల పరిష్కారానికై ఉభయరాజ్యాలు పరస్పరం లేఖలు పంపుకోడానికి నేను మధ్యవర్తిగా వుండగలనని ఈమధ్య జరిగిన సంభాషణలలో తెలియజేశాను"

ఇజ్రాయల్ ప్రధాని డేవిడ్ బెన్‌గూరియన్ నేడు టెల్‌అవీవ్‌లో ఈ క్రింది విషయాన్ని బహిరంగపరిచారు:

"రోడ్సులో జరగగల యుద్ధవిరమణ సంధాషణలలో పాలస్తీనాకు ఉత్తరానగల ఒక రాజ్యంకూడా పాల్గొనగలదు"

ఈ రెండవ అరబ్‌రాజ్యం లెబనాన్ అయివుంటుందని విషయజ్ఞాన పరిశీలకులు భావిస్తున్నారు.

నేడు బ్రిటిష్ మంత్రివర్గం సుదీర్ఘ సమావేశం జరపడంబట్టి పాలస్తీనా సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గంలో విషమ పరిస్థితి యేర్పడగలదన ఊహలు ఎక్కువయాయి.

మధ్య ప్రాచ్యంపట్ల బెవిన్ అనుసరిస్తున్న విధానంపై సర్ క్రిప్స్ "విభేదం" జరుపుతున్నారని ఒక పత్రిక ప్రకటించింది.

బెవిన్ మొండివానంలో పాలస్తీనా [illegible]

ఆంధ్రరాష్ట్రం

రాష్ట్రపతి ప్రకటన

మద్రాసు, జనవరి 13—

"సింధు — ఒరిస్సాలను ప్రత్యేకించినట్టుగానే 1935 నాటి ఇండియా గవర్నమెంటు ఆక్టులోని 46 సెక్షన్ ప్రకారం ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రత్యేకించాలి" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

బర్మా కల్లోలం:

రామ్రీ దీవిపై విప్లవకారుల ముట్టడులు

పెక్కుమందిని నష్టపరచినట్లు బర్మీస్ ప్రభుత్వ ప్రకటన

రంగూన్, జనవరి 12—

బర్మా పశ్చిమకోస్తా ప్రాంతంలోని రామ్రీ దీవిని వశపరచుకొనే ఉద్దేశంతో నిన్న, రెండుసార్లు ముట్టడికి ప్రయత్నించిన విప్లవకారులను ప్రభుత్వ సైనికులు తరిమివేసి, అధికంగా నష్టపరిచినవని నేడు బర్మీస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ముట్టడుల సందర్భాన అయిదుగురు బ్రిటిష్ సైనికులు మరణించారట.

మాసిడోనియాలో గ్రీక్ గెరిల్లాల విజృంభణ

ఏథెన్సు, జనవరి 13—

మాసిడోనియాలోని నవోస్సా పట్టణం శివార్లలో 10,000 మంది గ్రీక్ గెరిల్లాలు ప్రభుత్వ సైనికులతో నిన్నరాత్రినుంచి యుద్ధం చేస్తున్నారని ఇక్కడకు వాయవ్యంగా 16 మైళ్ళ దూరంలోని ఎడెస్సాదగ్గర గెరిల్లాలు మరొక సంఘర్షణను ప్రారంభించారనీ గ్రీక్ సైనిక ప్రధానకార్యాలయం నేడు ప్రకటించింది.

చాంగ్‌-కై-షేక్ రాజీనామా?

షాంగ్‌హై, జనవరి 13—

జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ తన అధ్యక్షపదవికి రాజీనామాఇచ్చి, విమానంమీద ఎక్కడికో వెళ్ళిపోయినట్లు ధ్రువపడని వార్తలు నాన్‌కింగ్‌నుంచి ఇక్కడకు ఎన్నో వస్తున్నాయి చాంగ్‌కై-షేక్ ఫార్మోసా దీవికే వెళ్ళిపోయి వుంటాడని ఈ వార్తలు సూచిస్తున్నాయి

బుద్ధ శిష్యుల అస్థినిధానాలు

కలకత్తా, జనవరి 13—

బుద్ధభగవానుని ముఖ్య శిష్యులైన సారిపుత్ర, మౌద్గల్యాయనుల అస్థి నిధానములు, బోధివృక్షం అంటు మొక్క సింహళంనుండి ఇక్కడకు శనివారం వచ్చినవి. పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాసనాథ్ కట్జూ వీటిని స్వీకరించారు.

టిబెట్టు, నేపాల్, సింహళం, బర్మాలనుంచి, ఇండియాలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు ఈ స్వీకరణ మహోత్సవానికి హాజరైనారు. వీరందరు పసుపు గుడ్డలు ధరించి వున్నారు.

బావోడైకి ఫ్రెంచివారి ఆహ్వానం

పారిస్, జనవరి 13—

వియత్‌నాం ప్రభుత్వాధినేతగా స్వదేశానికి తిరిగివెళ్ళవలసిందని ఫ్రెంచి ప్రభుత్వం ప్రస్తుతంలో "కానెస్"లో నివసిస్తున్న ఇండోచైనా మాజీ చక్రవర్తి బావోడై దగ్గరకు ఒక ప్రత్యేక రాయబారిని పంపుతున్నారని అతి విశ్వసనీయ వర్గాలద్వారా గతరాత్రి తెలియవచ్చింది.

లండన్‌కు షూమన్ ప్రయాణం

ఆంగ్లో ఫ్రెంచి సమస్యలపై బెవిన్‌తో చర్చ

పారిస్, జనవరి 12—

ఫ్రెంచి విదేశాంగమంత్రి మున్స్యూర్ షూమన్ ఫ్రాన్సు బ్రిటన్‌ల ఉమ్మడి సమస్యలపై బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్‌తో చర్చించడం కోసం నేడు లండన్ బయలుదేరి వెళుతున్నారు.

కెయిరోలో పెద్ద ప్రేలుడు

కోర్టు భవనానికి కొంత నష్టం

కెయిరో, జనవరి 13—

కెయిరోలో నేడు ఒక పెద్ద ప్రేలుడు సంభవించి అప్పీల్ కోర్టు భవనం ముందు భాగం దెబ్బతిన్నదనీ, కిటికీలు ముక్కముక్కలై పోయినవనీ, పోలీసులు కొందరు గాయపడ్డారని తెలుస్తున్నది.

బోలార్ట్‌తో వియత్‌నాం ప్రధాని సమావేశం

పారిస్, జనవరి 11—

తాత్కాలిక కేంద్ర వియత్‌నాం ప్రధాని జనరల్ యువాన్ నేడు ఇండో చైనాలో ఇదివరకు హైకమీషనర్‌గా పనిచేసిన మున్స్యూర్ బోలార్ట్‌ను కలుసుకున్నారు కాన్సులో తన్ను మాజీ అన్నాం చక్రవర్తి బావోడైతో జరిపిన సంభాషణల ఆశాభావాన్ని చిలికించిన వన్నారు.

రోడ్సు దీవిలో చర్చలు

యూదు, ఈజిప్షియన్ ప్రతినిధులమధ్య నేడే ప్రారంభం

రోడ్స్, జనవరి 13—

యూదు ఈజిప్షియన్ ప్రభుత్వ ప్రతినిధులు నేడు ఇక్కడ ప్రారంభించనున్న చర్చల ఫలితంగా వారి వివాదం తప్పక పరిష్కారం కాగలదనే కొత్త ఆశలు నేడు కలుగుతున్నాయి. ఉభయపక్షాలు తమ పట్టుదలలను కొంతవరకు సడలియ్యడానికి సిద్ధపడడమే ఈ ఆశలకు కారణమని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

నెగెవ్ విషయమై ముందువేసిన వాదాన్ని, ప్రతిపాదనలను కొంతవరకు తగ్గించుకోడానికి ఉభయపక్షాలు అంగీకరించాయి.

యూదు ప్రతినిధులుగా కేవలం రాజనీతివేత్తలు ఈజిప్షియన్ ప్రతినిధులుగా సైనికోద్యోగులు రావడంతో కొంత అలజడి కలిగింది.

"యూదియులు, ఈజిప్షియనులు అధికారపూర్వకంగా తొలిసారిగా ముఖాముఖీ చర్చలకు ..."

"ఇజ్రాయల్ సరిహద్దులలో ఎగురుతూ వున్నప్పుడే మా విమానాలను కూల్చారు"

—బ్రిటిష్ వైమానికోద్యోగి ప్రకటన

హెంఫీవ్, జనవరి 12—

యూదు బలాల కాల్పులమూలంగా తన విమానం అగ్నిజ్వాలలకు ఆహుతియైనపుడు అది ఇజ్రాయల్ భూగాగంపైనే ఎగురుతూ వున్నదని గత శుక్రవారంనాడు పాలస్తీనాలో కూలగొట్టబడిన బ్రిటిష్ వైమానికోద్యోగి ఫ్రాంక్ హార్వే క్లోజ్ పత్రికా విలేఖరులతో నేడు అన్నాడు.

ఇతడు, మరి నలుగురు వైమానికులు తమ విమానాలతోసహా యూదు వైమానిక, విమాన విధ్వంసక శతఘ్ని దళాల చర్యల ఫలితంగా ఇజ్రాయల్ భూభాగంలో కూలిపోయారు.

వీరు—సూయజ్ కెనాల్ రంగంలో రాయల్ వర్మాలో...కన విమానదళానికి చెందినవారు.

పత్రికా విలేఖరులు ఇతణ్ణి హెంఫీవ్‌కు చేరువగానున్న యూదు మిలిటరీ ఆసుపత్రిలో—...



శ్రీయుతులు ఆచార్య రంగా, కళా వెంకటరావు, శంకర్‌రావుదేవ్, నిజలింగప్ప, కామరాజనాడార్ ప్రభృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులతో సున్న రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి

బ్రిటన్‌లో విడాకుల దరఖాస్తులు

రెండుమూడేళ్లలో రెట్టింపు అయినవట

లండన్, జనవరి 12—

ద్వితీయ ప్రపంచమహాయుద్ధం అయినతరువాత మూడు సంవత్సరాలలోను బ్రిటిష్ ప్రజలలో విడాకులకోసం దరఖాస్తులు పెట్టేవారి సంఖ్య రెట్టింపు అయింది. ఈ సందర్భంలో జడ్జీలు మెల్లిగా తీర్పు చెబుతాంలే అన్న వైఖరికి స్వస్తిచెప్పి నాలుగురెట్లు తొందరగా ఈ దరఖాస్తులను గురించి తీర్పులు చెప్పడం ప్రారంభించారు. 1947 వ సంవత్సరంలో, పది సంవత్సరాలకు పూర్వంకన్న పది రెట్లు ఎక్కువగా విడాకులను మంజూరు చేశారు."

బ్రిటన్ ఈ ఏడాదితో జరిగిన కృషిని సమీక్షిస్తూ ప్రచురించిన లెక్కలవల్ల ఈ వివరాలన్నీ తెలియవచ్చినవి.

11 సంవత్సరాలక్రితం 5750 మంది విడాకులకోసం దరఖాస్తు చేశారు. కోర్టులు 5212 దావాలను పరిష్కారం చేశారు.

తేలికగా విడాకులు పుచ్చుకోవడానికి ఏర్పాటు చేస్తూ నూతన నియమావళి అమలులోకి రావడంతో 1938 లో విడాకులకోసం దరఖాస్తులు ఎక్కువయ్యాయి. అయితే యుద్ధకాలంలో జరిగిన వివాహాలు విచ్ఛిన్నం కావడంతో 1943 లో ఈ సంఖ్యలు విపరీతంగా పెరిగిపోయాయి. 1943 లో 14,886 ... 47,041 ... పెరిగి పోయింది.

...

1938 లో వీరి సంఖ్య 98,109 వుంటే ఇప్పుడు 1,04,754 వరకు పెరిగింది.

జోగ్జకార్తాలో విధ్వంసకాండ

నాలుగు పట్టణాలు గెరిల్లాదళాల స్వాధీనం

బటేవియా, జనవరి 12—

ఇండొనేసియన్ రిపబ్లికన్ రేడియో బ్రాడ్‌కాస్ట్‌లద్వారా, ఇతర మార్గాలద్వారా ఇక్కడ తెలియవస్తున్న వార్తలప్రకారం జావా, సుమత్రాలలో రిపబ్లికన్ గెరిల్లాదళాలు ఉద్ధృతంగా ముట్టడులు సాగించి, అనేక చిన్న పట్టణాలను పునరాక్రమించుకున్నాయి.

తూర్పుజావాలో మదియున్ తూర్పున రిపబ్లికన్ గెరిల్లాదళాలు కేంద్రీకరించబడ్డాయని మరికొన్ని వార్తలు తెల్పుతున్నాయి.

జోగ్జకార్తాకు తూర్పున 100 మైళ్ళదూరంలో గల మదియున్ రంగంలో కేంద్రీకరింపబడిన గెరిల్లా దళాలకు మేజర్ జనరల్ సోమెంగ్ కోనో నాయకత్వం వహిస్తున్నాడు. ఇతడిదివరలో తూర్పు జావాకు రిపబ్లికన్ మిలిటరీ గవర్నరు.

మధ్యజావాలో గెరిల్లాదళాలు మూడు భాగాలుగా విభజించబడ్డాయని, ఈ మూడుభాగాలు కూడా డచ్ దళాలను తీవ్రతరంగా ప్రతిఘటిస్తున్నాయని తెలుస్తున్నది.

జోగ్జకార్తాలో విధ్వంసక చర్యలు

రిపబ్లికన్ ప్రజలకు నాయకుల ఉద్బోధ

ప్రపంచ బౌద్ధమహాసభ

కలకత్తాలో జనవరి 15 వ తేదీని

కలకత్తా, జనవరి 11—

బుద్ధభగవానుని ముఖ్య శిష్యులగు సారిపుత్ర, మౌద్గల్యాయనుల అస్థివిధానాలను పండిట్ నెహ్రూ ఇండియాలోని మహాబోధి సంఘానికి అప్పగించిన పిమ్మట జనవరి 15 వ తేదీన ఇక్కడ ప్రపంచ బౌద్ధమహాసభ జరుగుతుంది. వివిధదేశాలనుంచి రాగల ప్రతినిధుల గౌరవార్థం జనవరి 16 వ తేదీన స్వాగతసభ జరుగుతుంది.

రెండు సభలకు కూడా పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కె. ఎన్. కట్జూ అధ్యక్షత వహిస్తారు.

ఆసియా రాజ్యాల సభ:

ఇండియన్ ప్రతినిధి వర్గానికి నెహ్రూ, అయ్యంగార్ నాయకులు

సమావేశం ఆశయంపై విమర్శిస్తున్నవారికి ఇండియా విదేశాంగ కార్యాలయం సమాధానం

న్యూ ఢిల్లీ, జనవరి 12—

ఇండొనేసియా సమస్యపై ఇక్కడ 20 వ తేదీన ప్రారంభం కానున్న ఆసియా రాజ్యాల సమావేశంలో ఇండియన్ ప్రతినిధివర్గానికి పండిట్ నెహ్రూ, ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ నాయకత్వం వహించగలరని భావించబడుతున్నది.

ఇండియాలో ఇరానియన్ రాయబారి పదవిని స్వీకరించనున్న నూరీ ఇస్ఫందియారీ ఢిల్లీ సమావేశంలో ఇరానియన్ ప్రతినిధిగా పాల్గొనగలడు.

...

ఆసియా సమావేశం ఆశయంపై వివరణ

బ్రిటిష్ మంత్రివర్గానికి బెవిన్ నివేదిక

ఆసియాఖండ నాయకత్వానికి ఇండియా ప్రాకులాడుతున్నదట

సర్ గ్రిఫిత్స్ ఆరోపణ

లండన్, జనవరి 11—

...

ఇండొనేసియా సమస్యను పురస్కరించుకొని ఆగ్నేయాసియా సభను జరుపబూనుకోవడం చూస్తే, ఇండియా ఆసియా నాయకత్వాన్ని వహించడానికి తంటాలు పడుతున్నదనడానికి మంచి నిదర్శనమని సర్ పెర్సివాల్ అన్నాడు.

భారతీయ విద్యార్థుల హాస్టల్ వార్డెన్ డాక్టర్ మల్లెపెరుమాన్ ప్రసంగిస్తూ ఆసియా నాయకత్వాన్ని నెత్తిన వేసుకోవడానికి ఇండియా ప్రయత్నించడంలేదని, ఆసియా ఖండానికి సేవ చెయ్యడమే ఇండియా అభిమతమని పండిట్ నెహ్రూ అనేకసార్లు స్పష్టంచేశాడని వివరించాడు. అయితే భౌగోళిక పరిస్థితుల ననుసరించి, ఆసియాలో అనేకదేశాలు ఇండియా, పాకిస్తాన్‌ల నాయకత్వంకోసం ఎదురుచూస్తూవున్నవని, చైనా ఈ నాయకత్వాన్ని స్వీకరించలేనప్పుడు ఈ దేశాలు ఇండియాపై తమదృష్టులు పెట్టుకుంటున్నాయంటే, ఇండియాయే తమకు నాయకత్వం వహించాలని ఈ రాజ్యాల అభిమతం కాదాందని సర్ పెర్సివాల్ గ్రిఫిత్స్‌కు జవాబిచ్చాడు.

ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఆర్థిక మహాసభ

డచ్‌వారి వైఖరిలో మార్పు?

హేగ్, జనవరి 12—

...

1949 లో కూడా బ్రిటన్‌కు ఇండియా తేయాకు సరఫరా

న్యూఢిల్లీ, జనవరి 11—

...

బాస్రా-న్యూయార్కు విమానాల సర్వీసు

కలకత్తా, జనవరి 11—

...

బ్రిటన్‌పట్ల ప్రతికూలప్రచారం

న్యూయార్కు, జనవరి 12—

...

అకాబా పక్కనే యూదీయులకు రేవు

ఎర్రసముద్రం కోస్తాలో

వాషింగ్టన్, జనవరి 13—

...

టిబెట్టు విదేశానారకం సమస్య

ఇండియా ప్రభుత్వాధికారులతో టిబెట్టు రాయబారుల చర్చ

కలకత్తా, జనవరి 12—

...

ఇండియాలో ఆస్ట్రేలియా హైకమీషనర్

న్యూఢిల్లీ, జనవరి 11—

ఇండియాలో ఆస్ట్రేలియా హైకమీషనర్‌గా నియమింపబడిన మిస్టర్ హెచ్. ఆర్. గోలన్ జనవరి 15 వ తేదీన న్యూఢిల్లీ వస్తారు.

బెర్లిన్, జనవరి 12—

మంచు పడుతున్నప్పటికీ హాంబర్గ్ విమాన మార్గంలో రష్యన్ విమానాల విన్యాసాలు జరుపుతవని బెర్లిన్ విమాన కేంద్రంలోని రష్యన్ కంట్రోలర్ బ్రిటిష్, అమెరికన్ అధికారులకు తెలియజేయగా, వారు వెంటనే ఆక్షేపణ నందజేశారు.



లండన్‌లో ఇండియా హౌస్‌లో సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ నవానగర్ జామ్‌సాహెబ్‌తో సంభాషిస్తున్న దృశ్యం.

1 వ పేజీ తరువాయి

"మనకువచ్చిందిరాజ్యమేగాని స్వరాజ్యం కాదు" – డాక్టర్ పట్టాభి

ఏమంటే ఏ నేక భాషాప్రాంతం రెండు రాష్ట్రాలుగా వుండవచ్చునేమోగాని వివిధభాషాప్రాంతాలు ఒకే రాష్ట్రంలో వుండకూడదని మన వాదం. కాని ఒకే భాషకు రెండు రాష్ట్రాలుంటే అభివృద్ధి ద్విగుణీకృతంగా జరుగుతుంది

"మన రాయలసీమ సోదరులతో పాటు, తెలంగాణా సోదరులు కూడా మనం అనుకోకుండానే మనలో కలిస్తే కలవవచ్చు. కలలో కూడా మనం ఇది జరుగుతుందని అనుకోలేము. దైవికంగా పరిస్థితులన్నీ ఏకోన్ముఖానికి వస్తున్నవి"

ఆంధ్రజాతి ఆత్మవిమర్శ

"కాని కొన్ని విషయాలను గురించి మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మనలో త్యాగధనులు వున్నారు. నిష్కళంక దేశభక్తులు వున్నారు. స్వార్థత్యాగులున్నారు. ఉత్తర హిందూస్థానంతో పోల్చి చూచినప్పుడు మనలో ఒక విశేషం కనిపిస్తుంది. మనకు రెండవ నాయకత్వం హెచ్చుగావుంది. ఉత్తర హిందూస్థానంలో పరిస్థితి దానికివేరు. మన వారంతా అతిరథులే. కాని ఉపరథులు కారు. మహారథులకంటె కొద్ది తేడాలో వుంటారు. అది మన విశిష్టత."

'అయితే మనలో కొన్ని లోపాలు వున్నవి. అందులో ఒకటి మహాపాపిష్టిది. ఈర్ష్య. మరొకటి మహా ప్రమాదకరమైనది. గర్వం."

"వైద్యసూత్రాన్ని ఉదాహరణగా తీసుకోండి. ఔషధాన్ని మోతాదు ప్రకారంవాడితే మందు అవుతుంది. మోతాదుతప్పిన మందు విషంఅవుతుంది. మనస్థితి అంతే."

"మనలో ఒకరు పైకిరావడం, అగ్రశ్రేణిలో చెందడం మనతోటివాంకే ఇష్టంవుండదు. పాతిక అర్జీలు, వంద ఆకాశరామన్న ఉత్తరాలు తయారు అవుతవి. ఇది చాలా శోచనీయస్థితి. ఇలాంటివాని వలన మనకుమంచిజరగదు సరికదా కీడుహెచ్చు తుంది."

"మనమంతా ఒక్కకుటుంబం వారం అనే సమష్టిభావం పెంపొందించాకోవాలి. ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో మనసమస్యలన్నీ పరిష్కరించుకొని, దేశక్షేమం దృష్టిలో ముందుకు సాగిపోవాలి. మనకు రాష్ట్రం వచ్చినంతమాత్రంచేతనే మనం సంతోషించరాదు. మనసోదర భాషారాష్ట్రాల నిర్మాణానికికూడా మనం కృషిచేయాలి" అప్పుడే మన కృషి దేశశ్రేయోదాయకమవుతున్నది.

"మరొక ముఖ్యవిషయం ఆంధ్రులు ఎవరయ్యా అని ప్రశ్నిస్తే మేమేనని చెప్పుకోతగ్గ హుందాతనాన్ని మనం అలవరచుకోవాలి. ఆంధ్రులెవరని నన్నుఅడిగితే ఇదివరలో నేను చెప్పాను, "ఆంధ్రుడని చెప్పుకో గలిగినవారంతా ఆంధ్రులే"నని; మనను ఎవరూ గుర్తించరు అనేవారు కొంతమంది వున్నారు. ఈ ప్రశ్నను ఎవరైనావేస్తే వారికి అణాబిళ్ళను చూపించేవాడిని. దానిమీద "ఒకఅణా" అని తెలుగులోవ్రాసి వుంటుంది. అది ముద్రించినవాడు ఎవరు? మన పరాయివాడు, మనను పరిపాలించి వెళ్ళిన ఇంగ్లీషువాడు. మనను వాళ్ళే గుర్తించినప్పుడు, ఈనాడు మనకు ఏమీలేదనుకోవడం నిజంగా మనలోపమే అంటాను."

"1947 ఆగస్టు 15 తరువాత మనకు "రాజ్యం" వచ్చింది కాని "స్వరాజ్యం" రాలేదు; స్వరాజ్యం అన్నపదానికి అర్థం చెప్పవలసిన అవసరంలేదు. అది స్వతస్సిద్ధమైన కోర్కె. అదొకవాంఛ. అనుభూతివల్లనే అది గ్రాహ్యం కాగలదు. గ్రామీణులకు "స్వరాజ్యం" అర్థంకావాలంటే తమన్యాయస్థానాలలోనూ, శాసన సభలలోను ఏమిజరుగుతున్నదో వారికి బోధపడాలి. అర్థంకావాలి."

"ఈనాడు కోర్టులో జరిగేదేమిటి ఇంగ్లీషులో కేసు తయారుకావడానికి ఫీజు, దానిని తెలుగులో చెప్పించుకొని, ప్రతివాదాన్ని ఇంగ్లీషులో చేయించి నందుకు ముడుపు. ఆ కేసును ఇంగ్లీషులో తీర్పు వ్రాస్తే, దీనికి మళ్ళాడబ్బుకట్టి, తెలుగు చేయించుకోవాలి. ఏమిటీ ఈ దురవస్థ? ఎందుకీ తికమక? మన న్యాయమూర్తులు, న్యాయవాదులు తెలుగులో వాదించలేరా? తెలుగులో తీర్పులు వ్రాయలేరా? ఇది సాధ్యంకాదనడానికి వీలులేదు, గ్వాలియర్ సంస్థానాన్ని ఉదాహరణకు తీసుకోనండి 200 సంవత్సరాల బ్రిటిష్ పరిపాలనలోనూ, అక్కడ ప్రభుత్వకార్యకలాపాన్ని ప్రజలభాషలోనే జరిగినవి. కనక ఇండియాకు ఒక జాతీయభాషనుమనం తయారుచేసుకోగల అవకాశంవున్నదన్నమాట."

"అలాగే మన శాసనసభలు. మన శాసనసభల స్థితి మరీ అధ్వాన్నంగా వుంది. అక్కడ జరిగే వ్యవహారాలన్నీ ఇంగ్లీషులో జరుగుతవి. తీర్మానం ఏమిటో కొందరు సభ్యులకు తెలియదు. శాసనం ఏమిటో మరికొందరికి తెలియదు. ఒక ప్రాంతం సభ్యుడు ఏమిచెబుతున్నాడో మరొక ప్రాంతం సభ్యునికి తెలియదు. కాని అవసరం వస్తే, అందరూ, కాయితువుండే "చక్కనేయి" (సిగ్నల్ హేండ్)లలె, త్రైవరు మీట నొక్కనప్పుడు ఆ వేపుకు పోయాను అన్నట్లు చీఫ్‌విప్ ఆజ్ఞానుసారం పార్టీవారంతా చేతులు ఎత్తడం జరుగుతున్నది. ఇది చాలావిచారకరమైన పరిస్థితి. దీనికి స్వస్తిజరగాలి. మనం మన మార్గాన్ని అవలంబించాలి."

"దీనికి అవకాశాలు వున్నవా? మన విద్యామంత్రుల ధోరణినిబట్టిచూస్తే కొంతనిరాశ కలుగుతున్నది. అయిదుకాక పది సంవత్సరాలపాటు వేచివుండాలంటున్నారు. ఎందుకో నాకు అర్థం కావడంలేదు."

"ప్రజలభాషలో వ్యవహారాలు జరగాలి; దీనికి మన పూర్వశాస్త్రాలు వున్నవి కౌటిల్యుని అర్థశాస్త్రంవుంది. శుక్రుని రాజనీతివుంది. జ్యోతిశ్శాస్త్రంవుంది. కవిత్వంలో గణితశాస్త్రం వుంది. వీటన్నింటిని శోధించి, నేటి పరిస్థితులకు అనువుగా సాధించాలి."

"అయితే ఇంగ్లీషుద్వారానే శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధిని సత్వరంగా సాధించవచ్చునంటున్నారు. వారు ఒక్క విషయాన్ని మరిచిపోయారు. ఇంగ్లీషు జాతీయభాష కానిదేశాలలో సైన్సు పురోభివృద్ధి ఎక్కువగా జరిగింది. పరిస్థితులకు అనువుగా అవకాశాలను అనుభూతి చేసుకోవడంలో మన పురోభివృద్ధి ఆధారపడివుంది.

కనక మన శాస్త్రాలు, మన వేదాంతం, మన తత్వశాస్త్రం. మాతృభాషద్వారా అభివృద్ధిచేసి స్వరాజ్యానుభూమతిని పొందాలి. మాతృభాషలో ప్రభుత్వ కార్యకలాపం జరిగిననాడే ప్రజలు తమ కోర్కెలను స్పష్టపరచ గలిగిన స్థితి వస్తుంది. గ్రామాలనుంచి మనపరిపాలనా వ్యవస్థప్రారంభం కావాలి"

ఈ సందర్భంలోనే భాషాసమస్యను గురించి ఇలా అన్నారు:—

"వింధ్యపర్వతాలకు దక్షిణంగా వున్నవారు, ఉత్తర ప్రాంతంవారి సమస్యలను అర్థం చేసుకోవడం చాలాకష్టం. అందువల్లనే అక్కడి హిందూ ముస్లిం సమస్య మనకు పూర్తిగా అర్థంకాదు అలాగే మన సమస్యలు వారికిపూర్తిగా అవగాహనం కావు."

"జాతీయభాషా సమస్య విషయంలో ఇదేచిక్కు ఏ చిక్కులు ఎలావున్నా మన హిందీని నేర్చుకోకతప్పదు. అప్పుడే మనకు ముక్తికలుగుతుంది."

"హిందీ భాష విషయంలో కొన్ని చిక్కులు వున్నవి. దీనిలో లింగభేదం గమనించడం చాలా కష్టం. గవర్నమెంటు అనేది వారిభాషలో స్త్రీలింగం. పోలీసు స్త్రీలింగం. దీన్ని గమనించకపోతే చాలా ప్రమాదాలు వస్తవి. కనక దీనికి వ్యాకరణరీత్యా సంస్కరణ జరగాలి. సంస్కృతంలో ఇలాంటి చిక్కులు ఏమీలేవు."

"పరాయిభాషలో ఉపన్యసించడం, సంభాషించడం, చాలా గర్హనీయ విషయమని చెప్పాలి. నేను తెలుగులో ఉపన్యసిస్తే మీకు చక్కగా అర్థం అవుతున్నది. ఆనందిస్తున్నారు. ఇంగ్లీషులో ఉపన్యసిస్తే ఎంతమంది. అర్థం అవుతుంది? ఎంతమంది ఆనందిస్తారు? కనక అవసరమైతేనే తప్ప పరాయిభాషను ఉపయోగించడానికి స్వస్తి చెప్పాలి. మన పలుకుబడి, మనభాషాసంపద, మన జాతీయపదాలు, మనం ఉపయోగించుకోవాలి." అప్పుడు మనకు ఆత్మగౌరవం పెరుగుతుంది.

కాంగ్రెసు స్థితినిగురించి మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"నేడు కాంగ్రెస్ చాలా హేయమైన స్థితిలో వుంది. పదవీకాంక్ష పెరిగిపోయింది. కుతంత్రాలు హెచ్చినవి. ఒక పనికోసం కలకత్తానుంచి ఎల్లయ్యను, బొంబాయినుంచి పుల్లయ్యను, తీసుకొనిరావడం, రికమండేషన్‌లు చేయించడానికి పెరవనిస్థితి ఏర్పడింది. ఒక్కపదవికి, ఉద్యోగానికి పదిమంది ప్రాకులాట. పరస్పర అరోపణలు నానాగందరగోళం. ఎందుకీస్థితి ఏర్పాడాలి?

"పదిమంది పిల్లలను ముందుపెట్టుకొని, వారు ఆడుకుంటూ వుండేచూడడం ఎంతో ఆనందం కలుగుతుంది. వీరి మధ్యను ఒకపండుగాని, పువ్వుగాని విసరండి, ఎంతగలభా జరుగుతుందో. అదేమన నేటి మనపరిస్థితి."

"నేటి కాంగ్రెస్‌స్థితి "యాదవకులంలో ముసలం" పుట్టినట్లుగావుంది. శ్రీ కృష్ణపరమాత్మ దివ్యజీవితం, జునాగఢ్ ప్రాంతాలలో ని ఆటవిక బోయివాని బాణపుదెబ్బకో అంతమైంది. దీనికి కారణం తనవారంతా విజయగర్వంతో, కొట్టులాడుకోవడమే కదా?

"ఈ విషయాన్ని మన మనంతా గుర్తించాలి. ఫలితం భోగ్యం కాని, కార్యం (పని) భోగ్యం కాదు కదా? కనక సుహృద్భావంతో సమతతో, ప్రధాన ఆశయాలకు, భిన్నం కాని లక్ష్య సాధనకు మనమంతా కృషి చేయాలి. స్వరాజ్యం అన్నపదాన్ని సార్థకంచేయాలి. స్వరాజ్యం అంటే శాస్త్రజ్ఞుని దృష్టిలో అర్థంవేరు. పండితునిదృష్టిలో వేరు. పామరుని అనుభవంలో వేరు. కనక వీటి సమష్టి అనుభూతి స్వరాజ్యం అని చెప్పాలి. దాని సాధనకు మనం పూనుకోవాలి."

కార్యదర్శి శ్రీ రామారావు నాయుడుగారి అభినందనలతో సమావేశం ముగిసింది. తరువాత శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి పాటకచ్చేరి అరగంటసేపు జరిగింది.

చెన్నపురిలో రాష్ట్రపతి

విమానాశ్రయంవద్ద అఖండ సన్మానం

జనవరి 20 నుంచి ఆంధ్రదేశంలో పర్యటన

మద్రాస్, జనవరి 12—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారితో కలిసి నిన్నసాయంకాలం చెన్నపురి వచ్చారు. అనేకమంది పురప్రముఖులు, మద్రాసు మంత్రులు, మీనంబాకం విమానాశ్రయంవద్ద వీరికి ఘనమైన స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి పదవిని అలంకరించినతరువాత డాక్టర్ పట్టాభిగారు మద్రాసురావడం ఇదేప్రథమం. డాక్టర్ పట్టాభిగారు విమానంలోనుంచి దిగుతుండగానే "రాష్ట్రపతికి జై" అని జయజయ ధ్వానాలు చేశారు. జైహింద్ అంటూ అక్కడచేరిన ప్రముఖులందరూ నమస్కారాలు చేశారు. అనేకమంది ఫొటోగ్రాఫరు ఫోటోలు తీశారు. పుష్పమాలలు వేయడం ప్రారంభించారు పుష్పమాలలతో నిండిపోతునప్పటికీ, ఆయన చిరునవ్వుతో వాటిని స్వీకరించారు.

అనేకమంది కాంగ్రెస్ వాదులు. పురప్రముఖులు తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడార్, శ్రీ టి. ప్రకాశం, మంత్రి శ్రీ భక్తవత్సలం. మంత్రి శ్రీ సీతారామరెడ్డి. మంత్రి శ్రీ మాధవమీనన్, మంత్రి శ్రీ గోపాలరెడ్డి, మంత్రి శ్రీ చంద్రమౌళి, మంత్రి శ్రీ కూర్మయ్య, మంత్రి శ్రీ ఎ. బి. షెట్టి. డాక్టర్ ఎ. కె. జాన్, శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ మాగంటి బాపినీడు, శ్రీమతి కుట్టిమలుఅమ్మ. డాక్టర్ డి. వి. స్వామిప్రభృతులు విమానాశ్రయందగ్గరకు వచ్చారు.

శ్రీ ప్రకాశం పంతులుగారు పుష్పమాలవేస్తుండగా, డాక్టర్ పట్టాభిగారు ఆయనను ఆప్యాయంగా కౌగలించుకొన్నారు. ప్రజలందరు హర్షధ్వానాలు చేశారు

చెన్నపురిలోని అనేక సంస్థల తరఫున డాక్టర్ పట్టాభిగారికి పుష్పమాలలు వేయబడినవి.

శ్రీ ప్రకాశం పంతులుగారు కార్యదర్శి శ్రీ వెంకటరావుగారికి కూడా పుష్పమాలవేస్తుండగా, చేతులు జోడించి "గురుదేవన" అన్నారు.

కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్లు నీలం పచ్చదుస్తులతో బారులు తీర్చినిలబడి రాష్ట్రపతికి "సైనిక వందనం" చేశారు. ఆంధ్రా జిల్లా కాంగ్రెసు కమిటీ వాలంటీర్లుకూడా "సాల్యూట్" చేశారు.

అక్కడ చేరిన పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ ఢిల్లీనుంచి చాలా కులాసాగా ప్రయాణంచేసి వచ్చామని చెప్పారు.

విమానాశ్రయంనుంచి డాక్టర్ పట్టాభిగారు అడయార్‌లోని తమ గృహానికి వెళ్ళారు. అనేకమంది మిత్రులు, బంధువులు అక్కడ వారిని కలుసుకున్నారు.

ఆయన కారునుంచి దిగగానే తోక ఆడిస్తూ ఎదురుగావచ్చి స్వాగతాన్ని చెప్పిన తనపెంపుడుకుక్క "రోవర్"ను బుజ్జగించి, అది దారితీస్తూ రాగా ఇంటిలోపలికి వెళ్ళారు.

కొన్ని నిముషాలలోనే బయటకువచ్చి హాలులో వున్న మిత్రులు, కాంగ్రెసు నాయకులు, ఆంధ్ర ప్రముఖులతోకలిసి కూర్చొని పదిహేను నిముషాల పాటు కబుర్లు చెప్పుకున్నారు. వెంటనే చెన్నపురి ఆంధ్రమహాసభవారి సన్మానం అందుకొనడానికిగాను విక్టోరియా-పబ్లిక్ హాలుకు బయలుదేరి వెళ్ళారు.

డాక్టర్ పట్టాభిగారి పర్యటన కార్యక్రమం

మద్రాసు, జనవరి 16—

ప్రస్తుతపు ఏర్పాట్ల ప్రకారం రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు జనవరి 15 వ తేదీన సేలంవెళ్ళి తిరిగి 17 వ తేదీకి చెన్నపురి వస్తారు. 18 వ తేదీన చెన్నపురి కార్పొరేషన్ పౌరసన్మానం జరుగుతుంది.

జనవరి 20 వ తేదీన బయలుదేరి చీరాల వెళతారు. బందరులో 22,23 తేదీలలో వుంటారు. 24, 25 తేదీలలో రాజమండ్రి, కాకినాడ దర్శించి 26 వ తేదీకి చెన్నపురి తిరిగివస్తారు.

బర్మా ప్రయాణం

మద్రాసు, జనవరి 13—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి నాయకత్వంకింద బర్మాబయలుదేరి వెళ్ళనున్న రాయబారవర్గానికి సంబంధించిన విషయాలపై పత్రికా విలేఖరులు ప్రశ్నించిన సందర్భంలో శ్రీ పట్టాభిగారు ఏమీ చెప్పడానికి నిరాకరించారు. కాని, ఇండియా ఋణస్వాములకు బర్మా ప్రభుత్వం చాలా తక్కువ మొత్తం చెల్లిస్తున్నమాట నిజమేనని "ఇదిమద్రాసు ప్రభుత్వానికి సంబంధించిన సమస్య" అనే అభిప్రాయాన్ని మాత్రం వెలిబుచ్చారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానాలను గురించి నేటి సాయంకాలం పత్రికా విలేఖరుల సమావేశంలో వివరిస్తానని చెప్పారు.

తిరువేంద్రం, జనవరి 10—

యూనివర్సిటీ కాలేజీలోని ఇంటర్ విద్యార్థులు 200 మంది నేటినుంచి సమ్మెచేస్తున్నారు. యూనివర్సిటీ తరగతులలో చేరడానికి ముందు ప్రవేశ పరీక్షలో తాము ఉత్తీర్ణులు అయినందున తిరిగి కాలేజీలో ప్రథమ తరగతి పరీక్ష అంటూ జరపవలసిన అవసరంలేదని వీరు సమ్మెచేస్తున్నారు. జీతాలు తగ్గించాలని విద్యార్థులు కోరగా యూనివర్సిటీవారు అంగీకరించారు.

విద్యాసంస్థలకు కావలసిన పూర్తి సహాయం చేయగలమని తిరువాన్కూరు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

'కమ్యూనిజాన్ని నిర్దయగా నిర్మూలించండి': నిజాం స్టేట్ కాంగ్రెసుకు రాష్ట్రపతి ఉద్బోధ

సికిందరాబాద్, జనవరి 12 —

"కమ్యూనిజాన్ని నిర్దాక్షిణ్యంగా నిర్మూలించండి" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఢిల్లీనుంచి మద్రాసుకు వెళ్ళుతూ ఇక్కడి హాకింపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగిన సందర్భంలో ఉభయ స్టేట్ కాంగ్రెస్ పక్షాలకు ఉద్బోధించారు.

కమ్యూనిస్టులు దౌర్జన్యంగా భూములను ఆక్రమించుకొని చట్టవిరుద్ధంగా పంచిపెట్టిన సంగతి విన్నానని, ఇలాంటి చట్టవిరుద్ధమైన చర్యలు అరాజకానికి, కల్లోలానికి దారితీయగలవని డాక్టర్ పట్టాభి అన్నారు.

పండిట్ నెహ్రూ ఇటీవల సంస్థానానికి వచ్చినప్పుడు ఫతెమైదానంలో ప్రసంగించిన సందర్భంలో కమ్యూనిజాన్ని గురించి చేసిన సూచనలకు అపార్థాలు కల్పించారని, సంఘంలో దౌర్జన్యంతో ఆకస్మిక పరిణామాలు తగవని, మార్పులన్నీ శాంతియుతంగాను, కల్లోల రహితంగాను కావాలని పండిట్ నెహ్రూ అభిప్రాయమని డాక్టర్ పట్టాభి వివరించారు.

"విజ్ఞానికి మనదేశంలో ఎవరూ పేచీరికంతో బాధపడకూడదు. కాని, జరిగే మార్పులన్నీ శాంతియుతంగా జరగాలి." అని రాష్ట్రపతి నొక్కి వక్కాణించారు.

డాక్టర్ పట్టాభి విమానంనుంచి దిగగానే స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, పోటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దన్‌రావ్ దేశాయి గారలు స్వాగతమిచ్చారు. ఇద్దరు అధ్యక్షులు శ్రీ పట్టాభిని పుష్పమాలలతో అలంకరించారు.

"రెండు పూలదండలలో ఏది బరువైంది?" అని డాక్టర్ పట్టాభి చలోక్తిగా ప్రశ్నించారు.

"రెండు మాలలను ఒకటిగా చూడాలికాని, వేర్వేరుగాకాదు" అని దగ్గరవున్న శ్రీ కిలా వెంకటరావుగారు నవ్వుతూ సూచించారు.

"హైదరాబాద్ ప్రస్తుత పరిస్థితులను గురించి నాకు అంతగా తెలీదు" అని నవ్వుతూ హైదరాబాద్‌ను గురించిన సంభాషణలను పొడిగించడానికి నిరాకరించారు. పట్టాభి "హైదరాబాద్—కాశ్మీర్ సమస్యలు ప్రత్యేకవిషయాలు. వాటిని ప్రధాని పండిట్ నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ పరిష్కరిస్తున్నారు" అని ఆయన చలోక్తివిసిరారు.

కొంతసేపు తర్వాత డాక్టర్ పట్టాభి విమానం మద్రాసుకు బయలుదేరింది.

"కాంగ్రెస్ సభ్యుల నమోదు ఆపండి"

నిజాం నాయకులకు నాన్‌పార్టీ ప్రముఖుల అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 12—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌వారు, పోటీ కాంగ్రెస్‌వారు తమ విభేదాలు తొలగి సామరస్యం ఏర్పడేవరకూ, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులను నమోదుచేయడం ఆపివేయాలని నేడు 12 మంది నాన్‌పార్టీ నాయకులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఉభయవర్గాల వారికి కలవిభేదాలవల్ల విద్వేషం నానాటికి ఎక్కువౌతున్నదని, దీనిఫలితంగా కొందరు స్వార్థపరులు ఈ అవకాశాన్ని దురుపయోగపరుచుకుంటున్నారని, వారు ప్రకటనలో తెలిపారు. ఈ విద్వేషం ఇలాగేకొనసాగితే, ఇంతకాలమూ బాధలుపడ్డ సంస్థాన ప్రజలు సంస్థానాన్ని రాజకీయంగానూ, ఆర్థికంగాను, సాంఘికంగాను, అభివృద్ధిపరచే అవకాశాలు పన్నగిల్ల గలవని వారు తెలిపారు.

ఇండియా-పాకిస్తాన్‌ల సుహృద్భావం

హైదరాబాద్‌లో సభకు ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 11—

కాశ్మీరులో యుద్ధవిరమణను ఆధారంగా తీసుకొని ఇండియా పాకిస్తాన్‌ల మధ్య శాశ్వత సద్భావ సంబంధాలను నెలకొల్పడానికిగాను మౌలానా సయ్యద్ అలీ హాస్సన్ నాక్వి (అంతర్జాతీయమతసామరస్య సాధనసంఘం కార్యదర్శి) ఉభయ డొమినియన్‌ల మతవర్గాల నాయకులను హైదరాబాద్‌లో సమావేశ పరుస్తున్నారు.

వివిధ మతవర్గాల నాయకులతో ఆయన కరాచీకి, ఢిల్లీకి రాయబారం వెడతాడట. రాయబార వర్గానికి ఆయనే నాయకత్వం వహిస్తాడట.

హైదరాబాద్ సికిందరాబాద్‌లలో బస్సుపనివారి సమ్మె

హైదరాబాద్, జనవరి 12—

హైదరాబాద్ రోడ్డురవాణా డిపోకు చెందిన బస్సు డ్రైవర్లు బస్సు కండక్టర్లు, తక్కిన పనివారు నేటిఉదయం ఆకస్మాత్తుగా సమ్మె జరుపడం కారణంగా హైదరాబాద్, సికిందరాబాద్ నగరవాసులు ఐదుగంటలపాటు ప్రయాణ సౌకర్యాలు లేక ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

నల్లగొండ, వరంగల్ జిల్లాలలోని ప్రయాణికుల బస్సుల కండక్టర్ల, డ్రైవర్ల కష్టనిష్ఠురాల పట్ల సానుభూతి చిహ్నంగా ఈ సమ్మె జరుపబడింది. సమ్మె ఐదు గంటలతర్వాత మానివేయబడ్డది.

శ్రీ కె. ఎం. మున్షి

హైదరాబాద్, జనవరి 12—

లోగడ హైదరాబాదులో ఇండియా ఏజంట్ జనరల్‌గావున్న శ్రీ కె. ఎం. మున్షి బొంబాయి నుంచి ఇక్కడికి పంపిన తంతిలో స్వామీజీ అధ్యక్షతనవున్న స్టేట్ కాంగ్రెస్‌వారు తన గౌరవార్థం జరిపే సభలో వాగ్దానడానికి సంతోషిస్తున్నానని తెలిపారు.

శ్రీ మున్షీ ఈ నెల 23 వ తేదీన ఇక్కడికి వస్తారు.

త్వరలో విశాల రాజస్థాన్ అవతరణ

భావి మహాగుజరాత్ రాష్ట్రంలో సిరోహి లీనం కాగలదట

కొల్హాపూర్ మహారాష్ట్రంలో చేరగలదట

న్యూఢిల్లీ, జనవరి 12—

విశాలరాజస్థాన్ యూనియన్ త్వరలో నెలకొననున్నట్టు అంచెనా అశించినా, దాని నిర్మాణానికి ఇంకా కొన్ని అడ్డంకులు వున్నవని అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది. అయినా, ఇండియా ప్రభుత్వ సంస్థానశాఖ రాజకీయ సలహాదారు. శ్రీ వి. పి. మీనన్ ఈ యూనియన్ నిర్మాణంకోసం జరుపుతున్న సంప్రతింపులు త్వరలో ఫలించేఅవకాశాలు కలవనీ, భావివిశాల రాజస్థాన్ ఇప్పుడున్న యూనియన్‌లలోకల్లా పెద్దదని తెలుస్తున్నది. రాజస్థాన్ ఇండియా పాకిస్థాన్ సరిహద్దులలో వున్నకారణంగా యుద్ధాతంత్ర దృష్ట్యా దాని ప్రాముఖ్యాన్నిబట్టి జయపూర్, జోద్‌పూర్, బికనీర్ మున్నగు సంస్థానాలనుకూడా ఇండియా ప్రభుత్వంసంస్థానశాఖ రాజస్థాన్‌లో లీనంచేయడానికి సంకల్పించింది.

ఇండియా ప్రభుత్వం వశాన ప్రస్తుతం బొంబాయి ప్రభుత్వపరిపాలనలోవున్న సిరోహి సంస్థానం భావి మహాగుజరాత్ రాష్ట్రంలోను, కొల్హాపూర్ సంస్థానం భావి మహారాష్ట్రరాష్ట్రంలోను లీనం కాగలవని పరిశీలకులంటున్నారు.

జునాగడ్ సౌరాష్ట్రం యూనియన్‌లో లీనం కానున్న సంగతి అందరికీ విదితమే.

హైదరాబాద్ కాశ్మీర్ సంస్థానాలు మినహా తక్కిన సంస్థానాలన్నీ ఇండియన్ యూనియన్‌లో చేరాయి.

ఢిల్లీ రాష్ట్రంలో ఆరోగ్యకేంద్రాల నిర్మాణం

ప్రణాళికకు ఆర్థిక స్థాయిసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 12—

ఢిల్లీ రాష్ట్రంలో నరేలావద్ద, నాజఫ్‌గఢ్‌వద్ద రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించడానికి తలపెట్టబడిన ప్రణాళికను, డాక్టర్ జాన్ మత్తయ్ అధ్యక్షతను ఇటీవల సమావేశమైన ఆర్థికస్థాయి సంఘం ఆమోదించింది.

పల్లెప్రాంతాలలో ఆరోగ్య కేంద్రాలను నిర్మించే విషయమై భోర్ కమిటీచేసిన సిఫారసులకు అనుగుణంగా ఈ ప్రణాళిక తలపెట్టబడింది. ఇతర ప్రాంతాలలో నెలకొల్పబడగల ఆరోగ్య కేంద్రాలకు ఇది నమూనాగా ఉపయోగపడుతుంది. ఒక్కొక్క కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు—ఒక పురుషుడు, ఒకస్త్రీ—నర్సులు, మంత్రసానులు, ప్రజారోగ్యశాఖలో పనిచేసే ఇతర వ్యక్తులు వుంటారు. ప్రతి కేంద్రానికి ఒక డిస్పెన్సరీ వుంటుంది అరుగుల రోగులకు చికిత్స చెయ్యడానికి ఇక్కడ సౌకర్యముంటవి

ఇక. వర్క్సుశాఖ ప్రతిపాదించిన కొన్ని ప్రణాళికలను కూడా ఆర్థికస్థాయిసంఘం ఆమోదించింది. ఇరిగేషను హైడ్రో—ఎలక్ట్రిసిటీ ఉత్పత్తికి నౌకా నిర్మాణానికి, వరదల నిరోధానికి సంబంధించిన బహుళ ప్రయోజన సాధక ప్రణాళికలివి

కోసీ ఆనకట్ట, అస్సాం లోయ, నర్మదా, తపతీ ప్రాజెక్టులు మున్నగువాటికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించే కార్యం గత సంవత్సరమే ప్రవీణుల సంఘానికి అప్పగించబడింది. ఈ సంఘం అందజేసిన నివేదిక దృష్ట్యా ఈ ప్రాజెక్టులకు. తక్కిన ప్రాజెక్టులకు సంబంధించిన ప్రణాళికలను ఆర్థిక స్థాయిసంఘం ఆమోదించింది. కొత్త ప్రాజెక్టులలో అతి ముఖ్యమైనది "గంగా బారేజి ప్రణాళిక" దీనికి అధికారత ప్రాముఖ్యమున్నది. గంగానదికి కట్టబడే ఆనకట్టమీద రైలు వంతెనను, రోడ్డు వంతెనను నిర్మించడానికిమాత్రమే కాక, ఈ ప్రణాళికవల్ల పశ్చిమ బెంగాల్‌లో ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించడానికి కూడా వీలుకలుగుతుంది.

సబర్మతీనదివల్ల, సి. పి. లోని ఇతర నదుల వల్ల కలుగగల సౌకర్యాలను అభివృద్ధిపరచే నిమిత్తం తలపెట్టబడిన ప్రణాళికను ఇక పరిశీలించవలసివున్నది.

కాంగ్రెసునుంచి పాలీటానా మహారాజా రాజీనామా

రాజకోట్, జనవరి 12—

కాంగ్రెస్ టికెట్టుపై సౌరాష్ట్ర రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యుడుగా ఎన్నుకోబడ్డ పాలీటానా మహారాజా కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీనుంచి రాజీనామా యిచ్చాడని ప్రధాని శ్రీ యు. ఎన్. ఢేబర్ నేటి సాయంకాలం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటించారు.

రాజ్యాంగ నిర్మాణ సభలోను, పాలకవర్గంలోను ఏకకాలంలోనే సభ్యుడుగా వుండడానికి వీలులేదని శ్రీ వి పి మీనన్ ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు తెలియపరచినందునవే ఈ రాజీనామా జరిగింది.

వాషింగ్‌టన్, జనవరి 12—

మిత్రరాజ్య సమితిలో ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ రోములో ఆసియా మహాసభకు హాజరయ్యేందుకు నేడు విమానంలో వాషింగ్‌టన్ నుంచి న్యూఢిల్లీకి బయలుదేరారు. ఆయన మధ్యత్రోవలో ఫిలిప్పీన్స్ ప్రభుత్వాధికారులతో సంప్రతించగలడని తెలుస్తున్నది.

మిశ్రిలి వీథి

సవరను రేటు

మద్రాసు, జనవరి 13 —

	అమ్మకం పన్ను	రు. అ. పై.
నవరం చిల్లరదర		74 7 0
పౌను బంగారం		114 0 0
మూనా బంగారం		112 2.0
వెండి వందతులాలు		181- 0.0
వెండి తులం		1-13-3

వేరుశెనగ గింజలు

(581 వీసెలు) మెసర్ సరకు కొత్తది బజారు దర	146- 0.0	147- 0.0
వేరుశెనగనూనె బజారు దర (గ్యారంటీ)	319- 0.0	320- 0.0

కొబ్బరి-నూనె

(89 వీసెలు) గల తప్పి 1 కి	34-12-9

పంచదార

(2 ఆంధరు) "కాన్‌పూర్"	8 -0-0	34- 0-0

ఆముదం

(500 వీసెలు) బారుప	340- 0.0	340- 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 12 —

నేటి ఓపెనింగు	32.46
నేటి క్లోజింగు	32.49

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస శుద్ధ చతుర్దశి

శుక్రవారం జనవరి 13-వ తేదీ

చతుర్దశి ఉదయం 6.40 గంటలవరకు

పౌర్ణమి తెల్లవారి 4.11 గంటలకు

ఆర్ద్ర నక్షత్రం పగలు 9-19 గంటలవరకు

వర్జ్యం: రా॥ 8.23 నుంచి 9.52 గంటలవరకు

సంక్రాంతి పండుగ

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, జనవరి 15]

విజయవాడ

367.1 మీటర్లలో: ఉదయం 7-0 గంటలకు సుప్రభాతం.(రికార్డులు); 7-10 తెలుగులో వార్తలు, 7.20 గీతావళి: అతుల నరసింహారావు, 7-30 గాత్ర పాట: పురాణం పురుషోత్తమశాస్త్రి 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8.15 గాత్రపాట: పురాణం పురుషోత్తమశాస్త్రి, 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 బొమ్మరిల్లు, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 6.10 స్థానిక వార్తలు; 6.20 గీతావళి: అతుల నరసింహారావు, 6.30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7.15 తెలుగులో వార్తలు; 7.30 ఉభయ కుశలోపరి 7.45 గాత్రపాట: ఎం. ఎస్. సుబ్బులక్ష్మి (మద్రాసునుంచి రిలే), 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 9.15 "డు ఇట్ యువర్ సెల్ఫ్": ఆర్. కె. నారాయణన్ ఇంగ్లీషు ప్రసంగం (మద్రాసునుంచి రిలే). 9.30 చిత్రవాణి (రికార్డులు). 9.40 మద్రాసు రేడియో ఆర్కెస్ట్రా, 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో: ఉదయం 7.0 గంటలకు స్వాగతం; 7.10 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం (రికార్డులు). 7.30 గాత్రపాట: సి. ఎ. సీతానారాయణన్ 8.15 సినిమా రికార్డులు; 8.30 బాలానందం; మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 1.40 సినిమా రికార్డులు; 2.5 వేణుగానం: (విజయ విద్యాంసులు); సాయంత్రం 6.30 వీణ: వెంకటసుబ్బారావు, 6.20 గాత్రపాట: కమల, విమల, 7 గంటలకు గాత్రపాట: ఎ. మణిక్య ఒడయార్, 7.15 జ్యోతిక రాయ్ (రికార్డులు), 7.45 గాత్రపాట: ఎం. ఎస్. సుబ్బులక్ష్మి 9.40 రేడియో ఆర్కెస్ట్రా.

41.31 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు, 7.20 (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.18 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.15 తెలుగులో వార్తలు; 7.30 తెలుగు కథానిక, 9.30 రికార్డులు, 10 గంటలకు కర్నాటక సంగీతం (రికార్డులు).

మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి పర్యటన

మద్రాసు, జనవరి 12—

మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణ శాఖామంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు దిగువ కార్యక్రమం ప్రకారం పర్యటన చేస్తారు:

జనవరి 13వ తేదీ సాయంత్రం 7.25 లకు మద్రాసులో కలకత్తా మెయిలులో బయలుదేరుతారు. 14వ తేదీ ఉదయం 5.25 లకు విజయవాడ, 15వ తేదీని ఉదయం మోటారు కారులో బయలుదేరి 11 గంటలకు తణుకువెళ్ళి అక్కడ జరిగే పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయకూలీ మహాసభకు అధ్యక్షత వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు మోటారుకారులో బయలుదేరి 4 గంటలకు ఏలూరు చేరుకుంటారు. సాయంత్రం ఏలూరులో 6 గంటలకు కారులో బయలుదేరి 7.30 లకు విజయవాడ వస్తారు. రాత్రి 9.30 లకు కలకత్తా మెయిలులో బయలుదేరి 16వ తేదీ ఉదయం 8.5 లకు చెన్నపురి చేరుకుంటారు.

శ్రీ మోహన్‌లాల్ సక్సేనా

కరాచీ, జనవరి 12—

శ్రీ మోహన్‌లాల్ సక్సేనా (ఇండియా ప్రభుత్వం పునరావాస శాఖామంత్రి) ప్రస్తుతం కరాచీలో సాగుతున్న ఇండో-పాకిస్తాన్ సమావేశంలో పాల్గొంటున్నారు. రేపటితో ఈ సమావేశం సమాప్తి చెందగానే ఆయన సింధులో చరిత్రప్రసిద్ధమైన మొహంజదారోను దర్శించనున్నారు.

ఆపరేషన్ లేకుండానే శక్త్యుత్సాహాల పునఃప్రాప్తి

ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహంపట్ల భారత ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదు; రాబోదు

("ఆంధ్రప్రభ" విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 12—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కొనసాగిస్తున్న శాసనోల్లంఘనోద్యమం పట్ల ప్రభుత్వ విధానం మారగల అవకాశా లేవీ లేవని తెలియవస్తున్నది.

ఈ సత్యాగ్రహోద్యమంవల్ల వుత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం కొందరు ప్రముఖులు ఇండియా ఉపమంత్రితో ఇంటర్వ్యూలు కోరారనీ, అయితే సర్దార్ పటేల్ వారితో సంభాషించబోడని అధికారులు నిష్కర్షగా చెప్పివేశారని కూడా విదితమౌతున్నది.

ఈ సత్యాగ్రహోద్యమం పట ప్రజలు సుముఖంగా లేరనే విషయంకూడా తెలుసుయుండికనుక, ఏ పార్టీతోను పొత్తులేనివారు జైళ్ళలో ఆర్ ఎస్. ఎస్. నాయకులను కలిసికోడానికి అనుమతించడం కూడా ప్రభుత్వానికి యిష్టంలేకున్నది

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఈపుద్యమాన్ని బేషరతుగా విరమించనప్పుడే ఇప్పటి శోచనీయ పరిస్థితి చక్కబడగలదని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు

ఏ పార్టీకి చెందని ప్రముఖులు—సం తేజ్ బహదూర్ సప్రూ, డాక్టర్ జయకర్, పండిట్ హృదయనాథ్ కుంజ్రూ, శ్రీ కె ఎమ్. మున్షీల వంటివారు ప్రభుత్వానికీ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి పొత్తు కుదర్చడానికి సాధనోపాయాలను అన్వేషించాలని డాక్టర్ గోకుల్‌చంద్ నారంగ్ నేడొక విజ్ఞప్తి చేశారు.

నాగపూర్ జైలునుంచి గోల్వాల్కర్ బదిలీ

ఇండియా ప్రభుత్వాదేశానుసారం డిటెయిన్ చెయ్యబడిన శ్రీ ఎమ్ ఎస్ గోల్వాల్కర్‌ను (రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సార్ సంఘ్ చాలక్) నాగపూర్ జెయిల్‌నుంచి సి. పి. లోని మరొక ప్రాంతానికి బదిలీచేశారని, నేడిక్కడి దర్యాప్తువల్ల తెలియవచ్చింది

బొంబాయినుంచీ, పూనానుంచీ కొంతమంది రాయబారం వచ్చి, గోల్వాల్కర్‌తో ఇంటర్వ్యూ చెయ్యడానికి రాష్ట్రప్రభుత్వానుమతిని పొందినట్లు పత్రికలలో ప్రచురితమైన వార్తలు కేవలంఅభూతకల్పనలని అధికారవర్గాలవారు వక్కాణించారు.

గోల్వాల్కర్‌తో ఇంటర్వ్యూ చెయ్యడానికి అనుమతించవలసిందని ఇంతవరకు ఎవరూకూడా రాష్ట్రప్రభుత్వాన్ని కోరనేలేదని వారు చెబుతున్నారు.

నిన్న, నేడు మొత్తం 20 మంది రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు అరెస్టు చెయ్యబడ్డారు. వీరిలో చాలామంది బయటనుంచి వచ్చినవారే.

చెన్నపురిలో అరెస్టులు

మద్రాసు, జనవరి 13—

నిన్న సాయంత్రం వెపేరిలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వినాదాలుచేసి, ప్రదర్శనలు జరుప ప్రయత్నించినందుకు పోలీసులు ఆరుగురిని కస్టడీలోకి తీసికొన్నారు.

ఆర్. ఎస్. ఎస్. సభ్యుల క్షమాపణ

టెలిచ్చేరిలో

ఉదకమండలానికి విమాన సౌకర్యం

ప్రాంతీయ శాఖా మంత్రుల సమావేశం

రాష్ట్రీయ ప్రచారక శాఖోద్యోగుల మహాసభ

జనవరి 29 వ తేదీని న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, జనవరి 12—

ఇండియా ప్రభుత్వం ప్రచారశాఖ ప్రధానోద్యోగి శాఖవారు జనవరి 29 వ తేదీని రాష్ట్రాలకు, సంస్థానాలకు చెందిన ప్రచారక శాఖోద్యోగులను న్యూఢిల్లీలో సమావేశపరుస్తున్నారు.

ఈ సమావేశంలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రచారం, రేడియో ఫిల్ములు మున్నగువాటి విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను గురించి ప్రసంగించనున్నారు.

మెసాచుసెట్స్ ఎవెన్యూలో ఒక మసీదు నిర్మాణం నిమిత్తం వాషింగ్టన్‌లోని 200 మంది ముస్లిములు 1,80,000 డాలర్లు విరాళమిచ్చినట్లు వాషింగ్టన్ వార్త.

గాంధి మహాత్ముని సంస్మరణ

జనవరి 16-30 తేదీల మధ్య గాంధీజీ జాతీయ నిధికి విరివిగా విరాళాల నివ్వవలసిందని భారత ప్రజానీకానికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ విజ్ఞాపన

న్యూ ఢిల్లీ, జనవరి 12 —

గాంధిమహాత్ముని ఉన్నతాదర్శాలను సాధించే నిమిత్తం నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించే ప్రధాన లక్ష్యంతో గత సంవత్సరం నెలకొల్పబడిన గాంధీజాతీయస్మారకనిధికి విరివిగా విరాళాలివ్వవలసిందని భారతీయులందరికీ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఒక విజ్ఞప్తిచేశారు.

(జనవరి 16 వ తేదీనుంచి 30 వ తేదీవరకు ఈ నిధికి విశేషంగా విరాళాలు వసూలు చెయ్యాలని డాక్టర్ ప్రసాద్ చేసిన హెచ్చరికను, "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. ఈ ప్రకటనలోని తక్కిన వివరాలను నేడిక్కడ ప్రకటిస్తున్నాము—ఎడిటర్)

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు:

"భారతీయులు ఎప్పుడూ జనవరినెలలో విషాదస్మృతులు జ్ఞాపకంరిస్తాయి గత సంవత్సరం జనవరి 30 వ తేదీనే గాంధిమహాత్ముడు దేశసేవకో అసువులు వీడాడు పరిపూర్ణమైన సత్యాగ్రహాయుధంచే రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టడమేకాక, ఆయన మనకు నూతన జీవిత ధర్మాలను ప్రబోధించారు జాతీయ నావాన్ని, సాంఘిక వ్యవస్థను ఆయన సత్యం, ప్రేమ అనే సూత్రాలపై నిర్మింప సమకట్టారు. ఈ లక్ష్యసాధనకై ఆయన పలుపథములగు నిర్మాణ కార్యకలాపాలను ప్రారంభించారు కోట్లాది భారతీయుల శ్రేయస్సుకై తలపెట్టబడిన కార్యక్రమము ...

... 5 23,000 రూపాయలు ఖర్చుకాగలవని అంచనా వెయ్యబడింది.

పార్కు నిర్మాణానికీ, స్మారకస్తంభ నిర్మాణానికీ వివిధ ప్రణాళికలు సిద్ధపరచబడ్డాయి అయితే స్మారకస్తంభం ఏ రూపంలో వుండాలనే విషయం ఇంకా నిర్ధారణ కాలేదు.

కస్తూరిబా గ్రామం

అల్వారీ, జనవరి 10—

హిందీభాష మాట్లాడే ప్రాంతంలో కస్తూరిబా గ్రామ నిర్మాణానికి కస్తూరిబా జాతీయనిధి సంఘం కార్యనిర్వాహక వర్గంవారు నిర్ణయించారు దీనికి గాను శ్రీ కృష్ణదాస జాజు, శ్రీమతి సుశీలానాయర్, శ్రీ శ్యామలాల్ గార్లతో ఒక ఉపసంఘం నియమింపబడింది.

సింధీ మహిళల సముద్ధరణకు (శరణార్థులు) రు 25,000 లు కేటాయించారు. సేవాగ్రాంలో "సంచాలకుల" కేంద్రనిర్మాణానికి, వర్ధాలోని కుష్ఠు నివారణ కేంద్రానికి, నాగపూర్‌లోని గ్రుడ్డివారి రక్షణ కేంద్రానికి, థానా జిల్లా మెటర్నిటీ ఆస్పత్రికి విరాళాలు ఇవ్వాలనికూడా నిర్ణయించారు.

జపాన్ పునర్నిర్మాణ ప్రణాళికలలో కొన్ని ముఖ్యమైన మార్పులు

టోకియో, జనవరి 12—

జపాన్ పునరుద్ధరణకు జపాన్ ప్రభుత్వం తలపెటిన పంచవర్ష ప్రణాళికలో కొన్ని మార్పులను చేస్తూ జపాన్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

ప్రభుత్వ ఆర్థిక పునర్నిర్మాణ ప్రణాళికసంఘం 1953 లో జపాన్ జనాభా 87663000 కాగలదని, ఆయుకోసంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తి 1930-34 సంవత్సరాలలో సగటు ఉత్పత్తిమీద నూటికి 130-135 వంతులు హెచ్చుగా వుండగలదని ఆ ప్రణాళికలో కొన్ని సవరణలను సూచించింది.

ఆహారఉత్పత్తి 1930-33 లోకన్నా నూటికి నూటపదివంతులు హెచ్చుకావచ్చునని, ఎగుమతులు మొదట్లో అనుకున్నట్లు 185 కోట్ల ఎన్నులుకాక 160 కోట్ల 170 కోట్లు మధ్యవుండవచ్చునని కూడా ఈ సంఘం సూచించింది. గత ఆగస్టుమాసంలో మొదట తయారుచేసిన ప్రణాళికను అనుసరించి ఏటేటా విదేశాల సహాయం కొంతవరకు తగ్గుతూ 1953 నాటికి పూర్తిగా నిలిచిపోగలదని. ఈ మొత్తం విదేశాలనుంచి వచ్చే వ్యాపార పెట్టుబడులద్వారా పూర్తి కాగలదని అంచనా వేయబడింది.

ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ విరాళం

రాజఘాట్‌లో మహాత్ముని స్మారక స్తంభం

ప్రాగ్‌లో భారతీయ శిల్పకళా ప్రదర్శన

ఇండియా శాంతి ప్రయత్నానికి నిదర్శనం: కాశ్మీర్‌లో యుద్ధ విరమణపై అమెరికాకు నెహ్రూ లేఖ

వాషింగ్టన్, జనవరి 12— ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, అమెరికా తాత్కాలిక విదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లో వెట్‌కు ఒక సందేశాన్ని పంపుతూ, కాశ్మీర్ వివాదాన్ని, శాంతియుతంగా పరిష్కరించుకోవడానికే తామువుయులం మన స్ఫూర్తిగా వాంఛిస్తున్నామని పునరుద్ఘాటించినట్లు స్టేట్ డిపార్టుమెంట్ నేడు ప్రకటించింది.

మిత్రరాజ్య సమితి కాశ్మీర్ కమిషన్ సూచించిన ప్రణాళిక ప్రకారం జమ్ము కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడానికి అంగీకరించినందుకు అభినందిస్తూ ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలకు మిస్టర్ లోవెట్ పంపిన సందేశానికి జవాబుగా ఈ రెండు టెలిగ్రాములు వచ్చినవని ఆ ప్రకటనలో వివరించబడింది. పండిట్ నెహ్రూ క్రింది తంతి వార్తను పంపించారు:"

మిత్రరాజ్య సమితిలో సభ్యులైన దేశాలమధ్య నెలకొన్న వివాదాలను మిత్రరాజ్య సమితి సూచించిన పద్ధతిలో శాంతియుతంగా పరిష్కరించుకొనడమే ఇండియా అభిమతమని రుజువు చెయ్యడానికి మరొకనిదర్శనం చూపగలిగినందుకు ఇండియా ప్రభుత్వం ఎంతో ఆనందపడుతున్నది. కాశ్మీర్‌లో యుద్ధవిరమణ ఉత్తరువువల్ల ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ఇతోధికసుహృద్భావం, సామరస్యం ఏర్పడగలదని మీతోబాటు మేముకూడా ఆశిస్తున్నాము. ఇందువల్ల కేవలం ఒక్క కాశ్మీర్ వివాదంలోనే కాక, ఉభయులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారంలోను ప్రపంచ శాంతికి పాటుపడడంలోను ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ఇతోధిక సన్నిహిత సహకారం నెలకొనగలదనికూడా మేము ఆశిస్తున్నాము.

పాకిస్థాన్ ప్రభుత్వం క్రింది తంతివార్తను పంపించింది. "కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలనే మేము మొదటినుంచీ గాఢంగా వాంఛిస్తున్నాము. జమ్ము కాశ్మీర్ సంస్థానం ఇండియాలో చేరవలెనా, లేక పాకిస్థాన్‌లో చేరవలెనా అన్న సమస్యను నిర్ణయించడానికి మేము నిష్పక్షపాతంగా స్వేచ్ఛగా ప్రజాస్వామిక సూత్రలను అనుసరించే ప్లెబిసైట్ జరగాలనే వాంఛిస్తున్నాము."

ప్లెబిసైట్ ఫలితాలను గురించి బక్షి విశ్వాసం

శ్రీనగర్, జనవరి 12— "పాకిస్థాన్ యుద్ధం కావాలని కోరింది. అందువల్ల గలుగుగల ఫలితాలేమిటో మేము వారికి రుచి చూపించాము; ఇప్పుడు వారు ప్లెబిసైట్ కావాలంటున్నారు. అది చూపిస్తామన్నాము. దాని ఫలితాలనూ వారు చూస్తారని, కాశ్మీర్ప్రజల మనోభావాల సరిగానే వున్నాయని, వారందరూ ఏకకంఠంతో ఇండియాలో చేరిపోవడానికే ఓటు వెయ్యగలరనే విశ్వాసం మాకు వుండడంచేత ఎప్పుడు వదితే అప్పుడు దేనికివదితే దానికి మేము సిద్ధంగా వున్నాము." అని జమ్ము, కాశ్మీర్ ఉపప్రధాని మిస్టర్ గులాం మహమ్మద్ బక్షి నిన్న ఇక్కడ జరిగిన జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

కాశ్మీర్ ప్రజలపట్ల తనకు అచంచల విశ్వాసం కలదని వివరిస్తూ కాశ్మీర్ నాయకుడు షేక్ అబ్దుల్లా భావాల, నలభై లక్షల సంస్థాన ప్రజలభావాలేనని ప్రపంచానికి కాశ్మీర్ ప్రజల దాటగలరనే విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు.

త్వరలో జరగనున్న ప్లెబిసైట్‌ను గురించి ప్రస్తావించి, ఇది తమకు కొత్త కాదని, 1947 సెప్టెంబరులోనే ఈ సంగతి సూచించామని మిస్టర్ బక్షి వివరించారు. కాని, పాకిస్థాన్ అప్పట్లో ఈ సూచనను తిరస్కరించి ఆయుధ బల ప్రయోగం ద్వారా ఈ సమస్యను పరిష్కరించడానికి ఉపక్రమించింది. అయితే యుద్ధరంగంలో అపజయం పొందడంతో ఇప్పుడు ఈ ప్లెబిసైట్ ప్రతిపాదనను అంగీకరించిందని ఆయన వివరించారు.

మిస్టర్ బక్షి ఇంకా ఇలా అన్నారు:

"కాశ్మీర్ కమిషన్ ప్రస్తుతంలో ప్రతిపాదించిన సూచనలలో, కాశ్మీర్‌నుంచి ఇండియా సేనలను, ప్రస్తుత కాశ్మీర్ ప్రభుత్వాన్ని తొలగించవలసిందన్న పాకిస్థాన్ కోరికలేమీ అంగీకరించబడలేదు ప్రస్తుత ప్రభుత్వం అధికారాలతో ఎవరూ ఎలాంటి జోక్యం కలిగించుకోబోవడం లేదు. ప్లెబిసైట్ న్యాయంగా, సక్రమంగా నిష్పక్షపాతంగా జరిగేటట్లు చూడడమే ప్లెబిసైట్ పరిపాలనాధికారి కర్తవ్యం. సంస్థానం ఆంతరంగిక పరిపాలనతో ఆయనకు ఏమీ సంబంధం లేదు.

ఈ సందర్భంలో కాశ్మీర్‌పై కన్ను వెయడంలో పాకిస్థాన్ అంతర్యం ఏమిటో కాశ్మీర్ ప్రజలు ఏ మాత్రంవిస్మరించకూడదు. కాశ్మీర్ తమచేజిక్కిన తర్వాత ఇక్కడిప్రజలను వెళ్ళగొట్టి కొండజాతి వారికి ఆవాసభూమిగా చెయ్యడంకూడా పాకిస్థాన్ అభిమతమన్న సంగతిని మనం మరచిపోకూడదు. కాశ్మీర్‌ను చూస్తే వారికి ఎప్పుడూ కన్నెర్రగానే వుంటున్నది. అందుకనే కాశ్మీర్‌ను రూపుమాపడానికి వారు కంకణం కట్టుకున్నారు."

ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొవలసివచ్చినా అబ్దుల్లా ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని వివరిస్తూ కాశ్మీర్ ఉపప్రధాని మిస్టర్ బక్షీ ఇలా అన్నారు:

"అబ్దుల్లా ప్రభుత్వం జాగీర్దారీని రద్దుచేసింది. కొత్తపాఠశాలలు అప్పత్రులు స్థాపించింది. ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడానికి కృషి చేసింది. ఇండియాలో వివిధ భాగాలలో ఎంపోరియములను ఏర్పాటు చేసింది. రవాణా సౌకర్యాలను అభివృద్ధిచేసింది. సంస్థానంలో దారిలేనికారని ప్రాంతాలను కలుపుకూ కొత్తగా రోడ్లు నిర్మించబడినవి. ప్రజలకు నిత్య జీవితావసర వస్తువులను చౌకగా సరఫరా చెయ్యడంకోసం 45 లక్షల రూపాయలు ఖర్చు పెట్టబడినవి. ప్రభుత్వం ఎదుర్కొవలసిన ఇబ్బందుల దృష్ట్యా ఇంతవరకు సాధించిన అభివృద్ధి సంతృప్తికరమైనదిగానే భావించవచ్చును. "నవకాశ్మీర్" నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపరచడానికి కృషి ప్రారంభమైంది. అయితే ఈ కృషిని తుదివరకు కొనసాగించడానికి అవకాశం ఇస్తారో, లేక దానిని మొదలంట నాశనం చెయ్యాలనుకున్న వారికి అవకాశం ఇస్తారో అంతా మీ చేతులలోనే వున్నది."

కలాత్ సంస్థాన ప్రధాని రాజీనామా

కరాచీ, జనవరి 12— కలాత్ సంస్థాన ప్రధాని ఖాన్‌మహమ్మద్ జరీఫ్‌ఖాన్ తన పదవికి రాజీనామా యిచ్చాడని, రాజీనామా పత్రాన్ని నవాబుకు అందజేశాడని తెలుస్తున్నది.

రాజీనామాను నవాబు ఇంకా అంగీకరించలేదు.

ఇండో-పాకిస్థాన్ సమావేశం

శరణార్థుల ఆస్తుల విషయమై చిత్తు ఒడంబడిక

కరాచీ, జనవరి 12— ఇండో-పాకిస్థాన్ సమావేశం సందర్భంలో నేటిదినం ఈ క్రింది సంయుక్త ప్రకటన చేయబడినది:

"ఇండో-పాకిస్థాన్ సమావేశం నేడు మూడవ రోజు ఎనిమిది గంటలసేపు సాగింది. శరణార్థుల ఆస్తులను గురించే నేడు కూడా చర్చసాగింది. సభ్యులు తిరిగి రేపు ఉదయం సమావేశం కానున్నారు. ఇండియా సర్వే సంబంధమైన ఆస్తుల విభజన, ఇతర ఆర్థిక విషయాల సందర్భంలో రెండు ఉపసంఘాలు అందజేసిన నివేదికలను నేడు సభవారు ఆమోదించారు.

ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు రేపు మధ్యాహ్నం 12 గంటలకు న్యూఢిల్లీకి మరలివెళతారు.

శరణార్థుల ఆస్తులసమస్యసందర్భంలో అనేక అంశాలను సభవారు ఆమోదించినట్లు తెలుస్తున్నది.

మిస్టర్ ఇ. వి. మూస్ (పాకిస్థాన్ ఆత్మ రక్షణ మంత్రి కార్యాలయ కార్యదర్శి), శ్రీ హెచ్. ఎం. పాటిల్ (ఇండియా ప్రభుత్వం రక్షణశాఖ కార్యదర్శి), ఇంకా ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలకు చెందిన మరికొందరు ప్రతినిధులతో ఏర్పడిన ఒక ఉపసంఘంవారు నేటిరాత్రి సమావేశమై ఇప్పటివరకు శరణార్థుల ఆస్తుల విషయంలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులమధ్య అంగీకారం కుదిరిన అంశాల ప్రాతిపదికపై ఒక ఒడంబడిక ముసాయిదా వ్రాయనున్నారు.

ఇండో-పాకిస్థాన్ సమావేశం దాదాపు ముగిసినట్లే. ఉపసంఘంవారు తయారుచేసిన ఒడంబడిక ముసాయిదాను మాత్రం ఇండో-పాకిస్థాన్ సమావేశం ఇక ఆమోదించవలసి వున్నది.

గత మే నెలలో చేసుకున్న ఒడంబడిక ప్రకారం పాకిస్థాన్ ఇప్పటికి ఇండియాకు దాదాపు మూడు లక్షలటన్నుల ముద్రిత నరఫరా చేయవలసివున్నది ఈ సరకును 1949 ఆగస్టులోపున ఇండియాలోని దిగుమతిదారులు తెప్పించుకోవలసివున్నది ఈముడిసరకు సత్వరం ఇండియాకు రవాణా చేయాలని ఆర్థిక ఉపసంఘంవారు ఈ సమావేశానికి అందజేసిన నివేదికలో సూచించివున్నారు.

ఇండియా సర్వేశాఖ ఆస్తుల పంపకం సందర్భంలో ముద్రణ సామగ్రి, ఇతర పరికరాలు, 40 వేగన్లు నిండేవి పాకిస్థాన్ వాటాకు చేరనున్నవట. కాని, ఇప్పటివరకు ఇండియా వాటిలో నాలుగు వేగన్ల సామగ్రి మాత్రం పాకిస్థాన్‌కు అందజేసివున్నదట. మిగతా సామగ్రికూడా ఇండియా త్వరలో పాకిస్థాన్‌కు అందజేయాలని నివేదికలో సూచించబడినది. ఈ నివేదికను గురించి ఇండో-పాకిస్థాన్ సమావేశంలో ప్రతినిధులు సమాలోచిస్తున్నారు. అటుపైన వారు ఈ నివేదికను ఆమోదిస్తారు.

పశ్చిమ పంజాబ్‌లో శరణార్థుల ఆస్తులు

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ క్రింది ప్రకటన చేశారు: "మహమ్మదీయేతరశరణార్థులు పశ్చిమ పంజాబ్‌లో రు 1400 కోట్ల విలువగల స్థిరాస్తులను వదలిపెట్టి వచ్చినట్లు తూర్పు పంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవా చేసినప్రకటనను ఖండిస్తున్నాను ఆ ప్రకటన ఎంతో విస్తారంగా వున్నది. అది బహుశా ఆయన ఊహామే అయివుంటుంది.

"ఇక చిరాస్తి విషయంలో ఇండో-పాకిస్థాన్ ఒడంబడికను పాకిస్థాన్ అధికారులు సంపూర్ణంగా అమలు జరిపినారు. తత్ఫలితంగా పశ్చిమ పంజాబ్ నుంచి చరాస్తిని తీను పోవడానికి మహమ్మదీయేతర శరణార్థులకు దాదాపు6,000 పెర్మిట్లు ఒసగబడినవి. సరిహద్దు అవతలవైపువారు ఈ సందర్భంలో ఒసగిన పెర్మిట్లు 1603 మించలేదు. ఇలా పర్మిట్లు లభించినా, అవి చాలా విషయాలలో ఫలించలేదు."

భోపాల్ సత్యాగ్రహం

బరేలీ, సిల్వానీ పట్టణాలలో అరెస్టులు

ఇండోర్, జనవరి 13— నిన్న భోపాల్ నగరంలో జరిగిన ఒక ఊరేగింపుపై పోలీసులు లాఠీలు ప్రయోగించారని ఇక్కడికి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఊరేగింపులు, ఉత్సవాలు జరపనున్న వారిని పోలీసులు కొన్నికొన్ని చోట్ల చుట్టుముట్టి, వారిని కదలనీయలేదనీ. ఏడురోజుల క్రితం ప్రారంభమైన హర్తాళం నేటికి కొనసాగుతున్నదని ఈ కారణంగా ప్రజలు నిత్యజీవితానికి అవసరమైన వస్తువులను కొనడానికి దైనందిన కార్యకలాపాలను కొనసాగించడానికి సాధ్యంకావడంలేదని, పలు ప్రాంతాలలో పాలు దొరకడంలేదని తెలుస్తున్నది.

బరేలీ, సిల్వానీ మున్నగు ప్రదేశాలలో అరెస్టులు జరిగాయి. వీరిలో జిల్లా కాంగ్రెస్ సంఘసభ్యుడు శ్రీ చందన్‌మల్ జినావత్ కూడా వున్నాడు.

ఆర్య ప్రతినిధి సభ కార్యదర్శి అరెస్టు

మరి 19 మంది అరెస్టుకూడా

భోపాల్, జనవరి 12— భోపాల్ లీనీకరణోద్యమ సందర్భంలో ఆర్య ప్రతినిధిసభ కార్యదర్శితోపాటు 20 మంది ఆర్య సమాజీయులు నేడు సెహోర్ పట్టణంలో అరెస్టు చేయబడ్డారు.

భోపాల్ పరిస్థితిలో జోక్యం చేసుకోవాలని సెంట్రల్ ఇండియా, రాజపుతానా ఆర్య ప్రతినిధి సభాధ్యక్షుడు శ్రీ చందకరాంశారదా పండిట్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేల్, రాష్ట్రపతి పట్టాభికి తంతులు పంపారు.

భోపాల్ పరిస్థితి

తగు చర్యలు తీసుకోవాలని పార్లమెంటరీ బోర్డుకు తంతి

బొంబాయి, జనవరి 12— ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మధ్య భారత ప్రతినిధి శ్రీ జోహరిలాల్ రూబరియా నేడు ఆలిండియా కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు పంపిన తంతిలో భోపాల్ లీనీకరణోద్యమాన్ని గురించి, దానివల్ల భోపాల్ కాంగ్రెస్ మంత్రివర్గం చూపుతున్న వైఖరిని గురించి వివరిస్తూ, సంస్థానంలో శాంతపరిస్థితి నెలకొల్పడం నిమిత్తం తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు.

బెల్గాం జిల్లాలో గ్రామోద్యోగుల రాజీనామా

బెల్గాం, జనవరి 12— కర్నాటక వతన్‌దార్ కుల్కర్ణి సంఘం (కరణాల సంఘం) లోగడ తీర్మానించిన ప్రకారం బెల్గాం జిల్లా హుక్కేరీ తాలూకా గ్రామోద్యోగులు 80 మంది అథని తాలూకాలో 70 మంది నేడు తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

ఈ చర్యవలన చాలా చిక్కులు రాగలవని, వారి "వతన్" ఆస్తికూడా రద్దు చేయబడగలదని జిల్లా కలెక్టర్ వారిని హెచ్చరించాడు.

డాక్టరు సొంత మందే తీసుకొనెను

ఇటీవల సామాన్య జబ్బును గురించి ఆరోగ్య ప్రచారకుల మీటింగులో ఉపన్యసించుటకు ఒక డాక్టరుగారు ఆహ్వానింపబడ్డారు. దురదృష్టవశాత్తు ఆ రోజుకు ఆయనకు బాగా జబ్బు గొంతునొప్పి వచ్చుటచే ఉపన్యాసమివ్వలేకపోతారేమో ననిపించింది. ఆయన డాక్టరుగారు కదా! ఇతరులకు సలహాలిచ్చే మాదిరిగానే ఆయన కూడా శాంతి పేస్టిక్స్‌ను తప్పరించారు. ముక్కు బిగింపు గొంతునొప్పి తగ్గిపోయెను, తరువాత ఆయన జయప్రదంగా ఉపన్యసించారని వేరే చెప్ప నక్కరలేదు. మీ కెప్పుడైనా గొంతునొప్పి కలిగితే శాంతి పేస్టిక్స్‌ను జ్ఞప్తియుంచుకోండి. రుచికరమైన ఈ మందు విక్సు రౌన్ట్రీ అండ్ కంపెనీ లిమిటెడ్, యార్క్, ఇంగ్లండు వారిచే తయారుచేయబడినవి. గొంతునొప్పి, ప్రథమ దశలోని జబ్బు, దగ్గులను నివారించుటలో ఇవి ప్రపంచ ప్రఖ్యాతినందినవి. అన్ని మంచి దుకాణాలలో దొరుకును.

టిన్ను 1 కి రు. 1/-



సంధి రాయబారాల నిమిత్తం కమ్యూనిస్టు నాయకుల వద్దకు చాంగ్ ప్రతినిధి పయనం

నాన్‌కింగ్, జనవరి 12—

మధ్య, ఉత్తర చైనా యుద్ధ రంగాలలో పరంపరగా విజయాలను సాధిస్తున్న కమ్యూనిస్టులతో సమాధానపడడం కోసం పరాజయభీతితో ధైర్యస్థైర్యాలు సడలిన చాంగ్ కై-షేక్ ప్రభుత్వం నేడు మరొక ప్రయత్నం చేస్తున్నదని నాన్‌కింగ్‌లోని విశ్వసనీయవర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

చైనా ఉపాధ్యక్షుడు లీ సుంగ్‌జెన్ త్వరలోనే జనరలిజ్మో చాంగ్-కై-షేక్ అనుమతిపై పీపింగ్‌కువెళ్ళి, కమ్యూనిస్టులతో రాజీ చర్చలకు స్వయంగా యత్నిస్తాడని వీరు అంటున్నారు.

లీ సుంగ్‌జెన్ పీపింగ్‌కు నైరృత్యంగా 100 మైళ్ళ దూరంలోని షిషచియాచునాంగ్‌కు వెళ్ళి కమ్యూనిస్టు నాయకుడు మావో-ట్సె-టుంగ్‌ను, కోమింగ్ టాంగ్‌లోని చాంగ్-కై-షేక్ వ్యతిరేకుల నాయకుడు లీచిసెన్‌ను కలుసుకోవచ్చునని వీరు అన్నారు.

చైనా అంతటికీ విశాల ప్రభుత్వాన్ని స్థాపించడానికి ఈ పటణంలోనే ఇప్పుడు యోచనలు జరుగుతున్నవి.

అగ్రరాజ్య చతుష్టయం తమ విజ్ఞప్తికి ఏదైనా సమాధాన మిస్తుందనే ఆశతో జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ఇప్పటికి నాన్‌కింగ్‌లోనే వున్నాడని, వాటినుంచి అనుకూలమైన ప్రత్యుత్తరం రావడానికి అవకాశం లేదనీ పెక్కుమంది తలపోస్తున్నారు.

విదేశాంగమంత్రి ఉ టీహూ, ఏ అగ్రరాజ్యం నుంచీ సమాధానం లేదనే మంత్రివర్గానికి తెలియజేశాడట.

చాంగ్ కై-షేక్ విజ్ఞాపనకు ఒక్క బ్రిటిష్ ప్రభుత్వం మాత్రం సమాధానమిచ్చిందని నాన్‌కింగ్‌లోని ఒక పత్రిక వ్రాసింది.

ఏమని సమాధాన మిచ్చిందో, ఆ పత్రిక పేర్కొనలేదు. ఈ విషయమై వ్యాఖ్యానించడానికి బ్రిటిష్ రాయబార కార్యాలయం నిరాకరించింది.

చైనా: నాన్‌కింగ్‌కు 100 మైళ్ల దూరంలో కమ్యూనిస్టుసేనల విజృంభణ

యాంగ్సీరంగంలో ప్రతిఘటన నిష్ఫలమనే భావంతో రాజధానినుంచి ప్రభుత్వ విమానాల తరలింపు

టీన్‌ట్సిన్ చుట్టుపక్కల ఇంకను పోరు: యుద్ధ విరమణకు కమ్యూనిస్టు సేనానుల కొత్త షరతులు

నాన్‌కింగ్, జనవరి 13—

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 200 మైళ్ళదూరంలోని పుకో దగ్గర చక్రబంధంలో చిక్కుకున్న ప్రభుత్వ సైనికదళాలను నిశ్శేషం చేసిన పిమ్మట కమ్యూనిస్టు బలాలు దక్షిణదిశగా విజృంభించి పురోగమిస్తూ, రాజధానికి 100 మైళ్ళ దూరంలో చేరుకొన్నవని తెలుస్తున్నది.

నాన్‌కింగ్‌నుంచి చాంగ్ కై-షేక్ విమానదళాలు కొన్ని ఫార్మోజాకు, కొన్ని కాంటన్, కున్మింగ్‌లకు పంపివేయబడినవనీ, నాన్‌కింగ్ రంగంలో ప్రతిఘటన నిష్ప్రయోజకమని ప్రభుత్వవర్గాలు అప్పుడే నిర్ణయించుకొన్నవనీ పెక్కుమంది సూచిస్తున్నారు.

టీన్‌ట్సిన్‌పై ముట్టడి విరమించడానికి కమ్యూనిస్టులు కొన్ని షరతులు పెట్టారని, వాటిని ఆమోదించే భారం స్థానిక అధికారులపై కలదని, కమ్యూనిస్టులతో శాంతి చర్చలకోసం వెళ్ళిన మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు అన్నారు.

రెండవసారి ప్రయాణంలో ఈ షరతులను కొనివచ్చిన నలుగురు కౌన్సిలర్లు ఇంకా ఇలా అన్నారు:

"అవసరమైతే మేము మరొకసారి జనరల్ లిన్‌పియావోను కలుసుకొంటాము. శాంతియుతంగా టీన్‌ట్సిన్‌పై ముట్టడి విరమింపజేయడానికి ఇంకా అవకాశాలు వున్నవి."

కమ్యూనిస్టులు విధించిన షరతులేవో వీరు వెల్లడించలేదు.

కమ్యూనిస్టు శతఘ్ని ముట్టడుల మూలంగా గట్టిదెబ్బతిన్న టీన్‌ట్సిన్ నగరం తాత్కాలికంగా 24 గంటలపాటు యుద్ధం విరమించబడిన పిమ్మట కూడా చైనీస్ ప్రభుత్వసేనల అధీనంలోనే వున్నదనీ, త్వరలోనే నగరం ఉన్నది వున్నట్లుగా కమ్యూనిస్టులకు అప్పగించబడవచ్చుననీ అనుకొంటున్నారు.

టీన్‌ట్సిన్ మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు నలుగురు కోరినప్రకారం 24 గంటలపాటు యుద్ధం విరమించినపిమ్మట కమ్యూనిస్టులు తిరిగి టీన్‌ట్సిన్‌పై అతి భీషణంగా శతఘ్ని, మోర్టారు ముట్టడి ప్రారంభించారు.

నగరం పశ్చిమ శివార్లలోకూడా భయానక సమరం చెలరేగింది. కాల్బల దళాల సహాయానికి ప్రభుత్వ విమానాలుకూడా వచ్చాయి. అయితే కమ్యూనిస్టులప్రధానసైన్యంలోని ?0,000 మందియుద్ధరంగంలో ఇంకా ప్రవేశ పెట్టబడలేదు.

కమ్యూనిస్టు ముట్టడుల మూలంగా టీన్‌ట్సిన్‌లోని విదేశ రాయబారి కార్యాలయ భవనాలు దెబ్బతిన్నాయి యుద్ధంలో గాయపడిన ప్రభుత్వ సైనికులు నగరమధ్య భాగంలోనికి గొనిరాబడుతున్నారు.

షాంగ్‌హైలో వాణిజ్యసంస్థలుఇప్పటికీ షాంగ్‌హైలోని తమశాఖాకార్యాలయాలతో టెలిఫోన్ ద్వారాను, రేడియోద్వారాను సంభాషిస్తున్నవి.

నాన్‌కింగ్ వైపుగా కమ్యూనిస్టు విజృంభణ

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 200 మైళ్ళదూరంలోని పుకో దగ్గర ప్రభుత్వ సైనికదళాలను వారాంతంలో నిశ్శేషంచేసిన కమ్యూనిస్టు సైనికులు దక్షిణదిశగా విజృంభించి పురోగమిస్తున్నారు. వీరు ఇప్పుడు నాన్‌కింగ్‌కు 100 మైళ్ళ దూరంలో వున్నారని ప్రభుత్వవర్గాలవారు అన్నారు.

నాన్‌కింగ్ ప్రథమరక్షణ శ్రేణి నగరానికి ఉత్తరంగా 30 మైళ్ళ దూరంలోని చుషీన్ ప్రాంతంలోవుంది.

నాన్‌కింగ్ విమానాశ్రయంలోని ప్రభుత్వ ట్రాన్స్‌పోర్టు విమానాలకు చెందిన ఉద్యోగులు కాంటన్‌కు బయలుదేరి వెళ్ళిపోవడానికి ప్రయాణ సన్నాహాలు చేసుకొంటున్నారు. విమానాలు మాత్రం ఇంకా నగరంలోని రెండు విమానాశ్రయాలలోనుకూడా వున్నాయి.

ప్రభుత్వ విమానబలంలోని ముస్టాంగ్, మస్కిటో విమానాలు గత మూడువారంలోనే తైవాన్ దీవికి (ఫార్మోజా) గాని, దక్షిణ చైనాలోని కాంటన్, కున్మింగ్‌లకుగాని పంపివేయబడి వుండవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

తుపాకిగుళ్ళు తగిలినా చెక్కుచెదరనేరని చాంగ్ కై-షేక్ తొమ్మిది మోటారుకార్లలోను ఏడుకార్లు నాన్‌కింగ్‌నుంచి వెళ్ళిపోయినవని, వీటిలో మూడు కారు 140 మైళ్ళ దూరంలోని ఫార్మోజాకు దారి తీసినవనీ విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

నాన్‌కింగ్‌నుంచి అనేకమంది ప్రభుత్వోద్యోగులు కుటుంబసహితంగా వెళ్ళిపోతున్నారు.

రాజధాని ప్రాంతంనుంచి పెద్దపెట్టున సైన్యాలను ఉపసంహరించడానికి యత్నాలు జరుగుతున్నందున యాంగ్సీనదిని దాటకుండా కమ్యూనిస్టులను నిరోధించడానికి నౌకా, వైమానిక దళాలను ఉపయోగించాలన్న తొలి నిర్ణయాలు కూడా రద్దుచెయ్యబడినట్లు తెలుస్తున్నది. కమ్యూనిస్టు విజృంభణ నరికట్టడం అసంభవమని ప్రభుత్వ వర్గాలవారు తలపోస్తున్నారు

చుంకింగ్, లింగ్‌పూ దిక్తాయిన నౌకలు నాన్‌కింగ్ ప్రభుత్వోద్యోగులను ఫార్మోజాకు గొనిపోవడానికి వేచివున్నాయి.

ఓడలలోని కళాసులు, గుమాస్తాలు తమ మానాన చక్కా పోతూవుండడంవల్ల, ఏ విధంగా ప్రయాణాలు కొనసాగించడమా అని ఓడల కెప్టెనులు ఆందోళన పడుతున్నారట.

రూర్‌పరగణాలో ఉక్కు ఫ్యాక్టరీ విడగొట్టడానికి కార్మికుల అసమ్మతి

హాంబర్గ్, జనవరి 11—

బ్రిటిష్, జర్మన్ పోలీసుల కావలాకింద విన్న కొద్దిమంది జర్మన్ కార్మికులు బోచుమ్‌లోని పెద్ద ఉక్కు పరిశ్రమల ఫ్యాక్టరీని విడగొట్టడం ప్రారంభించారు:

ఇది రూర్ పరగణాలో గల ఫ్యాక్టరీ. చిన్న కొన్ని నట్లను, బోల్టులను పనులు చెయ్యడం మాత్రం జరిగింది.

"పరిశ్రమలను విడగొట్టి పట్టుకుపోవలద"ని గోడలమీద నినాదాలు వ్రాయబడ్డాయి కార్మికులు ఫ్యాక్టరీని విడగొట్టడానికి యిష్టంలేక, పని ఎగవేస్తున్నారు. కొందరు పనులకు రావడానికే నిరాకరించారు. పనులు చెయ్యడానికి నిరాకరించిన కార్మికులపై కేసులు పెట్టబడగలవని బ్రిటిష్ ఆఫీసరు అన్నారు.

ఈ ఫ్యాక్టరీ యజమానులు, కార్మికులు ఇంతకుముందు దీని విడగొట్టడంపట్ల అసమ్మతి తెల్పి, ప్రెసిడెంట్ ట్రూమన్‌కు అప్పీలుచేశారు.

ఇంకొక కంపెనీ ఎవరైనా వచ్చి దీనిని విడగొట్టడానికి పూనుకున్నట్టయితే, దీనిలో పని చేస్తున్న 11,000 మంది కార్మికులుకూడా వారిని [illegible] దీని యజమానులు ప్రకటించారు

[illegible], జనవరి 11—

ఇండొనీషియా ఈ సంవత్సరం [illegible] 1,00,000 [illegible] [illegible]

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 11 సంచిక 3
8 పేజీలు వెల :: రెండు అణాలు
మదరాసు ఆదివారం
16-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

రిజర్వుబ్యాంకు గవర్నర్

సర్ బి. రామారావు నియామకం

న్యూఢిల్లీ, జనవరి 11—

సర్ బెనెగల్ రామారావు ప్రస్తుతం అమెరికాలో ఇండియా రాయబారిగా వున్న సర్ బి. రామారావు నియమించబడినారు. మార్చి నెలాఖరుకు సర్ రామారావు ఇండియా వచ్చి, జార్జి రిటైరు అయిన తర్వాత పదవిని స్వీకరిస్తారు.

అమెరికన్ సైనిక నిపుణుల సంఘాలు

ప్రపంచంలో ఏ ప్రాంతానికి పంపడానికైనా అధికారం కావాలని ఫారెస్టల్ కోరిక

వాషింగ్టన్, జనవరి 12—

ప్రపంచంలో ఏ ప్రాంతంలో అయినాసరే పని చేయడానికి అమెరికన్ సైనిక నిపుణుల సంఘాలను పంపించుటకు అధికారాన్ని ఇవ్వవలసిందని అమెరికన్ రక్షణశాఖ మంత్రి కాంగ్రెస్ వారిని కోరాడు.

స్వతంత్రభారత సైన్యాలకు ఓంప్రథమంగా భారతీయ సర్వసేనాని

జనరల్ కె. యం. కరియప్పచే పదవీస్వీకరణ

స్వదేశానికి బ్రిటిష్ సర్వసేనాని జనరల్ బూచర్ ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 15—

యమ్. కరియప్ప నేడు ఇండియా సర్వ సైన్యాధ్యక్ష స్వీకరించాడు.

సైన్యాధ్యక్ష పదవిని భారతీయుడు స్వీకరించడం ఇదే ప్రథమం.

జనరల్ రాయ్‌బూచర్ నేడు సర్వసైన్యాధ్యక్ష పదవిని జనరల్ కరియప్పకు అప్పగించాడు.

సైన్యాధ్యక్ష పదవిని స్వీకరించే సందర్భంలో జనరల్ కరియప్ప ఇండియన్ సైనికులనుద్దేశిస్తూ ఇలా వేరొక ప్రకటన చేశాడు.

"పురుషోత్తముడైన మహాత్ముని నాయకత్వాన నాయకులు చేసిన త్యాగాల ఫలితంగా నేను సర్వసైన్యాధ్యక్ష పదవిని స్వీకరిస్తున్నాను. వివిధ దశలలో నేను ఇంతవరకు నిర్వహించిన వివిధ పదవులలోను ... చేసిన ఉద్యోగులు చేసిన కృషి ... పదవి సంక్రమించింది. వారందరు కృషి చేసివుండకపోతే నాకీ పదవి సంక్రమించేదికాదు.

"మీ సర్వసేనానిగా నన్ను ఎన్నుకొనడంలో నాపై ఎనలేని విశ్వాసాన్ని మన ప్రభుత్వం ప్రకటించినందుకు నేను చాలా సంతసిస్తున్నాను. నేను వహించిన విద్యుక్తధర్మం చాలా వున్నది. నా యీ విధి నిర్వహణలో మీరు నాతో సంపూర్ణంగా సహకరించగలరని ఆశిస్తున్నాను"

భారత సైనిక దళాలకు ఎన్నడులేని ఖ్యాతిని చేకూర్చడానికై సైనికులందరు పరస్పర సహకారంతో కృషిచేయాలని, క్రమశిక్షణతో దేశంపట్ల విశ్వాసంతో సేవచేయాలని వివరిస్తూ స్వార్థరహితంగా మాతృదేశానికి సేవచేసి దేశశాంతి భద్రతలను రక్షించి, ఆంతరంగిక కల్లోలాన్ని, విదేశ దురాక్రమణశక్తులనుంచి మాతృదేశాన్ని రక్షించడమే ప్రతిసైనికుని విద్యుక్తధర్మమనికూడా ఈ సందేశంలో జనరల్ కరియప్ప పేర్కొన్నాడు:

రాయ్‌బుచర్‌కు విందు

గతరాత్రి బరోడాభవనంలో పదవినుంచి విరమించనున్న తుది బ్రిటిషు సర్వసేనాని జనరల్ సర్ రాయ్‌బుచర్ దంపతులను ఇండియన్ సైనిక దళోద్యోగులు విందుచేశారు. ఈ విందుకు గవర్నర్-జనరల్ రాజగోపాలాచారి, ఇండియా ప్రభుత్వమంత్రులు, సర్వసేనాని పదవిని స్వీకరించనున్న జనరల్ కరియప్ప మున్నగువారు హాజరైనారు.

ఈసందర్భంలో ఇండియన్ సైనికదళోద్యోగుల తరపున రజతపాత్రలను బుషర్ దంపతులకు జనరల్ కరియప్ప బహూకరించాడు.

డర్బన్‌లో భారతీయులపై ఆఫ్రికన్‌ల రాక్షసకృత్యం

అనేక కుటుంబాల హత్య, దుకాణాల దోపిడీ, గృహదహనాలు, నగరంనుంచి పరిసర అటవీ ప్రాంతాలకు అనేకవేలమంది పలాయనం

డర్బన్, జనవరి 14—

నేటి మధ్యాహ్నం రెండువేలమంది ఆఫ్రికన్‌లు డర్బన్‌లోని భారతీయుల నివాసప్రాంతాన్ని ముట్టడించి, ఘోర దురాగతాలు జరిపి, దుకాణాలు మున్నగువాటిని దోచుకున్నారు.

దక్షిణాఫ్రికాలో జాతి వైషమ్యాల ఫలితంగా ఇంత తీవ్ర సంఘర్షణ ఎన్నడు జరగలేదు. మంటలలో కాల్చివెయ్యబడడం వల్లనేమి, తుపాకిగాళ్ళుల వల్లనేమి, రాతి దెబ్బల మూలంగానేమి అధమం 27 మంది భారతీయులైనా మరణించారు. 400 మందికి పైగా గాయపడ్డారు.

మూడువందలమంది భారతీయ స్త్రీలు, బాలబాలికలు అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. వందలకొలది కుటుంబాలు నిలవ నీడలేకుండా వున్నాయి.

డర్బన్ పోలీసులకు సహాయపడడానికి నేటాల్‌లోని ఇతర ప్రాంతాలనుంచి అదనంగా పోలీసులు, సైనికులు రాపించబడ్డారు.

అనేక భారతీయ కుటుంబాలు సమూలంగా హత్య చెయ్యబడ్డాయి.

పాయుధులైన ఆఫ్రికన్‌లను డర్బన్ పోలీసులు అడ్డలేక పోయారట.

నిన్నరాత్రి ఒక బస్సులో ఆఫ్రికన్ బాలునికి భారతీయునికి సంఘర్షణ జరిగిన ఫలితంగా కొట్లాటలు విజృంభించాయి నిన్నరాత్రి 58 మంది ఇండియన్‌లు, నలుగురు ఆఫ్రికన్‌లు ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

కొన్ని గంటలసేపు మహోద్రేకం జరిగిన పిమ్మట పిడుగులతో పెద్దవాన పట్టినందున కొట్లాటలు తగ్గిపోయాయి.

డర్బన్ పరిస్థితి అత్యంత భయానక స్వరూపం దాల్చడంచేత, సైనికులందరు వెంటనే డ్యూటీకి వెళ్ళవలసిందని ప్రధాని డాక్టర్ మలాన్ ప్రాడ్‌కాస్టు చేశాడు.

ఆఫ్రికన్‌లు యూరపియన్‌లపై అత్యాచారం జరపలేదు. యూరపియన్ ఆఫీసులలోనివారు చీకటి పడకముందే ఇళ్ళకు వెళ్ళిపోవడానికై అవి పెందరాళే మూసివెయ్యబడ్డాయి

ఇండియాలోని ఫ్రెంచి ప్రాంతాల భవిష్యత్తు

శాంతియుత పరిష్కారం కాగలదని షూమన్ ప్రకటన

లండన్, జనవరి 14—

ఇండియాలోని ఫ్రెంచి భాగాల భవిష్యత్తు గురించి ప్రధాని పండిట్ నెహ్రూతో సూటిగా చర్చించానని ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్ నేటిరాత్రి అన్నాడు. ఈ చర్చల ఫలితంగా ఇండియాలోని ఫ్రెంచి ప్రాంతాల సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదని ఆనాటి విశ్వాసం ఏర్పడ్డదన్నాడు.

దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికై సహాయభూతం కాగల "కొత్త సంఘటనను" గత 24 గంటలలో జరిగినట్లు బెవిన్ తనకు తెలియజేశాడనికూడా షూమన్ అన్నాడు.

భద్రతాసంఘంలో డచ్‌వారి వాగ్దానాలగురించి బెవిన్ చెప్పివుంటాడని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు.

పుదుచ్చేరి వార్త నిరాధారమని బ్రిటిష్ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లి జనవరి 14—

ఇండియాలోని ఫ్రెంచి ప్రాంతాల సమస్యా పరిష్కారానికై మధ్యవర్తిత్వం వహించగలనని బ్రిటన్ తెలియజేసినదనీ, ఢిల్లీనుంచి ఒక బ్రిటిష్ ఉన్నతోద్యోగి పుదుచ్చేరి వెళ్లాడనీ పుదుచ్చేరి నుంచి ఒకవార్త వచ్చినట్లు వెలువడిన పారిస్ వార్తకు ఆధారంలేదని ఇక్కడి హైకమిషనర్ కార్యాలయంలోని ... అన్నాడు.

భారతదేశ విభజన సందర్భంలో బీహారు మొదలగు రాష్ట్రాల నుంచి తూర్పు బెంగాలుకు వలసవచ్చిన ఆయిదులక్షలమంది శరణార్థుల పునస్సంస్థాపనకు మూడుకోట్ల రూపాయలతో ఒక ప్రణాళికను ఢాకా ప్రభుత్వం తయారుచేసింది.

విశాలరాజస్థాన్ నిర్మాణానికి సంస్థానాధీశుల సమ్మతి

సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రకటన

ఉదయపూర్, జనవరి 14—

బికనీర్, జయపూర్ జోధ్‌పూర్ జైసల్మీర్ సంస్థానాధీశులు రాజస్థాన్ యూనియన్‌లో చేరడానికి అంగీకరించారని, దాని పరిపాలనా విధానానికి సంబంధించిన వివరాలు క్రమంగా నిర్ణయించబడుతాయని ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటిసాయంకాలం జరిగిన బహిరంగ సభలో ప్రకటించాడు. పై సంస్థానాధీశుల నిర్ణయాన్ని వారి రాజనీతిజ్ఞతను ఇండియా ప్రభుత్వ పక్షాన దాని ప్రజలపక్షాన ప్రశంసించాడు.

సర్దార్‌పటేల్ ఈప్రకటనపట్ల, అక్కడ చేరిన ప్రజలు మహదానందం ప్రకటించారు. ఈ ప్రకటన ఇదివరకే జరగవలసింది.

సర్దార్‌పటేల్ నేటిఉదయం కుమార్తె శ్రీమతి మణిబెన్ పటేల్ కార్యదర్శి శ్రీ వి. శంకర్‌లతో విమానంలో వచ్చాడు. ఉదయపూర్ మహారాణా, ఉదయపూర్ యువరాజు, రాజపుతానా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ గోకుల్‌భాయిభట్, రాజపుతానా ప్రధానులు శ్రీ హీరాలాల్‌శాస్త్రీ (జయపూర్), శ్రీ జయనారాయణ్‌వ్యాస్ (జోధ్‌పూర్), శ్రీ మాణిక్‌లాల్ వర్మ (రాజస్థాన్), తక్కిన మంత్రులు, రాజస్థాన్ రీజినల్ కమిషనర్ శ్రీ వి. కె. బి. పిళ్లె, రాజస్థాన్ ప్రభుత్వోద్యోగులు సర్దార్ పటేల్‌కు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

సర్దార్ పటేల్ సైనిక వందనం స్వీకరించాక లక్ష్మీవిలాస్ ప్రాసాదానికి మోటార్‌లో వెళ్ళాడు. అక్కడ రాజస్థాన్ కాంగ్రెస్ నాయకుల, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించాడు. సాయంకాలం బహిరంగ సభలో ప్రసంగించినమీదట, ఉదయపూర్ మహారాణా భవనానికి వెళ్లి లాంఛనప్రాయంగా సంభాషించాడు తర్వాత సర్దార్ పటేల్ సపరివారంగా చరిత్రాత్మకమైన చిత్తోడ్ దుర్గానికి బయలు దేరాడు.

సర్దార్ పటేల్ ఉదయపూర్ రావడం ఇదే తొలిసారి కాగా, ఆయన దర్శనంకోసం వేలకొలది ప్రజలు, వేలకొలది విద్యార్థులు వచ్చారు. సర్దార్ పటేల్ బహిరంగసభలో ఇలా ప్రసంగించాడు:—

"రాజపుతానాలోని పెద్ద సంస్థానాలు విశాల రాజస్థాన్ సిద్ధాంతాన్ని అంగీకరించాయి. దీని పరిపాలన మున్నగువానికి సంబంధించిన విషయాలు క్రమేపి నిర్ణయించబడగలవు ఈ నిర్ణయం యావద్భారతదేశ దృష్టితో చేయబడ్డది కనుక ప్రశంసాపాత్రమైంది. రాజపుతానాలోని వివిధ సంస్థానాలు ఒక కీలకరావడం భారత చరిత్రలో గొప్ప సంఘటన అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. విచ్ఛిన్న దాయాదుల ... వ్యక్తిత్వాన్ని వదులుకొని రాజస్థాన్ పొలిమేరను పొడిగించడానికి అంగీకరించిన సంస్థానాధీశులు అభినందనీయులు.

ప్రజల బాధ్యత

"ఈ సందర్భంలో రాజపుతానా ప్రజలు తమ బాధ్యతలను గుర్తించాలి. సంస్థానాధీశులు చేయగా మిగిలిన కార్యక్రమాన్నంతా ప్రజలే పూర్తిచేయాలి. సంస్థానాధీశుల పరిపాలనలో వున్న లోపాలను చూపడం మాత్రం చాలదు. ప్రభుత్వ నిర్వహణ బాధ్యతంతా నేడు ప్రజలదే. విశాల రాజస్థాన్ నెలకొనేలాగ తాత్కాలిక ప్రభుత్వం నెలకొంటుంది. దీని పునాదిమీదే సుస్థిర విశాల రాజస్థాన్ అవతరించగలదు."

రాజస్థాన్ ప్రజలు అస్పృశ్యతను సంఘం నుంచి తొలగించాలని, కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టాలని, స్వాతంత్ర్యోదయంతో నూతనంగా ఉదయించిన బాధ్యతలను హృదయపూర్వకంగా నిర్వహించాలని, పటేల్ కోరాడు. ప్రజలు సేవాభావాన్ని అలవరచుకొని విశాల రాజస్థాన్ నిర్మాణోద్దేశాన్ని సఫలం చేయాలని, తాను తొలిసారిగా ఇక్కడికివచ్చి, ఇలాటి గొప్ప ప్రకటనను చేయడానికి చాలా సంతోషపడుతున్నానని, తాను మాటలువింటూ అక్కడే సమావేశమైన వారందరూ విశాల రాజస్థాన్ మహోత్సవంలో భాగస్వాములని అన్నాడు. దాని కర్తవ్యాన్ని నిర్దేశిస్తూ పటేల్ ఇలా అన్నాడు.

మన కర్తవ్యం

"ఇండియా భవిష్యత్తు నేడు మనం చేస్తున్న వాటిపైనే ఆధారపడివుంది అంతఃకలహాలు, విభేదాలు మున్నగునవే మన స్వాతంత్ర్యాన్ని పొట్టనబెట్టుకున్నవని చరిత్రే చెబుతున్నది నేడు మనం స్వతంత్రులం మన స్వాతంత్ర్యంను స్థిరంగా నిలుపుకోవాలి. ముందు చేసిన పొరపాట్లు మరల జరగరాదు. యావద్భారతమూ ఒకే పోతలో పోసిన ట్లుండాలని నా ఆశయం."

వివిధ సంస్థానాల సమ్మేళనాన్ని వివరిస్తూ పటేల్ ఇలా అన్నాడు:—

"దేశం స్వతంత్రమైన సందర్భంలో ఆరు వందలా చిల్లర సంస్థానాలుండేవి. నేడు వున్నవి. కొన్ని మాత్రమే. దీనికి సౌరాష్ట్ర యూనియన్‌ను ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈ యూనియన్‌లో పెక్కుసంస్థానాలు గుదిగుచ్చబడ్డవి. దేశభావి నిర్మాణంలో తమకుగల బాధ్యతను గుర్తించవలసిందని సంస్థానాధీశులకు, సంస్థానప్రజలకు అభ్యర్థన చేసిన మీదటనే ఈ యూనియన్ నెలకొన్నది ఈ యూనియన్ నిర్మాణం సౌరాష్ట్రకేకాక, యావద్భారత సమైక్యానికి తోడ్పడగలదని వారు గ్రహించారు.

ఇండియన్ ఆదర్శం

"... ప్రపంచరాజకీయాలలో సముచిత స్థానాన్ని ఆక్రమించుకోవాలి ... భారత సమైక్యం సాధించిన తర్వాత సాధ్యం. మనముందు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని మనం ఐకమత్యంతో ఎదుర్కోవాలి ఇండియా సమైక్యంపట్ల విశ్వాసం ఉండాలి ... పద్ధతని పాడుచేయాలి. స్త్రీలు కూడా మాతృదేశ బాధ్యతలను గుర్తించడాని

(మిగతా 8 వ పేజీలో)

షూమన్ ... అభిప్రాయాలు

లండన్, జనవరి 14—

... సమస్యలపై బ్రిటన్, ఫ్రాన్సులకు ఇక ... లేవని ఫ్రెంచి విదేశాంగమంత్రి ... పత్రికా విలేఖరుల సమావేశంలో

బెవిన్‌తో గత రెండురోజులు చర్చలు జరిపిన షూమన్ ఇంకా యిలా అన్నాడు:

"ఇటువంటి సమావేశాల చర్చలు ఏ విధంగా జరగాలో మేముజరిపిన సమావేశం ఆదర్శప్రాయంగా వుండాలి."

పశ్చిమ జర్మనీ భవిష్యత్తుగురించి ముందు వారంలో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు జరపగల చర్చలుగురించి ఆత్రుత చెంద నవసరంలేదని కూడా షూమన్ అన్నాడు.

ఇటాలియన్ వలసరాజ్యాల భవిష్యత్తు గురించి కూడా బెవిన్, షూమన్‌లు చర్చించినట్లుగా భావించబడుతున్నది.

ఆర్.ఎస్.ఎస్. ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రభుత్వ విధానం ప్రకారం క్షమాపణ చెప్పుకున్నవారి విడుదల

న్యూఢిల్లీ, జనవరి 13—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం తరఫున ప్రదర్శనలు జరిపిన వారిలో ఎవరైనా క్షమాపణ తెలియజేసినా, లేక హామీ ఇచ్చినా, వారిని విడుదల చేయవచ్చుననే విధానాన్ని ప్రభుత్వంవారు అవలంబిస్తున్నారు. ఈ విధానం ప్రకారం వివిధ రాష్ట్రాలలో అనేకమంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులు విడుదల చేయబడినారు.

ఈ సందర్భంలో యు. పి. లో 1,400 మంది, సి. పి లో 320 మందికి పైగాను విడుదల చేయబడినారు. బికనీర్‌లో 50 మంది, అజ్మీర్‌లో 70 మంది విడుదల చేయబడినారు.

అనేక రాష్ట్రాలలో ఆర్. ఎస్. ఎస్. ప్రదర్శనలలో విద్యార్థులే అధికంగా పాల్గొంటున్నట్లు తెలుస్తున్నది. విద్యార్థులలో పెద్దనేరాలు చేసినవారిని తప్ప తక్కినవారిని విడుదలచేయడమే ప్రభుత్వ విధానం కనుక, అట్టి విద్యార్థులు క్షమాపణ చెప్పగానే, వారిని అధికారులు విడుదలచేశారు.

న్యూఢిల్లీ, జనవరి 12—

వ్యవసాయ సంస్కరణల సంఘంవారు రేపటి నుంచి పదిరోజులపాటు యు. పి. లో పర్యటన ప్రారంభిస్తారు. ఈ సంఘం కార్యదర్శి శ్రీ ... నేడు ఢిల్లీనుంచి బయలుదేరి లక్నో వెళ్లాడు. ఈ కమిటీవారికి శ్రీ పురుషోత్తందాస్ టాండన్, డాక్టర్ రాధాకమల ముఖర్జీ, శ్రీ నరేంద్రదేవ్, శ్రీ దామోదర స్వరూప్ సేత్, శ్రీ జె. హెచ్. లాల్ మొదలగు ప్రముఖులు సాక్ష్యం ఇస్తారు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం గ్రామములో యీ దిగువ పంచాయితీబోర్డు పనులను చేయించుటకు ది 25-1-1949 తేదీలోగా సీల్డు టెండర్లను పంపుకొనవచ్చును. కావలసిన ఛోగట్టాకొరకు పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారికి వ్రాసిగాని, స్వయముగాగాని తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు విలువ	చెల్లించు ఇపీషియల్ ఫీజు
1.	కాజా బజారునుండి విష్ణాలయము బజారు మీదుగా M. M. V. L. రోడ్డు 2/5 మైలువరకు క్వారీ రబ్బీసువేయుట.	రు. 4000	రు 200
2.	M. M. V. L. రోడ్డు 1/1 మైలునుండి ఫుంతలో ముత్రాడు పాలెంవరకు మట్టి రోడ్డును వేయించుట	రు 4000	రు. 200

కాతినేని సుబ్బయ్య,
ప్రెసిడెంటు,
పంచాయితీబోర్డు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 16. ఆదివారం

"బుద్ధం శరణం గచ్ఛామి"

ఆసియా ఒక్కటే గడ్డ; దానిది ఒక్కటే గుండె.

రెండువేల అయిదువందల సంవత్సరాల నాడు "బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి" అనే ధర్మ ఘోషతో ఈ గడ్డ ప్రతిధ్వనించింది; ఈ గుండె పులకరించింది.

ఆ తర్వాత బుద్ధ భగవానుని జన్మస్థానమైన భారతావనిలోనే బౌద్ధమతానికి స్థానంలేకుండా పోయివుండవచ్చు; ఇండొనీసియా బౌద్ధాన్ని వీడి, ఇస్లామును అనుసరించి వుండవచ్చు; తక్కిన మరికొన్ని చోట్ల మరికొన్ని మతవిశ్వాసాలు ప్రాబల్యంలోకి వచ్చివుండవచ్చు. అయినా, గౌతమబుద్ధుని శాంతి సందేశం ప్రతి ఆసియాదేశం రక్తనాళంలో మిళితమై పోయింది; ఆయన కారుణ్యామృతం ప్రతి ఆసియాదేశం మనస్తత్వాన్ని పునీతం చేసింది.

అయితే, ఈ మధ్య కొన్ని శతాబ్దాల పాటు ఆసియాఖండం తన ఏకత్వాన్ని విస్మరించింది, అందువల్లనే దానిది బానిసబ్రతుకై పోయింది; అందువల్లనే అది అతి హీనస్థితికి దిగజారిపోయింది.

ఈనాడు తిరిగి ఆసియా తన ఏకత్వాన్ని గుర్తిస్తున్నది. ఇందుకు సరి కొత్త నిదర్శనం,—నిన్న కలకత్తాలో సారిపుత్ర, మౌద్గల్యాయనుల అస్థి ధాతువులకు వివిధప్రాచ్యజాతుల ప్రతినిధులు భక్తిపారవశ్యంతో దోసిలొగ్గి సమర్పించిన శ్రద్ధాంజలులే.

ఏ ఆసియా దేశానిది ఏ మతమైనా, "బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి" అని మొత్తం ఆసియా ఖండం తిరిగి ప్రతిధ్వనించనారంభించింది. ఆసియాను తిరిగి ఎవ్వరు విడదియ్యలేరు; దాన్ని తిరిగి ఎవ్వరు అడ్డలేరు.

ఆసియా ముందడుగు వేస్తున్నది. రెండువేల అయిదువందల సంవత్సరాల నాడువలె నేడు కూడా తొలి అడుగు ఇండియాదే.

నాడు తొలి అడుగువేసే భాగ్యాన్ని ఇండియాకు కూర్చినవాడు గౌతమబుద్ధుడు, నేడు దాన్ని కూర్చుతున్నట్టివాడు గాంధిమహాత్ముడు.

నాటివలె నేడుకూడా ఆసియా నినాదం ప్రపంచశాంతి, జీవకారుణ్యం, మానవకళ్యాణం.

చైనా: టీన్‌సిన్‌లో కమ్యూనిస్టు సైనికదళాల ప్రవేశం

పీపింగ్ నగరం శివార్లపై కాల్పుల ప్రారంభం

నాన్‌కింగ్ బాహ్యరక్షణలపై కూడా ముట్టడులు

టీన్‌సిన్, జనవరి 15—

కమ్యూనిస్టు సైన్యాలు నేట ఉదయం టీన్‌సిన్ నగరంలో ప్రవేశించి, ముఖ్యవీధులగుండా ఊరేగుతూ వెళ్ళాయని రాయిటర్ టీన్‌సిన్ విలేఖరి అక్కడనుంచి వెళ్ళిపోవడానికి ముందు కేబుల్ వార్త పంపాడు.

కమ్యూనిస్టు శతఘ్నిదళాలు విధివిరామాలు లేకుండా నిన్న సాగించిన ముట్టడుల ఫలితంగా టీన్‌సిన్‌లో అనేక భవనాలు కూలిపోయినవనీ, ప్రజలు అధికంగా నష్టపడి అల్లాడుతున్నారనీ తెలియవస్తున్నది.

పీపింగ్ నగరంపైన కూడా కమ్యూనిస్టులు కాల్పులు ప్రారంభించారట.

కమ్యూనిస్టు బలాలు నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 100 మైళ్ళ దూరంలో హువైనదీ తీరంలోని బాహ్యరక్షణ శ్రేణులలో చొరబడ నారంభించాయి కూడా.

కమ్యూనిస్టులముట్టడి నేటి ప్రాతఃకాలంనుంచీ మరీ తీవ్రరూపం ధరించింది. ముఖ్యంగా నగరంలో వాణిజ్య వ్యాపారం కొనసాగే ప్రాంతంలోని భవనాలు, రోడ్లు ధ్వంసమైపోతున్నవి. ప్రజలు విలవిలలాడి సురక్షిత ప్రాంతాలకోసం తారాడుతున్నారని వ్యక్తమౌతున్నది.

ప్రజలుకూడా పిరంగి కాల్పులకు అసంఖ్యాకంగా ఆహుతి అవుతున్నారట.

ఇంటర్నేషనల్ బ్రిడ్జిచుట్టూ కమ్యూనిస్టులు ప్రయోగిస్తున్న శతఘ్నులతోపాటు కాల్పు జరుగుతున్నవి.

మునిసిపల్ కౌన్సిల్‌కట గారన్‌హాలు, అనుపత్రిగా మార్చబడిన ఇటాలియన్ క్లబ్, రాయిటర్ కార్యాలయం, బ్రిటిష్, అమెరికన్ కాన్సలేట్ కార్యాలయ భవనాలు దెబ్బతిన్నవి.

నగరం పూర్తిగా నాశనమైపోకుండా వారించడానికి జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం వెనువెంటనే ఏదో ఒక చర్యతీసుకోవడం అవసరమని షాంగ్‌హైలోని పరిశీలకులు అంటున్నారు.

టీన్‌సిన్ మేయర్‌కూడా అదనపు బలాలను పంపమని ప్రభుత్వానికి విజ్ఞాపన చేశాడట.

టీన్‌సిన్ సేనానులను లొంగిపోవలసినదిగా తమ దళాలు రాయబారం పంపిన నలుగురు కౌన్సిలర్ల ద్వారా హెచ్చరించిన పిమ్మటనే ఈ ముట్టడి ప్రారంభించామని శాన్‌ఫ్రాన్సిస్కోలో నేడు వినిపించిన కమ్యూనిస్టు రేడియో ప్రకటన తెలుపుతున్నది.

ప్రభుత్వ సేనలు లొంగిపోయే పక్షంలో వాటి రక్షణకు సంపూర్ణంగా హామీ ఇవ్వగలమని తెలియజేశామని కూడా కమ్యూనిస్టు రేడియో అన్నది.

ప్రభుత్వసైన్యాలు తమకు రేపుకు సురక్షితంగా వెళ్ళిపోవడానికి, కొత్త పరిణామాలు ఏవైనా సంభవించేవరకు సాయుధంగా నగరంలోనే వుండిపోవాలని ప్రభుత్వపక్ష సేనాని పెట్టిన షరతులను కమ్యూనిస్టులు తిరస్కరించారని, పిమ్మటనే—లొంగిపోవలసినదన్న తమ హెచ్చరికకు సూచనగా ముట్టడి ప్రారంభించారనీ అనుకొంటున్నారు.

పుకోరంగంలోని ప్రభుత్వ సేనలను నిశ్శేషం చేసిన పిమ్మట మరి 15 కమ్యూనిస్టు సైనిక దళాలు హువై నదీతీరంలోని ప్రభుత్వ రక్షణ స్థానాలపైపుగా విజృంభిస్తున్నవని, నాన్‌కింగ్‌పై ఈమూలాంతన కమ్యూనిస్టుబలాలు పెద్దపెట్టున విజృంభించగలవని కొందరు సూచిస్తున్నారు.

హువై నది నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 100 మైళ్ళ దూరంలో వుంది.

హువై నదీతీరస్థములైన ప్రభుత్వ రక్షణంపై ముట్టడి జరిపిన ఒక కమ్యూనిస్టు దళాన్ని ప్రభుత్వబలాలు చెదరగొట్టినవని, 400 మందిని నష్టపరచినవని నేటి ప్రభుత్వ సైనిక ప్రకటన తెలుపుతున్నది.

నాన్‌కింగ్ నగరంపై కమ్యూనిస్టుల విజృంభణ నరికట్టడంకోసం టీన్‌సిన్, నాన్‌కింగ్ రైలుమార్గంపొడుగున విస్తృతంగా దాడులుజరుపుతున్న ప్రభుత్వ విమానాలు ఎల్లోనదిపైనున్న పెద్దఉక్కు వంతెనను ధ్వంసంచేశాయి.

నాన్‌కింగ్‌లో ఎవరైనా అల్లరిచేసి, శాంతిని భంగపుచ్చినా, నగరవాణిజ్య ప్రాంతంలో అల్లరులు చేసినా, ఏ కరపత్రాలనైనా ధ్వంసంచేసినా కాల్చి చంపివేయవలసినదిగా డాక్టర్ సన్‌ఫో ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

పీపింగ్‌పై కాల్పులు

షాంగ్‌హై చేరుతున్న ప్రయివేటు వర్తమానాలను బట్టి ఉత్తరచైనాలోని మరొక ముఖ్యనగరం పీపింగ్ శివార్లపై కమ్యూనిస్టు శతఘ్నిదళాలు కాల్పులు ప్రారంభించడంతో ఇన్నాళ్ళనుంచీ అక్కడ నెలకొనివున్న ప్రతిష్టంభన తొలగిపోయినట్లు తెలుస్తున్నది.

టిసింగ్ టావోరేవులోని అమెరికన్ నౌకలు దక్షిణదిశగా మరొకరేవుకు పయనమైపోవడానికి సన్నాహాలు చేసుకొంటున్నవని షాంగ్‌హై పత్రిక "టన్‌పావో" ప్రకటించింది.

టీన్‌సిన్‌లో కమ్యూనిస్టు సైన్యాల ప్రవేశం

మరికొన్ని వివరాలు

షాంగ్‌హై, జనవరి 15—

కమ్యూనిస్టు సైనికులు వరుసకు నలుగురు చొప్పున, ఆకాశం వైపుగా తుపాకులు పేల్చుతుంటూ, క్రమబద్ధంగా నగరవీధులనుంచి వెళ్ళారట.

రాయిటర్ విలేఖరి ఈ వార్తను నేటి ఉదయం సరిగా 10-40 గంటలకు పంపించాడు. కమ్యూనిస్టు సైనికులను ప్రభుత్వ సైనికులు ప్రతిఘటించలేదని, నగరమధ్య భాగానికి మూడు మైళ్ళ దూరంలో వుండగానే కమ్యూనిస్టులు నిన్న అర్ధరాత్రివేళ ముట్టడిని విరమించారని పరిశీలకులు అన్నారు.

పురాతన హిందూదేవాలయాల పునరుద్ధరణ ఆవశ్యకతనుగురించి పేర్కొంటూ శ్రీ ఉపేంద్రనాథ బర్మన్ ఇండియా పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో తాను ఒక తీర్మానాన్ని ప్రతిపాదింపదలచినట్టు నోటీసు పంపించాడు.

ఇండోనీసియాకు సంపూర్ణ అధికార ప్రదానం

కొన్ని సంవత్సరాలలో కాక, నెలలలోనే జరగాలని అమెరికా, చైనా మున్నగునవి ప్రతిపాదిస్తాయట

లేక్‌సక్సెస్, జనవరి 14—

జావా, సుమత్రాలలో డచ్‌వారి "పోలీసు చర్య"ను విమర్శించిన దేశాలన్నీ కలిసి భద్రతాసంఘంలో ఒక సంయుక్త తీర్మానాన్ని ప్రతిపాదించ గలవు.

ఈ ప్రతిపాదనను చెయ్యనున్న రాజ్యాలు, భద్రతాసంఘంలో సభ్యత్వం లేకపోయినా ఇండియాతోకూడా ప్రయివేటుగా సంప్రతింపులు జరుపుతున్నవని తెలుస్తున్నది.

అమెరికా, చైనా, నార్వే, ఆస్ట్రేలియా, క్యూబాలు కలిసి పైన పేర్కొన్న సంయుక్త ప్రతిపాదనను చెయ్యగలవంటున్నారు.

సంయుక్త ప్రతిపాదనను చెయ్యడంగురించి తెరవెనుక సంభాషణలు జరుగుతున్నాయి.

భద్రతాసంఘంలో ప్రతిపాదించబడనున్న తీర్మానంలో ఈ క్రింది విధంగా పేర్కొనబడగలదట:

"ఇండొనీసియాలో ఎన్నికలను జరపడం, సంపూర్ణాధికారాన్ని ఇండొనీసియనులకివ్వడం కొన్ని సంవత్సరాలవరకు వాయిదావెయ్యడం కాక, కొన్ని నెలలలో జరగాలి."

డచ్ సైన్యాలు తమ పూర్వపు స్థానాలకు నిర్గమించాలనీ, ఇండొనీసియన్ నాయకులను విడుదల చెయ్యాలనీ, సంపూర్ణాధికార ప్రదానం జరగగానే డచ్ సైన్యాలు పూర్తిగా నిర్గమించాలనీకూడా ఈ తీర్మానంలో పేర్కొనబడగలదట.

తెరవెనుక సంభాషణలలో ఇండియా ప్రముఖపాత్ర వహిస్తున్నది. భద్రతాసంఘ సమావేశం ప్రారంభం కాబోయేవరకుకూడా సంభాషణలు జరిగాయి.

నేడు భద్రతాసంఘంలో చర్చలు ప్రారంభమైనప్పుడు డచ్ ప్రభుత్వ ప్రతినిధి వాన్‌రోయెన్ మాట్లాడుతూ, 1950 లో ఇండొనీసియాకు సంపూర్ణాధికారాన్ని అప్పగించడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తామన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"తాత్కాలిక ఇండొనీసియన్ ఫెడరల్ ప్రభుత్వం ఒక నెలరోజులలో స్థాపించబడగలదు.

"తాత్కాలిక ప్రభుత్వం స్థాపించబడిన వెంటనే స్వేచ్ఛగా ఎన్నికలను జరపగల ఏర్పాట్లు ప్రారంభించబడగలవు."

భద్రతాసంఘంవారు ఇండొనీసియా సందర్భంగా చేసిన ఉత్తరువులవి మూడు లక్ష్యాలు సాధ్యమైనంతవరకు నెరవేర్చబడ్డాయనీ, భద్రతాసంఘంవారు గ్రీస్ విషయంలోగాని, పాలస్తీనా విషయంలోగాని, కాశ్మీర్, హైదరాబాద్‌ల విషయంలోగాని చేసిన ఉత్తరువులు ఇంతత్వరలో ఆచరించబడలేదనీ రోయెన్ ఆరోపించాడు.

డచ్ ప్రతినిధి మాట్లాడిన పిమ్మట భద్రతాసంఘ సమావేశం సోమవారంనాటికి వాయిదా వెయ్యబడింది.

డచ్‌వారిని ఇండియా తీవ్రంగా విమర్శిస్తున్నదనీ, అటువంటి ఇండియాయే ఇదివరలో ఇండో-పాకిస్తాన్ వివాదంలో భద్రతాసంఘం ఉత్తరువులను ఉల్లంఘించినదనీ రోయెన్ ఆరోపించాడు.

కాశ్మీర్, జమ్మూలలో ప్లెబిసైట్ షరతులు: కమిషన్‌కు ఇండియా స్పష్టంచేసిన విషయాలు

న్యూఢిల్లీ, జనవరి 14—

కాశ్మీర్ సంస్థానంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్లెబిసైట్ తీసుకోడానికి గల అవకాశాలన్నింటిని మిత్రరాజ్య సమితిచే నియమించబడనున్న ప్లెబిసైట్ నిర్వహణాధికారి పూర్తిగా విచారించిన పిమ్మటనే కాశ్మీర్‌లో ప్లెబిసైట్ తీసుకోవడం జరుగుతుంది.

ఇటీవల ఢిల్లీలో కాశ్మీర్ కమిషన్ ప్రతినిధి డాక్టర్ లొజానోతో ప్రధాని పండిట్ నెహ్రూ సంభాషిస్తున్నప్పుడు తీసుకోబడిన నోట్సులో పైవిధంగా పేర్కొనబడివున్నది.

డిశెంబరు 20 వ తేదీనుంచి 22 వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి ఈ నోట్సు నేడిక్కడ ప్రచురించబడింది.

కాశ్మీర్ సంస్థానం భావి ప్రతిపత్తి విషయమై సంస్థాన ప్రజాభీకం అభిప్రాయాన్ని తెలుసుకోడానికే ప్లెబిసైట్ తీసుకోవలెనని పేర్కొనిన పిమ్మట ప్లెబిసైట్ నిర్వహణాధికారి అధికారాన్ని గురించి ఉభయపక్షాలు ఆమోదించిన విషయాలు కూడా ఇందులో పొందుపరచబడివున్నవి.

ఇండియా ప్రభుత్వంతో సంప్రతించినపిమ్మట అంతర్జాతీయ ప్రఖ్యాతికలిగి అందరి విశ్వాసాన్ని పొందగలవాడు ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా నియమించబడగలడని, అతడు ధర్మంగా వ్యవహరించగలడని, మామూలు పరిపాలనకు సంబంధించిన విషయాలలోను, శాంతి భద్రతలను రక్షించడంలోను సంస్థాన ప్రభుత్వాధికారాలను అతడు హస్తగతం చేసుకొనబోడని నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ప్లెబిసైట్ జరగడానికి అవసరమైన అధికారాలను మాత్రమే వినియోగించుకొనగలడని కమిషన్ విశ్వసిస్తున్నదని పండిట్ నెహ్రూతో డాక్టర్ లొజానో చెప్పినట్టు ఈ నోట్సు వివరిస్తున్నది.

మిగతా నోట్సులోని ముఖ్యమైనవి:— (1) ప్రస్తుతం కాశ్మీర్‌లో ఆజాద్-కాశ్మీర్ సైన్యమన్న పేరుతో వున్న వేలాదిసైనికుల ప్రాశస్త్యం. సైనికదళాలనుంచి వీరు బర్తరఫ్ చేయబడిన పిమ్మట కూడా వీరివల్ల ఇండియా సైన్యం ఆక్రమణ క్రిందనున్న భూభాగానికి ప్రమాదం సంభవించవచ్చునని, పండిట్ నెహ్రూ అన్నాడు. సంస్థానాన్ని విడిపోయిన శరణార్థులు తిరిగి స్వస్థలాలకు చేరడానికి, పాకిస్థాన్‌లో కాశ్మీర్ ప్రవేశానికి మనసారా అంగీకరించినవారు స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చడానికి వీరు ప్రతిబంధకంగా పరిణమించవచ్చుననికూడా ఇండియా ప్రధాని స్పష్టంచేశాడు.

అందుకు డాక్టర్ లొజానో సమాధానమిస్తూ అక్రమంగా సంస్థానానికి వచ్చినవారందరు అక్కడికి వెళ్ళిపోవలెనని కమిషన్ ఆశిస్తున్నదని వివరించి, అయితే ఆ ప్రాంతవాసులైనవారు కూడా అక్కడినుంచి ఉపసంహరించడం సాధ్యం కాదని అన్నాడు.

(2) కల్లోలాలమూలంగా సంస్థానాన్ని వీడిపోయినవారందరు తిరిగి స్వస్థలాలకు చేరాలన్న విషయమై ముచ్చటిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"జమ్మూ, కాశ్మీర్ సంస్థానంలోనికి సాధ్యమైనంతమందిని పంపించడానికి పాకిస్థాన్ ప్రయత్నించవచ్చు. కాశ్మీర్ సంస్థానవాస్తవ్యులైనవారు మాత్రమే ప్లెబిసైట్‌లో పాల్గొనడం ధర్మం కనుక వారేమాత్రమూ పాల్గొనవలసివున్నది. కనుక సంస్థానవాసులమని చెబుతూ సంస్థానంలో ప్రవేశించదలచేవారిని అతిజాగ్రత్తగా కనిపెట్టి [illegible] మరి ఎలా చేస్తారో తెలపని."

"అక్రమంగా సంస్థానంలో ప్రవేశించదలచే వారికిమాత్రమే కాకుండా తిరిగి వస్తున్న శరణార్థులకుకూడా తలదాచుకోడానికి నెలవుచూపించవలసి వున్నది. సంస్థానానికి తిరిగి వస్తున్న సంస్థాన వాసులను తాత్కాలికంగా శిబిరాలలో వుంచవచ్చు. అయితే, అటిశిబిరాలలోవున్నవారు ప్లెబిసైట్‌లో పాల్గొనడంలో అసంభవం.

"సక్రమంగా ఒకవ్యక్తి సంస్థానంలో ప్రవేశిస్తున్నదీ లేనిదీ నిర్ణయించే అధికారం జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వానిదే నని ఆమోదించాలి."

(3) ప్లెబిసైట్ నిర్వహణకు సంబంధించిన వివరాలు:—

1947 ఆగస్టు 13 వ తేదీనాటి కమిషన్ తీర్మానంలోని రెండవభాగం సంతృప్తికరంగా అమలు జరపబడిందని కమిషన్‌కు విశ్వాసం చేకూరిన పిమ్మట, అనగా పోరాటాన్ని సాగించాలన్న తలంపుతో కాశ్మీర్‌లో ప్రవేశించిన పర్వత ప్రాంతవాసులు, పాకిస్థాన్ సైనికులు, పాకిస్థాన్ పౌరులు మున్నగువారందరు సంస్థానం నుంచి వైదొలగినట్టు కాశ్మీర్ కమిషన్‌కు విశ్వాసం చేకూరిన పిమ్మటనే ప్లెబిసైట్ వివరాలు తయారు చేయబడగలవు.

(4) కాశ్మీర్ సంస్థాన రక్షణ:— జమ్మూ, కాశ్మీర్ సంస్థానం శాంతిభద్రతల రక్షణదృష్ట్యా మాత్రమే సంస్థాన సైనికదళాల, ఇండియా సైనిక దళాల సంఖ్య అంతిమంగా నిర్ణయించబడవలసి వుంటుందని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"అన్నిసమస్యలలోనుసంస్థానరక్షణసమస్యయే అత్యంత ప్రధానమైనదని ఇండియాప్రభుత్వం స్పష్టం చేస్తున్నది.

"ఏ కారణంచేతనైనా అది సాంకేతికమైనదనీ, లేక అవిరళయోగ్యమైనది కానట్టుగా ప్లెబిసైట్ విధానాన్ని గురించి ప్లెబిసైట్ నిర్వహణాధికారికి అనుమానం తోచినట్టయితే, ప్లెబిసైట్ నిర్వహణకు కమిషన్‌కలసి మరొక మార్గాన్ని సూచించవలసి వుంటుంది."

ఇందుకు సమాధానమిస్తూ తనమటుకు తాను ఇందుకు సమ్మతిస్తున్నానని డాక్టర్ లొజానో ఆమోదించినట్టు ఈ నోట్సులో వివరించబడింది.

ఇండో-పాకిస్థాన్ సేనానుల ఒడంబడిక

కాశ్మీర్‌లోని సేనలను వెనక్కు తగ్గించే విషయమై

న్యూఢిల్లీ, జనవరి 15—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ సంధి మరింత కట్టుదిట్టంగా అమలుజరగడానికి అవకాశమివ్వగల విధంగా ప్రస్తుతం కాశ్మీర్‌లో వున్న ఇండియా, పాకిస్థాన్ సైనికదళాలను ప్రస్తుత స్థావరాలనుంచి వెనుకకు తగ్గించే విషయమై నేటి ఉదయం ప్రారంభమైన ఇండియన్, పాకిస్థాన్ సేనానుల సమావేశం రెండు గంటల సేపు జరిగిన పిమ్మట పూర్తి అయింది.

తమ తమ ప్రభుత్వాలకు సమర్పించడానికి గాను ఈ సభలో ఉభయ ప్రతినిధివర్గాలు కలసి ఒడంబడిక సమ్మతిపై ప్రతిపాదనలను తయారు చేయగలిగినవని తెలుస్తున్నది.

ఈ సమావేశానికి కాశ్మీర్ కమిషన్ ప్రతినిధిగా హాజరయిన లెఫ్టినెంట్ జనరల్ మురేస్ డిల్వాయ్ సమావేశంలో జరిగిన చర్చలో ఉభయపక్షాలు సమ్మతించిన ప్రతిపాదనలు తనకు చాలా సంతృప్తికరంగా వున్నదని అన్నాడు:

ఇండియా తరపున సర్వసేనాని కరియప్ప, లెఫ్టినెంట్ జనరల్ శ్రీ గణేశ్, మేజర్ జనరల్ కల్వంత్‌సింగ్ పాల్గొన్నారు.

పాకిస్థాన్ తరపున పాకిస్థాన్ సర్వసేనాని జనరల్ సర డగ్లస్ గ్రేసీ, బ్రిగేడియర్ షేర్‌ఖాన్ మున్నగువారు పాల్గొన్నారు.

పాకిస్థాన్ ప్రతినిధివర్గం రేపు కరాచీ వెళ్లుతుంది.

అభినందన

లేక్ సక్సెస్, జనవరి 13—

నేడు భద్రతాసంఘం సమావేశంకాగా కాశ్మీర్ సమస్యపై సమాధానం కుదిరినట్టు దానికి నివేదించబడింది.

ఈ సందర్భంలో ఇండియా ప్రతినిధి సర్ బెనగాల రామారావు, పాకిస్థాన్ ప్రతినిధి మినాన్ యాల్. షాఫి ఒకరి సరసన మరొకరు కూర్చుండి మిత్రరాజ్యసమితి చరిత్రలోనే అపూర్వమైన ఈ సంఘటనను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలను శ్లాఘిస్తూ [illegible]. తదితర సభ్యులు మాట్లాడుతూ వుండగా ఆలకించారు. తదనంతరం వారిద్దరు తమ ప్రభుత్వాల తరపున భద్రతాసంఘానికి ధన్యవాదాలు సమర్పించిన పిమ్మట రేపటికి సభ వాయిదాపడింది.

రాష్ట్రపతి పట్టాభికి చెన్నపురి పౌరుల అఖండ సన్మానం

మద్రాసు జనవరి 14—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యపంతులుగారు వర్కింగ్ కమిటీసభ్యుడు, శ్రీ కె కామరాజ నాడార్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగార్లకు చెన్నపురి పౌరులతరపున మౌంట్ రోడ్డులోని గవర్నమెంట్ హౌస్ ఆవరణలో నిన్నసాయంకాలం సన్మానం చేయబడింది. మద్రాసు ప్రధాని, మంత్రులు, శాసనసభ్యులు, పత్రికా సంపాదకులు మున్నగు ప్రముఖులు ఆతిథ్యమిచ్చారు. దాదాపు వేయిమంది అతిథులు సన్మానసభకు హాజరైనారు. ఈ సందర్భంలో విందుకూడా చేయబడింది.

చైనా అధ్యక్షపదవి

మార్షల్ చాంగ్‌కై-షేక్ కొనసాగించడానికే కోమింగ్‌టాంగ్ సుముఖత్వం

నాన్‌కింగ్, జనవరి 14—

కోమింగ్‌టాంగ్ కార్యవర్గం, చైనా కంట్రోల్, లెజిస్లేటివ్ యువాన్‌ల సభ్యులు కొందరు నూరుమందికిపైగా నేడు ప్రధాని డాక్టర్ సన్‌ఫో అధ్యక్షతను జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశంలో ఎవరుకూడా జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ అధ్యక్షపదవిలో వుండడంపట్ల ప్రాతికూల్యం వెలిబుచ్చలేదు.

కమ్యూనిస్టులతో రాజీ పడదగునని సూచించిన కోమింగ్‌టాంగ్ సభ్యులపై ఈ సమావేశంలో విమర్శలు రేగినవి

మాస్కోలో ఇదివరకు రాయబారిగావుండి, ఇటీవల కమ్యూనిస్టులతో సమాధానపడదగునని సూచిస్తున్న షావోలిట్‌జీకి, ఇతర సభ్యులకు ఈ సమావేశంలో వాగ్వివాదం జరిగింది.

మధ్య చైనాలోని ప్రభుత్వ సేనాని జనరల్ పాయ్‌ఛుంగ్‌హిసీ, చాంగ్‌కై-షేక్ రాజీనామాను రాడన్నవార్త నిజంకాదని సన్‌ఫో ప్రభుత్వంలోని మంత్రి జనరల్ చాంగ్‌చున్ అన్నాడు.

జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ నిన్న సీనియర్ సేనానుల సమావేశంలో ప్రసంగిస్తూ, కమ్యూనిస్టులతో రాజీ చేసుకొనదగు సమయం ఆసన్నమయ్యేవరకు పూర్తిగా యుద్ధం కొనసాగించవలసిందని ఆదేశించాడు.

కంట్రోల్‌యువాన్ కొత్తప్రయత్నం

నాన్‌కింగ్, జనవరి 13—

కార్యనిర్ణయాధికారం లేకపోయినప్పటికీ చైనా ప్రభుత్వపు కంట్రోల్ యువాన్ కమ్యూనిస్టులతో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం సమాధానపడడం విషయంలో నేడు కొత్తప్రయత్నాలు చేస్తున్నది.

కొంతమంది యువాన్ సభ్యులు నేటిరాత్రి నాలుగు అగ్రరాజ్యాల రాయబారులను కలుసుకొంటున్నారు. అంతర్యుద్ధంలో జోక్యం కలిగించుకొని, మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా వీరు నాలుగు అగ్రరాజ్యాలకు ఒక విజ్ఞాపన చేస్తారని అనుకొంటున్నారు.

కమ్యూనిస్టులతో సమాధానపడి అయినా శాంతిని కొలకొల్పాలని వాదించే చాంగ్ షి చాంగ్, చాంగ్‌చున్, షావో లిట్జీలను కలుసుకొన్నారు

జోక్యానికి బ్రిటన్, అమెరికాల వైముఖ్యం

మధ్యవర్తిత్వం వహించవలసినదిగా చైనా ప్రభుత్వం చేసిన విజ్ఞాపనను బ్రిటన్, అమెరికాలు తిరస్కరించదలచుకున్నట్లు తెలుస్తున్నది.

ఫ్రాన్సు రష్యాల వైఖరి ఇతవరకు స్పష్టం కాలేదు.

బ్రిటన్, అమెరికాల నిర్ణయాన్ని గమనించిన పిమ్మటనే రష్యా తనవైఖరిని నిర్ణయించుకొనడానికి యోచిస్తున్నదని పరిశీలకులు అంటున్నారు.

చైనాలో యుద్ధ పరిస్థితి

అమెరికా ఉప విదేశాంగ మంత్రితో వెలింగ్టన్‌కూ చర్చ

వాషింగ్టన్, జనవరి 14—

చైనా యుద్ధపరిస్థితినిగురించి ఇక్కడి చైనా రాయబారి డాక్టర్ వెలింగ్టన్ కూ, అమెరికన్ ఉపవిదేశాంగ మంత్రి మిస్టర రాబర్ట్ లోవెట్‌తో అరగంట సేపు చర్చించాడు.

సమావేశానికి పిమ్మట డాక్టర్ కూ ఒక ప్రకటనచేస్తూ చైనీస్ ప్రజల అభిమతానికి అనుగుణంగానే జనరలిస్సిమో చాంగ్ కై-షేక్, డాక్టర్ సన్‌ఫోలు రాజీ ప్రతిపాదనలు చేశారన్నాడు

గంగాతీరంలో గాంధీఘాట్

ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

కలకత్తా, జనవరి 15—

కలకత్తాకు 14 మైళ్ళ దూరంలో గంగానదీ తీరాన గాంధీ దివ్యస్మృతి చిహ్నంగా నిర్మించబడ్డ గాంధీ ఘాట్ మండపానికి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి ఉదయం ప్రారంభోత్సవం జరిపాడు. ఈ మండపం నిర్మించబడ్డ ప్రదేశంలో నిరుడు గాంధీ పవిత్రాస్థికలు నిక్షిప్తం చేయబడ్డవి.

ఈ మండపంలో రజతకరండికలో గాంధీజీ అస్థికలు, చితా భస్మమూ భద్రపరచబడ్డవి. దాని ప్రక్కనే మరొక వెండి గొట్టంలో గాంధీజీ నిర్యాణాన్ని తెలిపే 1948 జనవరి 31 నాటి వార్తాపత్రికలు భద్రపరచబడ్డవి.

బుద్ధభగవానుని శిష్యులు, సారిపుత్ర, మౌద్గల్యాయనుల అస్థినిధానాలతోపాటి మనంక్రితం అనూరాధపురం(లంక)నుంచి తీసుకొనివచ్చి బోధివృక్షపు అంటును కూడాగా పండిట్ నెహ్రూ ఈ మండపంలో నాటాడు. అనూరాధపురం నుంచి తెచ్చిన ఈ బోధివృక్షపు అంటు బుద్ధగయలోని బోధివృక్షపు అంటుకు చెందినది. క్రీస్తుకుపూర్వం రెండువందల ఏండ్లనాడు బుద్ధగయలోని బోధివృక్షశాఖను అశోకచక్రవర్తి కుమారుడు మహేంద్రుడు లంకకు తీసుకొనివెళ్ళాడు.

ఈ సందర్భంలో గవర్నర్ జనరల్ పంపిన సందేశం పఠించబడ్డది. ఈ మహోత్సవంలో బెంగాల్ గవర్నర్ శ్రీ కైలాస్‌నాథ్ కట్జూ, పశ్చిమ బెంగాల్ మంత్రులు, శాసనసభ్యులు, వివిధ దేశాలనుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు.

వివిధ మతగ్రంథాలలోని సూక్తులు, గాంధీజీకి ప్రియమైన "వైష్ణవజనతో తేనేంకహియే" గీతమూ, రవీంద్రకవి "ఆకేలాదకో" గీతమూ గానం చేయబడ్డవి.

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ హిందూస్థానీలో ప్రసంగిస్తూ గాంధీజీ ఆశయం [illegible] సమైక్యం, హరిజనోద్ధరణ, దీనజన సంరక్షణ, కుటీరపరిశ్రమాభివృద్ధి అనీ, [illegible] ముఖ్యంగా ఆయన సత్యాహింసా సందేశాలు ఎక్కువగా అనుసరించదగినవనీ అన్నాడు. గాంధీజీ మొరుగయిననాటినుంచి దేశంలో రాజకీయంగాను, ఇతరత్రాకూడా చాలా మార్పులు కలిగాయని, మహాత్ముడు మహాపురుషుడనీ ఆయన నిర్యాణంతో ఒక యుగం సమాప్తమైందని అన్నాడు. గంగానది చరిత్రాన్ని ప్రస్తావిస్తూ, అది భారతదేశచరిత్రలో ప్రధానభాగమని: ప్రాచీన కాలంనుంచి గంగానది ఎన్నో [illegible] పతనాభివృద్ధులను చూచిందనీ, [illegible] ఏండ్ల విదేశ పరిపాలనను కూడా [illegible] గాంధీజీవంటి మహాపురుషుని [illegible] సాధించబడిన నూతన స్వాతంత్ర్య [illegible] రంజితమైందని ఆయన అన్నాడు. గాంధీజీ [illegible]కలు ఇక్కడనే నిరుడు నిక్షిప్తములైనవి [illegible] ఈ స్మారకమండపం ఇక్కడి ప్రజలకు గాంధీజీని స్మరణకు తేగలదని అన్నాడు."

కార్మికులను గురించి గాంధీజీ ఏ విధంగా ప్రాయపడిందీ, అహమదాబాదులో ఆయన [illegible] కార్మిక సంఘాలు నెలకొల్పింది ప్రస్తావించి కార్మికుల కష్టనిష్ఠురాలు తమకు తెలుసునని, వాటి నన్నిటిని ఒకేసారి తొలగించడం కష్టమని, సమ్మెలు, హర్తాళాలు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసేకాని, సహాయపడేవికావని అన్నాడు.

గాంధీకి జోహారులిస్తూ నెహ్రూ [illegible] అన్నాడు:—

"గాంధీజీ కోట్లకొలది భారతీయుల సేవకుడు. మనలో ఐకమత్యం నెలకొనేవరకూ భారతస్వాతంత్ర్యం సంభవంకాదనీ ఆయనే గ్రహించాడు. ఆయనే మనకు స్వాతంత్ర్యం ప్రసాదించాడు. అది సుస్థిరంగా నెలకొనడంకోసం ఆత్మత్యాగం చేశాడు."

ప్రారంభోత్సవం తర్వాత పండిట్ నెహ్రూ గాంధీఘాట్ చుట్టూ ప్రదక్షిణంగా వెళ్ళి [illegible]. విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరాడు.

గాంధీఘాట్ నిర్మాణానికి గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి గత ఏప్రిల్లో శంకుస్థాపన చేశాడు. ఈ మండపంచుట్టూ గోడలపై గాంధీజీ జీవితం చెక్కబడుతుంది. అస్థులు భద్రపరచిన సమాధిపై "హేరాం" అనే గాంధీజీ అంతిమ వాక్యాలు చెక్కబడ్డవి.

విపణి వీథి

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 13—

నేటి ఓపెనింగు	32.48
నేటి ముగింపు	32.37

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ విదియ ఆదివారం జనవరి 16 వ తేదీ

విదియ రాత్రి 10-28 గంటలవరకు

ఆశ్లేష నక్షత్రం రాత్రి 2-53 గంటలవరకు

వర్జ్యం: సా॥ 4-47 నుంచి 6-14 గంటలవరకు

గౌతమ బుద్ధుని సందేశం ఏకం చేసిన ఆసియా ఖండం

సారిపుత్ర, మౌద్గల్యాయన అస్థిధాతువులకు వివిధ ప్రాచ్యజాతుల ప్రతినిధివర్గాల శ్రద్ధాంజలి

కలకత్తా, జనవరి 14—

బౌద్ధమత ధర్మసిద్ధాంతాలకు అనుగుణంగా, బౌద్ధసూక్తులు వల్లించబడుతూవుండగా, శంఖారావాలు దశదిశల పిక్కటిల్లుతూవుండగా, ప్రపంచంలోని అనేకప్రాంతాలనుంచి వచ్చిన వేలాది బౌద్ధభిక్షుల, సన్యాసుల సమక్షంలో బుద్ధదేవుని ముఖ్యశిష్యులైన సారిపుత్ర, మహామౌద్గల్యాయనల పవిత్ర అస్థిధాతువులను మహాబోధిసంఘానికి ఇండియా ప్రధాని నేడు సమర్పించాడు.

2,500 సంవత్సరాలక్రితంనాటి బుద్ధదేవుని శిష్యుల అస్థిధాతువులు 1,851 లో సాంచి స్థూపంలో దొరికినపిమ్మట లండన్ మ్యూజియంలో ప్రదర్శించడానికి పంపబడినవి. నేడు వాటిని ఇండియా ప్రభుత్వం తరఫున ప్రధాని పండిట్ నెహ్రూ మహాబోధ సంఘాధ్యక్షుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీకి సమర్పించాడు. ఈ అస్థిధాతువులు తిరిగి సాంచిస్థూపంలో వుంచబడగలవు.

ఈ మహాసభా స్థలిపై ఇండియా జాతీయపతాకం ప్రతిష్ఠాపించబడింది. గౌరవ సూచకంగా 19 ఫిరంగులు ప్రేల్చబడినవి.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కైలాసనాథకట్జూ అధ్యక్షతవహించి హిందూస్థానీలో సభాకార్యక్రమాన్ని నిర్వహించగా, పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ వేలాదిగా సభకు వచ్చిన బౌద్ధభిక్షులకు, సన్యాసులకు ప్రేక్షకులకు స్వాగతమిచ్చాడు.

టిబెట్, సిక్కిమ్, భూటాన్, నేపాల్ మున్నగు దేశాలనుంచి వచ్చిన భిక్షులు బౌద్ధమతసూక్తులు చక్కగా చిత్రించబడిన పతాకాలను పట్టుకొని వుండగా, సన్యాసులు బౌద్ధసూక్తులు పఠిస్తూవుండగా, నేపాల్ ప్రతినిధులు భజనచేస్తూవుండగా, లంకనుంచివచ్చిన మాండ్యన్ నర్తకులు నాట్యం చేస్తూవుండగా, ఒక వైపున గాంధీజీకి అత్యంత ప్రియతమమైన "ఈశ్వర అల్లా తేరేనామ్" అనే గీతం గానం చేయబడుతూ వుండగా బౌద్ధశిష్యుల అస్థిధాతువుల సమర్పణోత్సవం ప్రారంభమైంది.

పండిట్ నెహ్రూ ఉపన్యాసం

హిందూస్థానీలోను, తదనంతరం ఇంగ్లీషులోను ఉపన్యసిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"నైతిక శక్తి సమకూర్చి, ప్రేమ, శాంతి సందేశాన్ని ప్రచారంచేసి, నాటి నుంచి ప్రపంచంలో దానికి ఎనలేని ప్రతిపత్తులు చేకూర్చినది బుద్ధదేవుడు. భారతదేశ సంస్కృతి అతి ప్రాచీనమైనది; మహోన్నతమైనది కూడా. ఎందరో మహానుభావులు, ఎందరో ఋషిపుంగవులు, ఇంకెందరో యోగులు జనవమొందిన పుణ్యభూమి. సూర్యకిరణాలంత తీక్షణంగా, వేగంగా బుద్ధదేవుని సత్య, ప్రేమల సందేశం ప్రజల నాకర్షించి, వారి మనోవీథులలో సుస్థిరంగా నిలచిపోయింది. అంధకారమయ జగతికి జ్యోతియై, లక్షలాది ప్రజానీకానికి శాంతిమార్గాన్ని బుద్ధదేవుడు చూపించాడు. ఆయన తదనంతరం కూడా అనేకమంది మహాపురుషులు జన్మించి, ఆయన సందేశాన్ని సకల ప్రజలందరికి అందజేశారు.

"అయితే, దురదృష్టవశాత్తు ప్రజలు వక్రమార్గావలంబి అనేక కష్టాలను అనుభవించారు.

"మహాపురుషులు తనకు చేసిన బోధనలను విస్మరించకుండా, వారు సూచించిన మార్గాలను ఇండియా అనుసరించవలసివుంటుంది. అప్పుడే తనను ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించడానికి తగు సామర్థ్యం భారత ప్రజానీకానికి చేకూరుతుంది. బుద్ధదేవుని అమరసందేశాన్ని గాంధీజీ ఆచరణలో పెట్టాడు. అందు మూలంగా ఆయనకు ఎనలేని శక్తిసామర్థ్యాలు చేకూరి మనఅందరిలోనికి అత్యంత శౌర్యశాలిఅయినాడు: భయాన్ని విడనాడి ధైర్యస్థైర్యాలతో అన్ని కష్టాలను ఎదుర్కొనవలసిందిగా ప్రబోధించాడు. ఆయన బోధనలను మనం ఆలకించాము, ఆయన నడచినబాటలను మనం తొక్కాము. ఆయన ఉపదేశించిన సత్యసూత్రాలను అనుసరించి, భారతావనికి, తన్మూలంగా సకల ప్రపంచానికి మనం సేవచేయాలి. ఏ మహాశక్తిని అనుసరించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మనం ప్రతిఘటించగలిగామో ఆ మహాశక్తియే గాంధీజీ మనకు బోధించిన ఉపదేశాలు. ఆ మహాపురుషుని ఉపదేశాన్ని ఇండియా అనుగమించితే తిరిగి ఆ మహోత్కృష్ట స్థితిని పొంది, తిరిగి సమస్త ప్రపంచానికి భారతావని జ్యోతిర్మయం కాగలదు."

శ్యామప్రసాద్ ముఖర్జీ ఉపన్యాసం

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ సమర్పించిన బుద్ధదేవుని శిష్యుల అస్థిధాతువులను మహాబోధి సంఘం తరఫున స్వీకరిస్తూ అధ్యక్షుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఇలా ఉపన్యసించాడు:—

"గౌతమబుద్ధుని జన్మస్థలమై, ఆయన దివ్య ప్రబోధాలకు రంగం కావడంచేత భారతావని తమకు మార్గదర్శకం కాగలదని ఇరుగుపొరుగు రాజ్యాలన్నీ దానిపై ఎంతో ఆశపెట్టుకొనివున్నవి. అన్నింటికంటె బౌద్ధమతం సాంస్కృతిక సమైక్యతకు పునాదివేసి ఇండియాను, ఆసియాఖండంలోని తదితర దేశాలకు సన్నిహితత్వాన్ని చేకూర్చింది. స్వతంత్ర భారతదేశం తిరిగి ప్రాచీన సంబంధబాంధవ్యాలను దృఢతరం చేసుకొని పునరుద్దీపించగలదు.

"ప్రాచీనమైన భారతీయ సంస్కృతి పునర్దీపనకు ఇది నాంది ఈ సమావేశం కాగలదని ఆశిస్తున్నాను. బౌద్ధమతాన్ని స్వీకరించక పోయినా, మనసా, వాచా, కర్మణా ఆయన అవలంబించిన సిద్ధాంతాలద్వారా, ఉపదేశించిన ధర్మసూక్తులద్వారా గౌతమబుద్ధుని ప్రతిరూపంగా పోల్చదగిన మహాపురుషుని నాయకత్వాన మనం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకో గలిగాము. కాగా, తిరిగి భారతానికి పూర్వోన్నత స్థితి చేకూరింది. భారత ప్రజానీకానికి మాత్రమే గాక, సకల మానవజాతికి భారతావని సేవచేయడానికి తనప్రాచీన విజ్ఞానాన్ని భారతావని ప్రచారం చేయాలి."

దాదాపు 28 సంవత్సరాల క్రితం గౌతమబుద్ధుని అస్థిధాతువులు మహాబోధి సంఘానికి కలకత్తాలో సమర్పించబడిన సంఘటనను వివరిస్తూ "బుద్ధదేవుని శిష్యులలో మహాపురుషులైన శారిపుత్ర, మొగలన్నా లిద్దరూ తమ బుద్ధుని విశ్వాసాన్ని చూరగొన్నారు సర్వస్వాన్ని త్యాగంచేసి, ఐహిక భోగయలన్నింటిని త్యజించి, తమ గురుదేవుని పవిత్ర సందేశాలయిన శాంతి,

(మిగతా 3 వ కాలంలో)

పాలస్తీనా: రోడ్సుదీవిలో ఇజ్రాయల్, ఈజిప్టుల శాంతి చర్చలు

ఒడంబడిక కుదరడం అత్యంత సంభవమట

లండన్, జనవరి 15—

కొత్తగా మరే సైనిక సంఘర్షణలకు తలపడక, ఒకరి భూభాగంపై మరొకరు ముట్టడులు జరపక సామరస్య సహకారాలతో శాంతి ఒడంబడికను చేసుకొనగలమని నిన్నరాత్రి సమావేశంలో అంగీకరించిన ఇజ్రాయల్, ఈజిప్షియన్ ప్రతినిధులు నేడుకూడా డాక్టర్ రాల్ఫ్‌బంకే అధ్యక్షతను శాంతి సమాలోచనలను కొనసాగిస్తున్నారు.

తొలి సమావేశాన 15 నిమిషాలపాటు జరిగిన చర్చలో వీరు డాక్టర్ బంకే సూచించిన ఎజెండాకు పూర్తిగా కట్టుబడి వ్యవహరించగలమని వాగ్దానాలు చేశారు.

ఈ వాగ్దానాలు ఉభయ పక్షాలు సంప్రదిస్తున్న శాంతి ఒడంబడిక ఉపోద్ఘాతంలో చేర్చబడగలవట.

ఉభయ పక్షాల ప్రతినిధులు అంగీకరించిన ఎజెండాలో నాలుగు ముఖ్య విషయా లున్నాయి.

అవి యివి:

మొదటిది: ఒకరి భూభాగంపై మరొకరు ముట్టడి జరపమని, కొత్తగా ఒకరిపై ఒకరు సంఘర్షణలకు తలపడమని వాగ్దానం చెయ్యాలి.

రెండవది: నవంబర్ నాలుగు, పదహారవ తేదీలలో భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానాలను అమలుజరపాలి.

మూడవది: శాంతి ఒడంబడిక ముసాయిదా సిద్ధంచెయ్యాలి.

నాలుగవది: శాంతి ఒడంబడికపై చేవ్రాళ్లు పెట్టాలి.

నిన్న నీ సంభాషణలు ప్రారంభమైనపుడు తన ఎదుటా ఉపవిష్టులైన ఇజ్రాయల్, ఈజిప్షియన్ ప్రతినిధులను ఉద్దేశించి, శాంతి ఒడంబడికను చేసుకొనడానికి ఉభయపక్షాలు చేసే ప్రయత్నాలలోను, మిత్రరాజ్యసమితి ప్రతినిధులు పూర్తిగా సహకరించగలరన్నాడు.

మంత్రివర్గ సమావేశంలో బెవిన్ ప్రకటన

లండన్, జనవరి 14—

పాలస్తీనాలోని పరిస్థితుల పరిణామాన్నిగురించి కామన్సుసభలో ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ చెయ్యదగు ప్రకటనను గురించి, బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ సోమవారం నాడు మంత్రివర్గ సమావేశంలో సూచన చేస్తాడని అనుకొంటున్నారు.

క్రిస్మస్ సెలవురోజులకు పిమ్మట పార్లమెంట్ మంగళవారంనాడు సమావేశమైనపుడు ప్రతిపక్ష నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ ప్రశ్నకుగాని, ఇతర సభ్యుల ప్రశ్నకుగాని సమాధానంగానే మిస్టర్ బెవిన్ ప్రభుత్వవిధానాన్ని వివరించవచ్చు ననుకొంటున్నారు.

ప్రభువులసభ బుధవారంనాడు సమావేశమైనపుడు కూడా పాలస్తీనా సమస్య తప్పక చర్చకు రాగలదనుకొంటాను.

టోరీలు బెవిన్ రాజీనామాను కోరనున్నారా?

లండన్, జనవరి 14—

పాలస్తీనా విషయంలో అనుసరిస్తున్న విధానం ఫలితంగా విదేశాంగమంత్రి పదవిని స్వీకరించిన తరువాత మిస్టర్ బెవిన్ ఎప్పుడు ఎరుగనంత ప్రాతికూల్యాన్ని ఇప్పుడు ఎదుర్కొంటున్నాడని తెలుస్తున్నది.

టోరీ నాయకులు బెవిన్ రాజీనామా చెయ్యడం అవసరమని తీవ్రంగా ఆందోళన చేస్తున్నారు. మిస్టర్ బెవిన్ అనుసరిస్తున్న విధానంమూలంగా మధ్య ప్రాచ్యంలో బ్రిటన్ తన పలుకుబడిని పూర్తిగా కోల్పోవగలదనుకొంటున్నారు.

అమెరికా బ్రిటనులమధ్య ఇప్పటికే నెలకొని వున్న మన స్పర్థలు— ఈ విధానం మూలంగా మరింత విషమస్వరూపం ధరించగలవని కూడా టోరీలు భయపడుతున్నారు.

ఈవిధానం ఇటు లేబర్‌పార్టీకి, అటు కన్సర్వేటివ్‌పార్టీకికూడా నచ్చనందువల్ల గత బుధవారంనాటి మంత్రివర్గ సమావేశంలో దీనిని మార్చుకొనడం ఉచితమని కొందరు మంత్రులు సూచించారట కూడా. (యు. పి. ఐ.)

ట్రాన్సుజోర్డాన్‌కు బ్రిటిష్ సేనలు

భద్రతాసంఘానికి ఇజ్రాయల్ ఫిర్యాదు

లేక్‌సక్సెస్, జనవరి 14—

ట్రాన్సుజోర్డాన్ రేవు అకాబాకు, మధ్యప్రాచ్యంలోని మరికొన్ని ప్రాంతాలకు బ్రిటన్ తన సైన్యాలను పంపడం విపరీతమైన ఆందోళన కలిగిస్తున్నదని ఇజ్రాయల్ ప్రతినిధి అబిర ఎస్. ఇబాన్ నిన్న భద్రతా సంఘాధ్యక్షుడు జనరల్ ఎ. జి. ఎల్. మెక్‌నాయన్ (కెనడా)కు తెలియజేశాడు.

రాజకీయ తంత్రం వల్లను, సైనిక చర్యల వల్లను బ్రిటన్, రోడ్సుదీవిలో జరుగుతున్న శాంతి చర్చలను విఫలం చేస్తుందేమో అని తాము భయపడుతున్నాడన్నాడు.

పరిస్థితి విషమించేపక్షంలో భద్రతాసంఘాన్ని వెంటనే అత్యవసర సమావేశం జరపవలసినదిగా ఇజ్రాయల్ ప్రతినిధి అన్నాడు.

ఇజ్రాయల్‌కు విదేశాల ఆమోదం

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని విదేశాలన్ని త్వరలోనే ఆమోదించగలవని న్యూజిలెండ్ ప్రధాని మిస్టర్ పీటర్ ఫ్రేజర్ నేడు వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొన్న తరువాత పత్రికా విలేఖరులతో అన్నాడు.

జావా, సుమత్రాలలో డచ్ సైన్యాలకు ముప్పతిప్పలు:

మిత్రరాజ్యసమితి సైనిక పరిశీలకుల నివేదిక

బటేవియా, జనవరి 14—

ఇండొనీసియన్ గెరిల్లాదళాలు తూర్పు జావాలో పెద్దపెట్టున ముట్టడులు జరుపుతూ, రహదారులను విధ్వంసం చేస్తున్నారనీ, ఆస్తిపాస్తులను నాశనం చేస్తున్నారనీ నేడు మిత్రరాజ్యసమితి సైనిక పరిశీలకు లన్నారు.

గెరిల్లాదళాలు రాత్రులందు ముట్టడులు జరుపుతున్న కారణంగా మధ్య జావాలోని ప్రధాన నగరాలు జోగ్జకార్తా, సురకార్తా, మదియుంలలో డచ్ వారికి భద్రత లేకుండా పోయిందని తాజా రిపబ్లికన్ వార్తలు తెల్పుతున్నాయి.

రిపబ్లికన్ గెరిల్లాదళాల విధ్వంసక చర్యలను గురించి సైనిక పరిశీలకుల నివేదికలో ఇంకా ఈ క్రింది విధంగా తెల్పబడింది:

"డచ్‌వారు ఆక్రమించుకున్న నగరాలలో శాంతిభద్రతలను కాపాడగలిగినంతమంది డచ్ సైనికులు లేరు.

"నెదర్లెండ్సు మిలిటరీ అధికారులు తొలుత భావించిన దానికంటెకూడా రిపబ్లికన్ గెరిల్లాదళాల విధ్వంసక చర్యలు మహాభయంకరంగా వున్నాయి. రోడ్లను, వంతెనలను, ఆస్తిపాస్తులను రిపబ్లికన్ గెరిల్లాసైనికులు విధ్వంసం చెయ్యడం విపరీతంగా సాగుతున్నది.

"విధ్వంసం చెయ్యబడిన వంతెనలు వందల కొలది కలవు. వంతెనల, రైల్వే స్టేషన్‌ల విధ్వంసన మూలంగా రైలుమార్గాలన్నీ నిరుపయోగంగా పడివున్నాయి.

"మధ్య జావాలో ఇప్పటికీ ప్రయాణాలకు అనువుగా వున్న రాజమార్గాలేవైనా వున్నాయంటే, వాటిలో సైనిక రక్షణ లేకుండా వెళ్ళడం దుస్సాధ్యం.

గెరిల్లా సైనికులు గ్రామాలను, పట్టణాలను సమూలంగా నాశనం చేస్తున్నారు. వాటిలో ప్రజలు వుండడానికి ఎంతమాత్రం సాధ్యపడదు."

"ఉత్తర జావా తీరంలో సెమరాంగ్, పెకలోంగన్‌ల మధ్య గల అయిదుమైళ్ళ ప్రాంతం గెరిల్లాల కంట్రోలులో కలదనీ, మధ్యజావా పర్వత ప్రాంతంలోగల వలికుకున్ పట్టణాన్ని రిపబ్లికన్ దళాలు తిరిగి వశపరచుకున్నాయనీ, ఇక్కడి పోరాటంలో 60 మంది డచ్ సైనికులు మరణించారనీ రిపబ్లికన్ వార్తలు తెల్పుతున్నాయి.

దక్షిణ సుమత్రాలో రిపబ్లికన్ గెరిల్లాదళాలు 14 తోటలను, 1,000 భవనాలను, తొమ్మిది పెట్రోల్ గనులను, ఫ్యాక్టరీలను విధ్వంసంచేసి, భూదగ్ధ విధానాన్ని తీవ్రంగా అనుసరిస్తున్నారని లండన్‌లోని రిపబ్లికన్ కార్యాలయం ప్రకటించింది.

తూర్పు జావాలోని ప్రధాన రిపబ్లికన్ సైనిక కార్యాలయం చెక్కుచెదరకుండా వున్నదనికూడా ప్రకటించబడింది.

"గెరిల్లా యుద్ధాన్ని అనేక సంవత్సరాలు సాగించగలము"

బటేవియాలోని రిపబ్లికన్ నాయకుడు డాక్టర్ దర్మసితిర్వన్ ఈ క్రింది విధంగా ప్రకటించాడు:

"డచ్ సైనికులు ఇండొనీసియాలో వున్నంత కాలం శాంతిభద్రతలు వుండజాలవు.

"డచ్ పోలీసు చర్యకు సరియైన సమాధానం గెరిల్లా యుద్ధంమాత్రమే. ఎన్నిదశాబ్దాలయినా గెరిల్లా యుద్ధాన్ని సాగించగలము."

రిపబ్లికన్ పరిశీలకులకు అనుమతి యివ్వలేదు

మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వసంఘంలోని రిపబ్లికన్ పరిశీలకులు ఇతర సభ్యులతోపాటు ఇండొనీసియన్ నాయకులు గల బంకాదీవికి వెళ్ళడానికి డచ్‌వారు అనుమతించలేదని అధికార రీత్యా తెలుస్తున్నది.

రిపబ్లికన్ వార్తలపై డచ్‌వారి ఖండన

జావా, సుమత్రాలలో రిపబ్లికన్ గెరిల్లా దళాలు తీవ్రంగా విధ్వంసక చర్యలు జరుపుతున్నాయని, డచ్ ఆక్రమితప్రాంతాలలో శాంతిభద్రతలులేవనీ వెలువడుతున్న వార్తలకు ఆధారంలేదని హేగ్‌లో ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

జోగ్జకార్తాలో 200 మంది డచ్ సైనికుల మరణం

ఢిల్లీ, జనవరి 14—

డిశెంబర్ 29 వ తేదీన రిపబ్లికన్ దళాలు జోగ్జకార్తా నగరంపై ఎదురుముట్టడి జరిపినప్పుడు డచ్ కర్నల్ వాన్ లాంగెన్, అనేకమంది డచ్ సైనికోద్యోగులు, 200 మంది సైనికులు వధించబడ్డారనీ, అనేక డచ్ టాంకులు, మోటారులు మున్నగు సాధనసామగ్రి విధ్వంసం చెయ్యబడ్డదనీ దక్షిణ సుమత్రా రిపబ్లికన్ గవర్నర్ డాక్టర్ మోహిసానుంచి వచ్చిన వర్తమానాలు తెల్పుతున్నాయి.

మధుర ప్రాంతంలో ప్రజల తిరుగుబాటు బీభత్స భయానక స్వరూపం దాల్చిన ఫలితంగా అక్కడి డచ్ సైనిక నాయకుడు పలాయన జరపక తప్పలేదనికూడా తెలుస్తున్నది.

జార్జిరాజుచే బిరుదుల, పతకాల బహూకరణ

లండన్, జనవరి 12—

మార్చి 1 వ తేదీన జార్జిరాజు 'బకింగ్‌హాం భవనంలో బిరుద ప్రదానాలు చెయ్యగలడని నేటి రాత్రి ప్రకటించబడింది.

అస్వస్థత కలిగిన తరువాత జార్జిరాజు పెద్ద సభకు హాజరుకావడానికి ఇదే ప్రథమం కాగలదు బిరుద పత్రాలను, పతకాలను బహూకరించే సమయంలో జార్జిరాజు కూర్చోడానికి ఏర్పాట్లు చెయ్యబడుతాయి రెండుగంటలసేపు ఆయన నిలచివుండడం మంచిదికాదని వైద్యులు సలహా యిచ్చారు.

(2 వ కాలం తరువాయి)

మైత్రి, కరుణ సందేశాలను ప్రచారం చేయుడానికి తమ శేషజీవితాలను వెచ్చించారు. ఆ మహాపురుషుల శరీరావశేషాలవల్ల ఆ యుగంలో వారు సాధించిన మహత్తర విజయం, తన్మూలంగా మాతృదేశానికి అబ్బిన మహోత్కృష్టస్థితి కనులకు గట్టినట్లుగా కనుపిస్తుంది.

"ఇది పవిత్ర సమయంలో ప్రాచీన భారతీయ సంస్కృతి పునరుద్ధరణ నాందీప్రస్తావన జరిగినట్లు మనం భావించవచ్చు. కొత్తగా రాజకీయ స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొన్న మన మాతృదేశం ఆత్మశక్తిని గుర్తించి, అంతరంగిక కలహాలను విడనాడి ధర్మవిజయపతాకాన్ని ధరించి, మానవజాతి ప్రేమాభిమానాలను చూరగొనడానికి మైత్రయాత్రను ప్రారంభించడానికి గౌతమబుద్ధుడు ఆశీర్వదించాలని ప్రార్థించడమే నేడు మన విధి.

సభాధ్యక్షత వహించిన పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాసనాథకట్జూ మాట్లాడుతూ ఇండియా ఆత్మపరిశీలనను, మానవజాతి సముద్ధరణకై జాతిత్వాన్ని పునరంకితం చేయడానికి తగిన పవిత్రసమయమని అన్నాడు.

పండిట్ నెహ్రూ ఉపన్యసించడానికి పూర్వం ప్రతినిధులకు స్వాగతమిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ ఉపన్యసించాడు.

బ్రిటన్, అమెరికా, లంక, సయాం, చైనా, టిబెట్, బర్మా, నేపాల్, సిక్కిమ్ ప్రభుత్వాలు పంపిన శుభసందేశాలు చదవబడినవి.

సమావేశానికి హాజరైన అమెరికా రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ ఇది సకల ప్రపంచానికి అతి ముఖ్యమైన సంఘటనయని అన్నాడు.

"ప్రభుత్వ వ్యవహారాలలో కాంగ్రెసుసంస్థ అనవసరజోక్యం పెట్టుకోరాదు" - రాష్ట్రపతి ఉద్ఘాటన

మద్రాసు, జనవరి 13—

"కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు తప్పుదోవలపడ్డట్టు స్పష్టమైనప్పుడు తప్ప, తదితర సమయాలలో, ఆయా ప్రభుత్వ వ్యవహారాలతో కాంగ్రెసు సంబంధం చాలవరకు నైతికమైనదిగానే వుండాలి. కాని, అవి తప్పుచేసినప్పుడు మాత్రం తప్పక జోక్యం కలిగించుకోవలసి వుంటుంది" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యపంతులుగారు కాంగ్రెసుకు, కాంగ్రెసు ప్రభుత్వాలకు మధ్య వుండవలసిన సంబంధాలను వివరిస్తూ నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగించారు.

కాంగ్రెసు కార్యవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వాలకు సంబంధ మేమీలేకుండా పోతున్నదని ఆచార్య కృపలానీ చేసిన ఫిర్యాదును బట్టిచూస్తే కాంగ్రెస్ అంతశ్శక్తిహీనంగావున్నట్లు కనపడడం లేదనీ ఈ పరిస్థితిని చక్కబరచడానికి ఏమైనా కృషి జరిగిందా" అని రాష్ట్రపతిని విలేఖరులు ప్రశ్నించారు.

డాక్టర్ పట్టాభి అసలు ఈ ఫిర్యాదు సక్రమమైనదేనా; అని ప్రశ్నించారు. ఇంతకీ ఆచార్యకృపలానీ ఈ భావాన్ని ప్రకటించాడు. కాని ఇది సక్రమమైనదేనా అని నిరూపించడానికి ఆయన ఏమీ ప్రయత్నించలేదు.

నాకు సంబంధించినంతవరకు, ప్రభుత్వం కార్యవర్గం తరఫున ఏదైనా నిర్ణయం చేసేటప్పుడు ప్రతిసారీ ముందుగా కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రతించాలనడం అనూహ్యం. ఇంతకీ అలాంటి సూచన ఏమైనావుంటే అది ఆచరణ సాధ్యం కాజాలదు.

మొట్టమొదట బొంబాయి నగరంలో మద్య నిషేధాన్ని అమలు జరపాలని బొంబాయి ప్రభుత్వం నిర్ణయించింది. మరి మద్రాసు ప్రభుత్వం ముందుగా జిల్లాలలో ప్రారంభించి ఇప్పుడు రాష్ట్రమంతటా అమలు జరిపింది. ఇలాంటి విషయాలలో కాంగ్రెసు కార్యవర్గం చేయగలిగింది ఏదీ లేదు.

అయినా, మద్రాసు రాష్ట్రంలో జమీందారుల రద్దు బిల్లునుంచి, ఈనాములను తొలగించవలసిందిగా కాంగ్రెసు హైకమాండ్ ఉత్తరువు చేయడం రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుత్రోవలపడ్డట్లు కనపడితే కాంగ్రెసు హై కమాండ్‌వారి సక్రమ పథంలో నడిపించగలరనడానికి మంచి నిదర్శనం.

అందుచేత అసాధారణ పరిస్థితులలో మాత్రమే కాంగ్రెసు హై కమాండ్ జోక్యం కలిగించుకోగలదని అనడానికి వీలున్నది. ప్రభుత్వం చేస్తూన్న ప్రతి పనిలోను, చీటికి మాటికి జోక్యం కలిగించుకొనేటట్టయితే, మళ్ళీ మీరే ఎదురు తిరిగి ప్రజాస్వామ్యంఅంటే ఇదేనా? ఎక్కడో దూరంగా ఢిల్లీలో కూర్చొనే ఈ అరుగుకి రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడానికి ఏమి హక్కువున్నది? అని ప్రశ్నిస్తారు.

కూర్చొని అనేక వాస్తవ పరిస్థితుల దృష్ట్యా వాటిని అమలు జరపడానికి పూనుకోవడం వేరు ఒక విషయాన్ని అమలు జరపడానికి పూనుకోవడం, అది చేయవలసి వున్నదని వూహించడం కన్న కష్టసాధ్యం. మాటవరుసకు ఒక సంగతి ముఖ్య పరిశ్రమలన్నింటిని మేము జాతీయం చేయదలచుకున్నాము. కాని, మన పారిశ్రామిక విధానాన్ని వివరించేటప్పుడు అన్ని పరిశ్రమలను మూడు శీర్షికలక్రింద విభజించాము. వ్యక్తుల యాజమాన్యాన మాత్రమే వర్ధిల్ల వలసిన పరిశ్రమలు, ప్రభుత్వానికి 51 వంతులు వాటాలతో ప్రజలకు 49 వంతుల వాటాలు వుండేటట్లు ముందుగా ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభించ వలసిన పరిశ్రమలు, వ్యక్తుల నిర్వహణకు మాత్రమే వదలిపెట్టవలసిన కుటీర పరిశ్రమలు అని మూడు విధాలుగా నిర్వచించబడినవి. అయితే పరిశ్రమలను జాతీయం చెయ్యాలన్న విధానానికి ఈ మాదిరిగా విభజించడం పూర్తిగా వ్యతిరేకం.

ఈ సందర్భంలో ప్రజలందరు తీవ్రంగా ఆలోచిస్తున్న సమస్యలు నాలుగు వున్నవి.

మొదటిది ముఖ్యమైన పరిశ్రమలన్నింటిని జాతీయం చెయ్యడం. రెండవది నదులకు ప్రాజెక్టులను కట్టడం. మూడవది జమీందారీలను స్వాధీన పరచుకోవడం, మద్యనిషేధాన్ని అమలుజరపడం. కుటీర పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడం. అయితే కొత్తగా వచ్చిన ఇన్‌ఫ్లేషన్ బెడదను నివారించే ప్రయత్నంలో ఒక్కటికూడా అమలు జరుపవద్దని అర్థశాస్త్రవేత్తలు ప్రభుత్వాలను నిరుత్సాహపరుస్తున్నారు పెద్దపరిశ్రమలను జాతీయంచేసి వాటికి సక్రమంగా పరిహారం ఇవ్వవలసివస్తే జమీందారీలను రద్దు చేసినా, నదులకు ప్రాజెక్టులను నిర్మించి కార్మికులకు భత్యాలక్రింద కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టినా, మద్య నిషేధాన్ని అమలుజరిపి రాష్ట్రాలలో బడ్జెట్లను తారుమారు చేయవలసివచ్చిన లక్షలకొలది కరెన్సీనోట్లను మార్కెట్‌లోకి తిరిగి వెదజల్లవలసివస్తుందని అర్థశాస్త్రవేత్తలు భయపడుతున్నారు.

ఈవిధంగా ఈ నాలుగు ముఖ్యవిధానాలకు వ్యతిరేకంగా సలహా చెప్పడమేకాకుండా ఈ ఆర్థికవేత్త, మన కుటీరపరిశ్రమల అభివృద్ధికి భంగకరంగా వుండేటట్టు ముఖ్యజీవితావసర వస్తువులను విశేషంగా దిగుమతి చేసుకోమని సలహా చెబుతూవుంటాడు. వీటన్నింటినిచూస్తే, అధికోత్పత్తి సాగించడానికి వీలుగా నదులకు ప్రాజెక్టులు కట్టడానికి గాని, మద్యనిషేధాన్ని అమలుజరిపి ప్రజల స్థితిగతులను నైతికంగా అభివృద్ధిపరచడానికిగాని, ప్రముఖ పరిశ్రమలను జాతీయంచేసి దేశ ఆర్థిక వ్యవస్థను చక్కబరచడం కాని, కుటీరపరిశ్రమలను ప్రోత్సహించడంద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంకాని ప్రధాన లక్ష్యంగా కాకుండా, మన అర్థశాస్త్రవేత్తలు ఎంత డబ్బును ఇండియానుంచి పంపించి వెయ్యడానికి వీలవుతుంది? అనే దృష్టితోనే వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతున్నది.

విమర్శలకు జవాబు

సిద్ధాంతరీత్యా ఇది జరగాలి అది జరగాలి అని ఆదేశించే సిద్ధాంతప్రియులు చెప్పేదానికి, ప్రత్యక్షంగా బాధపడేవారు కోరేదానికి, ప్రభుత్వం ఎల్లప్పుడూ మధ్యేమార్గాన్ని అనుసరించవలసి వున్నది. అందే పరస్పర విరుద్ధములైన భిన్న వర్గాలవారు ప్రకటించే భిన్నాభిప్రాయాల మధ్య ఉభయులకూ అంగీకారంగా వుండే ఒక రాజీ మార్గాన్ని ప్రభుత్వం అనుసరించవలసివున్నది. అయితే ఇలాంటి పరిస్థితులలో విమర్శించడానికి విమర్శకులకు అవకాశం ఎక్కువ' అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యపంతులుగారు, కాంగ్రెసు ప్రభుత్వాలే అమలులో వున్నా, ఇంతవరకు కాంగ్రెసు మహాసభలు ఏమీ ఎందుకు అమలు జరుగలేదన్న ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

రాష్ట్రాలలో మూడేళ్ళనుంచి, కేంద్రంలో ఏడాదిన్నరనుంచి కాంగ్రెసు ప్రభుత్వాలే అమలులో వున్నా, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలోని అనేక అంశాలు ఇంకా అమలు జరపబడకుండా కాగితం మీదనే వుండిపోయిన దేమిటనే ప్రశ్నకు జవాబు చెబుతూ డాక్టర్ పట్టాభిగారు ఇలా అన్నారు:

"ఇందులో విస్మయమేమీలేదు. ఆపరేషన్ చేస్తామంటే వైద్యానికి ఇది ఎంతవరకు పనికి వస్తుంది అనేదృష్టితో వైద్యుడు చూస్తాడు. ఇక సర్జన్ తన దృక్పథంతో చూస్తాడు. మరొకడు మరొ దృక్పథంతో పరిశీలించడానికి పూనుకుంటాడు. అలాగే ప్రతివారికి ఒక దృక్పథంతో చూసే అలవాటు వుంటుంది. ఆర్థిక వేత్తలకుకూడా ఇదే సిద్ధాంతం అన్వయిస్తుంది. ఆర్థిక వేత్తలు పరిపాలించవలసిన పూచీలేదు. ప్రభుత్వం ఎదుర్కొనే ఇబ్బందులను ఎదుర్కోనక్కరలేదు. తన పుస్తకాలకు తప్పు రాకుండా ఇంతెప్పుడికి జవాబు చెప్పనక్కరలేదు అందుచేత వ్యాధిని ముదరనిచ్చైనా మందులు వాడమని సలహా చెబుతూవుంటాడు.

అందుచేత ప్రభుత్వం, సిద్ధాంతప్రియులు చెప్పేదానికి, ప్రత్యక్షంగా బాధపడేవారు కోరేదానికి మధ్యే మార్గాన్ని అవలంబించవలసివుంది. అందువల్ల పరస్పర విరుద్ధాలుగావుండే రెండు భిన్నవర్గాలు చెప్పినదానికి మధ్యగావుండేదాన్ని అమలు జరపడానికి ప్రభుత్వాలు పూనుకున్నారు, ఉభయపక్షాలను కాని, ప్రభుత్వాన్ని కాని విమర్శించడానికి విమర్శకులకు కావలసినంత అవకాశం కలుగుతుంది.

అధికారంలోకి వస్తే మేము మేము ఎంతో ఒరగబెట్టగలమని కాంగ్రెసు ఎన్నికలకు ముందు పెద్దపెద్ద వాగ్దానాలు చేసింది, తీరా ప్రభుత్వాలను చేపట్టిన తరువాత ఎన్నికల ప్రణాళికలో చేయబడిన వాగ్దానాలలో చాలాభాగం అమలు జరుగనేలేదని కొందరు విమర్శ చేస్తున్నారని సూచించగా" రాష్ట్రపతి పట్టాభిగారు ఇలా అన్నారు; "ఎన్నికల ప్రణాళికలో సిద్ధాంతరీత్యా వాగ్దానాలు చేసి భవిష్యత్తులో కాంగ్రెసు అవలంబించగల విధానాన్ని వివరించడం వేరు, ప్రభుత్వాధికారాన్ని చేపట్టి ...

పత్రికలకు పరిమిత స్వాతంత్ర్యం

ప్రభుత్వ విధానాలను గురించి, పత్రికలు చేస్తున్న విమర్శలను గురించి ప్రస్తావించి డాక్టర్ పట్టాభి ఇలా అన్నారు:

"జారిస్టు ప్రభుత్వం హయాంలో నిరంకుశ ప్రభుత్వం నాటిరన్న పత్రికల స్వాతంత్ర్యం పరిమితంగానే వుంటుంది. నిరంకుశ పరిపాలన జరిగేటప్పుడు ఇతర సంస్థలు ఎంత దేశభక్తియుతమైనవో పత్రికలు కూడా అంత దేశభక్తి గలవే. అలాగే జారిస్టు ప్రభుత్వంలో ఇతర ప్రభుత్వశాఖలవలెనే ఇవికూడా ప్రభుత్వానికి ఒక అంగాలు. ఇప్పుడు మీహోదా దేశభక్తుని హోదానుంచి ప్రభుత్వ హోదాకు తగ్గిపోయిందని మీరు నమ్మండి.

అంటే అది నియంతృత్వానికి దారితియ్యదా? అని మరొక విలేఖరి ప్రశ్నించాడు. సద్యస్ఫూర్తిగల డాక్టర్ పట్టాభిగారు ఇలా అన్నారు:

"అసలు ప్రజాస్వామ్యం అంటేనే అందరూ కలిసి ఎన్నుకున్న నాయకుని నియంతృత్వం, అసలు నియంతృత్వానికి ప్రజాస్వామ్యానికి ఉన్న తేడా ఇదే. నియంతృత్వంలో నియంత తన ఇష్టాను బలప్రయోగంద్వారా అమలుజరపడానికి ప్రయత్నిస్తాడు ప్రజాస్వామ్యంలో ప్రజలందరు ఇష్టపడి తన అధికారాన్ని ఒక నాయకుడికి ఇస్తారు.

ఇష్టంలేనప్పుడు తీసేసుకుంటూవుంటారు. ఈ నాయకుడు ప్రజాస్వామ్య నియమాలను దాటి అడుగు అవతల పెట్టేటప్పటికి ఏ పేటా పార్టీనాయకత్వంకోసం జరిగే ఎన్నికలలో ఆ నాయకుని తొలగించి మరొకరిని ఎన్నుకుంటారు. శాసనసభ్యులకు ఈ అవకాశం ఏటేటా లభిస్తే, మామూలు ఓటర్లకు అయిదేళ్ళకోసారి లభ్యమవుతూ వుంటుంది. ఈ సిద్ధాంతాన్ని అనుసరించి రామస్వామి రెడ్డియార్ తిరిగి ప్రధాని అయ్యారు. ప్రకాశంగారు పదవిని పోగొట్టుకున్నారు."

జయపూర్ కాంగ్రెసులో సత్యవ్రత నియమావళికి సంబంధించిన తీర్మానం తిరిగి చర్చించబడాలని పండిట్ నెహ్రూవంటి నాయకుడు పట్టుబట్టడం ప్రజాస్వామిక సాంప్రదాయమేనా? ప్రభుత్వంలో వున్నవారు కాంగ్రెసుపై కూడా అధికారాన్ని చెలాయిస్తున్నా దనడానికి ఇది నిదర్శనంకదా? అని ప్రశ్నించగా డాక్టర్ పట్టాభి ఇలా అన్నారు. "అది పూర్తిగా ప్రజాస్వామిక సాంప్రదాయమే ఆ సమయంలో అనుసరించబడిన విధానంలో తప్పు ఏమైనా వుంటే అధ్యక్ష పదవిలోవున్న నేను దీనికి అంగీకరించే వాడినే కాదు. ఇంతకీ ఒక నిర్ణయంచేసినప్పుడు దానిని గురించి పునరాలోచించి తిరిగి నిర్ణయం చేయవలసిందని పండిట్ నెహ్రూ విషయ నిర్ణయ సభాసభ్యులను అభ్యర్థించడంలో తప్పు ఏమీ లేదు. సక్రమంగా సమావేశపరచబడిన సమావేశంలో బహిరంగంగానే పండిట్ నెహ్రూ ప్రతిపాదించాడు కదా?

పండిట్ నెహ్రూ తన వ్యక్తిత్వపలుకుబడిని పువయోగించి సభవారి నిర్ణయాన్ని బలవంతగా మార్పించాడు కాదా: అని మరొక విలేఖరి ప్రశ్నిం

(మిగతా 4 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

చగా అందులో తప్పేమీ లేదనీ. అందువల్ల పండిట్ నెహ్రూ అనుసరించిన విధానంలో తప్పు వున్న దనడానికి వీలులేదని పట్టాభిగారు అన్నారు.

గ్రామ పంచాయితీలను పునరుద్ధరించడంకోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల న్యాయశాఖ మంత్రులను హైకోర్టు జడ్జీలను సమావేశపరచ నున్నారా? అని ప్రశ్నించగా, ఇలాంటివార్త ఒకటి ఢిల్లీనుంచి ప్రచురించబడిందని డాక్టర్ పట్టాభి అన్నారు.

అహింసాత్మకమైన సైన్యాన్ని నిర్మించడాన్ని గురించి ఏమైనా ఆలోచనలు జరుగుతున్నవా అని ప్రశ్నించగా అహింసాత్మకమైన సమాజంలోనే అహింసాత్మకమైన సైన్యాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని డాక్టర్ పట్టాభి అన్నారు.

దేశంలో సాంఘికసేవ చెయ్యడానికి పూనుకోవలసిన తరుణం ఆసన్నమైందని వివరిస్తూ, కాంగ్రెసు కార్యకర్తలద్వారా ఇలాంటి పని చేయించవచ్చునని సంఘసేవలో ప్రజలందరికి తరిఫీదు ఇవ్వవలసివున్నదని డాక్టర్ పట్టాభిగారు వివరించారు.

అహింస ఇండియాకే అంటిపెట్టుకువుండ లేదని అహింసాచరణపట్ల అమెరికా ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని ఇండియాలో మానివేసినా అమెరికాలో అది అనుసరింపబడగలదని రాష్ట్రపతి వివరించారు. పత్రికా విలేఖరుల సమావేశం జరిపినందుకు వారు రాష్ట్రపతికి కృతజ్ఞతను తెలియజేశారు.

నేటి రాజపుత్రస్థానం

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

చరిత్రలో వినబడే రాజపుత్ర స్థానానికి నేను వినపడే రాజస్థానానికి ఆకాశపాతాళం. దేవతను ఎదిరించి ఓడించిన సంగరాణా, అక్బరును ఓడించి, తాను ఓడి, మొఘలు రాజ్యాన్ని, ఆత్మగౌరవాన్ని నిలుపబెట్టుకున్న రాణాప్రతాప్, ఔరంగజేబుపైకి తిరుగుబాటొనర్చి శిథిలమైపోవుచుండిన రాజపుత్ర పౌరుషాన్ని ప్రజ్వరిల్ల జేసిన రాజసింహుడు, వీళ్ళ పేర్లను వినని, విని శిరస్సు పులకరింపని మానవుడు ఈ ప్రాంతాలలో లేనే లేడు. కాని, కేవలం వీరగాథలతో, పౌరాణిక పౌరుషాన్ని నెమరుకు తెచ్చుకుంటూ ఉంటే ముప్పూట పొట్టనిండదు గదా.

రాజస్థానంలో ఉండే వారంతా రాజపుత్ర వీరులని అనుకోవడం "గాంధి టోపీల వారంతా" కాంగ్రెస్‌వారని భ్రమించినట్లుంటుంది. రాజపుత్రులనబడేవారు రాజపుత్రస్థానం జనసంఖ్యలో నూటికి ముగ్గురు మాత్రమే ఉంటారు. వీరిలో ఎందరు పేరుపొందిన ... వరకు నిర్ణయించలేము కాని, ఉత్తర హిందూస్థానమందలి సైనిక జాతులలో రాజపుత్రులు, జాట్‌లు పేరుపడ్డవారే. నేటి రాజస్థాన ప్రభుత్వం క్రిందికి వచ్చిన 10 సంస్థానాల మొత్తం జనసంఖ్య నలభై లక్షలు. వారిలో మూడవ వంతు అడవిజాతులైన భిల్లులు. ఉదయపూర్‌కు, చితోర్‌గర్‌కు (అనగా చిత్తూరుకోట) చుట్టు వలయాకారముగనున్న పర్వతములే వీరి వాసస్థానము ...



చరిత్రయే చెబుతున్నది. ఒక్క ఉదయపూర్ రాణా తప్ప మిగత రాజపుత్రులందరు వియ్యమును ఆశించి కొందరు, భయమునకు వెరచి మరి కొందరు, ఢిల్లీ పఠానునకు శరణాగతులైనవారే. స్వజాతివారు మోసగించినా, అక్బరు వలపటి తుదివరకు వెన్నంటినా సైన్యములు కూర్చు కొనుటకు ద్రవ్యవసతి సున్నయైనా, చిత్తూరు, కిషన్‌గర్, ... మొదలగు అనేక కోటలు ముసల్మానుల వశమైనా, ... సిసోదియా వంశ పవిత్రతను కాపాడగలిగినది ఒక ఉదయపూర్ రాజులే.

ఇప్పటి ఉదయపూర్ రాజు పేరు భూపాలసింహుడు. వయస్సు 60 దాటినది ...

"కోట" సంస్థానాధిపతి విద్యావంతుడు. ... స్వంతముగ విమానాన్ని నడుపుకొనగలడు. ...

"కోట" నగరము అందముగ కట్టబడినది. ఒక్క ప్రక్క సుందరమైన తటాకము, ఒక ప్రక్క యమున ఉపనది చాంబల్ జీవనది ప్రవహించు చున్నది. ఇప్పటికీ గుజరాతీలు, మార్వాడీలు వ్యాపారాన్ని వశపరుచుకున్నారు.

(మిగతా 7 వ పేజీలో)

తారాబలం - చంద్రబలం

[జనవరి 16 వ తేది ఆదివారంనుండి జనవరి 22 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి: ...

మేషం ... **వృషభం** ... **మిథునం** ... **కర్కాటకం** ... **సింహం** ... **కన్య** ... **తుల** ... **వృశ్చికం** ... **ధనుస్సు** ... **మకరం** ... **కుంభం** ... **మీనం** ...

— ... సిద్ధాంతి.

"భాషాప్రయుక్తరాష్ట్రాల సమస్యను వాయిదా వేయడం జరగబోదు"

దక్షిణాది పునర్విభజన విధిగా జరిగితీరాలని రాష్ట్రపతి హెచ్చరిక

మద్రాసు, బొంబాయిల భవితవ్య నిర్ణయాన్ని స్పెషల్ జడ్జీలకు వదలవచ్చునని సూచన

మద్రాసు, జనవరి 14—

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడం మహా ఔదార్యాన్ని ప్రదర్శించడం కాదని, ఈ విషయంలో మన చిత్తశుద్ధిని ఋజువు చేయవలసిన సమయం వచ్చిందని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నిన్న ఉదయం అడయార్‌లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

ధార్ కమిటీ సభ్యులు బ్రిటిష్ మానసపుత్రులని వారి నివేదికలోని ప్రతిమాట ధ్వనిస్తున్నదని, దేశంలోని నూతన భావప్రవంతిని వారు గ్రహించలేక పోయారని కూడా డాక్టర్ పట్టాభిగారన్నారు.

ధార్ కమిటీసభ్యులు చాలా పెద్దమనుష్యులేనని, దేశంలోని ప్రధాన సమస్యను పరిష్కరించడానికి కావలసిన మేరకు, వారివద్ద సాధనసంపత్తి తక్కువైందనికూడా అన్నారు:

ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రాన్ని పొందడానికి గల అర్హతలను వివరిస్తూ "మద్రాసు, బొంబాయి నగరాల భవితవ్యం ఏమిటి అనే ప్రశ్నలతో ఊహాలోకంలో తికమకలుచెందుతూ, ఈ ప్రశ్నను "నాతి త్వంచేయవద్దని" ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అవసరమైతే, బొంబాయి- మద్రాసు నగరాల భవితవ్య నిర్ణయాన్ని అనుమానాలకు తావులేని, అప్పీలుకు వీలులేని ఇద్దరు- ముగ్గురు జడ్జీల నిర్ణయానికి వదిలివేయాలని"కూడా ఉద్ఘాటించారు.

అడయార్‌లోని తమ స్వగృహంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో డాక్టర్ పట్టాభిగారు 125 నిముషాలసేపు మాట్లాడారు.

భాషారాష్ట్రాల నిర్మాణాన్ని గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని రాష్ట్రపతి వివరంగా వివరిస్తూ, భాషారాష్ట్ర నిర్మాణసూత్రాన్ని కాంగ్రెసు చాలాకాలంకిందట ఆమోదించిందని అన్నారు.

అంటే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఉపయోగించారు. ప్రస్తుత పరిస్థితులకు తగినట్టు ఇదివరకు కాంగ్రెసుచేసిన నిర్ణయాలను పర్యాలోకన చేసి, పునఃపరిశీలన చేయవలసివుందని. ఈ విషయంలో ఇదివరకు కాంగ్రెస్‌చేసిన నిర్ణయాలలో మార్పు ఏమీలేదనిచెప్పారు.

జాతీయ ప్రభుత్వం ఏర్పడగానే ఈవిషయాన్ని పరిశీలిస్తామని,ప్రధాన సమస్యకు భంగంకలిగేట్టు [illegible] 1938 జూలైలో ఆంధ్ర రాయలసీమ [illegible] వార్ధాలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ [illegible] చేసిందనికూడా జ్ఞప్తి చేశారు.

"వెనక జరిగిన తీర్మానంలో ఇప్పుడు మార్పు లేదు. ప్రస్తుత పరిస్థితులను మనం గుర్తించాలనటంలోకూడా మార్పులేదు. అయితే ఇప్పుడు [illegible] పర్యాలోకన చేయడంలో వెనకటి [illegible] ఖాయంచేయడం జరుగుతుందన్నారు.

కాని రెండు ముఖ్యవిషయాలు వున్నవి. ఒకటి థార్ కమిషన్. రెండు స్వాతంత్ర్యసిద్ధి తరువాత ఏర్పడిన నూతన సమస్యలు. ఇందులో భాషా రాష్ట్రకమిషన్ సంగతి అందరికీ తెలుసు. దురదృష్టవశాత్తు ఈకమిషన్‌వారు దేశంలోని నూతన భావధోరణిని గాని, రాష్ట్రీయ స్వాతంత్ర్యంలోని స్వారాజ్య సిద్ధాంత ప్రాతిపదికమును గాని వీరు అర్థం చేసుకోలేకపోయారు. ఆ ప్రాతిపదిక ఏమంటే ప్రజలకోసం ప్రజలయొక్క, ప్రజల తరఫున ప్రజా ప్రభుత్వం వుండాలి" అని, శ్రీ అబ్రహాంలింకన్ ఈ ప్రకటన చేసినప్పుడు "ప్రజలు" అన్నపదానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడింది. కాని, ప్రస్తుతం విభక్తి ప్రత్యయాలకు (అంటే కోసం, యొక్క అన్న మాటలమీద) ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. కాని మనం ప్రజల విషయంలో శ్రద్ధవహించాలి."

"అందువల్లనే రాష్ట్రీయ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వంగా వుండాలిగాని ఇంగ్లీషు మానసపుత్రులు అంటే ఇంగ్లీషు చదువుకొని, ఇంగ్లీషులో వ్యవహారజ్ఞానం, నేర్పరితనం సంపాదించిన ఏ కొద్దిమంది ప్రభుత్వంగానో వుండకూడదు. ప్రభుత్వ నిర్వహణ దక్షత, పటిమ కలిగిన, మాయామర్మం తెలియని, వ్యక్తులు దేశపరిపాలనలో తమవంతు ఎప్పుడు వస్తుందా అని అవకాశంకోసం ఎదురుచూస్తున్నారు."

ప్రభుత్వ నిర్వహణాదక్షులు

"శ్రీ కామరాజనాడార్ ఈమధ్యను ఇంగ్లీషు నేర్చుకున్నారు. మౌలానా ఆజాద్‌కు ఎంత ఇంగ్లీషు వచ్చునో, ఆయనకు అంతగా వచ్చును, తీర్మానాల ముసాయిదాలపై ఇంగ్లీషులోవిమర్శనలు చేయగలరు, సవరణలను సూచించగలరు.కాని-వీరిద్దరూ మాత్రం ఇంగ్లీషులో ఉపన్యసించడానికి ఇచ్ఛగించరు. దానికి కారణం వారు ఇంగ్లీషులో అనర్గళంగా ఉపన్యసించలేకపోవడమే. అంతమాత్రంచేత, పరిపాలనా వ్యవహారాలరీత్యా, వారి సునిశితమేధాసంపద పనికి రాదన్నమాటేనా? మౌలానా ఆజాద్ తన స్వయం ప్రతిభవలన ఇండియా ప్రభుత్వంలో స్థానం సంపాదించారు. హిందూస్థానీలోనే ఆయన ప్రశ్నలకు సమాధానం చెబుతారు. బిల్లులను ప్రతిపాదిస్తారు-వివాదకరమైన సమస్యలను పరిష్కరించగలరు. ఇదిఅంతా గుర్తించారు. అలాగే, శ్రీ కామరాజనాడార్‌కూడా తమిళంలో వ్యవహరించలేరా? అలాంటి వ్యక్తికి మద్రాసు శాసనసభలో ప్రస్తుతం అవకాశం ఏది? అంటే ఆయనకు ఇక్కడ మంత్రిపదవి లేకపోయిందనికాదు; ఒకవేళ ఈ పదవిని ఆయన తిరస్కరించవచ్చు. తమిళ రాష్ట్రంఏర్పడితేనే ఆయన దిగ్విజయంగా వ్యవహరించగలడు, దేశ పరిపాలనలో జాతీయ శక్తులకు, ప్రతిభావంతులకు మనం తగిన ప్రోత్సాహం ఇవ్వాలి,"

"కనకనే గత 40 సంవత్సరాలుగా దేశంలో పరివ్యాప్తమైన నూతన భావాలను ఆకమిషన్‌వారు ఆకళింపు చేసుకోలేకపోయారు. వారు బ్రిటిష్ మానసపుత్రులు. వారి నివేదికలోని ప్రతివాక్యం దాన్ని స్పష్టం చేస్తున్నది. వారు చాలా యోగ్యులు. అత్యంత ప్రధానమైన ప్రాథమిక సమస్యా పరిష్కారానికిగాను వారికి అప్పగింతపెట్టిన పనికి తగిన సాధనసంపత్తి వారిలో కొరవడింది. 150 సంవత్సరాల ఫలితంగా మనకు మిగిలిన "పరమానందయ్య శిష్యులుగా" వారిని కొంతమంది అనడం కూడా కద్దు."

"స్వాతంత్ర్య సిద్ధితో నూతన సమస్యలు ఉత్పన్నమైనవి. పాకిస్తాన్‌కు మనకుమధ్య ఇంకా లెక్కల పరిష్కారం జరగలేదు. దీనికి ఇంకా కొంతకాలం పట్టవచ్చు. మనలోని నిపుణులంతా దాని పరిష్కారానికి పతమత మౌతున్నారు. భాషల రీత్యా ఇండియాలోని రాష్ట్రాలన్నీ పునర్నిర్మాణం జరిగితే ఇప్పుడే అస్తులు. అప్పులు పంపిణీకూడా జరగాలి కదా? అప్పుడు ఇంకా అనేకమంది నిపుణులు మనకు కావలసివుంటారు. మనకు పైకి కనిపిస్తున్న నిపుణులకంటె ఇంకా అనేకమంది మనదేశంలో వున్నారని నా అభిప్రాయం:"

"ఉత్తరాదివారి సమస్యలకు, దక్షిణాదివారి సమస్యలకు చాలా భేదంవుంది. మత సమస్య మాత్రం రెండు చోట్ల వున్నట్టు కనపడుతుంది. కాని స్వాభావికలక్షణాలలో కొంత భేదంవుంది."

"భాషనుబట్టి, పరిపాలననుబట్టిచూస్తే ఉత్తరాదిని బెంగాల్‌వంటి (విభజనకు పూర్వం) ఏకభాషా రాష్ట్రాలువున్నవి. దాని జనాభా ఎనిమిదికోట్లు. వారిలో అయిదుకోట్లు హిందువులు, మిగిలినవారు ముస్లిములు. వీరంతా బెంగాలీలో ఆలోచిస్తారు; మాట్లాడుతారు. వ్రాస్తారు."

"యు పి. జనాభా అయిదుకోట్ల 80 లక్షలు. ఇదికూడా ఏకభాషారాష్ట్రమే. అలాగే బీహారు. కొన్ని సరిహద్దు జిల్లాలు మినహాయిస్తే పంజాబుకూడా అంతే. బొంబాయి ఏకభాషారాష్ట్రంగా లేదు గనక సింధును దానినుంచి విడదీశారు. అస్సాంకూడా అంతే ఈమధ్యను ఒరిస్సాకూడా ఏకభాషా రాష్ట్రం చేయబడింది. ఇంత దురదృష్టవశాత్తు మూడు రాష్ట్రాలు (బొంబాయి, మద్రాసు, సి. పి.) మాత్రం రెండు మూడు, నాలుగు భాషా ప్రాంతాలతో కలిసి వున్నవి. వీటి శాసనసభలలో ఒకరి భాష మరొకరికి అర్థంకాదు.

"విభజన ఫలితంగా ఏర్పడిన సమస్యలన్నీ పంజాబు, బెంగాలులకు సంబంధించినవి మాత్రమే. బెంగాలు, పంజాబులలో భాషారీత్యా వివాదం ఏదీ లేదు కాగా అప్పులు, అస్తులు పంపిణీలో మాత్రం మన పరిపాలనా యంత్రం కొంచెం కటకట పడవలసి వచ్చింది. ఉత్తరాదిని రాష్ట్రాలకు-రాష్ట్రాలకు మధ్య సరిహద్దుల నిర్ణయానికి న్యాయంగా జరగవలసిన కొద్దిమార్పులు ఇప్పుడే పరిష్కరించదగినట్టి సమస్యగాలేదు. భాషారాష్ట్రాల విషయంలో దక్షిణాదిని వున్నంత అవసరం ఉత్తరాదిని లేదు."

"భాషావిషయం అలావుంచినప్పటికీ చెన్న రాష్ట్ర జనాభా అయిదుకోట్లకు పైగావుంది, చాలా పెద్ద విస్తీర్ణం, చెన్నపురికి ఉత్తరంగా ఏక సంస్కృతి, ఏకభాష కలిగిన విశాల భూఖండం గత 35 సంవత్సరాలుగా ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి ఆందోళన జరుపుతున్నది."

"ప్రత్యేక రాష్ట్రాల నిర్మాణానికి సంబంధించిన సిద్ధాంతాన్ని లార్డ్ హార్డింజ్ బెంగాలునుంచి బీహారును విడగొట్టవలసిన సందర్భంలో సిద్ధాంతీకరణచేశాడు.ఇలాంటివి సర్వకాలాలకు వర్తిస్తవి. పరిపాలనా సౌలభ్యం అన్నది ముఖ్యవిషయంగా అప్పుడు పేర్కొనబడింది. ఒకే సంస్కృతి, ఏక నైసర్గిక పరిస్థితులనుకూడా గమనించాలని అప్పుడు హెచ్చరిక జరిగింది. వీటిమీద ఆధారపడి మాత్రమే ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రం కావాలంటారు. వీరు దానికి అర్హులుకూడా."

"హైదరాబాద్‌లోనివారితో కలిసి (ఈ విషయాన్ని ఇప్పుడు దీనితోచేర్చి క్లిష్టంచేయకుండా) ఆంధ్రుల జనాభా మూడు కోట్లు. ఇండియా యూనియన్‌లోని భాషా ప్రాంతాలవారిలో వీరిది ద్వితీయస్థానం. వీరికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడం మహా ఔదార్యాన్ని ప్రదర్శించడం కాదు. వారి ప్రాముఖ్యం అలావుంచినా తెలుస్తుంది. "ఒక అణా" అని తెలుగులో వ్రాసివుంటుంది. ఈ విషయాలను కమిటీవారు సమగ్రంగా పరిశీలించగలరని, దానికి సంబంధించిన ఒకటి రెండు విషయాలను బట్టి ఏర్పడగల వివిధ సమస్యలతో ఆందోళనచెందరని అనుకుంటున్నారు. మన నిజాయితీని ఋజువు చేసుకోవలసిన సమయం వచ్చింది. ముందు కార్యక్రమాన్ని ప్రారంభించే ఆశలు సన్నగిల్లుతున్నా అక్కడ ప్రజానీకంలో ధైర్యం నెలకొనగలదు.

మద్రాసు బొంబాయి నగరాలు

"మద్రాసు, బొంబాయి వంటి పెద్ద నగరాల సంగతేమిటి?" అని పత్రికా విలేఖరులు ప్రశ్నించారు. డాక్టర్ పట్టాభి: "ఇది అంత బ్రహ్మాండమైన సమస్యకాదు ఈ పట్టణాలు మహారాష్ట్రుల మేధస్సుతో,గుజరాతీలసంపదతో,పార్శీలకృషితో పూర్వాటిల సాహసంతో, కర్నాటకుల సామర్థ్యంతో నిర్మించబడినవి మద్రాసు కాని, బొంబాయి కాని ఇండియాలో అన్నివర్గాల ప్రజల నిర్మాణ దక్షతవల్ల నిర్మించబడినవి. మరొక విశేషమేమంటే, ఏ నగరానికైనా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచదగినంత పెద్దనగరాలుఇవి. కేవలం ఊహాగానం చేసి ఈ సమస్యను మరింత విషమం చెయ్యనక్కరలేదు. అవసరమైతే తిరుగు లేని అధికారాలు ఇచ్చి న్యాయం చెప్పగల ఇద్దరు జడ్జీల నిర్ణయానికి ఈ సమస్యను పరిష్కారార్థం పంపవచ్చును."

అయితే ఈ సందర్భంలో అనుసరించవలసిన విధానం ఏమిటి? అని పత్రికా విలేఖరులు ప్రశ్నించారు.

రాష్ట్రపతి: 'సింధు, ఒరిస్సాల సందర్భంలో అనుసరించిన విధానాన్నే ఈ సందర్భంలో అనుసరించవచ్చు. అప్పుడు 1935 ఇండియా చట్టంలో 46 వ సెక్షన్‌ను అనుసరించి ఈ రెంటింటిని ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పరిచారు. ఇప్పుడూ ఇదే పద్ధతిని నిరాక్షేపణీయంగా అనుసరించవచ్చును. ఇంక దీనిని గురించి ఏమాత్రం ఆందోళన చేయవలసిన అవసరం లేనిస్థితికి వచ్చాము. ఇండియా ప్రభుత్వమూ రాజ్యాంగపరిషత్తూ ఈ సమస్యను

(మిగతా 5 వ కాలంలో)

"కాంగ్రెస్ శాసన సభికులు పర్మిట్లకోసం ప్రాకులాడరాదు"

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి ఆదేశం

మద్రాస్, జనవరి, 13—

కేంద్ర, రాష్ట్రీయ శాసనసభలలోని కాంగ్రెస్‌సభ్యులేమి, కాంగ్రెస్‌సంస్థల కార్యకర్తలేమి, దానిని అధిష్ఠించినవారేమి తమ పేరుతోగాని, తమ స్నేహితుని పేరుతోగాని లైసెన్సులు, పర్మిట్లు, కంట్రాక్టులు ప్రభుత్వం నుంచి పొందరాదని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఉత్తరువులు జారీచేశారు.

ఈ విషయాన్ని గురించి డాక్టర్ పట్టాభిగారు నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేస్తూ, "దీనికి సంబంధించిన వివరాలు ఒకటి రెండు రోజులలో ప్రకటింపబడగలవని" చెప్పారు.

ఈ ఉత్తరువులను అమలుపరచడానికి తగిన ఏర్పాట్లు ఏమైనా చేస్తారా? అన్న ప్రశ్నకు సమాధానంగా "ఈ విషయంలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు సంతోషంగా మేము స్వీకరిస్తామని" అన్నారు.

"ఇలాంటి కేసులను గురించి మాకు తెలియజేస్తే మీరు మాకు చాలా సహాయం చేసినవారు అవుతారు, వాటి ఫలితాలను మీరు తెలుసుకొని చాలా సంతోషిస్తారనికూడా మాకు తెలుసు. ఈ విషయంలో మంత్రులసహాయాన్నికూడా మేముతీసుకోదలచుకొన్నాం. వారిమీద తమ పలుకుబడి ఉపయోగించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే, ఆవిషయం మాకు రిపోర్టు చేయమని కోరబోతున్నాము."

"కాంగ్రెసు వాదులు తమదగ్గరికి ఏవైనా కేసులు తెచ్చిన సందర్భంలో, ఆ విషయాన్ని కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గానికి తెలియజేసి, తగిన చర్య తీసుకోవడానికిగాను వెంటనే రిపోర్టు పంపించమని కాంగ్రెస్ మంత్రులకు సూచించడం జరిగింది."

"అంతేకాదు, పోలీసు అధికారులు, న్యాయ నిర్వాహకులు (జడ్జీలు వగైరా) పరిష్కరించవలసిన సమస్యలనుగురించి కాంగ్రెసు శాసన సభ్యులు కాని, కాంగ్రెసు సంస్థల అధికారులుగా వున్నవారుగాని, కలగజేసుకొనరాదని నిషేధిస్తున్నాంకూడా" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి తెలియజేశారు.

"హత్యకు సంబంధించిన ప్రాసిక్యూషన్ కేసులను ఎత్తివేయాలని" అధికారులమీద ఒత్తిడి చేస్తున్నట్టుకూడా నాకు ఫిర్యాదులు వచ్చినవి. ఇలాంటి వ్యవహారాలకు వెంటనే స్వస్తి చెప్పాలి." అని కూడా అన్నారు.

కాంగ్రెసు పార్టీ

కాంగ్రెసు సంస్థను గురించి రాష్ట్రపతి ఇలా అన్నారు.

"ఇతర రాజకీయ పార్టీలవలెనే కాంగ్రెసు రాజకీయ పార్టీయేగాక, దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనకు తోడ్పడగల సంస్థకూడా."

"స్వరాజ్య సాధన కాంగ్రెస్ లక్ష్యం. మనకు నేడు సిద్ధించింది "రాజ్యమే" గాని "స్వరాజ్యం" కాదు. మనం విదేశ పాలననుంచి విముక్తి చెందాం. అంతేకాని స్వయం కృషితో ఇచ్ఛికంగా నిర్మించుకొన్న స్వరాజ్యం ఇంకా మనకు సిద్ధించలేదు "స్వరాజ్యం" అన్నమాటలో "రాజ్యం" అన్న మాటకంటె "స్వ" అన్నది చాలా ముఖ్యమైనది. ఇండియాలో నిజమైన స్వరాజ్య స్థాపన జరగడానికి కనీసం మరొకతరం పడుతుంది.

"మన జాతీయ సంస్కృతిని సర్వతోముఖంగా పోషిస్తూ, మనజాతీయ సంస్థలను పునరుద్ధరించవలసి వున్నది."

"మన నూతనరాజ్యాంగం ముసాయిదానుకూడా సూక్ష్మదృష్టితోచూస్తే బ్రిటిష్‌వారు వెళ్ళిపోయిన తరువాత ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా వెనకటి ఇండియా గవర్నమెంటు ఆక్టును సరిదిద్దుకున్నట్టిదిగా కనిపిస్తుంది కాని భవిష్యత్తులో నిజమైన "స్వరాజ్యం" అవసరాలకు తగినట్టిదిగా గోచరించదు. కనక కాంగ్రెసు కార్యక్రమానికి మరి పది, ఇరవై సంవత్సరాలపాటూ అవకాశం వున్నదన్నమాట. అందువల్లనే కాంగ్రెసు ఒక పార్టీగా వ్యవహరించాలి. సాంస్కృతిక పునరుజ్జీవనకు అవకాశంకలిగించే సంస్థగా (ప్లాట్ ఫారం) పనిచేయాలి."

ప్రశ్న:—ప్రస్తుతం ప్రభుత్వాల వ్యవహారాలను గురించి అత్యంతశ్రద్ధతీసుకోవడం జరుగుతున్నదేగాని, నిర్మాణ కార్యక్రమాన్నిగురించి ఎక్కువ పూనిక కనిపించదు. నాన్-కాంగ్రెస్ వాదులు ఈ ధోరణిలో విమర్శిస్తున్నారు.

రాష్ట్రపతి:—కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాల పటిష్ఠతను గురించి విమర్శించడానికి కాంగ్రెసేతరులకు హక్కులేదు. కాంగ్రెస్ కార్యక్రమాన్ని వారు విమర్శించవచ్చు. కాంగ్రెసు ఒక రాజకీయ సంస్థ. వైజ్ఞానిక పునరుజ్జీవనోద్యమానికి అది ఒక కేంద్రం. ఇలా కేంద్రంగా వ్యవహరించేటప్పుడు ప్రజలందరూ దీనియెడల భక్తిప్రపత్తులుకలిగి వుంటారని, కనీసం కొంతమందైనా కలిగివుండగలరని మనకు తెలుసు. కాని రాజకీయ పార్టీగా వ్యవహరించేప్పుడు. ఇది సాధ్యంలేకపోవచ్చు. పరదేశీయుల పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెసు పోరాడుతున్నప్పుడు పరిస్థితి ఇలాంటిది కాదు. అప్పుడుకూడా కాంగ్రెస్‌ను వ్యతిరేకించే పార్టీలు కొన్ని వున్నవి. ఇప్పుడుకూడా విచ్ఛిన్నకరమైన ఆర్. ఎస్. ఎస్. వంటివి కాంగ్రెసును వ్యతిరేకించడం మీరు చూస్తున్నారు.

ప్రశ్న:— ఒక రాజకీయపార్టీగా ప్రస్తుతం, కాంగ్రెసుకు, ఇతరపార్టీలకు భేదం ఏమిటి?

రాష్ట్రపతి:— కాంగ్రెసు రాజకీయ పార్టీగా వ్యవహరిస్తూనే, సాంస్కృతిక పునర్జీవనోద్యమ కేంద్రంగా వుండదలచింది. దానికిగాను, జాతీయ పునర్నిర్మాణం ఏ ప్రాతిపదికలమీద జరగాలో తగిన లక్ష్యాలు, ఆశయాలతో కూడిన కార్యక్రమం కాంగ్రెసుకు వుంది. దానికి నిర్దిష్టమైన ఆర్థిక, పారిశ్రామిక కార్యక్రమం వుంది. ఇంతకాలంగా అశ్రద్ధచేస్తూ వచ్చిన, కార్మికోద్యమాన్ని ఎలా నడవాలో ఒక ప్రణాళిక తయారుచేసింది."

"తన ఆర్థిక పారిశ్రామిక ప్రణాళికను తయారుచేయడంలో, తాను ఏవిధమైన రాజకీయ వ్యవస్థ నెలకొల్పాలని ఆశిస్తున్నదో దానిలో పేర్కొన్నది, దానినుండి ఎలాంటి సాంఘిక సంస్కరణ జరుగుతుందో (హిందూ ధర్మశాస్త్ర సంస్కరణ మొదలగునవి) ఆ కార్యక్రమంలోనే జతపరచి వివరించింది. కనక సాంఘిక-ఆర్థిక-ఆశయ సిద్ధి ఎలా చేకూర్చదలచిందీ, లేదా దానికి ఎలాంటి కార్యక్రమం అవలంబించనున్నదీకూడా కాంగ్రెస్ ప్రణాళికలో ద్వివిధంగా కార్యక్రమం వుంది.

"హిందూ మహాసభ సంగతి చూడండి. రాజకీయాలలో అది జోక్యం కలగజేసుకొనదలచింది. కాని దృక్పథం సంకుచితం దాని దృష్టిలో భారత జాతీయత పాక్షికమైనది, "హిందూత్వం" అనేదానికి అది ప్రాధాన్యం ఇస్తుంది. కాని కాంగ్రెసు దృష్టిలో హిందువులు, ముస్లిములు. పార్శీలు. జైనులు, క్రిస్టియన్‌లు, శిఖ్ఖులు అంతా ఒక్కటే. వీరంతా తమ సాంస్కృతిక సంపదతో భారత జాతీయతను పెంపొందుతున్నదనీ, వారంతా ఇండియా జాతీయ మహాప్రవాహంలో ఉపనదులనీ కాంగ్రెసు అభిప్రాయం. ఇండియాలోని ఇతర రాజకీయ వర్గాలలో ఈ దృక్పథం చాలా తక్కువ.

ప్రశ్న:— కమ్యూనిజం సంగతి ఏమిటి?

రాష్ట్రపతి:— అది ఇండియా సరిహద్దులకు సంబంధించని ఉద్యమం. నామాతృదేశాన్ని నేను బలపరచుకోలేని స్థితిలో కమ్యూనిజాన్ని గురించి నేను ఆలోచించను."

భాషారాష్ట్రాలు

(3 వ కాలం తరువాయి)

పరిష్కరించడానికి ఏదోమార్గం తప్పక చూపించగలవని మనం వేచి ఏం జరుగుతుందో నిశ్చింతగా పరిశీలించవచ్చు."

హైదరాబాదు సంస్థానం: ఆంధ్రరాష్ట్రం

భవిష్యత్తులో ఏర్పడబోయే ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు హైదరాబాదు పరిస్థితిని గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఒక విలేఖరి ప్రశ్నించగా డాక్టర్ పట్టాభి ఇలా అన్నారు:

"హైదరాబాదు సంస్థానంలో నివసిస్తున్న తెలుగుప్రజల స్వేచ్ఛా నిర్ణయానికి వదలివెయ్యవలసిన విషయం ఇది తాము ఎందులో చేరేది వారే నిర్ణయించుకోవలసివున్నది. ఆంధ్ర రాష్ట్రంలో చేరాలని వారు నిర్ణయించుకొనేటట్లయితే వారికి స్వాగతమిచ్చి మాలో భాగస్వాములుగా చేర్చుకుంటాము. మాతో చేరడానికి ఇక్కడకు వచ్చేది. మానేది హైదరాబాదు సంస్థానంలో తెలుగు ప్రజలు నిర్ణయించుకోవలసివున్నది. ఈ సందర్భంలో ఆందోళన జరుగుతున్నట్టు నాకేమీ తెలియదు."

అయితే హైదరాబాదు సమస్యను పరిష్కరించడానికి మీరు సూచించగల మార్గమేమిటి? అని మరొక విలేఖరి ప్రశ్నించాడు.

"నాకేమీ తెలియదు." అని డాక్టర్ పట్టాభిగారు జవాబిచ్చారు.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు సంబంధించినంతవరకు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పరిస్థితిని వివరించవలసిందని ఒక విలేఖరి అభ్యర్థించగా డాక్టర్ పట్టాభి ఇలాఅన్నారు:

"హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఇంకా ఇండియన్ నేషనల్ కాంగ్రెసుకు అనుబంధ సంస్థగా చేర్చుకోబడలేదు. అది అఖిలభారత సంస్థానప్రజా మండలికి అనుబంధంగా వున్నది. కొంతకాలం క్రితం ప్రాంతీయ సంఘాలన్నీ రాష్ట్రసంఘాలుగా మార్చాలని మేము అనుకున్నాము. కాని ఇంతలో యుద్ధంవచ్చింది. ఈ సమస్యను గురించి ఎట్టి నిర్ణయమూ జరుగలేదు. అయినా ఒక్క కాశ్మీరు హైదరాబాదులలో తప్ప ఇంచుమించు ప్రతి రాష్ట్రంలోను ప్రాంతీయసంఘాలు, రాష్ట్రీయ సంఘాలుగా మార్చబడినవి.

రాయలసీమ భావి

భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినప్పుడు, రాయలసీమ భవిష్యాన్ని గురించి ప్రస్తావించి రాష్ట్రపతి పట్టాభి ఇలా అన్నారు;

"నాకు తెలిసినంతవరకు. తాము ఆంధ్ర రాష్ట్రంలో చేర్చబడవలెననే ఆ ప్రాంతంలో ప్రజలందరు మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నారని చెప్పగలను."

"అయితే భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ సమస్య మరికొంతకాలంపాటు వాయిదా పడదనే మీఅభిప్రాయమా?" అని ఒక విలేఖరి తిరిగి ప్రశ్నించారు.

ఈసందర్భంలో ఈ సమస్యను పరిశీలించడానికి నియమించబడ్డ కమిటీ రెండు మాసాలలో తన నివేదికను అందచేయాలని సూచించబడింది. ఈకమిటీలో మేము ముగ్గురమే సభ్యులము. కాబట్టి ప్రతిరోజూ సమావేశమై నిర్ణయాలు చేయగలము."

దక్షిణాదిలో విభజన ఆవశ్యకత

స్వాతంత్ర్యసిద్ధితో కొన్ని క్రొత్త సమస్యలు ఏర్పడినవని వివరిస్తూ డాక్టర్ పట్టాభిగారు యిలా అన్నారు: "ఈ సమస్యను గురించే ముఖ్యంగా ఆలోచించవలసివున్నది. స్వాతంత్ర్య సిద్ధితో అనేక ముఖ్య సమస్యలు ఏర్పడినవి. ఇంతవరకు పాకిస్థాన్‌కుమధ్య లెక్కలు కుదరలేదు. ఇందు కోసం ఇంకా కొంతకాలం పట్టవచ్చు. ఇందుకే మనం చాలా కష్టపడి పనిచేయవలసివస్తున్నది. దీనికి తోడుగా ఇదే సమయంలో దేశాన్నంతటినీ భాషాప్రయుక్తంగా పునర్విభజించడంవల్ల రాష్ట్రాల మధ్య ఆస్తి అప్పులను పంచవలసివచ్చి లెక్కలను తెల్పవలసివస్తే అది మనకి మరింత ఒత్తిడిని కలిగించవలసివస్తుంది. అయితే, పైకి కనుపించక పోయినా అనేకమంది మేధావులు మనకు వున్నారు. ఈ సందర్భంలో అఖిలభారత దేశాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించవలసివున్నది. స్థూలంగా ఇండియా, ఉత్తర, దక్షిణాలుగా వింధ్య పర్వతాలవల్ల రెండుగా విభజించబడివున్నది. ఈ రెండు ప్రాంతాలలోను కుల మత సమస్య వున్నది కాని స్వరూపస్వభావాలలో తేడావున్నది. భాష, పరిపాలనా సౌలభ్యందృష్ట్యా బెంగాలువంటి పెద్ద ఏకభాషారాష్ట్రాలు మనకు కానవస్తాయి.

అయితే దక్షిణదేశంలో భాషాప్రయుక్తరాష్ట్ర విభజన జరుగవలసినంత ఎక్కువ అవసరం ఉత్తరదేశంలోలేదు. మద్రాసురాష్ట్రం 5 కోట్ల జనాభాతోవున్న పెద్దరాష్ట్రం. ఈ రాజధాని నగరానికి ఉత్తరంగా పెద్దభాషా ప్రాంతం ఒకటి వున్నది. దానిని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచవలసిందని గత 35 సంవత్సరాలుగా ఆందోళన జరుగుతున్నది."

రాష్ట్రపతి సన్మానం

విజయవాడ పురపాలకసంఘ తీర్మానం

విజయవాడ, జనవరి 10—

విజయవాడ మునిసిపల్ చెయిర్మెన్ డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారి అధ్యక్షతను జరిగిన మునిసిపల్‌కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి పౌరసన్మానం చెయ్యడానికి తీర్మానిస్తూ, ఇందు నిమిత్తం ఖర్చులకింద వెయ్యి రూపాయలు మంజూరు చేశారు.

ఆంధ్రా బ్యాంకి రజతోత్సవ సందర్భంలో ఈ ప్రాంతానికి వస్తున్న ఇండియా ప్రభుత్వం రవాణాశాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయికి కూడా పౌరసన్మానం చెయ్యడానికి తీర్మానం చేశారు.

సర్వోదయ దినోత్సవ సందర్భంలో మూడు రోజులు చేతిపనులు, కుటీర పరిశ్రమల ప్రదర్శనాన్ని ఏర్పాటు చెయ్యడం నిమిత్తం రెండువేల రూపాయలు మంజూరు చేశారు.

1వ పేజి తరువాయి

రాజస్థాన్

మీరు అవకాశమివ్వాలి. వారిని విద్యావంతులనుగా మీరు చేయాలి. తోడివారికి ఏ విధంగా తోడ్పడాలో వారికి నేర్పాలి. ఈ సేవాభావం తెలియనినాడు వారి విద్యకూడా నిరర్థకమే. వారు భావిభారత [illegible] తమ పాత్రను యథావిధిగా నిర్వహించలేరు కూడా.

"విభేదాలు మరచిపోండి"

"మీరు యావద్భారతాభివృద్ధికోసం, రాజస్థాన్ శ్రేయస్సుకోసం మీ పరస్పర విభేదాలను మరచిపోవాలని కోరుతున్నాను. రాజపుతానాలో పెక్కు సంస్థానాలున్నవి. వాని ప్రాచీన చరిత్ర మహోజ్జ్వలం. ఉదయపూర్, జయపూర్, బికనేర్‌కోట, జైసల్‌మీర్ మున్నగునవన్నీ రాజస్థాన్‌లోభాగాలే. కాగా, ఈ సంస్థాన వాదులందరూ తమ విభేదాలు మరచి పరిస్థితులను సుకాల దృష్టితో పరికించాలి, విశాలభావాన్ని అలవరచుకోవాలి. సంస్థానాధీశులు నా సలహా తీసుకున్నారు. భారతపు ఐక్యం ప్రధానం గనుక, అది సురక్షితంగా వున్నప్పుడే, ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా సంస్థానాధీశులకు తగు స్థానం లభించగలదని నేను వారికి సలహా యిచ్చాను; సంస్థానాధీశులు ఈ సంగతిని వెంటనే గ్రహించారు. మీరందరూ జాతీయ దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఇది యావద్భారతైక్యం సిద్ధించినప్పుడే సాధ్యం.

"రాజస్థాన్ ప్రజలు, ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా తమ బాధ్యతలను గుర్తించాలని హెచ్చరిస్తున్నాను.

"రాజస్థాన్ కాంగ్రెస్‌వారికి నేనొక మాట చెప్పదలచాను. వారికి పరిపాలనానుభవమూ లేదు, దానికి తగిన శిక్షణ లేదు. వారు ఈ విషయంలో తగు జాగ్రత వహిస్తారని ఆశిస్తున్నాను.

జాగీర్దార్లకు హెచ్చరిక

"ఇక జాగీర్దార్లసంగతి: వారు కాలానుగుణంగా ప్రవర్తించాలని నా సలహా. ప్రపంచంలో నేడు ఎన్నో మార్పులు జరుగుతున్నవి. జాగీర్దార్లు ఈ కాలప్రవాహాన్ని ఎదిరించలేరు. ఒకప్పుడు ప్రపంచం కొన్ని సంఘాల బలంపైనే, కొందరి శక్తిపైనే ఆధారపడి అక్కరకరా చేసుకొనేవారు. కాని నేడు పరిస్థితి మారింది. నేడు కూలి కూడా బ్రాహ్మణుడు కావచ్చు. దేశసేవ చేయుటకు అందరికీ నేడు అవకాశం లభించింది. దీనికి కాశ్మీరే ఉదాహరణం. అక్కడ దేశం నలుమూలల నుంచి వచ్చినప్రజలు నేడు పోరాడుతున్నారు. జాగీర్దార్లు ప్రస్తుత పరిస్థితులను ఆకళించుకొని తగు రీతిని ప్రవర్తించాలి. రాజస్థాన్ పెరుగుట చూడండి. ప్రతి రాష్ట్రమూ జమీందారీ విధానానికి స్వస్తి చెబుతున్నవి. కాగా,ఇక్కడి జాగీర్దార్లుకూడా ఆ రాష్ట్రాలనుంచి గుణపాఠాలు నేర్చుకోవాలి."

రాజస్థాన్ ప్రజాసేవకులు, [illegible] సోమరితనాన్ని కొంగ్రొత్తగా విడనాడి, విశాల దృష్టితో సేవ చేయాలని, ఈ మహోజ్జ్వల యుగంలో జీవించి వున్నందుకు సంతోషించాలని పటేల్ అన్నారు. వారు ప్రజా మంత్రివర్గాలను బలపరచాలని, మంత్రివర్గం పెత్తదారిని తొక్కితేతప్ప, వాటిని విమర్శించరాదని ఉపోద్ఘాతించారు.

బహిరంగసభ సమాప్తమైన తర్వాత, ఉదయపూర్ మునిసిపాలిటీ సర్దార్ పటేల్‌కు సన్మానపత్రం సమర్పించింది.

శరణార్థుల ఆస్తిపాస్తులు

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలమధ్య ఒడంబడిక

కరాచీ, జనవరి 13—

ఇండో-పాకిస్థాన్ [illegible] సమావేశం నేటితో సమాప్తమైంది. శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన పెక్కు ముఖ్యవిషయాలపై ఈ సమావేశంలో [illegible]. ఇంకా అపరిష్కృతంగా నిలిచివున్న ఇతర సమస్యలపై వచ్చేసారి జరుగనున్న సమావేశంలో ఫలప్రదం కాగల చర్చలు జరుపడానికి మార్గం నిష్కంటకం చెయ్యబడింది.

"వ్యవసాయపు భూములు", "పట్టణ ప్రాంతాలలో గల స్థిరాస్తి" మున్నగువాటి సమస్యలపైన, ఇట్టి స్థిరాస్తిని ప్రైవేటుగా విక్రయం చేసుకొనే విధానంపైనకూడా ఒడంబడిక కుదిరింది.

ఇండో — పాకిస్థాన్ [illegible] ఉద్యోగులలో [illegible] నియమించాలనీ, ఈ [illegible] ప్రకారం [illegible] ఉభయ దేశాల మధ్య [illegible] పరిశీలిస్తూ వుండాలనీ కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశ [illegible] ప్రకటన [illegible]

"శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన అతిక్లిష్టమైన సమస్యను ఈ సమావేశం పరిశీలించింది. ఈసమస్యకు సంబంధించిన ప్రతి విషయాన్ని సమావేశం [illegible] పరిశీలించింది.

"పట్టణ ప్రాంతంలోని స్థిరాస్తి విషయంలో ఉభయ ప్రభుత్వాలమధ్య ఒడంబడిక కుదిరింది ఇట్టి స్థిరాస్తిని ప్రైవేటుగా, ప్రభుత్వ ప్రమేయం లేకుండా బదిలీ చేసుకోడానికి, విక్రయించే ఒకో [illegible] అయితే అలా బదిలీ చేసుకోడానికిగాని, విక్రయం చేసుకొనడానికిగాని అవసరమైన తప్పీళ్ళను రెండు డొమినియన్‌లలోను గల "కస్టోడియన్‌లు" (శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వాహకులు) లయజాన్ వుద్యోగులు అందజేస్తారు.

పాకిస్థాన్‌లో అయితే, పశ్చిమ పంజాబ్, సింధు, సరిహద్దు రాష్ట్రం, బెలూచిస్థాన్‌లలోను పాకిస్థాన్‌లోచేరిన సంస్థానాలలోనుగల స్థిరాస్తులకు ఈ ఒడంబడిక వర్తిస్తుంది కాని, ఏజన్సీ ప్రాంతాలలోను, బావల్‌పూర్, ఖైరపూర్ సంస్థానాలలోను గల స్థిరాస్తికిమాత్రం ఇది వర్తించదు.

ఇక ఇండియాలో అయితే, తూర్పు పంజాబ్, ఢిల్లీ, హిమాచలప్రదేశ్, అజ్మీర్ మార్వాడురాష్ట్రాలలోను, మత్స్యయూనియన్, రాజస్థాన్, సౌరాష్ట్రయూనియన్‌లలో నుగల (1948 జూలై 22 వ తేదీన వున్న రీతిని,) స్థిరాస్తులకు, పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాలు, భరత్‌పూర్, జయపూర్ జోధ్‌పూర్, బికనీర్ సంస్థానాలలోను, యు పి. లోని సహరన్‌పూర్, డెహ్రాడూన్, మీరట్, ముజఫర్‌నగర్ జిల్లాలలోనుగల స్థిరాస్తులకు ఈ ఒడంబడిక వర్తిస్తుంది.

"ఆసియా మహాసభ లక్ష్యం పాశ్చాత్య వ్యతిరేక కూటమి నిర్మాణంకాదు" — పండిట్ నెహ్రూ

కలకత్తా, జనవరి 13 —

ఇండొనీసియా పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం పైవారం న్యూ ఢిల్లీలో ఆసియా మహాసభను జరపడం యూరపుకు గాని, అమెరికాకు గానీ విరుద్ధంగా ఆసియా దేశాల కూటమి నొకదానిని స్థాపించే నిమిత్తం కాదని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించాడు.

ఏ రీతినైనా మిత్రరాజ్యసమితిని బలహీనపరచాలనే ఉద్దేశంతో కూడా ఈ మహాసభ యేర్పాటు చెయ్యబడలేదనీ, పై పెచ్చు మిత్రరాజ్యసమితిని బలీయం చెయ్యడమే మహాసభ లక్ష్యమనీ కూడా ఆయన వక్కాణించాడు.

కాశ్మీర్ విషయమై ప్రస్తావిస్తూ, ఆదిలో ఇండియా ప్రభుత్వమే యుద్ధ విరమణ ప్రతిపాదనను చేసిందనీ, అంతట పాకిస్థాన్ ప్రభుత్వం దానికి ఉమ్మతించిందనీ పండిట్ నెహ్రూ స్ఫుటించాడు.

కాశ్మీర్ ప్లెబిసైట్‌సంఘం చేసిన "కొత్త ప్రతిపాదన"ను ఆమోదించినందువల్లనే ఇండియా ప్రభుత్వం యుద్ధ విరమణ ప్రతిపాదనను చేసిందనీ, ఈ "కొత్త ప్రతిపాదనలు" గత సంవత్సరం ఆగస్టు 13 వ తేదీన ప్లెబిసైట్ సంఘం చేసిన తీర్మానాంశములే తప్ప అన్యములుకావనీ, ఈ ప్రతిపాదనలను ఆమోదించినపిమ్మట రణక్రియా కలాపాన్ని కొనసాగిస్తూ జనహననానికి పాల్పడడం శోచనీయమనీ, అందువల్లనే ఇండియా ప్రభుత్వం అస్త్ర విసర్జనకు పూనుకొన్నదనీ ఆయన అన్నాడు.

ప్రభుత్వ భవనంలోని కలకత్తా ప్రెస్ క్లబ్‌లోను, భారత పత్రికా రచయితల సంఘ సమావేశంలోను ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"నిజానికి కాశ్మీర్ సంస్థానంలో జరగవలసివున్న ప్లెబిసైట్ గురించి ఇంకా ఎన్నో విషయాలను చర్చించవలసివున్నది. అనేక విషయాలు ఇంకా విస్పష్టంకావలసి వున్నది. అయితే, అస్పష్టంగా వున్న కొన్ని విషయాలను చర్చల సమయంలో ప్లెబిసైట్ సంఘం వివరించింది. ఈ దర్చా వివరాలన్నీ కొన్ని కొన్ని నివేదికల రూపంలో పొందుపరచబడినాయి. కాశ్మీర్‌లో ప్రజాభీష్టాన్ని నిర్ధరించేనిమిత్తం అనుసరించదగు విధానంపై చెయ్యబడిన నిర్ణయాలను తెలిసికోడానికి ఈ నివేదికలు వుపకరించాయి. ఈ నివేదికలు త్వరలో ప్రకటించబడగలవని ఆశిస్తున్నాను. పరిస్థితిని బాగా అవగాహన చేసుకొనడానికి అప్పుడు ఎక్కువ వీలగుతుంది.

"బహుశా కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం ఈ నివేదికలతోపాటే తనరిపోర్టునుకూడా భద్రతాసంఘానికి అందజెయ్యడం. తదనంతరం అవి ప్రకటించబడడం జరగవచ్చు."

ఇండొనీసియా సమస్యను గురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"ఇండొనీసియాలో జరిగిన సంఘటన ఆసియా వాసులందరం పర్యాలోచించవలసినంత ప్రధానమైనది. నిజానికి ఇది యావత్ప్రపంచానికీ సంబంధించిన సమస్యయనికూడా చెప్పవచ్చు.

"ఇందువల్ల అతి ముఖ్యమైన ప్రశ్నలు పుదయిస్తున్నవి. ఈ ప్రశ్నలకు రాగల సమాధానాలపైనే ప్రపంచశాంతి ఆధారపడివుంటుంది. మరొక భీకర సంగ్రామం జరగడమో జరగకపోవడమో ఈ సమాధానాలపైనే ఆధారపడివుంటుంది.

"ఏ దేశ స్వాతంత్ర్యమైనా అమూల్యమైనదే కాని, నేడు ప్రతిచర్యను కూడా ఇంతకంటె సమగ్రమైన దృష్టిలో—ప్రపంచ శాంతిదృష్ట్యా పరిశీలించి, దాని బాగోగులను నిర్ణయించవలసివున్నది. ప్రపంచ శాంతిని ఏదేశం భంగించజూచినా, అది లోకానికి సంజాయిషీ చెప్పవలసి వుంటుంది. లేని పక్షంలో విపత్తులు అధికమౌతవి.

ఆసియా మహాసభ: అపూర్వ సంఘటన

"ఆసియా దేశాలకు, ఆస్ట్రేలియా న్యూజీలాండ్ ప్రభుత్వాలకు నేను పంపిన ఆహ్వానాలు ఆమోదించబడినందుకు సంతోషంగా వున్నది. మనం ఆహ్వానాలు పంపిన ప్రభుత్వాలన్నీ తమ తమ ప్రతినిధులను ఆసియా మహాసభకు పంపించడానికి అంగీకరించాయి. ఏ ఒకటి, రెండు ప్రభుత్వాలకో ప్రతినిధులను పంపడం వీలుకాకపోతే కాకపోవచ్చు.

"చరిత్రలో ఇటువంటి మహాసభ అద్వితీయమని చెప్పవచ్చు. ఆసియాదేశాల ప్రతినిధుల సమావేశమై, తమనందరను యెదుర్కొంటున్న ప్రమాదాన్ని గురించి చర్చించడం ఇదే మొదటిసారి. ఇటువంటి మహాసభ మున్నెన్నడు జరిగి వుండలేదు. అందువల్ల ఈ సందర్భంలో కొన్ని సందేహాలు కలగడం విడ్డూరంకాదు. ఈ సంశయాలన్నిటినీ నేను నివారిస్తాను. మహాసభ ఏమి చెయ్యాలనే విషయాన్ని మహాసభే నిర్ణయించుకొంటుంది. మహాసభ గానీ మహాసభ జరిగిన పిమ్మట కానీ ఏదైనా ఒక నిర్దిష్టవిధానాన్ని అనుసరించవలసిందని ఇండియా ప్రభుత్వం ఇతర ప్రభుత్వాలను బలాత్కారం చెయ్యదాలడు. అయితే మరొక విషయాన్ని కూడా నేను స్పష్టం చెయ్యదలచుకొన్నాను. యూరప్ దేశాలకుగానీ, అమెరికాకుగానీ విరుద్ధంగా ఆసియా దేశాల [illegible] ఉద్దేశంతో ఆసియా మహాసభను జరపడంలేదు. [illegible] సాధించే నిమిత్తం [illegible] చేయడంకూడా మన లక్ష్యంలేదు. అందువల్ల కొత్త కూటమిని నెలకొల్పడానికి మనం ప్రయత్నించడం కేవలం అచింత్యమైన విషయం. ఏ దేశంతోను, ఏ దేశ ప్రజలతోను ఈ మహాసభకు వైరుధ్యంలేదు. యూరప్ దేశాలపట్లగానీ, అమెరికా పట్లగానీ పశ్చిమ దేశాలపట్లగానీ మహాసభకు వైరంలేదు. ఇంపీరియలిజంతోను, కలోనియలిజంతోను మాత్రమే దానికి శత్రుత్వం.

"మరొక విషయం. మిత్రరాజ్యసమితిని బలహీనం చెయ్యాలనే వుద్దేశంతో కూడా మనం ఈ మహాసభను జరపడంలేదు. పైపెచ్చు మిత్రరాజ్యసమితిని బలీయం చెయ్యడమే మహాసభ లక్ష్యం. ప్రాంతీయములైన యేర్పాట్లు చేసుకోడానికి మిత్రరాజ్యసమితి ప్రణాళికకూడా అనుమతిస్తున్నది. అట్టి యేర్పాట్లను మిత్రరాజ్యసమితి ప్రోత్సహించవలసి వున్నదికూడా. మిత్రరాజ్యసమితి ప్రణాళిక సూత్రాల ప్రకారమే మేము వ్యవహరిస్తాం. ప్రపంచశాంతి సంస్థాపనలో మిత్రరాజ్య సమితికి తోడ్పడడమే మా ఆకాంక్ష.

"అందువల్ల మనమిప్పుడు జరుపబోతున్నది ప్రాంతీయమైన మహాసభ. ఆసియా ఖండానికి చెందని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రభుత్వాలు కూడా ఈ మహాసభకు ఆహ్వానించబడినాయి.

"అగ్రరాజ్యాలనుగానీ, మరికొన్ని ఇతర దేశాలనుగానీ మనం ఈ మహాసభకు ఆహ్వానించలేదు. అలా వాటినికూడా ఆహ్వానించివున్నట్టయితే మహాసభ మరొక విధంగా పర్యవసిస్తుంది. ఇలా చెయ్యడంవల్ల అగ్రరాజ్యాలపట్ల మనకు వైరుధ్యమున్నదని భావించకూడదు.

"డిశెంబర్ 31 వ తేదీన ఆసియాదేశాలకు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు, ఈజిప్టు, ఇథోపియాలకు నేను పంపిన ఆహ్వానంలో ఇలా పేర్కొన్నాను:— "ఇండొనీసియా సమస్యను శాంతియుతంగా, న్యాయంగా పరిష్కరించడానికి చెయ్యబడిన ప్రతిపాదనలను డచ్‌వారు అనేకమారులు ధిక్కరిస్తున్నందువల్ల యేర్పడిన పరిస్థితిని యెదుర్కొనడంలో భద్రతాసంఘానికి సహాయపడడానికి తాము ఏ విధమైన చర్య తీసికోవాలనే విషయంపై ఆసియాదేశాలు కనుక సమావేశమై పరిశీలన జరిపితే, ఇండొనీసియా సమస్యాసముచిత పరిష్కారానికి అది వుపకరిస్తుంది." భద్రతాసంఘ కార్యకలాపాలను ఏ విధంగాను రద్దుచేసే వుద్దేశంతో ఈ మహాసభను జరపడంలేదనీ, ఆసియాదేశాలన్నీ పరేంగిత జ్ఞానంతో భద్రతాసంఘానికి సహాయపడాలనే వుద్దేశంతోనే ఇండియా ప్రభుత్వం ఇట్టి ప్రయత్నానికి పూనుకొన్నదనీ మనం నొక్కి వక్కాణించాము.

"ఇండొనీసియా మనకు పొరుగునవున్న దేశం. యూరోపియన్ సామ్రాజ్యవాదుల ఆక్రమణకు పూర్వమే మన ఉభయదేశాలకు సంబంధ బాంధవ్యాలు వుంటూవుండేవి. ఇటీవలనే ఈ స్నేహ సంబంధాన్ని మనం పునరుద్ధరించి, దృఢతరం చేశాము. ఇండొనీసియా స్వాతంత్ర్య సమరాన్ని మనం శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నాము. పెక్కు ఇతరదేశాలవలెనే మనంకూడా ఇండొనీసియా రిపబ్లిక్‌ను గుర్తించిన ట్టే అందువల్ల ఇండొనీసియా ప్రజల స్వాతంత్ర్యానికి ప్రమాదం వాటిల్లుతున్నప్పుడు, రిపబ్లిక్ మనుగడకే విపత్తు కలిగినప్పుడు ఆ విషయమై మనం అత్యంతంగా శ్రద్ధాసక్తులు ప్రదర్శించడం అనివార్యం.

"ఇండొనీసియాలో జరిగిన సంఘటనలు అతి ముఖ్యమైనవి. ఆసియావాసులందరు వాటిని పర్యాలోచించవలసివున్నది నిజానికి. యావత్ప్రపంచం కూడా వీటిని గురించి ఆలోచించడం అవసరమని చెప్పినా చెప్పవచ్చు. ఈ సందర్భంలో అతి ముఖ్యమైన ప్రశ్నలు పుదయిస్తున్నాయి. ఈ ప్రశ్నలకు రాగల సమాధానాలపైనే ప్రపంచశాంతి ఆధారపడి వుంటుంది. మరొక భీకర సంగ్రామం జరగడమో జరగకపోవడమో ఈ సమాధానాలపైనే ఆధారపడి వుంటుంది. ఏదేశ స్వాతంత్ర్యమైనా అమూల్యమైనదే. కాని, ప్రతి చర్యను నేడు ఇంతకంటె విస్తృత దృష్టితో ప్రపంచశాంతిదృష్ట్యా పరిశీలించి, దాని బాగోగులను నిర్ణయించవలసివున్నది. ప్రపంచ శాంతిని ఏ దేశం భంగించజూచినా, లోకానికి అది సంజాయిషీ చెప్పుకోవలవుంటుంది లేనిపక్షంలో ప్రపంచానికి విపత్తులు అధికమౌతవి.

"శాంతి, స్వాతంత్ర్యాలను సాధించడానికే మనమిప్పుడు సమావేశమౌతున్నాము. స్వల్ప వ్యవధానంలో మనం పంపిన ఆహ్వానాలను పెక్కుదేశాలు ఆమోదించినందుకు నాకు చాలా సంతోషంగా వున్నది. ఇందువల్ల ఇటీవలి సంఘటనలు ప్రపంచంలో ఎట్టి ఆసక్తిని రేకెత్తించినవో మాత్రమేకాక, ఈ సంఘటనవల్ల ఎట్టి ముఖ్య పరిణామాలు కలుగగలవోకూడా తెల్లమయింది."

శరణార్థుల సమస్య

పశ్చిమ బెంగాల్‌లోని శరణార్థుల సమస్యను గురించి ప్రస్తావిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"చాలామంది శరణార్థులు తూర్పు బెంగాల్‌కు తిరిగి పోగలరనే ఆశిస్తున్నాను. గడచిన ఒకటిన్నర సంవత్సరం [illegible] చాలా [illegible] అనేక [illegible] [illegible] కోసం ఈ ప్రశ్న మాత్రమే. పరిస్థితులు ఇదివరకటికంటె [illegible] వచ్చు. దేశం మొత్తంమీద యే ప్రాంతంనుంచీ వుంటున్న పరిస్థితికంటె ఇప్పటి పరిస్థితి చాలా మేలు."

ఇటీవలనే సమాప్తమైన ఇండో - పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంగురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నాడు.

"ఇండియా, పాకిస్థాన్‌లమధ్య అపరిష్కృతంగా మిగిలివున్న పెక్కుసమస్యల పరిష్కారానికి ఈ సమావేశం చాలా దోహద మివ్వగలదని నా ఆశ. తూర్పు, పశ్చిమబెంగాల్ రాష్ట్రసంబంధ బాంధవ్యాలు మునుపటికన్న స్నేహ పూర్వకంగా వున్నవి. తూర్పుబెంగాల్‌నుంచి వచ్చినశరణార్థులు తిరిగి స్వస్థలాలకు పోగలరనే ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో మనం వారికి ఆవసరమైన సహాయంచెయ్యడం సహజమే. కాని, ఈ సమస్య నేడు చాలా క్లిష్టంగా పరిణమించింది. స్వల్పంగా మాత్రమే మనం వారికి సహాయ చెయ్యగలం. అందువల్ల వారి కష్టాలు యినుమడించాయి. వారందరు తిరిగి స్వస్థలాలకు వెళ్ళిపోవడమే ఈ సమస్యకు ఏకైక పరిష్కార మార్గం.

కాశ్మీర్ విషయమై ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

కాశ్మీర్ ప్లెబిసైట్ సంఘం చేసిన కొత్త ప్రతిపాదనలన్నీ గత సంవత్సరం ఆగస్టు 13 వ తేదీన అది చేసిన తీర్మానాంశములే. ఈ కొత్త ప్రతిపాదనల రూపంలో ఆగస్టు 13 వ తేది తీర్మాన పునరుద్ఘాటనం చెయ్యబడింది. ఈ తీర్మానాన్ని ఇండియా ప్రభుత్వం అప్పుడు అంగీకరించింది. కాని, పాకిస్థాన్ ప్రభుత్వం దానిని నిరాకరించింది. ఆ తీర్మానంలో మూడుభాగాలు వున్నవి. ముందుగా ఏమి చెయ్యాలనే విషయాన్ని (పాకిస్థాన్ సైనికదళాల ఉపసంహరణ మున్నగు కార్యకలాపాలు) మొదటి రెండు భాగాలు వివరించినాయి ఈ కార్యకలాపాలు ముగిసిన పిమ్మట మాత్రమే ప్లెబిసైట్‌సంఘం సమావేశమై ప్రజాభీష్ట నిర్ధారణ ఎలా జరగాలనే విషయాన్ని నిశ్చయించగలదని మూడవభాగంలో పేర్కొనబడింది.

"నిజానికి ఇంకా అనేక విషయాలను గురించి చర్చించవలసి వున్నది పెక్కు విషయాలు ఇంకా అస్పష్టంగానే వున్నవి. కాని, ప్రతిపాదనలలో అస్పష్టంగా వున్నవిషయాలు, ప్లెబిసైట్ సంఘంతో చర్చలు జరిపినప్పుడు వివరించబడినాయి. ఈ చర్చల వివరాలు కొన్ని నివేదికల రూపంలో పొందుపరచబడినాయి. కాశ్మీర్ ప్రజాభీష్ట నిర్ధరణ ఏ సూత్రాలప్రకారం జరగాలనే విషయంపై చెయ్యబడిన నిర్ణయాలను గ్రహించడానికి ఈ నివేదికలు చాలా వుపకరించినాయి.

ఈ నివేదికలు ఇంకా ప్రకటించబడలేదు. అందువల్ల ఈ విషయాలపై ఎట్టి నిర్ణయాలు జరిగినవో ప్రజలకు తెలియక తికమక పడుతున్నారు. కాని, త్వరలోనే ఇవి ప్రకటించబడగలవనీ ప్రజలు అప్పుడీ విషయాన్ని పూర్తిగా గ్రహించగలరనీ ఆశిస్తున్నాను బహుశా ప్లెబిసైట్ సంఘం నివేదికలతోపాటు తన రిపోర్టును భద్రతా సంఘానికి అందజేస్తుందనవచ్చు. తదనంతరం అవి ప్రకటించబడవచ్చు.

"ఏమైనా, ఇదివరకూ [illegible] విషయాలు [illegible] చెప్పవలసి వుంటుంది. [illegible] చర్చించవలసిన [illegible] వున్నవి. [illegible] సైనిక [illegible] చెయ్యబడింది.



ఇటీవల మద్రాసు హైకోర్టు జడ్జీగా నియమించబడిన శ్రీ చింతగుంట రాఘవరావుగారు

రాయలసీమ ఆర్థిక మహాసభ

జనవరి 24 వ తేదీన ఉరవకొండలో

శ్రీ దౌలత్‌రాం ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

అనంతపురం, జనవరి 12—

రాయలసీమ ఆర్థిక పురోభివృద్ధికి శ్రీ సుబ్బారావుగారి నివేదికలో సూచించిన ప్రణాళికలను అమలుపరచడానికిగాను పదికోట్ల రూపాయలతో రాయలసీమ పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ నిర్మాణం జరగడాన్ని గురించి జనవరి 24 వ తేదీన ఉరవకొండలో జరిగే రాయలసీమ ఆర్థిక మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం ఒక ప్రకటన చేయవచ్చునని తెలుస్తున్నది.

ఈ సమావేశానికి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆచార్య రంగా ప్రారంభోత్సవం చేస్తారు.

రాయలసీమ పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ నిర్మాణానికి సంబంధించిన వివరాలను గురించి మంత్రులు శ్రీయుతులు గోపాలరెడ్డి, భక్తవత్సలం గార్లు ఉరవకొండకువచ్చి శ్రీ దౌలత్‌రాంను కలుసుకొని సంప్రతింపులు జరుపుతారని కూడా తెలుస్తున్నది.

ఇక్కడ జరిగే ఆంధ్రగ్రామీణుల సమావేశానికి శ్రీ ప్రకాశం పంతులుగారు అధ్యక్షత వహిస్తారు.



శ్రీ శరత్‌చంద్రబోస్ గౌరవార్థం లండన్ భారతీయ జర్నలిస్టుల సంఘంవారు ఏర్పాటుచేసిన విందు. వెనుక నిలబడిన వారిలో ఎడమనుండి మూడవవారు శ్రీ శరత్‌బోస్

రూపవాణి

పల్లెపల్లెకు విద్యాచిత్రాలు

నేషనల్ ఇన్ఫర్మేషన్ ఫిలిమ్సువారి ప్రయత్నం

విద్యాప్రబోధానికి చలనచిత్రాలకంటె ఉత్తమ సాధనం లేదన్న మాట అందరూ అంగీకరించినదే. దీనికి భిన్నవాదం లేదు. పారతంత్ర్యంలో మ్రగ్గినంతకాలం చలనచిత్రాల మూలంగా విద్యాప్రబోధనకు దేశంలో ఎట్టి కృషి జరగలేదు. కాని, ఇప్పుడు ప్రజాప్రభుత్వాలు ఏర్పడిన తరువాత, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఈ సందర్భంలో ప్రభుత్వం, ప్రయివేటు సంస్థలు కూడా శ్రద్ధతీసుకొంటున్నవి.

ఇన్ఫర్మేషన్ ఫిలింసుద్వారా ప్రభుత్వం వారు, విద్యా చిత్రాల నిర్మాణానికి కొంతవరకు కృషి చెయ్యవచ్చు. అయితే, సత్వరంగా దేశమంతటికీ వర్తించదగు ఒక పథకాన్ని నిర్దిష్టంగా సిద్ధం చేసుకొని, ఆ పథకానికి అనుగుణంగా విద్యాచిత్రాల నిర్మాణానికి ప్రతినగరంలోను, ప్రతి పట్టణంలోను, ప్రతిగ్రామంలోను, ప్రతి పాఠశాలలోను ప్రదర్శింపజేయాలంటే ప్రయివేటుగా కూడా ప్రయత్నాలు జరగడం అవసరం.

పాఠ్యగ్రంథ ప్రచురణను ప్రయివేటు సంస్థలు ఏ విధంగా పూనుకొని, నిర్వహిస్తున్నవో, అదే విధంగా విద్యాచిత్రాల నిర్మాణాన్నికూడా-విద్యాశాఖాధికారులతో సంప్రతిస్తూ, ప్రభుత్వ విద్యావిధానికి అనుగుణంగా ఏవైనా ప్రయివేటు సంస్థలు నిర్వహించడం అసమంజసం కాకపోదు.

అయితే ఇంతవరకు ప్రయివేటు సంస్థ లేవీ ముందుకు రాకపోవడం దురదృష్టం. బ్రిటన్‌లో చలనచిత్ర పరిశ్రమ నిలదొక్కుకొగలిగిందంటే దానికిగా ప్రయివేటు పెట్టుబడిదారు జె. ఆర్థర్ రాంకే కారణం.

ఇప్పుడు బొంబాయిలో నేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ ఫిలింసు లిమిటెడ్ అనే సంస్థ ఏర్పడింది. నగరాలలోను, పల్లెలలోనుకూడా విస్తృతంగా ప్రదర్శనకు ఏర్పాట్లుచేస్తూ, ఈ సంస్థ విద్యాచిత్రాల నిర్మాణానికి పూనుకొంటున్నది.

కోటిరూపాయల పెట్టుబడితో సర్ శామ్యూల్ రంగనాథన్, సేఠ్ ఆనందిలాల్ పోద్దార్, ఉదయపూర్ ఖైరగడ్ రాజాసాహెబ్, కొల్లెంగోడ్ రాజా, శ్రీ గోవర్ధన్‌దాస్ అగర్‌వాల్ మొదలైన ప్రముఖులు డైరెక్టర్లుగా ఏర్పడుతున్న ఈ సంస్థ, అవసరమైన సూచనలు చెయ్యడం కోసమే ఒక కేంద్ర సలహాసంఘాన్ని నియమించుకొంటున్నది.

ఈ సలహా సంఘంలో సోషలిస్టు నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ, యూసఫ్ మెహరాలి, హిందీ సాహిత్య సమ్మేళన అధ్యక్షుడు సేఠ్ గోవిందదాస్, రాజ్యాంగ పరిషత్తు ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్. సి. ముఖర్జీ, సి. పి. బేరార్ ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ వి. సి. ఝా, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ విద్యాశాఖా కార్యదర్శి శ్రీ డి. సి. సేన్, సెంట్రల్ ఇండియా, ఢిల్లీ, అజ్మీర్, మెర్వారాల విద్యాశాఖా సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎస్. మధూర్ మొదలైనవారు ఎన్నుకోబడినారు.

కేంద్ర సలహాసంఘంతోపాటు ప్రతిరాష్ట్రంలోను పాఠశాలల ప్రతినిధులుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, స్థానిక విద్యావేత్తలు గల ఉపసంఘాలు వుంటాయి.

ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో విద్యాచిత్రాల నిర్మాణం, ప్రదర్శన బాధ్యతలను వహించే కమిటీ లుంటాయి. ఈ కమిటీలు ప్రతిరాష్ట్రంలోను విద్యాచిత్రాల నిర్మాణానికి ప్రదర్శనకు, వేర్వేరు కేంద్రాలలో కార్యాలయాలను ఏర్పాటుచేస్తుంది. ఈ కార్యాలయాలలో ప్రొజెక్టరులు, జనరేటరు, గ్రామఫోనులు, సయిన్ లాంతర్లు, తెరలు, చిత్రాలు వుంటాయి. ప్రతిపాఠశాల స్వల్పంగా రుసుము చెల్లించి, కార్యాలయాలలో సభ్యత్వం కలిగి వుంటుంది. అలా సభ్యత్వం కలిగివున్న పాఠశాలలలో నెలకు ఎనిమిది ప్రదర్శనాలు ఏర్పాటు చెయ్యబడుతాయి. ఈ రుసుమును పాఠశాలల నిర్వాహకులు విద్యార్థులనుండి వసూలు చెయ్యవచ్చు. ఇది సగటున ఎనిమిది ప్రదర్శనాలకు రెండణాలను మించదని అనుకుంటున్నారు.

ఏ పాఠశాల అయినా స్వయంగా ప్రొజెక్టరులను కొనుక్కొని ఉపయోగించుకోదలిస్తే, ఆ పాఠశాలోపాధ్యాయులకు వాటి ప్రదర్శన విషయంలో శిక్షణ నివ్వడానికి, గ్రామాలకు వెళ్లి విద్యాచిత్రాలను ప్రదర్శించే మొబైల్ యూనిట్లను తరిఫీదు నివ్వడానికి, ఆరోగ్యం, వ్యవసాయం, శాస్త్రవిజ్ఞాన విషయాలు, ఉప్పు, కాగితం పరిశ్రమలు మొదలైనవాటి విషయంలో జరిగిన పరిశోధనలను ప్రజలకు ప్రత్యేకంగా ప్రదర్శించడానికి "మొబైల్ థియేటర్లు" నిర్మించబడతాయి.

వివిధ విషయాలపై వార్తా సూచన చిత్రాలను తయారు చెయ్యడానికి ఈ సంస్థ ఉద్దేశిస్తున్నది.

దేశంలోని స్టుడియోల, నిర్మాతల సహకారంతో హిందూస్థానీలోను, ఇతర రాష్ట్రీయ భాషలలోను చిత్ర నిర్మాణం సాగించాలనే నిర్ణయించుకొన్నది. ప్రతిచిత్రం స్థానిక విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా తయారు చెయ్యబడుతుంది.

వేర్వేరు దేశాలలో నిర్మించబడిన విద్యాచిత్రాలలో ఒక ఫిలిం భాండాగారాన్నికూడా ఏర్పాటు చేస్తుంది. ఇటువంటి సంస్థ, తన కార్యకలాపాలను జయప్రదంగా సాగించడానికి ప్రభుత్వ సహకారం, ప్రజల సహకారంకూడా అవసరం.

('బ్లిట్జ్' నుంచి)

చిత్రజగతి

సురేయ, రంజన్, జయరాజ్‌లతో బొంబాయి కె. కె. సి. ప్రొడక్షన్‌వారు "అమర్ కహాని" అనే చిత్రం తయారు చేస్తున్నారు.

• • •

బొంబాయి రమేష్ పిక్చర్స్‌వారు నళినీ జయవంత్, మనోరమ, భారత్‌భూషణ మొదలైన వారితో "చకోరి" అనేచిత్రంతయారుచేస్తున్నారు. ఈ చిత్రాన్ని రామనారాయణ్ డావే డైరెక్టు చేస్తున్నారు.

• • •

నాగిస్, కరన్‌దివాన్, కులదీప్ మొదలైన వారితో జెమినిదేవన్ ప్రొడక్షన్స్‌వారు 'లాహోర్' అనే చిత్రం పూర్తిచేశారు.

4 వ పేజీ తరువాయి

నేటి రాజపుత్రస్థానం ★★

ఎనుగుల పురుషులను రూహానాఫ్ ప్రభుత్వము బంధించి వుంచినది వారెట్టినేరాన్ని చేయలేదని ఉద్యోగులే ఒప్పుకున్నారు. తన 16 సంవత్సరముల సర్వీసులో పీనల్‌కోడ్ నేరాలను చేసిన ఒక్కకంజరుడు కూడా ఖైదుకురాలేదని జైలర్ చెప్పినాడు. కాని, వందలకొలది కంజర్లను, సంస్థానంలో ఉన్న నేరానికిమాత్రమే జైళ్లలో గృహములలో బంధించారు. తమ్ముదూచి అడవిలో పనుగి తెచ్చినవారి ననేకమందిని కాల్చి చంపినామని పోలీసులే చెప్పినారు. ఖైదునోనివారికి దూకిన మహాకి గుండ్లుమచ్చలు మానుతూ ఉన్నవి. జైళ్లలో లాభావములవల్ల ఆరెసు చేసిన కంజరీలను (స్త్రీలను) రెండుమూడు వందలమైళ్ళదూరానికి తీసుకొనిపోయి వదలేఆచారం అనాదిగా ఉన్నది. ఇటి ప్రయాణానికి సంసిద్ధముగనున్న 25 మంది స్త్రీలను ఆపగలిగినందుకు సంతసించాను.

నలభై సంవత్సరాలక్రితం, కోట సంస్థానంలో కంజరను లోగడ రాజు వేటాడి చంపేవారు. ఒకసారి దొంగతనాలకు వీరే కారకులని పోలీసులు చెప్పినందున వందమంది కంజర్లను యావజ్జీవ ఖైదులో ఉంచి వారి సంతానాలను దేశభ్రష్టులను జేసినారట.

రాజస్థానంలో నెమళ్ళనృత్యాలు, దున్నపోతు సవారీలు, వృషభవాహనాలు, గురినాటి, ఒంటెలు, గుర్రాలు, గాడిదలుకూడ ప్రయాణాలకు తరుచుగా ఉపయోగించబడుచుండును. అడవి పందులంటే రాజపుత్రులకు అమిత యిష్టము ఉదయపూర్ రాణాషికారి అడవిలో ప్రతి సాయంత్రము వందలకొలది పుల్లపందులకు గింజలు చల్లుచుండుట చూచినాను. ప్రత్యేకముగ విలాసార్థము నిర్మింపబడిన ఒక ఆవరణములో ముంచ్చిందిని, పులిని వదలిపెట్టి, వాటిపోరాటాన్ని గమనించుచుండుట రాణాలకు అలవాటు; ఇట్టి పోరాటానికి సిద్ధంచేయుచునున్న పుష్టిమైన మేతమేయుచున్న భారుగైన ముండ్లపంది మేము ఎంత ప్రయత్నించినను మేతను వదలిపెట్టి మావంకచూడనైన చూడలేదు. మేవాడ్ రాణాలను మొదటినుండి కొంచెం సిసినది. ఈ అజనిపందులే. రాణాప్రతాపునికి, ఆయన తమ్ముడు శక్తిసింహానికి, వేటలో గాయపడిన పంది ఎవరిది అన్న వివాదముపై మాటలు పెరిగి ఒకరిపైనొకరు కత్తులు దూసుకున్నారు. కలహమును నివారించుటకై మధ్యకు దురుగెత్తిన పురోహితుడు బలియైనాడు. శక్తిసింహుని ప్రతాపుడు దేశమునుండి వెడల గొట్టినాడు. తమ్ముడు అక్బరునుజేరి రాజపుత్రుల గుట్టుబట్టియిచ్చి అన్నను కొనవరకు వేధించాడు. కాని, హల్దీఘాట్ (పసుపు పచ్చని కొండ) యుద్ధములో ఓడిపోయి గాయపడి తప్పించుకొనిపోవుచుండగా తనకు అసువుకార్చు వరిగి ప్రాణాలు విడుచునపుడు కన్నీరుకార్చుచు నిలువబడిన ప్రతాపుని దంపుటకు కొందరు మహామ్మదీయ అశ్వికులు పైబడగా అంతయు కనిపెట్టుచుండిన శక్తిసింహుని హృదయము కరిగి అన్నను రక్షించి, క్షమాపణ అడిగి, నాటి నుండి ఆయనతో సఖ్యత కలిగించుకున్నాడు.

రాజపుత్రరాజులు పూర్వమువలె కొండకోటలలో నివసించుటలేదు జైపూర్, ఉదయపూర్, కోట, మొదలగు రాజులందరు చరిత్రప్రసిద్ధమైన, పీకోలితమైన అనాది దుర్గములను ఆఫీసులకు అప్పగించి, నగరముల వెలుపల క్రొత్త మందిరాలను నిర్మించుకున్నారు. వీరిని చూడవచ్చు విదేశీయులకు, గవర్నరులకు వసతిగా నుండుటకై అతిథి పచ్చింపవలసియున్నను నిర్మించారు. మేడలకు, ఫ్లీక్లి, రెండు సీసాల్లు, వివిధ ప్రదేశాలకు పోవు రస్తాలకు మాత్రము తారు వేయించుకొని బాగుపరచుకున్నారు. రాజపుటానా కంతకు 3 లేక 4 పెద్ద రహదారి రస్తాలుతప్ప మిగత ప్రదేశాలకు కాలిదార్లయినను చక్కగాలేవు. రాజస్థాన్‌లో ఖనిజ సంపద అపారము. అభ్రకము గనులుకూడ ఉన్నవి. సీసము తెల్ల, ఎర్ర ఊనా, రాళ్ళగనులు విశేషము.

ఈ రాష్ట్రంలో వరిపంట కలిగానికికూడా లేదు గోదుమ అత్యల్పము. మొక్కజొన్న, వరిగె, ఆవాలు, ఇంటి అవసరాలకు సరిపోవునంత పత్తి, బావులక్రింద పండిస్తారు. కాయ కసము వల్ల, మనిషి, పనరము చిక్కని కండ పెట్టి, బలిష్ఠముగ నుంటారు. చలివల్ల, ఎండకాలములో వ్యవసాయము అక్కడ ఉండనందువల్ల, ప్రపథమంలో నితియుసుల హాయిగు రక్త సంబంధములు ఉండియుండుటవల్ల, చింతపండు, మిరపకాయ ఎటువంటివో చవిచూడనందువల్ల పురుషులు, వారికన్న స్త్రీలు, ఎంత పేదవారైనను, బంగారు వన్నెలను ఈనుతూ, గుండ్రమైన ముఖములు, విండ్ల వంటి కనుబొమలు, ఎలుచనైన పెదవులు, దట్టమైన మీసకట్లు, విశాలమైన వక్షములను కలిగి అతి సుందరముగ నుంటారు ఢిల్లీలోని ఎఱ్ఱకోటలో ఒకానొక మందిరంపైన ఈ విధంగా చెక్కబడియున్నది. "భూతలస్వర్గం ఎక్కడైనా ఉన్నదంటే—ఇదిగో ఇక్కడ, ఇక్కడ" సౌందర్యాన్ని గురించి వర్ణించవలెనంటే హిందూస్థాన మంతటిలో రాజపుత్రస్థానాన్నే పేర్కొనవలసి వుంటుంది.

జయపూర్‌లో ఇటీవల జరిగిన కాంగ్రెస్ మహాసభకు వేలకొలది ప్రజలు పూగారు. రాష్ట్రపతిని సందర్శించారు. నెహ్రూ, పటేల్ ప్రభృతుల ప్రసంగాలను విన్నారు. స్వాతంత్ర్య ద్వారాన్ని తొంగిచూచి స్వేచ్ఛా వాయువులను కొంచెం పీల్చారు. ఈ తిరునాళ్ళకంతా అయిన వ్యయము 60 లక్షలని అన్నమాటకు ముక్కుమీద వ్రేలుపెట్టుకొని నమ్మజాలమన్నట్లు తలలు ఊపారు.

రాజపుత్రస్థానం అనవుడు అంత దుర్భరమైనది కాదు బండరాతిమైన హానాపళి పర్వతములందు మిం నల్లనులలవలెనే ఉన్నతంగా చెట్లు పెరుగవు మైళ్ళకొలది నల్లతుమ్మ అడవులు వ్యాపించియుండును. ఇంతమంది రాజపుత్ర సంస్థానాలుండేవోటు తనకు అచ్చిరావనికాబోలు రాజపుటానాకు వడమటనున్న జూనాగడ్‌ను సింహములన్నీ చేరుకున్నవి అళ్వార్‌లో వేటకోసం కొద్దిగా పెంచబడినమాట వాస్తవమే.

ఇండియా ప్రభుత్వం ఇన్‌కంటాక్సును తప్పించుకొనుటకై ఈ ప్రాంతములకు వలస వచ్చిన మార్వారీ గుజరాతు వర్తకుల గుత్తల మిల్లులకు రాజస్థాన్ యూనియన్‌లో ప్రజా ప్రభుత్వం యేర్పాటు కొంత ఆశాభంగాన్ని కలిగించక పోలేదు. ఈ మంత్రివర్గాలను వదలగొట్టుటకు వీలులేక అధికార విసర్జనచేసిన రాజులుకూడా ఒక పుల్లవిరుపుటకు సంసిద్ధముగనున్నారు. సోషలిస్టులు, కమ్యూనిస్టులు బొంబాయి పట్టణాలను వదలివచ్చుటకు వ్యవధిలేనందున కాబోలు ఈ ప్రాంతాలకు ఎగ్గడాకలేదుకాని. మహారాష్ట్రసాంప్రదాయాన్ని పాటిస్తూవుండే గ్వాలియర్, ఇండోర్, బరోడాలను ఉనికిపట్టుగా ఏర్పరచుకున్న హిందూ సంఘబలాభిమానులు, రాష్ట్రీయ స్వయం సేవకులు ఉన్నామనిపిస్తూ దెబ్బలకో కేకలు వేయుచున్నారు.

ఇతర హిందూస్థానంలోవలెనే ఇప్పటికూడా మనకు స్వరాజ్యం వచ్చినసంగతి సామాన్యప్రజలు మనస్సుకు పట్టలేదు అది వారి తప్పేనని ధీ నాయకులంటారు. కాదేమోనని సోషలిస్టులంటారు రాజు వెందుకుపోవాలనని మహాసభవారంటారు. కాంగ్రెస్ ప్రభుత్వమే మేలైన సరుకు అని దిల్లీవాలా. ధార్మికులు అంటారు. జయపూర్‌లో రాష్ట్రపతి తమయుక్తానిచ్చి పలికినపలుకులు స్పష్టంగా వినబడలేదని సంస్థాన ప్రజలంటారు.

ఇంతకూ ఎవరిమాట చెలామణి అవుతుందో ఇంత త్వరగా ఎలా చెప్పను?

గ్రంథ సమీక్షలు

నెలవంక

రచయిత: రావూరు వెంకట సత్యనారాయణ రావుగారు. ప్రకాశకులు ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘం, విజయవాడ. వెల రెండు రూపాయలు ప్రతులకు ప్రకాశకులపేర విజయవాడకు వ్రాయాలి.

నాటక రంగంలో తండ్రిగా నటిస్తూ, నిత్యజీవితంలో బిడ్డలులేక ఎంతో తపనపడుతూ వుండే ఒక మహానటుని జీవితగాథ ఇతివృత్తంగా తీసుకుని శ్రీ రావూరి సత్యనారాయణరావు ఈ నెలవంక నవలను అద్భుతంగా రచించారు.

శ్రీ రావూరి సత్యనారాయణరావుగారిది బంగారు పాళీ; నిరంతరం హాస్యరసం చిప్పిలుతూవుండేటట్టు ఆయన కృష్ణాపత్రికలో వారంవారం వ్రాసే "పడగళ్ళు" రుచి తెలుగుపాఠకలోకానికిపరిచితమే ఆయన శైలిలో ఒక సునిశిత హాస్యం తొంగి చూస్తూ వుండడమే కాకుండా, సాంసారిక జీవితంలో, సామాజిక వ్యవస్థలో ఎల్లెడలా కానవచ్చే ఒకమాదిరి మాధుర్యంకూడా చక్కగా ప్రతిబింబితమవుతూ వుంటుంది. తెలుగుభాషలోని నుడికారం, తెలుగు గృహంలో కానవచ్చే జాతీయాలు, సామెతలు ఆయనరచనలోకొల్లలుగాకానవస్తాయి.

ఈ నెలవంక మొదట్లో కృష్ణాపత్రికలో వారం వారం సీరియల్‌గా ప్రచురించబడింది ఇప్పుడు దీనిని ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘంవారు ప్రవేశిక పరీక్షకు పఠనీయ గ్రంథంగా ఎన్నుకొన్నారు.

ఆయా పాత్రల స్వరూప స్వభావాల చిత్రణం, కథాగమనమూ మనోహరంగా వుండడమే కాకుండా, భారత సాంప్రదాయాలమీద, భాషా సుకుమారంమీద, రచయితకు గల భక్తిగౌరవాలు ఇందులో వ్యక్తమవుతున్నవి. ఏ దృష్టితో చూచినా తెలుగు సారస్వతంలోని ఉత్తమ సాంఘిక నవలలో ఇదికూడా ఒకటి అని చెప్పడం అతిశయోక్తి కాదు.

—భానుజీ

గోపీవిలాసం

రచయిత: జె వెంకట్రాజు. ప్రకాశకులు: బళ్ళ కొండ్రాజు అనే వెంకట్రాజు. భీమవరం. వెల రూపాయి. ప్రతులకు ప్రకాశకులపేర వ్రాయాలి.

భగవాన్ రమణ మహర్షుల ఆశ్రమంలో వుండగా ఉబికివచ్చిన ఉత్సాహం ఫలితంగా శ్రీ కృష్ణుడు, దీన గోపిక, నాయకీ నాయకులుగా, వారి రమ్యశృంగారాన్ని శతకరూపంలో చిత్రించాడీ రచయిత.

తెలుగునాట ప్రఖ్యాత గేయ రచయిత శ్రీ నండూరి వెంకట సుబ్బారావుగారన్నట్లు లీలాశుకుడు, జయదేవుడు, పోతన, ముద్దుపళని సానుగంటి మున్నగు మహాకవుల ఒరవడిలో వారి రచనలు పరమలక్ష్యముగా గోపీ కృష్ణుల శృంగారగాథలను వర్ణించడానికి పూనుకున్నట్టు కనపడుతున్నది. శైలి మధురంగావున్నది.

ప్రబోధము

కృతికర్త: శ్రీ భాసుందుల కనయ్యపాత్రుడు గారు వెల రూపాయి ప్రతులకు కృతికర్త పేర కొత్తపేట, విజయవాడ అనే చిరునామాకు వ్రాయాలి.

ఇందులో పేరుమూర్తులు, ప్రాంజలి కృతి ప్రశంస, ప్రబోధము బాపూజీ, తెలుగువాణి, పావనా, భారతమాత విలాపము, శుభాశిస్సు అను వివిధ శీర్షికలక్రింద కవి రచించిన పద్యములన్నింట పొందుపరచబడినవి.

రణోద్యోగమునుండి భీరుపహాసమున గృహోన్ముఖుడై పరతెంచిన సోదరునికి వీరత్వముపొంగునట్లు రణోత్సాహ మొదలింపచేయు ప్రబోధ మొనర్చిన వీరనారి ప్రబోధ వాగ్ధోరణి ఇతివృత్తముగా రచించిన ఈ ప్రబోధ కవనము వీరరస ప్రధానముగా చక్కగా వున్నది.

గ్రంథ స్వీకృతి

కాంగ్రెసు చరిత్ర: — (రెండవ సంపుటం 1935-42) మాతృక:- డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య. అనువాదం కోదాలి ఆంజనేయులు ప్రజాప్రచురణాలయం, విజయవాడ. 553 పేజీలు వెల రు. 8-0-0

అభ్యుదయకథలు :— (మొదటి సంపుటి) అభ్యుదయ ప్రచురణ; సవరాలకు:—అభ్యుదయ కార్యాలయం, విజయవాడ. 82 పేజీలు వెల 0-12-0

జయపట్టాభి: — (రాష్ట్రపతి శ్రీ పట్టాభికి ఆంధ్రభారతి అభివందన గీతాంజలి) సాహిత్య మంజరిమాలాపురము, 40 పేజీలు వెల రు 1-0-0.


తంత్రీ-కౌతుకము: — (పద్యకృతి) సంపాదకుడు: శ్రీ చక్రపాణి, చందమామ ప్రచురణలు, మద్రాసు, 31 పేజీలు వెల 0-8-0.

ఇండియాకు నేటికి స్వాతంత్ర్యం రాలేదట!

'న్యూటైమ్స్'లో రష్యన్ రచయిత వ్యాసం

మాస్కో, జనవరి 12 —

కాంగ్రెసు నాయకత్వం క్రింద భారతదేశం ఆంగ్లో-అమెరికన్ కూటమికి వారి పన్నాగాలలో చిక్కుకొనిపోతున్నదని, విమర్శిస్తూ ఎ. డయాకోవ్ అనే సోవియెట్ రచయిత సోవియెట్ వార్తాపత్రిక "న్యూటైమ్స్"లో నాలుగు పేజీల వ్యాసాన్ని ప్రకటించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదపు శృంఖలాలనుంచి బయటికివచ్చినా ఇండియా ఆర్థికంగా రాజకీయంగా బ్రిటన్‌పైన ఆధారపడివున్నదని ఇండియాకు నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించడానికి కాక, ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల అడుగుజాడలలో నడవడానికే కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెసు స్వదేశ, విదేశనీతిని ఆయన ఆ వ్యాసంలో విమర్శించారు.



నిర్బంధంలోవున్న ఇండొనేసియన్ జాతీయనాయకులు: డాక్టర్ షాహియర్, డాక్టర్ సోకర్నో, డాక్టర్ హట్టా



పాట్నాలో ఇటీవల జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తున్న నెహ్రూ






విమానంనుంచి దిగగానే రాష్ట్రపతి పట్టాభితో శ్రీ కళా వెంకట్రావు. కామరాజ నాడార్‌లకు చెన్నపురి పౌరులు స్వాగత మిచ్చినప్పటి దృశ్యాలు




వ జన్మదినోత్సవ సందర్భంలో సర్ సి. వి. రామన్‌కు ప్రెసిడెన్సీ కాలేజి యూనియన్ సన్మానపత్రాన్ని సమర్పించినప్పటి చిత్రం



అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ అఛిసన్



చెన్నపురి విమానాశ్రయంలో దిగగానే కాంగ్రెసు సేవాదళ వాలంటీరులు సమర్పించిన సైనిక వందనాన్ని స్వీకరిస్తున్న రాష్ట్రపతి పట్టాభి. కాంగ్రెసు అధ్యక్షుని వెంట కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు. సేవాదళ్ సర్వాధిపతి శ్రీ పి. యల్. పెరుమాళ్ కూడా వున్నారు




దక్షిణభారత సంస్కృత పండితుల సంఘ వార్షికసమావేశం ఇటీవల మద్రాసు గవర్నర్ అధ్యక్షతను చెన్నపురిలో జరిగిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రం. పటంలో మద్రాసు మేయర్‌ను, శ్రీ శంకరాచార్యులవారినికూడా చూడవచ్చు.



ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ జేమ్స్ వెబ్



మద్రాసు ఆమెచ్యూర్ సొసైటీ 16 వ వార్షికోత్సవాన్ని ప్రారంభించిన మద్రాసు గవర్నర్‌తో ముచ్చటిస్తున్న సొసైటీ అధ్యక్షుడు



హైదరాబాద్‌లో పండిట్ నెహ్రూతో సంభాషించుచున్న బేరార్ యువరాజా

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road. Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 13
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
17-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

నూరేళ్ల పడుచువాడు

కేప్‌టౌన్, జనవరి 16—

నూరేళ్ళ నీగ్రో హెన్రీ పాట్స్ మొన్న ఒక కొడుకును కన్నాడు. అతని భార్య వయస్సు 39 సంవత్సరాలు.

ఆసియా రాజ్యాలసభ

నెహ్రూ ఆహ్వానానికి తిరిగి సయాం సమ్మతి

న్యూఢిల్లీ, జనవరి 16—

ఇండొనీసియా సమస్యపై ఢిల్లీలో ఏర్పాటు చేయబడుతున్న ఆసియా రాజ్యాల సభకు వంపబడిన ఆహ్వానాన్ని ఆ కీలో నిరాకరించిన సయాం, తిరిగి ఇప్పుడు ఆహ్వానాన్ని ఆమోదించి, ఆసియా సభకు వరిశీలకుని వంపడానికి నిర్ణయించినట్లు నేడు తెలుస్తున్నది.

కమ్యూనిస్టుల రాజీ షరతులపై సన్‌ఫో మంత్రివర్గం సమాలోచన

చాంగ్ కై-షేక్ రాజీనామా, రాయబారాల ప్రారంభం ఇక త్వరలోనే జరగవచ్చునట

కమ్యూనిస్టుల షరతులు అంత కఠినంగా లేవని పెక్కుమంది ప్రభుత్వపక్ష నాయకుల సూచన

నాన్‌కింగ్, జనవరి 14—

కమ్యూనిస్టులు రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేసిన రాజీ షరతులను గురించి చర్చించడంకోసం చైనీస్ ప్రధాని డాక్టర్ సన్ ఫో నేడు తన మంత్రివర్గంతో ప్రత్యేక సమావేశం జరుపుతున్నాడు.

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ ఇక తన అధ్యక్షపదవికి రాజీనామా చేస్తాడనీ, ప్రభుత్వ కమ్యూనిష్టుపక్షాల మధ్య శాంతి సంభాషణలు కొలదిరోజులలోనే ప్రారంభం కాగలవనీ రాజీ ఒడంబడికపట్ల సుముఖత్వంగల కోమింగ్‌టాంగ్‌పార్టీ సభ్యులు కొందరు పేర్కొన్నారు.

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ నిన్న పెక్కుమంది చైనీస్ నాయకులతో సంభాషించాడు. ఈ సంభాషణలకు పిమ్మట ప్రొఫెసర్ లియూటుటుంగ్ రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ, కమ్యూనిస్టులు రాజీఒడంబడికకు తమ షరతులను రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చెయ్యడంతో, శాంతిస్థాపనకు అవకాశాలు హెచ్చినవన్నాడు.

కమ్యూనిస్టులు సూచించిన షరతులలో యుద్ధాపరాధులను శిక్షిస్తామని బెదరిస్తూ పెట్టిన షరతు తప్ప, మిగిలినవన్నీ అంత కఠినంగా లేవన్నాడు.

కమ్యూనిస్టులు పెట్టిన ఎనిమిది షరతులలోను, యుద్ధాపరాధులకు సంబంధించినది పోను మిగిలిన ఏడు షరతుల విషయంలోను సంప్రతింపులు జరపవచ్చునన్నాడు.

మావో-టి సుంగ్ షరతులు

కమ్యూనిస్టు నాయకుడు మావో టి-సుంగ్ నిన్నరాత్రి రేడియోలో అంతర్యుద్ధ విరమణకు, రాజీకి ఎనిమిది షరతులను ప్రకటించాడు.

సైనిక శాసనంప్రకారం కమ్యూనిస్టు రేడియో ప్రకటనలను వినరాదని నిషేధించినప్పటికీ, నాన్‌కింగ్‌లోని చైనీస్ పత్రికలన్నీకూడా ఈ షరతులను ప్రకటించినవి.

కోమింగ్‌టాంగ్‌పార్టీ అధికారపత్రిక "డెయిలీ న్యూస్" పీటిని మొదటిపుటపై ప్రప్రధానంగా ప్రకటించింది.

ఆ షరతులు ఇవి:

మొదటిది: యుద్ధాపరాధుల దండన. యుద్ధాపరాధులలో చాంగ్ కై-షేక్ ఒకడు.

రెండవది: 1946 లో చైనీస్ రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన రాజ్యాంగ విధానం రద్దు.

మూడవది: ప్రస్తుత ప్రభుత్వానికి స్వస్తి.

నాలుగవది: ప్రజాస్వామిక సూత్రాను గుణ్యంగా ప్రభుత్వ సైన్యాల పునర్నిర్మాణం.

అయిదవది: బ్యూరొక్రాటిక్ మూలధనాన్ని స్వాధీనం చేసుకోవడం.

ఆరవది. భూస్వామిక విధానంలో సంస్కరణలు.

ఏడవది: చైనా విదేశదాస్య శృంఖలాలలో బంధించే ఒడంబడికలను రద్దుచేసుకోవడం.

ఎనిమిదవది: అభివృద్ధి నిరోధకులు తొలగించబడిన రాజకీయపక్షాలతో రాజకీయ సమావేశం జరిపి, కేంద్ర, స్థానిక ప్రభుత్వాధికారాలను స్వీకరించదగు ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించడం.

చాంగ్ కై-షేక్ ప్రభుత్వాన్ని బేషరతుగా సర్వాధికారాలను వదులుకొని లొంగిపోవలసినదిగా ఆదేశించడమే ఈ షరతుల అంతర్యమని కోమింగ్‌టాంగ్ వర్గాలవారు అన్నారు. డాక్టర్ సన్‌ఫో ప్రభుత్వం ఈ షరతులకు ఆమోదించక పోవచ్చునని పరిశీలకులు అన్నారు.

"ఇది రాయబారాలకు కమ్యూనిస్టుల సుముఖత్వాన్ని తెలియజేస్తుంది. వీటిని మార్చడానికి అవకాశం వుండకపోదనే నేను భావిస్తున్నాను" అని కోమింగ్‌టాంగ్ పక్షంలో శాంతిస్థాపనకు తీవ్రకృషి చేస్తున్నవారిలో ఒకడైనా షావో లి-జీ అన్నాడు.

చైనీస్ కంట్రోల్ యువాన్ నేడు రహస్యంగా సమావేశం జరిపింది. కమ్యూనిస్టుల షరతులు చాలా కఠినంగా వున్నట్లు పెక్కుమంది సభ్యులు సూచించారని సమావేశానంతరం తెలియవచ్చింది.

ఇంతకు ముందు వచ్చిన వార్తలనుబట్టి, నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో యుద్ధవిరమణకు శాంతిస్థాపనకు ఎక్కువగా కృషి చేస్తున్న కోమింగ్‌టాంగ్ పార్టీ సభ్యులు జనరల్ చాంగ్ చున్, జనరల్ చాంగ్ చి-చుంగ్ పాల్గొనలేదని, దీనివల్లనే కమ్యూనిస్టుల షరతులపై చర్చ జరగలేదని కొందరు సూచించారు.

నాన్‌కింగ్‌నుంచి అధికారపత్రాల తొలగింపు

నాన్‌కింగ్, జనవరి 16—

నాన్‌కింగ్‌నుంచి ప్రభుత్వం ఆస్తిని, అధికారపత్రాలను గొనిపోవలసినదిగా ఓడలకు, రైళ్ళకు చైనీస్‌ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసినట్లు చైనా సెంట్రల్ న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది. నాన్‌కింగ్, షాంగ్‌హై, హాంగ్‌చౌ, కాంటన్ హాంకాంల మధ్య రైళ్ళసర్వీస్‌ను ఈసందర్భంలో తమ వీలుమేరకు నడిపించడంకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది.

కమ్యూనిస్టులతో రాజీచర్చలకు ఉత్తర చైనాలోని ప్రభుత్వ సేనాని జనరల్ ఫుట్-సో-యీ అంగీకరించాడట.

టిన్‌సిన్ పతనంతో, పీపింగ్‌నుకూడా ఏమాత్రం నష్టంలేకుండా కమ్యూనిస్టులకు వశపరచి వేయవలసిందని పీపింగ్ ప్రజలు ఆందోళన చేస్తున్నారట.

షాన్‌చెంగ్, పియూం గ్యాంగ్‌లు కమ్యూనిస్టుల వశమైనట్లు హాంకాంనుంచి వచ్చిన ధ్రువపడని వార్తలు తెలుపుతున్నవి.

ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులతో త్రైరాజ్య మధ్యవర్తుల సమావేశం

లండన్, జనవరి 16—

సుమత్రా కోస్తాకు ఆవలనున్న బంకాదీవిలోని ముంటోక్‌దగ్గర ఒక హోటల్‌లో ముగ్గురు ఇండొనీసియన్ రిపబ్లిక్ నాయకులను కలుసుకొని సంభాషించామని త్రైరాజ్య మధ్యవర్తి సంఘంవారు బటేవియానుంచి నేడు ప్రకటించారు.

ఈ సమావేశాన్ని గురించి వీరు భద్రతాసంఘానికి నేడే ఒక నివేదికను పంపిస్తున్నారు.

ముంటోక్ దగ్గర-కొండలకు చేరువగావున్న ఒక హోటల్‌లో డచ్ సైనికుల కావలిలోవున్న రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హట్టాను, త్రైరాజ్య మధ్యవర్తిసంఘం ద్వారా డచ్‌వారితో సంప్రతింపులు జరుపుతూవుండే రిపబ్లికన్ ప్రతినిధివర్గం అధ్యక్షుడు మహమ్మద్ రోయంను, మాజీ విద్యాశాఖామంత్రి అలీశస్త్రోమిదోజోను కలుసుకొన్నామని త్రైరాజ్య మధ్యవర్తి సంఘ సభ్యులు ప్రకటించారు. సుమత్రా కోస్తా ప్రాంతంలోనే ఎక్కడో నిర్బంధానవున్న ప్రెసిడెంట్ సోకర్నోను, ఆయన సలహాదారు డాకర్ షారియర్‌ను కలుసుకొన్నదీ, లేనిదీ వీరు సూచించలేదు.

బటేవియాలోని రిపబ్లిక్ ప్రతినిధివర్గంలోని ముగ్గురు సభ్యులనుగాని, ఒక్కరినిగాని మధ్యవర్తి సంఘంతోకూడా వెళ్ళనియ్యవలసిందంటూ, ఆ ప్రతినిధివర్గం సెక్రెటరీ జనరల్ తమకు పంపిన విజ్ఞాపనను నెదర్లెండ్స్ ప్రతినిధులకు అందజేశాము. పై అధికారులతో సంప్రతించి ఏ సంగతి తేలుతామనికూడా వీరు అన్నారు.

సుమాత్రాయానుంచే తమ నివేదికను పంపారనీ కూడా నెదరెండ్ ప్రభుత్వం అన్నది.

సుమత్రాలో సంఘర్షణలు

రిపబ్లికన్ గెరిల్లాల విజయం

న్యూఢిల్లీ, జనవరి 15—

పశ్చిమ సుమత్రాలో బుకిటింగీ, పజానుంబులకు మధ్య జనవరి 11 వ తేదీని రిపబ్లికన్ గెరిల్లాలు నాలుగు లారీలనిండుగా వెడుతున్న డచ్ సైనికులతో సంఘర్షణకు తలపడి, 18 మందిని మట్టుపెట్టారని, వారి ఆయుధాలను, శకటాలను వశపరచుకున్నారనీ ఇక్కడి ఇండొనీసియన్ సమాచారశాఖ నేడు ప్రకటించింది.

జనవరి 13 వ తేదీని ఈ ప్రాంతంలోనే మరో కాన్వాయిపైనకూడా గెరిల్లాలు ముట్టడి జరిపినవట.

ఈ ముట్టడి ఫలితాలు ఇంకా తెలియలేదనీ ప్రస్తుతంలో లెబుకి బటువాకు, గజపతీసకు మధ్య సంఘర్షణలు రేగుతున్నవనీ కూడా ఇండొనీసియన్ సమాచారశాఖ ప్రకటించింది.

లొంగిపోయిన రిపబ్లిక్ ఉద్యోగులు

బటేవియా, జనవరి 15—

డిసెంబర్ 18 వ తేదీని "పోలీస్ చర్య" ప్రారంభించిన తర్వాత ఇప్పటికి డచ్ వారికి 380 మంది రిపబ్లికన్ ఉద్యోగులు లొంగిపోయారని, వీరిలో 372 మంది జోగ్యకార్తాలోని వారేనని నేడు వెలువడిన డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

8,175 టన్నుల ఆయుధసామగ్రి, 318 మోరారులు, 157 ఫిరంగులు, 303 మరతుపాకులు, 20 శతఘ్నులుకూడా డచ్‌వారు స్వాధీనపరుచుకున్నారట.

జావాలో యుద్ధ పరిస్థితి

జావాలోని సురబాయాకు, ఇతర ప్రాంతాలకు తమ పరిశీలకులు వెళ్ళి, పంపిన వర్తమానాలను గురించి త్రైరాజ్య మధ్యవర్తి సంఘం భద్రతా సంఘానికి ఒక నివేదికను అందజేస్తూ నెదర్లెండ్స్ ప్రభుత్వం అనుకున్నదానికంటె ఎక్కువగా రిపబ్లికన్ గెరిల్లాలు రోడ్లను, పట్టణాలను, వంతెనలను అపరిమితంగా విధ్వంసం చేస్తున్నారని వీరు అన్నారు.

గెరిల్లాల విధ్వంస చర్యలు

మధ్యవర్తుల నివేదికపై డచ్‌వారి ఖండన

హేగ్, జనవరి 16—

ఇండొనీసియన్ గెరిల్లాల విధ్వంసక చర్యలను గురించి త్రైరాజ్య మధ్యవర్తి సంఘం వెలువరించిన ప్రకటన నిష్పక్షపాతపూర్వకమైనది కాదని నెదర్లెండ్స్ ప్రభుత్వం నేడు ఖండించింది.

యుద్ధ విరమణను గురించి పర్యవేక్షించడమే తమ బాధ్యతకాగా, అందుకు విరుద్ధంగా వర్తించి, అసలు పరిస్థితికి భిన్నంగా నివేదించడం మధ్యవర్తి సంఘానికి అనుచిత కార్యమనికూడా డచ్ ప్రభుత్వం విమర్శించింది.

మధ్య జావాలోని ప్రధాన రస్తాలు ఉపయోగార్హంగాలేవన్న మధ్యవర్తుల ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, పరిశీలకులు మధ్యజావాకు వెళ్ళనేలేదనీ,

డాఫ్రోస్ విమానాశ్రయంకూడా డచ్‌వారికి బంద్

ఇండియా, పాకిస్థాన్, సింహళ ద్వీపాల ప్రభుత్వాలు తమదేశాలగుండా డచ్ విమానాలు ప్రయాణం చెయ్యరాదని ఉత్తరువు చెయ్యడంతో సౌదీ అరేబియాలోని డాఫ్రోస్ విమానాశ్రయాన్ని డచ్ కె. ఎల్. ఎం విమానాలు ఉపయోగించుకొంటున్నవి.

ఇప్పుడు ఆ విమానాశ్రయంకూడా తమకు బంద్ అయిపోయిందని ఇండొనీసియానుంచి బాంచ్‌కాడోమీదుగా హాలెండ్ చేరిన ఒక వైమానికుడు నిన్న అన్నాడు.

ఫ్రెంచి-ఇండియా ప్రస్తుత పరిస్థితి

ఇండియా ప్రభుత్వ ప్రతినిధి సమాలోచనలు

న్యూఢిల్లీ, జనవరి 15—

ఇండియా ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఏ. మీనన్ ఇటీవల మద్రాసువెళ్ళి ప్రస్తుతం అక్కడ వున్నారనీ. ఆయన అక్కడినుంచి పుదుచ్చేరివెళ్ళి ఇండియాలోని ఫ్రెంచి భూభాగాలలోని ప్రస్తుత పరిస్థితినిగురించి ఇండియా కౌన్సల్ జనరల్‌తో సంప్రతించి వచ్చినాడని వివరిస్తూ నేడు విదేశాంగ శాఖ ప్రకటన చేసింది.

కామన్‌వెల్త్ "రక్షణ సంధి"

ఇండియా చేరవచ్చునట

లండన్, జనవరి 15—

బ్రిటిష్ కామన్‌వెల్త్ "రక్షణసంధి" తయారయిందని, వచ్చే మాసంలో ప్రకటించబడవచ్చునని వాషింగ్‌టన్ వార్తను వివరిస్తూ "న్యూస్ క్రానికల్" పత్రిక నేడు ప్రకటించింది.

ఈ సంధిలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా న్యూజిలెండ్, పాకిస్తాన్, లంక వున్నవని. బహుశా ఇండియా కూడా చేరవచ్చునని, కెనడా ఈ సంధిలో చేరబోదనికూడా ఈ వార్తలో వివరించబడింది. (యు. పి. ఐ)

డర్బన్ నగరంలో నూరుమంది భారతీయుల ఘోర చిత్రవధ: 1,000 మందికి గాయాలు

—ఆఫ్రికన్‌ల కిరాతకత్వ వివరాలు

డర్బన్, జనవరి 16—

నిన్న దక్షిణాఫ్రికన్‌లు భారతీయులపై జరిపిన హింసాకాండతో సంక్షుభితమైపోయిన డర్బన్‌నగరం నేటి ఉదయం కొంత శాంతిపడినట్లు తోచింది. నిన్న రాత్రంతా సైనికులు డర్బన్ వీధులలో గస్తీతిరిగారు. నేడుకూడా తిరిగి దౌర్జన్యాలు జరగగలవేమోనని భయపడుతున్నారు.

గత 48 గంటలలో జరిగిన హింసాకాండలో 100 మంది మరణించారని, 1000 మంది గాయపడ్డారని అంచనా వెయ్యబడుతున్నది.

కొట్లాటల ఫలితంగా నూరుగురు మరణించారనీ, వెయ్యిమంది గాయపడ్డారనీ అధికారరీత్యా అంచనా వెయ్యబడినప్పటికీ, 300 మంది మరణించివుంటారని భావించబడుతున్నది. 300 మంది మరణించారనడం అత్యుక్తి అని పోలీసువారంటున్నారు.

దక్షిణాఫ్రికన్ న్యాయశాఖామంత్రి సి. ఆర్. స్వార్ట్, రక్షణశాఖామంత్రి ఫ్రాంకోయిస్ ఇరాస్మస్ నిన్నరాత్రి విమానంలో డర్బన్ వచ్చారు. అల్లరులనణచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు సంతృప్తికరంగా వున్నవని వీరు నిన్న రాత్రి పొద్దుపోయిన తరువాత ప్రకటించారు. డర్బన్‌కు ఇంకా పోలీసులు, సైనికులు తెల్లవారే సరికి రాగలరని, అల్లరులను అణచడానికి సంకల్పించామనికూడా వీరు ప్రకటించారు.

డర్బన్‌లో హింసాకాండ గురించి నేడు వీరు దక్షిణాఫ్రికన్ మంత్రివర్గానికి తెల్పగలరనీ, అల్లరులు జరగడం గురించి విచారణ సంఘాన్ని నియమించగలరని భావించబడుతున్నది.

డర్బన్ బాధితులకు సంయుక్తంగా సహాయ

(మిగతా 3 వ పేజీలో)

మలాన్ ప్రభుత్వ దుష్టవిధాన విషఫలితం: డర్బన్ చిత్రవధపై జనరల్ స్మట్స్ వ్యాఖ్య

రాండ్‌ఫోన్‌టైన్, జనవరి 15—

"శ్వేతేతర జాతులపట్లను, ఆర్థిక రంగంలోను మలాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న దుష్ట విధానాల ప్రథమ దుష్ఫలితాన్ని చవిచూస్తున్నాము" అని మాజీ ప్రధాని జనరల్ జాన్ స్మట్స్ డర్బన్ కల్లోలంపై నేడు వ్యాఖ్యానించాడు.

భావి సంతతులవారు దుఃఖించవలసి రాగల మార్గాన్ని ప్రస్తుత దక్షిణాఫ్రికన్ ప్రభుత్వం అనుసరిస్తున్నదని తన అభిప్రాయమంటూ హెచ్చరించి ఇంకా ఈ క్రిందివిధంగా ప్రకటించాడు:

"ప్రస్తుత ప్రభుత్వం నేడు రగుల్కొల్పుతున్న చిన్నమంట చివరకు మహాజ్వాలగా పరిణమించగలదు. దాని చిహ్నాలు మనకు కనిపిస్తూనే వున్నాయి. డర్బన్‌లో జరిగినట్టిది ఒక సూచన మాత్రమే.

"దక్షిణాఫ్రికాలోని శ్వేతేతర జాతులవారు కొన్ని తరాలనుంచి అనుభవిస్తున్న స్వల్పహక్కులను ఇప్పుడు తొలగించివేస్తున్నాము అందుచేత, ఇప్పుడు కానవస్తున్న చిహ్నాలను మనం పరిగణించాలి. విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించాలనే జ్ఞానోదయం కలగకతప్పదు.

"శ్వేతేతరజాతులతో మనం మానవత్వంతో కూడిన సద్భావపూర్వక సంబంధబాంధవ్యాలను కలిగివుండకపోతే ఇప్పుడు మన కున్నవన్నీ పోగలవు"

జనరల్ స్మట్స్ నాయకుడైన యునైటెడ్ పార్టీ సభ్యులు 2,000 మంది చేరిన సమావేశంలో ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నాడు:

"దక్షిణాఫ్రికన్ యూనియన్ ప్రభుత్వం విజయవంతం కావాలంటే ముఖ్యమైన పనులు రెండు గలవు. ఓంప్రథమంగా అవసరమైనది వివిధ జాతులమధ్య సమైక్యభావం. రెండవది యూరపియన్‌ల నాయకత్వం. యూరపియన్‌ల నాయకత్వాన వర్ణజాతులవారు శాశ్వతంగా అభ్యుదయానికి సంపూర్ణ సహకారం నెరపాలి

"ప్రస్తుత ప్రభుత్వ విధానాలు ఈ రెండు ఆదర్శాలకు కేవలం వ్యతిరేకంగా వున్నాయి. తత్ఫలితంగా దక్షిణాఫ్రికాలో అత్యంత విషమపరిస్థితి యేర్పడవచ్చు.

"శ్వేతజాతివారు తమకు శత్రువులని వర్ణజాతివారు భావించగల విధానాన్ని మనం అనుసరించరాదు.

"నేను సూచించిన ప్రాతిపదికపై సౌజన్యపూర్వకమైన సంబంధబాంధవ్యాల్ని పెంపొందించడం ద్వారా మాత్రమే మనం అభివృద్ధి చెందగలము ఇందుకు భిన్నమైనమార్గం మనకు ఉపద్రవం తేగలదు.

"పార్లమెంటులో ఆదివాసులకు ప్రాతినిధ్యాన్ని తొలగించడానికై డాక్టర్ మలాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానమేమి, నైరుతి ఆఫ్రికాను యూనియన్‌లో కల్పుకోడానికి వారు సూచిస్తున్న మార్గమేమి ప్రస్తుత ప్రభుత్వాధికారాన్ని బలపరుచుకోడానికి మాత్రమే ఉద్దేశించబడ్డవిగాని, ప్రజల నిర్మాణాత్మక ప్రయోజనాలను ఆకాంక్షించి జరుగుతున్నవికావు.

"యునైటెడ్‌పార్టీవారు పూర్వపు ప్రాతిపదికపై వివిధజాతులను వేరుపరచాలనే విధానానికి కట్టుబడివున్నారు. వివిధజాతులవారు కలసిపోయి ఉండాలనేది మన అభిప్రాయంకాదు. శ్వేతజాతులవారి నాయకత్వం వుండాలనీ, ఏ జాతికి ఆ జాతి వేర్వేరుగా వుంటూ పరస్పర సహకారం నెరపుకోవాలనీ మాత్రమే మన విధానం."

"ఏజాతికి ఆ జాతి వేరుగావుండాలనే మన జాతీయ విధానం మలాన్ అనుసరిస్తున్న విధానాన్నిబోలినట్టిదిగాదు. మలాన్ విధానం ఆచరణలో యూనియన్ రాజ్యాంగ చట్టాన్ని అవమానపరచడం వంటిది. కీర్తిశేషుడైన జనరల్ హెర్ట్‌జోగ్, నేను ఆశించినవాటికన్నింటికీ స్వస్తి వాచకం చెప్పడం."

ఈ సంవత్సరాంతంలోగా దక్షిణాఫ్రికన్ యూనియన్‌లో ఎన్నికలు జరగగలవని జనరల్ స్మట్స్ జోస్యం చెప్పాడు.

"రెండు తరాలు జరిగిన విషప్రచార ఫలితం"

రెవరెండ్ మైకేల్ స్కాట్ విమర్శ

లండన్, జనవరి 15—

"మనం రెండు తరాలనుంచి దక్షిణాఫ్రికాలో జాతి వైషమ్యాలను రెచ్చగొడుతున్నాము. ఇప్పటికి దాని విషఫలితాలు ప్రారంభమయాయి. అయితే ఈ ఫలితాల్ని అనుభవిస్తున్నవారు ఏ పాపం ఎరుగక, తాము ఏమి చేస్తున్నదీ తెలియని అమాయక ప్రజలుగాని, ఈ విషప్రచారం చేసినవారూ కాదు; రాజకీయ నాయకులూకాదు" అని ప్రస్తుతం లండన్‌లోవున్న నైరుతి ఆఫ్రికా ఆదివాసుల మిత్రుడు రెవరెండ్ మైకేల్‌స్కాట్ ప్రకటించాడు.

రెవరెండ్ మైకేల్‌స్కాట్ నైరుతి ఆఫ్రికా ఆదివాసుల ప్రతినిధిగా పారిస్‌లో జరిగిన జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరై, ప్రస్తుతం లండన్‌లో వున్నాడు.

నేటి రాత్రి రాయిటర్ విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా ఇంకా యిలా అన్నాడు:

"నోటిమాటలవల్ల దక్షిణాఫ్రికాకు సంభవించగల ఉపద్రవం తొలగజాలదు

"ఈ తరుణంలో మా అభాగ్య దేశాన్ని భగవంతుడు తప్ప ఇంకెవరూ కాపాడజాలరు.

"దక్షిణాఫ్రికాలో ప్రతివ్యక్తి విజ్ఞతతో ప్రవర్తించి, సమయం మించకముందే దుష్టశక్తిని ప్రతిఘటించుగాకయని అక్కడ మేము ప్రార్థించుకొనడంతప్ప చెయ్యగలదేమీలేదు"

"మహాత్ముడు నిలువునా కృంగిపోయేవాడు"

మాజీ ఇండియామంత్రి, 1946 లో ఢిల్లీ వెళ్ళిన అమాత్య రాయబారవర్గం నాయకుడు అయిన లార్డ్ పెథిక్-లారెన్స్ నేడు రాయిటర్ విలేఖరితో యిలా అన్నాడు:

"నేటాల్‌లో జాతి వైషమ్యాసలం బయలుదేరినందుకు అమితంగా విచారపడుతున్నాను.

"దక్షిణాఫ్రికా భారతీయుల హక్కులకై విశేష త్యాగం చేసిన గాంధి మహాత్ముడు జీవించివుండే ఈ దారుణ సంఘటనలకు నిలువునా కృంగిపోయేవాడని ఊహించుకోగలను."

(మిగతా 2 వ పేజీలో)

గ్రీస్ ప్రభుత్వంలో విషమ స్థితి

సోఫోలిస్ రాజీనామా ఫలితంగా

రాజకీయ పక్షాలతో పాల్ రాజు సమావేశం

ఏథెన్స్, జనవరి 16—

మంత్రివర్గంలో ఏర్పడిన విషమస్థితినిగురించి చర్చించడానికి నేటిమధ్యాహ్నం తనను కలుసుకొనవలసినదిగా పాల్‌రాజు గ్రీక్ రాజకీయపక్షాలకు ఆదేశించాడు.

88 ఏళ్ళ వయోవృద్ధుడు తన ప్రధాన మంత్రిత్వానికి నిన్న నిర్ధారణగా రాజీనామా యిచ్చాడు.

అయితే రాజు సోఫోలిస్ రాజీనామాను ఇంకా ఆమోదించలేదు.

ఒకప్రక్క గెరిల్లాలతో యుద్ధం సాగుతూవుండగా, మిశ్రమ మంత్రివర్గాన్ని విస్తరించడానికి యత్నిస్తున్న సమయంలో గ్రీస్ తిరిగి అరాచక స్థితిలో పడింది.

నావోస్సా గెరిల్లాల వశం

మాసిడోనియాలోని ముఖ్య పారిశ్రామిక కేంద్రం

సాలోనికాకు పశ్చిమంగావున్న నావోస్సా గ్రీక్ ప్రజాస్వామిక సైన్యం కైవసమైందని స్వతంత్ర గ్రీస్ రేడియో నేడు ప్రకటించింది.

మాసిడోనియాలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రాలలో ఇది ఒకటి.

గ్రీక్ ప్రజాస్వామిక సైన్యం ఇంతవరకు సాధించిన విజయాలలో ఇది మేటి విజయమని స్వతంత్ర గ్రీస్ రేడియో పేర్కొన్నది.

సౌరాష్ట్ర రాజ్యాంగ పరిషత్తు

జునాగడ్, జనవరి 15—

సౌరాష్ట్ర రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ప్రధాని శ్రీ యు. యన్. ఢేబర్ ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినాడు.

శ్రీ రతీలాల్‌గాంధి పార్టీ చీఫ్‌విప్‌గాను. గజాననజోషీ కార్యదర్శిగాను ఎన్నుకొనబడినారు.

బార్డోలీలో సర్దార్ పటేల్

స్టేషన్‌వద్ద ఘన స్వాగతం

బార్డోలి, జనవరి 15—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ నేడు విమానంలో ఉదయపూర్‌నుంచి బరోడా వచ్చి, అక్కడినుంచి సాయంత్రం స్పెషల్ ట్రెయిన్‌లో బయలుదేరి ఇక్కడికి వచ్చాడు.

మాతృదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట సర్దార్ పటేల్ ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి.

రైల్వేస్టేషన్ అతిచక్కగా, కనులపండువుగా జాతీయ పతాకాలతోను, తోరణాలతోను అలంకరించబడింది. స్టేషన్‌వద్ద ఆయనకు ఘనమైన స్వాగత మివ్వబడింది. స్టేషన్‌నుంచి సరసూ ద్వారా ఆశ్రమానికి మోటారులో వెళ్లారు అక్కడే ఆయన వుంటారు.

స్టేషన్‌వద్ద గుమిగూడ వలదని కాంగ్రెస్ సంఘం ఎంతగా విజ్ఞప్తిచేసినప్పటికీ, వేలాది ప్రజలు స్టేషన్ చుట్టూ మూగారు.

1947 ఏప్రిల్ మాసంలో ఇక్కడికి వచ్చి వెళ్లిన పిదప, సర్దార్ పటేల్ తిరిగిరావడం ఇదే.

మద్రాసు, జనవరి 15—

రాష్ట్రపతి పట్టాభిగారికి సోమవారం సాయంత్రం 6-30 గంటలకు చెన్నపురి ఆంధ్ర మహిళా సభలో సన్మానం జరుగుతుందని, ఆ సభకు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించగలరని మహిళాసభ కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు

ఢిల్లీలోనేవుండి ప్రభుత్వానికి సలహాలిస్తూ, దేశనాయకత్వం నిర్వహించాలని రాష్ట్రపతి సూచన

మద్రాసు, జనవరి 16—

రాష్ట్రపతి పట్టాభి, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు, వర్కింగ్‌కమిటీ సభ్యుడు శ్రీ కామరాజనాడార్‌లకు గురువారం సాయంత్రం గవర్నమెంట్ హౌస్‌లో చెన్నపురి పౌరుల తరఫున సన్మానం జరిగినట్లు నిన్న స్థలాభావంచేత సంగ్రహంగా "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

నాటి సభ కార్యక్రమాన్ని వివరంగా నేడు ప్రచురిస్తున్నాము. —ఎడిటర్

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి, శ్రీ కామరాజనాడార్, శ్రీ కళావెంకట్రావుగార్లకు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు, స్వాగతం చెబుతూ, డాక్టర్ పట్టాభిగారిపై గురుతర బాధ్యత పడిందనీ, గాంధీజీ అస్తమించడంవల్ల ఆయన ఆశయ ఆదర్శాలన్నీ పట్టాభిగారు పదవికాలంలో వున్నప్పుడే నెరవేర్చవలసివున్నవనీ పేర్కొన్నారు. పట్టాభిగారు ఈ మహత్తరకృషిని నిర్వహించగలరనే విశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ కామరాజనాడార్ సుశిక్షిత మేధావి అని ప్రశంసించారు తాను సాధించదలచింది సాధించి తీరగలని కీర్తించారు. సామాన్య ప్రజానీకం స్వాతంత్ర్య సత్ఫలితాలను పొందేటట్లు ఆయన కృషిచేయగలరనే ఆశను వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవి నిర్వహించగలిగిన సమర్థుడు శ్రీ కళా వెంకటరావని వక్కాణించారు.

డాక్టర్ పట్టాభి, శ్రీ కామరాజనాడార్, శ్రీ కళా వెంకట్రావుగార్ల ప్రజ్ఞావిశేషాలను అభినుతిస్తూ, మంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్, శ్రీ జినరాజదాస (థియసాఫికల్ సొసైటీ అధ్యక్షుడు), శ్రీ ముసలికంటి తిరుమలరావుగారు, శ్రీ ఆర్. కృష్ణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

అంతట శ్రీ కళా వెంకట్రావుగారు ప్రసంగిస్తూ డాక్టర్ పట్టాభిగారి నాయకత్వాన ఇండియా వివిధరంగాలలో పురోగమించి ప్రపంచరాజ్యాలలో అగ్రస్థానం వహించగలదనే ఆశయాన్ని ప్రకటించారు.

డాక్టర్ పట్టాభి, ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య, శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు ప్రభృతులు తనను ఉత్తేజపరచి సుశిక్షణయిచ్చి తనకు మార్గదర్శకులైనారని, అందుకు తానెంతైనా కృతజ్ఞుడనని అన్నారు.

శ్రీ కామరాజనాడార్ తనతరఫున కూడా రాష్ట్రపతి ప్రసంగించగలరని పేర్కొన్నారు.

రాష్ట్రపతి ప్రసంగం

అనంతరం డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు ప్రసంగిస్తూ, రాజకీయాలు అనంతమైనవనీ, అనేక శతాబ్దాలనుంచి స్వయంపరిపాలనాధికారంగల దేశాలు యిప్పటికీ అభ్యుదయ పథంలో పురోగమించడానికి కృషిచేస్తూనేవున్నవని పేర్కొన్నారు:

గాంధీజీ నిర్యాణాన్ని గురించి ప్రస్తావిస్తూ యిలా అన్నారు: "మహాపురుషులు తమ కర్తవ్యం పూర్తికాగానే తనువు చాలిస్తారు. శ్రీరాములవారు, శ్రీకృష్ణుడు వలెనే గాంధి మహాత్ముడు కూడా నిర్యాణంచెంది యుగపురుషు డనిపించుకున్నారు.

"ఆయన నిర్యాణంవల్ల మనబాధ్యతలు ఇనుమడించినవి ఆయన ఆశయాలను సఫలీకృతం చేయవలసిన బాధ్యత మనపైనపడింది. సర్దార్ వల్లభాయిపటేల్, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు వంటి వృద్ధరాజనీతిజ్ఞుల శుభాశీస్సులతో, నా సహచరుల సుహృద్భావంతో ఆ బాధ్యతలను నిర్వహించగలమనే ధైర్యం నాకు కలిగింది.

"అయితే, పదవులలో వున్నవారు ఆ పదవులనే అంటిపెట్టుకొని వుండాలనేభావం ప్రబలడంవల్ల కొన్ని చిక్కులు ఉత్పన్నమైనవి. ఆ పదవులకు తాము అనవసరమని తోచినప్పుడు వైదొలగడమే ఉత్తమమని నా సలహా. అవసరమైనప్పుడు తిరిగి సేవాకార్యక్రమంలో ప్రవేశించడానికి సంసిద్ధులై నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమవిధులను నిర్వహించాలి."

వర్కింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకొనడం గురించి ప్రస్తావిస్తూ యిలా అన్నారు:

"వర్కింగ్ కమిటీసభ్యులను ఎన్నుకొనడంలో అనివార్యంగా కొంత విలంబన జరిగింది ఈ విలంబననుగురించి ఎన్నోవదంతులు, కల్పితగాథలు వ్యాపించాయి, ఇంతకాండ జరిగినప్పటికీ అన్ని వర్గాలవారికి వర్కింగ్ కమిటీలో స్థానం యివ్వబడిందని పత్రికలు ప్రశంసించినవి. ప్రతిరాష్ట్రం, లేక సంస్థానంగురించి దీర్ఘంగా ఆలోచించకపోయినట్లయితే అందరికి సముచిత ప్రాతినిధ్యం యివ్వడం సాధ్యమయ్యేదికాదు. కొన్ని చిన్నరాష్ట్రాలకు లోగడ ప్రాతినిధ్యం యివ్వకపోయినా యిప్పుడది చూపబడింది.

"వర్కింగ్ కమిటీ సభ్యులందరూ ఏడాది పొడుగునా ఢిల్లీలోనేవుండి కార్యక్రమం నిర్వహించాలని నేను ఆదేశించబోతున్నాను.

వర్కింగ్ కమిటి కేంద్రప్రభుత్వానికి పోటీ సంస్థగా ఉండదు. దేశసమస్యలను పరిష్కరించడానికి సమర్థులైన మేధాసంపన్నుల సంఘంగా వుంటుంది. సభ్యులు తమ తప్పుతెప్పేబాధ్యతలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి తోడ్పడగల స్థితిలో వుంటారు.

"వివిధ ప్రభుత్వాల కార్యక్రమాలు సమన్వయపరచబడుతవి. ఒక ప్రభుత్వపాలనలో ప్రజలు పొందుతున్న ప్రయోజనాలు పరరాష్ట్రప్రజలు పొందడానికి ఈవిధంగా అవకాశం చూపబడుతుంది.

అవినీతి నిర్మూలన

స్వాతంత్ర్య సమరంలో మనం ఊహించుకొన్న గమ్యం కన్నాపూర్వమే విజయంచేకూరడం వల్ల కొన్ని యథార్థాలను తెలుసుకో లేకుండా వున్నాము. కేవలం మన ప్రయోజకత్వం వల్లనే స్వాతంత్ర్యం సంపాదించుకున్నామనే దీమా ప్రబలింది. గాంధిమహాత్ముని బోధనలవల్ల మనకు విజయం సిద్ధించిందనే విషయాన్ని మరచిపోయారూ, కాంగ్రెస్ వాదులు ఆయన బోధనలను మరచిపోయి నట్లయితే తాము పొందగలిగిన స్వాతంత్ర్యం వమ్మైపోగలదు.

"ఈ విషయంలో ఈజిప్టులో జగుల్‌పాషా, ఆయన పార్టి పతనం ఒక గుణపాఠంగా భావించుకోవాలి. కాంగ్రెస్‌వాదులు అవినీతికి పాల్పడినట్లయితే కాంగ్రెస్ పురోగమనం కుంటుపడగలదు.

"అవినీతిని సాధ్యమైనంతగా నిర్మూలించడానికి కృషిసాగించబడుతున్నది. అవినీతిని పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ వాదులు, శాసనసభల కాంగ్రెస్ సభ్యులు ఏవిధమైన పర్మిట్లు, లైసెన్సులు పొందరాదని సర్క్యులర్‌లు పంపబడుతున్నవి. అవినీతికి పాల్పడినవారిని దండించడంలో వెనుదియ్యము."

చెన్నరాష్ట్రంలో జమీందారులకు యివ్వదలచిన నష్టపరిహారం సముచితంగా వున్నదని రాష్ట్రపతి తమ ప్రసంగక్రమంలో పేర్కొన్నారు.

కాశ్మీర్, పాకిస్థాన్‌ల మధ్య రాజకీయ బందీల మార్పిడి: గిల్గిత్ గవర్నర్ విడుదల

జమ్మూ, జనవరి 15—

జమ్మూకు 18 మైళ్ళ దూరంలోవున్న సరిహద్దు ప్రాంతమైన సుచేత్‌గఢ్ వద్ద కాశ్మీర్, పాకిస్థాన్ ప్రభుత్వాలు రాజకీయ బందీలను మార్పిడి చేసుకున్నవి.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన రాజకీయ బందీల మార్పిడి జరిగింది.

ఇంతవరకు దొరికిన అపహృత వనితల మార్పిడి వచ్చేవారంలో జరగవచ్చునని తెలుస్తున్నది.

రాజకీయ బందీలు

మొత్తంమీద నేడు 36 మంది రాజకీయ బందీలు, వారి కుటుంబాలకు చెందినవారు మార్చుకొనబడినారు.

కాశ్మీర్ ప్రభుత్వం అప్పగింతపెట్టిన వారి నందరినీ శ్రీనగర్ నుంచి విమానంలో జమ్మూకు తీసికొనివచ్చి, అక్కడినుంచి సుచేత్‌ఘడ్ వరకు కారులో తీసుకొనివెళ్ళారు.

పాకిస్థాన్ ప్రభుత్వం అప్పగింతపెట్టిన రాజకీయ బందీలు చిరునవ్వులతో కాశ్మీర్ భూభాగంలో ప్రవేశించగా, వారికి కాశ్మీర్ ప్రభుత్వం సప్లయి శాఖా మంత్రి శ్యామలాల్ సరాఫ్ స్వాగత మిచ్చాడు.

ఇటీవల దొరికిన అపహృత వనితల మార్పిడి నేడే జరగవలసివుండగా, ఒక చిన్న చిక్కువల్ల నేటికి ఆగిపోయింది.

నేడు కాశ్మీర్ ప్రభుత్వానికి పాకిస్థాన్ ప్రభుత్వం పశపరచిన 17 మంది బందీలలో సు. గిల్గిత్ మాజీ గవర్నర్ బ్రిగేడియర్ ఘనసారసింగ్, కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గ సభ్యుడు మిస్టర్ గులామ్ క్వదీర్‌కూడా వున్నారు.

లోగడ కాయిదే ఆజాం జిన్నాకు కార్యదర్శిగా పనిచేసిన మిస్టర్ హెచ్. ఖుర్షీద్ అహమ్మద్‌తో సహా మరి కొందరిని పాకిస్థాన్ ప్రభుత్వానికి కాశ్మీర్ ప్రభుత్వం అప్పగింత పెట్టింది.

కాశ్మీర్ కమిషన్‌తో పాకిస్థాన్ ప్రతినిధులు జరిపిన సమాలోచనలు

త్వరలో ప్రకటన సంభవమట

లాహోర్, జనవరి 14—

ఇండియా ప్రభుత్వ నాయకులతో కాశ్మీర్ కమిషన్ ప్రతినిధి డాక్టర్ లోజానో జరిపిన సమాలోచనలు వివరిస్తూ, అందుకు సంబంధించిన అధికారపత్రాలు నేడు ఢిల్లీలో ప్రకటించబడినవి. కాశ్మీర్ కమిషన్ ప్లెబిసైట్ ప్రతిపాదనలను పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించకపూర్వం ఇండియా ప్రభుత్వానికి, కాశ్మీర్ కమిషన్ ప్రతినిధికి మధ్య నడిచిన సమాలోచనలు పాకిస్థాన్ ప్రభుత్వానికి వివరించబడనేలేదని అతివిశ్వసనీయమైన వర్గాల ద్వారా తెలుస్తున్నది. తన ప్రతిపాదనలపై కాశ్మీర్ కమిషన్‌చేసిన వివరణలనే ప్రాతిపదికగా ఎంచి ఆ ప్రతిపాదనలకు పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించినటుల తెలుస్తున్నది.

అందుచేత, ఇండియా ప్రభుత్వానికి, కాశ్మీర్ కమిషన్ ప్రతినిధికి మధ్య జరిగినసమాలోచనలు పూర్తిగా నేడు ఢిల్లీలో ప్రకటించబడడంచేత, తన ప్రతిపాదనలపై కమిషన్ చేసిన వివరణలు, అందుకు సంబంధించిన అధికార పత్రాల సమేతంగా కరాచీలో త్వరలోనే ప్రకటించబడగలదని తెలుస్తున్నది.

"కాశ్మీర్ విభజన కలలోని వార్త"

షేక్ అబ్దుల్లా గర్జన

జాతీయ మహాసభపట్ల ప్రజలచే విశ్వాస ప్రకటన

శ్రీనగర్, జనవరి 14—

"మాతృదేశ విభజనకు కాశ్మీర్ ప్రజలు సమ్మతించడం కల్ల. విధ్వంసపథకు మారుపేరే విభజన. ప్రాచీనమైన మహోత్కృష్టమైన మన సంస్కృతి వమ్ముకావడం ద్వారా మనం చూడగలమా? కాశ్మీరును కబళించడానికి అనేక రాజ్యాలు గద్దలవలె కాచుకొని కూర్చొనివున్నవి. సంస్థానాన్ని విభజించడం సముచితమని అనేకమంది సూచిస్తున్నారు. మన అంతిమ నిర్ణయం ఏవిధంగా వుండబోతున్నప్పటికీ, గిల్గిత్‌నుంచి పఠాన్ కోటవరకు విస్తరించివున్న కాశ్మీర్ సంస్థాన మంతటికీ అనువర్తిస్తుంది. ఇది నిజం" అంటూ నేడు శ్రీనగర్‌కు ఏడుమైళ్ళ దూరంలోనున్న బద్రత్‌బాల్‌లో "బారావాపర్" పర్వదిన సందర్భంగా సమావేశమైన వేలాది ముస్లిములు నుద్దేశిస్తూ కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా ఉపన్యసించాడు.

ఈ సందర్భంలో ఎలాంటి పరిస్థితిలోనైనా కాశ్మీర్ జాతీయమహాసభకు అండగా నిలువగలమని ముస్లిం ప్రజానీకం ప్రమాణం గైకొంటున్న సందర్భంలో తమ నాయకునిపై వారికిగల అవ్యాజ ప్రేమానురాగాలు కళ్ళకు కట్టినవి.

ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ కాశ్మీర్ స్వాతంత్ర్య సముపార్జనకు కృషిచేయడానికిగాను 1931 లో తాము గైకొన్న దీక్షనుగురించి ముచ్చటిస్తూ షేక్ అబ్దుల్లా ఇలా అన్నారు:—

"మీరూ, నేనూకూడా ఆ దీక్షను తు. చ. తప్పకుండా ఇంతవరకు పాటిస్తూవస్తున్నాము. అందుచేతనే మన లక్ష్యమైన నిరంకుశ పరిపాలన అంతరించే సూచనలు కానవస్తున్నవి. కాగా, తిరిగి ఆ దీక్షను జ్ఞప్తికితెచ్చి, అంతకంటె మరింత పవిత్రంగా లక్ష్యసాధనకు దీక్షాకంకణం ధరించవలసిన సమయం ఇదే లోగడవలెనే, నేడుకూడా మీ పట్ల, మన మాతృదేశంపట్ల నాకుగల విద్యుక్తధర్మాన్ని నిర్వహించడంలో ఎలాంటి పరిస్థితులలోనైనా వెనుకంజవేయక, గౌరవ ప్రతిష్టలతో జీవించడానికి అనువైన విధంగా మాత్రమే వ్యవహరించగలనని ప్రతిన గైకొంటున్నాను, జాతీయ మహాసభతో లోగడవలె నేడు కూడా ప్రేమానురాగాలతో సహకరించగలరని మీరుకూడా దీక్షాకంకణం ధరించాలి."

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన యుద్ధవిరమణ సంధినిగురించి ముచ్చటిస్తూ సమస్యాపరిష్కారానికి అదే అంతిమమార్గంకాదని వివరిస్తూ షేక్ అబ్దుల్లా ఇంకా ఇలా అన్నారు:

"యుద్ధవిరమణ ఒడంబడిక జరిగిన పిమ్మట, 1947 అక్టోబరులో ఏలాంటి పరిస్థితిలో వున్నామో తిరిగి ఆ పరిస్థితికే వచ్చాము. అప్పుడు నేను జైలునుంచి విడుదలై రాగానే "ఇండియా, పాకిస్థాన్‌లలో దేనిలోనైనా ప్రవేశించడానికి కాశ్మీర్ ప్రజలకు స్వాతంత్ర్యం వుండాలి" అని నేను ఆందోళన ప్రారంభించాను. ఇండియా-పాకిస్థాన్‌లలో దేనిలో చేరడమా అన్న సమస్యను కాశ్మీర్ ప్రజలే నిర్ణయించుకోవాలన్నదే నా భావం మన విధానం సమంజసత్వాన్ని ఇండియా గుర్తించింది. మనకు అది అండగా నిలిచింది. అప్పుడు ఇలా మన విధానాన్ని ఆమోదించక మనపై పాకిస్థాన్ దండెత్తింది. ఆ విధానాన్నే నేడు పాకిస్థాన్ ఆమోదించినప్పటికీ గత 14 మాసాలుగా అది సాగించిన యుద్ధంలో జరిగిన విధ్వంసన మూలంగా ఉత్పన్నమైన అనేక సమస్యలను మనం ఎదుర్కొనవలసివచ్చింది. ఎదుర్కొంటున్నాము ఇప్పటికీ ఇండియా, పాకిస్థాన్‌లలో తలదాచుకొని కాలాన్ని వెళ్ళబుచ్చుతున్న లక్షలాది కాశ్మీర్ శరణార్థుల వాంఛితమేట్టిదో మనకు తెలియదు. వారు స్వస్థలాలకు చేర్చబడగలరు వారికి పూర్తిగా స్వస్థత చేకూరినపిమ్మటనే వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతుంది."

యుద్ధవిరమణ సంధి జరిగినప్పటికీ అంతిమ నిర్ణయాన్ని చేయవలసింది. కాశ్మీర్‌లోని 40 లక్షల ప్రజానీకమేనని వివరిస్తూ, వారి అభిప్రాయాన్ని తెలుసుకోడానికి అనుసరించవలసిన మార్గాలు ఇంకా నిర్ణయించబడవలసివున్నదని అన్నాడు.

తదనంతరం ఇండొనేసియాలో డచ్‌వారి దురాక్రమణను ఖండిస్తూ ఢిల్లీలో పండిట్ నెహ్రూ ఏర్పాటు చేస్తున్న ఆసియారాజ్యాల సభ దిగ్విజయంగా జరగాలని షేక్ అబ్దుల్లా అన్నాడు.

అంతట డచ్‌వారిని దురాక్రమణలు విరసిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడింది.

(యు. పి. ఐ)

"ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వం

సైనిక దళాల సమేతంగా యథాతథంగా వుంటగలదట

రావల్పిండి, జనవరి 14—

"ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వాధ్యక్షుడు సర్దార్ మహమ్మద్ ఇబ్రహీమ్‌ఖాన్, నేడు "ఆజాద్" రేడియోలో ఉపన్యసిస్తూ "ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం" రద్దుకాగలదని, ఆజాద్ కాశ్మీర్ సైనిక దళాలు విచ్ఛిన్నం చేయబడగలవని బయలుదేరిన వదంతులను పూర్తిగా ఖండించాడు.

తార్నాఖేల్‌లో వున్న "ఆజాద్ రేడియో"లో ఉపన్యసిస్తూ సర్దార్ ఇబ్రహీంఖాన్ ఇంకా ఇలా అన్నాడు:

"ఆజాద్ కాశ్మీర్ ప్రాంతాన్ని ఆజాద్‌కాశ్మీర్ ప్రభుత్వం, మిగతాభాగాన్ని మహారాజా ప్రభుత్వం పరిపాలించగలవు. ఆజాద్ కాశ్మీర్ సైనికదళాలను విచ్ఛిన్నంచేసే ప్రసక్తిగాని, తగ్గించే ప్రసక్తిగాని లేనే లేదు. కాగా, ఆజాద్ కాశ్మీర్ సైన్యాలను నిరస్త్రం చేసే ప్రసక్తికే అవకాశంలేదు. జరగవలసిం దేమిటంటే కాశ్మీర్ నుంచి పాకిస్థాన్ ఇండియన్ సైనికదళాలు వెళ్ళిపోవటం మాత్రమే."

ఆజాద్ కాశ్మీర్ దళాలు విచ్ఛిత్తి జరగబోదు సరిగదా, అవి సర్వదా సంసిద్ధంగా వుండవలసివుంటుందని వివరిస్తూ సర్దార్ ఇబ్రహీమ్ ఖాన్ ఇలా అన్నాడు:—

"ఏ క్షణంలోనైనా, "కూ"అనేవరకి ఎంతటి ప్రమాద పరిస్థితినైనా ఎదుర్కొడానికి ఆజాద్ కాశ్మీర్ దళాలు సర్వదా సంసిద్ధంగా వుండాలి.

"సాయుధ సంఘర్షణ తాత్కాలికంగా సమసిపోయింది. అయితే, అంతమాత్రంచేతనే మన స్వాతంత్ర్య సమరం సమాప్తమయిందని అర్థం కాదు. ప్లెబిసైట్‌లో ఘనవిజయాన్ని సాధించవలసివున్నది. ఇందుకై మనం నిర్విరామంగా కృషి చేయాలి."

"జగత్ప్రసిద్ధుడైన నాయకుడు"

పండిట్ నెహ్రూకు రాష్ట్రపతి జోహార్లు

మద్రాసు, జనవరి 15—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు నేటి ఉదయం లక్ష్మీపురం యువజన సంఘ కార్యాలయంలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ పండిట్ జీ జగత్ప్రసిద్ధమైన నాయకుడని, జాతి నిర్మాతలలో ప్రముఖుడని జోహార్లు అర్పించారు. ఆయన గుణగణాలను ప్రశంసించారు.

ఈ చిత్రపటాన్ని శ్రీ రంగస్వామిగారు సంఘానికి బహూకరించారు. శ్రీ కె. ఎస్. రామస్వామి శాస్త్రిగారు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు

పండిట్ నెహ్రూ మహాభాగ్యశాలిగా జన్మించినా, భారత జాతీయతకు విరుద్ధమైన శిక్షణను బాల్యంనుంచిపొందినా ఒక విప్లవకారుడిగా మారిపోవడం గొప్ప అదృష్టమని రాష్ట్రపతి పేర్కొన్నారు. ముందు వెనుక ఆలోచించకుండా ఉద్రేకంతో ప్రవర్తించడం అయన లక్ష్యమైనా, ముక్కుకు సూటిగా పోయేస్వభావం అట్టివారికే వుంటుందని గొప్పరాజనీతిజ్ఞులు కావడానికి ఆ గుణగణాలే తోడ్పడినవని అన్నారు. ఆయనది శశిపాదించే ప్రవృత్తికాదని అంచేతనే నిన్న మొన్నటివరకు "శత్రువు"లైనవారు నేడు ఆప్త మిత్రులు కావడం ఆశ్చర్యం కలిగించేవిషయంకాదని" వ్రాశారు.

పండిట్‌జీ తనకోపాన్ని తగ్గించుకోవాలని తానిచ్చిన సలహాను గురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఒక గ్రంథంలో తన్ను గురించి తాను "బ్రిటిష్‌వారి పద్ధతులలో శిక్షణపొందినాను ముస్లిం సంస్కృతిపట్ల అభిమానంమెండు. కాని, హిందువులపై అభిమానం సంతరించింది." అని పేర్కొనడంగురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు

"తన్ను గురించి తాను చెప్పుకున్నది నిజమే అయినా కొంతకాలానికి ఆయనలో మార్పు వచ్చింది హిందూ సంస్కృతిపట్లే ఎక్కువఅభిమానం చూపుతూ వచ్చాడు. ముస్లిం సంస్కృతిపట్ల ఆయనకుగల అభిరుచి భారతీయ సంస్కృతిని పెంపొందించడానికి సహాయపడింది. బ్రిటిష్ వారి పద్ధతులలో పొందినశిక్షణ మత ప్రధానమైన హిందూ, ముస్లిం సంస్కృతులలో కల పంకుచితత్వాన్ని సడలించడానికి తోడ్పడింది, ఒకరి కొకరు ఎదరించుకొనడం వల్ల, విభిన్న జాతుల వారు పరస్పరం సహకరించి, కృషిచేయడంవల్ల ప్రపంచరాజ్యాలలో ఇండియా మహోన్నతస్థానం అలంకరించగలదు.

పండిట్ నెహ్రూ ఊహాశక్తి, దూరదృష్టి చాలా గొప్పదని అంటూ 1937 నుంచి కాంగ్రెస్‌లో అంతర్జాతీయ సమస్యలను గురించి ఆయన పట్టుదలగా కృషి చేశాడని అవన్నీ అప్పుడు "నవ్వులాటగా" వుండేవని "దేశీయసమస్యలు అంటూ లేని ఇండియాకు అంతర్జాతీయ వ్యవహారాలేమిటనే" దృక్పథంలో అంతా వుండేవారని, అంటూ "ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశీయసమస్యలు లేకపోవడమేగాక, అంతర్జాతీయ సమస్యలగురించి శ్రద్ధ తీసుకోవలసి వచ్చిందని, 1937 నుంచి పండిట్ జీ ఈ విషయంలో శ్రద్ధ వహించడంవల్లనే నేడు ఇతర జాతులతో సమానంగా ఇండియా వ్యవహరించగలుగుతున్నదని అన్నాడు.

"రాజకీయ వేత్తగా పండిట్ నెహ్రూ విధానాల గురించి వివరిస్తూ కేంద్ర మంత్రివర్గంలో నాన్-కాంగ్రెస్ వాదుల నియామకంపట్ల జరుగుతున్న విమర్శనకు సమాధానంగా ఇలా అన్నారు.

"బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు ముందు ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా నేటి కేంద్రం ఒక తాత్కాలిక మంత్రివర్గం మాత్రమే. నూతన రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరిగినప్పుడు పార్టీ ప్రాతిపదిక మత ప్రభుత్వ నిర్మాణం జరగవచ్చు ఎన్నికలు జరగడానికి ఎందుకు ఆలస్యం జరుగుతున్నదోకూడా మీరు గుర్తించాలి, ఓటర్ల పట్టికల ముద్రణకు ఎంతకాలం పడుతుందో మీరు తెలుసుకొంటే ఈ విషయం మీకు బోధపడుతుంది. దేశంలోని ముద్రణాయంత్రాలన్నీ రాత్రింబగళ్లు పనిచేసి, ఆ పట్టికల ముద్రణకు కనీసం రెండు సంవత్సరాలు పడుతుంది."

దేశంలో ప్రబలిపోతున్న లంచగొండితనం, బ్లాక్‌మార్కెటింగ్ గురించి ప్రస్తావిస్తూ లంచం యిచ్చే వారుంటేనే పుచ్చుకొనేవారుకూడా బయలుదేరుతారు. అంచేత లంచం పెట్టడమే మానివేస్తే ఈ దురాచారాలు అతిత్వరగా నిర్మూలించబడగలవని వక్కాణించారు. భారతీయుల నైతిక పునరుజ్జీవనమే నేటి ప్రథమావశ్యకతయని నొక్కివక్కాణించారు. ఈ నైతిక పతనానికి బ్రిటిష్‌వారు కారకులని, తాము ఏనాటికైనా ఈ దేశాలనుంచి "క్విట్" చేయక తప్పదని, ఈ విషయాలలో ఆశే శ్రద్ధపట్టించుకోలేదని అన్నారు.

వృథావ్యయాన్ని తగ్గించి, ధనం కూడబెట్టడాన్ని గురించి మాట్లాడుతూ, తాను రచించిన గ్రంథాలలో ఎక్కువభాగం దినపత్రికలతప్ప మరేమీ వ్రాసినవేనని అన్నారు. తిండి, బట్ట ఇతర నిత్యజీవితావసర వస్తువుల వాడకంలో "పొదుపరి" తనం అత్యవసరమని హెచ్చరించారు.

శ్రీ శ్రీనివాసరాఘవన్ అభినందనలతో సమావేశం సమాప్తమైంది.

ఖాదీ-స్వదేశీ ప్రదర్శనం

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు నిన్న సాయంకాలం అఖిలిండియా ఖాదీ స్వదేశీ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్, ఎగ్జిబిషన్ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామన్, సేవాదళ్ నాయకుడు శ్రీ పెరుమాళ్ ఆయనకు స్వాగతం చెప్పారు.

సేలంలో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి

సేలం, జనవరి 16—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్‌తోకలిసి నేటి ఉదయం సేలం వచ్చారు. ప్రజలు, అఖండమైన సన్మానం చేశారు.

రాష్ట్రపతి మోటారు కారులో కీర్తిశేషుడు శ్రీ సి. విజయ రాఘవాచారియార్‌గారి యింటికి వెళ్లారు.

భోజనాల అనంతరం సేలం పురవీధులలో రాష్ట్రపతిని ఊరేగించారు తరువాత పురపాలక సంఘంవారు పౌరసన్మానం చేశారు.

సేలం బజారు చేనేత వస్త్రాల వర్తక సంఘంవారు బహూకరించిన మహాత్మా గాంధీ చిత్రపటాన్ని డాక్టర్‌గారు పురపాలక సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు.

1వ పేజీ తరువాయి

మలాన్ దుశ్చర్యల విషఫలితం

డర్బన్ కల్లోలం సమ్మె విచారగ్రస్తుల్నిచేసిన దని పాకిస్థాన్ హైకమిషనర్ అన్నాడు.

హెరాల్డ్ లాస్కీ విమర్శ

బ్రిటిష్ కార్మికపక్షం మాజీ అధ్యక్షుడు హెరాల్డ్ లాస్కీ యిలా అన్నాడు.

"డాక్టర్ మలాన్, అతడి సహచరులు ఇంత కాలంనుండి ప్రచారంచేస్తున్న జాతి వైషమ్య పూరిత సూత్రాలు ఎంత ప్రమాదకరమైనవో డర్బన్ కల్లోలం ఒక ఉదాహరణగా భావిస్తున్నాను.

"జాతి వైషమ్య పూరిత సూత్రాలను ప్రచారంచేసేవారు అధికారంలో వుండడంవలన జాతి విద్వేషాలు పెరగగలవేగాని తగ్గిపోజాలవు."

లండన్ పత్రికల వ్యాఖ్యానాలు

డర్బన్‌లో హింసాకాండగురించిన వార్తలను లండన్ పత్రికలు మొదటిపుటలలో ప్రముఖంగా ప్రకటించాయి.

ఉదయం వెలువడే పత్రికలు ఈ వార్తలను పెద్ద పెద్ద అక్షరాలతో ప్రకటించగా, సాయంత్రం పత్రికలు మరీ ఎక్కువగా ప్రకటించాయి

"లండన్ డెయిలీగ్రాఫిక్" పత్రిక ఈ క్రింది విధంగా శీర్షికలు పెట్టింది:

"డర్బన్ హింసాకాండలో 50 మందిమరణం దక్షిణాఫ్రికన్‌లు పాటలుపాడుతూ ఇండియన్‌ల ఆస్తిపాస్తులను దోచుకుంటున్నారు."

"డెయిలీ మెయిల్" పత్రిక మిగిలిన వాటికంటె పెద్ద శీర్షికతో ప్రకటించింది

"డర్బన్‌లో పగలంతా కలహాలు. భారతీయులను నిండు ప్రాణాలతో ఆఫ్రికన్‌లు మంటలలో పడవేస్తున్నారు" అని ఇది ప్రకటించింది.

"టైమ్స్" పత్రిక "డర్బన్‌లో జాతి వైషమ్యాల ఫలితంగా కల్లోలం" అనే శీర్షికకింద ముఖ్యమైన వార్తలపేజీలో ప్రకటించింది.

తన డర్బన్ విలేఖరి పంపిన వార్తలను "డెయిలీ మెయిల్" పత్రిక ఈ క్రిందివిధంగా ప్రకటించింది:

"దక్షిణాఫ్రికన్ ఆదివాసులు 15,000 మంది ఇండియన్‌లను చితకగొట్టారు. 24 గంటలపాటు నగరం రక్తప్రవంతులతో బీభత్స భయానక స్వరూపం దాల్చింది.

"గాయపడ్డవారితో — వీరిలో అధికసంఖ్యాకులు ఇండియన్‌లు — ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి.

"పిక్కనిన్నీ అనే ఆఫ్రికన్ బాలుడు జన్సకోసం క్యూలో వుండగా ఒక భారతీయుడు అతడి చెవులు నులుమగా ఈ కల్లోలం ప్రారంభమైంది. కొలది నిమిషాలలో నగరమంతా కొట్లాటలు చెలరేగాయి ఇప్పటికి 24 గంటల నుంచి రక్తపాతం జరుగుతున్నది

"నేటిరాత్రి ఈ నగరంలో ఇండియన్‌వ్యక్తి ప్రాణం గడ్డిపోచకూడా విలువచెయ్యడంలేదు

"1,50,000 జనాభాగల నగరంలో వేలకొలది భారతీయులు తమ ఆస్తిపాస్తులు దోచుకోబడుతూ వుండగా ప్రాణాలను దక్కించుకోడానికై దాక్కుంటున్నారు.

"కనిపించిన ప్రతి ఇండియన్ వ్యక్తిని ఆఫ్రికన్‌లు శిరచ్ఛేదం చేస్తున్నారు.

"నేటి సాయంకాలం రేడియోలలో ఇతర బ్రాడ్‌కాస్టులను కట్టిపెట్టి, సైనికులు పోలీసులు వెంటనే డ్యూటీలకు వెళ్లాలనీ, కల్లోలాన్ని నివారించాలనీ హెచ్చరించబడుతున్నది.

మలయా కల్లోలం:

ఉత్తర కేదాలో సంఘర్షణలు

11 మంది పోలీసుల మరణం

సింగపూర్, జనవరి 15—

ఉత్తరకేదా అడవిలో గురువారంనాడు గెరిల్లాలతో జరిగిన సంఘర్షణలో బ్రిటిష్ పోలీసులు, గూర్ఖా సైనికులు 11 మంది మరణించారనీ, ఆరుగురు గాయపడ్డారనీ తెలుస్తున్నది. మరణించినవారిలో ఒక బ్రిటిష్ ఉద్యోగి, ఒక గూర్ఖా ఉద్యోగికూడా వున్నారు

మలయాలో గెరిల్లాలపై చర్యలు ప్రారంభమైన పిదప ఒక్క సంఘర్షణలో ఇంతమంది చావడానికి ఇదే ప్రథమం.

గెరిల్లాలకూడా కొంతమంది చచ్చి వుంటారు. అయితే వారు ఒక జవాన్ సైనికోద్యోగి సమక్షంలోనే చర్యలు జరుపుతున్నారో, లేదో సంఘర్షణలో పాల్గొని తిరిగివచ్చినవారు ధృవపరచలేకపోతున్నారు.

ఆస్ట్రియా స్వాతంత్ర్యపు ఒడంబడిక

విదేశాంగ మంత్రుల డిప్యూటీలచే వచ్చే మాసారంభంలో చర్చ

లండన్, జనవరి 14—

ఆస్ట్రియా స్వాతంత్ర్య ఒడంబడికనుగురించి అగ్రరాజ్య చతుష్టయం చర్చలు జరపడమా మానడమా అనే విషయాన్నిగురించి నిర్ణయించడానికి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు, డిప్యూటీలు ఫిబ్రవరి మాసారంభాన లండన్‌లో సమావేశమై చర్చించవచ్చునని తెలుస్తున్నది.

బీహార్ విద్యార్థుల సమ్మె

పాట్నా, జనవరి 16—

బీహార్‌రాష్ట్రంలోని కాలేజీ లన్నింటిలోను గల విద్యార్థులందరు పరీక్షలలో పాల్గొనకుండా సమ్మె చేస్తున్నట్లు ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆసియా రాజ్యాల సభకు రష్యా, జపాన్‌లకు ఆహ్వానం

పండిట్ నెహ్రూకు శరత్ బోసు సూచన

రోమ్, జనవరి 15—

ఇండొనేసియా సమస్యపై న్యూఢిల్లీలో ఏర్పాటుచేయనున్న ఆసియా రాజ్యాలసభకు రష్యా, జపాన్‌లనుకూడా ఆహ్వానించవలసిందని హెచ్చరిస్తూ, ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు ఇండియన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీనాయకుడు శ్రీ శరత్‌చంద్రబోస్ నేడొక కేబుల్ పంపాడు.

డచ్చి ప్రభుత్వంవారి చర్యను నిశితంగా ఖండించిన రాజ్యాలలో రష్యానుమించినది లేదని, ఇటీవలివరకూ ఆసియా రాజ్యాలన్నింటిలోనికి జపాన్ శక్తివంతమైనదని ఈ కేబులులో శరత్‌బోసు వివరించాడు.

యూరపులో పర్యటనచేస్తున్న శ్రీ శరత్‌బోసు రేపు విమానంలో బయలుదేరి కెయిరో వెడతాడు.

ఆసియారాజ్యాల సభకు లెబనాన్ ప్రతినిధి ప్రయాణం

బీరూట్ జనవరి 15—

ఇండొనేసియా సమస్యపై న్యూఢిల్లీలో జరుగనున్న ఆసియారాజ్యాల సభలో పాల్గొనడానికిగాను విదేశాంగ శాఖకుచెందిన పొలిటికల్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ మహమ్మద్ అలీ హెమాదీ ఎంపుతున్నట్లు లెబనీస్ ప్రభుత్వం ప్రకటించింది ఆయన సోమవారంనాడు ఇండియాకు బయలుదేరుతున్నాడు.

పరిశీలకుని పంపడానికి న్యూజిలెండ్ నిర్ణయం

వెల్లింగ్టన్, జనవరి 13—

ఢిల్లీలో జరగనున్న ఆసియా రాజ్యాలసభ పరిశీలకుని పంపడానికి న్యూజిలెండ్ ప్రభుత్వం నిర్ణయించిందని తాత్కాలిక ప్రధాని మిస్టర్ వాల్టర్ నాష్ నేడు ప్రకటించాడు.

న్యూజిలెండ్ ప్రభుత్వం విదేశాంగ శాఖ అసిస్టెంట్ కార్యదర్శి మిస్టర్ ఫాష్‌షానాహాన్ పరిశీలకుడుగా పంపబడగలడని, అయనకు ఇండియాలోని న్యూజిలెండ్ ట్రేడ్ కమిషనర్ మిస్టర్ ఆర్. యమ్. ఇంగ్లిష్ సహాయకారిగా వుండగలడనికూడా ఆ ప్రకటనలో వివరించబడింది.

ఆఫ్ఘనిస్థాన్ వైఖరి

ఔరంగాబాద్, జనవరి 15—

ఇండియాలోని ఆఫ్ఘనిస్థాన్ రాయబారి సర్దార్ గులామ్ అహమ్మద్ ఒకరోజు ఇక్కడ మకాం చేసినపిమ్మట నేడు ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లాడు.

అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా, ఇండియా ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య సంబంధ బాంధవ్యాలను మరింత పటిష్ఠం చేసుకోడమే ఆఫ్ఘనిస్థాన్ లక్ష్యమని అన్నాడు.

ఇండొనేసియా సమస్యపై ఢిల్లీలో జరుగనున్న ఆసియా రాజ్యాలసభపట్ల ఆఫ్ఘనిస్థాన్ వైఖరి గురించి ప్రశ్నించగా, ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబారి కార్యాలయం చేసిన ప్రకటనలో వివరించబడిన విషయాలను మించి తాను చెప్పవలసిందేమీ లేదని అన్నాడు.

సయాం ప్రభుత్వ చర్యపట్ల నిరసన

బాంగ్‌కాక్, జనవరి 14—

సయాంలోని రాజకీయ పక్షాలన్నింటిలోని పెద్దది అయిన డెమోక్రాటిక్ పార్టీ నేడు మాజీ ప్రధాని ఖువాంగ్ అభయవాంగ్సే అధ్యక్షతన సమావేశమైన సందర్భంలో ఆసియా రాజ్యాల సభకు పండిట్ నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని ఆమోదించనందుకు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తీర్మానించింది

ఢిల్లీ సభకు కనీసం ఒక పరిశీలకునినైనా పంపవలసిందిగా ప్రభుత్వాన్ని ఈ తీర్మానం అర్థించింది.

బాంగ్‌కాక్ యూనివర్శిటీ విద్యార్థి యూనియన్ నేడు సమావేశమై ఢిల్లీ సభలో ఇతర ఆసియా రాజ్యాలతోపాటు పాల్గొనడానికి నిరాకరించినందుకు ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ తీర్మానించింది.

ఏలూరులో రాష్ట్రపతికి స్వాగత సన్నాహాలు

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

మద్రాస్, జనవరి 13—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చెరుకువాడ వెంకటనరసింహమూర్తిగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు చెన్నపురిలో నేటి వుదయం కలుసుకొని ఆయిన పశ్చిమగోదావరిజిల్లా పర్యటన కార్యక్రమాన్నిగురించి ప్రశ్నించగా ప్రస్తుతం జిల్లా అంతటా తాను పర్యటన చెయ్యడానికి వ్యవధిచాలదనీ, తన జన్మస్థలమైన గుండుగొలనుకు ఈనెల 23 వ తేదీన వెళ్ళదలచుకున్నాననీ, ఆ సందర్భంలో ఏలూరులో సాయంత్రం 5-30 లకు బహిరంగసభ ఏర్పాటు చెయ్యవచ్చునని చెప్పారు.

"రాష్ట్రపతికి, వివిధ సంఘాలు సంస్థలు సమర్పించదలచిన, సన్మాన, వినతిపత్రాలు బహిరంగసభలో చదవడానికి అవకాశం చాలదు. గనుక, జిల్లాకాంగ్రెస్ సంఘానికి ముందుగా పంపితే వాటిని రాష్ట్రపతికి అందజెయ్యడానికి వీలవుతుంది.

"ఈనెల 22, 23 తేదీలలో ఏలూరులో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర జాతీయ కార్మిక మహాసభ ప్రతినిధి, ప్రేక్షకులకూడా, సదరు బహిరంగసభలోనే, రాష్ట్రపతి తన సందేశాన్ని తెలియజేస్తారు కాన, జిల్లా ప్రజలందరూ, కార్మిక ప్రతినిధులూ, బహిరంగసభకువచ్చి, నాటికార్యక్రమం జయప్రదమొనర్చి, రాష్ట్రపతికి గౌరవాంజలి సమర్పించకోరుచున్నాను."

యాంగ్సీ నది వైపుగ కమ్యూనిస్టు సైనిక దళాల అతి శీఘ్ర పురోగమనం

నాన్‌కింగ్‌కు 120 మైళ్లలోని హువైయువాన్ ఆక్రమణ

టిన్‌సిన్‌లోని ప్రభుత్వ సేనానిని ఖైదీగా పట్టుకొని నగరాన్ని పూర్తిగా ఆక్రమించుకొన్నామని ప్రకటన

షాంగ్‌హై, జనవరి 15—

నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 120 మైళ్ళదూరంలోని హువైయువాన్‌ను కమ్యూనిస్టు సేనలు వశపరుచుకొన్నవని అనధికారవార్తలమూలంగా తెలుస్తున్నది.

కొన్ని కమ్యూనిస్టు దళాలు యాంగ్సీ నదివైపుగా పురోగమిస్తున్నవని, నాన్‌కింగ్‌నుంచి, హాంకౌకు మధ్య 600 మైళ్ళదూరంలో ఎక్కడైనా అవి యాంగ్సీనదిని దాటవచ్చునని నాన్‌కింగ్‌నుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నవి. అయితే ఈ వార్త లింకా ధ్రువపడలేదు.

తమ బలాలు టిన్‌సిన్ నగరాన్ని పూర్తిగా ఆక్రమించుకొని, అక్కడి ప్రభుత్వ సేనానిని ఖైదీగా పట్టుకొన్నామని కమ్యూనిస్టు రేడియో ప్రకటించింది.

కమ్యూనిస్టు సైన్యాల ఒత్తిడి మూలంగా హువైయువాన్ చుట్టూవున్న స్థానాలనుంచి ప్రభుత్వ సైనికదళాలు ఉపసంహరించుకొన్నట్లు ఇంతకుముందు వచ్చినవార్తలు తెలుపుతున్నవి.

జనరల్ లియెన్-ఇన్ నాయకత్వంలోని ఆరవ ప్రభుత్వసైన్యం నాన్‌కింగ్‌కు వాయవ్యంగా వున్న ఈ ప్రాంతంనుంచి ఉపసంహరించు కొంటున్నది. ప్రభుత్వ సైన్యంలోని రేడియో అపరేటర్లను పంపివేసినందున, ఈ సైన్యానికీ, నాన్‌కింగ్‌లోని చైనీస్ ప్రభుత్వ సేనానులకు మధ్య రేడియోద్వారా వార్తలు నడవడం లేదని తెలుస్తున్నది.

టిన్‌సిన్ ఆక్రమణ

ఉన్ని టోపీలు ధరించిన కమ్యూనిస్టు సైనికులు ఒక క్రమబద్ధమైన పద్ధతిలో నేడు టిన్‌సిన్ నగరాన్ని ఆక్రమించుకున్నారు.

టిన్‌సిన్ జనాభా 20 లక్షలు. టిన్‌సిన్ నగరంలో విజయప్రవేశంచేస్తూ, తమ తుపాకులను విజయసూచకంగా గాలిలోనికి ప్రేల్చుకుంటూ నగరవీధులలో ఊరేగుతూ వెళ్ళినపుడు ప్రభుత్వ సైనికులు ప్రతిఘటించలేదట.

టిన్‌సిన్‌లో ప్రభుత్వసైనికుల తుది ప్రతిఘటన రైలుస్టేషన్‌కు తూర్పున, పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిందని, ఆ తర్వాత బ్రిటిష్ ప్రాంతంగుండా కమ్యూనిస్టులు నగరంలోకి చొరబడ్డారని రాయిటర్ విలేఖరి, నగరంనుంచి వెళ్ళిపోవడానికి ముందు తెలియజేశాడు.

కమ్యూనిస్టుల ప్రవర్తన అమోఘం

టిన్‌సిన్‌లోని అమెరికన్ కాన్సల్ యునైటెడ్ స్టేట్స్ విదేశాంగశాఖకు ఒక వర్తమానాన్ని పంపిస్తూ, కమ్యూనిస్టులు నగరాన్ని ఆక్రమించుకొన్న పద్ధతి అమోఘంగా వున్నదనీ, నగరంలోని అమెరికన్ పౌరులందరు క్షేమంగా వున్నారనీ తెలిపింది.

టిన్‌సిన్ సేనాని ఖైదీ

టిన్‌సిన్‌లోని ప్రభుత్వసేనాని జనరల్ చెన్ చాంగ్‌చీని ఖైదీగా పట్టుకున్నామనీ, నగరాన్ని రక్షిస్తున్న ప్రభుత్వ సైన్యాలన్నీ నిశ్శేషం చెయ్యబడినవనీ శాన్‌ఫ్రాన్సిస్కోలో నేడు వినిపించిన కమ్యూనిస్టు రేడియో ప్రకటన తెలుపుతున్నది.

ఇండొనీసియా భవితవ్యం

యునైటెడ్‌స్టేట్స్ కొత్త పథకం ఏవిధంగా చూచినా అమలుజరపడానికి సాధ్యమైనట్టిదని నెదర్లెండ్సు ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

హేగ్, జనవరి 16—

ఇండొనీసియాలో రాజకీయ పరిస్థితులను చక్కబరచి, పునర్నిర్మాణాన్ని కొనసాగించడానికి యునైటెడ్‌స్టేట్స్ రేపటి భద్రతా సంఘ సమావేశంలో ప్రవేశపెట్టనున్న ప్రణాళిక ఏ విధంగా చూసినప్పటికీ ఆచరణకు సాధ్యం కాబోదు" అని ఒక డచ్ ప్రభుత్వప్రతినిధి నేడు అన్నాడు.

డచ్‌వారు తాము ఆక్రమించుకొనివున్న ప్రాంతాలన్నింటినీ రిపబ్లికనులకు తిరిగి యిచ్చివేయడంవల్ల ఇండొనీసియాలో ప్రజాస్వామిక సూత్రానుగుణ్యంగా ఎన్నికలు జరపడం అసంభవం కాగలదని ఇత డన్నాడు.

పశ్చిమ యూరోపియన్ రాజ్యాలలోవలె ఇండొనీసియాలో విచ్ఛిన్నంగా, ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా ఎన్నికలు జరపడానికి అవకాశం లేదని ఇతడు అన్నాడు.

అమెరికా ప్రతిపాదించనున్న కొత్తప్రణాళిక ప్రతులు భద్రతాసంఘ సభ్యులమధ్య నిన్న పంచబడినవి. యునైటెడ్‌స్టేట్సు క్యూబా, కెనడా, నార్వే ప్రతినిధి వర్గాలు జరిపిన సంభాషణల ఫలితంగా తయారైన ఈ ప్రణాళిక నాలుగు ముఖ్యసూచనలను చేస్తున్నది.

మొదటిది: డచ్‌వారు వెన్వెంటనే సైనిక చర్యలు విరమించాలి. వివాద పరిష్కారంలో ఇండొనీసియన్లు సహకరించాలి.

రెండవది: ఇండొనీసియన్ రాజకీయ ఖైదీలనందరను విడుదల చెయ్యాలి.

మూడవది: ఇండొనీసియా యునైటెడ్ స్టేట్సు సంస్థాపన విషయమై 1949 మార్చి మొదటితేదీ లోపుగా ఉభయపక్షాలు ఒక ఒడంబడికకు రావాలి. 1949 సెప్టెంబర్ మొదటితేదీలోపుగా రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు పూర్తిచెయ్యాలి.

నాలుగవది: అమెరికా సూచించిన పథకాన్ని అనుసరించి, నెదర్లెండ్సు ఇండొనీసియాపై తనకుగల సర్వస్వతంత్రాధికారాన్ని ఇండొనీసియనులకు తిరిగి అప్పగించాలి.

ఈ ప్రణాళికను గురించి మిత్రరాజ్య సమితిలోని ఇండొనీసియన్ ప్రతినిధులు అమెరికాలోని ఇండియా రాయబారితో నిన్నరాత్రి న్యూయార్కు నగరంలో చాలసేపు చర్చించారు.

సర్ బి. రామారావు నేడు విమానంలో వాషింగ్టన్‌కు వెళుతున్నాడు. ఈ ప్రణాళికను గురించి, ఈయన అమెరికన్ విదేశాంగశాఖ ఉద్యోగులతో సంభాషిస్తారు.

పించలేదని, సర్వస్వతంత్రాధికారం మార్పు విషయంలో ఏవో గడువులు నిర్ణయించడం అంతా అగమ్యంగావుందని ఆస్ట్రేలియా ప్రతినిధి విమర్శించాడు.

రిపబ్లికన్ లక్ష్యాలకు అనుగుణంగా భద్రతా సంఘానికి ఆమోదకరంగావుండదగు తీర్మానం ముసాయిదా సిద్ధం చెయ్యడానికి ఇండియా రాయబారి సర్ బి. రామారావు తరచుగా అమెరికన్, ఆస్ట్రేలియన్, బ్రిటిష్, చైనీస్, ఇండొనీసియన్ ప్రతినిధులతో సంభాషిస్తువచ్చాడు.

ప్రభుత్వ కార్యకలాపాలను యథాప్రకారం నిర్వహించడానికి వీలుగా రిపబ్లిక్ నాయకులను వెంటనే విడుదలచెయ్యాలని, త్రైరాజ్య మధ్యవర్తిసంఘం పర్యవేక్షణలో డచ్ సేనల ఉపసంహరణ జరగాలని, ఎన్నికలకు, రిపబ్లిక్‌కు సర్వస్వతంత్రాధికార ప్రదానానికి, ఇండొనీసియా నుంచి పూర్తిగా డచ్‌సేనల ఉపసంహరణకు సాధ్యమైనంత తక్కువకాలపరిమితిగల గడువులను నిర్ణయించాలనీ భద్రతాసంఘం నిర్ణయాలను ఉభయపక్షాలు సరిగా అమలు జరిపేదీ, లేనిదీ పర్యవేక్షించడానికి త్రైరాజ్యసంఘాన్ని అప్పగించాలనీ ఇండియా—అమెరికన్, బ్రిటిష్, ఆస్ట్రేలియన్, చైనీస్ ప్రతినిధివర్గాలకు సూచనలు చేసింది. ఈ సూచనలు, ఆయాదేశాల ప్రతినిధుల భావాలు ప్రతిఫలించాయి.

తీర్మానం ముసాయిదా తయారుచేయడంపై అమెరికన్ ప్రతినిధి డాక్టర్ జెస్సప్, ఇండియా రాయబారితో సంభాషించాడు.

సమావేశం సోమవారం నాటికి వాయిదా వేయబడింది.

భద్రతాసంఘంలో చర్చ

లేక్‌సక్సెస్, జనవరి 15—

భద్రతాసంఘం నిన్న ఇండొనీసియా సమస్యపై చర్చ జరిపినపుడు 1950 జనవరి మొదటితేదీ నాటికి ఇండొనీసియా యునైటెడ్ స్టేట్సుకు రాజ్యాధికారం అప్పగించ పెట్టడానికి నెదర్లెండ్సు ప్రభుత్వం యోచిస్తున్నదని డచ్ ప్రతినిధి డాక్టర్ వాన్‌రోయెన్ చెబుతూ, రిపబ్లిక్ నాయకులను నిర్బంధంలో వుంచడాన్ని సమర్థించాడు.

ఇప్పటికే విషమించినపరిస్థితిని మరింత క్లిష్టం గావించిందని బర్మా ప్రతినిధి సోన్యూస్ అన్నాడు.

డచ్ బలాలు రెన్విల్లీ ఒడంబడిక షరతుల ప్రకారం తమ తొల్లిటిస్థానాలకు తరలిపోవాలని క్యూబా ప్రతినిధి పీనావ్ ఆల్వెక్టో అల్వరెజ్ అన్నాడు.

డచ్ ప్రతినిధి ప్రకటనలో కొత్త ఏమీ కని[illegible]

కరెన్ విప్లవకారులతో బర్మీస్ ప్రభుత్వ సైనికుల సంఘర్షణ

100 గురు విప్లవకారుల మరణం

రంగూన్, జనవరి 14—

రంగూన్‌కు 15 మైళ్ళ నైరుతిగావున్న నదీతీర నగరం "ట్వాంటే"లో ఆరు గంటలసేపు జరిగిన యుద్ధంలో 100 మంది కరెన్ విప్లవకారులు బర్మా మిలిటరీ పోలీసుల చేతిలో మరణించారని తెలుస్తున్నది. నిన్న బర్మా మిలిటరీ పోలీసు కేంద్రంపై 400 మంది కరెన్ విప్లవకారులు దాడిచెయ్యగా ఈ పోరాటం జరిగిందని తెలుస్తున్నది.

చౌంగ్‌జో పునరాక్రమణ

దక్షిణ బర్మాలో మౌల్మీన్‌కు దగ్గరగావున్న బిలాంగున్ దీవిలో ముఖ్య నగరం చౌంగ్‌జోను ప్రభుత్వసేనలు తిరిగి ఆక్రమించుకున్నట్లు బర్మా ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

ఈ దీవిని కరెన్ విప్లవకారులు గత మంగళవారంనాడు స్వాధీనం చేసుకున్న సంగతి పాఠకులకు విదితమే.

ప్రభుత్వ సేనలు మౌల్మీన్‌కు దక్షిణంగా తాంజీజియత్‌వైపు పురోగమిస్తున్నట్లు అదే ప్రకటనవల్ల తెలుస్తున్నది.

బియ్యం, టేకు ఎగుమతులు

రంగూన్, జనవరి 14—

ఈ ఏడాది బర్మా ప్రభుత్వానికి బియ్యం, టేకు ఎగుమతులవల్ల 670 లక్షల రూపాయలు లాభం కలుగవచ్చునని అంచనా వేయబడిందని బర్మా ప్రభుత్వోద్యోగి ఒకరు వివరించాడు.

బర్మా ప్రభుత్వోద్యోగుల సమ్మె?

రంగూన్, జనవరి 14—

ప్రభుత్వం కరువుభత్యాలను తగ్గించినందుకు అసమ్మతి సూచకంగా సమ్మెచేయడానికి రేపు 30 వేల మంది ప్రభుత్వోద్యోగులు సమావేశమై నిర్ణయించగలరని తెలుస్తున్నది.

ఫ్రెంచివారి కోరికకు బావోడై నిరాకరణ

ఫ్రెంచి మంత్రివర్గానికి ఆశ్చర్యం

బావోడైని సమాధానపరచడానికి హైకమిషనర్ తుది యత్నం

పారిస్, జనవరి 14—

ఇండో-చైనా విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం తన వాగ్దానాలను నెరవేర్చేవరకు వియత్‌నామ్ ప్రభుత్వాన్ని నిర్వహించవలసిందనే కోరికను మాజీ చక్రవర్తి బావోడై నిరాకరించడంచేత, ఫ్రెంచి మంత్రివర్గం దానినిగురించి యోచించడానికి సమావేశం జరిపారు.

మాజీ చక్రవర్తి బావోడై ఆశ్చర్యకర నిర్ణయం ఫ్రెంచిప్రభుత్వాన్ని చిక్కులో పెట్టింది. తత్ఫలితంగా కమ్యూనిస్టు నాయకుడు హోచిమిన్‌తో సంభాషణలు జరపవలసిందనే సోషలిస్టు పార్టీ వాదు తిరిగి వత్తిడిచేస్తున్నారు.

ఇండో-చైనాలో ఫ్రెంచి హైకమీషనర్ లియోన్ పిగ్నన్ ఆదివారంనాడు బావోడైని కలుసుకొని, సమాధానం పొసగించడానికై చివరి యత్నం చెయ్యగలడు.

అమెరికా నగరాలకు యాటంబాంబుల రక్షణ

ఏమీలేదని ముగ్గురు వైజ్ఞానికుల వివరణ

చికాగో, జనవరి 13—

ప్రఖ్యాత అమెరికన్ వైజ్ఞానికులు ముగ్గురు అమెరికన్ మెడికల్ అసోసియేషన్ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ జపాన్ దీవులలోని నగసాకిలో కంటె ఎక్కువగా అమెరికా నగరాలు ఆటంబాంబులబడికి ఆగలేవనే అభిప్రాయాన్ని ప్రకటించారు. ఈ వ్యాసాన్ని వ్రాసిన డాక్టర్ ఆర్. యస్. స్టోన్, డాక్టర్ లియాన్ జాకబ్‌సన్, డాక్టర్ జె. గారెట్ ఎలెనాలు. ఇక ముందు తయారయ్యే యాటంబాంబులు పెద్దవిగా వుండగలవని రేడియో ధార్మికశక్తి కలిగిన కణాలను ఆయుధాలుగా ఉపయోగించడం విషక్రిములను వ్యాపింపచేస్తూ యుద్ధం చేయటం వంటి ప్రమాదకరమైన వేననే అభిప్రాయాన్ని ప్రకటించారు.

బ్రిటన్-పోలెండ్ వాణిజ్య ఒడంబడిక

వార్సా, జనవరి 14—

పోలెండుతో 26 కోట్ల పౌనుల వాణిజ్యం చెయ్యడానికి బ్రిటన్ పంచవర్ష వాణిజ్య ఒడంబడికపై నేడు సంతకాలు చేసింది. యుద్ధం అయిన తరువాత తూర్పు యూరోప్ రాజ్యాలతో బ్రిటన్ ఇంత దీర్ఘకాలపు ఒడంబడిక చేసుకోవడం ఇదే తొలిసారి

ఈ ఒడంబడికవల్ల పోలెండుకు బ్రిటన్ రష్యాకన్నా పెద్ద ఖాతాదారు కాగలదని తెలుస్తున్నది.

అఫ్ఘనిస్తాన్‌తో పర్షియా వివాదాలు

త్వరలో పరిష్కారంకావచ్చునని పర్షియా ప్రధాని ఆశాభావం

టెహరన్, జనవరి 14—

పర్షియా ప్రధాని మహమ్మద్ సయ్యద్ మరాఘీ, రాయిటర్ విలేఖరితో సంభాషిస్తూ హిరామండ్ నదీజలాలను గురించి అఫ్ఘనిస్తానంతో గల వివాదాలు సామరస్యంగా పరిష్కరించబడగలవనే ఆశాభావాన్ని ప్రకటించాడు.

ఇతర దేశాలతో పర్షియా సంబంధాలనుగురించి ప్రస్తావించి ముస్లిం దేశాలన్నింటితో సన్నిహితమైన సత్సంబంధాలు నెలకొన్నవనీ, సోవియట్ యూనియన్, బ్రిటన్, అమెరికాలతో స్నేహసంబంధాలున్నట్లుగా భావింపబడుతున్నదని వివరించాడు.

1 వ పేజీ తరువాయి

డర్బన్ చిత్రవధ వివరాలు

వడదానికై ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ వారు, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌వారు జోహాన్స్‌బర్గ్‌లో సమావేశమై నిశ్చయించారు.

ఆఫ్రికన్ ఆదివాసుల అత్యాచారం వివరాలు

భారతీయులపై ఆఫ్రికన్ ఆదివాసుల అత్యాచారం గురువారం ప్రారంభమైంది. శుక్రవారం నాటు ఇవి అత్యంత దారుణ స్వరూపం దాల్చింది. పోలీసువారు ఒకచోట గుంపులను చెదరగొట్టగా, మరొకచోట అల్లరి జరిగింది.

భారతీయుల కుటుంబాలు వారి యిళ్ళలోనే సమూలంగా హత్యచెయ్యబడ్డాయి. కొన్ని వీధులు పూర్తిగా భస్మీపటలం చెయ్యబడ్డాయి.

మొన్నరాత్రి ఉపద్రవంగా గాలివాన పడడంతో అల్లరులు కొంతసేపు తగ్గినట్లు కనిపించింది. కాని, ఆనిమ్మట ఆఫ్రికన్ ఆదివాసులు అడవి మనుష్యులవలె ఉద్రేక పూరితమైన వినాదాలు చేస్తూ కర్రలతో, ఈటెలతో బాయ్‌నెట్‌లుగల పోలీసులను సయితం ఎదుర్కొని అత్యాచారం జరిపారు.

పోలీసులు ఒకచోట గుంపులపై తుపాకులు కాల్చగా ఏడుగురు గాయపడి రోడ్డుమీద పడిపోయారు. మిగిలినవారు పారిపోయారు.

నగరంలోని ఆస్పత్రి యుద్ధరంగంలోని ఆస్పత్రివలె, వెంటవెంటనే గాయపడ్డవారికి కట్లు కట్టి అదావిడిగా పనిచేసింది.

ఆఫ్రికన్ ఆదివాసుల దారుణకృత్యాలకు భయపడ్డ భారతీయులు పోలీస్‌స్టేషన్‌లలో, ఆస్పత్రులలో గుమికూడారు.

భారతీయుల యిళ్లు, దుకాణాలుగల వీధులకు వీధులే తగులబెట్టబడ్డాయి. వేలకొలది ఆఫ్రికన్‌లు ఆవేశపరవశులై హింసాకాండ జరిపారు. కొందరు భారతీయులను వారి యిళ్ళల్లో, దుకాణాలలో బంధించి, తలుపులకు తాళాలువేసి, పిమ్మట వాటికి నిప్పుపెట్టారు. చేతికందిన భారతీయులందరినీ చంపారు. ధనవంతుల యిళ్లు దోచుకున్నారు.

తమ మీదకూడా ఆఫ్రికన్‌లు ముట్టడి జరపగలరనే భయంతో యూరపియన్‌లు తుపాకులను, తుపాకిగుండ్లను అమ్మేదుకాణాలవద్ద క్రిక్కిరిసి చేరారు. మూటముల్లెకట్టుకొని, వీరైనంతమంది ఎక్కిన మోటారుకారులు అమితవేగంతో నగరంనుంచి వెళ్ళిపోయాయి.

ఒకచోట భారతీయ వర్తకుని షాపును పెట్రోలుపోసి తగులబెట్టారు. అతడు, ఇంకా పదిమందితో ఒక యింటిలో తగిన బందోబస్తుతో వున్నాడు. ఈలోగా పోలీసువారువచ్చి, గుంపును చెదరగొట్టి, వారిని కాపాడారు. ఈ పదిమందిలో ఇద్దరు నాలుగు, మూడు సంవత్సరాల పిల్లలు. వీరికి గాయాలు తగిలాయి.

మొన్న రాత్రి ఆస్పత్రిలో పన్నెండుగురు సర్జన్‌లు విరామంలేకుండా పనిచేశారు. గాయపడ్డ భారతీయుల, ఆఫ్రికన్‌ల శ్రైవర్‌లు పెద్దబారులుగా పెట్టబడ్డాయి.

పదకొండుగురు యూరపియన్‌లకు కూడా—వీరిలో తొమ్మండుగురు పోలీసువారు—గాయాలు తగిలాయి.

శరణార్థుల శిబిరం

కల్లోలం తీవ్రతరంగా జరిగిన కాటోపేట పోలీసుస్టేషన్ వద్ద శరణార్థుల శిబిరం నెలకొల్పబడింది. భయ విహ్వలులైన భారతీయులకు అన్నవస్త్రాదుల సౌకర్యాలు కూర్చడానికై కార్పొరేషన్‌వారు సైనికుల రక్షణ కింద తీసుకు వెళుతున్నారు.

ఆఫ్రికన్‌లు జరిపిన దురాగతాలకు మూలకారణం ఇంకా తెలియదుగాని, తమకు హక్కులు లేవనే కోపోద్రేకాలే హేతువై వుంటుందని భావించబడుతున్నది.

బూడిద అయిపోయిన ఇళ్ళలోనుంచి కాలిపోయిన భారతీయుల శవాలు నిన్నరాత్రివరకు వెలికి తియ్యబడుతూనే వున్నాయి.

శరణార్థుల శిబిరాన్ని కూడా ముట్టడించడానికి యత్నం

నిన్న ఒక శరణార్థుల శిబిరంపై ఆఫ్రికన్‌లు అకస్మాత్తుగా ముట్టడించబడానికి ప్రయత్నించగా పోలీసువారు బాయ్‌నెట్‌లతో తార్జిచేశారు

భారతీయులు చంకలలో పిల్లలను పెట్టుకొని అన్నిదిశలా పరుగెత్తిపారిపోయారు. కొందరు 50 అడుగుల లోతుగల వాగులను సయితం దూకి ప్రాణాలను దక్కించుకోడానికి పరుగెత్తారు.

సుమారు 2000 మంది భారతీయులు గల మరొక శరణార్థుల శిబిరాన్ని కూడా ముట్టడించడానికి సాయుధులైన ఆఫ్రికన్‌లు ప్రయత్నించినట్లు తెలుస్తున్నది.

తగులబడ్డ యిళ్ళలో కాలిపోయిన శవాల దృశ్యం హృదయ విదారకంగావుంది.

ఆస్తినష్టం సుమారు మూడులక్షల స్టెర్లింగులు వుండగలదని అంచనా వేస్తున్నారు.

భారతీయుల ప్రాంతాలను చూచిన ఒక పత్రికా విలేఖరి ఇలా అన్నాడు:

"ఇంచుమించు ప్రతి యిల్లు విధ్వంసమై వుంది. అనేకగృహాలు ఇంకా తగలబడుతూనే వున్నాయి.

"వృద్ధులు, స్త్రీలు, బాలబాలికలు అసంఖ్యాకంగా శరణార్థుల శిబిరాలకు పోతున్నారు. వారి ముఖాలలో మృత్యువు కనిపిస్తూంది."

ప్రజలకు నాయకుల శాంత వచనాలు

నాన్ యూరపియన్ రాజకీయ నాయకులు, మత గురువులు ఇండియన్, ఆఫ్రికన్‌వర్గాల ఉద్రేకాల్ని చల్లార్చడానికి విజ్ఞాపనలు చేస్తున్నారు.

నేటాల్ ఆఫ్రికన్ కాంగ్రెస్, నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ సంస్థల కోరికపై ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ఎ. బి. జూమా జోహాన్స్‌బర్గ్‌నుంచి డర్బన్ వెళుతున్నారు. డర్బన్‌లో హింసాకాండ జరగడంగురించి విచారణజరిపి, విద్వేషాల్ని మాన్పించడానికి ఈయన ప్రయత్నించగలడు.

ఆయన ఇలా అన్నాడు:

"ఈ దౌర్జన్యాలను మానవలసిందని నేను ఉభయవర్గాలకు విజ్ఞప్తి చేయవలసివుంది. హింసాకాండవల్ల ఎట్టి సమస్య పరిష్కారంకాదు. పైగా ఉద్రేకాలు, విద్వేషం ఎక్కువ పెరగగలవు. దానివల్ల ఎవరికి ప్రయోజనంలేదు.

"మనం ఎట్టి రాజకీయ ప్రచారాలకు బలికాకూడదు. మనం వివేకవంతులం, బాధ్యతాయుతులం. అందుచేత, ఆ విధంగా ప్రవర్తించాలిగాని, పశుప్రాయంగా వర్తించరాదు."

ఇతరప్రాంతాలలో ఆందోళన

నేటాల్ డిప్యూటీపోలీసు కమిషనర్ లెఫ్టినెంట్ జనరల్ టి. సి. వాన్ రాయెన్ ఇలా అన్నాడు:

"ఇప్పుడు పరిస్థితి శాంతపడింది. పీటర్ మారిట్జ్‌బర్గ్ మున్నగు నగరాలలోకూడా హింసాకాండ ప్రారంభం కాగలదని వదంతిగావుంది. వాటినుంచి వార్తలకై ఎదురుచూస్తున్నాను."

పీటర్ మారిట్జ్‌బర్గ్ నగరం డర్బన్‌కు 30 మైళ్ళ దూరంలో కలదు.

నిన్న ట్రాన్స్‌వాల్‌నుంచి 200 మంది పోలీసులు విమానాలలో డర్బన్ చేరారు. ఇంకా కొన్ని విమానాలు పోలీసులతో వస్తున్నాయి.

"డర్బన్ సంఘటనలపట్ల తీవ్రవైఖరి వహిస్తున్నాము"

దక్షిణాఫ్రికా మంత్రి ప్రకటన

దక్షిణాఫ్రికా న్యాయశాఖమంత్రి సి. ఆర్. స్వార్ట్ ఇలా అన్నాడు:

"డర్బన్ సంఘటనలపట్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీవ్రవైఖరి వహిస్తున్నది.

"ఇటువంటి దారుణచర్యలు ఎందుకు జరిగాయో నని ప్రభుత్వం, ముఖ్యంగా నేను, తెలుసుకోడానికి ఆతురత చెందుతున్నాము. భావిలో ఇటువంటి సంఘటనలకు అవకాశంలేకుండా మేము అవసరమైన అన్నిచర్యలను తీసుకుంటున్నాము.

"నిన్న యూనియన్ రక్షణదళాలను సయితం డర్బన్‌కు తీసుకురావలసిన అవసరం ఏర్పడింది."

కల్లోలం ఫలితంగా డర్బన్‌లో సారాదుకాణాలన్నీ మూసివెయ్యబడ్డాయి.

నేటాల్ ఇండియన్ కాంగ్రెస్‌వారు నిన్న వొక ప్రకటనచేస్తూ, భారతీయులు ఉద్రేకపూరితులు కావలదనీ, కొట్లాటలలో పాల్గొనవలదనీ విజ్ఞాపన చేశారు.

శాంతిస్థాపనకు సంపూర్ణంగా సహకరించగలమని కూడా పోలీసువారికి కాంగ్రెస్ నాయకులు వాగ్దానమిచ్చారు.

దక్షిణాఫ్రికన్ యూనియన్ సైన్యాలలో నేటి సైనికులనే కల్లోల నివారణకు వినియోగించడానికై గవర్నర్ జనరల్ గిడియోన్ బ్రాండ్‌వాన్ జైల్ అనుమతి యిచ్చారు.

హింసాకాండ ప్రారంభమైనవైనం

గురువారంరాత్రి ఒక బస్సుస్టాండువద్ద క్యూలో నిలబడ్డ ఒక దుకాణదారునికి, ఒక ఆఫ్రికన్ ఆదివాసునికి ఘర్షణ జరిగింది.

ఇండియన్ దుకాణదారుడు ఆఫ్రికన్ వ్యక్తిని కొట్టాడట. ఈ బస్సు స్టాండు డర్బన్ మధ్యలో గల ఇండియన్ మార్కెట్‌లో వుంది.

ఆఫ్రికన్‌వ్యక్తిని ఇండియన్ దుకాణదారుడు కొట్టాడన్న సంగతి వెంటనే మార్కెట్ అంతా వ్యాపించింది. అవలంగా, చేతికి దొరికిన ప్రతి ఆయుధంతో మార్కెట్‌లోని ఇండియన్, ఆఫ్రికన్ వ్యక్తులమధ్య పోరాటం విజృంభించింది.

తత్ఫలితంగా, ఇక్కడికి సమీపాన గల ఆఫ్రికన్ మార్కెట్‌లో, బస్సుక్యూలలో, చివరకు మునిసిపల్ బ్యారక్‌లలో కొట్లాటలు చెలరేగాయి.

బస్సులలో చాలాభాగం డ్రయివర్లు, కండక్టర్లు ఇండియనులు కావడంచేత, వాటిపై ఆఫ్రికన్‌లు రాళ్లు రువ్వారు. వాటిని ఆపి, ఇండియనులపై ముట్టడిజరిపి, బస్సులను కారులను విధ్వంసం చేశారు.

కొట్లాటలు ప్రారంభంకావడాన్ని చూచిన ఒక విలేఖరి యిలా అన్నాడు:

"కల్లోల ప్రాంతంలో పోలీసువారు తిరుగుతూ వుండగా ఒక సందులో కొన్నిపందలమంది గల ఆఫ్రికన్‌ల గుంపు కనిపించింది. పోలీసులు వారిపై సుమారు 50 రౌండ్లు కాల్చారు. ఆఫ్రికన్‌లు పారిపోయారు.

"పిమ్మట చాటుమాటున దాగివున్న ఆఫ్రికన్‌లను సైకిలగి ఇండియనులు కొట్టడానికి పూనుకున్నారు."

పశ్చిమ బెర్లిన్ సిటీ కౌన్సిల్

సమావేశం ప్రారంభం

బెర్లిన్, జనవరి 14—

పశ్చిమ బెర్లిన్ సిటీ కౌన్సిల్ అమెరికన్ భాగంలో నేడు సమావేశం కావడంతో ప్రజలు అమితోత్సాహంతో సిటీ హాలులో చేరారు.

ఈ సిటీ కౌన్సిల్ సభ్యులు రెండు సంవత్సరాలపాటు అధికారంలో వుండగలరు.

[illegible]

పాలస్తీనా: వారంరోజులలో సంధి ఒడంబడిక సంభవం

రోడ్స్‌దీవిలో చర్చల పరిణామంపై బంచ్ సంతృప్తి

రోడ్స్, జనవరి 15—

పాలస్తీనాలో అరబ్ యూదు శాంతి ఒడంబడికపై వచ్చే ఏడు రోజులలోను చేవ్రాళ్లు జరగవచ్చునని రాయిటర్ విలేఖరి ఎలెక్స్ వేలెంటైన్ వ్రాస్తున్నారు.

సేనల ఉపసంహరణనుగురించి, శాంతిసంధి నమలుజరపదగు విధానాలను గురించి ఉభయపక్షాలు నేడు చర్చించనున్నవట.

యూదు అరబ్ ప్రతినిధివర్గాల మధ్య నేడు జరుగుతున్నది మూడవ సమావేశం. ఈ సమావేశంలో చర్చకు రానున్న సైన్యాల ఉపసంహరణ శాంతి సంధి షరతులనిర్ణయం ఈ రెండే మరి గడ్డయిన విషయాలు అని, వీటిపై ఒడంబడిక కుదిరితే, సంప్రతింపులలో అతిక్లిష్టమైన ఘట్టం గడిచిపోయినట్లే కాగలదని మిత్రరాజ్యసమితి వర్గాలవారు నేడు జోస్యం చెబుతున్నారు.

సేనల ఉపసంహరణ జరిగేటందుంలో, నెగెవ్ ఉత్తర భాగంలో ఫాలుజాదగ్గర గత అక్టోబర్ నెలనుంచీ చిక్కుపడిన ఈజిప్షియన్ సైనికదళం ఉపసంహరణకు కూడా ఏర్పాట్లు చెయ్యబడగలవను కొంటున్నారు.

నిన్న రాత్రి సంభాషణలకు పిమ్మట ఉభయపక్షాల ప్రతినిధులు సర్వముఖాలతో బయటికి వచ్చారు.

"లేక్‌సక్సెస్‌నుంచి బయలుదేరడానికి ముందు ఇవి జయప్రదంగా జరగగలవని ఆశించాను ఇప్పుడు నాకు చాలాప్రోత్సాహంగా వున్నది." అని పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్‌రాల్ఫ్‌బంచీ అన్నాడు.

నిన్నరాత్రి కూడా యూదు, ఈజిప్షియన్ ప్రతినిధులు రెండు వర్గాలుగానే సమావేశమైనారు డాక్టర్ బంచీ, ఉభయవర్గాలమధ్య వారివారి అభిప్రాయాలను కనుగొంటూ వచ్చాడు.

ఈజిప్షియన్ ప్రతినిధులకు, యూదు ప్రతినిధులకు వేర్వేరుగా విందులు చేశాడు.

ఉభయ ప్రతినిధివర్గాలనాయకులు సైనికుల ఉపసంహరణకు, శాంతిసంధి షరతులనిర్ణయానికి సంబంధించిన విషయాలను గురించి డాక్టర్ బంచితో ప్రయివేటుసమావేశాలు జరిపారు.

ఈ సమావేశాలు రేపుకూడా జరగవచ్చుననీ, సోమవారంనాడు తిరిగి ఉభయపక్షాల ప్రతినిధులు కలుసుకోవచ్చుననీ ఒక అభిజ్ఞవర్గంవారు అన్నారు.

సమాలోచనల పరిణామాన్ని తెలియజేసి, తమ ప్రభుత్వంనుంచి కొత్త ఆదేశాలను పొందడానికి ఇస్రాయల్ ప్రతినిధివర్గం సభ్యులు కర్నల్ యగల్ యాడిన్, ఎలియాస్ శాసన్‌లు నేడు విమానంలో టెలివీవ్‌కు వెళ్ళారు వీరు తిరిగి రేపు రోడ్సుకు వస్తారు.

డాక్టర్ బంచీ ప్రతినిధి ట్రాన్స్‌జోర్డాన్‌కు వెళ్లి, రక్షణ మంత్రిని, తాత్కాలిక ప్రధాన మంత్రిని కలుసుకొని, ఇస్రాయల్, ఈజిప్టు సంప్రదింపులలో పాల్గొనవలసిందని కోరాడు.

ఆ తర్వాత ఈ చర్చలపట్ల ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వానికి ఆసక్తి ఎక్కువగా వున్నదనే తాను నమ్ముతున్నానన్నాడు.

ఎప్పటికప్పుడు ఈ చర్చలనుగురించి తాము ట్రాన్స్ జోర్డాన్ ప్రభుత్వానికి తెలుపుతూ వుంటామనికూడా ఇతడు అన్నాడు.

జెరూసలెంపై విమానదాడి హెచ్చరిక

జెరూసలెంలో నేటిరాత్రి మూడు గంటలకు 40 నిమిషాలపాటు ఒక విమానదాడి హెచ్చరిక జరిగింది. అయితే ఎక్కడా బాంబులు పడలేదట.

జెరూసలెంపై నేడు ఒక విమానం ఎగురగా అరబ్ లీజన్ దళాలు దానిపై కాల్పులు జరిపినవని ట్రాన్స్‌జోర్డాన్ ఆధీనంలోని రామల్లా రేడియో నేడు ప్రకటించింది.

ఇస్రాయల్‌పై యుద్ధానికి జర్మన్ ఖైదీల విడుదల

ఇస్రాయల్‌పై యుద్ధానికి 38,000 మంది జర్మన్ ఖైదీలను బ్రిటన్ విడుదలచేసినట్లు నిరూపించే ఒక రహస్యపత్రం తమకు దొరికిందని "నేషన్ అసోసియేట్స్" అనే వర్గం మిత్రరాజ్య సమితికి, ప్రెసిడెంట్ ట్రూమన్‌కు తెలియజేసింది.

ప్రెసిడెంట్ ట్రూమన్‌తో ఆలివర్‌ఫ్రాంక్ చర్చ

వాషింగ్టన్, జనవరి 14—

అమెరికాలోని బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్ నేడు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొని, పాలస్తీనా విషయంలో బ్రిటిష్ అమెరికన్ విధానాల మధ్య ఏర్పడిన విభేదాలను గురించి చర్చించాడని, ఇస్రాయల్, బ్రిటన్, ఈజిప్టులకు కొన్నికొన్ని సూచనలు చెయ్యడంలోని ఆంతర్యాన్ని వివరించగోరాడనీ తెలుస్తున్నది.

రాయల్ విమానాల పర్యాలోకన బాధ్యత

ఈజిప్టు సరిహద్దుదాటి యూదు సేనలు చొరబడిన సంగతిలోని నిజానిజాలు మిత్రరాజ్యసమితి పరిశీలకులద్వారా తెలియనందుననే తాము స్వయంగా విమానాలను పంపించినామని, ఈసందర్భంలో బాధ్యత తమదేగాని అమెరికాకు సంబంధం లేదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

జెరూసలంలోని యూదీయులు

జెరూసలెం, జనవరి 14—

జెరూసలెం నగరంలోని 90,000 మంది యూదీయులు విదేశాల వాంఛలకు అనుగుణంగా అక్కడినుంచి తొలగిపోతారన్న మాట కల్ల అని జెరూసలెం మిలిటరీ గవర్నర్ డాక్టర్ బెర్నార్డ్ జోసెఫ్ అన్నాడు.

జర్మనీ పశ్చిమ సరిహద్దులు

పాశ్చాత్య మిత్రరాజ్యాల మధ్య ఒడంబడిక

లండన్, జనవరి 14—

జర్మనీ పశ్చిమ సరిహద్దుల మార్పులను గురించి బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, బెల్జియం, నెదర్లెండ్సు, లగ్జెంబర్గుల మధ్య సమాధానం కుదిరిందని నేడు బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ప్రకటించాడు.

జర్మనీ పశ్చిమ సరిహద్దులను స్వల్పంగా మార్పుచేయడానికి జరిగిన నిర్ణయాన్ని, ఆ మార్పును ఈ ఆరురాజ్యాలు ఆమోదించినవని, జర్మనీ భూభాగంపై పాశ్చాత్య మిత్రరాజ్యాలు కోరుతున్న హక్కులు తాత్కాలికంగా ఆమోదించబడినవని, వాటిని శాంతి సంధిలో చర్చించవలసి వున్నదని కూడా అతడు అన్నాడు.

పశ్చిమ యూరప్ రక్షణ చర్యలు

బ్రస్సెల్స్‌లో అయిదు రాజ్యాల రక్షణ మంత్రుల సమావేశం

బ్రస్సెల్స్, జనవరి 15—

బ్రస్సెల్స్ ఒడంబడికపై సంతకాలుచేసిన బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం, లగ్జెంబర్గుల రక్షణ శాఖామంత్రులు నేడు బెల్జియం రక్షణశాఖా మంత్రివర్గ కార్యాలయంలో రహస్యంగా సమావేశం జరిపారు. సమావేశానికి పిమ్మట పశ్చిమయూరప్ రక్షణకు అవసరమైన సమష్టి చర్యలను గురించి చర్చించామని, గత సెప్టెంబరులో పారిస్ సమావేశంనాటికి పిమ్మట జరిగిన సంఘటనలను గురించి, మిలిటరీ సప్లయి బోర్డును గురించి చర్చించామన్నారు.

ఈ సమావేశంలో అమెరికా, కెనడాల పరిశీలకులుకూడా పాల్గొన్నారు.

కనీసం రెండు రోజులపాటు జరగగలదను కొన్న సమావేశం అయిదు గంటలలో పూర్తి అయింది.

సమావేశానంతరం "పశ్చిమ యూనియన్ రక్షణ చర్యలు ఇప్పుడు ఒక నిర్దిష్ట స్వరూపం పొందినవి. కొన్ని నెలలలో ఇవి కార్యరూపం ధరించగలవు" అని ఫ్రెంచి రక్షణ శాఖ మంత్రి మస్యూర్‌పాల్ రమడీర్ అన్నారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధి ఆవశ్యకత

వాషింగ్టన్, జనవరి 14—

మిత్రరాజ్యసమితిలో ఎప్పటికప్పుడు రష్యా ప్రతిఘటిస్తూవుండడం ఫలితంగానే ఉత్తర అట్లాంటిక్ రక్షణసంధి చేసుకోవలసిన ఆవశ్యకత ఏర్పడిందని యునైటెడ్ స్టేట్సు విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

యుద్ధానంతరం రష్యాకు, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు మధ్య ఏర్పడిన చిక్కులను వివరిస్తూ, ఆ చిక్కులే ఈ ఒడంబడిక రాయబారాలకు ప్రాతిపదిక అయిందన్నది.

ప్రపంచంలోని ప్రతిరాజ్యం ఆర్థికంగానేమి ఇతరత్రానేమి స్వాస్థ్యం చెందవలెనంటే, భద్రత విషయమై ఎట్టి పేచీలు, ప్రమాదాలు వుండరాదనీ, సాయుధ దురాక్రమణమే భద్రతకు ప్రమాదకరం కనక, అట్టి ప్రమాదాన్ని వారించడానికి సమష్టి చర్య అవసరమనీ తమ రక్షణ విషయమై పశ్చిమ యూరోపియన్‌రాజ్యాలు తగినంత శక్తివంతంగావుండడానికే అమెరికా ఆయుధసహాయం అవసరమౌతున్నదనీ కూడా విదేశాంగశాఖ తన ప్రకటనలో అన్నది.

భోపాల్ సంస్థానంలో తుపాకి కాల్పులు: పదిమంది మరణం, 250 మందికి గాయాలు

పరిస్థితుల పరిశీలనకు శ్రీ వి. పి. మీనన్ ప్రయాణం?

జబ్బల్‌పూర్, జనవరి 15—

భోపాల్ సంస్థాన పోలీసులు బోర్సా అనే గ్రామంలో "మకర సంక్రాంతి సంత" జరుగుతుండగా విచ్చలవిడిగా ప్రజలమీద తుపాకులు కాల్చారు. పదిమంది చనిపోయారు. 250 మందికి గాయాలు తగిలినవి. భయవిభ్రాంతులై ప్రజలు చెల్లాచెదురుగా పారిపోయారని వార్తలు వచ్చినవి.

ఈ సంతలో ఇద్దరు ప్రచారకులు, ఉపన్యాసాలు చేస్తూవుండగా పోలీసులు తుపాకులు పేల్చారని తెలియునున్నది: బోర్సా గ్రామం వి. పి. సరిహద్దులలో వుంది.

"భోపాల్ మంత్రులు మితిమీరి వ్యవహరిస్తున్నారు"

నాగపూర్, జనవరి 15—

"భోపాల్ ప్రభుత్వం అతి నిరంకుశంగా వ్యవహరిస్తూ తన గోతిని తానే త్రవ్వుకుంటూ నిరంకుశ పోలీసు దళాలమీద ఆధారపడుతున్నది" అని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మిస్టర్. ...నియా నేడొక ప్రకటన చేశాడు.

భోపాల్ సంస్థానం వి. పి. లోగాని, సెంట్రల్ ఇండియాలోగాని చేరకతప్పదని అంటూ, భోపాల్ సమస్యకు—నిజాం సమస్యకు ముడిపెట్టడాన్ని విమర్శిస్తూ "వెనుకబడి తగ్గిపోయిన కొంతమంది స్వార్థపరుల ప్రోత్సాహంతో ప్రస్తుతం భోపాల్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని" అన్నాడు.

భోపాల్ కాంగ్రెస్ మంత్రుల రాజీనామా ఆలోచనలు

ఊరేగింపుపై లాఠీఛార్జి

శ్రీ వి. పి. మీనన్ భోపాల్ ప్రయాణం

"పరిస్థితులలో మార్పులేదు"

భోపాల్ లీనీకరణ

"బొంబాయి క్రానికల్" సంపాదకుడు మిస్టర్ బ్రెల్వి మృతికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

భోపాల్ ప్రజోద్యమం

నేడుకూడా హర్తాళం సభలు, ఊరేగింపులు

ఇండోర్, జనవరి 14—

భోపాల్‌లో నేడుకూడా పూర్తిగా హర్తాళం జరిగింది. హర్తాళం ప్రారంభమై నేటికి తొమ్మిది రోజులు. నేటి పుదయం ప్రభాత్ ఫేరీ జరిగింది. పోలీసులు వీరిని వెళ్ళనివ్వకుండా ఆ ప్రదేశాన్ని పరివేష్టించారు.

భోపాల్ ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ సిల్వాని, బార్సేది, బరేలీ, కోటాలా తాలూకాలలో ఉత్సవాలు, సమావేశాలు జరిగినట్లు వార్తలు వస్తున్నవి.

హైదరాబాద్ కార్మిక మహాసభ

సంస్థాన చరిత్రలో తొలిసారి సమావేశం

నిజాం స్టేట్ కాంగ్రెస్ వివాదం పరిష్కారం కాగల సూచన: నరేంద్రజీ ఆమరణ నిరాహారదీక్ష పూనగలననడంతో సమాధానానికి రెండువర్గాలవారి తీవ్ర ప్రయత్నాలు

(మన విలేఖరి) హైదరాబాదు, జనవరి 15—

హైదరాబాదు కాంగ్రెస్ నాయకుల వివాదాల పరిష్కారానికి స్వామీ రామానందతీర్థ పూనికతో కృషి చేయనిచో తాను ఆమరణ నిరాహారదీక్ష పూనగలనని పండిట్ నరేంద్రజీ స్పష్టపరచడంతో నిజాం స్టేట్ కాంగ్రెస్ విభేదాలు పరిష్కారం కాగల సూచనలు కనిపిస్తున్నవి.

ఆర్యసమాజనాయకుడు, స్టేట్ కాంగ్రెస్ ప్రముఖుడు పండిట్ నరేంద్రజీ ఈయన "అల్టిమేటమ్" ఇవ్వడంతో ఐక్యసాధనకు కృషిప్రారంభమైనట్లు తోస్తున్నది.

"పరిస్థితులు విషమించకముందే స్వామీజీ స్టేట్ కాంగ్రెస్ విభేదాలను పరిష్కరించడానికి పూనికతో వ్యవహరించనిచో ఆమరణ నిరశన వ్రతం పూనదలచినట్లు" పండిట్ నరేంద్రజీ "అల్టిమేటమ్" ఇచ్చారు.

"పండిట్ నరేంద్రజీ కలగజేసుకోవడంతో ఐక్యసాధనకు తీవ్రమైనకృషి ప్రారంభమైన"దని పోటీ కాంగ్రెస్‌వారు నేడు ప్రకటించారు.

గత పది సంవత్సరాలుగా నిజాంలోని ప్రతి ఉద్యమంలోనూ పండిట్ నరేంద్రజీ పాల్గొన్నాడు. ప్రజలకు ఆయనమీద ఎంతో భక్తి వున్నది. ఆయన అనేక దఫాలు కారాగారవాస క్లేశాన్ని కూడా అనుభవించారు.

హైదరాబాదు జిల్లాకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ...

ఎనమండుగురు కమ్యూనిస్టులను అరెస్టు చేశారని. వీరిలో నిజాం కమ్యూనిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గ సభ్యుడు మిస్టర్ మహమ్మద్ షరీఫ్‌కూడా వున్నాడని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు కావలా దళానికి చెందిన కపూవా రెడ్డి అనే ప్రముఖనాయకుడు పట్టుబడ్డట్లు పోలీసుల వల్ల తెలుస్తున్నది.

నల్లగొండ వరంగల్ జిల్లాలలో పదుపురు కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారని తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమీనన్‌కు పతకం

హైదరాబాద్‌లో ప్రస్తుతం డిప్టీ పోలీసు సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ జనరల్‌గవున్న శ్రీ కృష్ణమీనన్‌కు మద్రాసు రాష్ట్రంలో తన విధులను ప్రశంసాపాత్రంగా నిర్వహించినందుకు ఇండియన్ పోలీస్ పతకం బహూకరించబడ్డది. ఈయన ఇంతకుముందు కోయంబత్తూరులో జిల్లా పోలీసు సూపరింటెండెంటుగా వున్నాడు.

వున్న మీదట చాలా సంతృప్తిచెందానని ఆయన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటించాడు.

హైదరాబాద్‌లో పోలీసు చర్యలు జరగడానికి ముందు లాయిక్ అలీ ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో రాయబారవర్గాన్ని కరాచీకి పంపిందనీ, వీరందరు పాకిస్థాన్ ఏజంట్లతో చేరి ఇండియాకు ప్రతికూలంగా ప్రచారం జరుపుతున్నారని ఆయన అన్నాడు.

మిస్టర్ జహీర్‌తో నిన్న స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, కార్యవర్గ సభ్యుడు శ్రీ దిగంబరరావుబిందూ, శ్రీ మాడపాటి రామచంద్రరావుగారలు ఒక గంటసేపు సంభాషించారు.

తెలంగాణాలో కమ్యూనిస్టు ప్రమాదం

ప్రతిఘటనకు మిలిటరీప్రభుత్వంకృషి

(మన ప్రత్యేక విలేఖరి) సికిందరాబాద్, జనవరి 13—

కమ్యూనిస్టుల ఉపద్రవం నానాటికి మితిమీరిపోతున్న నల్లగొండ, వరంగల్ జిల్లాలలో అటువంటి వాటిని అణచివేయడానికి మిలిటరీ ప్రభుత్వం ...

కేంద్ర సంస్థానాలశాఖతో మిస్టర్ చౌదరి సంభాషణలు

బడ్జెట్ ప్రతిపాదనలపై

హైదరాబాదులో అఫ్గన్ పౌరుల పరిస్థితి

గవర్నర్ చౌధరీతో అఫ్గన్ రాయబారి చర్చ

ఉస్మానియా యూనివర్సిటీలో విద్యాబోధ

హిందీలో జరగాలని ఆందోళన

జమియత్-రాయబారవర్గం పరిశీలనలు

అఖిల హైదరాబాద్ ముస్లిం మహాసభ

కంపెనీలలాభాల పంపిణీ

నూటికి ఆరువంతులకు మించరాదని ఉత్తర్వు

హైదరాబాద్‌లో ప్లేగు

గూడ్సు బండిని పడగొట్టడానికి ప్రయత్నం

పలువురు కమ్యూనిస్టుల అరెస్టు

మిస్టర్ అలీ జహీర్

స్టేట్ కాంగ్రెస్ ప్రముఖులతో చర్చలు

మహాగుజరాత్ నిర్మాణం

సర్దార్ పటేల్‌తో చర్చలు

హైదరాబాదులో తాత్కాలిక ప్రభుత్వ స్థాపన సమస్య

శ్రీ వి. పి. మీనన్ ప్రభృతులతో గవర్నర్ చౌధురీ చర్చలు

మ్యాడ్రిస్, జనవరి 15—

హైదరాబాద్ మిలిటరీగవర్నర్ మేజర్ జనరల్ చౌధురీ, ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్ బాక్లేతోపాటు నిన్న ఇక్కడికివచ్చి, ఇండియా ప్రభుత్వ సంస్థానశాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్‌తోను, తక్కిన సంస్థానశాఖోద్యోగులతోను చర్చించారు.

సంస్థానంలో తాత్కాలిక ప్రజాప్రభుత్వం నెలకొల్పడం విషయమై ఈ చర్చలు జరిగాయని విశ్వసించబడుతున్నది.

కోర్టుల పునర్నిర్మాణం

హైదరాబాద్, జనవరి 15—

ఇండియన్ యూనియన్‌లోని న్యాయస్థానాల ప్రతిపత్తితో పాటుగా జిల్లాలోని న్యాయస్థానాలను కూడా పునర్నిర్మాణం చేయాలని హైదరాబాదు నూతన ప్రధానన్యాయమూర్తి మిస్టర్ గంగాబాద్ ఆలోచనలు చేస్తున్నారని యునైటెడ్‌ప్రెస్ విలేఖరి తెలియచేస్తున్నారు.

ముగ్గురు న్యాయమూర్తులు. ప్లీడర్ల సంఘంలోని ముగ్గురు ప్రతినిధులతోనూ, ఈ సమస్యలను పరిశీలించడానికిగాను ప్రధాన న్యాయమూర్తి ఒక ...

హైదరాబాదులో సేవాసదనం

అస్పృశ్యులకు సేవ నిమిత్తం

మధ్యభారత్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

రాష్ట్రపతి, పటేల్ సందేశాలు

ఇండోర్, జనవరి 14—

నేడు ఉజ్జయినీ నగరంలో ప్రారంభమైన మధ్యభారత్ ఇండియా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రథమ సమావేశ సందర్భంలో ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ క్రింది విధంగా సందేశం పంపారు:—

"భారతదేశ కార్మికలోకం నేడు క్లిష్టపరిస్థితిలో వున్నది. కార్మికులు తమ అవసరాలను, బలాన్ని గ్రహించడం అవసరమేకాని, దేశం నేడు ఇంటా బయటాకూడా ఎదుర్కొంటున్న సమస్యలదృష్ట్యా వారి కర్తవ్యాన్నికూడా గ్రహించవలసి వుంది. జాతి సమైక్యం ఇప్పుడు చాలా ముఖ్యమైన సమస్య. వెలుపలివారు మనపై దుర్నాకమణ జరుపకుండా, మన దేశాన్ని శక్తివంతం చేయాలి. కార్మికుల శ్రేయస్సుకోసం దేశ పునర్నిర్మాణం అత్యవసరం. కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలలోవున్న ప్రజాప్రతినిధులు కార్మికుల కష్టనిష్ఠూరాలను గ్రహించకపోలేదు. వారి న్యాయమైన హక్కుల రక్షణ విషయమై కాని, వారి న్యాయమైన వాంఛలను పూరించేవిషయంలో కాని, భయపడవలసిన అవసరమేలేదు. కార్మికులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను పూర్తిగా విశ్వసించవచ్చు.

అవహ్యారత్ ప్రైలకు విలువలేక ... నెలకొల్పారు.

త్వరలో అవతరించే విశాలరాజస్థాన్‌కు మార్గం నిష్కంటకం చేయండని సర్దార్ వల్లభాయ్ పటేల్ సందేశం

విశాల రాజస్థాన్ నిర్మాణ సన్నాహాలు

రాజధాని నగరనిర్ణయానికి రాష్ట్ర కాంగ్రెస్ సంఘం సమావేశం

ఉదయపూర్, జనవరి 15—

బరోడా, జనవరి 15—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉదయపూర్ నుంచి బయలుదేరే ముందు ఒక సందేశమిస్తూ, రాజపుతానాలోని వివిధ సంస్థాన ప్రభుత్వాలు ప్రజలు కూడా విశాల రాజస్థాన్ నిర్మాణానికి ఇకనుంచీ సన్నాహాలు చెయ్యాలనీ, పరస్పర సౌహార్దంతో, సహకారబుద్ధితో నిర్మాణ ...

... పుద్యోగులనిగాని నియమించ కూడదని అగ్రనాయకులు, మంత్రులు పక్కాణిస్తున్నారు. వివిధ సంస్థానాలలో ఈ సివిల్ సర్వీసు పుద్యోగులు పనిచేసిన పద్ధతి మాస్తే పునంగాలేదని, అందువల్ల ఇటువంటివారిని తమ పమ్మతిలేకుండా నియమించడం జరిగితే, తాము తీవ్రంగా ప్రతిఘటించవలసివుంటుందనీ వీరు పేర్కొంటున్నారు.

... వారికికూడా నేను వినతిచేస్తున్నాను వర్తమాన యుగశక్తులను, స్వభావాన్ని గ్రహించి, తదనుగుణంగా వ్యవహరించడమే వారికి శ్రేయస్కరం. కాలానికి వెనుకపడినట్టయితే, నష్టపోయేది వారే. అందువల్ల దేశభక్తి ప్రేరేపితులై, తమ మాతృభూమి అయిన రాజస్థానానికి సముజ్జ్వలదీప్తి నొసగడానికి కృషి చెయ్యవలసిందని వారికి నావిజ్ఞాపన.

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ తన పుత్రిక శ్రీమతి మణిబెన్ పటేల్‌తోను, సొంత సిబ్బందితోను కలిసి నేటి మధ్యాహ్నం ఉదయపూర్ నుంచి విమానంలో బరోడాకు చేరుకొన్నారు.

బరోడా మహారాజా, బరోడా ప్రధాని డాక్టర్ జీవరాజ్ మెహతా శ్రీ కన్యాలాల్ దేశాయ్, బరోడా ప్రభుత్వమంత్రులు విమానాశ్రయంలో సర్దార్ పటేల్‌కు స్వాగతమిచ్చారు.

సర్దార్ పటేల్ బరోడా మహారాజాతో కలిసి టాపులేనివున్న కారులో నగరంగుండా రైలు స్టేషన్‌కు వెళ్ళారు. ఉత్సాహపూరితులైన ప్రజలు రోడ్డు కిరువైపులా నిలబడి, సర్దార్ పటేల్‌కు జేకొట్టారు.

సర్దార్ పటేల్ సవరి వారంగా స్పెషల్ ట్రెయిన్‌లో బార్డోలీకి వెళ్ళారు.

పారిశ్రామిక కేంద్ర సలహా సంఘం

న్యూఢిల్లీ, జనవరి 15—

పారిశ్రామిక కేంద్ర సలహాసంఘం జనవరి 24 వ తేదీన సమావేశమై 1949 లో పారిశ్రామికాభివృద్ధిని సమీక్షచేస్తుంది పారిశ్రామికాభివృద్ధికి, రవాణా సౌకర్యాలకు గల సంబంధాలను కూడా ఈ సంఘం చర్చిస్తుంది.

గత సెప్టెంబర్ మాసంలో నియమించబడిన ఈ సంఘం సమావేశంకావడం ఇదే మొదలు.

న్యూఢిల్లీ, జనవరి 15—

జనవరి 6 వ తేదీనుంచి దక్షిణ సయాంలోని సొంఘుక్లాలో ఇండియా కాన్సులేట్ కార్యాలయం ప్రారంభించబడినట్లు, కాన్సల్‌గా మిస్టర్ ఎస్ ఆర్. అయ్యర్ నియమించబడినట్లు ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ నేడొక ప్రకటనచేసింది.

శరణార్థుల ఆస్తిపాస్తుల పరిష్కారం: కాలపరిమితి నిర్దేశించబడలేదట

ఇండో-పాకిస్థాన్ ఒడంబడికలోని ముఖ్యాంశాలపై శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 15—

శరణార్థుల ఆస్తిపాస్తుల విషయంలో ఇండియా ప్రభుత్వం అనుసరించగల విధానాన్ని, ఇటీవల ఇండియా పాకిస్థాన్‌లు చేసుకొన్న ఒడంబడికను ...

ఇండియాకు ప్రాతినిధ్యం వహించేవారిలో శ్రీ చందా, శ్రీ టి. త్యాగికూడా వుంటారు. పాకిస్థాన్ ప్రతినిధులలో మిస్టర్ మూస్ వుంటారు. ఈ ఇండో-పాకిస్థాన్ సంఘం మాత్రమేకాక, ఇండో-పాకిస్థాన్ శరణార్థి సంఘంకూడా ఒకటి నియమించబడుతుంది. ఉభయ ప్రభుత్వాల తరపున ఇద్దరేసి మంత్రులు ఈ సంఘంలో సభ్యత్వం వహిస్తారు.

ఒడంబడిక వివరాలను గురించి ప్రశ్నించగా శ్రీ అయ్యంగార్ ఇలా అన్నారు:

"శరణార్థులు పాకిస్థాన్‌లో విడిచివచ్చిన ఆస్తిపాస్తుల విలువను గురించి అనేకమంది అనేక రీతులుగా చెబుతున్నారు. అయితే నేను మాత్రం ఇదమిత్థంగా ఏమీ చెప్పను. పాకిస్థాన్‌లో విడిచివచ్చిన ఆస్తిపాస్తులకు ఇండియా కోశంనుంచి పరిహారమిచ్చే బాధ్యతను మాత్రం ప్రభుత్వం ఎన్నడూ స్వీకరించలేదు. పాకిస్థాన్ ప్రభుత్వంతో రాయబారాలు ఫలప్రదమయ్యేటట్టయితే శరణార్థులు అక్కడ విడిచివచ్చిన ఆస్తిపాస్తులను అక్కడే అమ్మించి ఆ మొత్తాన్ని ఆ యజమానులకు ముట్టజెప్పే పద్ధతిని యేర్పాటు చెయ్యడం సాధ్యపడవచ్చు. విక్రయం చేసే నిమిత్తం కాగల ఖర్చులు మాత్రమే ఆ సొమ్ము నుంచి మినహాయించవలసివుంటుంది. ఇక భూముల రూపంలో వున్న ఆస్తిపాస్తులవిషయంలో మాత్రం, ఉభయప్రభుత్వాలు రెవిన్యూ రికార్డులను మార్చుకోడానికి యేర్పాట్లు చెయ్యబడినాయి."

రెండు దేశాలలోను శరణార్థులు విడిచివచ్చిన ఆస్తిపాస్తుల విలువను ఉభయప్రభుత్వాలు అంచనా వేసి, తమలో తాము సర్దుబాట్లు చేసికొని, ఆస్తిపాస్తుల యజమానులకు మాత్రం తగిన పరిహారాన్ని ముట్టజెప్పడం సముచితమని సూచన చెయ్యగా శ్రీ అయ్యంగారు ఇలా అన్నారు.

"భూములకు సంబంధించినంతవరకు అట్టి ప్రణాళికను ఆమోదించవలసిందనే ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరింది. కాని, ఈ విషయమై నిర్ణయం కుదరలేదు. ఏదో ఒక పరిమితికిమించిన విలువకల ఆస్తిపాస్తులను ప్రభుత్వ ప్రమేయం లేకుండా, ప్రయివేటుగా విక్రయం చేసుకొనడానికి అనుమతించాలనీ, ...

... రాల ప్రకారం క్రొత్త ఒడంబడికను చేసుకొనడం అవసరం కావచ్చు.

"ఆస్తిపాస్తుల పరిష్కారం ఇన్నిరోజులలోగా జరిగిపోవాలని కాలపరిమితి నిర్ణయించబడలేదు. ఈ పరిష్కారం పూర్తిగా జరిగేవరకు ఆయా ఆస్తిపాస్తుల అసలు యజమానులే వాటిపై యాజమాన్యం వహిస్తారు. వాటినిర్వహణమాత్రం ఆయా డొమినియన్లలోని "కస్టోడియన్లు" (శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వాహకులు) నిర్వహిస్తారు.

"తాము విడిచివచ్చిన ఆస్తిపాస్తులవిషయంలో సర్టిఫికేట్లు పొందిన యజమానులు, తామే ఆ ఆస్తిపాస్తులను నిర్వహించుకోవాలని కాంక్షించేటట్టయితే, ఆ సర్టిఫికేట్లనుచూపి, వాటిని స్వాధీనం చేసుకొనవచ్చు. కరాచీలో శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వాహకు డొకడు అప్పుడే నియమించబడ్డాడు. ఆయనకు సహాయకులుగా ఇండియా తరపున లయెజాన్ పుద్యోగులుకూడా త్వరలోనే నియమించబడగలరు. కరాచీలో హిందువులు తమ భవనాలను విడిచివచ్చారు. ఇప్పుడు అవి ముస్లిముల ఆక్రమణలో వున్నవి. కరాచీలో నియమించబడిన కస్టోడియన్ ఆ యిళ్లకు అద్దెలను నిర్ణయించి, వాటిని వసూలుచేసి ఆ యిళ్ళ యజమానులకు పంపిస్తాడు.

"సింధురాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తూ దేశవిభజన జరిగిన పిమ్మట ఇక్కడకువచ్చి ఇండియా ప్రభుత్వంలో పనిచేస్తున్నపుద్యోగులకు పెన్షన్లు, ప్రావిడెంట్ ఫండ్ యిచ్చేవిషయంలో కూడా ఒడంబడిక కుదిరింది."

ముస్లిముల వలసకు పాకిస్థాన్ పై ముఖ్యం

ఇండియాలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఈ ఒడంబడిక వర్తించాలని ఎలా నిర్ణయించబడిందో వివరిస్తూ శ్రీ గోపాలస్వామిఅయ్యంగార్ ఇలా అన్నారు:

"ముస్లిములు ఏ ప్రాంతాలనుంచి విశేషంగా వలస వెళ్ళిపోయారో ఆ ప్రాంతాలకు మాత్రమే ఈ ఒడంబడిక వర్తిస్తుంది. ఇండియా అంతటకు దీనిని వర్తింపజేస్తే, ఇతర ప్రాంతాలనుంచికూడా ...

... ఈ ఒడంబడికను పాకిస్థాన్ సవ్యంగా అమలు పరచదేమోనన్న సూచనను ఖండిస్తూ శ్రీ అయ్యంగార్ ఇలా అన్నారు.

"పాకిస్థాన్ అట్టి వైఖరిని అవలంబిస్తుందని నేనెన్నటికీ భావించను. పాకిస్థాన్ ప్రభుత్వంపట్ల ఇంకా నాకు నమ్మకమున్నది."

బ్రిటన్‌లోని భారతీయ విద్యార్థులు

శరత్‌చంద్రబోస్ విమర్శలకు కృష్ణమీనన్ సమాధానం

లండన్, జనవరి 14—

జనవరి మొదటివారంలో శరత్‌చంద్రబోస్ కొన్ని సభలలో లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ కార్యాలయాన్ని విమర్శిస్తూ చేసిన ప్రకటనలకు నేడు హైకమీషనర్ వి. కె. కృష్ణమీనన్ సమాధానం యిచ్చారు.

ఏడువందలమంది విద్యార్థులు సమావేశమైన సభలో కృష్ణమీనన్ ఉపన్యసిస్తూ, హైకమిషనర్ కార్యాలయంవారు విద్యార్థులకు అన్నివిధాలా సహాయపడుతున్నారని వివరించి, వారిపై చెయ్యబడిన విమర్శలకు ఆధారంలేదన్నాడు. విద్యార్థులు ఏమైనా ఫిర్యాదులుంటే నిర్భయంగా సూటిగా తెలుపుకోవచ్చునన్నాడు.

కొందరు విద్యార్థులు మాట్లాడుతూ తమకే ఫిర్యాదులులేవనీ, కొందరు తమకు ఇండియా కార్యాలయంలో ఆదరణలేదనీ అన్నారు.

బ్రిటన్‌లోగల 2300 మంది ఇండియన్ విద్యార్థులలో అధిక సంఖ్యాకులు ఎట్టి అసౌకర్యం లేకుండావున్నట్లు తనకు సంతృప్తికలిగిందని మీనన్ అన్నాడు.

"పదవులకోసం ప్రాకులాడకండి"

శిక్కులకు మాస్టర్ తారాసింగ్ హితవు

పాటియాలా, జనవరి 10—

... మహారాజా అధ్యక్షతనవున్న పంథిక్ దర్బార్ న్యూఢిల్లీ హైకమాండ్ ప్రోత్సాహంతో నెలకొల్పబడిందని, పాటియాలా మహారాజా న్యూఢిల్లీ హైకమాండ్ అనుచరుడుగా వున్నంతవరకు శిక్కుల నాయకుడు కాజాలడని ఆయన అన్నాడు.

బెంగుళూర్, కంటోన్మెంట్‌కు ఒకే మునిసిపాలిటీ

మైసూరు ప్రభుత్వం బిల్లు

బెంగుళూరు, జనవరి 12—

బెంగుళూరు కంటోన్మెంట్, మునిసిపాలిటీలను రెండింటినీ కలిపి ఒకే మునిసిపాలిటీగా నెలకొల్పడానికి సిద్ధపరచిన బిల్లును సెలెక్ట్‌కమిటీ పరిశీలనకు పంపడానికి మైసూర్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు అంగీకరించింది.

రెండు మునిసిపాలిటీలను కలిపివేయడానికి గల కారణాలను మునిసిపల్‌శాఖ మంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్య వివరిస్తూ, 1941 నాటి జనాభాలెక్కల ప్రకారం బెంగుళూరు నగర వైశాల్యం 15 చదరపు మైళ్ళనీ, జనాభా 2,50,000 అనీ, కంటోన్మెంట్ ప్రాంత వైశాల్యం 14 చదరపు మైళ్ళనీ, జనాభా 1,50,000 అనీ అన్నారు. ఈ ఏడేండ్లుగా రెండు ప్రాంతాల జనాభా ఎక్కువయిందని, ఈ రెండింటినీ కలిపివేయడంవల్ల అనవసరమైన పన్నుల బాధ తొలగిపోవడమేకాక, మునిసిపాలిటీ నిర్వహణ కూడా సమర్థతతో కొనసాగగలదని ఆయన అన్నాడు.

కొన్నినెలల క్రితం యు.పి.లో అలిండియా సోషలిస్టుపార్టీ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలగిన దాదాపు 150 మందిసోషలిస్టులు తమ రాజీనామాను ఉపసంహరించుకొని, తిరిగి తమను యు.పి. కాంగ్రెస్ సంఘంలో చేర్చుకోవలసిందిగా దరఖాస్తులు పెట్టుకున్నట్లు తెలుస్తున్నది.

"వ్యక్తిదూషణ సాగించే పత్రికలను ప్రోత్సహించవలదు"

శ్రీ దేవదాస్‌గాంధి విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 14—

అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ అధ్యక్షుడు శ్రీ దేవదాస్‌గాంధి నేడిక్కడ దక్షిణ భారత పత్రికా రచయితల ఫెడరేషన్ ఆధ్వర్యాన జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ, ఇండియాలో కొన్ని పత్రికలు నిందాపూరితమైన రచనలు సాగించడాన్ని ఖండించాడు. వ్యక్తులను దూషించే పత్రికలను ప్రజలలో క్షుద్రమైనఅభిరుచిని కలిగిస్తున్న ...

నేతాజీ జన్మదినోత్సవం

ఢిల్లీలో జరపడానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 12—

నేతాజీ జన్మదినోత్సవాన్ని జనవరి 23 తేదీని జయప్రదంగా జరపడానికై ఢిల్లీలో పలుకుబడిగల ప్రముఖులతో ఒకసంఘం ఏర్పరచబడినది. మత సంబంధంలేనట్టి రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు ఈ సంఘంలోసభ్యత్వం కలిగివున్నారు. ఈ సంఘానికి పండిట్ సుందర్‌లాల్ అధ్యక్షుడు: మేజర్ జనరల్ షానవాజ్‌ఖాన్ ప్రధానకార్యదర్శి.

నౌకావాణిజ్య సంస్థ

సంస్థాపనకు పూర్వ సన్నాహాల సమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 12—

డాక్టర్ జాన్‌మత్తయ్ (ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ మంత్రి) అధ్యక్షతను ఆర్థికస్థాయి సంఘసభ్యులు ఇక్కడ ఇటీవల సమావేశమై భారత నౌకావాణిజ్య సంస్థను (షిప్పింగ్ కార్పొరేషన్) స్థాపించాలన్న ఒక ప్రతిపాదనను ఆమోదించారు. ఈ విధంగా మరిరెండు సంస్థల స్థాపనను గురించికూడా అధికారులు తలపెట్టివున్నారు.

ఈ నౌకా వాణిజ్యసంస్థ స్థాపనసందర్భంలో సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీవారు పూర్వ సన్నాహాలు పూర్తిచేశారు.

ఈ సంస తరపున సింధియా కంపెనీ మేనేజింగ్ ఏజెంట్లుగా పనిచేయడానికి ఏర్పాటు చేయబడినది ఈ సంస్థకు కావలసిన నౌకలవిషయమై అమెరికా, బ్రిటనులతో రాయబారాలు సాగుతున్నవి.

ఇటి సంస్థ స్థాపన విషయంలో ప్రభుత్వంవారు రు 10 కోట్లలో సగం. లేక ముప్పాతికవంతు పెట్టుబడి పేయవలసివుంటుంది.

ఇండియాలో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్

లండన్, జనవరి 14—

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్‌బెవిన్ ప్రధాన అంతరంగిక కార్యదర్శి మిస్టర్ ఫ్రాంక్ కె. రోబర్ట్స్ ఇండియాలో బ్రిటిష్‌డిప్యూటీ హైకమిషనర్‌గా నియమించబడినట్లు అధికార రీత్యా ప్రకటించబడింది.

సౌరాష్ట్ర యూనియన్

కలకత్తా, జనవరి 13—

సౌరాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్య, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ నానాభాయిభట్ నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధితో ముచ్చటిస్తూ, సౌరాష్ట్ర యూనియన్‌లోని వివిధ భాగాల సమ్మేళనం జయప్రదంగా కొనసాగిందని అన్నాడు. రాజ్యాంగసభ 24 వ తేదీన ప్రారంభం కాగలదని అన్నాడు.

సౌరాష్ట్ర యూనియన్‌లో జునాగఢ్ సమ్మేళనం వచ్చేవారం మొదటిలోనే జరగగలదని తెలుస్తున్నది.

హిందూ ధర్మాదాయ దేవాదాయ సంస్థల నిర్వహణ

మద్రాసు ప్రభుత్వం కొత్తబిల్లు

మద్రాసు, జనవరి 14—

హిందూ దేవాదాయ, ధర్మాదాయ సంస్థల "తనిఖీ"కి ప్రభుత్వానికి తగిన అధికారాలు కలగజేస్తూ మద్రాసు ప్రభుత్వం తయారుచేసిన బిల్లు నేడు గెజెట్‌లో ప్రకటించబడింది. హిందూ దేవాదాయ, ధర్మాదాయ చట్టం, తిరుమల-తిరుపతి దేవస్థానాల ఆక్టులను రద్దుచేయాలనికూడా ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఆర్.ఎస్.ఎస్. అరెస్టులు

విజయవాడలో లాఠీ ఛార్జి

విజయవాడ, జనవరి 13—

నిన్న సాయంకాలం యిక్కడ ఆరుగురు ఆర్.ఎస్.ఎస్. సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకుపూర్వం "గాంధీపార్క్" వద్ద ప్రదర్శన జరపగా, పోలీసులు వారిపై స్వల్పంగా లాఠీ ప్రయోగించేశారు.

హుబ్లీలో

కార్వార్, జనవరి 13—

కార్వార్‌లో సత్యాగ్రహం చేస్తున్న 16 మంది ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్లు అరెస్టుచేయబడ్డారు. వీరిలో తొమ్మిదిమంది క్షమాపణలు చెప్పారు. మిగిలిన నలుగురికి రెండు మొదలు ఆరు నెలల వరకు శిక్షలు విధింపబడినవి. ఇంతవరకు ఈ జిల్లాలో 56 మంది అరెస్టు అయినారు.

ఎర్నాకులంలో

ఎర్నాకులం, జనవరి 14—

నిషేధాజ్ఞలను ధిక్కరించిన 11 మంది ఆర్. ఎస్. వాలంటీర్లను నిన్న యిక్కడ పోలీసులు అరెస్టు చేశారు.

బొంబాయిలో

బొంబాయి, జనవరి 13—

బొంబాయిలో నిన్న మరి ఆరుగురు ఆర్. ఎస్. ఎస్. సభ్యులు అరెస్టు చేయబడినారు డిసెంబర్ తొమ్మిదవ తేదీ నుంచి యిప్పటివరకు బొంబాయిలో 1,639 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులు అరెస్టు చేయబడినారట.

నాగపూర్‌లో

నాగపూర్, జనవరి 13—

ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నందుకు యిప్పటివరకు దాదాపు 6000 మందిని అరెస్టు చేశారు. వీరిలో 4000 మందికి శిక్ష విధించబడింది. 400 మంది క్షమాపణ కోరుకొన్నారు.

ఢిల్లీలో

న్యూఢిల్లీ, జనవరి 13—

ఢిల్లీ పోలీసులు నిన్నరాత్రి ఒక ముద్రణాలయంలో దాడిచేసి ఆర్. ఎస్. ఎస్. కరపత్రాలను, పోస్టర్లను ముద్రిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. 16 వ తేదీన మరి 16 మంది అరెస్టు చేయబడ్డారు.

ప్రజానీకానికి సర్వవిధాలా సహాయం

పోలీసుల కర్తవ్యమని తిమ్మయ్య హితబోధ

శ్రీనగర్, జనవరి 13—

కాశ్మీర్‌లో ఇండియా సేనల సేనాని మేజర్ జనరల్ తిమ్మయ్య నిన్న సంస్థాన పోలీసుల సభలో ప్రసంగిస్తూవారు సంస్థానపౌరులకు సహాయకులుగాను, మిత్రులుగాను ప్రవర్తించాలని ఉద్బోధించారు.

మేజర్ జనరల్ తిమ్మయ్య ప్రదర్శనాలను, శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. జమ్మూ, కాశ్మీర్ ఇండియాలలో జరిగిన మార్పుల దృష్ట్యా పోలీసులు తమ విధులను నిర్వహించాలని ...

కాశ్మీర్ ఉపప్రధాని బక్షిగులాం మహమ్మద్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఇటీవల పోలీసుల జీతాలు నూటికి 50 వంతులు హెచ్చించబడ్డాయని అన్నారు.

ఆస్తిపాస్తులు ఒకే వైపు పేరుకొని పోయేటట్లు చేయడం కాని, ధనికులు పీదసాదలను పీడించడం కాని గాంధీయిజం ఉద్దేశం కాదని ఆయన ఉద్ఘాటించారు.

విశేష విశేషాలు

న్యూయార్క్ ప్రత్తి [మార్కెట్]

న్యూయార్క్, జనవరి 15—

నేటి ఓపెనింగు	32.40
నేటి క్లోజింగు	32.40

1949 సర్వధారినామ సంవత్సరం పుష్యమాస బహుళ తదియ సోమవారం జనవరి 17-వ తేదీ

తదియ రాత్రి 7-28 గంటలవరకు

పుబ్బ నక్షత్రం రాత్రి 11-47 గంటలవరకు

వర్జ్యం: ఉ 1-52 నుంచి 3-20 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[సోమవారం, జనవరి 17]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు). 7-10 తెలుగులో వార్తలు. 7-20 ... 7-30 గ్రామపాట, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 ... (రికార్డులు) ...

సాయంత్రం 5-30 ... 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, ... 7-15 తెలుగులో వార్తలు, 7-30 ... 9-30 ... 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 ... 7-30 ... 8.15 ... 8-30 ... 1-40 సినిమా రికార్డులు, 2.5 క్లారొనెట్: నిలయ విద్వాంసులు. 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం 5-30 గ్రామపాట: పీత చెల్లప్ప. 6.20 వీణ: కె. హరిహరఅయ్యర్, 7-15 సినిమా రికార్డులు, 7.45 జంత్ర సమ్మేళనం, 8 గంటలకు సి. ఎస్. లలిత, సి. ఎస్. కల్పకం, 8.30 ఫిడేలు ద్వయి. 9.15 "సంక్రాంతి" తెలుగు నాటిక, 9.40 క్లారొనెట్: టి. కుప్పు రావు, 10 గంటలకు సినిమా రికార్డులు.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు. 7-20 రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.30 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు, 7.30 హీరాబాయి, బర్‌దేకర్ (రికార్డులు). 9.30 రికార్డులు.

[మంగళవారం, జనవరి 18]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు): 7-10 తెలుగులో వార్తలు; 7-20 పాటలు: వి. దుర్గా కుమారి, 7-30 గ్రామపాట: జె. వి. ఎస్. రావు, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 8-15 గ్రామపాట; కోకా పత్యవతి.

సాయంత్రం 5-30 గ్రామపాట: జె. వి. ఎస్. రావు, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు; 6-10 స్థానిక వార్తలు 6-20 గీతావళి: వి. దుర్గా కుమారి, 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7-15 తెలుగులో వార్తలు; ... 9.45 ... 10.00 ముగింపు.

మద్రాసు

211 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, ... 7.30 గ్రామపాట: ... రికార్డులు, ... 41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు, 7.20 రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.18 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు, 7.30 "నవ్వులాట" ... 9.30 రికార్డులు.

మద్రాసు, జనవరి 15—

మద్రాసు హైకోర్టు అడ్వొకేట్ జనరల్‌గా శ్రీ చింతా ... నేడు ప్రమాణం చేసి, తమ పదవిని స్వీకరించారు.

"దేశశ్రేయస్సే లక్ష్యంగా ధీరోదాత్తంగా పాటుపడండి"

ఇండియా ప్రజానీకానికి ప్రధాని నెహ్రూ వినతి

కలకత్తా, జనవరి 14 —

భారతదేశ ప్రాచీన ఔన్నత్యాన్ని మనస్సులో పెట్టుకొని, ఉదాత్తమైన దృక్పథంతో, ప్రజా శ్రేయఃకాంక్షతో ధీరోదాత్తంగా వ్యవహరించవలసిందని ఇండియాప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, నేటిరాత్రి ఆలిండియా రేడియోలో కలకత్తా కేంద్రంనుంచి ప్రసంగిస్తూ భారతీయులందరికి విజ్ఞప్తిచేశారు.

ఎన్ని కష్టాలను ఎదుర్కోవలసివచ్చినా, ఎంతటి క్లిష్ట సమస్యలను పరిష్కరించవలసి వచ్చినా, అంతర్జాతీయ వ్యవహారాలలో ఆసియా వ్యవహారాలలో ఇండియా గమనార్హమైన అభివృద్ధిని సాధించింది. ...

"మనఃప్రవృత్తులలో వైవిధ్యం ప్రకృతిసిద్ధం"

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

వివిధదేశాలు పరేంగిత జ్ఞానంతో వ్యవహరించిననాడే ఆదర్శప్రాయమైన లోకైక్యం సంభవమని వివరణ

కలకత్తా, జనవరి 14 —

కలకత్తాలోని విదేశ రాయబారులు స్వాగతమిచ్చిన సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్‌నెహ్రూ ప్రసంగిస్తూ, వివిధ దేశాల మనఃప్రవృత్తులను అవగాహన చేసికొని తద్వారా లోకైక్యం సాధించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రపంచంలోని వివిధ దేశాలన్నింటినీ నిర్బంధపూర్వకంగా ఒకే పద్ధతికి అనుసంధించ ప్రయత్నించడం శోచనీయమనికూడా ఆయన వక్కాణించారు.

పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు:— ...

అమెరికాలో ఘోర కలి

రంగుభేదాల కారణంగా నీగ్రో నాయకునికి శిక్ష

ఆర్పితెరె, జనవరి 14 —

కిస్తూర్బా జాతీయ స్మారకనిధి కార్యకర్తల మహాసభలో పాల్గొన్న అమెరికా నీగ్రో సత్యాగ్రహ నాయకుడు మిస్టర్ బయార్డ్ రస్టిన్ అసోసియేటెడ్ ప్రెస్ ఇండియా విలేఖరితో ముచ్చటిస్తూ తను అమెరికాకు వెళ్లినతర్వాత ఒకరోడ్డు కూలీల ముఠాతో నెలరోజులపాటు పని చేయవలసి వుంటుందని, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని నాలుగు దక్షిణ రాష్ట్రాలలో నీగ్రోలపై వున్న నిషేధాజ్ఞలను వుల్లంఘించినందుకు ఈ శిక్ష తనకు విధించబడినట్లు ఇప్పుడే అమెరికా నుంచి వార్త వచ్చిందని ఆయన అన్నాడు. ఈ శిక్ష ఎందుకు విధించబడిందీ మిస్టర్ రస్టిన్ యిలా వివరించాడు:—

"బస్సులలోను, రైళ్ళలోను ప్రయాణం చేస్తున్నప్పుడు నీగ్రోలు ... "

"అమెరికా ప్రపంచాధిపత్యం కోరడంలేదు:"

యునైటెడ్ స్టేట్స్ రాయబారి ప్రకటన

ఇండియా నాయకులవలె తాముకూడా మానవజాతికి శాంతి, సుభిక్షాలనుమాత్రమే వాంఛిస్తున్నారట

కలకత్తా, జనవరి 14 —

ఇండియాలో అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్ కలకత్తా రోటరీ క్లబ్బు ప్రత్యేక సమావేశంలో ఉపన్యసిస్తూ, అమెరికా విదేశాంగవిధానం ఇండియా విదేశాంగవిధానంతో మొత్తంమీద సరిపోలుతున్నదని అన్నాడు.

ఏ అగ్రరాజ్యాల కూటమికీ అమెరికా చెందదని, అలాంటి అభిలాష కూడా అమెరికాకులేదని, ప్రపంచంలోని ఏ దేశమైనప్పటికి సమష్టిక్షేమంకోసం కృషి చేయదలచి అమెరికా స్నేహాన్నికోరితే, అది లభించగలదనికూడా ఆయన కూడా వివరించాడు.

"అధికారాపేక్షతో ఏర్పడిన రాజ్యాలకూటమిలో ... "

అంతర్జాతీయోద్యమానికి ప్రయత్నం

నీగ్రోల దుస్థితి

సులభంగా గ్రహించదగిందే జాతీయ బాధ

ఉత్తర మహాసభలో ప్రసంగాలు

పాట్నా, జనవరి 12 —

ఒరిస్సా బడ్జెట్

కటక్, జనవరి 12 —

సంస్థానాల 'నమూనా రాజ్యాంగం'

స్థానిక పరిస్థితుల దృష్ట్యా మార్పుకోవచ్చునని మైసూరు ప్రధాని ప్రకటన

(మన విలేఖరి)

బెంగళూరు, జనవరి 13 —

"దేశాలు ధర్మవర్తనం అలవరచుకోవాలి"

లేనిచో ప్రపంచానికి విపత్తు తప్పదని పండిట్ నెహ్రూ హెచ్చరిక

కలకత్తా, జనవరి 14 —

ప్రాక్పశ్చిమాలు

రైల్వే పనివారికి కరువుభత్యం సమస్య

జనవరి 20 వ తేదీన ఢిల్లీ అంతిమ నిర్ణయం

బొంబాయి, జనవరి 14 —

హిరాకుడ్ ప్రాజెక్టు

కటక్, జనవరి 13 —

నాగపూర్‌లో ఆడ పోలీసులు

నాగపూర్, జనవరి 12 —

ఆదివాసులకు ఒరిస్సా ప్రభుత్వ సహాయం

కటక్, జనవరి 12 —

గాంధీ జాతీయ స్మారకనిధి

బొంబాయి, జనవరి 12 —

భారతీయ విజ్ఞానానికి ఫ్రెంచి సత్కారం

గాంధీనగర్, జనవరి 12 —

ఇండియా, అమెరికాల మధ్య సాంస్కృతిక సంబంధం

కాశీ, జనవరి 12 —

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 14
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
18-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806673

చెన్నరాష్ట్రానికి అదనంగా నూలు

మద్రాసు, జనవరి 17—

ప్రస్తుతం యిస్తున్న కోటా 22,500 బేళ్లకాక రాష్ట్రాల కోటాలు తిరిగి నిర్ణయించబడేవరకు నెలకు 2,000 చొప్పున బేళ్లను అదనంగా చెన్న రాష్ట్రానికి యివ్వడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

"బాపూ బలిదాన్ భవన్"

న్యూఢిల్లీ, జనవరి 18—

గాంధీజీ హత్యచేయబడిన చోట (బిర్లాభవనం) జాతీయ యాత్రాస్థలంగా గుర్తించబడుతున్నది గనక ప్రజల అభిప్రాయం ప్రకారం ఆ భవనాన్ని స్వాధీనం చేసుకొని, దానికి "బాపూ బలిదాన్ భవన్" అని పేరుపెట్టాలని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి, గాంధీ జాతీయస్మారకనిధి అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రభృతులను కోరుతూ ఢిల్లీ కాంగ్రెస్ కమిటీవారు తీర్మానించారు.

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ పథకంపై పాకిస్థాన్ విపరీత వ్యాఖ్య

ఆజాద్ [illegible]క్కడో, ఎవ

ప్రభుత్వాన్ని రద్దుచేసే ప్రసక్తి లేనేలేదట

ల్కలతో" వ్యవహరిస్తున్న సూచనలు

[illegible]ర్, జనవరి 18—

[illegible]జరగాలనే [illegible] [illegible]స్థితికి తగిన [illegible]న్పటికీ, ఆ ప్రతిపాదనను పాకిస్థాన్ [illegible] మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వ్రాసిన [illegible]పై కమిషన్‌కు, పాకిస్థాన్ ప్రభు[illegible]పై పాకిస్థాన్ ప్రభుత్వం నేడొక [illegible]

[illegible] ఇక [illegible] ఆజాద్-[illegible]ర్ సైనికదళాల [illegible]యాజమాన్యం కింద వుండగలదని, ఆజాద్-కాశ్మీర్ ప్రభుత్వ సైనికదళాల విచ్ఛిత్తి ప్రసక్తిగాని, వాటి ఆయుధ విసర్జన ప్రసక్తిగాని 1947 ఆగస్టు 13 వ తేదీ నాటి తన తీర్మానంలో లేనేలేదని కాశ్మీర్ కమిషన్ స్పష్టపరిచిందని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

డాక్టర్ లోజానోకు సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వ్రాసిన లేఖలో అప్పుడు కాశ్మీర్ కమిషన్‌తో పాకిస్థాన్ ప్రభుత్వం ఏ ప్రతిపాదనలపై చర్చిస్తున్నదో ఆ ప్రతిపాదనలు పాకిస్థాన్ లక్ష్యసిద్ధికి దోహదమిచ్చే విధంగా వుండడానికిగాను అంతర్జాతీయ విఖ్యాతుడైన వ్యక్తిని ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా నియమించడం అవసరమని స్పష్టపరిచినట్టుగా తగు దృష్టాంతం కలదని ఈ ప్రకటనలో వున్నది.

సంస్థానవాసులుగాని, కొండజాతులవారు, పాకిస్థాన్‌వాసులుగాని సంస్థానంనుంచి వైదొలగి వెళ్లేందుకు తన శక్తికొలదీ కృషి చేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదించిందని, తగు వ్యవధిలో యుద్ధవిరమణ నాటి హద్దులకు ఇరువైపులా వున్న సైనికదళాలను బాగా తగ్గించేందుకు కృషి చేయగలదని కమిషన్ ఆమోదించిందని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ప్రకటన పాఠం

పాకిస్థాన్ ప్రభుత్వం చేసిన ప్రకటన పాఠమిది.—

"కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు ఆమోదించినసూత్రం కలిగివున్న తీర్మానాన్ని జనవరి 5 వ తేదీన కాశ్మీర్ కమిషన్ ఆమోదించి, ఆ తీర్మానాని ఆరవ తేదీన ప్రకటించింది.

"అనేక మాసాలుగా జరిగిన రాయబారాలఫలితంగా ఈ సూత్రం ఆమోదించబడింది. ఈ రాయబారాలు మొదటిఘట్టం. 1948 సెప్టెంబర్ ఆరవ తేదీన పూర్తికాగా, ఆగస్టు 13 వ తేదీన ఒకతీర్మానాన్ని ఆమోదించి, ఆ తీర్మానాన్ని ఆ సందర్భంలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల మధ్య జరిగిన సంప్రతింపులకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలను కమిషన్ ప్రకటించింది.

"నేన్నిబట్టి జనవరి 5 వ తేదీనాటి తీర్మానంతో పాటుగా ఆగస్టు 13 వ తేదీ నుంచి నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రకటించ గాదని కమిషన్ భావించినట్టు స్పష్టమయింది. కమిషన్ కోరిక ప్రకారం ఈ సందర్భంలో నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించ వలదిలెను. అయితే, డిసెంబర్ 20, 22 తేదీలలో ఢిల్లీలో పండిట్ నెహ్రూతో డాక్టర్ లోజానో సంభాషించినప్పటివివరాలు జనవరి 13వ తేదీనాడు ఒక మద్రాసు దినపత్రిక ప్రచురించడంచేత, తదనంతరం ఆనాటి వారి సంభాషణకు సంబంధించిన కుప్తను ఇండియా ప్రభుత్వం ప్రకటించడంచేత, డిసెంబర్ 11 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన ప్రతిపాదన పాఠాన్ని, అందుపై డిసెంబర్ 25 వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వం వ్రాసిన లేఖకు సమాధానంగా కమిషన్ ప్రతిపాదనపై డాక్టర్ లోజానో చేసిన వివరణను పూర్తిగా పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించక తప్పలేదు.

"జనవరి 5 వ తేదీనాటి కమిషన్ తీర్మానం ప్రకటించబడిన లగాయతు కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్రాతిపదికగా ఇండియా, పాకిస్థాన్‌లు ఆమోదించిన సూత్రాన్ని గురించి పత్రికలలో అనేకరకాల ఊహాగానాలు బయలుదేరినవి.

అందుచేత, పాకిస్థాన్ ప్రభుత్వానికి కాశ్మీర్ కమిషన్ చేసిన వివరణలదృష్ట్యా ఆ ప్రతిపాదనను అంగీకరించడం సముచితమన్న అభిప్రాయంతో నే అందుకు సంబంధించిన పత్రాలన్నింటిని ఇక్కడ ప్రచురిస్తున్నాము.

"అనుబంధమే"

"1949 జనవరి 5 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానం 1948 ఆగస్టు 13 వ తేదీన అది చేసిన తీర్మానానికి అనుబంధమే. ఈ రెండు తీర్మానాలనుకలిపి పరిశీలించినపుడు కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మూడు అంతస్తులలో ఒక మార్గాన్ని ఇది సూచించినట్లు తేలుతుంది. అయితే ఈ మూడు అంతస్తులు ఒకే సమయంలో అమలు జరపబడవలసివున్నప్పటికీ, మూడుమూడువిభాగాలనడం తర్కం. ఇందులో మొదటి భాగం యుద్ధవిరమణకు సంబంధించినది. ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలో 11 వ భాగంలో [illegible]బడింది. యుద్ధవిరమణ సంధికి [illegible] రాయబారాలు రెండోభాగం. ఈ[illegible] నలసిన వైనం, వాటి ప్రధానసూత్రం [illegible] 13 వ తేదీనాటి తీర్మానంలోని 2[illegible] పేర్కొనబడినవి.

(మిగతా 3 వ పేజీలో)

పట్ల [illegible]దోళన

[illegible]ర్కోలి,

[illegible]లో జరిగిన భీభత్స కాండపట్ల సర్దార్ పటేల్ నేడు ఎంతో [illegible]టు కనిపించాడు.

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభభాయ్‌పటేల్ నెడ్‌ద్‌వి.మాడీ [illegible] [illegible]కులు, విద్యార్థులు సమావేశమైన ఒక సభలో ప్రసంగిస్తూ భారత[illegible] [illegible]స్వతంత్రమైనా దూరదేశాలలో భారతీయులు కడగండ్ల పాలవుతున్నందు[illegible] [illegible] విచారాన్ని ప్రకటించాడు.

ఇండియా, బ్రిటిష్ కామన్వెల్తులో దక్షిణాఫ్రికాతో సమాన [illegible]దాగల సభ్యరాలుగా వుండడంచేత మనబాధ మరింత ఎక్కువగావున్నదని [illegible] సర్దార్ పటేల్ అన్నాడు.

భారతజాతి జనకుడు తొలుదొల్త [illegible]న అహింసా సిద్ధాంతాన్ని అమలు [illegible] దేశంలోనే భారతీయులు [illegible]మరింత పటేల్

మధ్య శాంతి సుహృద్భావాలను తిరిగి నెలకొల్పవలెనంటే మానవాతీతమైన కృషి జరుగవలసి వున్నది. అయితే ఇది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందని చెప్పడానికి వీలులేదు. ఒకవర్గానికి చెందిన ప్రజలందరూ ఏకముఖంగా ఇంత తీవ్రంగా, ఇంతటి ఆవేశంతో, [illegible] దర్యలకు పూనుకున్నారంటే లోలోపల ఏదో ఇంతకాలంనుంచీ జరుగుతూవున్నదన్న మాటను ఎవ్వరూ కాదనలేరు.

దక్షిణాఫ్రికాలో స్థిరవాసా లేర్పరచుకున్న భారతీయహిందులు, ఆదిమవాసులమధ్య సామరస్యం ఉన్నంతకాలం ప్రజాస్వామిక ఉద్యమం బలపడుతూ వుండేది ఈ ఉభయులకు ప్రతిపక్షులైన వారికి మాత్రమే ఉపకరించగల రీతిలో ఈ సంఘటన ఫలితంగా అంతర్యుద్ధం చెలరేగదనే మనం ఆశిద్దాం."

[illegible] మార్గాన్ని, అన్యాయాన్ని అహింసాత్మ[illegible] ఎదిరించ[illegible]యినా పిరికిపందలు కావద్దని [illegible]త్ముడు చేసిన ఉపదేశాన్ని మనం [illegible]ర్తిగా అర్థంచేసుకోనట్టు కనపడుతున్నదని సర్దార్ పటేల్ అన్నాడు.

రాష్ట్రపతి ప్రకటన

మద్రాసు, జనవరి 17—

డర్బన్‌లో భారతీయులు ఆఫ్రికన్‌ల చే హింసకులనై హత్యకావించబడ్డందుకు తన విచారమును తెలుపుతూ, కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నేడు ఒక ప్రకటన చేశారు.

నేటిఉదయం నెల్లూరునుంచి తిరిగివచ్చినవెంటనే అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో సంభాషిస్తూ, ఈ సంఘటనవల్ల ఉభయులకు ప్రతిపక్షులైనవారికి మాత్రమే ఉపకరించగల రీతిగా అంతర్యుద్ధం చెలరేగదనే ఆశాభావాన్ని రాష్ట్రపతి పట్టాభిగారు ప్రకటించారు.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి ఇంకా ఇలా ప్రకటించారు: ఈ "డర్బన్ సంఘటన, అప్పుడప్పుడు సకల సృష్టిని చిందరవందరచేసి వేసి, ఆస్తినష్టం, ప్రాణనష్టం విపరీతంగా కలిగించే ప్రళయకాల పారావారతరంగాలవలె, భూమ్యంతరితల వ్యరూపాన్నే పూర్తిగా తారుమారుచేసివేసే మహా భూకంపంవంటి ప్రకృతి ప్రమాదాలవలె మేరమీరిన ఆగ్రహ పరవశులైన ప్రజలు పూనుకునే ఉన్మాద చర్యలకు ఒక నిదర్శనం మాత్రమే.

[illegible] పరిస్థితిని చక్కదిద్దాలంటే, ఉభయవర్గాల

దక్షిణాఫ్రికా దినోత్సవం

ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెసు సంఘం తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 16—

దక్షిణాఫ్రికాలో జరిగిన అత్యాచారాలను ఖండిస్తూ, ఇండియా అంతటా దక్షిణాఫ్రికా దినోత్సవాన్ని జరపడానికి ఒక తేదీని నిర్ణయించవలసిందని రాష్ట్రపతిని అభ్యర్థిస్తూ, ఢిల్లీరాష్ట్ర కాంగ్రెసు సంఘం నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

దక్షిణాఫ్రికాలో శ్వేత ప్రజల మద్దతుతో యూనియన్ ప్రభుత్వం రెచ్చగొట్టిన జాతి దురహంకారం, వర్ణవిద్వేషంవల్ల ఎలాంటి విషఫలితాలు కలుగనున్నవో, దీనిని అరికట్టకపోతే గాంధీ మహాత్ముడు చెప్పినట్టు సకల మానవజాతికి నాగరిక జీవనానికి ముప్పుతెచ్చే పర్యవసానం చెలరేగగలదన్న సత్యాన్ని, జాతీయ అంతర్జాతీయ స్వాతంత్ర్యం, విశ్వమానవ సౌభ్రాతృత్వం, సమాన

[మిగతా 2 వ పేజీలో]

సర్దార్ పటేల్

ఫిబ్రవరి తుదిని హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్, జనవరి 16—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫిబ్రవరి కడపటివారంలో ఇక్కడికి రానున్నాడని స్టేట్ కాంగ్రెస్ వర్గాలనుంచి తెలుస్తున్నది.

ఆసియా రాజ్యాల సమావేశం

ఢిల్లీ కాంగ్రెసు హర్షం

న్యూఢిల్లీ, జనవరి 16—

ఇండొనీసియాలో డచ్‌వారి దురాక్రమణపట్ల తమ తీవ్ర నిరసనను తెలియజేస్తూ, ఇండొనీసియా సమస్యా పరిష్కార సందర్భంలో ఆసియా రాజ్యాల సమావేశానికి ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయానికి తమ హర్షాన్ని తెలియజేస్తూ ఢిల్లీ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీవారు నేడొక తీర్మానించేశారు.

చైనా అంతర్యుద్ధం:

బంగ్‌పూ పతనం

నాన్‌కింగ్ ఉత్తరంగా 110 మైళ్ల దూరంలోని చాంగ్ కీలక పట్టణం

నాన్‌కింగ్, జనవరి 16—

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 10 మైళ్ళదూరంలో, హ్వాయెనదీతీరాన గల బంగ్‌పూపట్టణం నేటి మధ్యాహ్నం చైనీస్ కమ్యూనిస్టుల కైవసమైపోయిందని తెలియవస్తున్నది.

కమ్యూనిస్టు సైన్యాలు బంగ్‌పూ - పకౌరైలు మార్గంమీదుగా, నాన్‌కింగ్‌కు వాయవ్యంగావున్న చింగ్ క్యాంగ్ వైపుగా పురోగమిస్తున్నవని వార్తలు వస్తున్నవి.

ఈ పట్టణానికి నైరుత్యంగా 80 మైళ్ళ దూరంలోని హాపై యువాన్‌లో కమ్యూనిస్టు సేనలు ప్రవేశించినవని తెలియడంతోనే, అరవప్రభుత్వ సైన్యం ఇక్కడినుంచి తొలగిపోనారంభించింది.

షాంగ్‌హై అధికారులు వాంగ్‌పూనది ప్రాంతంలో 12 గంటలపాటు అమలు జరగగల కర్ఫ్యూ విధించారు.

కమ్యూనిస్టు ప్రభుత్వ ఆక్రమణ ప్రాంతాల

గ్రీస్‌లో సర్వపక్ష మిశ్రమ ప్రభుత్వం

పాల్‌రాజు సూచనకు రాజకీయపక్షాల ఆమోదం

ఏథెన్స్, జనవరి 16—

కొత్త మిశ్రమప్రభుత్వ స్థాపనకు గ్రీక్‌లోని 10 మంది రాజకీయ నాయకులు నేడు అంగీకరించారు. ప్రధాన మంత్రిని నియమించే బాధ్యత రాజుపైనే పెట్టారు.

గ్రీస్‌లోని పదరాజకీయ ఎకల నాయకులను పిలిపించి, 24 గంటలలో సమైక్యతావిమోదక ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా పాల[illegible] ఆదేశించాడని, సర్వపక్ష ప్రాతినిధ్యంగల ప్రభుత్వ నిర్మాణం జరగాలనే వడువట్టాడనీ తెలుస్తున్నది.

గ్రీక్ ప్రభుత్వ విమానాలు పశ్చిమ మాసిడోనియాలోని నవోస్టా ప్రాంతంలో గెరిల్లాలపై బాంబులు వేశాయనీ, నవోస్టా విన్న తిరిగి ప్రభుత్వ దళాల ఆధీనమైందనీ నేడు ప్రకటించబడింది.

మధ్య రాకపోకలు జరపడను ఓడల కంపెనీని కొత్తగా స్థాపించడం విషయమై చాంగ్‌కై-షేక్ ప్రభుత్వంతో సంప్రతించడానికివెళ్ళిన ఒక సంస్థ ప్రతినిధులు నేడు ప్రభుత్వం అనుమతితో షాంగ్‌హైకు తిరిగి వచ్చారు.

నాన్‌కింగ్‌నుంచి నిష్క్రమణకు చాంగ్‌కై-షేక్ సన్నాహాలు

రిపబ్లిక్ సంస్థాపకుడు సన్‌యెట్‌సేన్ సమాధి దగ్గర వీడ్కోలు కార్యకలాపం జరిగిన సూచనలు

నాన్‌కింగ్, జనవరి 16—

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్, గట్టి మిలిటరీ బందోబస్తుతో చైనీస్ రిపబ్లిక్ సంస్థాపకుడు సన్‌యెట్‌సేన్ సమాధి దగ్గర నేడు రహస్యంగా జరిగిన ఒక సైనిక కార్యకలాపంలో పాల్గొన్నాడు.

సన్‌యెట్-సేన్ పట్ల తన భక్తి గౌరవ ప్రపత్తిని వెల్లడించడంకోసం ఆయన సమాధికడకు వచ్చి, వందన సమర్పణ మొనరించిన ఈ కార్యకలాపంతో జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ నాన్‌కింగ్‌నుంచి వెళ్లిపోతున్నాడనే వదంతి వ్యాపించింది.

టాంకులు, కవచశకటాలు, సైన్యాలు, సన్‌యెట్‌సేన్ సమాధికిపోయే మార్గానికి ఇరుపార్శ్వాలలోను బారులుతీర్చినట్లు నిలబడివుండగా జనరలిజ్మో చాంగ్-కై-షేక్ సీనియర్ సైనికోద్యోగులతోపాటు మెట్లుయెక్కి సమాధి దగ్గరకు వెళ్ళి భక్తిభావంతో మూడుసార్లు ప్రణమిల్లాడు. మిలిటరీ బ్యాండు వాద్యంతోపాటు సైనికుల హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

ఆ తర్వాత జనరలిజ్మో చాంగ్-కై-షేక్ అక్కడ హాజరయిన సైనికులనందరను ఉద్దేశించి ఉపన్యసించాడు.

జనరలిజ్మో చాంగ్-కై-షేక్ నేడు సైనిక పర్యవేక్షణ జరిపాడని అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

విప్లవాన్ని విజయవంతం చెయ్యండి

సన్‌యెట్‌సేన్ సమాధివద్ద సైనికుల నుద్దేశించి ప్రసంగిస్తూ, విద్వేషాలన్నిటిని విస్మరించి, ఏకం కావలసిందని, చైనీస్ విప్లవాన్ని విజయవంతంగా ముగించడానికి శక్తివంచనలేకుండా యత్నించవలసిందని జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ఉద్బోధించాడు.

అలా చేసినపుడే సన్‌యెట్‌సేన్ ఆదర్శాలను తాతలలో నడిపినవారం కాగలమనికూడా ఆయన అన్నాడు.

మరొక వీడ్కోలు కార్యకలాపం?

జనరలిజ్మో చాంగ్-కై-షేక్ నేటిరాత్రి చైనీస్ రాజకీయ నాయకులందరకు అధికారపూర్వకంగా విందుచేస్తున్నాడు. "వీడ్కోలుకు ఇది మరొక సూచన కాబోదుగదా" అని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

క్వాంగ్‌టుంగ్ గవర్నర్ డాక్టర్ టి.వి. సూంగ్ జనరలిజ్మో చాంగ్‌కై-షేక్‌తో సంభాషించడం కోసం నేడు నాన్‌కింగ్‌కు వచ్చాడు.

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ త్వరలోనే తన జన్మస్థానమైన ఫెంగ్‌హువా వెళతాడని చైనీస్ ఆర్మీ పత్రిక "పీస్" నేడు ప్రకటించింది.

ఈ పట్టణం చెకియాంగ్ ఈశాన్యభాగంలోని నింగ్‌పోకు దగ్గరగావుంది.

తన పూర్వీకుల సమాధులను మరమ్మతు చర్యించుకొన్నపిదప ఆయన ఫుకీన్ రాష్ట్రానికి వెళతాడని కూడా ఈ పత్రిక వ్రాసినది.

ఇప్పటికే విలువతగ్గిపోతున్న చైనీస్ గోల్డ్‌యువాన్‌ను బంగారంగా మార్చుకొనే పద్ధతిని వెంటనే రద్దుచేసి, స్వల్పకాల పరిమితిగల గోల్డ్‌బాండ్లును ప్రజలకు విక్రయించడానికి చైనీస్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ యువాన్ నిర్ణయించింది.

కమ్యూనిస్టు నాయకుడు మావో టిసుంగ్ రేడియోలో ప్రాడ్‌కాస్టుచేసిన సంధిషరతులపై చర్చను ఈ ఎగ్జిక్యూటివ్ యువాన్ వాయిదా వేసింది. ఈ షరతులపై దేశంలో ఎవరు ఏవిధంగా విమర్శలు చేసేది, వ్యాఖ్యానించేదీ గమనించిన మీదటనే ఏ నిర్ణయమైనా జరుగగలదని సన్‌ఫో మంత్రివర్గ సభ్యుడు జనరల్ చాంగ్-చి-చుంగ్ అన్నాడు.

"కాంటన్‌కు రావలదు"

కాంటన్, జనవరి 10—

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ నాన్‌కింగ్ నుంచి ఎలాయినా బరవశితీరవ పరిస్థితి ఏర్పడితే, కొందరు భావిస్తున్నట్లు ఆయన కాంటన్ వస్తే కాంటన్ ప్రజలు స్వాగతమివ్వ, ఆదరించబోరని రాయిటర్ విలేఖరి తెలుపుతున్నారు.

(7 వ కాలం తరువాయి)

ఆక్రమణపట్ల ఆక్షేపణ తెలుపడానికి డచ్ రాయబార కార్యాలయానికి వెళ్లారు.

డచ్ రాయబారి ఈ వారంలో తాను వారిని కలుసుకోలేననీ, వచ్చే వారంలోనే కలుసుకోగలననీ ఒక చీటీపెట్టి వచ్చి పోయాడట.

లండన్‌లోని ఇండియా, పాకిస్థాన్, సింహళం, వియత్‌నాం, గోల్డ్‌కోస్ట్, నైగీరియా కీన్యా, జూడాన్, వెస్టిండీస్‌ల ప్రజల తరపుననే ఈ ఆక్షేపణ అందజేయడానికి యత్నం జరిగింది.

కొలంబోలో డచ్ చర్యపై నిరసన

కొలంబో, జనవరి 16—

డచ్ ఇంపీరియలిస్టు ప్రభుత్వం ఇండొనీసియాలో జరిపిన దురాక్రమణను నిరసిస్తూ లంకలోని రాజకీయ పక్షాలన్నీ నేడు ఇక్కడ జరిపిన సభలో ఒక తీర్మానం చేశాయి.

లంక పార్లమెంటు నాయకుడు [illegible] నాయకుడే ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు. ఈయనే ఢిల్లీలో జరగనున్న ఆసియా రాజ్యాల సభకు లంక ప్రతినిధిగా ఈ నెల 18 వ తేదీన ఇండియాకు బయలుదేరి వస్తున్నారు.

డచ్‌వారి షరతుకు లోబడి స్వేచ్ఛను పొందడానికి డాక్టర్ హాటా తిరస్కృతి

బటేవియా, జనవరి 17—

బంకాదీవిలో నిర్బంధానవున్న ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని మహమ్మద్ హాటా, మరి అయిదుగురు రిపబ్లిక్ నాయకులకు స్వేచ్ఛ పొందగల సౌకర్యాలు కలిగించడానికి ఇద్దరు డచ్ ఉద్యోగులు నేడు బంకాదీవికి విమానంలో బయలు దేరి వెళుతున్నారు.

త్రైరాజ్య మధ్యవర్తి సంఘంసభ్యులు ఆరుగురు రిపబ్లికన్ నాయకులను కలుసుకొన్నపిదప భద్రతా సంఘానికి పంపిన నివేదికలో-మెుంటోక్ దగ్గర ఒక మిట్టపై నున్న ఇంటిలోని రెండుగదులలో రిపబ్లికన్ నాయకులు నిర్బంధించబడివున్నారనీ, గది కిటికీలకు, తలుపులకుకూడా తీగెలు అమర్చబడి వున్నవనీ-ఇంటిముందు సైనికుని కావలా కలదనీ అన్నారు.

వీరు ఇంటి వరండాదాటి మరెక్కడికీ కదలి వెళ్ళడానికి వీలులేదట.

"ఇది చాలా శోచనీయమైన పరిస్థితి" అని ఇండొనీసియాకు వచ్చిన డచ్ ప్రతినిధివర్గ సభ్యుడు డాక్టర్ టి. షెర్మన్ త్రైరాజ్య సంఘ సభ్యుల నివేదికతో జతపరిచి పంపిన ఒక నివేదికలో అన్నాడు.

ఏ రాజకీయ కార్యకలాపాలలోను పాల్గొనమని ప్రమాణపత్రంపై సంతకం చేసియిస్తే, బంకాదీవి అంతటా స్వేచ్ఛగా మసలడానికి, తమ కుటుంబాలను కూడా అక్కడకు రప్పించుకొనడానికి వీలుకలిగిస్తామని డచ్‌వారు ప్రతిపాదించగా రిపబ్లికన్ నాయకులు తిరస్కరించారు.

రిపబ్లిక్ మనుగడనే గుర్తించబోమని డచ్‌వారు సూచించడం తమకు ఆందోళన కలిగిస్తున్నదని, రాము, భద్రతాసంఘం కూడా రిపబ్లిక్‌ను గుర్తించక మానవుని మంత్రులకు వాగ్దానంచేశామని వీరు తమ నివేదికలో అన్నారు.

డిసెంబర్ 19 వ తేదీని డచ్ సైన్యాలు [illegible] కార్తాపై ముట్టడి జరిపినపుడు సుమత్రాలో [illegible] వసర ప్రభుత్వాన్ని స్థాపించవలసినదిగా [illegible] మంత్రి షరిపుద్దీన్‌కు తనకు సముచితమని తోచిన విధంగా వ్యవహరించమని మిత్రరాజ్యసమితిలోని రిపబ్లిక్ ప్రతినిధికి ప్రెసిడెంట్ సోకర్నో అధికారమిచ్చాడని కూడా వీరు వెల్లడించారు.

తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ స్థాపనపై నిర్బంధంలోని రిపబ్లికన్ నాయకులను కలుసుకొని చర్చించడానికి ఇండొనీసియాలోని పెక్కు ఫెడరల్ రాష్ట్రాలు ఒక కమిటీగా ఏర్పడ్డాయి.

ఇంపీరియలిజం వ్యతిరేకులైన పీపుల్స్ కాంగ్రెస్ లండన్ శాఖవారు హైడ్‌పార్కులో ఒక ప్రదర్శన జరిపిన పిమ్మట ఇండొనీసియా

(మిగతా 5 వ కాలంలో).

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం గ్రామములో యీ దిగువ పంచాయతీబోర్డు పనులను చేయించుటకు ది 25-1-1949 తేదీలోగా సీల్డు టెండర్లను పంపుకొనవచ్చును. కావలసిన లోగట్టాకొరకు పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారికి వ్రాసిగాని, స్వయముగాగాని తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు విలువ	చెల్లించు ఇపీషియల్ ఫీజు
1.	కాజా బజారునుండి విష్ణాలయము బజారు మీదుగా M. M. V. L. రోడ్డు 2/5 మైలువరకు క్వారి రబ్బిసు వేయుట.	రు. 4000	రు 200
2.	M. M. V. L. రోడ్డు 1/1 మైలు నుండి పుంతలో ముత్రాదు పాలెంవరకు మట్టి రోడ్డును వేయించుట	రు 4000	రు 200

తాతినేని సుబ్బయ్య,
ప్రెసిడెంటు,
పంచాయతీబోర్డు.

(6 వ కాలం తరువాయి)

వెంటాచలం రెడ్డియార్‌తో కలిసి, డాక్టర్ పట్టాభిగారు మెట్టూరు వెళ్ళారు. అక్కడ రోవర్ హౌస్, మెట్టూర్ కెమికల్ వర్క్సును పరిశీలించి, తిరిగి వస్తుండగా మేనలిదగ్గర గ్రామ కాంగ్రెస్ కమిటీ వారు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

సేలం తిరిగి వచ్చిన తరువాత కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి హాలులో జరిగిన కాంగ్రెస్ ప్రచారకుల సమావేశంలో దాదాపు ఒక గంట సేపు ప్రసంగించారు. కాంగ్రెసు సభ్యుడు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కాంగ్రెసు నూతన నియమావళిని గురించి వివరించి చెప్పారు. ఎన్నికలలో వివాదాలు లేకుండా కాంగ్రెసు పవిత్రతను కాపాడాలని హెచ్చరిక చేశారు.

సాయంకాలం పురప్రముఖులు సేలం కాలేజి ఆవరణలో ఏర్పాటుచేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. తరువాత శ్రీ విజయరాఘవాచారి చిత్రపట ఆవిష్కరణ మహోత్సవం జరిగింది.

స్వదేశీ పరిశ్రమల ఆవశ్యకత

రాష్ట్రపతి హెచ్చరిక

మద్రాసు, జనవరి 17—

"స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే సరుకుల మీద ఇంకా ఆధారపడివుండటం మనకు చాలా సిగ్గుచేటు. కనుక ఈ విషయంలో మనం చాలా జాగ్రత్తపడాలి" అంటూ రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు రాయపేటలోని కేసరీకుటీరం భవనంలో పాడా రేడియో కంపెనీకి ప్రారంభోత్సవం చేశారు. రేడియో నిర్మాణానికి సంబంధించిన వివిధ పరికరాలను తెప్పించి, ఈ కంపెనీ వారు రేడియోలను తయారు చెయడానికి కృషి చేస్తారు.

టార్చిలైట్ అంతటి చిన్నవిగా రేడియోలను తయారు చేయవచ్చునని, వాల్వులు లేకుండా 50 రూపాయలకే రేడియోలను తయారుచేయడానికి అవకాశాలు వున్నవని ఢిల్లీలో ఒక రేడియో నిపుణుడు తనకు తెలియజేశాడని డాక్టర్ పట్టాభిగారు అన్నారు. ఆయన సహాయంతో ఒక పరిశ్రమను నెలకొల్పాలని తాను ఆశిస్తున్నానని అంటూ ప్రస్తుత బాధ్యతలు వదలిన తరువాతనే ఆ విషయాన్ని గురించి ఆలోచించడం జరుగుతుందని కూడా అన్నారు.

మహాజన సభ సన్మానం

మద్రాసు, జనవరి 17—

మద్రాసు మహాజన సభ, జయప్రకాశ్ యూత్ లీగ్, ఎండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సంఘం, తిరువల్లిక్కేణి గాంధి సేవాసంఘం సమష్టిగా రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్య పంతులుగారికి 18 వ తేదీ సాయంకాలం 6.30 గంటలకు సన్మానపత్రం సమర్పిస్తారు.

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 18, మంగళవారం

"క్విట్ ఆసియా"

ఆసియా మహాసభ సమావేశమౌతున్నదనే సరికి పాశ్చాత్య రాజ్యాలలో ఎంత అలజడి! ఎంతగా ఆందోళన! ఎన్నెన్ని అనుమానాలు!

"ఇది పాశ్చాత్య ప్రపంచానికి వ్యతిరేకంగా ప్రాచ్యదేశ కూటమి నిర్మాణయత్నం" అని హెచ్చరించేవారు కొందరు.

"ఇది మిత్రరాజ్యసమితిని నిరర్థకం చేయడానికి పన్నాగం" అని విమర్శించేవారు మరి కొందరు.

"ఆసియా ఖండంలో శ్వేతజాతి వారికి మరి నిలవ నీడ లేకుండా పోతుంది" అని ఆక్రోశించేవారు ఇంకొక కొందరు.

"ఆసియాపై ఆధిపత్యాన్ని సంపాదించాలని ఇండియా ఆలోచిస్తున్నది" అని ఆడిపోసుకునేవారు మరొక కొందరు.

ఆసియా మహాసభకై పంపించబడిన ఆహ్వానాలలోనే "ఇండొనీసియన్ సమస్యలను శీఘ్రంగాను, న్యాయంగాను పరిష్కరించడానికి జరుగుతున్న సూచనలను ధిక్కరిస్తున్న డచ్‌వారిని ఒక దారికి తీసురావడంలో భద్రతా సంఘానికి సహాయం చేయడమే ఈ సభ ప్రధాన లక్ష్య"మని స్పష్టంగా పేర్కొనబడింది. అయినా, పాశ్చాత్యరాజ్యాలవారు ఇంతగా అలజడి చెందుతున్నారేమి? ఎంతగానో ఆందోళన పడుతున్నారు దేనికి? ఎన్నెన్నో అనుమానాలను ప్రకటిస్తున్నారు దేనికి?

ఈ ప్రశ్నలన్నింటికి ఒక్కటే ప్రత్యుత్తరం. అది,—ఆసియా మహాసభ సమకూడడానికి కారణభూత మౌతున్న ప్రాచ్య సమైక్యం.

ప్రాచ్య ప్రపంచంపై పాశ్చాత్య రాజ్యాల ప్రాబల్యానికి పునాది—ఆసియాదేశాల అనైక్యమే.

ఇండియాను బ్రిటిషువారు జయిస్తే, తన క్షేమని చైనా ఔదాసీన్యం వహించినందునే. అది ఏదో ఒక పాశ్చాత్యదేశానికే కాక, పెక్కింటికి దోసి లొగ్గవలసి వచ్చింది.

ఇండొనీసియాలో డచ్‌వారు కుదురుకుంటే తన క్షేమని ఇండో-చైనా భావించబట్టే అది ఫ్రెంచివారికి పాదాక్రాంతం కావలసివచ్చింది.

అనైక్యం కారణంగా ఒక ఆసియన్ రాజ్యం స్వాతంత్ర్యాన్ని కోల్పోవడంపట్ల మరొకటి ఔదాసీన్యాన్ని వహించడమే కాకుండా, ఒకదాన్ని దాస్యబద్ధం చేయడానికి మరొకటి తోడ్పడడం సంభవించింది కూడా.

బర్మా, సింహళం, మలయాలను బ్రిటిష్ సామ్రాజ్యాలను భాగాలుగా చేసింది పొట్టకూటికోసం బ్రిటిష్‌వారి ఊడిగానికి పాల్పడిన భారతీయ సైనికులే.

కొద్ది సంవత్సరాల క్రితంవరకు షాంఘైలోని ఒక పార్కు యెదట "కుక్కలకు, పిల్లులకు, చైనీయులకు ప్రవేశం లేదు" అనే బోర్డు వ్రేలాడిసదంటే, ఆ పార్కు గుమ్మంలో కాపలాకు నిలిచింది గూర్ఖా సైనికులే.

కాలం మారినందున—పరిస్థితులు మారినందున—ప్రాచ్య దేశాల జాతీయ వాంఛలను పాశ్చాత్య రాజ్యాలవారు కొంతవరకు గుర్తించక తప్పకపోవచ్చు. కాని, విడి విడిగా ప్రాచ్యదేశాలతో వ్యవహరించడం, సమష్టిగా వాటిని ఎదుర్కొనవలసిరావడం ఒక్కటి కాపు గదా?

ఇండియా, పాకిస్థాన్, సింహళం, బర్మాల స్వాతంత్ర్యాన్ని బ్రిటన్ గుర్తింపవలసి వచ్చినా, పిటిలో మొదటి మూడింటిని కామన్‌వెల్తులో నిలుపుకోడానికి నేడు దానికి అవకాశం కానవస్తున్నది.

నాల్గవదానితో పరస్పర రక్షణకు సైనికసంధిని అది చేసుకోగలిగింది. పోగా, మలయాను తన గుప్పిటిలోనే మిగుల్చుకోగలనన్న ఆశకు తావున్నది కూడా.

ప్రాచ్యదేశాలన్నీ ఒక్కటై నిలిచిననాడు బ్రిటన్ ఈనాడు పెట్టుకో గలుగుతున్న ఈ ఆశలన్నీ అడియాసలై పోవా?

విడిగా ఇండొనీసియాతో వ్యవహరించడం డచ్‌వారికేమి, విడిగా ఇండో-చైనాతో వ్యవహరించడం ఫ్రెంచివారికేమి పెద్ద కష్టం కాదు. కాని, ప్రాచ్యదేశాలన్నీ ఏకమైననాడు వీరందరు కాలికి బుద్ధి చెప్పాలి గదా?

ఇండియా ఆహ్వానంపై ఢిల్లీలో ఆసియా మహాసభ సమకూడనున్నట్టు వినేసరికి పాశ్చాత్యరాజ్యాలవారు ప్రదర్శిస్తున్న భయాందోళనల రహస్యమిదే.

ఏక విధమైన భయాందోళనలు పాశ్చాత్య రాజ్యాలను నేడు పీడిస్తున్నందున అవి, ఏదో ఒక పేరుతో—ఏదో ఒక సాకుపై—ఏకం కావడం తథ్యం. ఫ్రెంచి, బ్రిటిష్ విదేశాంగ మంత్రులు లండన్‌లో కొనసాగించిన మంతనాల ఫలితంగా "ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించడం" అనే వంకతో పాశ్చాత్యరాజ్యాలు ఏకం కానున్న సూచనలు అప్పుడే కానవస్తున్నాయి కూడా. ఈ ప్రమాదాన్ని ఆసియా ఎదుర్కొనగలగడం కేవలం ఇండొనీసియా సమస్యను చర్చించడంతో సరిపుచ్చక ఢిల్లీ మహాసభ "క్విట్ ఆసియా" అని ప్రతి పాశ్చాత్య సామ్రాజ్యాన్ని హెచ్చరించగలిగి నప్పుడే.

ఫిలిప్పైన్స్ అధ్యక్షునిపై హత్యాయత్నం

కుట్ర విఫలమైనట్లు ప్రెసిడెంట్ క్విరోనో ప్రకటన

మనీలా, జనవరి 17—

ఫిలిప్పైన్ అధ్యక్షుడు క్విరోనో ఇటీవల ఒక రాజకీయ నాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ, తన్ను హత్య చెయ్యడానికి కుట్ర జరిగినట్లు వెల్లడించాడని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ కుట్రను సైనికశాఖకు చెందిన గూఢచారులు పోలీసులు కనుగొన్నారని, కుట్రదారులనుంచి తమ నేరాన్ని అంగీకరించే వాఙ్మూలాలు గైకొనబడినవనీ ప్రెసిడెంట్ క్విరోనో అన్నాడు.

కుట్రదారుల పేర్లు బయట పెట్టడానికి వీలు లేదనీ, కొందరు పారిశ్రామిక వేత్తలు డబ్బిస్తామని వారిని ఆశ పెట్టారనీ ఆయన అన్నాడు.

కుట్రదారులంతా ఇప్పటికీ నిర్బంధంలో వున్నదీ, లేనిదీ ఈ వర్గాలవారు వివరించలేదు.

రంగూన్‌కు ఉత్తరంగా కరెన్‌లతో సంఘర్షణ

150 మంది విప్లవకారుల మరణం

రంగూన్, జనవరి 16—

రంగూన్‌కు ఉత్తరంగా 40 మైళ్ళ దూరంలోని దానాబ్యాంగ్ దగ్గర బర్మీస్ మిలిటరీ పోలీసులకు, కారెన్ విప్లవకారులకు మధ్య జరిగిన సంఘర్షణలో 150 మంది కరెన్ విప్లవకారులు మరణించారని, 20 మంది పోలీసులు నష్టపడ్డారని "నేషన్" పత్రిక ప్రకటించింది.

కరెన్ విప్లవంపై పాసిస్టు వ్యతిరేక ప్రజా మండలి త్వరలోనే ఒక సమావేశం జరపనున్నదట.

ఇండొనీసియా భావిపై అమెరికా సూచన

డచ్ ప్రభుత్వానికి అంగీకారం కాదట

లేక్‌సక్సెస్, జనవరి 17—

1950 ఏప్రిల్ మొదటితేదీనాటికి సర్వ స్వతంత్రాధికార సమన్వితమైన ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ స్థాపించాలంటూ మిత్రరాజ్య సమితికి అమెరికా సూచించింది—"అనవసరం తొందరగా" నొక్కి చెప్పవచ్చునని. హేగ్, బటేవియాలలోని డచ్ అధికారులు అమెరికన్ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నప్పటికి వాటిని తన ప్రభుత్వం అంగీకరించబోదనీ ఒక డచ్ ప్రభుత్వ ప్రతినిధి చెప్పినట్లు అన్నాడు.

1 వ పేజీ తరువాయి

డర్బన్ హత్యలు

త్వంవంటి ఉదారాశయాలకోసం కృషిచేస్తున్న మిత్రరాజ్యసమితి ఇప్పటికైనా గుర్తించగలదనే ఆశాభావం ఆ తీర్మానంలో ప్రకటించబడింది.

లండన్‌లో భారతీయ విద్యార్థుల సానుభూతి

లండన్, జనవరి 15—

లండన్‌లో భారతీయ విద్యార్థులందరు, నేటి రాత్రి జరిగిన ఒక సభలో, డర్బన్‌లో జరిగిన కల్లోలాలవల్ల బాధపడినవారందరికి తమ సానుభూతిని చూపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ఇప్పుడు జరిగిన సంఘటనలు తాత్కాలికమైనవేనవి, వీటివల్ల భారతీయులు, ఆఫ్రికనుల మధ్య భగ్నమైపోయిన స్నేహ సుహృద్భావాలు త్వరలోనే పునరుద్ధరింపబడి, ఉభయులూ కలిసి బానిస జాతుల స్వేచ్ఛకోసం పాటుపడగలరనే ఆశాభావాన్ని ఆ తీర్మానంలో ప్రకటించారు. భారతీయ విద్యార్థిసంఘం కార్యాలయంలో జరిగిన ఈసభకు హిందువులు, పార్శీలు, ముస్లిములు క్రైస్తవులు, వగైరా ఇండియా, పాకిస్థాన్‌లకు వచ్చిన విద్యార్థులందరూ హాజరయ్యారు.

'ఈ కల్లోలం ఉభయులకు హానికరం'

ప్రతీకారం మాత్రం తగదని భారతీయులకు శ్రీ మణిలాల్‌గాంధి హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 15—

"జాతి వైషమ్య పర్యవసానంగా డర్బన్‌లోని భారతీయులపై ఆఫ్రికన్‌లు రాక్షసకృత్యాలు జరిపారన్నవార్త నా హృదయానికి శూలంవలె గ్రుచ్చుకున్నదని వేరే చెప్పనక్కరలేదు. ఆఫ్రికన్‌లకు వుద్రేకం ఎక్కువ. ఇట్టే వుడికిపోతారు. చెదురుగా జరిగిన ఈ సంఘటనను ఆధారంగా తీసుకొని, ఆఫ్రికన్‌లకు భారతీయులకు సామరస్యంలేదని మాత్రం భావించకూడదు" అని దక్షిణాఫ్రికాలోని "ఇండియన్ ఒపీనియన్" పత్రికా సంపాదకుడు శ్రీ మణిలాల్‌గాంధి డర్బన్ కల్లోలం గురించి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా, వక్కాణించారు. ఈయన ఇటీవలనే ఢిల్లీవచ్చిన సంగతి "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

శ్రీ మణిలాల్ గాంధి కింది విషయాలనుకూడా చెప్పారు:—

"భారతీయులే తమను పీడిస్తున్నారనీ, తమ సౌఖ్యాన్ని అపహరిస్తున్నారనీ ఆఫ్రికన్‌లు భావించేటట్టు చెయ్యడానికి నేడు దక్షిణాఫ్రికాలో కొందరు ప్రయత్నిస్తున్నారు. కాని, ఆఫ్రికన్‌లను పీడించేది భారతీయులుకాదు. యూరోపియన్‌లే వాళ్ళని అణచివేస్తున్నారు. నిజానికి ఆఫ్రికన్‌లు భారతీయులనే స్వజనంగా చూసుకొని యూరోపియన్‌లనే పరాయివారుగా పరిగణిస్తారు.

"డర్బన్ కల్లోలంవంటి సంఘటనలు జరగడం దురదృష్టమని చెప్పక తప్పదు. ఉభయులకు ఇవి హానికరమే. ఉభయులను తన ప్రాబల్యంలో అణచి వుంచడానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఇవి వుపకరిస్తాయి. తాము పెక్కు ఇక్కట్లపాలు చెయ్యబడుతున్నామనే చైతన్యం ఆఫ్రికన్‌లలో నానాటికి అధికమౌతున్నది."

"తెలిసికానీ, తెలియకకానీ, వ్యక్తిగతంగా కానీ, సమష్టిగాకానీ ఇట్టి కల్లోలాలను ఎక్కువ చెయ్యడానికి భారతీయులు పూనుకోకూడదని మాత్రం హెచ్చరించవలసివున్నది. కల్లోలాన్ని అలా పెంచుకుంటూ పోతే, దుష్ఫలితాలు ఎక్కువగానే పెరగవచ్చు. అందువలన భారతీయులు ప్రతీకారానికి దిగకూడదు. ఇలా వుండేటట్లయితే ధర్మ విరుద్ధమేగాక, భారతీయుల ప్రయోజనాలకు కూడా భంగకరం. ఆఫ్రికన్‌లు ఈ పరకే పెక్కు దురవస్థలకులోనై వున్నారు. వారిపట్ల ఆదర సానుభూతులను ప్రదర్శించడం అవసరం. మరొక్కమాట, ఆఫ్రికన్‌ల తోడ్పాటు లేకపోతే భారతీయుల వాణిజ్యవ్యాపారాలు చాలావరకు దెబ్బుంటాయని చెప్పవచ్చు."

డర్బన్ నగరంలో ప్రశాంత పరిస్థితులు తిరిగి నెలకొన్నవట

డర్బన్, జనవరి 16—

గత మూడు దినాలుగా డర్బన్‌లో ఆఫ్రికన్‌లు జరిపిన బీభత్సకాండ ఫలితంగా 85 గురు మరణించినట్లు అధికారరీత్యా వార్తలు వచ్చినవని దక్షిణాఫ్రికా ప్రభుత్వంలో న్యాయశాఖామంత్రి, రక్షణశాఖామంత్రి ఉభయులు ఆదివారం మధ్యాహ్నం సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు.

న్యాయశాఖామంత్రి మిస్టర్ సి ఆర్. స్వార్ట్స్, రక్షణశాఖామంత్రి మిస్టర్ యఫ్ సి. ఎరాస్ మస్ నేడు ఒక ప్రకటన చేస్తూ ఈ సంఖ్యలో ఒక యూరోపియన్ కూడా చేరివున్నాడని వివరించారు.

యూరోపియన్‌లు కాని ప్రజలలో ఆఫ్రికన్‌లు, భారతీయులు ఇంచుమించు సరిసమానంగా మరణించారని ఆ ప్రకటనలో వివరించబడింది.

డర్బన్ నగరం నేడు ప్రశాంతంగా వున్నది. కొంతమంది భారతీయులైన యజమానులు తమ కాఫీదుకాణాలను తెరిచారు. మరికొందరు దుకాణాలను తెరిచారు కాని, తలుపులు మూసుకునే ఏమైనా వ్యాపారం చెయ్యడానికి వీలవుతుందేమో ప్రయత్నించారు.

ఇక శివార్లలో నివసిస్తున్న భారతీయులు తగల పడిపోగా మిగిలిన ఇండ్లలో దొంగలు దోచుకుపోగా వస్తువులు ఏమైనా మిగిలివున్నవేమోననే ఆశతో వెదకులాడడం ప్రారంభించారు.

ఇంకా కొత్తగా సంఘర్షణలు ఏమైనా జరుగవచ్చుననే భయంతో సాయుధులైన సైనికులు నగరవీధులలో గస్తీ తిరుగుతున్నారు. ఈ సంఘర్షణలో పరిగణించినవారికి తోడుగా అనేకులు మంది గాయపడ్డారు.

జులూ జాతి ప్రధాన నాయకుడు, జులూ నాయకుడు సైప్రియన్ భేకజులూ ఈ కల్లోలాలు జరిగినందుకు ఎంతో ఆందోళనను ప్రకటించారు.

ఆస్తులను ధ్వంసం చెయ్యడాన్ని, రక్తి

"అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధిచెందితేనే స్వరాజ్యం సార్థకం కావడం"—రాష్ట్రపతి

మద్రాసు, జనవరి 16—

వెనుకబడిన జాతుల లీగ్‌తరపున శ్రీ వి ఎమ్ ఘటికాచలం నిన్న రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని కలుసుకొని కొత్త రాజ్యాంగంలో వెనుకబడిన జాతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించవలసిన ఆవశ్యకతను వివరించారు. వెనుకబడిన జాతుల అభ్యున్నతికి కృషిసాగించే నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రత్యేకశాఖను నెలకొల్పడం అవసరమని సూచించారు.

వెనుకబడిన జాతులు అన్ని రంగాలలోను పైకిరావడానికి సంపూర్ణమైన అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మనసార తెలుస్తున్నవని రాష్ట్రపతి చెప్పినట్లు తెలుస్తున్నది. అభ్యున్నతి పొందిన వర్గాలతో సరిసమానంగా వారిని రూపొందిస్తేనే తప్ప మనం సాధించిన స్వరాజ్యం సార్థకం కాజాలదని వక్కాణించారు.

శుక్రవారంనాడు గాంధీజీ ఆంధ్ర హరిజన సేవాసంఘం (జార్జిటౌన్) ద్వితీయ వార్షికోత్సవంలో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి ప్రసంగిస్తూ హరిజనులు తమ బాధ్యతలను గుర్తించి హృదయపూర్వకంగా వాటిని నిర్వర్తించాలని నొక్కి వక్కాణించారు.

యుగ యుగాలనుండి వున్న అస్పృశ్యతకు హరిజనులు ఎవ్వరినీ నిందింపరాదని అన్నారు గతంలో వారిపట్ల అశ్రద్ధ చూపబడలేదని వక్కాణించారు. 1897 లోనే సర్ వెంకటరత్నం నాయుడువంటి మహనీయుల నాయకత్వం కింద హరిజనోద్ధరణకు ఉద్యమం ప్రారంభమైందని వ్రాక్రుచ్చారు.

హరిజన సమస్య ఒక్కమారుగా పరిష్కారమయ్యేటంత సులభమైనదికాదని వివరిస్తూ ఓర్మి వహించవలసిందిగా హరిజనులను ఉద్బోధించారు పరిశ్రమకు గల గౌరవం గుర్తించి నూలువడకడం వంటి చిన్న వృత్తులు చూచుకోవలసిందిగా సలహా యిచ్చారు.

మంత్రులుగా మరికొందరు హరిజనులను నియమించాలని పభలో చేయబడిన ఒక సూచనకు సమాధానమిస్తూ అన్నివర్గాలవారు మంత్రిపదవి కోరేటట్లయితే కొన్నివర్గాలవారికి అవి లేకపోవడం, వారు దీర్ఘకాలం కనిపెట్టుకుండడం సంభవిస్తుందని, మంత్రి పదవుల వంటి బాధ్యతాయుతమైన పదవులకు సమర్థులను బుజువర్తనం, అకుంఠిత కార్యదీక్ష కలవారినే నియమించడం ప్రధానంగా పెట్టుకోవాలని నొక్కివక్కాణించారు.

అనంతరం, కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు, డాక్టర్ కె. వి స్వామి, శ్రీ ఎస్. రాఘవయ్యగారలు ఉపన్యసించారు.

సభా కార్యక్రమ ప్రారంభానికి పూర్వం శ్రీ బులుసు సాంబమూర్తిగారు పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిపారు.

చెన్నపురి పునరాగమనం

మద్రాసు, జనవరి 17—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీ సభ్యుడు శ్రీ కె. కామరాజనాడార్ సేలంనుంచి నేటి ఉదయం చెన్నపురి తిరిగి వచ్చారు.

కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు రామేశ్వరం నుంచి నేటి ఉదయం చెన్నపురి తిరిగివచ్చారు.

రాష్ట్రపతికి సేలం పురపాలకసంఘ సన్మానం

దక్షిణాదివారు మాతృభాషాభిమానాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి

సేలం, జనవరి 16—

సేలం పురపాలక సంఘంవారు సమర్పించిన పౌరసన్మాన పత్రానికి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు సమాధానంచెబుతూ, బ్రిటిష్‌వారు ఇండియానుంచి వెళ్ళిపోయిన తరువాత కూడా ఆంగ్ల భాషా మమకారం ఇంకా వదలలేదని అన్నారు. ముఖ్యంగా దక్షిణాదివారు తమ మాతృభాషలోనే తమ వ్యవహారాలన్ని నడుపుకోవాలని, అవసరమైతే హిందూస్థానీలో మాత్రమే ప్రసంగించాలని హెచ్చరిక చేశారు.

సేలం పురపాలక సంఘంవారు ఇంగ్లీషులో సన్మానపత్రాన్ని తనకు సమర్పించడంపట్ల తన విముఖత్వాన్ని తెలియజేస్తూ తమిళంలోనే సభా కార్యక్రమాన్ని నిర్వహించడంపట్ల తన సంతోషాన్ని తెలియజేశారు.

సన్మానపత్రానికి రాష్ట్రపతి ప్రథమంగా హిందూస్థానీలో సమాధానం చెబుతూ, తరువాత తెలుగులో ప్రసంగించారు. తమిళంలోకూడా కొన్నిమాటలు చెప్పారు.

తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజనాడార్‌తోకలిసి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు నిన్న ఉదయం బ్లూమౌంటెన్ ఎక్స్‌ప్రెస్‌లో సేలం వచ్చారు. సేలంజిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ కె. వి. వెంకటాచల మొదలియార్, శ్రీ వి. సుబ్రహ్మణ్య మొదలియార్ (ఎమ్. ఎల్. ఏ) శ్రీ ఎస్. కె. శఠగోప మొదలియార్ (ఎమ్.ఎల్.సి) తదితర కాంగ్రెస్ ప్రముఖులు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

రైలుస్టేషన్‌నుంచి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు మోటారుకారులో కీర్తిశేషులు శ్రీ సి. విజయరాఘవాచారియార్‌గారి బంగళాకు వెళ్ళారు. శ్రీ రాఘవాచారిగారి కుమార్తె శ్రీమతి సీతమ్మాళ్ ఆమెభర్త శ్రీ టి. వి. వి తాతాచారియార్, ఆమె కుమారుడు శ్రీ ఆర్. టి. పార్థసారథిగార్లను కలుసుకున్నారు.

ఉదయం ఎనిమిదిదాటింతరువాత సేలం పురవీధులలో రాష్ట్రపతి ఊరేగింపు జరిగింది. తరువాత పురపాలక సంఘంవారు రాష్ట్రపతికి సన్మానపత్రాన్ని సమర్పించారు. ఖద్దరు సిల్కుమీద ముద్రింపబడి, గంధపు పెట్టెలో వుంచబడిన సన్మాన పత్రాన్ని పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. జగన్నాథంగారు రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారికి సమర్పించారు.

శ్రీ విజయరాఘవాచారి చిత్రపట ఆవిష్కరణ

సేలంలో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి కార్యక్రమ వివరాలు

(మన విలేఖరి)

సేలం, జనవరి 17—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు నేటిసాయంకాలం అయిదుగంటలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కీర్తిశేషుడు డాక్టర్ సి విజయరాఘవాచారియార్‌గారి చిత్రపట ఆవిష్కరణ మహోత్సవం జరిపారు. ఈ చిత్రపటాన్ని శ్రీ నటేశ మొదలియార్‌గారు బహూకరించారు.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు ఉపన్యసిస్తూ శ్రీ విజయరాఘవాచారియార్‌గారి దేశసేవను గురించి, ఆయన గురించి ప్రశంసిస్తూ, ఆయన "విద్యారణ్యుల"ని అన్నారు: ఆయనకు సేలం ప్రజలు ఎంతగానో ఋణపడివున్నారనికూడా చెప్పారు.

పురపాలకసంఘం పౌరసన్మానం పూర్తికాగానే మంగళపాడిబజారులో జరిగినచేనేతపారిశ్రామికుల సభలో డాక్టర్ పట్టాభిగారు ఉపన్యసించారు. జమక్కాలం చేనేతసంఘంవారు, తిలక్కార్ దేశీయ వస్త్రసంఘంవారు రాష్ట్రపతికి సన్మాన పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంలో రాష్ట్రపతి 70 నిమిషాలు మాట్లాడారు. దేశంలో వస్త్రోత్పత్తి, ప్రస్తుతం చేనేత పరిశ్రమస్థితి, విదేశీయుల పోటీ, కుటీర పరిశ్రమల అధోగతిని గురించి వివరించారు ఖాదీఉత్పత్తిని ఎక్కువ చేయాలని చెప్పారు.

తరువాత సేలం హిందీ ప్రేమ మండలివారు, మహిళాసంఘంవారు రాష్ట్రపతికి సన్మాన పత్రాలు సమర్పించారు. వీటికి రాష్ట్రపతి సమాధానం చెబుతూ హిందూస్థానీ జాతీయ భాషగా పెంపొందవలసిన అవసరాన్ని పేర్కొన్నారు.

మధ్యాహ్నం భోజనం అనంతరం, శ్రీ సి. వి.

(మిగతా 1 వ కాలంలో)

"వారిని అరికట్ట వలసిందని ఈయన తన ప్రజలందరికి విజ్ఞప్తి చేశాడు. ఈ కల్లోలం శాంతియుతంగా సమసిపోవడమే తన అభిమతమని ఈయన స్పష్టం చేశాడు.

నేటి ఉదయం సాయుధులైన భారతీయులు క్లెయిర్‌వుడ్‌లో వున్న ఆఫ్రికన్లను ముట్టడించినప్పుడు ఇద్దరు ఆఫ్రికన్లు మరణించారని, మరి ముగ్గురు గాయపడ్డారని తెలుస్తున్నది. ఈ గాయపడ్డవారిలో ఇద్దరి పరిస్థితి అతి ప్రమాదకరంగా వున్నదని తెలుస్తున్నది.

వీరు మరణించారన్న వార్తను ప్రకటిస్తూ, డర్బన్ నగరం ప్రశాంతంగానేవున్నా, సాయుధులైన భారతీయులు, ఆఫ్రికనులు, చుట్టుప్రక్కల వున్న జిల్లాలలో కల్లోలాన్ని తెచ్చి పెడుతున్నారని జిల్లా పోలీసు కమాండెంట్ మేజర్ జె బెస్ట్‌ఫోర్డ్ ప్రకటించారు.

మిస్టర్ స్వార్ట్స్, మిస్టర్ ఎరాస్‌మస్ నేటి ఉదయం కల్లోలిత ప్రాంతాలలో పర్యటనచేశారు. 409 ఆఫ్రికన్లు, 249 మంది భారతీయులు, ఆస్పత్రిలో వున్నారని, 312 మందికి చికిత్సచేసి ఇంటికి పంపించి వేశారని వీరు ఒక ప్రకటన చేశారు.

ప్రస్తుతానికి పరిస్థితి అంతా పూర్తిగా అదుపులోకి వచ్చిందని, ఇకముందు ఇలాంటి సంఘటనలు జరుగకుండా తగు చర్యలుతీసుకోబడినవని కూడా వీరు తమ ప్రకటనలో వివరించారు.

వారు ఉభయులు రేపు కేప్‌టౌన్‌లో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పరిస్థితిని వివరించగలరని తెలుస్తున్నది. డర్బన్ మేయర్ మిస్టర్ యల్. యల్. బాయడ్, ఈ హింసాకాండ జరగడానికి గల కారణాలను దర్శించడానికి నిరాకరించారు. ఈ సందర్భంలో ప్రభుత్వం తరఫున డర్బన్‌లో విచారణ జరుగగలదని, అప్పుడు తానుకూడా సాక్ష్యం ఇవ్వవలసివస్తుంది కనుక ఇప్పుడు ఏమీ వ్యాఖ్యానించ జాలనని ఈయన స్పష్టం చేశాడు.

నేటాల్‌లో చిరకాలంనుంచి ప్రచురింపబడుతున్న పత్రిక "నేటాల్ విట్‌నెస్" ఇలా వ్రాసింది "దక్షిణాఫ్రికావాసులు భారతీయులను గురించి, ముఖ్యంగా ఘెట్టో చట్టాన్నిగురించి వారి అభిప్రాయాలు ఎలావున్నా, అల్ప సంఖ్యాకులను హింసించడం ఎట్ల నాగరికప్రజలుగా వారు తమ అసమ్మతిని సూచించవలసివున్నది."

ఈ దేశంలో జాతి దురహంకారాన్ని, వర్ణ విచక్షణను, రాజకీయ విద్వేషాన్ని రెచ్చగొట్టి తమ స్వార్థాన్ని సాధించుకోవడానికి ప్రయత్నించే విదేశ ఏజెంట్లు కొందరు వున్నట్లు ఇదివరకటినుంచి అనుమానంగా వున్నా, సాయుధులైన విప్లవకారులుగా ఆదిమవాసులను వారు కూడగట్టుకు రాలేకపోయారన్న సంగతి లోకవిదితమే. అని వివరిస్తూ, ఈ పత్రిక బాధితులైన భారతీయ ప్రజలపట్ల తన సానుభూతిని ప్రకటించింది.

లండన్ భారతీయ విద్యార్థుల సానుభూతి

లండన్, జనవరి 15—

లండన్‌లోని భారతీయ విద్యార్థులు నేటిరాత్రి సమావేశం జరిపి, డర్బన్ హింసాకాండలో బాధితులైనవారిపట్ల సానుభూతి తెల్పారు. ఇండియన్‌లకు, ఆఫ్రికన్‌లకు దీర్ఘఫలితంగా కలిగిన వైషమ్యాలు తాత్కాలికం కాగలవని ఆశిస్తున్నామని తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్రదేశంలో రాష్ట్రపతి పర్యటన కార్యక్రమం

మద్రాసు, జనవరి 18—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఈ నెల 20 వ తేదీనుంచి 25 వ తేదీవరకు దిగువ కార్యక్రమంప్రకారం ఆంధ్రరాష్ట్రంలో పర్యటన చేస్తారని ఆలిండియా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఓబుల రెడ్డిగారు నేడు ఈ క్రింది ప్రకటనలు చేస్తున్నారు:

"జనవరి 20 వ తేదీ ఉదయం 10.45 చెన్నపురినుంచి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి చీరాలకు వెడతారు. అక్కడనుంచి విజయవాడకు ప్రయాణం చేస్తారు.

21 వ తేదీ ఉదయం 6 గంటలకు విజయవాడలో బయలుదేరి బందరు వెడతారు. ఆ మధ్యాహ్నమే 3 గంటలకు మోటారుకారులో విజయవాడకు వెడతారు. సాయంత్రం 5 గంటలనుంచి 7 గంటలవరకు విజయవాడలో జరిగేకార్యక్రమంలో పాల్గొంటారు.

22 వ తేదీని బందరులో ఉంటారు.

23 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి కారులో గుంటూరుకు వెడతారు. 1.30 లకు తెనాలి జంక్షన్‌కు వెళ్ళి 5 గంటలకు ఏలూరులో జరిగే కార్యక్రమంలో పాల్గొని రాత్రికి తిరిగి గుంటూరుకు చేరుకొంటారు.

24 వ తేదీని రైలులో రాజమండ్రి వెడతారు. ఉదయం 10. 0 సీతానగరాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ ఎన్. సుబ్బారావు పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు. 6 గంటలకు బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడ నుంచి కారులో కాకినాడకు వెళతారు.

25 వ తేదీన కాకినాడలో బయలుదేరి మెయిలులో చెన్నపురి వస్తారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జనవరి 15—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:-

"రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఈ కింది కార్యక్రమం ప్రకారం ఆంధ్రదేశంలో పర్యటన చేస్తారు."

"జనవరి 20 చీరాల: 21 బందరు, విజయవాడ, 22 బందరులో మకాం: 23 తెనాలి, ఏలూరు, గుంటూరు, 24 సీతానగరం, రాజమహేంద్రవరం, కాకినాడ."

"అత్యవసరంగా ఈ పర్యటన కార్యక్రమం ఏర్పాటు అవుతున్నప్పటికీ, రాష్ట్రపతికి ఆంధ్ర సన్మానం చేయడానికి జిల్లా నగర కాంగ్రెస్ కమిటీలు తీవ్రమైన కృషిచేసి, రాష్ట్రపతి సందేశాన్ని వినిపించడానికి వేలకొలదిగా ప్రజలను సమీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

"గాంధీ జాతీయ స్మారకనిధికి కాంగ్రెస్ కమిటీలు, కాంగ్రెస్ వాదులు విరివిగా విరాళాలు సేకరించి రాష్ట్రపతికి సమర్పించవలసిందని కూడా కోరుతున్నాను."

"విద్యార్థులకు నైతిక ప్రవర్తన అలవడ జేయాలి"

ఢిల్లీ యూనివర్సిటీ పట్టప్రదానోత్సవంలో రాజాజీ విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, జనవరి 15—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఢిల్లీ యూనివర్సిటీ పట్టప్రదానోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"ఇండియా దేశచరిత్రలో ప్రస్తుతం అన్ని వర్గాలవారు హృదయపరిశోధన చేసుకోవడం అత్యవసరమైనది. ప్రజలు ఇలా చిత్తశుద్ధి గలిగి నీతి ధర్మాలను పాటించినప్పుడు తప్ప, మానసిక పరివర్తనం కలిగినప్పుడు తప్ప శాసనాలద్వారా పరిస్థితిని చక్కబరచడం ఎంతమాత్రం సాధ్యం కాదని మనకందరికీ ప్రస్తుతం తేటతెల్లమైనది.

"నేను ఎంతో అనుభవంమీద తెలుసుకున్నాను. ఫలితాలతో మనకు సంబంధంలేదు. కార్యసిద్ధికి మనం అవలంబించే పద్ధతులే ముఖ్యమైనవి. భారతీయుల కందరికీ పరమేశ్వరుడు ఒక అమూల్యావకాశాన్ని ప్రసాదించాడు. కనుక ఇది మన శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవలసిన సమయం.

"విదేశీయుల పరిపాలన ఇండియాలో అంతమొందినదంటే, విదేశ పరిపాలన సాగినకాలంలో జరిగిన మంచి పనులన్నిటినీ ఇప్పుడు త్రోసిపుచ్చాలని భావించకూడదు అనుభవం మీద మంచివిగా కనిపించిన సాంప్రదాయాలను యథాతథంగా నిలబెట్టుకోడమే అభివృద్ధికి లక్షణం"

తరువాత శ్రీ రాజగోపాలాచారిగారు (ఢిల్లీ యూనివర్సిటీ ఛాన్సలర్), యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సర్ మారిస్‌గ్వయర్ ఒనర్చిన సేవలను ప్రశంసించారు.

తరువాత రాజాజీ ఇలా అన్నారు: "విద్యార్థులకు నైతిక ప్రవృత్తి అలవరచడమే మన విద్యావిధానం ముఖ్యోద్దేశం కావాలి. ఇది త్వరలో సాధించగల కార్యంకాదు. దీనిని పాఠశాలలందును, కళాశాలలలోను పాఠ్యవిషయంగా చేయనవసరంలేదు.

"సత్యధర్మాలపట్ల యువతీ యువకులకు భక్తిశ్రద్ధలు కలిగేరీతిగాను, వారిలో మానసిక పరివర్తనకలిగే రీతిగాను వారి కార్యకలాపాలు సాగనివ్వాలి. ఇలా విద్యార్థులకు క్రమశిక్షణ, సచ్చింత కలిగించడం సందర్భంలో వారికి ఉపదేశించే ఉపాధ్యాయులుకూడా అట్టి గుణవిశేషాలు కలిగివుండేలాగ చూడటం అతి ముఖ్యం.

"పూర్వకాలంలో మతంపేరట ఏవోనీతి నియమాలు ఏర్పడిపోయినవి కాని, ఇటీవల మతంవిషయంలో అనాదిగా వస్తున్న మూఢాచారాలను నివారించడానికి చర్య తీసుకోవలసివచ్చినది కనుక ఇటువంటి ప్రజలు ఎన్నుకొన్న మార్గాన్ని ఆపేక్షిస్తూ శోధించడానికి అనువైన మనస్వాతంత్ర్యాన్ని యువతీ యువకులకు కలగజేయాలి. ఇందుకై నూతన సాధనోపాయాలను మనం అన్వేషించాలి."

ఆశావహంగా ఈజిప్ట్, ఇజ్రాయల్ రాయబారాల నడక

లండన్, జనవరి 17—

రోడ్సుదీవిలో ఇప్పుడు జరుగుతున్న ఇజ్రాయల్-ఈజిప్టు సంభాషణలు సఫలమయ్యే పక్షంలో యూదీయులతో శాంతిసంధి చేసుకోవడం విషయమై రాయబారాలు ప్రారంభించవలసినదిగా అరబ్ రాజ్యాలన్నీ కోరబడవచ్చునని డమాస్కస్ నుంచి వస్తున్నవార్తలు తెలుపుతున్నాయి. అయితే అరబ్ రాజ్యాలకు ఇంకా ఆహ్వానాలు వెళ్ళలేదట.

ఇజ్రాయల్, ట్రాన్సుజోర్డాన్‌ల మధ్య త్వరలోనే ఒక ఒడంబడిక తప్పక కుదరవచ్చునని విశ్వసనీయ వర్గాలవారు అంటున్నారు.

పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకి అధ్యక్షతను ఇజ్రాయల్, ఈజిప్షియన్ ప్రతినిధుల మధ్య సంభాషణలు సంతృప్తికరంగా కొనసాగుతున్నవని, శాంతిసంధి ఒడంబడిక కుదిరిన వెంటనే నెగెవ్ ఉత్తర భాగంలో ఫాలుజా కడ చిక్కుపడివున్న ఈజిప్షియన్ దళాలను వదలివేస్తామని ఇజ్రాయల్ ప్రతినిధులు సూచించారని తెలుస్తున్నది.

ఫాలుజాదగ్గర ఈజిప్టుదళం

ఫాలుజాదగ్గర గత అక్టోబర్‌నుంచి చిక్కువడ్డ ఈజిప్షియన్ సైనికదళం విషయమై, ఇజ్రాయల్-ఈజిప్టు ప్రతినిధులమధ్య ఒడంబడిక కుదిరిందని రోడ్సులోని మిత్రరాజ్యసమితి కార్యాలయం ప్రకటించింది.

అయితే దాని వివరాలనుమట్టుకు వెల్లడించలేదు.

ఇజ్రాయల్ ప్రభుత్వానికి, అరబ్ రాజ్యాలకు మధ్య అప్పుడే సంభాషణలు జరుగుతున్నవని టెలవీవ్‌లోని అభిజ్ఞవర్గాలవారు సూచించారు. అయితే ఈ సమాలోచనలు అతి గుప్తంగా వుంచబడుతున్నవి.

డాక్టర్ బంకి వ్యాయసలహాదారు మున్యూర్ కాన్‌స్టాంటిన్ స్ట్రార్‌హారోవ్ నిన్న సిరియన్ ప్రధాని ఖాలిద్ అల్ అజాంతో సంభాషిస్తూ, ఇజ్రాయల్ ఈజిప్టు చర్చలు సఫలమయ్యే పక్షంలో యూదీయులతో శాంతిసంధి చేసుకోవలసినదిగా అరబ్‌లీగ్‌లోని రాజ్యాలన్నీకూడా కోరబడవచ్చునన్నారు.

ఉత్తర పాలస్తీనాలో ఒకచోట యూదు, లెబనీస్ ప్రతినిధులమధ్య సాగుతున్న తొలిచర్చలు ఫలించే పక్షంలో, లెబనీస్ ప్రతినిధులను రోడ్సు దీవికి గొనిపోవడంకోసం మిత్రరాజ్యసమితికి చెందిన ఒక విమానం హైఫాలో సిద్ధంగా వుందట.

తమ పరిసర రాజ్యమైన పాలస్తీనాపై దురాక్రమణ జరగకుండా వారించే సందర్భాన తాము జరుపుతున్న రక్షణచర్యల వ్యయానికి తాము ప్రకటించిన మూడుకోట్ల పౌనుల ఋణానికి పౌరులు చందా వేయవలసిందని ఈజిప్టు ప్రభుత్వం ప్రజలకు విజ్ఞాపన చేసింది.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికి కొత్త యత్నం

లేక్‌సక్సెస్, జనవరి 16—

ఇటీవల రష్యాకూడా తమ ప్రభుత్వాన్ని గుర్తించినందువల్ల మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికి ఇజ్రాయల్ ప్రభుత్వం కొత్త యత్నం చెయ్యవచ్చునని ఇక్కడి పరిశీలకులు అన్నారు.

బ్రిటన్ సహాయాన్ని ఈజిప్ట్ కోరబోదు

లండన్, జనవరి 16—

దేశంలో రేగుతున్న అల్లరులను అణచివేయటానికి 1936 నాటి ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడికను పురస్కరించుకొని సైన్య సహాయం చెయ్యవలసినదిగా ఈజిప్టు, బ్రిటన్‌ను కోరవచ్చునని పత్రికలు ప్రకటించిన వార్తలు నిజంకావని బ్రిటిష్ అధికార వర్గాలవారు అన్నారు.

కెయిరోలో పరిస్థితి అదుపుతప్పి పోయేపక్షంలో ఫరూక్ రాజా రాజ్యంవిడిచి ఎక్కడికో పోవచ్చునని వ్యాపించిన వదంతుల విషయంలోకూడా వీరు మూఢాంగా వున్నారేగాని, ఏ వ్యాఖ్యానం చెయ్యలేదు.

బావోడైకి ఫ్రాన్సు సూచన

త్వరలో వియత్నాంకు తిరిగి వెళ్ళవలసిందని

పారిస్, జనవరి 16—

ఇండోచైనా కొత్త ఫ్రెంచి హైకమీషనర్ మున్యూర్ లియాన్ పిగ్నాన్, నేడు మాజీ అన్నాం చక్రవర్తి బావోడైని, ఆయనబసలో కలుసుకొని, వియత్నాంకు ఆయన త్వరలో తిరిగి వెళ్ళడమే ఫ్రెంచి ప్రభుత్వాభిమతమని తెలియజేసినట్లు ఫ్రెంచి ఇక్కడ వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

వియత్నాం భావి విషయంలో బావోడైతో సంభాషణలు జరపడంకోసమే మున్యూర్ పిగ్నాన్ నేడు ఇక్కడకు పారిస్‌నుంచి వచ్చారు. వీరి చర్చలు మంగళవారంనాటివరకు జరుగుతవని అనుకొంటున్నారు.

"వియత్నాం సమైక్యతా స్వాతంత్ర్య సాధనమే మా లక్ష్యం" అని బావోడై ఉద్యోగి అన్నారు.

స్కాండినేవియా దేశాల భావి

అట్లాంటిక్ రక్షణ సంధి విషయమై చర్చ

కోపెన్‌హాగెన్, జనవరి 17—

అట్లాంటిక్ ఒడంబడికలో చేరడమా, లేక తమలో తాము ప్రాంతీయ సైనిక ఒడంబడిక చేసుకోవడమా అనే విషయాన్ని స్కాండినేవియా దేశాలు నేడు ప్రారంభించిన రక్షణచర్చలలో నిర్ణయించుకోగలవని తెలుస్తున్నది.

చైనాకు అమెరికా ఆర్థికసహాయం

వాషింగ్టన్, జనవరి 17—

మార్షల్ ప్రణాళిక సహాయంక్రింద, క్రిందటి వారంలో చైనాకు 30,15,600 డాలర్లు కేటాయించినట్లు నేడు ప్రకటించబడింది.

దూరప్రాచ్య "రక్షణ"

కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులతో ఫ్రాన్సు చేరినట్టు వివరణ

షూమన్ సమాలోచనల ఫలితం

లండన్, జనవరి 16—

దూరప్రాచ్యంలో కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులతో చేరడానికి ఫ్రెంచిప్రభుత్వం ఆమోదించడమే రెండురోజులపాటు ఫ్రెంచిప్రధాని షూమన్ లండన్‌వచ్చిన ముఖ్యఫలితమని మితవాద పత్రిక "స్టార్" నేడు ప్రకటించింది.

లండన్‌లో జరిగిన సంప్రతింపులలో బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ ఆగ్నేయ ఆసియాలో మిత్రరాజ్యాల ప్రయోజనాలను కాపాడ్డానికి బ్రిటన్ తయారుచేసిన నూతన ప్రణాళికలను వివరించినాడని ప్రపంచంలోని ప్రజాస్వామిక రాజ్యాన్ని రక్షించడమే ఈ ప్రణాళికల ఆశయమని వివరించినాడని కూడా ఈ పత్రిక వ్రాసింది.

ఆగ్నేయ ఆసియా రక్షణ ప్రణాళిక రెండు విభాగాలుగావుంటుందని, అందులో ఒక విభాగం అట్లాంటిక్ రక్షణ ప్రణాళికలోనిదని వివరిస్తూ ఈ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది.

"దూరప్రాచ్య పునరభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించబడినవారిలో కామన్‌వెల్త్ రాజ్యాలలో మొదటిది ఫ్రాన్సు కొంతకాలం పోయినాక ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అమెరికా, హాలెండ్, బర్మా, సయాములుకూడా కోరబడగలవని, బహుశా సింగపూర్‌లో అతిముఖ్యమైన అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరగగలవని తెలుస్తున్నది"

దూరప్రాచ్య రక్షణకుగాను కామన్‌వెల్త్ రాజ్యాలన్నీ సంధీ చేసుకుంటున్నవనే వదంతులు నిజమైనవి కావని, అయితే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజీలెండ్ సేనానులు లండన్‌లో ఇంపీరియల్ జనరల్ స్టాఫ్ (బ్రిటిష్ యుద్ధతంత్ర కార్యాలయ ప్రధానమే రహస్యంగా సమాలోచనలు జరుపుతున్నమాట వాస్తవమైనది కూడా పత్రిక వ్రాసింది. (యు. పి. ఐ)

త్వరలో ప్రకటన

దూరప్రాచ్యాన్ని గురించి త్వరలోనే అధికార ప్రకటన వెలువడగలదని నేడు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడని, అయితే ఆ ప్రకటన స్వరూపాన్ని సూచించడానికి నిరాకరించినాడని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

రెండు రోజులనుంచి బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్, ఫ్రెంచి ప్రధాని షూమన్ జరుపుతున్న సమాలోచనలు ఫలప్రదమైనవని రాజకీయ వేత్తలు ఊహిస్తున్నారనికూడా రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

"అమెరికా విదేశాంగ విధానం మారాలి"

వాషింగ్టన్, జనవరి 15—

చైనా, జపాన్‌లలో అమెరికా విధానం పునసంఘటితం కాకపోయినపక్షంలో, అమెరికా లక్ష్యాల సాధనకు దాని విదేశాంగ విధానమే ప్రతిబంధకంగా పరిణమించడం తథ్యమని విదేశాంగ వ్యవహారాలసంఘం (ఫవుండేషన్) ప్రకటించింది.

ఈ సంస్థ నడుపుతున్న మాసపత్రిక "అమెరికన్ పర్‌స్పెక్టివ్" (అమెరికన్ దృక్పథం) అమెరికా విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ దూరప్రాచ్యంలో అమెరికా అనుసరిస్తున్న విధానం పరస్పర విరుద్ధాలతో కూడివున్నదని వ్రాసింది.

ఈ వ్యాసాన్ని ఈ సంస్థకోసంగాను లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ రిఫరెన్సు సర్వీసు దూరప్రాచ్య వ్యవహారాల పరిశీలకుడు మిస్టర్ ఫ్రాన్సిస్ ఆర్. వాలియో వ్రాశాడు. ఏపక్షంతోను సంబంధం లేకుండా పనిచేస్తున్న పరిశోధక సంస్థ యిది.

ద్వితీయ ప్రపంచసంగ్రామం పూర్తికాగానే తూర్పు ఆసియాలో జపాన్ ప్రాబల్యాన్ని విచ్ఛిత్తి చేయడానికి ఒకవైపున కృషిచేస్తూనే మరొకవైపున ఆసియా ఖండమంతటిలోని ఎనలేని ప్రాబల్యాన్ని పొందగల శక్తిసామర్థ్యాలు చైనాకు చేకూర్చడానికి అమెరికా ప్రయత్నించిందని వివరిస్తూ, ఈ వ్యాసంలో మిస్టర్ వాలియో ఇంకా ఇలా వ్రాశాడు:

"యుద్ధానంతరం మిత్రరాజ్యాల సమైక్యత, చైనాలో రాజకీయ సుస్థిరత్వం లక్ష్యాలుగా అమెరికా విదేశాంగ విధానం రూపొందించబడింది. అయితే, ఈ లక్ష్యాలకు విరుద్ధంగా అక్కడి పరిణామాలు నడుస్తున్నవి. అంతర్యుద్ధంనుంచి విముక్తి పొందకపోగా, అంతర్యుద్ధంలో మరింతగా చైనా కూరుకుపోగా, చైనా వ్యవహారాలలో పూర్తిగా జోక్యం కలిగించుకోడాన్ని విరమించి, జోక్యం కలిగించుకోకుండా వుండే విధానాన్ని అమెరికా అవలంబించింది.

"అయితే, తన విధానానికి ప్రాతిపదికమైన జపాన్ పునరుద్ధరణ కార్యక్రమానికి ఏనాడో అమెరికా స్వస్తి చెప్పింది."

పశ్చిమ యూరప్ రక్షణ

హాలెండ్ బాధ్యతపై సంభాషణలు

హేగ్, జనవరి 16—

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ రక్షణలో హాలెండ్ నిర్వహించవలసిన బాధ్యతను గురించి ఈ వారాంతాన డచ్ మంత్రులు, సాయుధ బలాల అధిపతులు, పశ్చిమ యూరప్ సర్వసేనాని ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమరీతో చర్చించనున్నారని తెలుస్తున్నది.

వైకౌంట్ మాంట్‌గోమరీ సూచిస్తున్నంత వ్యయాన్ని హాలెండ్ భరించడం కష్టమని డచ్ ఆర్థికమంత్రి సూచిస్తున్నాడు.

సైన్యం అంతా, 85,000 మంది సైనికులు ఇప్పుడు ఇండొనీసియాలో వున్నారు. ఆయినప్పటికీ మూడు డివిజన్లను-ఒక పేరు మాటు దళాన్ని, కొన్ని విమానదళాలను పశ్చిమ యూరప్ రక్షణకు సమకూర్చగలమనీ, ఇండొనీసియా నుంచి ఈ ఏడాది 40,000 మందిని, 18 నెలలలో మరి 30,000 మందిని ఉపసంహరించుకోగలమని ఆశిస్తున్నామని డచ్‌వారు అంటున్నారు.

మలయాకు స్వపరిపాలన ప్రదానం: బ్రిటన్ వాగ్దానం నిలుపుకోగలదని మిస్టర్ మాక్డొనాల్డ్ పునరుద్ఘాటన

సింగపూర్, జనవరి 16—

"బ్రిటిష్ కామన్‌వెల్త్‌లోని స్వపరిపాలన దేశాలతో పాటు మలయాకూడా తన స్థానాన్ని ఆక్రమించుకోగల దినానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎదురుచూస్తున్నది" అని ఆగ్నేయ ఆసియా కమిషనర్ జనరల్ మిస్టర్ మాల్కొం-మెక్డొనాల్డ్ నేటిరాత్రి మలయా రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్ చేసిన సందర్భాన అన్నాడు.

"ఇది వాగ్దానం; ఈ వాగ్దానానికి తిరుగులేదు" అని ఆయన అన్నాడు.

"మలయాలోని సమస్త వర్గాలను సమైక్యం చేసి, సక్రమంగా రాజ్యాధికారాన్ని అప్పగింతపెట్టడమే మా లక్ష్యం. మలయా ప్రజలలో మలయా చైనీయులను, మలయాలోని ఇతర ప్రజలతో సౌభ్రాతృత్వం నెరపే కమ్యూనిస్టులను ఏకంచేసే ఏ ఉద్యమానికైనా మేము చేయూతనిస్తాం" అని కూడా మిస్టర్ మాల్కొం-మెక్డొనాల్డ్ అన్నాడు.

1 వ పేజీ తరువాయి

పాకిస్థాన్ విపరీత వ్యాఖ్యానం

జమ్మూ, కాశ్మీర్ సంస్థానం ఇండియా, పాకిస్థాన్‌లలో దేనిలో చేరవలెనన్న విషయాన్ని నిర్ణయించడానికిగాను స్వేచ్ఛగా, నిష్పక్షికంగా ప్లెబిసైట్ జరగడం మూడవభాగం. ప్లెబిసైట్‌కు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు జనవరి 5 వ తేదీనాటి కమిషన్ తీర్మానంలో పేర్కొనబడినవి.

"మొదటిభాగం అమలు జరుగుతున్నది"

"కాశ్మీర్ కమిషన్ సాధించిన ఒడంబడికలోని మొదటిభాగం అప్పుడే అమలు జరుపబడుతున్నది. పరస్పరం సంప్రతించుకొని, నిర్ణయానికివచ్చి, 1949 జనవరి ఒకటవతేదీనుంచియే యుద్ధవిరమణను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు అమలు జరుపుతున్నవి. యుద్ధవిరమణ ఉత్తరువును ధృవపరచి, ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలోని మొదటిభాగంలో కాశ్మీర్ కమిషన్ చేసిన సూచనలను అమలుజరపడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి ఒక విధానానికి రావడానికిగాను న్యూఢిల్లీలో ఇండియా, పాకిస్థాన్ సైనికాధికారుల సమావేశంకూడా జరిగింది. రాయబారాలు జరగడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించవలసిందిగా తమ తమ ప్రజానీకానికి వినతిచేస్తూ ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు వినతులు చేసినవి. కూడా కాశ్మీర్ కమిషన్ మిలటరీ సలహాదారు ఈ ఉపఖండానికి వచ్చాడు. యుద్ధసంధిని అమలుజరపడంలో ఆయనకు సహాయంచేయడానికిగాను మిత్రరాజ్య సమితికి చెందిన సైనికపరిశీలకులు త్వరలో రానున్నారని కూడా తెలుస్తున్నది.

యుద్ధవిరమణ సంధి

కాశ్మీర్ కమిషన్ ఈ ఉపఖండానికి వచ్చిన పిమ్మట యుద్ధవిరమణసంధి వివరాలనుగురించి చర్చలు బహుశా ప్రారంభంకావచ్చు.

"యుద్ధ విరమణ ఒడంబడిక సూత్రాలను గురించి కొన్ని అపోహలు బయలుదేరడంచేత, యుద్ధ విరమణ సంధి ప్రధాన ప్రాతిపదికలను గురించి పాకిస్థాన్ ప్రభుత్వానికి కాశ్మీర్ కమిషన్ చేసిన వివరణను పరిశీలించడం సమంజసం కాగలదు.

యుద్ధ విరమణ సంధిలో ఈ కింది అంశాలు వుండగలవు:—

(1) కాశ్మీర్ సంస్థానంనుంచి పాకిస్థాన్ సైనిక దళాలన్నింటిని, ఇండియా సేనలలో అత్యధికభాగాన్ని ఉపసంహరించడం.

1948 ఆగస్టు 27 వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వానికి కమిషన్ వ్రాసిన లేఖలో "ఉభయ ప్రభుత్వాల (ఇండో-పాకిస్థాన్) సేనల ఉపసంహరణ ఒకేసారి జరిగేందుకుగాను ఉభయ ప్రభుత్వాల సైనిక ప్రధాన కార్యాలయాల మధ్య కమిషన్ రాయబారాలు జరుపుతుందని పేర్కొనబడింది. యుద్ధవిరమణ సంధి అమలులో వున్న కాలంలో సంస్థాన శాంతిభద్రతలను రక్షించడానికి అత్యవసరమైనంతవరకే ఇండియా సైనికదళాలు వుండగలవనికూడా ఈ లేఖలో వివరించబడింది.

(2) 1948 సెప్టెంబర్ 19 వ తేదీన వ్రాసిన లేఖలో "పాకిస్థాన్ హైకమాండ్ యాజమాన్యం కిందనున్న సేనల ఆక్రమణకింద గల భూభాగం ఆజాద్ కాశ్మీర్ సైనికదళాల ఆజమాయిషీకింద వుండగలదని కాశ్మీర్ కమిషన్ పేర్కొన్నది. ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలో "ఆజాద్ కాశ్మీర్ సైనిక దళాల విచ్ఛిన్నం చేయబడాలనిగాని, లేదా ఆజాద్ కాశ్మీర్ దళాలు ఆయుధాలను విసర్జించాలనిగాని ఈ తీర్మానం పేర్కొనడం లేదు" అని స్పష్టంగా కమిషన్ విశదపరచింది

(3) కాశ్మీర్ సంస్థాన వాసులు కాకుండా, కేవలం పోరాటంలో పాల్గొనాలన్న తలంపుతోనే సంస్థానంలో ప్రవేశించిన పర్వత జాతులవారు, పాకిస్థాన్ వాసులు సంస్థానంనుంచి వైదొలగేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.

(4) పాకిస్థాన్ సైనిక దళాలు ఖాళీచేసిన భూభాగం భవిష్యత్తును గురించి అంతిమ నిర్ణయం జరిగేవరకు ఆ భూభాగాన్ని కమిషన్ యాజమాన్యం క్రింద "స్థానిక అధికారు"లే పరిపాలించాలి.

"స్థానిక అధికారులు" అనగా ఆజాద్‌కాశ్మీర్ ప్రభుత్వమేనని, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని తాను గుర్తించడానికి వీలులేక పోయినప్పటికీ ఆ ప్రభుత్వాన్నే "స్థానిక అధికారులు"గా తాను పరిగణిస్తున్నానని కాశ్మీర్ కమిషన్ విశదీకరించింది.

కాశ్మీర్ కమిషన్ "యాజమాన్యం" కింద అనగా స్థానిక అధికారులపై సరాసరి ఎలాంటి పెత్తనాన్ని కమిషన్ చెలాయించబోదని, యుద్ధ విరమణను స్థానిక అధికారులు భగ్నం చెయ్యకుండా మాత్రమే కమిషన్ చూస్తూవుండగలదని మాజా కాశ్మీర్ కమిషన్ పాకిస్థాన్ ప్రభుత్వానికి విశదీకరించింది.

(5) జమ్ము, కాశ్మీర్ సంస్థాన మంతటా శాంతి, భద్రతలు రక్షించబడగలవని, ప్రతిపౌరుని ప్రాథమిక హక్కులు సంరక్షించబడ్డమే గాక రాజకీయ హక్కులుకూడా పూర్తిగా రక్షించబడగలవని ప్రతిపౌరునికి తెలిసేటట్లు కాశ్మీర్ ప్రభుత్వం (షేక్ అబ్దుల్లా ప్రభుత్వం)చేత ప్రచారం చేయించే బాధ్యతను ఇండియా ప్రభుత్వం వొదలదల్చింది.

పాకిస్థాన్ సైనికదళాలు ఖాళీచేసిన భూభాగంలో ఇదేవిధంగా "స్థానిక అధికారులు" కూడా ప్రచారం చేయగలరని కమిషన్ భావిస్తున్నది.

(6) ఒడంబడికలో మూడవభాగం ప్లెబిసైట్ తీసుకోడానికి సంబంధించినది కరాచీలో డిసెంబర్ 24, 25 తేదీలలో జరిగిన చర్చలలో డిసెంబరు 11 వ తేదీనాటి కమిషన్ ప్రతిపాదనలు ప్లెబిసైట్ నిర్వహణనుగురించి కమిషన్ అభిప్రాయాన్ని సమగ్రంగా స్పష్టపరుస్తున్నవి. ప్లెబిసైట్ విషయంలో జరిగిన నిర్ణయాలు మార్పు చెందడానికి అవకాశం లేదని కమిషన్ స్పష్టపరచడంలేదు. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను చర్చించడానికి కమిషన్ నిరాకరించడం లేదు అయితే కొత్త సవరణలకు కాశ్మీర్ కమిషన్ ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు కూడా ఆమోదించవనిదే ప్రతిపాదనలకు కొత్త సవరణలు ప్రతిపాదించబడ్డమేమైనా, లేదా ప్రతిపాదనలు మార్పు చేయబడ్డమేమి జరగబోదు" అని స్పష్టంగా హామీ యిచ్చాడు.

(1) ప్లెబిసైట్ ప్రతిపాదనలోని ముఖ్యమైన సూచనలివి:—

(అ) ఇండియా, పాకిస్థాన్‌లలో దేనిలో జమ్మూ కాశ్మీర్ సంస్థానం చేరవలెనని సమస్య నిష్పక్షికంగా స్వేచ్ఛగా జరిగే ప్లెబిసైట్‌ద్వారా అంతిమంగా నిర్ణయించబడుతుంది.

ప్లెబిసైట్ ఫలితాన్నిబట్టి ఇండియా, పాకిస్థాన్‌లలో ఏదో ఒక డొమీనియన్‌లో జమ్మూ, కాశ్మీర్ సంస్థానం మొత్తంగా చేరిపోవలెనన్నదే ప్లెబిసైట్ ప్రణాళిక ప్రధాన సూత్రం.

(ఆ) కమీషన్ ఆమోదంతో మిత్రరాజ్య సమితి కార్యదర్శిచే నామినేట్ చేయబడగల ప్లెబిసైట్ నిర్వహణాధికారి ప్లెబిసైట్‌ను జరుపుతాడు.

ప్లెబిసైట్ నిర్వహణాధికారిని ఎన్నుకొనే విషయంలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలతో సలహా చేయడం జరుగుతుందని, అయితే అంతిమ నిర్ణయంచేసే అధికారం (కమిషన్ సమ్మతితో) మిత్రరాజ్య సమితి కార్యదర్శికే వుంటుందని డాక్టర్ లోజానో వివరించాడు.

"ప్లెబిసైట్ నిర్వహణాధికారిని, ఆ పదవికి కాశ్మీర్ ప్రభుత్వం (అబ్దుల్లా ప్రభుత్వం) ఆధారం ప్రకారం నియమిస్తుం"దనే సూచన ఆ ప్లెబిసైట్ నిర్వహణాధికారి కాశ్మీర్ ప్రభుత్వోద్యోగిగా పరిగణించబడగలడని కాదనీ, లేదా అతనిపై కాశ్మీర్ ప్రభుత్వానికి ఆజమాయిషీ వుంటుందని కూడా కాదని, అంతర్జాతీయ ఖ్యాతి కలిగి అందరి విశ్వాసాన్ని పొందగలిగిన వారినే ఆ పదవికి సూచించడం జరగగలదని కూడా డాక్టర్ లోజానో విశదీకరించాడు.

(ఇ) ప్లెబిసైట్ జరపడానికి, నిర్వహించడానికి నిష్పక్షికంగా, స్వేచ్ఛగా ప్లెబిసైట్ కొనసాగడానికిగాను తన కవసరమని ప్లెబిసైట్ నిర్వహణాధికారి భావించిన అధికారాలన్నీ కాశ్మీర్ ప్రభుత్వం నుంచి ప్లెబిసైట్ నిర్వహణాధికారికి లభించగలవు" అని తీర్మానంలో పేర్కొనబడిన భాగాన్ని వ్యాఖ్యానిస్తూ దీన్నిబట్టి ప్లెబిసైట్‌ను నిష్పక్షికంగా జరపడానికి తన కవసరమనితోచిన అధికారాలన్నింటినీ చెలాయించడానికి ప్లెబిసైట్ నిర్వహణాధికారికి అయా అధికారాలు, ఆయా శాఖల ద్వారా సంక్రమించినట్లు భావించబడగలదు ప్లెబిసైట్‌కు కావలసిన సన్నాహాలుచేసి, ప్లెబిసైట్‌ను జరిపే బాధ్యత పూర్తిగా ప్లెబిసైట్ నిర్వహణాధికారిదే' అని డాక్టర్ లోజానో అన్నాడు.

(ఈ) ప్లెబిసైట్ నిర్వహణకు కమిషన్ సూచించిన కార్యక్రమమిది.—

(1) కమిషన్ ప్రతిపాదన ఆమోదించబడిన వెంటనే సాధ్యమైనంత త్వరితంగా ప్లెబిసైట్ నిర్వహణాధికారి ఎన్నుకొనబడగలడు.

(2) ప్లెబిసైట్ నిర్వహణాధికారి తాను నిర్వహించవలసిన బాధ్యతలకు సంబంధించిన సమస్యలను పరిశీలిస్తూవుంటాడు. ఈలోగా ఆయనకు సహాయంచేసే ఉద్యోగుల ఎన్నిక జరుగుతుంది.

(3) యుద్ధ విరమణ ఒడంబడికపై సంతకాలుజరిగి, ఆగస్టు 13 వ తేదీనాటి తన తీర్మానంలోని రెండవభాగం చక్కగా అమలుజరుగుతున్నదని కమిషన్‌కు సంతృప్తి కలిగిన తరువాతనే ప్లెబిసైట్ ప్రతిపాదన వివరాలపై సమాలోచనలు ప్రారంభం కాగలవు.

(4) ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలోని ఒకటి, రెండు భాగాలలో పేర్కొనబడిన ప్రకారం యుద్ధ విరమణ సంఘటనగా అమలు జరుపబడుతున్నదని కమిషన్‌కు సంతృప్తి కలిగినపుడు ప్లెబిసైట్ నిర్వహణాధికారి పదవికి నియమించబడనున్న వ్యక్తిపేరు ప్రకటించడం, ఆయన సంస్థానానికి వచ్చి తన పదవిని స్వీకరించడం జరుగుతుంది

(5) ప్లెబిసైట్‌కు సకల సన్నాహాలు సంపూర్తి అయిన పిమ్మటనే ఓటింగ్ జరుగుతుంది.

(6) ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలోని ఒకటిరెండు భాగాలు అమలు జరుపబడినవని. సంస్థానంలో శాంతిభద్రతలు పూర్తిగా నెలకొనబడినవని కమిషన్‌కు సంతృప్తి కలిగినపుడు ఇండియా ప్రభుత్వంతోను, స్థానికాధికారులతోను సంప్రతించి ఇండియా సైనికదళాలు, సంస్థాన సైనికదళాలు ఒకవైపున, ఆజాద్ కాశ్మీర్ సైనికదళాలు మరొకవైపున "సంస్థాన శాంతి భద్రతల రక్షణకు ప్లెబిసైట్ స్వాతంత్ర్యానికి భంగం కలుగని మేరకు" ఎంతదాకా తగ్గించవలెనో కమిషన్ నిర్ణయిస్తుంది.

యుద్ధవిరమణ సంధి జరిగిననాడు ఇరుపైపులా వున్న సైనిక బలాలను సాధ్యమైనంత వరకు తగ్గించడమే కమిషన్ ఆశయమని పాకిస్థాన్ ప్రభుత్వానికి డాక్టర్ లోజానో తెలియజేశాడు. అయితే, నిక్కచ్చిగా ఎంతవరకు ఇరుపైపులా సైనికబలాలు తగ్గించబడవలెనన్నది, ఎంతవరకు ఇరుపైపులా ఆయుధవిసర్జన జరుగవలెనన్నదికూడా ఆయాపక్షాలకు సంబంధించిన అధికారులతో సంప్రతించిన పిమ్మట ప్లెబిసైట్ నిర్వహణాధికారి కాశ్మీర్‌కమిషన్ కలసి నిర్ణయిస్తారు.

(7) కల్లోలం మూలంగా సంస్థానంనుంచి లేచిపోయిన సంస్థాన పౌరులందరు స్వేచ్ఛగా సంస్థానానికి తిరిగి రావచ్చు.

సంస్థానానికి శరణార్థులు తిరిగిరావడంలో వారికి సహాయం చేసేందుకుగాను ఇండియా, పాకిస్థాన్‌లు రెండింటిలోను రెండు ఉపసంఘాలను నిర్మించాలని కాశ్మీర్ కమిషన్ భావిస్తున్నది. అయితే, ఈ సంఘాలు ఏవిధంగా పనిచేయనగునన్న సమస్యను ఇంకా కమిషన్ పరిశీలించలేదు. ఈ సమస్యను ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలతో సంప్రతించి ప్లెబిసైట్ నిర్వాహణాధికారి నిర్ణయించవలసి వుంటుందని కమిషన్ వివరించింది.

(8) 1947 ఆగస్టు 15 వ తేదీనగాని, ఆతరువాతగాని, కాశ్మీర్ సంస్థానంలో ప్రవేశించిన వారిలో సంస్థానపౌరులు కానివారందరూ అక్రమ లక్ష్యంతో ప్రవేశించినట్టయితే సంస్థానాన్ని వీడిపోవలసివుంటుందనే షరతుపై పాకిస్థాన్ ప్రభుత్వానికి డాక్టర్ లోజానో ఇలా వివరించాడు:— శాంతి భద్రతలకు ప్రమాదం చేకూర్చగల శక్తులన్నింటిని. అక్రమ లక్ష్యంతో సంస్థానంలో ప్రవేశించిన ఇండియా, పాకిస్థాన్ పౌరులకుకూడా సంస్థానంనుంచి వెళ్ళగొట్టడమే ఈ షరతు లక్ష్యం. అయితే ఈ షరతు ఏ విధంగా అమలు జరుపబడవలెనో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలలో సంప్రతించి ప్లెబిసైట్ నిర్వాహణాధికారి నిర్ణయిస్తాడు."

సంస్థాన మంతటా రాజకీయ స్వాతంత్ర్య, వాక్‌సభ, పత్రికా స్వాతంత్ర్యాలు రక్షించబడ్డమేగాక సక్రమ లక్ష్యంతో సంస్థానాన్ని ప్రవేశించడానికి సంస్థానంనుంచి బయటికి రావడానికి అధికారంకూడా వుంటుంది.

ప్లెబిసైట్ నిర్వహణాధికారి సహకారంతో జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలో ఈ అవకాశాలను ప్రభుత్వోద్యోగులు చేకూర్చవలసి వుంటుంది;

ప్లెబిసైట్ పూర్తిఅయిన పిమ్మట, ప్లెబిసైట్ ఫలితాన్ని కమిషన్‌కు ప్లెబిసైట్ నిర్వహణాధికారి సూచించగా, ఆ ఫలితాన్ని భద్రతాసంఘానికి కమిషన్ నివేదిస్తూ ప్లెబిసైట్ నిష్పక్షికంగా, స్వేచ్ఛగా జరిగిందో లేదో కూడా నిర్ణయిస్తుంది.

పైన వివరించబడిన షరతులు కమిషన్ తీర్మానాలు రెండింటిని (ఆగస్టు 15, జనవరి 5) పాకిస్థాన్‌ప్రభుత్వం ఆమోదించడానికి ప్రాతిపదికలు.

1948 ఆగస్టు 13 వ తేదీనాటి తీర్మానంలోను, 1949 జనవరి 5 వ తేదీనాటి తీర్మానంలోను కమిషన్ వివరించిన విషయాలనుగాని, వాటిపై కమిషన్‌చేసిన వివరణలకు విరుద్ధంగా జరిగే వ్యాఖ్యానాలనుగాని పాకిస్థాన్ ప్రభుత్వం సమ్మతించలేదని, సమ్మతించబోదని హెచ్చరిస్తున్నాము.

జఫ్రుల్లాఖాన్ లేఖ

1948 డిసెంబరు 25 వ తేదీన పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ కరాచీలోవున్న కాశ్మీర్ కమిషన్ ప్రతినిధి డాక్టర్ లోజానోకు వ్రాసిన లేఖ పాఠమిది:—

"1948 ఆగస్టు 13 వ తేదీని కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానానికి వివరణల రూపంలోవున్న ప్రతిపాదనల సమేతంగా డిసెంబర్ 11 వ తేదీన డాక్టర్ కోర్బెల్ వ్రాసినలేఖ చేరింది. ఈ ప్రతిపాదనలను, వీటితోపాటు మీరు పంపిన మెమోరాండంలోని వివరణలను నేటి సాయంత్రం వ్రాసిన లేఖలో మీరు ధృవపరచిన వాటిని జాగ్రత్తగా పాకిస్థాన్ ప్రభుత్వం పరిశీలించింది.

ప్లెబిసైట్ ప్రాథమిక సూత్రాలను గురించి, నిష్పక్షికంగా, స్వేచ్ఛగా, ధర్మంగా ప్లెబిసైట్ జరగడానికి అవసరమైన షరతులను గురించి పాకిస్థాన్ ప్రభుత్వ వైఖరి ఎలాంటిదో నవంబర్ 28 తేదీన, డిసెంబర్ 5 వ తేదీన నేను వ్రాసిన లేఖలలో సంగ్రహంగా విశదీకరించాను.

కమిషన్ ప్రస్తుతం చేసిన ప్రతిపాదనలు, దానిపై మీరు చేసిన వివరణల సమేతంగా తన లక్ష్యమైన నిష్పక్షిత ప్లెబిసైట్‌కు అనుగుణమైనవి కావని పాకిస్థాన్ ప్రభుత్వం విశ్వసిస్తున్నది

అయితే నిష్పక్షికంగా, స్వేచ్ఛగా, ధర్మంగా ప్లెబిసైట్ జరగడానికి అవసరమైన అధికారాలన్నింటిని వినియోగించుకొనే అవకాశం, అధికారమూ కూడా ప్లెబిసైట్ నిర్వహణాధికారికి కమిషన్ యివ్వదలచినందున, ప్రస్తుతం చర్చించబడుతున్న ప్రతిపాదనలు తన లక్ష్యసిద్ధికి అవకాశం చేకూర్చ వచ్చునేమో నని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తున్నది.

ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా నియమించబడగల వ్యక్తి అంతర్జాతీయ ఖ్యాతిగలిగి, నిష్కళంకుడై వుండాలనేది నిర్వివాదాంశం. కాశ్మీర్ కమిషన్, మిత్రరాజ్యసమితి కార్యదర్శి కలసి తనపై బడిన గురుతర బాధ్యతను అమలుజరుపగలిగిన సమర్థుణ్ణి ఈ పదవికి సూచించగలరని పాకిస్థాన్ ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

పూర్తిగా సంతృప్తికరంగాను, ధర్మప్రదంగాను వున్నవని తాను భావించడానికి వీలులేని షరతులు కొన్ని ఈ ప్రతిపాదనలో వున్నప్పటికీ, ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా, ప్రపంచ శాంతి భద్రతల సంరక్షణపట్ల తనకుగల ఆసక్తిని బట్టి కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనడంద్వారా ప్రపంచ శాంతి భగ్నం కాకుండా చేయాలన్న తలంపుతో డిసెంబర్ 11 వ తేదీన కమిషన్ చేసిన ప్రతిపాదనలను మీరు చేసిన వివరణల సహితంగా పాకిస్థాన్ ప్రభుత్వం ఆమోదిస్తున్నది.'

డిసెంబర్ 11 వ తేదీనాటి ప్రతిపాదలతోసహా డాక్టర్ లోజానో పంపిన మెమోరాండం కూడా దీనితోపాటు ప్రకటించబడింది.

ఇండియాపట్ల అమెరికా వైఖరి

అమెరికన్ రాయబారి హెండర్సన్ వివరణ

ఆసియారాజ్యాల సమావేశానికి అమెరికా విముఖం కాదట

కలకత్తా, జనవరి 16—

అమెరికన్ రాయబారి పదవిని స్వీకరించడానికి వెళుతున్న లోయ్ హెండర్సన్‌ను, నేడు పత్రికా రచయితల సమావేశంలో "ఆసియా రాజ్యాల సమావేశం సందర్భంగా అమెరికా వైఖరి యేమిటి?" అని ప్రశ్నించగా యిలా అన్నాడు:

"మిత్రరాజ్య సమితికి ఆటంకం కానిరీతిగా, నిర్మాణాత్మక ప్రయోజనాలకై స్థాపించబడే ప్రాంతీయ సంఘాలు మిక్కిలి ఉపయుక్తమైనవని అమెరికా సదా తలపోస్తున్నది.

"అమెరికన్ ప్రభుత్వం ఈ సమావేశం గురించి ఎట్టి ప్రకటన చెయ్యలేకపోయినప్పటికీ, పండిట్ నెహ్రూ వివరించినరీతిగా ఇట్టి సమావేశం ప్రపంచరాజ్యాల మధ్య సుహృద్భావం నెలకొనడానికి ఉపకరించగలదని చెప్పగలను."

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం చెయ్యడం గురించి ప్రశ్నించగా యిలా అన్నాడు.

"అమెరికా సంపదలు పరిమితం, ప్రపంచావసరాలకు కావలసినది సహాయం చెయ్యజాలదు పశ్చిమ యూరపియన్ రాజ్యాల పునరుద్ధరణ జరగనిదే, ప్రపంచ పునరుద్ధరణ సుసాధ్యం కాజాలదు. దీనినిబట్టి, ఇతర ప్రాంతాలకు అమెరికా సహాయం చెయ్యదనికాదు. ఇతర ప్రాంతాల క్షేమంకంటె యూరప్ క్షేమం ముఖ్యమని అమెరికా భావంకాదు.

"యూరప్ పరిస్థితి వేరు, ఆసియా, ఇండియాల పరిస్థితి వేరు. కాని, సమంజసమైన ప్రాతిపదిక కుదిరిననాడు ఇండియాకు తప్పకుండా అమెరికానుంచి ఆర్థిక సహాయం రాగలదు. అయితే ఇది ఏస్వరూపంలో జరగగలదో చెప్పలేను.

"అంతర్జాతీయ బ్యాంకి ప్రతినిధులు ఈ నెలాఖరున ఇండియాకు రాగలరు. అప్పుడు ఇండియాకు ఆర్థిక సహాయం చెయ్యడాన్నిగురించిన టెక్నికల్ విషయాలపై చర్చలు జరపగలరు."

ఇండొనీసియాలో దురాక్రమణ జరపడంలో డచ్‌వారు అమెరికన్ ఆర్థిక సహాయాన్ని ఉపయోగిస్తున్నారనే ఆరోపణకు ఆధారంలేదని హెండర్సన్ అన్నాడు. డచ్‌వారిపై అమెరికా తనంతట తాను చర్యలు తీసుకొనజాలదనీ, మిత్రరాజ్యసమితిమాత్రమే చర్యలు తీసుకోవాలనీ అన్నాడు.

ఇండియాగురించి ఇంకా యిలా అన్నాడు:

"ఇండియాకు రావడానికి అంగీకరించే యెడల అనేక అమెరికన్ కంపెనీలు అందుకు ప్లానులు వేసుకుంటున్నాయి. ఇవి ప్రస్తుతం ఇండియా ప్రభుత్వంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నాయి. కాని, ఇవి ప్రత్యేక సౌకర్యాలను కోరడంలేదు. ఇండియన్ కంపెనీలకుగల సౌకర్యాలనే తమకుకూడా యివ్వమంటున్నాయి."

టర్కీలో కొత్త ప్రభుత్వం

షెంసెటిన్ గునాలప్ ప్రధానమంత్రిగా

అంకారా, జనవరి 16—

టర్కీ నేషనల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షెంసెటిన్ గునాలప్ ప్రెసిడెంట్ ఇనెన్యూ అభీష్టానుసారంగా నిన్న రాజీనామా యిచ్చిన హసన్‌సాకా ప్రభుత్వంస్థానే కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశాడు.

కొత్త మంత్రివర్గంలో నెక్‌మెటిన్ సాదకే విదేశాంగ మంత్రిగాను, హసనసాకా మంత్రివర్గంలో పబ్లిక్‌వర్క్సు మంత్రిగా వున్న నిహాల్ ఎరిం ఉపప్రధానిగాను నియమించబడ్డారు.

పాత మంత్రివర్గంలోనివారిని పదిమందిని అట్టేపెడుతూ, గునాలప్ మరి ఆయిదుగురు కొత్త మంత్రులను నియమించుకొన్నాడు.

సాకాపార్టీలోనివారు నలుగురు కొత్త మంత్రివర్గంలో వున్నారు.

ఇంటర్నేషనల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంకులోని టర్కీ ప్రతినిధి, ఆర్థికవేత్త అయిన నూరుల్లా సుజర్ ఒక మంత్రిగా నియమించబడ్డాడు.

టర్కీ ఆర్థికసమస్యల పరిష్కారానికి మంత్రివర్గంలో జరిగిన ఈ మార్పులు దోహదమీయగలవని అనేకులు సూచిస్తున్నారు.

ఈజిప్ట్ సేనాని అరెస్టు

కెయిరో, జనవరి 16—

ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పూర్వం ఈజిప్టు సైనికాలలో ప్రధానోద్యోగిగా వుంటూవచ్చిన ఫీల్డ్ మార్షల్ అజీజ్ ఎల్ మాస్రీని, నిన్న రాత్రిపోలీసులచే ఆయన ఇంటిలోనే అరెస్టుచెయ్యబడినాడట.

ఆయనతో పాటు ఇద్దరు సహచరులు అరెస్టయినారనీ, పోలీసులు సోదాచెయ్యగా ప్రభుత్వ వ్యతిరేకమైన పత్రాలు కొన్ని కనిపించినవనీ తెలుస్తున్నది.

పోలెండ్‌లో ఎనమండుగురికి మరణదండన

వార్సా, జనవరి 15—

వార్సాకు ఉత్తరంగా ఒక ప్రాంతంలో చట్టవిరుద్ధంగా కరపత్రాలు పంచిపెట్టినందుకు, సాయుధంగా ఒక ముఠాకి జరిపినందుకు ఎనమండుగురు పోలీస్‌వారికి మరణదండన, 25 మందికి ఖైదు మొదలు 15 సంవత్సరాలవరకు ఖైదుశిక్ష నేడు ఇక్కడ ఒక సైనిక న్యాయస్థానంచే విధించబడాయి.

వార్సా ప్రాంతంలో ఇంకా చెదురుగా మిగిలివున్న రహస్యోద్యమం సభ్యులను విశ్లేషం చెయ్యడంకోసమే ఈ చర్య తలపెట్టబడిందట.

వాషింగ్టన్, జనవరి 14—

అమెరికా నూతన విదేశాంగమంత్రిగా డీన్ అచిసన్ నేడు అమెరికన్ కాంగ్రెస్ విదేశ వ్యవహారాల సంఘంవారి ఏకగ్రీవామోదాన్ని పొందాడు.

నోటీసు

ఇదివరకు చేసిన ప్రకటనల నన్నిటినీ రద్దుచేస్తూ ప్రభుత్వంవారు ఒక క్యాలెండర్ సంవత్సరంలో ప్రజలవద్ద వుండవలసిన మందుగుండు సామగ్రి. పరిమాణాన్ని యీ క్రింది రీతిగా తిరిగి నిర్ణయించివున్నారు:

మందుగుండు సామగ్రి ఉపయోగించవలసిన తుపాకుల రకాలు.	ఒక క్యాలెండర్ సంవత్సరంలో కొనదగు గరిష్ఠపు పరిమాణం.	ఒక్కసారి సంపాదించదగు గరిష్ఠ పరిమాణం.
(1)	(2)	(3)
ఎం ఎల్. గన్స్.	8 పౌనులు తుపాకిమందు 750 పెర్‌క్యుషన్ కేప్స్.	1 పౌను తుపాకిమందు 150 పెర్‌క్యుషన్ కేప్స్.
బి. ఎల్. గన్స్.	375 కార్ట్రిడ్జిలు.	150 కార్ట్రిడ్జిలు.
రైఫిల్స్.	40 ,,	20 ,,
రివాల్వరు పిస్తోలు	40 ,,	20 ,,

బి ఎల్. గన్‌కు లైసెన్సు కలిగిన వ్యక్తి, పైన సూచించినదానికన్నా అధికంగా కార్ట్రిడ్జిలను రీఫిల్‌చేసే సరకు కలిగివుంటే, అతడు ఈ క్రింది సంపర్భాలలో ఈ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవచ్చు:

(ఎ) ఏ ఒక్క సమయంలోనైనా గరిష్ఠ పరిమాణం ఒక పౌను తుపాకిమందును, 250 పెర్‌క్యుషన్ కేప్సును కలిగి వుండడానికి.

(బి) ఒక క్యాలెండర్ సంవత్సరంలో గరిష్ఠ పరిమాణం 500 పెర్‌క్యుషన్ కేప్స్ కొనడానికి.

సిటీ పోలీసు ఆఫీసు,
ఎగ్మూరు, మద్రాసు.
7-1-1949.

పి. కె. మొన్నప్ప
పోలీసు కమిషనర్.

అనాదిజాతుల పునరుద్ధరణ

హైదరాబాద్ ప్రభుత్వం ప్రణాళికలు

హైదరాబాద్, జనవరి 16—
సంఘంలోని వెనుకబడినజాతుల పునరుద్ధరణకు హైదరాబాద్ ప్రభుత్వం వివిధ ఆర్థిక, సాంఘిక ప్రణాళికలను తలపెట్టింది.

వ్యవసాయ కూలీలుగాను, సాగుబడిదార్లుగాను నిర్విరామంగా పనిచేస్తున్నవారికి కొన్ని వేల ఎకరాల భూమి అనుభవపు పద్ధతులపై కవులుకు ఇవ్వబడ్డది. కౌలుదార్ల హక్కుల రక్షణకు భూస్వామ్య చట్టం అమలు జరుపబడ్డది. వెట్టిచాకిరి నిర్మూలించబడ్డది. వారి శ్రేయస్సుకోసం మరి కొన్ని చట్టాలుకూడా చేయబడ్డవి.

వెనుకబడిన జాతులవారు ఋణదాతల, దళారుల పాలబడి నష్టపడకుండా సర్వార్థ సాధక సహకారసంఘాలు నెలకొల్పబడ్డవి.

వారి విద్యాభ్యాసంకోసం ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడ్డది. వివిధ ప్రాంతాలలో విద్యార్థి వసతి గృహాలతోపాటు 100 కి పైగా పాఠశాలలు నెలకొల్పబడ్డవి. విద్యార్థులకు ధనసహాయమూ, పుస్తక సహాయమూ, విద్యార్థి వేతనములూకూడా ఇవ్వబడుతున్నవి. ఈ పాఠశాలలలో ఉత్తీర్ణులైన అనాదిజాతులవారు స్వగ్రామాలలోను, ఇతర ప్రాంతాలలోను ఉపాధ్యాయులుగా నియమించబడుతున్నారు.

నవీన వ్యవసాయపద్ధతి, ఆరోగ్య విధానము, పశువైద్యము, సహకారోద్యమము, శారీరము, భూమ్యాదాయ నియమాలు, కళలు, చేతిపనులు మున్నగు వాటినిగురించి శిక్షణకేంద్రాలలో వీరికి నిర్బంధశిక్షణ యిస్తున్నారు. ఫీజులు నిజ్యూవటకు లను చేయడానికి వీలుకలుగుటను వారికలకు బాలురతోపాటు విద్య నేర్పుతున్నారు.

అనాది జాతులవారు కొన్నికొన్ని ప్రాంతాలలో చాలా అభ్యున్నతి పొందుతున్నారు. కొన్ని ప్రాంతాలలో వారు రెండు మూడు భాషలను నేర్చుకున్నారు. వీరిని గ్రామకార్యాలయాలలో గుమాస్తాలుగాను గ్రామపాఠశాలోపాధ్యాయులుగాను, అటవీ రక్షకులుగాను, గిర్దావరి గుమాస్తాలుగాను నియమించడం సాధ్యమవుతున్నది.

అనాదిజాతులు ఎక్కువగా వున్న ప్రాంతాలలో నెలకొల్పబడ్డ పంచాయితీ సంఘాలు విజయవంతంగా పనిచేస్తున్నవి. ప్రస్తుతం ఈ పంచాయితీ సంఘాలు న్యాయశాలలుగా మాత్రమే వ్యవహరిస్తున్నవి. క్రమంగా వీటికి పరిపాలనాధికారాలుకూడా ఇవ్వబడగలవు.

ప్రభుత్వం తలపెట్టిన ప్రతిప్రణాళికకు ఒక కేంద్రం ఎన్నుకొనబడ్డది. ఇదే దీని ప్రధాన కార్యాలయం. ఈ కేంద్రాలనుంచి క్రమంగా పరిసరగ్రామసీమలకు ఈ ప్రణాళికలు వ్యాపింపచేయబడగలవు. ప్రస్తుతం ఈ ప్రణాళికలు కోదులు కోయలు, చెంచులు, కొండరెడ్లు మున్నగు అనాది జాతులున్న ప్రాంతాలలో ప్రారంభం కాగలవు.

"పరిశ్రమలను జాతీయం చేయాలి"

హైదరాబాద్ మజ్దూర్ సంఘం తీర్మానం

సికిందరాబాద్, జనవరి 17—
హైదరాబాద్ ప్రభుత్వానికి ఎక్కువ వాటా వున్న సంస్థాన పరిశ్రమలన్నింటినీ ప్రభుత్వమే పూర్తిగా స్వాధీనం చేసుకొని నడపాలని హైదరాబాద్ సంస్థాన మజ్దూర్‌సంఘం సమావేశంలో నిన్న తీర్మానించబడ్డది. కొన్ని వర్గాలవారి కోర్కెల మంజూరు చేసిన మేనేజింగ్ ఏజన్సీలను వెంటనే రద్దుచేయాలని సంస్థాన ప్రభుత్వానికి ప్రతికూలంగా పనిచేసిన ఏజెంట్లను కార్మికుల శిక్షించాలని తీర్మానించబడ్డది.

బొగ్గు, చక్కెర, కాగితం, పత్తి, పరిశ్రమలను లైట్ ఇంజనీరింగ్ పరిశ్రమలను జాతీయం చేయాలని తీర్మానించబడ్డది.

ఇటీవల జరిగిన రాజకీయ కల్లోలంలోను, పోలీసు చర్యల తర్వాతను కష్టాలపాలయిన కార్మికుల పునరావాసకల్పనకు ప్రభుత్వం ఒక్క ఆర్థిక సంస్థను అమలుపరచాలని తీర్మానించబడ్డది.

హైదరాబాద్ ఆర్థికంగానూ రాజకీయంగానూ కూడా ప్రత్యేకంగా వుండజాలదు గనుక ఇండియన్ యూనియన్‌లో పూర్తిగా లీనం కావాలి. అప్పుడే శాశ్వతంగా సంస్థానంలో పాతుకున్న ఆర్థిక దుస్థితి, వెట్టి చాకిరి తొలగించబడగలదని తీర్మానంలో స్పష్టపరుపబడ్డది.

కార్మిక నాయకుడు శ్రీ ఎన్. ఎమ్. జోషి నేటి సమావేశంలో కూడా ప్రసంగిస్తూ, ప్రభుత్వం పరిశ్రమలను జాతీయం చేయడం ద్వారాను, కార్మికులలో విశ్వాసం కలిగించడం ద్వారాను ఇన్‌ఫ్లేషన్‌ను ఎదుర్కోవాలని, "యావద్దేశాభివృద్ధికి పాటు పడుతున్నామేకాని, పెట్టుబడిదార్లకోసం కాదు." అనే నమ్మకం కార్మికులకు కలిగించినప్పుడే ప్రభుత్వం అతి సులభంగా ఇన్‌ఫ్లేషన్‌ను ఎదుర్కోగలదని ఆయన అన్నారు.

నిరాశ్రితుల పునరావాస కల్పనకు స్వామీజీ కృషి

హైదరాబాద్, జనవరి 17—
నిరాశ్రయులైన ముస్లిముల పరిస్థితిని, వారికి పునరావాసం కల్పించే విధానాలను స్వయంగా పరిశీలించడం నిమిత్తం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నాలుగురోజులపాటు గ్రామసీమలలో పర్యటనకు బయలు దేర్గారు. స్వామీజీ వెంట కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కలరు.

నిజాం హరిజనుల కర్తవ్యం

స్టేట్ కాంగ్రెసును బలపరచడమేనని శ్రీ నాగప్ప ఉద్బోధ

హైదరాబాద్ జనవరి 16—
ఇండియా రాజ్యాంగ పరిషత్తు హరిజన సభ్యుడు సర్దార్ నాగప్ప నిన్న సాయంకాలం హైదరాబాద్‌జిల్లా కాంగ్రెస్ యాజమాన్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ హైదరాబాద్ నిమ్నజాతులవారు స్టేట్ కాంగ్రెస్‌ను బలపరచాలని, ప్రత్యేక నియోజకవర్గ వాంఛను విడనాడాలని ఉద్బోధించారు.

బ్రిటిష్‌వారు అమలుజరిపిన ప్రత్యేక నియోజకవర్గ విధానాల ఫలితంగానే దేశం విభక్తమైందన్న సంగతి మన స్మృతిపథంనుంచి ఇంకా మరుగుపడలేదని మరొకమారు అలాంటి విషమపరిస్థితి కలుగకుండా హరిజన సోదరులు పాటుపడాలని హెచ్చరించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన స్వామీ రామానందతీర్థ ప్రసంగిస్తూ, సంస్థాన హరిజనులు సరైన సలహాలకు ఇండియా కార్మికమంత్రి శ్రీ జగ్జీవన్‌రాంను కోరడం సముచితమని అన్నారు.

పాటియాలాలో తాత్కాలిక ప్రభుత్వం

ప్రజలు వంచితులైనారని స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుని నిశిత విమర్శ

పాటియాలా, జనవరి 16—
పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ తాత్కాలిక ప్రభుత్వమంత్రిగా నియమితుడైన లోకసేవక సభాధ్యక్షుడు కర్నల్ రఘుబీర్‌సింగ్ నేడు చేసిన ప్రకటనలో ఇప్పటి పరిస్థితిలో సంస్థాన ప్రజలకు సేవచేయడం నిమిత్తమే తాను మంత్రిపదవికి అంగీకరించవలసి వచ్చిందని అన్నారు.

ఈ తాత్కాలిక మంత్రివర్గ ప్రధానిని నియమించినది రాజప్రముఖుడూ, ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖా అని తెలిసినప్పటికీ, ఇప్పటి రాజకీయ పరిస్థితిలో సర్దార్ పటేల్ సూచనపై జరిగిన ఈ నిర్ణయం ఎంతో ఉత్తమమైనదని ఆయన అన్నారు. తాత్కాలిక మంత్రివర్గంలో చేర్చిన కాంగ్రెస్ మంత్రులపేర్లు లోగడ మహారాజాకు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వృషభాన్ తెలియజేసినవేనని రఘుబీర్‌సింగ్ అన్నారు.

శ్రీ వృషభాన్ ఖండన

స్టేట్ కాంగ్రెస్‌తో సంప్రతించకుండానే ఈ మంత్రివర్గం నిర్మించబడ్డదని స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వృషభాన్ నేడు ప్రకటించాడు, ప్రకటన వివరాలివి.

"పాటియాలా తూర్పుపంజాబ్ సంస్థానాల యూనియన్‌లో అత్యుదారమైన షరతులపై తాత్కాలిక మంత్రివర్గం నెలకొల్పబడ్డదని నిన్న పత్రికలలో చదివి నాకు ఆశ్చర్యం కలిగింది. దాని వివరాలింకా నాకు తెలీవు. కాని ఇది ప్రజలను పూర్తిగా వంచించడమేనని మాత్రం ఎవరైనా చెప్పగలరు. పాటియాలా తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ స్టేట్ కాంగ్రెస్‌ను కాని, నాకు తెలిసినంతవరకూ మరొక ప్రజాసంస్థను కాని ఈ సందర్భంలో మహారాజా సంప్రతించలేదు. ఈ సంస్థానాల యూనియన్ విశాలమైంది గనుక అన్నివర్గాలకూ చెందిన మిశ్రమ ప్రభుత్వం అవసరమని సంస్థానాధికారులు భావించారు. భావిస్తున్నారుకూడా. కొందరు కాంగ్రెస్ వారితోను శ్రీ రాజప్రముఖుని పక్షానికి చెందిన ప్రముఖులతోను సర్దార్ జ్ఞాన్‌సింగ్ ప్రధానిగా తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పడం మాత్రం వింతగా కనిపిస్తున్నది."

ప్రజాస్వామిక సూత్రాలపై నిజాంలో కొత్త ముస్లిం సంస్థ

మౌలానా నూరుల్లా కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, జనవరి 16—
హైదరాబాద్ సంస్థానంలో ఏర్పడ్డ ప్రజాస్వామిక విధానాలకు అనుగుణంగా ప్రజాస్వామిక ముస్లిం సంఘాన్ని నెలకొల్పాలని నేడు సంస్థానంలోని వివిధ ముస్లిం నాయకుల సమావేశంలో తీర్మానించబడ్డది.

ఈ సమావేశం డాక్టర్ అబ్దుల్ లతీఫ్ ఇంటిలో జరిగింది. 70 మందికిపై వివిధ ముస్లింపక్ష ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ ముస్లింసంస్థ ప్రస్తుతం సంస్థానంలోవున్న పరివర్తనావస్థలో మాత్రమే వుండగలదని, తర్వాత తన సిద్ధాంతాలకు అనుగుణంగావున్న వేరొక ప్రజాసంస్థలో లీనం కాగలదని తీర్మానంలో స్పష్టపరచబడ్డది. ఈ సంస్థ అల్పసంఖ్యాకుల ఆర్థిక పురోభివృద్ధికి పాటుపడగలదు.

మౌలానా నూరుల్లా కార్యదర్శిగా తాత్కాలిక కార్యవర్గంకూడా నెలకొల్పబడ్డది. నూతన ముస్లిం సంస్థ నియమావళిని సిద్ధపరచడానికి ఏడుగురితో ఒక ఉపసంఘం నియమించబడ్డది.

సంస్థానాధీశుల భవిష్యత్తు

సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గోరే వివరణ

హైదరాబాద్, జనవరి 16—
అఖిలభారత సోషలిస్టుపక్ష సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. జి. గోరే నిన్న ఔరంగాబాదులో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, సంస్థానాధీశుల వంశ పరంపర కొనసాగానే సిద్ధాంతానికే తమపక్షం ప్రతికూలమని, సంస్థానాధీశుల ఆస్తులను రద్దు చేయాలని, స్వంత వ్యయంకోసం వారికి మంజూరుచేసే ధనం ఇండియా ప్రభుత్వం ఉన్నతోద్యోగి తీసుకునే వేతనాన్ని మించరాదని తన పక్షంవారు అభిప్రాయపడుతున్నారని అన్నారు.

1950 లో జరిగే ఎన్నికలలో తాము జయించే ఆశ సోషలిస్టులకు లేదనికూడా అన్నాడు.

హైదరాబాద్ సివార్లలో మతకలహం

హైదరాబాద్, జనవరి 16—
హైదరాబాద్ నగరం శివార్లలోవున్న ... నగరులో నిన్న మతకలహం ... ఇద్దరికి గాయాలు తగిలాయి. కొన్ని ... లూటీ చేయబడ్డవని తెలుస్తున్నది.

కాశ్మీర్ జాతీయ సైనిక దళాలు

షేక్ అబ్దుల్లా ప్రబోధం

శ్రీనగర్, జనవరి 16—
"ఒక్కొక్కదేశపు సైనిక చరిత్ర ఒక్కొక్క రకంగా వుంటుంది. ఆత్మరక్షణకోసమేగాకుండా దురాక్రమణ వాంఛతోకూడా కొన్ని దేశాలు సైన్యాలను సమకూర్చుకొనవి. కాని, మీరు శాంతి సైనికులు, సత్యప్రచారకులు" అని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా మొన్నటు కాశ్మీర్ జాతీయ సైనిక దళాలను సంబోధిస్తూ చెప్పారు. నవకాశ్మీర్ నిర్మాణంలో కాశ్మీర్ "నవజవాన్" లు సముచిత పాత్రను నిర్వహించవలసివుంటుందని చెప్పారు.

కొద్దికాలంలోనే కాశ్మీర్ జాతీయ సైనికులకు చక్కని తర్ఫీదు ఇచ్చిన ఇండియన్ సైనిక శిక్షణాధికారులను కాశ్మీర్ కేసరి ప్రశంసించాడు.

ఎంత క్లిష్ట పరిస్థితులలో వున్నప్పటికి కాశ్మీరీయులు చక్కని సైనికులుగా వ్యవహరించగలరని నేటికి కాశ్మీర్‌జాతీయ సైనికులు ఋజువు చేశారని అన్నాడు.

కాశ్మీర్ కాందిశీకుల మహాసభకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 16—
జమ్ము-కాశ్మీర్ సహాయక సభ అధ్యక్షుడు కవిరాజ్ విష్ణుగుప్త అధ్యక్షతకింద కాశ్మీర్ కాందిశీకులు వెయ్యిమంది నేడు ఇచ్చట సమావేశమై, ఇండియాలోని వివిధ ప్రాంతాలలో వున్న కాశ్మీర్ కాందిశీకుల సమావేశం జరపాలని తీర్మానించారు. కాశ్మీర్ సైనిక సైట్ విర్వాహ ఈ సందర్భంలో ఏర్పడగల అనేక సమస్యలను వీరు ఈ సమావేశంలో చర్చిస్తారు.

షేక్ అబ్దుల్లా నాయకత్వంపట్ల తమ భక్తివిశ్వాసాలను ప్రకటిస్తూ, కాశ్మీర్ ప్రతిపత్తిని కాపాడ్డానికిగాను తామెన్ని కష్టాలను సహించడానికైనా సిద్ధంగావున్నామని ఈసభలో ఉపన్యసించిన అనేకమంది కాశ్మీర్ కాందిశీక ప్రతినిధులు వివరించారు.

జమ్ము కాంగ్రెస్ రాయబార వర్గం

న్యూఢిల్లీ, జనవరి 16—
జమ్ము రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు లాలా అమర్‌నాథ్ కల్వార్ నాయకత్వంకింద కాశ్మీర్ కాంగ్రెస్ ప్రచారకుల ప్రతినిధి వర్గంవారు నేడు ఇక్కడకు వచ్చారు.

కాశ్మీర్ సంస్థాన సమస్యల పరిష్కార సందర్భంలో ప్రధాని పండిట్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ పటేల్, రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగార్లను కలుసుకోవడానికి వీరు ఇక్కడకు వచ్చారని తెలుస్తున్నది.

కాశ్మీర్ యుద్ధ విరమణ

"ఇండియా - పాకిస్థాన్‌ల సామరస్యానికి రాజమార్గం"

బ్రిటన్‌లోని పాకిస్థాన్ హైకమిషనర్ ప్రకటన

లీడ్స్, జనవరి 1—
కాశ్మీర్‌లో యుద్ధ విరమణకు ఇండియా-పాకిస్థాన్‌లు చేసిన నిర్ణయం, ఈ రెండు జాతులమధ్య సమరసభావం నెలకొనడానికి తోడ్పడగలదని ప్రతి ఒక్కడు ఆశిస్తున్నారని బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్ మిస్టర్ హబీబ్ రహింతుల్లా యార్కుషైర్ ముస్లింలీగ్‌వారు ఏర్పాటుచేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

మిస్టర్ రహింతుల్లా ప్రస్తుతం బ్రిటన్‌లో సుహృద్భావ ప్రచార పర్యటన చేస్తున్నాడు: యార్కుషైర్ లార్డు మేయరు ఆల్డర్‌మన్ జార్జి బ్రెట్ మిస్టర్ రహింతుల్లాకు స్వాగతం చెప్పారు.

ఇండియాతో స్నేహానికి పాకిస్థాన్ ఎప్పుడు సిద్ధంగా వున్నదని, పరస్పరహక్కులను రక్షించుకొంటూ ఆత్మగౌరవానికి భంగం కలగనివిధంగా వ్యవహరించాలని ప్రయత్నించిందని మిస్టర్ రహింతుల్లా ఈ సమావేశంలో చెప్పారు.

కామన్వెల్తు సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ స్వతంత్రంగా వ్యవహరించడానికి తనకుగల హక్కును పాకిస్థాన్ నిలబెట్టుకొంటూ పరస్పర క్షేమం, అభివృద్ధి దృష్ట్యా కామన్వెల్తు దేశాలతో సంప్రతింపులు జరపడానికి సర్వదాసిద్ధంగా వుంటుందని, అన్నాడు.

మధ్య ప్రాచ్యంలో పాకిస్థాన్ సముచితపాత్ర-ప్రపంచశాంతి స్థాపనకు సోదరరాజ్యాలతో సన్నిహిత సంబంధంద్వారా నిర్వహించవలసివున్నదని కూడా మిస్టర్ రహింతుల్లా తెలియజేశాడు.

సౌరాష్ట్రంతో బరోడా సమ్మేళన సమస్య

రాజకోట, జనవరి 15—
బరోడా సంస్థానాన్ని సౌరాష్ట్రంలో విలీనం చేయడానికిగాను సౌరాష్ట్రం-బరోడా ప్రధానుల మధ్య సంభాషణలు జరుగుతున్నవని తెలుస్తున్నది. ఈ విషయాన్నిగురించి సౌరాష్ట్రం రాజప్రముఖ్ సర్దార్ పటేల్‌తో సంప్రతింపులు జరిపాడనికూడా వార్తలు వస్తున్నవి.

సర్దార్ పటేల్ ఈదఫా బరోడా సౌరాష్ట్రాలకు వచ్చినప్పుడు, ఈ విషయమై అంతిమ నిర్ణయం జరుగుతుందట.

యు. పి. హిందూ మహాసభాధ్యక్షుని తాకీదు

లక్నో, జనవరి 16—
యు. పి. హిందూ మహాసభ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ తేజ్ నారాయణ్ నేడు జిల్లా స్థానిక హిందూమహాసభలు కన్నిటికి ఒక తాఖీదు పంపాడు. యు. పి. లో లక్షమంది ప్రాథమిక సభ్యులను చేర్చాలని, ప్రభుత్వ దమననీతిని ప్రతిఘటించడం నిమిత్తం చర్చించడానికి వివిధ జాతీయ శక్తుల సమావేశాన్ని జరుపడానికి తగు పరిస్థితిని కల్పించాలని ఆ తాఖీదులో తెలిపాడు.

ముమ్మందు సముద్రగర్భంలో యుద్ధాలు: యునైటెడ్‌స్టేట్సు నౌకామంత్రి మిస్టర్ జాన్ సలివాన్ జోస్యం

వాషింగ్టన్, జనవరి 16—
మరో ప్రపంచయుద్ధం సంభవిస్తే ఓడలమధ్య ఎలా యుద్ధాలు చేస్తాయో అదేవిధంగా జలాంతర్గాముల యుద్ధాలుకూడా నీటి అడుగున జరగగలవని అమెరికా నౌకాశాఖామంత్రి మిస్టర్ జాన్. ఎల్. సల్లివన్ నేడు జోస్యం చెప్పారు.

యునైటెడ్‌స్టేట్స్ రక్షణశాఖా మంత్రి మిస్టర్ జేమ్స్ ఫారెస్టాల్‌కు తన సాంవత్సరిక నివేదికను అందజేస్తు, మిస్టర్ సల్లివన్ ఇంకా ఇలా అన్నారు:

"జలాంతర్గాముల విషయంలో ఎన్నో పరిశోధనలు కొత్తవి జరిగినవి. నీటి అడుగున ఎంత సేపైనా మునిగివుండే చర్యలు జరపడం జలాంతర్గాములకు అశక్యంకాదని ఈ పరిశోధనలు సూచిస్తున్నవి.

"భూమిలో-నూరింట 70 వంతులు జలమయమై వుండడంవల్లను, సముద్రగర్భాన అణగి—పైకి కనిపించకుండా వుండగలగడంవల్లను— ముమ్మందు సంభవించే యుద్ధాలలో—నీటిపైన ప్రయాణంచేసే ఓడలు — యుద్ధానికి ఎంతగా ఉపకరిస్తవో, అదేవిధంగా జలాంతర్గాములుకూడా ఉపకరించగలవు.

"గత యుద్ధకాలంనాటి జలాంతర్గాములను అమెరికా ఇప్పుడు సరికొత్త బ్యాటరీలతో, కొత్త యంత్రాలతో అమర్చుతున్నది. వీటి అడుగున కూడా పనిచెయ్యగల కొత్తరకం డీసెల్ మోటార్లు (స్కోనోర్కెల్స్) ను అమర్చి కొత్త రంగులు వేస్తున్నది.

యునైటెడ్ స్టేట్స్ "కిల్లర్‌షిప్" పేరుగల ఒక పెద్ద జలాంతర్గామిని, ప్రత్యేక చర్యలకోసం ఒక చిన్న జలాంతర్గామిని కనిపెట్టినది.

"మాటవొక్కటే — వాటంతట అవేపెళ్ళే "మిజిల్" నిర్మాణంలో కూడా పరిశోధనలు చాలమట్టుకు ఫలించినవి.

"అట్లాంటిక్ సముద్రంలో అమెరికాకు అరుదారి విమానవాహక నౌకలు, రెండు తేలిక విమానవాహకనౌకలు, నాలుగు రక్షణ విమానవాహక నౌకలు, ఒక యుద్ధనౌక, 16 క్రూయిజర్ నౌకలు, 71 డిస్ట్రాయరులు, ఎనిమిది డిస్ట్రాయర్ రక్షణ నౌకలు, 41 జలాంతర్గాములువున్నవి.

పసిఫిక్ సముద్రంలో అయిదు విమాన వాహక నౌకలు, మూడు రక్షణ విమానవాహకా నౌకలు, ఒక యుద్ధనౌక, 15 క్రూయిజర్ నౌకలు, 64 డిస్ట్రాయరులు, అయిదు డిస్ట్రాయర్ రక్షణ నౌకలు, 35 జలాంతర్గాములు వున్నవి."

ఆగ్నేయ ఆసియా, పసిఫిక్ రాజ్యాలు

ప్రపంచానికంతకూ మార్గదర్శకం కావాలి

ఆస్ట్రేలియన్ విదేశాంగ మంత్రి ఇవాట్ ప్రకటన

మెల్‌బోర్న్, జనవరి 17—
ఆగ్నేయ ఆసియా, పశ్చిమ పసిఫిక్‌లలోని అయిదు బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాలు—ఆస్ట్రేలియా, సింహళద్వీపం, ఇండియా, న్యూజిలెండ్, పాకిస్థాన్‌లు ఒక్క బ్రిటిష్ కామన్వెల్తుకే గాక, ప్రపంచాని కంతకూ మార్గదర్శకం కావాలని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేడు అన్నారు.

ఇటీవల ఆసియాలో సంభవించిన సంఘటనల దృష్ట్యా బ్రిటిష్ కామన్వెల్తు దృక్పథాన్ని గురించి యోచించాలనీ, మిత్రరాజ్యసమితిలోను, కామన్వెల్తులోను ఆస్ట్రేలియా పర్యత్వం కలిగివుండడంలో విరుద్ధమేమీలేదనీ కూడా డాక్టర్ ఇవాట్ అన్నారు.

ఆంగ్లో అమెరికన్ సమష్టి విధానం అత్యవసరం

లండన్, జనవరి 16—
పాలస్తీనా విషయంలో బ్రిటిష్ అమెరికాలు ఒక సమష్టి విధానాన్ని అనుసరించడం అత్యవసరమైనట్లు బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నదని ఒక ఉన్నత బ్రిటిష్ సైనికోద్యోగి నేడు అన్నాడు.

ఈ సందర్భంలో విలంబన రష్యాకే లాభప్రదం కాగలదని, బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలలో అతి ముఖ్యులైనవారు వెంటనే పూనుకొని, ఒక సమష్టి నిర్ణయానికి రావడంవల్ల పెక్కు విషమపరిణామాలు తొలగిపోగలవనే బ్రిటన్ భావిస్తున్నదనీ కూడా ఇతడు అన్నాడు.

(యు. పి. ఐ)

పీపింగ్ రక్షణకు అధ్యాపకుల యత్నం

చైనా పాతరాజధానీ నగరం

నాన్‌కింగ్, జనవరి 17—
ఉత్తర చైనాలోని చాంగ్-కై-షేక్ కింద నగరాలలో ఒకటైన పీపింగ్‌ను కమ్యూనిస్టులు ముట్టడించి శిథిలం చెయ్యకుండా వారించడంకోసం 11 గురు అధ్యాపకులు కమ్యూనిస్టులతో రాయబారాలకు యత్నిస్తున్నారని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, జనవరి 12—
అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి శ్రీ వి. జి. దేశ్‌పాండేపై విధింపబడ్డ విశేషాజ్ఞలను ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేటు నేడు రద్దుచేశారు. శ్రీ దేశ్‌పాండే మూడు నెలలుగా ఇక్కడ వున్న హిందూ మహాసభ భవనంలో నిర్బంధించబడ్డారు.

1947 సెప్టెంబరునుంచి శ్రీ దేశ్‌పాండే గత నవంబరు వరకు డిటెన్షన్‌లో వున్నాడు. తర్వాత మూడు నెలలుగా హిందూమహాసభ కార్యాలయంలోనే ఇంటర్న్ చేయబడ్డాడు.

దక్షిణాఫ్రికా కల్లోలాలు

భారతీయ బాధితులకు ప్రభుత్వ సహాయం

తగు రక్షణకోసం భారతీయ కాంగ్రెస్ వినతి

డర్బన్, జనవరి 17—
దక్షిణాఫ్రికా యూనియన్ చరిత్రలో ఇంతవరకు కని, విని ఎరుగనంత ఘోరంగా డర్బన్‌లో మూడురోజులపాటు, భారతీయులు, ఆఫ్రికన్ ప్రజల మధ్య జరిగిన హింసాకాండను గురించి, దక్షిణాఫ్రికా న్యాయశాఖామంత్రి, రక్షణ శాఖ మంత్రులు ఉభయులూ నేడు కేప్‌టౌన్‌లో సమావేశమవుతున్న దక్షిణాఫ్రికా మంత్రివర్గానికి ఒక నివేదికను అందజేయగలరని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో విచారణ జరుపవలసిందని దక్షిణాఫ్రికా మంత్రివర్గం ఉత్తరువులను జారీచేయగలదని తెలుస్తున్నది.

డర్బన్ పరిసరాలలో వున్న జిల్లాలలో పర్యటన చేసివచ్చిన తరువాత పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని, ఇకముందు ఇలాంటివి జరుగకుండా తగు చర్యలు తీసుకోబడినవని యూనియన్ మంత్రులు, మిస్టర్ స్వార్ట్స్, మిస్టర్ ఎరాస్మస్‌లు సంయుక్తంగా గతరాత్రి ఒక ప్రకటనచేశారు.

ఈ కల్లోలాల ఫలితంగా ఒక యూరోపియను, 104 గురు ఆఫ్రికనులు, భారతీయులు మరణించినట్లు, 600 మంది గాయపడ్డట్లు, అంచనా వేయబడింది.

నగరంలో ఇకముందు ఇలాంటి సంఘటనలు తిరిగి జరుగకుండా నావ్వాయువు, మరతుపాకులు, సైన్‌తుపాకులు వగైరా ఆయుధాలు ధరించి, కవచ పరిరక్షితమైన మోటారుకార్లలో ఎక్కి తిరుగుతూ వుండే రెండువేలమంది పోలీసులను సైనికులను ప్రభుత్వం నగరంలో కావలాకు పంపించింది.

ఈ సకవచ సాయుధ సైన్యాలను శాంతిభద్రతల రక్షణకు ఎంతకాలం అవసరమైతే, అంతకాలం నగరంలో కాలపరిమితి లేకుండా వుంచగలమని యూనియన్ ప్రభుత్వం డర్బన్ సిటీ కౌన్సిల్‌కు హామీ ఇచ్చింది.

గత రాత్రి జోహాన్స్‌బర్గ్‌లో, పోతూ పోతూ వున్న మోటారు కారునుంచి ఎవరో ప్రేలుడు పదార్థాన్ని విసిరినందున భారతీయులు నిర్వహిస్తున్న ఒక దుకాణం కిటికీలు పగిలిపోయాయి. కాని, ఎవరికీ గాయాలు తగులలేదు.

ప్రస్తుతానికి మునిసిపల్ అధికారులకే డర్బన్ నగరం వెలుపల నిర్వహించబడుతున్న ఏడు ఆర్తరక్షణ కేంద్రాలలో తలదాచుకుంటున్న 30 వేల మంది భారతీయ శరణార్థులకు తక్షణమే సహాయం పంపబడుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. మిస్టర్ స్వార్ట్స్ గతరాత్రి ఒక ప్రకటనచేస్తూ, ఈ కల్లోలాలు ఒక సంస్థ తరఫున సుసంఘటితంగా జరుగుతున్నవని చెప్పడానికి తగు నిదర్శనం ఏమీ కనపడడం లేదని వివరించాడు. అయినా, భారతీయుల దుకాణాలన్నీ ధ్వంసమైపోగా, అవక్కడేవున్న యూరోపియనుల దుకాణాలు భద్రంగా చెక్కుచెదరకుండా వుండడం బాహాటంగా కనపడుతూనే వున్నదనికూడా ఆయన అన్నాడు.

ఇకముందు ఇలాంటి కల్లోలాలు జరుగకుండా తగు రక్షణ ఇవ్వవలసిందని నేటాల్ ఇండియన్ సంఘం, నేటాల్ ఇండియన్ కాంగ్రెసు సంయుక్తంగా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తిని అందజేసినవి.

ప్రస్తుతం నగరంలోవున్న పోలీసుదళాలు, పరిస్థితులను ఎదుర్కొనడానికి చాలవని ఇక్కడి భారతీయులందరు అభిప్రాయపడుతున్నారు నలభై ఆర్తరక్షణ శిబిరాలలోను, పాఠశాలభవనాలలోను, పోలీసు స్టేషన్లలోను తలదాచుకుంటున్న సాయుమలైన భారతీయులు తమ ఇండ్లు తగలబడిపోతుండగా నిస్సహాయులై చూస్తూ వూరుకోవలసి వచ్చింది.

ఈ సందర్భంలో గాయపడ్డ ఆఫ్రికన్‌లకు, భారతీయులకు కూడా తోడ్పడడంకోసం ఒక సహాయనిధిని ప్రారంభించవలసిందని ఈ రెండు సంస్థలవారు డర్బన్ మేయర్‌కు కూడా ఒక విజ్ఞప్తిని అందజేశారు.

భారతీయులు బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేస్తున్నారని, వీరే ఈ కల్లోలాలకు కారణమని కొందరు చేసిన ఆరోపణలకు జవాబిస్తూ, బ్లాక్ మార్కెట్ చర్యలవల్ల ఈ కల్లోలాలు కలుగలేదని దక్షిణాఫ్రికా భారతీయ సంఘం నాయకుడు మిస్టర్ పి. ఆర్. పాథర్ ప్రకటించాడు.

ప్రస్తుతానికి అజ్ఞాతంగావున్న కొన్ని రాజకీయ శక్తులే ఈ కల్లోలాలను ప్రోత్సహించి, అవి జరగడానికి కారణభూత మయ్యాయని ఈయన ప్రకటించాడు.

ఇంతవరకు పరస్పర స్నేహభావంతో వ్యవహరిస్తున్న భారతీయులు, ఆఫ్రికన్‌ల మధ్య విరోధాన్ని శత్రుత్వాన్ని కలిగించడంకోసమే వారు ఈ కల్లోలాలను ప్రోత్సహించారు.

నిర్జనారణ్య ప్రదేశాలలో నివసించే ఆఫ్రికన్‌లకు దుకాణాలు, బస్ సౌకర్యాలు ఏర్పరచడం ద్వారా భారతీయులు ఎంతో సేవచేశారు. ఇందుకు ఆఫ్రికన్‌లు భారతీయులను ఎప్పుడూ ప్రశంసిస్తూ వుండేవారుకూడా. ఈ కల్లోలాలు వాటంతటవే జరిగాయని చెప్పడానికిలేదు.

"నేటాల్, ట్రాన్స్‌వాల్ రాష్ట్రమంతటా కూడా ఇవి జరుగగలవని చెప్పడానికి తగుసూచనలు కాన్‌వస్తున్నవి" అని కూడా ఆయన ప్రకటించాడు.

కలకత్తా, జనవరి 16—
200 మంది కాందిశీకులు నేడు ఇండియా పరిశ్రమశాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బసఎదుట ప్రదర్శనలు జరిపారు. వీరిలో 15 మంది అరెస్టు చేయబడ్డట్లు తెలుస్తున్నది.

భోపాల్ నవాబుకు మధ్య భారత్ ప్రధాని హితవు

ఇండియా సంస్థానశాఖకు కూడా విజ్ఞప్తి

గ్వాలియర్, జనవరి 16—
మధ్యభారత్ యూనియన్ ప్రధాని పండిట్ లీలాధర్ జోషి భోపాల్ పరిస్థితిపై క్రిందివిధంగా ప్రకటన చేశారు:—

"భోపాల్ సంస్థానంలో విలీనకరణోద్యమం ప్రారంభమైంది మొదలు ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న దమన విధానాన్ని గురించి, పరిస్థితి వైషమ్యాన్నిగురించి ప్రతినిమిషమూ నాకు తంతులు వచ్చిపడుతున్నవి. భోపాల్ మా పొరుగు సంస్థానమే గనుక, అక్కడి అశాంతి, అరాజకమూ మధ్య భారతంలోకూడా ఎక్కడ వ్యాపిస్తుందోఅని ఆందోళన పడుతున్నాను. సంస్థాన ప్రజల న్యాయమైన వాంఛలు పూరించే విధంగా, వివేకంతో ప్రవర్తించాలని సంస్థానాధికుకి, ప్రధానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయాన్ని వెంటనే పరిశీలించవలసిందిగా, ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖనుకూడా కోరుతున్నాను.

భోపాల్ కాంగ్రెస్ రద్దుకు కారణం

మధ్యభారత్ కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

ఇండోర్, జనవరి 16—
నేడు ఇక్కడికి వచ్చిన మధ్యభారత్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణ విజయవర్గియా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇండియా ప్రభుత్వం భోపాల్ పరిస్థితిలో జోక్యం కలిగించుకొని, సంస్థానాన్ని స్వయంగా పరిపాలించాలని అన్నాడు.

భోపాల్ మంత్రివర్గమూ, భోపాల్ కాంగ్రెస్ సంఘమూ తన ఉత్తరువును మీరిన దానిని గురించి ఆయన ప్రస్తావించి, భోపాల్ కాంగ్రెస్ వారు, రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలతో కాని సంస్థానప్రజామండలితో కాని సంప్రతించకనే మంత్రివర్గంలో చేరారని, మంత్రివర్గంలో చేరిన శ్రీ తర్జూనాయ, జమాలవియ మున్నగు కాంగ్రెస్‌వారిపై భోపాల్ కాంగ్రెస్ సంఘం తగు చర్యలు తీసుకుంటుందని ఆశించినందువల్లనే ఇంతవరకు మధ్యభారత్ కాంగ్రెస్ సంఘంవారు కోవలసివచ్చిందని, భోపాల్‌లో జరుగుతున్న దమననిధానం కారణంగా కాంగ్రెస్ మంత్రులు రాజీనామాయివ్వాలని, జిల్లాకాంగ్రెస్‌ను రద్దుచేయాలని నిర్ణయించవలసి వచ్చిందని అన్నాడు. భోపాల్‌తోపాటు సెంట్రల్ ఇండియాలోని కాంగ్రెస్ సంఘాల యూనియన్‌ను నిర్మించడానికి లోగడ తీర్మానించబడ్డదనీ అన్నాడు.

భోపాల్‌లో నేడు జరుగుతున్న ఉద్యమానికి ఆర్. ఎస్. ఎస్., హిందూ మహాసభ కార్యకర్తలు కారణమనే వాదాన్ని శ్రీ విజయవర్గియ ఖండించాడు.

సి. పి. ఇండోర్‌లనుంచి కొందరు కాంగ్రెస్ కార్యకర్తలువచ్చి ఈ ఆందోళనజరుపుతున్నారనే వార్తలనుకూడా ఆయన ఖండించాడు. జనవరి 14 వ తేదీన సెహోర్‌లో జరిగిన బహిరంగసభలో పోలీసులు లాఠీలు ప్రయోగించగా పలువురు స్త్రీలు, బాలురుకూడా తీవ్రగాయాలయారని అన్నాడు.

భోపాల్ సమస్య

కాంగ్రెస్ పెద్దల జోక్యానికి విజ్ఞాపన

భోపాల్, జనవరి 16—
మధ్యభారత రాష్ట్ర కాంగ్రెస్‌సంఘం భోపాల్ జిల్లాకాంగ్రెస్ సంఘాన్ని తాత్కాలికంగా రద్దుచేసిందని, దాని స్థానంలో శ్రీయుతులు సీతారాం జాజూ, రామేశ్వర్‌దయాల్ టోట్లా, కన్హయ్యాలాల్ ఖేదీవాలాలతో ఒక కార్యనిర్వాహక సంఘం నెలకొల్పబడ్డదని మధ్యభారత కాంగ్రెస్ కార్యదర్శినుండి భోపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌలానా తార్జీ మష్రికికి తంతి వచ్చినట్లు తెలుస్తున్నది.

భోపాల్ మంత్రివర్గంలోవున్న నలుగురు కాంగ్రెస్ మంత్రులు రాజీనామా యివ్వాలనికూడా ఆ తంతిలో ఆదేశించబడ్డది.

భోపాల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైతంతికి సమాధానంగా పంపిన వేరొకతంతిలో మధ్యభారత్ కాంగ్రెస్ నిర్ణయం న్యాయవిరుద్ధమూ, నియమావళి ప్రతికూలమూనని తెలిపారు. కాగా, భోపాల్ కాంగ్రెస్ సంఘం దాని ఆదేశాలను మన్నించదనీ, తన అధికారాలను ప్రత్యేక నిర్వాహకసంఘానికి అప్పగించదని స్పష్టపరిచారు.

భోపాల్ కాంగ్రెసు విషయంలో జోక్యం కలిగించుకోవలసిందని పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్, శ్రీ శంకర్‌రావ్ దేవ్, రాష్ట్రపతి పట్టాభి, శ్రీ కళా వెంకట్రావులకు భోపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు ప్రత్యేకంగా తంతులు పంపాడు.

నిజాం స్టేట్ కాంగ్రెస్‌లో ముస్లిముల సమోదుకు అభ్యంతరం

హైదరాబాద్, జనవరి 17—
నిజాం స్టేట్‌కాంగ్రెస్‌లో చేరవలదని ముస్లిములను హెచ్చరిస్తూ హైదరాబాద్‌లోని ఆరుగురు ముస్లిం నాయకులు నేడు సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు. ఇందుకు కొన్ని కారణాలు చెబుతూ నిరుద్యోగులైన వారికి, పెన్షన్ పుచ్చుకొంటున్నవారికి స్టేట్‌కాంగ్రెస్‌లో స్థానం లేకపోవడం విషయమై ఎత్తి చూపుతున్నారు. అంతేకాక స్టేట్ కాంగ్రెస్‌లో చీలికలున్నవని, తీవ్రమైన అభిప్రాయ భేదాలున్న పార్టీలో చేరడం వాంఛనీయం కాదని సూచించారు.

నవాబ్ అష్కారీ యార్‌జంగ్ బహదూర్, మిస్టర్ అస్లం అలీఖాన్, ముల్లా అబ్దుల్ బసిత్, మిస్టర్ బకీర్ అలీ మీర్జా, సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ జఫరీ, సయ్యద్ షాబుద్దీన్ అహమ్మద్ ఖాన్‌పై ప్రకటన చేశారు.

ఆంగ్లో-ఇండియనులకు ఇండియా ప్రభుత్వం హామీ

భయాందోళనలు వలదని మిస్టర్ ఆంథోనీ ప్రకటన

జబ్బల్‌పూర్, జనవరి 16—
ఆంగ్లో ఇండియన్ నాయకుడు మిస్టర్ ఫ్రాంక్ ఆంథోనీ నిన్న ఇక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ నూతన భారతంలో ఆంగ్లో ఇండియనుల అల్పసంఖ్యాకులుగా పరిగణింపబడ్డారని, ఇండియా ప్రభుత్వం వీరి రక్షణకు తగు హామీ యిచ్చిందని, ఇక భయాందోళనలు అవసరం లేదని అన్నాడు.

జాతీయభాషను గురించి ప్రస్తావించి, ఇది ఇంకా స్థిరపడవలసివున్నదని, దురదృష్టవశాత్తు భాషను గురించి రాజకీయజ్ఞులు వాదోపవాదాలు చేస్తున్నారని, జాతీయభాషా సమస్యలను రాజకీయపు దదరంగపు పెత్తులలో ఉపయోగించడం దేశానికి హానికరమని అన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర విధానాలవల్ల భారతదేశానికి తీరని హానికలుగగలదని అన్నాడు.

రాష్ట్రంలోవున్న విశ్వవిద్యాలయాలలో హిందీ మరాఠీలలోనే విద్యాబోధ జరగాలని సి. పి. ప్రభుత్వం జరిపిన నిర్ణయాన్ని ఆంథోనీ ఖండించాడు. ఈ నిర్ణయం, రాష్ట్రంలోని అల్పసంఖ్యాకుల కష్టనిష్ఠురాలను గ్రహించకనే చేయబడ్డదని అన్నాడు.

శరణార్థుల ఆస్తిపాస్తులు

ఇండో-పాకిస్థాన్ కమిషన్ చర్చలు

కరాచీ, జనవరి 16—
ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో నియమించబడిన ఇండో-పాకిస్థాన్ కమిషన్ శుక్రవారంనాడు సమావేశమై అనాడు, మరునాడు కూడా చర్చలు సాగించింది.

ఈ కమిషన్‌లో పాకిస్థాన్ శరణార్థ శరణార్థుల పునరుద్ధరణ శాఖా కార్యదర్శి, ఇండియా శరణార్థ ఇండియా ప్రభుత్వ శరణార్థుల పునరుద్ధరణ శాఖ కార్యదర్శి పాల్గొన్నారు. ఇటీవల జరిగిన డొమినియన్ ప్రతినిధుల సమావేశానికి హాజరైన రెండు ప్రభుత్వాలకు చెందిన అధికారులుకూడా కమిషన్ సమావేశానికి హాజరైనారు.

రెండు డొమినియన్‌ల ఆ ప్రాంతాలలోని శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన రెవెన్యూ శీర్షికలు ఒక ప్రభుత్వం మరొక ప్రభుత్వానికి స్వాధీనం, శరణార్థులతో కంట్రాక్టరులయిన వారిపై ఆయా ప్రభుత్వం చేసిన కొన్ని చర్యలకు సంబంధించిన సమస్యలు, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, సంబంధించే సంఘనిర్మాణం మున్నగు విషయాలు కమిషన్ చర్చించింది.

శరణార్థుల స్థిరాస్తుల అమ్మకం, మార్పిడుల విషయమై డొమినియన్ ప్రభుత్వాలు ఇదివరకే చేసిన నిర్ణయాలను అమలుజరిపే నిబంధన్ని గురించికూడా చర్చలు జరిగినవి.

తిరిగి ఫిబ్రవరినెలలో సమావేశమవ్వ కమిషన్ అనేకసమస్యలను పరిష్కరించవచ్చు. కమిషన్‌లోని ఇండియా ప్రతినిధులు సాయంత్రం విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

శాంతినికేతం విశిష్టత

డాక్టర్ రాధాకృష్ణన్ ప్రశంస

శాంతినికేతన్, జనవరి 16—
యూనివర్సిటీ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కమిషన్ సభ్యులతో ఇక్కడికి వచ్చిన సందర్భంలో ఇంతవరకు కమిషన్ చూచిన విద్యాసంస్థలన్నింటిలోనికి శాంతినికేతన్ సుందరతరంగా వున్నదని, భారతీయ సంస్కృతికి, విజ్ఞానానికి పుట్టినిల్లుగా శోభిస్తూ వున్నదని అన్నాడు.

శాంతినికేతన్ విశ్వభారతికంలో ఒక భాగంగా వున్నదని, అదే ఈ సంస్థకు విశిష్టతను చేకూర్చిందని వివరించి, గురుదేవుడు రవీంద్రనాథ్ టాగూర్‌లో తనకుగల పరిచయాన్ని జ్ఞాపకంచేసికొని గురుదేవుడు నిర్యాణం చెందినప్పటికీ ఆయన తరువాతి వారు ఆయన ఆశయాలకు అనుగుణంగానే శాంతినికేతన్‌ను నిర్వహిస్తున్నారని అన్నాడు.

ఈ సందర్భంలో కమిషన్ సభ్యుడు, అమెరికాలోని టెన్నెసెవాలీ అథారిటీలో అధ్యక్షుడు అయిన డాక్టర్ ఎ. ఇ. మార్గన్ మాట్లాడుతూ అనేక విషయాలలో శాంతినికేతన్‌లో జరుగుతున్న బోధనలను ప్రశంసించారు.

దక్కన్ సంస్థానాలలో ఆర్. ఎస్. ఎస్. వారి విడుదల

మీరజ్, జనవరి 16—
మీరజ్ సంస్థానంలో సత్యాగ్రహం చేసిన కారణంగా బెల్గాం జైలులో నిర్బంధించబడ్డ ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్లందరూ నేడు విడుదల చేయబడ్డారు.

ఇటీవల బొంబాయి రాష్ట్రంలో లీనమైన దక్కన్‌సంస్థానాలలో అరెస్టయిన ఆర్.ఎస్.ఎస్. వారందరూ విడుదలచేయబడ్డారని తెలుస్తున్నది.

లీనమైన దక్కన్ సంస్థానాలలో ఆర్. ఎస్. ఎస్. పై నిషేధం లేదు గనుక, వీరిని అరెస్టు చేయడంలో చట్టానికి సంబంధించిన క్లిష్టతను బట్టి వీరందరూ విడుదల చేయబడ్డారట.

చెన్నపురిలో ఆర్. ఎస్. ఎస్. ప్రదర్శకుల అరెస్టు

మద్రాసు, జనవరి 17—
నిన్న సాయంకాలం మెరీనా బీచ్‌వద్ద ఆర్. ఎస్. ఎస్. ప్రదర్శన జరిపిన 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

వారిని కొన్ని ప్రశ్నలువేసిన పిమ్మట నగరం అవలకు తీసుకుపోయి వదలివేశారు.

అమృతసర్‌లో అరెస్టు

అమృతసర్‌లో నేడు 17 మంది ఆర్. ఎస్. ఎస్. అనుయాయులు అరెస్టు చేయబడ్డారు.

"పరిపాలన మాతృభాషలోనే జరగాలి"

దేశభక్తుని
కొండా వెంకటప్పయ్యగారి హెచ్చరిక

గుంటూరు, జనవరి 13—

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగిన తర్వాత పరిపాలన ఏ భాషలో జరగాలన్న ప్రశ్నతో భాషా రాష్ట్ర సమస్య క్లిష్టం చెయ్యబడుతున్నది నూతన రాష్ట్రాలలో పరిపాలన హిందీభాషలో జరగడం సముచితమని ఇండియా ప్రభుత్వ న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సూచించినట్లు తెలుస్తున్నది శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రిగారు ఇటీవల చేసిన ప్రకటనలో హిందీ, హిందూస్థానీలలో ఏది జాతీయ భాషకాదగుననే విషయాన్ని చర్చిస్తూ హిందీకంటే హిందూస్థానీకే ప్రాధాన్య మిచ్చారు. ఇండియా అంతటికి ప్రభుత్వభాష ఒక్కటిగా ఉంటేనేకాని జాతి సమైక్యానికి బలమైన పునాది ఏర్పడదని వీరు అభిప్రాయపడుతున్నట్లున్నారు ఈ ప్రశ్నతో భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణంలో విలంబన జరగనక్కరలేదు. జాతీయ సమైక్యం ఏకప్రభుత్వభాష పైకంటె అనేక ఇతర కారణాలమీదనే ఎక్కువగా ఆధారపడి వుంటుంది. మూటయాభై సంవత్సరాలనుంచి ఇంగ్లీషు ఇండియా అంతటికీ ప్రభుత్వ భాషగా ఉన్నా, హిందూ-ముస్లిమ్ సఖ్యతకు ఎంతమాత్రం తోడ్పడలేకపోయింది. పైగా, అది దేశంలోని ప్రజాసామాన్యంకంటె తాము అనేకవిధాల వేరైన వారమన్నిభావించే ఒక వర్గాన్ని తయారుచేసింది. హిందీని ప్రభుత్వభాషగా చెయ్యడం న్యాయమూకాదు అందువల్ల ప్రయోజనమూ లేదు.

"హిందీని ప్రభుత్వభాష చెయ్యడమంటే వివిధ ప్రాంతీయభాషలను అలక్ష్యం చెయ్యడమన్నమాటె. మాతృస్తన్యం శిశువు దేహాన్ని ఏ విధంగా పోషించగలదో అదేవిధంగా మాతృభాష ప్రజల మనస్సును వికసింప చెయ్యగలదు. మాతృభాషలో తమ ప్రతిభను చక్కగా వ్యక్తం చెయ్యగల న్యాయమూర్తులు, న్యాయవాదులు, వైద్యులు, శాసనసభ్యులు మొదలైనవారే విపులంగా పని చెయ్యగలరు. ప్రాంతీయభాషల ప్రయోజనాన్ని వృద్ధి చెయ్యడం, వాటిని పరిపాలనకు వినియోగించడం మన ముఖ్యలక్ష్యాలు కావాలి. హిందీని కాకి, హిందూస్థానీనిగాని ప్రభుత్వభాషగా చెయ్యడంవల్ల ప్రజల నెత్తిన బరువు మోపడమే అగును. ఇందుకు ప్రజలు సమ్మతించరు. తమ మాతృభాషలకు సముచితస్థానం లభింప చెయ్యకున్న అసంతృప్తి, బాధ వారికి కలుగకపోదు.

"మరొక ముఖ్యవిషయాన్ని కూడా గమనించాలి. ప్రజల మాతృభాషలోనే పరిపాలన జరగడంవల్ల ప్రజలకు ప్రభుత్వానికి అత్యంత సన్నిహిత సంబంధం ఏర్పడి.. ప్రజల పరిపాలనలో పాల్గొనడానికి వీలు కలుగుతుంది.

జాతీయభాష ప్రయోజనం పరిమితమైనది దానిలో పరిపాలన జరగాలని ఆదిలో ఉద్దేశింపబడలేదు. వివిధ రాష్ట్రాల ప్రజల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరగడానికి వీలుకలగచెయ్యడం వరకే దాని ఉపయోగం. ఇందుకు హిందీభాషలో పాండిత్యంతో పనిలేదు."

గాంధీ జాతీయ స్మారక నిధి

రాజమండ్రి పౌరులకు ఆచార్య రంగా ఉద్బోధ

రాజమండ్రి, జనవరి 15—

గాంధీ జాతీయ స్మారక నిధి వసూలు నిమిత్తం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు ఈ పట్టణానికి వచ్చిన సందర్భంలో పట్టణంలోని కాంగ్రెస్ సేవకుల నాయకుల సమావేశం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిక్కిన వెంకటరత్నంగారు సభకు అధ్యక్షత వహించారు.

నిధికి ఆంధ్రదేశంలో ఒకకోటి రూపాయలు వసూలు చెయ్యాలని మొదట నిర్ణయం చెయ్యబడింది. కనీసం 50 లక్షలైనా వసూలు చెయ్యాలని తరువాత నిశ్చయించబడిందనీ, ఇప్పుడు ఒక లక్ష రూపాయలైనా వసూలు అవుతుందో, లేదో సందేహం కలుగుతున్నదనీ తెలియజేస్తూ ఆచార్య రంగాగారు ఈ విధంగా విజ్ఞప్తి చేశారు.

"వైజ్ఞానికంగా ఆంధ్రావనిలో అగ్రస్థానం వహించిన రాజమహేంద్రవరం ఎట్టి మహోత్కృష్ట కార్యాలనైనా జయప్రదంగా సాగించడానికి, ధనరూపంగా సాయపడడానికి ముందంజ వేస్తూ వచ్చింది. తన ప్రతి రక్తబిందువు స్వరాజ్య సంపాదనకై అర్పించిన గాంధి మహాత్ముని అమూల్య ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ఏర్పడ్డ ఈ నిధికి విరాళాలివ్వడంలో ఇక్కడి పౌరులు శక్తివంచన లేకుండా సహాయం చేస్తారని నా దృఢవిశ్వాసం.

"ఇట్టినిధులు వసూలు చెయ్యడంలో ఆరితేరిన శ్రీ చెన్నే టి సత్యనారాయణగారివంటి ప్రజ్ఞావంతులు, శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, కె. యల్. నరసింహారావు, దూడ వీరాస్వామిరెడ్డి, మార్ని నరసన్న, వీరుకొండ రామారావుగార్లవంటి ప్రముఖనాయకులు మీకు అండగా ఉండగా, 50 వేల రూపాయలైన మీరు వసూలు చెయ్యలేకపోవడంలో అర్థంలేదు. కోపంతోనో, తాపంతోనో ద్వేషాలతోనో ఈ పట్టణంలోని యువజనకాంగ్రెస్ వారు కొంతవరకు పనిచేస్తున్నారని తెలుస్తున్నది. వారు నిధివసూలు విషయంలోకూడా అట్టి పట్టుదలే వహించి పనిచేసైనా వసూలుచేస్తారని ఆశిస్తున్నాను."

ఇదివరలో శ్రీ రంగాగారు ఇక్కడికి వచ్చినప్పుడు పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. యల్. నరసింహారావుగారు వాగ్దానంచేసిన నాలుగువేల రూపాయలుకాక, ఈ రోజున, పట్టణ కాంగ్రెస్ తరఫున కార్యదర్శి శ్రీ దూడ వీరాస్వామిరెడ్డిగారు మరి నాలుగువేల రూపాయలు వసూలు చేస్తామని మాట ఇచ్చారు. ఈ మొత్తంలో కొంత వసూలైనది.

శ్రీ వీరుకొండ రామారావుగారు ఇదివరలో వసూలుచేసి ఈ నిధికై సమర్పించిన రెండువేల రూపాయలుగాక, తరువాత వాగ్దానంచేసిన రెండు వేల రూపాయలలో ఈ రోజు రు 500/- ఇచ్చారు.

కాంగ్రెస్ సభ్యుల పర్మిట్ల సమస్య

మద్రాసు జిల్లా కాంగ్రెస్ సంఘం ఆదేశం

మద్రాసు, జనవరి 16—

మద్రాసు జిల్లా కాంగ్రెస్ సభ్యులలో కంట్రోల్ వస్త్రవుల అమ్మకానికి లైసెన్సులు, పర్మిట్లు పొంది వున్నవారు వారం రోజులలో వాటిని వదులుకోవాలని, లేనిపక్షంలో తమికనాడు కాంగ్రెస్ సంఘం సర్క్యులర్ అనుసరించి కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా యివ్వాలని మద్రాసు జిల్లా కాంగ్రెస్ సంఘం నేడు ఆదేశం పంపింది.

చెన్నపురిలో ఆహారధాన్యాల దిగుమతి

మద్రాసు, జనవరి 16—

2000 టన్నుల అర్జంటీనా గోధుమలతో ఒక ఓడ జనవరి 11 వ తేదీని మద్రాసు హార్బర్ చేరింది. ఈ కోటాలో 210 టన్నులు చెన్నరాష్ట్రానికి, తక్కినది మైసూరుకు ప్రత్యేకించబడినవి.

5,307 టన్నుల సయాం బియ్యంతో, 7000 టన్నుల జొన్నపిండితో జనవరి 11 వ తేదీని ఒక ఓడ కొచ్చిన్‌రేవు చేరుకొన్నది. జొన్నపిండి కోటా పూర్తిగా చెన్నరాష్ట్రానికి, బియ్యంకోటా తిరువాన్కూర్, కొచ్చిన్ సంస్థానాలకు ప్రత్యేకించబడినవి.

నెహ్రూ మంత్రివర్గానికి పత్రికా ప్రతినిధుల విందు

న్యూఢిల్లీ, జనవరి 16—

న్యూఢిల్లీ పత్రికా రచయితల సంఘ సభ్యులు పండిట్ నెహ్రూకు, తక్కిన కేంద్ర ప్రభుత్వం మంత్రులకు నేటి సాయంకాలం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో విందుచేశారు

సర్దార్ వల్లభాయ్ పటేల్, సర్దార్ బలదేవ్ సింగ్, రాజకుమారి అమృతకౌర్, డాక్టర్ జాన్ మత్తయ్, శ్రీ కె. సి. నియోగి, శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్, శ్రీ కె. సంతానం, శ్రీ ఎన్. వి గాడ్గిల్, శ్రీ ఆర్. ఆర్. దివాకర్, శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం, శ్రీ కుర్షీద్‌లాల్, శ్రీ మోహన్‌లాల్ సక్సేనా, శ్రీ ధర్మవీర్ (మంత్రివర్గ కార్యదర్శి) మున్నగువారు విందులో పాల్గొన్నారు.

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్

మద్రాసు, జనవరి 17—

నిన్న సాయంకాలం 4-10 గంటలకు మద్రాస్ సెంట్రల్ స్టేషన్ చేరవలసిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నేటి ఉదయం ఆరు గంటలకు (దాదాపు 14 గంటలు ఆలస్యంగా) చెన్నపురి చేరింది. కలకత్తా మెయిల్ నేడు రెండు గంటలు ఆలస్యంగా (ఉదయం 10-10 కి) సెంట్రల్ స్టేషన్ చేరుకొన్నది.

గాంధీ జాతీయ స్మారకనిధి వసూలు

ఆచార్యరంగా ఆంధ్రరాష్ట్ర పర్యటన

విజయవాడ, జనవరి 15—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు గాంధీ జాతీయ స్మారకనిధి వసూలు నిమిత్తం దిగువ కార్యక్రమం ప్రకారం తెలుగు జిల్లాలలో పర్యటన ప్రారంభించారు:

జనవరి 15, 16 తేదీలు తూర్పు గోదావరిజిల్లా, 17 వ తేదీ పశ్చిమ గోదావరిజిల్లా, 18, 19 వ తేదీలు తూర్పు కృష్ణాజిల్లా, 20, 21 వ తేదీలు గుంటూరు, 22 వ తేదీ కర్నూలు, 23 వ తేదీ బళ్లారి, 24 వ తేదీ ఉరవకొండ, 25 వ తేదీ కడప, 26 వ తేదీ చిత్తూరు, 27 వ తేదీ నెల్లూరు.

వీరశైవ కాలేజీ

మూసివేయడానికి నిర్ణయం

బళ్ళారి, జనవరి 14—

గత మూడు సంవత్సరాలుగా నడుపబడుతున్న వీరశైవ కాలేజీని వచ్చే ఏడాదినుంచి మూసివేయాలని మానేజింగ్ కమిటీవారు మద్రాసు వీరశైవ విద్యావర్ధక సంఘంవారికి సూచించడానికి నిర్ణయించారు.

శ్రీ తుమ్మలపల్లి సీతారామమూర్తిగారి సన్మాన మహోత్సవం

జనవరి 29 వ తేదీకి వాయిదా

నిడుబ్రోలు, జనవరి 16—

జనవరి 21 వ తేదీని జరుగుతుందని ప్రకటించబడ్డ శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారి సన్మాన మహోత్సవం జనవరి 29 వ తేదీకి వాయిదా వెయ్యబడ్డదని ఆహ్వానసంఘంవారు తెలియజేస్తున్నారు.

అనంతపురం జిల్లా రజక మహాసభ ఉరవకొండలో ఈనెల 23 వ తేదీని శ్రీ ఆ వెంకటస్వామిగారి అధ్యక్షతను జరుగుతుంది. ఆచార్య యన్ జి రంగాగారు సభకు ప్రారంభోత్సవం చేస్తారు. మహాసభకు ప్రతి ఫిర్కానుంచి పదిమంది ప్రతినిధులను పంపవలసిందనీ, ప్రతినిధుల జాబితాను ఈనెల 20 వ తేదీలోగా అందజేయ్యవలసిందనీ జిల్లా రజకసంఘం అధ్యక్షులు శ్రీ బి నారాయణప్ప (3 వ రోడ్డు, ఆర్ట్సిపేట, అనంతపురం) గారు కోరుతున్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

పిఠాపురం

ఆంధ్రాటీచర్స్ ఫెడరేషన్ అర్ధసంవత్సర సమావేశం 8 వ తేదీని తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో జరిగింది. సమావేశానికి ఆయాజిల్లాల నుంచి పలువురు ఉపాధ్యాయ ప్రతినిధులు హాజరైనారు. ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కిళ్లాంబి కృష్ణశాస్త్రిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న రాజకీయ విద్యావిషయిక సమస్యలనుగురించి, విద్యా సంస్కరణలనుగురించి, ఉపాధ్యాయుల కర్తవ్యాన్నిగురించి ఆయన ప్రసంగించారు. ప్రధాన కార్యదర్శి గత 6 మాసాలలో ఫెడరేషన్ నిర్వహించిన కార్యక్రమాన్ని గురించిన నివేదికను సమర్పించారు అఖిలభారత టీచర్స్ ఫెడరేషన్ మహాసభకు హాజరైన శ్రీ ఎ సత్యనారాయణగారు ఆ సభా విశేషాలను తెలియజేశారు. చర్చలలో శ్రీయుతులు పి. నరసింహారావు, జి. కృష్ణమూర్తి, సి. రామారావు, సి. హెచ్. శ్రీనివాసరావుగార్లు పాల్గొన్నారు. కేంద్రవేతన నిర్ణాయకసంఘం చేసిన సూచనల ప్రకారం ఉపాధ్యాయులకు వేతనాలు, అలవెన్సులలో మార్పులు చెయ్యవలసిందనీ, ప్రభుత్వ పాఠశాలలలో అమలుపరచబడుతున్న సెలవు నిబంధనలనే అన్ని విద్యాసంస్థలకు వర్తింపచెయ్యాలనీ, అనుభవం, ఆరోగ్యం గల ఉపాధ్యాయుల విషయంలో రిటైరింగ్ కాలం 60 సంవత్సరాలవరకూ పొడిగించాలనీ, పబ్లిక్ సంస్థలన్నిటిలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్య మివ్వాలనీ సభవారు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

నరసరావుపేట

నరసరావుపేట తాలూకా ద్వితీయ ఎలుకల కాంగ్రెస్ మహాసభ 9 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నరసరావుపేటలో గాంధీ చౌక్‌వద్ద గుంటూరుజిల్లా ఎలుకల "కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మాదిగాని దేవదత్తుగారి అధ్యక్షతను జరిగినది. గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ అధ్యక్షులు మిస్టర్ పి. జోనస్ సభను ప్రారంభించారు. ఎలుకలవారు ఆర్థిక, నైతిక, సాంఘిక మొదలైన విషయములయందు వెనుకబడియున్నారు. తరువాత గుంటూరు జిల్లాకాంగ్రెస్ సేవాదళంబోర్డు కార్యదర్శి శ్రీ పెర్నే సుబ్బారావుగారు, శ్రీ తిరుపీదుల సాంబయ్యగారు ప్రసంగిస్తూ, సంఘాభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు. ఆదిమవాసుల అభివృద్ధి నిమిత్తం అఖిల భారత ఆదిమవాసుల సంఘాన్ని స్థాపించిన శ్రీ ఎ. వి. ఠక్కర్ బాబాగారికి అభినందనలు తెలియజేశారు. ఎలుకలను షెడ్యూల్డు తరగతుల జాబితాలో చేర్చి, వ్యవసాయానికి, గృహనిర్మాణానికి భూవసతి కల్పించాలనీ, ఉచిత విద్యా సౌకర్యాలు కలిగించాలనీ అసెంబ్లీ జిల్లాబోర్డు మునిసిపాలిటీ గ్రామ పంచాయితీలలో ఆదిమ వాసులకు కొన్ని స్థానాలు ప్రత్యేకించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఎరుకలపై నిర్బంధాలను విధించే చట్టాన్ని (హేబిట్యుయల్ అఫెండర్స్ రిస్ట్రిక్షన్) రద్దు చెయ్యవలసిందనీ మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. మరి కొన్ని తీర్మానాలు చెయ్యబడినవి

రాజమండ్రి

శ్రీమతి టంగుటూరి సూర్యకుమారిగారు ఇక్కడకు వచ్చిన సందర్భంలో పట్టణ యువజన కాంగ్రెస్‌వారు 9 వ తేదీని ఆమెకు సన్మానం చేశారు ఈ సందర్భంలో జరిగినసభకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ముట్నూరి సోమసుందరంగారు అధ్యక్షత వహించారు. యువజన కాంగ్రెస్‌వారు సన్మానపత్రం, రజతపాత్ర బహూకరించారు. ఆమె కళాప్రావీణ్యాన్ని ప్రశంసిస్తూ శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, ముట్నూరి సోమసుందరంగార్లు మరికొందరు మాట్లాడారు. తరువాత శ్రీమతి సూర్యకుమారి కొన్ని జాతీయ గేయాలు పాడారు.

అల్లూరు

నెల్లూరుజిల్లా అల్లూరులో విజ్ఞానసేవాసమితి ప్రారంభోత్సవం 8 వ తేదీ సాయంకాలం 4-30 లకు రామకృష్ణ హైస్కూలు ఆవరణలో శ్రీ నరసకవి మోచర్లరామకృష్ణయ్య (వకీలు)గారి అధ్యక్షత జరిగింది, దోర్నా రామమూర్తిగారు ప్రారంభోపన్యాసం చేశారు. "నేతాజీ" గ్రంథకర్త చిరంజీవి ఉండేల మాలకొండా రెడ్డిగారికి సమితి వారు సన్మానపత్రాన్ని, సమర్పించారు అధ్యక్షులు చిరంజీవి మాలకొండారెడ్డి కవితాన్ని ప్రశంసించారు. ఆటి యువకులను ప్రోత్సహించడం ప్రజల విధి అని చెప్పారు. వ్యాసరచనలో సంగీతం పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వబడినవి మేనాక్ పఠాన్ (హిందీ) నాటకంలోని కొన్ని ఘట్టాలను సమితి సభ్యులు ప్రదర్శించారు

ఇందుకూరుపేట

ఇందుకూరుపేట శ్రీ బాలభారతి గ్రంథాలయ సప్తమవార్షికోత్సవం 9 వ తేదీని స్థానిక బోర్డు హిందూ పాఠశాలాభవనంలో జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వనం వెంకయ్యగారు అధ్యక్షత వహించారు శ్రీ అన్నారెడ్డి బలరామిరెడ్డి (జనమద్దుగు పంచాయతీబోర్డు అధ్యక్షులు)గారు, గ్రంథాలయావశ్యకతను గురించి, దాని నిర్వహణాపద్ధతుల విధానాన్నిగురించి ఉపన్యసించారు. కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైంది.

హిందూపురం

"అమరజీవి" గ్రంథకర్త శ్రీ రత్నాకర వెంకటేశ్వర్లుగారికి ఈ పట్టణంలో 8 వ తేదీని స్థానిక కళాపరిషత్తువారు సన్మానంచేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ శ్రీరామారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ గురుమూర్తిగారు సదస్యులకు స్వాగతం చెప్పారు. విద్వాన్ శ్రీ శ్రీనివాస కోమటిగారు సభను ప్రారంభించారు. కవులు, పండితులు ఆశీస్సులు చదివారు. శ్రీయుతులు హనుమంతరెడ్డి, విద్వాన్ శ్రీ రామారావు, గిర్నిటి కృష్ణంరాజుశాస్త్రి, ఆదినారాయణ రెడ్డిగార్లు శ్రీ రత్నాకర వెంకటేశ్వర్లుగారు తమ గ్రంథంలో నుంచి కొన్ని ఘట్టాలను చదివివినిపించారు. గ్రంథ ప్రకటనను కొన్నింటిని సదస్యులకు పంచిపెట్టారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

కర్లపాలెం

10 వ తేదీన బాపట్ల తాలూకా కర్లపాలెం గ్రామంలో బాపూజీ విద్యానిలయం అనే గ్రంథాలయానికి శ్రీ మంతెన వెంకట్రాజుగారిచే ప్రారంభోత్సవం చెయ్యబడింది. శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, మేడూరి నాగేశ్వరరావు, అల్లూరి అరుణరావు, పుట్లా సుబ్బయ్య గార్లు మున్నగు ప్రముఖులు అనేకులు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహం 4 ఎడ్ల బండ్లమీద ఊరేగించబడింది. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు పతాకోత్సవం చేశారు. శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు రేడియోను "స్విచ్ ఆన్" చేశారు. శ్రీ మంతెన వెంకట్రాజుగారు గాంధీజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మహాసభకు శ్రీ పుట్లా సుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మంతెన వెంకట్రాజు, అల్లూరి సత్యనారాయణరాజుగార్లు తమ ఉపన్యాసాలలో కాంగ్రెస్ సంస్థను, ప్రభుత్వాన్ని బలపరచవలసిందిగా ఉద్బోధించారు. శ్రీయుతులు మేడూరి నాగేశ్వరరావు, అరుణరావు, సుబ్బయ్య, మాణిక్యాలరావు గార్లుకూడా ప్రసంగించారు. సభలో గ్రంథాలయానికి రు. 1600 లు విరాళం వసూలు అయినది.

దర్శిపర్రు

ఇటీవల తాడేపల్లిగూడెం తాలూకా దర్శిపర్రు గ్రామంలో వారంరోజులు త్యాగరాజోత్సవాలు శ్రీ పసల సూర్యచంద్రరావుగారి అధ్యక్షతను జరిగినవి శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు సభలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు దాలిపర్తి పిచ్చిహరి సోదరులు, అన్నవరపు గోపాలం, మున్నగువారు ఉత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ అన్నవరపు గోపాలంగారికి రజత సరస్వతీ కవచం బహూకరించబడింది. సభలకువచ్చిన విద్వాంసు లందరకు ఏపూరి చిన పల్లయ్యగారు అభినందనలు తెలియజేశారు.

జిల్లా కాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానాలు

రాష్ట్ర కార్యాలయం ప్రకటన

విజయవాడ, జనవరి 13—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల న్యాయస్థాన సమావేశం 12 వ తేదీన విజయవాడ ఆంధ్రరత్న భవనంలో జరిగిందని, కాంగ్రెసు నియమావళి నిబంధనల ప్రకారం జిల్లా కాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానాల ఏర్పాటు ఈ క్రింది జిల్లాలకు జరిగినవని, అధ్యక్షులు వ్రాస్తున్నారు.

తూర్పు కృష్ణాజిల్లా:— శ్రీ కాంతమనేని పిచ్చయ్య, బి. ఏ. శ్రీ ఆదిరాజు అమృతేశ్వరరావు శ్రీ ఎర్లమూడి బుల్లి ఆదినారాయణ.

పశ్చిమ కృష్ణాజిల్లా:— శ్రీ వోడపల్లి మధుసూదనరావు బి. ఏ. బి. ఎల్. శ్రీ నన్నపనేని మల్లయ్య, శ్రీ బొబ్బా వాసుదేవ ప్రసాదరామయ్య

కడపజిల్లా:— శ్రీ పి. వాసుదేవరెడ్డి, శ్రీ సి జయరామారెడ్డి, శ్రీ జి మధ్వమునిరావు.

కర్నూలుజిల్లా.— ఇడుల నరసింహారెడ్డి, శ్రీ కె బుచ్చిరెడ్డి, శ్రీ సి సుబ్బరామయ్య

చెన్నపురి:— శ్రీ కోట హనుమంతరావు, శ్రీ ఎమ్ చౌదరి, శ్రీ మల్లికార్జునరావు

ఆచార్య రంగా

అఖిలభారత చేనేత సలహా సంఘం చెయిర్మెన్‌గా నియామకం

విజయవాడ, జనవరి 15—

ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిల భారత చేనేత సలహా సంఘానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు చెయిర్మెన్‌గా నియమింపబడ్డారు.

ఈ సంఘ సభ్యులు ఫిబ్రవరినెలలో ఢిల్లీలో సమావేశమవుతారు.

ఆంధ్ర నాటక కళోద్ధరణ మార్గాలు: ఏలూరులో జరిగిన మహాసభలో ప్రముఖులు చేసిన సూచనలు

(మన విలేకరి)

ఏలూరు, జనవరి 13—

ఆంధ్రనాటక కళాపరిషత్తు పదిహేనవ వార్షిక సమావేశం ఏలూరులో శ్రీ కేసరీటాకీసు హాలులో నాలుగురోజులు అతివైభవంగా జరిగింది. సమావేశానికి ఆంధ్రదేశంలోని పలుతావులనుంచి నటకులు, కళాభిమానులు, పండితులు, కవులు చాలామంది వచ్చారు. ఆహ్వాన సంఘమువారు వక్కాణి వసతులను ఏర్పాటుచేశారు. సమావేశ కార్యక్రమాలకు వేలకువేలమంది హాజరయ్యారు.

తొలినాటి కార్యక్రమం అధ్యక్షులు శ్రీ స్థానం నరసింహారావుగారు, సభాప్రారంభకులు మదరాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాకల రాజమన్నారుగారు, నాటక ప్రదర్శనల ప్రారంభకులు శ్రీ హరీంద్రనాధ ఛటోపాధ్యాయ ఊరేగింపు ఉత్సవంతో ప్రారంభమైంది. పురజనులు ఈ ఊరేగింపు ఉత్సవంలో ఎక్కువగా పాల్గొనుటయే గాక, హారతులిచ్చి, ఘనమైన స్వాగతం ఇచ్చారు. పురమంతా పచ్చతోరణాలతో, స్వాగతాలతో అలంకరింపబడింది. విజయవాడ ఆల్ ఇండియా రేడియోవారు సమావేశ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏలూరునుంచి బ్రాడ్‌కాస్టు చేశారు.

కుమారి లీలా నటరాజ నృత్యంతో మహాసభ ప్రారంభమైంది. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మోతే నారాయణరావుగారు అతిథులకు స్వాగత మిచ్చారు. ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు సభను ప్రారంభించారు అధ్యక్షులు శ్రీ స్థానం నరసింహారావుగారు అధ్యక్షోపన్యాసం చదివారు ఈ ఉపన్యాసాలను ఇదివరకే ఆంధ్రపత్రిక (ప్రచురించింది) ఏలూరు సాహిత్య మండలివారు శ్రీయుతులు స్థానం నరసింహారావు, పి. వి. రాజమన్నారు, హరీంద్రనాధ ఛటోపాధ్యాయగార్లకు స్వాగత పత్రాలను సమర్పించారు ఉదయం కార్యక్రమం అంతటితో ముగిసింది.

సాయంకాలం మూడు గంటలకు పోటీ నాటక ప్రదర్శన మహోత్సవం జరిగింది. శ్రీ హరీంద్రనాథ ఛటోపాధ్యాయగారు ప్రారంభోత్సవాన్ని చేస్తూ, నాట్యకళనుగూర్చి గంభీరంగా ఉపన్యసించారు. చీరాల అభ్యుదయ నాట్యమండలివారి "కాపాలాల్యం" నాటక, పాలకొల్లు సంస్కార సమితివారి "చెల్లాయి" నాటక ప్రదర్శనలు జరిగాయి. రాత్రి నెల్లూరు లలితకళా నిలయంవారి "ఆనాడు" నాటిక ఏలూరు సాహిత్యమండలివారి "గౌతమబుద్ధ" నాటకం ప్రదర్శింపబడినవి. అంతటితో తొలినాటి కార్యక్రమం పూర్తి అయినది.

రెండవరోజు ఉదయం నాటకరంగంపై ఉపన్యాసాలు ఏర్పాటుచేయబడినవి శ్రీ హరీంద్రనాధ ఛటోపాధ్యాయ కొన్ని గీతాలనుపాడి సభికులను ఆనందపరచడమే కాకుండా, మహాకవి షేక్‌స్పియర్ నాటకంనుంచి ఒక రంగాన్ని నటించి స్త్రీ పురుష పాత్రల సంభాషణలను రెండు విధములుగ కంఠస్వరాలతో నడిపించి తమ నటనా సామర్థ్యాన్ని వెల్లడించారు. శ్రీయుత కళంగర నాగభూషణం చౌదరిగారు హరీంద్రునికి పొందూరు దుశ్శాలువలను సమర్పించి గౌరవించారు. శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు హరీంద్రునికి నూతనదార్లు బహూకరించారు.

మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఆర్. బి రామకృష్ణరాజుగారు, నాటకకళను గూర్చి నాటకములను గురించి చక్కగా ఉపన్యసించారు.

బాపట్ల జాతీయ కళామందిరమువారి "విశ్వం పెళ్ళి" నాటకము, కుమారి బ్రాహ్మణి భరతనాట్య ప్రదర్శనము, వెంకటగిరి ఆమెచ్యూరు అసోసియేషను వారి "యన్. జి. ఓ." నాటక ప్రదర్శనములు జరిగినవి. రెండవనాటి కార్యక్రమం పూర్తి అయినది. మూడవనాడు ఉదయం శ్రీ అడవి బాపిరాజు, శ్రీరామమూర్తి, శ్రీ వి. యస్. నటేశం, శ్రీ బుర్రా రాఘవాచార్యులు, శ్రీ ఎ. టి. రామానుజులు నాయుడు శ్రీమతి రాజేశ్వరిదేవిగార్లకు సన్మానములు జరిగినవి, శ్రీయుతులు మాధవపెద్ది వెంకటరామయ్య, జనపరాజు నుబ్బారావు, మోతే నారాయణరావు, దాడి గోవిందరాజులు, కళంగర నాగభూషణ చౌదరీగార్లు వారినిగూర్చి ఉపన్యసించారు. ఆహ్వాన సంఘంవారు రజతపాత్రను, బద్దరు శాలువ, సన్మానపత్రములను ఇచ్చి సత్కరించారు. సన్మానమును అందుకొంటూ శ్రీమతి రాజేశ్వరిగారు పరిషత్తులో ఉత్తమ నాటక ప్రదర్శనానికి ఏటేట నూటపదార్లు బహూకరిస్తామని వాగ్దానంచేశారు.

మధ్యాహ్నం విషయ నిర్ణయసభ జరిగింది పరిషత్తు ప్రదర్శనాలలో స్త్రీలే స్త్రీ పాత్రలను ధరించాలన్న నియమాన్ని తొలగించవలెనన్న తీర్మానము చర్చకువచ్చి కొంతసేపు చర్చజరిగిన పిమ్మట ఆ మాసేరం వాయిదావేయబడింది.

గుడివాడ శ్రీ రామ విలాస సభవారి "మాతృపూజ" అను నాటిక, బాపట్ల జాతీయ కళామందిరమువారి "బాపాలలం" "ఏలూరు కళామండలివారి "మ్యాట్రిమోనియల్" అను నాటికలు, పాలకొల్లు ఆదర్శ నాట్యమండలివారి "బాలంతేనిపిల్ల" నాటకము ప్రదర్శింపబడ్డాయి.

తీర్మానాలు

నాల్గవరోజు ఉదయం పరిషత్ సర్వసభ్యసమావేశం పరిషత్ అధ్యక్షులు శ్రీ ఉయ్యూరు కుమారరాజావారి అధ్యక్షత క్రింద జరిగింది గాంధీజీ హత్యకు శ్రీయుతులు కొత్తపల్లి లక్ష్మయ్య, రంగారామ్ గార్ల అకాల మరణమునకు చింతిల్లుచు వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు. "నాట్యకళ" పత్రికను పరిషత్ తరఫున తిరిగి ప్రచురించుటకు తగిన సూచనలను చేయుటకు ఒక ఉపసంఘాన్ని; నాటక సమాజములవారు నాటక ప్రదర్శనములకై పడుచున్న బాధలను గూర్చి వివరించి ప్రభుత్వమునకు నివేదించుటకు ఒక ఉపసంఘాన్ని, నియమిస్తూ తీర్మానించారు. పరిషత్ యాజమాన్యాన వార్షిక సమావేశములలో ప్రదర్శించు నాటకములకు వినోదపన్ను విధింపకుండ చేయవలెనని ప్రభుత్వమును కోరుచు మరియొక తీర్మానము చేశారు స్త్రీ పాత్రలను స్త్రీలే ధరించవలెనను నిబంధనను తొలగించవలెనను తీర్మానం వీగిపోయింది 40 సంవత్సరములకు పైగా వయస్సు గల స్త్రీ పాత్రలను పురుషులు వేయవచ్చు ననే తీర్మానము అంగీకరింపబడింది.

రాబోవు సంవత్సరమునకు శ్రీయుతులు కాజా వెంకట్రామయ్య, స్థానం నరసింహారావుగార్లు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

సాయంకాలం గుంటూరు నాట్యసమితి "అంతర్వాణి" నాటిక, శ్రీ ముట్నూరి కృష్ణరాయ నాట్యమండలి 'పెద్దమనిషి' నాటిక, ముదినేపల్లి జ్యోతి నాట్యమండలివారి "పరితాపం" నాటకము ప్రదర్శింపబడినవి.

రాత్రి శ్రీ మోతే నారాయణరావుగారి మనుమరాండ్రు కుమారి లీలా, యం. వసుంధర, శ్రీ మోతే కృష్ణారావుగారి కుమారుడు మాస్టర్ రమేష్, కుమారి మిస్ వినా భరతనాట్య ప్రదర్శనము జరిగినవి. దీనితో నానాటి కార్యక్రమం ముగింపు చేయబడినది.

నాటక, నాటిక, పరిశీలకుల నిర్ణయముల ననుసరించి సమాజములకు, నటకులకు బహుమతులను ఇచ్చారు.

వెంకటగిరివారు ప్రదర్శించిన "యన్. జి. ఓ." నాటకము ప్రదర్శనములో ఉత్తమమదిగా నిర్ణయించి ప్రథమ బహుమానముగ "షీల్డును" ఇచ్చారు.

గుడివాడవారి "పరితాపం" నాటకమునకు ద్వితీయ బహుమానం ఇచ్చారు.

బాపట్ల జాతీయ కళామందిరమువారి నాటిక "బాపాలలం"కు ప్రథమ బహుమానము, గుంటూరు నాట్యసమితివారి "అంతర్వాణి" నాటికకు ద్వితీయ బహుమాన మివ్వబడ్డాయి.

రచనకు, ఉత్తమ పురుష పాత్రకు, ఆచార్య ఆత్రేయ కిచ్చారు. ఉత్తమ స్త్రీ పాత్రకు శ్రీమతి పి భానుమతి రజత బహుమానము ముదినేపల్లి జ్యోతి నాట్యమండలికి, ద్వితీయ బహుమానం వెంకటగిరి వారి కిచ్చారు.

విశ్వం పెళ్లిలో శ్రీ పి. రామచంద్ర కాశ్యప్ గారికి, "బుద్ధలో" బుద్ధ పాత్రధారి శ్రీరామ శర్మగారికి, "చెల్లాయి"లో కురవాడి పాత్రకు, ఇంకా మరికొందరికి రజితపాత్రలు ప్రత్యేకంగా యివ్వబడినవి.

శ్రీ మోతే నారాయణరావుగారు ఆహ్వాన సంఘం తరఫున, శ్రీ యర్రోజు మాధవాచార్యులుగారు ఆంధ్ర నాటక కళాపరిషత్తు తరఫున, సమావేశములను జయప్రదంగా జరిపిన పెద్దలకు, సహకరించిన పెద్దలకు వందనములర్పించారు.

గాంధి మహాత్ముని సిద్ధాంతాలద్వారా ఆర్థిక స్వాతంత్ర్య సాధన

ప్రజలకు సర్దార్ పటేల్ విజ్ఞప్తి

ఢిల్లీ, జనవరి 16—

ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ నేటి రాత్రి స్వరాజ్యభవనంలో జరిగిన ప్రార్థన సమావేశంలో మాట్లాడుతూ, రాజకీయాలకు సంబంధించిన వివాదాలకు స్వస్తిచెప్పి, జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ప్రజలు పూనుకోవాలని విజ్ఞప్తిచేశారు.

1941-1942 లో మహాత్మాగాంధి చాలా రోజులు ఇక్కడనే ప్రార్థన సమావేశాలు జరుపుతూ వుండేవారు.

యుద్ధానంతర పరిణామాలు ఇండియా ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు కారణమని, యుద్ధంలో జయంపొందిన బ్రిటన్ మొదలగు దేశాలతో పోల్చిచూస్తే, ఇండియా ఆర్థికంగా మంచి స్థితిలోవున్నదనడానికి సందేహంలేదని అన్నారు. మహాత్మాగాంధి సలహాలను ప్రజలు పాటించి వున్నట్లయితే, పరిస్థితులు ఇంకా బాగుగావుండేవని తెలియజేశారు పూర్తి ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధించకపోయినా ప్రజల కష్టాలు చాలావరకు తగ్గిపోయేవని పేర్కొన్నారు.

భారత విభజనకరువాత జరిగిన సంఘటనల వలన ఇండియా ఆర్థిక పరిస్థితులలో విపరీత పరిణామాలు సంభవించినవని, నేడు దేశం అంతటా మతసామరస్యం నెలకొనివున్నందుకు తాను చాలా సంతోషిస్తున్నానని చెప్పారు. కాని, రాష్ట్రీయస్వాభిమానం మొదలగు రాజకీయ దుష్టశక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తులుగా వుండాలని హెచ్చరిక చేశారు.

రాజకీయ విభేదాలు, వివాదాలవలన జాతీయ బలహీనత ఏర్పడడం మినహా మరి ఫలితం వుండదని, దేశం అంతటాశాంతి నెలకొల్పడం ప్రథమ ఆవశ్యకత అని చెప్పారు.

ఆహారకష్టాలు, నిత్యజీవితావసర వస్తువుల కొరతనేడు అధికంగా వున్నదనీ, ఈ విషయంలో ప్రజలంతా పూనిక వహించి కృషిచేసి, మహాత్మాగాంధి అనుయాయులని ఋజువు చేసుకోవలసి వుంటుందని అన్నారు.

అహింస-సత్యంతో కూడిన గాంధీయ మార్గం ప్రపంచ చరిత్రలో మహోజ్వలమైనదని మహాత్ముని శాంతి సందేశం ప్రజలు ఇంకా గుర్తించలేదని. ఆత్మవిశ్వాసం కలిగివుండి, నిశ్చయంగా వ్యవహరించాలని గాంధీజీచేసిన బోధనలను కాంగ్రెస్ వాదులు కార్యరూపంలో అమలు పరచడంలేదని అన్నారు.

ప్రపంచంలోని అనేక దేశాలలో దుష్టశక్తులు నేడు విపరీతంగా విజృంభిస్తున్నవని, యుద్ధానికి పూర్వం స్వాతంత్ర్యాన్ని కలిగి వున్న రాజ్యాలు, యుద్ధానంతరం స్వాతంత్ర్యం పొందిన దేశాలు కూడా వీటి పరిణామానికి లోనౌతున్నవని అంటూ బర్మా, మలయా, ఇండొనీషియా దేశాలలో పరిస్థితులు ఎప్పటికి శాంతస్థితికి రాగలవో చెప్పడం సాధ్యంకాదని తెలియజేశారు.

చైనాలోని పరిస్థితులనుగురించి ముచ్చటిస్తూ, "చైనా జాతీయ ప్రభుత్వంమీద సాయుధ కమ్యూనిస్టు విప్లవం దాదాపు జయంపొందినట్లు కనిపిస్తున్నదని" అంటూ ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం ఉద్భవించిన కమ్యూనిజం ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం గర్వితమైన మహాశక్తిగా తయారు అయినదని ఉద్ఘాటించారు.

మద్రాసు బడ్జెటు

మంత్రివర్గం ఆర్థిక విషయక ఉపసంఘం సమాలోచనలు

మద్రాసు, జనవరి 16—

మద్రాసు మంత్రివర్గం ఆర్థిక విషయక ఉపసంఘం ప్రధాని శ్రీ ఓ. పి రామస్వామి రెడ్డియార్ అధ్యక్షతను నేటి ఉదయం సెక్రటేరియట్‌లో సమావేశమైంది 1948-49 బడ్జెటు దృష్ట్యా ప్రభుత్వపు ప్రస్తుత ఆర్థిక స్థితినిగురించి, 1949-50 బడ్జెటు ప్రతిపాదనలు గురించి ఉపసంఘంవారు పరిశీలన జరిపినట్లు తెలుస్తున్నది.

మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్, శ్రీ కళ్లూరి చంద్రమౌళి, డాక్టర్ ఎన్. గురుసాదం, శ్రీ ఎ. బి. షెట్టి, శ్రీ వేముల కూర్మయ్యగారు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రెసిడెన్సీ కాలేజీలో శ్రీ వీరేశలింగం విగ్రహ ప్రతిష్ఠ

నిధి సేకరణ కృషి

మద్రాసు, జనవరి 16—

మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ తెలుగు సంఘం ఆధ్వర్యాన రసికరంజని సభాహాలులో (మైలాపూర్) నిన్నసాయంకాలం తిరువాన్కూర్ సోదరీమణులు నృత్య ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శనకు వసూలైన మొత్తం ప్రెసిడెన్సీ కాలేజీలో శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి ప్రతిమను ప్రతిష్ఠించడానికి వినియోగించబడుతుంది.

"స్వాతంత్ర్యఫలం పేద ప్రజలకు దక్కడం లేదు"

భారత ప్రభుత్వ విధానాలపై శ్రీ జయప్రకాశ్ విమర్శ

బొంబాయి, జనవరి 15.—

ఇండియా స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికి పేద ప్రజల స్థితిగతులలోమాత్రం మార్పు లేదని, ప్రభుత్వ విధానం పెట్టుబడిదారులకు అనుకూలంగా వున్నంతవరకు మార్పు కలుగబోదనీ సోషలిస్టునాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ ఒక బహిరంగసభలో ఉద్ఘాటించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కిసాన్ మజ్దూర్ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంనుంచి కాంగ్రెస్‌సంస్థ తప్పి చరిస్తున్నది బ్రిటిష్ పరిపాలన అంతమైనప్పటికి నిరంకుశప్రభుత్వ కాలంనిర్మాణంలోను కార్యక్రమాలలోను మార్పు కనిపించదు. వేతన నిర్ణాయకసంఘం తన నివేదికను అందజేసినప్పటికి ప్రభుత్వోద్యోగుల పరిస్థితి యథాతథంగానే వున్నది. బదులు, బ్రిటిష్ వారు లోగడ ప్రవర్తించినవిధంగానే కాంగ్రెస్ సంస్థవారూ కార్మికసంఘంలో చీలిక తెచ్చేకొని రావడానికి కృషిచేస్తున్నది.

"కీలక పరిశ్రమలను ప్రభుత్వపరం చెయ్యడం మరి పది సంవత్సరాలవరకు జరగదని చెబుతున్నారు. ఈ ముఖ్య కార్యక్రమాన్ని ఇలావాయిదా వెయ్యడం ప్రజానీకానికి క్షేమంకాదు. జమీందారీలను రద్దుచేస్తూ, జమీందారులకు నష్టపరిహారమివ్వడంకూడా అత్యంత విమర్శనీయమే'

రైల్వే పనివారల వాంఛితాల విషయమై ప్రస్తావిస్తూ శ్రీ జయప్రకాశ్ ఇలా అన్నారు:

'ఈ విషయమై ఇండియా ప్రభుత్వంతో ఇంకా మంతనాలు సాగుతున్నాయి రైల్వే పనివారల ఫెడరేషన్ కార్యవర్గసమావేశం జనవరి 21 వ తేదీన ఢిల్లీలో సమావేశమై పరిస్థితిని పరిశీలిస్తుంది

లక్నోలో విద్యార్థులపై లాఠీచార్జి

ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు, 15 మంది అరెస్టు

లక్నో, జనవరి 15—

విద్యాశాఖ వారి పాసుమాతిపరులు కలిసి ఊరేగింపు జరుపుతుండగా హజరత్‌గంజ్‌బజారులలో నేటి సాయంకాలం లక్నో పోలీసులు లాఠీచార్జి చేశారు ఇద్దరు ఉపాధ్యాయులకు, ఇద్దరు విద్యార్థులకు, మరి అరుగురికి గాయాలు తగిలినవి.

ప్రయిమరీస్కూలు ఉపాధ్యాయుల సమ్మెను బలపరుస్తూ విద్యార్థులు, కొంతమంది విద్యాశాఖులు, ప్రయిమరీస్కూలు ఉపాధ్యాయులు కలిసి ఈ ఊరేగింపు జరిపారు.

వీరంతా ముందుగా ఒకచోట సమావేశమై కౌన్సిల్‌హౌస్‌ముందు వ్యతిరేకప్రదర్శనం జరపాలని నిశ్చయించుకున్నారు. తరువాత అక్కడకు వెళ్ళడానికి ఊరేగింపుగా బయలుదేరారు. హజరత్ గంజ్ పోలీసు స్టేషన్ ఎదురుగా పోలీసులు నిలబడి ఊరేగింపు జరగరాదని, లక్నోలో 144 సెక్షన్ అమలులో వుందని హెచ్చరించారు. కాని ఊరేగింపు జరగనివ్వాలిసిందేనని ఉపాధ్యాయులు విద్యార్థులు నిశ్చయించుకొన్నారు. ఇంతలో ఒక విద్యార్థిని అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నించగా చెప్పులు, రాళ్లు వారిమీద విసరడం జరిగింది. విద్యార్థి నాయకుణ్ణి అరెస్టు చేసిన పోలీసులను విద్యార్థులు, విద్యార్థినులు చుట్టుముట్టడంతో ఘర్షణ ప్రారంభమైంది. వెంటనే పోలీసులు లాఠీచార్జి చేశారు. 15 మంది విద్యార్థులను, ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టుచేశారు.

విద్యార్థులపై లాఠీచార్జి జరగలేదని లక్నో జిల్లా మేజిస్ట్రేటు నేడు ఒక ప్రకటన చేశారు.

యు పి. లో సమ్మెచేస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా సోషలిస్టు కేంద్రాల సభ్యులందరూ సర్వవిధాలా సహాయం చేయాలని రాష్ట్ర కార్యదర్శి దామోదర్ స్వరూప్‌సేఠ్ సర్క్యులర్లుజారీచేశారు.

చెన్నపురిలో ఇండ్ల కొరత

సహకార పద్ధతిపై గృహనిర్మాణం సాగించడానికి ప్రభుత్వం కృషి

మద్రాస్, జనవరి 17—

చెన్నపురిలో రెండు, మూడువేల యిండ్లను నిర్మించే సందర్భంలో తలపెట్టబడిన ప్రణాళిక విషయమై ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నది.

"గృహనిర్మాణం" అనే విషయంపై లక్ష్మీపురం యువజనసంఘ కార్యాలయంలో నిన్న సాయంకాలం చర్చలు జరిగినవి. మద్రాసు ప్రభుత్వం గృహనిర్మాణ శాఖామంత్రి డాక్టర్ ఎస్. గురుసాదం అధ్యక్షత వహించారు ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ గృహనిర్మాణ సహకారసంఘానికి కొంత ఋణం మంజూరు చేయాలని ప్రభుత్వం తలపోస్తున్నదనీ ఆసంఘంవారు రెండు, మూడువేల యిండ్లను నిర్మించి వాటిని అద్దెకిచ్చి 30, 40 ఏండ్లలో అద్దె రూపంలో భవన నిర్మాణానికైన ఖర్చును రాబట్టుకొంటారనీ వెల్లడించారు. ఆ పిమ్మట అద్దెవున్నవారికే భవనం యివ్వబడుతుందని. సహకారసంఘం వారు అద్దె రూపంలో రాబట్టుకొన్న మొత్తంతో ప్రభుత్వానికి ఋణం తీర్చివేయగలరనికూడా ఆయన సూచించారు. ప్రభుత్వంవద్ద తగినంత డబ్బు ఉన్నప్పుడే ఈ ప్రతిపాదన ఫలప్రదం కాగలదని తెలియజేశారు.

ఈ చర్చలలో కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు, గృహనిర్మాణ సహకారసంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు, "పీపుల్స్ హెల్త్" పత్రిక సంపాదకుడు శ్రీ ఎ. వి. రామన్ ప్రభృతులు పాల్గొన్నారు

వార్తావాహిని

ఇండియా ప్రభుత్వం సర్వేయర్ జనరల్ ఎక్కువ జీతం తీసుకుంటున్నాడని, తన కింది ఉద్యోగుల జీతాలను తగ్గించడానికి ప్రయత్నిస్తే ప్రాణానికి ఆశవదులుకోవలసి వస్తుందని, అయిదుగురు ఆయనకింద ఆఫీసర్లు సంతకంలో బహిరంగలేఖ తనకు వచ్చిందని ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

• • •

అంతర్జాతీయ గోధుమల సమస్యల పరిశీలక సమితి సమావేశంలో పాల్గొను ఇండియా ప్రతినిధి వర్గంలో శ్రీ ఆర్. ఎల్. గుప్తా, (ఇండియా ఆహారశాఖ డైరెక్టర్ జనరల్), శ్రీ ఆర్. ఆర్. సక్సేనా (న్యూయార్క్‌లో ఇండియా రాయబార కార్యాలయం ప్రతినిధి), శ్రీ ఎన్. జి అభ్యంకర (వాషింగ్టన్‌లో ఇండియా రాయబార కార్యాలయం ప్రతినిధి) సభ్యులుగా వుంటారు.

• • •

పాకిస్థాన్ ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ శాఖ మంత్రి మిస్టర్ క్వాజా షహబుద్దీన్, పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు మిస్టర్ తమీజుద్దీన్‌ఖాన్ ప్రత్యేక విమానంమీద 15 వ తేదీ రాత్రి ఢాకా వచ్చారు.

• • •

ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా (జనవరి 14 నుంచి) శ్రీ ఆర్. ఎన్. బెనర్జీ (ఐ. సి. ఎస్.)ను నియమిస్తూ ఇండియా గవర్నర్-జనరల్ జనవరి 16 వ తేదీన ఉత్తరువులు జారీ చేశారు. ఇదివరకు చైర్మన్‌గా వున్న శ్రీ హెచ్. కె. కృపలానీ రాజీనామా చేశారు.

• • •

అఖిలభారత సాంఘిక సేవాసంఘాధ్యక్షిరాలు, ఇండియా ఆరోగ్యశాఖ మంత్రిణి అయిన శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ సాంఘిక సేవాసంఘం మద్రాసులో ఇటీవల సమావేశమై చేసిన సిఫారసులను బొంబాయిలో ఆదివారంనాడు ప్రకటించింది

• • •

శుక్రవారంనాడు ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్నవారిని వెయ్యిమందిని తూర్పుపంజాబ్ రైల్వే ఉద్యోగులు పట్టుకోగా వీరందరి మొత్తం 8 వేల రూపాయల జరిమానా రైల్వేమేజిస్ట్రేటు విధించాడు. 50 మంది జరిమానా చెల్లించ లేకపోయినందున జైలుకు పంపించబడినారు.

• • •

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాంకు సాగోర్ యూనివర్సిటీవారు (సి. పి.) "డాక్టర్ ఆఫ్ లాస్" బిరుద ప్రదానం జనవరి 15 వ తేదీన చేశారు. ఈ సమావేశానికి పండిట్ రవిశంకర శుక్లా అధ్యక్షత వహించారు.

• • •

కలకత్తా కార్పొరేషన్‌ను మరొక సంవత్సరం పాటు రద్దులో వుంచడానికి పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ వచ్చేసారి సమావేశమై ఒక బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తలపోస్తున్నది.

• • •

కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి మిస్టర్ జస్టిస్ సుధి రాజన్‌దాస్ తూర్పుపంజాబ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమించబడినారు.

• • •

జుగుప్సాకరమైన రచనలతో ప్రచురించబడుతున్న పత్రికలపై చర్య తీసుకొనే విషయమై శనివారంనాడు సి. పి. హోంమంత్రి అధ్యక్షతన సమావేశమైన సి. పి. ప్రెస్ అడ్వయిజరీబోర్డు నిర్ణయించింది.

• • •

ఢిల్లీ యూనివర్శిటీలోని ఆస్తికపాతకాలకు లేడీ రతన్‌టాటా లక్షరూపాయల విరాళం ఇచ్చింది. ఈ విరాళంతో రతన్‌టాటా లైబ్రరీ ఏర్పాటుకు యూనివర్శిటీ అధికారులు నిర్ణయించారు.

• • •

ఇండియా-అమెరికాలమధ్య సన్నిహిత సంబంధాలు నెలకొల్పబడాలని అమెరికాలోని ఇండియా లీగ్ కార్యదర్శి డాక్టర్ అనూప్‌సింగ్ లక్నో యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

• • •

పాకిస్థాన్ నుంచి వచ్చిన శరణార్థులలో వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు బొంబాయి ప్రభుత్వం ఉచిత విద్యా సౌకర్యాలకు ఏర్పాట్లు చేసింది.

డర్బన్ హత్యలకు మూలం

ఆఫ్రికా ఆదివాసులపట్ల దక్షిణాఫ్రికా శ్వేతప్రభుత్వ దుష్టవిధానమేనని, ప్రాచ్యజాతులపట్ల విద్వేషం కాదని "సండే ట్రిబ్యూన్ పత్రిక" వివరణ

డర్బన్, జనవరి 18—

డర్బన్‌నుంచి ప్రకటించబడే 'సండే ట్రిబ్యూన్' పత్రిక భారతీయుల హత్యను గురించి ఒక సంపాదకీయాన్ని వ్రాస్తూ, ఇట్టి ప్రమాదం కలదనే సూచనలు చాలా కాలంగా కానవస్తున్నవనీ, వీటిని గురించి ఎవరు ఎన్నివిధాల హెచ్చరించినా, ప్రభుత్వం పట్టించుకోకుండా కాలక్షేపం చేస్తూవుండడమే ఈ బీభత్స కాండకు ప్రధానకారణమని వివరించింది.

ఆఫ్రికనులకు భారతీయులంటే గిట్టకపోయినప్పటికీ, కేవలం ఆ వైషమ్యాలే ఈ సంఘర్షణలకు కారణం కాదనికూడా ఆ పత్రిక వ్రాసింది.

"ఆదిమవాసులలో నైరాశ్యం మితిమీరిపోవడం చేతనే ఈ సంఘటనలన్నీ జరిగాయి. యూరోపియనులకు దాసులుగా లక్షమంది ఆఫ్రికనులు పని చేస్తున్న నగరంలో ఒక్క విస్ఫుటవ్యవస్థా మహాజ్వాల చెలరేగడం తప్పదుగదా."

"గత మూడు దినాలుగా జరుగుతున్న హింసాకాండవల్ల ప్రతివారిలోను ఒక విధమైన విరాళ, భవిష్యత్తును గురించి ఒక విధమైనభయం కలుగుతున్నవి." అనికూడా ఆ పత్రిక వ్రాసింది.

డర్బన్ "డెయిలీ న్యూస్" పత్రిక ఇలా వ్రాసింది: "ఒక వర్గంవారికి ఏ విధమైన సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం చెయ్యడంవల్లనే ఈ కల్లోలాలు జరిగినవి. ప్రజలందరు సరియైన వసతి సౌకర్యాలు లేకుండా క్రిక్కిరిసిపోయిన ప్రాంతాలలో నివసిస్తూ, సరియైన రవాణా సౌకర్యాలు, విశ్రాంతిపొందే అవకాశాలు ఏమీ లేకుండా పైగా రాజకీయంగా నిరాశా పరిస్థితులలో నివసిస్తూ, కొంతవరకు ఆర్థికంగా దోచుకోబడుతున్నప్పుడు ఈ విధంగా దౌర్జన్యాలు, కల్లోలాలు జరగడానికి తగు అవకాశం కలుగుతుంది."

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"భారతీయులకు వ్యతిరేకంగా తాము ఏ పని చేసినా, అనేకమంది యూరోపియనులు తమ్ము బలపరచగలరని ఆదిమవాసులు భావించడానికి ఆధారం లేకపోలేదు.

జోహాన్స్‌బర్గ్‌నుంచి ప్రకటించబడే "సండే ఎక్స్‌ప్రెస్" పత్రిక ఇలా వ్రాసింది: "ఈ వారాంతంలో పత్రికలలో ప్రచురించబడ్డ వార్తలు ప్రచురించదగినవి, ప్రచురించదగనవి అయిన బొమ్మలన్నిటికీ, కేవలం రాజకీయ దర్పం వల్ల మాత్రమే పరిష్కరింపబడగల సమస్యలకన్న ముఖ్యమైన సమస్యలతో దక్షిణాఫ్రికా బాధపడుతున్నదని నిరూపించడం కోసం—మిత్రరాజ్యసమితి గడిగోడలపై అంటించడం మంచిది."

"కేప్ ఆర్గస్" పత్రిక ఇలా వ్రాసింది:— "ఆదిమవాసులందరు భారతీయులమీద ఏ సందర్భంలో దాడిచేసినప్పటికీ, ఈ హింసాకాండకు ప్రధాన కారణం ఉద్యోగాలలోను, ఇతర సందర్భాలలోను భారతీయులు తమపట్ల చూపుతున్న అనాదరణే ప్రధాన కారణంగా ఆదిమవాసులకు వారిపై ఆగ్రహం కలిగి వుండవచ్చు."

ఈ ఉభయులమధ్య అనేక సంవత్సరాలుగా వైషమ్యాలు పెరుగుతూవున్నట్లు అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నదని "సండే టైమ్స్" పత్రిక వ్రాసింది.

"ఆయా వర్గాలలో అశాంతి ప్రబలివున్నట్లు అధికారులకు తెలియక పోయినా, ఒక తీవ్రమైన వైమనస్య భావం నెలకొని వున్నట్లు ఆఫ్రికన్ ప్రతినిధులను అప్పుడప్పుడు సలహా సంఘాలలో హెచ్చరిస్తూనే వచ్చారు అయితే, ఈ విధంగా దౌర్జన్యకృత్యాలు చెలరేగడానికి తగు ఏర్పాట్లు జరిగినట్లు ముందుగా నిదర్శనా లేమీ కనపడ లేదు." అని కూడా ఆ పత్రిక వ్రాసింది.

అమెరికన్ పత్రికల వ్యాఖ్యానం

వాషింగ్టన్, జనవరి 15—

"బాల్టిమోర్ సన్" పత్రిక డర్బన్ హింసాకాండ వార్తల్ని మొదటి పేజీలో ఎనిమిది కాలముల శీర్షికక్రింద ప్రకటించి, ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించింది.

"దక్షిణాఫ్రికన్ యూనియన్‌ను ఆవరించిన జాతి వైషమ్య జాడ్యానికి ఇది ప్రబల నిదర్శనం."

మొత్తంమీద అమెరికన్ పత్రికలు ఈ వార్తలకు తక్కువ ప్రాధాన్యం యిచ్చాయి.

న్యూయార్క్ "టైమ్స్" పత్రిక మొదటిపేజీలో అడుగున రెండు అంగుళాలు మాత్రం ఈ వార్తలకు వినియోగించింది.

నీగ్రో జనాభా ఎక్కువగాగల బాల్టిమోర్‌లో విశేషంగా అమ్ముడుపోయే "బాల్టిమోర్ సన్" ఇంకా ఈ క్రిందివిధంగా ప్రకటించింది:

"దక్షిణాఫ్రికా ప్రజలలో జీర్ణించివున్న జాతి వైషమ్యాల తీవ్రతకు డర్బన్ సంఘటనలు పైపైన కానవచ్చే సూచన మాత్రమే."

ఈమధ్య దక్షిణాఫ్రికాలో పర్యటన చేసివచ్చిన ఈ పత్రికా విలేఖరి ప్రైస్‌డే ఈ క్రిందివిధంగా వ్రాశాడు:

"ఇటువంటి కల్లోలం విజృంభిస్తుందేమోనని దక్షిణాఫ్రికన్ శ్వేతజాతివారు ఎక్కువగా భయపడుతూవచ్చారు.

ఎందుకంటే, ప్రస్తుత పరిస్థితులలో ఒకవిప్లవప్రయత్నమైనా నరేమహాజ్వాలకు కారణం కాగలదని, తన్మూలంగా డర్బన్‌లోని శ్వేతజాతివారందరికీ ప్రాణాపాయం కలగగలదనీ భయపడుతున్నారు

"పరిస్థితులు శాంతంగా వున్నప్పుడుకూడా డర్బన్‌లోని శ్వేతజాతివారు మనస్సులలో భయం చెందుతూనే వుంటారు.

"శ్వేతజాతి వ్యక్తి రాత్రులందు పదిహేను నిమిషాలయినా ఇల్లువిడిచి వుండడు. ఒకవేళ ఎక్కడికైనా వెళ్ళినా, ఇంటి తలుపులన్నీ వేయించి, యింటిలోని వారిని భద్రంగా వుండమని చెప్పివెళ్తాడు. శ్వేతజాతి వారియిళ్ళల్లో తుపాకులు ఎప్పుడూ తూటాలతో సిద్ధంగా వుంటాయి

ఉదయం పత్రికలు డర్బన్ వార్తలను అప్రధానంగా ప్రకటించినప్పటికీ, సాయంకాలం పత్రికలు వాటిని పెద్దశీర్షికలతో ప్రకటించాయి.

కొన్ని పత్రికలు మొదటి పేజీలలో కొలది వార్తలను ప్రధానంగా ప్రకటించి, వివరాలను లోపలి పేజీలలో ప్రకటించాయి.

ఆదివాసులకు ప్రాతినిధ్యం

బిల్లు వాయిదా పడవచ్చు

కేప్‌టౌన్, జనవరి 15—

దక్షిణాఫ్రికా అసెంబ్లీలో ఆదివాసుల ప్రాతినిధ్యాన్ని తొలగించడానికి ప్రతిపాదించబడిన బిల్లును ఈసారి జరిగే పార్లమెంటులో చర్చించరాదని డాక్టర్ మలాన్ ప్రభుత్వం నిశ్చయించినట్లు రాజకీయ పరిశీలకులు నమ్ముతున్నారు.

ఈ బిల్లువిషయమై చర్యలు తీసుకోడానికి ప్రధాని మలాన్ మార్చినెలలో రాష్ట్రీయ ప్రభుత్వాలకు ఎన్నికలు జరిగేవరకు వేచివుంటాడని వీరు భావిస్తున్నారు.

ఈ ఎన్నికలలో మలాన్‌నాయకత్వాన గల నేషనలిస్టు పార్టీవారు, స్మట్స్ నాయకత్వాన గల యునైటెడ్ పార్టీవారు తీవ్రంగా పోటీ చేయనున్నారు.

ఈ ఎన్నికలలో ఆఫ్రికానర్ పార్టీవారు పోటీ చెయ్యడంలేదు గనుక, ఈ రెండు పార్టీలకు పోటీ తీవ్రంగా జరగగలదని భావించబడుతున్నది.

వీటిలో నేషనలిస్ట్ పార్టీవారు విజయంపొందినట్లయితే, డాక్టర్ మలాన్ పార్టీవారు ఇదివరలో వలె ఆఫ్రికానర్ పార్టీవారితో రాజీపడక, జనరల్ ఎన్నికలలో అన్నిస్థానాలకు పోటీ చెయ్యగలరు.

1957లో ప్రపంచ బౌద్ధమహాసభ

ఇండియాలో జరపడానికి తీర్మానం

కలకత్తా, జనవరి 15—

1957 వ సంవత్సరంలో జరుగగల ప్రపంచ బౌద్ధ కాంగ్రెస్ ప్రాథమిక సమావేశం నేడు కలకత్తాలో ప్రారంభమైంది. కలకత్తా యూనివర్శిటీ వైస్ ఛాన్సెల్లర్ శ్రీ పి. ఎన్. బెనర్జీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆసియా ఖండంలోని వివిధ ప్రాంతాల నుంచి పెక్కుమంది బౌద్ధ భిక్షువులు, బౌద్ధ ప్రతినిధుల ఈ సమావేశంలో పాల్గొన్నారు.

1950 వ సంవత్సరం నుంచి 1956 వరకు వివిధ బౌద్ధ కేంద్రాలలో బుద్ధ వర్ధంత్యుత్సవాలను జరపాలని ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది మొదటి సమావేశం సింహళంలో జరగాలని కూడా నిర్ణయించబడింది. బౌద్ధమతం స్థాపించబడి 1957 వ సంవత్సరంనాటికి 2500 సంవత్సరాలు నిండుతాయి.

ఈ సందర్భంలో జరుపవలసిన ఉత్సవాన్ని ఇండియాలో జరపాలనికూడా ఈ సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీపి. ఎన్ బెనర్జీ ఇలా అన్నారు:

"ప్రేమ సూత్రమే బౌద్ధమతానికి ప్రాతిపదిక. నిజంగా ఈ మతాన్నే కనుక ప్రజలు అనుసరించి వున్నట్లయితే 25 సంవత్సరాల వ్యవధానంలో రెండు ప్రపంచ మహాసంగ్రామాలు సిద్ధలయ్యేవి కావు.

"బౌద్ధమతంపట్ల తిరిగి విశ్వాసం పూరించుకోవలసిన సమయం ఆసన్నమయింది."

అనంతరం, వైస్‌ఛాన్సెల్లర్ శ్రీ బెనర్జీ సెనేట్ హాల్‌లో బౌద్ధ కళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నిన్ననే ఈ ప్రదర్శనాన్ని సందర్శించారు.

పాట్నా, మధుర, హైదరాబాద్, భోపాల్, మద్రాసు మ్యూజియంల నుంచి బౌద్ధకళా వైశిష్ట్యాన్ని చాటే ప్రతిమలు, చిత్రములు ఈ ప్రదర్శనానికి పంపించబడినాయి.

రైల్వేపనివారలకు చౌకగా తిండిగింజల సరఫరా

కొత్త ప్రణాళికకు కార్మికుల ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 14—

రైల్వే పనివారలకు చౌకగా ఆహారధాన్యాలను సరఫరా చేసేవిషయంలో తలపెట్టబడిన కొత్త ప్రణాళికను రైల్వే పనివారలలో చాలామంది అంగీకరించారనీ, అయితే కొన్ని ప్రదర్శనలు మాత్రం జరిగినవనీ ఇండియాప్రభుత్వం రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేడు ప్రకటించారు.

మద్రాసు మంత్రులు

మద్రాసు, జనవరి 16—

మంత్రి శ్రీ కె మాధవమేనన్ కోయంబత్తూర్ నుంచి, మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు విజయవాడనుంచి నేడుచెన్నపురి తిరిగి వచ్చారు.

మంత్రి శ్రీ హాలహర్వి సీతారామరెడ్డిగారు నేటి ఉదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరివెళ్ళారు.

విశేషవీథి

సవరను రేటు

మద్రాసు, జనవరి 15—

అమ్మకం పన్ను	రు. అ.
సవరం దిల్లరధర	74 10.0
పాల్గా బంగారం	115 0 0
మూపా బంగారం	113 0.0
వెండి పందతులాలు	181. 0.0
వెండి తులం	1-13-3

1949 సర్వధారినామ సంవత్సర
పుష్యమాస బహుళ చవితి
మంగళవారం జనవరి 18-వ తేదీ
చవితి సా|| 4-37 గంటలవరకు
పుబ్బ నక్షత్రం రాత్రి 10-33 గంటలవరకు
వర్జ్యం: ప|| 8-4 నుంచి 9-31 గంటలవరకు
తిరిగి తె|| 5-19 నుంచి 6-49 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, జనవరి 19]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 పిడేలు: డి. నారాయణశర్మ, 7-30 గాత్రపాట: వి. అంకయ్య ఒడయార్, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 ఫిడేలు: టి. నారాయణశర్మ; 8-30 త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం, (తిరువదినుంచి రిలే); 10 గంటలకు ముగింపు.

సాయంత్రం 5-30 త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం (తిరువదినుంచి రిలే); 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతమంజరి (సంగీతం), 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-15 తెలుగులో వార్తలు, 7-30 బహురూపం, 7-45 "రంగభూమి కొత్తరంగులు" తెలుగులో ప్రసంగం-ఎస్. ముద్దుకృష్ణ; 8 గంటలకు త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం (తిరువదినుంచి రిలే), 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 గాత్రపాట: వి. అంకయ్య ఒడయార్, 9-30 గీతావళి (రికార్డులు), 9-45 త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం (తిరువదినుంచి రిలే), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 తంజావూరు లక్ష్మీనారాయణ అయ్యర్, (రికార్డులు), 7-30 వీణ: టి. జి. లింగప్ప; 8-15 సినిమా రికార్డులు, 8-30 త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం (తిరువదినుంచి రిలే); మధ్యాహ్నం 1-40 సినిమా రికార్డులు; 2-5 గోటువాద్యం: నిలయవిద్వాంసులు, 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం; 2-45 రికార్డులు, సాయంత్రం 5-30 త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం (తిరువదినుంచి రిలే); 6-20 గాత్రపాట: అనంతలక్ష్మీ నాగరాజన్, 7-0 గంటలకు వీణావాద్యం: ఆర్. అంబుజం, ఆర్. కమల, 8-0 గంటలకు త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం (తిరువదినుంచి రిలే); 9-40 ఫిడేలు; 9-45 త్యాగబ్రహ్మోత్సవాల కార్యక్రమం (తిరువదినుంచి రిలే).

41.33 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.68 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-15 తెలుగులో వార్తలు; 7-30 గాత్రపాట: వి. ఎస్. శ్యామారావు, 9-30 రికార్డులు.

వ్యవసాయాభివృద్ధికి 271 కోట్ల రూపాయల ప్రణాళిక

బొంబాయి, జనవరి 15—

రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ శాఖామంత్రులు ఆర్థికశాఖ మంత్రుల సమావేశం జనవరి 18 వ తేదీన జరుగుతుంది.

అంతర్జాతీయ బ్యాంకి వారిని ఇండియా అప్పుగా అడిగిన రెండువేల కోట్ల రూపాయలలోనూ, వివిధ రాష్ట్రాలకు కావలసిన మొత్తాలను గురించి చర్చించడానికి ఈ సమావేశం జరుగుతున్నదని వివిధ రాష్ట్రాల వ్యవసాయ ప్రణాళికలను కేంద్రానికి పంపించాలని ఢిల్లీ కోరిందని వాటిని అంతర్జాతీయ బ్యాంకి ప్రతినిధులకు అందజేస్తారని యునైటెడ్ ప్రెస్ విలేఖరి ద్వారా తెలుస్తున్నది.

బొంబాయి ప్రభుత్వం తన అధికాహారోత్పత్తి కార్యక్రమాలకుగాను 30 కోట్ల రూపాయలు కావాలని అడిగిందట.

ఇండియాలో అధికాహారోత్పత్తికిగాను కేంద్రప్రభుత్వం 271 కోట్ల రూపాయలతో తయారుచేసిన ప్రణాళికలనుగురించి చర్చించడానికి ఈ సమావేశం జరుగుతున్నట్లు అసోసియేటెడ్ ప్రెస్ న్యూ ఢిల్లీ విలేఖరి తెలియజేస్తున్నాడు

ఈ ప్రణాళికలోని ముఖ్య భాగాలు (1) వచ్చే ఏడు సంవత్సరాలలోనూ సాగుకు లాయికి అయిన అరవైలక్షల ఎకరాల భూమిని సాగు చేయడం; (2) 30 లక్షల ఎకరాలకు 4500 ట్యూబ్ నూతులద్వారా ఇరిగేషన్ సౌకర్యాలు చేయడం; (3) స్థానికంగా లభ్యమగు ఎరువులకు తోడు రసాయనిక ఎరువులను విరివిగా సప్లయి చేయడం; (4) చేనేత పరిశ్రమాభివృద్ధికి అయిదు చోట్ల కేంద్రాలను ఏర్పాటు చేయడం.

పీనికి సంబంధించిన 271 కోట్ల రూపాయల ప్రణాళికలోనూ 146 కోట్లు మనదేశంలోనే ఖర్చు అవుతుందట మిగిలిన 125 కోట్ల రూపాయలను స్టెర్లింగు-డాలర్ల రూపంలో చెల్లించవలసి వుంటుంది.

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహ్మద్ జఫ్రుల్లాఖాన్ 15 వ తేదీన లాహోర్ వచ్చారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 15
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
19-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

చెన్నరాష్ట్ర విభజన

తమిళ ప్రముఖుని ఉత్తమ సూచన

ఢిల్లీ, జనవరి 17—

రాజ్యాంగ పరిషత్తులో చెన్నరాష్ట్ర ప్రతినిధులైనవారి నందరిని రాష్ట్రపతి సమావేశపరచి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సామరస్య పూర్వకంగా ఒక పథకాన్ని నిర్ణయించడానికి యత్నించవలసినదని శ్రీ యల్. కృష్ణభారతి (యం. సి. ఎ.) ఒక సూచన చేశారు.

తన ప్రజల కళ్లలో కారం కొట్టడానికి పాకిస్థాన్ యెత్తు

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ పథకంపై కరాచీ చేసిన విపరీత వ్యాఖ్యానం విషయమై ఢిల్లీ అభిజ్ఞవర్గాల ఊహలు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 17—

కాశ్మీర్ కమిషన్ గత సంవత్సరం ఆగస్టు 13 వ తేదీన చేసిన యుద్ధ విరమణ తీర్మానంపైన, జనవరి 5 వ తేదీన చేసిన ప్లెబిసైట్ తీర్మానంపైన విపరీత వ్యాఖ్యానం చేస్తూ నిన్న లాహోర్‌నుంచి పాకిస్థాన్ ప్రభుత్వం చేసిన ప్రకటన ఢిల్లీ అభిజ్ఞవర్గాలలో అత్యంతాశ్చర్యాన్ని కలిగించింది.

తన వైఖరిపట్ల చెలరేగుతున్న విమర్శలనుచూచి, ప్రజల "కళ్లల్లో దుమ్ముకొట్టి", వారి "నోళ్లు కట్టివేయ"డానికే ప్లెబిసైట్ ప్రతిపాదనపై ఇంత విపరీతంగా పాకిస్థాన్ ప్రభుత్వం వ్యాఖ్యానం చేసిందని ఢిల్లీ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కరాచీ ప్రకటనలో వివరించబడిన విషయాలు పాకిస్థాన్, ఇండియా ప్రభుత్వాలతో కాశ్మీర్ కమిషన్ జరిపిన సంప్రతింపులకు అనుగుణంగా లేవని, ఈ విషయాలు అందుకు భిన్నంగా వున్నవనడానికి ఆ సంప్రతింపులను గురించిన రికార్డులే నిదర్శనమని, ఆజాద్ కాశ్మీర్ సైనికదళాల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యపై జరిగిన చర్చలను, నిర్ణయాలను బుద్ధిపూర్వకంగా ఈ ప్రకటనలో పాకిస్థాన్ ఉదహరించలేదని అభిజ్ఞవరాలలో పేర్కొంటున్నారని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

నయితం ప్రతిఘటించి, సంస్థానాన్ని రక్షించడానికి అవసరమైనంత సంఖ్య కాశ్మీర్‌లో వుండాలని పండిట్ నెహ్రూ స్పష్టంచేసిన సంగతికూడా అభిజ్ఞులు వివరిస్తున్నారు.

అంతేగాక, ఇండియా ప్రభుత్వంచే ప్రకటించబడిన రికార్డుల ప్రకారం ఆజాద్ కాశ్మీర్ దళాల భవిష్యత్తును గురించి, అనగా వాటిని రద్దు చేయడం గురించి, లవలేశంగానైనా అనుమానమే లేదనికూడా వీరు సూచిస్తున్నారు.

ప్రజల కళ్లల్లో కారం కొట్టడానికి ఎత్తు

కేవలం పాకిస్థాన్ ప్రజల కళ్ళలో కారం కొట్టి, వారి నోళ్ళు అరికట్టడానికే ఇంత విపరీత వ్యాఖ్యానాలతో ప్రభుత్వ ప్రకటనను సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ తయారుచేసి [illegible]

[illegible]

భద్రతాసంఘంవారికి ఇండియా ప్రతినిధి హితవు

"డచ్‌వారిపై వెంటనే తగు చర్యలను తీసుకొనగల పక్షంలో ఆసియా రాజ్యాల ధోరణి మారగలదు"

లేక్‌సక్సెస్, జనవరి 17—

ఇండొనీసియా సమస్యపై నేడు భద్రతాసంఘంలో తిరిగి చర్చలు ప్రారంభమైనప్పుడు ఇండియన్, ఇండొనీసియన్ ప్రతినిధులు హాలెండ్‌ను తీవ్రంగా విమర్శించారు. నేటి చర్చల పిమ్మట సమావేశం బుధవారంనాటికి వాయిదా వెయ్యబడింది.

గత సమావేశంలో క్యూబన్ ప్రతినిధి చేసిన ప్రతిపాదనపై తెరవెనుక సంప్రతింపులు జరిగినప్పటికీ, నేటి సమావేశంలో కొత్త తీర్మానమేదీ ప్రతిపాదించబడలేదు. అమెరికన్ ప్రతినిధి డాక్టర్ ఫిలిప్ జెస్సప్ క్యూబన్ ప్రతిపాదనకు తగినంతమంది సహకారాన్ని సంపాదించలేకపోయాడని తెలుస్తున్నది.

డచ్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఇండొనీసియన్ ప్రతినిధి పాలర్ ఇలా అన్నారు:

"ఇండొనీసియాపై డచ్‌వారు ఫ్లాకేడ్‌ను సాగిస్తున్నారు. గత సంవత్సరంలో జరిగిన రెన్‌విల్లీ ఒడంబడికకు విరుద్ధంగా ఇండొనీసియన్ [illegible]

ఇండియాను విమర్శించారు. భద్రతా సంఘం తీర్మానాన్ని డచ్ ప్రభుత్వం ఉల్లంఘించడాన్ని గురించి ఇంతకంటె అసహ్యకరమైన సామ్యం వుండబోదు.

"కాశ్మీర్ సమస్యవల్ల ఇండియా ప్రభుత్వం [illegible]

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

చైనాలో మధ్యవర్తిత్వానికి సోవియెట్ రష్యా నిరాకరణ

"ఇది మీ ఆంతరంగిక వ్యవహారం"

మాస్కో, జనవరి 18—

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్‌కు, కమ్యూనిస్టులకు మధ్య యుద్ధ విరమణకై సంభాషణలు జరిగేటందుకు మధ్యవర్తిత్వం వహించవలసిందనే చైనీస్ ప్రభుత్వం కోరికను సోవియెట్ ప్రభుత్వం నిరాకరించింది.

చైనాలో శాంతియుత, ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించుకోవడం చైనీస్ ప్రజలకు మాత్రమే సంబంధించినదని సోవియెట్ ప్రభుత్వం భావిస్తున్నదనీ, విదేశాల జోక్యం లేకుండా సూటిగా సంభాషణలు జరపడంద్వారా మాత్రమే అతి త్వరితంగా సమాధానం పొసగగలదనీకూడా సోవియెట్ ప్రకటనలో పేర్కొనబడింది.

మధ్యవర్తిత్వం వహించవలసిందనే చైనీస్ ప్రభుత్వం కోరికను బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి ప్రభుత్వాలు కూడా ఇదేవిధంగా ఇంతకుముందు నిరాకరించినట్లు నాన్‌కింగ్ నుంచివచ్చిన ఒక వార్తను కూడా మాస్కో రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

మధ్యవర్తిత్వం వహించగలదని వీరు ఆశిస్తున్నారు.

జనరల్ చాంగ్‌కై-షేక్ ఉగాదినాడు చేసిన సూచనను కమ్యూనిస్టులు పూర్తిగా నిరాకరించారు.

మాస్కోలోని చైనీస్ రాయబారి ఫు పింగ్ చాంగ్, మోలటాఫ్‌తో జరిపిన సంభాషణల వివరాలు నాన్‌కింగ్‌కు పంపబడ్డాయని నమ్మబడుతున్నది.

చైనీస్ ప్రభుత్వ విధాన నిర్ణాయక సంఘంవారు నేడు రహస్య సమావేశం జరిపారు. కాని, యుద్ధం సాగించడమో, శాంతి స్థాపనకై కమ్యూనిస్టులకు కొత్త సూచనలు చెయ్యడమో గురించి ఎట్టి నిర్ణయాలు చెయ్యలేదు.

వెంటనే శాంతి స్థాపన జరగాలని పట్టుదలగా వున్న సభ్యులు తక్షణం కమ్యూనిస్టులతో సంభా [illegible]

తొలివార్తలు

[illegible]

చైనాలో శాంతి స్థాపనను ఆశిస్తున్న కోమింటాంగ్‌లోని వర్గాలవారికి ఈ వార్త నూతన ఆశాభావం కలిగించింది. చైనీస్ ప్రభుత్వం కొత్తగా మరికొన్ని ఉదారమైన సూచనలు చేసే యెడల చైనీస్ అంతర్యుద్ధ సమాప్తికి రష్యా [illegible]

కమ్యూనిస్టులతో శాంతిస్థాపనకై చర్చలు జరిపే నిమిత్తం కమ్యూనిస్టు రాజధానీనగరం యేనాన్‌కు ఆంతరంగిక మంత్రివర్గం సభ్యుడు జనరల్ చాంగ్ చి-చుంగ్‌ను ప్రభుత్వం పంపుతున్నదని ఒక నాన్‌కింగ్ వార్తాపత్రిక ప్రకటించింది.

జర్మనీ యుద్ధపాటవ విచ్ఛిత్తి

సమష్టిగా మిలిటరీబోర్డును సంస్థాపించడానికి బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాల నిర్ణయం

బెర్లిన్, జనవరి 17—

రూర్ పరగణాలోని జర్మన్ పరిశ్రమలను బందోబస్తులతో అంతర్జాతీయంగా కంట్రోలు చెయ్యడానికి మూడువారాల క్రిందట అంగీకరించిన పాశ్చాత్యరాజ్యాలు నేడు త్రైరాజ్య ప్రతినిధులు గల సైనిక రక్షణ సంఘాన్ని నెలకొల్పారు. దురాక్రమణ జరుపడానికి జర్మనీ ఇకముందెన్నడు తన సాధన సంపదలను వినియోగించుకో లేకుండా చెయ్యడం ఈ సంఘంవారి విధి.

ఈ సంఘంవారు పశ్చిమజర్మనీలోని అన్నిప్రాంతాలకు పరిశీలక సంఘాలను పంపించి, శాస్త్ర పరిశోధనలు, పరిశ్రమలు, సైన్యాలు మున్నగువాటిని [illegible]

జర్మనులు ఎట్టి విషయాలలో పరిశోధనలు జరపవచ్చునో వీరు నిర్ణయిస్తారు.

[illegible]

పారిస్, జనవరి 17—

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోవున్న ప్రపంచ ట్రేడ్ యూనియన్ల సమాఖ్య ఒక ఏడాదిపాటు తన కార్యకలాపాలను కట్టిపెట్టాలని బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుచేసిన ప్రతిపాదనవల్ల నేడు జరుగనున్న ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య కార్యవర్గంలో పాక్షికమైన విభేదాలు ఏర్పడడం అత్యంత సంభవమేనని తెలుస్తున్నది.

చైనా యుద్ధం:

తంకు రేవు పతనం

ఉత్తర చైనాలో మిగిలిన చాంగ్ సైనిక స్థావరం

నాన్‌కింగ్, జనవరి 18—

తంకు రేవును వశపరచుకున్నామని చైనీస్ కమ్యూనిస్ట్ రేడియో ప్రకటించినవార్తలు, షాంఘైకి అందుతున్న రాజావార్తల ద్వారా ధ్రువపడుతున్నాయి.

తంకు రేవునుంచి సుమారు 25,000 మంది చాంగ్‌కై-షేక్ సైనికులు నౌకలద్వారా వెళ్ళిపోయారు.

మధ్యచైనా రంగంలో తిరోగమనం జరుపుతున్న ప్రభుత్వదళాలు తమ దారిపొడవునాగల వంతెనలు మున్నగువాటిని విధ్వంసం చేస్తున్నాయి ఇవి నాన్‌కింగ్‌కు 30 మైళ్ళ దూరంలోగల చుషీన్‌ను చేరుకుంటున్నాయి.

యాంగ్సీనది అధిగమనంలో సాధకబాధకాలు

నాన్‌కింగ్‌కు 110 మైళ్ళ ఉత్తరానగల బంగ్‌పూనుంచి దక్షిణదిశగా పురోగమిస్తున్న జలీను కమ్యూనిస్టు దళాలు విశాలమైన యాంగ్సీనదిని పుకౌవ్‌వద్ద దాటడానికి ప్రయత్నించవని సైనిక పరిశీలకులు అన్నారు.

పుకౌవ్ నగరంలో తీవ్రప్రతిఘటనకు ప్రభుత్వసైన్యాలు బందోబస్తులు చేశాయి అందుచేత, నాన్‌కింగ్‌కు ఎదురుగా యాంగ్సీనదికి ఆవతలవున్న పుకౌవ్‌నుంచి నదిని దాటడానికి కమ్యూనిస్టులకు పడవలు మున్నగునవి లభ్యం కాజాలవు.

అందుచేత, కమ్యూనిస్టు దళాలు యాంగ్సీనదిని దాటడానికి అవకాశంగల ప్రదేశాలు యాంగ్‌చౌ, వుహూ, వుహన్‌లు.

యాంగ్‌చౌ అనే ప్రదేశం, గ్రాండ్ కెనాల్, యాంగ్సీనది సంగమస్థానం. నాన్‌కింగ్‌కు ఈశా [illegible]

[illegible]

హునాన్‌పై గల ప్రభుత్వసైన్యాల నిర్గమనం సమాప్తి

[illegible]

హాంకో రంగంలో తిరిగి కమ్యూనిస్టు ముట్టడులు

[illegible]

మార్షల్ ప్రణాళిక కింద 30 లక్షల డాలర్లు

వాషింగ్టన్, జనవరి 17—

మార్షల్ ప్రణాళికకింద గతవారం చైనాకు 30,15,000 డాలర్లు కేటాయించబడ్డాయని నేడిక్కడ ప్రకటించబడింది.

నోటీసు

భీమవరం తాలూకా వేండ్ర అగ్రహారం స. నె 39/4 41/10 కొండేపూడి స నె 94 97/3 ట్లు యిందు గల కొన్ని భూములు ఎల్లా సర్వములు ఆమెవై ఆమెన అనంతరం ఆర్యశేషమ్ముకు, ఆమె అనంతరం సోదరినైన సాకు ఎక్రిక్రమించినవి. యిలా జోళ్ళల సుబ్బారాయుడు గారి కుమారుడు సదరాస్తులు అమ్మ జూపుచున్నట్లు తెలిసినది. కొనువారికి ఎట్టి హక్కులు కలుగవు.

ది 5-1-1949 జోళ్ళల వెంకమ్మ.

మద్రాసు కార్పొరేషన్
టెండరు నోటీసు

1-4-1949 లగాయతు 31-3-1950 వరకు ఒక సంవత్సరంపాటు చూశైలోని మెటర్నిటీ హోముకు, ఈ క్రింది ప్రదేశాలలోని 24 శిశు సంరక్షణ కేంద్రాలకు వ్యవస్థమైన ఆవుపాలు సరఫరా నిమిత్తం సీల్డ్ కవర్లలో పంపే టెండర్లను 28-1-1949 వ మధ్యాహ్నం 3 గంటల వరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ రిపన్ బిల్డింగ్సులో తమ కార్యాలయంలో స్వీకరిస్తారు (1) తండియార్పేట, (2) రాయపురం, (3) వాషర్మన్ పేట, (4) నంజీవరాయన్ పేట, (5) ముత్యాలపేట, (6) జార్జి టౌన్, (7) కొత్వాల్ బజారు, (8) ప్రెపెరిమస్ బేసిన్, (9) పార్కు టౌన్, (10) పెరియమెట్, (11) వెంబియం, (12) నార్త్ పెరంబూర్, (13) పులియాన్ తోప్, (14) పురసవాక్కం, (15) కీల్పాక్, (16) చెట్‌పట్, (17) ఎగ్మూరు, (18) తిరువల్లిక్కేణి, (19) మైలాపూర్, (20) మీర్‌సాహిబ్ పేట (21) రాయపేట, (22) మందవెల్లి, (23) అడయార్, (24) సైదాపేట.

టెండర్ ఫారము ఒకటికి రు 1/-చొప్పున క్రెడిట్ సెల్ఫ్ పే స్కీమ్. లేక సూపరింటెండెంటుకు చెల్లించి పొందవచ్చును టెండర్ డిపాజిటుగా రు. 200/-ను కార్పొరేషన్ ట్రెజరీలో జమకట్టినట్లు ఒక రశీదును ప్రతి టెండరుతోను చేర్చి పంపాలి టెండరు ఆమోదించబడిన వ్యక్తి ఈ కాంట్రాక్టు మొత్తం విలువలో 10% కష్ సెక్యూరిటీగా కార్పొరేషన్ వద్ద డిపాజిట్ చేయాలి. అంతేకాక, ఈ కాంట్రాక్టును సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఒక అగ్రిమెంటును వ్రాసి యివ్వాలి.

రిపన్ బిల్డింగ్స్ సి నరసింహము,
11 జనవరి 1949. కమిషనర్.

(3 వ పేజీ తరువాయి)

అతనిపై దౌర్జన్యంచేశారు. ఈ భారతీయుణ్ణి మృతప్రాయస్థితిలో ఆస్పత్రిలో చేర్చారు.

పీటర్ మారిట్జ్‌బర్గ్ పోలీసుస్టేషన్‌కు సమీపంలో వున్న ఆశ్రయ కేంద్రంలో 400 మంది భారతీయ స్త్రీలు, పిల్లలు తలదాచుకుంటున్నారు.

డర్బన్‌లో కల్లోలాలు జరిగిన ఇతర ప్రాంతాలలోను అధికారులు, కనీసం ముప్పైవేల మంది భారతీయులకు, అయిదువేలమంది ఆఫ్రికన్ శరణార్థులకు తిండి, వసతి చూపించవలసి వచ్చింది.

డర్బన్‌లో నివసిస్తున్న భారతీయులలో ఇంచుమించు నాలుగవవంతుమంది ప్రాణాలు అరచేత పెట్టుకొని ఆశ్రయ కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. ఇందులో కొంత ధైర్యంవున్నవారు పగటిపూట ఇండ్లను చూడడానికో, కొంప మిగిలివున్నదోలేదో చూడుకోవడానికో, దొంగలు దోచుకుపోగా ఇంకా ఏమైనా ఆస్తి మిగిలిందేమో చూడుకోవడానికో బయటకు వెళుతున్నా సాయంత్రం అయ్యేసరికి అందరూ తిరిగి ఈ శిబిరాలకు చేరుకుంటున్నారు.

గత శనివారంనాడు మొదటిసారి ఇటు తగలపెట్టడం, ఆస్తులు దోచుకోవడం వగైరా ముగిసిన తరువాత, ఇక్కడ ఒక పెద్ద హోటలు మేనేజర్ తనకారులో ప్రతిసారీ ఒక్కొక్క భారతీయ వర్తకుడు ఎక్కించుకొని వారికి తమ కుటుంబాలను చూపించడానికి కల్లోలాలు జరిగిన ప్రాంతాలకు పది పన్నెండుసార్లు తిరిగాడు.

ఈ సందర్భంలో బాధితులకు అన్నవస్త్రాలు ఇప్పటివరకు రెడ్‌క్రాస్ సొసైటీకి ఆహారపదార్థాలు, బట్టలు విశేషంగా ఎంపబడినవి. ఈ సందర్భంలో మోటారుకారుల యజమానులు, తమ కారులన్నింటిని ఈ సంస్థవరంచేసి ఎంతో సహాయం చేశారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచార ప్రగతి ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 19. బుధవారం

డర్బన్ హత్యాకాండ

గంత యెద్దును గానుగ యెద్దు కుమ్మదాన్ని పోలినదే డర్బన్ కల్లోలం.

చాకలివాకిలిని కాచే కుక్కను చాకలి మూటలను మోసే గాడిద పండ్లూడదన్నదాన్ని తలపింపజేసేదే డర్బన్ సంఘటన.

కసాయివాని మేకకంటిని అతని గొర్రె లొట్టవేయడానికి డర్బన్ ఉపంతం తీసిపోదు.

తొ త్తు మెడను బడితొత్తు నులిమి వేయడంవలెే డర్బన్ హత్యాకాండ అతి ఘోరం.

ఆఫ్రికన్ ఆదివాసులనువలె ఆఫ్రికాకు వలసవచ్చిన భారతీయులను సయితం అక్కడి తెల్లవారు నిలువుదోపిడి చేస్తున్నారు. ఊడిగం వీరివంతు; అనుభవం వారి వంతు. కాయకష్టం వీరి వంతు; కనకాభిషేకం వారి వంతు. మూకు ముక్కలు వీరి వంతు; పంచభక్ష్య పరమాన్నాలు వారి వంతు.

ఆఫ్రికా దాని ఆదివాసుల కన్నగడ్డ. అందువల్ల అది వారిసొత్తు. దాన్ని అనుభవించడానికి వారికి గల హక్కును ఎవ్వరు కాదనలేరు.

ఆఫ్రికా అడవులను నరికి, బంజరులను దున్ని, మిట్టపల్లాలను సదిచేసి, దాన్ని సస్యశ్యామలంగా చేసినవారు భారతీయులు. తమ కన్నగడ్డ కాకపోయినా, ఆఫ్రికా తమకుకూడు గుడ్డలనివ్వాలని, స్వంతబిడ్డలవలెనే తమను కూడా ఆదరించాలని కోరడానికి భారతీయులకు గల హక్కును సయితం ఎవ్వరు కాదనలేరు.

కాని, తెల్లవారు ఉభయుల కడుపు కొడుతున్నారు; ఉభయుల నెత్తిని మొట్టుతున్నారు; ఉభయుల బ్రతుకును హేయమైనదాన్నిగా చేస్తున్నారు.

హత్యాకాండ ఎక్కడ జరిగినా— ఎందుకు జరిగినా—ఎవరిపై జరిగినా—అతి గర్హనీయమైనదే. అది ఎంత గర్హనీయమైనా, ఆఫ్రికన్లు, భారతీయులు చేరి డర్బన్‌లో తెల్లవారిని ఖూనీచేస్తే, ఆ చర్యను అర్థం చేసుకోడానికి వీలుండేది. పీడిత ప్రజలు పీడాకరులపై ప్రతిహింసకు పూనుకొనడం సహజమే కాదా?

కాని, డర్బన్‌లో పీడిత ప్రజలు సోదర పీడిత ప్రజలపై హింసాకాండకు ఉద్యమించడం సంభవించింది. ఇంతకంటె పైపరీత్యాన్ని ఊహించగలమా?

తాత్కాలికోద్రేకంవల్లనే క్షణికావేశంవల్లనే ఈ విపరీత హత్యాకాండ ప్రారంభమైనదని ఎవరు చెప్పినా—ఎంతగా చెప్పినా—ఆ మాటను నమ్మలేము.

ప్రతి వస్తువుధర హెచ్చిపోతుండగా, ఆఫ్రికనుల బ్రతుకు నానాటికి తీసికట్టు అయిపోతున్నది. ఇందువల్ల వారిలో ప్రబలుతున్న అసంతృప్తిని వారితో పోల్చినప్పుడు గుడ్డిలో మెల్లగానున్న భారతీయుల వైపుకు మళ్ళించడానికి పెద్దకుట్ర సాగి వుండాలి. ఇదితప్ప డర్బన్ హత్యాకాండకు నమ్మదగిన అన్యకారణం కానరాదు.

ఈ సందర్భంలో మార్షల్ స్మట్స్ మలాన్ ప్రభుత్వాన్ని నిందింపవచ్చు; డాక్టర్ మలాన్ స్మట్స్ పార్టీని విమర్శింపవచ్చు. కాని, మనకు సంబంధించినంతవరకు ఈ ఉభయులు జాత్యహంకారులే; దురన్యాయ ప్రేరేపకులే. పేరిమర్మ భేదమున్న పక్షంలో అది రాశిసికి, బ్రహ్మ రాక్షసికిగల భేదం మాత్రమే. అందువల్ల వీరుభయులపరస్పర నిందారోపణలను మోసపోక, జాత్యహంకార పిశాచిసుంచి సోదర భారతీయులను రక్షించడమే మన ఏకైక కర్తవ్యం కావాలి.

డర్బన్ సంఘటన తర్వాత బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో—దక్షిణాఫ్రికాకు గౌరవ పురస్సరమైన స్థానంగల బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో—మనదేశం నిలవడాన్ని గురించి పునరాలోచన చేసుకొనక తప్పదు.

"మహాత్ముని సమకాలికులం కావడం మన భాగ్య విశేషం"

రాష్ట్రపతి పట్టాభి ఉద్ఘాటన

కాంగ్రెస్ ప్రదర్శనంలో గాంధీజీ చిత్రపట ఆవిష్కరణ

మద్రాసు, జనవరి 18—

మహాత్ముని వంటి మహావ్యక్తి మన మధ్య నివసించడం, మనందరం ఆయనను సందర్శించి ఆయనను స్పృశించి, ఆయన ఉపదేశాలను వినగలగడం మన మహాభాగ్యం మనలో లోపాలు ఎన్నైనా వుండవచ్చును గాక, ఆయన ఉపదేశాలను అనుసరించడంలో మనం మనస్ఫూర్తిగా పాటు పడ్డట్టయితే, ఈ అవతారపురుషుని సేవ త్యాగము, జీవితము సార్థకం కాగలదు." అంటూ రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు నేటి ఉదయం తేనాంపేటలో కాంగ్రెసు ప్రదర్శన మైదానంలో గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ కె కామరాజనాదార్ అధ్యక్షత వహించారు. ఈ సభకు అనేకమంది ప్రజలు హాజరయ్యారు.

దక్షిణ భారత వాణిజ్యమండలి తరఫున రాష్ట్రపతికి స్వాగతమిస్తూ, గాంధీ మహాత్ముని జాతి జనకుడనడంకంటె ప్రపంచ మహాపురుషులలో అగ్రగణ్యుడనడం సమంజసమని శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

గాంధీ మహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారు ఇలా అన్నారు:

"ఈ విధంగా గాంధీమహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరించవలసిందిగా నన్నుకోరడం ఆ పవిత్ర కర్తవ్యాన్ని నేను నిర్వహించడం ఇది నాలుగోసారి. లేకపోతే అయిదోసారి. ఇకముందు ప్రతివారం లేక ప్రతినెల ఇలాంటి అదృష్టం నాకు లభించగలదనే ఆశిస్తున్నాను. ఇలాంటి బహిరంగ స్థలాలలో గాంధీమహాత్ముని చిత్తరువును ప్రతిష్ఠిస్తున్నామంటే దుష్టశిక్షణార్థం, శిష్టరక్షణార్థం దివినుంచి ఈ లోకానికి అవతరించిన మహాపురుషుని ఉపదేశాలు, సిద్ధాంతాలను అనుసరించి, వాటికి అనుగుణ్యంగా ఈ దేశప్రజల జీవితాలను భవిష్యత్తుసుదీర్చి దిద్దగలమనే గురుతర బాధ్యతను తలదాల్చడమే తప్ప అన్యధాకాదు.

ప్రజలందరి స్వేచ్ఛను సాధించడంకోసం ఆయన అహరహము ఎంతో పాటుపడి ప్రజలకు జన్మహక్కైన దానిని సాధించిపెట్టారు ఇప్పుడు మనకు కావలసింది కేవలం రాజకీయ స్వాతంత్ర్యమేకాక మన దేశం స్వయంపోషకంగా, స్వయం సమృద్ధంగా వుండాలి ఇప్పుడు, ప్రజలలో దౌర్జన్యభావం, అసహనం, విద్వేషం హెచ్చు పెరిగినవి. పరస్పర అసూయ, స్వార్థం, విద్వేష భావాలతో అంతర్జాతీయ రాజకీయాలు కలుషితం కావడంచేత ఒకరితో మరొకరు తరచుగా యుద్ధాలు చెయ్యడం తటస్థిస్తున్నది.

సకల ప్రపంచమూ ఏకకుటుంబం వంటిదని, మానవుడు సాటిమానవుణ్ణి ద్వేషించ కూడదని ప్రజలందరు, పరస్పరశాంతితో, పరస్పర సుహృద్భావంతో, సామరస్యంతో నివసించాలని లార్డ్ టెన్నిసన్ చెప్పిన "విశ్వకుటుంబం" ఆదర్శాన్నె మానవుడు కూడా ఇంతవరకు వల్లె వేశాడు. ప్రతి అవతార పురుషుడూ ఈ ఆశయాలనే ఉపదేశించాడు. తుదకు హంతకుని చేతిలో ఆత్మార్పణ మొనర్చిన గాంధీ మహాత్ముడు సైతం ఇదే ఉపదేశించాడు. ఈ మహా పురుషులందరు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించుకొన్న తరువాత ఐహికమైన ఈ శరీరానికే ఎన్నడూ అంటిపెట్టుకొని కూర్చొనలేదు శ్రీ రాముడు, శ్రీ కృష్ణుడు అవతారాలు చాలించిన తీరును పరికిస్తే ఈ రీతిగా అసాధారణ పద్ధతులలో నిర్యాణం చెందడమే త్యాగనిష్ఠ సేవాపరతంత్రులైన అవతార పురుషులు జీవితాలను చాలించడానికి ఉత్తమమైన పద్ధతిగా కానవస్తుంది.

మహా మహాత్ముడైన ఈ మహావ్యక్తి మన మధ్యను జీవించడం, ఆయనను సందర్శించి, ఆయన శరీరాన్ని స్పృశించి, ఆయన ఉపదేశాలను ఆలించగలగడం మన భాగ్యవిశేషం. మనలో లోపాలు ఎన్నైనా వుండవచ్చునుగాక. కాని ఆయన ఉపదేశాలను పాటించడానికి మన స్ఫూర్తిగా పాటుపడ్డనాడు ఆ అవతార పురుషుని జీవితమూ, త్యాగమూ, సేవ అన్నీ సార్థకం కాగలవు."

శ్రీ పి వి కృష్ణయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఇండియాలో ఈజిప్టు రాయబారి

న్యూఢిల్లీ, జనవరి 17—

ఇండియాలో మొట్టమొదటి ఈజిప్టు రాయబారిగా నియమించబడిన ఇస్మాయిల్ కమాల్ బే తన ఆధికార పత్రాలను నేడు ఇండియా గవర్నర్-జనరల్‌కు సమర్పించాడు.

కాశ్మీర్‌కు శరణార్థుల ఆగమనం

ముస్లిం 'శరణార్థులు' వేలాదిగా పాకిస్థాన్‌నుంచి వస్తున్నారట

జమ్మూ, జనవరి 17—

"ఆజాద్-కాశ్మీర్ ప్రభుత్వం యాజమాన్యం కింద వున్న భూభాగం నుంచి, విశేషంగా శరణార్థులు కాశ్మీర్ సంస్థానంలోనికి వలస వస్తున్నారని తెలుస్తున్నదని, కాశ్మీర్ సంస్థానంలో తాము ప్రవేశించడానికి అనుమతించవలసిందిగా కోరుతూ, సంస్థానం సరిహద్దులను రక్షిస్తున్న ఇండియన్ సైనిక దళాలను వేలాదిగా పాకిస్థాన్ ముస్లిములు కోరుతున్నారని, జమ్మూలోని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

యుద్ధ విరమణ అమలులోనికి వచ్చినందున గత ఆరు రోజులలోను ఒక్క పూంచ్ ప్రాంతానికే దాదాపు 8 వేలమంది ముస్లిం శరణార్థులు వచ్చినారని, రోజురోజుకూ వారి సంఖ్య పెరిగిపోతున్నదని తెలుస్తున్నది.

"ఆజాద్ - కాశ్మీర్" ప్రభుత్వం యాజమాన్యం కిందనున్న భూభాగం నుంచి పూంచ్ ప్రాంతానికి వస్తున్న ఈ ముస్లిం శరణార్థులకు ఒంటినిండా గుడ్డలు కూడా లేవని, వారికి భోజనం, వస్త్రాలిచ్చి, తలదాచుకోడానికి నెలవు చూపించి, వీటన్నింటిసుంచి బ్రతుకు తెరువు కూడా చూపించవలసివస్తున్నదని శరణార్థుల పునరుజ్జీవన శాఖాధికారి బ్రిగేడియర్ ఉద్యసింగ్ బక్షి అన్నాడు.

శరణార్థులకు ఇండియన్ సైనికదళాలు కిరోసిన్, పంచదార మున్నగు పదార్థాలు యిచ్చి చేస్తున్న సహాయాన్ని వివరించాడు.

ఆజాద్—కాశ్మీర్" సైనికదళాలు పురోగమిస్తున్నప్పుడు తమతో బాలామంది బలవంతంగా వారు తీసుకొని పోయినారని, తిరిగి తమ స్వస్థలాలకు చేరకుండా తమ ఇండ్లనుకూడా ఆ సైనికులే తగులబెట్టారని ముస్లిం శరణార్థులు అందరూ చెబుతున్నారు.

బ్రిటిష్ ఆర్థిక రాయబారవర్గం

లంకలో చర్చల తర్వాత ఇండియాకు ఆగమనం

లండన్, జనవరి 17—

లంకకు బయలుదేరిన బ్రిటిష్ ఆర్థిక రాయబారవర్గం లంక స్టెర్లింగ్ నిల్వలను గురించి లంక-బ్రిటిష్ వాటి ఆర్థిక సంబంధ బాంధవ్యాలను గురించి చర్చిస్తుందని బ్రిటిష్ ఖజానా ప్రతినిధి అన్నాడు.

లంకలో దాదాపు 15 రోజులు చర్చలు జరిపిన తర్వాత ఈ రాయబారవర్గ సభ్యులు విమానంలో న్యూఢిల్లీకి వెళ్ళి ఇండియా ప్రభుత్వంతో ఆర్థిక విషయ చర్చలు సాగిస్తారట

ఈ రాయబారవర్గంలో బ్రిటిష్ ఖజానా ప్రతినిధి మిస్టర్ అలెక్ గ్రాంట్ కామన్‌వెల్తు వ్యవహార కార్యాలయ ప్రతినిధులు, ఇంగ్లాండుబ్యాంకి ప్రతినిధులు, బ్రిటిష్ వాణిజ్యమండలి ప్రతినిధులు వుంటారు.

లంకలో జరిగే చర్చలలో ఈ రాయబార వర్గానికి అక్కడి బ్రిటిష్ హైకమీషనరు సర్ వాల్టర్ క్రాస్‌ఫీల్డ్ హచిన్సన్ నాయకత్వం వహిస్తాడు.

ప్రాచ్యఖండంలోని కామన్‌వెల్త్ దేశాలు

మిస్టర్ ఇవాట్ సూచన

మెల్బోర్న్, జనవరి 17—

ఆగ్నేయాసియాలోను పశ్చిమ పసిఫిక్‌ప్రాంతంలోను గల కామన్‌వెల్త్ దేశాలు అయిదు ఆస్ట్రేలియా, సింహళం, ఇండియా న్యూజిలాండ్, పాకిస్థాన్‌లు-కామన్‌వెల్త్‌లోని తక్కిన దేశాలకు మాత్రమే కాక, యావత్ప్రపంచానికి కూడా మార్గదర్శకం కావాలని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ ఇవాట్ నేడు ఉద్ఘాటించాడు.

ఆసియాలో ఇటీవల కలిగిన పరిణామాల విషయాలలో బ్రిటిష్ కామన్‌వెల్త్ ప్రదర్శించిన దూరదృష్టికి సముచిత ప్రాధాన్యమివ్వవలసివున్నదనికూడా ఆయన అన్నాడు.

మిత్రరాజ్యసమితిలోను, బ్రిటిష్ కామన్‌వెల్త్‌లోనుకూడా ఆస్ట్రేలియా సభ్యత్వం వహించడంలో వైరుధ్యమేమీ లేదని తాను లోగడ పేర్కొన్న విషయాన్ని ఆయన పునరుద్ఘాటించాడు.

పర్షియాతో అమెరికా ఒడంబడిక?

రహస్యంగా జరిగినట్లు "ప్రావడా" ప్రకటన

మాస్కో, జనవరి 17—

టెహరాన్‌లో పెక్కుమంది అమెరికన్ సైనికులు, సైనికోద్యోగులు వుండడానికి కారణం పర్షియాకు అమెరికాకు రహస్యంగా ఒక ఒడంబడిక కుదరడమేనని అక్కడి ప్రభుత్వవర్గాలవారు భావిస్తున్నట్లు కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావడా" నేటివార్తను ప్రకటించింది

మధ్యప్రాచ్యంలో అమెరికాకుకల పెట్రోల్ కంపెనీల రక్షణార్థం పర్షియన్ సైనిక నౌకా విమానాశ్రయాలు ఈ ఒడంబడికవల్ల ఇక అమెరికనుల స్వాధీనంలో వుంటవనికూడా ఆవార్త తెల్పుతున్నది

దీనికి బదులుగా అమెరికా పర్షియన్ సైన్యానికి అధునాతనమైన ఆయుధాలను, మందుగుండు సామానును సరఫరా చెయ్యవలసివున్నదట.

లండన్, జనవరి 17—

సింగపూర్‌లో కొత్త రేడియో కేంద్రం నెలకొల్పబడుతున్నది. దీనికి 6,30,000 పౌనులు వ్యయమవుతుంది. ఈ రేడియో ఆసియా అంతటా వినబడగలదట.

సమ్మె కట్టడానికి రైల్వే పనివారల నిర్ణయం

వివిధ రాష్ట్రాలలో సమ్మె బాలట్ ఫలితాలు

బొంబాయి, జనవరి 17—

జి. ఐ. పి. రైల్వే పనివారి యూనియన్ నేటి రాత్రి "సమ్మె బాలట్" జరుపగా 14,554 మందిలో 13,411 మంది సమ్మె కట్టడానికే అనుకూలంగా వోటు చేశారు ఇంకా 13 కేంద్రాల నుంచి బాలట్ ఫలితాలు చేరవలసి వున్నవి.

బి బి సి ఐ రైల్వేపనివారి యూనియన్ కూడా "సమ్మె బాలట్" జరిపినప్పుడు 9,000 మందిలో 8,000 మంది సమ్మె కట్టడానికే అనుకూలంగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

నాగపూర్‌లో

నాగపూర్‌లో 327 మంది జి. ఐ. పి. రైల్వే పనివారిలో 28 మంది మాత్రమే సమ్మె కట్టడానికి వ్యతిరేకంగా వోటు చేశారు. బెంగాల్ నాగపూర్ రైల్వేవారి "సమ్మె బాలట్" ఫలితాలు రేపటికి తెలుస్తాయి.

కాన్పూర్‌లోని రైల్వే పనివారు హెచ్చుమంది సమ్మెకట్టడానికే అనుకూలంగా వోటు చేశారు

బొంబాయిలో తపాలా శాఖోద్యోగులు

బొంబాయిలోని తపాలా శాఖోద్యోగులు "సమ్మె బాలట్" జరిపినారు దీ ఫలితాలన్నిటిని వారు సమ్మెకట్టడానికే అనుకూలంగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది

బొంబాయి ఓడపనివారు మొదట జనవరి 20 వ తేదీని "సమ్మె బాలట్" జరపవలెననుకొన్నారు కాని, వారు సమ్మె బాలట్"ను వాయిదా వేసినట్లు తెలుస్తున్నది

అహమ్మదాబాదులో

సర్దార్ వల్లభాయి పటేల్‌చే స్థాపితమైన స్థానిక జి. బి ఎస్ ఐ. రైల్వేపనివారి సంఘం రైల్వేపనివారి సమ్మెలో చేరకూడదనే నిశ్చయించుకున్నారు. అయినా, వారు సమ్మె పరిస్థితిని నివారించడం నిమిత్తం రైల్వేపనివారి కి ఇబ్బందులను తొలగించవలసిందని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

లెబనాన్-ఇజ్రాయల్ యుద్ధ విరమణ సంధి

త్వరలోనే ప్రకటన సంభవమట

టెల్ అవీవ్, జనవరి 17—

ఇజ్రాయల్, లెబనాన్‌ల మధ్య యుద్ధ విరమణ సంధి జరిగినట్లుగా త్వరలోనే ప్రకటించబడగలదని విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

కొద్దిరోజుల క్రితం ప్రారంభమైన రాయబారాలు సంతృప్తికరంగా పురోభివృద్ధి గాంచినవని, రాయబారాల ధోరణికి యూదువర్గాలవారు చాలా ఆనందిస్తున్నారని తెలుస్తున్నది.

పాలస్తీనాలో సామరస్యసాధనకు మిత్రరాజ్యసమితిచే నియమించబడిన త్రైరాజ్యసంఘం నిన్న తొలిసారిగా జనీవాలో సమావేశమై తన ప్రధాన కార్యాలయాన్ని జెరూసలేంలో స్థాపించుకోవాలని తీర్మానించింది

లెబనాన్. ఇజ్రాయల్ రాయబారాలు ఫలప్రదమైనప్పుడు గలిలీ సరిహద్దులో తాను ఆక్రమించుకొన్న లెబనాన్ గ్రామాలు పన్నెండింటినుంచి ఇజ్రాయల్ వైదొలగ వచ్చునని కూడా తెలుస్తున్నది.

బ్రిటిష్ వైమానికుల విభేదాలు

పాలస్తీనా-ఈజిప్టు సరిహద్దుల విమానాన్ని పడగొట్టినప్పుడు తమకు దొరికిన ఇద్దరు బ్రిటిష్ వైమానికులను విడుదల చేయగలమని హైఫాలో వున్న బ్రిటిష్ కౌన్సిల్‌కు నేడు ఇజ్రాయల్ తెలియజేసింది.

ఇజ్రాయల్ రాజ్యాంగ నిర్మాణ సభ

2 వేల సంవత్సరాలకు తిరిగి జనవరి 25 వ తేదీన ఇజ్రాయల్ రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు జరుగనున్నవి.

ఆ ఎన్నికలలో దాదాపు 4 లక్షల మంది యూదులు, 32 వేలమంది అరబ్బులు ఓటింగ్‌లో పాల్గొని 120 మంది సభ్యులను ఎన్నుకుంటారు సరిగా 20 శతాబ్దాలక్రితం యూదీయ స్టేట్ అసెంబ్లీలో 120 మంది సభ్యులే వుండేవారు

పాలస్తీనాపట్ల ఆంగ్లో-అమెరికన్ విధానం

బ్రిటిష్ మంత్రివర్గానికి మిస్టర్ బెవిన్ నివేదిక

లండన్, జనవరి 17—

పాలస్తీనా పరిస్థితిపై బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ సుదీర్ఘమైన నివేదిక సమర్పించిన పిమ్మట బ్రిటిష్ పార్లమెంట్ చరిత్రలో కెల్ల అపూర్వంగా పరిణమించగల యిట్టి కలవరాన్ని తప్పించడానికి గల మార్గాలను గురించి బ్రిటిష్ మంత్రివర్గం నేడు చర్చిస్తున్నది.

రేపు పార్లమెంట్ సమావేశం ప్రారంభం కాగానే తాను చేయనున్న ప్రకటన స్వరూపాన్ని ఈ సమావేశంలో మిస్టర్ బెవిన్ వివరించాడు.

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్ అరబ్ - యూదు వివాద పరిష్కారానికి భవిష్యత్తులో ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలు కలిసి కృషిచేసిన విషయాన్ని గురించి ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంభాషించిన పిమ్మట తనకుపంపిన నివేదిక సారాంశాన్నికూడా మంత్రివర్గానికి మిస్టర్ బెవిన్ వివరించాడు

పార్లమెంటును పాలస్తీనా సమస్యపై మంత్రి వర్గం తృప్తిపరచ జాలక పోయినట్లయితే, బుధవారంనాడు జరుగనున్న లేబర్‌పార్టీ సమావేశంలో మంత్రివర్గాన్ని పార్టీ సభ్యులు విమర్శించవచ్చు

పాలస్తీనా సమస్యపట్ల లేబర్‌పార్టీ చాలా అసక్తి కలిగివుండడంచేత మిస్టర్ బెవిన్ రాజీనామా చేయాలని కొందరు కోరవచ్చు.

రాజకీయాలలో మతసంస్థల జోక్య నివారణ: రాష్ట్ర ప్రభుత్వాలకు ఢిల్లీ ఆదేశం

మద్రాసు, జనవరి 18—

మతవర్గ సంస్థలు తమ వర్గీయుల అభ్యున్నతికి అవసరమైన సాంస్కృతిక, సాంఘిక, మత, విద్యావిషయక కార్యక్రమాలలో కాక, మరెట్టి కార్యక్రమాలలోను పాల్గొనకుండా నివారించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలు తమ కర్తవ్యంతరం లేకపోతే — కింద తెల్పిన చర్యలను తీసుకోవాలని ఇండియా ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించినట్లు తెలుస్తున్నది.

(1) రాజకీయ విషయాలు గురించి మతవర్గ సంస్థలు పెట్టుకొనే పిటీషన్‌లను, పంపుకొనే రాయబారాలను ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు (ప్రభుత్వంచే ధనసహాయం పొందుతున్న సంస్థలు లెక్కచేయరాదు.

(2) మతవర్గసంస్థల నాయకులు రాజకీయాలకు సంబంధించిన విషయాలపై ఇంటర్వ్యూ కోరి [illegible]

[illegible]

నూతన రాజ్యాంగం నిర్దేశించే ప్రాథమిక స్వత్వాలననుసరించి మతవర్గ సంస్థలు నిర్వహించే కొన్ని కార్యక్రమాలు న్యాయమైనవిగా పరిగణించబడగలవు. కాబట్టి, అప్పుడే ఏది రాజకీయ కార్యక్రమాలో, ఏవి ఆటి కార్యక్రమాలు కావో నిర్దిష్టంగా చెప్పడం కష్టసాధ్యమని కేంద్రప్రభుత్వం భావిస్తున్నది. సాంస్కృతిక, సాంఘిక మత, విద్యా విషయక కార్యక్రమాలను (వీటిని రాజకీయ కార్యక్రమాలు కానివాటిగా చెప్పవచ్చు), ఇతర కార్యక్రమాలకు (వీటిని రాజకీయ కార్యక్రమాలని పేర్కొనవచ్చు) మధ్య గీటు గీయడం సాధ్యంకాదనే ప్రభుత్వం తలపోస్తున్నది.

ఉదాహరణకు ఒక ప్రాంతంలో ఒక వర్గం వారికి ప్రాథమిక స్వత్వాలు లేకుండా చేసినట్లయితే వారు స్వీయహక్కుల రక్షణకు న్యాయమైన పద్ధతులలో సంఘటితులై ఇతర వర్గాలవారి సానుభూతి సహకారాలను పొందడానికి కృషిచేయవచ్చు. ఇట్టి చర్య సాంస్కృతిక, సాంఘిక, మత, విద్యా విషయక కార్యక్రమాలలో దేనికీ సంబంధించక పోవడంవల్ల రాజకీయాలకు సంబంధించినదిగానే చెప్పవచ్చు అయినప్పటికీ ఇట్టి చర్య న్యాయమైనదే కాగలదు

మతవర్గ (సాంఘిక సంస్థలు) [illegible] రాజ్యాంగం [illegible] విషయంలో [illegible] నిర్ణయించింది. రాజ్యాంగం ఆమోదించబడగానే ప్రాథమికస్వత్వాల దృష్ట్యా మతవర్గ సంస్థలు నిర్వహించే ఏటి రాజకీయ కార్యక్రమాలకు అనుమతించవచ్చునో స్పష్టపడుతుంది.

ఇలోపుగా పరిపాలక రీత్యా తీసుకోవలసిన చర్యలుగురించి ఇండియాప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు పై చెప్పిన సూచనలు చేసింది

గ్రామ పరపతి సంఘాలు

సబ్సిడీలు ఇచ్చే విషయమై మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, జనవరి 18—

వ్యవసాయదారులకు ఋణప్రదానం చేసే సందర్భంలో ఇండియాప్రభుత్వంచే నియమించబడిన "పాలసీ కమిటీ"చేసిన సూచనల ననుసరించి ఒక పథకాన్ని నియమించేవిషయమై మద్రాసు ప్రభుత్వం యింకా ఆలోచన జరుపుతున్నదని, ఇప్పటివరకు ఎటి నిర్ణయం చేయలేదని స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నేటి ఉదయం మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో మిస్టర్ ఎమ్. ఎ. మహమ్మద్ ఇబ్రహీం అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"గ్రామ పరపతి సంఘాలు అత్యల్పకాల వ్యవధికి చెల్లించే ఋణాలకు నూటికి రు. 6-4-0; స్వల్పకాలంలో చెల్లించే ఋణాలకు రు. 7-8-0 వడ్డీ కింద వసూలు చేస్తున్నవి. భూమి తనఖా బ్యాంకులు యిచ్చే దీర్ఘకాల ఋణాలకు నూటికి రు. 6-4-0 వడ్డీ వసూలు చేయబడుతున్నది. ఈ రేట్లు యితర రాష్ట్రాలలోకన్నా తక్కువగా ఉన్నవి.

అత్యల్ప, స్వల్పకాల వ్యవధికి చెల్లించే ఋణాలకు నూటికి ఐదురూపాయలు, దీర్ఘకాల ఋణాలకు నూటికి నాలుగు రూపాయలు మాత్రమే వడ్డీకింద వసూలు చేయడానికి అవకాశం కల్పిస్తూ రాయలసీమలోని గ్రామ పరపతి సంఘాలకు, భూమి తనఖా బ్యాంకులకు సబ్సిడీలు యివ్వాలని ప్రభుత్వం తలపోస్తున్నది.

అధికాహారోత్పత్తికి కృషి సాగించే నిమిత్తం రైతులకు నూటికి సాలుకు మూడు రూపాయల వడ్డీవంతున ఋణ ప్రదానం చేయడానికి వీలుగా రాష్ట్రంలోని భూమి తనఖా బ్యాంకు లన్నింటికి సబ్సిడీలు యివ్వాలని ప్రభుత్వం మరొక ఆలోచన జరుపుతున్నది 1948-49 ఆర్థిక సంవత్సరానికి ఎక్కువ ఋణాలకు ఐదున్నర రూపాయల వడ్డీ యిదివరలో నిర్ణయించబడింది. ఇప్పుడది నాలుగున్నర రూపాయలకు తగ్గించబడింది."

కాలేజీలలో విద్యార్థులకు ప్రవేశం

శ్రీ కె. భాష్యం అడిగిన ఒక ప్రశ్నకు విద్యాశాఖమంత్రి శ్రీ టి ఎస్ అవినాశలింగంచెట్టియార్ సమాధానమిస్తూ "కాలేజీలలో విద్యార్థులను చేర్చుకొనేటప్పుడు కులంవారీ ఉద్యోగాలు యిచ్చే విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన నిష్పత్తిని కూ. ద తప్పకుండా అనుసరించవలసిందని, సైన్సుకోర్సులలో ప్రవేశం యిచ్చేటప్పుడు అభ్యర్థుల యోగ్యతల విషయమై శ్రద్ధవహించవలెనని సర్క్యూలర్‌ద్వారాగాని, రహస్యంగాగాని ప్రిన్సిపాల్సును ప్రభుత్వం కోరిందనే దని స్పష్టం చేశారు.

శ్రీ భాష్యంగారి అనుబంధప్రశ్నలకు బదులు పలుకుతూ ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రవేశంకోరుతూ ఎందరు దరఖాస్తులు పెట్టుకొన్నదీ వారిలో ఎందరికి ప్రవేశం యివ్వబడినదీ వివరాలు తెలియజేశారు.

జిల్లాలలో బస్సు రవాణా

ఇప్పట్లో జాతీయం చేయబోమని మంత్రి వివరణ

మద్రాసు, జనవరి 18—

జిల్లాలలో బస్సు రవాణాను ఇప్పట్లో జాతీయం చేయతలంపులేదని మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తర కాలంలో తెలియజేశారు.

అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు శ్రీ దేవదాస్ గాంధీ జనవరి 13 వ తేదీని త్యాగరాయనగర్‌లోని ఠక్కర్‌బాబా విద్యాలయాన్ని సందర్శించారు.

శాసనసభ్యుల బత్తెములు

హెచ్చించడానికి ఆలోచన

మద్రాసు, జనవరి

మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ వర్గంవారు శాసనసభ్యుల ప్రయాణ బత్యం, ఇతర బత్యాలను గురించి ఈ కింది సూచనలు చేయనున్నారని తెలుస్తున్నది.

రోజు బత్యం ఇదివరకున్న రోజుకు [illegible] రూపాయలుగాకుండా, పన్నెండు రూపాయలు చెల్లించాలి.

ప్రయాణపుబత్యం ఇదివరకు [illegible] ఒకటిన్నర ఇస్తూ వుండేవారు. కాని రైల్వేలలో క్లాసుల విభజన మారింది గనుక మొదటి క్లాసుకు ఒకటిన్నర రేట్లు చెల్లించాలి.

నేటి సాయంకాలం జరిగే కాంగ్రెసుపార్టీ సమావేశంలో ఈ సూచనలను గురించి చర్చలు జరుగుతుందని తెలుస్తున్నది.

రెవిన్యూ మంత్రి రాజీనామా

మద్రాస్ అసెంబ్లీలో ప్రస్తావన

మద్రాస్, జనవరి 18—

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి రాజీనామాయిచ్చిన విషయంగురించి శాసన సభ్యులకు తెలియజేయక లోగడయిచ్చిన సాంప్రదాయాన్ని విడిచిపెట్టుకోవడానికి కారణమేమని మిస్టర్ ఎమ్. ఏ. సలాం నేడు జరిగిన మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నించాడు.

శ్రీ వెంకటరావుగారు రాజీనామా ఆమోదింపబడగానే అసెంబ్లీలో తప్పక ఒక ప్రకటన చేయగలమని సభా నాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తెలియజేశారు.

కరాచీ దేవాలయంలో ముష్కరుల దోపిడి

విగ్రహభంజన, వస్తుసామగ్రి విధ్వంసం

న్యూఢిల్లీ జనవరి 17—

కరాచీలో ఎవెరెడీ పటేలగల ప్రంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో గడచిన 13 వ తేదీన (సంక్రాంతినాడు) పెద్ద దోపిడీ జరిగిందని ఇక్కడకు గల సింధీ హిందువులకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది ఇది చాలా ప్రసిద్ధికెక్కిన కోవెల దోపిడీదారులు చిన్న చిన్న విగ్రహాలను ముక్కలు ముక్కలు చేశారని, వెండి విగ్రహాలను అపహరించుకొని పోయారని మత గ్రంథాలను తగలబెట్టారని, ఆలయంలోని వస్తు సామగ్రిని ధ్వంసం చేశారని తెలుస్తున్నది ఆలయానికి సమీపంగావున్న ముస్లిములే ఈ ఘోర దురాగతానికి బాధ్యులట.

1 వ పేజి తరువాయి

పిమ్మట, ఇండోనేసియన్ ప్రతినిధి వర్గం వారు భద్రతా సంఘానికి పంపబడిన ఒకలేఖ చదవబడింది. రిపబ్లికన్ నాయకులతో తాము ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి భద్రతాసంఘం వారు సౌకర్యం కలిగించాలని, లేక్‌సక్సెస్‌కు రాదలచిన ఏ రిపబ్లికన్ అధికారికైనా నిర్బంధం లేకుండా ప్రయాణ సౌకర్యాలు కలిగించాలని దీనిలో కోరబడింది.

రిపబ్లికన్ అధికారులకు ఇట్టి ప్రయాణసౌకర్యాలు కలిగించవలసిందని మిత్రరాజ్యసమితి కార్యాలయానికి తెల్పగలనని కౌన్సిలు అధ్యక్షుడు మెక్ నాటన్ (కెనడా) అన్నాడు.

డర్బన్ హత్యాకాండ కారణాల విచారణకు ప్రత్యేక సంఘ నియామకం —డాక్టర్ మలాన్ ప్రకటన

కేప్‌టౌన్, జనవరి 17—

డర్బన్‌లో ఇటీవల జరిగిన కల్లోలాలకు కారణాలను విచారించడానికి కొందరు జడ్జీలతో ఒక విచారణ సంఘాన్ని నియమించడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిశ్చయించిందని ప్రధాని డాక్టర్ డేనియల్ మలాన్ నేటి మధ్యాహ్నం ఒక ప్రకటన చేశారు.

ఈ కల్లోలాలు ఏ పరిస్థితులలో ఏ కారణంచేత జరిగినవో, ఏమాత్రం విలంబన లేకుండా సమగ్ర విచారణ వెంటనే ప్రారంభం కాగలదని దక్షిణాఫ్రికా మంత్రివర్గ సమావేశం ముగిసిన వెంటనే చేసిన ఈ ప్రకటనలో డాక్టర్ మలాన్ వివరించారు.

ఈ విచారణ సంఘంలో ఎవరెవరు సభ్యులుగా వుండేది త్వరలోనే ప్రచురింపబడగలదని తెలుస్తున్నది. ప్రధాని చేసిన ఆ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది: "ప్రజలు దౌర్జన్యానికి పూనుకోకుండా తమ శక్తిసామర్థ్యాలను ఉపయోగించి పూర్తిగా అణచివేసి, శాంతిభద్రతలను సంరక్షించడమే ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం. ఇందుకు అవసరమైన చర్యలన్నింటిని ప్రభుత్వం ఇదివరకే తీసుకున్నది. "పరిస్థితి బాగా అదుపులోకి వచ్చిందని ప్రభుత్వానికి సంతృప్తి కలిగింది."

తక్షణమే సహాయం చెయ్యవలసిన పరిస్థితి ఏర్పడిందని, ఈ సందర్భంలో తీసుకోదగు చర్యలను గురించి ప్రభుత్వం నేటా- పరిపాలకునితో సంప్రతింపులు జరుపుతున్నదని ఆ ప్రకటనలో వివరించబడింది.

నివేదికకు ఢిల్లీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 17—

డర్బన్‌కు వెళ్ళి అక్కడి కల్లోలాలను గురించి ఒక నివేదికను పంపవలసిందని జోహానెస్‌బర్గ్‌లోని ఇండియా హైకమిషనర్ కార్యాలయం కార్యదర్శి శ్రీ ఆర్. టి. చారిని ఇండియా ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది.

ఈలోగా ఈ సంఘటనలు జరిగినందుకు తమ ఆందోళనను ప్రకటించడం తప్ప ఇక్కడి అధికారవర్గాలవారు ఏమీ వ్యాఖ్యచెయ్యడానికి నిరాకరిస్తున్నారు.

డర్బన్ కల్లోలాలకు కారణాలను వివరిస్తూ దక్షిణాఫ్రికాలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధి పంపగల సమగ్రమైన నివేదిక అందిన తరువాతనే, ఈ సందర్భంలో ఏమి చర్య తీసుకొనేది ఇండియా ప్రభుత్వం నిర్ణయించగలదని తెలుస్తున్నది.

జనరల్ స్మట్స్ ప్రకటన అనాలోచితమట

"ట్రాన్స్‌వాలర్" పత్రిక విమర్శ

కేప్‌టౌన్, జనవరి 17—

జోహాన్స్‌బర్గ్ నుంచి ప్రభుత్వానికి అనుకూలంగా ప్రకటించబడే పత్రిక "ట్రాన్స్‌వాలర్" డర్బన్ కల్లోలాలను గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా వ్రాసింది: ఈ సందర్భంలో, శాంతిభద్రతలను నెలకొల్పి ఇకముందు ఇలాంటి కల్లోలాలు తిరిగి జరుగకుండా అరికట్టడానికి తగు జాగ్రత్త తీసుకుంటూ, అవి జరగడానికిగల కారణాలను కనుగొని, వాటిని తొలగించడానికి ప్రయత్నించడమే అధికారుల కర్తవ్యం.

ప్రభుత్వం ఈ చర్యలను సత్వరమే తీసుకుంటున్నట్లు [illegible] విధులు సత్వరమే నిర్వర్తించబడగలవన్న విషయంలో సందేహం అక్కరలేదు. ఈ కల్లోలిత ప్రాంతాలకు ఇద్దరు మంత్రులు వెళ్ళడమే, ఈ సందర్భంలో ప్రభుత్వం గట్టిచర్య తీసుకుంటుందని చెప్పడానికి మంచినిదర్శనం."

ఈ సందర్భంలో ప్రభుత్వం అవలంబిస్తున్న [illegible]విధానం ఫలితంగానే ఈ కల్లోలాలు జరిగాయని ప్రతిపక్షనాయకుడు జనరల్ స్మట్స్ చేసిన ప్రకటన కేవలం బాధ్యతా రహితంగా వున్నదని ఈ పత్రిక విమర్శించింది.

పరస్పర వైషమ్యం, ఉద్రేకం పెచ్చుపెరిగి వున్న భారతీయులు, ఆఫ్రికన్లకు, అసలు సంగతి ఏమిటో సరిగా తెలియకుండా మనదేశంలో జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తున్న మిగతా ప్రపంచానికి, అనాలోచితంగా తాను చేసిన ఆరోపణవల్ల ఎలాంటి భావాలు కలుగుతాయో జనరల్ స్మట్స్ ఎప్పుడైనా ఆలోచించారా ? అని ఆ పత్రిక ప్రశ్నించింది.

ఇలాంటి సమయంలో జనరల్ స్మట్స్‌వంటి నాయకుడు మాటలను ఆచి, తూచి ప్రయోగించవలసి వున్నది. కాని ఆయన అలా చెయ్యలేదు. ఈయన ప్రకటనవల్ల ఇంతవరకు యూరోపియనులు కానివారిపైన మాత్రమే జరుగుతున్న అల్లర్లు ఇకనుంచి తెల్లవారిపైకూడా జరుగవచ్చునని ఆ పత్రిక వ్రాసింది.

డాక్టర్ పామర్ వ్యాఖ్య

డర్బన్, జనవరి 17—

నేటాల్ యూనివర్సిటీ కళాశాలలో యూరోపియనులు కానివారికోసం వేరేతరగతులు ఏర్పాటు చేసిన డాక్టర్ మాబెల్ పామర్ డర్బన్ కల్లోలాలను గురించి వ్యాఖ్యానిస్తూ ఆర్థిక కారణాలవల్లనే ఆదిమవాసులు భారతీయులపట్ల ఆగ్రహావేశపూరితులయ్యారని అన్నారు.

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు నేటాల్ అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ, డర్బన్‌లోను, నేటాల్‌లోను భారతీయులు ఆఫ్రికన్‌లను అణచివేస్తున్న సంగతి చిరకాలంనుంచి అందరికీ తెలుసునని, ఈ పరిస్థితిని అరికట్టడానికి శ్వేతజాతి ప్రజలు ఏమీ చెయ్యకపోయేసరికి ఆఫ్రికన్‌లు తమంత తామే చర్య తీసుకోవలసివచ్చిందని అన్నాడు.

జనరల్‌స్మట్స్ నిరాకరణ

ఈ కల్లోలాలకు ప్రభుత్వమే కారణమని తా నెప్పుడూ ప్రభుత్వాన్ని నిందించలేదని జనరల్ స్మట్స్ ఒక ప్రకటన చేసినట్లు తెలుస్తున్నది.

ఇండియా లీగ్ వినతి

డర్బన్ కల్లోలాలలో కానవస్తున్న మతిమాలిన సంఘర్షణలను అరికట్టవలసిందని దక్షిణాఫ్రికా ప్రజలందరికి ఇండియా లీగు విజ్ఞప్తి చేసింది. అయితే దక్షిణాఫ్రికాలో వున్న భారతీయులెవ్వరూ ప్రతీకార చర్యలకు పూనుకోబోరనికూడా ఆ వినతి పత్రంలో పేర్కొనబడింది.

కలకత్తా, జనవరి 18—

బీహార్ గవర్నర్ శ్రీ ఎం. ఎస్. అనే నేటి ఉదయం కలకత్తా చేరుకున్నారు. ఆయన నేడు ఇక్కడ మహాబోధిసంఘంవారి ఆలయంలో బౌద్ధ శిష్యుల అస్తికలను ఆరాధించారు.

శ్రీ అనే రేపు సాయంకాలం పాట్నాకు వెళతారు.

మరి కొందరి దుర్మరణం

డర్బన్‌లో ప్రశాంతి

ఇతర ప్రాంతాలలో ఉద్రిక్త పరిస్థితి

డర్బన్, జనవరి 17—

డర్బన్‌లో ఇటీవల జరిగిన కల్లోలాల ఫలితంగా 111 మంది మరణించినట్లు తెలుస్తున్నది. వీరిలో ఆరుగురు ఆస్పత్రిలో మరణించారు. దగ్ధమై నేలకూలిన ఇండ్లను త్రవ్వినప్పుడు మరి కొన్ని శవాలు కనబడవచ్చునని ఇక్కడివారు భావిస్తున్నారు. కాటోమానార్ ప్రాంతంలోవున్న ఒక భారతీయుని గృహాన్ని తగలబెట్టడానికి నలుగురు ఆఫ్రికన్‌లు అర్ధరాత్రి దాటినతరువాత ప్రయత్నించారు. పోలీసులు వారిని వెంటనే పట్టుకుని అందులో ముగ్గురిని అరెస్టుచేశారు.

అర్ధరాత్రికి పూర్వం, కొందరు భారతీయులు ఒక ఆఫ్రికన్‌ను కొట్టి చంపివేశారు. ఈ సందర్భంలో పోలీసులు నలుగురిని అరెస్టుచేశారు. గతరాత్రి మరి నాలుగు భారతీయ గృహాలను తగులబెట్టారు.

నేడు అనేకమంది ఆఫ్రికనులు పనిలోకి తిరిగి వచ్చారు. అనేక మంది భారతీయులు కూడా పోలీసులు కాపలాకాస్తున్న శరణార్థి శిబిరాలనుంచి దగ్ధావశేషములైన తమ ఇండ్లకు తిరిగి వస్తున్నారు.

రాండ్ బంగారు గనుల జిల్లాతో సహా ఇతర ప్రాంతాలన్నింటిలో భారతీయులు ఆఫ్రికన్లమధ్య వైమనస్యాలు తీవ్రమై, ఉద్రిక్తపరిస్థితి ఏర్పడుతున్నట్టు వార్తలు వస్తున్నవని అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నారు.

జోహానెస్‌బర్గ్‌లోకూడా ఈ కల్లోలాలు వ్యాపించగలవని, వేలకొలది ఆఫ్రికనులు కార్మికులుగా పనిచేస్తున్న రాండ్ గనుల ప్రాంతంలోను ఈ కల్లోలాలు చెలరేగగలవని ప్రజలందరూ భయపడుతున్నట్టు వార్తలు వస్తున్నవి. అలాగే పీటర్ మారిట్జ్‌బర్గ్‌లో కూడా కల్లోలాలు జరుగవచ్చుననే అనుమానంతో, ముందు జాగ్రత్త కోసం 124 మంది పోలీసులు శనివారంరాత్రి అయిదు ట్రక్కులలో అక్కడకువచ్చి దిగారు.

కాటోమానార్ నుంచి డర్బన్‌కు వస్తున్న 600 మంది ఆదిమవాసులను పోలీసులు నగరం సరిహద్దులలో ఆపివేసి బలవంతంగా వెనక్కు పంపించివేశారు. కార్లు ఎక్కివస్తున్న ఆదిమవాసులను రోడ్డుమీదనే ఆపివేశారు. పైటవున్‌లో నివసిస్తున్న యూరోపియనులందరూ ఇండ్లనుంచి హోటళ్ళనుంచి బయటికి కదలకుండా, టెలిఫోన్ తీగలన్నింటిని దుండగీండ్రు కత్తిరించివేసినందున సైనిక సహాయం కావాలని అర్థిస్తూ ప్రభుత్వానికి ప్రత్యేకం సందేశహరులనుపంపించారు. నగరం వెలుపలవున్న పోలీసు గస్తీలపై ప్రజలు రాళ్ళు రువ్వారు. కేవేండిష్-ముష్లూస్ ప్రాంతంలో ఇంచుమించు ప్రతి భారతీయ గృహమూ, దుకాణమూ పూర్తిగా తగులబడిపోయిందని చెప్పవచ్చు. కేవేండిష్ పోలీసులు నగరానికి వెలుపల ఆరుమైళ్ళ దూరంలోవున్న ఒక కొండ గుట్టమీదనుంచి భారతీయులు తమ్ము ఆదిమవాసులు ముట్టడించారని టార్చిదీపాలద్వారా సంజ్ఞ చేసినందున ఇక్కడ పోలీసులు గంటకు 80 మైళ్ళ వేగంతో ఈ రోడ్డుఅంతా గస్తీ తిరిగారు. ఎదురుగావున్న వొంకలకు అడ్డుపడి గబగబా ముందుకు దాటిపోతున్న ఆదిమవాసులను తరమడంలో పోలీసులు బురదనేలమీద గబగబా నడవవలసివచ్చింది. ఒక పోలీసు ఉద్యోగి జులూ భాషలో ఆగిపొండని కేకపెట్టినా ఎవ్వరూ వినిపించుకోనే లేదు. చివరకు ఆదిమవాసులందరూ పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని పారిపోయారు.

కల్లోల విచారణ చట్టాన్ని ధిక్కరించినందుకు పోలీసులు కాల్చగా ఒక యూరోపియను మరణించాడు.

ఈ కల్లోలాల ఫలితంగా పెట్టబడిన కేసులలో నూరుమందికి పైగా యూరోపియనులు, భారతీయులు ఆఫ్రికనులు మేజిస్ట్రేటుకోర్టుకు హాజరయ్యారు.

వీరందరిపై గృహదహనం, ప్రజలపై దౌర్జన్యానికి పూనుకోవడం దొంగతనం, రివాల్వర్లు, ఇతర ఆయుధాలను కలిగివుండడం ఇండ్లలో బలవంతంగా చొరబడడం వంటి నేరాలు ఆరోపింపబడినవి.

ఈ కేసులలో సాక్ష్యం చెప్పవలసిన పోలీసులందరు పనిమీద వెళ్ళినందున ఈ కేసుల విచారణలను వాయిదా వేశారు.

ఈ సందర్భంలో యూరోపియనుకాని ప్రజలు 370 మంది–వీరిలో అత్యధిక సంఖ్యాకులు ఆఫ్రికనులు–జైళ్ళలో వున్నారు. వీరందరిపై ఇంకా కేసులు పెట్టవలసివున్నదని తెలుస్తున్నది.

డర్బన్‌లో ప్రశాంత పరిస్థితి

గత కొలది దినాలుగా కల్లోలాలు జరుగుతున్నందున ఉద్రిక్త పూరితమైన డర్బన్ నగరంలో పరిస్థితి నేడు కొంతవరకు చక్కబడినట్టు తెలుస్తున్నది. నేటి ఉదయంవరకు కొత్త సంఘటనలు ఏమీ జరగలేదని పోలీసుల రిపోర్టులవల్ల తెలుస్తున్నది. నగరంలోను, ఇతర శివార్లలోను పరిస్థితిఅంతా ప్రశాంతంగా వున్నదని గస్తీదళాలవల్ల తెలుస్తున్నది.

మూడు దినాలుగా జరిగిన కల్లోలాల ఫలితంగా 116 మంది మరణించినట్లు గతరాత్రి తెలిసింది. ఇందులో ఒకవ్యక్తి ఆస్పత్రిలో మరణించాడు. దగ్ధావశేషమైన భారతీయుల గృహాలలో నల్లగా మాడి వికృతములైపోయిన నలుగురు భారతీయుల శవాలు కానవచ్చినవి

ఇక్కడికి 30 మైళ్ళ దూరంలోవున్న పీటర్ మారిట్జ్‌బర్గ్‌లో యూరోపియనులు కానివారికోసం ప్రత్యేకించిన ప్రాంతంలో నివసిస్తున్న భారతీయుల ఇండ్లకేసి వెళుతుండగా 150 మంది ఆదిమవాసులను పోలీసులు అరెస్టుచేశారు.

రెండు టాక్సీలను కూడా ఆపుచేసి అందులో వున్న 16 మంది సాయుధులైన భారతీయులను కూడా పోలీసులు అరెస్టుచేశారు.

అనేకమంది ఆఫ్రికనులుచేరి, నగరమధ్యంలో బస్సులో వున్న ఒక భారతీయుస్త్రీ బయటకు లాగి

[మిగతా 2 వ పేజీలో]

"పంటబాగా పండితేనే పస కింత అన్నం"

ప్రపంచ ఆహారసంస్థ డైరెక్టర్-జనరల్ ప్రకటన

న్యూయార్క్, జనవరి 17—

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్-జనరల్ మిస్టర్ నారిస్ ఇ డాడ్ నేడు ఒక ప్రకటనచేస్తూ, ప్రజలందరు తిండి తినేది [illegible] మాడేది అంతా ఈ ఏడాది పంటపై ఆధారపడి వున్నదని అన్నాడు.

ఒక్క అమెరికాలోను, కొంతవరకు కెనడా, ఆస్ట్రేలియాలలోను తప్పప్రపంచంలో మరెక్కడా అదనంగా ఆహారధాన్యాలు మిగలలేదని, ప్రపంచంలో చాలా భాగం తక్కువ రేషనుపై బ్రతుకుతున్నదని అన్నాడు. యూరోపులో కంటే దూర ప్రాచ్య దేశాలలో పరిస్థితులు మరింత అధ్వాన్నంగా వున్నవని ఈయన వివరించాడు.

చైనాలో, ఇండియాలో పాకిస్తాన్‌లో పరిస్థితి విషమంగా వున్నదని వివరిస్తూ, పాలస్తీనా యుద్ధంవల్ల, 6 లక్షలమంది అరబ్ శరణార్థులవల్ల కొత్త సమస్య ఏర్పడుతున్నదని అన్నాడు.

మిస్టర్ డాడ్ ప్రపంచ ఆహార పరిస్థితిని తెలుసుకోవడంకోసం మూడు మాసాలపాటు ప్రపంచ దేశాలలో పర్యటన చెయ్యడానికి నిన్న లాగార్డియా విమానాశ్రయంనుంచి బయలుదేరాడు.

నాజీలకు బెల్జియం లొంగుబాటు

లియోపాల్డ్ రాజుపై తప్పులేదట

బ్రస్సెల్స్, జనవరి 16—

1940 మే నెలలో జర్మనీ బెల్జియంపై దండయాత్ర జరిపినపుడు తన కుటుంబంతో ఇంగ్లండుకువచ్చి వుండవలసిందని అప్పట్లో ప్రధానిగా వున్న మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ బెల్జియంరాజు లియోపాల్డ్‌కు పంపిన ఆహ్వానం ఆయనకు చేరనేలేదని "లాలిబర్ బెల్జిక్"అనే కేథలిక్ పత్రిక నేడు ప్రకటించిన పత్రాలనుబట్టి తెలుస్తున్నది.

మిస్టర్ చర్చిల్ 1940 జూన్ 12 వ తేదీన పంపినలేఖ తనకు కాలహరణలవడకు చేరలేదని, నాజీలకు లొంగిపోయినందుకు లియోపాల్డ్‌రాజుపై విషారంవెయ్య నగత్యంలేదనీ బెల్జియం సైన్యంలో బ్రిటిష్ లయొజాన్ ఉద్యోగిగా వున్న అడ్మిరల్ కీయస్ అన్నాడు.

హేగ్, జనవరి 17—

బంకాదీవిలో అరుగురు ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులను నిర్బంధంలో వుంచడంలో అసౌకర్యాలు కలిగించినవారిని తీవ్రంగా శిక్షించగలమని నేడు డచ్ ప్రభుత్వం ప్రకటించింది.

(6 వ కాలం తరువాయి)

...స్కారం కాగలదని తాను ఆశిస్తున్నానని కాని సాధ్యం కానిపక్షంలో డచ్‌వారిని పూర్తిగా తరిమివేసేవరకు రిపబ్లికనులు పోరాటాన్ని విరమించబోరని ఇండియాలోని ఇండొనీసియన్ రిపబ్లిక్ రాయబారి డాక్టర్ సోదర్సనో అన్నాడు.

ఈ కింది కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా ఆసియా రాజ్యాల సభను కోరుతూ, ఇండొనీసియా రిపబ్లిక్ తరపున మహాసభకు ప్రతిపాదించడానికి మెమొరాండం తయారుచేయబడుతున్నది:

"ఈ కింది విధంగా భద్రతాసంఘం డచ్‌వారిని ఆదేశించేటట్టు చూడండి:

(1) "1948 డిశెంబర్ 18 వ తేదీనాటి సరిహద్దులకు తక్షణం ఉపసంహరించడం."

(2) రిపబ్లిక్‌ను బేషరతుగా గుర్తించడం.

(3) తమ సైనికదళాలన్నింటిని ఈస్ట్‌ఇండీస్ నుంచి ఉపసంహరించేందుకు గడువు నిర్ణయించడం;

(4) డచ్‌వారి జోక్యం ఎంతమాత్రం లేకుండా రాజ్యాంగపరిషత్తు ద్వారా స్వతంత్ర ప్రభుత్వాని స్థాపించుకోడానికి ఇండొనీసియనులకు గల హక్కును గుర్తించడం;"

పైన వివరించిన విధంగా డచ్‌వారు వ్యవహరించడానికి సమ్మతించనినాడు తమకు ఆయుధాలు, మందులు, ధనం మున్నగువాటినిచ్చి పెద్దఎత్తున డచ్‌వారిపై తాము యుద్ధం సాగించడానికి ఆసియా రాజ్యాలు సరఫరా చేయాలని కూడా ఈ మెమొరాండంలో అర్థించబడగలదని కూడా డాక్టర్ సోదర్సనో అన్నాడు.

ఆసియా సభ

పాశ్చాత్యరాజ్యాల అనుమానాలకు జవాబు

బొంబాయి, జనవరి 17—

ఇండొనీసియా సమస్యపై ఢిల్లీలో త్వరలో జరుగనున్న ఆసియా రాజ్యాలసభను గురించి సంపాదకీయం వ్రాస్తూ, భౌగోళికంగా, చారిత్రకంగా ఆసియా ఖండానికి నాయకత్వం వహించే అవకాశం ఒక్క ఇండియాకే కలదని "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక వివరించింది.

భౌగోళికంగా పాశ్చాత్య, ప్రాచ్య, ఆగ్నేయ ఆసియారాజ్యాలకు కూడలి ప్రాంతమై వాటన్నింటికి నడిబొడ్డున వుండడంచేత ఇండియా ఇంతటి ప్రాధాన్యత చేకూరిందని, అంతర్యుద్ధంలో చైనా శిధిలమై పోతూవుండడంచేత, ద్వితీయ ప్రపంచ సంగ్రామంతో జపాన్ సర్వనాశనం కావడంచేత అనన్య సామాన్యమైన మానవబల సంపత్తి, అశేష అర్థిక సంపత్తి, వీటన్నింటిని మించిన పండిత నెహ్రూ నాయకత్వం కలిగివున్న ఇండియామీదనే ఆసియా నాయకత్వ బాధ్యతపడిందని వివరిస్తూ అయితే, ఇంతమాత్రంచేతనే ఆసియానాయకత్వాన్ని గురించి మాట్లాడరాదని పండిట్ నెహ్రూచేసిన హెచ్చరికను పేర్కొన్నది

మిత్రరాజ్యసమితి ప్రాబల్యాన్ని పెంపొందించడమే ఆసియా లక్ష్యమని పండిట్ నెహ్రూచేసిన ప్రకటనను చూచి, పాశ్చాత్యరాజ్య కూటమికి విరుద్ధంగా ఆసియా కూటమి ఏర్పడగలదనుకోవడం కేవలం భ్రమయని విశదీకరించి, మిత్రరాజ్యసమితి లక్ష్యాలను ఏర్పడగా ఈ సభలో ఒక నిర్ణయమైనా జరుగవావని కూడా ఈ పత్రిక వ్రాసింది. (యు పి ఐ)

బర్మా ప్రభుత్వాన్ని కూలద్రోయ నాజీ సైన్యాధికారుల కుట్ర

రంగూన్, జనవరి 17—

బర్మీస్ ప్రభుత్వాన్ని 1949 జనవరి 21 వ తేదీలోగా పడగొట్టడానికి నాజీ సైనికోద్యోగులు కుట్రచేసినట్టు నేటి రాత్రి ఒక ప్రభుత్వ ప్రకటనలో బహిరంగ పరచబడింది.

దానిలో ఈ క్రింది వివరాలు పేర్కొనబడ్డాయి

"గత ఆగస్టు నెలలో బర్మీస్ సైన్యంనుంచి పారిపోయి, విప్లవం జరిపిన బర్మా రైఫిల్‌దళం సైనికులు ఎరుపు బర్మాలో వైట్ బ్యాండ్ విప్లవకారులను ఎదురిస్తున్నారు.

"రంగూన్‌పై ముట్టడి జరపాలని గత సంవత్సరంలో విప్లవకారులు చేసిన యత్నాల్ని ప్రభుత్వం విఫలంచేసింది

"రంగూన్‌కు వాయవ్యంగా 170 మైళ్ళ దూరంలో గల ప్రోమ్‌జిల్లాలో విప్లవకారులకు ఒక జాపనీస్ కమ్యూనిస్టు నాయకత్వం వహిస్తున్నాడు.

"వీరు జిల్లాలో [illegible]పై తిరగబడవలసిందని కమ్యూనిస్టులు [illegible] ప్రజలను రెచ్చగొడుతున్నారు"

ఫాసిస్టు వ్యతిరేక ప్రజా సంఘటనకు చెందిన సైనిక శాఖను విడనాడి విప్లవకారుల [illegible] "పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్"లో చేరినవారు "వైట్ బ్యాండ్ వాలంటీర్లు" 1948 వేసవిలో ప్రధాని థకిన్‌నూ ప్రభుత్వంపై విప్లవం జరిపిన "వైట్‌ఫ్లాగ్ కమ్యూనిస్టులు" తో వీరు కలిశారు. వీరందరు కలిసి "వైట్ బ్యాండ్ వాలంటీర్లు"గా వ్యవహరించబడుతున్నారు.

విప్లవకారులు థకిన్‌నూ రాజకీయ కార్యక్రమాన్ని ప్రతిఘటించారు. విప్లవంజరిపిన కమ్యూనిస్టులతో సంప్రతించి బర్మా రాజ్యాంగ చట్టాన్ని తయారు చెయ్యాలని వీరి కోరిక.

వైట్ బ్యాండ్ వాలంటీరు ఫాసిస్టు వ్యతిరేక ప్రజాసంఘటనునుంచి 1948 ఆగస్టులో వెళ్ళగొట్టబడ్డారు.

"ప్రపంచ శాంతి సాధనకు సముచితమైన మార్గం"

—ఆసియా సభపై ఫిలిప్పీన్స్ ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 17—

ఆసియా రాజ్యాల సభను ఏర్పాటు చేసిన పండిట్ నెహ్రూ రాజకీయ ధురంధరత్వానికి జోహారు లర్పిస్తూ, "శాంతిస్థాపనకు ఆసియా ఖండం కృషి చేయడానికి సముచితమైన మార్గం ఇదొక్కటే" అని గురువారంనాడు ఇక్కడ ప్రారంభంకానున్న ఆసియా రాజ్యాల సభకు ఫిలిప్పీన్స్ ప్రతినిధిగా నేడే ఇక్కడకు వచ్చిన జనరల్ కార్లోస్ రోములో ఉద్ఘాటించారు.

ఫిలిప్పీన్స్ ప్రతినిధివర్గ నాయకుడుగా జనరల్ కార్లోస్‌రోములో భద్రతాసంఘ సమావేశంలో పాల్గొన్నాడు.

ఇక్కడికి వచ్చినవెంటనే పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ జనరల్ రోములో ఇంకా ఇలా అన్నాడు:—

"ఆసియా రాజ్యాల మహాసభను ఏర్పాటు చేయడంద్వారా ప్రపంచ శాంతిసాధనకు ప్రధాని నెహ్రూ అనుపమానమైన సేవచేసినాడని నేను విశ్వసిస్తున్నాను. ప్రపంచాభ్యుదయాన్ని సాధించడంలో, శాంతిని సుస్థిరం చేయడంలో ప్రాచ్య, పశ్చిమ ఖండాలు రెండూ సమాన భాగస్వాములుగా, సమాన ప్రతిపత్తితో వ్యవహరించవలసిన ఆవశ్యకతను వివరించి ప్రాచ్య, పశ్చిమ ఖండాలమధ్య సన్నిహితత్వాన్ని ఆసియా రాజ్యాల మహాసభ సాధించగలదన్న నా విశ్వాసమే ఇందుకు కారణం."

ఆసియా రాజ్యాల మహాసభను ఏర్పాటు చేయడానికి పండిట్ నెహ్రూ తలపెట్టగానే మిత్రరాజ్య సమితి కార్యకలాపాలలో పాల్గొంటున్న పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులందరు "ఆసియా కూటమి" ఏర్పడగలదంటూ వెల్లడించిన భయసందేహాలను గురించి ముచ్చటిస్తూ జనరల్ రోములో ఇలా అన్నాడు:

"పోనీ, ఆసియా రాజ్యాలకూటమి ఏర్పడుతుందనే మాటవరుసకు అనుకుందాము. ఇప్పుడు ఎన్నిరాజ్యాల కూటాలులేవు. పాశ్చాత్యరాజ్యాల యూనియన్, అఖిల అమెరికన్‌రాజ్యాల కూటమి, అట్లాంటిక్ రాజ్యాల యూనియన్ మొదలైనవి లేవా? ప్రపంచ శాంతిసాధన దృష్ట్యా మాత్రమే ఈ రాజ్యాలకూటములన్నీ ఏర్పాటుచేయబడలేదా? ప్రాంతీయరాజ్యాల సమాఖ్యల సంస్థాపన అత్యవసరమని మిత్రరాజ్య సమితి ప్రణాళికలోనే వివరించబడలేదా? అనేక రాజ్యాలతో విడివిడిగా వ్యవహరించేకంటే కొన్ని రాజ్యాల సమాఖ్యలతో వ్యవహరించడం తేలికకాదా? మరి ఈ కలవరపాటు దేనికి?

ప్రాచ్య చరిత్రలో ముఖ్యఘట్టం

ఆసియారాజ్యాల సభ చరిత్రలో ప్రధానఘట్టం కాగలదని వివరిస్తూ జనరల్ రోములో ఇంకా యిలా అన్నాడు:

"ఇట్టి సమావేశం జరగడం ఇదే తొలిసారి కనుక ఈ మహాసభ చరిత్రలో అత్యంత ప్రధాన సంఘటన కావడం తథ్యం. 1947 లో పండిట్ నెహ్రూ ఏర్పాటుచేసిన అఖిలఆసియా సభ ఫలితమే రేపు (గురువారంనాడు) ప్రారంభం కానున్న ఆసియా రాజ్యాల మహాసభ. అప్పుడు 'అనధికార పూర్వకంగా' ఆసియా రాజ్యాలు ఆ సభలో పాల్గొన్నవి. కాని ఇప్పుడు ఆసియా ప్రజానీకాన్ని, ఆసియా రాజ్యాల ప్రభుత్వాలను సంఘటిత పరచడానికై "అధికార పూర్వకంగా" ఈ సభ జరుగబోతున్నది.

మహాసభ ఏర్పాటు చేయడానికి కారణమైన ఇండొనీసియా సమస్యను గురించి ముచ్చటిస్తూ, ఆ సమస్యపై తన అభిప్రాయాన్ని భద్రతా సంఘంలోనే స్పష్టంగా వివరించినానని, ఏ లక్ష్యంతో ఈ సభ ఏర్పాటు చేయబడిందో ఆ లక్ష్యాన్ని అది సాధించి తీరగలదని అన్నాడు.

ఆసియా రాజ్యాలసభకు అవకాశం చేకూర్చకుండానే, ఈ లోగానే ఇండొనీసియా సమస్యను పరిష్కరించి, ఆ పేరు తమకు దక్కించుకోడానికి కొన్ని రాజ్యాలు చేస్తున్న ప్రయత్నాలను గురించి ముచ్చటిస్తూ, ఆ రాజ్యాలు ఏమిచేయనున్నప్పటికి ప్రజాస్వామ్యమైన స్వాతంత్ర్య యాత్రాన్ని గుర్తించడం సంభవించిన పక్షంలో, తప్పకుండా ఆ ప్రయత్నాలను ఆసియా రాజ్యాలసభ హర్షించగలదని అన్నాడు.

జనరల్ రోములో వెంట ఆయన కుమారుడు కూడా వచ్చాడు. అతడు "లా" చదువుతున్నాడు ఇరుగు పొరుగు దేశాలను పూర్తిగా తెలుసుకొని, ఇరుగు పొరుగు వారినిగురించి పూర్తిగా తన కుమారుడు తెలుసుకోవడం అవసరమని కుమారుని తనవెంట తీసుకొని వచ్చినానని కూడా జనరల్ రోములో అన్నాడు. ఆయన వెంట [illegible] పత్రికా రచయితకూడా వున్నారు

గురువారంనాడు ఇండొనీసియా సమస్యపై న్యూఢిల్లీలో ప్రారంభం కానున్న ఆసియా రాజ్యాల సభలో మొత్తం 19 రాజ్యాలు పాల్గొననున్నవని, ఇందులో చైనా, నయాం, న్యూజిలెండ్‌ల తరపున పరిశీలకులు, తతిమ్మ 16 రాజ్యాల తరపున ప్రతినిధులు హాజరు కాగలరని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ఇన్ని ఆసియా రాజ్యాలు ఆహ్వానాన్ని ఆమోదించి, సభలో పాల్గొనబోతున్నందుకు ఇండొనీసియా సమస్యపై ఆసియా ఖండంలో ఎంతటి ఆసక్తివున్నదీ స్పష్టం కాగలదు."

జనవరి 20 వ తేదీ గురువారం ఉదయం 10½ గంటలకు స్టేట్ కౌన్సిల్ భవనంలో ఆసియా రాజ్యాల మహాసభకు పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రతినిధులందరు ఢిల్లీచేరిన పిమ్మట మహాసభ కార్యక్రమ సరళి నిర్ణయించబడుతుందట.

ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియా ప్రతినిధివర్గాలు నేడు ఇక్కడికి చేరినవి సాదీ అరేబియా, ఈజిప్ట్ ప్రతినిధివర్గాలు ఇదివరకే వచ్చినవి. మిగతా ప్రతినిధులందరు బుధవారం లోగా ఇక్కడికి చేరుకుంటారు.

ఆసియారాజ్యాల మహాసభకు హాజరవుతున్నవారి పేర్లు యివి:—

సర్దార్ నజీబుల్లాఖాన్ (ఆఫ్ఘనిస్థాన్ ప్రతినిధి); క్యావనైన్, యు విన్ (బర్మా ప్రతినిధులు); బర్టన్, మూడీ (ఆస్ట్రేలియా ప్రతినిధులు); ఇస్ఫాందియారై, యం. మోటామెడి (ఇరాన్ ప్రతినిధులు); యస్. డబ్ల్యు ఆర్. డి. బండార్‌నాయకే, వైద్యనాధన్ (లంకప్రతినిధులు,) సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్, ఇక్రముల్లా, హిలాలీ (పాకిస్థాన్ ప్రతినిధులు) జనరల్ రోములో (ఫిలిప్పీన్స్ ప్రతినిధి,) ఫాస్‌షాన్ హన్, ఇంగ్లిస్ (న్యూజిలెండ్ పరిశీలకులు;) డాక్టర్ లోఛియాలూమెన్ (చైనా పరిశీలకుడు;) ఇస్మాయిల్ కమూల్‌బే (ఈజిప్టు ప్రతినిధి;) నజీమ్ ఎల్ కాదీ, జావాడచ్ ఎల్‌మఫ్తీ (సిరియా ప్రతినిధులు;) డాక్టర్ బర్యాసుల్ ఆబ్రహామ్ (అబిసీనియా ప్రతినిధి;) మాఫుక్ ఎల్ అవేసీ (సౌదీ అరేబియా ప్రతినిధి;) కాదీ మహమ్మద్, మిస్టర్ మహమ్మద్, మహమ్మద్ ఇసానెక్‌లెక్ (యెమెన్ ప్రతినిధులు), అబ్దుల్‌ఖాదర్ ఎల్‌సిలానీ (ఇరాక్ ప్రతినిధి), మహమ్మద్ అలీ హమీదర్ (లెబనాన్ ప్రతినిధి). సర్వసేనాని విన్షాషుమ షేరా జంగ్ బహదూర్ (నేపాల్ పరిశీలకుడు) సయాంతరపున డిప్యూటీ విదేశాంగమంత్రి పరిశీలకుడుగా వస్తారు.

ఆయుధాల కోసం రిపబ్లిక్ అభ్యర్థన?

న్యూఢిల్లీ, జనవరి 16—

గురువారంనాడు ఇక్కడ ప్రారంభం కానున్న ఆసియా రాజ్యాలసభను తమకు ఆయుధాలు సరఫరా చేయవలసిందిగా ఇండొనీసియా రిపబ్లిక్ కోరగలదని తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నారు.

ఇండొనీసియా సమస్య శాంతియుతంగా పరి

మిగతా 4 వ కాలంలో)

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

పి. డబ్ల్యు. కాంట్రాక్ట్ నం. 249 - కోడంబాకం, యునైటెడ్ ఇండియా కాలనీ టి-బ్లాక్‌లో మూడు రోడ్ కల్వర్ట్స్ నిర్మాణం.

పైన సూచించిన కాంట్రాక్టు సందర్భంలో సీల్డ్ టెండర్లను రిపన్ బిల్డింగ్స్‌లో 1949 ఫిబ్రవరి 2 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కమిషనర్ స్వీకరిస్తారు. నిర్ణీతమైన ఫారములను ఉపయోగించే టెండర్లు పెట్టుకోవాలి. ఫారము ఒకటికి రు. 3 చొప్పున స్పెషల్ ఇంజనీర్‌కు చెల్లించి టెండర్ ఫారములను పొందవచ్చును. టెండర్ డిపాజిట్‌గా రు. 400 ను కార్పొరేషన్ ట్రెజరీలో జమకట్టినట్లు ఒక రశీదుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి.

మద్రాసు, 11 జనవరి 1949. — పి. నరసింహమ్, కమిషనర్.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

కార్పొరేషన్ క్యాటిల్ డిపోలకు 1949 ఫిబ్రవరి, మార్చి, రెండు నెలలలోను కావలసిన 10,20,000 పౌనులు ఎండిన మంచి వరిగడ్డి సరఫరానిమిత్తం పంపే సీల్డ్ టెండర్లను 1949 జనవరి 28 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ రిపన్ బిల్డింగ్స్‌లో తమ కార్యాలయంలో స్వీకరిస్తారు షరతుల వివరాలుగల టెండర్ ఫారములు ఫారమొ ఒకటికి రు. 2/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసరుకు చెల్లించిపొందవచ్చును. టెండర్ ఫారముతో సూచించిన సొమ్మును డిపాజిట్‌గా కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినప్పుడు పొందిన రశీదునుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి.

టెండర్ ఆమోదింపబడిన వ్యక్తి ఈకాంట్రాక్టు మొత్తం విలువలో దాదాపు 1/10 వ వంతును క్యాష్ సెక్యూరిటీగా కార్పొరేషన్‌వద్ద డిపాజిట్ చేయాలి. అంతేకాక, ఈ కాంట్రాక్టును సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఒక అగ్రిమెంటును కూడా వ్రాసి యివ్వాలి

రిపన్ బిల్డింగ్స్, 17-1-1949. — పి. నరసింహమ్, కమిషనర్.

సర్ శాంతి రామమూర్తిగారు ప్రధానిగా నిజాంలో త్వరలోనే తాత్కాలిక ప్రభుత్వ స్థాపన?

బొంబాయి జనవరి 17—

హైదరాబాద్ సంస్థానంలో సర్ శాంతి రామమూర్తిగారు ప్రధానిగా త్వరలో తాత్కాలిక ప్రభుత్వం నెలకొనగలదని, ఈ ప్రభుత్వం సంస్థాన రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు జరిగేవరకు పరిపాలనను నిర్వహించగలదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాకు తెలుస్తున్నది.

వోటర్ల జాబితా నియమాలు

సంస్థానరాజ్యాంగసభ ఎన్నికల సందర్భంలో వోటర్ల జాబితాను సిద్ధపరచడానికి సంబంధించిన నియమాలను నేడు హైదరాబాదు ప్రభుత్వం గెజెట్ ప్రకటించింది

హైదరాబాదులో ప్లేగు

హైదరాబాద్, జనవరి 17—

ఇక్కడ వ్యాపించిన ప్లేగువల్ల జనవరి మొదటి వారంలో 50 మంది మరణించినట్లు తెలుస్తున్నది

నగరంలోని 16 ప్రాంతాలలో 31 ప్లేగు ఎలుకలు బయల్పడ్డట్లు, అవిపడిన పరిసర ప్రాంతాలు శుభ్రపరచబడ్డవి.

బోనుల ద్వారా ఎలుకలను పట్టడం కొనసాగుతూనేవున్నది.

ఈ వారంలో 30 వేలమందికిపైగా ప్లేగు టీకాలు వేయబడ్డవి.

నిజాం స్టేట్ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక

పూర్తి కావస్తున్నదట

హైదరాబాద్, జనవరి 17—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక పూర్తికావస్తున్నది.

సాంఘిక, ఆర్థిక పురోభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా ఎన్నికల ప్రణాళికను తయారుచేయాలని అఖిల హైదరాబాద్ కాంగ్రెసు కమిటీచేసిన సూచన ప్రకారమే ఈ ప్రణాళిక తయారుచేయబడుతున్నది.

నిజాం నవాబువల్ల, ఆయన వంశానికి వుండే రాజ్యాధికారంవల్ల, హైదరాబాద్ సంస్థాన భవిష్యత్తుపట్ల జమీందారీ, మీరాశీదారీలపట్ల వ్యవసాయ సంస్కరణలపట్ల స్టేట్ కాంగ్రెస్ భావి కార్యక్రమం ఇందులో వివరించబడుతుంది.

ప్రాథమిక సభ్యులను చేర్చుకొనే కార్యక్రమం విశేషంగా సాగిపోతున్నది. (యు పి ఐ)

గవర్నర్ చౌధురీ

హైదరాబాద్, జనవరి 17—

మేజర్ జనరల్ చౌధురీ, ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాఖే నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ నుండి మరలివచ్చారు.

శ్రీ కె. యం. మున్షీ

హైదరాబాద్, జనవరి 17—

హైదరాబాద్‌లో జనవరి 22 వ తేదీనుంచి ప్రారంభంకానున్న గాంధీ జాతీయ స్మారకనిధి వారోత్సవాలకు శ్రీ కె. యం. మున్షీ ప్రారంభోత్సవము జరపగలడని నేడు ప్రకటింపబడింది.

ప్రభుత్వోద్యోగులకు నోటీసు

హైదరాబాద్, జనవరి 17—

బ్యాంకిలలోను డబ్బు బదిలీ రద్దు ఉత్తర్వు ప్రకారం హైదరాబాద్ ప్రభుత్వం మరి 33 మందికి నోటీసులు జారీచేసింది. వీరు ప్రభుత్వానికి నష్టం కలిగించి. తమ జేబు నింపుకున్నారనే అనుమానం కలిగినందున, తగు దర్యాప్తు జరిగేవరకు బ్యాంకిలో వున్న తమ డబ్బును ఇతరత్రా బదిలీ చేయరాదని ఈ నోటీసులలో స్పష్టపరచబడింది.

పాకిస్థాన్ ప్రయాణానికి పర్మిట్లు

మిలిటరీప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, జనవరి 17—

పాకిస్థాన్‌కు వెళ్ళడానికి, అక్కడినుంచి రావడానికి ఇండియాప్రభుత్వం పర్మిట్ల పద్ధతి అమలు జరిపినందున, ఇక్కడినుంచి పాకిస్థాన్‌కు వెళ్లుతున్న వారు కూడా "హైదరాబాదుకు మరలడానికి అభ్యంతరంలేదు" అని వ్రాసివున్న యోగ్యతా పత్రాలను పొందాలని హైదరాబాద్ ప్రభుత్వం నేడు ప్రకటించింది పాకిస్థాన్‌కు వెళ్ళినవారు హైదరాబాదుకు మరలేటప్పుడు ఇండియా ప్రభుత్వంనుంచి పర్మిటును పొందడంలో కలుగుతున్న ఇబ్బందులను తొలగించడంకోసమే ఈ యోగ్యతా పత్రాల పద్ధతి అమలు జరుపబడుతున్నదని తెలుపబడింది.

ఈ యోగ్యతాపత్రాలివ్వడానికి జిల్లా పరిపాలనాధికారులకూ, సిటీ పోలీసు కమీషనర్లకూ అధికారం ఇవ్వబడింది. ఈ యోగ్యతా పత్రాలకు నకలు తయారుచేస్తారు. వీటిని కొందగోరేవారి ఫొటోలుకూడా వీటికో పొందుపరచబడుతవి

అభ్యర్థుల పరివారానికి చెందినవారు (భార్య, పిల్లలు) పాకిస్థాన్‌నుంచి రావలసివుంటే. వారికోసం మరొక యోగ్యతాపత్రాన్ని పొందవలసి వుంటుంది.

సాంస్కృతిక సమైక్యంలో విద్యార్థుల కర్తవ్యం

శ్రీ అశోకమెహతా ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 17—

హింద్ మజ్దూర్ సంఘ్ కార్యదర్శి శ్రీ అశోక్ మెహతా నేటి ఉదయం నిజాం కళాశాల భవనంలో జరిగిన విద్యార్థి సభలో ప్రసంగిస్తూ భారతదేశాన్ని సాంస్కృతికంగా సమైక్యపరచాలని, దేశంలోని వివిధ మతవర్గాలను సాంస్కృతికంగా సమైక్యపరచనందుననే మన దేశం విభక్తమైపోయిందని అన్నాడు.

ఇప్పటి యువకులు విభక్తమైపోయిన ప్రాంతాలలో సాంస్కృతికంగా సమైక్యాన్ని కలిగించడానికి పూనుకోవాలని కోరాడు.

దక్షిణంలోవున్న హైదరాబాదులో ఉత్తరభారత సంస్కృతికూడా నెలకొన్నది గనుక, ఉత్తర దక్షిణ సంస్కృతుల సామరస్యాన్ని కలిగించడంలో హైదరాబాద్ యువకులు తగినవారని శ్రీ మెహతా అన్నాడు. నూతన భారతంలో సంస్కృతి సమైక్యానికి కళాశాలలుకూడా తోడ్పడాలని అన్నాడు.

పెట్టుబడిదారీ విధానంవల్ల, సామ్రాజ్యవాదంవల్ల మనిషికీమనిషికీ మధ్య ఏర్పడిన కంచుగోడలను పగులగొట్టి ప్రపంచ మానవ సంస్కృతిని స్థిరపరచడానికి తోడ్పడగలది సోషలిజమేనని ఆయన అన్నాడు.

హిందూస్థానీ పాఠ్య పుస్తకాలు

హైదరాబాద్‌లో ప్రత్యేక సంఘం

హైదరాబాద్, జనవరి 17—

హైదరాబాద్ ప్రభుత్వం విద్యాశాఖ, హిందూస్థానీ భాషలో పాఠ్య పుస్తకాలు రచించడంకోసం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించింది. ఈ పాఠ్యపుస్తకాలు దేవనాగర, ఉర్దూలిపులలో ప్రకటించబడుతవి.

బరోడాలో ఆహారదుస్థితి

2,50,000 టన్నుల లోటు

బరోడా, జనవరి 17—

బరోడా ప్రధాని డాక్టర్ జీవరాజ్ మెహతా నేడు ప్రారంభమైన సంస్థాన శాసనసభలో ప్రసంగిస్తూ, బరోడా సంస్థానంలో ఎప్పటికీ ఆహారధాన్యాలలోటు వుండనేవున్నదనీ, ఈసారి పంటలు చెడిపోయినందున 2,50,000 టన్నుల ఆహారధాన్యాల లోటు రావచ్చునని అన్నాడు

అదనంగా ఆహారధాన్యాలు కేటాయించవలసిందని ఇండియా ప్రభుత్వం ఆహార మంత్రిని కోరామని, వారి జవాబుకోసం ఎదురుచూస్తున్నామని అన్నాడు. విదేశాలనుంచి ఆహారధాన్యాలు తెప్పించే పక్షంలో, వాటి అమ్మకానికి నిర్ణీతమైన ధరకంటే రెట్టింపుకావడంవల్ల, సంస్థానానికి రెండుకోట్ల రూపాయాలు నష్టం అవుతున్నదని. దీనిలో సగం నష్టాన్ని భరించడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించిందని అన్నాడు.

క్షామనివారణ కార్యక్రమానికి కొన్ని లక్షలు, తక్కావి అప్పులకు 30 లక్షలు సంస్థాన ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నాడు

కల్లుగీత గీసేవారికి బ్రతుకు తెరువు

ఏలూరులో సహకారసంఘాల స్థాపన

మద్రాసు, జనవరి 17—

ఏలూరులో కల్లుగీత గీసేవారు బెల్లం ఉత్పత్తి చేసి జీవయాత్ర గడపడానికి వీలుగా దాదాపు 20 సహకార సంఘాలు నెలకొల్పబడినవి ఈ సందర్భంలో లైసెన్సులు మంజూరుచేయడంమున్నగు కార్యక్రమాలు నిర్వహించడానికి శ్రీ ఎ పలనియప్ప మొదలియార్ (ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్) జనవరి 18 వ తేదీని ఏలూరుకు పయనమౌతున్నాడు.

వికలాంగులకు బ్రతుకు తెరువు

మద్రాస్ ప్రభుత్వం యోచన

మద్రాస్, జనవరి 18—

వికలాంగులకు బ్రతుకుతెరువు కల్పించే నిమిత్తం చెన్నరాష్ట్రంలోని నాలుగు భాషా ప్రాంతాలలోను నలభైఎనిమిదేసి సంస్థలను నెలకొల్పేవిషయమై ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నదని శ్రీ డి. ఎస్. రెడ్డిగారు (మద్రాస్ ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టర్) నిన్న సాయంకాలం విమెన్ క్రిస్టియన్ కాలేజీలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

వృత్తి విద్యాకేంద్రాలు

మద్రాసు, జనవరి 18—

1948-49 లో పెంటపాడు, సైదాపేట, కడలూరు, నాగపట్నం రాణీపేట, ఆర్కాట్, రామ్‌నాడ్, కోయల్‌పటి, పాల్‌ఘాట్, తిరుపూరులలో వృత్తి విద్యాకేంద్రాలు ఏర్పాటు చేయబడినవని వీటిలో చేరడానికి, 2 591 మంది అర్జీలు పెట్టుకొన్నారని, వీరిలో 649 మంది సెలక్షను చేయడం జరిగిందని నేటి అసెంబ్లీ సమావేశంలో శ్రీ వేదరత్నంపిళ్ళై ప్రశ్నకు సమాధానంగా విద్యాశాఖ మంత్రి శ్రీ అవినాశిలింగంచెట్టియార్‌గారు చెప్పారు

భోపాల్ పరిస్థితి

రాష్ట్రపతితో చర్చకు సంస్థాన నాయకుల మద్రాసు ప్రయాణం

భోపాల్, జనవరి 17—

భోపాల్ కాంగ్రెస్ కార్యకలాపాన్ని నిర్వహించడానికి తొమ్మండుగురు సభ్యులతో "అడ్‌హాక్" కమిటీని నెలకొల్పడంతో, నూతనపరిస్థితి ఏర్పడిందని త్వరలో దాని పరిణామాలు తెలియగలవని వార్తలు వస్తున్నవి.

సంస్థాన ప్రజోద్యమ నాయకుడు మిస్టర్ షాకర్ అలీఖాన్ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు శ్రీ గోవిందప్రసాద్ శ్రీవాస్తవా భోపాల్ జిల్లాకాంగ్రెస్ సంఘం ప్రత్యేకాభ్యర్థనపై భోపాల్ పరిస్థితిని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యతో చర్చించడానికి విమానంలో నేడు మద్రాసుకు బయలుదేర నున్నట్లు తెలుస్తున్నది.

గాంధిమహాత్ముడు వెలిగించిన దీపిక

మహోజ్వలంగా వెలుగగలదని అమెరికా రాయబారి ఉద్ఘాటన

కటక్, జనవరి 18—

ఇండియాలో యునైటెడ్‌స్టేట్స్ ఆఫ్ అమెరికా రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, తన జీవితంలోనే ఇండియా మిక్కిలి పలుకుబడిగల అగ్రరాజ్యం కాగలదనీ అన్నాడు.

ఇండియా-యునైటెడ్‌స్టేట్స్‌ల మధ్య సుహృద్భావ సంబంధాన్ని నెలకొల్పడానికి తన యావచ్ఛక్తినీ వినియోగిస్తానని హెండర్సన్ అన్నాడు. ఈ రెండు పెద్దదేశాలు సహకారంతో ప్రవర్తిస్తే ప్రపంచంలో అత్యంత గౌరవ ప్రతిష్ఠలను సంపాదించగలవని ఆయన అన్నాడు. ఆయన ఇంకా యిలా అన్నాడు:—

"ఈ తరంలో మానవజాతిపై గాంధీ మహాత్ముని ప్రభావం వ్యాప్తమైనట్లు మరెవరి పలుకుబడీ వ్యాపించలేదు. గాంధీజీ జీవితం, ఆయన ఉపదేశాలు, ప్రపంచంలోని జిజ్ఞాసువులందరికీ సముత్సాహాన్ని చేకూర్చాయి. గాంధీజీ వెలిగించిన దీపిక నానాటికీ అత్యుజ్వలంగా వెలుగగలదని నా విశ్వాసం. గాంధీజీ చేసిన మహత్తర తపస్సును ప్రపంచం యిదివరకే గుర్తించింది. అహింసా విధానంలో సాధించదగిన పద్ధతులను మునుపటివారికంటే ఎక్కువగా చాటినవారు గాంధీజీ ప్రపంచం విస్మరించిన విషయాలను మరల జ్ఞాపకపరచినవారు గాంధీజీ

"మా దేశంలో అత్యధిక సంఖ్యాకులు క్రైస్తవులు స్వాతంత్ర్యసాధనకు దౌర్జన్యాన్ని ఉపయోగించరాదనడం క్రైస్తవమత ప్రధాన సిద్ధాంతాలలో ఒకటి. ఈ సిద్ధాంతాన్ని క్రైస్తవులు మరచిపోయారు. గాంధీజీ దానిని వారికి జ్ఞాపకపరచాడు.

"దక్షిణాఫ్రికా, ఇండొనీసియా, పాలస్తీనా మున్నగు సమస్యల విషయమై అవసరమైన చర్యలు తీసుకోకపోవడంవల్ల మిత్రరాజ్యసమితి కూడా నానాజాతి సమితిలాగా కామరూపాలు లేకుండా పోదా" అని ప్రశ్నించగా అటువంటి ప్రమాదం పర్యదా వుండనేవున్నదని, అయితే, ఆ ప్రమాదం తప్పుతుందని హెండర్సన్ అన్నాడు.

ఇండొనీసియా విషయమై భారత దేశంలో జరుగనున్న ఆసియా మహాసభ ప్రవర్తించేటట్లు, పండిట్ నెహ్రూ ఇటీవల కలకత్తాలో చేసిన ప్రకటన దృష్ట్యా ఆ మహాసభ నిర్మాణాత్మకంగా ప్రవర్తిస్తుందని తన ప్రభుత్వం భావిస్తుందని, అన్నాడు. మిత్రరాజ్య సమితిని ఈ మహాసభ బలపరుస్తుందేకాని, త్రోసి రాజనదని పండిట్ నెహ్రూ స్పష్టపరిచాడనికూడా ఆయన అన్నాడు.

తనదేశ ప్రజలు శాంతికాములని, తన ప్రభుత్వవిధానం కూడా శాంతిపూర్వకమైనదని అంతమాత్రాన, ఇతరులపైబడితే మిన్నకుంటారని భావం కాదని, దురాక్రమణను అమెరికావారు మిత్రరాజ్యసమితి ద్వారా ప్రతిఘటిస్తారని, మిస్టర్ హెండర్సన్ యుద్ధ విధానాలను, యుద్ధ కాంక్షను బలపరచడం అమెరికా ప్రజల ఆశయంకాదని అని చెప్పి, మిస్టర్ హెండర్సన్ ఇంకా కింది విధంగా అన్నాడు:

"రాయబారులు ఢిల్లీలోనే వుంటూ, దేశం నాలుగు వైపులా చూడకుండా పోవడం ఎంత పొరపాటో తాను ఒరిస్సా పర్యటన తర్వాత గ్రహించాను. ఈ పర్యటనవల్ల ఇండియాలోని వివిధ భౌగోళిక పరిస్థితులు, శీతోష్ణ పరిస్థితులు, ఇండియా సాధన సంపత్తి మున్నగువాటి పూర్వ పరిజ్ఞానం కలిగింది."

ప్రస్తుతం ఒరిస్సా గవర్నర్ మిస్టర్ ఆసఫ్ ఆలీ అమెరికాలో రాయబారిగా వున్నప్పుడు అమెరికాలో చేసిన సేవను హెండర్సన్ ప్రశంసించాడు

మిస్టర్ హెండర్సన్ నేడు జగన్నాథ్ దేవాలయాన్ని దర్శించాడు. గవర్నర్ అసఫాలీతో పాటు బ్రాహ్మణీనది గట్టుమీదుగా విమానంలో ఝర్సగుడ్డకు వెళ్ళి మహానంది నదివెంబడిని మరలి వచ్చాడు.

రాజాజీ అడుగు జాడలలో పండిట్ నెహ్రూ

న్యూఢిల్లీ, జనవరి 15—

గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి వలెనే తానుకూడా పౌర్ద సమానం ఇండియా ప్రభుత్వానికి సంబంధించిన కాగితాలలో మునిగి తేలుతూ వుండకుండా రోజూ కాసేపు పిల్లలతో ఆడుకోవాలని పండిట్ నెహ్రూ నిర్ణయించుకున్నాడు.

తన ఈ నిర్ణయాన్ని ఢిల్లీ చీఫ్ కమిషనర్‌కు తెలియజేసి ఈ సంగతి బాల బాలికలకు తెలియజేసి వలసిందనీ, వారు ఎప్పుడువచ్చేది ముందుగా తెలియజేస్తే తాను సిద్ధంగా వుండగలననీ ఆలేఖలో పండిట్ జీ వ్రాశాడు

గవర్నమెంటు హౌస్‌లో బాల బాలికలకు విందుఏర్పాటు చేసి, వారితో కులాసాగా కాలక్షేపం చేయడంలో రాజాజీ పేరుగడించాడు. ఇక ఆ విధంగా పండిట్ నెహ్రూకూడా కులాసాగా కాలక్షేపం చేస్తాడు.

భారత వ్యవసాయ కార్మికుల సముద్ధరణ: వారి స్థితిగతుల పరిశీలనకు నిర్ణయం

అన్ని ప్రాంతాలలో కార్మిక శాసనాలు ఒకేతీరుగ జరగదగునని శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 17—

ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అధ్యక్షతన వివిధరాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల కార్మిక శాఖామంత్రులు నేడిక్కడ సమావేశమై వ్యవసాయ కూలీల స్థితిగతులకు సంబంధించిన నివేదికను చర్చించారు. రాష్ట్రాలలో 1,200 గ్రామాలలోను, సంస్థానాలలో 600 గ్రామాలలోను వ్యవసాయ కూలీల స్థితిగతులను గురించి దర్యాప్తు జరిపించాలని వీరు నిర్ణయించారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇలా అన్నాడు:

"ప్రభుత్వం అవలంబించవలసిన విధానాలను కనుక మనం నిర్ణయిస్తే, వాటికి సమగ్రస్వరూపం కల్పించే బాధ్యతను కేంద్ర, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల కార్యకర్తలు వహిస్తారు ఇదేవిధంగా పారిశ్రామికరంగంలో ఆయావర్గాలకు వుండగల సంబంధాలవిషయమై శాసన నిర్మాణం చేసేటప్పుడు మూలసూత్రాలను మనం సూచిస్తే, శాసనాలను వారు రూపొందిస్తారు. ఏమైనా, పారిశ్రామిక శాసనాలన్నింటిలోను ఏకవాక్యత అత్యావశ్యకమని నా దృఢవిశ్వాసం. కొంతమంది రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల కార్మిక మంత్రులుకూడా ఇదే విధంగా అభిప్రాయపడుతున్నారు పారిశ్రామిక శాసనాలన్నీ ఒకే తీరున లేనిపక్షంలో, చిక్కులు మిక్కుటమై, శాసనాలను అమలుజరిపే అధికారులేకాక, కార్మికులుకూడా గందరగోళం పడడం జరుగుతుంది. కార్మికులలో చాలామంది విద్యాహీనులు కావడమే దీనికి కారణం. అందువల్ల, పరిపాలనకు సౌలభ్యం యేర్పడాలన్నా, కార్మికులకు శాసనాలు తేలికగా అవగాహన కావాలన్నా, చట్టాలన్నిటిలోను ఏకవాక్యత అవసరమౌతున్నది. ఈ విషయమై ఇంకా దీర్ఘప్రసంగం చెయ్యను. చర్చల సమయంలో ఈ సమస్యను ఎలాగూ మథించి వదిలిపెడతాము

వ్యవసాయకూలీల దుస్థితి

"వ్యవసాయ కూలీల స్థితిగతులను గురించి దర్యాప్తు చేసేవిషయమై మనం ముఖ్యంగా పర్చించవలసి వున్నది. ఈ సందర్భంలో రెండు విషయాలను గమనించాలి. వ్యవసాయకూలీల విషయాన్ని ఇంతవరకు నిర్లక్ష్యం చెయ్యడం జరిగింది వారి స్థితి చాలా అధ్వాన్నంగా వున్నది వీరి సముద్ధరణకు ప్రయత్నం జరగాలి ఇది మొదటి విషయం ఇక రెండవ విషయం; ఇండియాకు నేడు ఆహారపదార్థాల కొరత, ఎల్లప్పుడూ విదేశాలనుంచే దిగుమతులు చేసుకొంటూ కాలక్షేపం చెయ్యలేము స్వయం పోషకత్వాన్ని సాధించుకోవాలి. పొలాలలో సేద్యంచేసే వారికి కడుపు నిండా తిండి యివ్వనప్పుడు కాని అధికోత్పత్తి సాధ్యంకాదు; స్వయంపోషకత్వం సిద్ధించదు.

"వ్యవసాయ కూలీలను చాలాకాలంనుంచి నిర్లక్ష్యం చెయ్యడం జరిగింది. వారిలోకూడా నేడు చైతన్యం కానవస్తున్నది. ఇక సమస్యను ఎంతో కాలం నిర్లక్ష్యం చెయ్యజాలము. నిర్లక్ష్యంచేస్తే విషమ పరిణామాలు తప్పవు. కొన్నికొన్ని రాష్ట్రాలలో అప్పుడే ఎట్టి పరిణామాలు కలుగుతున్నవో మనం చూస్తూనేవున్నాము. ఆహారపదార్థాల విషయంలో స్వయంసమృద్ధిని సాధించాలన్నాకూడా ఈ సమస్యకు మనం ప్రాధాన్యమివ్వక తప్పదు. అందువల్ల వ్యవసాయకూలీల స్థితిగతులను గురించి దర్యాప్తు జరపడంలోను, పూర్తిగా సహకరించవలసిందని రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల కార్మికశాఖా మంత్రులకు నా విజ్ఞప్తి.

"ఎజెండాలో మరికొన్ని ముఖ్య విషయాలు కూడావున్నవి. కేవలం కార్మికులదృష్ట్యా మాత్రమే కాక, మనం నిర్మించవలసివున్న నూతన సాంఘిక వ్యవస్థదృష్ట్యా కూడా ఇవి ముఖ్య విషయాలే. దేశంలో ఒక నూతన సామాజిక వ్యవస్థను నెలకొల్పడానికి కాంగ్రెస్ సంస్థ బద్ధకంకణమయింది మన ఎజెండాలో పేర్కొనబడిన కార్యక్రమాలను అమలు జరిపినదాకు మన లక్ష్యం చాలావరకు సిద్ధిస్తుంది. ఈ కార్యక్రమాల పరిశీలనను శీఘ్రంగా ముగించడంలోను, వాటిని సత్వరమే అమలు పరచడంలోను మీ రందరు పూర్తిగా సహకరించాలని నా విజ్ఞప్తి."

1948 సంవత్సరం జూన్ 30 వ తేదీవాటి వరకు కార్మిక విధానంపైన తయారు చెయ్యబడిన నివేదికను సమావేశం పరిశీలించింది. కార్మికుల నిమిత్తం గృహనిర్మాణం చేసేవిషయమై ప్రభుత్వ విధానాన్ని వివరించవలసిందని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

అవసరమైన ధనసాహాయ్యాన్ని కేంద్ర ప్రభుత్వం చేసేటట్లయితే, రాష్ట్రాలలోని గృహనిర్మాణ ప్రణాళికలు శీఘ్రంగా అమలుజరగగలవని రాష్ట్రాల ప్రతినిధులు తెలియజేశారు.

చర్చకు సమాధానమిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై త్వరలోనే నిర్ణయం చెయ్యగలదనీ, ఈ లోపల రాష్ట్రాలు ఈ ప్రణాళికలను కొనసాగిస్తూ వుండాలనీ, అధ్యక్షుడు వక్కాణించాడు.

కార్మికశాఖలో పనిచేసే వుద్యోగులకు (లేబర్ ఆఫీసర్లు) కార్మిక శ్రేయస్సునకై నిర్మించబడే శాఖలలో పనిచేసే వుద్యోగులకు శిక్షణనిచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వమే ఎక్కువ బాధ్యతను స్వీకరించాలని సమావేశం అభిప్రాయపడింది.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి కార్యాలయాలను పరిపాలనారీత్యా కంట్రోల్ చేసే బాధ్యతను రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు పూర్తిగా స్వీకరించడానికి సిద్ధంగానే వున్నప్పటికీ, వాటిని నిర్వహించడానికి కాగల వ్యయాన్ని మాత్రం అవి పూర్తిగా భరించలేవని రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల కార్మికశాఖా మంత్రులు తెలియజేశారు. ఇప్పటివలెనే నూటికి 60 వంతుల ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలనీ, ఈ సంస్థవల్ల కొంత ప్రయోజనమున్నదనే విషయాన్ని తాము గుర్తించామనీ వీరు వక్కాణించారు. కొందరుమాత్రం ఈ సంస్థ నిమిత్తమవుతున్న ఖర్చును తగ్గించాలని తెలియజేశారు.

కార్మికులకు సంబంధించిన విషయాలపై రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా నివేదికలు పంపిస్తూ వుండాలని, విలంబనను నివారించే నిమిత్తం ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్లు లేబర్ కమిషనర్లు ఈ నివేదికల ప్రతులను నేరుగా "లేబర్ బ్యూరో" డైరెక్టర్‌కు పంపించాలనీ సమావేశం నిశ్చయించింది.

వ్యవసాయకూలీల స్థితిగతులనుగురించి తక్షణమే దర్యాప్తు జరగాలని సమావేశం అభిప్రాయపడింది రాష్ట్రాలలో (చీఫ్ కమిషనర్ రాష్ట్రాలతోసహా) 1200 గ్రామాలలోను, సంస్థానాలలో 600 గ్రామాలలోను ఈ దర్యాప్తు జరగాలని సమావేశం నిర్ణయించింది. ఇందునిమిత్తం దేశాన్ని 18 యూనిట్లుగా విభజిస్తారు దర్యాప్తు జరగవలసిన గ్రామాలు ఒక్కొక్క యూనిట్‌లో 100 చొప్పున వుంటవి ఒక్కొక్క యూనిట్‌కు ఒకొక్క సూపర్‌వైజర్ ఆధ్వర్యం వహిస్తారు. దర్యాప్తు చేసే నిమిత్తం ఈయనకు నలుగురు సహాయకులు (ఇన్‌వెస్టిగేటర్లు), 80 మంది డిప్యూటీ ఇన్‌వెస్టిగేటర్లు నియమింపబడుతారు. వీరుకాక, యూనివర్సిటీ విద్యార్థుల, అనధికార సంస్థల సాయంకూడా తీసుకోబడుతుంది. సంవత్సరంలోపల ఈవిచారణ ముగియగలదని భావించబడుతున్నది.

మహాబోధి దేవాలయం

యాజమాన్యం గురించి ప్రపంచ బౌద్ధ కాంగ్రెస్ సూచన

బౌద్ధ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి శిఫారసులు

కలకత్తా, జనవరి 17—

ప్రపంచ బౌద్ధ కాంగ్రెసు సర్వసభ్యసమావేశంలో బుద్ధగయాలోని మహాబోధి దేవాలయ నిర్వహణాధికారాన్ని బౌద్ధ ప్రతినిధులు కిచ్చి ఆదేవాలయానికి స్వచ్ఛగావెళ్ళి పూజించుకోడానికి బౌద్ధులకుఅవకాశం కల్పించవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని, బీహార్ ప్రభుత్వాన్ని అర్థిస్తు తీర్మానం చేయబడింది.

రాజగృహ, సారానాథ్, బుద్ధగయలలో బౌద్ధుల కాలనీలు నిర్మించబడాలని, ఇందుకుతగిన ఏర్పాటు చేయవలసిందిగా బీహార్, యు. పి., ఇండియా ప్రభుత్వాలను అర్థిస్తూ వేరొక తీర్మానం చేయబడింది.

ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ బుద్ధభగవానుడు ఉపదేశించిన ధర్మపంథాలను యథాతథంగా ప్రచారం చేయవలసిందని బౌద్ధులకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ హెచ్చరించాడు.

ఈ సభతోపాటుగనే ప్రారంభమైన అంతర్జాతీయ బౌద్ధ మహాసభ బౌద్ధ దేశాలయిన బర్మా, లంకలకు స్వాతంత్ర్యం సిద్ధించినందుకు, బుద్ధదేవుని జనని అయిన భారతభూమికి దాస్యభారం తొలగిపోయినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ తీర్మానం చేయబడింది.

ఈ సభకు బర్మాలోని మహాసంఘాధ్యక్షుడు వేలువనసయాడే అధ్యక్షత వహించాడు.

చెన్నరాష్ట్రంలోని చారిత్రకాధారాల పరిశీలన

ప్రభుత్వంచే సంఘం నియామకం

మద్రాసు, జనవరి 17—

చెన్నరాష్ట్రంలోని చారిత్రకాధారాల పరిశీలనకు క్రింది సభ్యులతో ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది:

విద్యాసంస్థల ప్రతినిధులు: శ్రీ పి వి రామానుజస్వామి (తిరుపతి ప్రాచ్య పరిశోధనాలయం). డాక్టర్ సి కున్హన్‌రాజా (అడయార్ లైబ్రరీ) జార్జి కురియన్ (మద్రాసు జియొగ్రాఫికల్ సొసైటీ) డాక్టర్ ఆర్. భాస్కరన్ (మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్).

విశ్వవిద్యాలయాల ప్రతినిధులు: ప్రొఫెసర్ వి. ఆర్. రామచంద్రదీక్షితర్ (మద్రాసు విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ ఆర్. సత్యనాథ అయ్యర్ (అన్నామలై విశ్వవిద్యాలయం)

ప్రభుత్వంచే నామినేట్ చేయబడినవారు:

దివాన్ బహదూర్ సి. ఎస్ శ్రీనివాసాచారియార్ (కన్వీనర్), టి. పి. మీనాక్షిసుందరం (మదురై), శ్రీ బాలకృష్ణనాయర్ (ప్రెసిడెన్సీ కాలేజీ) శ్రీ రాళ్ళబండి సుబ్బారావుగారు (రాజమండ్రి). రెవరెండ్ సెక్వేరా (పాలంకోట) టి చంద్రశేఖరన్ (మద్రాసు ఓరియంటల్ లైబ్రరీ)

హిందూ దేవదాయ ధర్మాదాయబోర్డు అధ్యక్షుడు, పురాతత్వవస్తు పరిశోధకశాఖ (మద్రాసు) సూపరింటెండెంట్, మద్రాసు రికార్డు ఆఫీసు క్యురేటర్ అధికార రీత్యాసభ్యులుగా వుంటారు.

ఈ పరిశీలక సంఘంవారు రాష్ట్రంలో మరుగుపడివున్న లిఖిత పుస్తకాలను పరిశోధించి భద్రపరుస్తారు. 1948 డిసెంబర్ 24 వ తేదీనుంచి మూడేండ్లవరకు ఆ పదవులలోనే ఉంటారు

కన్వీనర్‌కు నెలకు 1200 రూపాయలను అనకోరియం కింద ప్రభుత్వం మంజూరు చేసింది.

1945 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ ఆక్టులో 47 వ సెక్షన్ కింద

నోటీసు

ఈ క్రింది షెడ్యూల్‌లో వర్ణించిన పరిహద్దుల లోపున గల ప్రాంతానికి ఒక అభివృద్ధి ప్రణాళికను చెన్నపురి నగరాభివృద్ధి సంఘం ట్రస్టీలబోర్డువారు ఏర్పరచినట్లు ఇందుమూలంగా ఎల్లరకు తెలియజేయడమైనది:

2. నం. 160, మౌంట్‌రోడ్, మద్రాసులోని బోర్డు కార్యాలయానికి కార్యాలయం పనిచేయు రోజులలో, ఏ రోజునైనా, కార్యాలయం పనిచేయు వేళలలో (పగలు 11 గంటలకు సాయంకాలం 5 గంటలవరకు) వెళ్లి, ఈ ప్రణాళికనుగురించిన సమస్త వివరాలను, ఈ క్రింది డాక్యుమెంట్లతో సహా ఉచితంగా పరిశీలించవచ్చును.

(ఏ) ఈ ప్రణాళిక తాలూకు డ్రాఫ్ట్ క్లాజులు

(బి) ఈ ప్రణాళికకు సంబంధించిన ప్రాంతం మ్యాప్ (ప్లాన్ నం. 1)

(సి) ఈ సందర్భంలో సంపాదించవలసిన భూమినిగురించి ఒక స్టేట్‌మెంట్.

(డి) బెటర్‌మెంటు ఫీజు రాబట్టుకోదలచిన ప్రాంతాన్నిగురించి ఒక స్టేట్‌మెంట్.

3. పై 2 వ పేరాగ్రాఫ్‌లో (ఏ) మొదలు (డి) వరకుగల అంశాలలో సూచితమైన డాక్యుమెంట్ల కాపీలను రొక్కరూపంగా రు. 2/- (రెండు రూపాయలు మాత్రమే) బోర్డ్ చెయిర్మన్‌కు చెల్లించి పొందవచ్చును. ఈ ప్రణాళికలో ఒకభాగం అయిన ప్లాన్ నం. 2 తాలూకు కాపీనికూడా కాపీ ఒకటికి రు 2/- చొప్పున చెయిర్మన్‌కు చెల్లించి పొందవచ్చును

షెడ్యూల్

ఈ ప్రాంతం సరిహద్దులు

ఉత్తరాన, టి. నగర్ డ్రెయిన్, ఆర్. ఎస్ నం 5793 ఆఫ్ మైలాపూర్ (టి నగర్)

తూర్పున, వెంకటనారాయణ రోడ్, ఆర్ ఎస్. నం 6748 ఆఫ్ మైలాపూర్ (టి. నగర్)

దక్షిణాన, మౌంట్‌రోడ్ (ఫీల్డ్‌నంబర్లు, 10 నుంచి 14 ఆఫ్ గవర్నమెంట్ ఫారం)

పశ్చిమాన, సైదాపేట డ్రెయిన్.

చెన్నపురి నగరాభివృద్ధి ట్రస్టీలబోర్డుకై. ఈ బోర్డు తరఫున నా సంతకంతో 31 డిశంబర్ 1948 ని జారీచేయబడినది

కె. కె. నంబియార్,

NC 30—12 చెయిర్మన్ 31-12-48.

ఆంధ్రరాష్ట్రవార్తలు

"త్వరలోనే ఆంధ్రరాష్ట్ర సంసిద్ధి తథ్యం"

ఆచార్య రంగా విశ్వాసం

మంగళగిరి, జనవరి 17—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు ...

దార్ కమిటీ నివేదికపై మద్రాసు అసెంబ్లీలో తీర్మానం

కొంతకాలం వాయిదాకు కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం నిర్ణయం

మద్రాసు, జనవరి 18—

సర్ చందూలాల్ త్రివేది

"ప్రజాప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి మనజాలదు"

మంత్రి శ్రీ మాధవమేనన్ ప్రసంగం

మదనపల్లి, జనవరి 12—

త్యాగబ్రహ్మ విశిష్టత

తిరువాడి ఆరాధనోత్సవాలలో శ్రీ వి. వి. రాజమన్నారుగారి ప్రారంభోపన్యాసం

తిరువాడి, జనవరి 16—

"శ్రీ త్యాగరాజ దేవం ..."

తిరువాడిలోని సంగీత కార్యక్రమాలు

పిడుగురాళ్ల

మదనపల్లి

చీరాల

తాడేపల్లిగూడెం

వైభవోపేతంగా ప్రొద్దుటూరు మునిసిపల్ హైస్కూలు రజతోత్సవం

ప్రొద్దుటూరు, జనవరి 12—

19 వ ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభలు

నాటికల పోటీ ప్రదర్శనాలు

ఏలూరు, జనవరి 15—

విలూరు

ఆహ్వాన సంఘం ఎన్నిక

ఏలూరు, జనవరి 15—

అఖిలభారత దంతవైద్యుల మహాసభ

కలకత్తా, జనవరి 17—

విపణి వీధి

నవనను రేటు

మద్రాసు, జనవరి 18—

అమ్మకం పన్ను	రు. అ. పై.
నవరం చిల్లరధర	75 0.0
హైస్లా బంగారం	116 4 0
మూపా బంగారం	114 12.0
వెండి వందతులాలు	182. 0.0
వెండి తులం	1-13-6

వేరుశెనగ గింజలు

(581 వీసెలు) మెసిన్ ఎరుపు కొత్త బజారు ధర		147. 8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		319. 0.0

కొబ్బరినూనె

(38 వీసెలు) గల డబ్బి 1 కి	33-0.0	34. 0.0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	90-0.0	93. 0.0

ఆముదం

(500 వీసెలు) బారువ	335. 0.0	340. 0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, జనవరి 17—

నేటి ఓపెనింగు	32,88
నేటి క్లోజింగు	32.37

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ పంచమి బుధవారం జనవరి 19-వ తేదీ

పంచమి పగలు 1.45 గంటలవరకు

ఉత్తర నక్షత్రం రాత్రి 5.40 గంటలవరకు

వర్జ్యం: తె 4.32 నుండి 6.2 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, జనవరి 20]

విజయవాడ

మద్రాసు

జనవరి 26 వ తేదీ

స్వాతంత్ర్య దీక్ష పునశ్చరణ దినోత్సవం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ హెచ్చరిక

విజయవాడ, జనవరి 17—

కాంగ్రెసువాదులపై విధినిషేధాలు

రాష్ట్రపతి ఆదేశం

మద్రాసు, జనవరి 17—

కాంగ్రెసు వాదులకు సత్ప్రవర్తనగురించి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఇలా ఆదేశించారు:—

ప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను శిఫారసు చేయడమేమి, ఎగుమతి, దిగుమతి పర్మిట్లకు, దుకాణాల లైసెన్సులకు శిఫారసు చేయడమేమి, తామే ఇందుకు దరఖాస్తులు దాఖలుచేయడమేమి, ఏ ప్రభుత్వోద్యోగినైనా, ముఖ్యంగా కార్యనిర్వాహక, న్యాయ విచారణ పోలీసుల శాఖలకుచెందిన సివిల్, మిలిటరీ శాఖలకుచెందిన ఉద్యోగులను తమ పనులు చేసిపెట్టమని, తమకు కావలసిన వారికి పనులు చేసిపెట్టమని కోరడమేమి ఎంత మాత్రం తగదు. కాంగ్రెస్‌వాదులకు ఇది తగదు.

ట్రాన్స్‌పోర్టు కమిటీలకు, ఇటుల లైసెన్సింగ్ బోర్డులకు, తదితర ఉపసంఘాలలోను సభ్యులుగా ఎన్నికయిన కాంగ్రెసువాదులు తమ అధికారాన్ని దుర్వినియోగించుకోడమో, తమ స్నేహితులు లాభంపొందేటట్లు చేయడం జరుగుతున్నదని కాంగ్రెసు సంఘాలకు చాలా ఎక్కువగా రిపోర్టులు వస్తున్నవి. ఇటి ఆరోపణలకు ఎంతమాత్రం అవకాశం లేకుండా ఆ సంఘాలకు ఎన్నుకొనబడిన సభ్యులు సంచరించాలి. అలా కానిపక్షంలో అట్టి సంఘాలలో సభ్యత్వాలను కాంగ్రెసువాదులు స్వీకరించరాదని శాసించవలసివస్తుంది.

లంచగొండితనం, బ్లాక్‌మార్కెట్ వ్యాపారాలను గురించి ప్రతిచోటా విశేషంగా ఆరోపణలు అందజేయబడినవి. అవకాశం లభించినపుడెల్ల ఇట్టినేరాలు చేసినవారిని ప్రభుత్వానికి కాంగ్రెసువాదులు పట్టి యివ్వాలి. ఇట్టినేరాలు తమపై ఆరోపించడానికి వీలులేనంత పరిశుద్ధంగా కాంగ్రెసువాదులు వున్నపుడే వీటిని చేసినవారిని తాము పట్టించి యివ్వడం సాధ్యపడుతుంది. లంచాలకు దూరంగా వుండి, కలంపుల్ల మొదలు కొని, మోటారుకారువరకు దేన్నీ బ్లాక్‌మార్కెట్‌లో ఖరీదుచేయకుండా కాంగ్రెసువాదులు జాగ్రత్త పడాలి ఇట్టి పనులు అక్రమమైనవని, ఇవి ఘోరమైన నేరాలని ప్రతివారికీ తెలుసు. అయితే వ్యామోహంలో పడిపోయి, వీటికి పాల్పడుతూ వుండడం జరుగుతున్నది. అందుచేత, పరిశుద్ధ వర్తనులుగా రాణించడానికి సర్వదా ధర్మ మార్గాన్నే కాంగ్రెసువాదులు నడవాలి.

ప్రభుత్వోద్యోగులవద్ద, మంత్రులవద్ద తమకుగల ప్రాబల్యాన్ని వినియోగించుకొని స్వలాభం పొందించాలన్న ఆపక్తిని మొదలంట పీకివేయాలి. ఇట్టి కాంగ్రెసు వాదులను తమదరికి, తమ కార్యాలయాలదరికి చేరనివ్వకుండా తగు కట్టుదిట్టాలుచేస్తూ, ఒకవేళ రావడం సంభవించినా పరిపాలనా వ్యవహారాలలో వారు జోక్యం కలిగించుకోడానికి అవకాశమివ్వకుండా మంత్రులు తగు జాగ్రత్త తీసుకోవాలి.

"ఇట్టి విషయాలలో కాంగ్రెసువాదులు అనవసరంగా జోక్యం కలిగించుకోవడం జరిగినపుడు ఆ విషయాలను వివరంగా రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలకు మంత్రులే తెలియజేయాలి.

"ఇదివరలో కాంగ్రెసు సంస్థలో వివిధవర్గాలకు చెందినవారు చేరివున్నప్పటికీ, అదంతా ఏక సంస్థగా ఎంతో చక్కగా స్వాతంత్ర్య సమరం సాగుతున్నసమయంలో పనిచేసింది. కాని, స్వాతంత్ర్యం లభించడంతోనే, కాంగ్రెసువాదుల లోనే పార్టీలు, ముఠాలు బయలుదేరడం ఆశ్చర్యకరమైన విషయం; శోచనీయమైన పరిణామం. ప్రతివిషయం అది చిన్నదైతేనేమి, పెద్దదైతేనేమి, మర్దనపడుతున్న పక్షాలు మంత్రులను, ఉద్యోగులను కలుసుకోడం, పరస్పర విరుద్ధమైన సిఫారసులు తెలియజేసి మంత్రులను ఇబ్బందిపెట్టడం జరుగుతున్నది.

ఇట్టి చర్యల ఫలితంగా పరిపాలనలోనే చీలికలు బయలుదేరడంకూడా సహజమే. అంతేకాక, పీతిపరితంగా ఒక సినిమా నిర్మాణం, ఒక వ్యవసాయానికి లైసెన్సు లివ్వడం మున్నగు అల్ప విషయాలలో మంత్రులలో కూడా చీలికలు బయలుదేరుతుంటాయి. ఇట్టి చర్యలను అరికట్టడం మూలంగా కాంగ్రెస్‌వాదులు కాంగ్రెస్‌లో ఐకమత్యాన్ని చేకూర్చడమేకాక కాంగ్రెస్‌కు ఎట్టి కళంకం లేకుండా చేయగలుగుతారు.

గుఱ్ఱపు పందాలలో చీట్లుకట్టడంపై నిషేధం

మద్రాసు, జనవరి 18—

గుఱ్ఱపు పందాల స్టేడియంలో చీట్లుకట్టడాన్ని నిషేధించడానికిగాను ప్రభుత్వం తయారుచేసిన మద్రాసు పోలీసుచట్టం సవరణబిల్లును మంత్రి శ్రీ భక్తవత్సలం నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించారు. దీనిపై చర్చజరిగిన సందర్భంలో అనేకమంది సభ్యులు మాట్లాడుతూ వచ్చే ఏడాది గుఱ్ఱపు పందాలకు ఈ శాసనాన్ని అమలుపరచాలని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు.

అంతకుముందు మంత్రి శ్రీ మాధవమీనన్ ప్రతిపాదించిన ఆనీయ సంతానంబిల్లును సభ్యులు ఆమోదించారు.

(6 వ కాలం తరువాయి)

గత మూడు నెలలుగా కృష్ణాజిల్లాలో 25 మంది కాంగ్రెసువాదులు హత్యచేయబడిన మాట నిజమేనా? అని శ్రీ కాశేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు సభానాయకుడు ఇలా సమాధానం చెప్పారు:–

"ఈ విషయాన్నిగురించి మీరే ప్రభుత్వానికి తెలియజేశారు. తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పరిస్థితుల క్లిష్టతను ప్రభుత్వం గుర్తించింది."

గెజెటెడ్ ఉద్యోగులు

మద్రాసు, జనవరి 18—

"గెజెటెడ్ ఉద్యోగులను స్వస్థలాలలో (జిల్లాలు) ఉద్యోగులుగా నియమించడం మంచిది కాదని ప్రభుత్వం నిర్ణయించింది. కాని అత్యవసర పరిస్థితులలో ఇది ఉల్లంఘించడం జరిగింది" అని శ్రీ కె. టి. కోసలరాం ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పారు.

"దేశకాల పరిస్థితులకు అనుగుణంగా వాణిజ్యవేత్తలు వ్యవహరించాలి"–రాష్ట్రపతి ఉద్బోధ

మద్రాసు, జనవరి 18—

"దేశంలో కమ్యూనిస్టు, సోషలిస్టు విప్లవ ప్రారంభ సూచనలు కనిపిస్తున్నవి. దేశ కాల పరిస్థితులకు అనుగుణంగా మనం వ్యవహరించనిచో, అవి వెల్లువలై దేశాన్ని ముంచివేయగలవు. కనక దేశకాల పరిస్థితులకు తగినట్టుగా మనదృక్పథాన్ని మార్చుకోవాలి" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు చెన్నపురి వాణిజ్యవేత్తల, వణిక్ప్రముఖుల సభలో హెచ్చరించారు.

"కాలం ఒక్కటిగ శిలకాలం వుండదు పూర్వ అభిప్రాయాలకు, పురాతన వ్యవస్థకు ప్రస్తుతం తావులేదు. అహింసాయుత కమ్యూనిస్టు సమాజ వ్యవస్థ స్థాపనావశ్యకతను గురించి గాంధీజీ మనకు హెచ్చరికచేశారు కనక ముందు రాబోవు కమ్యూనిస్టు-సోషలిస్టు విప్లవ ప్రవాహంలో మనం పూర్తిగా కొట్టుకొనిపోయి నామరూపాలు లేకుండా పోవడంకంటె ఇప్పటినుంచి మన దృక్పథంలో మార్పు తెచ్చుకొని, ముందు పరిస్థితులకు తగిన వాతావరణాన్ని ఏర్పరుచుకోవడం ఆత్యవసరం" అని కూడా డాక్టర్ పట్టాభిగారు చెప్పారు.

చెన్నపురిలోని ఆరు వాణిజ్య మండలుల సభ్యులు, నిన్న సాయంకాలం రాజాజీహాలు ప్రక్కనవున్న ఉద్యానవనంలో రాష్ట్రపతి గౌరవార్థం విందుచేశారు. అనేకమంది పురప్రముఖులు, అధికారులు ఈ విందులో పాల్గొన్నారు.

ఆంధ్రా వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ గుంటూరు నరసింహారావుగారు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. దక్షిణ భారత వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ టి ఎస్. కాచిపకేశన్ సన్మాన పత్రాన్ని చదువుతూ పరిశ్రమలను జాతీయం చేయడంలో ప్రభుత్వం ధోరణిని విమర్శించారు. కామపాదసాగర ప్రాజెక్టు వాయిదా వేయడాన్ని నిరసించారు.

తరువాత రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు ఇంగ్లీషులో దాదాపు ఒక గంటసేపు ఉపన్యసించారు.

పరిశ్రమలను జాతీయం చేయడంలో ఇండియా ప్రభుత్వం విధానం చాలా సక్రమంగాను, సముచితంగాను వున్నదని సకారణంగా నిరూపించారు వ్యక్తిగత యాజమాన్యాన వ్యాపారాభివృద్ధికి కావలసినన్ని అవకాశాలు వున్నవని వివరించారు.

వణిక్ప్రముఖులందరు ప్రభుత్వానికి తోడ్పడాలని, దేశంలో "వర్తక వ్యాపారాలలో వణిక్ప్రముఖుల నైతికప్రమాణం" అభివృద్ధి చెందాలని విజ్ఞప్తి చేశారు.

దేశంలో బ్రిటిష్ పరిపాలన వ్యాప్తిజరిగిన తరువాత, బ్రిటిష్ వాణిజ్య వర్తకాలకు కూడా వ్యాప్తిజరుగుతుందని అన్నారు. ఇండియా వర్తక ప్రముఖులు దేశంలో వర్తకవాణిజ్యాలను పెంపొందజేయాలని, ఇంతవరకు భారతీయులు "దుబాసీలు"గాను, "కమీషన్ ఏజెంట్లు"గాను వుంటున్నారని, ఇకనుంచి "సరుకుల పంపిణీదారులు"వలె గాకుండా "సరుకుల ఉత్పత్తిదారులుగా" ముందుకు రావాలని అన్నారు. ప్రభుత్వానికి వాణిజ్యసంఘాలు అండగా నిలబడవలసిన ఆవశ్యకతను వివరించారు.

"రవి అస్తమించని సామ్రాజ్యంలో, ప్రజా స్వామికంపేరుతో, వర్తక వాణిజ్యాల నెపంతో బ్రిటిష్ వర్తకులు, కంపెనీ యజమానులుగా, గవర్నర్లుగా, సిపాయిలుగా ఎలా వ్యవహరించింది" ఉదాహరణరూపంగా డాక్టర్ పట్టాభిగారు చెప్పారు. ఈ సందర్భంలో ఆయన ఇలా అన్నారు:

"గిడ్డంగి కట్టుకుంటామని చంద్రగిరి రాజావద్ద అనుమతి పొంది చెన్నపట్టణం సముద్రతీరంలో చిన్నభవనం కట్టారు. చుట్టూ పెద్దగోడ, కందకం, కాపలాదారులను పెట్టుకొన్నారు. కొంత కాలానికి కాపలాదారు సైనికుడయాడు. గిడ్డంగి ప్రభుత్వ కార్యాలయంగా మారింది. గిడ్డంగి ఖామందు గవర్నరు అయినాడు. మనం బానిసలమైనాము. కాని, ఈ పరిస్థితి నేడు మొదలంట మార్పు చెందుతున్నది. ఇప్పుడు సిపాయిలేడు. గవర్నరు లేడు. కాని పాతభవనం, దానిలోని ఆఫీసు అక్కడ వున్నవి."

ఇండియాలోని వర్తక పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ "ఒకరినొకరు మోసగించాలనే దృక్పథంతో" బజారు వ్యాపారం జరుగుతున్నందువల్ల సహకారసంఘాల అభివృద్ధికి తీరనినష్టం జరుగుతున్నదని కొలతలలోను, తూకంలోను, ధరలలోను వర్తకులు చేసే మోసాలు, అవలంబించే విధానాలను ఉదాహరణలలో చెప్పారు. దేశంలో వర్తకవాణిజ్యాల అభివృద్ధికి నీతివర్తనప్రమాణాలు పెంపొందాలని అన్నారు.

పరిశ్రమలను జాతీయం చేయడంలో ప్రభుత్వం చాలా తొందరగా వ్యవహరిస్తున్నదని చెప్పేవారంతా, ప్రభుత్వం చాలా మందకొడిగా వ్యవహరిస్తున్నదని జరుగుతున్న విమర్శనలను పరిశీలించారా? అని ప్రశ్నించారు. దేశంలోని వర్తక వాణిజ్య ప్రముఖులు ప్రభుత్వంతో సహకరించడం లేదని, దానికి ప్రభుత్వంవారి "అప్పుల ప్రణాళిక" దిగ్విజయం కాకపోవడమే ఉదాహరణ అని పేర్కొన్నారు.

ఈ సందర్భంలో వివిధ పరిశ్రమల విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం, రిజర్వుబ్యాంకిని జాతీయం చేయడం, కేంద్ర పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థను నిర్మించడం, శరణార్థుల సముద్ధరణ ప్రణాళికను కొనసాగించడం, దామోదరలోయ స్కీమును నిర్వహించడం మొదలైనవాటిని వివరించి, వీటివిషయంలో ప్రభుత్వం చాలా సహృదయపూర్వకంగా ప్రవర్తించిందని ప్రభుత్వవిధానాన్ని డాక్టర్‌గారు సమర్థించారు.

పరిశ్రమలను జాతీయం చేయడం పారిశ్రామికోత్పత్తి జరుగుతుందనే విమర్శనకు సమాధానం చెబుతూ "ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పరిశ్రమలలో పనిచేస్తున్న నిపుణులను, తదితరులను తొలగించలేదు. కాగా వీటి కంట్రోల్ విచ్ఛిన్నమాత్రం మారుతుంది" అన్నారు. డబ్బు వెంట్ల పంపిణీ ...... అంటూ ఇలా చెప్పారు —

"కేపిటలిస్టుల మితిమీరిన లాభాలే కమ్యూనిస్టు, సోషలిస్టు విప్లవాలకు మూలకారణం. నానాటికి తీవ్రంగా పరిణామం చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేపిటలిస్టులు ప్రవర్తించని నాడు, "ఒకవర్గంగా" వారి మనుగడకే ప్రమాదం రాగలదని సూచనలు కనిపిస్తున్నవి. మీరు అభివృద్ధి చెందాలన్నా, విప్లవం వెల్లువలై దేశాన్ని ముంచెత్తరాదన్నా, దాని దారుణ ఫలితాలు కొంతవరకైనా తగ్గాలన్నా, మీరు దానిలోని గూఢమైన స్వభావాన్ని గ్రహించాలి వాటి తీవ్రతను గుర్తించాలి. వాటి కోరలను తీసివేయగల స్థితిలో మీరు వుండాలి.

"వ్యక్తిగతమైన ఆస్తినిగురించి అభిప్రాయాలు మారిపోతున్నవి. కష్టించేవాడే అనుభవించాలనే దృక్పథం బలపడుతున్నది పూర్వులు సంపాదించిన దాన్ని అనుభవిస్తూ కాలం వెళ్ళబుచ్చదలచినవారికి తావులేకుండా పోయేకాలం రాబోతున్నది ఈ శక్తులు చైనాలో జయంపొందినట్టు భావించవచ్చు. బర్మాలో కూడా వీటి విజృంభణ ప్రారంభమైంది బర్మాలో భూములను జాతీయంచేస్తూ, ఎంత తక్కువ పరిహార మివ్వ గోరుతున్నారో గమనించండి.

"విప్లవ దుష్ఫలితాలను అనుభవించకుండా, పరిస్థితులకు అనుగుణంగా ఇండియా మార్పు చెందిందనే ఖ్యాతి కలిగేటట్టు మనం చూచుకోవాలి."

గాంధీ జాతీయ స్మారకనిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని కూడా విజ్ఞప్తిచేశారు. ముస్లిం వాణిజ్య మండలి అధ్యక్షుడు మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ అభినందనలతో సమావేశం ముగిసింది.

బందరులో రాష్ట్రపతి కార్యక్రమం

(మన విలేఖరి)

బందరు, జనవరి 1[illegible]—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు 21 వ తేదీన బందరు వచ్చినప్పుడు అఖండ సన్మానం చేయడానికి శ్రీ కె. వి. రమణయ్య నాయుడుగారి అధ్యక్షతకింద ఒక సన్మాన సంఘం ఏర్పాటు అయినది రాష్ట్రపతి సన్మానానికి వీరు ఈ కింది కార్యక్రమాన్ని నిర్ణయించారు.

21 వ తేదీన విజయవాడనుంచి కారులో బయల్దేరి పదిన్నరకు బందరుకు వస్తారు త్రోవలో వివిధ గ్రామాలవారు సన్మానపత్రాలు సమర్పిస్తారు. మచిలీపట్టణం మునిసిపల్ హద్దు నుంచి బందరు పురవీధులలో ఊరేగింపు (పదకొండున్నర వరకు) జరుగుతుంది. తరువాత పురపాలక సంఘ సన్మానం భోజనాల అనంతరం కారులో బయలుదేరి తిరిగి విజయవాడ బయలుదేరి వెడతారు.

22 వ తేదీ ఉదయం విజయవాడనుంచి తిరిగి కారులో బందరు వస్తారు. పదిన్నరకు ఆంధ్రా ఇన్సూరెన్స్ కంపెనీని సందర్శిస్తారు. పన్నెండు గంటలవరకు వివిధ ప్రముఖులతో సంప్రతింపులు భోజనాల అనంతరం కాంగ్రెస్ సేవకులను, ప్రచారకులను కలుసుకొంటారు. సాయంకాలం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సన్మానం జరుగుతుంది. తరువాత బృందావన టాకీస్‌లో ఆహ్వానసంఘం తరఫున తేనీటివిందు జరుగుతుంది.

నాలుగు గంటలనుంచి ఆరు గంటలవరకు ఆంధ్రా బ్యాంకి రజతోత్సవం. రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు పతాక ప్రతిష్ఠాపన చేస్తారు. శ్రీ ప్రకాశంగారి అధ్యక్షతన జరిగే సమావేశంలో ఆంధ్రా బ్యాంకివారు రాష్ట్రపతికి సన్మానపత్రం సమర్పిస్తారు రాత్రి ఎనిమిది గంటలవరకు బహిరంగసభ జరుగుతుంది.

23 వ తేదీన డాక్టర్ పట్టాభిగారు బందరు నుంచి బయలుదేరి పశ్చిమ గోదావరి పర్యటనకు వెడతారు.

సన్మానసంఘం

11 వ తేదీ సాయంత్రం 5 గంటలకు టౌను హాలులో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి సన్మానంచేసే సందర్భంలో పౌరులతరపున బహిరంగసభ జరిగింది శ్రీ కె వి రమణయ్య నాయుడుగారు అధ్యక్షత వహించారు. ఈ దిగువ వారితో సన్మాన సంఘం ఏర్పాటు చేయబడింది:

(1) కె. వి. రమణయ్యనాయుడు, (2) డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుత రామయ్య. (3) శ్రీ కృష్ణమూర్తి వారణాసి. (4) మిస్టర్ హుమాయూన్ సాహెబ్ (5) శ్రీ దుల్లా వెంకట రమణమ్మ (6) శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి. (7) శ్రీ కె. శ్రీనివాసన్. (8) శ్రీ జె. వి. ఆర్. శర్మ. (9) శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి. (10) శ్రీ కిలారు త్రిపురాంబ (11) శ్రీ పిళ్ళారిశెట్టి పార్థసారథి నాయుడు. (12) శ్రీ ఏలేశ్వరపు కృష్ణమూర్తి. (13) శ్రీ విన్నకోట రామలింగం. (14) శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడు. (15) శ్రీ కాశీనాధుని పూర్ణ మల్లికార్జునుడు. (16) శ్రీ కొడాలి ఆంజనేయులు

ఈ ఆహ్వాన సంఘానికి శ్రీయుత కె వి రమణయ్య నాయుడుగారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

రాజమహేంద్రవరంలో ఏర్పాట్లు

రాజమండ్రి, జనవరి 17—

నేడు రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఈ పట్టణానికి ఈ నెల 20 వ తేదీని రానున్న

"స్వలాభాపేక్ష తగ్గాలి"

ఆర్థిక సమస్యల పరిష్కారానికి రాష్ట్రపతి సూచన

మద్రాసు, జనవరి 17—

"నూతన రాజ్యాంగం ప్రకారం త్వరలోనే ఎన్నికలు జరగనున్నవి. 17 కోట్ల మందికి ఓటింగ్ హక్కు కలుగుతుంది. అప్పుడు మీరు ఓ ప్రభుత్వాన్ని ఏర్పరచుకొంటారు" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు మద్రాసు ప్రాంత మిలిటరీ ఇంజనీర్ సర్వీస్ సివిల్ ఉద్యోగుల సంఘంవారు నిన్న సాయంకాలం ఆవడిలో సన్మాన పత్రం సమర్పించినప్పుడు చెప్పారు.

నూతనంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని అప్రమత్తతో కాపాడుకోవాలని. తమను ఒత్తిడిచేస్తారేమో అన్నభయంతో, విరికితనంగా తమ నియోజకాధికారాన్ని ప్రజలు దుర్వినియోగం చేయరాదని హెచ్చరికచేశారు. తమ ఓటువిలువను గ్రహించి, తమ అభీష్టంప్రకారం, దానికితగిన ప్రతినిధిని కలిగించాలని అన్నారు

ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించినా, అన్నవస్త్రాల సమస్య ఇంకా పరిష్కారం చేసుకోవలసి వున్నదని, లాభదృష్టితో వ్యవహరించినంతవరకు ఈ సమస్యలను పరిష్కరించడం సులభం కాదని హెచ్చరికచేశారు కనక, సమష్టి సహకారంతో దేశంలో అధికోత్పత్తిని సాగించాలని వివరించారు. లాభాల ఎంపిణీ సమానంగా జరిగిననాడు అధికోత్పత్తి సాధనకు ప్రజలు పూనుకోగలరనికూడా అన్నారు

ఆంధ్ర మహిళాసభ సన్మానం

మద్రాసు, జనవరి 18—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారికి ఆంధ్రమహిళాసభవారు నిన్న సాయంకాలం సన్మానంచేశారు, శ్రీ కామరాజనాడార్‌తో కలిసి డాక్టర్ పట్టాభిగారు సేలంనుంచి నిన్న ఉదయం చెన్నపురి వచ్చారు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారుకూడా రామేశ్వరంనుంచి నిన్న ఉదయం చెన్నపురివచ్చారు.

ఆంధ్ర మహిళాసభ సన్మానసభలో డాక్టర్ పట్టాభిగారు ఉపన్యసిస్తూ హిందూలా సంస్కరణ బిల్లుపై ఇండియా పార్లమెంటు ఈ దఫా సమావేశంలో చర్చ జరగదని అన్నారు. కారణం నేపటినుంచి ఇండియా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరుగుతవని వివరించారు, ఆ బిల్లుద్వారా సాధింపదలచిన సంస్కరణలను ఎన్నికల ప్రణాళికలో నమోదుచేసి ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలనికూడా అన్నారు.

భారత మహిళ లందరూ సంఘీభావంతో తమ సమస్యల పరిష్కారానికి సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి డాక్టర్ ముత్తు లక్ష్మిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీమతి దుర్గాబాయమ్మగారు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. అఖిల భారత మహిళాసభ సభ్యురాలు శ్రీమతి సావిత్రి రాజన్ మాట్లాడుతూ హిందూలా సంస్కరణబిల్లు తయారై శాసనం కావాలని అన్నారు. బేగం అమీరుద్దీన్, శ్రీమతి ఇందిరా నేన్‌గార్లుకూడా ఉపన్యసించారు.

ఆంధ్రబ్యాంకి రజతోత్సవం

శ్రీ మున్షి, రఫీ అహ్మద్ కిద్వాయ్ ప్రభృతుల కార్యక్రమం

(మన విలేఖరి)

బందరు, జనవరి 18—

ఆంధ్రబ్యాంకి రజతోత్సవం జనవరి 23, 24 తేదీలలో ఇక్కడ జరుగుతుంది. 23 వ తేదీ ఉదయం తొమ్మిదిన్నరగంటలకు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేస్తారు. సాయంకాలం 4-30 లకు జరిగే సమావేశానికి మంత్రి శ్రీ చంద్రమౌళిగారు అధ్యక్షత వహిస్తారు. మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ఉపన్యసిస్తారు.

24 వ తేదీ ఉదయం 8-30 శ్రీ కె ఎం. మున్షి. కేంద్రప్రభుత్వం మంత్రి రఫీఅహ్మద్ కిద్వాయ్ గార్లకు ఆంధ్రాబ్యాంకివారు సన్మానం చేస్తారు 9 గంటలకు బహిరంగసభ జరుగుతుంది. శ్రీ మున్షీ అధ్యక్షత వహిస్తారు. మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు, శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు (ఎం ఎల్. ఏ), శ్రీమతి అమ్మన్నరాజా (మద్రాసు అసెంబ్లి డిప్యూటీ స్పీకర్) శ్రీ బి. ఎస్ మూర్తి (ఎమ్ ఎల్. ఎ.). శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగార్లు ఉపన్యసిస్తారు. మధ్యాహ్నం 3-30 గంటలకు ఆంధ్రబ్యాంకి సంస్థాపకుడు, రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి చిత్రపటాన్ని మిస్టర్ కిద్వాయ్ ఆవిష్కరిస్తారు. ఈ సమావేశానికి శ్రీ మున్షీ అధ్యక్షత వహిస్తారు. శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్. శ్రీ ఖాసా సుబ్బారావు ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు ఉపన్యసిస్తారు

ఈ ఉత్సవాల సందర్భంలోనె శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి పాటకచ్చేరి, కవిసమ్మేళనం "సత్యం-సౌదామిని" గార్లచే కూచిపూడి భరత నాట్య ప్రదర్శనం వగైరాలు జరుగుతవి

అలిండియా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారికి, 24 వ తేదీని రానున్న రాష్ట్రపతికి సన్మానం చెయ్యడానికి తీర్మానిస్తూ, యిందు నిమిత్తం వెయ్యరూపాయలు మంజూరుచేశారు.

శ్రీయుతులు కళా వెంకట్రావు, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగార్లను సన్మానం చెయ్యడానికి పట్టణ కాంగ్రెస్ కమిటీ తరపున సభ సన్నాహాలు జరుగుతున్నవి.

రాష్ట్రపతి శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

కాకినాడలో పౌరసన్మానం

కాకినాడ, జనవరి 17—

రాష్ట్రపతి ఈ నెల 24 వ తేదీ రాత్రికి రాజమండ్రినుంచి యిక్కడికి రానున్న సందర్భంలో 25 వ తేదీ ఉదయం ఆయనకు పట్టణ మునిసిపాలిటీవారు పౌరసన్మానం చేస్తారు ఆయన యిక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తారు.

జిల్లా, తాలూకా ఆహార సంఘాల పునరుద్ధరణకు మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు జనవరి 18—

జిల్లా, తాలూకా ఆహార సంఘాలను పునర్నిర్మాణం చేయాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిందని ఆహార శాఖామంత్రి డాక్టర్ రాజన్ నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు. గ్రామ ఆహార సంఘాల పునర్నిర్మాణంమాత్రం జరగదనికూడా ఆయన వివరించారు.

నేటి ఉదయం మద్రాసు అసెంబ్లీ సమావేశం ప్రారంభమైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్. నాగరాజ మణిగర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి డాక్టర్ రాజన్ పై ప్రకటన చేశారు. జిల్లా తాలూకా ఆహార సంఘాలు అన్ని ఉద్దేశ సమావేశమౌతవని, ఇవి కేవలం సలహా సంఘాలు మాత్రమేనని అధికార నిర్వహణ కమిటీలుమాత్రం కావనికూడా చెప్పారు.

అయితే ప్రభుత్వ ధాన్యసేకరణలో గ్రామీణులు ఎందుకు తోడ్పడగలరని ప్రభుత్వం ఆశిస్తున్నది? అన్న ప్రశ్నకు సమాధానంగా ఇలా అన్నారు:—

"ధాన్యసేకరణకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏజన్సీలు కొన్నివున్నవి. వీనికితోడు గ్రామీణుల సహాయాన్నికూడా ప్రభుత్వం తీసుకుంటుంది అయితే గత ఏడాది ఆహారపదార్థాల కంట్రోల్సును అమలుపరచిన సందర్భంలో, గ్రామ ఆహార సంఘాలవలన సహాయం జరగకపోగా, లేనిపోని ఆటంకాలు కలగడానికి అవకాశం కలిగింది కనక గ్రామ ఆహారసంఘాల పునర్నిర్మాణం విషయం ఆలోచించకూడదని నిర్ణయించుకొన్నాము."

ఈ సందర్భంలోనే మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఇలా అన్నారు.

"జిల్లా, తాలూకా ఆహార సంఘాలను పునర్నిర్మాణం చేయమని జిల్లాకలెక్టర్లకు ఉత్తరువులు జారీ చేయబడినవి. కాంగ్రెసు కమిటీలు, వర్తక సంఘాలు, వాణిజ్య సంఘాలు, సహకార సంఘాలు, మిల్లర్లుసలహాలు తీసుకొని ఈ కమిటీల నిర్మాణం కలెక్టర్ల అభీష్టానికి వదిలివేయబడింది. ధాన్య సేకరణకు తోడ్పడగల రైతుల సంఘాలు వున్నారని, కలెక్టరుకు నమ్మకంగితే వారినికూడా సంప్రతించడం జరుగుతుంది."

గ్రామ ఆహార సంఘాల పునర్నిర్మాణం జరగకుండా చేయడం సబబేనా అన్న ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ రాజన్ ఇలా అన్నారు:

"గ్రామాలలో అనేక కక్షలు, పార్టీలు వున్నవి ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా వారిని ఐక్యం చేసి సమష్టి మార్గానికి తేవడం సాధ్యంకాలేదు గ్రామాలలో ప్రజలు తగాదా లాడుతుంటూ వుంటే ఆకలితో ప్రజలు బాధపడటాన్ని ప్రభుత్వం సహించదు"

కృష్ణా జిల్లాలో కాంగ్రెస్‌వాదుల హత్యలు

అసెంబ్లీలో ప్రశ్నలు

మద్రాసు, జనవరి 18—

"కృష్ణాజిల్లా కాంగ్రెసువాదులను ప్లాను ప్రకారం కమ్యూనిస్టులు హత్యచేస్తున్నట్టు ప్రభుత్వానికి ఫిర్యాదులు వస్తున్నవి కమ్యూనిస్టుల చర్యలను ఎదుర్కొనడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది." అని నేటి అసెంబ్లీ సమావేశంలో మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

కమ్యూనిస్టులు చేస్తున్న హత్యలను గురించి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో చేసిన ఆరోపణలకు సమాధానంగా మంత్రి గోపాలరెడ్డిగారు పై ప్రకటనచేశారు.

"నందిగామ తాలూకాల (కృష్ణాజిల్లా) లోని ఈదుర్పాడు, నందిగామ తాలూకాలోని గ్రామాలలో అరెస్టు చేయబడిన 40 మంది కమ్యూనిస్టులను 1948 జూన్ 27 వ తేదీన విడుదలచేసిన తరువాత, శ్రీ వాసిరెడ్డి వీరవరప్రసాద్ అనే కాంగ్రెస్‌వాదిని 1948 జూలై రెండవతేదీ రాత్రి కర్రలతోకొట్టి, బాకులు కత్తులతో పొడచారని రిపోర్టువచ్చింది. ఇది "జాడతెలియని" కేసుగా వ్యవహరింపబడింది. అనికూడా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

(మిగతా 1 వ కాలంలో)

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY *Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 16
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
20-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండొనేసియా: భద్రతాసంఘం తటపటాయింపు

లేకసక్సెస్, జనవరి 19—

ఇండొనేసియన్ సమస్యపై చైనా చేసిన ప్రతిపాదనల స్థానే క్రొత్త తీర్మానం నిశ్చయింపబడని కారణాన, తిరిగి నేడు చర్చలు సాగవలసివున్న భద్రతాసంఘ సమావేశం వాయిదా వెయ్యబడ వచ్చు.

భారతీయుల హంతకులకు తెల్లవారి ప్రోత్సాహం

డర్బన్ నగర ఘోర సంఘటనలపై దక్షిణాఫ్రికా పార్లమెంట్ సభ్యుని ప్రకటన

డర్బన్ కల్లోల బాధితులకు సర్వసహాయం చేయగలమని ఇండియా ప్రభుత్వం హామీ

న్యూఢిల్లీ, జనవరి 18—

ఇటీవల డర్బన్‌లో జరిగిన విషాదకర కల్లోలాలపట్ల ఇండియా ప్రభుత్వం ఎంతో ఆందోళన చెందిందని చెప్పి, ఈ సందర్భంలో కష్టనష్టాలపాలైన భారతీయులందరికీ తగు సహాయం చెయ్యడానికి శక్తివంచన లేకుండా కృషి చేయగలదని దక్షిణాఫ్రికా భారతీయులకు హామీ యిస్తున్న ప్రకటన నేడొకటి వెలువడింది.

ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం పాధికారంగా చేసిన ఒక ప్రకటనలో ఇలా వున్నది:

"డర్బన్‌లో కల్లోలాలు జరిగి ఆస్తినష్టం, ప్రాణనష్టం విపరీతంగా జరిగిందన్న వార్త విని ఇండియా ప్రభుత్వం ఎంతో ఆందోళనపడింది. ఈ వార్త సకల భారతదేశంలో ఎంతో ఆందోళనను కలిగించింది.

దక్షిణాఫ్రికాలో ఇండియా హైకమీషనర్ కార్యదర్శి వెంటనే డర్బన్‌కు వెళ్లి ఒక పూర్తి నివేదికను పంపించవలసిందిగా ఇండియా ప్రభుత్వం ఆదేశించింది. ఈ సంఘటనలు అతి ఘోరమైనవని, ఈ సందర్భంలో శాంతి భద్రతలను సంరక్షించడానికి పూనుకున్నవారి బాధ్యత [illegible] స్పష్టమే.

పరిస్థితులు ఇంత విషాదకరంగా పరిణమించినందుకు ఇండియా ప్రభుత్వం ఎంతో ఆందోళన పడుతున్నదని, ఈ సందర్భంలో బాధపడ్డ భారతీయులందరికి సహాయం చేయడానికి ఇండియా ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషి చెయ్యగలదని దక్షిణాఫ్రికా భారతీయులకు హామీ ఇవ్వ దలచుకున్నది."

ఆర్. టి. చారి గత గురువారం పదిగంటలకు కారులో డర్బన్‌కు తిరిగివచ్చారు. డర్బన్ నగర పరిసరాలకు వచ్చేటప్పటికి ఈయన కారును గుంపులు అడ్డుకున్నందున మరొక దారి వెంట ప్రయాణం చేయవలసివచ్చినప్పుడు మొట్టమొదటి సారిగా కల్లోలాలు జరుగుతున్న వార్తను విన్నాడు.

అంతట ఆయన, కల్లోలాలు తీవ్రంగా జరుగుతున్న ప్రాంతాలలో గృహదహనం, లూటీలు, హత్యలు తన కళ్ళ ఎదుట జరుగుతూవుండగా గమనించాడు.

ఆదివారం మధ్యాహ్నం ఆయన కేప్‌టౌనుకు వెళ్ళేరైలుకు చేరుకునేవరకు ఈ భయానకదృశ్యాలను చూస్తూ ప్రయాణం చేస్తూనే వున్నాడు. ఈయన ఈ సందర్భంలో డర్బన్‌కు ఎనిమిది మైళ్ళ దూరంలోవున్న [illegible] నుషమైన అత్యాచారాలు విపరీతంగా జరిగిన కార్మిక జనవాస ప్రాంతాలను, కల్లోలాలు విశేషంగా జరిగిన ఇతర ప్రాంతాలను సందర్శించాడు.

ఒక్కొక్కసారి, ఈయన, నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ జి. యం. నాయకర్‌తో కలిసి, పెద్ద పెద్ద ఆర్తరక్షణ కేంద్రాలను పరిశీలించి, అక్కడి బాధితులతో సంభాషించి, నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ నాయకులతో సంభాషించాడు.

ఇండియా ప్రభుత్వానికి ఆర్. టి. చారి నివేదిక

సంసిద్ధపరచబడిందట

డర్బన్, జనవరి 18—

దక్షిణాఫ్రికాలో ఇండియా హై కమీషనర్ కార్యదర్శి శ్రీ ఆర్. టి. చారి, ఆదివారంనాడు డర్బన్ నుంచి కేప్‌టౌన్‌కు తిరిగి వచ్చినతరువాత, డర్బన్‌లో ఆఫ్రికన్‌లకు, భారతీయులకు మధ్య జరిగిన కల్లోలాలను గురించి ఇండియా ప్రభుత్వానికి అందచేయడంకోసం ప్రత్యక్షసాక్షి నివేదికను తయారు చేశాడు.

నేటాల్ దక్షిణ తీరంలో పర్యటనచేస్తున్న శ్రీ [illegible]

కల్లోలాలు ప్రారంభం కాకపూర్వం జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరై ఆ చర్చలలో పాల్గొన్నాడు. గురువారం రాత్రినుంచి ఆదివారం మధ్యాహ్నం ఆయన రైలు బయలుదేరే వరకు ఈ కల్లోలాలవల్ల బాధపడిన వారికి సహాయం చెయ్యడానికి అనుసరించవలసిన ప్రణాళికలను తయారు చేయడంకోసం తీవ్రమైన కృషి చేశాడు.

జనవరి 13 వ తేదీ రాత్రికి డర్బన్ చేరడానికి పూర్వం ఆయన భారతీయ నాయకులను కలుసుకోవడంకోసం నేటాల్‌లో మొట్టమొదటసారిగా పర్యటన చేస్తున్నాడు.

కొందరు పోలీసులు ఔదాసీన్యం వహించారని కూడా ఆరోపణ

పీటర్ మారిట్జ్‌బర్గ్‌లో ఒక యూరోపియన్ అరెస్టు

కేప్‌టౌన్, జనవరి 18—

డర్బన్‌లో కల్లోలాలు జరుగుతున్నప్పుడు అనేకమంది యూరోపియనులు ఆదిమవాసులను ప్రోత్సహించారని, సంతోషంతో కేకలు వేశారని, కొందరు పోలీసులు సైతం ఈ సందర్భంలో ఆదిమవాసుల చర్యలను ఆమోదిస్తున్నట్టు చూస్తూ వూరుకున్నారని, కేప్‌వెస్ట్ రాష్ట్రంనుంచి ఎన్నుకోబడ్డ కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు కాంఖాన్ నేడు ఒక ప్రకటన చేశాడు.

ఈ కల్లోలాలను ఆదిలోనే అణచివెయ్యడానికి తగు చర్య తీసుకోకుండా పోలీసులు, సైనికులు చాలాకాలం విలంబన చేశారనే భావం ప్రజలలో ప్రబలివున్నదని కూడా ఈయన వివరించాడు.

శ్వేతజాతులే అందరికన్న అధికులన్న విధానమే ఈ అనర్థానికి ప్రధాన కారణంగా చెప్పవలసి వున్నదని వివరిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నాడు.

పత్రిక మాజీ సంపాదకుడు మిస్టర్ హెచ్. యం రాలీ డర్బన్ కల్లోలాన్ని వివరిస్తూ వ్రాసిన ఒక వ్యాసాన్ని "యార్క్‌షైర్ పోస్ట్" పత్రిక నేడు ప్రకటించింది.

ఆరువేల మైళ్ళ దూరం నుంచి అసలు పరిస్థితిని తెలుసుకొని ఒక నిర్ణయం చేయడం కష్టమంటూ మిస్టర్ రాలీ అవ్యాసంలో ఇలా వ్రాశాడు: "డాక్టర్ మలాన్ అనుసరిస్తున్న జాతి విద్వేష [illegible]

[illegible] దియాకు తరిమివెయ్యడానికి నేషనలిస్టుల నాయకత్వాన ఒక బహిష్కరణోద్యమం కొనసాగుతున్నది. డాక్టర్ మలాన్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి భారతీయుల హక్కులపై ఒకదాని తరువాత మరొకటిగా అనేకసారు దాడి జరిగింది."

కల్లోలాలు జరపడానికి ఆఫ్రికనులను రెచ్చగొడుతున్నాడనే ఆరోపణతో పోలీసులు గత రాత్రి ఒక యూరోపియన్‌ను మారిట్జ్‌బర్గ్‌లో అరెస్టుచేశారు. మారిట్జ్‌బర్గ్‌కు సమీపంలోవున్న ఎడెన్‌డేల్‌లో ఒక భారతీయుని ఇంటిపై దుండగీండ్రు రాళ్లు విసిరారు; మరొక ఇంటికి నిప్పంటించారు; మరొక దుకాణాన్ని దోచుకుపోయారని తెలుస్తున్నది.

"బాధ్యత డాక్టర్ మలాన్ ప్రభుత్వానిదే"

దక్షిణాఫ్రికా మాజీ హైకమీషనర్ ప్రకటన

జోహానెస్‌బర్గ్, జనవరి 18—

జాతి విద్వేష విధానం, దానితోపాటు ఆదిమవాసుల అభివృద్ధికి కలిగిన ప్రతిబంధకాలు ఇవి రెండే డర్బన్ కల్లోలాలకు ప్రధాన కారణాలని లండన్‌లో, దక్షిణాఫ్రికా యూనియన్ మాజీ హైకమీషనర్ సెనెటర్ జార్జి హీటన్ నికాల్స్ నేడు ఒక ప్రకటన చేశారు.

దక్షిణాఫ్రికాలో ఆదిమవాసులు సాంఘికంగాను, ఆర్థికంగాను అభివృద్ధి చెందడం ఇప్పుడిప్పుడే ప్రారంభమైంది. ఈ ఆర్థిక, సాంఘికాభివృద్ధికి ప్రభుత్వమే ఏ విధంగా బాధ్యురాలో, అలాగే ఆదిమవాసులలో ఉద్రేకం, ఆగ్రహం పెచ్చుపెరిగిపోవడానికి కూడా ప్రభుత్వమే [illegible]

[illegible] దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ గతమాసంలోనే అభినందన సందేశాలను పంపించింది. అలాంటిది ఇప్పుడు భారతీయులు, ఆఫ్రికనులు ఘోరంగా కొట్లాడుకోవడం చాలా విచిత్రంగా కనబడుతున్నది."

దక్షిణాఫ్రికాలో భారతీయులు ఎప్పుడూ శాసనాన్ని మన్నిస్తూ శాంతియుతంగా జీవిస్తూవుంటారు. వీరిలో చాలామందికి నేటాల్‌లో పెద్ద ఆస్తులున్నవి.

యూనియన్ అంతటా వీరు తోటమాలీలుగా, సరకులు అమ్మేవారుగా, గృహసేవకులుగా, హోటలు సర్వర్లుగా ప్రశాంతంగా కాలక్షేపం చేస్తూవుంటారు. కాని, ఇప్పుడు భారతీయులతో కలహిస్తున్న బాంటూ ప్రజలకూ, వాటికి పరస్పర విద్వేషమైన అంశాలేమీ సర్వసాధారణంగా వున్నట్లు కనపడదు."

"హత్యాకాండ దుష్టశక్తుల ప్రేరేపణ ఫలితమే"

కిరాతకత్వం సాగుతుండగా పోలీసుల ఔదాసీన్యం

(మన విలేఖరి)

జోహానెస్‌బర్గ్, జనవరి 17—

"డర్బన్ కల్లోలాలవల్ల ఇంతవరకు 111 మంది మరణించారు. వేయిమంది గాయపడ్డారు. 25 వేల మంది ప్రజలు నిరాశ్రయులై పోయారు" అధికారులు అంచనా వేస్తున్న ఈ అంకెలవల్ల డర్బన్ కల్లోలాల తీవ్రత మనకు బాగా అవగాహన కాజాలదు. ఈ కల్లోలాలలో జరిగిన దౌర్జన్యం, అమానుష చర్యలవల్ల ఒక్క భారత [illegible]

కల్లోలాలకు ప్రభుత్వ ప్రోత్సాహం?

ఢిల్లీ, జనవరి 17—

(మిగతా 8 వ పేజీలో)

నేటికీ డర్బన్‌లో చెదురుగ సంఘర్షణలు: ఉభయపక్షాలలో మరి కొందరి మృతి

డర్బన్, జనవరి 18—

డర్బన్‌లో గతరాత్రి చెదురుమదురుగా కొన్ని సంఘటనలు జరిగినా, గత వారాంతంలో కల్లోలాలు జరిగిన ప్రాంతాలన్నీ నేడు పోలీసుల [illegible]

ఇప్పటికి ఈ కల్లోలాలఫలితంగా 121 మంది మరణించినట్లు లెక్క తేలింది. ఈ సంఘటనల ఫలితంగా 50 మంది ఆఫ్రికనులు, భారతీయులు గాయపడ్డారు.

డర్బన్‌లో పోలీసుల కాపలా

సత్యాగ్రహ విరమణకు గోల్వాల్కర్ సమ్మతి?

మిరాజ్, జనవరి 19—

ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహోద్యమసమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాగల సూచనలు కనిపిస్తున్నవి. ఈ సందర్భంలో "కేసరి" పత్రికా సంపాదకుడు శ్రీ జి. వి. కేట్కర్ సర్దార్ పటేల్, శ్రీ గోల్వాల్కర్‌లతో సాగిస్తున్న రాయబారాల ఫలితంగా, గోల్వాల్కర్ సత్యాగ్రహోద్యమాన్ని ఉపసంహరించి ఆర్. ఎస్. ఎస్. నియమావళిని ప్రకటించడానికి సమ్మతించినట్లు తెలుస్తున్నది.

ఆసియా మహాసభద్వారా ఇండొనీసియా పొందగల సహాయంపై ఊహలు

న్యూఢిల్లీ, జనవరి 18—

ఇండొనీసియా వ్యవహారాలను పరిశీలించే నిమిత్తమై ఒక శాశ్వతసంఘాన్ని గురువారంనాడు ప్రారంభంకానున్న ఆసియా [illegible] మించగలదని తెలుస్తున్నది.

ఒక్క ఇండొనీసియా వ్యవహారాలను పరిశీలించేందుకు మాత్రమేగాక ఆసియా రాజ్యాలలో దేనిలోనైనా దాని శ్రేయస్సుకు భంగం వాటిల్లగల పరిస్థితులు ఏర్పడినపుడు, వాటిని పరిశీలించడానికి ఒక శాశ్వత సంస్థను నెలకొల్పడం అత్యవసరమని ఆసియా సభలో [illegible]

ప్రస్తుతం ఇక్కడ వున్న ప్రతినిధులందరికి నేటి సాయంత్రం ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ విందు చేశాడు.

అధికారరీత్యా గురువారం ఉదయం 10-30 గంటలకు ఆసియా రాజ్యాల మహాసభ స్టేట్ కౌన్సిల్ హాలులో ప్రారంభం కావలసివున్నది. [illegible] వచ్చిన ప్రతినిధులందరు "హైదరాబాద్ భవనం"లో సమావేశమై మహాసభ కార్యక్రమ విధానాన్ని, ఎజెండానుగురించి చర్చలు జరిపి నిర్ణయాలు చేస్తారు.

నేటి సాయంత్రం ప్రధాని పండిట్ నెహ్రూ "హైదరాబాద్ భవనానికి" వెళ్ళి రహస్యంగా సమావేశాలు జరపడానికి చేయబడిన సన్నాహాలను పరిశీలించాడు. మహాసభలో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధులలో కొందరు "హైదరాబాద్ భవనం"లో బస చేస్తున్నారు.

ఆసియా రాజ్యాల మహాసభను ఏర్పాటుచేసి దానిలో ఇండియా కూడా పాల్గొనుచున్నప్పటికీ, మహాసభ కార్యక్రమంలో అంతకు మించిన ప్రమేయం ఇండియాకు వుండబోదని, తన కార్యక్రమ సరళిని, చర్చనీయాంశాలను నిర్ణయించుకొనే బాధ్యత మహాసభకే పూర్తిగా వదలివేయగలదని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

మహాసభ ఏవిధంగా నిర్ణయాలు చేయగలదో ఇప్పుడు చెప్పడం కష్టం. మహాసభ కార్యక్రమం తేలికగా నడిచిపోవడానికి చర్చిస్తున్న సమస్య ప్రాధాన్యతను ప్రతినిధులు గుర్తించడానికివీలుగా ఇండొనీసియాను గురించిన భోగట్టాను ఇండియా తయారుచేసింది. ఈ భోగట్టా ప్రతినిధులందరికి సరఫరా చేయబడుతుంది.

ఆసియా రాజ్యాల మహాసభ తుదకు ఎలాంటి నిర్ణయాలు చేయడం సంభవించినప్పటికీ, ఆసియా రాజ్యాల మహాసభ ఏర్పాటు చేయాలనగానే అందుకు ఆసియా రాజ్యాలన్నీ చూపించిన [illegible]

ఇండొనీసియాపై తమ ఆధిపత్యాన్ని తమంతటవారుగా డచ్‌వారు వదలుకొనేందుకు తగిన వాతావరణాన్ని సృష్టించడమే ఆసియారాజ్యాల మహాసభ ప్రధాన కర్తవ్యం కాగలదు.

రిపబ్లిక్‌కు సహాయం చేసే మార్గాలు

ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు సహాయం చేయడానికి ఆసియా రాజ్యాల మహాసభ చేయదగు సహాయాన్ని గురించి సభలో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధులు పలువిధాలుగా ఊహిస్తున్నారు. మహాసభ చేయగల సహాయం ఎలా వుండగలదో స్పష్టంగా ఇంకా బయటపడక పోయినప్పటికీ, ఈ విషయమై నాలుగురకాల అభిప్రాయాలు వున్నవి.

ఆసియా రాజ్యాల మహాసభలో పాల్గొనడానికి వస్తున్న కామన్‌వెల్త్‌లో సభ్యత్వంగల రాజ్యాలు అయిదూ కలసి, మహాసభలో పాల్గొంటున్న తతిమ్మా 14 రాజ్యాలతోను సంప్రదించి ఇండొనీసియా సమస్యను పరిష్కరించడంలో భద్రతా సంఘానికి సహాయభూతంగా వుండగల ఒక ప్రణాళికను తయారుచేయ నగునని ఆస్ట్రేలియా ప్రతినిధులు భావిస్తున్నారు.

అవసరమైన పక్షంలో ఆసియా ఖండం "ప్రయోజనాలను వుంచుకోవడానికి" గాను ఆసియా రాజ్యాల కూటమిని స్థాపించితీరాలని మరొకవర్గం వారు, అందులోనూ ప్రత్యేకంగా మధ్యప్రాచ్య దేశాల ప్రతినిధులు అంటున్నారు.

ఇండొనీసియా సమస్యలో "ఆసియారాజ్యాల సభ జోక్యం కలిగించుకోవాలని అతి తీవ్రమైన అభిప్రాయాన్ని ఇండొనీసియన్ వర్గాలవారే సూచిస్తున్నారు. ఆసియా సభలో ప్రతిపాదించడానికి గాను ఇండియా ప్రభుత్వం విదేశాంగ [illegible]

[illegible] తీర్చకపోయినట్లయితే స్వాతంత్ర్య సమరంలో ఇండొనీసియాకు సహాయం చేయడానికి ఆసియా రాజ్యాలు తగు చర్యలు తీసుకోగలవని హెచ్చరించడం సముచితం కాగలదని మితవాదులు మరొక మార్గాన్ని సూచిస్తున్నారు. (యు. పి. ఐ)

ప్రతినిధుల ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 18—

గురువారంనాడు ప్రారంభం కానున్న ఆసియా రాజ్యాల సభలో పాల్గొంటున్న 18 దేశాలలోను 9 దేశాల ప్రతినిధులు నేటికి ఇక్కడికి చేరారు. మిగతాదేశాల ప్రతినిధులు రాత్రికో, రేపుఉదయమో ఇక్కడికి చేరగలరు.

లంక ప్రతినిధులు

బొంబాయి, జనవరి 18—

లంక ఆరోగ్యశాఖ మంత్రి మిస్టర్ యస్. డబ్ల్యు. భండార్‌నాయకే, లంక విదేశాంగశాఖ కార్యదర్శి మిస్టర్ కె. వైద్యనాథన్ కలసి నేటి సాయంత్రం లంకనుంచి బొంబాయి చేరారు. ఆసియారాజ్యాల మహాసభలో పాల్గొనడానికి ఢిల్లీ [illegible]

ఆసియా సభ

ఇండియా చర్యకు ఆస్ట్రేలియా హర్షం

న్యూఢిల్లీ, జనవరి 18—

ఆసియారాజ్యాల సభలో ఆస్ట్రేలియా ప్రతినిధిగా పాల్గొనడానికిగాను నిన్న ఇక్కడికి వచ్చిన ఆస్ట్రేలియా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ జె. డబ్ల్యు. బర్టన్ నేడు ఆసియారాజ్యాల సభను పండిట్ నెహ్రూ ఏర్పాటుచేయడం "సముచితమైన చర్య" యని అన్నాడు.

తదితర దేశాల ప్రతినిధులవలెనే ఆస్ట్రేలియా ప్రతినిధులుకూడా తమ దేశానికి ఆసియారాజ్యాల సభలో ప్రాతినిధ్యం వహించగలరని, అనగా తదితర దేశాల ప్రతినిధులు ఆ దేశాల తరపున బాధ్యతవహించగలిగినట్లే వారుకూడా ఆస్ట్రేలియా తరపున బాధ్యత వహించగలరని అభిజ్ఞవర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

ఇండొనీసియా సమస్యపట్లనేమి, ప్రాంతీయ రాజ్యాల పరస్పర సహకారం విషయంలోనేమి ఆగ్నేయ ఆసియాలోని కామన్‌వెల్త్ రాజ్యాలు, కామన్‌వెల్త్‌లో సభ్యత్వం గలిగిన రాజ్యాల విధానాన్ని అనుసరించగలవు. తదితర దేశాలుకూడా ఇటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సభ నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించాలని [illegible]

[illegible] ఈ ప్రకటనలో వివరించారు.

మద్రాసు, జనవరి 17—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం 22 వ తేదీ ఉదయంవరకు వాయిదా వేయబడింది. అసెంబ్లీ సమావేశం 20 వ తేదీ ఉదయాన సమావేశమౌతుంది.

[illegible] వెళుతూ నేడు ఇక్కడికి వచ్చారు. [illegible] ఢిల్లీ వెళుతారు.

ఇండియా ప్రతినిధితో డచ్ రాయబారి సంభాషణ

ఇండియాలోని డచ్ రాయబారి మిస్టర్ ఎ. లాంపింగ్ నిన్న, నేడుకూడా ఇండియా ప్రభుత్వవిదేశాంగశాఖ కార్యదర్శి మిస్టర్ కె. పి. యస్. మీనన్‌తో సంభాషించాడు. ఈసంభాషణలు అత్యంత ప్రధానమైనవిగా అభిజ్ఞవర్గాలవారు పరిగణిస్తున్నారు.

అమ్మాన్ ప్రతినిధులు

బొంబాయి, జనవరి 18—

ఖ్వాదీమహమ్మద్ నాయకత్వాన అయిదుగురు సభ్యులు గల అమ్మాన్ ప్రతినిధివర్గం ఆసియా రాజ్యాల మహాసభలో పాల్గొనడానికి కైరోనుంచి విమానంలో నేడిక్కడికివచ్చి వెంటనే బయలుదేరి ఢిల్లీవెళ్ళింది. (యు. పి. ఐ.)

బర్మా ప్రతినిధులు

రంగూన్, జనవరి 18—

ఆసియారాజ్యాల మహాసభలో బర్మా ప్రతినిధిగా పాల్గొననున్న బర్మా విద్యాశాఖామంత్రి యు విన్ నేడు ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లాడు. బర్మా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించనున్న బర్మా విదేశాంగమంత్రి యు క్యా రేవు విమానంలో బయలుదేరి వెళతాడు.

రేడియో బ్రాడ్‌కాస్ట్

న్యూఢిల్లీ, జనవరి 18—

గురువారంనాడు ప్రారంభంకానున్న ఆసియా రాజ్యాల మహాసభ కార్యక్రమాన్ని ఆల్ ఇండియా రేడియో బ్రాడ్‌కాస్ట్ చేస్తుంది. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమైనప్పటినుంచి 18; 19 మీటర్ల బ్యాండులలో బ్రాడ్‌కాస్ట్ జరుగుతుంది.

తదనంతరం ఇంగ్లీషు, తదితర భాషలలో, వార్తలలో సమావేశ వివరాలను సమగ్రంగా రేడియో బ్రాడ్‌కాస్ట్ చేస్తుంది. రాత్రి 8.30 గంటలకు [illegible]

ఇండొనేసియా అపద్ధర్మ ప్రభుత్వం అభ్యర్థన

న్యూఢిల్లీ, జనవరి 18—

[illegible] కూడా ఆసియా రాజ్యాలసభ సూచించగలదని ఆశిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు సుమత్రాలో ఏర్పడివున్న ఇండొనీసియా రిపబ్లిక్ ఆపద్ధర్మ ప్రభుత్వం నేడొక లేఖ పంపింది.

సుమత్రానుంచి ఈ లేఖ రేడియోద్వారా ఢిల్లీలోని రిపబ్లిక్ రాయబారి డాక్టర్ సోదర్సనో స్వీకరించి, దాన్ని ప్రధాని పండిట్ నెహ్రూకు అందచేశాడు.

డాక్టర్ సోకర్నో ప్రభృతులు అరెస్టు గావించబడగానే సుమత్రాలో స్థాపించబడిన ఇండొనీసియా రిపబ్లిక్ ఆపద్ధర్మ ప్రభుత్వ నాయకుడు మిస్టర్ షరిపుద్దీన్ ప్రవీర నెగారా ఈ లేఖపై సంతకం చేశాడు.

సర్వోదయ

(యువజన వారపత్రిక)

అఖిలాంధ్ర యువజన సమస్యలనే ప్రధానముగా ప్రచారమొనర్చుచూ, రాజకీయ ప్రబోధము చేయు తలంపుతో "సర్వోదయ" ఆంధ్రదేశమంతటా, జనవరి 30 వ తారీఖునుండి ప్రగతిపథంబున పురోగమించును. ఏజంట్లు త్వరపడుడు. వివరములకు:— మేనేజరు, "సర్వోదయ", విజయవాడ

జి. ఎం. హోమియోకాలేజి, ప్రసాదనగరంపోస్టు, 1948 డిశంబరు పాసు లిస్టు: చీరాల

హెచ్. యం. డి. యస్. నెం. 6, 7, 8, 10, 11, 18. హెచ్. యల్. యం యస్ నెం. 15, 17, 18 నెం 9, 12, 13, 14, 16 గూర్చి తరువాత తెలియును. యీ కాలేజికి ప్రతి జూన్ జనవరి మాసములలో అడ్మిషన్లు తీసికొనబడును. వివరములకు 0-1-6 స్టాంపు పంపవలెను.

మా స్టోరులో అన్ని మందులు, ఆల్కహాలు అమ్మబడును. మా ఆసుపత్రిలో ఇంగ్లీషు తెలిసిన వర్చు లేక మిడ్‌వైపుకు కావలియున్నది.

టెండర్ నోటీసు

3" × 1-6 × 0-6" అమనుల కొల్తలు గలిగి అన్నివైపులు ఒకే సూలువరస చెక్కబడిన కానిరాయి (కాల్చినదిగాని, పచ్చిదిగాని) పలకలుండు 230 నెంబర్లు కావలసియున్నది సప్లైచేయుగోరువారు తే 27-1-49 దీ 4 గంటలలోపల రు. 25/-లు డిపాజిట్ చెల్లించి వంచాయితీవోర్డు ఆఫీసులో తమ సీలు చేయబడిన టెండర్లు దాఖలు చేయవచ్చును. వివరములు ఆఫీసులో తెలుపబడును.

నోటీసు

ప్రకటన

SAMSONS DRESSES

హిందీభాషలో తంతివార్తల ప్రసారం

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 20 గురువారం

జగన్నాథ రథం

చైనాలో మధ్యవర్తిత్వం నెరపడానికి మాస్కో నిరాకరించింది. లండన్, పారిస్, వాషింగ్టన్‌ల నిర్ణయం ఇందుకు భిన్నమైనది కాదేమోననే తీర్మానించుకోవచ్చు.

ఎవరైనా మధ్యవర్తిత్వం నెరపగలగడం ఉభయపక్షాలు జోక్యాన్ని కోరినప్పుడే. అగ్రరాజ్య చతుష్టయం మధ్యవర్తిత్వాన్ని ప్రస్తుతం కోరుతున్నది ఒక్క నాన్‌కింగ్ మాత్రమే. యెనాన్ ఏ విదేశం జోక్యాన్ని కోరడం లేదు.

నిజానికి అన్యదేశాల జోక్యాన్ని కోరవలసిన దుస్థితి నాన్‌కింగ్‌కే గాని, యెనాన్‌కు లేదు కూడా.

తనదే పైచేయిగా తోచినప్పుడు మార్షల్ చాంగ్‌కై-షేక్ చైనాలో అన్యదేశాల జోక్యం దుస్సహమని స్పష్టపరిచాడు. చైనా ఆంతరంగిక వ్యవహారాలలో ప్రసక్తి పెట్టుకోననే హామీని సోవియెట్ రష్యానుంచి ఆయన ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్‌ద్వారా పుచ్చుకున్నాడు. ఇంతేకాదు. ఆ హామీ పునాదిగా రష్యాతో ఆయన ఒడంబడిక చేసుకున్నాడు.

అయినా, ఈనాడు విదేశాల జోక్యానికి—జోక్యం పెట్టుకోవలదని

...న్నారు. ఆసియా నుంచి తెచ్చి, యూరప్‌లో నాటబడిన భావాలు—యూరప్‌నుంచి అమెరికాకు కొనిపోబడిన భావాలు—ఈనాడు—మానవ చరిత్రలో గొప్ప శకమని చెప్పదగిన ఈనాడు—మొలకలెత్తుతున్నాయి, చిగుళ్లు వేస్తున్నాయి, మొగ్గ తొడుగుతున్నాయి, పువ్వులు, పిందెలు, కాయలు అవుతున్నాయి."

పెర్ల్ బక్ వ్రాసినట్లు ఈనాడు చైనాలో—చైనాలోనే కాదు, దేశదేశంలో—సాగుతున్నట్టిది "పక్షద్వయం మధ్య సంఘర్షణ కాదు. అది ఏకపక్షం సాగిస్తున్న సంఘర్షణ. ఆ పక్షం,—ప్రజ, తగు స్వేచ్ఛతో, సుఖంగా బ్రతుకగల పరిస్థితులను పొందడంకోసమే ప్రపంచ ప్రజ ఈ సంఘర్షణను కొనసాగిస్తున్నది. ఇందుకు కమ్యూనిజం వినియోగపడితే కమ్యూనిజం కొనసాగవచ్చు. కమ్యూనిజంకూడా నిరర్థకమైనదైతే, అది ఒక ప్రక్కకు నెట్టివేయబడుతుంది; సంఘర్షణ యథాపూర్వకంగా కొనసాగుతుంది. ఇది అన్య ప్రజలపై సంఘర్షణ కాదు; ప్రజల మధ్య సంఘర్షణ కాదు; జీవితంకోసమే సంఘర్షణ."

పాలస్తీనా

కామన్స్ సభలో ప్రకటనకు బెవిన్ తిరస్కృతి

సైప్రస్‌నుంచి యూదియుల విడుదలకు నిర్ణయం

లండన్, జనవరి 18—

రోడ్స్ దీవిలో ఇజ్రాయిల్, ఈజిప్షియన్ ప్రతినిధుల మధ్య ఇప్పుడు అతి ముఖ్యమైన సంభాషణలు జరుగుతున్నందున పాలస్తీనా పరిస్థితిపై పార్లమెంటులో తాను ఏ ప్రకటనను నేడు చెయ్యబోవడం లేదని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ అన్నాడు.

కామన్సుసభ నేడు తిరిగి సమావేశమైనప్పుడు పాలస్తీనా విషయమై ప్రశ్నించిన మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్‌కు మిస్టర్ బెవిన్ ఈ విధంగా సమాధానమిచ్చాడు:

"యూదు, అరబ్ పక్షాలమధ్య శాంతి ఒడంబడిక...

ఆసియా ప్రాంతీయుల సంస్థ నిర్మాణం

గ్రీస్‌లో కొత్త మిశ్రమ ప్రభుత్వం

కమ్యూనిస్టు డిటెన్యూ

"రాష్ట్రపతికాగల రెండవ ఆంధ్రుడు": కౌన్సిల్‌లో శ్రీ కళా వెంకట్రావుగారి ప్రశంస

మద్రాసు, జనవరి 18—

ఏప్రిల్ 24 వ తేదీన రెవిన్యూ మంత్రి పదవీవిరమణ చేస్తున్నట్టు నేటి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ కళా వెంకటరావుగారు ప్రకటించడంతో సభ్యులు ఆశ్చర్యపోయారు. వివిధ పక్షాల నాయకులు శ్రీ వెంకటరావుగారిని ప్రశంసిస్తూ ఉపన్యాసాలు చేశారు.

శ్రీ వెంకటరావుగారు తమ పదవికి రాజీనామా చేసినా, ఇంత త్వరలోనే ఆ రాజీనామా అంగీకరింపబడుతుందని శాసనసభ్యులు అనుకోలేదు:

నేటిఉదయం లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజాగారి అధ్యక్షతన సమావేశమైంది. సభ్యుల ప్రశ్నలు-అనుబంధ ప్రశ్నలకు రెవిన్యూమంత్రి సమాధానం చెప్పడం పూర్తికావడంతోనే, శ్రీ వెంకటరావుగారు తన పదవీ విరమణగురించి ప్రకటిస్తూ ఉపన్యసించారు...

...దనం. తన మహద్భాగ్యమని పేర్కొన్నారు. ఏ దేశమేగినా, ఏ ప్రాంతంలో వుండి పనిచేస్తున్నా చిన్నరాష్ట్రం పేరు ప్రఖ్యాతులను నిలపడానికి, రాష్ట్రం సాధించిన ఘనవిజయాలను యావద్భారత ప్రజలు గ్రహించడానికి అహరహం కృషి చేయగలనని నొక్కివక్కాణించారు.

అన్నిరాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను సమన్వితపరచడానికే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు కృషి చేయగలదని సూచించారు.

సర్ తేజ్‌బహదూర్ సప్రూ ఆరోగ్యస్థితి ఆందోళనకరం

"గాంధీజీ దగ్గరకు పోతున్నాను...." —సప్రూ

చెరకు కనిష్ఠ ధరల నిర్ణయం

ఫోర్ట్ సెంట్ జార్జిలో విందు

ఎనాన్‌కు చైనీస్ ప్రభుత్వ రాయబారి ప్రయాణం

చాంగ్ చి చాంగ్ ప్రకటన

నాన్‌కింగ్, జనవరి 18—

చైనీస్ కమ్యూనిస్టులతో రాజీవిషయమై సంప్రతించడంకోసం ఒక ప్రతినిధిని ఎనాన్‌కు పంపడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని నన్‌ఫో మంత్రివర్గ సభ్యుడు జనరల్ చాంగ్ చి చాంగ్ నేడు అన్నాడు.

కమ్యూనిస్టు నాయకుడు మావోట్‌సుంగ్ ఇంతవల రేడియో బ్రాడ్‌కాస్ట్‌చేసిన శాంతిషరతుల పట్ల ప్రభుత్వం అనుసరించనున్న వైఖరిపై రెండు రోజులలోనే జనరలిస్సిమో చాంగ్ కై-షేక్‌తో సంప్రతించినమీదట ఒక ప్రకటన జరగగలదని ఇతడు అన్నాడు.

ముందు అంతర్యుద్ధ విరమణకు ఆ తర్వాత కమ్యూనిస్టులతో శాశ్వత శాంతి సంధి పరిష్కారానికి కృషిచెయ్యాలని చైనీస్ ప్రభుత్వం నిర్ణయించుకున్నదనికూడా జనరల్ చాంగ్ చి చాంగ్ అన్నాడు

వియత్‌నాం భవితవ్యం

ఫ్రెంచి యూనియన్‌లో అసోసియేట్ సభ్యత్వానికి ఒడంబడిక?

ధార్‌కమిటీ నివేదిక ఖండన

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సభ్యులు

బహుభార్యాత్వ నిషేధం

తాజా వార్తలు

చైనా: నాన్‌కింగ్, షాంగ్‌హైల పతనం మరి ఒకటి, రెండు వారాలలోనే

రాజధానీనగర పరిసర మార్గాల విచ్ఛేదన

లండన్, జనవరి 18—

నాన్‌కింగ్ పతనం మరి ఒకటి, రెండు వారాలలో సంభవించగలదని ఇక్కడి సైనిక పరిశీలకులు నేడు అన్నారు.

నాన్‌కింగ్ పడిపోయిన కొలది రోజులకే షాంగ్‌హై కూడా కమ్యూనిస్టులకు లొంగిపోగలదని వీరు విశ్వసిస్తున్నారు.

కమ్యూనిస్టుల ముట్టడి నెదుర్కొనడానికి నాన్‌కింగ్‌లోని ప్రభుత్వ సైన్యం సన్నద్ధమౌతున్నది.

నుల నియామకాన్ని డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గం నేడు ధ్రువపరచగలదని కొంటున్నారు.

మాజీ ప్రధాని జనరల్ చాంగ్‌చున్ చుంకింగ్ ప్రాంతం రక్షించడానికి జనరల్ యుహాన్ మౌ కాంటన్ రక్షణకు, జనరల్ చిన్‌షౌలింగ్ పూచౌ రక్షణకు, జనరల్ టాంగ్ ఎన్‌పో షాంగ్‌హై, నాన్‌కింగ్, హాంకౌల రక్షణకు నియమించ బడినారట.

పెకింగ్‌కు ఆగ్నేయంగా 70 మైళ్ళ దూరంలోని టిన్‌సిన్, నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 110 మైళ్ళ దూరంలోని బంగ్‌పూ పడిపోవడంతో నాన్‌కింగ్, షాంగ్‌హైల పతనం అనివార్యమని లండన్‌లోని సైనిక పరిశీలకులు తెలుపుతున్నారు.

టిన్‌సిన్, బంగ్‌పూల పతనం ప్రభుత్వ సైన్యం నైతికోత్సాహాన్ని మరింత తగ్గించడమే గాక, ఇతర ప్రాంతాలపై దండయాత్ర సాగించడానికి కమ్యూనిస్టులకు వేలకువేలుగా సైన్యాలను సమకూర్చగలదనికూడా వీరు అంటున్నారు.

రవాణామార్గాల విచ్ఛేదన

నాన్‌కింగ్, ఉత్తరంగా 50 మైళ్ళ దూరంలోని స్థావరాలకుమధ్య రైలురోడ్డు మార్గాలన్నీ విచ్ఛిన్న మైపోయినవని తెలియవస్తున్నది.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా పకౌ-బంగ్‌పూ మార్గంలో వెళ్లేరైళ్ళన్నీ నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 44 మైళ్ళదూరంలోని క్వాంగ్‌టెన్‌దగ్గర ఆగిపో తున్నవి.

బంగ్‌పూ, నాన్‌కింగ్‌లమధ్య టెలిఫోన్ వార్తలు గత 24 గంటలనుంచీ నిలిచిపోయినవి.

ప్రభుత్వ సైన్యాలు—కమ్యూనిస్టుల ఆధీనంలోని బంగ్‌పూ రంగంనుంచి తిరోగమిస్తూ వంతెనలను, రైలుమార్గాలను ప్రేల్చివేస్తున్నవి. ప్రభుత్వదళాలు నాన్‌కింగ్‌కు 80 మైళ్ళదూరంలోని చుషీన్‌కడకు తప్పి వరుగుతున్నవి.

నాన్‌కింగ్‌కు ఎదురుగా యాంగ్సీతీరంనుంచి షాంఘైపోయే రైలుమార్గాన్ని కమ్యూనిస్టులు ఉప యోగించుకోకుండా నాశనం చెయ్యడానికి ప్రభుత్వ సేనలు అభిలషిస్తున్నవని ప్రభుత్వ మిలిటరీ వర్గాలవారు అన్నారు.

ఈ రైలుమార్గాన్నే కనక కమ్యూనిస్టులు ఉపయోగించుకొంటే 16 కమ్యూనిస్టుదళాలు — అంటే సుమారు 2,00,000 మంది సైనికులు — నాన్‌కింగ్‌కు ఫిరంగిప్రేలు దూరానికి ఒక్క వారంలో వచ్చిపడిపోగలవని వీరు అంటున్నారు.

దక్షిణ చైనాలో కూడా యుద్ధం తప్పదు

కమ్యూనిస్టుల నిర్ణయం

హాంగ్‌కాంగ్, జనవరి 17—

చైనా అంతటికీ విముక్తి కలిగించే ఉద్దేశంతో కమ్యూనిస్టు సైన్యాలు దక్షిణ చైనాలో కూడా యుద్ధం సాగించదలచుకొన్నాయని ఒక కమ్యూనిస్టు ప్రకటనను పేర్కొంటూ ఇక్కడి "హువా షాంగ్ పావో" పత్రిక నేడు ప్రకటించింది.

క్వాంగ్‌టుంగ్, ఫుకీన్ రాష్ట్రాలలోని గెరిల్లా దళాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో మూడు నెలలుగా తీవ్రమైన చర్యలను జరుపుతున్నాయి.

చైనా విముక్తి పూర్తిగా సాధించడానికి దక్షిణ చైనాలోకూడా యుద్ధం చెయ్యడమే కమ్యూనిస్టుల ఉద్దేశమనికూడా ఈ పత్రిక వ్రాసింది.

దక్షిణ చైనాలో కమ్యూనిస్టులతో కలసి పోరాటం జరుపుతున్న గెరిల్లాలు బాహాటంగా అంగీకరించడానికి ఇదే మొదటి.

హాంకౌపై కమ్యూనిస్టుల చక్రబంధం?

ముట్టడి నెదుర్కొనడానికి 20,000 మంది ప్రభుత్వ సైనికుల సన్నద్ధత

హాంకౌ, జనవరి 19—

నాన్‌కింగ్‌కు పశ్చిమంగా 300 మైళ్ళదూరంలో వున్న హాంకౌను చుట్టుముట్టడానికి కమ్యూనిస్టులు చేసే ప్రయత్నాలను ప్రతిఘటించడానికి 20,000 మంది ప్రభుత్వ సైనికులు సిద్ధంగా వున్నారని తెలుస్తున్నది.

హాంకౌదగ్గర గౌరవ పూర్వకంగా కమ్యూనిస్టులతో రాజీ పడడానికి వీలు లేకపోతే, దక్షిణ దిశగా తిరోగమించమని మధ్యచైనా రంగంలోని ప్రభుత్వసేనాని సూచించగా, హాంకౌలోని ప్రభుత్వ సేనాని జనరల్ పెంగ్ ప్రతిఘటన సాగించడానికే నిశ్చయించాడంటున్నారు.

దక్షిణ చైనాలో ప్రతిఘటన

నలుగురు సేనానుల నియామకం

దక్షిణ, పశ్చిమ చైనాలలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ప్రతిఘటన సాగించడానికి జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ చేసిన నలుగురు సేనా

కమ్యూనిస్టులతో శాంతి దౌత్యం: ప్రభుత్వ ప్రతినిధిని వెంటనే పంపడానికి డాక్టర్ సన్‌ఫో సంసిద్ధత

యుద్ధాపరాధులలో ముఖ్యులైన పదిమందిని అప్పగించాలని కమ్యూనిస్టులు షరతు పెట్టినారా?

నాన్‌కింగ్, జనవరి 19—

యుద్ధం విరమించవలసినదిగా విజ్ఞాపన చేసి, శాంతి చర్చలకు ఏర్పాట్లు చెయ్యడంకోసం కమ్యూనిస్టులకడకు ఒక దూతను పంపడానికి చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో సిద్ధంగా వున్నాడని ఒక విశ్వసనీయ వర్గంవారు రాయిటర్ విలేఖరితో నేటి రాత్రి అన్నారు.

కమ్యూనిస్టులతో రాజీ చర్చల విషయమై తుది నిర్ణయంచేసే అధికారం ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్ పైనే కలదని డాక్టర్ సన్‌ఫో అన్నాడు.

కమ్యూనిస్టుల దగ్గరకు శాంతిదౌత్యం పంపవలసినదిగా 60 మంది శాసనసభ్యులు వ్రాసిన ఒక లేఖ విషయమై చర్చించడంకోసం వెళ్ళిన ఒక సభ్యునితో ప్రసంగించిన సందర్భంలోనే డాక్టర్ సన్‌ఫో పైవిధంగా అన్నాడు.

తాము తయారుచేసిన యుద్ధాపరాధుల జాబితా లోని పదిమంది అగ్రనాయకులను అప్పగిస్తే, రాజీ పడడానికి ఒప్పుకుంటామని కమ్యూనిస్టులు షరతుపెట్టారని విశ్వసనీయులైన నాన్‌కింగ్ వర్గాలవారు అన్నారు.

పీపింగ్‌ను శిథిలం చెయ్యకుండా కమ్యూనిస్టులతో శాంతి షరతులు సంభాషించడానికి వెళ్ళిన అధ్యాపకుడు ఇంకా తిరిగిరాలేదు.

శాంతిసాధనకు షాంగ్‌హైలో సభ

ఫిబ్రవరి 16 వ తేదీని జరుగనున్న శాంతి సాధక మహాసభకు ప్రతినిధులను పంపవలసినదిగా చైనాలోని అన్ని నగరాల మునిసిపాలిటీలకు షాంగ్‌హై మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞాపనలను పంపింది.

న్యాయసమ్మతములైన రాజీ షరతులను గురించి చర్చించడమే ఈ సభ లక్ష్యంఅని ఈ విజ్ఞాపనలు తెలుపుతున్నాయి.

కమ్యూనిస్టు ఆక్రమణలోని టెన్‌సిన్‌కు హాంగ్‌కాంగ్‌కు మధ్య ఒక బ్రిటిష్ కంపెనీ త్వరలోనే ఓడల "సర్వీస్"ను ప్రారంభించనున్నది. ఈ కంపెనీ కార్యాలయాలు ఇప్పటికీ టెన్‌సిన్‌లోనే వున్నవి.

నాన్‌కింగ్‌లోని విదేశ రాయబార కార్యాలయాలు

కాంటన్‌కు మార్చివేయడానికి యోచన

లండన్, జనవరి 18—

చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం నాన్‌కింగ్‌నుంచి దక్షిణదిశగా ఎక్కడికైనా కదలిపోయే పక్షంలో తమ రాయబారకార్యాలయాన్ని కాంటన్‌కు మార్చి వేస్తామని నాన్‌కింగ్‌లోని సోవియట్ రాయబారి చైనీస్ విదేశాంగ శాఖకు నేడు తెలియజేశాడు.

సోవియట్ యూనియన్‌తోపాటు దాని ఉప గ్రహరాజ్యాలు మూడుకూడా అదేవిధంగా నిర్ణయించాయి.

రష్యాచేసిన ఈ నిర్ణయంలో మూడు లక్ష్యాలు ఇమిడివున్నవని పరిశీలకులు అంటున్నారు:

మొదటిది: చైనా ఆంతరంగిక వ్యవహారాలలో రష్యా జోక్యం పెట్టుకొంటున్నదనే ఆరోపణలకు ఇక అవకాశం వుండబోదు.

రెండవది: యుద్ధకాలాన మాస్కోలో జరిగిన ఒడంబడిక షరతులను అక్షరాల అనుసరించి నట్లవుతుంది.

మూడవది: ఈ మార్పు దక్షిణ చైనా రాష్ట్రాలలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిని గురించి తెలుసుకొనడానికి అవకాశమిస్తుంది.

దక్షిణ చైనాలో సాయుధులైనవారు 80,000 మంది ప్రభుత్వంపై తిరుగుబాటుకు సంజ్ఞను మాత్రమే నిరీక్షిస్తున్నారు.

రష్యా తన రాయబార కార్యాలయాన్ని మార్చ కూడదని చాంగ్‌కై-షేక్ ప్రభుత్వంలో సాన్నిహిత్యం నెరపే అభిలాషనే వ్యక్తీకరిస్తున్నదని

ఫార్మోజాలో ప్రభుత్వసేనాని నియామకం

లండన్‌లోని రాయిటర్ రాజకీయ విలేఖరి తెలుపుతున్నాడు.

తైవాన్ గవర్నర్ జనరల్ చెన్‌చెంగ్ ఫార్మోజా దీవిలోని ప్రభుత్వ సేనలకు అధిపతిగా నియమించ బడినాడని నేడు ప్రకటించబడింది.

"ఇండొనీసియాలో కాపిటలిస్టులు లేరు"

డచ్‌వారిని ప్రతిఘటిస్తున్నవారు కార్మికులేనని రిపబ్లికన్ ఆర్థిక శాఖామంత్రి వివరణ

సిడ్నీ, జనవరి 18—

ఇండొనీసియన్ రిపబ్లిక్ ఆర్థిక శాఖామంత్రి మారిమస్ నేడిక్కడ ఉపన్యసిస్తూ యిలా అన్నాడు:

"ఇండొనీసియాలో ఒకేపక్షంవారు కమ్యూనిస్టు లనీ, నేషనలిస్టులనీ రెండుపేర్లతో వ్యవహరిస్తున్నట్లు ప్రపంచాన్ని మభ్యపెట్టడానికి ఇప్పుడు డచ్‌వారు ప్రయత్నిస్తున్నారు.

"వాస్తవమేమంటే, ఇండొనీసియాలో కాపిటలిస్టులు లేరు. అందుచేత ఇండొనీసియా స్వాతంత్ర్య సాధనకై డచ్‌వారితో ఇండొనీసియన్ కార్మికులు పోరాడడం అత్యవసరమైంది."

అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్యవర్గం అధ్యక్షుడు మిస్టర్ ఎస్. లాల్ గౌరవార్థం ఏర్పాటు చెయ్యబడిన కార్మిక సమావేశంలో మారిమస్ మాట్లాడుతూ ఇంకా యిలా అన్నాడు:

"ఇండొనీసియాలో ప్రయివేటు వ్యక్తులకు, డచ్‌వారికిచెందిన అన్ని ఎస్టేట్లను, పరిశ్రమలను, ఇతర వర్క్సును ప్రభుత్వం వశపరచుకొని, వాటిలో కార్మికులకు న్యాయమైనభాగం యివ్వడానికి ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం వాగ్దానమిచ్చింది."

ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి జగ్జీవన్‌రాం ఉపన్యసిస్తూ యిలా అన్నాడు:

"ఇండియా కార్మికుల, పరిశ్రమలు, ఆర్థిక స్థితిగతులు ఒక్కుమ్మడిగా అభివృద్ధి చెందాలి. అందుచేత, ఇండియా పరిశ్రమలకు, ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం లేగల విషయాలలో కార్మికుల సందర్భంగా ప్రభుత్వం ఎట్టి చర్యలను తీసుకొనలేక పోయింది."

మిస్టర్ లాల్ ఉపన్యసిస్తూ యిలా అన్నాడు:

"అంతర్జాతీయ కార్మిక సంస్థలో ఆసియా రాజ్యాలు ఇంకా ఎక్కువగా చేరాలి. ఆవిధంగా, ఆసియా కార్మికుల కష్టనష్టాలను ప్రపంచానికి తెలిపేటట్లు చెయ్యాలి. ఆసియారాజ్యాల సమస్యల విషయంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ వ్యవహరించలేకపోతే అది నిరర్థకం కాగలదు."

షారియర్‌తో డచ్ ప్రధాని చర్చ: మిగిలిన రిపబ్లికన్ నాయకుల విడుదలకు కూడా హాలెండ్ ఆలోచన

బటేవియా, జనవరి 18—

ప్రెసిడెంట్ సోకర్నో ఆంతరంగిక సలహాదారుడు డాక్టర్ షారియర్ కొంత స్వేచ్ఛనుపొంది బటేవియాకు తిరిగివచ్చాడు.

డాక్టర్ షారియర్ సుమారు గంటన్నరసేపు డచ్ ప్రధాని డాక్టర్ డ్రీస్‌తో, బ్రిటన్‌లోని డచ్ రాయబారి మైకేల్స్ వాన్ వెర్దుయినెన్‌తో సంభాషించాడు.

సంభాషణల పిమ్మట షారియర్ రాయిటర్ విలేఖరితో యిలా అన్నాడు:

"ఈ సంభాషణలు ఇష్టాగోష్ఠిగా మాత్రమే జరిగాయి. అనేక విషయాలనుగురించి చర్చించాము.

"ముమ్ముందు జరగవలసిన కార్యక్రమం గురించి ఏ నిశ్చయము జరగలేదు కాని, నేను ఇష్టాగోష్ఠి సంభాషణలకై ఫెడరల్ నాయకులను కలుసుకోవచ్చు. ఈ సంభాషణల వివరాలను నేను డాక్టర్ సోకర్నో మున్నగు రిపబ్లికన్ నాయకులకు తెల్పడానికై ఏర్పాట్లు జరగవచ్చు."

డాక్టర్ షారియర్ రాజకీయ సహచరులైన వారు యిలా అన్నారు:

"ఇండొనీసియన్ నాయకులందరు విడుదల చెయ్యబడేవరకు డచ్‌వారితో నిజానికి ఎట్టి రాజకీయ సంభాషణలు జరగబోవు అంతవరకు షారియర్ ఇతర రిపబ్లికన్ నాయకుల వైఖరిని పాటిస్తూ వుంటాడు. డచ్‌వారితో సంభాషణలు జరపడానికి రిపబ్లికన్ మంత్రివర్గం అనుమతించే వరకు అవి జరిగజాలవు."

రిపబ్లికన్ నాయకుల నందరినీ విడుదల చేసేవరకు సంభాషణలు జరగడానికి సాధ్యం లేకపోవేదని ఇక్కడి ఉన్నత డచ్ వర్గాలవారన్నారు. ఈ సమస్య గురించి డచ్ అధికారులు హేగ్‌లో చర్చిస్తున్నారనికూడా తెలుస్తున్నది.

బటేవియాకు తను వచ్చిన పనిని డాక్టర్ డ్రీస్ పూర్తిగాచేసుకున్నాడని నేడిక్కడ అధికారరీత్యా తెలిసింది.

"ఇండొనీసియన్ రాజ్యాన్ని నిర్మాణాత్మకంగా సంస్థాపించడానికి యత్నించడం" అతడి కార్యభారం.

ఉత్తర సుమత్రాలోని బంకాదీవిలో ఇండొనీసియన్ నాయకులైన ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నో, ప్రధాని మహమ్మద్ హట్టా, విదేశాంగ మంత్రి హాజీ ఆగస్ సలీమ్, డాక్టర్ షారియర్‌లు నిర్బంధించబడిన సంగతి ఇదివరలో తెలిసిందే.

డాక్టర్ షారియర్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఇంకా యిలా అన్నాడు:

"ఎట్టి వాగ్దాన పత్రాలమీదను నేను సంతకం చెయ్యవలసిన అవసరంలేదు."

డాక్టర్ షారియర్ ఇక్కడికి రావడంతోనే అతడు తన మిత్రులతోసహా స్వగృహానికి వెళ్ళడానికి అనుమతి యివ్వబడింది.

అయితే, షారియర్‌కు ఎంతవరకు స్వేచ్ఛ యివ్వబడ్డదో తెలియదు.

ఇండొనీసియన్ రాజకీయ పరిస్థితిపై వ్యాఖ్యానించవలసిందని కోరగా "స్థితిగతులు నాకు ఈ మధ్య ఏమీ తెలియలేదు" అని అన్నాడు.

ఇండొనీసియన్ నాయకులలో షారియర్‌ను మొదట విడుదల చెయ్యడానికి ఫెడరల్ నాయకుల వాంఛితమే కారణమని సాధారణంగా అభిజ్ఞులైన డచ్ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ముమ్ముందు తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ స్థాపనకై సంభాషణలు జరిపే నిమిత్తం ఇండొనీసియన్ నాయకులలో మొదట కలుసుకోవలసిన వాడు షారియర్ అని వీరు ఈ మధ్య అన్నారు.

"ఇండొనీసియనులే తమ సమస్యను పరిష్కరించుకోగలరు"

రిపబ్లికన్ ప్రతినిధి ఉద్ఘాటన

లాహోర్, జనవరి 18—

దాస్యశృంఖలాలను విచ్ఛేదించి స్వాతంత్ర్యం పొందుదామనే ఇండొనీసియన్ పౌరుడు ఒక్కడు వున్నప్పటికీ డచ్‌వారి దురాక్రమణపై యుద్ధం సాగుతూవుండగలదని పాకిస్తాన్‌లోని ఇండొనీసియన్ ప్రతినిధి ఇదమ్ నేటిరాత్రి హెచ్చరించాడు.

విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ కింది విధంగా కూడా పేర్కొన్నాడు:

"ఇండొనీసియా సమస్య చివరకు ఇండొనీసియాలోనే, ఇండొనీసియనులచేతనే పరిష్కరించబడగలదు."

ఇండొనీసియాపట్ల పాకిస్తాన్ ప్రజలు చూపుతున్న సానుభూతికి కృతజ్ఞత తెల్పి, ఉభయ రాజ్యాలమధ్య శాశ్వతమైత్రికి ఇది తోడ్పడగలదన్నాడు.

(మిగతా 7 వ కాలంలో)

పాలస్తీనా: సంధి రాయబారాలలో అతి ముఖ్యఘట్టం

ఒడంబడిక కుదరడం అత్యంత సంభవమట

రోడ్స్, జనవరి 18—

ఇజ్రాయిల్, ఈజిప్టుల శాంతి సంభాషణలు నేడు అతి ముఖ్యమైన ఘట్టంలో పడినవని తెలుస్తున్నది. శాంతిసంధి జరిగే పక్షంలో సైన్యాలను ఏవిధంగా ఎక్కడివరకు ఉపసంహరించుకోవాలన్న విషయాన్నిగురించే, ఇప్పుడు ఉభయ దళాల ప్రతినిధివర్గాలు చర్చిస్తున్నవి.

ఈ ఘట్టం జయప్రదంగా ముగిసినంతనే శాంతి ఒడంబడికపై దేవ్రాళ్లు పెట్టడం అత్యంత సంభవం కాగలదని అనేకులు అనుకొంటున్నారు.

పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ బంచ్, తాను తన ఉద్యోగులు తయారుచేసిన శాంతి సంధి ముసాయదాను ఉభయపక్ష ప్రతినిధివర్గాల నాయకులను చూపి, వారి సలహాలను తీసుకొన్నాడు.

భద్రతా సంఘానికి బంచ్ సూచన

ఉద్యోగభారంనుంచి తన్ను తప్పించమని

రోడ్స్, జనవరి 18—

పాలస్తీనాలో రాజీసంఘం త్వరలోనే వివాద పరిష్కార శాంతిస్థాపనల బాధ్యతలను స్వీకరించ నున్నందున, తనకిక పని వుండబోదని, కాగా ఉద్యోగభారంనుంచి తప్పించమనీ డాక్టర్ బంచ్ భద్రతా సంఘాన్ని కోరినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అమెరికాకు బ్రిటన్ సూచనలు

లోవెట్-ఫ్రాంక్‌ల మధ్య మరో సమావేశం

లండన్, జనవరి 18—

పాలస్తీనాలో ఇక యుద్ధవిరమణ, శాంతిస్థాపన జరగగలవనే ఆశాభావం ప్రపంచంలో పెక్కు చోట్ల నేడు కానవస్తున్నవి.

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్ నేడు యునైటెడ్‌స్టేట్స్ విదేశాంగ మంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్‌ను కలుసుకొన్నాడు.

సమావేశానంతరం పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ పాలస్తీనానుగురించే తాము మాటాడినామనీ, తనమటుకు పాలస్తీనాలో యుద్ధవిరమణ, శాంతి స్థాపనలపట్ల ఆశాభావం హెచ్చిందనీ సర్ ఆలివర్ అన్నాడు.

పాలస్తీనా విషయంలో బ్రిటన్, అమెరికాలకు కొన్ని ప్రతిపాదనలు చేసిందని "డెయిలీ గ్రాఫిక్" వాషింగ్టన్ విలేఖరి తెలుపుతున్నాడు.

ఇజ్రాయిల్‌ను బ్రిటన్ గుర్తించాలని, ... బ్రిటన్, అమెరికాలు పూర్వీ పరాలని, ఇజ్రాయిల్‌కు, పరిసర రాజ్యాలకుమధ్య విరామ ఒడంబడికలను జరిపించాలని, జెరూసలెంను అంతర్జాతీయ ఆధిపత్యంలో వుంచాలని, మిత్రరాజ్యసమితిలో ఇజ్రాయిల్ ప్రవేశాన్ని బ్రిటన్, అమెరికాలు బలపరచాలని ఈ ప్రతిపాదనలు సూచిస్తున్నవట.

సైప్రస్‌లో నిర్బంధానవున్న యూదులను విడుదలపై మిస్టర్ బెవిన్ చేసిన ప్రకటన ఆంగ్లో-ఇజ్రాయల్ మైత్రికి అవకాశమిస్తున్నదని టెల్ అవీవ్‌లోని యూదువర్గాలవారు అన్నారు.

బెవిన్ ప్రకటన సైప్రస్‌లోని యూదులందరికి ఎంతో సంతోషం కలిగించిందట.

అమెరికా విధానంలో ఇంకా ఒడుదుడుకులు

లేక్‌సక్సెస్, జనవరి 18—

వేర్వేరు కారణాలవల్ల పాలస్తీనా విషయంలో అమెరికా అనుసరించనున్న విధానం ఇంకా నిర్దిష్టంగాలేక, ఒడుదుడుకులుగానే వున్నదని తెలుస్తున్నది.

అరేబియాలో రాక్‌ఫెల్లర్ కంపెనీకి గల ప్రయోజనాలు ఒక వంక, మధ్యప్రాచ్యంలో కమ్యూనిజం వ్యాప్తి నరికట్టడంలో బ్రిటన్ సహకారం కరకంటు లభించకపోవచ్చునేమో అనే భీతి మరొక వంక, పెట్రోల్ సౌకర్యాల విషయంలో ఇజ్రాయల్‌కు తోడ్పాటునొసగిన మధ్యప్రాచ్యంలో కాలూనడానికి కొన్ని అమెరికన్ వర్గాలు చేస్తున్న యోచనలు వేరొకవంక, ఇంపీరియలిస్టు విధానాలపట్ల ప్రపంచ ప్రజల ప్రాతికూల్యం మరొకవంక — ఇవి అమెరికాకు పాలస్తీనా విషయంలో సందిగ్ధస్థితిని కలిగిస్తున్నవి.

ఇంపీరియలిస్టు రాజ్యాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికా వ్యవహరించగలదని భావించడం పొరబాటే కాగలదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

బ్రిటిషువారు తమసేనలతో మధ్య ప్రాచ్యంలో పునఃప్రవేశం చెయ్యడానికే యోచిస్తున్నారని ఇక్కడి మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో పెక్కుమంది తలపోస్తున్నారు.

ఇక్కడి ఇజ్రాయల్ ప్రతినిధి అబ్బా ఎబన్, నేడు సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్‌తోను, భద్రతా సంఘంలోని కెనెడియన్, ఫ్రెంచి, నారీజియన్ ప్రతినిధులతోను గత కొలది రోజుల నుంచీ సమావేశాలు జరుపుతున్నాడు.

డచ్ ప్రభుత్వం గిజగిజ

ఇండొనీసియాలో ప్రతిఘటన తీవ్రతరమైపోతుండగా స్వదేశంలో ఆర్థికంగా క్లిష్టతర పరిస్థితులు

హేగ్, జనవరి 18—

జావా, సుమత్రాలలో నేమి, తదితర ప్రాంతాలలో నేమి డచ్ అధికారులపై విప్లవం సాగించడానికై ఇండొనీసియన్ ప్రజలు విశేషంగా గెరిల్లా దళాలలో చేరుతున్నారని జోగ్జకర్తా, సెమరాంగ్, బాండోయెంగ్, మెడాన్‌ల నుంచి వస్తున్న డచ్ వార్తాసంస్థ సమాచారాలు తెల్పుతున్నాయి.

డచ్ కావలా దళాలకు ఇండొనీసియనులకు అనుదినం సంఘర్షణలు జరిగి, తీవ్రస్వరూపం దాలుస్తున్నవని వీటిలో పేర్కొనబడుతున్నది.

ఒకవైపున ఇండొనీసియాలో యుద్ధంసాగుతూ వుండగా, రెండవవైపున డచ్ ఆర్థిక పరిస్థితి అంతకంతకు క్షీణిస్తున్నదని హేగ్‌లోని వార్తా పత్రికలు వ్రాస్తున్నాయి.

అనేక నెదర్‌లెండ్స్ నగరాలలో డచ్ కార్మికులు ఎక్కువ వేతనాలకై ఆందోళన జరుపుతున్నారు.

ఆంస్టర్‌డామ్‌లో 2000 మందికిపైగా కార్మికులు ఇప్పటికీ సమ్మె చేస్తున్నారు.

నెదర్‌లెండ్స్ ఎగుమతులకంటె దిగుమతులు అంతకంతకు హెచ్చుతూవున్నట్లు వాణిజ్యం లెఖ్ఖలు తెల్పుతున్నాయి.

ఇండొనీసియన్ గెరిల్లా సైనికులు డచ్ సైనికోద్యోగులను హత్య చేస్తున్నారని పగ సాధించడానికై డచ్ సైనికులు పశ్చిమ సుమత్రాలోని కోటన్యాడంగ్ గ్రామాన్ని భస్మీపటలం చేసినట్లు ఢిల్లీలోని ఇండొనీసియన్ ప్రతినిధికి వచ్చిన తాజా వార్తలు తెల్పుతున్నాయి.

బుకిట్ సెలాసీ ఆగ్నేయాంతంలో రిపబ్లికన్ గెరిల్లా దళాలు ఒక డచ్‌దళంపై ముట్టడిజరిపి, 35 మంది సైనికులను హత్య చేశారనికూడా ఈ వార్తలు తెల్పుతున్నాయి.

యుద్ధనౌకల రక్షణలో డచ్‌వారు పడంగ్‌కు దక్షిణానగల సుంగిపినంగ్‌వద్ద సైనికులను దించారు.

డచ్ సైన్యాలు దక్షిణ సుమత్రాలో ప్రజలను [illegible]త్యం చేస్తున్నారు.

లుబుక్‌లింగన్, మురాబెటిలి, టెబింగిట్టింగి, పగర్ ఆలమ్‌ల చుట్టుపట్ల పోరాటం విజృంభిస్తున్నదనికూడా ఢిల్లీ వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి.

ఆసియాలో కమ్యూనిజం ప్రతిఘటన

బ్రిటిష్ ప్రణాళికపై ప్రెసిడెంట్ ట్రూమన్ చర్చ?

వాషింగ్టన్, జనవరి 17—

దూరప్రాచ్యంలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం కొత్తగా తయారుచేసిన ప్రణాళికను ప్రెసిడెంట్ ట్రూమన్ పరిశీలిస్తున్నాడని తెలుస్తున్నది.

ఈ కింద వివరించబడిన నిర్ణయాలు ప్రాతిపదికగా బ్రిటిష్ ప్రణాళిక తయారుచేయబడింది:

(1) మార్షల్ చాంగ్‌కై-షేక్‌ను రక్షించడం ఇక అసంభవం. కాగా, ఆయన ఆధిపత్యంకిందనున్న చైనా కమ్యూనిస్టు యాజమాన్యంకిందకు పోవడం తథ్యం.

(2) ఇంతవరకు ఆసియాలో వ్యాపించిన కమ్యూనిజమును అరికట్టడానికి వెయ్యి మైళ్ళ మేరలోనున్న ప్రజాస్వామిక దేశాలన్నింటి ఆసరాతో ఒక స్థావరాన్ని స్థాపించితే సరిపోతుంది.

చైనాలో మిశ్రమ ప్రభుత్వాన్ని గుర్తించే ఉద్దేశం తమకెంతమాత్రం లేదని వాషింగ్టన్‌కు బ్రిటిష్ విదేశాంగశాఖ తెలియజేసినట్టుకూడా తెలుస్తున్నది.

వాస్తవిక పరిస్థితులను గుర్తించి, ఆసియాలో ఎక్కువ ప్రమేయం కలిగించుకోకుండా, ఇండొనీసియాలో డచ్‌వారికి మలయాలో బ్రిటిష్ వారికి సహాయం చేయడంద్వారా ఆసియాలో కమ్యూనిజమ్ వ్యాప్తి నరికట్టడానికి సహాయంచేస్తున్న యూరోపియన్ రాజ్యాలను విమర్శించకుండా, అతి జాగ్రత్తగా అమెరికా ప్రభుత్వం వ్యవహరించాలని కూడా బ్రిటిష్ ప్రభుత్వం కోరుతున్నదట.

(యు. పి. ఐ)

బ్రిటన్‌లో ఎన్నికలు

ఈ ఏడాది జరుగకపోవచ్చునట

లండన్, జనవరి 17—

సోషలిస్టుపార్టీ ఎన్నికల కార్యక్రమం రేపు జూన్ నెలలో జరిగే పార్టీవార్షిక సమావేశంనాటికి మొదటి ప్రతి తయారు కాగలదని సోషలిస్టుపార్టీ నాయకులు ప్రకటించారు.

ఈ చిత్తుప్రతిని చర్చించి ఈ కార్యక్రమం అంతిమ స్వరూపాన్ని నిర్ణయించడానికి చాలా కాలం పట్టవచ్చును కనుక ఎన్నికలు బహుశా ఈ ఏడాది జరుగక పోవచ్చునని తెలుస్తున్నది.

వచ్చే సమావేశంలో అధికభాగం ఈ ఎన్నికల కార్యక్రమాన్ని చర్చించడానికే వినియోగించవలసి వున్నది. కనుక తీర్మానాలను తక్కువగా పంపించవలసిందని స్థానిక శాఖలకు, యూనియన్‌లకు గతరాత్రి ఒక ఆదేశం పంపించబడింది.

(4 వ కాలం తరువాయి)

ఇదమ్ ఇంకా యిలా అన్నాడు:

"ఇండొనీసియాలో తిరిగి 1948 డిసెంబర్ 18 వ తేదీన పోరాటం ప్రారంభంకావడానికి మూడునెలల ముందునుంచీ మిత్రరాజ్యసమితి రాజకీయ, సైనిక పరిశీలకులకు డచ్‌వారు దురాక్రమణ జరపనున్న సంగతి తెలుసు. డచ్‌వారు సైనిక సన్నాహాలు చేస్తున్నవిషయం వారెరుగుదురు. యుద్ధవిరమణ సంధిని డచ్‌వారు ఉల్లంఘించినట్లు మాకు ఎన్నడూ నోటీసు ఇవ్వలేదనికూడా వారికి తెలుసు.

"జోగ్జకర్తా ఆక్రమించబడుతుండగా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని సాగిస్తూ వుండవలసిందని ఆర్థిక మంత్రివర్గంవారికి ప్రెసిడెంట్ సోకర్నో ఉత్తరువు చేశాడు. పరిపాలనా సంబంధమైన అన్ని అధికారాలు ఆర్థికశాఖ మంత్రికి యివ్వబడ్డాయి. ఇప్పుడు ఇండొనీసియన్ ప్రజలు భక్తి విశ్వాసాలు కలిగివున్నది ఈ ప్రభుత్వం పట్లనే."

జనవరి 20 వ తేదీన ఢిల్లీలో జరగనున్న ఆసియా రాజ్యాల సమావేశం గురించి యిలా అన్నాడు:

"స్వతంత్ర ఆసియా చరిత్రలో ఆసియారాజ్యాలన్నీకలిసి దురాక్రమణకు లోనయిన ఒక సోదర రాజ్యం గురించి సమావేశం జరపడానికి ఇది ప్రథమం కావడమే ఈ సమావేశం ప్రాముఖ్యత.

"దుర్బల రాజ్యాలపై కన్నువేసిన దురాశాపరులకు ఈ సమావేశం సదా హెచ్చరికగా వుండగలదు."

"తమ సమస్యలపట్ల ఆసియా రాజ్యాలు ఆగ్రహించకుండలేదని ఇండొనీసియన్ ప్రజలకు ఉత్సాహం గలిగించగలదు కూడా. ఈ ఉత్సాహ ఫలితంగా ఇండొనీసియన్ ప్రజలు తమకు [illegible]మైన మార్గాలద్వారా స్వాతంత్ర్య సాధనకు ప్రయత్నించ గలరు."

కలకత్తాలో విద్యార్థులపై తుపాకికాల్పులు: నలుగురి మరణం 16 గురికి గాయాలు

కలకత్తా, జనవరి 18—

విద్యార్థి ఫెడరేషన్ అనుయాయులు నేడు యూనివర్సిటీ ఆవరణలో ప్రదర్శనలు జరిపినప్పుడు రేకెత్తిన సంఘర్షణలలో నలుగురు చనిపోవడం, 16 మంది గాయపడడం జరిగింది.

ప్రదర్శకులు పోలీసులపై బాంబులను, యిటుకరాళ్లను విసరడం ప్రారంభించినందువల్ల వారు తుపాకులు కాల్చవలసి వచ్చింది. తొమ్మిది ట్రాములకు, రెండు స్టేట్ బస్సులకు ప్రదర్శకులు నిప్పంటించారు.

ఈ సంఘర్షణలలో ఇద్దరు సార్జెంట్లు, ఒక కాన్‌స్టేబుల్ కూడా క్షతగాత్రులైనారు. గాయపడినవారందరినీ ఆసుపత్రిలో చేర్చారు. ప్రదర్శకులు విపరీతంగా యిటుకరాళ్ళను రువ్వినందువల్ల ఎన్నో పోలీసు లారీలు దెబ్బతిన్నవి.

లక్నో లాఠీచార్జి

లెజిస్లేటివ్ కౌన్సిల్ ముందు విద్యార్థుల ప్రదర్శనం

పాట్నా విద్యార్థుల సమ్మె

మంత్రివర్గం చర్చలు

హైదరాబాద్‌లో తాత్కాలిక ప్రభుత్వం

త్వరలో సంస్థాపన వార్త నిరాధారమైనదట

నిజాం ముస్లిములకు స్వామీజీ హామీ

సమానాధికారాలు తప్పక లభించగలవని స్పష్టీకరణ

కమ్యూనిస్టులచే బస్సు డ్రైవర్ హత్య

ఆర్థరక్షణనిధికి రాజా ధొండేరాజ్ విరాళం

అధికలాభాల పన్నులో విద్యాసంస్థలకు విరాళం

నిజాం ప్రజలకు గోధుమ సరఫరా ఏర్పాట్లు

హైదరాబాద్ ప్రజలకు అశోకమెహతా హెచ్చరిక

నిజాం ప్రజా సమరంలో పాల్గొన్న సోషలిస్టులు

వెంటనే విడుదల చేయాలని బొంబాయి సభలో తీర్మానం

బుందేల్ ఖండ్

యు. పి. లో వెంటనే లీనం కావాలని ప్రజాప్రతినిధుల నిర్ణయం

వింధ్య రాజస్థాన్ వివరాలు

త్వరలో రాష్ట్రకాంగ్రెస్ సంఘ నిర్మాణం

హైదరాబాద్‌లో రిక్షావాలీ సంఘం

గాంధీ నిధి సేకరణకు పోటీకాంగ్రెస్ కృషి

డాక్టర్ అంబేడ్కర్

నిజాం ప్రజల అఖండస్వాగతం

ఇద్దరి పోలీసుల మరణం

ఔరంగాబాద్ స్టేషన్‌లో ఘనస్వాగతం

ప్రభుత్వ ప్రకటన

బరోడా సంస్థాన లీనీకరణ సమస్య

ఆవిసంస్థాన రాజ్యాంగసభ నిర్ణయించగలదని ప్రధాని జవాబు

వచ్చేమార్చిలో బరోడా రాజ్యాంగసభ ఎన్నికలు

దక్షిణాఫ్రికా భారతీయులపై దౌర్జన్యం

బరోడా శాసనసభ తీవ్ర నిరసన

బరోడా మాజీమంత్రి రాజ్యాంగ పరిషత్సభ్యత్వం

హిమాచల్ ప్రదేశ్ భవిష్యత్తు

నూతన రాజ్యాంగంలో లెఫ్టినెంట్ గవర్నర్ రాష్ట్రం కావచ్చునట

హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం

మహాగుజరాత్ నిర్మాణం

ఉబ్బసం, శ్వాసకాసలకు నూతనౌషధ సృష్టి

[మిగతా 8 వ పేజీలో]

మద్రాసు వార్తలు

చెన్నపురి సందర్శించే ప్రముఖులకు పౌర సన్మానం చేసేవిషయంలో ఒక సంప్రదాయాన్ని ఏర్పరచడం గురించి మేయర్ సిటీకౌన్సిల్‌లోని వివిధపక్షాల నాయకులతో సోమవారం మధ్యాహ్నం సమాలోచనలు జరిపారు. అన్ని పక్షాల నాయకుల వల్ల సమానమైన గౌరవం చూపుతూ సన్మాన సభలు జరపాలని ఈ సందర్భంలో నిర్ణయించ బడినట్లు తెలుస్తున్నది.

• • •

చెన్నపురిలో కొత్తగా 14 స్కూల్సును నెలకొల్పడానికిగాను 60,000 రూపాయలను ప్రత్యేకిస్తూ 1949—50 కార్పొరేషన్ బడ్జెట్టులో ప్రాథమిక విద్యకు సంబంధించిన ప్రతిపాదనలను కమిషనర్ పునర్నిర్ణయించాడు.

• • •

ఎలిమెంటరీస్కూల్సుకు భవనాలు నిర్మించడానికిగాను 4,71,700 రూపాయిలను ఋణంగా మంజూరుచేయవలసిందని కార్పొరేషన్ చేసిన అభ్యర్థనను ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

• • •

రోజుకు, రోవల టోఱుగావున్న 6000 సిమెంటు ... ను ఉత్పత్తిచేయగల ఒక పెద్దఫ్యాక్టరీని చెన్నపురిలో నెలకొల్పడానికిగాను ఒక ప్రణాళిక నగరాభివృద్ధి సంఘానికి త్వరలో అందజేయబడుతుందని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ ... మంగళవారంనాడు "ఆంధ్రపత్రిక" విలేఖరికి తెలియజేశారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి కోటిరూపాయల వ్యయంకాగలదట.

• • •

సెక్రటేరియట్ ఉద్యోగులు ఫైల్సులోనే మునిగితేలుతూ, రిమార్కులు, వ్రాయడంతోనే జీవితం గడుపుకొనక మహద్గ్రంథాల నెన్నో పఠించి, వినోదకార్యక్రమాలలో పాల్గొని తమ విజ్ఞానాన్ని వృద్ధిచేసుకోవలసిందని మంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం సోమవారంనాడు మద్రాసు సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం సాహిత్య శాఖకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ఉద్బోధించారు.

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమ విరమణ సంభవమట

బొంబాయి పత్రిక కథనం

బొంబాయి, జనవరి 17—

"రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నాయకులు ప్రభుత్వానికి తెలియకుండా లొంగిపోవడానికి ఇప్పుడు సిద్ధపడుతున్నార"ని బొంబాయినుంచి వెలువడుతున్న ఒక పత్రిక ప్రకటించింది.

...

సభ జరుప ప్రయత్నించిన ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టు

చెన్నపురిలో సంఘటన

మద్రాసు, జనవరి 17—

...

నెల్లూరులో 17 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టు

నెల్లూరు, జనవరి 18—

...

మంగళవారంనాటి సంఘటనలు

మద్రాసు, జనవరి 17—

...

అమృతసర్‌లో బాష్పవాయు ప్రయోగం

అమృతసర్, జనవరి 19—

...

ధాన్యం కొనుగోలులో అక్రమం

మిల్లర్లు, వర్తకులు వగైరాల చర్యలను గురించి మద్రాస్ ప్రభుత్వానికి ఆచార్య రంగా హెచ్చరిక

(మన విలేఖరి) నిడుదవోలు, జనవరి 17—

కృష్ణా–గోదావరి జిల్లాలోని మిగులు జిల్లాల రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి పడుతున్న చిక్కులు, మధ్య దళారీలు చేస్తున్న అన్యాయాలను వివరిస్తూ, ధాన్యసేకరణలో ప్రభుత్వంతో రైతులు సహకరించడం లేదని జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు ఆచార్య రంగా నేడొక ప్రకటన చేశారు.

సర్కారు జిల్లాలలో ధాన్యసేకరణను గురించి "ఆంధ్రపత్రిక" విలేఖరి ఇంటర్వ్యూ చేయగా ఆచార్య రంగా ఇలా అన్నారు:—

"ప్రభుత్వ ధాన్యసేకరణ విధానంతో రైతులు సహకరించడంలేదని, తమ ధాన్యాన్ని రైతులు దొంగతనంగా విల్వచేస్తున్నారని, స్వార్థపరులైన మధ్యవర్తులు, ... ప్రచారం చేస్తున్నారు. కాని, కృష్ణా–గోదావరి ...

...

బహు భార్యాత్వ నిషేధం బిల్లు

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రథమ పఠనం ఆమోదం

మద్రాసు, జనవరి 18—

...

చేనేత పారిశ్రామికుల కష్టాల నివారణ

మద్రాస్ అసెంబ్లీలో మంత్రి శ్రీ మాధవమేనన్ ప్రకటన

మద్రాసు, జనవరి 18—

...

అప్రయోజక అదనపు వ్యయం

అసెంబ్లీలో చర్చ

మద్రాసు, జనవరి 18—

...

కులంవారిగా ఉద్యోగాల ప్రత్యేకింపు

ప్రస్తుతపు ఉత్తరువును సవరించే విషయమై ప్రభుత్వం యోచన

మద్రాసు, జనవరి 19—

"కులాలవారీ ఉద్యోగాలు ప్రత్యేకించడం గురించి ప్రస్తుతం ఉన్న ఉత్తరువును సవరించే విషయమై ప్రభుత్వంవారు ఆలోచన జరుపుతున్నారు తగినతరుణంరాగానే లెజిసేచర్ కాంగ్రెస్‌పార్టీతో ఆవిషయమై సమాలోచనలు జరపగలర"ని రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు గారు నిన్న సాయంకాలం జరిగిన మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం చెప్పిన సందర్భంలో తెలియజేశారు.

రాజాజీహాల్‌లో ఈ సమావేశం జరిగింది. పార్టీ డిప్యూటీ లీడర్ శ్రీ పి. ఎల్. ఎన్. రాజుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పార్టీనాయకుడు శ్రీ ఒ. పి. రామస్వామి రెడ్డియార్ అస్వస్థత మూలంగా సమావేశానికి హాజరుకాలేకపోయినారు. అంచేత కొందరు సభ్యులు ఆర్. ఎస్. ఎస్. ఉద్యమంపట్ల ప్రభుత్వ విధానంగురించి, కమ్యూనిష్టు దుండగాలు మున్నగు విషయాలు గురించి తమ సందేహాలను తీర్చుకొనలేకపోయినారు. మరికొందరు సభ్యుల ప్రశ్నలకు సెక్రటరీ శ్రీ కళా వెంకటరావుగారు సమాధానం చెప్పారు.

న్యాయమైన పద్ధతిలో కులంవారీ ఉద్యోగాల ప్రత్యేకింపు విధానాన్ని పునర్నిర్ణయించడం గురించి ప్రభుత్వం అభిప్రాయాలను తెలియజేయవలసిందని శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు ...

...

శ్రీ వెంకటరావుగారికి రాజ్యాంగపరిషత్తులో సభ్యత్వం

...

రాజకీయ బాధితులకు భూములు

గడచిన ఆగస్టు మొత్తం 457 మందికి మంజూరు చేయబడినవి

మద్రాసు, జనవరి 18—

...

అధికాహారోత్పత్తి కృషి

...

పాకిస్తాన్ నిధికి మలబార్‌లో వసూళ్ళు

మద్రాసు అసెంబ్లీలో ప్రస్తావన

మద్రాసు, జనవరి 18—

...

మార్కెట్ స్థితి

సవరను రేటు

మద్రాసు, జనవరి 19—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	75 2.0
పాల్టా బంగారం	118 8.0
మూసా బంగారం	115 0.0
వెండి వందతులాలు	183. 0.0
వెండి తులం	1.14.0

వేరుశెనగ గింజలు

(531 వీసులు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	147- 0.0	147. 4.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)		319. 0.0

కొబ్బరినూనె

(88 వీసెల్లు) గలడబ్బి 1 కి	33.0.0	33. 0.0

పంచదార

(2అందరు) "కాన్‌పూర్"	90.1.0	93. 0.0

ఆముదం

(500 వీసెల్లు) బారువ	335. 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 18—

నేటి ఓపెనింగు	32.38
నేటి ముగింపు	32.54

1949 సర్వధారినామ సంవత్సరం
పుష్యమాస బహుళ షష్ఠి
గురువారం జనవరి 20-వ తేదీ
షష్ఠి పగలు 11-28 గంటలవరకు
హస్త నక్షత్రం రాత్రి 7-2 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 2-40 నుంచి 4-12 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, జనవరి 21]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 కృష్ణలీలా తరంగిణిలోని పాటలు. 7-30 ఫిడేలు. పేరి సుబ్బారావు. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాటలు, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 పేరంటము. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 అష్టపదులు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం; (మద్రాసునుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు. 7-30 ఛాయావని (రికార్డులు), 7-45 తెలుగు సాహిత్య దీపావళి "పాండురంగ మహాత్మ్యం" తెలుగులో. 8 గంటలకు ఫిడేలు: పేరి సుబ్బారావు. 8-30 గాత్రపాట: జె. అరుంధతీదేవి. 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 హరికథా కాలక్షేపం, 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211-3 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 రికార్డులు. 7-30 గాత్రపాట: కమల, 8-15 సినిమా రికార్డులు, 8-30 క్లారనెట్: టి. పెరుమాళ్‌నాయుడు. మధ్యాహ్నం 1-40 ...

...

తుంగభద్ర ప్రాజెక్టు

నిర్మాణం నిర్వహణనుగురించి కౌన్సిల్‌లో ప్రస్తావన

మద్రాసు, జనవరి 18—

...

ప్రాంతీయ భాషలో ప్రభుత్వ వ్యవహారాలు

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మంత్రి రాజన్ వివరణ

మద్రాసు, జనవరి 18—

"తూర్పు గోదావరి, తిరుచునాపల్లి జిల్లాలలో ప్రభుత్వ వ్యవహారాలు మేనెలనుంచి ఆరునెలల పాటు ప్రాంతీయ భాషలో జరగాలని ఇదివరలో ఉత్తరువులు జారీ చేయబడినవి. దానికి సంబంధించిన జిల్లా అధికారుల రిపోర్టులు కొన్ని ప్రభుత్వానికి అందినవి. కాని పూర్తి రిపోర్టులు ఇంకా రాలేదు" అని నేటి మధ్యాహ్నం లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఎస్. వి. ఆదిత్యన్ ప్రశ్నకు సమాధానంగా మంత్రి డాక్టర్ రాజన్ చెప్పారు.

"అయితే ప్రాంతీయ భాషలో ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణకు తగిన తర్ఫీదు ఆఫీసర్లకు ఇవ్వలేదు. కాని తాలూకా ఆఫీసుల వ్యవహారాలు చాలావరకు మాతృభాషలోనే జరుగుతూవుండటం మామూలు. పై రెండుజిల్లాల కలెక్టర్ల రిపోర్టులను పరిశీలించిన పిమ్మట ప్రభుత్వం తగిన ఉత్తరువులను జారీ చేస్తుంది." అని కూడా అన్నారు.

ప్రశ్న.—ప్రభుత్వ వ్యవహారాలకు అధికారులు ఉపయోగిస్తున్న భాష సామాన్య ప్రజలకు అర్థం కావడంలేదని ప్రభుత్వానికి తెలుసునా?

సమాధానం:—అలాంటిది ఏమీలేదు.

ఈ సందర్భంలోనే శ్రీ ఆదిత్యన్ అడిగిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానంచెబుతూ మద్రాస్ ప్రభుత్వం అధికారులు కొంతమంది హైదరాబాదుకు పంపించబడ్డారని, ప్రజాక్షేమం దృష్ట్యా ఈ వివరాలను ప్రకటించడం మంచిదికాదని వారి జీతాలను హైదరాబాదు ప్రభుత్వం చెల్లిస్తుందని కూడా అన్నారు.

చెన్నపురిలో పంచదార ధరలనుగురించి శ్రీ భీమారావుగారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ కంట్రోలుకు పూర్వం పంచదార టోకు ధర 1947 డిశెంబరునుంచి, జూలైవరకు టన్ను రు 342 మొదలు, నవంబరులో టన్ను రు. 643 ...

సెకెండరీగ్రేడ్ ట్రెయినింగ్

ప్రభుత్వపు రికార్డులలో బ్రిటిష్ బిరుదాలు

ఉపహరించరాదని నిర్ణయం

4వ పేజి తరువాయి

పాట్నా విద్యార్థుల నిరశనదీక్ష

"చెన్నపట్నం ఉమ్మడిసొత్తు"

ఢిల్లీవలె చీఫ్-కమిషనర్ రాష్ట్రంగా పరిపాలించబడగల శుభ సమయంకోసం ఎదురుచూస్తున్నానని రాష్ట్రపతి ప్రకటన

మద్రాసు, జనవరి 19—

"అనవరత కృషిచేసి, అనేక త్యాగాలుచేసి, తమ సంపత్తి, విజ్ఞానాలతో నగరాన్ని" నిర్మించి, దాన్ని నేటి కీ స్థితికి తెచ్చిన వారందరికీ చెన్నపురి ఉమ్మడి సొత్తు అని నిన్న సాయంత్రం కార్పొరేషన్ కౌన్సిల్ సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ, 'రాష్ట్రపతి భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఉద్ఘాటించారు.

రాష్ట్రీయ వ్యవహారాలకు స్థానిక పరిపాలన నాందియని వివరిస్తూ, ఢిల్లీలోవలెనే చెన్నపురిలోకూడా ఏనాటికైనా పరాసరి కేంద్ర ప్రభుత్వం అజమాయిషీకింద కార్పొరేషనే నగర పరిపాలనను నిర్వహించుకొనగల శుభదినం రాగలదా అని ఆశిస్తున్నాననికూడా రాష్ట్రపతి అన్నారు.

నగరంలో అమితంగావున్న దోమల బాధను తప్పించి, దాన్ని నివాసయోగ్యంగా చేయవలసిందనికూడా ఈ సందర్భంలో రాష్ట్రపతి హెచ్చరించారు.

రాష్ట్రపతి పట్టాభిగారికి మేయర్ శ్రీ యస్. రామస్వామినాయుడు, డిప్యూటీ మేయర్ శ్రీ పక్కిరిస్వామిపిళ్లె, కమీషనర్ శ్రీ ఏ. నరసింహం, కార్పొరేషన్ సభ్యులు స్వాగతమిచ్చారు. తదనంతరం కార్పొరేషన్ సభ్యులందరిని రాష్ట్రపతికి మేయర్ పరిచయంచేసి సన్మానపత్రం సమర్పించారు.

భారతజాతి జనకుడు గాంధీజీ లక్ష్యమైన ప్రపంచశాంతి సాధనకు దేశమంతా సమైక్యంగా కృషిచేసేస్థితిని రాష్ట్రపతి తీసుకొని రాగలరని ఆశిస్తున్నట్లుగా సన్మానపత్రంలో పేర్కొనబడింది.

కార్పొరేషన్ పరిపాలన వ్యవహారాల నిర్వహణకు తీరని ప్రతిబంధకంగా ధనలోపం పరిణమించిందని ...

నియోగం చేసుకోకపోవడమే మహాపాపం. రైన సమయంలో వ్యవహరించినట్టే ఓటింగ్ హక్కు నుపయోగించుకోవాలి." అంటూ నిన్న సాయంత్రం పార్థసారధినాయుడు స్ట్రీట్‌లో ఏర్పాటుచేయబడిన సన్మానసభలో రాష్ట్రపతి పట్టాభి ఉపోద్ఘాటించారు.

స్వాతంత్ర్య సంసిద్ధతో ప్రజానీకంపైన పడిన బాధ్యతను వివరిస్తూ ప్రజాస్వామిక విధానంలో ప్రజల ఓటింగ్ హక్కే అంతిమ నిర్ణయాధికారమని, దాని విలువను గ్రహించి వ్యవహరించాలని అన్నారు.

గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయవలసిన ఆవశ్యకతను వివరించి అస్పృశ్యతను, మద్యపానాన్ని పూర్తిగా నిర్మూలించవలసిన అవసరాన్ని విపులీకరించి, అమూల్యమైన స్వరాజ్యాన్ని రక్షించుకోవలసిన బాధ్యతను గురించి రాష్ట్రపతి హెచ్చరించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. యస్. ఏకాంబరంగారి అభివందనాలతో సభ పూర్తి అయింది.

రాష్ట్రపతికి విందు

మద్రాసు, జనవరి 19—

రాష్ట్రపతి భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి గతరాత్రి దక్షిణ భారత హిందీ ప్రచార ...

రాష్ట్రపతిచే చీరాలలో గాంధీజీ శిలావిగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

భోపాల్‌లో అరెస్టులు

నగరంలో నేటికీ హర్తాళ్

24 వ తేదీన భోపాల్‌కు శ్రీ వి. పి. మీనన్ రాక

రాష్ట్రపతితో భోపాల్ ప్రజోద్యమనాయకుల చర్చలు

బ్రిటిష్ సౌత్ అమెరికన్ ఎయిర్‌వేస్ విమానం

బెర్మూడా, జమైకాల మధ్య మాయమైనట్లు అనుమానం

"పరమ పవిత్రమైన నిధి, ఓటు"

రాష్ట్రపతి వివరణ

1 వ పేజీ తరువాయి

డర్బన్‌లో తెల్లవారి కుట్ర

గిన హత్యలకు, తుల్యమైన కిరాతకత్వానికి ఎందుకు గురి ఆయ్యారో కేవలం దురూహ్యం.

ఈ కల్లోలాలు జరగడానికి సుసంఘటితమైన సంస్థల ప్రోత్సాహం ఏమీ లేదని ప్రభుత్వం ప్రకటించినా కేవలం మితిమీరిన బ్లాక్‌మార్కెట్ (ఈ వ్యాపారం ఒక్క భారతీయులే చేస్తున్నారని చెప్పడానికి వీలులేదు) వల్లనే జులూ ప్రజలు ఆగ్రహావేశపరులై ఇలాంటి అత్యాచారాలకు, అమానుష చర్యలకు పూనుకోలేరని విశ్వసించడానికి తగు ఆధారాలు వున్నవి.

సుసంఘటితమైన దుష్టశక్తి ఏదో రహస్యంగా వీరిని ప్రోత్సహించకపోతే వీరందరూ కలిసి ఇంత పెద్ద ఎత్తున హత్యలు, గృహదహనాలు, ఆస్తి ధ్వంసం ఎన్నైనా అత్యాచారాలకు పూనుకుని వుండరనేది నిర్వివాదమైన అంశం. తమ కళ్లముందర ఈ అత్యాచారాలు, ఈ దౌర్జన్యాలు జరుగుతూ వుంటే వాటిని అరికట్టడానికి కించిత్తైనా ప్రయత్నించకుండా సంతోషంగా చూస్తూవూరుకున్న యూరోపియనులను నిందించకుండా వుండడానికి వీలులేదు.

ఈ కల్లోలాలు ప్రారంభమైనప్పుడు తొలి ఘట్టాలలో చూచీ చూడనట్లు ఊరుకున్నందుకు పోలీసులను ఎక్కువగా విమర్శించవలసి వున్నది. అనేక వందలమంది భారతీయులకు ప్రాణనష్టం కలిగేవరకు వూరుకోకుండా మొదటే వీటిని అరికటానికి వీరు ఎందుకు ప్రయత్నించలేదో ఊహించడం కష్టం. ఆ తరువాత రోజులలో అయినా ఆదిమవాసుల గుంపులను అరెస్టుచెయ్యకుండా పోలీసులు ఎందుకు తరిమివేశారో ప్రతివారికి ఆశ్చర్యమే. పోలీసులు తలచుకున్నట్టయితే, ప్రారంభదశలోనే ఇంతకంటె తీవ్రమైనచర్యలను తీసుకొని ఈ కల్లోలాలను ఇంత విషమించకుండా పూర్తిగా అణచివేసి వుండేవారు. ఇలాంటి ప్రమాదమే కనుక యూరోపియనులకు తటస్థిస్తే వారు ఇంతకంటె తీవ్రతరమైన చర్యలను మరో పద్ధ ...

... సుధ్య ఒక సన్నిహిత సహకారం ఏర్పడటానికి అవకాశం కలిగింది ఇది శ్వేతజాతి ఆధిక్యాన్ని గురించి ప్రబోధించేవారి కన్నెర్రకు కారణమైంది అందుచేత డర్బన్ కల్లోలాలకు వారే బాధ్యులని చెప్పవచ్చు.

నేషనలిస్టుల ప్రచారంవల్లనే భారతీయులపట్ల జులూలకు విద్వేషం ప్రబలిందని సెనేటర్ బ్రూక్స్ చేసిన ప్రకటనవల్ల విశదమవుతున్నదని వివరిస్తూ, ఈ కల్లోలాలవల్ల అంతర్జాతీయంగా దక్షిణాఫ్రికాకు విషమ పరిస్థితి ఏర్పడవచ్చునని వీరు ఆ ప్రకటనలో వివరించారు

భారతీయులు ఈ కల్లోల సమయంలో చూపిన నిగ్రహాన్ని ప్రశంసిస్తూ ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది:

"ఈ కల్లోలాలు ఎంత ఘోరంగావున్నా, అహింసను అవలంబించవలసిందని నేటాల్ ఇండియన్ కాంగ్రెసు భారతీయులందరికీ కల్లోలాలు ప్రారంభమైన వెంటనే ఒక విజ్ఞప్తి చేసింది. భారతీయులు, స్త్రీలు, పురుషులు, పిల్లలు చిత్రవధ చేయబడుతున్నా, వారి స్త్రీలకు మానభంగాలు జరుగుతున్నా తమ ఆస్తులను వున్నవి వున్నట్లుగా ధ్వంసంచేయబడుతూవుండగా ప్రతీకారేచ్ఛ వలదన్న కాంగ్రెసు ఆనతిని ఔదలదాల్చి అతి ప్రశాంతంగా, నిబ్బరంగా, నిగ్రహంతో ప్రవర్తించి భారతీయులు శాంతికాములన్న తమ పూర్వప్రతిష్ఠను ఇనుమడింప చేసుకున్నారు.

ఈ దుండగీండ్రు ఎంతటి ఘోరకృత్యాలు చేసినా ఆఫ్రికన్ ప్రజలందరూ దీనికి బాధ్యులే నన్న వాదాన్ని ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ ఆమోదించజాలదు. ఆఫ్రికన్ నాయకులు ఈ సంఘటనలను ఖండించారు. ఈ కష్ట సమయంలో ఆఫ్రికనులు, భారతీయులు ఒకరికొకరు సహాయం చేసుకున్న అంశాలు లేకపోలేదు. ఇదివరలో సామరస్యంగా జీవించాము. ఇకముందుకూడా వివేకంతో, ఈ కల్లోలాలు ...

భారతీయులకు వినతి

డర్బన్ కల్లోలాలపై ఫ్రెంచి పత్రికల వ్యాఖ్య

పారిస్, జనవరి 17—

"డర్బన్‌లో కల్లోలాలు జరగడంవల్ల భారతీయులకు, ఆఫ్రికనులకు మధ్య సమైక్యత కుదిరి ప్రమాదం తొలగిపోయినందున ఈ రక్తపాతం జరగడం నేషనలిస్టు ప్రభుత్వానికి ఎంతో లాభదాయకమైనా.దక్షిణాఫ్రికాలో నేషనలిస్టుప్రభుత్వం నియమించిన ఏజెంట్లే కల్లోలాలకు కారకులనడం కేవలం అతిశయోక్తిమాత్రమే.అయితే యూరోపియనులు కానివారి మధ్య ఇలాగ యుద్ధాలు జరగడంవల్ల ముందుముందు డాక్టర్ మలాన్ మంత్రివర్గం పరిస్థితి కాని, ముఖ్యంగా దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతుల పరిస్థితి కాని, కొంత కుదట పడగలదని నిశ్చితంగా చెప్పడానికి వీలులేదు" అని "లేమాండీ"పత్రిక వ్రాసింది.

దక్షిణాఫ్రికాలో జాతి విద్వేషం నానాటికీ తీవ్రతర మవుతున్నందువల్లనే ఈ విషమ పరిస్థితి ఏర్పడి వుండవచ్చునని "లేమాండీ" పత్రిక వ్రాసింది.

జీవితంలో సర్వత్ర ప్రభుత్వ వివక్షతాభావానికి గురియై, త్వరలో జీవన పరిస్థితులు చక్కబడగల ఆశ ఏమీలేకుండా నిరాశ చెందివున్న ఆఫ్రికన్ ప్రజల మనోవైఖరి ప్రమాదకరంగా పరిణమించిందంటే ఆశ్చర్యపడ నవసరం లేదనికూడా ఈ పత్రిక వ్రాసింది

అమెరికా ప్రభుత్వం ఏమీవ్యాఖ్య చెయ్యలేదట

భారతీయుల నిగ్రహం: ట్రాన్స్‌వాల్ కాంగ్రెసు ప్రశంస

శరత్‌బోస్ వ్యాఖ్య

బొంబాయి, జనవరి 18—

"మనం బ్రిటిష్ కామన్వెల్తులో భాగస్వాములుగా వున్నంతకాలం దక్షిణాఫ్రికాలోని, ఇతరత్రాకాని నివసిస్తున్న భారతీయుల స్థితిగతులలో, ప్రసక్తిలో మార్పు తీసుకురాగలమని అనుకోడానికి అవకాశంలేదు. సర్వస్వతంత్ర రిపబ్లిక్ అయిన నాడే మనం ఈ సమస్యలను పరిష్కరించగలుగుతాము. ఈ సందర్భంలో మరొక్క సంగతి కూడా చెప్పదలచుకున్నాను.

మన దేశం సర్వథా సర్వస్వతంత్ర రిపబ్లిక్ అయి మన సైనిక బలసంపదను విశేషంగా అభివృద్ధి చేసిననాడు బ్రిటన్, ఇతర కామన్వెల్తు దేశాలు ఇండియాపై ఆధారపడి వుండగలవు" అని శ్రీ శరత్‌చంద్రబోస్ నేడు ఒక ప్రకటన చేశారు.

కల్లోలాలు ముందుగా ఆలోచించిజరిపినవేనట

ఆదిమవాసి నాయకుని అంగీకారం

డర్బన్, జనవరి 18—

డర్బన్ కల్లోలాలను ముందుగా ఆలోచించి జరిపినవేనని అయితే అనుకున్న రోజుకంటె ముందుగా జరిగినవని చెప్పడానికి తగు నిదర్శనాలు కానవస్తున్నవి.

కల్లోలాలు ఎక్కువగా జరిగిన కాటోమానార్‌లో ఒక ఆదివాసి నాయకుడు, ఈ కల్లోలాలను ఎనమండుగురు ఆదిమవాసులు ప్రోత్సహించారని, అయితే వారందరూ ఇప్పుడు అజ్ఞాతవాసం చేస్తున్నారని అంగీకరించాడు.

బ్రస్సెల్స్‌కు ఇండియా ప్రతినిధులరాక

బ్రస్సెల్స్, జనవరి 18—

బెల్జియం - లక్సెంబర్గ్ ఆర్థిక సంఘంనుంచి ఇండియా ప్రభుత్వం త్వరలో కొననున్న ఉక్కు సరకుల పరిమాణం, ధరలు మున్నగు వాటిని గురించి చర్చించడానికి ఇండియా ప్రభుత్వం ప్రతినిధివర్గం శుక్రవారంనాడు ఇక్కడికి వస్తుంది.

స్కాట్లెండ్‌లో విమాన ప్రమాదం

20 మంది అమెరికన్ ఉద్యోగుల మరణం

లాక్‌గాయిర్ హెడ్, జనవరి 17—

బ్రిటన్‌నుంచి ఐస్‌లెండ్‌కు నేడు బయలుదేరిన ఒక అమెరికన్ సూపర్‌ఫార్ట్రెస్ విమానం లాక్‌గాయిర్ హెడ్ (స్కాట్లెండ్)కు సమీపంలో కొండప్రాంతంలో కూలిన సందర్భంలో 20 మంది అమెరికన్ ఉద్యోగులు మరణించారు ఈ విమానం నిర్జనప్రదేశంలో కూలిందనీ, మరణించిన వారి భౌతికశరీరాలు ముక్కముక్కలై పోయినందున దీనిలో ప్రయాణీకుల సంఖ్య ఎంతో తెలియడం లేదనీ పోలీసులు తెలుపుతున్నారు.

బహుశా ఈ విమానంలోనుంచి కొందరు పేరాచూట్ల సహాయంతో ప్రమాదంనుంచి తప్పించుకొని వుండవచ్చు. కనుక, ఈ సందర్భంలో తమ ఉద్యోగులద్వారా చేరనున్న నివేదికకై ఎదురు చూస్తున్నట్లు యునైటెడ్ స్టేట్స్ విమానశాఖ ప్రధాన కార్యాలయంవారు వాషింగ్టన్‌నుంచి ప్రకటించారు.

కాశ్మీర్‌వద్ద విమాన ప్రమాదం

జమ్మూ, జనవరి 17—

కాశ్మీర్‌లో నిన్న బెనిహాల్ కనుమవద్ద 14 మంది ప్రయాణీకులను తీసుకువెళుతున్న ఒక విమానాన్ని తప్పనిసరిగా దించివేయవలసి వచ్చింది. అది డాల్మియా-జెయిన్ ఎయిర్‌వేస్ సంస్థకు చెందిన విమానము. ఆ విమానం ఎక్కడ దిగినదో కనిపెట్టడంకోసం రాయల్ ఇండియన్ విమానాలు బయలుదేరి జమ్మూ, కాశ్మీర్‌లలో పర్వతప్రాంతాలను అన్నిటినీ గాలిస్తున్నా, దాని జాడ కనిపించలేదు. బహుశా అది పాకిస్తాన్ ప్రాంతంలో దిగివుంటుందనే అనుమానంపై ఈ సంగతిని పాకిస్థాన్ అధికార్లుకుకూడా తెలియజేశారు.

కలకత్తా సమీపాన విమాన ప్రమాదం

ఢాకా, జనవరి 18—

పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఖ్వాజానజీముద్దీన్ జనవరి 29 వ తేదీన ఢాకా వచ్చి తూర్పు పాకిస్థాన్‌లో 15 రోజులపాటు పర్యటన చేయగలరని తెలుస్తున్నది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Ground, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY. * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 17
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 21-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

ఢిల్లీ సభ: ఆహ్వానానికి డచ్ ప్రతినిధి నిరాకృతి

న్యూఢిల్లీ, జనవరి 20—

నేడిక్కడ ప్రారంభమైన ఆసియారాజ్యాల మహాసభకు హాజరు కావలసిందని డచ్ రాయబారిని ఆహ్వానించగా అతడు నిరాకరించాడని తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ జరపనున్న ప్రారంభోత్సవానికి, ఆ పిమ్మట చర్చలకు హాజరు కావలసిందని ఢిల్లీలోని విదేశాల రాయబారులందరికీ ఆహ్వానాలు వెళ్ళినవి.

"హాటియార్ విడుదల: డచ్‌వారి తంత్రం"

న్యూఢిల్లీ, జనవరి 19—

ఇండోనేసియన్ వర్గాలవారు ఏ మాత్రం ప్రాధాన్యం యివ్వడంలేదు.

ఈ వార్తలపై మీ అభిప్రాయమేమిటని గట్టిగా అడిగితే, "ఇదంతా డచ్‌వారి తంత్రం" అని అంటున్నారు.

"క్విట్ ఆసియా": జాగరిత ప్రాచ్య ప్రపంచ ప్రజాకోటి సింహగర్జన

"ఇండొనీసియాపై డచ్ కిరాతకత్వం ఆసియాకే సవాల్" అని పండిట్ నెహ్రూ శంఖారావం

"ప్రపంచ ప్రణాళికకు ఆసియా మహాసభ విరుద్ధం కాజాలదు"

మిత్రరాజ్యసమితి ప్రెసిడెంట్ అభిప్రాయం

కాన్‌బెర్రా, జనవరి 20—

మిత్రరాజ్యసమితి ప్రెసిడెంట్ హోదాతో మాట్లాడుతూ నేడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ ఢిల్లీలో జరుగుతున్న ఆసియా రాజ్యాల సమావేశం ప్రపంచ ప్రణాళికకు విరుద్ధం కాజాలదన్నాడు.

ఇండొనీసియా సమస్యపై సారంలేని తీర్మానం

భద్రతాసంఘంలో ప్రతిపాదనకు అమెరికన్ ప్రతినిధులు తయారుచెయ్యగా, దానిపై లండన్‌లో బ్రిటిష్ ప్రతినిధుల సమాలోచన

తొలి వార్తలు

ఇండొనీసియాలో బ్రిటిష్ విధానం

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం చికాకు

సమస్యా పరిష్కారమార్గాన్ని, దాన్ని ధిక్కరిస్తే సమష్టి చర్య పథకాన్ని సూచించాలని పిలుపు

18 రాజ్యాల ప్రతినిధులతో ఢిల్లీలో ఆసియామహాసభ ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 20—

"ఇండొనీసియా పరిస్థితిని గురించి చర్చించడంకోసమే నేడు మనం ఈ మహాసభను జరుపుతున్నాము. ఈ మహాసభ లక్ష్యాలు మూడు. ఇవి నెరవేరితేనే ఇండొనీసియాలో శాంతిస్థాపన; ఇండొనీసియన్ ప్రజలకు త్వరలో స్వాతంత్ర్య సంసిద్ధి ఇండొనీసియాలో డచ్‌వారు జరిపిన చర్య—ఆసియా రాజ్యాల ఐక్యతా స్వాతంత్ర్యాలకు సవాల్. ఈ సవాల్‌ను మనం ధైర్యంతో ఎదుర్కొనాలి. అలా ఎదుర్కొనలేక పోయిననాడు, దాని పరిణామాల దుష్ఫలితాన్ని ఇండొనీసియా, ఆసియాలే గాక, యావత్ప్రపంచం అనుభవించవలసివుంటుంది" అని నేటి ఉదయం 10-30 గంటలకు స్టేట్ కౌన్సిల్ హాలులో సమావేశమైన 18 ఆసియా రాజ్యాల ప్రతినిధులను, ఆస్ట్రేలియా ప్రతినిధిని ఉద్దేశించి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

"ఆసియా తరతరాలుగా, శతాబ్దానుగతికంగా పారతంత్ర్యంలోపడి క్రుంగుతూ వచ్చింది. విదేశాల స్వార్థపూరిత, కుత్సిత చర్యలకు క్రీడారంగమైనది. ఇకమీదట దాని స్వాతంత్ర్యం విషయంలో ఎవరి జోక్యాన్ని మనం సహించబోము" అని పండిట్ నెహ్రూ హెచ్చరించాడు.

"ఇండొనీసియాలో శాంతిస్థాపనకు, ఇండొనీసియన్ ప్రజల స్వాతంత్ర్య లబ్ధికి దారితీయగల చర్యలను నిర్ణయించి, భద్రతాసంఘానికి మనం పంపించాలి.


బర్మా ప్రతినిధి యునిన్ ఆఫ్టనిస్థాన్ ప్రతిపాదనను బలపరిచాడు.

అధ్యక్షపదవికి మరొకరెవరూ పేర్కొనబడనందున, పండిట్ నెహ్రూ ఈ ప్రతిపాదనను సమ్మతించి, మందహాసంతో అధ్యక్షస్థానంలో కూర్చున్నాడు.

విదితమే మన సోదర రాజ్యం స్వాతంత్ర్యానికి వేసు మహా ప్రమాదం సంభవించింది.

పండిట్ నెహ్రూ ప్రసంగం పాఠం

(మిగతా 2 వ పేజీలో)



"డచ్‌వారి నిర్గమనానికి గడువు పెట్టండి": ఆసియామహాసభకు ఇండొనీసియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 19—

ఇండొనీసియాలో తాత్కాలిక ప్రభుత్వాన్ని 1949 మార్చి 1 వ తేదీలోగా స్థాపించాలని డచ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టాలంటూ ఇండొనీసియన్‌లు 8,000 పదాలతోకూడిన ఒక మెమొరాండమును ఆసియారాజ్యాల సమావేశం వారికి సమర్పించారని ఇండొనీసియన్ ప్రతినిధి డాక్టర్ సోమిత్రో నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో బహిరంగపరిచాడు.

ఇండొనీసియన్‌లకు సర్వాధికార ప్రదానం డచ్ సైన్యాల సంపూర్ణ ఉపసంహరణ 1949 సెప్టెంబర్ 1 వ తేదీనాటికి జరగాలని కూడా ఈ మెమొరాండంలో సూచించబడింది.

ఇండొనీసియన్ మెమొరాండం ప్రతులు నేటి సాయంకాలం ఆసియా రాజ్యాల ప్రతినిధులకు అందచెయ్యబడ్డాయని కూడా డాక్టర్ సోమిత్రో అన్నాడు.

ఇది మూడుభాగాలుగా తయారు చెయ్యబడింది. డచ్‌వారు డిసెంబర్ 18 వ తేదీన సైనికచర్య తీసుకోడానికి పూర్వం మూడు సంవత్సరాలలో

"ఇటువంటి తీర్మానాన్ని భద్రతాసంఘంవారు అంగీకరించి, డచ్‌వారు దానిని ఉల్లంఘించడం జరిగితే, డచ్ ప్రభుత్వంపై భద్రతాసంఘంవారు ప్రపంచ ప్రణాళికలోని 41, 42 సూత్రాలను అమలుజరపాలి. వీటిప్రకారం నెదర్‌లెండ్స్‌తో మిత్రరాజ్యాలు భూతల, నౌకా, వైమానికమార్గాలను తెగగొట్టుకొని, రాజకీయ సంబంధ

రిపబ్లికన్ ప్రభుత్వాన్ని ఆసియారాజ్యాలు గుర్తించాలి

రాజకీయ సమస్యల పరిష్కారం గురించిన లక్ష్యాలు

రిపబ్లికన్‌లను స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్ళనివ్వవలెను

గాంధీజీకి పుష్పాంజలి

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జనవరి 21, శుక్రవారం

ఆసియా శంఖారావం

న్యూఢిల్లీలో నేడు సమావేశమైంది పద్దెనిమిది ప్రాచ్య రాజ్యాల ప్రతినిధులు మాత్రమే కాదు; మొత్తం ప్రాచ్యజాతి నేడక్కడ సమకూడింది.

తమ ఆర్తనాదాన్ని వినబట్టే ఢిల్లీ మహాసభ సమకూడుకున్నందున సహజంగా ఏడుకోట్ల మంది ఇండొనీసియనుల ఆశలన్నీ నేడు ఢిల్లీపైనే.

ఆర్థికంగా అనేక కష్టాలను ఎదుర్కొనవలసివస్తున్నా, ముప్పైకోట్ల మంది భారతీయులదృష్టి నేడు ఢిల్లీపైనే.

ఇంకను దిటవుగా కాలూని నిలవలేక పెక్కు కష్టనష్టాలకు పాల్పడవలసివస్తున్నా, పదికోట్లమంది పాకిస్థానీయుల మనస్సు నేడు ఢిల్లీపైనే.

అతి దీర్ఘమైన అంతర్యుద్ధంతో మహా సంక్షోభితులై వున్నప్పటికీ నలభై కోట్లమంది చైనీయుల తలంపు నేడు ఢిల్లీని గురించే.

ఎన్నో అంతఃకలహాలవల్ల ఎంతగానో కల్లోల పీడితులై వున్నప్పటికీ కోటిన్నర బర్మీయుల ఆలోచన నేడు ఢిల్లీని గురించే.

స్వాతంత్ర్య సంప్రాప్తి నూతనంగా కొత్తగా కల్పించిన సమస్యలు చికాకు పెడుతున్నా, 60 లక్షలమంది సింహళీయులు నేడు ఢిల్లీ దిశాభిముఖులై వున్నారు.

పాలస్తీనా సుడిగుండంలోకి తమ దేశం ఈడ్వబడినందుకు సంకటపడుతున్నప్పటికీ ఒకకోటి అరవై లక్షల ఈజిప్షియనులు నేడు ఢిల్లీకే ప్రాధాన్యమిస్తున్నారు.

పేరుపేరున ఈ విధంగా వివిధ ప్రాచ్యదేశాలను ఉదాహరించవలసిన పనిలేదు. జాగరిత ప్రాచ్యజాతి—మానవకోటిలో మూడింట దాదాపు రెండువంతుల ప్రాచ్య జాతి—నేడు ఢిల్లీలో సమావేశమౌతున్నది.

ఢిల్లీ సమావేశానికి మలయాకు పిలుపు లేకపోవచ్చు. అయినా, అది అక్కడున్నట్టే. ఇండో - చైనాకు ఆహ్వానంలేకపోవచ్చు. అయినా, అదీ హాజరౌతున్నట్టే. సోవియెట్ ఆసియాకు కబురు చేరివుండకపోవచ్చు. అయినా, అదీ పాల్గొంటున్నట్టే.

ఈ మహాసభ ఆసియా చరిత్రలోనే అపూర్వం. ఇంతకుపూర్వం మొకసారి ఢిల్లీలోనే—ఇంతకంటె ఎక్కువ మంది ప్రతినిధులతో—ఆసియా సమావేశం కాకపోలేదు. అయితే, అది కేవలం సాంస్కృతిక సమావేశం. ఇక నేడు ప్రారంభమైనట్టిది రాజకీయ సమావేశం. అందువల్లనే దానికి లేని ప్రాధాన్యం దీనికి కలదు; అందువల్లనే దానికి లేని విశిష్టత దీనికి కలదు.

ఈ మహాసభ ఇండొనీసియా సమస్యపై చర్చకే సమావేశమై వుండవచ్చు. కాని, ఆసియా ఖండం నుంచి "కలోనియలిజం" స్వస్తిని అనుక్షణం దృష్టిలో పెట్టుకొనకపోతే, ఇది ప్రాచ్య ప్రజాకోటికి కొంతవరకు ఆశాభంగాన్ని కలిగించడం తథ్యం.

"ఆసియాలో కలోనియలిజంపై యుద్ధప్రకటనకు తగు ఆర్థిక, సైనిక పాటవం మనకు కలదా?" అనే సంకోచాన్ని ఈషణ్మాత్రంగానైనా పెట్టుకోవలసిన పనిలేదు. స్థానబలం మనదే; సంఖ్యాబలం మనదే. ఈ రెండింటిని మించి ధర్మబలం మనదే. ఇంతేకాదు. కాలప్రభావమే—యుగధర్మమే—మన పక్షాన కలవు ఇక కావలసింది నిశ్చల చిత్తం మాత్రమే; ఇక కోరదగింది నిర్భయ నాయకత్వం మాత్రమే.

ప్రాచ్య జాతి పునరుజ్జీవనకేమి, దాని పునరుద్దీపనకేమి, మిత్రరాజ్య సమితి తోడ్పడగలిగితే సంతోషమే. కాని, దానినుంచి ఇందుకు తోడ్పాటు లభించకపోతే, దాన్ని త్రోసిపుచ్చడానికి సయితం వెనుదీయరాదు. మనలను స్వాతంత్ర్యవంచితులను చేయడానికి, మనలను సౌఖ్యవిహీనులను చేయడానికి, మానవులవలె జీవించడానికి మనకు హక్కులేకుండా చేయడానికి పాశ్చాత్య ప్రపంచం ఏకమౌతుండగా, దాన్ని ప్రతిఘటించడానికి మనం ఎందుకు ఏకం కాగూడదు?

మిత్రరాజ్యసమితిని ధిక్కరించి తీరవలసిందేనని చెప్పడానికి ఇది ప్రయత్నంకాదు కాని, అట్టి ధిక్కరణ అనివార్యమైతే అందుకు వెనుదీయరాదు.

ఢిల్లీ మహాసభకు ఇదే ప్రాచ్య జాతి ఆదేశం. ఢిల్లీనుంచి సమస్త ప్రపంచానికి ఇదే ప్రాచ్యప్రజ శంఖారావం.

డాక్టర్ షారియర్‌తో ఇండియా కాన్సల్ జనరల్ సంభాషణలు

బటేవియా, జనవరి 19—

బటేవియాలో ఇండియా కాన్సల్ జనరల్ మేజర్ జనరల్ ఎస్. సి. అలగప్ప నేడు డాక్టర్ సోకర్నో స్వంత సలహాదారు డాక్టర్ సూతన్ షారియర్‌ను ఆయనఇంటిదగ్గర కలుసుకున్నాడు.

ఉత్తర సుమత్రాలో ఇతర రిపబ్లికన్ నాయకులతోపాటు నిర్బంధించబడ్డ డాక్టర్ షారియర్ నిన్న విమానంలో, ఇక్కడికి వచ్చినతరువాత ఇండొనీసియాలో రిపబ్లికన్ పార్టీకి చెందని ఇతర ప్రముఖులనుకూడా కలుసుకున్నాడు.

ఈ సందర్భంలో డాక్టర్ షారియర్ ఇండొనీసియా ప్రధానిని, పశ్చిమ జావాలో పసుండాన్ ప్రధాని మిస్టర్ అనక్ అగోయెస్ గండ్‌సుకూడా కలుసుకున్నాడు. పశ్చిమ బోర్నియో అధ్యక్షుని, పొంటియానక్ సుల్తాన్ రెండవ హమీద్‌ను, తూర్పు సుమత్రా ఉపాధ్యక్షుని రిపబ్లిక్ ప్రతినిధి వర్గంలో ఇద్దరు సభ్యులు డాక్టర్ దర్మాసితియవాన్‌ను, ప్రొఫెసర్ సోమెషో మోనుకూడా కలుసుకున్నాడు.

డాక్టర్ ఇవాట్ ఖండన

మెల్బోర్న్, జనవరి 19—

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ ఇండొనీసియాలో డచ్‌వారి పోలీసు చర్యలను తీవ్రంగా నిరసిస్తూ ఒక ప్రకటన చేశాడు.

ఈ సందర్భంలో డచ్‌వారి పోలీసు చర్యలు మిత్రరాజ్యసమితి ప్రణాళికకు, అమెరికా, ఆస్ట్రేలియా, బెల్జియం దేశాల ప్రతినిధులు సభ్యులుగావున్న మధ్యవర్తిత్వ సంఘంవారి విధానానికి వ్యతిరేకమని డాక్టర్ ఇవాట్ ఖండించాడు.

ఈ సందర్భంలో భద్రతాసంఘం సభ్యులందరి నిశ్చితాభిప్రాయాన్నే తాను ప్రకటిస్తున్నానని డాక్టర్ ఇవాట్ వివరించాడు.

ఇండొనీసియా యునైటెడ్‌స్టేట్స్ నూతన రాజ్యాంగాన్ని సత్వరమే ఏర్పరచడంకోసం, భద్రతాసంఘంలో జరిగిన చర్చలదృష్ట్యా, ఇతర ప్రజాభిప్రాయం దృష్ట్యా, డచ్‌వారు సాధ్యమైనంత వరకు ఇండొనీసియా తమ చర్యలను ఉపసంహరించుకొని, రిపబ్లిక్ నాయకులను విడుదల చేయగలరని తాను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్టు డాక్టర్ ఇవాట్ ప్రకటించాడు.

నహాస్ పాషా సందేశం

కెయిరో, జనవరి 19—

వాఫ్డిస్టు పార్టీ అధ్యక్షుడు, ఈజిప్ట్ మాజీప్రధాని అయిన ముస్తాఫా ఎల్ నహాస్ పాషా ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు నేడొక సందేశం పంపిస్తూ, ఇండొనీసియా పరిస్థితిని చర్చించేనిమిత్తం జరుగుతున్న ఆసియారాజ్యాల మహాసభ, దాని కార్యక్రమనిర్వహణలో విజయం పొందగలదని తాను ఆశిస్తున్నట్టు పేర్కొన్నాడు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నాడు.

"ఢిల్లీలో మహాసభ జరుగుతున్నందుకు ప్రపంచంలోని శాంతి కాములైన ప్రజలందరు హర్షిస్తారు. వినాశాత్మకమైన డచ్ ఇంపీరియలిజం గుట్టును మహాసభ బయటపెట్టడమేకాక, దానిని విరోధించడానికి తగు సాధకనవిధానాలనుకూడా అది అవలంబించగలదని వారు ఆశిస్తున్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రమాణ స్వీకరణ

వాషింగ్టన్, జనవరి 20—

ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు తన అధ్యక్ష పదవి రెండవతర్మ స్వీకరణ సందర్భంలో బైబిల్ గ్రంథాలు చేతపుచ్చుకుని రాజభక్తి ప్రమాణం చేయనున్నాడు.

వియత్‌నాం ప్రతిపత్తి

పారిస్, జనవరి 17—

ఇండో-చైనాలో ఫ్రెంచి హైకమిషనర్ లియాన్ పిగ్నాన్, అన్నాం మాజీ-చక్రవర్తి బావోడై కి మధ్య జరిగిన సంప్రతింపులను గురించి ఫ్రెంచి యూనియన్‌లో వియత్‌నాం ఒక భాగంగా వుండేటట్టూ, వీరి మధ్య జరిగిన ఒడంబడికలను గురించి ఫ్రెంచి-మంత్రివర్గం నేటి సమావేశంలో సంప్రతింపులు జరిపిందని ప్రభుత్వ ప్రతినిధి నేడు చెప్పాడు.

1 వ పేజీ తరువాయి

ప్రాచ్యప్రపంచం సింహగర్జన

గాక, ఆసియా మొత్తం ప్రపంచంకూడా అనుభవించవలసివుంటుంది.

"అది అభివృద్ధి నిరోధక, విధ్వంసక శక్తులకు విజయాన్నే చాటిస్తుంది. తత్ఫలితంగా విధి విధానాలులేని సంక్షోభాలు సంభవించి తీరుతవి. ప్రపంచమంతా సంక్షోభితమైపోతుంది.

"విదేశాల జోక్యాన్ని ఇక సహించబోము"

"తక్షణ ప్రాధాన్యంగల ఒక ముఖ్యసమస్యను గురించి చర్చించడంకోసమే నేడు మనం ఇక్కడ సమావేశమైనప్పటికీ, అపూర్వమైన— చరిత్రాత్మకమైన ఈ సమావేశం ప్రాధాన్యాన్ని గురించే, నా హృదయంలో ఎన్నో యోచనలు పరుగులిడుతున్నవి.

"ఇక్కడ ఆసియాలోని స్వతంత్ర రాజ్యాల ప్రతినిధులున్నారు. ఆస్ట్రేలియా, న్యూజీలెండ్‌ల నుంచి వచ్చిన మిత్రులున్నారు. ఈజిప్టు, ఇథియోపియాల ప్రతినిధులున్నారు. ఇందరం నేడు ఒక సమష్టి సమస్యను గురించి చర్చించడంకోసమే సమావేశమైనాము.

"ప్రపంచంలో ఒకప్రక్కనున్న ఆస్ట్రేలియా, న్యూజీలెండ్, ఫిలిప్పీన్సులనుంచి, మరొకప్రక్కనున్న ఈజిప్టు ఇథియోపియాలవరకు వ్యాపించిన రాజ్యాల ప్రతినిధులం ఇక్కడ సమావేశమైనాము. ఇంచుమించుగా ప్రపంచంలో సగంమేరకు, అంతకంటె ఎక్కువగా జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాము. ప్రాక్పశ్చిమ రాజ్యాల నాగరికత సంస్కృతులకు మనం ప్రతినిధులం, రాజకీయంగా నవఆసియా ఈనాడు ప్రబలివున్న స్వాతంత్ర్య ప్రజాస్వామిక మూల తత్వానికి, మన ఈ సమావేశం చిహ్నం. ఈ చారిత్రాత్మక సంఘటన పరిణామం ఆసియా రాజ్యాల పరిస్థితిని నా కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తున్నది. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, క్రమేణ దృగ్గోచరమౌతున్న భావిని నేను ఆలోకిస్తున్నాను.

గతానుగతమైన చరిత్రలో మనం ప్రముఖ బాధ్యత నిర్వర్తించిన వీరులం. ఇప్పుడిప్పుడే రూపొందుతున్న భావినిర్మాతలంకూడా మనమే. భావికాలపు బాధ్యతలను మనం నిర్వహించవలసి వున్నాం. ఆ బాధ్యతను నిర్వహించగల అర్హతాధికారాలు మనకుకలవని నిరూపించుకోవాలి. ఈ సమావేశం నేడు ముఖ్యమైనదైతే అది రేపటి మన కర్తవ్యం దృష్ట్యా మరింత ముఖ్యమైనది. ఆసియా తరతరాలుగా, శతాబ్దాల తరబడి పరప్రభుత్వంలో మగ్గింది పారతంత్ర్య శృంఖలాలలో నలిగి, నాశనమైపోయింది. విదేశాలకు దండ్రాలకు క్రీడారంగమైపోయినది ఇక విదేశరాజ్యాలు ఆసియా స్వాతంత్ర్యం విషయంలో జోక్యం కలిగించుకొంటే దానిని మనం సహించబోము.

డచ్‌వారు ఆడిన కపటనాటకం

ఇండొనీసియాలోని ప్రస్తుత పరిస్థితులను గురించి చర్చించడానికే మనం ఈ సమావేశం జరుపుతున్నాము. ఈ సమావేశంలో ముఖ్యంగా ఇండొనీసియాను గురించే మనం చర్చించడం యుక్తమని నేను భావిస్తున్నాను. గత మూడేళ్ళలోను ఇండొనీసియా చరిత్రను పరికిస్తే, మనకు ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది.

"మిత్రరాజ్యాలు ఇండొనీసియాను జపాన్ ఆక్రమణనుంచి తప్పించి, డచ్‌వారికి అప్పగించినవి. దీనినిబట్టి మిత్రరాజ్యాలకు ఇండొనీసియా విషయంలో కొంతబాధ్యతకలదని చెప్పవచ్చు.

"ఇండొనీసియాలో గత మూడు సంవత్సరాలలోను జరిగిన సంఘటనలు ఈ సమావేశంలో మీకు అందజేయబడిన కరపత్రాలలో వివరించబడ్డాయి. ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను విచ్ఛిత్తి చెయ్యడానికి, దాని మనుగడను, అభివృద్ధిని విరోధించడానికి వరుసగా అనేక ప్రయత్నాలు జరిగాయి. రిపబ్లిక్‌కు డచ్‌వారు అనేక వాగ్దానాలను చెయ్యడం—వాటిని భంగపుచ్చడం జరిగింది. తుదకు గత సంవత్సరం డిసెంబర్ 18 వ తేదీని డచ్ బలాలు ముందు ఏ హెచ్చరిక చెయ్యకుండానే—ఒకవంక ఇంకా శాంతి రాయబారాలు జరుగుతూ వుండగానే ముట్టడి ప్రారంభించాయి. ఈ ముట్టడి చూసి, ప్రపంచంలోని ప్రతిరాజ్యం విస్తుపోయింది:

రిపబ్లిక్ నాయకులు ఒకరితో ఒకరికి సంబంధం లేకుండా నిర్బంధించబడ్డారు. వారికి జరిగిన విరాదరణకు మితిలేదు. వారిపట్ల అమానుషంగా వర్తించారు.

భద్రతాసంఘం రిపబ్లిక్ నాయకులను వదలిపెట్టవలసిందని ఆదేశిస్తూ, అనేక తీర్మానాలు చేసింది. యుద్ధం విరమించి, శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా వివాదాన్ని పరిష్కరించుకోమన్నది.

"భద్రతాసంఘం ఆదేశాలను డచ్‌వారు ఖాతరు చెయ్యలేదు ఒక్క ఆదేశాన్నీ మన్నించలేదు.

డచ్‌వారు ఎంతసేపు తమదృష్టిని—తాత్కాలిక ప్రభుత్వస్థాపనపట్లనే కేంద్రీకరిస్తూ వచ్చారు. అదే తమ చెప్పుచేతలలో వుండగలదని వారి ఉద్దేశం.

"ఇండొనీసియన్ ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను స్వాతంత్ర్య జిగీషను గుర్తించినవారు దీనినణచివేయడానికి జరిగే ఈ ప్రయత్నం విఫలంకాకమానదని స్పష్టంగా చెప్పగలరు. అయితే ఈ దారుణ దురాక్రమణోద్యమని ఇతర రాజ్యాలు అరికట్టని పక్షంలో, వారి ఆశలన్నీ అడుగంటి పోగలవు. దానితో—ఇండొనీసియన్ ప్రజలు ఇతరమార్గాలను—అన్వేషించక మానరు. వాటిపరిణామం ఎంతటి ....మైనదైనప్పటికీకూడా అనుసరించడానికి వెనుదీయకపోవచ్చు ఒక్క విషయం మటుకు నిజం దురాక్రమణను లొంగుబాటు—కలోనియలిజం పునరుద్ధరింపును అంగీకరించడం—అవి ఎన్నటికీ జరగబోవు.

"...................... పరిశీలన జరుపకుండా ఈ మహాసభను యేర్పాటు చెయ్యాలని మనం నిశ్చయించాము. ప్రపంచంలో .... భద్రతాసంఘానికి విఘ్నం చెయ్యబడుతున్న

ప్పుడు, ఆ సంస్థను బలవత్తరం చేసి, ప్రపంచంలో ప్రమాదకర పరిస్థితి యేర్పడకుండా నివారించడం మన కర్తవ్యమని స్పష్టపడింది.

"అందువల్ల, మిత్రరాజ్యసమితి ప్రణాళికాబద్ధులవలెనే మన మిక్కడ సమావేశమౌతున్నాము ఆ ప్రణాళికలో పేర్కొనబడిన వుత్తమ ధర్మాలపట్లనే మన మనస్సులు లగ్నమైవున్నవి. ప్రపంచశాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ప్రాంతీయమైన యేర్పాట్లు చేసుకోనగునని మిత్రరాజ్యసమితి ప్రణాళికలోనే పేర్కొనబడింది.

అందువల్లనే మన మీ ప్రాంతీయ మహాసభను యేర్పాటు చేశాము. ఇండొనీసియాపట్ల మనవలెనే విశేష శ్రద్ధాసక్తులుకల ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లనుకూడా ఈ మహాసభకు ఆహ్వానించాము.

ఇండొనీసియా సమస్యను శాంతియుతంగా, శీఘ్రంగా పరిష్కరించడంలో భద్రతాసంఘానికి తోడ్పడమే మన ప్రధానలక్ష్యం. భద్రతాసంఘానికి చేదోడు వాదోడు కావడానికి మన మిక్కడ సమావేశమౌతున్నాముకాని, భద్రతాసంఘానికి పుద్వాసన చెప్పడానికికాదు. ఏదేశం పట్లను, ఏదేశాల వర్గంపట్లను శత్రుభావంతో మనమిక్కడ సమావేశం కావడంలేదు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యాన్ని కల్పించి, తద్వారా ప్రపంచ శాంతిని పెంపొందించడానికే ఈ సమావేశం జరుగుతున్నది. స్వాతంత్ర్యం లేనినాడు శాంతి నెలకొనజాలదు ఈ సమస్యనుకానీ, మరే సమస్యనుకానీ మనం జాతివైషమ్య దృష్ట్యా పరిశీలించడంలేదు. నేటికీ కొన్ని దేశాలు జాతివైషమ్య పూరితవిధానాలను అనుసరిస్తూనే వున్నాయి కాని, ఆసియా వాసులమైన మనం జాతి వైషమ్యాల ఫలితంగా ఎంతో పీడించబడ్డాము. అందువల్ల మనం దానిని ప్రోత్సహించజాలము. పైపెచ్చు దానిని నిర్మూలించడానికి ప్రయత్నిస్తాము.

జాతి వైషమ్యాలు ప్రజాస్వామ్యానికి భంజకములే కాక, సంఘర్షణలకు బీజముల వంటివి కూడా.

మన కర్తవ్యం

మనం నిర్వర్తించవలసిన విధులు మూడున్నాయి:

(1) ఉభయపక్షాలు సమ్మతించేపక్షంలో ఇండొనీసియాలో శాంతిసంస్థాపన సంభవంకాగల ప్రతిపాదనలను రూపొందించి భద్రతాసంఘానికి నివేదించడం.

(2) భద్రతాసంఘంచేసిన సిఫారసులకు ఉభయపక్షాలలో ఏ పక్షమైనా కట్టుబడనిపక్షంలో భద్రతాసంఘం ఎట్టి చర్య తీసికోవాలో సూచించడం.

(3) ఈ మహాసభ లక్ష్యాలను సాధించే నిమిత్తం. దీనిలో పాల్గొన్న వివిధ దేశాలు పరస్పరం సంప్రతించుకోడానికి, సమష్టి చర్యకు పూనుకోడానికి దోహదమివ్వగల యేర్పాట్లను చేసుకొనడం.

"ఈ పట్టంలో ఇంతకంటె వివరంగా నేను ఏ ప్రతిపాదనలు చెయ్యదలచినా భావ్యంకాదు అదంతా ఈ మహాసభదే. కాని, డచ్‌వారు దురాక్రమణకు పూనుకోకపూర్వం ఎట్టి పరిస్థితులు వుండేవో అట్టి పరిస్థితులను సాధ్యమైనంతవరకు నెలకొల్పడమే మన లక్ష్యం కావాలి అప్పుడే రిపబ్లిక్ ప్రభుత్వం స్వేచ్ఛగా వ్యవహరిస్తూ, ఎవ్విధమైన నిర్బంధానికి లోనుగాకుండా రాయబారాలు ప్రారంభించడానికి వీలగుతుంది. కలోనియలిజంను నిర్మూలించే లక్ష్యంతో మనం తర్వాత చర్యతీసుకోవలసి వుంటుంది. ఆసియాలో ఏ రూపంలో కలోనియలిజం వున్నప్పటికీ సంఘర్షణ తప్పదు నవసంఘశాంతికి ప్రమాదం తప్పదు.

"ఇండొనీసియాలోని ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాద భరితమైనది. తక్షణమే ఈ విషయంలో మనం చర్య తీసికోవాలి. మనం మన కార్యక్రమాన్ని త్వరగా ముగించాలి ఈ క్లిష్ట సమస్యను ఇంకా పరిశీలిస్తున్న భద్రతా సంఘానికి కొద్ది రోజులలో మన అభిప్రాయాలను తెలియపరచాలి. ఇక్కడ సమావేశమైన వారందరు ఈ దృష్టితోనే వ్యవహరిస్తారనీ, మన చర్చలు ఫలప్రదం కాగలవని ఆశిస్తున్నాను.

"సత్పథంలోనే పురోగమిద్దాం"

"నిత్యం మార్పుజరుగుతున్న విప్లవయుగంలోనే మనం ఇప్పుడు నివసిస్తున్నాము. ఒకప్రక్క విభాగితమై విచ్ఛిన్నమై ప్రపంచం అనేకసంక్షోభాలు, నిరంతరం మరొక ప్రపంచ సంగ్రామ భయం మరొకవంక నవోత్సాహం, సహకారేచ్ఛ, సమైక్యసాంఘ ఆరోగ్య ఆకాంక్ష మనం ఎన్నో క్రొత్త సమస్యలను ఎదుర్కొంటున్నాము, తన ప్రజల ఒక ప్రత్యేక వర్గాల యోగక్షేమాలను అమెరికా గుర్తించి, వారిరక్షణకై అమెరికా తగిన ఏర్పాట్లు చేస్తున్నది. అదేవిధంగా యూరోప్‌లో కూడా ఒక వర్గం రక్షణకై ఉద్యమం కొనసాగుతూవుంది: కాగా తమ తమ సమష్టిలక్ష్యాల సఫలతకోసం-ఇతర రాజ్యాలపట్ల లేదా కూటమిలపట్ల ఎట్టి శత్రుభావం లేకుండా తమకుతామై కలిసి మెలిసి సంప్రతించుకొంటూ ఆసియాలోని స్వతంత్ర రాజ్యాలు వ్యవహరించడం, తమలో ఇతోధికంగా సాన్నిహిత్యాన్ని పెంపొందించుకొని, మిత్రరాజ్య ప్రణాళిక లక్ష్యసంసిద్ధికై కృషిచెయ్యడం సమంజసం కాకపోదు.

"విద్వేషం హింసాపూరితమైన ఈ ప్రపంచంలో శాంతి సహన స్వాతంత్ర్యాల సంరక్షణకై వ్యాప్తికై మనం పరస్పర సహకారం నెరపుకొంటూ కృషిచేద్దాం. దౌర్జన్యాన్నే సాధనంగా వినియోగించుకొంటామన్నా, ప్రపంచాన్ని మరింతగా చీలనీయామన్నా మన లక్ష్యం నెరవేరదు అయితే ఆసియా ప్రాచీన ధర్మానుగుణంగా మన కర్తవ్యాన్ని రూపొందించుకొని, శాంతిని సత్యాన్ని ప్రపంచానికి చాటడంవల్ల, అనుష్ఠించడంవల్ల మనం విజయం పొందగలం.

రాజ్యాలు విద్వేషంవల్లకాక పరస్పర సహకారంవల్లనే అభివృద్ధి పొందగలవు. అని మా దారి కా .... బాపూజీ ఉపదేశించి వున్నాడు స్వాతంత్ర్యాంధకారంనుంచి, స్వాతంత్ర్య ఛాయా దయుతవరకు దేశాన్ని నడిపించిన ఆ పూజ్య చరితుని పలుకులు మనకు అనుసరణీయములని నేను సదస్యులకు సూచించవచ్చునా?

ఆయనసాయకత్వంలో, శాంతియుత మార్గాలను అనుసరించే మేము స్వాతంత్ర్యాన్ని సాధించుకొన్నాము. ప్రపంచం విద్వేషంలో, కుత్సితంలో కుతంత్రాలలో మునిగిపోయి వున్నది.

ఈ అనర్థకర పరిస్థితినుంచి అవిషద్రక్షం నుంచి యీ ఉపదేశాని కొక్కటే మార్గం వుంది. సత్పథంలో సక్రమంగా పురోగమించినపుడే విజయం లభిస్తుంది ఇది తిరుగులేని సత్యం. ఈ సత్యాన్ని ఈ విశ్వాసాన్ని వదలక మనం వ్యవహరించినపుడే ప్రపంచంలో నేడు కరవైన సమైక్యతా వ్యాప్తికి తోడ్పడగలం.

మహాసభ ప్రారంభ దృశ్యాలు

నిష్కారణంగా తన స్వాతంత్ర్యాపహరణకు పూనుకొన్న డచ్‌వారిని ఎదుర్కొనడంలో సహాయపడవలసిందని ఇండొనీసియా రిపబ్లిక్ చేసిన విజ్ఞప్తి పర్యవసానంగా, ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ యేర్పాటు చేస్తున్న ఆసియారాజ్యాల మహాసభ నేటి వుదయం 10-30 గంటలకు స్టేట్ కౌన్సిల్ భవనంలో ప్రారంభమయింది.

నిరాడంబరంగా కన్పించే ఈ భవనంలో ప్రశాంత మనస్కులైన స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఇంతవరకు చర్చలు సాగిస్తూవుండేవారు. ఈనాడు ఈ భవనం చరిత్రాత్మక ప్రాముఖ్యంకల ఆసియా రాజ్యాల మహాసభ రంగస్థలం కావడం చాలా సముచితంగానే వున్నది 18 ఆసియాదేశాల ప్రతినిధులు, పొరుగునవున్న ఇతరదేశాల ప్రతినిధులు కలిసి ఇక్కడ సమావేశమై ప్రపంచ రాజకీయాలలో అతి ముఖ్యపరిణామాలకు కారణభూతం కాగల సమస్యలపై పరిశీలన జరుపనున్నారు.

ఆసియా చరిత్రలో ఇటి మహాసభ జరగడం ఇదే మొదలు. ఈ మహాసభ అత్యద్భుత కార్యాలను సాధించగలదన్న ఆశాభావంతో వాతావరణం నిండివున్నది. సభామందిరం ప్రశాంతంగా వున్నది. ఇండియా ప్రభుత్వవిదేశాంగ శాఖోద్యోగులు హడావుడిగా అటూ, ఇటూ సంచరిస్తున్నారు. వివిధ దేశాల ప్రతినిధులు హుందాగా లోనప్రవేశించారు. తాము ఏ కార్యార్థం సమావేశమవుతున్నామో, ఆ కార్యం పూర్తిగా న్యాయబద్ధమైనదనే విశ్వాసం వారి ముఖారవిందాలలో స్ఫుటంగా కానవస్తున్నది

ఈ మహాసభలో పాల్గొనని ఇతర దేశాలరాయబారులు కూడా సభను అలంకరించవచ్చారు, దేశ విదేశాలలోని అనేకమంది పత్రికల ప్రతినిధులు నేత్రమందిహాజరయ్యారు. పండిట్ నెహ్రూ సభా ప్రాంగణంలో అడుగిడగానే సభలోవున్న వారందరు దీర్ఘ హర్షధ్వానాలు చేస్తూ ఆయనకు స్వాగతమిచ్చారు. ఈ దృశ్యాలన్నింటినీ పరికిస్తే ఈ మహాసభ దేశచరిత్రలో అతి ముఖ్యమైన సంఘటన కావచ్చునని తోచింది.

సభలోచేరిన ప్రతివారుకూడా ఈ సమావేశ ప్రాముఖ్యాన్ని పూర్తిగా గమనించినట్టు కనబడుతున్నది. పెద్ద, చిన్న భేదం లేకుండా, ఆసియా దేశాల ప్రభుత్వప్రతినిధులు ఒకచోట సమావేశమై ప్రపంచంలోని అన్ని దేశాలకు ప్రజాస్వామిక ప్రభుత్వాలు యేర్పడాలని నిర్దేశిస్తున్న మిత్రరాజ్యసమితి ప్రణాళికను అమలుపరచే నిమిత్తం సమష్టి చర్యకు పూనుకొంటున్నందువల్లనే ఈ సంఘటనకు ఇంత ప్రాముఖ్యం ఆసియా దేశాలలో ఈ చైతన్యం విశేషంగా ప్రబలినందువల్లనే, స్వల్ప వ్యవధానంతో పండిట్ నెహ్రూ పంపిన ఆహ్వానాలకు, ఇన్ని దేశాలనుంచి ప్రతినిధులు వచ్చారు. వారి పలుకులలో, పోకడలలో ఈ అంశమే స్పష్టమౌతున్నది.

ఆసియా దేశాలలో ఇంపీరియలిజంను, కమ్యూనిజంను నిర్మూలించి, ఆసియా శ్రేయస్సునకై పాటుపడే నిమిత్తం ఆసియా దేశాల కూటమిని ఈ మహాసభ ఏమైనా నిర్మిస్తుందేమో ఇప్పుడప్పుడే చెప్పలేము. కాని, వివిధ దేశాల ప్రతినిధులు—ముఖ్యంగా చిన్నదేశాల ప్రతినిధులు తమలోతాము మాట్లాడుకొంటున్న దానినిబట్టిచూస్తే ఆసియా దేశాలపై పెత్తనం సాగిస్తున్న ఇంపీరియలిస్టు రాజ్యాలు ప్రపంచశాంతి దృష్ట్యా తమ ప్రాబల్యాన్ని పరిత్యజించి, సాధ్యమైనంత త్వరలో వైదొలగాలని సూచించేటట్టుగా మహాసభ నిర్ణయించగలదని తోస్తున్నట్టు యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

మహాసభ ప్రారంభం కావడానికి ఇంకా ఎంతో వ్యవధానమున్నదనగానే డెలిగేట్లు రావడం మొదలుపెట్టారు అక్షర క్రమానుసారం వీరికి స్థానాలు ఏర్పాటు చెయ్యబడినాయి. మొదటి వరుసలోని మొదటిస్థానం అఫ్‌గనిస్థాన్ ప్రతినిధికి యేర్పాటు చెయ్యబడింది. తర్వాతి స్థానాలు ఆస్ట్రేలియా, బర్మా, సింహళం, చైనా, ఈజిప్టు, ఇథియోపియా, ఇరాక్, లెబనాన్, నేపాల్, పాకిస్థాన్ ఫిలిప్పీన్సు, సౌదీ అరేబియా, సయాం, సిరియా, ఏమెన్ దేశాల ప్రతినిధులకు యేర్పాటు చెయ్యబడ్డాయి.

ఇండియన్ ప్రతినిధివర్గనాయకుడు శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ రెండవ వరుసలో బర్మా ప్రతినిధికి వెనుక కూర్చున్నారు. న్యూజీలాండ్, ఆస్ట్రేలియాల ప్రతినిధులు ఇంకారాలేదు వారు వేడుకావచ్చునని భావించబడుతున్నది.

వివిధ ప్రతినిధివర్గాల సలహాదార్లు, ఇతర సభ్యులు రెండు, మూడు వరసలలో కూర్చున్నారు.

విదేశాల రాయబారులు సపత్నీకంగా ఆసీనులు కావడానికి కేంద్ర ప్రభుత్వమంత్రులు ఇతర అతిథులు కూర్చోడానికే హాల్‌లో అదనంగా కుర్చీలు అమర్చారు. మాస్కోలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ కాబూల్‌లో ఇండియా రాయబారి శ్రీ రూప్‌సింగ్‌లు తక్కిన రాయబారుల ప్రక్కనే కూర్చున్నారు.

ఇండియాలోని చైనా రాయబారి డాక్టర్ లొపెంగ్ సభకువచ్చి, అమెరికా రాయబారి లాయ్ హెండర్సన్ ప్రక్కన ఆసీనులయ్యారు. పండిట్ నెహ్రూ వారిద్దరితోను కరచాలనం చేశారు.

ఇండొనీసియన్ ప్రతినిధులు ఈ మహాసభలో డెలిగేట్లుగా పాల్గొనకపోయినా, వారు కూడా ఆహ్వానింపబడినారు.

రెండున్నర గంటలసేపు చర్చ జరిపిన పిమ్మట ఆసియా రాజ్యాల మహాసభ మధ్యాహ్నం 1 గంటకు వాయిదా పడింది.

నేటి సాయంత్రం 6-30 గంటలకు తిరిగి డెలిగేట్లు రహస్యంగా సమావేశమౌతారు.

ఢిల్లీ మహాసభ ప్రతినిధుల ఇష్టాగోష్ఠి సమాలోచనలు

న్యూఢిల్లీ, జనవరి 20—

ఆస్ట్రేలియాతోసహా పదహారు ఆసియా రాజ్యాల ప్రతినిధులు నిన్న సాయంత్రం పండిట్ నెహ్రూ భవనంలో, ఇండొనీసియా సమస్య సందర్భంగా నేటి సమావేశంలో అనుసరించవలసిన కార్యక్రమం గురించి గంటన్నరసేపు ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపారు.

ఇది యిలావుండగా, నెదర్‌లెండ్స్‌పై ఆంక్షలు ప్రయోగించాలని సిఫారసు చెయ్యగలరనీ మొదలు అంతర్జాతీయ రంగంలో ఆసియారాజ్యాల పరస్పర సహకారానికై ఆసియారాజ్యాల కూటమిని స్థాపించాలనో, లేదా శాశ్వతమైనదానిని నెలకొల్పాలనో సిఫారసు చెయ్యగలరనీ వెలువడిన ఊహాగానాలకు రాజకీయ వర్గాలవారు ఎట్టి ప్రాధాన్యం యివ్వడంలేదు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అధ్యక్షత వహించి లాంఛనంగా సమావేశానికి ప్రారంభోత్సవం జరపాలనీ, పిమ్మట వివిధరాజ్యాల ప్రతినిధులు ఉపన్యసించాలనీ, తరువాత చర్చలన్నీ సాయంత్రం రహస్యంగా హైదరాబాదు భవనంలో జరపాలనీ, నిన్నటి సంభాషణలలో నిర్ణయించారని తెలుస్తున్నది.

న్యూజీలెండ్, అబిసీనియా, ఇరాన్‌లనుంచి తప్ప, ఆహ్వానాలు పంపబడిన మిగిలిన అన్ని రాజ్యాలనుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ మూడు దేశాల ప్రతినిధులు నేడు రాగలరని భావిస్తున్నారు.

సమావేశం నాలుగు రోజులు జరుగవచ్చు. అదో యిదో తేలిపోవాలనే ఎజెండా గాని, తీర్మానంగాని లేదని పరిశీలకులు అంటున్నారు. ఇండొనీసియన్ మెమోరాండంలో పేర్కొనబడిన రీతిగా దాని సమస్య గురించి, ఇండొనీసియన్ పరిస్థితిపై ఇండియా ప్రభుత్వం తయారుచేసిన మెమోరాండం గురించి, అంతరంగిక చర్చల ఫలితంగా తేలగల ఇతర అంశాలను గురించి ముఖ్యంగా చర్చలు జరగగలవంటున్నారు.

అయితే, నిశ్చితమైన ఫలితాలు సాధించడానికై సమావేశం ప్రతినిధులు ప్రయత్నించగలరు. అందువేత, భద్రతాసంఘం మనుగడకు ప్రమాదకరం అనుకుంటే తప్ప, సులభంగా త్రోసిపెయ్యలేని సిఫారసులను చెయ్యగలరని గట్టిగా నమ్మబడుతున్నది.

వియత్‌నామ్‌కు స్థానం

సమావేశంలో పాల్గొనడానికి వియత్‌నామ్‌కు అవకాశమివ్వడం సమస్యను గురించి కూడా నిన్న చర్చించారనీ, దానిని ఆహ్వానించరాదని నిశ్చయించారనీ కూడా తెలుస్తున్నది. అంతర్జాతీయంగా గుర్తించబడిన ఆసియారాజ్యాలను మాత్రమే ఆహ్వానించాలని ప్రతినిధులు అభిప్రాయపడ్డారట.

ఇది యిలా వుండగా, వియత్‌నామ్ రిపబ్లిక్‌ను కూడా ఆహ్వానించవలసిందిగా ఢిల్లీలోని వియత్‌నామ్ ప్రతినిధి డాక్టర్ ట్రాన్ వాన్ లువాన్ ప్రయత్నిస్తున్నాడు. అతడు నిన్ననే ఇక్కడకు వచ్చాడు. ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను, బర్మా, సిరియా, లెబనాన్, సయాం, అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్, ఫిలిప్పీన్సు, సౌదీ, అరేబియాల ప్రతినిధులను ఈ సందర్భంగా కలుసుకున్నాడు.

ఆఫ్ఘనిస్థాన్ హర్షం

ప్రముఖ కాబూల్ దినపత్రిక "అనీస్" ఎడిటర్, మహమ్మద్ హాషిం నేటి సాయంత్రం యిలా అన్నాడు:

"ఇండొనీసియన్ సమస్యా పరిష్కారానికై చర్చలు జరిపే నిమిత్తం పండిట్ నెహ్రూ ఆసియా రాజ్యాల సమావేశాన్ని జరుపుతున్నందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్రజలు మిక్కిలి సంతసిస్తున్నారు."

మహమ్మద్ హాషిం ఇండియాలో పర్యటన జరపడానికై వచ్చి ప్రస్తుతం ఢిల్లీలో వున్నాడు. బహుశా ఇండియాను చూడడానికి వచ్చిన మొదటి ఆఫ్ఘన్ జర్నలిస్టు ఇతడే నేమోకూడా. స్వతంత్ర భారతదేశంలో స్థితిగతులను తెలుసుకోడానికై వచ్చానని అతడన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"ప్రవర్ధమాన భారతదేశం పరిస్థితులు నాకి సంతృప్తికరంగా. అన్ని విషయాలు స్వయంగా తెలుసుకోడానికై సుమారు ఒకనెల ఇండియాలో వుండాలనుకుంటున్నాను."

ఇండియా ప్రభుత్వం సమాచారశాఖ ప్రధాన ఆఫీసరు శ్రీ ఎ. ఎస్. అయ్యంగార్ జనవరి 17 వ తేదీ నుంచి సెలవు పెట్టారు. సెలవు అనంతరం ఈ పదవిని వదలుకుంటారు.

చైనాలో తక్షణ యుద్ధవిరమణకు చాంగ్‌కై-షేక్ ప్రతిపాదన

రాయబారాల ప్రారంభానికి ఉభయపక్షాలు ప్రతినిధులను నియమించనగునని సూచన

నాన్‌కింగ్‌నుంచి విశేషంగా పౌరుల నిర్గమనం

ఏదైనా మోసం లేదుగదా?

నాన్‌కింగ్, జనవరి 20—

నిర్దుష్టమైన ప్రతిపాదనలు ఏవీలేకుండా శాంతి స్థాపన జరగాలని అంటూ చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం చేసినవిజ్ఞప్తి, గట్టిగా దెబ్బతినివున్న ప్రభుత్వ బలాలు కొంతవరకు పుంజుకోవడానికి ఏ .... వేసిన ఎత్తు అని కమ్యూనిస్టులు అభిప్రాయపడగలఅవకాశం వున్నదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. శాంతి ప్రతిపాదనలుచేస్తూ, కమ్యూనిస్టులు చేసిన ప్రకటనకు నిర్దుష్టమైన ప్రతిపాదనలతో ప్రభుత్వం సమాధాన ప్రకటన చేయకపోవడం చాలామందికి ఆశాభంగాన్ని కలిగించింది.

కాని, నిర్దుష్టమైన ప్రతిపాదనలతో ఒక ప్రతినిధిని, కమ్యూనిస్టుల రాజధాని యెనాన్‌కు పంపించడంద్వారా ఇది సర్దుపాటు చేయవచ్చునని ...

చైనీస్ ప్రభుత్వ, కమ్యూనిస్టు సైన్యాలు అంతర్యుద్ధాన్ని నిర్నిబంధంగా తక్షణమే విరమించాలనీ, ఉభయపక్షాలు శాంతి రాయబారాలను ప్రారంభించడంకోసం తమ ప్రతినిధులను నియమించుకోవలెనని జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం నేటిరాత్రి సంక్షిప్తంగా ఒక ప్రకటన చేసింది.

నాన్‌కింగ్, జనవరి 19—

22 సంవత్సరాలుగా సాగుతున్న అంతర్యుద్ధాన్ని పరిసమాప్తి నొందించే ఉద్దేశంతో జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం చేసిన ప్రకటన ఈ విధంగా తెలుపుతున్నది.

"శాంతికోసం చైనీస్ ప్రజలు పడుతున్న తహతహను గమనించి, ప్రభుత్వ కమ్యూనిస్టు బలాలు బేషరతుగా తక్షణమే యుద్ధం విరమించి శాంతి రాయబారాలను ప్రారంభించడానికి ఉభయ పక్షాలు ప్రతినిధులను నియమించుకొనవలెనని చైనీస్ ప్రభుత్వం అభిలషిస్తున్నది."

మంత్రివర్గ నిర్ణయం

డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గంలోని సభ్యులందరు నేడు సమావేశమై, కమ్యూనిస్టు నాయకుడు మావో సె తుంగ్ రేడియోలో బ్రాడ్‌కాస్టుచేసిన రాజీ షరతులకు సమాధానమీయడంలో అనుసరించదగు విధానాన్ని గురించి త్వరలోనే ఒక ప్రకటన చెయ్యడానికి, తక్షణ యుద్ధవిరమణను ...

రాజీనామా చేస్తానని సన్‌ఫో బెదిరింపు

త్వరలోనే కాంటన్‌కు ప్రభుత్వం మార్పు

కమ్యూనిస్టుపార్టీపై నిషేధం?

విశ్వవిద్యాలయ అధ్యాపకుల శాంతిపథకం

ఛాంగ్‌కై-షేక్ చేసిన తప్పులు

22 దీర్ఘ సంవత్సరాలనుంచి చైనాను క్షోభపెడుతున్న "హాయుదారి" అంతర్యుద్ధం

లండన్, జనవరి 19—

చైనా జాతీయ విప్లవసంస్థ కోమింటాంగ్‌లో రాజకీయ విభేదాల ఫలితంగా అతివాద, మితవాద పక్షాలు ఏర్పడి, 1927 లో అంతర్యుద్ధం ప్రారంభమైంది, నాటినుంచి, నేటివరకు ఇరుపక్షాలలో లక్షోపలక్షల ప్రజలు ఈయుద్ధంలో పాల్గొనడం జరుగుతున్నది.

మితవాద పక్షానికి చాంగ్‌కై-షేక్ నాయకత్వం వహించి నాన్‌కింగ్‌లో "జాతీయ ప్రభుత్వాన్ని" స్థాపించి కమ్యూనిస్టుల మీద రాజకీయంగాను, సైన్యాలతోను దాడిచేయడం ప్రారంభించాడు. కమ్యూనిస్టులు అనేక కష్టనష్టాలకులోనై మధ్య చైనాలోని కియాంగ్సి రాష్ట్రంలో "చైనీస్ సోవియట్" ప్రభుత్వాన్ని నెలకొల్పారు. ఆ తరువాత ...

... అవకాశం చిక్కినా, నేను అలా చేయడానికి సిద్ధంగా వున్నాను."

చాంగ్-కై షేక్ క్రిస్టియన్ మతస్థుడు. మదాం సన్‌యట్‌సేన్ చిన్న చెల్లెలు మేలింగ్ సూంగ్‌ను వివాహం చేసుకున్న మూడుసంవత్సరాలకు 1931 లో ఈమతాన్ని స్వీకరించాడు. ...

పాలస్తీనా సమస్యా పరిష్కారానికి బ్రిటన్ సూచనలు

అమెరికాతో సంప్రతింపులు

బ్రిటిష్ ఆరోపణలపై ట్రిగ్విలీకి ఇజ్రాయెల్ ప్రభుత్వం జవాబు

నాన్‌కింగ్‌కు 15 మైళ్లలో కమ్యూనిస్ట్ సైనికదళాలు

నాన్‌కింగ్, జనవరి 19—

చైనీస్ ప్రభుత్వసేనలకు, కమ్యూనిస్టు బలాలకు మధ్య నాన్‌కింగ్‌కు ఉత్తరంగా పదిహేనుమైళ్ళలో ఇప్పుడు యుద్ధం ప్రజ్వరిల్లుతున్నట్లు విశ్వసనీయమైన మిలిటరీ వర్గాలవారు ప్రకటిస్తున్నారు. రాజధాని ప్రథమరక్షణ శ్రేణుల విషయమై బాధ్యత వహించిన ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయం నగరానికి ఉత్తరంగా 30 మైళ్ళదూరంలోకి ఉపసంహరింపబడిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నాన్‌కింగ్‌కు అభిముఖంగా పకౌ-బంగ్‌పూ రైలుమార్గంలోని ఉయీ వద్దగల 4,000 స్థానిక కమ్యూనిస్టు గెరిలాదళాలు ప్రభుత్వ సైన్యాలతో సంఘర్షణ కొనసాగిస్తున్నారని వార్తలువస్తున్నవి.

పీపింగ్ రంగంలో

పీపింగ్ రంగంలో కమ్యూనిస్టు బలాలు త్వరితంగా పర్యవసన్నద్ధమై పశ్చిమంగాను, దక్షిణంగాను ...


... ఆ నగరాలను కైవసంచేసుకొని ఒక్కొక్కటిగా వేరుచేసి చివరకు స్వాధీనపరచుకొంటూ దక్షిణాభిముఖంగా సాగిపోతున్నవి.

ఉత్తర చైనాలో ప్రభుత్వ ఆధ్వర్యంకింద వున్న ప్రాంత ప్రజలు కమ్యూనిస్టులతో ప్రత్యేకంగా సంధిచేసుకోవాలని అనుకుంటున్నారు. పీపింగ్‌నుంచి కమ్యూనిస్టులవద్దకు రాయబారంగా వెళ్ళిన పదకొండుమంది సభ్యుల ప్రతినిధి వర్గంలోని ఒక సభ్యుడు గత అర్ధరాత్రి ఇక్కడకు వచ్చాడు. ...

17 వ తేదీ సాయంకాలం ...... రోడ్డులో జరిగిన బస్సు ప్రమాదంలో ఇద్దరు మరణించారు. ... గాయపడ్డారు. డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు.

కూచిపూడి నాట్యకళా పితామహుడు చింతా వేంకట్రామయ్యగారు

ఆంధ్రదేశములో యక్షగాన ప్రదర్శనాలు-కూచిపూడి భాగవతాలు కన్నవారికి, పేరు విన్నవారికి శ్రీ చింతా వేంకట్రామయ్యగారి పేరు చిరపరిచితము. వారి మేళము త్రొక్కనిచూరని తెలుగు గడ్డ కానరాదు. అట్టి ప్రఖ్యాతిగాంచిన నాట్యాచార్యుడు హఠాత్తుగా యీ నెల ఆరవ తేదీన పటరాజులో లీనమైనా రన్నవార్త విని అశ్రువులు రాల్చని సహృదయులుండరు.



శ్రీ వేంకట్రామయ్యగారు

... శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి. ...

దక్షిణాఫ్రికా రాజకీయాలు: ఆఫ్రికానర్ పార్టీనాయకుడు హావెంగాతో డాక్టర్ మలాన్ రాజీ

కేప్‌టౌన్, జనవరి 19—

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్‌తో తనకు రాజ్యాంగ సంబంధమైన అభిప్రాయ భేదాలు కలవని బహిరంగంగా ప్రకటించిన ఆఫ్రికానర్ పార్టీ నాయకుడు మిస్టర్ జె. జి. హావెంగా ఇప్పుడు తన అనుచరులతో సహా ప్రధానితో సహకరిస్తూ వుండదాన్నిబట్టి, ఈ నాయకు లిద్దరి మధ్య రాజీ కుదరడానికి అవకాశం కలదని స్పష్టపడుతున్నది.

అమెరికా రాయబారి



నిజాం సేనలలో 40 వంతుల తగ్గింపు

కొత్త బడ్జెట్టులో పొందుపరచిన షరతుల వివరాలు

(మన విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 19— హైదరాబాద్ సంస్థానం కొత్త బడ్జెట్టులో ఇప్పటి సంస్థాన సేనను నూటికి 40 వాళ్ళు తగ్గించడానికి షరతులు పొందుపరచబడ్డవని తెలుస్తున్నది. ఈ విధంగా తగ్గించినమీదట సంస్థాన సైనికుల సంఖ్య దాదాపు 10 000 కాగలదు.

సంస్థానానికి ప్రత్యేక సేనయుండడం స్వతంత్ర భారతానికి అనుగుణంకాదు. గనుక, ఇప్పుడో, మరెప్పుడో సంస్థాన సేనలు ఇండియన్ సేనలలో లీనం కాకతప్పదు. హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో పూర్తిగా చేరిపోయిన తర్వాతనే సేనల విలీనీకరణంకూడా జరుగగలదని కొన్ని వర్గాలవారంటున్నారు.

సంస్థానం సైనికోద్యోగుల జీతాలు ఈ సంవత్సరం జూన్‌నుంచి ఇండియన్ యూనియన్ సైనికోద్యోగుల జీతాలతో సమానంగా చేస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతం సంస్థాన సైనికోద్యోగులు యూనియన్ సైనికోద్యోగులకంటె నూటికి 10 వంతులు ఎక్కువ జీతాలు తీసుకుంటున్నారు 1947 వ సంవత్సరంలోవున్న లాయక్ అలీ ప్రభుత్వం నియమించిన వేతన నిర్ణయసమితి సిఫార్సులపై పైవిధంగా జీతం హెచ్చించబడింది.

సంస్థాన సేనను రద్దుచేసి యూనియన్ సేనలో లీనం చేస్తారనే వార్తలు బయలుదేరకముందే పలువురు సేననుంచి విరమించుకుంటున్నారు. సంస్థాన సేనలో కలుగనున్న మార్పులవల్ల సంస్థాన ప్రభుత్వానికి కోటిరూపాయల ఆదా వుండగలదట. లాయక్ అలీ మంత్రివర్గం తాత్కాలిక సైన్యంకోసమే దాదాపు 10 లక్షలు ఖర్చుపెట్టింది శాశ్వతమైన సేనకోసం అంతకంటె ఎక్కువగా ఖర్చుపెట్టింది. కాగా, ఈ ఖర్చంతా కొత్తబడ్జెట్టులో బాగావరకూ తగ్గించబడ్డది.

హైదరాబాద్‌లో నిమ్నజాతుల సంఘర్షణ

శ్రీ సుబ్బయ్యకు ప్రతికూలంగా ప్రదర్శనాలు

అంబేడ్కర్ సలహాకు నిమ్నజాతి సమాఖ్య సమ్మతి

ప్రత్యేక నియోజకవర్గ విధానవాంఛకు స్వస్తి

కరీంనగర్, పర్భని జిల్లాకలెక్టర్ల తొలగింపు

ఫ్రెంచి-ఇండియాకు తాత్కాలిక గవర్నర్

కలకత్తాలో విషాదకర పరిణతి: మరి అయిదుగురి మరణం 45 మందికి గాయాలు

కలకత్తా, జనవరి 19— కలకత్తాలో నేడు జరిగిన సంఘర్షణలలో పోలీసుల తుపాకి కాల్పులతు అయిదుగురు చనిపోవడం, 45 మంది ప్రణతులు కావడం జరిగింది. వీరుకాక, జనం విసరిన బాంబులవల్ల, యిటుకరాళ్ళవల్ల 15 మంది పోలీసులు గాయపడ్డారు. ఈ సంఘటనలలో చాలాభాగం యూనివర్సిటీ ప్రాంతంలోనే జరిగినాయి.

144 వ సెక్షన్ను ధిక్కరిస్తూ విద్యార్థులు విన్న బయలుదేరదీసిన వూరేగింపును బలప్రయోగంతో పోలీసులు చెదరగొట్టడంతో ఈ కల్లోలం ప్రారంభమయింది.

పోలీసులు నేడు పెక్కుమారులు తుపాకులు కాల్చవలసి వచ్చింది. నిన్నటి సంఘటనలలో మృతి చెందినవారి శవాలను, వారి బంధువులు గుర్తుపట్టే నిమిత్తం, ఒక భవనంలోవుంచి పోలీసు కాపలా పెట్టారు. జనం పెద్ద గుంపుగా చేరి ఈ శవాలవద్ద కావలావున్న పోలీసులపై విరుచుకొని పడ్డారు నేడు జరిగినవాటిలో ఇదే చాలా తీవ్రమైన సంఘటనమని చెప్పవచ్చు

...

ఊరేగింపును బయలుదేరదియ్యడానికి ప్రోత్సహించినవారిని అరెస్టు చెయ్యకుండగా జరిగిన సంఘర్షణలో పోలీసులు లాఠీలను వుపయోగించి వుండవచ్చునని ఆయన చెప్పారు.

హోంశాఖ మంత్రి ఈ విధంగా ప్రకటించిన పిమ్మట, దీనిని గురించి చర్చించే నిమిత్తం అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనచేసిన బీగం అజీజ్ రసూల్ తన ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నది.

అల్హాబాద్ ఉపాధ్యాయుల ప్రకటన

బీహార్ కళాశాలల మూసివేత

విద్యార్థుల సమ్మె ఫలితంగా రాష్ట్రీయ ప్రభుత్వ నిర్ణయం

కమ్యూనిస్టుల ప్రోత్సాహంపై విద్యార్థి ఉద్యమం సాగుతున్నదట

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిపై దౌర్జన్యం

లక్నో ఉపాధ్యాయులపై లాఠీచార్జి జరిగలేదట

కరువుబత్తెముల విషయమై రైల్వేపనివారి వాంఛలు

త్వరలో ఇండియా ప్రభుత్వ నిర్ణయం ప్రకటన

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 18— రైల్వే ఉద్యోగులు సరకుల ధరలు హెచ్చినందుకు ఫలితంగా తమకు ఒసగే కరువుబత్తెములను హెచ్చించవలసిందని తెలియజేసిన వాంఛల సందర్భంలో ఇండియా ప్రభుత్వం దాని నిర్ణయాలను ఒకటిరెండు రోజులలో ప్రకటించనున్నట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో ప్రభుత్వ నిర్ణయాలు రైల్వే ఉద్యోగులకే కాక, తంతి, తపాలా శాఖోద్యోగులకుకూడా వర్తిస్తాయట.

ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగారి ఇండియా ప్రభుత్వ నిర్ణయాన్ని రేపు, లేక ఎల్లుండి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ (ఆలిండియా రైల్వే పనివారి సమాఖ్య అధ్యక్షుడు)కు తెలియజేయనున్నారట.

సమ్మె కట్టడానికి రైల్వే, తపాలాశాఖోద్యోగుల నిర్ణయం

వివిధ ప్రాంతాలలో సమ్మె బాలెట్ ఫలితాలు

అహ్మదాబాదులో

హైదరాబాదులో

బొంబాయిలో

నాగపూర్‌లో

సౌత్ ఇండియన్ రైల్వేలో

ఢిల్లీలో కార్యవర్గ సభ

భావికర్నాటకరాష్ట్రంలో మైసూర్ మహారాజా ప్రతిపత్తి

త్వరలో రాష్ట్రకాంగ్రెస్ సంఘం చర్చలు

మైసూర్, జనవరి 18— కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు, కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు మైసూరు పురపాలకసంఘ సభ్యులు నేడు మధ్యాహ్నం విందు చేశారు.

ఈ సందర్భంలో శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ భావి సంయుక్త కర్నాటక రాష్ట్రంలో మైసూరి మహారాజా ప్రతిపత్తిని గురించి పలువురు సంశయిస్తున్నారని, మహారాజా భావి రాష్ట్ర పరిపాలనకు అధినేతగా వుండాలని కర్నాటకులలో చాలమంది భావిస్తున్నారు. గనుక, అలాంటి సందేహాలకు అవకాశాలు లేవని అన్నారు. ఈ సమస్యను హరిహర పట్టణంలో సమావేశమయ్యే కర్నాటక రాష్ట్ర కాంగ్రెస్ సంఘం చర్చిస్తుందని అన్నారు.

కర్నాటక ప్రాంతాల ఏకీకరణవల్ల ప్రజా సామాన్యానికి మేలుచేకూరగలదని సంయుక్త కర్నాటక రాష్ట్రం ఆర్థికంగానూ, రాజకీయంగానూ కూడా తక్కినరాష్ట్రాలకు తీసిపోదని అన్నాడు.

ఆఫ్రికా హత్యాకాండపట్ల మైసూర్ నిరసన

ప్రీవీ కౌన్సిల్ అప్పీళ్ల విచారణ

ఇకమీద ఇండియాలోనే జరుగగలదట

"భారతీయ వైజ్ఞానిక వేత్తలు విశాలదృక్పథాన్ని అలవరుచుకోవాలి"

—పండిట్ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 20—

ఇండియాలోని విజ్ఞాన శాస్త్రజ్ఞులు కేవలం తమ పరిశోధన లేమిటో, తా మేమిటో అన్నట్టు గాక, దేశ పరిస్థితులను, ప్రపంచ పరిణామాలను గమనిస్తూ, వాటిని విశాల దృష్టితో పర్యాలోచన చెయ్యాలని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడొక విజ్ఞప్తి చేశారు.

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధక సంస్థ పాలకవర్గ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: [illegible]

...పీడియా) ప్రథమ సంపుటం ప్రకటించబడినట్టు కూడా ఈ సమావేశంలో ప్రకటించారు. మొత్తం ఆరు సంపుటాలు వుంటవట. ఇండియా గాధన సంపత్తికి సంబంధించిన 4000 అంశములు ఈ [illegible] సంబంధించి సమాచారం యావత్తు దీనిలో గ్రంథస్థమై వున్నదట.

అనంతరం శాస్త్రపరిశోధనల విషయంలో తల పెట్టబడిన వివిధ ప్రణాళికలను పాలకవర్గం ఆమోదించింది.

[illegible] ...ఈ పరిశోధక సంస్థకు ఇచ్చివేశారు. ... 100 ... (ఫీట్సు) ... మొత్తం భవనంలోని నేల వైశాల్యం 1,10,000 చదరపుఅడుగులు వుంటుంది. ... ఈ భవనంలో ఆహార పదార్థాల కేంద్ర పరిశోధక సంస్థ లాబొరేటరీ నెలకొల్పబడుతుంది.

ఇందునిమిత్తం స్వయం గాను [illegible] ఇండియాప్రభుత్వం మంజూరుచేసింది. ఇండియా ఎదుర్కొంటున్న ఆహార సమస్యలకు సంబంధించిన వివిధ విషయాలపై త్వరలోనే ఇక్కడ పరిశోధన ప్రారంభం కాగలదు.

లక్నోలో మరొక లాబొరేటరీ

లక్నోలో "..." అనే మరొక చారిత్రక భవనాన్ని "శక్తర్‌మంజిల్"ను పరిశోధక సంస్థకు ఇవ్వటానికి యు. పి. ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనంలోని మూడు అంతస్థులలోను 70, 80 గదులు వున్నవి. నవాబ్ సహీద్ అలీషా ప్రాసాద మిది. ఈ భవనంలో ఔషధ పరిశోధక కేంద్ర సంస్థ నెలకొల్పబడుతుంది. లాబొరేటరీ కార్య కలాపాలకు అనుగుణంగా భవనంలో తగు మార్పులు చెయ్యబడుతున్నాయి. త్వరలోనే పరిశోధనలుకూడా ప్రారంభమౌతాయి.

"ఈ రెండు లాబొరేటరీలను స్థాపిస్తే, డాక్టర్ శాంతిస్వరూప్ భట్నగర్ ప్రారంభించిన కార్యక్రమంలో ప్రథమ ఘట్టం ముగిస్తుంది. పరిశోధనల నిమిత్తం దేశంలోని వివిధ ప్రాంతాలలో పెక్కు లాబొరేటరీలను స్థాపించాలని ఆయన సంకల్పం. ఈ రెండింటితోపాటు పరిశోధక సంస్థ ఆధ్వర్యాన మొత్తం 11 లాబొరేటరీలు ఏర్పాటు చెయ్యాలని ఆశయం."

ఇండియాలో కల ఆర్థిక, పారిశ్రామిక సాధన సంపత్తుల వివరాలను తెలియజేసే నిమిత్తం "భారతసంపద" అనే పేరట పరిశోధక సంస్థ విజ్ఞానసర్వస్వం (ఎన్‌సైక్లో...

"పరీక్షలు వ్యాధితో సమానమైనవే"

ఆయితే, శాస్త్రసమ్మతంగా రద్దుచేయించుకోవాలిగాని సమ్మెలు తగవని రాష్ట్రపతి హితవు

మద్రాసు, జనవరి 19—

పరీక్షలపట్ల నిరసన తెలపటానికి సమ్మెలకు దిగే విద్యార్థులపట్ల తన కెంతమాత్రం సానుభూతి లేదని నేడు క్రిస్టియన్ కాలేజీ 98 వ వార్షికోత్సవానికి అధ్యక్షతవహించిన సందర్భంలో రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారు ఉద్ఘాటించారు.

ఆయితే పరీక్షలు వ్యాధులతో సమానమైనవని, వాటిని న్యాయశాస్త్రసమ్మతమైనచర్యలద్వారా రద్దు చేయించుకోడం సముచితమనికూడా ఈ సందర్భంలో రాష్ట్రపతి అన్నారు.

అనుచితం పరివర్తనం చెందుతున్న పరిస్థితులను గురించి, హిందూస్థానీ నేర్చుకోవలసిందిగా విద్యార్థులను హెచ్చరించి, ప్రజలకు సేవ చేయడంలో విద్యార్థులకు గల బాధ్యతను విపులీకరించారు.

రాష్ట్రపతి పట్టాభిగారు కాలేజీలో చదువుకున్నారు. ఈ కాలేజీతో తనకు గల సంబంధాన్ని వివరించి బ్రిటిష్‌వారితోపాటు ఇక్కడికి వచ్చిన మత ప్రచారకులు ఇక్కడే నిలిచిపోయి ప్రజలకు సేవ చేయగలరని తా నాశిస్తున్నానని కూడా అన్నారు."

కాంగ్రెస్ సేవకులకు రాష్ట్రపతి సందేశం

బందరు, జనవరి 20—

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ ఎద్యుల, కార్యకర్తల సంయుక్త సమావేశం ఈ నెల 22 వ తేదీ మధ్యాహ్నం 1.30 లకు బందరులో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి గృహంలో జరుగుతుంది. ఆ సమయంలో రాష్ట్రపతిగారు కాంగ్రెస్ సేవకులకు ప్రత్యేక సందేశమిస్తారని ప్రధాన కార్యదర్శి శ్రీ యలమర్తి కృష్ణమూర్తి గారు తెలియజేస్తున్నారు.

జిల్లా ఆంధ్ర కాంగ్రెస్‌సంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ గాంధీ జాతీయ స్మారకనిధికి ఇతోధికంగా విరాళా లివ్వాలని అభ్యర్థించారు.

గాంధీనిధి సేకరణకు కొన్నినెలల క్రితమే పూనుకున్నప్పటికీ, అనుకున్న మొత్తం 50 కోట్లయినా, ఇంతవరకు రెండుకోట్లుకూడా పూర్తి కాలేదని, ఈ విషయంలో ఇంత అలసభావానికి ఏదో కారణంవుండాలని, సేకరణకు పూనుకున్న వారిని నిందించడం నిరర్థకమని, నిధి సేకరణకు ఏకముఖంగా ప్రయత్నం కొనసాగాలని అన్నారు.

ఈ నిధికి విరాళం ఇవ్వడంలో ముస్లిములు చూపుతున్న శ్రద్ధాశక్తులను రాష్ట్రపతి ప్రశంసించారు. క్రైస్తవులు చాలా వుత్సాహం చూపుతున్నారని, అయినప్పుడు ఆంధ్రులు ఇతోధిక శ్రద్ధ కనుపరచాలని, ఈ విషయంలో శ్రీ బులుసు సాంబమూర్తిగారుకూడా పూనుకుంటారని, ఆయన అభ్యర్థనను ఆంధ్రులు వృథాపోనీయరని రాష్ట్రపతి ఆశించారు.

కాంగ్రెస్‌లో చేరాలని ముస్లిములకు ఉద్బోధ

దక్షిణ భారత ముస్లిములు కాంగ్రెస్‌లో చేరాలని రాష్ట్రపతి ఈ సందర్భంలో ప్రత్యేకంగా అభ్యర్థించారు. ముస్లిములకు, తక్కిన అల్ప సంఖ్యాకులకు ప్రత్యేక స్థానాలు కేటాయించె పద్ధతిని ఆయన నిరసించారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు ప్రసంగిస్తూ, చెన్నపురిలోవున్న గుజరాతీలు దాదాపు 80 000 లు సేకరించారని, ఈ మొత్తాన్ని ఆంధ్ర తమిళ కాంగ్రెస్ సంఘాలకు సమంగా పంచిపెట్టనలచారని అన్నారు.

విలంబన, వ్యయభారం లేకుండా న్యాయవిచారణ జరగవలసిన ఆవశ్యకత

—రాష్ట్రపతి ఉద్బోధ

మద్రాసు, జనవరి 20—

జనసామాన్యానికి వ్యయప్రయాసలులేకుండా శీఘ్రంగా న్యాయంజరిగేటట్టుచెయ్యడానికేమి, పరిపాలనాసౌలభ్యాన్ని సాధించడానికేమి నూతన న్యాయశాస్త్రరచనకు పూనుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు నిన్న అడ్వొకేట్లసంఘంవారు స్వాగతమిచ్చిన సందర్భంలో సూచించారు.

ఇందు నిమిత్తమే తాను న్యాయవేత్తల సమావేశ మొకదానిని జరుపనున్నానని చెబుతూ, ఈ సందర్భంలో న్యాయాధిపతులు, న్యాయవాదులు కూడా తనతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతమున్న న్యాయ విధానాన్ని యావత్తు సమగ్రంగా పరిశీలించి, ప్రజల ప్రవృత్తులకు, జీవిత విధానానికి అనుగుణంగా దానిని సంస్కరించవలసి వుంటుందనీ, జనసామాన్యానికి సులభంగా న్యాయం జరిగేటట్లు చెయ్యాలనీ, డాక్టర్ పట్టాభిగారు నొక్కి చెప్పారు.

రాష్ట్రపతి గౌరవార్థం జరిగిన ఈ స్వాగత సభకు చీఫ్ జస్టిస్, హైకోర్టు జడ్జీలు, ప్రముఖులైన న్యాయవాదులు హాజరైనారు.

చెన్నపురి అడ్వొకేట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సత్య సోమసుందరంగారు రాష్ట్రపతికి స్వాగత మిస్తూ ఇలా అన్నారు:

"రాష్ట్రపతి పదవి ఎంతో బాధ్యతాయుతమైనది; కాంగ్రెస్ అధ్యక్షునిగనుక రాజకీయ దురంధరుడు ప్రజా ప్రభుత్వాలకు దారిచూపుతూ వుండడం అత్యావశ్యకం. కాంగ్రెస్ సంస్థనుంచి అతివాదు లందరినీ సాగనంపివెయ్యవలసిన సమయంకూడా ఆసన్నమవుతుందని నా అభిప్రాయం."

నేటి న్యాయవిధానంలోగల లోపాలు, దోషాలను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ప్రజలకు శీఘ్రంగా వ్యయప్రయాసలు లేకుండా న్యాయంజరిగేటట్లు చెయ్యడానికి శాసనాలన్నింటినీ పూర్తిగా సంస్కరించి వెయ్యాలి. ఈ కార్యాన్ని నెరవేర్చే నిమిత్తం ఉన్నతాధికార యుక్తమైన ప్రవీణుల సంఘమొకదానిని నియమించి కాంగ్రెస్ అధ్యక్షుడే ఈ పనికి పూనుకోవాలని నా విజ్ఞప్తి. ఈ సందర్భంలో జడ్జీలు, న్యాయవాదులు కూడా ఆయనతో సహకరించగలరు."

డాక్టర్ పట్టాభిగారు స్వాగతానికి జవాబు చెబుతూ ఇలా అన్నారు:

"ఇదివరలో హైకోర్టుజడ్జీలు ఎక్కువగా కాంగ్రెస్ సంస్థలో చేరుతూవుండేవారు. కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన వెంటనే అధ్యక్ష పదవి హైకోర్టు జడ్జీగా నియమించడం జరిగేది. కేవలం ప్రజ్ఞా విధులైనవారు మాత్రం దేశస్వాతంత్ర్యంకొరకు ఆందోళన సాగించిన రోజులని తర్వాత లాయర్లు కూడా రాజకీయాలలో పాల్గొనడం మొదలుపెట్టారు. అయితే వీరు ఎక్కువ కాలాన్ని మాత్రం న్యాయవాది వృత్తికోసే వినియోగిస్తూ వుండేవారు. కీర్తిశేషులు శ్రీ వి. కృష్ణస్వామి అయ్యర్, శ్రీ పి. ఆర్. సుందర అయ్యర్ ప్రభృతులు ఈ తరగతి కిందకే వస్తారు. డాక్టర్ బీసెంట్ వచ్చేవరకు పరిస్థితి ఇలా వుండేది అనంతరం రాజకీయాలలో ప్రవేశించినవారు ఇతర వ్యాపకాలకు, వృత్తులకు స్వస్తిచెప్పడం మొదలుపెట్టారు. అనంతరం, న్యాయశాఖకూడా ప్రభుత్వంలో ఒక భాగమేననీ, దేశసేవకు, చక్రవర్తి సేవకు పొత్తుకుదరదనీ లాయర్లు కనుగొన్నారు.

అదృష్టవశాత్తు ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. లాయర్లు తిరిగి స్వాతంత్ర్య రక్షణకు పూనుకోడానికి అవకాశం కలిగింది

చట్టాలు చదివినకొద్దీ....

"చట్టాలు చదివినకొద్దీ న్యాయానికి దూరమవుతున్నాను. న్యాయ స్థానాలలో నా మున్న అనుభవాన్నిబట్టి, మన దేశంలో న్యాయవిచారణ కంటే చట్టాల పరిపాలనే కొనసాగుతున్నదని నేను గ్రహించాను

"నేటి న్యాయస్థానాలలో వక్తానికి స్థానం లేకుండా పోతున్నది. దీని ఫలితంగా ప్రజలకు న్యాయం కలగడంలో వ్యయప్రయాస సాధ్యమౌతున్నది. న్యాయం కోరేవాడు ఎంతో దూరం ప్రయాణం చేయవలసివుంది.

ఇక న్యాయస్థానాలలో సాక్ష్యం తీసుకొనే విధానం సంగతి: సాక్ష్యం చెప్పడమే మనకు వరువుతక్కువగా తోస్తుంది. కారణం, కోర్టులలో సాక్షులకు జరిగే మొదటి ప్రశ్న మన శీలానికి, చిత్తశుద్ధికి అఘాతం కలిగించేదిగా వుండడమే.

కాగా, న్యాయాధీశులు, న్యాయవాదులు తమ మహామేధను వినియోగించి న్యాయంజరిగే విధానాలను ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పటి న్యాయస్థానాలలో సత్యమూ, చిత్తశుద్ధి నెలకొల్పాలంటే ఇప్పటి విధానం పూర్తిగా మారిపోవాలి. దీనికి తగు నిర్మాణాత్మక విధానాలను ఆలోచించాలని నేను మిమ్మల్నా కోరుతున్నాను.

గ్రామీణుల అవసరాలు

"పూర్వకాలంలో సుబోధంగా, సులభంగా న్యాయం జరిగే పద్ధతులను పరిశీలిస్తే, వాటిని ఇప్పటి అతిక్లిష్టమైన విదేశ విధానాలతో సమన్వయపరచడం అసంభవం కాకపోయినా, దుష్కరమనుకుంటాను. మనదేశంలో జరిగే వివాదాలలో చాలావరకు న్యాయశాస్త్రపు చిక్కులు వుండవు. గ్రామీణులకు కావలసింది.వారు కోరేది న్యాయమే కాని, చట్టంకాదు. చట్టం ఎప్పటికప్పుడు మారేది న్యాయం మారేదికాదు.అది సులభసాధ్యంగాకూడా వుండాలి. చట్టాలు చేయడంలో అలసించిన పరవా లేదుకాని, న్యాయం మాత్రం సత్వరమే జరుగవలసింది.

"అయినప్పుడు, గ్రామీణ జనసామాన్యానికి అలవాటయిన విధానాలలో సులభపద్ధతిని న్యాయం చేకూర్చే రీతులను కనిపెట్టాలని నేను కోరుతున్నాను. మనజాతి ప్రతిభకు అనుగుణంగా ఇప్పటి న్యాయపద్ధతిని మార్చడానికి ప్రయత్నించాలి.

"సూక్ష్మంగా పరిశీలించిచూస్తే శాసనాలు కేవలం పటుబలం వంటివిమాత్రమే. సత్య, న్యాయాలు,చిత్తశుద్ధి గల ప్రజలమంచి వెలువడిన అభిప్రాయాలు ఈ ప్రజాభిప్రాయాన్ని వృద్ధిపరచి, కోర్టుల అవసరం లేకుండా చేద్దామని గాంధీజీ ఆశించారు. ఎవరు తప్పుచేసినా, కలుష హృదయంతో ప్రవర్తించినా బహిరంగంగా తామే శిక్షకుపాత్రమయ్యేటటుచేసే చిత్తవృత్తిని ప్రజలలో కలిగిద్దామనే గాంధీజీ పాటుపడ్డారు. అలాంటి చిత్తవృత్తి నెలకొన్ననాడు చట్టం నిరుపయోగం కాగలదు.

ప్రజా సామాన్యానికి న్యాయం సులభంగాను, వ్యయప్రయాస రహితంగానూ లభించడానికి అనువుగా సులభతర న్యాయ విధానాన్ని సిద్ధపరచడానికి న్యాయాధీశులను, న్యాయవాదులను సమావేశ పరచదలచాను. ఆ సందర్భంలో నాతో సహకరించాలని కోరుతున్నాను."

శ్రీ వి. సి. రాఘవన్ ధన్యవాదాలతో సమావేశం సమాప్తమైంది.

గాంధీ స్మారకనిధి

ఇతోధిక విరాళ సేకరణకు రాష్ట్రపతి అభ్యర్థన

రాష్ట్రపతి పట్టాభి నిన్న సాయంకాలం వై. ఎం. సి. ఎ. భవనం ఆవరణలో మద్రాసు...

ఇండియన్ రిపబ్లిక్ ప్రారంభోత్సవం

చెన్నపురి నుంచి క్రొత్తగా ప్రకటిత మౌతున్న "ఇండియన్ రిపబ్లిక్" ఇంగ్లీషు దినపత్రికకు రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారు నిన్న సాయంకాలం సుభోదయ భవనంలో ప్రారంభోత్సవం జరిపారు.

ఈ పత్రికను ప్రకటిస్తున్న శుభోదయ పబ్లికేషన్ డైరెక్టర్లబోర్డు అధ్యక్షులు డాక్టర్ పట్టాభిగారే.

ఈ ప్రారంభోత్సవంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, కొందరు మంత్రులు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

శుభోదయా పబ్లికేషన్సు నెలకొల్పినవాటినుంచి జరిగిన అభివృద్ధిని గురించి మేనేజింగ్ డైరెక్టర్ కొప్పిరాజు చదివిన నివేదికలో డాక్టర్ పట్టాభి సహకారంతో "ఇండియన్ రిపబ్లిక్ పత్రిక" ప్రజాసేవ చేయగలదని తెలిపారు. తర్వాత డాక్టర్ పట్టాభి యిలా ప్రసంగించారు:—

"1944లో అహమద్‌నగర్ కోటలో నేను బందీగా వున్నప్పుడు "ఒక ఇంగ్లీషు దినపత్రిక పెడితే బాగుంటుందని" నాకు తోచింది. మారకపు సౌలభ్యంలేని ప్రాంతమైన అమెరికానుంచి ముద్రణ యంత్రసామగ్రి దిగుమతిచేసుకొనడం తర్వాత ఎన్నో చిక్కులు కలిగాయి. నేటికి అన్నీ సమకూరాయి. ఈ పత్రిక మూడుకోట్ల ఆంధ్రుల దృక్పథాన్ని వివరిస్తూ వారికి సేవచేస్తుంది."

శ్రీ ఎ. లక్ష్మీ నారాయణరావు ధన్యవాదాలతో సమావేశం ముగిసింది. పత్రిక ప్రారంభోత్సవ సంచికను అందరికీ పంచిపెట్టారు.

శ్రీ సత్యమూర్తి చిత్రపటావిష్కరణ

రాష్ట్రపతి పట్టాభి నేటిపుదయం రాజాజీ హాలులో శ్రీ సత్యమూర్తి స్మారకరాజకీయ విద్యాలయానికి ప్రారంభోత్సవాన్ని జరిపిన సందర్భంలో కీర్తిశేషులైన శ్రీ సత్యమూర్తి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశానికి పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అధ్యక్షతవహించారు.

రాష్ట్రపతి పట్టాభి శ్రీ సత్యమూర్తి మహామేధకు, దేశసేవకు జోహారు సమర్పించారు.

ఆంధ్రదేశంలో రాష్ట్రపతి పర్యటన ప్రారంభం

మద్రాసు, జనవరి 20—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేటి పుదయం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి చీరాలకు వెళ్ళారు. ఆయనకు స్టేషన్‌లో కాంగ్రెస్ వారసేవకులు వీడ్కోలు యిచ్చారు.

డాక్టర్ పట్టాభిగారు ఆంధ్రదేశంలో తన పర్యటనను ముగించుకొని ఈ నెల 26 వ తేదీకి చెన్నపురికి వస్తారు. ఆయన 27 వ తేదీని ఢిల్లీకి వెడతారు.

జనవరి 26 వ తేదీ సాయంత్రం రాష్ట్రపతి, ఇండియా ప్రభుత్వం రహదార్లశాఖా మంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

న్యూఢిల్లీ, జనవరి 17—

శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ జనవరి 26 వ తేదీ ఆ ప్రాంతాల మాస్కోకు తిరిగి వెళ్ళవచ్చునని తెలుస్తున్నది. వచ్చే మార్చి నెలవరకు ఆమె అక్కడనుండి, తన జ్యేష్ఠ పుత్రిక శ్రీమతి చంద్రలేఖ వివాహానికి తిరిగి ఇండియాకు వస్తుందట. అనంతరం ఆమె అమెరికాకు వెళ్ళి అక్కడ జరిగే మిత్రరాజ్యసమితి అసెంబ్లీలో పాల్గొంటుంది. దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సమావేశంలో చర్చకు రావడం తప్పదు గనుక, మిస్టర్ సి. సెతల్వాడ్ కూడా ఇండియన్ ప్రతినిధి వర్గంలో నియమింపబడినారు.

మార్కెట్ వివరాలు

సవరసు రేటు

మద్రాసు, జనవరి 20—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	74 14 0
పాల్డా బంగారం	116 0 0
మూసా బంగారం	114 14 0
వెండి వందతులాలు	183 0 0
వెండి తులం	1 14 0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ వరకు కొత్తది బజారు ధర	148- 0-0	149- 4-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		320- 0-0

కొబ్బరి నూనె

(38 పౌన్లు) గల తవ్వి 1 కి	33-4-9	34- 4-9

పంచదార

(బందరు) "కాన్‌పూర్"	90-0-0	93- 0-0
(చిల్లర ధర) వీసె 1-3		1- 5-0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, జనవరి 19—

నేటి ఓపెనింగు	32.13
నేటి క్లోజింగు	32.82

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ సప్తమి శుక్రవారం జనవరి 21-వ తేదీ

సప్తమి పగలు 9-34 గంటలవరకు
చిత్త నక్షత్రం సాయంత్రం 5-53 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 11-21 నుంచి 12-55 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, జనవరి 22]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి: ఎస్. వెంకటప్పయ్య. 7-30 గాత్రపాట, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాటలు, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 బొమ్మరిల్లు, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి: ఎస్. వెంకటప్పయ్య, 6-30 గ్రామస్థుల కార్యక్రమం; (మద్రాసునుంచి రిలే), 7-15 తెలుగులో వార్తలు, 7-30 ఉభయ కుశలోపరి. 7-45 గాత్రపాట: మహారాజపురం విశ్వనాథ అయ్యర్. (మద్రాసునుంచి రిలే). 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 మద్రాసు ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు: ఇంగ్లీషులో ప్రసంగం. (మద్రాసునుంచి రిలే). 9-30 ఛాయావాణి (రికార్డులు), 9-40 మద్రాసు రేడియో ఆర్కెస్ట్రా (మద్రాసునుంచి రిలే), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

411.8 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 అరియకుడి రామానుజ అయ్యంగార్ (రికార్డులు). 7-30 గాత్రపాట: గంగ, సీత, 8-15 సినిమా రికార్డులు, 8-30 బాలానందం, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 1-40 సినిమా రికార్డులు, 2-5 వేణుగానం: విలయ విద్వాంసులు. సాయంత్రం 5-30 వీణ: ఆర్. పట్టమ్మాళ్, 6-20 గాత్రపాట: ఎం. నాగేశ్వరన్. 7 గంటలకు మహాత్మాజీ సేవా సంఘం విద్యార్థుల కార్యక్రమం, 7-15 రికార్డులు, 7-45 గాత్రపాట: మహారాజపురం విశ్వనాథ అయ్యర్, 9- 0 రేడియో ఆర్కెస్ట్రా.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.48 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 తెలుగులో వార్తలు: 7-30 ఉపనిషద్వాణి: రవీంద్రుని సౌందర్యాన్వేషణ: తెలుగులో ప్రసంగం, 9-30 రికార్డులు, 10 గంటలకు కర్ణాటక సంగీతం (రికార్డులు)

"స్వాతంత్ర్య సమరాన్ని వాయిదా వెయ్యండి"

మాహే రక్షణ సంఘానికి కారైక్కాల్ కాంగ్రెస్ వినతి

కారైక్కాల్, జనవరి 18—

కారైక్కాల్ నేషనల్ కాంగ్రెస్ కార్యవర్గం అత్యవసర సమావేశం ఆదివారంనాడు జరిగింది. ఫ్రెంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాము జరుపుతున్న స్వాతంత్ర్య పోరాటాన్ని కొంతకాలంపాటు వాయిదా వేయవలసిందని మాహే రక్షణ సంఘానికి వినతిచేస్తూ ఒక తీర్మానం ఈ సమావేశంలో ఆమోదించబడింది.

జనవరి 31 వ తేదీనుంచి స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించడానికి సంసిద్ధులు కావలసిందని ఫ్రెంచి ఇండియా ప్రజలందరికీ మాహే రక్షణ సంఘం చేసిన విజ్ఞప్తిలోని అంశాలను ఆమోదిస్తూ, కారైక్కాల్ నేషనల్ కాంగ్రెస్ కార్యాచరణసమితికివచ్చే వార్తలవల్ల ఫ్రెంచి ఇండియా సమస్య శాంతియుతంగా పరిష్కరించబడవచ్చుననే ఆశ కలుగుతున్నందున కొంతకాలంపాటు ఈ పోరాటాన్ని వాయిదా వేయవలసిందని మాహే రక్షణ సంఘానికి ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేయబడింది.

ఫ్రెంచి ఇండియా ప్రజలతో సంతృప్తికరమైన ఒడంబడిక కుదరడానికి తొలిమెట్టుగా, మాహే ప్రజలపై విధించిన నిర్బంధాజ్ఞలన్నింటిని బేషరతుగా ఉపసంహరించుకోవలసిందని ఫ్రెంచి ఇండియా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

భోపాల్ ప్రతినిధులకు రాష్ట్రపతి జవాబు

30 వ తేదీన ఢిల్లీలో ఉభయపక్షాల సమావేశానికి ఆదేశం

మద్రాసు, జనవరి 20—

భోపాల్ సంస్థానపరిస్థితిని గురించి రాష్ట్రపతి పట్టాభితో చర్చలు జరిపిన సంస్థాన ప్రజోద్యమ నాయకులు శ్రీ గోవిందప్రసాద్ శ్రీవాస్తవ మిస్టర్ షాకిర్ అలీఖాన్ "ఆంధ్రప్రభ" విలేఖరితో ముచ్చటిస్తూ, మధ్యభారత రాష్ట్రీ కాంగ్రెస్ సంఘం భోపాల్ కాంగ్రెస్ సంఘంపై క్రమశిక్షణ చర్య తీసుకుందని, భోపాల్ కాంగ్రెస్ సంఘం కాంగ్రెస్ కార్యాచరణ విధానానికి ప్రతికూలంగా నడిచినదని, ప్రభుత్వ దమన విధానాన్ని బలపరుస్తున్నట్లు ఆరోపణలు చేసిందని అన్నారు. ఎలాటి సంజాయిషీని అడుగకుండానే భోపాల్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దు చేయడం నియమానికి విరుద్ధమని శ్రీ శ్రీవాస్తవ అన్నారు.

భోపాల్ సంస్థానం మధ్యభారత్ యూనియన్‌లో లీనంకావడానికి తాము ప్రతికూలులము కామని చెబుతూ వారిద్దరూ ఇంకా యిలా అన్నారు: "ఆ సమస్యను సంప్రదింపులద్వారా పరిష్కరించాలనే మా ఆశయం. శ్రీ వి. పి. మీనన్ ఈ నెల 24 వ తేదీన సంప్రదింపుల నిమిత్తమే భోపాల్‌కు వస్తున్నారు.

"భోపాల్ నవాబ్ ఏమన విధానాన్ని భోపాల్ కాంగ్రెస్ సమర్థిస్తుందనడం పూర్తిగా అన్యాయం. నిజానికి సంస్థానంలో దమనవిధానమే లేదు. సంస్థానాన్ని కాంగ్రెస్‌వాది ప్రధానిగా కాంగ్రెస్ వాదులు అధిక సంఖ్యాకులుగా వున్న బాధ్యతాయుత ప్రభుత్వం పరిపాలిస్తున్నది. విలీనీకరణోద్యమంలో మేమెందుకు పాల్గొనడంలేదంటారా? ఆ విషయాన్ని ఇనడిమా సంస్థానశాఖ సంప్రతిస్తున్నది కదా! ఆర్. ఎస్. ఎస్. వారు హిందూ మహాసభవారూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు కూడా.

"ప్రస్తుతం సంస్థాన పరిస్థితి అదుపులోకి వచ్చింది."

శ్రీ శ్రీవాస్తవ, మిస్టర్ షాకిర్ అలీఖాన్ నిన్న రాత్రి భోపాల్‌కు తిరిగి వెళ్లారు.

భోపాల్ వివాదాన్నిగురించిన పత్రాలను తనకు పంపవలసిందని రాష్ట్రపతికి పట్టాభి వారికి తెలిపారని, వాటిని పరిశీలించినమీదట ఈనెల 30 వ తేదీన ఢిల్లీలో ఉభయవర్గాల ప్రతినిధులను సమావేశ పరుస్తానని ఆయన వారితో అన్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుల సంయుక్త ప్రకటన

భోపాల్, జనవరి 18—

భోపాల్ కాంగ్రెస్ సంఘమూ, భోపాల్ కాంగ్రెస్ మంత్రివర్గమూ అవలంబించిన వైఖరి ప్రస్తుత సంస్థాన పరిస్థితికి పూర్తిగా అనుగుణమైనదని సమర్థిస్తూ భోపాల్ జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు మౌలానా తార్జీ మషిక్, భోపాల్ ప్రధాని పండిట్ చతుర్నారాయణ మాలవీయ నేడు సంయుక్త ప్రకటన చేశారు.

భోపాల్ కాంగ్రెస్ సంఘం మధ్యభారత్ కాంగ్రెస్ సంఘం ఉత్తరువును ఉల్లంఘించిందనే ఆరోపణ సత్యదూరమనీ, మధ్యభారత్ కాంగ్రెస్ ఉత్తర్వుప్రత్యేకం దురుద్దేశపూర్వమని భావించడం వల్లనే ఆ ఉత్తరువు చట్టవిరుద్ధమని భోపాల్ కాంగ్రెస్ భావించిందనీ వారు తమ ప్రకటనలో స్పష్టపరిచారు.

"అడ్‌హాక్" కమిటీకార్యదర్శి అరెస్టు

భోపాల్, జనవరి 19—

భోపాల్ నగరంలో నేడుకూడా హర్తాళ్ కొనసాగింది. గత రెండు రోజులుగా ఏలాంటి దుస్సంఘటనా జరిగినట్లు వార్తలు రావడంలేదు.

మధ్యభారత్ కాంగ్రెస్ సంఘం భోపాల్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దుచేసి, దానిస్థానే ప్రత్యేకంగా నెలకొల్పిన "అడ్‌హాక్" కమిటీ సంయుక్త కార్యదర్శులలో ఒకడు శ్రీ రామ్ నారాయణ్ శ్రీవాస్తవను నిన్న సాయంకాలం సంస్థాన పోలీసులు మరల అరెస్టు చేశారు. శ్రీవాస్తవ 6 వ తేదీన భోపాల్ ప్రజారక్షణ చట్టంపై అరెస్టుచేయబడి, పెరోల్‌పై విడుదల చేయబడ్డాడు. పెరోల్ నియమాలను ఉల్లంఘించినందుననే మరల అరెస్టుచేయబడ్డట్లు తెలుస్తున్నది.

'అడ్‌హాక్' కమిటీ నిరసన

భోపాల్, జనవరి 19—

భోపాల్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ గ్వాలియర్ సంస్థానంలోవున్న భిల్సా పట్టణంలో సమావేశమై భోపాల్‌లో జరుగుతున్న దమన విధానాన్ని గురించి చర్చించి, అక్కడ కొనసాగుతున్న ఉద్యమం కాంగ్రెస్ ఉద్యమమేనని, సంస్థానం విలీనం కావడమే సంస్థాన ప్రజల అభిమతమని తీర్మానించింది. మహాశయ బాలకృష్ణగుప్త అధ్యక్షత వహించారు.

అడ్‌హాక్ కమిటీసభ్యుని రాజీనామా

భోపాల్ కాంగ్రెస్ "అడ్‌హాక్" కమిటీ సభ్యుడు మిసర్ సయాదుల్లాఖాన్‌రాజ్మా తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. రాజీనామా సంగతి మధ్యభారత్ కాంగ్రెస్ సంఘాధ్యక్షునికి తెలియజేశారు.

భోపాల్ ఉద్యమంపై సంస్థాన మంత్రి విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 20—

భోపాల్ సంస్థాన ఆర్థిక శాఖ మంత్రి శ్రీకామతాప్రసాద్ నేడు ఇక్కడి పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ భోపాల్ ప్రభుత్వం విలీనీకరణ ప్రతిపాదనకు ప్రతికూలంకాదని, శాంతియుతమైన సమాధానాలవల్ల కాని, శాంతియుతంగా ప్రజాభిప్రాయ సేకరణవల్లగాని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నదని అన్నారు.

సంస్థానంలో ఇప్పుడు కొనసాగుతున్న ఉద్యమం, ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించడానికి చేస్తున్న దౌర్జన్యకాండేనని, భోపాల్ మంత్రులెవరూ తమ పదవిపై వ్యామోహంగలవారు కారని అన్నారు.

డర్బన్‌లో క్రమంగా ప్రశాంతి

భయార్తులై పారిపోయిన భారతీయులు స్వగృహాలకు తిరిగి వస్తున్నారని శ్రీ చారి ప్రకటన

డర్బన్, జనవరి 18—

డర్బన్ కల్లోలాలవల్ల నేటికి 129 మంది మరణించినట్లు తెలుస్తున్నది. ఇతర ప్రాంతాలలో మరణించిన భారతీయులు, ఆఫ్రికనుల మృతదేహాలను పోలీసులు ఇంకా తీసుకువస్తూనేవున్నారు. అక్కడక్కడ చెదురుమదురుగా జరిగే సంఘటనలను పూర్తిగా అరికట్టడంకోసం డర్బన్‌లోను, పీటర్ మారిట్జ్‌బర్గ్‌లోను పోలీసుల కాపలా తీవ్రతరం చేయబడింది.

ఈ రెండు ప్రాంతాలలోను మొత్తం ఈ కల్లోలాలవల్ల 1,240 మంది గాయపడ్డట్లు తెలుస్తున్నది.

కల్లోలాలు జరిగిన ప్రాంతాలన్నీ ప్రశాంతంగా వుండడంవల్ల ఆఫ్రికన్‌లు, భారతీయులు పనులకు తిరిగి వస్తూవుండడంచేత డర్బన్ నగరంలో మామూలు పరిస్థితి సత్వరమే ఏర్పడుతున్నది. గతరాత్రి ఒక భారతీయుడు, ఒక ఆఫ్రికన్ భుజంలోకి తుపాకిగుండు కాల్చాడని, అప్పుడు ఒక ప్రభుత్వోద్యోగి ఈ భారతీయుణ్ణి పట్టుకుని నిరాయుధునిచేసి పోలీసులకు అప్పగించాడని తెలుస్తున్నది.

ఆయునాత డర్బన్ శివార్లలోవున్న కాలమానాలలోని భారతీయులు ఇటీవాన్ని తగలబెట్టారు. ఆర్తరక్షణ కేంద్రాలను ప్రజలు త్వరత్వరగా ఖాళీచేస్తున్నారు. భారతీయ వర్తకులు తమ దుకాణాలను తిరిగి తెరుస్తున్నారు.

భారతీయులు నివసిస్తున్న ప్రాంతంలో దాదాపు మూడు ఇండ్లను (భారతీయులవే) పూర్తిగా తగలబెట్టివేసినట్లు మొదటి అంచనాలవల్ల తెలుస్తున్నది.

దోపిడిదారులు పూర్తిగా నేలమట్టం చేసివేయడంచేత ఇతరులగృహాలు వానయోగ్యం కాకుండా పోయినవి. అనేకమంది భారతీయులు, కొన్ని భారతీయ సంస్థలు చేసిన విజ్ఞప్తినిపాటించి పనిలోకి రావడానికి భయపడుతున్నారు. వీరందరి పరిస్థితులను పరిశీలించి తిరిగి పనిపాటలు చూపించడం కోసం రెండు సహాయ సంఘాలు ఏర్పరచబడినవి.

ఇప్పటికప్పుడే 1,500 మంది ఆఫ్రికన్ శరణార్థులున్నారని వీరిసంఖ్య ఇంకా హెచ్చు అవుతున్నదని కార్పొరేషన్ ఉద్యోగి ఒకరు అన్నారు. ఇప్పటికింకా 20 వేల మంది భారతీయులు ఆర్తరక్షణ కేంద్రాలలో వున్నట్లు తెలుస్తున్నది.

ఆఫ్రికనులను తిరిగి తీసుకువెళ్లే బస్సులలింకా ప్రయాణికులు వుంటున్నారని, బస్సు యజమానులు అంటున్నా, అనేకమంది ఆఫ్రికనులు బస్సు ఎక్కి వెళ్ళడంకంటె నడిచివెళ్ళడానికే ఎక్కువ ఇష్టపడుతున్నారని అన్నాడు.

ఈ కల్లోలాలను గురించి విచారణజరపడానికి నియమించే విచారణసంఘంలో భారతీయులను, ఆఫ్రికనులను, యూరోపియనులనుకూడా సభ్యులుగా నియమించవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ దక్షిణాఫ్రికాలో జాతులమధ్య పరస్పర సంబంధాల రక్షణ సంఘం నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

డర్బన్‌లో భారతీయులు క్రమంగా పనులకు, ఇళ్ళకు తిరిగి వెడుతున్నారని డర్బన్‌నుంది వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నట్లు ఇండియన్ హైకమిషనర్ కార్యదర్శి శ్రీ ఆర్. టి. చారి కేప్‌టౌన్‌లో ప్రకటించాడు. ఈ కల్లోలాల సందర్భంలో ఆయన తయారుచేసిన నివేదిక ఇండియా ప్రభుత్వం తన అభిమతాన్ని అనుసరించి ఇండియాలో ప్రచురించగలదని తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా హైకమిషనర్ కల్లి, బొల్లి ప్రకటన

లండన్, జనవరి 17—

లండన్‌లోని దక్షిణాఫ్రికా హైకమిషనర్ మిస్టర్ లీఫ్ ఈజిలాండ్ నేడు పత్రికావిలేఖరుల గోష్ఠిలో ఒక ప్రకటనచేస్తూ, భారతీయ వర్తకులు చిరకాలంనుంచి తమ్ము దోచుకుంటున్నారని, ఆఫ్రికా ఆదిమవాసులకు—ముఖ్యంగా జులూలకు కలిగిన విద్వేషభావమే డర్బన్ కల్లోలాలకు కారణమని వివరించాడు.

దక్షిణాఫ్రికాలో యూరోపియనులు కానివారందరిని కూడ గట్టుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించడమే కమ్యూనిస్టుల ఆశయం కనుక ఈ సందర్భంలో వారి ప్రోత్సాహంతో ఈ కల్లోలాలు జరిగాయని చెప్పడానికి అవకాశంలేదని అన్నాడు.

డాక్టర్ డేనియల్ మలాన్ ప్రభుత్వంపట్లకాని, యూరోపియనులపట్ల కాని వ్యతిరేకతను ప్రదర్శించడానికి ఈ సంఘటనలు జరగలేదని, ఈ కల్లోలాలలో యూరోపియనులు, అరబ్బులువగైరా జాతుల ప్రజలెవ్వరూ ఎలాంటి ప్రమాదాలకు గురిలేకుండా సురక్షితంగా వున్నారనికూడా ఈయన వివరించాడు.

దక్షిణాఫ్రికాలో భారతీయులు పెద్దవ్యాపారం చేస్తున్నారని, వీరికి వ్యాపార కుశలత ఎక్కువని వివరిస్తూ, కొంతమంది భారతీయ వర్తకులు రొట్టె, పండదార వగైరా నిత్యజీవితావసర వస్తువులను సరఫరాచేస్తూ జులూల దగ్గరనుంచి ఎక్కువ డబ్బు వసూలుచేసేవారని, అందువల్ల కొంతమంది భారతీయ వర్తకులపై తమకుగల కోపాన్ని యావత్తు భారతీయ ప్రజలపై విద్వేషభావంగా పరిణమింపజేసుకొని వారిపై దౌర్జన్యాలకు పూనుకున్నారని కూడా దక్షిణాఫ్రికా హైకమిషనర్ ప్రకటించాడు.

ఇది ఆదిమవాసులకు, శాంతిభద్రతలను సంరక్షించే ప్రభుత్వ సేనలకు జరిగిన సంఘర్షణకాదని, శ్వేతజాతి వ్యక్తి సంపతేమనుగా, శాంతిభద్రతలను సంరక్షించేవారుగా వ్యవహరిస్తున్నప్పుడు, యూరోపియనులు కాని ఇద్దరు వర్గాల ప్రజలమధ్య జరిగిన సంఘర్షణే అని మిస్టర్ ఈజిలాండ్ వివరించాడు.

ఈ సందర్భంలో సైనికాధికారులు, ప్రభుత్వోద్యోగులు కల్లోలాలను అణచివెయ్యడానికి తగు చర్యలు తీసుకున్నారని, ఇకముందు ఇలాంటి కల్లోలాలు తిరిగి జరుగకుండా మిస్టర్ ఈజిలాండ్ ప్రకటించాడు.

ఆదిమవాసులకు భారతీయులపట్ల కలిగిన విద్వేషం ఈ రూపంలో ప్రకటింపబడగలదని ఎవరూ ఊహించలేదని ఈయన అన్నారు.

యూరోపియనులు కానివారు అనేకవేలమంది పల్లెలనుంచి పట్టణాలకు వస్తూవుండడంచేత వీరందరికి తిండిపెట్టి, పనిచూపించడం మునిసిపాలిటీలకు ఒక పెద్ద సమస్య అయిపోయిందని అన్నాడు.

ఈ కల్లోలాలనుగురించి విచారించడానికి ఒక ప్రత్యేక విచారణ సంఘం నియమించబడిందని, ఇండియా ప్రభుత్వం దగ్గరనుంచి తన ప్రభుత్వానికి ఒక లేఖ వచ్చిన సంగతి తనకు తెలియదని మిస్టర్ ఈజిలాండ్ వివరించాడు.

జాతివిచక్షణ విషఫలితాలే ఈ కల్లోలాలు

రెవరెండ్ నార్టన్ ప్రకటన

లండన్, జనవరి 18—

దక్షిణాఫ్రికాలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా జాతి విచక్షణ విధానాన్ని నిరంతరాయంగా అవలంబిస్తూ వుండడంవల్ల కలిగిన వర్గవిద్వేషం, నైరాశ్యం ఫలితంగానే డర్బన్ కల్లోలాలు జరిగివుండవచ్చునని జులూ భూమిలో ఎనిమిది సంవత్సరాలపాటు ఆంగ్లికన్ మిషన్ డైరెక్టర్‌గావున్న రెవరెండ్ జార్జి నార్టన్ నేడు ఒక ప్రకటన చేశారు.

జులూలకు, భారతీయులకు చిరకాలంనుంచి పేరుకుపోతున్న వైషమ్యాలు ఏమీ లేవు కూడా ఆయన ఈ ప్రకటనలో వివరించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం భారతీయులకు వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానంవల్ల యూరోపియనులు, భారతీయుల మధ్య జాతి విద్వేషం పెచ్చుపెరిగిపోయిందని, ఇదే విద్వేషభావం ఇతర జాతుల మధ్యకూడా అంటువ్యాధివలె వ్యాపించిందని ఈయన వివరించారు.

వస్తుతః జులూ ప్రజలు శాంతికాములు; శాసనాన్ని మన్నించేవారని ఈయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గుజరాత్‌లో క్షామ పరిస్థితి

నివారణోపాయం గురించి బొంబాయి ప్రధాని విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 18—

బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర నేడు గుజరాత్‌లో క్షామ నివారణకు తీసుకోవలసిన చర్యలను గురించి వివరిస్తూ, ప్రస్తుతం రాష్ట్రప్రజలు, ముఖ్యంగా కాంగ్రెస్‌వాదులు మహాసభలను, చర్చలను జరపడంతో కాలాన్ని వ్యర్థపరచకుండా అతి ప్రధానమైన ఆహార సమస్యా పరిష్కారం విషయమై శ్రద్ధవహించాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ బి. జి. ఖేర్ గుజరాత్‌లో క్షామపీడిత ప్రాంతాలలో పర్యటన కార్యక్రమం పూర్తిచేసి బొంబాయి పరిస్థితికి సంబంధించిన సమస్యలను అన్నిటినిగురించి ఆలోచించి, వాటిని సత్వరం పరిష్కరించడం నిమిత్తం ఒక ప్రత్యేకోద్యోగిని బొంబాయి ప్రభుత్వం నియమిస్తుందని సూచించారు. అధికారాహోదాగల మున్నగు సమస్యలను గురించి వ్యవహరించడానికై మంత్రివర్గ ఉపసంఘం ఇదివరకే నియమించబడినట్లు ఆయన తెలిపినారు.

ఆహారం విషయంలో మనకు త్వరలో స్వయంపోషకస్థితి ఏర్పడాలని, ఆయన అన్నాడు. ఇప్పటివరకు క్షామప్రాంతాలలో క్షుద్బాధ మూలంగా ఎవ్వరూ మరణించలేదన్నే ప్రధాని సూచించారు.

దక్షిణాదిన శ్రీ సంతానం పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 19—

ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ డిప్యూటి మంత్రి శ్రీ కె. సంతానం జనవరి 23 వ తేదీన విమానంలో న్యూఢిల్లీ నుంచి బయలుదేరి ఏడు రోజులపాటు దక్షిణాదిన పర్యటన చేయడానికి బయలుదేరుతున్నాడు. జనవరి 24, 25 తేదీలలో చెన్నపురిలో వుంటారు. మరణసుంకాల బిల్లు పరిశీలనకు నియమింపబడిన సెలెక్టు కమిటీ తాలూకు ఉపసంఘం సమావేశంలో పాల్గొంటారు జాతీయ రహదారులు, రైల్వేలు, రేవులకు సంబంధించిన సమస్యలను గురించి మద్రాసు ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతారు. ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే అధికారులనుకూడా కలుసుకుంటారు జనవరి 26 వ తేదీన తిరుచూరాపల్లి వెళ్ళి సౌత్ ఇండియన్ రైల్వే అధికారులను కలుసుకుంటారు 27 వ తేదీన అదిరామపట్నంవెళ్ళి 28, 29, 30 తేదీలలో తంజావూరు, మధుర మొదలగు ప్రాంతాలలోకూడా పర్యటన చేస్తారు. జనవరి 31 వ తేదీన మద్రాసునుంచి విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు.

పండిట్ నెహ్రూ

బారోడా, జనవరి 19—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఫిబ్రవరి 12 వ తేదీన అహమ్మదాబాద్ రాగలడని ఇక్కడికు చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది. అహమ్మదాబాద్‌నుంచి ఆయన గోధ్రా వెళ్తాడట.

అహమ్మదాబాద్ మునిసిపాలిటీ ఇండియా ప్రధానికి స్వాగతపత్రం సమర్పిస్తుంది.

బొంబాయి, జనవరి 18—

శ్రీ శరత్ చంద్రబోస్ సోమ నగరంనుంచి నిన్నరాత్రి విమానంలో ఇక్కడికి వచ్చారు ఇక్కడ నాలుగైదు రోజులున్నమీదట కలకత్తాకు బయలుదేరుతారు.

ఆగ్నేయ ఆసియా రక్షణ ప్రణాళిక

తదనుగుణంగా ఆస్ట్రేలియా తన విధానాన్ని రూపొందిస్తున్నదట

లండన్, జనవరి 18—

ఇండియా, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, న్యూజీలండ్‌ల నాయకత్వాన "ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ రక్షణ స్కీము" రూపొందించడానికి సంబంధించి, ఆస్ట్రేలియా దీర్ఘకాలిక విధానం రూపొందించ బడుతున్నదని సిడ్నీ (ఆస్ట్రేలియా) పత్రిక "న్యూస్ క్రానికల్" వార్త తెలుపుతున్నది

అది ఇంకా ఈ క్రిందివిధంగా వ్రాసింది:

"ఆగ్నేయ ఆసియారాజ్యాల రక్షణకై ఉద్దేశింపబడే ఒడంబడిక మిత్రరాజ్యసమితికి లోబడి వుండగలదు. ఆస్ట్రేలియా సమగ్ర విదేశాంగ విధానం ఆంగ్లో - అమెరికన్ అభిప్రాయాలకు అనుగుణంగా వుండాలనే కార్మిక ప్రభుత్వ ప్రాతిపదికకు ఇది భిన్నంగా వుండబోదు.

"కాని, పొరుగురాజ్యాల అభివృద్ధిని ఆస్ట్రేలియన్ ప్రభుత్వం గుర్తించి, వాటితో మైత్రిని పెంపొందించుకొనకపోతే అది ఆగ్నేయ ఆసియాలో శ్వేతదీపమై మనజాలదు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ స్కీముకి, ఆస్ట్రేలియా దీర్ఘకాలిక విధానానికి పొత్తు కుదురదు."

ఇవాట్ వివరణ

మెల్‌బోర్న్, జనవరి 18—

బ్రిటిష్ కామన్‌వెల్తు రాజ్యాలు తమ ఉమ్మడి సమస్యలపై అత్యధిక సన్నిహిత సహకారం నెరపుకోవాలనే లండన్‌లో గత అక్టోబరు కాలాన కామన్‌వెల్త్ దేశ ప్రధానుల సమావేశం నిర్ణయించిందని దానికి సంబంధించిన కొన్ని శిఫార్సులు చేసిందని ఇంతవరకు వెల్లడికాని విషయాన్ని గురించే తాను పెర్త్ సమావేశంలో పేర్కొన్నానని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేటిరాత్రి అన్నారు.

మలయాలో బ్రిటిష్ నిరంకుశత్వం

ప్రజల గెరిల్లా దళాల తీవ్ర విజృంభణ

మలయన్ ప్రతినిధి వివరణ

లండన్, జనవరి 17—

"మలయాలో యుద్ధం అంతకంతకు విజృంభిస్తున్నది. బ్రిటిష్ సైన్యాలు, ప్రజల గెరిల్లా దళాలు కూడా ఇతోధికంగా ముట్టడులు జరుపుతున్నాయి," అని లండన్‌లోని మలయా ప్రజల ప్రతినిధి హెచ్. బి. లిమ్ నేథాక ఇంటర్వ్యూలో అన్నాడు.

ఇంకా ఈ క్రింది విధంగా అన్నాడు:

"బ్రిటిష్ సైన్యాలు విశేషంగా ముట్టడులు జరుపుతూ, గెరిల్లాలను పట్టుకోడానికి సమస్త చర్యలు తీసుకొంటున్నప్పటికీ ప్రజాశక్తులు చెక్కుచెదరకుండావున్నాయి.

"ప్రజలు ఎక్కువగా చర్యలు జరుపుతున్న ప్రాంతాలలో బ్రిటిష్‌వారు గ్రామాలను సమూలంగా నాశనంచేస్తున్నారు. ప్రజలను ముందుగా హెచ్చరించకుండా గృహాలను భస్మీపటలంచేస్తున్నారు. అనుమానితులని వంకపెట్టి అసంఖ్యాకంగా ప్రజలను అరెస్టు చేస్తున్నారు. రాకెట్‌లను ప్రయోగించే విమానాలతో కూడా ముట్టడులు జరుపుతున్నారు. గ్రామాలపై యుద్ధ నౌకల నుంచి శతఘ్నులతో అగ్నివర్షం కురిపిస్తున్నారు.

"మలయాలో ఇప్పుడువున్నది బ్రిటిష్‌వారి నిరంకుశ ప్రభుత్వం. నగరాలను బ్రిటిష్ సైనికులు కంట్రోలు చేస్తున్నారు."

అమెరికా, రష్యాలమధ్య ఉద్రిక్త పరిస్థితి

ఈ సంవత్సరంలో తగ్గవచ్చునని అమెరికన్ ప్రముఖుని జోస్యం

వాషింగ్టన్, జనవరి 17—

అమెరికన్ రిపబ్లికన్ పార్టీలో విదేశసమస్యలపై కూలంకషజ్ఞానంకల మిస్టర్ డ్యూల్స్ నేడిలా అన్నాడు:

"అమెరికా, రష్యాలమధ్య ఉద్రిక్తత బహుశా ఈ సంవత్సరంలో తగ్గగలదు.

"సోవియెట్ నాయకులు తమంతటతాము అమెరికాతో సన్నిహిత సంబంధ బాంధవ్యాలు ఏర్పడాలని గట్టిగా వాంఛించడంలేదు. అయితే ఈలోగా ప్రమాదవశాత్తు తెలివితక్కువ పనులేమైనా జరిగితే తప్ప, ఉద్రిక్తత క్రమంగా తగ్గగలదు.

"కమ్యూనిస్టుల దురాక్రమణ తంత్రాలు అంతకంతకు దుర్బలమవుతూవుండడమే ఈ ఉద్రిక్తత తగ్గగలదనడానికి ముఖ్యమైన కారణం."

"రెండవకారణం, కమ్యూనిస్టు రాజ్యాల ఆంతరంగిక సమస్యలపట్లవారు అత్యవసరంగా శ్రద్ధ వహించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

"అమెరికనులతో సన్నిహితత్వాన్ని పెంపొందించుకోవాలని రష్యన్ ప్రజలు వాంఛిస్తున్నారనే విషయంలో సందేహంలేదు.

"కాని, రష్యన్ నాయకులు మాత్రం దానిని కోరుతున్నారని అనుకోను. ఎందుకంటే, అమెరికాను ఒకశత్రువుగా కనిపెట్టి వుంచాలని అనడం రష్యన్ నాయకుల తంత్రాలలో ఒకటి. అమెరికావల్ల రష్యన్ ప్రజలకు ప్రమాదం కలదని వారిని నమ్మించియా వుండడమే ఆంతరంగికంగా రష్యన్ నాయకులు అధికారం కలిగివుండడానికి చాలావరకు కారణం."

కొలంబోలో ఆదివారం సాయంత్రం లంక భారతీయ కాంగ్రెస్ యాజమాన్యాన లంక పౌరస్వత్వం బిల్లులపట్ల నిరసన తెలపడానికి ఏర్పాటు చేయబడిన సభలో మద్రాసు అసెంబ్లీ సభ్యుడు అబ్దుల్‌ఖాదర్ జమాల్ మాట్లాడుతూ లంకలోని భారతీయులపట్ల ఇండియాకుగల ఆసక్తిని వివరించారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY *Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 18
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
22-4-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పోర్చుగల్ పొగరు

బొంబాయి, జనవరి 20—

ఢిల్లీలో ఒకవైపున ఆసియా రాజ్యాల మహాసభ జరుగుతుండగా, మరొకవైపున తన ప్రతాప ప్రదర్శనకోసం గోవాకు అదనంగా 8 వేల మంది సైనికులను పోర్చుగీస్ ప్రభుత్వం పంపినదని గోవా జాతీయ కాంగ్రెసు కార్యదర్శి నేడొక ప్రకటన చేశాడు. (యు. పి. ఐ.)

ఇజ్రాయల్ ప్రభుత్వానికి అమెరికా ఋణం

మూడున్నరకోట్ల డాలర్లు

వాషింగ్టన్, జనవరి 20—

ఇజ్రాయల్‌కు 3,50,00,000 డాలర్ల ఋణాన్ని యివ్వడానికి అమెరికా "ఎగుమతిదిగుమతుల బ్యాంకి" వారు విన్న ఆమోదించారు. ముమ్ముందు వినియోగించుకోగల నిమిత్తం 6,50,00,000 డాలర్లనుకూడా కేటాయించారు.

డచ్‌వారిపై చర్యకు ఆసియారాజ్యాల పంచసూత్ర నిబద్ధ ప్రణాళిక

భద్రతాసంఘం ద్వారా తమ నిర్ణయాలు అమలు జరగనిపక్షంలో గైకొనదగు చర్యలపై యోచన

ఇండొనీసియా సంపూర్ణ స్వాతంత్ర్యం పొందడానికి సమష్టిగా కృషిచెయ్యాలని పన్నెండురాజ్యాల ఉద్ఘోష

న్యూ ఢిల్లీ, జనవరి 20—

ఆసియా రాజ్యాల మహాసభ నేటి సాయంకాలం జరిపిన రహస్య సమావేశంలో పంచసూత్ర బద్ధమైన ఒక తీర్మానాన్ని మట్టుకే భద్రతాసంఘానికి సిఫారసు చెయ్య నిర్ణయించినట్లు సమావేశానంతరం వెలువడిన అధికార ప్రకటన సూచించినప్పటికీ, ఆ తీర్మానం అమలుజరగని పక్షంలో సభలో పాల్గొంటున్న రాజ్యాలు అనుసరించదగు చర్యలనుగురించి కూడా ఒక సూచన జరగవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

ఈ చర్యలు బహుశా నెదర్లెండ్స్ ప్రభుత్వంపై ఆంక్షల విధింపు రూపంలో వుండవచ్చునని కూడా వీరు సూచిస్తున్నారు.

భద్రతా సంఘానికి పంపదలచుకొన్న తీర్మానం విషయంలో 19 రాజ్యాలు సంపూర్ణంగా ఏకీభవించినవని విశ్వసనీయవర్గాలవారు తెలుపుతున్నారు.

ఇండొనీసియాలో తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు తుది గడువుగా మార్చి 15 వ తేదీని ఈ రాజ్యాలు సూచించనున్నవని కూడా వ్యక్తమౌతున్నది.

ఆసియా సమస్యలను పరస్పరం సంప్రతించుకొనుటకై మిత్రరాజ్య ప్రణాళిక 52 వ ఆర్టికల్‌కు అనుగుణంగా ఒక శాశ్వత సంఘాన్ని స్థాపించే ఏర్పాటు చేసుకోవడాన్ని గురించి కూడా భద్రతాసంఘానికి సిఫారసు రూపంలో పంప తీర్మానం ముసాయిదాను సిద్ధంచేసే నాలుగు రాజ్యాలు కామన్వెల్తులోనివే.

ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల ప్రతినిధులు కూడా నేడు రావడంతో, ఇండియా ఆహ్వానించిన రాజ్యాలన్నీ వచ్చినట్లే.

సమావేశం తిరిగి రేపు ఉదయం 11 గంటలకు ప్రారంభమౌతుంది.

నేటి ఉదయం జరిగిన 19 రాజ్యాల బహిరంగ సమావేశంలో సుమారు 12 రాజ్యాల ప్రతినిధులు ప్రసంగించారు. ప్రాసంగికులలో ఆస్ట్రేలియన్ ప్రతినిధి కూడా వున్నాడు.

మిత్రరాజ్యసమితిని బలపరుస్తూ, ఇండొనీసియాకు న్యాయం లభించేటట్లు భద్రతాసంఘం చూడగలదనే ఆశనే, వీరంతా తమ ఉపన్యాసాలలో ముఖ్యంగా సూచించారు.

ప్రతి ప్రతినిధి పరిస్థితిలోని తీవ్రతను పూర్తిగా గ్రహించినట్లు వారి ఉపన్యాసాలలో స్ఫురించినది. ప్రతి ప్రతినిధి హుందాగా, నిష్కర్షగా సూటిగా మాట్లాడాడు.

ప్రాచ్యరాజ్యాలన్నీ తమ సమస్యలనుగురించి పరస్పరం సంప్రతించుకొంటూ వుండడానికి వీలుగా ఒక శాశ్వతసంఘాన్ని దేనినైనా ఏర్పాటు చేసుకోవడం అత్యంతం అభిలషణీయమని రెండు మధ్యప్రాచ్యరాజ్యాలు సిరియా, ఎమెన్‌లు సూచించినవి.

మిత్రరాజ్యసమితికి విరుద్ధం కాకుండా, మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకులోబడి శాశ్వతసంస్థను ఏర్పాటు చెయ్యడంలో అన్నిరాజ్యాలమధ్య సహకారం పొసగగలదని నేటి ప్రసంగాలలో స్ఫురింపనది.

ఆఫ్ఘనిస్థాన్ తోడ్పాటు

పండిట్ నెహ్రూ అధ్యక్షోపన్యాసానికి సమ్మతి తెలుపుతూ ఆఫ్ఘనిస్థాన్ ప్రతినిధి సర్దార్ నజీబ్ ఉల్లాఖాన్ ప్రసంగిస్తూ చైనానుంచి ఇథియోపియావరకు లెబనాన్‌నుంచి ఆస్ట్రేలియావరకుగల ప్రాచ్యరాజ్యాలు, తమ అన్నింటికీ అతిప్రధానమైన సమస్యను గురించి చర్చించడంకోసం సమావేశం కావడానికి చరిత్రలో ఇదే మొదటిసారి అన్నాడు.

ఆసియా ప్రజలు డచ్ నిరంకుశాధికారానికి వ్యతిరేకంగా సాగిస్తున్న సంఘర్షణయే ఆ సమస్య అనిచెప్పి, సర్దార్ నజీబ్ ఉల్లాఖాన్ ఈ విధంగా అన్నాడు:

"ఆసియాలోని లక్షోపలక్షల ప్రజలకువారి జన్మహక్కయిన స్వాతంత్ర్య స్వయం నిర్ణయాధికారాలు తిరిగి లభించేటట్లు చూడడంకోసమే ఈ సమావేశం జరుగుతున్నది కనుక ఇది అతిముఖ్యమైనదని చెప్పవచ్చు.

"అప్ఘనులు కేవలం తమ స్వాతంత్ర్యాన్ని మాత్రమేగాక, ఇతర రాజ్యాల ప్రజల స్వాతంత్ర్యాన్నికూడా అభిలషిస్తున్నారు అన్నిరాజ్యాల, ప్రజల హక్కులను, అధికారాలను గుర్తించినప్పుడే ప్రపంచం చిన్నాభిన్నం కావడానికి వీలులేని ఏక ఖండంగా వుండగలదని, దాని భద్రతకు ఎట్టి ప్రమాదం వుండబోదని విశ్వసిస్తున్నారు.

"మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు, మానవ హక్కులకు కట్టుబడి వ్యవహరించడమే ఆఫ్ఘనిస్థాన్ విధానానికి ప్రధానలక్ష్యం. స్వాతంత్ర్య విషయంలో తమ హక్కులను అనుభవించడానికి పరిపూర్ణమైనట్టి రాజ్యాలకు తోడ్పడడంకోసమే

ఆఫ్ఘనిస్థాన్ ఈ సమావేశంలో పాల్గొంటున్నది ఆసియా రాజ్యాలకూటమి ఏర్పడాలని ఆంకాంక్షతో మేము ఇక్కడకు రాలేదు. తన స్వాతంత్ర్యం కోసం సమరం సాగిస్తున్న ఒక ఆసియా రాజ్యానికి సహాయపడడంకోసమే మనం ఇక్కడకు వచ్చాము

ఇండొనీసియా పరిస్థితులను జాగ్రతగా పరిశీ

(మిగతా 3 వ పేజీలో)

అరబ్ రాజ్యాలలో ముసలం?

సాదీ అరేబియా సేనల కేంద్రీకరణ

కెయిరో, జనవరి 21—

విశేషంగా సాదీ అరేబియన్ సైన్యాలు, సాదీ అరేబియా, ట్రాన్స్‌జోర్డాన్‌ల మధ్య సరిహద్దులో కేంద్రీకరించబడ్డాయని నిన్నరాత్రి అరబిక్ పత్రిక "అల్ జమేన్" ప్రకటించింది.

ఢిల్లీ సభ పట్ల డచ్ ప్రధాని కినుక

ఇతర దేశాల జోక్యం తన ప్రయత్నాలకు అడ్డుగా వున్నదట

బటేవియా, జనవరి 20—

డచ్ ప్రధానమంత్రి డాక్టర్ డ్రీస్ నేడు విమానంలో బటేవియానుంచి హాలెండ్‌కు బయలుదేరి వెడుతూ, తను ఇండొనీసియాకు రావడంవలన ఫెడరల్ ప్రభుత్వస్థాపన త్వరితంగా జరగడానికి ఉపకరించినదన్నాడు.

ఆసియా రాజ్యాల సమావేశంపై వ్యాఖ్యానించడానికి నిరాకరించాడు.

విమానాశ్రయంలో విలేఖరులకు ముందుగానే తయారుచేసితెచ్చిన ప్రకటనను యిచ్చాడు.

అంతర్జాతీయంగా ఈ సమస్యపట్ల ఇంతగా కుతూహలం కనబరచకపోతే, ఫెడరలిస్టులకు, రిపబ్లికన్‌లకు మధ్య సంభాషణలు ఇంకా ఎక్కువ ఫలప్రదంకాగలవని దీనిలో పేర్కొన్నాడు.

డాక్టర్ డ్రీస్ ఇంకా ఈ క్రింది విధంగా ప్రకటించాడు:

"న్యాయమార్గంలో ఇండొనీసియన్ సమస్యా పరిష్కారానికై అనేక చర్యలను తీసుకున్నాము తాత్కాలిక ప్రభుత్వ స్థాపనగురించి, ఇండొనీసియన్ యునైటెడ్ స్టేట్సు స్థాపనగురించి నిశ్చితమైన వాగ్దానాలను చేశాము.

"పైగా, ఈ సమస్యతో సంబంధంగల అన్ని వర్గాలవారిని కలుసుకొని అందరిమధ్య కొత్తగా సంభాషణలు జరగగల వాతావరణాన్ని సృష్టించాము.

నేను జరిపిన చర్చలు ముఖ్యంగా చెప్పదగినంత సుహృద్భావంతో నడిచాయి. సంతృప్తి కలగడానికి మరొక కారణమేమంటే, తాత్కాలిక ప్రభుత్వ స్థాపనగురించిన తీర్మానానికి అన్ని రాజకీయ పక్షాలవారు ఏకగ్రీవంగా సమ్మతించారు ఈ సంభాషణలలో పాల్గొనని రిపబ్లికన్ ప్రాంతం

(మిగతా 2 వ పేజీలో)

ఇజ్రాయల్-ఈజిప్షియన్ చర్చలలో ప్రతిష్టంభన

గాజానుంచి ఈజిప్షియన్ దళాలు నిర్గమించాలని ఇజ్రాయల్ పట్టుదల, దానిని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వంకింద వుంచాలని ఈజిప్ట్ వాదం

రోడ్స్, జనవరి 21—

పాలస్తీనాలో ఈజిప్షియనుల వశంలోగల తీరప్రాంతం గాజా భవిష్యత్తు గురించి భేదాభిప్రాయాలు రావడంచేత రోడ్స్‌దీవిలో జరుగుతున్న ఈజిప్షియన్-ఇజ్రాయల్ సంభాషణలలో ప్రతిష్టంభన యేర్పడినట్లు అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

గాజాలోనూ, నెగెవ్ ప్రాంతాన్ని వదలి ఈజిప్షియనులు పూర్తిగా వెళ్ళిపోవాలని ఇజ్రాయల్ ప్రతినిధివర్గంవారు పట్టుబట్టారనీ, కాని తుది పరిష్కారం జరిగేవరకు గాజా ప్రాంతాన్ని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వంకింద పెట్టాలని ఈజిప్షియన్లు సూచించారనీ తెలుస్తున్నది.

గాజా ప్రజలు ఏరాజ్యంలో చేరగోరుతున్నారో ప్లెబిసైట్ జరుపుదామనికూడా ఈజిప్షియనులు సూచించారట.

ఇంతకు పూర్వం ఉభయపక్షాల వాదనలను వినిన ఫలితంగా యుద్ధ విరమణ శాశ్వతంగా సైనిక శ్రేణుల విభాగాని కేమి తను తయారు చేసిన ప్రణాళిక ముసాయిదా ప్రతులను మధ్యవర్తి రాల్ఫ్‌బంచ్ నిన్న ఉభయప్రతినిధివర్గాల నాయకులకు అందజేశాడు.

ఇజ్రాయల్ సైనికులు జనవరి 7 వ తేదీన, పాలస్తీనా-ఈజిప్టు సరిహద్దులో అయిదు బ్రిటిష్ ... ఇద్దరు బ్రిటిష్ వైమానికులు నేడు ఒక ఇటాలియన్ నౌకలో సైప్రస్ దీవికి వెడుతున్నారు.

లెబనాన్-ఇజ్రాయల్ యుద్ధవిరమణ సంధి

ఇజ్రాయల్, లెబనాన్‌లమధ్య యుద్ధవిరమణ సంధి జరిగినదనే వార్తను ఇజ్రాయల్ సైనిక వర్గాలవారు ధ్రువపరిచారని ఉత్తర పాలస్తీనాలోని నహారియానుంచి వచ్చిన ఒక రాయిటర్ వార్త తెల్పుతున్నది.

అయితే, రోడ్స్‌దీవిలో జరుగుతున్న సంభాషణలు పూర్తిఅయేవరకు ఈ సంధి వివరాలు ప్రకటించబడవన్నారు.

జెరూసలేంను ఇజ్రాయల్ ఎన్నటికీ విడువజాలదట

ఇజ్రాయల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ నిన్నరాత్రి జెరూసలేంలో ఇజ్రాయల్ కార్మిక పక్షం ఎన్నికల ప్రచారం సందర్భంగా జరిగిన సభలో ఉపన్యసిస్తూ, జెరూసలేం నగరాన్ని యూదులు ఎన్నటికీ విడువజాలరనీ, యూదు సైనికులు ఈ నగరాన్ని జయించుకున్నారనీ అన్నాడు.

ఇజ్రాయల్ సైనికుల ముట్టడిలోగల ఫలూజాకు మిత్రరాజ్య పరిశీలకుల పర్యవేక్షణకింద ఒక ఈజిప్షియన్ కాన్వాయ్‌దళం నేడు గాజానుంచి వెళ్ళింది.

అక్టోబర్ నెలనుంచి ఇజ్రాయల్ సైనికులు దానిని ముట్టడించి వున్నారు. ఇక్కడ చిక్కుపడిన ఈజిప్షియన్ సైనికులలోని గాయపడ్డవారిని, జబ్బుపడ్డవారిని 200 మందిని తీసుకుపోవడానికై ఈ కాన్వాయ్‌దళం వచ్చింది.

మిత్రరాజ్యసమితి పరిశీలకుల, ఇజ్రాయల్ అధికారుల పర్యవేక్షణకింద వెళ్ళడానికి ఇదే మొదటి ఈజిప్షియన్ కాన్వాయ్

నాన్‌కింగ్‌నుంచి చాంగ్‌కై-షేక్ నిర్గమనం

నిర్నిబంధంగా సత్యాగ్రహ విరమణకు ఆర్.యస్.యస్. నాయకుని నిర్ణయం

నాగపూర్, జనవరి 20—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సత్యాగ్రహోద్యమం నేడు నిర్నిబంధంగా విరమించబడింది.

సత్యాగ్రహోద్యమ ఉపసంహరణకు నిర్ణయించినట్లు నేటి సాయంత్రం ప్రకటిస్తూ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులందరు తన ఈ నిర్ణయాన్ని తు. చ. తప్పకుండా పాటించాలని సార్ సంఘ చాలక్ గోల్వాల్కర్ హెచ్చరించాడు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘసభ్యుల నుద్దేశించి ఈ ప్రకటనలో గోల్వాల్కర్ ఇలా హెచ్చరికచేశాడు.—

"ప్రస్తుత మేర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించే నిమిత్తమై మధ్యవర్తులు కృషి చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే నిమిత్తమై, ప్రస్తుత ఉద్యమాన్ని ఉపసంహరించవలసిన సమయం ఆసన్నమైనదనే నిర్ణయానికి వచ్చాను"

ఆర్. యస్. యస్ సార్‌సంఘ చాలక్ శ్రీ గోల్వాల్కర్ ప్రకటన పాఠ మిది.

"ప్రస్తుత దేశ పరిస్థితిని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ ఉద్యమంపట్ల ప్రభుత్వవైఖరిని గురించి, సంఘంపట్ల మధ్యవర్తులలో కలిగిన సానుభూతిని గురించి శ్రీ జి. వి. కేత్కార్ నాకు పూరిగా తెలియజేశారు. ప్రస్తుత ప్రతిష్టంభనను పరిష్కరించే నిమిత్తమై మధ్యవర్తులు కృషి చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికిగాను ప్రస్తుత ఉద్యమాన్ని విరమించవలసిన సమయం ఆసన్నమైనదని నిర్ణయానికి వచ్చాను

"అందుచేత, ప్రస్తుతం ఉద్యమ నిర్వహణ బాధ్యతను కలిగివున్న రాష్ట్రీయ స్వయం సేవక సంఘంలోని నా సోదరులందరు ఉద్యమాన్ని తక్షణం విరమించి, తమ నిర్ణయం సంగతి దేశమంతటికీ తెలియజేయాలి ఉద్యమ నిర్వాహకుల నిర్ణయాన్ని తు. చ తప్పకుండా అనుసరించి వారి ఆదేశాన్ని పాటించాలని సంఘ సోదరుల సభ్యులందరికి) కు వినతి చేస్తున్నాను.

ఉద్యమ విరమణకు జరిగిన ప్రయత్నాలు

పూనా నుంచి ప్రచురించబడుతున్న "కేసరి" "మరాఠా" పత్రికల సంపాదకుడు శ్రీ జి వి కేత్కార్ సొసీజైలులో జనవరి 12 వ తేదీన ఒకసారి జనవరి 19 వ తేదీన మరొకసారి, మొత్తం రెండుసార్లు శ్రీ గోల్వాల్కర్‌తో సంభాషించాడు. ఈ సమయంలోనే బేషరతుగా సత్యాగ్రహోద్యమాన్ని విరమింపజేయడానికి గోల్వాల్కర్‌ను ఆయన ఒప్పించగలిగాడు.

నేటి సాయంత్రం సి పి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలుసుకొని, జైలులో శ్రీ గోల్వాల్కర్ సంతకంచేసి ఇచ్చిన ప్రకటనను శ్రీ కేత్కార్ తీసుకున్నాడు ఆ పిదప సి పి ప్రధాని పండిట్ రవిశంకరశుక్లా, హోంశాఖ మంత్రి పండిట్ డి. పి. మిశ్రాలతో శ్రీ కేత్కార్ సంభాషించాడు.

1948 డిసెంబర్ 9 వ తేదీన నిషేధానికి నిరసనగా ఆర్ యస్ యస్. ఉద్యమం ప్రారంభించబడింది ఈ ఉద్యమాన్ని విరమిస్తున్నట్టుగా గోల్వాల్కర్ చే ప్రకటింపజేయడానికి ఇండియా ప్రభుత్వం అనుమతిలోనే శ్రీ కేత్కార్ కృషి చేశాడు.

బేషరతుగా ఆర్. యస్. యస్. ఉద్యమం విరమించబడినట్టుగా శ్రీ గోల్వాల్కర్ చేసిన ప్రకటనను పత్రికావిలేఖరులకిస్తూ, ఏ రాజకీయ పక్షానికి చెందని కొందరి స్నేహితుల సలహాపై తాను రాయబారాన్ని నిర్వహించినాననీ, తనకోరిక ఫలించినందుకు చాలా సంతసిస్తున్నాననీ శ్రీ కేత్కార్ అన్నాడు.

ముమ్ముందు పరిస్థితులు ఎలా పరిణమించగలవో వివరించడానికి శ్రీ కేత్కార్ నిరాకరించాడు.

ఇండియా ప్రభుత్వం ఉత్తరువుపై, సెక్యూరిటీ ఖైదీగా, సివనీ జైలులోవున్న శ్రీ గోల్వాల్కర్‌ను కలుసుకోడానికిగాను ప్రభుత్వానుమతిని పొందడానికిగాను సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో సంభాషించడానికి ఇంతవరకు రెండుసార్లు శ్రీ కేత్కార్ ఢిల్లీ వెళ్ళాడు. బహుశా ఆయన మరొకసారికూడా ఢిల్లీ వెళ్ళవలసి రావచ్చు.

గోల్వాల్కర్ చేత ఆర్. యస్ యస్ ఉద్యమాన్ని ఉపసంహరింపజేయడంలో తాను చేసిన కృషికి సర్వవిధాలా సహాయంచేసినందుకు సి. పి ప్రభుత్వానికి శ్రీ కేత్కార్ కృతజ్ఞతాభివందనలు సమర్పించాడు.

తానెవ్వరికీ ఎలాంటి హామీలు యివ్వడంగాని, షరతులు పెటడంగాని జరగనేలేదని, ఇండియా ప్రభుత్వంకూడా అట్టి హామీలుగాని, షరతులుగాని పెట్టడంగాని యివ్వడంగాని జరగనేలేదని ఈ సందర్భంలో శ్రీ కేత్కార్ స్పష్టపరిచాడు.

ప్రెసిడెంట్ పదవీ విరమణ

లీసుంగ్-జెన్ కొత్త ప్రెసిడెంట్

నాన్‌కింగ్, జనవరి 21—

కమ్యూనిస్టులతో చైనీస్ ప్రభుత్వం శాంతి సంభాషణలు జరుపుతూ వుండగా, జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ నేడు ప్రత్యేక విమానంలో నాన్‌కింగ్ నుంచి చెకియాంగ్ రాష్ట్రంలోని తన స్వగ్రామం ఫెంగువాకు వెళ్ళాడు.

వైస్ ప్రెసిడెంట్ లీ సుంగ్-జెన్ చైనా ప్రెసిడెంట్ పదవిని స్వీకరించాడు.

ప్రపంచ వైశాల్యంలో అయిదో వంతు అయిన చైనాను దాదాపు 25 సంవత్సరాలుగా ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలిస్తూ రాజకీయ, సైనిక రంగాలలో ఏకైక నాయకుడుగావున్న జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ రాజధానినుంచి బయలుదేరి వెళ్ళిపోతున్నప్పుడు ఉన్నతాధికారులు, చైనా పార్లమెంటులోని అయిదు ఉపసంఘాల అధ్యక్షులు వీడ్కోలిచ్చారు.

మార్షల్ చాంగ్‌కై-షేక్‌కు 62 సంవత్సరాల వయస్సు ఆయనవలె ఆశేష ప్రజాసముదాయానికి నాయకత్వం వహించినవారు చరిత్రలో చాలా అరుదు.

రెండు సంవత్సరాల క్రితం నాన్‌కింగ్‌లో ఒక సభలో మాట్లాడుతూ, రాజకీయాధికారానికి తాను ప్రాకులాడ్డంలేదని, అవసరమైనపక్షంలో చైనా అధ్యక్షపదవినుంచి వైదొలగడానికి తాను సంసిద్ధంగా వున్నానని మార్షల్ చాంగ్‌కై-షేక్ అన్నాడు

కమ్యూనిస్టు చైనాను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించగలదట

హాంగ్‌కాంగ్, జనవరి 21—

నాన్‌కింగ్‌నుంచివచ్చిన ఒకవార్తను ఉదహరిస్తూ కమ్యూనిస్టు అభిమానంగలపత్రిక "ష్వాషీయాంగ్ పావ్" ఈ క్రిందివిధంగా ప్రకటించింది.

"నాన్‌కింగ్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం స్థాపించబడినప్పుడు దానిని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించగలదని లండన్‌నుంచి నాన్‌కింగ్‌లోని రాయబారవర్గాలవారికి వచ్చిన సమాచారాలు తెలుపుతున్నాయి."

చైనానుంచి వెండి, బంగారాల దాటింపు

షాంఘై, జనవరి 20—

షాంఘైరేవునుంచి, బంగారం, వెండిగల పెట్టెలు, ముఖ్యమైన పత్రాలుగల పెట్టెలు పంపి వెయ్యబడుతున్నాయి.

కమ్యూనిస్టుల ప్రమాదంలేని ప్రాంతానికి బహుశా ఫార్మోజాకు, ఇవి పంపబడుతున్నట్లు తెలుస్తున్నది.

రేవును పోలీసులు, సైనికులు అతిశ్రద్ధగా కావలా కాస్తున్నారు.

కేంద్రప్రభుత్వోద్యోగులకు అదనంగా పది రూపాయల కరువుభత్యం: ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ ప్రకటన

న్యూ ఢిల్లీ, జనవరి 20—

రైల్వే పనివారలు తప్ప, 250 రూపాయలకంటె తక్కువ జీతాలు తీసికొంటున్న తక్కిన కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికీ 1949 వ సంవత్సరం జనవరి 1 వ తేదీనుంచీ కరువుభత్యం పదిరూపాయలు హెచ్చించబడింది. ఆహార పదార్థాలను చౌక ధరలకు పొందుతున్న రైల్వే పనివారలకు అయిదు రూపాయలు మాత్రమే మంజూరు చెయ్యబడింది. ఈ విధంగా ఆహార పదార్థాలను తీసికొనడం యిష్టం లేనివారికి తక్కినవారి వలెనే పదిరూపాయలు యివ్వబడుతవి.

తక్కిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల వలెనే ప్రస్తుతం కరువు భత్యం తీసికొంటున్న రైల్వేపనివారలకు కరువుభత్యం పదిరూపాయలు హెచ్చించబడింది.

ఇండియాప్రభుత్వం ఆర్థికశాఖ చేసిన ప్రకటన కిందివిధంగా వున్నది:

"చౌకధరలకు ఆహారపదార్థాలను పొందుతున్న రైల్వేపనివారలకు అయిదురూపాయలు మాత్రమే కరువుభత్యం హెచ్చించబడింది. కాని, ఇలా చౌకధరలకు ఆహారపదార్థాలను తీసికొనకుండా కరువుభత్యాన్ని పూర్తిగా నగదు రూపంలోనే తీసికొనదలచేవారు 1949 మార్చి 31 వ తేదీలోగా తమ అభీష్టాన్ని తెలియజెయ్యడానికి అవకాశం కల్పించబడింది. అలా కరువు భత్యాన్ని నగదు రూపంలోనే తీసికొనదలచేవారికి ఇతరులవలెనే కరువుభత్యం యివ్వబడుతుంది. అంతే కాక, 1949 జనవరి 1 వ తేదీ లోపలనే వారు ఈ విషయాన్ని తెలియజేసిన పక్షంలో వారికి ఎంత మొత్తం యివ్వబడి వుండేదో ఆ మొత్తంయివ్వబడు కూడా యివ్వబడుతుంది."

"తాము ఇదివరకే తీసికొన్న చర్యలు, ఇక ముందు తీసికోనున్న చర్యలు ధరలపెరుగుదలను నివారించడమేకాక, ధరలను క్రమంగా తగ్గించగలవనికూడా ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నది అధికోత్పత్తిని సాధించడం వల్లనేమి, అధికోత్పత్తికి భంగం కలిగించే చర్యలకు దారకొనకుండా వుండడం వల్లనేమి ఈ కార్యక్రమంలో ప్రభుత్వోద్యోగులు సహకరించ గలరని ప్రభుత్వం ఆశిస్తున్నది"

ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయంవల్ల, సాలీనా 15 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడింది. ఆయా ప్రాంతాలను బట్టి రాష్ట్ర ప్రభుత్వాలు స్వల్పమైన హెచ్చింపు చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

నోటీసు

బోర్డు హైస్కూలు, ఉయ్యూరు, కృష్ణాజిల్లాకు ల్యాబ్ సామగ్రి సరఫరా సందర్భంలో పంపే టెండర్లను జిల్లాబోర్డు ఆఫీసు కార్యదర్శి 1-2-1949 ని సాయంకాలం 4 గంటలవరకు స్వీకరిస్తారు. ఇతర వివరాలకై ఈ క్రింద సంతకం చేసినవారికి వ్రాయండి.

కృష్ణా, జిల్లాబోర్డు ఆఫీసు, మచిలీపట్నం. 17-1-1949. (సం) పి. వి. రమణయ్య స్పెషల్ ఆఫీసర్ జిల్లాబోర్డు

ప్రకటన

[illegible]

తిరుపతి మునిసిపాలిటి

[illegible]

1వ పేజీ తరువాయి

డచ్ ప్రధాని కినుక

[illegible]

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 22 శనివారం

సర్ తేజ్ బహదూర్ సప్రూ

కేవలం కండలను పెంచుకున్నవాడు,—జగజెట్టి.

కేవలం మేధా సంపత్తిని వృద్ధి పరచుకున్నవాడు,—పండిత ప్రకాండుడు.

కేవలం హృదయ మహోన్నత జేసుకొనగలవాడు,—ఋషుడు.

కేవలం నైతికశక్తులను ప్రదీప్త పరచుకున్నవాడు,—ఋషిపుంగవుడు.

ఈ నలుగురిలో ఒక్కరికైనా "పూర్ణ మానవుడు" అనిపించుకోగల అర్హత లేదు.

శరీరం, మనస్సు, హృదయం, ఆత్మ: వీటి సమానవికాసం ఎవరిలో జరగగలదో అతడే పూర్ణమానవుడు.

ఏ రంగంలోనైనా పూర్ణత్వాన్ని సాధించడం అతి కష్టం. ఇక, జీవితరంగంలో దాన్ని సాధించడం మరింత కష్టం. దాదాపు అసాధ్యమన్నప్పటికి తప్పులేదు. పూర్ణమానవులైనవారు ప్రపంచ చరిత్రలోనే నలుగురైదుగురిని మించి లేరేమో!

అయినా, పశుపక్ష్యాదులకు తాను భిన్నమైనవాడినని గుర్తించగలిగిన నాటి నుంచి నేటివరకు మానవుడు నిరంతరాయంగా పూర్ణత్వం పొందడానికి కృషి చేస్తూనే వున్నాడు. ఈ కృషి కొందరి విషయంలో తెలిసి జరగవచ్చు; పెక్కుమంది విషయంలో తెలియకుండానే కొనసాగవచ్చు. కాని, మొత్తంపై మానవుడు ప్రతి తరంలో—ప్రతి శతాబ్దంలో—పూర్ణత్వం వైపుకే అంతకంతకు ఎక్కువగా అడుగులను జాస్తున్నాడు.

పూర్ణత్వ సిద్ధికోసం మానవుని నిత్యావేదన ఫలమే—నిత్యరామ ప్రయత్న ఫలితమే—చతుష్షష్టి కళలైనా, ఛప్పన శాస్త్రాలైనా, సంస్కృతీ సభ్యతలైనా.

అయితే, ఈ విషయంలో మానవుని విజయమే అతనిని తన లక్ష్యసిద్ధికి మరింత దూరం చేయడం సంభవిస్తున్నది కూడా.

ఉదాహరణకు, రెండున్నరవేల సంవత్సరాలనాడు జీవకుడు వైద్యవిద్యా పారంగతుడు. నాటి వైద్యశాస్త్రంలో ఆయన మథించని విషయం లేదు; కరతలామలకం చేసుకొనని రహస్యం లేదు. ఇందుకు ఆయన అద్వితీయ ప్రతిభావిశేషాలు తోడ్పడినమాట నిజం. అయితే, జీవకుడు ఈనాడు తిరిగి అవతరించడమే సంభవిస్తే, వైద్యశాస్త్రవిషయాలను ఆయన తెలుసుకొనగలగడం కల్ల. కారణం,—రెండున్నరవేల సంవత్సరాలనాటికంటె ఈనాడు వైద్యశాస్త్రవిషయాలు రెండున్నరవేల రెట్లు విస్తరించడమే.

జీవకుడు పునర్జన్మనెత్తడమే తటస్థిస్తే, ఆయన "హార్ట్ స్పెషలిస్టు" కావచ్చు; "బోన్ స్పెషలిస్టు" కావచ్చు; "ఇయర్, నోస్, థ్రోట్ స్పెషలిస్టు" కావచ్చు; ఒక్కమాటలో ఏదో ఒక "స్పెషలిస్టు" కావచ్చు. అంతేకాని, వైద్యశాస్త్రంలో "సర్వజ్ఞుడు" కాలేడు.

ఇది కేవలం వైద్యశాస్త్రానికి వర్తించగల సత్యం మాత్రమే కాదు; జీవితరంగానికే ఇది వర్తిస్తుంది.

పూర్ణత్వ సాధన అంతకంతకు మరింత కష్టమైపోతున్నదనే ఏదో ఒక జీవితరంగంలో ఎంతో కొంత సమగ్రతను ప్రదర్శింపగలుగుతున్నవారు నేడు ప్రశంసా పాత్రులౌతున్నారు. ఇక ఒకదాన్ని మించిన జీవితరంగాలలో ప్రతిభాన్వితులైనవారు కేవలం జనసంఖ్య లెక్కకొస్తున్నారు.

ఇట్టివారిలో ఎన్నదగినవాడే సర్ తేజ్‌బహదూర్ సప్రూ. అందువల్లనే కాలం నిండి ఆయన కన్ను మూసినప్పటికీ ఆయన స్మృతికి సోదర దేశీయులు అధిక సంతాపాన్ని వెల్లడిస్తున్నారు.

ఆయన మహా వక్త; మేటి తార్కికుడు; వివిధ భాషాకోవిదుడు; ప్రతిభాపూర్వక న్యాయవాది; రాజనీతి శాస్త్ర విశారదుడు; అన్నింటిని మించి సహృదయుడు.

సహృదయుడు కనుకనే ఆయన ప్రతివారిలో మంచినే చూడగలిగేవాడు; ప్రతిదానినుంచి మంచినే గ్రహించగలిగేవాడు.

ఆయన జన్మవల్ల హైందవుడు. కాని, పాశ్చాత్య సంస్కృతిని ఆయనవలె హృద్గతం చేసుకున్నవారు బహు కొద్ది మంది.

ఆయన మనః ప్రవృత్తివల్ల మితవాది. కాని, ఆయన మిత్రులలో అతివాదుల సంఖ్య స్వల్పం కాదు.

ఆయన విశ్వాసాలవల్ల జాతీయవాది. కాని, బ్రిటిష్ ప్రభుత్వం ఆయన పట్ల అమితవిశ్వాసాన్ని ప్రదర్శించేది.

ఆయన జీవితమే విభిన్న సంస్కృతుల మధ్య, విరుద్ధశక్తుల మధ్య, విరోధవర్గాల మధ్య సహృదయ పూర్వకంగా సామరస్య సాధనకై వినియోగించబడింది.

"ఏది మంచి భోజనం" అనేదానికి సర్ తేజ్ "హిందూ వంటశాలలో, ముస్లిం వంటకాలను చేసి, యూరోపియన్ పద్ధతిని వడ్డిస్తే, అది మంచి భోజనం" అని ప్రత్యుత్తర మిచ్చాడని వినికిడి. ఈ ప్రత్యుత్తరంలో ఆయన మొత్తం జీవితపు కీలకం కలదని చెప్పడంలో అత్యుక్తిలేదు.

ఈ సహృదయుని ఆత్మకు శాంతి కలుగు గాక!

సయాం శాంతి ఒడంబడిక సవరణ

బ్రిటన్, సయాం ప్రభుత్వాలమధ్య సంప్రతింపులు

బాంకాక్, జనవరి 20— సయాం, బ్రిటనులమధ్య శాంతిఒడంబడికను సవరించడానికి రాయబారాలు జరుగుతున్నవని సయాంవిదేశాంగమంత్రి ప్రిదిదేవకుల్ సయాం పార్లమెంటులో ప్రకటించాడు.

ఈ ఒడంబడికను పాటించడంలో సయాం అవలంబించిన వైఖరిని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ ఎంతో మెచ్చుకున్నాడని ఈ ఒడంబడికలో కొన్ని అంశాలను సవరించడానికి అంగీకరించాడని కూడా ఈయన ప్రకటించాడు.

బ్రిటిష్ వర్గాల వ్యాఖ్య

లండన్, జనవరి 20— 1936 జనవరి ఒకటవ తేదీనుంచి అమలులో వున్న సయాం శాంతి ఒడంబడికను సవరించడం కోసం బ్రిటిష్, సయామీస్ ప్రభుత్వాల మధ్య రాయబారులద్వారా రాయబారాలు జరుగుతున్నవని బ్రిటిష్ విదేశాంగ శాఖ ఉద్యోగి ఒకరు నేడు లండన్‌లో ప్రకటించాడు.

ఈ రాయబారాలను గురించి సఫలు ఏమీ జరుగకపోయినా బ్రిటిష్ కామన్వెల్తు అంతకీ సంబంధించిన విషయం కనుక గత శరద్ఋతువులో ప్రారంభమైన ఈ రాయబారాలను గురించి కామన్వెల్తు రాజ్యాలన్నింటికి ఎప్పటికప్పుడు తెలియపరుస్తున్నట్లు ఉద్యోగి వివరించాడు.

యుద్ధకాలంలో ధ్వంసం చేయబడ్డ బ్రిటిష్‌వారి ఆస్తులకు చెల్లించవలసిన పరిహారాన్నిగురించి ఈ సంప్రతింపులు ముఖ్యంగా జరుగుతున్నట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు.

1946 47 సంవత్సరాలలో తన దేశంలో పండిన అదనపు బియ్యం పంటనంతనీ ఇండియా మలయాలకు ఎగుమతి చేయగలనని ఈ ఒడంబడికలో చేసిన వాగ్దానాన్ని సయాం నిలబెట్టుకున్నది.

గుర్రపు పందెముల నిషేధం బిల్లు

మద్రాసు అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, జనవరి 20— గుర్రపు పందెములలో ఎక్కువ పందెములు కాయడాన్ని నిషేధించు బిల్లును మద్రాసు అసెంబ్లీ నేడు ఆమోదించింది. ఈ నిషేధం మీద [illegible] ప్రకటించాడు.

1వ పేజీ తరువాయి

ఆసియా సభ

సవరించవలసిన మార్గాలనుగురించి యోచించడం కోసమే సమావేశమైనామన్నాడు.

డచ్‌వారి నౌకలు, విమానాలు తమ రాజ్యం మీదుగా ఎగురరాదని నిషేధించిన రాజ్యాలలో లంక మొదటిదని, మిగిలిన రాజ్యాలుకూడా నెదర్లాండ్స్ ప్రభుత్వంపై తమ ఆంక్షలను తీవ్రం చెయ్యాలని శ్రీ బండారనాయకే అన్నాడు.

ఆగ్నేయ ఆసియాలో ఇ పీరియలిజం, కలోనియలిజం తిరిగి తల ఎత్తడం అస్వాభావికమైన సంఘటన మరొకటి వుండబోదన్నాడు.

వీటిని తిరిగి తలఎత్తకుండా చెయ్యడమేగాక, ఏ రాయబారాలైనా తిరిగి ప్రారంభం కావడానికి ముందే రిపబ్లిక్ ప్రభుత్వ పునఃస్థాపన జరగడం అత్యవసరమన్నాడు.

ప్రతీకారంతో నిమిత్తంలేకుండా, విద్వేషానికి అవకాశమీయకుండా ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు సహాయంచేయదగు మార్గాలను మనం యోచించాలనికూడా లంక ప్రతినిధి అన్నాడు.

గాంధీజీ లక్ష్యాలనే అనుసరించండి

ఈజిప్టు ప్రతినిధి ఇస్మాయిల్ కమాల్ బే గాంధీజీ ఉపదేశించిన శాంతి సాధనాలను గురించి మాటాడుతూ, డచ్ దురాక్రమణ చర్యను ఖండించాడు. నాగరికాలంలో యుద్ధాలు జరగకుండా వారించాలంటే గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం ఎంతైనా అవసరమని ఆయన అన్నాడు.

ఈజిప్టు ప్రతినిధి ఇంకా ఈ విధంగా అన్నాడు:

"ఇండొనేసియాలోనేమి, ఇతర ప్రాంతాలలోనేమి [illegible]

సమావేశానికి కార్యదర్శి

[illegible]

రెండవనాటి సమావేశం

11 గంటలకు నేడు ప్రారంభం

[illegible]

భద్రతా సంఘానికి శిఫారసులు

తీర్మానం రచనకు ఉపసంఘం నియామకం

[illegible]

డచ్ ప్రభుత్వానికి బ్రిటన్ హితవు

"రిపబ్లిక్ నాయకులను విడుదల చెయ్యండి"

ఇండొనేసియా పట్ల బ్రిటిష్ ప్రభుత్వ విధానం వివరణ

లండన్, జనవరి 19— బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి లార్డ్ హెండర్సన్ నేడు లార్డ్స్ సభలో ప్రసంగిస్తూ ఇండొనేసియా వివాదంలో కఠినపట్టి వ్యవహరించవలసిందని బ్రిటిష్ ప్రభుత్వం డచ్ ప్రభుత్వానికి, ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు సలహా ఇచ్చిందని అన్నాడు.

తిరిగి దౌర్జన్యానికి పూనుకోవడం అవసరమని డచ్ ప్రభుత్వం భావించింది. అందుకు పూనుకోవడాన్ని బ్రిటిష్ ప్రభుత్వం విరసిస్తూ, ఇదివరలో ఎన్నిసార్లు విఫలమైపోయినా, మధ్యవర్తిత్వసంఘం ద్వారా రాయబారాలు జరిపి ఈ సమస్యను పరిష్కరించే అన్ని అవకాశాలు పూర్తిగా విఫలమైపోలేదని బ్రిటిష్ ప్రభుత్వం భావించింది.

డచ్‌వారు తీసుకున్న చర్యలఫలితంగా ఇండొనేసియా పరిస్థితి అంతా గజిబిజి అయిపోయింది.

అసలు పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలంటే [illegible]

ప్రతినిధులకు నెహ్రూ విందు

[illegible]

వియత్నాం ప్రతినిధి ప్రకటన

[illegible]

స్థానికసంస్థల ప్రతినిధుల ప్రమాణపత్రంలో మార్పు

మద్రాసు అసెంబ్లీ ఆమోదించిన సవరణ బిల్లు

మద్రాసు, జనవరి 21— మద్రాసు మునిసిపల్, స్థానిక సంస్థల (సవరణ) బిల్లును మద్రాసు అసెంబ్లీ నేడు ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం మునిసిపల్ కౌన్సిలర్లు, స్థానిక సంస్థల సభ్యులు పదవులు స్వీకరించేటప్పుడు వెనుకటిరోజులవలె రాజభక్తి ప్రమాణంకాక ఇండియాపట్ల, భారత రాజ్యాంగంపట్ల భక్తివిశ్వాసాలను వెల్లడిస్తూ ప్రమాణం చేయవలసివుటుంది.

నేడు అసెంబ్లీసభ్యులు ఎక్కువమంది ప్రభుత్వ సహాయ (సవరణ) బిల్లును గురించికూడా చర్చించారు. చర్చ పూర్తికానిదే అసెంబ్లీ శనివారం మధ్యాహ్నం 2-30 గంటలకు వాయిదా పడింది.

మునిసిపల్, స్థానికసంస్థల (సవరణ) బిల్లును శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు (స్థానిక స్వపరిపాలనాశాఖ మంత్రి) ప్రవేశపెడుతూ ఇలా అన్నారు: 1919 మద్రాసు సిటీ మునిసిపల్ చట్టం, 1921 మద్రాసుజిల్లా మునిసిపాలిటీల, స్థానికసంస్థల (సవరణ) చట్టంప్రకారం కొన్ని సంస్థల సభ్యులు పదవులు స్వీకరించేముందు రాజభక్తి ప్రమాణం చేసితీరాలి. 1947 భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చిన మీదట రాజభక్తి ప్రమాణం చేయడం అనుచితం. అందువలన ఇండియాపట్ల, భారత రాజ్యాంగంపట్ల భక్తివిశ్వాసాలను వెల్లడిస్తూ సభ్యులు ప్రమాణం చేయడానికై ఈ బిల్లు ఏర్పడింది."

[illegible]

రోడ్లకు, పార్కులకు గాంధీజీ పేరు పెట్టరాదు

స్థానిక సంస్థలకు మద్రాసు ప్రభుత్వం ఆదేశం

[illegible]

రైతు ఋణ విమోచన చట్ట సవరణ బిల్లు

[illegible]

ప్రధాన వస్తువుల కంట్రోలు సవరణ బిల్లు

[illegible]

కలకత్తాలో ప్రశాంతి

[illegible]

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అనివార్యం"

చీరాలసభలో రాష్ట్రపతి అభయం

చీరాల, జనవరి 21— డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు రాష్ట్రపతి అయినతర్వాత తొలిసారిగా ఆంధ్రదేశంలో పర్యటన ప్రారంభించి చీరాలకు వచ్చిన సందర్భంలో ఆయనకు అఖండస్వాగతమివ్వబడింది. రైలురావడానికి ముందే స్టేషన్‌వద్ద ప్రజలు అసంఖ్యాకంగా సమావేశమైనారు. రాష్ట్రపతితోకూడా శ్రీయుతులు మంతెన వెంకటరాజు (ఎం. ఎల్. ఎ), రావుల హరిప్రసాదరావు పూటుకూరి కోటయ్యగారుకూడా ఉన్నారు.

స్టేషన్‌వద్ద హాజరైనవారిలో శ్రీయుతులు వడ్డవల్లి [illegible] (చీరాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు), పూటుకూరి రామయ్య శాస్త్రి, అక్కల కోటయ్య (గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామికుల సంఘ కార్యదర్శి), గాదిరాజు నాగేశ్వరరావు (గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి) గార్లుకూడా ఉన్నారు. డాక్టర్ పట్టాభిగారు రైలుదిగగానే బాణసంచా పేల్చబడింది. "పట్టాభికి జై" అనే నినాదాలు మిన్నుముట్టినవి.

రైలుస్టేషన్‌నుండి పట్టాభిగారిని పెద్ద ఊరేగింపులో [illegible] శ్రీ నాయుడు సుబ్బారావు [illegible] స్వాగతమిచ్చారు. [illegible] స్వాగతపత్రాన్ని [illegible] సమర్పించారు. అనంతర రాష్ట్రపతి గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. [illegible]

బందరుకు రాష్ట్రపతి ప్రయాణం

[illegible]

యాంగ్ట్సీనది ఉత్తర తీరంవైపు కమ్యూనిస్టుల పురోగమనం

నాన్‌కింగ్‌పై ముట్టడికి హావైనది అధిగమనం

కమ్యూనిస్టులతో సంధి రాయబారాలకు మార్షల్ చాంగ్ ప్రధాన కార్యవర్గం ఆమోదం

నాన్‌కింగ్, జనవరి 21—

చైనీస్ కమ్యూనిస్టు సైనిక నివహాలు నేటి రాజధానీనగరం నాన్‌కింగ్ దిశగా త్వరితగతిని పురోగమనం జరుపుతున్నవి. విశేషంగా కమ్యూనిస్టు సేనాలు హావైనదిని దాటినవనీ, నాన్‌కింగ్‌కు అభిముఖంగా యాంగ్ట్సీనది ఉత్తరతీరాన్ని చేరుకోడానికి వెళుతున్నవనీ తెలుస్తున్నది.

కమ్యూనిస్టులతో సంధిచేసుకోవాలనే సన్‌ఫో మంత్రివర్గ నిశ్చయాన్ని ప్రెసిడెంట్ చాంగ్‌కై షేక్ ప్రధాన నిర్ణాయక సంఘంవారు ఏకగ్రీవంగా ధ్రువపరిచారు.

ప్రధాన విధాన నిర్ణాయక సంఘసమావేశానికి జనరలిజ్మో చాంగ్‌కై షేక్ హాజరుకాలేదు సంధి సంభాషణలకై టెక్నికల్ వివరాలను తయారు చెయ్యవలసిందని ఈ విధాన నిర్ణాయక సంఘంవారు (కూమింగ్ టాంగ్‌లోని సెంట్రల్ పొలిటికల్ కౌన్సిల్) మంత్రివర్గం వారికి అనుమతి ఇచ్చారు.

శాంతి స్థాపనకై చెయ్యబడిన విజ్ఞాపనకు కమ్యూనిస్టు నాయకులనుంచి ఇంకా ప్రత్యుత్తరం రాలేదు.

ఉత్తర చైనాలోని పీపింగ్‌పై కమ్యూనిస్టులు ముట్టడి జరపకుండా వుండడానికి పంపబడిన నాలుగు సూత్రాలుగల ఒక ప్రతిపాదనను కమ్యూనిస్టులు నిరాకరించారని తెలుస్తున్నది.

పీపింగ్‌లోని ప్రభుత్వ దళాలు శరణాగతి అయిన తరువాత ప్రత్యుత్తర మిస్తామని కమ్యూనిస్టులు అన్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను పీపింగ్ నగరంనుంచి పదకొండుగురు ప్రతినిధులు కొన్నిరోజుల క్రిందట కమ్యూనిస్టులవద్దకు కొనిపోయారు.

పీపింగ్‌పై ముట్టడి జరపరాదనే ప్రధానాంశానికి మాత్రం కమ్యూనిస్టులు అంగీకరించినట్లు ఈ ప్రతినిధి వర్గవాయకుడన్నాడు.

ప్రధాన విధాన నిర్ణాయక సంఘసమావేశానికి హాజరైన ప్రతినిధులలో కన్సర్వేటివ్ కూమింగ్‌టాంగ్ సభ్యులు తప్ప మిగిలినవారు ప్రభుత్వం శాంతి విధానాన్ని బలపరిచారు.

శాంతి స్థాపించబడినా, లేకపోయినా సరే, కూమింగ్‌టాంగ్ పార్టీలోమాత్రం రాజకీయ సంస్కరణలు చెయ్యవలసివున్నదని వీరన్నారు.

నాన్‌కింగ్‌నుంచి ప్రభుత్వం నిర్గమన యత్నాలు

కమ్యూనిస్టులతో సంధిచేసుకోడానికి సన్‌ఫో మంత్రివర్గం ప్రయత్నాలు చేస్తున్నందున, నాన్‌కింగ్‌నుంచి కాంటన్‌కు ప్రభుత్వం నిర్గమింపదలచిన తేదీ వాయిదా పడవచ్చునని ధ్రువపడని వార్తలు తెల్పుతున్నాయి.

కాని ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించడానికి ఏర్పాటు జరుగుతూనే వున్నాయి.

నూరు రవాణా విమానాలు మంత్రులను, కార్యాలయాల్ని రేవు తీసుకుపోడానికి సిద్ధంగా వున్నాయని ఇంతకుముందు తెలియవచ్చింది.

క్వాంటన్ రాష్ట్రం గవర్నర్, జనరలిజ్మో బావమరది అయిన డాక్టర్ టి వి సూంగ్ నేడు నాన్‌కింగ్‌కు అత్యవసర సమావేశానికి హాజరు కావడానికై వెళ్ళాడనీ, ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించడం సందర్భంగా ఈ సమావేశం జరుగుతున్నదనీ క్వాంటన్‌లో తెలుస్తున్నది.

పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులతో పాటు నాన్‌కింగ్‌లో వుండిపోడానికి ఇండియా, బర్మా, ఈజిప్టు, ఆఫ్ఘనిస్థాన్, సయాం, ఫిలిప్పీన్సు ప్రతినిధులు నిశ్చయించుకున్నారు.

పీపింగ్-హాంకో రైలుమార్గం దిశగా కమ్యూనిస్టు దళాల ముప్పేట ముట్టడి

మూడు కమ్యూనిస్టు దళాలు పీపింగ్-హాంకో రైలుమార్గం దిశగా ముట్టడులు జరుపుతున్నాయనీ, పిమ్మట యాంగ్ట్సీనది ఎగువనుగల హాంకో నగరం దిశగా పురోగమించగలవని తెలుస్తున్నది.

నాన్‌కింగ్, హాంకో నగరాల మధ్య యాంగ్ట్సీనదిని తమ స్వాధీనంలో పెట్టుకోడానికై ఇంకో అయిదు కమ్యూనిస్టు దళాలు దక్షిణంగా ముట్టడులు జరుపుతున్నవనీ, బహుశా అవి వుసే, వుహూలవద్ద యాంగ్ట్సీనదిని చేరుకోగలవనీ తెలుస్తున్నది.

ఉత్తరచైనాలో తంజురేవునుంచి ప్రభుత్వ కార్యాలయాలను తరలించడం మొదలైనవి పూర్తి అయాయని ఒక సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నారు.

పాకిస్థాన్ విదేశాంగశాఖ ఉద్యోగులుగా మహిళలుకూడా నియమింపబడటానికిగాను ఉద్యోగ నిబంధనలను పాకిస్థాన్ ప్రభుత్వం సవరణ చేసింది.

హిమాచల్ ప్రదేశ్‌లోని గుట్టప్రాంతాలు కలిగిన జిల్లాలకుకూడా టెలిఫోన్ సౌకర్యాల ఏర్పాటు చేయడానికి నిర్ణయం చేయబడింది.

మార్షల్ చాంగ్ "సన్యాసం" పుచ్చుకోగలడా?

షాంఘై, జనవరి 20—

జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ త్వరలో వైస్ ప్రెసిడెంట్ లి సుంగ్ జెన్‌కు ప్రెసిడెంట్‌గిరి అప్పజెప్పి, తాను ఫార్మోజాలో "ప్రశాంతంగా జీవితం గడపడానికి" వెళ్ళిపోగలడని నేడు రెండు షాంఘై దినపత్రికలు "చైనా టైమ్సు", "డెయిలీ ఫ్రంట్" ప్రకటించాయి.

1 వ పేజీ తరువాయి

ఆసియా మహాసభ ప్రణాళిక

లించిన పిమ్మట అందరం సంప్రతించుకొని భద్రతాసంఘానికి మన వైఖరిని తెలియజేయగలమనే మేము ఆశిస్తున్నాము ఇండొనీసియా సమస్యను న్యాయసమ్మతంగా పరిష్కరించదగు మార్గాలనుకూడా ఈ సమావేశం సూచించగలదని మేము విశ్వసిస్తున్నాము ఈ సూచనలను పాటించడం డచ్‌వారికే శ్రేయస్కరం తమ స్వాతంత్ర్యంకోసం పోరాడిన డచ్‌వారు ఇండొనీసియనుల స్వాతంత్ర్య మీయ నిరాకరించడం శోచనీయం. డచ్‌వారంటే మనకు ఎంతో సానుభూతి కలదు. ఇండొనీసియా సమస్య అంతర్జాతీయ సమస్య అని, ప్రపంచ భద్రతకే ప్రమాదం సంఘటిస్తున్నదని మేము తలపోస్తున్నాము.

"ఇక్కడ సమావేశమైన రాజ్యాలన్నీకూడా తమ తమ సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక సమస్యల విషయంలో ఒక్క మాటపై నిలబడాలనీ, పరస్పరం సంప్రతించుకుంటూ ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చెయ్యగల ఒక శాశ్వత సంస్థను నిర్మించుకోవడం అవసరమనీ ఆఫ్ఘనిస్థాన్ భావిస్తున్నది."

గాంధీజీకి, పండిట్ నెహ్రూకు జోహారులర్పించి, తనదేశంతో కొన్నివేల సంవత్సరాలుగా స్నేహ సౌహార్దాలుకల రాజ్యం నదిగడ్డపై ఈ అంతర్జాతీయ సమావేశం జరగడం తనకెంతో సంతోషం కలిగిస్తున్నదని సర్దార్ నజీబ్ ఉల్లా ఖాన్ అన్నాడు.

మిత్రరాజ్యసమితికి ఒత్తిడి పెట్టాలి

బర్మీస్ ప్రతినిధి వర్గ నాయకుడు యూనిన్ ప్రసంగిస్తూ ఈసమావేశంలో తొలిసూచన చేసినది బర్మాయే నన్నాడు. బర్మా సూచన పండిట్ నెహ్రూ వెంటనే ఆమోదించి కార్యాచరణకు పూనుకొన్నాడన్నాడు. ఇండొనీసియాలో ఇంకా ఏవైనా దురాక్రమణ చర్యలు జరిగేపక్షంలో అది ఆసియా శాంతిభద్రతలకేగాక మొత్తంప్రపంచ శాంతికే ప్రమాదకరం కాగలదని, లండన్‌లో జరిగిన కామన్‌వెల్తు ప్రధానుల సమావేశంనుంచి తిరిగి వస్తూ కెయిరోలో పండిట్ నెహ్రూ చేసిన హెచ్చరిక అక్షరాలనిజం అన్నాడు.

యూనిన్ ఇంకా ఇలా అన్నాడు:

"ఇండొనీసియాలో తాము కోల్పోయిన భూభాగాన్ని తిరిగి చేజిక్కించుకోవమే డచ్‌వారు జరిపిన పోలీసు చర్య అంతర్యం. ఇట్టి దురాక్రమణ ఒక్క ఇండొనీసియాలోనేగాక, ఆసియాలోను మరే రాజ్యంలోనుకూడా జరగకుండా మరే రాజ్యంలోనుకూడా ఇంపీరియలిజం పునఃప్రతిష్ఠాపనకు ప్రయత్నం జరగకుండా గట్టి చర్య తీసికోవడం అవసరం.

"భద్రతా సంఘ సమావేశాలలో ఇటీవల జరుగుతున్న సంఘటనలను, ఇండొనీసియాలో ఆదేపనిగా జరుగుతున్న సంఘర్షణలను పరిశీలించిన పిమ్మట—మిత్రరాజ్య ప్రణాళికపరంగా తమ బాధ్యతలను అక్షరాల నిర్వర్తించి, ఇండొనీసియన్ ప్రజల వాంఛలను తీర్చుకొని భద్రతా సంఘం డచ్‌వారికి ఉత్తరవు చెయ్యని పక్షంలో—తమ సమష్టి నిర్ణయాన్ని మన్నించవలసినదిగా భద్రతా సంఘాన్ని మిత్రరాజ్యసమితిని ఒత్తిడి పెట్టడంవినా ఈ సభకు మార్గాంతరం లేదని స్పష్టం కాగలదు.

అట్టి పరిస్థితిలో మిత్రరాజ్యసమితి తలపెట్టే అర్థాంతరచర్యలనుగాని, విలంబననుగాని ఆసియా రాజ్యాలు ఇక సహించబోవని కూడా స్పష్టీకరించాలి ఇంతవరకు భద్రతాసంఘం ఏ వివాదంలోనుకూడా వక్రమంగా, నిష్కర్షగా వ్యవహరించలేదని ఆసియారాజ్యాలు, పెక్కు యూరోపియన్ రాజ్యాలు భావించుచున్నవి. ఈ సభ ఒక్కటిగానే వుండి ఉద్యమించాలి. ఈ సమావేశంతో కూడా నిరుపయోగం కాగలదు.

"ఇండొనీసియాకూడా సాయం చెయ్యడం విషయంలో ఆసియా రాజ్యాలు సమిష్టిగా ప్రపంచంగా వుండాలని హెచ్చరించడానికికూడా ఈ కారణం చాలును.

"మనం విలంబన చేయదగుసమయం కాదిది ఒక్కరోజు గడిచిపోయిందంటే ఎన్నో అమూల్య ప్రాణాలు నష్టపడతాయి. ఒడంబడికలు ధిక్కరించబడ్డాయి. మిత్రరాజ్యసమితి, భద్రతాసంఘాలు నిష్క్రియాపరచబడక పోయినప్పటికీ, వాటి నిర్ణయాలు, ఆదేశాలు తిరస్కరించబడ్డాయి వియత్నాంలోకూడా ఇప్పుడు దురాక్రమణ జరుగుతున్నది

ఆంక్షలు విధించాలి

"ఈ సందర్భంలో మనం కొన్ని నిర్దిష్ట చర్యలను తీసుకోవడం అవసరమని నేను భావిస్తున్నాను.

మొదటిది: ఇండోనీసియాపట్ల పనకుగల ఉపద్రవానికి తాత్కాలికంగా రిపబ్లిక్‌ప్రభుత్వమే న్యాయసమ్మతమైనట్టిదిగా వెంటనే గుర్తించాలి

రెండవది: నిర్బంధంలో వున్న రిపబ్లిక్ నాయకులందరినీ విడిపించివేయవలసినదిగా భద్రతా సంఘాన్ని కోరాలి.

మూడవది: ఇండోనీసియన్ ప్రజలకు అనంతమైన అవస్థ కలిగించిన బ్లాకేడ్‌ను తొలగింపజేయవలసినదిగా భద్రతా సంఘానికి ప్రతిపాదించాలి

నాలుగవది; డచ్‌వారిపై ఇండియా, బర్మా, మలయా, సింహళద్వీపం, పాకిస్థాన్‌లు తీసుకొన్న చర్యలను ఇంకా ఎక్కువ చెయ్యాలి.

అయిదవది: ఇండొనీసియాలోని సంఘటనల పరిణామాన్ని, భద్రతాసంఘం ఈ సమావేశ నిర్ణయాలను అమలుజరపడం విషయంలో తీసుకొన్న చర్యలను పరిశీలించడానికి ఒక స్థాయీసంఘాన్ని నియమించాలి; లేదా మరే ఏర్పాటునైనా చెయ్యాలి.

ఆరవది: నెదర్లెండ్సు ప్రభుత్వానికి చేస్తున్న సహాయాన్ని పూర్తిగా నిలిపివేయవలసిందిగా యునైటెడ్ స్టేట్సుకు విజ్ఞాపన చెయ్యడానికి ఈ సమావేశంలోనే ప్రయత్నం జరగాలి.

"ఇండొనీసియాలో యుద్ధవిరమణకు ఉత్తరువు జరిగిందేగాని, యుద్ధం కొనసాగుతూనే వుంది. శాంతియుతంగా రాయబారాలు పునఃప్రారంభం కావాలంటే దానికి ముందు డచ్‌వారు ప్రపంచ విభ్రాంతిని కలిగించిన ఈ దురాక్రమణ చర్యకు పూర్వంవున్న స్థానాలకు తమసేనలను ఉపసంహరించుకొనడం ముఖ్యమనే మనం భద్రతాసంఘానికి స్పష్టీకరించాలి.

"ప్రస్తుతంలో జరిగివున్న యుద్ధవిరమణ ఉత్తరువు ఇండొనీసియనులకు ఎన్నో చిక్కులను కలిగిస్తున్నది. వారి నాయకులు భద్రతాసంఘానికి తమ వాదాన్ని స్వయంగా వినిపించడానికి వీలులేకుండా చేస్తున్నది ఇటువైన జరిగే భద్రతాసంఘ సమావేశాలకు రిపబ్లిక్ నాయకులే ఆహ్వానించబడాలి. భద్రతాసంఘం తలచుకొంటే ఇది సాధ్యపడకపోదు.

"భద్రతాసంఘాన్ని మనం సర్వవిధాల సమర్థిస్తాము. భద్రతాసంఘం యెడల మనకు విశ్వాసం వున్నది.

"అయితే అంతర్జాతీయంగా నేడు జరుగుతూవున్న సంఘటనలను కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఒకవేళ భద్రతాసంఘం మన సూచనలను అమలు జరపజాలకపోయిన పరిస్థితిలో తీసుకోదగు చర్యలను నిర్ణయించాలి. ఈ సమావేశంచేసే ఏ నిర్ణయాలనైనా అమలుజరపడంలో తన బాధ్యతను బర్మా ప్రభుత్వం నెరవేర్చగలదని నేను ఆశిస్తున్నాను.

పాకిస్థాన్ సూచన

పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడు సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ప్రసంగిస్తూ, ఈ సమావేశం మానవకోటిలో అర్ధభాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నదన్నాడు.

ఇండొనీసియాలో జరుగుతున్న సంఘర్షణల విషయమై తన అభిప్రాయాలను వివరించడమేగాక, భద్రతాసంఘం తీసుకోదగు చర్యలను, ఒకానొక పక్షంలో అది విఫలమైతే తత్సమస్యా పరిష్కారంతో సన్నిహిత సంబంధంకల రాజ్యాలు సత్వర పరిష్కారానికి తీసుకోగల చర్యలనుకూడా నిర్ణయించాలన్నాడు.

సర్ జఫ్రుల్లాఖాన్ ఇంకా ఇలా అన్నాడు:

"అతిముఖ్యమైన ఒక సమస్యను పురస్కరించుకొని, ఎన్నో సమష్టి సమస్యలుగల రాజ్యాలు ఈ విధంగా సమావేశం కావడం ముదావహం. సభాధ్యక్షుడు పండిట్ నెహ్రూ చేసిన హెచ్చరికను, యోచించిన మన కర్తవ్యాన్ని సమర్థించకంటె ప్రస్తుతంలో నేను విశేషంగా చెప్పవలసినది ఏమీలేదు ఇండొనీసియా విషయంలో నేమి ఇటీవల డచ్‌వారు జరిపిన చర్యపైనేమి పాకిస్థాన్ అభిప్రాయాలు ఇదివరకే విశదీకరించబడినవి. చర్యలు కొనసాగిన సమయంలో వీటిని మరింత విపులీకరిస్తాను.

ఈ సమావేశం మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు అనుగుణంగానే జరుగుతున్నది

మిత్రరాజ్యసమితినిగాని, దాని ఉపసంఘాలనుగాని త్రోసిపుచ్చడానికై ఇది జరగడంలేదు. డచ్‌వారు జరిపిన చర్యలపట్ల మనం అధికంగా ఆందోళన పడుతున్నామేగాని, హాలెండ్‌పట్ల డచ్ ప్రజలపట్ల మనకు శత్రుభావంలేదు.

ప్రపంచంలో పెక్కుచోట్ల ఇటీవల సైనిక బలాన్ని పురస్కరించుకొని చర్యలు జరుగుతున్నవి. ఆదేం దురదృష్టమోగాని, అట్టి దురాక్రమణ చర్యలను ఆమోదించే సాధనంగా భద్రతా సంఘం పరిణమించిందనే అపఖ్యాతి ఒకటివచ్చిపైనపడుతున్నది.

"ఈ దురాక్రమణ చర్యలు ఆదేపనిగా జరగడానికి అవకాశ మీయరాదు. ఈ సమావేశంలో పాల్గొంటున్న రాజ్యాలలో 17 రాజ్యాలకు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంవున్నది. ఈ17 రాజ్యాలు కృషిచేసేపక్షాన ఇండొనీసియాకూడా సమితిలో సభ్యత్వం లభించగలదు మిత్రరాజ్యసమితి స్థాపనలో సరిగా మూలపవంతైన 15 రాజ్యాలు-మానవకోటిలో సగంభాగానికి ప్రాతినిధ్యం వహించగలవు. ఏమైనా, ఈ సమావేశ నిర్ణయాలను మిత్రరాజ్యసమితి శ్రద్ధగా పరిశీలించగలదనే నేను తలపోస్తున్నాను.

సిరియన్ ప్రతినిధి డాక్టర్ నజీం ఎల్ కుద్సీ సమావేశ తీర్మానాలను సమర్థిస్తూ గాంధీజీ ఉపదేశించిన ప్రేమ, శాంతి సూత్రాలను ప్రశంసించాడు.

మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలనే గాంధీజీ ఉపదేశించారు, అనిసభలో చెప్పాడన్నాడు.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంకలనెదర్లెండ్స్ ప్రజల స్వాతంత్ర్యపు హక్కులను గుర్తించి కూడా సైనిక చర్య మూలంగా ఇండొనీసియాను దాస్యంలో అణచిపెట్టి వుంచడం గర్హనీయమన్నాడు. ఇండొనీసియాలోని పరిస్థితి ఎంతటి విషమ స్వరూపం ధరించిందో త్రైరాజ్య మధ్యవర్తి సంఘంవారి ప్రకటనే తెలుపుతున్నదన్నాడు. ఇదే విధంగా పాలస్తీనాలో కూడా దురాక్రమణ జరిగి, అరబ్బులు తమ స్వగృహాలను వదిలి వెళ్ళిపోవలసి వచ్చిందన్నాడు

ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"చిన్న రాజ్యాలన్నీ ఏకమై, అంతర్జాతీయ రాజకీయ రంగంలో తమ పరిస్థితిని బలపరచుకోవాలన్న సూచనను మేము హర్షిస్తున్నాము. మిత్రరాజ్యసమితి ఆధ్వర్యానికి లోబడి, తమ సమస్యలను పరిష్కరించుకోగల ఒక సంఘం—తమ యోగక్షేమాల పరిరక్షణకు కృషి చెయ్యగల ఒక సంఘ ఏర్పడడం మిక్కిలి సముచితం.

"ఇండొనీసియాపట్ల సిరియాకు అమితమైన సానుభూతికలదు. ఇండొనీసియన్ ప్రజల స్వాతంత్ర్యాకాంక్షను సిరియా సమర్థిస్తుంది. ఆసియా రాజ్యాలతో రాజకీయ ఆర్థిక సంబంధ బాంధవ్యాలను సిరియా పెంపొందించుకో గోరుతున్నది. మరో ప్రపంచ సంగ్రామ ప్రమాదాన్ని వారించాలంటే, మిత్రరాజ్యసమితి ప్రణాళిక సూత్రాలకు లోబడే మనం వర్తించాలి."

శాశ్వత సంఘ స్థాపనకు ఫిలిప్పీన్సు సుముఖత్వం

ఫిలిప్పీన్సు ప్రతినిధి వర్గ నాయకుడు జనరల్ కార్లోస్ పి. రోములో, ముందు సమావేశానికి, పండిట్ నెహ్రూకు ఫిలిప్పీన్సు ప్రజల తరపున అధ్యక్షుని తరపున శుభాకాంక్షలను అందజేశాడు.

మిత్రరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఇండొనీసియా ప్రజల స్వాతంత్ర్య సాధనకై ఈ సమావేశం నిర్ణయించదగు చర్యలను సమర్థించడానికి, వీటి నమలుజరపడంలో తోడ్పడడానికి ఫిలిప్పీన్సు సిద్ధంగావుందని, దృఢంగా సంకల్పించుకొన్నదని జనరల్ రోములో అన్నాడు.

సమావేశ నిర్ణయాల నమలుజరపడం విషయమై ఒక చిన్న సెక్రటరియేట్‌లో మనిలాలోగాని, న్యూఢిల్లీలో గాని ఏర్పాటు చెయ్యాలని ఆసియా రాజ్యాలలోని ప్రజాస్వామిక పరిపాలనను కలోనియలిజం ఏవిధంగా రూపుమాపజూసినదీ సూచించడానికి ఇండొనీసియాలో డచ్‌వారి దురాక్రమణ చర్యే తార్కాణమన్నాడు.

"మనం నేడు మన ఆర్థికపరిస్థితులను గురించిగాని ఇతర సమస్యలను గురించిగాని చర్చించడంకోసమే ఇక్కడ సమావేశంకాలేదు. జాతి దురాక్రమణను ప్రతిఘటించడానికి మనశక్తి స్తోమతలను ఏ విధంగా వినియోగించాలో యోచించడమే మన కర్తవ్యం. ఇది మిత్రరాజ్యసమితి లక్ష్యాల సఫలతకు కృషిచేసినట్లే కాగలదు" అని జనరల్ రోములో అన్నాడు.

ఆసియా రాజ్యాలమధ్య రాజకీయ సంబంధ బాంధవ్యాలను పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనాకలదని, ఆసియా రాజ్యాలు శాశ్వతంగా ఒకసంఘాన్ని ఏర్పాటు చేసుకొంటే-తమ కర్తవ్య సఫలతకు తొలిచర్య జరిగినట్లే-భావించవచ్చునని కూడా జనరల్ రోములో అన్నాడు.

సౌదీ అరేబియా అభిమతం

సౌదీ అరేబియా ప్రతినిధి షేక్ యోఫాక్ ఎల్ అబుస్సి ఇండొనీసియాలో సంఘటనలపట్ల సౌదీ అరేబియారాజు పొందుతున్న ఆందోళనను వివరించాడు.

ఇండొనీసియాపట్ల తమకు గల సానుభూతికి సూచనగా డచ్ విమానాలు ప్రయాణాన్ని నిలిపివేశామన్నాడు ఇండొనీసియన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడమే తమ అభిమతమన్నాడు.

నెహ్రూ నాయకత్వానికి ఎమెన్ హర్షం

ఎమెన్ ప్రతినిధి ఇహా నాఖ్లా డచ్ పోలీసు చర్యను నిరసిస్తూ, ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానంతరం ఇటి దురాక్రమణ చర్యను తాను మునెన్నడూ గమనించలేదన్నాడు.

రిపబ్లికన్ తోడ్పాటుకై ఆసియారాజ్యాల వల్ల నిర్ణయించే ఏ చర్యనైనా అమలు జరపడంలో తామునూడా పూనుకోగలమన్నాడు.

ఇండొనీసియన్ రిపబ్లిక్ స్వాతంత్ర్యాన్ని నెదర్లెండ్సు 1945 లోనే లింగాడ్జటి ఒడంబడికలో గుర్తించినదనీ, ఈ చర్య మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలను బాహాటంగా ధిక్కరించడం వినా మరొకటి కాదనీ ఎమెన్ ప్రతినిధి అన్నాడు.

ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన పండిట్ నెహ్రూ నాయకత్వానికి జోహారులర్పిస్తూ ఈ సమావేశం ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల మధ్య మున్ముందు ఇతోధిక సహకారం పెంపొందడానికి ఈ సమావేశం దారితీయగలదనే తాను ఆశిస్తున్నానన్నాడు.

ఇది ఒక కూటమి ఏర్పాటుగా ఏ రాజ్యాలు భావించరాదన్నారు.

లక్ష్యం కక్షకాదని ఆస్ట్రేలియా ప్రకటన

ఆస్ట్రేలియన్ ప్రతినిధి డాక్టర్ జె. డబ్ల్యు. బర్టన్ ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ అన్నట్లు సమావేశానికి లక్ష్యం ప్రతీకారం కాదన్నాడు.

ఇండొనీసియా సమస్య ఆగ్నేయ ఆసియా శాంతికి, తన్మూలంగా ప్రపంచశాంతికి మాద్యం కలిస్తున్నదన్నాడు.

ఇండొనీసియాలో ముందు ప్రశాంతి ఏర్పడితేనే ఈ సమస్య పరిష్కారంకాగలదనీ, దానికే కృషి చెయ్యాలనీ చెప్పి, మిస్టర్ బర్టన్ ఇంకా ఇలా అన్నాడు:

"ఇండొనీసియనులకు అపారంగా నష్టం కలిగిస్తున్న ఒక గొప్పతప్పు జరిగింది. ఆ తప్పును దిద్దడానికే ఈ సమావేశం. ఇండొనీసియాలో శాంతిస్థాపన జరిగేవరకు మనం విశ్రమించరాదు. మా విదేశాంగమంత్రి డాక్టర్ ఇవాట్ అన్నట్లు భద్రతాసంఘంలోని ఒక్క సభ్యుడైనా డచ్‌వారి చర్యను హర్షించలేదు. ఇండొనీసియన్ నాయకులను వెంటనే వదిలివేసి, ఇండొనీసియా యునైటెడ్ స్టేట్సు స్థాపనకు నెదర్లెండ్సు ప్రభుత్వం వెంటనే కృషిచెయ్యగలదనే మేము విశ్వసిస్తున్నాము."

శాంతిస్థాపనకు మనఃపూర్వక యత్నం

లెబనాన్ ప్రతినిధి మహమ్మదాలీ హమాదే ప్రసంగిస్తూ ప్రపంచంలో అతిముఖ్యమైన ఒక ప్రాంతంలో శాంతిస్థాపనమే సమావేశ లక్ష్యమన్నాడు సుస్థిర శాంతిస్థాపనకు అన్ని రాజ్యాలు మనస్ఫూర్తిగా కృషి చెయ్యడం అవసరమనీ అన్నాడు.

నిర్దిష్టచర్యలకు ఇరాక్ సూచన

ఇండొనీసియాలో డచ్‌వారి దురాక్రమణ చర్యను అరికట్టడం సందర్భంలో నిర్దిష్ట చర్యలను గురించి యోచించడానికే తాము సమావేశమైనామని, తమ చర్య మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు ఎంతమాత్రం విరుద్ధంకాదని ఇరాక్ ప్రతినిధి సయ్యద్ అబ్దుల్‌ఖాదర్ ఎల్ పాయానీ అన్నాడు.

తమకు చెందని రాజ్యంలో అధికారం చెలాయించడానికి ఏ విదేశానికీ అవకాశం ఇవ్వరాదన్నాడు.

మిత్రరాజ్య ప్రణాళిక అక్షరాల అమలుజరిగితే ప్రపంచశాంతి తప్పదనికూడా ఇరాక్ ప్రతినిధి అన్నాడు.

మిత్రరాజ్యసమితి వైఫల్యాలలో మరొకటి

లంక ప్రతినిధి ఎస్. డబ్ల్యు. ఆర్. డి. బండార నాయకే మాట్లాడుతూ ఇటువంటి సమావేశం ఇండియాలో జరగడానికి ఇది రెండవతూరి అన్నాడు. అన్నిరాజ్యాలకు ముఖ్యమైన విషయాన్నిగురించి చర్చించడానికి, ఇండొనీసియాకు జరిగిన అక్రమాన్ని, అన్యాయాన్ని సరిచేసి

(మిగతా 2 వ పేజీలో)

ప్రపంచ శాంతికి ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళిక: రష్యాపై విసుర్లు

వాషింగ్టన్, జనవరి 20—

యునైటెడ్ స్టేట్సు ముప్పైరెండవ అధ్యక్షుడుగా రెండవసారి పదవీ స్వీకరణ చేసిన ప్రెసిడెంటు ట్రూమన్ తన ప్రారంభోపన్యాసంలో శాంతి, స్వాతంత్ర్యాలు లక్ష్యాలుగా అమెరికా అనుసరించగల విధానాన్ని వివరించాడు.

అమెరికా, అమెరికా దృక్పథాన్ని అవలంబించే ఇతర దేశాలు, అసత్య సిద్ధాంతాలను పట్టుకు ప్రాకులాడే ఒక రాజ్యం (బహుశా రష్యా కావచ్చు) తమకు వ్యతిరేకంగా వున్నదనే అంశాన్ని గుర్తించకపోలేదని అసలు యుద్ధాలే సాగవలసిన పని లేదన్న అమెరికాతో కోటానుకోట్ల ప్రపంచ ప్రజలు ఏకీభవించారని నొక్కి వక్కాణించాడు.

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదించిన "శాంతి, స్వాతంత్ర్యం" కార్యక్రమంలో క్రింది అంశాలు పేర్కొనబడినవి:

(1) మిత్రరాజ్యసమితికి నిరంతరాయంగా తోడ్పడుతూ, దాని అధికారాన్ని బలపరచడానికి అవలంబించదగు సాధనాలను అన్వేషించడం.

(2) ఆర్థికంగా ప్రపంచం పునరుద్ధరణకు అమెరికా ప్రణాళికలను అమలు జరుపుతూ వుండడం.

(3) దురాక్రమణపాలు గాకుండా స్వేచ్ఛాప్రియులైన జాతులకు తోడ్పడం.

(4) ఇంతవరకు సరిగా అభివృద్ధి చెందని ప్రాంతాల అభివృద్ధికి వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనల ఫలితాలను ఉపయోగించి వాటిని అభివృద్ధి పరచడానికి ఒక నూతనకార్యక్రమాన్ని అవలంబించడం ఇందులో ముఖ్యాంశాలు.

"సమాన హోదాలో ప్రపంచ దేశాలవారందరూ సంపూర్ణంగా స్వేచ్ఛగా చర్చించి మనస్ఫూర్తిగా కుదుర్చుకునే ఒడంబడిక ప్రాతిపదికగా న్యాయ సమ్మతమైన సుస్థిరశాంతిని మనసార వాంఛిస్తూ అందుకోసం పాటుపడడానికే మా ప్రజలు కంకణం కట్టుకున్నారు" అని వివరిస్తూ, ప్రెసిడెంట్ ట్రూమన్ ఇంకా ఇలా అన్నాడు:

అమెరికా, అమెరికా దృక్పథాన్ని ఆమోదించే ఇతర రాజ్యాలు, ఈ ఆశయసిద్ధికోసం కృషి చేస్తూవుండగా, విరుద్ధ సిద్ధాంతాలు, భిన్నదృక్పథం కల మరొకరాజ్యం ప్రతిఘటిస్తున్న సంగతిని పేరు గమనించారు. ఈ రాజ్యం, మానవకోటికి స్వాతంత్ర్యాన్ని, రక్షణను, ఇతోధిక అవకాశాలను కల్పించగలమని గొప్పలు చెప్పే తప్పుడు సిద్ధాంతాలను పట్టుకుని ప్రాకులాడుతున్నది తమ త్యాగాలకు ప్రతిఫలంగా దారిద్ర్యం, నిరంకుశత్వం, వంచన అవహేళన తమకు ఎదురైనవని తెలుసుకొని చింతించడానికే, అనేకమంది ప్రజలు ఈ సిద్ధాంతాలను విశ్వసించి తమ స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను బలిపెట్టారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అనుసరించి జరుపుతున్న చర్యల ఫలితంగా, ప్రపంచ పునరుద్ధరణకు, సుస్థిరమైన ప్రపంచ శాంతిస్థాపనకు, స్వతంత్ర జాతులు చేస్తున్న కృషికి ముప్పు కలుగుతున్నది."

ఇంతవరకు అమెరికా అవలంబించిన విధానాన్ని వివరిస్తూ, ప్రెసిడెంట్ ట్రూమన్ ఇలా అన్నాడు:

"మనకు చేజిక్కిన మహా శక్తివంతమైన ఆయుధాన్ని అంతర్జాతీయంగా అదుపు చెయ్యడానికి సంబంధించినంతవరకు ఒక ఒడంబడికను కుదుర్చుకోవడానికి మేము అనేక ప్రయత్నాలు చేశాము. ఆయుధాలను, ఆయుధాల వాడకాన్ని ఉత్పత్తిని పరిమితం చెయ్యడానికి, అదుపు చెయ్యడానికి మేము నిదానంగా కృషిచేస్తూనే వచ్చాము"

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికను గురించి ప్రస్తావించి ప్రెసిడెంట్ ట్రూమన్ ఇలా అన్నాడు: "ఉత్తర అట్లాంటిక్ రక్షణ ప్రణాళికను గౌరవిస్తూ ఈ సందర్భంలో శాంతి భద్రతల రక్షణలో అమెరికాతో సహకరించగల స్వతంత్ర జాతులవారికి అమెరికా సైనికంగా సలహాఇవ్వడమేకాకుండా ఇతర విధాల సాధన సామగ్రిని సరఫరాచేసి తోడ్పడగలదని ఒక ఒడంబడికను త్వరలోనే సెనేట్‌కు పంపగలమని ఆశిస్తున్నాను"

ఇంతవరకు సరిగా అభివృద్ధిచెందని ప్రాంతాల అభివృద్ధికి వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనలను వినియోగించడానికి తయారుచేసిన కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రెసిడెంట్ ట్రూమన్ ఇలా అన్నాడు:

ఇతోధికమైన సుఖజీవితాన్ని గడపాలని శాంతికాములైన ప్రజలవాంఛలను సఫలం చెయ్యడానికి మనం సంపాదించుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, అందువల్ల కలుగగల సత్ఫలితాలను వారికి అందచేసుకుని వున్నదనే నేను విశ్వసిస్తున్నాను. ఈ సందర్భంలో తమ సాంకేతిక నిపుణులనుకూడా పంపి మనకు తోడ్పడవలసిందని ఇతర దేశాలను కూడా ఆహ్వానింపగలము."

ట్రూమన్ ప్రమాణ స్వీకరణ

వాషింగ్టన్ జనవరి 20—

ప్రపంచ శాంతిస్థాపనకు, కమ్యూనిస్టు సిద్ధాంతాలలోని అసత్యాన్ని బట్టబయలు చెయ్యడానికి చతుస్సూత్ర కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తూ ప్రెసిడెంట్ హారీ యస్. ట్రూమన్ నేడు, అమెరికా ముప్పైరెండో అధ్యక్షుడుగా తన పదవిని స్వీకరించాడు.

సూర్యుడు తేజోవంతంగా ప్రకాశిస్తూవుండగా, అమెరికా యునైటెడ్ స్టేట్సు రాజ్యాంగాన్నిరక్షించడానికి పాటుపడగలనని మిస్టర్ ట్రూమన్ ప్రతిజ్ఞ చేశాడు.

ఈ పదవీ స్వీకరణ సందర్భంలో కూడా మిస్టర్ ట్రూమన్ ఇదివరలో వలెనే జ్యోతిష్కుల జోస్యాన్ని వమ్ముచేశాడు. ప్రెసిడెంట్ ట్రూమన్ పదవీస్వీకరణ సమయంలో ఆకాశం మేఘావృతంగా వుండగలదని, వర్షంరావచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు జోస్యం చెప్పారు. క్రిందటి ఎన్నికలలో ట్రూమన్ తప్పక ఓడిపోగలడని జోస్యంచెప్పిన రాజకీయ జ్యోతిష్కుల వచనాలు వమ్మైనట్లే, గాలి తీవ్రంగా వున్నా సూర్యుడు తీక్షణంగా ప్రకాశించడంచేత వీరి జోస్యం ఏమీ ఫలించలేదు.

పోలీసుల అంచనా ప్రకారం కపీసం ఒక లక్షముప్పై వేలమంది ప్రజలైనా కాంగ్రెస్ మైదానంలో సమావేశమై, గత 160 సంవత్సరాలలో తనకు పూర్వం అమెరికా అధ్యక్షులుగా ఎన్నుకొబడ్డ వారందరూ తీసుకున్న ప్రతిజ్ఞనే ట్రూమన్‌కూడా తీసుకుంటూ వుండడాన్ని గమనించివుంటారని తెలుస్తున్నది. అధ్యక్ష పదవని విశ్వాస పాత్రంగా, సక్రమంగా నిర్వహించగలనని, యునైటెడ్ స్టేట్సు రాజ్యాంగాన్ని రక్షించడానికి యథాశక్తి పాటుపడగలనని, వెనుకటి అధ్యక్షులు చేసిన ప్రమాణాన్నే ట్రూమన్ చేస్తూవుండగా ఈ ప్రజలందరూ ప్రశాంతంగా విన్నారు.

మిస్టర్ హారీ యస్. ట్రూమన్ అధ్యక్ష ప్రమాణం తీసుకుని పదవిని స్వీకరించడానికి పూర్వం 29 నిముషాల వరకు అమెరికా అధ్యక్షుడే లేకుండాపోయాడు. అమెరికా రాజ్యాంగాన్ని అనుసరించి మిట్ట మధ్యాహ్నంగా పన్నెండు గంటలకు అధ్యక్షపదవి కాలపరిమితి ముగిసిపోయింది 12 గంటల 29 నిముషాలకు పదవీ స్వీకరణ చేసేవరకు మిస్టర్ ట్రూమన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన వాడేకాని అధ్యక్షుడు కాలేదు. ప్రమాణ స్వీకరణానికి ముందు ప్రెసిడెంట్ ట్రూమన్ సెయింట్ జాన్ ఎపిస్కోపల్ చర్చిలో ప్రపంచశాంతికి తన విధి నిర్వహణలో తోడ్పడవలసిందని దేవతలను ప్రార్థించాడు.

తన సతీసుతలు, కొద్దిమంది సన్నిహిత మిత్రులు, మంత్రివర్గం, ఇతరుద్యోగులు మిస్టర్ ట్రూమన్ వెంట వున్నారు.

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రారంభోపన్యాసాన్ని లౌడ్ స్పీకర్ల ద్వారా దాదాపు పదిలక్షలమంది అమెరికనులు ఈ ఉత్సవం నడిచే త్రోవపొడుగునా నిలబడి విన్నారని, మరి అనేకకోట్ల మంది ఈ ఉత్సవ దృశ్యాలను,ఇతర వివరాలను టెలివిజన్‌లో చూశడమో, రేడియోలో వినడమో జరిగిందని అంచనా వేయబడింది.

"న్యూడీల్" పద్ధతిని అమలుజరపడంలో ప్రెసిడెంట్ రూజ్‌వెల్టుకు తోడ్పడిన అనేక మంది నాయకులు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను పరివేష్టించారు.

ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు కాలంలో అమెరికా విదేశాంగమంత్రిగా పనిచేసిన మిస్టర్ కార్డెల్ హల్ ఆసుపత్రినుంచి బయటికివచ్చి అనేక మాసాల అనంతరం తిరిగి మొట్టమొదటిసారిగా ఈ ఉత్సవంలో పాల్గొన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ అధ్యక్షపదవి స్వీకరణ మహోత్సవానికి వచ్చిన వారందరిలో అమెరికాలో వున్న విదేశ రాయబారులందరూ నిలువు టోపీలతో, బంగారు జరీ పనితో, రాజలాంఛనాలతో మిలమిల మెరిసే దుస్తులు ధరించి ఎక్కువ ఆకర్షణీయంగా వున్నారు.

పొడుగుపాటి టోపీ పెట్టుకొని ఉదయపు దుస్తులు ధరించి మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, పదవీ స్వీకరణ చేయించే ఉద్యోగులతో కరస్పర్శ చేస్తూ మిస్టర్ ట్రూమన్ స్టేడియంకు వచ్చాడు. ఆయన అధికార ప్రమాణాన్ని స్వీకరించి, నిశ్చల స్వరంతో ప్రారంభోపన్యాసం ఇచ్చాడు.

ఈ ప్రసంగ క్రమంలో సభ్యులు విశేషంగా హర్షధ్వానాలు చెయ్యడంచేత పన్నెండుసార్లు ఆగవలసి వచ్చింది.

సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ మిస్టర్ ఫ్రెడ్ విన్సన్ అధికార స్వీకరణ ప్రమాణం చేయించినతరువాత అక్కడ సమకూడిన కాంగ్రెస్ సభ్యులు, సుప్రీం కోర్టు సభ్యులు, తన మంత్రివర్గం, విదేశ రాయబారులు,అశిలాది ప్రజలను ఉద్దేశించి మిస్టర్ ట్రూమన్ ప్రపంచశాంతిని స్థాపించవలసిన ఆవశ్యకతను గురించి ప్రసంగించాడు.

ఆసియాలో కమ్యూనిజం

జాతీయ శక్తులను ప్రోత్సహించడంద్వారా అరికట్టాలని బ్రిటన్, అమెరికాల ఆలోచన

వాషింగ్టన్, జనవరి 19 —

దూరప్రాచ్యంలో కమ్యూనిజాన్ని ప్రతిఘటించడానికి తగిన ప్రణాళికలను గురించి అమెరికన్ విదేశాంగ శాఖకు, బ్రిటిష్ ఉద్యోగులకు మధ్య ఇప్పటికీ సంప్రతింపులు జరుగుతున్నవని అధికారపూర్వకంగా తెలియవస్తున్నది.

కొన్ని వారాలకిందటనే ఈ సంప్రతింపులు ప్రారంభమైనవట. చైనా కమ్యూనిస్టుల దిగ్విజయాలదృష్ట్యా దూరప్రాచ్యంలో ఏర్పడుతున్న సమస్యలను గురించి వీరు పూర్తిగా పరిశీలన చేస్తున్నారట.

సామ్యమైతే, బ్రిటిష్ కామన్వెల్తు దేశాలు అమెరికా, దూరప్రాచ్యంలోని కలోనియల్ రాజ్యాలు-అనగా ఫ్రాన్సు, హాలెండ్, కలిసి కమ్యూనిజాన్ని ప్రతిఘటించడానికి ఒకే కార్యక్రమాన్ని అవలంబించడానికి గలఅవకాశాలను గురించి ముఖ్యంగా ఈ సంప్రతింపులు ఉద్దేశింపబడినవి.

అయితే, ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికను పోలిన దూరప్రాచ్య కమ్యూనిజమ ప్రతిఘటన శక్తులమధ్య ఒడంబడిక జరగడానికి వీలౌతుందని ఇదివరలో ప్రచారం జరిగినది కాని అలాంటి ఒడంబడిక కుదరడానికి అవకాశాలు లేనటు తెలుస్తున్నది అలాంటి ఒడంబడిక ప్రస్తుత పరిస్థితులకు అనువుగా వుండదని, అందులోనూ భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా కమ్యూనిజంసమస్య ఆసియాయా పేలలో ఒకటికాదని అధికారవర్గాలు భావిస్తున్నవి కనక అధికార పూర్వకంగా ఒడంబడిక అంటూ ఏమీలేకుండా కార్యక్రమ నిర్వహణలో సమష్టిగా వ్యవహరించడం అత్యవసరమని వీరు అనుకుంటున్నారు.

ఆసియారాజ్యాల సమావేశం

అలాంటి ఐక్యతాకృషి సాధనకు ప్రస్తుత పరిస్థితులలో బ్రిటన్ ముందడుగు వేస్తున్నది. ఇక్కడ జరుగుతున్న సంప్రతింపులలో కామన్వెల్తు దేశాలన్నింటి తరఫున బ్రిటన్ మాట్లాడుతున్నది. హాలెండ్, ఫ్రాంసులతోకూడా ప్రత్యేకంగా ఆలోచనలు చేస్తున్నది. దీనికి తార్కాణంగా, గతవారంలో ఫ్రెంచి-బ్రిటిష్ విదేశాంగ మంత్రులు లండన్‌లో సమావేశమైనప్పుడు దూరప్రాచ్య వ్యవహారాలను గురించికూడా వారు ముఖ్యంగా చర్చించారు.

కమ్యూనిస్టు ఆధ్వర్యంలోనున్న చైనాపట్ల సమష్టి దృక్పథాన్ని కలిగివుండటం, కమ్యూనిజాన్ని అణచివేయగలిగిన జాతీయశక్తులను దేశీయ ప్రజలలో వ్యాప్తి చేయడం ద్వారా కమ్యూనిజాన్ని ప్రతిఘటించవచ్చుననే ప్రాతిపదికలమీద వారు తమ సమష్టి కార్యక్రమాన్ని నిర్ణయించుకోగలరని భావించవచ్చు.

అందువలనే న్యూఢిల్లీలో జరుగుతున్న ఆసియా నాయకుల మహాసభను గురించి వారు శ్రద్ధగా ఆలోచిస్తున్నారు. సమష్టి కార్యక్రమ సూత్రానికి అంగీకరించడం జరిగితే దాని వివరాలను తయారుచేయడం అంతకష్టంకాదని అనుకుంటున్నారు

ఇక్కడ కొనసాగుతున్న రాజకీయ చర్చలలో ముఖ్యంగా మూడు దృక్పథాలు గోచరిస్తున్నవి.

(1) చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంవల్ల సమష్టి విధానం. అయితే దానికి సంబంధించిన ఒక ఆశ వారిలో గోచరిస్తున్నది. ఆదేమంటే పూర్వం నుంచి చైనా అంతటినీ కంట్రోలు చేయగలిగిన కేంద్రంలేని బలహీనత. ఆర్థికరీత్యా పశ్చిమ యూరప్‌తో అది ఏర్పరచుకోవలసిన సంబంధాల దృష్ట్యా సమష్టి విధానం సాధ్యంకావచ్చు

(2) దూరప్రాచ్యంలోని కలోనియల్ ప్రాంతాలలో నేటికి ఆందోళనకరంగావున్న సమస్యలను పరిష్కారానికి పూర్తిగా కృషిచేయవలసిన అవశ్యకత: అయితే ఈ విషయంలో వివిధ ప్రాంతాలలో మలయా-ఇండోచైనా, ఇండోనీసియా-వివిధ సమస్యలు వుండడంతో ఈ ఆశయ సిద్ధికష్టం కాగల అవకాశంవుంది.

మలయాలో ఇతర ప్రాంతంవారు ప్రవేశించి ఆందోళన చేస్తున్నారు ఇండొనీసియాలో స్థానిక జాతీయ శక్తులు కమ్యూనిస్టుల ప్రోత్సాహంతో వ్యవహరిస్తున్నవి ఇండో-చైనాలో స్థానిక జాతీయ శక్తులు, ఇతర ప్రాంతాల వారి ప్రోత్సాహంతో సమష్టిగా ఆందోళన కొనసాగుతున్నది.

ఏమైనప్పటికీ పై దేశాలలోని పరిస్థితులన్నింటినీ పరిష్కరించడం అత్యవసరంలేకపోయినట్లయితే ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తికి ప్రోత్సాహం కలగడమేగాకుండా యూరపు పునరుద్ధరణకు కూడా ఆటంకం కలగవచ్చు.

(3) ఆసియాలోని పలుకుబడి కలిగిన రాజ్యాలను - అందులోనూ ఇండియా - పాకిస్తాన్‌లకు తగిన ప్రోత్సాహం, చేయడం, చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వంస్థాపన జరగడంతో ప్రారంభమగు "సమష్టి పురోభివృద్ధి" ప్రచారానికి, పై రెండు దేశాలు చక్కని సమాధానాలు చెప్పగలవు.

చైనాలోని సంఘటనల దృష్ట్యా ఆసియాలోని రాజకీయ ప్రతిష్ఠంభన పరిష్కారం కావలసిన అవసరం ఏర్పడింది. ఆర్థికంగా, సైనికంగా అమెరికా శక్తిపాటవం ఇదివరకే తగ్గుముఖం చూపుతున్నది, చైనాలోని కమ్యూనిస్టు విజయాలను అరికట్టడానికి తనకు తగినబలాలు కావాలని జనరల్ మెకార్థర్ అనుకున్నట్టుగా అమెరికా సప్లయి చేయలేకపోవడమే దానికి ఉదాహరణం. ఇందువల్లనే దూరప్రాచ్యంలో కమ్యూనిజం ప్రతిఘటనకు మిత్రరాజ్యాలు సమిష్టిగా రాజకీయ విధానాలను అవలంభించి, అములు పరచాలన్న ఆలోచనకు తావు ఏర్పడింది.

ఎలాగైనా బావోడైని బుట్టలో వేసుకోడానికి ఫ్రెంచి ప్రెసిడెంట్ కృషి

పారిస్, జనవరి 19 —

అన్నాం మాజీ చక్రవర్తి బావోడై త్వరలోనే ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు ఆరియోల్ ను కలుసుకోవచ్చునని పార్లమెంటరీ లాబీవర్గాలవారు అనుకుంటున్నారు.

వియట్నాం అధికారాన్ని స్వీకరించడానికి గాను బావోడై ఇండో-చైనా వెళ్ళడానికి సంకోచించడంలో అర్థంలేదని మిసెస్ ఆరియోల్ బావోడైకి నచ్చచెబుతారని అనుకుంటున్నారు

అంతర్జాతీయంగా వియట్నాం ప్రతినిధుల నియామకాన్నిగురించి బావోడైకి ఫ్రెంచి ప్రభుత్వానికి అభిప్రాయభేదాలు వున్నవి ఆగ్నేయ ఆసియా, దక్షిణ పసిఫిక్ ప్రాంతంలో వియట్నాం తన స్వంత ప్రతినిధులను నియమించుకోవడానికి ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరిస్తున్నదని, కాని అది ఫ్రెంచి ప్రభుత్వం అనుమతి తీసుకున్నతరువాతనే జరగాలని అంటున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది అయితే ఈ విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం కంట్రోలు ఏవిధంగాను వుండరాదని బావోడై పట్టుపడుతున్నాడట.

వియట్నామ్‌కు ఫ్రెంచి యూనియన్‌లో సర్వస్వతంత్ర ప్రతిపత్తిని కలిగించడాన్ని గురించి కూడా గర్భితమైన అభిప్రాయభేదాలు ఇంకాకొన్ని వున్నవట.

బావోడైకి ఫ్రెంచివారు ఎన్నిసౌకర్యాలు చేసినప్పటికీ ఆయన నాయకత్వాన్ని అధిక సంఖ్యాకులైన ఇండో-చైనీస్ అంగీకరిస్తారా అన్న విషయాన్ని గురించికూడా పారిస్‌లోని ప్రముఖ రాజకీయపక్షాల నాయకులు అనుమాన పడుతున్నారు.

బావోడై నిజంగా ఇండో-చైనాకి రావడమే జరిగితే ప్రజాప్రతినిధులైన కమ్యూనిస్టు పలుకుబడిలోవున్న హోచిమిన్‌తో కూడిన వర్గంవారికి ఆయన పూర్తిగా లొంగిన సందర్భంలో వియట్నాం అంతర్యుద్ధానికి అది నాందికాగల సూచనలున్నవని పారిస్‌లోని "లిమొండీ" పత్రిక వ్రాసింది.

ఆసియా పునరుజ్జీవన

ఢిల్లీ మహాసభ ప్రాముఖ్యంపై డాక్టర్ ఇవాట్ ప్రకటన

కాన్‌బెర్రా, జనవరి 20 —

ఆసియా రాజ్యాల సమావేశం ప్రపంచ ప్రణాళికకు విరుద్ధం కాజాలదని ప్రకటించిన మిత్రరాజ్య సమితి ప్రెసిడెంట్ ఇవాట్, అది అత్యంత ప్రాముఖ్యం పొందవచ్చుననికూడా అన్నాడు.

ఇంకా ఈ క్రిందివిధంగా ప్రకటించాడు:

"పరిస్థితులు శరవేగంతో పరిణామం పొందుతున్నాయి. ఇందుకు కొంతవరకు జపానుతో యుద్ధం జరపడం కారణం. అట్లాంటిక్ ప్రణాళికేమి, ప్రపంచప్రణాళికేమి కలిగించిన ఉత్సాహం మూలంగా ఆగ్నేయ ఆసియా ప్రజలలో ఆర్థిక, సాంఘిక, రాజకీయాభివృద్ధి చెందాలనే వాంఛ ఇతోధికం కావడం మరొక కారణం.

"ఆగ్నేయ ఆసియా ప్రజలు ప్రాచీన సంస్కృతిని, ప్రాచీన సాంప్రదాయాలను కలవారు గనుక వారు సగర్వంతో వుండడం న్యాయం. వారు తమ వ్యవహారాలను తామే చక్కబెట్టుకొని, తమ జీవన ప్రమాణాన్ని వృద్ధి చేసుకోవాలని కృతనిశ్చయులయారు, ఇతర ప్రపంచ రాజ్యాలతో సమాన ప్రతిపత్తి పొందడానికి సంకల్పించారు."

"అట్లాంటిక్ ప్రణాళిక ఆశయాన్ని, ప్రపంచ ప్రణాళిక ఆశయాన్ని అక్షరాలా అనుసరిస్తే ఆగ్నేయ ఆసియారాజ్యాల చైతన్యాన్ని అటంకపరచరావనేది అంగీకరించితీరాలి.

"నిజానికి, జాతీయ చైతన్యాల్ని అణచినప్పుడే అత్యంత ఉపద్రవకరమైన రాజకీయ, సాంఘిక పరిణామాలు సంభవించినట్లు చరిత్ర చూపుతున్నది

"అందుచేత, న్యూఢిల్లీ సమావేశం అత్యంత ప్రాముఖ్యం వహించగలదు. దీని ఉద్దేశాలు ప్రపంచ ప్రణాళికతో పూర్తిగా సమన్వయం కుదరగలవి. పశ్చిమ యూరప్‌లో, లాటిన్ అమెరికాలో, తదితర ప్రాంతాలలో జరిగిన ప్రాంతీయ సమావేశాలతో ఇది పోల్చతగినది.

"భద్రతాసంఘానికి సిఫారసు చెయ్యడానికి న్యూఢిల్లీ సమావేశానికి పూర్తిగా హక్కు కలదు అయితే, భద్రతాసంఘం ఇండొనీసియా వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నదనీ, అది నిశ్చితమైన పరిష్కార మార్గాన్ని చూపలేకపోతే ఆ సమస్యను జనరల్ అసెంబ్లీకి తేవచ్చుననీ మాత్రం గుర్తువుంచుకోవాలి."

హాలెండ్, ఇండొనీసియాలతో సన్నిహిత సహకారంతో వుండడం ఆస్ట్రేలియా తలంపనీ, ఇండొనీసియా సమస్య శాంతియుతంగా పరిష్కారమైతే ఇది సాధ్యపడగలదనీ కూడా ఇవాట్ అన్నాడు.

ఆసియా రాజ్యాల సమావేశానికి వెళ్ళిన ఆస్ట్రేలియన్ ప్రతినిధి తనంతటతాను ఎటి నిర్ణయాలు చెయ్యడానికి అధికారం లేదనీ అన్నాడు.

గ్రీస్ నూతన మంత్రివర్గం

ఏథెన్సు, జనవరి 20 —

గ్రీస్ లిబరల్ పక్షనాయకుడు ముష్యార్ థామిస్ట్రోక్లిస్ సోఫోలిస్ నాయకత్వాన ఏర్పడిన నూతన మిశ్రమ మంత్రివర్గం నేటి ఉదయం పదవీ ప్రమాణస్వీకారం చేసింది.

వాషింగ్టన్ జనవరి 19 —

పాకిస్తాన్ విదేశాంగశాఖ ఉద్యోగాలకోసం పాకిస్తానీల దగ్గరనుంచి, ఇతర కామన్వెల్తు పౌరుల దగ్గరనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ పాకిస్తాన్ రాయబారి కార్యాలయంవారు పత్రికలలో చేసిన ప్రకటన ఎంతో ఆశ్చర్యం కలిగించింది.

జునాగఢ్ ప్రజల అఖండవిజయం

సౌరాష్ట్రంలో సంస్థాన విలీనీకరణ

జునాగఢ్ జనవరి 20 —

జునాగఢ్ సంస్థానం నేడు సౌరాష్ట్ర యూనియన్‌లో ఐక్యమైంది.

సౌరాష్ట్ర ప్రభుత్వ కార్యవర్గం జునాగఢ్ పరిపాలనను లాంఛనంగా స్వీకరించింది. శ్రీ వి. షా ను ప్రత్యేక పరిపాలనాధికారిగా నియమించారు.

జునాగఢ్, పరిపాలన దృష్ట్యా సౌరాష్ట్ర యూనియన్‌లో ఒక భాగంగా అయ్యేవరకు పైన పేర్కొన్నపద్ధతి కొనసాగుతుంది. తర్వాత జునాగఢ్ సౌరాష్ట్ర యూనియన్‌లో ఒక జిల్లా కాగలదు.

జునాగఢ్‌ను సౌరాష్ట్రంలో చేర్చివేయాలని దాని శాసనసభ ప్రతినిధులు లోగడ తీర్మానం చేయడం, సౌరాష్ట్ర సంస్థానాధీశులు గత డిసెంబర్ 30 వ తేదీన జాంనగరులో శ్రీ వి పి. మీనన్ సమక్షంలో పైవిధంగానే ఒడంబడిక చేసుకోవడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

జునాగఢ్ సౌరాష్ట్రంలో చేరడంతోటే 1½ కోటి రూపాయల రొక్కమూ, సెక్యూరిటీ పత్రాలు సౌరాష్ట్రప్రభుత్వానికి మార్పబడ్డవి.

హైదరాబాదులో ఆహారధాన్యాలలోటు

వివిధపట్టణాలలో రేషనింగ్ అమలు

సికిందరాబాద్, జనవరి 20 —

నిరుడు సంస్థానంలో కలిగిన కల్లోలం కారణంగా పంటలు సరిగా పండనందున ఈ సారి 1,75,000 టన్నుల ఆహారధ్యాల లోటు కలిగింది. ఈ లోటును తీర్చడానికి ఇండియా ప్రభుత్వాన్ని హైదరాబాద్ ప్రభుత్వం అర్థించినట్లు తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వం సహాయం చేసే లోపుగా, ఆహారధాన్యాల ఇబ్బందిని రేషన్ ప్రణాళికద్వారా తొలగించడానికి మిలిటరీ ప్రభుత్వం నిశ్చయించింది. 23,000 జనాభాకల పట్టణాలలో రేషన్ అమలు జరుపడానికి నిశ్చయించబడ్డది ఇది అమలు జరిగితే 25 లక్షం మందికి రేషన్ ఏర్పాట్లు జరుగుతవి.

దొంగ రేషన్ కార్డులు

ఒక్కవార్డులోనే 52,000 పట్టుబడ్డవట

హైదరాబాద్, జనవరి 20 —

హైదరాబాద్ రేషన్ అధికారులు దొంగరేషన్ కార్డులకోసం నగరంలో పరిశీలించగా ఒక్క వార్డులోనే 52,000 దొంగ రేషన్ కార్డులు దొరికినట్లు తెలుస్తున్నది.

ఈ దొంగ కార్డులు ఒక సంవత్సరం నుంచి వున్నవట. ఈ కార్డులకు 43,200 బస్తాల ధాన్యం అయ్యేది. ఇలాటి దొంగకార్డుల కోసం తక్కిన వారులలోకూడా పరిశోధన జరుపడానికి నిశ్చయించబడ్డది.

ప్రభుత్వం ఖజానా దోపిడి

రాయచూరు, జనవరి 20 —

ఇక్కడి ప్రభుత్వ ఖజానాపై కొందరు దుండగులు దాడిచేసి దాదాపు రు. 15 000 లు దోపిడి చేసినట్లు తెలుస్తున్నది ఖజానా కావలానుంచి అరబ్బులను తొలగించినమీదట ఈ దోపిడి జరిగినట్లు తెలుస్తున్నది.

తక్కువ వడ్డీ అప్పులు

హైదరాబాద్, జనవరి 20 —

హైదరాబాద్ ప్రభుత్వం 2 00,000 రూపాయల తక్కువ వడ్డీ అప్పులను రైతులకు ఇచ్చినట్లు తెలుస్తున్నది

శ్రీ బాఖ్లేచే పోలీసుశాఖ స్వీకరణ

సికిందరాబాద్, జనవరి 20 —

గవర్నర్ మేజర్-జనరల్ చౌధురీ ఇంతకాలమూ నిర్వహిస్తున్న పోలీసుశాఖను ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్ బాఖ్లే స్వీకరించాడు.

హైదరాబాద్‌లో ప్లేగు

హైదరాబాద్, జనవరి 19 —

1948 డిశెంబర్ నెలలో సంస్థానంలో 1040 మందికి ప్లేగు తగిలిందని, 266 మంది మరణించారని నేడు ప్రభుత్వం ప్రకటించింది.

హైదరాబాద్ నగరంలోనే 801 మందికి తగిలింది. 159 మంది మరణించారు. జిల్లాలలో బీదర్, మహబూబ్‌నగర్, ఉస్మానాబాద్, నిజామాబాద్‌లలో ఎక్కువగా ప్లేగు వ్యాపించివుంది

శ్రీ ఎ. వి. పాత్రో ఉద్యోగ విరమణ

హైదరాబాద్, జనవరి 20 —

హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. వి పాత్రో నేడు తన పదవిని మిస్టర్ బి. బి. ఎస్. జెటీకి అప్పగించి విమానంలో మద్రాసుకు బయలుదేరాడు.

శ్రీ పాత్రో కొంతకాలంనుంచి జబ్బుగా వుండడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు వైద్యులు సలహా యిచ్చారు."

బరోడాకు సర్దార్ పటేల్ ఆగమనం

బరోడా, జనవరి 20 —

సర్దార్ వల్లభాయ్ పటేల్ రేపు బార్డోలీనుంచి ఇక్కడికివచ్చి రెండురోజులపాటు వుంటాడు.

బరోడా పురపాలక సంఘం పటేల్‌కు సన్మానపత్రం సమర్పిస్తుంది 22 వ తేదీన ఆయన బహిరంగసభలో ప్రసంగిస్తాడు. బరోడా సంస్థాన కాంగ్రెస్ నాయకులతో సంప్రతిస్తాడు.

అసెంబ్లీ రాజప్రాసాదంలో పటేల్ బస చేస్తాడు.

జమియత్-ఉల్-ఉలేమా 16 వ వార్షిక సమావేశం లక్నోలో జరపడానికి వర్కింగ్ కమిటీవారు న్యూఢిల్లీలో సమావేశమై తీర్మానించారు.

సర్ సప్రూ అస్తమయం

వివిధ భాషావేత్త, ప్రతిభాపూర్వక న్యాయవాది, రాజకీయ కోవిదుడు, నిష్కల్మష దేశభక్తుడు

అలహాబాద్, జనవరి 20 —

సర్ తేజ్ బహదూర్ సప్రూ నేటి రాత్రి 11-35 గంటలకు పరమపదించారు రెండున్నర సంవత్సరాలనుంచీ ఆయన రోగగ్రస్తుడై వున్నారు.

అవసానసమయంలో ఆయన కొమారులు, కుమార్తెలు, మిత్రులు ఆయనవద్దనే వున్నారు. అంత్యక్రియలు రేపు జరుగుతవి.

జనవరి 18 వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు సర్ తేజ్ బహదూర్ సప్రూకు తీవ్రమైన 'ఉరేమియా' వ్యాధి (రక్త దోషంవల్ల కలిగే జబ్బు) తగిలింది అప్పటినుంచీ ఆయన పరిస్థితి తీవ్రంగానే వున్నది హృద్రోగంకూడా వచ్చిందని చికిత్సచేసిన డాక్టర్లు చెప్పారు.

సర్ సప్రూకు 74 సంవత్సరాల వయస్సు ఆయనకు ముగ్గురు పుత్రులు, ఇద్దరు కొమార్తెలు 24 గురు మనుమలు, ఏడుగురు మునిమనుమలు వున్నారు.

జీవిత విశేషాలు

చిరకాలం క్రిందటనే ఢిల్లీలో స్థిరపడిపోయిన కాశ్మీర బ్రాహ్మణకుటుంబంలో సర్ తేజ్ జన్మించారు. 1875 వ సంవత్సరం డిసెంబర్ 8 వ తేదీన అలిఘర్‌లో ఆయన జన్మించి, అక్కడనే హైస్కూల్లో విద్యాభ్యాసంచేసి 1890 లో మెట్రిక్యులేషన్ పరీక్షలో వుత్తీర్ణుడయ్యాడు. అనంతరం ఆయన ఆగ్రాకాలేజీలో చేరి 1894 లో పట్టభద్రుడయ్యాడు. 1895-96 వ సంవత్సరంలో ఎం. ఎ పరీక్షలో (ఇంగ్లీషు) వుత్తీర్ణుడయ్యాడు. ఎల్. ఎల్. డి. డిగ్రీనికూడా పొందినపిమ్మట మొరాదాబాద్‌లో ఆయన ప్లీడరీ వృత్తిలో దిగాడు. 1898 లో అలహాబాద్‌కు మారి, హైకోర్టులో ప్రాక్టీసు మొదలు పెట్టాడు.

పది సంవత్సరాలు గడచిన పిమ్మట, న్యాయవాది వృత్తిలో ఆయన ఎంతో ప్రావీణ్యాన్ని సంపాదించారు. కేసులలో వ్యవహరించడంలో ఆయనకు కల అసాధారణ ప్రజ్ఞను చూచి, ఆయన ఎన్నో గౌరవ పట్టాలను సంపాదించారు. రాజ్యతంత్ర శాస్త్రంలో ఆయనకు గల విజ్ఞానానికి, ఇండియాలోని వివిధ విశ్వవిద్యాలయాలు ఆయనకు ఎల్. ఎల్. డి. ని ప్రసాదించాయి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ డి. సి. ఎల్‌ను ప్రసాదించింది. అంతర్జాతీయమైన "లాజర్నల్స్" సంపాదక సంఘాలలో ఆయన సభ్యత్వం వహించారు.

ఆయన న్యాయశాస్త్రాన్ని ఉపాసించాడని చెప్పవచ్చు. తత్ఫలితంగానే, ఆయన న్యాయశాస్త్ర పారంగతుడయ్యాడు, జూరిస్టుగా ఆయన ప్రపంచంలో అసమానమైన పేరు ప్రతిష్ఠలను సంపాదించారు లాహోరు, పాట్నా, కలకత్తా, మద్రాసు, హైదరాబాద్ కోర్టులలో ఆయన జూరిస్టుగా హాజరయ్యాడు. అది "హిందూలా"లో క్లిష్టమైన సమస్య కావచ్చు; "ఇస్లామిక్‌లా"లోని జటిల విషయం కావచ్చు; లేక, దక్షిణభారత దేవస్థానాలకు సంబంధించిన విషమ సమస్య కావచ్చు, వాటిని విశదంగా పరిశీలించి, విషయ వివరణం చెయ్యడంలో ఆయనకుఆయనయే సాటి. అడ్వొకేట్‌గా వాదిస్తున్న సమయంలో, ఆయనను చిక్కులు పెట్టే ప్రశ్నలు అడిగితే, బహుచాకచక్యంతో జవాబు చెప్పేవాడు.

పాట్నాలో "సర్చలైట్" పరువునష్టం దావా జరిగినప్పుడు, సర్ సప్రూను చీఫ్ జస్టిస్ ఏదో ఇబ్బంది పెట్టబోయేసరికి ఆయన ఇలా అన్నాడు:

"జడ్జికి న్యాయశాస్త్ర పరిజ్ఞానం వుండాలని ఎక్కడా లేదు"

"పర్షియన్‌లా" లోను, "ఇస్లామిక్ లా" లోను ఆయనకుగల అపారపాండిత్యనిచూచి ప్రముఖులైన ముస్లిం న్యాయశాస్త్రవేత్తలు కూడా సిగ్గుపడ్డారు.

రాజకీయాలపట్ల ఆసక్తి

న్యాయవాది వృత్తిని స్వీకరించినప్పటినుంచీ, రాజకీయాలపట్లకూడా ఆయనకు ఆసక్తి వుంటూ వచ్చింది 1913 వ సంవత్సరంలో యు. పి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఆయన అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. అదే సంవత్సరం ఆయన యు పి. సాంఘిక మహాసభకుకూడా అధ్యక్షత వహించాడు.

1916 లో ఆయన ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిలుకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. నాలుగు సంవత్సరాల అనంతరం ఆయన ఇండియా ప్రభుత్వంలో న్యాయశాఖాసభ్యుడుగా నియమించబడ్డాడు. బ్రిటిష్ రాజ్యతంత్రమన్నా, బ్రిటిష్ న్యాయశాస్త్రమన్నా ఆయనకు మక్కువ ఎక్కువ దర్బలలోను, ప్రజాసేవకు సంబంధించిన కార్యక్రమాలలోను అభిమానాలకు తావివ్వడం ఆయనకు గిటదు.

"అందువల్లనే ఆయన కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి 192? లో లిబరల్ పార్టీలో చేరాడు 1923 లోను, 1927 లోను లిబరల్ ఫెడరేషన్‌కు రెండుసార్లు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. 1931 లో ఆయన లిబరల్ పార్టీతోకూడా సంబంధం వదులుకొన్నాడు. భేదాభిప్రాయాలు యేర్పడడమే దీనికి కారణం. మాంటేగ్- ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణలకు సంబంధించిన వివరాలను రూపొందించడానికి నియమించబడిన సంఘంలో (1928 —29 లో) ఆయన సభ్యుడుగా పనిచేశాడు 1923 లో వలస దేశాల మహాసభకు వెళ్లి, సౌత్ ఆఫ్రికా యూనియన్‌లలోని భారతీయుల పరిస్థితిని వివరించాడు. 1924 లో ఆయన మడ్డిమాన్ సంస్కరణల పరిశీలకసంఘంలో పనిచేసి ప్రసిద్ధమైన మైనారిటీ రిపోర్టును రూపొందించడానికి కారణభూతుడయ్యాడు. రౌండ్ టేబుల్ సమావేశాలలో ఆయన పాల్గొని, రాజకీయ విషమ సమస్యను పరిష్కరించడానికి చాలాకృషిచేశాడు. 1935 వ సంవత్సరంలో యు పి ప్రభుత్వం కోర్కెపైన, నిరుద్యోగులై వున్న విద్యావంతుల సమస్యలను గురించి ఒక నివేదిక తయారుచేశాడు.

మితవాది దృక్పథంతో, రాజ్యాంగపద్ధతుల ద్వారా కార్యం సాధించాలనే ఆసక్తికల సప్రూ భారత రాజకీయ రంగంలో సమరసస్థితి నెలకొల్పడానికి చాలా కృషిచేశారు. శ్రీ జయకర్‌తోకలిసి కాంగ్రెస్‌కు, బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్యవర్తిత్వం వహించి సమాధాన సాధనకు ప్రయత్నించడమేమి, సిమ్లా సమావేశంలో సమస్యా పరిష్కారానికి మిస్టర్ జిన్నాచేత ఒప్పింపచెయ్యడానికి ప్రయత్నించడమేమి చరిత్రలో చాలా ప్రాముఖ్యం గల సంఘటనలని చెప్పక తప్పదు. పాకిస్తాన్ నిర్మాణం జరగాలని ముస్లింలీగ్ తెలిపిన కోర్కెపై సప్రూ కమిటీ తయారుచేసిన నివేదిక చాలా ప్రసిద్ధమైనది.

ఈ నివేదికను నిర్లక్ష్యం చెయ్యడంవల్లనే దేశం అధోగతిపాలైంది.

"అన్నిటినిమించి సర్ తేజ్‌బహదూర్ సప్రూ చాలా పెద్దమనిషి వివిధ మనస్తత్వాలు, వివిధమైన భావాలు కలవారనేకమంది ఆయన గృహానికి వచ్చిపోతూవుంటారు. సాయంత్రంపూట ఎప్పుడూ ఆయన ఇంట్లో సారస్వతచర్చ సాగుతూవుండేది ఆయనమాత్రం మత్తుపదార్థాలను ముట్టకపోయినప్పటికీ, అతిథులకుమాత్రం సంప్రదాయానుసారం మృష్టాన్నం పెట్టేవాడు. నానావిధములైన మద్యాలతో తృప్తిపరచేవాడు. యూరప్‌లోను, ఇంగ్లండ్‌లోను ఆయన దీర్ఘకాలం ప్రయాణం చేసినప్పటికీ, యూరోపియన్ వేషం కేవలం ఆఫీసులలో పనిచేసుకొనేనిమిత్తమే బాగుంటుందనీ, ఇంటిదగ్గర మాత్రం పైజమాలు, కుర్తాలు (లాల్చీలు) మాత్రమే వీలుగా వుంటవని ఆయన అభిప్రాయం. కాశ్మీర్ కబాబ్ (మాంసాహారం) పులావులే చాలా రుచికరములని కూడా ఆయన అభిప్రాయం.

న్యాయశాస్త్రం తర్వాత, ఆయనకు చాలా యిష్టమైన వస్తువు పొగాకు అని చెప్పవచ్చు తాంబూలంలో పొగాకు నములడం, చుట్టలు, సిగరెట్లు త్రాగడం ఆయనకు చాలా సరదా. ఒక సిగరెట్టు తర్వాత మరొకసిగరెట్టును నిర్విరామంగా ఆయన కాలుస్తూనే వుంటాడు.

సర్ సప్రూ సారస్వత ప్రియుడు. ముఖ్యంగా పర్షియన్, ఉరుదు భాషలంటే ఆయనకు చాలా యిష్టం. పర్షియన్ సంస్కృతిలో, పర్షియన్ భాషలో ఆయనకు గల విజ్ఞానం పర్షియన్‌లకే ఆశ్చర్యావహమయింది. అంజుమాన్ - తరాకీ-ఉరుదుకు ఆయన ఎన్నో సంవత్సరాలు అధ్యక్షత వహించాడు. రుబ్-ఎ-అదబ్ సంఘాన్ని కూడా ఆయన నెలకొల్పాడు. హిందూ, ముస్లిం సంస్కృతీ సమ్మేళనం ఆయనలో పూర్తిగా కనిపిస్తూ వుంటుంది. సత్ప్రవర్తనం, క్రమశిక్షణ, కార్యాలోచన, ధర్మదృష్టి—ఇవన్నీ ఆయన సొత్తు ఇటువంటివారే నిజంగా ఉత్తమ జీవనులు. వీరిమృతి లోకానికే నష్టం. ప్రస్తుత క్లిష్ట సమయంలో ఇట్టి ఆదర్శప్రాయ మహాపురుషుడు అస్తమించడంవల్ల దేశానికి చాలా నష్టం కలిగింది అంధకారావృతమైవున్న మన మార్గంలో ఆయన జీవితం ధ్రువతారగా ప్రకాశించగలదు.

కాశ్మీర్‌కు యుద్ధవిరమణ పరిశీలకులు

త్వరలో పదిహేనుగురి రాక

లేక్‌సక్సెస్, జనవరి 20 —

మిత్రరాజ్య సమితి తరఫున కాశ్మీర్‌లో యుద్ధ విరమణ పరిశీలకులుగా వ్యవహరించడానికిగాను అమెరికన్ సైనికోద్యోగులు 15 మంది శని, ఆదివారాలలో కరాచీ చేరగలరని కాశ్మీర్ కమిషన్ నివేదించింది.

మిత్రరాజ్యసమితి తరఫున యుద్ధవిరమణ పరిశీలకులుగా వ్యవహరించే ప్రతినిధివర్గానికి బెల్జియమ్ ప్రతినిధి జనరల్ మారేస్ దిల్వాయ్ నాయకుడుగా పనిచేస్తాడు, ఈయనకు సహాయం చేసేనిమిత్తమై అనేక దేశాలకుచెందిన సైనిక పరిశీలకులు కూడా త్వరలోనే ఇండియా చేరగలరని ఇందులో వివరించబడింది.

వచ్చేవారంలో లేక్‌సక్సెస్‌నుంచి కాశ్మీర్ కమిషన్ బయలుదేరి లండన్ చేరుతుంది ఆ తరువాత రెండువారాలకు లండన్‌నుంచి ఇండియా చేరుతుంది.

ఇండియా పార్లమెంట్ సమావేశం

అనధికార తీర్మానాలు

న్యూఢిల్లీ, జనవరి 20 —

ఇండియా పార్లమెంటు సమావేశాలు ఫిబ్రవరి 3 వ తేదీన ప్రారంభం కాగలవనీ, ఈ సమావేశాలలో సభ్యులు ప్రతిపాదింపదలచిన అనధికార తీర్మానాలపై నేడు "బాలెట్" తీసుకోబడింది.

"అస్సాం, పశ్చిమ బెంగాలు, తూర్పు పంజాబు రాష్ట్రాలలో జనాభా లెక్కలు వర్గాలవారీగా తయారు చేయాలని, నియోజకవర్గాల నిర్ణయం, శాసన సభ్యులకోటా కేటాయింపుకు ఇవి చాలా అవసరమని" శ్రీ రోహిణీ కుమార్ చౌధురీ ప్రతిపాదింపదలచిన తీర్మానానికి ప్రథమ స్థానం వచ్చింది

అధికాహారోత్పత్తి కార్యక్రమం వలన ఫలితం లేకపోవడాన్ని గురించి చర్చించాలని డాక్టర్ మన్‌మోహన్‌దాస్ ప్రతిపాదింపదలచిన తీర్మానానికి ద్వితీయ స్థానం వచ్చింది.

ఆరోగ్య సమస్యలమీద శ్రీ సురేంద్రమోహన్ ఘోష్ తీర్మానం, మాంసాహారాన్ని సరఫరా చేసే హోటల్స్‌లో బియ్యపు ఆహారం సప్లయి చేయరాదని శ్రీ ఆర్. కె సిద్వా ప్రతిపాదించదలచిన తీర్మానముకూడా తరువాత ప్రతిపాదింపబడగలవు.

పాట్నా, జనవరి 19 —

బిహారు శాసనసభకు జరిగిన ఆరు బై-ఎలక్షన్లలో కాంగ్రెసు ఆయిదు స్థానాలను గెలుచుకున్నది ఈ ఆరవ స్థానానికి జరిగిన ఎన్నికల వివరాలింకా తెలియలేదు. ఇందులో రెండు స్థానాలలో కాంగ్రెసు అభ్యర్థులకు పోటీ లేదు.

స్త్రీ, పురుషులకు సమాన ప్రతిపత్తి నివ్వగలిగినదే స్వరాజ్యం: ఏలూరులో జరిగిన రాష్ట్ర మహిళాసభ హెచ్చరిక

ఏలూరు, జనవరి 1౯—

18 వ ఆంధ్రరాష్ట్ర మహిళామహాసభ నిన్న ఉదయం ఏలూరులో పవరుపేట వీధి వ్యాయామ సంఘ కార్యాలయం ఆవరణలో శ్రీమతి అయ్యదేవర బాల త్రిపురసుందరమ్మగారి అధ్యక్షతను జరిగింది. శ్రీమతి ఎలుకూరి సుబ్బరత్నమ్మగారు పతాకోత్సవం చేశారు. ఆమె జాతీయపతాకను ప్రతిష్ఠిస్తూ, ఈ జెండా క్రింద జరిగిన పోరాటాలను వివరించారు. స్త్రీలు కూడా ఈ ధ్వజం క్రిందనే కృషి చెయ్యాలనీ, వారు తమ హక్కులను గుర్తించాలనీ ఉద్బోధించారు.

సాయంకాలం 4 గంటలకు అధ్యక్షురాలు శ్రీమతి అయ్యదేవర బాలా త్రిపురసుందరమ్మగారిని ఏనుగుమీద ఏలూరు పురవీధులలో ఊరేగించారు. 6 గంటలకు సభ జరిగింది.

వందేమాతరంకీర్తనతో సభా కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీమతి కమలమ్మగారు గాంధీజీ మరణానికి సంతాపమును తెలియజేస్తూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీమతి కలగర పిచ్చమ్మగారు దానిని బలపరచారు. సభికులు లేచి నిలబడి తీర్మానాన్ని ఆమోదించారు.

శ్రీమతి త్రిపురనేని సాధువమ్మగారు సభను ప్రారంభిస్తూ, స్వతంత్ర భారతావనిలో మహిళలు వహించవలసిన బాధ్యతలను, పొందవలసిన హక్కులను తెలియజేశారు.

స్వాగతోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి ములపూరి చుక్కమ్మగారు తమ స్వాగతోపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు.

"మొదటినుండి సంఘసేవ, దేశసేవయే జీవితలక్ష్యముగా చేసికొనిన మేము ఈ భారమును న్యాయముగా మామీద వేసికొనవలసి వచ్చినది. క్షమించి చాలని కారణమున కలిగెడి లోపములన్నింటిని సుహృద్భావముతో మన్నింతురుగాక యని ప్రార్థించుచున్నాము.

ప్రపంచములో యిదియొక మహాయుగము. ఈ కాలములో పుట్టిన ఈశ్వరచంద్ర విద్యాసాగర్, రాజా రామమోహనరాయ్, రామకృష్ణపరమహంస, వివేకానంద, వీరేశలింగపంతులు మున్నగు ప్రముఖులు అనేకులు జనకైత వివిధ సంస్కృతికి మనమీనాడు వారసులము అన్నవిషయం తలచు [illegible] ఉపన్యాసములతో మన తూలందమును తెలియచ్చుటలో మన ధర్మము పూర్తికాలేదు. మనము కార్యదక్షులమై వారు మనకొసంగిన సందేశములను అనుసరించి వాటిని విస్తరింపజేయుట మన కర్తవ్యము. ఈ మహాపురుషుల ఆధిక్యతను, వారి అమృతసందేశంలోని సత్యమును గ్రహింపలేనివారు ఆ పేరులు నేటికిని మన భరతఖండమున గలరు. అందుకు నిదర్శనము మన ప్రియబాపూజీ ఘోరహత్య. నేడు బాపూజీ మనమధ్య లేకపోయినా ఆయనసందేశమునన చెవులలో శ్రీగంటమ్మై మ్రోగుచున్నది. ఇటులనే అరుణాచలజ్యోతియు, అరవిందుని దివ్యసందేశము మనకు ఆత్మవికాసము నిచ్చుచున్నవి.

ఈ రుధిరప్రవంతమును మాతృహృదయము చూడజాలక భరతజాతి తన రూపమును దాలిచి ప్రార్థించుచున్నది. ఇకనైనా ఈశ్వర కృప మానవజాతిని తన దివ్యజ్యోత్స్నలోకి నడపించి పవిత్రభావములతో శాంతికళ్యాణ [illegible] గొంతెత్తి పాడగల శక్తిని ప్రసాదించుగాక!

"పాశ్చాత్యదేశములు శాంతికై మన సందేశములకు యెదురుచూచుచున్నవి. ఒకమూలనుండి స్వతంత్రపీఠికలు, మరియొకవైపునుండి అంతఃకలహముల వడగడ్డలు, అశాంతి, దారిద్ర్యము, స్వార్థపరత్వము, కక్షలు, వ్యేభ్యాచారము పలుపుచున్నవి. నేడు మనదేశములో యెంతో చిత్రమైన విభేదములు, అసహనము, కార్పణ్యం కన్పట్టుచున్నవి. ఈసమయములో, మనం అతి జాగరూకతతోను, సుహృద్భావముతోను, సత్యాహింసాది ధర్మసూత్రానుగుణంగాను మనం ప్రవర్తించవలెను. పీడితప్రజానీకం నేడు తిని తిండి, కట్టగుడ్డ, నిలువనీడలేక బాధ లనుభవించుచున్నారు. ఆ సమస్యాపరిష్కారవిషయములు మనలో ప్రతియొక్కరు యోచింపవలయును. సంపాదించిన స్వరాజ్యఫలితాన్ని ఈ పీడితప్రజానీకానికి అందుబాటైన నాడే భారతావని పునీతమై సంతృప్తిచెందును. బాపూజీ మనలను దీవించును.

"బాపూజీ దివ్యసందేశమును మూలమూలలకు అందించుటకు నిస్వార్థులైన దేశసేవికలు చాలా అవసరం.

"ధీరోదాత్తత, సద్గుణసంపన్నత, గలిగిన వీరులు, ఆదర్శమూర్తులైన నారీమణులున్న దేశములో పుష్పించెదరు. ఈ పరమసత్యమును, సాధనలోనికి తేవలయుననిన ప్రస్తుత స్త్రీలోకము చాలా సంస్కృతి చెందవలయును. అందుకు సాంఘిక, ఆర్థిక, రాజకీయాది రంగములందు స్త్రీలోకము హక్కు బాధ్యతలసమమును గ్రహింపవలయును. అందుకు మనమంతా పరిపూర్ణవిద్యావంతులమై మన మహిళాసంఘములద్వారా సంఘటితపడి కృషిచేయవలసియున్నది. ఆకృషికి మనలోనైక్యత, సహనము, సేవాభావము చాలా అవసరము.

"మీరందరూ కార్యదీక్షతో యిప్పటినుండియు పని ప్రారంభించి మహిళలకు పునయుక్తమగు నిర్ణయములు, తీర్మానములు చేయుదురని ఆశిస్తూ మీకు హృదయపూర్వకమైన సుస్వాగతమును అందించుచూ సెలవు పుచ్చుకుంటూ యున్నాను."

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షురాలు శ్రీమతి అయ్యదేవర బాలా త్రిపురసుందరమ్మగారు తమ అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు:

"మహిళోద్యమాలు అనుకున్నంత పనిచెయ్యలేక పోవడానికి కారణం మనలో ఐకమత్యం లేకపోవడమే అన్న విషయం మనం గ్రహించాలి.

"మనము విద్యలో కూడా చాలా వెనుకపడియున్నాము. అన్ని రుచులు అవుపాదులలోయున్నట్లు మన భావికాభ్యుదయం అంతా మన విద్య మీదనే ఆధారపడి యున్నది. ప్రతి తల్లి తన ఆడపిల్లకు విద్య చెప్పించిననాడే మన సంఘము అభివృద్ధి చెందును. చదువనూ, వ్రాయనూ అయినా నేర్చుకోవాలి. మహిళా సంఘాలు కూడా స్త్రీ విద్యకే పాటుపడాలి. గ్రంథాలయాలద్వారా స్త్రీలకు వయోజనవిద్య నేర్పించాలి

"మనకుకూడా పుట్టుకతోనే పురుషులతో సమానంగా ఆస్తిహక్కులు సంక్రమించాలి. అప్పుడు గాని మనం శక్తివంతులము కానేము. తరువాతనే యితరహక్కులను మనము పొందగలుగుతాము రాజ్యాంగపరిషత్తువారు హిందూ స్త్రీల ఆస్తిహక్కుల చట్టములకు కాలనియమములేకుండా వాయిదా వేసినందుకు ఖండించుచూ మనము మహిళా సంఘాలద్వారా ఆందోళనచెయ్యాలి.

"వయోజన వోటింగు వలన మనకేమి ఉపకారము జరుగదని నా అభిప్రాయం. మనకు ఆస్తిహక్కు పురుషులతోపాటు వస్తే యే స్థానానికైనా పోటీ చేయవచ్చును లేకపోతే ఏదో ఒక పార్టీలో చేరాలి. ఆ పార్టీవారంతా మెజారిటీకి మన వోటు వుపయోగించుకొని, మన హక్కుల మాట దగ్గర యెప్పటి అదే, కాండా చిల్లు, దేశముచిల్లు. కాశీశ్వరావుగారి వివాహుల చట్టమును ప్రవేశపెట చేసినమహనీయులకు మన కృతజ్ఞత చూపుచున్నాము.

"వరకట్నాలను గురించి యిదివరకు యెన్నో తీర్మానాలు చేశాము కాని ఆచరణలోకి ఒక్కటీ రాలేదు. వీటిని నిర్మూలించ వలయునంటే మహిళాసంఘాలే శ్రద్ధతీసికొనవలయును కాంగ్రెసు ప్రమాణపత్రంలాగ వరకట్నాలు పుచ్చుకొనే తల్లులకు మహిళాసంఘాలలో సభ్యత్వం లేకుండా యేర్పాటుచేయాలి

"సుప్రసిద్ధ ఆంధ్రుడైన పట్టాభిగారు రాష్ట్రపతిగా అయినందుకు చాలా ఆనందము, పట్టాభిగారు రాష్ట్రపతిగా వచ్చుట స్త్రీల ప్రత్యేక అదృష్టమునే చెప్పాలి. మహాత్ముని ఆజ్ఞలను శిరసావహించి పట్టాభిగారు మహాత్ముని ఆశయమైన స్త్రీల ఆర్థిక, సాంఘిక, రాజకీయాది సమాన హక్కులను మనకు లభింపజేయుదురని ఆశించుచున్నాము.

"మనమంతా ఐకమత్యంతో పరస్పర సహకారంతో సంఘాభివృద్ధికి పాటుపడదామని కోరుచున్నాను."

సభకు ఆంధ్రదేశంలోని పలుప్రాంతాలనుంచి ప్రతినిధులు వచ్చారు. వారిలో శ్రీమతులు కే. రామసుబ్బమ్మ, మంగపాక కమలమ్మ, నాళం సుశీలాదేవి, అన్నె రాజ్యం, త్రిపురనేని సాధువమ్మ, వెలుగూరి సుబ్బరత్నమ్మ, మహీనేని బసవపున్నమ్మ, మద్ది బాలా త్రిపురసుందరమ్మ, ఈడ్పుగంటి శ్యామలాదేవి, పర్వతనేని సంపూర్ణాంబ మోతే పద్మావతమ్మ, బులుసు ప్రకాశమ్మ, చుండూరి రత్నమ్మ, కంది నాగరత్నమ్మ, జ్ఞానాంబ, కమలమ్మ, గంగమ్మ, కారుమంచి శ్యామలాదేవి, వేదవల్లి తాయారమ్మ, చంద్రమతమ్మ, ఈదర సుబ్బమ్మ, సౌభాగ్యవతమ్మ, జవ్వాజి రత్నమ్మ, విజయలక్ష్మమ్మ గార్లు కూడా ఉన్నారు.

శ్రీమతి ఈడ్పుగంటి రత్నమాంబగారు రాష్ట్రమహిళా సంఘ నివేదికను సభ్యులకు సమర్పించారు.

సభ రాత్రి 8-30 లకు ముగిసింది.

మహాసభల రెండవనాటి కార్యక్రమం 18 వ తేదీ ఉదయం, జాతీయగేయాల, ఉపన్యాసాల పోటీలతో ప్రారంభమైంది. మధ్యాహ్నం ప్రతినిధుల సమావేశం, తీర్మానాల చర్చలు జరిగినవి. సాయంకాలం మహాసభకు శ్రీమతి అయ్యదేవర బాలా త్రిపురసుందరమ్మగారు అధ్యక్షత వహించారు. స్త్రీల హక్కులనుగూర్చి, ఆ హక్కులను సాధించుకోవడానికి చెయ్యవలసిన ఆందోళనలను గురించి పలువురు ఉపన్యసించారు.

శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మగారు బాలికలకు వ్యాయామం నేర్పించాలని, ప్రతి స్త్రీ వార్తాపత్రికలను చదివి, పల్లెటూళ్ళలోని మహిళామణులకు దేశకాలపరిస్థితులను తెలియజెప్పాలనీ చెప్పారు.

శ్రీమతి రాజ్యం సిన్హాగారు స్త్రీల ఆర్థికపరిస్థితులనుగూర్చి ముచ్చటిస్తూ, ఆర్థికంగా స్త్రీలు ఎవరిమీద ఆధారపడివుండరాదని, ఆస్తిలో స్త్రీకి వారసత్వపుహక్కు ఉండాలని, ఇది వచ్చిననాడు వరకట్నాల వివాదం నశించిపోగలదనీ ఉపన్యసించారు.

శ్రీమతి కే. రామసుబ్బమ్మగారు తల్లిదండ్రులు ఆడపిల్లలను, మొగపిల్లలను సమానంగా చూచి విద్యగరిపాలని చెప్పారు.

శ్రీమతులు వేదవల్లి తాయారమ్మ, చుండూరి రత్నమ్మ, ఈదర జయలక్ష్మి సౌభాగ్యవతమ్మగారు కూడా మాట్లాడారు.

శ్రీమతి కవిగొర్ల జనార్దన గుప్తగారి సతీమణిగారు మరి ఇద్దరు నారీమణులు వ్యాయామ ప్రదర్శనాలను, ఆసనాలను వేసి చూపించారు. శ్రీ కమ్ముల అప్పన్నగారు ఆసనాల విశిష్టతను గూర్చి విశదీకరించారు.

తీర్మానాలు

మహాసభలో దిగువ తీర్మానాలు ఆమోదింపబడినవి.

డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు రాష్ట్రపతి కావడంవల్ల ఆంధ్ర రాష్ట్రం సత్వరం సిద్ధించ గలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ కళా వెంకట్రావుగారిని నాసే మద్రాసు రెవిన్యూమంత్రిగా స్త్రీని నియమించ వలసిందిగా ప్రధానిని కోరారు.

వచ్చే ఎన్నికలలో మహిళా సంఘాలు తరఫున అభ్యర్థులను నిలబెట్టాలనీ, అప్పుడు స్త్రీ ఓటర్లు ఏ పార్టీలోను చేరక, మహిళాసంఘం నిలబెట్టిన అభ్యర్థులకే ఓట్లు ఇవ్వాలనీ కోరారు.

రాజ్యాంగ పరిషత్తువారు హిందూస్త్రీల ఆస్తిహక్కుల చట్టాన్ని కాలనిర్ణయంలేకుండా వాయిదా వేసినందున గర్హించారు.

విద్యావతులైన స్త్రీలు లభించినప్పుడు తప్పక ఉద్యోగాలు అన్ని శాఖలలో యిప్పించగలందులకు ప్రభుత్వాన్ని అర్థించారు.

ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘాలలో రాగల వివాదాలను అఖిలభారత మహిళాసభవారి తీర్పునకు పంపకుండా పంచాయతీ తీర్పుద్వారా పరిష్కారం చేసుకోవడం గౌరవప్రదమని సూచిస్తూ ఈ సూచనను ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం నియమావళిలో చేర్చవలసిందిగా ఆంధ్రరాష్ట్ర మహిళాసభవారిని కోరారు.

రాబోయే ఎన్నికలలో ప్రతిజిల్లాలోను స్త్రీలు కూడా హెచ్చుగా ఎన్నిక కావడానికి అవకాశం కల్పించవలసిందిగా కాంగ్రెస్‌పార్టీకి విజ్ఞప్తి చేశారు.

స్త్రీలకు ప్రతిజిల్లాలోను ఆధునిక పద్ధతులతో ఒక తరగతులను సెకండరీ ట్రెయినింగ్ గరల్స్ స్కూలును స్థాపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

పల్లె స్త్రీల సహాయార్థం వెంటనే శ్రీమతి కస్తూరిబా గాంధీ నిధినుంచి ప్రసూతాలయాలను నిర్మించవలసిందిగా కోరారు.

నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. శ్రీమతి అయ్యదేవర బాలా త్రిపురసుందరమ్మగారిని అధ్యక్షురాలుగా శ్రీమతులు, ములుపూరి చుక్కమ్మ, సి. హెచ్. చంద్రవతమ్మ, చుండూరు రత్నమ్మ, కే. రామసుబ్బమ్మగార్లను ఉపాధ్యక్షులుగాను, శ్రీమతి, ఈడ్పుగంటి రత్నమాంబగారిని కార్యదర్శినిగాను, శ్రీమతులు ఎటుకూరు సుబ్బరత్నమ్మ, వేదవల్లి తాయారమ్మ గార్లను సహాయ కార్యదర్శినులుగాను శ్రీమతి కలగర పిచ్చమ్మగారిని కోశాధికారిణిగాను, శ్రీమతులు, రాజ్యంసిన్హా, అన్నపూర్ణమ్మ, త్రిపురనేని సాధువమ్మ, ఈదర సుబ్బమ్మ, పెద్దాడ సరస్వతమ్మగార్లను స్థాయిసంఘ సభ్యులుగాను ఎన్నుకున్నారు.

"దేహి" అని ఆంధ్రరాష్ట్రాన్ని అర్థించడం ఆంధ్రజాతికి సిగ్గుచేటు: మద్రాస్ సభలో శ్రీ బులుసు సాంబమూర్తిగారి ప్రసంగం

మద్రాసు, జనవరి 17—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రంగాగారి ఆదేశాన్ని అనుసరించి మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంఘ యాజమాన్యాన 16 వ తేదీని చెన్నపురి ఆంధ్ర మహాసభలో శ్రీ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభకు ప్రముఖులు పలువురు హాజరైనారు.

డాక్టర్ కే. వి. స్వామిగారు సభను ఏర్పాటు చేసిన కారణాలను తెలియజేశారు.

శ్రీ డి. నరసరాజు (అడ్వకేటు) గారు ప్రసంగిస్తూ రాష్ట్ర స్వపరిపాలనకు ఆమోదించిన ప్రస్తుత రాజ్యాంగంలో భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రాన్ని విసర్జించడమంటే కాంగ్రెస్ ముఖ్య సిద్ధాంతాలను విసర్జించడమే నన్నారు.

లెఫ్టినెంట్ కర్నల్ శాస్త్రిగారు తమ ఉపన్యాసంలో చెన్నరాష్ట్ర రాజకీయాలను పరికించినచో భాషారాష్ట్ర విభజన జాతి సమైక్యానికి భంగం కలిగించదని తెలియగలదని చెప్పారు.

శ్రీయుతులు నేతి చలపతి, టంటుటూరి నరసింహారావు, రామచంద్రుని వెంకటప్ప, అయ్యదేవర కాళేశ్వరరావుగార్లు థార్ కమిటీ నివేదికను విమర్శిస్తూ ప్రసంగించారు.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు మాట్లాడుతూ, జయపూర్ కాంగ్రెస్ మహాసభలో నియమింపబడ్డ ఉపసంఘం నివేదిక ప్రచురించబడేవరకు తానేమి మాట్లాడదలచుకోలేదనీ "తరువాత మీరున్నారు, నేనున్నాను, ప్రజలున్నారు; ఏమిచేయాలో అప్పుడు ఆలోచించుకుందాము." అని అన్నారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు మాట్లాడుతూ ఇంత ప్రతుకు ప్రతికి రాష్ట్రం కావాలని నెహ్రూ వద్దకో, పటేల్ వద్దకో "దేహి" అని యాచించడం తనకు అభిమతంకాదనీ, అగ్రనాయకులకు హృదయ పరివర్తనం కలిగేలాగ భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకై ఏ గోదావరిగట్టునో గుడ్డపరచుకొని రాష్ట్రం వచ్చేవరకూ నిరశన వ్రతం పూనడం ఉత్తమంగా కనబడుతున్నదనీ అన్నారు.

డాక్టర్ కే. వి. స్వామిగారి అభివందనాలతో సభ ముగిసింది

విస్సాకోడేరులో

విస్సాకోడేరు, జనవరి 17—

ఆచార్య రంగాగారి ఆదేశానుసారం నిన్న రాత్రి 8 గంటలకు రైతు కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ చిన్నంరాజు సుబ్బరాజుగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర దినోత్సవం జరుపబడింది. థార్ కమిటీ నివేదికను ఖండిస్తూ, ఆంధ్రరాష్ట్ర సిద్ధికి సూచనలుచేస్తూ శ్రీ దండు వెంకట్రాజు (గ్రామ రైతు కాంగ్రెస్ సంఘ కార్యదర్శి)గారు ప్రసంగించారు. శ్రీ పెన్మెత్స వెంకట్రామరాజుగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

నెల్లూరులో

నెల్లూరు, జనవరి 17—

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన నిన్న సాయంత్రం తిప్పరాజువారి సత్రంవద్ద శ్రీ వేమూరు లక్ష్మయ్యగారి యాజమాన్యాన సభ జరిగింది. వెంటనే ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు శ్రీ వి. శేషురెడ్డిగారు ఉపన్యసించారు.

నిడదవోలులో

నిడదవోలు, జనవరి 17—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ఆచార్య రంగాగారి ఆదేశాన్ని అనుసరించి, 16 వ తేదీని నిడదవోలు హరిజనపేటలో శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సమావేశంలో, థార్‌కమిటీ నివేదికపట్ల అసమ్మతిని తెలియచేస్తూ, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సిద్ధాంతం ప్రకారం వెంటనే ఏర్పాటు చెయ్యవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని ఆలిండియా కాంగ్రెసు కార్యవర్గాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

హరిజనులకు ప్రత్యేక నియోజకవర్గం

అనర్థదాయకమని భగత్ అమీన్‌చంద్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 20—

హరిజనులకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని కోరడం దేశానికి హానికరమేకాక, హరిజనులకుకూడా అనర్థదాయకమని అఖిలభారత హరిజన్ లీగ్ కార్యదర్శి శ్రీ భగత్ అమీన్‌చంద్ ప్రకటించారు

ప్రత్యేక నియోజకవర్గాలంటే హరిజనులలో నూటికి 80 మందికి ఏమీ తెలియదని, హిందూ సంస్థలో అభిన్నభాగంగా వుండాలనే వారి వాంఛితమని భగత్ పై ప్రకటనలో వివరించారు. ప్రత్యేకస్థానాలు, నియోజక వర్గాలు కోరేవారు హరిజన శత్రువులని, హరిజన సంఘం పేరుతో వారు రాజకీయాలబేరం కొనసాగిస్తున్నారనీ అన్నారు.

హరిజనుల ఆర్థిక పరిస్థితి చక్కబరచడానికి, నిర్బంధ విద్యావిధానం అమలుపరచడానికి ప్రయత్నాలు జరగాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తొలిసారిగా హరిజన సభ్యుని నియమించినందుకు అమీన్‌చంద్ రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారిని అభినందించారు.

కాన్పూర్‌లో జనవరి 28 వ తేదీన ప్రారంభమయ్యే కిసాన్ మహాసభ రజతోత్సవాలకు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అధ్యక్షత వహిస్తుంది.

హిందీ పరీక్షా ఫలితాలు

మద్రాసు, జనవరి 20—

దక్షిణభారత హిందుస్తానీ ప్రచారసభవారు జరిపిన మధ్యమ, రాష్ట్రభాషపరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టర్ నంబర్లు ఇవి:

చెన్నపురి

మధ్యమ

I Class: 5608 14 21 44 48.
5726 27 29 44 65 72 83 91 92.
5841 43 and 65.
II Class: 5607 10 to 13 15 to 20 23 to 25 35 36 40 41 45 47 50 56 to 58 60 65 67 to 75 77 78 80 82 84 to 86 88 to 91 94 96 98
5704 11 13 14 16 to 21 23 to 25 28 31 34 35 39 42 48 53 58 60 62 64 67 70 71 74 to 78 80 81 85 89 96 97.
5800 20 24 27 to 30 34 to 36 39 48 50 55 56 58 61 63 66.
6045 46 and 6052.

రాష్ట్రభాష

Passed First Class: 1603 05 29 32 39 47 64 and 65.
Passed in Second Class: 1599 to 1602 07 09 12 15 18 19 23 to 25 27 30 33 35 38 40 41 44 48 50 to 52 54 57 to 60 62 63 67 to 70 72 and 76.

ఆంధ్ర

First Class: 4253 54 60 80 84 85.
4324 to 26 30 31 37 99.
4424 50 51 52 58 81 82 97 99.
4500 09 23 53 68 70 71 74 84 93.
4615 64 65 69 92.
4701 18 31 to 34 46.
4804 12 15 27 41 42 49 58 61 78 89.
4913 14 16 39 67 76 78 79 85.
5027 39 56 75 to 77.
5103 26 54 55 67.
5220 47 69 82.
5335 36 72 90.
5544 64.
6032.
Second Class: 4232 34 36 to 38 41 to 46 49 50 52 55 57 58 61 63 65 to 68 71 to 74 77 78 83 86 to 89 91 92 94 99.
4300 01 03 to 08 11 13 14 17 18 21 32 34 36 42 44 to 46 51 53 to 55 58 62 63 65 69 72 75 to 80 82 to 86 89 91 92. 94 to 96 98
4400 04 to 07 18 to 23 25 to 33 38 40 41 43 44 46 to 49 56 57 59 68 71 to 73 76 77 79 80 83 88 91 to 96 98.
4501 02 05 to 07 12 15 17 20 21 29 30 32 36 37 39 47 to 49 51 59 61 62 66 67 69 72 73 82 85 to 91 93 to 95 97 to 99.
4600 to 05 07 to 09 11 to 14 16 18 21 to 24 26 29 30 36 38 to 42 44 46 49 50 57 59 61 63 70 76 79 85 86 90 95 96 98.
4700 02 03 05 07 09 11 13 to 17 21 22 25 55 to 59 61 62 65 to 67 71 to 77 79 80 85 90 91 93 94 99
4800 02 03 05 07 13 17 18 20 22 to 24 26 28 to 30 32 33 35 to 38 46 to 48 50 53 59 60 64 73 76 77 79 81 82 90 93 94 98 99.
4900 to 03 06 07 17 19 21 22 26 to 28 30 33 34 36 38 40 to 47 51 to 54 57 58 65 70 to 72 80 82 86 87 91 92 94 95 98.
5001 14 18 to 20 23 to 26 36 38 41 42 44 to 46 49 51 53 57 60 62 to 64 66 67 70 to 72 74 78 to 80 82 to 88 90 91 93 95 to 98.
5101 05 to 07 11 to 14 16 20 21 23 27 28 30 to 32 34 37 to 40 42 to 44 47 to 50 53 56 58 63 to 65 68 74 75 77 78 82 85 87 to 94 96 to 99.
5200 02 to 08 10 to 15 18 19 22 23 26 27 33 34 36 37 40 45 46 48 50 53 56 63 to 65 68 70 78 to 80 87 89 99.
5301 04 to 06 09 11 12 13 15 19 20 22 23 25 27 28 31 32 34 37 to 39 42 43 47 48 55 56 62 65 to 71 74 77 to 81 83 to 89 91 93 95 96 98 99.
5400 02 05 09 11 to 13 15 31 to 32 47 to 53 55 to 57 59 to 61 64 67 71 74 75 79 81 85 90 92 to 97 99.
5500 to 04 06 to 10 12 15 to 17 21 22 24 25 27 29 30 34 36 39 42 43 45 47 48 51 52 54 55 57 58 60 62 68 74 75 79 84 85 87 88 90 91 93 to 95.
5600 01 04.
5892 97
6026 27 31 33 35 36 42 43 48 54 55 58 and 59.

రాష్ట్రభాష

First Class: 1292 1340 42 1405 08 and 1570.
Second Class: 1212 to 14 15 17 21 25 29 37 46 48 52 54 56 57 59 61 63 64 67 69 to 74 76 to 79 81 84 86 93 to 95 98 99.
1307 10 11 15 19 21 22 25 26 to 29 35 37 39 41 43 48 to 51 54 to 56 61 65 66 69 to 72 78 80 to 83 88 89 91 93 97 99.
1400 02 06 07 09 10 11 13 16 18 21 to 23 26 28 to 31 33 34 36 37 39 40 43 45 46 48 50 to 52 56 to 58 65 67 68 70 71 74 to 84 86 to 94 97 99.
1502 04 08 to 10 12 14 to 17 19 20 24 26 27 33 36 43 48 to 50 52 54 to 56 59 to 61 63 64 67 to 69 74 76 77 80 85 86 89 93 97.
1740 43 44 50 and 51.

విపణి వీధి

సవరసు రేటు

మద్రాసు, జనవరి 21—

	అమ్మకం వన్ను	రు. అ. పై.
సవరం దిల్లరధర		74 18.0
పొల్లా బంగారం		116 0.0
మూసా బంగారం		114. 0.0
వెండి వందతులాలు		182. 0.0
వెండి తులం		1-13.0

• వేరుశెనగ గింజలు

(531 వీసెలు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర		149. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	321. 0.0	321. 8.1

కొబ్బరినూనె

(39 వీసెలు) గంటబ్బి 1 కి	33.6.9	34. 0.0

పంచదార

(2 ఆంధర) "కాన్‌పూర్"	90.0.0	93. 0.0
(చిల్లర ధర) వీసె 1-4		1. 5.0

ఆముదం

(500 వీసెలు) బారువ	335. 0.0	340 .0.0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, జనవరి 20—

నేటి ఓపెనింగు	32,72
నేటి క్లోజింగు	32,71

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ అష్టమి శనివారం జనవరి 22-వ తేదీ

అష్టమి ఉదయం 7-2 గంటలవరకు
నవమి తెల్లవారి 6-37 గంటలవరకు
స్వాతి నక్షత్రం సాయంత్రం 5-16 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 10-46 నుంచి 12-20 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[ఆదివారం, జనవరి 23]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 "రంగస్థలం" పాటలు—ఎం. బుచ్చన్న శాస్త్రి. 7-30 "నవ్వు పువ్వులు" 8-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8-15 వాద్యసమ్మేళనం, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 వీణ: చెంబ్రోలు వెంకటశాస్త్రి, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి: (రికార్డులు.) 6-30 గ్రామస్థుల కార్యక్రమం: (మద్రాసునుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు. 7-30 బహురూపం, (రికార్డులు) 7-45 వీణ: చెంబ్రోలు వెంకటశాస్త్రి. 8-0 గంటలకు గాత్రపాట: క్రోవి సత్యనారాయణ, 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 "గీతావళి:" ఎం. బుచ్చనశాస్త్రి, 9-30 శారావరం, (రికార్డులు.) 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

311-3 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం. 7-10 రికార్డులు, 7-30 సినిమా రికార్డులు, 8-15 సినిమా రికార్డులు, 9 గంటలకు వాద్యసంగీతం (రికార్డులు). • మధ్యాహ్నం 1 గంటకు రేడియో ఆర్కెస్ట్రా, డి. కె. జయరామన్ పాటలు. 1-40 శ్రోతలుకోరిన రికార్డులు, 2-5 వీణ: నిలయ విద్వాంసులు, 2-15 ఆట విడుపు 3 గంటలకు వేణుగానం: టి. కె రాధాకృష్ణన్, 4 గంటలకు సినిమా రికార్డులు, సాయంత్రం 5-30 గాత్రపాట: ఎం. వైద్యనాథన్, 6-20 గాత్రపాట: జయలక్ష్మి, జగన్నాథన్. 6-45 గాత్రపాట: ఎస్. రాజగోపాలన్, 7-15 రికార్డులు. 7-45 గాత్రపాట: ఎస్. ఎ. సుందరం, 8-30 పిడేలు: టి. ఎన్. శివరామయ్య.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 చెంబయి వైద్యనాథ అయ్యరి (రికార్డులు.)

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

[illegible] 0.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 తెలుగులో వార్తలు: 7-30 నాటిక, 8-30 విశ్వనాథరావు సత్యనారాయణ (రికార్డులు). 9-0 గాత్రపాట: కే. ఎస్. చంద్రశేఖరయ్య, 10-10 సినిమా రికార్డులు.

సభలు: సమావేశాలు

19 వ భూమి తనఖాబ్యాంకుల సమావేశం చెన్నపురి మైలాపూరు లజ్‌రోడ్డువద్ద బ్యాంకి ఆవరణలో ఈ నెల 29 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ని. ఎస్. రత్నసభాపతి మొదలియార్ అధ్యక్షతను జరుగుతుంది. మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

నెల్లూరు మండలోపాధ్యాయ పండితపరిషత్తు 9 వ మహాసభ ఈ నెల 23 వ తేదీ సాయంత్రం 3 గంటలకు కావలిలోని బోర్డుహైస్కూలులో శ్రీ డి. లక్ష్మీనరసింహం పంతులుగారి అధ్యక్షతను జరుగుతుంది డివిజనల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఏ. పద్మనాభరెడ్డిగారు సభను ప్రారంభిస్తారు. నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి. లక్ష్మీనారాయణ శాస్త్రిగారు 'విద్యావిధానంలో సంస్కృతభాషా స్థానం' అనే విషయాన్ని గురించి ఉపన్యసిస్తారు.

బందరులోని "ఫ్రెండ్స్ యూనియన్" పంచమ వార్షికోత్సవం ఈ నెల 25 వ తేదీ సాయంకాలం 5 గంటలకు యూనియన్ కార్యాలయంలో శ్రీ కోలవెన్ను రామకోటేశ్వర రావుగారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ కాశీనాధుని పూర్ణ మల్లికార్జునుడుగారు పతాకోత్సవం చేస్తారు. శ్రీ కొల్లిపర వెంకటరమణయ్య నాయుడుగారు సభను ప్రారంభిస్తారు.

"డర్బన్ కల్లోల బాధ్యత మలాన్ ప్రభుత్వానిదే"

—నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ తీర్మానం

డర్బన్, జనవరి 20—

డర్బన్‌లో ప్రవహించిన రక్తప్రవంతులకు ప్రధానంగా బాధ్యత వహించవలసింది దక్షిణాఫ్రికా ప్రభుత్వమేనని స్పష్టంగా వివరిస్తూ నేటాల్ భారతీయ కాంగ్రెసు నేడొక ప్రకటన చేసింది.

కలహాలు ప్రారంభంకాగానే పోలీసులు తగు చర్య తీసుకొనివుంటే ఇంతగా రక్తపాతం జరిగివుండేది కాదని వివరిస్తూ, పోలీసులు తగు చర్య తీసుకోకపోవడంవల్లనే ప్రజలలో భయాందోళనలుకూడా ప్రబలిపోవడం జరిగిందని ఈ ప్రకటనలో నేటాల్ కాంగ్రెసు పేర్కొన్నది.

ప్రశాంతంగా వుండవలసిందని భారతీయులకు, ఆఫ్రికన్‌లకు కూడా వినతిచేస్తూ, సాధ్యమైనంతగా పోలీసు బందోబస్తును ఎక్కువ చేయవలసిందని ప్రభుత్వాన్ని ఈ ప్రకటనలో భారతీయ కాంగ్రెసు అర్థించింది.

దక్షిణాఫ్రికా జాతివివక్షణవిధానం ఎంతటి దుష్ఫలితాలకు దారితీసిందో వివరిస్తూ ఈ ప్రకటనలో ఇలా పేర్కొనబడింది:—

"అనేక జాతులు గల దక్షిణాఫ్రికాలో శ్వేతజాతులకు చెందనివారందరిని రాజకీయంగా అణగద్రొక్కడానికి శ్వేతజాతులు అవలంబిస్తున్న జాతివివక్షణవిధానం ఫలితమే ఈ మహాదారుణమైన కల్లోలం. దక్షిణాఫ్రికాలోని జనసంఖ్యలో అయిదింట నాలుగువంతులవరకు వున్న శ్వేతేతరజాతులవారి రాజకీయ హక్కులను విధ్వంసంచేయడంగా అణగద్రొక్కుతూ వున్న మలాన్ ప్రభుత్వం దాని విధానం ఫలితమేమిటో దేశానికి చవిచూపించింది. ప్రభుత్వమే జాతివిద్వేషాన్ని ప్రచారంచేయడంచేత అన్ని జాతులకు ప్రమాదం సంభవించే సంక్షోభపరిస్థితి ఏర్పడింది. జాతి విద్వేషాన్ని ప్రచారంచేయడంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ప్రధాన సాధనంగా పరిణమించింది భారతీయ వ్యతిరేక ప్రచారమే. ఇప్పటికే అతి స్వల్పంగా వున్న తమ హక్కులు పూర్తిగా హరించుకుపోయే ప్రమాదం కానవచ్చేసరికి నిరాశోపహతులైన ఆఫ్రికనులు ఒక్కసారిగా భారతీయులపై విరుచుకొని పడ్డారు.

తక్షణం పరిస్థితులను అదుపులోనికి తేవడమే భారతీయ ఆఫ్రికన్ జాతినాయకుల ప్రధానకర్తవ్యమని వివరిస్తూ, ప్రతిహింసా విధానానికి దిగవద్దని భారతీయులకు హెచ్చరించి, కల్లోలిత ప్రాంతాలలో పర్యటనచేసిన మంత్రులు ఇంతవరకు భారతీయ ఆఫ్రికన్ నాయకులతో సంప్రదించకపోవడం వారి వైఖరికి ప్రబల నిదర్శనమని, శ్వేతజాతులు పరస్పర సహకారంతో అహింసాయుత మార్గాలద్వారా కృషిచేసినప్పుడే వాటికి విముక్తి కలుగగలదనికూడా ఈ ప్రకటనలో నేటాల్ కాంగ్రెసు హెచ్చరించింది.

శ్వేతజాతుల దుష్ప్రచారం

జోహన్స్‌బర్గ్, జనవరి 20—

దక్షిణాఫ్రికా రక్షణసమితి తరపున భారతీయులపై విద్వేషాన్ని రెచ్చగొట్టుతూ ప్రచురించబడిన కరపత్రాన్ని నిరసిస్తూ దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్‌కు ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెసు ఆక్షేపణ తెలియజేసింది. ఈ కరపత్రం జనవరి 29వ తేదీన యూరోపియనుల సమావేశం జరగనున్నట్లు ప్రకటిస్తూ భారతీయులపై రెచ్చగొడుతున్న విద్వేషాన్ని వివరిస్తూ అనేకమంది దక్షిణాఫ్రికా నాయకులకుకూడా ఈ ట్రాన్స్‌వాల్ కాంగ్రెస్ ఈ సంగతి తెలియజేసింది.

దక్షిణాఫ్రికాలో ఒక్క భారతీయ పురుగైనా లేకుండా చేయడమే లక్ష్యంగా దక్షిణాఫ్రికా రక్షణ సమితి ఏర్పడింది. ఇంతవరకు భారతీయ వర్తకుల పట్ల బహిష్కరణోద్యమాన్ని మాత్రమే ఇది అమలుజరుపుతున్నది.

మణిలాల్‌గాంధి కుటుంబం

సురక్షితంగానే వున్నదట

న్యూఢిల్లీ, జనవరి 20—

డర్బన్‌లో కల్లోలాలు జరిగినా శ్రీ మణిలాల్ గాంధి కుటుంబంలోని సభ్యులందరు క్షేమంగానే వున్నారని ఇక్కడికివచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. మణిలాల్‌గాంధి భార్య "ఇండియన్ ఒపీనియన్" పత్రికను నిర్వహించడమే కాకుండా తనకుమార్తెతో కలిసి బాధితులకు తోడ్పడుతున్నదనికూడా తెలుస్తున్నది.

పీటర్‌మారిట్జ్‌బర్గ్‌లో ఇంకా సంఘర్షణలు

పత్రికా కార్యాలయోద్యోగులపై ఒకదాడి

డర్బన్, జనవరి 20—

గతరాత్రి ఒక ఆఫ్రికన్ హోస్టల్ ముందు రాళ్లరువ్వడం సంభవించగా అక్కడ చేరిన 200 మంది ఆఫ్రికనులు చెదరిపోవడానికి నిరాకరించగా, సాయుధ మోటార్‌తో పోలీసులు వచ్చేసరికి వారు వెళ్ళిపోయారు.

ఈ సందర్భంలో 20 మంది ఆఫ్రికనులను పోలీసులు అరెస్టుచేశారు.

యూరోపియన్‌కు దెబ్బ

నేటి ఉదయం స్వతంత్ర పత్రిక "నెటాల్ విట్‌నెస్" కార్యాలయంలోనికి ఒక ఆఫ్రికన్ దూరి అక్కడ పనిచేస్తున్న ఒక భారతీయుని కత్తితో పొడిచి పారిపోతూ, దారిలో అడ్డంవచ్చిన యూరోపియన్ సూపర్‌వైజర్‌ను ఇనపసుత్తితో మోదాడు. అతడు ఆ సూపర్‌వైజర్ వైద్యాలయానికి గత్తుతూ వెళ్లి పోలీసువారికి దొరికిపోయాడు.

మొత్తంమీద పీటర్‌మారిట్జ్‌బర్గ్‌లో ఈ కల్లోలం సందర్భంగా ఒక ఆఫ్రికన్ మరణించినట్లు, భారతీయులు, ఆఫ్రికనులు మొత్తంమీద 89 మందికి గాయాలు తగిలినట్లు ప్రకటించబడింది.

అల్లర్లకు దిగవద్దని ఆదిమవాసులకు ఆఫ్రికన్ కాంగ్రెసు వినతి

జోహానెస్‌బర్గ్, జనవరి 20—

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎ. యస్. జూమా గతరాత్రి ఒక ప్రకటన చేస్తూ డర్బన్‌లో జరిగిన కల్లోలాలవంటి కల్లోలాలలో పాల్గొనవలదని దక్షిణాఫ్రికాలోవున్న ఆఫ్రికనులందరికి విజ్ఞప్తి చేశారు. ఆఫ్రికన్ ప్రజలలో విద్వేషాన్ని రేకెత్తించి స్వార్థరాజకీయ ప్రయోజనాలను సాధించాలనుకునేవారి ఎత్తులకు లోబడవద్దని కూడా ఈయన విజ్ఞప్తిచేశారు.

ఈ ఉభయ వర్గాలమధ్య తిరిగి కల్లోలాలకు దారితీయగల సంఘటనలు జరగకుండా భారతీయులందరు నిగ్రహంతో ప్రవర్తించేటట్లు చేయవలసిందని భారతీయ నాయకులందరికి ఆఫ్రికన్ కాంగ్రెసు కార్యవర్గంకూడా విజ్ఞప్తిచేసింది.

ఈ పరిస్థితులలో ఒక రౌండ్‌టేబుల్ సమావేశం జరపడం మంచిదని ఈ కార్యవర్గం సూచించింది. ప్రభుత్వం ఇంతవరకు అవలంబిస్తూవచ్చిన జాతి విద్వేష విచక్షణ విధానాన్ని వెంటనే మార్చుకోవలసిందని ప్రభుత్వానికి కూడా ఈ కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

దక్షిణాఫ్రికాలో శ్వేతజాతులకు శ్రీ మణిలాల్‌గాంధి హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 20—

దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న ఇరవై లక్షల మంది శ్వేతజాతి ప్రజలు తాము ఇంతవరకు అవలంబిస్తున్న జాతి విద్వేష విధానాన్ని, భారతీయులకు వ్యతిరేకంగా ఆఫ్రికా ఆదిమవాసులను రెచ్చగొట్టే పద్ధతులను మార్చుకోకపోతే డర్బన్ కల్లోలాలకుమించిన ఘోరాతిఘోరమైన విపత్తులకు వారు గురికావలసి వస్తుందని "ఇండియన్ ఒపీనియన్" పత్రికాసంపాదకుడు శ్రీ మణిలాల్ గాంధి నిన్న సాయంత్రం ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెసు సంఘం అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ యూరోపియనులందరికి హెచ్చరించాడు.

శ్రీ మణిలాల్ గాంధి ఇంకా ఇలా అన్నాడు: "నేడు ప్రవహించినది మన భారతీయ సోదరుల రక్తమే కావచ్చు. కాని, శ్వేతజాతులవారు సకాలంలో మేల్కొని తొందరగా జాగ్రత్తపడి తమ పద్ధతులను మార్చుకోకపోతే తప్పకుండా రేపు వచ్చేది వాళ్ళవంతు మాత్రమే."

ఇండియానుంచి దక్షిణాఫ్రికాకు వెళ్ళిన అనేకమంది బ్రిటిష్ సివిలియన్ ఉద్యోగులు "విభజించి పాలించు" అనే పాత పద్ధతులనే అవలంబించి భారతీయులకు వ్యతిరేకంగా విషప్రచారం చేస్తున్నారని శ్రీ మణిలాల్ గాంధి వివరించాడు.

దక్షిణాఫ్రికాలో భారతీయులకు ఆదిమ వాసులకుమధ్య ఒకవంక, హిందువులకు ముస్లిములకు మరొకవంక విద్వేషాన్ని రెచ్చగొడుతూ, "నేటాల్ మెర్క్యురీ" పత్రికలో ఇష్టం వచ్చినట్లు వ్రాస్తున్నారని శ్రీ మణిలాల్ గాంధి ప్రకటించాడు.

దక్షిణాఫ్రికాలో ఆదిమవాసులు కొల్లగొట్టి, వారిని అనేకవిధాల అవమానించి, శ్వేతజాతులవారు జాతివిచక్షణ విధానాన్ని అనుసరిస్తూ వచ్చారని వివరించడంకోసం శ్రీ మణిలాల్ గాంధి తన ప్రసంగక్రమంలో అనేకమంది ఆఫ్రికన్ నాయకులు చేసిన ప్రకటనలను ప్రస్తావించాడు.

ఆఫ్రికాలో ఆదిమవాసులైన ఈ ప్రజలు భారతీయులను ఎప్పుడు ద్వేషించలేదని, భారతీయు...

(మిగతా 4 వ కాలంలో)

జాస్తి కృష్ణమూర్తి



రెమ్మనపూడి గ్రామం, గుడివాడ తాలూకా కృష్ణాజిల్లా వయసు ఇప్పటికి 30 సంవత్సరాలు 5 అడుగుల 8 అంగుళాలు ఎత్తు ప్పుర. ఇంటర్‌మీడియేట్ ప్యాసైనాడు. 1940 ఆగస్టు నెలలో ఇల్లువదలి పోయినాడు.

"కృష్ణమూర్తీ! నీ భార్య నీవు మరలివస్తావనే ఆశతో ఇన్ని సంవత్సరాలు దుఃఖాన్నిభరించి కడు దీనస్థితిలో జీవిస్తున్నది. కాబట్టి నీవు వెంటనే ఇంటికివచ్చి ఆమెకు జీవితానందం చేకూర్చాలి".

ఈ కృష్ణమూర్తి జాడలు ఎవరికైనా తెలిస్తే వారు ఈ క్రింది విలాసానికి తెలియజేయాలని కోరుతున్నాను.

యార్లగడ్డ అంకినీడు,
పెనుమత్స, చోరగుడిపోస్ట్,
గన్నవరంతాలూకా, కృష్ణాజిల్లా

బర్మాలో అతి విషమస్థితి

థాకిన్ నూ మంత్రివర్గం రాజీనామా

ప్రతిపక్ష నాయకులతో మాజీ ప్రధాని సమాలోచన

రంగూన్, జనవరి 20—

బర్మా ప్రధాని థాకిన్ నూ నేడు తన మంత్రివర్గం రాజీనామాను బర్మా అధ్యక్షునికి సమర్పించాడు.

సాధ్యమైనంత తక్కువమంది సభ్యులతో కొత్త ప్రభుత్వాన్ని త్వరలోనే థాకిన్ నూ నిర్మించ నున్నాడట.

దేశమంతటా పరిస్థితులు అల్లకల్లోలంగా వుండడంచేత, రాజీనామా చేయడానికి మంత్రివర్గం నిర్ణయించినట్లుగా అధికార ప్రకటనలో వివరించబడింది.

15 రోజులనుంచి సరిహద్దు ప్రాంతాలలో పర్యటనచేసి గతరాత్రియే ప్రధాని థాకిన్ నూ ఇక్కడికి వచ్చాడు. ప్రధాని తిరిగివచ్చిన వెంటనే దేశంలో వ్యాపించివున్న "ప్రమాద" పరిస్థితిని గురించి చర్చించడానికి మంత్రివర్గం సమావేశమైంది.

ముఖ్యంగా ఈ క్రింది నాలుగు సమస్యలను గురించి మంత్రివర్గం చర్చించింది:—

(1) దక్షిణ బర్మాలో కరెన్-బర్మీస్ జాతుల మధ్య విద్వేషం హెచ్చుపెరిగి పోతూవుండడం;

(2) బర్మా ప్రభుత్వానికి, "వైట్-బాండ్" (కమ్యూనిస్టు) వామపక్షానికి రాజీ కుదర్చడం;

(3) ముంచుకొని వస్తున్న ఆర్థిక ప్రమాదాన్ని తప్పించడానికిగాను ఖర్చు తగ్గించుకోవడం;

(4) కరువుభత్యం తగ్గించినందుకు నిరసనగా దేశమంతటా సమ్మె సాగించడానికి ప్రభుత్వోద్యోగులు నిర్ణయించడం.

నేడు ప్రతిపక్షనాయకులతో ప్రధాని థాకిన్ నూ సమాలోచనలు జరిపాడు. కరెన్ నేషనల్ యూనియన్ అధ్యక్షునితో సంభాషించాడు. వైట్-బాండ్ నాయకునితో రాత్రికి సంభాషిస్తాడు.

విప్లవకారులచే గ్రామాల విధ్వంసన

రంగూన్, జనవరి 19—

మౌల్మేన్‌కు దక్షిణంగా 10 మైళ్ళ దూరంలో వున్న ఒక చిన్న నగరంలో విప్లవకారులు ప్రవేశించి 500 గృహాలను తగులబెట్టినారని నేడు బర్మా ప్రభుత్వం అధికార ప్రకటనలో వివరించింది.

ఇరావతి డెల్టాలోని బొసీన్ జిల్లాలో మూడు గ్రామాలను కరెన్ విప్లవకారులు తగులబెట్టడం చేత అనేక వేలమందికి తలదాచుకోడానికి నెలవు లేకుండాపోయిందనికూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

రంగూన్‌కు వడకుగా 50 మైళ్ళదూరంలో వున్న పాంటినాలోని ప్రజలు విప్లవకారుల దాడులతో భయపడి సురక్షిత ప్రాంతాలకు పారిపోతున్నారనికూడా ఇందులో పేర్కొనబడింది.

బర్మాలో అతిక్లిష్ట ఆర్థిక పరిస్థితులు

ప్రచారశాఖామంత్రి హెచ్చరిక

రంగూన్, జనవరి 19—

బర్మాలో ఆర్థిక క్లిష్టత రాబోతున్నది గనక దానిని ఎదుర్కొనడానికి బర్మీయులందరూ ఉద్యుక్తులు కావాలని బర్మా ప్రభుత్వం సమాచార శాఖామంత్రి థున్‌పే నిన్నరాత్రి ఒక ప్రకటన చేశాడు.

దేశంలోని అరాజక పరిస్థితులవలన, కలప, బియ్యం ఎగుమతులు తగ్గిపోతున్నవనికూడా హెచ్చరిక చేశాడు.

ప్రభుత్వ వ్యయం తగ్గించడానికిగాను జరిగిన నిర్ణయాలను ఆయన ప్రకటించాడు. ప్రభుత్వ ఉద్యోగుల అలవెన్సులు తగ్గించాలని నిర్ణయం జరిగింది.

న్యాయం చెయ్యలేక భద్రతా సంఘం గిజగిజ: ఇండొనీసియాపై తీర్మానం తిరిగి వాయిదా

లేక్‌సక్సెస్, జనవరి 21—

ఇండొనీసియా సమస్యపై ప్రతిపాదించబడిన తీర్మానం ముసాయిదాను గురించి చర్చలు జరుపుతున్న భద్రతాసంఘ సమావేశం గత 24 గంటలలో రెండుసార్లు వాయిదా వెయ్యబడింది. తిరిగి నేటిరాత్రి చర్చలు ప్రారంభం కాగలవు.

ప్రస్తుతం వున్నరీతిగా ఈ తీర్మానం డచ్ సైన్యాలు, రిపబ్లికన్‌లు కూడా యుద్ధ విరమణ జరపాలనీ, రిపబ్లికన్ రాజకీయ ఖైదీలనందరినీ వెంటనే బేషరతుగా విడుదల చెయ్యాలనీ, సాధ్యమైనంత త్వరలో ఫెడరల్ ఇండొనీసియన్ యునైటెడ్ స్టేట్స్‌ను స్థాపించాలనీ ఆదేశిస్తున్నది.

అమెరికా, చైనా, క్యూబా, నార్వేలు ఈ తీర్మానాన్ని సంయుక్తంగా ప్రతిపాదిస్తున్నవి.

తీర్మానాన్ని బలపరచగలనని ఈజిప్టు వాగ్దానమిచ్చింది. అందుచేత అవసరమైన మెజారిటీ వోట్లు రావడానికై దానిని బ్రిటన్, కెనడాలు బలపరచవలసివుంది.

తుది వోటింగులో ఫ్రాన్సు సోవ్యాసన చేది ఇంచుమించు నిశ్చయం. అయితే, ఇందుకు ముందు జరిగినట్లుగా ఫ్రాన్సు తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తుందా అనేదిమాత్రం ఇంకా సమస్యగానే వుంది.

తమ తమ ప్రభుత్వాలనుంచి ఇంకా సలహాలకై బ్రిటిష్, ఫ్రెంచి ప్రతినిధులు ఎదురు చూస్తున్నారు.

మధ్యవర్తిత్వ సంఘాన్ని రద్దుచెయ్యాలట

ఇండొనీసియాలోగల మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘాన్ని, విదేశ ప్రభుత్వాల కన్సల్స్ సంఘాన్ని రద్దు చెయ్యాలని డచ్ ప్రభుత్వం భద్రతాసంఘ సభ్యులకు తెలియజేసిందనీ, ఈ సంఘాలస్థానే మిత్రరాజ్యసమితి ప్రతినిధిని ఒక్కణ్ణే నియమించాలని కోరినదని నేడు అధికార వర్గాలవారన్నారు.

ఈ వార్తను ధ్రువపరచడానికిగాని, కాదనడానికిగాని డచ్ అధికార వర్గాలవారు నిరాకరించినప్పటికీ, "యాదాలాపంగా సూచన" చేస్తున్నట్లు ఒక ప్రకటనద్వారా భద్రతాసంఘంలోని చాలామంది సభ్యులను డచ్‌వారుకోరారని తెలుస్తున్నది.

డచ్‌వారి సూచనను ఈ క్రింది విధంగా వ్యాఖ్యానిస్తున్నారు:

"ఇండొనీసియాలో మిత్రరాజ్యసమితి తన్నప్ప సంఘాలనికావాలె... ఒక ప్రతినిధిని ముందుపలసిందని డచ్ కోరికలోని తాత్పర్యం."

నేడు భద్రతాసంఘంలో ప్రతిపాదించబడగలదని భావించబడుతున్న అమెరికన్ ప్రతిపాదనలో మిత్రరాజ్యసమితితరపున ఒక విచారణసంఘాన్ని ఇండొనీసియాకు పంపాలని పేర్కొనబడింది అందుచేత, డచ్‌వారు పైవిధంగా సూచించడానికి కారణమై వుంటుందని అంటున్నారు.

(2 వ కాలం తరువాయి)

అందరూ భారతీయులతో కలిసిమెలిసి ఏక కుటుంబంవలె జీవించారని శ్రీ మణిలాల్ గాంధి వివరించాడు.

ఈ దారుణ చర్యలు జరగగానే ఒక నూతన సమస్య ఏర్పడిందని, మనం ఇందుకు కారణమేమిటో సరిగా తెలుసుకోడానికి యత్నించాలి కాని అకారణంగా ఆఫ్రికా ఆదిమవాసులను నిందించకూడదని ఈయన వివరించాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం డర్బన్ కల్లోలాలకు తన బాధ్యతను తప్పించుకోలేదనికూడా ఈయన అన్నాడు.

కల్లోల బాధితులకు సహాయం

డర్బన్, జనవరి 20—

డర్బన్ కల్లోలంలో నష్టపడిన భారతీయులకు సహాయంచేసే నిమిత్తమై 50 ఆశ్రయ కేంద్రాలు స్థాపించబడినవి. వీనిలో ఆదివారంనాటికి వున్న 40 వేలమందిలోను ప్రస్తుతం 12 వేలమందిమాత్రమే వున్నారు. వీరికి సర్వవిధాలా అధికార, అనధికార సంస్థలు సహాయం చేస్తున్నవి.

విచారణసంఘంలో ఇరువర్గాలకు ప్రాతినిధ్యం

నిఖిలజాతుల సామరస్య సాధనసంఘం నేడొక తీర్మానంచేస్తూ డర్బన్ కల్లోల విచారణసంఘంలో భారతీయులకు, ఆఫ్రికనులకు ప్రాతినిధ్యం వుండవలసిన ఆవశ్యకతను వక్కాణించింది.

నేటి సంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన ... తన ఉపన్యాసంలో ... కల్లోలాలకు పూర్తి బాధ్యత ... అన్నాడు.

వాణిజ్యపు పంటల మార్కెటింగ్ చట్ట సవరణ బిల్లు

మద్రాసు అసెంబ్లీ ఆమోదం

మద్రాస్, జనవరి 20—

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ నేడు మద్రాసు అసెంబ్లీలో 1948 వాణిజ్యపు పంటల అమ్మకం (సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు.

వాణిజ్యపు పంటలు పండించేవారికి సరకులను అమ్మకుంటే మంచిలాభాలు వచ్చేలాగ ధరలను నిర్ణయించడానికి, రాష్ట్రంలో అట్టి సరకుల విక్రయానికి మార్కెట్ల స్థాపనకు ఈ చట్టం ఏర్పడివున్నది. అమలు చట్టంలో "వాణిజ్యపు పంటలు" అనేపద నిర్వచనం క్రిందికి ప్రత్తి, పొగాకు, వేరుశనగలు వస్తాయి.

ఈ నిర్వచనం క్రిందికి కొబ్బరి, బంగాళాదుంపలుకూడా వచ్చేలాగ చేయవలసిందని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసి వున్నారు. ఈ సందర్భంలో మరేపంటనైనా "వాణిజ్యపు పంట"గా ఫోర్ట్ సెయింట్ జార్జి గెజెట్టులో ప్రకటించడానికి వీలుపడడం నిమిత్తం ప్రభుత్వం వారు అధికారాలు స్వీకరించదలచినట్లు ఈ బిల్లు ఉద్దేశాలలో సూచింపబడినది.

శ్రీ వి. ఐ. మునిస్వామిపిళ్లెగారు ఈ బిల్లును బలపరుస్తూ ఇలా అన్నారు: "బంగాళాదుంపల ధరలు ఏమాత్రం మారినా, అది లక్షమందికిపైగా వ్యవసాయదారులను బాధిస్తుంది.

ఆస్ట్రేలియా, ఇటలీలనుంచి విశేషంగా బంగాళాదుంపలు ఇండియాకు దిగుమతి చేయబడుతున్నందున, చెన్నరాజధానిలో పండిన బంగాళాదుంపలను బొంబాయి మార్కెట్లలో ఎవ్వరూ కొనడంలేదు. ఈ పరిస్థితిలో ఈ రాజధానిలో బంగాళాదుంపలు పండించేవారి భావి ఐశ్వర్యస్థితి బంగాళాదుంపలకు ధర నిర్ణయం, అమ్మకానికి సౌకర్యం విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలమీదనే ఆధారపడివుంటుంది.

శ్రీ ఎన్. ఎస్. వరదాచారిగారు ప్రసంగిస్తూ కొన్ని పంటలను వాణిజ్యపు పంటలుగా ప్రభుత్వంవారు ప్రకటించేముందు, ఈ పంటలు, వాటి విక్రయాన్ని కంట్రోల్ చేయడానికి అనువైన సంస్థలను నియమించాలని సూచించారు.

శ్రీ మాధవమీనన్ జవాబిస్తూ మధ్యవర్తుల బాధలేకుండా చేయవలసిందని విజ్ఞప్తి చేసుకున్న రైతుల సంక్షేమం నిమిత్తమే ఒక ప్రాంతాన్ని గురించి ప్రకటించడం, మార్కెటింగ్ కమిటీ నిర్మాణం జరుగుతున్నదన్నారు.

రైతుపెన్సింగ్ పద్ధతిని గురించి ఫిర్యాదుచేస్తున్నవారు మధ్యవర్తులేగాని, రైతులుకాదని మంత్రి తెలిపినారు. ప్రభుత్వం ఏమిచేసినా పంటలను వృద్ధిచేయడానికేగాని, అట్టి అభివృద్ధికి అంతరాయాలుకల్పించే చర్య తీసుకోదని మంత్రి సూచించారు.

అంతట సభవారు క్లాజువారీ చర్చ పూర్తి అయినమీదట ఆ బిల్లును ఆమోదించారు.

మద్రాసు, జనవరి 19—

ఆంధ్ర సైంటిఫిక్ అండ్ ఇన్‌డస్ట్రియల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన జనవరి 21 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు రనడేహాలులో బహిరంగసభ జరుగుతుంది. సర్ సొంతి రామమూర్తిగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ బి. ఆర్. సోమయాజులుగారు చెన్నరాజధానిలో ముఖ్యంగా ఆంధ్రజిల్లాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యాల అభివృద్ధిగురించి ఉపన్యసిస్తారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

ఆదివారం
Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M 4475.
సంపుటి 11 సంచిక 4
10 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం 23-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఖాన అధుగుజాడలలో ఖాన ముఖి

నాన్‌కింగ్, జనవరి 21—

నాలుగు రాజ్యాల చిత్తు తీర్మానంపై చర్చ

నేటి ఉదయం జరిగిన ఆసియా మహాసభలో

న్యూఢిల్లీ, జనవరి 22—

నిర్నిబంధంగా యుద్ధవిరమణకు చైనా కమ్యూనిస్టుల నిరాకృతి

రాయబారాలకై యెనాన్‌కు ప్రతినిధిని పంపడానికి నాన్‌కింగ్ మంత్రివర్గ అత్యవసర సమావేశం

నాన్‌కింగ్, జనవరి 22—

శాంతి భాషణలకు పూర్వం నిర్నిబంధంగా యుద్ధవిరమణ జరపాలని చైనీస్ ప్రభుత్వం చేసినసూచనవల్ల "శాంతి సంభాషణలకు శాశ్వతంగా అవకాశం పోయింది" అని చైనీస్ కమ్యూనిస్టు రేడియో ప్రతినిధి బ్రాడ్‌కాస్ట్ చేశాడు. చాంగ్‌కై-షేక్ తన పూర్వీకుల సమాధులను సందర్శించడానికై కియాంగ్ రాష్ట్రంలోని ఫెంగువాకు విమానంలో ప్రయాణమై వెళుతుండగా బ్రాడ్‌కాస్ట్ జరిగింది.

నిన్నరాత్రి చైనీస్‌మంత్రి వర్గంలోని ముఖ్యులు సమావేశం జరిపారనీ, యుద్ధ విరమణగురించి చర్చించడానికై కమ్యూనిస్టురాజధానీనగరం యెనాన్‌కు జనరల్ చాంగ్-షిని పంపాలనేప్రతిపాదనపై చర్చలు జరిపారనీతెలుస్తున్నది.

...జనరలిజ్మో చాంగ్‌కై షేక్ నిర్గమించడం శాంతిస్థాపనకుగల చివరి ఆటంకంకూడా తొలగిపోయినదని పరిశీలకులు నమ్ముతున్నారు. ...వెంటనే బేషరతుగా యుద్ధవిరమణ ...వే విజ్ఞాపన "సహేతుకంకాదు" అని ...రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

...విజ్ఞాపనలో లేకపోవడంవల్ల కమ్యూనిస్టు బ్రాడ్‌కాస్ట్‌లో అభ్యంతరం తెల్పబడింది.

కూమింగ్‌టాంగ్ అభివృద్ధినిరోధక ప్రభుత్వం ఈ విజ్ఞాపనను చిత్తశుద్ధితో శాంతిని వాంఛించి చెయ్యలేదని కూడా కమ్యూనిస్టురేడియో ఆరోపించింది.


తాత్కాలిక ప్రభుత్వం

లండన్‌వర్గాల ఊహ

రెండుసూత్రాలు

హాంగ్‌కాంగ్‌నుంచి బ్రిటిషువారు నిర్గమించవలెను

జనరల్ లీ పదవి స్వీకరణ



"శాంతికై ప్రార్థన"

మార్షల్ చాంగ్‌కైషేక్ వీడ్కోలు సందేశం

నాన్‌కింగ్, జనవరి 21—

నేటి రాత్రి చైనా ప్రజలకు జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ వీడ్కోలు సందేశమిస్తూ, దేశాన్ని ఎదుర్కొంటున్న తీవ్ర పరిస్థితిని కమ్యూనిస్టు-పార్టీవారు గుర్తించి, యుద్ధవిరమణ కావించి, శాంతి సంభాషణలు ప్రారంభించినట్లయితే తన "ప్రార్థనలు సఫలీకృతం" కాగలవని అన్నాడు.

డచ్‌వారి ఆక్రమణలోగల తూర్పు, పశ్చిమజావాలలోనికి గెరిల్లాదళాల విజయప్రవేశం

న్యూఢిల్లీ, జనవరి 21—

ఇండొనీసియన్ రిపబ్లికన్ గెరిల్లాదళాలు సర్వసాధన సంపత్తితో, డిసెంబర్ 18 వ తేదీన డచ్‌వారు దురాక్రమణను ప్రారంభించక పూర్వం వారి ఆధిపత్యం కిందవున్న, తూర్పు, పశ్చిమ జావాలలో ప్రవేశించినవని ఇక్కడి రిపబ్లికన్‌నాయకులకు వర్తమానం చేరింది.

ఇండొనీసియా రిపబ్లిక్ ప్రతినిధి డాక్టర్ సోమిత్రో నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గతరాత్రినే తమకీ సమాచారం అందినదని అన్నాడు.

జావాదెబ్బకు సైనికులలో నిరసన

ఏక ప్రాచ్యజాతి ఏకాభిప్రాయం

ఇండొనీసియా సమస్యపై ఢిల్లీ మహాసభ చేయదగు తీర్మానపాఠ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 21—

ఇండొనీసియా విషయంలో ఆసియారాజ్యాల మహాసభ త్వరితగతిని సాగిస్తున్న చర్చలపట్ల ఇక్కడి రాజకీయవర్గాలవారు నేడు సంతృప్తిని వెలిబుచ్చారు.

నిన్న సాయంకాలం, నేటి ఉదయం జరిపిన రహస్య సమావేశాలలో సభ తన కార్యక్రమాన్ని చాలమట్టుకు పూర్తిచేసిందని వీరు అంటున్నారు.

భద్రతాసంఘానికి సిఫారసు చెయ్యదగు తీర్మాన పాఠంలో ఏవో కొన్ని స్వల్పమైన మార్పులనుచేసి, దాన్ని ప్రతినిధులు ఆమోదించారని తెలుస్తున్నది.

డిసెంబర్ 18 వ తేదీకి పిమ్మట ఆక్రమించుకొన్న రిపబ్లికన్ ప్రాంతాలనుంచి తమసేనలను ఉపసంహరించుకోవాలనీ ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచెయ్యాలనీ, ఆసియా రాజ్యాలసభ తన తీర్మానంలో ప్రతిపాదించినట్లు వ్యక్తమౌతున్నది.

సమావేశం కార్యకలాపాలు ఇదేవిధంగా సాగుతున్న ధోరణినిబట్టి, అంతిమ సమావేశం రేపే జరగవచ్చునని పెక్కుమంది తలపోస్తున్నారు.

ఆసియాకు మరొక మిత్రరాజ్య సమితి

సంఘ నిర్మాణం ప్రాంతీయ

కమ్యూనిస్టుల అనుమానం

మదాం చాంగ్ చైనా ప్రయాణం

రాజ్యాంగ చట్టంప్రకారం చాంగ్ చర్య సక్రమం కాదట

ఈ కి వై కరి

పసిఫిక్ ప్రెస్ ఫెడరేషన్ సందేశం

(మిగతా 2 వ పేజీలో)

జాస్తి కృష్ణమూర్తి



రెమ్మవపూడి గ్రామం, గుడివాడ తాలూకా కృష్ణాజిల్లా వయసు ఇప్పటికి 30 సంవత్సరాలు 5 అడుగుల 8 అంగుళాలు ఎత్తు న్యు ర ద్రూ పి ఇంటర్మీడియేట్ ప్యాసైనాడు. 1940 అగస్టు నెలలో ఇల్లువదలి పోయినాడు.

"కృష్ణమూర్తి: నీ భార్య నీవు మరలివస్తావనే ఆశతో ఇన్ని సంవత్సరాలు దుఃఖాన్ని భరించి కడు దీనస్థితిలో జీవిస్తున్నది. కాబట్టి నీవు వెంటనే ఇంటికివచ్చి ఆమెకు జీవితానందం చేకూర్చాలి".

ఈ కృష్ణమూర్తి జాడలు ఎవరికైనా తెలిస్తే వారు ఈ క్రింది విలాసానికి తెలియజేయాలని కోరుతున్నాను.

యార్లగడ్డ అంకినీడు,
పెనుమత్స, చోరగుడిపోస్ట్,
గన్నవరంతాలూకా, కృష్ణాజిల్లా

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 23, ఆదివారం

చాంగ్ నిర్గమనం

రెండు దశాబ్దాలకు పైగా చాంగే చైనా: చైనాయే చాంగ్.

విద్యలో, విజ్ఞానంలో, సంస్కృతిలో, సదసద్వివేకంలో ఏ చైనీస్ కాలేజీ ప్రొఫెసరైనా చాంగ్‌కై-షేక్ కంటె ఎన్నో రెట్లు మిన్న.

రాజకీయ పరిజ్ఞానంలో, వ్యవహార దక్షతలో డాక్టర్ వాంగ్ చింగ్ వై ఈయన కంటె ఎన్నో విధాల ప్రవిష్టుడు.

ఆర్థికరంగానికి సంబంధించిన ప్రతి విషయంలో డాక్టర్ కుంగ్ ఈయన కంటె శతాధికంగా ప్రవీణుడు.

విదేశాంగ వ్యవహారాలలో డాక్టర్ సూంగ్ ముందు ఈయన పండితుని ముందు పామరుడే.

రాజకీయ పక్షాలను నిర్మించడంలో, వాటిని నిర్వహించడంలో మావో టిసుంగ్‌తో పోల్చినప్పుడు ఈయన దివ్వెటీ ముందు దీపమే.

తుదకు సేనానాయకత్వం విషయంలోనైనా, యుద్ధ వ్యూహరచనా దక్షతలోనైనా చైనా మొత్తంపై చాంగ్ కై-షేక్ అగ్రతాంబూలాన్ని అందుకోలేడు. చైనీస్ కమ్యూనిస్టు సర్వసేనాని చూట్ అడుగడుగున తన ఆధిక్యతను నిరూపించుకొనగలుగుతున్నాడు.

"కనీసం ఉత్తమ వరశంలో, భోగభాగ్యాలమధ్య జన్మించిన ఘనతే సయితం చాంగ్‌కు లేదు. ఈయన పుట్టింది ఒక కుగ్రామంలో పేద రైతు కడుపున. తన పసితనంలోనే తండ్రి మరణించినందున, కడుపునిండుగా కూటికి నోచుకోకుండా బాల్యాన్ని గడపవలసివచ్చిందికూడా.

ఏ విధంగా చూచినప్పటికీ అధికుడని అభినుతించడానికి వీలులేని చాంగ్ కై-షేక్ రెండు దశాబ్దాలకు పైగా తానే చైనాగా నిలవగలగడానికి కారణమేమిటి?

ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరమిది: ఈ కాలంలో చైనా ప్రజాబాహుళ్యపు వ్యక్త వాంఛలకు వలె, వారి అవ్యక్తాశయాలకు కూడా ఈయన ప్రతినిధి.

ఒక జాతి వ్యక్త వాంఛల పాటవమే అప్రతిహతమైనది. ఇక, దాని అవ్యక్తాశయాల శక్తిసంపద కేవలం దుర్నిరీక్ష్యం. ఇదే సామాన్యుడైన మార్షల్ చాంగ్‌ను అసామాన్యుని చేసింది; ఇదే ఈయనను అద్వితీయ జాతీయ నాయకునిగా చేసింది.

ఈ సత్యాన్ని మార్షల్ చాంగ్ కానలేకపోయాడు. తన ప్రతిష్ఠకు స్వయంప్రభే కారణ మనుకున్నాడు. తన ప్రతిపత్తికి స్వీయప్రతిభే కారణ మనుకున్నాడు. తన పలుకు శాసనమై చెల్లడం తన ప్రయోజకత్వంవల్లనేనని భ్రమపడ్డాడు.

ఈ భ్రమ ఈయనను గర్వాంధుని చేసింది; విజ్ఞతారహితుని చేసింది; ముఖస్తుతిప్రియునిగా చేసింది; నిరంకుశ పరిపాలకునిగా చేసింది; తుదకు స్వీయక్షేమాన్ని సయితం గుర్తించలేని మూఢశిఖామణిని చేసింది.

1936 డిశెంబర్‌లో ఈయన విధానాలతో విసిగి, జపాను దండయాత్రను ప్రతిఘటించడంకోసం జాతీయ శక్తులను ఏకత్రితం చేయడానికి మారుగా, "బందిపోటుల వేట" పేరుతో కమ్యూనిస్టులతో అంతర్యుద్ధాన్ని సాగించడానికి శక్తియుక్తు లన్నింటినీ ధారపోస్తున్నందుకు వేసారి, సియాన్ రాష్ట్రంలో "యంగ్ మార్షల్" మొదలైన తన సేనానులే తనను బందీగా పట్టు[illegible] కొన్ని సందర్భంలో ఈయనను మట్టుపెట్టడం ద్వారా[illegible] కాని, ఆ సేనానులు అయిన [illegible] విడువబడి కాకపోయినా, కమ్యూనిస్ట్ నాయకులు ఆపని తగదని వారించారు.

దీని తర్వాతనైనా మార్షల్ చాంగ్‌కు వివేకోదయం కాలేదు: దీని తర్వాతనైనా ఈయన విజ్ఞతాపథాన్ని మెట్టలేదు.

అందువల్లనే ఈనాడు "అయ్యో!" అనేవారైనా లేకుండా ఈయన నాన్‌కింగ్‌నుంచి నిర్గమించవలసివచ్చింది.

కమ్యూనిస్ట్ సైన్యాల పురోగమనమే ఈయన నిర్గమనానికి కారణమని భావించడం పొరపాటు. ఒక జాతి ఆశాభంగమే, ఒక జాతి హృదయావేదనే, ఒక జాతి సహన విలుప్తే మార్షల్ చాంగ్‌ను నాన్‌కింగ్ నుంచి తరిమివేశాయి.

ఇది ప్రతి జాతీయ నాయకుడు గుర్తించవలసిన జ్వాలా[illegible] సత్యం. ఇది ప్రతి దేశ పరిపాలకుడు హృద్గతం చేసుకోవలసిన గుణపాఠం.

1వ పేజి తరువాయి

ఆసియా సభ

తన్, డెమొక్రాటిక్ నాయకుల విడుదల విషయంలో కూడా జోక్యం కలిగించుకొని, ప్రజలకు కార్మికులకు ప్రాతినిధ్యం వహించగల డెమోక్రాటిక్ ప్రభుత్వ స్థాపనకే యత్నించవలసిందనీ కూడా ఈ కార్యవర్గం కోరింది.

"డచ్‌వారిపై చర్యలకు మేము అడ్డుపడబోము"

అమెరికా వైఖరి

వాషింగ్టన్, జనవరి 21—

న్యూఢిల్లీలో జరుగుతున్న ఆసియా రాజ్యాల సభ కార్యకలాపాలను ఇక్కడి రాజకీయవర్గాలవారు అతిశ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

మిత్రరాజ్యసమితి లక్ష్యాలకు అనుగుణంగా డచ్‌వారిపై ఎదైనా చర్య తీసుకొంటే దానికి అమెరికా అడ్డుచెప్పబోదని అధికారపూర్వకంగా పునరుద్ఘాటించబడింది.

సమావేశం చర్చలలో ఇంతవరకు ప్రస్ఫుటమైన సహనం, పెక్కు మందికి హర్షం కలిగించిందనీ తాము ఏ చర్యనైనా తీసుకొంటే అది మిత్రరాజ్యసమితి లక్ష్యాలకు లోబడే వుండగలదన్న పండిట్ నెహ్రూ ప్రకటన కూడా తృప్తి నిస్తున్నదనీ ఇక్కడి వర్గాలవారు అన్నారు.

భావికాలంలో చర్చలకోసం ప్రాంతీయ సంఘ నిర్మాణం జరగాలంటూ ఫిలిప్పీన్స్ ప్రతినిధి చేసిన సూచన "తరువాతి చర్యే"నని, దీనిలో విరుద్ధమేమీ లేదనీ కూడా వీరు అన్నారు.

అమెరికన్ పత్రికలలో ప్రధానంగా ప్రకటన

ఆసియా రాజ్యాల మహాసభను గురించి న్యూయార్కు పత్రికలు నేడు మొదటి పుటలో ప్రధానంగా ప్రకటించినవి.

"ఇండొనీసియా స్వాతంత్ర్య సమరానికి 19 రాజ్యాల తోడ్పాటు" అని "న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్" శీర్షిక పెట్టింది.

"1-49 నాటికి ఇండొనీసియాకు స్వాతంత్ర్యం: ఆసియా రాజ్యాల సూచన" అని "న్యూయార్కు టైమ్సు" అన్నది.

ఆసియా సమాఖ్య

ఫిలిప్పీన్సు జాతీయ విద్యార్థి సభాధ్యక్షుడు [illegible] ఒక సందేశాన్ని పంపిస్తూ, ఆసియా ప్రజల స్వాతంత్ర్య పరిరక్షణకై ఆసియా రాజ్యాలన్నీ ఒక సమాఖ్యగా ఏర్పడడం యుక్తమని సూచించాడు.

ఇండో-చైనా, ఉత్తరాఫ్రికాలలో ఎంపికైన [illegible] ప్రజల సముద్ధరణను గురించి కూడా యోచించవలసినదని [illegible], మొరాక్కో, ట్యునీషియా, అల్జీరియా ప్రజల తరఫున కెయిరో నుంచి అమిర్ అబ్దుల్ కరీం, పండిట్ నెహ్రూకు ఒక సందేశం పంపించాడు.

ఇండొనీసియా ప్రతిపాదనలు

రిపబ్లిక్ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 21—

ఇండొనీసియా సమస్యపై చర్చ సాగిస్తున్న ఆసియా రాజ్యాల మహాసభాధ్యక్షుడు పండిట్ నెహ్రూకు ఇప్పుడు న్యూఢిల్లీలోవున్న ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వ ప్రముఖులు డాక్టర్ [illegible], డాక్టర్ సోదర్సోనో, డాక్టర్ మారామిస్ లు ఒక మెమోరాండాన్ని అందచేస్తూ డచ్ సేనల ఉపసంహరణ [illegible]

[illegible]

ఇండొనీసియా

భద్రతాసంఘ సభలో చర్చ

ఏ నిర్ణయం లేకుండానే వచ్చే మంగళవారానికి వాయిదా

లేక్‌సక్సెస్, జనవరి 22—

ఇండొనీసియా విషయంలో అమెరికా, చైనా, నార్వే, క్యూబాలు సిద్ధంచేసిన కొత్త తీర్మానంపై ఎట్టి నిర్ణయంచెయ్యకుండానే భద్రతాసంఘం నిన్న రాత్రి సమావేశాన్ని వచ్చే మంగళవారంనాటికి వాయిదా వేసింది.

ఇండొనీసియాలో సమస్త యుద్ధచర్యలను తక్షణమే విరమించి రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చెయ్యాలనే ఈ నాలుగు రాజ్యాల తీర్మానం ప్రతిపాదించింది.

సర్వ స్వతంత్రాధికార సమన్వితమైన ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ సంస్థాపనను సాధించాలంటే, డచ్ సేనల ఉపసంహరణ జరిగితీరాలని అమెరికన్ ప్రతినిధి డాక్టర్ ఫిలిప్ జెస్సప్, క్యూబా ప్రతినిధి ఆల్బెర్టో అల్వరెజ్ అన్నారు.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు తగినంత రక్షణను సమకూర్చక, డచ్ దురాక్రమణనే ఎమ్మిస్తున్నందున తీర్మానాన్ని తాను బలపరచలేనని రష్యా ప్రతినిధి జాకబ్ మాలిక్ అన్నాడు.

ఇప్పుడు ఇండొనీసియాలో వున్న త్రైరాజ్య మధ్యవర్తి సంఘాన్ని "ఇండొనీసియా మిత్రరాజ్యసమితి రాయబారంగా" మార్చాలనీ, ఈ రాయబార వర్గానికై భద్రతాసంఘం తరఫున వ్యవహరించడానికి విశేషంగా అధికారాలుండాలని, ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ సంస్థాపనకై జరగదగు రాయబారాలలో సహకారం నెరపాలనీ, రిపబ్లిక్‌తోనేగాక ఇతర ఇండొనీసియన్ ప్రాంతాల ప్రతినిధులతో సంభాషణలు జరపదగు అధికారం కూడా వుండాలనీ కూడా తెలుపుతున్నది.

భద్రతాసంఘానికి డచ్ ప్రభుత్వం సూచన

లేక్‌సక్సెస్, జనవరి 21—

ఇండొనీసియా సమస్యను పరిష్కరించడంలో సహాయం చేయడానికి లోగడ నియమించబడిన త్రైరాజ్యసంఘాన్ని రద్దుచేసి, మిత్రరాజ్యసమితి ప్రతినిధిగా వ్యవహరించగల ఒక వ్యక్తిని నియమించవలసిందిగా భద్రతాసంఘ సభ్యులకు డచ్ ప్రభుత్వం సూచించిందని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇక్కడవున్న డచ్ ప్రతినిధులు ఈ వార్తను దృవపరచడమూ లేదు; ఖండించడమూ లేదు. అయితే, భద్రతాసంఘ సభ్యులలో చాలా మందికి ఇష్టాగోష్ఠి సమాలోచనలలో మాత్రమే ఈ సూచన చేయడం సంభవించినట్లు తెలుస్తున్నది.

ఇండొనీసియాలో అనేక రాజ్యాలకు సభ్యత్వం వుండగల ఒక సంఘాన్ని నియమించడం సముచితమని అమెరికా, మున్నగుదేశాలు సూచిస్తూ వుండగా, మిత్రరాజ్యసమితి ప్రతినిధిగా వ్యవహరించగల ఒక వ్యక్తిని నియమించవలసిందిగా మాత్రమే డచ్ ప్రభుత్వం సూచించిందని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

నేడు భద్రతాసంఘంలో అమెరికా ప్రతిపాదించనున్న తీర్మానంలో మిత్రరాజ్యసమితి ఒక ఉపసంఘాన్ని నియమించాలని హెచ్చరిక చేయబడింది.

డాక్టర్ సోకర్నోతో సమాలోచనలు

ప్రస్తుతం రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో నిర్బంధింపబడివున్న చోటికి వెళ్ళి ఆయనతో మాట్లాడానికి డచ్ ప్రభుత్వం అనుమతించడంచేత ముగ్గురు రిపబ్లికన్ నాయకులు, ఇద్దరు ఫెడరలిస్ట్ నాయకులు ఆయనతో మాట్లాడానికి వెళుతున్నారని తెలుస్తున్నది.

అయితే, వీరు అయిదుగురు కలిసి వెళ్ళడంలేదు. ఫెడరలిస్ట్ నాయకు లిద్దరూ విడిగాను, రిపబ్లికన్ నాయకులు ముగ్గురూ విడిగాను వెళుతున్నారు.

తాత్కాలిక ప్రభుత్వ సంస్థాపన విషయమై రిపబ్లికన్ నాయకులతో సమాలోచనలు ప్రారంభించడానికి గల అవకాశాలను పరిశీలించడానికే ఫెడరలిస్టు నాయకులు వెళుతున్నారు.

ఉపసంహరించబడాలన్న తమ సూచన ఆంతర్యాన్ని ఇలా వివరించారు:

జావా, సుమత్రా, మధుర దీవులు మూడింటికీ కూడా, ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రాతినిధ్యం వహిస్తుందనే వాదమే మా సూచనకు ఆధారం. డిసెంబర్ 18 వ నాటికి డచ్ ఆక్రమణలో వున్న ప్రాంతాల ప్రజలు మిత్రరాజ్యసమితి సంఘం ద్వారా ప్రజాస్వామిక విధానానికి అనుగుణంగా రిపబ్లిక్‌లో చేరగోరేదీ లేక ప్రత్యేకవర్గంగా వుండగోరేదీ తెలియజేయవచ్చు.

రిపబ్లికనుల విజయం

"డిసెంబర్ 18 వ తేదీని డచ్‌వారు దురాక్రమణ జరిపినపిదప రిపబ్లికనులనుంచి సరాసరిగా అందిన ఒక వర్తమానాన్నిబట్టి రిపబ్లికన్ బలాలు అసాధారణ విజయాలను సాధిస్తున్నవి నేటి ఉదయంవచ్చిన వార్తలనుబట్టి సోలోయుద్ధరోడ్డు మార్గాలపై రిపబ్లికన్ బలాలు తీవ్రంగా ముట్టడులను జరిపినట్లు వ్యక్తమౌతున్నది"

ఇండొనీసియాలో కొత్త సంఘటనలు

ప్రతినిధుల పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 21—

ఆసియా రాజ్యాలసభ ప్రారంభంకాగానే ఇండొనీసియాలో తలవని తలంపుగా కొన్ని సైనికరాజకీయ [illegible]

[illegible]

"కమ్యూనిస్టుల దౌర్జన్యానికి దిగితే, నిస్సంకోచంగా ఆత్మరక్షణ చేసుకోనండి"

—రాష్ట్రపతి హెచ్చరిక

("ఆంధ్ర ప్రభ" విలేఖరి)

విజయవాడ, జనవరి 22—

"కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలు మితిమీరిపోతున్నవనీ, ఇప్పటికే 20 మంది కాంగ్రెస్‌వాదులు వారి ఘాతుకకృత్యాలకు బలైపోయారనీ విన్నాను. ఇక వీటిని ఎంతమాత్రం సహించకూడదు. ప్రభుత్వమే రక్షణకల్పించాలని మిన్నకుండక ప్రతిపౌరుడుకూడా సైనికుడుగా మారిపోయి ఈ దురాగతాలను తుదముట్టించాలని నా సలహా" అని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో వక్కాణించారు.

సభకు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు డాక్టర్ పట్టాభిగారు ఉపన్యాసక్రమంలో ఇంకా ఇలా అన్నారు:

మన దేశానికి, మన ప్రజలకు రక్షణ కల్పించుకోవాలని కాంక్షించేటట్లయితే ప్రతివ్యక్తి ఒక సైనికుడై పోవాలి ప్రతిగృహం ఒక దుర్గమైపోవాలి కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టులు 20 మంది కాంగ్రెస్ వాదులను హత్య చేశారని విన్నాను. హైదరాబాదు సంస్థాన సరిహద్దులలో ఇంకా ఎక్కువమంది హత్య చెయ్యబడ్డారట కాంగ్రెస్ కార్యకలాపాలను కొనసాగించేటట్లయితే, మీకుకూడా ఇదేగతి పడుతుందని అనేకమంది ప్రముఖ కాంగ్రెస్ వాదులకు కమ్యూనిస్టులు లేఖలు వ్రాస్తున్నారట. ఇక దీనిని ఎంతమాత్రం సహించకూడదు.

"ఎన్నికలు జరిగేముందు, కమ్యూనిస్టు దౌర్జన్యాలు విపరీతంగా జరుగుతున్నప్పుడు నే నిచ్చిన సలహానే పునరుద్ఘాటిస్తున్నాను. మీకు ధైర్యవిశ్వాసాలు వున్నటయితే, అహింసామోహులవలె పోరాడండి. లేనిపక్షంలో లాఠీలు, బరిసెలు— చేతికి ఏది అందితే అది పుచ్చుకొని—శత్రువరి మార్గనకు పూనుకోండి. ఎంతమంది శత్రువులు చేతికిదిక్కితే అంతమందినీ హతమార్చండి. అంతేకాని, పిరికిపందలవలె పదిలపోవద్దు.

"బలహీనత కారణంగా శత్రువుకు లొంగిపోవడం పిరికితనం అనిపించుకొంటుంది కాని, అహింస అనిపించుకోదు.

"అందువల్ల ప్రభుత్వం ఎప్పుడో వస్తుంది, కాచి రక్షిస్తుంది అని ప్రతీక్షించకుండా స్వయం రక్షణను అలవరచుకొనండి. ఈ విధంగా సంఘద్రోహులనుంచి సంఘాన్ని రక్షించండి.

"స్వాతంత్ర్య సంసిద్ధికి పూర్వం మనం స్వీయ రక్షణకై విదేశ పాలకులపై ఆధారపడ్డాము కాని, ఇప్పుడు ప్రభుత్వం మనదే. సంఘప్రతికూలురు మనపై చెయ్యిచెయ్యకుండా మనం స్వరక్షణకు పూనుకొంటే మన ప్రభుత్వాన్ని బలపరచిన వాళ్ళమౌతాము. ఈ విషయాన్ని జ్ఞాపకం వుంచుకొనండి. స్వార్థప్రయోజనాల నిమిత్తం సంఘశ్రేయస్సును భంగించేవారినీ, శాసనాలను వుల్లంఘించే వారినీ యెదుర్కొండి"

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు బందరు వెళుతూ నిన్న ఉదయం యిక్కడకు వచ్చారు ఆయన గౌరవార్థం యిక్కడ యేర్పాటుచెయ్యబడిన వివిధ కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం ఆయన తిరిగి బెజవాడ వచ్చారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యాలయమున్న ఆంధ్రరత్న భవనాన్ని ఆయన సందర్శించారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ కె. ఓబులరెడ్డిగారు డాక్టర్ పట్టాభిగారికి స్వాగతమిచ్చి, కార్యాలయాన్ని చూపించారు అంతకుపూర్వం పట్టాభిగారు కీర్తిశేషులు (శ్రీ రాజగోపాలాచారిగారి బెజవాడ మునిసిపాలిటీ మాజీ ఛైర్మన్) యింటికి వెళ్ళి, ఆయన కుటుంబానికి ఉపశమనవాక్యాలు చెప్పివచ్చారు. శ్రీ రాజగోపాలాచారి ఇటీవలనే పరమపదించారు.

అనంతరం ఆయన హరిజన హాస్టల్‌కు వెళ్ళారు అక్కడ జాతీయపతాక ప్రతిష్ఠాపన జరిగింది హరిజన బాలికలు జాతీయగీతాలను పాడిన పిమ్మట డాక్టర్ పట్టాభిగారికి స్వాగతపత్రం సమర్పించబడింది. ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ప్రజలందరు కూడ ప్రభుత్వంతో సహకరించి, తమ తమ విధులను నిర్వర్తించినప్పుడే దేశం బలవత్తరమవుతుందని ప్రతిపౌరుడు తన శ్రేయస్సును మాత్రమేకాక ఇరుగుపొరుగువారి శ్రేయస్సును కూడా కాంక్షించి కృషిచెయ్యాలనీ, అన్నారు. మానవులు లేనివారికి భూములన్నింటినీ పంచి యివ్వాలని ఆందోళన జరగడం పొరపాటనీ మని చెబుతూ, వ్యవసాయం మాత్రమేకాక ఇంకా అనేక వృత్తులున్నవనీ ఉన్న భూములను పంపకంచేస్తే తలకు సెంటు నేలకూడా లభించదని డాక్టర్ పట్టాభిగారు వచించారు. అనంతరం ఆయన ఆంధ్ర వ్యవసాయ కూలీలసంఘ కార్యాలయానికి వెళ్ళారు వివిధ ప్రజాసంస్థలు ఆయనకు స్వాగతపత్రాలను సమర్పించాయి.

తన ఉపన్యాసంకొరకు ఆతురతతో నిరీక్షిస్తున్న జన సమూహాన్ని చూచి, హైస్కూల్ ఆవరణకు రావలసిందిగా పట్టాభిగారు వారిని హెచ్చరించారు అన్ని ఎనుల వేళకు జరిగిపోవాలని వుపన్యాసించారు. గాంధీ జాతీయ స్మారకనిధి నిమిత్తం ఆయనకు విరాళ మివ్వబడింది.

పోలీసులతో సంఘర్షణలో ఇరువురు కమ్యూనిస్టుల మరణం

హైదరాబాద్, జనవరి 21—

సాయుధ పోలీసులతో జరిగిన సంఘర్షణలో కమ్యూనిస్టు నాయకుడు మాదా వీరయ్య, ఆయన [illegible]

[illegible]

గడచిన నాలుగు వారాలలోను వరంగల్ జిల్లాలో 300 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేసినట్లు ఇక్కడకు చేరిన సమాచారంవల్ల తెలియవస్తున్నది 303 రైఫుల్సు, స్టెన్‌గన్సుతో సహా ఆయుధాలు, మందు గుండు సామాను పోలీసులకు లభించినవి. 50,000 రూపాయల ఖరీదు చేసే లూటీ చెయ్యబడిన ఆస్తి తిరిగి పట్టుబడిందనికూడా తెలుస్తున్నది.

వరంగల్ జిల్లాలోని ఖమ్మం ప్రాంతంలో ఇరువురు కమ్యూనిస్టు కార్యకర్తలు జనవరి ఆయిదవ తేదీన పోలీసులకు లొంగిపోయారు.

పోలీసు ఉద్యోగుల సమావేశం

హైదరాబాద్ సంస్థానంలో—ముఖ్యంగా వరంగల్ జిల్లాలో—కమ్యూనిస్టుల చర్యలను పూర్తిగా అరికట్టేనిమిత్తం తీసికోదగు చర్యలను గురించి బుధవారంనాడు జిల్లాపోలీసు సూపరింటెండెంట్లు సమావేశమై చర్చించారని తెలుస్తున్నది.

మద్రాసు స్పెషల్ సాయుధపోలీసులు, యు. పి. సాయుధదళాల సభ్యులు, మైసూరు సాయుధపోలీసులు, ఇండియన్ యూనియన్‌దళాలు కలిసి సమష్టి చర్య తీసికొని, కమ్యూనిస్టులను అదుపులోకి తీసికొనివచ్చినప్పటికీ మరింతగా సాయుధ బలాలను రప్పించే విషయమై ఈ సమావేశంలో చర్చించబడినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి మిలిటరీ గవర్నర్ మేజర్-జనరల్ చౌధురి చీఫ్ సివిల్‌అడ్మినిస్ట్రేటర్ శ్రీ డి. ఎస్. బాక్లే, శ్రీ ఎ. వి. పాతో, మిస్టర్ బి. బి. ఎస్. జెట్లేలు హాజరైనారు.

హైదరాబాదు రాజ్యాంగపరిషత్తుకు జరిగే ఎన్నికలలో వోటర్లందరు కూడా పాల్గొనాలని ఎలక్షన్ కమీషనర్ శ్రీ శేషాద్రి డక్కన్ రేడియోలో నేడొక విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, సికిందరాబాద్‌లలో మాత్రం వోటర్ల జాబితాలు ఇంగ్లీషులోను, ఉరుదులోను తయారు చెయ్యబడుతు-నీ సంస్థానంలోని తక్కిన ప్రాంతాలలో మాత్రం అవి ప్రాంతీయభాషలలో తయారు చెయ్యగలవనీ కూడా ఆయన అన్నారు

కమ్యూనిస్టులపై సత్వరచర్య

అత్యవసరమని ఆచార్య రంగా హెచ్చరిక

విజయవాడ, జనవరి 21—

కమ్యూనిస్టుల విధ్వంసక విధానాలను అరికట్టడానికై ప్రజల సహకారంతో ఇప్పటికంటె గట్టి చర్యలను తీసుకోవలసిందిగా కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలను హెచ్చరిస్తూ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆచార్య రంగాగారు నేడొక ప్రకటన చేశారు.

కమ్యూనిస్టుల విధ్వంసక చర్యలకు అలవట్టయిన కృష్ణాజిల్లాలో రెండురోజులు పర్యటనచేసి వచ్చిన వెంటనే ప్రకటనచేస్తూ దానిలో ఇంకా రంగాగారు ఇలా వివరించారు:—

"రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకొని హింసాత్మకవిధానం ద్వారా దాన్ని "భుక్తం" చెసుకోడానికి అమానుషమైన విధ్వంసక చర్యలను విస్తృతమైన కార్యక్రమంద్వారా కమ్యూనిస్టులు సాగించుకూ వుండడంచేత, కమ్యూనిస్టు దారుణ చర్యలను ప్రభుత్వమేమి, ప్రజలేమి ఉపేక్ష్యం చేయడం మంచిదికాదు.

ప్రజాకోర్టులను తాము స్థాపించినట్టు, ప్రముఖ కాంగ్రెసు నాయకులకు ఆ కోర్టులు శిక్షలు విధిస్తున్నట్లు, వాటి తీర్పుల ప్రకారం శిక్షలు జరిగిపోతున్నట్లు కమ్యూనిస్టులు బహిరంగంగా వెల్లడిస్తున్నారు ఇటీవల పోలీసు కాపలాను త్రిప్పికొని కమ్యూనిస్టులు పాను బావుల సంపాదించుకొనగలిగారు అనేక సబ్-జైల్సునుంచి, రైళ్ళలో వెళుతున్న ఒక పోలీసు కస్టడీనుంచి తప్పించుకొని కమ్యూనిస్టులు పారిపోగలగడమే దీనికి నిదర్శనం.

"అంతేకాక, నిజాము సంస్థానంలో రజాకార్లవద్ద వారు ఆయుధాలు సంపాదించారు ఇప్పుడు రజాకార్లను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు రెండూ కలసి సమష్టిగా తీసుకొన్న చర్యలవల్ల కొంతమంది కమ్యూనిస్టునాయకులు పట్టుబడినప్పటికీ ఇప్పటికీ చాలామంది అజ్ఞాతవాసంలో నున్నారు. వారిపై తగు చర్య తీసుకోవడం అవసరం."

స్వస్థలంలో రాష్ట్రపతికి పౌరసన్మానం

బందరు, జనవరి 21—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేడు మోటారుకారులో ఇక్కడికి వచ్చారు [illegible]

[illegible]

కాలేజీకి తీసుకువెళ్లారు అక్కడ బందరు మునిసిపల్ కౌన్సిల్‌వారు ఆయనకు పౌరసన్మానం చేశారు. ఈ సందర్భంలో ఆయనకు (ఫ్రీడం ఆఫ్ ది టౌన్) నగరంలో ప్రథమ పౌరసత్వం సమర్పిస్తూ, స్వాతంత్ర్యాన్ని, అనగా ఎటి పన్నులు చెల్లించ నవసరం లేకుండా నగర పౌరసత్వం అనుభవించగల గౌరవ పూర్వకమైన హక్కును సమర్పించారు.

డాక్టర్ పట్టాభిగారు పౌర సన్మానానికి సమాధానంచెబుతూ, విద్యార్థిగా, డాక్టర్‌గా, మునిసిపల్ కౌన్సిలర్‌గా, 1906 వ సంవత్సరంనుంచి తనకు బందరు పట్టణంలోగల సంబంధ బాంధవ్యాలను తెలియజేశారు. ఈ పట్టణంలో బ్యాంకులు వగైరా వ్యాపార సంస్థలు వర్ధిల్లడాన్ని గురించి కూడా ఆయన ప్రస్తావించారు. దేశమిప్పుడు స్వతంత్రమైనందున ఆవినీతి, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి దీక్షతో కృషి చెయ్యాలని ఆయన హెచ్చరించారు

మునిసిపల్ కౌన్సిలర్ల కర్తవ్యాన్ని గురించి చెబుతూ, వారు ప్రజాసేవే ప్రధానధర్మంగా భావించి పనిచెయ్యాలనీ, పట్టణాన్ని యిప్పటికంటె ఎక్కువ శుభ్రంగా ఉంచాలనీ, వ్యాధి నివారణకు కృషిచెయ్యాలనీ సూచించారు.

వయోజన వియోజకాధికారంతో 17 కోట్ల మంది ప్రజలు వచ్చే ఎన్నికలలో పాల్గొనగలరని తెలియజేస్తూ, దేశక్షేమందృష్ట్యా, వారు తమ వోటును ఏ విధంగా వినియోగించుకోవలసిందీ జాగ్రత్తగా ఆలోచించుకోవాలని హెచ్చరించారు.

రాష్ట్రపతితో కూడా శ్రీయుతులు వేమూరి [illegible] (గ్రామోద్ధరణ శాఖామంత్రి), అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం. ఎల్. ఏ.), యార్లగడ్డ అంకినీడు (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు), [illegible] ఆద్యకరామయ్యగార్లు కూడా వచ్చారు.

రాష్ట్రపతికి సన్మానపత్రాలు, గాంధీ జాతీయ స్మారకనిధికి విరాళాలు సమర్పింపబడినవి.

పట్టణంలోని ముఖ్య ప్రభుత్వోద్యోగులు రాష్ట్రపతికి పరిచయం చెయ్యబడింది.

మునిసిపల్ చెయిర్మెన్ అర్. [illegible] రామయ్యగారు సమర్పించిన సన్మానపత్రం డాక్టర్ పట్టాభిగారి దేశసేవను ప్రశంసించారు.

బొంబాయి రాష్ట్రంలో బరోడా విలీనం

సర్దార్ పటేల్ సలహా

బరోడా, జనవరి 22—

నేడు బరోడా స్టేట్ కాంగ్రెసు వాదుల సభ ఉపన్యసిస్తూ బొంబాయి రాష్ట్రంలో బరోడా [illegible]న్ని లీనం చేయవలసిందిగా బరోడా [illegible]కు సలహా యిచ్చే నిమిత్తమే [illegible] వచ్చినానని ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నాడు.

తదనంతరం గుజరాత్ కాటక [illegible] గురించి ముచ్చటిస్తూ ఇది సమస్త భారత[illegible] చెందిన సమస్యలోని దాన్ని అదృష్టితో [illegible] శీలించవలసి వున్నదని అన్నారు.

జాతి విచక్షణా విధానాన్ని పూర్తిగా కొనసాగించడానికే మలాన్ ప్రభుత్వ నిర్ణయం

కేప్‌టౌన్, జనవరి 21—

జాతి విచక్షణా విధానాన్ని మరింత నిశితంగా అమలుజరపడానికి గాను శాసనాల నిర్మాణంద్వారాను, తదితరమార్గాలద్వారాను అవసరమైన చర్యలు తీసుకోవడమే దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆశయమని దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంట్ ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్-జనరల్ మిస్టర్ జిడియోన్ వాన్‌జిల్ వివరించాడు.

శ్వేతజాతులకు, శ్వేతేతరజాతులకు మధ్య శాశ్వతంగా సుహృద్భావ పూర్వక సంబంధ బాంధవ్యాలను నెలకొల్పవలెననికూడా ప్రభుత్వం భావిస్తున్నట్లు ఈ సందర్భంలో గవర్నర్ జనరల్ వివరీకరించాడు.

కమ్యూనిస్టులపై చర్య

కమ్యూనిస్టు చర్యలవల్ల సంభవిస్తున్న ప్రమాదాలను ప్రభుత్వం గుర్తించిందని, దానిసిద్ధాంతాలవల్ల దక్షిణాఫ్రికా ప్రజానీకంలోని వివిధ వర్గాలలోను కలిగిన మార్పులను కూడా ప్రభుత్వం గుర్తించిందని- అందుచేత కమ్యూనిస్టులపట్లతగు చర్య తీసుకోడానికి అది నిర్ణయించిందని కూడా గవర్నర్ జనరల్ వెల్లడించాడు.

దక్షిణాఫ్రికా ఆర్థిక పరిస్థితి క్షేమంగా వున్నదని, బంగారం ఉత్పత్తి పెరిగిందని, ఇది శుభసూచకమని వివరిస్తూ బంగారం ఉత్పత్తిని మరింత వృద్ధిచేయవలసిన అవసరం కలదని అన్ని వర్గాలు గుర్తించినవనీ అన్నాడు.

నైరుతి ఆఫ్రికా ప్రాతినిధ్య సమస్య

నైరుతి ఆఫ్రికా రాజ్యాంగ విధానాన్ని సవరించి, దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంట్‌లో దానికి ప్రాతినిధ్యం చేకూర్చడానికి అనువుగా ఒక బిల్లును ప్రతిపాదించడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించిందని గవర్నర్-జనరల్ వెల్లడించాడు.

డాక్టర్ మలాన్‌పై విశ్వాసరాహిత్యం

తీర్మాన ప్రతిపాదనకు జనరల్ స్మట్స్ నిర్ణయం

శ్వేతేతర జాతులకు ఓటింగ్ సమస్యపై డాక్టర్ మలాన్ మంత్రివర్గంపైన వచ్చే మంగళవారంనాడు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించగలనని నేడు దక్షిణాఫ్రికా పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు జనరల్ స్మట్స్ వెల్లడించాడు.

దక్షిణాఫ్రికా ఆదివాసులు, రంగుజాతుల ఓటింగ్ అధికారాన్ని, రాజ్యాంగ విధానం ప్రకారం దక్షిణాఫ్రికా ప్రజానీకం సంపూర్ణానుమతిని పొందకుండానే, రద్దుచేయడానికి డాక్టర్ మలాన్ ప్రభుత్వం కృషిచేస్తూ వున్నందున విశ్వాసరాహిత్యాన్ని ప్రకటించదలచినట్టుగా ఈ ప్రతిపాదనలో వివరించబడింది.

బెల్లింజర్ దంపతులు

కేప్‌టౌన్, జనవరి 21—

మిస్టర్ డబ్ల్యు. ఇ. బెల్లింజర్, ఆయన భార్య కూడా నేరు ఆఫ్రికన్ ప్రతినిధులుగా సెనేట్‌లో సభ్యత్వాలను స్వీకరించారు. వీరు బ్రిటన్‌లో జన్మించినందున దక్షిణాఫ్రికావాసులు కారని, కాగా, ఆఫ్రికనులకు వారు ప్రాతినిధ్యం వహించజాలరని ఎన్నికల అధికారి లోగడతీర్పునిచ్చాడు. అయితే, వీరిరువురు సక్రమంగా ఎన్నుకొనబడినట్లు ప్రధాని కార్యాలయం తనకు తెలియజేసింది. గనుక ఈ విషయంలో జోక్యం కలిగించుకోడానికి తనకేమాత్రం అధికారం లేదని, నేడు స్పీకర్ ప్రకటించాడు.

సామరస్య సాధక సంఘ నిర్మాణం

పీటర్‌మరిట్జ్‌బర్గ్, జనవరి 21—

ఇటీవల డర్బన్‌లో జరిగిన కల్లోలం కారణాలను విచారించి, భారతీయులకు, ఆఫ్రికన్‌లకు మధ్య సామరస్యం చేకూర్చే నిమిత్తమై కృషిచేయడానికిగాను ఒక సంఘాన్ని నియమించడానికి భారతీయ, ఆఫ్రికన్ నాయకుల సమావేశమై నేడు తీర్మానించారు.

కల్లోలానికి ప్రధానకారణమైన రంగు విద్వేషం వల్ల ఆందోళన వెల్లడించి, రెండుజాతులమధ్య సమరసభావం పెంపొందించడానికి సహాయంచేయవలసిందిగా భారతీయులను, ఆఫ్రికన్‌లను ఈ తీర్మానంలో హెచ్చరించారు.

రాజాజీతో మణిలాల్ గాంధీ సమాలోచన

న్యూఢిల్లీ, జనవరి 21—

నేటి ఉదయం గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారితో దక్షిణాఫ్రికా సమస్యలను గురించి శ్రీ మణిలాల్ గాంధి సంభాషించాడు.

నేడు బొంబాయిలో శ్రీ యస్. కె. పాటిల్ అధ్యక్షతను బొంబాయి కాంగ్రెసు సంఘం సమావేశమై డాక్టర్ మలాన్ విధానాన్ని నిరసిస్తూ ఒక తీర్మానం చేసింది.

ప్రాచ్యదేశాలలో ఆంథొనీ ఈడెన్ పర్యటన

ఇండియా, పాకిస్థాన్‌లనుకూడా సందర్శించ గలడట

లండన్, జనవరి 20—

కన్సర్వేటివ్‌పార్టీ ఉపనాయకుడు ఆంథొనీ ఈడెన్ పదిరోజులపాటు సింగపూర్‌కు వెళ్ళ గలడని, ఆ సందర్భంలో ఇండియా, పాకిస్థాన్‌లలో కొంతకాలం వుండగలడని తెలుస్తున్నది.

లండన్‌నుంచి మాంట్రియల్‌కు ఆయన ఈ రాత్రి విమానంలో బయలుదేరుతున్నాడు. నేటితో కామన్వెల్తు దేశాలలో ఆయన పర్యటన ప్రారంభమవుతున్నది.

ఇజ్రాయల్, ఈజిప్టుల మధ్య సంధి సంభవం: రోడ్సుదీవి చర్చలు ఫలించిన సూచన

రోడ్స్, జనవరి 22—

రోడ్స్‌లో సంభాషణలు జరుపుతున్న ఇజ్రాయల్, ఈజిప్షియన్ ప్రతినిధివర్గాలమధ్య ప్రతిష్టంభన తొలగి, ఇంచుమించు సంపూర్ణ సమాధానం పొసగినట్లు నిన్నరాత్రి ప్రకటించబడింది. అందుచేత, నేడు ఉభయవర్గాల ప్రతినిధులు ప్రాథమిక సమావేశం జరపగలరని భావించబడుతున్నది.

ఒకరోజుపాటు మిత్రరాజ్యసమితి మధ్యవర్తి రాల్ఫ్‌బంచ్ ఉభయవర్గాలతో తెరవెనుక చర్చలు జరిపిన పిమ్మట, గాజా, నెగెవ్ ప్రాంతాల భవిష్యత్తుగురించి వారు అంగీకరించేటట్లు చేశారు. వీటి భవిష్యత్తుగురించే ఇంతకుముందు సంభాషణలలో ప్రతిష్టంభన యేర్పడింది.

ఒకసారి యుద్ధరంగాలలో ఎవరెవరి సైన్యాలు ఏ శ్రేణులకు నిర్గమించాలో సమాధానం కుదిరినట్లయితే, సైన్యాల నిర్గమన సమస్య, సైన్యాల తగ్గింపు సమస్య ఆట్టే పేచీలు కలిగించవని భావిస్తున్నారు.

ఇజ్రాయల్ ప్రధాని హెచ్చరిక

హైఫా, జనవరి 22—

ఇజ్రాయల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ, అరబ్ రాజ్యాలతో శాంతిసంభాషణలను ఇజ్రాయల్ జరపగలదనీ, అయితే ఇజ్రాయల్‌కు ప్రమాదకరం కాగల ఎట్టిశాంతికి సమ్మతించదనీ హెచ్చరించాడు.

ఎన్నికల ప్రచారం సందర్భంగా సమావేశమైన 10,000 మందిగల సభలో ఉపన్యసిస్తూ, తూర్పుగలిలీలోని కొంత యూదీయ ప్రాంతం ఇంకా ఇరాకీ సైనికుల వశంలోనే వున్నదనీ, నయాన్నో భయాన్నో దానిని ఇజ్రాయల్ తిరిగి వశపరచుకోగలదనీ బెన్‌గురియన్ అన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"ప్రాశ్చ్యరాజ్యాలమధ్య సుహృద్భావం పెంపొందించబడడానికై ఇజ్రాయల్‌కు రాగల 50 లక్షల మంది ఆంగ్లో-శాక్సన్ యూదీయుల సంగతిని ఇజ్రాయల్ విస్మరించజాలదు. అదేవిధంగా రష్యానుంచి రావలసిన 30 లక్షల మంది యూదీయుల సంగతిగురించికూడా అశ్రద్ధ వహించజాలము."

పాలస్తీనాపట్ల ఆంగ్లో, అమెరికన్ విధానాలు

సమన్వయ మార్గాన్వేషణకై బ్రిటిష్ మంత్రివర్గం చర్చలు

లండన్, జనవరి 20—

రోడ్స్‌లో యుద్ధవిరమణ సంభాషణల ఫలితంపై ఇజ్రాయల్‌ను బ్రిటన్ గుర్తించడం ఆధారపడి వుండగలదని లండన్ పరిశీలకులు తలపోస్తున్నారు.

రోడ్స్ సంభాషణలు ఫలించినట్లయితే, ఇజ్రాయల్ ప్రభుత్వం ఏర్పడడం న్యాయసమ్మతమని బ్రిటన్ గుర్తించగలదనీ, తద్విధంగా చిక్కులు లేకుండా చేసుకోగలదనీ అంటున్నారు.

పాలస్తీనాపట్ల, మధ్యప్రాచ్యంపట్ల ఆంగ్లో, అమెరికన్ విధానాలను సమన్వయం చెయ్యగల మార్గంపై చర్చలు జరపడానికి నేడు బ్రిటిష్ మంత్రివర్గం సమావేశ మవుతున్నది.

గ్వాలియర్, జనవరి 21—

గ్వాలియర్‌లో అఖిలభారత మహిళా మహాసభ 21 వ వార్షిక సమావేశం జనవరి 26 వ తేదీ నుంచి 29 వ తేదీవరకు శ్రీమతి ఊర్మిళామెహతా (బొంబాయి) అధ్యక్షతను జరుగుతుంది.

అరబ్‌లకు ఆయుధాల సరఫరా

బ్రిటిష్ ప్రభుత్వానికి అరబ్ కార్యాలయం వినతి

లండన్, జనవరి 19—

సైప్రెస్‌లో నిర్బంధింపబడివున్న యూదు యువకులందరు పాలస్తీనాకు వెళ్ళనివ్వడానికి చేసిన నిర్ణయందృష్ట్యా అరబ్బులకు బ్రిటిష్ నౌకలలో ఆయుధాలను ఎగుమతి చేయరాదన్న నిషేధాజ్ఞను రద్దు చెయ్యవలసిందని లండన్‌లోని అరబ్ కార్యాలయంవారు బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శాంతిసంధి ప్రకటించబడినప్పుడే, సైనికులుగా చేరడానికి వయస్సుగల యూదు యువకులు పాలస్తీనాకు వెళ్ళరాదన్న విషేధాజ్ఞ అరబ్బులకు ఆయుధాలు సరఫరా చేయరాదన్న నిషేధాజ్ఞ విధింపబడినవని కూడా అరబ్ కార్యాలయంవారు ప్రకటించారు.

ఒకవేళ ఈ సంధి ఇంకా అమలులో వున్నట్టయితే అరబ్బులకు ఆయుధాలు సరఫరా చేయరాదనే నిషేధాజ్ఞయధాతథంగా వుండగా యువకులకు అనుకూలంగా యూదుయువకులను పాలస్తీనాకు వెళ్ళనివ్వడం బ్రిటిష్ ప్రభుత్వం దానిని ఉల్లంఘించడమే కాగలదు. ఒకవేళ ఆ సంధి ఇంకా అమలులో వుండకపోతే అరబ్ రాజ్యాలతో చేసుకున్న సంధి ఒడంబడికలను బ్రిటన్ ఇంకా పాటించకుండా వుండడం సమంజసం కానేరదు" అనికూడా అరబ్ కార్యాలయంవారు ప్రకటించారు.

ఇండియాకు అంతర్జాతీయ బ్యాంకు రాయబారుల రాక

ఇండియా 15 కోట్ల డాలర్లు ఋణం కోరిన సందర్భంలో

బొంబాయి, జనవరి 22—

అంతర్జాతీయ బ్యాంకును ఇండియా ప్రభుత్వంవారు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం 15 కోట్ల డాలర్లు ఋణం కోరివున్నారు. బ్యాంకు నియమావళి ప్రకారం అది ఇండియాకు ఋణం యిచ్చేముందు, ఇండియా ఆర్థిక స్థితిగతులను పరిశీలించవలసి వుంటుంది. ఇందుకై ఈ బ్యాంకు అసిస్టెంట్ లోన్ డైరెక్టర్ శ్రీ ఎ. ఎస్. జి. హోర్ నాయకత్వంకింద న్యూఢిల్లీకి వెడుతూ కొందరు రాయబారులు బొంబాయి చేరుకున్నారు.

ఈ రాయబారులు పరిశీలనను ముగించి అంతర్జాతీయ బ్యాంకుకు నివేదించుకున్న మీదట ఈ బ్యాంకువారు ఇండియా ప్రభుత్వంతో రాయబారాలు ప్రారంభిస్తారు.

కొమిల్లా, జనవరి 19—

పాకిస్థాన్-త్రిపురా సంస్థానాల సరిహద్దులను గురించి ఉభయ ప్రభుత్వాల మధ్యగల వివాదాలను గురించి త్రిపుర, నౌఖాలి జిల్లా మేజస్ట్రేట్లు, పోలీసు సూపరెంటెండెంట్ల సమావేశంలో ఒక ఒడంబడిక కుదిరినట్టు తెలుస్తున్నది.

నిజాం స్టేట్ కాంగ్రెస్‌లోని విభేదాలు: శ్రీ మున్షీ పరిష్కరించగలడని రెండువర్గాల ఆశాభావం

(మన విలేఖరి)

సికింద్రాబాద్, జనవరి 21—

హైదరాబాదులో మాజీ-ఇండియా ఏజెంట్ జనరల్ శ్రీ కె. ఎం. మున్షీ ఇక్కడకువచ్చిన సందర్భంలో స్టేట్ కాంగ్రెస్ విభేదాల పరిష్కారానికి ప్రయత్నిస్తాడని విశ్వసనీయంగా తెలుస్తున్నది. శ్రీ మున్షీ సన్నిహిత మిత్రులు స్టేట్ కాంగ్రెస్‌లోని రెండువర్గాలలోనూ వున్నారు.

మాజీ ఇండియా ఏజంట్ జనరల్ శ్రీ కె. ఎం. మున్షీ రేపుమధ్యాహ్నం ఇక్కడికి రానున్నాడు. సంస్థాన ప్రజలు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వనున్నారు.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, పోటీ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దన్‌రావు దేశాయి, ఆయన అనుచరులు 100 మంది శ్రీ మున్షీకి హాకింపేట విమానాశ్రయంవద్ద స్వాగతమిస్తారు. ఆయన మిలిటరీ గవర్నర్‌కు అతిథిగా బొలారం రెసిడెన్సీలోవుంటాడు. రేపు సాయంకాలం ఆయన జింఖానా మైదానంలో గాంధీ స్మారకనిధి సేకరణ సప్తాహానికి ప్రారంభోత్సవం జరుపుతాడు. 23 వ తేదీన స్టేట్‌కాంగ్రెస్ ఆయనకు సన్మానం జరుపుతుంది.

శ్రీ మున్షీ ప్రత్యేక పనిమీద ఇక్కడకు రాకపోయినప్పటికి, స్టేట్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాలూ నూతన పలుకుబడిని ఉపయోగించి, సమాధానమార్గం ఏర్పరచడానికి ప్రయత్నించడానికి అవకాశాలు వున్నవని రెండువర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ మున్షీ మాటను, సలహాను త్రోసివేయలేని మిత్రులు రెండు వర్గాలలోనూ వున్నారు. గనక నేరాజీ కుదరగల అవకాశం వున్నదని అనుకోవడం జరుగుతున్నది.

అదీగాక జయపూర్ కాంగ్రెస్ సందర్భంలో, ఆ సమావేశానికి వచ్చిన నిజాం స్టేట్ కాంగ్రెసు ప్రముఖులతో శ్రీ మున్షీ మాట్లాడుతూ స్టేట్ కాంగ్రెస్ విభేదాలు పరిష్కారం చేసుకోవడం మంచిదని, తాను హైదరాబాదుకు వచ్చినప్పుడు ఒకే స్టేట్‌కాంగ్రెస్ ఆజమాయిషీలో జరిగేసన్మాన సభలో పాల్గొనాలని ఆశిస్తున్నట్టు చెప్పారని తెలుస్తున్నది.

శ్రీ మున్షీ రేపుమధ్యాహ్నం బొంబాయినుంచి విమానంమీదఇక్కడకువచ్చి గాంధీజాతీయస్మారక నిధి వసూలు కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తారు. పోటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జనార్దన దేశాయ్ అధ్యక్షతకింద జరుగు సన్మాన సభలో పాల్గొంటాడు.

మరునాడు ప్లీడర్ల కమిటీవిందులకు‌కొని సంస్థల విందులు జరుపుతారు. హైదరాబాదు న్యాయవాదుల కార్యాలయంలో గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

స్టేట్ కాంగ్రెస్‌లో అవినీతి

స్టేట్ కాంగ్రెస్ ప్రచారకులలో అవినీతి లంచగొండితనాలను గురించి జరిగిన ఫిర్యాదుల పరిశీలనకు ముగ్గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించినట్లు హైదరాబాదు ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సర్దార్ కేశవరావుగారు నేడొక ప్రకటన చేశారు.

స్టేట్ కాంగ్రెస్‌పేరుతో చాలామంది నిర్బంధంగా డబ్బువసూలు చేస్తున్నారని ఈ విషయంలో కొంతమంది అనుమానాస్పదులేనని తనకు తెలిసిందని శ్రీ కేశవరావు తన ప్రకటనలో తెలియజేశారు.

డాక్టర్ లతీఫ్ మత విద్వేష పూరిత చర్యలను ఖండిస్తూ పండిట్‌నరేంద్రజీ నేడొక ప్రకటన చేశారు. హైదరాబాదు ముస్లింలకు ప్రత్యేక సంస్థ నిర్మాణం చేయడాన్నిగురించి తీవ్రంగా విమర్శించాడు. జాతీయ ముస్లిం నాయకులకు నిజాం ముస్లింలు అనుసరించాలనికూడా విజ్ఞప్తిచేశాడు.

"త్వరలో నిర్మాణం కానున్న ప్రజా ప్రభుత్వం, నిజాం ప్రజల ఆర్థిక, సాంఘిక చిక్కులన్నింటినీ తొలగిస్తుంది." అని సహోదాబాద్‌లో స్వామీ రామానందతీర్థ ఉపన్యసిస్తూ చెప్పాడు. ప్రజల ప్రతినిధులు పైగా నవాబులు, జాగీర్‌దారులు, పెద్ద భూస్వాములు మొదలగు వారినిగురించి, నిజాం నవాబునుగురించి తప్పక పరిశీలనచేసి తగినచర్యలు తీసుకోగలరని చెప్పాడు. వీరి విషయం మిలిటరీ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా అన్నాడు. సంస్థాన ముస్లింలు నూతన దృక్పథాన్ని అలవరచుకోవాలనికూడా హెచ్చరికచేశాడు.

నిజాంలో భూస్వామ్య సంస్కరణలు

స్టేట్ కాంగ్రెస్ నివేదిక

హైదరాబాద్ సంస్థానంలో జరగవలసిన భూస్వామ్య సరిస్కరణలను గురించి తమ అభిప్రాయాలను తెలియజేస్తూ స్టేట్ కాంగ్రెస్‌వారు మిలిటరీ అధికారులకు ఒక నివేదికను అందజేశారని యునైటెడ్‌ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నారు.

సంస్థానంలోని పైగాస్, జాగీర్లు, సంస్థానాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఈ భూములను దివానాభూముల అజమాయిషీతో సమానంగా తీసికొనిరావాలని వీరు సూచించారట.

సౌరాష్ట్ర రాజ్యాంగ పరిషత్తు

జనవరి 24 న సర్దార్ పటేల్ ప్రారంభోత్సవం జరుపుతారు

రాజకోట, జనవరి 22—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ జాంనగర్‌నుంచి జనవరి 23 వ తేదీన ఇక్కడకు వచ్చి, సౌరాష్ట్ర యూనియన్ రాజ్యాంగపరిషత్తుకు ప్రారంభోత్సవం జరుపుతాడు. ఆ సాయంత్రమే ఆయన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తాడు.

మిస్టర్ రఫీ అహ్మదకిద్వాయ్

నాగపూర్, జనవరి 21—

మిస్టర్ రఫీఅహ్మద్ కిద్వాయ్ (ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖామంత్రి) లక్నోనుంచి నేటి సాయంకాలం నాగపూర్‌కు విమానంలో వచ్చాడు.

ఔరంగాబాదులో డాక్టర్ అంబేద్కర్

ఔరంగాబాద్, జనవరి 21—

ఇండియా ప్రభుత్వం న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. స్థానిక ప్రముఖులను, అధికారులను విమ్నజాతుల ప్రతినిధులను కలుసుకున్నారు.

ఇక్కడవున్న చారిత్రక ప్రసిద్ధిచెందిన ప్రాంతాలను దర్శించారు.

హైదరాబాదు సివిల్ పరిపాలకుడు శ్రీ ప్రధాన్ దంపతులుకూడా నేడు ఇక్కడకువచ్చారు.

సోవియెట్ రష్యాపై టిటో విమర్శ: గోబెల్స్ విధానాన్ని కోమిన్‌ఫారమ్ అనుసరిస్తున్నదట

బెల్‌గ్రేడ్, జనవరి 21—

యుగోస్లావియాపై సోవియెట్ రేడియో, తూర్పు యూరోపియన్ రేడియోలు విద్వేషాన్ని ప్రచారం చేస్తున్నవని మార్షల్ టిటో బహిరంగంగా ఆరోపించాడు.

బహిరంగంగా సోవియెట్ రష్యాను మార్షల్ టిటో ఆరోపించడం ఇదే మొదటిసారి. అందులోనూ చాలా ఘాటుగా రష్యాను విమర్శించాడు. సెర్బియన్ కమ్యూనిస్టుపార్టీ సభలో నిన్న ఉపన్యసిస్తూ పైవిధంగా రష్యాపై ఆరోపణలు చేశాడు.

ప్రపంచంలో సోషలిజమ్ అభివృద్ధివల్ల ఆసక్తి కలిగివుండడంచేత అసత్య ప్రచారాన్ని తాము ప్రతిఘటించడం అత్యవసరమైనదని వివరిస్తూ యుగోస్లావియా రేడియోలు సోవియెట్ యూనియన్‌లో ప్రజాస్వామిక వర్గాలు సాధించిన మహత్తర విజయాలను ప్రచారం చేస్తూవుండగా ఆరేడియోలు యుగోస్లావియాపై దుమ్మెత్తి పోస్తున్నవని మార్షల్ టిటో అన్నాడు.

యుగోస్లావియా ప్రజానీకంపైన శాక నాయకత్వంపైన తాము వ్యతిరేకప్రచారం సాగిస్తున్నట్లు చెబుతూ, ప్రజలపట్ల విద్వేషాన్ని ఆ దేశాలు చెలరేపుతున్నవని, అట్టి ప్రచారం యుగోస్లావ్ కమ్యూనిస్టు పార్టీని విచ్ఛిత్తి చేయడం అసంభవమని వివరిస్తూ, తుదకు కోమన్‌ఫారమ్ బ్యూరోకూడా యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీని విభజించడం సాధ్యంకాదని అన్నాడు.

అటు పాశ్చాత్యరాజ్యాలు, ఇటుప్రాచ్యరాజ్యాలు (సోవియెట్ రష్యా) తమ దేశంపై సాగిస్తున్న అసత్య ప్రచారాన్ని యుగోస్లావ్ కమ్యూనిస్టులు విశ్వసించరని, ఆ రెంటి లక్ష్యములు మాతృదేశానికి హానికరములని, వారికి తెలుసునని అన్నాడు.

పాశ్చాత్య రాజ్యాల కేపటలిస్ట్ అభివృద్ధి విరోధక శక్తుల విధానాలను, గోబెల్స్ విధానాలనుకూడా కోమిన్‌ఫారమ్ అనుసరించగలదని తామెన్నడూ అనుకోలేదని, ఆ ప్రచారానికి తగినట్టుగా మర్యాదగా తాము సమాధానమిస్తున్నామని వివరిస్తూ, అయితే, ఆ ప్రచారం పూర్తిగా హద్దులను విడనాడ్డంచేత వారికి ఘాటుగా సమాధాన మివ్వక తప్పడంలేదని అన్నాడు.

అంతర్జాతీయ కార్మిక ఉద్యమానికి భంగకరంగా తాము వ్యవహరించలేమని, సర్వదా ఆ ఉద్యమ శ్రేయస్సునే తాము ఆకాంక్షించగలమని వివరిస్తూ, అంతర్జాతీయంగా సోషలిస్టు సిద్ధాంతాల వ్యాప్తికి అంతకు మించిన మార్గంలేదని తమకు పూర్తిగా తెలుసునని ఉద్ఘాటించగా సభలో హర్షనినాదాలు మిన్నుముట్టినవి.

ప్రపంచంలోని సోషలిస్టు దేశాలన్నీ సమైక్యమై కేపిటలిస్టు శక్తులను ప్రతిఘటించక తప్పదని వివరిస్తూ, అది చిన్నదైనా, పెద్దదైనా సోషలిస్టు దేశం ప్రతి ఒకటి సమాన ప్రతిపత్తి ననుభవించడం సమాన గౌరవం పొందడం అత్యవసరమని అన్నాడు.

మార్క్సు సిద్ధాంతాలను అలక్ష్యం చేయడం సంభవిస్తే సామ్రాజ్య శక్తులను ప్రతిఘటిస్తున్న అభ్యుదయ శక్తులన్నింటికి అది తీరని నష్టాన్ని చేకూర్చగలదని వివరిస్తూ, ఈపత్రాన్ని, మార్క్సు సిద్ధాంతాలనుకూడా యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీ సమర్థించడం తథ్యమని మార్షల్ టిటో అన్నాడు.

యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీ ఉపాధ్యక్షుడు మొష్యార్ మోషే పీజాది ఉపన్యసిస్తు, కమ్యూనిస్టులు అధికారంలోవున్న దేశాలన్నింటిపైన రష్యాకు రహస్యంగా అధికారం కలదనే వదంతి కేవలం అసత్యమైనదని అన్నారు.

యుగోస్లావియాను చిరకాలం కోమిన్‌ఫారమ్ దుమ్మెత్తి పోయడం అసాధ్యమని, ఏ నాటికైనా యుగోస్లావియాతో తమకు సంభవించిన వివాదానికి గల కారణాన్ని, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు విరుద్ధమైన తను విధానానికి గల కారణాన్ని ప్రపంచ కార్మికులందరికి ప్రతిదేశంలోని కమ్యూనిస్టుపార్టీ వివరించక తప్పనిస్థితి రాకపోదనికూడా అన్నాడు.



బర్మాలో శాంతి సాధనకు కృషి

కరెన్‌లతో రాజీ ప్రయత్నాలు

మార్చిలోగా ఎన్నికలు జరపడానికి ఆలోచనలు

రంగూన్, జనవరి 22 —

బర్మాలోని మైనారిటీవర్గాలలో ప్రధానమైన కరెన్‌లకు, బర్మీయులకు క్షణక్షణం రెచ్చిపోతున్న విద్వేషాన్ని సమయింపజేసి, రెండు జాతుల మధ్య సమరసభావాన్ని చేకూర్చడానికి సామరస్య సాధకసంఘం స్థాపించబడినట్లు బర్మా ప్రభుత్వం ప్రకటించింది.

ఈ రెండుజాతులమధ్య విద్వేషం అత్యంత ప్రమాదకరస్థితికి చేరిందని గతరాత్రి రంగూన్ రేడియోలో మాట్లాడుతూ కరెన్ జాతీయ యూనియన్ అధ్యక్షుడు సా యు గ్యీ అన్నాడు.

ప్రస్తుత విపత్కర పరిస్థితిని చక్కబెట్టడంతో తమ శక్తికొలదీ కృషిచేయగలమని ప్రభుత్వమూ, కరెన్ నాయకుడుకూడా హామీ చేశారు.

రంగూన్‌లో నివసిస్తున్న కరెన్‌లకు తగు రక్షణచేకూర్చగలనని ప్రభుత్వం వాగ్దానంచేసింది.

కొత్త మంత్రివర్గం

"ప్రస్తుతం దేశమంతటా వ్యాపించిన అల్లకల్లోలం మూలంగా పరిస్థితి మరింత విషమించిన ...

తిరిగి ఎన్నికలు

భారత నాయకుడు జవాహర్‌లాల్ నెహ్రూ

అమెరికన్ పత్రికలో అమెరికన్ రచయిత పద చిత్రం

సమస్త భారతదేశము నేడు పండిట్ జవహార్‌లాల్ నెహ్రూను అనుసరిస్తున్నదంటే, ఆయన అధికారాన్ని నిర్వహిస్తున్నాడని కాదు. మహాత్మా గాంధీ ప్రభృతి మహాప్రవక్తలు సూచించిన త్యాగనిష్ఠ జీవనవిధానం ఆయనలో మూర్తీభవించడమే దానికి కారణం" అని విన్‌త్రాప్‌సార్జెంటు ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గుణగణాలను ప్రశంసిస్తూ వ్రాసిన 12 పేజీలవ్యాసాన్ని ప్రఖ్యాత అమెరికన్ పత్రిక "లైఫ్" ప్రచురించింది.

ఆధునాతన ప్రపంచంలో ప్రజాహిత జీవనం గడిపేవారిలో అగ్రగణ్యులుగా పేర్కొనదగిన వారిలో పండిట్ నెహ్రూ ఒకడని వివరిస్తూ విన్‌త్రాప్ సార్జెంటు ఇలా వ్రాశాడు:

"సకల భారత జాతి పండిట్ నెహ్రూ వ్యక్తిత్వాన్ని, పద్ధతులను, ఇతర భావాలను కేవలం అంధ ప్రాయంగా అనుసరిస్తున్నదనడం సత్యదూరమే కాగలదు"

'గాంధి మహాత్ముని స్వభావానికి, పండిట్ ...

... అమెరికన్ రచయిత వాల్టర్ లిప్‌మాన్ పండిట్ నెహ్రూను గురించి చెప్పిన ప్రశంసలను ఈ వ్యాసానికి శీర్షికలుగా పెట్టారు.

ఈ సందర్భంలో కామన్‌వెల్తు ప్రధానుల సమావేశానికి పండిట్ నెహ్రూ లండన్‌కు వచ్చిననాటి చిత్రపటం, న్యూఢిల్లీలో తన ఇంటిముందు మైదానంలో మనుమలతో ఆటలాడుతున్నప్పటి చిత్రపటం, మాస్కోలో ఇండియా రాయబారిగా వున్న తన సోదరి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌ను ఆలింగనం చేసుకుంటున్న చిత్రపటం ఇందుతో ప్రకటింపబడినవి.

"యుద్ధాన్ని అనివార్యం చేస్తున్నది"

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రసంగంపై హెన్రీవాలెస్ వ్యాఖ్య

న్యూయార్క్, జనవరి 20 —

"అధ్యక్ష పదవిని స్వీకరిస్తూ ప్రెసిడెంట్ ట్రూమన్ ఇచ్చిన ప్రారంభోపన్యాసం, గాంధి కాలంలో అమెరికా అధ్యక్షులు చేసిన ప్రారంభోపన్యాసాలకంటె యుద్ధ ప్రకటనకే సన్నిహితంగా వున్నదని మిస్టర్ హెన్రీ వాలెస్ ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రారంభోపన్యాసాన్ని తీవ్రంగా విమర్శిస్తూ నేడు ఒక ప్రకటన చేశాడు.

ప్రపంచంలో ధనస్వామ్యం, కమ్యూనిజం ...

యూరప్ పెడరేషన్ సంస్థాపన కార్యక్రమం

పారిస్, జనవరి 20 —

సంయుక్త కర్నాటకరాష్ట్రం

"మైసూర్ మహారాజా అధినేతగా నెలకొనాలి"

రాష్ట్రకాంగ్రెస్‌సంఘం తుదినిర్ణయం


(మన ప్రత్యేక విలేఖరి)


హుబ్లి, జనవరి 21 —

సంయుక్త కర్నాటక రాష్ట్రానికి మైసూరు మహారాజా రాజప్రముఖ అధినేతగా వుండడానికి సమ్మతిస్తూ, 1935 ఇండియా చట్టం ప్రకారం కర్నాటక రాష్ట్రాన్ని సత్వరమే నిర్మించాలని ఇంకా ప్రయత్నాన్ని ... చేసిన ... కర్నాటక రాష్ట్రకాంగ్రెస్ సంఘపు ప్రత్యేక సమావేశంలో ఆమోదించబడింది.

ఈ సమావేశంలో మైసూరు సంస్థానకాంగ్రెస్ నాయకులు ... కర్నాటక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వీరిలో 40 మంది కాంగ్రెస్ ప్రతినిధులు, 16 మంది ... 50 మంది ప్రత్యేకాహ్వానితులు ...






గ్రహస్థితి:


తారాబలం - చంద్రబలం


[జనవరి 23 వ తేదీ ఆదివారంనుండి జనవరి 29 వ తేదీ శనివారంవరకు]

మేషం · వృషభం · మిథునం · కర్కాటకం · సింహం · కన్య · తుల · వృశ్చికం · ధనుస్సు · మకరం · కుంభం · మీనం












సేలంలో రాష్ట్రపతికి పౌరసన్మానం



ఢిల్లీలో జరిగిన కార్మిక మంత్రుల సమావేశ దృశ్యం





చెన్నపురిలో రాష్ట్రపతికి జరిగిన సన్మాన సభాదృశ్యాలు



కొత్త సేనాని కరియప్పను అభినందిస్తున్న మాజీ సేనాని బుషర్



కాశ్మీర్ యుద్ధవిరమణ సంధిని గురించి చర్చిస్తున్న ఇండో-పాకిస్థాన్ సేనానులు



కొత్త, పాత భారత సేనానులకు గవర్నర్-జనరల్ విందుచేసినప్పటి దృశ్యం



ఢిల్లీ యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంలో స్నాతకోపన్యాసం చేస్తున్న ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు



ఇటీవల భారత సర్వసైన్యాధ్యక్షుడుగా నియమితుడైన లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప. చెన్నపురిలో మీనంబాకం విమానాశ్రయం చేరుకున్నప్పుడు తీసిన ఛాయాచిత్రం



జనరల్ కరియప్పకు సైనికదళాలు చేసిన విందుకు హాజరైన పెద్దలు



ఢిల్లీ రైల్వే గూడ్సు గిడ్డంగిని పరిశీలిస్తున్న డిప్యూటీమంత్రి శ్రీ కే. సంతానం



చెన్నపురిలో క్రికెట్ పోటీలో పాల్గొంటున్న వెస్టిండీస్ టీమ్ కెప్టెన్ విమానంనుండి దిగుతున్న దృశ్యం



విశ్వవిద్యాలయాల ప్రతినిధుల సభలో ఉపన్యసిస్తున్న డాక్టర్ సర్ లక్ష్మణస్వామి మొదలియార్

కరువుభత్యం పెంపుదల

ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి చర్చించడానికి ఫిబ్రవరి 16 వ తేదీని ఆలిండియా రైల్వేమెన్సు ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 21—

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని హెచ్చిస్తూ ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటనను పరిశీలించడానికి ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ సర్వసభ్య సమావేశాన్ని ఫిబ్రవరి 16 వ తేదీన జరపాలని ఫెడరేషన్ కార్యవర్గం నిర్ణయించింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షతన ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై రైల్వే పనివారల సమ్మెబాలట్ ఫలితాలను పరిశీలించింది. ఫెడరేషన్ తెలిపిన వాంఛితాలను గురించి ఫెడరేషన్ అధ్యక్షుడు ఇండియా ప్రభుత్వం రవాణా శాఖా మంత్రి జరిపిన చర్చల దృష్ట్యా పరిస్థితిని సమీక్షించింది.

కార్యవర్గం కిందివిధంగా తీర్మానించింది

ఫెడరేషన్ సర్వసభ్య సమావేశపు నాగపూర్‌లో చేసిన తీర్మానం ప్రకారం గౌరవప్రదమైన పరిష్కార మార్గాన్ని అంగీకరించడానికి ఫెడరేషన్ సిద్ధంగానేవున్నదని ప్రభుత్వానికి నచ్చజెప్పే నిమిత్తం అధ్యక్షుడు తీసికొంటున్న చర్యను కార్యవర్గం ఆమోదిస్తున్నది. ఫెడరేషన్‌కు ప్రభుత్వానికి మధ్య యేర్పడిన వివాదాన్ని గురించి రవాణాశాఖామంత్రితో ఫెడరేషన్ అధ్యక్షుడు జరిపిన సమాలోచనల ఫలితాలను, కరువుభత్యాన్ని హెచ్చిస్తూ ఇండియా ప్రభుత్వం చేసిన ప్రకటనను పరిశీలించిన పిమ్మట, ఫిబ్రవరి 16 వ తేదీన ఫెడరేషన్ సర్వసభ్య సమావేశాన్ని జరపాలని కార్యవర్గం నిర్ణయించింది."

ఎన్నో అవరోధాలు ఏర్పడినప్పటికీ లెక్కచెయ్యక, సమ్మె బాలట్‌లో పాల్గొని ఫెడరేషన్ తెలియజేసిన వాంఛితాలను ఈడేర్చుకోడానికి సమ్మె చెయ్యవలసిందేనని అత్యధిక సంఖ్యాకులు వోటుచేసినందుకు ఇండియాలోని రైల్వే పనివారలందరినీ అభినందిస్తూ కార్యవర్గం మరొక తీర్మానం చేసింది.

ఇండియా ప్రభుత్వం రవాణాశాఖామంత్రితో రాయబారాలు జరిపినందుకు ఫెడరేషన్ అధ్యక్షుని అభినందించే నిమిత్తం ప్రతిపాదించబడిన తీర్మానాన్ని అధికసంఖ్యాకులు త్రోసిపుచ్చారని తెలుస్తున్నది.

కార్యవర్గ సభ్యులైన 23 మందిలోను 22 మంది నేటి సమావేశానికి హాజరైనారు. శ్రీ ఆర్. ఎ. ఖేడ్గికార్, శ్రీ ఎస్. గురుస్వామి, శ్రీ జ్యోతిబాసు, శ్రీ పి. సి. దాస్‌లు నేటి సమావేశంలో పాల్గొన్నారు.

ఫెడరేషన్‌లోని 34 అనుబంధ సంఘాలలోను ఇంతవరకు 18 సంఘాలు సమ్మె బాలట్‌లో పాల్గొన్నాయి. ఈ సంఘాలకు చెందిన పనివారలలో నూటికి 90 వంతులమంది సమ్మె జరగాలని వోటుచేశారు.

కార్యవర్గ సమావేశం జరుగుతుండగా, కొంతమంది 'ప్రీయువర్సు'. ఫెడరేషన్ వాంఛితాలను ప్రభుత్వం ఈడేర్చకపోతే, సమ్మె చెయ్యడానికి నిర్ణయించాలని నినాదాలు చేశారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ హాల్‌నుంచి బయటకురావాలని కూడా వీరు కేకలువేశారు.

అనంతరం వారు అక్కడనే తిష్ఠవేసికొని కూర్చుని, రెండు గంటలు గడచిన తర్వాత చెదరిపోయారు.

రైల్వే పనివారి సమ్మెబాలెట్టు

గుంతకల్లులో

గుంతకల్లు, జనవరి 21—

ఎం. అండ్ ఎస్. ఎం రైల్వే పనివారల సంఘం గుంతకల్లు శాఖవారు 17 వ తేదీని సమ్మెబాలెటు తీసుకున్నారు వోట్ల పెట్టెలో కొందరు తమ వోట్లతోపాటు సమ్మె సంసిద్ధతను తెలియజేస్తూ, డబ్బులుకూడా పడవేశారు. 2159 మంది సభ్యులకు 2151మంది సమ్మెకుఅనుకూలంగాను, 6 గురు ప్రతికూలంగాను వోటు చేశారు. ఇద్దరి వోట్లు చెల్లలేదు.

విజయవాడలో

విజయవాడ, జనవరి 20—

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే పనివారి సంఘం బెజవాడశాఖవారు సమ్మె బాలెటు తీసుకోగా, 1572 మంది సభ్యులకు 1335 మంది సమ్మెకు అనుకూలంగా వోటు చేశారని కార్యదర్శి శ్రీ కె ఆదిశేషయ్యగారు తెలియజేస్తున్నారు.

అస్సాం రైల్వే ఉద్యోగుల ఆమోదం

గౌహతి, జనవరి 18—

అస్సాం రైల్వే లేబర్ యూనియన్ వారు 13,000 మంది సమ్మె బాలట్ జరిపినప్పుడు 71 మంది మాత్రం సమ్మెకు వ్యతిరేకంగా వోటు చేశారు.

సి. పి. తంతి తపాలా శాఖోద్యోగుల ఆమోదం

నాగపూర్, జనవరి 19—

సి. పి బేరార్, సెంట్రల్ ఇండియా, రాజపుత్రస్థానాలలోని తంతి, తపాలాశాఖోద్యోగుల యూనియన్‌వారు సమ్మె బాలట్ జరిపినప్పుడు 3434 మందిలో 3038 మంది సమ్మెకు అనుకూలంగా వోటు చేశారు.

గుజరాత్ తపాలశాఖ ఉద్యోగుల విజ్ఞప్తి

బార్డోలీ, జనవరి 19—

గుజరాత్ తపాలా లోయర్‌గ్రేడ్ ఉద్యోగుల సంఘం రాయబారులు నేటిఉదయం సర్దార్ పటేల్‌ను కలుసుకుని, వేతనాలు తదితర ఉద్యోగుల హెచ్చింపు విషయంలో తమ వాంఛలను ఆయనకు తెలియజేశారు. సమ్మె కట్టడం తమ అభిమతంకాదనిన్నీ రాయబారులు సర్దార్ పటేల్‌కు తెలిపినారు. అంతట సర్దార్ పటేల్ రాయబారుల వాంఛలపట్ల సానుభూతి తెలియజేసి, ఆ విషయమై దానికి సంబంధించిన అధికారులతో చర్చించదలచినట్లు పూచీపడ్డారు.

సమ్మె కట్టడానికి చెన్నరాజధానిలో తంతి, తపాలా శాఖోద్యోగులనిర్ణయం

మద్రాసు, జనవరి 20—

చెన్నరాజధానిలోని తంతి, తపాలా శాఖోద్యోగుల, ఆర్. ఎమ్. ఎస్. టెలిఫోన్, రైల్వే ఉద్యోగుల యూనియన్‌వారు సమ్మె బాలట్ జరిపినారు. అప్పుడు 7,308 మంది సమ్మెకు అనుకూలంగాను, 1,261 మంది సమ్మెకు వ్యతిరేకంగాను వోటుచేశారు.

విశ్వవిద్యాలయాలలో విజ్ఞాన శిక్షణ

అణుశక్తి కమిషన్‌చే ఉపసంఘం నియామకం

న్యూఢిల్లీ, జనవరి 21—

అణుశక్తి కమిషన్ ఏర్పాటుచేసిన వైజ్ఞానికుల సమావేశం నేటితో ముగిసింది. ఇండియాలో వివిధ విశ్వవిద్యాలయాలలో భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, గణితశాస్త్ర బోధనలకు సంబంధించిన పాఠ్య ప్రణాళికలను పరిశీలించి, సవరించడానికి, ఆధునిక ప్రమాణాలకు తుల్యమైనవిగా సవరించడానికి తగు సిఫారసులు చేయడంకోసం భౌతిక రసాయన శాస్త్రవేత్తలతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఈ ఉపసంఘంలో డాక్టర్ డి. యస్. కొఠారి, డాక్టర్ ఆర్. సి మజుందార్, డాక్టర్ యన్. ఆర్. సేన్, డాక్టర్ డి. యం. బోస్, డాక్టర్ ఠేలర్, ప్రొఫెసర్ సాల్గ్రాం భార్గవ, డాక్టర్ మాతప్రసాద్, డాక్టర్ జి. పి. కానే, డాక్టర్ పి. వి. సర్కార్, మిస్టర్ జగదీశశంకర్ సభ్యులుగా నియమించబడ్డారు.

అణుశక్తి కమిషన్‌లో సభ్యులుగా వున్న డాక్టర్ హెచ్. జె. భాభా, డాక్టర్ యస్. యస్. భట్నగర్, డాక్టర్ కె. యస్. కృష్ణన్‌కూడా ఇందులో అధికారరీత్యా సభ్యులుగా నియమించబడ్డారు. ఈ సంఘానికి డాక్టర్ యస్. యన్. బోస్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తాడు. దేశంలో వివిధ విశ్వవిద్యాలయాల అధికారులకు ముందుగా పంపడానికి వీలుగా ఫిబ్రవరి నెలాఖరునాటికి తొలి నివేదికను అందచేయవలసిందని ఈ కమిటీ ఆదేశించబడింది.

కలకత్తాలో ట్రాములను దగ్ధపరచడానికి యత్నం

చెదురుగా అల్లరులు

కలకత్తా, జనవరి 21—

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంవారు కలకత్తా పరిస్థితిని గురించి ఈక్రింది ప్రకటన చేశారు: 'శుక్రవారం నగరంలో చెదురుగా అల్లరులు జరిగినవి. రెండుపర్యాయాలు రెండు ట్రాములను దగ్ధపరచడానికి యత్నాలు జరిగినవి. అందువలన ఒక ట్రాము చెడిపోయినది. రెండవట్రాములో దుండగీండ్రు ప్రవేశించి, రెండుసీట్లపై పెట్రోల్‌పోసి, నిప్పంటించారు. వెంటనే అగ్నిమాపక యంత్రాలువచ్చి మంటలను ఆర్పివేసినవి. ఈ సందర్భంలో ఆరుగురు దుండగీండ్రు తక్షణం అరెస్టు చేయబడినారు.

కాళీఘాట్ ఫైర్ బ్రిగేడ్ వద్ద దుండగీండ్రు టపాకాయలు పేల్చినారు. ఎవ్వరూ గాయపడలేదు.

సంఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలలో సాయుధ పోలీసుల రక్షణలో ట్రాములను, గవర్నమెంటు బస్సులను నడుపుతున్నారు

కలకత్తానగరంలో విద్యార్థులపై పోలీసుకాల్పులను గురించి చర్చ నిమిత్తం పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో నేడు ఒక ముస్లిం సభ్యుడు అడ్జర్న్‌మెంటు తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అసెంబ్లీ నిరాకరించినది.

ఈ సందర్భంలో జరిగిన చర్చకు ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ జవాబిస్తూ, పోలీసులచర్యను గురించి తాను విచారణ చేయదలచినట్లు సూచించాడు. రాష్ట్రీయకాంగ్రెస్ సంఘసభ్యులపైని అత్యాచారాలు, బుద్ధిపూర్వకంగా ట్రాములను బస్సులను ధ్వంసంచేయడం మున్నగు దుండగపు పనులలోని అంతరార్థమేమిటో ప్రజలు, సభ్యులు నిదానంగా ఆలోచించి గ్రహించుకోవాలని ప్రధాని తెలిపినారు

బొంబాయి రాష్ట్రంలో జిల్లాల సరిహద్దుల సవరణకు ఆలోచన

బొంబాయి, జనవరి 18—

దక్కన్ సంస్థానాలు బొంబాయిరాష్ట్రంలో లీనమైన కారణంగా ఏర్పడిన పరిస్థితులనుబట్టి జిల్లాల సరిహద్దులలో మార్పులు చేయడానికి బొంబాయి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

బొంబాయి భూయాజ్యాదాయచట్టం 7 వ సెక్షన్ ప్రకారం జిల్లాల మార్పునుగురించి ఈ నెల 13 వ తేదీన గెజెట్‌లో ప్రకటించబడింది

ఫిబ్రవరి 15 వ తేదీ వరకు ఈ ప్రణాళిక విషయమై ప్రజాభిప్రాయాన్ని సేకరించిన తర్వాత చర్చకు రాగలదు.

గ్రంథసమీక్షలు

కూలిరాజు

(పన్నెండు రంగాల నాటకం) రచన: శ్రీ బోయి భీమన్న. వెల రూపాయి పావలా వ్యవసాయకూలీ ప్రచురణ. ప్రతులకు వ్యవసాయ కూలీ కార్యాలయం 70 నార్త్‌స్ట్రీట్, శాంథోమ్, మద్రాసు.

కుల మత వర్గ రహితమైన సామ్య సమాజాన్ని గాంధేయ కార్యక్రమంద్వారా సాధించడానికి ఈ నాటకంలో రేఖా మాత్రమైన కృషి జరిగింది. వయోజన వోటింగ్‌తో కూలీలు అధికారంలోకి రావడంద్వారా ఎన్నికలద్వారా సామ్యసమాజం నిర్మించే అవకాశం కలదని ప్రబోధించడానికి రచయిత పూనుకున్నారు.

ఇందులో వ్యవసాయకూలీ ఉద్యమానికి పనికివచ్చే చక్కని ప్రబోధగీతాలున్నవి.

అసూయ

విద్యార్థి కాంగ్రెసోద్యమాన్ని వివరించే నాటకం. దీనినికూడా భీమన్న కవిగారే రచించారు. సర్వోదయ ప్రచురణ. విజయవాడ. వెల తెలియదు. ప్రతులకు ప్రచురణ కర్తలపేర వ్రాయాలి.

విద్యార్థి కాంగ్రెసు ఉద్యమాన్ని ప్రచారం చెయ్యడానికి పనికివచ్చే ఈ నాటకంలో, నాయకత్వ శిఖరాలను అందుకోబోయేవారికి, అసూయాపరులైన అనుయాయులవల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగేదీ చక్కగా వివరించబడింది.

నిర్మాణగానం

రచన శేషబాబు బి. ఎ బి ఇడి. సాధన సమితి సికింద్రాబాదు వెల అర్ధరూపాయి ప్రతులకు రచయిత పేర చల్లపల్లి (కృష్ణాజిల్లా) వయా మదిలీపట్టణం అనే చిరునామాకు వ్రాయాలి.

ఆంధ్రదేశ భాషా చరిత్రాంశాలను పొందుపరచి శ్రీ శేషుబాబుగారు బాలవిజ్ఞానం నిర్మాణానికి పునాదిగా తాను రచించిన కొన్ని వందిగీతములు, జాతీయగీతులు, ప్రబోధగీతులు, క్రీడాగీతులు, డోలికాగీతులు, బాలికాగీతులు, కృషికగీతులు, ఒకచోట చేర్చి ఈ నిర్మాణగానాన్ని ప్రచురించారు. ఈ గీతికల శైలి మొత్తంమీద రసవంతంగానే వున్నదని చెప్పవచ్చు.

భారతి

రజతోత్సవ సంచిక. వెల రు 2-8-0 లు. 370 పేజీలు. ప్రతులకు సంపాదకులపేర 7 తంబు చెట్టివీధి, మద్రాసు 1. అన్న చిరునామాకు వ్రాయాలి.

1924 లో దేశోద్ధారక, విశ్వదాత కళాప్రపూర్ణ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు ప్రారంభించిన సచిత్ర సాహిత్య మాసపత్రిక భారతి ఈ ఏడాది రజతోత్సవం జరుపుకోవడం ముదావహం. మాశార్యాలయం చేరిన రజతోత్సవ సంచిక దేవీప్రసాద్ రాయచౌదరి, మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలేవంటి ప్రసిద్ధ చిత్రకారులు వ్రాసిన ఆరు త్రివర్ణ చిత్రపటములతో, ఛాయా చిత్రములతో, తెలుగునాట ఆయా విషయములలో నిష్ణాతులైన పాండితీ సంపన్నులు రచించిన 42 వ్యాసములతో రమ్యముగావున్నది. వీరశైవ వాఙ్మయాన్ని గురించి శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు, సీతమ్మను తీర్పడంలో తిక్కన్న చూపిన తీరు తీయములను గురించి దాశరథి అనంతకృష్ణశర్మగారు నన్నయ్యగారి ప్రసన్న కథా కవితార్థ యుక్తిని వివరిస్తూ విశ్వనాథ సత్యనారాయణగారు శృంగార లక్షణాలను లక్ష్య లక్షణ శుద్ధిగ వివరిస్తూ శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు రాధాదును గురించి శ్రీ విస్సా అప్పారావుగారు వ్రాసిన వైజ్ఞానిక వ్యాసం, నారాయణ తీర్థులపై శ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు ఏమెమ్యాక్స్ నాటకాలను గురించి డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు వ్రాసిన వ్యాసాలు విజ్ఞాన దాయకంగా పాఠకులకు ఆయాయి విషయాలలో ఆసక్తిని కలిగించేవిగావున్నవి. చిరకాలంనుంచి భాషాసేవ చేస్తున్న సాహిత్యారాధకుల చిరంతనకృషి ఫలితంగా రచింపబడిన విమర్శలు, చారిత్రిక వ్యాసములు, వివరణములు, వ్యాఖ్యలు, నాటకములు పద్యములు ఏకాంకికలు కథల్ని కథానికలు గీతికా సల్లాపములు వీటన్నింటికి భారతి రజతోత్సవ సంచికలో సముచితస్థానం లభించింది. ఎంతో శ్రమతీసుకొని ఈ సంచికను సర్వాంగ సుందరంగా తయారుచేసిన సంపాదకుల కృషి అభివందనీయం.

మలయాలో రేడియో స్టేషన్

నిర్మాణానికి బ్రిటన్ సన్నాహాలు

లండన్, జనవరి 20—

మలయాలో శక్తివంతమైన రేడియో ప్రసార కేంద్రాన్ని నిర్మించడానికి బి బి. సి. తో బ్రిటిష్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒడంబడికను కామన్సు సభ నేటిరాత్రి ఆమోదించింది.

ఈ స్టేషన్‌వలన దూరప్రాచ్య దేశాలకేకాక ఇండియా, లంక, న్యూజిలండ్, ఇతర కామన్వెల్త్ రాజ్యాలలో ప్రచారం చేయవచ్చునని, ఆగ్నేయాసియా దేశాలతో కామన్వెల్తుకు సన్నిహిత సంబంధాలు ఏర్పడడానికి ఉపకరించగలదని విదేశాంగశాఖ ఉపమంత్రి మిస్టర్ క్రిస్టోఫర్ కామన్సు సభలో ప్రకటించారు.

డఫ్రిన్ నౌకలో శిక్షణకు ఇతోధిక సౌకర్యాలు

ఇండియా ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 21—

డఫ్రిన్ నౌకలో శిక్షణ సౌకర్యాలను విస్తృతం చేయాలనే తలంపుతో ఏటేటా, ఇదివరలోవలె 25 మందికిగాక 80 మంది విద్యార్థులను చేర్చుకోవడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రస్తుత పరిస్థితులలో నూరుమంది విద్యార్థులకు ముందుగా సముద్రంమీద ఇచ్చే శిక్షణను రద్దుచేసి, వారందరికి బొంబాయిలో కొత్తగా స్థాపించబడిన ఇంజినీరింగ్ కళాశాలలో మూడుమాసాలపాటు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది ఆ తరువాత ఈ విద్యార్థులందరికి ప్రాక్టికల్ నేర్పడంకోసం నాలుగు సంవత్సరాలపాటు విదేశాలకువెళ్లే నౌకలో నియమిస్తారట. మ్యాడు అల్లుయిగా వీరికి ఈ శిక్షణ నేర్పుతారట.

పుస్తకం

కొక్కోకము

భోపాల్ పోలీసుల మకురుతనం

జాతీయ పతాకాన్ని అగౌరవ పరుస్తున్నారట

పరిస్థితులు నానాటికి విషమిస్తున్న సూచనలు

భోపాల్ జనవరి 21—

భోపాల్ పోలీసులు సంస్థానంలోని ఒక మైదానంలో పాల్గొన ఇండియా జాతీయ పతాకాన్ని ఛావాపు పది కేంద్రాలలో అగౌరవ పరచారని వార్తలు వస్తున్నవి.

[illegible] బాధలు అనుభవిస్తున్న భోపాల్ ప్రజలకు సహాయంచేయడానికి, ప్రార్థన సమావేశాలు ఏర్పాటుచేయడానికి వెంటనే బయలుదేరి రావాలని ఆచార్య వినోబా భావేను ప్రజలు ఆహ్వానం పంపించారు వచ్చేవారం నాటికి ఆయన ఇక్కడకు వస్తారని తెలుస్తున్నది.

భోపాల్ మునిసిపల్ బోర్డు నామినేటెడ్ చైర్మన్ ప్రముఖ ముస్లిం లీగర్ నేడు 300 మంది వర్తకులను సమావేశపరచి, పదిహేను రోజులపాటు హర్తాళ్ చేయమని ప్రోత్సహించాలని ప్రయత్నించారని, కాని దీనికి వర్తకులు అంగీకరించలేదని తెలుస్తున్నది.

భోపాల్ పురపాలక సంఘం వాలంటరీ [illegible] బ్రిగేడ్‌ను ఈయనే ప్రభుత్వానికి అప్పగించారు. వీరిని ఉపయోగించి, మహిళపై భోపాల్ ప్రభుత్వం "వాటర్ వార్త" చేస్తున్నది ఈ విషయమై పురపాలక సంఘ సభ్యులు కౌన్సిల్ సమావేశానికి నోటీసులు ఇచ్చారు.

సంస్థానంలోని వివిధ జిల్లాలనుండి, సర్దార్ పటేల్‌కు, సంస్థాన కాంగ్రెసువారికి దాదాపు మూడు వేల టెలిగ్రాములు పంపించారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నవి. ప్రభుత్వం అను [illegible] వ్యతిరేకులుకూడా భోపాల్ నవాబును బలపరుస్తూ ఢిల్లీకి టెలిగ్రాములు పంపిస్తున్నారు.

సంస్థాన సమ్మేళనోద్యమనాయకుడు శ్రీ [illegible] వైలులో చాలా ఇబ్బందిలో వున్నారని, కఠినమైన పోటీలో వివిధంగా బాధపడుతున్నారని, ఈ విషయమై ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారని తెలుస్తున్నది.

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం ఉపసంహరించబడిన తర్వాత జరిగిన ప్రకటన ప్రజలకు చాలా శాంతాన్ని కలిగించింది. సమ్మేళనోద్యమం ఆర్. ఎస్. ఎస్ ఉద్యమమని ప్రభుత్వం ఇంకా ప్రచారం చేయడానికి వీలులేదని వీరు చాలా ఉత్సాహంగా వున్నారు.

మధ్యభారత రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి శ్రీ [illegible] సింగ్ మెహతా నేడు అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

భోపాల్‌లో ఎన్నికలు

సంస్థాన ప్రభుత్వం ప్రకటన

భోపాల్, జనవరి 21—

వయోజన ఓటింగు అధికారంతో సంయుక్త నియోజక వర్గాలద్వారా పార్లమెంటరీ పద్ధతిలో భోపాల్ సంస్థానంలో ఎన్నికలు జరపడానికి భోపాల్ నవాబు అంగీకరించాడని నేటిరాత్రి ఒక ప్రకటన చేయబడింది.

ఈ ఎన్నికలలో నెగ్గిన ప్రతినిధులందరూ భోపాల్ రాజ్యాంగ పరిషత్తుగాను, పార్లమెంటుగాను వ్యవహరిస్తారు. ఈ ఎన్నికలు 1949 సెప్టెంబర్‌లో తప్పక జరగగలవని తెలుస్తున్నది.

సంస్థానంలోని ప్రస్తుత పరిస్థితులను గురించి వివరిస్తూ ఆ ప్రకటనలో ఇలా తెలియజేయబడింది

"ఆర్. ఎస్. ఎస్. ఉద్యమాన్ని అణచివేయడానికి మాత్రమే సంస్థానంలో ఊరేగింపులమీద బహిరంగ సభలమీద నిషేధం పెట్టబడింది. అలాంటి పరిస్థితులలో శమచిత్తం వచ్చినట్లు వ్యవహరించేవారి విషయంలో ప్రభుత్వం న్యాయశాస్త్ర బద్ధమైన చర్యలు తీసుకోవలసివచ్చింది భోపాల్ ప్రజారక్షణ చట్టం ప్రకారం అరెస్టుచేయబడిన వారి కేసులను ప్రభుత్వం పరిశీలిస్తుంది ఇంక ఆర్. ఎస్. ఎస్ ఉద్యమాన్ని ప్రోత్సహించమని హామీ ఇచ్చిన సందర్భంలో ప్రభుత్వం వారిని తప్పక విడుదలచేస్తుంది."

భోపాల్ సంస్థానంలో మిలిటరీ ప్రభుత్వం స్థాపించాలని విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 21—

భోపాల్ పరిస్థితిలో ఇండియా ప్రభుత్వం జోక్యం కలిగించుకొని, మిలిటరీప్రభుత్వాన్ని నా తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పాలని భోపాల్ విలీనీకరణోద్యమ కార్యదర్శి శ్రీ ఎస్ [illegible] రాజ్‌మల్ నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ద్వారా ఒక ప్రకటన చేశారు

భోపాల్ సమస్య డచ్, ఇండొనీసియా సమస్యలకంటె ఏ మాత్రమూ తీసిపోదని, అది భారతదేశ అంతరంగ వ్యవహారానికి చెందిన విషయం గనుక మొట్టమొదటనే పరిష్కరించబడవలసినదని ఆయన అన్నాడు.

భోపాల్‌లో జాతీయపతాకాన్ని లాగివేసినట్టు నేడిక్కడికి వార్త వచ్చింది. ఈ సందర్భంలో శ్రీ ఎస్. డి. శర్మ అధ్యక్షతను ఒక బహిరంగ సభ జరిగింది. శ్రీ శర్మ పై చర్యను ఖండిస్తూ ప్రసంగించారు.

[illegible] మహారాజా ఇటీవలం ఇక్కడికి వచ్చినప్పుడు సంస్థాన విలీనీకరణ సమస్యను భోపాల్ నవాబ్‌తో చర్చించినట్టు వ్యాపించిన వదంతులు నిరాధారమైనవని భోపాల్ నవాబ్ అంతరంగిక కార్యదర్శి నేడు ప్రకటించాడు.

పటేల్ శిలావిగ్రహం

బార్డోలిలో పండిట్ నెహ్రూచే ఆవిష్కరణ

బార్డోలి, జనవరి 21—

[illegible] పండిట్ నెహ్రూ గుజరాత్‌లో పర్యటన [illegible] సందర్భంలో బార్డోలీ వచ్చి, అక్కడ శ్రీ [illegible] రూపొందిస్తున్న సర్దార్ పటేల్ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

"అప్రమత్తులమై మెలగక పోతే, చైనాకు పట్టినగతి ఇండియాకు తప్పదు" - పటేల్ ఉద్బోధ

బరోడా, జనవరి 21

చైనాలో నేడు జరుగుతున్న విషాదకర సంఘటనలను గమనించి భారతీయులు పాఠం నేర్చుకోవాలనీ, ఇండియాలో అట్టి పరిస్థితి ఏర్పడకుండా జాగ్రత వహించాలనీ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు హెచ్చరించారు.

బరోడా మహారాజా తన గౌరవార్థం నేటి సాయంత్రం విందు చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా వక్కాణించారు.

సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నాడు.

"బరోడా రావలసిందని మహారాజా కొన్ని రోజులనుంచీ నన్ను ఆహ్వానిస్తూ వచ్చారు కాని అనేక కారణాలవల్ల ప్రయాణం పడలేదు సంవత్సరం కిందట నేను బరోడా వచ్చినప్పుడుకూడా తన సంస్థానానికి రావలసిందని మహారాజా తన దివాన్ సర్ బి. ఎల్. మిత్తర్ చేత కబురు పంపించారు. అప్పుడు దేశంలో బృహత్పరిణామాలు జరుగుతున్నాయి. ఇండియన్ యూనియన్‌తో సంస్థానాలకు వుండగల సంబంధ బాంధవ్యాలను గురించి చర్చలు జరుగుతున్న రోజులవి.

"అయితే, ఇప్పుడు మాత్రం నేను కార్యాంతరాసక్తుడనై వచ్చాను. బరోడాలోను, గుజరాత్‌లోను కొన్ని పరిస్థితులు ఏర్పడినాయి. కేంద్రప్రభుత్వం ఈ సందర్భంలో ఎటువంటి సహాయం చెయ్యగలదో చూడడానికి, బరోడా, గుజరాత్ ప్రభుత్వాలకు అవసరమైన సలహా లివ్వడానికి వేంచేశాను.

"గుజరాత్‌తో ఐక్యంచేసిన కొందరు మహాపురుషులను గురించి మహారాజా ప్రస్తావించారు. అందులో ఒకరివల్ల మనకు స్వతంత్రత సిద్ధించింది. నేనుమాత్రం ఎల్లప్పుడు ఆయనయొక్క సామాన్య సైనికుణ్ణి.

"గాంధీ మహాత్ముడు, ఇతర మహాపురుషులు లోగడ నిర్వర్తించిన కృషి వ్యర్థమైపోకుండా చెయ్యాలనిమాత్రమే నా అభిలాష. నా కృషి యావత్తు అన్నిమిత్తమే.

కాని, నేను ఎంతచేసినా ఆ మహా పురుషులతో మాత్రం పోల్చ తగినవాణ్ణికాను. నా పరిమితులు నాకు తెలుసు, మనదేశం ఇంతవరకు ఆర్జించుకొన్న పేరు ప్రతిష్ఠలను నిలబెట్టాలని మాత్రమే నేను నిరంతరం పనిచేస్తున్నాను.

"గత సంవత్సరం దేశంలో విప్లవాత్మకమైన మార్పులు జరిగినాయని మహారాజా పేర్కొన్నారు. నిజమే. ఈ పరిణామాలు జరుగక పోయినట్లయితే దేశం ఈ పాటికి ఏ స్థితిలో వుండేదో వూహించుకొనడం కూడా కష్టమే స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు దేశంలో కొంతభాగం చీల్చి వెయ్యబడింది ఫలితంగా రక్తం యేరులై పారింది. ఇండియా బలహీనమైపోయింది.

"అసలు దేశం మళ్లీ బ్రతికి బట్టకలుగుతుందా అని ఎంతోమంది భయపడ్డారు. ఈ మహా పరిణామానికి ఇండియా ఎలా తట్టుకోగలదని అనేకమంది విస్తుపోయారు. మరే దేశంలోనుకూడా మనదేశంలో వున్నన్ని సంస్థానాలు, పాలకులు లేరని మహారాజా పేర్కొన్నారు.

"ఇండియాలో నిజంగా ఈ పరిణామమే జరుగక పోయినట్లయితే, దేశం విచ్ఛిన్నమై వుండేది. ఈ మహాకార్యాన్ని నేనే సాధించానని మహారాజా వచించారు-కాని, సంస్థానాధిపతులు నాతో సహకరించి వుండకపోతే ఈ సమస్య ఈ విధంగా పరిష్కారమై వుండేదికాదు.

"దేశాన్ని సమైక్యం చెయ్యడానికి నేను చాలా ప్రయత్నాలు చేశాను. ప్రతి ప్రయత్నంలోను సంస్థానాధిపతులు నాతో సహకరించారు.

"ప్రపంచ భవిష్యత్తు ఎలా రూపెత్తుతుందో జోస్యం చెప్పడం కష్టంగా వున్నది కాని, ఇండియా భవిష్యద్రూపాన్ని మాత్రం మనం ఎల్లప్పుడు మనస్సులో పెట్టుకొని కృషిచేస్తూ వుండాలి మనం ఆశిస్తున్న భవిష్యద్భారత స్వరూపానికి అనుగుణంగా మన ప్రవర్తనను తీర్చి దిద్దుకొనకపోతే. ఇండియాకు భద్రతలేదు

చైనా సంక్షోభం

"మన నాయి పక్కనున్న చైనాలో ఏది సంక్షోభం చెలరేగుతున్నదో చూడండి ఇదంతా అంతర్యుద్ధ పర్యవసానమే ప్రపంచంలోని అయిదారు పెద్ద రాజ్యాలలోను చైనా ఒకటి [illegible] దాని భవిష్యత్తు ఎట్లుండగలదో ఎవరు చెప్పగల [illegible] కరవిహీనులైనారు అంతర్యుద్ధ ఫలితంగా చైనా పొందిన దురవస్థను వివరించడం అనావశ్యమైన విషయం అట్టి దుర్గతి మనకు పట్టకుండా వుండాలంటే మన జాగ్రత్తలో మనం వుండాలి ఈ సందర్భంలో సంస్థానాధిపతులు నా సలహాను ఆమోదించారు. బరోడాలో కమ్యూనిజములేదు. "కమ్యూనలిజమూ" (కుల, మత తత్వాలు) లేవని మహారాజా పేర్కొన్నారు. గుజరాత్‌లోను, బరోడాలోను ఈ రెండింటికి కూడా స్థానమివ్వవద్దని నా సలహా.

క్షామ పరిస్థితులు

"బరోడాలోను, గుజరాత్‌లోను నేడు క్షామపరిస్థితులు [illegible] ఈ సందర్భంలో నే [illegible] మాట చెబుతాను గుజరాత్‌కు ఇదికొత్త [illegible] ఈ క్షామాన్ని యెదుర్కొనడానికి గల సాధన సంపత్తి యావత్తు మనవద్ద వున్నది కరువు కాటకాలు రావడం ఆహారపదార్థాలకొరత యేర్పడడం గుజరాత్‌కు మామూలే. ఈ పరిస్థితులను గుజరాత్ రాష్ట్రం లోగడ యెదుర్కొనడమే కాక, ఇతర రాష్ట్రాలకు కూడా వీలున్నంతవరకు సహాయపడుతూ వచ్చింది. [illegible] ఆపత్సమయంలో మీకు కావలసినవన్ని తీర్చి గింజలను సరఫరా చెయ్యడం కేంద్రప్రభుత్వం వంతు. అవసరమైన ఆహారధాన్యాలను దిగుమతి చెయ్యడానికి తగిన యేర్పాట్లు చేశాము. అయితే, రవాణా యిబ్బందులు మాత్రం కొన్ని వున్నాయి వీటిని మనం అధిగమించవలసి వుంటుంది.

"ఈమధ్యనే నేను బొంబాయి ప్రధానితోను, రెవిన్యూ మంత్రితోను మాట్లాడుతూ, ఈ విషమ పరిస్థితిని యెదుర్కొనడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించవలసిందనీ. రాష్ట్ర ప్రభుత్వం పంపే విజ్ఞప్తులకు త్వరగా సమాధానాలను పొందే నిమిత్తం ఢిల్లీలో ఒక లయోజాన్ ఆఫీసర్‌ను కూడా నియమించవలసిందనీ సలహా యిచ్చాను.

"మీరు కూడా ఇట్టి చర్యలే పూనుకోగలరని బరోడా క్షామపరిస్థితినుండి బయటపడగలరని ఆశిస్తున్నాను. డాక్టర్ జీవరాజ్ మెహతా చాలా సమర్థుడు. ఆయనపై మీరు ఆధారపడవచ్చు. మహారాజా కూడా మీకు సహాయపడుతారు.

"కుల, మత తత్వాలను సహించకూడదు"

ప్రారంభంలో బరోడా మహారాజా ప్రసంగిస్తూ ఇండియాను సమైక్యం చెయ్యడానికి సర్దార్ పటేల్ చేసిన కృషిని ప్రశంసించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"దేశంలో నూతన వ్యవస్థను నెలకొల్పే విషయంలో సంస్థానాధీశులు కలిగిన భయ సందేహాలను సర్దార్ పటేల్ తొలగించారు. సంస్థానాధీశుల శ్రేయస్సుదృష్ట్యా చూచినాకూడా నా దేశ మార్గాన్ని అనుసరించవలసి వుంటుందో. ఆయన సూచించారు. ఇంతవరకు ఆయన సంకోచించి, వారికి కలుగుకొన్న సంస్థానాధిపతులు లెవరూ లేరు, అతి క్లిష్టమైన సంస్థానాల సమస్యను శీఘ్రంగా, శాంతియుతంగా పరిష్కరించి. విభజనవల్ల దేశానికి కలిగిన నష్టాన్ని కొంతవరకు పరిహరింపచేశారు. హైదరాబాద్ సమస్య పరిష్కారమై పోయింది. కాశ్మీర్ సమస్యా పరిష్కారం కూడా సమీపిస్తున్నది. అందువల్ల కొంతకాలం ఆయన పనులుంచాల్సి విశ్రాంతి తీసికొనవచ్చు. కాని, ఆరోగ్యం ఎంత క్షీణిస్తున్నప్పటికి విశ్రాంతి గైకొనడం ఆయనకు ఇష్టం లేదు.

"ప్రజలు గాంధిమహాత్ముడుకూడా ఆశించిన లక్ష్యాన్ని సాధించినందుకు ఆయనే చాలా సంతోషిస్తూ వుంటారని నా విశ్వాసం. ఇండియా అంతరంగిక భద్రతకు భంగం కలిగించేవి రెండు వున్నవి—ఒకటి కమ్యూనిజం. రెండు. కుల మత తత్వాలు

"కుల, మతవర్గ దృష్టితో ఆలోచించడం పున్మాదం—కేవలం పున్మాదమని చెప్పక తప్పదు అట్టి సిద్ధాంతాలను ప్రచారంచేసే సంస్థలపై తీవ్రమైన చర్యను తీసుకోవాలి. ఇండియా ప్రభుత్వం ఇప్పుడు అదనే చేస్తున్నది. నా సంస్థానంలో మాత్రం ఏ సమయంలోను కూడా ఈ వ్యాధి సోకలేదని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

"ఇండియా బలీయం కావాలంటే, కమ్యూనిజంను, కుల మత తత్వాలను కూడా పూర్తిగా నిర్మూలించి చెయ్యవలసి వుంటుంది ఈ రెండు తత్వాలు కూడా మన దేశభద్రతకు ప్రమాదకరములే, అందువల్ల వీటిని నిర్మూలించడానికి ప్రభుత్వం చేసే కృషిలో అందరు సహకరించగలరని ఆశిస్తున్నాను."

గుజరాత్ ప్రజలకు పటేల్ హితవు

సూరత్ స్టేషన్‌లో అఖండస్వాగతం

సూరత్, జనవరి 21—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్, మిస్ మణిబెన్ పటేల్, శ్రీ ఎల్ శంకర్ లతో సహా బార్డోలీ నుంచి స్పెషల్ రైలులో నేటి వుదయం బరోడాకు బయలుదేరారు బార్డోలీలో పటేల్ పదమూడు రోజులపాటు విశ్రాంతి తీసుకున్నారు. సర్దార్ పటేలును స్టేషనులో ఆయన మిత్రులు అభిమానులు చాలామంది వీడ్కోలు ఇచ్చారు ఈ సందర్భంలో దాదాపు 20 వేలమంది గుమిగూడారు.

తమను వీడ్కొలుపడానికి గుమిగూడినవారిని ఉద్దేశించి సర్దార్ పటేల్ ప్రసంగిస్తూ, గాంధీజీ ప్రథమ వర్ధంతి దినం గుజరాత్‌కు, ప్రపంచానికి కూడా గాంధీజీ చేసిన తపస్సుకు సంస్మరణగా ఆత్మబలిదాన దినంగాను, ఆత్మానుసంధానదినంగాను కావాలని ఉద్బోధించారు.

వర్షపాత సహాకారంతో గాంధీజీ మనకు అప్పగించిపోయిన ఆస్తికి వాస్తవమైన వారసులుగా వుండడానికి ప్రయత్నించాలని ఆయన హెచ్చరించారు.

సర్దార్ పటేల్ దర్శనార్థం సూరత్ స్టేషన్‌లో అసంఖ్యాకంగా ప్రజలు గుమిగూడారు సర్దార్ పటేల్ ప్రసంగించగా అక్కడ ఒక నిమిషం ఆగారు.

సర్దార్ పటేల్ తన ప్రసంగంలో గుజరాత్ క్షామపరిస్థితిని గురించి ప్రస్తావించి, భారతదేశంలోని ఇతరప్రాంతాలలో క్షామం సంభవించినప్పుడు గుజరాత్ ఎంతో సహాయం చేసిందని, ఇప్పుడు వారికే అలాంటి కష్టాలు దాపురించినవి గనుక వారు ధైర్యంతో మెలగాలని పటేల్ హెచ్చరించి యింకా క్రింది విధంగా అన్నాడు:

"విదేశ ప్రభుత్వ పరిపాలనలో వున్నప్పుడు మనం ఎన్నో కష్టాలుపడ్డాము ప్రస్తుతం మన ప్రభుత్వమే ఏర్పడింది [illegible] దాని ఇబ్బందులు, మన బాధ్యతలనుకూడా మనం గుర్తించాలి. గత యుద్ధం మన నైతిక బలాన్ని [illegible]

[illegible] నడల గొట్టినట్టు కనిపిస్తున్నది. మనం మన కర్తవ్యాలను విస్మరించి ఇతరులకు హానికలిగించి అయినా స్వార్థసాధనకు పూనుకుంటున్నాము.

"స్వాతంత్ర్యమంటే విదేశ పరిపాలననుంచి విముక్తి మాత్రమే కాదు. నిజమైన "స్వరాజ్యంలో" ప్రతిపౌరుడూ తనబాధ్యతను గుర్తించి, చిత్తశుద్ధితో కర్తవ్యాన్ని నిర్వహించాలి"

మత విద్వేష భూతావిష్టులు కావలదని, ప్రతివానికి ప్రభుత్వంపై ఆధారపడరాదని దీనికి విపరీతంగా జరిగితే మనం సంపాదించిన స్వాతంత్ర్యం వట్టి బూటకమే కాగలదని దావిపతనంకంటే నికృష్టం కాగలదని అన్నారు.

గుజరాత్ ప్రజలు గాంధీజీ ఉపదేశాను సారంగా ప్రవర్తించాలని అభ్యర్థించారు.

"స్వతంత్ర సంస్థానాల మనగడ అసంభవం"

అయిదు సంవత్సరాలలో నవభారత అవతరణ తథ్యమని సర్దార్ పటేల్ సూచన

బార్డోలి, జనవరి 20—

మొత్తం ఇండియా అంతా, రాజకీయంగా ఏక ప్రాంతంగా సంఘటితం కాగల శుభసమయం త్వరలోనే ఆసన్నం కానున్నదని, ఇప్పటికింకా స్వతంత్రంగావున్న సంస్థానాలు కూడా త్వరలోనే కతిస్మృతాతిని అనుసరించగలవని నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉద్ఘాటించారు.

అనేక లక్షల ప్రజానీకానికి ఒకటే పరిపాలించే విధానానికి త్వరలోనే వ్యక్తి జరగగలదని వివరిస్తూ ఇండియా శక్తివంతంగా వుండవలెనంటే అది సమైక్యంగా వుండవలెనని, అది సమైక్యంగా వుండడానికి వివిధప్రాంతాలు విభిన్న మార్గాలలో పరిపాలించబడుతూ వుండడం ప్రతిబంధకం కాగలదని వివరించి, స్వతంత్ర భారత మంతటా ఏక పరిపాలన అమలులోనికి రాక తప్పదని అన్నారు.

ఇండియాను సంఘటిత పరచడం ఎంతటి [illegible]

సర్ తేజ్ బహదూర్ సప్రూ అంత్యక్రియలు: వివిధ ప్రముఖుల బాష్పాంజలులు

అలహాబాదు, జనవరి 21—

సర్ తేజబహదూర్ సప్రూ మృతదేహానికి నేడు నాలుగు గంటల పదిహేను నిముషాలకు గంగా, యమునల త్రివేణీ సంగమస్థానం దగ్గర స్మశానంలో అగ్ని సంస్కారం చేయబడింది ఈ సందర్భంలో స్మశానభూమికి 15 వేల మంది ప్రజలు వచ్చారు

సర్ తేజబహదూర్ మృతదేహాన్ని ఆయన మనమడు చితిపై వుంచగా హిందూ వేదమంత్రాలు పఠించబడిన తరువాత ఆయన పెద్దకొడుకు జస్టిస్ పి యస్. సప్రూ, శ్రీ టి యస్. సప్రూలు ఇద్దరూ నిప్పు ముట్టించారు.

సర్ తేజబహదూర్ అస్థికలను జనవరి 23 వ తేదీని త్రివేణిలో కలుపుతారట.

కాశ్మీర సాంప్రదాయాను సారం చితి మూడు రోజులపాటు అఖండంగా అలాగే మండుతూ వుంటుంది. ఆ తరువాత మూడవరోజున భస్మావశేషాలను, అస్థికలను గంగలో కలుపుతారు.

సర్ తేజ బహదూర్ సప్రూ మృతకళేబరాన్ని పుష్పశయనంపైవుంచి మధ్యాహ్నం ఒంటిగంట పదిహేను నిముషాలకు గదినుంచి బయటకు తీసుకువచ్చారు. అంతట సర్ సప్రూ శవాన్ని ఆయన పెద్దకొడుకు జస్టిస్ సప్రూ, పెద్ద కుమారులు మోస్తూవుండగా యు. పి. ప్రధాని పండిట్ గోవింద వల్లభపంత్ యు. పి. అసెంబ్లీ స్పీకర్ బాబు పురుషోత్తమదాస్ టాండన్, చీఫ్ జస్టిస్ మలిక్ అలహాబాదులో ఇతర ప్రముఖులు వెంబడించారు.

సర్ తేజ బహదూర్ శవాన్ని గదినుంచి బయటకు తీసుకువచ్చేముందు కాశ్మీర పండితులు స్నానం చేయించారు. ఆ తరువాత కుటుంబ పురోహితులు పూజ చేయించారు. బయట శంఖాలు మ్రోగుతుండగా కుటుంబంలోని స్త్రీలు సర్ సప్రూ నోటిలో తులసిగంధం పోట్టిపెట్టారు.

శవాన్ని అలంకరించి మధ్యాహ్నం 2 గంటలకు ఊరేగించిన తరువాత మధ్యాహ్నం 3.15 నిముషాలకు త్రివేణి సంగమందగ్గర ఈ ఊరేగింపు చేరింది.

త్రివేణిదగ్గరకు చేరుకొంటుండగా దోవ పొడుగునా అనేక సంస్థల తరపున, వ్యక్తుల తరఫున ఈ పుష్పశయనంపై పుష్పగుచ్ఛాలు ఉంచబడినవి. సర్ తేజ బహదూర్ సప్రూ ఇంటిదగ్గరనుంచి ఊరేగింపు ప్రారంభం కానున్న సమయంలో అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు పుష్పగుచ్ఛాలను వుంచారు. ఆ సమయంలో అనేక విమానాలనుంచి పుష్పవర్షం కురిపించబడింది.

కడుంబానికి ప్రియాతి ప్రియులమహాపురుషుడుగా నిలబెట్టిన సర్ సప్రూ అంతిమదర్శనం చేసుకోవడానికి వేలకొలది ప్రజలు రోడ్లకు ఇరు ప్రక్కలా బారులుతీరి నిలబడ్డారు.

సర్ సప్రూ శవానికి అగరవత్తులతో అంత్యక్రియలను ఆయన పెద్దకొడుకు జస్టిస్ సప్రూ నిర్వర్తించారు.

సర్ తేజ బహదూర్ అంత్యక్రియలను గురించి ఇతర ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఇతర సంస్థలు, హిందూ, ముస్లిం ప్రముఖులు సంతాపం తెలుపుతూ, శ్రీ [illegible] మూనిసిపాలిటీ [illegible] శ్రీ బి. యస్. సప్రూకు అనేక సంతాప వార్తలు వస్తున్నవి.

ఈ సందర్భంలో పశ్చిమ బెంగాల్ గవర్నరు డాక్టర్ కైలాసనాథ్ కట్జూ, సర్ ఎ రామస్వామి మొదలియార్ డాక్టర్ ఆర్ పి. పరాంజపే, పండిట్ గోవింద మాలవ్యా, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, యు. పి గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు గవర్నర్ జనరల్ రాజాజీ, శ్రీ కె, యం. మున్షీ యం యస్. రేవర్, బి. యస్. రావు, డాక్టర్ అంబేద్కర్ ప్రభృతులు తమ సానుభూతి సందేశాలను పంపించారు. అలహాబాదులో ఏర్పాటైన సంస్థల వారు సభలు జరిపి సానుభూతి తీర్మానాలను ఆమోదించారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్

"సర్ సప్రూ మరణంతో ఇండియాలో మరొక మహావ్యక్తి అస్తమించాడు. గత ముప్పైసంవత్సరాలుగా ఆయన కాంగ్రెసులో లేకపోయినా తన స్వతంత్ర దృక్పథాన్ని, ఉజ్జ్వల దేశభక్తిని ప్రదర్శిస్తూనే వున్నాడు."

డాక్టర్ జయకర్

సర్ సప్రూతోకలిసి ఇరవైఅయిదు సంవత్సరాలుగా కృషిచేసిన డాక్టర్ జయకర్ తన సంతాపాన్ని ప్రకటిస్తూ, ఒక ఉత్తమ వ్యక్తి మహాపురుషుడు మరణించాడని ఈ లోటు చాలా కాలంవరకు తీరదని అన్నారు.

సర్ సి. పి. రామస్వామిఅయ్యర్

"సర్ సప్రూ మరణంవల్ల మహాపురుష లక్షణాలుగల ఒక మహావ్యక్తి ఇండియాకు కరువయ్యాడు. ఆయనవలె ఇండియా ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి మరొకరు లేరు."

శ్రీ బి. జి. ఖేర్

"సర్ సప్రూ మరణం ఆయన కుటుంబానికే కాక దేశదేశాలలోవున్న ఆయన మిత్రకోటికి, అభిమానులకు, భారతీయులందరికీ విచారహేతువు కాగలదు."

పండిట్ రవిశంకర్ శుక్ల

సర్ సప్రూ మరణంవల్ల భారత దేశపు రాజకీయ స్వాతంత్ర్యసిద్ధికి అనల్పసేవచేసిన ఒక మహావ్యక్తి మన మధ్యనుంచి అంతర్ధానమయ్యాడు."

బాబూ టాండన్

అతినుంచి చివరవరకు సర్ సప్రూ నిష్కళంక వర్తనుడు; ఉన్నతాశయ ప్రచారకుడు. ఈ మహదాశయ సంసిద్ధికే ఆయన తన జీవితాన్ని అంకితం చేశాడు.

శ్రీ బార్డోలాయ్

"ప్రజలకు ప్రశంసనీయ సాధుడు కాగలిగిన సహస్ర మానవుడు సర్ సప్రూ"

లార్డ్ పెథిక్‌లారెన్స్

"మితవాదులలో కళంకరహితమైన, రాజకీయ పరిజ్ఞానంకలవారిలో సర్ సప్రూ ఒకడు. ఆయన అంటే నాకు ఎంతో గౌరవం."

డాక్టర్ కట్జూ

"గత నలభై యాభై సంవత్సరాలుగా దేశంలో ఎంతో అద్వితీయమైన ప్రదర్శించిన మహావ్యక్తి మరణానికి దుఃఖిస్తున్నాను." అని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కట్జూ జస్టిస్ పి. యస్. సప్రూకు ఒక సానుభూతి సందేశాన్ని పంపించారు.

పండిట్ పంత్

"సర్ సప్రూ మరణంవల్ల ఒక ప్రతిభాశాలి, ఒక ఉత్తమ రాజకీయవేత్త మాతృదేశానికి కరువయ్యాడు."

సర్ మహారాజసింగ్

"సర్ సప్రూ మరణంవల్ల యావద్భారత దేశానికి తీరని లోటు కాగలదు." అని బొంబాయి గవర్నర్ ఒక సానుభూతి ప్రకటనచేశారు.

డాక్టర్ సుబ్బరాయన్

మద్రాసు, జనవరి 21—

సర్ తేజబహదూర్ సప్రూ మరణానికి డాక్టర్ పి సుబ్బరాయన్ సంతాపం ప్రకటిస్తూ క్రింది విధంగా ఒక ప్రకటన చేశారు.

"ఆయన గొప్ప న్యాయవాది. రాజ్యాంగ శాస్త్రంలో ఆయనది అపారమైన పరిజ్ఞానం ఆయన ప్రతిభ ఎటిదైనా ఒక మహాపురుషుని గతించిపోయాడు. కాని, ఆయనను మనం కలకాలం స్మరించుకొంటూ వుండగలం."

శ్రీ ఎస్. కె. పాటిల్

బొంబాయి, జనవరి 21—

సర్ తేజబహదూర్ సప్రూ మరణంతో, పాత తరంవారికి కొత్తతరం వారికి మధ్యగల అనుబంధం విచ్ఛిన్నమయిందని భారత సంస్కృతి ఆయనలో మూర్తీభవించిందని తన అభిప్రాయమని శ్రీ ఎస్. కె. పాటిల్ ఉద్ఘాటించారు.

సర్ కావాస్జీ జహంగీర్

బొంబాయి, జనవరి 21—

ప్రముఖ మితవాద నాయకుడు సర్ కావాస్జీ జహంగీర్ సర్ తేజబహదూర్ సప్రూకు జోహార్లు అర్పిస్తూ ఇలా అన్నారు:

సర్ సప్రూ మరణిస్తాడని అనుకొంటూనే వున్నప్పటికి, ఆయన మృతివల్ల దేశానికి చాలా నష్టం కలిగింది. మితవాదులలో అగ్రగణ్యుని గతించిపోయాడు. చరిత్రలో అతి విషమఘట్టం యేర్పడినప్పుడు తాను నమ్మిన ధర్మాలలో తప్పకుండా ఆయన కృషిచేశాడు ఎందరు విమర్శించినా, ఆయన భీతిచెందలేదు"

బొంబాయి కార్పొరేషన్ సభ వాయిదా

[illegible] సర్ సప్రూ గౌరవార్థం బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం నేటికి వాయిదా వేయబడింది.

సర్ సప్రూ దేశానికి చేసిన సేవలను, ఆయన ప్రతిభా విశేషాలను ప్రశంసిస్తూ ఒక సానుభూతి తీర్మానం ఈ సమావేశంలో ఆమోదించబడింది.

పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ

అసెంబ్లీలో చర్చ ప్రారంభం

మద్రాసు జనవరి 21—

రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ స్థాపనకు వీలుగా, మద్రాసు ప్రభుత్వం తయారు చేసిన పత్రికసారము సహాయ బిల్లు ఈనాటి బిల్లును నేటి అసెంబ్లీ సమావేశంలో మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ప్రతిపాదించారు.

రాష్ట్రీ పారిశ్రామిక పురోభివృద్ధికిగాను జాయింట్ స్టాకు కంపెనీలవలె ఇండియా కంపెనీల ఆక్టు ప్రకారం పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, ఇది ప్రభుత్వం పూర్తిగా తన కంట్రోలులో వుంచటానికిగాను, నూటికి 51 షేర్లను ప్రభుత్వమే తీసుకుంటుందని, 30 లక్షలకుపైన మూలధనంతో వ్యాపారం చేస్తున్న కంపెనీలలో ప్రభుత్వం షేర్లు తీసుకోవడానికి, వాటికి ఆర్థిక సహాయంచేయడానికి కూడా అధికారం వుంటుందని, ఈ బిల్లు ప్రతిపాదన సందర్భంలో మంత్రి శ్రీ సీతారామిరెడ్డిగారు చెప్పారు.

మిస్టర్ అబ్దుల్‌హమీద్‌ఖాన్ బిల్లును బలపరుస్తూ ఉపన్యసించారు. రైతుల సహాయార్థం వ్యవసాయక ఆర్థికసహాయ సంస్థనుకూడా నెలకొల్పడం అవసరమని చెప్పారు. శ్రీ వైద్యనాథ అయ్యర్ మాట్లాడుతూ ఇదివరకు కొన్ని పరిశ్రమలలో ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులను పరిశీలించకుండా, తిరిగి ఇలాంటి బిల్లును తయారుచేయడంలో అర్థంలేదని అన్నారు. శ్రీ పి వకీల్, శ్రీ భాష్యంకూడా బిల్లును బలపరచారు.

దీనిపై చర్చ పూర్తికాకముందే అసెంబ్లీ సమావేశం రేపటి మధ్యాహ్నంవరకు వాయిదా వేయబడింది.

బెల్లం, పటికబెల్లం, సిరప్ వగైరాలకు కుటీర పరిశ్రమగా, కల్లుగీత గీసేవారు అభివృద్ధి చేయడానికి వీలుగా మద్రాసు మునిసిపల్ ఆక్టు లోకల్‌బోర్డుల ఆక్టులకు మంత్రి శ్రీ ఎ. బి. శెట్టి ప్రతిపాదించిన సవరణ ముందుగా ఆమోదించబడింది.

పాటియాలా యూనియన్ మంత్రివర్గం

పాటియాలా, జనవరి 21—

పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్ నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం రాజప్రముఖ్ పాటియాలా మహారాజా ముందు జరిగింది. ఈ సందర్భంలో పాటియాలా మహారాజా మాట్లాడుతూ సర్దార్ పటేల్ రాజకీయ వైదగ్ధ్యాన్ని ప్రశంసించారు.

పాటియాలా యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రిషభాన్ నిన్నటిరాత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నూతన మంత్రివర్గ నిర్మాణం దానికి సంబంధించిన సమస్యలను రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి వివరించడానికి గాను అధ్యక్షుల నాయకత్వంలో ఒక కమిటీ ఏర్పరచబడిందని అన్నారు ప్రస్తుత మంత్రివర్గంలోని నలుగురు మంత్రులు తాను సర్దార్ పటేల్‌కు సూచించిన పేర్లలోవున్నారన్నవార్త నిజంకాదని చెప్పారు.

8వ పేజీ తరువాయి

ప్రస్తుతం జరుగుతున్న మద్రాసు అసెంబ్లీ సమావేశాలలోనే దేవాలయ ప్రవేశపు సవరణ బిల్లు (1947) ప్రవేశపెట్టబడుతుంది.

చెన్నరాజధానిలో భూముల అభివృద్ధి ప్రణాళికలు నిర్వహించి అమలుజరపడానికి వీలువడే బిల్లును గురించికూడ ఈసారి అసెంబ్లీలో చర్చ జరుగుతుంది.

ఈ బిల్లు ప్రకారం సాగుపడుతున్న చెరువులను అభివృద్ధిచేయడానికి ప్రభుత్వానికి వీలుపడుతుంది. వీటివలన ఎవరి భూములైనా మునిగిపోయినా, లేక అమ్మకపుగల హక్కులను భంగపాటు కలిగినా వారు నష్టపరిహారాన్ని పొందవచ్చు. ఆ నష్టపరిహారాన్ని జిల్లాకలెక్టర్ నిర్ణయిస్తారు. జిల్లా కలెక్టర్ నిర్ణయంపై కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు.

పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు

పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు జారీచేయడం, అట్టిఫ్యాక్టరీలకు చెరుకుసరఫరా మున్నగు విషయాలను క్రమబద్ధంచేసే ఒకబిల్లును ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలోనే మద్రాసు ప్రభుత్వంవారు ప్రవేశ పెట్టనున్నారు.

ఈ బిల్లు కెర్చుకుటంబాలోని ప్రభుత్వంవారి ఉద్దేశాలు ఇవి: "పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు జారీచేయాలని, వాటికి చెరుకు సరఫరాలను, చెరుకుధరలను కంట్రోల్ చేయాలని ప్రభుత్వం వారు అభిప్రాయపడుతున్నారు చెరుకు అమ్మకం విషయంలో మేలురకం పద్ధతులు అవలంబించాలని ఫ్యాక్టరీలను ప్రభుత్వం ఆదేశించవచ్చు ఈ రాజధానికి సంబంధించినంతవరకు 1934 చెరుకుచట్టాన్ని రద్దుచేయడానికికూడా ఈ బిల్లు మూలంగా వీలుపడుతుంది.

"ఆర్. ఎస్. ఎస్. పట్ల బొంబాయి ప్రభుత్వ వైఖరి ఇంతలో మారదు"

శ్రీ మొరార్జీదేశాయి వివరణ

బొంబాయి, జనవరి 21— అఖిలభారత రాష్ట్రీయ స్వయంసేవకసంఘం సార్‌సంఘ చాలక్ శ్రీ గోల్వాల్కర్ చేసిన ప్రకటనను, పేషరతుగా ఆర్. ఎస్. ఎస్. ఉద్యమ విరమణనుగురించి ఇండియా ప్రభుత్వంవారు సమగ్రంగా పునరాలోచించుకున్న మీదనేగాని ఈ లోపున ఆర్. ఎస్. ఎస్. సంస్థ విషయమై బొంబాయి ప్రభుత్వ వైఖరి మారదనీ, ఆర్. ఎస్. ఎస్. సంస్థపై బొంబాయి ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను మార్చదలచుకోలేదనీ శ్రీ మొరార్జీ దేశాయి (బొంబాయి ప్రభుత్వ హోంశాఖ మంత్రి) నేడు పత్రికా విలేఖరులకు తెలిపినారు.

"ఈ ఉద్యమం సందర్భంలో అరెస్టుచేయబడిన లేక డిటెయిన్ చేయబడిన ప్రభుత్వోద్యోగుల కేసులనుగురించి ప్రభుత్వం తిరిగి ఆలోచించదని కూడా హోమ్‌శాఖా మంత్రి స్పష్టపరిచారు.

బొంబాయి రాజధానిలో ఆర్. ఎస్. ఎస్‌పైగల నిషేధాన్ని ఉల్లంఘించిన నేరానికి 10,063 మంది అరెస్టు చేయబడినారు. బొంబాయి రాజధానిలో విలీనమైన సంస్థానాలలో అరెస్టు చేయబడినవారి సంఖ్యకూడా పై సంఖ్యలో చేరివున్నది. అరెస్టు చేయబడినవారిలో 4000 మంది విద్యార్థులు 1000 మంది వ్యాపారులు, 120 మంది కరణాలు వున్నట్లు మంత్రి తెలిపినారు.

పరీక్షలకు హాజరుకాదలచిన విద్యార్థులకు సౌకర్యం

బొంబాయి, జనవరి 21— ఆర్. ఎస్. ఎస్. ఉద్యమం పేషరతుగా ఉపసంహరింపబడినది గనుక, ప్రస్తుతం జెయిళ్ళలో శిక్ష అనుభవిస్తున్నట్టి డిటెన్యూలుగా వున్నట్టి విద్యార్థులు పరీక్షలకు హాజరుకాదలచినచో, అందుకై దరఖాస్తులు పంపడం నిమిత్తం సౌకర్యాలు చేయడానికి బొంబాయి ప్రభుత్వంవారు నిశ్చయించుకున్నారు. విద్యార్థులు పూచీకత్తు వ్రాసి ఇచ్చిన పక్షంలో వారు పరీక్షలకు హాజరుకావడం నిమిత్తం వారిని పెరోల్‌పై విడుదలచేసినట్లు బొంబాయి ప్రభుత్వంవారు ప్రకటించారు.

నాగపూర్‌లో 19 మంది ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టు

నాగపూర్, జనవరి 21— అఖిలభారత రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సార్ సంఘ చాలక్ గోల్వాల్కర్‌ను విడుదల చేయాలని కోరుతూ ఊరేగిన 18 మంది ఆర్. ఎస్. ఎస్. ప్రచారకులు నేడు అరెస్టు చేయబడినారు.

ఆర్. ఎస్. ఎస్. ఉద్యమ విరమణకు శ్రీ గోల్వాల్కర్‌చే ఒప్పించ గలిగిన శ్రీ జి. వి. కేట్కర్ నేటి రాత్రి విలేఖరితో సంభాషిస్తూ ఉద్యమ విరమణకు అధికారీక్యా ఉత్తరువులు జారీ చేయబడనందువల్లనే ఇంకా ఉద్యమం సాగుతున్నదని తెలిపినారు.

ప్లెబిసైట్‌లో పాల్గొనవలసిందని కాశ్మీర్ మహిళలకు అబ్దుల్లా వినతి

జమ్ము, జనవరి 21— కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా జమ్ముకు 50 మైళ్ళ ఉత్తరంగావున్న రియాసీ నగరంలో జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజలందరు ఏమి నిర్ణయిస్తే దానికే తాను కూడా బద్ధుడనై వుండగలనని హామీ ఇచ్చాడు.

అన్నిటికంటె ముందుగా మన లక్ష్యమేమిటో నిర్ణయించుకోవలసి వున్నదని ఆ తరువాత ఆలక్ష్య సిద్ధికోసం అందరూ కలిసి సంయుక్తంగా పాటుపడవలసి వున్నదని షేక్ అబ్దుల్లా అన్నారు.

అసంఖ్యాకంగా సభకు హాజరైన స్త్రీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్లెబిసైట్ ఫలితాలను నిర్ణయించడంలో సంస్థానంలోవున్న ఇరవైలక్షల మంది స్త్రీలకు ప్రధానబాధ్యత కలదని, ప్లెబిసైట్ సమయంలో వీరందరూ తమ ఇండ్లనుంచివచ్చి తమ ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.

బొంబాయి, జనవరి 22.... మచిలీపట్టణంలో జరుగు ఆంధ్రా బ్యాంకి రజతోత్సవాలలో పాల్గొనడానికిగాను శ్రీ కె. ఎమ్. మున్షీ నేడు ఇక్కడనుంచి విమానములో బయలుదేరి హైదరాబాదు వెళ్ళారు.

వ్యవసాయకూలీలకు కనీసపు వేతనాలు

ఢిల్లీ సమావేశంలో జరిగిన ప్రతిపాదనపై మంత్రి సీతారామరెడ్డిగారి వివరణ

మద్రాసు, జనవరి 21— వివిధరాష్ట్ర, సంస్థానప్రభుత్వాల కార్మిక శాఖా మంత్రుల సమావేశానికి హాజరైన పిమ్మట మద్రాసుప్రభుత్వం పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు నిన్ననే ఢిల్లీనుంచి తిరిగివచ్చారు. వ్యవసాయకూలీల స్థితిగతులను గురించి దర్యాప్తు జరగాలని ఆసమావేశంలో నిర్ణయించబడిన విషయమై శ్రీ సీతారామరెడ్డిగారు ప్రస్తావిస్తూ, ఈ విషయమై సమాలోచనలు, చర్చలు జరిపే ఘట్టందాటిపోయిందని, ఇక ఇండియా ప్రభుత్వమే తర్వాత చర్యతీసికొని, తన నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వాలకు తెలియజెయ్యవలసి వుంటుందని "ఆంధ్రప్రభ" విలేఖరితో ఉద్ఘాటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"దేశకలో వ్యవసాయకూలీల స్థితిగతులు ఎట్లున్నవో, వారికి వేతనా లెంత ముడుతున్నవో గమనించి వారికి కనీసపు వేతనాలను నిర్ణయించే నిమిత్తం ఈ దర్యాప్తు జరగనున్నది. దేశం మొత్తంమీద ఈ విచారణను జరిపినందువల్ల, ఆయా ప్రాంతాలలోని పరిస్థితులనుబట్టి కనీసపు వేతనాలను నిర్ణయించడానికి, వ్యవసాయ కూలీల విషయంలో ఇండియా ప్రభుత్వం శాసన నిర్మాణం చెయ్యడానికి వీలుకలుగుతుంది.

"ఈ దర్యాప్తు జరిగేనిమిత్తం ప్రతిరాష్ట్రమూ ఒక్కొక్క యూనిట్‌గా భావించబడుతుంది ఒక్కొక్క యూనిట్ నాలుగు ప్రాంతాలుగా విభజించబడుతుంది. ఆయా ప్రాంతాల విస్తీర్ణాన్నిబట్టి, పరిస్థితులనుబట్టి సిబ్బంది నియమించబడుతుంది. దర్యాప్తులో, విద్యార్థులు, అనధికారులు, ఇతరసంస్థల సహాయం అపేక్షించబడుతుంది.

దేశమంతటా ఈ దర్యాప్తు ఒకేసారి ప్రారంభమౌతుంది."

ఖర్చులో నూటికి 60 వంతులను కేంద్ర ప్రభుత్వము, 40 వంతులను రాష్ట్రప్రభుత్వము భరించేటట్టయితే ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలను కొనసాగించడమే తన అభిమతమని ఆయన చెప్పారు కూడా.

ఖాదీ వ్యాపారులకు సర్టిఫికేట్లు

అసెంబ్లీలో మంత్రి శ్రీ గురుపాదం ప్రకటన

మద్రాసు, జనవరి 21— "వర్తకులవద్దవున్న చేనేత ఖాదీ వస్త్రాలు స్వచ్ఛమైన ఖాదీ అని సర్టిఫికేటు ఇవ్వడానికి మద్రాసు ప్రభుత్వానికి గల అర్హతను రాష్ట్రపతి గుర్తించివున్నాడు. ఇప్పటివరకు ఇలా సర్టిఫైచేసే అధికారం అఖిలభారత చరఖాసంఘానికి మాత్రమే వుండేది" అని మద్రాసు అసెంబ్లీలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సిర్కా అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్. గురుపాదంగారు తెలిపినారు.

శ్రీ ఎ. వేదరత్నంపిళ్లెగారు:- చేనేత ఖాదీ షాపులకు సర్టిఫికేట్లు ఇవ్వడం విషయమై ప్రభుత్వంవారు సమాలోచిస్తున్నారా?"

మంత్రి:— ఔను ఖాదీ వుత్పత్తిదారులు, వ్యాపారులు తాము ఉత్పత్తిచేసే ఖాదీ స్వచ్ఛమైనదని, తాము నేత పనివారికి కడుపునిండే జీతము చెల్లిస్తున్నట్లు రుజువుచేసే పక్షంలో ఆ షరతుపై వారికి ప్రభుత్వం లైసెన్సు లివ్వదలచినది."

శ్రీ ఆర్. వి. స్వామినాథన్:— ఇప్పటివరకు సర్టిఫికేట్లు ఇస్తున్న అఖిల భారత చరఖా సంఘం వారికి ప్రభుత్వ ప్రతిపాదన నచ్చిందా?

మంత్రి:— ఇలా సర్టిఫికేట్లు ఇవ్వడానికి మద్రాసు ప్రభుత్వానికి గల అర్హతను కాంగ్రెస్ గుర్తించినది గనుక, ఈ సమస్యయే ఉత్పన్నం కాదు. "ప్రభుత్వంవారు అఖిలభారత చరఖా సంఘంవారి విజ్ఞప్తికై ఖాదీఉత్పత్తిని తీవ్రతరంగా సాగించే విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు, ప్రయివేటుగా సాగే ఖాదీ వ్యాపారాన్ని రద్దుచేయ దలచినారు. అంతట ప్రయివేటు వ్యాపారుల విజ్ఞప్తిని గురించి ఆలోచించడానికై ఆంధ్ర, తమిళనాడు సంఘ సభ్యులతో సహా ఒక ఉపసంఘం ఏర్పడింది. ఆ సంఘంవారు సమాలోచన పూర్తిచేసి, ప్రయివేటు వ్యాపారులకుకూడా లైసెన్సు లివ్వవచ్చునని నిర్ణయించుకున్నారు. ఇటీవల నేను రాష్ట్రపతిని కలుసుకున్నాను ఆయనకూడా రాష్ట్రీయ ప్రభుత్వానికి సర్టిఫికేట్లు ఇచ్చే అర్హత కలదని నాకు తెలిపినారు."

1949 లో 40 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుమతికి భారత ప్రభుత్వం ఏర్పాట్లు

న్యూ ఢిల్లీ, జనవరి 21— ఆహారపదార్థాల కొరతను తీర్చేనిమిత్తం 1949 వ సంవత్సరానికి 40 లక్షల టన్నుల ఆహారధాన్యాలను విదేశాలనుంచి దిగుమతి చేసికొనడానికి ఇండియా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అరవై లక్షల టన్నుల తిండిగింజలను సరఫరా చేస్తేకాని వచ్చేసంవత్సరం వెళ్లమారదని కొరత రాష్ట్రాలు తెలియజేసినవట.

ఆహారపదార్థాల విషయంలో వచ్చే సంవత్సరమంతా గడ్డుగా వుంటుందనీ, చాలా అతృత కలిగించే పరిస్థితులు యేర్పడగలవనీ అంటున్నారు. పశ్చిమ భారతంలో అనుకున్నట్టుగా పంటలు పండలేదు. యు పి లోను, బీహార్‌లోనుపంటలు చెడిపోయినాయి బొంబాయిరాష్ట్రంలో వరదలు, తుపాను వచ్చి దెబ్బతీసినాయి. సి పి లో అతివృష్టి- ఈ కారణాలవల్ల 1949 వ సంవత్సరానికి 60 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేస్తే కాని సరిపోదని కొరతరాష్ట్రాలు తెలియజేసినాయి.

ఈ సంవత్సరానికి 45 లక్షల టన్నులను దిగుమతిచేసుకోవలసివుంటుందని అంచనాలు వేస్తున్నారు. అప్పుడు పట్టణ ప్రాంతాలలోవారికి తలకు 12 ఔన్సుల చొప్పున, పల్లెప్రాంతాలలోనివారికి 8 ఔన్సుల చొప్పున రేషన్ యివ్వడానికి వీలవుతుంది.

ఈ సంవత్సరానికి నాలుగు టన్నుల ఆహారధాన్యాలను దిగుమతిచేసుకొనడానికి ఇండియా ప్రభుత్వం వివిధదేశాలతో ఒడంబడికలు చేసుకొన్నదట, ఇంకా, 26,00,000 టన్నుల ఆహారధాన్యాలను దిగుమతిచేసుకోనే నిమిత్తం యేర్పాట్లు చెయ్యాలని ప్రభుత్వం నిశ్చయించింది ముఖ్యంగా ఆస్ట్రేలియా, అమెరికా, బర్మా, సయాం, ఫ్రెంచి ఇండో- చైనా, అర్జెంటినా, రష్యా, టర్కీ, ఇరాక్‌లు ఇండియాకు ఆహారధాన్యాలను ఎగుమతి చేస్తవి. ఏతత్పర్యవసానంగా, ఈ దేశాలలో ఇండియాకు కల మారకపు సౌకర్యాలను, ఇతర ప్రయోజనం నిమిత్తం వినియోగించుకోడానికి వీలు లేకుండా పోతుందని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

గత సంవత్సరం మొత్తం 28,00,000 టన్నులకు పైగా ఆహారధాన్యాలను ఇండియా ప్రభుత్వం దిగుమతిచేసికొన్నది. ఇందుకు 130 కోట్ల రూపాయలు వ్యయమయింది. ఇందులో గోధుమకు, పిండికి 54 కోట్లు, బియ్యానికి దాదాపు 21 కోట్లు ఖర్చుఅయింది.

ఆహారపదార్థాల విషయంలో ప్రభుత్వ నూతన విధానం ప్రకటించబడిన పిమ్మట ఖరీఫ్ పంటల ధర తగ్గింది. బహూశా కొత్తపంట రావడమే తగ్గుదలకు కారణమై వుంటుంది. కాని, గోధుమ ధరమాత్రం స్వల్పంగా పెరిగింది. కంట్రోల్ రద్దుచేసినపిమ్మట తూర్పు పంజాబ్‌లో గోధుమ ధరలు రెట్టింపు పెరిగినాయి. యు. పి లో 1947 వ సంవత్సరంలోకంటె, నూటికి 58 వంతులనుంచీ 100 వంతులవరకు ధరలు పెరిగినాయి.

చాలామటుకు, రాష్ట్రాలు, సంస్థానాలు రేషనింగ్‌ను తిరిగి ప్రవేశపెట్టినాయి. కాని, తగినంతగా ఆహారపదార్థాలు నిల్వలేనందువల్ల కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఈ విధంగా రేషనింగ్ తిరిగి ప్రవేశపెట్టబడుతున్నది. కంట్రోల్ రద్దుకు పూర్వం 1947 లో 1000 పట్టణాలలో, 14 కోట్ల ప్రజలకు రేషన్ ప్రకారం ఆహారపదార్థాలను సరఫరాచేస్తే, ప్రస్తుతం 370 పట్టణాలలో 7 కోట్ల 40 లక్షల ప్రజలకు మాత్రమే రేషన్‌ప్రకారం ఆహారపదార్థాల సరఫరా జరుగుతున్నది.

అమెరికానుంచి పిండికి బదులు గోధుమల సరఫరా

వాషింగ్టన్, జనవరి 21— 1948 వ సంవత్సరం చివరి మూడు నెలలకు 24,000 టన్నుల పిండి ఇండియాకు సరఫరా చెయ్యబడాలని జరిగిన కేటాయింపు రద్దు చెయ్యబడిందనీ. దానిస్థానే 1949 సంవత్సరం లోని మొదటి మూడు నెలలకు 27,000 టన్నుల గోధుమ సరఫరా చెయ్యబడగలదనీ ఇండియా ప్రభుత్వం కోర్కె ప్రకారమే ఈ మార్పు చెయ్యబడిందని అమెరికా ప్రభుత్వం వ్యవసాయ శాఖ నేడు ఒక ప్రకటన చేసింది.

శ్రీ ఆర్. ఎల్. గుప్తా వాషింగ్టన్ ప్రయాణం

బొంబాయి, జనవరి 21— ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డైరక్టర్-జనరల్ శ్రీ ఆర్. ఎల్. గుప్త బుధవారం రాత్రి బొంబాయినుంచి అమెరికాకు విమానమై వెళ్ళారు వాషింగ్టన్‌లో జరిగే గోధుమ పరిస్థితి పరిశీలక సమావేశంలో ఆయన ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తారు.

అధికాహారోత్పత్తికి ఇండియా ప్రభుత్వం ప్రణాళిక

రాష్ట్రమంత్రుల సభలో చర్చ

న్యూఢిల్లీ, జనవరి 19— ఇండియాలో అధికాహారోత్పత్తికి 282 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అమలు జరుపనున్న ప్రణాళికలలో గొట్టపుబావులు త్రవ్వడం, ఎరువుల సరఫరా, మత్స్య పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు ముఖ్యమైనవి. ఈ ప్రణాళికలను గురించి నిన్న మధ్యాహ్నం ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం అధ్యక్షతను జరిగిన రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల మంత్రుల సమావేశంలో చర్చ జరిగింది.

గొట్టపుబావుల నిర్మాణ ప్రణాళిక ననుసరించి వచ్చే మూడు సంవత్సరాలలో తూర్పు పంజాబు, యు. పి. బీహారు రాష్ట్రాలలో 4585 నూతులు తవ్వవలసి వున్నవి.

కొన్ని ఇతరరాష్ట్రాలు, ఇతర సంస్థానాలు, ముఖ్యంగా బొంబాయి, జయపూర్, పాటియాలా సంస్థానాలుకూడా ఈ ప్రణాళికను తమ రాష్ట్రాలకు వర్తింపజేయవలసిందని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

'సమగ్రవిచారణ జరపక, తీర్పు లివ్వరాదు'

న్యాయాధిపతులకు హైకోర్టు కొత్త సర్క్యులర్

మద్రాసు, జనవరి 20— సబార్డినేటు న్యాయాధిపతులు (జిల్లా మునసబులు, సబ్-జడ్జీలు) నిర్వర్తించే కార్యకలాపాలను తనిఖీ నిమిత్తం ప్రస్తుతం అనుసరించబడుతున్న విధానాలను హైకోర్టు జాగ్రత్తగా పరిశీలించిందనీ, సబార్డినేటు ఆఫీసర్లకృషిని నిర్ణయించడానికి ఈ విధానాలు సంతృప్తికరంగా లేవని పరిశీలనానంతరం హైకోర్టు నిశ్చయించిందనీ పేర్కొంటూ రాష్ట్రంలోని న్యాయాధిపతులందరికీ చీఫ్ జస్టిస్ నేడొక సర్క్యులర్‌ను జారీచేశారు. ఈ సర్క్యులర్‌లో ఇలా వున్నది:

"అందువల్ల, జిల్లా మునసబులు, సబార్డినేటు జడ్జీల కృషిని తనిఖీ నిమిత్తం ఇకముందు పూర్వవిధానాలను అనుసరించకుండా, కింద పేర్కొనబడిన విషయాలను గమనించి తగు నిర్ణయం చెయ్యాలని హైకోర్టు ఆదేశిస్తున్నది.

"నిర్దిష్టకాలంలో పరిష్కరించబడిన దావాలు (సబ్-జడ్జీలయితే, అప్పీళ్ళు), పైనల్ డిక్రీ ప్రొసీడింగ్స్, (వీటిలో పాతదావాలు, అప్పీళ్లు కూడా తగినన్ని ఉండాలి అప్పుడు, పాతదావాలు, అప్పీళ్లు క్రమక్రమంగా పరిష్కరించి వెయ్యబడుతున్నట్టు తెల్లమౌతుంది.) నిర్దిష్టకాలం ముగిసిన పిమ్మట అపరిష్కృతంగా మిగిలిపోయే దావాలు; యేడాదిపాటు విచారణచేసిన దావాలు, యేడాది లోపుగానే విచారణచేసిన దావాలు, పాతదావాలను పరిష్కరించడంలో విలంబన జరిగినందుకు కారణాలు; పరిష్కారంజరిగిన విధానం—ఈ విషయాలనుబట్టి నిర్ణయం జరపవలసి వుంటుందన్నమాట

"సివిల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్ అండ్ సర్క్యులర్ ఆర్డర్స్" ప్రథమ సంపుటం, రెండవ పేజీలోని సర్క్యులర్ ఆర్డర్లను తు. చ తప్పకుండా పాటించాలని హైకోర్టు ఆదేశిస్తున్నది. సబార్డినేటు న్యాయాధిపతులు ఇలా పాటించిన నాడు ఎన్నో దావాలను పరిష్కరించివెయ్యడం సాధారణంగా సాధ్యం కాగలదని హైకోర్టు అభిప్రాయ పడుతున్నది. సబార్డినేటు న్యాయాధిపతుల కృషిని అంచనా వేసేటప్పుడు నిర్దిష్టమైన వేళలకు కోర్టులకు హాజరై పనిచేస్తున్నారా. లేదా అనే విషయం పరిశీలించబడుతుంది. వేళకు కోర్టుకు హాజరు కాకపోయినట్టయితే, ఆ విషయాన్ని తీవ్రంగా భావించవలసివుంటుంది.

వేళకు కోర్టుకు హాజరవుతూ, కోర్టుకుగానీ, పార్టీలకుగానీ, సాక్షులకుగానీ, న్యాయవాదులకుగానీ, అసౌకర్యం కలుగకుండా వుండేటట్లు కార్యక్రమం యేర్పరచుకొని, కేసులను విచారించేటట్లయితే, అవిళంబంగా, న్యాయంగా పరిష్కారం కావడానికి ఎక్కువ వీలుకలుగుతుంది. ఎట్టి పరిస్థితులలోనయినా సరే, కేసులను శీఘ్రంగా పరిష్కరించివెయ్యాలనే తలంపుతో, కూలంకషమైన పరిశీలన జరుపకుండా తీర్పు లివ్వకూడదని వేరే చెప్పనక్కరలేదు."

హిందూ-దేవాదాయ సంస్థల బిల్లు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో కొంతమంది విముఖత్వం

మద్రాసు, జనవరి 22— హిందూ దేవాదాయ ధర్మాదాయబిల్లుకు తమ వ్యతిరేకాన్ని తెలియజేస్తూ, నిన్న సాయంకాలం మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశమైనప్పుడు అనేకమంది సభ్యులు ఉపన్యసించారు. ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు.

చెన్నరాష్ట్రంలోని హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ ప్రభుత్వం ఆధ్వర్యం కిందకు తీసుకొనిరావాలని, ఈ బిల్లును మద్రాసు ప్రభుత్వం తయారుచేసిన సంగతి పాఠకులకు విదితమే.

శ్రీ కె భాష్యం, శ్రీ బి. పి. పళనిస్వామి గౌండర్, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీమతి లక్ష్మీ శంకరయ్యర్, శ్రీ వి. జి మునుస్వామిపిళ్లె, శ్రీ ఎస్. నాగరాజమణిగర్ ప్రభృతులు ఈబిలును వ్యతిరేకించారని. శ్రీ పి ఎస్. ముత్తురంగ మొదలియార్ శ్రీ సి. కుటుంబార్ ప్రభృతులు బిలుకు అనుకూలంగాను ఉపన్యసించారని తెలుస్తున్నది చర్చ ముగింపుకాకముందే పార్టీ సమావేశం ఆదివారంనాడు మధ్యాహ్నం మూడున్నర గంటలకు సమావేశం కావాలని తీర్మానించబడింది.

శ్రీ కె భాష్యం మాట్లాడుతూ మత స్వాతంత్ర్యానికి అవకాశం కలిగిస్తూ ఇండియా రాజ్యాంగ పరిషత్తు ఈమధ్యను తీర్మానంచేసిందని ఉదాహరించాడని, మతవ్యవహారాల నిర్వహణకు వాటి ఆస్తులను, ఆదాయాలను సక్రమంగా వ్యయం చేయడానికి హక్కునుకలిగిస్తూ ఇండియా నూతన రాజ్యాంగంలో కొన్ని శాఖలు చేయబడినవని తెలియజేశాడట. ఈ ప్రధానసూత్రాలకు విరుద్ధంగా మద్రాసు ప్రభుత్వం హిందూ దేవాదాయ, ధర్మాదాయ బిల్లును తయారుచేసిందని అన్నాడట.

దేవాదాయ - ధర్మాదాయ సంస్థల నిర్వహణపై ప్రభుత్వం అధికారాలను చెలాయించినప్పటికీ, అసలు ఆసంస్థలను కమీషనర్ల ద్వారాను లేదా ప్రభుత్వం స్వయంగాను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించడం ప్రాథమికస్వత్వాలకే విరుద్ధంగా వున్నదని హెచ్చరిక చేశాడని, స్థానిక వ్యవహారాలనాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నట్టుగానే దేవాలయాలు, ధర్మాదాయ సంస్థల నిర్వహణకు స్థానిక పంచాయతీల నియామకం సముచితంగా వుంటుందని సూచించారు.

న్యాయశాస్త్ర సంబంధమైన అనేక చిక్కులు వుండగా త్వరపడి ఈ బిల్లును అమలుజరపడం మంచిదికాదని శ్రీ గౌండర్ హెచ్చరిక చేశాడని తెలుస్తున్నది.

ఒకే అభిప్రాయాలు, నమ్మకాలు కలిగిన వర్గాన్ని, మరొకవర్గంవారు అణచేస్తారేమో అన్న అనుమానానికి తావులేకుండా మతసంస్థలు, ధర్మాదాయ సంస్థల నిర్వహణ స్వాతంత్ర్యాన్ని కలిగివుండాలని ఇండియా రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించిందని, తనకు దీన్ని వ్యతిరేకిస్తూ ఇటువంటి బిల్లులు తయారుచేయడం చాలా ప్రమాదకరమని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చెప్పారని తెలుస్తున్నది, మతసంస్థలు, ధర్మాదాయ సంస్థల నిర్వహణపై ప్రభుత్వం అజమాయిషీ తీసుకోవడానికి శాసనాలు చేయవచ్చునేకాని, ఆసంస్థలనుపూర్తిగా స్వాధీనంచేసుకోవాలని ప్రయత్నించడం ప్రమాదకరమని తెలియజేశారట.

శ్రీమతి లక్ష్మీశంకర్ అయ్యర్ మాట్లాడుతూ ప్రభుత్వం పరిష్కరించవలసిన అనేక ముఖ్యమైన సమస్యలువుండగా ఇటువంటి బిల్లుల విషయంలో త్వరపడటం మంచిదికాదని అన్నారట.

శ్రీ వి. జి మునిస్వామిపిళ్లె మాట్లాడుతూ హిందూదేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ విషయమై ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా ప్రభుత్వం ఇలాంటి బిల్లులను తయారుచేయడం సబబుకాదని చెప్పారని తెలుస్తున్నది. బిల్లును వాయిదావేయాలని శ్రీ నాగరాజ మణిగర్ కూడా సూచించారట.

శ్రీ పి. ఎస్. ముత్తురంగ మొదలియార్‌గారు మాట్లాడుతూ ఇటువంటి శాసనాలను తయారుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి హక్కువున్నదని బిల్లును సమర్థిస్తూ మాట్లాడారట. శ్రీ కుటుంబార్ కూడా బిల్లుకు అనుకూలంగా ఉపన్యసించారని తెలుస్తున్నది.

అసెంబ్లీ కార్యక్రమం

సభానాయకుడు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నిన్నటి అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ హిందూ దేవాదాయ ధర్మాదాయ బిల్లు ప్రతిపాదన జరగని సందర్భంలో అసెంబ్లీ కార్య క్రమం జనవరి 25 వ తేదీకి పూర్తి కాగలదని, ఆ తరువాత సమావేశం కొంతకాలం వాయిదా పడవచ్చునని అన్నారు.

రాష్ట్ర ఆహార పరిస్థితి గురించి రెండు రోజులపాటు చర్చకు అవకాశం ఇవ్వాలని మిస్టర్ రజాఖాన్ చేసిన సూచనను గురించి మాట్లాడుతూ, ఈ విషయమై ఆహారశాఖ మంత్రితో ఆలోచించిన మీదట ఏ విషయం తెలియజేయగలనని చెప్పారు


రెవిన్యూశాఖ నిర్వహణ?

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు, రాజీనామా చేయడాన్ని గురించి సభానాయకుడు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు జనవరి 24 వ తేదీన అసెంబ్లీలో ఒక ప్రకటన చేయవచ్చునని తెలుస్తున్నది.

ఆ సందర్భంలో తన రాజీనామా కారణాలను గురించి, గత రెండు సంవత్సరాలుగా రెవిన్యూ మంత్రిగా తాను చెన్నరాష్ట్రానికి చేసిన సేవను గురించి శ్రీ కళా వెంకటరావుగారుకూడా ఒక ప్రకటనచేస్తారు

ఆ తరువాత వెంకటరావుగారి సేవను ప్రశంసిస్తూ, రెవిన్యూశాఖ నిర్వహణ బాధ్యత ఎవరు వహించేది వివరిస్తూకూడా శ్రీ గోపాలరెడ్డిగారు ప్రకటన చేస్తారు.

(మిగతా 7 వ పేజీలో)





రూపవాణి

గాంధీజీ: చలనచిత్రాలు

వచ్చే 30 వ తేదీనాటికి భారతజాతి జనకుడు గాంధీజీ మరణించి ఏడాది అవుతుంది. ఆనాడు యావద్భారత ప్రజలు ఆయనపట్ల శ్రద్ధాంజలి సమర్పించగలరు.

బాపూజీ మృతినొందినపిదప ఆయన సంస్మరణార్థం ఒక డాక్యుమెంటరీ చిత్రం తయారు చెయ్యబడింది. రెండు, మూడు రీళ్ళు న్యూస్ చిత్రాలుకూడా ఆయన అంత్యక్రియల దృశ్యాలున్నవాటిలో వచ్చాయి. అవి. పెక్కుమంది నిర్మాతలు ఆయన జీవితచరిత్రనే చలనచిత్రంగా నిర్మించడానికి యత్నించారు. ఆయన జీవితాన్ని చలనచిత్రంగా తయారుచెయ్యడంలోని చిక్కులను గమనించి ఇండియా ప్రభుత్వం కొంతమంది నిర్మాతలు తలపెట్టిన ఆ ప్రయత్నాన్ని తోసిరింపింది.

ఆయన ఆశ్యాలను, ఉద్బోధనలను సందర్భశుద్ధిలేకుండా, చలనచిత్రాలలో ప్రవేశపెట్టి, ఆయన పేరుతో డబ్బు సంపాదించడానికి యత్నించడాన్ని నిషేధించింది కూడా.

అయినప్పటికీ కొంతమంది నిర్మాతలు ఆయన ఉద్బోధనలే ఇతివృత్తంగా చలనచిత్రాలను తయారు చేస్తూనే వున్నారు. ఇటీవలనే "మహాత్మా గాంధీ కాహైగాం" అని "బాపూ-నే. కహా థా". అని రెండు చిత్రాలు తయారైనాయి, ఇవి ఎలావున్నదీ ప్రస్తుతం అంతగా తెలియదు.

అసలు గాంధీజీకి ఎందుచేతనో గాని చలనచిత్రాలు అంటేనే తలనొప్పి. ప్రజలను సత్యమార్గానికి మళ్ళించడానికి చలనచిత్రాలు ప్రబలసాధనమనే విశ్వాసము ఎంత కాలంనుంచి ఆయన మనస్సులో [illegible].

సాంఘికంగా, నైతికంగా, సాంస్కృతికంగా [illegible] అంతస్థును హెచ్చించగలమని, విశ్వాసానికి [illegible] అవస్యసామాన్యమైన [illegible] ఆయన గ్రహించకపోవడం దురదృష్టమనే చెప్పవచ్చు.

[illegible] విశ్వమవస్థ ఆయనను సుముఖుడిగా చేయడానికి ఎందరోనిర్మాతలు యత్నించారు. కాని అవి ప్రయత్నాలు ఏవీ నెరవేరలేదు. ఆయన [illegible] దావక్కర దేవవి, ప్రొఫెసరులను, [illegible] దేవాగ్రాముకి గొప్పప్రాముని [illegible] ప్రముకూరా బాపూజీని చలించలేకపోయారు.

[illegible] మాత్రం [illegible] గాంధీజీని "మిషన్ టు మాస్కో" అనే చిత్రం చూడడానికి [illegible] అప్పట్లో ఆయన జైలులో వున్నారు. ఆయన అనుకరణ ప్రొజెక్టరు, పోర్టబుల్ స్క్రీన్ గాంధీజీకి తెచ్చిపెట్టినవి. చిత్రాన్ని ఆయన శాంతంగా చూశారు. చర్చిల్, స్టాలిన్ మొదలైన ప్రపంచ ప్రసిద్ధ నాయకులను తెరమీదచూడడం ఆయనకు ముచ్చటగానే వుంది. కాని, యుద్ధదృశ్యాలను మాత్రం ఆయనమాని భరించలేకపోయారు. తన అహింసా సిద్ధాంతాలకు పూర్తిగా వ్యతిరేకమైన ఆ భయంకరదృశ్యాలు ఆయన చిత్రాన్ని కలిచివేయగా, తర్వాత బాధపడ్డారు.

"మిషన్ టు మాస్కో" చిత్రాన్ని ఆయన మెచ్చుకోలేదు. ఆ తర్వాత మరే చిత్రాన్ని ఆయన చూడలేదుకూడా.

అదేం విచిత్రమోగాని గాంధీజీకి చలనచిత్రాలంటే కిట్టకపోయినప్పటికీ ఆయన జీవితం, ఉద్బోధనలుకూడా పెక్కు చిత్రాలలో యేదోవిధంగా ప్రాయంగానైనా నిరూపించబడ్డాయి. పెక్కు సంవత్సరాలకుపూర్వం హిందూ-ముస్లిం సమైక్యతను కథాసంవిధానంగా గల "రాఖీ" అనే చిత్రంలో. అచ్చంగా గాంధీజీవలె సత్యం అహింస, ప్రేమ మొదలైన పవిత్ర సిద్ధాంతాలను సూచించే ప్రవర్తనను బోలిన ఒక పాత్ర వుంది. దేశభక్తి, జాతీయాభిమానం ఇతివృత్తంగా గల కొన్ని చిత్రాలలో ఆయనను బోలిన పాత్రలు అనేకం ప్రవేశపెట్టబడినవి.

కాశ్మీర్ ఫిలింస్‌వారి "అహింస" చిత్రంలో అచ్చంగా గాంధీజీ పోలికగల ఒక పాత్ర. ఆయన అహింసా సిద్ధాంతాలను ఉద్బోధించడాన్ని గమనించగలం. 1942 ఆగస్టు సంఘటనలే ఈ చిత్రానికి కథావస్తువు.

ప్రభాత్‌వారు తయారుచేసిన "ధర్మాత్మ" చిత్రం తీసుకోనండి. గాంధీజీవలెనే అస్పృశ్యులకోసం పాటుపడిన ఏకనాథ్ జీవిత చరిత్ర అది.

ప్రజాసామాన్యంపై గాంధీజీకి గల పలుకుబడిని గమనించే బ్రిటిష్‌పాలకులు తమ హయాంలో ఆయన పేరు, ఊరు, ఆశ్యాలు, చివరకు చిత్తరువు కూడా ఏ చిత్రంలో కనపడకుండా చెయ్యమని సెన్సార్లకు ఉత్తరువుచేశారు.

హాలీవుడ్, బ్రిటిష్ చిత్రనిర్మాతలలో కొందరు గాంధీజీ వ్యక్తిత్వాన్ని హేళనచేసినవారు వున్నారు దానిలోని మహామహిమాతిశయాన్ని గుర్తించినవారు వున్నారు.

ఏనాడో "ఎవ్విరిబడీ డాన్సెస్" అనే ఒక కామిక్ రీల్ చిత్రం చూచినట్లు జ్ఞాపకం. అందులో ఆయన డాన్స్ చేస్తున్నట్లు ఒక కారికేచర్‌గా చూపబడినాడు.

ఫోసెట్ మూవీటోన్ "రేజర్స్ ఎడ్జ్" చిత్రంలో ఒక భారతీయ ఆధ్యాత్మిక నాయకుని భూమికవుంది. ఆ వేషం దాల్చినతను బోలివున్నా మాట ధోరణి అంతా గాంధీజీదే.

"లాస్ట్ హొరైజన్" చిత్రంలో కూడా గాంధీజీ దృక్పథమే గోచరిస్తుంది.

ఆయన తన జీవితంలోకల్లా కలుసుకొని, సంభాషించినవారిలో చార్లీచాప్లిన్ చాప్లిన్ చిత్రాలలో కూడా గాంధీజీ సిద్ధాంతాలు అక్కడక్కడ ఏదో ఒక రూపంలో తోస్తూనే వుంటాయి.

హాలీవుడ్ నిర్మాతలందరు గాంధీజీ జీవిత చరిత్రను, ఆయన సిద్ధాంతాలను శ్రద్ధగా చదివినవారేనని అక్కడికి వెళ్ళివచ్చిన ఒకరిద్దరుపత్రికా రచయితలు అన్నారు. ఏసుక్రీస్తుకు, ఆయనకు భేదంలేదనేవారు తలపోస్తున్నారట.

ఆయన ఇకలేరు. ఆయనను స్మరించడానికి తరతరాలుగా భావిభారత ప్రజలకు ఆయన చిత్రాలే తోడ్పడతాయి. విషాదాంతం పొందిన ఆ మహాపురుషుని దివ్యబోధనలే వారికి కర్తవ్యాన్ని బోధిస్తాయి. ఆ మహాత్ముని చిత్రాలే వారికి ప్రోత్సాహం కలిగిస్తాయి.

అట్టి పవిత్రచరితుని జీవితాన్ని—కొందరు నిర్మాతలు స్వార్థానికి ఉపయోగించుకోవటం బాధాకరం. ఒక చిత్రంలో గాంధీజీ, సుభాష చంద్రబోస్, నెహ్రూ, ఆజాద్ మున్నగువారి చిత్తరువులు ఒకేవరుసలో చూపబడ్డాయి. కీర్తిశేషులను—పటీఫులైవున్న నాయకులతో కలిపి చూపించడంలోని ఆ వ్యక్తత ఏమో వేరే చెప్పనక్కరలేదు.

"ఖిడ్కీ" చిత్రంలో ఒక నర్తకి "జే బోల మహాత్మా గాంధీకి" అంటూ అసభ్యంగా నృత్యం చేస్తుంది.

గాంధీజీ పేరుచెప్పి, ఫోటోచూపి, డబ్బు సంపాదించుకోవడానికి చెసే ఇట్టి ప్రయత్నాలు గర్హనీయం. ఇవి గాంధీజీ పేరుకేగాక, జాతికే కళంకాన్ని ఆపాదిస్తాయి.

దేముళ్ళనీ, దేవతలనీ—అర్థంలేకుండా విశృంఖలంగాచూపి, పురాణాలమీద ప్రజలకుగల మోజును నిర్మాతలు బాలామటుకు పోగొట్టారు. కనీసం నాయకులనైనా వీరు వదలిపెట్టడం ఎంతైనా శ్రేయస్కరం.

నిర్మాతలు దేశం, గౌరవ ప్రపత్తిని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించడం యుక్తం. అలా వ్యవహరించనివారు—ఈ సందర్భంలోకూడా ఒక విశేషాజ్ఞను జారీ చెయ్యడం ప్రభుత్వానికి కర్తవ్యం కాకతీరదు.

—రాధాకృష్ణ.

చిత్రజగతి

శ్రీ రేణుకా పిక్చర్స్‌వారు తమిళభాషలో తీయనెంచిన "యశోదాకృష్ణ" చిత్రాన్ని తెలుగులోనే తయారుచెయ్యడానికి నిర్ణయించుకొన్నట్లు తెలుస్తున్నది.

• • •

నాగయ్య, నారాయణరావు, కృష్ణవేణి, కాంచన్ మొదలైనవారు నటిస్తున్న శ్రీ ఎం ఆర్. ఏ ప్రొడక్షన్స్‌వారి "మన దేశం" చిత్రం వేగంగా తయారవుతూవుంది.

• • •

శ్రీ శోభనాచల బి. ఎ. సుబ్బారావుగార్ల జాయింట్ ప్రొడక్షన్ "పల్లెటూరి పిల్ల" చిత్రం షూటింగ్ కూడా త్వరితంగా జరుగుతూవుంది.

అంజలీదేవి, నాగేశ్వరరావు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు.

"చంద్రలేఖ"

ఆసియా సభ ప్రతినిధుల ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 21—

ఆసియా రాజ్యాల సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులకోసం జెమినీవారి "చంద్రలేఖ" హిందీ చిత్రం ప్రత్యేకంగా ప్రదర్శించబడింది. ప్రతినిధులు చిత్రం చాలా బాగున్నదని ప్రశంసించారు ప్రతినిధులతోపాటు ఇండియా ప్రభుత్వం మంత్రులు, విదేశ రాయబారులు, ఇండియా సర్వసేనాని, ఉన్నత ప్రభుత్వ, మిలిటరీ ఉద్యోగులు కూడా చిత్రాన్ని చూశారు.

బ్రిటిష్ నాటకరంగానికి కొత్త వెలుగు

లండన్‌లో నేషనల్ థియేటర్ నిర్మాణానికి ప్రభుత్వం పూనిక

లండన్, జనవరి 21—

బ్రిటిష్ ప్రజలు ఎన్నాళ్ళనుంచో కలలు కంటున్న కోరిక నేటికి సిద్ధించింది. లండన్‌లో ఒక జాతీయ నాటకమందిరాన్ని (నేషనల్ థియేటర్) ఏర్పాటు చెయ్యడం అవసరమని ఎంతో కాలంనుంచి ప్రజలు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఇప్పుడు బ్రిటిష్ పార్లమెంటు ఈ థియేటర్ నిర్మాణానికి 10,00,000 పౌనులను మంజూరు చేసింది. థియేటర్ టిక్కెట్ల ధరలు అందరికీ అందుబాటులో వుండేటట్లు న్యాయసమ్మతంగా వుంటాయని తెలుస్తున్నది.

"అరు పెన్నీలకుకూడా టిక్కెట్లు ఇచ్చే ఏర్పాటు జరగాలి అదే నా కోరిక" అని ప్రభుత్వం తలపెట్టిన పథకాన్ని కామన్సు సభలో వివరిస్తూ కోశాంగశాఖ అధిక కార్యదర్శి మిస్టర్ గ్లెన్విల్ హాల్ నేడు అన్నారు.

"భూత, వర్తమానకాలాల నాటి ఉత్తమ నాటకాలనే థియేటర్ ప్రదర్శిస్తుంది నాటక రచనలోని కళా కౌశలము గౌరవానికి తగినట్లు, ప్రతిభావంతులైన నటీనటులతోనే ఈ నాటకాలు ప్రదర్శింపబడగలవు అత్యుత్తమ జాతీయ నాటకాలుగా వెలుగొందడమేదిని లక్ష్యంకాదు నాటక రచనాభివృద్ధికూడా దీనిలక్ష్యం" అని మిస్టర్ గ్లెన్విల్ హాల్ అన్నారు.

"నాట్యకేసరి"

మద్రాసు, జనవరి 21—

నిన్నసాయంత్రం తేనాంపేట స్వదేశీ వస్తు ప్రదర్శనంలో జరిగిన సభలో శ్రీ వజూపూర్ రామయ్యపిళ్ళెగారి భరతనాట్యకళా వైదగ్ధ్యాన్ని ప్రశంసిస్తూ ఆయనకు "నాట్యకేసరి" బిరుదును సమర్పిస్తూ మద్రాసు హైకోర్టు చీఫ్‌జడ్జి శ్రీ పి. వి రాజమన్నార్ భరతనాట్యంలో దక్షిణాది వైశిష్ట్యాన్ని కొనియాడారు.

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ

ఏలూరు, జనవరి 21—

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ ప్రథమ మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కొప్పుల సత్యనారాయణగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు.

"ఈ నెల 22 23 తేదీలలో శ్రీ గొట్టు అచ్చన్న (ఎం. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను ఏలూరులో జరుగనున్న భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ ఆంధ్ర శాఖ మహాసభల ఏర్పాట్లుపూర్తి అయినవి. విషయ నిర్ణయ సభ 22 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు, 23 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు వై. యం. సి. ఏ. హాలులో జరుగుతుంది. పతాకోత్సవం 23 వ తేదీ ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ముజ్దూర్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ హరిశ్చంద్ర హెడాగారిచే గాంధీజీ ఆంధ్రవిద్యాలయంలో జరుపబడుతుంది. బహిరంగసభ 23 వ తేదీ సాయంత్రం 4 గంటలకు గిరినగర్‌లో జరుగుతుంది భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ జి. రామానుజంగారు సభను ప్రారంభిస్తారు.

"22 వ తేదీ రాత్రి నెహ్రూ దళంవారు బుర్రకథ చెబుతారు 23 వ తేదీ రాత్రి కుసుమహరనాథ్ నాట్యమండలివారిచే 'ఇదీలోకం' అనే నాటకం ప్రదర్శింపబడుతుంది.

"సభకు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు కూడా హాజరవుతున్నారు."

మదనపల్లిలో తాలూకా రైతు, కూలీ కాంగ్రెస్ సంఘ స్థాపన

మదనపల్లి, జనవరి 17—

మదనపల్లి తాలూకా రైతు - కూలీ కాంగ్రెస్ సంఘాన్ని స్థాపించడం నిమిత్తం నిన్న యిక్కడ జరిగిన బహిరంగసభలో వుపన్యసిస్తూ ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అసమ్మతి మిస్టర్ కె. పాలమన్ మద్రాసు మంత్రివర్గాన్ని విమర్శించారు ప్రభుత్వం ప్రజలకు సౌకర్యాలను తగినంతగా కలుగజెయ్యడంలేదన్నారు. సభకు శ్రీ పి నారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మదనపల్లి యువజన సంఘాధ్యక్షుడు డాక్టర్ ఆర్. గురుస్వామిశర్మగారు ఉపన్యసిస్తూ ఇన్‌స్పెక్షన్ ఎదుర్కోడానికి 1939 నుంచి పేటుబడి దార్లు తీసిన లాభాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

శ్రీ ఆర్. వెంకటప్పగారు ప్రసంగిస్తూ తాలూకాలోని చెరువులను మరమ్మత్తుచేసి చిన్న ప్రాజెక్టులను, కాలువలను త్రవ్వించి ఆహారోత్పత్తికి ప్రోత్సాహం కలిగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ వెంకటరమణగారు కూడా మాట్లాడారు.

తాలూకాలోని చెరువులను మరమ్మత్తు చేయాలనీ, హరిజనులకు మంచినీటికొరకు బావులు త్రవ్వించాలనీ, రాజకీయ బాధితులకు భూములిచ్చే టప్పుడు రైతులకు నష్టం కలుగకుండా చూడాలనీ బావుల క్రింద కపిలపీక్కలతో పారించి పండించిన ధాన్యానికి హెచ్చుధర యివ్వాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

దిగువసభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు శ్రీ పి నారాయణరెడ్డిగారు, ఉపాధ్యక్షుడు శ్రీ కె. సుబ్బయ్యగారు సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు జి వెంకటస్వామి, ఆర్. వెంకటప్పగారు.

కలకత్తానుంచి బొంబాయికి ప్రయాణం చేస్తున్న ఎయిర్ ఇండియా కంపెనీవారి వికింగ్ విమానం ఇంజను చెడిపోవడంవల్ల మధ్యాహ్నం 4-50 నిముషాలకు నాగపూరు విమానాశ్రయంలో దిగవలసి వచ్చిందని ఇందులో ప్రయాణం చేస్తున్న 18 మంది ప్రయాణీకులను బొంబాయికి తీసుకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక విమానం రాత్రి 8-15 నిముషాలకు వచ్చిందని నాగపూర్ వార్త.

వివిధ వార్తలు

నవసు రేటు

మద్రాసు, జనవరి 22 —

అమ్మకం వస్తు	రు అ పై
సవరం చిల్లరధర	74 12-0
హాస్తా బంగారం	115 14 0
మూపా బంగారం	113 10-0
వెండి పందతులాలు	182 0-0
వెండి తులం	1-13-3

వేరుశెనగ గింజలు

(581 సౌనులు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	149-8-0	150-8-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	322-0-0	323-8-0

కొబ్బరినూనె

(88 సౌనులు) గల డబ్బి 1 కి	33-8-0	33-8-3

పంచదార

(టోకుధర) "కాన్‌పూర్"	90-0-0	93-0-0
(చిల్లర ధర) వీశె 1-3		1-5-0

ఆముదం

(500 సౌనులు) బారువ	340-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్కు, జనవరి 21—

నేటి ఓపెనింగు	32.73
నేటి క్లోజింగు	32.78

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ దశమి
ఆదివారం జనవరి 23-వ తేదీ
దశమి తెల్లవారి 5-48 గంటలవరకు
విశాఖ నక్షత్రం సాయంత్రం 4-44 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 8-46 నుంచి 10-22 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[సోమవారం, జనవరి 24]

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 వాద్య సంగీతం: 7-30 గ్రామపాట: టి జి. ఎస్. వీరరాఘవాచార్లు, 8-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గానలహరి, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 పిడేలు: ఎస్. సుబ్బారావు, 6-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి: (రికార్డులు), 6-30 గ్రామస్థుల కార్యక్రమం: (మద్రాసునుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు. 7-30 గాత్రపాట: టి. జి. ఎస్. వీరరాఘవాచార్లు, 7-45 "సింహావలోకనం"-ప్రపంచ పరిస్థితుల సమీక్ష: కె పూర్ణమల్లిఖార్జునుడు. 8-0 గంటలకు పిడేలు: ఎస్. సుబ్బారావు, 8-30 గోటువాద్యం: డి. కిట్టప్ప, (మద్రాసునుంచి రిలే), 9-0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 ప్రాచీనాంధ్ర సంస్కృతి. ఇంగ్లీషులో ప్రసంగం: 9-30 బహూమానం. (రికార్డులు), 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

211-3 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం. 7-10 రికార్డులు, 7-30 గాత్రపాట. గౌరి కుప్పే, 8-15 సినిమా రికార్డులు, 8-30 గాత్రపాట: ఆర్. కె. నారాయణస్వామి, మధ్యాహ్నం 1-40 సినిమారికార్డులు, 2-5 క్లారనెట్: విలయ విద్వాంసులు, 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. 2-45 రికార్డులు, సాయంత్రం 5-30 గాత్రపాట: కె. లక్ష్మి. కె సరస్వతి. 6-20 వీణ: ఎ. ఎస్. చంద్రశేఖరయ్య. 7-15 సినిమా రికార్డులు, 7-45 జంత్ర సమ్మేళనం, 8 గంటలకు గాత్రపాట: ఎం కల్యాణం 8-30 గోటువాద్యం: డి కిట్టప్ప 9-15 "పశ్వరూపం" తెలుగు నాటిక. రచన-ఎ రామకృష్ణరావు. 9-40 పిడేలు ఎ సుబ్బయ్య. 10 గంటలకు భారతీయ సంగీతం (రికార్డుచే).

41 31 మీటర్లు ఉదయం 7-10 తెలుగు వార్తలు, 7-20 రికార్డులు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 తెలుగులో వార్తలు: 7-30 అబ్దుల్ కరీమ్‌ఖాన్ (రికార్డులు), 9-30 బినా చౌదరి (రికార్డులు)

సభలు : సమావేశాలు

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెస్ మహాసభలు ఈ నెల 28, 29, 30 తేదీలలో కాకినాడలో జరుగుతవి శ్రీయుతులు దుగ్గిరాల బలరామకృష్ణయ్య, తెన్నేటి విశ్వనాథం, ప్రతివాది భయంకరాచారిగారు మున్నగు ప్రముఖులు సభకు హాజరవుతారు.

• • •

విజయవాడ తాలూకా ఎరుకల ద్వితీయ మహాసభ ఈ నెల 28 వ తేదీ ఉదయం 10 గంటలకు కొండపల్లిలో శ్రీ కాజాని వెంకటరత్నం (పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు)గారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ పొన్నా సత్యనారాయణగారు సభను ప్రారంభిస్తారు.

• • •


భీమవరం తాలూకా కుముదవల్లి గ్రామంలోని శ్రీ వీరేశలింగ కవి సమాజ గ్రంథాలయ 51 వ వార్షికోత్సవం ఈ నెల 23 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు శ్రీ పాలగుమ్మి పద్మరాజు (భీమవరం కాలేజీ రసాయనశాస్త్ర అధ్యాపకులు) గారి అధ్యక్షతను జరుగుతుంది.

• • •

ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల మహాసభ ఆహ్వాన సంఘసభ్యుల సమావేశం ఈనెల 28 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి మెయిన్ రోడ్డుపైవున్న సంఘ కార్యాలయంలో జరుగుతుంది.

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ రజతోత్సవము

ప్రారంభం: **1923 - 24** రజతోత్సవము: **1948 - 49**



రాష్ట్రపతి
భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు

సంస్థాపకుని ఆశీస్సులు

ఆంధ్రరాష్ట్రం అనేది సర్వాంగ సౌష్ఠవం కలిగి వున్నప్పుడు తప్ప, వాటిలో ఏది లోపించినా పని చేయలేదు. ఆంధ్రరాష్ట్ర స్థాపనోద్దేశం కలిగిన మరుక్షణంలోనే, లేక అంతకుముందుగానే మనం 1907లో ఆంధ్ర జాతీయ కళాశాలను సంస్థాపించి 1910 లో దానిని ప్రారంభించాము. 1908 లో ప్రథమ ఆంధ్రమహాసభ బందరులో జరిపినాము. మనకు 1914 లో ఆంధ్ర పత్రిక వచ్చింది. దీనిని శా. నాగేశ్వరరావు పంతులు స్థాపించారు. తరవాత మనం 1915 జనవరిలో కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకును స్థాపించుకున్నాము. ఆంధ్ర దేశంలో ఈ రకం బ్యాంకులలో ఇది రెండవది. 1918లో రాజమండ్రిలో మనం ఆంధ్రరాష్ట్రీయ సహకార మహాసభను జరిపినాము. 1920 లో కర్నాటిక్ పేపర్ మిల్స్‌ను, తరవాత మద్రాసులో ఆంధ్ర విజ్ఞాన సమితిని మనం స్థాపించాము. ముఖ్యంగా ఆంధ్రుల నిమిత్తం ఆంధ్రులచే నడవబడే బ్యాంకులు లేనిలోపాన్ని మనం గుర్తించుకున్నాము. అప్పుడు ఒకవైపున పైన సంస్థలకు, మరొకవైపున ఏర్పడనున్న సంస్థలకు ఆధారభూతమైన ఆంధ్రా బ్యాంకు ప్రారంభించబడినది. అటుతరువాత 1925 లో ఆంధ్రా ఇన్సురెన్స్ కంపెనీ, 1929లో భారత లక్ష్మీ బ్యాంక్ లిమిటెడ్, 1935 లో హిందుస్థాన్ మ్యూచువల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్, 1937లో ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ లిమిటెడ్, ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్ స్థాపించబడినవి. అందువలన ఆంధ్రాబ్యాంక్ కేంద్రస్థానం అలంకరించి, ఆంధ్రులు ఉద్యమాలలో వ్యక్తిగతంగా గొప్ప త్యాగాలు చేయడంలోనేకాక, పదవులు నిర్వహించి, ఆర్థిక వ్యవహారాలను చక్కబరచడంలోకూడా దక్షత గలవారని నిరూపించినది. ఏ ప్రభుత్వమైనా పన్నులను వసూలుచేసి, వాటిని సక్రమంగా వ్యయపరిచే సాధనమే. ఈ విధంగా ఆర్థిక వ్యవహారాలను చక్కబరుచుకోగల శక్తి సామర్థ్యాలను ఏ దేశమైనా సంపాదించుకోలేకపోతే, అది ప్రపంచ రాజ్యాల కూటమిలో అగ్రస్థానాన్ని అలంకరించలేదు. ఇండియావంటి యూనియన్‌లో ఇలాటి విషయాలలో ఏ రాష్ట్రమైనా ముందంజ వేయలేకపోతే దానికికూడా గౌరవస్థానం వుండదు. అదృష్టవశాత్తు మనకు అట్టి ప్రమాదం లేదు. ఇండియన్ యూనియన్‌లోని సంస్థలలోను రాష్ట్రాలలోను మన రాష్ట్రం ప్రముఖస్థానాన్ని అలంకరించగలదు. ఇప్పటికి 25 సంవత్సరాలుగా వ్యవహరించి ముమ్ముందు ఇంకా ఎన్నో స్వర్ణోత్సవాలు, వజ్రోత్సవాలు జరపనున్న ఈ సంస్థను ఎంతో సామర్థ్యంతో జయప్రదంగా నిర్వహిస్తున్న డైరెక్టర్లకు, ప్రస్తుతపు జనరల్ మేనేజర్ శ్రీ వారణాసి కృష్ణమూర్తిగార్లకే ఈ కీర్తి ప్రతిష్ఠలన్నీ చెందుతాయి. ఇట్టి సంస్థకు ప్రారంభమేగాని, అంతమంటూ వుండదు."

ఆంధ్రా బ్యాంకు పుట్టుపూర్వోత్తరాలు


ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్ పుట్టుపూర్వోత్తరాలు గురించి రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఇలా వ్రాస్తున్నారు: "1923 లో ఇట్టి బ్యాంకు స్థాపించాలనే ఉద్దేశం ప్రప్రథమం నాకు కలిగింది. అప్పటిలో నేను ఢిల్లీలో జరగనున్న కాంగ్రెస్ ప్రత్యేక సమావేశానికి వెళ్లాలనుకున్నాను. కాని తుది క్షణంలో వెళ్ళలేక పోయాను. అప్పుడు అప్రయత్నంగా 10 రోజులు వ్యవధి లభించినందున, ఈ కాలాన్ని బ్యాంకు స్థాపన యత్నానికి వినియోగించాను. అంతట నేను పట్టణంలోని మిత్రులను కొందరిని ఒకరోజు సాయంకాలం ఎలాగో సమావేశపరచగలిగాను. కాని, ఫలితం ఆశాజనకంగాలేదు. వారు పెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం కనపరచలేదు. రు 10 వేల కన్న అధికంగా వసూలు కావని తోచినప్పుడు, అప్పటికి ఆ యత్నాన్ని విరమించుకున్నాను. మూడు నాలుగు రోజులు గతించిన పిమ్మట, శ్రీ నంబూరి వెంకట సుబ్బారావుగారు (ఆయన పది సంవత్సరాలు ఈ బ్యాంకుకు గౌరవ కార్యదర్శిగా పని చేశారు) నన్ను కలుసుకుని వ్యవహారం ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. ఇది కేవలం స్థానిక వర్తకుల సౌకర్యం నిమిత్తమే తలపెట్టబడినది గనుకను, దీని విషయంలో స్థానిక వర్తకులు ఆసక్తి కనపరచడంలేదు గనుకను బ్యాంకు స్థాపనోద్దేశాన్ని మానుకున్నట్లు నేను ఆయనకు జవాబిచ్చాను. అంతట ఆయన మూడు వేలు ఇస్తానన్నారు. ఆ మరునాడు మేము ఉభయులమూ మరి ఇద్దరిని కలుసుకుని రు. 10,500 సంపాదించాము.

తదనంతరం శ్రీ ఉనయగిరి గోపాలరత్నంగారు రు. 3000 ఇచ్చారు. ఆయన నన్ను ఈ బ్యాంకులో కొన్ని వాటాలు తీసుకోవలసిందని ఒత్తిడి చేశారు. ఈ సంస్థ కేవలం వర్తకుల నిమిత్తం ఏర్పడిన సంస్థ గనుక దీనిలో నేను వాటాలు తీసుకోకూడదనుకున్నాను. కాని, చివరకు అప్పటి పరిస్థితిలో శ్రీ గోపాల రత్నంగారిని తృప్తి పరచడం కోసం రు. 1000 విలువగల వాటాలను నేను తీసుకోక తప్పిందికాదు. నన్ను ఈ విధంగా ఆయన నిర్బంధించడంలోగల ఉద్దేశాన్ని అప్పటిలో నేను గ్రహించుకోలేకపోయాను. ఆరోజు లగాయతు 15 రోజులలోపున వసూలైన సొమ్ము మేము సేకరించ దలచిన మొత్తంకన్న రు. 18 000 అధికమైనది. అటుపైన ఈ సంస్థ ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్‌ను, మెమోరాండమును నేను తయారు చేశాను. తరవాత ఎంతోమందికి ఆసక్తి కలిగినందున వారు వాటాలు తీసుకోడానికి సిద్ధపడ్డారు. ఇక, ఆ పరిస్థితిలో ఇలా వచ్చేసొమ్మును మేము నిరాకరించ వలసివచ్చింది. కొందరు ఉత్సాహం కొద్దీ మొదట వాగ్దానాలు చేసినా సొమ్ము చెల్లించవలసిన వేళకు మాటతప్పడం సంభవించ వచ్చు. నేను అనుకున్నట్లు ఇలా జరిగిందికూడా, అందువలన ఎవరెన్ని వాటాలు కోరినా మేము నిరాకరించలేదు. తుదకు 1923 నవంబర్ 20 వ తేదీని ఈ బ్యాంకు రిజిస్టర్ చేయబడినది.

మేనేజింగ్ డైరెక్టర్ నియామకం విషయంలో గడ్డు సమస్య బయలుదేరింది. ఈ పదవి భారాన్ని శ్రీ గోపాలరత్నంగారు నామీద వడవేశారు. ఇలా చేయాలన్న ఉద్దేశం ఆయనకు ఆదినే కలిగి వుంటాలి. లేనిచో ఇలా జరిగేదీ కాదు. తదనంతరం సొమ్ము వినియోగం విషయంలో కూడా కొంత చిక్కువచ్చింది. స్థానిక వర్తకులకు రు. 30 వేల వరకు మేము ఋణాలివ్వగలిగాము. తరవాత కాకినాడ కాంగ్రెస్‌కు వెళ్ళి, అక్కడ ఒక శాఖను స్థాపించదలచినాము, అటుపైన ఈ బ్యాంకు అనుదినాభివృద్ధి చెందినది. అలా నిరాడంబరంగా మొదట బయలుదేరిన చిన్న మొలక శాఖోపశాఖలతో సవుదిశలు వ్యాపించి మహావృక్షం కావడం అత్యానందకరమైన విషయం. ప్రజాసేవనే లక్ష్యంగా వుంచుకుని ఈ సంస్థ త్వరలోనే ఇండియాలోని అగ్రస్థానం వహిస్తున్న అరు బ్యాంకులలో ఒకటికాగలదని ఆశిస్తున్నాను."

ప్రజాసేవయే ప్రధాన లక్ష్యం

శ్రీ తాడేపల్లి శ్రీరాములుగారు, (మేనేజింగ్ డైరెక్టర్) ఇలా తెలుపుతున్నారు: 25 సంవత్సరాల కిందట ఈ ఆంధ్రా బ్యాంకు బహు నిరాడంబరంగా ప్రజాసేవ నిమిత్తం ఉదార లక్ష్యాలతో ఇది స్థాపించబడినది. దేశంలోని ఆర్థిక



శ్రీ తాడేపల్లి శ్రీరాములుగారు.

[illegible] దేశంలోని ప్రముఖ వర్తకులు, బ్యాంకర్లు, భూస్వాములు ఈ బ్యాంకులో డైరెక్టర్లుగాను, మేనేజింగ్ డైరెక్టర్లుగాను ప్రజాసేవనే లక్ష్యంగా వుంచుకుని వ్యవహరించారు.

ఆంధ్రా బ్యాంకు అభివృద్ధి

శ్రీ డి. ఎస్. శాస్త్రిగారు, ఎం. ఏ. సి. ఏ. ఐ. బి. (లండన్) ఈ ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ అభివృద్ధినిగురించి ఇలా వ్రాస్తున్నారు: "1929 లో నేను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మద్రాసుశాఖలో అక్కౌంటెంట్ పనినుండి విరమించి ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్‌లో 1929 సెప్టెంబర్‌లో బ్యాంకును అభివృద్ధిచేయాలనే ఉద్దేశంతో చేరాను.

1929 లో ఈ బ్యాంకులో చెల్లించిన మూలధనం రు. 1,01,000 మొత్తం డిపాజిట్లు దాదాపు రు 6 లక్షలు మాత్రమే. దానికి ఒకేఒక కార్యాలయం మచిలీపట్టణంలో ఒక పాత ఇంటిలో వుండేది. బొంబాయి, కరాచీ, మద్రాసువంటి పెద్ద పెద్ద నగరాలలో పనిచేసిన నాకు ఇదంతా విడ్డూరంగా కనిపించింది. కాని, కొన్ని వారాలలోనే ఆ భావం తొలగిపోయింది.


నేను ఉద్యోగంలో చేరిన నెలరోజులలో డైరెక్టర్లబోర్డు సమావేశం జరిగింది. అది నాకు కొంత ప్రోత్సాహం కలిగించింది. అభ్యుదయ దృక్పథం కల డైరెక్టర్లు కాకినాడలో ఒక శాఖ స్థాపనకు, మా అకౌంట్స్‌శాఖను ఆధునిక పద్ధతులలో పెట్టడానికి అనుమతి ఒసగినారు. 1929 నవంబర్ 22 వ తేదీనాటికి ఈ బ్యాంకు మొదటి శాఖ స్థాపించబడినది. ఆ సంవత్సరాంతానికి మేము పెద్దపెద్ద జాయింట్‌స్టాక్ బ్యాంకుల రీతిగా బాలెన్స్‌షీట్‌ను తయారుచేయగలిగినాము.

ఈ బ్యాంకు స్థాపించినది లగాయతు స్థానిక వ్యవసాయదారులకు, వర్తకులకు మాత్రమే స్లయిడింగ్ స్కేల్ పద్ధతిపై 9 మొదలు 12% వడ్డీ ప్రకారం ఈ బ్యాంకు ఋణాలిస్తూవచ్చింది. ఖర్చులూ తక్కువగా వుండేవి ఏటేటా 12% డివిడెండ్ డిక్లేర్ చేసేవారం, 1930 లో ఆర్థిక మాంద్యస్థితి ఏర్పడడంతో సెక్యూరిటీలేకుండా ఋణాలిచ్చే పూర్వపు పద్ధతిని నిలిపివేయవలసి వచ్చింది. ఈ సంస్కరణను జయప్రదంగా నిర్వహించడమే ఈ సంస్థ అభివృద్ధికి కారణమైనది


1929 లో కాకినాడలో ఈ బ్యాంకువారు మొదటిశాఖను స్థాపించినప్పుడు పలువురు స్థానిక ప్రజలు వాటాలు కోరినారు. అంతట చెల్లించిన మూలధనం మొత్తాన్ని రు. 1,18,350 వరకు పెంచినాము. కాని, డిపాజిట్లు, కంపెనీ లాభాలు కూడా పెరుగుతున్నప్పుడుతప్ప మూలధనాన్ని పెంచడం భావ్యంకాదని మాకు తోచింది. ఇక అటుపైన ఇతరచోట్ల శాఖలు తెరచేటప్పుడు కొత్తగా వాటాలను జారీచేయలేదు. ఒక శాఖను ప్రారంభించినప్పుడు, అది లాభకరంగా పనిచేస్తున్నట్లు కనపెట్టినమీదటే, మరుసటి సంవత్సరంలో మరొకశాఖను స్థాపిస్తూవచ్చాము. ఈ విధానంపలితంగా 1934 నాటికి ఆంధ్రదేశంలో ఈ బ్యాంకు ఏడు కార్యాలయాలను స్థాపించింది. డిపాజిట్లు రు. 15 లక్షలవరకు తేలినవి.

1934 ఇండియా రిజర్వు బ్యాంకు చటం ప్యాసు చేయబడినది. ఆ బ్యాంకు 1935 జులై 1 వ తేది నుంచి పని ప్రారంభిస్తుందని ప్రకటించబడినది. అంతట ఈ బ్యాంకు వ్యవహారాల విస్తరణను గురించి, దానికి షెడ్యూల్డ్ బ్యాంకు హోదా కలిగించవలసిన ఆవశ్యకతను గురించి డైరెక్టర్లు ఆలోచించారు.

ఈవిషయమై దీర్ఘసమాలోచన జరిగినమీదట తక్షణం విస్తరణ విధానాన్ని నిలుపుదల చేయడానికే అప్పటిలో డైరెక్టర్లు నిర్ణయించుకున్నారు. శ్రీ సుబ్బారావుగారు ఈ బ్యాంకు స్థాపితమైనప్పటినుంచి దానిలో వుండి 1943 లో అది షెడ్యూల్డ్‌బ్యాంక్ అయేవరకు దాని విధానాలను జాగ్రత్తగా నడిపినారు. అప్పటికి దీనికి 17 కార్యాలయాలు ఏర్పడినవి దానిడిపాజిట్లు మొత్తం రు. 66 లక్షలకు పెరిగింది. తరవాత శ్రీ సుబ్బారావుగారి స్థానంలో శ్రీ వారణాసి ప్రవేశించి బ్యాంకును అత్యద్భుతంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చారు. 1948 నాటికి దీని మూలధనం రు. 25 లక్షలకు పెరిగింది. దీనికి 42 శాఖలు బయలుదేరినవి. డిపాజిట్లు రు. 4 కోట్లకు మించినవి. శ్రీ వారణాసి ఈ సంస్థను అఖిల భారత సంస్థగాచేసి, 1935 నాటి నాకలలను యథార్థము చేయగలరని విశ్వసిస్తున్నాను. ఈ బ్యాంకుకు యిరోదిక నిజయాభ్యుదయములు నాశించుచున్నది.



గౌరవనీయులైన మిస్టర్ రఫీఅహ్మద్ కిద్వాయ్ భారత ప్రభుత్వపు కమ్యూనికేషన్స్ మంత్రి.



శ్రీ కె. ఎం. మున్షీ, భారత ప్రభుత్వపు మాజీ హైదరాబాదు ఏజెంట్ జనరల్.

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

(ఆంధ్రదేశములో ప్రథమముగా స్థాపించబడిన బ్యాంకింగు సంస్థ)

ప్రారంభము: **1923 - 24** రజతోత్సవము: **1948 - 49**

ప్రధాన కార్యాలయము: మచిలీపట్టణము

వ్యవస్థాపకులు:

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

చెల్లింపబడిన మూలధనము రు. 25,00,000

మూల నిధి 9,00,000

అమలులోనున్న వ్యాపారము 5,00,00,000 కు మించినది

బ్రాంచీలు:— అనకాపల్లి, బరంపురం [గంజాం], ఏలూరు, గుడివాడ, గుంటూరు, కాకినాడ, మద్రాసు, మచిలీపట్టణము, నెల్లూరు, రాజమహేంద్రవరము, తెనాలి, విజయవాడ, విశాఖపట్టణము, విజయనగరము [బి. యన్. రైల్వే].

సబ్ ఆఫీసులు:— ఆముదాలవలస [వైజాగ్‌జిల్లా], అమలాపురం, అరండల్‌పేట [గుంటూరు], భీమవరం, చల్లపల్లి, చికాకోల్, చీరాల, దుగ్గిరాల, గొల్లప్రోలు, గవర్నరుపేట [విజయవాడ], గూడూరు [నెల్లూరుజిల్లా], జగ్గయ్యపేట, జయపురం [ఒరిస్సా], మహారాణీపేట [విశాఖపట్టణము], మైలాపూర్ [మద్రాస్], నర్సరావుపేట, ఒంగోలు, పాలకొల్లు, పార్వతీపురం, పెడన [కృష్ణా], పెద్దాపురం, పిఠాపురం, రామారావుపేట [కాకినాడ], సాలూరు [బి. యన్. రైల్వే], సామర్లకోట, త్యాగరాయనగర్ [మద్రాసు], తిలారు [వైజాగ్‌జిల్లా], తుని, వినుకొండ [గుంటూరుజిల్లా].

బోర్డు ఆఫ్ డైరెక్టర్స్

చైర్మన్:

జబ్దతుల్ అక్రాన్ శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహదూర్

జమీందార్, రాజా సాహెబ్ అఫ్ చల్లపల్లి

1. శ్రీ పిల్లారిశెట్టి పార్థసారథి నాయుడు, 2. శ్రీ తటవర్తి నాగపోతరావు, 3. శ్రీ దంటు సూర్యారావు, 4. శ్రీ మద్ది సుదర్శనము, 5. శ్రీ మాజేటి శేషగిరిరావు, 6. శ్రీ దారా విశ్వేశ్వరరావు, 7. శ్రీ పాలకుర్తి శోభనాద్రి, 8. శ్రీ జల్లు మాణిక్యాలరావు, 9. శ్రీ రేపాక సత్యనారాయణమూర్తి, 10. శ్రీ కాకర్లమూడి సుబ్బారావు నాయుడు.

మేనేజింగ్ డైరెక్టరు: తాడేపల్లి శ్రీరాములు

లండన్ ఏజంట్లు: బార్‌క్లేస్ బ్యాంక్ లిమిటెడ్

అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారములు నిర్వహించబడును

వారణాశి కృష్ణమూర్తి,

యం. ఏ; బి. కాం; యల్. యల్. బి; సి. ఏ. ఐ. ఐ. బి; జనరల్ మేనేజరు.

ద్వితీయ ప్రపంచ యుద్ధం: ఆంధ్రా బ్యాంకు పరిస్థితి

ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ ఏ విధంగా విషమస్థితినుంచి తప్పించుకొగలిగిందో శ్రీ కె సుబ్బారావునాయుడుగారు వివరిస్తూ ఇలా వ్రాస్తున్నారు: "ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ స్థాపితమైనప్పటినుంచి దానిలో అనేక హోదాలలో దాదాపు 20 సంవత్సరాలు సేవచేసే భాగ్యం నాకుకలిగింది. ఎన్ని అగ్నిపరీక్షలకుగురియైనా, వాటిని జయప్రదంగా ఈ సంస్థఎదుర్కొని నేడు ఈ రాజధానిలోని బ్యాంకులలో సర్వోన్నత స్థానం ఆక్రమించగలుగుతున్నందుకు గర్విస్తున్నాను. తిరిగి ఈ బ్యాంకుకు డైరెక్టర్‌గా సేవచేసే అవకాశం నాకు లభించినందుకు గర్విస్తున్నాను.

ఈ కష్టకాలంలోబ్యాంకు అధికారులు ఖర్చులను సాధ్యమైనంతతగ్గించగలిగినారు. వారు ఒక్కొక్కసారిఒకశాఖ మూసివేసేగాని, అన్నిటినీ ఒకే పర్యాయం స్థాపించడానికి యత్నించలేదు.

ఇలా బ్యాంకు విస్తరణ పరిస్థితి ప్రోత్సాహకరంగా వున్నందున, తదనుగుణంగా ప్రజావసరాలను తీర్చడం అవసరం గనుక, ఈ బ్యాంకు మూలధనాన్ని హెచ్చించవలసివచ్చింది. చెల్లించబడిన మూలధనం, రిజర్వు నిధి అన్నీ చేరి రు 5 లక్షలు పైబడి వున్న బ్యాంకులనే ఇండియా రిజర్వుబ్యాంకు సభ్యత్వం షెడ్యూల్‌లో చేర్చుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించుకున్నారు

ఇంతవరకు స్థాపించినశాఖలు బాగా అభివృద్ధి చెందుతూ వచ్చినవి. 1936కు 1938 కి మధ్య బెజవాడ (గవర్నరుపేట)లోను, తాడేపల్లిగూడెం, ఖమ్మంమెట్టు గుంటూరు, నరసారావు పేటలలో ఈ బ్యాంకు శాఖలు స్థాపించబడినవి.

ఈ దేశంలో బ్యాంకింగ్ చరిత్రలోనే 1940 చాలాగడ్డు సంవత్సరం. మలాయి యుద్ధరంగంలో జపాన్ ప్రవేశంతో ఇండియా తూర్పుకోస్తా ప్రాంతాలలో పరిస్థితి ఆందోళనకరమైంది. పెద్ద పట్టణాలనుంచి ఖాళీ చేస్తున్న పౌరులు బ్యాంకులలో వారికిగల సొమ్ము ఎంత దొరికితే అంత తీసుకోడానికి యత్నించారు. అంతట ఈ బ్యాంకులో డిపాజిట్లు నగానికిపైగా తీసివేయబడినవి. బ్యాంకు డైరెక్టర్లలో ఒకరగు శ్రీ టి నాగపోతరావుగారు సకాలంలో తోడ్పడ గలిగినందున, ఈ బ్యాంకు ఈ పరిస్థితిని జయప్రదంగా ఎదుర్కోగలిగింది ఈ సమయంలో హైదరాబాదు శాఖ లాభకరంగా పని చేయనందున, దానిని ఎత్తివేయవలసి వచ్చింది.

1941 లో బ్యాంకు వ్యవహారాలు ప్రశాంతంగా సాగినవి. ఆ సంవత్సరంలో విజయనగరం, నెల్లూరు, బ్రాడీపేట (గుంటూరు), ఇన్నీస్ పేట (రాజమండ్రి)లలో ఈ బ్యాంకు కొత్త శాఖలను స్థాపించినది: 1942 లో ఇండియాలో యుద్ధ పరిస్థితి ఏర్పడింది. మాబ్యాంకు శాఖలు తూర్పు కోస్తానే విశేషంగా వున్నవి. ఈ కోస్తా ప్రాంతాలను శత్రువులు ఆక్రమించుకొంటారనే భీతి ఏర్పడింది. కాకినాడ విశాఖపట్టణం రేవులపై బాంబులు పడడంతో తిరిగి సంక్షోభం బయలుదేరింది, తత్ఫలితంగా బ్యాంకు డిపాజిట్లు బాగా తగ్గిపోయినవి. కాని, అధికారులు చాలా జాగ్రత్తపడినందున, తరవాత సాధారణ పరిస్థితి ఏర్పడినందున, కరెన్సీ, ఇన్‌ఫ్లేషన్ మూలంగాను ఈ బ్యాంకు తిరిగి తేరుకోగలిగింది. ఇన్‌ఫ్లేషన్ ఫలితంగా ఆ సంవత్సరాంతానికి బ్యాంకులో ఎంతో అభివృద్ధి కనిపించింది.

1943 లో బాంకు వ్యవహారాలు చాలాసంతృప్తికరంగా సాగినవి. డిపాజిట్లు రెండింపు పెరిగినవి. ప్రథమపర్యాయం ఆసంవత్సరంలో ఈ బ్యాంకుకు లక్ష రూపాయలకుపైగా నికరలాభం వచ్చింది. లాభాలలో తగినంతభాగాన్నిరిజర్వునిధికిచేర్చడం జరిగింది. తర్వాత దుగ్గిరాల, గుడివాడ, తెనాలిలో శాఖలను సాపించారు. రిజర్వుబ్యాంకు రెండవ షెడ్యూల్‌లో ఈ ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్ పేరు చేర్చబడినది. ఉత్తర సర్కారులలో ప్రప్రథమం రిజిస్టర్ చేయబడిన జాయింట్‌స్టాక్ కంపెనీ ఇదొక్కటే ముమ్ముందు ఈ బ్యాంకు మహా వైభవంగా సాగగలదని ఆశిస్తున్నాను."

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ అత్యద్భుతాభ్యున్నతి

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ ఆదిలో స్థానిక ప్రయోజనాల నిమిత్తం చిన్న సంస్థగా ఏర్పడి, ప్రజాసేవచేస్తూ తుదకు ఎలా ప్రసిద్ధ రాష్ట్రీయ సంస్థగా పరిణమిల్లినదో సూచిస్తూ ఈ బ్యాంకు ప్రస్తుతపు జనరల్ మేనేజర్ శ్రీ కె. వారణాసి గారు, (ఎం. ఏ. బి. కామ్, ఎల్. ఎల్. బి., సి. ఎ. ఐ. ఐ. బి) ఇలా వ్రాస్తున్నారు:

"1925-45 లమధ్యన ఎన్నో షెడ్యూల్డు బ్యాంకులు బయలుదేరినవి. తరువాత విపరీతంగా బ్యాంకు బ్రాంచీలు స్థాపించబడినవి. అప్పటికి వున్న పెద్దపెద్ద బ్యాంకుల విషయంలో చెల్లించిన



శ్రీ కె. వారణాసి, జనరల్ మేనేజర్.

మూలధనానికి, రిజర్వులకు గల నిష్పత్తి వాటికి గల డిపాజిట్ లయబిలిటీలముందు ఎంతమాత్రం లెక్కలోకివచ్చేవికావు. ఈ పాత బ్యాంకులు కూడా వాటికి విశేషంగా లభిస్తున్న లాభాలను పెట్టుబడి చేయడానికి ఏవోమార్గాలను అన్వేషించుకోవలసివచ్చేది. 1942 మార్చి నెలకు 1945 మార్చి నెలకు మధ్య ఎక్స్చేంజి బ్యాంకులతోసహా షెడ్యూల్డ్ బ్యాంకుల సంఖ్య 45 నుంచి 83 కు పెరిగింది బ్యాంకింగు ఆఫీసుల మొత్తం సంఖ్య 1,444 నుంచి 2,041 కి పెరిగింది. ఒకొక్క ప్రాంతంలో బ్యాంకింగ్ సౌకర్యాలు సమగ్రంగా వుండగా, అక్కడే దురదృష్టవశాత్తు కొత్త బ్యాంకుల స్థాపన జరుగుతూవచ్చింది.

1942 అంతానికి ఈ బ్యాంకు మూలధనం దాదాపు రు. 3,22,000 దాని రిజర్వునిధులు రు. 47,000 తేలినవి. 1943 లో మొదటిసారి మూలధనాన్ని అత్యధికంగా హెచ్చించడం జరిగింది. ఆ సంవత్సరాంతానికి మూలధనం అంతకు పూర్వపు సంవత్సరంలోని సంఖ్యకన్న రెట్టింపు పెరిగింది. చెన్నరాజధానిలో సుస్థాపితమైన ఈ సంస్థ ప్రముఖ రాష్ట్రీయ సంస్థగానో, లేక అఖిల భారత సంస్థగానో వ్యాప్తిచెందడానికి అవకాశాలు కలవని అప్పటికి డైరెక్టర్లు గుర్తించుకోగలిగినారు.

ఈ సమయంలోనే చెన్నపురివంటి రాజధాని నగరంలో ఒక శాఖను స్థాపించాలన్న అభిప్రాయం కలిగింది జిల్లాలలో బ్యాంకింగ్ వ్యాపారం ప్రమాదరహితంగా, సుస్థాపితమై సర్వతోముఖాభివృద్ధికి దారితీసేటట్లు వున్నా అది నగరాలలో వ్యాపారమంత అనుకూలంగా వుండని



శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహదూర్, జమీందార్, రాజా సాహెబ్ అఫ్ చల్లపల్లి.

చెన్నపురిలో ఈ బ్యాంకు స్థాపనవుత్సాహం 1939 లో యుద్ధకారణంగా వెనుకపెట్టబడింది 1944 లో ఈ సమస్యనుగురించి బ్యాంకు అధికారులు తీవ్రంగా ఆలోచించారు చెన్నపురిలో శాఖస్థాపనకు ఇంతకుపూర్వమే చర్య తీసుకోకపోయినందుకు మా శ్రేయోభిలాషులు పలువురు కంపెనీ పరిపాలన గురించి తప్పులు పట్టడం ప్రారంభించారు 1944 అంతంలో తిరిగి మూలధనం జారీచేశాము దానితో బ్యాంకు తాలూకు చెల్లించబడిన మూలధనం దాదాపు రు. 10 లక్షల వరకు తేలింది ఈ మూలధనం జారీ సందర్భంలోనే చందాలు మాకు కావలసిన దానికన్న అధికంగా చేరినవి.

చెన్నపురిలో శ్రీ సి. రాజగోపాలాచారిగారు 1945 ఫిబ్రవరి 7 వ తేదీని ఈ బ్యాంకు తాలూకు ఒక శాఖకు ప్రారంభోత్సవం చేశారు ఈ బ్యాంకుతో సంబంధం కలవారికందరికీ బ్యాంకు అభివృద్ధి దశలో ప్రధాన ఘట్టంగా ఈ తేదీ చిరస్మరణీయం కాగలదు.

తరవాత ఈ బ్యాంకు చరిత్రలో ప్రథమ పర్యాయం వాటా ఒకటికి రు. 10 చొప్పున మరి 6,000 వాటాలు పౌరులకు ఒసగబడినవి ఈ వాటాలనుంచి సొమ్ము మొత్తాలతో కూడబెడుతున్న మా రిజర్వునిధి 1943 లో రు. 50 000 1944 లో రు. 72,000 వు దేది. అది 1945 లో రెండు లక్షల రూపాయల వరకు పెరిగింది.

ఆంధ్రజిల్లాలలో వీలైనన్ని శాఖలను స్థాపించాలన్న విధానాన్ని 1946 లో అనుసరించాము. బరంపురం, శ్రీకాకుళంలోవున్న శాఖలకు తోడుగా ఆముదాలవలస, సాలూరు, జయపురం (ఒరిస్సా), పెద్దాపురం, తిలారు, గూడూరు, చల్లపల్లి, పెడనలలోకూడా కార్యాలయాలు తెరిచాము. ఆ సంవత్సరాంతానికి మా బ్యాంకు కార్యాలయాల మొత్తం సంఖ్య 39.

1943, 1944 లో మేము వాటాలపై 6% డివిడెండ్ ఇచ్చేవారము. తరువాత 1945 1946 లో కూడా అదేరీతిగా ఇవ్వడమేకాక, వాటాదార్లకు అదనంగా 2½% బోనస్‌కు మంజూరు చేశాము

1946 లో చివరి అర్ధ సంవత్సరంలో కలకత్తాలో మతకల్లోలం ఫలితంగాను, తదనంతరం బెంగాల్‌లో విషమస్థితి కారణంగాను అనేక మార్కెట్లు దెబ్బతిన్నవి. రాజకీయాలలో గొప్ప మార్పు వస్తుందని, ఇండియా విభజన జరుగుతుందని 1946 లో తెలిసింది. అందువలన బ్యాంకు యజమానులు కొత్తశాఖల స్థాపన విషయంలో చాలా జాగ్రత్తపడ్డారు. 1947 లో జగ్గయ్యపేట, మహారాణీపేటలలో మాత్రం రెండు సబ్-ఆఫీసులస్థాపన జరిగింది.

1947 లో మా బ్యాంకు తాలూకు కార్యాలయాలన్నీ వాటాలపై 8% లాభం కనపరచగలిగినవి. 1947 లో దేశ స్వాతంత్ర్యం లభించడంతో మాబ్యాంకుకు మరింత నైతికబలం చేకూరింది; కనుక స్వతంత్ర భారతదేశంలోని ఆర్థికవ్యవస్థకు అనుగుణంగా వ్యవహరించడానికి ఈ బ్యాంకు సన్నద్ధం కాగలదని ఆశిస్తున్నాను."

బ్యాంకు లాభాలు: డివిడెండ్లు ఖర్చులు

గత 25 సంవత్సరాలలో ఈ బ్యాంకు లాభాలు డివిడెండ్లు, ఖర్చులు గురించి సమీక్ష చేస్తూ, శ్రీ కె. వారణాసి ఇలా వ్రాస్తున్నారు "లాభాలు అధికమైనప్పుడు డివిడెండ్లుకూడా అధికంకావడం సహజమే. జీవిత వ్యయం అధికమైనప్పుడల్లా ఖర్చులు అధికమౌతాయి. అప్పుడు డిపాజిటర్లకూ వాటాదార్లకు ఈ బ్యాంకునుంచి రావడి తగ్గిపోతుంది. ద్వితీయ ప్రపంచసంగ్రామానికి పూర్వం ఈ బ్యాంకు నడవడానికి అయ్యే వ్యయం తక్కువగా వుండేది. అందువలన డిపాజిటర్లకు తృప్తికరమైన డివిడెండ్ లభించినది. ఇటీవల కొన్ని సంవత్సరాలుగా జీవితవ్యయం విపరీతంగా పెరిగిపోయినందున, తదనుగుణంగా బ్యాంకు వ్యయంకూడా అధికమైనది. ఇటీవల పన్నుల భారంకూడా హెచ్చినది. తత్ఫలితంగా ఈ బ్యాంకు దాని లాభాలలో తగుమాత్రం వాటానే డివిడెండుగా పంచగలుగుతున్నది.

ఈ బ్యాంకు నికరు లాభం 1924 లో రు. 10,264. అది 1947 లో రు. 3,22,000 కు పెరిగింది. 1924, 1931 సంవత్సరాలమధ్య ఈ బ్యాంకు చెల్లించిన డివిడెండ్ల గరిష్ఠ పరిమాణం (ఆదాయపు పన్ను మినహా) 12% కనిష్ఠ పరిమాణం 6% 1931 మొదలు 1939 వరకు ఆర్థిక మాంద్యస్థితిమూలంగా 4 మొదలు 6% మాత్రమే డివిడెండు ఇచ్చాము. యుద్ధం ఆరంభం అగాయతు 1942 వరకు 4½% డివిడెండు ఇచ్చాము. తరవాత 6%, 8% చొప్పున ఇవ్వగలుగుతున్నాము." [illegible]

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 19
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం 24-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

డచ్‌వారి ధర్మపన్నాలు

హేగ్, జనవరి 22—

ఇండొనీసియా సమస్యపై భద్రతాసంఘంవారు ఆమోదించిన అమెరికన్ తీర్మానం యథాతథంగా ఆచరించబడినట్లయితే ఇండొనీసియా, నెదర్లెండ్స్‌లకు ఉపద్రవం సంభవించడంతప్ప మరే ఫలితం కలగబోదని డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ నేటి రాత్రి అన్నారు.

స్కాండినేవియన్ రాజ్యాల సమావేశం

స్టాక్‌హోం, జనవరి 22—

నేడు కోపెన్ హాగన్‌లో నార్వే, స్వీడన్, డెన్మార్క్‌ల ప్రధానమంత్రులు, విదేశ, రక్షణ శాఖల మంత్రులు సమావేశమై స్కాండినేవియన్ సైనిక మిత్రత్వ సంధినిగురించి చర్చించారు.

ఏదైనా మరొక ప్రాంతీయ రక్షణ సంధిలో చేరి దానిని చేసుకోవాలని నేటి సమావేశంలో స్వీడన్ గట్టిగా కోరినదని నేటిరాత్రి స్వీడిష్ పార్లమెంటరీ వర్గాలద్వారా తెలిసింది.

"ఏడాదిలోగా ఇండొనీసియాకు సంపూర్ణస్వాతంత్ర్యం" -ఆసియా హెచ్చరిక

మార్చి 15వ తేదీకి తాత్కాలిక ప్రభుత్వ స్థాపన, డచ్ సేనల ఉపసంహరణ జరగాలని తీర్మానం

రిపబ్లికన్ నాయకుల విడుదల, వారి ప్రభుత్వ పునరుద్ధరణ వెంటనే జరగాలని కూడా హెచ్చరిక

హాలెండ్ మాట వినకపోతే, భద్రతాసంఘం సముచితచర్య జరపాలని, ఆసియారాజ్యాలు తమ కర్తవ్యాన్ని గురించి సంప్రదించుకోవాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 23—

డచ్ అధికారుల నిర్బంధంలో వున్న ఇండొనీసియన్ రిపబ్లిక్ నాయకులను వెంటనే విడుదలచేసి, వారి ప్రభుత్వాన్ని పునరుద్ధరణకు అవకాశమివ్వాలని, డిశెంబర్ 18 వ తేదీ తర్వాత డచ్‌వారు ఆక్రమించుకొన్న ఇండొనీసియన్ ప్రాంతాలను తిరిగి రిపబ్లికనులకు ఇచ్చివేయాలని, మార్చి 18 వ తేదీలోగా డచ్ సైన్యాల ఉపసంహరణ జరగాలని, మార్చి 15 లోగానే తాత్కాలిక ప్రభుత్వస్థాపన జరగాలని, 1950 జనవరి మొదటి తేదీలోగా ఇండొనీసియా యునైటెడ్‌స్టేట్స్‌కు సంపూర్ణంగా రాజ్యాధికారాన్ని అప్పగింత పెట్టాలని, ఆసియా రాజ్యాల మహాసభ నేటి ఉదయం జరిపిన బహిరంగ సమావేశంలో అష్టసూత్రబద్ధమైన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సమావేశంలో పాల్గొంటున్న ప్రభుత్వాలు తమ రాయబారులద్వారా ఎప్పటికప్పుడు సన్నిహిత సంబంధం పెట్టుకొంటూ వుండవలసిన న్యగుర్తిస్తూ, మిత్రరాజ్య ... [illegible]

... సియన్ సమస్యను విచారణ చేస్తున్నట్లు పూర్తిగా విశ్వసించిన మీదటనే దానికి ఈ సభ ఈ క్రింది సిఫారసులను చేస్తున్నది.

ఏ (1) నిర్బంధంలోవున్న రిపబ్లిక్ ప్రభుత్వ సభ్యులను, ఇతర రిపబ్లికన్ నాయకులను, అందరు రాజకీయ ఖైదీలను వెంటనే విడిచిపెట్టి వారికి ... [illegible]

(4) ఆయిదవ నిబంధనలో పేర్కొన్నట్లు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడితే అది ప్రభుత్వాధికారాలన్ని చెలాయించాలి. సాయుధబలాలపై కంట్రోల్ వుండాలి. ఇది సక్రమంగా జరగడానికి డచ్‌వారు త్రైరాజ్య మధ్యవర్తి సంఘంగాని, భద్రతాసంఘం నియమించదగు మరొక సంఘం ... [illegible]

"ఆసియా ఏకాభిప్రాయాన్ని వెంటనే భద్రతాసంఘం మన్నించాలి": డాక్టర్ ఇవాట్ పేర పండిట్ నెహ్రూ లేఖ

న్యూఢిల్లీ, జనవరి 23—

"ఇండొనీసియా సమస్యను పరిష్కరించడానికి భద్రతా సంఘం ఈవరకే తగు చర్యను తీసికొనివుండవలసిందని ఆసియా రాజ్యాల మహాసభ అభిప్రాయపడింది. ఇకనైనా విలంబన చెయ్యక భద్రతా సంఘం ఈ సందర్భంలో తక్షణమే చర్య తీసికోగలదని ఆశిస్తూ, అది ఎట్టి విధానాన్ని నిర్ణయించినా దానిని అమలుపరచడంలో ఆసియా రాజ్యాలు పూర్తిగా సహకరించగలవని మహాసభ హామీ నిస్తున్నది" అని ఇండియా ప్రధాని ఆసియా రాజ్యాల మహాసభ అధ్యక్షుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ భద్రతా సంఘం అధ్యక్షునికి వ్రాసిన లేఖలో పేర్కొన్నాడు.

ఇండొనీసియా సమస్యగురించి ఆసియా రాజ్యాల మహాసభ చేసిన తీర్మానాలను భద్రతా సంఘం అధ్యక్షునికి (మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయం, లేక్ సక్సెస్) పంపుతూ ఇండియా ప్రధాని, మహాసభ అధ్యక్షుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ కింపివిధంగా ఒక లేఖ వ్రాశారు. ... [illegible]

కాక, అన్నిదేశాల తరఫునకూడా వ్యవహరిస్తుందనే విషయాన్ని ఈ దేశాలు తెలియజెయ్యతలచినాయి. మిత్రరాజ్యాలలో చెప్పదగినన్ని రాజ్యాలు ఈ సమావేశంలో పాల్గొంటున్నవి. అందువల్ల భద్రతాసంఘం ఈ సమావేశం చేసిన తీర్మానాలకు తగిన విలువ నివ్వాలని మహాసభ కోరు... [illegible]

ఇండొనీసియా యుద్ధం:

బోర్నియో, కొలుక్కా దీవులలో రిపబ్లికన్ గెరిల్లాల విజృంభణ

[illegible]

మాదారిని మమ్ము పోనిస్తే ఎంతో మేలైవుండేది

డచ్ ప్రధాని ప్రకటన

[illegible]

ప్రాచ్యజాతి కంకణధారణ

డచ్ కిరాతకత్వ నిరోధానికి ప్రతిన పూనుతూ ఆసియాసభ సమాప్తి

నెహ్రూ నాయకత్వానికి జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 23—

డచ్ కిరాతత్వ ప్రతిఘటనకు, ఇండొనీసియా స్వాతంత్ర్య సముద్ధరణకు దీక్షాకంకణబద్ధమై ఆసియారాజ్యాల మహాసభ నేటి ఉదయం 10-45 గంటలకు సమాప్తమయింది.

మహాసభకు హాజరైన ప్రతినిధులందరికి ధన్యవాదాలు సమర్పిస్తూ ఈ సమావేశంలో ప్రారంభమైన కృషి దిగ్విజయం పొందగలదని తానాశిస్తున్నానని సభాధ్యక్షుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

ఈ సందర్భంలోనే వివిధ దేశాల ప్రతినిధులు ప్రసంగిస్తూ ఆసియా మహాసభనుంచి నవ ఆసియా ఉద్భవించిందని, ప్రపంచ రాజకీయాలలో ... [illegible]

... టికి అతిస్వల్ప వ్యవధిలోనే ఒక్క ఇండొనీసియాకే కాక మొత్తం ఆసియా భవిష్యత్తుకు, తన్మూలంగా ప్రపంచ భవిష్యత్తుకు సంబంధించిన ఇంతటి ముఖ్య సమస్యపై మనం సమాధానానికి రావడం విశేషంగా మనందరికి విశదమవు... [illegible]

భవిష్యత్తులో కృషికి నాంది

[illegible]

తీర్మానాలపై వివరణ

[illegible]

"ఉద్రేకాలకు సమయంకాదు"

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

ఆసియారాజ్యాల మహాసభకు ఇండొనీసియా కృతజ్ఞత

న్యూఢిల్లీ, జనవరి 22—

[illegible]

రెండవ తీర్మానం

[illegible]

మూడవ తీర్మానం

[illegible]

కల్లోలరహిత విప్లవం

కాంగ్రెస్ ప్రభుత్వాల లక్ష్యాలను గురించి, వాటి విధానాలను గురించి రాష్ట్రపతి వివరణ

విజయవాడ, జనవరి 22.—
"గాంధి మహాత్ముడు యిచ్చగించకపోయినప్పటికీ కూడా లెక్కచెయ్యక కాంగ్రెస్ నాయకులు దేశవిభజన ప్రణాళికను సమ్మతించారు. అప్పటి పరిస్థితులలో వారికి అది అనివార్యమయింది. అయినా బ్రిటిష్‌వారుమాత్రం భారతదేశంనుంచి సంతోషంగా వైదొలగిపోలేదు. వెళ్తూ వెళ్తూ వారు చేసిపోయిన చర్యలే దీనికి నిదర్శనం" అని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు నిన్న సాయంత్రం మునిసిపల్ హైస్కూల్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో వుద్ఘాటించారు.

రష్యాలోను, ఇతర దేశాలలోవలెను కాకుండా, కల్లోల రహితంగా, రక్తపాతం లేకుండా, శాంతియుత మార్గాలద్వారా ఆర్థిక, సాంఘిక, వ్యవస్థలలో మార్పులు తీసుకొనిరావడమే కాంగ్రెస్ ప్రభుత్వాల లక్ష్యమనీ, తన్నిమిత్తమే అవి కృషి చేస్తున్నవనీ కూడా డాక్టర్ పట్టాభిగారు ఉద్ఘాటించారు.

(ఈ ప్రసంగ విశేషాలను అందినంతవరకు "ఆంధ్ర ప్రభ" నిన్ననే ప్రకటించింది. తక్కిన వివరాలను వేరేచోట ప్రకటిస్తున్నాము — ఎడిటర్).

బహిరంగసభకు అధ్యక్షత వహించిన శ్రీ [illegible]

[illegible]

'ఎవరితోను మనకు వైరుధ్యంలేదు'

[illegible]

ఆంధ్రా బ్యాంకి సంస్థాపకునికి సన్మానం

రజతోత్సవ సందర్భంలో

(మన విలేఖరి)

మచిలీపట్టణం, జనవరి 23.—
ఆంధ్రా బ్యాంకి స్థాపకులు రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని సన్మానించడానికి ఆ బ్యాంకి రజతోత్సవ సందర్భంలో మొన్న సాయంకాలం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను బహిరంగ సమావేశం జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ ప్రకాశం పంతులుగారు [illegible]

[illegible]

బందరులో పౌరసన్మానం

శ్రీ ప్రకాశం అధ్యక్షత

మచిలీపట్టణం, జనవరి 23.—

[illegible] రణ, ఖద్దరు ఆనేవి ఇండియా స్వరాజ్య సౌధనిర్మాణానికి గాంధీజీ వేసిన పునాదులు. వీటిలో ఏది లోపించినా ఆ సౌధనిర్మాణం పూర్తికాదు" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

వివిధ సంస్థలవారు రాష్ట్రపతిని సన్మానించడానికిగాను నిన్న సాయంకాలం నోబెల్ కాలేజీ ఆవరణలో శ్రీ ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో దాదాపు 25,000 మంది ప్రజలు పాల్గొన్నారు.

[illegible] 30 సంస్థలవారు ఈ సమావేశంలో రాష్ట్రపతికి సన్మానపత్రాలు సమర్పించి పుష్పమాలలు వేసారు. [illegible] 100 [illegible] శ్రీ [illegible] డాక్టర్ పట్టాభిగారిని దీవించారు.

తరువాత శ్రీ ప్రకాశం పంతులుగారు ఉపన్యసిస్తూ, భారతజాతి స్వాతంత్ర్య సంగ్రామగాథను వివరించారు. శాంతి, సత్యం, అహింస అనే గాంధీజీ నడిపిన స్వరాజ్య పోరాటం మహోన్నతమైనదని చెప్పారు. గాంధీజీ, మానవజాత్యోద్ధరణకై పోరాటం జరిపారని అన్నారు. [illegible] సిద్ధాంతాలను ఆదరణలో పెడితే ఇండియా స్వాతంత్ర్యానికి రక్షణ వున్నదని ఉద్బోధించారు.

డాక్టర్ పట్టాభిగారి గుణగణాలు, మేధాశక్తిని గురించి ప్రశంసిస్తూ, "నేటి క్లిష్ట సంస్థితులలో రాష్ట్రపతిగా జాతిని సంఘటిత పరచడానికి ఆయనే సమర్థులు" అని అన్నారు.

తరువాత రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు ఉపన్యసించడం ప్రారంభించారు. స్వరాజ్యం అనేది ఒక "వటవృక్షం" వంటిదని, దానిలో అనేక కొమ్మలు వుంటవని, దానిలో ఏ ఒక్కటి పోయినా దాని విలువ తగ్గిపోతుందని అన్నారు. ఈ దృష్టితో స్వరాజ్యాన్ని అర్థంచేసుకోవాలని తెలియజేశారు.

ఆహింసకు ఆధారమైన కో-ఆపరేటివ్ ఉద్యమం నిర్మాణం జరగగలదని, దీని నిర్మాణం అన్నింటా జరిగినా, ఆర్థిక, నైతిక, [illegible]

1 వ పేజీ తరువాయి

ఆసియా కంకణధారణ

ప్రస్తుత పరిస్థితిని మనం సమర్థించకపోయినా, ముఖ్యంగా హాలెండు దేశాల ఎదిరింపుతో ఈ తీర్మానాన్ని చేసినచో భద్రతా సంఘం గ్రహించగలదనే ఆశిస్తున్నాను.

"అయితే ఇవి పుదేశాలకు సమయంకాదు. కార్యశీలతా పర్యాలోచనం జరపవలసిన పరిస్థితి మనం పరిశీలించిన సమస్యలు అతిముఖ్యమైనవి. ఈ సమయంలో మనం మనకర్తవ్యాన్ని నిర్వర్తించకపోతే విషమపరిణామాలు తప్పవు.

"మహాసభలో పాల్గొన్న దేశాలన్ని అంతర్జాతీయంగా, ఇండోనేసియా సమస్యను గురించి పరస్పరం సంప్రదించుకొంటూ, అవసరమైనప్పుడు సమష్టి చర్యను తీసుకొనేందుకు సిద్ధంగా వుండాలని రెండవ తీర్మానం హెచ్చరిస్తున్నది. ఏవో కొన్ని తీర్మానాలను ఆమోదించడానికి మాత్రమే మనం ఇక్కడ సమావేశం కాలేదు. ముందుముందు వాటిని మనం అమలుపరచవలసి వున్నది.

"ఇకముందుకూడా మనందరం పరస్పర సహకారంతో వ్యవహరించడం అవసరమౌతున్నది. ఈ సహకారావశ్యకతను మూడవ తీర్మానం సూచిస్తున్నది. మిత్రరాజ్యసమితి ప్రణాళికా బద్ధంగా సమష్టి శ్రేయస్సుకు కృషిచేస్తూ, వుంటే వరస్పర సహకారాన్ని సాధించజేయడానికి తగు రావాల విధానాలను గురించి ఆలోచించవలసివున్నది.

'ఎవరితోను మనకు వైరుధ్యంలేదు'

'ఏదేశంపట్ల మనకు శత్రుత్వంలేదు. ఇతర దేశాలపట్ల మనకు వైరుధ్యంలేదు. ఇండోనేసియాకు అన్యాయంచేసిన డచ్‌వారిపట్ల కూడా మనకు శత్రుత్వంలేదు. డచ్‌వారి దృక్పథం మారి, వారు ఈ అధర్మాన్ని విడనాడి ఇండోనేసియాకు న్యాయం కలుగజేయడం అవసరమే నని మన విశ్వాసం. లేనిపక్షంలో విషమపరిణామాలు కలుగుతవని [illegible] దుష్ట విధానాలను అనుసరించిన వన్నుకు విషమ పరిణామాలు ఏర్పడుతవి.

"మూడు అమెరికాలు ప్రపంచ చరిత్రలో చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహించాయి. ఇకముందు కూడా అవి ముఖ్యపాత్రను వహించగలవనటం నిస్సందేహం. ఆసియా కూడా తన పాత్రను పూర్తిగా నిర్వహించాలని కాంక్షిస్తున్నది. శాంతి, సహకారాలను ప్రచారంచేసే పాత్ర అది. ఈ ప్రసంగంలో ఇదివరకే ఎన్నో విభేదాలు ఏర్పడినాయి, ఎన్నో సంఘర్షణలు జరుగుతున్నాయి, ఇంకా కొత్త సంఘర్షణలు జరిగేటట్లు మనమెవరం వ్యవహరించకూడదు.

'మీ మీ ప్రభుత్వాలన్నిటికి మహోత్కృష్టమైన కృతజ్ఞత తెలుపుతున్నాము. మనదేశాలన్నీ ఇకముందు సన్నిహితమైన సహకారం నెరపుకోవడానికి ఈ చారిత్రిక మహాసభ తోడ్పడగలదని ఆశిద్దాం. అట్టి సహకార పూర్వక కృషికి ఇండియా సర్వదా సంతోషంగా పూనుకొంటుంది. మీ దేశాలనుంచి రాగల ఇతర ప్రతినిధులకు ఎప్పుడూ స్వాగతం. ఇండియా స్వాగతమిస్తుంది.'

ఇరాన్ ప్రతినిధి ముష్యాక్ మోస్సారి [illegible] ఇండోనేసియా సమస్య [illegible] ప్రత్యేక ఆసక్తి కలిగివున్నదని వివరించారు. తమ ఆసక్తి నివేదించడానికి తమను ఆహ్వానించినందుకు ఇండియా ప్రభుత్వానికి ధన్యవాదాలు సమర్పించారు.

మిత్రరాజ్యసమితి లక్ష్యానికి పూర్తిగా విరుద్ధమైన చర్యలు ఇండోనేసియాలో [illegible]

[illegible]

కంతా అత్యంత సన్నిహిత్యం కలిగివున్న దేశాలు మిత్రరాజ్యసమితి సభ్యులలో చాలామంది [illegible]

ప్రపంచ శాంతి సుస్థిరతకు అవసరమైన విధానాన్ని నిర్ణయించడంలో ఏ దృష్టితో చూసినా ఇది అత్యంత ప్రధానమైన శక్తి కాదా?

శాంతి పునస్థాపనావశ్యకత

[illegible] ఇండోనేసియా సమస్యను [illegible] ఈ సభ చర్చించడం అత్యంత [illegible] ఆయినే ఇప్పటికైనా మిత్రరాజ్యసమితి ప్రణాళికను అనుసరించి [illegible] నిర్మించడానికి సభ్యులు [illegible] "నాటికీ అసియా దేశాల ఐక్యత అనేకంగా నేటికి [illegible]" అన్నారు.

ఆసియా రాజ్యాల మహాసభ [illegible]

రాజాజీ నిర్ధారణ

[illegible]

ముఖ్యమంత్రి చర్యలకు ప్రతినిధులైన రాజాజీ, సర్దార్ పటేల్ నెహ్రూలు [illegible]

ఆ తరువాత ఆసియా రాజ్యాల మహాసభ పూర్తి అయినదని ఈ సమావేశంలో ప్రారంభమైన కృషి [illegible] ఈ సభ సమాప్తమైనట్లు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ ప్రకటించారు. సరిగా ఉదయం 10-45 గంటలకు ఆసియా మహాసభ పూర్తి అయింది.

గవర్నర్ జనరల్ విందు

గతరాత్రి ఆసియా మహాసభ ప్రతినిధులకు ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి విందు చేశారు. ఈ విందులో ప్రస్తుతం ఢిల్లీలో లేని ఒకరో ఇద్దరో తప్ప మిగతా అన్ని దేశాల రాయబారులు హాజరైనారు. ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, మంత్రులు, శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ మున్నగువారు అనేకమంది వచ్చారు. ఇన్ని దేశాల ప్రతినిధులు ఒక్కచోట సమావేశం కావడం ఢిల్లీలో ఇదే మొదటిసారి అని చెప్పవచ్చు.

ఇండోనేసియా ప్రతినిధుల సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 23.—
ఆసియా రాజ్యాల మహాసభ సందర్భంగా ఢిల్లీలో సమావేశమైన ఇండోనేసియన్ ప్రతినిధులందరు ఆసియా మహాసభ నిర్ణయాలపట్ల సంతృప్తి వెల్లడిస్తూ సమష్టిగా ఈదిగువ ఒక ప్రకటన చేశారు.

'ఆసియా మహాసభ చర్యలు పూర్తిఅయినప్పటికీ మా కృషికి నాంది ఇదేనని ఎరుగుదుము [illegible] దాని ప్రతి ప్రతిని [illegible] మాకు చాలా సంతృప్తినిచ్చింది.

"ఈ సమావేశంలో ఆసియా మహాసభ చేసిన తీర్మానంలో ఇండోనేసియా [illegible] తంగా ఎదగడానికి తగు పరిస్థితులు ఏర్పడడానికి [illegible]

[illegible]

గ్రీక్ గెరిల్లాలపై అమెరికన్ విమానం కాల్పులు

భద్రతా సంఘానికి, ట్రిగ్వేలీకి జనరల్ మార్కోస్ ఆసమ్మతి

బెల్‌గ్రేడ్, జనవరి 22.—
గ్రీక్ ప్రభుత్వ సైన్యాలలో అమెరికన్లు వున్నారని జనరల్ మార్కోస్ "స్వతంత్ర ప్రభుత్వం" ఆరోపించినది.

మధ్య గ్రీస్‌లో గ్రీక్ గెరిల్లాలవశంలో గల ఒకపట్టణంపై ఒక అమెరికన్ విమానం కాల్పులు చేస్తుండగా పడగొట్టబడినదనీ, దానిలో అమెరికన్ సైనికుడు లెఫ్టినెంట్ కర్నల్ పెట్రిక్ ఎడ్వర్డ్ వున్నాడని జనరల్ మార్కోస్ కార్యాలయంవారు ప్రకటించారని యుగోస్లావ్ వార్తా సంస్థ టాన్‌జుగ్ తెల్పుతున్నది.

ఈ విషయమై మార్కోస్ ప్రభుత్వంవారు భద్రతా సంఘానికి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీకి అసమ్మతి తెల్పారనికూడా టాన్‌జుగ్ వార్తాసంస్థ ప్రకటించింది.

దూరప్రాచ్యరాజ్యాల రక్షణ సంఘం

స్థాపనకై అమెరికా ఆయుధాలతో దోహదమివ్వగలదట

సిడ్నీ, జనవరి 22.—
ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లు త్వరలో దూరప్రాచ్య రక్షణ కౌన్సిల్ స్థాపనకై ఇండియా, పాకిస్థాన్, సింహళాలతో చేరగలవని [illegible] పత్రిక "సండే హెరాల్డ్" కాన్‌బెర్రా విలేకరి వ్రాస్తున్నారు.

కమ్యూనిజం విస్తరణను నిరోధించడానికి కామన్‌వెల్తు రాజ్యాలమధ్య ఇటువంటి ప్రాంతీయ రక్షణ ఏర్పాట్లకు అమెరికా ఇష్టపడగలదని, అమెరికా తన యుద్ధ సాధనాలతో ఆ రాజ్యాలను బలపరచడానికి పంపిణీ [illegible] కూడా ఆ విలేకరి వ్రాశారు.

గాజా పట్టణంపై ట్రాన్సుజోర్డాన్ కన్ను

జెరూసలేం, జనవరి [illegible]
ట్రాన్సుజోర్డాన్ రాజు అబ్దుల్లా అభిప్రాయాన్ని ప్రకటిస్తూ వుటుంబని [illegible] తేల్ అవీవ్ రేడియో [illegible]

"దక్షిణ పాలస్తీనాలో ప్రస్తుతం ఈజిప్టు సైనికుల వశంలోగల తీరస్థ పట్టణాలు ట్రాన్సుజోర్డాన్‌లో చేర్చాలి.

"హషమైట్ రాజరికానికి మధ్యధరా సముద్రంపై గాజాలో రేవు. హషమైట్ [illegible] అంతేకాక హషమైట్ పరిపాలన క్రింద [illegible]

బర్మా యుద్ధవిమానం విధ్వంసం

విప్లవకారుల కాల్పుల ఫలితం

రంగూన్, జనవరి 22.—
రంగూన్‌కు వాయువ్యంగా 50 మైళ్ళదూరంలో గల సాంటావద్ద ఒక బర్మా యుద్ధ విమానం జనవరి 20 వ తేదీన విప్లవకారుల కాల్పులకు గురై విమానంలోని ఇద్దరు మరణించారని తెలుపబడినట్లు అధికారికంగా ప్రకటించబడింది.

విప్లవకారులపై ఈ విమానం దాడి చేస్తుండగా, విప్లవకారులు దీనిపై కాల్పులు జరుపగా అది అంటుకొని కూలిపోయినట్లు తెలుస్తున్నది.

[illegible] అన్నిరాజ్యాలు సత్వరమే ఇండోనేసియా సమస్య పరిష్కారం కావడానికి కృషిచేయగలవని తాము ఆశిస్తున్నామని ఇందులో పేర్కొన్నారు.

ఈ మానవజాతిలో దాదాపు సగానికి పైగా ప్రాతినిధ్యం వహించగల ఆసియా మహాసభ చేసిన హెచ్చరికను ప్రపంచమేమి, ప్రపంచ సంస్థ కూడా తప్పకుండా గుర్తించగలవని తాము విశ్వసిస్తున్నట్లుగా వివరిస్తూ ఈ ప్రకటనను ముగించారు.

(యు. పి. ఐ)

సుమత్రా రిపబ్లికన్ ప్రముఖుల అరెస్టు

బటేవియా, జనవరి 23.—
[illegible] దక్షిణంగా 60 మైళ్ళ దూరంలోని [illegible] సుమత్రా రిపబ్లికన్ ప్రముఖులను అరెస్టు చెయ్యవలసినదిగా పశ్చిమ జావాలో డచ్ సేనాని మేజర్ జనరల్ ఎంగిల్స్ ఉత్తరువు చేశారు.

ఇండోనేసియాలో ఆయుధాలు

[illegible] (సుమత్రా), జనవరి 22.—
ఇండోనేసియన్లకు 1,35,000 పౌనుల విలువగల ఆయుధాలను సప్లయిచేసిన నేరానికి [illegible] బ్రిటిష్ నావికాధికారులను డచ్‌వారు [illegible] కోర్టులో విచారణచేయుచున్నారు.

గుంటూరులో విద్యార్థుల సమ్మె

8 మంది అరెస్టు

గుంటూరు, జనవరి 22.—
కలకత్తాలో విద్యార్థులపై జరిగిన పోలీసు కాల్పులవల్ల నిరసన తెలుపుతూ గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ విద్యార్థులు కొందరు నిన్న ఆ కాలేజీవద్ద పికెటింగ్ చేశారు.

ఈ సందర్భంలో పోలీసువారు ఐ. పి. సి. 341 సెక్షన్‌క్రింద 8 మందిని అరెస్టుచేశారు. వారిలో 7 గురిని నేడు పూచీపై విడిచిపెట్టారు.

గాంధీ జాతీయ స్మారకనిధికి రు 1,000 చెక్కును బ్యాంకి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. శ్రీరాములుగారు రాష్ట్రపతికి అందజేశారు. బ్యాంకి ఉద్యోగుల తరఫున, గాంధీ జాతీయస్మారకనిధికి రు 4,251 బ్యాంకి జనరల్ మేనేజరు శ్రీ [illegible] గారు అందజేశారు.

కమ్యూనిస్టులతో వారి షరతులపై రాయబారాలకు నాన్‌కింగ్ సమ్మతి

భద్రతాసంఘంలో :

ఇండోనీసియాపై అమెరికా తీర్మానం

ఆస్ట్రేలియా, ఇండియాల వైఖరి

లేక్ సక్సెస్, జనవరి 22—

భద్రతాసంఘ సమావేశంలో ఇండోనీసియాపై యునైటెడ్ స్టేట్స్ నిన్న ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆస్ట్రేలియా, ఇండియాలు తీవ్రంగా విమర్శించగలవని అనుకొంటున్నారు.

డచ్ సేనల ఉపసంహరణ విషయంలో మిత్రరాజ్యసమితి నియోగించదగు రాజీసంఘానికే నిర్ణయాధికారాన్ని సంక్రమింపజేయడానికి ...

అమెరికా తీర్మానం

దక్షిణకొరియాలోకి కమ్యూనిస్టుల రహస్య ప్రవేశం

సరిహద్దులో ఆరుగురి కాల్చివేత

సియోల్ (దక్షిణకొరియా), జనవరి 21—

ఉత్తరకొరియానుంచి దక్షిణకొరియాలోకి కమ్యూనిస్టులు రహస్యంగా ప్రవేశించడానికి ...

సంభాషణలను జరపడానికి పంచసభ్యసంఘ నియామకం

మార్షల్ చాంగ్ కై-షేక్ విరమణలో మోసం కలదని యెనాన్ రేడియో బ్రాడ్‌కాస్ట్

పీపింగ్ నగరం కమ్యూనిస్ట్ సైన్యాల కైవసం

నాన్‌కింగ్, జనవరి 23—

చైనీస్ కమ్యూనిస్టులతో శాంతి సంభాషణలు ప్రారంభించడానికై నాన్‌కింగ్ ప్రభుత్వం ఐదుమందితో కూడిన ఒక రాయబారవర్గాన్ని నియమించినదని నిన్నరాత్రి అధికారరీత్యా ప్రకటించబడింది.

కమ్యూనిస్టు నాయకుడు మో సె టుంగ్ గత వారం తెల్పిన ఎనిమిది సూత్రాల ప్రాతిపదికపై శాంతి సంభాషణలు జరపడానికి తన ప్రభుత్వం సమ్మతిస్తున్నదని తాత్కాలిక ప్రెసిడెంట్ లీ సుంగ్‌జెన్ ప్రకటించాడు.

కమ్యూనిస్టుల షరతులు

చాంగ్ కై షేక్ నిర్ణయం అకస్మాత్తుగా జరిగినదట

కమ్యూనిస్టు రేడియో ఆరోపణ

ప్రభుత్వ నిర్వహణకు సన్‌ఫో మంత్రివర్గం నిశ్చయం

నాన్‌కింగ్, జనవరి 22—

చైనీస్ మంత్రులందరు చాంగ్ నిర్గమనంతో రాజీనామా యిచ్చారనీ, అయితే వైస్ ప్రెసిడెంట్ లీ పదవదే కోరడంచేతనేమి, ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా నేమి అధికారంలోనే వుండడానికి నిశ్చయించారనీ ప్రధాని సన్‌ఫో ఆహిరంగపరిచాడు.

టి. వి. సూంగ్ రాజీనామాతో సూంగ్ కుటుంబం అధికారసమాప్తి

శాంతిస్థాపనకై ప్రెసిడెంట్ లీ ఆతృత

చైనీస్ కమ్యూనిస్టులు రష్యనులను పోలినవారు కారట

లండన్, జనవరి 23—

ఆసియా ప్రజల జీవన ప్రమాణం

అభివృద్ధిపై అమెరికా సౌభాగ్యం ఆధారపడ్డదని ట్రూమన్ అభిభాషణ

వాషింగ్టన్, జనవరి 21—

కామన్‌వెల్త్ విదేశాంగ విధానం

లంకలో సమావేశం జరపడానికి ఆలోచన

లండన్, జనవరి 21—

డొమినియన్ విదేశాంగమంత్రుల సమావేశం ఏ తేదీని ఎక్కడ జరుగగలదో కామన్‌వెల్త్ రాజ్యాలు త్వరలోనే నిర్ణయించగలవని తెలుస్తున్నది. బహుశా ఈ సమావేశం సింహళ ద్వీపంలో జరుగవచ్చునని అందరూ విశ్వసిస్తున్నారు. ఈ సంగతి గురించి కామన్వెల్తు రాజ్యాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి బ్రిటన్ తరఫున విదేశాంగ మంత్రి బెవిన్ లేదా స్టేట్ మంత్రి హెక్టర్ మెక్‌నీల్ కాని హాజరు కాగలరని తెలుస్తున్నది ...

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక జరిగిన తరువాత బెవిన్ రాజీనామా?

లండన్‌లో వదంతులు

లండన్, జనవరి 21—

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ కొలది మాసాలుపోయిన తరువాత ఆరోగ్యకారణాలచేత తన పదవికి రాజీనామా ఇవ్వవచ్చునని లండన్ వర్గాలలో గుసగుసలు బయలుదేరినవి.

చెకోస్లావాకియాలో అరెస్టులు

అమెరికా గూఢచారులని ఆరోపణ

ప్రేగ్, జనవరి 22—

హిందూ దేవాదాయ సంస్థల బిల్లు

ప్రస్తుతానికి వాయిదా

మద్రాసు, జనవరి 22—

కరువుబత్తాలు

ఢిల్లీ నిర్ణయాలతో తమకు ప్రసక్తిలేదని మంత్రి శ్రీ గోపాలరెడ్డి వివరణ

మద్రాసు, జనవరి 22—

"విభజించి, పరిపాలించే కపట నాటకం కొనసాగింప దుస్సహం": భోపాల్ పరిస్థితులపై సర్దార్ పటేల్ ప్రకటన

బరోడా, జనవరి 22—

నేడు భోపాల్ మునిసిపాలిటీ తనకు సమర్పించిన సమ్మానపత్రానికి సమాధానమిస్తూ, భోపాల్ పరిస్థితులు విషమిస్తున్నందుకు ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆందోళన వెల్లడించారు.

భోపాల్ సంస్థానాధిపతి వాస్తవ పరిస్థితులను గుర్తించగలడని, భోపాల్ సంస్థాన ప్రజానీకం తమ సమస్యను పరిష్కరించుకోగలదని తాను ఆశిస్తూ వున్నానని, అందుచేత ఆ విషయంలో జోక్యం కలిగించుకోవడం తన కిష్టంలేదని వివరిస్తూ, సంస్థానాధిపతి తప్పులు చేసినపుడు ఆ సంగతి తాను, భోపాల్ దివాన్, మంత్రులుకూడా సంస్థానాధిపతికి చూపించక తప్పదని అన్నాడు.

సరే. నేను సంస్థానాధికారి తప్పులుచేస్తే నేను, ఆయన దివాన్, ఆయన మంత్రులు కూడా ఆయనకు ఆసంగతి చెప్పవలసివుంటుంది.

నేనుకూడా సంస్థానాధిపతులు తప్పులు చేస్తున్నారంటే ఆబాధ్యత ప్రజలదేనని, సంస్థానాధిపతుల విద్యుక్తధర్మమూ ప్రజల విద్యుక్తధర్మమూ కిటగపులిగం చేయవలసొస్తున్నదని వివరిస్తూ భోపాల్ విషయం ఆందోళన చెందవలసిన అవసర మేంతమాత్రంలేదని అన్నాడు.

ప్రజలే సంస్థానాధిపతికి అధికారాన్ని మివ్వగలిగినవారు కావడంచేత ప్రజలలో అనైక్యత ప్రబలినపుడే కల్లోలం బయలుదేరుతుందిగాని సంస్థానాధిపతి శక్తిసామర్థ్యాలవల్ల మాత్రంకాదని, అధికారాన్ని చెలాయించే హక్కు ప్రజాసేవను బట్టి లభిస్తుందిగాని జన్మతహారావని, అందుచేత ...

...కారం పంక్రమిస్తుంది. ప్రజాభిప్రాయాన్ని అణగద్రొక్కడానికి ప్రజల గొంతును పిసికివేయడానికి ప్రయత్నించే ప్రభుత్వం ఎంతోకాలం బ్రతకలేదు. విదేశ ప్రభుత్వం అధికారాన్ని చెలాయిస్తున్న రోజులలో సంస్థానాధికారులు. ప్రజలుకూడా వారి ...

సార్వభౌమాధికార సమస్య

ఆర్. యస్. యస్. సత్యాగ్రహోద్యమం ఉపసంహరణ

సంఘ నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 22—

ప్రస్తుతం రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సార్ సంఘ చాలక్ పదవిని నిర్వహిస్తున్న ప్రొఫెసర్ మహావీర్ జనవరి 23 వ తేదీనుంచి సత్యాగ్రహోద్యమాన్ని విరమించవలసిందిగా అన్నిశాఖలను ఆదేశించారు.

"సత్వర పరిష్కారానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికిగాను కొత్తగా ప్రారంభించబడిన సంఘ కార్యక్రమాన్ని తక్షణం విరమించాలి" అని ఈ ఉత్తరువులో ప్రొఫెసర్ మహావీర్ పేర్కొన్నారు."

జైలునుంచి గురూజీ గోల్వాల్కర్ చేసిన ప్రకటన ప్రకారమే కొత్త కార్యక్రమాన్ని విరమించవలసిందిగా తాను ఆదేశిస్తున్నట్లు వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"విషేధం అమలులో వున్నప్పటికీ సంఘ కార్యక్రమాన్ని పునరుద్ధరించడంలో ప్రభుత్వాన్ని యిబ్బంది పెట్టాలన్న తలంపులేదని, ప్రభుత్వాన్ని సవాల్ చేయాలన్న అభిప్రాయం అసలే లేదని అందరూ గ్రహించాలి. మన ప్రభుత్వాన్ని మనమే ప్రతిఘటించాలని అనుకోవడంకంటె దేశద్రోహకర చర్య మరొకటిలేదు.

నాయకులకు సానుభూతి కల్పించి, దేశానికి సేవ చేయడానికి హక్కును ...

"డొమినియన్" పద ప్రయోగానికి స్వస్తి

లండన్, జనవరి 22—

ప్రపంచం బ్యాంకి ప్రతినిధివర్గం

ఇండియాకు ఆగమనం

బొంబాయి, జనవరి 22—

... పాకిస్థాన్ ప్రతినిధి మిస్టర్ చౌధరి మద్రాసు వచ్చారు. ఆర్థికశాఖమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిని, రెవిన్యూబోర్డు కార్యదర్శిని, సభ్యులను కలుసుకొని, అమ్మకం పన్నువసూలు చట్టాన్ని గురించి సంప్రతింపులు జరిపారు.

పాశ్చాత్య నాగరికతపై గాంధిజీ ఉపదేశాల ప్రభావ వివరణ

లండన్, జనవరి 22—

గాంధీ స్మారకనిధి వసూళ్ల గడువు

ఏప్రిల్ 5 వ తేదీవరకు పెంచినట్టు ప్రకటన

కలకత్తాలో శనివారం పరిస్థితి

కలకత్తా, జనవరి 22—

"ఎన్నటికైనా నిజాంసంస్థానం పరిసర ప్రాంతాలలో విలీనం కాక తప్పదు" —స్వామి రామానంద తీర్థ

హైదరాబాదు, జనవరి 22—

నిజాం సంస్థాన భవిష్యత్తు విషయంలో హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తుదే తుది నిర్ణయమైనప్పటికీ, నిజాం సంస్థానం భాషాప్రయుక్తంగా విభక్తమై, సరసనున్న రాష్ట్రాలలో లీనం కావడం తథ్యమని చెప్పవచ్చునని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నిన్న గుల్బర్గాలో జరిగిన ఒక బహిరంగసభలో ఉద్ఘాటించారు.

అయితే, నిజాం ప్రజలందరుకూడా ఇండియన్ పౌరులే కనుక, అఖిలభారత విధానాలకు అనుగుణంగా విషయనిర్ణయం చెయ్యవలసివుంటుందని ఆయన వక్కాణించారు.

స్వామి రామానందతీర్థ ఇలా అన్నారు:

"రాజకీయాలను మతంతో ముడిపెట్టవద్దని నిజాం ప్రజలకు—ముఖ్యంగా ముస్లిములకు నా విజ్ఞాపన. హైదరాబాద్ సంస్థానంలో "పోలీసు చర్య" జయప్రదమైనదంటే అది ముస్లిములకు అపజయంగా భావించకూడదు. అది ఎవరికైనా ...

అగ్నేయాసియాలో కమ్యూనిజం వ్యాపిస్తున్న విషయమై ప్రస్తావిస్తూ ఇండియాలో ఆంధ్రదేశంలోను, మరికొన్ని ప్రాంతాలలోను కమ్యూనిస్టులకు కొంతబలమున్నదనీ, కాని గాంధిజం ప్రభావం భారత ప్రజలపై విశేషంగా వున్నందువల్ల ఇండియాలో కమ్యూనిజం వృద్ధిపొందనేరదనీ, కమ్యూనిజం మన సంస్కృతిని, సంప్రదాయాలను, నాగరికతను నిర్మూలించివేస్తుందని ఆయన వక్కాణించారు.

గాంధీ స్మారకనిధికి విశేషంగా విరాళాలివ్వ...

"విభేదాలను పరిష్కరించుకోండి"

స్టేట్ కాంగ్రెస్ ప్రతికూలవర్గాలకు శ్రీ మున్షీ విజ్ఞప్తి

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, జనవరి 22—

స్వాతంత్ర్య శిఖరాయం

సంస్థానంనుంచి బయటి ప్రాంతాలకు సరకుల రవాణా

హైదరాబాద్, జనవరి 22—

సుల్తాన్ బజార్‌లో సంఘర్షణ

43 మంది ఉద్యోగులు బర్తరఫ్ చెయ్యబడ్డారు

హిందూ ముస్లిం సామరస్యానికి బలమైన పునాది

నిజాంలోగల మద్రాసు ఉద్యోగులు

మద్రాసు, జనవరి 22—

గాంధిజం, కమ్యూనిజం

గాంధీజీకి ఆసియా సభ ప్రతినిధుల భక్తిప్రపత్తులు

రాజఘాట్ సందర్శన

బందరుకు ఆంధ్రకేసరి ఆగమనం

దేశానికి ముందున్నవి గడ్డురోజులని హెచ్చరిక

(మన విలేఖరి)

బందరు, జనవరి 22—

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేటి వుదయం బందరు వచ్చారు. ఆంధ్ర బ్యాంకి రజతోత్సవంలో పాల్గొనే నిమిత్తం వారిక్కడకు వచ్చారు.

వేలాది ప్రజలు శ్రీ ప్రకాశం పంతులుగారికి స్వాగత మిచ్చారు.

అనంతరం మునిసిపల్ ఆఫీసులో ఆయనకు స్వాగతపత్రం సమర్పించబడింది. శ్రీ ప్రకాశం పంతులుగారు స్వార్థరహితంగా చేసిన దేశసేవను, ప్రధానిగా చెన్నరాష్ట్రానికి చేసినసేవను ప్రశంసిస్తూ, ఆయన ఆయురారోగ్యాభివృద్ధికి దైవాన్ని ప్రార్థిస్తున్నామని స్వాగత పత్రంలో పేర్కొనబడింది.

బందరు పట్టణ కాంగ్రెస్‌సంఘం అధ్యక్షుడు శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడుగారు శ్రీ ప్రకాశంగారికి సన్మానపత్రం సమర్పించారు.

బందరు పౌరులు తనకుచేసిన సన్మానానికి శ్రీ ప్రకాశం పంతులుగారు ధన్యవాదాలు అర్పిస్తూ, స్వరాజ్యం సిద్ధించినంత మాత్రంచేత ప్రజలు సంబరపడి ప్రయోజనంలేదని, సకల ప్రమాదాలనుంచి ఆ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనకపోతే చేతికిచిక్కిన అమూల్యమైనవస్తువు జారిపోగలదనీ, భవిష్యత్తులో దేశం పెక్కు కష్ట నష్టాలు ...

రాష్ట్రపతి ఆగమనం

కాడిపత్రి ధర్మల్‌లో స్టేషన్

మద్రాసు, జనవరి 22—

అనంతపురంజిల్లాలో కాడిపత్రి ధర్మల్ స్టేషన్ నిర్మాణానికి కావలసిన ప్రణాళికలు పూర్తికావస్తున్నవని 18, 24 నెలలో ఏర్పాటు కాగలవని నేటి అసెంబ్లీ సమావేశంలో శ్రీ రాయప్పగారి ప్రశ్నకు సమాధానంగా మంత్రి భక్తవత్సలంగారు చెప్పారు.

పెపంచ కబుర్లు (?)

న్యూయార్క్ వెండి [మార్పు]

న్యూయార్క్, జనవరి 22—

నేటి ఓపెనింగు	32.70
నేటి క్లోజింగు	32.74

1949 సర్వధారినామ సంవత్సరం
పుష్యమాస బహుళ ఏకాదశి
సోమవారం జనవరి 24-వ తేదీ
ఏకాదశి తెల్లవారి 5.23 గంటలవరకు
అనూరాధ నక్షత్రం సా॥ 4.49 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 10.32 నుంచి 12.10 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[మంగళవారం, జనవరి 25]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు). 7.10 తెలుగులో వార్తలు. 7.20 గీరావళి: వి. అన్నపూర్ణ. 7.30 నాగస్వరం: ఎ. చిన అంజనేయులు. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8.15 గ్రామపాట: మల్లాది శ్రీ రామమూర్తి. 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 నాగస్వరం: ఎ. చిన అంజనేయులు. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6.10 సానిక వార్తలు. 6.20 గీరావళి: వి. ...

మద్రాసు

... 60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం: 7.15 తెలుగులో వార్తలు: 7.30 "పసిపిల్లల బుద్ధి మాశ్కృత పరిశీలన" తెలుగులో ప్రసంగం: డాక్టర్ వి. ఎస్. శర్మ. 9.30 రికార్డులు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 20
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
25-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

తుంగభద్ర ప్రాజెక్టు

హైదరాబాద్, జనవరి 23—

తుంగభద్ర ప్రాజెక్టును హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు చెరి సగం నిర్మించాలని, దేని భాగాన్ని అది నిర్మించేటప్పుడు రెండవ ప్రభుత్వంతో సంప్రతించి దానితో సహకరించాలని ఇటీవల కేంద్రప్రభుత్వ ప్రతినిధుల యాజమాన్యాన ఏర్పాటుచేయబడిన ఉభయ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించబడినట్లు అధికార ప్రకటన వెలువడింది.

చైనాలోని జపాన్ పౌరులు

స్వదేశానికి తిరిగి రప్పించడానికి యత్నం

శాంతి సంభాషణలకు చైనీస్ కమ్యూనిస్టుల సంసిద్ధత

అయిదుగురు ప్రతినిధులతో ఒక రాయబారవర్గ నియామకం

షాంగ్‌హై పురప్రముఖుని జోక్యాన్ని నాన్‌కింగ్ కోరవచ్చు

మోసె టుంగ్ షరతులను సమర్థిస్తూ వేర్వేరు రాజకీయ పక్ష నాయకుల ప్రకటన



చైనా కమ్యూనిస్టు నాయకుడు మో సే-టుంగ్

షాంగ్‌హై, జనవరి 24—

జెనరల్ లీ సున్ జెన్ ప్రభుత్వంతో శాంతి సంభాషణలను ప్రారంభించడంకోసం చైనీస్‌కమ్యూనిస్టులు అంగీకరించారని నాన్‌కింగ్‌లోని ఒక విశ్వసనీయవర్గంవారిని పేర్కొంటూ ఇక్కడి చైనీస్‌వర్గాలవారు నేడు అన్నారు.

కమ్యూనిస్టులు ఈ సందర్భంలో అయిదుగురు సభ్యులు కల ఒక ప్రతినిధివర్గాన్ని నియమించారని కూడా ఈ వర్గాలవారు అంటున్నారు.

కమ్యూనిస్టులు నియమించిన అయిదుగురు ప్రతినిధుల పేర్లు కూడా నేడు ప్రకటించబడినవి. అవి యివి:

18 వ కమ్యూనిస్టు సైన్యం ప్రధానోద్యోగి జనరల్ ఈ చిన్ ఇంగ్; కమ్యూనిస్టు సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు విన్ చు-హాన్; ...

కమ్యూనిస్టులు సూచించిన షరతులపైనే శాంతి సమాలోచనలను జరపడానికి సిద్ధంగా వున్నట్లు చైనా తాత్కాలికాధ్యక్షుడు జనరల్ లీ సున్ జెన్ శనివారంనాడు చేసిన ప్రకటనఫలితంగానే కమ్యూనిస్టులు పైన పేర్కొన్న ప్రతినిధులతో రాయబార వర్గాన్ని నియమించారని పెక్కుమంది సూచిస్తున్నారు.

కమ్యూనిస్టులు విధించిన షరతులలో యుద్ధాపరాధుల నందరిని విచారణచెయ్యాలని, ...

జనరల్ లీసున్ జెన్ అంతరంగిక రాయబారి లేన్ చియావోహావో నేడు చైనీస్ రిపబ్లిక్ సంస్థాపకుడు సన్‌యెట్‌సేన్ సతిమణి మేడమ్ సన్‌యెట్‌సేన్‌ను కలుసుకొని శాంతిస్థాపన కార్యక్రమంలో తోడ్పడవలసినదిగా ఆహ్వానించారు.

నాన్‌కింగ్‌కు ఉత్తరదిశను కమ్యూనిస్టుల కొత్త ముట్టడి

రాజధానికి 15 మైళ్లలో అగ్రగామిదళాలు

హోనాన్ రాష్ట్రంలో పెక్కు స్థానాలదగ్గర కమ్యూనిస్టు సైనికదళాల కేంద్రీకరణ

నాన్‌కింగ్, జనవరి 23—

శాంతి రాయబారాల ప్రారంభం విషయమై జనరల్ లీ జెన్ ప్రభుత్వం తమ ప్రతిపాదనలకు కమ్యూనిస్టు నాయకులనుంచి సమాధానంకోసం ఇంకా నిరీక్షిస్తున్న సమయంలోనే కమ్యూనిస్టు బలాలు నాన్‌కింగ్‌కు ఉత్తరదిశను కొత్త ముట్టడి ప్రారంభించినవని తెలియవస్తున్నది.

కమ్యూనిస్టు అగ్రగామిదళాలు నాన్‌కింగ్‌కు 15 మైళ్లదూరంలో వున్నవని అమెరికా యునైటెడ్‌ప్రెస్ సూచిస్తున్నది.

...గంటలలో చేరుకొనవచ్చునంటున్నారు.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 30 మైళ్లదూరంలోని చుషీన్‌ను ప్రభుత్వసేనలు కాళీచేసినవని మిలిటరీ వర్గాలను పేర్కొంటూ రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు. చుషీన్-నాన్‌కింగ్‌ల మధ్య రైలు, టెలిగ్రాఫ్ వార్తలు తెగిపోయినవి.

కమ్యూనిస్టు సైన్యాలు ఒక వారంరోజులలోపుగా యాంగ్‌ట్సీనది ఉత్తరతీరాన్ని చేరుకోగలవని ప్రభుత్వ మిలిటరీవర్గాలవారు అన్నారు. నాన్‌కింగ్‌కు ఉత్తరదిశనున్న పట్టణాలనుంచి ప్రభుత్వబలాల ఉపసంహరణ కమ్యూనిస్టు పురోగమనం ఫలితంగా అగమ్యపరిస్థితిలో పడ్డదట.

కమ్యూనిస్టులతో శాంతి సంభాషణలు ఈ వారం షాంగ్‌హైలో ప్రారంభం కావచ్చుననే వదంతులు నాన్‌కింగ్‌లో వ్యాపించిన సమయంలోనే, నగర బాహ్యరక్షణశ్రేణులలోని ఒక కీలక స్థానంనుంచి ప్రభుత్వ సైనికదళాలు ఉపసంహరించబడినవి.

కమ్యూనిస్టులతో శాంతి రాయబారాలు జరుగుతున్నందున కమ్యూనిస్టులతో సంఘర్షణలు సంభవించకుండా ప్రభుత్వ సేనలు యాంగ్‌ట్సీనదీతీరంలో దూరంగా తరలించబడుతున్నవనీ, ప్రభుత్వ సైన్యాలకు ఇచ్చుమిందుగా యుద్ధం విరమించవలసిందనే ఉత్తరువు చెయ్యబడినదనీ విశ్వసనీయవర్గంవారు అంటున్నారు.

కమ్యూనిస్టు సైనికులు హాంకౌకు ఉత్తరంగా 220 మైళ్లదూరంలోని ఎంగ్‌చెంగ్ రైలుస్టేషన్ దగ్గర చేరుకొంటున్నవని, ఎంగ్‌చెంగ్‌కు దక్షిణంగా 40 మైళ్లదూరంలోని చుమాటిన్ ఇప్పటికే ప్రభుత్వ సేనల అధీనంలోనే వున్నదని, తెలుస్తున్నది.

ఒక కమ్యూనిస్టు సైనికదళం ఎంగ్‌చెంగ్‌కు పశ్చిమంగా సుమారు 65 మైళ్ల దూరంలోని లూనాన్ దగ్గర వున్నదని. ఈ దళానికి చెందిన కొన్ని విభాగాలు చుమాటిన్‌కు ఉత్తరంగా 10 మైళ్ల దూరంలోని సూపింగ్ శివార్లలో చొరబడుతున్నవనీ అక్కడనుంచి వస్తున్నవార్తలు తెలుపుతున్నవి.

కమ్యూనిస్టులతో చేసుకొన్న ఒక 13 షరతుల ఒడంబడికను పురస్కరించుకొని చైనీస్ ప్రభుత్వ సేనలు పీపింగ్‌నుంచి ఉపసంహరించుకొన్నట్లు రేడియో, టెలిఫోన్ వార్తలు వచ్చిన పిమ్మటనే చూషీన్‌నుంచి కూడా ప్రభుత్వ బలాలు వైదొలగినట్లు వర్తమానం వచ్చింది.

ఈ ఒడంబడికనుబట్టి పీపింగ్‌లోని విదేశ రాయబారులను, విదేశీయుల ఆస్తిని కాపాడటానికి ఎవరి మతసిద్ధాంతాలను వారు నిరంతరాయంగా అనుష్ఠించడానికి కమ్యూనిస్టులు సమ్మతించినారని "చైనా సెంట్రల్ న్యూస్" పత్రిక తెలుపుతున్నది.

కమ్యూనిస్టులకు, ఉత్తర చైనాలోని ప్రభుత్వ సేనాని జనరల్ ఫుటిసోయీకి మధ్య పీపింగ్ లొంగుబాటు విషయంలో నేడే సమాధానం కుదిరింది.

పీపింగ్‌లోని పత్రికలన్నీ వెలువడుతున్నాయి కాని అవి ఆ తర్వాత కొత్తగా రిజిస్ట్రేషన్ పొందాలని ప్రకటించబడింది.

హోనాన్‌లో కమ్యూనిస్టు సైన్యాల విజృంభణ

మధ్య చైనారంగంలోని హాంకౌ నుంచి రాయిటర్ విలేఖరి పంపిన వార్తనుబట్టి రాజధానీనగరం హాంకౌకు ఉత్తరంగా 200 మైళ్లదూరాన అనేక చోట్ల కమ్యూనిస్టు సేనలు కేంద్రీకరించబడినవని తెలుస్తున్నది.

చైనీస్ ప్రభుత్వ వైఖరిలో మార్పు

నాన్‌కింగ్, జనవరి 23—

ఉభయపక్షాలు ముందు యుద్ధం విరమించిన పిమ్మటనే గాని శాంతి సంభాషణలకు వీలులేదన్న వైఖరిని చైనీస్ ప్రభుత్వం వదిలివేసిందని ... ఉభయపక్షాలు శాంతికోసం నిజంగా తహతహపడుతున్నవని, ...

షాంగ్‌హై రైల్వేస్టేషన్‌లో రద్దీ

టియన్‌సిన్‌కు టెలిగ్రాఫులు

జావా, సుమత్రాలలో ఇండోనీసియన్ గెరిల్లాల విజృంభణ

పెక్కు ప్రాంతాలకు చర్యల విస్తరణ

"కీలక కేంద్రాలలో మాత్రమే డచ్ సైనికులు స్వల్పంగా వుంటూ ఎప్పుడు రిపబ్లికన్ గెరిల్లాలు ముట్టడిస్తారో అని వాపోతున్నారు." అని ఉన్నత డచ్ మిలిటరీ ఉద్యోగి అన్నాడు.



చైనా ప్రధాని సన్ ఫో

ఆసియా ప్రాంతీయ సంస్థ నిర్మాణం ఏనాటికైనా తథ్యం: మహాసభ నిర్ణయాల సమీక్ష

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 23—

భద్రతా సంఘంలో అత్యంత ప్రాబల్యంకలిగివుండి, దాన్ని నడుపుతున్న పాశ్చాత్యరాజ్యాలకు కోసం తెప్పించరాదన్న ఆలోచనపైనే ఇండోనీసియా సమస్యపై నాతితీవ్రతీర్మానాలను ఆసియా సభ చేయడం సంభవించింది.

ఇండోనీసియా సమస్యను చర్చించడానికి మాత్రమే ఈ మహాసభ జరుగుతున్నట్లు పదేపదే వివరించివుండడంచేత, ఆసియా రాజ్యాల కూటమి సంస్థాపనకు అవసరమైన శాశ్వతప్రాంతీయసంస్థ నిర్మాణం విషయమై బహిరంగంగా ఎలాంటి నిర్ణయాలు జరగలేదు. ఈ సభలో పాల్గొన్న రాజ్యాల మధ్య వాటి రాయబారుల ద్వారా అవసరమైనప్పుడు, అవసరమైన సమాలోచనలు జరుగగలవని మాత్రమే వివరించబడింది.

ఏమైనప్పటికీ, ఆసియా మహాసభద్వారా ఇప్పుడు వివిధ రాజ్యాలమధ్య ఏర్పడిన సంబంధబాంధవ్యాలు వృద్ధిపొంది, ప్రాంతీయ సంస్థ సంస్థాపనకు దోహదమివ్వగలవనడం తథ్యం. అయితే, అట్టి ప్రాంతీయసంస్థ నేడే నిర్మించబడక పోయినప్పటికీ, భవిష్యత్తులో ఆసియా రాజ్యాలు ఎదుర్కొనవలసి రాగల సమస్యలనుబట్టి, భావి సంఘటనలనుబట్టి, వాటిని మిత్రరాజ్యసమితి పరిష్కరించే విధానాన్నిబట్టి, అనగా మిత్రరాజ్యసమితిని నడుపుతున్న పాశ్చాత్యరాజ్యాలు ఆసియా రాజ్యాల సమస్యలపట్ల అవలంబించగల వైఖరిని ...

...నాలను సంతోషంతో ఆమోదించి, మహాసభ సాఫల్యానికి ఇంతఉత్సాహంతో అందరు రావడమే ఆసియా ఖండానికి సంబంధించిన సమస్యలపట్ల ఆసియా రాజ్యాలన్నీ పరస్పర సహకారంతో వ్యవహరించగల శుభదిన ప్రారంభానికి చిహ్నమని చెప్పవచ్చునని వివరిస్తూ బర్మా ప్రతినిధివర్గ నాయకుడు యుఎన్ వేథౌ ప్రకటన చేశాడు.

ఆసియా రాజ్యాలమధ్య పరస్పర సహకారావశ్యకతను వివరిస్తూ ఈ ప్రకటనలో బర్మా ప్రతినిధివర్గ నాయకుడు ఇలా అన్నాడు:—

"ఆసియా రాజ్యాలమధ్య పరస్పర సహకారావశ్యకతకు నిదర్శనం కావలెనంటే ఇండోనీసియా సమస్య చాలు. తమ రాజ్యాల మధ్య సహకారం లేకపోతే తమకు ఎలాంటి చిక్కులు సంభవించగలవో ఆసియా ప్రజానీకానికి దీన్నిబట్టి తెలిసింది.

"ఆసియా రాజ్యాల మహాసభ నిర్ణయాలు కొంతవరకు అభావహంగా వున్నాయి కొంతవరకు మాత్రమే ఆకారంగా వున్నవి. ఆసియా రాజ్యాల మధ్య సహకారాభివృద్ధికి చేతనైనంతవరకు పూర్తిగా బర్మా సహాయం చేస్తుంది. శాంతిని అభ్యుదయాన్నే ఆసియా వాంఛిస్తున్నది. శాంతిని రక్షించని రాజ్యాల చేతిలోపడి మిత్రరాజ్యసమితి నలిగిపోతుంటే ఆసియా రాజ్యాలు మాత్రమే దానిని రక్షించగలవు."

సిరియా ప్రతినిధి అభిప్రాయం

లంక ప్రతినిధి వివరణ

డచ్‌వారితో చర్చకు రిపబ్లిక్ నాయకులు పెట్టిన షరతులు

పాలస్తీనా: ఇజ్రాయల్, ఈజిప్షియన్ చర్చలలో ప్రతిష్టంభన

ప్రస్తుత వైఖరి మారకపోతే యుద్ధం తథ్యమట

రోడ్స్, జనవరి 24—

ఇజ్రాయల్ ప్రతినిధులుగాని, ఈజిప్టు ప్రతినిధులుగాని తమ వైఖరులను మార్చుకోనిపక్షంలో ఇక్కడ జరుగుతున్న శాంతి చర్చలు విఫలమైపోయి, పాలస్తీనాలో తిరిగి యుద్ధం ప్రజ్వలించడం తథ్యమని ఇక్కడి పరిశీలకులు అంటున్నారు.

అతి ముఖ్యమైన సమస్యలపై ఉభయపక్షాలమధ్య సమాధానం కుదర్చడానికి పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంచ్ ఇప్పటికీ యత్నిస్తూనేవున్నాడు.

ఉభయపక్షాల ప్రతినిధులతోను వేర్వేరుగాను ఆతర్వాత ఉభయ ప్రతినిధి వర్గనాయకులతో సమష్టిగాను డాక్టర్ బంచ్ నిన్నరాత్రి సంభాషణలు జరిపాడు.

...రాజీసంఘం సభ్యులు రేపు వస్తారట. డాక్టర్ ఆజకార్డే ఇక్కడకు వచ్చిందే తడవుగా అప్పుడే యూదు అరబ్ అధికారులతో సంప్రతింపులు ప్రారంభించాడు.

ఇజ్రాయల్‌కు ఫ్రాన్సు ఆమోదం

జెరూసలెంలో రాజీ సంఘం

జెరూసలెంలో ఎన్నికల సంరంభం

ఆసియా మహాసభ కృషిపట్ల సంతృప్తి

వియత్‌నాం ప్రతినిధి ప్రకటన

బర్మా ప్రతినిధి వ్యాఖ్య

హోమా ప్రకటన

ప్రకటన

నేను గత నవంబరులోనే కమ్యూనిస్టుపార్టీ పాలసీకి వ్యతిరేకినని, యూనియను ప్రభుత్వపు కార్యక్రమములో సహకరించెదనని మిలిటరీ కల్నలుకు వ్రాసి యిచ్చియున్నాను. నేను కమ్యూనిస్టుపార్టీ మెంబరును కానని ఆ పార్టీకి నాకు ఏట్టి సంబంధములేదని తెలియజేయుచున్నాను.

గుంటూరు, 22-1-49. బి. వెంకటేశ్వర్రావు వ్రాలు, డాక్టరు. నేలకొండపల్లి, ఖమ్మంమెట్టు తాలూకా.

మహారాజశ్రీ విజయనగరం డి॥ మున్సబు కోర్టులో

O S. 307 of 1948

వాదిగారు: శ్రీశ్రీశ్రీ విజయనగరం మహారాజావారు.

ప్రతివాదులు: కోడుగంటి నరసింహ్వ రామదాసు వగైరాలు.

కుం

కోడుగంటి సీతమ్మ — 4 ప్రతివాది

కోడుగంటి భోగమ్మ — 11 ప్రతివాది.

వాదిగారికి మీ వగైరాలు సారెపల్లి గ్రామం 18 నెంబరు యినాం పట్టాపైని చెల్లించవలసిన శిస్తుబాకీ వాకీ రు. 1447-1-8లు రాబట్టె నిమిత్తం దాఖలుచేసిన దావా తే 2-2-1949 కి వాయిదా ఇయ్యబడియున్నది. సదరు తేదీని మీరు పై కోర్టువారి సమక్షమున ఖుద్దునగాని, వకీలుద్వారాగాని హాజరయ్యి మీ వాదము చెప్పుకోవలయును. లేనిమెడల మీ పరోక్షమందు దావా తీర్మానించడమగును.

గుండాల జనార్దనారాయణమూర్తి, B A, L L B. వాదిగారి త॥ ఎడ్వకేటు.

అనంతపురం మునిసిపాలిటీ

ఈ దిగువ ఉదహరించిన పనులకు 14-2-49 తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలుచేసిన టెండర్లు కమిషనరుగారిచే తీసుకొనబడును.

టెండరు షరతులు, మరి యితర వివరములు తరఖాస్తుపైన పొందవచ్చును. 8 అణాలు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి టెండరుఫారం పొందవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	టెండరు ధరావతు
(1) పెంకులతో తిరిగి హైస్కూలు షెడ్డు కప్పు ఏర్పాటు చేయుట.	రు 1,650	రు. 100
(2) బస్సు స్టాండులో ప్యాసింజరు షెడ్డు నిర్మాణమునకు.	రు. 4,000	రు. 100
(3) ఒక్కొక్కటి రు. 240 [illegible] పది బంకులు కట్టుటకు.	రు. 2,400	రు 100

తిమ్మనీడి సత్యనారాయణ, కమిషనరు

కృష్ణాజిల్లా అవనిగడ్డ పంచాయితీవారి ప్రకటన

టెండర్ నోటీసు

ఈ దిగువ పనులకు టెండర్లు అవనిగడ్డ పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారివల్ల 29-1-49 వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలవరకు స్వీకరించబడును. టెండరుతోపాటు 3% డిపాజిటు చెల్లించవలెను ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకునేది.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం
(1) పంచాయితీబోర్డు ఆఫీసు బిల్డింగు మెరామ్మతు చేయుట.	రు 5 600/-
(2) వేలమూరివారి రోడ్డుకు క్వారి రబ్బిసు వేయుట	రు 1,000/-
(3) పంచాయితీబోర్డు ఆఫీసు తూర్పువైపు కాంపౌండు గోడ కట్టుట.	రు. 250/-

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రపత్రిక

అసన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 25, మంగళవారం

ఢిల్లీ మహాసభ

ప్రాచ్య ప్రపంచ మహాసభ అపూర్వ పద్ధతిని సమావేశమైంది; అద్వితీయ గమనంతో కొనసాగింది; అనుపమ సమైక్యతా ప్రదర్శనంతో సమాప్తి చెందింది.

యుద్ధాత్పూర్వ మేమి, యుద్ధకాలంలోనేమి, యుద్ధానంతరమేమి పాశ్చాత్య ప్రపంచం ఎన్ని సమావేశాలను జరపలేదు? కాని, ఒక్కదానిలోనైనా ఇంతగా సామరస్యం ప్రకటితమైందా? ఇంతగా సమైక్యత ప్రస్ఫుటమైందా?

ప్రాచ్య, పాశ్చాత్య ప్రపంచాల విభిన్నత్వమే వాటి సమావేశాల విభిన్నఫలితాలకు మూలకారణం.

దౌర్జన్యం, దురాక్రమణ, దోపిడీ— ఇవే నేటి పాశ్చాత్య ప్రపంచానికి (లేదా దానిలో అధిక భాగానికి) పునాదులు!

ఊళ్లు పంచుకోడానికి దొంగలు సభ జరిపితే, అది సవ్యంగా నడుస్తుందా? మోతుబరు ఊళ్లు నీకు ఎక్కువ వచ్చాయంటే, నీకు ఎక్కువ వచ్చాయని వారు కాట్లాడరా? నా పొలిమేరలలో నువ్వు కన్నం వేశావంటే, నువ్వు కన్నం వేశావని వారు చేతులు కలపరా? నా ముఠాకంటె నీది ఎక్కువ పచ్చగా ఎందు కుండాలని వారు నెత్తురుకళ్ల జూడరా? ఒక గుంపు తెగ బలిసిపోతే, దాని పొగరణచడానికి తక్కినవి కలిసిపోవా? అలా కలిసినవైనా తమలో ఏదైనా ఒక పీసం వాసి ఎక్కువ భాగము పోతుందేమోనని వెయ్యి కళ్లతో కనిపెట్టడం జరగదా?

అయినప్పుడు చాలావరకు దోపిడీ ద్వారానే బ్రతుకుతున్న పాశ్చాత్య రాజ్యాలు ఏ సభ జరిపినా, అది దోపిడీగాండ్ర సమావేశంవలె రభసతో సమాప్తి చెందటం ఆశ్చర్యం కాదు గదా?

ఇక, ప్రాచ్య రాజ్యాలు సభ జరిపితే, అది ఊళ్ళ పంపిణీ కోసం కాదు; వాటి దోపిడీని ఆపడంకోసమే. అందువల్ల వాటిసభలో ఈర్ష్యలకు తావు లేదు; కపటానికి స్థానం లేదు; దానిలో కుట్రలు జరగవు; కలహాలు పెరగవు.

నా పొరుగువాని కొంప దోస్తే నాకేమని నేడు మిన్నకుంటే రేపు తనకు సయితం అట్టి ముప్పు తప్పక పోవచ్చునన్న ఆలోచనపైనే—ఆందోళనతోనే—ప్రతి ఆసియా రాజ్యం ఢిల్లీ మహాసభలో పాల్గొన్నందువల్లనే అది నిర్విఘ్నంగా కొనసాగి, జయప్రదంగా ముగిసింది.

ఈ మహాసభలో విభిన్నాభిప్రాయాలు వ్యక్తమైతే, అవి లక్ష్యాన్ని గురించి కావు; లక్ష్యసాధనోపాయాలను గురించే.

డచ్ దౌష్ట్యంనుంచి ఇండొనేసియా సంరక్షణ విషయమై విభేదమే లేదు. భద్రతా సంఘంద్వారా ఆ సంరక్షణ సాధ్యాసాధ్యాలను గురించే ఏ విభేదమైనా.

పాశ్చాత్య రాజ్యాలు ప్రాబల్యం వహించివున్న భద్రతా సంఘంద్వారా ఇండొనేసియాకు న్యాయం జరగగలదనే ఆశ లవలేశంగానైనా మాకు లేదు. అందువల్ల ఢిల్లీ మహాసభ తీర్మానాలను భద్రతా సంఘం పాటించక పోయినా, ఒకవేళ అది పాటించినా, వాటిని డచ్‌వారు ధిక్కరించినా, ఆసియా గైకొనదగు చర్యలను ఢిల్లీ నిర్ణయించడం సముచితమై వుండేది.

ఇంతేకాదు. పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకూటమి, అట్లాంటిక్ రాజ్యాల కూటమి, తూర్పు యూరోపియన్ రాజ్యాలకూటమి మొదలైన వెన్నో పాశ్చాత్య ప్రపంచంలో తలయెత్తుతున్నందున, ప్రాచ్య ప్రాంతీయ సంస్థను నెలకొల్పడానికి నిర్ణయించి వుండవలసిందికూడా.

అయితే పండిట్ నెహ్రూ హెచ్చరించినట్లు ఆసియా మహాసభ కార్యక్రమం ప్రారంభమైందేకాని, సమాప్తి కాలేదు. పైగా, భావికర్తవ్య నిర్ణయానికేమి, దాని నిర్వహణకేమి రాయబారులద్వారా సమాలోచనలు కొనసాగించడానికి తీర్మానించబడింది కూడా.

అందువల్ల డచ్ చర్యలను వాగ్రూపంగా నిరసించడంతోనే ఆసియా మహాసభ సంతృప్తి చెందబోదనే ఆశించవచ్చు. ప్రాచ్య ప్రపంచ చరిత్రలో నవశకం ప్రారంభమైందనే సంతోషించవచ్చు.

యాంగ్సీతీరంలో యుద్ధప్రారంభం

లీసున్‌జెన్ ప్రకటన

నాన్‌కింగ్, జనవరి 24 — చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు నాన్‌కింగ్ ఉత్తరంగా లియూహూపైన, తూర్పున 30 మైళ్ళ దూరంలోని ఇచెంగ్‌పైన ముట్టడులు జరుపుతున్నారని, ఈ రెండుపట్టణాలమధ్య కమ్యూనిస్టు బలాలు యాంగ్సీ ఉత్తరతీరం చేరుకొన్నవనీ చైనీస్ ప్రభుత్వవర్గాలవారు అన్నారు.

యాంగ్సీతీరంలో యుద్ధం ప్రారంభమయిందని జనరల్ లీసున్‌జెన్ కోమింగ్‌టాంగ్ పార్టీ సభ్యులతో నేడు అన్నాడు.

విదేశంపై ఇక ఆధారపడబోము

చైనా అధ్యక్షుని ప్రకటన

నాన్‌కింగ్, జనవరి 24— చైనా ఇక విదేశాల సహాయంపై ఆధారపడరాదని, తన స్వయంశక్తిపైనే, ఆధారపడిసేనలను బలపరుచుకొనడం అవసరమనీ, అలా చెయ్యడమే చైనాకు శ్రేయస్కరమనీ జనరల్ లీసున్‌జెన్ నేడు అన్నాడు.

ఫిలిప్పైన్స్ అధ్యక్షపదవికి ఎన్నికలు

మనిలా, జనవరి 23— నవంబర్‌లోగాని ఫిలిప్పైన్స్ అధ్యక్షపదవికి ఎన్నికలో జరగకబోయినప్పటికీ లిబరల్ పార్టీకి జపాన్ ఆక్రమణలో కీలుబొమ్మ రిపబ్లిక్‌కు అధ్యక్షుడుగా వున్నవారి నాయకత్వంలోని నేషనలిస్టులకు మధ్య తీవ్రమైన పోటీ జరగగలదని అనేకులు తలపోస్తున్నారు.

అధ్యక్షపదవికి ఎవరు పోటీచేసేదీ ఇంకా నిర్ణయం కాకపోయినప్పటికీ ప్రస్తుతపు అధ్యక్షుడు లిబరల్‌పార్టీ నాయకుడు. ప్రెసిడెంట్ క్విరినో కు. కీలుబొమ్మ రిపబ్లిక్ అధ్యక్షుడుగా వున్న సినార్ లారెన్‌కు మధ్యనే ముఖ్యంగా పోటీ ఏర్పడగల దనుకొంటున్నారు.

జపాన్‌లో ఎన్నికలు

టోకియో, జనవరి 23— జపాన్ పార్లమెంటులోని ప్రతినిధుల సభ 466 స్థానాలకు నేడు జనరల్ ఎలెక్షన్లు ప్రారంభమైనవి.

ఈ 466 స్థానాలకు 1368 మంది అభ్యర్థులు నిలబడ్డారు.

ఈ ఎన్నికల ఫలితంగా డెమొక్రాటిక్, లిబరల్స్, డెమొక్రాట్లు పాల్గొనదగు మిశ్రమ ప్రభుత్వం యేర్పడవచ్చునను కొంటున్నారు.

గ్రీస్ అంతర్యుద్ధం:

కార్పెనెస్సి పతనం

బెల్‌గ్రేడ్, జనవరి 24— ఏథెన్సుకు వాయవ్యంగా 120 మైళ్ళదూరంలోని కార్పెనిసీ పట్టణాన్ని వశపరచుకొన్న గెరిలా సేనానులను అభినందిస్తూ స్వతంత్ర గ్రీక్ రేడియో నేడు ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్ చేసింది.

"కరికిల్సా, నవోన్సాలను వశపరచుకొన్న కొలదిరోజులకే కార్పెనెస్సీవిడపట్టుకోవడంతో గ్రీక్ ప్రజాస్వామికోద్యమం ఏవిధంగా బలపడి తన అంతిమ విజయానికి పునాదులు వేసుకొంటున్నది స్పష్టంగాక మానదు" అని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఎప్సర్ నిరాయుధుడు

గెరిల్లాల ప్రకటన నిజంకాదని, ఎప్సర్ విరాయుధుడనీ ఏథెన్సులోని అమెరికా సహాయకాఖ ఉద్యోగులు అన్నారు.

సెన్సార్‌షిప్ నిర్బంధాలు

యుద్ధ వార్తలపై గ్రీక్ ప్రభుత్వం విన్నరాత్రి చేసిన సెన్సార్ నిర్బంధాల నిర్ణయం విదేశపత్రికా విలేఖరులకు వర్తించదని గ్రీక్ యుద్ధమంత్రి నేడు ప్రకటించారు.

విజయవాడ విమానాశ్రయం

మద్రాసు ప్రభుత్వంతో సంప్రతిస్తున్నట్లు మంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్ ప్రకటన

(మన విలేఖరి)

విజయవాడ, జనవరి 24— ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖామంత్రి మిస్టర్ రఫీఅహమ్మద్ కిద్వాయ్, శ్రీ కె. ఎం. మున్షీ దుర్గావిలాస్‌లో విశ్రాంతి తీసుకుని ఆంధ్ర రత్నభవనాన్ని (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం) చూచారు. కార్యాలయంలో మంత్రి రఫీ అహమ్మద్ రాష్ట్రపతి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

విజయవాడ పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబుల రెడ్డిగారు, మంత్రిని శ్రీ మున్షీని పుష్పమాలాలంకృతులను చేశారు.

ఆంధ్ర కాంగ్రెస్ సేవాదళంవారు కమాండర్ శ్రీ జి. హనుమంతరావుగారి నాయకత్వాన మంత్రికి సైనికవందనం చేశారు.

సభకు శ్రీ కె. యం. మున్షీ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కాంగ్రెస్‌వారు, పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్‌వారు మంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు.

మిస్టర్ కిద్వాయ్ రాష్ట్రపతి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ డాక్టర్ పట్టాభిగారి దేశసేవను ప్రశంసించారు. కోస్తా ప్రాంతంలోని గ్రామాలలో టెలిగ్రాఫ్ సౌకర్యాలను ఎక్కువ చెయ్యవలసిందని సన్మాన పత్రాలలో తెలియజేసిన కోరికకు సమాధానం చెబుతూ, ఆ విషయమై చెన్నపురిలోని అధికారులతో చర్చిస్తాననీ, త్వరలోనే అనేక గ్రామాలలో తపాలా సౌకర్యాలు చెయ్యబడుతవని ఆయన అన్నారు.

శ్రీ కె. ఎం. మున్షీ తన ఉపన్యాసంలో జిల్లా కాంగ్రెస్‌వారు సమర్పించిన సన్మాన పత్రంలో వివరింపబడ్డ కమ్యూనిస్టు ఉపద్రవాన్ని గురించి చెబుతూ తెలంగాణాలోని కమ్యూనిస్టుల బలం హెచ్చుగా ఉండడానికి కారణం తెలుగువారే నన్నారు. కాంగ్రెస్‌వారు తమ పలుకుబడిని పూర్తిగా వినియోగించి, విశేషంగా శ్రద్ధవహించి కృషి చెయ్యకపోతే తెలంగాణా ప్రజలను వారు త్రిప్పుకోలేకపోతే కమ్యూనిస్టుల ప్రాబల్యానికి లొంగిపోయే ప్రాంతాలలో మొట్టమొదటిది ఆంధ్రరాష్ట్రమే కాగలదని ఆయన హెచ్చరించారు. గాంధీ సిద్ధాంతాలు పలించని ప్రాంతాలలోనే కమ్యూనిస్టుల సిద్ధాంతాలు ప్రజల హృదయాలను ఆకర్షించినవనీ, దీనినిబట్టి గాంధీజీ సిద్ధాంతాలనుగురించి ప్రజానీకంలో బాగా ప్రచారం జరగలేదని తెలుస్తున్నదనీ ఆయన చెప్పారు. ఆంధ్రదేశంలోని యువకులను గాంధీజీ విధానాన్ని అనుసరించి క్రమశిక్షణ యివ్వమని ఆయన ఉద్బోధించారు.

శ్రీ కందుల ఓబులరెడ్డిగారి వందన సమర్పణతో అక్కడి కార్యక్రమం ముగిసింది.

మంత్రి అక్కడనుంచి గాంధీ మునిసిపల్ హైస్కూలుకు వెళ్లాడు. అయనకు మునిసిపల్ చెయిర్మెన్ డాక్టర్ సి. వి. హెచ్. చలపతిరావుగారు సన్మానపత్రం సమర్పించారు. విజయవాడ విమానాశ్రయాన్ని సివిల్ విమానాశ్రయంగా చెయ్యవలసిందనీ, ఫ్లైయింగ్ క్లబ్బును స్థాపించవలసిందనీ, విజయవాడలో పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయాన్ని స్థాపించవలసిందనీ సన్మానపత్రంలో కోరారు.

సన్మానానికి మంత్రి సమాధానం చెబుతూ స్వాతంత్ర్యం వచ్చినా సామాన్య పౌరులస్థితి చక్కబడలేదనిమాట నిజమేనని, శరణార్థుల సమస్య వంటి ముఖ్య సమస్యలపై ప్రభుత్వం తన సర్వశక్తిని కేంద్రీకరించవలసి వచ్చిందనీ, ఇప్పుడు ప్రమాదకరమైన పరిస్థితులు చాలావరకు తొలగిపోయినందున ప్రభుత్వమిక ప్రజల ముఖ్యావసరాలను గురించి ఆలోచించగలదనీ అన్నారు.

విజయవాడను విమానాశ్రయంగా చెయ్యడాన్ని గురించి చెబుతూ ఈ విషయమై ఆలోచనలు జరుగుతున్నవని తెలియజేశారు. ఈ విషయమై త్వరలోనే విజయవాడ పౌరులకోరిక ఫలించగలదనికూడా ఆయన అన్నారు.

విజయవాడలో ఫ్లైయింగ్ క్లబ్బును స్థాపించి యువకులకు విమానాలనునడపడంలో శిక్షణ యివ్వడాన్ని గురించి చెబుతూ, ఈ విషయాన్ని గురించి యిటీవల తనవద్దకు కొందరు రాయబారం వచ్చారని మద్రాసు ప్రభుత్వంచేత ఈ ప్రతిపాదన చేయించవలసిందని తాను రాయబారవర్గంవారికి చెప్పాననీ తెలియజేశారు. విమానాలను నడపడంలో యువకులకు యిచ్చే శిక్షణకు అయ్యే ఖర్చులో యెక్కువభాగం ప్రభుత్వమే వహిస్తుందనికూడా ఆయన చెప్పారు. ఈ విషయాన్ని గురించి కూడా తాను మద్రాసు ప్రభుత్వంతో చర్చిస్తానని అన్నారు.

మంత్రికి మునిసిపల్ కౌన్సిలర్లతో పరిచయం చెయ్యబడింది.

ఇక్కడనుంచి మంత్రి మున్షీ ప్రభృతులు బందరు వెళ్ళారు. వారు రాత్రికి యిక్కడికి తిరిగివచ్చి రేపు ఉదయం చెన్నపురికి వెళుతారు.

శ్రీ కళా వెంకటరావుగారి రాజీనామా

మద్రాసు గవర్నర్ ఆమోదించినట్లు అసెంబ్లీలో ప్రకటన

మద్రాసు, జనవరి 24— మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లి సభ్యులు ఫలహారాల అనంతరం నేటిమధ్యాహ్నం తిరిగి సమావేశమైనప్పుడు, రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేటిసాయంకాలంనుంచి రాజీనామా చేయుటానికి మద్రాసు గవర్నరు ఆమోదించినట్లు సభానాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రకటించారు.

రెవిన్యూ పోర్ట్‌ఫోలియో ఎవరికి అప్పగించబడేదీ నిర్ణయమయేవరకు దానిని ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియారే నిర్వహిస్తుంటారని కూడా శ్రీ గోపాలరెడ్డిగారు ప్రకటించారు.

ప్రజల జీవన ప్రమాణాభివృద్ధి

అధికోత్పత్తి, సరసమైన ధరలు, సమంజసమైన పంపిణీ అమలు జరిగిననాడేనని ముఖర్జీ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 24— "భారత దేశానికి ఇది సంధి సమయం. పారిశ్రామికరంగాను, వ్యావసాయకంగాను ఉత్పత్తిని అధికతరం చేసినప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుంది. అధికోత్పత్తితోపాటు, సరసమైన ధరలు నిర్ణయించబడి, పంపకంకూడా సమంజసంగా జరిగినప్పుడే ప్రజల జీవన ప్రమాణం హెచ్చుతుంది. తన్నిమిత్తమే మనందరం కృషిచెయ్యాలి" అని ఇండియా ప్రభుత్వం పారిశ్రామికశాఖ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడిక్కడ కేంద్ర పారిశ్రామిక సలహా సంఘ సమావేశంలో ఉద్ఘాటించారు.

ప్రస్తుత మొంవిషవత్కపరిశ్రమలంలో [illegible] కాని పోతున్నామనీ, అందువల్లనే, రాజకీయంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాన్ని పూర్తిగా అనుభవించలేక పోతున్నామనీకూడా ఆయన అన్నారు.

పరిశ్రమలను జాతీయంచేసే విషయమై ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"ప్రస్తుతం ప్రైవేటు యజమానుల యాజమాన్యంక్రిందగల పరిశ్రమలు కనీసం పది సంవత్సరాల వరకైనా వారి ఆధ్వర్యం క్రిందనే వుండగలవని ప్రభుత్వ పారిశ్రామిక విధానం విస్పష్టంగా నిర్దేశిస్తున్నది. కాని, ఆ పరిశ్రమలు సామర్థ్యంతో నిర్వహింపబడడానికి, వాటి పుత్పత్తిని అధికం చెయ్యడానికి ప్రభుత్వం సహాయపడుతూనే వుంటుంది. పది సంవత్సరాలు గడచినపిమ్మటనే—అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఆ పరిశ్రమలను జాతీయంచేసే విషయం ఆలోచింపబడుతుంది.

ఇకముందు నెలకొల్పబడగల పరిశ్రమల విషయంలోకూడా, ఆ పరిశ్రమల అభివృద్ధికి అవసరమని తోచేటట్లయితే, వివిధ సంస్థలమధ్య సహకారం పొసగింపజేసి, సమైక్యకృషి జరిగేటట్లు చెయ్యడానికి ప్రభుత్వానికి అధికారముంటుంది.

"పరిశ్రమల అభివృద్ధికి దోహదమిచ్చే బాధ్యతను ప్రభుత్వం తనంతగా తనపై వేసికొన్నదని కొందరు అభిప్రాయపడుతున్నట్లు తోస్తున్నది. పరిశ్రమలను జాతీయం చెయ్యడమంటే, ఇక ఆ పరిశ్రమలలో ప్రైవేటు యజమానులకు ఎంతమాత్రం స్థాన ముండకూడదని భావించబడుతున్నది. ఆ నిర్వచనం ప్రకారమైతే ఈ నరకే ప్రభుత్వ యాజమాన్యం క్రిందగల పరిశ్రమలు తప్ప, ఇతర పరిశ్రమలను ప్రభుత్వం జాతీయం చెయ్యడమనేదే వుండదన్నమాట.

"బొగ్గు, ఇనుము, ఉక్కు, విమానాల నిర్మాణం, నౌకానిర్మాణం, టెలిఫోన్, టెలిగ్రాఫ్, వైర్‌లెస్ యంత్ర సామగ్రి మున్నగు పరిశ్రమలలో నెలకొల్పబడగల నూతన సంస్థలకు అభివృద్ధికి దోహదమిచ్చే బాధ్యతను స్వీకరించగల దనికూడా ప్రభుత్వం హామీనిచ్చింది.

"పెద్దపెద్ద పారిశ్రామికుల సలహాలను, సహాయాన్ని పొందుతూవుండే వుద్దేశంతోనే ప్రభుత్వం ఈ కేంద్రసలహా సంఘాన్ని నెలకొల్పింది. అందువల్ల, ఈ సంఘం సభ్యులు పారిశ్రామికుల అభిప్రాయాలకు మాత్రమేకాక, ప్రభుత్వాభిప్రాయాలకు, కార్మికుల అభిప్రాయాలకు అనుగుణంగాకూడా వుండగలవు రాష్ట్రాలలోకూడా త్వరలోనే ఇట్టి సంఘాలు నెలకొల్పబడగలవని ఆశిస్తున్నాను.

వివిధ పరిశ్రమలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలనుగురించి పరిశీలించడానికి పారిశ్రామిక శాఖ డైరెక్టర్-జనరల్ అధ్వర్యాన కొన్ని ప్రత్యేక సంఘాలు నియమించబడినాయి. ఈ సంఘాలు అందజేసిన నివేదికలు కూడా ఈ సమావేశంలో పరిశీలించబడుతవి. ఆర్థిక రంగంలో పరిస్థితులు కొంత క్షీణించినట్లు కనబడినా పారిశ్రామికోత్పత్తి, 1948 లో మొత్తంమీద కొంత హెచ్చింది. కాని, ఇంకా అధికోత్పత్తికి పారిశ్రామికులు కృషిచెయ్యాలి. ఈ అధికోత్పత్తి కార్యక్రమంలో సహకరిస్తున్నందుకు కార్మికులకు నా అభినందనలు."

ముడిపదార్థాల విషయమై ప్రస్తావించినసమ్మట పెక్కు ముఖ్యపరిశ్రమల విషయమై విచారణ జరిపించడానికి ప్రభుత్వం ప్రాథమిక చర్యలు తీసికొన్నదని డాక్టర్ ముఖర్జీ ఉద్ఘాటించారు.

వ్యావసాయకమైన వుత్పత్తిని అధికం చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ పెక్కు ప్రణాళికలను తలపెట్టిందనీ వ్యవసాయయోగ్యమైన భూములను చదునుచెయ్యడం వీటిలో ప్రధానమైనదనీ ఆయన చెప్పారు.

ఇక, వర్క్‌షాపులుకూడా ఎన్నో ప్రాజెక్టులను తలపెట్టివున్నదని, పెక్కింటిని గురించి విచారణ జరుగుతున్నదనీ డాక్టర్ ముఖర్జీ చెప్పారు.

గతచిన ఏప్రిల్ నెలలో ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఈ విధానాన్ని అమలు పరచడానికి ఏరీతిని శాసన నిర్మాణం జరగాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, అభిలాషాత శ్రేయస్సుదృష్ట్యా పరిశ్రమల నిర్వహణను సక్రమపరచి, వాటిని అభివృద్ధి చెయ్యడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని తన అభిప్రాయమనీ ఆయన అన్నారు.

డాక్టర్ ముఖర్జీ ఇంకా ఇలా అన్నారు:

"మనమిప్పుడు సంధి సమయంలో వున్నాము. ఈ ఘట్టం ఎంత క్లిష్టమైనదో, అంత ప్రధానమైనదికూడా "ఇటం" అను గురించి తగవులాడుకోడానికి ఇది తరుణంకాదు. పారిశ్రామికంగాను వ్యావసాయకంగాను అధికోత్పత్తిని సాధించడంవల్లనే ఆర్థిక పునరుద్ధరణ సాధ్యమవుతుంది. అధికోత్పత్తితోపాటు, సరసమైన ధరలనిర్ణయం జరిగి, సమంజసమైన పంపిణీ అమలు పరచినప్పుడుమాత్రమే ప్రజల జీవన ప్రమాణం హెచ్చుతుంది. తన్నిమిత్తమే మనం కృషి చెయ్యాలి.

మనలను కష్టాలు చుట్టుముట్టుతున్నవనే విషయాన్ని కాదనను. మనమిప్పుడు విషవలయ పరిభ్రమణంలో కొట్టుకొనిపోతున్నాము.

రాజకీయ స్వాతంత్ర్య ఫలాన్ని అందుచేతనే మనం పూర్తిగా అనుభవించలేక పోతున్నాము.

"భారత ప్రజల [illegible] కడుపు నిండా తినడానికి ప్రభుత్వం, "పారిశ్రామికులు, కార్మికులు కూడా సమష్టి బాధ్యతకలిగివున్నారు. ఇటీవల ఇండియా

"ఆందోళన తగదు"

పెట్టుబడిదారులకు పండిట్ నెహ్రూ హెచ్చరిక

ప్రభుత్వం ఆర్థిక, కార్మిక శాఖలు వేసిన నిర్ణయాలవల్ల అందరికి తిరిగి విశ్వాసం కలుగగలదని ఆశిస్తున్నాను

న్యూఢిల్లీ, జనవరి 24— పరిశ్రమలను జాతీయం చేయడానికి ప్రభుత్వం సంకల్పించినంత మాత్రంచేత ఆందోళన తగదని, పరిశ్రమల అభివృద్ధికి కృషిచేయక తప్పదని పారిశ్రామిక వేత్తలను, స్వీయ లాభాపేక్షను విడనాడవలసిందిగా కార్మికులను హెచ్చరిస్తూ, నేడిక్కడ ప్రారంభమైన కేంద్ర పారిశ్రామిక సలహాసంఘంలో ప్రధాని పండిట్ నెహ్రూ ఉపన్యసించారు.

ప్రస్తుతం పారిశ్రామిక వేత్తలు, కార్మికులు కూడా అనుసరిస్తున్న విధానాలను విమర్శిస్తూ, ప్రస్తుతం వారి మానసికప్రవృత్తులవల్లనే ఇట్టి ఆందోళనకర పరిస్థితి ఏర్పడిందని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"ప్రస్తుతం దేశం వైఖరి, పారిశ్రామికవేత్తల వైఖరి, కార్మికుల వైఖరికూడా నాకు నచ్చలేదు అనలు ప్రభుత్వ వైఖరి తమ కెంతమాత్రం బాగాలేదని వారందరూ స్వేచ్ఛగా చెప్పవచ్చు. (నవ్వు.)

'ఇవి విపరీత పరిస్థితులు మన ఒక్క దేశంలోనేలేవు, ఇది అంతర్జాతీయ సమస్యగా వున్నది ఏమైనాగాని, ఈ సమస్యను పరిష్కారం చేయడానికి బదులుగా, తమకో, తమవర్గానికో లాభం చేకూర్చుకోడానికి ఎవరికి వారు ప్రయత్నిస్తున్నారు

పారిశ్రామికవేత్తలు ఆందోళన పడుతున్నట్లు చెబుతున్నారు. పరిశ్రమలను జాతీయం చేయడం ప్రారంభమైనందున, తమ పెట్టుబడి ఏమవుతుందో తెలియక వారు చాలా ఆందోళన చెందుతున్నారని చెబుతున్నారు.

"కార్మికులు కూడా చాలా కష్టాలు అనుభవించారు. వారిపట్ల కూడా సానుభూతి చూపవలసిందే. అయితే, ప్రస్తుతం కార్మికులు అవలంబిస్తున్న వైఖరి మొత్తం దేశానికంతటికి అరిష్టదాయక మనడంలో రవంతయైనా సందేహంలేదు."

కార్మికులు ఉత్పత్తిని అధికం చేయడానికిగాని లేదా సమర్థతతో కృషిచేయడానికిగాని తలంపక అధికలాభం పొందడానికి ఇదే తగిన అదునని గ్రహించి, సాధ్యమైనంత ఎక్కువ లాభం పొందడానికి యత్నిస్తున్నారని, విరివిగా సమ్మెలు జరగడానికి ఇదే కారణమని అన్నారు.

సంఘశాంతికి భంగం వాటిల్లనంతకాలం తమ కోర్కెలను సాధించుకోడానికి సమ్మెను సాగించడం ధర్మమేనని, అయితే, మరొకమార్గం లేనప్పుడే సమ్మెకు దిగవలసి వుంటుందని అన్నారు.

పారిశ్రామిక రంగంలో సంభవించే కల్లోలం దేశానికి ఎంతటి ఉపద్రవమో వివరిస్తూ, అది దేశానికే గాక కార్మికులకుకూడా నష్టదాయకమేనని, ఆకస్మికంగా సంఘటనల ద్వారా ముమ్ముందు దేశంలో ఎలాంటిమార్పులు జరగగలవో తాను ఊహించలేనని అన్నాడు.

ఆకస్మాత్తుగా దేశాన్ని కల్లోలితంచేసి, ప్రభుత్వాన్ని చిత్తుచేయడం, అనగా విప్లవం సాగించడంవల్ల అన్ని విషయాలను ఆదినుంచీ ప్రారంభించడానికి వీలుకలిగించగలదు గనుక విప్లవమే సముచితమైనమార్గమని కొందరు భావిస్తూ వుంటారని, కీడులో అది అనేదిలేదని ఆకస్మాత్తుగా విప్లవం సంభవించిన తరువాత గూడా పరిస్థితులు అల్లకల్లోలంగానే వుండగలవుగాని ప్రశాంతంగావుండి అన్ని విషయాలను ఆదినుంచీ ప్రారంభించడానికి వీలుండదని అన్నాడు.

ఆకస్మికంగా జరిగే విప్లవంవల్ల ఒక తరమే పూర్తిగా తల్లక్రిందై పోగలదని ఆ తరువాత అనేకసంవత్సరాలవరకు పురోభివృద్ధి కే అవకాశం వుండబోదని, అంతేకాక రాజకీయ స్వాతంత్ర్యమే పయ్యి కాగలదని, మునుపేమో అనుకొన్నదని. ఇప్పుడే రాజకీయ స్వాతంత్ర్యాన్ని నాశనంచేయకోవలసి వచ్చిందని అన్నాడు

అందుచేతనే ఇప్పుడే రాజకీయ స్వాతంత్ర్యాన్ని కొన్నిపరిమితులవరకే అనుభవిస్తు చిరకాలం శాంతి ననుభవించడమే సముచితం కాదా? అని ప్రశ్నించారు.

ఆకస్మికంగా విప్లవం జరిపి దేశాన్ని పూర్తిగా తల్లక్రిందులు చేయడం విజ్ఞతా స్వభావమైన చర్య కాదని వివరిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ ఇలా అన్నారు.

అందుచేత, పాత కొత్తల మధ్య సంబంధం సన్నిహితత్వం వుండే విధంగా సాధ్యమైనంత వరకు మార్పులనుచేస్తూ ముందుకు సాగిపోతూ వుండడమే మరొక మార్గం. ఎప్పుడు ఏ విధంగా మార్పులు చేయాలన్న విషయమై అనేక అభిప్రాయాలుండవచ్చు. కాని, పాత కొత్తలకు మధ్య సన్నిహితత్వం వుండాలనే ప్రాథమిక సూత్రాన్ని ఆమోదించినప్పుడు అభిప్రాయభేదాలు అంతముఖ్యమైనవికావు."

పరిశ్రమలను జాతీయం చేసేవిషయమై ఆందోళన పడేదానివల్ల తన కెంతమాత్రం నామ్మకముకలుగలేదని, ఎప్పుడునుంచి నానాకొర్యాలయు ఒరిగపడానికి తాను అలవాటుపడివుండడంచేత నానాకార్యాలను వినే కినిమాత్రేమనసు చాలా సంతోషమని, నేటి ప్రపంచంలో నిశ్చింతంనడకు తావులేదని అన్నాడు

"ఎవరో ఒక ఉపన్యాసంలో ఒక విధంగా

జమీందారీ బిల్లుకు గవర్నర్ జనరల్ ఆమోదం

ఆరు వారాలలో లభించగలదని శ్రీ వెంకటరావుగారి ప్రకటన

మద్రాసు, జనవరి 24— మద్రాసు అసెంబ్లీ సమావేశం స్పీకరు శ్రీ శివషణ్ముఖంపిళ్ళె అధ్యక్షతక్రింద నేడు ప్రారంభమైంది

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ బి. ఎస్. మూర్తిగారు జమీందారీ బిల్లునుగురించి అడిగిన ప్రశ్నకు శ్రీ కళా వెంకటరావుగారు సమాధానం చెబుతూ "ఆరు వారాలలో జమీందారీ చట్టం గవర్నర్ జనరల్ ఆమోదం పొందగలదని తాను అనుకుంటున్నానని" అన్నారు.

జమీందారులకు నష్టపరిహారం నగదురూపంలో చెల్లిస్తారా లేక, ప్రోనోటుద్వారా ముట్టచెబుతారా, నగదురూపంలో చెల్లించవలసివస్తే ఆ మొత్తం ఎలా చేకూరుస్తారు, అని శ్రీ మూర్తిగారు అడిగిన ప్రశ్నకు రెవిన్యూమంత్రి సమాధానం చెబుతూ జమీందారీ బిల్లులోని 40-వ క్లాజును సభ్యులు పరిశీలించాలని, అన్నారు. ఆ క్లాజుప్రకారం, పరిస్థితులనుబట్టి ప్రభుత్వం జమీందారులకు నష్టపరిహారం చెల్లించడానికి కొన్ని నిబంధనలు తయారుచేస్తుంది. వాటిని అసెంబ్లీ ఆమోదించవలసి వుంది.

నార్త్ ఆర్కాటు, సేలం, కోయంబత్తూరు, సౌత్ ఆర్కాటు, చెంగల్పట్టు, కడప, రాయలసీమ జిల్లాలలో సంభవించిన [illegible] ప్రాంతాలలో [illegible] [illegible] వారికి సహాయం చేయాలని, [illegible] కమిషన్ పూర్తిగా [illegible] ప్రభుత్వానికి వెంటనే తెలియజేయాలని [illegible] ప్రభుత్వం [illegible] శ్రీ కళా వెంకటరావుగారు మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలియజేశారు.

రాజకీయ బాధితులకు అప్పులు

ప్రభుత్వం భూములు [illegible] రాజకీయ బాధితులకు ఆర్థిక సహాయం చేసే [illegible] ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని, [illegible] ప్రభుత్వం అంతిమ నిర్ణయం చేసిన [illegible] వివరాలు ప్రకటించడం [illegible] రజాఖాన్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ వెంకటరావుగారు చెప్పారు.

కాంగ్రెసు పార్టీ, బలాన్ని హెచ్చించడానికి ప్రభుత్వం డబ్బును మంజూరు చేస్తున్నదని ప్రజలు అనుమాన పడుతున్నారన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ, దానిలో తప్పు ఏమీలేదని జాతికి స్వాతంత్ర్య మొందింటలో పాల్గొన్న వీరులను ప్రపంచంలోని ప్రతిదేశం ఏదోవిధ విధంగా గౌరవిస్తున్నదని. ఇండియాలోని "రాజకీయ బాధితులు అనుభవించిన కష్ట నష్టాలవల్లనే" మిస్టర్ రజాఖాన్ ప్రభృతులు అనుభవిస్తున్నారని కూడా అన్నారు.

శ్రీ పట్టాభిరామయ్య:— రాజకీయ బాధితులకు భూములు ఇవ్వడమంటే: వారికి ఆర్థిక సహాయం చేస్తారని అర్థం నమాధానా?

సమాధానం:— సభ్యునికి అది సబబుగాదు కావచ్చు. కాని దీనివలన చెప్పుకోదగ్గ ప్రయోజనాన్ని మేము సాధించాము.

మిస్టర్ రజాఖాన్:— ప్రభుత్వం సొమ్ము ఈవిధంగా పంచిపెట్టడం మంచిదేనంటారా, లేక ప్రభుత్వానికి అది అనవసరప్రాయ మంటారా?

సమాధానం:— కాంగ్రెస్ ప్రభుత్వం [illegible] పూర్తిగా ప్రభుత్వం రాదని మాకు [illegible] తెలును

మిస్టర్ నలాం:— రాజకీయ బాధితులకు భూములు ఇవ్వాలని ఇచ్చిన దేశం ప్రపంచంలో ఎక్కడ?

సమాధానం:— ఎంతో విజ్ఞానగల అనేకులు ఇచ్చినా దేశాలు వున్నాయి. కాని మనదేశం ఆ దేశం కాదు అని [illegible] ఇస్తున్నాం.

చెప్పినంతమాత్రంచేత ఏదో ఒకటి ఒక విధంగా జరిగినంతమాత్రంచేతనే ఆందోళన-చెందడం సమంజసమా వాస్తవ పరిస్థితులను తెలుసుకొని అందుకు అనుగుణంగా మనం వ్యవహరించాలి. ఆ నుతనమూ పరివర్తనం చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన వైఖరి మార్చుకుంటూ మరల వెనుకకు తిరగవలసిన అవసరం లేకుండా ముందుకు పురోగమిస్తూ వుండాలి. వెనుకకు పెట్టడానికి వెనకా ముందూ చూడడం పెట్టుబడిదారుల వెనక్కు తగ్గుతూ వుండడం ఎవరికీ గౌరవప్రదం కాదు"

ప్రపంచ మంతటా ఆకుతేలం పరివర్తన చెందుతున్న సంఘాన్ని గుర్తించవలసిందిగా ఇప్పటివరకు అమెరికా ప్రెసిడెంట్ ఇంతవరకుండే ఐక్యరాష్ట్ర మార్గాలని చెప్పటం మార్గాదీనావని, చైతన్యవంతమైన ప్రపంచంలో భవిష్యత్తును గురించి ఎవ్వరూ జోస్యం చెప్పలేరని అన్నారు.

తాను విప్లవవాదించి కోరేవాడు పరివర్తనానికి సుముఖుడై లేకపోవడానికి ప్రజల నిర్బంధమని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించే విధానంమీదగాక భవిష్యత్తులో పరిశ్రమలను జాతీయంచేసే యత్నం జరుగగలదని వివరిస్తూ కొన్ని ప్రధాన పరిశ్రమలను అభివృద్ధిచేసేనిమిత్తం, వాటిమీద యాజమాన్యం వచ్చినా అనగా ఆ పరిశ్రమలు ఏకతిరిగి నేపుటకోసం మరొకరి చేతులకోవికి మాత్రం ప్రభుత్వ విధానమని అన్నారు.

ప్రభుత్వం లోగడ నివరించిన పరిశ్రమలలో తప్ప మిగతా పరిశ్రమలను చాలా కాలంవరకు జాతీయం చేయడం అసంభవమని వివరిస్తూ పరిశ్రమలు వ్యక్తుల యాజమాన్యంలో వున్నా లేక ప్రభుత్వం ఆజమాయిషీకింద వున్నా కొన్ని పరిశ్రమలను క్రమబద్ధంగా నడిపించేటట్లు చూడ్డం ప్రభుత్వం కర్తవ్యమని అన్నారు.

ఇండియాలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల పర్యటన

బ్యాంకు వ్యవహారసరళి గురించి మిస్టర్ హోర్ వివరణ

బొంబాయి, జనవరి 23—

"ప్రపంచ బ్యాంకు దానిలో సభ్యత్వంగల దేశాలతో ప్రత్యక్ష సంబంధం వుంచుకుని వ్యవహరిస్తుంది. ఏదేశానికైనా ఋణం కావలసివచ్చినప్పుడు, ఈ బ్యాంకు దానికి లిఖితరూపంగా చేసిన అంశాలమీదనే ఆధారపడక, అది ఋణంకోరిన దేశంలోని పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తుంది అందువలన ఈ ప్రపంచ బ్యాంకు రాయబారులు న్యూఢిల్లీలోని ప్రభుత్వాధికారులతో చర్చించడమే కాక, వారు ఇండియాఅంతటా పర్యటన చేసి, ఇక్కడి రవాణా, వ్యవసాయ, పారిశ్రామిక, సరఫరా, నౌకా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి రంగాలలో పరిస్థితిని సమగ్రంగా పరిశీలిస్తారు." అని మిస్టర్ ఏ. ఎస్. జి. హోర్ (ప్రపంచ బ్యాంకు రాయబారివర్గ నాయకుడు) ఇక్కడి విలేఖరులకు తెలిపినారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇండియాలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకై ప్రపంచ బ్యాంకు ఋణం ఇవ్వాలన్న విషయమై గత సెప్టెంబరులో వాషింగ్టన్‌లో ఈ బ్యాంకు గవర్నర్లబోర్డు సమావేశమైనప్పుడు ఇదివరకే ఇండియా ప్రతినిధులతో చర్చించడం జరిగినది. అంతట ఇండియా ప్రభుత్వంవారు ఇండియాలో పర్యటనకై జనవరినెలలో రావలసిందని ఈ బ్యాంకు ప్రతినిధులను ఆహ్వానించి వున్నారు.

"ఈ బ్యాంకు సాంప్రదాయాలను అనుసరించి ఇండియాలోని పరిస్థితిని బ్యాంకు రాయబారులు సమగ్రంగా పరిశీలించి, ఇండియా ప్రభుత్వంతో చర్చించినమీదటగాని వారు ఇండియాకు ఎంత ఋణం ఇవ్వాలో, అది ఏ నిర్దిష్టప్రయోజనాల నిమిత్తం వ్యయపరచబడాలో నిర్ణయించరు.

"ఈ బ్యాంకువారు ఋణాలుకోరే దేశాలకు దీర్ఘకాలంలో నిర్వహించగల కొన్ని ప్రణాళికలను తెలియజేసి, వాటిలో సత్వరం అమలుజరపడానికి యోగ్యమైన వాటిని ఎంచుకుని, వాటికి ఋణాలు కోరవలసిందని సూచిస్తారు. ఇతర ప్రణాళికలకు ఏర్పాట్లన్నీ పూర్తి అయినమీదట వాటి విషయమై ఋణాలు కోరవచ్చు. ఎన్నో సంవత్సరాలు గడిచినమీదటగాని, అమలుజరపడానికి సాధ్యపడని ప్రణాళికలపై ముందుగా ఋణంచేసి వడ్డీఖర్చులు భరించడానికి ఏదేశమూ ఇష్టపడదు.

ఆసియా విషయంలో శ్రద్ధ

"ఇప్పటివరకు ప్రపంచ బ్యాంకు యూరప్‌లోని రాజ్యాలకే ఋణాలిచ్చినమాట వాస్తవమే. అంత మాత్రాన, అభివృద్ధి చెందవలసిన ఇతరదేశాల విషయంలో ఈ బ్యాంకు శ్రద్ధచేయడంలేదని భావించకూడదు.

"యూరప్‌లోని దేశాలు ముందుగా ఈ ...

...

(ఈ బ్యాంకుకు రైల్వే వ్యవహారాలలో సలహాదారు) వచ్చే మంగళవారంనాటికి న్యూఢిల్లీకి చేరుకుంటారు. తదనంతరం ఈ రాయబారులు ఇరిగేషన్ విషయంలోకూడా తమ సలహాదారును రప్పించనున్నారు. ఈ రాయబారులు సోమవారం ఉదయం ఢిల్లీకి వెడతారు.

నేతాజీకి సమోవాకాలు

ఊరూర, వాడవాడ జన్మదినోత్సవం

జాతియ సమైక్యతా విచ్ఛిత్తికి దుష్టయత్నాలు సాగుతున్న ప్రస్తుత సమయంలో సుభాష్‌బోస్ సందేశం మరింత శిరోధార్యమని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 23—

భారతజాతి సమైక్యతకు నేతాజీ చిహ్నమని, జాతి సమైక్యతను విచ్ఛిన్నం చేయడానికి విభిన్న శక్తులు కృషిచేస్తున్న ప్రస్తుత సమయంలో ఆయన సందేశాన్ని సంస్మరించడం అత్యావసరమని హెచ్చరిస్తూ శ్రీ సుభాస్ చంద్రబోస్‌కు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు జోహారు లర్పించారు.

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ 53 వ జయంత్యుత్సవ సందర్భంగా నేటి సాయంత్రం రామలీలా మైదానంలో చాలా పెద్దసభ జరిగింది ఈ సభలో పండిట్ నెహ్రూకూడా పాల్గొనవలసి వున్నది. కాని, సభకు రాజాలకపోయినందున ఈ విధంగా పండిట్ జీ సందేశం పంపారు.—

"నా చిరమిత్రుడు, సహచరుడు, భారతమాత పుత్రరత్నము అయిన నేతాజీ సుభాస్‌చంద్రబోస్ సంస్మరణకు ఏర్పాటుచేయబడిన ఈ సభలో స్వయంగా పాల్గొనాలని నేను అనుకున్నాను. కాని, అది సాధ్యపడలేదు.

"మాతృదేశ దాస్యశృంఖలాల విచ్ఛిత్తికై అనవరతం ఆవేశంతో, ఆవేగంతో ఆయన కృషిచేశారు. ఎంతటి ప్రమాదాలనైనా సరకుచేయక మాతృదేశ సేవకే జీవితాన్ని అంకితంచేసి, అన్య మెరుగకుండా కృషిచేశారు.

వీటన్నింటికంటె భారతజాతి సమైక్యతకు నేతాజీ చిహ్నమైనారు. జాతి సమైక్యతా విచ్ఛిత్తికి విభిన్న శక్తులు తీవ్రంగా కృషిచేస్తున్న ఈ సమయంలో ఆయనను, ఆయన సందేశాన్ని సంస్మరించడం సముచితం. ఓర్పుతో, అహోరాత్రులు, భారతజాతి సమైక్యతా సాధనకు కృషిచేయడం ద్వారామాత్రమే విత్యపురోభివృద్ధిచెందుతూ మన మాతృదేశం శక్తిసమన్వితమై వెలయగల స్థితి చేకూర్చగలం."

నేతాజీ జయంత్యుత్సవ సందర్భంగా నేడు లాల్‌ఖిల్లాపై జాతియపతాకా రోహణోత్సవం, పతాకవందనం జరిగింది. ఉదయం పతాకోత్సవంతో ప్రారంభమైన జయంత్యుత్సవం సాయంత్రం రామలీలా మైదానంలో మిస్టర్ షా నవాజ్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభతో పూర్తి అయింది.

కలకత్తాలో

నేతాజీ 53 వ జన్మదినోత్సవం నేటి ఉదయం కలకత్తాలో జరిగింది. పశ్చిమ బెంగాలు కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయపతాక ప్రతిష్ఠాపన, ప్రభాతభేరీలు జరిగినవి. గవర్నరు డాక్టర్ కైలాసనాథకట్జూ పతాక ప్రతిష్ఠాపన చేశారు. సాయంకాలం ఊరేగింపులు జరిగినవి. ఈ సందర్భంలో జరిగిన సభలో గవర్నరు శ్రీ కైలాసనాథ ...

...

హౌరా టౌన్ హాలులో నేతాజీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ నేతాజీ జన్మతహా నాయకుడని శ్రీ తుషార్‌కాంతి ఘోష్ అన్నారు. బెంగాలీలకు విశిష్టత చేకూర్చిన ఆవేశం, ఉత్సాహం ఆయనలో మూర్తీభవించి వుండడంచేతనే ఆయన భారత యువకులకు ఆరాధ్యదైవం కాగలిగినాడనికూడా ఈ సందర్భంలో శ్రీ ఘోష్ అన్నారు.

బొంబాయిలో

నేతాజీ జయంత్యుత్సవ సందర్భంగా బొంబాయి కాంగ్రెసు యాజమాన్యాన జరిగిన సభకు బొంబాయి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్ అధ్యక్షత వహించి, నేతాజీ ధైర్య సాహసాలను వివరించి అనేక యుగాలవరకు భారత ప్రజానీకం ఆయనకు జైహో వ్వలర్పిస్తూ వుండగలదని అన్నారు.

నగరమంతటా శృంగారంగా అలంకరించబడింది వీధులలో అనేక ప్రాంతాలలో "నేతాజీ గేట్సు" ఏర్పాటు చేయబడినవి.

శ్రీ పాటిల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆజాద్ హింద్ ప్రభుత్వం ప్రచారశాఖ మంత్రిగా పనిచేసిన శ్రీ యస్. ఎ. అయ్యర్ మాట్లాడుతూ ఇండియా విజయంపట్ల ఆయనకుగల విశ్వాసమే ఆయనకు అత్మవిశ్వాసాన్ని చేకూరుస్తూవుండేదని అన్నారు.

గాంధీజీ వివలెనే నేతాజీనికూడా యుగయుగాలవరకు భారతావని విస్మరించజాలదని వివరిస్తూ ఆయన సంస్మరణకో స్వాతంత్ర్య రక్షణకు భారతజాతి దీక్షాకంకణబద్ధం కాగలదని అన్నారు.

జమైత్ ఉలేమా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ అజీజ్ బీహారీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పిపాసతో ఆయన హృదయం మండిపోతూ వుండిందని, ఆయన ఆవేశమే తుదకు ఆయన చేసిన కార్యాలకు ప్రధాన ప్రాతిపదికయని అన్నారు.

బొంబాయి షెరీఫ్ జోఖం అల్వా మాట్లాడుతూ ఢిల్లీ పేరుమార్చి, దాన్ని "నేతాజీనగర్" అని వ్యవహరించడమే నేతాజీకి దివ్యసంస్మృతి కాగలదని అన్నారు.

కటక్‌లో

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ జన్మించిన జానకి ...

...

సిమ్లాలో

అలహాబాద్‌లో

గౌహతిలో

డాక్టర్ రాయ్

...

తాను పర్యటన చేసిన దూరప్రాచ్య దేశాలన్నింటిలోను నేతాజీ సుభాస్‌చంద్రబోస్‌పైగల గౌరవాభిమానాల వివరిస్తూ సకల ప్రపంచంలోను ఇండియాకు విశిష్టస్థానాన్ని చేకూర్చినవాడు నేతాజీయేననికూడా శ్రీ వినోదపాల్ అన్నారు.

నేతాజీ సజీవుడేనా?

మధుర, జనవరి 23—

నేటి సాయంత్రం నేతాజీ జయంత్యుత్సవ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, సుభాస్ చంద్రబోస్ సజీవుడేనని, ఇప్పటికీ ఆయనతో తాను ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నానని శ్రీ యు. ముత్తు రామలింగ థేవార్ అన్నారు.

ఢిల్లీలో జరిగిన సభకు అధ్యక్షతవహించి ఉపన్యసిస్తూ నేతాజీ నేటికీ సజీవుడేనని తన అంతరాత్మ ప్రబోధిస్తున్నదని, అయితే, తన విశ్వాసానికి సాక్ష్యాధారం లేదని, అయినప్పటికీ ఏనాటికైనా ఆయన తిరిగి వచ్చి మనకు నాయకత్వం వహించగలడని తాను విశ్వసిస్తున్నానని మేజరు జనరల్ షా నవాజ్ ఖాన్ అన్నారు.

భాషారాష్ట్ర నిర్మాణానికి గడువు నిర్ణయించాలి

మహారాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం

పూనా, జనవరి 22—

మహారాష్ట్ర కాంగ్రెస్ సంఘం నేడిక్కడ శ్రీ బి. ఎస్. హీరే అధ్యక్షతన సమావేశమై బొంబాయిరాష్ట్రంతోపాటుగా సంయుక్తమహారాష్ట్ర నిర్మాణం జరిగితీరాలని పునరుద్ఘాటిస్తూ ఒక తీర్మానం చేసింది.

ధార్ కమిటీ తనకు నిమిత్తంలేని విషయాలనుకూడా పరిశీలించి, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమే తగదని సిఫారసు చేసినందుకు, తనకు నిర్దేశించబడిన విషయాలనేకాక, అన్య విషయాలను గురించికూడా సూచన లిచ్చినందుకు ఆ కమిటీని ఈ తీర్మానం ఖండించింది.

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని జయపూర్ మహాసభ పునరుద్ఘాటించినందుకు, ఈ విషయాన్ని పరిశీలించే నిమిత్తం అగ్రనాయకులతో ఒక సంఘాన్ని నియమించినందుకు హర్షం తెలుపుతూ, భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణం ఫలానా తేదీలోగా జరగగలదని గడువు యేర్పరచాలని కాంగ్రెస్ సంఘం కోరింది.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

"సౌరాష్ట్రానికి జామ్‌నగర్ ముఖ్యపట్టణం కావాలి"

సర్దార్ పటేల్‌కు జామ్‌నగర్ పౌరుల విజ్ఞప్తి

జామ్‌నగర్, జనవరి 23—

జామ్‌నగర్ పౌరులు సర్దార్ పటేల్‌వద్దకు నేటి సాయంకాలం రాయబారంవెళ్లి, జామ్ నగర్‌నే సౌరాష్ట్రానికి ముఖ్యపట్టణంగా ఎంచుకోవలసినకారణాలను వివరిస్తూ, ఒక మెమోరాండమును సమర్పించారు. అప్పుడు జామ్‌నగర్ ప్రధాని, ...

...

మార్వార్‌లో సర్దార్ పటేల్‌కు సమ్మానం

...

సోమనాథ దేవాలయ పునరుద్ధరణ యత్నం

దర్మకర్తల సంఘస్థాపనకు సర్దార్ పటేల్ కృషి

...

పండిట్ నెహ్రూ మధ్యవర్తిత్వం

"రష్యా-యూరప్‌ల విభేదాల పరిష్కారానికి అత్యావసరం"

బ్రిటిష్ ప్రముఖుని సూచన

వాషింగ్టన్, జనవరి 22—

పశ్చిమ యూరపియన్ రాజ్యాలకు, రష్యాకు మధ్యగల అభిప్రాయభేదాలను పరిష్కరించడానికి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను మధ్యవర్తిగా వ్యవహరించవలసిందిగా ఆహ్వానించాలని "వాషింగ్టన్ పోస్ట్" పత్రికలో నేడొక లేఖ ప్రకటింపబడింది. ఈ లేఖను లండన్‌నుంచి మిస్టర్ జార్జి బిలాయి కిన్ వ్రాశారు. ఈయన చాలాకాలం రష్యాలో పత్రికా విలేఖరిగా పనిచేశారు.

ఆయన ఇంకా ఇలా వ్రాశారు:—

జనరలిజ్మో స్టాలిన్‌ను కలుసుకోలేనని ట్రూమన్ ప్రకటించారు. జనరలిజ్మో స్టాలిన్‌కు ఇప్పుడు 70 వ సంవత్సరం. కాగా, ఈ వయస్సులో ఆయన ప్రెసిడెంట్ ట్రూమన్ దగ్గరకు వెళ్లే అవకాశంలేదు.

"కనక సమాన ప్రతిపత్తి, సునిశ్చిత మేధాశక్తి కలిగిన మధ్యవర్తి కృషిద్వారా నిర్మొహమాటమైన చర్చలతో విభేదాల పరిష్కారావకాశం వున్న ఆశ కనిపిస్తున్నది"

"నాగరిక ప్రపంచ పురోభివృద్ధికిగాను చిన్న పెద్ద రాజ్యాల ప్రధాన మంత్రులందరూ కలిసి మిత్రరాజ్యాలలోని పెద్ద జనాభాకు, అధునాతన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించే మిత్రరాజ్య సభ్యుని మధ్యవర్తిత్వం కోరడానికి ఇదిసమయం కాదా? ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ 30 కోట్ల ప్రజలకు నాయకుడు శాంతిని కోరుతున్న ప్రజానీకానికి ప్రతిబంధకంగా కనుపిస్తున్న నాయకులుగా వివిధదేశాల నాయకుల మధ్యవున్న విభేదాల పరిష్కారానికి ఆయన అర్హుడు."

మార్చి 6 వ తేదీన అంబాలాలో తూర్పు పంజాబు యూనివర్సిటీ తొలి కాన్వొకేషన్ జరుగుతుంది. ఈ సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు "లా" బిరుదు సమర్పించ బడగలదు.

గాంధి స్మారకనిధి

చెన్నరాష్ట్ర ప్రభుత్వోద్యోగుల విరాళం

మద్రాసు, జనవరి 23—

...

డాక్టర్ రాజేన్‌బాబు

నాగపూర్, జనవరి 22—

...

ప్రత్యేకరాష్ట్రంగా చెన్నపురి నిర్మాణం

అగ్రనాయకులసంఘం నిర్ణయిస్తే ప్రతిఘటిస్తాను. శ్రీ ముత్తురంగ మొదలియార్ ప్రగల్భాలు

మద్రాసు, జనవరి 24—

చెన్నపురిని చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా నిర్మించాలని రాష్ట్రపతి భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ఇటీవలె చేసిన ప్రకటనకు సంతాపం తెలుపుతూ శ్రీ సి. ఎన్. ముత్తురంగ మొదలియార్ నిన్న ఉదయం వాషర్‌మన్‌పేటలో జరిగిన ఉత్తర మద్రాసు కాంగ్రెస్ ప్రచారకుల మహాసభలో ఉపన్యసించారు.

చెన్నపురిని ప్రత్యేక రాష్ట్రంగా నిర్వరచాలనే అగ్రనాయకుల సంఘం నిర్ణయించేపక్షంలో తమికులు మిన్నకుండరని వక్కాణించారు.

శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం పతాకప్రతిష్ఠాపనోత్సవం జరిపిన సందర్భంలో జాతీయపతాక ప్రతిష్ఠను గురించి ప్రసంగించారు. శ్రీ పి. ఎమ్. లింగేశన్ పభ్యులకు స్వాగతం చెప్పారు.

దేశం ఆర్థికాభివృద్ధికి కృషి చేయడంలో ప్రభుత్వానికి చేయూత నివ్వవలసిందిగా ప్రజానీకానికి డాక్టర్ ఎన్. గురుపాదం (మద్యనిషేధ శాఖామంత్రి) విజ్ఞప్తిచేశారు.

గాంధీజీ చిత్రపటాన్ని శ్రీ ఎన్. ఎన్. వరదాచారి ఆవిష్కరించారు. ...

"భాషాప్రయుక్తంగా దేశవిభజనపై అగ్రనాయకుల ప్రకటనలు ఆంధ్రరాష్ట్ర సమస్యకు వర్తించవు"

గాంధి జాతీయ స్మారకనిధికి విరాళాల సేకరణ నిమిత్తం కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలలో పర్యటనచేసిన సందర్భంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు ఆచార్య రంగా ప్రకటన

విజయవాడ, జనవరి 26—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు తూర్పు కృష్ణాజిల్లా పర్యటన ముగించుకొని విన్నరాత్రి విజయవాడకు వచ్చారు. ఆయన తూర్పు కృష్ణాలో కైకలూరు, గుడివాడ, గుళ్లపల్లేరు, పెడన, బందరు, కొరిమెళ్ళ, పెదముత్తేవి, మువ్వ, కొడాలి, చల్లపల్లి, కోడూరు గ్రామాలలో పర్యటన చేశారు.

గాంధీ జాతీయ స్మారకనిధికి రు 17,048-4-9 వసూలు అయినవని ఆయన తెలియజేశారు.

బందరు, పెడన, చల్లపల్లి, మున్నగు గ్రామాలలో ఆయన బహిరంగసభలలో ఉపన్యసించారు. పర్యటనలో శ్రీ రంగాగారితోకూడా శ్రీయుతులు మాగంటి అంకినీడు (జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు), కృష్ణమూర్తి (జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి), కామినేని వెంకటప్పయ్య (జిల్లా గాంధిజాతీయ స్మారకనిధి సంఘాధ్యక్షుడు) గార్లు ఉన్నారు.

చల్లపల్లిలో జరిగిన సభలో ఆచార్య రంగాగారు ప్రసంగిస్తూ ఆంధ్రదేశంలోని కిసాన్ ఉద్యమంలో చల్లపల్లి ప్రజలు ప్రముఖపాత్ర నిర్వహించారని ప్రశంసించారు. ...

గుడివాడలో

...

బందరులో

...

పెడనలో

ఆచార్య రంగాగారు గాంధీ స్మారకనిధి వసూలు సందర్భంలో ఈ గ్రామానికి 18 వ ...

పెనముక్కలో

...

పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటన

...

భీమవరంలో

...

విస్సాకోడేరులో

...

తూర్పు గోదావరిజిల్లాలో పర్యటన

...

నిడదవోలులో

...

కాకినాడలో

...

ఆలమూరులో

...

బందరులో శ్రీ ప్రకాశం పంతులుగారికి సన్మానం

...

"అభినవ యుగంధర" శ్రీ కళా వెంకట్రావుగారు

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి ప్రశంస

రాజమండ్రి, జనవరి 20—

అఖిలిండియా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు, శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు (ఎం. ఎల్. ఎ), శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గార్లతో నేటి ఉదయం మెయిలులో మద్రాసునుండి ఈ పట్టణానికి వచ్చిన సందర్భంలో ఆయనకు అఖండ స్వాగతమివ్వబడింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు, కార్యదర్శి శ్రీ దూడ వీరాస్వామి రెడ్డిగారు శ్రీయుతులు మాన్ని నరసన్న, పిడుగొండ రామారావు, మామిడి అప్పారావు మంచిరాజు చంద్రశేఖరం, మద్దూరి హనుమంతరావు, యం. వెంకటకృష్ణ, పి. ప్రకాశరావు, పి. వి. శేషాద్రి, దంటు కృష్ణమూర్తి, టి. రామశేషుగార్లు మున్నగు పురప్రముఖులు శ్రీ వెంకట్రావుగారికి స్వాగతమిచ్చి ఆయనను పుష్పమాలాలంకృతుని చేశారు.

తదుపరి మునిసిపల్ ఆఫీసులో సన్మానసభ ఏర్పాటు చెయ్యబడ్డది. మునిసిపాలిటీవారు సమర్పించిన సన్మానపత్రంలో ఆంధ్రదేశంలోని వివిధ వర్గాలవారి ఐక్య సఖ్యతను కుదుర్చడానికి పూనుకోవలసిందిగా కోరారు. సన్మాన పత్రానికి శ్రీ వెంకట్రావుగారు సమాధానం చెబుతూ ఈ విధంగా తెలియజేశారు.

"మనకు స్వరాజ్యం వచ్చిందేకాని అందువల్ల సాధారణ మానవునికి కలుగవలసిన సౌఖ్యం కలగలేదు. బాపూజీ మరి పదేండ్లు బ్రతికివుంటే పరిస్థితులు బాగుపడేవేమో. ఆర్థిక సముద్ధరణ కోసం ఉత్పత్తిని మనం అభివృద్ధి చేసుకోవాలి. ..."

రైతులకు ఎరువుల సప్లయి

ప్రభుత్వానికి చీరాల రైతుల విజ్ఞప్తి

...

రైల్వే సమ్మె జరగబోదని శ్రీ సంతానం ఆశాభావం

ఫెడరేషన్ ప్రతినిధులతో తిరిగి మార్చినెలలో మంతనాలు జరుగవచ్చునని వివరణ

మద్రాసు, జనవరి 23 —

ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేటి సాయంత్రం యిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, రైల్వేపనివారలు సమ్మెకు పూనుకోబోరనే తాను ఆశిస్తున్నాననీ, మార్చినెలలో మొదటివారం గడచినపిమ్మట ఆలిండియా రైల్వేపనివారల ఫెడరేషన్‌తో తిరిగి చర్చలు కొనసాగగలవనీ పేర్కొన్నారు.

కరువు భత్యం విషయంలో ఇండియా ప్రభుత్వము తన నిర్ణయాన్ని ఈ వరకే ప్రకటించింది. ఇప్పట్లో తన ఆర్థిక పరిస్థితి ఎంతవరకు ఇవ్వడానికి వీలవుతుందో అంత మొత్తాన్ని ఇండియా ప్రభుత్వం మంజూరు చేసిందనికూడా ఆయన వక్కాణించారు.

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నాడార్, మద్రాసు ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ భక్తవత్సలం, ఎం. ఎస్. ఎమ్. రైల్వే జనరల్ మేనేజర్ మిస్టర్ డబ్ల్యు. డి. డబ్ల్యు. రైట్, శ్రీ మోటూరి సత్యనారాయణగారు (దక్షిణ భారత హిందీ ప్రచారసభ) మీనంబాకం విమానాశ్రయంలో సంతానంకు స్వాగత మిచ్చారు.

శ్రీ సంతానం దక్షిణభారత హిందీప్రచార సభ అతిథిగా విడిది చేస్తున్నారు. పెక్కుమంది మిత్రులు ఆయనను సందర్శించారు. కొంత సేపు ఆయన శ్రీ కె. కామరాజనాడార్‌తో సంభాషించారు. బహుశా, చెన్నరాష్ట్రంలోని రైల్వే సమ్మె విషయమై వారు మాట్లాడివుండవచ్చు.

పత్రికా ప్రతినిధులలో పరిచితులైన పెక్కుమందిని పలకరిస్తూ తన ప్రయాణం సుఖంగానే జరిగిందని శ్రీ సంతానం వక్కాణించారు. మద్రాసు ప్రభుత్వ ప్రతినిధులను, ఎం. ఎస్. ఎమ్; ఎస్. ఐ. ఆర్. రైల్వేల జనరల్ మేనేజర్లను కలిసి, రైల్వే సమస్యలపై — ముఖ్యంగా చెన్నరాష్ట్రానికి సంబంధించినంత వరకు — చర్చించగలనని, ఆయన తెలియజేశారు.

ఇండియా ప్రభుత్వం రవాణా శాఖకు, ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్‌కు మధ్య సంతృప్తికరమైన పరిష్కారమేమైనా కుదిరిందా అని విలేఖరులు ప్రశ్నించగా, వేతన నిర్ణాయకసంఘం చేసిన సిఫారసులను అమలు జరపడానికి సంబంధించిన తక్కిన విషయాలను గురించి సంతృప్తికరంగా చర్చలు కొనసాగిన వి. ఏ విషయాన్ని అయినా స్థాని వాగోగులను పరిశీలించడం మాత్రమే ప్రభుత్వ విధానమని ఫెడరేషన్ నాయకులకు విశ్వాసం కుదిరినట్లు అభిప్రాయపడుతున్నానని శ్రీ సంతానం సమాధానమిచ్చారు.

కన్యాకుమారి అగ్రానికి రైలుమార్గం

"తిరునెల్వేలినుంచిగానీ, తిరువేంద్రం నుంచిగానీ కన్యాకుమారి అగ్రానికి రైలుమార్గాన్ని నిర్మించాలని కొంతకాలం క్రిందట ఒక ప్రతిపాదన చేయబడింది. అనతికాలంలో ఈ ప్రతిపాదనను అమలుపరచే ప్రయత్నమేదైనా వున్నదా" అన్న ప్రశ్నకు సంతానం జవాబుచెబుతూ, అట్టి ప్రతిపాదన జరిగినట్లు తనకు తెలియదన్నీ, కానీ, మద్రాసు ప్రభుత్వం ఆ విషయమై పట్టుదల చూపేటట్లయితే తాను ఆ ప్రతిపాదనను తప్పక పరిశీలించగలననీ, ప్రస్తుతం కన్యాకుమారి అగ్రానికి చక్కని రోడ్డుమార్గాలు వున్నవని, ఆ ప్రాంతానికి మోటారుకార్లలో వెళ్ళడం ప్రయాణీకులకు ఎక్కువ వుల్లాసకరంగా వుంటుందనీ అన్నారు.

దేశంలోని అన్ని రైల్వేలకు ఒకే "గేజ్"ను (మీటర్‌గేజి బ్రాడ్‌గేజి లేకుండా) త్వరలో యేర్పాటుచేసే ప్రయత్నమేమైనా వున్నదా అన్న ప్రశ్నకు ఆయన జవాబుచెబుతూ, అది చాలా ఆదర్శప్రాయమైన ప్రతిపాదనేననీ, కాని, ఆర్థిక దృష్ట్యాచూస్తే ఇప్పట్లో అది పూర్తిగా అసంభావ్యమైన విషయమనీ వుద్ఘాటించారు.

రైల్వేల అభివృద్ధికి విస్తృత ప్రణాళికను ఏదైనా ప్రభుత్వం తలపెట్టనున్నదా అన్న ప్రశ్నకు శ్రీ సంతానం జవాబుచెబుతూ డార్జిలింగ్ గుండా అస్సాంకు క్రొత్తగా రైలుమార్గం నొకటి నిర్మించబడుతున్నదనీ, నిర్మాణం పూర్తయినప్పుడు ఇండియన్ యూనియన్‌లోని తక్కిన ప్రాంతాలనుండి అస్సాంకు వెళ్ళగోరేవారు తూర్పు బెంగాల్ ద్వారా ప్రయాణించవలసిన అవసరం తప్పుతుందని అన్నారు.

కచ్‌లోని కండ్లారేవును అభివృద్ధిపరచడానికి కూడా ఇండియా ప్రభుత్వం పూనుకొంటున్నదనీ, అప్పుడు బొంబాయిలో రాకపోకల రద్దీ తగ్గిపోగలదనికూడా ఆయన వక్కాణించారు.

ఇంజన్‌ల నిర్మాణం

రైల్వే ఇంజన్‌లను నిర్మించే ఫ్యాక్టరీ ఎప్పటి నుంచి వుత్పత్తిని ప్రారంభిస్తుందనే ప్రశ్నకు శ్రీ కె. సంతానం ఇలా సమాధానమిచ్చారు.

"పశ్చిమ బెంగాల్‌లో అసాంసల్ వద్ద మిహిజంలో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పాలని నిర్ణయించబడింది. మొదట్లో అనుకున్న ప్రకారం ఈ రోజునే — జనవరి 28 వ తేదీన ఈ ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరగవలసివున్నది. కాని, శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఇతర కార్యక్రమాలలో నిమగ్నులై వున్నందువల్ల ఇది వాయిదా వెయ్యబడింది. ఏమైనా 1950 వ సంవత్సరానికి ఈ ఫ్యాక్టరీ పని ప్రారంభించవచ్చు. ప్రారంభంలో ఇంజన్ లు ముక్క భాగాలు తయారు చెయ్యబడతాయి. 4, 5 సంవత్సరాలు గడిచేసరికి ఇండియాకు అవసరమైన అన్ని ఇంజన్‌లను — బ్రాడ్ గేజి, మీటర్‌గేజిల ఇంజన్‌లను — ఈ ఫ్యాక్టరీ వుత్పత్తి చెయ్యగలుగుతుంది"

హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ దాదాపు వంద రైలుపెట్టెలను నిర్మించిందనికూడా ఆయన తెలియజేశారు.

ఈ పెట్టెలలో ఒకదానిని రేపు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌నుంచి బయలుదేరగల గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు తగిలించడానికి ఎం. ఎస్. ఎమ్. రైల్వే అధికారులు యేర్పాటుచేశారని ఒక పత్రికా విలేఖరి తెలియజేశారు.

"రెండవ తరగతి ప్రయాణీకులకు నిద్రపోవడానికి తగు సౌకర్యంలేకుండా పోతున్నదని ఫిర్యాదులు వినవస్తున్నాయి. ప్రభుత్వం ఏమి చర్య తీసికోనున్నది?" అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ రెండవ తరగతి ప్రయాణీకులు నిద్రించడానికి తగు సౌకర్యం కల్పించవలసిందే ననీ, దూర ప్రయాణాలుచేసే రెండవ తరగతి ప్రయాణీకులకు మాత్రం అవసరమైనన్ని బెర్తులను రిజర్వు చెయ్యాలని రైల్వేలకు వుత్తరువులు యివ్వబడ్డాయనీ ఆయన అన్నారు.

రైల్వేల రవాణాలో ఏయే సరకులకు ప్రాధాన్యమివ్వాలనే విషయమై నిర్ణయించే నిమిత్తం మద్రాసులో లోగడ నెలకొల్పబడిన సంస్థను రద్దుచేసి ఆ కార్యకలాపాన్ని ఎం. ఎస్. ఎమ్. రైల్వే అధికారులకు అప్పగించే విషయమై ప్రభుత్వం పర్యాలోచన జరుపుతున్నదని ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ సంతానం వచించారు.

"గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌వలె దీర్ఘ దూరం వెళ్ళే రైళ్ళలో జనసమ్మర్దాన్ని తగ్గించే నిమిత్తం "డూప్లికేటు ట్రెయిన్స్"ను నడుపుతారా?" అన్న ప్రశ్నకు బదులు చెబుతూ ఢిల్లీనుంచి చెన్నపురికి డూప్లికేట్ ట్రెయిన్‌ను నడపడం ప్రభుత్వానికి లాభసాటికాదనీ జనసమ్మర్దం ఎక్కువగా వుండే ప్రాంతాలలో — ఢిల్లీ ఆగ్రాల మధ్య, మద్రాసు బెజవాడల మధ్య అదనంగా రైళ్ళను నడిపే విషయమై మాత్రం తాము ఆలోచించ గలమనీ అన్నారు.

మద్రాసు హార్బర్‌ను దక్షిణదిశగా విస్తరిల్లజెయ్యాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలుపరచనున్నదా అని ఒక పత్రికా విలేఖరి ప్రశ్నించగా, మద్రాసు ప్రభుత్వంతో తాను ఈ విషయంగురించికూడా చర్చించనున్నానని శ్రీ సంతానం జవాబిచ్చారు.

ఎం. ఎస్. ఎమ్. రైల్వే అధికారులను, మద్రాసు మంత్రులను ఆయన రేపు కలుసుకొంటారు. మరణసుంకాల బిల్లు పరిశీలనకై నియమించబడిన సెలెక్టు కమిటీఉపసంఘం సమావేశం శ్రీ అల్లాడికృష్ణస్వామి అయ్యర్ గృహంలో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశమౌతుంది. శ్రీ సంతానం ఆ సమావేశానికి హాజరవుతారు. సాయంత్రం 5-30 గంటలకు మూడవతరగతి ప్రయాణీకుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తారు.

జనవరి 25 వ తేదీ సాయంత్రం శ్రీ కె. కామరాజ నాడార్‌తో కలిసి ఆయన చెంగల్‌పట్ వెళ్తారు. అనంతరం వారుభయులు తిరుచునాపల్లి వెడతారు.

"దేశ శ్రేయస్సును ఉపలక్షించండి"

కార్మికులకు శ్రీ సంతానం ఉద్బోధ

మద్రాసు, జనవరి 24 —

కార్మికులు తాము దేశ భక్తులైన పౌరులమనీ, దేశ శ్రేయస్సును వుపలక్షించడమే తమ కర్తవ్యమనీ గుర్తించి, తదనుగుణంగా ప్రవర్తించాలని ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేటి సాయంత్రం 30 కార్మిక సంఘాలవారు శ్రీ కె. కామరాజ నాడార్‌ను సన్మానించిన సందర్భంలో ప్రసంగిస్తూ వుద్బోధించారు. వర్కింగ్ కమిటీసభ్యుడుగా శ్రీ కామరాజ్ నియమించబడిన సందర్భంలో ఈ సన్మానం జరిగింది. మద్రాస్ ప్రధాని శ్రీ ఓమండూర్ రామస్వామిరెడ్డియార్, శ్రీ కళా వెంకటరావుగారు అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ కె. జి. మీనన్, లేబర్ కమీషనర్ శ్రీ సి. జి. రెడ్డి ప్రభృతులు ఈ సభకు హాజరైనారు.

తమిళనాడు కాంగ్రెస్ సంఘం కార్మిక శాఖా కార్యదర్శి శ్రీ ఆర్. వెంకటరామన్ శ్రీ కామరాజ నాడార్‌కు, శ్రీ కళా వెంకటరావుగారికి స్వాగతం చెబుతూ, చెన్నరాష్ట్రంలో అనవసరంగా సమ్మెలు జరగకుండా నివారించబడినవనీ, పారిశ్రామిక వివాద విచారణ సంఘాలను పూర్తిగా వుపయోగించుకోవడం జరిగిందనీ ఉద్ఘాటించారు. కార్మికుల విషయం వర్కింగ్ కమిటీలో ఎప్పుడు ప్రస్తావనకువచ్చినా, శ్రీ కామరాజనాడార్ కార్మికుల పక్షాన మాట్లాడగలరనే తాను ఆశిస్తున్నట్లుకూడా ఆయన అన్నారు.

శ్రీ గురుమూర్తి మాట్లాడుతూ, కాంగ్రెస్ పతాకచ్ఛాయన కార్మికులను సమీకరించి, ఇతర పక్షాలదుర్బోధలకు వారులోనుగాకుండా చేసినందుకు శ్రీ నాడార్‌కు ధన్యవాదాలు అర్పించారు.

అన్ని కార్మిక సంఘాలవారు శ్రీ కామరాజ నాడార్‌ను సన్మానించడం చూస్తేనే ఆయనపట్ల వారికి ఎంత విశ్వాసమున్నదో తెల్లమవుతున్నదని చెబుతూ శ్రీ కె. సంతానం ఇంకా ఇలా అన్నారు.

దేశంలో నూటికి 95 వంతులమంది కార్మికులే. దురదృష్టవశాత్తు, తమ స్వప్రయోజనాలను మాత్రమే చూచుకొంటూ, దేశ శ్రేయస్సును వుపేక్షించే ప్రవృత్తి నేడు కార్మికులలో అధికమౌతున్నది. తమపైగల గురుతర బాధ్యతలను వారు విస్మరిస్తున్నారు.

"విదేశాలలోని కార్మికుల పరిస్థితులు చాలా బాగున్నమాట నిజం. మన దేశంలోకూడా కార్మికులకు అట్టి సౌఖ్యాలన్నీ ఒనగూడవలసిందే. కాని, అర్థాంతరంగా ఆ కార్యం నెరవేరాలంటే సాగేది కాదు. ఓపిక పట్టాలి. కృషి చెయ్యాలి. ఉత్పత్తిని పెంచాలి. దేశ సౌభాగ్యం అధికం కావాలి. అప్పుడే కార్మికులకు అన్నీ అమరుతవి.

"పరిశ్రమలను జాతీయంచేస్తే ఈ చిక్కులు తీరిపోవునుకదా, అని అంటారు. కాని, పరిశ్రమలను జాతీయంచేసిన సందర్భాలలోకూడా ఎక్కువ మార్పు కనబడడంలేదు. రైల్వేలపై ఇప్పుడు ప్రభుత్వమే యాజమాన్యం వహిస్తున్నది. రైల్వే పనివారలు ఎట్టి వాంఛితాలను తెలియపరచినా రైల్వేలు దేశ ప్రజల సొత్తు అనే మాటను విస్మరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. రైల్వేలకు రేపు నష్టంవస్తే ఎవరు భరించేది? ప్రభుత్వానికీ, కార్మికులకు పోయేదేమీ లేదు — నష్టపోయేది ప్రజలు.

"కార్మికులు ముందు తాము దేశభక్తులైన పౌరులమనేవిషయాన్ని గుర్తించాలి. దేశ శ్రేయస్సును వుపలక్షించి కృషిచెయ్యాలి. ఉత్పత్తిని అధికం చెయ్యకుండా మా వాంఛితాలన్నిటినీ ఈడేర్చమని కోరడం సబబుకాదు. ప్రజాస్వామిక విధానాలలో కార్మికులు క్రమశిక్షణ పొందాలి. తమకు అనుకూలంగా వున్నప్పుడు నాయకులను అనుసరిస్తూ లేనప్పుడు వారిని విమర్శించడం తగదనిని ప్రస్తుత మున్నవ్యవస్థను నిర్మూలించివేస్తే, నూతన వ్యవస్థను సరిక్రొత్తగా నిర్మించవచ్చునని భావించడం తెలివితక్కువ.

"చైనాలోను, బర్మాలోను ఏమి జరుగుతున్నదో చూడండి. ఆర్థికంగా ఏమిఒడుదుడుకులు కలిగినా విషమపరిణామాలు కలుగుతవి."

శ్రీ కళా వెంకటరావుగారు అనంతరం ప్రసంగిస్తూ, కార్మికులకు యజమానులకు వుండగల సంబంధబాంధవ్యాలను జయపూర్ కాంగ్రెస్ మహాసభ నిర్ణయించిందనీ, కాంగ్రెస్‌ను పెట్టుబడిదారుల సంస్థయని పేర్కొనడం గర్హ్యనీయమనీ, కార్మికులు సమ్మెలద్వారాకాక, శాంతియుతమార్గాల ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవాలని వక్కాణించారు.

శ్రీ కామరాజనాడార్ ప్రసంగిస్తూ, తమ వాంఛితాలను తీర్చుకొనే నిమిత్తం కార్మికులు దౌర్జన్య విధానాలను అనుసరిస్తే, వారి లక్ష్యం ఎన్నటికీ సిద్ధించదనీ, తమిళనాడులో కార్మికులు ఇంతవరకు శాంతియుత విధానాలనే అవలంబిస్తూ వచ్చారనీ, ఇకముందుకూడా వారు అలాగే ప్రవర్తించగలరని తన ఆశయమనీ అన్నారు.

హిందూదేవాదాయ సంస్థల బిల్లు

లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ ఆమోదం

మద్రాస్, జనవరి 24 —

హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ బిల్లును మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ ఆమోదించింది. అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదింపబడి, సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించబడుతుంది.

నూతన రాజ్యాంగం తయారగువరకు ఈ బిల్లును వాయిదా వేయాలని శ్రీ ఎ. వైద్యనాథ అయ్యర్ ప్రతిపాదించిన తీర్మానం త్రోసివేయబడింది. ఈ ప్రతిపాదనను పిఠాపురం యువరాజా బలపరచారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ అధ్యక్షత క్రింద మౌంటురోడ్డులోని గవర్నమెంటు హౌస్‌లో జరిగింది. హిందూ దేవాదాయ సంస్థల నిర్వహణపై చర్చ ప్రారంభమైంది.

శ్రీ ఎన్. ఎస్. వరదాచారి మాట్లాడుతూ సాంఘిక సంస్కరణల సందర్భంలో అన్ని పార్టీలు, వర్గాల ఏకాగ్రీవ ఆమోదంపొందక త్వరపడి శాసనాలు చేయడం తగదని హెచ్చరిక చేశారని తెలుస్తున్నది.

శ్రీ కె. నటరాజన్, శ్రీ ఎల్. ఎస్. గోపాలస్వామి, శ్రీ ఎమ్. పట్టాభిరామయ్య ప్రభృతులు శ్రీ వైద్యనాథఅయ్యర్ సూచనను బలపరుస్తూ, బిల్లును వాయిదా వేయాలని ఉపన్యసించారని తెలుస్తున్నది.

బిల్లుకు అనుకూలంగా శ్రీ ఆర్. వి. స్వామినాదన్ ఉపన్యసించారట. నూతన రాజ్యాంగంలోని సూత్రాలకు ఈ బిల్లు ఏమాత్రం వ్యతిరేకం కాదని పేర్కొన్నారట. ఈ బిల్లువలన హిందువులకు ఏదో ప్రమాదం కలుగుతుందనడం అసంగతమనికూడా అన్నారట. శ్రీ టి.కె. కోసలరాం, శ్రీ బ్రహ్మనందరెడ్డి, శ్రీ ఎస్. దేవరాజువయ్య గార్లు బిల్లుకు అనుకూలంగా మాట్లాడారట.

కాంగ్రెస్‌పార్టీ ఈ బిల్లు పరిశీలనకు ఒక కమిటీని నియమించాలని శ్రీ కె ఆర్. కరంత్ చేసిన సూచనను శ్రీ ఎన్. ఎమ్. ఆర్. సుబ్బరామన్ బలపరచారు. అయితే ఇది సూచనగా వున్నదేగాని ప్రతిపాదనరూపంలో లేదని అధ్యక్షుడు ఈ సూచనను త్రోసివేశారు.

పార్టీనాయకుడు శ్రీ రామస్వామి రెడ్డియార్ బిల్లునుగురించి చాలా సేపు ఉపన్యసించారనీ, బిల్లును వెంటనే శాసనసభలలో ప్రతిపాదించాలని చెప్పారట. హిందూధర్మానికి సంస్కృతికి కేంద్రాలుగా వున్న హిందూదేవాలయాలు మఠాల ఆధ్వర్యంలో వున్నవనీ, ఈ మఠాధిపతులు తమ హోదాను దుర్వినియోగం చేస్తూ వాటి ట్రస్టీల వలెగాక యజమానుల వలె వ్యవహరిస్తున్నారని అన్నారట. ఈ బిల్లువలన హిందూమతం నాశనమైపోతుందనే వాదనను తీవ్రంగా ఖండిస్తూ, హిందూమత పునరుద్ధరణే ఈ బిల్లు లక్ష్యం అని ఉద్ఘాటించారట. మఠోద్ధారకులమని చెప్పుకొనేవారే నేటిస్థితికి కారణమనికూడా తెలియచేశారట.

ఆదీకాకుండా శ్రీ రాజగోపాలాచారిగారి మంత్రివర్గంలో హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రిగావున్న డాక్టర్ రాజన్ తయారుచేసిన ప్రణాళికనే తాము ఈనాడు కార్యరూపంలో పెడుతున్నామనికూడా చెప్పారట.

డాక్టర్ రాజన్ మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాల క్రిందట న్యాయశాఖ సలహా తీసుకొన్న తరువాత ఇటువంటి బిల్లును తాను తయారుచేసినట్లు, హిందూదేవాదాయ ధర్మాదాయ సంస్థల సంరక్షణ ప్రస్తుతం అత్యవసరం కనక ఈ బిల్లు ప్రతిపాదన వెంటనే జరగాలని హెచ్చరిక చేశారు.

తరువాత శ్రీ వైద్యనాథ అయ్యర్ సూచన ప్రకారం బిల్లు ప్రతిపాదన వాయిదా వేయడాన్ని పార్టీ సభ్యులు త్రోసివేశారు. అనుకూలంగా 44 మంది, వ్యతిరేకంగా 20 మంది ఓటుచేశారు.

బిల్లు ప్రతిపాదన వెంటనే జరగాలనే డాక్టర్ రాజన్ ప్రతిపాదనకు అనుకూలంగా 44 మంది, వ్యతిరేకంగా 17 మంది ఓటు చేశారు. సమావేశంలో మొత్తం 69 మంది సభ్యులు పాల్గొన్నారు.

తరువాత పార్టీ సమావేశం తేదీ నిర్ణయం లేకుండా వాయిదా వేయబడింది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

విజయవాడ, జనవరి 23 —

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం గుంటూరుజిల్లా నిడుబ్రోలులో రామానీడు విద్యాలయంలో ఈ నెల 28 వ తేదీని జరుగుతుంది, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులను చేర్పించడాన్ని గురించి, జయపూర్ కాంగ్రెస్ మహాసభ తీర్మానాలను ఆమోదించడాన్నిగురించి, మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలనుగురించి సమావేశంలో చర్చిస్తారు.

బజారు వీధి

సవరను రేటు

మద్రాసు, జనవరి 24 —

	అమ్మకం సన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర		74 12.0
పాళ్లా బంగారం		116 4 0
మూపా బంగారం		114 8.0
వెండి సవరతులాలు		183 0.0
వెండి తులం		1-14.0

వేరుశెనగ గింజలు

(581 కాసులు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర		149- 8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	321- 0.0	322- 0.0

కొబ్బరినూనె

(80 తూళ్లు) గం తబ్బి 1 8	33- 6.9

పంచదార

(2 బండలు) "కాన్‌పూర్"	89-0.0	88- 0.0
(చిల్లర ధర) వీసె 1.8		1- 5.0

ఆముదం

(500 పౌన్లు) దాతువ	340 -0.0

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ ద్వాదశి మంగళవారం జనవరి 25-వ తేదీ

ద్వాదశి తెల్లవారి 5-27 గంటలవరకు

జ్యేష్ఠ నక్షత్రం సా॥ 5.15 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 1-35 నుంచి 3.15 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[బుధవారం, జనవరి 26]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 వాద్యద్వయి (సితారు ఫిడేలు), 7-30 గాత్రపాట: ఎన్. శ్రీరామమూర్తి, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 ఫిడేలు: చల్లా రత్నావతి, 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 గాత్రపాట: పిరాట్ల శంకరశాస్త్రి. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 గీతావళి: (రికార్డులు). 6-30 గ్రామస్థుల కార్యక్రమం: (మద్రాసునుంచి రిలే). 7.15 తెలుగులో వార్తలు. 7-30 బహురూపం (రికార్డులు). 7-45 "రంగభూమికి కొత్త రంగులు": తెలుగులో ప్రసంగం. 8 గంటలకు గాత్రపాట: పిరాట్ల శంకరశాస్త్రి. 8-30 ఫిడేలు: చల్లా రత్నావతి. 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 గాత్రపాట: ఎన్. శ్రీరామమూర్తి. 9-30 గీతమంజరి (రికార్డులు). 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.8 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం. 7-10 వి. వి. శఠకోపన్ (రికార్డులు). 7-30 వీణ: జి. చెల్లాయి, 8-15 సినిమారికార్డులు, 8-30 గాత్రపాట: ఎన్. భువనేశ్వరి, మధ్యాహ్నం 1.40సినిమా రికార్డులు, 2-5 గోటు వాయిద్యం, నిలయవిద్వాంసులు, 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 సారంగి: బందేఖాన్, 6-20 గాత్రపాట: శకుంతల శ్రీనివాసన్, 7 గంటలకు గాత్రపాట: కె. ఆర్. ఎస్. మణిఅయ్యర్, 7-15 రికార్డులు, 8 గంటలకు "అన్వేషకులు" తెలుగు నాటిక రచన: మల్లవరపు విశ్వేశ్వరరావు, 8-30 గాత్రపాట: డి. బలం అయ్యంగార్, 9-15 రంగమాలిక: రేడియో ఆర్కెస్ట్రా, 10 గంటలకు రికార్డులు.

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు, 7-20 రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-10 తెలుగులో వార్తలు; 7-30 వీణ: ఎన్. ఎల్. గానసరస్వతి.

ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు

వానపాముల, జనవరి 23 —

ఆయువవ ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఏలూరు ని ప్రబెక్షోలు ఎమ్యూర్ పిమాని రాజాగారి అధ్యక్షతన ఇటీవల జరిగినవి. సభను శ్రీ కోడేటి రాజుగారు ప్రారంభించారు ఏలూరు మునిసిపల్ చెయిర్మెన్ శ్రీ శిష్ల బ్రహ్మయ్యగారు పతాకోత్సవం చేశారు. పోటీ ప్రదర్శనాలకు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు, ఆర్. బి. రామకృష్ణరాజుగారు, శ్రీ మోతే నారాయణరావు (యం. యల్. ఎ.) గారుకూడా హాజరైనారు.

శ్రీ డి. రాజగోపాల్‌గారు దేశీయ, విదేశీయ వ్యాయామ పద్ధతులను గురించి ఉపన్యసించారు, ప్రజల బలారోగ్యాభివృద్ధికి, వ్యాయామసంస్థలకు సహాయంచెయ్యవలసిందిగాను, ఆంధ్ర రాష్ట్ర కేంద్ర వ్యాయామసంఘస్థాపనకు విజయవాడలో స్థలాన్ని యిప్పించవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ రామకృష్ణరాజుగారు వ్యాయామ కళను గురించిముచ్చటిస్తూ, శ్రీ గోపాలిగారు చేస్తున్న కృషిని ప్రశంసించారు. వ్యాయామసంస్థలకు ప్రభుత్వం సహాయం చెయ్యగలదని ఆయన తెలియజేశారు. శ్రీ మోతే నారాయణరావుగారు కూడా వ్యాయామాన్ని గురించి మాట్లాడారు.

వివిధప్రాంతాలనుంచి 50 మందికి పైగా పోటీదార్లువచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. గెలుపొందినవారికి బహుమతులు యివ్వబడినవి.

చీరాల, జనవరి 15 —

బాపటలోని అసిస్టెంటు లేబర్ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ కె. అబ్రాహాం ఈవారంలో యిక్కడికి వచ్చి, అంగళ్ళ చట్టాన్ని అమలుపరచడం సందర్భంలో కొన్ని దుకాణాలను పరిశీలించి వర్తకులకు కొన్ని సలహాలు యిచ్చారు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్

టెండర్ నోటీసు

ట్యూటికోరిన్‌లోని ఎస్. ఎల్. జి. డిపోలో గల ఈ క్రింది స్టోర్సు సామగ్రిని, కొని, అక్కడనుంచి తీసుకొనిపోవడం విషయమై సీలువేసిన టెండర్లు కోడుకవర్లలో ఆహ్వానింపబడుతున్నవి.

లాట్ నం.	స్టోర్సు వివరాలు	మొత్తం	కనీసపు ధర
1.	సీల్ పోంటూనులు (మంచి స్థితి) (5"×5"×7") సైజులో అరు, ప్రక్కలు 3/16" మైల్డ్ ఉక్కు ప్లేటుతో తయారైనవి. మూలలు ఛేంబర్ చెయ్యబడినవి.	8,000 నంబర్లు (రమారమి)	రు. 160/- ఒక్కొక్కటి
2.	యాంగిల్సు, స్టిఫెన్ లయినవి, రంధ్రముకలవి. 35" 3" పొడుగు 3"×6"×½" సైజు.	1,522 నంబర్లు	రు. 70/- ..
3.	డిటో 36"-3" -34" -10" పొడుగులో 6"×6"×½ సైజువి.	751 నంబర్లు	రు. 75/- ..
4.	డిటో, డిటో, 30" 3"	936 నంబర్లు	రు. 64/- ..
5.	డిటో డిటో 34' 9' సైజు 8"×8"×½"	1,920 నంబర్లు	రు. 100/- ..
6.	ప్రొపెల్లర్ యూనిట్లు (బైపు అర 17,106 మోడెల్ ఎం. 8 కెస్లర్ మరైన్ ట్రాక్టర్ 8 సిలెండర్ పెట్రోల్ ఇంజన్ ప్రొపెల్లర్—ప్రొపెల్లింగ్ షాఫ్-బరువు రమారమి 11,000 పౌన్లు.	29 నంబర్లు	రు. 1 700/- ..
7.	యాంగిల్సు స్టిఫెన్డ్, షార్ట్ 43"6" పొడుగు సైజు 6"×6" 3/8"	189 నెంబర్లు	రు. 13,230 లాట్ ఒకటికి
8.	.. 24"9" సైజు 6"×6"×½	231 నెంబర్లు	రు. 17,3 5 ..
9.	.. 17"-4" సైజు 6"×6"×½"	78 నెంబర్లు	రు. 2,964 ..
10.	.. 35"-9" సైజు 8"×8"×½"	104 నెంబర్లు	రు. 13,400 ..

నోట్: లాట్ నెంబర్లు ఒకటినుంచి అయిదువరకు వున్న అయిటములలో 500 నెంబర్ల వరకు మాత్రమే టెండర్లు పంపడానికి అనుమతిస్తాము అనగా లాటు విషయంలో ఎంతకావలసినదీ టెండరుదార్లు పేర్కొనవచ్చు. ఇతర అయిటములకు టెండరుదార్లు లాటు మొత్తం అంతటికీ వేరువేరుగా టెండర్లు పంపవచ్చు.

కవర్లపైన పేర్కొనవలసిన గుర్తు: టెండర్ నెం. ఆర్ సి ఎమ్/29992/ఏమ్ ఎస్.

తుది తేదీ 23-2-1949 మధ్యాహ్నం మూడు గంటలు

బహిరంగంగా టెండర్లు తెరచె తేది 23-3-1949 సాయంకాలం 4 గంటలకు.

డిపాజిట్ మొత్తం: టెండర్ మొత్తంలో నూటికి ఎనిమిదాయలు చొప్పున ఇంపీరియల్ బ్యాంకి లేదా రిజర్వుబ్యాంకి లేదా, గవర్నమెంటు ట్రెజరీలో, రీజనల్ కమీషనర్ డిస్పోసల్సు, మద్రాసు. వారి పేర "రెవిన్యూ డిపాజిట్ సెంట్రల్" ఖాతాలో జమకట్టి, దాని చలానా లేక రసీదు టెండర్‌కు జతపరచాలి.

అమ్మకం షరతులు—నిబంధనల వివరాలు న్యూఢిల్లీ, బొంబాయి, కాన్పూరు, కలకత్తా, మద్రాసు డిస్పోసల్సు ఆఫీసులకు పంపించిన 117 వ ఫారంలో చూడవలెను.

టెండరు ఫారాలు, ఒక్కొక్కదానికి రు. 5/ చొప్పున రీజనల్ కమీషనర్ (డిస్పోజల్సు) మద్రాసు. దగ్గర లభించగలవు. టెండరుఫీజు మరలా ఇవ్వబడదు. టెండర్ ఫారం కూడా వాపసు చేయబడదు.

స్టోర్సును పరిశీలించడానికి కావలసిన పర్మిట్ మా కార్యాలయానికి అర్జీ పెట్టుకొని పొందవచ్చును.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్),

సదరన్ సర్కిల్,

యునైటెడ్ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.


హస్తినాపురిలో జరిగిన ప్రబుద్ధ ప్రాచ్యజాతి మహాసభ దృశ్యాలు



ఢిల్లీలో జనవరి 20 వ తేదీన ఆసియా రాజ్యాల మహాసభను ప్రారంభిస్తున్న పండిట్ నెహ్రూ



కొరియా దేశస్థురాలు మిస్ మూ, శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, శ్రీ కె. పి. యస్. మీనన్ ప్రభృతులు



[పై బొమ్మ]

ఆసియా మహాసభలో కూర్చొనివున్న బర్మా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘన్‌స్థాన్ ప్రతినిధులు



మంగళవారంనాడు తాను చేసిన విందులో సౌదీ అరేబియా ప్రతినిధితోవున్న పండిట్ నెహ్రూ

[అడుగు మూడు బొమ్మలు]

గవర్నర్-జనరల్ చేసిన విందులో యెమెన్ ప్రతినిధులు

పండిట్ నెహ్రూ చేసినవిందులో డచ్ రాయబారితో ముచ్చటిస్తున్న పాకిస్థాన్ ప్రతినిధి జఫ్రుల్లాఖాన్

ఆసియా సభలో కూర్చొనివున్న ఈజిప్ట్, చైనా, లంక ప్రతినిధులు







మద్రాసు ప్రభుత్వం ఆర్థిక స్తోమతు

మద్యనిషేధంవల్ల తగ్గిందని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి వివరణ

బందరు, జనవరి 23 —

మద్రాసుప్రభుత్వ ఆర్థికశాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, పరిశ్రమల శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ మలయప్పన్ తో కలిసి యిక్కడికి వచ్చిన సందర్భంలో వారికి బందరు మునిసిపల్ కౌన్సిల్‌వారు ఎట్టణ కాంగ్రెస్‌వారు సన్మానపత్రాలు సమర్పించారు.

సన్మాన పత్రాలకు మంత్రి శ్రీ చంద్రమౌళి గారు సమాధానం చెబుతూ ప్రభుత్వం తన ఆర్థిక పరిస్థితులు అనుమతించినంత వరకు పట్టణం అభివృద్ధికి సహాయం చెయ్యగలదన్నారు. గాంధీ జీ సూచించిన వికేంద్రీకరణ విధానంపై స్థానిక సంస్థల పరిపాలన ఏర్పాటు చెయ్యడం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన తెలియ జేశారు.

మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు మాట్లాడుతూ పారిశ్రామిక సంపదకు ఈ పట్టణంలోని వివిధ సంస్థలు, ముఖ్యంగా ఆంధ్రా సైంటిఫిక్ ప్రొడక్ట్స్ కంపెనీ చేస్తున్నకృషిని ప్రశంసించారు. పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం లభించగలదని ఆయన మాటయిచ్చారు

ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ రాష్ట్రమంతటా మద్యనిషేధాన్ని అమలుపరచడం మూలంగా ప్రభుత్వాదాయంలో 17 కోట్ల రూపాయలు లోటువచ్చి నందువల్ల అన్ని ఖర్చులను ఎదుర్కొంటూ బడ్జెట్టును పరిపూర్ణపరచడం కష్టంగా ఉన్నదన్నారు. ఆహార సమస్యతోపాటు, కాశ్మీర్, హైదరాబాద్ సమస్యల మూలంగా ఇండియా ప్రభుత్వం కూడా ఆర్థికంగా యిబ్బంది పడుతున్నదని ఆయన తెలియజేశారు. ఈ సమయంలో ప్రజలు ఆదుకొని కేంద్రప్రభుత్వాన్ని బలపరచడం అత్యవసరమని ఆయన హెచ్చరికచేశారు.

రాష్ట్రప్రభుత్వాలకు స్వయం నిర్ణయాధికారం యివ్వబడ్డందువల్ల చీటికి, మాటికి సహాయం చెయ్యవలసిందని కేంద్రప్రభుత్వాన్ని యాచించడంతగదని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు ధనాభావంచేతనే రాష్ట్రప్రభుత్వం మునిసిపాలిటీలకు గ్రాంటులు, ఋణాలు యివ్వలేక పోతున్నదని ఆయన అన్నారు.

ఒరిస్సా వ్యవసాయ ప్రణాళిక

20 కోట్ల రూపాయలతో

కటక్, జనవరి 22 —

ఒరిస్సాలో సాగుబడాయికి అయిన అయిదు లక్షల ఎకరాల బంజరు భూములను 20 కోట్ల రూపాయలతో చదునుచేసి, సాగుచేయడానికి ఒరిస్సా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ఈ మొత్తం అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి అప్పుగాను, ఇండియా ప్రభుత్వం దగ్గర అప్పు చేసి తీసికొని, ఈ భూములలోనివారి నిగ్గర వాయిదాల మీద ఆ సొమ్ము రాబట్టడానికి ఆలోచిస్తున్నట్లు కూడా ఒరిస్సా వ్యవసాయశాఖ డైరెక్టరు మిస్టర్ ఆర్. సి పథి నేడు ఆలిండియా రేడియో కటక్ నుంచి ఉపన్యసిస్తూ చెప్పారు.

కాశ్మీర్ కమిషన్ మిలిటరీ పరిశీలకులు

న్యూఢిల్లీ, జనవరి 22 —

కాశ్మీర్ కమిషన్ మిలిటరీ పరిశీలకులుగా అనేక మంది త్వరలోనే ఇండియా పాకిస్థాన్‌లకు వస్తారు. వీరిలో అమెరికన్ ఆఫీసర్లు కొద్ది రోజులలోనే ఇక్కడకు వస్తారు.

వీరంతా తమ కార్యక్రమాన్ని నిర్ణయించుకొన్న తరువాత కాశ్మీర్ కమిషన్ మిలిటరీ సలహాదారుతో కలిసి జమ్ము, కాశ్మీర్‌లకువెళ్లి, తమ విధులను నిర్వర్తిస్తారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

పటేల్ మధ్యవర్తిత్వానికి నిజాం స్టేట్ కాంగ్రెస్ వర్గాల ఆమోదం: విజయవాడకు చేరిన శ్రీ కె. ఎం. మున్షీ ప్రకటన

విజయవాడ, జనవరి 24 —

తమ విభేదాలను పరిష్కరించే నిమిత్తమై సర్దార్ వల్లభాయ్‌పటేల్ మధ్యవర్తిత్వం జరపడానికి నిజాం స్టేట్ కాంగ్రెస్‌వర్గాలు రెండూ ఆమోదించినవని నేడిక్కడికివచ్చిన శ్రీ కె. యం. మున్షీ అన్నారు.

రెండువర్గాల నాయకులతోను రాజీ విషయాన్ని చర్చించినానని, అందుకు వారు సమ్మతించినారని వివరిస్తూ, సర్దార్ పటేల్ ఎప్పుడు హైదరాబాద్ రాగలడన్న ప్రశ్నకు అది ఇరువర్గాలపైన ఆధారపుంటుందని శ్రీ మున్షీ అన్నారు.

సాధ్యమైనంత త్వరలోనే ఇరువర్గాలమధ్య రాజీ సంభవమని తాను విశ్వసిస్తున్నానని కూడా మున్షీ అన్నారు.

శ్రీ మున్షీ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 23 —

సర్దార్ పటేల్ మధ్యవర్తిత్వంకింద హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ విభేదాలను పరిష్కరించుకోవాలని శ్రీ కె. ఎమ్. మున్షీ చేసిన సూచనను "పోటీ కాంగ్రెస్" కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు అంగీకరించారు.

స్టేట్ కాంగ్రెసువారు తమ విభేదాలను సర్దార్ పటేల్ మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరించుకోవాలని రెండు వర్గాలవారికి నిజాంలో మాజీ ఇండియా-ఏజెంటు జనరల్ శ్రీ మున్షీ విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులోని అన్ని వర్గాలకు చెందిన ప్రముఖులు, అధికారులు, అనధికారులు కలిసి ఒక కమిటీగా ఏర్పడి నేటి సాయంకాలం శ్రీమున్షీ గౌరవార్థం ఒక విందు ఏర్పాటు చేశారు. దాదాపు రెండువేలమంది ఈ విందులో పాల్గొన్నారు. ఈ విందు సందర్భంలోనే శ్రీ మున్షీ మాట్లాడుతూ పై విజ్ఞప్తి చేశారు.

స్టేట్ కాంగ్రెస్ ఇకనుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో ఒక భాగమనే దృష్టిని అలవరచుకొని వ్యవహరించుకొని తమ సంస్థలోనే గాకుండా కాంగ్రెస్ సంస్థ మొత్తంమీద క్రమశిక్షణను నెలకొల్పాలని శ్రీ మున్షీ చెప్పారు. హైదరాబాదు ప్రజల పురోభివృద్ధిని కాంక్షిస్తున్న సమయంలో వారి రాజకీయనాయకులు విభేదాలతో పురోభివృద్ధిని అరికట్టడం భావ్యం కాదని అన్నారు.

సర్దార్ పటేల్ మధ్యవర్తిత్వానికి, ఆయన తీర్పుకు అంగీకరించడానికి పోటీ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు అంగీకరించారని ప్రకటిస్తూ, దీనికి స్వామి రామానందతీర్థ గ్రూపువారుకూడా అంగీకరించి, ఈ విభేదాన్ని పరిష్కరించగలరని తాను ఆశిస్తున్నానని తెలియజేశారు. ఇలాంటి వివేకాలవలన ఇరుపక్షాలకు లాభం వుంటుందని, అన్నిపక్షాలవారు కలిసి సంస్థాన పురోభివృద్ధికి కృషిచేయాలని అన్నారు.

ఈ విందును ఏర్పాటుచేసిన ప్రముఖులలో స్వామీ రామానందతీర్థ గ్రూపువారుకూడా ప్రతినిధులుగా వున్నప్పటికీ విందుకు రాలేదు.

శ్రీ మున్షీ రేపు ఉదయం కేంద్ర రహదారుల శాఖామంత్రి శ్రీ కిద్వాయితో కలిసి విమానంమీద విజయవాడమీదుగా ఆంధ్రభ్యాంకి రజతోత్సవాలలో పాల్గొనడానికి బందరు వెళుతున్నారు.

నిజాం ప్రజాసమరం సందర్భంలో ప్రజలకు అండగా నిలబడిన హైదరాబాదు ప్లీడర్ల సంఘంవారు నేడు శ్రీ కె ఎమ్. మున్షీకి సన్మానం చేశారు ఈ సమావేశానికి శ్రీ వినాయకరావు అధ్యక్షత వహించారు. హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తి అనేకమంది పురప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో శ్రీ మున్షీ ఉపన్యసిస్తూ రజాకార్ ఉద్యమకాలంలో హైదరాబాదు ప్లీడర్లు తమకు తెలియజేసిన సందర్భంలో ఇండియా ప్రభుత్వానికి ఇక్కడి వార్తా సమాచారాన్ని దాని అందజేయగలిగారని. లాయక్‌అలీ మంత్రివర్గం ప్రజాప్రభుత్వం కూడా సాధ్యం కాదని చెప్పారు. స్టేట్ కాంగ్రెస్ ఆదేశంప్రకారం 700 మంది హైదరాబాదు ప్లీడర్లు నిజాంకోర్టులను బాయికాట్ చేశారు.

"ఇండియాలో హిందీ రాష్ట్రభాష కావాలి" అని హైదరాబాదు హిందీ ప్రచారసభ ఆధ్వర్యంలో నేటి మధ్యాహ్నం శ్రీ యల్. యన్. గుప్త అధ్యక్షతకింద జరిగిన సమావేశంలో శ్రీ మున్షీ మాట్లాడుతూ చెప్పారు.

"ఇంగ్లీషులో విద్యాబోధనకు వ్యతిరేకరగగానే హిందీలో విద్యాబోధన ప్రారంభించాలి. హిందీ మినహా మరేభాషకు జాతీయభాష కాదగిన అర్హత లేదు" అనికూడా ఆయన అన్నారు.

హైదరాబాదు న్యాయవాదులసంఘం కార్యాలయంలో గాంధీజీ చిత్రపటాన్ని శ్రీ మున్షీ ఆవిష్కరించారు.

హైదరాబాదు పురపాలక సంఘం కార్మికుల సమ్మె

హైదరాబాదు, జనవరి 23 —

హైదరాబాదు పురపాలక సంఘంలో పని చేస్తున్న 2,200 మంది పనివారు (వీధులు, కాలువలు శుభ్రపరిచేవారు) మొన్నటినుంచి సమ్మె చేస్తున్నారు. వారు కోరిన కోర్కెలను సమాధానంగా జీతాన్ని, గ్రాంటులను పెంచుతూ ప్రభుత్వం ప్రకటించిన వెంటనే ఈ సమ్మె ప్రారంభమైంది. తమ కోర్కెలను ప్రభుత్వం పూర్తిగా తీర్చలేదని వీరి వాదన.

"కరువుభత్యం హెచ్చింపు చాలదు"

పోస్టల్ యూనియన్ కార్యదర్శి వివరణ

బొంబాయి, జనవరి 21 —

ఆల్ ఇండియా పోస్టుమెన్, కింది తరగతి ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి మిస్టర్ వి. జి దళవాయ్ కరువుభత్యం పది రూపాయలు పెంచుతూ ప్రభుత్వం చేసిన ప్రకటన అసంతృప్తికరంగా వున్నదని వివరిస్తూ నేడొక ప్రకటన చేశారు.

కనీసం ఈ పది రూపాయలైనా వెనుకటినుంచి అనగా ఏనాటినుంచి జీతాలు పెంచుకునే ప్రారంభమైనదో ఆనాటినుండి లెక్కకట్టి ఇవ్వవలసి వుంటుందని. వేతన నిర్ణాయక సంఘం సిఫారసు ప్రకారం రావలసిన 30 రూపాయలను తక్షణమే లేకపోయినా కొంతకాలంలోనైనా యివ్వాలని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

జీతపు స్కేళ్ల హెచ్చింపు మున్నగు తమ వాంఛితాలవల్ల ప్రభుత్వం అవలంబించగలవైఖరి బట్టియే పోస్టు, టెలిగ్రాఫ్ ఉద్యోగుల వైఖరి ఆధారపడి వుంటగలదని, ప్రభుత్వవైఖరి సంతృప్తికరంగా వుంటే సమ్మెచేయవలసిన పరిస్థితి రాకపోవచ్చునని కూడా శ్రీ దళవాయ్ అన్నారు

సత్యానంద సరస్వతి నిరశనవ్రతం

మద్రాసు, జనవరి 24 —

హిందూమతేవాదాయధర్మాదాయ [illegible] విరమించాలని కోరుతూ ఒక నిర్ణయం తెలియజేస్తూ [illegible] మద్రాసు [illegible] స్వామి సత్యానంద సరస్వతి [illegible] నిరశనవ్రతం ప్రారంభించారు

నరసింహారావుగారి పత్రిక ప్రకటించిన [illegible] ప్రవేశాన్ని [illegible] వారు తెలిపారు.

బళ్లారిలో కాలేజీ సంస్థాపన

ప్రభుత్వానికి మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

2 లక్షల రూపాయలు వసూలు చెయ్యడానికి కమిటీ నియామకం

బళ్లారి, జనవరి 21 —

వచ్చే సంవత్సరంనుంచి వీరశైవ కళాశాలను మూసివెయ్యడానికి వీరశైవ విద్యావర్ధకసంఘం పాలకవర్గంవారు నిర్ణయించుకోగానే, నిన్న బళ్లారి మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చెయిర్మన్ శ్రీ ఎం. గంగప్పగారి అధ్యక్షతను ఏర్పాటు చెయ్యబడింది. ఈ జిల్లాలోని విద్యార్థులకు కాలేజీ వసతు అందుబాటులో ఉండేటట్లు చెయ్యడాన్ని గురించికొంత చర్చ జరిగినమీదట ఈ పట్టణంలో కాలేజీని స్థాపించడానికి భవనాలకు, సామగ్రికి అవసరమైన వసతులు ఉన్నవని అభిప్రాయపడుతూ, వచ్చే సంవత్సరమే ఈ పట్టణంలో సైన్సుకోర్సుతో ఫస్టుగ్రేడ్ కాలేజీని స్థాపించవలసిందని ప్రభుత్వాన్ని కోరడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

గాంధీజీ స్మారకచిహ్నం ఒకటి ఈ పట్టణంలో నెలకొల్పడానికి యిదివరలో చెయ్యబడ్డ కౌన్సిల్ తీర్మానాన్ని గురించి చర్చిస్తూ, ఈ పట్టణంలో స్థాపించబోయే కాలేజీకి మహాత్ముని పేరు పెట్టడం ఉత్తమమని, అలా చెయ్యడంవల్ల వేరే స్మారకచిహ్నాన్ని నెలకొల్పవలసిన అగత్యం వుండదని తీర్మానం చేశారు.

కాలేజీ స్థాపనకోసం రెండు లక్షల రూపాయలను విరాళాలమూలంగా వసూలుచేసి ప్రభుత్వానికి యివ్వడానికి, కళాశాలకు "గాంధీ మెమోరియల్ కాలేజీ" అని పేరుపెట్టవలసిందని కోరడానికి తీర్మానంచేశారు

కాలేజీకి నిధిని వసూలుచెయ్యడం నిమిత్తం శ్రీ ఎం. గంగప్పగారు (చెయిర్మన్), శ్రీ ఎం. గూళప్పగారు (కౌన్సిలర్) మిస్టర్ అబ్దుల్ రజాక్ సాహెబ్ (కౌన్సిలర్)తో ఒక కమిటీ నియమించబడింది.

నిధికి ఉదారంగా విరాళా లివ్వవలసిందిగా బళ్లారి జిల్లా ప్రజలకు కౌన్సిల్‌వారు విజ్ఞప్తిచేశారు

త్యాగబ్రహ్మ సభ

అధ్యక్షునిగా చీఫ్‌జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్ ఎన్నిక

తంజావూరు, జనవరి 23 —

త్యాగబ్రహ్మ మహోత్సవ సభ సర్వసభ్య సమావేశం గతదిన సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో [illegible] అయ్యంగార్ అధ్యక్షతను జరిగింది.

మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పి వి. రాజమన్నార్‌గారు సభకు అధ్యక్షునిగానున్నారు. [illegible] అయ్యర్, వీరాస్వామి పిళ్లె, కార్యదర్శులుగాను, ప్రొఫెసర్ ఆర్ శ్రీనివాసరాఘవన్‌గారు, శ్రీ సి ఎస్. రామచంద్రన్, సి వి రాజగోపాలాచారియర్, అబ్బూర్ సుబ్బ అయ్యర్, శ్రీ గోవిందరాజ పిళ్లె సహాయ కార్యదర్శులుగాను ఎన్నుకోబడినారు.

నవకార్యకర్తలు మూడేండ్లపాటు తమ పదవీకాలంలో వుంటారు.

"మతసంస్థలతో జోక్యం పెట్టుకోవలదు"

గెజిటెడ్ ఉద్యోగులకు బొంబాయి ప్రభుత్వం సర్క్యులర్

బొంబాయి, జనవరి 23 —

అధికారకీర్త్యా గాని, వ్యక్తిగతంగా కాని, ప్రభుత్వం ఉద్యోగులు [illegible] ఇతరవిధంగా [illegible] కార్యక్రమాలలో పాల్గొనరాదని గెజిటెడ్ ఉద్యోగులందరకు [illegible] బొంబాయి ప్రభుత్వం [illegible] ఉద్యోగులందరికి మొన్న ఒక సర్క్యులర్ పంపించింది.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 21
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
26-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

80681

గాంధి వర్ధంతి సందేశం

న్యూఢిల్లీ, జనవరి 24—

గాంధిమహాత్ముని ప్రథమ వర్ధంత్యుత్సవ సందర్భంలో జనవరి 30 వ తేదీనాడు కార్డులు, కవర్లు, పార్సెల్స్ మున్నగువాటిపై "ప్రతివారికీ పరాత్పరుడు వివేకాన్ని ప్రసాదించు గాక" అనే వాక్యం ముద్రించబడుతుంది. ఇది గాంధిమహాత్మునికి ప్రియతమమైన ప్రార్థన గీతంలోని ప్రవచనం.

పశ్చిమ పంజాబ్‌లో 93 వ సెక్షన్

న్యూఢిల్లీ, జనవరి 24—

పశ్చిమపంజాబ్‌లో ప్రథమపర్యాయం సాధారణ ఎన్నికలు జరగనున్నవి. గనుక, పశ్చిమపంజాబ్ అసెంబ్లీని రద్దుచేసి, ఆ రాష్ట్రపరిపాలనను గవర్నరే స్వీకరించాలని సూచిస్తూ పాకిస్తాన్ గవర్నర్-జనరల్ 1935 ఇండియా ప్రభుత్వ చట్టంలోని 93 వ సెక్షన్ కింద ఒక ఉత్తరువును జారీ చేశారు.

శాంతి రాయబారాలను ఉత్తర చైనాలో ప్రారంభించడానికి నిర్ణయం

యుద్ధ నేరస్థుల విచారణకు సయితం ప్రెసిడెంట్ లీ సున్ జెన్ సమ్మతి

రోడ్స్ దీవిలో సంభాషణలు

తమతమ ప్రభుత్వాలతో సంప్రతించడానికై ఉభయ వర్గాల నిర్ణయం

ఇజ్రాయల్, ఈజిప్షియన్‌ల మధ్య సమాధానం పొసగగలదట

రోడ్స్, జనవరి 24—

శాంతి సంభాషణలు జరుపుతున్న ఇజ్రాయల్, ఈజిప్షియన్ ప్రతినిధి వర్గాలవారు తమతమ ప్రభుత్వాలతో సంప్రతించడానికై రేపు తమతమ ప్రతినిధులలో ఒకరినో, ఇద్దరినో పంపిస్తున్నారని నేటి రాత్రి తెలుస్తున్నది. వీరు తిరిగి గురువారంనాడు రోడ్స్‌కు రాగలరు.

శాంతి సంభాషణలు తెగిపోగల వనేటంతటి ప్రమాదం కలిగించిన విభేదాలను మధ్యవర్తి రాల్ఫ్ బంచ్ తొలగించ గలిగారు.

ప్రస్తుతంలో పేచీలు లేవనీ, ముఖ్యమైన ఆటంకం తొలిగించబడ్డదనీ, మిత్రరాజ్య మధ్యవర్తి సంఘం ప్రతినిధి పొకదన్నారు.

ఇజ్రాయల్ ప్రభుత్వానికి ఫ్రెంచి ప్రభుత్వం గుర్తింపు

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని ఫ్రెంచి ప్రభుత్వం గుర్తించడానికి నిశ్చయించింది.

ఇజ్రాయల్ పరిహద్దులను మిత్రరాజ్యసమితి ఆమోదించాలనీ, అందుచేత, ఈ నిర్ణయానికి మిత్రరాజ్యసమితి చెయ్యగల పరిహద్దుల నిర్ణయానికి సంబంధంలేదనీ పేర్కొనబడింది.

ఇజ్రాయల్ ఎన్నికలు

టెల్అవీవ్, జనవరి 25—

నేడు మొదటిసారి జరుగుతున్న ఇజ్రాయల్ ఎన్నికలలో ప్రజలు వోట్లు వేస్తున్నారు. నేషనల్ అసెంబ్లీలో 120 స్థానాలకు 1281 మంది పోటీ చేస్తున్నారు.

ఎన్నికలలో కార్మికపక్షం వారికి (మపైపార్టీ) నూటికి 250 వంతులవోట్లు రావచ్చునని భావించబడుతున్నది.

బ్రిటిష్ మంత్రివర్గం చర్చ

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని బ్రిటన్ ఎప్పుడు గుర్తించడమో కాలనిర్ణయం గురించి నేడు బ్రిటిష్ మంత్రివర్గం వారు చర్చించారని తెలుస్తున్నది.

సైప్రస్‌నుంచి యూదు శరణార్థుల ప్రయాణం

ఫామగుస్టా (సైప్రస్), జనవరి 24—

సైప్రస్‌లోని యూదీయ శరణార్థులలో 1400 మంది ఇజ్రాయల్‌కు తీసుకు వెళ్ళనున్నయూదీయ నౌక "గాలిలా" యంత్రం చెడిపోవడంచేత నేటి సాయంత్రం హైఫాకు బయలుదేరలేదు.

పదిహేను రోజులలో సైప్రస్‌నుంచి పాలస్తీనాకు 11,700 మంది యూదులు పంపబడగలరని అంటున్నారు.

'ఐర్లండ్‌లో విదేశపాలనా చిహ్నాలు వుండరాదు'

రిపబ్లికన్‌ల హెచ్చరిక

బెల్‌ఫాస్ట్, జనవరి 23—

ఐర్లండ్‌లో విదేశపరిపాలనా చిహ్నాలను సంపూర్ణంగా నిర్మూలించడానికి నిరంతరం కృషిచేయాలని చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించబడిన ఐరిష్ రిపబ్లికన్ సైనికాధికారులు రిపబ్లికన్‌లకు ఉద్బోధిస్తూ నేటిరాత్రి ఒక ప్రణాళికను ప్రకటించారు.

తపాలశాఖ ఉద్యోగులు

సమ్మె తలపెట్టడంతో అర్థంలేదని మిస్టర్ కిద్వాయ్ విమర్శ

మద్రాసు, జనవరి 25—

తపాలశాఖ ఉద్యోగుల వాంఛితాల నన్నింటిని ప్రభుత్వం ఒక వంక పరిశీలిస్తుండగా ఆ ఉద్యోగులు సమ్మె తలపెట్టడంలో అర్థంలేదని ఇండియా ప్రభుత్వం సమాచార శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో

సంభాషణలు ప్రారంభం కాగనే యుద్ధవిరమణ సంభవమట

నాన్‌కింగ్, జనవరి 24—

కమ్యూనిస్టు సైన్యాలు కొత్త దండయాత్ర ప్రారంభించి అతి శీఘ్రంగా రాజధానీ నగరానికి కొలదిమైళ్ళదూరంలోకి రావడంతో, సగం చచ్చివున్న చైనా ప్రభుత్వసైన్యాలు యాంగ్సీనది దాటి తిరోగమనం జరిపాయి.

ఇది యిలా వుండగా, శాంతి సంభాషణలను ప్రారంభించడానికి గల ఆటంకాలు తొలగినవనీ, సంభాషణలు ప్రారంభమైనవెంటనే యుద్ధ విరమణో త్తరువులు యివ్వబడగలవనీ తాత్కాలిక ప్రెసిడెంట్ లీ సుంగ్ జెన్ అంతరంగిక ప్రతినిధి షాంఘైనుంచి తిరిగివచ్చిన వెంటనే ప్రకటించారు.

కమ్యూనిస్టులు తగు శాంతి సంభాషణలను ఎప్పుడు, ఎక్కడ ప్రారంభించగోరుతున్నది పేర్కొనడం మాత్రమే తరువాయి అని కూడా ఇతడన్నాడు.

శాంతి సంభాషణలకు కమ్యూనిస్టులు అంగీకరించినట్లు ప్రకటించ బడినప్పటికీ, మధ్య చైనాకు ఇంకా ఎక్కువగా సైన్యాలనుతెచ్చి పెడ్తపెట్టున ముట్టడులను జరుపుతూనే వున్నారు. ఈ రంగంలో 1,00,000 మంది కమ్యూనిస్టు సైనికులు వినియోగించబడుతున్నట్లు తెలుస్తున్నది.

నాన్‌కింగ్ నగరానికి 40 మైళ్ల తూర్పున కమ్యూనిస్టుల అగ్రగామి దళాలు నాన్‌కింగ్ నగరానికి ప్రకృతి సిద్ధమైన తుదిరక్షణ శ్రేణిగా పేర్కొనదగు యాంగ్సీ నది ఉత్తర తీరంవరకు చొచ్చుకు వెళ్ళాయి.

మరొక కమ్యూనిస్టు దళం నాన్‌కింగ్ పొలిమేరలకు ఆరుమైళ్ళలో గల పట్టణాన్ని సమీపిస్తున్నది.

విరంగులను పరిశీలించుకోవడానికి కొత్వాలు సాగిస్తున్న కొత్వాలుతో కూడా నాన్‌కింగ్ ప్రతిధ్వనిస్తున్నది.

నిరాటంకంగా కమ్యూనిస్టుదళాలు జనసమృద్ధమైన ఉత్తర యాంగ్సీ రంగంలో పురోగమిస్తున్నందున, నాన్‌కింగ్‌నుంచి ప్రజలను ఖాళీ చెయ్యడం సాగిస్తూ వుండాలని నాన్‌కింగ్ ప్రభుత్వం కేంద్ర రాజకీయ కార్యవర్గంవారు నిర్ణయించారు.

యాంగ్సీనది ఉత్తరాన కమ్యూనిస్టుదళాలు అధమం ఏడు పట్టణాలనైనా వశపరచుకున్నాయి. ఒక కమ్యూనిస్టు దళం నాన్‌కింగ్‌కు 40 మైళ్ళ దూరంలోగల యాంగ్చౌను కమ్యూనిస్టులు వశపరచుకొని పరీతీరాన్ని చేరారు.

యుద్ధాపరాధులపై శిక్షకు నాన్‌కింగ్ సమ్మతి

యుద్ధాపరాధులను శిక్షించడం, ప్రస్తుత చైనా రాజ్యాంగ చట్టాన్ని రద్దు చెయ్యడం మున్నగు కమ్యూనిస్టు షరతులకు తాత్కాలిక ప్రెసిడెంట్ లీ సుంగ్ జెన్ అంగీకరించాడు.

కమ్యూనిస్టులకు విశ్వసనీయులని భావించబడుతున్న "తృతీయ పక్షం" నాయకులను కలుసుకోడానికై ప్రభుత్వ రాయబారవర్గంలోని ముఖ్యులు హావో లీసే, జనరల్ చాన్‌షీ చుంగ్‌లు నేడు షాంఘై చేరారు.

హావోలీసే, మాస్కోలో మాజీ చైనారాయబారి.

సంభాషణలు ఉత్తర చైనాలో

శాంతి సంభాషణలను ఉత్తర చైనాలో జరపడానికి అంగీకరించబడినట్లు పీపింగ్ నుంచి రేడియో టెలిఫోన్‌ద్వారా వచ్చిన సమాచారాలు తెల్పుతున్నాయి.

నాన్‌కింగ్ రాయబారవర్గం పట్ల కార్యవర్గం అసమ్మతి

షాంఘై, జనవరి 25—

కమ్యూనిస్టులతో సంభాషణలు జరపడానికై ప్రెసిడెంట్ లీ నియమించిన రాయబారవర్గం చైనా పార్లమెంటు కార్యవర్గం వారికి సంతృప్తి కలిగించలేదనీ, రాయబారవర్గంలో కార్యవర్గం వారికి విశ్వాసంకలవారిని చేర్చవలసిందని వారు కోరుతున్నారనీ షాంఘైకు వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

జనరల్ లీ సుంగ్ జెన్ వద్దకు కార్యవర్గంవారు రాయబారం వెళ్ళ దలచారనీ, ప్రతినిధి వర్గంలోని ముగ్గురుపట్ల అసమ్మతి తెల్పగలరనీకూడా దానిలో పేర్కొనబడింది.

సంభాషణల ఫలితానికై సూంగ్ ఎదురుచూస్తున్నాడట

షాంఘై, జనవరి 24—

రిటైరవుతున్న క్వాంటుంగ్ రాష్ట్రం (దక్షిణ చైనా) గవర్నర్ డాక్టర్ టి. వి. సూంగ్ నేడు కాంటన్‌నుంచి హాంగ్‌కాంగ్ చేరారు.

తన భావికార్యక్రమం గురించి ప్రశ్నించగా ఇలా అన్నారు:

"చైనాలో సంభాషణల ఫలితం ఏమి కాగలదో చూడడానికి వేచివుంటాను."

నాన్‌కింగ్‌నుంచి పౌరుల నిర్గమనం

ఇక 48 గంటలలో నాన్‌కింగ్ నగరం కమ్యూనిస్టుల అగ్నివర్షానికి గురికాగలదని అమిత భయాందోళనలు చెందుతున్న నగరం ప్రజలు దక్షిణదిశగా వెళుతున్న రైళ్ళు ఎక్కడానికి స్టేషన్‌లలో తొడతొక్కిడిగా చేరుతున్నారు.

నగర రక్షణకు అవసరం కాని, మందుగుండు గిడ్డంగులను, ఒక ఆయుధాగారాన్ని నాన్‌కింగ్ సైనికులు పేల్చివెయ్యగా, నగరం దద్దరిల్లినది. వర్తక కేంద్రాలు [illegible]

మితవాద మంత్రులచేత రాజీనామా చేయించడానికి యత్నం

తాత్కాలిక ప్రెసిడెంటు జనరల్ లీసుంగ్-జెన్ మంత్రివర్గంలో మితవాదులైన కూమింగ్‌టాంగ్ మంత్రులచే రాజీనామా చేయించడానికి యత్నించగలడని భావించబడుతున్నది.

చైనాలో శాంతిస్థాపనకై తను ఎంత ఆతురతపడుతున్నదీ వివరిస్తూ, ప్రెసిడెంటు లీ పీపింగ్‌లోని ఇద్దరు రాజకీయ నాయకులకు ఇద్దరు దూతల ద్వారా లేఖలు పంపించాడు.

పీపింగ్‌లో చివరకు ఒక మిశ్రమ ప్రభుత్వం స్థాపించబడగలదని ఉత్తర చైనానుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

పీపింగ్ నగరంనుంచి కమ్యూనిస్టుల నిర్గమనం

పీపింగ్ నగరాన్ని చక్రబంధం చేసిన కమ్యూనిస్టు దళాలలో ముఖ్యమైనవి వెళ్ళిపోయినవనీ, నగరంలోమాత్రం కొన్నిదళాలు అట్టే పెట్టబడినవనీ తెలుస్తున్నది.

శాంతిస్థాపనకు అంగీకరించబడిన షరతులననుసరించి పీపింగ్‌లోని ప్రభుత్వ సైన్యాలు దక్షిణ, నైరుతి శివారులకు నిర్గమించడం నేడు పూర్తికాగలదని కూడా తెలుస్తున్నది.

నగరం పరిపాలనా వ్యవహారాలలో సహాయపడడానికై కమ్యూనిస్టు రాజకీయ ప్రచారకులు నగరంలోకి వచ్చారట.

రాజకీయ ఖైదీల విడుదల

1936 నుంచి రాజకీయ ఖైదీగా వుంచబడిన చంగ్ హ్సేలియాంగ్‌ను విడుదల చెయ్యడానికై ప్రెసిడెంట్ లీ ఉత్తరువు చెయ్యనున్నాడని సాధారణంగా విశ్వసనీయమైన చైనీస్ వర్గాలవారన్నారు.

ఇతడికి "యంగ్ మార్షల్" అని ప్రసిద్ధనామం కలదు. 1936 లో జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌ను అంతర్యుద్ధం విరమించమని, జపాను దండయాత్ర నిరోధానికి జాతీయశక్తులను కేంద్రీకరించమని ఒత్తిడిపెట్టడానికి సియాన్ రాష్ట్రంలో అరెస్టుచేసి, మూడు వారాలపాటు ఖైదీగా వుంచాడు. ప్రస్తుతం ఫార్మోజా దీవిలో ఖైదీగా వున్నాడు.

జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌ను ఎత్తుకుపోయిన సందర్భంలో కావలాదళం నాయకుడుగా వున్న జనరల్ యాంగ్ హూ-చీన్ కూడా విడుదల చెయ్యబడవచ్చునని భావించబడుతున్నది.

రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చెయ్యడం గురించి నిన్న మంత్రివర్గంలోని ముఖ్యులు చర్చించారని నమ్మబడుతున్నది.

హూపే రాష్ట్రంలోగల 50,000 మంది నాన్‌కింగ్ ప్రభుత్వ సైనికులు వెంటనే తూర్పు దిశగా నిర్గమించవలసిందని జనరల్ లీ సుంగ్ జెన్ ఉత్తరువు చేశారు. ఇవి నాన్‌కింగ్ రక్షణకై వినియోగించబడ గలవని భావించబడుతున్నది.

కోమింగ్‌టాంగ్ నాయకులతో నేమి, ఇతర నాయకులతో నేమి రెండుసార్లు చర్చలు జరిపిన కాన్ చియాన్ హావో యిలా అన్నాడు:

"శాంతి స్థాపనకై జరిగే ప్రయత్నాలు ఫలించగలవని నా విశ్వాసం దృఢతరమైంది [illegible]

దక్షిణాదినుంచి మార్షల్ చాంగ్ ప్రతిఘటిస్తాడా?

నాన్‌కింగ్, జనవరి 24—

నాన్‌కింగ్ ప్రభుత్వం అకస్మాత్తుగా చేసిన ఉత్తరువుల ననుసరించి షాంఘైనుంచి 1,50,000 మంది జనరలిజ్మో చాంగ్ కై-షేక్ సొంత సైనికులు తమ సాధన సామగ్రితో దక్షిణ చైనా రాష్ట్రాలకు రైళ్లలో పంపివెయ్యబడుతున్నారు. ఇవి మొదట చెకియాంగ్ రాష్ట్రానికి వెళ్లగలవు. పిమ్మట వీటిని ఇంతవరకు కమ్యూనిస్టులముట్టడి ప్రమాదానికి లోనుకాకుండా నిలిచిన దక్షిణ చైనా రాష్ట్రాలకు పంపగలరట.



విజయవాడలో రాష్ట్రపతి

చాంగ్‌కై-షేక్ నిరంకుశ శాసనాల ఉపసంహరణకు కొత్త ప్రెసిడెంట్ నిర్ణయం

నాన్‌కింగ్, జనవరి 24—

యుద్ధరంగాలలో తప్ప నాన్‌కింగ్ ప్రభుత్వం వశంలోగల చైనా అంతటా నేటి రాత్రి సైనిక శాసనం రద్దు చెయ్యబడింది. రాజకీయ ఖైదీలు విడుదల చెయ్యబడ్డారు. కమ్యూనిస్టులను అణచే కార్యకలాపాల నిమిత్తం నెలకొల్పిన కార్యాలయం మూసివెయ్యబడింది.

రాష్ట్రీయ ప్రభుత్వాలు, సైనిక కార్యాలయాలు వెంటనే అమలు జరపడానికై ముఖ్యమైన సంస్కరణలు గల ప్రణాళికనుకూడా ప్రతిపాదిస్తూ ప్రెసిడెంట్ లీ, ప్రధాని సన్‌ఫోకు దానిని పంపాడు.

షాంఘై-నాన్‌కింగ్ రంగంలోని ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు జనరల్ టో నేటిరాత్రి పత్రికా విలేఖరుల సమావేశంలో యిలా అన్నారు:

"సంపూర్ణ శాంతి స్థాపన జరిగే వరకు షాంఘైలో సైనిక శాసనం, కర్ఫ్యూ వుత్తరువులు తొలగించబడవు. పరిస్థితులు చక్కబడే వరకు షాంఘైలోని రాజకీయ ఖైదీలు విడుదల చెయ్యబడరు.

"కమ్యూనిస్టులు ముట్టడులను జరుపుతూనే వుండడంచేత, ప్రస్తుతంలో నిర్బంధాల్ని తొలగించ జాలము."

ప్రెసిడెంట్ లీ నేటిరాత్రి చేసిన వుత్తరువులో ఈ క్రిందివిషయాలు పేర్కొనబడ్డాయి:

ఒకటి—యుద్ధరంగాలలో తప్ప ఇతరప్రాంతాలలో సైనిక శాసనాన్ని రద్దుచెయ్యడం;

రెండు—రాజకీయ, ఆర్థిక నిర్బంధాల్ని ఉల్లంఘించిన వారిని విచారణ జరపడానికై నెలకొల్పబడిన స్పెషల్ క్రిమినల్ కోర్టులను ఎత్తివెయ్యడం;

మూడు—కోమింగ్ టాంగ్ తరఫున గూఢచారుల చర్యలు జరపకుండా బంద్ చెయ్యడం

నాలుగు—విచారణ లేకుండా జైలు శిక్ష విధించడానికి గల అధికారాన్ని రద్దుచెయ్యడం.

ఐదు—వార్తా పత్రికలను, యితర పత్రికలను రద్దు చేస్తూ ప్రయోగించబడిన నిర్బంధాలను ఎత్తివెయ్యడం.

ఆరు—కమ్యూనిస్టులను అణచడానికై నెలకొల్పబడిన ప్రధాన కార్యాలయాలనన్నింటినీ మూసివేయడం.

అవసరమైతే డచ్‌వారిపై ఆర్థికంగా ఆంక్ష: ప్రధాని నెహ్రూ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 25—

"భద్రతా సంఘం సముచితంగా వ్యవహరించజాలకపోయి, అత్యవసర పరిస్థితి ఏర్పడినట్టయితే, ఆసియా రాజ్యాలు ఆర్థిక ఆంక్షలను అమలు జరిపి ఇండొనేసియానుంచి డచ్‌వారు ఉపసంహరించుకొనేటట్లు చేయాలి" అని నిన్న అమెరికన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరి ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ హెచ్చరించాడు.

ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజమ్ ప్రాబల్యాన్ని గోలుపోతున్నదని, గత ఆరు మాసాలుగా జాతీయోద్యమానికి కమ్యూనిజమ్‌కు మధ్య సంఘర్షణ జరుగుతూ వుండడమే దీనికి కారణమని తాను విశ్వసిస్తున్నట్లు ఈ సందర్భంలోనే పండిట్ నెహ్రూ వివరించాడు.

చైనాలో కమ్యూనిస్టు విజయం ఆసియా భావి సమస్యలలో అత్యంత ముఖ్యమైనస్థానం వహించగలదని, జోస్యంచెబుతూ, ఇకనుంచి అంతర్జాతీయ రాజకీయరంగంలో ఆసియా రాజ్యాలు అత్యంత ప్రధానమైన పాత్రను నిర్వహించడం తథ్యమనికూడా పండిట్‌జీ హెచ్చరిక చేశాడు.

విరుపేన ఆయినదూరపు దృశ్యాన్ని చూచినట్లు అతితేలికగా ఆసియాను పాశ్చాత్య రాజ్యాలు చూడతగదని హెచ్చరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"ఇటీవల ఇండొనీసియా సమస్యను గురించి ఇక్కడ జరిగిన ఆసియా సభలో ద్యోతకమైనట్లు ఇక, ప్రపంచ వ్యవహారాలలో ద్వితీయ స్థానాన్ని ప్రబుద్ధ ప్రాచ్యప్రపంచం వహించబోదని మిత్రరాజ్యసమితి గుర్తించాలి."

కమ్యూనిజమ్ వ్యాప్తి

ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజమ్ వ్యాప్తిపట్ల కొందరికిగల సందేహాలు కేవలం నిరాధారములైనవని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"ప్రస్తుత ఆర్థికపరిస్థితులను ఆసరాగా తీసుకొని తన ప్రాబల్యాన్ని కమ్యూనిజమ్ వృద్ధిచేసుకోజాలక పోయింది. అందుచేత, ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజమ్‌కు ఎలాంటి ప్రాబల్యం లేకుండా పోయినది."

ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి ఇంతవరకు పండిట్ నెహ్రూకు క్షణమైనా తీరికలేకుండా కృషి చేస్తున్నట్లు వాడిపోయి వున్న ఆయన ముఖమే చెబుతున్నదని పండిట్ నెహ్రూతో ఇంటర్వ్యూ చేసిన విలేఖరి వ్రాస్తున్నాడు.

మూకేంద్రక్రితం జైలునుంచి విడుదల కాగానే పండిట్‌జీని తాను ఇంటర్వ్యూ చేసినాననీ, తిరిగి నేను ఆయనను చూచినప్పుడు ఈ మూకేండ్లలోనే 15 సంవత్సరాలు పైబడ్డట్టు ఆయన కనుపిస్తున్నాడనీ, తాపీగా, మెల్లగా ఒక్కొక్కసారి వినపడీ వినపడకుండా ఆయన మాట్లాడినాడనీ. అయితే

ఆయనకు విశిష్టత చేకూర్చిన గంభీరత, విశ్వదృక్పథం అవలేశంగానైనా లోపించలేదనికూడా ఈ విలేఖరి వ్రాశాడు.

తాను వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, తరచు ముక్కు గీరుకున్నాడనికూడా ఈ విలేఖరి వ్రాశాడు.

లోగడ ఆసియాపట్ల పాశ్చాత్య రాజ్యాలు తగినంత శ్రద్ధవహించలేదని ముఖ్యంగా విమర్శిస్తు ఇక, ప్రాచ్యఖండాన్ని పాశ్చాత్య రాజ్యాలు ఎంతమాత్రం అలక్ష్యం చేయకూడదని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"ఇక్కడ మొన్న జరిగిన ఆసియా మహాసభ, భద్రతా సంఘానికి ఆ సభ చేసిన సూచనలు భవిష్యత్తులో మిత్రరాజ్య సమితిలోనేమి, ప్రపంచ రాజకీయాలలోనేమి ఆసియా పొందదగు ప్రాధాన్యతను అవి గుర్తించినవని స్పష్టపరుస్తున్నది."

చాంగ్ పతనం

మార్షల్ చాంగ్‌కై-షేక్ పతనం గురించి వ్యాఖ్యానంచేస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"చైనాలో కమ్యూనిస్టు విజయం ఆగ్నేయ ఆసియాలో విపరీతమైన మానసిక పరివర్తనాన్ని కలిగిస్తుంది. అయితే, అందుమూలంగా సంభవించగల తదితర మార్పులను ఇప్పుడే జోస్యం చెప్పడం కష్టం."

ఆసియా సభ సూచనలు

భద్రతాసంఘంచేత అమలు జరిపించడానికి కృషి

లేక్‌సక్సెస్, జనవరి 25—

భద్రతాసంఘం నేడు సమావేశంకాగానే ఆసియాసభ చేసిన సలహాల ప్రకారం ఇండొనీసియా సమస్యను అది పరిష్కరించడానికి గల సామర్థ్యాన్ని దానికి చేకూర్చడానికి ప్రయత్నాలు జరగగలవని తెలుస్తున్నది.

ఆసియారాజ్యాల మహాసభ సూచించిన ప్రతిపాదనకు భద్రతాసంఘంలో అమెరికా, చైనా, క్యూబా, నార్వేలు కలిసి చేసిన ప్రతిపాదనకు వున్న ముఖ్యభేద మొక్కటే

ఈ ప్రతిపాదనలో అనగా భద్రతాసంఘానికి అమెరికా, చైనా మున్నగు రాజ్యాలు కలిసి ప్రతిపాదించిన తీర్మానంలో గత డిసెంబరులో డచ్ ప్రభుత్వం తీసుకొన్న "పోలీసుచర్య" అక్రమ

(మిగతా 2 వ పేజీలో)

ఇండొనీసియాలో యుద్ధ విరమణ అసంభవమని ప్రకటన

మధ్యవర్తిసంఘం నివేదిక

లేక్‌సక్సెస్, జనవరి 25—

ప్రస్తుతం ఇండొనీసియాలో యుద్ధ విరమణను అమలుజరపడం అసంభవమని త్రైరాజ్య మధ్యవర్తి సంఘం నేడు భద్రతా సంఘానికి నివేదించింది.

డచ్‌వారు రిపబ్లికన్ నాయకులను అరెస్టు చేయడంవల్ల, తరువాత తీసుకున్న చర్యలవల్ల భద్రతాసంఘం ఆదేశాలను పాలించగలవారు రిపబ్లికన్ పక్షంలో ఎవ్వరూ లేరనికూడా ఈ నివేదికలో వివరించబడింది.

రిపబ్లికన్ నాయకుల ఆదేశాలతో నిమిత్తం లేకుండానే గెరిల్లా చర్యలు జరిగిపోతూవుండగలవని, వాటినెవ్వరూ నిరోధించలేరని వివరిస్తూ, సుస్థిరమైన సివిల్ పరిపాలనను నెలకొల్పడం ప్రస్తుతం అసంభవమని కూడా పేర్కొనబడింది.

(యు. పి. ఐ)

"ఆగ్నేయ ఆసియా శాంతికి ప్రమాదం"

డచ్‌వారి చర్యపై పోలెండ్ వైఖరి

వార్సా, జనవరి 24—

"ఇండొనీసియా రిపబ్లిక్‌పై డచ్ ప్రభుత్వం సాయుధ చర్యలకు పూనుకోవడం ఒక్క ఇండొనీసియాకు మాత్రమేగాక ఆగ్నేయ ఆసియా శాంతికే అమిత ప్రమాదకరమని పోలిష్ ప్రభుత్వం భావిస్తున్నది. కనుక, 1948 డిశెంబర్ 20 వ తేదీ పంపిన మెమొరాండంలో డచ్ ప్రభుత్వం పేర్కొన్న విషయాలను పోలిష్ ప్రభుత్వం ఆమోదించ లేదు." అని ఇండొనీసియాలో తమ విధానాన్ని వివరిస్తూ పోలెండ్ ప్రభుత్వం పంపిన మెమొరాండమును పోలిష్ ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

స్కాండినేవియా సమష్టి రక్షణ చర్చలు

రేపుకూడా జరుగుతవట

కోపెన్‌హాగెన్, జనవరి 28—

స్కాండినేవియన్ రాజ్యాలు (నార్వే, స్వీడన్, డెన్మార్కులు) ఇక్కడ సాగిస్తున్న సమష్టి రక్షణ చర్చలు ఇంకా పూర్తికానందున 1 వ తేదీ రేపు కూడా కొనసాగించడానికి నిర్ణయం జరిగింది.

తెలుగు గ్రంథంపై నిషేధం

మద్రాసు, జనవరి 24—

శ్రీ దుగ్గిరాల రాఘవచంద్రయ్య చౌదరిగారు ప్రచురించిన "బ్రాహ్మణ నక్క పర్వము"నే మూడు సంపుటాల గ్రంథాన్ని మద్రాసు ప్రభుత్వం నిషేధించింది. ఈ సంపుటాలు విజయవాడలోని స్వరాజ్య ప్రింటింగ్ ప్రెస్‌లో ముద్రించబడినవి.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జనవరి 26, బుధవారం

భోపాల్ నవాబ్

అవివేకమార్గాన్ని మెట్టే వారందరు ప్రమాదకారులు కారు; అవివేకమార్గాన్ని మెట్టడంలో బుద్ధి కుశలతను ప్రదర్శించగలవారే ప్రమాదకారులు.

అట్టి ప్రమాదకారులుగా పరిగణించదగినవారు,—భోపాల్ నవాబ్.

మహాభారత కథలో శకుని పాత్రను పోలినదాన్నే కొన్ని సంవత్సరాలుగా భోపాల్ నవాబు భారత రాజకీయరంగంలో వహిస్తున్నా డనడంలో అత్యుక్తి లేదు.

అమాత్య రాయబారవర్గం నాటి నుంచి, నేటివరకు భారత సమైక్యతా విచ్ఛేదనకు ఈయన పోని కుటిలాలోచన లేదు, చేయని కుత్సితయత్నం లేదు; తొక్కని కృత్రిమమార్గం లేదు.

దేశవిభజన అనివార్యం చేసిన వారిలో ప్రథమ స్థానం మిస్టర్ జిన్నాదైతే, ద్వితీయ స్థానం భోపాల్ నవాబ్‌దే.

1947 ఆగస్టు 15 తర్వాత ఇండియన్ యూనియన్‌పై విద్రోహానికి తలపెట్టిన ప్రతి సంస్థానానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భోపాల్ నవాబ్ ప్రోత్సాహం లభించింది కూడా.

తన వక్రదృష్టికి, విపరీతబుద్ధికి తగినట్టుగా మధ్య భారత్‌లో భోపాల్ సంస్థానం విలీనం కావడానికి ఇప్పు డీయన ప్రతిఘటిస్తున్నాడు కూడా.

చేస్తున్నది దుష్టయత్నమైనా, దాన్ని ప్రజ్ఞా దురంధరత్వంతో కొనసాగించగల వాడైనందున, పేరుకు ప్రజా ప్రతినిధులైన వారిద్వారా, పేరుకు ప్రజా మంత్రివర్గమైన వారి ద్వారా, ప్రజాభీష్టం కుత్తుకను ఈయన నులిమివేయిస్తున్నాడు.

సర్దార్ పటేల్ మొన్న హెచ్చరించినట్లు "విభజించి, పరిపాలించే" నీతిని బ్రిటిష్ ఇంపీరియలిష్టులవలె ఈయన కూడా అనుసరించగోరుతున్నాడు. కాని, వారి పరాజయ పరాభవాలే ఈయనకు నయితం తప్పవు.

తెలివితేటలకు కొదవలేనివారు కనక ఈ నగ్నసత్యాన్ని భోపాల్ నవాబ్ తెలుసుకొంటున్నట్టున్నాడు. "ఆంధ్రప్రభ" భోపాల్ విలేఖరి కథనం ప్రకారం పందెపు గుఱ్ఱాలను అమ్మివేయడం ద్వారా, జవాహరీని కరిగించి వేయడం ద్వారా, దీపం వుండగానే ఈయన ఇల్లు చక్కబెట్టుకొన నారంభించాడు.

ఇక పదవీ పరిత్యాగమే, పలాయన మంత్ర పఠనమే ఈయన లక్ష్యమైతే, "శుభస్య శీఘ్రం" అని హెచ్చరించవచ్చు.

చెరువుల కింద సాగుబడి

పదికోట్ల రూపాయల వ్యయంతో ప్రణాళిక

మద్రాస్ అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి ప్రకటన

మద్రాసు, జనవరి 24—

చెరువులకింద సాగు అగు భూములకు చక్కని ఇరిగేషన్ సదుపాయాలు చేయడానికి వీలుగా ప్రభుత్వం తయారు చేసిన బిల్లును రెవిన్యూ మంత్రి శ్రీ వెంకటరావుగారు నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించగా దానిని సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించడానికి సభ్యులు అంగీకరించారు.

ఈ బిల్లు ప్రతిపాదన సందర్భంలో రెవిన్యూ మంత్రి శ్రీ వెంకటరావుగారు మాట్లాడుతూ, చెన్న రాష్ట్రంలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల పునర్నిర్మాణానికి దాదాపు పదికోట్ల రూపాయలు వ్యయం అవుతుందనీ, దానికిగాను కేంద్రం కొంతవరకు ఇవ్వాలని ప్రభుత్వం కోరదలచిందని ప్రకటించారు.

చెరువుల పునర్నిర్మాణ కార్యక్రమం వలన రాయలసీమవారికి, జమీందారీ ప్రాంతాలవారికి చాలా లాభంకలుగుతుందనికూడా తెలియజేశారు.

అసెంబ్లీ కార్యక్రమం ప్రకారం భూముల స్వాధీనం బిల్లు (1948)ను రెవిన్యూమంత్రి ప్రతిపాదింపవలసివుంది. హైదరాబాదు సమస్యదృష్ట్యా ఇదివరలో ఈ బిల్లు తయారు చేయడం జరిగింది. ఆహార ధాన్యాలను నిల్వచేయడానికి, శరణార్థులకు వసతి సౌకర్యాలు చేయడానికిగాను భవనాలను, భూములను అవసరాన్నిబట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి వీలుగా ఈబిల్లు తయారు చేయబడింది. ఈబిల్లును పరిశీలించడానికి నియమింపబడిన సెలెక్ట్ కమిటీవారు ప్రస్తుతం ఈ బిల్లు అవసరంలేదని నిర్ణయించారు గనుక, ఆ బిల్లును ఉపసంహరించడానికి సభ్యులు అంగీకరించారని రెవిన్యూమంత్రి కోరగా సభవారు అంగీకరించారు.

విప్కుల సభానాయకుని సూచనపై సభ్యుల సమ్మతి తీసుకొని, ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి బిల్లును రెవిన్యూమంత్రి చర్చకు ప్రతిపాదించారు. బిల్లు పరిశీలనకు ఈ క్రింది సభ్యులతో సెలెక్ట్ కమిటీ నిర్మాణానికి అమోదించాలని కోరారు.

శ్రీ కళా వెంకటరావు (చైర్మన్) శ్రీ సి. కె. మొయిద్దీన్ కుట్టీ, మిష్టర్ కె ఎమ్. సేఠీ సాహెబ్, మిస్టర్ సలాం, మిస్టర్ చెంగన్ పిళ్లె, శ్రీ కె. నటరాజన్, శ్రీ మాగంటి బాపినీడు, శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం, శ్రీ నాగేశ్వరరావు, శ్రీ కల్లూరి సుబ్బారావు, శ్రీ బాలనారాయణరెడ్డి, శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ పి. ఆర్. కందస్వామిగౌండర్, శ్రీమతి లక్ష్మీశంకర అయ్యర్.

బిల్లు ప్రతిపాదన సందర్భంలో రెవిన్యూమంత్రి ఉపన్యసిస్తూ జమీన్ ప్రాంతాలలోని చెరువులు ఎందుకూ పనికిరాని స్థితిలో వున్నవని, వానికింద సాగుకావలసిన ఆయకట్టు భూములకుకూడా నీరు సరఫరా చేయడానికి వీలులేనట్టుగా వున్నవని అన్నారు. రాష్ట్రంలోని ఇరిగేషన్ చెరువులన్నింటి బాగుచేయించి, ఎక్కువనీటిని నిల్వచేసి తగిన ఏర్పాట్లు చేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందని అన్నారు.

ఇలా చేయడంవలన ఎవరి ఆస్తులకైనా హక్కులకైనా నష్టంగాని, భంగంగాని కలిగే పరిస్థితులలో ప్రభుత్వంచేసిన రూల్సుప్రకారం దానికి తగిన నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టరు నిర్ణయిస్తాడని, కలెక్టరునిర్ణయంమీద జిల్లాకోర్టుకు ఒక అప్పీలు చేసుకోవడానికి మాత్రమే వీలుంటుందని వివరించారు.

ఇరిగేషన్ సమస్యలను గురించి రాష్ట్రం అంతటికీ వర్తింపజేసే ఒక బిల్లును ప్రభుత్వం తయారుచేస్తున్నదని. ఈలోగానే తాత్కాలికంగా కొన్ని సౌకర్యాలు చేయడానికిగాను మరీ అధోగతిలోవున్న చెరువులను వెంటనే బాగు చేయించడానికి ఈ బిల్లు ప్రస్తుతం ప్రతిపాదించడం జరుగుతున్నదని కూడా చెప్పారు.

దీనిపై శ్రీ కె. భాష్యం చర్చను ప్రారంభించారు. నష్టపరిహారం చెల్లింపు, కోర్టుకు అప్పీలు సమస్యలపై సెలెక్టుకమిటీ మార్పులు చేయవలసిన అవసరం వున్నదని అన్నారు.

శ్రీ ఎన్. వెంకట సుబ్బయ్యగారు మాట్లాడుతూ, ఈ బిల్లు ప్రతిపాదన రాయలసీమ వాసులకు చాలా సంతోష కారణమని చెప్పారు. శ్రీ వైద్యనాథ అయ్యర్ బిల్లును బలపరుస్తూ ఉపన్యసించారు. బేగం అమీరుద్దీన్ ఉపన్యసిస్తూ, నష్టపరిహారం చెల్లించే సందర్భంలో భూముల స్వాధీన శాసనంలోని సూత్రాల ప్రకారం నష్టపరిహారం చెల్లించాలిగాని, నూతనంగా రూల్సు తయారుచేయడం మంచిదికాదని అన్నారు. శ్రీ ఆర్. వి. స్వామినాథన్ మాట్లాడుతూ, చెరువుల తాలూకు భూములనుకూడా జమీందారులు ఆక్రాంతంచేశారని తెలియజేశారు. ఈనాములరద్దుకు ఈ ప్రభుత్వం శ్రీ కళా వెంకటరావుగారు రాజీనామా చేసినతరువాత పూనుకోగలదేమో హామీ ఇవ్వాలని కోరారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు, మిస్టర్ కె. ఎమ్. సేఠీసాహెబ్, శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శ్రీ బి. వెంకటనారాయణరెడ్డి, మిస్టర్ ఎమ్. ఎస్. హుస్సేన్, శ్రీ రొక్కం రామమూర్తి, శ్రీ కె. వి. నాచియప్పగౌండర్, శ్రీ తాతాచారి, శ్రీ బి. అనంతాచారి, శ్రీమతి లక్ష్మీశంకర అయ్యర్, శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగార్లుకూడా బిల్లును బలపరుస్తూ ఉపన్యాసాలు చేశారు.

రెవిన్యూ మంత్రి సమాధానం

తరువాత రెవిన్యూమంత్రి చర్చకు సమాధానం చెప్పడం ప్రారంభించారు. చెన్నరాష్ట్రంలో 25,000 చెరువులు వున్నవని, రాష్ట్రంలో సాగు అవుతున్న భూమిలో సగం వీనికింద నే సాగు కావలసి వున్నదని, వీనిద్వారా నీటి సరఫరా, వాటి రిపేర్లకు సంబంధించిన సమస్యలన్నీ మరొక బిల్లులో పేర్కొనబడతవని తెలియజేశారు. రాష్ట్రంలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల పునర్నిర్మాణ కార్యక్రమానికి కేంద్రం దగ్గర సబ్సిడీ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు.

తనక ఈ బిల్లువిషయంలో ఆలస్యం జరగడం ఆ కార్యక్రమాన్ని ఆటంకపరచడం కాగలదని, కొన్ని చెరువుల బాగుచేతకుమాత్రమే ఈ బిల్లు ఉద్దేశించబడిందని అన్నారు. అయితే, దానివలన నష్టపడేవారికి తగిన పరిహారం ముట్టచెప్పడానికి, కోర్టులద్వారా దానికి సంబంధించిన వివాదాలు పరిష్కరించడానికి అవకాశాలు కలిగించబడినవని అంటూ కలెక్టరు నిర్ణయంపై ఒక అప్పీలుకు మించి అవకాశం ఇవ్వడం మంచిదికాదనికూడా అన్నారు. చెరువు గర్భాలను జమీందారులు స్వాధీనం చేసుకోకుండా వుండటానికి తగిన కట్టుదిట్టాలు జమీందారీబిల్లులో చేయబడినవని తెలియజేశారు.

ఈనాముల రద్దుబిల్లును గురించి మాట్లాడుతూ ఈనాముల సమస్య ప్రత్యేకంగా పరిష్కరింపబడుతుందని, ఇదివరలో తానుచేసిన వాగ్దానం ఇప్పుడు కూడా ప్రభుత్వం తరఫున చేస్తున్నామని చెప్పారు.

చెరువులకింద సాగు హెచ్చు చేయాలని కొందరు చేసిన విజ్ఞప్తిని గురించి మాట్లాడుతూ ఒక చెరువులో ఒక పంటకు కావలసిన అయిదు నెలలకు సరిపోవు నీరు నిల్వచేయడానికి వీలుండటంలేదని, కొన్ని చెరువులలో 15 రోజులు మూడు నెలలకు సరిపోవు నీరు మాత్రమే వుంటుందని తెలియజేస్తూ, అందువల్లనే ఈ తరగతి చెరువుల పునర్నిర్మాణానికి ప్రభుత్వం ఈ బిల్లు తయారుచేసిందని చెప్పారు.

చెరువుల పునర్నిర్మాణ ప్రణాళిక త్వరలో తయారుచేస్తారని, దానివలన రాయలసీమవారికి జమీన్ ప్రాంతాలవారికి చాలా లాభం కలుగుతుందని ప్రకటించారు.

ఓవర్‌సీర్ల కొరత ఎక్కువగా వున్నదని, ఇప్పుడు తర్ఫీదు పొందుతున్న 370 మంది ఓవర్‌సీర్సుమరి పది నెలలలో పనిని ప్రారంభించగలరని కూడా చెప్పారు.

తరువాత ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపించడానికి సభ్యులు ఆమోదించారు.

నీటిపారుదల సౌకర్యాలు

తరువాత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ నిర్మాణానికి సంబంధించిన బిల్లును మంత్రి సీతారామరెడ్డిగారు ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు.

[ఈ భాగాన్ని వేరుగా ప్రచురిస్తున్నాము ఎడిటర్]

విప్కుల మంత్రి శ్రీ మాధవమీనన్ నీటిపారుదల సౌకర్యాల బిల్లును చర్చకు ప్రతిపాదించారు. ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించడానికి అంగీకరించాలని కోరారు.

ఈ సందర్భంలో మంత్రి శ్రీ మాధవమీనన్ మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"రాయలసీమవంటి ప్రాంతాలలో కరువు నివారణకు ప్రభుత్వం కొంత మొత్తాన్ని వ్యయం చేస్తున్నా, దానివలన శాశ్వత ఫలితం లేకుండా వుంటున్నదని కేంద్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ 1943 సెప్టెంబర్‌లో ఈ ప్రభుత్వానికి ఒక సూచన చేశారు. నీటి పారుదలకు, నీటి నిల్వకు తగు సౌకర్యాలు చేయాలని ఆయన హెచ్చరిక చేశారు. ఇలాంటి ఏర్పాటును బొంబాయి ప్రభుత్వం బీజాపూర్ జిల్లాలో చేసింది. ఈ సూచన ప్రకారం జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఒకరిని, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును అక్కడి ఏర్పాటను పరిశీలించడానికి ఆ జిల్లాకు పంపించాము. వారిరిపోర్టునుబట్టి రెవిన్యూబోర్డుతో సంప్రతించినమీదట మన రాష్ట్రంలోకూడా ఆపద్ధతులను ప్రయోగించిచూడాలని ప్రభుత్వం నిర్ణయించింది."

"పైలక్ష్యంతో ప్రభుత్వం తన ప్రణాళికను అమలుపరుస్తుంది. అయితే ఏ భూములకు నీటిపారుదల నీటినిల్వ సౌకర్యాలు చేయబడితవో, ఆ భూములు దాని ఖర్చును అంతాగాని కొంతగాని పెట్టుకోవలసి వుంటుంది. ఆయా భూస్వాములు పూర్తి లాభాన్ని పొందుతారు గనక ప్రభుత్వం దాని ఖర్చుఅంతా పెట్టుకోకూడదని సూచించబడింది. ఈ ప్రణాళిక అమలుపరిస్తే, రాయలసీమ, నీలగిరి జిల్లాలలో వర్ష ప్రవాహం వలన భూమికోత తగ్గించడానికి వీలుంటుంది."

ఈ బిల్లుపై చర్చ ప్రారంభం కాకముందే శ్రీ కళా వెంకటరావుగారు తన రాజీనామాను గురించి ఉపన్యాసం ప్రారంభించారు.

సెలెక్టు కమిటీ సభ్యులు

మద్రాసు, జనవరి 25—

నేడు జరిగిన మద్రాసు అసెంబ్లీ సమావేశంలో మంత్రి మాధవమీనన్ ప్రతిపాదించిన నీటి పారుదల సౌకర్యాల బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించడానికి సభ్యులు ఆమోదించారు. ఈ క్రిందివారు సెలెక్టు కమిటీ సభ్యులుగా వుంటారు.

శ్రీ. కె. మాధవమీనన్, శ్రీ కె ఆర్. కరంత్, శ్రీ హెచ్. సీతారామరెడ్డి, శ్రీ బి వెంకటరెడ్డి, శ్రీ వి ఐ. మునుస్వామిపిళ్లె, మిస్టర్ హాజీ సయ్యద్ హుస్సేన్, మిస్టర్ మహమ్మద్ ఇబ్రహీం సాహెబ్, శ్రీ కామాక్షినాయుడు, శ్రీ ఎన్. వెంకట సుబ్బయ్య, మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ నాదముని రెడ్డి, శ్రీ పళనియప్పగౌండర్, శ్రీ దామోదరన్, శ్రీ వరదాచారి.

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ షరతులు: భారత సర్వసేనాని జనరల్ కరియప్ప వివరణ

న్యూఢిల్లీ, జనవరి 24—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు సంబంధించినంతవరకు, ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు తీసుకోవలసిన సైనిక ఏర్పాటులను గురించి, ఉభయదేశాల సర్వసేనానులు అంగీకరించిన వివరాలన్నీ, ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వం ఆమోదంకోసం పంపబడినవని అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరుగకుండా స్థానికంగా జరుగవలసిన స్వల్పమార్పులతో అవి త్వరలోనే అమలు జరుపబడగలవని ఇండియా సాయుధదళాల సర్వసేనాని జనరల్ కరియప్ప నేటి మధ్యాహ్నం పత్రికా విలేఖరుల గోష్ఠిలో వివరించారు.

స్థానికంగా జరగవలసిన మార్పులు అన్నప్పుడు, ఇండియాకు సంబంధించినంతవరకు ఒక్క అంగుళం ప్రదేశమైనా నష్టంకాగలదని భావించరాదని ఈయన నొక్కి వక్కాణించారు.

పాకిస్తాన్ సర్వసేనాని జనరల్ గ్రేసీన్ని తాను కలుసుకున్నప్పుడు అగ్రశ్రేణికి ఇరుప్రక్కులా వున్న తమ తమ సైనికులు పరస్పరం కలుసుకొని స్వేచ్ఛగా కలిసిమెలసి సంచరించడానికి ఉభయులం అంగీకరించామని ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప వివరించారు.

బొంబాయి, జనవరి 24—

కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీనుంచి విమానంలో బొంబాయి చేరుకొన్నాడు.

చెన్నపురిలో స్టేట్ బస్సు కార్మికుల సమ్మె

సంఘనాయకుల అరెస్టుకు అసమ్మతి సూచకంగా

మద్రాసు, జనవరి 25—

మద్రాసు స్టేట్ బస్సు కార్మికసంఘం నాయకులు అరెస్టు చేయబడినందుకు నిరసన తెలుపుతూ, నిన్నసాయంకాలం స్టేట్ బస్సుడ్రైవర్లు, కండక్టర్లు అకస్మాత్తుగా సమ్మె ప్రారంభించారు.

సమ్మె ప్రారంభమైన రెండు గంటలకు (రాత్రి ఏడుగంటలకు) రవాణా అధికారులు తేనాంపేట ఎగ్జిబిషన్‌నుంచి, మరికొన్ని ప్రాంతాలనుంచి కొన్ని బస్సులు నడిపారు. అయినప్పటికీ బస్సులుదాటక ప్రజలు చాలా యిబ్బందిపడినారు. ట్రాము, ఎలెక్ట్రిక్ ట్రెయిన్ సౌకర్యాలు లేని ప్రాంతాల ప్రజలు సమ్మెమూలంగా అమితంగా యిబ్బందిపడినారు. మంగళవారంనాడు ఉదయం ఏడుగంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు, సాయంకాలం 3-30 నుంచి 7-30 గంటలవరకు 100 బస్సులు నడపడానికి ప్రయత్నాలు జరిగినవని ఒక రవాణాఅధికారి నిన్నరాత్రి "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియజేశారు.

అరెస్టులు

సమ్మె ప్రేరేపిస్తున్నారనే కారణంచేత స్టేట్ బస్సు, సాధారణ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రంగనాథన్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. సీతారామనాయుడు, సంయుక్త కార్యదర్శి శ్రీ టి. శంకరన్‌గార్లను మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టం కింద నిన్న ఉదయం పోలీసులు అరెస్టు చేశారు.

జనవరి 20 వ తేదీని నిరసన సూచకంగా గంటసేపు జరిగిన సమ్మె సందర్భంలో నిన్న ముగ్గురు బస్సు డ్రైవర్లు అరెస్టు చేయబడినారు. నిన్న సమ్మె ప్రారంభమైన పిమ్మట బస్సులపై రాళ్లు రువ్వినారనే నేరం కింద ఇద్దరు అరెస్టు చేయబడినారు.

మంగళవారంనాడు 108 మందిఅరెస్టు

మద్రాసు, జనవరి 25—

ముగ్గురు ట్రేడ్ యూనియన్ నాయకుల అరెస్టు కారణంగా చెన్నపురిలో నిన్న సాయంకాలం ప్రారంభమైన స్టేట్ బస్సు పనివారి సమ్మె నేడు కూడా సాగుతున్నది.

దాదాపు 100 బస్సులను అధికారులు రిజర్వు పోలీసుల సహాయంతో నడుపుతున్నారు.

నేడు బస్సు పనివారిని 108 మందిని పైగా అరెస్టు చేశారు. వారిలో 40 మంది నేడు బస్సు పనివారిని పనులలోకి వెళ్ళకుండా అడ్డిన నేరానికి, పదిమంది బస్సులపై రాళ్ళువిసిరిన నేరానికి అరెస్టు చేయబడినారు.

అసెంబ్లీలో అడ్జర్నుమెంట్ ప్రతిపాదన త్రోసివేత

మద్రాసు, జనవరి 25—

స్టేట్ బస్సు కార్మికులు సమ్మె చేయకుండా నివారించడానికి ప్రభుత్వం తగినచర్యలు తీసుకోలేదని, సమ్మెమూలంగా ప్రజలకు కలిగిన ఇబ్బందులను తొలగించడానికి కూడా చర్య తీసుకోలేదని ఆరోపిస్తూ మిస్టర్ ఎమ్. ఏ. సలాం నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ఒక అడ్జర్నుమెంట్ ప్రతిపాదన చేయదలచగా సభ అందుకు అనుమతించలేదు.

గ్రీస్‌లో అమెరికన్, బ్రిటిష్ ప్రతినిధులు

యుద్ధ మంత్రివర్గం చర్చలకు హాజరుకావడానికి ఏర్పాటు

ఏథెన్స్, జనవరి 24—

నేటిరాత్రి గ్రీక్ మంత్రివర్గం ఆమోదించిన ఒక ప్రతిపాదన ప్రకారం గ్రీస్‌లోని అమెరికన్ రాయబారి, బ్రిటిష్, అమెరికన్ సైనిక ప్రతినిధి వర్గాల నాయకులు, గ్రీస్ యుద్ధ మంత్రివర్గం చర్చలకు హాజరవుతూ వుండగలరు.

1వ పేజీ తరువాయి

మైనదని, మిత్రరాజ్యసమితి ప్రణాళికకు విరుద్ధమైనదని వివరించబడనేలేదు.

డచ్ ప్రభుత్వం శాంతిని భగ్నంచేసిందని, మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని ఏడవసూత్రం ప్రకారం అది దురాక్రమణకు ఒడిగట్టేనని నిర్ణయించవచ్చునని ఆసియా మహాసభ ఆరోపించింది. మిత్రరాజ్యసమితికి చేయగల ఫిర్యాదులలో ఇది చాలా తీవ్రమైనదనే చెప్పవచ్చు.

ఆస్ట్రేలియా వైఖరి

నేటి సమావేశంలో ఇండోనేసియానుంచి డచ్ సేనల ఉపసంహరణకు ఒక గడువును ఆస్ట్రేలియా ప్రతినిధి సూచించగలడని, బహుశా మార్చి 15 వ తేదీలోగా డచ్‌సేనల ఉపసంహరణ జరగాలని, ఎలాంటి సంఘర్షణలోను ఎన్నికలు ప్రారంభమయ్యే వరకు అవి అక్కడ వుండరాదని ఈ సూచనలో హెచ్చరించబడవచ్చునని తెలుస్తున్నది.

ఇండోనేసియన్ రిపబ్లికన్‌లు వ్యాపారాన్ని కొనసాగించుకొనకుండా డచ్‌వారు అమలు జరుపుతున్న బ్లాకేడ్‌ను గురించి కూడా ఆస్ట్రేలియా ప్రతినిధి ఫిర్యాదు చేయవచ్చు. ఇండోనేసియాలో శాంతి స్థాపనకై భద్రతా సంఘంలో ప్రతిపాదించబడిన తీర్మానం రిపబ్లిక్‌తో సంబంధంలేని ఇండోనేసియన్ నాయకుల నిర్దిష్ట వైఖరిని బట్టి సట్టుగా వున్నదని పశ్చిమ జోర్జియో అధ్యక్షుడు అన్నాడని డచ్ వార్తా సంస్థ ప్రకటించింది.

మద్రాసు ప్రభుత్వం చెల్లించవలసిన ఋణం

మంత్రి గోపాలరెడ్డిగారి వివరణ

మద్రాసు, జనవరి 24—

గడచిన సెప్టెంబర్ 16 వ తేదీకి మద్రాసు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి రూ 3,36,23,911 ల అప్పు చెల్లించవలసి వున్నదని, దీనిపై సాలుకు నూటికి రూ. 4-8-0 ల వడ్డీ చెల్లిస్తున్నదని ఆర్థికశాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. రాష్ట్ర రెవిన్యూ రిజర్వు ఫండ్ ఇండియా ప్రభుత్వం సెక్యూరిటీల రూపంలో వున్నదని, దీనిపై సాలుకు నూటికి మూడు రూపాయలు వడ్డీ లభిస్తున్నదని విశదం చేశారు.

వ్యవసాయ ఆదాయంపై పన్ను

శ్రీ బి. ఎస్. మూర్తిగారు అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు బదులు పలుకుతూ వ్యవసాయ ఆదాయంపై పన్నువిధించే విషయమై ఆలోచించవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం కోరిందని అన్నారు ఈ విషయమై పరిశీలన జరుగుతున్నదని. ఈ సూచన ఆమోదించబడేదీ లేనిదీ ఆమోదించేపక్షంలో ఎప్పుడు అమలుపరచేదీ ఇప్పుడు చెప్పలేమని అన్నారు.

ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్య

"ప్రాసిక్యూషన్ డైరెక్టర్" నియామకానికి ప్రభుత్వం సమ్మతి?

మద్రాస్, జనవరి 24—

ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్య తీసుకొనే సందర్భంలో విచారణ జరపడానికై నియమించబడిన సంఘం (ట్రిబ్యునల్) సమక్షంలో ప్రాసిక్యూషన్ తరఫున వాదించడానికి లేదా ప్రభుత్వం చూపిన నేరాలు ఋజువు చేయడానికి "డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్"ను నియమించాలనే ప్రతిపాదనను మద్రాస్ ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది.

సి. ఐ. డి. స్పెషల్ బ్రాంచి ఆఫీసర్‌కాని, లేక అర్హుడైన ఒక ఆఫీసర్ కాని డైరెక్టర్‌గా నియమించబడుతారు. అవసరమని తోచిన కేసులలోనే ఈయన వాదన జరుపుతారు.

ప్రాసిక్యూషన్ డైరెక్టర్ వాదించే కేసులలో నిందితులైన ఉద్యోగులు తమ తరఫున వాదించే నిమిత్తం లాయర్‌లను నియమించుకోవచ్చు.

ప్రాసిక్యూషన్ డైరెక్టర్ వాదించని కేసులలో డిఫెన్సు తరఫున న్యాయవాది అత్యవసరమని భావించి ట్రిబ్యునల్‌వారు అందుకు అనుమతి ఇచ్చే పక్షంలో వారు లాయర్‌లను నియమించుకోవచ్చునట.

పెన్షన్ పుచ్చుకొన్న గెజెటెడ్ ఉద్యోగులు

ఇతర ఉద్యోగాలలో చేరడానికి ప్రభుత్వం అనుమతి పొందవలెనట

మద్రాసు, జనవరి 24—

గెజెటెడ్ ప్రభుత్వోద్యోగులు పెన్షన్ పుచ్చుకొన్న రెండేళ్లలోగా ప్రయివేట్ సర్వీసులో చేరదలచుకొంటే ముందుగా తమవద్ద అనుమతి పొందాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు తెలుస్తున్నది. ఈ విధమైన అనుమతి పొందకుండా ఉద్యోగంలో చేరినవారికి, వారు పనిచేసినంత కాలం లేక అంతకుమించి కూడా పెన్షన్ యివ్వబడదని ప్రభుత్వం ఆదేశించిందట.

ఉద్యోగంనుంచి విరమించేముందు తీసుకొనే దీర్ఘకాలపు సెలవులోకూడా ప్రయివేట్ సర్వీసులో చేరరాదని ప్రభుత్వం విశదం చేసినట్లు తెలుస్తున్నది.

మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్

చెన్నపురికి ఆగమనం

మద్రాసు, జనవరి 25—

మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ (ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖామంత్రి) విజయవాడనుంచి నేటిఉదయం ప్రత్యేక విమానంలో చెన్నపురికి వచ్చారు. విమానాశ్రయంవద్ద ఆయనకు శ్రీ కె. కామరాజనాడార్, మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, డాక్టర్ పి. సుబ్బరాయన్ మిస్టర్ బషీర్ అహ్మద్ ప్రభృతులును, గవర్నర్ తరఫున అంగరక్షకుడును స్వాగతమొసగినారు. ఈవిమానంలో మిస్టర్ కె. ఎం. మున్షీకూడా చెన్నపురికి చేరుకున్నాడు.

ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ నేటి ఉదయం మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లికివెళ్ళి అసెంబ్లీ కార్యకలాపాలను కొంతసేపు పరిశీలించారు.

బెంగుళూరుకు పయనం

మద్రాస్, జనవరి 25—

ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ నేటి మధ్యాహ్నం చెన్నపురినుంచి బెంగుళూరుకు బయలుదేరి వెళ్ళారు.

మద్రాసు, జనవరి 24—

తిరునల్వేలి జిల్లాలో బెల్లం ఉత్పత్తిచేసే నిమిత్తం రామనాడ్, తిరునల్వేలి జిల్లాలలో తాటిచెట్లను గీయడానికి అనుమతి యిస్తూ మద్యనిషేధ చట్టాన్ని సవరించే విషయమై పరిశీలన జరపడానికిగాను మద్రాస్ లెజిస్లేటివ్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం నియమించిన ఉపసంఘం తాత్కాలికంగా ఒక నివేదికను అందజేసింది. ఇది ప్రధాని శ్రీ ఓ పి రామస్వామిరెడ్డియార్‌కు పంపబడింది.

వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ నివేదిక పరిశీలించబడగలదని తెలుస్తున్నది.

6వ పేజీ తరువాయి

వెంకట్రావుగారి వీడ్కోలు ప్రసంగం

సభ్యుని లక్ష్యంకనుక, అలక్ష్యంతోనే ఇంతకు పూర్వం 27 సంవత్సరాలనుంచి కృషిచేస్తున్న రంగానికే తిరిగి ప్రవేశించదలచినానని, అయితే ఈ రంగంనుంచి నిష్క్రమించడం తనకు కష్టంగానేవున్నదని అన్నారు.

తనపట్ల సర్వదా వాత్సల్యాన్ని ప్రదర్శించినందుకు స్పీకర్‌కు కృతజ్ఞత తెలుపుతూ తన సహచరులపట్ల ఇక ముందుకూడా ఇట్టి వాత్సల్యాన్నే అయన ప్రదర్శించగలడని ఆశిస్తున్నానని అన్నారు.

జమీందారీ బిల్లు

జమీందారీ బిల్లుపై చర్చ జరిగినపుడు తా నిచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చగలదా లేదానని భయ సందేహాలు వెల్లడించినవారికి సమాధానమిస్తూ, కాంగ్రెసుపార్టీ సభ్యుడుగా ఆ పదవిని ఎవరు అధిష్ఠించడం జరిగినప్పటికీ, కాంగ్రెసు సభ్యుడుగా తాను చేసిన కృషిని కొనసాగించక తప్పదని అన్నారు.

తాను అసెంబ్లీ సభ్యత్వాన్ని వదులుకొనబోవడం లేదని తరుచు ఇక్కడికివస్తూ కాంగ్రెసు సభ్యుడుగా తన చేతనైనంతవరకు ప్రజాసేవ చేస్తూ వుండగలనని అన్నారు.

రాజకీయబాధితులనుగురించిముచ్చటిస్తూ సామూదాయిక జరిమానాలకింద లోగడప్రభుత్వం వసూలు చేసిన10,83,000రూపాయలను,1942 ఉద్యమంలో పాల్గొన్నవారిపై విధించబడిన జరిమానా లన్నింటిని ప్రభుత్వం వాపసుచేసిందని, 34 మందికి వారిపై ఆధారపడి వున్నవారికి 250 నుంచి 300 వరకు అలవెన్సు నివ్వడానికి నిర్ణయించింతని, ఇంతవరకు 20 జిల్లాలలో 2,837 మంది రాజకీయ బాధితులకు భూమి నివ్వబడినవని, మిగతనాలుగు జిల్లాలకు సంబంధించిన అంకెలు నికరంగాతెలియలేదని. ఈ నాలుగు జిల్లాలలో కూడా త్వరలోనే నిర్ణయాలు జరగగలవని వివరించి రాజకీయ బాధితులకు ఇంతగా ప్రభుత్వం సహాయం చేయడానికి అసెంబ్లీ సభ్యులు తోడ్పడినందుకు ధన్యవాదాలు సమర్పించారు.

ఈ సందర్భంలోనే హరిజనులపట్ల ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ, భూములు యివ్వబడే సందర్భంలో ముందుగా హరిజనులకే అవి యివ్వబడగలవని, అధికాహారోత్పత్తి కార్యక్రమం కింద హరిజనులకు 3,84,796 ఎకరాల భూమి యివ్వబడిందని అన్నారు.

శ్రీ వెంకటరావుగారు ఉపన్యాసాన్ని ముగించగానే సభ్యులందరు కరతాళధ్వనులుచేస్తూ దాదాపు అయిదునిమిషాలవరకు హర్షనినాదాలు చేశారు. అంతటితో నేటికి అసెంబ్లీ సమావేశం విరమించబడింది.

శ్రీ వెంకటరావుగారికి ప్రధాని రెడ్డియార్ లేఖ

నేటి ఉదయం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయం పూర్తిఅయినపిదప రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి రాజీనామాను గవర్నర్ ఆమోదించినట్లు వివరించిన సందర్భంలో మద్రాస్ ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ శ్రీ వెంకటరావుగారికి వ్రాసిన లేఖను సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు చదివారు.

ఆ లేఖ పాఠమిది:

"నేటి సాయంకాలంనుంచి రాజీనామా చేస్తున్నట్లు సూచిస్తూ మీరు దాఖలుచేసిన రాజీనామా పత్రాన్ని అతి విచారంతో ఆమోదించవలసి వచ్చింది. మీరు మంత్రివర్గాన్ని వదలి పెడుతున్నందుకు మిక్కిలి విచారిస్తున్నాను. రెవిన్యూ మంత్రిగా మీరు గత 21 నెలలో ఈ రాష్ట్రానికి అమూల్యమైన సేవలను ఒనర్చివున్నారు. అందుకు నా తరఫున, మంత్రివర్గం తరఫున కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. జమీందారీల రద్దుబిల్లును జయప్రదంగా ప్యాసు చేయించడం మూలంగా మీరు ఈ రాష్ట్ర చరిత్రలో శాశ్వత కీర్తి గడించినారు. దీనితో మీరు నూతన పదవీ నిర్వహణ సందర్భంలో ఇతోధికంగా కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించగలుగుతారని ఆశిస్తున్నాను. మీవంటి ప్రజ్ఞావంతుడు, సహచరుడు, మిత్రుడు మంత్రివర్గంలోనుంచి తొలగిపోతున్నందుకు నాకు విచారంగానేవున్నా, మీరు ఇకమీద దేశక్షేమానికే మీ సేవలనుఉపయోగిస్తారు గనుక అందుకు నాకు కొంత ఉపశాంతి కలిగింది.

బాధ్యతతో కూడుకున్న నూతన పదవిని మీరు జయప్రదంగా నిర్వహించి, దేశానికి స్వార్థరహితంగా సేవచేయడానికి పరమేశ్వరుడు శక్త్యుత్సాహాలనొసగుగాక అని ప్రార్థిస్తున్నాను.

తదనంతరం శ్రీ వెంకటరావుగారికి ధన్యవాదార్పిస్తూ మంత్రివర్గం తరఫున ప్రధాని రెడ్డియార్ వెల్లడించిన అభిప్రాయాలకంటె తాను ప్రత్యేకించి చెప్పదగిందేమీ లేదని అన్నారు.

బి. ఎ. డిగ్రీ పరీక్షకు చదువుతూ, విద్యాభ్యాసానికి స్వస్తిచెప్పి జాతీయోద్యమంలోనికి ప్రవేశించిన శ్రీ కళా వెంకటరావుగారు మంత్రివర్గం నుంచి అఖిలభారత రాజకీయరంగంలో ప్రవేశించడానికి వెళ్ళడం ఆశ్చర్యకరంకాదని వివరిస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగా ఆయన చేసిన సేవ మహోత్కృష్టమైనదని, అందుచేత అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిగా ఆయన తప్పక విజయం పొందగలడని అన్నారు.

కాంగ్రెసు లక్ష్యసాధనకై వివిధరాష్ట్రాలలోని మంత్రివర్గాలు, సంస్థానాలలోని మంత్రివర్గాలు ఎంతవరకు కృషి చేస్తున్నవో చూడవలసిన బాధ్యత కార్యదర్శిదే కనుక ఆయనపై ఇక పడనున్న బాధ్యత గురుతరమైనదని కార్యదర్శి పదవిని నిర్వహించడంలో ఆయన విజయం పొందగలడని ఆశిస్తున్నానని వివరిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారు ఉపన్యాసం ముగించారు.

అంతట శ్రీ వెంకటరావుగారిని అభినందించడానికి కొందరు సభ్యులు లేవబోగా సాయంత్రం 4-15 గంటలకు శ్రీ వెంకటరావుగారు ప్రకటన చేయగలరని స్పీకర్ అన్నారు.

మద్రాసు, జనవరి 25—

శ్రీ కళా వెంకటరావుగారు (కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) నేటి ఉదయం విమానంలో ఢిల్లీకి వెళ్లారు.

"ప్రబుద్ధ ప్రాచ్యఖండ రథ చోదకుడు": నెహ్రూ నాయకత్వానికి ఆస్ట్రేలియా పత్రిక జోహార్లు

సిడ్నీ, జనవరి 24—

ఆసియా రాజ్యాల మహాసభ కార్యక్రమాన్ని సమీక్షచేస్తూ, నవభారత నాయకుడుగా మాత్రమే గాక నవ ఆసియా సారధిగా, ప్రబుద్ధ ప్రాచ్యరథ చోదకుడుగా పండిట్ నెహ్రూకు గల ప్రాబల్య మెటిదో ఈ సమావేశంద్వారా స్పష్టపడిందని మెల్బర్న్ నుంచి ప్రచురింపబడుతున్న స్వతంత్ర పత్రిక "ది ఏజ్" వ్రాసింది.

ఈ వ్యాసంలో ఇంకా ఈ పత్రిక ఇలా వ్రాసింది:—

"శాంతి, స్వాతంత్ర్యాలు అవిభాజ్యమైనవని, మిత్రరాజ్యసమితి ప్రణాళిక ప్రకారమే, ఏ దేశం పట్లగాని, ఏ రాజ్యకూటమిపట్లగాని ఎంతమాత్రం శత్రుత్వభావం లేకుండానే ఆసియారాజ్యాలు సమావేశమౌతున్నవనీ, ఇండొనీసియా సమస్యను జాతి విభేద వైఖరితో తాము పరిశీలించబోవడం లేదని మహాసభను ప్రారంభిస్తూ మూడు విశిష్ట సూత్రాలను వివరించి, పండిట్ నెహ్రూ తన విశిష్టతను మరింత అధికం చేసుకోగలిగారు."

కమ్యూనిస్ట్ బూచి

ఆసియామహాసభ నిర్ణయాలు వివేకరహితంగా చేయబడినవని వివరిస్తూ ఆసియాలో కమ్యూనిజం ఎంతవేగంగా వ్యాపిస్తున్నదో గ్రహించడం సముచితమని సూచిస్తూ "మెల్బర్న్ హెరాల్డ్" పత్రిక వ్రాసింది.

తమతమ మూటాముల్లె కట్టుకొని ఇండొనీసియానుంచి డచ్‌వారిని తేచిపొమ్మనడం ప్రజాస్వామిక సూత్రాలపై నిర్మింపబడ్డ సంస్థలకు తగినపనికాదని, అధికారాన్ని స్వీకరించగల స్తోమతు వచ్చేవరకు వేచివుండి అప్పుడు వాటికి అధికారాన్ని అప్పగించడం సముచితమనికూడా పత్రిక వ్రాసింది.

ఆసియా "మన్రో సిద్ధాంతం"

పారిస్, జనవరి 24—

"ఆసియా ఆసియావాసులకే" అన్న ఆసియా "మన్రో" సిద్ధాంతానికి ప్రాతిపదిక ఢిల్లీలో జరిగిన ఆసియా రాజ్యాల మహాసభ ఏర్పడిందని సామ్రాజ్యతత్వ దేశాలు ఈ హెచ్చరికను గుర్తించవలసివుందని కన్సర్వేటివ్ పత్రిక "లీఫాండీ" వ్రాసింది.

ఆసియా రాజ్యకూటమి ఆవతరణకు హర్షం

అమెరికా రాజకీయవర్గాల వైఖరి

వాషింగ్టన్, జనవరి 24—

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆసియా మహాసభ అత్యంత జయప్రదంగా సమాప్తం కావడం, ప్రపంచ రాజ్యసంఘంలో ఇండియా నాయకత్వాన ఆసియా రాజ్యకూటమి నిర్మాణావశ్యకతకు ప్రజల నిదర్శనమని ఇక్కడవున్న వివిధ దేశాల రాయబారులు భావిస్తున్నారు.

ఆసియారాజ్య కూటమి నిర్మాణం ఇంకా ఆలోచనల స్థితిలోనే వున్నప్పటికీ, అట్టి కూటమి నిర్మాణంపట్ల అమెరికన్ అధికారవర్గాలవారు సుముఖత్వం కలిగివున్నారు.

ఇండొనీసియన్ యునైటెడ్‌స్టేట్స్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యమివ్వాలని అతి మృదువైన మాటలతో, మర్యాదపూర్వకమైన వైఖరితో ఆసియా రాజ్యాల మహాసభ చేసిన తీర్మానం ఆసియాలో జాగృతి నొందిన రాజకీయశక్తి తన బాధ్యతను గుర్తించిందని, కమ్యూనిజమ్ వ్యాప్తిని అదే అరికట్టగలదని భావించడానికి ప్రబల నిదర్శనమనికూడా ఇక్కడి అధికారవర్గాలవారు అంటున్నారు.

నైతికశక్తికి కేంద్రం

బొంబాయి, జనవరి 24—

నైతికశక్తికి గల ప్రాబల్యాన్ని ఆసియా మహాసభ స్పష్టపరిచిందని, సకల ప్రపంచానికి ఈ విషయంలో మార్గదర్శి అయిన పండిట్ నెహ్రూ ధన్యజీవియని ఇక ఈ నైతికశక్తి ధర్మవిజయానికి కృషి చేయడం తథ్యమని ప్రముఖ అమెరికా నీగ్రో నాయకుడు మిస్టర్ రస్టన్ అన్నారు

ఢిల్లీకి రావడానికి డాక్టర్ సోకర్నో యత్నం

రేపిసర్వెస్, జనవరి 25—

హాలెండ్‌కు, తమకు గల విభేదాలను ప్రపంచానికి వివరించడానికై న్యూఢిల్లీకి వెళ్ళాలని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నో, ప్రధాని హాటా మున్నగు నాయకులు వాంఛిస్తున్నారట. త్రిరాజ్య సంఘం ద్వారా వీరిని న్యూఢిల్లీకి పంపడానికి బటేవియాలోని రిపబ్లిక్ ప్రతినిధులు ప్రయత్నం చేస్తున్నారని, మాజీ ప్రధాని డాక్టర్ సుతాన్ షారియర్‌ను, ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ జోహాన్స్ మిమెనాను భద్రతాసంఘానికి పంపడానికి రిపబ్లిక్ నాయకులు కృషిచేస్తున్నారని తెలుస్తున్నది.

జాపనీస్ ఎన్నికలలో కన్సర్వేటివ్‌ల విజయం

టోకియో, జనవరి 24—

జపాన్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాని యోషిడా నాయకత్వానగల డెమొక్రాటిక్ లిబరల్ పార్టీవారు (కన్సర్వేటివ్‌పార్టీ) విజయం పొందారు. 466 స్థానాలలో 262 స్థానాలు వీరికి లభించాయి.

ఈ క్రింద పేర్కొనబడినరీతిగా ఆయా పార్టీల వారికి స్థానాలు లభించాయి:

డెమొక్రాటిక్ లిబరల్స్	262
డెమొక్రాట్‌లు	70
సోషలిస్టులు	49
కమ్యూనిస్టులు	36
పీపుల్స్ కో-ఆపరేటివ్స్	13
ఇతర చిన్న పార్టీలు స్వతంత్ర సభ్యులు	36

క్రిందటి పార్లమెంటులో పార్టీల స్థానాలు ఇవి:

డెమొక్రాటిక్ లిబరల్స్	152
సోషలిస్టులు	111
డెమొక్రాట్‌లు	90
పీపుల్స్ కో-ఆపరేటివ్స్	29
కమ్యూనిస్టులు	4

కమ్యూనిస్టులు 36 స్థానాలను పొందడంవల్ల ప్రతిపక్షంలో వారికి బలం చేకూరింది.

ప్రభుత్వంలో డెమొక్రాట్ పార్టీవారు డెమొక్రాటిక్ లిబరల్ పార్టీవారితో సహకరించినా, సహకరించక పోయినా, ప్రతిపక్షంవారు కమ్యూనిస్టులతో తీవ్రంగా వ్యవహరించ వలసివుందనీ, లేదంటే కమ్యూనిస్టులు ప్రతిపక్ష వర్గాలకు నాయకత్వం వహించడం జరుగుతుందని, పరిశీలకు లన్నారు.

జపాన్ ఆర్థిక రంగంలో పొదుపుగా వుండాలనే కార్యక్రమాన్ని ప్రధాని యోషిడా ఇప్పుడు అనుసరించ గలుగుతాడనీ, అయితే, ఈ కార్యక్రమం మూలంగా తన పలుకుబడి తగ్గగలదన్ని అతడికి తెలుసుననీకూడా వీరు అంటున్నారు.

సోషలిస్టులు, డెమొక్రాట్‌లు, పీపుల్స్ కో-ఆపరేటివ్ పార్టీవారు అనుసరించాలంటున్న మధ్యే మార్గాన్ని వోటర్లు నిరాకరించారు.

ఎన్నికలలో విజయం పొంద లేక పోయిన ప్రముఖ సోషలిస్టు నాయకులలో టెట్సు కటయామా, మాజీ డిప్యూటీప్రధాని న్యోషిరో నిషియో మాజీ కార్మికశాఖామంత్రి కాటో కంజు, అతడిభార్య షిజూయి మున్నగువారు వున్నారు

ఎన్నికల ఫలితాలపై జనరల్ మెకార్థర్ ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించారు:

"జపాన్ ప్రజలు అత్యుత్సాహంతో క్రమబద్ధంగా వోటువేసిన ఈఎన్నికలు ఆసియా చరిత్రలోని విషమ ఘట్టంలో జరిగాయి. ఇవి ప్రపంచంలోని స్వతంత్ర దేశాలకు సంతృప్తి కలిగించగలవు. జాపనీస్ ప్రభుత్వం కన్సర్వేటివ్ విధానాన్ని జాపనీస్‌ప్రజలు ఈఎన్నికలద్వారా విస్పష్టంగా బలపరిచారు."

సర్దార్ పటేల్ తీర్పుకు బద్ధులం కాగలమని లోగడనే సమ్మతించాము

శ్రీ మున్షీ ప్రకటన తనకు విస్తుగొల్పిందని స్వామీజీ విమర్శ

హైదరాబాద్, జనవరి 24—

స్టేట్ కాంగ్రెస్‌లో ఏర్పడిన విభేదాల పరిష్కారానికి ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏటి మార్గాన్ని నిర్దేశించినా తమకు సమ్మతమేనని శ్రీ కె. ఎమ్. మున్షీకి ఈ వరకే స్పష్టంచేసి వున్నామనీ, అట్టి పరిస్థితులలో సర్దార్ పటేల్ నిర్ణయానికి ఉభయవర్గాలవారు సమ్మతించాలని విజ్ఞప్తి చేస్తూ శ్రీ మున్షీ ప్రకటన చెయ్యడం తనకు అమితాశ్చర్యం కలిగించిందనీ నిజాం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నేడొక ప్రకటనచేశాడు. ఆయన ఈ ప్రకటనలో ఇంకా ఇలా అన్నాడు.

"గడచిన ఆదివారంనాడు శ్రీ మున్షీ చేసిన ప్రకటన నాకు ఆశ్చర్యం కలిగించింది. స్టేట్ కాంగ్రెస్‌లో కలిగిన విభేదాల విషయమై సర్దార్ పటేల్‌కు నేను లోగడనే ఆయన చెయ్యగల నిర్ణయానికి బద్ధుడను కావడానికి నేను సమ్మతిస్తున్నాననీ శ్రీ మున్షీకి హైదరాబాద్‌కు రాక పూర్వమే—చాలారోజుల క్రితమే తెలుసు. ఆ ప్రసంగం చెయ్యడానికి కొన్ని గంటలకు పూర్వమే శ్రీ మున్షీ నాతో చర్చ జరిపాడు. హైదరాబాద్‌లో జరుగుతున్న సంఘటనలను గురించి ఆయనకు పూర్తిగా వివరించాను. ఈ విషయాన్ని యావత్తు సర్దార్ పటేల్‌కు సమగ్రంగా తెలియజెయ్యడానికి డాక్టర్ బి. ఎస్. మేల్కోటేను ఢిల్లీకి పంపించినట్టు కూడా నేను ఆయనకు తెలియజేశాను.

గుజరాత్ పర్యటనం ముగించుకొని, తాను జనవరి 25 వ తేదీన తిరిగి ఢిల్లీకి చేరుకుంటాననీ నిజాం స్టేట్ కాంగ్రెస్ విషయమై అప్పుడు పర్యాలోచనం చెయ్యగలననీ సర్దార్ పటేల్ డాక్టర్ మేల్కోటేకు తెలియజేశాడు. నిజానికి సర్దార్ పటేల్ వుత్తరువులకొరకు నేను ప్రతీక్షిస్తున్నాను కూడా.

"ఇటి పరిస్థితులలో, సర్దార్ పటేల్ నిర్ణయానికి స్టేట్ కాంగ్రెస్ బద్ధంకావాలని శ్రీ మున్షీ ప్రకటించడం దురదృష్టమనక తప్పదు.

"ఈ విషయాన్ని యావత్తు సర్దార్ పటేల్ పరిశీలించనున్నాడని తెలిసీకూడా, పోటీసంస్థవే పరోక్షం తరపున మాట్లాడి శ్రీ కె. ఎమ్. మున్షీ హద్దుమీరాడని చెప్పడానికి చింతిల్లుతున్నాను."

సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను, పండిట్ నెహ్రూను, ఇతర అగ్రనాయకులను సందర్శించే నిమిత్తం స్వామి రామానందతీర్థ జనవరి 27 వ తేదీన ఢిల్లీ వెళ్ళనున్నాడని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలుస్తున్నది.

శ్రీ మున్షీపట్ల స్వామీజీవర్గం ఉపేక్షకు కారణం

హైదరాబాద్, జనవరి 24—

హైదరాబాద్‌లో లోగడ ఏజంట్—జనరల్‌గా

మిగతా 4 వ కాలంలో)

(5వ కాలం తరువాయి)

పనిచేసిన శ్రీ కె. ఎమ్ మున్షీ ఇటీవల హైదరాబాద్ వచ్చినపుడు, ఆయన గౌరవార్థం యేర్పరచబడిన స్వాగతసభలో స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తలు, స్వామీ రామానందతీర్థ ఏల పాల్గొనలేదో నేడిక్కడ తెలియవస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్ తన గౌరవార్థం యేర్పాటు చెయ్యగల స్వాగత సభకు రాగలనని తెలియజేస్తూ శ్రీ మున్షీ స్వామీ రామానందతీర్థకు ముందుగా ఒక టెలిగ్రాం పంపించాడట. పోటీ సంస్థవారు పంపిన ఆహ్వానాన్నికూడా శ్రీ మున్షీ అంగీకరించినట్టు స్టేట్ కాంగ్రెస్‌కు అనంతరం తెలియవచ్చింది. శ్రీమున్షీ తాము పంపిన ఆహ్వానాన్ని అయినా స్వీకరించాలి, లేదా పోటీసంస్థ వారి ఆహ్వానాన్ని అయినా అంగీకరించాలని స్టేట్ కాంగ్రెస్‌వారు తెలియజేశారు

ఈ పద్ధతి శ్రీ మున్షీకి నచ్చనందున, పోటీసంస్థవారు యేర్పరచిన కార్యక్రమాలలో పాల్గొనడానికే ఆయన నిశ్చయించుకొన్నాడట. అందువల్లనే స్వామీజీ, స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమాలలో పాల్గొనలేదు.

అయితే, మర్యాదకు శ్రీ మున్షీ వచ్చినపుడు, హైదరాబాద్‌నుంచి వెళ్లేటపుడు స్వామీజీ డాక్టర్ మేల్కోటేలు ఆయనను సందర్శించారు.

మహాత్ముని వర్ధంతికి నిజాంలో సెలవు

హైదరాబాద్, జనవరి 24—

గాంధిమహాత్ముని వర్ధంత్యుత్సవ సందర్భంలో జనవరి 30 వ తేదీ నిజాం సంస్థానం అంతటా సెలవుదినంగా పరిగణించబడగలదని మిలిటరీ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

షోయిబుల్లా హత్యకేసులో రజాకార్ సంస్థ నాయకుని అరెస్టు

హైదరాబాద్, జనవరి 25—

రజాకార్ల సంస్థకు లోగడ జనరల్ ఆఫీసర్-కమాండింగ్‌గా పనిచేసిన బషీర్ అహమ్మద్‌ను నేడిక్కడ పోలీసులు తిరిగి అరెస్టు చేశారు ఈయన రజాకార సంస్థ కార్యాచరణ సంఘానికి అధ్యక్షుడుగా పనిచేశాడుకూడా.

పోలీసు చర్య జరిగిన వెంటనే ఈయనను అరెస్టు చేశారు కాని, దర్యాప్తు విడుదల చేశారు.

"ఇమ్రోజ్" పత్రికా సంపాదకుడు మిస్టర్ షోయిబుల్లాఖాన్ హత్యకేసు సందర్భంలో తిరిగి ఈయనను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

డచ్‌వారి దురుసుతనం కొంత తగ్గగలదా? జాగ్రత్తగా మెలగాలని ప్రధాని డ్రీస్ హెచ్చరిక

హేగ్, జనవరి 24—

నెదర్లెండ్స్ ప్రధాని డ్రీస్ నేడు మంత్రివర్గంతో చాలాసేపు సమాలోచనలు జరిపాడు.

బటేవియాలో తాను జరిపిన సమాలోచనలను నివేదించి, ఇండొనీసియా సమస్యా పరిష్కారానికై ముందు తీసుకొనవలసిన చర్యలను గురించి ప్రధాని కొన్ని ప్రతిపాదనలను చేసివుండవచ్చు.

మంత్రివర్గంలోని ముఖ్యులతో నిన్న నెదర్లెండ్స్ ప్రధాని ఇష్టాగోష్ఠి సమాలోచనలు జరిపాడు.

బటేవియా రాయబారాలను గురించి మిస్టర్ డ్రీస ఏమి నివేదించినదీ సూచనగానైనా తెలియలేదుగాని, ఇండొనీసియాలో తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించడంలో అతి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరమని ఆయన హెచ్చరించి వుంటాడని రాజకీయవర్గాలవారు అంటున్నారు.

బటేవియానుంచి నెదర్లెండ్స్ ప్రధానితోపాటు లండన్‌లో నెదర్లెండ్స్ రాయబారిగా పనిచేస్తున్న జాన్‌కీన్ మైకేల్స్ వాన్ వెరూదినెన్ కూడా ఇక్కడికి తిరిగివచ్చారు. నేటి మంత్రివర్గ సమాలోచనలో అతడుకూడా పాల్గొన్నాడు. ఈ వారాంతానికి ఆయన తిరిగి లండన్ వెళ్ళవచ్చు.

ఇండొనీసియా సమస్యనుగురించి నెదర్లెండ్స్ మంత్రివర్గం ఇంకా సమాలోచనలు సాగించవచ్చు

మిత్రరాజ్యసమితికి ఇరాక్ హెచ్చరిక

ఇండొనీసియాలో శుకుబల ప్రదర్శనాన్ని నిరోధించాలని, దాని బాధ్యతను అందుకు బాధ్యులైనవారు పరిగ్రహించక తప్పదని స్పష్టపరచవలసిందిగా మిత్రరాజ్యసమితిని నేడు ఇరాక్ ప్రభుత్వం అర్థించింది.

మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వీలీకి ఇరాక్ విదేశాంగ మంత్రి అబ్దుల్ ఇల్లా హాఫీద్ వ్రాసిన లేఖలో ఇలా వివరించాడు:—

"ఇండొనీసియన్ రిపబ్లిక్‌పై అకస్మాత్తుగా డచ్‌వారు ముట్టడి ప్రారంభించడంవల్ల ఆసియాలో స్వాతంత్ర్య పిపాసులందరికి ఆందోళన కలిగించారు"

డచ్‌వారి చర్య స్వాతంత్ర్య సముపార్జనకై కృషి చేస్తున్న ప్రజానీకంపై ఆక్రమానికి పూనుకోవడమే కాగలదని, అంతేగాక త్రైరాజ్య సంఘాన్నికూడా డచ్‌వారు త్రోసిరాజనడంచేత మిత్రరాజ్యసమితిని వారు ధిక్కరించడమే కాగలదని కూడా లేఖలో వివరించబడింది

ఇండొనీసియాకు ధర్మం జరిగేటట్లు మిత్రరాజ్యసమితి చూడకపోతే అమిత ప్రమాదం వాటిల్లగలదని కూడా ఇందులో హెచ్చరించబడింది.

ఆఫ్రికా ఆదివాసులకు ప్రాతినిధ్యం రద్దు

డాక్టర్ మలాన్ చర్యకు న్యాయవాదుల సమర్థన

కేప్‌టౌన్, జనవరి 24—

నమ్మిని నియోజకవర్గాలకు చెందిన వోటర్ల జాబితాలనుంచి రంగుజాతులవారిపేర్లు తొలగించి, ఆదివాసులకు ప్రాతినిధ్యాన్ని రద్దు చేయడానికి పార్లమెంట్ ఒకవోటు మెజారిటీతో నైనా నిర్ణయించవచ్చునని ప్రభుత్వానికి సలహాదారులైన న్యాయశాస్త్ర ప్రవీణులు అభిప్రాయ పడుతున్నారని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ నేడు వెల్లడించారు.

చైనాకు అమెరికా ఆర్థిక సహాయం

కర్తవ్యం గురించి డీన్, హాఫ్‌మన్ చర్చ

వాషింగ్టన్, జనవరి 24—

ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ హాఫ్‌మన్, విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ కలసి, బహుశా ఈ వారంలోనే చైనాకు సహాయం చెయ్యడాన్ని మున్ముందుకూడా సాగించడం గురించి చర్చించగలరు

మిస్టర్ హాఫ్‌మన్ నేడు పై విషయాన్ని ప్రకటిస్తూ, అమెరికా విదేశాంగ కార్యాలయం చైనా పట్ల నూతన విధానాన్ని అనుసరించాలని నిర్ణయించుకుంటేతప్ప, ప్రస్తుతం చైనా ఆర్థిక పునరుద్ధరణ సందర్భంగా జరుగుతున్న 60,00,000 డాలర్ల సహాయం నిల్పబడ కూడా అన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"చైనా ప్రభుత్వానికి, కమ్యూనిస్టులకు జరగగల సంభాషణల ఫలితంపై అమెరికా సహాయం జరగడం ఆధారపడివుంటుంది"

కమ్యూనిస్టుల కంట్రోలులో గల ఏప్రభుత్వానికికూడా ఆర్థిక సహాయం చెయ్యకపోవడం పునరుద్ధరణ సంఘంవారి విధానం. అయితే, కొందరు కమ్యూనిస్టులు, కొందరు నేషనలిస్టులు వుండగల చైనా "మిశ్రమ ప్రభుత్వం" ఏర్పడితే వట్ల విధానం అనుసరించబడగలదో సూచనలు కానరావు.

చైనాలో యుద్ధం జరుగుతున్న ప్రాంతాలలో ఆటంకాలు కలుగుతున్న చోట్లతప్ప ఇతర ప్రాంతాలకు ధాన్యాలు, ప్రత్తి, బియ్యం, రొట్టెలు, నూనెలు మున్నగునవి ఏమాత్రంకూడా తగ్గించబడలేదు.

పీపింగ్, టిన్‌సిన్‌ల నౌకాయానాలు తెగగొట్టబడడంచేత ఇతర రేవులు రద్దీ తొక్కిడిగా వుండడంచేత గోధుమ, పిండి విల్పివోయాయి

చైనాలో రైళ్ళ అభివృద్ధికి, ఎలక్ట్రిసిటీ యంత్రాల నిర్మాణానికి, రేవుల అభివృద్ధికి మంజూరు చెయ్యబడిన 7,00,00,000 డాలర్లు చైనా యుద్ధ పరిస్థితి తేటపడేవరకు నిల్పివెయ్యబడ్డాయి

'అమెరికా, రష్యాల పోత్తు అసంభవం కానవసరం లేదు'

టోగ్లియాటీ ప్రకటన

రోమ్, జనవరి 25—

ఇటాలియన్ కమ్యూనిస్టు నాయకుడు సినార్ పాల్మిరో టోగ్లియాట్టీ నేడు ఇక్కడ ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ, ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకుడు మ్యూర్ మార్సెల్ కాచిన్ ఇటీవలచేసిన ప్రకటన సమర్థిస్తూ, రష్యా, అమెరికాల మధ్య ఒడంబడిక అసంభవం కానవసరం లేదన్నాడు. ఈ సమావేశంలో మ్యూర్ కాచిన్ కూడా పాల్గొన్నాడు.

"అమెరికా కేపిటలిజం, రష్యా కమ్యూనిజంల మధ్య సంఘర్షణ అనివార్యంకాదు. వాటి వైరుధ్యం ద్వారా పరిష్కారం కావాలన్న మాటకూడా నిజంగాదు. అని సినార్ టోగ్లియాట్టీ అన్నాడు.

ఈ రెండు రాజ్యాలు తమ ఆర్థిక సమస్యలపై చర్చలు జరిపి పరిష్కరించుకొంటూ వుండాలని, సోషలిజం, కమ్యూనిజంల వైపే ప్రపంచం పురోగమిస్తున్నదనీ, అయితే ఈ పురోగమనం శాంతియుతంగానే జరగాలనీ కూడా ఇతడు అన్నాడు.

దీపం వుండగానే త్వరగ ఇల్లు చక్కబెట్టుకొంటున్న భోపాల్ నవాబ్

("ఆంధ్రప్రభ" విలేఖరి)

భోపాల్, జనవరి 23—

భోపాల్ సంస్థానం మధ్య భారత్ యూనియన్‌లో లీనం కాకతప్పదన్న విషయాన్ని నవాబ్ గత్యంతరం లేక గుర్తిస్తున్నాడనడానికి మరొక నిదర్శనం కానవస్తున్నది. ప్రాసాదంలో కల జవాహరీని ముద్దలు ముద్దలుగా కరగించి వెయ్యడంలో స్వర్ణకారులకు వూపిరి సలపడం లేదట.

ఉత్తమ తరగతికి చెందిన 27 అరబ్ గుర్రాలను భోపాల్ నవాబ్ విక్రయార్థం నిన్న బొంబాయికి పంపించాడు. ఇవి కొన్ని లక్షల రూపాయలు విలువజేస్తవట. "పోలో" క్రీడ నిమిత్తం నవాబ్ లోగడ ఈ గుర్రాలను కొనుక్కొన్నాడు.

రాజభవనంలో వందలకొలది వున్న స్వర్ణ, రజత వస్తువులను ముద్దలుముద్దలుగా కరగించి వెయ్యడంలో పెక్కుమంది స్వర్ణకారులకు నేడు ఊపిరి సలపడంలేదని, రాజప్రాసాదానికి సన్నిహితమైన వర్గాలద్వారా విశ్వసనీయంగా తెలుస్తున్నది. భోపాల్ నవాబ్‌కు చెందిన అమూల్యమైన వస్తువు లనేకం కొలది వారాలక్రితమే మార్కెట్‌లో విక్రయించబడినవని భోపాల్‌లోని వెండి, బంగారు వర్తకులు వుల్లేఖిస్తున్నారు.

నవాబ్‌తో శ్రీ వి. పి. మీనన్ సంప్రతింపులు

ఇండియా ప్రభుత్వం స్టేట్‌శాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడిక్కడకువచ్చి భోపాల్ నవాబ్‌తో సంప్రతింపులు జరిపాడు.

ప్రస్తుత కార్యక్రమాన్నిబట్టి రేపు సాయంత్రానికో, బుధవారం ఉదయానికో శ్రీ మీనన్ న్యూఢిల్లీ చేరుకోవలసివుంటుంది

మధ్యభారత్ రాష్ట్రీ కాంగ్రెస్ సంఘం ప్రతినిధులను, ఇటీవలనే రద్దు చెయ్యబడిన భోపాల్ జిల్లా కాంగ్రెస్ సంఘం ప్రతినిధులను జనవరి 30 వ తేదీన న్యూఢిల్లీకి రావలసిందని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు ఆదేశించినట్లు తెలుస్తున్నది.

భోపాల్ ఆడ్‌హాక్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు, ప్రస్తుతం సంస్థానంలో సాగుతున్న వుద్యమానికి నాయకుడు అయిన శ్రీ ఠాకూర్‌లాల్ సింగ్ (ప్రస్తుతం ఈయన జైలులోవున్నాడు) భోపాల్ నవాబ్‌కు ఒక లేఖవ్రాస్తూ, ప్రభుత్వ వ్యవహారాలలో తోక్యం కల్పించుకొని పోలీసుల అత్యాచారాలను, దమననీతిని అరికట్టవలసిందనీ, ఈ సంఘటనలను గురించి విచారించడానికి ఒక హైకోర్టు జడ్జీ అధ్యక్షతను విచారణ సంఘమొకదానిని నియమించాలనీ విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది.

అమాయకులైన వ్యాపారస్థులపై పోలీసులు జరిపిన అత్యాచారాలపట్ల అసమ్మతి తెలిపే నిమిత్తం భోపాల్ సంస్థానంలోని నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారంనాడు ఆమరణ నిరశనదీక్షను వహించడానికి నిశ్చయించారనీ, వీరీ నిషయాన్ని భోపాల్ ప్రధానికి తెలియజేశారనీ నేడిక్కడకు చేరిన ఒక టెలిగ్రాంవల్ల తెలుస్తున్నది

జనవరి 6 వ తేదీన సంస్థానంలో వ్యాపారస్తులు ప్రారంభించిన హర్తాళ్ నేటికీ కొనసాగుతునేవున్నది

నేతాజీ సుభాస్ చంద్రబోసు జన్మదినోత్సవ సందర్భంలో ఆయన చిత్రపటంవద్ద సమావేశమైన మహిళలను భోపాల్ పోలీసులు నిన్న చుట్టుముట్టి, వారిని చెదరగొట్టారు

ఆ స్త్రీలు వూరేగింపుగా బయలుదేరదియ్యాలని ప్రయత్నించారుకాని, అనంతరం శాంతియుతంగా చెదరిపోయారు.

భోపాల్‌లో నేడు యిరువురు అరెస్టు చెయ్యబడ్డారు.

భోపాల్ మంత్రులు తక్షణమే రాజీనామా చెయ్యాలి

స్టేట్ కాంగ్రెస్ ఆడ్‌హాక్‌కమిటీ తీర్మానం

భోపాల్, జనవరి 24—

భోపాల్ సంస్థానప్రభుత్వ పరిపాలనను నిర్వహిస్తున్న నలుగురు కాంగ్రెస్‌మంత్రులు తక్షణమే తమ పదవులకు రాజీనామా యిచ్చి వైదొలగాలని ఆదేశిస్తూ నేడు భిల్సాలో జరిగిన భోపాల్ స్టేట్ కాంగ్రెస్ ఆడ్‌హాక్ కమిటీ ఒక తీర్మానం చేసింది ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో కాంగ్రెస్ మంత్రులు ఇంకా పరిపాలనా బాధ్యతను నిర్వహించడంవల్ల ప్రజలకు కలుగబోయేప్రయోజనం ఏమివుండదని ఈ తీర్మానం పేర్కొంటున్నది

ఆడ్‌హాక్‌కమిటీ సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ బాలకృష్ణగుప్త అధ్యక్షత వహించాడు.

పత్రికా విలేఖరి అరెస్టు

ఇండోర్, జనవరి 25—

న్యూఢిల్లీలోని "హిందూస్థాన్ టైమ్స్", ఇండోర్‌లోని "నయీ దునియా" పత్రికల విలేఖరి శ్రీ సూర్యనారాయణ్ శర్మను నిన్న భోపాల్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

భోపాల్‌సంస్థానం మధ్యభారత్ యూనియన్‌లో విలీనం కావాలని ప్రజలు సాగిస్తున్న వుద్యమం గురించి పై రెండు పత్రికలకు వార్తలు పంపేనిమిత్తం ఈయన భోపాల్ వెళ్ళాడు.

ఆమరణ నిరశనదీక్షకు కాంగ్రెస్ వాదుల నిర్ణయం

ఇండోర్, జనవరి 23—

అమాయకపు వ్యాపారులపై పోలీసులు సాగిస్తున్న అత్యాచారాలపట్ల అసమ్మతి సూచకంగా భోపాల్‌లోని నలుగురు కాంగ్రెసు ప్రచారకులు ఆమరణ నిరశనదీక్ష సాగించదలచినట్లు తమ నిర్ణయాన్ని భోపాల్ ప్రధానికి తెలియజేశారు జనవరి 6 వ తేదీని వర్తకులు ప్రారంభించిన హర్తాళం ఇంకా సాగుతూనే వున్నదట.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

1949 ఏప్రిల్ 1వ తేదీ లగాయతు ఒక సంవత్సరంవరకు కాంట్రాక్టు పద్ధతిని మద్రాసు కార్పొరేషన్‌కు నేషనరీ సామగ్రి సరఫరా సందర్భంలో ఎంపిక చేసేందుకు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ రిపన్ బిల్డింగ్స్‌లో తమ కార్యాలయం 1949 ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

పైవాటి సరఫరా సందర్భంలో ముద్రితమైన టెండరు ఫారం మును ఫారము ఒకటికి రు. 2/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరుకు చెల్లించి పొందవచ్చును.

రిపన్ బిల్డింగ్స్, పి. నరసింహమ్,
మద్రాసు, 22-1-49. కమిషనర్.

"ప్రజల నైతిక పతనమే దేశంలోని నేటి క్లిష్ట పరిస్థితులకు మూల కారణం": ఏలూరులో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి ఉద్ఘాటన

స్థానిక సంస్థలపై దృష్టిని కేంద్రీకరించవలసిందిగా పురపాలక సంఘానికి హితబోధ

(మన విలేఖరి)

ఏలూరు, జనవరి 24—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారికి ఇక్కడకు వచ్చినప్పుడు దాదాపు 20 వేలమంది జయజయధ్వానాలతో స్వాగతం ఇచ్చారు. రాష్ట్రపతి అయిన పిదప రావడం చేతనైతేనేమి; అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ ప్రథమ సమావేశం ఈ తరుణంలో ఇక్కడ జరుగుచున్నందుచేతనైతేనేమి. జనులు తండోపతండములుగా చుట్టుపట్ల నున్న గ్రామముల నుంచియేగాక ఇతరజిల్లాల నుంచి కూడా రాష్ట్రపతి దర్శన భాగ్యంకోసం సందేశమును విన కుతూహలంతో ఏలూరువచ్చారు.

పేరయ్యకోనేరులో ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు ప్రత్యేకంగా నిర్మించిన "గిరినగరం"లో బహిరంగసభకు ఏర్పాట్లు చేశారు.

రాష్ట్ర బ్రాడ్‌కాస్టింగు శాఖవారిచేత దూరశ్రవణ యంత్రాలు నిర్మించబడ్డాయి.

బహిరంగ సభకు నిర్ణయించిన కాలం కంటె ఎంతో ముందుగా వేనకువేలు స్త్రీ, పురుషులు ఇక్కడ గుమిగూడారు. మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు. మద్రాసు అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు శ్రీమతి అమన్నరాజా, అసెంబ్లీ సభ్యులు శ్రీయుతులు మాగంటి బాపినీడు, శ్రీ గొట్టుముక్కల వెంకన్న, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ గొట్టుముక్కల రామచంద్ర రాజు, కార్యదర్శి గౌతు లచ్చన్నగారు, శ్రీ మాగంటి సీతారామదాసు, డాక్టర్ రంగయ్యగారు శ్రీ పోడూరి పేర్రాజుగారు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కలగర కృష్ణారావు, కార్యదర్శి కిలం అప్పలస్వామి, శ్రీ కొప్పుల సత్యనారాయణ, శ్రీ అనుదాల అప్పలస్వామి, శ్రీమతి ముబుపూరి చుక్కమ్మ, శ్రీమతి చుండూరి రత్నమ్మ మొదలగు కాంగ్రెసుప్రముఖులు, అధికార్లు, అనధికార్లు సభకు హాజరయ్యారు.

రాష్ట్రపతి సమావేశస్థలం చేరగానే "పట్టాభికి జై" అను నినాదాలు మిన్నుముట్టాయి.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు బహిరంగసభకు అధ్యక్షత వహించారు.

శ్రీమతి వారణాసి కామాక్షిగారి వందేమాతరం గీతంతో కార్యక్రమం ప్రారంభమైనది

అధ్యక్షులు వెంకటనారాయణగారు మాట్లాడుతూ, రాష్ట్రపతిగారికి కొన్ని వందల సన్మాన పత్రములు సమర్పింపబడినవని, అవి అన్నియు చదువుటకు వ్యవధి లేనందున ఒకటి రెండు మాత్రమే చదివి, మిగిలినవన్ని చదువబడినట్లుగానే ఎంచబడునని, రాష్ట్రపతి మాత్రం సన్మాన పత్రముల నన్నింటికి సమాధానం చెప్పుతారని, ఈ విధంగా ఏర్పాటుచేసినందుకు మిత్రులు అన్యథా తలంచరాదని విజ్ఞప్తి చేశారు. ఏలూరు సాహిత్య మండలి తరఫున శ్రీ మల్లావధానిగారు "జయపట్టాభి" అను గ్రంథమునుండి కొన్ని పద్యాలను చదివి గ్రంథమును పట్టాభిగారికి సమర్పించారు జిల్లా కాంగ్రెసు తరఫున శ్రీ పోడూరి పేర్రాజు, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తరఫున శ్రీ గౌతు లచ్చన్న, ఆంధ్రరాష్ట్ర మహిళామండలి తరఫున శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు, ఏలూరు పట్టణ కాంగ్రెసు తరఫున శ్రీ కిలం అప్పలస్వామిగారు. హిందీ ప్రేమీమండలి తరఫున శ్రీ శిర్ల బ్రహ్మయ్యగారు సన్మాన పత్రములను చదివి డాక్టర్‌గారికి సమర్పించారు ఇవిగాక, లాయర్ల సంఘమువారు, సర్కారు జిల్లాల క్రైస్తవ సంఘం, ముస్లిం సంఘమువారు సన్మాన పత్రాలను సమర్పించారు. రాష్ట్రపతి పట్టాభిగారు ఉపన్యసించడానికి వేదికమీదికి రాగానే సభలోనుంచి ఒక్కుమ్మడిగా సుమారు 25 మంది వరుసగా వచ్చి పుష్పమాలలతో డాక్టర్‌గారిని సత్కరించారు

రాష్ట్రపతి ఉపన్యాసం

జయ జయ ధ్వానములమధ్య పట్టాభిగారు ఇలా ఉపన్యసించారు:

"మీరు ఇవాళ నాకు ఇచ్చిన అఖండ సన్మానానికి వందనాలు. ఇంత శాంతంగా ఇన్నివేలమంది ఇక్కడ సుశిక్షితులుగా ఉండడంచూస్తే నాకు జయపురం కాంగ్రెసు జ్ఞాపకం వస్తున్నది ఇంత సన్మానం నాకు చేయడం బహుశా నేను ఏలూరువాడినే అవడం చేతనని అనుకుంటాను. ఇక్కడ నేను మెట్రిక్యులేషన్ వరకు చదివాను. మా తాలూకా గుండుగొలను నా జన్మస్థానం. నా అన్నగారి కుమార్తె గుండుగొలను కిరణం. అందుచేత ఈ విధంగా సత్కరించారనుకుంటాను. గుండుగొలనుకుకూడా ఇందాక నేను వెళ్లాను.

"నాకు వ్యవధిలేదు వంట్లోకూడా అంత బాగాలేదు. ఇవాళ ఇది ఎనిమిదవ ఉపన్యాసం. నేను ఏదో మహాసందేశం ఇస్తానని మీరు అనుకోవద్దు నా శ్రమ దేశంలో చేయవలసిన కార్యక్రమంను గుర్తుంచుకొని నాకు అదే శ్రమఇవ్వరని తలుస్తాను కాంగ్రెసు సంపూర్ణంగా జయం సంపాదించుకొన్నది షష్టిపూర్తి చేసుకొన్నది పెళ్ళిళ్లు స్వర్గంలో జరుగుతాయంటారు. భార్య భర్తలు 60 ఏండ్లు కాపురంచేసి షష్టిపూర్తి చేసుకుంటారు. కాంగ్రెసుకు జయపూరులో పెళ్ళిజరిగింది ఆ పెళ్ళికి నేను పురోహితుడను నాకబలి మొదలగు నిష్ఠూరములు ఏమిలేకుండా జయసబస్తాము".

"కాంగ్రెసు సందేశం ఏమిటి? ఇదివరకు బ్రిటిష్ ప్రభుత్వంలో వుండి బానిసలమై పోయి. పీడత్వంకు లొంగిపోయాం. ఇప్పుడు వారిని నిందించినందువలన ప్రయోజనంలేదు. చచ్చిపోయిన గుర్రాన్ని కొట్టిన ఎంత ప్రయోజనమో బ్రిటిష్‌వారిని ఇప్పుడు నిందించినా అంత ప్రయోజనమే. మన దేశంమీద పురుపిడికాయలను బ్రిటిష్‌వారు మొలపించి వెళిపోయారు. ఆ పురుపిడికాయలను మనం ఇప్పుడు గుణిస్తే వెంట్రుకలతోనో, నైట్రిక్ ఆసిడ్‌తోనో నశింపచేయాలి బ్రిటిష్‌వారు మన దేశంలో వివిధమతాలకు ప్రత్యేకవర్గాలను తెచ్చిపెట్టారు. మనలో మనకు కలతలను పెట్టారు. విభజించారు. పాలించారు. ముస్లిం సోదరులు చంకలు కొట్టుకొన్నారు 1945లో పాకిస్థాన్ కావాలన్నారు. నాన్నకు పెళ్ళి అవుతున్నదను సంతోషమేగాని సవతితల్లి వస్తున్నదని పాపం తెలియదు పంజాబులోను, బెంగాలులోను ముస్లింలు యిప్పుడు సత్యమును తెలుసుకొని తాము తప్పుచేశామని వప్పుకొంటున్నారు. తిరిగి ఇండియన్ యూనియన్‌లోకి వస్తామని అంటున్నారు. ఈ ప్రత్యేక నియోజకవర్గములు హానికరమని, బ్రిటిష్‌వారి తంత్రమని ఇప్పుడు గ్రహిస్తున్నారు. అయితే, ఇంకా రిజర్వుడు స్థానాలు కావాలంటున్నారు. దీనివలన ప్రమాదాలు ఇంకొకవిధంగా వస్తాయని వారు గ్రహించడంలేదు. స్థానాలయితే వస్తాయి కాని, మనతో కలసిమెలసి ఉండేభాగ్యం వారికి ఉండదని గ్రహించడంలేదు ఇది ఎల్లా ఉంటుందంటే మార్కులు రాని అబ్బాయికి మార్కులు వేయించి పై తరగతిలోకివేస్తే, ఆ అబ్బాయి అసలు చదవకుండా ఎల్లాగా పోతాడో అల్లాగవుతారు, వానిలో శక్తి నశించిపోతుంది. ఈ విధంగానే ఇతర జాతులవారికి అంటే క్రిస్టియన్‌లకు, సిఖ్ఖులకు మొదలగు వారికికూడా అని నేను చెప్పుచున్నాను. బాగా ఆలోచించిచూస్తే, మనం అంతా హిందువులమే ఒకదేశంలో పుట్టినవాళ్ళం. ఏవో కొన్ని తరములలో ఇతరమతాలను పుచ్చుకొన్నాం. అంతేగాని వేరేమీలేదు. మనకు, మనకు భేదంలేదు కాబట్టి, అంతా కలసిమెలసి ఉండవచ్చు. అల్లా ఉన్నరోజు మనదేశం బాగుపడుతుంది.

"లంచగొండితనం, బ్లాకు మార్కెట్టును పోగొట్టాలని ప్రతిచోట కోరుచున్నారు. ఇవి రెండూ పోవాలంటే ప్రజలలో అవినీతి పోవాలి, స్వలాభంకోసం లంచం ఇవ్వడానికి ప్రజలు సిద్ధపడుచున్నంతవరకు ఇవి రెండు నశించవు. కఠినంగా శిక్షించడంవలనగాని, ప్రత్యేక పోలీసు వారివల్లగాని ఇవి నిర్మూలింపబడజాలవు. ప్రజలలో నీతి ఉండాలి. ఈ అవినీతి యుద్ధకాలంలో పెచ్చుపెరిగి ప్రజలు అధికలాభాలకు ఆశపడి ప్రభుత్వముతో సహకరిస్తూ కాంగ్రెసుకు వ్యతిరేకంగా నడచుకొన్నారు. కాబట్టి ప్రభుత్వమొక్కటే ఏమిచేయజాలదు. ప్రజలు దీక్ష వహించి, నీతి ప్రవర్తకులై నడచుకోవాలి.

దేశంలో ప్రస్తుత మున్నగు సమస్యలలో కెల్ల గొప్పది అవిద్య. ఈ నిరక్షరాస్యుల సంఖ్య తగ్గిపోవాలంటే చదువుకున్న స్త్రీలు, పురుషులు ముందుకురావాలి. ఉచితంగా పనిచేయాలి మన దేశంలో నిరక్ష రాస్యులసంఖ్య తగ్గించాలంటే సార్జెంటు స్కీముప్రకారం 400 కోట్లరూపాయలు కావాలి అమలులోకి రావడానికి ఎంతోకాలం పట్టుతుంది. కాని మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణుడైన ప్రతి స్త్రీ, పురుషుడు తాము పటభద్రులము కావలంటే ఇంతమంది నిరక్షరకుక్షులను వ్రాయడానికి, చదవడానికి, తరిఫీదుచేశామని సర్టిఫికేట్టు ఉండాలని నిర్ణయిస్తే, అయిదుసంవత్సరాలలో దేశంలో నిరక్షరాస్య సమస్య సమసిపోగలదు. లేకపోతే ఇది ఒక స్వప్నముగా ఉండిపోగలదు.

న్యాయవాదులు ప్రస్తుతమున్న న్యాయ శాస్త్ర పద్ధతిలో మార్పు రావాలని, అతి త్వరితంగా మన దేశ సాంప్రదాయాలకు అనుగుణంగా న్యాయం అందరికి చౌకలో లభించేటట్లుగా చేయాలని గుర్తించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది న్యాయవాదులు కొంతశ్రమ తీసుకొని ఆచరణ యోగ్యములయిన మార్పులను సూచించాలని వారిని నేను కోరుచున్నాను.

సంస్కృతం విధిగా అభ్యసింప జేయాలను అభిప్రాయంతో నేను ఏకీభవించజాలను. అయితే, సంస్కృతం చాలా గొప్పభాష అని, తెలుగుభాష బాగా తెలుసుకోవాలంటే సంస్కృతంకూడా వస్తే మంచిదని, నా చిన్నతనంలో సంస్కృతం చదువుకొన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది ఇంగ్లీషు, హిందీ మనం విధిగా నేర్చుకోవలసి ఉంది కనుక, సంస్కృతం కులాసాగా నేర్చుకోవడం మంచిదని నా అభిప్రాయం.

స్వరాజ్యం ముసలివారికికాదు. యువకులకని ముఖ్యంగా మీరు తెలుసుకోవాలి. అందుచేత నాలుగణాల కాంగ్రెసు సభ్యత్వమును రద్దుచేసి ప్రతియొకరు 21 సంవత్సరముల వయస్సు ఉంటే కాంగ్రెసులో సభ్యుడుగా ఉండవచ్చు. అయితే, మహాత్మాగాంధిగారి సూత్రాలకు అనుగుణంగా, విధిగా తాను ఏదో ఒక పనిని చేయుచున్నానని చెప్పితే చాలు. ఇదివరకువలె డబ్బుతో కాంగ్రెసును లె బరచుకొనడం కాదు పయోజన వోటింపు పద్ధతిమీదనే ఇకముందు ఎన్నికలు జరుపబడుతాయి"

కార్మికులకు ముఖ్యంగా నేను చెప్పేదేమంటే మీరంతా ఐకమత్యంతో మెలగి దేశానికి సేవ జేయాలి. గత రెండు ఏండ్లుగా కాంగ్రెసు, మీ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు గుర్తుంచి ఆశీర్వదించుచున్నది. ధనికవర్గమువారు భారతదేశ భాగ్యోన్నతి, తమ బాగోగులు కార్మికులమీద ఆధారపడివున్నదని గుర్తుంచుకోవాలి లలితకళలు కార్మికులమీదనే ఆధారపడియున్నవని అందరు తెలుసుకోవాలి కాబట్టి భాగ్యవంతులు కాలప్రవాహములను కనిపెట్టి ప్రవర్తించాలి. లేకపోతే చాలా నష్టాలకు గురికాగలరు.

ఆంధ్రరాష్ట్రం

"ఆంధ్రరాష్ట్ర వాంఛ మీలో చాలా గాఢంగా ఉందని నేను ఎరుగుదును. త్వరలోనే ఆంధ్రరాష్ట్రం రాగలదని నేను చెప్పగలను.

డాక్టర్లు దేశానికి ఇప్పుడు చేయుచున్న సేవ చాలదు. ఇంకా ఇతోధికంగా చేయాలని నేను కోరుచున్నాను. మనకు రాజ్యం వచ్చింది. కాని, ఇంకా స్వరాజ్యం రాలేదు సంస్థానాలన్ని ఇంకా ఒకటి కావలసియున్నాయి, ఇవాళ మనం ఎవరినీ నిందించలేము మనమే మనమే దేశంయొక్క బాగోగులను నిర్ణయించుకొని, ఐకమత్యంతో ప్రవర్తించాలి ప్రజలు తమ స్వలాభాలను పారద్రోలి, మహాత్ముని అడుగుజాడలలో నడచుకొనుచు, అతనిసిద్ధాంతములను ఆచరణలోపెట్టి భారతదేశం మరొకసారి ప్రపంచమంతటికి మార్గదర్శినిగా చేయాలని మిమ్ములందరిని కోరుచు, మరొకమారు మీ సన్మానమునకు వందనాలర్పిస్తూ విరమించుచున్నాను."

డాక్టరుగారు రాత్రి కారులో తమ జన్మస్థానమగు గుండుగొలనుకు వెళ్ళారు.

రాష్ట్రపతికి పౌర సన్మానం

రాష్ట్రపతి శ్రీ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు నిన్న ఏలూరుకు విచ్చేసిన సందర్భమును పురస్కరించుకొని పురపాలకసంఘము, మునిసిపల్ ఆఫీసు ఆవరణలో చక్కగా అలంకరింపబడిన వేదికలో సన్మాన పత్రమును సమర్పించి రాష్ట్రపతిని అభినందనలతోపాటు "స్వతంత్రపౌరునిగా" ప్రకటించినది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ శిర్ల బ్రహ్మయ్యగారు డాక్టరుగారిని పుష్పమాలాలంకృతులుగా జేసి ఖద్దరు శాలువకప్పి సత్కరించి సన్మానపత్రమును చదివి సమర్పించారు.

సభకు కొన్ని వేలమంది హాజరయినారు. మద్రాసు ప్రభుత్వంవారి రాష్ట్రబ్రాడ్‌కాస్టింగు శాఖవారు, ఏలూరులోని అన్ని ప్రాంతములకు రాష్ట్రపతి సందేశం వినబడునట్లు మెగఫోన్ ఏర్పాట్లు చేశారు.

రాష్ట్రపతి సన్మానమునకు తమ కృతజ్ఞతాభివందనములను అర్పిస్తూ, తమకు చేసిన అఖండ సన్మానానికి తాను ఏలూరుతాలూకా గుండుగొలను జన్మస్థలం అవడంచేతనని అనుకుంటున్నానని చెప్పారు.

స్వతంత్రపౌరునిగా ఏలూరు పురపాలక సంఘమువారు ప్రకటించినందుకు తమ వందనములను అర్పిస్తూ, ఇవి కేవలం విదేశీయుల అనుకరణమని, ఇల్లాంటివి పోవాలని, దీనివలన తమకు ఏవిధమైన లాభం ఉండజాలదని, తనకు ఏలూరులో ఇల్లు వాకిలి మొదలగునవి ఏమియు లేవని, ఇట్టి శుష్క బిరుదములవలన లాభము లేదని, బిరుదములకు మోహపడి పనిచేసిన రోజులు గడచిపోయాయని, బిరుదములు ఉన్నవారుకూడా ఇవాళ వాటిని త్యజించామని రిజిస్టరు నోటీసుల ద్వారా తెలియ జేయుచున్నారని చెప్పారు.

"నన్ను ఇంద్రుడని, చంద్రుడని ఇంకా ఇంతపొడుగు, ఇంత లావు ఉన్నావని మీ సన్మానపత్రంలో పొగడినారు. ఎందుకు ఈ పొగడ్తలు అనుదినం నేను ఇవి చూచుకుంటూ ఆనందిస్తూనే ఉన్నాను నిజంగా మీరు మా పురమునకు కావలసిన సదుపాయములను గురించి నాతో చెప్పుకుంటే అవసరం వచ్చినప్పుడు నావలన అయితే ఏదైనా సహాయం చేయడానికి వీలుంటుందిగాని, ఈ పొగడ్తలతో లాభమేమి?"

"ఏలూరులో వున్న మురికిగుంటలు, దోమల బాధ, ఇరుకుసందులు బాగుపరచడానికి ప్రయత్నము చేశారా? మీ పూరిలోవున్న ఎనిమిది గజాల రోడ్లు ప్రపంచంలో ఏ పురపాలక సంఘములోనైనా ఉన్నాయా? ప్రతి పౌరునికి కావలసిన నీటి సదుపాయం కల్పించుచున్నారా? కాబట్టి పురపాలక సంఘమువారు, సంఘ సభ్యులు ఇవి గుర్తుంచుకొని ప్రజాసౌకర్యములకై పాటుపడాలి" అని అన్నారు.

తరువాత డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు జిల్లా కాంగ్రెసు ఆఫీసును దర్శించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు రాష్ట్రపతిని పుష్పమాలాలంకృతులుగాజేసి స్వాగతమిచ్చారు జనాబ్ అబ్దుల్ రహింసాహెబుగారు డాక్టరుగారికి చక్కని తినాచిని ఫలహారకరించి సత్కరించారు. దెందులూరు ఫిర్కా అభివృద్ధిశాఖవారు రాట్నముపై నూలు వడకు ప్రదర్శనము చేశారు. కాంగ్రెసు వర్కర్లు చాలామంది హాజరయ్యారు.

శ్రీ పట్టాభిగారు గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. తదుపరి పడమరవీధి వ్యాయామ మండలిని సందర్శించారు.

'కాంగ్రెస్ సంస్థలోని అవినీతిని తొలగించండి'

గుడివాడ సభలో రాష్ట్రపతి ఉద్బోధ

గుడివాడ, జనవరి 23—

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, మంత్రి శ్రీ వేముల కూర్మయ్య, తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడుగారు మరికొందరితోకలిసి నేడు సరిగా 1 గంటకు గుడివాడకు వచ్చారు. గాంధీచౌక్‌వద్ద రాష్ట్రపతికోసం ఎదురుచూస్తున్న వేలాది ప్రజలు ఆయన రాగానే హర్షధ్వానాలు చేశారు బాణసంచా పేల్చబడింది. మేళతాళాలతో రాష్ట్రపతికి పౌరులు ఘనస్వాగతమిచ్చారు.

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ తరఫున చైర్మన్ శ్రీ జి. వి. గుప్తాగారు రాష్ట్రపతికి రజితపేటికలో సన్మానపత్రాన్ని పెట్టి సమర్పించారు తరువాత పట్టణ కాంగ్రెస్ సంఘంవారు, తాలూకా రైతు కూలీ యూనియన్‌వారు, మహిళా సంఘంవారు సన్మానపత్రాలు సమర్పించారు.

డాక్టర్ పట్టాభిగారు ప్రసంగిస్తూ ప్రజలు క్రమశిక్షణతో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించకపోతే కష్టార్జితమైన స్వరాజ్యాన్ని కోల్పోయే ప్రమాదం సంభవించగలదని హెచ్చరించారు మన దేశంలో హిందువులకెంత హక్కువున్నదో ముస్లిములకు కూడా అంత హక్కు గలదనీ, మత విద్వేషాలను రెచ్చగొట్టడంవల్ల మన నాశనాన్ని చేజేతులా తెచ్చిపెట్టుకోడమే కాగలదనీ వక్కాణించారు.

అస్పృశ్యతా నివారణకై గాంధీజీ చేసిన కృషి పూర్తిగా ఫలించడానికి మనలో హృదయపరివర్తనం విధిగా కలిగితీరాలని డాక్టరుగారు చెప్పారు అస్పృశ్యతను పాటించేవారిని శిక్షార్హులనుగాచేస్తూ రాజ్యాంగ పరిషత్తువారు ఇటీవల ఒక శాసనాన్ని ఆమోదించారని తెలియజేశారు.

మద్యనిషేధావశ్యకతను గురించి, వోటు ప్రధానాన్ని గురించి, విపులంగా చెబుతూ, వోటును సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందవలసిందిగా ఆయన ఉద్బోధించారు.

కాంగ్రెసువారిలో కూడా అన్యాయ వర్తనకు గడంగినవారు, అక్రమంగా లాభాలు పోసుకున్నవారు కలరన్న సంగతి తనకు తెలియనిది కాదని రాష్ట్రపతి అన్నారు పెర్మిట్లు, కోటాలు సంపాదించిన, సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్నవారిని గురించి నిదర్శనాలతో తనకు తెలియజెయ్యవలసిందిగా కాంగ్రెస్ సంఘాలకు తాఖీదులు పంపానని తెలియజేశారు. కాంగ్రెస్‌లోని కుళ్లును కడిగివేసి, సంసను బలపరచి, గాంధీజీ ఆశయాలను సఫలం చెయ్యడానికి దీక్షతో కృషి చెయ్యవలసిందిగా ఆయన ఉద్బోధించారు.

తరువాత రాష్ట్రపతి శ్రీ అనుమల్లి వెంకట సుబ్రహ్మణ్యంగారి గృహానికి వెళ్ళి, ఆయన చేసిన తేనీటివిందులో పాల్గొని, ఆయన సమర్పించిన 1,116 రూపాయలు స్వీకరించి యిచ్చటనుంచి 1-30 గంటలకు తూర్పుగోదావరి జిల్లాకు పయనమై వెళ్ళారు

రాజమండ్రిలో

రాజమండ్రి, జనవరి 24—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారికి నేడు స్థానిక పురపాలకసంఘం వారు సన్మానపత్రం సమర్పించారు.

సన్మానపత్రానికి రాష్ట్రపతి సమాధానంచెబుతూ మునిసిపల్ కౌన్సిలర్లు తాము ప్రజాసేవకులమని భావించాలని వక్కాణించారు ప్రజలు సుశిక్షణను అలవరచుకోవాలని ఉద్బోధించారు.

నేటిఉదయం 10-30 గంటలకు ప్యాసింజర్‌లో రాష్ట్రపతి రాజమండ్రి వచ్చారు. గోదావరి స్టేషన్ వద్ద ఆయనకు మునిసిపల్ చైర్మెన్ డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావుగారు, జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు శ్రీ వి. వెంకటరత్నంగారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కె. ఎల్. నరసింహారావుగారు, కొందరు అధికారులు ఘనమైన స్వాగతమిచ్చారు.

కొవ్వూరులో

కొవ్వూరు, జనవరి 24—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నేటి వుదయం రాజమండ్రి వెడుతున్న సందర్భంలో ఆయనకు కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో పౌరులు స్వాగతమిచ్చారు.

శ్రీయుతులు టి. వి. చలపతిరావు, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ నరసింహం, కె. వి. యస్. అప్పారావు, కె. పట్టాభిరామయ్య, కె. కృష్ణారావు, మంత్రిప్రగడ పేర్రాజారావుగార్లు ఆయనను పుష్పమాలాలంకృతులను జేశారు.

తణుకులో

తణుకు, జనవరి 24—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేటిఉదయంఏలూరునుంచికొవ్వూరు ఇక్కడికి వచ్చారు. పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణగారు, కార్యదర్శి శ్రీ పోడూరి పేర్రాజుగారు, గాంధి స్మారకనిధికర్త శ్రీ తుమ్మలపల్లి భద్రంగారు రాష్ట్రపతితోకూడా వచ్చారు. తాడేపల్లిగూడెంలో తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణగారు డాక్టర్ పట్టాభిగారికి వినతిపత్రాన్ని సమర్పించారు విడదవోలులో వేలాది ప్రజలు ఆయనను సందర్శించారు. తణుకు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పత్సవాయి రామరాజుగారు, తణుకు పట్టణ కాంగ్రెస్ తరఫున డాక్టర్ అయ్యగారి వీరేశ్వరరావుగారు, భీమవరం తాలూకా కాంగ్రెస్ తరఫున శ్రీ దంతులూరి కృష్ణరాజుగారు, నర్సాపురం తాలూకా కాంగ్రెస్ తరఫున శ్రీ నరసింహమూర్తిగారు పట్టాభిగారికి వినతిపత్రాలు సమర్పించారు.

పాక్షారంమీద ప్రజలు ఆంధ్రరాష్ట్రం కావాలని నినాదాలు చేశారు. పట్టాభిగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఎందుకు కావాలో తనకు అర్థం కావడంలేదనీ, ఆదర్శప్రాయమైన ఆంధ్రరాష్ట్రం కావాలంటే అందరు తనకు తోడ్పడాలనీ, పరులమీద ఆధారపడే ఇతర రాష్ట్రాలవంటి రాష్ట్రం తన కక్కరలేదనీ చెప్పారు. నూలు వడకవలసిందనీ, ఖద్దరును ధరించవలసిందనీ, అస్పృశ్యతను నిర్మూలించవలసిందనీ, మద్యనిషేధ కార్యక్రమ ప్రణాళిక పూర్తిగా ఫలప్రదం చెయ్యవలసిందనీ ఆయన హెచ్చరించారు.

తరువాత రైలులో తణుకు చిత్రశిల్పకారుడు శ్రీ దివిల సత్యనారాయణగారు రాష్ట్రపతికి గాంధీజీ శిలావిగ్రహాన్ని బహూకరించారు పట్టాభిగారు సత్యనారాయణగారి శిల్పకళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. తనకు వచ్చేబహుమతులు తన సొంతసొమ్ముకాదని చెబుతూ జిల్లా కాంగ్రెస్‌కు బహూకరించారు.

పశివేదులవద్ద జ్ఞానానందస్వామి పట్టాభిగారికి వినతిపత్రాన్ని సమర్పించారు. బాలికలు గాంధీ నిధికి విరాళాలను వసూలుచేసి యిచ్చారు. స్త్రీలు హారతులు ఎట్టారు.

కొవ్వూరువద్ద కొవ్వూరు తాలూకా కాంగ్రెస్ తరఫున శ్రీ కానుమిల్లి పట్టాభిరామయ్యగారు, పట్టణ కాంగ్రెస్ తరఫున శ్రీబొడ్డేపల్లి నరసింహారావు, పందాయిబొడ్డు తరఫున శ్రీ తిల్లాప్రగడ చలపతిరావుగారు, పోలవరం తాలూకా కాంగ్రెస్ తరఫున మంత్రిప్రగడ పేర్రాజారావు గార్లు సన్మానపత్రాలు సమర్పించారు శ్రీ ముదుగంటి జగ్గన్నశాస్త్రిగారు రాష్ట్రపతితో ఆంధ్ర సంస్కృతి పునరుద్ధరణనుగూర్చి సంభాషించారు డాక్టర్ పట్టాభిగారు జగ్గన్నశాస్త్రిగారిని దేశచరిత్రలను పాఠ్యగ్రంథములుగా వ్రాయవలసిందిగా సలహాయిచ్చారు గోదావరి స్టేషన్‌వద్ద పురప్రముఖులు పెక్కువేలమందివచ్చి ఘనమైన స్వాగతమిచ్చారు.

"తండ్రిని మరచిన బిడ్డలు"

గాంధీజీ స్మారకనిధికి విరాళాలు తృప్తికరంగాలేవని, తమ వంతును సమర్పించడంలో ఆంధ్రజాతి వెనుక పడకూడదని రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 24—

"భారత జనకుడైన బాపూజీ స్మారకార్థం ప్రారంభించబడిన నిధికి విరాళాలివ్వవలసిందని పదేపదే విజ్ఞప్తులు, ప్రకటనలు చెయ్యవలసి రావడం కంటె విషాదకర విషయం మరొకటి లేదని చెబుతూ, భారత ప్రజలెల్లరు యథాశక్తిగా ఈ నిధికి విరాళమిచ్చి, గాంధిమహాత్మునిపట్ల తమకు గల భక్తి గౌరవాలను ప్రకటించుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు నేడొక విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ పట్టాభిగారు తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

"భారత జనకుడు గతించిన పిమ్మట, అర్హమైన స్మారక చిహ్నాలను, వ్యవసలను నెలకొల్పి, ప్రజలు సదా ఆయనను స్మరించేటట్టు చెయ్యడానికి పదే పదే విజ్ఞప్తులు, ప్రకటనలు చెయ్యవలసి రావడంకంటె విషాదకర విషయం మరొకటి వుండబోదు.

"1921వ సంవత్సరంలో కానీ, కస్తూరిబా స్మారకనిధికి వసూళ్లు జరిగినప్పుడు కానీ, ఇతర వేళల కానీ, శీఘ్రంగా తమవంతును రాము చెల్లించివేస్తూ వచ్చిన ఆంధ్రప్రజ గాంధి స్మారకనిధి విషయంలో అన్ని రాష్ట్రాలకంటె వెనుకపడడం, వారిచ్చిన విరాళాలు ఇంతవరకు పది లక్షలు కూడా లేకపోవడం చాలాకొరతనిస్తుంది. అసలు, రాష్ట్రాల మాట ఎలావున్నా, దేశం మొత్తంమీద చూచినట్లయితే, విరాళాలు చాలినంతగా రాలేదని తెల్లమౌతుంది.

"కస్తూరిబా స్మారకనిధికి కోటిరూపాయలు ఉపుగా విరాళమివ్వవలసిందని నాయకులు విజ్ఞప్తి చేస్తే కోటిరూపాయలకుపైగా విరాళాలు వచ్చిపడ్డాయి. అయినప్పుడు గాంధిమహాత్ముని గౌరవార్థం నెలకొల్పబడిన నిధి విషయంలో ఎలా నిర్లక్ష్యం వహించగలము? అందువల్ల ధనాఢ్యులు, పేదవారుకూడా యథాశక్తిగా ఈ నిధికి విరాళాలివ్వాలని నా విజ్ఞాపన.

"సాధారణంగా ప్రభుత్వోద్యోగులు లెప్పుడూ ఏ నిధికీ విరాళాలివ్వరు. అధవా యిచ్చినప్పటికీ అందరికంటె చాలా తక్కువగా యివ్వడం పరిపాటి. కాని, వారుకూడా ఈనాడు గాంధీస్మారక నిధికి విరివిగా విరాళాలివ్వడంచూస్తే ముచ్చటగా వున్నది. అధికారులే ఈ విధంగా ముందుకు వస్తున్నప్పుడు, అనధికారులు ఎలా వెనుకపడగలరు?

"ఇక, శేషించిన కాలంలో మనం శక్తివంచనలేకుండా కృషిచేసి, కనీసం పదికోట్ల రూపాయలైనా వసూలు అయ్యేటట్లు చూదాము."

చెన్నపురి భవితవ్యం

థార్ కమిటీ నివేదికపై తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గం విమర్శ

మద్రాసు, జనవరి 24—

చెన్నపురి భవిష్యత్తుగురించి థార్ కమిటీ చేసిన సిఫారసులను ఆద్యంతం ఖండిస్తూ భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణం జరిగేపక్షంలో చెన్నపురి తమిళనాడులో అంతర్భాగం కావాలని నొక్కి వక్కాణిస్తూ, నేటి ఉదయం మౌంట్‌రోడ్డులోని గవర్నమెంట్ హౌస్‌లో జరిగిన తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానంచేసింది. శ్రీ కె. కామరాజనాడార్ సభకు అధ్యక్షత వహించారు.

బియ్యం చిల్లరధర పడికి (శేరున్నర) పన్నెండు అణాలనుంచి తొమ్మిది అణాలకు తగ్గించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చెయ్యబడింది.

కిసాన్ల కష్టనష్టాలను విచారించి వాటి నివారణకు తీసుకొనదగు చర్యలను సూచించే నిమిత్తం కార్యవర్గం ఒక సంఘాన్ని నియమించింది

మద్రాసుకు పోర్టుఫోలియో లేని మంత్రులు

శ్రీ కామరాజనాడార్ సూచన

కోయంబత్తూరు, జనవరి 23—

రాష్ట్ర ప్రభుత్వాలలో పోర్టుఫోలియో లేనిమంత్రులు ఇద్దరు, ముగ్గురు వుండాలని, కేవలం ప్రజల కష్టనష్టాలను తీర్చడానికి వారు కృషి చేయాలని తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు శ్రీ కె. కామరాజనాడార్ నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ ప్రచారకుల సభలో సూచించారు. ఈ మంత్రులు కాంగ్రెస్ సంఘాలతో సన్నిహిత్యం ఏర్పరచుకొని ప్రజల సాధకబాధకాలను తెలుసుకోవాలనికూడా ఆయన సూచించారు.

కృష్ణాజిల్లాలో ధాన్యసేకరణ

ప్రభుత్వానికి కాంగ్రెసు ప్రముఖుల సూచనలు

గుడివాడ, జనవరి 23—

గుడివాడలో శ్రీమతి వల్లభనేని సీతా మహాలక్ష్మమ్మ (యం. యల్. ఏ.) గారి అధ్యక్షతను సోమవారం కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సంయుక్త సమావేశం జరిగిందని, ఆ సభలో క్రింది తీర్మానాలు యేకగ్రీవంగా ఆమోదించబడినవని శ్రీ పాములెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారు తెలియజేస్తున్నారు:—

ధాన్యం ఖరీదుచేయడంలో మిల్లు యజమానులు తక్కువ ధరలిచ్చి, కంట్రోలు రేటులకు రసీదులిచ్చి, ఎక్కువ తూనికలు తూచుకొని, చాలా అక్రమంగాను, అన్యాయంగాను వ్యవహరిస్తున్నారు. ఇటీవల ప్రకటించిన కంట్రోలు ధరల వల్లకూడా లాభము రైతులేమీ పొందుటలేదు. ఈ జిల్లాలో ధాన్యసేకరణ సందర్భములో కర్తలు చేస్తున్న అక్రమపద్ధతులు అరికట్టుటకు కంట్రోలు ధరలకు ధాన్యాన్ని ఖరీదుచేయని వారి లైసెన్సులు రద్దుచేసి, సదరు కంట్రోలు అమలులోనికి తీసుకువచ్చుటకు జిల్లా అధికారులకు తగు ఉత్తరువులు చేయవలసిందిగా ప్రభుత్వంవారిని కోరుచున్నాము.

... పట్టణములోని మిల్లు, వర్తకులు ... పద్ధతి మీద ధాన్యము ... పద్ధతివల్ల రైతులకు తీరని నష్టము కలుగుచున్నది. కావున ప్రభుత్వమువారు ... లందరిలోను, తదితర ప్రాంతములలోను జిల్లా అంతటా ఒకే కాటా (తూకం) పద్ధతి ... తగు చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

ప్రభుత్వ ... యిన మిల్లర్లు రైతులవద్ద ధాన్యం ... "ఇ" ఫారంలో నమోదుచేస్తూ, ... తగ్గింపు ధరలను ... [illegible]

శ్రీ యోగానంద సంస్కృత పాఠశాల వార్షికోత్సవం

[illegible]

వేటపాలెంలో వయోజన విద్యా మహాసభ

ఫిబ్రవరి 5, 6 తేదీలలో

అనకాపల్లి, జనవరి 24—

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:—

"జనవరి 29, 30 తేదీలలో వేటపాలెంలో జరుగుతుందని యిదివరలో ప్రకటింపబడిన 8 వ దక్షిణభారత వయోజన విద్యామహాసభ ఫిబ్రవరి 5, 6 వ తేదీలలో జరుగగలదు. మైసూరు వయోజన విద్యాసంఘాధ్యక్షులు శ్రీ టి. మాదయ్యగౌడుగారు అధ్యక్షత వహిస్తారు. మద్రాసు విద్యాశాఖ మంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగంచెట్టియార్ సభను ప్రారంభిస్తారు. విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి. సదాశివరెడ్డిగారు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు. మద్రాసు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజాగారు స్త్రీలశాఖకు అధ్యక్షత వహిస్తారు. శ్రీ జె. ఎల్. పి. రోష్ విక్టోరియా పతాకోత్సవం జేస్తారు. మద్రాసు ప్రాంతీయ వయోజనవిద్యాధికారి శ్రీ ఏ. జె. విల్యరాయ్‌గారు వ్యాసపఠనల కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. విద్యాభిమానులందరు మహాసభకు దయచేయవలసిందని కోరుచున్నాను. వ్యాసాలను చదువనెంచినవారు వేటపాలెంలోని ఆహ్వానసంఘ కార్యదర్శికి ఫిబ్రవరి 3 వ తేదీలోగా అందజెయ్యాలి. వ్యాసం చదువడానికి 15 నిమిషములకంటె ఎక్కువ వ్యవధి యివ్వబడదు."

ఏర్పేడులో వయోజన విద్యా పాఠశాలకు ప్రారంభోత్సవం

మద్రాసు, జనవరి 24—

కాళహస్తి సమీపంలోని ఏర్పేడు గ్రామంలో వయోజన విద్యా పాఠశాలకు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు (వయోజన విద్యాశాఖ గౌరవ డైరెక్టరు) గారిచే జనవరి 16 వ తేదీన ప్రారంభోత్సవం చేయబడింది.

పాఠశాలను శ్రీ ఎం. గోపాల్‌గారు నిర్వహిస్తారు.

శ్రీ హరిసర్వోత్తమరావుగారు పాఠశాలను ... [illegible]

టెక్కలిలో వయోజన విద్యా కేంద్రస్థాపన

[illegible]

శ్రీ దేవత శ్రీరామమూర్తిగారి స్మారక మందిరంలో పతాక ప్రతిష్ఠాపన

రాజమండ్రి, జనవరి 23—

[illegible]

నిడదవోలులో

నిడదవోలు, జనవరి 20—

[illegible]

గాంధీ జాతీయ స్మారక నిధికి ... పంచాయితీ బోర్డు విరాళం

[illegible]

ఆంధ్రరాష్ట్రవార్తలు

కడప

కడప షాప్ ఎంప్లాయీస్ సంఘ సర్వసభ్య సమావేశం యువకమండలి కార్యాలయంలో 16 వ తేదీ ఉదయం 10 గంటలకు నాశిర్ టి. వి. శ్రీనివాస రాఘవాచార్యగారి అధ్యక్షతన జరిగింది. ఆయన తమ సంఘాలు వ్యాపార సంస్థలలో పనిచేసే వారందరి హక్కులను సాధించడంకోసం కృషిచెయ్యాలని హెచ్చరించారు. శ్రీయుతులు సి. వి. యస్. శర్మ, యం. నాగూరయ్య, బోరా సుబ్బరాయుడుగార్లు తదితర సభ్యులు తమ యిబ్బందులను తెలియజేస్తూ మాట్లాడారు. శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు వ్యాపార సంస్థల ఉద్యోగులు తమ హక్కులను సాధించుకోడానికి గాంధీజీ చూపిన శాంతియుత పద్ధతులనే అవలంబించవలసిందిగా సూచించారు. శ్రీ యం. సి. వెంకటరామయ్య (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్) గారు ప్రత్యేక ఆహ్వానంపై సమావేశంలో పాల్గొన్నారు. ఆయన కొన్ని సలహాలు యిచ్చారు. వ్యాపార సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు, వారి ఉద్యోగాలలో నిలకడ కలుగజెయ్యాలనీ, కనీస వేతనాలను నిర్ణయించాలనీ, వ్యాపార సంస్థలలో పనిచెయ్యగల యోగ్యతగలవని నిర్ణయించడం నిమిత్తం ఒక ప్రవేశ పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణులైనవారికి యోగ్యతాపత్రాలివ్వవలసిందనీ, అట్టి యోగ్యతాపత్రాలు కలిగినవారినే యికముందు వ్యాపార సంస్థలలో చేర్చుకొనేటట్లు ఏర్పాటుచెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

నిడదవోలు

[illegible]

నెల్లూరు

[illegible]

ముండ్లమూరు

[illegible]

దెందులూరు

[illegible]

కొసనూరు

[illegible]

గుంటూరు

[illegible]

కూచివారిపల్లె

కూచివారిపల్లె గ్రామంలో 19 వ తేదీన జరిగిన "కంట్రోల్ నిరసన" సభకు 500 మంది పరిసర గ్రామస్థులు హాజరైనారు. సభకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ గుత్తా వెంకట్రామ నాయుడుగారు అధ్యక్షత వహించారు. శ్రీ మాదినేని మల్లయ్యగారి స్వాగతవచనాలతో సభ ప్రారంభమైంది. శ్రీ కాటుకూరి శేషయ్య నాయుడుగారు కంట్రోల్ విధానంవల్ల బీద ప్రజకు కలుగుతున్న కష్టనష్టాలను వివరించారు. రాజంపేట తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బుడ్డయ్య నాయుడుగారు, శ్రీ దగుపాటి మునెయ్యగారు, శ్రీ మైలపల్లె ఓబయ్యగారు, నెల్లూరు నారాయణగారు కంట్రోల్సు రద్దు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ మాట్లాడారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ ప్రభుత్వం విధిలేక కంట్రోల్సును తిరిగి ప్రవేశపెట్టినదని, ప్రభుత్వంతో సహకరించడం మనవిధి అని చెప్పారు.

నిడుబ్రోలు

21 వ తేదీన యిచ్చట రీగల్‌టాకీస్‌లో నిడుబ్రోలు కో-ఆపరేటివ్ సేల్స్ సొసైటీ సర్వసభ్య సమావేశం శ్రీ ఆచంట నాగయ్యగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశానికి కో-ఆపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ టి. వి. రత్నంగారు హాజరైనారు. సుమారు 500 మందిసభ్యులు సమావేశానికి వచ్చారు. "కంట్రోల్ క్రెడిట్ స్కీమ్" వల్ల కలిగే లాభాలనుగూర్చి ... [illegible]

విలూరు

[illegible]

నిడదవోలు

[illegible]

ఎగువ పెన్నార్ ప్రాజెక్టు

అనంతపురం జిల్లాలో అదనంగా 10,000 ఎకరాల సాగు

అనంతపురం, జనవరి 24—

[illegible]

పశ్చిమ గోదావరిజిల్లాలో రాజకీయబాధితులకు భూముల మంజూరు

ఏలూరు, జనవరి 20—

[illegible]

మరొక తెలుగు పత్రిక

భీమవరం, జనవరి 23—

[illegible]

విపణి వీథి

నవరను రేటు

మద్రాసు, జనవరి 25—

అమ్మకం వన్ను	రు. అ. పై.
నవరం చిల్లరధర	74 12.0
సావ్లా బంగారం	116 4 0
మూసా బంగారం	114 8.0
వెండి వందతులాలు	182. 0.0
వెండి తులం	1.14.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర	149.8.0	150. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	321. 0.0	322. 8.0

కొబ్బరినూనె

(38 పౌన్లు) గంటప్పి 1 8 33. 4.0 33.12.0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	39.0.0	38. 0.0
(చిల్లర ధర) వీసె 1.8		1. 5.0

ఆముదం

(500 పౌన్లు) జాదవ 340.0.0 345. 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 24—

నేటి ఓపెనింగు	32.71
నేటి క్లోజింగు	32.86

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ త్రయోదశి బుధవారం జనవరి 26-వ తేదీ

త్రయోదశి తెల్లవారి 4.50 గంటలవరకు
మూల నక్షత్రం సాయంత్రం 6-11 గంటలవరకు
వర్జ్యం: సా॥ 4.32 నుంచి 6.12 గంటలవరకు
తిరిగి వర్జ్యం. తె॥ 4-10 నుంచి 5.50 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[గురువారం, జనవరి 27]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7.10 తెలుగులో వార్తలు, 7-20 గీతావళి ఎం. రామలింగశాస్త్రి, 7.30 వీణ: వి. విద్యావతి, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8.15 గాత్రపాట: వోలేటి వెంకటేశ్వర్లు, 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 గ్రాత్రపాట: వోలేటి వెంకటేశ్వర్లు, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6.10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి: ఎం. రామలింగశాస్త్రి, 6-30 గ్రామస్థుల కార్యక్రమం: (మద్రాసు నుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు, 7-30 బహురూపం (రికార్డులు), 7-45 "సర్వతోముఖాభివృద్ధి": తెలుగులో ప్రసంగం, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, 8 గంటలకు "త్రిశంకు స్వర్గం" తెలుగు నాటిక, 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా, 8.30 "కల్పలత" 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 కవి, కావ్యము, 9.30 వీణ: వి. పద్మావతి, 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 చూడామణి (రికార్డులు), 7.30 గాత్రపాట: ఎ. రామమూర్తి, అయ్యర్ 8-15 సినిమా రికార్డులు, 8-30 పిడేలు: ఎస్. నటరాజన్, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 1-40 సినిమా రికార్డులు, 2-5 దిల్‌రూబా, నిలయ విద్వాంసులు, 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, 2-45 రికార్డులు. సాయంత్రం 5.30 నాగస్వరం: ఆర్. రాజగోపాల్‌పిళ్లె, 6.20 గాత్రపాట: మైదేవకి, 7-20 ఆర్కెస్ట్రా (రికార్డులు), 7-45 ఆర్థిక విషయ సమాలోచన, అధికోత్పత్తి అవసరము, తెలుగు సంభాషణ వి. వియ్యన్న, జె. సత్యనారాయణ, 8.15 పిడేలు రాగం, తానం, పల్లవి, టి. చౌడయ్య, 7.40 గాత్రపాట: సి. ఎ. నారాయణన్.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు 7-20 కె. వి. కేశవభాగవతార్ రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగు వార్తలు.

40.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7.15 తెలుగులో వార్తలు: 7-30 సినిమా రికార్డులు, 9.30 కల్లిన్‌ఖాన్ కవ్వాల్ అండ్ పార్టీ (రికార్డులు), 10 గంటలకు సినిమా రికార్డులు.

నిడదవోలు మోటారువర్కర్ల సమ్మె నోటీసు

నిడదవోలు, జనవరి 23—

[illegible]

...ధికుల బాధ్యత

... పరిత్యాగంతో తీరిపోదని, ... సహకరించాలని పటేల్ ఉద్బోధ

రాజకోట, జనవరి 24—

... సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి వుదయం సౌరాష్ట్ర ... ప్రారంభోత్సవంచేస్తూ, క్లిష్టమైన భావికార్యక్రమ ... ప్రజల పరస్పర సహకారానికి విజ్ఞప్తి చేశాడు.

... నిర్వహించవలసిన ... భావించడం ... సర్దార్ పటేల్ ఇలా అన్నాడు:

"... లోటు ... సరిదిద్దడానికి ... కాని, ... ప్రేమించు ... ప్రయత్నిం చాలి."

... నేను తెల్పిన విషయాలను జ్ఞాపకముంచుకొనండి. సేవానక్తతతో పురోగమించండి."

రాజ్యాంగపరిషత్తు అధ్యక్షపదవికి మహిళామణి ఎన్నిక

రాజకోట, జనవరి 24—

శ్రీమతి పుష్పా బెన్ మెహతా సౌరాష్ట్ర రాజ్యాంగ పరిషత్తు స్పీకర్‌గా నేటి వుదయం ఎన్నుకోబడింది.

సౌరాష్ట్ర యూనియన్ ప్రధాని శ్రీ ఢేబర్ ఆమె పేరును ప్రతిపాదించాడు. ఉప ప్రధాని శ్రీ బలవంతరాయ్ మెహతా బలపరచాడు. రాజప్రముఖ్ నవనగర్ జాంసాహెబ్ వోట్లు తీసి ...

సర్దార్ పటేల్ జోధ్‌పూర్ పయనం

సోమనాథ్ ఆలయ పునరుద్ధరణకు విరాళాలు

... లభించినవని సర్దార్ పటేల్ నిన్న రాత్రి ప్రకటించాడు.

అఖిల భారత గ్రామ పరిశ్రమల ప్రదర్శనం మార్చి 12 వ తేదీవరకు బొంబాయిలో జరుగుతుంది. ఇండియా పారిశ్రామిక శాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఈ వస్తుప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తాడు.

ఇండియా పురోభివృద్ధి

"అయిదు సంవత్సరాలు వేచివుండాలి"

సర్దార్ పటేల్ ప్రకటన

జాంనగర్, జనవరి 23—

ఇండియా ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం దిగ్విజయం కావడానికి ఇండియాలో కనీసం అయిదు సంవత్సరాలవరకైనా అరాజకం, అంతఃకలహాలు లేకుండా వుండాలని హెచ్చరించారు.

కలకత్తాలో ఈ మధ్యను జరిగిన సంఘటనలను గురించి ప్రస్తావిస్తూ "ఆ సంఘటనలు స్వరాజ్యానికి మార్గాలు కావు. అది దైనాధోరణి, అన్నీ ఇలా జరుగుతూవుంటే ఇండియా భవిష్యత్తుకు అవసరమైన పునర్నిర్మాణ కార్యక్రమాన్ని మేము కొనసాగించేది ఎలాగు?" అని కూడా సర్దార్ ప్రశ్నించారు.

ఇండోనీసియన్ సమస్యనుగురించి ప్రస్తావిస్తూ ఆసియాలో ఇంకా యూరపియన్ పలుకుబడి ప్రాంతాలు, కేంద్రాలు వున్నవని అంటూ "డచ్ వారు ఇండోనీసియానుంచితరలడానికి ఇష్టపడటం లేదు. మనంకూడా ఒకప్పుడు ఆంగ్లేయుల కింద ...

ఫిబ్రవరి 28 వ తేదీని ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి. కమలా నెహ్రూ ఆస్పత్రిలో, బేగం ఆజాద్ శాఖకు ప్రారంభోత్సవము జరిపేటప్పుడు, లేడీ మౌంట్ బాటెన్ కూడా ఇండియాకు వచ్చి ఆప్రారంభోత్సవంలో పాల్గొనగలదని తెలుస్తున్నది.

"ఇతోధికంగా ప్రజా సేవకే నా రాజీనామా": కళా వెంకటరావుగారి వీడ్కోలు ప్రసంగం

మద్రాసు, జనవరి 24—

నేటి సాయంత్రం మద్రాసు అసెంబ్లీ సమావేశం పూర్తి కాబోయేముందు మంత్రిపదవికి రాజీనామా చేసిన శ్రీ కళా వెంకటరావుగారు సభాసదులవద్ద సెలవు తీసుకుంటూ తన సహచరులతో తన కెన్నడు విభేదాలు రాలేదని, ప్రధాని, తదితర మంత్రులు తనపట్ల చూపిన వాత్సల్యాన్ని విస్మరించ జాలనని చెప్పారు.

ఏ పార్టీ ప్రతినిధిగా తా నీపదవిని అధిష్ఠించగలిగినాడో, ఆ పార్టీ కార్యదర్శి పదవిని నిర్వహించవలసివచ్చినందుకే తాను రాజీనామా యివ్వవలసి వచ్చిందని కూడా ఈ సందర్భంలో శ్రీ కళా వెంకటరావుగారు అన్నారు.

శ్రీ వెంకటరావుగారి రాజీనామా నేటి అర్ధరాత్రి నుంచి మాత్రమే అమలులోనికి రాగలదు కనుక, అసెంబ్లీలో ప్రకటన చేయడానికి మాజీ మంత్రికి అవకాశాన్ని చేకూరుస్తున్న 45 వ నిబంధన ప్రకారం శ్రీ వెంకటరావుగారు ప్రకటన చేయడానికి వీలులేదని, అందుచేత మంత్రి పదవిని విరమిస్తున్న సమయంలో సభాసదులవద్ద సెలవు తీసుకొనేందుకు శ్రీ వెంకటరావుగారికి తాను అవకాశం ...

... వివరిస్తూ అందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు సమర్పించారు.

1937 లో అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నుకొనబడినపుడు, తిరిగి ఈ అసెంబ్లీసభ్యుడుగా వ్యవహరిస్తున్నప్పటినుంచి ఇంతవరకు అందరి ప్రేమాభిమానాలను చూరగొనగల్గడం తన అదృష్టమని వివరిస్తూ, నేటి ఉదయం అసెంబ్లీలో చదువబడిన లేఖలో ప్రధాని వివరించినదాన్నిబట్టి ప్రధాని తన ...

(మిగతా 2 వ పేజీలో)

గోదావరి నదిపై కొత్త వంతెన నిర్మాణ యత్నం: చెన్నరాష్ట్ర ప్రభుత్వంతో శ్రీ సంతానం చర్చ

మద్రాసు, జనవరి 24—

కావేరి, గోదావరి నదులపై కొత్తవంతెనలను నిర్మించడం గురించి, ఢిల్లీనుంచి మలబార్, దక్షిణ కనరా, కొచ్చిన్, తిరువాన్కూర్‌లగుండా కేప్ కామరిన్‌కు పెద్ద రోడ్డు నిర్మించడం గురించి, మద్రాస్ హార్బర్ విస్తరణ గురించి ఇండియా ప్రభుత్వం రవాణా, రైల్వేల శాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేడు సెక్రెటేరియట్‌లో ...

ఆలమూరువద్ద నిర్మించినట్లయితే మరింత ప్రయోజనకరమని మద్రాసుప్రభుత్వం సూచించింది.

ఇండియాప్రభుత్వం చేసిన ప్రతిపాదన అమలుపరచడానికి కోటిరూపాయలు, మద్రాసుప్రభుత్వం ప్రతిపాదన అమలుపరచడానికి కోటిన్నర రూపాయలు వ్యయం కాగలవని అంచనా వేయబడింది. రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదననే పరిశీలిస్తానని మంత్రి సంతానం అన్నాడు.

ఢిల్లీ-కేప్‌కామరిన్ రోడ్డు

కావేరీనదిపై వంతెన

హార్బర్ విస్తరణ

గోదావరిపై వంతెన

చెన్నరాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి: ఆర్థిక సహాయ సంస్థ నిర్మాణానికి అసెంబ్లీ సమ్మతి

మద్రాసు, జనవరి 23—

పారిశ్రామిక, ఆర్థిక సహాయసంస్థ నిర్మాణానికిగాను మద్రాసు ప్రభుత్వం తయారుచేసిన బిల్లు నిన్నటి అసెంబ్లీ సమావేశంలో ఆమోదింపబడింది. ఈ సంస్థలో నూటికి 51 వంతుల వాటాలను ప్రభుత్వం తీసుకొని, జాయింట్ స్టాక్ కంపెనీగా నెలకొల్పి దాన్ని తన అజమాయిషీకిందనే నిర్వహిస్తుంది.

ఈ బిల్లును మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు గత శనివారంనాటి చర్చకు ప్రతిపాదించారు. నిన్నటి అసెంబ్లీ సమావేశంలో వలహాల అనంతరం ఈ బిల్లుపై చర్చ ప్రారంభమైంది.

శ్రీ కె. భాష్యం మాటాడుతూ, పారిశ్రామిక, ఆర్థికసహాయసంస్థలో నూటికి 51 షేర్లు తీసుకొని ఆ సంస్థపై ప్రభుత్వం పూర్తికంట్రోల్‌ను కలిగి వుండాలంటే, పారిశ్రామిక, ఆర్థికసహాయ చట్టానికి చిన్న సవరణ ప్రతిపాదించడంతో సరిపోయేదని, కాని ప్రస్తుతపు బిల్లుద్వారా ప్రభుత్వం చాలా అధికారాలను పొందుతున్నదని అన్నారు. 30 లక్షల రూపాయల పెట్టుబడికలిగిన పారిశ్రామిక ...

ఆర్థిక సహాయ చట్టంప్రకారం ఒక పారిశ్రామిక సంస్థలో నూటికి 50 వాటాలనుమాత్రమే ప్రభుత్వం తీసుకోవడానికి అధికారం వుంటుందని, దీనివలన ఆ సంస్థపై ప్రభుత్వం పూర్తి కంట్రోలు వుండటానికి వీలుండదని అన్నారు. ప్రభుత్వం కంట్రోలు లేని సంస్థలలో వాటాలు తీసుకొనకుండా, ఋణాలు, సబ్సిడీలుద్వారా ప్రభుత్వం ఇంతవరకు వ్యవహరిస్తున్నదని వివరించారు. ఈ విషయంలో బ్యాంకి ప్రతినిధులు, ఇన్సూరెన్సు కంపెనీల యజమానులు, తదితర ప్రముఖుల సలహాలనుకూడా తీసుకున్నామని అన్నారు. వీరందరితో సంప్రతించిన మీదటనే ...

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 22
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
27-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

"స్వంత కరెన్సీ ప్రెస్"

న్యూ ఢిల్లీ, జనవరి 25—

దొంగ కరెన్సీ నోట్లువేసి అనేక బ్యాంకులను, అనేకమంది ప్రజలను మోసం చేసినారన్న ఆరోపణలపై స్థానిక పోలీసులు 16 మందిని అరెస్టు చేశారు. వీరిలో ఒక నగల వర్తకుడుకూడా వున్నాడు. ఈ సందర్భంలో పోలీసులు జరిపిన సోదాలలో దొరికిన పత్రాలనుబట్టి మద్రాసు, కలకత్తా, బొంబాయి నగరాలలోని నగలవర్తకుల కుమ్మక్కుతో దొంగనోట్లను చలామణి చేస్తున్న ఒక జట్టు వున్నట్లుగా బయటబడింది.

కాంటన్ నగరానికి చైనా ప్రభుత్వం మార్పు

వామపక్షాలకు ప్రాబల్యంతో నూతన ప్రజాస్వామిక సమ్మిశ్రమ మంత్రివర్గం ఏర్పడగలదని కమ్యూనిస్టుల సూచన

నాన్‌కింగ్ రాయబారవర్గ సభ్యులలో ఒకరి విషయమై అసమ్మతి

నాన్‌కింగ్, జనవరి 26—

చైనీస్ జాతీయప్రభుత్వం కాంటన్‌లో పునస్థాపన కావడం ప్రారంభమైనదని విదేశాంగ కార్యాలయం ప్రకటించింది. నిన్నరాత్రి విదేశ రాయబారులందరికీ ఈ విషయం తెలియజేయబడింది కూడా.

శాంతి సంభాషణలను "పీపింగ్ నగరం సంపూర్ణ విముక్తి" పిమ్మట మాత్రమే ప్రారంభించడం తమ అభిమతమని కమ్యూనిస్టులు తమ రేడియో ద్వారా ప్రకటించారు. నాన్‌కింగ్ రాయబారవర్గంలోని ఒక సభ్యునివిషయమై అభ్యంతరం తెలియజేశారు కూడా.

చైనీస్ ప్రభుత్వసైన్యాలు యాంగ్సీ నది ఇవతలి ఒడ్డుకు పారిపోయి వస్తుండగా, నిన్న పార్లమెంటుసమావేశమై నాన్‌కింగ్‌నుంచి ప్రభుత్వం నిర్గమించాలని నిర్ణయించారు.

నాన్‌కింగ్ ప్రభుత్వంతో సంభాషణలు జరపగలమని ప్రకటించిన కమ్యూనిస్టు ప్రతినిధి కింది విషయాలను కూడా తెలియజేశాడు:

"వామపక్షంవారి ప్రాబల్యంక్రింద కొత్తగా యేర్పడిన పొలిటికల్ కౌన్సిల్ సభ్యులు ప్రజాస్వామిక మిశ్రమప్రభుత్వాన్ని స్థాపించగలరు."

ఈ సంఘంవారు పీపింగ్ దక్షిణనగరం షిచియాచుంగ్‌లో సమావేశం జరుపుతున్నారు. దీనిలో నేషనలిస్టు చైనాకు హాంగ్‌కాంగ్‌కు చెందిన 66 మంది వామ ఏకనాయకులు కలరు.

యుద్ధాపరాధుల పట్టిక

ఒక కమ్యూనిస్టు ప్రతినిధి యిలా అన్నాడు: "చైనీస్ యుద్ధాపరాధులుగా 43 మంది పేర్లు ప్రకటించబడిన పట్టిక పూర్తిపట్టిక కాదు."

కమ్యూనిస్టు దళాలు విశాలరంగంలో యాంగ్సీ నదీతీరం దిశగా ముట్టడులు జరుపుతూ, నాన్‌కింగ్‌కు 40 మైళ్ళ దూరంలోగల చింకియాంగ్ వద్ద నదిని దాటడానికై, తీరానికి రెండు మైళ్ళ దూరంలో తమ సేనలను కేంద్రీకరిస్తున్నారు.

నాన్‌కింగ్-షాంఘై రైలు మార్గంలో చింకియాంగ్ కీలక నగరం కూడా.

ప్రభుత్వ సైనిక దళాలు చింకియాంగ్ వద్ద ఆనావిడిగా రక్షణకై ఇసుక బస్తాలను అమర్చుకొంటూ, ఫిరంగి స్థానాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

సాధారణంగా విశ్వసనీయమైన వర్గాలవారు యిలా అంటున్నారు:

"నాన్‌కింగ్‌కు ప్రకృతి సిద్ధమైన తుది రక్షణ శ్రేణివంటి యాంగ్సీనదిని దాటించి ప్రభుత్వం తన సైన్యాల నన్నింటినీ తెప్పవేస్తున్నది.

"నాన్‌కింగ్‌కు అభిముఖంగా ఉత్తరతీరాన గల పకౌవ్‌ల మాత్రం కాకుల తీరిన ఒక సైన్యం అట్టే పెటబడగలదు."

పకౌవ్‌దగ్గర యాంగ్సీనది వెడల్పు అడుపల్లాంపులు.

నిన్న నగరంతా పకౌవ్‌తీరంలో ప్రజలు క్రిక్కిరిసి చేరారు. నదిని దాటడానికి పడవలలో రేవుప్రాంతం తొడతొక్కిడిగా వున్నది.

నేటినుంచి నదిలో ప్రయాణాలు చెయ్యరాదని ఉత్తరువు చెయ్యబడింది. నాన్‌కింగ్, షాంఘైల మధ్య ఫిరంగులుగల స్టీమర్లు కాపలాకాస్తున్నాయి.

సంభాషణలు బహుశా పీపింగ్‌లో జరగుతాయట

నాన్‌కింగ్‌కు ఉత్తరాన ఆరుమైళ్ళ దూరంలో గల ఫుంచెన్ కమ్యూనిస్టు దళాల వశమైంది.

సంభాషణలను గురించి కమ్యూనిస్టు రేడియో ఇంకా ఈ క్రిందివిధంగా ప్రకటించింది:

"సంభాషణలు బహుశా పీపింగ్ నగరంలో జరగగలవు. కమ్యూనిస్టులతో సంభాషణలను జరపడానికి నాన్‌కింగ్ ప్రభుత్వం నియమించిన రాయబారవర్గంలోని పెంగ్‌దావ్ హసీన్, కూమింగ్‌టాంగ్ కుడిపక్షంలోని ముఖ్యులలో వొకడు. ఇతడు రాయబారవర్గంలో వుండడానికి మాకు అభ్యంతరం కలదు."

ఏమి జరిగినాసరే శాంతిస్థాపన అయేవరకు నాన్‌కింగ్‌ను విడిచిపెళ్ళనని తాత్కాలిక ప్రెసిడెంట్ జనరల్ లీ నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

కాని, చైనా పార్లమెంటు నిన్న మధ్యాహ్నం అత్యవసరంగా సమావేశమై, ఆదివారంనాడు

డాలర్ ఇంపీరియలిజానికి బ్రిటన్ దాసిరి

లండన్, జనవరి 25—

గతవారం ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన సూచనను అనుసరించి తన కాలనీల అభివృద్ధికై బ్రిటిష్ ప్రభుత్వం అమెరికన్ పెట్టుబడిని లేదా టెక్నికల్ సహాయాన్ని పొందడానికి నిశ్చయించినదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియవచ్చింది.

"ఇండొనీసియా ప్రజలకు సత్యాగ్రహ మహాయుధం కలదు సుమీ": భద్రతా సంఘంలో ఇండియా హెచ్చరిక

లేక్‌సక్సెస్, జనవరి 26—

మారణాయుధాల కంటె మహాశక్తివంతమైన "సత్యాగ్రహ" ఆయుధాన్ని ప్రజానీకానికి ప్రసాదించి, దానిశక్తిని ప్రపంచానికి గాంధిమహాత్ముడు చాటినాడని, అట్టి మహాశక్తిని డచ్‌వారు ఎదుర్కొనవలసి రాగలదని నేడు భద్రతా సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ ఇండియా ప్రతినిధి హెచ్చరించాడు.

ఇండొనీసియా సమస్యపై భద్రతాసంఘంలో నాలుగురాజ్యాలుకలసి ప్రతిపాదించిన తీర్మానాన్ని, ఢిల్లీలో ఆసియామహాసభ చేసిన తీర్మానానికి అనుగుణంగా సవరించవలెనని ఇండియా ప్రతినిధి సర్ బెనిగల్ రామారావు నేటి సమావేశంలో వాదించాడు. కాని, తుదకు ఓటింగ్ తీసికొనకుండానే నేటికి సమావేశం వాయిదాపడింది.

మార్చి 15 వ తేదీనాటికి ఇండొనీసియానుంచి డచ్ సేనలు ఉపసంహరించబడవలెనని, 1950 జనవరి ఒకటవతేదీనాటికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించాలని ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఆర్థికంగా సహాయం చేయాలని, ఆర్థిక ఆంక్షలన్నింటినీ రద్దుచేయ్యాలని ఈ సందర్భంలో ఇండియా ప్రతినిధి సూచించాడు.

డచ్ ఇంపీరియలిజమ్‌ను ఖండించిన పిమ్మట భద్రతాసంఘంలో తీర్మానాన్ని ప్రతిపాదించిన నాలుగు రాజ్యాలలో ఒకటి అయిన అమెరికా ప్రసక్తితెచ్చి సర్ రామారావు ఇలా అన్నాడు:

"ఇతర దేశాలతో అమెరికా కొత్తరకమైన సంబంధాలను కల్పించుకొంటున్నది, పతితమైన రాజ్యాలను లేపుకోడానికి మాదుగా సంవత్సరానికి 40 కోట్ల డాలర్లు దొప్పున అది జపాన్‌కు యిస్తున్నది. ఇదేవిధంగా ప్రపంచ చరిత్రలో అపూర్వమైన విధంగా పశ్చిమ యూరోపియన్ దేశాలకు అమెరికా ఆర్థిక సహాయం చేస్తున్నది.

"ఈ పరిస్థితులలో ఈస్ట్ ఇండీస్‌లో డచ్ ఇంపీరియలిజమ్ తిరిగి తలయెత్తింది.

"ఇండొనీసియాలో డచ్‌వారు సైనికచర్యలకు పూనిన ఫలితంగా తుదకు ఎలా పరిస్థితులు పరిణమించగలవో ఇప్పుడే చెప్పడం కష్టం. ఇప్పుడు వస్తున్న వార్తలనుబట్టి గెరిల్లాదళాలు విజయం పొందుతున్నట్లు తెలుస్తున్నది. కాని, ఇదేవిధంగా మరికొంతకాలం సాగడమంటే రక్తపు టేరులు పారడమేనన్నమాట.

"ఇండొనీసియా రిపబ్లికన్ నాయకుడు నాతో మాట్లాడుతూ డచ్‌వారిపట్ల తనకు చాలా ప్రేమ కలదని అన్నాడు. ఇదేవిధంగా రిపబ్లికన్ నాయకులందరు డచ్‌వారిని ప్రేమిస్తున్నారని నాకు తెలుసు. కాని, డచ్ ఇంపీరియలిజమ్‌ను వారు ఎంతమాత్రం సహించబోరు."

తదనంతరం నార్వేజియన్ ప్రతినిధి మిస్టర్ లీన్‌మో మాట్లాడుతూ నాలుగు రాజ్యాలు (అమెరికా, చైనా, క్యూబా, నార్వే) ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా ఉద్బోధించి ఇండొనీసియా సమస్యను సముచితంగా భద్రతాసంఘం పరిష్కరించజాలకపోతే ఇంతకంటె అత్యంత ప్రమాదకరమై, మరింతగా అంతర్జాతీయ శాంతికి ప్రమాదకరంగా పరిణమించగల స్థితిని తిరిగి భద్రతాసంఘమే ఎదుర్కొనవలసి రాగలదనడం నిస్సందేహకరమని అన్నాడు.

అంతటితో రేపటికి సమావేశం వాయిదాపడింది.

అమెరికన్ తీర్మానం

గెలవడానికి తగినన్ని వోట్లు గలవట

లేక్‌సక్సెస్, జనవరి 25—

1950 జూన్ నెల ప్రాంతానికి డచ్ ఈస్ట్ ఇండీస్‌కు స్వాతంత్ర్య సముద్ధరణకై అమెరికా ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతాసంఘం ఆమోదించడానికి అవసరమైన ఓట్లు తమకుగలవని అమెరికన్ అధికారులు నేడు అంటున్నారు.

డచ్‌వారి రైలుపై గెరిల్లాల ముట్టడి

బటేవియా, జనవరి 25—

ఇండొనీసియన్ గెరిల్లా సైనికులు మధ్య జావాలో ప్రయాణికుల రైలును పడగొట్టారనీ తత్ఫలితంగా ఏడుగురు మరణించడం, అనేక మంది గాయపడడం జరిగినదనీ డచ్ అధికారులు ప్రకటించారు.

ఈ రైలు చెంబోన్‌కు 55 మైళ్ళలో గల ఒక వంతెనమీదుగా పెడుతూవుండగా గెరిల్లాల ముట్టడి జరిగినదట.

బరోడా మహారాజు సాలీనా మనోవర్తి

నలభై లక్షల రూపాయలట

బరోడా, జనవరి 25—

బరోడా మహారాజు స్వంతఖర్చులకింద సాలుకు 40 లక్షల రూపాయలు ఇవ్వడానికి నిర్ణయం జరిగిందని ఇక్కడ ప్రచారం జరుగుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఆయన బరోడా సంస్థానానికి కొన్నికోటరూపాయలు బాకీ వున్నాడని, పైనలభై లక్షలలో ఏటా పన్నెండు లక్షలు ఈ అప్పుకింద మినహా యిస్తారని, మరి పన్నెండులక్షలరూపాయలు బహుశా మహారాణి గారికి దెక్కిలోకి చెల్లిస్తారని అనుకుంటున్నారు.

ఇండియా, ఈజిప్టుల సాన్నిహిత్యం

స్యూఢిల్లీ, జనవరి 24—

ధర్మ, సూత్రాల విషయంలో ఇండియా-ఈజిప్టుల మధ్య భేదాలు వున్నప్పటికీ, ఈ రెండు దేశాలకు చాలా సాన్నిహిత్యమున్నదని ఇండియాలోని ఈజిప్టు రాయబారి ఇస్మాయిల్ కమాల్‌బే నేడిక్కడ ఉద్ఘాటించాడు.

సుయువన్, షాన్సీలకు ప్రత్యేక శాంతి సంధి

ఉత్తర చైనాలో ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు జనరల్ పుసీయా కమ్యూనిస్టులతో సుయువన్ రాష్ట్రం సందర్భంగా ప్రత్యేక శాంతి సంధిచేసుకున్నాడని పీపింగ్ నుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి.

షాన్సీ రాష్ట్రంలో శాంతిసాధన గురించికూడా అక్కడి ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు కమ్యూనిస్టులతో సంధిచేసుకోడానికి తైయువన్‌లో సంభాషణలు జరుపుతున్నాడని పీపింగ్ వార్తలు తెల్పుతున్నాయి.

షాన్సీ రాష్ట్రం రాజధానీ నగరం తైయువన్‌ను కమ్యూనిస్టులు మూడు నెలలనుంచి చక్రబంధం చేస్తున్నారు.

నాన్‌కింగ్‌నుంచి కాంటన్‌కు తరలిపోవడానికి నిశ్చయించారు. అయితే, ఈ నిర్ణయం తాత్కాలికమైనదనికూడా అన్నారు.

ఇవి ఇలావుండగా, చైనామంత్రివర్గ కార్యాలయంలోని వుద్యోగులు అప్పుడే వెళ్ళిపోయారని, ఆర్థిక, రవాణాలశాఖల మంత్రివర్గాలలోని వుద్యోగులుకూడా వెళ్ళిపోయారని, ఆర్థిక శాఖ మంత్రివర్గం ఉద్యోగులు నేడు వెళ్ళగలరని కొన్ని మంత్రివర్గ కార్యాలయాలు బహిరంగపరచాయి.

యుద్ధరంగాలవార్తలు ధ్రువపడడం అసాధ్యం. ఎందుకంటే, సైనిక కార్యాలయంలోని వుద్యోగులు ఒక అనిర్దేశిత ప్రాంతానికి వెళ్ళిపోయారు.

నాన్‌కింగ్-షాంఘై రైలుమార్గం తొడతొక్కిడిగా వుండడంచేత ప్రజలను నాన్‌కింగ్ నుంచి ఇతరప్రాంతాలకు తీసుకువెళ్ళే రైళ్ళన్నీ రద్దుచెయ్యబడ్డాయి. నాన్‌కింగ్‌లోని పెద్ద రైల్వేస్టేషను వెలుపలచేరిన అసంఖ్యాక ప్రజలకు ఈ వర్తమానం మిక్కిలి విచారం కలిగించింది. లభ్యమైన రైళ్ళన్నీ సైనికులను తీసుకువెళ్ళడానికి ఉపయోగించబడుతున్నాయి.

సమ్మె కొనసాగించడానికే తంతి, తపాలా పనివారి కార్యవర్గ తీర్మానం

—మార్చి 9 వ తేదీనుంచి

న్యూ ఢిల్లీ, జనవరి 25—

ఆల్ ఇండియా పోస్టల్, టెలిగ్రాఫ్ పనివారి యూనియన్ కార్యవర్గం నేడు సుదీర్ఘ చర్చలు జరిపి, మార్చి 9 వ తేదీ నుంచి పోస్టల్, టెలిగ్రాఫ్ పనివారు సమ్మె చేయాలని తీర్మానించింది.

సకల విషయాలను సమగ్రంగా పరిశీలించిన పిమ్మటనే కార్యవర్గం ఇలా తీర్మానించినట్లు వివరిస్తూ యూనియన్ ప్రతినిధి ఇంకా ఇలా అన్నాడు:

"ఇటీవల దేశమంతటా యూనియన్ సభ్యులు తీసుకున్న సమ్మె బ్యాలెట్ ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట సమ్మె ప్రారంభించడంవల్ల ఉత్పన్నం కాగల సమస్యలను సమగ్రంగా చర్చించిన పిమ్మట సమ్మెను ప్రారంభించడానికి కార్యవర్గం నిర్ణయించింది తక్కువజీతాలవారికి కరువు భత్యాన్ని మరొక పదిరూపాయలవరకు పెంచుతూ ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రకటనకూడా కార్యవర్గంచేత చర్చించబడింది."

సమ్మె బ్యాలెట్‌లో పాల్గొన్న కార్మికులలో అత్యధిక సంఖ్యాకులు సమ్మెకే సుముఖంగా నిర్ణయించినారన్నసంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. బ్యాలెట్‌లో పాల్గొన్నవారు 33 044 మందిలోను 28 498 మంది సమ్మెకు సుముఖంగాను, 4,163 మంది వ్యతిరేకంగాను ఓటుచేశారు. (యు. పి. ఐ.)

70 కోట్ల డాలర్ల ఋణం

అంతర్జాతీయ బ్యాంకి నుంచి ఇండియాకు అవసరం కాగలదట

బొంబాయి, జనవరి 25—

నాలుగుముఖ్యమైన అవసరాలకు అంతర్జాతీయ బ్యాంకినుంచి అప్పు అవసరమని ఇండియా కోరవచ్చుననీ. వ్యవసాయం, రైల్వేలు, ప్రాజెక్టులు, నౌకలు, ఈ నాలుగు ఇండియాకు ముఖ్యావసరాలని నేడిక్కడ తెలుస్తున్నది.

ఇండియా మొత్తం అవసరాలకన్నింటికి విదేశాలనుంచి యంత్రాలు మున్నగువాటి రూపంలో 70 కోట్ల డాలర్లు అవసరంకాగలదు. ఏమైనా, లభ్యమైన మేరకు ఇండియా ప్రభుత్వం వెంటనే 50 కోట్ల డాలర్లను అవసరమైన పనులకు వినియోగించగలదు.

ఇండియా, ఇరానులు



ఇరాన్ రాయబారి మిస్టర్ మూసానూరీ ఎస్ఫాండియరీ తన నియామకానికి సంబంధించిన పత్రాలను ఇండియా గవర్నర్-జనరల్‌కు అందజేస్తున్న దృశ్యం

మాస్కో ఎదురెత్తు

మార్షల్ ప్రణాళికకు విరుగుడుగా తూర్పు యూరప్‌కు ఆర్థికసంఘం

మాస్కో, జనవరి 25—

మార్షల్ ప్రణాళికకు "లొంగనొల్లక" రష్యా మరి అయిదు తూర్పు యూరపియన్ రాజ్యాలుచేరి, పరస్పర ఆర్థిక సహాయసంఘాన్ని స్థాపించుకొన్నవని నేడిక్కడ ఒక అధికార ప్రకటనలో బహిరంగం చెయ్యబడింది.

రష్యన్ ప్రకటనలో ఈ క్రింది విధంగా తెల్పబడింది:

"బల్గేరియా, హంగరీ, పోలెండ్, రుమేనియా, రష్యా, చెకోస్లొవేకియాల ప్రతినిధులు ఈ నెలలో మాస్కోలో సమావేశమైనారు.

రష్యాతో తూర్పుయూరపియన్ రాజ్యాల సహకారం ఫలితంగా అవి ఆర్థికంగా సత్వరాభివృద్ధి చెందిన విషయాన్ని ఈ సమావేశంవారు గమనించారు.

"బ్రిటన్, అమెరికాలు, మధ్యయూరపియన్ రాజ్యాలు రష్యాను, తూర్పుయూరపియన్ రాజ్యాలను బాయ్‌కాట్ చేస్తున్న విషయాన్ని కూడా ఈ సమావేశంవారు గ్రహించారు.

"రష్యాతో సహకరించగల రాజ్యాలకు ఈ సంఘంలో స్థానం లభించగలదు. ఈ ఆరు రాజ్యాల రాజధానీనగరాలలో వరుసగా ఈ సంఘం సమావేశాలు జరపబడుతూవుంటాయి.

"ఈ సంఘంలో పాల్గొంటున్న రాజ్యాలు పరస్పరం టెక్నికల్ విషయాలను దీనిద్వారా తెల్పుకొంటూ వుండగలవు. ముడిసరకులనేమి. ఆహారపదార్థాలనేమి, యంత్రాలు మున్నగువాటినేమి ఈ సంఘంద్వారా పరస్పరం సప్లయి చేసుకోగలవు.

"ఈ సంఘంలోని ఒకదేశం ఆర్థిక వ్యవసకు ప్రమాదం కలగగల నిర్ణయం చెయ్యబడితే దానిని వీటో చెయ్యడానికి ఆదేశం ప్రతినిధికి అధికారంకలదు.

"ప్రస్తుత సభ్యులుచేసిన సూత్రాలను అంగీకరించగల ఏ యూరపియన్ రాజ్యానికైనా దీనిలో సభ్యత్వం యివ్వబడగలదు."

కమ్యూనిస్టు రాజ్యాలకు పాశ్చాత్య రాజ్యాలు సహాయపడడం లేదు గనుక, అందుకు రష్యా ప్రతిచర్యలు తీసుకోడానికై ఈ సంఘం ఏర్పరచగలదని ప్రాగ్‌లోని పాశ్చాత్య వర్గాలవారు తలపోస్తున్నారు.

యునైటెడ్ ప్రెస్ విలేఖరి ఈ క్రింది విధంగా తెల్పుతున్నాడు:

"తూర్పు యూరప్‌రాజ్యాల పరస్పర సహాయక సంఘంలో యూగోస్లావియాను చేర్చుకోలేదు. మార్షల్ టిటోను కోమిన్‌ఫారమేమి, రష్యాయేమి బహిష్కరించడమే ఇందుకు కారణం.

"అయితే, ఈ సంఘం సూత్రాలను అంగీకరించగల రాజ్యాలకు సభ్యత్వం యివ్వబడగలదని మాస్కో బ్రాడ్‌కాస్టులో పేర్కొనబడింది మార్షల్ టిటో తన తప్పులను ఒప్పుకోవాలనీ, మాస్కోపట్ల విశ్వాసం కలిగివుండగలనని వాగ్దాన మివ్వాలనీ దీని తాత్పర్యం."

భాషా రాష్ట్రాలు

"ప్రజారాజ్య స్థాపనకు అత్యవసరం"

శ్రీ శంకరరావు దేవ్ ప్రకటన

పూనా, జనవరి 26—

"నూతన భారత రాజ్యాంగంలో భాషారాష్ట్ర నిర్మాణసూత్రం నమోదు కానిచో వాస్తవమైన ప్రజారాజ్యం ఏర్పడబోదు; స్థానిక స్వపరిపాలనలో తగిన పాలు పంచుకోడానికి ప్రతివ్యక్తి ఆశించే అవకాశం వుండదు," అని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఇంటర్వ్యూ చేయగా చెప్పాడు.

భాషాప్రయుక్తరాష్ట్ర విభజనను గురించి అనేకమంది చేస్తున్న పరస్పర విరుద్ధమైన వాదనలను గురించి అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి శ్రీ శంకరరావుదేవ్‌నకు తెలియజేయగా ఆయనపై అభిప్రాయాని తెలియజేశాడు.

బరోడా, సౌరాష్ట్రంతోసహా మహాగుజరాత్ బొంబాయి రాష్ట్రంలో విలీనంకావాలని ఈ మధ్యను శ్రీ మున్షీ ఒక ప్రకటన చేశాడు. కాని బొంబాయి నగరంతోకలిసి ప్రత్యేకంగా మహారాష్ట్ర రాష్ట్ర నిర్మాణం కావాలని మహారాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ తీర్మానం చేసింది.

దీన్నిగురించి శ్రీ శంకరరావు దేవ్ ఇలా అన్నాడు:—

"భాషరీత్యా సంస్కృతివిలబట్టి ఇండియాలో రాష్ట్రాల నిర్మాణం జరగాలనే ప్రధాన సిద్ధాంతాన్నిబట్టి సంయుక్త మహారాష్ట్ర నిర్మాణం కావాలని కోరుతున్నాం. దీన్ని కాంగ్రెసు చాలాకాలం కిందటనే ఆమోదించింది. గత 30 సంవత్సరాలుగా ఈ సిద్ధాంత ప్రాతిపదికమీదనే కాంగ్రెసు తన ఉద్యమాన్ని నిర్వహించింది. మహాత్మా గాంధి ఈ సిద్ధాంతాన్ని కాంగ్రెస్‌చేత ఒప్పించాడు. ధార్‌కమిటీవారు ఎంత వ్యతిరేకించినప్పటికీ జయపూర్ కాంగ్రెస్ పూర్వ నిర్ణయాన్ని పునరుద్ఘాటించింది."

"ఇండియాలోని సంస్థానాలన్నింటినీ సమ్మిళనంచేసి, లేదా ప్రాంతీయ రాష్ట్రాలలో విలీనంచేసి ఇండియా ప్రభుత్వాన్ని బలపరుస్తున్నందుకు సర్దార్ పటేల్‌కు మనమంతా నమోవాకాలు అర్పించవలసిందే. అయితే, దానితోపాటు పురాతన పరిపాలనా వ్యవస్థలోవున్న లోటుపాట్లనుకూడా లేకుండా చేస్తారని నాకు తెలుసు. అయితే, ఫెడరేషన్‌లో విభాగాల ఏర్పాటు చేసేటప్పుడు దేశ కాలపరిస్థితులకు తగిన ఏర్పాట్లను గురించి మాత్రమే గాకుండా ప్రాంతీయ సమైక్యత, సమిష్టిజీవనం, సమాజిక పరిస్థితులను, దక్షమైన పరిపాలన నెలకొల్పడానికి తగిన అవకాశాలను గుర్తించాలి. దీనికితోడు మరొక ముఖ్య విషయాన్ని, జనతా అభిలాషను జరగకుండా వుండడాన్నికూడా దృష్టిలో వుంచుకోవాలి. కారణం ఏమంటే ప్రజాస్వామిక ప్రభుత్వంలో జనతా సరఫరాయింపునల అధికారాన్ని హస్తగతం చేసుకోవడంలో కష్టనష్టాలకు కారణభూతం అవుతుంది. కనుక, ఈ సమస్యాపరిష్కారం పైకి కనిపిస్తున్నంత సులభం కాదు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ జాబూకు ఉపసంఘంవారు, రాజ్యాంగపరిషత్తువారు ఈ సమస్యను సక్రమంగాను, సానుభూతితోను పరిశీలించి తృప్తికరంగా పరిష్కరించగలరని ఆశిస్తున్నాము."

ఈజిప్టు-ఇజ్రాయెల్ చర్చల స్తంభన

రోడ్సులోని ప్రతినిధులు తమ ప్రభుత్వాలతో సమాలోచనలు

రోడ్స్, జనవరి 25—

తమ తమ ప్రభుత్వాలనుంచి కొత్త సలహాలు పొందడానికై ఇజ్రాయెల్, ఈజిప్షియన్ వర్గాల ప్రతినిధులు టెల్ అవీవ్, కెయిరోలకు వెళ్ళడంచేత నేడు సంభాషణలు నిల్పివెయ్యబడ్డాయి.

ప్రస్తుతం యేర్పడ్డ స్తంభన ఫలితంగా ఈ వారాంత ప్రాంతంలో సంభాషణలు పునఃప్రారంభము కాగలవని, లేదా పూర్తిగా తెగిపోగలవని పరిశీలకులంటున్నారు.

ఒకవేళ రోడ్స్ దీవిలో సంభాషణలు తెగిపోవడం జరిగితే ముసుపటి కారణంవల్లనే కాగలదనికూడా వీరు అంటున్నారు. ముసుపటి కారణం ఇది-నవంబరు 4 వ తేదీన భద్రతాసంఘం చేసిన తీర్మానాన్ని సంభాషణలకు ప్రాతిపదికగా తీసుకోవాలని ఈజిప్షియనుల పట్టుదల ప్రస్తుత సైనిక ప్రాంతాలే ప్రాతిపదికగా వుండాలని ఇజ్రాయెల్ వాదన.

ఫలూజానుంచి ఈజిప్షియన్‌దళం నిర్గమనం వాయిదా

ఫలూజా, జనవరి 25—

అక్టోబర్ నెలనుంచి ఫలూజాలో చక్రబంధం చెయ్యబడిన ఈజిప్షియన్ సైనికదళాన్ని నేడు పంపివెయ్యవలసి వున్నదని, అయితే రోడ్స్ దీవి నుంచి ఇజ్రాయెల్ ప్రతినిధులు పంపిన సలహాల ననుసరించి ఇది వాయిదా వెయ్యబడ్డదనీ ఒక ఇజ్రాయెల్ అధికారి అన్నాడు.

రోడ్స్ దీవిలో శాంతి ఒడంబడిక జరిగే వఱకు ఫలూజానుంచి ఈజిప్షియన్ సైనికులు వెళ్ళిపోడానికి అంగీకరించబడదనికూడా ఇతడన్నాడు.

ఇజ్రాయెల్‌తో లెబనాన్ శాంతిసంభాషణలు జరపడంలేదట

ఇజ్రాయెల్‌తో లెబనాన్ శాంతి సంభాషణలను జరుపుకున్నదనే వార్తలకు ఆధారంలేదని లెబనాన్ ప్రధాన మంత్రి రియాద్ ఎల్‌సోల్ నిన్న రాత్రి అన్నాడు.

"అరబ్ లీగ్‌లోని రాజ్యాల అంగీకారంలేనిదే లెబనాన్ ఎన్నడు శాంతి సంభాషణలను జరపదు" అనికూడా అన్నాడు.

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్ పాలస్తీనా పరిస్థితిగురించి అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్‌తో చర్చించాడు.

ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని ఇటలీ గుర్తించింది

ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని ఇటలీ ప్రభుత్వం గుర్తించినదని నిన్న ఒక విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ప్రకటించాడు.

త్వరలో ఇటలీ ప్రభుత్వం టెల్ అవీవ్‌లో తన ప్రతినిధిని నియమించగలదని కూడా ఇతడన్నాడు.

ఉభయరాజ్యాల మధ్య వాణిజ్యానికి రోమ్‌లో ప్రస్తుతం సంభాషణలు జరుగుతున్నవట.

"గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలి"

శ్రీ బి. జి. ఖేర్ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 25—

బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ ఈ క్రింది ప్రకటన చేశాడు:

గాంధీజీ ప్రథమ వర్ధంత్యుత్సవ సందర్భంలో 1949 జనవరి 30 వ తేదీ ఆదివారంనాడు "సర్వోదయ దినోత్సవం" జరపాలని పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. గాంధీజీ కీర్తిశేషుడై ఆరోజుకు ఒక సంవత్సరం గడుస్తుంది. ఇక భౌతిక శక్తితో మనకు మార్గదర్శకుడుగా వుండడానికి గాంధీజీ లేడు. కాబట్టి, గాంధీజీ ఉద్బోధించిన ఉపదేశాల దృష్ట్యా, ప్రజాసేవ చేయడానికి మనం ఆరోజున ప్రతిజ్ఞచేయాలి స్వతంత్ర ఇండియాలో గాంధీ మహాత్ముని సర్వోదయ ఆశయం సిద్ధించాలంటే అందుకు ఆయన ఉపదేశాలను త్రికరణశుద్ధిగా అనుసరించడానికి ప్రతిజ్ఞ గైకొనడంకన్న వేరే మార్గం లేదు.

వేలము నోటీసు

కర్నూలు జిల్లాబోర్డు స్వాధీనమందున్న రేవులు. సంతలలో రుసుము వసూలుచేయు హక్కును ఒక సంవత్సరమునకు అనగా 1-4-49 నుండి 31-3-50 తేదీ ఆఖరువరకు ఈ క్రింద కనపరచబడిన తేదీలలో వేలము వేయబడునని ఇందు మూలముగా ప్రకటించడమైనది. వేలముపాట పాడదలచినవారు తమకు కావలసిన వివరములు సంతల వేలము విషయమై మార్కాపురం హైవే అసిస్టెంటు ఇంజనియరు గారికి. రేవుల విషయమై కర్నూలు (వెస్టు) సూపర్ వైజర్ (H) గారికి దరఖాస్తులు పెట్టుకొనిన ఇవ్వబడగలరు.

తిరువెళ్ళ సంత	10-2-49
ఉద్రవరము సంత	11-2-49

రేవుల (1) తిమ్మనదొడ్డి, గుండ్రేవుల, కొండాపురము. 10-2-49 న గుండ్రేవుల గ్రామములో.

కర్నూలు జిల్లాబోర్డు ఆఫీసు 19-1-49 (సైండ్) డి. రామచంద్రారెడ్డి, పర్సనల్ అసిస్టెంటు.

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జనవరి 27, గురువారం

ఎందుకు ఔదార్యం?

మన నవాబులు, మన మహారాజులు చాటున ఏమి తప్పుడు పనులు చేసినా సర్దార్ పటేల్‌కు అభ్యంతరం లేదు. తన కళ్ళయెదట అప్రాచ్యపు పనులు చేస్తేనే ఆయన సహించలేడు.

"ఇది సర్దార్ పటేల్ వైఖరి కాగలదా?" అని విస్తుపోగలవారు ఆయన రాజకోటలో చేసిన ప్రసంగాన్ని ఏ పత్రికలోనైనా చూడవచ్చు.

"భోగలాలసతను వీడలేని సంస్థానాధిపతులు తమ సాలీనాభృతిని పుచ్చుకొని విదేశాలకు పోవచ్చు" అని రాజకోటలో ఆయన చెప్పాడు.

ఇది "చాటున మీ రేమి తప్పుడు పనులు చేస్తే మాకేమిగాని. యెదట మాత్రం కాస్త జాగ్రత్తగా మెసలండి సుమీ!" అని చెప్పడం మాత్రమే కాదా?

ఇంతేకాదు. కోరితే, విదేశాలకు వెళ్లి, యధేచ్ఛగా భోగలాలస జీవితాన్ని గడపడానికి సంస్థానాధిపతులకు సర్దార్ పటేల్ ఆధిపత్యంలో గల "స్టేట్స్ మినిస్ట్రి" సర్వసౌకర్యాలను కల్పిస్తున్నది కూడా.

బరోడా మహారాజుకు స్వంత ఖర్చుకుగాను సంస్థానం బొక్కసం నుంచి సాలుకు నలభై లక్షల రూపాయలు చెల్లించడానికి నిర్ణయించబడినట్టు నేడు చేరిన ఒక వార్త సూచిస్తున్నది.

సాలీనా చెల్లించబడే ఈ నలభై లక్షలలో పన్నెండు లక్షలను మహారాజా పాతబాకీలకింద బిగబట్టుకోవడం జరగవచ్చునట. మరొక పన్నెండు లక్షలను పెద్ద రాణికి చెల్లించడం జరగవచ్చునట. అయినా, సాలుకు పదహారు లక్షల రూపాయలను ఇండియా సరిహద్దుల వెలుపల చిల్లపెంకులవలె మహారాజా విరజిమ్మ వచ్చునన్నమాట!

ముప్పొద్దులు కడుపునిండా కూటికి గతిలేనివారేమి, "నీ కాలు మొక్కుతా! నీ వొంటిని చిరిగిన గుడ్డ ముక్కనాకు పారవెయ్యి" అని బ్రతిమలాడేవారేమి, పూరికొంపకైనా నోచుకోలేక, ఏ చెట్టునీడనో, ఎవరి పంచనో కాలక్షేపం చేసేవారేమి కోటానుకోట్లు దేశంలో వుండగా, స్వంత ఖర్చుల కింద నవాబులను, మహారాజులను ఇన్నేసి లక్షల రూపాయలను వాడుకొననివ్వడం న్యాయమేనా?

ఈ నవాబులు, ఈ మహారాజాలు అయిదువందలకుపైగా లేరా? ఒక్కొక్కరికి కొన్ని లక్షల వంతున సాలీనా భృతి నిస్తే, వారి ఖర్చు కనీసం నలభై, యాభై కోట్ల రూపాయలు కాదా? ఇంత మొత్తాన్ని అయిదారు వందలమందికి ముట్టజెప్పడం భావ్యమేనా?

పోనీ, ఏ మొత్తాన్నిగాని దేశంలోనే తగలవెయ్యడం జరిగితే, దానిలో కొంతభాగమైనా ఏదో ఒక రూపంలో ప్రజలకు చేరుతుంది. కొందరు వేశ్యాంగనలు ఇందుమూలంగా పచ్చబడతారు. కొందరు అత్తరు, పన్నీరు వ్యాపారస్థులు ఇందుమూలంగా బాగుపడతారు. కొందరు పట్టు, ఉన్ని, జల్తారు, తివాచీ, వెండి, బంగారు పనివారు ఇందుమూలంగా జీవనం చేస్తారు. కొన్నివేల మంది దాసదాసీ జనులకు, ముఖస్తుతి పరాయణులకు ఇందుమూలంగా బ్రతుకుతెరువు ఏర్పడుతుంది. అయినప్పుడు "మీరు డబ్బు పారబోస్తే, దేశం బయట పారబోయం"దని చెప్పడం తగునా?

ఇంతే కాక, మన సంస్థానాధీశులను విదేశాలలో భోగలాలస జీవితాన్ని గడపనిస్తే, మన దేశం పరువు, ప్రతిష్ఠలు గంగ కలిసిపోవా? రైట్ ఆనరబుల్ శ్రీనివాసశాస్త్రిని పోలిన మితవాద ప్రముఖుడు "మీరు లండన్ వెళ్లండి; పారిస్ వెళ్లండి; రివెరియాకు వెళ్ళండి; ఏ భోగలాలస కేంద్రానికైనా వెళ్ళండి. అక్కడ తమ ధన, వస్తు, కనక వాహనాదులతో లోకాన్ని చకితం చేస్తూ, తమ దగ్గరికి చేరిన వారి జీవితాలను కళంకితం చేస్తూ, మన దేశం పేరును మంటగలుపుతూ ఎవరో కొందరు భారత సంస్థానాధీశులు కనబడతారు" అని వాపోలేదా?

సంస్థానాల మంత్రిగా సర్దార్ పటేల్ విధానాలలో అనేకం విమర్శనీయం. వీటిలో అన్నింటికంటె విమర్శనీయమైనట్టిది,— ఆయన సంస్థానాధిపతుల పట్ల ప్రదర్శిస్తున్న మహౌదార్యం.

ఆంధ్రసంస్థ

ఆంధ్రా బ్యాంకి కంటె పెద్దవి లేకపోలేదు; దానికంటె ఎంతో ముందునుంచీ పనిచేస్తున్నవి లేకపోలేదు.

అయితే, ఆంధ్రదేశంలో ఆంధ్రుల పెట్టుబడితో, ఆంధ్రుల యాజమాన్యం కింద ఓంప్రథమంగా ప్రారంభించబడిన బ్యాంకింగ్ సంస్థ అదే. ఈ నాడు ఆంధ్రదేశంలో విశేష విస్తరణగల సంస్థ సయితం అదే.

దాని ప్రాశస్త్యానికి దాని మూలధనం కాని, దాని ద్వారా జరుగుతున్న లావాదేవీల మొత్తం కాని, దాని రిజర్వు ఫండు కాని కొలబద్దలు కావు. గ్రామం కంటె పెద్దదైన, పట్టణం కంటె చిన్నదైన ఆంధ్ర ప్రాంతాలకు సయితం అది విస్తరించింది; ఆ ప్రాంతాలవారికి బ్యాంకులను వినియోగించుకొనడాన్ని నేర్పింది. ఇది ఆంధ్రాబ్యాంకి ప్రత్యేకత.

ఇంతే కాక, దాని ఖాతాదారులలో పెక్కుమంది మధ్యమ తరగతివారే. "చిల్లర శ్రీమహాలక్ష్మి" సూత్రంపై అది వ్యవహరిస్తున్నది; తెలుగునాట మరి ఏ బ్యాంకికి లేనంతమంది ఖాతాదారులను కూర్చుకొంటున్నది. ఇది ఆంధ్రా బ్యాంకి విశిష్టత.

ప్రజల మన్ననతో, పెద్దల ఆశీస్సులతో ఈ వారంలో రజతోత్సవాన్ని జరుపుకొన్న ఈ ఆంధ్ర సంస్థ ఇంకను చిలవలు, పలవలు వేసి, ఇంకను ఊడలను తన్ని, మహావట వృక్షం కావాలని ఆశిస్తున్నాము; కాగలదని విశ్వసిస్తున్నాము.

విజయవాడ విమానాశ్రయం
లైసెన్సులకోసం మూడు కంపెనీల ప్రయత్నం
మిస్టర్ కిద్వాయ్ వివరణ

మద్రాసు, జనవరి 25—

"విజయవాడ-జబ్బల్‌పూర్ మీదుగా మద్రాస్. ఢిల్లీల మధ్య విమానాల సర్వీసుకు జూపిటర్ ఏర్‌వేస్‌కు బదులు తమకు లైసెన్సులు ఇవ్వమని రెండు కంపెనీలవారు అర్జీలు పెట్టుకొన్నారు. దక్కన్ ఏర్‌వేస్‌వారికి తగినంతమంది ప్రయాణీకులు వుండటంలేదని, కనక నాగపూర్ నుంచి "విజయవాడకు" తమకు "లింకు" ఏర్పరచాలని కోరుతున్నారు" అని ఇండియా రహదారుల శాఖ మంత్రి మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ ఆంధ్రప్రభ విలేఖరి ఇంటర్వ్యూ చేయగా చెప్పారు."

ఫిబ్రవరి ఒకటవతేదీనుంచి విమానాలమీద తపాలా సౌకర్యాలు ఏర్పరచడానికి నిర్ణయం జరిగిందని, నాగపూర్ సెంట్-స్టేషన్‌గా ఢిల్లి, కలకత్తా, మద్రాసు, బొంబాయిల మధ్య విమానాల తపా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించామనికూడా చెప్పారు.

ఇండియన్ యూనియన్‌లో చేరిన సంస్థానాలలోని రైల్వేలను వశపరచుకోవడాన్నిగురించి ముచ్చటిస్తూ నూతన రాజ్యాంగం ప్రకారం, వాటిని స్వాధీనం చేసుకోవాలని రాజ్యాంగ పరిషత్తు నిర్ణయిస్తే, ప్రభుత్వం వెంటనే వాటిని స్వాధీనం చేసుకుంటుందని, కొన్ని సంస్థానాలలోని తపాలా సర్వీసులు ఢిల్లీకి అప్పగింత పెట్టడానికి ముమ్మురంగా షన్న గనికూడా తెలియ జేశారు.

సమ్మె సాగుతున్నా రాకపోకల కొనసాగింపు
చెన్నపురిలో స్టేట్ బస్సు పనివారి సమ్మె పరిస్థితి

మద్రాసు, జనవరి 26—

చెన్నపురిలో మంగళవారంనాడు కూడా స్టేట్ బస్సు కార్మికులు సమ్మె సాగించినప్పటికీ యథావిధిగా బస్సులు నడపడానికి అధికారులు ప్రయత్నించి చాలావరకు కృతకృత్యులైనారు మామూలుగా రోజూ 220 బస్సులు నడుపబడుతున్నవి. నిన్నటిరోజున రిజర్వు పోలీసుల సహాయంతో 177 బస్సులు నడపబడినవి. ఎంతదూరం ప్రయాణం చేసినా రెండు అణాలు మాత్రమే వసూలు చేయబడుతున్నది.

కొందరు కార్మికులు నిన్ననే పనులకు తిరిగి హాజరైనారు. అయితే వారికి ఏవిధమైనపని అప్పజెప్పబడలేదు.

డ్రైవర్, కండక్టర్ ఉద్యోగాలకు వేలాదిగా నిన్న దరఖాస్తులు చేరినవి. 100 మంది డ్రైవర్లు తీసుకోబడినారని. మరి కొందరినికూడా తీసుకొనగలరని తెలుస్తున్నది.

రవాణాశాఖకు చెందిన పెక్కుమంది లోయర్, అప్పర్ డివిజన్ గుమాస్తాలు కండక్టర్లుగా పని చేస్తామని తెలియపరచగా ఎగ్జిబిషన్‌కు వెళ్ళే బస్సులలో వారిని నియమించారు. కొందరు లా కాలేజీ విద్యార్థులుకూడా, యిందుకు సిద్ధపడ్డారు. నేడు వీరు డ్యూటీకి హాజరౌతారు.

సమ్మె చేస్తున్న కార్మికులు పెక్కు ప్రాంతాలలో బస్సులపై రాళ్ళురువ్వారు ఒకచోటబస్సును తగులబెట్టడానికి ప్రయత్నించారు కాని, అది విఫలమై పోయింది. కార్మికుల అల్లరి ఫలితంగా ఆరుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. ఆరుబస్సులు ధ్వంసమైనవి.

దాదాపు 50 మంది కార్మికులు సెక్రటేరియట్‌కు ఊరేగింపు జరపడానికి ప్రయత్నించారు. హైకోర్టు లెవెల్ క్రాసింగ్‌వద్ద పోలీసులు వారిని ఆపుచేసి చెదరగొట్టారు.

రవాణాశాఖ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ నిన్న సాయంకాలం పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, బస్సు కార్మికులు తమ బాధ్యతలను గుర్తించకుండా ప్రవర్తించి చట్ట విరుద్ధంగా సమ్మె చేసినారని పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన కోరికలను ఇదివరలోనే తీర్చినామని. మిగతా వాటివిషయమై సంప్రతింపులు జరుగుతుండగానే జనవరి 20 వ తేదీని కార్మికులు నిరసన సూచకంగా గంటసేపు సమ్మె చేసినారని అన్నారు. (ఆరోజున, డ్రైవర్లు, కండక్టర్లు రద్దీ విపరీతంగా వుండేసమయంలో సరిగా 9.30గంటలకు (ఉదయం) మధ్య మార్గంలోవున్న బస్సులను ఆపివేసి గంటసేపు సమ్మె సాగించిన సంగతి పాఠకులకు విదితమే) సమ్మె మూలంగా ప్రజలు పడుతున్న యిబ్బందులకు విచారం ప్రకటించి వాటి నివారణకు తాము తీసుకొంటున్న చర్యలలో తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

14 రోజులు గడువుయిస్తూ నోటీసుజారీచేయని కారణంచేత స్టేట్ బస్సు కార్మికుల సమ్మె చట్ట విరుద్ధమైనదని లేబర్ కమిషనర్ ప్రకటించారు.

తిరువళ్ళిక్కేణిలో బస్సులపై రాళ్లురువ్వి అల్లరిగా ప్రవర్తించారనే నేరానికి గంగాధరన్, రామకృష్ణన్ అనే ఇద్దరు బస్సు పనివారికి చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేట్ నెలరోజుల కఠినశిక్ష విధించారు.

బస్సు కార్మికుల సమ్మెగురించి నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించబడింది. కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు రవాణా శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ సమ్మెమూలంగా ప్రజలు పడుతున్న యిబ్బందులను గమనించామని వాటి నివారణకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నవని అన్నారు

కొందరు పనివారిచే సమ్మె విరమణ
బుధవారంనాటి పరిస్థితి

మద్రాసు, జనవరి 26—

సోమ, మంగళవారాలలో సమ్మె సాగించిన బస్సు పనివారిలో కొందరు నేడు పనికి తిరిగి హాజరైనారు. సమ్మెలో పాల్గొన్న దాదాపు 100 మంది చెక్కింగ్ ఇన్‌స్పెక్టర్లు ఒకేజట్టుగా నేటి ఉదయం పనికి తిరిగి వచ్చారు. తాము పనిచేయదలచామని లిఖిత పూర్వకంగా తెల్పవలసిందని అధికారులు ఆదేశించారు. నేడు వారెవ్వరికి ఏవిధమైన పనులు అప్పజెప్పబడలేదు.

నేడు 150 బస్సులకు పైగా నడుపబడుతున్నవి. కొత్తగా ఉద్యోగంలోకి తీసుకోబడిన దాదాపు 75 మంది డ్రైవరు తమతమ విధులను నిర్వర్తిస్తున్నారు. నేటి సాయంకాలానికి పూర్వం నడపబడుతున్న బస్సులన్నింటిని ప్రవేశ పెట్టవచ్చునని అధికారులు విశ్వసిస్తున్నారు.

నేడు పెరియమెట్‌లోను, ట్రాద్వేలోను బస్సులపై దుండగులు రాళ్ళు రువ్వారు. ఈ సందర్భంలో ఇద్దరు అరెస్టు చెయ్యబడినారు.

రవాణాశాఖ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ నిన్న ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్‌ను కలుసుకొని సమ్మె పరిస్థితిని సవివరంగా తెలియజేశారు.

నిజాంస్టేట్ రైల్వేలో సమ్మె
నాలుగువేలమంది డ్రైవర్లు మున్నగు ఉద్యోగులు పాల్గొంటున్నారట

సికిందరాబాద్, జనవరి 26—

"రైల్వే అధికారులు కొంతకాలం క్రిందట కొందరు క్లీనర్లను పనిలోనుంచి తొలగించినందుకు అసమ్మతి సూచకంగా నిజాం స్టేట్ రైల్వే గార్డులు, ఇంజను డ్రైవర్లు వగైరా పనివారు నేటి పుదయం సమ్మెచేశారు. అందువల్ల సికిందరాబాద్, హైదరాబాద్ స్టేషన్లనుంచి బయలుదేరవలసిన రైళ్ళుఅన్నీ ఆగిపోయినవి."

ఇప్పుడు ఈ సమ్మె 4 వేలమంది కార్మికులు పనిచేస్తున్న రైల్వేవర్కుషాపులకుకూడా వ్యాపించింది. రైళ్ళను షెడ్లులోకి తీసుకుపోకుండా సమ్మెదారులు రైలుదారికి అడ్డంగా కూర్చున్నారు.

సమభారత సమైక్యత
ప్రపంచ చరిత్రలోనే అపూర్వమైన విధంగా సంస్థానాల సంఘటిత కార్యక్రమం త్వరలో పూర్తికానున్నదని సర్దార్ పటేల్ ప్రకటన

జోధపూర్, జనవరి 25—

సంస్థానాధిపతులు మాతృదేశంపట్ల తమకుగల విద్యుక్తధర్మాన్ని గుర్తించినారని, అనేక స్వతంత్ర సంస్థానాలతో ఇండియా అనేక ముక్కలుగా మారిపోవడానికి మారుగా సంఘటితం కావడానికి వీలుగా వారు సహకరిస్తున్నారని వివరిస్తూ సంస్థానాల సంఘటిత కార్యక్రమం త్వరలోనే పూర్తిఅయి, ఇంతవరకు చరిత్రలో ఎన్నడూ కని విని ఎరుగని సమైక్యతను ఇండియా సాధించగలదని నేడిక్కడ జరిగిన సభలో ఉపన్యసిస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉద్ఘాటించాడు.

ఈ సందర్భంలోనే కాలానుగుణంగా వ్యవహరించవలసిందని జాగీర్దారులనుకూడా సర్దార్ పటేల్ హెచ్చరించాడు. కాలానుగతిని గుర్తించనివారికి వాటిల్లిన ప్రతిఫలాన్ని గమనించి అయినా మిగిలినవారు సక్రమ మార్గాల నడువవలెనని, అలా నడవకపోతే వారికి ఎట్టిసగతె వీరికికూడా ఎదురౌతుందని అన్నాడు.

స్థానిక ఆస్పత్రికి "మహాత్మాగాంధీ ఆస్పత్రి" అని నామకరణం చేయడానికిగాను సర్దార్ పటేల్ ఇక్కడికి వచ్చాడు.

ప్రజారోగ్య రక్షణకు ఆసుపత్రులు చేయగల సహాయాన్ని వివరించి, గాంధీజీ సిద్ధాంతాల ప్రకారం ఈ ఆసుపత్రిని నిర్వహించడం అవసరమని హెచ్చరించాడు.

గాంధీజీ సముపార్జించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనడం అత్యవసరమని వివరిస్తూ, స్వాతంత్ర్యానుభూతిని ప్రతివ్యక్తికి కలిగించే నిమిత్తమై ప్రతివారూ కృషి చేయాలని అన్నాడు.

స్వతంత్ర భారతదేశంలో మత, వర్ణ, కుల విభేదాలుగాని ఏదో ఒక వర్గానికే ఆధిపత్యం సమకూర్చేందుకు తగిన వర్గవిభేదాలుగాని వుండడానికి వీలులేదని వివరిస్తూ ఒక పౌరునికి మరొక పౌరునికి భోగభాగ్యాలలో ఎంతగా వ్యత్యాసమున్నప్పటికీ దేశంలోగల హక్కులలోను, అధికారంలోను, వారు పొందగల గౌరవంలోను వారిమధ్య ఎంతమాత్రం వ్యత్యాసం వుండదని అన్నాడు.

రాజపుత్రసంస్థానాలలో జరిగిన మార్పులను గురించి ముచ్చటిస్తూ ఇలా అన్నాడు:

"ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే అది ఛిన్నాభిన్నమై పోగలదని అనేకమంది అనుకున్నారు. కాని, మాతృదేశంపట్ల తమ విద్యుక్తధర్మాన్ని గుర్తించడంచేత సంస్థానాలను సంఘటితపరచడం సాధ్యమైంది. చరిత్రలో కని విని ఎరుగనివిధంగా త్వరలోనే ఇండియా సమైక్యతను సాధించ నుండడానికి ఇదే కారణం.

రాజస్థాన్‌లో ఇంకా బికనీర్, జైసల్మీర్, జోధపూర్, జయపూర్ సంస్థానాలు చేరలేదని, వాటితో రాయబారాలు సాగించబడుతున్నవని, త్వరలోనే సమైక్య రాజస్థాన్ నిర్మాణం జరగాలని నిర్ణయించబడిందని అన్నాడు.

ప్రజాస్వామికశక్తుల పురోగమనాన్ని, సంస్థానాల సంఘటిత కార్యక్రమాన్ని ప్రతిఘటించే వారందరికి దుర్గతి తప్పదని వివరిస్తు జాగీర్దారులుకూడా ఈ సంగతి గ్రహించాలని హెచ్చరించాడు. మానవునికి మానవునికి మధ్యగల విభేదాలను తొలగించడానికి మార్గాన్ని గాంధీజీ సూచించినాడని, ఆయన లక్షించిన స్వాతంత్ర్యానికి కిది ప్రధాన సూత్రమని వివరిస్తూ ఎంతటి చిన్నవాడికైనా అందరితో సమాన ప్రతిపత్తి నివ్వడం అత్యవసరమని జాగీర్దార్లు గుర్తించాలని అన్నాడు.

అధికారోత్పత్తికి కృషిచేయాలని అందరిని హెచ్చరిస్తూ ప్రభుత్వంతోనే సర్వవిధాలా సహకరించాలని ప్రత్యేకంగా ప్రజలకు వినతి చేశాడు.

కాంగ్రెసు వర్కర్లకు పటేల్ హితబోధ

జోధ్‌పూర్, జనవరి 25—

మార్వార్ కాంగ్రెస్ వర్కర్ల సమావేశంలో ఉపన్యసిస్తూ ఇండియాను ముక్కలు ముక్కలుగా విభజించాలన్న దృక్పథంతోగాక మొత్తం ఇండియా అంతటికి విశిష్టస్థానాన్ని చేకూర్చాలన్న ఆశయంతో కృషి చేయాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ హెచ్చరించాడు.

రాజపుత్రస్థాన మంతటిలోనికి జోధ్‌పూర్ ప్రఖ్యాతమైనదని, పెద్దదని తానామోదించగలనని, అయితే ఇండియా అంతకంటె పెద్దదని, చారిత్రాత్మకమైనదని గ్రహించవలెనని హెచ్చరిస్తూ, స్వతంత్ర భారతదేశానికి ప్రపంచ రాజ్యాలలో సముచిత స్థానాన్ని చేకూర్చడమే ప్రస్తుతం ప్రతి ఒక్కరి లక్ష్యంకావాలని, అందునిమిత్తమై దాన్ని సర్వశక్తి సమన్వితం చేయాలని అన్నాడు.

ఏ వర్గాన్ని అయినా అణచిపెట్టడాన్నిగాని, నెమటూడ్చి పనిచేసేవారి దోచుకొనడాన్నిగాని ఇండియా ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని వివరిస్తూ, అయితే, ఏ రాజకీయవర్గాన్నిగాని అణచివేసే తలంపు ఎంతమాత్రంలేదని, వాటి స్వాతంత్ర్యాన్ని అపహరించడమనే ప్రసక్తికే అవకాశంలేదని స్పష్టపరిచాడు.

ఆర్. ఎస్. ఎస్.

ఈ సందర్భంలోనే ఆర్. యస్. యస్. ప్రసక్తి తెచ్చి వారిపట్ల గట్టిచర్య తీసుకొనడం ఎంతమాత్రం యిష్టంలేకపోయినా, తల్లిదండ్రులను సయితం లక్ష్యంచేయని స్థితి పసిపాపలలో అది తెచ్చిపెటడంచేత ఆర్. యస్. యస్ చేసిన విద్వేష ప్రచారం ఎంతగా పాతుకపోయిందో గ్రహించినపిదపనే మూడు నెలలపాటు ఆలోచించి తుదకు ఈచర్య తీసుకొనవలసి వచ్చింది తత్ఫలితంగా ఆర్. యస్. యస్. ఉద్యమం విచ్ఛిన్నం గంగా విరమించబడిందని అన్నాడు.

ఇండియా 30 కోట్ల ప్రజలున్నారని, అయితే చాలాకాలం బానిసత్వంలో వుండడంచేత నవజీవనోత్సాహం నశించిపోయిందని, ఇప్పుడు మనపైబడిన బాధ్యతలను గ్రహించవలసిన స్థితి వచ్చిందని వివరిస్తూ, మహోత్కృష్టంగా జీవించే విధానాన్ని గాంధీజీ మనకు చూపించినాడని. ప్రతి విషయంలోను ఆయనను అనుసరించి దేశానికి మహోత్కృష్టస్థితి చేకూర్చడం ముఖ్యంగా కాంగ్రెసువాదుల కర్తవ్యమని హెచ్చరించాడు. (యు పి ఐ)

సంస్థానాధిపతులకు పటేల్ హెచ్చరిక
"భోగలాలసతను విడనాడండి"

రాజకోట్, జనవరి 25—

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ సౌరాష్ట్రానికి స్వయంపోషకత్వాన్ని చేకూర్చడంలో ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని ప్రజలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉద్బోధించాడు. బహిరంగ సభకు అధ్యక్షత వహించిన నవానగర్ జామ్ సాహెబ్ సర్దార్ పటేల్‌కు స్వాగతమిచ్చాడు.

ఈ సందర్భంలోనే జునాగఢ్, మనవదార్‌ల విలీనీకరణ ప్రసక్తి తెచ్చి చాలావరకు ఈ కార్యక్రమం పూర్తి అయిందని అన్నాడు.

పాకిస్థాన్‌లో జునాగఢ్ ప్రవేశాన్ని గురించి ముచ్చటిస్తూ, జునాగఢ్ నవాబ్ ఘోరతప్పిదం చేసినాడని, జునాగఢ్ నవాబ్ పాకిస్థాన్‌నుంచి తిరిగివచ్చి జునాగఢ్-కథియవాడ్ గద్దె నెక్కగలడన్న వదంతులు పూర్తిగా నిరాధారమైనవని వివరిస్తూ, "ఆతడు ఏనాటికైనా అయితే, పాకిస్థాన్ నవాబు కావచ్చు. కాని, ఇక్కడికి తిరిగి రావడం కల్ల, నవాబులకు ఇండియాలో నివసించి వుండదు" అని సర్దార్ పటేల్ అన్నాడు.

ఈ సందర్భంలోనే సంస్థానాధిపతుల మీద్వో రిస్తూ, ప్రజల సేవచేయడం చేతకాని సంస్థానాధిపతులు తమకు వచ్చే భరణాన్ని తీసుకొని, విదేశాలకు వెళ్ళి భోగాలను అనుభవించవలసిందేగాని, ఈదేశంలో అట్టి భోగ విలాసాలకు తావు వుండదని గ్రహించాలని హెచ్చరించాడు.

గాంధీతత్వాన్ని అనుసరించ తగునని వివరిస్తూ ఛలోక్తిగా ఇలా అన్నాడు.

"కథియవాడ్ వాసులు తేనెవలుకుల వలుకుతారని, అయితే వారి తలపాగాలు ఎన్ని మెలికలు కలిగివుండ గలవో అంతగా వారి మాటలుకూడా చిక్కులు కలిగివుండ గలవని తరుచు గాంధీ మహాత్ముడు నాతో అంటూవుండేవాడు. అనవసరంగా, అమర్యాదకరంగా అన్యగౌరవాన్ని దంపుకోవలసిందిగా నేను చెప్పను. గాంధీజీవలె సత్యాన్ని విడనాడక, అధ్యాత్మికి అలవరుక మర్యాదగా వ్యవహరించాలని మాత్రమే నా విజ్ఞప్తి

తదనంతరం గాంధీ-హత్య ప్రసక్తితెచ్చి, సకల భారతావని గాంధీజీ ఉపదేశాల నిమమ కిస్తున్నదని అప్పుడే ప్రపంచానికి విశ్వా కలిగిందని అన్నాడు.

సర్దార్ పటేల్

న్యూఢిల్లి, జనవరి 25—

జోధపూర్‌నుంచి సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేడిక్కడికి తిరిగివచ్చాడు.

"సర్వతోముఖ దేశసేవే భారత మహిళల కర్తవ్యం"
21వ అఖిలభారత మహిళాసభ అధ్యక్షపీఠంనుంచి శ్రీమతి ఊర్మిళా మెహతా ఉద్బోధ

గ్వాలియర్, జనవరి 26—

"భారతదేశంలో విస్తీల ప్రసక్తేయుంలేకుండా మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కోటానుకోట్ల అమాయక స్త్రీలను దృష్టిలో పెట్టుకొని మనం వ్యవహరించాలి. వారి వేషభాషలు మనవలె ఉండకపోవచ్చు. అయినా ప్రస్తుతంలో వారు గడుపుతున్న జీవన విధానంలోని సామరస్యాన్ని చెడగొట్టకుండానే, అనుక్షణ పరివర్తనపొందే ప్రస్తుత పద్ధతులకు అనుగుణంగా, వారి విద్యా, సాంస్కృతిక పరిజ్ఞానాన్ని సత్వరమే పెంపొందింప చెయ్యడానికి మనం పాటుపడాలి. అయినా స్త్రీల హక్కులను సంరక్షించాలనే ఉత్సాహంతో, మన సమాజంపట్ల, మన దేశంపట, భారతదేశంలో పతితులైన మహిళలను సముద్ధరించడంలో మన జాతీయ జీవనంలో తాము కూడ నిర్వహించ వలసిన పాత్ర వున్నదనే సత్యాన్ని వారిచేత గుర్తింపచెయ్యడంలో మనకు గల బాధ్యతలను మనం విస్మరించరాదు." అని నేటి మధ్యాహ్నం గ్వాలియర్‌లో ప్రారంభమైన అఖిలభారత మహిళామండలి 21 వ సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీమతి ఊర్మిళా మెహతా, తన అధ్యక్షోపన్యాసంలో భారతీయ మహిళలందరికి విజ్ఞప్తి చేసింది.

శ్రీమతి ఊర్మిళా మెహతా తన ఉపన్యాస ప్రారంభంలో దేశవిభజన జరిగిన వెంటనే జరిగిన విషాదకర సంఘటనలను ప్రస్తావించి, అందువల్ల బాధలకు గురియైన వారికి తోడ్పడంలో భారత మహిళలు నిర్వర్తించిన సముజ్జ్వల పాత్రను ప్రశంసించింది.

గాంధీజీ హత్యను గురించి ప్రస్తావించి, ఆత్మలేని శరీరం ఏవిధంగా దురూహ్యమో అలాగే గాంధీజీ లేని భారతదేశం అనూహ్యమని శ్రీమతి ఊర్మిళా మెహతా అన్నది. మనలో దేశభక్తి నుద్దీపింపచేసి నిరంకుశత్వం పురాతన కాలంనుంచి పాతుకుపోయిన సంఘదురాచారాలు, వీటిని ఎదుర్కొని పోరాడేటట్లు చేసిన మహాపురుషుడని గాంధీజీని ప్రస్తుతించింది.

దేశవ్యాప్తంగావున్న దారిద్ర్యం, దుస్థితి, తత్ఫలమే మనం ఎదుర్కొని పరిష్కరించవలసిన అనర్థాలని పేర్కొంటూ మన జాతీయ జీవనంలో ప్రతి రంగంలోను ఎంతో అభ్యుదయాన్ని సాధించవలసివున్నదని, ఇందుకోసం ఇంతవరకు జరిగిన కృషి చాలా స్వల్పమని శ్రీమతి ఊర్మిళా మెహతా అన్నది

సాంఘిక జీవనంలో నవ చైతన్యాన్ని ప్రవహింప చేయవలసి వున్నది. ఈ నవ చైతన్యాన్ని రేకెత్తించడంలో భారత మహిళలు నిర్వర్తించగల పాత్ర స్వల్పమైనదికాదు.

ఇందుకోసం వారు, బిడ్డలను శాస్త్రీయమైన పద్ధతులలో పెంచడంలో తరిఫీదు ఇవ్వడానికి యువతులకు శిక్షణకేంద్రాలను నెలకొల్పడానికి పూనుకోవాలని శ్రీమతి ఊర్మిళా మెహతా యాచించింది.

నవభారత రాజ్యాంగం, సమ్మోజన వియోజకాధికారం ప్రాతిపదికగా అమలు జరుగనున్నదనే అంశాన్ని ప్రస్తావించి, ప్రజలలో అధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులైనప్పుడు సమ్మోజన వియోజకాధికారం వ్యర్థం కాగలదని వివరిస్తూ, దేశమంతటా, నిరక్షరాస్యులైన స్త్రీలకు అక్షర జ్ఞానాన్ని బోధించడానికి, ప్రజాసామాన్యంలో అవిద్యను తొలగించడానికి అనేక విద్యాకేంద్రాలను స్థాపించడం అఖిలభారత మహిళామండలి ప్రధాన కర్తవ్యమని శ్రీమతి ఊర్మిళా మెహతా పేర్కొన్నది

భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సమస్యను గురించి ప్రస్తావించి, కుల, మత అహంకారంవల్ల దేశానికి ఇప్పటికే ఎంతో అపకారం జరిగిందని, భాషా ప్రయుక్త రాష్ట్రాలద్వారా ఇది మరొక రూపంలో ప్రోత్సహించబడడం కంటె ప్రజల మనస్సులలోనుంచి, సాంఘిక జీవన వ్యవస్థలోనుంచి దానిని పూర్తిగా నిర్మూలించవలసివున్నదని శ్రీమతి మెహతా అన్నది.

దేశంలో కార్మికులలో పెచ్చుపెరిగి పోతున్న అశాంతి ధరల పెరుగుదలను గురించి ప్రస్తావించి, ఈ క్లిష్ట సమయంలో కార్మికులు యజమానులు పరస్పర సహకారంతో వ్యవహరించగలరనే ఆశాభావాన్ని ప్రకటించింది.

అనంతరం శ్రీమతి ఊర్మిళా మెహతా దేశంలో అనాథపిల్లల సంఖ్య 60 లక్షల వంతున పెరిగిపోతున్నదనే అంశాన్ని ప్రస్తావించి, వివాహ వ్యవస్థను గురించిపురాతన కాలంనుంచి మన సంఘంలో పాతుకుపోయిన ఆచారాలే ఇందుకు కారణమని, అనాథ పెరుగుదలను అరికట్టడానికి స్త్రీలు పూనుకోవలసివున్నదని అన్నది.

కుటుంబం చిన్నదిగా వుండడం ఆర్థికదృష్ట్యా, ఆరోగ్యదృష్ట్యా మాత్రమేకాక జాతి ప్రతిష్ఠదృష్ట్యాకూడా ఎంతో లాభదాయకమని ప్రజలకు నచ్చచెప్పడానికి తీవ్రమైన ప్రచారం జరుగవలసివున్నదని శ్రీమతి ఊర్మిళా మెహతా సూచించింది.

ఆరోగ్య పద్ధతులను గురించి ప్రజలకు తగు శిక్షణ ఇవ్వడంకోసం ప్రజారోగ్యానికి సంబంధించిన సమస్యలనుగురించి పరిశోధన జరపడానికి వైజ్ఞానిక పరిశోధన కేంద్రాలను స్థాపించగల సాంఘికసంస్థల ఆవశ్యకతనుగురించి శ్రీమతి ఊర్మిళా మెహతా తన ప్రసంగంలో ప్రస్తావించింది.

ధరలు విపరీతంగా పెరిగిపోవడంవల్లవిపరీతంగా బాధపడుతున్న మధ్య తరగతి ప్రజలసమస్యలను గురించి ప్రస్తావించి ప్రభుత్వము, యజమానులు వారికి న్యాయమైన వేతనాలిచ్చి, సరిగా ఆదరించవలసిన ఆవశ్యకతను ప్రకటించింది.

నిర్బంధ వైధవ్యం స్త్రీలకు చదువులేకుండా చెయ్యడము మొదలైన సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి ప్రభుత్వ శాసనాలతోపాటు సాంఘికంగా కూడా నూతనభావ ప్రచారం అవశ్యంగా జరగాలని శ్రీ ఊర్మిళా మెహతా ఉద్బోధించింది

శ్రీ మధుసూదనరావుగారి పిటిషన్ వివరాలు
ముఖ్య సవరణ

మద్రాసు, జనవరి 25—

ప్రస్తుతం రాజమండ్రిజైలులో ప్రజాశాంతి రక్షణచట్టం కింద డిటెన్షన్‌లోవున్న శ్రీ కె. మధుసూదనరావుగారి తరపున మద్రాసు హైకోర్టులో దాఖలు చేయబడిన హెబియస్ కార్పస్ పిటిషన్‌కు సంబంధించి గత 20 వ తేదీన "ఆంధ్రప్రభ" ప్రచురించిన వార్తలో పొరపాటు దొర్లినట్టు తెలిసింది. శ్రీ మధుసూదనరావుగారి తరపున దాఖలుచేయబడిన పిటిషన్‌లో "తానెన్నడు కమ్యూనిస్టు సభ్యుడను కానని, విద్రోహకరచర్యలను తానెన్నడూ చేయులేదని మాత్రమే చెప్పబడింది. "కమ్యూనిస్టుపార్టీతో సంబంధం వదలుకున్నా" నని పిటిషన్‌లో వివరించబడినదనడం పొరపాటు. దీన్ని గమనించవలసిందిగా పాఠకులను కోరుతున్నాము. ఎడిటర్, "ఆంధ్రప్రభ"

ఇండియా ప్రభుత్వంవారు తమ ఉద్యోగులకు కరువుభత్తెముల రేటును హెచ్చించినందువల్ల బొంబాయి ప్రభుత్వంవారుకూడా తమ ఉద్యోగులకు కరువుభత్తెములను హెచ్చించడం విషయమై ఆలోచిస్తున్నట్లు బొంబాయి వార్త.

మలాన్ ప్రభుత్వంపై స్మట్స్ విశ్వాసరాహిత్య తీర్మానం

ఆదిమవాసుల హక్కులను అక్రమంగా రద్దుచేయడానికి జరుగుతున్న దుష్టయత్న నిరసన

కేప్‌టౌన్, జనవరి 25—

శ్రీ ఫీల్డ్‌మార్షల్ స్మట్స్, డాక్టర్ మలాన్ ప్రభుత్వంపై దక్షిణాఫ్రికా అసెంబ్లీ నేటి సమావేశంలో విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, ఆర్థికంగా అతి క్లిష్టపరిస్థితిని, ఎదుర్కోవలసి వస్తున్నదని, జాతి విద్వేషం హెచ్చుపెరిగి పోవడంవల్ల పరిస్థితులు అతి దుర్భరమైపోయినవని జనరల్ స్మట్స్ అన్నాడు.

ఈ సంవత్సరంలో జనరల్ స్మట్స్ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానంలో ఇలా వున్నది:

"యూనియన్ ప్రజలలో అధికసంఖ్యాకుల అనుమతిలేకుండా, యూనియన్ రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొనబడ్డట్టు పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీలేకుండా, ప్రస్తుతంలో ఆదిమవాసులకు, రంగుజాతులవారికి గల పార్లమెంటరీ హక్కులను సవరించడానికి, రద్దుచేయడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఆమోదించకుండా, ప్రభుత్వంపట్ల తన విశ్వాసరాహిత్యాన్ని ఈ అసెంబ్లీ ప్రకటిస్తున్నది."

"డర్బన్‌లో జరిగిన సంఘటనల ప్రాముఖ్యాన్ని సరిగా గుర్తించలేదనే నా అనుమానం" అంటూ జనరల్ స్మట్స్ ఇంకా ఇలా అన్నాడు: "అది చాలా విచిత్రమైన పరిస్థితి. దక్షిణాఫ్రికాలో ఎలాంటి దుష్టశక్తులు చెలరేగుతున్నవో ఇది ఒక నిదర్శనం. మనప్రజలలో వివిధ వర్గాలమధ్య జరుగగల, జరుగుతున్న సంఘర్షణలకు ఇది చిహ్నంగా వున్నది. పరిస్థితులు ఈ విధంగా వుంటే వివిధజాతుల, వర్గాల ప్రజలు నివసించే మనదేశ ప్రజలగతి ఏమికానున్నది? అనే ప్రశ్న కలగడం సహజం."

డర్బన్ కల్లోలాలనుగురించి వివరంగా ఒక ప్రకటన చేసినందుకు జనరల్ స్మట్స్ ప్రధాని మలాన్‌ను అభినందిస్తూ ఇలా అన్నాడు:

"ఇలాంటి ప్రకటన చెయ్యడానికి ఇంతకంటె ముందుగా ఒక అవకాశం లభ్యం కానందుకే నాకు చింతగా వున్నది. ఇంతటి ప్రధాని ప్రస్తావించిన ఇబ్బంది కలగడానికి, ఏమి జరిగిందో వివరిస్తూ అధికారరీత్యా ఏమి ప్రకటన జరుగక పోవడమే చాలవరకు కారణభూతమంటే అందుకు సందేహం అక్కరలేదు."

ఇంతలో న్యాయశాఖామంత్రి మిస్టర్ స్వార్ట్స్ అడ్డుతగిలి డర్బన్‌నుంచి తాము ఒక ప్రకటన చేశామని అందులో వివరాలు పొందుపరచామని అన్నాడు.

ఇయనకు జవాబు చెబుతూ జనరల్ స్మట్స్ ఇలా అన్నాడు: "మీరు ఏదో కొంతవరకు వివరాలను ప్రకటించారే అనుకోండి. అయితే, ప్రధాన మంత్రి చేసినంత సమగ్రమైన, సవివరమైన ప్రకటనను చేయలేదుగదా!"

"ఇవి ఎంతటి ప్రమాదకరమైన పెద్ద సంఘటనలైనా, ప్రస్తుతపు ఒడిదుడుకులు విధిగా తొలగిపోగలవని నేను ఆశిస్తున్నాను"

ఆ కల్లోల సమయంలో దౌర్జన్యానికి పూనుకున్నారని అనుమానించబడ్డ వారందరిపై న్యాయశాస్త్రరీత్యా తగు చర్యలు తీసుకోబడినవని, ఈ చర్యలు ఇంకా కొనసాగగలవని డాక్టర్ మలాన్ ప్రకటించాడు.

దక్షిణాఫ్రికాలో భారతీయులపై దాడి చేయవలసిందని ఆఫ్రికనులను, ప్రభుత్వము యూనియన్ పోలీసులూ ప్రోత్సహించారని, భారతీయుల రక్షణకు సంబంధించినంతవరకు అధికారులు అశ్రద్ధగా వున్నారని ఒకవార్త ప్రచారమైంది. దీనికితోడు పోలీసులు, సైన్యం ఏమీ చర్య తీసుకోకుండా ప్రధాని నిరోధించాడని ప్రచారమైందని, ఈ కల్లోలాలలో విశంగా హత, క్షతులైనవారి సంఖ్య గోరంతలు కొండంతలుగా అతిశయోక్తులతో ప్రచారం చేయడంతోపాటు వదంతులు వ్యాపించినవని కూడా డాక్టర్ మలాన్ అన్నాడు.

ఈ విధంగా, యూనియన్‌లో వ్యవహారాలను గురించి నిరాధారమైన, ప్రమాదకరమైన దుష్ప్రచారం విపరీతంగా జరుగుతున్నదని, ఇందుకు ప్రభుత్వం ఎంతో ఆందోళన చెందుతున్నదని ప్రకటించడం తప్పనిసరి అయిందని డాక్టర్ మలాన్ అన్నాడు.

ముందుముందు భారతీయులు, ఆదిమవాసులు ఇలాంటి తర్కలకు పూనుకోకుండా తీవ్రంగా దర్యాప్తు జరుపుతున్నామని, తగు జాగ్రత్తలు తీసుకోబడుతున్నవనికూడా, డాక్టర్ మలాన్ అన్నాడు.

డర్బన్ కల్లోలాలలో 83 ఆఫ్రికనులు, 53 భారతీయులు, ఒక యూరోపియన్ మొత్తం 137 మంది మరణించారని, 315 మంది ఆఫ్రికనులు, 768 మంది భారతీయులు, 30 మంది యూరోపియనులు మొత్తం 1,113 మంది గాయపడ్డారని డాక్టర్ మలాన్ ప్రకటించాడు.

డాక్టర్ దాదూ ఆరోపణ

ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ వై. యం. దాదూ నేడు లండన్‌లో పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, మలాన్ ప్రభుత్వానికి ప్రమాదకరంగా పరిణమిస్తూ నానాటికి బలపడుతున్న భారతీయుల, ఆఫ్రికనుల మధ్యనమైక్యతను భగ్నంచెయ్యడానికే డర్బన్‌లో భారతీయులపై జులూ ప్రజలదాడులు, కావాలని ప్రోత్సహించబడినవని అన్నాడు.

తమ ప్రాణాలకే ముప్పువచ్చే పరిస్థితులలో నివసిస్తున్నామనేభయంవల్ల, భారతీయ వర్తకులు ఇండియాకు వెళ్ళిపోవడమే మంచిదనే భావం కలిగితే అది భారతీయులను తిరిగి పంపించివెయ్యడానికి డాక్టర్ మలాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి తోడ్పడ వచ్చుననే ఉద్దేశంతోనే ఈ కల్లోలాలు ప్రేరేపింపబడినవని కూడా డాక్టర్ దాదూ అన్నాడు.

డాక్టర్ మలాన్ ప్రభుత్వం చేతులు అమాయకులైన డర్బన్ స్త్రీలు, పురుషులు, పిల్లల రక్తంతో మలినమైనవని డాక్టర్ దాదూ అన్నాడు.

ఈ కల్లోలాలకు ప్రధానబాధ్యత పూర్తిగా డాక్టర్ మలాన్ ఫాసిస్టు ప్రభుత్వము, అభివృద్ధి నిరోధకమైన ఆయన నేషనలిస్టుపార్టీదే కాకతప్పదని డాక్టర్ దాదూ ఉద్ఘాటించాడు.

ఈ కల్లోలాలన్నీ ముందుగా ఆలోచించే ప్రారంభించబడినవని, వీటిని ప్రోత్సహించినవారు ఇంకా అజ్ఞాతంగానే వుంటున్నారని ప్రభుత్వ విధానాన్ని ప్రతిఘటిస్తున్నవారి సంఖ్య నానాటికి హెచ్చుపెరిగి పోతున్నందున ఆ ప్రతిఘటనను బలహీనపరచడానికి, భారతీయులు, ఆఫ్రికనులపై తీవ్రతరమైన నిర్బంధాలను ప్రయోగించడానికి ఒక సాకుగా తీసుకోడానికి ఈ కల్లోలాలు ప్రభుత్వానికే

మిగతా 5 వ కాలంలో)

డర్బన్ కల్లోలాలపై విచారణ సంఘం నియామకం

యూరోపియనులనే సభ్యులుగా నియమిస్తూ ప్రధాని మలాన్ ప్రకటన

కేప్‌టౌన్, జనవరి 25—

డర్బన్ కల్లోలాలను గురించి విచారణ జరపడంకోసం దక్షిణాఫ్రికా ప్రభుత్వం మిస్టర్ జస్టిస్ యఫ్. పి. వాన్‌డీహీవన్ అధ్యక్షతను ఒక విచారణ సంఘాన్ని నియమించినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

జోహానెస్‌బర్గ్ ఛీఫ్ మేజిస్ట్రేటు మిస్టర్ ఆర్. మేసన్, డర్బన్ ఛీఫ్ మేజిస్ట్రేట్ మిస్టర్ హెచ్. యస్. డబ్ల్యు. షర్ల్ ఈ విచారణ సంఘంలో ఇతర సభ్యులుగా నియమించబడ్డారు

ఈ విచారణసంఘాన్ని నియమించినట్లు ప్రకటిస్తూ, వీరు త్వరలోనే పని ప్రారంభించగలరని తాను ఆశిస్తున్నట్లు డాక్టర్ మలాన్ సూచించాడు.

భోపాల్ నవాబ్‌తో శ్రీ మీనన్ చర్చ

మధ్యభారత్‌లో సంస్థానం విలీనీకరణ సమస్యపై సమాలోచన

భోపాల్, జనవరి 25—

నిన్న భోపాల్‌నవాబ్‌ను కలుసుకొని ఆయనతో సంభాషించిన ఇండియా ప్రభుత్వం స్టేట్సుశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు తిరిగి నవాబ్‌తో సంభాషణలు సాగించాడు.

అదిలో అనుకున్నదానికంటె అదనంగా మరొక రోజు ఇక్కడ శ్రీ మీనన్ మకాం చేయగలడని, రేపుసాయంత్రంగాని ఆయనఇక్కడ నుంచి వెళ్ళడని తెలుస్తున్నది.

భోపాల్ పరిస్థితులను పరిశీలించేందుకై మధ్య భారత్ కాంగ్రెసు సంఘంచే నియమించబడిన ప్రత్యేక ప్రతినిధి శ్రీ మనోహరసింగ్ మెహతా నేటి ఉదయం శ్రీ వి. పి. మీనన్‌తో సంభాషించాడు.

ఇండోర్ నగర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు, అడ్‌హాక్ కమిటీ సభ్యుడు అయిన కన్యాలాల్ ఖాదివాలాకూడా శ్రీ మీనన్‌తో సంభాషించాడు.

శ్రీ వి. పి. మీనన్ ఇక్కడకి వచ్చిన సందర్భంగా మధ్యభారత్‌లో భోపాల్ సంస్థాన విలీన ఉద్యమ ప్రచారకులయిన కొందరు స్త్రీలు ఊరేగింపు ప్రారంభించారు. ఈ ఊరేగింపును పోలీసులు అటకాయించగా, రోడ్డుమీద ప్రదర్శకులు బతికిలపడి రాత్రి ప్రొద్దుపోయేవరకు అలాగే కూర్చున్నారు. ఈరాత్రికి, సంగతితెలిసిన శ్రీ వి.పి. మీనన్ అక్కడికివచ్చి ఇండియా ప్రభుత్వం స్టేట్సుశాఖకు, భోపాల్ నవాబుకుకూడా వారి కోర్కెలు తెలుసునని, ఆవిషయమై ప్రస్తుతం సంభాషణలు జరుగుతున్నవని చెప్పి, అక్కడినుంచి ఇండ్లకు వెళ్లిపోవలసిందిగా సలహా యిచ్చాడు. అంతటితో ప్రదర్శనలో పాల్గొన్న స్త్రీలందరు ప్రశాంతంగా వెళ్ళిపోయారు.

నేటి ఉదయం దాదాపు 200 మంది ప్రభాత్ ఫేరీ ప్రారంభించి, సభను జయప్రదంతో ప్రదర్శనాన్ని నేటికి ముగించారు. ఈ ప్రదర్శనంలో కొందరు స్త్రీలుకూడా పాల్గొన్నారు. బహిరంగ సభలో ఉపన్యసిస్తూ తాము విజయంపొందే శుభ సమయం ఆసన్నమైనదని, తమ కోరికలను పరిశీలిస్తున్నానని శ్రీ వి. పి. మీనన్ హామీ యిచ్చినాడని తెలుస్తున్నది.

భారత స్వాతంత్ర్య సంసిద్ధి ఫలితం

ప్రాక్, పశ్చిమ ప్రపంచాల సమైక్యత కాగలదని బెవిన్ ఆశాభావం

లండన్, జనవరి 25—

ఇండియా, పాకిస్తాన్, లంకలకు స్వాతంత్ర్యం సిద్ధించిన పర్యవసానంగా ప్రాచ్య పాశ్చాత్య ప్రపంచాలమధ్య అవినాభావ సన్నిహిత సంబంధం ఏర్పడగలదని తాను విశ్వసిస్తున్నట్లు బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ నేడు విదేశ పత్రికా విలేఖరుల సభలో ఉపన్యసిస్తూ ఉద్ఘాటించాడు.

కామన్‌వెల్త్ మహోత్కృష్టమైనదనీ, గ్రేట్ బ్రిటన్‌దానికి కోవురాయి వంటిదని చెప్పి మిస్టర్ బెవిన్ ఇంకా ఇలా అన్నాడు:—

"ఆసియాలో ఉద్భవించిన ఈ నవశక్తికి పశ్చిమ రాజ్యాల యూనియన్‌తోను, యూరోపు పురోభివృద్ధి కార్యక్రమంతోను సన్నిహితత్వం నెలకొల్పవలసివున్నది. క్రొత్త ఆసియాతో మన కేమాత్రం విరోధం లేదు."

బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులలో ఇద్దరు లంచగొండులు

లిన్‌స్కీ విచారణ సంఘం నివేదిక

లండన్, జనవరి 25—

బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనాన్ని గురించి సాక్ష్యాలు సేకరించిన లిన్‌స్కీ విచారణ సంఘంవారు ఇద్దరు లంచాలు పుచ్చుకొన్నట్లు ఋజువైనదని ప్రకటించారు.

లిన్‌స్కీ విచారణసంఘంవారి నివేదిక నేటి రాత్రి ప్రకటించబడింది.

వాణిజ్య మంత్రివర్గంలో మాజీ జూనియర్ మంత్రి జాన్‌బెల్చెర్, ఇంగ్లండ్ బ్యాంకి మాజీ డైరెక్టర్ జార్జ్‌గిబ్బన్, వీరిద్దరు లంచాలు తీసుకున్నట్లుగా లిన్‌స్కీ విచారణసంఘం నివేదికలో పేర్కొనబడింది.

ఈ విచారణసంఘంఅధ్యక్షుడు జస్టిస్ లిన్‌స్కీ. అతడి పేరుతోనే ఈ సంఘం వ్యవహరించబడుతున్నది.

మాజీ జూనియర్ మంత్రి జాన్ బెల్చెర్, తనకు బహుమతి లిబ్బేషుతుపై వ్యాపారస్తులకు సహాయపడ్డాడని, తనకు లాభం జరగగలదనే ఆశతో ఇంగ్లండ్ బ్యాంకి మాజీ డైరెక్టర్ గిబ్బన్, ఈ బ్యాంకి షేర్లను ప్రజలకు అమ్మడానికై కోశాంగశాఖవారిని అనుమతించ చెయ్యాలనే ప్రయత్నాలకు సహాయపడ్డాడని నివేదికలో ఆరోపణలు చెయ్యబడ్డాయి.

లంచాలు తీసుకొని వుంటారని సూచనలు చెయ్యబడ్డవారిలో నిర్దోషులని కొందరిపేర్లు ప్రకటించబడ్డాయి. వీరిలో పర్యాప్తశాఖ మంత్రి చారెస్‌కి, మాజీ కోశాంగశాఖ మంత్రి హ్యూడాల్టన్‌లు కలిసి ఎనమండుగురు పార్లమెంటుసభ్యులున్నారు.

లిన్‌స్కీ నివేదికలో సిఫారసులేవీ చెయ్యబడలేదు.

ఒక ప్రభుత్వ కార్యాలయంపై కేసు పెట్టవలసి వుంటుందని నివేదికలో విచారణసంఘంవారు సూచించారు.

నివేదికపై పార్లమెంటులో చర్చ జరగగలదు. అయితే, బహుశా ముందువారంలోగా మాత్రం జరగబోదు.

గతనెలలో విచారణ సంఘంవారు సాక్ష్యాలు తీసుకొంటూవుండగా వాణిజ్యశాఖ మంత్రివర్గంలో తన పార్లమెంటరీ కార్యదర్శి పదవికి జాన్‌బెల్చెర్ రాజీనామా యిచ్చాడు.

విచారణ సంఘంవారి ముందు సాక్ష్యమిచ్చిన వారిలో ముఖ్యుడు సిడ్నీ స్టాన్లీనుంచి బహుమతులను స్వీకరించినట్టుగా బెల్చెర్ అంగీకరించాడు.

కాని, ప్రభుత్వోద్యోగులకు పెద్ద మొత్తాలు లంచం యివ్వబడ్డవనే ఆరోపణలకు తగినసాక్ష్యం లేదని ఈ నివేదిక పేర్కొంటున్నది.

సిడ్నీస్టాన్లీ బ్రిటిష్ పౌరసత్వంలేని విదేశీయుడు. సాక్షులలో ముఖ్యుడైన ఇతడినిగురించి నివేదికలో ఈ క్రింది విధంగా ఉదహరించబడింది:

"సత్యమైనా, అసత్యమైనా సరే స్వప్రయోజనానికి ఉపకరించగల దనుకుంటే ఏది చెప్పడానికైనా సంకోచించడు."

తనకు, తన మిత్రులకు సహాయం జరగాలనే తలంపుతో స్టాన్లీ బహుమతులతో, తన ఆతిథ్యంతో జాన్ బెల్చెర్‌ను మొహమాటంలో పెట్టడానికి ప్రయత్నించాడు.

అయితే, ఇతడు తన ప్రయత్నాలలో కృతకృత్యుడు కాలేకపోయాడని నివేదికలో పేర్కొనబడింది.

(2 వ కాలం తరువాయి)

ఎక్కువ ఉపకరించగలవనే నిర్ణయాలకు రాకుండా వుండడానికి వీలులేదని డాక్టర్ దాదూ వివరించాడు.

డర్బన్ కల్లోలాలను బట్టిచూస్తే ఇంతకంటె తీవ్రతరమైన విపరీత సంఘటనలు ముందుముందు జరుగకుండా వుండాలంటే మిత్రరాజ్య సమితి సముచిత చర్యలను సత్వరమే తీసుకోవలసివున్నదని స్పష్టమవుతున్నదని డాక్టర్ దాదూ అన్నాడు.

ఆఫ్రికనుల గర్భ దరిద్రం, ఇతర కష్టాలు, ప్రభుత్వం తీవ్రంగా ప్రారంభించిన జాతివిద్వేష ప్రచారం, ప్రభుత్వ ప్రతినిధులు, నేషనలిస్టు పార్టీ ప్రారంభించిన భారతీయ వ్యతిరేక ప్రచారం ఇవే ఈ కల్లోలాలకు ప్రధాన కారణాలని డాక్టర్ దాదూ వివరించాడు.

దక్షిణాఫ్రికా రక్షణసమితి కార్యక్రమాన్ని నిరసిస్తూ భారతీయ వర్తకులను బహిష్కరిస్తూ, ఇది ప్రారంభించిన ఉద్యమంవల్ల యూరోపియనులలోనేకాక, ఆఫ్రికన్ ప్రజలలోకూడా జాతివిద్వేషం ప్రబలమైపోయిందని డాక్టర్ దాదూ అన్నాడు.

ఈ ఉద్యమాన్ని ప్రభుత్వానికి సన్నిహితులైనవారే ప్రారంభించారనడానికి ఏమీ సందేహం అక్కరలేదని డాక్టర్ దాదూ నొక్కి వక్కాణించాడు.

తమ ఫాసిస్టు విధానాలను అమలు పరచడానికి ప్రభుత్వ పక్షంవారు ఎందుకూ సందేహించడం లేదని వివరిస్తూ కార్మికు లందరిని, శ్వేతజాతి కార్మికులు, రంగుజాతి కార్మికులు, అందులో ఆఫ్రికన్ భాష మాట్లాడేవారు, ఇంగ్లీషు మాట్లాడేవారు అని వివిధ వర్గాలుగా చీలదియ్యడం కోసం కార్మికోద్యమంలోకూడా జోక్యం కలిగించుకున్నదని శ్వేతజాతుల అధికారాన్ని రక్షించాలనే మిషతో శ్వేతేతర ప్రజలను ఇకొధికంగా అణచివెయ్యడం కోసం యూరోపియను ప్రజలందరిని సమీకరించడానికి పూనుకున్నదని డాక్టర్ దాదూ పేర్కొన్నాడు

"ఈ కష్ట, కల్లోల సమయంలో ఈ సంఘటనలపట్ల తన ఆందోళనను, బాధితులపట్ల తన సానుభూతిని వెంటనే ప్రకటించి సాధ్యమైనంత సహాయమూ చేయడానికి సంసిద్ధంగావున్న ఇండియా ప్రభుత్వానికి, ప్రజలకూ తాను ఎంతో కృతజ్ఞులుగా వున్నామని డాక్టర్ దాదూ అన్నాడు.

బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి

డర్బన్ కల్లోలాలపట్ల బ్రిటిష్ ప్రజలు ఎంతో ఆందోళన చెందారు. ప్రజల వాంఛితాలను అనుసరించి సహాయ నిధిని సేకరించడంకోసం ఒక సంఘం ఏర్పాటు చేయబడింది.

లేక్‌సక్సెస్‌లో దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా ఇండియా ప్రభుత్వం చేసిన ఫిర్యాదును మనస్ఫూర్తిగా బలపరచవలసిందని బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసిందని బ్రిటిష్ ప్రజలందరిని ఈ కమిటీ అభ్యర్థించింది.

ఈ కల్లోలాలకు గల కారణాలను విచారించే నిమిత్తం ఒక విచారణ సంఘాన్ని నియమించడానికి యూనియన్ ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ ఆ విచారణ సంఘంలో భారతీయులు, ఆఫ్రికనుల ప్రతినిధులను కూడా సభ్యులుగా నియమించవలసిందని దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

డాక్టర్ దాదూ మిత్రరాజ్య సమితి అసెంబ్లీలో భారతీయ ప్రతినిధి వర్గాన్ని కలుసుకోవడానికి యూరోపుకు బయలుదేరే ముందు దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆయన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకున్నది. ఆయన ఇంకా దక్షిణాఫ్రికా పౌరసత్వానికి సంబంధించిన పత్రాలు ఏమీలేకుండానే వున్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వం ఆయనకు "వీసా" ఇవ్వడానికి నిరాకరించినందున పారిస్‌కు వెళ్ళలేకపోయాడు.

అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు లేక్‌సక్సెస్‌కు వెళతారా? అని రాయిటర్ విలేఖరి ప్రశ్నించగా, ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెసు ఆదేశాన్ని అనుసరించే ముందు కార్యక్రమం అంతా ఆధారపడివున్నదని అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"నేను అప్పుడే దక్షిణాఫ్రికాకు తిరిగి వెళ్ళదలచుకోలేదు. అయితే ఆ తరువాత ఏం జరుగుతుందనేది వేరే విషయం. నేను దక్షిణాఫ్రికాలో పుట్టినవాణ్ణి. ఆ దేశంలోకి తిరిగి వెళ్ళకుండా దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరోధించగలదని నేను భావించడంలేదు. అయితే నన్ను తిరిగి స్వదేశానికిరాకుండా చెయ్యడంకోసం ప్రభుత్వం పార్లమెంటులో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నదని ప్రభుత్వ వార్తాపత్రికలలో కొన్ని వార్తలు ప్రచురించబడినవి."

కొరియాలో విప్లవం

సరిహద్దులో 5,000 మంది మధ్య సంఘర్షణలు

సియోల్, జనవరి 24—

ఉత్తర, దక్షిణ కొరియాల సరిహద్దులోని పైజలాలో గల ఉత్తర కొరియన్ ప్రజాసైన్య కార్యాలయాన్ని కమ్యూనిస్టు వ్యతిరేకులైన విప్లవకారులు ఆక్రమించుకొన్నారని, ఉభయపక్షాల నుంచి 5,000 మంది ఈ పోరాటంలో పాల్గొంటున్నారని అమెరికా ఆక్రమణలోని దక్షిణ కొరియా ప్రధాని లీ బమ్‌సుక్ నేడు రాయిటర్ విలేఖరితో అన్నాడు.

18 మందుగుండు గిడ్డంగులు, భవనాలు దగ్ధమైనవని, సరిహద్దుకు దక్షిణంగా కాల్పులు వినిపించినవని కూడా తెలుస్తున్నది.

ఇండియాలో గృహవసతి సమస్య: మిత్రరాజ్యసమితి ప్రత్యేక సంఘంలో చర్చ

లేక్‌సక్సెస్, జనవరి 25—

ఇండియాలో వసతి సౌకర్యాల లోపంమూలంగా ఏర్పడిన తీవ్రసమస్యను గురించి మిత్రరాజ్యసమితివారు నేడు చర్చించి ఇండియాలో కొనసాగవలసిన దీర్ఘకాలిక భవననిర్మాణ ప్రణాళికలను సామర్థ్యంతో అమలుజరపవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పినారు.

ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితి సాంఘిక వ్యవహారాల శాఖవారు ఒక నివేదికను తయారు చేశారు. ఇండియాలో జనాభా విపరీతంగా పెరుగుతుండడం మూలంగాను, ఆర్థిక దుస్థితి మూలంగాను వసతిసౌకర్యాల విషయంలో పరిస్థితి మిక్కిలి విషమించినది గనుక, పట్టణ, గ్రామాల అభివృద్ధి ప్రణాళిక విషయంలో ప్రభుత్వంవారు అధికంగా శ్రద్ధవహించాలని ఆ నివేదిక సూచిస్తున్నది.

"యుద్ధానంతరం జనసంఖ్య హెచ్చుతం, వసతి సౌకర్యాలలోపం ప్రస్ఫుటంగా కనిపించినా, అంతకు పూర్వమే ఇండియాలో నూటికి నలుగురు మాత్రమే స్వగృహాలలో సుఖంగా జీవించ గలుగుతున్నట్లు ఆ నివేదిక సూచిస్తున్నది.

గ్రామాలలోను, పట్టణాలలోను గృహనిర్మాణం విషయంలో ఇండియా ప్రభుత్వం నియమించిన పరిశీలక సంఘంవారి సిఫారసులను గురించి మిత్రరాజ్య సమితి ముమ్ముందు ప్రత్యేకంగా సమాలోచిస్తుందని ఈ నివేదికలో కలదు.

ఇంకా ఈ నివేదికలో వున్న విషయాలివి:—

వసతి సౌకర్యాలలోటును తీర్చడానికి, అపరిశుభ్ర ప్రదేశాలను ఆరోగ్యవంతంగా చేయడానికి ఈ కింది సమస్యలు అడ్డువస్తున్నవి:—

(1) యుద్ధానంతర పరిస్థితికారణంగా మొదట ఉత్పత్తి విషయంలోనే ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకత.

(2) పునర్నిర్మాణ సందర్భంలో ఉపయోగపడనిరీతిగా భవన నిర్మాణసామగ్రి చెడిపోతం.

(3) దేశ విభజనానంతరం పంజాబ్, సరిహద్దు రాష్ట్రం, సింధురాష్ట్రాలనుంచి దాదాపు పదిలక్షల మంది అస్తులు తరలి వెళ్ళడంమూలంగా ప్రబలిన అశాంతి.

(4) భవన నిర్మాణ సందర్భంలో ఉపనిబంధనలను అమలు పరచడంలో ప్రభుత్వంవారి అలసత్వం.

"నయిపేటుగా భవనాలు నిర్మించేవారు హెచ్చు అద్దెలు, ధరలు కిట్టుతాయనే ఆశకొద్దీ ధనికవర్గాల కోసమే భవనాలు నిర్మిస్తున్నారుగాని, వారు బీదల సౌకర్యం విషయమై శ్రద్ధపెట్టడమేలేదు. అందువల్ల బీదల సౌకర్యం విషయమై ప్రభుత్వసంస్థలే శ్రద్ధ వహించాలి. జనసంఖ్య అధికంగా వున్న ప్రాంతాలలో భూములవిలువ చరచర పెరిగిపోతున్నందున, నగరాభివృద్ధి సంస్థల వంటివి సక్రమంగా పనిచేయక కనపరచక పోతున్నవన్న విషయాన్ని గుర్తించాలి.

కార్మికుల వసతి సౌకర్యం నిమిత్తం పెద్ద ఎత్తున గృహనిర్మాణ ప్రణాళికలు అమలుజరిగినా ఆ ఇళ్ళలో గాలికి, వెలుతురుకు, మురికినీటి పారుదల మున్నగువాటికి సౌకర్యాలు చాలకున్నవి. నగరాభివృద్ధి సంస్థలసంఖ్యగూడా బహుస్వల్పమే గనుక, అవి సాధించిన పనులేవీ లెక్కలోకి వచ్చేవికావు. పొయలు నివసించే ప్రాంతాలలో పారిశ్రామిక సంస్థలు బయలుదేరడం, వాటిచుట్టూ అపరిశుభ్ర ప్రాంతాలు బయలుదేరడం సంభవిస్తుంది. అన్ని ప్రాంతాలలోను నగరాభివృద్ధి సందర్భంలో శాసనాలుకలవుగాని, ప్రస్తుత పరిస్థితిమూలంగా వాటిని అమలుజరపడానికి సాధ్యపడటంలేదు.

"రణరంగంలో వలె రాజకీయరంగంలో విజయసిద్ధి కలగాలి"

కాశ్మీర్ కేసరి అభిభాషణ

బొంబాయి, జనవరి 25—

"రణరంగంలో కాశ్మీర్‌కు విజయం సిద్ధించింది. ఇక రాజకీయ రంగంలో అది విజయాన్ని చూరగొనవలసి వున్నది. కాశ్మీర్ ప్రజలకు సాంఘికంగా, ఆర్థికంగా న్యాయం కలుగజేస్తామనీ, వారి ప్రాణ విత్తాలకు భద్రత కల్పిస్తామనీ హామీనిస్తే కాని, ఈ విజయం సిద్ధించదు" అని కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉద్ఘాటించాడు.

"కాశ్మీర్ ప్రజలకు ఇండియా ఇట్టి హామీ యివ్వకపోతే వారు పాకిస్తాన్‌లో చేరిపోతారా అని మీరు ప్రశ్నించవచ్చు. అలా చేరబోరనే నా సమాధానం. అప్పుడు, కాశ్మీర్ సంస్థాన ప్రవేశానికి అనుకూలించే పరిస్థితులను ముందు ఇండియన్ యూనియన్‌లో నెలకొల్పడానికి నేను కృషి చేస్తాను" అని కూడా ఆయన అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"వంశభిక్ష్యపరమాన్నముల లభించినప్పటికి పాకిస్తాన్‌లో చేరబోమని లోగడ కాశ్మీర్ ప్రజలు నాకు తెలియజేశారు. వారి ప్రాణవిత్తాలకు, వారి స్త్రీ జనానికి భద్రతలేకపోవడమే దీనికి కారణం

"ప్లెబిసైట్ తీసికోడానికి ఇంకా చాలాకాలం పట్టవచ్చు. కాని, ఎట్టి పరిస్థితులలో అయినాసరే, కాశ్మీర్ విభజనకుమాత్రం నేను సమ్మతించను."

స్వార్థపరులకు, అభివృద్ధి నిరోధకులకు ప్రతినిధిగా మాత్రమే మహారాజా వ్యవహరించేటట్టయితే, ఆయనను పదచ్యుతుని చెయ్యాలని ప్రజలు పట్టుబట్టవచ్చుననికూడా ఆయన అన్నాడు.

"సరిహద్దురాష్ట్రాన్ని ఇండియా గంగకలపింది"

షేక్ అబ్దుల్లా అభిభాషణ

బొంబాయి, జనవరి 25—

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ సంస్థానం ప్రవేశించడానికి నిర్ణయించినప్పుడు, తాత్కాలికంగా మాత్రమే అలా జరుగవచ్చునని, ప్లెబిసైట్‌లో ప్రజాభిప్రాయాన్ని బట్టి ఆ సమస్య అంతిమంగా నిర్ణయించబడాలని షరతుపెట్టి పండిట్ నెహ్రూ తన విశాల హృదయాన్ని, నిష్పక్షపాత వైఖరిని, అన్నింటికంటె ప్రజాస్వామిక సూత్రాలపట్లగల ఆసక్తిని వ్యక్తపరచు కొన్నాడని ప్రొగ్రెసివ్ గ్రూప్ ఆధ్వర్యాన జరిగిన సభలో ఉపన్యసిస్తూ కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా వివరించాడు.

కాశ్మీర్‌పై సరిహద్దు ప్రాంతీయవాసుల దాడి ప్రారంభమయ్యే ముందు తాను కాయిదే ఆజాం జిన్నాతో జరిపిన సమాలోచనలను వివరిస్తూ, ముస్లిములను హిందువులు హీనంగా చూస్తారనీ, ఇస్లాం మతస్థులందరు ఒక్కటేనని తనకు నచ్చచెప్పి, ఎలాగైనా పాకిస్తాన్‌లో కాశ్మీర్ చేరగలదని తనచేత అనిపించడానికి ప్రయత్నించినాడని అబ్దుల్లా వెల్లడించాడు.

ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ, సరిహద్దు రాష్ట్రం ఇండియాను గంగలో త్రోయలేదనీ, ఇండియాయే సరిహద్దు రాష్ట్రాన్ని గంగలో కలిపిందని అన్నాడు.

ఈ సందర్భంలోనే సరిహద్దు రాష్ట్రంలో రెడ్‌షర్ట్ నాయకులు అనుభవిస్తున్న కష్టాలన్నింటిని వివరించి, వారికి సహాయం చేసేందుకు ఇండియా ప్రయత్నించలేదనికూడా అబ్దుల్లా అన్నాడు.

(యు. పి. ఐ.)

కాశ్మీర్‌లో ఇండో-పాకిస్తాన్ సేనల సుస్థిరస్థావరం?

లండన్, జనవరి 24—

కాశ్మీర్, జమ్మూలలో ఇండియా, పాకిస్తాన్

ఇండియాకు 60 లక్షల టన్నుల ధాన్యాదుల లోటు

అయితే, క్షామ ప్రమాదం లేదని శ్రీదినకరరావు దేశాయి ప్రకటన

బొంబాయి, జనవరి 25—

ఇండియాకు 60 లక్షల టన్నులు ధాన్యాదుల లోటువచ్చినట్లు శ్రీ దినకర్‌రావు ఎన్. దేశాయి (బొంబాయి ప్రభుత్వం సివిల్ సరఫరాల శాఖమంత్రి; వాషింగ్‌టన్‌లో ఇటీవల జరిగిన ఆహార వ్యవసాయక మహాసభలో పాల్గొన్న ఇండియా ప్రభుత్వ రాయబారవర్గనాయకుడు) నేటిరాత్రి ప్రకటించాడు.

శ్రీ దేశాయి నేడు సిల్వర్‌ఫిష్ క్లబ్ యాజమాన్యంకింద జరిగిన బహిరంగ సభలో ఈ విషయమై ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నాడు:

"1946-47 లో ఇండియా 25 లక్షల టన్నుల ధాన్యాదులను విదేశాలనుంచి దిగుమతి చేసుకున్నది; 1948 లో 30 లక్షల టన్నులను దిగుమతి చేసుకున్నది.

"ఇండియాలో ఈ సంవత్సరం ధాన్యాదుల ఉత్పత్తిని వినియోగాన్ని పోల్చి చూచినచో, దేశ ప్రజల అవసరాలకై ఇండియా రు. 250 కోట్లు వ్యయపరిచి దాదాపు 60 లక్షల టన్నుల ధాన్యాదులను దిగుమతి చేసుకోవలసివచ్చినట్లు తెలియగలదు.

"ప్రస్తుతం ఇండియాకుగల డాలర్ నిల్వలను బట్టి 60 లక్షల టన్నుల ధాన్యాదులను దిగుమతి చేసుకోడానికి దానికి సాధ్యపడదు. ఇండియా ప్రభుత్వంవారు రు. 150 కోట్లు వ్యయపరిచి 40 లక్షల టన్నుల ధాన్యాదులను మాత్రం కొనగలరు.

"గత సంవత్సరం ఇండియా ప్రభుత్వంవారు రు. 150 కోట్లు వ్యయపరిచి, ధాన్యాదులు దిగుమతి చేశారు. ఒకొక్క పరిస్థితిలో వారు ఎంతో హెచ్చుధర చెల్లించవలసివచ్చింది. అటుపైన ప్రభుత్వంవారు మధ్యతరగతులకు బీదలకు సదుపాయంచేసే ఉద్దేశంతో ధాన్యాదుల అమ్మకం ధరను తక్కువగా వుంచడానికై దిగుమతి చేసిన ధాన్యాదుల విక్రయం విషయంలో రు. 50 కోట్లు సబ్సిడీ ఇవ్వవలసి వచ్చింది.

ఈ సంవత్సరం నిజంగా ఇండియాకు గడ్డు సమయమే. ఈ సంవత్సరం పొడుగునా ఈ దేశం ఎన్నో బాధలను ఎదుర్కోవలసివచ్చింది. బొంబాయి రాజధానిలో రెండు జిల్లాలలో ఒక విధంగా క్షామ పరిస్థితి ఏర్పడివున్నది. మరిరెండు జిల్లాలలో ఆహార పరిస్థితి మిక్కిలి విషమించినది. యు. పి. లో వరదనీటితో చేలు మునిగిపోవడం మూలంగా పంటలకు నష్టం సంభవించినది.

ఇండియాలో ఇతర ప్రాంతాలలోకూడా అనేక కారణాల మూలంగా పంటలు చెడిపోయినవి. అయినా, ఇండియా ఈ పరిస్థితినుంచి గట్టెక్కగలుగుతుందని, ఇండియాలో ఏ ప్రాంతంలోను క్షామ పరిస్థితి ఏర్పడదని విశ్వసిస్తున్నాము. ఈ సంవత్సరం తుదిభాగంలోనే చిక్కుపరిస్థితి ఏర్పడవచ్చు. కాని, దిగుమతులు సక్రమంగా చేరేపక్షంలో ఆహార పరిస్థితి విషయమై ఆదోళన చెందనవసరంలేదు."

తరవాత శ్రీ దేశాయి బొంబాయి రాజధానిలోని ఆహారపరిస్థితినిగురించి సమీక్షచేస్తూ దానికి 10 లక్షల టన్నుల ధాన్యాదులు ఈ సంవత్సరం కావలసివుండగా, కేంద్రప్రభుత్వంవారు 8,50,000 టన్నులుమాత్రం ఈ రాజధానికి కేటాయించినట్లు సూచించాడు. బొంబాయి రాజధానిలో ఫిబ్రవరి 1 వ తేదీ లగాయతు అన్నిపట్టణ ప్రాంతాలలోను రేషనింగ్ ప్రవేశ పెట్టబడుతుందని ఆయన తెలిపినాడు.

ఇండియానుంచి లైసెన్సులు లేకుండా వంటదారు, బెల్లం, వీటికి సంబంధించిన సరుకులు పాకిస్తాన్‌కు దిగుమతి చేయడానికి వీలులేదని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

సైనికదళాల స్థావరమేర్పరచుకొని వుండవచ్చునని, ఇరువర్గాలవారు సరిహద్దులను రక్షించేందుకై దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేయవలెనని ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆసియారాజ్యాల మహాసభ సందర్భంగా జరిగిన ప్రయివేటు సమావేశాలలో నిర్ణయించబడిరదని సోవియెట్ వార్త సంస్థ టాస్ నేడు ప్రకటించింది. (యు. పి. ఐ)

"ఆంధ్రుడు రాష్ట్రపతి కావడంవల్ల సమైక్యతా ప్రదర్శనం విషయంలో ఆంధ్రజాతి బాధ్యత మరింత అధికమైంది"

రాజమహేంద్రవరం మహాసభలో డాక్టర్ భోగరాజు పట్టాభి సితారామయ్యగారి హెచ్చరిక

రాజమండ్రి, జనవరి 25—

"నేను రాష్ట్రపతిని కావడంవల్ల నా సాటి ఆంధ్రులైన మీ బాధ్యత మునుపటి కంటె ప్రస్తుతం అధికమైంది. మీలో మీకుగల వివాదాలను నావరకు రానివ్వకుండా మీరే పరిష్కరించుకొని సంఘీభావంతో నాతో సంపూర్ణంగా సహకరించగలిగితేనే నేను నా విధిని సక్రమంగా నిర్వహించగలుగుతాను" అని నిన్న సాయంత్రం రాజమండ్రిలోని సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు హెచ్చరించారు.

పటణ కాంగ్రెస్ యాజమాన్యాన సభ ఏర్పాటు చెయ్యబడింది. సభకు 30 వేలమంది హాజరైనారు. హిందూ సమాజంనుంచి రాష్ట్రపతిని సభాస్థలికి మేళతాళాలతో ఊరేగిస్తూ తీసుకువెళ్ళారు.

రాష్ట్రపతికి పట్టణ కాంగ్రెస్‌వారు, జర్నలిస్టుల అసోషియేషన్‌వారు, ఆంధ్ర పేపర్ మిల్లు కార్మికుల సంఘంవారు, మహిళాభాపేశికణ శిబిరంవారు, యువజన కాంగ్రెస్‌వారు, గౌతమీ విద్యాపీఠంవారు, జీవకారుణ్యసంఘంవారు, యింకా అనేక యితరసంఘాలవారు సన్మానపత్రాలు సమర్పించారు. రాష్ట్రపతిని త్రివర్ణాంచితపీఠంపై ఆసీనులను చేశారు. అయన ప్రక్క శ్రీయుతులు బిక్కిని వెంకటరత్నం (ఎం. ఎల్. ఎ.), ఎం. పళ్ళంరాజు (ఎం. ఎల్. ఏ.) ఎల్. లింగరాజు (ఎం. ఎల్. ఎ.) గార్లు, డాక్టర్ కె. ఎల్. నరసింహారావు, డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, డి. వీరాస్వామి రెడ్డి, ఎం. నరసన్న, వీరకొండ రామారావు, టి. వి. శివరావుగార్లు మున్నగువారు ఆసీనులైనారు.

రాష్ట్రపతి సన్మాన పత్రాలకు సమాధానం చెప్పడానికి ముందు ఊరేగింపు పొడుగునా రాజమండ్రి పౌరులు ప్రదర్శించిన క్రమశిక్షణను ప్రశంసించారు. సన్మాన పత్రాలకు సమాధానం చెబుతూ ఆయన ఈ విధంగా తెలియజేశారు:

"అనేక సన్మాన పత్రాలలో దేశానికి స్వాతంత్ర్యంవచ్చినా బ్లాక్ మార్కెటింగ్, సామాన్యుల కష్టాలు తగ్గలేదని సూచించారు. మనకు స్వరాజ్యం 1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీనగాక హైదరాబాద్ సమస్య సక్రమంగా పరిష్కారమైన తర్వాతనే వచ్చిందని నేను భావిస్తున్నాను. సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరిన తర్వాతనే నేను రాష్ట్రపతి పదవికి పోటీచేద్దామని అనుకున్నాను. ఈ దేశ పరిస్థితులను సర్వతోముఖంగా సంస్కరించవలసిన అవసరం వచ్చింది. ముఖ్యంగా విద్యావిధానంలో, న్యాయపాలనలో పెద్దమార్పులు వీలయినంత త్వరలో జరిగితీరాలి.

నెహ్రూకు సూచన: ఆయన ఆమోదం

"ఇదుగో అంటే ఆరు మాసాలకు కాకుండా, చురుకుగా పనులు జరగడానికి కేంద్రప్రభుత్వ శాఖల కార్యకలాపాలను అజమాయిషీ చేయడానికి ఏర్పాటుచేయాలని నేను పండిట్ నెహ్రూకు సూచించగా, ఆయన నా సూచనను హర్షించి, ఈ విషయమై ఒక ప్రణాళికను సిద్ధపరచవలసిందిగా శ్రీ గోపాలస్వామి అయ్యంగారిని కోరారు.

"ఆలిండియా కాంగ్రెస్ కమిటీకి ఎన్నుకోబడే సభ్యులందరు హిందీలో జరిగే సభా కార్యక్రమాలలో పాల్గొనగలిగి వుండాలని కాంగ్రెస్‌లో ఒక నియమాన్ని ప్రవేశపెట్టబోతున్నాను.

"ప్రస్తుత పరిపాలనా విధానం కూలిపోతున్న కొంప మోస్తరుగా ఉన్నది. ఎక్కడ చూచినా బ్లాక్‌మార్కెటింగ్ ధారాళంగా జరుగుతున్నది. దీనికి ప్రజలే బాధ్యులు. ఎంత అవసరమైనా సరే బ్లాక్‌మార్కెట్టులో, వస్తువులను కొనగూడదని ప్రజలు కృతనిశ్చయులు కానంతవరకు బ్లాక్ మార్కెట్ నిర్మూలన జరగదు.

"పంచాయతీల పరిపాలనను పునరుద్ధరించడం మూలంగానే సామాన్యప్రజల పరిస్థితులు చక్కబడగలవు."

రాత్రి రాష్ట్రపతికి శ్రీ డి. కోటీశ్వరరావుగారు విందుచేశారు. విందులో పాల్గొనడానికి ముందు ఆయన సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్‌ను చూచారు. మిల్స్ ప్రొప్రయిటరు శ్రీ బి. బాపయ్య చౌదరిగారు గాంధీ స్మారకనిధికి వెయ్యి నూటపదహార్లు విరాళమిచ్చారు.

ఇక్కడనుంచి రాష్ట్రపతి కాకినాడ వెళ్ళారు.

సాధ్యంకాగలదని ఆయనచెప్పారు. ఈసీతానగరం ఆశ్రమాభివృద్ధికి బీరుకొండ వెంకటరత్నం, బులుసు సాంబమూర్తిగార్లు చేస్తున్న సేవను ప్రశంసించారు. గాంధీజీ జాతీయ స్మారకనిధికి ఈ జిల్లాలో 3,118 రూపాయలుమాత్రమే వసూలు అయినందుకు తన విచారాన్ని తెలియజేశారు. ఇండియాలోనే స్త్రీలకు శిక్షణయిచ్చే కేంద్రం యిటువంటిది మరొకటిలేదని చెప్పారు. స్త్రీల ఆధ్వర్యాన నిర్వహింపబడ్డప్పుడే యిట్టి సంస్థలు వర్ధిల్ల గలవన్నారు. ఈ సంస్థ యింకా అభివృద్ధి చెందడానికి ఉదారంగా విరాళా లిచ్చి సహాయపడవలసిందిగా ఆయన చుట్టుపట్ల గ్రామస్థులకు ఉద్బోధించారు.

అక్కడనుంచి రాష్ట్రపతి రాజమండ్రికి తిరిగి వస్తూ కోటిలింగాలవద్ద హరిజనవాడలో గాంధీజీ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించారు. వెంటనే స్త్రీల సంస్కృత కళాశాలకు వెళ్ళారు. కళాశాల అధ్యక్షురాలు శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు ఆయనకు స్వాగతమిచ్చారు.

ప్రభుత్వ సహాయంలేకుండా సంస్కృతభాషా పునరుద్ధరణకు శ్రీమతి కామాక్షమ్మగారు చేస్తున్న కృషి.ఆయన ప్రశంసించారు. సంస్కృతం వచ్చిన వారికి హిందీ సులువుగా వస్తుందని, విద్యార్థినులకు హిందీని కూడా నేర్పించవలసిందని ఆయన సలహా యిచ్చారు.

తరువాత మార్కెట్టువద్దకూడా పట్టాభిగారు గాంధీజీ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన హిందూ సమాజానికివెళ్ళి సమాజభవనంలో ఆంధ్రభీష్మ శ్రీ న్యాపతి సుబ్బారావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ న్యాపతి కామేశ్వరరావుగారు రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు. పట్టాభిగారు న్యాపతి సుబ్బారావు పంతులుగారి దేశసేవను కొనియాడారు. శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులుగారు అతివాదులలో మితవాది మితవాదులలో అతివాది అన్నారు.

ఆంధ్రరాష్ట్రాన్ని గురించి చెబుతూ ఈ విషయమై ప్రజలలో శ్రద్ధాసక్తులను రేకెత్తించడం నిమిత్తం వారి అనుమతితో ఉపసంఘాలను నియమించవలసిందని ఆయన సలహా యిచ్చారు. ఆయన శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులుగారి మేధా సంపత్తిని గూడా ప్రస్తుతించారు.

డాక్టర్ సుబ్రహ్మణ్యం శిలా విగ్రహ ఆవిష్కరణ

సీతానగరంలో

రాజమండ్రి, జనవరి 24—

రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు మధ్యాహ్నం శ్రీ న్యాపతి కామేశ్వర రావుగారి ఆతిథ్యాన్ని స్వీకరించి మోటారు కారులో సీతానగరం వెళ్ళి అక్కడ డాక్టర్ సుబ్రహ్మణ్యంగారి శిలా విగ్రహాన్ని ఆవిష్కరించారు. సీతానగరంలోని కస్తూరిబా మెమోరియల్ బేసిక్ శిక్షణ కేంద్రంకార్యదర్శిని శ్రీమతి విద్యాదేవిగారు పట్టాభిగారికి స్వాగతమిచ్చారు. ముందుగా డాక్టర్ పట్టాభిగారు ఇటీవల కీర్తిశేషులైన శ్రీ డి. శేషగిరి రావుగారి కుటుంబాన్ని పరామర్శించారు. తరువాత ఆయన ప్రసూతి వైద్యశాలను, ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని చూచారు.

పట్టాభిగారు డాక్టర్ సుబ్రహ్మణ్యం గారి శిలా విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, ఆయన నిస్వార్థమైన సేవను ప్రశంసించారు. తరువాత గ్రామపునర్నిర్మాణావశ్యకతను గురించి ఆయన నొక్కి వక్కాణించారు. గ్రామపునర్నిర్మాణంద్వారానే దేశాభ్యుదయం

రాష్ట్రపతికి ఆంధ్రజాతి జేజేలు

(మన విలేఖరి)

నిడదవోలు, జనవరి 25—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటన చేసినప్పుడు అనేక రైల్వే స్టేషనులలో, ప్రజలు బ్రహ్మాండంగా స్వాగత మిచ్చారు.

ప్రత్తిపాడులో 24 వ తేదీ ఉదయం తాడేపల్లిగూడెం తరువాత స్టేషన్ ప్రత్తిపాడులో దువ్వ వాస్తవ్యులు శ్రీ శివరామరాజుగారు రైల్వే స్టేషన్ సిబ్బంది భిమవోలునుంచి రాజమండ్రి వెళుతున్న రాష్ట్రపతిని పుష్పమాలాలంకృతుణ్ణి చేసి సత్కరించారు.

నవాబ్‌పాలెంలో నవాబ్‌పాలెం స్టేషన్‌లో ప్రజలు జాతీయ పతాకాలతోవచ్చి డాక్టర్ పట్టాభికి పూలమాలలు వేశారు. ప్రజలందరికి ఇంత అన్నం పెట్టి, ఇంత బట్టనిచ్చే చరఖాను ఆరాధించవలసిందని రాష్ట్రపతి వారిని ఉద్బోధించారు.

మారంపల్లిలో ఆంధ్రరాష్ట్రసిద్ధి ఎప్పుడని ఒక ప్రేక్షకుడు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ రాష్ట్రంకోసం రాట్నచక్రాన్ని ఉపయోగించవలసిందని ఛలోక్తి విసిరారు. హైదరాబాద్ సరిహద్దులకు చెందిన పరొరత క్షత్రియులు, కమ్యూనిస్టుల కల్లోలాన్ని అరికట్టే ఉపాయమేమిటని ప్రశ్నించగా, మీమీద వారు ఉపయోగించే ఆయుధాలనే వారిమీద త్రిప్పి ప్రయోగించండని అటువంటి దుశ్చర్యలను సహించవద్దని సలహా యిచ్చారు. రాష్ట్రపతి ప్రయాణం చేస్తున్న రైలు "రాష్ట్రపతి పట్టాభికి జై" అనే జయజయ ధ్వనులమధ్య నిడదవోలు స్టేషన్‌కు వచ్చింది.

బ్రాహ్మణగూడెంలో బడిపిల్లలు స్త్రీలు స్టేషన్ దగ్గరకు పుష్పమాలలు, హారతులు తీసుకు వచ్చారు. చరకా మీద నూలు తియ్యవలసిందని అందరినీ ఉద్బోధిస్తూ, తనకు వేసిన పుష్పమాలలను డాక్టరుగారు పిల్లలకు పంచి పెట్టారు. స్టేషన్‌లో గాంధీ జాతీయ స్మారకనిధి విరాళాలను రాష్ట్రపతికి సమర్పించారు.

పసివేదలలో పసివేదల స్టేషన్‌లో బడిపిల్లలు, ఉపాధ్యాయులు, స్త్రీలు డాక్టర్ పట్టాభికి స్వాగతమిచ్చారు. ఇకనుంచి భావి పౌరులైన విద్యార్థులందరికి కాంగ్రెస్‌ను గురించి, వర్తమాన జాతీయ చరిత్రను గురించి బోధించవలసిందని రాష్ట్రపతి ఉపాధ్యాయులకు ఉద్బోధించారు. స్వామి ప్రజ్ఞానానంద కూడా స్టేషన్‌కువచ్చి రాష్ట్రపతిని ఆశీర్వదించారు.

నిడదవోలులో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెసువారు ఆయనకు పుష్పమాలలు వేశారు. అంతట ఆయన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడంతో మనం, దేశంలో ఇతరులకు ఆదర్శప్రాయంగా వుండాలని, ప్రజలందరూ నూలు వడికి నిర్మాణ కార్యక్రమాన్ని అనుసరించాలని హితబోధ చేశారు. డాక్టర్ పట్టాభిగారు చెప్పిన మాటలను, ప్రజలందరికి వినబడడం కోసం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణగారు గట్టిగా తిరిగి ఉచ్చరించారు. రాష్ట్రపతి ప్రయాణం చేస్తున్న రైలును పూలతోరణాలు, జాతీయ పతాకాలతో అలంకరించారు.

కొవ్వూరులో కొవ్వూరు స్టేషన్‌లో పట్టణ కాంగ్రెసు సభ్యులు, తాలూకా కాంగ్రెసు సంఘం కార్యదర్శులు, వీరసహాయ మందిరం తరఫున శ్రీ కె. వి. అప్పారావు, పంచాయతీబోర్డు తరఫున శ్రీ టి. వి. చలపతిరావు, రాష్ట్రపతికి పుష్పమాలలు వేశారు. ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య రైలు కదలిపోయింది.

తాడేపల్లిగూడెంలో 24 వ తేదీ వుదయం ఏలూరునుంచి రాజమహేంద్రవరానికి కోచిలో వెళుతున్న రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారికి తాడేపల్లి స్టేషన్ వద్ద ఘనస్వాగత మివ్వబడింది. ప్లాటుఫారమ్ క్రిక్కిరిసిపోయింది. తాలూకా కాంగ్రెస్‌వారు, యువజన కాంగ్రెస్‌వారు, సతీహిత సమితివారు, హరిజన సమితివారు పట్టాభిగారిని పుష్పమాలాలంకృతులనుచేసి స్వాగతపత్రాలను సమర్పించారు. డాక్టర్ పట్టాభిగారు సమాధానంచెబుతూ తాడేపల్లిగూడెం తాలూకా మిక్కిలి అభివృద్ధిలోనికి వస్తున్నందుకు సంతోషం తెలియజేశారు. ఈ తాలూకా మిక్కిలి అభివృద్ధి పొందడంవల్ల కలిగే ప్రయోజనాన్ని యిక్కడివారే అనుభవించాలని చెప్పారు. ఏలూరునుంచి యిక్కడకువచ్చినప్పుడు దారిలోని పూళ్ళ, భీమడోలు, చేబ్రోలు. బాదంపూడి స్టేషన్‌లలో గ్రామకాంగ్రెస్ యువజన కాంగ్రెస్ సంఘాలవారు డాక్టర్ గారికి స్వాగత పత్రాలను, నిధులను సమర్పించారు.



రాష్ట్రపతి డాక్టర్ పట్టాభికి రాజమండ్రి పురపాలక సంఘంవారు స్వాగతపత్రం సమర్పించినప్పుడు తీసిన ఛాయాచిత్రం

దేశం ఆర్థిక పరిస్థితులు

1949 లో చాలావరకు చక్కబడగలవని, ధరలు తగ్గగలవని శ్రీ కె. యం. మున్షీ ఆశాభావం

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి కార్యదక్షతకు జోహార్లు

(మన విలేఖరి)

మచిలీపట్టణం, జనవరి 24—

జాతీయ మూలధనాన్ని ఏర్పరచడానికి విస్తృతంగాపొదుపరితనాన్ని అమలుపరిచే ప్రణాళికలను ప్రభుత్వం తయారుచేయవలసిన అవసరం వున్నదని, వాటిని అమలుపరచడంలో ప్రయివేటు బ్యాంకులు గొప్ప పాత్రను నిర్వహించవలసి వుంటుందని శ్రీ కె. ఎమ్. మున్షీ ఆంధ్రా బ్యాంకి రజతోత్సవాల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

విశాలాంధ్ర నిర్మాత రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి గుణగణాలను ప్రశంసిస్తూ శ్రీ మున్షీ కింది విధంగా ఉపన్యసించారు:

"మన ఆర్థికస్థితి ఒడుదుడుకులుగా వుండటానికి కారణం మనలో పొదుపరితనం తక్కువ కావడమే. గత ఏడాది మన ప్రభుత్వం ప్రజల దగ్గర 40 కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నది. ఈ ఏడాది 150 కోట్ల రూపాయలవరకు అప్పు తీసుకోవాలనుకున్నది. కాని 20 కోట్ల వరకు మాత్రమే తీసుకొనగలిగింది. ఇప్పుడు ఇండియా ఆదాయం రు 6,000 నూటికి ఎనిమిది రూపాయల చొప్పున అయినా మనం సొమ్మును కూడబెట్టుకుంటే ప్రతి ఏటా మనం 450 కోట్ల రూపాయలు పొదుపు చేసుకోవచ్చుకదా, కాని, మనం ఆ పని చేయడంలేదు. అన్నింటికన్నా మరీ చిత్రమైనసంగతి ఏమంటే మనం కూడబెట్టుకొన్న సొమ్ము ప్రత్యేకంగానో, ప్రయివేటుగానో పెట్టుబడి పెట్టకపోగా, ఎక్కువభాగం దొంగతనంగా నిల్వచేసి, ఊరికేవుంచడం జరుగుతున్నది."

"అభివృద్ధి ప్రణాళికలకోసం ఎచ్చే పది సంవత్సరాలవరకు ఇండియా ప్రభుత్వం ఏటా 200 కోట్లరూపాయలను ప్రజలవద్ద అప్పు తీసుకోవలసివుంది. కనక, విస్తృతంగా పొదుపరితనాన్ని, సొమ్ము కూడబెట్టడాన్ని, ప్రజలకు అలవర్చడానికి ప్రభుత్వం కొన్ని ప్రణాళికలు తయారు చేసినవి. పారిశ్రామిక పురోభివృద్ధికి జపాన్, రష్యా దేశాలు ఇదివరలో వీటిని అమలు పరిచినవి. ఇండియాకూడా ఈ మార్గాన్ని అనుసరిస్తే, ప్రయివేటు బ్యాంకీలు నిర్వహించవలసిన బాధ్యతలు అనేకం వున్నవి."

"అయితే, ప్రస్తుత ఆర్థిక క్లిష్టతను తొలగించడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను బట్టి మనదేశ భావి ఆర్థిక పరిస్థితి ఆధారపడి వుంటుంది. యుద్ధ కాలంలోనూ, యుద్ధానంతరం కూడా ఇన్‌ఫ్లేషన్‌వలన, అంకెలలో జాతీయ ఆదాయం చాలా పెరిగింది. కాని, నిజమైనజాతీయ సంపదఅనగా ప్రజలకు కావలసిన సరుకులు నిత్యజీవితావసరవస్తువుల ఉత్పత్తిమాత్రం పెరగలేదు. నిజంగా పరిశీలిస్తే 1938 నుంచి కూడా వ్యక్తి సగటు ఆదాయం ఏమాత్రం హెచ్చలేదు. వ్యవసాయక ఉత్పత్తిగూడా పెరగలేదు. పైగా యుద్ధానంతరం ఉక్కు, వస్త్రాలు, ఇతర సరుకుల ఉత్పత్తి తగ్గుముఖంపూనుతున్నది.

కనక మన ప్రజలకు కావలసిన అవసరాలు, వసతులదృష్ట్యా, జాతి జీవిత ప్రమాణం అభివృద్ధి చేయడం ఎలాగు? అన్నది ముఖ్యమైన సమస్య. ఇందులోనూ ఏటా నూటికి 1.3 వంతులు చొప్పున జనాభా పెరుగుదలనుగూడా దృష్టిలో వుంచుకోవాలి."

"అన్నింటిలోకి ఆహారం కొరత చాలా క్లిష్టమైంది. 1947 లో 25 లక్షల టన్నులు కొరతగా వుంటే 1948లో 30 లక్షల టన్నులు కొరత కనపడుతున్నది. 1949 లో 40 లక్షలు కాగల అవకాశంవుంది. ఈ ఏడాది ఆహార పదార్థాల దిగుమతికి నూరు కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి వచ్చింది. వచ్చే ఏడాది 150 కోట్లు వ్యయంకాగల అవకాశం వుంది. కనక ఈ మొత్తంమేరకు విదేశాలనుంచి మనకు కావలసిన పారిశ్రామిక వస్తుసామగ్రిని దిగుమతి చేసుకోవడం సాధ్యంకాదు. కనక, మన ఆర్థిక ప్రణాళికలు నిరుపయోగంకాగల అవకాశాలు వున్నవి. ఈ విషయంలో మనం జాగ్రత్తపడాలి. మూడు నాలుగు సంవత్సరాలలో ఆహారం విషయంలో స్వయం పోషకులము కావాలి. ధైర్యంగా మనం ముందడుగువేసినచో, ఆహార సమస్య తీవ్రరూపం దాల్చగల అవకాశంవుంది."

"రెండవసమస్య ఇన్‌ఫ్లేషన్ ప్రమాద నివారణ. ధరలను తగ్గించి, స్థిరీకరణ చేయాలని ఇండియా ప్రభుత్వం కృషిచేస్తున్నది. గత సెప్టెంబర్‌నుంచి ఆర్థిక పరిస్థితులు సుముఖంగా వున్నవని మనకు తెలుసు. వస్త్రాల కంట్రోలు దిగ్విజయంగా అమలు జరుగుతున్నది. కనక, 1949 లో దేశ ఆర్థికస్థితి చాలావరకు చక్కబడుతుందని, మనం విశ్వసించవచ్చు. వచ్చేకొన్ని నెలలలోనూ ధరలస్థిరీకరణ జరుగుతుంది. ధరలు తగ్గుముఖం చూపడం, ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన పారిశ్రామిక, ఆర్థిక విధానానికి విజయ సూచనగా భావించవచ్చు.

ఆంధ్రా బ్యాంకి రజతోత్సవాలు

శ్రీ మున్షీ, మిస్టర్ కిద్వాయ్ ప్రభృతుల ప్రసంగాలు

బందర్, జనవరి 24—

ఆంధ్రా బ్యాంకి రజతోత్సవాల సందర్భంలో ఆఖరు రోజు కార్యక్రమం, బహిరంగసభ శ్రీ కె. ఎమ్. మున్షీ అధ్యక్షతకింద నిన్న సాయంకాలం నోబెల్ కాలేజీ ఆవరణలో జరిగింది. దాదాపు 50 మంది ప్రజలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్రా బ్యాంకివారు, స్థానిక ముస్లింలు, తదితర సంస్థలవారు మిస్టర్ కిద్వాయ్, శ్రీ మున్షీ గార్లకు సన్మానపత్రాలు సమర్పించారు.

ఈ సమావేశంలో ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్యగారు మాట్లాడుతూ, డాక్టర్ పట్టాభిగారి నాయకత్వం కింద, గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా దేశంలో పరిపాలన జరగగలదని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెస్ నాయకులమధ్య ఐకమత్యం అత్యావసరమని చెప్పారు.

శ్రీమతి అమ్మన్నరాజాగారు మాట్లాడుతూ, డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతి పదవిలో వుండగానే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం జరిగి తీరుతుందని అన్నారు.

శ్రీ దావలి నాగేశ్వరరావుగారు చిత్రించిన రాష్ట్రపతి పట్టాభిగారి చిత్రపటాన్ని మిస్టర్ కిద్వాయ్ ఆవిష్కరించారు.

రాష్ట్రపతి చిత్రపటాన్ని తాను ఆవిష్కరించడం చాలా గర్వకారణమని అన్నారు. 1923 నుంచి తనకు డాక్టర్ పట్టాభిగారితో పరిచయం కలదని తెలియజేశారు. డాక్టర్‌గారు రాజకీయ ప్రచారకుడేకాకుండా, రాజకీయ నాయకుడనికూడా చెప్పారు. ఇంతవరకు అయన రాజకీయ కార్యక్రమంతోనే తనకు పరిచయంకలదు కాని, తన జన్మస్థానంలో (బందర్) రాష్ట్రపతి సంస్థాపించిన సంస్థలను చూసిన తరువాత ఆయన కార్యదక్షతను, నిర్మాణ కార్యక్రమ కౌశలాన్ని గ్రహించగలిగానని, రాష్ట్రపతిగా డాక్టర్ పట్టాభి దక్షిణాదివారి ఏకగ్రీవామోదం పొందగలగడానికి హేతువుకూడా తెలుసుకోగలిగానని పేర్కొన్నారు. రాష్ట్రపతి చిరకాలవాంఛ ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కూడా త్వరలోనే ఈడేరగలదని తాను నమ్ముతున్నాననికూడా చెప్పారు.

విదేశీయుల పాలనకు స్వస్తిజరగడానికి దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ నెలకొల్పడానికి గాంధీజీ కృషిచేశారని, దానిలో మొదటిది పరిష్కారమైనా, ఇంకా రెండవ విషయంలో కృషి జరగవలసి వున్నదనికూడా అంటూ దానిబాధ్యత యువకులమీద వున్నదని అన్నారు. బ్లాక్ మార్కెట్ నిర్మూలన, లంచగొండితనానికి స్వస్తి జరగాలనికూడా హెచ్చరిక చేశారు.

శ్రీ మున్షీ మాట్లాడుతూ ఆంధ్రా బ్యాంకివారికి అభివందనాలు తెలియజేశారు. దేశంలోని ఆర్థిక పరిస్థితులనుగురించి ప్రస్తావిస్తూ, నేడు ప్రజల ఆదాయం తక్కువగా వున్నదని, దేశంలో పారిశ్రామిక పురోభివృద్ధికిగాను రష్యా, జపాన్‌లలో వలె సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంతో ప్రయివేటు బ్యాంకులు తగు పాత్రను నిర్వహించాలని, ప్రస్తుత ఆర్థిక సమస్యల పరిష్కారం, కేంద్రంచేస్తున్న ప్రయత్నాల బలపరచాలని వివరించారు.

మన పరిసరాలు, అవసరాలకు తగినట్టు ప్రజలజీవన ప్రమాణాన్ని అభివృద్ధి చేసుకోవలసి వుంటుందని ఈ సందర్భంలోనే జనాభా పెరుగుదలనుకూడా గుర్తించాలని వివరించారు. ఆహార సమస్యా పరిష్కారంలో అశ్రద్ధ చేయడం మహాప్రమాదానికి లోను కావడంతో సమానమని చెప్పారు. ఇన్‌ఫ్లేషన్ ఉత్పత్తి తగ్గడంవలన సమాజంలో ఆర్థికంగా ఒడుదుడుకులు రాగల ప్రమాదం వున్నదని, కనక ఇన్‌ఫ్లేషన్ నివారణ అత్యవసరమని హెచ్చరిక చేశారు. ప్రభుత్వం ప్రజలుకూడా అనవసరపు వ్యయాన్ని తగ్గించుకోవాలని, ధరలను తగ్గించి స్థిరీకరణ చేయాలనికూడా అన్నారు.

హైదరాబాద్ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, సంస్థాన సమస్యల పరిష్కారంలో సర్దార్ పటేల్ చూపించిన రాజకీయ దక్షతను ప్రశంసించారు. వచ్చే ఆగస్టునాటికి హైదరాబాదు ఇండియాలో ఒకభాగం కాగలదని, హైదరాబాదు ప్రజలు ఇండియన్ పౌరులవలెనే స్వతంత్రులు కాగలరని వివరించారు.

కాశ్మీర్ సమస్యను గురించి ప్రసంగిస్తూ కాశ్మీర్ యుద్ధవిరమణ గాంధేయ సూత్రం ప్రకారం జరిగిందని, మిత్రరాజ్య సమితికి మార్గదర్శకంగా ఇండియా వ్యవహరించిందని, పండిట్ నెహ్రూ నాయకత్వంవలన అంతర్జాతీయంగా ఇండియా ప్రతిపత్తి హెచ్చిందనికూడా పేర్కొన్నారు.

భాషారాష్ట్ర నిర్మాణాందోళననుగురించి ప్రసంగిస్తూ, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తథ్యమైనా, దానికన్నా ముందు జాతీయ అంతర్జాతీయ, కమ్యూనిస్టు విచ్ఛిన్నకారుల సమస్యలనుగురించి ఆంధ్రులు అశ్రద్ధ చేయరాదని అన్నారు. ఉపజాతీయవాదంతో కూడిన రాజకీయ ప్రచారం మంచిదికాదని, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నియమించిన ఉపసంఘంమీద ప్రజలు నమ్మకం కలిగి వ్యవహరించాలని, ప్రజలందరూ తాము ఇండియన్ పౌరులమనే దృక్పథాన్ని అలవరచుకోవాలని విజ్ఞప్తిచేశారు. కేంద్రప్రభుత్వం పటిష్ఠంగా వుండాలని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి టంగుటూరి సూర్యకుమారిగారి పాటకచ్చేరితో సమావేశం సమాప్తమైంది.

శ్రీ మున్షీ ప్రభృతులకు బందరులో సన్మానం

మచిలీపట్టణం, జనవరి 24—

ఇండియా ప్రభుత్వం రహదార్ల శాఖామంత్రి మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్, హైదరాబాదులో మాజీ-ఇండియా ఏజెంట్ జనరల్ శ్రీ కె. ఎమ్. మున్షీగార్లకు బందరు పురపాలక సంఘంవారు ప్రాచ్యవైఖరిలో పౌరసన్మానం చేశారు. వేద పఠనం, కురాన్ పఠనం జరిగింది. హారతి ఇవ్వబడింది.

పురపాలక సంఘాధ్యక్షుడు డాక్టర్ అచ్యుత రామయ్యగారు సన్మానపత్రాన్ని సమర్పించారు. విజయవాడ-బందరు రైలుమార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చి, అవనిగడ్డవరకు పొడిగించాలని మిస్టర్ కిద్వాయ్‌కి విజ్ఞప్తిచేశారు. మద్రాసు అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు శ్రీమతి అమ్మన్నరాజాగారికి కూడా సన్మానపత్రాన్ని సమర్పించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున నాయుడు గారుకూడా సన్మానపత్రాన్ని సమర్పించారు.

మిస్టర్ కిద్వాయ్ సన్మానపత్రానికి సమాధానం చెబుతూ రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు దేశానికి చేసిన సేవను గురించి ప్రశంసించారు.

శ్రీ మున్షీ మాట్లాడుతూ రాష్ట్రపతి నివాస స్థలమైన మచిలీపట్టణాన్ని తాను సందర్శించగలిగినందుకు చాలా సంతోషంగా వుందని అన్నారు. భాషారాష్ట్ర నిర్మాణ సమస్యను గురించి ప్రసంగిస్తూ, ప్రజలు ఓర్పువహించి వుండాలని, ఎంత సమంజసమైనప్పటికీ ఉపజాతీయతకు ప్రాధాన్యం ఇచ్చి జాతీయ అంతర్జాతీయ సమస్యలపట్ల అశ్రద్ధ చేయడం మంచిదికాదని హెచ్చరిక చేశారు.

శ్రీమతి అమ్మన్న రాజాగారు ఉపన్యసిస్తూ సత్వరం ఆంధ్రరాష్ట్రనిర్మాణం జరగాలని చెప్పారు.

చెన్నపురికి రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి రాక

మద్రాసు, జనవరి 25—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు నేటి ఉదయం విజయవాడనుంచి చెన్నపురికి మరలివచ్చారు.

"నిజాంలో కమ్యూనిస్టుల బెడద తగ్గలేదు": శ్రీ కె. యం. మున్షీ హెచ్చరిక

సంస్థానంలోని ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థ మరికొంత కాలంపాటు కొనసాగక తప్పదని సూచన

మద్రాసు, జనవరి 25 —

"హైదరాబాద్ సంస్థానంలోని రెండు, మూడు జిల్లాలలో కమ్యూనిస్టు ఉపద్రవం కొంతవరకు తగ్గిందే గాని, పూర్తిగా తొలగలేదని నా అభిప్రాయం. కనక నిజాంలో శాంతి పరిస్థితులు ఏర్పడేవరకు నేటి పరిపాలనే వుండాలని నా ఉద్దేశ్యం." అని హైదరాబాద్‌లో మాజీ-ఇండియా ఏజెంట్ జనరల్ శ్రీ కె. ఎమ్. మున్షీ "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూ చేయగా చెప్పారు.

కొన్ని జిల్లాలలో ఆహార పరిస్థితి నానాటికి క్షీణించి వస్తున్నదని ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవని తెలుస్తున్నది.



జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ ప్రథమ వార్షికోత్సవం ఏలూరులో జరిగినప్పుడు కాంగ్రెస్ సేవాదళం వాలంటీర్లు వందనం చేస్తున్న దృశ్యం



భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ కార్యవర్గ సభ్యులు, ఇతర కార్మికనాయకులు ఏలూరులో సమావేశమైనప్పటి దృశ్యం

"కార్మికుల న్యాయమైన కోర్కెలను యజమానులు మన్నించాలి"

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ వార్షికోత్సవసభలో అధ్యక్షుని హెచ్చరిక

ఏలూరు, జనవరి 24 —

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ ప్రథమ వార్షికోత్సవం సర్దార్ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఎ)గారి అధ్యక్షతను ఈ పట్టణంలో 22, 23 తేదీలలో పేరయ్య కోనేటి వద్ద ప్రత్యేకంగా నిర్మింపబడ్డ గిరినగర్‌లో జరిగింది. సభలకు వివిధ ప్రాంతాలనుంచి సుమారు 300 మంది ప్రతినిధులు అనేకులు హాజరైనారు. ప్రత్యేకాహ్వానంపై ప్రముఖులు పలువురు హాజరైనారు. వారిలో శ్రీయుతులు గొట్టుముక్కల రామచంద్రరాజు, (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గసభ్యుడు), ప్రగడ కోటయ్య (చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) దళవాయి పీరయ్య, ఎస్. తిరుపతిరాయుడు, గొట్టుముక్కల వెంకన్న (ఎం. ఎల్. ఎ), రాఘవదాసు, నరసింహారెడ్డి, సోమసుందరం, నరసింగరావు, కె. సుబ్బరాజు, కామేశ్వరరావుగార్లు కూడా ఉన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కొప్పుల సత్యనారాయణగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

...లను సక్రమమైన ధరలకు విక్రయించడానికి సహకార సంఘాలను స్థాపించుకోవాలి. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సహాయం చెయ్యాలి.

"ఇంతవరకు సమాజంలో అతిహీన నికృష్టజీవనం నడుపుతున్నవారు వ్యవసాయకూలీలు. సమాజానికి వెన్నెముక రైతు. రైతుకు వెన్నెముక వ్యవసాయకూలీ రైతుకు, రైతుకూలీకి ప్రభుత్వంలో ప్రాతినిధ్యం లేకపోతే సమాజమే గమనం, చలనం లేకుండా నిలిచిపోతుంది. మొత్తం పారిశ్రామికులలో నూటికి 90 మంది వ్యవసాయకూలీలే. వారిలో దినదత్తెంపై ఆధారపడేవారు, నూటికి 70 మంది.

"వ్యవసాయకూలీల కష్టాలను తొలగించడానికి మొట్టమొదట తీసుకోవలసిన చర్య భూమిపై ఒత్తిడిని తగ్గించడం. బంజరు భూములను వ్యవసాయకూలీలచేతనే సాగుచేయాలి. ఆరంభంలో ప్రభుత్వమే వారికి ఎరువులు, వ్యవసాయసాధనాలు ఉచితంగా యివ్వాలి.

"గ్రామీణపరిశ్రమలను వృద్ధిచెయ్యాలి పవర్ లూమ్స్ ద్వారా చేనేత, తోళ్ళు, వడ్రంగి, లోహ...

ధర నిర్ణయంలేని మిల్లుగుడ్డ అమ్మకం

టెక్స్‌టైల్ కమిషనర్ ప్రకటన

మద్రాసు, జనవరి 25 —

చెన్నరాష్ట్ర టెక్స్‌టైల్ కమిషనర్ క్రింది ప్రకటన చేశారు:

ధరలు ముద్రవేయని మిల్లుగుడ్డ (అనగా 1948 ఆగష్టు మాసంలోపుగా ఇండియాలో ఉత్పత్తిచేయబడినది), 1948 ఆగస్టు, లేక ఆ తర్వాత నెలల టెక్స్ మార్కులు కల బక్కింగ్‌హామ్ కర్నాటిక్, మెట్టూరు గుడ్డ నిల్వలువున్న టెంపరరీ లైసెన్సుదారులు 1949 జనవరి 31 వ తేదీని తమ వద్ద వున్న నిల్వలను ప్రకటించాలి. ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి కలెక్టర్లు నిర్ణయించేధరలకు బట్టల లైసెన్సులు పొందివున్న వర్తకులకు వాటిని విక్రయించాలి. మిగతా వివరాలను జిల్లా కలెక్టర్లవద్దనుంచి తెలుసుకోవచ్చు."

గాంధి మహాత్ముని వర్ధంతి

సినిమా థియేటర్లను మూసివేయవలసిందిగా విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 26 —

గాంధిమహాత్ముని స్మృతిచిహ్నంగా జనవరి 30 వ తేదీని చెన్నరాష్ట్రంలోని అన్ని సినిమా థియేటర్లను మూసివేయవలసిందిగా థియేటర్ల యజమానులను అభ్యర్థిస్తూ దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ కె సుబ్రహ్మణ్యం నిన్న ఒక ప్రకటన చేశారు.

మార్కెట్ స్థితి

నవరసు రేటు

మద్రాసు, జనవరి 26 —

అమ్మకం పన్ను	రు	అ	పై
నవరం చిల్లరధర	75	3	0
పొల్లా బంగారం	117	4	0
మూపా బంగారం	115	4	0
వెండి వందతులాలు	182	8	0
వెండి తులం	1	13	3

వేరుశెనగ గింజలు

(581 వీసెలు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర 150-8-0 151-0-0

వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ) 321-0-0 322-8-0

కొబ్బరినూనె

(38 వీసెలు) గల తప్పి 1 కి 33-4-0 33-8-0

పంచదార

(2అందరు) "కాన్‌పూర్" 89-0-0 93-0-0

(చిల్లర ధర) వీసె 1-3 1-5-0

ఆముదం

(500 వీసెలు) బారువ 340-0-0 345-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 25 —

నేటి ఓపెనింగు 32.85

నేటి క్లోజింగు 32.73

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ చతుర్దశి గురువారం జనవరి 27-వ తేదీ

చతుర్దశి పూర్తిగా

పూర్వాషాఢ నక్షత్రం రాత్రి 7-6 గంటలవరకు

వర్జ్యం. తె॥ 3-50 నుంచి 5-34 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శుక్రవారం, జనవరి 28]

విజయవాడ

3571 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 పాటలు: కె. సావిత్రి, 7-30 ఫిడేలు: వి సీతామహాలక్ష్మి, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాట: టి. వి. ఎస్. శాస్త్రి. 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 పేరంటము, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు 6-20 పాటలు: కె. సావిత్రి, 6-30 గ్రామస్థుల కార్యక్రమం: (మద్రాసు నుంచి రిలే) 7-15 తెలుగులో వార్తలు, 7-30 చిత్రవాణి (సినిమా పాటలు), 7-45 "తెనుగు సాహిత్య దీపావళి" కళాపూర్ణోదయం: తెలుగులో ప్రసంగం. 8 గంటలకు ఫిడేలు: వి సీతామహాలక్ష్మి, 8-30 గాత్రపాట, 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 హరికథా కాలక్షేపం, 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 వి. వి. కృష్ణ అయ్యర్ (రికార్డులు), 7-30 గాత్రపాట: వసంతకృష్ణన్, 8-15 సినిమా రికార్డులు, 8-30 వేణుగానం: ఎ. కె సుబ్బారావు, మధ్యాహ్నం 1-40 సినిమా రికార్డులు, 2-5 ఫిడేలు: నిలయ విద్వాంసులు, 2-45 రికార్డులు, సాయంత్రం 5-30 గాత్రపాట: ఎస్ జయలక్ష్మి, 6-20 గాత్రపాట: వి. ఎం. కృష్ణమూర్తి, 7-15 సినిమా రికార్డులు, 7-45 రికార్డులు, 9-40 శ్రోతలుకోరిన రికార్డులు.

41 32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 రికార్డులు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 తెలుగులో వార్తలు; 7-30 వెండితెర: చిత్ర సమీక్ష: ఎం. రంగ...

ప్రాథమిక విద్యావ్యాప్తికి మద్రాస్ ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, జనవరి 25 —

రాష్ట్రంలో పాఠశాలలు లేని గ్రామాలలో పాఠశాలలను స్థాపించడానికి, ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించడానికి ప్రస్తుతానికి మద్రాసు ప్రభుత్వము ఆలోచనలో వున్న ఒక ప్రణాళిక అమలు జరిగినట్లాయు రాష్ట్రంలో ప్రాథమిక విద్యావ్యాప్తికి ప్రభుత్వం ముందంజ వేసినట్లు కాగలదు.

ఈ ప్రణాళిక ననుసరించి ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం సహాయం చేయడానికి సంబంధించిన నియమావళి, కనీసం పదిహేను మందికి తక్కువ కాని విద్యార్థులు చదువుకుంటూవుంటే ఆ పాఠశాలకు విరాళం ఇవ్వడానికి, తరిఫీదు పొందని ఉపాధ్యాయులను నియమించడానికి వీలుగా సవరించబడగలదని తెలుస్తున్నది.

ఇలాంటి కేంద్రాలలో ప్రారంభింపబడిన పాఠశాలలలో ప్రతి పాఠశాలకు నూరు రూపాయలు మించకుండా, పుస్తకాలు ఇతర పరికరాలు కొనుక్కోవడానికి విరాళం ఇవ్వడానికికూడా ఈ ప్రణాళికలో అవకాశం ఏర్పరచబడింది.

ఈ సర్వే ప్రారంభంలో మన రాష్ట్రంలో 3500 గ్రామాలలో పాఠశాలలేలేవని ఈ సర్వేలో వేయి పాఠశాలలు ఆయా గ్రామాల్లో ప్రారంభించ వచ్చునని అధికారుల అంచనావల్ల తెలుస్తున్నది.

నీటి పారుదల సౌకర్యాల బిల్లు

సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపించడానికి అసెంబ్లీ నిర్ణయం

మద్రాసు, జనవరి 26 —

మంత్రి మాధవమీనన్ మొన్నటి అసెంబ్లీ సమావేశంలో చర్చకు ప్రతిపాదించిన నీటి పారుదల సౌకర్యాల బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపించడానికి నిన్నటి సమావేశంలో సభ్యులు ఆమోదించారు. ఈ విషయాన్ని "ఆంధ్రపత్రిక" సంగ్రహంగా నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ బిల్లు లక్ష్యాలను గురించి మంత్రి మాధవ మీనన్ మాట్లాడుతూ, వర్షపునీటిని నిల్వచేసి, పంటలకు తగినంతగా సరఫరా చేయడంలో రాష్ట్రంలో కరువు కాటకాలబెడద లేకుండా చేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందని తెలియజేశారు. రైతులకు దానివలన చాలా లాభం కలుగుతుందని. దీనిపై జరిగిన చర్చలో వ్యాఖ్యానిస్తూ సభ్యులు అనేక మంది తమ సంతోషాన్ని తెలియజేశారు. శ్రీ వి. బి. మునిస్వామిపిళ్లే, మిస్టర్ బి. కరీముద్దీన్ సాహెబ్, శ్రీ వైద్యనాథ అయ్యర్, శ్రీ పొళ్ళాచ్చి గౌండర్, శ్రీ డి. వి. రామస్వామి, శ్రీ ఎస్ ఎన్ వరదాచారి, శ్రీ సీతారామరెడ్డిగారు, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, మిస్టర్ హాజీ హాస్పేన్, శ్రీ ఆర్. రామమూర్తి, శ్రీ ఎ. రాయప్పగారు ఈ చర్చలో పాల్గొన్నారు. చర్చకు మంత్రి మాధవమీనన్ సమాధానం చెప్పిన తరువాత ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపించడానికి సభ్యులు అంగీకరించారు.

తరువాత కోర్టు ఫీజులకు సంబంధించిన బిల్లును మంత్రి మాధవమీనన్ చర్చకు ప్రతిపాదించారు. సమావేశం మరునాటికి వాయిదా వేయబడింది.

గుఱ్ఱాలపై పందెం కట్టడం నిషేధం

బిల్లుకు మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమ్మతి

మద్రాసు, జనవరి 25 —

గుఱ్ఱపుపందాల వేదికలలో చీట్లుకట్టడాన్ని నిషేధించడానికి మద్రాసు ప్రభుత్వం తయారు చేసినబిల్లుపై నేటి కౌన్సిల్ సమావేశంలో చర్చ జరిగి ఆమోదింపబడింది. ఈ బిల్లు అసెంబ్లీలో ఇదివరకే ఆమోదింపబడింది.

మద్రాసు లోకల్‌బోర్డుల సవరణబిల్లు (1949) వాణిజ్యపు పంటల మార్కెటింగ్ బిల్లు (1949) నిత్యజీవితావసర వస్తువుల కంట్రోలుబిల్లు (1949) రైతు ఋణనివారణచట్టం సవరణబిల్లు (1949) లనుకూడా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ బిల్లులన్నింటినీ అసెంబ్లీ సభ్యులు ఇదివరలో ఆమోదించారు.

నలుగురు డిటెన్యూల విడుదలకు ఉత్తరువు

మద్రాసు, జనవరి 25 —

మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టంకింద డిటెన్షన్‌లో వుంచబడిన శ్రీ దర్శి చెంచయ్యగారిని, శ్రీ పి. మురుగేశన్ మిస్టర్ ఎ ఖాన్, శ్రీ వి. పి మురుగయ్య, శ్రీ పి. శ్రీరాములుగారను విడుదల చెయ్యవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

మంత్రి సీతారామరెడ్డిగారు


మద్రాసు, జనవరి 25 —

మద్రాసు ప్రభుత్వం పారిశ్రామికశాఖామంత్రి శ్రీ హాలహర్వి సీతారామరెడ్డిగారు జనవరి 28 వ తేదీని చెన్నపురినుంచి విశాఖపట్నం బయలుదేరి వెళతారు. జనవరి 30 వ తేదీని చెన్నపురి తిరిగి వస్తారు.

నిజాం పీడితప్రజకు చౌకగా తిండిగింజల సరఫరా

హైదరాబాద్, జనవరి 24 —

గడచిన కొలది నెలలలోను నిరాశ్రయులైన పీడిత ప్రజలకు చౌక ధరలకు తిండిగింజలను సరఫరా చేసేనిమిత్తం నిజాం సంస్థానంలోని తొమ్మిది జిల్లాలలో 138 డిపోలు నెలకొల్పబడినవి. ఇవికాక 18 చౌక ధాన్యం డిపోలుకూడా స్థాపించబడినాయి.



రాష్ట్రపతికి మచిలీపట్నం పురపాలక సంఘ సన్మాన పత్రం

భారత పారిశ్రామికాభివృద్ధికి సూచనలు: కేంద్ర సలహా సంఘ సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 25 —

కేంద్ర పారిశ్రామిక సలహా సంఘం తిరిగి నేడు సమావేశమయ్యింది. దేశంలో పారిశ్రామిక ఉత్పత్తిని ఇతోధికం చెయ్యడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వానికి సిఫారసు చేయడంకోసం వివిధ పరిశ్రమలకు సంబంధించిన ఆయా అభివృద్ధి సలహా సంఘాలుచేసిన సిఫారసులు, సూచనలను గురించి చర్చ జరిగింది.

ఆయా పరిశ్రమలను గురించి ఈ సంఘం సిఫారసులు వాటిపై ప్రభుత్వం నిర్ణయాలు వచ్చే పదిహేనురోజులలోగా ప్రకటించబడగలవని తెలుస్తున్నది.

ఉప్పు పరిశ్రమకు సంబంధించినంతవరకు, ఇంతవరకు సాధించబడిన అభివృద్ధి సక్రమంగా నిలిచివుంది. రవాణా పరిస్థితి క్రమంగా చక్కబడితే 1951 సంవత్సరాంతం నాటికి ఉప్పు సరఫరాకు సంబంధించినంతవరకు దేశం స్వయంపోషకం కాగలదని అంచనా వేయబడింది.

సారా పెట్రోలు

దేశంలో లభ్యమవుతున్న పెట్రోలును ఆదా చెయ్యడానికి ఇండియాలో పంచదార మిల్లులలో పంచదార తియ్యగా మిగిలి, వృధా అయిపోతున్న 530 వేలటన్నుల పానకం మడ్డిని సరిగా ఉపయోగించడంకోసం సారా పెట్రోలును తయారు చేయడం దేశశ్రేయస్సు దృష్ట్యా ఎంతో అవసరమైంది. ఇండియాలో వృధా అయిపోతున్న 530 వేల టన్నుల పానకం మడ్డి నుంచి 430 లక్షల గాలన్ల సారాపెట్రోల్ తయారుచేయవచ్చునని అంచనా వేయబడింది. కాని అనేక ఇబ్బందులు వుండడంవల్ల 30 లక్షల గాలను మాత్రమే తయారవుతున్నట్టు తెలుస్తున్నది. ఇండియాలో బట్టీలలో సారా పెట్రోల్ ఉత్పత్తి పూర్తిగా జరగడానికి అవసరమైన బొగ్గును, పానకం మడ్డిని, తయారైన సారాపెట్రోలును సరఫరా చెయ్యడానికి, అందుకు కావలసిన రైలు వేగనులను సరఫరా చెయ్యడానికి తగు చర్యలు తీసుకోవలసినట్లు తెలుస్తున్నది.

కేవలం ఈ సారా పెట్రోలునే, పెట్రోలులో కలపకుండా మోటారు కార్లను నడపడానికి వీలవుతుందేమో కూడా పరిశోధనలు జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ పరిశ్రమపై ఎక్సైజు సుంకాన్ను తగ్గించి, కొంత సబ్సిడీ ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

వేరితలలకుండా ఉండేవి, పింగాణీ, విద్యుచ్ఛక్తి వ్యాపకాన్ని నిరోధించేవి అయిన వస్తువుల నిర్మాణానికి సంబంధించిన పరిశ్రమాభివృద్ధి సంఘం ఒక నివేదికను సమర్పిస్తూ ఈ పరిశ్రమకు బొగ్గు తగినంతగా సరఫరా లేకపోవడంవల్ల ఉత్పత్తి తగ్గిపోయినదని వివరించింది. బొగ్గు సరఫరా తగినంతగావుంటే, చాలినంత ఉత్పత్తి వుండగలదని, రవాణాసౌకర్యాలు సరిగాలేనందున ఉత్పత్తి నిరంతరాయంగా జరగడంకోసం మూడు నెలలకు సరిపోయిన బొగ్గును నిలవ చేసుకోవడానికి అనుమతించవలసిందని సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

చౌక రేడియోలు

ప్రస్తుతంలో కంటె బ్రాడ్‌కాస్టింగ్ సౌకర్యాలను దేశవ్యాప్తంగా విస్తృతిచేయవలసిన అవసరాన్ని సాక్కిచెప్పకుంటూ 1951 నాటికి 120 వేల చౌకరేడియో సెట్లను, 30 వేల పరికరాల రేడియోలను తయారుచేయవలసి వున్నదని రేడియో పరిశ్రమాభివృద్ధి సలహాసంఘం సిఫారసు చేసింది.

గాజు, ఎనామెల్ పరిశ్రమ

ఇండియాలో గాజు, ఎనామెల్ వస్తువులు 1945 సంవత్సరంలో 110 వేల టన్నులు ఉత్పత్తి అయినవని, అప్పటినుంచి ఉత్పత్తి తగ్గిపోయిందని వివరిస్తూ, ఇసుక సరఫరాకు నెలకు 400 వేగన్లను ప్రత్యేకించవలసి వున్నదని ఈ పరిశ్రమాభివృద్ధి సలహా సంఘం సిఫారసు చేసింది.

ఇండియాలోనే పరిశ్రమలకు కావలసిన యంత్ర సామగ్రిని తయారుచేయడంకోసం డాక్టర్ జె. సి. ఘోష్ అధ్యక్షతను నియమించబడిన ఉపసంఘంవారు ఒక షెడ్యూల్డ్ కార్యక్రమాన్ని సూచించారు.

రసాయన పరిశ్రమాభివృద్ధి సలహా సంఘం ఇండియాలో ఏటాదికి 100 వేల టన్నుల గంధకికామం తయారు కావలసి వున్నదని సిఫారసు చేస్తూ కాస్టిక్ సోడా ఉత్పత్తి కొంత హెచ్చు అయిందని తన నివేదికలో సూచించింది. దేశంలో క్లోరిన్, బ్లీచింగ్ పౌడర్ ఉత్పత్తికూడా పెరిగిందని ఈ నివేదికలో సూచింపబడింది.

"దిగుమతులు తగ్గించకపోతే, దేశానికి అనర్థం తప్పదు"

పారిశ్రామిక సలహా సంఘంలో శ్రీ జి. డి. బిర్లా ప్రభృతుల హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 25 —

నిన్న ఉదయం ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతన ప్రారంభమైన కేంద్ర పారిశ్రామిక సలహా సంఘం సాయంత్రం తిరిగి సమావేశమై రవాణా సమస్యను గురించి, దిగుమతి విధానాన్ని గురించి చర్చించింది.

రవాణా యిబ్బందులను రైల్వేశాఖా మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగారి సలహాసంఘ సభ్యులకు వివరించారు. పరిశ్రమలకు కావలసిన వస్తువులను వెనుకటికంటె ఇప్పుడు ఎక్కువగా రైల్వేలు రవాణా చేస్తున్నట్లు ఈ సందర్భంలో శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరించారు.

ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖా మంత్రి శ్రీ కె సి. నియోగి ప్రస్తుత దిగుమతి విధానాన్ని, దాన్ని అమలుజరపడంలో గల యిబ్బందులను వివరించారు.

అంతటితో సాయంత్రం సమావేశం పూర్తి అయింది.

రేపు తిరిగి ఈ సంఘం సమావేశమై ఇండియా ప్రభుత్వశాఖలచే నియమించబడిన పురోభివృద్ధి సంఘాల నివేదికలను చర్చిస్తుంది.

ఈ సంఘం ఉదయం సమావేశంలో ప్రధాని పండిట్ నెహ్రూ, సంఘాధ్యక్షుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన ఉపన్యాసాలను మొన్ననే "ఆంధ్రపత్రిక" ప్రకటించింది.

సర్ హోమీమోడీ సూచన

అనంతరం జరిగిన చర్చలో పారిశ్రామికవేత్తల తరఫున సర్ హోమీ మోడీ, సర్ శ్రీరామ్, శ్రీ ఘనశ్యామదాస్ బిర్లా, కార్మికులతరఫున శ్రీ అశోక మెహతా, శ్రీ హరిహరనాథశాస్త్రి, మిస్ మణిబెన్ కారా పాల్గొన్నారు.

సర్ హోమీమోడీ ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ చెప్పిన విషయాలతో చాలవరకు తాను ఏకీభవిస్తున్నానని ఇంకా ఇలా అన్నారు.

ఈ సంవత్సరంలో ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని గురించి పారిశ్రామికవేత్తల మనస్సులలో అనుమానాలు ప్రబలడం కొంతవరకు సమంజసమే. పరిశ్రమలను జాతీయం చేసే సమస్యను వచ్చే పది సంవత్సరాలవరకు తలపెట్టబోమని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటిస్తే అందువల్ల పారిశ్రామికవేత్తలకు కొంత ధైర్యం చిక్కుతుంది."

విదేశీయుల పెట్టుబడి

ఇండియా పరిశ్రమలలో విదేశీయుల పెట్టుబడిని గురించి ఇండియా ప్రభుత్వం విధానాన్ని గురించి ప్రజలలో అనేక అపోహలు ప్రబలి వున్నవనే అంశాన్ని ప్రస్తావించి సర్ హోమీ మోడీ ఇలా అన్నారు:

"ప్రస్తుత పరిస్థితులలో దేశాభివృద్ధికి విదేశాల పెట్టుబడి, సాంకేతిక నిపుణుల తోడ్పాటు ఎంతో అవసరం. విదేశీయుల మనస్సులలో ప్రబలివున్న ఈ అనుమానాలను పోగొట్టడంలో వాషింగ్‌టన్‌లో ఇండియా రాయబారి కృషి ఎంతో గుర్తింపదగినది.

అమెరికన్ సహకారం ప్రారంభించినగా, ఈ దేశంలో పెట్టుబడి పెట్టడానికి సాంకేతిక నిపుణులను పంపి తోడ్పడడానికి ఇక్కడి పరిస్థితులను పరిశీలించి ఇండియా ప్రభుత్వంతో చర్చించడానికి అమెరికన్ వాణిజ్యవేత్తల సంఘం ఒకటి ఇంకా యూకు వచ్చేటట్లుగా ప్రోత్సహించవలసివున్నది.

కార్మికుల సమస్య

దేశంలో ఉత్పత్తి ఇతోధికం కావాలంటే అందరినీ సమానంగా ఆదరించవలసి వున్నది అంటే కార్మికులను కూడా సరిగా ఆదుకో చేయవలసి వున్నది.

ఖాందూబాయ్ దేశాయ్ విమర్శ

బట్టలమిల్లులలో పనిచేస్తున్న కార్మికులతరఫున ప్రసంగిస్తూ శ్రీ ఖాందూబాయ్ దేశాయ్ సర్ హోమీ మోడీ ప్రసంగాన్ని విమర్శించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

గత సంవత్సరం ఆమోదించబడిన పారిశ్రామికశాంతి తీర్మానాన్ని అమలు జరపడంలో కార్మికులు మనస్ఫూర్తిగా సహకరించారు. దేశశ్రేయస్సు దృష్ట్యా అధికోత్పత్తి జరుగవలసివున్నదనే అంశాన్ని గుర్తించి మనస్ఫూర్తిగా సహకరించడానికి వారు పూనుకున్నారు."

ఒక ప్రణాళిక ననుసరించి ఉత్పత్తి జరుగవలసిన అవసరాన్ని గురించి ప్రస్తావించి, ప్రస్తుతంలో వున్న పరిశ్రమ లన్నింటిపై కంట్రోల్సును అమలుజరుపకపోతే అది సాధ్యంకాదని అన్నారు. దేశంలో ఎంత ఉత్పత్తి జరగడానికి అవకాశం వున్నది ఏయే పరిశ్రమలలో ఎంతెంత ఉత్పత్తి కాగలిగినదీ ముందుగా పరిశీలించి తెలుసుకోవడం అత్యవసరం అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పారిశ్రామిక వివాదాలకు సంబంధించినంతవరకు ఒకమాట చెప్పవలసివున్నది కార్మికుల స్థితిగతులలో అభివృద్ధి చెందనంతకాలం, వేరొక పరిష్కారమార్గమేదీ లేకపోతే కార్మికులు సమ్మెకు పూనుకోక తప్పదు. ఈ వివాదానికి సంబంధించినంతవరకు ఏ పక్షంవారం కోరినా వీటిని వెంటనే పారిశ్రామిక కోర్టుకు పరిష్కారానికి పంపేపేర్పాటు చేయడం మంచిది" కార్మికుల జీతాల సంగతి ప్రస్తావించి కనీసం నెలకు 100 రూపాయలు ఆదాయం వుండాలని, గరిష్ఠ మొత్తం 1200 కి మించి వుండకూడదని అన్నారు.

సర్ శ్రీరాం వాగ్దానం

సర్ శ్రీరాం ప్రసంగిస్తూ భారతీయ వాణిజ్యమండలి ప్రభుత్వంతో అన్నివిధాలా సహకరించగలదని వాగ్దానంచేశారు. అనేక పరిశ్రమలకు సంబంధించినంతవరకు వాటిలో పెట్టుబడి చాలావరకు తగ్గిపోగా, సరుకు గోదాములలో పూర్తిగా నిండి వున్నదని వివరిస్తూ సర్ శ్రీరామ్ ఇలా అన్నారు.

"ఇండియా ప్రభుత్వం తన వాణిజ్య విధానానికి సంబంధించినంతవరకు, ప్రస్తుతం నడుస్తున్న టారిఫ్‌బోర్డును విశేషాధికారాలతో ఇంగ్లండులో వున్న వాణిజ్య సంస్థగా మార్చడం మంచిది.

దేశమంతటా ఒకే రకమైన కార్మిక శాసనాలు వుండవలసిన ఆవశ్యకతను గురించి సర్ శ్రీరామ్ నొక్కి వక్కాణించారు. పరిశ్రమలను ప్రోత్సహించడంకోసం పెట్టుబడి లాభాల పన్నును రద్దు చేయవలసిఉందని సర్ శ్రీరామ్ వాదించారు.

అశోక మెహతా ప్రసంగం

శ్రీ అశోక మెహతా ప్రసంగిస్తూ పారిశ్రామిక వివాదాలను పరిష్కరించడంలో ప్రభుత్వం కార్మికులపట్ల అంత నాయ్యబుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. తనవాదాన్ని బలపరచడంకోసం శ్రీ అశోక మెహతా కోయంబత్తూరులో కార్మికవివాదాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పెట్టుబడిదారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడంలేదు గత ఏడాదిలో జరిగిన సమావేశం తీర్మానాలలో ఇంకా అధికభాగం అమలు జరుగవలసివున్నదనే సంగతిని ప్రస్తావించి, అన్నింటికన్న ముఖ్యమైనది. "స్థాయి సంఘ నియామకానికి సంబంధించిన తీర్మానం ఇంకా అమలు జరుగవలసేవున్నది."

శ్రీ హరిహరనాథశాస్త్రి హెచ్చరిక

శ్రీ హరిహరనాథశాస్త్రి ప్రసంగిస్తూ ప్రభుత్వం జోక్యం కలిగించుకొని ధరలను తగ్గించడానికి పూనుకోకపోతే అతి ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడగలదని హెచ్చరించారు ఈ సందర్భంలో ఏ విధమైన దయాదాక్షిణ్యాలు మొహమాటం లేకుండా తన విధానాలను అమలుపరచవలసివున్నదని విచారిస్తూ పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ వ్యవహారాలలో అనవసరంగా జోక్యం కలిగించుకుంటున్నారనే అనుమానాన్ని వెలిబుచ్చారు.

శ్రీ జి. డి. బిర్లా ప్రసంగం

శ్రీ జి డి. బిర్లా ప్రసంగిస్తూ పారిశ్రామికవేత్తలు, ఉత్పత్తిని ఇతోధికం చెయ్యడానికి ఎల్లప్పుడు ప్రభుత్వంతో సహకరించడానికి కృతనిశ్చయులై వున్నారని వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"నేడు పెట్టుబడిదారులు డబ్బు పెట్టుబడి పెటడానికి ముందుకురావడం లేదంటే అందుకు ఇతర కారణాలు అనేకం వున్నవి "

ప్రభుత్వ వ్యయం

అనంతరం అధికోత్పత్తి సాగించవలసిన అవసరాన్నిగురించి ప్రస్తావించి ఇలా అన్నారు. విదేశ వాణిజ్యం, దేశంలో సహాయసంపద, బయట నుంచి వచ్చేశరణార్థులు వీటన్నింటిని మినహాయించి ఈ సమస్యను వేరుగా చూడడానికి వీలు లేదు. ప్రస్తుతానికి కాశ్మీర్ ప్రమేయం ఏమీ లేకపోయినా, ఇండియా ప్రభుత్వం ఆదాయం కంటె ఎక్కువ ఖర్చు అవుతున్నది. అందువల్ల ప్రభుత్వం తన వ్యయాన్ని పూర్తిగా తగ్గించుకొనవలసి వున్నది.

మార్కెట్టులో అప్పుపుట్టడానికి ఎంతో కటకటగా వున్నది ప్రభుత్వ సెక్యూరిటీల విలువ తగ్గిపోతున్నది. డబ్బుకు గిరాకీ ఎక్కువగావున్నది డిపాజిట్లు తగ్గిపోతూవుండగా వడ్డీరేటు పెరుగుతున్నది. ప్రభుత్వ సెక్యూరిటీల ధరలే తగ్గిపోతున్నప్పుడు కొత్తగా కంపెనీలను పెట్టడంవల్ల లాభం వుండగలదని భావించడం పొరపాటు.

దిగుమతులు

విదేశ వ్యాపారాన్ని గురించి ప్రస్తావించి శ్రీ ఘనశ్యామదాస్ బిర్లా ఇలా అన్నారు: "ఇప్పుడు దేశంపరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. మనం కోటానుకోట్ల రూపాయలు వెచ్చించి ఆహారపదార్థాలు ఖరీదు చెయ్యవలసివస్తున్నది. అనవసరాలని, ప్రతిని కొనవలసి వస్తున్నది

దేశంలో డబ్బు అంతా అయిపోయినతరువాత కరువు వస్తే అది మహాకరువుగా పరిణమించగలదు. పరిస్థితి ఎంత తీవ్రంగావున్నదో ప్రభుత్వం గమనించవలసివున్నది. దిగుమతి నిషేధాలను మరింత ఉదారంగా సడలించడంవల్ల అనేక పరిశ్రమలకు ముప్పు వాటిల్లుతున్నది"

1948 వ సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తి వివరాలు సంతృప్తికరంగా వున్నాయనే వాదాన్ని ఖండిస్తూ శ్రీ జి డి బిర్లా ఇలా అన్నారు

"1947 తో పోల్చి చూచినప్పుడు ఉత్పత్తి నిశ్చయంగా ఇతోధికమైనది కాని 1947 లో జరిగిన ఉత్పత్తి మొత్తమే, చాలా తక్కువ. విజానికి అప్పుడు పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నవి

ప్రస్తుత పరిస్థితి మరీ క్లిష్టంగా వున్నది. ఈ పరిస్థితి ఇలాగే వుండేటట్లయితే బట్టలమిల్లులన్నింటిని రెండునెలలలో మూసివేయవలసి వస్తుంది. అందువల్ల దేశం ఆర్థిక పరిస్థితులు విషమించకతప్పదు.

ప్రజలలో కొనుగోలుశక్తి అధికంగా వున్నదనే వాదాన్ని పరిహాసంచేస్తూ శ్రీ బిర్లా ఇలా అన్నారు: "ఇన్‌ఫ్లేషన్‌వల్ల కొంతవరకు బాగుపడ్డ వ్యవసాయదారులలో సైతం కొనుగోలుశక్తి క్రమంగా నశించిపోతున్నది. కావలసినంతబట్ట మార్కెట్టులో స్వేచ్ఛగా లభిస్తున్నందున గోదాములనిండా బట్టనిల్వ మూలుగుతూ వున్నందున ఎక్కడా బట్ట రేషనింగ్‌ను జరిపి ఎందుకోవడమే లేదు.

కార్మికులు, పెట్టుబడి, రవాణా సమస్యలను పరిష్కరించడంకోసం విశేషాధికారాలతో ఒక సంఘాన్ని నియమించవలసిన అవసరాన్నిగురించి ప్రస్తావించి, ఇలాంటి సమస్యలకు సంబంధించినంతవరకు తగు నిర్ణయాలు చేసి మార్గదర్శకంగా వుండగలసంస్థ లేకపోతే ఏమి అభివృద్ధి వుండజాలదని హెచ్చరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

దేశం ఆర్థికవ్యవస్థ జటిలప్రాయంగా వున్నదనే సంగతిని కార్మికులు యజమానులు గుర్తించవలసివున్నది. మనం గొప్ప ఎత్తున ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలుజరపడానికి పూనుకోవలసివున్నది మాకు సంబంధించినంతవరకు ఇలాంటిసంస్థ జారీచేసే ఎలాంటి ఉత్తరువులనైనా శిరసావహించి అమలు జరపగలమని హామీ ఇస్తున్నాను.

శ్రీమతి మణిబెన్ కారా ప్రసంగిస్తూ ఉత్పత్తిని ఇతోధికం చెయ్యడానికి కార్మికులు ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తున్నారని అన్నది.

అంతట మధ్యాహ్నం రహస్యంగా సమావేశం కావడంకోసం ఈ సభ వాయిదా పడింది.

స్వామి నిఖిలానంద

న్యూయార్క్, జనవరి 24 —

న్యూయార్క్‌లోని రామకృష్ణ — వివేకానంద కేంద్రానికి నాయకుడైన స్వామి నిఖిలానంద అమెరికన్ తాత్వికుల సమితిలో సభ్యుడుగా నియమించబడ్డారు. 17 సంవత్సరాలనుంచీ ఈయన అమెరికాలో హిందూమతాన్ని గురించి ప్రచారం చేస్తున్నారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 23
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 28-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

'భారత జనకునికి అంజలి'

జంషెడ్పూర్, జనవరి 26—

గాంధీజీ హత్య జరిగిన వేళ ఒక్క నిమిషంపాటు భారత ప్రజానీకం అన్ని పనులు మాని, అంజలి ఘటించాలని, రైళ్ళనుకూడా ఆ నిమిషంపాటు నిలిపివేయాలని మిస్టర్ ఎం. జాన్, ఎం. ఎల్. ఏ. (భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు) సూచిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు ఒక తంతి వార్త పంపించాడు. ఆ రోజున సినిమాలు మున్నగు వాటిని కూడా మూసివేయాలని ఆయన సూచించాడు.

తూర్పు జావాలో గెరిల్లా యుద్ధం

ఒక వారంలో ప్రారంభం కావచ్చు

రిపబ్లిక్ ప్రతినిధి సూచన

"మార్షల్ చాంగ్ కై-షేక్‌ను ముందు ఖైదు చెయ్యండి"

సన్‌ఫో ప్రభుత్వానికి విస్పష్టంగా కమ్యూనిస్టుల హెచ్చరిక

"యుద్ధం సాగించడమే మీ అభిమతమా?"

కమ్యూనిస్టులకు ప్రభుత్వ ప్రశ్న

నాన్‌కింగ్, జనవరి 28—

శాంతిస్థాపన, యుద్ధ విరమణల విషయమై తమ ప్రతిపాదనలకు కమ్యూనిస్టు సమాధానంపై డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గం నేడు ఒక ప్రకటన చేస్తూ, "ఎందుకీ విలంబన? యుద్ధం ఇంకా కొనసాగించడమే మీ అభిమతమా?" అని ప్రశ్నించింది.

పరస్పర నుమానాలవల్ల శాంతి రాయబారాల ప్రారంభంలో విలంబన

నాన్‌కింగ్, జనవరి 27—

జనరలిజ్మో చాంగ్ కై-షేక్‌ను, యుద్ధాపరాధుల పట్టికలోని ఇతరులను చైనీస్ ప్రభుత్వం వెంటనే ఖైదులో పెట్టాలని ఉత్తర షెన్సీ రేడియోలో ఒక కమ్యూనిస్టు ప్రతినిధి నిన్న రాత్రి కోరాడు.

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ అధ్యక్ష పదవినుంచి "విరమించినట్లు" ప్రకటించబడినప్పటికీ, ప్రభుత్వం యోచిస్తున్న కొత్త సైనిక చర్యలను కప్పిపుచ్చడానికి ఆడబడుతున్న కపట శాంతి నాటకంలో ప్రెసిడెంట్ లీజెన్‌తోపాటు ఆయన పాల్గొంటూనే వున్నాడని ఈ ప్రతినిధి ఆరోపించాడు.

మరొక లక్షమంది సైనికులకు కొత్తగా శిక్షణ నివ్వడంకోసం మూడు మాసాలపాటు వ్యవధిని సంపాదించడానికి, చైనీస్ ప్రభుత్వం ప్రజల యుద్ధవిరమణేచ్ఛను సాకుగా తీసుకొని వ్యవహరిస్తున్నదనికూడా కమ్యూనిస్టు ప్రతినిధి అన్నాడు.

డాక్టర్ సన్‌ఫో మంత్రివర్గం చేసిన శాంతి ప్రతిపాదనలకు సమాధానమిస్తూ పీపింగ్‌ను పూర్తిగా ...

... ఇంతవరకు ప్రభుత్వ, కమ్యూనిస్టు పక్షాల సంయుక్తాధిపత్యంలోవున్న పీపింగ్‌లో కమ్యూనిస్టులు నేడు విజయప్రవేశం చేస్తారని, విద్యార్థులు, పౌరులు స్వాగతమీయనున్నారని తెలుస్తున్నది.

కోమింగ్‌టాంగ్‌లోని మితవాద ప్రముఖుల ప్రయత్నాల నిరోధం

చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో శాంతి చర్చల విషయంలో కుడిపక్షంవారు చెబుతున్న అభ్యంతరాలన్నింటినీ తలవని తలంపుగా నేడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో త్రోసివేసి, కమ్యూనిస్టులతో సంప్రతింపుకోసం ప్రభుత్వ ప్రతినిధులను ఉత్తర చైనాకు గొనిపోవడానికి ఒక విమానాన్ని ప్రత్యేకంగా నాన్‌కింగ్ నగరంలోని విమానాశ్రయంలో సిద్ధంగా వుంచవలసినదిగా ఉత్తరువు చేశాడు.

ఈ సమయంలోనే నాన్‌కింగ్ విషయంలో ప్రత్యేకంగా శాంతిసంధి చేసుకొనడం విషయమై కమ్యూనిస్టులతో సంభాషించడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని చుషీన్‌కు పంపాలని ప్రజా రాజకీయ సలహాసంఘం యోచిస్తున్నదట.

ప్రజా రాజకీయ సలహాసంఘం కోమింగ్‌టాంగ్ పార్టీకి సలహాలిస్తూ వుంటుంది.

చుషీన్ నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 30 మైళ్ళ దూరంలో వుంది.

శాంతి రాయబారాలను ప్రారంభించడానికి పూర్వం కమ్యూనిస్టులు నాన్‌కింగ్‌ను వశపరచు కొనగోరుతున్నారని రాజధానిలోని ప్రభుత్వోద్యోగులు విశ్వసిస్తున్నారు.

నేటి మంత్రివర్గం సమావేశంలో కమ్యూనిస్టులతో శాంతి రాయబారాల విషయమై తీవ్రమైన చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంలోనే కోమింగ్‌టాంగ్ పార్టీ (ప్రభుత్వ పక్షం) లోని కన్సర్వేటివులు రాయబార ప్రయత్నాలను విరమించవలసినదిగా ప్రతిపాదించారు. అయితే మంత్రివర్గం ప్రధాని వాదాన్ని పూర్తిగా బలపరుస్తూ, శాంతి సంభాషణలకు అంగీకరించిన కమ్యూనిస్టులను వెంటనే సమావేశానికి స్థలం నిర్ణయిస్తూ, ప్రతినిధులను నియమించవలసిందని కోరింది.

ఒక వంక చైనీస్ మంత్రివర్గం కమ్యూనిస్టులతో రాయబారాల విషయమై సమాలోచనలు జరుపుతుండగా, మరొక ప్రక్క వేలకు వేలుగా చైనీస్ శరణార్థులు నాన్‌కింగ్‌కు అభిముఖంగా యాంగ్సీ ఉత్తరతీరంనుంచి వస్తున్నారు ...

కాశ్మీర్‌నుంచి కొండజాతి దుండగీండ్ర నిర్గమన ప్రారంభం: తమ ప్రోద్బల ఫలితమని పాకిస్తాన్ ప్రభుత్వ ప్రకటన

రావల్పిండి, జనవరి 26—

కాశ్మీర్‌పై దండెత్తివచ్చిన సరిహద్దు రాష్ట్ర దుండగీండ్రు స్వస్థలాలకు తిరిగి వెళ్లనారంభించారని అధికారరీత్యా ప్రకటించబడింది.

స్వగృహాలకు తిరిగి వెళ్ళవలసిందిగా సరిహద్దు రాష్ట్ర వాసులను ఒప్పించగలిగినామని, మొదటి జట్టు అప్పుడే బయలుదేరివెళుతూ నిన్న రావల్పిండి చేరిందని, వీరిలో అనేక వేలమంది సరిహద్దు రాష్ట్ర వాసులు కలరని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణను అమలు జరపడం పాకిస్తాన్ ఎంతగా చిత్తశుద్ధిని ప్రదర్శించిందనికే ఇట్టి చర్య తీసుకోబడిందనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

పరిస్థితులు వశించినట్లయితే, తాము తిరిగి ...

ఇండియా కోరినపక్షంలో ట్రూమన్ ప్రణాళిక ప్రకారం ఆర్థిక సహాయ లబ్ధి

—అమెరికా విదేశాంగ మంత్రి ప్రకటన

వాషింగ్టన్, జనవరి 26—

గతవారం ప్రెసిడెంట్ ట్రూమన్ వివరించిన ప్రపంచ పునరుద్ధరణ ప్రణాళిక ననుసరించి జాతీయాభివృద్ధికి ఆర్థికసహాయాన్ని కోరగలదేశాలలో ఇండియా కూడా కలదని విదేశాంగమంత్రి డీన్. అచిసన్ నేడు ప్రకటించాడు.

విదేశాంగ మంత్రిగా నియమించబడిన తరువాత డీన్ అచిసన్ పత్రికా విలేఖరులతో నేడే ప్రథమ సమావేశం జరిపాడు. దానిలో ఆయన ప్రశ్నలకు సమాధానమిస్తూ పేరు ఉదహరించిన దేశం ఇండియా మాత్రమే.

డీన్ అచిసన్ క్రింది ప్రకటన చేశాడు:—

"ప్రెసిడెంట్ ట్రూమన్ కార్యక్రమం ప్రకారం అమెరికన్ సహాయం పొందగల దేశాల పేర్లను ...

... శాస్త్రీయ, పారిశ్రామిక పద్ధతులపై పద్ధరించే నిమిత్తం కొత్తకార్యక్రమాన్ని అనుసరించడం."

చివరి అంశాన్ని ట్రూమన్ విశదపరుస్తూ ఇలా అన్నాడు:

"జీవన ప్రమాణాభివృద్ధి లక్ష్యంగా గల స్వాతంత్ర్య ప్రియులకోసం మనవేరే నిమిత్తం మనం సహాయపడాలి. అందుకై, టెక్నికల్‌గా మన సాధనసంపదలు వారికి లభ్యమయేటట్లు ...

"ఆసియా దేశాల జీవనప్రమాణం నూటికి రెండు వంతులు అభివృద్ధి అయినాగాని, వాటికి కావలసిన వస్తువులను అమెరికా 100 సంవత్సరాలవరకు పూర్తిగా సప్లయి చెయ్యాలి. అందుచేత, ఆసియా దేశాల జీవనప్రమాణం అభివృద్ధి కావడంపై అమెరికా దీర్ఘకాలిక సౌభాగ్యం ఆధారపడివుంది"

గాంధి జాతీయ స్మారక నిధి

రెండు కోట్లకుపైగా విరాళాలు

న్యూఢిల్లీ, జనవరి 26—

గాంధి జాతీయ స్మారకనిధి ఆర్థిక సహాయార్థుడు శ్రీ బ్రిజ్‌లాల్ నెహ్రూ నేడు ప్రకటనచేస్తూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి నిధికి మొత్తం రు. 2,14,21,422-8-6 వసూలు అయినవని తెలియజేశారు.

పాలస్తీనాపట్ల బెవిన్ నీతికి కామన్స్‌సభ ఆమోదం

ఆసియా మహాసభ ప్రాముఖ్యాన్ని బ్రిటన్ గుర్తించకపోవడం అవివేకం కాగలదని హెచ్చరిక

లండన్, జనవరి 27—

పాలస్తీనాపట్ల బ్రిటన్ అనుసరిస్తున్న విధానంగురించి నిన్న కామన్స్‌సభలో బెవిన్‌తో, చర్చిల్‌కు హోరాహోరిగా వాగ్యుద్ధం జరిగింది. బెవిన్ తన విధానాన్ని సమర్థించుకొంటూ గంటన్నరసేపు మాట్లాడి, కామన్‌వెల్త్ రాజ్యాల నుంచి, బ్రసెల్స్ ఒడంబడిక రాజ్యాలనుంచి ప్రత్యుత్తరాలు వచ్చేవరకు ఇజ్రాయల్‌ను బ్రిటన్ గుర్తించజాలదన్నాడు.

ఇండొనీసియా సమస్యపై ఢిల్లీలో జరిగిన ఆసియా రాజ్యాల సమావేశం ప్రసక్తి తెస్తూ, "ఢిల్లీ సమావేశం ప్రాముఖ్యాన్ని బ్రిటన్ నిర్లక్ష్యం చెయ్యడం మిక్కిలి అవివేకం కాగలదు" అని బెవిన్ ఉద్ఘాటించాడు.

(మిగతా 2 వ పేజీలో)

యాంగ్సీ రంగంలో యుద్ధ పరిస్థితి

నదిని దాటడానికి కమ్యూనిస్టుల యత్నం

నాన్‌కింగ్, జనవరి 28—

ఇటలీలో ఇండియా రాయబారి

రోమ్, జనవరి 28—

హాంగ్‌కాంగ్‌లో కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధాలు

బ్రిటిష్ అధికారుల చర్య

హాంగ్‌కాంగ్, జనవరి 27—

కంట్రోల్ యువాన్‌కు లీ సున్‌జెన్ సలహా

నాన్‌కింగ్, జనవరి 27—

నాన్‌కింగ్‌నుంచి నిర్గమనం

బ్రిటన్ యోచన

లండన్, జనవరి 28—

(మిగతా 2 వ పేజీలో)

ట్రూమన్ ప్రణాళిక

భద్రతాసంఘానికి సూచన

డచ్‌వారి ఆక్షేపణ

డచ్‌వారికి బ్రిటన్ అనుమతి

లండన్, జనవరి 25—

హాలెండ్, ఇండొనీసియాల మధ్య డచ్ ప్రయాణీకుల విమానాలు దిగి పెట్రోల్ నింపుకొనడానికి మారిషస్ విమానాశ్రయాలను ఉపయోగించుకొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం, నెదర్లాండ్స్ ప్రభుత్వానికి అనుమతించింది.

యుద్ధసన్నాహం: సోవియెట్ రష్యాపై ఆరోపణ

లండన్, జనవరి 28—

బెర్లిన్‌లోని సోవియట్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సోకోలోవస్కీ కార్యాలయంలో కొంత కాలం ఉద్యోగిగా పనిచేసి బ్రిటన్‌కు తప్పించుకు వచ్చిన లెఫ్టినెంటు కర్నల్ గ్రిగరీ టొకేవ్ నేటి రాత్రి ఇక్కడ బ్రిటిష్ పొలిటికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటు సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో తృతీయ ప్రపంచ సంగ్రామానికి విపులసన్నాహాలు చేస్తున్నదన్నాడు.

"1953 దాటకుండా రష్యా యాటంబాంబును తయారు చేసుకోగలదని తాను విశ్వసిస్తున్నా"నని ఇతడు అన్నాడు.

సోవియెట్ పొలిటికల్ బ్యూరో ఇప్పుడు అమెరికా, బ్రిటన్‌ల పేరుచెబితే ఒళ్ళు తెలియని ఆగ్రహావేశంతో విరుచుకపడేటంత విద్వేషాన్ని రష్యనులలో వ్యాప్తం చెయ్యడానికి బ్రహ్మాండమైన కృషి చేస్తున్నదనికూడా లెఫ్టినెంట్ టొకేవ్ అన్నాడు.

లేక్‌సక్సెస్, జనవరి 28—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణను పరిశీలించేందుకై మిలిటరీ పరిశీలకులను పంపడానికి అమెరికా, కెనడా, బెల్జియమ్, నార్వేలు సమ్మతించినవని వివరిస్తూ మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీ నేడొక ప్రకటన చేశాడు.

అమెరికానుంచి అప్పుడే 30 మంది సైనిక పరిశీలకులు న్యూఢిల్లీకి వెళ్ళినారని కెనడా అయిదారుగురిని, బెల్జియమ్ ఎనిమిదుగురిని, నార్వే యిద్దరిని పంపగలదనికూడా ఈ ప్రకటనలో మిత్రరాజ్యసమితి కార్యదర్శి వివరించాడు.

(యు. పి. ఐ.)

నిజాం శరణార్థుల సముద్ధరణ నిధి

పండిట్ నెహ్రూ విరాళం రు 50,000

హైదరాబాదు, జనవరి 21—

హైదరాబాదు మిలిటరీ గవర్నరు సేకరిస్తున్న శరణార్థుల సముద్ధరణ నిధికి ప్రధాని పండిట్ నెహ్రూ రు 50,000 విరాళం ఇచ్చారు. ఈ నిధికి ఇంతవరకు రు 99,597-14-0 సేకరించబడింది.

కాంగ్రెస్ వాదుల శవాలు

హైదరాబాదు, జనవరి 26—

అదిలాబాదు జిల్లా నిమాంచెర్లలోని ఇనుము ఫ్యాక్టరీ ఆవరణలోని కందకంలో రెండు శవాలు పట్టుబడినవి. ఇవి బహుశా కాంగ్రెసు వర్కర్లవి అనే అనుమానం కలుగుతున్నదని జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ద్వారా తెలుస్తున్నది.

ఈ రెండు శవాలమీద తుపాకీగుండ్లు వున్న వట. వీటిని ఆకందకంలో ఎవరో పాతిపెట్టారు. వారి చేతులకు కాళ్ళకూడా కట్టబడి వున్నవి.

నిజాంపై పోలీసు చర్యలకు ముందుగా జరిగిన ఇలాంటి హత్యలనుగురించి అధికారులు దర్యాప్తు చేస్తూ నిజాం సైనికులలో ఒక కెప్టెన్‌తో సహా ముగ్గురిని అరెస్టు చేశారు ఇంకా దర్యాప్తు జరుగు తున్నది.

నిజాం రైల్వేలో సమ్మె

హైదరాబాద్, జనవరి 26—

సికిందరాబాదు సమీపంలోని లాల్ గుండాలోని నిజాం రైల్వే వర్క్సుషాపు కార్మికులు 4,500 మంది నేటి ఉదయంనుంచి సమ్మెచేస్తున్నారు. ఇక్కడ పనిచేసే ఒక ఇంజనీర్‌ను అధికారులు తొలగించారు. ఆయనను తిరిగి పనిలో తీసుకో వాలని వీరు కోరుతున్నారు.

బెజవాడ—వాడిసెక్షన్‌లో సికిందరాబాదు-వాడీలమధ్య రైళ్ళు రాకపోకలు ఆగిపోయినవి. బెజవాడనుంచి వాడికి వచ్చేవారు, వాడినుంచి బెజవాడ ప్రాంతానికి వెళ్ళేవారు సికిందరాబాదు ప్రాంతాలలో ఆగిపోయారు.

మద్రాసు ఎక్స్‌ప్రెస్‌రైలు నేటి సాయంకాలం ఇక్కడికి వచ్చింది ఇంజను మార్పులేకుండానే బొంబాయి బయలుదేరివెళ్ళింది. ఈ బండిని ఆపి వేయాలని సమ్మెదారులుచేసిన ప్రయత్నం ఫలించ లేదు.

కో ఆపరేటివ్ స్టోర్సులో చోరీ

మదనపల్లి, జనవరి 25—

వాయల్పాడులోని హోల్‌సేల్ కో-ఆపరేటివ్ స్టోర్సులో సుమారు రూ 23,000/-లు దొంగ తనం జరిగినట్లు తెలుస్తున్నది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 28 శుక్రవారం

అమెరికా సహాయం

ప్రపంచ పునర్నిర్మాణం విషయమై ప్రెసిడెంట్ ట్రూమన్ శ్రద్ధాశక్తులను చూపుతున్నాడు. ఈ శ్రద్ధాసక్తులు స్వార్థరహితమైనవి కావు.

స్వార్థం ధరించగల రూపాలు బహుళం.

తక్షణ ప్రయోజనాలను కాంక్షించే స్వార్థ మొకటి.

దీర్ఘకాలిక ప్రయోజనాలను లక్షిం చేది మరొకటి.

అన్యులకు అపకారం చెయ్యడం ద్వారా స్వప్రయోజనాలను సాధించ గోరే స్వార్థం ఇంకొకటి.

ఇతరులకు మేలు చేస్తూనే స్వలాభాన్ని పదిలపరచుకోగలిగేది వేరొకటి.

ఇంతేకాక, మరెన్ని రూపాలనైనా స్వార్థం ధరించగలదు.

స్వార్థాన్ని—అది కేవలం స్వార్థమైనంతమాత్రాన — ఖండించ నవసరం లేదు.

ఉదాహరణకు, పరార్థాన్ని సాధిస్తూనే స్వలాభాన్ని పదిలపరచుకొనగల స్వార్థాన్ని ఖండించదగదు గదా?

ప్రపంచాభివృద్ధికి ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదిస్తున్న ప్రణాళిక ఇట్టి స్వార్థ ప్రేరితమైనదైతే, దాన్ని విమర్శించరాదు సరిగదా, పూర్తిగా సమర్థించాలి.

శాంతివలె సుఖితం కూడా అవిభాజ్యమైన పరిణతికి ప్రపంచం వచ్చింది. ఎక్కడ యుద్ధం ప్రారంభమైనా ప్రపంచం మొత్తానికి అది వ్యాపించగల ప్రమాదం నేడున్నట్టే, ఎక్కడ ఆర్థికమాంద్యం పొడసూపినా అది ప్రపంచ పరివ్యాప్తం కాగల ప్రమాదం సయితం నేడు కలదు.

దుష్టపరిణామాలవలె, సత్పరిణామాలుకూడా ఈనాడు ప్రపంచ పరివ్యాప్తమైనవే.

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ ప్రపంచ శాంతికి దోహదమివ్వగలదని సర్వత్రా వెల్లడించబడిన సంతృప్తికి కారణమిదే.

అమెరికాలో ఎక్కువ పంట పండితే, యూరప్ సంతోషించడానికి సయితం కారణ మిదే.

ప్రెసిడెంట్ ట్రూమన్ తన ప్రపంచ పునరుద్ధరణ ప్రణాళికను ప్రకటిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నాడు కూడా.

ఆసియా దేశాల జీవన ప్రమాణం నూటికి రెండువంతుల చొప్పున పెరిగినప్పటికీ, అమెరికన్ ఫ్యాక్టరీలకు పరినూరేళ్లవరకు గుక్కతిరగనంతటి పని కలుగుతుందని ఆయన చెప్పాడు. అందువల్ల ప్రపంచ పునరుద్ధరణ కృషి అమెరికాకే క్షేమకరమని ఆయన వివరించాడు.

ప్రెసిడెంట్ ప్రణాళిక కేవలం ఈ విధమైన స్వార్థంతో మాత్రమే కూడినదైతే, దాని ప్రకారం తనకు లభించగల సర్వసహాయాన్ని ఇండియా పొందవలసిందే.

కాని, అమెరికన్ ఆర్థిక సహాయం అనేక దేశాలలో స్థానిక రాజకీయ వ్యవస్థలో జోక్యంగా పరిణమిస్తున్నది.

గ్రీస్‌లో రాజరికవాదులకు అమెరికా ఆర్థిక సహాయం ప్రాణం పోసింది. టర్కీలో సోవియెట్ వ్యతిరేకవాదులకు అది బలాన్ని కూర్చింది. చైనాలో అంతర్యుద్ధం పొడిగింపుకు అది తోడ్పడింది. మొత్తంమీద అది బ్రిటిష్, ఫ్రెంచి, డచ్, బెల్జియన్ ఇంపీరియలిస్టు వ్యవస్థలకు "సంజీవ"గా పరిణమిస్తున్నది కూడా.

ఇండియాకు ప్రెసిడెంట్ ట్రూమన్ వాగ్దానం చేస్తున్న ఆర్థిక సహాయం స్వరూపం సయితం ఇట్టిదైన పక్షంలో దాన్ని విషతుల్యంగా మనం పరిగణించాలి.

అమెరికా మనకు అప్పుపెట్టవచ్చు: మనవద్దనుంచి న్యాయమైన వడ్డీని పుచ్చుకోవచ్చు.

అది మనకు యంత్రపరికరాలను పంపించవచ్చు: వాటి మూల్యంకింద మనవద్దగల ముడిపస్తువులలో తనకు కావలసినవాటిని దిగుమతి చేసుకోవచ్చు.

అది మనకు తోడ్పడ్డానికి తన ఇంజనీయర్లను, మెకానిక్కులను, ఇతర ప్రత్యేక ప్రవీణులను పంపించవచ్చు: అందుకు కూడా ధన, వస్తు రూపాలలో తగు ప్రతిఫలాన్ని అడగవచ్చు.

అంతేకాని, మన రాజకీయాలలో ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ఎంతమాత్రం జోక్యాన్ని కలిగించుకోరాదు.

ఏమైనా, అమెరికన్ సహాయం అనేక దేశాలలో ధరించిన—ధరిస్తున్న—దుష్టస్వరూపం దృష్ట్యా, దాన్ని పరిగ్రహించడానికిపూర్వం గట్టి హామీలను పుచ్చుకొనక తప్పదు.

సింగపూర్‌లో భారతీయులపై ముట్టడి

బారకాసుల ప్రాంతంలో సంఘర్షణ

నాలుగు ఇళ్లు అగ్నిదగ్ధం

సింగపూర్, జనవరి 26—

సింగపూర్‌లోని అలెగ్జాండా బారకాసుల ప్రాంతంలో 100 గురు మలే సైనికులు నేటి రాత్రి దుండగాలకు పూనుకొని నాలుగు భారతీయుల గృహాలను అగ్నిదగ్ధంచేశారు.

పెక్కుమంది అగ్ని సమావకదళం పనివారు ఒక యూరోపియన్ వహా ఆసుపత్రికి చేర్చబడి నారు.

ఒక మలే స్త్రీ విషయంలో వచ్చిన వివాదమే ఈ సంఘర్షణకు కారణమట.

ఈ సందర్భంలో మరే వివరాలు తెలియ లేదు.

మలయా పరిస్థితి ఇప్పుడు నయం

సర్ హ్యూ లాయిడ్ ప్రకటన

కొలంబో, జనవరి 26—

దూరప్రాచ్య రంగంలోని బ్రిటిష్ విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ హ్యూలాయిడ్ నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ ఇలా అన్నాడు.

"మూడునెలలక్రితం మలయాలో విప్లవాల పరిస్థితి తెరిపిన పడదంకంటె క్లిష్టమౌతున్నదని అన్నాను ఇప్పుడు, చాలమటుకు తెరిపిన పడ్డదని మనకృషి విశేషంగా ఫలించిందనీ చెప్పగలుగుతున్నాను."

"కమ్యూనిస్టు విప్లవకారుల దౌర్జన్య చర్యలను ఇక సమాప్తినొందించడం రోజులమాట అని కూడా సర్ హ్యూలాయిడ్ అన్నాడు.

మరి 6,35,000 పౌనుల వ్యయం

లండన్, జనవరి 26—

మలయాలో బ్రిటిష్ సైనిక, నౌకా, విమాన దళాలు జరుపుతున్న చర్యల ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వానికి గత డిసెంబర్ 31 వ తేదీనాటికి మరి 6,35,000 పౌనుల వ్యయమయిందని కామన్సు సభలో రక్షణశాఖా మంత్రి మిస్టర్ ఏ. వి. అలెగ్జాండర్ నేడు అన్నాడు.

పండిట్ నెహ్రూతో సర్దార్ బుధసింగ్ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 26—

మలయా ఇండియన్ కాంగ్రెసు అధ్యక్షుడు సర్దార్ బుధసింగ్ ఇండియాలో పర్యటన సాగిస్తున్న సందర్భంలో నేడు ఇక్కడ పండిట్ నెహ్రూను కలుసుకొని మలయాలోని భారతీయుల స్థితిగతులను గురించి వివరించాడు.

జయప్రకాశ్ నారాయణకు ఆహ్వానం

సర్దార్ బుధసింగ్ శ్రీ జయప్రకాశ్‌నారాయణను కలుసుకొని, మలయాకు రావలసిందని కోరాడు. కొన్ని నెలలలో జావాకు వచ్చినపుడు అక్కడనుంచి మలయాకు వస్తానని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వాగ్దానంచేశాడు.

సర్దార్ బుధసింగ్ రేపు మదరాసుకు బయలుదేరి వెళుతున్నాడు.

హిందుస్థానీ షార్ట్‌హాండ్

న్యూఢిల్లీ, జనవరి 26—

హిందుస్థానీ షార్ట్‌హాండ్, హిందీటైప్ రైటర్ల విషయమై సమాలోచనకై రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడు ఒక సంఘాన్ని నియమించివున్నాడు. ఆ సంఘంవారు ఈ సందర్భంలో హిందుస్థానీ షార్ట్‌హాండ్, టైప్‌రైటర్లు, తంతివార్తల పంపకంలో వాడదగు కోడ్‌మున్నగు విషయాలను గురించి నివేదికను సమర్పించుకున్నారు రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుని కార్యాలయంవారు ప్రకటించారు.

1వ పేజీ తరువాయి

బెవిన్ విధాన సమర్థన

"పాలస్తీనాపట్ల బ్రిటిష్ విధానాన్ని విదేశాంగ మంత్రి ఆశ్చర్యకరమైన అవకతవకలు" చేస్తున్నందుకు కన్సర్వేటివ్ పార్టీవారు ఈ విధానానికి వ్యతిరేకంగా వోటు చెయ్యగలరు. ఇజ్రాయల్‌ను బ్రిటన్ గుర్తించ వలసివుంది. దానిని చాలాకాలం ఆలస్యం చెయ్యరాదు."

బెవిన్ వివరణ

పాలస్తీనాపట్ల, మధ్యప్రాచ్యంపట్ల బ్రిటిష్ విధానాన్ని గురించి బెవిన్ చర్చలను ప్రారంభిస్తూ యిలా అన్నాడు:

"మధ్యప్రాచ్యం భద్రతనేమి, సుస్థిరత్వాన్నేమి కాపాడవలసిన బాధ్యత బ్రిటన్‌పై వుంది. మధ్యప్రాచ్యంలో బ్రిటనుకు ప్రయోజనాలు కలవు.

"ఈ బాధ్యతలను నిర్వర్తించడానికే మనం బుద్ధిపూర్వకంగా అనుసరిస్తున్న విధానంలోని ఉద్దేశం.

"పాలస్తీనాలో వివాదపడుతున్న అరబ్బులనుగురించి, యూదీయుల గురించి భద్రతాసంఘం చేస్తున్న తీర్మానాలను మనం సదా బలపరుస్తూనే వున్నాము.

"ఈ విధంగా బ్రిటన్ అనుసరిస్తున్న విధానం నుంచి అంగుళమైనా మనం వెనుదీయ బోవడం లేదు

"ఈ సమస్యలను గురించి కూలంకషజ్ఞానం కలవారందరు మన విధానాన్ని బలపరచగలరని నా విశ్వాసం."

పిమ్మట, మధ్యప్రాచ్యంపట, ముఖ్యంగా పాలస్తీనాపట్ల బ్రిటన్ అనుసరిస్తున్న విధానం గురించి 1919 నుంచి 1945 వరకు ఎన్నడు ఏకాభిప్రాయంలేదని బెవిన్ వివరించి యిలా అన్నాడు:

పాలస్తీనా విషయంలో మనం సదా ఒకే సమయంలో రెండు ప్రమాదకరమైన పద్ధతులను అనుసరిస్తున్నామని నాకు అనిపిస్తున్నది. అయితే, ఆదేసమయంలో ఈరెండు పద్ధతులను సమన్వయపరుచుకుంటున్నాము కూడా.

"ఒకసారి యూదులను, ఒకసారి అరబ్బులను బలపరుస్తూ అన్నిపక్షలవారు ఉపన్యాసాలు చేస్తూ వచ్చారు. వీరు చేసేప్రతిపాదనలలో చాలాభాగం మన విధ్యుక్త ధర్మానికి సరిపడనట్టివి.

"కామన్సుసభలోగాని ఇతర చోట్లగాని నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు చెయ్యబడితే వాటిని యోచించడానికి ఇష్టపడుతూనే వున్నాను. కాని నన్ను మాత్రమే కాకుండా, బ్రిటిష్ ప్రజలనే విమర్శిస్తూ, ఆక్షేపిస్తూ అబద్ధాలను, అర్ధసత్యాల్ని, అనంగత విషయాల్ని ప్రకటించడం మాత్రమే నాకు కానవస్తున్నది.

"మధ్య ప్రాచ్యం ఆర్థికాభివృద్ధికి, దాని భద్రతకు అనుగుణమైన ప్రధాన విధానాన్ని మనము, అమెరికా చాలాకాలం అనుసరిస్తూ వచ్చాము.

"మధ్యప్రాచ్యం అంతరంగిక కలహాలవల్ల నేమి, ప్రపంచరాజ్యాల మధ్య వైరుధ్యాలవల్లనేమి అది మరొక బాల్కన్ ప్రాంతంవలె ఛిన్నాభిన్నం కాగల ప్రమాదం వుంది.

"అందుచేత, ఈ విధంగా జరగకుండా మన వంతు పాత్రను మనం వహిస్తున్నాము"

పిమ్మట, ఇతరదేశాల ఆర్థిక, సాంఘికాభివృద్ధికై అమెరికా సహాయపడదలచినట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన ప్రకటనను ప్రశంసించి, మధ్యప్రాచ్యం అభివృద్ధికై అమెరికాతో బ్రిటన్ అన్ని విధాలా సహకరించాలన్నాడు.

పిమ్మట యిలా అన్నాడు:

"మధ్య ప్రాచ్యానికి ఉత్తరానగల టర్కీ, గ్రీసులకు మనం, అమెరికా చేస్తున్న సహాయం, మధ్యప్రాచ్య భద్రతకు ఉపకరించగలదు."

ఆసియా రాజ్యాలతో మైత్రి

ఆసియా రాజ్యాల ప్రసక్తితెచ్చి బెవిన్ ఇలా అన్నాడు:

"శక్తివంతమైన ముస్లింరాజ్యం పాకిస్థాన్‌కు మధ్య ప్రాచ్యంపట్ల విశేష శ్రద్ధకలదు.

"ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆసియా రాజ్యాల సమావేశం మిక్కిలి ప్రాముఖ్యంకలది.

"ఆసియా ప్రజలతో మైత్రిని కాపాడుకోగలమని మనవిశ్వాసం. కాని, ఢిల్లీసమావేశంలో ప్రాతినిధ్యం వహించిన రాజ్యాలనుబట్టి, బర్మా మొదలుకొని టర్కీ, ఈజిప్టువరకు ఆసియా ఖండమేనని మనం గుర్తించి తీరాలి"

బాల్ఫర్ ప్రణాళికలో అసందిగ్ధత

పాలస్తీనా సమస్యకు బ్రిటన్ కారణంకాదని వక్కాణిస్తూ బెవిన్ యిలా అన్నాడు:

"బాల్ఫర్ ప్రణాళిక అరబ్బులకు, యూదులకు కూడా ఒకే వాగ్దానం చేసింది. అందువల్ల ఇప్పుడు చిక్కు సమస్య ఏర్పడినదంటే, ఆనాటి రాజకీయవేత్తలు ఈ సమస్యను నిర్భయంగా, నిక్కాగమాటంగా, శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నించలేదన్నమాట. ఈవిధంగా చేయనందువలన వారు భావి సంతతివారికి ఎట్టి ప్రయోజనం కలిగించలేకపోయారన్నమాట.

"మిస్టర్ చర్చిల్ 1922 లో కాలనీలశాఖ మంత్రిగా వున్నాడు. ఆయన బుద్ధిసూక్ష్మతను నేను మెచ్చుకుంటానుగాని. పరిష్కారమార్గం కానరాని ఈ సమస్యను ఆతడుకూడా ఎదుర్కోవలసి వచ్చినదని అంతే కాదనగలడా?"

"మూడున్నర సంవత్సరాలుగా పాలస్తీనా సమస్యను కార్మిక ప్రభుత్వం పరిష్కరించలేకపోయిందని ముఖ్యంగా విమర్శిస్తున్నారు. దానినే ఇదివరలో అనేకులు విచారణ సంఘాలద్వారా, ఇతర మార్గాలద్వారా పరిష్కరించడానికి ప్రయత్నించి విఫలులైనారు."

ఇజ్రాయల్ ప్రభుత్వం ఏర్పడినదనీ, దానికి అవకాశం చెయ్యాలని బ్రిటన్ ఎటి చర్య తీసుకోలేదనీ, అరబ్బుల వాదంకూడా యోచించగినదనీ బెవిన్ చెప్పాడు. గత యుద్ధంలో అరబ్బులు బ్రిటన్‌కు సహాయపడ్డారనీ, తన మిత్రులను బ్రిటన్ ఎన్నడు మోసగించడం ఎరగదనీ కూడా అన్నాడు.

పిమ్మట ట్రాన్సు జోర్డాన్ ప్రసక్తితెచ్చి యిలా అన్నాడు:

"తనకు సహాయంగా ఒక సైన్యాన్ని పంపవలసిందనీ, ఆయుధాలను పంపవలసిందనీ బ్రిటన్‌ను ట్రాన్సుజోర్డాన్ కోరింది. ఉభయ దేశాల ఒడంబడిక ననుసరించి ఆకాబాకు సైనికదళాన్ని పంపించాము. కాని, మిత్రరాజ్య సమితి ఉత్తరువు ననుసరించి ఆయుధాలను పంపలేదు"

పాలస్తీనాకు చెకోస్లోవాకియా నుంచి ఆయుధాలు అందుతున్నాయని బెవిన్ ఆరోపించాడు.

పాలస్తీనాలో తిరిగి సంఘర్షణలు విజృంభిస్తే పాలస్తీనా పరిష్కారావకాశాలు హరించిపోవడం మాత్రమేకాక, మధ్య ప్రాచ్యానికే ఉపద్రవంకలుగగలదన్నాడు.

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించడం సమస్య

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించడం సమస్య గురించి బెవిన్ ఇలా అన్నాడు:

"ఇజ్రాయలీను గుర్తించడం గురించి రెండు అగ్రరాజ్యాల మధ్య ఇదివరలో పోటీ యేర్పడ్డది అయితే, ఇదిసముచితం కాదనుకుంటాను. ఏ ప్రభుత్వాన్నయినా బ్రిటన్ గుర్తించితే దానికి కొంత విలువకలదు. అందుచేత ఒక ప్రభుత్వాన్ని గుర్తించడాన్ని బ్రిటన్ స్వల్ప విషయంగా భావించదు. ఒకదేశం ఎల్లలు స్థిరపడినదే మనం దానిని గుర్తించగలము.

"ఇజ్రాయల్ రాజ్యాన్ని బ్రిటన్ గుర్తించలేదు ఇతర ప్రభుత్వాలు ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించినవిగాని, రాజ్యాన్నికాదు ఇజ్రాయల్ రాజ్యం సరిహద్దుల ప్రసక్తిని అవి విడిచిపెట్టాయి

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించడానికి అనువగు సమయంగురించి బ్రిటన్ యోచిస్తున్న దన్నాడు.

బెవిన్ తన ఉపన్యాసాన్ని ముగిస్తూ, బ్రిటన్‌కు, ప్రపంచానికి అత్యంత ముఖ్యప్రాంతమైన మధ్య ప్రాచ్యం ఆర్థిక, సాంఘికాభివృద్ధి క్షేమి, స్వాతంత్ర్యం, భద్రతలకేమి బ్రిటిష్ ప్రభుత్వం సర్వవిధాలా యత్నించగలదన్నాడు.

బ్రిటిష్ కార్మికపక్షం సమావేశంలో తీవ్ర వాదోపవాదాలు

లండన్, జనవరి 26—

నేడు పార్లమెంటరీ కార్మికపక్షం ప్రయివేటు సమావేశం జరుగగా విదేశాంగమంత్రి బెవిన్ తనపాలస్తీనా విధానంగురించి తీవ్రంగా వాదించి, తనపై విమర్శలు చేస్తున్న కార్మికపక్ష సభ్యులకు గట్టిగా ప్రత్యుత్తరమిచ్చారు.

కార్మికపక్షం సభ్యులు 390 మందిలో మైనారిటీపక్షంగావున్న విమర్శకులు కూడా తీవ్రంగా బెవిన్‌కు ప్రత్యుత్తర మిచ్చారు.

మైనారిటీ వర్గానికి రిచర్డ్ క్రాస్మన్ నాయకత్వం వహించి, బెవిన్‌ను సవాలుచేస్తూ యిచ్చిన ఉపన్యాసం పరి పరి అభిప్రాయాలు కలిగించింది

ప్యాం సమావేశం చర్చలు హోరాహోరీగా జరిగినట్లు తెలుస్తున్నది.

మైనారిటీ వర్గంవారు బెవిన్‌ను గట్టిగా విమర్శించిన ఫలితంగా మిగిలిన అన్నివర్గాలవారు బెవిన్ విధానాన్ని బలపరచడం జరిగింది.

ఇండో-చైనాకు బావోడై ప్రయాణం

మార్చి 15 వ తేదిలోగా తెలిపోగలదట

ఫ్రెంచి విదేశ భూభాగ శాఖామంత్రి ప్రకటన

పారిస్, జనవరి 26—

మాజీ అన్నాం చక్రవర్తి బావోడై వియత్నాముకు తిరిగి వెళ్ళడం సమస్య మార్చి 15 వ తేదీ వగైరా అనుకూలంగా పరిష్కారం కాగలదనే తాను నమ్ముతున్నానని ఫ్రెంచి వలస శాఖ మంత్రి ముష్యూర్ పాల్‌కోస్-ఫ్లోరెట్ ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీకి చెందిన విదేశ భూభాగాల సంఘ సమావేశంలో నేడు అన్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వానికి బావోడైకి మధ్య నడిచిన సంభాషణలను గురించి ఇతడు వివరించలేదు.

ఇండోచైనాలోని సైన్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం యోచిస్తుదా అన్న ప్రశ్నకు అక్కడ ఇప్పుడున్న 1,08,000 మంది సైనికులను అట్టే పెడతామని ముష్యూర్ కోస్-ఫ్లోరెట్ అన్నాడు.

హైకమిషనర్ ఆశాభావం

పారిస్, జనవరి 26—

ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ ముష్యూర్ లియోన్ పిగ్నాన్ నేటి మధ్యాహ్నం ఇక్కడనుంచి సైగాన్‌కు బయలుదేరి వెళ్ళాడు.

వియత్నాం రిపబ్లిక్ - ఫ్రాన్సుతో తనకుగల సంబంధబాంధవ్యాల విషయంలో అవసరమైన నిర్ణయాలు చేసుకొనడానికి వీలైనంత కృషి నేను పారిస్‌లో వున్నరోజులలో చేశాననే అనుకుంటున్నానని ఇతడు ప్రయాణానికి ముందు అన్నాడు.

ప్రాచ్యరాజ్యాల నాయకత్వం

ఏక్షణంలోనైనా ఇండియా వహించగలదు

చైనీస్ పత్రికల విస్పష్టప్రకటన

షాంగ్‌హై, జనవరి 26—

ఇండొనేసియా విషయంలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ స్వయంగా పూనుకొని, జరిపించిన ఆసియారాజ్యాల సభపై కోమింగ్‌టాంగ్ పార్టీ యాజమాన్యంలోని చైనీసుపత్రికలు నేడు వ్యాఖ్యానిస్తూ, పూర్వార్ధగోళంలోని రాజ్యాలకు ఇదివరలో జపాన్ వహించిన నాయకత్వాన్ని ఇండియా ఇక ఏరోజునైనా ఆక్రమించుకొనడానికి దోహదమిచ్చే సంఘటనలు జరుగుతున్నవని అన్నవి.

"పాలస్తీనాను తగలేస్తున్నారు": చర్చిల్ ఆక్రోశం

లండన్, జనవరి 26—

పాలస్తీనా సమస్యను "తగలేస్తు"న్నారని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్‌ను ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ చర్చిల్ విమర్శించాడు.

విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ ఉపన్యాసం పూర్తికాగానే, మిస్టర్ చర్చిల్ లేచి మాట్లాడుతూ మిస్టర్ బెవిన్ అనుసరిస్తున్న విధానాన్ని మొత్తంమీదప్రతిపక్షం సమర్థించినమాట వాస్తవమేనని, ఆవిధంగా ఇప్పటికి ప్రతిపక్షం సమర్థిస్తూనే వున్నదని అన్నాడు.

మిస్టర్ బెవిన్ విధానాన్ని మొత్తంమీద ప్రతిపక్షం సమర్థిస్తూ వుండడంచేతనే పాలస్తీనా సమస్యను ఆయన తగలేస్తూవుంటే చూస్తూ తాము పూరుకోలేక పోతున్నామని వివరిస్తూ మిస్టర్ చర్చిల్ ఇలా అన్నాడు:

"పాలస్తీనాపట్ల బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని పార్లమెంటులో విమర్శించడమే కాక, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వోటుకియ్యగోరే మావిధిని మేము ఎన్నుకుంటున్నట్టే కాగలదు."

"ఈ విషయమై వివరించే సందర్భంలో ఇంతగా ఆత్మవిశ్వాసాన్ని గురించి పదేపదే వక్కాణించిన వ్యక్తి, అనగా తాను అనుసరించే విధానం సక్రమమైనదని కాలమే నిర్ణయించగలదన్న ధీమాతో వ్యవహరించిన వ్యక్తి మిస్టర్ బెవిన్‌ను మించినవారు లేరు తరవాత జరిగిన సంఘటనల ద్వారా ఇంతగా తప్పుచేసినట్లు రుజువైన వ్యక్తి బెవిన్‌ను మించినవారు మరొకరు లేరుకూడా.

"పాలస్తీనా సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించడానికి వున్న అవకాశాలన్నీ ద్వితీయ ప్రపంచ సంగ్రామం పూర్తికాగానే త్రోసి పుచ్చబడినవి.

"పాలస్తీనా విషయంలో, బ్రిటిష్ ప్రభుత్వం కాలానుగుణంగా వ్యవహరించ లేకపోతున్నదని ఆనేకసార్లు రుజువైంది, అసలు పాలస్తీనా సమస్యను విదేశాంగమంత్రి సరిగా అర్థం చేసుకొన లేదేమోనని నా అనుమానం.

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని బెవిన్ గుర్తించక తప్పదని, ఇక ఎంతోకాలం ఈ విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం తాత్సారం చేయలేదని నా విశ్వాసం. పాలస్తీనా యూదులపట్ల విదేశాంగ మంత్రికి ఎందుకో మాత్సర్యం వున్నదనీ కూడా నా అనుమానం.

ట్రాన్సుజోర్డాన్‌లో వున్న ఒడంబడికలద్వారా దావివిషయంలో జోక్యంకలిగించుకోకుండా బ్రిటన్ వుండజాలదని తానామోదించ గలనని వివరిస్తూ, భారత సంస్థానాధిపతులతో, ప్రత్యేకంగా నిజాం నవాబుతో లగడప్రభుత్వం చేసుకున్న ఒడంబడికల వలెనే వీటినికూడా అధిక్షేపం చేయరాదని హెచ్చరించాడు.

అక్కడకు సైనికదళాలన్ను పంపించడానికి జరిగిన నిర్ణయాన్ని హర్షిస్తూ పాలస్తీనా సమస్యను మిత్రరాజ్య సమితి పరిష్కరించేవరకు అక్కడ బ్రిటిష్ సేనలు వుండి తీరాలని అన్నాడు.

తదనంతరం అరబ్ శరణార్థుల సమస్యను గురించి ముచ్చటిస్తూ పాలస్తీనా పోరాటం విరమించబడినీ, ఏదో ఒక రకంగా విభజన జరిగితే శరణార్థులకు పునరావాసం సల్పించడం కష్టంకాదని అన్నాడు.

తన ప్రసంగాన్ని పూర్తిచేస్తూ ప్రస్తుతం బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అవహేళనకి పాలయినదని దానితో ప్రతిపక్షానికి ఎంతమాత్రం సంబంధం వుండరాదని అన్నాడు.

మిస్టర్ చర్చిల్ మాట్లాడినపిమ్మట మరికొందరు సభ్యులుకూడా మాట్లాడారు.

చెన్నపురి బస్సు కార్మికుల సమ్మె

పూచీకత్తు తీసుకొని కార్మిక నాయకుల విడుదలకు ఉత్తరువు

మద్రాసు, జనవరి 27—

చెన్నపురి మోటారు రవాణా కార్మికుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కార్యదర్శి సహాయ కార్యదర్శి శ్రీ ఎమ్ సీతారాం నాయుడు, శ్రీ వి రంగనాథన్, శ్రీ టి. శంకరన్, మరిముగ్గురిని. పూచీకత్తులు తీసుకొని విడుదల చేయాలికి ఉత్తరువులు జారీచేయబడినవి. కాని పూచీకత్తు మొత్తాలు ఇంకా చెల్లింపబడలేదు.

సమ్మె కొనసాగించడానికి ఇంక ఎటువంటి ప్రోత్సాహం చేయమని, న్యాయశాస్త్ర విరుద్ధంగా వ్యవహరించమనీ వీరు వ్రాతమూలకంగా వ్రాసి ఇవ్వాలనికూడా ఉత్తరువు చేయబడింది.

మద్రాసు మంత్రివర్గ సమావేశం

బడ్జెట్ ప్రతిపాదనలుగురించి చర్చ

మద్రాసు, జనవరి 27—

మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి రామస్వామి రెడ్డియార్ అధ్యక్షతను మద్రాసు మంత్రులు నేడు సమావేశమై, రానున్నసంవత్సరపు బడ్జెటు ప్రతిపాదనలను గురించి చర్చించారు

తాజా వార్తలు

పీపింగ్, జనవరి 26—

చైనీస్ కమ్యూనిస్టుసైన్యాలు పెద్దపెట్టున కదలి వస్తున్నందును పీపింగ్‌ను అవి పూర్తిగా ఆక్రమించుకొంటున్నట్లు తోస్తున్నదని అమెరికా యునైటెడ్‌ప్రెస్ విలేఖరి తెలుపుతున్నారు.

"త్వరలోనే భోపాల్ సమస్య పరిష్కారంకాగలదు"

శ్రీ వి. పి. మీనన్ ఉద్ఘాటన

భోపాల్, జనవరి 26—

భోపాల్ నవాబ్‌తోను, భోపాల్ ప్రధానితోను సంప్రతింపులు జరుపుతున్న ఇండియా ప్రభుత్వం స్టేట్‌శాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భోపాల్ సమస్య న్యాయమైనరీతిని త్వరలోనే పరిష్కారం కాగలదని అన్నారు సంస్థానంలో ప్రస్తుతం సాగుతున్న శాసనోల్లంఘనోద్యమం అర్థరహితమనీ, అనవసరమనీ తాను అభిప్రాయపడుతున్నట్లుకూడా ఆయన వక్కాణించారు.

తాను నవాబ్‌తో జరిపిన మంతనాలు సుహృద్భావ పూర్వకంగా కొనసాగినవనీ, భోపాల్ సమస్య సముచితమైన విధంగా పరిష్కరించబడగలదని తాను ఆశిస్తున్ననీకూడా ఆయన అన్నారు.

ఏతీరున ఈ సంభాషణలు కొనసాగుతున్నవో, వీటిసర్వవిధానంగా ఎక్కిరి చెయ్యబడినవో చెప్పడానికి శ్రీ మీనన్ నిరాకరించారు.

భోపాల్ నవాబ్, ప్రజల ప్రధాని — ఉభయులు తమ స్వార్థకులు. దేశశ్రేయస్సునే అధికంగా భావించి కృషి చేస్తున్నారని అందువల్లనే ఈ సంస్థానంలో కథ సాఫీగా చాలా సులభంగా నెరవేరునని ఆయన అన్నారు.

"ఈవిషయమై కర్తవ్యరీతినే అధికారరీత్యా ప్రకటన చేయగలరా?" అన్న ప్రశ్నకు జవాబు చెపుతూ, ఆ విషయమై ప్రస్తుతం ఆనేమీ చెప్పజాలననీ, పరిస్థితిని బట్టి ముందు పటేల్ ఎపుడు తెలియజేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మీనన్ నేటిసాయంత్రం ఢిల్లీ వెళ్లారు.

"ఆందోళనను విరమించండి"

స్టేట్‌శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 27—

ఇండియా ప్రభుత్వం స్టేట్‌శాఖ సలహాదారు శ్రీ వి. పి మీనన్ భోపాల్ సంస్థానం వెళ్ళి నవాబ్‌తో, సంప్రతింపులు జరిపి వచ్చాడనీ, ఈ మంతనాలు తృప్తికరంగా కొనసాగినవనీ స్టేట్‌శాఖ నేడొక ప్రకటన చేసింది.

రాయబారాల ద్వారా, చర్చలద్వారా వివాదాంశాలన్నీ న్యాయమైన, సంతృప్తికరమైన రీతిని పరిష్కారం కాగలవని ఆశించదగ్గునవీ, అందువల్ల సంస్థానంలో ఇకముందు ఆందోళన జరగరాదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదనీ కూడా ఈప్రకటనలో తెలుపబడింది.

సంస్థానంలోని ప్రస్తుత పరిస్థితిని నవాబ్, స్టేట్ శాఖ మంత్రికూడా గ్రహించారని సంస్థాన ప్రజాశ్రేయస్సుదృష్ట్యా, దేశశ్రేయస్సుదృష్ట్యా వారిమధ్య ఒడంబడికకు కుదరగలదని విశ్వసింప వచ్చుననీ కూడా ఈ ప్రకటనలో వివరించబడింది

భోపాల్‌లో దమననీతి

సి. పి. సోషలిస్టుల ఖండన

నాగపూర్, జనవరి 27—

భోపాల్ సంస్థాన ప్రభుత్వం అనుసరిస్తున్న దమననీతిని ఇండియా సంస్థానం మధ్య భారత యూనియన్‌లో లీనం కావాలని ప్రజలు సాగిస్తున్న ఉద్యమాన్ని పనుపర్చిస్తూ, శ్రీ మగన్‌లాల్ బాగ్డి అధ్యక్షతన ఇటీవల వర్ధన్‌పూర్‌లో జరిగిన సి. పి. సోషలిస్టు పార్టీ వార్షిక సమావేశం ఒక తీర్మానం చేసింది.

నాన్‌కింగ్, జనవరి 26—

శ్రీ ఇ. నారాయణన్ "జనత" (భారత సోషలిస్టుపార్టీ పత్రిక సంపాదకుడు) నాన్‌కింగ్ చేరుకున్నారు. ఆగ్నేయ ఆసియా మండలంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితికి మూలకారణాలను సూచించే అంశాలను సేకరించే ఉద్దేశంతో ఆయన చైనా, బర్మా, ఇండొనేషియాలలో పర్యటన చేయనున్నారు.

1వ పేజీ తరువాయి

కమ్యూనిస్టుల షరతు

ఇంకా సంప్రతింపులు జరుపుతూనే వుందని, ఏ నిర్ణయం జరగలేదని కూడా ఇతడు అన్నాడు.

కమ్యూనిస్టుల ఆరోపణలకు అమెరికా జవాబు

షాంగ్‌హై జనవరి 26—

చైనీస్ ప్రభుత్వం జాతీయుహస్యాలన్నిటినీ అమెరికన్ ప్రభుత్వానికి నలల పరిచిందంటూ కమ్యూనిస్టులు చేస్తున్న ఆరోపణలను ఇక్కడి అమెరికన్ కాన్సల్ జనరల్ మిస్టర్ జాన్ కాబోట్ సమాధానమిస్తూ, తాము కాలాను కృతంగా చైనా, అమెరికాల మధ్య నెలకొనివున్న మైత్రిని పురస్కరించుకొని, అవసరంగా ఏమీ వాంఛించకుండానే సహాయం చేస్తున్నామన్నారు.

అమెరికన్ సలహాసంఘం నిర్గమనం

చైనాలోని అమెరికన్ సలహాసంఘ ఉద్యోగుల నిర్గమనం శుక్రవారంనాటికి పూర్తికాగలదని అనాడు మిగిలిన ఉద్యోగులందరు జపాన్‌కు బయలుదేరి వెళ్ళిపోతారనీ తెలుస్తున్నది.

ఒకప్పుడు ఈసంఘంలో 1,000 మంది ఉద్యోగులు పనిచేస్తూ వుండేవారట.

ఫిలిప్పైన్సుకు చైనీస్ సహాయుల ప్రయాణం

జెనీవా, జనవరి 26

అంతర్జాతీయ శరణార్థి సంఘ కార్యనిర్వహణ నేటి సమావేశంలో షాంగ్‌హైనుండి మరి 4,000 మంది వెట్‌రష్యన్ శరణార్థులను తాత్కాలికంగా ఫిలిప్పైన్సుకు పంపివేయడానికి నిర్ణయించింది.

ప్రపంచ బ్యాంకినుంచి ఇండియాకు ఋణం

ప్రాజెక్టుల నిర్మాణానికి, రైల్వేల అభివృద్ధికి 30 కోట్ల డాలర్లు కోరబడవచ్చునట

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 25—

పునరుద్ధరణ కార్యకలాపాలకై అప్పులిచ్చే ప్రపంచ బ్యాంకినుంచి ఇండియా 30 కోట్ల డాలర్లకుపైగా అప్పు పుచ్చుకోవచ్చు.

ఈ మొత్తంలో వ్యవసాయాభివృద్ధికై ప్రాజెక్టుల నిర్మాణంనిమిత్తం 15 కోట్ల డాలర్లు, రైల్వేల అభివృద్ధికై 12 కోట్ల డాలర్లు ఖర్చుపెట్టబడుతుంది.

ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంగా ఎంతెంత ధనం అవసరమో ఇంకా వివరాలు తయారు చెయ్యబడలేదు.

ప్రపంచ బ్యాంకి తరపున వచ్చిన వంద సభ్య సంఘంవారు అప్పుడే పని ప్రారంభించారు వీరు వివిధ మంత్రివర్గాలతో సంభాషణలు జరుపుతున్నారు.

రైల్వేల విర్మాణ సమస్యలలో నిపుణులైన ఎస్. రియన్ కూడా ఈ సంఘంలో అదన సభ్యుడుగా ఇక్కడికి వచ్చారు.

ఇండియా అవసరాలనుగురించి వీరితో ఇష్టాగోష్ఠి సంభాషణలు జరపడానికై ఆర్థికశాఖ మంత్రి మత్తయ్ వీరిని నేడు విందుకు ఆహ్వానించారు.

ఫిబ్రవరి 2 వ తేదీన ప్రధాని నెహ్రూ వీరిని ఆహ్వానించగలరని తెలుస్తున్నది.

ప్రపంచ ద్రవ్యనిధినుంచి ఇండియా ఇదివరకే పదికోట్ల డాలర్లను వినియోగించుకున్నది అందుచేత, ప్రపంచ బ్యాంకినుంచి ఇండియా అప్పుపుచ్చుకొనడం ద్వారా డాలర్ల కొరతను తీర్చుకో గలదు.

స్టెర్లింగ్ సమస్యా పరిష్కారానికై తిరిగి సంభాషణలు జరపడం నిమిత్తం బ్రిటిష్ కోశాంగ శాఖ ప్రతినిధులు లంకనుంచి తిరుగు ప్రయాణంలో ఇక్కడికి ఫిబ్రవరి మొదటి వారంలో రాగలరని కూడా తెలుస్తున్నది. బ్రిటిష్ ప్రతినిధులు ఇక్కడికి రాగలరని ఇండియా ప్రభుత్వం ప్రకటన చేసిందికూడా.

ధరల తగ్గుదలకు సత్వర చర్య అత్యావసరం

ఇండియా ప్రభుత్వానికి, శ్రీ ఖండూభాయ్ దేశాయి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 25—

శ్రీ ఖండూభాయ్ దేశాయి (భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్తెముల విషయమై ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని గురించి క్రింది ప్రకటన చేశారు:

"ఇలా ప్రభుత్వంవారు కాలవిలంబనచేస్తూ, ఎప్పుడో వారికి తోచినప్పుడు కరువు భత్తెములను హెచ్చిస్తూవస్తే, వనివారు అట్టిచర్యలను హర్షించలేరు. పైగా, అట్టి చర్యలమూలంగా హెచ్చు ధరలను తగ్గించడమనే ప్రధాన సమస్య పరిష్కారం కాకుండానే వుండిపోతుంది.

"జీవనవ్యయంతో సంబంధం లేకుండా ఇలా భత్తెములనుమాత్రం స్వల్పంగా హెచ్చిస్తే, అందువలన పనివారికి హెచ్చు సదుపాయం చేకూరదు. ఈ పరిస్థితిలో ఆదనపు కొనుగోలు శక్తినితగ్గించడానికి తీవ్రంగా అధికారులు యత్నిస్తూ ప్రధానావసరమైన సరకుల ధరలనుకూడా తగ్గించడానికి చర్యతీసుకున్నప్పుడే ఈ సమస్య పరిష్కారం కాగలదు.

"ఇన్‌ఫ్లేషన్ నివారణ సందర్భంలో ప్రభుత్వ విధానానికి ధనికవర్గాలు ఇదివరకు ప్రతిబంధకాలు ఏర్పరిచిన సంగతి, ఇకముందుకూడా ఆదేవైఖరిని అవలంబిస్తారనే సంగతి వాస్తవమే, ఇన్‌ఫ్లేషన్ నివారణకు తీవ్రంగా చర్య తీసుకుంటే, దాని మూలంగా పరిశ్రమల అభివృద్ధికి, ఉత్పత్తికి విఘాతం కలుగుతుందనే భీతిని ప్రభుత్వానికి ధనికవర్గాలు కలిగించినవి.

"ఇలాటి బెదిరింపులకు ప్రభుత్వంలొంగి, ఇన్‌ఫ్లేషన్ నివారణకు హృదయ పూర్వకంగా చర్య తీసుకోక పోవడం శోచనీయం. ఇప్పుడు మూడు నెలలలోపున ధరలు బాగా తగ్గడానికి తగిన తీవ్ర చర్యను ప్రభుత్వం తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. లేనిచో పరిస్థితి మరీ విషమించిపోతుంది అందువలన సరకుల ధరలు తగ్గడానికి ఇండియా ప్రభుత్వం సత్వరం చర్యతీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

రాత్రివేళ విమానం టపా సర్వీసు

జనవరి 30 వ తేదీనుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 27—

ఇండియాలో జనవరి 30 వ తేదీ లగాయతు రాత్రివేళ విమాన టపా సర్వీసు ప్రథమపర్యాయం ప్రారంభించ బడుతుంది.

ఈ సందర్భంలో విమానాలు ప్రతిరోజూ రాత్రి 10 గంటలకు బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసులనుంచి బయలు దేరుతాయి. అవన్నీ అర్ధరాత్రి వేళకు నాగపూర్‌లో కలుసుకుంటాయి అప్పుడు ఒకొక్క విమానం తక్కిన విమానాలకు అందజేయ వలసిన టపా సంచులను అందించడం, అది ఆ విమానాలలో నుంచి తీసుకోవలసిన టపా సంచులను తీసుకోవడం జరుగుతుంది. తరవాత ఆ విమానాలన్నీ తెల్లవారే సరికి గమ్యస్థానాలు చేరుకుంటాయి. విమాన టపా ద్వారా పంపవలసిన జాగీలనుకూడా ఈ విమానాలలో రవాణా చేస్తారు.

బొంబాయి, జనవరి 27—

[illegible]

"యుద్ధంవస్తే, ఇండియా ఏదైనా అగ్రరాజ్యకూటమిలో విధిగా చేరనున్నదనడం సర్వాబద్ధం"

సోషలిస్టుల విమర్శలకు పండిట్ నెహ్రూ సమాధానం

జాతీయ పాటవాన్ని పెంపొందించుకొని, ప్రపంచ రాజకీయ రంగంలో సముచిత పాత్ర నిర్వహణే మన లక్ష్యమని విశదీకరణ

న్యూఢిల్లీ, జనవరి 26—

ఇతర దేశాలతో ఇండియన్ యూనియన్ పెట్టుకొనగల సంబంధ బాంధవ్యాలు దాని స్వాతంత్ర్యానికి ఏ విధంగాను భంగకరం కాజాలవని, కాబోవని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు నొక్కి వక్కాణించారు.

మరొక ప్రపంచ సంగ్రామమే సంభవించగల పక్షంలో ఇండియా ఏదో ఒక కూటమిలో చేరగలదని లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో తాను మాట యిచ్చినట్టు సోషలిస్టులు చేస్తున్న విమర్శలను పండిట్ నెహ్రూ ఖండించారు.

[illegible]

సమ్మెలు హానికరం

[illegible]

"రహస్యంగా ఒడంబడిక జరగలేదు"

[illegible]

ఆసియా ప్రాంతీయ సంస్థ నిర్మాణం

ఢిల్లీ సభలో పాల్గొన్న రాజ్యాలమధ్య త్వరలోనే సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 25—

"ఆగ్నేయ ఆసియాశాంతికి ప్రమాదకరంగాను, తన్మూలంగా ప్రపంచ శాంతికి ప్రమాదకరంగాను గోచరిస్తున్న ఇండొనేసియా సమస్యా పరిష్కారానికి కొన్ని ప్రతిపాదనలను ఆసియా మహాసభ తాలితీర్మానంలో చేసింది. ఈ తీర్మానం అప్పుడే భద్రతా సంఘాధ్యక్షునికి పంపించబడింది" అంటూ ఆసియా మహాసభ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ హరీశ్వర దయాళ్ నేటిరాత్రి మహాసభ కార్యక్రమాన్ని సమీక్షచేస్తూ ఆల్‌ఇండియా రేడియోలో ఉపన్యసించారు.

[illegible]

సి. పి. ప్రధాని సందేశం

[illegible]

ఆసియా మహాసభపై టాస్ వార్తాసంస్థ నింద

[illegible]

"దేశభక్తుల త్యాగచిహ్నం జాతీయపతాక"

శ్రీ కృష్ణసిన్హా వివరణ

[illegible]

రాజాజీ స్వాగతసభ

[illegible]

సమైక్యభావం పెంపొందాలని షేక్ అబ్దుల్లా ఉద్బోధ

[illegible]

"నాయకుల అడుగుజాడలలో నడవండి"

పండిట్ పంత్ విజ్ఞాపన

[illegible]

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మాస్కో ప్రయాణం

[illegible]

యూసఫ్ మెహరాలీ

[illegible]

యూదీయ జాతి రక్షణ

పండిట్ నెహ్రూకు ప్రొఫెసర్ హెరాల్డ్ జె. లాస్కీ వినతి

ఇజ్రాయల్ చేస్తున్నది ధర్మయుద్ధమని వివరణ

లండన్, జనవరి 27—

యూదీయ వ్యతిరేక శక్తులనుంచి యూదీయజాతిని రక్షించవలసిందిగా ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు బ్రిటిష్ లేబర్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ హెరాల్డ్ లాస్కీ వినతి చేశారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవ సంస్మరణ సందర్భంగా గత రాత్రి ఇక్కడ జరిగిన సభలో ఉపన్యసిస్తూ పైవిధంగా ప్రొఫెసర్ లాస్కీ వినతి చేశారు. ఈయన యూదీయుడే.

"మీ స్వాతంత్ర్య సముపార్జనకై మీరు సమరాన్ని నిర్వహిస్తున్న సమయంలో బ్రిటన్‌లోను ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోను వున్న మీ స్నేహితుల సహాయ సహకారాలను అర్థించడానికి అప్పుడు మీకు ఎంత హక్కువున్నదో, ఇప్పుడు తమకు సహాయం చేయవలసిందిగా మిమ్ము కోరడానికి ఇజ్రాయల్ యూదులకు అంత హక్కు వున్నది. ఆ నాటి మీ కోరికవలె నేటి ఇజ్రాయల్ కోరికకూడా ధర్మమైనదే" అని ఈ సందర్భంలో భారతీయుల నుద్దేశించి ప్రొఫెసర్ లాస్కీ అన్నారు.

పురోగమించవలెనని, తమకు తమ ప్రాంతాల నభివృద్ధి చేసుకోవలెనని చేతగాక, ఆగ్రహిస్తున్న పాలస్తీనా అరబ్బులకే ఇండియా సానుభూతి సహకారాలు లభించడమే జరిగితే అంతకు మించిన విషాదాంతకదర్య మరొకటివుండబోదని వివరిస్తూ ప్రొఫెసర్ లాస్కీ ఇంకా ఇలాఅన్నారు.

"భారతజాతికి, భారతీయ సంస్కృతికి విశిష్టత చేకూర్చిన విశాలదృక్పథాన్ని ప్రపంచానికి చాటడానికి పండిట్ నెహ్రూకు ఇదే అదను నా యీ వినతిని పండిట్ నెహ్రూకు అందజేయవలసిందిగా ఇండియా హైకమీషనర్ మిస్టర్ కృష్ణమీనన్‌ను కోరుతున్నాను."

ఒక్కసారిగా పండిట్ నెహ్రూవలె సమస్త ఆసియా ఖండానికి నాయకత్వం వహించగల శక్తిసామర్థ్యాలుగల దేశం. క్రొత్తగా స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొన్నవాటిలో మరొకటిలేదని ఒక్క గాంధిమహాత్ముడు తప్ప ఇంతటి ఘనవిజయాన్ని సాధించ గలిగిన పండిట్ నెహ్రూ వంటి వ్యక్తి చరిత్రలోనే కానరాదని గూడా ప్రొఫెసర్ లాస్కీ అన్నారు.

తదనంతరం దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ యూసఫ్ మహమ్మద్ దాదూ మాట్లాడుతూ 1930 లో ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవంనాడు స్వాతంత్ర్యదీక్షాపత్రంలో వివరింపబడిన స్వాతంత్ర్యం ఇంత త్వరితంగా తమ మాతృదేశానికి సిద్ధించగలదని భారతీయులలో ఒక్కరుగూడా ఆశించలేదని అన్నారు.

ఇజ్రాయల్: మిశ్రమ ప్రభుత్వ స్థాపన సంభవం

ఎన్నికలలో బెన్ గురియన్ పక్షంవారి విజయం

టెల్‌అవీవ్, జనవరి 27—

ఇజ్రాయల్‌లో జనరల్ ఎలెక్షన్ల ఫలితంగా ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ మాపం కార్మిక పక్షం నాయకత్వాన నాలుగుపక్షాల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడగలదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు నేడు అన్నారు.

పౌరుల వోట్లలో ఇప్పటికి సూరింట 60 వంతులు లెక్కపెట్టబడినవి సైనికుల వోటింగ్ ఫలితాలు శుక్రవారంనాడు ప్రకటించడానికిముందు ఎన్నికల తుదిఫలితం ప్రకటించబడ దంటున్నారు. అయితే ఇప్పటికి లెక్కపెట్టబడిన వోట్లనుబట్టి, ఇజ్రాయల్ అసెంబ్లీలోని 120 స్థానాలలో సుమారింట 35 బెన్‌గురియన్ పక్షంకే లభించగలవని కూడా ఇక్కడి రాజకీయవర్గాలవారు తెలుపుతున్నారు.

మాపం వామపక్షపు సోషలిస్టులతోను, ప్రోగ్రెసివ్, జనరల్ జియోనిస్టు పార్టీలతోను బెన్ గురియన్ చేతులుకలిపి, అసెంబ్లీలో 60 స్థానాలను తన అదుపులో పెట్టుకోవచ్చునని కొందరు సూచిస్తున్నారు.

ఇంతవరకు తేలిన వోట్ల ఫలితాలనుబట్టి ప్రధాన మంత్రి పార్టీకి తరువాత ఆర్థొడాక్సుపార్టీ (మత పక్షం) లకు పిమ్మట, సోషలిస్టు వామపక్షం మాపమ్‌కు, తీవ్రవాదుల పక్షం హెరుహత్‌కు ఎక్కువగా వోట్లు వచ్చినవట.

జెరూసలెం, టెల్‌అవీవ్‌లోని పేదప్రజల వోట్లు, జెరూసలెం పశ్చిమ శివార్లలోని అబుగోష్ అనే అరబ్ గ్రామంలో వోట్లు విశేషంగా దౌర్జన్యవాదులపక్షం హెరుహత్‌కే హెచ్చినవట.

పాలస్తీనాపై రాయల్ విమానాల పర్యాలోకన

కామన్సు సభలో హెండర్సన్ ప్రకటన

లండన్, జనవరి 26—

పాలస్తీనా ఈజిప్టు సరిహద్దులో పర్యాలోకన చర్యలు జరిపి, రాయల్ విమానాలు సేకరించిన ఫోటోగ్రాఫులుగాని, ఫొటోగ్రాఫులుగాని ఈజిప్షియన్లకు అందజేయబడలేదని, ఈ పర్యాలోకన చర్యలు ట్రాన్స్‌జోర్డాన్ కోరికపై జరగలేదని బ్రిటిష విమానశాఖ మంత్రి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్ నేడు కామన్సుసభలో అన్నారు.

రాయల్ విమానాలతో ఈజిప్షియన్ విమానాలు ఏవీ పెనగలేదని, ఈజిప్టు భూభాగంలో యూదు సేనల ఉనికినిగురించి పరిశీలించడానికే అవి వెళ్లినవనీకూడా మిస్టర్ హెండర్సన్ అన్నారు.

మధ్యప్రాచ్యంలో కమ్యూనిజం

నిరోధానికి అరబ్‌రాజ్యాల యోచన

లండన్, జనవరి 27—

పాలస్తీనా విషయమై, పరిసర రాజ్యాలతో చర్చించడంకోసం ఇద్దరు ఇరాక్ రాయబారులు - జనరల్ ఇస్మైల్ సఫ్వత్‌పాషా, జమీల్ ఎల్ మద్ఫాయ్ నేడు కెయిరోకు బయలుదేరివెళ్లారు.

మధ్యప్రాచ్యంలో కమ్యూనిస్టు ప్రచారాన్ని అరికట్టడంకోసం అరబ్ రాజ్యాలన్నీ ఏకమై చర్యలు తీసుకోదగు అవకాశాలనుగురించి చర్చించడానికే వీరు బయలుదేరారట.

అరబ్ రాజకీయ పక్షాల, మత సంస్థల ప్రతినిధులతో జెరూసలేంలో ఒక సమావేశం జరపనున్నవని లండన్‌లో ఇదివరకు లెబనీస్ రాయబారిగావున్న కామిలీ చామౌన్ నేడు బీరూట్‌లో వెల్లడించారు.

మిత్రరాజ్యసమితి ఉపసమితి సమావేశం

జనవరి 31 న జరుగుతుందట

లేక్‌సక్సెస్, జనవరి 28—

మిత్రరాజ్యసమితి ఉపసమితి ఈ ఏడాది తొలిసారిగా జనవరి 31 వ తేదీని సమావేశం కానున్నది అంతర్జాతీయంగా శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన మూడు ముఖ్యసమస్యలను గురించి ఈ సమావేశంలో చర్చ జరగగలదని తెలుస్తున్నది.

కాంగ్రెసు మహాసంస్థ ద్వివిధ కర్తవ్యాలు

మహాత్ముని లక్ష్యాల ప్రచారానికి వేదికగా, వాటి సాధనకు రాజకీయపక్షంగా వ్యవహరించవలెనని చెన్నపురి పౌరసభలో రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి ఉద్ఘాటన

మద్రాసు, జనవరి 25 —

ఎన్నికలలో పోటీ చేయడంతో ఒక రాజకీయ పక్షంవలెను, ప్రజానీకంలో మహాత్ముని లక్ష్యాలను ప్రచారం చేయడంలో ఒక వేదికవలెను కాంగ్రెసు వ్యవహరించవలసిన ద్వివిధపాత్రను నేటి సాయంత్రం సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఇక్కడ జరిగిన సభలో ఉపన్యసిస్తూ రాష్ట్రపతి భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు వివరించారు.

ప్రజలకై, ప్రజలచే, ప్రజలతో ప్రభుత్వ నిర్వహణమే స్వరాజ్యమని వివరిస్తూ, ఇప్పటికి రాజ్యమే (స్వాతంత్ర్యమే) సిద్ధించిందికాని, ఇంకా స్వరాజ్యం సిద్ధించలేదని, తమ పరిపాలకులను ఎన్నుకొనడంలో అతిసామాన్య పౌరునికి వయితం హక్కువుండగల "స్వరాజ్య" సముపార్జనకై కృషిచేయడం ప్రతిఒక్కరి విద్యుక్త ధర్మమని కూడా ఈ సందర్భంలో డాక్టర్ పట్టాభి అన్నారు.

మద్రాసుజిల్లా కాంగ్రెసు కమిటీ యాజమాన్యం కింద రాయపేటలోని కాంగ్రెసు మైదానంలో తమిళనాడు కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నాడార్ అధ్యక్షతను ఈ సభ జరిగింది.

రాష్ట్రపతి శ్రీ సీతారామయ్యగారు తెలుగులో ఉపన్యసిస్తూ, ఇకముందు మద్రాసులో హిందూస్థానీలో మాత్రమే ఉపన్యసించగలనని చెబుతూ ప్రేక్షకులలో కొంతమందికి తెలుగు రానందున తన ఉపన్యాసాన్ని తమిళంలోనికి అనువదించవలసిందిగా మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారిని కోరారు.

చెన్నపురిపై ఆంధ్రుల హక్కు

సభకు వచ్చినవారిలో కొంతమంది తమిళులు వున్నంత మాత్రంచేతనే, చెన్నపురిపై తమకుగల హక్కును ఆంధ్రులు వదులుకున్నట్టుకాదని రాష్ట్రపతి చలోక్తిగా అనగా సభలో హర్షధ్వనులు చెలరేగినవి. అంతలోనే తిరిగి రాష్ట్రపతి అందుకొని అది అంతఅత్యవసరమైన సమస్యకాదని, న్యాయమూర్తుల సంఘం దాన్ని చక్కగా పరిష్కరించగలదని అన్నారు.

పాతధోరణిలోనే ప్రభుత్వ కార్యక్రమం

ఇప్పటికింకా పాత ధోరణిలోనే ప్రభుత్వ కార్యక్రమవరళి వున్నదని, ప్రభుత్వం ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా ప్రజాప్రభుత్వంగా వ్యవహరించగల స్థితి చేకూర్చడానికి వెంటనే యంత్రము మార్చవలెనని వివరించారు.

తదనంతరం ఖద్దరు ప్రాశస్త్యాన్ని గురించి ముచ్చటిస్తూ, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఖద్దరును ధరించవలసిన అవసరం లేదన్నవారి వాదనను ఖండిస్తూ రాష్ట్రపతి ఇలా అన్నారు:—

"గాంధీజీ నాయకత్వంకింద జైలుకువెళ్ళే విధానాన్ని మాత్రమేగాక స్వపరిపాలనా విధానాన్ని కూడా మనం నేర్చుకున్నాము. నిర్మాణ కార్యక్రమంద్వారా స్వరాజ్యాన్ని ఎలా సముపార్జించుకొని, ఏవిధంగా స్వపరిపాలన సాగించుకొనవలెనో గాంధీజీ మనకు బోధించారు.

బ్రిటిష్‌వారు మనపై విధించిన శాసనాలను ధిక్కరించేటప్పుడు సయితం క్రమబద్ధంగా వ్యవహరించాలని ఆయన మనకు బోధించారు. విదేశ వస్త్రాలకుమారుగా ఖద్దరును ధరించమని చెప్పారు. న్యాయస్థానాలను బహిష్కరించి గ్రామపంచాయితీలను స్థాపించవలసిందిగా, సర్కారు విద్యాలయాలను వదలివేసి మాతృభాషలో బీదవారికి విద్యను బోధించగల విద్యాలయాలను స్థాపించవలసిందిగా బోధించారు. మతవిద్వేషాన్ని విడనాడి హిందూ ముస్లిం సమైక్యతను సాధించవలసిందిగాను, మద్యపానాన్ని విడనాడి గోవులను రక్షించవలసిందిగాకూడా ఉపదేశించారు.

"మహోత్కృష్టమైన ఈ సూత్రాలన్నింటిని గాంధీజీయే మనకు ఉపదేశించారు. కాని, వాటిని పూర్తిగా అర్థం చేసుకొని, వాటిని మనం ఇంతవరకు ఆచరించ లేకపోయినాము. ఇంకా ఎంత కాలం ఇలావుంటాము. ఆయుధాల అవసరం లేకుండా, ఒక్క రక్తపుచుక్కనైనా చెప్పించకుండా మనకు స్వాతంత్ర్యాన్ని సముపార్జించిపెట్టిన గాంధీజీ తెలివితక్కువవాడా? ఆయన సలహా మంచిదికాదా? గాంధీజీ మనకు ఉపదేశించిన మహోత్కృష్టమైన సూత్రాలను మనం గుర్తించినప్పటికీ వాటిని అనుసరించి, ప్రజాప్రభుత్వాన్ని సాధించలేకపోతున్నా మెందుచేత?"

ఈ సందర్భంలోనే కాంగ్రెసు ఆర్థిక కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించవలసిందిగా ప్రజానీకాన్ని హెచ్చరించారు.

కాంగ్రెసు భవిష్యత్తు

తదనంతరం కాంగ్రెసు భవిష్యత్తునుగురించి ముచ్చటిస్తూ, ఎన్నికలలో పోటీచేసి, ప్రభుత్వాధికారాన్ని స్వీకరించి, పరిపాలనను నిర్వహించవలసిన రాజకీయపక్షంగాను, మహాత్ముని శిష్ట లక్ష్యాల ప్రచారానికి వేదికగాను కూడా కాంగ్రెసు కృషిచేయవలసివున్నదని వివరిస్తూ ఇలా అన్నారు:—

"ఎన్నికలసమయంలో రాజకీయ కార్యక్రమాన్ని ప్రజలముందుపెట్టి వారి విశ్వాసాన్ని సమకూర్చుకొనడానికి ఒక రాజకీయపక్షంవలె అది వ్యవహరించాలి. ఎన్నికల అనంతరం గాంధీజీ బోధించిన లక్ష్యాలను ప్రచారంచేసి, ఆ లక్ష్యాల సాధనకు ప్రజల సహకారాన్ని సముపార్జించగల ఒక వేదికగా అది వ్యవహరించాలి."

ప్రజలు తమ విద్యుక్త ధర్మాన్ని గుర్తించి సక్రమంగా నిర్వహించినట్టయితే మంత్రులు, వారినిబట్టి ప్రభుత్వమూకూడా సక్రమంగా జాగ్రత్తగా వుండగలరనికూడా ఈ సందర్భంలో కాంగ్రెసు అధ్యక్షుడు హెచ్చరించారు.

మద్యనిషేధ కార్యక్రమాన్ని గురించి ముచ్చటిస్తూ ఇటీవల తాను సేలంజిల్లాలో పర్యటన చేసినపుడు మద్యనిషేధం అమలుజరుపబడుతున్నందుకు స్త్రీలు ఎంతగానో ఆనందించడం తాను చూచినానని, ప్రజలకు శ్రేయస్కరమైన కార్యం కనుకనే మద్రాసు ప్రభుత్వం 17 కోట్ల ఆదాయాన్ని వదులుకోగలగిందని అన్నారు.

ప్రస్తుతప్రభుత్వయంత్రాన్ని గురించిముచ్చటిస్తూ నేటికింకా ఇంగ్లీషు విద్యాబోధన, న్యాయస్థానాలు, శాసనసభలు మొదలైనవన్నీ వున్నవని, వీటిని బ్రిటిష్ ప్రభుత్వమే స్థాపించిందని, ఈ యంత్రం ప్రజలను బానిసలుగా మార్చగలదని వివరిస్తూ, ప్రస్తుత న్యాయస్థానాలకు మారుగా పంచాయతీ న్యాయస్థానాలు, ఇంగ్లీషులోనే తమ కార్యక్రమాన్ని నడిపే ప్రస్తుతశాసన సభలకు మారుగా మాతృభాషలోనే కార్యక్రమాన్ని నిర్వహించే శాసనసభలు ఉద్భవించవలసివున్నదని అన్నారు.

తాను ఇటీవల తంజావూరు జిల్లాలో పర్యటన చేసిన సందర్భంలో ఆంధ్రరాష్ట్రోద్యమాన్ని గురించి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రభుత్వ వ్యవహారాలన్నింటిని మాతృభాషలో నిర్వహించుకొనడానికే ప్రత్యేక రాష్ట్రాన్ని ఆంధ్రులు కోరుతున్నారని తాను చెప్పినానని, ఇదే విధంగా తమిళులకు తమిళరాష్ట్రం వుండాలని కూడా తన అభిప్రాయమని వివరిస్తూ ఏప్రాంతీయ భాషలో ఆప్రాంత పరిపాలన నిర్వహించబడనిదే అది స్వరాజ్యం కాజాలదని అన్నారు.

తదనంతరం వోటింగ్, హక్కు ప్రాశస్త్యాన్ని వివరిస్తూ నూతన రాజ్యాంగంప్రకారం ప్రతి పౌరునికి వోటింగ్ అధికారం వుండగలదనీ, దాన్ని వినియోగించుకోడంలో వోటు ప్రాశస్త్యాన్ని ప్రజలు గుర్తించాలనీ హెచ్చరించారు.

ప్రజలు ఎవరికి వోటుఇస్తే వారే ప్రభుత్వాధికారాన్ని స్వీకరించగలరని, డబ్బుకుఆశపడి ప్రజలు వోటు అమ్ముకుంటే, దాన్ని కొన్నవారు ప్రజల యోగక్షేమాలనే అమ్ముకొనగలరని హెచ్చరించారు.

ఉపన్యాసాన్ని ముగిస్తూ స్వరాజ్య సముపార్జనకై కృషిచేస్తూ నేలకొరిగిన వీరవరులకు జోహారులర్పించారు.

శ్రీ టి. చెంగల్వరాయన్ అభివందనలతో సభ పూర్తి అయింది.

"కాంగ్రెస్‌లో చేరండి"

ముస్లిములకు రాష్ట్రపతి అహ్వానం

మద్రాసు, జనవరి 27 —

ఇండియన్ నేషనల్ కాంగ్రెసులోచేరి ఆ సంస్థను బలపరచవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, నిన్న సాయంత్రం రాయపేట "వుడ్ లండ్స్"లో నగరంలోని అనేకమంది ముస్లిములు తన గౌరవార్థం విందు చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ముస్లిములందరికీ విజ్ఞప్తి చేశారు.

చెన్నపురిలో ముస్లిమ్ వణిక్ప్రముఖులు, రాజకీయ నేతలు అనేకమందికలిసి ఏర్పాటుచేసిన ఈ విందుకు శ్రీ మాధవమీనన్, శ్రీ భక్తవత్సలం శ్రీ సీతారామరెడ్డి ప్రభృతి మద్రాసు మంత్రులు, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి వంటి పుర ప్రముఖులు అనేకమంది వచ్చారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఇలా అన్నారు:

"ఎప్పుడూ వెనుకటి సంగతులనే తడుముతూ వుండేవాడు. చిక్కులు తెచ్చిపెట్టుకుంటూవుంటాడని ఒక సామెత వున్నది. అందుచేత పాత పురాణాలను తవ్వుతూ కూర్చోకూడదు. మనం అందరం ఈ దేశంలోనే పుట్టాము. మన పితృ పితామహులందరూ ఇక్కడివారే. మతం ఈవంశ వృక్షాన్ని మార్చలేదు. మనమందరం ఏకజాతిగా వర్ధిల్లాలి. జాతీయతను పటిష్ఠంచేయవలసిందని మిమ్మల్ని అర్థిస్తున్నాను. మీ మనస్సులను పట్టి పీడిస్తున్న భయసందేహాలు తక్షణమే నివృత్తి కావాలి. ఇండియాలో ఒకే పరిపాలన, ఒకే జాతీయసంస్థ, ఒకే పోస్టుబిళ్ళ ఒకే కరెన్సీ వుండడంకోసం మీరందరూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరి ఆసంస్థను బలపరచవలసిందని అహ్వానిస్తున్నాను."

డాక్టర్ పట్టాభిగారిని అభినందిస్తూ, రాష్ట్రపతిగా ఎన్నుకోబడినందుకు ముస్లింలందరూ ఎంతో సంతోషస్వాంతులయ్యారని సర్ మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. ఆహ్వానసంఘం తరపున ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నిజాం అవివేక వైఖరిని నిరసిస్తూ ఇండియాలో ముస్లిములు అందరూ ఇండియన్ యూనియన్‌పట్ల తమ నిశ్చలవిశ్వాసాన్ని తెలియ చేసినందుకు నాకు ఎంతో సంతోషంగా వున్నది.

కాశ్మీరులో యుద్ధవిరమణ తరువాత ఇండియా పాకిస్తాన్ సంబంధాలు కొంతవరకు చక్కబడ్డవి. ఉభయదేశాలమధ్య కేవలం మైత్రిమాత్రమే కాకుండా, మరింత సన్నిహిత సంబంధాలు కూడా నెలకొనవలెనని మేము వాంఛిస్తున్నాము. ఇండియాలో ప్రముఖజాతీయ సంస్థలో చేరడానికి ముస్లిములందరికి అవకాశంవుండడం ఎంతో సంతృప్తికరంగావున్నది. ఇష్టం వున్నవారందరూ కాంగ్రెసులో చేరవచ్చును.

మిస్టర్ బషీర్ అహమ్మద్ సయాద్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "ముస్లిములు ఎన్నడూ ప్రభుత్వంపట్ల అవిధేయులుగా వుండలేదు. వస్తుతః వారు శాంతికాములైన ప్రజలు. వారు ఎల్లప్పుడూ ప్రభుత్వాన్నే బలపరిచేవారు. ముస్లిములు అవలంబించిన వైఖరిని, ఇతరులు కొంత ఉదారంగా వ్యాఖ్యానించి వున్నట్టయితే దేశ విభజన వుండకపోయేది. ఈ సందర్భంలో మద్రాసు రాష్ట్రం ఎల్లప్పుడూ ఇతరులకు ఆదర్శప్రాయంగా వున్నది. భవిష్యత్తునుగురించి మాకేమీ నిరాశలేదు.

దేశ శ్రేయస్సుకు యథాశక్తి పాటుపడుతూ, ముస్లిములందరూ ప్రభుత్వంతో మనస్ఫూర్తిగా సహకరించగలరు. ముస్లిములు ఇతరులు కాక భారత ప్రజలలో కలిసిపోయినవారే. వారు ఎల్లప్పుడూ భారతీయులుగానే వుండగలరు.

మిస్టర్ యస్. కె. అహమ్మద్ మీరాన్ ప్రసంగిస్తూ బ్రిటిష్‌వారు వెళ్ళిపోయినప్పటినుంచి పరిస్థితులలో మార్పులను ముస్లిములు గ్రహిస్తున్నారని ఇతరులతో చేయి, చేయి కలిపి పాటుపడడానికి సంసిద్ధంగా వున్నారని అన్నారు.

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు మొదట హిందూస్థానీలోను, ఆ తరువాత ఇంగ్లీషులోను జవాబిచ్చారు. ఆ సందర్భంలో రాష్ట్రపతి ఇలా అన్నారు: "పాతపురాణాలను తవ్వడం మాని నేనిముందుచూపు అలవరచుకోవడం మంచిది. ఇండియాలో ఏ ప్రాంతంలోను, ఏ సమయంలోను మీకు అన్యాయం జరగదని నేను పంటాపథంగా చెప్పగలను."

రాష్ట్రాలకు విడిపోయే అధికారాలను ఇవ్వడానికి, ముస్లిములకు సమాన స్థానాలను వారు కోరినప్పుడు ఇవ్వడానికి కాంగ్రెసు ఇదివరలో ఎట్లు సంసిద్ధమైవున్నదో వివరిస్తూ, డాక్టర్ పట్టాభిగారు ఇలా అన్నారు: "మిస్టర్ జిన్నాకు ఈ పద్ధతి నచ్చలేదు. పాకిస్థాన్ వస్తున్నందుకు ప్రతివారు ఎంతో సంతోషించారు. కాని, అయితే రాష్ట్రాలలో మైనారిటీల సమస్యలను పరిష్కరించడానికి ఇవి ఉపకరించలేవు. ఈ సత్యాన్ని వారు చివరకు గ్రహించి, మామూలుగా తమ వైఖరిని మార్చుకున్నారు. మెజారిటీలో వున్నవారందరూ తాము ఆదిలో అనుకున్నట్టు పాపాత్ములుకారని వారు గుర్తించారు. ఢిల్లీలో భవంతులను సోదాచేసినప్పుడు ఆయుధాలు దొరికాయి. వాటిని ఎందుకు సేకరించి పెట్టారో ఎవరికీ అర్థంకాలేదు."

దేశవిభజన జరిగిన తరువాత జరిగిన కల్లోలాలను ప్రస్తావించి డాక్టర్ పట్టాభి ఇలా అన్నారు:

"చరిత్రలో ఇది విస్మృతాధ్యాయంకాగలదని ఆశిస్తున్నాను. మనందరం ఇక్కడే పుట్టి పెరిగి ఇక్కడే మట్టిలో కలిసిపోతాము. మన పితృ పితామహులు ఇక్కడే పుట్టి పెరిగారు. జిన్నా తాతగారు ఒకహిందువు. అలాగే ఇక్బాల్ వంశ వృక్షం తిరిగేసుకుంటూ పోతే వారు హిందువులేనని తేలగలదు. మీ ప్రాతకూతలు, మీ మతం మారినంతమాత్రాన మీ వంశ వృక్షం మారబోదు. మీ మతాన్ని మీరు అన్నివిధాల అంటిపెట్టుకువుండండి. కొరాన్‌నూ, మహమ్మద్ ప్రవక్తనూ మేమూ గౌరవిస్తాము, మాకు గొప్ప సాంప్రదాయాలు వున్నవి. ఇండియాలో మత, తాత్విక, సంస్కృతిక, కళా వైదగ్ధ్యం పెంపొందడానికి ముస్లిములు ఎంతో కృషిచేశారు.

మనందరం ఏకజాతిగా వర్ధిల్లవలసివున్నది. మీరందరు కాశ్మీర్‌లోకాని, హైదరాబాదులోకాని ప్రతి పక్షులతో చేతులు కలిపితే మీ పని ఏమయ్యేది? అప్పుడు మీరు చేస్తున్న పని ఎబ్బెట్టుగా కనపడేది. మీరు పరిస్థితులనుగుర్తించి సముజ్జ్వల దేశభక్తులుగా, బాధ్యతగల పౌరులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఇంకా వైదొలగి వుండవలసిన అవసరం ఏమిటి"?

తన ప్రాణమిత్రులలో ఒక వ్యక్తి పాకిస్తాన్ రాయబారిగా విదేశాలకు వెళ్ళిన అంశాన్ని ప్రస్తావించి మనస్సులను పట్టి పీడిస్తున్న భయసందేహాలన్నింటిని తక్షణమే నివృత్తి చేసుకోవలసిన అవసరాన్ని గురించి డాక్టర్ పట్టాభిగారు నొక్కివక్కాణించారు. మన మనస్సులను స్థిరంచేసుకోవలసి వున్నదని వివరిస్తూ రాజ్యాంగ పరిషత్తులో తమకు ఒకే లక్ష్యాలు కలవని ప్రకటించడంలో దక్షిణాది ముస్లిములు అంత ముందుకు రావడం లేదని వారు ముందుకు వస్తున్నా తటపటాయిస్తున్నట్టు కనపడుతున్నదని డాక్టర్ పట్టాభిగారు ఇలా అన్నారు.

"ముస్లిములు సమర్థమైన ప్రతిపక్షంగా వ్యవహరించవచ్చు. ఈ ప్రతిపక్షం లేకనే మన ప్రభుత్వం క్షీణించిపోతున్నది. దేశభక్తి ప్రపూరితమైన బ్రహ్మాండమైన ప్రతిపక్షం మనకు కావలసివున్నది. ప్రతిపక్షం కూడా ప్రభుత్వంలో ఒక అంతర్భాగమేనని నేను సదా విశ్వసిస్తాను."

మిస్టర్ అల్లా పిచ్చయ్ వందనసమర్పణతో సభ ముగిసింది.

'చిన్ననాటి మధురస్మృతులు'

వైద్యకళాశాలలో విద్యార్థిగా రాష్ట్రపతి అనుభవాల వివరణ

మద్రాసు, జనవరి 27 —

నిన్న సాయంత్రం మద్రాసు మెడికల్ కళాశాలలో జరిగిన వైద్య విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు తాను చిన్ననాడు చదువుకొనేరోజులను గురించి హాస్యోక్తులతో వివరించారు.

కాలర్లు నెక్‌టైలు ఒక పురాతన యుగానికి చిహ్నాలని పేర్కొంటూ తనకు ఈ కళాశాలలో ప్రవేశం ఎంతతేలికగా లభ్యమైనదీ డాక్టరుగారు వివరించారు. ఇప్పటివలె కాకుండా, ఆరోజులలో కేవలం అడిగితేనే ఈ కళాశాలలో చేర్చుకునేవారని డాక్టర్ పట్టాభి అన్నారు.

నేటి విద్యార్థులవలె తలలు మించిన ఖర్చు చేయకుండా తాను చాలాపొదుపుగా కాలక్షేపంచేసేవాడినని వివరిస్తూ తాను చదువుకున్నప్పుడుఏటేటే ఏమి జరిగిందో డాక్టర్‌గారు వివరించారు.

దేశం స్వతంత్రం కావడంవల్ల సిద్ధించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవలసిందనిడాక్టర్ పట్టాభిగారు విద్యార్థుల సుబోధించారు.

ముందుగా డాక్టర్ పట్టాభిగారికి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యంస్వాగతమిచ్చారు.

రాష్ట్రపతి వద్దకు పుదుక్కోట కాంగ్రెసువాదుల రాయబారం

మద్రాసు, జనవరి 26 —

పుదుక్కోట స్టేట్ కాంగ్రెసునాయకులు శ్రీ వి కృష్ణమూర్తి అయ్యర్, మిస్టర్ ఆర్. యం. పళనియప్పన్ నేడు రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారిని ఆయన స్వగృహంలో సందర్శించి, ఇరుగు పొరుగునవున్న జిల్లాలలోనుంచి కొన్నిభాగాలు కలిపితే పుదుక్కోట మధ్యగా వున్నందున జిల్లా కేంద్రంగా వుండదగిన ప్రాంతమని విన్నవించారు. వైద్య, విద్యాసంస్థల దేవస్థానం దేవాలయాల మాన్యాలకు సంబంధించినంత వరకు ఇదివరలో పుదుక్కోట ప్రభుత్వం చేసిన వాగ్దానాలను, ఏర్పాటులను, ప్రజావాంఛితాలను, మన్నించవలసిందని కూడా వారు రాష్ట్రపతికి విన్నవించారు. సివిల్ ఉద్యోగులకు మద్రాసు ప్రభుత్వోద్యోగులవలె సమాన సౌకర్యాలు వుండవలెనని, భవిష్యత్తులో ఎలా వుండవలెనో పూర్తిగా నిర్ధారణ లేకుండా ఆయాప్రభుత్వ శాఖలను ఒకదానితో ఒకటి కలపడం తాత్కాలికంగా నిలిపివేయవలసిందని, అప్పటివరకు పుదుక్కోటను ప్రత్యేక ప్రాంతంగానే వుంచవలసిందని, వారు రాష్ట్రపతికి విన్నవించారు. రాష్ట్రపతి వారు చెప్పినదంతా సావధానంగా విన్నారు.

పుదుక్కోట బార్ అసోసియేషన్ తరపున కూడా ప్రతినిధిగావచ్చిన శ్రీ కృష్ణమూర్తిఅయ్యర్ పుదుక్కోట న్యాయవాదుల హక్కులను ముందు ముందు ఏమి ఏర్పాటుచేసినా యథాతథంగా మన్నించవలసివున్నదని, పుదుక్కోటను జిల్లా న్యాయస్థానకేంద్రంగా వుంచవలసిందని, ఒక ఆయకాన్ ఉద్యోగి తోడ్పాటుతో క్రమంగా యూనియన్ శాసనాలను అములుజరుప దగునని రాష్ట్రపతికి విన్నవించారు. ఇవిఅంతా మద్రాసు ప్రభుత్వం వ్యవహారమని రాష్ట్రపతి జవాబు చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రాంతీయ భాషలో చెన్నరాష్ట్ర పరిపాలన

కాకినాడలో రాష్ట్రపతి హెచ్చరిక

కాకినాడ, జనవరి 25 —

చెన్నరాష్ట్రంలో ప్రభుత్వ వ్యవహారాలు ప్రాంతీయ భాషలలోనే జరగాలని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నేడు ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

టౌన్‌హాలులో నేటి ఉదయం జరిగిన బహిరంగ సమావేశంలో దాదాపు ఐయిదువేలమంది ప్రజలు పాల్గొన్నారు.

టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ పైడా వెంకట నారాయణగారు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

తూర్పు గోదావరిజిల్లా అరుంధతీయ సంఘం వారు, జిల్లా విద్యార్థికాంగ్రెస్, నగర విద్యార్థి కాంగ్రెస్, జర్నలిస్టుల సంఘం, హరిజనసేవక సంఘం, హరిజన హాస్టల్‌విద్యార్థులు, హిందీప్రేమీ మండలి, కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి జిల్లా కళావంతుల సంస్కరణ సమితి, నగర జాతీయ ట్రేడ్ యూనియన్, జిల్లా మెడికల్ అసోసియేషన్ మొదలగు సంస్థల తరపున రాష్ట్రపతికి సన్మానపత్రాలు సమర్పించబడినవి. రాష్ట్రపతిని ప్రశంసిస్తూ శ్రీ కె. సుబ్బయ్యశాస్త్రిగారు కొన్నిపద్యాలు చదివారు.

తరువాత రాష్ట్రపతి ఉపన్యసిస్తూ నాయకులకు, నాయకుల అనుచరులకు మధ్య ఏవిధమైన భేదం వుండకూడదని, తాను ఎన్నడూ నాయకుడననే దృష్టితో వ్యవహరించలేదని అన్నారు.

మాతృభాషనుగురించి ప్రస్తావిస్తూ వారి భాషలో వ్రాయడం, మాట్లాడటం నేర్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెన్న రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణను గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం కార్యకలాపాలన్నీ ప్రాంతీయ భాషలోనే జరగాలని సూచించారు. ఈ సందర్భంలోనే అధికాహారోత్పత్తి ప్రచారాన్ని గురించి ఉదహరిస్తూ, దానికి సంబంధించిన ప్రచారం గ్రామాలలో ఇంగ్లీషులో జరిగిందని, డబ్బు దండగ మినహా ఫలితం ఏమీలేదని, ఇంగ్లీషులో ప్రచారం జరగడంవలన గ్రామీణులకు ఎలా బోధపడగలదో తనకు అర్థంకావడంలేదని అంటూ ఇలాంటి ప్రచారాలు మాతృభాషలోనే, తెలుగులోనే, జరగాలని, దానివల్ల అధికాహారోత్పత్తికి గ్రామస్థులు సిద్ధం కాగలరని చెప్పారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు మన దేశ పరిస్థితులకు అతకవని అన్నారు. అధికోత్పత్తి విషయంలో ప్రభుత్వం వ్యవసాయశాఖ ప్రచారకునికన్నా, రైతుకు ఎక్కువ సంగతులు తెలుసునని పేర్కొన్నారు.

ఇండియాలో బ్రిటిష్ పరిపాలనా పద్ధతులను గురించి ప్రసంగిస్తూ ప్రజలకు ఓటింగ్ హక్కు కలిగించవలసిన అవసరం ఎలా కలిగిందో వివరించారు.

దేశంలో అవినీతి, లంచగొండితనానికి వరప్రభుత్వపు దుష్టపరిపాలన కారణమని, గ్రామాలలోకంటె నగరాలలో నైతిక పతనం అధికంగా జరుగుతున్నదని అంటూ గ్రామపంచాయితీయల పద్ధతిదాలా ప్రశస్తమైనదని తెలియజేశారు.

దేశంలో కొన్ని దుష్టశక్తులు ఇంకా వున్నాయని, నిరంతర జాగరూకతయే స్వాతంత్ర్య మూల్యమని హెచ్చరించారు.

ప్రస్తుత న్యాయపరిపాలనాపద్ధతులు ప్రజలకు ఏమాత్రం అనుకూలంగాలేవని అంటూ కోర్టులకు ఎక్కకుండా ప్రజలు తమ తగాదాలను పరిష్కరించుకోవాలని ఈ విషయంలో పురాతన పద్ధతుల పునరుద్ధరణ అత్యవసరమనికూడా చెప్పారు.

సాంఘిక సంస్కరణలకు శాసనాలుచేయడం మార్గంకాదని ఏ సంస్కరణ అయినప్పటికీ వ్యక్తుల హృదయపరివర్తనతో ప్రారంభం కావాలని, దానివల్లనే శాశ్వతఫలితాలు కలుగుతవని, శారదా ఆక్టు వంటివి ప్రజల సహకారం లేకపోవడంవలన దిగ్విజయం కాలేవని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి ముచ్చటిస్తూ అగ్రనాయకుల ఉపసంఘం నివేదిక 1949 మార్చిలో ప్రకటింపబడుతుందని, అంతవరకు ప్రజలు ఓపిక వట్టాలని తమ నాయకుల మీద నమ్మకంతో వుండాలని విజ్ఞప్తిచేశారు.


పౌరసన్మానం

కాకినాడ పురపాలక సంఘంవారు చేసిన పౌర సన్మానానికి తన కృతజ్ఞతను తెలియజేస్తూ చెన్నరాష్ట్రంలోని పురపాలక సంఘాలలో కాకినాడ పురపాలక సంఘం ప్రథమ శ్రేణికి చెందినదని అన్నారు. కాకినాడ తన సతీమణి జన్మస్థానం గనక కాకినాడ అంటే తమకు ప్రత్యేక అభిమానమని చెప్పారు. కాకినాడరోడ్లు ఎంతో బాగున్నవని చక్కని ఆరోగ్య సౌకర్యాలు వేశారని మెచ్చుకున్నారు.

1921 నుంచి తన అనుయాయులుచేసిన త్యాగాలను గురించి వివరిస్తూ వారంతా ఈనాడు మంత్రులుగాను, కాంగ్రెస్ కార్యదర్శులుగాను వుండటం తనకు ఎంతో సంతోషంగా వున్నదని అన్నారు.

గుడ్లవల్లేరులో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు 23 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు గుడ్లవల్లేరుకు (కృష్ణా జిల్లా) వచ్చారు. గ్రామకాంగ్రెస్ సంఘం వారిచే ఏర్పాటుచెయ్యబడ్డ బహిరంగసభలో రాష్ట్రపతికి, గ్రామ కాంగ్రెస్ సంఘం వారు, గుడ్లవల్లేరు సహకార క్రయవిక్రయసంఘం వారు గుడ్లవల్లేరు భూమి తనఖా బ్యాంకులవారు సన్మానపత్రాలను సమర్పించారు. తరువాత రాష్ట్రపతి వోటు ప్రభావాన్ని గురించి ప్రసంగించారు. అనంతరం ఆయన శ్రీ వల్లభనేని బాపయ్య చౌదరిగారి యింటికి వెళ్ళారు. అచ్చట బాపయ్యగారు వెయ్యి రూపాయలు, తదితరులు రూ 600 లు గాంధీ స్మారకనిధికి విరాళమిచ్చారు. పిమ్మట ఆయన గుడివాడకు వెళ్ళారు. శ్రీయుతులు పొట్లూరి వెంకటరత్నం, సూర్యనారాయణగార్లు, మధు ఎర్రాలతో, ఖాదీనూలు దండలతో రాష్ట్రపతిని సత్కరించారు.

బళ్ళారి జిల్లా జర్నలిస్టుల అసోసియేషన్ 14 వ వార్షికోత్సవం ఈ నెల 31 వ తేదీ సాయంత్రం గం 6-30 లకు బళ్ళారిలోని వాక్లా హైస్కూల్ భవనంలో దక్షిణ భారత జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కె. నరసింహావ్‌గారి అధ్యక్షతను జరుగుతుంది.




రాజమండ్రిలో బహిరంగసభలో ఉపన్యసిస్తున్న రాష్ట్రపతి పట్టాభి



గోదావరి స్టేషన్‌లో రాష్ట్రపతికి పురప్రముఖుల స్వాగతం



సీతానగరంలో ఆశ్రమస్థాపకులగు డాక్టర్ బ్రహ్మాజోస్యుల సుబ్రహ్మణ్యంగారి శిలావిగ్రహమును ఆవిష్కరిస్తున్న రాష్ట్రపతి



సంస్కృత కళాశాలను రాష్ట్రపతి దర్శించినప్పటి చిత్రం. రాష్ట్రపతి పక్కన వున్నవారు ప్రిన్సిపాల్ కామాక్షమ్మగారు



ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా. వెంకటరావుగారు రాజమండ్రికి ఇటీవల వచ్చినప్పుడు పురప్రముఖుల స్వాగతం

లంచగొండితనం, దొంగవర్తకం నిరోధానికి సత్యాగ్రహం ఆలోచన

—ఆచార్య రంగా ప్రకటన

(మన విలేఖరి) చెన్నూరు, జనవరి 25—

ప్రభుత్వోద్యోగులలోను, వ్యాపారస్తులలోను నానాటికి ప్రబలిపోతున్న లంచగొండితనాన్ని, బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టి, వారిని సక్రమమార్గానువర్తులుగా చేయడానికి శాంతియుతంగా, సత్యాగ్రహ ధోరణిలో వారి ఆఫీసుల ముందు, గృహాలముందు పికెటింగ్ ఉద్యమాన్ని ప్రారంభించుటకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఆలోచించనున్నదని ఆచార్య రంగా నే దిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

సభకు రైతులు, కూలీలు దాదాపు 5 వేలమంది హాజరయ్యారు. ఆచార్యరంగా చెన్నూరు వచ్చుటకుముందు, ఎర్రగుంట్ల, నిడ్జివి, ప్రొద్దుటూరు, మైదుకూరు గ్రామాలు సందర్శించారు. వారివెంట జిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఏ. యల్. నరసింహారెడ్డిగారు, స్థానికకాంగ్రెస్ నాయకులు సుమంత నాయుడుగార్లు వున్నారు.

రాయలసీమలో ఏగ్రామానికి వెళ్ళినా రైతులు, కూలీలు ముక్తకంఠంతో నేటి కంట్రోల్ విధానాన్ని నిరసిస్తూ కొన్ని గ్రామాలలో రైతులు, కూలీలు సత్యాగ్రహంకూడా చేస్తామని రంగాగారికి చెప్పారు.

అవినీతి నిర్మూలనకు తన ఆలోచనను వివరిస్తూ రంగాగా రిలాఅన్నారు. "లంచగొండి ఉద్యోగుల యిండ్లముందర, దొంగమార్కెటుదార్ల దుకాణములముందర శాంతియుతంగా వారి అవినీతి చర్యలనునిరసిస్తూ పికెటింగ్ చేస్తే ఈ అవినీతిని నిర్మూలించడం సాధ్యమని నా అభిప్రాయం.

"ఎవరు అవినీతికరంగా ప్రవర్తిస్తున్నారో, ఏవరు నిజాయితీగా వ్యవహరిస్తున్నారో నిర్ణయించుటకు ప్రజల తీర్మానులను అందుకొనుటకు నిష్పక్షపాతంగా వుండేటువంటి, కాంగ్రెసు కమిటీ ఎన్నికలతోగాని, ఇతర దేశ రాజకీయములతోగాని ఎట్టిసంబంధంలేకుండా వుండేవారికో ఒక కమిటీ నియమింత, రాష్ట్ర కాంగ్రెసు ఆలోచిస్తున్నది. ఈ కమిటీవారు ఎవరు లంచగొండులో ఎవరు దొంగమార్కెటుదార్లో నిర్ణయించి, వారి గృహముల ముందు పికెటింగు చేయుటకు స్థానిక కాంగ్రెసు సంఘములవారికి సలహా ఇస్తుంది. ఈ పికెటింగ్ అయుధమును దుర్వినియోగ పరచకుండా అవసరమైన రక్షణ చర్యలు గైకొనబడును. అదే సమయంలో నిజాయితీగల వ్యాపారస్తుల యుజావర్తన కలిగిన ఉద్యోగస్తులపై కమిటీ వారిని కలుసుకొని, ఈ ముజువర్తనులని వారికి నమ్మకముకల్గించి, కమిటీ మంచి సర్టిఫికేట్లను పొందవచ్చును. ఈ పద్ధతిని మొదట కొన్ని ప్రాంతములలో అమలుజరిపి, అది ఫలించినట్లయిన, మిగత ప్రాంతములలో గూడా అమలుజరుప నిశ్చయించినాము."

పికెటింగు విధానం

"ఈ పికెటింగు విధానము పూర్తిగా శాంతియుతంగా జరుపబడును. ఈపికెటింగ్‌లోపాల్గొను సేవకులు ఎట్టి వివాదములు చేయరాదు. కాని, వ్యక్తులపేర్లు చెప్పకుండా, తా మెక్కడయితే పికెటింగ్ చేస్తున్నారో ఆ ప్రాంత పరిసరములలో దొంగమార్కెట్‌దారుడుగాని లంచగొండిగాని వున్నాడని తెలుపుబోర్డులను మెడకో తగిలించుకొని తిరుగవలెను. అప్పుడు ఆ ప్రదేశంలో గల అవినీతిపరుడు, సంఘ అవమానమునకు భరించలేక సక్రమమైన మార్గమునకు వచ్చును.

కంట్రోల్సుగూర్చి ప్రసంగిస్తూ రంగాగారిలా అన్నారు:

"ఆ స్తీవాముల తీవ్రప్రచారంవల్ల ప్రస్తుత జాతీయ పరిస్థితులలో కంట్రోల్సువద్దని నా వంటి వారుచెప్పినా వినక కేంద్రశాసనసభ తిరిగి కంట్రోలు విధానమును ఆమోదించింది. బెంగాల్ క్షామంవంటిది మరొకటి ఏర్పడకుండా, ఇన్‌ఫ్లేషన్ అరికట్టుటకు మన జాతీయ ప్రభుత్వం తీర్మానించుకొని తిరిగి కంట్రోల్సు అమలుపరుస్తున్నది. కనుక యీ కంట్రోల్సును అంగీకరించి, వాటిమంచి గ్రామీణ ప్రజలకు కల్గుచున్న బాధలను నిర్మూలించుటకు మార్గములను మనం ఆలోచించు కోవాలి. కంట్రోల్సు సమయంలో వున్న ధరలకంటె, కంట్రోల్సులేని సమయంలో కొన్ని ప్రాంతములలో ధాన్యం ధరలు విపరీతంగా పెరిగినవనీ కంట్రోల్సు కావాలన్నవాళ్ళు లెక్కలు తయారుచేసిచూపించినందువల్లకూడా, యీకంట్రోల్సు తిరిగి ప్రవేశపెట్టబడినవి. తదుపరి రోజురోజుకు పెరిగిపోతున్న ఇన్‌ఫ్లేషన్, అభివృద్ధిలేని మన ఆహారోత్పత్తి తత్ఫలితంగా ధాన్యల దిగుమతిపై హెచ్చుగా ఆధారపడవలసి రావడం పట్నాంలోను, పారిశ్రామిక కేంద్రములలోను కారుచౌకగా ధాన్యాలు కావాలనే ఆందోళన జయులుదేరడం, ప్రభుత్వంయందు మనకుండే భక్తివిశ్వాసాలచేత, ఈ కంట్రోల్సు విధానమునకు తలయొగ్గవలసివచ్చింది."

"కాని, కేంద్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ యీ విధానంలో కొన్ని ముఖ్యమైన సూచనలను చేసింది. రైతులు పండించే మొత్తంధాన్యంలో, ఒక నిర్ణీతభాగం మాత్రమే నిర్బంధంగా సేకరించి, మిగిలినది రైతులు మార్కెట్టులో తమ యిష్టవచ్చిన ధరకు అమ్ముకొనవచ్చుట, పల్లెసీమలలో రేషనింగు విధానం రద్దుచేసి, ఇన్‌ఫార్మల్ రేషనింగ్ పెట్టుట, జిల్లాలలో గ్రామమునుంచి గ్రామమునకు, తాలూకానుంచి తాలూకాకు ధాన్యం రవాణాపై నిషేధమును రద్దుచేయుట; కాని దురదృష్టవశాత్తు, మద్రాసు ప్రభుత్వం యీ సూచనలను యింతవరకు అమలుజరుపలేదు."

రాయలసీమ రైతులు

"రాయలసీమలో ఏ ప్రాంతానికివెళ్ళినా ప్రజలు కంట్రోల్సును నిరసిస్తూ, జిల్లాలో ధాన్యపు రవాణాపై నిషేధముల్లను తొలగించవలసిందని కోరుతున్నారు. అప్పుడు బీదప్రజలను రక్షించుటెట్లని ప్రభుత్వం అడగవచ్చును. బీదప్రజలకు ప్రభుత్వం ప్రత్యేక ధాన్యపు డిపోలను ఏర్పాటుచేసి, తాము దిగుమతిచేసిన ధాన్యం, నిర్బంధంగా సేకరించిన ధాన్యంకలిపి సప్లయిచేయవచ్చును హెచ్చురాబడిగలవారు, ధనవంతులు బజారులో వున్న ధాన్యమువున్నధరకు కొనుక్కొనవచ్చును. ఈ పద్ధతివల్ల ఆహారసంపకం విషయంలో ప్రభుత్వం బాధ్యతలు తగ్గి, బీదప్రజలు రక్షింపబడి కంట్రోల్సు, దొంగమార్కెట్లవలన కలిగే కష్టములు, నష్టములు తగ్గిపోవును."

"రాయలసీమలో అమలులోవున్న "ఎకరా ప్రొక్యూర్‌మెంట్" విధానంవల్ల కలుగుతున్న బాధలు, అనావృష్టిచే పంటలుపోయి అవస్థపడుతున్న రైతుల మొరలనుగూర్చి మాట్లాడుతూ రంగాగారిలా అన్నారు. "ప్రతిఎకరాకు నిర్బంధ ధాన్యసేకరణ విధానంవల్ల రైతులు పడుతున్న బాధలు నాకు తెలుసుకొంతవరకు కరువు బాధపడుచున్న ప్రాంతాలలో 10 ఎకరములవరకు, బాగా పంటలు పండిన ప్రాంతాలలో 20 లేక 30 ఎకరములవరకు ఈ నిర్బంధ ధాన్యసేకరణ చెయ్యగూడదు. కాని ప్రతిఒక్క రైతు తన అదనపు ధాన్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చుటకు సిద్ధపడి ధాన్యం పండించని మిగత ప్రజలకు అన్నం పెట్టుటలో ప్రభుత్వమునకు తోడ్పడాలి"

బీద రైతులు యివ్వగల్గిన దానికంటే హెచ్చు ధాన్యమును ప్రభుత్వోద్యోగులు సేకరిస్తున్నారని, డబ్బుగల రైతులవద్దనుంచి సేకరించక బీద రైతులను నానాబాధలు పెడుతున్నారని రైతులు చేసిన ఫిర్యాదులకు సమాధానం చెబుతూ, రంగాగా రిలా అన్నారు: ఇటువంటి బాధలనుండి రక్షణ పొందుటకే, ఆహారసంఘాలు, సహకార మార్కెటింగ్ సొసైటీలు, ఉత్పత్తి వినియోగదార్ల సంఘాలు ఏర్పడవలెనని కోరుతున్నాము. ఆహార సంఘముల స్థాపన ఎన్నికలమీద ఏర్పడవలెనని కోరుతుంటే, శ్రీ ప్రకాశంగారి మంత్రివర్గం చేసినతప్పే, ప్రస్తుత మంత్రివర్గంవారుకూడా అనుసరిస్తూ యీ సంఘాలకు సభ్యులను నామినేట్ చేస్తున్నారు. సభ్యులను నామినేట్ చేయకుండా ఎన్నికద్వారా నియమిస్తే, సంఘాలు సవ్యంగా పనిచేయడానికి వీలుంటుంది."

గ్రామీణ ప్రాంతాలలో రేషన్ పరిమాణం

అవసరమైతే తగ్గింపు

మద్రాసు, జనవరి 26—

గ్రామీణ ప్రాంతాలలో అవసరాన్నిబట్టి రేషన్ పరిమాణాన్ని తగ్గించడానికి జిల్లాకలెక్టర్లకు అధికారమిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసిందని తెలుస్తున్నది.

జిల్లాలో నిల్వవున్న ధాన్యాదులనుబట్టి, వివిధ ప్రాంతాలకు సమానంగా వాటిని సరఫరా చేయడానికిగాను అవసరంకాగల చర్యలనుబట్టి ఈ అధికారాన్ని కలెక్టర్లు ఉపయోగిస్తారట.

రేషన్ పరిమాణాన్నేగాకుండా రేషన్‌గా యిచ్చే ఆహార ధాన్యాలలోకూడా మార్పులు చేయడానికి కలెక్టర్లకు అధికారం వుంటుంది. శాసనరీత్యా రేషనింగ్ అమలుపరచే ప్రాంతాలకు ఈ ఉత్తరువులు వర్తించవు.

అనంతపురంజిల్లాలో ధాన్యసేకరణ

జరపవలదని కిసాన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

ఉరవకొండ, జనవరి 23—

నే దిక్కడ జరిగిన అనంతపురంజిల్లా కిసాన్ కాంగ్రెస్ మహాసభలో నిర్బంధ ధాన్యసేకరణ పట్ల నిరసన తెలుపుతూ సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించడం విషయమై తీవ్రంగా చర్చ జరిగింది.

చర్చలో కొందరు అనుకూలంగాను, మరికొందరు ప్రతికూలంగాను మాట్లాడిన మీదట, అనంతపురం జిల్లాలోని క్షామ పరిస్థితులను గమనించి ధాన్యసేకరణ విధానాన్ని రద్దు చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభవారు తీర్మానం చేశారు.

అనంతపురం జిల్లాను సమీపంలో ఉన్న మైసూరు సంస్థానంతో కలుపుతూ రైల్వేమార్గాన్ని నిర్మించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభవారు మరొక తీర్మానం చేశారు.

రాయలసీమ గ్రామోద్యోగుల సభ

ఏరూరు, జనవరి 24—

రాయలసీమ గ్రామోద్యోగుల 8 వ మహాసభ ఫిబ్రవరి 3 వ తేదీని మహానందిక్షేత్రం (కర్నూలు జిల్లా) లో శ్రీ కె. కాశవ్వరెడ్డి (చిత్తూరు) గారి అధ్యక్షతను జరుగుతుంది. ప్రతి ఫిర్కా నుంచి యిద్దరు ప్రతినిధుల నెన్నుకొని వారిపేరను ఈ నెల 25 వ తేదీ లోపుగా తనకు తెలియజెయ్యవలసిందిగా కార్యదర్శి శ్రీ ఏ. సంజీవరావుగారు కోరుతున్నారు. పొరుగు గ్రామాలనుంచి వచ్చే వారు గుంతకల్లు, విజయవాడ మార్గంలోవున్న నంద్యాల రైల్వేస్టేషన్‌కు ఫిబ్రవరి 3 వ తేదీ మధ్యాహ్నానికి రావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. అక్కడనుంచి మహానందికి ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటుచెయ్యబడ్డవట.

కడప, కర్నూలు జిల్లాలలో క్షామ ప్రమాదం: తక్షణ చర్యలకు ఆచార్య రంగా విజ్ఞప్తి

కోవెలకుంట్ల, జనవరి 24—

గాంధీ జాతీయ స్మారకనిధి వసూలు సందర్భంలో రాయలసీమలో పర్యటన చేస్తున్న ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు 21 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నంద్యాల నుంచి బనగానపల్లెకు వచ్చారు. కర్నూలుజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అంకిరెడ్డిగారు జిల్లా గాంధీ జాతీయ స్మారకనిధి కార్యదర్శి శ్రీరామలింగారెడ్డిగారు రంగాగారితోకూడా ఉన్నారు.

బనగానపల్లె సబ్ తాలూకా గాంధీ స్మారకనిధి సంఘం తరపున శ్రీ యాదాటి వీరారెడ్డిగారు, సబ్ తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ, కోవెలకుంట్ల తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యేగాటి నారాయణరెడ్డిగారు, శ్రీ జి కేశవరెడ్డిగారు మున్నగువారు శ్రీ రంగాగారికి స్వాగతమిచ్చి వారిని మేళతాళాలతో సభాస్థలికి తీసుకువెళ్లారు.

శ్రీ రామలింగారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది.

బనగానపల్లి సబ్‌తాలూకా కాంగ్రెస్ తరపున గాంధీస్మారక నిధిసంఘం తరపున, బనగానపల్లె కో-ఆపరేటివ్ బాంకి తరపున సన్మానపత్రాలు చదువబడినవి. బనగానపల్లె స్మారకనిధి సంఘం వారు రు. 1600/- లు నిరాశమివ్వడానికి వాగ్దానం చేశారు. రు. 116/- లు శ్రీ రంగాగారికి సమర్పించబడినవి.

శ్రీ రంగాగారు తమ ప్రసంగంలో ప్రస్తుతం ప్రభుత్వంఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. కంట్రోల్సును తిరిగి అమలు పరచడానికి బాధ్యులుప్రజలేననీ, ప్రజలు సక్రమంగా వ్యవహరిస్తుంటే ప్రభుత్వం కంట్రోల్సును తొలగించగలదని చెప్పారు. గాంధీ జాతీయ స్మారకనిధికి ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా ఆయన ఉద్బోధించారు.

ఆచార్య రంగాగారు యిక్కడనుంచి పత్తికొండకు వెళ్ళారు.

"శిస్తుల వసూలును నిలిపివేయాలి"

కోవెలకుంట్ల, జనవరి 28—

ఈ ప్రాంతంలోని క్షామపరిస్థితిగురించి ఆచార్య రంగాగారు కూడా ఈవిధంగా తెలియజేశారు:

"కర్నూలుజిల్లాలోను బనగానపల్లె, కోవెలకుంట్ల తాలూకాలలోను, కడపజిల్లాలోని జమ్మలమడుగు, ప్రొద్దుటూరు తాలూకాలలోను అధిక ప్రాంతాలు క్షామపీడితంగా ఉన్నవి. ఆహార పదార్థాలు, వేరుశెనగ మున్నగు పంటలు బొత్తిగా పండలేదు. ఈ తాలూకాలలోని గ్రామాలలో శిస్తు వసూలువల చెయ్యడం అవసరం. రైతులు ప్రభుత్వం వద్దనుంచి మరికొంత సహాయం ఆపేక్షిస్తున్నారు.

"ఈ గ్రామాలన్నింటిలోనుశిస్తువసూలు నిలుపుదల చెయ్యాలి. నిర్బంధ ధాన్యసేకరణను వెంటనే నిలుపుదల చెయ్యాలి. పండిన పంటను సొంతవినియోగానికే చాలనివారికి ఆహారధాన్యాలను సప్లయి చెయ్యవలసిన అవసరంకూడా ఉన్నది. రేషన్ దుకాణాలను వెంటనే ఏర్పాటుచెయ్యాలి. కొంతకాలమైన తరువాత మరుసంవత్సరం విత్తనాలు వెయ్యడానికి విత్తనాలను కొనడానికి తక్కావిఋణాలు మంజూరు చెయ్యాలి.

"ఈ ప్రాంతాలలోని చిన్నచిన్న కుంటలను, చెరువులను వెంటనే మరమ్మత్తు చెయ్యాలి బావులు త్రవ్వి నీటి పారుదల సదుపాయాలను కలుగ జెయ్యాలి. పాలేరునదికి నంతెనకట్టిన కడప-కర్నూల్ జిల్లాలకు రాకపోకల సౌకర్యం కలుగజెయ్యవచ్చు. ప్రభుత్వం బీదలకు పనులు కల్పించాలి."

కాంగ్రెస్ విధానంలో యువకులకు శిక్షణ

పత్తికొండ, జనవరి 22—

"కాంగ్రెస్ సంస్థ కలకాలం వర్ధిల్లుతూ రైతు కూలీ ప్రజానీకానికి మహాత్ముడు చూపిన విధానం ప్రకారం సేవ చెయ్యాలంటే, నాయకులు భావి పౌరులైన యువకులకు, విద్యార్థులకు ప్రోత్సాహమిచ్చి వారు కాంగ్రెసులో విరివిగా చేరేటట్లు చెయ్యాలి" అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు నేటి సాయంత్రం తుగ్గలిలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు: ఆయన కర్నూలు జిల్లాలో, నంద్యాల, బనగానపల్లి, ప్యాపలి, మున్నగు గ్రామాలలో పర్యటనచేసి, తుగ్గలికి వచ్చారు. ఆయనతోకూడా కర్నూలుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అంకిరెడ్డిగారు గాంధీ జాతీయ స్మారకనిధి కార్యదర్శి శ్రీరామలింగారెడ్డిగారు వున్నారు.

కాంగ్రెస్ సేవకులను హెచ్చుగా తర్ఫీదు చెయ్యవలసిన అవశ్యకతను గూర్చి మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు:

"నాయకులు యువకులకు తగినశిక్షణ యివ్వకపోతే అనతికాలంలోనే కాంగ్రెస్ పతనం చెందగలదు. మహాత్ముని బోధనలను ప్రజానీకంలో విరివిగా ప్రచారం చెయ్యడానికి, నిర్మాణ కార్యక్రమాన్ని విరివిగా సాగించడానికి, సేవకులను తర్ఫీదు చెయ్యడానికి, గాంధీ జాతీయస్మారకనిధి ఏర్పాటు చెయ్యబడింది."

"అట్టి పవిత్రకార్యానికి తలపెట్టిన ఈ నిధికి ప్రతిభారతీయుడు విరివిగా విరాళాలు యివ్వాలి."

కార్మిక, కర్షకవర్గాల సామరస్యావశ్యకత

నంద్యాల, జనవరి 24—

నంద్యాల తాలూకా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ ప్రథమ మహాసభ 22 వ తేదీ పుదయం, కర్నూలుజిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకయ్యగారి అధ్యక్షతన జరిగింది. సభకు తాలూకా వివిధ ప్రాంతాలనుంచి దాదాపు 500 మంది ప్రతినిధులు వచ్చారు.

ఆచార్య రంగాగారు మహాసభను ప్రారంభిస్తూ యిలా అన్నారు:

"వ్యవసాయ కూలీలు ప్రస్తుతం అనేక కష్టాలు పడుతున్నమాట నిజం. వారికి కడుపునిండా తిండి, ఒంటినిండాబట్ట లేదు నివసించడానికి అనువైన యిల్లులేదు. మన జాతీయ ప్రభుత్వం వీరిస్థితిని గమనించి వీరి నుద్ధరించడమే ప్రథమ కర్తవ్యంగా భావించింది. అందుచేతనే వ్యవసాయ కూలీల స్థితిగతులగూర్చి విచారించడానికి ఒక కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.

"మరొక ఆనందకరమైన విషయమేమంటే ప్రపంచ కార్మిక సంస్థవారుకూడా మన వ్యవసాయ కూలీల కష్టాలను గుర్తించారు. అందుచేతనే యిటీవల ఢిల్లీకి ఆ సంస్థ ప్రతినిధివచ్చి మన దేశంలోని వ్యవసాయ కూలీల స్థితిగతులను గురించి మన ప్రభుత్వంతో సంప్రదించారు. మన వ్యవసాయ-కూలీ కాంగ్రెస్ తరపున, అఖిల భారత రైతు కాంగ్రెస్ తరపున వారికి మేము మెమొరాండం సమర్పించాము. ఆ మెమొరాండంలో వ్యవసాయకూలీ వేతనాలు పెంచవలెననీ, వారికి గృహవసతులు, ఆరోగ్యవసతులు కల్పించవలసిందని, ముసలితనపు బీమా, నిరుద్యోగ బీమా మున్నగు సౌకర్యాలు ఏర్పాటు చెయ్యవలసిందనీ. వారి పిల్లలకు ఉచితంగా విద్య నేర్పవలసిందనీ సూచించాము."

వ్యవసాయ కూలీలకు హెచ్చువేతనాలు యివ్వడానికి వీలుగా రైతులుయిచ్చే ధాన్యం ధర పెంచవలసిందని హెచ్చరిస్తూ, రైతు క్షేమం, వ్యవసాయకూలీ క్షేమం పరస్పరం ఆధారపడి వున్నదని, కాబట్టి రైతులు, వ్యవసాయ కూలీలు పరస్పరం సుహృద్భావాలను పెంచుకొని ఉభయులు ధాన్యానికి హెచ్చుధరపొందడానికి కృషిచేయవలసిందని రంగాగారు సలహాయిచ్చారు.

కమ్యూనిస్టుల దౌర్జన్యాలు ప్రభుత్వానికి సవాల్

గుంటూరు, జనవరి 23—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారి యింటిపై యిటీవల కమ్యూనిస్టులు జరిపిన దాడినిగురించి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య రంగాగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"శ్రీ వెంకటరత్నంగారి యింటిపై కమ్యూనిస్టులు జరిపిన దాడి మన కాంగ్రెస్ మంత్రివర్గానికే ఒక సవాల్. గత రెండుసంవత్సరాలనుంచి కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టులు జరుపుతున్న ఘోర కృత్యాలనుంచి ప్రజలను, కాంగ్రెస్ వాదులను రక్షించడంలో అత్యద్భుతంగా పనిచేసి, కమ్యూనిస్టుల దురాగతాలను అణచడంలో మన ప్రభుత్వానికి సహాయపడుతూ, ఉక్కుమనిషి అని పేరు పొందినవారు మన వెంకటరత్నంగారు ఆయనపై కమ్యూనిస్టులు పగవట్టడంలో ఆశ్చర్యంలేదు. కమ్యూనిస్టుల దౌర్జన్యాలనుగురించి ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశాను కాని, యింతవరకు ప్రభుత్వం ఎట్టిచర్య తీసుకోలేదు.

"ఆయనకు ఎటువంటి అపాయిత్యం జరిగినా అది కాంగ్రెస్ సంస్థకు, జాతీయ ప్రభుత్వానికి ఒక సవాల్ అన్నసంగతి మనం గ్రహించాలి. అట్టి కమ్యూనిస్టులు ప్రజాద్రోహులుగా పరిగణింపబడుతారు. తదను గుణంగా వారు శిక్షింపబడుతారు.

"శ్రీ వెంకటరత్నంగారు, ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడడంలో చేస్తున్న కృషికి భారతదేశమంతా ఆయన వెనుకవున్నదని ఆయనకు హామీ యిస్తున్నాను. శ్రీ వెంకటరత్నం గారివంటి సేవకులను చూచి, దేశంలోని కాంగ్రెసు వాదులందరు గర్వపడుతున్నారు."

గాంధీ వర్ధంత్యుత్సవం

శాంతిరక్షణకు బొంబాయి ప్రభుత్వం ఏర్పాటు

బొంబాయి, జనవరి 25—

గత సంవత్సరం గాంధీజీ హత్యానంతరం బొంబాయిలో కొన్ని ప్రాంతాలలో కల్లోలం చెలరేగింది. గాంధీజీ ప్రథమ వర్ధంత్యుత్సవం సందర్భంలో తిరిగి అట్టి సంఘటనలు జరగకుండా చేయుటానికై బొంబాయి ప్రభుత్వం వారు ముందు జాగ్రత్తపడుతున్నారు. ఎక్కడైనా అశాంతి బయలుదేరిందంటే దానిని పోలీసు అధికారులు సత్వరంఅణచివేస్తారు. ఎవరైనా శాంతిని భంగపరిస్తే వారిని పోలీసులు కాల్చివేస్తారు.

బి. బి. సి. నుంచి హిందీలో కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 25—

గాంధీ వర్ధంత్యుత్సవ సందర్భంలో బి. బి. సి. నుంచి హిందుస్తానీ కార్యక్రమం రాత్రి 8-గంటల లగాయతు 8.30 గంటలవరకు 24.92 మీటర్లలోను, 16.86 మీటర్లలోను ప్రసారం చేయబడుతుంది.

ఈ కార్యక్రమంలో పదినిమిషాలపాటు లార్డ్ పెథిక్‌లారెన్సు హెచ్. ఎస్. ఎల్. పోలక్, కార్ల్ హీత్ ప్రభృతులు సందేశాలు చదువుతారు. తరవాత గాంధీజీని గురించి బ్రిటిష్ గ్రంథకర్తలు రచించిన గ్రంథాలలోనుంచి కొన్ని భాగాలను చదువుతారు, ఇటీవల లార్డ్‌పెథిక్ లారెన్సు, హెచ్. ఎం. బ్రెయిల్స్‌ఫర్డ్, పోలక్‌లు రచించిన ఒక గ్రంథంనుంచి కూడా కొన్ని భాగాలను అప్పుడు చదువుతారు.

నెల్లూరుజిల్లాలో రాజకీయ బాధితులకు భూముల మంజూరు

నెల్లూరు, జనవరి 24—

19 వ తేదీ ఉదయం నెల్లూరుజిల్లా రాజకీయ బాధితుల సలహాసంఘం సభ్యులు కలెక్టర్ ఆఫీసులో, జిల్లా కలెక్టర్ శ్రీ యస్. ఏ. అయ్యంగారి అధ్యక్షతన సమావేశమై 21 మందికి భూములు మంజూరు చేశారు. ఇప్పటికి నూరుమందికిపైగా భూములు యివ్వబడ్డట్లు తెలుస్తున్నది.

వివిధ వార్తలు

సవరను రేటు

మద్రాసు, జనవరి 27—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	75 4.0
పాల్లా బంగారం	117 8 0
మూపా బంగారం	115 12.0
వెండి వందతులాలు	183 0.0
వెండి తులం	1-13.6

వేరుశెనగ గింజలు

(581 పౌనుల) మెసిన్ వరకు కొత్తది బజారు ధర	150.8.0	151- 4.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	321- 0.0	323- 0.-

కొబ్బరినూనె

(30 పౌన్లు) గల డబ్బి 1 కి	33- 6.9	33.12.9

పంచదార

(కలందరు) "కాన్‌పూర్"	89.0.0	92- 0.0
(చిల్లర ధర) వీసె 1.5		1- 5.0

ఆముదం

(500 పౌన్లు) బారువ	340.0.0	345- 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 26—

నేటి ఓపెనింగు	32.73
నేటి క్లోజింగు	32.69

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ చతుర్దశి శుక్రవారం జనవరి 28-వ తేదీ

చతుర్దశి ఉదయం 6.46 గంటలవరకు ఉత్తరాషాఢ నక్షత్రం రాత్రి 9.14 గంటల వరకు వర్జ్యం: రాత్రి 1-37 నుంచి 3.22 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[శనివారం, జనవరి 29]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు). 7-10 తెలుగులో వార్తలు. 7-20 గీతావళి: వై. శారదాదేవి. 7-30 గ్రాతపాట: ఎన్. సి. హెచ్. సత్యనారాయణ. 8.0 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 8.15 గాత్రపాట: ఎన్ సి. హెచ్. సత్యనారాయణ. 8-30 ముగింపు.

సాయంత్రం 5.30 బొమ్మరిల్లు. 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు.6-10 స్థానిక వార్తలు. 6-20 గీతావళి: వై. శారదాదేవి. 6-30 గ్రామస్థుల కార్యక్రమం; (మద్రాసునుంచి రిలే). 7-15 తెలుగులో వార్తలు. 7-30 ఉదయకుళలోవరి 7-45 గాత్రపాట: జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, ఫిడేలు: టి. చౌడయ్య. (మద్రాసునుంచి రిలే). 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 9-15 ఆంధ్ర జానపదగేయాలు 9-30 ఛాయావాణి. 9-40 గాత్రపాట: ఘంటసాల వెంకటేశ్వరరావు. (మద్రాసునుంచి రిలే). 10 గంటలకు ముగింపు.

మద్రాసు

ఉదయం 7 గంటలకు స్వాగతం. 7-10 కొత్త మంగళం శ్రీనివాసన్ (రికార్డులు) 8-15 సినిమా రికార్డులు. 8-30 బాలానందం. మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం. 1-40 సినిమా రికార్డులు. 2-5 వేణుగానం. సాయంత్రం 5-30 వీణ: రుక్మిణీ మణి; 6-20 దిల్‌రుబా: వి. కె. వి. రాజు. 7-15 రికార్డులు. 7-40 గాత్రపాట జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం. ఫిడేలు: టి. చౌడయ్య. 9-40 గాత్రపాట: ఘంటసాల వెంకటేశ్వరరావు.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు,7-20 రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం: 7-15 తెలుగులో వార్తలు; 7-30 స్వీయ కవిత. 9-30 రికార్డులు. 10 కర్ణాటక సంగీతం: (రికార్డులు)

రంగూన్‌కు భారత రాయబార వర్గం ప్రయాణం

ఫిబ్రవరి 1 వ తేదీని

మద్రాసు, జనవరి 26—

బర్మా భూస్వామ్యం బిల్లుగురించి బర్మా ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం ఫిబ్రవరి 1 వ తేదీని ఢిల్లీనుంచి రంగూన్ వెళ్ళనున్న భారత రాయబారవర్గం జనవరి 31 వ తేదీన ఉదయం ఢిల్లీ సెక్రటేరియట్‌లో సమావేశం జరుపుతారు.

ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు జనవరి 30 వ తేదీని విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెడతారు.

ప్రస్తుత కార్యక్రమంప్రకారం భారతరాయబార వర్గంవారు ఫిబ్రవరి 7 వ తేదీవరకు రంగూన్‌లో వుంటారు. ఫిబ్రవరి 7 వ తేదీ ఉదయం అక్కడనుంచి బయలుదేరి మధ్యాహ్నం కలకత్తా చేరుకుంటారు.

శ్రీ గోపాల రెడ్డిగారు ఫిబ్రవరి 8 వ తేదీని విమానంలో కలకత్తానుంచి చెన్నపురికి బయలు దేరుతారు.

రాజంపేట, జనవరి 24—

నిన్న, మొన్న ఊడిగపాళెంలో ముగ్గురికి కలరా సోకింది. వారిలో ఇద్దరు మరణించారు రాజంపేట తాలూకా ఆరోగ్యశాఖవారు వ్యాధి వ్యాపించకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలకు ఇన్‌జక్షన్ మందు యిస్తున్నారు.

పాలస్తీనాపై రోడ్స్ దీవిలో చర్చ

తిరిగి నేడు ప్రారంభం కావచ్చు

టెలివీవ్, జనవరి 27 — పరిహద్దుల నిర్ణయం విషయంలో సమాధానం కుదరక రెండురోజులక్రితం ప్రతిష్టంభన ఏర్పడ్డ ఈజిప్షియన్, ఇజ్రాయల్ ప్రతినిధుల సంభాషణలు నేడు రోడ్స్ దీవిలో పునః ప్రారంభం కాగలవని అనుకోటున్నారు.

ఈ రెండు రోజుల వ్యవధిలోను ఉభయపక్షం ప్రతినిధులు తమ ప్రభుత్వాలతో సమాలోచించు కొనడానికి కెయిరో, టెలివీవ్‌లకు వెళ్ళారు.

భద్రతాసంఘానికి బంచ్ నివేదిక

రోడ్స్, జనవరి 25 — పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంచ్ ఈజిప్టు ఇజ్రాయిలీ సంభాషణలను గురించి భద్రతా సంఘానికి ఒక నివేదికను పంపిస్తూ అవి స్వల్పంగానే ఫలించినవని అన్నాడు.

జర్మనీలోని బ్రిటిష్ మండలంనుంచి వీరాగ్యులైన యూదీయుల మొదటి జట్టు — ఒక పక్షం రోజులలో పాలస్తీనాకు బయలుదేరగలదని నేడు పారిస్‌లో ప్రకటించబడింది.

ఆఫ్రికా ఆదివాసుల స్వాతంత్ర్యహరణ

దక్షిణాఫ్రికా ప్రధాని కొత్త ప్రతిపాదన

కేప్‌టౌన్, జనవరి 25 — దక్షిణాఫ్రికాలో యూరోపియనులను, ఆఫ్రికనులను వేరుచెయ్యడానికి ప్రభుత్వం అవలంబించదలచిన విధానం వివరాలను పరిశీలించడానికి ఉభయపక్షం ప్రతినిధులతో ఒక కమిషన్‌ను నియమించవలసిందని ప్రధాని డాక్టర్ మలాన్ నేడు అసెంబ్లీలో ప్రతిపాదించాడు.

ఆర్థిక సమస్యలను, జాతి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం పట్ల విశ్వాసరాహిత్యాన్ని ప్రకటిస్తూ విన్న జనరల్ స్మట్స్ తీర్మానానికి డాక్టర్ మలాన్ క్రింది సవరణ ప్రతిపాదించాడు. "……ఈ సభవారు ప్రభుత్వంపట్ల తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ, గత పార్లమెంటరీ ఎన్నికలలో అధిక సంఖ్యాకులైన ప్రజలు ప్రకటించిన భావాలను అనుసరించి వారిని వేరుచెయ్యడానికి ప్రభుత్వం అవలంబించనున్న విధానాన్ని పూర్తిగా అమలు జరపడానికి పూనుకోగలదని ఆశిస్తున్నారు."

1950 జనవరి 31 వ తేదీ నాటికి ఈ కమిషన్ తన నివేదికను అందచేయాలని డాక్టర్ మలాన్ సూచించాడు.

ఈ సందర్భంలో వివిధరాజకీయ పక్షాలవారంద రితో ప్రభుత్వం సంప్రతింపులు జరిపి వారి అభిప్రాయాలను గురించిగూడా ఆలోచించగలదని డాక్టర్ మలాన్ ప్రకటించాడు. కేవలం ఆఫ్రికన్ సమస్యను గురించి మాత్రమే కమిషన్ విచారణ జరపగలదని, ఈ సమస్య చాలా గొప్ప సమస్య కనుక, దీనిని విచారించడానికే చాలాకాలం పట్టగలదని డాక్టర్ మలాన్ అన్నాడు.

ఈ సమస్యను గురించి చర్చించడానికి వివిధ రాజకీయ పక్షాలమధ్య కొంత ఆధారం కలదని, ఇంక వర్ణవిభేద సమస్యను సంబంధించినంత వరకు వారి విధానాలు పూర్తిగా వేరయినందున సంయుక్తంగా సంప్రతింపులు జరపడం అనావశ్యమని డాక్టర్ మలాన్ అన్నాడు.

ఆసియనుల పట్ల అనుసరించవలసిన విధానాన్ని గురించి ఉభయులూ, వచ్చే రాష్ట్ర ఎన్నికలలో ఓటర్లముందు వివరించవచ్చునని ఈ సమస్య అంతటిని గురించి వారు ఏమి చెప్పనున్నారో అప్పుడు తెలుసుకోవచ్చునని డాక్టర్ మలాన్ అన్నాడు.

డర్బన్ కల్లోలంలో బాధితులకు ప్రభుత్వ ధనసహాయం

డర్బన్, జనవరి 24 — ఇటీవల డర్బన్‌లో కల్లోలం సందర్భంలో నష్టపడినవారి సౌకర్యానికై డర్బన్ సిటీకౌన్సిల్ ధనాన్ని వ్యయపరుస్తున్నది. ఈ సంపర్భంలో సహాయనిధికి ఎంతసొమ్ము వసూలైతే ఇంకా అంత సొమ్మును ఇవ్వదలచినట్లు దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రకటించింది. ఇందునిమిత్తం ప్రారంభించనున్న నేటాల్ ఆర్థిక హామీనిధి వివరాలను త్వరలో ప్రకటిస్తామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మిస్టర్ ఎ. జె సార్స్ తెలిపినాడు.

చెన్నపురికి రాజాజీ రాక

ఫిబ్రవరి 8 వ తేదీని

మద్రాసు, జనవరి 26 — ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఢిల్లీనుంచి విమానంలో బయలుదేరి ఫిబ్రవరి 8 వ తేదీకి చెన్నపురి చేరుకుంటారని తెలుస్తున్నది. ఆ మరునాటి రోజున ఆయన తూత్తుకుడిలో "వి. ఓ. చిదంబరంపిళ్లె" నౌకకు జలప్రవేశోత్సవం జరుపుతారు. తిరిగి ఆయన ఫిబ్రవరి 11 వ తేదీకి ఢిల్లీ చేరుకుంటారు.

శ్రీ కె. కామరాజనాడార్

మద్రాసు, జనవరి 27 — అఖిలిండియా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు అగు శ్రీ కె. కామరాజనాడార్‌ను భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తమిళనాడు శాఖకు అధ్యక్షుడుగా ఆ సంస్థ తాత్కాలిక కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

కలకత్తాలోని బారానగర్‌లో సోమవారం రాత్రి పోలీసులు పలుప్రాంతాలలో సోదాలు చేసి, చాలా బాంబులను, ఒక మరతుపాకి తూటాలను, మరికొన్ని తుపాకులను స్వాధీనపరచుకొని, పదుగురిని అరెష్టు చేశారు.

హిందీ పరీక్షాఫలితాలు

ఆంధ్రప్రాంతం ప్రాథమిక

మద్రాసు, జనవరి 27 — గత నవంబర్‌లో ఆంధ్రరాష్ట్రంలో జరిపిన ప్రాథమిక హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టర్ నెంబర్లు ఇవి:—

ఫస్ట్‌క్లాస్‌లో ప్యాసైనవారు

7049 90 97

7602 04 06 10 15 34 35 41 47 59 64 67 నుంచి 69 71 76 77 84 94

7700 02 04 10 14 16 26 30 48 50 51 58 73 83 84.

7820 22 30 34 నుంచి 36 43 45 46 50 51 78 79 84 85.

7908 22 51.

8049 58.

8121 29 35 38 41 45 నుంచి 48 57.

8201 40 48 49 67 68 73 74 77 78 80 82

8303 నుంచి 05 08 19 20 30 31 54 60 70 79 96

8401 62 87 97.

8510 13 55 66 75 82 98.

8605 07 08 14 85.

8723 45 51 59 65 70 86 93 95

8807 14 44 48 50 52 55 58 63 69.

8915 66 72 84 85.

9007 16 18 41.

9100 08 11 12 13 16 17 41 43 94.

9213 71.

9357 51 60 75 85 93.

9405 23 27 54 61 62 64 78 79 87.

9503 07 10 11 24 25 34 38 39 61 62 63 71 81 82 91 94 95 99

9605 06 10 24 30 36 59 60 65 79 99.

9701 06 09.

సెకండ్ క్లాస్‌లో ప్యాసైనవారు

7545 46 52 57 58 60 65 72 80 నుంచి 85 88 91 92 98 నుంచి 99.

7600 05 08 09 12 17 నుంచి 21 23 24 31 32 40 43 నుంచి 45 48 51 నుంచి 54 61 63 79 81 86 నుంచి 90 92 95 99.

7706 11 నుంచి 13 17 19 22 24 29 31 38 44 నుంచి 46 49 52 నుంచి 57 59 నుంచి 63 66 67 69 నుంచి 72 74 80 87 89 91 94 97 98.

7800 02 11 18 14 17 19 24 నుంచి 27 33 39 41 42 47 49 52 74 75 77 80 82 86 నుంచి 88 93 97 నుంచి 99.

7900 నుంచి 12 06 10 11 16 నుంచి 20 24 27 31 నుంచి 34 36 38 నుంచి 40 42 45 నుంచి 47 49 50 52 నుంచి 56 60 61 71 76 77 79 నుంచి 84 90 నుంచి 92 94 నుంచి 99.

8000 03 నుంచి 05 09 25 31 36 45 నుంచి 48 50 నుంచి 52 55 56 59 63 67 నుంచి 68 73 74 76 78 80 87 91 92 99.

8101 02 07 11 13 15 16 నుంచి 18 22 23 30 31 33 36 37 39 40 42 49 52 నుంచి 55 61 నుంచి 63 83 84 87 92 93 95 98 నుంచి 99.

8200 02 03 07 10 13 నుంచి 15 19 24 26 28 నుంచి 30 33 35 41 42 45 47 51 నుంచి 53 61 63 నుంచి 66 69 నుంచి 72 79 81 83 87 89 92 94 95 97 98.

8301 06 07 09 11 13 18 23 26 27 32 33 35 38 40 43 44 50 నుంచి 52 55 57 59 61 63 64 72 77 78 80 నుంచి 83 86 87 89 92 94 95 97 99.

8400 02 03 07 నుంచి 09 11 13 నుంచి 15 19 24 31 34 36 నుంచి 42 44 52 నుంచి 57 59 60 63 64 73 78 81 88 89 91 93 నుంచి 96 98 99.

8500 నుంచి 02 05 నుంచి 09 11 12 50 నుంచి 53 58 59 61 72 74 76 80 84 92.

8601 04 10 నుంచి 12 15 19 20 22 నుంచి 25 27 28 31 46 48 49 52 53 62 63 66 నుంచి 68 74 81 93 98.

8703 08 12 13 21 22 26 28 30 నుంచి 32 38 నుంచి 44 46 48 నుంచి 50 52 నుంచి 58 61 నుంచి 63 66 67 69 71 నుంచి 73 75 నుంచి 77 80 85 87 88 90 92 94 96 నుంచి 99.

8800 01 04 05 09 నుంచి 11 13 15 16 19 నుంచి 22 24 25 31 34 36 39 42 46 51 54 57 59 నుంచి 61 64 నుంచి 65 70 నుంచి 75 77 82 83 87 95 96 99

8901 నుంచి 11 14 నుంచి 20 22 24 26 29 32 33 36 56 నుంచి 62 68 69 78 79 83 88 నుంచి 90 91 నుంచి 98 99

9000 01 03 05 06 10 12 14 15 18 21 నుంచి 24 26 28 నుంచి 30 32 35 38 నుంచి 40 44 46 48 నుంచి 52 56 58 59 63 69 71 73 74 76 77 80 నుంచి 85 87 90 93 95 98

9101 10 14 15 18 19 21 27 32 33 35 36 39 40 43 44 49 నుంచి 53 58 నుంచి 60 62 నుంచి 72 83 85 87 95 97.

9200 01 03 08 నుంచి 10 18 20 24 25 27 30 31 34 35 51 53 56 59 నుంచి 66 69 70 72 నుంచి 74 77 నుంచి 79 82 83 87 91 94 నుంచి 95 97 99

9305 11 14 16 నుంచి 25 27 28 30 నుంచి 32 35 37 40 నుంచి 47 49 నుంచి 51 55 58 62 64 67 నుంచి 71 74 నుంచి 79 81 83 84 88 నుంచి 92 94 నుంచి 96 98 99.

9400 01 02 06 11 15 నుంచి 17 20 22 24 25 28 31 39 41 47 49 52 53 55 నుంచి 59 63 65 నుంచి 72 75 నుంచి 77 80 నుంచి 82 86 88 నుంచి 90 93 95 నుంచి 99.

9500 నుంచి 02 04 నుంచి 06 08 09 12 13 15 నుంచి 17 19 24 26 నుంచి 30 32 33 35 37 40 నుంచి 42 44 50 నుంచి 55 57 59 60 69 70 72 నుంచి 77 80 85 నుంచి 87 89 92 96.

9600 నుంచి 04 07 09 11 14 15 18 నుంచి 20 22 23 26 నుంచి 29 31 నుంచి 33 35 37 39 40 42 46 నుంచి 48 50 నుంచి 52 57 58 61 64 66 నుంచి 69 72 73 77 78 83 85 86 88 92 96 నుంచి 98.

9700 02 07 10 నుంచి 16, 18 19 21 2625.

10240, 10388.

ధార్‌కమిటీ నివేదికపై అనుచిత విమర్శలు

శ్రీ కె. యం. మున్షీ సంతాపం

మద్రాసు, జనవరి 25 — "ధార్‌కమిటీ నివేదికను చాలా అనుచితంగా విమర్శిస్తున్నారు" అని శ్రీ కె. ఎమ్. మున్షీ "ఆంధ్రపత్రిక" విలేఖరి కలుసుకున్న సందర్భంలో తెలియజేశారు.

ధార్‌కమిటీ నివేదికనుగురించి, దానిపై తన అభిప్రాయాలనుగురించి వివరించవలసిందని "ఆంధ్రపత్రిక" విలేఖరి కోరగా శ్రీ మున్షీ ఇలా అన్నారు:—

"ముగ్గురు స్వతంత్ర వ్యక్తులు భాషారాష్ట్ర నిర్మాణ సమస్యనుగురించి తమ శక్తికొలది పరిశీలించారు. వారి నిర్ణయాలతో మనం ఏకీభవించక పోవచ్చును. కాని, వారిపై కోపగించుకోవడం మాత్రం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం."

ముఖ్యమైన జాతీయ, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుకోవలసి వున్న సందర్భంలో భాషా రాష్ట్రాల నిర్మాణాన్నిగురించి ఉద్రేకపూరితమైన ప్రచారం చేయడం జాతీయక్షేమానికి వ్యతిరేకమనక తప్పదు. ప్రతి విషయానికి ముందు వెనకలు వుంటవి. ముఖ్యమైన జాతీయ సమస్యల పరిష్కారానికి శ్రద్ధవహించే సందర్భంలో రాష్ట్ర సమస్యలకు వేగిరపాటు అనవసరం వుంటుంది. అందువల్ల ముగ్గురు న్యాయనిర్ణేతల నిర్ణయానికి ఈ సమస్యను వదిలి పెట్టినప్పుడు వాకోవవాదాలు ఎంత తగ్గించుకొంటే అంత మంచిది"

చెన్నపురి సమస్య

చెన్నరాష్ట్రం విభజన జరిగితే మద్రాసు భవిష్యత్తును గురించి మీ అభిప్రాయం ఏమిటని "ఆంధ్రపత్రిక" విలేఖరి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:—

"మద్రాసు, బొంబాయి మొదలగు వివిధ భాషా ప్రాంతాలు ఆర్థికంగా స్వయంపోషకాలు కావనమే గాకుండా, ప్రత్యేక ప్రతిపత్తి కలిగివున్నవి. వివిధ భాషాల వివిధ ప్రాంతాలవారికి కూడలిగా వున్న నగరాలను ఏ భాషా ప్రాంతంలోనూ చేర్చకూడదు. అఖిలభారత ప్రాముఖ్యాన్ని వహించిన నగరాలను కేంద్రం అజమాయిషీలో వుండే ప్రత్యేక రాష్ట్రాలుగా నిర్మాణం చేయాలి. లండన్ కౌంటీ కౌన్సిల్ లోవలె వీటికి అదనంగా మునిసిపల్ అధికారాలను ఇవ్వాలి."

"ఈ నగరాలలోవున్న హైకోర్టులు నూతనంగా నిర్మింపబడే రాష్ట్రాలకుకూడా ప్రాతినిధ్యంవహించవచ్చు. ఇలాచేయుడంవలన నూతన రాష్ట్రాల పరిపాలనా వ్యయం చాలావరకు తగ్గగలదు."

శ్రీ మున్షీ 26 వ తేదీ ఉదయం చెన్నపురినుంచి విమానంమీద బయలుదేరి బొంబాయి వెళ్ళారు.

భాషారాష్ట్రాలపై శ్రీ మున్షీ సుభాషితాలు

మద్రాసు, జనవరి 26 — "బొంబాయి రాష్ట్ర విభజనను గుజరాతీలు అంగీకరించరు. అయితే, ఏకభాషా రాష్ట్రంకంటె వివిధ భాషాలతోకూడిన రాష్ట్రాలే చాలా మంచివని మా అభిప్రాయం" అని మహా గుజరాత్ సమితి అధ్యక్షుడు శ్రీ కె. యం. మున్షీ నేడు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పారు.

బరోడా సంస్థానమే కాకుండా, సౌరాష్ట్రాన్ని కూడా బొంబాయి రాష్ట్రంలో చేరాలని తాము కోరుతున్నామని కూడా ఆయన అన్నారు.

"బొంబాయి — మద్రాసులలో వున్న "కన్నడులందరూ మైసూరు సంస్థానంలో చేరాలని" కూడా శ్రీ మున్షీ మరొక సందర్భంలో చెప్పారు. మైసూరు సంస్థానానికి ఒక రాజధాని యూనివర్సిటీ, హైకోర్టు వున్నవనికూడా తెలియజేశారు.

"మన జాతీయదృక్పథానికి పటిష్ఠత నుచేకూర్చి, ఇండియాకు నేడు విద్యాధికుల భాషగా వున్న చక్కని ఇంగ్లీషుభాష స్థానే యూనివర్సిటీలలో ప్రాంతీయభాషద్వారా విద్యాబోధ చేయ గోరడం ఆత్మహత్యాసదృశ్య" మనికూడా ఆయన చెప్పారు.

ధాన్యంధర తగ్గింపు

మద్రాసు ప్రభుత్వానికి శ్రీ అలగేశన్ విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 26 — ధాన్యాదుల ధరల విషయంలో తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల తీర్మానాన్ని అనుసరించి, శ్రీ ఓ వి అలగేశన్ (రాష్ట్ర్యాంగ పరిషత్తు సభ్యుడు) నేడు ఆహార శాఖామంత్రి డాక్టర్ రాజన్‌ను, ఆహార శాఖా కార్యదర్శిని సెక్రెటేరియట్‌లో కలుసుకుని, వారికి రెండు విజ్ఞప్తి పత్రాలను అందజేశారు. వాటిలో మొదటిది ధాన్య సేకరణ సందర్భంలో పెద్ద ధరకు బియ్యం చిల్లర అమ్మకం ధరకు మధ్య వుండవలసిన తేడాకు సంబంధించినది. రెండవది బియ్యం తూనికలు, కొలతలు గల సంబంధాన్ని గురించినది. బియ్యం వర్తకదారులను తగ్గించవలసిందనికూడా ఆయన సూచించారు.

ప్రయివేటు బస్సులలో టిక్కట్లపై సర్‌చార్జి

ప్రభుత్వ ప్రతిపాదనకు సలహాసంఘం ఆమోదం

మద్రాసు, జనవరి 26 — చెన్నరాష్ట్ర మోటార్ రవాణా సలహాసంఘ సభ్యులు, నేడు ప్రథమ పర్యాయం సమావేశమై ప్రయివేటుగా బస్సులు నడిపేవారు అమ్మే టిక్కట్ల ధరలపై సర్ చార్జి విధింపు విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనను ఆమోదించారు. ఈ సర్ చార్జి ప్రతి టిక్కట్టుమీద ఒక దమ్మిడీ, లేక రెండు దమ్మిడీలు వుంటుంది. ఈ సర్ చార్జి విధింపు పద్ధతిని ఇప్పుడు అమలు జరిపితే, సుంకాల వసూళ్ళ విషయంలో చేయవలసిన ఏర్పాట్లు అతి క్లిష్టంగా వుంటాయి గనుక, ఈవిషయమై ఎప్పుడుసభవారు మరునటి సమావేశంనాటికి వాయిదా వేశారు.

మద్రాస్ బస్సు పనివారి సమ్మె

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రభుత్వ వైఖరి సమర్థన

మద్రాసు, జనవరి 26 — చెన్నపురి బస్సు కార్మికులు సమ్మెచేయడాన్ని గురించి నేటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో తీవ్రమైన విమర్శ జరిగింది. సమ్మె సందర్భంలో ప్రభుత్వం చేసిన ఏర్పాటను ప్రశంసిస్తూ, అనేకమంది సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంలోనే మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మాటాడుతూ రెండు మూడు రోజులలో చెన్నపురి బస్సుల రవాణా మామూలుస్థితికి రాగలదని అంటూ అత్యంత క్లిష్ట పరిస్థితిలో పోలీసులు ప్రజలకు చక్కని ప్రయాణ సదుపాయాలు చేశారనికూడా అన్నారు.

కార్మిక నాయకుల విద్రోహ చర్యలను ఖండిస్తూ కార్మికుల కష్టనష్టాలను గురించి రవాణా శాఖ అధికారులు సుహృద్భావంతో వెనకటివలెనే పరిశీలించగలరనికూడా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

చెన్నపురి బస్సు కార్మికుల సమ్మెను గురించి నేటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో అర్జెన్సీ మోషను ప్రతిపాదన ప్రవేశపెట్టబడింది. దీనిపై ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ వి. కె. జాన్ మాట్లాడుతూ ముందు నోటీసులేకుండా సమ్మె చేయడమే కాకుండా అరాజక చర్యలను ప్రారంభించడాన్ని బట్టి బస్సుకార్మికుల సమ్మెను తీవ్రంగా విమర్శించక తప్పదని అన్నారు. ఈ సమ్మె ప్రభుత్వానికి వ్యతిరేకంగానే కాకుండా ప్రజలకు వ్యతిరేకంగా కూడా జరుగుతున్నది. సమ్మెవలన నగర ప్రజలకు చాలానష్టం కలిగిందని అన్నారు. ప్రతిచిన్న విషయానికి సమ్మెచేయడం మంచిదికాదని హెచ్చరికచేస్తూ కార్మికుల వేతనాలు, ఆదనపు సౌకర్యాల విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించాలని అన్నారు. కార్మికులు తమ కష్టనష్టాలను క్రమప్రకారంగా అధికారులకు తెలియజేయవలసివుంటుందిగాని సమ్మెలు చేయుటం మంచిదికాదని హెచ్చరిక చేశారు. సమ్మె సంపర్భంలో ప్రభుత్వం తాత్కాలికంగా బస్సు ప్రయాణీకుల సౌకర్యార్థం చేసినఏర్పాట్లు చాలా బాగున్నవనిఅంటూ, ముందుముందు ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొనడానికి తగినంతమంది పోలీసులకు, ఇతర ప్రభుత్వోద్యోగులకు బస్సులు నడపడంలో తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.

మిస్టర్ అబ్దుల్ లతీప్ ఫరూకీ అర్జన్సీమోషను ప్రతిపాదనను బలపరుస్తూ మాట్లాడారు. కార్మికుల కోర్కెలను తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని, ఇకముందు బాధ్యతతో ప్రవర్తించగలమని హామీ ఇచ్చిన కార్మికులను తిరిగి పనులలో చేర్చుకోవాలని ప్రభుత్వానికి సూచనచేశారు.

శ్రీ సూర్యనారాయణరావుగారు మాట్లాడుతూ కార్మికులు ప్రస్తుతం అవలంబించిన పద్ధతి వక్రమైనది కాదని అర్థం చేసుకొనేటట్టు ప్రభుత్వం చేయాలని అన్నారు. న్యాయంగా ఆలోచిస్తే అనవసరంగా బస్సురేట్లు హెచ్చించారు గనక బస్సు ప్రయాణీకులు నేడు సమ్మెచేయవలసి వుందని అంటూ, బస్సు కార్మికుల క్షేమంకోసం ప్రభుత్వం బస్సు రేట్లు హెచ్చించినప్పటికీ ఇంకా కార్మికులు సమ్మె చేయటం సబబుకాదని అన్నారు. బస్సు కార్మికుల ప్రవర్తన ఏమాత్రం తృప్తికరంగా లేదని, కనకనే ఈ సందర్భంలో అందరూ ప్రభుత్వ చర్యలను బలపరచాలనికూడా చెప్పారు.

శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ మాట్లాడుతూ మోటారు రవాణాను ప్రభుత్వం జాతీయంగా వుంచినట్లయితే అసలు ఇన్ని చిక్కులువుండేవి కావని అన్నారు.

శ్రీ ఎమ్. నారాయణమీనన్ మాట్లాడుతూ; అసలు ఈ సమ్మెలకు కారణాలు ఏమిటో ప్రభుత్వం పరిశీలించి, వాటి నివారణకు పూనుకోవాలని తెలియజేశారు. ఒకవేళ కార్మికుల కోర్కెలను తీర్చడానికి తగిన ఆర్థికసౌలభ్యం రవాణాశాఖవారికి లేనిచో ఆ విషయం కచ్చితంగా కార్మికులకు తెలియజేయాలని అలా చేయనందు వల్లనే ఇతరుల ప్రచారానికి కార్మికులు లొంగిపోవడం జరుగుతున్నదని తెలియజేశారు.

పిమ్మట మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చర్చకు సమాధానం చెబుతూ, కార్మికోద్ధారకులమని చెప్పుకొనే కొందరి సలహాలను కార్మికులు పాటించి తప్పుత్రోవను నడుస్తున్న సందర్భంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలను సభ్యులు సమర్థించినందుకు తన అభినందనాలు తెలియజేశారు. తమ కష్టనష్టాలను తనకు గాకపోయినా, తనకోటి కార్మికశాఖ మంత్రి లేదా లేబర్ కమీషనర్‌కు తెలియజేసి సక్రమంగా వాటిని పరిష్కరించుకోవడానికి బస్సు కార్మికులు ప్రయత్నిస్తే తనకు చాలా సంతోషంగా వుండేదని అంటూ, మాటకుముందు సమ్మె నోటీసులు ఇవ్వటం పరిపాటిగా వుందని అన్నారు. బస్సుల రవాణాను జాతీయం చేయుటంలో ఈ కార్మికుల వైఖరిలో విపరీతమైన మార్పులు కనిపిస్తున్నవని, మాటకుముందు బెదిరించడం జరుగుతున్నదనిఅంటూ చివరకు వారివిషయంలో న్యాయశాస్త్రరీత్యా జరగవలసిన కర్మకాండ అంతా జరిగితీరుతుందని తుది హెచ్చరిక చేయబడిందని చెప్పారు. బస్సులరవాణా ప్రజలకు సంబంధించినది గా ప్రభుత్వం ఇదివరకో ప్రకటించిందనీ. అలాంటి సందర్భంలో సమ్మెచేయడంవలన కలిగే ఫలితాలు ఏమిటో వీరికి తెలిసివున్నప్పటికీ ప్రభుత్వాన్ని - ప్రజలను బెదిరిస్తూ సమ్మెచేయడానికి సన్నద్ధమైనారని తెలియజేశారు.

తమకు ఇంకా సౌకర్యాలుకావాలని కార్మికులు అడగడంలో తప్పులేదని, కాని వారంరోజుల కిందట తమ కోర్కెలను తీర్చాలని అంటూ ఒక గంటసేపు హఠాత్తుగా సమ్మెచేయడం దేనికో తనకు అర్థం కావడంలేదని, కార్మికులు కోరిన అయిదుకోర్కెలను ప్రభుత్వం ఇదివరకే చెల్లించిందనికూడా అన్నారు.

తరువాత గత ఏడాది ఏప్రిల్ 27 వ తేదీనుంచి బస్సు కార్మికులు చేసిన సమ్మెలు జారీచేసిన సమ్మె నోటీసులను వివరించారు; పారిశ్రామిక వివాదాల పరిష్కార సంఘం సూచనలను ప్రభుత్వం అమలుపరచడానికి సాలీనా అదనంగా మూడులక్షలయాభైవేలు వ్యయం అవుతుందని, తెలియజేశారు. ఈ సమస్యలన్నింటినీ పరిశీలిస్తుండగానే 'సమ్మె నోటీసు ఇవ్వారని అంటూ బస్సు కార్మికులు చాలా దురుసుగా వ్యవహరిస్తున్నారని ప్రజలందరూ అసహించుకుంటున్న సమయంలో ఈ సమ్మె జరగడంవలన ప్రజలు కార్మికులపట్ల సానుభూతిని చూపడంలేదని కూడా చెప్పారు.

చెన్నరాష్ట్రంలో మోటారు రవాణాను జాతీయం చేయడానికి ప్రభుత్వం తయారుచేసిన ప్రణాళిక దిగ్విజయంగా అమలు జరుగుతున్నదని ఈ ప్రణాళికను జిల్లాలకు కూడా వర్తింపచేయకపోవడం కార్మికులు అవలంభిస్తున్న ధోరణివల్లనే నని అన్నారు.

సమ్మె తరువాత అధికారులు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన ప్రయాణ సౌకర్యాల ఏర్పాట్లను గురించి వివరించారు. బస్సు కండక్టర్లుగా పోలీసులు ప్రభుత్వానికి చేసిన సహాయానికి తమ సంతోషాన్ని తెలియజేశారు. సమ్మెపరిస్థితి ఒకటి రెండు రోజులలో మామూలు స్థితికి రాగలదనికూడా చెప్పారు.

తరువాత కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి ఏడవ తేదీకి వాయిదా వేయబడింది.

గురువారంనాటి పరిస్థితి

మొన్నటినుంచి చెన్నపురిలోని వివిధ "రూట్" లలో దాదాపు 200 బస్సులు తిరుగుతున్నవి. ఇదివరకు మామూలుగా 250 బస్సులు మాత్రమే తిరుగుతూ వుండేవి. ఇవిగాక తమిళనాడు ఎగ్జిబిషన్ దగ్గరకు 15 స్పెషల్ బస్సులు నడపబడుతున్నవి. ఎన్నటికి సమ్మె ప్రారంభమై మూడు రోజులు. చెన్నపురిలో జరుగుతున్న క్రికెట్ టెస్టు మాచీలకు కూడా స్పెషల్ బస్సులు ఏర్పాటు జరుగుతున్నది.

నూతనంగా ఇంతవరకు 230 మంది డ్రైవర్లను ప్రభుత్వం రిక్రూట్ చేసిందని తెలుస్తున్నది గురువారం నాటి సాయంకాలానికి 225 బస్సులను ప్రభుత్వం నడుపలోతున్నదని ఒక అధికారి నేటిరాత్రి తెలియజేశారు.

సమ్మెలో పాల్గొన్న చెకింగ్ ఇన్స్పెక్టర్లలో వందమంది నేడు డ్యూటీలో చేరారు. డ్యూటీలో చేరుతున్నవారందరి దగ్గర హామీలుతీసుకుంటున్నారేగాని ఏవిధమైన పని అప్పగింత పెట్టడం లేదు.

పెరిమెట్, ట్రావెల్లో చెదురుగా సంఘర్షణలు బస్సులమీద రాళ్ళురువ్వడం జరిగింది. ఈ సందర్భంలో ముగ్గురు అరెస్టుచేయబడ్డారు.

సమ్మెదారుల విషయంలో తాము ఏవిధమైన చర్యతీసుకోవలసిందీ ఇంకా నిర్ణయించలేదని, ప్రస్తుతం ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు చేయడం విషయంలోనే శ్రద్ధవహిస్తున్నామని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ మిస్టర్ మాథ్యూ ఆంధ్రపత్రిక విలేఖరికి చెప్పారు.

ప్రస్తుతం నడపబడుతున్న బస్సులలో సగం పోలీసు డ్రైవర్లు, మిగిలినవి నూతనంగా రిక్రూట్ చేయబడిన డ్రైవర్లు నడుపుతున్నారు. వారు బస్సులను నడుపుతున్న సందర్భంలో చిన్న ప్రమాదాలు అక్కడక్కడమాత్రమే సంభవించినవి. అంతకుముందు రోజుకు 40 ప్రమాదాలైన జరిగినట్లు రిపోర్టులు వచ్చేవి.

ట్రాన్స్‌పోర్టు శాఖ వారికి తగిన సహాయం చేయడానికి వాలంటీర్లను పంపిస్తామని తమిళనాడు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వెంకట్రామన్ తెలియజేశారని తెలుస్తున్నది.

కొంతమంది పోలీసులకు బస్సులను నడపడంలో తర్ఫీదుఇచ్చి, సమ్మెపరిస్థితులలో ప్రజలకు ఎలాంటి కష్టనష్టాలు లేకుండా చేయాలని ప్రభుత్వం ఒక ప్రణాళిక తయారు చేస్తున్నది. దీని ప్రకారం 500 మంది పోలీసులకు బస్సులను నడపడంలో తర్ఫీదు ఇస్తారు. ఇప్పటికే 150 మంది బస్సులను నడపడంలో తర్ఫీదును పొందివున్నారు. గ్రామీణప్రాంతాలలోని కొన్ని కేంద్రాలలో మాత్రమే ఈ తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. మోటారు రవాణాను జాతీయం చేయటంలో ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడినా, పరిష్కరించడానికే ఈ ఏర్పాట్లని తెలుస్తున్నది.

బస్సులపై రాళ్ళురువ్విన నేరానికి అరెస్టుచేయబడినవారిని, వ్యతిరేక ప్రదర్శనాలలో పాల్గొన్న వారిని అధికారులు విచారిస్తున్నారు. ఒకరికి శిక్ష విధింపబడింది. మరికొందరికి జుల్మానాలు వేయడం పూచీకత్తులు తీసుకోవడం జరిగింది.

సానుభూతి సమ్మెలు

కార్టిటౌన్‌లోని అమ్మగంటెటి కంపెనీలోని సిగర్ కార్మికులు 70 మంది సమ్మె చేశారు. బస్సు కార్మికుల సమ్మెపట్ల సుహృద్భావ సూచకంగా ఈ సమ్మె జరిగిందని తెలుస్తున్నది. నేడు హర్తాల్ చేయాలని కమ్యూనిస్టు గుర్తులతో కరపత్రాలు అక్కడక్కడా అతికించబడినవి.

తిరుచునాపల్లిజిల్లా మోటారు కార్మిక సంఘంవారు చెన్నపురి బస్సు కార్మికులపట్ల సుహృద్భావ సూచకంగా రెండు గంటలు సమ్మె చేశారు.

మదనపల్లి మోటారు లేబర్ యూనియన్‌వారు సమావేశమై చెన్నపురి బస్సు కార్మిక నాయకుల అరెస్టుకు నిరసన తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

వెల్లూరు, తిరువన్నామలై, తిరుపత్తూరు మొదలగు ప్రాంతాలలో చెన్నపురి బస్సు కార్మికులపట్ల సుహృద్భావ సూచకంగా బస్సు, టాక్సీ, లారీ సర్వీసు కార్మికులు సమ్మె చేశారు.

నంద్యాల మోటారు ట్రాన్స్‌పోర్టు, టాక్సీ వర్కర్ల యూనియన్‌వారుకూడా మూడు గంటలసేపు సానుభూతిసమ్మె చేశారు.

కర్నూలు మోటారు కార్మికులుకూడా ఉదయం ఆరు గంటలనుంచి తొమ్మిది గంటలవరకు సమ్మె చేశారు బస్సు, లారీ వర్కుషాపులలోకూడా సమ్మె జరిగింది.

నెల్లూరు టౌన్ మోటార్ బస్సు వర్కర్లు యూనియన్‌వారుకూడా సానుభూతి సమ్మెచేశారు.

ప్రొద్దుటూరు మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్ల యూనియన్ సభ్యులు వుదయం 8 గంటలనుంచి 9 30 వరకు చెన్నపురి బస్సు కార్మికులపట్ల సానుభూతిగా సమ్మె చేశారు. సమ్మె విరమణానంతరం యథాతీతిగా రాకపోకలు జరుగుతున్నవి

డిసెంబర్లలో, వారి న్యాయవాదులు ఇంటర్వ్యూలు జరిపేటప్పుడు తెలుగు లేక పోలీసు అధికారులకు చూపుమేర దూరంలోవుండే సరిపోతుంది కాని, వాటికి వినపడేటట్టు మాట్లాడుకో నక్కరలేదని బొంబాయి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

దేవాలయాలలో జంతుబలి నిషేధం బిల్లు

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

మద్రాసు, జనవరి 26 — దేవాలయాలలో జంతుబలిని నిషేధించాలని శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ నేటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో అనధికారరీత్యా ప్రతిపాదించిన బిల్లు ఆమోదింపబడింది.

సూది మేకల పొట్టలను కోసి, దానిలో వున్న మేక పిల్లలను దేవాలయాలలో బలిగా ఇవ్వడానికి మాయవరం, దేవకోట్టయ్ పాలయంకోట్టయ్ మొదలగు ప్రాంతాలలోని ఆచారాన్ని నెల్లూరులో బలిపశువును ఒక గోతిలో వుంచి బల్లాలతో పొడవడాన్ని, తిరునెల్వేలి మొదలగు చోట్ల పెద్ద ఎత్తునుండి పంది మొదలగు జంతువులను ఇనుప గసికెలమీద పడవేయడం మొదలగు క్రూర ఆచారాలన్నీ శ్రీ ఆదిత్యన్ ఈ సందర్భంలో వివరించారు. ఇలాంటివాటి నిషేధించడానికే ఈబిల్లు ఉద్దేశింపబడిందని కూడా తెలియజేశారు, మిస్టర్ కె. ఎమ్. హెచ్ డీ శ్రీ ఆర్ సూర్యనారాయణరావు, శ్రీ డి. కృష్ణమూర్తిగార్లుకూడా బిల్లును బలపరుస్తూ మాట్లాడారు. మంత్రి డాక్టర్ రాజన్, శ్రీ మాధవమీనన్‌గారు కూడా దీన్ని బలపరచారు. పక్షివధనుకూడా నిషేధించాలని శ్రీ మాధవమీనన్ ప్రతిపాదించిన సవరణతో బిల్లు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. పిమ్మట ముస్లింధర్మాదాయాల రక్షణకు ప్రత్యేకంగా ఒక బోర్డును ఏర్పరచాలని మిస్టర్ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ సాహెబ్ ప్రతిపాదించిన అనధికారబిల్లుపై ప్రజాభిప్రాయం తీసుకోవడానికి ఆరునెలలపాటు వేచివుండాలని సభవారు తీర్మానించారు.

పంచదార ఫ్యాక్టరీల కంట్రోలు బిల్లు

మద్రాసు, జనవరి 26 — నేటి అసెంబ్లీ సమావేశంలో మంత్రి మాధవ మీనన్ ప్రతిపాదించిన పంచదార ఫ్యాక్టరీల కంట్రోలు బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించాలని శ్రీ ఈశ్వరన్ ప్రతిపాదించిన సవరణ ఆమోదింపబడింది. దానిపై చర్చ పూర్తికాక ముందే అసెంబ్లీ సమావేశాన్ని ఫిబ్రవరి నాల్గవ తేదీకి వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటన చేశారు.

నీటి పారుదల సౌకర్యాల బిల్లును పరిశీలించడానికి నియమింపబడిన సెలెక్టు కమిటీ అధ్యక్షుడుగా మంత్రి మాధవమీనన్‌ను నియమించినట్లు స్పీకర్ నేటి సమావేశ ప్రారంభంలోనే తెలియజేశారు.

అంతకు ముందు మంత్రి శ్రీ మాధవమీనన్ ప్రతిపాదించిన కోర్టు వకీల ఆటకట్టింపు బిల్లును సభ్యులు ఆమోదించారు. కోర్టు దావాలే పనిగా పెట్టుకొని వ్యవహరిస్తున్నవారికి సంబంధించిన కేసులకు ఈ బిల్లు వర్తిస్తుంది.

ఆలయ ప్రవేశం సవరణ బిల్లు

తిరిగి ముసాయిదా వ్రాయాలట

మద్రాసు, జనవరి 26 — మద్రాసు ఆలయ ప్రవేశచట్ట సవరణబిల్లును తిరిగి ముసాయిదా వ్రాయవలసివున్నది గనుక. ప్రస్తుతం ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టదలచుకోలేదని న్యాయశాఖమంత్రి శ్రీ కె. మాధవమీనన్ నేడు మద్రాసు అసెంబ్లీలో ప్రకటించారు ఈ బిల్లులో నాల్గవక్లాజుకు శ్రీ ఎ. వైద్యనాథ అయ్యర్ తెలిపిన సవరణను తాము ఆమోదించవలసి వచ్చిందని. తత్ఫలితంగానే బిలులోని ఇతర క్లాజులలో కొన్ని మార్పులు ప్రవేశపెడుతూ తిరిగి బిల్లును ముసాయిదా వ్రాయవలసి వచ్చిందని మంత్రి తెలిపినారు.

దేవాదాయ, ధర్మాదాయ సవరణ బిల్లు

సవరణలను ప్రతిపాదించరాదని కాంగ్రెస్ సభ్యులకు ఆదేశం

మద్రాసు, జనవరి 27 — హిందూ దేవాదాయ ధర్మాదాయ సవరణబిల్లు విషయమై మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీవారు తమనిర్ణయాన్ని ఇదివరలో వేసేసి వున్నారు గనుక, ఈ శాసనసభలలో ఈ బిల్లు సందర్భంలో కాంగ్రెస్‌సభ్యులు సవరణలను ప్రవేశపెట్టరాదని లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ చీఫ్‌విప్ వారికందరికి ఒక సర్క్యులర్‌ను పంపినట్లు తెలుస్తున్నది.

నిరశనదీక్ష సాగిస్తున్న స్వామిజీ స్థితి

ఈ దేవాదాయ ధర్మాదాయ బిల్లు సందర్భంలో అసమ్మతి సూచకంగా జనవరి 24 వ తేదీనుంచి నిరశనదీక్ష సాగిస్తున్న శ్రీ సత్యానంద సరస్వతి స్వామికి గత రాత్రికూడా ప్రశాంతంగానే గడిచింది. డాక్టర్ హెచ్. ఎల్. నారాయణరావు నిన్న సాయంకాలం స్వామిజీని పరీక్షించి. ఇక ఆయన ఈ దీక్షను ఆగవేయాలని, ఆయన ఆరోగ్యం క్రమేణ క్షీణిస్తున్నదనీ తెలిపినారు.

స్వామిజీ నిన్న రాత్రి "ఆంధ్రప్రభ" విలేఖరితో సంభాషిస్తూ తను శ్రీ ఎ. ఎన్. హోళ్వార్ (మంగళూరు) పేరట నిన్న సాయంకాలం వీలునామా వ్రాసిఇచ్చినట్లు, హామీపెట్టబడ్డవున్న రు. 15 లక్షలు విలువగల ఆస్తిని పరిష్కారం చేయడానికి తిరుపత్తికి చెన్నికోటి శ్రీ రాజంఅయ్యంగార్ (న్యాయవాది)కి పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చినట్లు తెలిపినారు.

స్వామిజీ సమీపంలోనే మరొకరు జనవరి 11 వ తేదీనుంచి నిరశనదీక్ష సాగిస్తున్నారట. ప్రత్తివ్యాపారం సందర్భంలో ప్రభుత్వంనుంచి తనకు చేరవలసిన సొమ్ము చేరనికారణంగా ఆయన నిరశనదీక్ష సాగిస్తున్నారట.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

1948 వ సం॥ డిసెంబరు 31 వ తేదీతో అంతమైన సంవత్సరమునకు ఆడిటు కావలసియున్న లెక్కల ప్రకారము, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు, క్రితపు సం॥నుంచి తీసికొనబడిన మొత్తము రు. 18,27,510/-లు చేర్చుకొనగా, రు. 1,68,21,567/-లు నికరలాభము వచ్చినది. ఈ మొత్తమును డైరెక్టర్లు క్రింది విధముగ వినియోగపరచియున్నారు:

30-6-1948 తేదితో అంతమైన అర్ధసంవత్సరమునకు ఆడ్‌ఇంటెరిం డివిడెంటు చెల్లింపబడినది.	రు. 18,85,888
కంటిన్‌జన్సీ ఫండుకు ట్రాన్సుఫరుచేయబడిన మొత్తం....	రు. 6,00,000
సిబ్బందికి బోనసు	రు. 15,75,000
పన్నులకొరకు ఏర్పరచిన మొత్తం	రు. 40,00,000
	79,60,888
రిజర్వు ఫండుకు ట్రాన్స్ఫరు చేసిన మొత్తము	రు 48,00,000
మిగిలియున్న మొత్తము	రు. 1,22,80,888
రు. 45,60,928/-లను డైరెక్టర్లు క్రింద తెల్పిన విధముగ వినియోగపరుపదలచియున్నారు:	
31-12-48 తేదితో అంతమైన అర్ధసంవత్సరమునకు సాలుసరి 14% రేటున ఫైనల్ డివిడెండు చెల్లించుటకు	రు 25,16,340
మరు సంవత్సరపు లెక్కకు జమ చేయ్యుటకు	రు. 20,44,580
	రు. 1,68,21,567

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 24
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
29-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

నేత గుడ్డల రవాణా

మూరత్, జనవరి 28—

నేతగుడ్డలను ఇండియాలోని ఏ ప్రాంతానికైనా పర్మిట్ లేకుండా రవాణా చెయ్యవచ్చునని, మరమగ్గాలపై తయారుచెయ్యబడిన గుడ్డల రవాణాకు మాత్రం పర్మిట్లు అవసరమని ఇండియా ప్రభుత్వం నరఫరా శాఖనుంచి ఇక్కడకు చేరిన వుత్తరువులద్వారా తెలుస్తున్నది.

మరమగ్గాలపై నెయ్యబడిన గుడ్డల రవాణాకు బొంబాయి టెక్స్టైల్ కమిషనర్ ప్రత్యేకంగా పర్మిట్లను యివ్వగలడని ఈ వుత్తరువులలో పేర్కొనబడింది.

గ్రీస్ యుద్ధం

విరమణకు జనరల్ మార్కోస్ షరతులు

లండన్, జనవరి 27—

గ్రీక్ ప్రభుత్వంతో సహకరించడానికి తాము పెటనున్న షరతులను ప్రజలకు మాచిస్తూ స్వతంత్ర గ్రీక్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసినట్లు బెల్ గ్రేడ్ రేడియో నేడు ప్రకటించింది.

విదేశ సైన్యాలను, సైనిక రాయబారాలను గ్రీస్ నుంచి పంపివేయాలని, ట్రేడ్ యూనియనులకు ఇతోధిక స్వేచ్ఛ ఇవ్వాలనీ, పైనారిటీలకు సమానహక్కులిస్తూ విర్నిబంధంగా ఎన్నికలు జరిపించదగు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడాలని స్వతంత్ర గ్రీక్ ప్రభుత్వం తన ప్రకటనలో తెలిపింది. ఈ షరతులను గ్రీస్ ప్రభుత్వం అంగీకరిస్తే ప్రజాభిప్రాయానికి తాము కట్టుబడగలమని కూడా జనరల్ మార్కోస్ ప్రభుత్వం ప్రకటించింది.

చైనాలో శాంతి రాయబార ప్రారంభవకాశాల విలుప్తి

కమ్యూనిస్టుల శతఘ్ని గర్జనలకు నాన్కింగ్ నగరం కంపిస్తున్నదట

రష్యా సేనాని ఝుకాఫ్

చైనీస్ కమ్యూనిస్ట్ బలాలను నడుపుతున్నాడా?

లండన్, జనవరి 27—

చైనాలో చాంగ్ కై-షేక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులను సోవియట్ సేనాని మార్షల్ ఝుకాఫ్ మంగోలియా తన ప్రధాన కార్యాలయంగా నడిపిస్తున్నట్లు విదేశ సైనిక పరిశీలకులు భావిస్తున్నారని "న్యూస్ క్రానికల్" నాన్కింగ్ విలేఖరి తెలుపుతున్నాడు.

కమ్యూనిస్టు నాయకుడు మో సె-టుంగ్ కు, సోవియట్ ప్రభుత్వానికి మధ్య రహస్యంగా ఒక ఒడంబడిక జరిగిందనీ, దాని ప్రకారం రష్యన్ టెక్నీషియనులు కమ్యూనిస్టులకు యుద్ధం విషయంలో సలహాలిచ్చి పలువిధాల తోడ్పడుతున్నారనీ కూడా ఈ పరిశీలకులు అంటున్నారు.

సంధి ఆశ లుడిగిపోవడంతో జాతీయవాదుల తీవ్రతర ప్రతిఘటన

నాన్కింగ్, జనవరి 27—

కమ్యూనిస్టులతో వెన్వెంటనే శాంతి ఒడంబడిక సంభవమన్న చైనీస్ ప్రభుత్వం ఆశలు పటాపంచలు కావడంతో, యాంగ్సీ నదీతీర శ్రేణివద్ద కోమింగ్టాంగ్ సైన్యాల ప్రతిఘటన తీవ్రరూపం ధరించింది.

యాంగ్సీ నదివైపు శీఘ్రగతిని పురోగమిస్తున్న కమ్యూనిస్టుల శతఘ్ని గర్జనలతో నాన్కింగ్ ప్రతిధ్వనిస్తున్నదని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

నాన్కింగ్ పై విజృంభిస్తూ, చైనీస్ ప్రభుత్వ రాయబారవర్గాన్ని కమ్యూనిస్టులు నిన్న రాత్రి నిరసించడంతో, అంతర్యుద్ధ విరమణకు ప్రెసిడెంట్ లీసున్ జెన్ చేస్తున్న ప్రయత్నాలు ఇంచుమించుగా భగ్నమైపోయినవనే పెక్కుమంది భావిస్తున్నారు.

చైనీస్ ప్రభుత్వ సైన్యంలోని 58 వ డివిజన్ సైనికులు తమ పలాయనాన్ని విరిపివేసి యాంగ్సీనదికి ఉత్తరంగా 10 మైళ్ళదూరంలోని యాంగ్ చా నగరాన్ని పునరాక్రమించుకొనడానికి వెనుదిరిగి పురోగమిస్తున్నారు.

...చేస్తున్నవి. ఇటువైన వీరెక్కడికి వెళ్లేది ఇంకా స్పష్టంకాలేదు.

జపాన్ సేనాని ఒకమురా విడుదల

నాన్కింగ్, జనవరి 27—

పీపింగ్ లో కమ్యూనిస్టు సైన్యాల ప్రవేశం

బెర్లిన్ లో చైనీస్ సైనిక రాయబారం

చైనాలో అమెరికన్ సైనిక రాయబారం

ప్రస్తుతానికి రద్దు చెయ్యబడిందట

చాంగ్ కొడుకుకూడా యుద్ధాపరాధి

న్యూఢిల్లీ, జనవరి 27—

యుద్ధాపరాధులుగా ఇతఃపూర్వం నిర్ణయించిన 48 మంది జాతీయపక్ష నాయకుల పేర్లకు, కమ్యూనిస్టులు మరి ఆయుగురి పేర్లను చేర్చారనీ, వీరిలో మార్షల్ చాంగ్ కై-షేక్ పెద్ద కుమారుడు కూడా కలడనీ తెలుస్తున్నది.

చాంగ్ కై-షేక్ తిరిగి పదవికి రాగలడా?

నాన్కింగ్, జనవరి 27—

... కలవాడు. కోమింగ్టాంగ్ పక్షంలో ఏ. కన్పర్వేటివులనుంచి ప్రెసిడెంట్ లీ సున్ జెన్ తీవ్ర ప్రాతికూల్యాన్ని ఎదుర్కొంటున్నాడనీ

(మిగతా 2 వ పేజీలో)

మో సె-టుంగ్ కు లీజెన్ వినతి

తక్షణమే యుద్ధం విరమించుమని

టింగ్టావోలో అమెరికన్ సైనికులు

ఇద్దరు మంత్రుల రాజీనామా

సన్ ఫో ఆమోదం

పీపింగ్ కు శాంతి రాయబారం

బర్మాలో తీవ్రతర యుద్ధం

టౌంగూ, పియూ పట్టణాలు విప్లవకారుల కైవసం

పెక్కుచోట్ల ప్రభుత్వ సేనలకు, కరెన్ లకు కూడా పోరు

రంగూన్, జనవరి 28—

బిక్రిన్ కమ్యూనిస్టు విప్లవకారులు రంగూన్-మాండలే రైలు మార్గంలోని టౌంగూ, పియూ పట్టణాలను ఆక్రమించుకున్నారని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు అన్నాడు.

ప్రభుత్వ సైన్యాలు విప్లవకారులతో పోరాడిన పిదప ఉపసంహరించుకొని, వారిపై చక్రబంధం పన్నినవనికూడా ఇతడు అన్నాడు.

సమ్మె చేయడానికి బర్మా ప్రభుత్వోద్యోగుల నిర్ణయం

లాంచి సర్వీస్ నిలిపివేత

కరెన్ విప్లవకారులతో ప్రభుత్వ సేనల సంఘర్షణ

గవర్నర్-జనరల్ జీతం

ఆదాయం పన్ను మినహాయింపుకు అర్హిసెను


గాంధి హత్యకేసు తీర్పు

ఫిబ్రవరి 10 వ తేదీన

న్యూఢిల్లీ, జనవరి 27—

గాంధీజీ హత్యాభియోగ విచారణ తీర్పు ఫిబ్రవరి 10 వ తేదీన వెలువరింపబడగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

(7 వ కాలం తరువాయి)



బార్డోలి ఆశ్రమంలో ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ నూలువడుకుతున్న దృశ్యం

నేతాజీ సజీవుడేనని ఇప్పటికీ శ్రీ శరత్చంద్రబోస్ విశ్వాసం: తగు సమయం వచ్చినప్పుడు ఆయన తిరిగి కనిపించగలడట

కలకత్తా, జనవరి 28—

నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటికీ సజీవుడేనని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన జ్యేష్ఠ సోదరుడు శ్రీ శరత్చంద్రబోస్ నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"నేతాజీ జాడలను గురించి నాకేమీ తెలియకపోయినప్పటికీ, ఆయన నేటికి సజీవుడేనని నేను విశ్వసిస్తున్నాను. ఏదో అనూహ్యమైన కారణంవల్ల ఆయన తన అజ్ఞాతవాసాన్ని విరమించి బయటకు రావడంలేదని నా అభిప్రాయం.

"కాని, ఆయనకొరకు అన్వేషించడంగానీ, ఆయన ఆచోకీకొరకు ప్రయత్నించడంగానీ వ్యర్థమని చెప్పక తప్పదు. సమయం వచ్చినప్పుడు-తన పునరవతరణకు తగిన సమయమని నేతాజీ భావించినప్పుడు ఆయన తిరిగి మాతృదేశానికి వచ్చి, అసంపూర్ణంగా విడిచిపోయిన తన కార్యక్రమాన్ని పూర్తిచేస్తాడు."

శ్రీ శరత్ చంద్రబోస్ ఇటీవలనే యూరప్ నుంచి తిరిగి వచ్చాడు.

భద్రతాసంఘానికి ఇండొనీసియా హెచ్చరిక

"రిపబ్లిక్ సమ్మతించగలవి హీనపక్షం ఢిల్లీసభ సూచనలు మాత్రమే"

ఆసియాసభ నిర్ణయాలను సాధ్యమైనంతగా పాటించవలసిందని ఆస్ట్రేలియా హితవు

లేక్ సక్సెస్, జనవరి 27—

ఇండొనీసియా సమస్యపై ఢిల్లీలో జరిగిన ఆసియారాజ్యాల సమావేశ సూచనలకు తుల్యమైన తీర్మానాన్ని చెయ్యవలసిందని నేడు భద్రతా సంఘాన్ని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధి పాలర్, ఆస్ట్రేలియన్ ప్రతినిధి జాన్ హుడ్ కోరారు. ఇండొనీసియన్ రిపబ్లిక్ కనీసం ఢిల్లీ సిఫారసులను పోలిన తీర్మానాన్నే ఆమోదించగలదనీ, ఇండొనీసియానుంచి డచ్ సైన్యాల శీఘ్ర ఉపసంహరణకు నాలుగు రాజ్యాల తీర్మానం ఉపకరించదనీ కూడా పాలర్ అన్నాడు.

[మిగతా 2 వ పేజీలో]

పశ్చిమ జావాలో గెరిల్లా యుద్ధం

అప్పుడే ప్రారంభమైందని ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రకటన

బటేవియా, జనవరి 28—

... యుద్ధాన్ని ప్రారంభించిందని ఇండొనీసియన్ రిపబ్లిక్ నేడు ప్రకటించింది.

ఈ కాకలుతీరిన సైనికదళంపై డిసెంబర్ 20, 21 వ తేదీలలో గస్తీగా చెప్పుతిగామని చేస్తున్న ప్రకటనకు అర్థంలేదని డచ్ అధికారులు అన్నారు.

ఫ్రెంచి ఇండియా భవితవ్యం

ప్రస్తుతపు ఒడంబడికను పారిస్ రద్దుచేస్తుందా?

పారిస్, జనవరి 27—

ఇండియాలోని ఫ్రెంచి ప్రాంతాల భావిగురించి ఢిల్లీతో 1948 జూన్ 18 వ తేదీన చేసుకొన్న ఒడంబడికను రద్దుచేసుకొని, కొత్త రాయబారాలను ప్రారంభించవలసిందిగా ఫ్రెంచిప్రభుత్వం ఒత్తిడిపెట్టబడుతున్నదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇండియా ఫ్రాన్సుల మధ్య 1948 లో జరిగిన ఒడంబడికనుబట్టి, ఇండియాలోని ఆయిదు ఫ్రెంచి ప్రాంతాల ప్రజలు తమ ... సంబంధబాంధవ్యాలు మార్పుచెందని పక్షంలో ఇండియా యూనియన్ లో కలిసి వుండాలంటున్నారని తెలుస్తున్నది.

(మిగతా 2 వ కాలంలో)

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జనవరి 29, శనివారం

గ్రామసీమ

"గ్రామోద్ధరణే దేశోద్ధరణ"— ఈ నినాదం ఈనాటిదా?

ఈ నినాదానికి ప్రాధాన్యాన్ని తెచ్చిన వాడు గాంధీజీయే కాని, ఆయన భారత రాజకీయ రంగంలో పాదం పెట్టడానికి పూర్వమే ఇది పుట్టింది.

అయినా, నేటికి ఇది కేవల మొక నినాదంగానే మిగిలింది.

పట్టణ వాసులకు ఈ నినాదంలో మానసికంగా విశ్వాస మున్నా, ఇది వారి హృదయాలను ఉత్తేజితం చేయలేక పోవడం అబ్బురం కాదు.

కాని, గ్రామస్థులకు—నిజం చెబితే నిష్ఠురమైనా, నిజాన్నే చెప్పాలంటే—ఈ నినాదం తమను వెక్కిరించడంగా ధ్వనించడం వింతకాదా?

"మీ మాట మాకు వెక్కిరింతగా తోస్తున్నది" అని గ్రామస్థులు అనక పోవచ్చు. కాని, వారి చేతలు ఈ సంగతిని రుజువు చేస్తున్నప్పుడు మాటలతో పనిలేదుగదా?

కోటానుకోట్ల గ్రామస్థుల దృష్టిలో పట్నవాసాలు కేవలం భూలోక స్వర్గాలు కావా? వాటిని చేరడానికి వారు ఒక లక్ష వంకలను కల్పించుకొనడం లేదా?

ఇందుకు కోర్టులు ఒక వంక; కచ్చేరీలు ఒక వంక; షాపులు ఒక వంక; సినిమాలు ఒక వంక; చదువు ఒక వంక; ఉద్యోగాలు ఒక వంక; ఫ్యాక్టరీలు ఒక వంక; మార్కెట్టులు ఒక వంక—వాస్తవానికి వీటికి అంతు కలదా?

"గ్రామమే దేశం" అని విశేషంగా ప్రచారం సాగుతున్న సమయంలోనే గ్రామసీమ మరింత నీరసించి పోయింది; పట్నవాసాలు మరింత బలిసిపోయాయి.

గడచిన పది సంవత్సరాలలో కలకత్తా జనాభా 12 లక్షల నుంచి 36 లక్షలకు పెరిగింది. బొంబాయి, మద్రాసు నగరాల జనసంఖ్య సయితం ఇదేవిధంగా వృద్ధి చెందింది.

కేవలం మహానగరాలే కాకుండా చిన్న పట్టణాలు కూడా ఇంత విపరీతంగాను పోయిన పదేళ్ళలో కొత్త జనాభాను ఆకర్షించాయి.

ఈ ఆకర్షణ కారణాలను తొలగించనిదే "పల్లెలు పచ్చబడితేనే, దేశం ముందుకు నడవడం" అని చెప్పడం కంఠశోష మాత్రమే.

విద్య, విజ్ఞానం, వికాసం కావాలంటే నేడు పట్టణం చేరాలి. వినోదం కావాలన్నా బస్తీ కెక్కాలి; మంచి వస్తువు అక్కడే లభిస్తుంది; మంచి వైద్యం అక్కడే జరుగుతుంది; ఒక్క మాటలో మంచికోరితే అక్కడికే చేరుకోవాలి.

అయినప్పుడు గ్రామాలు క్షీణించడం ఆశ్చర్యమా? పట్టణాలు పెరిగిపోవడం విడ్డూరమా? "గ్రామాలకు మరలండి" అనేది శుష్కహితోపదేశం కావడం అసహజమా?

ఈ పరిస్థితిలో గ్రామోద్ధరణ కొనసాగడం పట్నవాసాల సౌకర్యాలను గ్రామసీమలకు కల్పిస్తేనే.

ప్రతి గ్రామానికి పట్టణవాస సౌకర్యాలను కల్పించడం సాధ్యంకాదు. ఆవిధంగా కల్పించవలసిన అవసరం లేదుకూడా. ప్రతి పది, పదిహేను గ్రామాలకు కూడలిగా భావించదగు ప్రదేశాన్ని ఒక పట్టణ ప్రాంతంగా చేయవచ్చు. అక్కడ ఒక హైస్కూల్, ఒక లైబ్రరీ, ఒక ఆసుపత్రి, ఒక మార్కెటు, ఒక థియేటర్, ఒక కోపరేటివ్‌స్టోర్సు వగైరాలను ఏర్పాటు చేయవచ్చు.

ఇట్టి ప్రణాళికనే డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు తమ జయపూర్ కాంగ్రెస్ అధ్యక్షోపన్యాసంలో సూచించారు. ఇది అంతగా దేశం దృష్టిని ఆకర్షించకపోవడం శోచనీయం.

ఏమైనా, ఒక్కటిమాత్రం నిజం. గ్రామోద్ధరణ జరగడమేమి, దేశం అభ్యున్నతి చెందడమేమి పట్నవాస సౌకర్యాలు గ్రామసీమలకు లభ్యమైనప్పుడే.

అమెరికా విదేశ నీతి

డీన్ అచెసన్ వివరణ

వాషింగ్టన్, జనవరి 27—

పత్రికా విలేఖరులు క్రిక్కిరిసి చేరగా 40 నిమిషాలపాటు జరిగిన సమావేశంలో విదేశాంగమంత్రి డీన్ అచిసన్ మాట్లాడుతూ, విదేశాంగ విధానానికి అమెరికన్ కాంగ్రెస్‌లోని ఉభయపక్షాల ఆమోదం గలదనీ, దానిని అనుసరించడానికి శాయశక్తులా కృషి చెయ్యగలవనీ వాగ్దాన మిచ్చాడు.

చైనా, అమెరికాలపట్ల అమెరికా విధానంలో మార్పు వుండదని అతడు చెప్పిన రెండవ విషయం.

పశ్చిమ యూరప్ రాజ్యాలకు అపకారం జరగగల విధానాన్ని జర్మనీలో అమెరికా అనుసరించదని వక్కాణించాడు.

అరు తూర్పు యూరపియన్ రాజ్యాలతోకలిసి పరస్పర ఆర్థిక సహాయానికై రష్యా తయారు చేసిన ప్రణాళిక మార్షల్ ప్రణాళికతో పోటీ చెయ్యడానికి ఉద్దేశించబడ్డదనీ, రష్యా ఈ విధంగా చెయ్యడం సహజమేననీ అన్నాడు.

ఉపవిదేశాంగ మంత్రిగా నియమించబడిన జేమ్సు వెబ్ విదేశాంగశాఖ పునర్నిర్మాణానికి శ్రద్ధగా పనిచేస్తాడనీ, అతడి నియామకాన్ని సెనేటువారు ధ్రువపరచగానే ఈ పనికి పూనుకోగలడనీ అచిసన్ అన్నాడు.

ఇజ్రాయెల్‌లో ఎన్నికలు జరిగాయి గనుక దాని సంపూర్ణ రాజకీయ ప్రతిపత్తిని అమెరికా గుర్తించగలదా అని ప్రశ్నించగా సమాధానం చెప్పడానికి అచిసన్ నిరాకరించాడు.

విలేఖరుల ప్రశ్నలకు సమాధానా లిస్తూ ఇంకా యిలా అన్నాడు:

"జపాను, జర్మనీలను మిలిటరీ కంట్రోలు నుంచి సివిల్ కంట్రోలులోకి మార్చాలనే సమస్య గురించి ఇంకా ఎట్టి నిర్ణయాలు జరగలేదు. ఈ సమస్యపై చర్చలు జరుగుతున్నాయి."

ప్రపంచ సముద్ధరణకై ట్రూమన్ ప్రకటించిన ప్రణాళికను ఆమోదిస్తూ యిలా అన్నాడు:

"వెనుకబడినరాజ్యాలు స్వాతంత్ర్యాన్నేమి, ప్రతిష్ఠనేమి, పూర్ణజీవనాన్నేమి పొందడానికై అమెరికా అనుసరిస్తున్న కార్యక్రమంలో ట్రూమన్ ప్రణాళిక ఒక భాగం."

ప్రపంచాన్నంతను ఒక్కసారిగా మరమ్మత్తు చెయ్యడానికికాక, ప్రతి వ్యక్తి ఉత్తమ జీవన ప్రమాణం పొందడానికై సహాయపడాలనీ ఈ ప్రణాళిక ఉద్దేశమంటూ అచిసన్ ముఖ్యంగా వక్కాణించాడు.

ఇంకా యిలా అన్నాడు:

"అట్లాంటిక్ రాజ్యాల రక్షణ ఒడంబడికవల్ల ఈ ప్రణాళిక అమెరికా ప్రయోజనాలను, భద్రతను కాపాడగలదు, అమెరికన్ విదేశ విధానంలోని అన్ని అంశాలతో ఇది వ్యవహరించగలదు."

ట్రూమన్ ప్రణాళికను ఆచరణలో పెట్టడానికై ఆయనకోరిక ననుసరించి విదేశాంగ కార్యాలయంవారు ప్లాను తయారు చేస్తున్నారన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"దూరప్రాచ్య రాజ్యాలు న్యూఢిల్లీలో జరిపిన సమావేశాన్ని అమెరికన్ విదేశాంగ శాఖవారు అత్యంత కుతూహలంతో గమనించారు. ఏమైనా, దానిపై అమెరికా ఎట్టి వ్యాఖ్యానంచేసినా అది న్యూయార్కులోని అమెరికన్ ప్రతినిధులద్వారా ప్రకటన కావాలి."

అంటే, మిత్రరాజ్యసమితిలోని అమెరికన్ ప్రతినిధులు మాత్రమే దీనిపై వ్యాఖ్యానం చెయ్యవలసినవారని దాని తాత్పర్యమై వుంటుంది.

గాంధీజీ వర్ధంతికి న్యూయార్కులో ప్రత్యేక ప్రార్థనసభలు

న్యూయార్కు, జనవరి 27—

గాంధి మహాత్ముని ప్రథమ వర్ధంతి సందర్భంలో వచ్చే ఆదివారంనాడు ప్రత్యేక ప్రార్థన సభలు జరపడానికి న్యూయార్కులో ఏర్పాట్లు జరుగుతున్నవి.

ఈ సందర్భంలో అమెరికా ఇండియా లీగువారు కమ్యూనిటీ చర్చిలో జరుపనున్న వర్ధంతి సభలో డాక్టర్ అమియ చక్రవర్తి డాక్టర్ జాన్ హేనెస్ హోమ్సు, డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రభృతులు ప్రసంగించగలరని తెలుస్తున్నది

ఈ సందర్భంలో అమెరికాలోని హిందూస్థానీ విద్యార్థుల సంఘంవారు అంతర్జాతీయ భవనంలో సమావేశ మౌతున్నారు.

"భీముని పట్నం"

మద్రాసు, జనవరి 28—

ఇప్పటివరకు ఇంగ్లీషులో "బీమిలిపటామ్" గా వ్యవహరించబడుతున్న విశాఖజిల్లాలోని తాలూకాను "భీమునిపట్నం" గా పేరు మారుస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది

రంగూన్, జనవరి 25—

కరెన్ విప్లవకారులు పట్టుకొన్న టౌంగూ, పిమూల పునరాక్రమణకై బర్మీస్ ప్రభుత్వ సేనలు నేడు ముట్టడి ప్రారంభించినవని తెలుస్తున్నది.

ఆర్. ఎస్. ఎస్. పై నిషేధం తొలగింపు సమస్య

రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాల సేకరణ

న్యూ ఢిల్లీ, జనవరి 27—

ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహం బేషరతుగా విరమింపబడింది గనక, ఆ సంస్థమీదవున్న నిషేధాన్ని తొలగించడాన్ని గురించి ఇండియా ప్రభుత్వము ఆలోచన చేస్తున్నదని తెలుస్తున్నది:

అయితే ఆర్. ఎస్. ఎస్. వ్యవహారాలను గురించి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు తెలుసుకొనేవరకు కేంద్రం అంతిమ నిర్ణయం చేయుదని కూడా కొందరు అంటున్నారు.

రహస్యంగానైనా ఆర్. ఎస్. ఎస్. మత సమస్యలపై ఎట్టి ప్రచారం, కార్యక్రమం చెయదనే పూచీ తీసుకొన్న తరువాతనే దానిపై నిషేధం తొలగించడం జరుగుతుందని కూడా తెలుస్తున్నది

క్షమాపణ పత్రాలు ఇచ్చినమీదట ఇదివరకే అనేకమంది ఆర్. ఎస్. ఎస్. వాలంటీర్ల విడుదల జరిగింది. కాని తన మిలిటరీ తత్వాన్ని వదలుకున్నట్టు ఆర్. ఎస్. ఎస్. వివరించడం తోడనే విద్యార్థులైన ఆర్. ఎస్. ఎస్. సత్యాగ్రహులను విడుదలచేయడం జరుగుతుందనికూడా తెలుస్తున్నది.

జైలులోని ఆర్.ఎస్.ఎస్. నాయకులు

తూర్పు పంజాబులోని యోలీకాంపు జైలులో ఇంతవరకు నిర్బంధంలో వుంచబడిన 20 మంది ప్రముఖ ఆర్. ఎస్. ఎస్. నాయకులు, కార్యదర్శి భాయాజీదేన్, ఢిల్లీ ఆర్గనైజర్ వసంతరావుజీక్ హన్సరాజ్‌గుప్తా ప్రభృతులను ఢిల్లీ జైలుకు మార్చారని తెలుస్తున్నది.

తమ అభిప్రాయాలను గురించి వారంతా కేంద్రప్రభుత్వానికి, ఒక నివేదికను పంపిస్తారని, ఆర్. ఎస్. ఎస్. కు ప్రభుత్వానికి మధ్య సంప్రతింపులు జరగడానికి ఇది సహాయకారి కాగలదని కూడా తెలుస్తున్నది.

వివిధ దేశాలకు గోధుమల సరఫరా

ఇండియా సూచన

వాషింగ్టన్, జనవరి 27—

ఆహారపదార్థాల ధరలు ప్రస్తుతం మంది పోతున్నవనీ, ఇప్పటికంటె ఎక్కువమంది ప్రజలు కొనుక్కోగలిగేటట్లు ఈ ధరలను క్రమవిధానానుసారం తగ్గించడానికి గోధుమ సరఫరా విషయమై ప్రపంచంలోని వివిధ దేశాలు ఒక ఒడంబడికను కుదుర్చుకొనడం అత్యావశ్యకమని ఇండియా విశ్వసిస్తున్నదనీ ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డైరెక్టర్-జనరల్ శ్రీ ఆర్. ఐ. గుప్త నేడు గోధుమ పరిస్థితి పరిశీలకసంఘ సమావేశంలో ఉద్ఘాటించాడు.

ఈ సమావేశంలో 50 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఈ సమావేశంలో రష్యా, ఆర్జెంటీనాలు కూడా పాల్గొంటున్నందుకు హర్షిస్తూ, ఇందుమూలంగా గత సంవత్సరం జరిగిన ఒడంబడికకంటె విస్తృతమైన ఒడంబడిక కుదరగలదనీ తాను ఆశిస్తున్నట్లు శ్రీ గుప్తా వక్కాణించాడు.

అంతర్జాతీయ ఒడంబడికవల్ల దినదినాభివృద్ధి చెందుతున్న జనాభాకు ఆహారపదార్థాల సరఫరా సక్రమంగా జరుగగలదని ఇండియా భావిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

చెన్నపురి బస్సు సమ్మె

పరిష్కారానికి ప్రయత్నాలు

మద్రాసు, జనవరి 27—

చెన్నపురిలో బస్సుల రాకపోకలు యథాపూర్వంగా కొనసాగుతున్నవి. సాయంకాలానికి సమ్మెకు పూర్వంలో వలెనే 224 బస్సులు నడుపబడినవి.

డ్రైవరుగాను, కండక్టర్లుగాను చేరడానికి వేలాదిగా అభ్యర్థులు వచ్చినప్పటికీ యోగ్యతలు కలవారి పేర్లనుమాత్రమే అధికారులు రిజిస్టరు చేసుకొంటున్నారట. గడచిన రెండురోజులలోను 350 మందికిపైగా డ్రైవర్లుగాను, 100 మంది కండక్టర్లుగాను రిజిస్టరు చేసుకోబడినట్లు తెలుస్తున్నది.

నేటికూడా పోలీసులు, కొత్తగా పనిలోకి తీసుకోబడిన 100 మంది డ్రైవర్ల సహాయంతో బస్సులు నడపబడినవి. నాలుగైదు రోజులలో పోలీసులు తమ పూర్వపు డ్యూటీలకు పంపబడతారని తెలుస్తున్నది.

ఉన్నతాధికారులు నేటి మధ్యాహ్నం సెక్రటేరియట్‌లో సమావేశమై సమ్మె పరిస్థితి గురించి చర్చించారు. మద్రాసు ప్రధాని, రవాణాశాఖ మంత్రి, హోంశాఖ కార్యదర్శి, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్, ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, లేబర్‌కమిషనర్, పోలీసు కమిషనర్ మున్నగువారు సమావేశంలో పాల్గొన్నారు.

సమ్మెచేస్తున్న కార్మికులలో పెక్కుమంది తిరిగి పనిలో ప్రవేశించడానికి సిద్ధపడటంవల్ల ఈ సమాలోచనలు జరిగినట్లు తెలుస్తున్నది.

పనిలో తిరిగి ప్రవేశించడానికి సిద్ధపడిన కార్మికులు చిత్తశుద్ధికలవారో కాదో దీర్ఘంగా పరిశీలించి విద్రోహకర చర్యలలో పాల్గొనమని బేషరతుగా హామీ యిచ్చినవారిని చేర్చుకోవలసిందిగా రవాణాశాఖ, కార్మికశాఖ, డిప్యూటీ కమీషనర్‌లను ప్రభుత్వం ఈ సమాలోచనలు పూర్తియైన పిమ్మట ఆదేశించింది.

శ్రీ బాపినీడుగారి రాయబారం

రాష్ట్ర మోటారు కార్మికుల ఫెడరేషన్ ప్రతినిధులు, మరికొందరు శ్రీ మాగంటి బాపినీడుగారి (మద్రాస్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్) నాయకత్వాన రవాణాశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారివద్దకు రాయబారంవెళ్ళి కార్మికులపై కక్ష వహించక వారినందరిని పనిలోకి తిరిగి చేర్చుకోవలసిందనీ, కార్మిక నాయకులను విడుదల చేయవలసిందనీ, సంప్రతింపులద్వారా వివాదాన్ని పరిష్కరించవలసిందనీ అర్థిస్తూ ఒక మెమోరాండం సమర్పించారు.

భోపాల్ భవితవ్య సమస్య

ప్రజోద్యమం వెంటనే నిలిచిపోగలదట: విలీకరణను గురించి పై నెలలో సంభాషణలు

భోపాల్, జనవరి 28—

భోపాల్ విలీకరణోద్యమం విరమింపవేసి, భోపాల్ కాంగ్రెస్ విభేదాలను పరిష్కరింపడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతవని, వచ్చే నెల రెండవ వారంలో నవాబుకు, ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖవారికి మధ్య సంప్రతింపులు తిరిగి ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు మద్రాసునుంచి విమానంమీద ఢిల్లీ వెళుతున్న సందర్భంలో భోపాల్ విమానాశ్రయం దగ్గర భోపాల్ జిల్లా కాంగ్రెసు (రద్దు చేయబడింది) నాయకులతోనూ, దాని అధ్యక్షుడు, కార్యదర్శి, భోపాల్ ప్రధాని పండిట్ చతుర్ నారాయణమాలవ్యా, విద్యాశాఖామంత్రి మిస్టర్ జహూర్ హష్మతోను ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపారు. ఇదేవిమానంలో నిజామ్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ కూడా న్యూఢిల్లీ వెళుతున్నారు.

మధ్యభారత్ కాంగ్రెసు కమిటీవారు భోపాల్ జిల్లా కాంగ్రెసు కమిటీని రద్దుచేసిన సంగతి పాఠకులకు విదితమే. దానిపై భోపాల్‌జిల్లా కాంగ్రెసువారు రాష్ట్రపతికి ఫిర్యాదుచేసినారు. ఈ సందర్భంలో భోపాల్ కాంగ్రెసు ప్రతినిధులను, మధ్య భారతరాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులను జనవరి 30 వ తేదీన రాష్ట్రపతి న్యూఢిల్లీలో కలుసుకొనబోతున్నారు: పై రెండువర్గాల మధ్య రాష్ట్రపతి సమాధానం కుదర్చగలరని విశ్వసింపబడుతున్నది.

కాని స్థానిక కాంగ్రెస్‌వాదులమధ్య అభిప్రాయ భేదాలు నానాటికి హెచ్చుతున్నవి. భోపాల్‌జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భోపాల్ ప్రధాని పండిట్ చతుర్ నారాయణమాలవ్యా వెంటనే రాజీనామా చేయవలసిందని రాష్ట్రకాంగ్రెస్‌వారు టెలిగ్రాము పంపించారు. ఏమైనప్పటికి అభిప్రాయభేదాలు పరిష్కారంకాగల అవకాశాలు చాలా కన్పిస్తున్నవి.

శ్రీ వి. పి. మీనన్ - భోపాల్ నవాబుల మధ్య సంప్రతింపులు వచ్చేనెల రెండవవారంలో తిరిగి ప్రారంభంకాగలవని విశ్వసనీయంగా తెలుస్తున్నది ఈలోగా భోపాల్ కాంగ్రెస్‌లోని ఒకవర్గంవారు ప్రారంభించిన విలీకరణోద్యమం వలన ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతవట.

విలీకరణోద్యమ నాయకులతోనూ, భోపాల్ అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీవారితోను శ్రీ మీనన్ సంప్రతింపులు జరిపిన సందర్భంలో, కేంద్ర సంస్థానాల శాఖవారికి, భోపాల్ నవాబుకు మధ్య సంభాషణలు జరుగుతున్నవిగనుక విలీకరణోద్యమాన్ని విరమించాలని సలహా చెప్పారని తెలుస్తున్నది. ఉద్యమం విరమించగలమని వారు శ్రీ మీనన్ వారివద్దర వాగ్దానం తీసుకొన్నారట.

విలీకరణోద్యమ సందర్భంలో అరెస్టు అయిన స్వల్పంత కాంగ్రెసు వాదులు మాత్రమే విడుదల చేయబడతారని, ఆర్. ఎస్. ఎస్. కు వర్తించేట్టుగానే ఊరేగింపులు, సమావేశాలపై వున్న నిషేధాలను సడలించడం జరుగుతుందని భోపాల్ అధికారులు అంటున్నారట.

ఇంకపోతే భోపాల్ రాజ్యాంగపరిషత్తు ఎన్నికలు జరుగుతవని, ఇదివరలో జరిగిన ప్రకటన, దానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలు కొనసాగుతూ వుంటవని, ఢిల్లీకి భోపాల్‌కుమధ్య జరిగే రాయబారాల ఫలితాలనుబట్టి వీటిని అవసరమనుకుంటే సమస్య ఆలోచించడం జరుగుతుందని కూడా తెలుస్తున్నది

"భద్రతాసంఘం చేసే ఏ తీర్మానమైనా ఫలప్రదం కావడానికై దానిని ఢిల్లీ తీర్మానం బలపరచగలదిగా చెయ్యబడింది అందుచేత ఢిల్లీ తీర్మానాన్ని అనుసరించాలి.

"భద్రతాసంఘంవారి ముందు గల తీర్మానాన్నిబట్టి, రిపబ్లికన్ ప్రభుత్వం తన కంట్రోలులోకి ఎంతదేశం రాగలదో, దాని ఆర్థికపరిస్థితి ఏవిధంగా వుండగలదో అంచనా వేసుకోడానికి సాధ్యపడదు

"అందుచేత, 1948 జనవరి 17 వ తేదీన జరిగిన యుద్ధవిరమణ ఒడంబడిక ప్రకారం రిపబ్లిక్ కంట్రోలులో గల సూనత్తుదేశం మార్చి 1 వ తేదీలోగా తిరిగి దాని స్వాధీనంలోకి రావడం అత్యంతముఖ్యం.

"ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు ఇంకా రిపబ్లిక్ స్వేచ్ఛగా జరుపుకోడానికి అవకాశంవుండాలి. అంతేకాదు, ఇది అవసరం; ఇచ్చిన ప్రాంతాల పునర్నిర్మాణానికై అది అప్పు పొందడానికి అవకాశాలు వుండాలి.

యుద్ధవిరమణ జరిగినట్లయితే, రిపబ్లికన్ గెరిల్లాలు బందిపోటులనే సాకుతో వారిపై వచ్చిన కేసులన్నీ ఉపసంహరించాలి. ఇందుకోసం హామీ ఇవ్వాలి. న్యూ జైలులందరినీ విడుదలచెయ్యాలి.

ఎన్నికల సమస్య

"తుది పరిష్కారం ఎన్నికలపై ఆధారపడి గలదు గనుక అవి స్వేచ్ఛగా జరగాలి. డచ్ సైన్యాలు, డచ్ పరిపాలకులు వుండగా అవి జరగవు. అందుచేత త్వరలో ఎన్నికలు జరపడానికై భద్రతా సంఘంవారు ఒక గడువు విధించాలి. ఈ గడువును డచ్‌వారు వాయిదా వెయ్యడానికి అవకాశాలు కలిగించరాదు."

మిస్టర్ పాలర్ ఉపన్యాసం ముగిస్తూ, ఢిల్లీ తీర్మానంలోని సిఫారసులను భద్రతా సంఘంవారు స్వీకరించవలసిందనీ, వాటిని ప్రస్తుత తీర్మానంలో చేర్చవలసిందనీ కోరారు.

పిమ్మట ఆస్ట్రేలియన్ ప్రతినిధి హాడ్గ్‌సన్ మాట్లాడుతూ, ఇండొనీషియన్ ప్రతినిధి తెల్పిన విషయాలను బలపరిచారు.

ఢిల్లీ తీర్మానానికి సాధ్యమైనంత సన్నిహితంగా వుండగల తీర్మానాన్ని భద్రతాసంఘంవారు చెయ్యాలనికోరుతూ, ప్రస్తుతం భద్రతాసంఘం ముందుగల తీర్మానానికి, ఈ క్రింది తేడాలు కలవన్నారు:

ఒకటి—ఉభయపక్షాలమధ్య తిరిగి సంభాషణలు జరపడంపై భద్రతాసంఘం నిర్దేశించిన ఆధారపడ్డవి. ఢిల్లీ తీర్మానంలో అవిలేవు. మధ్యవర్తిత్వ సంఘానికి ఎక్కువ అధికారాలు ఇవ్వాలని పేర్కొనబడింది.

రెండు—సమస్యా పరిష్కారానికి తాత్కాలిక ఇండొనీషియన్ ఫెడరల్ ప్రభుత్వ స్థాపన ప్రాతిపదికకావాలని ఢిల్లీ తీర్మానంలో ఉద్ఘాటించబడింది.

మూడు—రిపబ్లికన్ ప్రాంతాలలో ఏర్పడగల ఆర్థిక పరిస్థితులనుగురించి ఢిల్లీ తీర్మానం సిఫారసు చేసినది, డచ్ సైన్యాలను ఉపసంహరించాలని రిపబ్లికన్ పరిపాలన వుండాలని పేర్కొంటున్నది. ఈ రెండు విషయాలు భద్రతాసంఘం తీర్మానంలో లేవు.

అమెరికాలో బర్మా రాయబారి యూ సో న్యూన్ మాట్లాడుతూ, ఢిల్లీ సిఫారసులను పాటించాలనే ఇండొనీషియన్, ఆస్ట్రేలియన్ ప్రతినిధుల వాదనలను బలపరిచారు.

ఇంకా యిలా అన్నారు:

"ఇండొనీషియానుంచి డచ్ సైన్యాలను ఉపసంహరించడంమీదమాత్రమే ఈ సమస్యా పరిష్కారం యావత్తు ఆధారపడివుంది. డచ్ సైన్యాల ఉపసంహరణను ఈలోగానానికి విడిచిపెట్టకుండా తీర్మానంలో విస్పష్టంగా పేర్కొనాలి. స్వపరిపాలనాధికారంలేని రాజ్యానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి నిర్ణయించుకున్నప్పుడు అది ఎంత శీఘ్రంగా జరిగితే అంత మంచిదని కాంటీలు చరిత్రనుబట్టి గ్రాహ్యంకాగలదు."

సంయుక్తంగా తీర్మానాన్ని చేసిన అమెరికన్, బ్రిటిష్, చైనా, నార్వేజియన్ ప్రతినిధులు చేసిన సవరణలు ప్రతిపాదించగా, వీటిని [illegible] ఇండొనీషియన్ ప్రతినిధులు [illegible] ప్రారంభమెప్పుడు నాయకులు రాజ్యాల తీర్మానంపై ఓటింగు జరగగలదు

ఇండొనీషియన్ ఫెడరలిస్టులకు ప్రాతినిధ్యం కావాలట

ఇండొనీషియన్ ఫెడరలిస్టులమధ్య డచ్ [illegible] అమోఘమన్న వర్గంవారు [illegible] భద్రతాసంఘంలో ఇండొనీషియన్ ఫెడరలిస్టులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతూ ప్రకటించారు. ఇండొనీషియన్ ఫెడరల్ రాజ్యాల నాయకుల సంఘం తరపున సుల్తాన్ హామీద్ తనకు ఈ విషయం తెల్పుతూ తంతినిచ్చాడని దానిలో ఉదహరించారు.

వాషింగ్టన్, జనవరి 27—

"రాజ్యాల దూరప్రాచ్య ఐరోపా సమావేశంలో [illegible] జపాన్ ఆర్థిక పరిస్థితిని వక్కాణించారు. [illegible]

ఈ వర్గాలు జపాన్ పాలనలో సాధ్యకరమా, ప్రాచ్యసంఘం విధానాలను పూర్తిగా విమర్శించారు మునిషా ముష్యాద్ పన్యుష్కున్ అన్నారు.

భోపాల్ విలీనీకరణ తథ్యమేనట

మధ్యభారత యూనియన్‌లోనో, సి. పి. లోనో ఇక నిర్ణయం కావాలట

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 27—

భోపాల్ సంస్థాన విలీనీకరణకు నవాబ్ అంగీకరించాడనీ, అయితే, మధ్యభారత్ యూనియన్‌లో లీనం చెయ్యాలా, లేక సీ. పి. లో లీనం చెయ్యాలా అనేవిషయమై మాత్రమే ఇక పరిష్కారం కావాలనీ, విశ్వసనీయ వర్గాలవారు సూచిస్తున్నారు. శ్రీ వి. పి. మీనన్ న్యూఢిల్లీ తిరిగివచ్చినపిమ్మట, ఇండియా ప్రభుత్వం స్టేట్‌శాఖ చేసిన ప్రకటన తాత్పర్యమిదేనని వీరి అభిప్రాయం.

1 వ పేజి తరువాయి

ఇండొనీసియా

గడువు పెట్టాలనీ, లేకంటే మాలో పాలుపంపులు సందేహం తొలగదనీ నా అభిప్రాయం.

"డచ్ సైన్యాలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ తీర్మానం ఆదేశించనిపక్షంలో అను ల్లంఘనీయమైన కష్టాలు రాగలవు.

ఉభయపక్షాల మధ్య సంభాషణలలో కొత్త ప్రతిష్టంభన వచ్చినట్లయితే, తిరిగి డచ్‌వారి [illegible] కేమి. బ్లాకేడ్ కేమి ఇండొనీసియనులు గురి కాగలరు

"మరొక చిక్కు విషయం కూడా కలదు ఇండొనీసియాలోని మధ్యవర్తిత్వసంఘానికి నాయకత్వ నిర్ణయాలు చెయ్యగల అధికారాలను యివ్వనందున, సైనిక, ఆర్థిక పరిస్థితులు ఎంత విషమ స్వభావం దాల్చగలవో ఊహించడం కష్టం.

"ఇండొనీసియన్ రిపబ్లిక్ సైనిక శక్తిని డచ్‌వారు అప్పుడే విధ్వంసపరిచారనే తలంపుతో ఈ తీర్మానం చెయ్యబడింది కాని, మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘంద్వారా డచ్‌వారి ద్వారా వచ్చిన సమాచారాలనుబట్టి ఇది సత్యం కాదని రుజువుచేశారు."

పిమ్మట, ఇండొనీసియన్ రిపబ్లికన్‌లు కనుక అంగీకరిస్తే ఢిల్లీ సిఫారసులను మాత్రమే అంగీకరించగలరని చెప్పి, వాటిని గురించి వివరిస్తూ ఇంకా యిలా అన్నారు:

మరికొన్ని తెలుగు పట్టణాలలో బియ్యం రేషనింగ్

మద్రాస్, జనవరి 27—

విశాఖపట్టణం అనకాపల్లి, భీమునిపట్నం, శ్రీకాకుళం, విజయనగరంలోను, విశాఖజిల్లాలోని కొన్ని ప్రాంతాలలోను జనవరి 25 వ తేదీనుంచి ప్రభుత్వం రేషనింగ్ అమలు పరచింది.

రామనాడ్ జిల్లాలోని కొన్ని పట్టణాలలో కూడా రేషనింగ్ అమలు పరచబడింది.

పశ్చిమ పంజాబు మంత్రులపై కేసులు

త్వరలోనే విచారణ ప్రారంభం

లాహోర్, జనవరి 27—

పశ్చిమ పంజాబు మంత్రులు షేక్ కరామత్ ఆలీ, సర్దార్ షౌకత్ హయ్యత్‌ఖాన్ (విద్యాశాఖ, [illegible] మంత్రులు)లమీద ప్రాసిక్యూషన్ కేసులు పెట్టారని పాకిస్తాన్ దినపత్రిక "జమీందార్" ప్రత్యేక విలేఖరి పంపిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

వీరికి సంబంధించిన కేసులనుగురించి పాకిస్తాన్ పోలీసుల తగిన విచారణ్ని సేకరించారని, రాష్ట్ర [illegible] నే కేసుల విచారణ ప్రారంభంకావచ్చునని కూడా తెలుస్తున్నదని [illegible] విలేఖరి వ్రాస్తున్నాడు.

పశ్చిమ పంజాబు మంత్రివర్గం వ్యవహారాలను గురించి పాకిస్తాన్ ప్రభుత్వం మొన్నను కరాచీ నుంచి ఒక ప్రకటన జారీచేసింది.

పశ్చిమ పంజాబు పరిపాలనా వ్యవహారాలను గురించి గవర్నర్-జనరల్ ప్రభుత్వం నుంచి జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని, [illegible] 93 వ సెక్షన్ ప్రకారం రాష్ట్రపరిపాలన బాధ్యత ఆయనవహించారని ఆ ప్రకటనలో వివరించబడింది. రాష్ట్రంలో అంతర్గత కలహం, అవినీతి పెచ్చుపెరగడమేకాక, [illegible] ప్రభుత్వ ఆర్డర్ [illegible] సంగతి గవర్నర్ జనరల్ గుర్తించారని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది. [illegible] ప్రకటనలో తెలియజేసింది.

పశ్చిమ పంజాబు ప్రధాని మామ్‌దోట్ నవాబు [illegible] గవర్నర్ పర ప్రావిన్సు [illegible] విషయమై:

క్షయరోగ నివారణ

మద్రాస్ కార్పొరేషన్ కృషి

మద్రాస్, జనవరి 28—

బి. సి. జి. వాక్సిన్ వినియోగంతో క్షయరోగ నివారణకు కృషి చెయ్యడనిమిత్తం ఒక డాక్టర్ బృందం వచ్చి, ఇక్కడ [illegible] మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్ [illegible] సమావేశంలో [illegible]

పై బృందంతో [illegible] ప్రత్యేక [illegible] చెన్నపురిలో క్షయరోగ నివారణకు కృషి ప్రారంభిస్తారు.

1 వ పేజి తరువాయి

[illegible] వచ్చింది వత్తిడి పైకి ముందున్న వేట్టాలకు వెళ్ళాలని కోర్టు [illegible] జనరలిసిమో ఛాంగ్-కై-షేక్ తిరిగి అధ్యక్షపదవిని అలంకరించి, అతనిపై తొలగి సమ్మతిని సంశించుకు సూచిస్తున్నారు.

నాన్‌కింగ్ రంగంలోని ప్రభుత్వ సర్వసేనాని జనరల్ టాంగ్ ఎన్-పో, నాన్‌కింగ్, షాంగై రంగంలో పైగా కాపాడాన్ని రద్దు చెయ్యబడిన [illegible] ఉత్తర్వు చేసి వచ్చిక, దానిని మన్నించక [illegible] కోర్టుకున్నట్లు వ్యక్తమౌతున్నదని కూడా పరిశీలకులు అంటున్నారు.

స్కాండినేవియా రక్షణ సంధి

స్వీడన్, నార్వేలమధ్య విభేదాలు

తిరిగి ఆస్లోలో శనివారం చర్చలు

ఆస్లో జనవరి 27—

స్కాండినేవియన్ రాజ్యాలు నార్వే-డెన్మార్క్, స్వీడన్‌లు మూడు రక్షణ ఒడంబడిక చేసుకొనడం సందర్భంలో తీవ్ర విభేదాలు ఏర్పడ్డవని నార్వేజియన్ పాల మెంటుగా విదేశాంగమంత్రి హాల్వర్డ్ లాంగ్ నేడు అన్నారు.

అమెరికా, బ్రిటన్‌లతో ఈ సంవత్సరం జరుపదగు రాయబారాల విషయమై స్వీడన్, నార్వేల మధ్య రేగిన భేదాభిప్రాయాలను ఎంత వరకు తగ్గించడానికి అవకాశమున్నదీ శనివారం నాడు ఆస్లోలో జరగనున్న సమావేశంలో తేల గలదని మిస్టర్ లాంగ్ అన్నారు.

ఈ సమావేశంలో స్కాండినేవియన్ రాజ్యాల ప్రధానులు, ఇతర మంత్రులు కూడా పాల్గొంటారు.

స్వీడన్ నార్వేలు ఎంతవరకు తమ పట్టుదల లను సడలించగలిగేదీ శనివారంనాటి సభలో తేలగలదని, కోపెన్ హాగెన్ సమావేశంలో ఏ అగ్రరాజ్య ప్రాంతీయరక్షణ విధానంతోను పరస్పర బాధ్యతకు లోబడ జేయగల సంబంధం పెట్టుకొనకోనంటూ నార్వే అతిప్రధానమైన విర్ణయంచేసిందనీ. ఇంతవరకు తటస్థంగా వుంటూ వచ్చిన స్వీడన్, డెన్మార్క్‌, నార్వేలతో పరస్పర రక్షణ ఒడంబడికకు సిద్ధపడి, ఒక ముఖ్యమైన నిర్ణయానికి వచ్చిందనీ కూడా మిస్టర్ లాంగ్ అన్నారు.

శాంతి కాలంలోకూడా బ్రిటన్, అమెరికాల నుంచి ఆయుధాలు క్రయుంచేసే హక్కు వుండాలని, తమపై ఏ రాజ్యమైనా ముట్టడి జరిపితే సైనిక సహాయం చెయ్యవలసినదిగా బ్రిటన్, అమెరికాలను కోరాలని, ఉత్తర అట్లాంటిక్ ...

రోడ్సుదీవి చర్చలు

పోడిగింపుకు ఇజ్రాయల్, ఈజిప్టు ప్రతినిధుల సమ్మతి

జర్మనీలోని యూదీయులకు ప్రయాణానుమతి

"బ్రిటన్ నుంచి మాకు ఆయుధాలు రాలేదు"

ఈజిప్షియన్ ప్రధాని హాదీపాషా ప్రకటన

ఇండో-చైనాకు బావోడై రాక

చిక్కులు ఇంకను తొలగిపోలేదని జువాన్ ప్రకటన

లండన్‌లో నేపాల్ రాయబారి

మలాన్ ప్రభుత్వం మద్దతుతో దక్షిణాఫ్రికా భారతీయుల వ్యాపారసంస్థల బహిష్కారం

డర్బన్, జనవరి 27—

ఇటీవల ఇక్కడ జరిగిన కల్లోలాల ఫలితంగా ఆఫ్రికనులు భారతీయ వర్తక సంస్థలను, దుకాణాలను బహిష్కరించడంతో భారతీయుల వ్యాపారం నూటికి 75 వంతుల వరకు పడిపోయినట్లు తెలుస్తున్నది.

భారతీయ యజమానులు నడుపుతున్న బస్ సర్వీసులను కూడా ఆఫ్రికనులు బహిష్కరిస్తున్నారు.

పెద్ద పరిశ్రమల యజమానులకు ప్రభుత్వ ఆహారశాఖ పెట్టిఎస్తున్న ఆహారపదార్థాలను సరఫరా చేస్తున్నది ఈ పరిశ్రమలలో పనిచేస్తున్న ఆఫ్రికన్ కార్మికులకు ప్రభుత్వ విర్ణీత ధరలకు వీరు తిరిగి అమ్ముతున్నారు

ప్రభుత్వం స్థాపించిన ఆహార డిపోలనుంచే తమకు కావలసిన-వస్తువులను తెచ్చుకొంటూ భారతీయులతో పూర్తిగా తెగతెంపులు చేసుకోదలచారని ప్రభుత్వ ఆహారశాఖోద్యోగి గోర్డన్ అన్నారు.

ఇది ఇలా వుండగా చెదురువాటుగా భారతీయులపై అత్యాచారాలు జరుగుతున్నవనీ, నగరంలో వీరి దుకాణాలను అప్పుడప్పుడు తగలబెడుతున్నారని వార్తలు వస్తున్నవి.

మారిట్జ్‌బర్గ్‌కు డర్బాన్‌కు మధ్యనున్న బొథాస్ గుటబదగ్గర గతరాత్రి ఇద్దరు భారతీయులు కత్తిపోట్లకు గురి అయ్యారు.

మేరిబీలోని విగ్గిన్స్‌రోడ్డుమీద గత వారాంతంలో కత్తి పోట్లకు గురియై ఒక భారతీయుడు మరణించాడు. బెల్లెయిర్‌లో గత ఆదివారంనాడు భారతీయుల దుకాణం ఒకటి తగులపెట్టబడింది

మలాన్‌కు హావెంగా మద్దతు

అనుసరించవలసిన విధానాన్ని అమలు జరపడం కుదురదని యునైటెడ్ పార్టీ అనేకసార్లు బుజువు చేసిందని అన్నారు.

కేప్ రాష్ట్రంలో రంగుజాతులందరికి సమానమైన ఓటింగ్ హక్కు వుంటే, వారు శ్వేతజాతి ఓటరను మించి పోయగలరనే నాకుతో ఆ హక్కును రద్దు చేయడానికి ప్రభుత్వం తలపెట్టినదని మిస్టర్ వాన్ డెర్ బిల్ అన్నారు.

ఇంతకీ ఇక్కడ 9 లక్షలమంది రంగుజాతుల ప్రజలుంటే 16 లక్షలమంది శ్వేతజాతి ప్రజలు నివసిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యంతో సంబంధం

కేప్‌టౌన్, జనవరి 25—

దక్షిణాఫ్రికా పార్లమెంటులో ఒక ప్రశ్నకు జవాబుచెపుతూ దక్షిణాఫ్రికాకు శ్రేయస్కరంగా వుండేటంతకాలం దక్షిణాఫ్రికా కామన్వెల్తులో వుండగలదని ప్రధాని డాక్టర్ మలాన్ వివరించారు.

డాక్టర్ దాదూ హెచ్చరిక

లండన్, జనవరి 26—

లండన్‌లో జరిగిన భారత స్వాతంత్ర్య దినోత్సవసభలో ప్రసంగిస్తూ భారతీయులను భయభ్రాంతులుగాచేసినటయితే వారు మూటాముల్లె ...

డర్బన్ కల్లోలాలపై నిష్పాక్షిక విచారణ సంఘం

నియమించటం అవసరమని శ్రీ మణిలాల్ గాంధీ సూచన

"విదేశరాజ్యం"

ఆఫ్రికాలో బ్రిటిష్ ప్రాంతాల అభివృద్ధి

ఆర్థర్ క్రీచ్ జోన్సు వివరణ

యునైటెడ్ పార్టీ వైఖరి

మిస్టర్ బెవిన్ రాజీనామా సంభవమా?

లండన్ జనవరి 27—

పాలస్తీనాపట్ల బ్రిటిష్ విధానంపై నిన్నరాత్రి జరిగిన చర్చలలో ఒక సందర్భాన విదేశాంగ మంత్రి బెవిన్‌ను పదవినుంచి దించివెయ్యగలరనీ, ప్రభుత్వానికే ముప్పు వాటిల్లగలదనీ అనిపించింది. అందుచేత, కామన్స్‌సభలో చర్చల తో జీపై నేటి ఉదయం బ్రిటిష్ మంత్రివర్గం వారు సమాలోచించుకున్నారు.

కార్మికపక్షంవారు వోటింగుసమయంలో తమ పార్టీ సభ్యులను ఎక్కడున్నవారినీ ప్రోగుచేసుకురాగా 90 వోట్ల మెజారిటీతో మాత్రం ప్రభుత్వం పట్ల విశ్వాసం ప్రకటించబడింది.

ప్రభుత్వపక్ష సభ్యుల స్థానాలనుంచి బెవిన్ పట్ల ప్రదర్శించబడిన ఆగ్రహావేశాలను చూచి, ప్రభుత్వ పరాజయం తప్పదని చాలామంది సంపూర్ణంగా విశ్వసించారు.

చర్చల దోరణి చూడగా బెవిన్ చేత రాజీనామా యిప్పించడానికి కార్మికపక్షంలోని తీవ్రవాదులు బుద్ధిపూర్వకంగా ప్రయత్నించినట్లు తమకు నమ్మకంకలిగినదని బెవిన్ మిత్రు లన్నారు. ఈ చర్చలు బెవిన్‌కు అప్రతిష్ఠ కలిగించవచ్చునని కూడా వీరు ఆందోళన పడుతున్నారు.

కాని, బెవిన్ తనకు మాత్రమే ఈ చర్చలు అప్రతిష్ఠ కలిగిస్తున్నట్లు భావించి, రాజీనామా యివ్వబోతే, ఆ పదవి వారించడానికి అన్ని ...

కార్మికపక్షం క్రమశిక్షణకు తీవ్రనియమాలు పాటిస్తుందట

పాలస్తీనాకు యూదు శరణార్థుల వలస

అనివార్యంగా వెళ్ళడానికి బ్రిటన్ నిరాకరణ

అమెరికన్ వైఖరిపై ట్రూమన్ వివరణ

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ సమస్యలు: ఇండో-పాకిస్థాన్ సేనానుల సమావేశం

జమ్మూ, జనవరి 28—

జమ్మూలోని ఇండియన్ సాయుధదళాల జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్-జనరల్ ఆత్మసింగ్ పాకిస్థాన్ సాయుధదళాలకు చెందిన బ్రిగేడియర్ షేర్‌ఖాన్‌తో నేడు దీర్ఘంగా చర్చ జరిపాడు.

ఇండియా పాకిస్థాన్ సాయుధదళాలు ఆక్రమించుకొనివున్న ప్రాంతాల సరిహద్దులలో గస్తీలు నియమించబడవలసిన స్థానాల విషయమై స్థానికంగా ఏర్పాట్లు చెయ్యడం గురించి వీరు చర్చించారని తెలుస్తున్నది. ఖాన్‌వార్‌కు దక్షిణదిశగా మూడుమైళ్ళ దూరంలో మీర్‌పూర్ రోడ్డువద్ద కట్టబడిన గుడారంలో ఈ మంతనాలు సాగినాయి. చర్చముగిసిన పిమ్మట, ఈ సేనానులు ఉభయులు తమతమ ప్రభుత్వాలకు ఏకగ్రీవంగా కొన్ని సిఫారసులు చేశారట. ఇండియా, పాకిస్థాన్ సర్వసేనానులమధ్య ఇటీవల కుదిరిన యుద్ధ విరమణఒడంబడికను అమలు పరచడానికి తీసికోబడిన చర్యలతో నేటి సమావేశం ముగిసింది. జనవరి 28వ తేదీన ఉరీకి పశ్చిమంగా ఎనిమిదిమైళ్ళ దూరంలో ఛాకోఠివద్ద మేజర్-జనరల్ తిమ్మయ్య, (ఇండియా) మేజర్-జనరల్ అహమ్మద్‌లు (పాకిస్థాన్) ఈ విధంగానే సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

ఈ సమావేశంగురించి అసోసియేటెడ్ ప్రెస్ ...

సమైక్యసిద్ధి నిమిత్తమే ఎందరో దేశభక్తులు ఆసువులు బాశారనీ వారిలో ఉత్తమోత్తముడు గాంధీ మహాత్ముడనీ, మతపక్షదృక్పథంతో వ్యవహరించినంతకాలం దేశం పురోభివృద్ధి చెందజాలదనీ, మృతవీరులు చేసిన త్యాగాలు వ్యర్థమై పోగలవనీకూడా ఆమె వక్కాణించింది.

కాశ్మీర్ సంస్థానం గురించి చెబుతూ బేగం అబ్దుల్లా ఇలా అన్నది:

దేశభక్తుల రక్తధారలతో కుదుకుతడిసి పెరిగి పెద్దదై, అందరికీ చల్లని నీడనిస్తున్న వటవృక్షం-కాశ్మీర్ సంస్థానం ఆ వృక్షాన్ని పెకలించివెయ్యాలని ఎవరైనా తలపెట్టినట్లయితే, వారొక్క విషయాన్ని గమనించటం అవసరం. కాశ్మీర్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. కాశ్మీర్ మంత్రులు ప్రజాసేవకులు"

కాశ్మీర్ సంస్థానంలో ఇండియా సేనల ఉనికి

ప్రజలకు అశేషలాభదాయకమైనదట

పాకిస్థాన్ ప్రధాని పర్యటన

కాశ్మీర్ కమిషన్ సభ్యులు వచ్చేవారం న్యూఢిల్లీ రాగలరట

"కాశ్మీర్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం"

దానిని కూలద్రోయడం అసాధ్యమని బేగం అబ్దుల్లా ఉద్ఘాటన

"సమష్టిగా దురాక్రమణను ప్రతిఘటిస్తాము"

అట్లాంటిక్ సంధిలక్ష్యాలపై అచిసన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 28—

యునైటెడ్‌స్టేట్స్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ నేడు ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికపై ఒక ప్రకటన చేస్తూ, ఒడంబడికలో పాల్గొంటున్న ఏ దేశంపైన అయినా ఎవరైనా ముట్టడి జరిపితే—దానిని అంతకు పదింతల తీవ్రతతో ప్రతిఘటించడమే దాని లక్ష్యమని, ఈ విషయాన్ని అమెరికా ముందే స్పష్టీకరించదలచుకొన్నదనీ అన్నాడు.

అట్లాంటిక్ ఒడంబడికలో పాల్గొనే రాజ్యాలన్నీ శాంతినే వాంఛించినప్పటికీ, దేనిపైనైనా దురాక్రమణ జరిగితే సమష్టి ప్రతిఘటనకుకూడా ఎప్పుడూ సర్వసంసిద్ధంగా వుంటవనికూడా మిస్టర్ అచిసన్ హెచ్చరించాడు.

బాలింగర్ దంపతుల పేర్లు

కేపురాష్ట్రం ఓటర్ల పట్టికనుంచి తొలగింపు

కేప్‌టౌన్, జనవరి 26—

కేప్ రాష్ట్రంనుంచి దక్షిణాఫ్రికా పార్లమెంటుకు ...

నిజాం రైల్వే సమ్మె విరమణ

పనివారి సాధకబాధకాలను సానుభూతితో పరిశీలించి న్యాయంచేస్తానని మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి చేసిన వాగ్దానఫలితం

సికిందరాబాదు, జనవరి 28—

నిజాం మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి హామీపై గత రెండురోజుల నుంచి జరుగుతున్న నిజాం రైల్వే కార్మికుల సమ్మె నేటి ఉదయంఉపసంహరింపబడింది. రైల్వే ఉద్యోగి కాశీనాధ కులకర్ణి ఆ మరణ నిరాహారదీక్షను విరమించాడు కూడా.

స్థానిక వర్క్‌షాపులలో పనిచేసే 4,000 మంది కార్మికులు నేటి ఉదయం పనులలోచేరారు కార్మికుల కోర్కెలను పరిశీలించి,సుహృద్భావంగా పరిష్కరించగలనని మిస్టర్ చౌధురి హామీఇవ్వడంతో సమ్మె ఉపసంహరణ జరిగింది. రైళ్ళ రాకపోకలు మామూలుగా జరుగుతున్నది.

నిజాం మోటారు రవాణా కార్మికులు మాత్రం ఇంకా సమ్మెచేస్తూనే వున్నారు. వీరి సమ్మెను కూడా నేటి మధ్యాహ్నంలోగా విరమించేటట్టు చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నవి.

పురపాలక సంఘం కార్మికుల సమ్మె విరమణ

గత వారం రోజులనుంచి సమ్మె చేస్తున్న హైదరాబాదు పురపాలక సంఘం కార్మికులు నేటినుంచి సమ్మె విరమించడానికి హరిజననాయకుల సూచనపై నిర్ణయించుకొన్నారు. ప్రభుత్వానికి— కార్మికులకు మధ్య ఏవిధమైన ఒడంబడిక కుదరలేదు.

హైదరాబాదు నగరంలో 752 మందికి ప్లేగు వ్యాధిసోకిందని వారంతా ఆసుపత్రులలో చేర్పబడ్డారని తెలుస్తున్నది. హైదరాబాదు సమీప గ్రామాలలో 16 మందికి, మిలిటరీ ప్రాంతాలలోన 20 మందికి ప్లేగు వ్యాధి వచ్చిందనికూడా వార్త వచ్చింది.

తొలివార్తలు

నిజాంపై ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యలను అమలుపరచిన తరువాత ప్రథమంగా హైదరాబాదు రోడ్డు రవాణాశాఖలోని పనివారు నేడు సమ్మె చేశారు.

కాశీనాధ కులకర్ణి అనే రైల్వే ఉద్యోగిని లాయక్ఆలీ మంత్రివర్గంవారు బర్తరఫ్ చేశారట. తనను తిరిగి పనిలో చేర్చుకోవాలని కోరుతూ ఆయన ఆ మరణ నిరాహారదీక్ష పూనుకున్నాడు. ఆయనపట్ల సానుభూతిగా నిజాం రైల్వే సమ్మె జరుగుతున్నది.

నేడు నిజాం మోటారుకార్మికులుకూడా ఈ సమ్మెలోచేరారు. దాదాపు 4,500 మంది రైల్వే కార్మికులు, 500 మంది మోటారు కార్మికులు ప్రస్తుతం సమ్మె చేస్తున్నారు. వీరికితోడు హైదరాబాదు పురపాలక సంఘం కార్మికులుకూడా సమ్మె చేయడం వలన దాదాపు 8000 మంది కార్మికులు హైదరాబాదు, సికిందరాబాదులలో పనులుచేయడం లేదు.

ఆమరణ నిరహారదీక్ష పూనిన శ్రీ కులకర్ణిని పోలీసు అధికారులు సెంట్రల్ జైలుకు తీసుకొనివెళ్ళారు. కార్మిక యూనియన్ అధికారులు ఈయనను జైలులో కలుసుకోవడానికి అనుమతి ఇవ్వబడింది.

రోడ్డు రవాణా శాఖ కార్మికులు నేటి ఉదయం మామూలుగా పనులకు వచ్చారు. కాని తమ కోర్కెలను తీర్చేవరకు, శ్రీ కులకర్ణిని పనిలో చేర్చుకొనేవరకు, తాము బస్సులను నడపమని తెలియజేశారు.

సికిందరాబాదు స్టేషన్‌లోని ట్రైన్ఎగ్జామినర్స్, పాయింట్స్‌మన్, కూలీలుకూడా సమ్మెలో చేరారని తెలుస్తున్నది.

వర్క్‌షాపు కార్మికులు సమ్మెవలన షెడ్డులలోవున్న రైలు ఇంజనులు బయటికి తీసుడానికిగాని, లోపలపెట్టడానికిగాని వీలులేకుండా వున్నదట. అందువలన సికిందరాబాదు,హైదరాబాదులకు వస్తున్న రైళ్ళు ఇంజను మార్పులేకుండానే తిరిగి బయలుదేరి వెళ్ళుతున్నవి. మొన్న ఉదయం విజయవాడనుంచి సికిందరాబాద్‌కు వచ్చిన రైలు సమ్మెవలన తిరిగి బయలుదేరడానికి వీలులేకపోవడంవలన సాయంకాలం వాడికి వెళ్ళవలసినది దాదాపు ఎనిమిది గంటల ఆలస్యంగా వెళ్ళింది. సికిందరాబాద్‌నుంచి విజయవాడకువెళ్ళే ప్యాసింజరు నిన్న సాయంకాలం గంట ఆలస్యంగా బయలుదేరి వెళ్ళింది. ఢిల్లీ, వాడి, విజయవాడనుంచివచ్చే రైళ్ళుమాత్రం నేటి ఉదయానికి వచ్చినవి.

మిలిటరీ గవర్నర్ సలహా

మిలిటరీ గవర్నర్ మేజర్‌జనరల్ చౌధురి, లాల్‌గుండాలోని రైల్వే వర్క్‌షాపుకు నేటి ఉదయం వచ్చాడు. సమ్మెను విరమించి, శాస్త్రసమ్మతమైన పద్ధతులలో వివాదాలను పరిష్కరించుకోవాలని కార్మికులకు సలహా చెప్పాడు.

నిజాం రైల్వే కార్మికయూనియన్ అధ్యక్షుడు శ్రీ జనవరాజు, మరినలుగురు కార్మిక ప్రతినిధులు నేటి ఉదయం నిజాం రైల్వేమేనేజరు మిస్టర్ జగత్ యాపీని కలుసుకొన్నారు. వీరి రాయబారఫలితాలు ఏమైనదీ ఇంకా తెలియలేదు.

రైల్వే కార్మిక యూనియన్ అధికారులతో సంప్రదించకుండానే సమ్మె జరుగుతున్నదని ఈ రోజు యునైటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ చెప్పాడు.

నిజాం రైల్వే మేనేజరు నేడొక ప్రకటనచేస్తూ కార్మికుల సమ్మె న్యాయశాస్త్ర విరుద్ధమని, ఇలాంటి పరిస్థితులను అధికారులు సహించరని, తీవ్రమైన చర్యలు తీసుకొనగలరని హెచ్చరిక చేశాడు.

లాల్‌గుండా బ్రాంచి రైల్వేకార్మిక యూనియన్ కార్యదర్శి మరొక ప్రకటనచేస్తూ, కార్మికుల సమైక్యతను విచ్ఛిత్తి చేయడానికి, వారి రాజకీయ అభిమానాలను సద్వినియోగపరచుకోవడానికి శ్రీ కులకర్ణిని కమ్యూనిస్టులు ఉపయోగించుకొంటున్నారని అన్నాడు.

లాల్‌గుండా, చిలకల్‌గుండా,మెట్టుగుండాలలో అయిదుగురుకు మించి ఒకే చోట సమావేశం కాకూడదని అధికారులు ఉత్తరువులు జారీ చేశారు.

సమ్మె ఇతర ప్రాంతాలకు కూడా సోకకుండా చేయాలని అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ఈ సమ్మె చట్టవిరుద్ధం గనక తాము దానిని ప్రోత్సహించడంలేదని హైదరాబాదు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీవాణీశ్ చంద్రహెరా నేడు ఆంధ్రప్రభ విలేఖరితో చెప్పాడు.

తంతి-తపాలాశాఖచే కూడా సమ్మె బెదరింపు

1948 మార్చి ఒకటినుంచి సెప్టెంబరు 17 లోగా హైదరాబాదు తంతి తపాలాశాఖలో పనిచేసిన ఉద్యోగులకు మూడు నెలల జీతం బోనస్‌గా ఇవ్వాలని వారిసంఘం ప్రతినిధి జనవరి 23 వ తేదీన మిస్టర్‌కిద్వాయ్‌ఇక్కడకువచ్చినప్పుడురాయబారం వెళ్లారు. నిజాంపై పోలీసుచర్యలు ప్రారంభం కావడానికి ముందు, ఆ తరువాతకూడా నిజాంలో జీవిత వ్యయ ప్రమాణం విపరీతంగా పెరుగుతున్నది. గనుక, తగిన అదనపు భత్యములు తమకు కావాలని, సివిల్ ప్రభుత్వం ఎప్పటివరలు తగ్గించడానికి పూనీ ఇవ్వాలని అంతవరకు తమ జీతాలలో నూటికి 40 వంతులు అలవెన్సులుగా అదనంగా ఇవ్వాలని వీరు కోరారట. ఢిల్లీ వెళ్లిన పిమ్మట ఈ విషయం ఆలోచించగలనని మిస్టర్ కిద్వాయ్ సమాధానం చెప్పారు.

హైదరాబాదు, సికిందరాబాదులలోని వస్త్రాలు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న 3,000 మంది కార్మికులు జనవరి 31 వ తేదీనుంచి సమ్మె చేయడానికి శ్రీ హెరా అధ్యక్షతకింద సమావేశమైన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హైదరాబాదు శాఖ వర్కింగ్ కమిటీ సమావేశమై తీర్మానం చేసింది ఈ కార్మికుల వేతనాలు, ఇతర సౌకర్యాలను గురించి ఎన్ని రాయబారాలు జరిపినా ఫలితం లేకపోవడంవలన సమ్మె చేయవలసి వచ్చిందని శ్రీ హెరా ఆంధ్రప్రభ విలేఖరితో చెప్పారు.

స్టేట్ కాంగ్రెస్ విభేదాల పరిష్కార యత్నం

సర్దార్ పటేల్‌వద్దకు ఉభయవర్గాల ప్రయాణం

సికిందరాబాదు, జనవరి 27—

శ్రీ జనార్దనరావు దేశాయ్ వర్గానికి చెందిన స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నేటి మధ్యాహ్నం జరిగింది. స్టేట్ కాంగ్రెస్ విభేదాల పరిష్కారానికిగాను సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ, తదితర కాంగ్రెస్ నాయకుల సలహాలు తీసుకోవడానికి శ్రీ జనార్దనరావు దేశాయ్, శ్రీ బూర్గుల రామకృష్ణరావుగార్లను రేపు ఢిల్లీ పంపించడానికి ఈ సమావేశంలో తీర్మానం జరిగింది.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ జి. ఎస్. మేల్కోటేతో కలిసి, ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. స్టేట్ కాంగ్రెస్ అభిప్రాయాలను వీరు సర్దార్ పటేల్‌కు వివరంగా తెలియజేస్తారు.

డిసిప్లినరీ చర్యలు తీసుకున్న సభ్యులపైవున్న నిర్బంధాలను తాను తొలగించినందున, నిజాం స్టేట్ కాంగ్రెస్ విభేదాల ప్రస్తుతస్థితికి తాను బాధ్యుడను కానని స్వామీ రామానందతీర్థ సర్దార్ పటేల్‌కు చెప్పనున్నట్టు తెలుస్తున్నది.

"మార్క్సిస్టు అభిప్రాయాలు" కలిగిన సభ్యులను తొలగించి స్వామీ రామానంద స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని పునర్నిర్మాణం చేస్తే, తాము తమ పోటీ సంస్థను రద్దుచేసుకొనదలచినట్టు శ్రీ జనార్దనరావు దేశాయ్ వర్గంవారు సర్దార్ పటేల్‌కు తెలియజేస్తారని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్ విభేదాలు పరిష్కారంకానిదే నిజాంలో పరిపాలనాధికారం స్థానిక నాయకులకు అప్పగింతపెట్టడం సాధ్యంకాదని సర్దార్ పటేల్ అభిప్రాయం అనుకుంటున్నారు. తన నిర్ణయాలకు రెండువర్గాలవారు కట్టుబడివుండే సందర్భంలో, తగిన సమాధానమార్గం ఆలోచించడానికి తాను సిద్ధమేననికూడా సర్దార్ పటేల్ అభిప్రాయము.

గత రెండునెలలనుంచివున్న తమ విభేదాలను ఈ దఫాలో పరిష్కరించుకొని తిరిగి సమిష్టిగా వ్యవహరించుకోవాలనే దృఢసంకల్పంతో ఢిల్లీ నుండి తిరిగి రావాలని రెండువర్గాలవారు దృఢ నిశ్చయంతో బయలుదేరి వెళ్ళారు.

ఢిల్లీలో స్టేట్‌కాంగ్రెస్ నాయకులు

న్యూఢిల్లీ, జనవరి 27—

స్వామీ రామానందతీర్థ, కొంతమంది స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులతో కలిసి విమానంమీద నేడు ఇక్కడకు వచ్చారు.

స్టేట్‌కాంగ్రెస్ విభేదాల పరిష్కారానికి స్వామీ రామానందతీర్థకు వర్కింగ్‌కమిటీవారు పూర్తి అధికారాలను ఇచ్చారని తెలుస్తున్నది. ఈ నెలాఖరులోగా స్టేట్ కాంగ్రెస్ విభేదాలు పరిష్కారం కాగల సూచనలు వున్నట్టు తెలుస్తున్నది.

పోటీకాంగ్రెస్ నాయకులు రేపటికి న్యూఢిల్లీ వస్తారు.

ప్రెస్ కార్మికుల సమ్మె

హైదరాబాద్, జనవరి 28—

గత రెండురోజులుగా సమ్మె చేస్తున్న స్థానిక ప్రెస్ కార్మికులపట్ల సుహృద్భావ సూచకంగా హైదరాబాదులోని ప్రెస్ కార్మికులందరూ 29 వ తేదీన సమ్మె చేయాలని హైదరాబాదు ప్రెస్ కార్మిక సంఘం ప్రకటించింది.



రాష్ట్రపతి డాక్టర్ పట్టాభికి ఏలూరు పురపాలక సంఘంవారు సమ్మానపత్రం సమర్పించినప్పుడు తీసిన ఛాయాచిత్రం

"గ్రామీణుల అభ్యుదయానికి పాటుపడండి": లక్నో పట్టభద్రులకు రాధాకృష్ణన్ హితబోధ

లక్నో, జనవరి 27—

"విజయంవల్ల అహంకారం ప్రబలి సత్యదృష్టిని కోల్పోగల ప్రమాదం కలదు. అందుచేత మనము మన నాయకులు ఈ క్లిష్ట తరుణంలో ఎదుర్కోవలసిన సమస్యలను పరిష్కరించడంలో ఎక్కువ నిగ్రహాన్ని, క్రమశిక్షణను ప్రదర్శించాలి" అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటి మధ్యాహ్నం లక్నో విశ్వవిద్యాలయం స్నాతకోత్సవసభలో పట్టభద్రులకు హితబోధ చేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

'ఇది సామాన్య మానవుల యుగమని, ఆర్థిక దాస్యం నుంచి విముక్తి పొందడమే సుఖజీవితానికి మొదటి మెట్టు అని అనేక వేదికలనుంచి మనం ఎలుగెత్తి చాటుతూవుంటాము. దారిద్ర్యం, దుస్థితి, అనారోగ్యం, అజ్ఞానం వగైరా తమ్ము పట్టి పీడుస్తున్న బాధల నుంచి సామాన్య మానవులకు విముక్తిని కలిగించవలసివున్నది. ఈ సమస్యలను సత్వరమే ఎదుర్కొని సంతృప్తికరంగా పరిష్కరించకపోతే ఆడంబరంగా మాటలు చెప్పేవారు మిమ్ము వంచించి స్వప్రయోజనాలను సాధించుకోగలరు.

ఈ సందర్భంలో ప్రతిక్షణం అమూల్యమైనదే. ఒక్క క్షణం విలంబన జరిగితే మన ఇబ్బందులు సహస్రాధికం కాగలవు. పరిస్థితి విషమించకుండా చక్కబరచాలంటే మనం వెంటనే మనస్ఫూర్తిగా కృషిని ప్రారంభించవలసివున్నది. కేవలం మన వాగ్దానాలవల్ల కాక, మనం సాధించిన సత్ఫలితాలవల్లనే మన విలువ లోకానికి తెలుస్తున్నది. ప్రజాస్వామ్యంవల్ల సత్ఫలితాలు చేకూరగలవని, వ్యక్తి స్వాతంత్ర్యంతో, సాంఘికన్యాయాన్ని చేకూర్చడం సుసాధ్యమని మనం సకలప్రపంచానికి నిరూపించవలసివున్నది

మనం ముందుముందు అతిక్లిష్ట సమస్యలను ఎదుర్కొని పరిష్కరించవలసివున్నదని, మన ప్రజలలో దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించవలెనంటే పారిశ్రామిక పునరుద్ధరణకు పెద్దఎత్తున పూనుకోవలసి వున్నదని మన ప్రభుత్వం గుర్తించకపోలేదు.

అందుకనే కేవలం నిత్యపరిపాలనమాత్రమే కాకుండా నూతన పరిశోధనలనుకూడా కొనసాగించడానికి వలసిన వైజ్ఞానిక పారిశ్రామిక వేత్తలను తయారుచేయవలసిందని, మన విజ్ఞానాన్ని, మన పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడానికి విద్యార్థులకు వైజ్ఞానిక శిక్షణ గరపవలసిందని మన ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ఆదేశం పంపించింది.

ఇందువల్ల మన విశ్వవిద్యాలయాలు, సివిల్, మిలిటరీ ఉద్యోగాలలో చిన్న పదవులను నిర్వహించగలవారినే కాకుండా విజ్ఞానంలో, వాణిజ్యంలో ప్రజాహిత జీవనంలో రాజకీయాలలో ఉన్నతపదవులను నిర్వహించగల మేధావులను కూడా విశ్వవిద్యాలయాలు తయారుచేయవలసి వున్నది."

భారతదేశం ఇదివరలో సకలదేశాలకు శిరోభూషణంగా వుండేది. సకల ప్రపంచానికి విజ్ఞాన భిక్ష పెడుతూ, ప్రపంచ నాగరికతకు లక్ష్యప్రాయంగా విలసిల్లింది. అట్టి భారతాత్మనే తిరిగి సాక్షాత్కరింపచేసుకోవలసివున్నది."

ఇండియా మతప్రమేయంలేని నవీన ప్రజాస్వామిక రాజ్యంగా వరిణమించనున్నదనే తంత్రాన్ని గురించి అనేక అపోహలు ప్రబలివున్నవని పేర్కొంటూ, మతప్రమేయంలేని ప్రభుత్వం, అంటే అందరివ్యక్తిగతమైన విశ్వాసాలను ఆ ప్రభుత్వం మన్నించగలదని అభిప్రాయమని జీవిత పరమావధిని చేరడానికిగల మార్గాలకు అది ఎటి ఆత్యంతరం కలుగచెయ్యదని, మత ప్రసక్తి లేకపోవడమంటే మతధర్మాలను పాటించకపోవడంకాక ప్రగాఢమైన ఆధ్యాత్మిక చింతనం కలిగివుండడం మాత్రమే అని డాక్టర్ రాధాకృష్ణన్ వివరించారు. ఆటంబాంబుల ఉపయోగాన్ని గురించి ప్రస్తావించి నైతికంగాను, ఆధ్యాత్మికంగాను ప్రపంచానికి కొంత పతనం సంభవించిందని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు నిత్యజీవితంలో స్వసంస్కృతి ప్రాధాన్యాన్ని గుర్తించి తదనుగుణంగా వ్యవహరించవలసిందని డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధించారు.

గ్రామసీమలకువెళ్ళి అక్కడి ప్రజల పరిస్థితులను పరిశీలించి వారి ఉన్నతికి దేశాభ్యుదయానికి పాటుపడవలసిందని విద్యార్థులందరికి డాక్టర్ రాధాకృష్ణన్ సలహా యిచ్చారు.

కాలికట్, జనవరి 27—

ఆరేళ్లలో జరుగగల అఖిల కేరళ మహాసభకు హాజరైన పిమ్మట కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ ఫిబ్రవరి 7 వ తేదీన కాలికట్ రాగలరట.

విశాఖపట్టణం నౌకా నిర్మాణ కేంద్రం

సింధియా కంపెనీవారు ఢిల్లీకి అమ్ముతారట

బొంబాయి, జనవరి 28—

విశాఖపట్టణంలోని సింధియా నౌకా నిర్మాణశాలను ఇండియా ప్రభుత్వంవారు కొనడానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది. దీనిపై వచ్చే లాభాలను ప్రాతిపదికగా తీసుకొని, నిపుణులు నిర్ణయించే విలువకు ఇండియా ప్రభుత్వం తీసుకొనదలచింది. ఈ సందర్భంలో సంప్రతింపులు ప్రారంభమైనవని తెలుస్తున్నది.

ఇండియా నూతన పారిశ్రామిక విధానంప్రకారం, ప్రభుత్వం అధ్వర్యంలో నడపడానికి నిర్ణయించిన పరిశ్రమలలో నౌకానిర్మాణ పరిశ్రమ ఒకటన్ పాఠకులకు విదితమే.

విశాఖపట్టణంలోని తమ నౌకా నిర్మాణ కార్ఖానాను ప్రభుత్వానికి అప్పగింత పెడతామని ఈ మధ్యను సింధియా కంపెనీవారు ఇండియా ప్రభుత్వానికి తెలియజేశారట. ఈ కార్ఖానా నిర్మాణానికి సింధియా కంపెనీవారు ఇప్పటికి అయిదు కోట్ల రూపాయలను వ్యయం చేశారని, ఇంతవరకు తాము ఖర్చుచేసిన మొత్తాన్ని చెల్లిస్తే ఇండియా ప్రభుత్వానికి దాన్ని విక్రయం చేయగలమని సూచించారు.

అయితే, ఈ విషయంలో కంపెనీ వారు ప్రభుత్వంవారు ఏవిధమైన ఒడంబడికకు రాలేదని, కాగా బేరం కుదుర్చుకోవడానికి గల అవకాశాలను పరిశీలిద్దామనే ఒప్పందానికిమాత్రం వచ్చారని తెలుస్తున్నది.

విశాఖపట్టణం నౌకా నిర్మాణకేంద్రం వ్యయం కట్టడం సమస్య అలా వుండగా వీరికి చెల్లించవలసిన నష్టపరిహారం ఎలా చెల్లించాలి, జమీందారులకు రాష్ట్రప్రభుత్వాలు చెల్లిస్తున్నట్టు బాండ్లరూపంలోనా లేక దానికై ప్రభుత్వం ఏర్పాటుచేయు ప్రజాసంస్థ (పబ్లిక్ కార్పొరేషన్) లో వాటాలను అమ్మి ఆమొత్తాన్ని చెల్లించడమా అన్నసమస్యకూడా పరిశీలించవలసి వున్నదని తెలుస్తున్నది.

విజయవాడలో మశూచి

హెల్త్ ఆఫీసర్ ప్రకటన

విజయవాడ, జనవరి 25—

"విజయవాడలో మశూచి అంటువ్యాధి ప్రబలంగా వ్యాపిస్తున్నది. ఈ పట్టణానికి వచ్చేవారికి ఈ వ్యాధి సోకగల ప్రమాదం ఉన్నది. కనుక యిక్కడికి రాదలచుకున్నవారు ప్రయాణం చెయ్యడానికి ముందుగా టీకాలు వేయించుకొనవలసిందిగా హెచ్చరించవలసినది. టీకాలు వేయించుకోకుండా వచ్చినవారు వెంటనే ఈ పట్టణంలోని ఆరోగ్య శాఖాధికారులను కలుసుకుని టీకాలు వేయించుకోవలసిందిగా కోరుతున్నాను" అని విజయవాడ మునిసిపాలిటీ హెల్త్ ఆఫీసర్ ప్రకటన చేస్తున్నారు.

నెల్లూరులోకూడా

నెల్లూరు, జనవరి 25—

నెల్లూరులో మశూచి తీవ్రంగా వ్యాపిస్తున్నది గత వారంలో 30 మంది ఈ వ్యాధికి గురి అయినారు. ఈ ఊరిలో కలరాకూడా ఉన్నట్టు తెలుస్తున్నది.

సభలు: సమావేశాలు

పులివెందుల తాలూకా ప్రాథమికోపాధ్యాయ తృతీయ మహాసభ పులివెందుల బోర్డు హైస్కూలు ఆవరణలో ఫిబ్రవరి 6 వ తేదీని జరుగుతుంది ప్రధానోపాధ్యాయులు శ్రీ. శేషాచల్లుగారు సభకు అధ్యక్షత వహిస్తారు శ్రీ ఎస్. సుబ్బరాయుడు (జిల్లా సంఘ ఉపాధ్యక్షుడు)గారు సభను ప్రారంభిస్తారు.

సహకార సంఘాలలో సభ్యుల నియామకం

ఎన్నికలద్వారా జరగాలని ఆచార్యరంగా హితవు

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జనవరి 25—

"మహాత్ముడు నేడు మనమధ్య లేనందుననే మన కిదుస్థితి పట్టింది. ప్రజల నీతిమాలిన వ్యవహారాలను పొరపాట్లను ఎప్పటికప్పుడు కొరడాతో కొట్టినట్టు సరిదిద్దుతూ, ప్రతిరోజూ ప్రార్థనానంతరం హితోపదేశం చేస్తుండేవారు. ఆయన ఉండగా ఆయన బోధల విలువను తెలుసుకొనలేకపోయాము. మహాత్ముని ఆశయాలను పాలించినాడే మన జీవితం సార్థకం, దేశానికి కల్యాణం" అని నేడిచ్చట జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు హెచ్చరించారు.

ఆచార్య రంగాగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ్యులు, శ్రీ సి. యల్. నరసింహారెడ్డి, జిల్లాకాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ పి బసిరెడ్డి గార్లతో నేటి ఉదయం ఎర్రగుంట్లనుంచి యిచ్చటికి వచ్చారు. స్థానిక కాంగ్రెస్ సంఘసభ్యులు, పుర ప్రముఖులు, చేనేతకాంగ్రెస్ వలంటీర్లు ఆయనకు ఘన స్వాగతమిచ్చి పట్టణవీధులగుండా మంగళవాద్యాలతో ఊరేగిస్తూ, సభాస్థలికి గొనివచ్చారు.

శ్రీ సి. యల్. నరసింహారెడ్డిగారు సభకు అధ్యక్షతవహించారు. పట్టణకాంగ్రెస్ సంఘాధ్యక్షులు డాక్టర్ నాగరాజశర్మగారు ఆచార్యరంగా గారికి స్వాగతం చెప్పారు.

అధ్యక్షులు శ్రీ రంగాగారిని సభికులకు పరిచయంచేస్తూ, గత సంవత్సరం ఆయన మహాత్ముని ప్రేరేపించి కంట్రోల్సును రద్దుచేయించడానికి కృషిచేశారన్నారు. ప్రభుత్వం తిరిగి కంట్రోల్సును అమలుపరచినప్పటినుంచి ఈ విధానంలోని అవకతవకలను తొలగించడానికి కృషి చేస్తున్నారన్నారు.

[illegible]

రైల్వే పనివారి సమ్మె బెదిరింపు

అనుచితమని ఆచార్యరంగా విమర్శ

[illegible]

స్వర్ణముఖి, కల్యాణి నీటిసరఫరా ప్రణాళిక

ప్రభుత్వ సుముఖమని మంత్రి ఎ. బి. షెట్టి వివరణ

(మన విలేఖరి)

తిరుపతి, జనవరి 21—

మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎ. బి. షెట్టి తిరుపతికివచ్చిన సందర్భంలో పురపాలక సంఘం హాలులో ఛెయిర్మన్ శ్రీ సి. ఎన్. గానయ్య గారు సభ్యులు శ్రీయుతులు ఆర్. పార్థసారథి నాయుడు, కె. రంగసామి అయ్యంగార్, సి. మణి౦గరావు, సి. ఎన్. వీరాసామినాయుడు, ఇన్నిష్ణయ్య గార్లు రాయబారంచేసి, మెమోరాండం సమర్పించారు:

స్వర్ణముఖి, కల్యాణినదీ సంగమ ప్రాంతంలో బావులు త్రవ్వి, నీటి సరఫరా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి 1946 సంవత్సరంలో ఛీఫ్ ఇంజనీర్ సిఫార్సుచేశాడనీ రెవిన్యూబోర్డువారుకూడా ఈ స్కీమును స్థిరమైనవద్ధతులమీద ఆమోదించవలెననీ, ఈ ప్రణాళికను అమలుపరచడంవల్ల నష్టపడేవారికి పరిహారమివ్వాలని సిఫార్సు చేశారనీ మునిసిపల్ కౌన్సిల్‌వారుకూడా నీటివసతికోసం భూములను కొనడానికికూడా తీర్మానించారనీ వారు మెమోరాండంలో తెలియజేశారు. 1947 వ సంవత్సరంలో ప్రభుత్వంవారు స్వర్ణముఖి—కల్యాణి నీటి సరఫరా స్కీమును అమలుజరపడానికి కావలసిన ప్లానులు, అంచనాలు తయారు చెయ్యడానికి ఉత్తర్వులుకూడా జారీచెయ్యబడ్డవనీ, కొన్నినెలల క్రితం ప్రభుత్వం ఈ స్కీమును వదలివేసి అనేక సంవత్సరాలకుముందు తలపెట్టి, తరువాత విరమించుకొన్న నాగపట్ల నీటి సరఫరా స్కీమును పునఃపరిశీలన చెయ్యడానికి ఆలోచిస్తున్నదనీ వారు మంత్రికి తెలియజేశారు. ఈ స్కీమును (నాగపట్ల) అమలు పరచడంవల్ల తిరుపతి పౌరులకేగాక తిరుపతికి వచ్చే వేలకొలది యాత్రికులకు పెద్ద యిబ్బంది కలుగగలదని. అప్పటి కాపిటల్ ఇంజినీర్ మిస్టర్ జె. యస్. పెన్షర్ డేల్ చెప్పాకన్న విషయంకూడా వారు మంత్రికి తెలియజేశారు.

[illegible]

గాంధీ జాతీయ స్మారకనిధికి ఆంధ్రా బ్యాంకి విరాళం

[illegible]

సివిల్‌గార్డులకు ఇతోధిక శిక్షణ

అవసరమని ప్రభుత్వానికి అభ్యర్థనంగా వినతి

[illegible]

ఆంధ్రరాష్ట్రవార్తలు

మదనపల్లి

త్యాగరాజ వర్ధంతిని, గాంధీజీ సాంవత్సరికాన్ని స్థానిక మహిళామండలివారు 19 వ తేదీని జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీమతి ఆర్ సుబ్బలక్ష్మమ్మగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర మహిళాసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె. సుందరా బాయిగారు, శ్రీ శంకరనారాయణ శాస్త్రిగారు, మరి కొందరు ఉపన్యసించారు. శ్రీమతులు సత్యవతి, కనకలక్ష్మి, చెల్లమ్మగార్లు సంగీతం వినిపించారు. థియసాఫికల్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు బృందగానము కూడా యిద్దరి వర్ధంతులను జరిపారు. సభకు హెడ్మాస్టర్ శ్రీ సి. సుబ్బరావుగారు అధ్యక్షత వహించారు. వరిదిక కె. సుబ్బశాస్త్రి, యం. శంకరనారాయణశాస్త్రి, యస్. కె. మధుసూదన రావు గార్లు మహాత్ముని గురించి, త్యాగరాజును గురించి ఉపన్యసించారు, సావిత్రి సత్యవతి అనే బాలికలు సంగీతం వినిపించారు. సమయానికి సభకువచ్చిన శ్రీ గా. సీతారామశాస్త్రిగారు కూడా ఉపన్యసించారు. ప్రసాదం పంచిపెట్టిన తర్వాత సభ ముగిసింది.

విజయవాడ

శ్రీ తాతాయజనాసు హరికథా గానకళాపరిషత్తు వార్షికోత్సవాలు 16 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు దుర్గాపురంలోని, శ్రీ దుర్గాకళామందిరంలో జరిగినవి. ఉత్సవాలలో ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ నారాయణదాసుగారిచే రచింపబడిన యథార్థ రామాయణం సంకీర్తనం చేశారు. ఇందులో పాల్గొన్నవారిలో శ్రీయుతులు దొప్పల్లి సూర్యనారాయణ, వల్లూరి నరసింహం, పిల్లలమర్రి రామదాసుగార్లుకూడా ఉన్నారు. నారాయణదాసుగారి స్మారక సభకు శ్రీ కోకి కృష్ణారావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ ముదునూరి వెంకటఅయ్యగారు సభను ప్రారంభించారు. శ్రీయుతులు భమిడిపాటి కామేశ్వరరావు, శ్రీరంగం నారాయణబాబు, దొంగ్రేవిశ్వేశ్వరశాస్త్రి, మద్దులపల్లి [illegible]

[illegible]

కొండపల్లి

[illegible]

ఉండ్రాజవరం

[illegible]

పరిగి

[illegible]

తాడేపల్లిగూడెం

[illegible]

సైదాపురం

23 వ తేదీ వుదయం మైకా మైనింగ్ కేంద్రమైన సైదాపురంలో స్థానిక సోషలిస్టుపార్టీ యాజమాన్యాన శ్రీ బేతు వెంకటరత్నంగారి అధ్యక్షతను గనుల కార్మికుల మహాసభ జరిగింది. సభను కామ్రేడ్ గండవరపు రామచంద్రారెడ్డిగారు ప్రారంభిస్తూ సోషలిస్టుల దృక్పథాన్ని తెలియజేశారు. శ్రీ యర్కా రామయ్యగారు ప్రసంగిస్తూ, భారతావనికి సిద్ధించిన స్వాతంత్ర్యం యొక్క ఫలితం ప్రజానీకానికి అందలేదన్నారు. యావన్మంది ప్రజలకు స్వరాజ్య ప్రయోజనాలను అందజెయ్యడంకోసమే సోషలిస్టు పార్టీ పని చేస్తున్నదన్నారు. మహాసభవారు ముఖ్యమైన అన్ని మైనింగ్ కేంద్రాలలోను, మైనింగ్ లేబర్ యూనియన్‌లను స్థాపించడానికి తీర్మానించారు. వనులను చురుకుగా జరిపించడానికి ఒక సంఘాన్ని నియమించారు.

నెల్లూరు

23 వ తేదీని ఈ వూరిలో విద్యార్థులు నేతాజీ జన్మదినోత్సవం జరిపారు. ఈ సందర్భంలో తిప్పరాజువారిసత్రంవద్ద బహిరంగసభ జరిగింది. సభలో స్థానిక సోషలిస్టులు కూడా పాల్గొన్నారు.

రాజమండ్రి

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ 53 వ జన్మదినోత్సవ సందర్భంలో ఈ నెల 23 వ తేదీ సాయంకాలం శ్రద్ధానందఘాటులో రాజమండ్రి ఫార్వర్డ్ బ్లాక్ యాజమాన్యాన, ఐ. యన్. ఏ. కు చెందిన కర్నల్ రాజాగారి అధ్యక్షతను పౌరమహాజనసభ జరిగింది. అధ్యక్షుడుఉపన్యసిస్తూ సింగపూరుకో నేతాజీ తన్ను హత్యచెయ్యడానికి కుట్రపన్నిన ఒక భారతీయుడు చేజిక్కగా అతనిని శిక్షించక కర్తవ్యబోధచేసి విడిచిపుచ్చిన విషయాన్ని తెలియజేశారు. శ్రీయుతులు వి. శేషగిరిరావు, నాగేశ్వరరావు, శాస్త్రి పన్నాసిరావు, అప్పలరాజు, పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు [illegible]

హోమియో, అలోపతి వైద్య విధానాలు

సమానంగా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి గుంటూరు జిల్లా సభ విజ్ఞప్తి

[illegible]

మద్రాసు

[illegible]

వివేకానంద వీథి

పదరను రేటు

మద్రాసు, జనవరి 28—

అమ్మకం పన్ను.	రు. అ. పై.
సవరం చిల్లరధర	76- 4-0
పొన్నా బంగారం	119 0.0
మూసా బంగారం	117-4-0
వెండి పందకులాలు	184- 0-0
వెండి తులం	1-14-0

వేరుశెనగ గింజలు

(561 వీసెలు) మెషిన్ వరకు కొత్తది బజారు ధర	150-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	322- 0-0

కొబ్బరినూనె

(80 శేర్లు) గంతబ్బి 1 కి	34-0-0

పంచదార

(2 బందకు) "కాన్‌పూర్" 87-0-0	90- 0-0
(చిల్లర ధర) వీసె 1-8	1- 4-0

ఆముదం

(500 శేర్లు) బాటిక	345- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 27—

నేటి ఓపెనింగు	32.71
నేటి క్లోజింగు	32.76

1949 సర్వధారినామ సంవత్సర పుష్యమాస బహుళ అమావాస్య శనివారం జనవరి 29-వ తేదీ

అమావాస్య ఉదయం 8-14 గంటలవరకు
శ్రవణం నక్షత్రం రాత్రి 11-26 గంటలవరకు
వర్జ్యం: తెల్లవారి 3-52 నుంచి 5-39 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[ఆదివారం, జనవరి 30]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు రఘుపతి రాఘవ (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు, 7-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా, 7-30 గ్రాత పాట: డి. శ్యామల, 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 బాపూజీకి ప్రియమైన గీతాలు [illegible]

భూమిపై రాజకీయ పాఠశాల

[illegible]

సేవాగ్రాంలో శాంతిప్రియుల సమావేశం

శాంతినికేతనంలో ప్రపంచ మహాసభను జరపడానికి నిర్ణయం

వర్థా, జనవరి 27—

అహింసాసూత్రాన్ని అంగీకరించే వారందరినీ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుంచి సమావేశ పరచే నిమిత్తం సిద్ధపరచబడిన ప్రణాళికను గాంధీ మహాత్ముడు తన నిర్యాణానికిపూర్వం ఆమోదించి వున్నాడు. ఈ ప్రణాళికను అమలు పరచడానికి నిశ్చయిస్తూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సేవాగ్రాంలో జరిగిన శాంతిప్రియుల సమావేశం ఒక తీర్మానం చేసింది.

ఇండియా, యూరప్, అమెరికాల నుంచి 40 మంది శాంతిప్రియులైన కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరైనారు.

డిసెంబర్ 1—8 తేదీల మధ్య శాంతినికేతనంలో శాంతిప్రియుల ప్రపంచ మహాసభ జరుగుతుంది. ఈ మహాసభను వచ్చే డిసెంబర్లో అనంతరం 1950 వ సంవత్సరం జనవరి నెలలో సేవాగ్రాంలో సమావేశమౌతారు. ప్రస్తుత సమావేశానికి హాజరైన వారిలో మిస్టర్ హోరేస్. జి. అలెగ్జాండర్, మిస్ మూరియెల్ లెస్టర్, మిస్టర్ డొనాల్డ్ గ్రూమ్ (ఇంగ్లండ్) మిస్టర్ రాల్ఫ్ కెయిథాన్ (అమెరికా) డాక్టర్ జె. సి. కుమారప్ప, శ్రీమతి దాక్షాయణి వేలాయుధన్, శ్రీ సుధీర్ ఘోష్, శ్రీ ఆర్యనాయకమ్ ప్రభృతులు ప్రముఖులు.

ఈ సమావేశం నిన్న ప్రారంభమయింది. విదేశాలనుంచి వచ్చే ప్రతినిధులు డిసెంబర్ నెల చివర రోజులలో ఇండియాలోని మతసాంఘిక, విద్యాసంస్థలను—ముఖ్యంగా, గాంధిమహాత్ముని జీవితానికి కార్యకలాపాలకు సంబంధించిన సంస్థలను సందర్శించడానికి అవకాశం కల్పించాలని ఈ సమావేశం తీర్మానించింది.

శాంతినికేతనంలో జరిగే మహాసభవల్ల శ్రద్ధాసక్తులను ప్రదర్శించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ స్థానికంగా జరిగే సంఘర్షణలను పరిష్కరించడానికి అహింసావలంబనం చేసే విషయమై చర్చించే నిమిత్తం ప్రజలు స్థానికసంఘాలను నియమించాలని ఈ సమావేశం మరొక తీర్మానం చేసింది.

అహింసకు స్వతంత్ర భారతం సుముఖమా? విముఖమా?

"స్వాతంత్ర్యం సిద్ధించినపిమ్మట భారతదేశం గాంధిమహాత్ముడు నిర్దేశించిన అహింసామార్గాన్ని అనుసరిస్తుందా, లేదా? ఈ విషయాన్ని భారతదేశం విస్పష్టంగా ప్రకటించవలసి వున్నది" అని ఈ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటించారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇంకా ఇలా అన్నారు:

"రాజకీయ సమస్యలను యెదుర్కోవడంలో కూడా గాంధిమహాత్ముడు తన సిద్ధాంతాలనే అనుసరించాడు. అన్నివిషయాలలోను ఈ సిద్ధాంతాలను వర్తింపజెయ్యడంవల్ల మహాత్ముని జీవితం సమగ్రసుందరమయింది. ఇవన్నీ ఒకదానికొకటి పూర్ణత్వం కల్పించే సిద్ధాంతాలు కావడమే దీనికి కారణం. సత్యావలంబనమే అహింసాచరణంగా పరిణమిస్తుంది. సత్యాహింసలు విడదీయరానివిగా వ్యక్తమౌతాయి అందువల్ల గాంధీజీ ప్రబోధాన్ని పూర్తిగా స్వీకరించి, తదనుగుణంగా ప్రవర్తించాలి.

"సౌఖ్యం అనేది మనస్సంతృప్తికి సంబంధించినది. శాస్త్ర విజ్ఞానాభివృద్ధివల్ల సౌఖ్యం ఒనగూడదు. అందువల్లనే "పదిమంది విరాగులు ఒకకంబళి పరుండగలరు కాని, ఇద్దరు నృపాలురుమాత్రం ఒక దేశంలో కాలం గడపలేరని, మన వాఙ్మయం చెబుతున్నది"

ఫిబ్రవరి 13 వ తేదీవరకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇక్కడ గడిపి అనంతరం ఢిల్లీకి వెళతారు.

లోళ్—టిక్సాట్ రైల్వే పనివారల సంఘానికి ప్రారంభోత్సవం జరిపేనిమిత్తం ఫిబ్రవరి 15, 16 తేదీలలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ సోన్‌పూర్ (బీహార్) వెళ్తారని ప్రకటించబడిన వార్త ఎంత మాత్రం నిజంకాదని ఆయన ప్రైవేటు సెక్రటరీ శ్రీ చక్రధర్ శరణ్ పేర్కొన్నారు.

ఐన్‌స్టీన్ సందేశం

వార్ధా, జనవరి 25—

సమయం మించిపోకపూర్వమే ప్రపంచ ప్రజలందరు గాంధి మహాత్ముని సందేశాన్ని స్వీకరించి, జీవితరంగంలో దానిని అనుసరించేటట్టు చెయ్యడానికి మనం చేతనైనవంతా చెయ్యాలని ఈ సంవత్సరం డిసెంబర్ నెలలో శాంతినికేతనంలో ప్రపంచ శాంతిప్రియుల సమావేశం జరగనున్న సందర్భంలో ప్రొఫెసర్ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక సందేశం పంపించారు. ఆయన ఆ సందేశంలో ఇంకా ఇలా అన్నారు.

"ఈ మహాసభను జరపడానికి ఇండియా పూనుకొనడం హర్షదాయకం. గాంధీజీ మూలసిద్ధాంత ప్రభావంవల్ల పశుబలాన్ని తిరిగి పశుబలంతో అణచివెయ్యరాదనీ, పశుబలాన్ని ప్రయోగించేవారితో సహకారనిరాకరణం చెయ్యడంవల్లనే దానిని అణచివెయ్యడం సాధ్యం కాగలదనీ తెలియజెప్పే సిద్ధాంత ప్రభావంవల్ల ప్రజల దృక్పథంలో మార్పు కలిగిందని నిరూపితమౌతున్నది. ప్రపంచంలోని వివిధ దేశాలు చిక్కుకొన్న విషవలయాన్ని ఛేదించడానికి ఇదొక్కటే మార్గమని గాంధీజీ సూచించాడు. సమయం మించిపోకపూర్వమే ప్రపంచ ప్రజలందరు గాంధీజీ ప్రబోధాన్ని ఆలకించి జీవితరంగంలో దానిని అనుసరించేటట్టు చెయ్యడానికి మనం చేతనైనంతవరకు కృషిచెయ్యాలి"

వార్ధా, జనవరి 27—

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఫిబ్రవరి 13 వ తేదీవరకు వార్ధాలోవుండి తరువాత న్యూఢిల్లీ బయలుదేరి వెళతారు. (యు. పి. ఐ.)

"నిర్మాణ కార్యక్రమ దీక్షను పూనండి": గాంధీజీ ప్రథమ వర్థంతికి మద్రాస్ ప్రధాని సందేశం

మద్రాసు, జనవరి 27—

గాంధీజీ ప్రథమ వర్థంతినాడు, ఆయన చూపిన ఉత్తమమార్గం అనుసరించడానికీ, ఆయన సూచించిన నిర్మాణ కార్యక్రమం కొనసాగించడానికి దీక్ష పూనవలసిందిగా రాష్ట్ర ప్రజానీకాన్ని ఉద్బోధిస్తూ మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ నేడు ఒక సందేశమిచ్చారు.

ఆ సందేశంలో ఆయన యిలా అన్నారు:

"భారత పిత గాంధి మహాత్ముడు అస్తమించి ఏడాది గడిచింది. జనవరి 30 వ తేదీని ఆయన వర్థంతి జరుపుతున్నాము. భౌతికంగా ఆయన మన కళ్ళయెదుట లేకపోయినా ఆయన అమర సందేశం మనచెవులపుడూ వినవస్తున్నది. అదే మనలను ఉత్తేజపరచి ఉత్తమమార్గం చూపుతున్నది. ప్రేమ, సత్యం, అహింసలను ప్రబోధించిన ఆ ఋషిపుంగవుని మనమెలా విస్మరించగలము? మన జీవితాలను సేవాత్యాగాలకు అంకితం చేయవలసిందని ఆయన సందేశం ప్రబోధించడం లేదా?

ఆయన చూపిన ఉత్తమ మార్గం అనుసరించడానికి, పీడిత ప్రజాకోటికి సేవచెయ్యడానికై ఆయన సూచించిన నిర్మాణ కార్యక్రమంలోని అష్టాదశ సూత్రాలలో కనీసం కొన్నింటినైనా ఆచరణలోపెట్టడానికి గాంధీజీ వర్థంతి నాడే ప్రతిజ్ఞ నైకొనడం సముచితంకాదా? మసీదులలో చర్చీలలో, దేవాలయాలలో ప్రార్థనలుజరిపి మీ కృతజ్ఞత నిశ్చయం వెల్లడించగలరనే నా విశ్వాసం. పవిత్ర పూజాస్థలాలలో కాని, ఇండ్లలో కాని ప్రార్థనలు జరిపి మహాత్ముని స్మరించవలసిందిగా కోరుతున్నాను."

ప్రభుత్వ ప్రకటన

గాంధీజీ వర్థంతినాడు (జనవరి 30 వ తేదీని) చెన్నరాష్ట్ర ప్రజలు ప్రార్థనలు జరిపి, భక్తిపూర్వకంగా ఆరోజు గడపగలరని తాము విశ్వసిసున్నామని మద్రాసు ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

దేవాలయాలు, మసీదులు, చర్చీలలో కాకపోయినా కనీసం తమతమ యిండ్లలోనైనా చేరి గాంధి మహాత్ముని ఆత్మకు శాంతి చేకూర్చవలసిందని ప్రార్థనలు చేయగలరని ఆశిస్తున్నామనికూడా ప్రభుత్వం ఆ ప్రకటనలో పేర్కొన్నది.

అన్ని పూజాస్థలాలలో సముచితరీతిని ప్రార్థనలు జరపడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

చెన్నపురిలో ఏర్పాట్లు

గాంధీజీ వర్థంత్యుత్సవం జరిపే సందర్భంలో జనవరి 30 వ తేదీని రాజాజీహాల్‌లో ఉదయం ఆరుగంటలనుంచి సాయంకాలం ఆరుగంటల వరకు అవిచ్ఛిన్నంగా ప్రార్థనలు జరుపబడుతవని నూలు వడకబడుతుందని తమిళనాడు కాంగ్రెస్ సంఘ కార్యాలయం కార్యదర్శి వ్రాస్తున్నారు. అన్నిపక్షాలవారు ప్రార్థనలలో పాల్గొనవచ్చునని ఆయన పేర్కొన్నారు.

క్రిందిసంస్థల వారు పార్థనలలో పాల్గొంటారు: మహాజనసభ, హిందీ ప్రచారసభ, మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్‌సంఘం, మద్రాసు జిల్లా తమిళ కాంగ్రెస్‌సంఘం, కాంగ్రెస్ సేవాదళం, గుజరాతీ మండలి.

నూలువడకు కార్యక్రమంలో మద్రాసు చరఖా ప్రచారసభ, గోకులం హరిజన్నాశ్రమవాసులు, భక్తవత్సలం విద్యాలయం ప్రతినిధులు పాల్గొంటారు.

"చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం"

నిర్మాణ కార్యక్రమేనని ఆచార్య కృపలానీ ఉద్బోధ

కలకత్తా, జనవరి 27—

గాంధిమహాత్ముని హత్యచేసి ఘోర పాపానికి ఒడిగట్టుకొన్నందుకు భారత ప్రజానీకం ప్రాయశ్చిత్తం చేసుకోవాలని ఆచార్య జె. బి. కృపలానీ నిన్న ఇక్కడ జాతీయ సంస్మరణ దినోత్సవ సందర్భంలో జరిగిన సభలో ఉద్ఘాటించారు.

గాంధిమహాత్ముడు సూచించిన నిర్మాణ కార్యక్రమాన్ని ఎవ్వరూ అనుసరించడంలేదని వినుర్తిస్తూ ఆకార్యక్రమాన్ని అవలంబించడం ద్వారానైనా పాపపరిహారం చేసుకోవాలని ఉద్బోధించారు. గాంధీకి అనుచరులమని చెప్పుకొంటూ ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టకపోవడాన్ని ఖండించారు. గాంధీజీ బోధనలను అనుసరించని వారు ఆయనను సంస్మరించరాదని వక్కాణించారు.

మంత్రి పదవులను, రాయబార పదవులను ఆశించే వారిని విమర్శిస్తూ, మాతృదేశం భాగ్యోదయమును గురించి తలంచేవారు చాలా కొద్దిమంది మాత్రమేనని పేర్కొన్నారు. ప్రజల అంతులేని కష్టనష్టాలను తీర్చగలది మహాత్ముని నిర్మాణ కార్యక్రమమేనని అన్నారు. క్షేమం పెంపొందడానికికూడా నిర్మాణ కార్యక్రమం తోడ్పడగలదని దేశం అభ్యుదయ పథంలో పురోగమించడానికి యిది అత్యవసరమని వాకుచ్చారు. ఈ విధంగానే క్షామం, గుడ్డ కరువు, వసతి సమస్య మున్నగునవన్నీ పరిష్కరించబడగలవని వక్కాణించారు.

"స్వాతంత్ర్యం సాధించియిచ్చిన భారతజాతిపిత గాంధిమహాత్ముని ఒక భారతీయుడే హత్య చేయడంవల్ల భారతజాతి శీలానికే తీరని కళంకం వచ్చింది. ఇందుకు భారతజాతి ప్రాయశ్చిత్తం చేసుకోవలసిన సమయం ఆసన్నమైనది" విశూరా ఆయన అన్నారు.

"గాంధి మంటపం"

న్యూఢిల్లీ, జనవరి 28—

గాంధీజీ ప్రథమ వర్థంతి సందర్భంలో రాజాఘాట్‌లో చిత్రపటాలు, ఫోటోలు, వ్రాతప్రతులు వగైరా వస్తు విశేషాలన్నింటిని సేకరించి "గాంధీ మంటపం" పేరుతో ఏర్పాటు చేయబడిన ఒక ప్రదర్శనానికి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జనవరి 30 వ తేదీ ఆదివారం ఉదయం 10-30 గంటలకు ప్రారంభోత్సవం జరుపగలరని తెలుస్తున్నది.

ప్రస్తుతంలో కర్మకారుల హడావుడితో రాజాఘాట్‌లో సంచలనం ఎక్కువగా వున్నది శాంతినికేతనంలో కుటీరాల నమూనాలో విశేషాలంకార సుశోభితమైన ఒక మంటపం నిర్మించబడుతున్నది. వాటికితోడు నాలుగు ప్రక్కలా నిర్మించబడ్డ అర్చి సింహద్వారాలవల్ల ఆ పరిసర ప్రాంతాలకు ఒకవిధమైన శోభకలిగింది ఈ ప్రదర్శనంలో ఇతర వస్తువులతోబాటు గాంధీజీ తన మిత్రులకు ప్రముఖనాయకులకు వ్రాసినలేఖల వ్రాతప్రతులు అపురూపమైనవి ప్రదర్శించబడగలవని తెలుస్తున్నది. ఈ సంవత్సరం, వార్ధా ఆశ్రమంలో గాంధీజీ నివసించిన కుటీరం నమూనా ఒకటి యథాతథంగా ప్రదర్శనార్థం నిర్మించబడుతున్నది ఈ కుటీరంలోను, దీనిసమీపప్రక్కల నూలువడికి, నేతనేసి ఖద్దరు తయారు చేసేవిధానం దూదిఏకడం మొదలు, బట్ట నెయ్యడంవరకు గల అన్ని విధానాలు ప్రదర్శింపబడగలవని తెలుస్తున్నది. ఈ కుటీరంలో 36 గంటలపేషు అఖండ సూత్రయజ్ఞం జరుగగలదని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో 500 మంది స్త్రీ పురుషులు ఒకేసారి బహిరంగ ప్రదేశంలో నూలువడకు ప్రదర్శనం జరుపగలరని ఇందులో మంత్రులు ప్రముఖనాయకులు పాల్గొనగలరని తెలుస్తున్నది.

ప్రఖ్యాత శిల్పి క్లారాక్విన్, చరఖావడుకుతున్న మహాత్ముని నిలువెత్తు ప్రతిమను తయారు చేస్తున్నది. ఈప్రతిమనిర్మాణం పూర్తికావచ్చింది. ఇది ఈ ప్రదర్శనంలో ప్రముఖంగా ప్రదర్శించబడగలదని తెలుస్తున్నది.

బాపూ-కుటీరంతో సహా యావత్తు ప్రదర్శనం చూడడానికి పెద్దవారికి ఒకరూపాయి, పన్నెండేళ్ళలోపు పిల్లలకు అర్ధరూపాయి టిక్కెట్లు అమ్ముతారు. ఈ ప్రదర్శనం 15 రోజులపాటు జరుగుతుంది. ఖర్చులు పోగా మిగిలిన మొత్తం గాంధి జాతీయ స్మారకనిధికి జమ కట్టబడుతుందట.

"ప్రభుత్వం మరి చెయ్యగలిగిందిలేదు"

రైల్వే పనివారలకు శ్రీ సంతానం హెచ్చరిక

తిరుచునాపల్లి, జనవరి 26—

ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేటిసాయంత్రం యిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ, రైల్వే పనివారలు తమకు వివేకం తెచ్చుకొని సమ్మె ప్రయత్నాన్ని విరమించగలరనే తాను ఆశిస్తున్నట్టు వక్కాణించారు.

రైల్వేలు ప్రజలసొత్తు అనీ, యేటా వచ్చే 200 కోట్ల రూపాయల రాబడిలోను, 150 కోట్ల రూపాయలు రైల్వేపనివారల జీతభత్యాలకింద ఖర్చు పెట్టబడుతున్నవనీ, రైల్వేపనివారలకు ఇంకా అదనంగా జీతభత్యాలనివ్వాలంటే రైలు ఛార్జీలను హెచ్చించడమో అదనంగా కరెన్సీ నోట్లను ముద్రించి దేశంలో విరజిమ్మడమో జరగాలనీ, కాని ప్రస్తుత పరిస్థితులలో ఈ రెండు చర్యలు అనర్థదాయకములేననీ ఆయన అన్నారు.

ఇండియా ప్రభుత్వం ఇటీవల ప్రకటించినట్టు, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పదిరూపాయలకంటె అదనంగా కరువుభత్యమివ్వడం సాధ్యంకాదని కూడా ఆయన అన్నారు.

సభలో కొంతమంది గల్లంతుచేశారుకాని, కొద్దిసేపటికి సద్దు మణిగారు.

నవభారత నిర్మాణంలో మహిళల కర్తవ్యం

శ్రీ సంతానం వివరణ

తిరుచునాపల్లి, జనవరి 27—

గాంధిమహాత్ముని ఆదర్శాలను గురించి ప్రచారం చేసేనిమిత్తం నెలకొల్పబడిన తిరుచునాపల్లి సేవాసంఘం సమావేశంలో ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నిన్న సాయంత్రం ఉపన్యసిస్తూ, భారత దేశాన్ని భాగ్యవంతంచేసి, ఆనందనిలయంగా మార్చివెయ్యడంలో మహిళలు తమ పాత్రను నిర్వర్తించాలని పుద్బోధించారు. నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఇటువంటి సంఘాలు ప్రతిగ్రామంలోను నెలకొల్పబడాలని చెబుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పిల్లలకు చేతిపనులలో శిక్షణగరపడమేకాక, ఈ సంఘం స్త్రీలకుకూడా ఏదో ఒక కళలోనో, వృత్తిలోనో శిక్షణ గరపడం అవసరం.

"రష్యాలో అనేకమంది స్త్రీలు వ్యవసాయం చేస్తున్నారట. ఇంజనీర్లుగా పనిచేస్తున్నారట ఇలాగే అనేక వృత్తులలో ప్రవేశిస్తున్నారట. వృద్ధాప్యం వచ్చినా, నూతన విషయాలను తెలిసికొనడంలో వారెప్పుడూ వెనుకపడరట.

"కొన్ని కొన్ని రంగాలలో ఇండియా ఇతర దేశాలకన్న వెనుకపడివున్నది అందువల్ల రష్యావలెనే ఇండియాలో కూడా స్త్రీ ముందంజవేసి, నవభారత నిర్మాణంలో తమపాత్రను నిర్వహించాలి"

న్యూఢిల్లీ, జనవరి 27—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో పర్యటన చేసి నేడు కలకత్తానుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.



స్వగ్రామం గుండుగొలనులో రాష్ట్రపతికి వాలంటీర్ల సైనికవందనం

ఇండియాలో విదేశీయుల పెట్టుబడులు ఇంచుమించు 1,100 కోట్ల రూపాయలు

బొంబాయి, జనవరి 27—

ప్రస్తుతం ఇండియాలోని విదేశీపెట్టుబడుల మొత్తం 800 నుంచి 1,100 కోట్ల రూపాయలవరకు వుండవచ్చునని ఇక్కడి అనధికారవర్గాలవారు అంచనా వేస్తున్నారు. వీటిలో చాలాభాగం బ్రిటిష్‌వారికి చెందినవనీ, అమెరికన్ పెట్టుబడుల మొత్తం వీటిలో పదవవంతుకు మించదనీ తెలుస్తున్నది.

గడచిన రెండు సంవత్సరాలలోను 60-70 కోట్ల రూపాయల పెట్టుబడులను విదేశీ వ్యాపారస్థులు ఇండియానుంచి తమ స్వస్థలాలకు మార్పించి వేసుకొన్నారట. వీటిలో చాలాభాగం బ్రిటన్‌కు, దక్షిణాఫ్రికాకు—స్వల్పంగా ఆస్ట్రేలియాకు పంపించబడినవని తెలుస్తున్నది.

మొత్తంమీద విదేశ వ్యాపారస్థులలో రెండు దృక్పథాలు కానవస్తున్నవి. ఇక్కడనుంచి పెట్టుబడులను తరలించుకొని పోవాలని కొందరు అభిప్రాయపడితే, ఇక్కడనే ఇతోధికవ్యాపార వ్యాప్తికి ప్రయత్నించాలని మరికొందరు భావిస్తున్నారు.

పెట్టుబడులపై రాగల వడ్డీని, లాభాలను విదేశాలకు పంపించడానికి కొన్నికొన్ని ప్రత్యేక సందర్భాలలో ఇండియాలో వ్యాపారాన్ని విరిచివెయ్యాలని ఏ కంపెనీ అయినా నిశ్చయించే పక్షంలో మొత్తం ఆస్తిపాస్తులను తరలించడానికి నిరోధమేమీవుండకూడదని విదేశీ పెట్టుబడిదారులందరు ఏకగ్రీవంగా అభిప్రాయ పడుతున్నట్టు తెలుస్తున్నది.

విదేశీయులు కొత్తగా నెలకొల్పగల సంస్థల విషయంలో ఇండియా ప్రభుత్వం కొన్ని షరతులను విధించగలదనికూడా కొందరు వాదిస్తున్నారు. కొత్తసంస్థల పెట్టుబడులలోను, నిర్వహణలోను భారతీయులకు పాలుండాలని ఇండియా ప్రభుత్వం కోరవచ్చునట. ఈ కొత్త యేర్పాటు చివరకు ఎలా పరిణమిస్తుందో తెలియదు.

పైన, పరిశ్రమలను ఒకవేళ జాతీయంచేసే పట్టయితే, యజమానులకు ఎంత పరిహారమివ్వబడగలదో కూడా తెలియడంలేదు. పది సంవత్సరాలవరకు పరిశ్రమలను జాతీయం చెయ్యబోమని హామీ నిచ్చినంతమాత్రంచేత చాలదని, కొత్తగా పరిశ్రమలను నెలకొల్పదలచేవారు చెబుతున్నారు. పరిశ్రమలను నెలకొల్పిన పిమ్మట ఏడెనిమిది సంవత్సరాలు గడిస్తేనేకాని, వాటిపై వరుమానమేమీ రాదని వీరివాదం.

భారతీయులలో కానవస్తున్న వామపక్ష దృక్పథం కూడా కొందరు విదేశీపెట్టుబడిదారులను బెదరగొట్టిందని చెప్పవచ్చు.

పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం

పూర్వ విధానాన్ని సవరించడానికి కొత్త ఆర్థికసంఘ నియామకం

న్యూఢిల్లీ, జనవరి 27—

ఇండియా ప్రభుత్వం త్వరలోనే ఆర్థికసంఘమొకదానిని (ఫిస్కల్ కమిషన్) నియమించనున్నదని తెలుస్తున్నది.

లోగడ 1921 వ సంవత్సరంలో స్వర్గీయ సర్ ఇబ్రహీం రహీంతుల్లా అధ్యక్షతన ఇటువంటి సంఘమే ఒకటి నియమించబడింది. కొన్నికొన్ని పరిశ్రమలపట్ల విచక్షణచూపించి వాటికి ప్రభుత్వం సహాయం చెయ్యాలని ఈ సంఘం అప్పుడు సిఫారసుచేసింది. దేశంలో ఏ పరిశ్రమ అయినా అభివృద్ధి చెందడానికి స్వభావసిద్ధంగా కొన్ని సౌకర్యాలు వున్నపక్షంలో దానికి సహాయం చెయ్యడం ప్రభుత్వవిధాన మూలసూత్రం. కాని ఈ సహాయం కొంతకాలంవరకు మాత్రమే చెయ్యబడుతుంది. తర్వాత ఆపరిశ్రమ స్వయంపోషకం కావలసివుంటుంది.

[illegible] రాజకీయ పరిస్థితులు [illegible] ఈ విధానాన్ని పరిశీలించే సమయం ఆసన్నమైనందున ఈ ఆర్థిక సంఘం [illegible] తెలుస్తున్నది ఇండియా నేడు ఎన్నో విస్తృత పారిశ్రామిక ప్రణాళికలను అభివృద్ధి చేస్తున్నది పై తెల్పిన విధంగా కొన్ని కొన్ని పరిశ్రమలకు ప్రభుత్వం సహాయంచేసే విధానాన్ని, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఇండియా ఆర్జించుకొన్న నూతన ప్రతిపత్తికి అనుగుణంగా సవరించాలని పెక్కుమంది కోరుతున్నారు.

ఇప్పుడు నియమించబడనున్న సంఘం కేవలం వ్యవహారరీత్యా తనపని ముగించి, సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందట స్వతంత్రమైన అనధికారసంఘంగా వ్యవహరిస్తూ, ఇండియా ఆర్థిక విధానాన్ని యావత్తు ఈ సంఘం సమీక్షిస్తుంది. ఈ సంఘంలో ఎవరెవరిని నియమించాలనే విషయం ఇంకా ఆలోచనలో వున్నది.

ఇండియా వ్యవసాయాభివృద్ధి

15,000 ట్రాక్టర్లను దిగుమతి చేయడానికి ఆలోచన

న్యూఢిల్లీ, జనవరి 27—

అంతర్జాతీయ బ్యాంకినుంచి అప్పుగా తీసుకొనే మొత్తంలో 150 కోట్ల రూపాయలను 1,000 భారీట్రాక్టర్లు, 14,000 చిన్న ట్రాక్టర్లను కొనడానికి ఇండియా ప్రభుత్వం ప్రత్యేకిస్తుందని తెలుస్తున్నది.

ఈ ట్రాక్టర్లన్నీ అమెరికానుంచి దిగుమతి చేసుకోవలసివుంది. వీటి సహాయంతో బీళ్ళుగా వున్న నలభైలక్షల 20 వేల ఎకరాల భూమిని సాగుకు లాయిక్‌గా చేయాలని, వచ్చే ఆరు సంవత్సరాలలోనూ మరి 20 లక్షల ఎకరాల భూమిని వ్యవసాయానికి వీలుగా తీసుకొనిరావాలని ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇండియా మొత్తంమీద సాగుకు లాయికీ అయి బంజరుగావున్న భూమిలో పదవవంతు మాత్రమే, ఈ ప్రణాళిక ప్రకారం సాగుచేయడానికి వీలున్నప్పటికీ, యుద్ధానికి పూర్వం దేశంలో కొరతగావున్న 20 లక్షల టన్నుల ఆహారధాన్యాల మేరకు ఇప్పుడు అధికోత్పత్తి చేయడానికి వీలుండని అంచనా వేస్తున్నారు. కాని ఇండియా ఆహారంకొరత పూర్వంకంటె ప్రస్తుతం ఎక్కువగావున్న ఈ సంగతి పాఠకులకు విదితమే.

అంతర్జాతీయ బ్యాంకినుంచి ఇండియాప్రభుత్వం తీసుకొనే అప్పును ఏ విధంగా వినియోగించదలచిందీ, ప్రస్తుతం ఢిల్లీలోవున్న అంతర్జాతీయ బ్యాంకి ప్రతినిధులకు అధికారులు వివరిస్తున్నారు.

అంతర్జాతీయ బ్యాంకి ప్రతినిధుల వ్యవసాయ సలహాదారు మిస్టర్ గిల్ మార్టిన్ ఇండియా ఆహారశాఖా మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాంతో కలిసి, అల్వార్ వెళ్ళి, అక్కడ ట్రాక్టర్ల సహాయంతో శరణార్థులు చేస్తున్న వ్యవసాయపు పనులను పరిశీలించారు.

అల్వార్‌లో కేంద్రప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రణాళిక పరిణామాలనుగురించి శ్రీ దౌలత్‌రాం వీరికి వివరించి చెప్పారు. ఇక్కడనే సమిష్టి వ్యవసాయ కేంద్రాల నిర్వహణనుకూడా ప్రయోగాత్మకంగా అమలుపరచడం జరుగుతున్నది. గ్రామసహకారసంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమమంతా జరుగుతున్నది

లక్నోలో పండిట్ నెహ్రూ

లక్నో, జనవరి 27—

ప్రధాని పండిట్ నెహ్రూ నేటి సాయంకాలం విమానం మీద ఇక్కడకువచ్చారు. లక్నో యూనివర్సిటీ [illegible] సందర్భంలో జరుగుతున్న [illegible] సమావేశంలో రేపు మధ్యాహ్నం పండిట్ నెహ్రూ ఉపన్యసిస్తారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com-pound, "CLUB HOUSE" Mount Road, Madras.

Andhra Prabha. Madras CIRCULATED TELUGU THE LARGEST DAILY * Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 25
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు సోమవారం
31-1-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

8౦6485

గురుదేవుని సంస్మరణ

న్యూఢిల్లీ, జనవరి 30—

నేటి తెల్లవారుజామున 3-30 గంటలకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ తన గురుదేవుడు గాంధీజీ బిర్లా భవనంలో నేలకొరిగిన ప్రదేశంవద్దకు వెళ్ళి, ఆయన మూర్తిని ధ్యానిస్తూ అవనత శిరస్కుడై చాలాసేపు నిలుచుండి పోయినాడు.

రాజఘాట్‌లో రమ్యోద్యానం

వెంటనే నిర్మించడానికి ఢిల్లీ సన్నాహాలు

న్యూఢిల్లీ, జనవరి 29—

గాంధీజీని సమాధిచేసిన రాజఘాట్‌లో 95 ఎకరాల ఉద్యానవనాన్ని నిర్మించడానికి పని వెంటనే ప్రారంభమవుతున్నది. ఈ పార్కుమధ్యలో నిర్మించబడిన ఒక వేదికపై స్మారకచిహ్నాన్ని నిర్మించగలరని తెలుస్తున్నది. అయితే ఈ స్మారక చిహ్నం ఏ రూపంలో ఏ విధంగా వుండవలెననే విషయాన్ని గురించి ఇంతవరకు ఎట్టి నిర్ణయమూ జరుగలేదని తెలుస్తున్నది.

సెంట్రల్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు, ఇండియా ప్రభుత్వం మైన్సు, వర్క్సు శాఖవారు దీని నిర్మాణానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. వచ్చే కొలదిమాసాలలో ఈ ప్రాంతమంతా రమ్యోద్యానంగా మారిపోగలదని తెలుస్తున్నది.

ప్రస్తుతంలో ఈ ప్రాంతమంతా పల్లపుప్రాంతం కావడంతో వర్షాలు కురిసినప్పుడు నీటిలో మునిగిపోయే ప్రమాదం వున్నది. అందువల్ల ఈ ప్రాంతంలో ఉత్తరంగాను, తూర్పుగాను వ్యాపించి వుండి ఒక వంక పవర్‌హౌస్ రోడ్డుతోను, మరొకవంక బేలారోడ్డుతోను కలుస్తున్న 12 ఎకరాల ప్రాంతాన్ని రెండు గట్టులు కట్టి ప్రత్యేకించగలరని తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో మట్టితో మెరకవేసి చుట్టూ ముళ్ళ తీగలతో కంచె కట్టుతారట. ఈ కంచె చుట్టూ, గట్ల మీద కంచెమొక్కలు పెంచుతారట. ఈ పన్నెండు ఎకరాలలోను మధ్యగావున్న రెండు ఎకరాల ప్రాంతాన్ని మరి ఏడు అడుగులు మెరక చేస్తారట. అందులో కేంద్ర భాగంలోవున్న ఇరవై పెంట్ల ప్రాంతాన్ని మరొక పది అడుగులు మెరక చేస్తారట.

సమాధి వేదికనంతనీ చంద్రశిలా ఫలకాలతో నిర్మిస్తారట. సమాధికి 20 అడుగుల దూరంలో చుట్టూ ఇనుపకమ్ములు కట్టి, ఆ మధ్యభాగాన్ని సిమెంటుతోనో నాపరాళ్ళతోనో గచ్చుచేస్తారట. పవర్‌హౌస్ సమీపంలో రెండేసి గదులతో తొమ్మిది ఇండ్లను నిర్మిస్తారట. ఈ ఉద్యానవనంలో ప్రవేశించడానికి సింహద్వారం బేలారోడ్డుకేసి నిర్మించగలరని రోడ్డుకు ఉద్యానవనానికి మధ్య కారులు నిలపడానికి కొంతచోటు ప్రత్యేకించగలరని తెలుస్తున్నది. ఈ ఉద్యానవనమంతటా దక్కని పచ్చికను, పూలమొక్కలను పెంచుతారట. అక్కడక్కడ సముచిత ప్రాంతాలలో వృక్షాలను నాటుతారట.

ఈ మొత్తం నిర్మాణానికి 5,23,000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

భారత జనకుని క్షమాశీర్వాదాలకు భారతజాతి ప్రార్థనలు

రాజఘాట్, సేవాగ్రాం సమేతంగా ఆసేతుహిమాచలం గాంధి మహాత్ముని వర్ధంతి

బాపూజీ ఆశయసాధనకు దీక్ష

న్యూఢిల్లీ, జనవరి 30—

ఆసేతు హిమాచలం నేడు భారత జనకుడు గాంధిమహాత్ముని సంస్మరిస్తూ భారతప్రజ ప్రథమ వర్ధంతిని జరిపింది.

నిరుడు ఈనాడు ప్రపంచ ప్రజాకోటి కన్నీటి కాల్వలకు కారణమైన విషాద సంఘటన స్ఫురణకు రాగా, వికలితహృదయాలతో, స్త్రీ, పురుష, బాల బాలికలు తండోపతండాలుగా ఆయన స్మృతిచిహ్నాల ముందు మోకరించి, ప్రార్థనలు చేశారు.

మహాత్ముని శాంతి సందేశం

బర్మా ప్రజల సంస్మరణ

న్యూఢిల్లీ, జనవరి 30—

గాంధి మహాత్ముని ప్రథమ వర్ధంతి సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు బర్మా ప్రభుత్వం తరపున బర్మా ప్రజల తరపున కింది విధంగా ఒక సందేశం పంపించబడింది.

"మహోన్నత నాయకుడైన గాంధీమహాత్ముని, ప్రేమసాధన ద్వారానే శాంతిస్థాపన జరగాలని మానవజాతికి ఆయన అందజేసిన సందేశాన్ని మేము కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకొంటున్నాము. ఆయన వెలిగించిన దివ్యజ్యోతి నేటి కల్లోల ప్రపంచానికి సదా దారిచూపగలదని మేము ఆశిస్తున్నాము.

గాంధీ స్మారకనిధి

గడువు హెచ్చింపుకు రాజేన్‌బాబు నిర్ణయం

పాట్నా, జనవరి 29—

గాంధీ జాతీయ స్మారకనిధికి విరాళాలు వసూలు చేసే కాల పరిమితిని ఏప్రిల్ 30 వ తేదీవరకు పొడుగించడానికి నిధి అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిర్ణయించాడు.

ఈ విషయమై ఆయన వార్ధా నుంచి ఒక టెలిగ్రాం పంపుతూ ఇలా అన్నాడు:

"గాంధీ స్మారకనిధికి విరాళాలు వసూలు చెయ్యడంలో ఏవో కారణాలవల్ల విలంబన జరిగిందనీ, ఈ సందర్భంలో తీవ్రమైన కృషి జరపడానికి ఇప్పుడు సన్నాహాలు పూర్తిఅయినవనీ, అందువల్ల విరాళ సేకరణ కాలపరిమితి పొడుగించవలసిందనీ కోరుతూ పెక్కు రాష్ట్రీయ సంఘాలు, ఇతరసంస్థలు విజ్ఞప్తులు పంపినవి. వివిధ సంస్థలు ఇలా వొత్తిడిపెట్టినందువల్ల మిత్రులతో సంప్రతించి, మూడునెలలపాటు— అంటే ఏప్రిల్ 30 వ తేదీవరకు విరాళ సేకరణ గడువును హెచ్చించడానికి నేను నిశ్చయించాను.

"విరాళాలివ్వడానికిగానీ, విరాళాలు వసూలు చెయ్యడానికిగానీ ఇంతవరకు వీలుపడనివారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కర్తవ్యాన్ని నిర్వహించ గలరనీ, ముఖ్యంగా కాంగ్రెస్ సంఘాలు కాంగ్రెస్ వాదులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోగలరనీ ఆశిస్తున్నాను."

అస్సాం గవర్నర్

శ్రీ ప్రకాశ్ నియామకం

న్యూఢిల్లీ, జనవరి 29—

పాకిస్థాన్‌లో ఇండియా హైకమీషనర్ పదవిని నిర్వహిస్తున్న శ్రీ ప్రకాశ్‌ను అస్సాం గవర్నర్‌గా గవర్నర్ జనరల్ నియమించినట్టు నేటిరాత్రి అధికార ప్రకటన వెలువడింది. సర్ అక్బర్ హైదరీ మృతివల్ల అస్సాం గవర్నర్ గిరి ఖాళీ అయిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

అస్లో, జనవరి 29—

స్వీడన్, నార్వే, డెన్మార్కుల ప్రధాన మంత్రులు, విదేశాంగమంత్రులు, రక్షణ శాఖ మంత్రులు నేటిపుదయం సంయుక్త రక్షణపై ఒడంబడిక చేసుకోడానికి సమావేశమయారు.

సంభాషణలు రేపుకూడా సాగగలవని భావించబడుతున్నది.

తెల్లవారకపూర్వమె వేలాదిగా ప్రజలు ఢిల్లీలోని వివిధప్రాంతాలనుంచి ప్రభాతభేరిలతో బయలుదేరి గాంధీజీ భౌతికదేహానికి అగ్నిసంస్కారం జరిగిన రాజఘాట్‌కు చేరారు.

ప్రభాత సమయంలో అక్కడచేరిన వేలాది ప్రజలు ప్రార్థనలో పాల్గొన్నారు తదనంతర భగవద్గీతాపఠనం పూర్తి అయిన పిమ్మట సూత్రయజ్ఞం ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంటవరకు జరిగింది.

బిర్లా భవనంలో గాంధీజీ నేలకొరిగిన ప్రాంతాన్ని, పుణ్యతీర్థంగా ఉదయంనుంచి ప్రజలు సందర్శిస్తూనే వున్నారు.

బిర్లా భవనంలో ప్రార్థనలు

గాంధీజీ నేలకొరిగిన ప్రాంతంలో నేటి తెల్లవారుజామున 3-30 గంటలను ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థన జరిగినవి.

నిరుడు ఈ రోజున సరిగా ఇదే సమయాన నిద్రలేచి, ఆనాటి కార్యక్రమాన్ని గాంధీజీ ప్రారంభించడం సరిగా ఆవేళకే ఇక్కడ ప్రార్థనలు కూడా ఏర్పాటుచేయబడినవి. ఈ సంగతి స్ఫురణకు రావడంతో మరింత పవిత్రంగా ప్రార్థనలు జరిగినవి.

ఈ ప్రార్థనసభకు పండిట్ నెహ్రూ, మిస్ మురేల్ లెస్టర్, మిస్ గ్లాడీ ఓవెన్, మణిలాల్ గాంధి, రాధారమణ్, షానవాజ్ ఖాన్, ప్యారీలాల్ దేవదాస్ గాంధి, బ్రిజకృష్ణ చాందివాలా జుగల్‌కిశోర్ బిర్లా, సుధీర్ ఘోష్, కనూగాంధి మిస్ అంతుస్సలాం, శ్రీమతి మృదులాశరభాయ్, శ్రీమతి ఆభాగాంధి హాజరైనారు.

హంతకుని రివాల్వరు గుండుకగిరి గాంధీజీ నేలకొరిగిన ప్రాంతంలో సిమెంట్‌తో నిర్మించబడిన మండపం పూలతోను, కుంకుమతోను, సుగంధ పరిమళద్రవ్యాలతోను అలంకరించబడింది.

బౌద్ధ ప్రవచనాలతో ప్రార్థనలు ప్రారంభించబడిన పిమ్మట రెండు నిమిషాలు నిశ్శబ్దంగావుండి. తదనంతర భగవద్గీతనుంచి శ్లోకాలు, కొరాన్ నుంచి గీతాలు పఠించబడినవి. తదనంతరం గాంధీజీ మనుమడు శ్రీ మనూగాంధీ బాపూజీకి అత్యంత ప్రియతమమైన "వైష్ణవ జనతో" గీతాన్ని గానం చేశాడు. తుదకు "రామధున్"తో ప్రార్థన పూర్తిచేయబడింది.

ప్రార్థనానంతరం అక్కడ వున్నవారందరు మంటపం ముందు తలవాల్చి కూర్చొని బాపూజీ పట్ల తమకుగల భక్తిని ప్రదర్శించారు.

ఈ మంటపంమీద గాంధీజీ నోటినుంచి వెలువడిన తుది పలుకులు "హే రామా హే రామా" అన్నవి చెక్కబడి వున్నవి

సేవాగ్రాంలో


వార్ధా, జనవరి 30—

బాపు ప్రథమ వర్ధంతి సందర్భంగా సర్వోదయదినోత్సవం గతరాత్రి 12 గంటలు దాటి వెంటనే ప్రారంభమైంది.

తెల్లవారుజామున అయిదుగంటలకు భజనలతో గాంధీజీ కుటీరాన్ని సందర్శించిన పిమ్మట ఆశ్రమవాసులు సూత్రయజ్ఞోత్సవాన్ని ప్రారంభించారు. నిర్మాణ కార్యక్రమ సేవకులలో ప్రధానులైన శ్రీ ఇ. డబ్లియు ఆర్యనాయకం, శ్రీ కృష్ణదాసు జాజు, డాక్టర్ జె. సి. కుమరప్ప మున్నగువారు కూడా తకిలీలతో నూలు వడుకుతూ సూత్రయజ్ఞోత్సవంలో పాల్గొన్నారు. నిర్విరామంగా 12 గంటలసేపు సూత్రయజ్ఞోత్సవం జరిగింది.

ఉదయం ఒక గంటసేపు ఆశ్రమంలో వున్న మహిళలందరూ కలసి గాంధీజీ కుటీరం ముందు ఆయనకు అత్యంత ప్రియతమమైన గీతములతో భజన చేశారు.

(మిగతా 4 వ పేజీలో)



గాంధిమహాత్ముని చలవ

లక్నో, జనవరి 29—

"ఇండియా నేడు ప్రపంచంలో పొందుతున్న గౌరవ ప్రతిపత్తులు బాపు చలవే" అని లక్నో విశ్వవిద్యాలయం రజతోత్సవం సందర్భంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

ఈ సందర్భంలో భారతజనకునికి జోహారులర్పిస్తూ పండిట్ నెహ్రూ అన్నమాట లివి:—

"నేడు ప్రపంచంలో ఇండియా అశేష గౌరవ ప్రతిపత్తుల ననుభవిస్తున్నది. ఇందుకు అనేక కారణాలున్నవి. అయితే, అన్నింటిలోనికి అత్యంత ముఖ్యమైన కారణం గాంధి మహాత్ముని చలవ.

"ఇండియాకు ఇంతటి విశిష్ట స్థానాన్ని చేకూర్చింది ఆయనయే. సైనిక, నౌకాదళాల శక్తివల్లగాని, సిరిసంపదలవల్లగాని గాక నైతిక సిద్ధాంతాల విషయంలో ప్రపంచ ప్రజాకోటికి ఆదర్శప్రాయమైన ఇండియాఆ మహాపురుషుని క్రీడారంగం కావడమే ఇందుకు కారణం.

విదేశాలలో గాంధిజీ సంస్మృతి

పారిస్, జనవరి 30—

పారిస్‌లోని "గాంధి మిత్రబృందం" యాజమాన్యాన నేడు గాంధీజీ ప్రథమ వర్ధంతి సందర్భంగా సంస్మరణసభ జరుగుతుంది. ఇండియా రాయబారి డాక్టర్ పి. పిళ్లై అధ్యక్షత వహిస్తాడు. ఇదేవిధంగా స్టాక్‌హోమ్‌లోకూడా సంస్మరణసభ, ఇండియన్ వస్త్రాల ప్రదర్శనంకూడా జరుగుతుంది.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులకు సోవియెట్ రష్యా హెచ్చరిక

ప్రపంచంపై ప్రాబల్యానికి సాగిస్తున్న కుతంత్రం ఖండన

"యుద్ధోన్మాదుల" పట్ల తీవ్రతర వైఖరి అవలంబించకతప్పదని వివరణ

మాస్కో, జనవరి 29—

బ్రిటన్, అమెరికాలు "బహిరంగంగా దురాక్రమణ పూర్వకమైన రాజకీయ మార్గాన్ని" అనుసరిస్తున్నందున, యుద్ధోన్మాదుల పట్ల సోవియెట్ రష్యా మరింత తీవ్రతర వైఖరి నవలంబించి తీరాలని సోవియెట్ విదేశాంగ కార్యాలయం నేడు ఒక ప్రకటన చేసింది.

ఆగ్నేయ ఆసియారాజ్యాలను ఒక కూటమిగా చెయ్యడం ద్వారా, ఇంకా యితర ప్రాంతీయ ఒడంబడికలను చేసుకొనడం ద్వారా "కొన్ని రాజ్యాలు" ప్రపంచ ప్రాబల్యానికై ప్రయత్నిస్తున్నాయని దీనిలో పేర్కొనబడింది.

రష్యాతో బ్రిటన్, ఫ్రాన్సులు చేసుకున్న 20 సంవత్సరాల మైత్రి ఒడంబడికలను, పరస్పర సహాయం ఒడంబడికలను అవి అమలు జరపడానికి నిరాకరిస్తూ, అమెరికాతో సహకరించి, ప్రపంచ ప్రాబల్యానికై యత్నిస్తున్నవని కూడా దీనిలో ఆరోపించబడింది.

సోవియెట్ విదేశాంగ కార్యాలయ ప్రకటనలో ఇంకా ఈ క్రిందివిధంగా ఉదహరించబడింది:

"మిత్రరాజ్య సమితిని" దురాక్రమణ శక్తులు దిగ్గుపరచకుండా, విధ్వంసంచెయ్యకుండా రష్యా ఇతోధిక సంకల్పంతో పోరాడక తప్పదు."

అట్లాంటిక్‌రాజ్యాల పరస్పర సైనిక మిత్రత్వ సంధి గురించి అమెరికా చేసిన ప్రకటనకు ప్రత్యుత్తరంగా రష్యా ఈ ప్రకటన చేసింది. సోవియెట్ అధికారవార్తా సంస్థ టాస్ ఏజన్సీ దీనిని విడుదల చేసింది.

ఈ విమర్శను రష్యన్ పత్రికలు ప్రముఖంగా పది కాలములలో ప్రచురించాయి.

రష్యన్ ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొనబడ్డది:

"బ్రిటన్, అమెరికాల నాయకత్వాన పేర్వేరుగా ప్రాంతీయరాజ్యాల కూటములను, నిర్మించడానికి గల ప్లానులు నూతనమైనవి ప్రధానమైన ఇంపీరియలిస్టు రాజ్యాల లక్ష్యాలు ప్రాంతీయ ప్రయోజనాల స్వభావంగలవి కావని మరింత స్పష్టమవుతున్నది. ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధి ప్రాతిపదికపై ఈ ప్రధాన ఇంపీరియలిస్టు రాజ్యాలు మరింత సన్నిహితమవుతున్నాయి. అట్లాంటిక్ రాజ్యాల సంధి ప్రాంతీయమైన కోరికలతో కాక, ప్రపంచంపై ప్రాబల్యం పొందాలనే కొన్ని రాజ్యాల కోరికలతో నిండివున్నది.

"ఇండొనీసియన్ సమస్యనుగురించి చర్చిందాలనే సాకులో ఢిల్లీలో ఈ మధ్య ఆసియారాజ్యాల సమావేశం జరిగింది. ఆగ్నేయ ఆసియారాజ్యాల కూటమిని స్థాపించడానికి ప్లానులు వుండడంబట్టి కూడా, కొన్నిరాజ్యాలు ప్రపంచంపై ప్రాబల్యానికి ప్రయత్నిస్తున్నవనే విషయం నిర్ధారణ అవుతున్నది.

"ఆగ్నేయ ఆసియా రాజ్యాల ప్రభుత్వాలలోని కొందరు నాయకుల బానిసత్వ వైఖరి ఆసియా ప్రజలకు తగదు. ఈ నాయకులు చూపుతున్న ప్రమాదభరిత మార్గాన్ని అనుసరించడానికి వీరు సమ్మతించడం అనుచితం. కాలనీల సమస్యలలో తగులుకున్న రాజ్యాలు. వీటికి సహాయం గాగల ఇంపీరియలిస్టు రాజ్యాలు ఆసియా ప్రజలను నిరంతరం కుట్రలతో పొడుస్తూ ఈ ప్రమాదభరిత మార్గాన్ని అనుసరింప చేస్తున్నాయి."

"పశ్చిమ యూరప్‌లోనేమి, ఉత్తర అట్లాంటిక్ ప్రాంతంలో నేమి, దక్షిణ అమెరికాలో నేమి, మెడిటరేనియన్ రాజ్యాలలో నేమి, ఆసియా, ఆఫ్రికాలలోనేమి, చేతికందినంతవరకు ఇంకెక్కడేమి బ్రిటన్, అమెరికాలు ప్రాబల్యం పొందచూస్తున్నవి. ఈ ప్లానులకు ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధి

(మిగతా 2 వ పేజీలో)

రష్యన్ ప్రకటన

శోచనీయమైనదని బ్రిటిష్ వ్యాఖ్యానం

లండన్, జనవరి 29—

బ్రిటన్, అమెరికాలపై ఆరోపణచేస్తూ నేడు రష్యన్ విదేశాంగ కార్యాలయం చేసిన ప్రకటన గురించి బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి యిలా అన్నాడు:—

"రష్యాకు, పశ్చిమ రాజ్యాలకు యుద్ధ కాలంలో గల పరస్పర సహకారం కుదిరిన విధానంనుంచి రష్యా వైదొలగడం అత్యంత శోచనీయమైన విషయం.

"సోవియెట్ రష్యా ప్రస్తుత సూత్రం ప్రకారం ప్రపంచం రెండు కూటాలుగా—ఇంపీరియలిస్టులు, కమ్యూనిస్టులు—వుండాలి. ఈ రెండింటికి సమాధానం పొసగడం అసాధ్యమై వుండాలి."

"బ్రిటిష్ ప్రభుత్వం ఇంపీరియలిస్టు విధానాన్ని అనుసరిస్తున్నదని ఆరోపించడం విచిత్రంగా వుంది

"యుద్ధం ముగిసినపిమ్మట ఇండియా, పాకిస్థాన్ బర్మా, లంకలకు బ్రిటన్ స్వాతంత్ర్యం యిచ్చింది.

"ఇక సోవియెట్ ప్రభుత్వం చాలా దేశాలను తన హస్తగతం చేసుకున్నది.

"అంతేకాదు. తూర్పు యూరప్‌లో రష్యాకు ఉపగ్రహరాజ్యాలు ఏర్పడ్డాయి."

పశ్చిమ యూనియన్‌పై రష్యా చేసిన విమర్శ సందర్భంగా యిలా అన్నాడు:

పశ్చిమ యూనియన్ ఏర్పడక పూర్వమే పశ్చిమ యూరపియన్ రాజ్యాల కూటమి ఒకటి వున్నదనే విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి."

బెర్లిన్‌ను రష్యనులు బ్లాకేడ్ చెయ్యడానికి బ్రిటన్‌తోనేమి, పశ్చిమ రాజ్యాలతోనేమి రష్యా సహకరించగోరుతున్నదని మాస్కో ప్రకటనలో పేర్కొనడానికి సమన్వయం కుదరడంలేదని కూడా విమర్శించాడు.

వాషింగ్టన్ వర్గాలకు ఆశ్చర్యం కలగలేదట

వాషింగ్టన్, జనవరి 29—

బ్రిటన్, అమెరికాలను విమర్శిస్తూ సోవియెట్ విదేశాంగ మంత్రివర్గ కార్యాలయం చేసిన ప్రకటన మాస్కో వర్గాలకు ఆశ్చర్యం కలిగించలేదు. అట్లాంటిక్‌రాజ్యాల సైనిక మిత్రత్వసంధిని రష్యా ప్రతిఘటిస్తుందని ముందుగానే వీరు భావించారట.

యూరప్‌లో "శాంతిస్థాపనకు" కమ్యూనిస్టులు ప్రయత్నించగలరని కొన్నివర్గాలలో గల ఆశలకు ఈ ప్రకటన నిరాశ కలిగిస్తున్నదని వాషింగ్టన్ రాజకీయుల వర్గంవారు భావిస్తున్నారు.

పశ్చిమ యూనియన్ నిర్మాణానికి బ్రిటన్, ఫ్రాన్సుల కుట్ర నిరసన

యూరప్‌ను కబళించడమే ఆశయమని విమర్శ

మాస్కో, జనవరి 29—

"శాంతి నపేక్షించగల ప్రజలకు ఉపద్రవకరమైన విధానాన్ని" బ్రిటన్, ఫ్రాన్సులు అనుసరిస్తున్నాయనీ, ఇతర యూరపియన్ రాజ్యాలపై ప్రాబల్యం పొందాలని లక్షిస్తున్నాయనీ నేడు రష్యా చేసిన ప్రకటనలో ఆరోపించబడింది.

సోవియెట్ రష్యా విదేశాంగ కార్యాలయం పై విధంగా ఆరోపణచేస్తూ ప్రకటనచెయ్యగా, దానిని రష్యన్ అధికార వార్తాసంస్థ టాస్ ఏజన్సీ విడుదల చేసింది.

రష్యన్ ప్రకటనలో ఇంకా ఈ క్రిందివిధంగా పేర్కొనబడింది.

"పశ్చిమ యూరప్‌రాజ్యాల యూనియన్‌ను స్థాపించడంద్వారా, దురాక్రమణకు దారితీయగల విధానాలను అనుసరించరాదనే యాల్టా, పోట్స్‌డం ఒడంబడికలను బ్రిటన్, ఫ్రాన్సులు నిరాకరించినట్లు అర్థంకాగలదు.

"పైగా, బ్రిటన్, ఫ్రాన్సులు శాంతి ప్రియులైన ప్రజలకు ఉపద్రవంకాగల విధానాన్ని అనుసరిస్తూ, యూరప్‌లోని ఇతర రాజ్యాలపై తమ ప్రాబల్యాన్ని లక్షిస్తున్నాయి.

"యుద్ధం పిమ్మట జర్మనీ పతనమై, తను అంతకు పూర్వం దురాక్రమణ జరపదలచిన రాజ్యాలపై ఆధారపడడం జరిగింది. యుద్ధానికి పూర్వం అది దురాక్రమణ సాగించి సాధించదలచిన వాటినే బ్రిటన్, ఫ్రాన్సులు సాధించడానికి సమకట్టాయి.

"ప్రపంచంలో కాలనీలు గల రాజ్యాలన్నీ మైత్రిగావుండాలనే తలంపుతో బ్రస్సెల్సు ఒడంబడిక బలవనితలంపుగా జరిగినట్టిదికాదు. ఇదంతా చూడగా, పశ్చిమ యూరప్ రాజ్యాల యూనియన్ ప్రజాస్వామిక సూత్రానికి ఎంత వ్యతిరేకంగా వున్నదో, ఎంత అభివృద్ధి నిరోధకంగా వున్నదో తేట తెల్లమవుతున్నది.

"యూరప్‌లో మార్షల్ ప్రణాళికను అమలు జరుపుతున్న దేశాలను సైనికంగా, రాజకీయంగా కూడా కట్టిపడవెసే నిమిత్తం ఏర్పడిన కూటమి మాత్రమే పశ్చిమ యూనియన్.

"యూరపియన్ రాజ్యాలకు చెందిన పైరెండు కూటములు ఆంగ్లో—అమెరికన్ పరిపాలక వర్గాలనుంచి ఆదేశాలను స్వీకరిస్తున్నాయి. ఆంగ్లో—అమెరికన్ వర్గాలకు వాస్తవంగా జాతీయ ప్రభుత్వ నిర్మాణాశయాలపట్ల ఆసక్తిలేదు. ఈ రాజ్యాల ఆర్థిక లక్ష్యసాధనాన్నయినా ఇవి వాంఛించక, తమ సైనికశక్తిని విస్తరించుకోవాలని మాత్రమే ఆకాంక్షిస్తున్నాయి. యుద్ధతంత్రంగా కీలక ప్రాంతాలను బలపరుచుకొనడానికి యత్నిస్తున్నాయి. ఆర్థికంగా తమ ప్రయోజనాలను కట్టుదిట్టం చేసుకుంటున్నాయి.

"సైన్యాలను పెంచుకోవాలనీ, మిలిటరీ బడ్జెట్లను పెద్దవి చెయ్యాలనీ పశ్చిమ యూరప్ రాజ్యాలు కొత్తగా కోరడంలో కూడా వీటి దురాక్రమణ పూరితవాంఛలు ద్యోతకమవుతున్నాయి. ఈ కారణంచేత కూడా ఈ రాజ్యాల సుస్థిర ఆర్థికాభివృద్ధికి అవకాశాలు పటాపంచలు కాగలవు.

యూరప్‌లో ఆంగ్లో-అమెరికన్ రాజ్యాల లక్ష్యాలు పశ్చిమ యూనియన్ ద్వారా వ్యక్తమవుతూ వున్నందున, ప్రపంచంపై ఆంగ్లో-అమెరికన్ ప్రాబల్యానికి గల ప్లానులలో ఇది ఒక భాగం మాత్రమేనని ఇప్పుడు స్పష్టమవుతున్నది."

కాశిం రజ్వీ కడుపులో పుండు

దక్షిణభారత సైనిక కార్యాలయం ప్రకటన

పూనా, జనవరి 30—

నిజాం రజాకార్ నాయకుడు సయ్యద్ కాశిం రజ్వీ అస్వస్థతగా వున్నాడని, దక్షిణ భారత సైనిక కార్యాలయంవారు నేడొక ప్రకటనచేశారు.

కాశింరజ్వీకి "అపెంటిసైటిస్" (కడుపులో పుండు) వచ్చిందని, కర్నల్ ఆర్డిగర్, లెఫ్టినెంట్ కర్నల్ దేవ్, డాక్టర్ షేక్ మొదలుగాగల డాక్టర్లు పరిశీలించి ఆపరేషన్ చేయక తప్పదని సూచించినట్టు ఆ ప్రకటనలో తెలియజేయబడింది.

కాని ఎన్ని చెప్పినప్పటికి కాశింరజ్వీ ఆపరేషన్‌కు అంగీకరించడం లేదట. ప్రస్తుతం ఒక ఆసుపత్రిలో వుంచి తగిన శ్రద్ధ తీసుకుంటున్నారని కూడా వివరింపబడింది.

నార్వేపై రష్యా ముట్టడి?

లండన్, జనవరి 30—

సోవియెట్ రష్యా ముట్టడి జరపడానికి ప్రయత్నిస్తుందేమోననే భయంతో నార్వే ప్రభుత్వం తన ఉత్తర సరిహద్దులకు అపసంగా సైన్యాలను పంపినదని "సండే గ్రాఫిక్" ఆస్లో విలేఖరి తెలుపుతున్నాడు. అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధిలో నార్వే చేరకుండా బెదిరించడానికై రెడ్ ఆర్మీ బెదిరించగలదనీ, బలప్రయోగం చెయ్యగలమని చాటున సూచనలు చెయ్యగలదని నార్వేలో భయం ఎక్కువవుతున్నదనికూడా అతడు వ్రాస్తున్నాడు.

ఢిల్లీ జైలుకు గోల్వాల్కర్ బదిలీ

సహచరులతో సంప్రతింపులకు వీలుకల్పించే నిమిత్తమట

న్యూఢిల్లీ, జనవరి 30 —

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సార్‌సంఘ్ చాలక్ శ్రీ ఎమ్. ఎస్. గోల్వాల్కర్‌ను ఢిల్లీ జైలుకు బదిలీచేశారనీ, ఆయనను అప్పుడే ఢిల్లీకి తీసికొనివచ్చారనీ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియవచ్చింది. ఆయన ఇంతవరకు సీరట్ జైలులో వున్నారు.

మరికొందరు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ నాయకులనుకూడా ఇంతకు పూర్వమే ఢిల్లీ తీసికొని వచ్చారట. ఇండియా ప్రభుత్వం రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని తొలగించడానికి పూర్వం తాము ఆమోదించవలసి వున్న షరతులనుగురించి ఈ నాయకులతో సంప్రతింపులు జరవడానికి వీలు కలిగించే నిమిత్తమే శ్రీ గోల్వాల్కర్‌ను ఢిల్లీకి తీసికొని వచ్చారని తెలుస్తున్నది.

నిజాంలో కమ్యూనిస్టులను ఏరివేయడానికి మైసూరు పోలీసుదళాల పయనం

బెంగుళూరు, జనవరి 29 —

నల్లగొండజిల్లా కమ్యూనిస్టులను తుడిచిపెట్టడానికి మైసూరు సంస్థానంలోని రెండు సాయుధపోలీసుదళాలను పంపించవలసిందిగా ఇండియా ప్రభుత్వం కోరినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ పోలీసు దళాలు రెండు వారాలలో అక్కడికి బయలుదేరుతున్నవి.

800 మంది పోలీసులతో కూడిన మైసూరు సాయుధ పోలీసుదళం ఒకటి ఇదివరకే నల్లగొండ జిల్లాలో వున్నది.

సత్యాహింసల ప్రాతిపదికపై నవప్రపంచ నిర్మాణం

శాంతిప్రియుల కర్తవ్యమని సేవాగ్రాం సమావేశంలో తీర్మానం

వర్ధా, జనవరి 29 —

డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సేవాగ్రాంలో జరుగుతున్న శాంతిప్రియుల సమావేశం నిన్న సాయంత్రం సమాప్తమయింది. నిన్న మధ్యాహ్నం ఈ సమావేశం మూడు తీర్మానాలను చేసింది.

మొదటి తీర్మానంలో ఇలా పేర్కొనబడింది.

"భారత స్వాతంత్ర్య సాధనకు అహింసా విధానాన్ని అవలంబించడంవల్ల కలిగిన అద్భుత విజయాన్ని ఎప్పటికప్పుడు జ్ఞాపకమునుకొంటూ, నేటి క్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి అహింసా విధానాలనే అవలంబించడానికి ప్రయత్నించాలని ఈ సమావేశం మన ప్రభుత్వాలకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది.

"విద్యాసంస్థలలో సైనిక శిక్షణ గరపడానికి యేర్పాట్లు జరుగుతున్నందుకు ఈ సమావేశం ఆందోళనపడుతున్నది. మననిత్యజీవితంలో సత్యాహింసలను పూర్తిగా అవలంబించలేకపోతున్నప్పటికీ, ప్రజలకు—ముఖ్యంగా యువజనులకు శాంతిప్రియత్వం కలిగించడానికి సహ్యవనముతో పాటు కలిసి కృషిచెయ్యాలని మన ఆకాంక్ష."

రెండవ తీర్మానం ఇలా పేర్కొంటున్నది:

సత్యాహింసలు ప్రాతిపదికగా నూతన ప్రపంచ వ్యవస్థను నిర్మించడంలో సహాయపడడానికి ఇండియాలో ఒక సమితి యేర్పడవలసిన ఆవశ్యకత కలదని ఈ సమావేశం విశ్వసిస్తున్నది. సత్యాహింసలను జీవిత ప్రధాన సూత్రాలుగా ఆమోదించేవారికి ఈ సమితిలో సభ్యత్వం లభిస్తుంది.

"ఈ సమితి ప్రధాన లక్ష్యాలివి: (1) ఇండియాలో సత్యాహింసలు ప్రాతిపదికగా నూతన వ్యవస్థను నిర్మించడానికి కృషి చెయ్యాలి. (2) వివిధ వర్గాల మధ్య, వివిధదేశాలమధ్య, సంఘర్షణలు కలుగకుండా నివారించేనిమిత్తం కృషిచెయ్యాలి (3) సంఘర్షణ జరిగినప్పుడు ఇరువర్గాలవారికి పరస్పరం కలిగిన విద్వేషాలను, కోపతాపాలను పరిహరింపచెయ్యాలి. (4) ప్రపంచంలోని వివిధ దేశాలు పరేంగిత జ్ఞానంతో వ్యవహరించేటట్లు తోడ్పడాలి; సంఘర్షణలను నివారించడానికి శాంతి కేంద్రాలను నెలకొల్పడంద్వారా, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలు తమ జీవితాలలో సత్యాహింసల అవలంబనకు పూనుకొనేటట్లు చెయ్యడానికి కృషిచెయ్యాలి (5) ప్రపంచ శాంతి స్థాపననిమిత్తం సత్యాహింసలకు అనుగుణమైన ఇతర చర్యలను గైకొనాలి"

పైచెప్పిన తీర్మానాలను ప్రపంచశాంతిప్రియుల మహాసభ కార్యవర్గం అమలులో పెట్టాలని మూడవ తీర్మానం పేర్కొంటున్నది.

భారతదేశంలోని శాంతిప్రియులను ఒక మండలిగా యేర్పరచాలనీ పాశ్చాత్య దేశాలలోని శాంతిప్రియులతో సహకరిస్తూ వీరు కృషిచెయ్యాలనీ చెయ్యబడిన ప్రతిపాదనపై సమావేశం మూడు గంటలసేపు చర్చించింది.

ఈ విషయమై ద్వివిధములైన అభిప్రాయాలు ప్రకటించబడినాయి.

"ఇతరులకు శాంతిసందేశాన్ని యిచ్చేముందు మనలో ప్రతి ఒక్కరము వ్యక్తిగతంగా శాంతి స్థాపనకు కృషిచెయ్యవలసి వున్నది" అని శ్రీ కిషోరిలాల్ మష్రూవాలా పేర్కొన్నారట.

పాశ్చాత్య దేశాలలోని శాంతి ప్రియులతో సహకరిస్తూ కృషిచేసేటట్టు భారతదేశంలోని శాంతిప్రియులమండలి సేవాగ్రాంలో యేర్పడవలసిందే నని మిస్టర్ రొనాల్డ్ గ్రూమ్, మిస్టర్ హోరేస్ అలెగ్జాండర్, మిస్టర్ రాల్ఫ్ రెయినాల్డ్స్ అభిప్రాయపడ్డారు.

పాశ్చాత్యదేశాలలోని శాంతిప్రియులకు ఆసియా అంతం మార్గదర్శకం కావాలనీ, ఇండియా ఈ అవకాశాన్ని వినియోగించుకొని భారతశాంతిప్రియుల మండలిని యేర్పరచాలనీ, వీరు విజ్ఞప్తి చేశారు.

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం

గుంతకల్లులో ఏర్పాట్లకు ఉపసంఘం నియామకం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తీర్మానం

విజయవాడ, జనవరి 29 —

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం గుంతకల్లులో జరపడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన నిర్ణయంవల్ల తమ సంతోషాన్ని తెలియజేస్తూ గుంతకల్లులో తగిన ఏర్పాట్లు చేయడానికి శ్రీ కడప కోటిరెడ్డిగారి అధ్యక్షతను ఆర్గనైజేషన్ కమిటీని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీవారు నియమించారు. దానికి శ్రీ రాయప్ప, శ్రీ రామిరెడ్డిగార్లు కార్యదర్శులుగా వుంటారు. ఈ కమిటీలో రాయలసీమ జిల్లాల ప్రతినిధులు అనేకమంది కో ఆప్ట్ చేసుకోబడ్డారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఆచార్య రంగా అధ్యక్షతను మొన్నను ఆంధ్ర రత్న భవనంలో జరిగింది.

శ్రీ జి. ఎ. నటేశన్ మిస్టర్ బ్రెల్వీ, డాక్టర్ పి. గురుమూర్తి ప్రభృతుల మరణానికి సంతాపం తెలియజేస్తూ ప్రథమంలో తీర్మానం జరిగింది.

ఆహారధాన్యాలు, వస్త్రాలు సేకరణ, పంపిణీ, సంకరంలో విపరీతంగా పెరిగిపోతున్న బ్లాక్ మార్కెట్, లంచగొండితనాన్ని అరికట్టాలని జయపూర్ కాంగ్రెస్‌చేసిన తీర్మానాన్ని అమలు పరచడానికి ఒక కార్యక్రమం తయారుచేయవలసిందిగా దేశభక్త కొండా వెంకటప్పయ్య, సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రి, శ్రీ వెన్నేటి సుబ్రహ్మణ్యం, శ్రీ జి. హనుమంతరావు, శ్రీ పి. కనకమ్మగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఫిబ్రవరి 15 వ తేదీలోగా వీరు తమ నివేదికను వర్కింగ్ కమిటీకి అందజేయాలని కూడా తీర్మానించారు.

ధాన్యాన్ని తక్కువ ధరకు కొంటూ ప్రభుత్వానికి కంట్రోలు ధరలకు విక్రయం అమ్ముతూ మిల్లర్లు అవలంబిస్తున్న దోపిడీ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ మరొక తీర్మానంచేశారు.

కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని హెచ్చరిక

కృష్ణా, గుంటూరు జిల్లాలలోని కొన్ని తాలూకాలలో కమ్యూనిస్టు పార్టీవారు చేస్తున్నటువంటి దురాగతాలను తీవ్రంగా ఖండిస్తూ, వీరికి గూర్చును ఏర్పరచి, కాంగ్రెస్ పేరాదరం వారికి తగిన ఆయుధాలు ఇతర టెక్నికల్ సహాయంచేసి, కమ్యూనిస్టు ప్రమాదాన్ని అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలని కూడా వీరు ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర ప్రధానులతో సర్దార్ పటేల్ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 29 —

వివిధ రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల ప్రతినిధులు నేటి సాయంత్రం ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ భవనంలో సమావేశమై దేశంలోని శాంతిభద్రతల విషయం గురించీ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం గురించీ చర్చలు జరిపారని తెలుస్తున్నది. కొంతమంది రాష్ట్ర ప్రధానులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారట.

ఆర్. ఎస్. ఎస్. విద్యార్థుల విడుదలకు బొంబాయి ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, జనవరి 29 —

బొంబాయిరాష్ట్రంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం జరిపిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని ప్రస్తుతం కారాగారవాసశిక్షను అనుభవిస్తున్న విద్యార్థులను విడుదల చెయ్యడానికి బొంబాయిప్రభుత్వం నిర్ణయించిందని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి విశ్వసనీయంగా తెలియవస్తున్నది. త్వరలోనే జరుగనున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులు హాజరుకావడానికి వీలుగా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందట.

ఇంతవరకు రాష్ట్రంలో అరెస్టుచెయ్యబడిన 10,000 మంది ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలలోను మూడువంతులమంది విద్యార్థులట.

పశ్చిమ బెంగాల్‌లో

ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను అనుసరించి, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ ప్రదర్శనలలో అరెస్టుచెయ్యబడిన విద్యార్థులను-19 సంవత్సరాలకంటె తక్కువ వయస్సు కలవారిని—తక్షణం విడుదల చెయ్యాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తరువులు చేసినట్లు తెలుస్తున్నది. అరెస్టుచెయ్యబడినవారిలో మొత్తం 300 మంది విద్యార్థులట.

సి. పి. లో

నాగపూర్, జనవరి 29 —

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సాగిస్తున్న ఉద్యమంలో అరెస్టు చెయ్యబడిన విద్యార్థులను 246 మందిని విడుదల చెయ్యవలసిందని సి. పి. ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసింది. దాదాపు 192 మంది విద్యార్థులు నిన్ననే విడుదల చెయ్యబడ్డారు.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సాగిస్తున్న ఉద్యమ సందర్భంలో శిక్షించబడిన, లేదా డిటెయిన్ చెయ్యబడిన విద్యార్థులలో ఫైనల్ పరీక్షకు చదువుతున్న వారిని తక్షణమే విడుదల చెయ్యవలసిందని డిప్యూటీ కమిషనర్ లందరికీ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం సత్యాగ్రహోద్యమాన్ని విరమించేనాటికి సి. పి. లో 5 600 మంది సత్యాగ్రహులైన ఖైదీలు, 5 699 మంది డిటెన్యూలు వున్నారని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నాడు.

ఢిల్లీలో

న్యూఢిల్లీ, జనవరి 29 —

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించిన సందర్భంలో ఢిల్లీ రాష్ట్రంలో 2 020 మంది అరెస్టుచెయ్యబడ్డారని తెలుస్తున్నది. వీరిలో 1,535 మందికి శిక్షవిధించబడింది. క్షమాపణ చెప్పుకొన్న మీదట 66 మంది విడుదల చెయ్యబడ్డారు.

అసఫ్ నగర్‌లో మత వైషమ్యాలు

హైదరాబాదు, జనవరి 29 —

అసఫ్ నగర్‌లో మత వైషమ్యాలు ఏర్పడడంతో నేటినుంచి మరి అయిదురోజులకు అసఫ్ నగర్‌లోనూ దాని సమీప ప్రాంతాలలోనూ కర్ఫ్యూ ఉత్తరువులు జారీచేయబడినవి. అయిదుగురుకన్న ఎక్కువమంది ఒకచోట చేరరాదని ఆయుధాలు వగైరాలు తీసుకొని ఎనిమిదిరోజులవరకు బజార్లవెంట నడవరాదని కూడా ఉత్తరువులు జారీచేయబడినవి. శుక్రవారంనాటి సాయంకాలం అరబ్బులకు హిందూలలో ధాన్‌కు మధ్య తగాదాలు ప్రారంభమై ముగ్గురు గాయపడ్డారని తెలుస్తున్నది. వెంటనే పోలీసులు అక్కడకువచ్చి పరిస్థితులను శాంతస్థితికి తెచ్చారు. ఉన్నతపోలీసు అధికారులు కూడా ఈ ప్రాంతాలలో పర్యటనచేశారు. కాని పరిస్థితి ఇంకా శాంతస్థితికి రాలేదు.

సోషలిస్టుపార్టీ సమావేశం

హైదరాబాదు, జనవరి 28 —

మార్చి 21 వ తేదీన ఇక్కడ జరగనున్న హైదరాబాదు సోషలిస్టుపార్టీ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్, శ్రీమతి అరుణా అసఫ్ అలీగార్లు అంగీకరించారని తెలుస్తున్నవి.

నిజాంపై ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యలను ప్రారంభించిన వెంటనే మద్రాసు ప్రభుత్వం ఆరెస్టుచేసిన హైదరాబాదు సోషలిస్టులను విడుదల చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ విషయమై సోషలిస్టు పార్టీవారు నిజాం మిలిటరీ గవర్నర్ దగ్గరకు రాయబారం వెళ్లారుకూడా.

సింగరేణి, కొత్తగూడెం, బెల్లంపల్లె బొగ్గు గనులలో పనిచేసే 30 వేలమంది కార్మికులు బోనస్‌కు సంబంధించిన తమ కోర్కెలను తీర్చని సందర్భంలో ఫిబ్రవరి 18 వ తేదీనుంచి సమ్మె చేయడానికి నిశ్చయించారు. ఈ గనులలో ప్రాంతాలలో అధికారులు 144 వ సెక్షన్ జారీచేశారు. ఆయుధాలు వగైరాలు తీసుకొని నడవరాదనికూడా నిషేధాజ్ఞలు జారీచేయబడినవి.

సింగరేణి మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ మిలిటరీ గవర్నరును కలుసుకొని పరిస్థితులను వివరంగా తెలియజేశారు.

హైదరాబాదులోని ప్రెస్ కార్మికు లందరూ ఒక రోజు సానుభూతి సమ్మె చేయడంతో పత్రికల కార్యాలయాలన్నీ మూసివేయబడినవి. సికిందరాబాదు హైదరాబాదులోని ప్రింటింగ్ ప్రెస్‌లు (100) కూడా మూసివేయబడినవి. నేటి సాయంకాలం, రేపు ఉదయంకూడా పత్రికల ప్రచురణ జరగదు.

ఆరెన్ బార్నెట్ అండ్ కంపెనీలోని ప్రెస్ వర్కర్లు బోనస్, కరువుభత్యాలు కావాలని గత జనవరి 26 వ తేదీనుంచి సమ్మెచేస్తున్నారు. వారి వట్ల సానుభూతిగాపై సమ్మె జరిగింది. సమ్మెదారులందరూ నేటిఉదయం ఊరేగింపుగా బయలుదేరి నినాదాలు చేశారు. శాంతికి భంగంలేకుండా వుండటానికిగాను తగిన పోలీసు బందోబస్తు చేయబడింది.

ముస్లిం శరణార్థులు

హైదరాబాదు, జనవరి 29 —

ఇండియన్ యూనియన్‌లోనూ, నిజాం సంస్థానంలోనూవున్న తమ స్వగృహాలకు ముస్లిం శరణార్థులు తిరిగి వెళ్ళడం ప్రారంభించారు. గత వారం రోజులలోనూ నగరంలోని శిబిరాలనుంచి పదిమూలాలుగా శరణార్థులు బయలుదేరి వెళ్ళారని ఒక అధికారికి తెలియజేశారు.

ఢిల్లీకివెళుతున్న రైలుమీద మూడువందల మంది ముస్లిం శరణార్థులు నేడు ఇక్కడనుంచి బయలుదేరివెళ్లారు. యర్రగడ్డ శిబిరంలో ఇంకా 2,500 మంది ముస్లింలువున్నారు. వీరందరు కూడా వారి స్వస్థలాలకు పంపించబడతారు.

నిజాంపై పోలీసులు చర్యలు అనుసరించినప్పుడు అంతకుపూర్వం నానాబాధలు అవలంబించిన ప్రజల కష్టాలను నివారించడానికిగాను 12 లక్షల రూపాయలను సహాయంగా ఇవ్వడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. మహిళలు రాట్నాలు కూడా ఇవ్వబడుతున్నవి. తక్కావీ ఋణాలు ఇవ్వడానికి కేటాయించిన 950 లక్షల రూపాయలలోనూ 15 లక్షల రూపాయలు ఇప్పటికి పంచడం జరిగింది.

స్టేట్ కాంగ్రెస్ విభేదాలు

సర్దార్ పటేల్‌తో రెండు వర్గాలు సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 29 —

నిజాం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ బిందు, డాక్టర్ మేల్కోటే, మిర్ షరీఫ్ ప్రభృతులు నేడు సర్దార్ పటేల్‌ను కలుసుకొని సంప్రతింపులు జరిపారు. పోటీ కాంగ్రెస్ ప్రతినిధులు (శ్రీ జనార్దనరావు దేశాయ్, శ్రీ కాశీనాథరావ్ వైద్య ప్రభృతులు) కూడా నేడు సర్దార్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

ఇంత ఒకటి రెండు రోజులలో ఈ రెండు వర్గాలవారి [illegible] సర్దార్ పటేల్ ఏమ్స్ ఉపన్యాసము [illegible] నున్నది.

కాశ్మీర్ సంస్థానంలో ఇండియా-పాకిస్థాన్ సేనల ఉనికి

ఉభయరాజ్య సేనానులమధ్య సంప్రతింపులు

శ్రీనగర్, జనవరి 29 —

కాశ్మీర్ రణరంగంలో ఇండియా సేనాని మేజర్ జనరల్ తిమ్మయ్య, పాకిస్థాన్ సేనాని మేజర్ జనరల్ నజీర్ అహమ్మద్ ఇద్దరూ ఊరికి అవతల 12 మైళ్ళ దూరంలో పాకిస్థాన్ ఆక్రమిత ప్రాంతంలోవున్న ఉచిసైన్ గ్రామంలో, ఇంతవరకు మాదుగా ఉపయోగపడిన ఒక చిన్న కుటీరంలో నిన్న కలుసుకొని ఇండియా పాకిస్థాన్ సేనల ఉనికినిగురించి ఇతర వివరాలను చర్చించడం, కాశ్మీర్‌లో యుద్ధవిరమణ తరువాత ఏర్పడిన సైనికపరిస్థితిలో గమనార్హమైన విశేషమని ఇండియా యునైటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఉభయదేశాల సేనానులమధ్య జరిగిన చర్చల వివరాలను పేర్కొంటూ ఆ విలేఖరి ఇంకా ఇలా వ్రాశాడు:

"తమ తమ ప్రభుత్వాల ఆమోదంకోసం పంపడానికి, ఉభయులు అంగీకరించిన సిఫారసులు పొందుపరుపబడివున్న పత్రాలపై ఉభయసేనానులు సంతకాలు చేశారు."

జనరల్ తిమ్మయ్య, మేజర్ రైందర్ సింగ్, మేజర్ బాజ్వా, మేజర్ సేన్‌గుప్తాలతోసహా ఉచిసైన్‌కు వెళ్లినప్పుడు జనరల్ నజీర్ అహమ్మద్ మేజర్ ఇషాక్ మహమ్మద్ ప్రభృతి ఇతర ఉద్యోగులు వారికి స్వాగతమిచ్చారు.

జనరల్ తిమ్మయ్య జనరల్ నజీర్‌అహమ్మద్ ఇద్దరూ దేశవిభజన జరిగిన వెంటనే ఏర్పరచబడిన సంయుక్త పరిహద్దు సైన్యంలో కొంతకాలంపాటు కలిసి పనిచేశారు. ఆ పరిహద్దు సైన్యం రద్దుచేయబడిన తరువాత వారు ఉభయులూ కలుసుకోవడం ఇదే మొదటిసారి జనరల్ తిమ్మయ్య, జనరల్ నజీర్ అహమ్మద్‌కు ఫలములను 10 డబ్బాల సిగరెట్లను బహూకరించారు.

ఈ సేనానుల ఇద్దరి సమావేశం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై, 80 నిముషాలసేపు జరిగింది. ఈ సమావేశానంతరం వారిద్దరూ కలాలు మార్చుకొని ఆయా పత్రాలపై సంతకాలు చేశారు.

ఉరీ రంగంలో ఇండియా ఆక్రమిత ప్రాంతంలోనికి యుద్ధ విరమణ తరువాత తొలిసారిగా ప్రవేశిస్తున్నప్పుడు పాకిస్థాన్ సేనాని మేజర్ ఖాన్ పట్టుకువచ్చిన శ్వేతపతాకంపై ఇండియా, పాకిస్థాన్ సేనానులు, ఇతర సైనికోద్యోగులు సంతకాలు చేశారు.

దాకోతి రంగంలో ఇండియా, పాకిస్థాన్ సేనానులమధ్య టెలిఫోన్ సంబంధాలు ఏర్పరచబడినవి. ఉభయులకు ముఖ్యమైన అంశాలను గురించి మన సేనాని చర్చించడానికి వీలుగా ఇండియా సిగ్నల్స్ దళంవారు గురువారంనాడు తీగలు వేశారు.

అబ్దుల్లా ప్రభుత్వం సాధించిన విజయాలు

కాశ్మీర్ ఉపప్రధాని గులాం మహమ్మద్ బక్షీ వివరణ

శ్రీనగర్, జనవరి 28 —

జమ్ము కాశ్మీర్ ఉపప్రధాని మిస్టర్ గులాం మహమ్మద్ బక్షీ నిన్న ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ, షేక్ అబ్దుల్లా దీరోదాత్త నాయకత్వంవల్లనే కాశ్మీరీలు శత్రువుల దుష్ప్రయత్నాలను జయప్రదంగా అరికట్టగలిగారని అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"మేము పదవులను స్వీకరించినప్పుడు సంస్థానంలో ప్రతిచోట గందరగోళ పరిస్థితి ఏర్పడి వున్నది.

శత్రువు సంస్థానంలో ఇంచుమించు మూడవభాగాన్ని ఆక్రమించుకొని శ్రీనగర్ కేసి పురోగమిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులలో ఇతరులు మరెవ్వరైనా అయితే నిరుత్సాహపడిపోయ్యేవారే కావి, మన ప్రియతమ నాయకుడు, మనందరికి ధైర్య వచనాలు చెప్పి మనలో నవోత్సాహాన్ని రేకెత్తించాడు. దాని ఫలితంగా శత్రువు స్వగతమై పోయినా దేశంలో చాలాభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోగలిగాము. పరిస్థితులు ఇప్పుడు మామూలు స్థితికి వస్తున్నవి."

గత సంవత్సరంలో కాశ్మీర్ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి విశేషాలను సింహావలోకనం చేస్తూ, కాశ్మీర్ లందరు గర్వించదగినది. పది వేలమంది యువకులకు సైనిక శిక్షణ గరపుతూ జాతీయ సైన్యాన్ని ఏర్పరచడం ప్రధానాంశమని మిస్టర్ గులాం మహమ్మద్ బక్షీ అన్నాడు.

ఇండియా సైన్యం తోడ్పాటుతో సంస్థానంలో మామూలు ప్రాంతాలకు సైతం జమ్ము కాశ్మీర్ [illegible] కొత్తరోడ్లను నిర్మించగలిగిందని ఇదివరకు నిరుపయోగపడిన వానికంటె 1948 సంవత్సరంలో దాదాపు [illegible] సంస్థానంలోనికి దిగుమతి చెయ్యబడినవని మిస్టర్ బక్షీ వివరించాడు.

పంపవలసిన [illegible]

భోపాల్ ఉద్యమం

ముగించబడిన సూచనలు

భోపాల్, జనవరి 29 —

గత మూడువారాలుగా జరుగుతున్న భోపాల్ విలీకరణోద్యమం దాదాపు విరమించబడిన సూచనలు కనిపిస్తున్నవి. ఈ ఉద్యమ సందర్భంలో అరెస్టు అయిన కాంగ్రెసు వాదుల విడుదల తథ్యమని తెలుస్తున్నది.

ఢిల్లీ సమావేశానికి మధ్యభారత్ ప్రతినిధులు

గ్వాలియర్, జనవరి 29 —

రాష్ట్రపతి సమావేశపరుస్తున్న మధ్యభారత్-భోపాల్ కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొని, మధ్యభారత్ కాంగ్రెస్ అభిప్రాయాలను తెలియజేయడానికి నలుగురు సభ్యులతో ఒక ప్రతినిధివర్గాన్ని పంపించాలని, దాని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

ఈ ప్రతినిధులలో అధ్యక్షుడు శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ, కోశాధికారి శ్రీ కన్నయలాల్ ఖాదీవాలా, వర్కింగ్‌కమిటీ సభ్యుడు శ్రీ రాంసహాయ్, శ్రీ మనోహర్‌సింగ్ మెహతా ప్రభృతులువున్నారు

భోపాల్ పరిస్థితులను పరిశీలించిన ఉపసంఘం వారు అందజేసిన నివేదికను మధ్య భారత్ వర్కింగ్ కమిటీవారు ఆమోదించారు. భోపాల్ కాంగ్రెస్ కమిటీని ఎందుచేత సూపర్‌సీడ్ చేయరాదో తెలియజేయవలసిందని రెండువారాల కాలవ్యవధినిస్తూ నోటీసు జారీచేయడానికి కూడా తీర్మానించారు.

సి. పి. ప్రధాని ప్రయాణం

నాగపూర్, జనవరి 29 —

సి. పి. ప్రధాని పండిట్ రవిశంకర శుక్లా నేటి ఉదయం విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెళ్ళాడు. భోపాల్ భవిష్యత్తును గురించి, సి. పి. భోపాల్ పరిహద్దులలో వారు సాగిస్తున్న విలీకరణోద్యమాన్ని గురించి శ్రీ వి. పి. మీనన్ భోపాల్ నవాబుతో జరిపిన సంభాషణల దృష్ట్యా, సంస్థానాలశాఖవారితో సంప్రతింపులు జరపడానికి పండిట్ శుక్లా ఢిల్లీవెళ్ళినట్టు అధికారవర్గాల వారి ద్వారా తెలుస్తున్నది.

ఇండియాలో పెన్సిలిన్ ఉత్పత్తి

బొంబాయి, జనవరి 29 —

పెన్సిలిన్‌ను ఉత్పత్తిచేసే నిమిత్తం బొంబాయిలో ఒక ఫ్యాక్టరీని నెలకొల్పే విషయమై ఇండియా ప్రభుత్వానికి సలహా నిచ్చే నిమిత్తం స్టాక్ హోంనుంచి ముగ్గురు స్వీడిష్ ప్రవీణులు నేటి ఉదయం లండన్‌నుంచి యిక్కడకు చేరుకున్నారు. వీరు యిక్కడనుంచి న్యూఢిల్లీకి ప్రయాణమై వెళ్తారు.

మద్రాసు, జనవరి 28 —

ఈయేడాది వర్షాభావంమూలానసీటికరువుఏర్పడకుండా నివారించడానికిగాను కార్పొరేషన్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొంటున్నారు. ఇదివరకు చెన్నపురి పౌరుల వినియోగార్థం రోజుకు 2,20,00,000 గాలన్ల నీరు సరఫరాచేయబడేది. ఇప్పుడది 1,76 00,000 గాలన్లకు తగ్గించబడింది. వచ్చే నెలనుంచి 1,60,00,000 గాలన్లకు తగ్గించబడుతుంది.

నిర్మించాలన్న కలను సార్థకంచేయడానికి మన స్ఫూర్తిగా పాటుపడవలసిందని, జాతీయ మహాసభ కార్యక్రమంతో, తమ నాయకుడు షేక్ అబ్దుల్లాతో పరిపూర్ణ విశ్వాస ముంచవలసిందని వారందరికి విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ ప్రధానికి ఇండియా ముస్లిముల తోడ్పాటు

జమ్ము, జనవరి 29 —

జమ్ము కాశ్మీర్ సంస్థానంలో జాతీయ సిద్ధాంతాన్ని ఖండించి, కులమత తత్వాన్ని రూపుమాపడానికి ప్రధానిషేక్ అబ్దుల్లా జరుపుతున్న కృషికి అంగబలమూ, అర్థబలమూ ఇచ్చి మన స్ఫూర్తిగా తోడ్పడగలమని ఇండియాలో ముస్లిం నాయకులందరూ షేక్ అబ్దుల్లాకు వాగ్దానంచేశారు ఈ సందర్భంలో ప్రకాశిభిప్రాయాన్ని సమీకరించడంకోసం ఇండియాలో ఒక అఖిలభారత ముస్లిం సంఘం ఒకటి ఏర్పరచబడింది. ఈ సందర్భంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పరచడంకోసం, ఆ ముస్లిం సమితి సమావేశానికి హాజరుకావలసిందని ఈ సంఘ నిర్వాహకులు కాశ్మీర్ ప్రధాని అబ్దుల్లాను ఆహ్వానించారు. కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఈ సందర్భంలో ముస్లింనాయకు లందరితో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

అయిదుమాసాలనుంచి ముస్లిం విద్యార్థి పరిషత్తు [illegible] ఉపయోగించుకో [illegible] షేక్ అబ్దుల్లాను [illegible] కాశ్మీర్ సంస్థానం ఇండియా [illegible] ముస్లిం నాయకులెల్ల [illegible] ముస్లిములను ఎంతో ఉత్సాహంగా పరిశీలించగలరని కాశ్మీర్ ముస్లిం [illegible] ప్రయత్నించగలరని తెలుస్తున్నది.

విరాళాలకు వినతి

ప్రపంచశాంతి సంస్థాపనపట్ల శ్రద్ధాసక్తులుకల భారతీయులందరు విరివిగా విరాళాలివ్వాలని వినతిచేస్తూ, సమావేశం ఒక ప్రకటనచేసింది

ఈ ప్రకటనలో ఇలా వున్నది,

"శాంతి ప్రియులమహాసభకు రావలసిందని ఆహ్వానాలు పంపించేభారతదేశమే, ప్రతినిధుల ఖర్చులను పూర్తిగా భరించాలనిగాంధిమహాత్ముడు కాంక్షించాడు."

పెక్కువిదేశాలనుంచి వచ్చే ప్రతినిధుల ఖర్చులను ఆ దేశాలే భరించనున్నప్పటికీ, తక్కినవారి ఖర్చులకు, శాంతినికేతనంలో మహాసభను జరపడానికి 2 1/2 లక్షల రూపాయలు అవసరమౌతవి. భారతీయులు ఈ సందర్భంలో విరివిగా విరాళాలు యివ్వగలరనే శాంతిప్రియుల సమావేశం ఆశిస్తున్నది

బి. ఎన్. రైల్వే ఉద్యోగుల సమ్మె

కలకత్తా, జనవరి 27 —

కిదర్‌పూర్‌లోని గార్డెన్ రీచ్‌వర్క్‌షాపులోవున్న బి. ఎన్. రైల్వే ఉద్యోగులు 1,000 మంది నిన్నటి నుంచి సమ్మె చేస్తున్నారు. తమ కనీసపు కోర్కెలను తీర్చాలని, పనులనుంచి తొలగించిన వారిని గురించి తిరిగి పనులలో చేర్చుకోవాలనీ, వీరు కోరుతున్నారు. ఆఫీసు ముందుమెట్లవద్ద అడ్డంగా పడుకొని పనులలో చేరదలచిన కార్మికులను ఉద్యోగులను అడ్డగిస్తున్న కొంతమంది సమ్మెదారులను పోలీసులు అరెస్టు చేశారు. వ్యతిరేక ప్రదర్శనాలుచేస్తూ నినాదాలు చేసినందుకు మరి ఎనుగురినికూడా పోలీసులు అరెస్టుచేశారు సమ్మె జరుగుతున్నప్పటికీ చాలామంది ఉద్యోగులు నేడు ఆఫీసుకు వచ్చారు.

న్యూఢిల్లీ, జనవరి 29 —

ఇటీవల జరిగిన ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో, శరణార్థుల ప్రతినిధులు [illegible] వనరుల విషయంలో [illegible] విధానాన్ని గురించి, ఉభయుల ప్రతినిధులమధ్య జరిగిన ఒడంబడిక వివరాలను ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

"మహాత్ముని విధానమే కమ్యూనిజమ్‌ను నిరోధించగలదు"

ఆచార్య రంగా వివరణ

కడప, జనవరి 28 —

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు యిక్కడ జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, భారత రాజకీయాలలో మహాత్ముడు నిర్వహించిన పాత్రను వివరిస్తూ నైతికంగా భారతీయుల స్థాయిని, ఉన్నతోన్నతస్థాయికి తీసుకువెళ్ళాడని చెప్పాడు. భారతీయులకు పిత్రుసమానుడైన బాపూజీ స్మృతిచిహ్నంగా ఆయన రచనలన్నింటిని అన్నిభాషలలోను ప్రచురించి అందరు ఆయన సందేశాన్ని తెలుసుకోడానికి వీలుకలుగచెయ్యడం అత్యవసరమని శ్రీరంగాగారు చెప్పాడు.

ఇండొనీసియాపట్ల ఇండియా చూపుతున్న శ్రద్ధనుగురించి చెబుతూ, ఆసియా మహాసభలో చెయ్యబడ్డ తీర్మానాల ప్రాముఖ్యాన్ని శ్రీ ఆచార్య రంగాగారు తెలియజేశారు. గాంధీజీ కార్య విధానాన్ని అవలంబించడంచేతనే కమ్యూనిజమ్ వ్యాప్తిని అరికట్టడం సాధ్యంకాగలదని చెప్పాడు. శ్రీ రంగాగారు తన ఉపన్యాసాన్ని ముగిస్తూ గాంధీ జాతీయ స్మారకనిధికి ఉదారంగా విరాళా లివ్వవలసిందని అభ్యర్థించాడు.

1వ పేజి తరువాయి

1వ పేజి తరువాయి

మార్గదర్శకంగా వుండగలదు. ఈ సంధిలోని ఆశయాలతో అతి సన్నిహితంగా వుండగలందులకే మెడిటరేనియన్ రాజ్యాల ఒడంబడిక, స్కాండినేవియన్ రాజ్యాల ఒడంబడిక ఉద్దేశించబడ్డాయి. అందునిమిత్తమే ఆగ్నేయ ఆసియా రాజ్యాల ఒడంబడికకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పీటినిబట్టి, ఆంగ్లో-అమెరికన్ రాజ్యాల అంతర్యం అత్యంత విస్పష్టం అవుతున్నది.

"అయితే, వివిధరాజ్యాలు కూటమిగా ఏర్పడినంతమాత్రాన సంధి చేసుకొన్నంతమాత్రాన వాటి మధ్యగల పరస్పర వైరుధ్యాలు, సంఘర్షణలు తొలగిపోతాయా?

"శాంతియుతరాజ్యాల మిత్రత్వానికై పశ్చిమ యూరపు తలవడితలంపుగా [illegible] కాదు. కాంబలంలో ఇవి అనేక తరాలనుంచి అమలవుతున్న సౌకర్యాలను కాపాడుకోడానికి వాటిలోని కాలనీస్వాతంత్ర్యాన్ని అణచివేయడానికి ఇవి మూలసూత్రంగా ఏర్పడ్డాయి

"ఈ విధంగా, బ్రిటన్, అమెరికాలు సాధ్యమైనన్ని రాజ్యాలను తమ గుప్పెటిలో పెట్టుకోడానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రయత్నిస్తున్నాయి.

"ప్రపంచరాజ్యాలను ఇవి తమ ప్రాబల్యం కిందికి తెచ్చుకోడానికై ఆర్థిక సౌకర్యాలను ఎరగా చూపిస్తున్నాయి. ప్రపంచ రాజ్యాల ఆర్థిక పరిస్థితులను చక్కబరచగలమని వాగ్దానం చేస్తున్నాయి. "మార్షల్ - విధానం" పాల్గొనని ప్రపంచ రాజ్యాలు కొత్తగా ఆర్థికమైన చిక్కులలో పడగలవు.

"మిత్రరాజ్యాల ప్రస్తావం లేకపోయినా, అభివృద్ధి చెందుతూ బ్రిటన్, అమెరికాలు ప్రపంచ రాజ్యాల్ని బెదరగొడుతున్నవి. అదే సమయంలో చిన్నరాజ్యాలపై పంతుపితమార్గాల వనుసరించి [illegible] పెడుతున్నాయి."

ప్లాస్టిక్సుపై కంట్రోల్

న్యూఢిల్లీ, జనవరి 29 —

ప్లాస్టిక్సు ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాలలో చాలాభాగాన్ని మారక ద్రవ్యం లేని ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకొనవలసి వున్నందువల్ల, ప్లాస్టిక్సు ఉత్పత్తిపైన, ఎగుమతులపైన కంట్రోల్ విధించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు వేరొక ప్రకటన చెయ్యబడింది.

బట్టల పంపిణీ

ప్రస్తుత ప్రణాళికను ప్రభుత్వం పునః పరిశీలిస్తున్నదట

బొంబాయి, జనవరి 29 —

ప్రస్తుతం అమలు జరుగుతున్న బట్టల పంపిణీ విధానాన్ని ఇండియా ప్రభుత్వం పునఃపరిశీలిస్తున్నదని ఇండియా ప్రభుత్వం పారిశ్రామికశాఖ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ తనవద్దకు రాయబారంవచ్చిన బట్టల వ్యాపారస్తులతో ప్రసంగిస్తూ వక్కాణించాడు. నూతన ప్రణాళికవల్ల వ్యాపారం లేకుండాపోయినవారికి తిరిగి స్థానం కల్పించవలసిందని రాయబారం వచ్చినవారు మంత్రికి వినతిచేశారు.

బట్టల పంపిణీకి ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలో ఈ వ్యాపారస్థులకు ఎట్టి స్థానం కల్పించవగునో సూచనలిస్తూ ఒక మెమోరాండంను అందజెయ్యవలసిందని డాక్టర్ ముఖర్జీ వారికి తెలియజేశారు. వారి సూచనలను ప్రభుత్వం ఆదరపూర్వకంగా పరిశీలించగలదని ఆయన హామీ యిచ్చాడు.

బట్టల వ్యాపారస్థులవద్ద పనిచేసే గుమాస్తాల ప్రతినిధులుకూడా నేటిఉదయం డాక్టర్ ముఖర్జీ వద్దకు రాయబారం వెళ్ళారు. వారు తెలంగాణ యాలను మంత్రినీ, బొంబాయిలోని రెండు వ్యాపారస్థుల సంఘాలను ఒక మెమోరాండంను అందజెయ్యవలసిందని తాను చెప్పాననీ, వ్యాపారస్థులు తిరిగి వ్యాపారం మొదలిడేవిషయంలో గుమాస్తాలు తిరిగి ఉద్యోగాలు లభించగలవనీ అన్నాడు.

ఇజ్రాయల్: ఎట్టకేలకు బ్రిటన్ ఆమోదం

బెల్జియం, హాలెండ్, లగ్జెంబర్గ్, న్యూజిలెండ్ ప్రభుత్వాలచే కూడా యూదీయ ప్రభుత్వం గుర్తింపు

లండన్, జనవరి 29—

బ్రిటన్, బెల్జియం, హాలెండ్, న్యూజీలెండ్, లగ్జెంబర్గ్ ప్రభుత్వాలు నేడు యూదురాజ్యమైన ఇజ్రాయల్‌ను గుర్తించడానికి నిశ్చయించినవి. దీనితో కొత్త యూదురాజ్యాన్ని గుర్తించిన రాజ్యాల సంఖ్య 31 అవుతున్నది.

ఉభయ రాజ్యాలమధ్య రాయబారుల మార్పు విషయమై త్వరలోనే ఏర్పాట్లు జరగగలవని బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్నదని ఒక విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నారు.

పరిహద్దుల నిర్ణయం జరిగినపిదప ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని చట్టబద్ధమైన (డిజూర్) ప్రభుత్వంగా బ్రిటన్ గుర్తించగలదని, అంతవరకు దాని అధికారాన్ని మాత్రమే (డిఫాక్టో) గుర్తించ నిశ్చయించిందని ఇతడు అన్నాడు.

ఇదివరలో పాలస్తీనాపై బ్రిటన్ 25 ఏళ్ళపాటు మాండేటరి అధికారాన్ని నిర్వహించి వున్నందున ఉభయ ప్రభుత్వాలు సంప్రతించి పరిష్కరించుకోవలసిన సమస్యలు అనేకం వున్నవని, అవి పరిష్కారమైన వెనుకనే ఇజ్రాయిల్ రాజ్యం పరిహద్దులను ఆమోదిస్తుందని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

మాండేటరి అధికారాల పరంగా తమకుగల బాధ్యతలను బ్రిటన్ ఇంకా ఎవరికీ అప్పగించి వేయలేదని, 1948 మే నెలలో మాండేటరి అధికారి సమాప్తికి పూర్వం పాలస్తీనా ప్రభుత్వం కొన్ని సౌకర్యాలను ఇచ్చినదని, మాండేట్ ముగింపుతో పాలస్తీనా ప్రభుత్వాన్ని రద్దు చెయ్యడం ఫలితంగా ఆర్థిక సమస్యలు కొన్ని ఉత్పన్నమైనవనీ వీటి నన్నిటిని గురించి చర్చజరగాలని ఈ ప్రతినిధి అన్నాడు.

బ్రిటిష్ రాయబారి నియామకం

ఇజ్రాయల్‌లోని తన రాయబారిని నియమించే సందర్భాన బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని పేర్లు సూచించిందని, ఆ పేర్ల విషయంలో తన సమ్మతిని యూదు అధికారులు తెలిపేవరకు, రాయబారిగా ఎవరిని నియమించేది ప్రకటించవదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

హైఫాలో ఇప్పుడు బ్రిటిష్‌కాన్సల్ జనరల్‌గా వున్న మిస్టర్ సైరిల్ మారియోట్ ఇజ్రాయిల్‌కు మొదటి బ్రిటిష్ రాయబారిగా వెళ్ళగలడా అన్న ప్రశ్నకే ఈ ప్రతినిధి ఇలా జవాబు చెప్పాడు.

ఇజ్రాయల్‌ను బ్రిటన్ గుర్తించినందున, యునైటెడ్ స్టేట్స్ ట్రాన్స్‌జోర్డాన్‌ను గుర్తించగలదంటూ వ్యాపించిన వార్తలపై తాను వ్యాఖ్యానించలేనని ఇతడు అన్నాడు.

నార్వే, స్వీడన్, డెన్మార్క్, ఐస్‌లెండ్‌లు కూడా త్వరలోనే ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించగోరుతున్నవని ఆస్లోనుంచి నేడు వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

ఇండియా, పాకిస్థాన్, లంక ప్రభుత్వాలు—బ్రిటన్‌తోపాటు ఇప్పుడే ఇజ్రాయల్‌ను గుర్తించరాదని నిర్ణయించుకున్నాయి. తమ వైఖరిని బ్రిటన్‌కు, ఈ నిర్ణయం చెయ్యడానికిముందే తెలియజేశాయి.

ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి డాక్టర్ ఈవాట్ నేడు కాన్‌బెరాలో ఒక ప్రకటనచేస్తూ, తాము "పిజూర్" ప్రభుత్వంగానే గుర్తిదామనీ, ఇజ్రాయల్‌లోని ఆస్ట్రేలియన్ ప్రతినిధికి రాయబారి హోదాయే వుండగలదనీ అన్నారు.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంకోసం ఇజ్రాయిల్ పెట్టుకొన్న దరఖాస్తును తాము బలపరుస్తామనికూడా డాక్టర్ ఇవాట్ అన్నాడు.

బ్రిటిష్ విధానానికి ఘోర పరాజయం

యూదు అధికారవర్గాల సూచన

టెల్‌వీవ్, జనవరి 29—

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించడం పాలస్తీనా విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తూవచ్చిన విధానానికి ఘోర పరాజయమని ఇక్కడి యూదు అధికారవర్గాలవారు నేడు అన్నారు.

"ఇది పాలస్తీనా విధానానికి పతనం అని యూదు విదేశాంగమంత్రి మోషెషెర్టాక్ అన్నాడు.

ఈ నిర్ణయం యూదు ఈజిప్షియన్ చర్చల సఫలితానికే దారితీయగలదనే తాను ఆశిస్తున్నానని కూడా మోషె షెర్టాక్ అన్నాడు.

బ్రిటన్ నిర్ణయాన్ని గురించి వారంరోజులుగా జోర్డనభర్తనలు జరుగుతున్నప్పటికీ, ఈ నిర్ణయం అరబ్‌రాజ్యాలకు విభ్రాంతిని ఘటించగలదని లండన్‌లోని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

ఇండియా నిర్ణయంపై లాస్కి వ్యాఖ్య

ఇజ్రాయల్‌ను ప్రస్తుతంలో గుర్తించకుండా వుండడానికి ఇండియా చేసుకొన్న నిర్ణయంపై ప్రొఫెసర్ హెరాల్డ్ జె లాస్కి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నాడు.

"ఇదినాకు చాల సంతాపాన్ని కలిగిస్తున్నది. ఈ సమస్యలోని న్యాయాన్నిగాక, పాకిస్థాన్ నిర్ణయాన్నే పండిట్ నెహ్రూ తన దృష్టిలో పెట్టుకొన్నట్లు తోస్తుంది."

రోడ్సు దీవిలో రాజీ చర్చలు

ఉభయపక్షాలతోను బంచ్ సమాలోచన

రోడ్సు, జనవరి 30—

పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంచ్ నిన్న ఈజిప్టు ప్రతినిధులతోను, యూదు ప్రతినిధులతోను వేరు వేరుగా సంభాషించాడు.

సైన్యాల తగ్గింపును గురించి ఉపసంహరణను గురించి ఉభయపక్షాల ప్రతినిధుల మధ్య సంభాషణలు తెగడంలేదని విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

పాలుజాకు కాన్వాయ్

నెగెవ్ రంగంలోని పాలుజాదగ్గర చిక్కుబడిన ఈజిప్షియన్ సైనికులకు ఒకవారం రోజులకు చాలే ఆహారంతో కాన్వాయిలు వెళ్ళినవని డాక్టర్ బంచ్ నేడు భద్రతాసంఘానికి తెలియజేశాడు.

ఆస్ట్రేలియా తలబిరుసు

ఇండొనీసియన్ స్త్రీపై దేశబహిష్కారాజ్ఞ

మెల్‌బోర్న్, జనవరి 28—

గత యుద్ధంలో భర్తను కోల్పోయిన ఒక ఆస్ట్రేలియన్ పౌరుని పెళ్ళిచేసుకొన్న ఒక ఇండొనీసియన్ స్త్రీని తన ఎనమండుగురు బిడ్డలతో ఫిబ్రవరి 28 వ తేదీ అర్ధరాత్రిలోపుగా ఆస్ట్రేలియా నుంచి వెళ్ళిపోవలసిందని ఆస్ట్రేలియన్ ప్రభుత్వ వలస శాఖ మంత్రి ఆర్థర్ కాల్వెల్ నేడు ఉత్తరువు చేశాడు.

పెళ్లికిముందే వీరిని తాము హెచ్చరించామనీ, ఇమిగ్రేషన్ చట్టం నిబంధనలు ఒకరికొక వద్దతిని మరొకరికి ఇంకొక పద్ధతిని వుండనేరవని మిస్టర్ కాల్వెల్ అన్నాడు.

"మొన్నగాక నిన్న ఆసియారాజ్యాల సభకు వెళ్ళవచ్చి—ఇంతలోనే పొరుగు మిత్రరాజ్యంపట్ల ఇంత కఠినచర్య తీసుకొనడంలో అర్థంలేదు "అని "మెల్‌బోర్న్ సన్" వ్రాసింది.

యూరప్ సమస్యల పరిష్కారానికి కౌన్సిల్ ఏర్పాటు

అయిదు యూనియన్ రాజ్యాల సమ్మతి

లండన్, జనవరి 30—

యూరోప్‌కు ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చెయ్యడం విషయమై తాము అంగీకరించినట్లు పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ నేడు ప్రకటించింది.

పశ్చిమ యూరోప్ యూనియన్‌లో సభ్యత్వం గల అయిదు రాజ్యాలు లండన్‌లో రెండురోజుల పాటు చర్చలు జరిపిన పిదప నిన్నరాత్రి వెలువరించిన ప్రకటనలలో యూరోప్ కౌన్సిల్‌లో ప్రయివేటుగా అయిదురాజ్యాల మంత్రులుగల ఒక కమిటీ, బహిరంగంగా ఒక సలహాసంఘం వుండగలవనిఅన్నది.

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించదగు సమయమానన్నమైనట్లు బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం, లగ్జెంబర్గ్‌లు గుర్తించినవని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

తమ తమ ప్రభుత్వాలకు సంజాయిషీ చెప్పగల మంత్రులతో ఒక శాశ్వత సంఘాన్ని ఏర్పాటు చెయ్యడమే ఈ కౌన్సిల్ లక్ష్యమని, ఇటువంటి కమిటీ అవసరమైనట్లు బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ మూడునెలల క్రితమే సూచించాడనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

చాంగ్‌కై-షెక్ నిర్బంధం

చైనా శాంతి సంభాషణలకు ముందే జరిగితీరాలని కమ్యూనిస్టుల షరతు

కొమింగ్‌టాంగ్ పార్టీ నాయకులను మరికొందరిని కూడా పట్టియివ్వాలని వివరణ

షాంగ్‌హై, జనవరి 29—

చైనీస్ ప్రభుత్వంతో శాంతి సంభాషణలను ప్రారంభించడానికి ముందు మాజీ అధ్యక్షుడు జనరలిజ్మో చాంగ్‌కై—షేక్‌ను, ఇతర కొమింగ్‌టాంగ్ నాయకులను, ఇప్పుడు చైనాలో వున్న మాజీ జాపనీస్ సేనాని లెఫ్టినెంట్ జనరల్ యసనుగీ ఓకమురాను అరెస్టు చెయ్యవలెనని చైనీస్ కమ్యూనిస్టులు షరతు పెట్టారు.

ఈ షరతులను కమ్యూనిస్టులు పెపీ రేడియోలో బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ, తాము దక్షిణచైనాపై సాగించదగు దండయాత్రలను ప్రతిఘటించడానికి జనరలిజ్మో చాంగ్‌కై-షేకు స్వయంగా సన్నాహాలు చేస్తున్నాడనీ, ప్రభుత్వం చేస్తున్న శాంతి ప్రతిపాదనలు కేవలం కొంత వ్యవధిని సంపాదించుకొనడంకోసమే అనీ ఆరోపించారు.

ఈ షరతులకు వెన్వెంటనే సమాధాన మీయవలసినదిగా కమ్యూనిస్టులు కోరడంవల్ల చైనా శాంతి సాధక సంఘం అనధికారంగా పంపిస్తున్న ప్రతినిధులు తమ పీపింగ్ ప్రయాణాన్ని రేపటికి వాయిదావేశారు.

ఈ రాయబారవర్గంలో ఏడుగురు అధ్యాపకులు ముగ్గురు పత్రికా విలేఖరులు వున్నారు. వీరు దశసూత్రాత్మకమైన ఒక ప్రణాళికను ప్రతిపాదించ నుద్దేశించారు.

తక్షణం యుద్ధం విరమించాలని, దుష్ప్రచారాన్ని నిలిపివేయాలనీ, శాంతి పరిష్కారాన్ని సాధించడానికి ఒక రాజకీయ సలహా సంఘ సమావేశాన్ని జరపాలనీ వీరు తమ పథకంలో సూచించారు.

జనరల్ ఓకమురాను ఇటీవలనే షాంగ్‌హై సైనిక న్యాయస్థానం విడుదల చేసిందనీ, అతనిని తాము కోరినప్పుడు, కోరినచోట వశపరచవలసి వుంటుందనీ కమ్యూనిస్టులు అన్నారు.

నాన్‌కింగ్‌లోని ప్రభుత్వాధికారులు తక్షణం ఈ క్రింద పేర్కొన్న కొమింగ్‌టాంగ్ నాయకులను అరెస్టు చెయ్యవలసిందని కోరారు.

మాజీ ప్రధాని డాక్టర్ టి. వి. సూంగ్, ఫార్మోజాగవర్నర్ జనరల్ చెంగ్: మాజీ రక్షణమంత్రి జనరల్ హోయింగ్‌చిన్, సైనిక శాఖాధిపతి జనరల్ కు చుటుంగ్, కొమింగ్ టాంగ్ పక్షంలోని తీవ్రవాదులు చెన్ లి-ఫు: చెన్ కువో ఫు: పోర్ట్ పోలియో లేనిమంత్రి చు-చియాహ్వా: మాజీ విదేశాంగ మంత్రి డాక్టర్ వాంగ్‌షిష్ చీ: షాంగ్‌హై మేయర్ కె. సి. ఉ; చైనీస్ యువాన్ (కౌన్సిల్) అధ్యక్షుడు తై చువాంగ్, హిసీన్: నాన్‌కింగ్ షాంగ్‌హై రంగంలోని ప్రభుత్వసేనాని జనరల్ తాంగ్ ఎన్-పో: చైనీస్ వైమానిక దళాధిపతి జనరల్ చౌటిసి-శావ్; వైమానిక ఉపదళాధిపతి జనరల్ వాంగ్ సు-మన్: నౌకాదళాధిపతి అడ్మిరల్ క్వియాంగ్-చింగ్.

డాక్టర్ సూంగ్ ఒక పక్షం రోజులలో అమెరికాకుపయనమై వెళ్ళిపోనున్నాడని హాంగ్‌కాంగ్ నుంచి వచ్చిన ఒక వర్తమానం తెలుపుతున్నది.

శాంతి రాయబారాలు విఫలమైపోయే పక్షంలో మదాం చాంగ్‌కై-షేక్‌తోపాటు డాక్టర్ సూంగ్ కూడా అమెరికా సహాయాన్ని కోరగలడని అనుకొంటున్నారు.

డాక్టర్ సూంగ్ ఏజంట్లు మార్కెట్‌లో అమెరికన్ డాలరు డ్రాఫ్టులను ఆదేపనిగా కొంటున్నారని ఒక వర్గంవారు అన్నారు.

ఆయనను ఎత్తుకపోవడానికి ఇటీవల కొందరు కుట్ర పన్నినప్పటినుంచి రివర్స్‌ఏదగ్గర ఆయన భవనం అతి జాగ్రత్తగా కాపాడబడుతూవుంది.

చైనాలోని అమెరికన్ రాయబార కార్యాలయం రెండు శాఖలుగా విభాగించబడుతున్నదని, ఒక శాఖ నాన్‌కింగ్‌లోనే వుండిపోతుందని మరొకశాఖ కాంటన్‌లో ఏర్పాటు చెయ్యబడుతుందని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

చైనాలో భారతీయ విద్యార్థులు

పీపింగ్‌లోని భారతీయ విద్యార్థులందరు సురక్షితంగానే వున్నట్లు నాన్‌కింగ్‌లోని తమ రాయబారి తెలియజేశాడని ఇండియా ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ నేడు న్యూఢిల్లీలో ఒక ప్రకటన చేసింది.

టిన్‌సిన్‌కుగాక, పీపింగ్‌కు మామూలుగా తంతి వార్తలు పంపవచ్చునని చైనీస్ ప్రభుత్వ రేడియో శాఖాధికారులు ప్రకటించారు.

ఆసియాలో కమ్యూనిజం నిరోధమార్గం

చాంగ్‌కు పూర్తిగా తోడ్పడడమే నట

జనరల్ చెనాల్ట్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 29—

గత యుద్ధకాలంలో ఫ్లయింగ్ టైగర్స్ విమాన దళాధిపతిగా ప్రసిద్ధిపొందిన మేజర్ జనరల్ క్లెయిల్ చెనాల్ట్ నేడు చైనా విషయంలో అమెరికా అనుసరిస్తున్న విధానం ద్వితీయ ప్రపంచ యుద్ధానికి నిమిత్తమాత్రమైన పరిస్థితులనే తెచ్చిపెడుతున్నదన్నాడు.

ఆసియాలో తాను గడపిన 10 సంవత్సరాల అనుభవాల గ్రంథానికి ఉపోద్ఘాతంవ్రాస్తూ ఆసియానంతటినీ కమ్యూనిస్టులు జయించకుండా జనరలిజ్మో చాంగ్‌కై-షేక్‌కు అమెరికా సంపూర్ణ సహాయం చెయ్యాలన్నాడు.

కమ్యూనిస్టుల విజయం ఆసియాలో అశాంతి ఆందోళనలకు దారితీయగలదనీ, కమ్యూనిస్టుల ఆశ్రయాలు సైబీరియానుంచి సైగాన్ వరకు వ్యాపించగలవనీ అన్నాడు.

అప్పుడు తృతీయ ప్రపంచమహా సంగ్రామానికి తగిన స్థితిగతు లేర్పడగల వన్నాడు.

కమ్యూనిస్టులదగ్గర పది సంవత్సరాలపాటు యుద్ధం సాగించదగు ఆయుధాలు కలవన్నాడు.

యూరప్‌లో రష్యా చేస్తున్న ఆర్భాటం—ఆసియాలో పేకరించుకొంటున్న శక్తి సంపదల నుంచి, ఆశ్రయాల నుంచి ప్రపంచం దృష్టిని మళ్ళించడానికే అని జనరల్ చెనాల్ట్ అన్నాడు.

లక్షదీవులలో పాకిస్థాన్ పక్షాన ప్రచారం

పోలీసు దళాన్ని పంపడానికి మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

కాలికట్, జనవరి 29—

మలబార్ సముద్రతీరానికి 230 మైళ్ల దూరంలో అరేబియన్ సముద్రమందున్న లక్షదీవులలో పాకిస్థాన్ పక్షాన ప్రచారంజరుగుతున్నదని ఇటీవల వార్తలు చేరినందువల్ల, పోలీసుదళ మొకదానిని ఆదీవులకు పంపించడానికి మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్టు తెలుస్తున్నది. ఈపోలీసు దళంలో మలబార్ స్పెషల్ పోలీసులు కూడా వుండగలరట.

త్వరలోనే ఈ పోలీసుదళం లక్షదీవులకు బయలుదేరగలదనీ, కాలికట్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఈ దళంవెంట వెళ్ళగలడనీ తెలుస్తున్నది.

ఈ దీవులలో దాదాపు 4000 మంది ముస్లిములు నివసిస్తున్నారు. ఇంతవరకు ఇవి మినహాయింపు ప్రాంతాలుగా పరిగణించబడుతున్నవి. అతిపురాతనమైన పరిపాలనా విధానాలు యిక్కడ అమలులో వున్నవి.

ఆమీన్ వంశీయులే యిక్కడ పాలకులు. వోటర్ల జాబితాలను తయారు చెయ్యవలసిందని ఇటీవలనే ఉత్తరువులు జారీ చెయ్యబడినాయి. వోటర్ల జాబితాలను తయారు చెయ్యడం లక్షదీవుల చరిత్రలో ఇదే మొదటిసారి.

అఖిలభారత మహిళామండలి గ్వాలియర్‌సభ సమాప్తి

ఆర్థికాభివృద్ధికి అనేక సూచనలు

గ్వాలియర్, జనవరి 30—

దేశంలో మహిళా ఉద్యమానికి, ఆర్థిక రాజకీయ పరిస్థితులకు సంబంధించిన ముప్పై తీర్మానాలను ఆమోదించిన తరువాత అఖిలభారత మహిళామండలి 21 వ వార్షిక సమావేశం నిన్న మధ్యాహ్నం ముగిసింది.

నిన్న ఉదయం ఇక్కడ ప్రారంభమైన సమావేశంలో దేశంలో ఆర్థిక పరిస్థితిపై ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఈ తీర్మానాన్ని శ్రీమతి శాంతాముఖర్జీ (బొంబాయి) ప్రతిపాదించగా, మిస్ తారాహూతంగాడీ బలపరచింది.

ఆ తీర్మానంలో ఇలా వున్నది:

"నిత్యజీవితావసర వస్తువులకు కొరత ఏర్పడడం, ధరలు నిరంతరాయంగా పెరుగుతూ వుండడంచేత ఆదాయం చాలకపోవడంచేత దేశ ఆర్థికవ్యవస్థ నానాటికి శిథిలమైపోతూవుండడంవల్ల ఏర్పడినపరిస్థితినిచూచి ఈ సభవారు ఆందోళన చెందుతున్నారు. గత ప్రపంచ మహాయుద్ధంతో ప్రారంభమైన ఈ ఇన్‌ఫ్లేషన్ నానాటికి విషమ స్వరూపం దాలుస్తున్నది. సత్వరమే తగుచర్యలు తీసుకొని దానిని అరికట్టకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా శిథిలమై పోగలదని ఈ సభవారు హెచ్చరించుచున్నారు.

ఆర్థిక కల్లోలం ఏర్పడకుండా ఇండియా సత్వరమే తగు చర్యలు తీసుకోవలెనని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

(1) "భూమిని దున్ని పంట పండించే రైతుకు న్యాయమైన సౌకర్యాలు కలిగించగలమనే హామీతో, శాస్త్రీయ పద్ధతుల నుపయోగించి ఎక్కువగా పండించడానికి అవకాశాలు కలిగిస్తూ వ్యవసాయ సంస్కరణలను సమగ్రంగా అమలు జరపాలని, (2) కార్మికులకు సాంఘిక భీమా వగైరా సర్వ సౌకర్యాలు కలిగించగలమనే హామీతో నిరుద్యోగ సమస్యను రూపుమాపడం కోసం దేశంలో పెద్ద పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను పూర్తిగా అభివృద్ధి చెయ్యడానికి ఒక సమగ్రమైన ప్రణాళికను అనులు జరుపవలసివున్నదని, (3) దేశంలో బ్లాక్‌మార్కెటుదార్లను, దొంగలాభాలు తీసుకునే వారిని నిర్దాక్షిణ్యంగా శిక్షించడానికి పూనుకొనవలసిందని ఈ సభవారు ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ తీర్మానానికి మూడు సవరణలు ప్రతిపాదించబడినవి. కాని, ఓటుకు పెట్టగా సవరణలు వీగిపోయి, అసలు తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

వ్యవసాయ సంస్కరణల కమిటీ

వివిధరాష్ట్రాలలో పర్యటన పరిశీలన కార్యక్రమం సమాప్తం

న్యూఢిల్లీ, జనవరి 29—

రాష్ట్రపతిచే నియమింపబడిన వ్యవసాయ సంస్కరణల కమిటీ వివిధ రాష్ట్రాలలో పర్యటన నేటితో సమాప్తమైంది. ఈ నెలాఖరులోగా ఈ కమిటీవారు తిరిగి సమావేశమై వారు తయారు చేయవలసిన రిపోర్టు ప్రధాన సూత్రాలనుగురించి తాత్కాలికంగా కొన్ని నిర్ణయాలు చేస్తారని తెలుస్తున్నది.

వివిధరాష్ట్రాలలో ఈ కమిటీవారు పర్యటన చేయడానికి అయిదునెలలు పట్టింది. 50,000 మైళ్లు పర్యటన చేశారు వ్యవసాయ సమస్యలనుగురించి వివిధ రాష్ట్రాల అధికారులు, రైతుసంఘాల ప్రతినిధులు 350 మందిని కలుసుకొని వారి అభిప్రాయాలు తీసుకున్నారు. తూర్పు పంజాబులో శరణార్థుల పునరుద్ధరణ కార్యక్రమం ఇంకా పూర్తికాలేదు గనక ఆ రాష్ట్రంలో వారు పర్యటన చేయలేదు.

ఈ కమిటీ కార్యదర్శి శ్రీ కె. మైత్రా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయ సంస్కరణలు నిర్విఘ్నంగా జరపాలనీ, ఎటువంటి వ్యవసాయ కేంద్రాలను ప్రోత్సహించాలన్న రైతుల నిరక్షరాస్యత పెద్ద ఆటంకంగావున్నదనీ అన్నాడు. దానికిగాను రాజకీయ ప్రచారసులు నిరివిగా శైక్షానిక ప్రచారం చేయవలసిన అవసరం వున్నదనికూడా అన్నాడు.

ఇండొనీసియా: రిపబ్లిక్‌ను, నాయకులను డచ్‌వారు గుర్తించరట

రిపబ్లిక్ ప్రధాని హటాకు నెదర్లెండ్సు స్పష్టీకరణ

బేటవియా, జనవరి 29—

ఇండొనీసియన్ రిపబ్లిక్‌ను కొన్ని తూరాగాలతో బాటిన ప్రభుత్వంగా తాము ఇక గుర్తించబోమని డచ్ ప్రభుత్వం రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హటాకు, నిర్బంధంలోవున్న ఇతర రిపబ్లిక్ నాయకులకు తెలియజేసినట్లు నేటి రాత్రి ఇక్కడ తెలియవచ్చింది.

ఈ నిర్ణయాన్నిబట్టి రిపబ్లిక్ నాయకుల ప్రతినిధి కూడా డచ్ ప్రభుత్వం ఇప్పుడు గుర్తించదట.

తూర్పు సుముత్రాలోని నెదర్లెండ్సు హైకమీషనర్ డాక్టర్ ఎం. బ్రౌవెర్ జనవరి 10 వ తేదీని బింకా దీవిలోని రిపబ్లిక్ నాయకులకు తెలిపినట్లు బటేవియాలోని ఇండొనీసియన్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ మహమ్మద్ రుం త్రైరాజ్య మధ్యవర్తి సంఘానికి తెలియజేశాడట.

భద్రతాసంఘ తీర్మానవిజయం

ఇండొనీసియా విషయంలో భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానం జయంపొందడం మానడం డచ్‌వారు దానిని అమలు జరపడంపై ఆధారపడి వుంటుందని, రిపబ్లిక్ నాయకులతో సంప్రతించడానికి డచ్‌వారు ఇంకా అవరోధాలు కలిగిస్తున్నందున తీర్మానంపై తాను ఎట్టి వ్యాఖ్యానం చెయ్యలేనని రిపబ్లిక్ ప్రతినిధి మిస్టర్ ఎల్. ఎన్. పాలర్ అన్నారు.

ప్రజాభిప్రాయాన్ని గ్రహించడం ప్రభుత్వ కర్తవ్యం

మౌలానా అజాద్ అభిభాషణ

కలకత్తా, జనవరి 29—

ప్రస్తుతం దేశాన్ని యెదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంప్రజలు కూడా సమష్టి కృషి జరపాలని ఇండియాప్రభుత్వ విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ నేడు విజ్ఞప్తి చేశాడు.

ఢిల్లీకి వెళ్ళబోయేముందు మౌలానా అజాద్ మాట్లాడుతూ, అనధికార వర్గాలద్వారా ప్రజాభిప్రాయాన్ని ఎప్పటికప్పుడు తెలిసికొనకపోతే, ఎంత ప్రజాప్రాతినిధ్యమున్న ప్రభుత్వాలైనా తృప్తికరమైనరీతిని తమ విధులను నిర్వహించలేవని ఉద్ఘాటించాడు.

ఆహారపదార్థాలకొరత, బట్టలకొరత మున్నగు సమస్యలు నేడు యావత్ప్రపంచాన్ని యెదుర్కొంటున్నవని చెబుతూ, వాటిని పరిష్కరించడానికి కొన్నినెలలు పడుతుందనీ, ఈ సమస్యలు తక్షణమే పరిష్కారమైపోవాలని ప్రభుత్వాన్ని ప్రజలు వొత్తిడిపెట్టడం, దేశంలో కల్లోలాన్ని సృష్టించ కోరేవారి మనోరథాన్ని ఈడేర్పడమేనని మౌలానా అజాద్ ప్రజలను హెచ్చరించాడు.

శరణార్థులందరికీ బ్రతుకు తెరువు

వెంటనే చూపవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు ఢిల్లీ ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 29—

తమతమ రాష్ట్రాలలో ఎంతమంది శరణార్థులకు బ్రతుకు తెరువు చూపవలసినదీ వివరాలేమీ ముందుగా నిర్ణయించబడక పోయినప్పటికీ, ప్రస్తుతంలో తలదాచుకుంటున్న శరణార్థు లందరికి బ్రతుకు తెరువు చూపడానికి అవసరమైన ప్రణాళికలను తక్షణమే అమలు జరుపవలసిందని రాష్ట్రసంస్థాన ప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం ఆదేశం పంపినట్లు తెలుస్తున్నది.

ద్వారకానగర్ నిర్మాణం

నాగపూర్, జనవరి 29—

జబల్‌పూర్ సమీపంలో 200 మంది శరణార్థులకు వసతి కలుగచేస్తూ, 200 కుటీరాలతో ఒక కాలనీ నిర్మాణానికి ప్రణాళికను సి. పి. ప్రభుత్వంలో శరణార్థుల శాఖామంత్రి శ్రీ రామేశ్వర్ అగ్నిభోజ్ జనవరి 25 వ తేదీని ప్రారంభోత్సవం జరిపాడు.

ఈకాలనీకి సి. పి. హోం మంత్రి శ్రీ ద్వారకా ప్రసాద్ మిశ్రా పేరున "ద్వారకా నగర్" అని పేరు పెట్టబడింది.

న్యూఢిల్లీకి ఆఫ్ఘన్ వాణిజ్య ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, జనవరి 28—

ఇండియా ఆఫ్ఘనిస్తానాలమధ్య మిత్రత్వ. వాణిజ్య సంధి కుదుర్చుకోవడానికి జరుగుతున్న సంభాషణలలో పాల్గొనడానికి, ఇండియానుంచి ఆఫ్ఘనిస్థాన్‌కు ఎక్కువగా బట్టలు సరఫరాచేయడానికి గల అవకాశాలనుగురించి ఇండియా ప్రభుత్వంతో చర్చించడానికి ఆఫ్ఘన్ వాణిజ్య ప్రతినిధివర్గం ఒకటి ఆదివారం నాడు న్యూఢిల్లీకి రాగలదని తెలుస్తున్నది.

మద్రాసు, జనవరి 28—

మద్రాసు ప్రభుత్వం హరిజనోద్ధరణ శాఖ మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు ఫిబ్రవరి 1 వ తేదీ రాత్రి (బొంబాయి మెయిలులో) చెన్నపురి నుంచి ఆదోనికి బయలుదేరివెళతారు.

ఫిబ్రవరి రెండవ తేదీని ఆదోని, గుంతకల్లు కోసిగి, మూడవ తేదీని హొలగొంది, ఆలూరు సందర్శిస్తారు. ఆలూరులో జిల్లా హరిజన మహాసభను, హరిజన విద్యార్థివసతిగృహ వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు. సాయంకాలం ఆదోనికి తిరిగి వెళతారు. ఫిబ్రవరి నాలుగవ తేదీ ఉదయానికి చెన్నపురి తిరిగి వస్తారు.

ప్రేమసాధనమే గాంధిమహాత్మునికి శ్రద్ధాంజలి

రాజాజీ అభిభాషణ

అహమ్మదాబాద్, జనవరి 30—

"దైవాన్ని మనం ప్రేమ స్వరూపునిగా నే భావిద్దాము. ప్రేమసాధనలోనే ఈశ్వరసాక్షాత్కారాన్ని పొందుదాము. మనలను ఎన్నిక్లిష్ట సమస్యలు యెదుర్కొంటున్నప్పటికీ అన్నీ చక్కబడిపోతవి అని ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి రాజగోపాలాచారిగారు హరిజన్ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ పేర్కొన్నారు.

"అహింస", "శాసనోల్లంఘనోద్యమం" మున్నగు నవన్నీ విశిష్టార్థములుగల సాంకేతిక పదప్రయోగాలు అన్నీ విషయాలలోను కూడా ప్రధానమైన ప్రబోధం ఒక్కటే—ఏకైకమైన ప్రేమసాధ్య మనం తలపులు, మాటలు, చేతలు ప్రేమపూర్వకములై, పునీతం కావాలి. ప్రేమపూర్వకంగా ఏ చేత చేసినా, మహాత్మునిపట్ల శ్రద్ధాంజలిని ఘటించడమే కాగలదు" అని కూడా శ్రీ రాజగోపాలాచారిగారు అన్నారు.

ఆయన ఈ వ్యాసంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"తారాజువ్వలు గగనతలంలోకి ఎగిరిపోయి, ఒక్క వెలుగు వెలిగి అంతరానమైపోతవి ఆ వెలుగు అంతరించి పోయేవరకు ఆకాశం వైపుకు మనం చూపులు నిగుడిస్తాము. అలాగే బాపుజీకూడా తిరోహితుడై పోయారు. సరిగ్గా సంవత్సరం కిందట ఆయన ఇలాగే మనమధ్య నుంచి తిరోహితుడైపోయి విశ్వ వాస్తవికరియ డయ్యాడు. ఆ వెలుగు వెలిగిన చోటవున్న నల్లని చుక్కలను చూస్తూ మనం నిలిచిపోయాము.

1947 వ సంవత్సరాంతం సమీపిస్తున్నప్పుడు భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. కాని దురదృష్టవశాత్తు, తదనంతరం అనేక విషాద సంఘటనలు జరిగి మహాత్మునికి వేదన కలిగించాయి.

మహాత్మునితో పాటు నేను 28 సంవత్సరాలు సాహచర్యం నెరపి, ఆయనను ప్రేమించాను. ఆయనను మెచ్చుకొన్నాను. కాని, 1947 సంవత్సరాంతంలో ఆయనను నేను ప్రేమించినంతగా అంతకు మున్నెన్నడూ ప్రేమించలేదు. ఆ రోజులలో బాపూజీ కృషిచూచి నేను దిగ్భ్రమ చెందినంతగా అంతకు ముందెన్నడు వస్తుపోలేదు.

"నాతో నువ్వు ఏకీభవిస్తావా? ప్రేమసాధన తప్ప గత్యంతరం లేదనే సూత్రాన్ని అంగీకరిస్తావా?"అని ఒకరోజున ఆయన ప్రశ్నించాడు.

"అదితప్ప గత్యంతరంలేదు" అని నేను వెంటనే బదులుచెప్పాను—ఉత్సాహంగా.

"అవును. అదేనిజం."అని ఆయన అన్నాడు. ఆయన చెప్పినదానికి నే నెప్పుడు సమ్మతించినా, ఆయన ఎంతో సంతోషపడేవాడు, నేను గొప్ప చెప్పుకోవడం కాదిది.

"ఎదిరి మనపట్ల అనుకూల్యం ప్రదర్శించకపోతే, మనతో సహకరించక పోతే?"

ఈ ప్రశ్నలన్నీ అనవసరం, అసలివి ఉత్పన్నమయ్యేవే కావు.

(మిగతా 4 వ పేజీలో)

"పూర్వపురుషుడు"

గాంధీజీకి మద్రాసు ప్రధాని శ్రద్ధాంజలి

మద్రాసు, జనవరి 30—

"మనదేశంలో ఉద్భవించిన అవతారపురుషులందరిలోకి గాంధీజీ పూర్ణ అవతారుడని నా అభిప్రాయం ప్రపంచ మానవుల సముద్ధరణకు ఆయన తన జీవితంలోని ప్రతిక్షణాన్ని ఉపయోగించాడు. కనకనే ఆయన అవతారపురుషుడే కాకుండా, పూర్ణ అవతారపురుషుడు" అని మద్రాసు ప్రధాని శ్రీ రామస్వామి రెడ్డియార్ రాయపేటలోని యతిరాజ్ మహిళా కళాశాలలో జరిగిన సర్వోదయ దినోత్సవసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

గాంధీజీ నిర్వచనం ప్రకారం నిర్మాణ కార్యక్రమ సూత్రాలలో ఏ ఒక్క దానినైనా విద్యార్థినులు అవలంబించాలని విజ్ఞప్తి చేశారు.

కళాశాల విద్యార్థినులు "రామ్‌ధున్" గీతాలతో సమావేశం ప్రారంభమైంది. తరువాత ఖురాన్, బైబిల్, ఉపనిషత్తులలోని శ్లోకాలు చదువబడినవి తరువాత గాంధీజీ ఆశయాల ప్రబోధాలను గురించి విద్యార్థినులు తెలుగులోనూ ఇంగ్లీషులోనూ మలయాళంలోనూ, తమిళంలోనూ, హిందూస్థానీలోనూ ఉపన్యసించారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి పార్థసారధిగారు ఉపన్యసిస్తూ గాంధీజీ ప్రబోధాలను ప్రతిరోజూ ఆచరణలో పెట్టడానికి ప్రతిఒక్కరూ ప్రయత్నించాలని తెలియజేశారు.

తరువాత ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ గారు ఉపన్యసిస్తూ భారతదేశం పుణ్యభూమి, అనేకమంది మహాపురుషులు, ఋషిపుంగవులు ఈ దేశంలో జన్మించారని, తత్వశాస్త్రం మన దేశంలో అభివృద్ధి చెందినంతగా మరే దేశంలోనూ అభివృద్ధి చెందలేదని, అన్నారు. గాంధీజీసమకాలీనులుగా వుండి, ఆయన ప్రబోధాలను, వినగలిగి, ఆయన నాయకత్వాన జరిగిన జాతీయ పోరాటాలలో పాల్గొనగల గడం మనఅదృష్టమనిఅన్నారు. గాంధీజీ నాయకత్వం వహించక పూర్వం ప్రజలలో అనేక బలహీనతలు వుండేవని, ఆయన రాజకీయ సారథ్యం వహించడంతో అనేక మహత్కార్యాలు జయప్రదమైనవని వివరించారు.

"గాంధీయిజం అంటే సర్వమత సమైక్యత. సత్యం, త్యాగం, సేవ, అహింస దీనికి ప్రాతిపదికలు." అనికూడా ఆయన అన్నారు.

"శ్రీరామచంద్రుని" ఆదర్శంగా పెట్టుకొనమని గాంధీజీ తల్లి, చిన్ననాటినుంచి బోధించిందని దీనిఫలితమే మహాత్ముడు మరొక "శ్రీరాముని" రూపంలో ప్రజలకు ఆదర్శమూర్తి కాగలిగారని, కనక గాంధీజీ ఆదర్శంగా పెట్టుకొని, భారతజాతి ప్రపంచానికే ఆదర్శనంతంగా వ్యవహరించాలని చెప్పారు.

"మహిళముకదా" అన్న నిరాశ తగదని, వైదికయుగంలో మైత్రేయి, గార్గివంటి విదుషీమణులు వున్నారని, బహుశా వీరి పేర్లనుకూడా విద్యార్థినులు ఎప్పుడూ వినివుండలేదని తాము అనుకుంటున్నానని అన్నారు. పురాతన భారతవర్ష చరిత్ర చదవకపోవడంవల్లనే పాశ్చాత్య వ్యామోహం విద్యార్థులలో ఎక్కువగా కనిపిస్తున్నదని, అంతేగాక దేశంలోని అశాంతి, క్రోధం, కృత్రిమం, ద్వేషం మొదలగునవి పెచ్చుపెరగడానికి కూడా ఇదే కారణమని అన్నారు. ఇలాంటి పరిస్థితులకు స్వస్తిచెప్పాలనే ఉద్దేశ్యంతోనే "ప్రాచీన సంస్కృతి"ని గురించి గాంధీజీ పదేపదే నొక్కివక్కాణించారని అన్నారు. ప్రతి విద్యార్థి గాంధీజీ "ఆత్మకథ"ను తప్పక చదవాలని సూచించారు.

1వ పేజీ తరువాయి

గాంధీ వర్ధంతి

గాంధీజీ కుటీరంముందు జరిగిన ప్రార్థనలలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ కూడా పాల్గొన్నారు.

అదివరకు అనుకున్న ప్రకారం సి. పి. గవర్నర్ శ్రీ మంగళదాస్ పక్వాసా, రఫీ అహమ్మద్ కిద్వాయ్ మున్నగువారు కొందరు సేవాగ్రాముకు రావలసివున్నది. కాని, మద్రాసునుంచి అనుకున్న ప్రకారం మిస్టర్ కిద్వాయ్ నాగపూర్ రాలేకపోవడంచేత వీరు ఆశ్రమానికి అనుకున్న ప్రకారం చేరలేకపోయారు.

కలకత్తాలో

కలకత్తా, జనవరి 30—

గాంధీజీ ప్రథమ వర్ధంతి నేడు ఇక్కడ అత్యంత పవిత్రంగా జరుపబడుతున్నది. బెంగాల్ కాంగ్రెసు కమిటీ తయారుచేసిన కార్యక్రమం ప్రకారం ఉదయం 7-30 గంటలకు గవర్నమెంట్ హౌస్‌లో రామనామ సంకీర్తనతోపాటుగా సూత్రయజ్ఞం ప్రారంభమైంది.

చెన్నపురిలో

మద్రాసు, జనవరి 30—

సర్వోదయ దినోత్సవ సందర్భంగా నేటి ఉదయం 5-45 గంటలకు రాజాజీ హాలులో మద్రాసు వ్యవసాయశాఖామంత్రి శ్రీ కె. మాధవ మీనన్ సూత్రయజ్ఞోత్సవాన్ని ప్రారంభించారు.

తమిళనాడు కాంగ్రెసు యాజమాన్యాన జరుగుతున్న ఈ ఉత్సవంలోను, భజనలలోను పాల్గొనడానికి తెల్లవారక పూర్వమే తండోపతండాలుగా ప్రజలు ఇక్కడికి చేరారు.

సాయంత్రం ఆరుగంటలదాకా ఇక్కడ సూత్రయజ్ఞం జరుగుతుంది.

కాంగ్రెసు సేవాదళ్ సభ్యులు, మద్రాసు ఆంధ్ర జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తదితర అనేక ప్రజాసంస్థల సభ్యులు, విద్యార్థులు భజనలలో పాల్గొన్నారు.

మలయా భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు సర్దార్ బుధసింగ్ ఉదయం జరిగిన ప్రార్థనలలో పాల్గొన్నారు.

అనంఖ్యాకంగా ముస్లిములు, క్రైస్తవులు భజనలలోను, ప్రార్థనలలోను పాల్గొంటున్నారు.

రాజాజీహాలు మెట్లమీద పచ్చ, ఎరుపు, తెలుపు రంగు తోరణాలతో చక్కని అలంకారం జరిగింది. హాలులోని వేదికమీద గాంధీజీ నిలువెత్తు చిత్రపటంపెట్టారు. ధూప, దీపాలతో ఆ పటం చుట్టూ హిందూ సాంప్రదాయం ప్రకారం అలంకారాలు చేశారు. వేదికకు కిందుగా కస్తూరీబా, గాంధీజీల చిత్రపటాలువుంచారు. రఘుపతిరాఘవ రాజారాం మొదలగు గీతాలతో కాంగ్రెస్ వాలంటీర్లు, సేవికలు భజనలు చేస్తున్నారు. మరొకవైపున జరుగుతున్న సూత్రయజ్ఞంలో శ్రీమతి అంబుజమ్మాళ్ ప్రభృతులు పాల్గొన్నారు. అనేకమంది ప్రజలు అక్కడకువచ్చి, ప్రార్థనలలో పాల్గొంటున్నారు.

రాజాజీ హాలులో గాంధీజీ చిత్రపటాలతో ఏర్పాటుచేయబడిన ప్రదర్శనానికి డాక్టర్ సుబ్బరాయన్ ప్రారంభోత్సవం చేశారు. గాంధీజీ వ్యక్తిజీవితానికి, రాజకీయ కార్యక్రమాలను ప్రస్ఫుటంచేస్తూ చిత్రింపబడిన 20 చిత్రపటాలు ఇక్కడ వుంచబడినవి.

త్యాగరాయనగర్‌లోని ఠక్కర్ బాపా విద్యాలయంలో గాంధీజీ అస్థికలు వుంచబడినచోట నేటి ఉదయం ప్రార్థనలు జరిగినవి. ఇండియాప్రభుత్వం రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సంతానం, శ్రీ కామరాజనాడార్, శ్రీ భాష్యం అయ్యంగార్ ప్రభృతులు ఈ ప్రార్థనలలో పాల్గొన్నారు. ఠక్కర్ బాపా విద్యాలయం విద్యార్థులు కూడా అక్కడకు వచ్చారు. పండితులు భగవద్గీత శ్లోకాలను చదివి వినిపించారు. విద్యాలయంలో విద్యార్థులకు శ్రీ సంతానం ఖద్దరు ధోవతులను బహూకరించారు.

ఉత్తర మద్రాసులోకూడా సర్వోదయ దినోత్సవం జరిగింది. అనేకచోట్ల ప్రార్థనలు జరిగినవి. జాతీయ పతాకాలతో వీధులన్నీ అలంకరింపబడినవి. కొన్నిచోట్ల బీదలకు పానకం వడపప్పు పంచిపెట్టారు.

రాయపురం, చాకలిపేట మొదలగు ప్రాంతాలలో గాంధీజీ చిత్రపటం ఊరేగింపబడింది. ఉదయం ప్రార్థన సమావేశాలు పూర్తికాగానే సూత్రయజ్ఞం ప్రారంభింపబడింది.

బొంబాయిలో

బొంబాయి, జనవరి 30—

గాంధీమహాత్ముని ప్రథమ వర్ధంతి సందర్భంలో అనేక లక్షలమంది బొంబాయి పౌరులు నేటి ఉదయం, దేవాలయాలకు, మశీదులకు, చర్చిలకు వెళ్ళి దేశమంతటా శాంతి నెలకొనడంకోసం ప్రార్థనలు జరిపి మానవాభ్యుదయాన్ని లక్షించి తాము సాంఘికసేవకు పూనుకోగలమని ప్రతిజ్ఞ చేశారు.

కాంగ్రెసు కార్యవర్గం ఆదేశాన్ని అనుసరించి బొంబాయి రాష్ట్రీ కాంగ్రెసు సంఘం, దానిసోదర సంస్థలు గీత, బైబిల్, ఖురాన్‌వంటి పవిత్ర గ్రంథాలనుంచి శ్లోకపఠనతో సూత్రయజ్ఞంతో నేటి ఉదయం కార్యక్రమాన్ని ప్రారంభించినవి వినోద శాలలన్నీ నేటికి మూసివేయబడినవి.


ప్రభుత్వ కార్యాలయాలపై ఇతర సంస్థలపై జాతీయ పతాకాలను సగంవరకు దించివేశారు. వీధులలో అనేకవేలమంది ప్రజలు జట్లు జట్లుగా చేరి గాంధీజీకి ప్రియతమమైన "రామధున్" భజన చేశారు.

ఈ సందర్భంలో కాంగ్రెసు భవనం దగ్గర జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్ గాంధీ మహాత్ముని ప్రేమ, త్యాగమయ విశుద్ధ జీవితాన్ని గురించి ప్రసంగించారు. ఈ సభకు బొంబాయి రాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్ అధ్యక్షత వహించారు.

గాంధీజీ యుగానికి చెందినవారమని మనం సగర్వంగా చెప్పుకోదలిస్తే ఆయన ఆదర్శాను సారం జీవిస్తూ మనం ఇన్‌ఫ్లేషన్‌ను, అవినీతిని అరికట్టడానికి పాటుపడవలసివున్నదని ఇక్కడ జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ జీఫ్‌జస్టిస్ ఛాగ్లా ప్రజలందరిని ఉద్బోధించారు.

కటక్‌లో

గాంధీమహాత్ముని ప్రథమ వర్ధంతి సందర్భంలో కటక్ నగరంలో అనేక భాగాలలో నేటి ఉదయం



బిర్లాభవనంలో గాంధీజీ నేలకొరిగిన ప్రాంతం

ప్రభాత భేరిలు జరుపబడినవి గీత, ఖురాన్, బైబిలు, గ్రంథ సాహెబ్ వంటి పవిత్రగ్రంథాల నుంచి శ్లోకాలు పఠించడంతో స్వరాజ్య ఆశ్రమంలో వర్ధంతి కార్యక్రమాలు ప్రారంభమైనవి వాలంటీర్లు గాంధీ జాతీయ స్మారకనిధికి విరాళాలు వసూలు చేస్తున్నారు; నగరమంతటా రామధున్ జరిగింది.

రాజకోటలో

రాజకోట, జనవరి 30—

సౌరాష్ట్ర ప్రధాని శ్రీ యు యన్. ఢేబర్ నేటి ఉదయం గాంధీజీ చిన్ననాడు చదువుకున్న ఆల్‌ఫ్రెడ్ హైస్కూలులో గాంధీజీ శిలా విగ్రహాన్ని ఆవిష్కరించినప్పుడు ఆయన పాతకాలలో చదువుకున్న రోజులు అందరికి జ్ఞప్తికి వచ్చినవి.

గాంధీజీ అక్క శ్రీమతి రాలియాత్ బెన్‌కూడా ఈ సభకు వచ్చింది. ఈ సందర్భంలో ఆమె కళ్లు చెమ్మగిల్లినవి.

ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ నేడు గాంధీజీని సంస్మరించుకునేముందు, మనం ఆయన ఉపదేశాలను ఎంతవరకు అనుసరించామని ప్రశ్నించుకోవడం అవసరమని ప్రధాని శ్రీ యు యన్. ఢేబర్ శ్రోతలను హెచ్చరించారు.

ప్రార్థనలతో, సూత్రయజ్ఞంతో నేటి కార్యక్రమం ప్రారంభమైంది. రాజకోటలో గాంధీజీ నివసించిన ఇంటిలో జరిగే సూత్రయజ్ఞంలో మధ్యాహ్నం అనేకమంది మహిళలు పాల్గొనగలరని తెలుస్తున్నది.

నాగపూర్‌లో

నాగపూర్‌రాష్ట్రీ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ యం. యస్. కన్నంవార్ ఆదేశాన్ని అనుసరించి, నిర్మాణ కార్యక్రమ కార్యకర్తలు మహాత్మునికి ప్రియతమమైన నిర్మాణ కార్యక్రమంలో వివిధాంశాలను అమలుజరపడానికి పూనుకున్నారు.

గత ఎనిమిది సంవత్సరాలుగా గాంధీజీ మధ్య రాష్ట్రాలలో సేవాగ్రాంలో నివసించడంచేత ఆయనకు అత్యంత సన్నిహితులైన ఈ రాష్ట్రీ కాంగ్రెసువాదు లందరూ నేడు ఎంతో విషణ్ణహృదయులై గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

రఫ్ అహ్మద్ కిద్వాయ్ నేటిపుదయం మద్రాసునుంచి ఇక్కడికు వచ్చారు. ఆ తరువాత ఆయన సేవాగ్రాం వెళ్ళారు. అక్కడ మధ్యాహ్నం మూడు గంటలసేపు వుంటారట.

అహమ్మదాబాదులో

గాంధీజీ ప్రథమ వర్ధంతి సందర్భంలో నేడు అహమ్మదాబాదులో హర్తాళ్ జరిగింది.

సబర్మతిలోని హరిజనాశ్రమంలో నేటి ఉదయం ప్రార్థనలు జరిగినవి. ఇక్కడి బట్టల మిల్లుల కార్మికులందరు నదిఒడ్డున సమావేశమై గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించగలమని ప్రతిజ్ఞ చేశారు. సూత్రయజ్ఞం జరిగింది గాంధీజీ స్మారకనిధికి విరాళాలుకూడా వసూలుచేస్తున్నారు.

రాజాఘాట్‌లో

న్యూఢిల్లీ, జనవరి 30—

నేటి ఉదయం రాజాఘాట్‌లో జరిగిన ప్రార్థన సభా సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా ఆజాద్, కె సి నియోగి, శ్రీ యన్. వి గాడ్గిల్ శ్రీ ఆర్. ఆర్ దివాకర్ శ్రీ శంకరరావుదేవ్, శ్రీమతి అరుణ ఆసఫాలీ ప్రభృతి ప్రముఖులు గాంధీజీ సమాధిని సందర్శించారు.

గాంధీజీ సాంవత్సరీకంలో పాల్గొనడంకోసం ఇండియాకు వచ్చిన ఆయన రెండవ కుమారుడు మణిలాల్ గాంధీ కూడా నేటిఉదయం ఆశ్రమసభ్యులతోకలిసి రాజాఘాట్‌కు వచ్చి గాంధీజీ సమాధిని సందర్శించారు. నేడు బిర్లా భవనంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగినవి

అనేకమంది ప్రజలు బిర్లా భవనాన్ని సందర్శించి గాంధీజీ నేలకొరిగినచోట నిర్మించబడిన వేదికపై పుష్పమాలలు వుంచారు.

సర్వోదయ వర్ధంతిసందర్భంలో రాజాఘాట్‌లో అమలుజరపడానికి ఏర్పరచబడిన కార్యక్రమం, శ్రీమతి ఆభా గాంధీ మహాత్మునికి ప్రియతమమైన "వైష్ణవ జనతో" గీతా పఠనంతో ప్రారంభమైంది.

గీతలో కొన్ని అధ్యాయాలను పఠించిన తరువాత భజన జరిగింది. ఆతరువాత శాంతినికేతన వాసిని శ్రీమతి ఇందులేఖాఘోష్ గాంధీజీకి ప్రియతమమైన టాగోర్ గీతాలను పఠించింది.

టాగోర్ మొదటిగీతం పఠిస్తున్నప్పుడే బాలభానుడు తన స్వర్ణకిరణాలతో తూర్పు దిక్కును రాగరంజితం చేశాడు.

సమాధిస్థలంలో ఏలగీతపఠనం జరుగుతుండగా బయట భజనలు జరిగినవి ప్రశాంతంగా గీతపఠన జరుగుతూవుండగా "రఘుపతిరాఘవ రాజారాం" భజనచేస్తూ రాజాఘాట్‌కువచ్చే అనేక వేలమంది ప్రజలు దానిని విన్నారు.

గాంధీజీ సమాధి వెంట రాట్నం చక్ర ముద్రిత మైన సూతన త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు గాంధీజీ సమాధికి నలువైపుల నేలమీద పూలతో

నేడు మన కర్తవ్యం

"హరిజన్"లో రాజేన్‌బాబు వ్యాసం

బొంబాయి, జనవరి 30—

గాంధీ జాతీయస్మారకనిధి అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ "దివ్యసంస్మృతి" అనే శీర్షికపై "హరిజన" పత్రికలో ఒక వ్యాసంవ్రాస్తూ ఇలా అన్నారు:

గాంధీజీ హత్యజరిగి ఏడాది గడిచింది ఆయన తొలి మరణవార్షిక దినాన్ని మనం నేడు జరుపుతున్నాము. పూర్వీకుల మరణదినాలను పరిగణించడం హిందువులకు ఆచారం. అయితే ఈ ఆచారాన్ని ఈనాడు ఎవరో కొందరు మాత్రమే అనుసరిస్తున్నారు అయినా లాంఛన ప్రాయంగాకూడా మనంకూడా అదేవిధంగా ఈరోజును ఏదో లాంఛనానికివలె పరిగణించామంటే, అది 1948 జనవరి 30వ తేదీని జరిగిన ఘోరాన్ని మించిన అకృత్యం కాగలదు. ఆయన లోని సుగుణ గణాలను మననం చేసుకోవి, వాటిని వ్యక్తిపరంగానేమి, జాతి, యోగ క్షేమాలదృష్ట్యానేమి అనుసరించగలమని దృఢంగా సంకల్పించుకోవడానికే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

"గాంధీజీకి తనదేశీయులలోనే గాక ఎన్నడు ఆయనను చూడనైనా చూడని విదేశీయులకు కూడా ఇంతగౌరవం, భక్తి ఆయనయెడల కలగడానికి ఆయనకు ఇంతటి ఉత్కృష్టతను సంపాదించడానికి కారణమేమి?

ఆయన రాజకీయాలు దీనికి కారణం కానేరవు. తన స్వాతంత్ర్యాన్ని తిరిగి సాధించడానికి అవసరమైన ఆయనకృషే కారణమన్న మాటను ఇండియా ఎప్పటికి మరువజాలదు. అయితే ఈ ఒక్క విషయం మన స్వాతంత్ర్య సాధనలో ఇష్టంలేని ఇంగ్లిష్ వారికి—మన స్వాతంత్ర్య సంపాదన తమకు నష్టదాయకమని గ్రహించిన ఇంగ్లీష్‌వారికి-ఆయనయెడల ఇంతటి భక్తి విశ్వాసాలను రేకెత్తించజాలదు.

ఆయన మతంకూడా వారిని ఆకర్షించి వుండనేరదు. తను హిందువుడనని ఆయన చెప్పుకొనేవారు. హైందవ మతతత్త్వం ఇతర మతాలవారిని—అందులోను ఇతరులను తమ మతంలోకి మార్చుకో గోరేవారిని ఆకర్షించజాలదు ఆయినప్పటికీ మహానుభావులెందరో ఆయన జీవితాన్ని లక్ష్యాలను ప్రశంసించారు.

ఆయన అహింస, సత్యం కూడా వారి గౌరవభావానికి కారణమైవుండవు. అహింసలో విశ్వాసం లేక, దౌర్జన్యాన్నే ప్రోత్సహించేవారు నైతం ఆయనకు జోహారులర్పించారు.

ఆయన వక్తృత్వము దీనికి కారణమై వుండదు. నిజానికి ఆయనకు అంతగొప్ప వాగ్ధాటి లేనేలేదు.

ఆయన విజ్ఞానమూ దీనికి కారణమైవుండదు. తాను విజ్ఞానిని కానని ఆయనే ఎన్నోసార్లు చెప్పుకున్నారు. ఆయన ఎన్నెన్నో ఉద్యమాలలో పాల్గొంటూ వచ్చారు. వాటిలోనే ఆయన కాలం గడిచిపోయేది. చదవడానికి ఆయనకు తీరిక ఎక్కడ? ఆయన ప్రకృతిలోని విశేషాలలో ఒక్కొక్కదాన్ని ఆయన గొప్పదనానికి కారణంగా ఒక్కొక్కరు పేర్కొంటూ వచ్చారు. ఆయనలోని ఏదో ఒక సంఘటనం, ఏదో ఒక పద్య ఆ మహిమాతిశయానికి కారణమని భావించవచ్చు. బహువిధ కార్యక్రమమయమైన ఆయన జీవితంలో ఏ ఒక్క విషయంకూడా ఆయన దృష్టిని ఆకర్షించక పోయినదిలేదు. ఆయన సంఘాయిష్వని సమస్యలేదు. అయితే మీరు చేసే ఉపదేశాలన్నీ ఒక క్రమవిధానంలో సార్థ గ్రంథంగా ఎందుకు వ్రాయకూడదంటే,-తనకు అది సాధ్యపడదనేవారు.

తనకు నిర్దిష్టమైన కొన్ని సూత్రాలు కలవనీ, ఏ సమస్యనెదుర్కొన్నప్పటికీ, వాటినితత్పరిష్కారానికి వినియోగించుకొంటూ వుంటానని ఆయన అన్నారు.

ఆయనకు ఒక విపుల కార్యక్రమం ఏదీ లేనందువల్లనే—తన లక్ష్యాలను తత్వాన్ని బోధించడగు గ్రంథాన్ని రచించడం, ఆయనకు ఆశక్యమైంది.

ఏమైనప్పటికి ఆయన బోధించిన సత్యం, అహింస—ఈ రెండే ప్రపంచంలో పేర్వేరు మతాలవారికూడా జోహారు లర్పించేట్లు చేసినవి. ఆయన ఏది చెబితే దానిని శ్రద్ధతో వినేట్లు చేసింది.

ఈ రెంటినీ అన్ని మతాలు ఉద్ఘోషిస్తున్నాయి అందువల్ల ప్రపంచమంతా వీటినే హరి రామ్, హే రామ్, అని ఆయన ఉచ్చరించిన ఆఖరి పలుకులను చిత్రించారు.

అనేకమంది ముస్లిములకూడా ఎన్ని గాంధీజీ తను భక్తిపూర్వకులను ప్రభావితంచేసారు [illegible] వాలంటీర్లు తెచ్చుచున్నారు.

అయితే, వారు వీటిని తమ వ్యక్తిగతమైన సుగుణాలుగా భావించిమాత్రమే అనుసరిస్తూ వచ్చారు. కాని, గాంధీజీవలె జీవితంలోని అన్ని రంగాలకు, అన్ని చర్యలకు అందరు ఉపయోగించాలనే మాటను చెప్పలేదు.

వీటిని గాంధీజీ సమస్త విషయాలలోను—సాంఘిక, మత, కుటుంబ, జాతీయ, అంతర్జాతీయ సమస్యల పరిష్కారం విషయంలోకూడా అమలు జరిపేవారు.

అలాచేశారు. కనకనే ఒకప్రక్క బ్రిటిష్ ఇంపీరియలిజాన్ని ప్రతిఘటిస్తూనే, మరొకవంక బ్రిటిష్‌వారితో స్నేహం పాటించుకొన్నారు.

కుటీరపరిశ్రమల అభివృద్ధికి తోడ్పడాడు ప్రజలు ఆయనను ఎన్నడో అపార్థం చేసుకోలేదు.

ఖిలాఫత్ ఉద్యమంరోజులనాడు ఆయనకు బ్రహ్మరథం పట్టిన ముస్లిములు పాకిస్థాన్ నిర్మాణానికి మొదటనుంచి ఎరగడంతో అమితద్వేషరైగా ఎదిగ లేదు సాగారు.

మనం అందరమూ—ఏ జాతికి—ఏమతానికి, ఏవర్గానికిచెందినా కలిసి మెలిసి వుండాలనే ఆయన చెబుతూ వచ్చారు. ద్వేషం వినాశాన్ని, ప్రేమ సౌభాగ్యాన్ని తెచ్చిపెడుతుందని ఆయన నమ్మిక, త్యాగం, సేవాదీక్ష మన ఏకైక లక్ష్యాలు కావాలి. సత్యానికి అహింసకు మనం కట్టుబడి జీవించినట్లయితేఆయననుఆయనలక్ష్యాలను మనం గౌరవించినవారమే కాగలము.

ముఖ్యంగా మత విద్వేష నిర్మూలనకు—శాంతి సామరస్య సంఘటనకు ఆయన చెప్పిన మాటలనే మనం మనస్సులో పెట్టుకోవాలి ఆయన సూచించిన చర్యలనే గైకొనాలి.-ఆయన అడుగుజాడలలోనే నడవాలి. అప్పుడే మన సంస్కృతికి, మన జీవితాలకు సార్థకత.

బాపూ అడుగుజాడలలో దేశసేవ

దేశీయుల కర్తవ్యమని శ్రీ మంగళదాస్ పక్వాసా హితబోధ

బొంబాయి, జనవరి 30—

సి. పి. బేరార్ గవర్నర్ శ్రీ మంగళ దాస్ పక్వాసా నేటి హరిజన పత్రికలో ఇలా వ్రాశారు.

"ఇండియా తాను సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొంటూ, ప్రజలకు నైతికంగా, సాంఘికంగా ఉన్నతస్థాయిని చేకూర్చవలెనన్న మన ఆశలను సఫలం చేసుకోవాలన్నా మనం గాంధీజీ చూపిన పథాన్ని అనుసరించవలసి వున్నది. అయితే గాంధీజీ చూపిన రాజపథాన్ని అనుసరించడమో లేక స్వప్రయోజన పూరితులు చూపే వంకర త్రోవలను నడవడమో ప్రజలే నిర్ణయించుకోవలసి వున్నది.

తనచుట్టూ జరుగుతున్న దానినిచూచి ఎవరైనా ఒకవేళ నిరాశచెందినా, బాపూచూపిన పద్ధతులను అనుసరించి స్వరాజ్యాన్ని సాధించగలమని ఆశించడానికి ఈ దేశప్రజలకు ఎంతో వ్యవధి వున్నది. అందువల్ల బాపూ పద్ధతులలో విశ్వాసం వున్నవారందరూ, రాజకీయ కలహాలలో పాల్గొనకొమని, గాంధీజీ చూపిన నిర్మాణ కార్యక్రమం వంకకు ప్రజలదృష్టిని మరల్చడానికి శాంతి భద్రతలకోసం ఆలయించిపోతున్న లక్షలాది ప్రజలకు శాంతి సౌభాగ్యాలను ప్రసాదించగల తీరున దేశసేవ చేయగలమని శక్తివంచన లేకుండా పాటుపడగలమని జనవరి 30వ తేదీని ప్రమాణం తీసుకోవలసివున్నదని నేను స్పష్టం చేయదలచుకున్నాను.

(3వ పేజీ తరువాయి)

బాపూజీ జీవిత మెక్క్యూప్రాతమిదే అదిమాలో కొందరికి తెలుసు. కాని, బాపూజీ చివర రోజులలోనే ఈ ప్రార్థనకిగల వ్యాప్తి వ్యాపంగామేము అవగాహన చేసుకోగలిగాము. దానివల్ల మాకు పూర్తివిశ్వాసం కలిగింది.

1948 జనవరి 30వ తేదీన ఆ జ్యోతి అంతర్ధానమై పోయింది. ఏటి నిండు ప్రకాశముని [illegible]

ఆత్మను ఉన్నాదని మనం విశ్వసించినా [illegible] ప్రేమ స్వరూపుడు [illegible] ఈశ్వర సాక్షాత్కారం కలుగుతుంది ప్రేమ వాహిని [illegible] ఆత్మనుంచు [illegible] రిష్టూ ద్వారా బీవాలను అందించుచున్నాడు.

మార్కెట్టు వీధి

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

న్యూయార్క్, జనవరి 29—

నేటి ఓపెనింగు	32.61
నేటి క్లోజింగు	32.69

1949 సర్వధారినామ సంవత్సర మాఘమాస శుద్ధ విదియ సోమవారం జనవరి 31-వ తేదీ

విదియ పగలు 12-7 గంటలవరకు

శతభిషం నక్షత్రం తెల్లవారి 4-46 గంటలవరకు

వర్జ్యం: ప॥ 10-0 నుంచి 11-44 గంటలవరకు

రేడియో ప్రోగ్రాములు

[మంగళవారం, ఫిబ్రవరి 1]

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు సుప్రభాతం (రికార్డులు), 7-10 తెలుగులో వార్తలు. 7-20 గీతావళి: పి. వెంకటేశ్వరరావు. 7-30 నాగస్వరం: ఆర్. పి వెంకటపతి. 8 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 8-15 గాత్రపాట: 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 నాగస్వరం: ఆర్. పి వెంకటపతి, 6 గంటలకు ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక వార్తలు, 6-20 గీతావళి: పి. వెంకటేశ్వరరావు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 ఇంగ్లీషులో వార్తలు, 7-30 చిత్రవాణి, 7-45 మహాత్ముడు చూపిన మంచిమార్గములు-హరిజన సముద్ధరణ: తెలుగు ప్రసంగం: జి రామచంద్రుడు. 8 గంటలకు "తెల్లకాలువ" తెలుగునాటిక 8-30 గాత్రపాట: 9 గంటలకు ఇంగ్లీషులో వార్తలు, 9-15 యూనివర్సిటీ విద్యార్థుల కార్యక్రమం: 9-30 జావళి [illegible] (రికార్డులు), 10 గంటలకు ముగింపు.

మద్రాసు

211 3 మీటర్లలో, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం. 7-10 రికార్డులు, 7-30 గాత్రపాట: టి. ఎస్. వీరరాఘవన్, టి ఎస్. వేదాంతం. 8-15 సినిమా రికార్డులు, 8-30 గాత్రపాట: ఎన్. జానకి.

211.3 మీటర్లలో, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 1-40 సినిమా రికార్డులు, 2-5 క్లారనెట్: విలయ విద్వాంసులు, 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, 2-45 రికార్డులు, 4 గంటలకు ఎలిమెంటరీ విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 ఫిడేలు: ఎ. సుబ్బయ్య, 6-20 గాత్రపాట: కె. ఆరావముదన్, 7-15 సినిమా రికార్డులు, 7.45 గాత్రపాట: సెమ్మన్‌గుడి శ్రీనివాసఅయ్యర్ (తిరువనావల్లినుంచి రిలే) 9-40 గాత్రపాట: కె అరుణాచలం, 10 గంటలకు నాగస్వరం: (రికార్డులు).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

49.93 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు; 7-30 విద్యార్థుల లక్ష్యం: తెలుగు ప్రసంగం: శ్రీమతి ఎ. సి. కృష్ణరావు.

50 సంవత్సరాలు జైలులోవున్న వృద్ధుడు

కుటుంబాన్ని కలుసుకోడానికి 7,000 మైళ్లు నడిచి వెళతాడట

టూరిన్, జనవరి 30—

దోమెనికో జెన్నానో అనే 80 సంవత్సరాల వృద్ధుడు 50 సంవత్సరాలు జెయిలుశిక్ష నను భవించిన తరువాత నిన్నరాత్రి విడుదల చెయ్యబడ్డాడు. తన కుటుంబాన్ని చూడడానికి 7,000 మైళ్ళ దూరానగల అర్జెంటీ నాకు కాలినడకను పోవాలని యోచిస్తున్నాడు.

ఇతడు 1898 లో 20 సంవత్సరాల బాలుణ్ణి హత్యచేసిన నేరానికి శిక్షింపబడ్డాడు. అప్పట్లో ఇతడికి మూడు సంవత్సరాల బాలుడు, ఆరునెలల పసిబిడ్డ వున్నారు.

ఇతడిరాకకై అర్జెంటీనాలలో ఇతడికొడుకు, మనుమలు ఎదురు చూస్తున్నారు.

ఇతడు నిన్నరాత్రి తన జీవితంలో ప్రథమ పర్యాయం ట్రాములు, బస్సులు నడవడం చూచాడు.

ఆండ్రీ విషిన్‌స్కీ అస్వస్థత?

కార్లొపీ, జనవరి 29—

రష్యన్ ఉపవిదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ అస్వస్థతతో ఆస్పత్రిలో వున్నారనీ, ఇంకా మూడువారాలు వుండగలరనీ ఈ ఆస్పత్రి కావలా కమాండరు రాయిటర్ విలేఖరితో అన్నారు.

విషిన్‌స్కీని చూడడానికి ఎవ్వరినీ అనుమతించడంలేదు.

మిత్రరాజ్య సమితిలో మాజీ రష్యన్ ప్రతినిధి గ్రోమికో ఇతడితో రాజకీయ సమస్యలపై సంప్రదింపులు జరుపుతున్నారనే వదంతులను గురించి తనకేమీ తెలియదని కూడా ఈ కమాండర్ అన్నారు.

హైదరాబాదు జనవరి 30—

గాంధీజీ ప్రథమ వర్ధంతి సందర్భంలో [illegible] దరాబాదులోని సినిమాహాలులో రెస్టారెంట్లు, అన్నీ మూసివేయబడినవి. కిరాణా దుకాణాలన్నీ కూడా మూసివేయబడి పూర్తి హర్తాళ్ జరిగింది హిందువులు, ముస్లిములు, క్రిస్టియనులు, పేదస్త్రీలు తరగతులవారు ఉపవాసాలు, ప్రార్థనలు, సూత్రయజ్ఞంతో గాంధీజీ వర్ధంతి జరుపారు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road. Madras.